ఈనాడు
అల్లూరి సీతారామరాజు
శనివారం 27 డిసెంబరు 2025

'కిరండూల్'..కిక్కిరిసె..!

అరకు ప్రయాణికులకు అవస్థలు

శీతాకాలంలో అరకు ప్రకృతి అందాలు చూసేందుకు పర్యాటకులు రోజూ ఉదయం విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో కిరండూల్ వెళ్లే రైలును ఆశ్రయిస్తుంటారు. ఏటా పర్యాటకుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు నడిపే వాల్తేర్ డివిజన్ అధికారులు.. ఈ ఏడాది కొత్తగా ఎలాంటి రైళ్లు ప్రకటించలేదు. దీంతో శుక్రవారం ఉదయం సాధారణ ప్రయాణికులతో పాటు, పర్యాటకులంతా కిరండూల్ రైలు ఎక్కేందుకు పోటీ పడ్డారు. సీటు కాదు కదా, కనీసం కాలు మోపితే చాలన్నంత రద్దీ నెలకొంది.
– విశాఖపట్నం, న్యూస్‌టుడే

రంపచోడవరంలో
ఉద్యోగ మేళా నేడు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రంపచోడవరంలోని యువజన శిక్షణ కేంద్రం (వైటీసీ)లో శనివారం జాబ్‌మేళా జరగనుంది. నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు మేళాకు హాజరుకావచ్చని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ మేళాలో 1,230 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఐదో తరగతి నుంచి బీటెక్ విద్యార్హత ఉన్న వారు అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులు రాజమహేంద్రవరం, కాకినాడ, శ్రీసిటీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో పని చేయాల్సి ఉంటుందన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు క్షత్రియ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✤ తెలుగింటి వివాహ పరంపరలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' క్షత్రియ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✤ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, డిసెంబరు 27న), రేపు(ఆదివారం, డిసెంబరు 28న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైలును ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✤ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం.

కౌశలంతో కొలువు!

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నిరుద్యోగుల విద్యార్హతలు, నైపుణ్యాల ఆధారంగా ప్రభుత్వం ఆర్థిక భరోసాకు దారి చూపుతోంది. బాగా చదువుకున్నా.. ప్రతిభ ఉన్నా చాలామంది యువత కుటుంబ పరిస్థితులు, ఇతర ప్రాంతాలకు వెళ్లలేక, ఇతర కారణాలతో నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. అలాంటి వారు ఇంటి వద్దనే ఉండి ఉద్యోగం చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా కౌశలం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు స్వీకరించింది. డిసెంబరు రెండు నుంచి సచివాలయాల్లో ఆన్‌లైన్‌లో పరీక్ష పెడుతున్నారు. ఉత్తీర్ణులైన వారికి వర్క్‌ఫ్రం హోం అవకాశం కల్పించనున్నారు.

దరఖాస్తులు ఇలా..

అల్లూరి జిల్లా పరిధిలో లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. సత్వర పౌరసేవలకు ఆయా ప్రాంతాల్లో సచివాలయాలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని 22 మండలాల్లో 18,726 మంది ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 2 నుంచి రోజుకు ఇద్దరు చొప్పున (ఉదయం, సాయంత్రం) సచివాలయాల్లో ఆన్‌లైన్‌లో పరీక్ష రాస్తున్నారు.

పరీక్ష సమయాలు..

అర్హత గల అభ్యర్థులకు సచివాలయాల్లో రోజూ ఉదయం 11 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు పరీక్ష పెడుతున్నారు. అక్కడున్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి.. ఆన్‌లైన్ విధానంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

చింతపల్లి సచివాలయంలో ఆన్‌లైన్ పరీక్షకు హాజరైన అభ్యర్థి

కొందరు స్థానికంగా లేక..

కౌశలం యాప్‌లో దరఖాస్తు చేసిన కొందరు అభ్యర్థులు స్థానికంగా లేకపోవడం, ఆన్‌లైన్‌లో సమస్యలతో పరీక్షకు గైర్హాజరవుతున్నారు. ఇలాంటి వారికోసం వారికి ఇచ్చిన లింక్ ఆధారంగా ఆధార్ సంఖ్య ద్వారా పరీక్ష తేదీ రీషెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించారు.

★ జిల్లా పరిధిలో ప్రతిభ గల నిరుద్యోగులకు ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షలో ప్రతిభ చూపితే కొలువు దక్కే అవకాశం ఉందని సచివాలయ సిబ్బంది తెలిపారు.

పర్యాటకశాఖ.. పట్టించుకోక!

అసంపూర్తిగా ప్రాజెక్టులు

అరకులోయ, న్యూస్‌టుడే: ఆంధ్రా ఊటీ అరకులోయను సందర్శించే పర్యాటకులకు కొత్త అనుభూతులను పరిచయం చేసే.. తద్వారా గిరిజనులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన పర్యాటక ప్రాజెక్ట్ అసంపూర్తిగా దర్శనమిస్తోంది. అరకులోయ సమీపంలోని కొత్తవలస వ్యవసాయ ప్రదర్శన క్షేత్రంలో సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో స్ట్రీట్‌బజార్, క్రాఫ్ట్ బజార్‌లను నిర్మించాలని పర్యాటకశాఖ ఏడేళ్ల క్రితం నిర్ణయించింది. సుమారు 8 ఎకరాల స్థలాన్ని ఐటీడీఏ నుంచి పర్యాటకశాఖ బదలాయించారు. పర్యాటక శాఖ పనులు ప్రారంభించింది. స్లాబ్ దశ వరకు పూర్తయ్యాక వదిలేసింది. నాటి నుంచి నేటి వరకు అసంపూర్తి నిర్మాణాల వైపు తొంగి చూడటం లేదు. ప్రభుత్వాలు, పర్యాటక శాఖ అధికారులు మారినప్పటికీ వాటి దశ మాత్రం మారలేదు. ప్రస్తుతం అసంపూర్తి భవనాలు చూపరులను వెక్కిరిస్తున్నాయి. వీటి కోసం సుమారు రూ. కోటి నిధులను పర్యాటకశాఖ అధికారులు ఖర్చుచేశారు. పర్యాటకశాఖ ఉన్నతాధికారులు ఈ నిర్మాణాలను ఐటీడీఏకు అప్పగించి వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అరకులోయ ప్రాంతంలోని హస్త కళాకారులు క్రాఫ్ట్ బజార్ పూర్తయితే.. తమకు ఉపాధి దొరుకుతుందని ఆశించినా ఇప్పటికీ నెరవేరని పరిస్థితి.

కొత్తవలసలో అసంపూర్తిగా స్ట్రీట్‌బజార్ భవనం

ప్రైవేటు వాహనాల ఇష్టారాజ్యం

పాడేరు, న్యూస్‌టుడే: వంజంగి మేఘాల కొండకు వచ్చే పర్యాటకులను ప్రైవేటు వాహనదారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి వంజంగి వరకు 8 కిలోమీటర్ల దూరం ఉంటుంది. దీనికి ఛార్జీ ఒకవైపు రూ.20 నుంచి రూ.50 వరకు ఉంటుంది. దీనికి భిన్నంగా ఒక్కొక్కరి నుంచి రూ.300 వరకు వసూలు చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు సందర్శకులు ఆరోపిస్తున్నారు. పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పార్కింగ్ పెట్టుకొని ఉన్న జీపు డ్రైవర్లు.. అనకాపల్లి, విశాఖ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులను అధిక ఛార్జీలతో వంజంగి తీసుకెళ్తున్నారు. మరికొంతమంది మధ్యలోనే దింపేస్తున్నారని సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ దోపిడీని నివారించాలని కోరుతున్నారు. శుక్రవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సినిమాహాల్ సెంటర్ వరకు సందర్శకుల వాహనాలు, అత్యవసర వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి.

★ క్రిస్మస్ సెలవులు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత, చలి తీవ్రతలోనూ అతి కష్టం మీద సాహసోపేతంగా కొండపైకి వచ్చి సూర్యోదయం వీక్షించిన పర్యాటకులు తన్మయత్వం పొందారు. ఉదయం 10.30 గంటలైనా మంచు వీడకపోవడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పాడేరు సినిమాహాల్ మార్గంలో వాహనాల రద్దీ

బాధ్యతలు సమర్థంగా నిర్వర్తిస్తా

తేజోవతిని పరిచయం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి

పాడేరు, న్యూస్‌టుడే: తెదేపా అరకు పార్లమెంట్ అధ్యక్షురాలిగా నియమితులైన మోజోతి తేజోవతి అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన నిమిత్తం శుక్రవారం పాడేరు చేరుకున్నారు. ముందుగా మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన తెదేపా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. అరకు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో తెదేపా బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందేందుకు ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తక్కువ సమయంలో అధినేత పెద్ద బాధ్యతలు అప్పగించారని, సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. తెదేపా నాయకులు బొర్రా నాగరాజు, విజయరాణి, చల్లంగి లక్ష్మణ్‌రావు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు జ్ఞానేశ్వరి, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు, చింతపల్లి మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ కిల్లో ఊర్మిళ, తెలుగు యువత పాడేరు నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరమణ, జి.మాడుగుల ఎంపీపీ అప్పలరాజు, మండల అధ్యక్షులు కొండబాబు, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

సజావుగా సిలబస్ పూర్తి!

మెగా డీఎస్సీ నియామకాలతో పది విద్యార్థులకు మేలు

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే

మెగా డీఎస్సీ విద్యార్థుల పురోగతిని పూర్తిగా మార్చేసింది. గత ఏడాది వరకూ సబ్జెక్టు ఉపాధ్యాయులు కొరత కారణంగా నిర్దేశించిన గడువుకు ముందు సిలబస్ పూర్తి కాక... విద్యార్థులు నష్టపోతూ ఉండేవారు. దీని ప్రభావం ముఖ్యంగా పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులపై తీవ్రంగా పడేది. ఇప్పుడా పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ద్వారా దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయడంతో విద్యార్థులకు మంచి జరుగుతోంది.

దశాబ్దంగా సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత

అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో 122 గిరిజన ఆశ్రమాలు ఉన్నాయి. ఇందులో 36 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో పదో తరగతి పరీక్షలకు ఏటా 4,500 మంది వరకూ చదువుతుంటారు. గిరిజన సంక్షేమ విద్యాశాఖలో గడిచిన పదేళ్ల నుంచి ఉపాధ్యాయ భర్తీ జరగలేదు. దీంతో ప్రాథమిక పాఠశాలల్లో బోధిస్తున్న ఎస్జీటీలకు పాఠశాల సహాయకులుగా పదోన్నతి కల్పించాల్సి ఉన్నా.. వీలు పడలేదు. గతేడాది వరకూ సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక పోవడంతో పదో తరగతి విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తి అయ్యేది కాదు. వాస్తవంగా డిసెంబరు నాటికి సిలబస్ పూర్తయి.. రివిజన్ కావాల్సి ఉన్నా ఎప్పుడూ సకాలంలో ప్రక్రియ ముందుకు సాగని పరిస్థితి.

★ పాడేరు ఐటీడీఏ పరిధిలో గిరిజన ఆశ్రమాలు: 22
★ ఉండాల్సిన సబ్జెక్టు ఉపాధ్యాయులు: 1022
★ ప్రస్తుతమున్న ఉపాధ్యాయులు: 966
★ ఈ ఏడాది పది పరీక్ష రాసేవారు : 10500 సుమారు

'పది' విద్యార్థులకు సిలబస్ రివిజన్ చేస్తున్న ఉపాధ్యాయుడు

మెగా డీఎస్సీ ద్వారా పాడేరు ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న గిరిజన సంక్షేమ పాఠశాలలకు సుమారు 400 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చి చేరారు. వీరిలో 30 శాతం వరకూ తెలుగు, ఆంగ్లం, గణితం వంటి సబ్జెక్టులకు సంబంధించిన వారున్నా అధికశాతం మంది ఎస్జీటీ ఉపాధ్యాయులే. దీంతో ప్రాథమిక పాఠశాలలో వీరిని నియమించి అక్కడ అంతవరకూ పని చేస్తున్న సీనియర్లకు పాఠశాల సహాయకులుగా పదోన్నతి కల్పించారు. దీంతో 2025-26 విద్యా సంవత్సరానికి నిర్దేశించిన సమయానికి ముందే సిలబస్‌ను పూర్తి చేయగలిగారు.

'పది' సిలబస్ పూర్తి

మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులతో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత తీరింది. ఇప్పటికే పదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేశాం. ఈ నెల ఆరో తేదీ నుంచి మార్చి, 15 వరకూ '100' రోజుల విద్యా ప్రణాళిక ప్రవేశపెట్టారు. ఈ ప్రక్రియ ప్రతి రోజూ నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు ఎటువంటి సందేహాలున్నా నివృత్తి చేసేలా సబ్జెక్టు ఉపాధ్యాయులను ప్రత్యేక తరగతుల్లోనూ అందుబాటులో ఉంచాం.
– పరిమళ, డీడీ, గిరిజన సంక్షేమ విద్యాశాఖ

ప్రతిభకు ప్రశంస

విజయోత్సవ ర్యాలీలో కరుణకుమారి, గిడ్డి ఈశ్వరి తదితరులు

పాడేరు, న్యూస్‌టుడే: అంధుల మహిళా ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆదివాసీ క్రీడాకారిణి పాంగి కరుణకుమారికి ఘన స్వాగతం లభించింది. స్థానిక కూటమి నాయకులు శుక్రవారం పాడేరు పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సాయిబాబా గుడి నుంచి మెయిన్ బజారు మీదుగా మోదకొండమ్మ అమ్మవారి గుడి వరకు ర్యాలీ చేపట్టారు. అమ్మవారి ఆలయ ఆడిటోరియంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్కరించారు. నేతలు మాట్లాడుతూ.. కరుణకుమారి భారతదేశం, అల్లూరి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ

పాడేరు, న్యూస్‌టుడే: మీకోసంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పాడేరు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసంలో 86 ఫిర్యాదులు అందాయి. కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ తదితరులు అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ, పాఠశాల భవనాలు, ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు, పింఛన్లు మంజూరు చేయాలని ఎక్కువగా వినతులు వచ్చాయి. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు కె.పరిమళ, జిల్లా విద్యాశాఖాధికారి కె.రామకృష్ణారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, జిల్లా ఖజానాధికారి ప్రసాద్‌బాబు, జిల్లా క్రీడాధికారి జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

★ సైక్లింగ్‌లో మరింత మెరుగ్గా రాణించి.. జిల్లాలో కొత్త సైక్లింగ్ ట్రాక్‌లను కనిపెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సైక్లింగ్ బ్రాండ్ అంబాసిడర్ పెట్టెలి విజయ్ గత ఏడాది అరకు చలి ఉత్సవంలో భాగంగా నిర్వహించిన 36 కిలోమీటర్ల సైక్లింగ్ రేసులో రెండో స్థానంలో నిలిచారు. ఈయనను మరింత ప్రోత్సహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా నూతనంగా మౌంటెన్ ట్రయల్ వాహనాన్ని అందించారు. ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీపూజ, డీఆర్‌ఓ అంబేద్కర్, ఆర్డీఓ లోకేశ్వరరావు, విజయ్ తండ్రి లైబన్, పర్వతారోహకుడు తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయ్‌కు మౌంటెన్ ట్రయల్ అందించిన కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో ఐటీడీఏ పీఓ శ్రీపూజ, డీఆర్‌ఓ అంబేద్కర్, ఆర్డీఓ లోకేశ్వరరావు తదితరులు

జడ్పీ బడ్జెట్ అంచనాలకు ఆమోదం

వాడీవేడిగా జడ్పీ స్థాయీ సమావేశాలు

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, చిత్రంలో డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్, హాజరైన జడ్పీటీసీ సభ్యులు, జిల్లా అధికారులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా పరిషత్ నూతన ఆర్థిక సంవత్సర (2026-27) బడ్జెట్ అంచనా ప్రతిపాదనలకు జడ్పీ స్థాయీ కమిటీ సమావేశం ఆమోదం తెలిపింది. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన 1 నుంచి 7 వరకు స్థాయీ కమిటీ సమావేశాలు జరిగాయి. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు, జడ్పీటీసీలు సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రాబడి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులను దృష్టిలో ఉంచుకొని రూ. 1631.96 కోట్లతో బడ్జెట్ అంచనాలు రూపొందించారు. అలాగే రూ. 1612.96 కోట్లు ఖర్చు అవుతుందని లెక్క కట్టారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 1626 కోట్లు వస్తుందని అంచనా వేసి, రూ. 1601.54 కోట్లు ఖర్చు చూపారు.

★ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల తీరు, వైద్య సేవలపై జడ్పీటీసీ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో మందులు, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇటీవల ఎంపీ నిధుల నుంచి కొనుగోలు చేసిన అంబులెన్సుల ప్రారంభోత్సవానికి ఆహ్వానం పంపకపోవడంపై జడ్పీ ఛైర్‌పర్సన్ మండిపడ్డారు. ప్రొటోకాల్ ఎందుకు పాటించలేదని అధికారులను నిలదీశారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, జడ్పీ డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతల్లో స్వల్పమార్పులు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో చలి తీవ్రత కొనసాగుతున్నప్పటికీ.. ఉష్ణోగ్రతల్లో స్వల్పమార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం ఉదయం ముంచంగిపుట్టులో 7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదుకాగా.. అరకులోయలో 8.2, పెదబయలులో 8.4, చింతపల్లిలో 8.5, పాడేరులో 9.2, హుకుంపేట 10.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు.

ఆన్‌లైన్‌లో పుస్తక భాండాగారం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులకు అన్ని విధాలా ప్రయోజనం చేకూరేలా అవసరమైన పుస్తకాలు ఆన్‌లైన్‌లో ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా(ఎన్ఎల్‌డీఐ)ని అందుబాటులోకి తెచ్చింది. టెక్నాలజీ, సైన్స్, సోషల్ సైన్స్, లా, మెడికల్ ఇలా ఒక టేమిటి.. ప్రైమరీ నుంచి పీజీ వరకు అన్ని విభాగాలకు సంబంధించిన పుస్తకాలు అన్ని భాషల్లో ఇందులో పొందుపరిచారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నవారికి సిలబస్ ప్రకారం అభ్యసన సామగ్రి అందుబాటులో ఉంచారు. మన వివరాలను నమోదు చేసుకుని.. ఎప్పుడైనా, ఎక్కడైనా వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా దీనిని వినియోగించుకోవచ్చు.

★ గూగుల్‌లో వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి మనకు ఏ అంశం కావాలో ఎంచుకుని చదువుకోవచ్చు. సంబంధిత వీడియోలు వీక్షించవచ్చు. అవసరమైన వాటిని డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంది. ఉచితంగా పొందడానికి ప్లేస్టోర్ నుంచి ఎన్‌డీఎల్ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని స్మార్ట్ ఫోన్, డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్‌ల్లో వినియోగించుకోవచ్చు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. గంజాయి స్మగ్లర్

పోలీసుల అదుపులో 8 మంది సభ్యుల ముఠా

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశాలో కొనుగోలు చేసి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల మీదుగా తమిళనాడుకు తరలిస్తున్న 74 కేజీల గంజాయిని నాతవరం పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోదుగులకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గాదె రేణుకతో సహా 8 మంది ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఒక కారు, రెండు స్కూటర్లు, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.33.1 లక్షలు ఉంటుందని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు.

★ నర్సీపట్నం - తుని రహదారిలో శృంగవరం అటవీ ప్రాంతంలో నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, నాతవరం ఎస్సై తారకేశ్వరరావు సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా కారులో గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. పాడేరు మండలం దబ్బాపుట్టు గ్రామానికి చెందిన అండెంగుల రవికుమార్, చింతపల్లి మండలం చెర్లోపల్లికి చెందిన ఒకదండం లలితకుమారి, గూడెంకొత్తవీధి మండలం పెదవలసకు చెందిన పొన్నగంటి మణికుమారి ఒడిశాలోని బలమెలలో 74 కేజీల గంజాయి కొనుగోలు చేశారు. విజయనగరం జిల్లాకు చెందిన రేణుక, తమిళనాడులోని తంజావూరు జిల్లా కారిపాడు ప్రాంతానికి చెందిన సూర్యకాళిదాస్‌కు మధ్యవర్తుల ద్వారా గంజాయి విక్రయించారు.

గంజాయితో పోలీసులకు పట్టుబడిన నిందితులు

★ రేణుక బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసేది. గతంలో ఆమెపై కేసు నమోదు కావడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. సూర్యకాళిదాస్‌తో కలిసి ఏడాదిగా నర్సీపట్నంలో నివాసం ఉంటున్నారామె. ఏజెన్సీలో కొనుగోలు చేసిన గంజాయిని కర్ణాటక, తమిళనాడుతోపాటు శ్రీలంకకు తరలిస్తుంటారు. చిన్నచిన్న పొట్లాలుగా విక్రయించడం ద్వారా కేజీకి రూ.25 వేల వరకు సంపాదిస్తున్నారు.

★ కారు డ్రైవర్లుగా తమిళనాడులోని రామనాథపురం జిల్లా అరుముతి మంగళానికి చెందిన మదన్‌కుమార్ అంటోనిస్వామి, తంజావూరు జిల్లా నయనకులం గ్రామానికి చెందిన నాదముత్తు, మధ్యవర్తిగా వ్యవహరించిన రావికమతం మండలం కొత్తకోటకు చెందిన అడ్డూరి ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

★ రేణుకపై సాలూరు, పాయకరావుపేట, బెంగళూరులోని జేసీ నగర్ పోలీసు స్టేషన్లలో నాలుగు కేసులు, కాళిదాసుపై చెన్నైలో ఒక కేసు, అడ్డూరి ప్రసాద్‌పై నక్కపల్లిలో రెండు కేసులు ఉన్నాయి.

తెలుగు మహాసభలకు ఆహ్వానం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 5 వరకు గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నాయి. ఈ సభలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ సభాపతి అయ్యన్నపాత్రుడిని పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ శుక్రవారం కలిసి ఆహ్వానించారు. తెలుగువారి అనురాగ సంగమం నినాదంతో నిర్వహించే ఈ సభ ప్రధాన వేదిక నందమూరి తారకరామారావు పేరిట, శ్రీనాథ కవి, జాషువా, ఘంటసాల పేర్లతో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మూడు రోజులపాటు అవధానాలు, సాహిత్య సదస్సులు, కళలు, నాటక ప్రదర్శనలు తెలుగు భాష వైభవాన్ని చాటేలా జరుగుతాయన్నారు. పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీనివాసచౌదరి, సలహాదారు వాసు పాల్గొన్నారు.

నిర్వాసితులకు నోటీసులు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరులో జాతీయ రహదారి నిర్వాసితులకు హైవే అథారిటీ అధికారులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. జాతీయ రహదారి నిర్మాణంతో ఇళ్లు, దుకాణాలు నష్టపోతున్నవారికి గతంలో పరిహారం చెల్లించారు. తాజాగా పది రోజుల్లో దుకాణాలు, ఇళ్లు ఖాళీ చేయాలని.. పాతబస్టాండు ఆవరణ నుంచి పి.గొందూరు వరకు దుకాణదారులు, నివాసదారులకు నోటీసులు ఇచ్చారు.

కాఫీ ధరల పెంపు

చింతపల్లి: అంతర్జాతీయ మార్కెట్‌లో కాఫీ ధరలు తాజాగా మరింత పెరిగాయి. అరబికా పార్చిమెంటు కేజీ ధర రూ. 510 నుంచి రూ. 520, చెర్రీ కేజీ రూ. 260 నుంచి రూ. 300 వరకూ పెరిగినట్లు కేంద్ర కాఫీ బోర్డు విస్తరణ విభాగం సీనియర్ లైజన్ అధికారి రమేష్ తెలిపారు.

(c) eenadu

అడ్డదిడ్డంగా వాహనాల నిలిపివేత

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలో రహదారిపై అడ్డదిడ్డంగా వాహనాలను నిలుపుతుండటంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. సమస్యను పరిష్కరించాల్సిన సంబంధిత అధికారులు ఇదంతా 'మామూలు' అన్నట్లు చూసీచూడనట్లుగా వదిలేస్తున్నారు. పర్యాటక సీజన్ కావడంతో మారేడుమిల్లి పరిసర ప్రాంతాల్లోని సందర్శనీయ ప్రాంతాలకు వాహనాల్లో వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. వీరంతా కార్లు, జీపులు, బస్సులు, బైక్‌లను రోడ్లపై దుకాణాల ఎదుట ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. ప్రధాన కూడలిలో ట్రాఫిక్ స్తంభిస్తుండటంతో అత్యవసర సమయాల్లో రోగులను ఆసుపత్రులకు తరలించే అంబులెన్సులు ఆగిపోతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

మారేడుమిల్లిలో ఇష్టానుసారంగా నిలిపిన వాహనాలు

తెప్పోత్సవానికి రేవులో శుభ్రతా చర్యలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు శ్రీరామగిరి ముస్తాబవుతోంది. ఆలయం, మెట్లు, కల్యాణ మండపాలకు కమిటీ ఛైర్మన్ సుదర్శన్‌రావు రంగులు వేయించి విద్యుద్దీపాలు ఏర్పాటు చేయించారు. గోదావరి రేవులో శ్రీరామగిరి సర్పంచి సంతోశ్‌కుమార్ శుక్రవారం పిచ్చి మొక్కలను, మెట్లపై ఒండ్రు మట్టిని తొలగించి శుభ్రం చేయించారు. ఈ నెల 29న గోదావరిలో తెప్పోత్సవం జరగనుంది. రేవులో ఎక్కడ ప్రారంభించి, ఎక్కడ వరకు వెళ్లాలని పరిశీలించారు.

గోదావరి రేవు శుభ్రం చేస్తున్న కూలీలు

పరుగులు రాబట్టి.. పైచేయి సాధించే...!

ఉత్సాహంగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025'

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' టోర్నీలో శుక్రవారం వివిధ జట్ల క్రీడాకారులు బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించారు. 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా గాయత్రి విద్యాపరిషత్ జట్టు బౌలరు కె.ప్రణవ్ (5 వికెట్లు) ఎంపికయ్యాడు.

పరుగు కోసం ప్రయత్నం

▶ **గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ పీజీ కోర్సెస్-అటనామస్ (ఎంవీపీకాలనీ) 'వర్సెస్' అలెయన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ :** తొలుత గాయత్రి విద్యాపరిషత్ జట్టు 10 ఓవర్లలో 79 పరుగులకు ఆలౌటైంది. జట్టులో ఎస్.శివచైతన్య 35 పరుగులు చేశాడు. అలెయన్స్ కాలేజ్ జట్టు బౌలర్లు పి.కార్తికేయ 4, హర్షిత్ 2 వికెట్లు తీశారు. తర్వాత అలెయన్స్ కాలేజ్ జట్టు 8.2 ఓవర్లలో 47 పరుగులకే అన్ని వికెట్లు కోల్పోయింది. జట్టులో తరుణ్ 8 పరుగులు చేశాడు. గాయత్రి విద్యా పరిషత్ జట్టు బౌలర్లు కె.ప్రణవ్ 5, టి.జతిన్ 3 వికెట్లు తీశారు.

గెలుపొందిన గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ పీజీ కోర్సెస్ జట్టు

నేడు జరిగే మ్యాచ్‌లు

★ **ఉదయం 8 గంటలకు :** సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ × గీతం యూనివర్సిటీ జట్టు. ★ **10 గంటలకు :** గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (రుషికొండ) × విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ). ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఎన్ఎస్ఆర్ఐటీ కాలేజ్(శొంఠ్యాం) × ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (పెందుర్తి).

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

కె.ప్రణవ్ (5 వికెట్లు)

▶ **డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ 'వర్సెస్' అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ :** మొదట డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 73 పరుగులు చేసింది. జట్టులో పి.సంజయ్ 20, ఎస్.సాయిగణేష్ 14 పరుగులు చేశారు. అవంతి ఇంజినీరింగ్ జట్టు బౌలర్లు జగదీష్, హరీష్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం అవంతి ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 55 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో పి.మధు 13, ఆర్.హరీష్ 10 పరుగులు చేశారు. బుల్లయ్య జట్టు బౌలర్లు రాజు, కార్తీక్ చెరో 2 వికెట్లు తీశారు.

విజయం సాధించిన డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు

సత్తా చాటిన మిసెస్ ఏవీఎన్ డిగ్రీ కళాశాల జట్టు

▶ **మిసెస్ ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ 'వర్సెస్' ఉషోదయ డిగ్రీ కాలేజ్ (చోడవరం) :** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. జట్టులో ఎండీ ఉమర్ 38, బి.సింహాద్రి 27 పరుగులు చేశారు. ఉషోదయ జట్టు బౌలర్ సునీల్ ఓ వికెటు తీశాడు. తర్వాత ఉషోదయ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 60 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో గణేష్, సునీల్ చెరో 10 పరుగులు చేశారు. ఏవీఎన్ జట్టు బౌలర్లు కల్యాణ్, వినోద్ చెరో 2 వికెట్లు తీశారు.

28న జరిగే మ్యాచ్‌లు

★ **ఉదయం 8 గంటలకు :** ఆంధ్ర మెడికల్ కాలేజ్ × డాక్టర్ వీఎస్.కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్. ★ **10 గంటలకు :** రఘు ఇంజినీరింగ్ కాలేజ్ × డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ డిగ్రీ అండ్ పీజీ. ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఆదిత్య డిగ్రీ కాలేజ్ (గాజువాక) × అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

నూతన కార్మిక చట్టాలు రద్దుచేయాలి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: విశాఖలో వచ్చేనెల 4న నిర్వహించనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలకు కార్మికులు తరలిరావాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేంద్ర, సీఐటీయూ జిల్లా నాయకులు పోతురాజు కోరారు. మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అరకులోయ ప్రధాన రహదారిపై శుక్రవారం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. సురేంద్ర మాట్లాడుతూ.. నూతన కార్మిక చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు భగత్‌రాం, రామారావు, జగన్నాథం పాల్గొన్నారు.

ద్విచక్రవాహన ర్యాలీలో సీఐటీయూ, గిరిజన సంఘం నాయకులు

దాబుగుడ రోడ్డుకు మోక్షం కల్పించండి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: నిధులు మంజూరై పదిహేళ్లైనా నిర్మాణానికి నోచుకోని మాడల పంచాయతీ దాబుగుడ (ఆంధ్ర, ఒడిశా) రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని స్థానిక గిరిజనులు, గిరిజన సంఘం నాయకులు కోరుతున్నారు. గతంలో గిరిజనుల పోరాటంతో అప్పటి ప్రభుత్వం లోతేరు ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కమలతోట వరకు 17 కిలోమీటర్ల రోడ్డు మంజూరు చేసిందని గిరిజన సంఘం నాయకులు కమిడి రమేష్ గుర్తుచేశారు. గుత్తేదారు నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రభుత్వాలు మారడంతో మధ్యలోనే పనులు నిలిచిపోయాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవ చూపి ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు.

గిరిజన సంఘం నాయకులు, గిరిజనుల నిరసన

ఎరువులు అరకొర

రబీ సాగుకు ఆదిలోనే కష్టాలు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

రబీ ప్రారంభ దశలోనే జిల్లాలో ఎరువుల కొరత కనిపిస్తోంది. అవసరం ఎంత ఉన్నా తక్కువే అందిస్తున్నారు. దీంతో అన్నదాతలు ప్రైవేటు దుకాణాలను ఆశ్రయించాల్సి వస్తోంది. డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని.. దుకాణ యజమానులు రేట్లు అమాంతం పెంచేస్తున్నారు.

రాంబిల్లి మండలం కొప్పుగొండుపాలెంలో ఎరువుల కోసం వచ్చిన రైతులు

జిల్లాలో రబీ సాగు తక్కువే. దేవరపల్లి, రాంబిల్లి, మునగపాక, ఎలమంచిలి, బోదవరం, మాడుగుల, అచ్యుతాపురం వంటి మండలాల్లో సాగుచేస్తారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఇటీవల రాంబిల్లిలోని మురకాడ రైతు సేవా కేంద్రానికి కేవలం 24 టన్నుల యూరియా వచ్చింది. అది రెండు రోజుల్లో రైతులు తీసుకెళ్లిపోయారు. కానీ.. మళ్లీ నిల్వలు రాలేదు. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లోని రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. దేవరపల్లి మండలంలోని డీటీటీ పరిసరాల్లో సాంకేతిక లోపం కారణంగా.. విక్రయాల్లో జాప్యం జరుగుతోంది.

జిల్లాలో రబీ విస్తీర్ణం	2500 హెక్టార్లు
ఎరువు అవసరం	1,944 మెట్రిక్ టన్నులు
సరఫరా అయింది	1,711 మెట్రిక్ టన్నులు

ఒక్కొక్కరికీ ఒక్కో బస్తానే..: రైతు సేవా కేంద్రాల్లో రబీ పంటకు తొలివిడతగా ఒక్కో రైతుకు ఒక్కో బస్తానే ఇస్తున్నారు. కొన్నిచోట్ల నిల్వలు అయిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రాంబిల్లి, దేవరపల్లి, కొంకోట మండలాల్లో పాస్‌పుస్తకం ఎవరి పేరుపై ఉంటే వాళ్లే రావాలంటూ నిబంధనలు పెడుతున్నారు. దీంతో కౌలుదారులు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మునగపాక, అచ్యుతాపురంలోని కొన్ని రైతు సేవా కేంద్రాలకు ఇంకా సరఫరా కాలేదు. దీంతో సాగుదారులు డీలర్లను ఆశ్రయించాల్సి వస్తోంది.

ఆరు కట్టలే ఇచ్చారు..: ఖరీఫ్‌లో వరదలకు పంట నీటమునిగిపోయింది. రబీలోనైనా కలిసొస్తుందని తొమ్మిది ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాను. ప్రస్తుతం 9 ఎరువుల కట్టలు అవసరముంది. కానీ.. ఆరు కట్టలే అధికారులు ఇచ్చారు. మిగతా మూడింటి సంగతి అడిగితే.. అందరికీ సర్దుబాటు అంటున్నారు. మూడు కట్టలు ప్రైవేటుగా కొనుగోలు చేస్తే.. కట్ట రూ. 450 వరకు తీసుకుంటున్నారు.
– మంత్రిని తాతారావు, వై.లోవ, రాంబిల్లి మండలం

ఇబ్బందులుంటే ఫిర్యాదు చేయండి: జిల్లాలో కావల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి. కొన్నిచోట్ల గడ్డిని పెంచేందుకు వినియోగిస్తున్నారని తక్కువగా ఇస్తున్నాం. ఎవరికి కావాలన్నా.. సంబంధిత రైతు సేవా కేంద్రాలను సంప్రదించవచ్చు. ఎరువుల విక్రయాల్లో డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయి.
– ఆశాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి

సాష్టాంగ నమస్కారాలతో యాత్ర

ఎటపాక, న్యూస్‌టుడే: గంగోత్రి నుంచి రామేశ్వరంలో గంగాజలాన్ని కలిపేందుకు బిహార్‌కు చెందిన చరణ్‌దాస్ సాష్టాంగ నమస్కారాలు చేస్తూ యాత్ర చేపట్టారు. ఎటపాక మండలం లక్ష్మీపురం చేరుకున్న ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. బిహార్‌లో బంకా జిల్లా బెల్హార్ స్వగ్రామం. కుమారుడు ప్రభాత్ రంజన్‌తో కలిసి 2023 జూన్ 6న యాత్ర శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.

స్థానికులతో ఉపేంద్ర దాస్

పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

అడ్డతీగల, న్యూస్‌టుడే: అడ్డతీగల మండలం వేటమామిడి మండల పరిషత్ పాఠశాలలో పారాలీగల్ వాలంటీరు బాబూరావు శుక్రవారం విద్యార్థులకు విద్యా హక్కులపై అవగాహన కల్పించారు. 'ప్రొటెక్ట్ టుడే సెక్యూర్ టుమారో' కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

'బస్తీ'లో నిధులు దుర్వినియోగం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: బస్తీ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై అధికారులు తక్షణ విచారణ చేపట్టాలని ఎంపీపీ మాజీ సభ్యులు బురిడి దశరథ్, సీపీఎం మండల కార్యదర్శి రామారావు అన్నారు. అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బస్తీ సర్పంచి 15వ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగం చేశారన్నారు. కిల్లో అర్జున్, సమర్ది డొంబు, వంతల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంపై హర్షం

పెదబయలు (గ్రామీణం), న్యూస్‌టుడే: జెండ్రయిపుట్టు గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టరు దినేష్‌కుమార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రోడ్డు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లమని, వర్షాలకు ప్రమాదకరంగా గెడ్డ దాటాల్సి వచ్చేదన్నారు. వార్డు సభ్యుడు పి.రాజారావు, కె బలరాజు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం

పెదభీంపల్లి పునరావాస కాలనీ-1 పోలీసు స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎస్పీ సాయిప్రశాంత్

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ మోసాలపై గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ వారికి అవగాహన కల్పించాలని డీఎస్పీ సాయిప్రశాంత్ సూచించారు. పెదభీంపల్లి పునరావాస కాలనీ-1లోని పోలీసు స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. స్టేషన్‌లో రికార్డులను తనిఖీచేసి ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలపై ఆరా తీశారు. మహిళా సంబంధ సమస్యలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సీఐ సన్యాసినాయుడు, ఎస్సై షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సైబర్ నేర నియంత్రణ విభాగం సీఐ వెంకటరమణ, వేదికపై సీఐ శ్రీనివాసరావు

ఓటీపీలు ఇతరులకు చెప్పొద్దు

కొయ్యూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేర నియంత్రణ విభాగం సీఐ వెంకటరమణ అన్నారు. స్థానిక కస్తూర్బా పాఠశాల, కాకరపాడులోని గిరిజన సంక్షేమ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. బ్యాంకుల ఖాతాల వివరాలు, ఓటీపీలు ఎవరికి చెప్పొద్దన్నారు. గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైల బాధ్యతల స్వీకరణ

కొయ్యూరు, న్యూస్‌టుడే: మంప ఎస్సైగా సీదరి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పనిచేసిన శంకర్రావు అనంతగిరికి బదిలీ అయ్యారు. కొయ్యూరు సీఐ శ్రీనివాసరావును నూతన ఎస్సై మర్యాదపూర్వకంగా కలిశారు.

శ్రీనివాస్

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదబయలు ఎస్సైగా టి. వెంకటేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పనిచేసిన కె రమణను అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో విశాఖ డీఐజీ రేంజ్ కార్యాలయంలో పనిచేస్తున్న వెంకటేష్‌ను నియమించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

వెంకటేష్

చింతపల్లి/గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా జి.వీరబాబు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన వెంకటేశ్వరరావుకు శ్రీకాకుళం జిల్లా బదిలీ అయ్యింది. అన్నవరం ఎస్సైగా పనిచేసిన వీరబాబును చింతపల్లిలో నియమించారు. అన్నవరం ఎస్సైగా నియమితులైన సాయిరాంను కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కూటమి నాయకులు గంగరాజు, వరహాలు, శ్రీను, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

వీరబాబు

అసత్య ఆరోపణలు మానుకోండి

వరరామచంద్రాపురం, ఎటపాక, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవిపై వైకాపా నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని తెదేపా నాయకులు హితవు పలికారు.

వరరామచంద్రాపురం మండలం రేఖపల్లిలో రంపచోడవరం మార్కెట్ కమిటీ సభ్యుడు రామారావు, ఎటపాకలో తెదేపా మండల అధ్యక్షుడు పుల్లయ్య తదితరులు స్థానిక నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. నాయకులు నరేశ్, రామారావు, రంగారెడ్డి, చంద్రయ్య, సిద్ధు, చంద్రశేఖర్, వెంకన్న మంగేశ్వరావు, శ్రీనివాస్, చందు, రాజేష్, మల్లేశ్వరరావు, సాయి, రఘు, దేవి పాల్గొన్నారు.

ఎటపాకలో మాట్లాడుతున్న తెదేపా మండల అధ్యక్షుడు పుల్లయ్య

చిన్నారి గొంతులో ఇరుక్కున్న ప్లాస్టిక్ వస్తువు

కాపాడిన జీజీహెచ్ వైద్యులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: చిన్న ప్లాస్టిక్ డబ్బా మింగిన ఎనిమిది నెలల చిన్నారిని కాకినాడ జీజీహెచ్ వైద్యులు సకాలంలో స్పందించి కాపాడారు. మూడు రోజుల కింద అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం దామనపల్లికి చెందిన పండా విజయదుర్గ అనారోగ్యంతో తీసుకునేందుకు జీజీహెచ్‌లోని న్యూరోమెడిసిన్ విభాగంలో చేరారు. ఈమెకు 8 నెలల పాప ఉంది. తల్లిదండ్రులు బిడ్డను వార్డులోనే ఉంచి శుక్రవారం వైద్యుని వద్దకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఆడుకుంటూ అక్కడ ఉన్న మెంతోప్లస్ బామ్ డబ్బా మింగింది. పక్కనే ఇతర రోగులు గమనించి వెంటనే అత్యవసర విభాగానికి తీసుకెళ్లారు. పాప నోటి నుంచి రక్తం కారుతూ అపస్మారక స్థితిలోకి చేరడంతో అక్కడ విధుల్లో ఉన్న సీఎంవో డాక్టర్ సుష్మ తక్షణమే స్పందించి డా.సత్యవాణి, డా.మాణిక్యం, డా.కాంతిమా సాయంతో పాప గొంతులో అడ్డుపడిన డబ్బాను పట్టకర్ర లాంటి పరికరాన్ని వినియోగించి చాకచక్యంగా బయటకు తీసి, ప్రాణాపాయస్థితి నుంచి కాపడారు. అనంతరం మెరుగైన చికిత్సనిమిత్తం పీఐసీయూకి తరలించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యం నిలకడగా ఉందని చిన్నపిల్లల వైద్యనిపుణుడు డా.వెంకటేశ్వర్లు తెలిపారు. చిన్నారిని కాపాడిన వైద్యబృందాన్ని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి అభినందించారు.

పాప గొంతులో నుంచి తీసిన ప్లాస్టిక్ డబ్బా

మహిళ అరెస్టుతో ఉద్రిక్తత

ఎక్సైజ్ స్టేషన్ ఎదుట బొడ్డుగూడెం గ్రామస్థుల ఆందోళన

చింతూరు, న్యూస్‌టుడే: ఖాళీ సీసాలతో ఇంటికొస్తున్న మహిళతోపాటు మరో ఇద్దరిని ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. బొడ్డుగూడెం గ్రామస్థులు శుక్రవారం రాత్రి ఎక్సైజ్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. బొడ్డుగూడెంకు చెందిన మండలకం రమణమ్మ ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో దహన సంస్కారాలకు వెళ్లి ఖాళీ సీసాలతో వస్తుండగా ఎక్సైజ్ అధికారుల బృందం ఆమెను అడ్డగించింది. దహన సంస్కారాలు జరిగిన ప్రాంతానికి తీసుకెళ్లి ఖాళీ సీసాల్లో నాటు సారా నింపి తనతోపాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారని రమణమ్మ చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి తమ వారికి సమాచారం ఇవ్వకుండా ఎక్సైజ్ స్టేషన్‌లో ఉంచారని పేర్కొన్నారు. గ్రామస్థులు స్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. మహిళపై ఎక్సైజ్ అధికారులు దౌర్జన్యానికి పాల్పడ్డారని పేర్కొంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

ఘనంగా మన్మోహన్‌సింగ్ వర్ధంతి

అడ్డతీగల, న్యూస్‌టుడే: అడ్డతీగల గాంధీబొమ్మ సెంటర్‌లో రాష్ట్ర పీసీసీ కార్యదర్శి దంగేటి సత్తిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అర్ధ చంద్రుడు వీధి దీపమై ప్రకాశం

వెన్నెల రాజు వీధి దీపంలా ప్రకాశించిన ఘటన జాతీయ రహదారిపై గంగవరం వద్ద శుక్రవారం రాత్రి కనిపించింది. వీధి దీపాలు వెలగక చీకట్లు అలముకున్న రహదారిపై అర్ధ చంద్రాకారంలో దీపంలా కనిపించడాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకించారు.
– న్యూస్‌టుడే, గంగవరం

క్రీస్తు బోధనలు అనుసరణీయం

అడ్డతీగల, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికీ అనుసరణీయమని శారా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, పాస్టర్ పెదబాబు అన్నారు. అడ్డతీగల మండలం భీముడు పాకలు గ్రామంలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, వితంతువులకు, నిరాదరణకు గురైన వారికి, మతిస్థిమితం లేని వారికి అనాథలకు సేవలు అందిస్తాన్నారు. చుట్టుపక్కల పలు గ్రామాల నుంచి సుమారు 700 మంది విశ్వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొండపల్లిలో ఇల్లు దగ్ధం

చింతూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొండపల్లిలో తాటాకు ఇల్లు దగ్ధమైన ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులతో వంజం భద్రయ్య పొలం పనులకు వెళ్లిన సమయంలో మంటలు అంటుకుని ఇల్లు కాలిపోయింది.

చేపల వేటకెళ్లి యువకుడి మృతి

దేవీపట్నం, కొత్తపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం నంద్యాల జిల్లా ఆత్మకూరు వెళ్లిన గిరిజన యువకుడు సోమశిల జలాశయంలో చేపల వేట సాగిస్తూ ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవీపట్నం మండలం పెదభీంపల్లి ఆర్‌అండ్‌ఆర్ పునరావాస కాలనీ-3 (తెలిపేరు)కి చెందిన **ఆనంద్‌రెడ్డి** నెల రోజులు కిందట ఓ వ్యక్తి ద్వారా నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలంలోని సోమశిల జలాశయంలో చేపలు పట్టేందుకు వెళ్లాడు. నదిలో గురువారం వల లాగుతున్న క్రమంలో జారిపడటంతో ఆనంద్ రెడ్డి మృతి చెందాడు. అతడి భార్య, నాలుగు నెలలు బాబు ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు నేపథ్యంలో దేవీపట్నం మండలంలోని గిరిజన నిర్వాసితులకు పోతవరం నుంచి ఫజుల్లాబాద్ వరకు ప్రభుత్వం పునరావాసం కల్పించింది. స్థానికంగా ఉపాధి లేక వలసలు వెళ్లాల్సి వస్తోందని, అధికారులు తమకు ఇక్కడే ఉపాధి చూపాలని నిర్వాసితులు కోరుతున్నారు.

చికిత్సపొందుతూ ఒకరు..

కాకినాడ, రాజవొమ్మంగి న్యూస్‌టుడే: రాజవొమ్మంగి మండలం దూసర్లపాముకు చెందిన ఎం. సూరిబాబు(47) రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో ఈ నెల 12న కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు. అతను చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

సీలేరు, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలు ముగించుకుని ద్విచక్రవాహనంపై వెళ్తున్న వారిని బొలెరో వాహనం ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. సీలేరు ఎస్సై యాసీన్ తెలిపిన వివరాల ప్రకారం.. దుప్పిలవాడ పంచాయతీ శాండికొరిలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు ధారకొండ పంచాయతీ పట్టమర్రికి చెందిన వంతల రత్తో, అతని చెల్లి సిరిమితోపాటు.. ముంచంగిపుట్టు మండలం పిట్టగెడ్డకు చెందిన జి.అనిత వచ్చారు. సీలేరు సమీపంలోని ఎర్రమట్టి దిబ్బలు వద్దకు వచ్చేసరికి ఒడిశా నుంచి వస్తున్న బొలెరా వాహనం వీరిని బలంగా ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న ముగ్గురు తీవ్రగాయాలపాలై రహదారిపై పడిపోయారు. సమాచారం తెలుసుకున్న ఏపీ జెన్‌కో సీఎస్ఆర్ అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సీలేరు పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. వైద్యాధికారి ఆకాష్, సీలేరు పీహెచ్‌సీ సిబ్బంది క్షతగాత్రులకు వైద్యసేవలు అందించారు. రుత్తో, అనితలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. బొలెరో వాహనంను స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

క్షతగాత్రులను అంబులెన్స్ ఎక్కిస్తున్న సిబ్బంది

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	126	125
లైవ్	153	145
డ్రెస్డ్	222	260
స్కిన్‌లెస్	252	270

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ?: సున్నంపాడు రహదారి పక్కన రెండు చెట్లు ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పుడు కూలుతాయో అన్నట్లు ప్రమాదకరంగా ఉన్నాయి. – కంగల కన్నపుదొర, సున్నంపాడు ✓: ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించేందుకు చర్యలు చేపడతాం. –శ్రీనివాసరావు, ఈఈఆర్టీ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ?: కిలగాడ గ్రామానికి వెళ్లే రహదారి రాళ్లుతేలి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. మెట్లవీధి సమీపంలో రోడ్డు ఛిద్రమైంది. మరమ్మతులు చేయించాలి. – రంజిత్, స్థానికుడు ✓: తారురోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదలైతే పనులు చేపడతాం. – శివశంకర్, సర్పంచి, కిలగాడ

పెదబయలు, న్యూస్‌టుడే: ?: పెదబయలు మండలం గంపరాయిలో రైతు సేవా కేంద్రం నిర్మాణం సుమారు ఏడేళ్లుగా అసంపూర్తిగా ఉంది. ఈ పనులు పూర్తిచేయాలి. – రాజుబాబు, రైతు ✓: ఈ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం. నిధులు మంజూరైతే యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం – శ్యాంసుందర్‌రావు, ఎంపీడీవో, పెదబయలు

'క'న్నీటి' కష్టాలు

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

గిరిజన ప్రాంతంలో కాలంతో సంబంధం లేకుండా తాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనిమిది దశాబ్దాలవుతున్నా రక్షిత నీటి సదుపాయానికి నోచుకోని గ్రామాలు మన్యంలో ఉన్నాయి. ప్రభుత్వాలు జల జీవన్ మిషన్ కింద రూ.కోట్లది నిధులు వెచ్చిస్తున్నా.. గిరిజన ప్రాంతాలకు పూర్తిస్థాయిలో తాగునీటిని అందించడంలో విఫలమవుతున్నాయి. కొన్నిచోట్ల కిలోమీటర్ల దూరంలోని ఊట గెడ్డలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. పెదబయలు మండలం అరడకోట పంచాయతీ

పందిగుంటలో నిరుపయోగంగా ట్యాంకు

ఈ నీరే ఆధారం

పందిగుంట గ్రామంలో సుమారు 17 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ కింద రూ.7 లక్షలతో తాగునీటి పథకం మంజూరు చేసింది. గుత్తేదారు గ్రామ సమీపంలో ట్యాంకు ఏర్పాటు చేశారు. సంవత్సరం అవుతున్నా ఇప్పటివరకు పైపులు బిగించకుండా వదిలేశారు. గతంలో నిర్మించిన తాగునీటి పథకం ట్యాంకు మరమ్మతులకు గురైంది. దాని పైపు ద్వారా వస్తున్న నీటిని పట్టుకుంటున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జల్‌జీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలని గ్రామస్థులు కిల్లో రాంబాబు తదితరులు కోరుతున్నారు. అసంపూర్తి పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మత్స్యలింగం తెలిపారు.

పడవ శిథిలం.. తాడే ఆధారం!

కుమ్మరిపుట్టు వద్ద తాడు ఆధారంగా నడుపుతున్న శిథిలమైన పడవ

మత్స్యగెడ్డపై రాకపోకలు సాగించేందుకు గిరిజనులకు శిథిలమైన పడవలే దిక్కవుతున్నాయి. సుజనకోట పంచాయతీ కుమ్మరిపుట్టు సమీపంలో 14 గ్రామాల గిరిజనులు పడవపై రాకపోకలు సాగిస్తున్నారు. వంతెన నిర్మించకపోవడంతో పడవే ఆధారమైంది. కుమ్మరిపుట్టు వద్ద వినియోగిస్తున్న పడవ శిథిలమై.. అంచులు విరిగిపోయాయి. రంధ్రాలు పడి గెడ్డలో నీరు పడవలోకి చేరుతుండటంతో ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ఒడ్డుకు చేరుతున్నారు. నిర్వాహకులు తాడు ఆధారంగా పడవను నడిపి ప్రజలను ఒడ్డుకు చేరుస్తున్నారు. తాడు తెగితే, పడవ మునిగినా ప్రమాదానికి ఆస్కారం ఉంది. గొందులపుట్టులో 15 ఏళ్ల క్రితం ప్రభుత్వం అందించిన ఇంజిను పడవ నిరుపయోగంగా ఉంది. కొత్త పడవలు ఇవ్వాలని, ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

వార్షికోత్సవానికి సాయిమందిరం ముస్తాబు

మోతుగూడెం, న్యూస్‌టుడే: స్థానిక సద్గురు ప్రసన్న సాయి మందిరం 13వ వార్షికోత్సవం జనవరి 2న జరగనుంది. ఆలయ కమిటీ నిర్వాహకులు మందిరాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఆ రోజున సాయినాథుడు, ఇతర ఉత్సవమూర్తులకు ప్రత్యేక పల్లకీలో ఊరేగింపు, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు జరుగుతాయని పేర్కొన్నారు.

అందేంత ఎత్తులో అపాయం

డమంగి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యుత్తు నియంత్రికతో ప్రమాదం పొంచి ఉంది. చేతికి అందే ఎత్తులో ఇది ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. చిన్నారులు నియంత్రిక చెంతనే ఆడుకుంటున్నారని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దీని చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

అసంపూర్తిగా అంగన్‌వాడీలు

మన్యంలో పలు అంగన్‌వాడీ కేంద్రాలకు వసతులు కరవయ్యాయి. భవనాలు లేక కొన్నిచోట్ల.. ఉన్నవి శిథిలమై మరి కొన్నిచోట్ల కేంద్రాలు పరాయి పంచన నిర్వహిస్తున్నారు. ముంచంగిపుట్టు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 237 అంగన్‌వాడీలు ఉన్నాయి. వాటిలో వంద కు పైగా కేంద్రాలకు భవనాలు లేవు. మరో 48 చోట్ల భవనాలు శిథిలమై ప్రమాదకరంగా ఉన్నాయి. కుమడ, వనబసింగి, తడ్డాపల్లి, రంగబయలు, చంపాపుట్టు, బూసిపుట్టు, సరియాపల్లి, కులబీరు, జర్జుల తదితర గ్రామాల్లో భవనాల నిర్మాణాలు మూడేళ్ల నుంచి అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. వసతులు సమకూరక ఆరేళ్లోపు చిన్నారులకు పోషకాహారం, పూర్వప్రాథమిక విద్య పూర్తిస్థాయిలో అందడం లేదు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలు పూర్తి చేయాలని, శిథిలమైనవాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

అంతర్రాష్ట్ర రహదారి.. ప్రమాదకరంగా మారి!

మన్యం వ్యాప్తంగా ప్రధాన రహదారుల్లో కల్వర్టుల నిర్మాణ లోపంతో ప్రమాదకరంగా మారాయి. మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిలోని కల్వర్టు ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. సున్నంపాడు సమీపంలోని ఈ కల్వర్టు శిథిలస్థితికి చేరింది. రక్షణ గోడ పూర్తిగా శిథిలం కాగా.. పక్కనే ప్రమాదకరంగా గొయ్యి ఉంది. ఈ ప్రాంతం తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు పునర్నిర్మాణం చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు. –మారేడుమిల్లి, న్యూస్‌టుడే

నిర్మాణానికి మూడేళ్లు.. ప్రారంభానికి ఇంకెన్నాళ్లు?

అరకులోయలో హెల్త్ వెల్‌నెస్ కేంద్రం పనులు పూర్తి చేయడానికి అధికారులకు మూడేళ్లు పట్టింది. ఈ భవన నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు వెచ్చించారు. నిర్మాణం పూర్తయ్యి, ఆరు నెలలు గడుస్తోంది. ఇప్పటివరకు భవనం ప్రారంభంపై అధికారులు దృష్టి సారించలేదు. ప్రస్తుతం ఇది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. దీన్ని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. – అరకులోయ, న్యూస్‌టుడే

వామపక్ష నేతలపై కేసులు తగవు

చింతపల్లి, న్యూస్‌టుడే: అణగారినవర్గాలకు మద్దతుగా నిలిచి, వారి హక్కులపై పోరాడే వామపక్ష నాయకులపై ప్రభుత్వాలు అక్రమంగా కేసులు బనాయించడం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. శుక్రవారం ఆ పార్టీ నాయకులు పాంగి ధనుంజై, గడుతూరి సత్యనారాయణలతో కలసి విలేకరులతో మాట్లాడారు. అనకాపల్లి జిల్లా సీపీఎం నేత అప్పలరాజుపై పీడీ చట్టాన్ని ప్రయోగించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. నక్కపల్లిలో నిర్మించతలపెట్టిన బల్క్ డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడటమే అప్పలరాజు చేసిన నేరమా అని ప్రశ్నించారు.

కూనవరం పంచాయతీలో అవినీతిపై ఫిర్యాదు

పాడేరు, న్యూస్‌టుడే: రంపచోడవరం డివిజన్ పరిధిలోని కూనవరం పంచాయతీలో రూ. రెండు కోట్లపైగా నిధుల అవినీతి జరిగిందని, తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అంబేడ్కర్ విజన్ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర కోరారు. కలెక్టర్ దినేష్‌కుమార్‌ను శుక్రవారం కలిసి ఫిర్యాదు చేశారు. గతంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు స్పందన లేదన్నారు.

తెదేపా సమావేశం నేడు

కొయ్యూరు, న్యూస్‌టుడే: సింగవరంలోని జిల్లా పరిషత్ అతిథిగృహ ఆవరణలో శనివారం తెదేపా అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి టి. దొరబాబు తెలిపారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈశ్వరి హాజరవుతారన్నారు. మండల కమిటీ, నేతలు, బూత్ ఇన్‌ఛార్జులు హాజరవ్వాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

గంగవరం: తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేష్ చెప్పారు. గంగవరం, గోకవరం, అడ్డతీగల రహదారుల్లో శుక్రవారం సిబ్బందితో కలిసి హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. అడ్డతీగల వైపు నెమలిచెట్టు కూడలి వద్ద, కొత్త గంగవరం వై కూడలిలో, పోలీస్‌స్టేషన్ వద్ద, పాతగంగవరం శివారులో, పెద్దగార్ల పాడు, నెల్లిపూడి వంతెన తదితర ప్రాంతాల్లో ప్రమాదాలు చోటుచేసుకోకుండా రేడియం స్టిక్కర్లు అతికించిన డ్రములను ఏర్పాటు చేయించారు. హెచ్‌సీలు పుండరీనాథ్, రాంబాబు, సూర్యనారాయణ, సిబ్బంది కొండా, అశోక్ ఉన్నారు.

సేవలు సులువుగా పొందొచ్చు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మనమిత్రతో సేవలు సులువుగా పొందవచ్చని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు అన్నారు. దాకరాయిలో శుక్రవారం మనమిత్ర సేవలపై అవగాహన స్థానికులకు కల్పించారు. ఏఎంసీ ఛైర్మన్ లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో, ఏఎంసీ ఛైర్మన్

రోడ్డు నిర్మాణంలో నాణ్యత తీసికట్టు

ముంచంగిపుట్టు: దోడిపుట్టు పంచాయతీ రామ్‌పుట్టు గ్రామంలో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణంలో నాణ్యత కొరవడిందని గ్రామస్థులు ఆరోపించారు. మట్టితో కూడిన ఇసుక వినియోగిస్తున్నారని, రోడ్డుపై పగుళ్లు ఏర్పడ్డాయని గిరిజన సంఘం మండల కమిటీ నాయకుడు డొంబ్రు అన్నారు. అధికారులు పరిశీలించి సిమెంటు రోడ్డు నిర్మాణాలను నాణ్యతగా చేపట్టాలని రామ్‌పుట్టు, బీడుచంపా గ్రామస్థులు భీమరాజు, భీమేష్, రాజేష్, విష్ణు తదితరులు డిమాండ్ చేశారు.

రామ్‌పుట్టులో నిర్మించిన సిమెంటురోడ్డును చూపిస్తున్న గ్రామస్థులు

పోటెత్తిన పర్యాటకులు

గుడిస కొండపై వాహనాలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లికి పర్యాటకులు పోటెత్తారు. జలతరంగిణి, అమృతధార, దుంపవలస, వలస జలపాతాలు కోలాహలంగా కనిపించాయి ప్రసిద్ధి చెందిన 'గుడిస', చావడికోట కొండలు సందర్శకులతో కిటకిటలాడాయి. గుడిస కొండ వాహనాలతో జాతరను తలపించింది. ఫలితంగా మారేడుమిల్లి ప్రాంతంలోని కాటేజీలు, రిసార్టులు, అతిథిగృహాలు పూర్తిగా నిండిపోవడంతో వసతి సదుపాయాలు దొరక్క పర్యాటకులు ఇబ్బందులు పడ్డారు.

దేవీపట్నం, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండుగ నేపథ్యంలో పాపికొండల విహారయాత్రకు రద్దీ కొనసాగుతోంది. గండిపోశమ్మ అమ్మవారి ఆలయం నుంచి శుక్రవారం 14 బోట్లలో 989 మంది పాపికొండల అందాలను తిలకించడానికి వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు. శని, ఆదివారాల్లో సైతం విహారయాత్రకు అధిక సంఖ్యలో బోట్లు వెళ్లనున్నాయని నిర్వాహకులు చెబుతున్నారు.

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో రద్దీ కొనసాగుతోంది. ఆంధ్రా, ఒడిశా సరిహద్దులోని డుడుమ జలపాతానికి శుక్రవారం పర్యాటకులు పోటెత్తారు. దాదాపు 280 వాహనాల్లో సందర్శకులు ఇక్కడకు వచ్చారు. పార్కింగ్ ప్రదేశమంతా వాహనాలతో నిండిపోయింది. నూతన సంవత్సరం వరకు ఈ రద్దీ కొనసాగుతుందని స్థానికులు తెలిపారు.


డుడుమ జలపాతం వద్ద..

పోశమ్మగండి నుంచి విహారయాత్రకు వెళ్తున్న బోట్లు

కొత్తపల్లి జలపాతం బయట రద్దీ

కొత్తపల్లి కళకళ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతం శుక్రవారం పర్యాటకులతో కళకళలాడింది. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఇక్కడకు వచ్చారు. జలపాతం పరిసర ప్రాంతాలు కిక్కిరిశాయి. ఇక్కడి అందాలు చూసి మంత్రముగ్ధులయ్యారు.

అర్హుల జాబితా విడుదల

కూనవరం, న్యూస్‌టుడే: పోలవరం ముంపు గ్రామాల్లో నిర్వాసితుల వ్యక్తిగత పరిహారాలకు అర్హుల జాబితాలను తహసీల్దార్ ధర్మేంద్ర శుక్రవారం విడుదల చేశారు. మండలంలోని తొమ్మిది గ్రామాల జాబితాలను ఆయా పంచాయతీలకు అందజేశారు. కూనవరంలో 885, టేకులబోరులో 764, టేకుబాకలో 164, శబరికొత్తగూడెంలో 318, పంద్రాజుపల్లిలో 253, కోంద్రాజుపేటలో 173, వాల్ఫర్డ్‌పేటలో 53, కూళ్లపాడులో 154 మంది అర్హుల జాబితాలో ఉన్నారు. జాబితాలో పేర్లు లేని వారు రెవెన్యూ, పంచాయతీ కార్యాలయాల్లో సంప్రదించి అభ్యంతరాలు తెలియజేయవచ్చన్నారు. ఆర్‌ఐలు చెల్లెమ్మ, సత్యనారాయణ, వీఆర్వో వెంకన్న, సర్పంచి హేమంత్, కార్యదర్శి ఖాజా మొయిద్దీన్ పాల్గొన్నారు.

జాబితాను విడుదల చేస్తున్న తహసీల్దార్, ఆర్‌ఐలు, వీఆర్వో

సమస్యల పరిష్కారమే ధ్యేయం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గిరిజన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రజావేదిక నిర్వహించారు. గిరిజన గ్రామాల్లో డ్రైనేజీలు, రోడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించాలని ఎక్కువగా వినతులు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆనంద్, ఎంపీటీసీ సభ్యురాలు గీత, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, నేతలు భాస్కరరావు, సుబ్బారావు, రవి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో వినతులు స్వీకరిస్తున్న ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర

చిన్నారుల ప్రగతికి పక్కా కార్యాచరణ

డుంబ్రిగుడ, హుకుంపేట, న్యూస్‌టుడే: చిన్నారుల ప్రగతికి ఐసీడీఎస్ పక్కా కార్యాచరణ రూపొందించినట్లు సీడీపీవో ఎస్తేరురాణి అన్నారు. వీర బాల దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. నేరుడువలసలో చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. హుకుంపేట ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి మత్స్యకొండబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు చరిత్రను తెలుసుకోవాలన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: కొయ్యూరు, రాజేంద్రపాలెంలలో అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. వీరిని సీడీపీవో దేవమణి అభినందించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

చింతపల్లి, న్యూస్‌టుడే: లంబసింగిలో చిన్నారులు జాతినేతలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో అలరించారు. సర్పంచి కొర్రా శాంతి, మాజీ సర్పంచి రఘునాథ్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ నాగరాజు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గిరిబాబు, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు భారతి తదితరులు పాల్గొన్నారు.

లంబసింగిలో..

నేరుడువలసలో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు

మత్తుతో జీవితాలు నాశనం

రంపచోడవరం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనమవుతాయని ఈగల్ సెల్ సీఐ సూర్యమోహన్, ఎస్సై వెంకటరావు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న సీఐ, ఎస్సై

31న పింఛన్ల పంపిణీ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఈ నెల 31న అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో యాదగిరీశ్వరరావు చెప్పారు. మండలంలో 6,305 మందికి రూ 2.6 కోట్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందజేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని స్పష్టం చేశారు.

ఆందోళన వద్దు.. అందరికీ న్యాయం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. అర్హులందరికీ న్యాయం జరుగుతుందని అసిస్టెంట్ కలెక్టర్ శ్రీసాహిత్ వీఆర్‌పురం గ్రామస్థులకు సూచించారు. వడ్డిగూడెం పంచాయతీలో పీడీఎఫ్ జాబితా పరిశీలన కార్యక్రమాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. జాబితాలోని పేర్లు, వివరాలను పరిశీలించారు. మొదటి జాబితాలో తమ పేర్లు లేవని పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే పూర్తయితే మరో జాబితా విడుదలవుతుందని, అర్హులందరి పేర్లు అందులో ఉంటాయన్నారు. తొలుత వడ్డిగూడెం సచివాలయంలో సర్వే బృందాలతో మాట్లాడారు. తహసీల్దారు సరస్వతి, ఎంపీడీవో ఇమ్మానుయేల్, ఆర్‌ఐ రామకృష్ణ, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి తనిఖీలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీసాహిత్

అభివృద్ధి పనుల టెండర్లలో ఇబ్బందులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే శిరీషాదేవి దంపతులు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో శుక్రవారం విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: అరకు పార్లమెంటు నియోజకవర్గం తెదేపా ఉపాధ్యక్షుడిగా సీనియర్ నాయకులు అడబాల బాపిరాజును నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. బాపిరాజు నియామకంపై ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు హర్షం ప్రకటించారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా అరకు పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమితులైన చింతపల్లికి చెందిన జి.సోమేశ్వరరావు పాడేరులో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అందరి సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: అరకు పార్లమెంట్ తెదేపా అధికార ప్రతినిధిగా నియమితులైన కొర్రు రామ్మూర్తి.. మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పెద్దలు, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పల్లా శ్రీనివాసరావుకు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

104లో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం డివిజన్‌లోని 104 మొబైల్ మెడికల్ యూనిట్లలో ఖాళీగా ఉన్న డ్రైవరు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారని 104 డివిజనల్‌మేనేజర్ మునగ సతీష్‌కుమార్ తెలిపారు. ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడ గొల్లపూడి మార్కెట్ యార్డులో, తిరుపతి రుయా ఆసుపత్రి డీఎల్‌ఓ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలన్నారు. అర్హులైన అభ్యర్థులు 75870 16988 (విజయవాడ), 75697 97517 (తిరుపతి) నంబర్లను సంప్రదించాలన్నారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను శుక్రవారం ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డికి అందజేశారు.

పోస్టుల ప్రకటనను ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డికి అందిస్తున్న డివిజనల్ మేనేజర్

నవోదయ విద్యార్థుల సమాజ సేవ

ఎటపాక, న్యూస్‌టుడే: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థులు ఉపాధ్యాయులు నర్సింహారావు, ధనరాజు ఆధ్వర్యంలో శుక్రవాసం సమాజ సేవ చేశారు. గ్రేస్ ఓల్డేజ్ హోంలో వృద్ధులతో కలిసి ఆటపాటలతో అలరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం వడ్డించారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు కిషోర్‌కుమార్, కృప, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రసాద్ పాల్గొన్నారు.

బడుగువర్గాలకు అండగా సీపీఐ

కూటూరులో పతాకావిష్కరణలో నాయకులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యమాలకు ఊపిరి పోసింది సీపీఐ అని ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రబొమ్మలు ఎంపీటీసీ సభ్యుడు సెగ్గె సత్తిబాబుతో కలసి శుక్రవారం స్థానిక పాతబస్టాండు వద్ద సీపీఐ జెండా ఎగురవేశారు. పార్టీకి వందేళ్లు పూర్తయిన సందర్భంగా గ్రామాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. కుజ్జన్న, చిన్నారావు, కామేశ్వరరావు, రమణ పాల్గొన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఐ.దేముడు పార్టీ జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన, కార్మిక, కర్షకుల పక్షాన సీపీఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. సూరిబాబు, డి.కనకరాజు, నానాజీ, డి.సతీష్ పాల్గొన్నారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కుమార్ పేర్కొన్నారు. స్థానిక రెడ్డిపేటలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. దుర్గ పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరులో సీపీఐ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి చంటిబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు సింహాచలం, కూడా రాధాకృష్ణ, అమర్, రాజబాబు పాల్గొన్నారు.

కూనవరం, ఎటపాక: న్యూస్‌టుడే: పేదల పక్షాన పోరాడటమే ఎర్రజెండా లక్ష్యమని సీపీఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహనరావు అన్నారు. కూటూరులో ఆ పార్టీ జెండా ఎగురవేశారు. సూర్యచంద్రరావు, సీతారామయ్య, వెంకటేశ్వర్లు, కాంతమ్మ, ప్రభాకర్, లచ్చయ్య పాల్గొన్నారు. లక్ష్మీపురంలో సీపీఐ నాయకులు సత్యనారాయణ పార్టీ జెండా ఆవిష్కరించారు. వాసం రాము, సుధీర్, నాగరాజు, రాజు, మోబిన్, బ్రహ్మం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చింతపల్లిలో జెండా ఎగురవేస్తున్న సీపీఐ నాయకులు

హిందూ సమ్మేళనాల జయప్రదానికి పిలుపు

సీలేరు, న్యూస్‌టుడే: గూడెం కొత్తవీధి మండలం ధారకొండలో ఈనెల 29న జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు. సీలేరు మారెమ్మ అమ్మవారి ఆలయంలో సమ్మేళనం గోడపత్రికలను ఏపీ జెన్‌కో డీఈఈ జయపాల్, అనకాపల్లి జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు వినోద్‌బాబు, ఎంపీటీసీ సభ్యుడు సాంబమూర్తి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సమ్మేళనానికి సుమారు 5 వేల మంది హాజరవ్వనున్నట్లు పేర్కొన్నారు. కూటమి నాయకులు చిటికెల రాము, బాలకృష్ణ, మారిబాబు, కాంగ్రెస్ నాయకులు కారే శ్రీనివాసు, అప్పారావు, నిర్వాహకులు వరప్రసాద్ పాల్గొన్నారు.

గోడపత్రికల ఆవిష్కరణలో డీఈఈ, నేతలు

సీలేరు(గూడెంకొత్తవీధి), న్యూస్‌టుడే: రింతాడలో ఈనెల 28న జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు. గోడపత్రికలు విడుదల చేశారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: జాగరంపల్లి గ్రామంలో ఈ నెల 28న నిర్వహించే 'హిందూ సమ్మేళనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ ధర్మప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా శక్తి సంస్థ డైరెక్టర్ శివరామకృష్ణ, సత్యానందభారతి రత్నాస్వామి హాజరవుతున్నట్టు తెలిపారు.

(c) eenadu

ఈనాడు
అమరావతి
గుంటూరు
శనివారం డిసెంబరు 27, 2025

పెదనందిపాడుకు గవర్నర్ దంపతులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: గవర్నర్ అబ్దుల్‌నజీర్ దంపతులు శుక్రవారం పెదనందిపాడు వచ్చారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావును ఆయన నివాసంలో కలుసుకున్నారు. వారికి నాగేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తొలుత ఆర్‌ఎస్సై సిబ్బంది నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. ఉదయం 11.45 గంటలకు వచ్చిన ఆయన మధ్యాహ్నం 3.15 గంటల వరకు ఉన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్‌జిందాల్, ఎమ్మెల్యే రామాంజనేయులు కూడా గవర్నర్‌కు స్వాగతం పలికారు. మార్గమధ్యలో అశోక ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ

గవర్నర్ అబ్దుల్‌నజీర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు

జెండాలు చేతబూని స్వాగతం పలికారు. ఆయన కారు దిగి వారితో ముచ్చటించారు.

రబీకి సరిపడా యూరియా నిల్వలు

కలెక్టరేట్: రబీ పంట కాలానికి సరిపడా యూరియా నిల్వలున్నాయని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి శుక్రవారం తెలిపారు. సీజన్లో 55,840 మెట్రిక్ టన్నుల యూరియా అవసరంగా గుర్తించామన్నారు. ఈ నెలాఖరు వరకు 24,996 మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. ఇప్పటికే 36,237 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచామన్నారు. పీఏసీఎస్, ఆర్‌ఎస్‌కే, మార్క్‌ఫెడ్, రిటైల్, కంపెనీల గోదాముల్లో అందుబాటులో ఉందన్నారు.

కేఎల్‌యూ 15వ స్నాతకోత్సవం నేడు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం 15వ స్నాతకోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథులుగా నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా అధ్యక్షుడు ఆచార్య వినోద్. కే.సింగ్, గౌరవ అతిథులుగా ముంబయి టాటా మెమోరియల్ సెంటర్ పీడియాట్రిక్ హెమటో ఆంకాలజీ చాప్టర్ ఆఫ్ ఐఏపీ ఛైర్‌పర్సన్ డాక్టర్ శ్రీపాద్ బానావలి పాల్గొంటారని విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో 2025 విద్యా సంవత్సరంలో చదువు పూర్తి చేసిన 5000 మందికి డిగ్రీలు ప్రదానం చేయనున్నారు.

ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న అతిథులు, కళాశాల యాజమాన్యం

సందడి చేసిన సినీ నటులు నందు, యామినీ భాస్కర్

రంగుల కళ.. యువత భళా

నృత్య ప్రదర్శనలతో కొలరిడో-2025 ఫెస్ట్‌లో విద్యార్థులు సందడి చేశారు. శుక్రవారం గుంటూరు శివారులోని ఆర్వీఆర్‌అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభమైన ఫెస్ట్‌కు వివిధ రాష్ట్రాలవారు హాజరయ్యారు. ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.మధుమూర్తి, టీసీఎస్ ఆర్‌ఐవో రవిశంకర్, కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీశ్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.
- న్యూస్‌టుడే, గుంటూరు రూరల్

లెప్టోస్పిరోసిస్ కేసులతో కలవరం

జీజీహెచ్‌లో 8 మందికి చికిత్స

ఈనాడు - అమరావతి

మెలియాయిడోసిస్... స్క్రబ్ టైఫస్.. ఈ పేర్లు మరువకముందే గుంటూరు జీజీహెచ్‌లో లెప్టోస్పిరోసిస్ కేసులు నమోదవుతున్నాయి. గత నెల రోజులుగా ఈ వ్యాధి పీడితుల సంఖ్య పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. యుద్ధ ప్రాతిపదికన రక్తపరీక్షలు నిర్వహిస్తూ.. రోగులకు సత్వర వైద్యం అందిస్తున్నారు. ఈ నెల 13న 26 మందికి పరీక్షలు నిర్వహించగా.. ఏడు పాజిటివ్‌గా తేలాయి. రెండు రోజుల క్రితం 16 ఏళ్ల యువతిలో వ్యాధిని గుర్తించారు. బాధితులంతా పల్నాడు జిల్లా సత్తెనపల్లి, బాపట్ల జిల్లా అమృతలూరు, తుమ్మలపాలెం; ప్రకాశం జిల్లాలోని దర్శి, కురిచేడు; గుంటూరు నగరంలోని నెహ్రూనగర్, రామిరెడ్డితోటకు చెందినవారు. వీరందరూ ప్రస్తుతం కోలుకుంటున్నారు.

లక్షణాలు ఇలా..

తరచూ ఫ్లూ వంటి అనారోగ్యంతో మొదలవుతుంది. అధిక జ్వరం, ఎరుపెక్కిన కళ్లు, పొట్టనొప్పి, తల/కండరాల నొప్పులు, తీవ్ర చలి, ఒంటిపై దద్దుర్లు, వాంతులు/విరేచనాలు, ఊపిరాడకపోవడం, చర్మం/కళ్లు మసకబారడం వంటి సమస్యలుంటాయి. వెంటనే చికిత్స అందకపోతే తీవ్రమవుతుంది. కామెర్లు, మూత్రపిండాలు/కాలేయ వైఫల్యం, మెనింజైటిస్, రక్తస్రావానికి కారణమవుతుంది.

చికిత్సతో నివారణ

అనుమానిత లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రక్తపరీక్షల్లో వ్యాధి ఉన్నట్టు తేలితే ప్రాథమిక దశలో యాంటీబయాటిక్స్‌ను నిర్ణీత మోతాదులో ఇస్తారు. ఆలస్యం చేస్తే శరీరంపై తీవ్ర ప్రభావం చూపించి అవయవాల వైఫల్యం ఏర్పడవచ్చని వైద్యులు చెబుతున్నారు. సామాజిక మాధ్యమాల సమాచారంపై ఆధారపడి సొంత వైద్యం చేసుకోవద్దని హెచ్చరిస్తున్నారు.

ఏమిటీ లెప్టోస్పిరోసిస్..?

లెప్టోస్పిరా బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఎలుకలు, పశువులు, పెంపుడు జంతువులు, కలుషిత నీరు, మూత్రం, బురద ద్వారా వ్యాపిస్తుంది. మొక్కలు నాటినప్పుడు, విత్తనాలు వేసినప్పుడు, నీటిలో చేపలు పట్టినా, స్నానం చేసినా బ్యాక్టీరియా ద్వారా సోకే అవకాశం ఎక్కువని వైద్యులు చెబుతున్నారు. రైతులు, మురుగునీటిలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులు, మాంసం కోసేవారు, జల క్రీడల్లో పాల్గొనేవారిపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. భారీ వర్షాలు, వరదలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు ఈ బ్యాక్టీరియాకు ఆవాసంగా ఉంటాయని చెబుతున్నారు.

కొత్తగా వచ్చింది కాదు..

లెప్టోస్పిరోసిస్ కొత్తగా వచ్చిందేమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షలకుపైగానే కేసులు నమోదవుతున్నట్టు వైద్యవర్గాల సమాచారం. ఇందులో సమారు 60 వేల వరకు మరణాలున్నాయని చెబుతున్నారు. మనదేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్రలో వర్షాకాలంలో ఈ కేసులు ఎక్కువగా వస్తున్నాయి.

మంత్రి కొల్లు రవీంద్ర ఏజెంట్లమని నమ్మించి మోసం

లిక్కర్ మార్ట్, వైన్ షాపు మంజూరు చేయిస్తామని రూ.1.14 కోట్ల వసూళ్లు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ఏజెంట్లుగా పని చేస్తున్నామని ఇద్దరు వ్యక్తులు.. ఒకరిని నమ్మించి దగా చేశారు. అరండల్‌పేట ఠాణాలో సదరు మోసగాళ్లపై శుక్రవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. గుంటూరు ఎస్వీఎన్ కాలనీకి చెందిన నల్లూరి వెంకటేశ్వర్లుకు అన్నపూర్ణనగర్‌కు చెందిన వంకాయలపాటి రాంబాబుతో 12 ఏళ్లుగా పరిచయం ఉంది. రాంబాబు.. కంద సాయికిరణ్‌ని వెంకటేశ్వర్లుకు పరిచయం చేశాడు. ఇద్దరు కలిసి తమకు మంత్రి కొల్లు రవీంద్ర బాగా తెలుసని, కొంత డబ్బు ఖర్చు పెడితే లిక్కర్ మార్ట్, వైన్ షాపు మంజూరు చేయిస్తామని మాయమాటలు చెప్పి బురిడీ కొట్టించారు. ఇందుకు రూ.3 కోట్ల వరకు ఖర్చవుతుందని చెప్పారు. వెంకటేశ్వర్లు రెండు దఫాలుగా రూ.1.15 కోట్ల వరకు ముట్టజెప్పారు. రూ.70 లక్షలు ఆన్‌లైన్‌లో ఆర్టీజీఎస్ ద్వారా, రూ.45 లక్షలు నగదు రూపంలో ఇచ్చారు. డబ్బు ముట్టజెప్పి నెలలు గడుస్తున్నా లిక్కర్ మార్ట్ మంజూరు కాలేదు. వెంకటేశ్వర్లుకు అనుమానం వచ్చి మంత్రి కొల్లు రవీంద్రను కలిసి జరిగింది చెప్పారు. ఆ ఇద్దరూ తనకు తెలియదని ఆయన స్పష్టం చేయడంతో మోసపోయానని గ్రహించిన వెంకటేశ్వర్లు అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఆరోగ్యరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేకువజామున... వేగం మాటున..

- ఎన్‌హెచ్ పక్కన కారును ఢీకొన్న ప్రైవేటు బస్సు
- తెల్లారిపోయిన ముగ్గురు జీవితాలు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - గుంటూరు నగరం

వేకువజామున విషాదమే మిగిలింది.. వేగం మాటున బతుకు తెల్లారిపోయింది.. సంతోషంగా సాగిన ఆ కుటుంబ ప్రయాణం రెప్పపాటులో అంతులేని వేదన మిగిల్చింది. తిరుమల వేంకటేశ్వరస్వామికి చిన్నారుల తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించి ఆనందంగా ఇంటికెళ్తున్న తరుణంలో గుంటూరు శివారులోని అంకిరెడ్డిపాలెం వద్ద శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు మృత్యువు ప్రైవేటు బస్సు రూపంలో దూసుకొచ్చి ముగ్గురిని బలి తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లాకు చెందిన కంచనపల్లి మధు, భార్య మనీషా, కుమారులు జ్ఞానేశ్వర్, వర్షిత్.. ఆయన తల్లిదండ్రులు వెంకటయ్య, సుశీల, మామ మన్సూర్‌తోపాటు మరో బంధువు మహేష్ కారులో ఉన్నారు. కారు నడిపిన మహేష్‌కు నిద్ర వస్తుండడంతో జాతీయరహదారి పక్కన నిలిపారు. కొద్దిసేపటికే ప్రైవేటు బస్సు వెనుక నుంచి ఢీకొట్టడంతో మహేష్(28), మధ్య సీటులో ఉన్న వెంకటయ్య (62), సుశీల (55) దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మధ్య సీటులో మరోవైపు కూర్చున్న మధు, డ్రైవర్ పక్క సీటులో ఉన్న మనీషా తండ్రి మన్సూర్, వెనక సీటులో ఉన్న మనీషా, ఇద్దరు చిన్నారులు వాహనంలో ఇరుక్కుపోయారు. కేకలు వేయటంతో స్థానిక శీతలగోదాము సిబ్బంది, స్థానికులు వచ్చి కారు అద్దాలు పగలగొట్టి అందరినీ బయటకు తీశారు.

వెంకటయ్య, సుశీల (పాత చిత్రం)

మహేష్ (పాత చిత్రం)

ప్రమాదానికి కారణమైన బస్సు

రెండు గంటలు పడిగాపులు

చిన్న పిల్లలతో ఆసుపత్రికి వచ్చిన క్షతగాత్రుల పట్ల జీజీహెచ్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. డ్యూటీ డాక్టర్ పరీక్షించి ఎక్స్‌రే తీయించాలని సిపార్సు చేశారు. మనీషా పిల్లలతో కలిసి ఎక్స్‌రే గదికి వెళ్తే అక్కడెవరూ లేరు. ఆమె నొప్పిని భరిస్తూ రెండు గంటలు అక్కడే వేచి ఉండాల్సి వచ్చింది.

అక్కడ ఆపడమే తప్పైందా.. జాతీయరహదారిపై బస్ బే ఉన్నచోటే వాహనాలు నిలపాలి. అంకిరెడ్డిపాలెం వద్ద బస్ బే లేదు. కొంతదూరంలో ఉన్న సర్వీసు రోడ్డులో ఆపినా ప్రమాదం తప్పేదని స్థానికులు చెబుతున్నారు. వాహనాన్ని ఆన్‌లో ఉంచారా? లేదా ఆఫ్ చేశారా? ఇండికేటర్లు వేశారా? లేదా? అన్నది సందేహంగా ఉంది.

వెనుకవైపు తగిలి.. కారును వెనుకవైపు సైడు భాగంలో ప్రైవేటు బస్సు ఢీకొట్టడంతో అటువైపు డోర్లు నలిగిపోయి.. ఆవైపు కూర్చున్న ముగ్గురు అందులో ఇరుక్కుపోయి ఊపిరాడక చనిపోయినట్టు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు.

తెరచుకోని ఎయిర్‌బ్యాగ్స్.. కారు వెనుక సైడు భాగంలో ఢీకొనడం వల్ల ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకోలేదని నిపుణులు చెబుతున్నారు.

తల్లి ఒడే కాపాడింది.. ఇద్దరు పిల్లలు తల్లి ఒడిలో నిద్రపోతుండగా.. ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో ఉలిక్కిపడి లేచారు. కారులో భయానక దృశ్యాన్ని చూసి భయపడిపోయారు. మనవళ్లతో తాతయ్య, నాయనమ్మ మూడు రోజులు ఆనందంగా గడిపారని ఇక మా బిడ్డలు ఎవరితో ఆడుకోవాలని మధు రోదించిన తీరు కంటతడి పెట్టించింది.

కాపాడిన కంచె.. బస్సు ఢీకొన్నప్పుడు కారు ముందుకు కదిలి ఎదురుగా ఉన్న కంచె తగిలి ఆగిపోయింది. లేకుంటే ఎదురుగా ఉన్న వర్షపునీరు వెళ్లే కాలువలోకి దూసుకెళ్లి ప్రాణనష్టం ఎక్కువయ్యేది. లేదా ఎగిరి దూరంగా పడినా... ప్రమాద తీవ్రత పెరిగేది.

హైవే పెట్రోలింగ్ ఏమైంది?: జాతీయ రహదారిపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపకుండా హైవే పెట్రోలింగ్ నిరంతరం నిఘా పెట్టాలి. ఇక్కడ వాహనం ఆపినా సదరు సిబ్బంది ఎందుకు డ్రైవరును హెచ్చరించలేదన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

విధేయతకు దక్కిన గుర్తింపు

మిర్చియార్డు ఛైర్మన్‌గా అప్పారావు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - మిర్చియార్డు

గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్‌గా తెదేపా నేత కుర్రా అప్పారావు పేరు ఖరారైంది. త్వరలోనే పూర్తిస్థాయి పాలకవర్గం ఏర్పాటు కానుంది. కూటమి అధికారంలోకొచ్చి 18 నెలలు గడిచినా.. వివిధ కారణాలతో పాలకవర్గాన్ని నియమించలేదు. ఛైర్మన్ పదవికి పలువురు పోటీ పడడంతో తెదేపా అధిష్ఠానం అనేక సమీకరణాలను బేరీజు వేయాల్సి వచ్చింది. ఇప్పటికే మంగళగిరి, దుగ్గిరాల, ప్రత్తిపాడు, తాడికొండ, ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాలు కొలువుదీరాయి. తెనాలి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పేరును ప్రకటించినా.. పూర్తిస్థాయిలో పాలకవర్గాన్ని నియమించాల్సి ఉంది.


కుర్రా అప్పారావు

తొలి నుంచి పార్టీ వెన్నంటి ఉంటూ... అప్పారావు కుటుంబం తెదేపా ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా ఉంటోంది. ఈయన స్వగ్రామం పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ. ఆయన తండ్రి రత్తయ్య ఉన్నవ గ్రామానికి మూడుసార్లు సర్పంచిగా, ఒకసారి మండల పరిషత్తు ఉపాధ్యక్షుడిగా, రెండు పర్యాయాలు మర్రిపాలెం సొసైటీ అధ్యక్షుడిగా, ఒకసారి జీడీసీసీ డైరెక్టర్‌గా సేవలందించారు. అప్పారావు సైతం పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించారు. తెలుగు యువత మండల అధ్యక్షుడిగా, తెలుగు యువత జిల్లా కార్యదర్శిగా, రెండు పర్యాయాలు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పదవులు చేపట్టారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేశారు.

సంక్రాంతిలోగా ... మిర్చియార్డుకు వైస్‌ఛైర్మన్‌తోపాటు 15 మంది డైరెక్టర్లను నియమించాల్సి ఉంది. పాలకవర్గంలో ముగ్గురు వ్యాపారులుండాలి. మహిళలు, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్ పాటించాలి. ఈ కూర్పు కొలిక్కి వచ్చాక మార్కెటింగ్‌శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. అనంతరం పాలకవర్గం వెల్లడయ్యే అవకాశం ఉంది. మిర్చి సీజన్ సంక్రాంతి నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుంది. అప్పటికి పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. స్థానిక ఎమ్మెల్యే గౌరవ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా మార్కెటింగ్‌శాఖ ఏడీ, వ్యవసాయశాఖ ఏడీ, మేయర్ కూడా సభ్యులుగా ఉంటారు.

పరశురాముడు ప్రతిష్ఠించిన శివలింగం

తెనాలి గంగానమ్మపేటలోని పాత శివాలయం చరిత్ర ఎంతో ఆసక్తికరం. స్థల పురాణం, దేవాదాయశాఖ దస్త్రాల ప్రకారం.. పరశురాముడ శాప విమోచనలో భాగంగా వేయిన్నొక్క శివలింగాలను ప్రతిష్ఠించాలని భావించాడు. తమిళనాడు రామేశ్వరంలో ఒక శివలింగాన్ని ప్రతిష్ఠించేందుకు ఉపక్రమించగా... ఆ సమయంలో శ్రీరాముడు కూడా శివలింగం ప్రతిష్ఠించాలనుకుంటున్నట్టు ఆకాశవాణి సందేశం వినిపించింది. దీంతో పరశురాముడు.. శ్రీరాముడిని కలిసి తన అభిమతాన్ని తెలిపారు. రామేశ్వరం నుంచి తను సంధించిన రామబాణం ఎక్కడ పడితే అక్కడ శివలింగం ప్రతిష్ఠించాలన్న రాముడు సూచన మేరకు తెనాలి గంగానమ్మపేటలో ఆ లింగాన్ని ప్రతిష్ఠించారు. త్రేతా, ద్వాపర, కలియుగంలోనూ భక్తులు వచ్చి లింగాకారంలోని ఈ శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అప్పటి నుంచి ఈ ఆలయానికి రామలింగేశ్వరస్వామి అనే పేరును కొనసాగించినట్లు దేవాదాయశాఖ దస్త్రాల్లో ఉంది. ఈ ప్రాంత ప్రజలందరూ ఈ ఆలయాన్ని పాత శివాలయం అని పిలుస్తుంటారు.
– న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)

కౌలు రైతులకు విరివిగా రుణాలివ్వండి

జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్. చిత్రంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యే గళ్లా మాధవి తదితరులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కౌలు రైతులకు ప్రభుత్వరంగ బ్యాంకులతోపాటు ప్రైవేటు బ్యాంకులు కూడా రుణాలివ్వాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎల్డీఎం ఎం.మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మాట్లాడారు. కౌలు రైతులకు రుణాలివ్వడంలో బ్యాంకర్ల సూచనలను సీఎం దృష్టికి తీసుకెళ్లి అమలుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్నారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డీఆర్వో ఎన్ఎస్‌కే ఖాజావలి, హజ్ కమిటీ అధ్యక్షుడు హసన్ బాషా, సెర్ప్ ఏసీఈవో శ్రీరాములు, డైరెక్టర్ శివశంకరప్రసాద్, మెప్మా పీడీ విజయలక్ష్మి, యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ ఎస్.జవహర్, జేడీఏ ఎం.పద్మావతి, ఉద్యానశాఖ డీడీ రవీందర్, నాబార్డు డీడీఎం జి.శరత్‌బాబు, ఆర్బీఐ ఎల్డీవో నవీన్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు గతేడాది ఇదే సమయానికి రూ.37 కోట్ల రుణాలివ్వగా.. ఈసారి ఇప్పటివరకు రూ.111 కోట్లు మంజూరు చేశారు. విద్యా రుణాల లక్ష్యం రూ.198 కోట్లు కాగా. . రూ.49 కోట్లే మంజూరు చేసి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచారు.

శంకర్‌విలాస్ ఆర్వోబీ నిర్మాణానికి భూసేకరణ చేసేందుకు నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటుంది. ఇందుకు రూ.30 కోట్లు అవసరం. వ్యాపారులు ఐకానిక్ వంతెన కావాలంటున్నారు. అలా చేస్తే వారు మరింతగా నష్టపోవాల్సి వస్తుంది.
- పెమ్మసాని చంద్రశేఖర్

ప్రయాణికుల స్ఫూర్తి భవనం

సొంత ఖర్చులతో బస్‌షెల్టర్ నిర్మించడమే కాదు.. దాన్ని ప్రయాణికుల్లో జాతీయ భావాన్ని పెంపొందించేలా వీర్లపాలెం (వీరులపాలెం) గ్రామానికి చెందిన ఆళ్ల చినవెంకటరెడ్డి, లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆళ్ల నాగిరెడ్డి, అంజమ్మ దంపతులు తీర్చిదిద్దారు. కరకట్ట మీద తెల్లవారుజాము నుంచి రాత్రి వరకూ రేపల్లె-విజయవాడ బస్సులు తిరుగుతుంటాయి. బస్సుల కోసం వచ్చేవాళ్లు ఎండకు, వానకు ఇబ్బంది పడకుండా నాగిరెడ్డి కొన్నేళ్ల క్రితం బస్‌షెల్టర్ నిర్మించారు. ఇందులో 1945 నాటి సుభాష్‌చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ దళం, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ, అంబేడ్కర్‌లు కలిసిన ఫొటోలు, ఇతర జాతీయ నాయకుల చిత్రాలను ఫ్రేమ్ కట్టించి పొందుపరిచారు. హైదరాబాద్‌లో ఫార్మా కంపెనీ నిర్వహిస్తున్న నాగిరెడ్డి తన స్వగ్రామంలోని యువతలో దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేశారు. ప్రయాణికులతోపాటు కొంత మంది వారి చిన్నారుల్ని తీసుకొచ్చి ఈ చిత్రాలను చూపిస్తున్నారు. **- దుగ్గిరాల, న్యూస్‌టుడే**

జాతీయ నాయకుల ఫొటోలు

వీర్లపాలెంలో నిర్మించిన బస్‌షెల్టర్

ప్రభువు నందు మృతి నొందు మృతులు ధన్యులు
ద్వితీయ వర్ధంతి
జననం : 15-08-1947
మరణం : 27-12-2023

కీ॥శే॥ కంచర్ల దేవమణి గారు
మంచికి మారుపేరుగా నిలిచి, చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ...
కుటుంబ అభివృద్ధికై అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి దూరమవడం మాకు తీరని లోటు...
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.... శోకతప్త హృదయాలతో...

కుమార్తె - అల్లుడు
కె.సుజాత - దగ్గుమళ్ళ ప్రసాదరావు
రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్, డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్
I.R.S. (Rtd.), పార్లమెంటు సభ్యులు, చిత్తూరు, ఛైర్మన్ : రాధేయ్ గ్రూప్
మనుమలు - మనుమరాండ్రు
దగ్గుమళ్ళ రాధేయ్ - డా॥పి.ఏస్తేర్ ప్రియాంక
B.Tech, MBA, మేనేజింగ్ డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్ — M.B.B.S, MBA (HHSM)
దగ్గుమళ్ళ రాజీవి - బల్ల రాజేష్
డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్ — S.P., తెలంగాణ పోలీస్

కుమార్తె - అల్లుడు
కె.వసుంధర - టి. భాస్కరరావు
రిటైర్డ్ చీఫ్ మేనేజర్ : ఇండియన్ బ్యాంక్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్
మనుమలు - మనుమరాండ్రు
భార్గవ్ శ్రీహర్ష S.W.E., - మాధురి S.W.E.,
చైతన్య శ్రీహర్ష S.W.E., - సరళ S.W.E.,
బిందు శ్రీహర్ష S.W.E., - సునీల్ S.W.E.,

కుమార్తె - అల్లుడు
కె.మంజువాణి - టి.రవీంద్ర
డిప్యూటీ రిజిస్ట్రార్, కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ — డిప్యూటీ డైరెక్టర్, వికలాంగుల సంక్షేమశాఖ
మనుమలు - మనుమరాండ్రు
రోణిత్ S.W.E., - శ్రీతేజ S.W.E.,

చెల్లెళ్ళు : కనపర్తి నిర్మలాదేవి స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ, మార్కెట్ యార్డ్
దగ్గుమళ్ళ శాంతలక్ష్మి, జిల్లా ఆఫీసర్, గ్రామ వార్డు సచివాలయము
మరియు మేనల్లుళ్ళు, మేనకోడళ్ళు
ముని మనుమళ్ళు : ఇవాన్, రిహాన్, జేకబ్ ముని మనుమరాండ్రు : మిషిక మైరా, జెస్సిక ఆన్య కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

(c) eenadu

అదరగొడుతున్న ఆల్‌రౌండర్లు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Regional Sponsor: Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: Chalapathi Institute of Technology MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE)
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు
Aster Ramesh HOSPITALS We'll Treat You Well

EENADU SPORTS LEAGUE 2025

హోరాహోరీగా ఈనాడు క్రికెట్ టోర్నీ పోటీలు

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడుతున్నారు. ఒఆల్‌రౌండర్లు అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లోనూ అదరగొడుతున్నారు. బౌండరీలు, సిక్సర్ల మోత మోగిస్తున్నారు. వివిధ కళాశాలలకు చెందిన క్రికెట్ జట్ల మధ్య శుక్రవారం జరిగిన పోటీల వివరాలు ఇలా...

గ్రౌండ్-1 ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల జయకేతనం

మొదటి మ్యాచ్ ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)-హిందూ డిగ్రీ కళాశాల (గుంటూరు) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హిందూ కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బాటింగ్ చేసిన ఈశ్వర్ కళాశాల 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 118 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హిందూ కళాశాల జట్టు 6 వికెట్లు కోల్పోయి 78 పరుగులకే పరిమితమైంది. ప్రసన్న ఒక ఫోర్, రెండు సిక్సులతో 19 పరుగులు చేయడంతో పాటు 2 వికెట్లు పడగొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు.

సత్తా చాటిన సెయింట్ ఆన్స్

రెండో మ్యాచ్ సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)-యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల (మోతడక) జట్ల మధ్య జరిగింది. సెయింట్ ఆన్స్ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 117 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన యూనివర్సల్ జట్టు 9 వికెట్లు కోల్పోయి 68 పరుగులకే పరిమితమైంది. వెంకటేష్ 3 ఫోర్లు, 3 సిక్సులతో 33 పరుగులు చేయడంతో పాటు 4 వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రతిభ కనబర్చి సెయింట్ ఆన్స్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

గెలుపొందిన కేహెచ్ఐటీ జట్టు

మూడో మ్యాచ్ ఎస్ఈసీ కళాశాల(నరసరావుపేట)-కల్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(దాసరిపాలెం) జట్ల మధ్య జరిగింది. కేహెచ్ఐటీ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 88 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన ఎస్ఈసీ జట్టు 4 వికెట్లు కోల్పోయి 82 పరుగులే చేసింది. సాయిరామ్ 13 పరుగులు చేసి ఓ వికెట్ తీసి జట్టుకు విజయం చేకూర్చాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

ప్రసన్న | వెంకటేష్ | సాయిరామ్ | బాలాజీ | పృథ్వి | మోసిన్

గ్రౌండ్-2 ఎన్నారైటీ విజయబావుటా

నాలుగో మ్యాచ్ చిప్స్ కళాశాల (చౌడవరం)-ఎన్నారైటీ ఇంజినీరింగ్ కళాశాల(విశదల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన ఎన్నారైటీ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో చిప్స్ కళాశాల జట్టు 4 వికెట్లు కోల్పోయి 68 పరుగులకే పరిమితమైంది. బాలాజీ రెండు ఫోర్లు, రెండు సిక్సులు కొట్టి 23 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

ఉత్కంఠ పోరులో ఆర్వీఆర్‌జేసీదే పైచేయి

అయిదో మ్యాచ్ ఆర్వీఆర్‌అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల(చౌడవరం)-జేకేసీ డిగ్రీ కళాశాల(గుంటూరు) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన జేకేసీ కళాశాల జట్టు మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 61 పరుగులు తీసింది. అనంతరం బరిలోకి దిగిన ఆర్వీఆర్‌అండ్‌జేసీ కళాశాల జట్టు పోరాడాల్సి వచ్చింది. ఇరు జట్ల మధ్య పోటీ నువ్వా.. నేనా అన్న రీతిలో సాగడంతో ప్రేక్షకులు ఉత్కంఠగా వీక్షించారు. చివరికి 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పృథ్వి 17 పరుగులు, ఒక వికెట్ తీసి జట్టును గెలిపించాడు.

చివరి బంతికి కేబీఆర్ విజయం

ఆరో మ్యాచ్ చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక)-కేబీఆర్ డిగ్రీ కళాశాల(నరసరావుపేట) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన కేబీఆర్ కళాశాల బౌలింగ్‌ను ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చలపతి కళాశాల జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 76 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన కేబీఆర్ జట్టు చివరి ఓవర్లో 6 బంతుల్లో 6 పరుగులు చేయాల్సి ఉండగా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆట రసవత్తరంగా మారింది. చివరి రెండు బంతుల్లో ధర్మ నాయక్ ఫోర్, సింగిల్ తీసి జట్టును గెలిపించాడు. మోసిన్ 3 కీలకమైన వికెట్లు తీసి జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు.

నేడు జరిగే మ్యాచ్‌లు.. వేదిక: చలపతి హిల్‌వ్యూ స్టేడియం

గ్రౌండ్-1: ★ ఉదయం 8 గంటలకు జేసీ లా కళాశాల(గుంటూరు)-ఏఎం రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట) ★ ఉదయం 11 గంటలకు ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)- కాసు బ్రహ్మానందరెడ్డి డిగ్రీ కళాశాల (నరసరావుపేట) ★ మధ్యాహ్నం 2 గంటలకు మొదటి మ్యాచ్ విన్నర్ - సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)

గ్రౌండ్-2: ★ ఉదయం 8 ఎన్నారైటీ ఇంజినీరింగ్ కళాశాల (విశదల)- ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల (గుంటూరు) ★ ఉదయం 11 గంటలకు ఏఎం రెడ్డి జూనియర్ కళాశాల (నరసరావుపేట)- వాగ్దేవి జూనియర్ కళాశాల (నరసరావుపేట)

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
రజక కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు రజక కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రజక కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (27 & 28 డిసెంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైలును ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

నారాయణ హాస్పిటల్ | శ్రీకాంత్ స్పైన్ సెంటర్ Bringing Expertise To spinal Solutions
ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ !
ఇప్పుడు మన గుంటూరులో!

నడుము నొప్పి, సయాటికా & డిస్క్ సమస్యలకు అధునాతన ఎండోస్కోపిక్ టెక్నాలజి
తక్కువ నొప్పి త్వరగా మాన్పు
రోజువారీ పనులకు త్వరగా తిరిగి చేరవచ్చు
నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 83, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001

డా॥ శ్రీకాంత్ రెడ్డి దుంపా
M.S (Ortho), DNB (Ortho), FNB (Spine Surgery), FISS (USA)
వెన్నుముక శస్త్ర చికిత్స నిపుణులు
మరిన్ని వివరాలకు సంప్రదించండి : +91 95974 00472
KALYANI ADS

దంతాలు లేవా?
అన్ని రకాల ఆహార పదార్థాలు తినలేకపోతున్నారా?
ఇంప్లాంట్స్‌తో దృఢమైన పళ్ళు మీ సొంతం చేసుకోండి

డా. మానసారెడ్డి గారు
ఉచిత దంత చికిత్సలు
EHS (ఎంప్లాయిస్ హెల్త్) కార్డు, CGHS & ఆరోగ్య భద్రత ద్వారా
EMI సౌకర్యం కలదు
Dr. Kiran's SMILE GROUP of Dental Hospitals Pvt. Ltd.
Andhra Pradesh | Telangana | Karnataka | Kuwait
అయ్యప్పస్వామి గుడి ఎదురుగా, బృందావన్ గార్డెన్స్, గుంటూరు
కాల్: 95502 31862
KALYANI ADS

మల్లన్న హుండీ ఆదాయం రూ.64.18 లక్షలు

కానుకలను లెక్కిస్తున్న సేవా సమితి సభ్యులు

పెదకాకాని: పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలోని హుండీల్లోని కానుకలను శుక్రవారం లెక్కించినట్లు ఈవో గోగినేని లీలాకుమార్ తెలిపారు. లెక్కింపును లాలాపేట గ్రూప్ దేవస్థానం సహాయ కమిషనర్ పెళ్లూరి సుభద్ర పర్యవేక్షించారు. 71 రోజులకు రూ.64,18,291 నగదు, అన్నదాన హుండీ ఆదాయం రూ.7,80,953, 0.043 గ్రాముల బంగారం, 0.364 గ్రాముల వెండి, 3 అమెరికన్ డాలర్లు వచ్చినట్లు ఈవో తెలిపారు.

మానవ మేధస్సుతో ఏఐ పోటీ

కోలాహలంగా 'కొలరిడో-2025 నేషనల్ ఫెస్ట్'

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ(ఏఐ) మానవ మేధస్సుతో పోటీపడగల స్థాయికి చేరుకుందని ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.మధుమూర్తి అన్నారు. గుంటూరు శివారు ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైన కొలరిడో-2025 ఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐ అన్నిరంగాల్లో భవిష్యత్‌ను శాసిస్తుందన్నారు. నూతన ఆవిష్కరణలే దేశ ప్రగతికి పునాదులని, విద్యార్థులు సాంకేతిక విజ్ఞానంతో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని సూచించారు. జనరేటివ్ ఏఐ కొత్త యుగానికి నాంది పలుకుతూ విద్య, పరిశ్రమలు, ఆరోగ్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందన్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆర్ఐవో రవిశంకర్ మాట్లాడుతూ స్టార్టప్ సంస్కృతి, ఇన్నోవేషన్, సోషల్ మీడియా ప్రభావం, ఏఐ ఆధారిత పరిష్కారాల్లో జెన్ జెడ్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

నటీనటుల సందడి: కొలరిడో-25 వేడుకలకు విశిష్ట అతిథులుగా యువ నటీనటులు నందు, యామిని భాస్కర్‌లు హాజరై సందడి చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన విద్యార్థులతో ప్రాంగణం కోలాహలంగా మారింది. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

విజ్ఞాన్ యూనివర్సిటీలో పరిశోధన కేంద్రాలు ప్రారంభం

పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉపకులపతి నాగభూషణ్, ఛైర్మన్ లావు రత్తయ్య

పొన్నూరు, న్యూస్‌టుడే: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో రామన్ సెన్సర్ సెంటర్, లావు రత్తయ్య సెంటర్ ఫర్ ఎనర్జీ మెటీరియల్స్ రెండు పరిశోధన కేంద్రాలు ప్రారంభించామని ఉపకులపతి కల్నల్ ఆచార్య పి.నాగభూషణ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. రామన్ సెన్సర్ సెంటర్ ద్వారా నానో సైన్సును సాంకేతిక అనువర్తనాలుగా మార్చే దిశగా విస్తృత పరిశోధనలు సాగుతాయని పేర్కొన్నారు. ఆధునిక సెన్సార్ టెక్నాలజీ, నానో డివైసెస్ స్మార్ట్ ఇంజినీరింగ్ అంశాలపై పరిశోధనలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. లావు రత్తయ్య సెంటర్ ఫర్ ఎనర్జీ మెటీరియల్స్ కేంద్రం ద్వారా ఎనర్జీ సంబంధిత పదార్థాలు, పునరుత్పాదక శక్తి వనరులు, బ్యాటరీ టెక్నాలజీ, ఎనర్జీ స్టోరేజ్ మెటీరియల్స్‌పై లోతైన పరిశోధనలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కేంద్రాల ఏర్పాటుతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన సహకారాలు, అవకాశాలు మరింత విస్తరిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఛాన్స్‌లర్ సుబ్బారావు, సీఈవో మేఘన, రిజిస్ట్రార్ రావు, ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు.

వినియోగదారుల ఆదరాభిమానాలతో మరింత పురోభివృద్ధి

కేకు కోస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, పక్కన కాకుమాను కృష్ణ తదితరులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వినియోగదారుల ఆదరాభిమానాలు పొందుతూ శ్రీశిర్డీ సాయి బృందావనం ఎవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ మరింతగా పురోభివృద్ధి చెందాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కృష్ణనగర్‌లోని కార్యాలయంలో ఆ సంస్థ 11వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. సంస్థ ఛైర్మన్ కాకుమాను కృష్ణ మాట్లాడుతూ ఇటీవల నంబూరులో వెంచర్‌కు ఎల్పీ అనుమతి వచ్చిందని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.7.53 కోట్ల విలువైన చరవాణులు అందజేత

చరవాణి అందజేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటివరకు ప్రజలు పోగొట్టుకున్న, చోరీకి గురైన రూ.7.53 కోట్ల విలువ చేసే 3,769 చరవాణులు గుర్తించి బాధితులకు అందజేశామని ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. శుక్రవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ రూ.53 లక్షల విలువైన 265 చరవాణులను బాధితులకు అందజేశారు. ప్రజలు తమ చరవాణి పోయినా, చోరీకి గురైనా వెంటనే పోలీసుల హెల్ప్‌లైన్ నంబర్ 86888 31574కు, సీఈఐఆర్ వెబ్‌సైట్, జిల్లా సైబర్ సెల్, సమీప పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. చరవాణులను గుర్తించడంలో విశేష కృషి చేసిన ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా, సిబ్బంది శ్రీధర్, మానస, ఇమామ్, రమేష్, కరిముల్లాను ఎస్పీ అభినందించారు.

నేటి నుంచి పీఆర్ ఉద్యోగులకు శిక్షణ

కలెక్టరేట్(గుంటూరు): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పంచాయతీ రాజ్ ఉద్యోగులకు మండలాల వారీగా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. రోజూ పది మండలాలు చొప్పున డిప్యూటీ ఎంపీడీఓలు, ఏఓలు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్-1 నుంచి 5 వరకు ఉన్న ఉద్యోగులందరికీ కూడా శిక్షణ ఇవ్వనున్నారు. పంచాయతీ విధులు, ఆర్థిక సంఘ నిధుల వినియోగం, మారిన నిబంధనలు, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తారు. డిసెంబరు 27 నుంచి జనవరి 3వ తేదీ వరకు గుంటూరు జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఇప్పటికే శిక్షణ కార్యక్రమాల వివరాలను ఆయా జిల్లాల అధికారులకు సీఈవో సమాచారం ఇచ్చారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

GENERAL

ఇల్లు ఇళ్ళ స్థలాలు, రాజధానిలో ప్లాట్స్, జనచైతన్య ప్లాట్స్ కొనాలన్నా, అమ్మాలన్నా సంప్రదించగలరు. పవన్‌చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

FLAT FOR SALE

GENERAL

970sft Sri Raja Rajeswari Towers Flat No 106 Undivided Share 39.77 Sqyards SVN College Extension 4th Line Vaishnavi Nagar Guntur. Contact : 8008156709.

HOUSE FOR SALE

GENERAL

ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం, గుంటూరు, మల్లికార్జునపేట, 1వ లైన్, D.No: 32-18-1586, G+2, 62 చ॥గ॥. మంచి అద్దె వస్తుంది. సెల్: 80749 30831. 10.30 AM - 5.30 PM.

PLOT FOR SALE

VINUKONDA

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

GENERAL

గుంటూరు సిటీ యశస్వి/ ఆర్కా హాస్పిటల్ వెనుక 331 చ॥గ॥, 48X62 కొ॥, దక్షిణం ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. 94414 10716.

ఒంగోలు నుండి పొదిలి వెళ్లే కర్నూల్ హైవేకి ఆనుకొని మరిచెట్లపాలెం ఆంజనేయస్వామి బొమ్మకి ఎదురుగా పెట్రోల్ పంపు/హోటల్ ఉపయోగపడే 40 సెంట్లు స్థలం. సెంటు. 300000. Ph:9989445732.

గుంటూరు నుండి 6KM. బుడంపాడు మెయిన్‌రోడ్ దగ్గర్లో వెంచర్స్ 40అ॥, 30అ॥ రోడ్లు, కరెంట్, స్పా॥రి॥ గ॥ 9వేలు, 15వేలు. 83175 28192.

LEASE/ RENT

GENERAL

హోటల్ లీజుకు
గుంటూరు అరండల్‌పేటలో హోటల్ (లాడ్జ్, రెస్టారెంట్, కేఫ్) లీజుకి ఇవ్వబడును (నోట్: కేవలం లాడ్జి లేదా రెస్టారెంట్ అయినా ఇవ్వబడును, రెస్టారెంట్ అమ్మబడును).
Ph: 9900961963

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, పోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +9187909 45555, +9187123 45233.

JOBS

Wanted Civil Engineers & Supervisors, 3-5 yrs Exp in Buildings & CC Road Works. @ Gokavaram (A.P). Ph No:8888838677, 9422135347.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైం బిజినెస్ పార్ట్‌నర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అః 10th, వః 30-65 సం॥. 79892 46788.

గుంటూరు ప్రముఖ బ్యాంకు DSA లోన్స్ ఆఫీస్‌లో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. లోన్స్ వర్క్‌లో అనుభవం కలిగి ఉండవలెను. 94913 38504.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమునుబట్టి 16-35 వేల వరకు. 9394667788.

తెనాలి దగ్గర దుగ్గిరాలలోని ప్రముఖ కాఫీ పరిశ్రమలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ మరియు ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్ మరియు క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 8096161777.

'మహానాడు మీడియా'లో వీడియో ఎడిటర్లుగా పనిచేయుటకు ఉత్సాహ వంతులైన యువతీ, యువకులు కావలెను. కాల్: 73372 22004.

హైదరాబాద్ మేడ్చల్‌లో ప్రముఖ అంతర్జాతీయ ఆన్‌లైన్ డెలివరీ కంపెనీ గోడౌన్‌లోకి 10th చదివిన యువతీ, యువకులు కావలెను కటింగ్ పోను 15,000 జీతం+ 2000 రూమ్ రెంట్. ✆ 9133822723/9989806121.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Acdemic In-charge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: డిగ్రీ నుండి పి.జి వరకు, వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్ర: ✆ 92487 22217.

గుంటూరు 2వీలర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ మేనేజర్ (Exp 3+), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (M/F 2+), అకౌంటెంట్ 3+ CA Inter ప్రాధాన్యత, మెకానిక్స్, సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. ✆ 83416 22655.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

• తెనాలి • పొన్నూరు

ఆలయ భూమికి విముక్తి

కొల్లిపర, న్యూస్‌టుడే : ఆక్రమణ నుంచి రూ.1.20 కోట్ల విలువైన దేవాదాయ శాఖ వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకున్నామని ఎగ్జిక్యూటివ్ అధికారిణి బి.పద్మావతి అన్నారు. మున్నంగిలోని కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. పిడపర్రులో సోమేశ్వరస్వామి ఆలయం స్వాధీనంలో (హక్కు భుక్తంలో) ఉన్న కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం, బద్రిరాజుపాలెం గ్రామం సర్వే నం.61-8లోని రెండెకరాల మాగాణి భూమిని కొందరు ఆక్రమించారని తెలిపారు. ఆక్రమణదారులను తొలగించేందుకు కోర్టును ఆశ్రయించామని, ఆలయానికి అనుకూలంగా న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఆలయ భూమిని పోలీసులు, రెవెన్యూ, దేవాదాయ శాఖ సిబ్బంది సమక్షంలో స్వాధీనం చేసుకుని, ఆలయ భూమిగా ప్రకటిస్తూ బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు ప్రార్థనలో ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

చేబ్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని వడ్లమూడిలో ముస్లింలు శుక్రవారం హజరత్ ఖాజా గరీబుల్ నవాజ్ ఉరుసు ఘనంగా నిర్వహించారు. పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

గంజాయి విక్రయిస్తే సమాచారం ఇవ్వండి

తెనాలి టౌన్ : గంజాయి విక్రయం, వినియోగాలపై పోలీసులకు సమాచారం ఇచ్చి మత్తు మహమ్మారి నుంచి కుటుంబాలను కాపాడే కార్యక్రమంలో సహకారం అందించాలని తెనాలి త్రీ టౌన్ సీఐ సాంబశివరావు కోరారు. ఆయన శుక్రవారం రాత్రి తెనాలి శివారు యడ్ల లింగయ్య కాలనీలో స్థానికులతో మాట్లాడారు. క్షేత్ర పరిస్థితులపై వివరాలు అడిగారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్ల వివరాలు తెలిపారు, బోర్డులు ఏర్పాటు చేశారు. ఎస్సై కరిముల్లా, సిబ్బంది ఉన్నారు.

వర్తమాన అంశాలపై పట్టు.. భవితకు మేలు

విజేతలకు బహుమతులు అందించిన డీన్ వాసిరెడ్డి కిశోర్‌బాబు, ఉపాధ్యాయులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : వర్తమాన అంశాలపై పట్టు భవిష్యత్తులో ఉద్యోగ పరీక్షల సందర్భంగా మేలు చేస్తుందని, ప్రతి రోజూ కొంత సమయం పత్రికలు చదివే అలవాటు చేసుకోవాలని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ ఉన్నత పాఠశాలల డీన్ వాసిరెడ్డి కిశోర్‌బాబు విద్యార్థులకు సూచించారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పాఠశాల్లో శుక్రవారం నిర్వహించిన క్విజ్ పోటీలను ఆయన పర్యవేక్షించారు. పెద్దసంఖ్యలో విద్యార్థులు పోటీలకు హాజరుకాగా 9వ తరగతి విద్యార్థులు టి.కార్తీక్, ఎన్.హారిక, వై.భువనశ్రీ వరుసగా తొలి మూడు స్థానాలు సాధించి బహుమతులు, ధ్రువపత్రాలు అందుకున్నారు. సీఈవో ఉమా మహేశ్వరరావు విజేతలను అభినందించారు. ప్రిన్సిపల్ సుహాసిని, వైస్ ప్రిన్సిపల్ విజయకుమారి, ఏవో కిరణ్‌కుమార్, ఉపాధ్యాయిని పార్వతి పాల్గొన్నారు.

మత్తు వదిలిస్తున్నారు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

- బహిరంగ మద్యపానంపై రోజు వారీ తనిఖీలు
- పెరిగిన కేసుల నమోదు

బహిరంగ మద్యపానం... ఇది కేవలం కొంత మంది కూర్చుని మద్యం తాగడంతో ఆగే ప్రక్రియ కాదు. అనేక గొడవలు, కొట్లాటలు, తర్వాత దాడులకు తుదకు హత్యలకూ దారి తీస్తున్న అంశం. అదే విధంగా మత్తు తలకెక్కిన తర్వాత కొన్ని బృందాలు వచ్చిపోయే వ్యక్తులను, ముఖ్యంగా మహిళలను వేధించడం, స్థానికులను ఇబ్బంది పెట్టడంతో పాటు చోరీలకూ పాల్పడిన ఘటనలూ ఉన్నాయి. ఇలా అనేక అంశాలపై కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో నేరాల నియంత్రణలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ విషయమై పోలీసులు దృష్టి పెట్టారు. ఆకస్మిక తనిఖీలతో పాటు డ్రోన్ సాంకేతికత ద్వారా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు కేసులు నమోదు చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు తెనాలి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో నమోదైన బహిరంగ మద్యపానం కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.

తెనాలి శివారులో బహిరంగ మద్యపానం చేస్తున్న వారిని డ్రోన్ ద్వారా గుర్తించి చుట్టుముట్టిన పోలీసులు

పోలీస్ స్టేషన్	నమోదైన కేసులు
తెనాలి వన్ టౌన్	107
తెనాలి టూ టౌన్	145
తెనాలి త్రీ టౌన్	126
తెనాలి రూరల్	185
కొల్లిపర	66
పొన్నూరు టౌన్	239
పొన్నూరు రూరల్	141
చేబ్రోలు	87
మొత్తం	1096

★ బహిరంగ మద్యపానం చేస్తున్న వారిలో మధ్య వయస్కులు, యువకులతో పాటు విద్యార్థులూ ఉండడం ఆందోళన కలిగించే అంశం. ఒకటికి నాలుగుమార్లు మద్యపానం చేస్తూ పట్టుబడిన వారి వివరాలు ప్రత్యేకంగా నమోదు చేస్తున్న పోలీసులు వారిపై మరింత దృష్టి పెడుతున్నారు. కొంతమంది రోడ్ల వెంబడి కార్లు, ఆటోలు నిలిపి వాటిలో కూర్చుని మద్యం తాగుతూ పోలీసులకు పట్టుబడుతున్నారు. ఇటువంటి వారు మద్యం తాగిన తర్వాత ఆ మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకూ కారణమయ్యే అవకాశాలు అధికం.

ప్రతి రోజూ కొనసాగుతుంది - బి.జనార్దనరావు, డీఎస్పీ

బహిరంగ మద్యపానం చేస్తున్న వారిని గుర్తించడం, కేసుల నమోదు నిరంతరం కొనసాగుతుంది. కేవలం రాత్రి మాత్రమే కాదు.. పగలు ఇలా తాగినా కేసులు తప్పవు. రాత్రి సమయాల్లో పాఠశాలల ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లోకి వెళ్లి మద్యం తాగే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో ఈ తరహా సమస్య ఉన్నా, తాము వచ్చిపోయే మార్గాల్లో కనిపించినా పోలీసులకు తెలపాలని కోరుతున్నాం.

వ్యభిచార గృహం సీజ్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిని పోలీసులు, రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ జనార్దనరావు, సీఐ మల్లికార్జునరావు, తహసీల్దార్ గోపాలకృష్ణ వివరాల మేరకు.. పట్టణంలోని ఓ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదుతో పోలీసులు అక్టోబరు నెలలో దాడి చేసి హైమావతి, పుణ్యవతి, శివనాగరాజు, గోపిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాధిత మహిళలను హోమ్‌లకు పంపారు. వారిలో ఓ బాలిక కూడా ఉంది. ఇక్కడ తరుచుగా ఇదే తరహా పనులు చేయిస్తున్నారని, మహిళలను ఆకర్షించి వారి ద్వారా నగదు సంపాదిస్తున్నారని విచారణలో తేలింది. ఎస్పీ ఆదేశాలతో పోలీసులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇలా వ్యభిచారం నిర్వహించే ఇంటిని సీజ్ చేసే అవకాశం ఉండటంతో అనుమతికి సబ్ కలెక్టర్‌ను కోరి అనుమతులు తీసుకున్నారు. కేసులో ప్రధాన నిందితురాలైన హైమావతి ఇంటిని శుక్రవారం తనిఖీ చేసి సీజ్ చేశారు. జిల్లాలో ఇలా చేయడం ఇదే ప్రథమమని సీఐ పేర్కొన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

పొన్నూరు : పట్టణంలోని సాక్షి భావనారాయణస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా పాలనలో సాక్షి భావనారాయణస్వామి దేవాలయంలో కుంభాషేకం పేరిట అప్పటి నాయకులు దోపిడీ చేశారని తెలిపారు.

పోటీలతో ప్రతిభకు పదును

విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందించిన ప్రిన్సిపల్ శివపార్వతి, ఉపాధ్యాయినులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : పోటీలతో ప్రతిభ చాటే అవకాశం ఉంటుందని, సమాజంలో మన చుట్టూ ఏం జరుగుతుందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఇందుకు పత్రికా పఠనం దోహదం చేస్తుందని తెనాలి ఆర్ఆర్ నగర్‌లోని హరిత బాలకుటీర్ ప్రిన్సిపల్ పి.శివపార్వతి పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం పాఠశాల్లో నిర్వహించిన క్విజ్ పోటీలను ఆమె పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కాగా ఎం.పవన్‌కుమార్ (10వ తరగతి), ఎం.ప్రణవి (7వ తరగతి), కె.సాహిత్య (8వ తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలువగా వారిని అభినందించి బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు. ఉపాధ్యాయినులు యు.శ్రీలక్ష్మి, ఎన్.సాహితి పర్యవేక్షించారు.

నేటి సమాజానికి మార్గదర్శకుడు సుబ్బారాయుడు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: నేటి సమాజానికి ఆలపాటి సుబ్బారాయుడు మార్గదర్శకులని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. గురువారం జీబీసీ రహదారిలోని ఆలపాటి సుబ్బారాయుడు 'ధర్మ సత్రం వ్యవస్థాపక దినోత్సవం' సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను, 400 మందికి దుప్పట్లు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలపాటి సుబ్బారాయుడు ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. దేవాదాయ శాఖాధికారులు ధర్మ సత్రం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని, ప్రతి ఏడాది నిర్వహించేందుకు సహకారం అందిస్తామని వెల్లడించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

✦ తెదేపా కార్యాలయంలో ప్రజలు దగ్గర నుంచి ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. పట్టణ, మండల పరిధిలోని 15 మంది లబ్ధిదారులకు రూ.12 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రాణం మార్కొండేయబాబు, సహస్ర లింగేశ్వరస్వామి దేవాలయ ఛైర్మన్ జి.ఎం.ఎస్.గుప్తా, కమిషనర్ ఎం.రమేషుబాబు, ఆలపాటి శ్రీనివాసరావు, ఈవో నాగమల్లేశ్వరి, గోవాడ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జన హృదయ నేత వంగవీటి మోహన రంగా

పొన్నూరు: రంగా విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

రైల్వే స్టేషన్ రోడ్డులో వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి టౌన్, కొల్లివర, న్యూస్‌టుడే : వంగవీటి మోహన రంగా ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. దివంగత ఎమ్మెల్యే రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జనసేన పార్టీ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో నివాళి, సేవా కార్యక్రమాలు జరిగాయి. వంగవీటి రాధారంగా స్మారక యువజన కాపు యువజన సేవా సమితి ఆధ్వర్యంలో రంగా, సినీ నటి సావిత్రికి నివాళి అర్పించారు.

పొన్నూరు, పెదకాకాని : ప్రజల మనిషి మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. గురువారం జీబీసీ రహదారిలోని వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెదకాకాని సెంటర్లో రంగా విగ్రహానికి తెదేపా, జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక లక్ష్మీనారాయణ పూజలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : ధనుర్మాసం సందర్భంగా శరణాగతి గోష్ఠి ఆశ్రమ పీఠాధిపతి నరేంద్ర రామానుజ దాస స్వామి ఆధ్వర్యంలో పట్టణంలోని బస్‌స్టేషన్ సమీపంలో ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మహిళలు సామూహిక లక్ష్మీనారాయణ పూజలు నిర్వహించారు.

నూతన కాలమానిని ఆవిష్కరణ

తెనాలి (కొత్తపేట) : తపాలా ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం బి.ఎం.ఎస్. యూనియన్ నిర్వహిస్తుందని కాకతీయ కో- ఆపరేటివ్ సొసైటీ గౌరవ ఛైర్మన్ దావులూరి లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపేట ప్రధాన తపాలా కార్యాలయంలో నిర్వహించిన ఆ యూనియన్ 2026 కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పవన్ కుమార్, ఆశాబీ, నరేంద్ర పాల్గొన్నారు.

బాలికలకు ఉచితంగా క్యాన్సర్ నివారణ టీకా

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : సుమారు రూ.5 వేల విలువైన క్యాన్సర్ నివారణ టీకాను మున్సిపల్, జిల్లా పరిషత్తు పాఠశాలల్లో చదువుకుంటున్న 9 నుంచి 15 ఏళ్లలోపు విద్యార్థినులకు ఉచితంగా అందించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ప్రతినిధులు తెలిపారు. ప్రతి పాఠశాలలో దరఖాస్తులు అందుబాటులో ఉంచుతున్నామని, అపోహలు వీడి తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. ఈ మేరకు పట్టణంలోని కార్యాలయంలో అవగాహన కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు.

ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లపై సమీక్ష

తెనాలి (కొత్తపేట) : భక్తులకు ఉత్తర ద్వార దర్శనం సజావుగా సాగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ సంజనా సంహ పేర్కొన్నారు. శుక్రవారం తెనాలి వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పరిశుభ్రతకు, తాగునీరు, ప్రసాదం పంపిణీకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. డీఎస్పీ జనార్దనరావు, తహసీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, సహాయ కమిషనర్ ఏసుబాబు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

చేబ్రోలు, పొన్నూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చేబ్రోలు ఎస్సై వీర నారాయణ సూచించారు. మండలంలోని నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మాదకద్రవ్యాల నివారణ.. దాని పరిణామాలు' అంశంపై అవగాహన కల్పించారు. ★ పొన్నూరు మండలంలోని చింతలపూడిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పొన్నూరు గ్రామీణ ఎస్సై వి.శ్రీహరి మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

క్రమశిక్షణకు మారుపేరు కొత్త సుబ్రహ్మణ్యం

చిన్నారులతో కేకు కోయిస్తున్న సుబ్రహ్మణ్యం

న్యూస్‌టుడే, తెనాలి టౌన్ : క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు కొత్త సుబ్రహ్మణ్యమని, విలువలతో కూడిన ఆయన జీవన పయనం స్ఫూర్తిదాయమకని వక్తలు ప్రశంసించారు. తెనాలి కుమార్ పంపుల అధినేత కొత్త సుబ్రహ్మణ్యం 75వ పుట్టిన రోజు వేడుక కర్మాగార ఆవరణలో శుక్రవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య నిర్వహించారు. చిన్నారుతో కేకు కోయించిన సుబ్రహ్మణ్యం సీనియర్ కార్మికులను సత్కరించి బహుమతులు అందజేశారు. యడ్లపాటి రఘునాథ బాబు, రాఘవరావు, రామారావు, కొలసాని రాంచంద్, వెంపటి సత్యనారాయణ, మొవ్వా సత్యనారాయణ, ఆలపాటి వెంకట్రామయ్య తదితర ప్రముఖులు హాజరయ్యారు. వేడుకను శ్రీనివాస కుమార్, కృష్ణకుమార్, హరికుమార్, శేషుకుమార్ పర్యవేక్షించారు. పెద్దసంఖ్యలో కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాజెక్టు సందర్శన

ఏఎన్‌యూన్యూస్‌టుడే, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ విభాగంలో మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే నిధి ప్రాజెక్టును ఎంవోఈ తరపున చీఫ్ కన్సల్టెంట్ దివ్యాన్ష్, ఆచార్య నితీష్ కుమార్ పరిశీలించారు. అనంతరం పరిశీలకులు ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్, రెక్టార్ శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలంతో మర్యాదపూర్వకంగా కలిశారు.

బలహీన వర్గాల అభ్యున్నతే సీపీఐ లక్ష్యం

పొన్నూరు, న్యూస్‌టుడే: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడటమే సీపీఐ లక్ష్యమని జిల్లా కార్యదర్శి మాల్యాద్రి తెలిపారు. పార్టీ శత జయంతి ముగింపు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని మాచవరంలో నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ జెండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగాల్లో ఉన్న సంస్థలను ప్రైవేటుపరం చేసి వాటిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కొల్లి రంగారెడ్డి, షేక్ గౌస్, రెహమాన్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

తెనాలి (కొత్తపేట) : ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఉప సంహరించుకునే వరకు పోరాటం చేద్దామని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. వారు శుక్రవారం పార్టీ శత వార్షికోత్సవాలను తెనాలి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, పలు గ్రామాల్లోని పార్టీ కార్యాలయాల వద్ద జెండాలు ఎగురవేశారు. నినాదాలు చేశారు.

పోలీసుల తీరుపై న్యాయవాదుల నిరసన

తెనాలి టౌన్ : పత్తికొండ న్యాయస్థాన హాలు నుంచి జడ్జి, న్యాయవాదులు చూస్తుండగానే ఒక నిందితుడిని పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసిన ఘటనకు నిరసనగా శుక్రవారం తెనాలి న్యాయవాద సంఘ ప్రతినిధులు విధులు బహిష్కరించారు. న్యాయస్థానాల వెలుపల నిరసన తెలిపారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బేతాళ ప్రభాకర్, హరిదాసు గౌరీశంకర్, అన్నం పిన్నారావు, తాడిబోయిన శ్రీనివాసరావు, మద్ది మల్లికార్జునరావు, గ్రంధి జయరామకృష్ణ, రవిరాజు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియచేయునది ఏమనగా.. నా క్లయింట్లు అయిన 1) బాపట్ల జిల్లా, వేమూరు మండలం, పెరవలిపాలెం గ్రామ కాపురస్తులు తోట వెంకటేశ్వర్లు గారి కుమారుడు తోట బాలకృష్ణ గారు, 2) ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సిటీ, విజయవాడ పాలీక్లినిక్ రోడ్డు, కనకదుర్గా నగర్, మూడవ లైను, రెవెన్యూ వార్డు నంబరు 2ఏ, డోర్ నెంబరు 48-19-29/#1ఎఫ్ కాపురస్తులు అమ్మిశెట్టి శ్రీనివాసరావు గారి కుమారుడు అమ్మిశెట్టి వెంకటేశ్వరరావు మరియు 3) కృష్ణా జిల్లా, ఆగిరిపల్లి మండలం, అడవినెక్కలం గ్రామము, డోరు నెంబరు 7-89 కాపురస్తుడు మాదల గోపాలరావు గారి కుమారుడు మాదల బాలాజీ గారలు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని, గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామము, డోరు నెంబరు 3-39 కాపురస్తులు అయిన మాకిరెడ్డి సాంబిరెడ్డి గారి కుమారుడు మాకిరెడ్డి నారాయణరెడ్డి గారి నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొని వారితో ఒక విక్రయ ఎగ్రిమెంటును పొందియున్నారు. సదరు మాకిరెడ్డి నారాయణరెడ్డి గారికి షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వారి తేజమ్మ గారు అయిన లేటు జొన్నల తాతిరెడ్డి గారి భార్య అయిన శ్రీమతి జొన్నల సీతమ్మ గారు వ్రాసిన రిజిష్టరు వీలునామా నెంబరు 470/1989, తేది: 28-12-1989 ద్వారా సంక్రమించినది. సదరు వీలునామానే శ్రీమతి జొన్నల సీతమ్మ గారి చివరి వీలునామా అయి ఉన్నది. దరిమిలా సదరు జొన్నల సీతమ్మ గారు మరణించియున్నారు. కనుక ఈ విషయమై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు కానీ, ఆక్షేపణలు కానీ, క్లయిములు కానీ, చెల్లడగు బాకీలు గానీ వున్నయెడల ఈ దిగువ ఉదహరించిన అడ్రసుకు 10 రోజుల లోగా లిఖిత పూర్వకముగా తెలియపరచవలెను. లేనిచో, నా క్లయింట్లు దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి సంబంధించిన విక్రయ దస్తావేజులను నా క్లయింట్ల పేరుతో కాని, నా క్లయింట్లు కోరిన వారి పేరుతో కాని విక్రయ దస్తావేజును ఒకటిగా కాని విడివిడిగా కాని రిజిష్టరు చేయించుకొనెదరు. గడువు తరువాత వచ్చు ఆక్షేపణలు నా క్లయింటును ఏవిధముగానూ బైండు చేయవని యిందుమూలముగా యావన్మందికీ తెలియచేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, ఉప్పలపాడు శివారు, గోళ్లమూడి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, ఉప్పలపాడు గ్రామమును తాలూకు డి.నెంబరు 418/2, యం. 7.84 సెంట్లలో నా క్లయింట్లకు విక్రయించదలచిన యం. 2.90 సెంట్లు శేరీ మాగాణి భూమికి **హద్దులు: తూర్పు:** స్థూల పూర్ణచంద్రరావు గారి భూమి హద్దు, **దక్షిణం:** జాబిల్లి మస్తానరావు, తన్నీరు సాంబశివరావు, దానబోయిన లక్ష్మి గార్ల భూమి. **పడమర:** కొల్లి శంకరరెడ్డి గారి భూమి, **ఉత్తరం:** సర్కారు డొంక.

ఇట్లు: **ఉప్పులూరి ప్రకాశం**, అడ్వకేట్
27-20-45, మ్యూజియం రోడ్డు, విజయవాడ-2
విజయవాడ, డి. 26-12-2025

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పెదకాకాని, న్యూస్‌టుడే : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై మిరాజ్ కథనం ప్రకారం.. పెదకాకాని పల్లాలమ్మ చెరువు వద్ద జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహంపై నుంచి పలు వాహనాలు వెళ్లడంతో గుర్తు పట్టడానికి వీలులేకుండా పోయింది. ఘటనా స్థలంలో దొరికిన ఫోన్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనుమానంతో కత్తితో దాడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : పట్టణంలోని రాజులకాలనీలో శుక్రవారం రాత్రి వ్యక్తిపై కత్తితో దాడి జరిగింది. తెనాలి వన్‌టౌన్ పోలీసుల వివరాల మేరకు.. గంగ అనే వ్యక్తి భార్య అతని నుంచి దూరంగా ఉండి విడాకులు కోరుతూ న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేసింది. ఆమె ప్రవర్తనను అనుమానిస్తున్న భర్త గంగ.. పట్టణ రాజులకాలనీలో భార్య ఇంటి వద్ద ఉన్న ఆంజనేయులుపై కత్తితో దాడి చేసి కడుపు, చేతిపై పొడిచాడు. గాయపడిన ఆంజనేయులుకు తొలుత తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించారు. మెరుగైన చికిత్సకు గుంటూరు తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో గుర్తు తెలియని మృతదేహం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలి పడవల కాలువలో గుర్తు తెలియని సుమారు 50 సంవత్సరాల వ్యక్తి మృతదేహాన్ని శుక్రవారం తెనాలి త్రీ టౌన్ పోలీసులు గుర్తించారు. వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ఘర్షణ.. యువకుడికి గాయాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలి జయప్రకాష్‌నగర్ వద్ద గురువారం రాత్రి ఓ యువకుడిపై కొందరు యువకులు దాడి చేసి కొట్టారు. గాయపడిన యువకుడు ఫిర్యాదుతో శుక్రవారం రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. యువతి వ్యవహారం కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎం.ఎ షరీఫ్, నాయకులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: కులమతాలకు అతీతంగా కూటమి ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందని రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ షరీఫ్ చెప్పారు. శుక్రవారం తాడేపల్లి మండలం నులకపేటలో మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో వీపీఆర్ ఫౌండేషన్ నిర్మించిన షాదీఖానాను షరీఫ్ ప్రారంభించారు. గతంలో ఈ ప్రాంతానికి షాదీఖానా కావాలని స్థానిక ముస్లింలు మంత్రి నారా లోకేష్‌కు విన్నవించారు. త్వరలోనే నిర్మించి ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. దాన్ని నెరవేర్చినందుకు స్థానికులు మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ నులకపేటలో సుమారు 5 వేల మంది ముస్లిం, 6 మసీదులు ఉన్నాయని... .ఇప్పుడు షాదీఖానాను నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. లోకేశ్ అన్ని వర్గాలకు సమప్రాధాన్యం ఇస్తూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ తెదేపా అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇబ్రహీం, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అక్రం, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, ఇతర ముస్లిం నేతలు పాల్గొన్నారు.

నూతనంగా నిర్మించిన షాదీఖానా

స్పందించారు.. బాగు చేశారు

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు నుంచి గుంటూరు వెళ్లే ఆర్అండ్‌బి రహదారిలో కోయవారిపాలెం చప్టా వద్ద కొన్ని నెలల క్రితం గుంత పడింది. అక్కడ గుంతను తప్పించపోయి ఎంతో మంది ప్రమాదాలకు గురయ్యారు. ఈ నెల 17న ' రహదారికి తూట్లు... అందరికీ పాట్లు' అనే శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గుంతను పూడ్చారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద పడిన రెండు గుంతలను కూడా సరిచేశారు. దీంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

నూతక్కి పీహెచ్‌సీ వైద్యురాలిగా దివ్య

గుంటూరు, న్యూస్‌టుడే: నూతక్కి పీహెచ్‌సీ వైద్యురాలిగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సీహెచ్. దివ్య నియమితులయ్యారు. తూర్పుగోదావరి జిల్లా దొమ్మేరు పీహెచ్‌సీలో పనిచేస్తోన్న ఆమెను స్పౌజ్ గ్రౌండ్స్‌లో గుంటూరుకు బదిలీ చేస్తూ వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ శుక్రవారం ఉత్తర్వులు వెలువరించారు.

జడ్‌ఎంవో ఇంక్రిమెంట్ నిలిపివేత

గుంటూరు, న్యూస్‌టుడే: గుంటూరు జడ్ ఎంవో... గతంలో ప్రకాశం జిల్లా డీఎంహెచ్‌వోగా పనిచేసిన డాక్టర్. బి.వినోద్‌కుమార్‌కు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్ నిలిపేస్తూ వైద్యారోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డోర్నాలలో కాంట్రాక్టు పద్ధతిలో ఓ స్టాఫ్‌నర్సు నియామకానికి సంబంధించి ఆయనపై ఆరోపణ లొచ్చాయి. అప్పట్లో ప్రభుత్వం విచారణ చేయించగా.. ఆ నివేదిక ప్రకారం చర్యలు తీసుకున్నారు.

రీసర్వేపై గ్రామ సభలు

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ మండలంలో రీ సర్వేపై గ్రామ సభలు శుక్రవారం ప్రారంభించామని తహసీల్దార్ మెహర్ కుమార్ తెలిపారు. పాములపాడు, బేజాత్పురం గ్రామాలలో ఆయన అధ్యక్షతన శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రీసర్వేలపై రైతుల సందేహాలను అడిగి తెలుసుకున్నారు. బండారుపల్లి, దామరపల్లి గ్రామాల్లో ఈ నెల 27న, లాంలో 29న గ్రామ సభలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఆర్ఐ హనుమంతరావు, మండల సర్వేయర్ సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మాయిలు.. ఆటల్లో మెరికలు

మేడికొండూరు మండలం కొర్రపాడు జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి పతకాలు కొల్లగొడుతున్నారు. జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) జయరావు ప్రోత్సాహంతో నిత్యం సాధన చేస్తూ.. తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

మేడికొండూరు, న్యూస్‌టుడే

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

పోలీస్ శాఖలో ఉద్యోగం సాధిస్తా..

మాది మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామం. అమ్మ, నాన్న విశ్వేశ్వరరావు, వెంకటేశ్వరమ్మ వ్యవసాయ కూలీ పనులు చేస్తుంటారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. క్రీడలపై ఆసక్తితో 6వ తరగతి నుంచి ఆటలు ఆడటం మొదలు పెట్టాను. గత రెండేళ్లు ఫుట్‌బాల్ ఆడాను. కొత్తగా ఈ ఏడాది కత్తి యుద్ధం, బేస్‌బాల్ నేర్చుకుంటున్నాను. ఫుట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జోనల్‌స్థాయిలో రెండు సార్లు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించాను. రాష్ట్ర స్థాయి కత్తి యుద్ధం పోటీల్లో కాంస్యం, బేస్‌బాల్‌లో వెండి పతకం దక్కించుకున్నాను. ఈ ఏడాది నవంబర్‌లో కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచి.. వచ్చే ఏడాది ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అండర్ - 19 విభాగంలో ఎంపికయ్యాను. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే ఆశయంతో ముందుకెళ్తున్నా. **-దివ్య, తొమ్మిదో తరగతి**

మంచి క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకుంటా..

మాది కొర్రపాడు. తల్లిదండ్రులు శివ, శివకుమారి వ్యవసాయ పనులు చేస్తుంటారు. సీనియర్ విద్యార్థులను చూసి ఆటలపై ఇష్టం పెరిగింది. ఈ ఏడాది నవంబర్‌లో చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన అండర్ - 14 బాలికల బేస్ బాల్ పోటీల్లో గుంటూరు జిల్లా జట్టు తరపున పాల్గొన్నా. మా జట్టుకు 4వ స్థానం దక్కింది. ఆ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటడంతో రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించాను. వచ్చే ఏడాది జనవరిలో ఢిల్లీ జరిగే జాతీయ స్థాయి అండర్ - 14 బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యా. మంచి క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకోవాలనేది నా లక్ష్యం. **-సమన్వయి, 8వ తరగతి**

సైక్లింగ్‌లో సత్తా..

రాజధాని గ్రామం మందడం జిల్లా పరిషత్ పాఠశాల్లో 9వ తరగతి చదువుతున్న **తరణి** జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు అర్హత సాధించింది. వెలగపూడి గ్రామానికి చెందిన బాలిక అమ్మ విజయలక్ష్మి, తండ్రి గోపాలకృష్ణలు వ్యవసాయ కూలీలు. బాలిక పట్టుదలతో జిల్లా, రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో రాణిస్తూ పలు పతకాలు సాధించింది. 2025 జూన్‌లో గుంటూరులో జరిగిన జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇటీవల గుంటూరులో జరిగిన సైక్లింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి అర్హత సాధించింది. మరోవైపు నెట్‌బాల్ పోటీల్లోనూ సత్తా చాటుతోంది.

మహిళలకు మంత్రి లోకేశ్ చేయూత

స్త్రీ శక్తి పథకంలో శిక్షణ పొందిన మహిళలు

తాడేపల్లి (ఏఎన్‌యూ), న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి, తాడేపల్లి గ్రామీణ ప్రాంతాలలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న సుమారు 30 మంది మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లు, ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. 76వ బ్యాచ్‌లో సుమారు 60 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు కుట్టుమిషన్లను అందించారు. ఈ సందర్భంగా మహిళలు మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మహిళా విభాగం కార్యదర్శి విజయమురళి ఆశా బాల మాట్లాడుతూ శిక్షణలో పాల్గొన్న మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీడీపీ సభ్యులు తమ్మిశెట్టి జానకీ దేవి, ఏపీ స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భూలక్ష్మి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఆకుల జయ సత్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు అన్నే కుసుమ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, నిర్మల, శిరీష రెడ్డి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకాలపు జీతాలు ఇవ్వాలి

మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం (ఏఎన్‌యూ), న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల కోసం గతేడాది డిసెంబర్‌లో సమ్మె చేసిన కాలానికి జీతాలు ఇవ్వాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మంగళగిరి మండలం యర్రబాలెం, తాడేపల్లి మండలం ఉండవల్లిలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి సీఐటీయూ నాయకులు ధర్నా నిర్వహించారు. యర్రబాలెంలో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు రవి మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చల సమయంలో సమ్మె కాలానికి జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, ఇంతవరకు స్పందించలేదన్నారు. లేబర్ కోడ్‌లు, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు బాబు, ఆదిలక్ష్మి, కోటేశ్వరి, వెంకటేశ్వరరావు, రాఘవయ్య, రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా.. ఉత్సాహంగా..

క్రీడాకారుడికి నగదు బహుమతి అందజేస్తున్న తెదేపా నాయకులు

మంగళగిరి (ఏఎన్‌యూ), న్యూస్‌టుడే: మంగళగిరి బోగి ఎస్టేట్‌లను నారా లోకేశ్ క్రీడాప్రాంగణంలో ఎంపీఎల్ 4 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఆరో రోజు పెదపాలెం కింగ్స్‌పై తొటాద్రి గ్లాడియేటర్స్ విజయం విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో ఓల్డ్ 786 జట్టుపై మిస్టర్ కేకే ఫ్రెండ్ సర్కిల్ జట్టు గెలిచింది. మూడో మ్యాచ్‌లో బెంజి టీంపై డార్క్ నైట్ జట్టు, ఎన్‌పీ టీంపై బ్లూ ఈగల్స్ విజయం సాధించాయి. ఐదో మ్యాచ్‌లో డెక్కన్ చార్జర్స్‌పై ఉండవల్లి రైడర్స్ విజయభేరి మోగించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సాధించిన వారికి మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఒక్కొక్కరికీ రూ. 3వేల నగదు బహుమతిని ప్రకటించారు. శనివారం ఐదు మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పోతినేని శ్రీనివాసరావు, పడవల మహేష్, రాజా, గోవాడ రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పేరుతో రూ.5 లక్షలకు టోకరా

తాడికొండ, న్యూస్‌టుడే: సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి రూ. 5లక్షలకు మోసం చేసిన ఘటనపై శుక్రవారం తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తాడికొండ మండలం రావెల గ్రామంలో వీలేటి నాగచైతన్య నివాసం ఉంటున్నాడు. ఎమ్. బాబు మహేష్, బలరామ్, నంద అనే ముగ్గురు వ్యక్తులు కలిసి ఉద్యోగం ఇప్పిస్తామని నాగచైతన్యకు నమ్మకం కుదిర్చారు. హైదరాబాద్‌లోని ఎమ్.ఎన్ సొల్యూషన్స్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చినట్లు నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చారు. ఉద్యోగం ఇప్పించినందుకు రూ. 5లక్షలు వసూలు చేశారు. తీరా కంపెనీకి వెళ్లి ఆఫర్ లెటర్ చూపిస్తే నకిలీ అని తేలింది. డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగితే నిందితులు బెదిరిస్తున్నారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు తాడికొండ ఎస్ఐ జిత్యా నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కనుల పండువగా క్రీస్తు రథోత్సవం

టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

ప్రసంగిస్తున్న ఫాదర్ మాలపాటి ఫాతిమా మర్రెడ్డి

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం బాలయేసు కెథడ్రల్ దేవాలయంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా గురువారం అర్ధరాత్రి 2 గంటల తర్వాత దేవాలయ రథోత్సవం కనులపండువగా వేలాది భక్తుల నడుమ కొనసాగింది. ఈ ఆలయ ఆవరణలో పేల్చిన బాణాసంచా భక్తులను విశేషంగా ఆకర్షించింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన విశ్వాసులు కొవ్వొత్తులు, టెంకాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. విచారణ గురువు రెవ. ఫాదర్ మాలపాటి ఫాతిమా మర్రెడ్డి, సహాయక గురువు ఫాదర్ కాలెంత్ సాగర్, గుడి పెద్దలు పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.

గుంతల భయం.. ప్రయాణ గండం

కాకుమాను మండలం కొల్లిమర్ల, వట్టిచెరుకూరు మండలం లేమల్లెపాడు గ్రామాలను కలుపుతూ నిర్మించిన పంచాయతీ రాజ్ రోడ్డు గుంతల రోడ్డుగా మారిపోయింది. ఈ రోడ్డంతా పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వీటిలో కొన్నింటికి పంచాయతీరాజ్‌శాఖ అధికారులు మరమ్మతులు చేస్తున్నారు. ఈ ప్రక్రియ నెలల తరబడి కొనసాగుతోంది. లేమల్లెపాడు సమీపంలో రోడ్డు పక్కన ఉన్న నీటి గుంత వద్ద సపోర్ట్ వాల్ నిర్మించి రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఇది కూడా సకాలంలో పూర్తి కావడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇక్కడ ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముట్లూరు, లేమల్లెపాడు గ్రామాల మధ్య పలు చోట్ల రోడ్డు పక్కన సైడ్ కాలువలోకి కోతకు గురైంది. ఈ పనులు నిర్వహించడం ప్రారంభం కాలేదు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ముట్లూరు (వట్టిచెరుకూరు)

నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యాలు

పెదపాలెం, పెదకొండూరు తదితర గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ కింద ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడు లేరు. 1.5 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం నుంచి లక్ష లీటర్ల సామర్థ్యం వరకూ ఉన్నవి నిర్మించారు. ఇళ్ల వరకు భూగర్భంలో పైపులు కూడా వేశారు. కానీ కనెక్షన్లు ఇవ్వలేదు. మూడేళ్లుగా ఇదే పరిస్థితి. దాదాపు ఏడు గ్రామాల్లో ఈ పరిస్థితి ఉంది. అధికారులు, పాలకులు ఇప్పటికైనా చర్య తీసుకుని పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- పెదపాలెం(దుగ్గిరాల), న్యూస్‌టుడే

పెదపాలెంలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్

తాగునీటి చెరువును అభివృద్ధి చేయండి

చెరువును పరిశీలిస్తున్న డ్వామా పీడీ శంకర్, ఎంపీడీవో తదితరులు

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరులోని మంచినీటి చెరువును డ్వామా పీడీ శంకర్ శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు చెరువును అభివృద్ధి చేయాలని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. పశువులు చెరువులోకి దిగకుండా చుట్టూ ఫెన్సింగ్ వేయాలని, వాకింగ్‌ట్రాక్ ఏర్పాటు చేయాలని, ఎక్కువ నీరు నిల్వ ఉండేందుకు పూడిక తీసి లోతు పెంచాలని కోరారు. ఎంపీడీవో రమేష్ బాబు, ఈవోపీఆర్డీ జ్యోతి, ఎంపీటీసీ సభ్యుడు భీమినేని కోటేశ్వరరావు, ఉప సర్పంచి యడ్లపల్లి సత్యనారాయణ, తెదేపా నాయకులు కొత్తపల్లి నాగేశ్వరరావు, కొత్తపల్లి తిరుపతిరావులు పాల్గొన్నారు.

పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో జవహర్‌లాల్‌నెహ్రూ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: పాఠాలు అర్థమవుతున్నాయా? మీ కోసం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక ఏ విధంగా అమలవుతోంది? విద్యార్థులంతా నిత్యం బడికి వస్తున్నారా? అంటూ డిప్యూటీ ఎంపీడీవో జవహర్‌లాల్ నెహ్రూ ప్రశ్నించి వివరాలు రాబట్టారు. పదోవ తరగతి విద్యార్థుల కోసం చేపట్టిన 100 రోజుల కార్యక్రమంపై పర్యవేక్షణ కోసం ప్రభుత్వం వివిధ శాఖల అధికారుల్ని నియమించిన సంగతి తెల్సిందే. ఈమని జడ్పీ హైస్కూలుకు నెహ్రూను కేటాయించారు. ఆయన శుక్రవారం స్కూలుకు వెళ్లి పరిస్థితిని గమనించారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి అందరూ ఉత్తీర్ణత సాధించేలా చూడాలని కోరారు.

వందేళ్ల ఆనందం...అంతలోనే ఆవిరి...

ఆనందరావును గురువారం సత్కరిస్తున్న తెదేపా నేతలు మన్నెం రమేష్, శ్రీనివాసరావు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆయన 100 ఏళ్ల పండగ చేసుకున్నారు. ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవకుండానే అంతలోనే ప్రాణాలు కోల్పోయారు మంగళగిరికి చెందిన ఆనందరావు ఇక్కడి మన్నెం బజారులో ఓ చర్చి నిర్వహిస్తున్నారు. అందరికీ మంచి చేసే వ్యక్తికి 100 ఏళ్లు రావడంతో స్థానిక తెదేపా నాయకులు మన్నెం రమేష్, ఇతర నేతలు గురువారం ఆయన్ను సత్కరించారు. క్రిస్మస్ వేడుకలు, పుట్టినరోజును కలిపి నిర్వహించారు. కానీ అదే రోజు సాయంత్రం ఆనందరావు గుండెపోటు గురై ప్రాణాలు కోల్పోయారు. దీంతో స్థానికంగా విషాదఛాయలు అలముకున్నాయి. ఆయన మృతదేహానికి తేదేపా నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

ముక్కోటి భక్తులకు ప్రసాదాల పంపిణీ

ఏఎన్‌యూ: మంగళగిరిలో వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఈ ఏడాది కూడా ఉచితంగా ప్రసాదాలు పంపిణీ చేస్తామని భగీరథ సేవాట్రస్ట్, సగర సంక్షేమ సంఘం అధ్యక్షుడు పందేటి సాంబశివరావు చెప్పారు. శుక్రవారం మంగళగిరి సగర సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా కొనసాగిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఈఏడాదీ కొనసాగిస్తామన్నారు. ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించండి

మంగళగిరి(ఏఎన్‌యూ): భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను మంగళగిరి పద్మశాలీ సంఘం నేతలు శుక్రవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఏప్రిల్‌లో నిర్వహించే ఏపీ పద్మశాలీ మహాసభ విశేషాలను ఆయన వివరించారు. అనంతరం చేనేతల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ఉపాధ్యక్షులు బెనర్జీ బాబు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత

పెదనందిపాడు: పాలపర్రు శ్రీ నారసింహ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ముద్దన నారాయణరావు పేరిట సీహెచ్ వెంకటసుబ్బారావు సహకారంతో విద్యా సామగ్రి అందజేశారు. చెకుముకి ట్యాలెంట్ టెస్ట్‌లో ద్వితీయ బహుమతి సాధించిన ముగ్గురికి రూ. వెయ్యి చొప్పున పరిటాలవారిపాలెంకు చెందిన పూర్వవిద్యార్థి సహకారంతో అందించారు. పూర్వ విద్యార్థి సంఘ కార్యదర్శి రామారావు, కోశాధికారి రమేష్‌బాబు, సభ్యుడు నరేష్‌బాబు, ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాసరావు, పీడీ సత్యనారాయణ పాల్గొన్నారు.

యువ తరంగం: గుంటూరు శివారు ఆర్వీఆర్‌జేసీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన 'కొలరిడో-2025' ఉత్సాహంగా సాగింది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద విద్యార్థుల సందడి, వేదికపై నృత్య ప్రదర్శన –న్యూస్‌టుడే, గుంటూరు రూరల్, న్యూస్‌టుడే

'పత్తి ప్రభుత్వమే కొనకపోతే ఎవరు కొంటారు...?'

రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు

ప్రత్తిపాడు (కాకుమాను), న్యూస్‌టుడే: పత్తికి ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తామని కేంద్రాలను ఏర్పాటు చేసింది. దూర ప్రాంతాల నుంచి వాహనాల్లో తెల్లవారుజామున పత్తి తీసుకువచ్చి గంటల తరబడి కూర్చుంటే చివరకు పత్తి బాగలేదంటూ తిరస్కరించడం ఏంటని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి ప్రభుత్వమే కొనకపోతే ఎవరు కొంటారు అని ప్రశ్నించారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న పత్తి కొనుగోలు కేంద్రం వద్దకు పల్నాడు జిల్లా అమరావతి ప్రాంతానికి చెందిన రైతులు వాహనాలలో పత్తిని తీసుకువచ్చారు. ఉదయం నుంచి పత్తి కొంటారని కొనుగోలు కేంద్రం వద్దనే కూర్చుంటే సాయంత్రం వేళ బైరవచ్చి పత్తి బాగోలేదు వెనక్కి తీసుకెళ్లమని చెప్పడంతో రైతులు గుంటూరు పెదనందిపాడు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువకే పత్తిని కొంటున్నారన్నారు. రూ. 7500 కొంటున్నారని, ప్రభుత్వ ధర లభించడం లేదన్నారు. ఎస్సై నరహరి చేరుకుని రైతులతో మాట్లాడారు. సమస్యకు పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని రైతులకు సర్దిచెప్పారు. '20 ఎకరాలు పత్తివేశాను. 200 క్వింటాళ్లు పత్తి తీసుకువచ్చాను. పత్తి చూసిన బైరు వద్దని చెప్పారు. కనీసం వంద తగ్గించైనా తీసుకోండి అని అడిగాను. అయినా కూడా అవసరం లేదు తీసుకుపోండి అన్నారు'అని అమరావతి మండలానికి చెందిన రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే బూర్ల చొరవతో పరిష్కారం..: విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పత్తి కొనుగోలు కేంద్రం అధికారులతో మాట్లాడారు. రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేయాల్సిందేనని ఆదేశించారు. రైతులను ఇబ్బందిపెడితే సహించేది లేదన్నారు. దీంతో ఎట్టకేలకు పత్తి కొనుగోలు చేశారు.

సవరణ

నా క్లయింటు దొంతు రామకృష్ణగారి కుమారుడు వేణుగారి తరపున 14–12–2025న ఒక పబ్లిక్ నోటీసు ప్రచురించబడింది, దీనిలో టైపింగ్ లోపం కారణంగా విక్రేత పేరు "బోయ గురుమూర్తి రెడ్డి గారి భార్య ధనలక్ష్మి" అని ముద్రించబడింది. సరైన పేరు "బోయి గురుమూర్తి రెడ్డి గారి భార్య ధనలక్ష్మి" మొదటి నోటీసులోని ఇతర విషయములలో ఎటువంటి మార్పులు లేవు

మంగళగిరి, ది.27–12–2025.

ఇట్లు, వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది, డోర్ నెం.1–443, కొత్తపేట, మంగళగిరి–522 503 సెల్ నెం: 9848116475.

ప్రజల మనిషి రంగా

వెంగళాయపాలెంలో మాట్లాడుతున్న వంగవీటి రాధా

మంగళగిరిలో విన్నకోట, నాయకులు

వట్టిచెరుకూరులో..

గుంటూరు రూరల్, వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: 'వంగవీటి రంగా ఏదో ఒక వర్గానికో, పార్టీకో చెందిన వ్యక్తి కాదు..ఆయన ప్రజల మనిషి' అని ఆయన తనయుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ అన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా వెంగళాయపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని శుక్రవారం కూటమి నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నేటి యువత రంగాను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల మన్ననలు అందుకోవాలని సూచించారు. ఆయన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. తొలుత ఊరేగింపుగా రాధాకృష్ణను గ్రామంలోకి తీసుకొచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు. కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య, గాదె వెంకటేశ్వరరావు, సీతారామయ్య, కూరపాటి నాగేశ్వరరావు, హరిబాబు, దేగల ప్రభాకర్, కల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ★ పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా నేను ఉన్నానంటూ అండగా నిలిచిన గొప్పవ్యక్తి వంగవీటి రంగా అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. చల్లావారిపాలెంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాడేపల్లి, మంగళగిరి గ్రామీణం, (ఏఎన్‌యూ), దుగ్గిరాల : తాడేపల్లి మహానాడు ప్రాంతంలోని రంగా చిత్రపటానికి ఆయన తనయుడు రాధా, బేతపూడిలో రంగా విగ్రహానికి ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, ఇతర జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉండవల్లిలో రంగా అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో చిల్లపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ సహకారంతో త్వరలోనే ఉండవల్లిలో రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జనసేన నాయకులు వాసా శ్రీనివాస్, బడేటి కోమలి, ఎంటీఎంసీ జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి మారుతీరావు, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సామా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దుగ్గిరాల మండలం ఈమనిలో కుప్పాల శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

బేతపూడిలో చిల్లపల్లి శ్రీనివాస్..

చల్లావారిపాలెంలో ఎమ్మెల్యే బూర్ల..

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియచేయునది ఏమనగా.. నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా తెనాలి టౌన్, పాండురంగపేట, కె.వి.సుబ్బయ్య వీధి, డోరు నెంబరు 12-1-36 కాపురస్తులాలు లాలాగి లీలా వెంకటేశ్వర ప్రసాద్ గారి కుమార్తె కాలాగి జయంతి గారు యీ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కృష్ణా జిల్లా విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని విజయవాడ-7 మైత్రీనగర్, లక్ష్మీనిలయం, డో.నెం. 7-121 కాపురస్తుడు వాసిరెడ్డి నాగేశ్వరరావు గారి కుమారుడైన వాసిరెడ్డి శ్రీనివాసరావు గారి నుండి ది. 13-5-2013న దస్తావేజు నెంబరు 4232/2013గా క్రయమును పొందియున్నారు. దరిమిలా షెడ్యూలు దాఖలా స్థిరాస్తి వారి సంపూర్ణ హక్కు భుక్తములలో ఉన్నది. దరిమిలా సదరు దస్తావేజు 4232/2013 యొక్క ఫోటోస్టాట్ తీసుకొనే నిమిత్తం తాడేపల్లి లోని జిరాక్సు షాపునకు వెళ్లు సమయమున సదరు దస్తావేజు దారిలోనే పడిపోయినదని, షాపుకు వెళ్లిన తరువాత గాని నా క్లయింటునకు తెలియలేదు. దరిమిలా సదరు దస్తావేజును ఎంత వెతికినను కనపడలేదు. ఈ విషయమై నా క్లయింటు తాడేపల్లి పోలీసు వారికి అర్జీని కూడా దాఖలు చేసుకొనియున్నారు. కనుక ఈ విషయమై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు కానీ, [illegible]

విజయవాడ 26-12-2025 [illegible]

గుంటూరు తూర్పు

అంజుమన్ ఆస్తుల్ని కాపాడుకుందాం

పట్నంబజారు, న్యూస్‌టుడే: అంజుమన్ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత నగర ముస్లింలపై ఉందని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ కలీమ్ అన్నారు. స్టేడియం సెంటర్‌లోని అంజుమన్ కల్యాణ మండపంలో శుక్రవారం ముస్లిం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత అంజుమన్ హమారా హక్ హమారా అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. అంజుమన్ ఏ ఇస్లామియాకు సంబంధించిన 71 ఎకరాల భూములపై ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన భూ సేకరణ ప్రకటనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. సమావేశంలో ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి, షేక్ భాషా పాల్గొన్నారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి. .. (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 47, వంగ 19, బెండ 34, పచ్చిమిర్చి 37, కాకర 30, క్యారట్ 29, క్యాబేజీ 24, బీర 32, దొండ 39, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 48, దోస 36, పొట్ల 38, చామదుంప 24, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతి కూర రూ.5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 26, కీర 35, క్యాప్సికం 55, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 79, సొర 15, అరటి 8

- న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

☛ పొన్నూరు రోడ్డు బారాఇమాం పంజా, గంజి బజారులో చెత్త కుప్పలు రెండు రోజులుగా అలాగే వదిలేయడంతో వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయని స్థానికులు మీరాసాహెబ్ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించారు. ☛ పద్మావతినగర్ 3వలైన్‌లో సైడు కాల్వల్లో పూడికలు చేరి మురుగు నీరు పారుదలకాకుండా నిలిచిపోవడంతో దోమల వ్యాప్తి అధికంగా ఉంటుందని స్థానికులు మధు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాల్వల్లో పూడిక తీయించారు. - నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

మళ్లీ పాత కథేనా..!

- గతంలో అంశాలే తిరిగి సభ ముందుకు..
- జీఎంసీ పాలకవర్గం సాధారణ సమావేశం నేడు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

జీఎంసీ పరిధిలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులతోపాటు డివిజన్ స్థాయిలో నెలకొన్న సమస్యలపై పాలకవర్గం విస్తృత స్థాయిలో చర్చించి తీర్మానాలు చేయనున్నారు.. శనివారం జీఎంసీ కౌన్సిల్ హాల్‌లో మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన పాలకవర్గం సమావేశం జరగనుంది. సభలో జరిగే అంశాలకు సంబంధించి అజెండాను అధికారులు సిద్ధం చేశారు. గత సమావేశాల్లో జరిగిన అంశాలే ఎక్కువగా ఉన్నాయి. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భారీ ప్రాజెక్టులకు సంబంధించి సభలో అభివృద్ధి ప్రాతిపదికన చర్చించనున్నారు. నగరంలో 11 గ్రామాల విలీనం ప్రతిపాదనతోపాటు మానస సరోవరం, గోరంట్ల అమృత్ తాగునీటి పథకం, రెడ్ ట్యాంక్ దుకాణ సముదాయం, కాకుమాను వారి తోట కార్మిక శాఖ వెల్ఫేర్ సెంటర్ స్థలం అభివృద్ధి తదితర సమస్యలు తిరిగి సభలో చర్చకు రానున్నాయి. ఒక్క మానస సరోవరానికే రూ.18.36 కోట్లు కేటాయింపు చేసేలా అజెండాలో పెట్టడం చర్చనీయాంశమైంది. ప్రస్తుత పాలకవర్గానికి మరో మూడు నెలలే గడువు ఉన్నందున ఈసారి సమావేశంలోనైనా భారీ అభివృద్ధి పనులకు సంబంధించి సభలో వాస్తవిక కోణంలో చర్చించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో నిర్ణయాలు తీసుకున్నా ఎందుకు అధికారులు అమలు చేయడం లేదో సభ దృష్టి సారించాల్సి ఉంది.

మార్కెట్ వద్ద రహదారిపై దుకాణాలు

వీటిపైనా దృష్టి పెట్టాలి..

- శంకర్‌విలాస్ ఓవర్ బ్రిడ్జి పనులతోపాటు నగరంలో అనుసంధాన, అనుబంధ రహదార్ల విస్తరణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులకు దిశానిర్దేశం చేయాల్సి ఉంది. ● గుత్తేదారులకు చెల్లింపుల విషయంలో ఇష్టానుసరం సిఫార్సులకు ప్రాధాన్యం ఇవ్వడం ఆపాల్సి ఉంది. ● నగరంలో ప్రజారోగ్య విభాగంలో అదనపు కార్మికులు, వాహనాల పేరుతో భారీ అక్రమాలు జరుగుతున్నట్లు విమర్శలున్నాయి. వీటిపైనా అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలని సభ్యులు కోరేందుకు సిద్ధమౌతున్నారు. ● ప్రణాళిక విభాగంలో అనధికార భవన నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయని, బీపీఎస్ వచ్చినా ప్లానుకు విరుద్ధంగా కట్టడాలు చేస్తున్నా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. వీటిపైనా సభ్యులు సభలో అధికారులను నిలదీయనున్నారు. ● రిజర్వాయర్‌ల వద్ద అనధికార ట్యాంకర్ల తరలింపుతో కొందరు సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రతి రిజర్వాయర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నీరు నింపే ప్రతి ట్యాంకర్ లెక్కలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ● ప్రధాన రహదార్లలో వెండార్ జోన్‌లు ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకుని రెడ్ జోన్లలోని రహదార్లపై వ్యాపారాలు చేయకుండా నిరోధించాల్సి ఉంది.

రౌడీయిజం, గంజాయిపై ఉక్కుపాదం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : మాదకద్రవ్యాల రహిత జిల్లా లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం నగరంపాలెంలో సంకల్పం, డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. గంజాయి వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరంగా ఎదురయ్యే పరిణామాల గురించి తెలిపారు. జిల్లాలో రౌడీయిజం, గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు. జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 279 మందిపై 53 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 236 మందిని అరెస్టు చేసి 157 కిలోల గంజాయి, 1.8 లీటర్ల ద్రవ గంజాయి, 17 వాహనాలు సీజ్ చేశామని చెప్పారు. అక్టోబర్ నుంచి డిసెంబరు వరకు 218 మందిపై 38 కేసులు నమోదు చేశామన్నారు. వారిలో 164 మందిని అరెస్టు చేసి 65 కిలోల గంజాయి, 150 గ్రాముల ద్రవ్య గంజాయి, 28 గ్రాముల ఎండీఎంఏ, 5 వాహనాలు జప్తు చేశామని చెప్పారు.

నైపుణ్య పరిశీలనకు 420 మంది

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తితిదే కల్యాణమండపంలో అఖండ హరినామ సంకీర్తన భజన బృందాలకు నిర్వహిస్తున్న నైపుణ్య పరిశీలన కార్యక్రమానికి విశేష స్పందన వస్తోంది. శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి 28 బృందాలకు చెందిన 420 మంది హాజరయ్యారు. న్యాయనిర్ణేతల ఎదుట భజన బృందాల సభ్యులు శ్రీవారి సంకీర్తనలు ఆలపించారు. తితిదే, హెచ్‌డీపీపీ అధికారి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త అమ్మడు, కల్యాణశ్రీరామ్ కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షించారు. భజన బృందాల సభ్యులకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.

సంకీర్తనలు ఆలపిస్తున్న భజన బృందం సభ్యులు

రూ.20.95 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి పనులకు ఆమోదం తెలియజేసినట్లు మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శుక్రవారం మేయర్ ఛాంబర్‌లో స్థాయీ సంఘం సమావేశం జరిగింది. సమావేశంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి అధికారులు సూచించిన అభివృద్ధి పనులను చర్చించి ఆయా పనులకు ఆమోదం తెలిపారు. ప్రతిపాదించిన 60 అంశాలకు సంబంధించి రూ.20.95 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ జీఎంసీ ఆదాయం పెంచేందుకు ఖాళీగా ఉన్న దుకాణాలను నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించేందుకు అనుమతి ఇచ్చామన్నారు. పాత గుంటూరు ప్రాంతంలో సెంట్రల్ డివైడర్ నిర్మాణం, మరమ్మతులకు గురైన పార్కుల్లో ఆధునిక హంగులతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డివిజన్ల వారీగా ప్రాధాన్య క్రమంలో సీసీ రోడ్లు, డ్రెయిన్‌లు, కల్వర్టుల నిర్మాణానికి ఆమోదించామన్నారు. విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులు వరప్రసాద్, మీరావలి, లక్ష్మీదుర్గ, భారతి, కోటేశ్వరరావు, బాలాజీ, కౌన్సిల్ కార్యదర్శి బి.శ్రీనివాసరావు, డీసీలు, ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు, స్థాయీ సంఘం సభ్యులు, అధికారులు

పీపీపీ విధానంతో రోగులు, విద్యార్థులపై భారం

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో చేపట్టనున్న పీపీపీ విధానంతో రాష్ట్రంలోని పేద రోగులు, వైద్య విద్య చదవనున్న విద్యార్థులపై అదనపు భారం పడుతుందని ప్రభుత్వ వైద్య కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అన్నారు. జనచైతన్య వేదిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యరంగంలో పీపీపీ విధానం అమలైతే అవనీతికి దారితీసే ప్రమాదం ఉందన్నారు. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 9న విజయవాడలో తలపెట్టిన సామూహిక నిరసన దీక్షలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, జనచైతన్య వేదిక అధ్యక్షులు లక్ష్మణరెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్, ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేళ్లూనుకున్న నిర్లక్ష్యం.. క్రీడా వేదికకు శాపం

బీఆర్ స్టేడియం గోడల్లో పిచ్చి మొక్కలు పెరిగి నెలలు గడుస్తున్న అధికారులు వీటిని తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు నిత్యం వాకింగ్ చేసేందుకు స్టేడియానికి వస్తుంటారు. స్టేడియం చుట్టూ ఉన్న గోడల్లో పిచ్చి మొక్కలు పెరిగి గోడలు పగుళ్లు ఇచ్చాయి. వీటిని తొలగించాలని క్రీడాకారులు పలుమార్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుంది. గోడలు పాడైపోతున్నాయని క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వీటిని తొలగించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, పట్నంబజారు

పేదల్ని ఆదుకొనేందుకు సేవా సంస్థలు ముందుకు రావాలి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పేదల్ని ఆదుకొనేందుకు ముందుకు రావాలని ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోపా) నగర అధ్యక్షుడు కె.వి.బ్రహ్మం అన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ఆవోపా సహకారంతో శుక్రవారం రాత్రి గాంధీ పార్కు, మార్కెట్, పాతబస్టాండు సెంటర్లలో రోడ్లపై ఉండే 150మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ పేదలకు సేవ చేసేందుకు ఆవోపా ఎల్లవేళలా ముందు వరసలో ఉంటుందన్నారు. చలికాలంలో రోడ్ల వెంబడి ఉండే పేదలకు ప్రతి ఆదివారం ఆహార పొట్లాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆవోపా కార్యదర్శి రాధాకృష్ణయ్య, కోశాధికారి మహంకాళి శ్రీనివాసరావు, అమరా రమేష్, మట్టుపల్లి రవికుమార్, ఆకుల రామకృష్ణ, గోపాలరావు, మద్ది సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ పార్కు సెంటర్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆవోపా నగర అధ్యక్షుడు కె.వి.బ్రహ్మం, శ్రీనివాసరావు, రమేష్, రవికుమార్

దశమ (10వ) వర్ధంతి

మంచి మనసుతో అందరి మనసులు ఆకట్టుకొని అందరూ నావాళ్ళు అని, అందరికీ ప్రేమను పంచిన నీవు భౌతికంగా మా మధ్య లేకున్నా, నీ జ్ఞాపకాలు మాకు చిరస్థాయిగా ఉంటాయి. అనుక్షణం నిన్ను స్మరించుకుంటూ నీ పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ.శే. శ్రీమతి ఏనుగుల నాగమల్లేశ్వరమ్మ గారు

భర్త: ఏనుగుల రమణ - 9246760466

కుమారులు - కోడళ్ళు | మనుమలు - మనుమరాళ్ళు
వెంకటేశ్వర్లు - సౌజన్య | అభినవ్ - హాసిని
శ్రీధర్ - వీణ | రిషిత్ - పూజ
ఉదయ్‌కుమార్ - పద్మజ | బబిత

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు, విజయవాడ.
4వ అంతస్తు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008.

గోరంట్లలోని ప్రస్తుత శాఖను మార్చుటకు ఆవరణ కావలెను

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు గుంటూరు జిల్లాలోని గోరంట్ల శాఖను మార్చుటకు ఇప్పటికే వున్న శాఖకు సమీపంలో 1000 - 1500 చ.అ.ల కార్పెట్టు ఏరియాతో సకల సదుపాయాలు, సౌకర్యాలతో సమృద్ధికరమైన విద్యుత్తు, పార్కింగ్ సౌకర్యాలతో గ్రౌండ్ ఫ్లోర్, లిఫ్ట్ సదుపాయంతో ఫస్ట్‌ఫ్లోర్ కలిగియున్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లు ఆహ్వానించుచున్నది. ఈ వసతి వెంటనే ఇచ్చుటకు సిద్ధముగా ఉండవలెను. ఆసక్తి కలిగిన ఆఫరుదారులు ది.16-01-2026 తేదీ సాయంత్రం 5.00 గం॥ల లోగా పైన పేర్కొన్న చిరునామాకు రెండు వేర్వేరు కవర్లపైన "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని వ్రాసి మరియు టెక్నికల్ బిడ్‌తోపాటు రూ.5000/- బయానాను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, విజయవాడ పేరుమీద విజయవాడలో చెల్లుబడయ్యేలాగా డిమాండ్ డ్రాఫ్టును తీసి వారి ఆఫర్లను సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంటు డిపార్టుమెంట్స్‌కు చెందిన ఆవరణ కలిగియున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరములకు దయచేసి www.centralbankofindia.co.in కు లాగిన్ కాగలరు. బ్యాంక్ వారు ఎలాంటి కారణములు చూపకుండానే ఆఫర్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కు కలిగియున్నారు. సంప్రదించవలసిన మొబైల్ నెం: 6304906617, 6304906740.

ది రీజినల్ హెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, విజయవాడ

సిబ్బంది సంక్షేమానికి కృషి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం, సంక్షేమానికి కృషి చేస్తామని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా గ్రీవెన్స్‌డే నిర్వహించారు. సిబ్బంది వినతులు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి ఆదేశించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

కేవీపీ కాలనీలో కట్టడి.. ముట్టడి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కొండా వెంకటప్పయ్య (కేవీపీ) కాలనీలో శుక్రవారం పోలీసులు కట్టడి.. ముట్టడి (కార్డెన్ సెర్చ్) కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్‌తోపాటు డీఎస్పీ అరవింద్, పట్టాభిపురం, నగరంపాలెం సీఐలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఎస్సైలు సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వేకువజాము 4.30 గంటలకు పెద్ద సంఖ్యలో పోలీసులు కేవీపీ కాలనీకి చేరుకుని మొత్తం 500 నివాసాల్లో తనిఖీ చేశారు. పాత నేరస్థులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను త్రినేత్ర మొబైల్ స్కానింగ్ పరికరంతో పరిశీలించారు. సరైన పత్రాలు లేని 40 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలు జప్తు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ కేవీపీ కాలనీలో గంజాయి వినియోగం జరుగుతుందనే సమాచారం ఉందన్నారు. జప్తు చేసిన వాహనాలకు సంబంధిత పత్రాలు సమర్పించిన తర్వాత వాహనాలను యజమానులకు అప్పగిస్తామని తెలిపారు.

అనుమానితుల వేలిముద్రలు పరిశీలిస్తున్న పోలీసులు

'దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా రెపరెపలు'

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : దోపిడీ సమాజం ఉన్నంత కాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ శుక్రవారం గుంటూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టులది పోరాటాలు, త్యాగాలతో కూడిన చరిత్రని అటువంటి తమని విమర్శించే అర్హత మతోన్మాదులకు లేదన్నారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శ్రామికవర్గం చెమటోడ్చి సృష్టిస్తున్న సంపద మొత్తం కార్పొరేట్లకు దోచిపెడుతోందని మండిపడ్డారు. సీపీఐ శ్రేణులు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, జిల్లా, నగర కార్యదర్శులు మాల్యాద్రి, అరుణ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుజ్జుల ఈశ్వరయ్య

కాల్వల్లో వ్యర్థాలు వేసేవారిపై అపరాధరుసుం

నగరపాలకసంస్థ: నగరంలో ప్రధాన డ్రెయిన్‌లు, కాల్వల్లో చెత్త, వ్యర్థాలు వేసేవారిని గుర్తించి భారీగా అపరాధ రుసుం విధించాలని, వాణిజ్య సంస్థలైతే సీజ్ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన జేకేసీ కాలేజీరోడ్డు, డొంక రోడ్డు, ఏటుకూరు రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ రహదారులపై అల్పాహార దుకాణాలు, బిర్యానీ పాయింట్‌ల వారు వంటలు చేస్తూ రహదార్లను పాడు చేస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకుని దుకాణాలను సీజ్ చేయాలన్నారు. ఏటుకూరు రోడ్డులో ఆక్రమణలను తొలగించాలని ప్రణాళిక అధికారులను ఆదేశించారు. డొంకరోడ్డు మూడు వంతెనల వద్ద ర్యాంపులను సరిచేయాలన్నారు. ఆర్టీవో కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఆహార నాణ్యత పరిశీలించారు. పర్యటనలో ఎస్ఎస్ సాంబయ్య, ఇంజినీరింగ్, ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

కాల్వల్లో పూడిక పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

మద్యం తాగిన వాహన చోదకులపై కేసులు

పట్నంబజారు: మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై శుక్రవారం రాత్రి తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మూడు వంతెనల సెంటర్‌లో మూడు కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సి.ఐ. అశోక్‌కుమార్ తెలిపారు.

తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

యువకుడి అదృశ్యం

పట్నంబజారు, న్యూస్‌టుడే: మంగళ్‌దాస్‌నగర్‌కు చెందిన బుద్దా పవన్‌కల్యాణ్ (20) అనే యువకుడు కనిపించటం లేదని శుక్రవారం పాతగుంటూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ట్రెక్ పూర్తి చేసిన పవన్‌కల్యాణ్ శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పాతగుంటూరు సి.ఐ.వెంకట ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పరీక్ష భవన్‌లో సమస్యల పరిష్కారంపై దృష్టి..

స్పందనకు వందనం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పాతబస్టాండ్ పరీక్ష భవన్‌లో నెలకొన్న సమస్యలపై ఈనాడులో శుక్రవారం 'అమ్మో.. పరీక్ష భవనమా..!' శీర్షికతో వచ్చిన కథనంపై విద్యా శాఖ అధికారులు స్పందించారు. డీఈవో డాక్టర్ షేక్ సలీం బాషా ఆదేశాలమేరకు ఏపీ సార్వత్రిక విద్యా పీఠం(ఏపీఓఎస్ఎస్) పరిధిలోని వరండాలో ఉంచిన వినియోగించని పాత సామగ్రిని పూర్తిగా తొలగించి శుభ్రం చేయించారు. మరుగుదొడ్లకు వెళ్లే మార్గంలో కుంగిపోయిన ఫ్లోరింగ్‌కు కూడా వెంటనే మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

పాతసామగ్రి తొలగించి శుభ్రం చేస్తున్న సిబ్బంది

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

పట్నంబజారు, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని లాలాపేట ఎస్.ఐ. రవికుమార్ సూచించారు. గాంధీనగర్ 5/1 లైనులో శుక్రవారం రాత్రి నిర్వహించిన సంకల్పం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నారాయణ, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు పాల్గొన్నారు.

గుంటూరు నేరవార్తలు: కొత్తపేటలోని నారాయణ కళాశాలలో శుక్రవారం కొత్తపేట పోలీసులు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ వీరయ్యచౌదరి విద్యార్థులతో డ్రగ్స్ వద్దు బ్రో అని ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సైలు హనుమంతురావు, సుబ్బారావు, రవికిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య రానీయొద్దు

పట్నంబజారు, న్యూస్‌టుడే: నగరంలోని అన్ని ముఖ్య ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం బస్టాండులోని తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌లో ఇప్పటివరకు నమోదైన రోడ్డు ప్రమాదాల కేసులు, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై, రాంగ్ రూట్లల్లో ప్రయాణించే వారిపై నమోదైన కేసుల వివరాల్ని ట్రాఫిక్ సి.ఐ.అశోక్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలని డీఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారులతో ట్రాఫిక్ పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.

31న బస్టాండులో వ్యాపారులతో సమావేశం

పట్నంబజారు, న్యూస్‌టుడే: పెదకాకాని బస్ స్టేషన్, తెనాలి బస్సు డిపో పరిధుల్లోని ఖాళీస్థలాలను 15 సంవత్సరాలు అద్దె ప్రాతిపదికపై వ్యాపార వర్గాల నుంచి టెండర్లు కోరనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ల దరఖాస్తులను ఏపీఎస్ ఆర్టీసీ వెబ్‌సైట్ ద్వారా జనవరి 7 లోపు తీసుకొని జనవరి 8న నెల్లూరులోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటల లోపు టెండర్లు వేయాలన్నారు. ఈ టెండర్ల ప్రక్రియ గురించి ఈ నెల 31న గుంటూరు బస్టాండులో వ్యాపారవర్గాలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

నూతక్కి పీహెచ్‌సీ వైద్యురాలిగా దివ్య

గుంటూరు, న్యూస్‌టుడే: నూతక్కి పీహెచ్‌సీ వైద్యురాలిగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సీహెచ్.దివ్య నియమితులయ్యారు. తూర్పుగోదావరి జిల్లా దొమ్మేరు పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఆమెను స్పౌజ్ గ్రౌండ్స్‌లో గుంటూరుకు బదిలీ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ శుక్రవారం ఉత్తర్వులు వెలువరించారు.

జడ్‌ఎంవో ఇంక్రిమెంట్ నిలిపివేత

గుంటూరు, న్యూస్‌టుడే: గుంటూరు జడ్‌ఎంవో... గతంలో ప్రకాశం జిల్లా డీఎంహెచ్‌వోగా పనిచేసిన డాక్టర్. బి.వినోద్‌కుమార్‌కు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్ నిలిపేస్తూ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డోర్నాలలో కాంట్రాక్టు పద్ధతిలో ఓ స్టాఫ్ నర్సు నియామకానికి సంబంధించి ఆయనపై ఆరోపణలొచ్చాయి. అప్పట్లో ప్రభుత్వం విచారణ చేయించగా.. ఆ నివేదిక ప్రకారం చర్యలు తీసుకున్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.74/2023 ఇన్ ఓ.యస్.నెం.611/2015

అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి — జడ్జిమెంట్ హోల్డర్
మరియు
పెరికలపూడి రమేష్ — జడ్జిమెంట్ డిబిటార్

యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా క్రింద వుదహరించిన షెడ్యూలు ఆస్తిని ది.20-01-2026 తేదీన ఉదయం.10-30 నిమిషము పైకోర్టులో బహిరంగ వేలము వేయబడును. ఏవరైనను బహిరంగ వేలములో కోర్టు వారు నిర్ణయించిన వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చును. హెచ్చు పాటదారులకు ఆస్తిని వారి పరము చేయబడును.

షెడ్యూలు ఆస్తి: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-రిజిస్ట్రారు, గుంటూరు మున్సిపల్ ఏరియాలో కానటివంటి, గుంటూరు గ్రామ సర్వే నెం.404లో మింజుమలై య.9-16 సెంట్లులో మింజుమలై 180 చదరపు గజములలో వుత్తరము వైపున 90 చదరపు గజములు మరియు ఐందులోని ఆర్‌సిసి డాబా ఇల్లు, మున్సిపల్ అస్సెస్మెంట్ నెం.51264జి/1 డోర్.నే.8-16-7/2, కరంటు సర్వీసు నే.203598 కలిగిన ఆస్తికి క్రింది హద్దులు.

తూర్పు: రోడ్డు, దక్షిణము: ఆరేతోటి మరియదాసు ఆస్తి, పడమర: పోలేపల్లి వెంకయ్య ఆస్తి, ఉత్తరము: షేక్ అబ్దుల్ ఘని ఆస్తి, ఈ హద్దుల మధ్య 90 చదరపు గజములు మరియు అందులోని ఆర్‌సిసి డాబా ఇల్లు.

డిహెచ్‌ఆర్ విలువ రూ.25,00,000/- కోర్టు అమీనా ఆస్తి విలువ రూ.28,00,000/- వేలము జరుగు తేదీ 20-01-2026, ఉదయం గం.10-30ని.

ఇట్లు: పుప్పాల వెంకటరెడ్డి, M.A, L.L.M,
యన్నం శేషుకుమారి, B.A, B.L.,
వాది తరపు న్యాయవాదులు, గుంటూరు. 9397076226

వంగవీటి సేవలు మరువలేనివి

నెహ్రూనగర్: పేదలు, కార్మికుల కోసం మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా చేసిన సేవలు మరువలేనివని కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రగోపు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం గుంటూరులోని కాపునాడు జిల్లా కార్యాలయంలో రంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో కాపునాడు ఐదు జిల్లాల అధ్యక్షులు బి.వెంకట్రావు, రాష్ట్ర ఉప కార్యదర్శి సదాశివరావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, కార్యదర్శి పాపన లక్ష్మీరామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షులు శ్రీనివారావు, కోశాధికారి కోటేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

నెహ్రూనగర్: నెహ్రూనగర్, కొత్తపేట, బుచ్చయ్యతోట పరిసర ప్రాంతాల్లో రంగా వర్ధంతి సభలు నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గుంటూరు నేరవార్తలు: వంగవీటి మోహనరంగా, మహానటి సావిత్రి చిరస్మరణీయులని తెలగ అభ్యుదయ సంఘం నాయకులు విజయ్‌కుమార్, శ్రీకాంత్, వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం విజయదుర్గానగర్‌లోని తెలగ అభ్యుదయ సంఘం కార్యాలయంలో వంగవీటి, సావిత్రి సంస్మరణ సభ నిర్వహించారు. నాయకులు కృష్ణమూర్తి, రోహిత్, నరేంద్ర, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చయ్యతోటలో ఎమ్మెల్యే నసీర్

పట్నంబజారు: రాజీవ్‌గాంధీభవన్‌లో శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్‌సింగ్, వంగవీటి రంగా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్లా సునీల్ జాఫర్, ఆర్.సాయి, పి.రవి పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ భవన్‌లో...

ఎన్టీఆర్ సర్కిల్: రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన వంగవీటి రంగా ప్రజాదరణ పొందిన నేత అని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. యాదవ బజార్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే నసీర్, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, తెదేపా నాయకులు దాసరి రాజామాస్టారు, నాగేశ్వరరావు, శనక్కాయల రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

రంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాపునాడు నాయకులు

ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి శారీస్ ఫెస్టివల్

రానున్న వివాహ సీజన్ & సంక్రాంతి పండుగల సందర్భంగా 100% స్వచ్ఛమైన చేనేత వస్త్రాల ప్రదర్శన & అమ్మకం

తేది: 27 నుంచి 31 డిసెంబర్ 2025 & 1st జనవరి 2026 6 రోజులు మాత్రమే ఉ. 10.30 నుంచి రా. 8.00 వరకు

వేదిక: శుభం కన్వెన్షన్ సెంటర్, ఇన్నర్ రింగ్‌రోడ్, గుంటూరు.

సంప్రదించండి: 95735 53337 లేదా 9000346337 info@indiansilkgallery.com

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ (RACPC), డోర్ నెం.26-1-52, కన్నవారి తోట, గుంటూరు-522004

డిమాండ్ నోటీసు

NPA Account Nos: 1) Home Loan A/c No.43180388223, 2) SBI Suraksha Loan A/c No.43180439981, 3) Home Topup Loan A/c No.43265858832

(III) డిమాండ్ నోటీసు తేది: 19.12.2025 NPA తేది: 18.12.2025

తేది: 19.12.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గుంటూరు పశ్చిమ

నిధుల వినియోగానికి అవకాశం కల్పించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో సాధారణ నిధుల బిల్లులు పాసయ్యేలా చూడాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజకు అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు, ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు వెంకట సాంబశివరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం తాడేపల్లిలోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. అదేవిధంగా సీఎఫ్ఎంఎస్ సీఈఓ ఎ.గౌతమ్‌ను మంగళగిరిలో కలిసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): ధర వరలు

టమాట 45, వంగ 22, బెండ 36, పచ్చిమిర్చి 40, కాకర 48, బీర 50, క్యాలిఫ్లవర్ 28, క్యాబేజీ 24, క్యారెట్ 32, దొండ 36, బంగాళదుంప 25, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 44, దోస 36, సొర 20, పొట్ల 32, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 32, చామదుంప 25, బీట్‌రూట్ 27, కీరదోసకాయ 34, బీన్స్ 72, క్యాప్సికమ్ 54, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 25, అల్లం 75, వెల్లుల్లి 150. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? కేవీపీకాలనీ రెండో లైన్‌లోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలడంలేదు. దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు** ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయిస్తాం. **-బుల్లయ్య, శానిటరీ సూపర్‌వైజర్**

వ్యర్థాల తొలగింపు: ఎస్సీ బంగ్లా రోడ్డులో చెత్తతో కూడిన వ్యర్థాలు ఎక్కువగా ఉండడంతో దోమల వ్యాపిస్తున్నాయి. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి సిబ్బందితో వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

స్పందనకు వందనం

నూతక్కి పీహెచ్‌సీ వైద్యురాలిగా దివ్య

గుంటూరు, న్యూస్‌టుడే: నూతక్కి పీహెచ్‌సీ వైద్యురాలిగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సీహెచ్.దివ్య నియమితులయ్యారు. తూర్పుగోదావరి జిల్లా దొమ్మేరు పీహెచ్‌సీలో పనిచేస్తోన్న ఆమెను స్వాజ్ (గ్రౌండ్)లో గుంటూరుకు బదిలీ చేస్తూ వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ శుక్రవారం ఉత్తర్వులు వెలువరించారు.

మళ్లీ పాత కథేనా..!

- గతంలో అంశాలే తిరిగి సభ ముందుకు
- జీఎంసీ పాలకవర్గ సాధారణ సమావేశం నేడు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

జీఎంసీ పరిధిలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులతోపాటు డివిజన్ స్థాయిలో నెలకొన్న సమస్యలపై పాలకవర్గం విస్తృత స్థాయిలో చర్చించి తీర్మానాలు చేయనున్నారు.. శనివారం జీఎంసీ కౌన్సిల్ హాల్‌లో మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన పాలకవర్గం సమావేశం జరగనుంది. సభలో జరిగే అంశాలకు సంబంధించి అజెండాను అధికారులు సిద్ధం చేశారు. గత సమావేశాల్లో జరిగిన అంశాలే ఎక్కువగా ఉన్నాయి. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భారీ ప్రాజెక్టులకు సంబంధించి సభలో అభివృద్ధి ప్రాతిపదికన చర్చించనున్నారు. నగరంలో 11 గ్రామాల విలీనం ప్రతిపాదనతోపాటు మానస సరోవరం, గోరంట్ల అమృత్ తాగునీటి పథకం, రెడ్ ట్యాంక్ దుకాణ సముదాయం, కాకుమాను వారి తోట కార్మిక శాఖ వెల్ఫేర్ సెంటర్ స్థలం అభివృద్ధి తదితర సమస్యలు తిరిగి సభలో చర్చకు రానున్నాయి. ఒక్క మానస సరోవరానికే రూ.18.36 కోట్లు కేటాయింపు చేసేలా అజెండాలో పెట్టడం చర్చనీయాంశమైంది. ప్రస్తుత పాలకవర్గానికి మరో మూడు నెలలే గడువు ఉన్నందున ఈసారి సమావేశంలోనైనా భారీ అభివృద్ధి పనులకు సంబంధించి సభలో వాస్తవిక కోణంలో చర్చించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో నిర్ణయాలు తీసుకున్నా ఎందుకు అధికారులు అమలు చేయడం లేదో సభ దృష్టి సారించాల్సి ఉంది.

మార్కెట్ వద్ద రహదారిపై దుకాణాలు

వీటిపైనా దృష్టి పెట్టాలి..

● శంకర్‌విలాస్ ఓవర్ బ్రిడ్జి పనులతోపాటు నగరంలో అనుసంధాన, అనుబంధ రహదార్ల విస్తరణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులకు దిశానిర్దేశం చేయాల్సి ఉంది. ● గుత్తేదారులకు చెల్లింపుల విషయంలో ఇష్టానుసరం సిఫార్సులకు ప్రాధాన్యం ఇవ్వడం ఆపాల్సి ఉంది. ● నగరంలో ప్రజారోగ్య విభాగంలో అదనపు కార్మికులు, వాహనాల పేరుతో భారీ అక్రమాలు జరుగుతున్నట్లు విమర్శలున్నాయి. వీటిపైనా అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలని సభ్యులు కోరేందుకు సిద్ధమౌతున్నారు. ● ప్రణాళిక విభాగంలో అనధికార భవన నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయని, బీపీఎస్ వచ్చినా ప్లానుకు విరుద్ధంగా కట్టడాలు చేస్తున్నా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. వీటిపైనా సభ్యులు సభలో అధికారులను నిలదీయనున్నారు. ● రిజర్వాయర్ల వద్ద అనధికార ట్యాంకర్ల తరలింపుతో కొందరు సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రతి రిజర్వాయర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నీరు నింపే ప్రతి ట్యాంకర్ లెక్కలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ● ప్రధాన రహదార్లలో వెండర్ జోన్‌లు ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకుని రెడ్ జోన్లలోని రహదార్లపై వ్యాపారాలు చేయకుండా నిరోధించాల్సి ఉంది.

కాల్వల్లో వ్యర్థాలు వేసేవారిపై అపరాధ రుసుం

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రధాన డ్రెయిన్‌లు, కాల్వల్లో చెత్త, వ్యర్థాలు వేసేవారిని గుర్తించి భారీగా అపరాధ రుసుం విధించాలని, వాణిజ్య సంస్థలైతే సీజ్ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన జేకేసీ కాలేజీరోడ్డు, డొంక రోడ్డు, ఏటుకూరు రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ రహదారులపై అల్పాహార దుకాణాలు, బిర్యానీ పాయింట్ల వారు వంటలు చేస్తూ రహదార్లను పాడు చేస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకుని దుకాణాలను సీజ్ చేయాలన్నారు. ఏటుకూరు రోడ్డులో ఆక్రమణలను తొలగించాలని ప్రణాళిక అధికారులను ఆదేశించారు. డొంకరోడ్డు మూడు వంతెనల వద్ద ర్యాంపులను సరి చేయాలన్నారు. ఆర్టీవో కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఆహార నాణ్యత పరిశీలించారు. పర్యటనలో ఎస్ఎస్ సాంబయ్య, ఇంజినీరింగ్, ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి

నగరంలోని అంకమ్మనగర్ నుంచి కంకర గుంట వరకు సైడ్ డ్రెయిన్లలో పారిశుద్ధ్య సిబ్బంది పూడిక సక్రమంగా తీయకపోవడంతో మురుగు నీటి పారుదల కావడం లేదు. దుర్వాసన వెదజల్లుతుండడంతో భరించలేకపోతున్నామని స్థానికులు అంటున్నారు. దోమల బెడద అధికంగా ఉందని, వ్యాధులు వచ్చే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి డ్రెయిన్లలో పూడిక తీసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం.. రూ.20.95 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి పనులకు ఆమోదం తెలియజేసినట్లు మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శుక్రవారం మేయర్ ఛాంబర్‌లో స్థాయీ సంఘం సమావేశం జరిగింది. సమావేశంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, విభాగాల అధిపతులు, స్థాయీ సంఘం సభ్యులు ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి అధికారులు సూచించిన అభివృద్ధి పనులను చర్చించి ఆయా పనులకు ఆమోదం తెలిపారు. ప్రతిపాదించిన 60 అంశాలకు సంబంధించి రూ.20.95 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ జీఎంసీ ఆదాయం పెంచేందుకు ఖాళీగా ఉన్న దుకాణాలను నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించేందుకు అనుమతి ఇస్తున్నామన్నారు. పాత గుంటూరు ప్రాంతంలో సెంట్రల్ డివైడర్ నిర్మాణం, మరమ్మతులకు గురైన పార్కుల్లో ఆధునిక హంగులతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డివిజన్ వారీగా ప్రాధాన్య క్రమంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణానికి ఆమోదించామన్నారు. విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థాయీ సంఘ సభ్యులు వరప్రసాద్, మీరా వలి, లక్ష్మీధర్, భారతి, కోటేశ్వరరావు, బాలాజీ, కౌన్సిల్ కార్యదర్శి బి.శ్రీనివాసరావు, డీఈలు, ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు, స్థాయీ సంఘ సభ్యులు, అధికారులు

సంక్రాంతి నాటికి పల్లెల్లోనూ అన్న క్యాంటీన్లు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సంక్రాంతి కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పల్లెల్లోనూ అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు నిర్ణయించారని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన అన్నక్యాంటీన్లు సంక్రాంతి కానుకగా పల్లెల్లోనూ ఏర్పాటు చేయనుందన్నారు. వచ్చే జనవరి 10వ తేదీ నాటికి పనులు పూర్తి చేసి.. 13, 15 తేదీల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. దీని వల్ల పల్లెల్లోనూ పేద కూలీలకు ఆకలి తీరుతుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టి పేదవారి ఆకలి తీరుస్తున్న కూటమి ప్రభుత్వం కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు.

మొక్కలు ఇలా నాటొచ్చా..?

కలెక్టర్ బంగ్లా రోడ్డులో డబ్బాలతో సహా భూమిలో నాటిన మొక్క

నగరంలో వేల మొక్కలు నాటుతున్నామని ప్రచారం చేస్తున్న నగర పాలక సంస్థ అధికారుల పనితీరును చూసి నగర ప్రజలు విస్తుపోతున్నారు. కలెక్టర్ బంగ్లా రోడ్డులో ఇటీవల కాలంలో మూడు అడుగుల ఎత్తులో మొక్కలను డబ్బాల్లో తీసుకొచ్చి నాటారు. అయితే డబ్బాలు తొలగించకుండా దానే భూమిలో నాటేశారు. అటుగా వెళ్తున్న ప్రజలు ఇదేం తీరు.. ఇలా నాటితే అవి బతుకుతాయా.. అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన మొక్కలను ఇలా ఇష్టారీతిన నాటి మమ అనిపిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. **-న్యూస్‌టుడే, కలెక్టరేట్**

కనులపండువగా స్వామి కల్యాణోత్సవం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల అన్నపూర్ణనగర్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో దశవతార కల్యాణోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారి కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ ఛైర్మన్ కంచర్ల ఆంజనేయులు, అధ్యక్షుడు యర్రంశెట్టి వేణుగోపాల్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

అయ్యప్పకు మహా కలశాభిషేకం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: మల్లారెడ్డినగర్ శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయం పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15వ మండల పూజ మహోత్సవాలు శనివారం మెట్ల పూజతో ముగుస్తాయని ఛైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. శనివారం ఉదయం అష్ట ద్రవ్య మహాగణపతి హోమం, నవకలశార్చన, అయ్యప్పకు మహా కలశాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు విశేష అన్నప్రసాద వితరణ, సాయంత్రం ప్రత్యేకంగా మెట్ల పూజ, డప్పు శ్రీను అయ్యప్ప భజన, రాత్రి అయ్యప్పలకు భిక్షతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

గుంటూరు నగరం: ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారంపేటలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీ-1 సెక్షన్ డీఈఈ గురవయ్య తెలిపారు. ఒకటి నుంచి ఏడో లైన్ వరకు విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

ఈవీఎం గోదాము తనిఖీ

కలెక్టరేట్(గుంటూరు): కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా శుక్రవారం తనిఖీ చేశారు. డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సాహితి స్పోర్ట్స్ ఫెస్టివల్ మీట్ 30న

ఏటీ అగ్రహారం: ఈ నెల 30, 31 తేదీల్లో ఎన్టీఆర్ స్టేడియంలో సాహితీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ ఫెస్టివల్ మీట్ నిర్వహిస్తున్నట్లు అకాడమీ కార్యదర్శి ఆర్.శివాజీ తెలిపారు. చంద్రమౌళినగర్‌లోని భాజపా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి జయప్రకాష్ నారాయణ, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పెస్టివల్ మీట్ కరపత్రాలు శుక్రవారం ఆవిష్కరించారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.సైదయ్య, బాపట్ల జిల్లా బాక్సింగ్ సెక్రటరీ ఆర్ శివరామకృష్ణ వర్మ, కోచ్‌లు గణపతి, చెన్నారెడ్డి, భాజపా నాయకులు పాల్గొన్నారు.

దశమ (10వ) వర్ధంతి

కీ.శే. శ్రీమతి ఏనుగుల నాగమల్లేశ్వరమ్మ గారు

భర్త: ఏనుగుల రమణ - 9246760466

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీస్, విజయవాడ

గోరంట్లలోని ప్రస్తుత శాఖను మార్చుటకు ఆవరణ కావలెను

...హోల్డర్స్ నుండి ఆఫర్లు ఆహ్వానించుచున్నది. ఈ వసతి వెంటనే ఇచ్చుటకు సిద్ధముగా ఉండవలెను. ఆసక్తి కలిగిన ఆఫరుదారులు ది.16-01-2026 తేదీ సాయంత్రం 5.00 గం||ల లోగా పైన పేర్కొన్న చిరునామాకు రెండు వేర్వేరు కవర్లపైన "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని వ్రాసి మరియు టెక్నికల్ బిడ్‌తోపాటు రూ.5000/- బయానాను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, విజయవాడ పేరుమీద విజయవాడలో జమయ్యేలాగా డిమాండ్ డ్రాఫ్ట్‌ను తీసి వారి ఆఫర్లను సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంటు డిపార్టుమెంట్స్‌కు చెందిన ఆవరణ కలిగియున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరములకు దయచేసి www.centralbankofindia.co.in కు లాగ్‌ఇన్ కాగలరు. బ్యాంక్ వారు ఎలాంటి కారణములు చూపకుండానే ఆఫర్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కు కలిగియున్నారు. సంప్రదించవలసిన మొబైల్ నెం: 6304906617, 6304906740.

ది రీజినల్ హెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, విజయవాడ

గడువులోగా ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాల్సిందే

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు): భారత ఎన్నికల కమిషన్ నెట్‌వర్క్ యాప్‌లో జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను జనవరి పదో తేదీ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 17,98,368 మంది ఓటర్లలో 8,44,489 (46.96 శాతం) మందిని మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో తప్పొప్పులు జరిగితే.. ఫారం 6, 7, 8 ద్వారా సరి చేస్తారన్నారు. బీఎల్వోలకు గుర్తింపు కార్డులు అందించామని, కలర్ ఓటర్ జాబితాలు సైతం అందించినట్లు చెప్పారు. ఇంటి నంబర్లు లేనిచోట నోషనల్ ఇంటి సంఖ్యలు సంబంధిత మున్సిపల్, పంచాయతీల సహకారంతో ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సమావేశంలో కంచర్ల శివరామయ్య(తెదేపా), కె.ప్రేమ్‌కుమార్(వైకాపా), సీహెచ్.త్రినాథ్(జనసేన), సీహెచ్.వాసు(బీఎస్పీ), బిళ్లా సునీల్(కాంగ్రెస్), డీఆర్వో ఖాజావలి, ఓటర్ నమోదు అధికారులు ఎం.గంగరాజు, లక్ష్మీకుమారి, శ్రీనివాస్, చల్లా ఓబులేసు పాల్గొన్నారు.

పనులు చేసేది ఇలాగేనా?

శిథిల స్తంభాలు తొలగించకుండానే సైడు కాల్వ నిర్మాణం

పట్టాభిపురం, న్యూస్‌టుడే

విషయం: శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్తు స్తంభాలు
ఏం చేస్తున్నారు: పడిపోయే స్థితిలో ఉన్న స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయకుండానే సైడు కాల్వల నిర్మాణం
ఎక్కడ: కృష్ణనగర్ ఆరో లైనులో
ఎప్పటి నుంచి: వారం రోజులకు పైగానే పనులు సాగుతున్నాయి.

పట్టించుకోని యంత్రాంగం..

ఎక్కడైనా అభివృద్ధి పనులు చేపట్టే ముందు ఆ ప్రాంతానికి వెళ్లి పర్యవేక్షించడం, ఏవిధంగా పనులు చేపట్టాలి, ఏమేం చర్యలు తీసుకోవాలని అధికారులు పరిశీలించాలి. గుంటూరులో ప్రత్యక్ష పరిశీలన విధానం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించింది. కృష్ణనగర్ ఆరో లైనులో మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప స్తంభాలు ఉన్నాయి. ఒక స్తంభం గతంలోనే శిథిలావస్థకు చేరుకొని ఒరిగిపోవడంతో స్థానికులే సిమెంటు దిమ్మె నిర్మించారు. అక్కడే మరో సిమెంటు స్తంభంపై వేప చెట్టు కొమ్మ విరిగి పడడంతో పైభాగంలో పెచ్చులూడి ఒరిగింది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సైడు కాల్వలు నిర్మిస్తున్నారు. శిథిల స్తంభాలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ అధికారులు విద్యుత్తు శాఖ అధికారులకు సమాచారం అందించలేదు. అవి ప్రస్తుతం నిర్మిస్తున్న సైడు కాల్వకు మధ్యలో వస్తున్నాయి. అసలే అంతంతమాత్రంగా ఉన్న ఇనుప విద్యుత్తు స్తంభం మురుగునీటికి తుప్పు పట్టి ఏక్షణంలోనైనా కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది పూడిక తొలగించడం కూడా కష్టంగా ఉంటుందని వాపోతున్నారు. స్తంభాలు తొలగించాక సైడు కాల్వ నిర్మించాలని మొత్తుకున్నా పట్టించుకునేవారే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శిథిల స్తంభాలను తక్షణమే తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కాల్వ మధ్యలో శిథిలావస్థకు చేరుకున్న స్తంభం

సిమెంటు స్తంభం పెచ్చులూడిపోయి ఒరిగిపోతున్నా మార్చకుండానే...

గుణపాఠం నేర్వరా..

విద్యానగర్ నాలుగో లైను రెండో అడ్డరోడ్డులో విద్యుత్తు స్తంభం తొలగించకుండానే సైడు కాల్వ నిర్మించారు. కాల్వ ఏర్పాటు చేసే సమయంలో నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు గుర్తించి అప్పట్లోనే విద్యుత్తు శాఖ సిబ్బందికి తెలియజేసి ఉంటే.. స్తంభం అక్కడ నుంచి తొలగించి పక్కగా ఏర్పాటు చేసేవారు. అధికారులు ఆ పని చేయకపోవడంతో ఇప్పుడు స్థానికులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మురుగునీరు నిలిచిపోవడం వల్ల దోమలు ప్రబలి రాత్రిళ్లు నిద్ర పట్టడం లేదని, అంతేగాకుండా రోగాల బారిన పడాల్సి వస్తోందని ఆ ప్రాంతీయులు వాపోతున్నారు.

ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి శారీస్ ఫెస్టివల్

రానున్న వివాహ సీజన్ & సంక్రాంతి పండుగల సందర్భంగా
100% స్వచ్ఛమైన చేనేత వస్త్రాల ప్రదర్శన & అమ్మకం

తేది: 27 నుంచి 31 డిసెంబర్ 2025 & 1st జనవరి 2026
6 రోజులు మాత్రమే
ఉ. 10.30 నుంచి రా. 8.00 వరకు

వేదిక: శుభం కన్వెన్షన్ సెంటర్, ఇన్నర్ రింగ్‌రోడ్, గుంటూరు.

బనారసి ప్రత్యేక సేకరణ | పశ్చిమ బెంగాల్ బోటిక్ వస్తువులు | టస్సార్ కాంత & ప్రింటెడ్ | చందేరి / మహేశ్వరి / కోటా రాజ్‌కోట్ పటోలా | పోచంపల్లి ఇక్కత్ | బెంగళూరు ప్యూర్ క్రేప్ సిల్క్స్ | బీహార్ & జార్ఖండ్ టస్సార్ వస్త్రాల మెటీరియల్స్ | గద్వాల్ | కలంకారి | కాంచీపురం | పైతాని చీరలు | వెంకటగిరి / ఉప్పాడ జమ్దాని చీరలు మరియు కాటన్ దుస్తులు మెటీరియల్స్ | బెడ్ లినెన్లు | ఆభరణాలు

సంప్రదించండి: 95735 53337 లేదా 9000346337 Info@indiansilkgallery.com

రైతులకు పారదర్శకంగా సేవలు అందించాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రైతులకు పారదర్శకంగా సేవలందించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచించారు. మిర్చియార్డు ఛైర్మన్‌గా నియమితులైన తెదేపా నేత కుర్రా అప్పారావును ప్రవీణ్ దంపతులు అభినందించారు. ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ తెదేపాలో కష్టపడి సేవలందించే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. తెదేపా ఆవిర్భావం నుంచి కుర్రా అప్పారావు కుటుంబం సేవలు అందించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అప్పారావు మాట్లాడుతూ తనను మిర్చియార్డు ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా రైతులకు సేవలు అందిస్తామన్నారు.

అప్పారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే

వంగవీటి సేవలు చిరస్మరణీయం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన రంగా వర్ధంతి కార్యక్రమాల్లో ఆమెతో పాటు జిల్లా తెదేపా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గోరంట్ల, న్యూస్‌టుడే: రంగా వర్ధంతిని పురస్కరించుకుని వైకాపా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు గోరంట్ల చిల్లీస్ కూడలిలోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రాము, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, నాయకులు మండేపూడి పురుషోత్తం, వై.కోటి, ముత్యాలరాజు పాల్గొన్నారు.

రంగా విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవి, పిల్లి మాణిక్యరావు

జడ్ఎంవో ఇంక్రిమెంట్ నిలిపివేత

గుంటూరు: గుంటూరు జడ్ఎంవో... గతంలో ప్రకాశం జిల్లా డీఎంహెచ్‌వోగా పనిచేసిన డాక్టర్. బి.వినోద్‌కుమార్‌కు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్ నిలిపేస్తూ వైద్యారోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డోర్నాలలో కాంట్రాక్టు పద్ధతిలో ఓ స్టాఫ్‌నర్సు నియామకానికి సంబంధించి ఆయనపై ఆరోపణలొచ్చాయి. అప్పట్లో ప్రభుత్వం విచారణ చేయించగా.. ఆ నివేదిక ప్రకారం చర్యలు తీసుకున్నారు.

రైతులకు అండగా ఉంటాం

గోరంట్ల, న్యూస్‌టుడే: అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు అండగా ఉంటామని వైకాపా తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని వైకాపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ (RACPC), డోర్ నెం.26-1-52, కన్నవారి తోట, గుంటూరు-522004

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ షేక్ సలీమ్, తండ్రి : ఎస్‌కె. ఖాదర్ బాషా, డోర్ నెం. 25-25-192, అర్బన్ హెల్త్ సెంటర్ దగ్గర, కృష్ణబాబు కాలనీ, లాలాపురం రోడ్, గుంటూరు-522004. మరొక చిరునామా : డోర్ నెం. 3-2-543/6, 4వ లైన్, ఫాతిమాపురం, జూట్ మిల్ రోడ్, గుంటూరు-522006.
NPA Account Nos : 1) Home Loan A/c No.43180388223, 2) SBI Suraksha Loan A/c No.43180433981, 3) Home Topup Loan A/c No.43265858832

(II) బకాయి మొత్తం: తేది.19.12.2025 నాటికి మొత్తం రూ.39,57,857/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) + పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ||వితో కలిపి చెల్లించవలెను.

(III) డిమాండ్ నోటీసు తేది: 19.12.2025 NPA తేది: 18.12.2025

షెడ్యూలు ఆస్తి వివరములు
శ్రీ షేక్ సలీమ్, తండ్రి : షేక్ ఖాదర్ బాషా గారికి చెందిన ఆస్తి.

షెడ్యూల్ : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, రామచంద్రపుర అగ్రహారం, పట్టా నెం.1053, రామచంద్రపుర అగ్రహారం గ్రామ డి నెం.37/1, ప్లాట్ నెం.1 నందు విస్తీర్ణం 277.8 చ||గ||ులలోని పడమర వైపున విస్తీర్ణం 222.22 చ||గ||ులలోని దక్షిణం వైపున విస్తీర్ణం 120 చ||గ||లు, రోడ్డు విస్తరణ కొరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు విస్తీర్ణం 6.78 చ||గ||లు ఇచ్చిన తరువాత, విస్తీర్ణం 113.22 చ||గ||ులలోని స్థలంతో పాటు ఆర్‌సిసి భవనం మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.1021217176 తో కలదు. హద్దులు (సమీప డోర్ నెం.25-25-192) : తూర్పు : వెంపటి లక్ష్మారెడ్డి గారికి చెందిన స్థలం – 27'00", దక్షిణం : 30 అ||ల వెడల్పు రోడ్డు – 37'9", పడమర : రోడ్డు – 27'0", ఉత్తరం : మునిపల్లి రవీంద్రనాథ్ గారికి చెందిన స్థలం – 37'9".
ఈ హద్దుల యందు విస్తీర్ణం 113.22 చ||గ||లు లేదా 94.66 చ||మీ||లులోని స్థలంతో పాటు ఆర్‌సిసి భవనం కలదు.
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.12495/2022, తేది.28.09.2022 ప్రకారం)

పైన చెప్పబడిన ఋణగ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు బ్రాంచ్ (0844), గుంటూరు వారి నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారం నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తముల ను ఈ పత్రికా ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది: 19.12.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఒత్తిడి లేని విద్య అందించడంలో బాలకుటీర్ ముందంజ

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఒత్తిడి లేని విద్యను అందించడంలో శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ విద్యా సంస్థలు ఎప్పుడూ ముందంజలో ఉంటాయని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ వజ్రోత్సవాలు చేతన ప్రాంగణంలో జరిగాయి. పూర్వ విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సత్కరించారు. శైలజ మాట్లాడుతూ సంస్థ పూర్వ విద్యార్థిగా మళ్లీ బాలకుటీర్ వచ్చి అందర్నీ కలవడం సంతోషంగా ఉందన్నారు. బాలకుటీర్ విద్యా సంస్థల వ్యవస్థాపక కార్యదర్శి నన్నపనేని మంగాదేవి, సంయుక్త కార్యదర్శి జయశ్రీ, చేతన నిర్వాహకురాలు మరుద్వతి, సీఏఓ దుర్గా రఘురాం తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యం.. సంస్కారాన్ని నేర్పుతుంది

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: సాహిత్యం సంస్కారాన్ని నేర్పుతుందని మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య విస్తాలి శంకరరావు అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని పద్మావతి కల్యాణ మండపంలో సీహెచ్ లక్ష్మీనారాయణ స్మారక సాహిత్య పురస్కార ప్రదాన సభ శుక్రవారం జరిగింది. సభకు ఎంసీ దాస్ అధ్యక్షత వహించారు. ఆచార్య శంకరరావు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ స్మారకంగా ఇచ్చే పురస్కారం సాహిత్య విమర్శ రంగంలో ప్రముఖులకు ఇవ్వటం ఆనందదాయకమన్నారు. రాష్ట్ర మాజీ డీజీపీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ తమ తండ్రి లక్ష్మీనారాయణ ఆశయాలను కొనసాగించేందుకే ఆరు సంవత్సరాలుగా పురస్కార ప్రదానం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సాహిత్య విమర్శకురాలు లక్ష్మీనారాయణ కుమార్తె ప్రొఫెసర్ సీహెచ్ సుశీలమ్మ ఈ పురస్కారాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ లక్ష్మణ చక్రవర్తికి అందించి సత్కరించారు. తొలుత లక్ష్మీనారాయణ చిత్రపటానికి నిర్వాహకులు, అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ షేక్ అహ్మద్ షరీఫ్, సాహితీవేత్తలు డాక్టర్ పాపినేని శివ శంకర్, లక్ష్మీనారాయణ, డాక్టర్ వెంకటేశ్వర్లు, మాధవరావు, డాక్టర్ వెంకటరమణ, రవికృష్ణ, డాక్టర్ వీవీ రామ్‌కుమార్, డాక్టర్ సుశీల, డాక్టర్ నాగరాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పురస్కారం అందుకుంటున్న డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి

'చిరుమామిళ్ల'కు ఉత్తమ పురస్కారం

మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ నుంచి అవార్డు అందుకుంటున్న మల్లికార్జునరావు, కుటుంబ సభ్యులు

వట్టిచెరుకూరు: మైనింగ్ రంగంలో రాణిస్తున్న వట్టిచెరుకూరుకు చెందిన చిరుమామిళ్ల మల్లికార్జునరావు మధ్యప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఆ రాష్ట్రంలో ఆయన సంస్థ లక్ష్యానికి మించి మైనింగ్ పనులు నిర్వహించడంతో ఈ గుర్తింపు లభించింది. ఈ అవార్డు సాధించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాభిప్రాయం మేరకే ఎన్-8 రోడ్డు డిజైన్ ఖరారు చేస్తాం

మంత్రి పొంగూరు నారాయణ ✦ సమావేశానికి హాజరైన రైతుకు అస్వస్థత.. చికిత్స పొందుతూ మృతి


గ్రామస్థులతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న రైతు దొండపాటి రాములు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామం మందడం మీదుగా నిర్మించనున్న ఎన్-8 రహదారిలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారితో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ సీఆర్డీఏ కార్యాలయం వద్ద శుక్రవారం సమావేశం నిర్వహించారు. మొదటిసారి ఇచ్చిన డిజైన్‌లో రహదారి నిర్మాణానికి ఆలయాలను తొలగించాల్సిన రావటంతో.. వాటి పక్కగా నిర్మించేందుకు రెండో అలైన్‌మెంట్ డిజైన్ రూపొందించారు. దీనిపై రైతులు, గ్రామస్థులతో చర్చించారు. ఆలయాలను తొలగించకుండా రెండో డిజైన్ ప్రకారమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కొంతమంది కోరారు. ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి నోటీసులు పంపి అభిప్రాయాలు స్వీకరించి తుది నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు.

అప్పటి వరకు మాట్లాడి.. అంతలోనే లోకాన్ని వీడి.. సమావేశంలో పాల్గొన్న దొండపాటి రాములు (68) ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆయన్ను వెంటనే మంత్రి నారాయణ తన కాన్వాయ్‌లోని కారులో మణిపాల్ ఆసుపత్రికి పంపించారు. అనంతరం కొద్దిసేపటికి మరో వాహనంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఆసుపత్రి వద్దకు వెళ్లారు. మెరుగైన వైద్యానికి ఏర్పాట్లు చేయాలని వైద్యులకు సూచించారు. అప్పటికే రాములు మృతి చెందారు. గతంలోనే ఆయన రెండుసార్లు గుండెకు సంబంధించిన ఆపరేషన్‌లు చేయించుకొని అనారోగ్యంతో బాధపడుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం కొంత అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. మధ్యాహ్నానికి ఆయన లోకాని వీడడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. బాధిత కుటుంబ సభ్యులను మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అంతకు ముందు రాములు సమావేశంలో మాట్లాడుతూ.. 'రహదారి నిర్మాణానికి తమ ఇళ్లను ఇవ్వటానికి అభ్యంతరం లేదని, ప్రత్యామ్నాయంగా సీడ్ యాక్సెస్ రహదారి పక్కన ఒకేచోట అందరికీ లేఅవుట్ వేసి ఇళ్ల స్థలాలు కేటాయించాలి' అని కోరారు. అనంతరం కుర్చీలో కూర్చొనే క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

7న ఉచితంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ టీకాలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి 7న 9 ఏళ్ల నుంచి 14 సంవత్సరాలలోపు బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకాలు ఉచితంగా వేస్తున్నామని అధ్యక్షుడు ప్రగడ రాజశేఖర్ చెప్పారు. శుక్రవారం వీజే జూనియర్ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాలికలకు వారి తల్లిదండ్రుల అనుమతితో వైద్యుల పర్యవేక్షణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఇస్తున్నామన్నారు. వెయ్యి ఇంజెక్షన్ల ఖరీదు సుమారు రూ.50లక్షలు అవుతోందని చెప్పారు. ఈ రకమైన క్యాన్సర్‌తో ప్రతి రెండు నిమిషాలకో మహిళా ప్రాణాలు కోల్పోతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. ఈ సమస్య నుంచి మహిళలను విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో ఈ టీకాలు వేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి నిరంజన్ గుప్తా, శక్తి ప్రాజెక్టు ఛైర్మన్ అనిల్ చక్రవర్తి, ప్రాజెక్టు కార్యదర్శి గాజుల శ్రీనివాస్, సర్వీస్ ప్రాజెక్టు సంచాలకులు సీహెచ్ గోపాల్, సభ్యులు శ్రీనివాసరావు, భిక్షారావు తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ కేసులో వ్యాపారి అరెస్టు

నిందితుడిగా గుంటూరు మాజీ మేయర్ కావటి మనోహర్

తుళ్లూరు, న్యూస్‌టుడే: తనను బెదిరించి, కిడ్నాప్ చేసి దౌర్జన్యంగా ఆస్తులు రాయించుకున్నారని ఈ నెల 8న రాజధాని గ్రామం అనంతవరానికి చెందిన బాధితుడు నీరుకొండ శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడైన మద్దు రామకృష్ణయ్యను శుక్రవారం తుళ్లూరు పోలీసులు అరెస్టు చేశారు. ఇదే కేసులో మాజీ మేయర్, వైకాపా నాయకుడు కావటి మనోహర్‌నాయుడిపై దౌర్జన్యం, బెదిరింపు, ఆస్తుల రిజిస్ట్రేషన్ చేయటంపై పలు సెక్షన్ల కింద పోలీసులు ఈ నెల 8న కేసు నమోదు చేశారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుళ్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన నీరుకొండ శ్రీను అనే వ్యక్తి 2018లో గుంటూరుకు చెందిన మద్దు రామకృష్ణయ్య అనే వ్యాపారిని రుణం ఇవ్వాలని కోరాడు. వాణిజ్య ప్రయోజనాల కోసం రాజధానిలో తనకు సీఆర్డీఏ ద్వారా వచ్చిన ప్లాట్లను సేల్ డీడ్‌లు చేసి రూ.3.70 కోట్లు అప్పు తీసుకున్నారు. ఆ సమయంలో వేరే ఆస్తులు తనఖా కుదరదని.. రాజధాని ప్లాట్లే కావాలని రామకృష్ణయ్య, అతని భార్య బలవంతం చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2018-20 మధ్య శ్రీను రూ.96 లక్షలు వడ్డీగా చెల్లించారు. ఆ తరువాత వ్యాపార నష్టాల కారణంగా కొన్ని నెలలు వడ్డీ చెల్లింపులు నిలిచిపోవటంతో రామకృష్ణయ్య నుంచి వేధింపులు మొదలయ్యాయి. అతడు పంపిన వ్యక్తులు శ్రీనును కత్తితో బెదిరించి గుంటూరు తీసుకు వెళ్లి.. అక్కడ మాజీ మేయర్ ఈ కేసులో ఏ-6గా ఉన్న కావటి మనోహర్ నాయుడు ఎదుట హాజరు పరిచారు. అక్కడ రూ.12 కోట్లు బాకీ ఉన్నావని ఆరోపిస్తూ చంపుతామని బెదిరించి మూడు ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లపై బలవంతంగా సంతకాలు చేయించుకున్నారు. ఆ తరువాత బాధితుడి నుంచి నగదుగా 12 లక్షలు, బ్యాంకు బదిలీ ద్వారా రూ.13 లక్షలు వసూలు చేశారు. రూ.45 లక్షల విలువైన 3 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి రామకృష్ణయ్య కుమారుడు శ్రీమన్నారాయణ (ఏ3) పేరు మీద రాయించుకున్నారు. గుంటూరులో శ్రీనుకు చెందిన రూ.74 లక్షల విలువైన ఇంటిని కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయాన్ని సెటిల్ చేశానని చెప్పి కావటి మనోహర్ నాయుడు శ్రీను నుంచి రూ.10 లక్షలు తీసుకున్నారు. ఈ కేసులో తోట సాయి (ఏ4), నామల రమణ(ఏ5) అనే వారు బాధితుడిని బెదిరించి కిడ్నాప్ చేసి గుంటూరులోని తోట శ్రీనివాసరావు ఇంటికి తీసుకు వెళ్లారు. అతని మిగిలిన ఆస్తులు లాక్కోవాలని ఖాళీ స్టాంపులపై సంతకాలు సేకరించారు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే ప్రాణాలు దక్కవని బెదిరించారు. ఇప్పటివరకు ప్రాణ భయంతో ఉన్న బాధితుడు.. ఈ నెల 8న జిల్లా ఎస్పీ కార్యాలయంలోని పీజీఆర్ఎస్‌తో పాటు తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు తుళ్లూరు సి.ఐ మాతంగి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేసు నమోదు జరిగినట్టు తెలుసుకున్న మనోహర్‌నాయుడు, తోట సాయి, నామల రమణ పరారీలో ఉన్నట్టు తెలిసింది. కాగా, వ్యాపారి రామకృష్ణయ్యను కారును పోలీసులు సీజ్ చేశారు.

సమీక్షిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పక్కన కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు

సారస్‌కు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంగా నిర్వహించనున్న సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ప్రదర్శనకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో సారస్ ఏర్పాట్లపై అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి చేనేత, హస్త, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్స్, చీరలు, కార్పెట్లు, బెడ్‌షీట్‌లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహాలంకరణ వస్తువుల ప్రదర్శన, విక్రయాలు జరుగుతాయన్నారు. ఈ సమ్మేళనానికి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు. సారస్‌కు బ్రాండింగ్ జరగాలని, పర్యావరణహిత కార్యక్రమంగా ప్రదర్శన నిలవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఉపయోగించని వేడుకగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. భద్రత, ట్రాఫిక్ రద్దీ వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్రీడలతో పాటు, వివిధ రంగాల్లోని వ్యక్తులు, బ్రాండ్ అంబాసిడర్లు సందర్శించేలా ఆహ్వానించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యూ దిల్లీ నుంచి గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి స్వాతి మాట్లాడుతూ సారస్‌లో మినీ భారతదేశం కనిపిస్తుందని, ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా ఉండేలా చూడాలని కోరారు. స్వయం సహాయక సంఘాల ఉత్తమ ఉత్పత్తులను ప్రోత్సహించడం సారస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సమావేశంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్ బాషా, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎస్పీ వకుల్ జిందాల్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి అమరేంద్ర ప్రతాప్ సింగ్, డీఆర్వో ఖాజావలి, సెర్ప్ అదనపు సీఈవో ఆర్.శ్రీరాములు నాయుడు, సెర్ప్ డైరెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, డీఆర్డీఏ ఇన్‌ఛార్జి పీడీ టి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పతకంతో ముఖేష్

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: దిల్లీలోని డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరుగుతున్న 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ముఖేష్ రజత పతకం సాధించాడు. రిలేలో తొలి ఆరు స్థానాల్లో నిలిచిన షూటర్ల మధ్య జరిగిన ఫైనల్స్‌లో సీనియర్స్, జూనియర్ విభాగాల్లో పోటీ పడిన ముఖేష్.. జూనియర్ విభాగంలో పతకం సాధించాడు. ఫిబ్రవరిలో జరిగే ఏషియన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మొత్తం 9 పతకాలకు జరిగే పోరులో ముఖేష్ భారత్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు.

కళాకారులకు రంగస్థల పురస్కారాల ప్రదానం

కోటేశ్వరరావుకు పురస్కారం ప్రదానం చేస్తున్న సాయిమాధవ్, ఆదినారాయణరావు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : కళాకారులకు కళలు ఊపిరని సినీమాటల రచయిత బుర్రా సాయిమాధవ్ పేర్కొన్నారు. ఎ.వి.సుబ్బారావు రంగస్థల సేవా సమాఖ్య ఆధ్వర్యంలో సుబ్బారావు 14, 15వ రంగస్థల పురస్కారాల ప్రదాన సభ శుక్రవారం రాత్రి తెనాలిలో నిర్వహించారు. సభకు రంగస్థల నటుడు ఎ.వి.ఆదినారాయణ అధ్యక్షత వహించారు. మూడు తరాల సుబ్బారావు సంతానం వారసత్వంగా రంగస్థల నాటకాలను గొప్పగా ప్రదర్శిస్తుండటం అసాధారణమని సాయిమాధవ్ పేర్కొన్నారు. ఉద్ధండులైన కళాకారులకు పురస్కారాలు ప్రదానం చేసినట్లు ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ పేర్కొన్నారు. నాలుగు తరాల కళాకారులకు సమాఖ్య రంగ స్థల నటనా గ్రంథాలయమని పేర్కొన్నారు. వారు కళల పట్ల అనురక్తి కలిగిన వారికి శిక్షణ ఇచ్చి.. భావి కళాకారులను తీర్చిదిద్దడం బృహత్తర కార్యక్రమని చెప్పారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథి సాయిమాధవ్, 14, 15వ రంగస్థల సుబ్బారావు పురస్కారాలను ప్రముఖ కళాకారులు కురిటి సత్యం నాయుడు, రంగస్థల క్లారినెట్ విద్వాంసుడు చింతలపూడి కోటేశ్వరరావుకు ప్రదానం చేశారు. అనంతరం మయసభ, శ్రీకృష్ణ తులాభారం, రామాంజనేయ యుద్ధం, బాలనాగమ్మ, గయోపాఖ్యానం, సత్య హరిశ్చంద్ర నాటకాలను అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, రంగస్థల నటులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, ఆదినారాయణరావు, నాగరాజు, నటుడు నాయుడు గోపి, మున్సిపల్ ఛైర్మన్ టి.రాధిక, ఏఎంసీ ఛైర్మన్ టి.దుర్గాప్రసాద్, డాక్టర్ టి.అఖిలేష్, కౌన్సిలర్ ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆఫీస్ చిరునామా : 29-37-141, 2వ ఫ్లోర్, రామ మంధిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002
(రూల్ 8(3) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ...
VIJA3TF1906150003 ... రూ.56,61,639/- ... తేది. 06-05-2025 ... తేది. 24-12-2025 ...
ప్రదేశం : రాజా తేది : 24-12-2025 అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆఫీస్ చిరునామా : 29-37-141, 2వ ఫ్లోర్, రామ మంధిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002
(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ...
VIJA3TF1701200001 ... రూ.1,56,39,808/- ... తేది. 27-01-2023 ... తేది. 24-12-2025 ...
ప్రదేశం : గుంటూరు తేది : 24-12-2025 అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆఫీస్ చిరునామా : 29-37-141, 2వ ఫ్లోర్, రామ మంధిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002
(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
... VIJA9TF1905300005 ... రూ.75,87,217/- ... తేది. 06-05-2025 ... తేది. 24-12-2025 ...
ప్రదేశం : మంగళగిరి తేది : 24-12-2025 అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం: లెవెల్ - 3, వోక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
... గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచ్ ఆఫీస్: కొత్తపేట, గుంటూరు - 2
అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
... GNTR4TF1806300021 ... రూ.72,01,401/- ... 26-08-2022 ... రూ.44,32,950/- ... రూ.4,43,295/- ... రూ.10,000/- ... 27 జనవరి, 2026 ... 9885888929 ... 022-40081572 ... 24-01-2026 ... 26-01-2026 ... తేది: 27-01-2026 ...
Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> ... 9833922941 ... https://eauctions.Samil.in/home ... https://www.shriramfinance.in/auction ... 30-11-2022 ...
ప్రదేశం : గుంటూరు, తేది : 24-12-2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం: లెవెల్-3, వోక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051. ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: https://www.shriramfinance.in/auction
జోనల్ కార్యాలయం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ ఆఫీస్: విజయవాడ-4.
శ్రీ బోయిజా కాలకోటి గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు
... 29-10-2025 ... రూ.1,18,92,676/- ... రూ.1,38,27,375/- ... రూ.13,82,737/- ... రూ.50,000/- ... 24.01.2026 ... 27.01.2026 ... 9833922941 ... 022-40081572 ... 22.01.2026 ... UTIB0000230 ... VIJA4TF1803300002 ... 25.01.2023 ...
... 8367466865 ... https://eauctions.Samil.in/home ... https://www.shriramfinance.in/auction ...
ప్రదేశం: విజయవాడ, తేది: 26-12-2025 (అధీకృత అధికారి)

రేపు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

ఈనాడు - అమరావతి: తెలుగువారి ప్రియపత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తిచేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ✦ ఈ సందర్భంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు విజయవాడ వేదిక కాబోతోంది. ఈనెల 28న నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి. ✦ సినీ గీతాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్‌ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు ఈ వేడుకల్లో ఉంటాయి. ✦ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందం హాజరవుతున్నారు. ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు విజయ్‌ప్రకాష్, నేహా, సమీరా భరద్వాజ్, మంగ్లీ, రిషిల్, దినకర్, హరిప్రియ, రేవంత్ తదితరులు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ✦ సినీ నటి మానసచౌదరి, బొమ్మరిల్లు శిరీష డ్యాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర నటి, ప్రయోక్త సుమ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ✦ ఆద్యంతం వినోద భరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే.. పాస్‌లు తప్పనిసరి.

నేడు పాస్‌ల పంపిణీ...

✦ డిసెంబర్ 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
✦ పాస్‌తోపాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

కేఎల్‌యూ 15వ స్నాతకోత్సవం నేడు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం 15వ స్నాతకోత్సవాన్ని శనివారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథులుగా నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా అధ్యక్షుడు ఆచార్య వినోద్. కె.సింగ్, గౌరవ అతిథులుగా ముంబయి టాటా మెమోరియల్ సెంటర్ పీడియాట్రిక్ హెమటో అంకాలజీ చాప్టర్ ఆఫ్ ఐఏపీ ఛైర్‌పర్సన్ డాక్టర్ శ్రీపాద్ బానావలి పాల్గొంటారు. 2025లో చదువు పూర్తి చేసిన 5000 మందికి డిగ్రీలు ప్రదానం చేయనున్నారు.

నూతన హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన ఆనందంలో..

నిమ్మకూరు అభివృద్ధి బాధ్యత నాది

ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ భువనేశ్వరి

పామర్రుగ్రామీణం, కూచిపూడి, కోనేరుసెంటర్, న్యూస్‌టుడే: 'నిమ్మకూరు ప్రజలు సంతోషంగా ఉండేందుకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తాను. గ్రామంలో అసంపూర్తిగా వదిలేసిన పనులు, రోడ్లు, పాఠశాల, కళాశాలలో సమస్యలపై.. అందిన అర్జీలన్నింటినీ జిల్లా కలెక్టర్, అధికారుల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా నా వంతు కృషి చేస్తాను.' అని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ నారా భువనేశ్వరి వెల్లడించారు. నిమ్మకూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రోడ్డు పొడవునా స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి ఆమెను సాదరంగా ఆహ్వానించారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొని.. నారా భువనేశ్వరికి ఆహ్వానించారు. ★ నిమ్మకూరు, కొమరవోలు గ్రామాలకు చెందిన వారికి.. నూతన వస్త్రాలు, మిఠాయిలతో కూడిన కిట్లను భువనేశ్వరి అందజేశారు. ★ భువనేశ్వరి బంధుమిత్రులు, గ్రామస్థులు కలిసి శాలువాలు కప్పి, పూల మాలలు, జ్ఞాపికలు అందించి సత్కరించారు. స్థానిక మహిళలు మంగళహారతులతో స్వాగతించారు. ★ గ్రామంలోని పార్వతీ సమేత బుద్ధేశ్వరస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ★ కార్యక్రమంలో ఉప సర్పంచి నందమూరి జయకృష్ణప్రసాద్, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, తెదేపా మండల అధ్యక్షుడు కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, పామర్రు, మొవ్వ ఏఎంసీ ఛైర్మన్లు జన్ను శోభన్‌బాబు, దోనేపూడి శివరామయ్య పాల్గొన్నారు. ★ స్థానిక గురుకుల పాఠశాల కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి విద్యార్థుల ఆంగ్ల నైపుణ్యాన్ని పరిశీలించారు.

భువనేశ్వరికి గ్రామస్థుల ఆత్మీయ పలకరింపు

పైసలు కొట్టు.. పత్రం పట్టు

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

★ పెడపారుపూడి మండలానికి చెందిన కొందరు వైకల్య ధ్రువీకరణ పత్రం కోసం మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి సదరం శిబిరంలో కంటి సంబంధిత విభాగానికి వచ్చారు. వైద్యాధికారులు వైకల్య శాతం తక్కువగా ఉందని చెప్పారు. వీరు ఇప్పటికే దివ్యాంగ పింఛను పొందుతున్నారు. పునః పరిశీలన కోసం వస్తే ఎదురైన పరిస్థితిపై ఆందోళన చెందారు. ఇంతలో అదే విభాగం నుంచి సిబ్బంది వచ్చి రూ.15వేలు ఇస్తే అనుకూలంగా ధ్రువీకరణ పత్రం ఇప్పిస్తామని చెప్పారంటూ' వారు ఆవేదన వ్యక్తం చేశారు. ★ పెదన మండలానికి చెందిన ఓ మహిళకు ఒక కన్ను పూర్తిగా దెబ్బతింది. ఆమె కొన్నేళ్లుగా దివ్యాంగ పింఛను తీసుకుంటున్నారు. సర్వజన ఆసుపత్రికి రాగా ఆమెకూ ఇదే పరిస్థితి ఎదురైంది. సర్వజన ఆసుపత్రిలో సదరం ధ్రువపత్రానికి ఒక్కో విభాగంలో ఒక్కో ధర నిర్ణయించి దండుకోవడంపై పింఛనుదారుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కమీషన్లు ఇవ్వలేక దివ్యాంగుల ఆవేదన

వైకాపా హయాంలో ఆ పార్టీ నాయకులు వైకల్యం లేకపోయినా డబ్బులు తీసుకుని సదరం ధ్రువపత్రాలు జారీ చేయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. పలువురు అనర్హులు పింఛన్లు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై అధికారుల విచారణలోనూ కొన్నిచోట్ల అక్రమంగా పింఛన్లు తీసుకుంటున్నట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పునః పరిశీలనకు ఆదేశించింది. ప్రస్తుతం మచిలీపట్నం సర్వజన ఆసుపత్రితో పాటు వివిధ ప్రధాన ఆసుపత్రుల్లో పునః పరిశీలన ప్రక్రియ జరుగుతోంది. దీనిని కొందరు సిబ్బంది అక్రమంగా దోచుకునేందుకు అవకాశంగా మలుచుకున్నారు.

అడిగేవారు లేరనా.. ఎవరూ అడ్డుకోరనా?

ధ్రువపత్రాల జారీ ప్రక్రియపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలోనూ దీనిపై ఫిర్యాదులు వచ్చాయి. అయినా తీరు మారకపోగా అంతకంతకూ ఎక్కువగా డిమాండ్ చేస్తున్నారని దివ్యాంగులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పింఛను రూ.6వేలకు పెంచి పంపిణీ చేస్తోంది. డబ్బులు ఇవ్వక పోతే పింఛను ఆగిపోతుందని అర్హులైన వారు కూడా అడిగిన మొత్తం ఇచ్చి వెళ్లిపోతున్నారు.

ఉపేక్షించేది లేదు

సదరం ధ్రువపత్రాల జారీపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. వైద్యులు, సిబ్బంది డబ్బులు అడిగినట్లు మా దృష్టికి రాలేదు. ఒకవేళ అలాంటివాటిని మా దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాం. కొంతమంది బయట వ్యక్తులు డబ్బులిస్తే వైకల్యశాతం పెంచి ధ్రువపత్రాలు ఇప్పిస్తామని అంటున్నట్లు తెలిసింది. వారిమాటలు నమ్మి మోసపోవద్దు.
డా.ఆశాలత, సూపరింటెండెంట్, మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి

బంచ్ చామంతి.. భలే ఉంది..

కుండీలో పెరిగిన ఈ మొక్క పేరు బంచ్ చామంతి. దీనిని చూస్తే అచ్చం పుష్పగుచ్ఛంలా అనిపిస్తుంది. అన్ని పూలూ ఒక మొక్కకే పూస్తాయి. నగరంలోని బెంజిసర్కిల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లవర్‌షోలో రంగులను బట్టి రూ.250 నుంచి రూ.400 వరకు మొక్కలను విక్రయిస్తున్నారు. -ఈనాడు, అమరావతి

అదిరే ఆట..

విజయవాడలోని చెన్నుపాటి ఇండోర్ స్టేడియంలో జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పురుషుల డబుల్స్‌లో ఆడుతున్న భార్గవ్ రామ్, విశ్వతేజ (ఆంధ్రప్రదేశ్)
-ఈనాడు, అమరావతి

అలవాటు చేసి.. అగాధంలోకి తోసేసి..

☛ యువకులను మత్తుకు బానిసలుగా చేస్తున్న రౌడీషీటర్లు
☛ గంజాయి అమ్మకాల ఆదాయంతో గ్యాంగుల నిర్వహణ

నగరంలో రౌడీషీటర్లు, గంజాయి విడదీయలేని విధంగా పెనవేసుకుపోయాయి. గంజాయిని ఆదాయవనరుగా మార్చుకుని గ్యాంగులను పోషిస్తున్నారు. వీరిపై పటిష్టమైన నిఘా కొరవడడంతో కార్యకలాపాలకు అడ్డుకట్ట పడడం లేదు.
– ఈనాడు, అమరావతి

ఏజెన్సీ నుంచి తెప్పిస్తూ..

నగరంలో 470 మంది రౌడీషీటర్లు, 350 మంది సస్పెక్ట్ షీటర్లు ఉన్నారు. రౌడీషీటర్లలో 130 మంది క్రియాశీలకంగా ఉంటూ తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. సుమారు 55 మందిపై పోలీసులు నగర బహిష్కరణ విధించారు. వీరిలో పలువురు ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి తెప్పించి నగరంలో అమ్ముతూ ఆదాయం పొందుతున్నారు. నగరంలో దందాలు చేస్తూ ప్రైవేటు సైన్యాన్ని పెంచి పోషిస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు రౌడీషీట్ తెరుస్తున్నా పూర్తి స్థాయి నిఘా కొరవడింది. ప్రతి వారం నిర్వహించే రౌడీ షీటర్ల కౌన్సెలింగ్ మొక్కుబడిగా సాగడమే ఈ పరిస్థితికి కారణమైంది. సరైన నిఘా లేకపోవడంతో రికార్డులకు ఎక్కని ఎంతో మంది అసాంఘిక శక్తులుగా చలామణి అవుతున్నారు.

✪ రౌడీషీటర్ హేమంత్ అలియాస్ నాని ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గంజాయి కొని తెచ్చి నగరంలో విక్రయించేవాడు. అనుచరులతో కలిసి విద్యార్థులు, పనులు చేసుకునే యువకులను గుర్తించి వారికి గంజాయి సరఫరా చేసి బానిసలుగా మార్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆర్డర్లు తీసుకుంటాడు. ఆటోలో వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ గంజాయి ప్యాకెట్లను అందిస్తుంటాడు.
✪ అన్నదమ్ములైన మనోజ్, రాజేష్ పలువురు యువకులను గంజాయికి బానిసలుగా మార్చి తమ కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. కొంత గంజాయిని హైదరాబాద్‌కు పంపించి అక్కడా విక్రయిస్తుంటారు. కేజీ రూ.10వేల నుంచి రూ.15వేల వరకు అమ్ముతుంటారు. హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనాలపై పంపిస్తుంటారు.

అటూ.. ఇటూ కార్యకలాపాలు

విజయవాడలో నగర బహిష్కరణకు గురైన రౌడీషీటర్లు పోలీసులకు చిక్కకుండా.. కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోకి వచ్చే శివారు ప్రాంతాల్లో మకాం వేస్తున్నారు. రాత్రి సమయాల్లో కార్యకలాపాలు చేస్తున్నారు. జిల్లా విభజన తర్వాత పెనమలూరు మండలం కృష్ణా పరిధిలోకి వెళ్లింది. దీంతో విజయవాడ నగరానికి ఆనుకుని ఉన్న యనమలకుదురు, కానూరు, పోరంకి, తదితర ప్రాంతాల్లో వీరు నివాసం ఉంటున్నారు. మరికొందరు ఐదు కి.మీ దూరంలోని తాడేపల్లిలో ఉంటున్నారు. నగర పోలీసులు రెండు జిల్లాల పోలీసుల సమన్వయంతో సాగితేనే రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుంది.

ముఖ్యమంత్రిని కలిసిన గురుమూర్తి



తెదేపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన వీరంకి గురుమూర్తి శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. జిల్లాలో పార్టీ అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారని గురుమూర్తి తెలిపారు. - మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

తప్పులు సరిదిద్దాలి.. సాఫీగా సాగాలి

జనవరి–2 నుంచి 4వ విడత రీసర్వే మొదలు

ఈనాడు, అమరావతి

జాయింట్ ఎల్పీ నంబర్లు.. విస్తీర్ణంలో వ్యత్యాసాలు.. నిషేధిత జాబితాలోకి వెళ్లిపోవడం ఇలా వైకాపా పాలనలో జరిగిన సర్వేలో లోపాలు రైతుల పాలిట శాపాలయ్యాయి. కూటమి సర్కారు గ్రామసభలు పెట్టినా పరిష్కారం కాలేదంటే ఆ స్థాయిలో లోపాలు జరిగాయి. కూటమి వచ్చాక రెండు విడతల రీసర్వే పూర్తి కాగా జనవరి-2 నుంచి 4వ విడత సర్వేకి రంగం సిద్ధమైంది. గత లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

జిల్లా	గ్రామాలు	విస్తీర్ణం (ఎకరాల్లో)	బృందాలు
ఎన్టీఆర్	61	1,83,735.81	93
కృష్ణా	83	2,35,000	202
మొత్తం	144	4,18,735.81	295

వెంటాడుతున్న వైకాపా నిర్వాకం

వైకాపా పాలనలో రీసర్వే రైతులను ఇప్పటికీ తిప్పలు పెడుతోంది. ఉమ్మడి జిల్లాలో 365 గ్రామాల్లో రీసర్వే చేస్తే 6,753 జాయింట్ ఎల్పీ నంబర్లు వచ్చాయి. దీంతో ఆయా భూముల రైతులకు రుణాలు రాక, క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ చేయలేక, పాస్‌పుస్తకాలు కూడా రాక అవస్థలు పడుతున్నారు. వందల ఎకరాల్లో భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయి. ★ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన రెండు విడతల రీసర్వేను పూర్తి చేశారు. చాలావరకు తప్పులు దొర్లకున్నా ఉమ్మడి జిల్లాలో దాదాపు వెయ్యి వరకు జాయిట్ ఎల్పీఎంలు ఉన్నాయి. వీటితో పాటు విస్తరణలో వ్యత్యాసాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో జాయింట్ ఎల్పీ నంబర్ల సమస్య వచ్చింది. నిబంధనల ప్రకారం రైతులకు రెండు రోజుల ముందే సమాచారం నోటీసుల రూపంలో అందించాలి.

పాఠాలు నేర్చుకోవాలి..

✦ గతంలో రైతులకు సమాచారం ఇవ్వకుండా, వారు స్థానికంగా లేకున్నా రీసర్వే చేపట్టడం సమస్యలకు ప్రధాన కారణం.
✦ గతంలో రీసర్వే ప్రాంతాల్లో గ్రామ సభలు మొక్కుబడిగా నిర్వహించడంతో దానిపై రైతులకు అవగాహనే లేదు. ఈసారి ముందుగా సమాచారమిచ్చి రైతులంతా గ్రామసభల్లో పాల్గొనేలా ప్రచారం చేయాలి.
✦ సర్వేలో గ్రామ సర్వేయర్, వీఆర్వో తప్పనిసరిగా ఉండాలి. ఏ ఒక్కరు లేకున్నా తప్పులు దొర్లే అవకాశం ఉంది. ✦ రైతులు సైతం అధికారులు చెప్పిన సమయానికి అందుబాటులో ఉంటే సమస్యలు ఉత్పన్నం కావు. ✦ ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సర్వే ఏడీలు మోహనరావు, జోషీలా మాట్లాడుతూ..'రైతులకు సమాచారం ఇస్తున్నాం. వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేశాం. గతంలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా చూసుకుంటామని' తెలిపారు.

బరువులెత్తడంలో దిట్ట.. బొర్రపోతుపాలెం కుర్రాడు

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే

మచిలీపట్నం మండలం బొర్రపోతుపాలేనికి చెందిన గట్టే శ్రీనాగసాయి అజయ్‌వర్మ.. ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అతడు తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు తండ్రి ప్రతాప్‌కుమార్‌తో కలిసి గ్రామంలో నడుచుకుంటూ వెళుతున్న సమయంలో తెలిసిన వారి పందిరి పడిపోయి కనిపించింది. దాన్ని నెలబెట్టేందుకు తండ్రి విఫలమవడాన్ని గమనించిన అజయ్‌వర్మ.. స్పందించి అవలీలగా నిలబెట్టాడు. బరువులు ఎత్తడంలో కుమారుడికి ప్రావీణ్యమున్నట్లు గుర్తించి ఓ జిమ్‌లో చేర్చారు.

అండర్-17 రాష్ట్ర స్థాయి పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన అజయ్‌వర్మ

మలుపుతిప్పిన ఘటన

అజయ్ గ్రామం నుంచి 7కి.మీ. దూరంలోని మచిలీపట్నం రావడం, జిమ్‌లో వ్యాయామాలు చేసుకుని 8కి.మీ దూరంలోని బుద్దాలపాలెం పాఠశాలకు వెళ్లే క్రమంలో రోజూ ఆలస్యమయ్యేది. దీంతో వ్యాయామోపాధ్యాయురాలు దుర్గాభవానీ దండించే వారు. ఆ తర్వాత ఆలస్యానికి కారణం తెలుసుకున్న ఆమె.. అజయ్‌వర్మకు వెయిట్ లిఫ్టింగ్‌లో నైపుణ్యమున్నట్లు గుర్తించి.. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీరాణి చెప్పడంతో సంస్థ జిమ్‌లో శిక్షణ ఇప్పించారు. సాధన సమయంలో వెయిట్‌లిఫ్ట్ రాడ్ కాలర్ బోన్‌పై పడి గాయపడ్డాడు. తల్లి రమాదేవి ప్రోత్సాహంతో 2026లో జరిగే జాతీయ ఛాంపియన్‌గా నిలవడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు అజయ్ వర్మ చెబుతున్నారు.

ప్రతిభ ఇలా..

✪ ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లులో 2023లో నిర్వహించిన పవర్‌లిఫ్టింగ్ అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయిలో అజయ్‌వర్మ బంగారు పతకం సాధించాడు.
✪ పంజాబ్ రాష్ట్రం పటియాలాలో 2024లో జరిగిన జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అండర్-17 విభాగంలో 7వ స్థానంలో నిలిచాడు.

మహిళకు రూ.32 లక్షల టోకరా

పెనమలూరు, న్యూస్‌టుడే: లండన్‌లో ఉద్యోగమంటూ ఓ మహిళ నుంచి ఆన్‌లైన్ మోసగాడు రూ.32 లక్షలు కొట్టేశాడు. కృష్ణా జిల్లా పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడిగడపకు చెందిన ఓ మహిళ లండన్‌లో ఉద్యోగం చేస్తూ గతేడాది తిరిగి స్వదేశానికి వచ్చేసింది. తిరిగి లండన్‌లో ఉద్యోగం చేయడానికి ఇటీవల ప్రయత్నాలు ప్రారంభించింది. ఉద్యోగావకాశాల కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతుండగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమెకు మైఖేల్ విన్సెంట్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తాను ఇమ్మిగ్రేషన్‌లో పనిచేస్తున్నానని, యూకేలో ఉద్యోగ నియామకాల వ్యవహారాలను తానే చూస్తుంటానని నమ్మబలికాడు. ఈ మాటలు నమ్మిన ఈమె రూ.లక్ష పంపగా.. గత అక్టోబరులో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇంటర్వ్యూకు హాజరైన తర్వాత ఈమెకు లండన్‌లోని థాట్‌వర్క్స్ లిమిటెడ్ సంస్థలో సహాయ మేనేజరుగా ఎంపికైనట్లు ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా నకిలీ ఈ-మెయిల్ పంపాడు. ఇది నిజమేనని నమ్మిన ఆమె మైఖేల్ విన్సెంట్‌కు రూ.32 లక్షలు పంపింది. వీసా, బయోమెట్రిక్‌ల కోసం ఎదురుచూస్తుండగా మరో రూ.7500 పౌండ్లు పంపాలని ఇంకో ఈ-మెయిల్ వచ్చింది. దీంతో బాధితురాలికి అనుమానం వచ్చి మెయిల్స్‌ను తనిఖీ చేసుకోగా సంబంధిత ఈ-మెయిల్ డొమైన్ ఉనికిలో లేనట్లు గుర్తించింది. మోసపోయినట్లు గ్రహించి శుక్రవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి కొల్లు రవీంద్ర ఏజెంట్లమని నమ్మించి మోసం

లిక్కర్ మార్ట్, వైన్ షాపు మంజూరు చేయిస్తామని రూ.1.14 కోట్ల వసూళ్లు ❑ ఇద్దరు మోసగాళ్లపై కేసు

గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ఏజెంట్లుగా పని చేస్తున్నామని ఇద్దరు వ్యక్తులు.. ఒకరిని నమ్మించి దగా చేశారు. గుంటూరు అరండల్‌పేట ఠాణాలో సదరు మోసగాళ్లపై శుక్రవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. గుంటూరు ఎస్వీఎన్ కాలనీకి చెందిన నల్లూరి వెంకటేశ్వర్లుకు అన్నపూర్ణ నగర్‌కు చెందిన వంకాయలపాటి రాంబాబుతో 12 ఏళ్లుగా పరిచయం ఉంది. రాంబాబు.. కంద సాయికిరణ్‌ని వెంకటేశ్వర్లుకు పరిచయం చేశాడు. ఇద్దరు కలిసి తమకు మంత్రి కొల్లు రవీంద్ర బాగా తెలుసని, కొంత డబ్బు ఖర్చు పెట్టుకుంటే లిక్కర్ మార్ట్, వైన్ షాపు మంజూరు చేయిస్తామని మాయమాటలు చెప్పి బురిడీ కొట్టించారు. ఇందుకు రూ.3 కోట్లు వరకు ఖర్చవుతుందని చెప్పారు. ఇందులో రెండు దఫాలుగా వెంకటేశ్వర్లు రూ.1.15 కోట్లు వరకు ముట్టజెప్పాడు. అందులో రూ.70 లక్షలు ఆన్‌లైన్‌లో ఆర్టీజీఎస్ ద్వారా, రూ.45 లక్షలు నగదు రూపంలో ఇచ్చారు. డబ్బు ముట్టజెప్పి నెలలు గడుస్తున్నా లిక్కర్ మార్ట్ మంజూరు కాలేదు. వెంకటేశ్వర్లకు అనుమానం వచ్చి మంత్రి కొల్లు రవీంద్రను కలిసి జరిగింది చెప్పారు. ఆ ఇద్దరూ తనకు తెలియదని ఆయన స్పష్టం చేయడంతో మోసపోయానని గ్రహించిన వెంకటేశ్వర్లు అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఆరోగ్యరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రోత్సహిస్తూ.. పోటీపడుతూ..!

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు తాను కూడా పోటీపడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకుంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు.. బందరు మండలం గుండుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు బొమ్మిడి సోమేశ్వరరావు. తాజాగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సైన్సు ప్రయోగ ప్రదర్శనల్లో ఉపాధ్యాయ విభాగంలో ఆయన తీర్చిదిద్దిన నమూనా దక్షిణ భారతదేశ పోటీలకు అర్హత సాధించింది.

విద్యుత్తు అవసరం లేకుండా..

రైతులు ధాన్యాన్ని జల్లెడపట్టేందుకు అనేక ఇబ్బందులు పడుతుంటారు. సోమేశ్వరరావు తీర్చిదిద్దిన పరికరం విద్యుత్తు అవసరం లేకుండానే అతి తక్కువ ఖర్చుతో జల్లెడ పట్టేస్తుందని చెబుతున్నారు. బాల్ బేరింగ్స్ ద్వారా సైకిల్‌కు జల్లెడ అమర్చారు. సైకిల్ తొక్కుతుంటే జల్లెడ ఆడుతుంది. తద్వారా ధాన్యం ఒకవైపు, తప్పలు, రాళ్లు తదితరాలు మరోవైపు వెళ్లిపోతాయి. మినుములు, భవన నిర్మాణ పనుల్లో ఇసుక జల్లెడ పట్టేందుకు సైతం ఉపయోగపడేలా తీర్చిదిద్దారు. నాలుగు టన్నుల ఇసుక జల్లించాలంటే దాదాపు రూ.4వేలు ఖర్చువుతుంది. అదే సైకిల్ ద్వారా అయితే ఇద్దరు వ్యక్తులు ఆరు గంటలు పనిచేస్తే చాలు.

అనేక సార్లు రాష్ట్రస్థాయికి..

గూడూరు మండలం మల్లవోలులో 2005లో ఉపాధ్యాయుడిగా చేరిన సోమేశ్వరరావు.. 2015 వరకు పనిచేశారు. 2006లో తాను ప్రోత్సహించిన విద్యార్థులు ప్రయోగాల ప్రదర్శనలో రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. అనంతరం 2008, 2009, 2011, 2015 సంవత్సరాల్లో సైతం మెరిశారు. 2015 నుంచి గుండుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి వచ్చాక 2018లో రాష్ట్రస్థాయికి అర్హత సాధించగా, 2022-23 ఇన్‌స్పైర్‌మనక్ పోటీల్లో విద్యార్థుల ప్రయోగాలు జాతీయ స్థాయికి అర్హత సాధించడం విశేషం. తాజాగా ఆయన కూడా జాతీయ స్థాయికి అర్హత సాధించి ఔరా అనేలా చేశారు.

యంత్రంతో ఉపాధ్యాయుడు సోమేశ్వరరావు

విత్తనాలు చల్లుతుంది.. నీళ్లూ పోస్తుంది

నమూనాతో అశ్విన్‌కుమార్, ఉపాధ్యాయుడు

తాను తీర్చిదిద్దిన నమూనా పొలంలో విత్తనాలు చల్లడంతో పాటు వివిధ పనులు ఒకేసారి చేస్తుందని గుడివాడ మాంటిస్సోరి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి ఎస్.అశ్విన్ కుమార్ తెలిపారు. అతడు తయారు చేసిన ఈ నమూనా దక్షిణ భారతదేశ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. రెండు సైకిల్ చక్రాలు, నీళ్ల డ్రమ్ము తదితర వస్తువులు వినియోగించి సీడ్ సోయింగ్ యంత్రాన్ని తీర్చిదిద్దారు. ప్రస్తుతం రైతులకు విత్తనాలు చల్లేందుకు సీడ్ డ్రిల్లు యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. సైన్సు ఉపాధ్యాయుడు రకీబ్ ప్రోత్సాహంతో అశ్విన్‌కుమార్ తీర్చిదిద్దిన యంత్రం.. పొలంలో దారులు వేయడం, విత్తనాలు చల్లడం, నీళ్లు అందించడంతో పాటు విత్తనాలను మట్టితో కప్పేస్తుంది. ఇది కర్షకులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని విద్యార్థి తెలిపారు. అబ్దుల్ కలాం తనకు ఆదర్శమని, ఉపాధ్యాయుల సహకారంతో దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే పరికరాలు తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. విద్యార్థితో పాటు అతడిని ప్రోత్సహించిన ఉపాధ్యాయుడిని.. డీఈవో యూవీ సుబ్బారావు, గుడివాడ డీవైఈవో పద్మావతి, ఎంఈవో కె.రవికుమార్, పాఠశాల యాజమాన్యం అభినందించింది.
– మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
రజక కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు రజక కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రజక కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టెలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (27 & 28 డిసెంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

రంగా పోరాటాలు చిరస్మరణీయం

రంగా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు, బండి రామకృష్ణ

మచిలీపట్నం: పేదల కోసం వంగవీటి రంగా చేసిన పోరాటాలు చిరస్మరణీయమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం మచిలీపట్నం కోనేరు సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటం వద్ద.. మంత్రి రవీంద్ర, ఆప్కోస్ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొల్లు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అభిమానులను సంపాదించుకున్న వ్యక్తి రంగా అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపు సత్యనారాయణ, గొర్రెపాటి గోపీచంద్, రాము, సుశీల, రాజు, శ్రీరామ్ మోహనరావు, నీరజ, పాషా పాల్గొన్నారు. రాధారంగా మిత్ర మండలి ఆంధ్ర, తెలంగాణ అధ్యక్షుడు బుల్లెట్ ధర్మారావు.. ఆధ్వర్యంలో రేవతి సెంటర్‌లో రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.లలో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267. **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

ప్రకటన

మా క్లయింటు కాకినాడ కాపురస్తులు మేకా వెంకట హరనాధబాబు గారి కుమార్తె సీతాలత గారు యీ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయం పొందుటకు కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, పెదఅవుటపల్లి గ్రామము, పంచాయతీ ఆఫీస్ దగ్గర, గౌడపేట, డోరు నెం. 5-85 కాపురస్తులు, సింహాద్రి సుబ్బారావు గారి భార్య శివకుమారి మరియు వారి కుమారుడు సింహాద్రి దామోదర పవన్‌కుమార్ గారలతో ఒప్పందము చేసుకునియున్నారు.

షెడ్యూలు ఆస్తి మరియు మరికొన్ని ఆస్తులను కలిపి ది. 10-09-1974న విజయవాడ సబ్‌కోర్టు ఫైలు I.P. నెం. 27/1973 (O.R.I.P. నెం. 40/1974)లో ఇన్సాల్వెంట్ ప్రకారం నిర్వహించిన బహిరంగ వేలములో సూరే కేశవనారాయణ గారు క్రయం పొంది, సదరు కోర్టు వారికి సంపూర్తిగా చెల్లించిన దర్మిలా సదరు కోర్టువారి తరపున అఫీషియల్ రిసీవర్ గారిచే గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఫైలు- దస్తావేజు నెం. 2235/1974 రీత్యా క్రయం పొంది, వారిపేరు రెవెన్యూ రికార్డులలో నమోదుకాబడి, సదరు సూరే కేశవనారాయణ గారు సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవిస్తూ ది. 10-04-1983న ఇంటెస్టేట్‌గా పరమపదించినారు. సదరు కేశవనారాయణ గారు మరణించిన దర్మిలా వారి భార్య నాంచారమ్మ మరియు వారి ఏకైక కుమారుడు అయిన ఏకాంబరరావు అనే ఏకాంబరం గారలకు సంక్రమించి వారలు అనుభవించుచున్నంతలో 30 సం॥ల క్రితం సదరు నాంచారమ్మ గారు ఇంటెస్టేట్‌గా మరణించిన దర్మిలా షెడ్యూలు ఆస్తి సదరు ఏకాంబరరావు గారికి సంక్రమించి, వారి పేరు రెవెన్యూ రికార్డులలో నమోదుకాబడి, సర్వ సంపూర్ణ హక్కుభుక్తములలో ఉండి ఉన్నది. అట్లుండగా, సదరు ఏకాంబరరావు గారు ది. 11-04-2020న వారి భార్య దమయంతమ్మ గారు ది. 25-07-2016న వారల అవివాహిత కుమారుడు రామచంద్రరావు ది. 28-01-2009న మరియు వారల మరియొక కుమారుడు బాలశంకరగుప్త ది. 14-02-2019న మరణించగా, షెడ్యూలు వారి వారసులైన సూరే దేవేంద్రరావు, సూరే కృష్ణమూర్తి మరియు సూరే లోకనాగలక్ష్మీకళ్యాణి గారలకు సంక్రమించి, వారి వారల సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో ఉండగా, సదరు దేవేంద్రరావు వగైరాలు ది. 22-04-2021న షెడ్యూలు ఆస్తిని విక్రయించుటకు దఖలుపర్చుటకు, వగైరాల నిమిత్తం, గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఫైలు - దస్తావేజు నెం. 3068/2021 రీత్యా పవర్ ఆఫ్ అటార్నీని సింహాద్రి (లేటు) బాబూరావు గారి కుమారుడు సుబ్బారావు గారికి వ్రాయించియున్నారు. సదరు పవరుని ఉపయోగించి సదరు సుబ్బారావు గారు ది. 29-05-2021న గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఫైలు - దస్తావేజు నెం. 3556/2021 రీత్యా వారి భార్య, సింహాద్రి శివకుమారి గారికి కొంత భాగమున్నూ, మిగిలిన భాగమును దస్తావేజు నెం. 3557/2021 రీత్యా వారి కుమారుడు, సింహాద్రి దామోదర పవన్‌కుమార్ గారలకు క్రయపరిచియున్నారు. సదరు శివకుమారి మరియు దామోదర పవన్‌కుమార్ గారలు వారి వారల పేర్లు రెవెన్యూ రికార్డులలో నమోదు కాబడి, వారి వారల సంపూర్ణ హక్కుభుక్తములలో ఉండిఉన్నది. కావున షెడ్యూలు ఆస్తిని మా క్లయింటు సదరు సింహాద్రి శివకుమారి మరియు సింహాద్రి దామోదరపవన్ కుమార్ గారల వద్ద నుండి క్రయం పొంది రిజిష్టర్డు క్రయదస్తావేజును పొందుటలో ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు కాని హక్కులు కాని, క్లెయిములు కాని, ఇతరత్రా ఆక్షేపణలు కాని యున్నయడల పది రోజులలో లిఖితపూర్వకముగా తెలియపరచవలసినదిగా కోరడమైనది. తదుపరి వచ్చు క్లెయిములు మా క్లయింటుని బైండు చేయజాలవు.

షెడ్యూలు: గన్నవరం మండలం, బాహుబలేంద్రునిగూడెం గ్రామ పంచాయతీ, బాహుబలేంద్రునిగూడెం గ్రామ పాత సర్వే నెం. 31లో య. 1-00 స్థిరాస్తికి, దర్మిలా కాబడిన రీ సర్వే రీత్యా ఆర్.యస్.నెం.. 95/8A లో య. 0-94 సెంట్లలో హైవే అథారిటీస్ లాండ్ ఎక్విజిషన్ నిమిత్తం య. 0.58 సెంట్లు పోగా మిగిలిన య. 0-36 సెంట్ల దాఖలా రెవెన్యూ రికార్డుల దాఖలా య. 0-30 సెంట్ల భూమికి హద్దులు. **తూర్పు:** గన్నవరం టు ఆగిరిపల్లి పోవు రోడ్డు, **దక్షిణం:** డొంక, **పడమర:** నర్రా నరసింహారావు వగైరాల భూమి, **ఉత్తరం:** రోడ్డు.

తుర్లపాటి భైర్రాజు, పి.వి.వి.హరినాథ్‌బాబు, అడ్వకేట్స్
సత్యనారాయణపురం, విజయవాడ – 520 011, ఫోన్: 97053 53284

బౌలర్ల ఉత్సాహం.. బ్యాటర్ల పోరాటం

న్యూస్‌టుడే- విజయవాడ క్రీడలు

కానూరులోని కేవీఎస్ సిద్ధార్థ ఆధర్ష రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025లో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లు ఉత్సాహంగా సాగాయి. జూనియర్ విభాగంలో ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల (ఏఎల్‌జే), సీనియర్స్ విభాగంలో అమృతసాయి ఇంజినీరింగ్ కళాశాల జట్లు తమ ప్రత్యర్థి జట్లపై విజయం సాధించి తర్వాత రౌండ్‌కు అర్హత సాధించాయి.

లయోలాదే గెలుపు

తొలి మ్యాచ్‌లో ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల జట్టు ఏడు వికెట్ల తేడాతో అవంతి జూనియర్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ఆంధ్రా లయోలా జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన అవంతి కళాశాల జట్టు పది ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. ఆర్.పవన్‌కుమార్ 11, వి.రాజబాబు 10 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్లు ఎం.దుర్గాప్రసాద్, బి.పూర్ణ శివసాయి చెరో వికెట్ తీశారు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా లయోలా జట్టు 6.2 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 52 పరుగులు చేసి విజయకేతనం ఎగురవేసింది. ఎస్‌కే కరీం 19, బి.పూర్ణ శివసాయి 11 పరుగులతో రాణించారు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బి.పూర్ణ శివసాయి ఎంపికయ్యాడు.

అమృతసాయిదే పైచేయి..

మరో మ్యాచ్‌లో అమృతసాయి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 30 పరుగుల తేడాతో ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ఎస్సారార్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన అమృతసాయి జట్టు పది ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. వెంకటరమణ 21 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. బి.వంశీకృష్ణ 19 పరుగులు జోడించాడు. ప్రత్యర్థి బౌలర్ ఎం. సంతోష్ పది పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఎస్సారార్ జట్టు 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. జి. రోహిత్ ఏడు బంతుల్లో 11 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. ప్రత్యర్థి బౌలర్ ఎస్‌కే జైబుద్దీన్ రెండు పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బి.వంశీకృష్ణ ఎంపికయ్యాడు.

☛ మరో మ్యాచ్‌లో ఎల్బీఆర్‌సీఈ, వాసవి ఇంజినీరింగ్ కళాశాల (నందమూరు) జట్లు తలపడాల్సి ఉండగా.. ఎల్బీఆర్‌సీఈ జట్టు గైర్హాజరవడంతో వాసవి జట్టును అంపైర్లు విజేతగా ప్రకటించారు.

విజయానందంలో ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల జట్టు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Beverage Partner: CMR SHOPPING MALL
Digital Partner / FM Partner / TV Partner
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE)
Organised by

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

బి.పూర్ణ శివసాయి   బి.వంశీకృష్ణ

గెలుపొందిన ఆనందంలో అమృతసాయి ఇంజినీరింగ్ కళాశాల జట్టు

నేటి మ్యాచ్‌ల వివరాలు

- ★ కేబీఎన్ కళాశాల × సిద్ధార్థ అకాడమీ (మొదటి మ్యాచ్)
- ★ వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల × ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల (రెండో మ్యాచ్)
- ★ ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాల × ప్రభుత్వ దంత కళాశాల (మూడో మ్యాచ్)
- ★ కేబీఎన్ జూనియర్ కళాశాల × ఎన్‌ఆర్‌ఐ జూనియర్ కళాశాల (నాలుగో మ్యాచ్)

జనవరి 14 నుంచి రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలు

ఘంటసాల, న్యూస్‌టుడే: మన ఊరు, మన సంక్రాంతి సంబరాలలో భాగంగా తానా మాజీ అధ్యక్షుడు, దివంగత ఎన్నారై డాక్టర్ గొర్రెపాటి నవనీత కృష్ణ మెమోరియల్ వారి ఆధ్వర్యంలో వచ్చే ఏడాది జనవరి 14 నుంచి 16వ తేదీ వరకు ఘంటసాలలో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజాల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు బండి పరాత్పరరావు తెలిపారు. శుక్రవారం ఘంటసాల జలధీశ్వరాలయం వద్ద నిర్వాహక కమిటీ సభ్యులతో కలసి కరపత్రాలను ఆవిష్కరించారు. పరాత్పరరావు మాట్లాడుతూ జనవరి 14న ఒంగోలు జాతి ఆవుల అందాలు పోటీలు, ఆరు పళ్ల వృషభ రాజాల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 15న ఒంగోలు జాతి ఎడ్ల న్యూ కేటగిరీ విభాగంలో, 16వ తేదీన రెండు పళ్ల వృషభ రాజాల పోటీలు జరుగుతాయన్నారు. 3 రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పందాల పోటీలకు రూ. 60వేల నుంచి రూ. 5వేల వరకు ప్రతి రోజు 6 నగదు బహుమతుల చొప్పున రూ. 4.83 లక్షల నగదు బహుమతులను విజేతలైన యజమానులకు అందజేస్తారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వేమూరి రాజేంద్రప్రసాద్ (9912430945), దోనేపూడి రవిశంకర్(94903 33880)లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు వెంకటరామకృష్ణ, భానుప్రకాష్, వెంకట నరసింహారావు, జనార్ధనరావు, రంగారావు, సురేష్, రమేష్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పరాత్పరరావు, నిర్వాహక కమిటీ సభ్యులు

లైగింక వేధింపులపై ఆగ్రహం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కంకిపాడు మండలంలో ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. దీనికి పాఠశాల హాస్టల్ వార్డెన్, ఏవోలే కారణమని వారిని తమకు అప్పగించాలనే డిమాండ్‌తో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉండి మీడియా, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వార్డెన్, ఏవోను సాయంత్రం వరకు తీసుకురాకపోవడంతో ఆగ్రహంగా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు.. వారిని తమకు అప్పగించాలని పోలీసులను డిమాండ్ చేశారు. దీంతో చేసేదిలేక వారిద్దరినీ పాఠశాలకు తీసుకురావడంతో అప్పటికే ఆగ్రహంగా ఉన్న తల్లిదండ్రులు వారిపై దాడి చేశారు. అనంతరం పోలీసులు అడ్డుకుని తల్లిదండ్రులను పాఠశాల సిబ్బందిని కూర్చోబెట్టి మాట్లాడి రాజీ చేశారు. అనంతరం వార్డెన్, ఏవోలను విధుల నుంచి తొలగిస్తున్నట్టు యాజమాన్యం చెప్పడంతో అంతా శాంతించారు. తొలుత విద్యార్థులపై లైంగిక వేధింపులంటూ చెప్పిన తల్లిదండ్రులు.. దాడి అనంతరం మాటమార్చారు. విద్యార్థులను ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని అందుకే తాము ఆందోళనకు దిగాల్సి వచ్చిందని తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల విజేతలుగా ప్రకాశం జట్లు

మహిళల విభాగంలో రెండో స్థానం పొందిన కృష్ణా జిల్లా జట్టుతో నిర్వాహకులు, అతిథులు

గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎన్టీఆర్ మెమోరియల్ 58వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల ఖోఖో టోర్నమెంటు శుక్రవారం ముగిసింది. ఈ పోటీలలో పురుషుల విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు మొదటి స్థానం, విజయనగరం జిల్లా రెండవ స్థానం, విశాఖపట్నం జిల్లా 3వ స్థానం, శ్రీకాకుళం జిల్లా జట్టు 4వ స్థానంలో నిలిచాయి. మహిళల విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు మొదటి స్థానం, కృష్ణా జిల్లా రెండవ స్థానం, చిత్తూరు జిల్లా 3వ స్థానం, తూర్పు గోదావరి జిల్లా 4వ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. 13 ఉమ్మడి జిల్లాల నుంచి పురుషులు, మహిళల జట్లతో పాటు, ఏపీ పోలీస్ జట్టుతో కలిపి మొత్తం 27 జట్లు పోటీలో పాల్గొన్నాయి. 700 మంది క్రీడాకారులు తమ పోరాట పటిమను చాటారు. ముగింపు కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఖోఖో క్రీడలో రాణించిన వారు ఉత్తమ ఉపాధి అవకాశాలు అందుకోవచ్చని, గుడివాడలో చాలా మంది ప్రభుత్వ కొలువుల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, సభ్యులు వల్లభనేని లక్ష్మీ వరప్రసాద్, లంకదాసరి ప్రసాదరావు, అఖిల భారత ఖోఖో సమాఖ్య ఉపాధ్యక్షుడు సీతారామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఖోఖో సంఘం అధ్యక్షుడు మడకా ప్రసాద్, కార్యదర్శి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

మామ చేతిలో అల్లుడి హత్య

సురేష్ (పాతచిత్రం)

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామంలో గురువారం అర్ధరాత్రి మామ చేతిలో అల్లుడు దారుణ హత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిమూలపు సురేష్(31) స్వగ్రామం ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామం. లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఆయనకు పెనమకూరు గ్రామానికి చెందిన చీకుర్తి శ్రీనివాసరావు కుమార్తె ఝాన్సీరాణితో 2017లో వివాహమైంది. సురేష్ దంపతులిద్దరూ విజయవాడలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. సురేష్ మద్యానికి బానిసై పిల్లలను సరిగ్గా చూడకపోవడంతో ఝాన్సీరాణి తమ పిల్లలను తండ్రి చీకుర్తి శ్రీనివాసరావు వద్ద ఉంచారు. ఆగస్టులో వీరి పాప అనారోగ్య కారణంతో మృతిచెందింది. డిసెంబరు 24న రెండో కుమారుడు దేవాన్ష్ సార్థక్ పుట్టినరోజు కావడంతో కేక్ తీసుకుని సురేష్ దంపతులు పెనమకూరు వచ్చి వేడుకలు చేసుకున్నారు. డిసెంబరు 25 క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు. గురువారం రాత్రి సురేష్(31) మద్యం తాగి పాప చనిపోవడానికి మీరే కారణమని అత్తమామలపై గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో శ్రీనివాసరావు పక్కనే ఉన్న చెక్కతో అల్లుడు సురేష్ తలపై బలంగా కొట్టాడు. సురేష్ తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, వైద్యులు పరీక్షించి సురేష్ మృతి చెందాడని తెలిపారు. పెనమకూరు వీఆర్వో శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పమిడిముక్కల సర్కిల్ సీఐ వై. చిట్టిబాబు గురువారం అర్ధరాత్రి కేసు నమోదు చేశారు.

28న శ్రామికోత్సవ్‌ను విజయవంతం చేయండి

గుడివాడ, న్యూస్‌టుడే: ఈనెల 28న సాయంత్రం 6 గంటలకు గుడివాడ కొత్త మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించే శ్రామికోత్సవ్‌ను విజయవంతం చేయాలని సాహితీ స్రవంతి అధ్యక్షుడు లంకా సురేంద్ర పేర్కొన్నారు. ప్రజా సంఘాల నేతలతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. సీఐటీయూ అఖిల భారత మహాసభల సందర్భంగా ఈ శ్రామికోత్సవ్‌ను నిర్వహిస్తున్నామన్నారు.

NALLI'S HAPPY 2026 NEW YEAR SALE UPTO 51% DISCOUNT

కంచి పట్టుశారీస్ 10995 ₹4999	కంచి టిష్యూ జకార్డ్ 7935 ₹3499
కంచి జకార్డ్ 6945 ₹1999	కంచి సాఫ్ట్ శిల్క్ 4965 ₹1599
బెనారస్ టిష్యు 1199 ₹599	గోదావరి పట్టు 1495 ₹499
కంచి బుట్టా 1995 ₹899	వెంకటగిరి కాటన్ 999 ₹499

NALLI SILKS HALL
Masjid Lane, Eluru Road Cross, Arundelpet, Near Sonovision, VIJAYAWADA- 2
Ph : 94905 03563, 91606 36373

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రీజనల్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై-600032.
వెబ్‌సైట్ : https://www.shriramfinance.in/auction
జోనల్ కార్యాలయం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.
అధికృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం:- 25/300, 301, ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురుగా, బుట్టాయిపేట, మచిలీపట్నం -521001. కృష్ణా జిల్లా మరియు బ్రాంచి ఆఫీస్: గుడివాడ.

శ్రీ సీతారామయ్య డొక్కు గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)&8(6) నందలి నిబంధనలతో చదువకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ, ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు 'శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్' (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **ది.28-01-2026న ఉ॥ 11-00 గం. నుండి మ. 1.00 గం.** మధ్య ఇ-వేలంలో **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది లానే"** ప్రాతిపదికన విక్రయించబడును. ఋణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావత్తు మరియు పెంపుదల దిగువనీయబడినవి.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదారులు /తనఖాదారులు పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనం తేది & రకం	శ్రీ. సీతారామయ్య డొక్కు గారికి చెందిన ఆస్తి వివరాలు	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. సీతా రామయ్య డొక్కు, తండ్రి: రామకృష్ణ డొక్కు, మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర టింబర్ డిపో, డి.నెం. 16-384-ఏ, పామర్రు, గుడివాడ రోడ్డు, గుడివాడ టౌన్ & మండలం, కృష్ణాజిల్లా. **2. రమణ వాణి డొక్కు,** భర్త: సీతా రామయ్య డొక్కు, మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర టింబర్ డిపో, డి.నెం. 16-384-ఏ, పామర్రు, గుడివాడ రోడ్డు, గుడివాడ టౌన్ & మండలం, కృష్ణాజిల్లా. **3. గోడవర్తి శివ రామకృష్ణ,** తండ్రి: రాధాకృష్ణ, డి.నెం. 464/22, శ్యామలంబ టింబర్ డిపో & రైస్ మిల్, మల్లయపాలెం, గుడివాడ.	చెల్లించాల్సిన మొత్తం **రూ. 89,73,577/-** (అక్షరాలా ఎనభై తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ + ఖర్చులతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఋణ ఒప్పందం అకౌంట్ నెం. **GUDVDTF1704180004 & GUDVDTF1805170003** డిమాండ్ నోటీసు **తేది. 24.07.2022.**	**08-11-2023** భౌతిక స్వాధీనం ఏవైనా ఎన్‌కంబ్రెన్స్‌లు: **లేవు**	కృష్ణాజిల్లా, గుడివాడ సబ్‌జిల్లా, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, 17వ వార్డు, గుడివాడ గ్రామం, ఆర్.ఎస్.నెం. 231/28 లో 135 చ.గ.ల విస్తీర్ణం మరియు ఆర్.ఎస్.నెం. 185/2 లో 165 చ.గ.ల విస్తీర్ణం, రెండు సంఖ్యలు ఒకే ప్లాట్ విస్తీర్ణం 300 చ.గ.లు లేదా 250.83 చ.మీ.లలో ఖాళీ ఇంటి స్థలంకు హద్దులు: **తూర్పు:** మున్సిపల్ వీధి-41.4 అడుగులు, **పడమర:** కె.ఆంజనేయులు, తదితరుల ఆస్తికి ఆనుకుని ఉన్న ఉమ్మడి గోడ-37.4 అడుగులు, **ఉత్తరం:** తాతా పాండురంగ ప్రసాద్ కాంపౌండ్ గోడ-67.5 అడుగులు, **దక్షిణం:** ఇంటి స్థలం మరియు పునుకొల్లు సూరిబాబు గారి గోడ-67.5 అడుగులు. పైన పేర్కొన్న విస్తీర్ణంలో సమీప డోర్ నెం. 17/308 లో 300 చ.గ.లు లేదా 250.83 చ.మీ.ల ఖాళీ ఇంటి స్థలం మాత్రమే ఉంది (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ గుడివాడ యొక్క డాక్యుమెంట్ నెం. 1445/2013కి అనుగుణంగా ఉంటుంది).	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు **DD** ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంక్ పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బాంద్రా, కుర్లా కాంప్లెక్స్, ముంబాయి (ఎం.హెచ్) అకౌంట్ నెం. **230010200005265** **IFSC కోడ్ : UTIB0000230.**	**28.01.2026** సమయం: ఉ. 11.00 గం.ల నుండి మ. 1.00 గం.ల వరకు	శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. **9833922941** కస్టమర్ కేర్: **022-40081572** ఆస్తి తనిఖీ చేయు తేది: **23.01.2026** సమయం: ఉ.11.00 గంల నుండి సా. 5.00 గం. వరకు

రిజర్వ్ ధర: రూ. 51,03,000/- ధరావత్తు మొత్తం: రూ. 5,10,300/-
బిడ్ పెంపుదల: రూ. 25,000/- మరియు అలాంటి గుణిజాలలో గల పెంపుదల, ధరావత్తు సమర్పించుటకు చివరి తేది: 27.01.2026, సమయం : ఉ. 10 గం నుండి సా. 5 గం.ల వరకు

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. 9833922941, శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీసి.హెచ్ లక్ష్మినారాయణ, మొబైల్ నెం. +918367466865,** నందు సంప్రదించగలరు.

మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'' ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్''లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునునుసరించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం: మచిలీపట్నం, తేది: 26-12-2025 (అధీకృత అధికారి)

EENADU eClassifieds

REAL ESTATE

FLAT FOR SALE

VJA, కరెన్సీనగర్‌లో 2.8 ఎకరాల ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. సంప్ర॥ ✆ 86884 66789.

విజయవాడ, స్పెన్సర్స్ ఎదురు, శ్రీనగర్ కాలనీ, అపరంజి అపార్ట్‌మెంట్, S2, 2BHK, సుమారు 900 Sft, కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 98857 71082.

మొఘల్రాజపురం, కస్తూరిబాయి పేట, శ్రీనగర్ కాలని- సత్యనారాయణపురం, కేదారేశ్వరపేటలో 1/2/3/4 BHK కొత్తవి/ పాతవి ఫ్లాట్లు అమ్మకం. ✆ 94901 98654

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PLOT FOR SALE

బందరురోడ్డు 6 లైన్ హైవేకి దగ్గరలో 100FT రోడ్డుని ఆనుకొనిCRDA ప్లాట్ అమ్మకం 80% బ్యాంక్‌లోన్. గజం కేవలం 18K మాత్రమే. ✆ 94905 14626

Hyd **రామోజీ** ఫిల్మ్ సిటీ దగ్గర Future City HMDA 300ft రోడ్డు విల్లా ప్లాట్స్, బ్యాంకు లోన్స్ స్పాట్ రిజిస్ట్రేషన్, ఫుల్ డెవలప్‌మెంట్. Ph: 73861 62084

CURRENCY NAGAR

విజయవాడ, భారతీనగర్‌లో నార్త్ & తూర్పు ఫేసింగ్‌తో 451 చ॥గ॥ల స్థలం అమ్మకం లేదా 150 చ॥గ॥లలో 3విల్లాలు కట్టించి అమ్మబడును. ✆ 93946 26067

SHOP FOR SALE

మచిలీపట్నం AXIS బ్యాంకు ఎదుట గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 షాప్స్ & UPSTAIRSతో సహా అమ్మబడును. ✆ 98665 02268.

LEASE

కమర్షియల్ స్థలం లీజుకు కావలెను. అమరావతి CRDA ఆఫీస్ సమీపంలో లేదా పరిసర ప్రాంతాల్లో 500 నుంచి 1000 చ.అ. వరకు కమర్షియల్ స్థలం లీజుకు కావాలి. ✆99894 81466

LEASE/ RENT

హోటల్ లీజుకు
గుంటూరు అరండల్‌పేటలో హోటల్ (లాడ్జ్, రెస్టారెంట్, కేఫ్) లీజుకి ఇవ్వబడును (నోట్: కేవలం లాడ్జి లేదా రెస్టారెంట్ అయినా ఇవ్వబడును, రెస్టారెంట్ అమ్మబడును).
Ph: 9900961963

TO LET

COMMERCIAL

New Godown for rent, Area: 2400 Sq.Ft, Volume: 48,000 Cubic Ft, East Facing, Corner bit with Compound Wall and Gate, near intersection of NH-65 & Vijayawada West Bypass rd, next to Foreign Post office, Gollapudi Contact: 903249 1575/ 93984 49448

JOBS

గుంటూరులోని యాడెజెన్సీనందు చేయుటకు ఫోటోషాప్, కొరల్‌డ్రా, వీడియో ఎడిటింగ్ డిజైనర్స్ కావలెను. జీతం అనుభవాన్నిబట్టి 25-35వేలు రూంప్రే. ✆ 99883 99499.

Wanted Female Telecallers, Counsellors & Receptionist for a reputed college in Labbipet. Pay upto 15k+incentives. Qual: Any Degree. Age: 25-40 yrs. Min 2 yrs exp. Ph: 63030 85727.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో CRDA & పంచాయతీ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్లు & టీమ్‌లీడర్స్ కావలెను. మంచిటీమ్ ఉన్నవారికి ప్రాధాన్యత ✆ 62819 04349

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమును బట్టి 16-35 వేల వరకు. 93946 67788.

VJA బీసెంట్‌రోడ్ షాపింగ్ మాల్స్ నందు క్లీనింగ్‌లో అనుభవం గల లేడీస్ & బాయ్స్ కావలెను. (విడిగా రూమ్ కలదు) ✆ 97044 33644.

'మహానాడు మీడియా'లో వీడియో ఎడిటర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. కాల్: 73372 22004.

హైదరాబాద్ మేడ్చల్‌లో ప్రముఖ అంతర్జాతీయ ఆన్‌లైన్ డెలివరీ కంపెనీ గోడౌన్‌లోకి 10thచదివిన యువతీ,యువకులు కావలెను కటింగ్‌పోను 15,000 జీతం+ 2000 రూమ్ రెంట్. ✆ 913382 2723/ 99898 06121

కంకిపాడు దగ్గర గల రిలయన్స్ వేర్ హౌస్‌లో పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. Q: ఇంటర్ ఆపైన, Ph: 99511 40777.

MARKETING/ SALES

Wanted: FMCG field sales executive. Min exp 2 years. 360 clean - Call: 910094 0494

FACULTY/ TEACHERS

Walk-in Interviews for Teachers from LKG to 5th Class at Kamyyathopu Center, VJA. ✆ 93463 05511, 93903 33335

విజయవాడ, చుట్టుగుంటలో ఉన్న స్కూల్‌కు LKG-X వరకు, టీచర్లు, ట్యూటర్స్, JLs, PROలు, టెలీకాలర్స్, ఆయాలు కావలెను. ✆ 89858 32214, 94938 00268

DRIVERS

కె ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన కారు డ్రైవర్లు కావలెను. ఆసక్తి గల వారు 27.12.2025, 10.00 గం. లకు ఇంటర్వ్యూకి హాజరు కాగలరు. డోర్ నెం. 29-36-38, మ్యూజియం రోడ్, విజయవాడ. ఫోన్: 0866-3500143

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

అభిషేకాలు.. ఉత్సవాలు

ప్రత్యేక పూజలు అందుకున్న కల్యాణమూర్తులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని చెమ్మనగిరిపేట అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో మహాభిషేకాలు, లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. సాయంత్రం శ్రీనివాసకళ్యాణం, గానామృతం కార్యక్రమాలు జరిగాయి. భక్తులు, అయ్యప్ప దీక్షాదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీధర్మశాస్త బృందం ప్రతినిధులు పర్యవేక్షించారు.

ధర వరలు

టమాట 48, వంగ 18, బెండ 34, పచ్చిమిర్చి 36, కాకర 48, క్యాబేజీ 22, క్యారెట్ 32, దొండ 36, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుడు 38, దోస 40, సొర 20.18, ఆకుకూరలు 7.8, చిక్కుళ్లు 28,బీర 40, చామదుంప 26, మునగ 15/14, కంద 40, బీట్‌రూట్ 30, కీరదోస 38, బీన్స్ 76, క్యాప్సికం 56, అలసందలు 40, చిలకడదుంప 38, కొత్తిమీర 14/07, పుదీనా 15/05 శనివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు.

సినిమాలు

రేవతి: ఈషా
మినీరేవతి: శంబాల
సిరికృష్ణ: అఖండ-2
సిరిసింహాద్: ఛాంపియన్

- న్యూస్‌టుడే, (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

? స్థానిక గుడివాడ రోడ్డులో తామర చెరువు పక్కన రెండు నెలల కిందట తొలగించిన గుర్రపు డెక్క అలాగే ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. -లోకనాథం, పెడన

✔ డెక్క తొలగింపునకు చర్యలు చేపడతాం. -హరికిషోర్, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్, పెడన, న్యూస్‌టుడే

స్పందన.. ★ నగరంలోని కొజ్జిల్లిపేటలో ప్రధాన రహదారి పక్కన చెత్త పేరుకుపోయిందని ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి.. సమస్య పరిష్కరించారు.

★ నగరంలోని సుకర్లాబాదలో రైతు బజారు ఎదురు సందులో డ్రెయిన్‌లో పూడిక తొలగించకపోవడంతో మురుగు పారడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు. - మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

2 నుంచి గ్రామాల్లో రీసర్వే

పెడన, న్యూస్‌టుడే: పంట భూముకు సంబంధించి స్వామిత్వ రీసర్వే జనవరి 2 నుంచి ఆయా గ్రామాల్లో ప్రారంభమవుతుందని తహసీల్దార్ కె.అనిల్‌కుమార్ చెప్పారు. మండలంలో 31 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఇప్పటికే 19 చోట్ల రీసర్వే పూర్తయిందని వివరించారు. బల్లిపర్రు, మడక, బోడవరం, ముచ్చర్ల, నందిగామల్లో జరుగుతోందన్నారు. 2026 చివరి నాటికి మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే పూర్తవుతుందని పేర్కొన్నారు. ముందుగా గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.

బస్సులు ఆగుతాయి.. కొత్తవి ప్రవేశపెడతాం

'ఈనాడు' డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: అన్ని స్టాపుల్లో బస్సులు ఆగేలా చర్యలు తీసుకుంటాం. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త వాటిని సైతం అందుబాటులోకి తెస్తామని ఆర్టీసీ డిపో మేనేజరు టి. పెద్దిరాజు తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. బందరు, పెడన నియోజకవర్గాలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తేగా.. వారి వివరాలు, చరవాణి సంఖ్యలతో సహా నమోదు చేసుకుని ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రయాణికుల సమస్యలు నమోదు చేసుకుంటున్న డిపో మేనేజర్ పెద్దిరాజు

★ విజయవాడ నాన్‌స్టాప్ బస్సుల డ్రైవర్లు కొందరు గూడూరు మండలం రామరాజుపాలెం అడ్డరోడ్డు వద్ద బస్సులు ఆపడం లేదు. - గోవాడ ప్రశాంత్, మల్లవోలు, గూడూరు మండలం
డీఎం: మచిలీపట్నం నుంచి గూడూరు నాన్‌స్టాప్ కౌంటర్ వరకు ఉన్న స్టాపుల్లో బస్సులు ఆపాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం.

★ మచిలీపట్నం-ఏలూరు వెళ్లే హైర్ బస్సుల డ్రైవర్లు కొందరు బంటుమిల్లిరోడ్డు, బస్టాండ్‌తో పాటు పట్టిప్రొస్సెస్టాల్ తదితర ప్రాంతాల్లో ఆపకుండా వెళ్లిపోవడంతో పాఠశాలలు, కళాశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. -టి.సత్యనారాయణ, పెడన
డీఎం: బస్సు నంబరు, సమయం చెబితే కఠిన చర్యలు తీసుకుంటాం.

★ ఏలూరు-మచిలీపట్నం హైర్ బస్సుల డ్రైవర్లు కొందరు గూడూరు మండలం వద్దవన్నారు, రెడ్డిపాలెం తదితర స్టాపుల్లో ఆపకుండా వెళ్లిపోతున్నారు. - రాజు, వద్దమన్నాడు
డీఎం: బస్సు నంబరు, సమయం చెబితే కఠిన చర్యలు తీసుకుంటాం.

★ విజయవాడ నుంచి మచిలీపట్నం వచ్చేందుకు రాత్రి 11, 11.30 గంటలకు రెండు సర్వీసులు ఏర్పాటు చేయాలి.
డీఎం: ఆ సమయంలో ఉండే ప్రయాణికుల సంఖ్యను బట్టి, ఆయా సర్వీసులు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తాం.

★ మచిలీపట్నం-విజయవాడ పల్లె వెలుగు, నాన్‌స్టాప్ సర్వీసుల్లో కొన్ని లక్ష్మీటాకీసు కూడలి నుంచి బైపాస్ రోడ్డు మీదుగా నడపాలి. - ఎం.నాగేశ్వరరావు, మచిలీపట్నం
డీఎం: పరిశీలించి త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

★ పెడన నుంచి కప్పలదొడ్డి, ఆకులమన్నాడు, గూడూరు మీదుగా విజయవాడకు సర్వీసు ఏర్పాటు చేయాలి. - కట్టా మునేశ్వరరావు, కప్పలదొడ్డి, లోకనాథం, పెడన
డీఎం: బంటుమిల్లి నుంచి పెడన, గూడూరు మీదుగా మంగళగిరి ఎయిమ్స్ వరకు ఓ సర్వీసు ఏర్పాటుకు త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

★ ఆర్టీసీలో వృద్ధులకు ఇచ్చే రాయితీ పొందేందుకు పింఛను కార్డును కూడా పరిగణనలోకి తీసుకుంటారా?
డీఎం: వయసు ధ్రువీకరణకు ఆధార్‌తో పాటు పింఛను కార్డును కూడా పరిగణనలోకి తీసుకుంటాం.

★ మచిలీపట్నం బస్టాండ్‌లోని మరుగుదొడ్ల వద్ద రుసుముల పట్టిక లేదు. సిబ్బంది అదనంగా వసూలు చేస్తున్నారు. - సత్యనారాయణ, పెడన, కృష్ణ ప్రసాదు, మచిలీపట్నం
డీఎం: గుత్తేదారుతో మాట్లాడి ధరల పట్టిక ఏర్పాటు చేయిస్తాం.

తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేయాలి

పెడన (గ్రామీణం, న్యూస్‌టుడే): పది తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో వారానికోసారి సమావేశాలు ఏర్పాటు చేయాలని ఎంఈవో-2 వై.హరినాథ్ తెలిపారు. పట్టణ బీజేకే జడ్పీ ఉన్నత పాఠశాలలో పది ఉపాధ్యాయులు, విద్యార్థులతో శుక్రవారం వేర్వేరుగా సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాఠ్య ప్రణాళిక పూర్తిపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని లంకా ఇందిర తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పలువురు నాయకులు, ఉద్యోగులు మంత్రి కొల్లు రవీంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. యాజమాన్య వేధింపులు, షోకాజ్ నోటీసులు, సస్పెండ్ లాంటి చర్యలు నిలుపుదల చేయడంతో పాటు సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు. నాయకులు ఫణికుమార్, మురళీకృష్ణ, సురేష్ బాబు, లక్ష్మీకాంత్, రాజీవ్ పాల్గొన్నారు.

తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సత్యనారాయణ తదితరులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర సూచన మేరకు పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపు మాట్లాడుతూ.. వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేసి, పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. నగరంతో పాటు మండల పరిధిలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. నాయకులు కుంచె నాని, పిప్పళ్ల కాంతారావు, కార్పొరేటర్ దేవరపల్లి అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీపీఎస్ యాక్ట్‌పై అవగాహన అవసరం

యాక్ట్ గురించి వివరిస్తున్న సీఐ రవికుమార్

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం రైటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్(ఎన్‌డీపీఎస్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ రవికుమార్ పాల్గొని.. కేసుకు సంబంధించిన సమాచారం వచ్చిన వెంటనే ఛార్జిషీట్ వేసే వరకు ఎస్సై, ఆపై స్థాయి అధికారులు పాటించాల్సిన నియమాలను వివరించారు. కేసు నమోదు సందర్భంగా రాయాల్సిన అన్ని పత్రాలను హాజరైన వారితో పూర్తి చేయించారు. డీసీఆర్బీ సీఐ పెద్దిరాజు, జిల్లా ఈగల్ సిబ్బంది కె.బాలకృష్ణమూర్తి, కె.మురళి పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా కొండయ్య

పెడన, న్యూస్‌టుడే: మున్సిపల్ కమిషనర్‌గా డి. కొండయ్య నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నిర్వహించిన బదిలీల్లో ప్రొద్దుటూరు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కొండయ్యను పదోన్నతిపై పెడన కమిషనర్‌గా నియమించింది. గత కమిషనర్ చంద్రశేఖర రెడ్డి ఈఏడాది అక్టోబరు 31న ఉద్యోగ విరమణ చేయడంతో అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఇన్‌ఛార్జిగా ఏఈ కాగిత రామాంజనేయులు వ్యవహరిస్తున్నారు.

ప్రతిభ చాటారు.. బహుమతులు సాధించారు

కప్పలదొడ్డి పాఠశాలలో విజేతలతో ప్రధానోపాధ్యాయిని సుధారాణి తదితరులు

గూడూరు పాఠశాలలో ప్రతిభ చాటిన వారితో ప్రధానోపాధ్యాయిని విజయకుమారి, ఉపాధ్యాయులు

గూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గూడూరు, కప్పలదొడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. కప్పలదొడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో డి.మోహనబృంద(8వ తరగతి), కె. సాత్విక(9వ తరగతి), ఎం.సోనిక(9వ తరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని వై.సుధారాణి, ఉపాధ్యాయులు ఎం.పద్మజ, పి. రవికుమార్, ఎస్ఎస్ఆర్కే శాస్త్రి తదితరులు బహుమతులు అందజేశారు.

★ గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో డి.నాగచైతన్య(9వ తరగతి), వై.దుర్గామహేశ్వరి(9వ తరగతి), డీజీ సాయిశ్రీ(8వ తరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వీరికి హెచ్ఎం గొరిపర్తి విజయకుమారి, ఉపాధ్యాయులు కొలసాని సత్యనారాయణమూర్తి, మన్నెం సత్యనారాయణమూర్తి, పొన్నాడ ధర్మేంద్ర, మీసాల యోహాను తదితరులు బహుమతులు అందజేశారు.

మురుగు పారుదల వ్యవస్థను చక్కదిద్దుదాం

డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: దీర్ఘకాల సమస్యగా ఉన్న మురుగు పారుదల వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. నగర పరిధిలోని 39వ డివిజన్‌లో డ్రెయిన్ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మురుగు పారుదల సమస్య మరింత జటిలంగా మారిందన్నారు. గతంలో చేసిన పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. వీటిని చక్కదిద్దేలా పనులు చేపట్టబోతున్నట్లు వివరించారు. డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కుంచె నాని, బోస్, ఇలియాస్‌పాషా, లంకె నారాయణప్రసాద్, మెట్టు సూరిబాబు, కట్టా అంజిబాబు, అక్కు మహంతి రాజా తదితరులు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయులకు శిక్షణ నేడు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: బందరు డివిజన్లో పదో తరగతి విద్యార్థులకు గణితం బోధించే ఉపాధ్యాయులకు ఈ నెల 27న ఒక రోజు శిక్షణ ఇవ్వనున్నట్లు ఉప విద్యాశాఖాధికారి బి.చంద్రశేఖర సింగ్ తెలిపారు. రుస్తుంబాద పురపాలక పార్కు బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

రోడ్డుపైకి చెత్త.. అసౌకర్యమే అంతా..!

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: బందరు మండలం హుస్సేన్‌పాలెం నుంచి చిట్టిపాలెం వెళ్లే దారిలో చెత్త మేట వేసింది. క్రమంగా రోడ్డుపైకి చొచ్చుకొస్తోంది. దీంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పెడన పరిసర ప్రాంతాలకు చెందిన వారు బందరు రావడానికి దగ్గరి దారి కావడంతో ఎక్కువ మంది ఇటుగా ప్రయాణిస్తుంటారు. సమస్య బాగా ఇబ్బందికరంగా మారినప్పుడు అధికారులు శుభ్రం చేయిస్తున్నారు. తరువాత షరా మామూలే అన్నట్లుగా తయారవుతుందని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. చెత్త వేయకుండా సంపద కేంద్రానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అసలే గోతులు.. ఆపై మురుగు!

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: బందరు మండలం పోతేపల్లి జ్యుయలరీ పార్కులోని వివిధ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. అక్కడక్కడా కొన్నింటిని అభివృద్ధి చేసినా అనేక చోట్ల అస్తవ్యస్తంగా ఉన్నాయి. కొన్ని అయితే గుంతలు ఏర్పడి అగాధాలను తలపిస్తున్నాయి. వాటిల్లో మురుగు చేరి తిష్ఠ వేస్తోంది. దీంతో ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు వెనుకంజ వేసే పరిస్థితి నెలకొంది. పార్కులో వివిధ పరిశ్రమల నిర్వాహకులు, కార్మికులు వేలాది మంది రాకపోకలు సాగిస్తారు. పాలకులు స్పందించి రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భయపెడుతున్న భవనం!

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని జవ్వారుపేట సెంటర్‌లో రహదారి పక్కన ఓ భవనం శిథిల స్థితికి చేరడంతో ఆ ప్రాంత వాసులతో పాటు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఏ క్షణాన కూలుతుందో అన్నట్లో తయారైంది. భవనంపైన పిచ్చి మొక్కలు మొలిచాయి. అవి విద్యుత్తు తీగలను తాకుతూ ప్రమాదకరంగా మారాయి. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి పక్కన ఈ పరిస్థితి ఉంది. ఈ సమస్యపై అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

డంపింగ్ యార్డుతో అవస్థలు

పెడన, న్యూస్‌టుడే: స్థానిక గుడివాడ రోడ్డులో దశాబ్దాలుగా అనధికారికంగా కొనసాగుతున్న మున్సిపల్ డంపింగ్ యార్డును అక్కడి నుంచి దూర ప్రాంతాలకు తరలించాలని రెండో వార్డు తెదేపా నాయకులు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పెడనలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వీణం శ్రీనివాస్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు శాసనసభ్యుడి దృష్టికి సమస్య తీసుకెళ్లారు. చెరువును డంపింగ్ యార్డుగా మార్చి.. పట్టణంలోని 23 వార్డుల చెత్తను డంప్ చేస్తున్నారని, ఫలితంగా ఆప్రాంతంలో కాలుష్యం పెరుగుతోందన్నారు. ఆసుపత్రి సిబ్బంది, రోగులు ఆ ప్రాంత ప్రజలు తీవ్ర దుర్గంధం భరించాల్సి వస్తోందన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

మచిలీపట్నం (గొడుగుపేట): ఏపీటీఎఫ్(257)జిల్లా శాఖ నూతన డైరీ ఆవిష్కరణ శుక్రవారం నిర్వహించారు. నగరంలోని సంఘ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం, వి.సాంబశివరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈవీ రామారావు, నాయకులు పి.కల్యాణి, రామ్‌గోపాల్, కరామత్‌అలీ, శాయన చంద్రశేఖర్, సురేష్‌బాబు, బాలాజీచ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి రంగా కృషి

మచిలీపట్నంరూరల్, న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతికి వంగవీటి రంగా ఎంతో కృషి చేశారని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం వన్నారుకానూరులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దివి మహేష్, పుప్పాల కొండ, గణపాబత్తుల సుబ్బయ్య, చిటికినేటి నరసింహారావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వన్నారుకానూరులో రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సత్యనారాయణ తదితరులు

కొత్తవాడపాలెంలో...

★ పాతవాడపాలెం, కొత్తవాడపాలెంలో రంగా విగ్రహాలకు వంగవీటి రాధారంగా మిత్రమండలి ఉమ్మడి ఏపీ అధ్యక్షుడు రాయగిరి శ్రీరామ్ మోహనరావు, గళ్లా తిమోతి, గడ్డం రాజు, శివయ్య, మోకా రవి, గణేష్ తదితరులు నివాళులర్పించారు. ★ రేవతి సెంటర్‌లో రంగా విగ్రహానికి వైకాపా ఇన్‌ఛార్జి పేర్ని కిట్టు పూలమాల వేసి నివాళులర్పించారు. కూటమి ర్యాలీ అనంతరం వైకాపా ప్రదర్శనను అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

బంటుమిల్లిలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తదితరులు

గూడూరు, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా అని డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి అన్నారు. గూడూరు తదితర చోట్ల నిర్వహించిన రంగా వర్ధంతి కార్యక్రమాల్లో ఆయనతో పాటు పోతన రామోజీ, గోపీ నాగబాబు, తోట వేణు పాల్గొని రంగా విగ్రహాలకు నివాళులర్పించారు.

పెడన, గ్రామీణ, న్యూస్‌టుడే: దివంగత వంగవీటి మోహన రంగా పేదల ప్రగతికి నిరంతరం శ్రమించారని పలువురు వక్తలు పేర్కొన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేవేంద్రలో నిర్వహించిన కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ ఉప్పాల రాము తదితరులు పాల్గొన్నారు. పెడన 12వ వార్డు రంగా విగ్రహం వద్ద స్థానికులు నివాళులర్పించారు. బల్లిపర్రులో జనసేన నేత వికృతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే: పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయే వ్యక్తుల్లో వంగవీటి రంగా ఒకరని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా ముల్లపర్రులోని విగ్రహానికి, బంటుమిల్లి అంబేడ్కర్ కూడలి వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూనపురెడ్డి వీరబాబు, బొర్రా కాశీ, యిల్లూరి లీలాకృష్ణ, అంగర రంగనాథ్, కూనసాని చిన్నా, అమీర్, నూర్, నజీర్, సుంకర మాధవరావు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, చిలకలపూడి, డోర్ నెం.19/105 కాపురస్తులైన యార్లగడ్డ విజయవెంకట నాగసిద్ధార్థ, తండ్రి: (లేటు) సాంబయ్య అను నేను తెలియజేయునది ఏమనగా... నేను నా ఇంటి నుండి ది.19-12-2025 న చిలకలపూడి సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా నా ఆస్తికి సంబంధించి మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ది.20-09-2004 రిజిస్టర్ కాబడిన లింకు ఒరిజినల్ విక్రయ దస్తావేజు 3419/2004 జారి పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

వై. విజయ వెంకట నాగసిద్ధార్థ
సెల్: 6300945423

ద్వాక్రా లెక్కలు.. ఇక పక్కా..

ప్రదర్శనలో ప్రజాప్రతినిధులు, అధికారులు

పెడన, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలను పారదర్శకం చేసేందుకు ప్రభుత్వం మన సంఘం-మన లెక్కలు పథకాన్ని ప్రవేశపెట్టిందని వెలుగు మండల ఏపీఎం శ్రీదేవి తెలిపారు. ఆ మేరకు కొంకేపూడిలో మహిళలకు శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉమెన్ పవర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని, డ్వాక్రా సభ్యులు డౌన్‌లోడ్ చేసుకుని తమ సంఘానికి సంబంధించి ఆర్థిక లావాదేవీలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఆర్థిక అవకతవకలను పూర్తిగా నియంత్రించాలన్న లక్ష్యంగా ప్రభుత్వం యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేశ్ చెప్పారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు శలపాటి ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు కట్టా నాగరాజు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అర్జా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాలలకు ప్రత్యేక అధికారులు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ ఏడాది పదిలో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉన్నత పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంఈవో-1 సలోమీ తెలిపారు. తోటమూల జడ్పీ పాఠశాలకు వ్యవసాయాధికారిణి సజ్జా జెన్నీ, నందిగామకు డిప్యూటీ ఎంపీడీవో ఆర్.హేమప్రకాష్, బీజేకేకు వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు ఎండీ హాజీ బేగ్, చెన్నూరుకు పీఆర్ ఏఈ వై.ధర్మయ్య, చేవేంద్రకు తహసీల్దార్ కె.అనిల్, నందమూరుకు డిప్యూటీ ఎంపీడీవో ఎం.నాగిరెడ్డి, పెనుమల్లికి ఎంపీడీవో ఎ.అరుణకుమారిలను నియమించినట్లు పేర్కొన్నారు. వీరు ఆయా పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తారని తెలిపారు.

చికిత్స పొందుతూ తెదేపా కార్యకర్త మృతి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తెదేపా యువ కార్యకర్త ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన బంటుమిల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని మల్లేశ్వరానికి చెందిన వీరమల్లు కార్తిక్ (22).. ఒప్పంద ప్రాతిపదికన మంచినీటి చెరువుపై పనిచేస్తున్నారు. గురువారం మధ్యాహ్న సమయంలో బంటుమిల్లి నుంచి పెదతుమ్మిడికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా.. ఆముదాపల్లి పంచాయతీ జయపురం పరిధిలోకి రాగానే.. వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన అతడిని చికిత్స నిమిత్తం తొలుత మచిలీపట్నం, అక్కడి నుంచి విజయవాడకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేష్‌కుమార్ తెలిపారు. కార్తిక్ మృతికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు తదితరులు సంతాపం తెలిపారు.

పోరాడే వారిపై కేసులు అప్రజాస్వామికం

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ప్రజా, రైతాంగ సమస్యలపై పోరాడే వారిపై కేసులు పెట్టడం అప్రజాస్వామికమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. అప్పలరాజుపై పీడీ యాక్ట్ ప్రయోగించడాన్ని ఖండించారు. మలిశెట్టి శివరామప్రసాద్, లంకదాసుల అజయ్‌ఘోష్, యడ్లపల్లి పెద్దిరాజు యతదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616



(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ప్రతిభా పాటవ పోటీల్లో సత్తా

గన్నవరం గ్రామీణం: ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లి శ్రీసాయిశ్రీనివాస హైస్కూల్లో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. జనరల్ నాలెడ్జ్, వర్తమాన వ్యవహారాలపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వై.శరత్, జి.నిర్మల్, జి. ప్రేమ్‌చందలను ప్రిన్సిపల్ కె.గీతానంద సత్యసాయిబాబా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ సత్యసాయిబాబా

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం ఆర్టీసీ డిపో పరిధిలో శనివారం 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ పి.శివాజీ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే కార్యక్రమంలో ప్రజా రవాణా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని డీఎం తెలిపారు. ప్రయాణికులు ఏపీఎస్ఆర్టీసీ అభివృద్ధి కోసం తమ విలువైన సలహాలు, సూచనలు తెలియజేసేందుకు 87909 96090 నంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

✦ కానూరులోని మైత్రేయి నగర్‌లో కొన్ని రోజులుగా పారిశుద్ధ్య పనులు చేయట్లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడు'గా ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి చెత్త తీయించి సమస్య పరిష్కరించారు. ✦ యనమలకుదురులోని ఇందిరానగర్‌లో దోమల సమస్య అధికంగా ఉందని స్థానికులు అధికారి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్ ఫాగింగ్ చేయించి సమస్యను పరిష్కరించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, కానూరు, యనమలకుదురు

అందినంత దోచేద్దాం!

కొందరు సర్పంచుల తీరే వేరు
ప్రభుత్వ నిర్ణయంతో నిర్వేదం

కంకిపాడు, ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే

★ 'కూటమి' ప్రభుత్వంలో పంచాయతీలకు సాధారణ, ఆర్థిక సంఘం నిధులు అందుబాటులోకి వచ్చాయి. వీటికి తోడు పల్లె పండగ, ప్రత్యేక నిధులతో పంచాయతీ ఆర్థికంగా బలోపేతం అవుతోంది. తలకు ఏడాదికి రూ.660 చొప్పున నిధులు నేరుగా పంచాయతీల ఖాతాలో జమవుతున్నాయి.

★ పెనమలూరు నియోజకవర్గంలో చాలా చోట్ల పంచాయతీ ఎన్నికల్లో ఒక్కో సర్పంచి రూ.5 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు చేశారని చెబుతున్నారు. వైకాపా మూడున్నర ఏళ్ల పాలనలో నిధులు లేక తిరిగి రాబట్టుకునే అవకాశం లేకుండా పోయింది.

★ నియోజకవర్గంలో స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతోంది. దీంతో ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు పాలకవర్గాలు వసూలు చేస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా తమ ఎన్నికల ఖర్చుకు మించి ఆదాయాన్ని పొందినా పాలకవర్గాల గడువు ముగిసే మూడు నెలల్లో ఇంకా సంపాదించుకోవాలనే తాపత్రయం కొందరు సర్పంచుల్లో కనపడుతోంది. బిల్లులు 'డ్రా' చేయడానికి పంచాయతీ కార్యదర్శులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఈ మేరకు ఖర్చు మదింపు చేస్తున్న సమయంలో 'బిల్లులు పెట్టవద్దని' పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి కార్యదర్శులకు మౌఖిక ఆదేశాలు రావడంతో 'అడ్డదార్ల'కు అడ్డుకట్ట వేసినట్లయింది.

పెనమలూరు నియోజకవర్గంలో..

* పంచాయతీలు– 36 : జనాభా– 1.25 లక్షలు
* ఏడాదికి ఆర్థిక సంఘం నిధులు – సుమారు రూ.8 కోట్లు
* ఇంటి పన్నులు, ఇతర వనరుల ద్వారా ఏడాదికి ఆదాయం : సుమారు రూ.10 కోట్లు
* పల్లె పండగ నిధులు : రూ.12 కోట్లు
* స్థిరాస్తి వ్యాపారం విస్తరించిన 16 గ్రామాల్లో అధికారిక ఆదాయం: రూ.2 కోట్లు

పునాదిపాడు-గొల్లగూడెం మధ్య మాయమైన నాటిన మొక్కలు

●● మూడు నెలల కిందట పునాదిపాడు-గొల్లగూడెం రహదారికి రెండు వైపులా కి.మీ మేర మొక్కలు నాటి, రక్షణ వలలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి మాయమయ్యాయి. నిధులు ఖర్చు చేయడానికే ఈ పనులు చేపట్టారని స్థానికులు విమర్శిస్తున్నారు. ●● పెనమలూరు మండలంలో ఒక మేజర్ పంచాయతీ ఇటీవల అవసరం లేకున్నా రూ.5 లక్షల విలువైన పారిశుద్ధ్య, విద్యుత్తు సామగ్రి కొనుగోలు చేయడంపై కొందరు సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. ●● కంకిపాడు మండలంలో ఒక మేజర్ పంచాయతీ ఏడాదిలో ముళ్ల పొదల్ల తొలగింపు పేరుతో రూ.75 వేలు ఖర్చు చేసింది. నెల రోజులకే సమస్య మొదటికి వచ్చింది. ●● కంకిపాడు మండలంలోని రెండు కీలక గ్రామాల్లో గుంతల పూడ్చివేత, మురుగు తొలగింపునకు ఏడాది వ్యవధిలో రూ.1.5లక్షలు ఖర్చు చేశారు. ఈ వ్యయంపై సంబంధిత ఉన్నతాధికారులు వివరణ కోరారు. ●● ఉయ్యూరు మండలం రెండో పెద్ద పంచాయతీలో నిధుల వినియోగం సక్రమంగా జరగలేదంటూ సభ్యులు గళమెత్తారు.

పునాదులను కప్పేసిన పొదలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఆరుగొలనులో రైతు సేవా కేంద్రం నిర్మాణానికి మూడున్నరేళ్ల కిందట శంకుస్థాపన చేసి, ప్రాథమికంగా పనులు ప్రారంభించారు. అప్పట్నుంచి కేవలం పునాదుల దశకే పరిమితమవడంతో పిల్లర్ల కోసం ఏర్పాటు చేసిన ఇనుప చువ్వలకు దట్టంగా పొదలు అల్లుకున్నాయి. కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేటీకరణతో కార్మికులకు అన్యాయం

ప్రదర్శనలో కార్మిక సంఘం నాయకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం కార్మిక నాయకులు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. హనుమాన్‌జంక్షన్ సీఐటీయూ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర బొమ్ములూరు, పెరికీడు, ఆరుగొలను, తిప్పనగుంట, వీరవల్లి, వేలేరు, రేమల్లె, మల్లవల్లి మీదుగా సాగి, తిరిగి జంక్షన్ చేరుకుంది. కార్మిక నాయకులు బేతా శ్రీనివాసరావు, నల్లి ఆంజనేయులు, అబ్దుల్ బారి, రాజనాల సురేష్, తోట సాంబశివరావు, సీతారామయ్య, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేకు సహకరించండి

ప్రదర్శనలో అధికారులు, ప్రజాప్రతినిధులు

మద్దూరు(కంకిపాడు), న్యూస్‌టుడే: భూముల రీసర్వేకు సహకరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు.. గ్రామస్థులను కోరారు. శుక్రవారం మద్దూరులో 'ఏపీ రీసర్వే' ప్రాజెక్ట్‌పై అవగాహన ప్రదర్శన, గ్రామ సభ నిర్వహించి సర్వే ప్రయోజనాలను తెలియజేశారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు గొంది శివరామకృష్ణప్రసాద్, సర్పంచులు చిప్పల రాందాస్ (మద్దూరు), పెద్ది వరప్రసాద్ (కాసరనేనివారిపాలెం), ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, వీఆర్వో రఘురాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

4న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారు వీకేఆర్ కళాశాలలో జనవరి 4వ తేదీ ఉదయం 10 గంటలకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఎంవీఎల్ ప్రసాద్, కార్యదర్శి ఎన్‌బీఎం మురళీకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ కళాశాలలో చదివిన వేలాది మంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ఇక్కడ చదివిన అన్ని బ్యాచ్‌ల విద్యార్థులు, పూర్వ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు సమస్య వివరిస్తున్న మహిళలు

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలు, ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. పోరంకిలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 95 అర్జీలు రాగా.. అందులో పింఛన్లకు 50, ఇళ్ల స్థలాలకు 5, మిగిలినవి వివిధ సమస్యలకు సంబంధించినవి ఉన్నాయి.

బస్ షెల్టర్‌లో వాహనాల పార్కింగ్

తాడిగడప (కానూరు), న్యూస్‌టుడే: తాడిగడప సెంటర్‌లో ఉన్న బస్‌షెల్టర్ అడ్డగోలు పార్కింగ్‌కు నిలయంగా మారింది. ప్రయాణికులు ఉండడానికి వీలు లేని విధంగా ద్విచక్ర వాహనాలను ఇక్కడ నిలుపుదల చేస్తున్నారు. దీంతో సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ట్రాఫిక్ పోలీసులు, పురపాలిక అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

కాటూరు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: రహదారి పనులను అసంపూర్తిగా వదిలేయడంతో కంకర తేలిపోయి రాకపోకలకు వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాటూరు విఘ్నేశ్వరస్వామి ఆలయం నుంచి జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారిని కొంతవరకు అభివృద్ధి చేసి మరికొంత పూర్తి చేయకుండా వదిలేశారు. సమస్య పరిష్కరించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తెలంగాణ మంత్రులకు స్వాగతం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు శుక్రవారం సాయంత్రం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి విమానాశ్రయం చేరుకున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబులకు గుడివాడ ఆర్డీవో సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో విజయవాడ బయలుదేరి వెళ్లారు.

ఆర్యవైశ్య సంఘ సమావేశం రేపు

కంకిపాడు, న్యూస్‌టుడే: వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘ సర్వసభ్య సమావేశం కంకిపాడులోని కన్యకాపరమేశ్వరి మందిరంలో ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని సంఘ అధ్యక్షుడు కొల్లిపర సీతారాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత పాలకవర్గ పదవీ కాలం ముగియడంతో వచ్చే రెండేళ్లకు కొత్త కమిటీ ఎన్నిక జరుగుతుందని పేర్కొన్నారు. సంఘంలో సుమారు 400 మంది సభ్యులు ఉండగా కార్యవర్గంలో 13-14 మందికి స్థానం లభిస్తుందన్నారు.

28న ఉచిత వైద్య శిబిరం

కంకిపాడు, న్యూస్‌టుడే: విజయవాడలోని 'హెల్ప్' ఆసుపత్రి, 'సేవ్ విజన్ ఐకేర్ సొల్యూషన్స్' 'రామారి' ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కంకిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచి బాకీ రమణ, ఉప సర్పంచి రామారి చిరంజీవి, 'హెల్ప్' ఆసుపత్రి ఎండీ చలపాటి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారికి ఈసీజీ, 2డీఈకో, యూరోయోగ్రామ్ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు.

నేత్రాల సంరక్షణపై అవగాహన



విద్యార్థినికి కళ్లజోడు అమర్చుతున్న లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల కంకిపాడులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో కంటి దోషం గుర్తించిన 22 మంది విద్యార్థులకు శుక్రవారం కళ్లజోళ్లు అందజేశారు. నేత్రాల సంరక్షణపై అవగాహన కల్పించారు. సంఘ ప్రతినిధులు మద్దుల గోవిందరావు, ఎన్.నీహార్, ఎం.బాబ్జి, వై.శ్రీనివాసరావు, ప్రజ్ఞ, ప్రిన్సిపల్ ఎన్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

విజేతలకు షీల్డ్ అందజేస్తున్న సీఐ రామారావు

కుందేరు (కంకిపాడు), న్యూస్‌టుడే: కబడ్డీ, చెడుగుడు వంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని ఉయ్యూరు సీఐ రామారావు సూచించారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని కుందేరులో కంకిపాడు, ఉయ్యూరు, గన్నవరం మండలాల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలు ఉత్సాహంగా ముగిశాయి. అంబేడ్కర్ యూత్, గ్రామస్థుల సహకారంతో నిర్వహించిన ఈ టోర్నీలో గండిగుంట జట్టు ప్రథమ, కాటూరు ద్వితీయ, పొట్టిపాడు తృతీయ స్థానాల్లో నిలిచాయి. వీరికి సీఐలు రామారావు(ఉయ్యూరు), మురళీకృష్ణ(కంకిపాడు)లు షీల్డ్‌లు, బహుమతులు అందజేశారు.

రంగా ఆశయ సాధనకు కృషి

కంకిపాడు: రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

న్యూస్‌టుడే బృందం: వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో శుక్రవారం ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు ఘన నివాళులర్పించారు. పలుచోట్ల పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రంగా పేదల పక్షపాతి అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కంకిపాడు ప్రభుత్వాసుపత్రిలో కూటమి నాయకులు రక్తదాన శిబిరం నిర్వహించారు.



కంకిపాడు బస్టాండ్ కూడలిలో..

కోడూరుపాడులో..

హనుమాన్‌జంక్షన్‌లో..

ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో...

జగన్మాత దర్శనం.. భక్తజన సంబరం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనానికి భక్తులు శుక్రవారం తరలి రావడంతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు క్యూలైన్లో వేకువజాము నుంచే బారులు తీరారు. ఆర్జిత సేవలు చేయించుకునేందుకు ఉభయదాతలు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్ల మార్గాలు భక్తుల వాహనాలతో నిండిపోయాయి. ఇంద్రకీలాద్రిపై పార్కింగ్ స్థలం లేకపోవడంతో కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి వరకు వాహనాలను నిలిపారు.

'అంజుమన్ భూములను కాపాడాలి'

ధర్నా చేస్తున్న ముస్లిం సమైక్య వేదిక ప్రతినిధులు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా చినకాకానిలో అంజుమన్ భూములను ప్రభుత్వం తీసుకోవడం దారుణమని ముస్లిం సమైక్య వేదిక ఆందోళన వ్యక్తం చేసింది. స్థానిక జామియా మసీదు వద్ద శుక్రవారం సమైక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. 72 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 1951లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం అంజుమన్ ఇస్లామియా సొసైటీకి ఈ భూమిని ఇచ్చిందని తర్వాత వక్ఫ్ బోర్డు అధీనంలోకి రావడంతో దానిని ఇప్పుడు ప్రభుత్వం తీసుకోవడం సరైంది కాదని ఈ సంస్థ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సమైక్య వేదిక రాష్ట్ర సభ్యులు సర్దార్ ఖాన్, ప్రధాన కార్యదర్శి సద్దాం ఖాన్, కమిటీ సభ్యుడు అయాజ్, మహమ్మద్ గౌస్, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల నిర్వహణపై నిర్లక్ష్యం

రామవరప్పాడు: సిండికేట్ బ్యాంకు కాలనీలో చెత్తను తగలబెడుతున్నారిలా..

రామవరప్పాడు, ప్రసాదంపాడు, న్యూస్‌టుడే: రామవరప్పాడు, ప్రసాదంపాడు గ్రామాల్లో ఖాళీ స్థలాల నిర్వహణను యజమానులు పట్టించుకోవడం లేదు. దీంతో పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడవులను తలపిస్తున్నాయి. పంచాయతీ అధికారులు కూడా శ్రద్ధ చూపడం లేదని, కొన్ని స్థలాలు రోడ్డు కంటే పల్లంగా ఉండడంతో వర్షం నీరు వెళ్లే మార్గం లేక చెరువుల్లా తయారయ్యాయి. ప్రస్తుతం ఖాళీ స్థలాలు దోమలకు ఆవాసాలుగా మారాయి. స్థలం యాజమానులకు నోటీసులు ఇచ్చి గడువులోపు స్పందించకపోతే పంచాయతీ అధికారులే ఆ స్థలాన్ని శుభ్రం చేయించాలి. అందుకు అయిన ఖర్చును సదరు యాజమాని నుంచి వసూలు చేయాలి. కానీ అధికారులు ఖాళీ స్థలాలను గుర్తించి నోటీసులు జారీ చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

ఉప్పులూరు(కంకిపాడు): క్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజం ప్రేమ, శాంతి, సంతోషాలకు నిలయమవుతుందని విజయవాడ బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు అన్నారు. శుక్రవారం రాత్రి ఉప్పులూరు ఆర్‌సీఎం చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. విచారణ గురువు ఎల్.రత్నకిశోర్ దివ్య పూజాబలి నిర్వహించారు. విద్యుత్తు దీపాలతో చర్చి, ప్రాంగణం చూపరులను ఆకట్టుకుంది. వివిధ గ్రామాలకు చెందిన విశ్వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

వాజ్‌పేయీ అడుగుజాడల్లో నడుస్తాం

పెనమలూరు, న్యూస్‌టుడే: దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయీ ఆశయాలు, ఆచరించిన ప్రజాస్వామ్య విలువలను భాజపా కొనసాగిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జి కిలారు దిలీప్ పేర్కొన్నారు. గంగూరులోని దిలీప్ నివాసంలో వాజ్‌పేయీ స్మృతి దివస్, వీరబాల దివస్‌లను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలతో కలిసి ఆయన వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాజపా నేతలు సాదినేని యామినీశర్మ, తాతినేని శ్రీరామ్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India Relationship beyond banking
బాపులపాడు బ్రాంచి, డి.నెం.5-48/1, శుభకృష్ణ ఎన్‌క్లేవ్, విజయవాడ రోడ్డు, బాపులపాడు. ఫోన్: 08656-245255

అనుబంధం–IV [రూల్–8(1) చూడండి]
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాపులపాడు** బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత: శ్రీ మాతి శ్రీనివాసరావు, హామీదారు: శ్రీ మాతి కృష్ణప్రసాద్ వారిని **బకాయిసొమ్ము రూ.19,24,948.94 (అక్షరాల పంతొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల నలభై ఎనిమిది రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు మాత్రమే) + 21-03-2025 తేదీనుండి 11.55% పి.ఎ. చొప్పున వడ్డీ మరియు ఇతర ఛార్జీలు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.16.10.2025 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**
ఋణగ్రహీతలు మరియు హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **23 డిసెంబర్ 2025న స్వాధీనం చేసుకున్నారని** ఋణగ్రహీతకు, హామీదారుకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **బకాయిమొత్తము రూ.19,24,948.94 (అక్షరాల పంతొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల నలభై ఎనిమిది రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు మాత్రమే) + 21-03-2025 తేదీనుండి 11.55% పి.ఎ. చొప్పున వడ్డీ మరియు ఇతర ఛార్జీలు** కోసం **బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాపులపాడు** బ్రాంచి హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను, హామీదారును మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్–సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు మరియు హామీదారుకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, వేలేరు గ్రామము మరియు పంచాయతీ, నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉన్న ఆర్.యస్.నెం: 567/1A లోని ప్లాట్ నెం: 6, 7, 14 &15 (ప్రతి ప్లాట్ 172 చదరపు గజముల విస్తీర్ణం చొప్పున), వెరసి మొత్తం 688.00 చదరపు గజముల విస్తీర్ణం గల నివాస స్థలములు. **సదరు ఆస్తి శ్రీ మతి శ్రీనివాస రావు మరియు శ్రీ మతి కృష్ణ ప్రసాద్ గార్ల ఉమ్మడి పేరు మీద ఉన్నది. సదరు ఆస్తి ఈ దిగువ సరిహద్దులలో: ప్లాట్ నెం. 6 (172 చ.గజముల స్థలం): తూర్పు:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 7 లోని స్థలం, **పడమర:** ప్లాట్ నెం. 15 లోని స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం. 5 లోని స్థలం. **ప్లాట్ నెం. 7 (172 చ.గజముల స్థలం): తూర్పు:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 8 లోని స్థలం, **పడమర:** ప్లాట్ నెం. 14 లోని స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం. 6 లోని స్థలం. **ప్లాట్ నెం. 14 (172 చ.గజముల స్థలం): తూర్పు:** ప్లాట్ నెం. 7 లోని స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం. 13 లోని స్థలం, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 15 లోని స్థలం. **ప్లాట్ నెం. 15 (172 చ.గజముల స్థలం): తూర్పు:** ప్లాట్ నెం. 6 లోని స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం. 14 లోని స్థలం, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 16 లోని స్థలం.

తేది: 23.12.2025, ప్రదేశం: బాపులపాడు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India Relationship beyond banking
బాపులపాడు బ్రాంచి, డి.నెం.5-48/1, శుభకృష్ణ ఎన్‌క్లేవ్, విజయవాడ రోడ్డు, బాపులపాడు. ఫోన్: 08656-245255

అనుబంధం–IV [రూల్–8(1) చూడండి]
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాపులపాడు బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత: శ్రీ మాతి శ్రీనివాసరావు మరియు శ్రీ మాతి కృష్ణప్రసాద్ వారిని **బకాయిసొమ్ము రూ.17,64,657/- (అక్షరాల పదిహేడు లక్షల అరవై నాలుగు వేల ఆరువందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) + 21-03-2025 తేదీనుండి 11.55% పి.ఎ. చొప్పున వడ్డీ మరియు ఇతర ఛార్జీలు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.16.10.2025 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**
ఋణగ్రహీతలు మరియు హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **23 డిసెంబర్ 2025న స్వాధీనం చేసుకున్నారని** ఋణగ్రహీతకు, హామీదారుకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **బకాయిమొత్తము రూ.17,64,657/- (అక్షరాల పదిహేడు లక్షల అరవై నాలుగు వేల ఆరువందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) + 21-03-2025 తేదీనుండి 11.55% పి.ఎ. చొప్పున వడ్డీ మరియు ఇతర ఛార్జీలు** కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాపులపాడు బ్రాంచి హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను, హామీదారును మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్–సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు మరియు హామీదారుకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, వేలేరు గ్రామము మరియు పంచాయతీ, నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉన్న ఆర్.యస్.నెం: 567/1A లోని ప్లాట్ నెం: 6, 7, 14 &15 (ప్రతి ప్లాట్ 172 చదరపు గజముల విస్తీర్ణం చొప్పున), వెరసి మొత్తం 688.00 చదరపు గజముల విస్తీర్ణం గల నివాస స్థలములు. సదరు ఆస్తి శ్రీ మతి శ్రీనివాస రావు మరియు శ్రీ మతి కృష్ణ ప్రసాద్ గార్ల ఉమ్మడి పేరు మీద ఉన్నది. సదరు ఆస్తి ఈ దిగువ సరిహద్దులలో: ప్లాట్ నెం. 6 (172 చ.గజముల స్థలం): తూర్పు: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 7 లోని స్థలం, పడమర: ప్లాట్ నెం. 15 లోని స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 5 లోని స్థలం. ప్లాట్ నెం. 7 (172 చ.గజముల స్థలం): తూర్పు: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 8 లోని స్థలం, పడమర: ప్లాట్ నెం. 14 లోని స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 6 లోని స్థలం. ప్లాట్ నెం. 14 (172 చ.గజముల స్థలం): తూర్పు: ప్లాట్ నెం. 7 లోని స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 13 లోని స్థలం, పడమర: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 15 లోని స్థలం. ప్లాట్ నెం. 15 (172 చ.గజముల స్థలం): తూర్పు: ప్లాట్ నెం. 6 లోని స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 14 లోని స్థలం, పడమర: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 16 లోని స్థలం.

తేది: 23.12.2025, ప్రదేశం: బాపులపాడు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

మాతృమూర్తికి అశ్రునివాళి

జననం 19-09-1936

మరణం 18-12-2025

కీ॥శే॥ శ్రీమతి వీరపనేని సరోజిని దేవి గారు

భర్త : కీ॥శే॥ డా॥ వీరపనేని శేషగిరిరావు

మనసంతా మమతల మాధుర్యం, చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ,
మా అందరి అభివృద్ధికి అహర్నిశలూ శ్రమించి మా హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న
మా తల్లి గారు శ్రీమతి వీరపనేని సరోజిని దేవి గారి అకాల మరణం మాకు తీరనిలోటు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము.

కుమార్తెలు	అల్లుళ్లు	మనుమరాండ్రు	మనుమలు
యెలిశెట్టి సరళ	నాగేశ్వరరావు	కాసరనేని ఉజ్వల - రాకేష్ Australia	కాట్రగడ్డ శ్రీరామ్ USA
గొల్లపూడి అనురాధ	రాంబాబు	డా॥ యెలిశెట్టి వంశీప్రియ	కాట్రగడ్డ శంతన్ దత్తా USA
కాట్రగడ్డ అనిత	శ్రీనివాస్ USA	డా॥ గొల్లపూడి చరిత	మునిమనుమడు
వీరపనేని సుజాత		కాట్రగడ్డ సహజ లక్ష్మి USA	కాసరనేని యువాన్ సూర్య

పెద్దకర్మ : ది. 28-12-2025, ఆదివారం ఉదయం కోలవెన్నులోని మా మేనమామ పరుచూరి శ్రీనివాసరావు గారి స్వగృహము నందు జరుపబడునని తెలియపరచడమైనది. సెల్ : 9985850459, 9948967267

Vaanikrishna

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

కూచిపూడిలో సీపీఐ శతాబ్ది ఉత్సవం

కూచిపూడి, న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల్ని శుక్రవారం కూచిపూడిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కోసూరు వెంకటఅప్పారావు, కూచిపూడి సెంటరులో చెరుకు శ్రీనివాసరావు పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. చందోలు నాగేశ్వరరావు, కోడాలి నారాయణరావు, నందం వెంకటేశ్వరరావు, కొండా నాగేశ్వరరావు, సద్గుణరావు, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలో పట్టాదారు పాస్ పుస్తకాలు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: పట్టాదారు పాస్ పుస్తకాలకు దరఖాస్తు చేసుకున్న రైతులు దరికి జనవరిలో పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దారు శ్రీనివాసనాయక్ తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వో, సర్వేయర్లు, గ్రామ సహాయకులకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నాగాయలంక: నాగాయలంక సాయిబాబా ఆలయం కూడలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వక్కపట్లవారిపాలెం శివారు ఎన్టీఆర్ కాలనీకి చెందిన బందెల దిలీప్(24) తన ద్విచక్ర వాహనంపై కుటుంబ సభ్యులతో కలసి తిప్పపాలెం రోడ్డులో వెళుతుండగా ఎదురుగా వస్తోన్న రేమాల శేషగిరి సైకిల్‌ను, మేడ శేషకుమారిని ఢీ కొట్టాడు. ఈక్రమంలో దిలీప్ కింద పడి తలకు బలమైన గాయాలు తగిలాయి. అతడిని అవనిగడ్డ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు చెప్పారని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.రాజేష్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

☛ గుడివాడ పట్టణం సత్యనారాయణపురం ఐఎంఏ హాలు రోడ్డు కమలమ్మ వారి వీధిలో మురుగు కాలువలో పూడిక పేరుకుపోయి దుర్వాసన వస్తుందని 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన పారిశుద్ధ్య సిబ్బంది పూడికను తొలగించారు. ☛ గుడివాడ పట్టణం మందపాడు శివారు కాలనీలో తీగజాతి మొక్కలు విద్యుత్ తీగలకు అల్లుకుని అంతరాయం ఏర్పడుతుందని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన సంబంధిత అధికారులు మొక్కలను తొలగించారు. - న్యూస్‌టుడే, గుడివాడ(సత్యనారాయణపురం)

శిథిల వంతెనలపై తప్పని రాకపోకలు

చల్లపల్లి, న్యూస్‌టుడే

లక్ష్మీపురంలో డ్రెయినేజీపై శిథిలావస్థకు చేరిన వంతెన

శిథిలమైన వంతెనలపైనే రాకపోకలు చేసే పరిస్థితులు దాపురించాయి. వాటి స్థానంలో నూతన వంతెనలు నిర్మించాలని ప్రజలు చేస్తున్న విన్నపాలు వారు అందించే విజ్ఞప్తులను పట్టించుకోవడం లేదు. చల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వంతెనలు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. లక్ష్మీపురం నుంచి మంగళాపురం వెళ్లే రహదారిలోని రెయిలింగ్స్ విరిగిపోయి, అడుగు శ్లాబు పెచ్చులూడి పోయింది. బండ్రేవుకోడుపై వంతెన మరిచెట్టు మొలవడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. మంగళాపురం గ్రామంలో జడ్పీ పాఠశాల, పీఏసీఎస్‌లకు వెళ్లే దారిలో గొర్రెకోడుపై ఉన్న వంతెన శిథిలమైంది. మాజేరు పంచాయతీ కొత్త-పాతమాజేరు వద్ద డ్రెయిన్‌పై 65ఏళ్ల క్రితం వంతెన నిర్మించారు. ఇది ప్రకృతి విపత్తుల సమయంలో కూలిపోయే ప్రమాదం ఉంది. రైతులు తమ పంటపొలాలకు వెళ్లడం, ఉత్పత్తులను చేరవేసుకోవటానికి ఇదే ప్రధానమార్గం. వీటి స్థానంలో నూతన వంతెనలు నిర్మించటానికి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

భూ సర్వేపై అవగాహన

ప్రసంగిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ పంచాయతీ పరిధిలో భూముల సర్వే ప్రారంభిస్తున్న సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా మెరుగైన రికార్డులను తయారు చేయడంకోసం భూముల రీ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి భూమి వద్దకే రీ సర్వే బృందం వచ్చి యజమాని హక్కులు, వారి సమక్షంలో నిర్ణయిస్తారని చెప్పారు. రైతులు సహకరించాలని కోరారు. అనంతరం ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఇన్‌ఛార్జి తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎంపీపీ తుంగల సుమతి, సర్పంచ్ ఉమ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టులో భాగంగా జనవరి 2వ తేదీ నుంచి మండలంలో ప్రారంభమయ్యే రీ సర్వే కొరకు శుక్రవారం ఏటిమొగలోని రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. తహసీల్దారు వీరాంజనేయ ప్రసాద్, డీటీ శ్రీనివాసరావు, సుధీర్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ విద్యశ్రీ

నాగాయలంక: అవనిగడ్డ డీఎస్పీ విద్యశ్రీ వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ని సందర్శించారు. వివిధ రికార్డులను పరిశీలించారు. నేర నియంత్రణ గురించి పలు సూచనలు చేశారు. అవనిగడ్డ సీఐ జి.యువకుమార్, ఎస్ఐ కె.రాజేష్ పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ హనుమంతరావు శనివారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజానీకం తమ ప్రయాణ అవసరాలపై సూచనలు, సలహాలు ఫోన్‌లో తెలియజేయవచ్చు. 9959225466 నెంబరుకు ఫోన్ చేయాలి.

విద్యుత్తు సరఫరాలో నేడు అంతరాయం

అవనిగడ్డ, అవనిగడ్డ రూరల్, న్యూస్‌టుడే: స్థానిక నాగాయలంక రోడ్డులోని కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి తుంగలవారిపాలెం ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లపై వాలిన చెట్ల కొమ్మలను తొలగించడానికి శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ వెంకటసుధాకర్ తెలిపారు. అవనిగడ్డ గ్రామంలో వ్యవసాయ కనెక్షన్లకు, ఎడ్లంక, గుడివాకవారిపాలెం, వేకనూరు, తుంగలవారిపాలెంలో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

కళాశాల విద్యార్థులకు పోటీలు

కళాశాల విద్యార్థులతో భాజపా నేతలు

గుడివాడ, న్యూస్‌టుడే: మొఘలుల అణచివేతను ఎదుర్కొని తమ విశ్వాసాల కోసం ప్రాణాలను త్యాగం చేసిన సిక్కు మత గురువు గురుగోవింద్ సింగ్ ఇద్దరు చిన్న కుమారులు సాహిబ్జాదా జోరావర్ సింగ్, సాహిబ్జాదా ఫతేసింగ్‌ల ధైర్య సాహసాలను గుర్తు చేసుకుంటూ వీర్‌బాల్ దివస్‌ను నిర్వహిస్తారని భాజపా గుడివాడ నియోజకవర్గం కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్కే జూనియర్ కళాశాలలో వీర్‌బాల్ దివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. భాజపా నేతలు శీలం శంకరరావు, కె.వి.చలపతిరావు, కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధి చట్టం రద్దు కోరుతూ.. నిరసన

నాగాయలంక: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్నే కొనసాగించాలని కోరుతూ రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి లీలా మనోహర్, సహాయ కార్యదర్శి జె.జగన్ ఉపాధి కూలీలు, సంఘ నేతలతో కలిసి శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దారు వీరాంజనేయ ప్రసాద్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. టి.చార్లెస్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

జిల్లా తెదేపా నూతన కమిటీ సభ్యులకు సత్కారం

జిల్లా నూతన కమిటీ సభ్యులను సత్కరిస్తున్న దృశ్యం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నూతన కమిటీ సభ్యులుగా నియమితులైన నేతలను శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. లకనం నాగాంజనేయులు, రావి రత్నగిరి, కొల్లూరి బసవేశ్వరరావు, సోలే భార్గవిలను సత్కరించారు. కష్టపడి పని చేసే వారికి గుర్తింపు లభించిందన్నారు. దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండే కనకదుర్గ, ఘంటసాల రాజమోహన్‌రావు, దాసినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మోపిదేవి: తెదేపా జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన రావి రత్నగిరిని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు నడకుదిటి జనార్ధనరావు, చందన రంగారావు, బల్లా సీతారాంప్రసాద్, పుప్పాల ఏసు, ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాజేష్, శివరాం పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ రమేష్‌బాబు

ప్రతిభా పాటవ పోటీకి విశేష స్పందన

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూలులో శుక్రవారం నిర్వహించిన క్విజ్ పోటీకి విశేష స్పందన లభించింది. విద్యార్థులు వారిలో ప్రతిభను వెల్లడిస్తూ క్విజ్ పోటీలో పాల్గొన్నారు. ఆ పాఠశాల విద్యార్థులు ఎం.పర్వేజ్ ప్రథమ, ఎస్.చార్వి ద్వితీయ, ఆర్.కార్తీక్ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ రమేష్‌బాబు బహుమతులు ప్రదానం చేశారు. పోటీలను సీహెచ్.సతీష్, తదితరులు పర్యవేక్షించారు.

పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయరూ!

పామర్రు సెంటరులో రోడ్డు పక్కనే నిలిపిన ద్విచక్రవాహనాలు

పామర్రులో వాహనాలు నిలుపుదలకు స్థలాలు లేక వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ- మచిలీపట్నం వెళ్లే ప్రధాన రహదారిలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి పాలశీతలీకరణ కేంద్రం వరకు ఇరువైపులా దుకాణాల ముందు వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీంతో సరకులు కొనుగోలుకు వినియోగదారులు రావడం లేదని దుకాణదారులు లబోదిబోమంటున్నారు. రోడ్లు ఆక్రమణకు గురికావడం, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆర్టీసీ బస్సులు నిలుపుతుండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు వాహనాలకు పార్కింగ్ స్థలం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పామర్రు

ఘనంగా స్వామివారి కల్యాణం

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్-విజయలక్ష్మి దంపతులు

ఘంటసాల, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుల కల్యాణం చిట్టూర్పులో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం రుత్వికుల బృందం ఆధ్వర్యంలో దేవతా మూర్తులకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు జరిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్-విజయలక్ష్మి దంపతులు, ప్రముఖులు శీలం అశ్వనీకుమార్-కృష్ణప్రభ దంపతులు, గుత్తికొండ వరప్రసాద్-రాజ్యలక్ష్మి దంపతులు విశేష పూజలు జరిపారు. మొదట దేవతామూర్తుల విగ్రహాలతో నిర్వహించిన రథోత్సవానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

ప్రత్యేక అలంకారంలో అయ్యప్ప స్వామి

కోడూరు (అవనిగడ్డ): స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో 21వ మండల పడిపూజా మహోత్సవాలు వైభవంగా జరిగాయి. శుక్రవారం ఉత్సవ మూర్తికి నవవిధ అభిషేకాలు, గణపతి, షణ్ముఖ, అయ్యప్ప దేవతల హోమాలు నిర్వహించారు. సాయంత్రం మాలికాపురోత్తమ్మ అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. శనివారం సాయంత్రం మహాపడిపూజ కార్యక్రమం ప్రారంభం అవుతుంది.

వృద్ధులకు అన్నదానం

అన్నదానం చేస్తున్న శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం నేతలు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలోని కరుణా పీఠంలో మెరుగుమాల శివపార్వతి స్మృత్యర్థం ఆమె కుమారుడు రవి సహకారంతో వృద్ధులకు శుక్రవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్, నాయకులు జాజుల తాతారావు, గొర్రెల పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

నదిలోని బుసక అక్రమ తరలింపు

పొక్లెయిన్లతో తవ్వుతున్నారు ఇలా..

ఎదురుమొండి (నాగాయలంక): నదీ గర్భంలోని తాగు, సాగు నీరు పైపునకు ఆధారంగా ఉన్న బుసకను తీస్తున్న లంకేవాని దిబ్బ గ్రామస్థునిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎదురుమొండి నీటి సంఘాల అధ్యక్షులు నాయుడు బాబూరావు, గ్రామ పెద్దలు సంబంధిత అధికారులను శుక్రవారం కోరారు. వివరాల్లోకి వెళితే.. బాపట్ల జిల్లా రాజుకాల్వ నుంచి మండలంలోని ఎదురుమొండి దీవులకు నదీగర్భం వద్ద సాగునీరు, తాగునీరుకి వచ్చే ఎత్తిపోతల పైపు లైన్లు వరదలకు తెగిపోవడం వల్ల రాళ్ళమొండిని ఎదురుమొండి దీవుల ప్రజలు ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల వరదలకు బుసక దిబ్బలు దాని చుట్టూ చేరాయి. లైన్లకు ఆధారంగా ఉన్న దిబ్బలను బాపట్ల జిల్లా లంకవానిదిబ్బకు చెందిన వ్యక్తి పొక్లెయిన్లతో తవ్వి తరలించి విక్రయిస్తున్నాడని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పెద్దలు హెచ్చరించినా... అతను ఆపడం లేదని వారు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

పోటెత్తిన భక్తులు

మోపిదేవి: మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం శుక్రవారం కిటకిటలాడింది. ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్ల ద్వారా రూ.1.32లక్షల ఆదాయం, పత్యక్ష సేవల ద్వారా రూ.4.27 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు. వరుస సెలవుల కారణంగా భక్తుల రద్దీ నెలకొంది. శని, ఆదివారాల్లో కొనసాగే అవకాశాలు మెండుగా ఉన్నాయని భావిస్తున్నారు. వాహనాల ట్రాఫిక్ వల్ల అరగంటలోపు నాలుగైదుసార్లు బారులు తీరి నిలిచాయి. నియంత్రించే పోలీసులు దరిదాపుల్లో లేకపోవటంతో భక్తులు, వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

డాక్టర్ జయలక్ష్మి మృతి

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ మండలం, పెదపూడిలో శ్రీదేవి నర్సింగ్‌హోం స్థాపించి ఆరు దశాబ్దాలకు పైగా వైద్యసేవలందించిన డాక్టర్ మొవ్వ జయలక్ష్మి(81) హైదరాబాదులో కుమారుడి ఇంటి వద్ద గురువారం మరణించారు. విషయం తెలిసి స్థానికులు పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూచిపూడి రోటరీక్లబ్ సభ్యులు ఆమె కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈమె భర్త డాక్టర్ మొవ్వ శ్రీరామచంద్రరరావు కొన్నేళ్ల కిందట చనిపోయారు. వీరి కుమారుడు మొవ్వ శ్రీనివాస్, కోడలు మాధురి హైదరాబాద్‌లో, కుమార్తె శ్రీదేవి, అల్లుడు రాజశేఖర్ విశాఖపట్నంలో వైద్యులుగా పనిచేస్తున్నారు.

అమరావతి సేవా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

పెదపారుపూడి, న్యూస్‌టుడే: యలమర్రు గ్రామ అభివృద్ధికి అమరావతి సేవా ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెదేపా పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు సూరపనేని సత్యనారాయణ అన్నారు. యలమర్రు గ్రామంలో సెయింట్ మాథ్యూస్ బిలీవర్స్ ఈస్టర్న్ చర్చి అభివృద్ధికి ఫౌండేషన్ అందించిన రూ.50 వేల చెక్కును చర్చి సభ్యులకు శుక్రవారం సత్యనారాయణ అందజేశారు. ఈకార్యక్రమంలో అట్లూరి శ్రీనివాసరావు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన సీపీఐ పోరాటం

గుడివాడ, న్యూస్‌గుడే: పేదల పక్షాన గత వందేళ్లుగా సీపీఐ పార్టీ రాజీలేని పోరాటం చేస్తోందని గుడివాడ ఏరియా కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. పేదల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసేది ఎర్రజెండానే అన్నారు. నాయకులు చింతలూరి సత్యనారాయణ, దుర్గారావు, పి.సత్యనారాయణ, నరేంద్ర, అంజయ్య, జోజి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వృద్ధులకు అన్నదానం

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక లయన్స్ సేవాభవన్‌లో శుక్రవారం యలమంచిలి గోపీచంద్ జయంతి సందర్భంగా కుటుంబసభ్యుల వితరణతో నిరుపేద వృద్ధులకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ నిర్వహించారు. లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, పోలవరపు వెంకట్రావ్, సూరపనేని పరంధామయ్య, కాకాని రామారావు, వల్లభనేని వరప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

జూద శిబిరంపై పోలీసుల దాడి

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పెరిశేపల్లి పంచాయతీ పరిధిలో జూద శిబిరంపై దాడిచేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నామని సీఐ వి.శుభాకర్ శుక్రవారం తెలిపారు. ఎస్ఐ రాజేంద్రప్రసాద్, ట్రైని ఎస్ఐ సత్యకళ, సిబ్బంది దాడిచేసి నలుగురి వద్ద రూ.9,600 నగదు, 10 మోటారు సైకిళ్లను స్వాధీనపర్చుకున్నారన్నారు.

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: పామర్రు మండలం జమీగొల్వేపల్లిలో ఈ నెల 28న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని గ్రామ అభివృద్ధి కమిటీ శుక్రవారం తెలిపింది. స్థానిక ఎన్.ఎస్.ఆర్. కల్యాణ మంటపంలో నిర్వహించే ఈ శిబిరంలో పలు ప్రముఖ ఆస్పత్రుల వైద్యులు గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, కండరాల నొప్పులు తదితరాలకు వైద్య పరీక్షలు చేస్తారన్నారు.

ఉత్తమ సేవా అవార్డు అందజేత

పమిడిముక్కల, న్యూస్‌టుడే: ఇటీవల విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కృష్ణా జిల్లా యూత్ ఎంగేజ్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు రాష్ట్ర ఉత్తమ సేవా అవార్డు లభించింది. అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు మహ్మద్ బాజీ, చిలుకూరి చరిత్‌కుమార్‌కు రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ ఢిల్లీరావు, పౌరసరఫరాల శాఖ డైరెక్టరు గోవిందరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ అవార్డు బహూకరించారు. అవార్డు గ్రహీతలు పమిడిముక్కల మండల వాసులు.

గుడివాడలో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాము, జనసేన కార్యాలయంలో.., పామర్రులో ఎమ్మెల్యే కుమార్‌రాజా

పేదల పక్షాన నిలబడిన నేత రంగా

గుడివాడ: పేద, కార్మిక వర్గాల కోసం నిరంతరం పోరాడిన నేత వంగవీటి మోహనరంగా అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏజీకే పాఠశాల వద్ద రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి నివాళులర్పించారు. జనసేన నేత బూరగడ్డ శ్రీకాంత్, సందు పవన్‌ల ఆధ్వర్యంలో బేతవోలు, పార్టీ కార్యాలయాల్లో నివాళులర్పించారు. తెదేపా నేత పంద్రాజు సాంబయ్య ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. వైకాపా కార్యాలయంలో గొర్ల శ్రీను, పాలేటి చంటి, అడబాల అప్పారావు, నారాయణ రెడ్డి నివాళులు అర్పించారు.

పామర్రు, న్యూస్‌టుడే : స్థానిక తోటలో ఉన్న రంగా విగ్రహానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రంగా చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేష్, సాంబశివరావు, మధుశేఖర్, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల మండలం శ్రీకాకుళంలో.. , అవనిగడ్డలో తెదేపా, రాధా, రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో, మోపిదేవి మండలం కోసూరుపాలెంలో..

రంగాకు ఘన నివాళి

అవనిగడ్డ: ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న వంగవీటి రంగా విగ్రహానికి తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వంతెన కూడలి ఆటో స్టాండ్‌లో జనసేన నేత మండలి వెంకట్రామ్ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బచ్చు కృష్ణకుమారి ఆర్థిక సహాయంతో పండ్లు పంపిణీ చేశారు. **అవనిగడ్డ గ్రామీణం:** మోదుమూడి, రామకోటిపురంలోని రంగా విగ్రహాలకు కూటమి నాయకులు యాసం చిట్టిబాబు, గుడివాక శివరావు, బచ్చు రఘునాథ్ తదితరులు నివాళులు అర్పించారు. **నాగాయలంక:** నాగాయలంక సెంటరులో ఉన్న రంగా విగ్రహం వద్ద తెదేపా మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, అభిమానులు నివాళి అర్పించారు. **చల్లపల్లి:** పడమర వీధిలోని రంగా విగ్రహానికి ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, సొసైటీ ఛైర్మన్ బొందలపాటి వీరబాబు, మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నసీంభూరి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అడపా రవి పూలదండలు వేసి నివాళులర్పించారు. రావి రాజేశ్వరరావు, తుటారం ప్రసాద్, రాయవరపు నాంచారయ్య, షేక్ సిలార్, గోవాడ రాము పాల్గొన్నారు.

కోడూరులో రంగా విగ్రహానికి జన సైనికుల నివాళి

కోర్టు ఉత్తర్వులతో దేవాలయ భూమి స్వాధీనం

భద్రిరాజుపాలెంలో రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా కొల్లిపర మండలం పిడపర్రులోని శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానానికి కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం భద్రిరాజుపాలెంలో ఉన్న రెండు ఎకరాల భూమిని హైకోర్టు ఉత్తర్వులు ద్వారా స్వాధీనం చేసుకున్నామని ఆలయ ఈవో పద్మలతశ్రీ శుక్రవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం సోమేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన తోట్లవల్లూరు మండలం భద్రిరాజుపాలెం గ్రామంలో ఉన్న రెండెకరాల భూమిని మల్లెల సత్యనారాయణ, పుచ్చకాయల చక్రధర్ రెడ్డి 25 ఏళ్లుగా కౌలు చేస్తున్నారు. దేవస్థానానికి కౌలు డబ్బు చెల్లించకపోగా భూమి తమదేనని ఎదురుతిరుగుతున్నారు. శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానానికి బహుమతిగా ఇచ్చిన కంభంపాటి వంశస్థులు, దేవాదాయ శాఖ అధికారులు కలిసి ఉమ్మడిగా కోర్టులో వేసి పూర్తి ఆధారాలు చూపడంతో ఆ భూమి దేవాలయానిదేనని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. శుక్రవారం రెవెన్యూ, పోలీసుల సహకారంతో ఆ భూమిని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తోట్లవల్లూరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఈవో హరిదుర్గా నాగేశ్వరరావు, శ్రీ సోమేశ్వరస్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి
(సంస్మరణ కార్యక్రమం)

శ్రీమతి నర్రా సౌభాగ్యవతి గారు
(1944 - 2025)
W/o. నర్రా నారాయణరావు (లేటు)

మా ప్రియమైన తల్లిగారు శ్రీమతి సౌభాగ్యవతి గారు
ది. 11-12-2025వ తేదీన పూణెలో మరణించినారు.
కావున తెలియపర్చడమైనది.

ఇట్లు : నర్రా నారాయణరావు వారి కుటుంబం

సంస్మరణ కార్యక్రమం : ది. 28-12-2025
ఆదివారం ఉ॥ 11 గం॥లకు డా॥ పి.జి.ఆర్. ఐ.యమ్.ఎ. హాల్,
గుడివాడ నందు జరుపబడును. ✆ 98661 12212

intelux Redefine. | Sadguru Sri Sri

(c) eenadu

రేపు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

ఈనాడు - అమరావతి: తెలుగువారి ప్రియపుత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తిచేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ✦ ఈ సందర్భంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు విజయవాడ వేదిక కాబోతోంది. ఈనెల 28న నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి. ✦ సినీ గీతాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు ఈ వేడుకల్లో ఉంటాయి. ✦ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందం హాజరవుతున్నారు. ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు విజయ్‌ప్రకాష్, నేహా, సమీరా భరద్వాజ్, మంగ్లీ, రిషిల్, దినకర్, హరిప్రియ, రేవంత్ తదితరులు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ✦ సినీ నటి మానసచౌదరి, బొమ్మరిల్లు శిరీష డ్యాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర నటి, ప్రయోక్త సుమ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ✦ ఆద్యంతం వినోద భరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే.. పాస్‌లు తప్పనిసరి.

నేడు పాస్‌ల పంపిణీ...

✦ డిసెంబర్ 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
✦ పాస్‌తోపాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

కేఎల్‌యూ 15వ స్నాతకోత్సవం నేడు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం 15వ స్నాతకోత్సవాన్ని శనివారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథులుగా నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా అధ్యక్షుడు ఆచార్య వినోద్. కె.సింగ్, గౌరవ అతిథులుగా ముంబయి టాటా మెమోరియల్ సెంటర్ పీడియాట్రిక్ హెమటో ఆంకాలజీ చాప్టర్ ఆఫ్ ఐఏపీ ఛైర్‌పర్సన్ డాక్టర్ శ్రీపాద్ బానావలి పాల్గొంటారు. 2025లో చదువు పూర్తి చేసిన 5000 మందికి డిగ్రీలు ప్రదానం చేయనున్నారు.

పాస్ పుస్తకాల కోసం..

రైతులు మీ చుట్టూ తిరగాలా?

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం ★ డీఆర్సీలో ఆర్డీవోపై ఎమ్మెల్యే తాతయ్య అసహనం

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, సూర్యారావుపేట

'రెవెన్యూ సేవల దరఖాస్తులను అధికారులు పట్టించుకోవడం లేదు. నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పిస్తున్నారు. మ్యుటేషన్, ఆన్‌లైన్ చేసేందుకు, పాస్ పుస్తకాలకు దరఖాస్తు చేసుకుంటే వాటి గురించి పట్టించుకోకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. పాసుపుస్తకాల మంజూరులో నందిగామ ఆర్డీవో రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో నిర్లిప్తంగా ఉన్నారు.' అని శుక్రవారం విజయవాడలో జరిగిన ఎన్టీఆర్ జిల్లా సమీక్షా సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'మ్యుటేషన్‌కు సంబంధించిన ఫైళ్లు అసలు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియడం లేదు. ఒక కేసులో 22ఏ జాబితా నుంచి భూమిని తొలగించేందుకు దాదాపు రెండేళ్లు పట్టిందని' అన్నారు. 'జగ్గయ్యపేట పారిశ్రామికవాడ స్థలాల కేటాయింపులో స్థానిక ఎమ్మెల్యేగా అధికారులు నాకు కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదు. కొందరు తెర వెనుక వ్యవహారం చేస్తున్నారు. దీనిపై అధికారులు సైతం వారికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారు.' అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఏపీఐఐసీ అధికారులు జవాబిస్తూ స్థలాల కేటాయింపు జరగలేదన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్. పక్కన డీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కలెక్టర్ లక్ష్మీశ

శివారు గ్రామాలను విలీనం చేయాలి : ఎమ్మెల్యే యార్లగడ్డ

గత సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన వివిధ అంశాలు వాటిపై తీసుకున్న చర్యలపై చర్చించారు. ఎన్ని అంశాలు పరిష్కారమయ్యాయి? వివిధ దశల్లో ఉన్నవి ఎన్ని? తదితర అంశాలను విశ్లేషించారు. పరిశ్రమలు, వైద్య ఆరోగ్యం, రహదారులు, వ్యవసాయ అనుబంధ రంగాలు, శాంతిభద్రతలు, పోలీస్ కమిషనరేట్ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, జీవో నంబరు 30, పీఎం సూర్యఘర్‌పై సమీక్షించారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉన్న 9 గ్రామాలను విజయవాడ నగరపాలిక పరిధిలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరారు. ఈ గ్రామాలను మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా వేధిస్తోందని, నగరానికి ఆనుకుని ఉండడంతో వేలాది మంది అక్కడ నివసిస్తున్నారని, కార్పొరేషన్‌లో కలిపితే అన్ని వసతులు సమకూరుతాయన్నారు. ★ కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. ఎ.కొండూరులో ప్రతి వారం నెఫ్రాలజిస్ట్ వైద్యసేవలు అందిస్తున్నామని, దీనికి సంబంధించి గిరిజన తండాల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. కృష్ణా జలాల పంపిణీపై ట్రయల్ రన్ జరుగుతోందని, త్వరలోనే పూర్తి స్థాయిలో పంపిణీ చేస్తామని వివరించారు.

టెండర్లు, డీపీఆర్‌లపై దృష్టి: మంత్రి సత్యకుమార్

గత సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన 61 అంశాలకు సంబంధించి 11 అంశాలు పరిష్కారం అయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. టెండర్ల ప్రక్రియతో పాటు డీపీఆర్‌ల రూపకల్పనపై దృష్టి సారిస్తున్నాం. 2023-24లో తలసరి ఆదాయం రూ.3.21లక్షలు కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.4.17లక్షలు లక్ష్యంగా పెట్టుకున్నాం. జీడీపీ 2024-25లో రూ.94,561 కోట్లు కాగా 2025-26లో రూ.1,12,148 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నాం.

ప్రజాప్రతినిధులకు అంత తీరిక లేదా?

ఇన్‌ఛార్జి మంత్రి సత్యకుమార్, అన్ని శాఖల అధికారులు హాజరైన డీఆర్సీ సమావేశానికి జిల్లా నుంచి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాత్రమే హాజరయ్యారు. ఎంపీ కేశినేని శివనాథ్ సహా మిగిలిన ఆరుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధం లేని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ హాజరైనా.. ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులు మాత్రం రాలేదు. జిల్లా అభివృద్ధికి కీలకమైన సమావేశానికి రాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మీ బహుమతి.. ప్రాణం నిలబెడుతుంది!

రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం వాడాలని పోలీసులు నిరంతరం సూచిస్తూనే ఉన్నారు. అయినా కొందరు ఇప్పటికీ హెల్మెట్ లేకుండానే వెళ్తున్నారు. దీనికోసం విజయవాడ నగర పోలీసులు వినూత్నంగా ప్రచార బోర్డులు ఏర్పాటు చేశారు. పెళ్లిళ్లు, వేడుకలకు వచ్చే స్నేహితులు, బంధువులకు రిటర్న్ గిఫ్ట్‌లు ఇస్తుంటారు. అలా బహుమతిగా ఒక హెల్మెట్‌ని అందిస్తే వారి ప్రాణాలను కాపాడుతుందని సందేశం ఇస్తున్నారు.

-ఈనాడు అమరావతి

అలవాటు చేసి.. అగాధంలోకి తోసేసి..

☛ యువకులను మత్తుకు బానిసలుగా చేస్తున్న రౌడీషీటర్లు
☛ గంజాయి అమ్మకాల ఆదాయంతో గ్యాంగుల నిర్వహణ

నగరంలో రౌడీషీటర్లు, గంజాయి విడదీయలేని విధంగా పెనవేసుకుపోయాయి. గంజాయిని ఆదాయవనరుగా మార్చుకుని గ్యాంగులను పోషిస్తున్నారు. వీరిపై పటిష్ఠమైన నిఘా కొరవడడంతో కార్యకలాపాలకు అడ్డుకట్ట పడడం లేదు.

– ఈనాడు, అమరావతి

ఏజెన్సీ నుంచి తెప్పిస్తూ..

నగరంలో 470 మంది రౌడీషీటర్లు, 350 మంది సస్పెక్ట్ షీటర్లు ఉన్నారు. రౌడీషీటర్లలో 130 మంది క్రియాశీలకంగా ఉంటూ తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. సుమారు 55 మందిపై పోలీసులు నగర బహిష్కరణ విధించారు. వీరిలో పలువురు ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి తెప్పించి నగరంలో అమ్ముతూ ఆదాయం పొందుతున్నారు. నగరంలో దందాలు చేస్తూ ప్రైవేటు సైన్యాన్ని పెంచి పోషిస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు రౌడీషీట్ తెరుస్తున్నా పూర్తి స్థాయి నిఘా కొరవడింది. ప్రతి వారం నిర్వహించే రౌడీషీటర్ల కౌన్సెలింగ్ మొక్కుబడిగా సాగడమే ఈ పరిస్థితికి కారణమైంది. సరైన నిఘా లేకపోవడంతో రికార్డులకు ఎక్కని ఎంతో మంది అసాంఘిక శక్తులుగా చలామణి అవుతున్నారు.

✪ రౌడీషీటర్ హేమంత్ అలియాస్ నాని ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గంజాయి కొని తెచ్చి నగరంలో విక్రయించేవాడు. అనుచరులతో కలిసి విద్యార్థులు, పనులు చేసుకునే యువకులను గుర్తించి వారికి గంజాయి సరఫరా చేసి బానిసలుగా మార్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆర్డర్లు తీసుకుంటాడు. ఆటోలో వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ గంజాయి ప్యాకెట్లను అందిస్తుంటాడు.

✪ అన్నదమ్ములైన మనోజ్, రాజేష్ పలువురు యువకులను గంజాయికి బానిసలుగా మార్చి తమ కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. కొంత గంజాయిని హైదరాబాద్‌కు పంపించి అక్కడ విక్రయిస్తుంటారు. కేజీ రూ.10వేల నుంచి రూ.15వేల వరకు అమ్ముతుంటారు. హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనాలపై పంపిస్తుంటారు.

అటూ.. ఇటూ కార్యకలాపాలు

విజయవాడలో నగర బహిష్కరణకు గురైన రౌడీషీటర్లు పోలీసులకు చిక్కకుండా.. కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోకి వచ్చే శివారు ప్రాంతాల్లో మకాం వేస్తున్నారు. రాత్రి సమయాల్లో కార్యకలాపాలు చేస్తున్నారు. జిల్లా విభజన తర్వాత పెనమలూరు మండలం కృష్ణా పరిధిలోకి వెళ్లింది. దీంతో విజయవాడ నగరానికి ఆనుకుని ఉన్న యనమలకుదురు, కానూరు, పోరంకి, తదితర ప్రాంతాల్లో వీరు నివాసం ఉంటున్నారు. మరికొందరు ఐదు కి.మీ దూరంలోని తాడేపల్లిలో ఉంటున్నారు. నగర పోలీసులు రెండు జిల్లాల పోలీసుల సమన్వయంతో సాగితేనే రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుంది.

నిమ్మకూరు అభివృద్ధి బాధ్యత నాది

ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ భువనేశ్వరి

పామర్రుగ్రామీణం, కూచిపూడి, కోనేరుసెంటర్, న్యూస్‌టుడే: 'నిమ్మకూరు ప్రజలు సంతోషంగా ఉండేందుకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తాను. గ్రామంలో అసంపూర్తిగా వదిలేసిన పనులు, రోడ్లు, పాఠశాల, కళాశాలలో సమస్యలపై.. అందిన అర్జీలన్నింటినీ జిల్లా కలెక్టర్, అధికారుల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా నా వంతు కృషి చేస్తాను.' అని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ నారా భువనేశ్వరి వెల్లడించారు. నిమ్మకూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రోడ్డు పొడవునా స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి ఆమెను సాదరంగా ఆహ్వానించారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొని.. నారా భువనేశ్వరిని ఆహ్వానించారు. ★ నిమ్మకూరు, కొమరవోలు గ్రామాలకు చెందిన వారికి.. నూతన వస్త్రాలు, మిఠాయిలతో కూడిన కిట్లను భువనేశ్వరి అందజేశారు. ★ భువనేశ్వరి బంధుమిత్రులు, గ్రామస్థులు కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు, జ్ఞాపికలు అందించి సత్కరించారు. స్థానిక మహిళలు మంగళహారతులతో స్వాగతించారు. ★ గ్రామంలోని పార్వతీ సమేత బుద్దేశ్వరస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ★ కార్యక్రమంలో ఉప సర్పంచి నందమూరి జయకృష్ణప్రసాద్, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, తెదేపా మండల అధ్యక్షుడు కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, పామర్రు, మొవ్వ ఏఎంసీ ఛైర్మన్లు జన్ను శోభన్‌బాబు, దోనేపూడి శివరామయ్య పాల్గొన్నారు. ★ స్థానిక గురుకుల పాఠశాల కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి విద్యార్థుల ఆంగ్ల నైపుణ్యాన్ని పరిశీలించారు.

నూతన హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన ఆనందంలో..

భువనేశ్వరికి గ్రామస్థుల ఆత్మీయ పలకరింపు

మహిళల సింగిల్స్ సెమీఫైనల్‌కు చేరిన తెలంగాణ క్రీడాకారిణి రక్షితశ్రీ

విజయవాడలోని చెన్నుపాటి ఇండోర్ స్టేడియంలో జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పురుషుల డబుల్స్‌లో ఆడుతున్న భార్గవ్‌రామ్, విశ్వతేజ (ఆంధ్రప్రదేశ్)

-ఈనాడు, అమరావతి

దుర్గగుడి.. విద్యుత్తుశాఖ మధ్య వివాదం

☆ రూ.3.08కోట్ల బిల్లు బకాయిలంటున్న ఏపీసీపీడీసీఎల్
☆ సౌర విద్యుత్తు ప్లాంట్‌తోనే పరిష్కారమంటున్న దేవస్థానం

ఈనాడు, అమరావతి, సూర్యారావుపేట, న్యూస్‌టుడే

దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం విద్యుత్తు బకాయిలు రూ.3.08 కోట్లు తమకు రావాలంటూ ఏపీసీపీడీసీఎల్ చెబుతోంది. 2023 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు ఒక్క పైసా కూడా బిల్లులు చెల్లించకుండా విద్యుత్తును వాడుకుంటున్నారంది. బకాయిలు చెల్లించాలంటూ అనేకసార్లు నోటీసులు జారీ చేసినా దుర్గగుడి అధికారుల్లో స్పందన ఉండడం లేదని విద్యుత్తు అధికారులు పేర్కొంటున్నారు. బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలంటూ.. శనివారం ఉదయం చర్యలకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం.' ☛ దుర్గగుడి అధికారులు మాత్రం విజయవాడ శివార్లలోని పాతపాడులో ఐదు ఎకరాల్లో తాము రూ.కోట్లను వెచ్చించి.. ఏర్పాటు చేసిన సౌర ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును. . ఆ శాఖకు ఇస్తుండడంతో తాము బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు. దీంతో ఈ వ్యవహారం ఇప్పుడు రెండు శాఖల మధ్య వివాదంగా మారుతోంది. ☛ దేవస్థానానికి సర్కిల్ 01 పరిధిలో ఒక హెచ్‌టీ 'విజేఏ257', 10 ఎల్‌టీ సర్వీసులు ఉన్నాయి. ఈ 11 సర్వీసుల ద్వారా విద్యుత్తును వినియోగించుకుంటున్నారు. ఒక మెగావాట్ సౌర విద్యుత్తు ప్లాంట్‌ను నున్న మండలంలోని పాతపాడులో ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి అయిన విద్యుత్తును 12 నెలల పాటు గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. ఆ తరవాత సాంకేతిక కారణాలతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును పంపిణీ సంస్థ నమోదు చేయకపోవడంతో బిల్లులు చెల్లించాలంటూ తాఖీదులిస్తున్నారు.

మహిళకు రూ.32 లక్షల టోకరా

పెనమలూరు, న్యూస్‌టుడే: లండన్‌లో ఉద్యోగమంటూ ఓ మహిళ నుంచి ఆన్‌లైన్ మోసగాడు రూ.32 లక్షలు కొట్టేశాడు. కృష్ణా జిల్లా పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడిగడపకు చెందిన ఓ మహిళ లండన్‌లో ఉద్యోగం చేస్తూ గతేడాది తిరిగి స్వదేశానికి వచ్చేసింది. తిరిగి లండన్‌లో ఉద్యోగం చేయడానికి ఇటీవల ప్రయత్నాలు ప్రారంభించింది. ఉద్యోగావకాశాల కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతుండగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమెకు మైఖేల్ విన్సెంట్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తాను ఇమ్మిగ్రేషన్‌లో పని చేస్తున్నానని, యూకేలో ఉద్యోగ నియామకాల వ్యవహారాలను తానే చూస్తుంటానని నమ్మబలికాడు. ఈ మాటలు నమ్మిన ఈమె రూ.లక్ష పంపగా.. గత అక్టోబరులో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇంటర్వ్యూకు హాజరైన తర్వాత ఈమెకు లండన్‌లోని థాట్‌వర్క్స్ లిమిటెడ్ సంస్థలో సహాయ మేనేజరుగా ఎంపికైనట్లు ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా నకిలీ ఈ-మెయిల్ పంపాడు. ఇది నిజమేనని నమ్మిన ఆమె మైఖేల్ విన్సెంట్‌కు రూ.32 లక్షలు పంపింది. వీసా, బయోమెట్రిక్‌ల కోసం ఎదురుచూస్తుండగా మరో రూ.7500 పౌండ్లు పంపాలని ఇంకో ఈ-మెయిల్ వచ్చింది. దీంతో బాధితురాలికి అనుమానం వచ్చి మెయిల్స్‌ను తనిఖీ చేసుకోగా సంబంధిత ఈ-మెయిల్ డొమైన్ ఉనికిలో లేనట్లు గుర్తించింది. మోసపోయినట్లు గ్రహించి శుక్రవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంచ్ చామంతి.. భలే ఉంది..

కుండీలో పెరిగిన ఈ మొక్క పేరు బంచ్ చామంతి. దీనిని చూస్తే అచ్చం పుష్పగుచ్ఛంలా అనిపిస్తుంది. అన్ని పూలూ ఒక మొక్కకే పూస్తాయి. నగరంలోని బెంజిసర్కిల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లవర్‌షోలో రంగులను బట్టి రూ.250 నుంచి రూ.400 వరకు బంచ్ చామంతి మొక్కలను విక్రయిస్తున్నారు. -ఈనాడు, అమరావతి

తప్పులు సరిదిద్దాలి.. సాఫీగా సాగాలి

జనవరి-2 నుంచి 4వ విడత రీసర్వే మొదలు

ఈనాడు, అమరావతి

జాయింట్ ఎల్పీ నంబర్లు.. విస్తీర్ణంలో వ్యత్యాసాలు.. నిషేధిత జాబితాలోకి వెళ్లిపోవడం ఇలా వైకాపా పాలనలో జరిగిన సర్వేలో లోపాలు రైతుల పాలిట శాపాలయ్యాయి. కూటమి సర్కారు గ్రామసభలు పెట్టినా పరిష్కారం కాలేదంటే ఆ స్థాయిలో లోపాలు జరిగాయి. కూటమి వచ్చాక రెండు విడతల రీసర్వే పూర్తి కాగా జనవరి-2 నుంచి 4వ విడత సర్వేకి రంగం సిద్ధమైంది. గత లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

జిల్లా	గ్రామాలు	విస్తీర్ణం (ఎకరాల్లో)	బృందాలు
ఎన్టీఆర్	61	1,83,735.81	93
కృష్ణా	83	2,35,000	202
మొత్తం	144	4,18,735.81	295

వెంటాడుతున్న వైకాపా నిర్వాకం

వైకాపా పాలనలో రీసర్వే రైతులను ఇప్పటికీ తిప్పలు పెడుతోంది. ఉమ్మడి జిల్లాలో 365 గ్రామాల్లో రీసర్వే చేస్తే 6,753 జాయింట్ ఎల్పీ నంబర్లు వచ్చాయి. దీంతో ఆయా భూముల రైతులకు రుణాలు రాక, క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ చేయలేక, పాస్‌పుస్తకాలు కూడా రాక అవస్థలు పడుతున్నారు. వందల ఎకరాల్లో భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయి. ★ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన రెండు విడతల రీసర్వేను పూర్తి చేశారు. చాలావరకు తప్పులు దొర్లకున్నా ఉమ్మడి జిల్లాలో దాదాపు వెయ్యి వరకు జాయిట్ ఎల్పీఎంలు ఉన్నాయి. వీటితో పాటు విస్తరణలో వ్యత్యాసాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో జాయింట్ ఎల్పీ నంబర్ల సమస్య వచ్చింది. నిబంధనల ప్రకారం రైతులకు రెండు రోజుల ముందే సమాచారం నోటీసుల రూపంలో అందించాలి.

పాఠాలు నేర్చుకోవాలి..

✦ గతంలో రైతులకు సమాచారం ఇవ్వకుండా, వారు స్థానికంగా లేకున్నా రీసర్వే చేపట్టడం సమస్యలకు ప్రధాన కారణం.
✦ గతంలో రీసర్వే ప్రాంతాల్లో గ్రామసభలు మొక్కుబడిగా నిర్వహించడంతో దానిపై రైతులకు అవగాహనే లేదు. ఈసారి ముందుగా సమాచారమిచ్చి రైతులంతా గ్రామసభల్లో పాల్గొనేలా ప్రచారం చేయాలి.
✦ సర్వేలో గ్రామ సర్వేయర్, వీఆర్వో తప్పనిసరిగా ఉండాలి. ఏ ఒక్కరు లేకున్నా తప్పులు దొర్లే అవకాశం ఉంది. ✦ రైతులు సైతం అధికారులు చెప్పిన సమయానికి అందుబాటులో ఉంటే సమస్యలు ఉత్పన్నం కావు. ✦ ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సర్వే ఏడీలు మోహనరావు, జోషీలా మాట్లాడుతూ.. 'రైతులకు సమాచారం ఇస్తున్నాం. వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేశాం. గతంలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా చూసుకుంటామని' తెలిపారు.

అసలైన ఫ్యాక్టరీ సేల్

ఏడాదికి ఒకసారి మాత్రమే కంపెనీ నేరుగా నిర్వహించే సమ్మర్ మరియు వులెన్ సేల్.
ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో కంపెనీ ఈ స్టాక్ క్లియరెన్స్ సేల్ నిర్వహిస్తుంది.
గమనిక: 90% డిస్కౌంట్ వంటి తప్పుడు వాగ్దానాలు చేయడం మా పాలసీ కాదు
100% ఒరిజినల్ బ్రాండ్స్, వింటర్ దుస్తులు, షూస్ మరియు చేనేత ఉత్పత్తులు డైరెక్ట్ ఫ్యాక్టరీ ధరలకే లభిస్తాయి.
ఫ్లాట్ 75% డిస్కౌంట్ తో అమ్మకం
RARE RABBIT | DCot | AND | ColorPlus | Raymond | parx
బ్రాండ్ల అన్ని దుస్తులు లభ్యమయ్యే ధరల వివరాలు:
వింటర్ & సమ్మర్ దుస్తులు:
స్వెట్ షర్ట్, జాకెట్, హూడీ, స్వెటర్, టాప్, లోయర్, లాంగ్ కుర్తీ
రూ.200/-, రూ.300/- & రూ.400/-
రూ.4000/- నుండి రూ.5000/- విలువగల ప్రీమియం వింటర్ దుస్తులు
కేవలం రూ.400/- & రూ.1100/-లకే పొందండి
మహిళల దుస్తులు:
లేడీస్ టాప్, లోయర్, హాఫ్ ప్యాంట్, సల్వార్ కమీజ్, కుర్తీ & ఇతర మిక్స్ గార్మెంట్స్
కేవలం రూ.100/- & రూ.200/-లకే పొందండి
పురుషుల దుస్తులు:
జెంట్స్ టీ-షర్ట్, కుర్తా, నిక్కర్, బెర్ముడా, మోదీ కోట్ & ఇతర మిక్స్ గార్మెంట్స్
కేవలం రూ.200/- & రూ.400/-లకే పొందండి
రూ.2000/- నుండి రూ.5000/- విలువగల లేడీస్ & జెంట్స్ స్పోర్ట్స్ షూస్ కేవలం రూ.600/- మాత్రమే
గుర్తుంచుకోండి సేల్ కేవలం 2 రోజులు మాత్రమే
డిసెంబర్ 27 మరియు 28 (శనివారం & ఆదివారం)
సమయం: ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు.
Venue: HYATT PLACE Vijayawada
#48-12-13, ESI బస్ స్టాప్ దగ్గర,
ఏలూరు రోడ్డు, గుణదల, విజయవాడ.
ఉచిత ప్రవేశం | ఉచిత పార్కింగ్

(c) eenadu

బౌలర్ల ఉత్సాహం.. బ్యాటర్ల పోరాటం

న్యూస్‌టుడే–విజయవాడ క్రీడలు

కానూరులోని కేవీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025లో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లు ఉత్సాహంగా సాగాయి. జూనియర్ విభాగంలో ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల (ఏఎల్‌సీ), సీనియర్స్ విభాగంలో అమృతసాయి ఇంజినీరింగ్ కళాశాల జట్లు తమ ప్రత్యర్థి జట్లపై విజయం సాధించి తర్వాత రౌండ్‌కు అర్హత సాధించాయి.

లయోలాదే గెలుపు

తొలి మ్యాచ్‌లో ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల జట్టు ఏడు వికెట్ల తేడాతో అవంతి జూనియర్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ఆంధ్రా లయోలా జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన అవంతి కళాశాల జట్టు పది ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. ఆర్.పవన్‌కుమార్‌చారి 11, పి.రాజబాబు 10 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్లు ఎం.దుర్గాప్రసాద్, బి.పూర్ణ శివసాయి చెరో వికెట్ తీశారు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా లయోలా జట్టు 6.2 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 52 పరుగులు చేసి విజయకేతనం ఎగురవేసింది. ఎస్‌కే కరీం 19, బి.పూర్ణ శివసాయి 11 పరుగులతో రాణించారు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బి.పూర్ణ శివసాయి ఎంపికయ్యాడు.

అమృతసాయిదే పైచేయి..

మరో మ్యాచ్‌లో అమృతసాయి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 30 పరుగుల తేడాతో ఎస్సార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ఎస్సార్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన అమృతసాయి జట్టు పది ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. వెంకటరమణ 21 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. బి.వంశీకృష్ణ 19 పరుగులు జోడించాడు. ప్రత్యర్థి బౌలర్ ఎం.సంతోష్ పది పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఎస్సార్ జట్టు 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. జి.రోహిత్ ఏడు బంతుల్లో 11 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. ప్రత్యర్థి బౌలర్ ఎస్‌కే జైబుద్దీన్ రెండు పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బి.వంశీకృష్ణ ఎంపికయ్యాడు.

☛ మరో మ్యాచ్‌లో ఎల్బీఆర్‌సీఈ, వాసవి ఇంజినీరింగ్ కళాశాల (నందమూరు) జట్లు తలపడాల్సి ఉండగా.. ఎల్బీఆర్‌సీఈ జట్టు గైర్హాజరవడంతో వాసవి జట్టును అంపైర్లు విజేతగా ప్రకటించారు.

విజయానందంలో ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల జట్టు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology, Autonomous, Mothadaka Campus
District Sponsor: GGU Godavari Global University, Rajamahendravaram, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Beverage Partner: CMR Shopping Mall, The joy of life
Gift Partner: KL (Deemed to be University)
Digital Partner: ETV Bharat, ఈనాడు.నెట్ · FM Partner: ఈ FM Mee FM · TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు ఉత్తరం క్లబ్
Kamineni Hospitals Vijayawada · Eenadu Sports League 2025

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

బి.పూర్ణ శివసాయి · బి.వంశీకృష్ణ

గెలుపొందిన ఆనందంలో అమృతసాయి ఇంజినీరింగ్ కళాశాల జట్టు

నేటి మ్యాచ్‌ల వివరాలు

★ కేబీఎన్ కళాశాల × సిద్ధార్థ అకాడమీ (మొదటి మ్యాచ్)
★ వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల × ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల (రెండో మ్యాచ్)
★ ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాల × ప్రభుత్వ దంత కళాశాల (మూడో మ్యాచ్)
★ కేబీఎన్ జూనియర్ కళాశాల × ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల (నాలుగో మ్యాచ్)

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
రజక కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు రజక కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రజక కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (27 & 28 డిసెంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

104 యూనిట్లలో ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: 104 మొబైల్ మెడికల్ యూనిట్లలో ఖాళీగా ఉన్న డ్రైవర్లు, డేటా ఆపరేటర్ల పోస్టుల భర్తీకి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డీఆర్‌డీఏ-సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లో ఉదయం 10 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సి.మధుభూషణ్‌రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. డ్రైవర్ పోస్టులకు దరఖాస్తు చేసేవారు పదో తరగతి పాస్ కావడంతో పాటు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, నెలకు రూ.16 వేల వేతనం ఇస్తారని పేర్కొన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు దరఖాస్తు చేసుకున్న వారు డిగ్రీతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని, వారికి నెలకు రూ.15 వేల వేతనం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు బయోడేటా, ఆధార్, పాన్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 75870 16988 నంబరులో సంప్రదించాలని కోరారు.

సరకుల నిల్వపై నిర్లక్ష్యం..!

దశాబ్దాలుగా అధికారుల కళ్లకు గంతలు
ప్రతిపాదనకు నోచుకోని సెంట్రల్ స్టోర్స్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయమైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఏటా రూ.24 కోట్ల విలువ చేసే సరకులను గుత్తేదారు ద్వారా కొనుగోలు చేస్తారు. ఇవి కాకుండా దసరా భవానీ దీక్షల సమయంలో మరో రూ.10 కోట్లు వెచ్చిస్తారు. [illegible]

నాలుగు అంతస్తుల నూతన ప్రసాదాల పోటు

[illegible] దేవస్థానం స్టోర్సులో వారం రోజులకు సరిపడా సరకును కూడా నిల్వ చేసే సామర్థ్యం లేదు. గుత్తేదారు తీసుకొచ్చిన సరకు నాణ్యతను పరిశీలించడం కుదరడం లేదు. నెల రోజులకు అవసరమైన సరకు నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో గుత్తేదారు చిన్న [illegible] విజయేశ్వరాలయం ఎదురుగా ఉన్న ప్రాంతం, మల్లికార్జున మహామండపం సమీపంలో ఖాళీస్థలాలు ఉన్నాయని తెలిపారు. ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పూర్తి పరిశీలన చేసిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

రంగా ఆశయాలు సాధిస్తాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు వంగవీటి రాధాకృష్ణ, కుమార్తె వంగవీటి ఆశాకిరణ్‌లు నివాళులర్పించారు. [illegible]

మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాధాకృష్ణ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, బొప్పన భవకుమార్

[illegible]

రాజకీయ ఎజెండా లేదు: ఆశాకిరణ్

మోహన రంగా భౌతికంగా దూరమైనా పేదలు, అణగారిన వర్గాల్లో సజీవంగా ఉన్నారని వంగవీటి రంగా కుమార్తె ఆశాకిరణ్ పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమో, ధన వ్యామోహంతోనే, ఏ వర్గాన్నో విడదీసేందుకు తాను రాలేదని స్పష్టం చేశారు. రంగా అభిమానులతో చేయి [illegible] కార్యక్రమాలు పూర్తయితే ఆయన కూడా రంగానాడుకు వస్తారని తెలిపారు.

అభిమానులకు అభివాదం చేస్తున్న ఆశాకిరణ్

టెన్నికాయిట్ పోటీలో పతకాలు

ట్రోఫీలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులతో సంఘం ప్రతినిధులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: [illegible]

ఆర్చర్ షణ్ముఖి నాగసాయికి రజతం

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: [illegible] తెలిపారు. శుక్రవారం జరిగిన కాంపౌండ్ ఆర్చరీ ర్యాంకింగ్ రౌండ్‌లో షణ్ముఖి నాగసాయి 720 పాయింట్లకు గాను 700 పాయింట్లు స్కోర్ చేసి రెండో ర్యాంకులో నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్చరీ సంఘం ఛైర్మన్ చెరుకూరి సత్యనారాయణ నాగసాయిని అభినందించారు.

NALLI'S HAPPY 2026 NEW YEAR SALE UPTO 51% DISCOUNT

కంచి పట్టుశారీస్ ~~10995~~ ₹4999	కంచి టిష్యూ జకార్డ్ ~~7935~~ ₹3499
కంచి జకార్డ్ ~~6945~~ ₹1999	కంచి సాఫ్ట్ శిల్క్స్ ~~4965~~ ₹1599
బెనారస్ టిష్యు ~~1199~~ ₹599	గోదావరి పట్టు ~~1495~~ ₹499
కంచి బుట్టా ~~1995~~ ₹899	వెంకటగిరి కాటన్ ~~999~~ ₹499

NALLI SILKS HALL
Masjid Lane, Eluru Road Cross, Arundelpet, Near Sonovision, VIJAYAWADA- 2
Ph : 94905 03563, 91606 36373

ఇంజినీరింగ్ చదివి.. జల్సాలకు బానిసై..

విశాఖలో నకిలీ వైద్యుడి అరెస్టు

విశాఖపట్నం: ఇంజినీరింగ్ చదివి, జల్సాలకు బానిసై.. మోసాలకు పాల్పడుతున్న నకిలీ వైద్యుడిని విశాఖ ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం నగర పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ(లా అండ్ ఆర్డర్) మణికంఠ వెల్లడించిన వివరాలివి. 'శ్రీకాకుళం జిల్లాకు చెందిన డి.రామ్‌జీ చిన్న కుమారుడు మోక్షిత్ రామ్(5)కు మూత్రపిండాల సమస్య ఉంది. వైద్య కోసం గతేడాది విశాఖలో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ మణికంఠ, చిత్రంలో నిందితుడు, పోలీసులు

బాలుడిని పరీక్షించిన వైద్యులు... మూత్రపిండాలు మార్పిడి చేయాలన్నారు. పేదరికం కారణంగా కుమారుడి శస్త్రచికిత్సకు ఆర్థికసాయం కావాలని రామ్‌జీ కోరడంతో, ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓ దిన పత్రికలో (ఈనాడు కాదు) వార్త ప్రచురితమైంది. విజయవాడకు చెందిన ఇమ్మంది జ్యోతి శివశ్రీ (33) (అలియాస్ డాక్టర్ నరసింహ, ప్రవీణ్) ఆ వార్త చూశాడు. రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాఖ నుంచి మాట్లాడుతున్నానని రామ్‌జీకి ఫోన్ చేశాడు. తక్షణమే కేజీహెచ్‌కు వచ్చి తనను కలవాలని సూచించాడు. రామ్‌జీ కేజీహెచ్‌కు రాగానే, అతడే డాక్టర్ వేషధారణలో వెళ్లి ప్రవీణ్‌గా పరిచయం చేసుకున్నాడు. డాక్టర్ నరసింహ పంపారని చెప్పి, రామ్‌జీని కేజీహెచ్‌లోని పలు విభాగాల్లో తిప్పాడు. ఆ రోజు సాయంత్రానికి రూ.లక్ష అందజేస్తే, బాలుడి శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేయిస్తామని నమ్మించాడు. ఆ మాటలు నమ్మిన రామ్‌జీ, వెంటనే రూ.లక్ష ఇచ్చారు. డబ్బులు తీసుకున్న నిందితుడు అక్కడ నుంచి పరారై, ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. మోసాన్ని గ్రహించిన బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నిందితుడు మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, జల్సాలకు అలవాటు పడి, మోసాలకు పాల్పడుతున్నాడు. అతడిపై ఇప్పటి వరకు 33 కేసులు ఉన్నాయి..' అని డీసీపీ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

విలువలతో కూడిన విద్య అందించాలి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: విలువలతో కూడిన విద్య అందించాలని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. విజ్ఞాన విహార్ పాఠశాల వార్షికోత్సవం దుర్గాపురంలోని జీవీఆర్ సంగీత కళాశాలలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసవర్మ మాట్లాడుతూ దేశానికి మాతృభూమి రుణం తీర్చుకొనే యువత కావాలన్నారు. నేటి విద్యావిధానంలో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు అర్హత లేని అధ్యాపకులతో కాలం గడిపేస్తున్నాయని, విజ్ఞానవిహార్ లాంటి విద్యాసంస్థలు దేశానికి అవసరమన్నారు. విజ్ఞానవిహార్ విద్యాసంస్థల కార్యదర్శి గోవిందరావు మాట్లాడారు. కార్యక్రమంలో దాసరి రామకృష్ణ, పుట్టగుంట వెంకట సతీష్, డాక్టర్ లక్ష్మీశ్వేతలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస వర్మ

ప్రకటన

మా క్లయింటు కాకినాడ కాపురస్తులు మేకా వెంకట హరనాధబాబు గారి కుమార్తె సీతాలత గారు యీ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయం పొందుటకు కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, పెదఅవుటపల్లి గ్రామము, పంచాయతీ ఆఫీస్ దగ్గర, గౌడపేట, డోరు నెం. 5-85 కాపురస్తులు, సింహాద్రి సుబ్బారావు గారి భార్య శివకుమారి మరియు వారి కుమారుడు సింహాద్రి దామోదర పవన్‌కుమార్ గారలతో ఒప్పందము చేసుకునియున్నారు.

షెడ్యూలు ఆస్తి మరియు మరికొన్ని ఆస్తులను కలిపి ది. 10-09-1974న విజయవాడ సబ్‌కోర్టు ఫైలు I.P. నెం. 27/1973 (O.R.I.P. నెం. 40/1974)లో ఇన్సాల్వెంట్ ప్రకారం నిర్వహించిన బహిరంగ వేలములో సూరే కేశవనారాయణ గారు క్రయం పొంది, సదరు కోర్టు వారికి సంపూర్తిగా చెల్లించిన దర్మిలా సదరు కోర్టువారి తరపున అఫీషియల్ రిసీవర్ గారిచే గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఫైలు- దస్తావేజు నెం. 2235/1974 రీత్యా క్రయం పొంది, వారిపేరు రెవెన్యూ రికార్డులలో నమోదుకాబడి, సదరు సూరే కేశవనారాయణ గారు సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవిస్తూ ది. 10-04-1983న ఇంటెస్టేట్‌గా పరమపదించినారు. సదరు కేశవనారాయణ గారు మరణించిన దర్మిలా వారి భార్య నాంచారమ్మ మరియు వారి ఏకైక కుమారుడు అయిన ఏకాంబరరావు అనే ఏకాంబరం గారలకు సంక్రమించి వారలు అనుభవించుచున్నంతలో 30 సం॥ల క్రితం సదరు నాంచారమ్మ గారు ఇంటెస్టేట్‌గా మరణించిన దర్మిలా షెడ్యూలు ఆస్తి సదరు ఏకాంబరరావు గారికి సంక్రమించి, వారి పేరు రెవెన్యూ రికార్డులలో నమోదుకాబడి, సర్వ సంపూర్ణ హక్కుభుక్తములలో ఉండి ఉన్నది. అట్లుండగా, సదరు ఏకాంబరరావు గారు ది. 11-04-2020న వారి భార్య దమయంతమ్మ గారు ది. 25-07-2016న వారల అవివాహిత కుమారుడు రామచంద్రరావు ది. 28-01-2009న మరియు వారల మరియొక కుమారుడు బాలశంకరగుప్త ది. 14-02-2019న మరణించగా, షెడ్యూలు వారి వారసులైన సూరే దేవేంద్రరావు, సూరే కృష్ణమూర్తి మరియు సూరే లోకనాగలక్ష్మీకళ్యాణి గారలకు సంక్రమించి, వారి వారల సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో ఉండగా, సదరు దేవేంద్రరావు వగైరాలు ది. 22-04-2021న షెడ్యూలు ఆస్తిని విక్రయించుటకు దఖలుపర్చుటకు, వగైరాల నిమిత్తం, గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఫైలు - దస్తావేజు నెం. 3068/2021 రీత్యా పవర్ ఆఫ్ అటార్నీని సింహాద్రి (లేటు) బాబూరావు గారి కుమారుడు సుబ్బారావు గారికి వ్రాయించియున్నారు. సదరు పవరుని ఉపయోగించి సదరు సుబ్బారావు గారు ది. 29-05-2021న గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఫైలు - దస్తావేజు నెం. 3556/2021 రీత్యా వారి భార్య, సింహాద్రి శివకుమారి గారికి కొంత భాగమున్నూ, మిగిలిన భాగమును దస్తావేజు నెం. 3557/2021 రీత్యా వారి కుమారుడు, సింహాద్రి దామోదర పవన్‌కుమార్ గారలకు క్రయపరిచియున్నారు. సదరు శివకుమారి మరియు దామోదర పవన్‌కుమార్ గారలు వారి వారల పేర్లు రెవెన్యూ రికార్డులలో నమోదు కాబడి, వారి వారల సంపూర్ణ హక్కుభుక్తములలో ఉండిఉన్నది. కావున షెడ్యూలు ఆస్తిని మా క్లయింటు సదరు సింహాద్రి శివకుమారి మరియు సింహాద్రి దామోదరపవన్ కుమార్ గారల వద్ద నుండి క్రయం పొంది రిజిష్టర్డు క్రయదస్తావేజును పొందుటలో ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు కాని హక్కులు కాని, క్లెయిములు కాని, ఇతరత్రా ఆక్షేపణలు కాని యున్నయడల పది రోజులలో లిఖితపూర్వకముగా తెలియపరచవలసినదిగా కోరడమైనది. తదుపరి వచ్చు క్లెయిములు మా క్లయింటుని బైండు చేయజాలవు.

షెడ్యూలు: గన్నవరం మండలం, బాహుబలేంద్రునిగూడెం గ్రామ పంచాయతీ, బాహుబలేంద్రునిగూడెం గ్రామ పాత సర్వే నెం. 31లో య. 1-00 స్థిరాస్తికి, దర్మిలా కాబడిన రీ సర్వే రీత్యా ఆర్.యస్.నెం.. 95/8A లో య. 0-94 సెంట్లలో హైవే అథారిటీస్ లాండ్ ఎక్విజిషన్ నిమిత్తం య. 0.58 సెంట్లు పోగా మిగిలిన య. 0-36 సెంట్ల దాఖలా రెవెన్యూ రికార్డుల దాఖలా య. 0-30 సెంట్ల భూమికి హద్దులు. **తూర్పు:** గన్నవరం టు ఆగిరిపల్లి పోవు రోడ్డు, **దక్షిణం:** డొంక, **పడమర:** నర్రా నరసింహారావు వగైరాల భూమి, **ఉత్తరం:** రోడ్డు.

తుర్లపాటి భైర్రాజు, పి.వి.వి.హరినాథ్‌బాబు, అడ్వకేట్స్
సత్యనారాయణపురం, విజయవాడ – 520 011, ఫోన్: 97053 53284

మామ చేతిలో అల్లుడి హత్య

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామంలో గురువారం అర్ధరాత్రి మామ చేతిలో అల్లుడు దారుణ హత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిమూలపు సురేష్(31) స్వగ్రామం ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామం. లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఆయనకు పెనమకూరు గ్రామానికి చెందిన చీకుర్తి శ్రీనివాసరావు కుమార్తె ఝాన్సీరాణితో 2017లో వివాహమైంది. సురేష్ దంపతులిద్దరూ విజయవాడలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. సురేష్ మద్యానికి బానిసై పిల్లలను సరిగ్గా చూడకపోవడంతో ఝాన్సీరాణి తమ పిల్లలను తండ్రి చీకుర్తి శ్రీనివాసరావు వద్ద ఉంచారు. ఆగస్టులో వీరి పాప అనారోగ్య కారణంతో మృతిచెందింది. డిసెంబరు 24న రెండో కుమారుడు దేవాన్ష్ సార్థక్ పుట్టినరోజు కావడంతో కేక్ తీసుకుని సురేష్ దంపతులు పెనమకూరు వచ్చి వేడుకలు చేసుకున్నారు. డిసెంబరు 25 క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు. గురువారం రాత్రి సురేష్(31) మద్యం తాగి పాప చనిపోవడానికి మీరే కారణమని అత్తమామలపై గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో శ్రీనివాసరావు పక్కనే ఉన్న చెక్కతో అల్లుడు సురేష్ తలపై బలంగా కొట్టాడు. సురేష్ తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, వైద్యులు పరిక్షించి సురేష్ మృతి చెందాడని తెలిపారు. పెనమకూరు వీఆర్‌వో శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పమిడిముక్కల సర్కిల్ సీఐ వై.చిట్టిబాబు గురువారం అర్ధరాత్రి కేసు నమోదు చేశారు.

సురేష్ (పాతచిత్రం)

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు — శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

VJA, కరెన్సీనగర్‌లో 2.8 ఎకరాల ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. సంప్ర॥ ✆ 86884 66789.

విజయవాడ, స్పెన్సర్స్ ఎదురు, శ్రీనగర్ కాలనీ, అపరంజి అపార్ట్‌మెంట్, S2, 2BHK, సుమారు 900 Sft, కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 98857 71082.

మొఘల్రాజపురం, కస్తూరిబాయి పేట, శ్రీనగర్ కాలనీ- సత్యనారాయణపురం, కేదారేశ్వరపేటలో 1/2/3/4 BHK కొత్తవి/ పాతవి ఫ్లాట్స్ అమ్మకం. ✆ 94901 98654

PLOT FOR SALE

బందరురోడ్డు 6 లైన్ హైవేకి దగ్గరలో 100FT రోడ్డుని ఆనుకొనిCRDA ప్లాట్ అమ్మకం 80% బ్యాంక్‌లోన్. గజం కేవలం 18K మాత్రమే. ✆ 94905 14626

Hyd రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గర Future City HMDA 300ft రోడ్డు విల్లా ప్లాట్స్, బ్యాంకు లోన్స్ స్పాట్ రిజిస్ట్రేషన్, ఫుల్ డెవలప్‌మెంట్. Ph: 73861 62084

CURRENCY NAGAR

విజయవాడ, భారతీనగర్‌లో నార్త్ & తూర్పు ఫేసింగ్‌తో 451 చ॥గ॥ల స్థలం అమ్మకం లేదా 150 చ॥గ॥లలో 3విల్లాలు కట్టించి అమ్మబడును. ✆ 93946 26067

SHOP FOR SALE

మచిలీపట్నం AXIS బ్యాంకు ఎదుట గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 షాప్స్ & UPSTAIRSతో సహా అమ్మబడును. ✆ 98665 02268.

LEASE

కమర్షియల్ స్థలం లీజుకు కావలెను. అమరావతి CRDA ఆఫీస్ సమీపంలో లేదా పరిసర ప్రాంతాల్లో 500 నుంచి 1000 చ.అ. వరకు కమర్షియల్ స్థలం లీజుకు కావాలి. ✆99894 81466

LEASE/ RENT

హోటల్ లీజుకు
గుంటూరు అరండల్‌పేటలో హోటల్ (లాడ్జ్, రెస్టారెంట్, కేఫ్) లీజుకి ఇవ్వబడును (నోట్: కేవలం లాడ్జి లేదా రెస్టారెంట్ అయినా ఇవ్వబడును, రెస్టారెంట్ అమ్మబడును).
Ph: 9900961963

TO LET

COMMERCIAL

New Godown for rent, Area: 2400 Sq.Ft, Volume: 48,000 Cubic Ft, East Facing, Corner bit with Compound Wall and Gate, near intersection of NH-65 & Vijayawada West Bypass rd, next to Foreign Post office, Gollapudi Contact: 903249 1575/ 93984 49448

JOBS

గుంటూరులోని యాడెజెన్సీనందు చేయుటకు ఫోటోషాప్, కొరల్‌డ్రా, వీడియో ఎడిటింగ్ డిజైనర్స్ కావలెను. జీతం అనుభవాన్నిబట్టి 25-35వేలు రూంఫ్రీ. ✆ 99883 99499.

Wanted Female Telecallers, Counsellors & Receptionist for a reputed college in Labbipet. Pay upto 15k+incentives. Qual: Any Degree. Age: 25-40 yrs. Min 2 yrs exp. Ph: 63030 85727.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో CRDA & పంచాయతీ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్లు & టీమ్‌లీడర్స్ కావలెను. మంచిటీమ్ ఉన్నవారికి ప్రాధాన్యత✆ 62819 04349

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమును బట్టి 16-35 వేల వరకు. 93946 67788.

VJA బీసెంట్‌రోడ్ షాపింగ్ మాల్స్ నందు క్లీనింగ్‌లో అనుభవం గల లేడీస్ & బాయ్స్ కావలెను. (విడిగా రూమ్ కలదు) ✆ 97044 33644.

'మహానాడు మీడియా'లో వీడియో ఎడిటర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. కాల్: 73372 22004.

హైదరాబాద్ మేడ్చల్‌లో ప్రముఖ అంతర్జాతీయ ఆన్‌లైన్ డెలివరీ కంపెనీ గోడౌన్‌లోకి 10thచదివిన యువతీ,యువకులు కావలెను కటింగ్‌పోను 15,000 జీతం+ 2000 రూమ్ రెంట్. ✆ 913382 2723/ 99898 06121

కంకిపాడు దగ్గర గల రిలయన్స్ వేర్ హౌస్‌లో పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. Q: ఇంటర్ ఆపైన, Ph: 99511 40777.

MARKETING/ SALES

Wanted: FMCG field sales executive. Min exp 2 years. 360 clean - Call: 910094 0494

FACULTY/ TEACHERS

Walk-in Interviews for Teachers from LKG to 5th Class at Kamyyathopu Center, VJA. ✆ 93463 05511, 93903 33335

విజయవాడ, చుట్టుగుంటలో ఉన్న స్కూల్‌కు LKG-X వరకు, టీచర్లు, ట్యూటర్స్, JLs, PROలు, టెలీకాలర్స్, ఆయాలు కావలెను. ✆ 89858 32214, 94938 00268

DRIVERS

కె ఎల్ డీమ్డ్ యూనివర్శిటీ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన కారు డ్రైవర్లు కావలెను. ఆసక్తి గల వారు 27.12.2025, 10.00 గం. లకు ఇంటర్వ్యూకి హాజరు కాగలరు. డోర్ నెం. 29-36-38, మ్యూజియం రోడ్, విజయవాడ. ఫోన్: 0866-3500143

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

అందుబాటులో 82 మెట్రిక్ టన్నుల యూరియా

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మండలం పరిధిలో గ్రామాల్లో 82 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం నాగులూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ యూరియా ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు అమ్మితే స్థానిక ఆర్‌ఎస్‌కే లేదా తనకు చెబితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. పంటలకు అధికంగా రసాయన ఎరువులు వినియోగించవద్దని సూచించారు. నాగులూరు ధాన్యం కొనుగోలు కేంద్రానికి మరో రెండువేల గోనెసంచులు కావాలని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ఈ- ఆటో ప్రారంభం

ఆటోను ప్రారంభిస్తున్న విజయకుమార్

మైలవరం, న్యూస్‌టుడే : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మండలంలోని కీర్తిరాయునిగూడెం పంచాయతీకి మంజూరు చేసిన ఈ ఆటోను శుక్రవారం ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ డి.విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలతో పాటు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి కిషోర్, నాయకులు సుబ్బారావు, రాములు, నాగరాజు పాల్గొన్నారు.

సృజన వెలికి తీసేందుకు ప్రతిభా పోటీలు దోహదం

విజేతలతో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎన్‌కే నాగుల్ మీరా, ఉపాధ్యాయులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో సృజన వెలికి తీయడానికి ప్రతిభా పాటవ పోటీలు తోడ్పడతాయని శ్రీశ్రీ విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.వెంకట్ అన్నారు. విస్సన్నపేట శ్రీనివాస ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. వీటిలో ఒ.దుర్గా వెంకట ప్రసాద్ (7వ తరగతి), ఎం.రాకేష్ (7వ తరగతి), బి.దీపక్ (6వ తరగతి) ప్రతిభ చూపి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఛైర్మన్ వెంకట్, ప్రిన్సిపల్ ఎం.రమణారెడ్డి విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.కె.నాగుల్ మీరా, ఎస్.మస్తాన్, జి.సాయి ప్రసన్న, పి.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నాళ్లో .. వారధి నిర్మాణం?

కొండపల్లి, న్యూస్‌టుడే

పాలకుల ఉదాసీనత.. గుత్తేదారు నిర్లక్ష్యం వెరసి కొండపల్లి ఎర్ర వంతెన పనులు ఏళ్ల తరబడి అసంపూర్తిగానే మిగిలింది. 2015 నుంచి 2017లో ఎన్‌హెచ్ ఇబ్రహీంపట్నం- ఛత్తీస్‌గఢ్ రహదారిని అభివృద్ధి చేసింది. అయితే ఆ సమయంలో కొండపల్లి ఎర్ర వంతెనను నాలుగు వరుసలుగా నిర్మించాల్సి ఉంది. కానీ ఒక వైపు మాత్రమే అంటే రెండు వరుసలుగా సంబంధిత గుత్తేదారులు నిర్మించి వదిలేశారు. దీంతో ఎన్‌హెచ్‌ఏ -30పై వెళ్లే వాహనాలు వంతెన ప్రాంతంలో తీవ్ర ఇబ్బందులు పడుతూనే రాకపోకలు సాగిస్తున్నాయి. అసంపూర్తిగా మిగిలిన ఈ వంతెన 8 ఏళ్ల నుంచి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ సమయంలో మొత్తం 28 ప్రమాదాలు సంభవించగా అందులో కొండపల్లికి చెందిన ఏడుగురు, ఇతర ప్రాంతాలకు చెందిన ఐదుగురు మృత్యువాత పడ్డారు. 20 మందికి పైగా గాయపడ్డారు.

★ **రాకపోకలకు ఇబ్బంది :** వంతెన నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో జాతీయ రహదారి నుంచి బాలుర పాఠశాల మీదుగా రైల్వేస్టేషన్‌కు వెళ్లేందుకు వాహనదారులకు ఇబ్బందిగా మారింది. దీంతో అప్పటి నుంచి

పాత వంతెన తొలగింపు పనుల వద్ద ఆగిన భారీ యంత్రాలు

మైలవరం, కొండూరు, కట్టుబడిపాలెం తదితర గ్రామాలకు చెందినవారు రైల్వేస్టేషన్‌కు వెళ్లాలంటే ఇతర ప్రాంతాలకు వెళ్లి పోతున్నారు. ఐదేళ్ల ఉంటే కరోనా సమయం నుంచి ప్యాసింజర్ రైళ్లకు స్టాప్ లేక రైల్వేస్టేషన్ కూడలి రాదిక ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. దీంతో ఈ కూడలిలో పనుల సంఖ్య వ్యాపారాలు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి వెళ్లిపోయారు. అయితే తెల్లవారుజామున, రాత్రి వేళ నిలిచే ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు.

★ **ఈ మధ్యనే మొదలై :** ఎర్ర వంతెన రెండో భాగం పనులు నవంబర్ నెలలో ప్రారంభమయ్యాయి. పూర్వ వంతెన తొలగించే పనులు మొదలుపెట్టి గత వారంలో పనులు నిలిపివేశారు. వంతెన పూర్తవుతుందని, తమ కష్టాలు తీరుతాయని భావించిన రైల్వేస్టేషన్ వాసులు ఆశలు అడుగంటి పడింది. వంతెనను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైల్వేస్టేషన్ కూడలి ప్రయాణికులు వచ్చేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

★ సుదీర్ఘ కాలంగా ఆగిన కొండపల్లి ఎర్ర వంతెన పనులు
★ ప్రమాదాలకు ఆస్కారంగా కూడలి

★ **పనులు ప్రారంభమయ్యాయి :** ఎర్ర వంతెన రెండో దశ నిర్మాణం ప్రారంభమైంది. పనులు తాత్కాలికంగా ఆగాయి. పాత వంతెన తొలగింపు పూర్తి కాగానే పనులు చేపడతాం. అనంతరం అప్రోచ్ పనులు ప్రారంభమవుతాయి.
-గుత్తేదారు, అధికారులు

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అప్పారావు

పరిజ్ఞానం పొందడం నిరంతర ప్రక్రియ

మైలవరం, న్యూస్‌టుడే : అధ్యాపకులు సైతం కృత్రిమమేధ వంటి ఆధునిక అంశాలపై పరిజ్ఞానం పొందడం నిరంతర ప్రక్రియగా సాగాలని, అప్పుడే మెరుగైన బోధన సాధ్యమని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు పేర్కొన్నారు. కళాశాలలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఏఐపై అధ్యాపకులకు అభివృద్ధి శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఈ నెల 31 వరకు హైబ్రిడ్ విధానంలో శిక్షణ కొనసాగుతుందని వివరించారు. కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి నాగార్జునరెడ్డి, డీన్ శ్రీనివాసరావు, రిసోర్స్ పర్సన్ ఆర్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు నిర్వహణకు భద్రతా ఏర్పాట్లు

ఏర్పాట్లపై ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న సీపీ రాజశేఖర్ బాబు

కొండపల్లి, న్యూస్‌టుడే : పాబుఖరీ దర్గా ఉరుసును విజయవంతం చేసేందుకు భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు అన్నారు. కొండపల్లి బి.కాలనీ వద్ద ఉన్న దర్గాను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉరుసుకు వేలసంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పోలీస్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ఏర్పాట్లు చూస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, తహసీల్దారు వెంకటేశ్వర్లు, అల్తాఫ్ బాబా, దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులు, ముజావర్లు పాల్గొన్నారు.

కృష్ణా జలం.. రహదారి పాలు

వృథాగా పోతున్న నీళ్లు

కోడూరు ప్రధాన ఆర్అండ్‌బీ రహదారి పక్కనే నూజివీడు వైపు కృష్ణా జలాల పైపులైన్ లీకై నీరంతా వృథాగా పోతోంది. ఈ నీరు పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల గేటు ముందుగా పారుతుండటంతో రాకపోకలకు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు వేగంగా వెళ్తున్న సందర్భాల్లో నీరు చింది పాదచారులపై, పాఠశాల ప్రహరీ పక్కనే ఉన్న విద్యుత్తు నియంత్రిక మీద పడుతూ మంటలు రేగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా వారు స్పందించాలని కోరుతున్నారు. **-జి.కొండూరు, న్యూస్‌టుడే**

వైభవంగా వైష్ణవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు

గోసవీడు వేణుగోపాలస్వామి గుడిలో దేవతామూర్తులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గంపలగూడెం మండలం గోసవీడు శ్రీరుక్మిణి, సత్యభామా సమేత సంతాన మదన వేణుగోపాల స్వామి గుడిలో శుక్రవారం మూలవిరాట్లకు చామంతి పుష్పాలతో సహస్ర నామావళి నిర్వహించారు. గంపలగూడెం శ్రీరామభజన మందిరంలో బాల, బాలికలకు గోదా రంగనాయకుల వేషాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తిరువూరు వేంకటాచలస్వామి, నెమలి వేణుగోపాలస్వామి, ఊటుకూరు కోదండ రామాలయం గంపలగూడెం సీతారామచంద్ర స్వామి గుడిలో ఆండాళ్, రంగానాయకుల పూజలు చేసి, గోదాదేవి తిరుప్పావై పాశురాలను అర్చకులు, భక్తులు పఠించారు.

తిరువూరు వేంకటాచలస్వామి గుడిలో పుష్పాలతో మూలవిరాట్ల అలంకరణ

గంపలగూడెం : మేడూరులో జెండా ఆవిష్కరణ

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

తిరువూరు, గంపలగూడెం : సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవాన్ని తిరువూరు పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా, మండల నాయకులు టి.కృష్ణయ్య, ఎం.ఉదయ్, ఎస్‌కే సుభానీ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వందేళ్లుగా రైతులు, కార్మికులు, పేదల సమస్యల పరిష్కారానికి సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమాలను వక్తలు వివరించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గంపలగూడెం మండలంలోని ఊటుకూరు, తోటమూల, మేడూరులో జెండాలు ఆవిష్కరించారు.

కృష్ణాలయంలో అష్టోత్తర శత దీపాలంకరణ సేవ

నెమలి (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని నెమలి వేణుగోపాలస్వామి గుడిలో శుక్రవారం రాత్రి అష్టోత్తర శత దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించారు. అర్చకుడు గోపాలాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు. రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తులకు అద్దాల మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

ఏడు పదుల వయసులో.. నాటి జ్ఞాపకాల్లో..

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే : ఐదున్నర దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఏడు పదుల వయసులో తిరువూరు పట్టణంలో శుక్రవారం ఆత్మీయ సమావేశంలో కలిశారు. తమ చిన్ననాటి సహాధ్యాయులను కలుసుకుని ఆనంద పరవశులయ్యారు. 55 ఏళ్ల నాడు బడిలో, తరగతి గదిలో తమ మధుర స్మృతులను నెమరువేసుకుని సంబరపడ్డారు. తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1969-72 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు పట్టణంలోని రాజుపేటలో ఉన్న బాల్యమిత్రుడు గుడ్ల నాగేశ్వరరావు గృహంలో కలిశారు. ఉన్నత స్థానాలు ఎదిగిన వారంతా తమ సహాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయుడు కంచి అంజయ్యను సత్కరించారు. విశ్రాంత జిల్లా జడ్జి టి.రామ్మోహనరావు, ఎస్.సాంబశివరావు, ఎన్.కృష్ణమోహనరావు, జి.ఉమా మహేశ్వరరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

సమావేశమైన పూర్వ విద్యార్థులు

రహదారి ప్రమాదంలో యువకుడి దుర్మరణం

కార్తీక్ (పాత చిత్రం)

తిరువూరు టౌన్ న్యూస్‌టుడే : తిరువూరు పట్టణంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మణం చెందాడు. ఎస్సై శాతకర్ణి వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన జల్ది కార్తీక్ (30), స్నేహితుడు దేవరపల్లి సాయికిరణ్ ద్విచక్ర వాహనంపై తెలంగాణ నుంచి తిరువూరు వైపు వస్తున్నారు. పశువుల సంతకు సమీపంలోని జాతీయ రహదారి కూడలి వద్ద వాహనం అదుపు తప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టారు. ప్రమాదంలో కార్తీక్ అక్కడిక్కడే మృతి చెందాడు. సాయికిరణ్‌కు తీవ్రగాయాలు కాగా మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి లారీడ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. కార్తీక్ పట్టణంలోని ఓ సెల్‌ఫోన్ల దుకాణంలో పని చేసేవాడు. ఇతను జనసేన పార్టీ కార్యకర్త. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.. కార్తీక్ మృతదేహానికి నివాళి అర్పించారు. అతని కుటుంబానికి ధైర్యం చెప్పారు. యువకుడి మృతితో అతను నివాసం ఉండే కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి.

తోటమూలలో రంగా చిత్రపటానికి నివాళి అర్పించిన జనసేన నాయకులు

రెడ్డిగూడెంలో అభిమానులు

మైలవరంలో తెదేపా ఆధ్వర్యంలో..

పేదల పక్షపాతి వంగవీటి మోహన రంగా

న్యూస్‌టుడే, బృందం : పేదల సంక్షేమానికి వంగవీటి మోహన రంగా పోరాటాలు సాగించి అమరుడిగా నిలిచారని నేతలు కొనియాడారు. దివంగత శాసనసభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు వంగవీటి మోహన రంగా వర్ధంతి జిల్లాలో పలు చోట్ల శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

కొండపల్లి : రంగా విగ్రహం వద్ద జనసేన నాయకులు

ప్రకటన

నా క్లయింటు అయిన యన్.టి.ఆర్. జిల్లా, తిరువూరు మండలం, తిరువూరు కాపురస్తుడు సైయ్యద్ మస్తాన్ గారి కుమారుడు సైయ్యద్ కరీంకు పాత తిరువూరు రెవిన్యూ గ్రామంలో ఆర్.యస్.నెం. 205/2ఏ1 మరియు 205/2బి2 దాఖలా 300 చ.గ.లు నివేశన స్థలము కలదు. సదరు స్థలమును గంపలగూడెం కాపురస్తుడు తాటికొండ నాగాచారి కుమారుడు నరసింహాచారి గారి నుండి ది. 31-7-2024వ తేదీన క్రయం పొందియుండగా, తిరువూరు స.రి.ఆ.లో డాక్యుమెంటు నెం. 8956/2024గా రిజిష్టరు కాబడినది. అందుకు సంబంధించిన లింకు డాక్యుమెంటు తిరువూరు స.రి.ఆ.లో 1691/2008గా ది.23-6-2008వ తేదీన రిజిష్టరు కాబడినది. సదరు డాక్యుమెంటు తాటికొండ నరసింహాచారి గారి పేరున నూజివీడు కాపురస్తుడు బలుమూరి సీతారామస్వామి, వగైరాలచే వ్రాయబడియున్నది.
ఇట్లుండగా ది. 22-12-2025వ తేదీన తిరువూరులో బ్యాంకు పని నిమిత్తం వెళ్ళుచుండగా సదరు డాక్యుమెంటు నెం. 1691/2008 ఎచటనో జారిపోయినది. ఎంత వెదకిననూ జాడ కానరాలేదు. ఎవరికైననూ లభించిన యెడల ఈ క్రింది చిరునామాదారుకు తెలియజేయగలరు.
ఇట్లు: కె.వి.ఆర్.యన్. ముత్యప్రసాద్
అడ్వకేట్ & నోటరీ
తిరువూరు, యన్.టి.ఆర్.జిల్లా
Cell: 98855 74113

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం.. ✦ పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న మొక్కలు, చెట్లను కత్తిరించిన చెత్త వ్యర్థాలను రోడ్లపై అలాగే వదిలేశారని స్థానికుడు నాగేంద్రరావు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పురపాలక సంఘ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ సిబ్బందిని పంపి చెత్తా చెదారం శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

✦ కుంటముక్కల పంచాయతీ కార్యాలయం సమీపంలో బోరు చెడిపోగా 23న 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన సమస్య ప్రచురితమైంది. పంచాయతీ కార్యదర్శి మురళీ స్పందించి.. సిబ్బందితో బోరు మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు**

275 మందికి వైద్యసేవలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రెడ్డిగూడెం అమర్‌భవన్‌లో వైకాపా మండల కన్వీనర్ కె.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ ఆర్థోపెడిక్ ఎంజే నాయుడు ఆసుపత్రి వారు వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. 275 మందికి వైద్యసేవలు అందించి.. మందులు పంపిణీ చేశారు. డాక్టర్ జాఫర్, డైరెక్టర్ సందీప్ సేవలు అందించారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు సీహెచ్ రాబర్ట్, సీపీఎం సీనియర్ నాయకుడు ఎం.మాధవరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

మన్మోహన్ సేవలు ఎనలేనివి



చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

తిరువూరు టౌన్ న్యూస్‌టుడే: మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పల్లెపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఆయన దేశానికి దశ, దిశ నిర్దేశించారని, రిజర్వ్‌బ్యాంకు గవర్నర్, దేశ ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు జీవన్‌బాబు, కృష్ణ, మోహన్, నాగేశ్వరరావు, జగన్నాథం, రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కచ్చితత్వానికి రోవర్లతో భూముల రీ సర్వే

ర్యాలీలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు

విస్సన్నపేట: భూకొలతల్లో తప్పిదాలకు ఆస్కారం లేకుండా కచ్చితత్వం కోసం రోవర్ల ద్వారా భూముల రీ సర్వే చేపట్టనున్నట్లు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్, తిరువూరు ఆర్‌వీ సారంగపాణి అన్నారు. మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్ కె.విజయ్ భాస్కర్ అధ్యక్షతన విస్సన్నపేటలో రీ సర్వే గ్రామసభ శుక్రవారం సచివాలయం-2 వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో విస్సన్నపేట, నరసాపురం, కలగర గ్రామాల రెవెన్యూ పరిధిలో ఉన్న వ్యవసాయ భూములకు సంబంధించి రీ సర్వే ప్రక్రియ జనవరి 2 నుంచి నిర్వహిస్తారని తెలిపారు. గ్రామసభలో రీసర్వేపై డి.ఐ.ఒ.ఎస్ సారంగపాణి, ఆర్ఐ సుజాత రైతులకు అవగాహన కల్పించారు. తొలుత భూముల రీ సర్వే గురించి అధికారులు, రైతులతో కలిసి గ్రామంలో ప్రచార ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శంకర్‌రావు, ఈవో కేశవ హరికృష్ణ కుమార్, వీఆర్‌వోలు, వీఎస్‌లు, గ్రామపెద్దలు నెక్కలపు శ్రీనివాసరావు (డాబా శ్రీను), ఆకుల రాధాకృష్ణ, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గంగిశెట్టి మధుబాబు, మురుగుల ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఊటుకూరు, ఆర్లపాడు (గంపలగూడెం): మండలంలోని ఊటుకూరు, ఆర్లపాడులో జనవరి 2 నుంచి భూముల రీసర్వే ప్రక్రియ ప్రారంభిస్తామని తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు. 2026లో దశ-1లో రీసర్వే ఆరు నెలలు నిర్వహిస్తారని చెప్పారు. రెండు గ్రామాల్లో శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో భూములు రీసర్వే ప్రక్రియపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్ణయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ

చింతలనర్వ (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని చింతలనర్వ గ్రామ ప్రముఖుడు యనమద్ది పూర్ణయ్య మృతి చెందగా ఆయన మృతదేహానికి శుక్రవారం విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), తిరువూరు ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు వేర్వేరుగా నివాళి అర్పించారు.

ఉద్దమ్‌సింగ్‌కు నివాళి

పెనుగొలను (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని పెనుగొలనులో శుక్రవారం దేశభక్తుడు, విప్లవ యోధుడు ఉద్దమ్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రామస్థులు, వివిధ సంఘాల నాయకులు నివాళి అర్పించారు. జలియన్ వాలాబాగ్ ఉదంతానికి ప్రతీకారంగా 20 ఏళ్ల తర్వాత లండన్ వెళ్లి అందుకు బాధ్యుడైన మైఖేల్ డయ్యర్ హత మార్చిన దేశభక్తుడు ఉద్దమ్ అని వక్తలు అన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

కోమటి భాస్కరరావు సేవలు చిరస్మరణీయం

జి.కొండూరు : మైలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ఏపీ మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ కోమటి భాస్కరరావు సేవలు చిరస్మరణీయమని ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అప్పసాని సందీప్ అన్నారు. కోమటి భాస్కరరావు 31వ వర్ధంతి సందర్భంగా ఆత్కూరు గ్రామంలో శుక్రవారం ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రామంలో పేదలకు పండ్లు పంచారు. నాయకులు కఠారి ఉమా మహేశ్వరరావు, రామినేని వెంకటేశ్వరరావు, దొడ్డా విష్ణు, వేముల కొండ సాంబశివరావు పాల్గొన్నారు.

మైలవరం : మైలవరం మాజీ శాసనసభ్యుడు కోమటి భాస్కరరావు వర్ధంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కఠారు ఉమా మహేశ్వరరావు, ఏపీఎంఎస్ఐడీసీ మాజీ డైరెక్టర్ అప్పసాని సందీప్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నవ్యశ్రీ, చీమలపాడు బాబా, వివిధ పార్టీలకు చెందిన బ్రహ్మయ్య, ఎన్‌డీపీ, సాంబిరెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కొండపల్లి : మాజీ శాసనసభ్యుడు కోమటి భాస్కరరావు నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఏపీ ఎంఎస్ ఐడీసీ మాజీ డైరెక్టర్ అప్పసాని సందీప్ అన్నారు. భాస్కరరావు వర్ధంతి కార్యక్రమాన్ని కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. విగ్రహానికి భాస్కరరావు కుటుంబ సభ్యులు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ఆత్కూరులో విగ్రహానికి నివాళి అర్పించిన సందీప్, ఉమామహేశ్వరరావు తదితరులు

మైలవరంలో భాస్కరరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520 008.

స్వాధీనత ప్రకటన
APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **ది.08-09-2025వ** తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.37,55,303.00 (అక్షరాల ముప్పైఏడులక్షల యాభైఐదువేల మూడువందల మూడు రూపాయిలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు: **1. శ్రీ వన్కుదోతు రాజేష్ నాయక్, తండ్రి: శ్రీ వన్కుదోతు నాగేశ్వరరావు, 2. శ్రీమతి వన్కుదోతు తులసీ బాయి, భర్త: శ్రీ వన్కుదోతు రాజేష్ నాయక్,** డోర్ నెం: 8-25, ఫ్లాట్ నెం.405, అమృత రెసిడెన్సీ, రజక వీధి, గొల్లపూడి, విజయవాడ-521 225, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు సమీప డోర్ నెం.22-17/3, ఫ్లాట్ నెం.01 (సి1), స్టిల్ట్ ఫ్లోర్, సాయి నివాస్ అపార్ట్‌మెంట్, సాయిపురం కాలని, క్యాపిటల్ హైట్స్ దగ్గర, గొల్లపూడి-521 225, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. **అకౌంట్ నెం. 39533148749-హోమ్ లోన్, 39533120278-సురక్ష లోన్ వీరిని కోరుతూ ది:09-09-2025** న డిమాండ్ నోటీసును మరియు **ది:30-09-2025** న పత్రికా ప్రకటన ప్రచురించబడి రిజిష్టర్ పోస్టు ద్వారా మీకు పంపడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:22-12-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ **ది.08-09-2025వ** తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.37,55,303.00 (అక్షరాల ముప్పైఏడులక్షల యాభైఐదువేల మూడువందల మూడు రూపాయిలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత / హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్-ఏ: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధి, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ పరిధి, గొల్లపూడి గ్రామం, సమీప డోర్ నెం.22-17/3, గొల్లపూడి గ్రామ రీ సర్వే నెం.195/ఏ3 మరియు 196/1బి2 లోని ప్లాట్ నెం.129 లోని 200.22 చ।।గ।।ల విస్తీర్ణం, రీ సర్వే నెం.195/బి లోని ప్లాట్ నెం.128 లోని విస్తీర్ణం 200.22 చ।।గ।।లు, మొత్తం విస్తీర్ణం 400.44 చ।।గ।।లునకు హద్దులు: తూర్పు: 33 అడుగుల రోడ్డు-68.0 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.127-53.0 అడుగులు, పడమర: ప్లాట్ నెం.123 మరియు 122-68.0 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం.130-53.0 అడుగులు. ఈ నాలుగు హద్దుల మధ్య గల విస్తీర్ణం 400.44 చ।।గ।।లు లేక 334.81 చ।।మీ।।లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 23.0 చ।।గ।।లు.

షెడ్యూల్-బి: ఎ షెడ్యూల్ లోని సాయి నివాస్, స్టిల్ట్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం.01 నకు హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: స్టిల్ట్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం.2. ఈ హద్దుల మధ్యగల స్టిల్ట్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.01, ప్లింత్ ఏరియా 740 చ।।అడుగులు, కామన్ ఏరియా, బాల్కాని 130 చ।।అడుగులు, 2 వీలర్ పార్కింగ్ ఏరియా 30 చ।।అడుగులు **శ్రీ వన్కుదోతు రాజేష్ నాయక్,** తండ్రి: శ్రీ వి. నాగేశ్వరరావు గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్ డాక్యుమెంట్ నెం.2454/2020, తేది:30-07-2020, ఇబ్రహీంపట్నం జెయస్ఆర్ఓ.

తేది : 22-12-2025
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

విజయవాడ తూర్పు

తాగునీటి సరఫరా నిలుపుదల

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని కెనాల్ రోడ్డు, వినాయకుడి గుడి వద్ద మెయిన్ లైన్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాలకు తాగునీటిని ఈ నెల 27వ తేదీ రాత్రి నుంచి 29వ తేదీ ఉదయం వరకు నిలుపుదల చేస్తున్నట్లు కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులు, సిబ్బందికి సహకరించాలని, ముందుగానే నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. 29వ తేదీ సాయంత్రం నుంచి తిరిగి ఆయా ప్రాంతాలకు తాగునీటిని అందిస్తామని ఆయన వెల్లడించారు.

★ గాంధీనగర్, హనుమాన్‌పేట, సత్యనారాయణపురం, దుర్గాపురం, గులాబీతోట, మధురానగర్, శ్రీనగర్‌కాలనీ, భానునగర్, టీచర్స్ కాలనీ, ముత్యాలంపాడు, గవర్నరుపేట, అరండల్‌పేట, సూర్యారావుపేట, కస్తూరిబాయిపేట, గిరిపురం, దుర్గాఅగ్రహారం, సీతారాంపురం, బాడవపేట, ఉడ్‌పేట, లబ్బీపేట, మల్లికార్జునపేట, కేదారేశ్వరపేట, పూర్ణానందంపేట, పెజ్జోనిపేట, లోటస్ ల్యాండ్ మార్కు, రామలింగేశ్వరపేట, అయోధ్యనగర్, శాంతినగర్, ఉప్పరవాగు తదితర ప్రాంతాలకు తాగునీటిని నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

ఉద్యమాల ఫలితమే సంక్షేమ పథకాల అమలు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాల ఫలితంగానే పేద వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. సీపీఐ వందో ఆవిర్భావ దినోత్సవాన్ని అప్పరబోతు రాము అధ్యక్షతన శుక్రవారం మొగల్రాజపురంలోని బోయపాటి మాధవరావు గ్రంథాలయం వద్ద నిర్వహించారు. పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి కొండ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారిని అక్కున చేర్చుకుని రక్షణ కల్పించడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించామని గుర్తు చేశారు. బందులదొడ్డి ప్రాంతానికి ఐక్యత నగర్ అని పేరు మార్చాలని, ఆ దిశగా కమ్యూనిస్టు పార్టీ చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ లక్ష్మి, ఏడో డివిజన్ కార్యదర్శి పూసర్ల లక్ష్మణరావు, ఆర్.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లను అధిగమిస్తేనే రాణింపు

మాట్లాడుతున్న సీఈవో పవిత్రకుమార్

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఎవరైనా జీవితంలో రాణించాలంటే తమను తాము నిరూపించుకోవడంతో పాటు సవాళ్లను ఎదుర్కొని అధిగమించాలని ముంబయికి చెందిన జేఎస్ డబ్ల్యూ ఫౌండేషన్ సీఈఓ పవిత్రకుమార్ అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పీజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవిత్రకుమార్ మాట్లాడుతూ తాను సిద్ధార్థ పూర్వ విద్యార్థినేనని తెలిపారు. అవకాశాలైనా, ఫలితాలైనా ప్రతిభతోనే వస్తాయని వివరించారు. శ్రమపడే తత్వం ఉంటేనే విజయాలు సాధిస్తారని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేకా రమేష్, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, ఎండీ ఎస్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పోటీల్లో రాణింపు

శరణ్యను అభినందిస్తున్న ప్రిన్సిపల్ పద్మజ

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీ (ఆంగ్ల విభాగం)లో సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని వి.శరణ్య బహుమతులు సాధించిందని ప్రిన్సిపల్ ఎస్.పద్మజ తెలిపారు. నగరంలో నిర్వహించిన జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవడంతో పాటు నగదు బహుమతులు సాధించిందని తెలియజేశారు. శరణ్యను శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపల్ అభినందించారు.

సైక్ సిద్ధార్థ చిత్ర యూనిట్ సందడి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీపురంలో సైక్ సిద్ధార్థ చిత్ర యూనిట్ సభ్యులు శుక్రవారం సందడి చేశారు. బాక్స్ 22 క్రికెట్ ప్రాంగణంలో సభ్యులు కొద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా కథానాయకుడు నందు మాట్లాడుతూ.. ప్రేమ, బ్రేకప్ నేపథ్యంలో ఈ కథను రూపొందించినట్లు చెప్పారు. సామాన్య కుటుంబాల మధ్య ఉండే అబ్బాయి ఏవిధంగా జీవిస్తాడో ప్రదర్శించే అవకాశం లభించిందన్నారు. చిత్ర దర్శకుడు వరుణ్ రెడ్డి, కథానాయిక యామిని భాస్కర్ పాల్గొన్నారు.

దాచేస్తున్నారు.. దోచేస్తున్నారు!

పటమట, న్యూస్‌టుడే

● ఈ నెల 15న పటమటకు చెందిన రవితేజ కూరగాయల కొనుగోలుకు పటమట రైతు బజార్‌కు వెళ్లారు. డజను నిమ్మకాయలు ఇవ్వమని అడిగారు. నిమ్మకాయల సంచి చేతిలో పెట్టి రూ.30 ఇవ్వమన్నారు. పెద్ద నిమ్మకాయలకు బోర్డు ధర రూ.20.. చిన్నవాటికి రూ.17 ఉండటాన్ని గమనించి ఆయన ప్రశ్నించారు. మేము ఇచ్చింది పెద్ద కాయలు.. సంచిలో 15 కాయలు ఉన్నాయి. అందుకే రూ.30 అని బదులిచ్చాడు. 15 కాయలు నాకెందుకు? 12 కాయలు చాలు.. ఇచ్చింది చిన్న కాయలేగా.. పెద్దవి వేరుగా ఉన్నాయని ప్రశ్నించగా.. తీసుకుంటే తీసుకో? లేకపోతే లేదంటూ ఘర్షణకు దిగాడు.

● ఈ నెల 10న అయ్యప్పనగర్‌కు చెందిన బాలాజీ ఏపీఐఐసీ కాలనీ రైతు బజార్‌కు వెళ్లారు. తోటకూర కొనడానికి ఓ దుకాణానికి వెళ్లారు. బోర్డు ధర ప్రకారం చిన్న కట్ట రూ.3, పెద్ద కట్ట రూ.7 ఉండగా.. కట్ట రూ.10 చొప్పున తీసుకున్నారు. ప్రశ్నిస్తే... పెద్ద కట్ట అంటూ సమాధానం ఇచ్చారు. పెద్ద కట్ట బోర్డు ధర కూడా రూ.7 ఉందని అడిగితే.. తమ వద్ద తోట కూర లేదని చెప్పాడు.

జేబులకు చిల్లు పెడుతూ..

కూరగాయలు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

రైతు బజార్లపై అధికారుల పర్యవేక్షణ లోపించింది. కూరగాయల కొనుగోలుకు రైతు బజార్లకు వెళ్తున్న వినియోగదారుల జేబులకు చిల్లు పడుతోంది. చిన్న, పెద్ద రకాలకు వేర్వేరు ధరలు ఉండడాన్ని ఆధారంగా చేసుకొని దుకాణదారులు దోచేస్తున్నారు. సరకు గ్రేడింగ్ చేసి దాచేస్తున్నారు. బయట దుకాణాలకు విక్రయిస్తున్నారు. ఫలితంగా ప్రజలు దోపిడీకి గురవుతున్నారు.

రైతు బజారులో ఎస్టేట్ అధికారితో పాటు మరో నలుగురు విధులు నిర్వహిస్తుంటారు. వారు దుకాణాల్లో చిన్న, పెద్దవి.. ఉన్నాయో లేదో పరిశీలించాలి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో దుకాణదారులు ఇష్టానుసారం అమ్మకాలు సాగిస్తున్నారు.

రైతుబజార్లపై పర్యవేక్షణ కరవు

రౌండ్ ఫిగర్ పేరుతో..

ముఖ్యంగా రౌండ్ ఫిగర్ పేరుతో వినియోగదారుల వద్ద అధికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు కిలో ధర రూ.24 ఉంటే.. రౌండ్ ఫిగర్ అంటూ రూ.30వి తీసుకోమని చెబుతున్నారు. కాటాలు సైతం సరిగ్గా లేవనే ఆరోపణ ఉంది. చిల్లర దగ్గర గొడవలు పడుతున్నారు. కొందరు డిజిటల్ పేమెంట్లను అనుమతించడం లేదు. ప్రశ్నిస్తే.. అందరూ ఏకమై గొడవకు దిగుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

విజయవాడ నగరపాలక సంస్థ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్)ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ కట్టడాలు, అనుమతి లేని భవనాలు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు 2026 మార్చి 11 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బీపీఎస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో లైసెన్సు కలిగిన టెక్నికల్ పర్సన్లు (ఎల్‌టీపీ) ద్వారా మాత్రమే సకాలంలో దరఖాస్తు చేసుకుని తమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. గడువులోపు దరఖాస్తు చేసుకోని వారి నిర్మాణాలతో పాటు, చట్ట విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు వెంటనే స్పందించి తమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునేందుకు ముందుకు రావాలని కమిషనర్ సూచించారు.

మాచవరం సీఐ బాధ్యతల స్వీకరణ

వెంకటరమణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్ఐ దుర్గామహేష్ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: మాచవరం సీఐగా వెంకట రమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐలు దుర్గామహేష్, శ్రీనివాస్, శంకర్, స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అభినందనలు తెలియజేశారు.

28న కేబీఎన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో ఈనెల 28న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డి.పి.రామకృష్ణ తెలిపారు. కళాశాల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1965లో కళాశాల ప్రారంభించారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు వేలాది మంది విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడ్డారని వివరించారు. వారంతా ఈ సమ్మేళనానికి హాజరు అవుతున్నారని తెలిపారు. కళాశాల మరింత అభివృద్ధికి పునరంకితం కావాలనే లక్ష్యంతో కేబీఎన్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (కోసా) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోసా కార్యదర్శి జె.ఎన్.శ్రీనివాస్, కోశాధికారి ఎస్.శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి డి. హేమచంద్రరావు, కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలంక నల్లగేటు సెంటర్‌లో..

వంగవీటి చిత్రపటం వద్ద నివాళులర్పించిన జనసేన నాయకుడు అమ్మిశెట్టి వాసు తదితరులు

పేదల హృదయాల్లో రంగా స్థానం సుస్థిరం

కృష్ణలంక, విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: పేదల హృదయాల్లో రంగా స్థానం సుస్థిరమని వక్తలు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే దివంగత వంగవీటి రంగా వర్ధంతిని తూర్పు నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. పేదల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు.

రాణిగారితోట: అన్నదాన కార్యక్రమంలో ఉదయభాను, క్రాంతికుమార్ తదితరులు

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తూ...

పటమట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు తెలుసుకొని సత్వరమైన తగిన పరిష్కారం చూపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ అన్నారు. శుక్రవారం అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆదేశాల మేరకు కార్పొరేటర్ ప్రసాద్ ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నాయకులు కరీమ్, పడాల గంగాధర్, రాజనాల పవన్, పటాన్ హయత్ ఖాన్, దాసరి గాబ్రియేల్, మాదాల చిన్నతల్లి, కర్ణ రమేష్, రాధారపు ఎల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల అడ్డా.. స్థానికుల అవస్థ

కృష్ణలంక నెహ్రూనగర్ డొంకరోడ్డు చివర మెట్ల మార్గం వద్ద రాత్రిళ్లు ఆకతాయిలు చేరి మద్యం తాగుతున్నారు. గొడవలు పడుతున్నారు. స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఆ ప్రదేశంలో పోలీసుల నిఘా పెట్టాలని, వారి ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు. - కృష్ణలంక, న్యూస్‌టుడే

దెబ్బతిన్న అంతర్గత రహదారి

ఏడో డివిజన్ ధనకొండ ఆలయానికి వెళ్లే మార్గంలో అంతర్గత రహదారి కొంత మేర దెబ్బతింది. వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచిపోతోందని స్థానికులు చెబుతున్నారు. మట్టి వల్ల రాకపోకలకు అసౌకర్యంగా ఉంటోందని వాపోతున్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. **- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే**

పార్కులో వ్యర్థాలతో ఇబ్బందులు

నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ పార్కులో అపరిశుభ్రత తాండవిస్తోంది. చుట్టుపక్కల నివాసితులు చెత్త పడేస్తున్నారు. పార్కును ఆహ్లాదంగా మార్చాలని కాలనీ కమిటీ ఎప్పటి నుంచో కోరుతున్నా ఆచరణలోకి రావడం లేదు. రాత్రి ఆకతాయిలతో ఇబ్బందిగా ఉందని మహిళలు చెబుతున్నారు. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

ఇసుక తొలగించండి.. ప్రమాదాలు నివారించండి

ఆటో నగర్‌లోని వందడుగుల రోడ్డు, పంట కాలువ రహదారిపై డివైడర్‌కు ఇరువైపులా ఇసుక గుట్టలుగా పేరుకుపోయింది. ద్విచక్ర వాహనదారులు రాత్రి పూట డివైడర్ పక్కనే వాహనం నడిపి జారి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇసుక తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. **- పటమట, న్యూస్‌టుడే**

అయ్యప్ప మండల పూజ ముగింపు నేడు

విజయవాడ వన్‌టౌన్: పాతశివాలయంలోని అయ్యప్ప స్వామి ఉపాలయంలో మండల పూజ ముగింపు కార్యక్రమం నేడు నిర్వహిస్తున్నామని శుక్రవారం ఆలయ ఈవో నటరాజన్ షణ్ముగం, అయ్యప్ప ఉపాలయం అర్చకుడు కె.మురళీధరన్ నంబూద్రి తెలిపారు.

FORM NO.5
PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED
(Section 84 of the Bharatiya Nagarik Suraksha Sanhita, 2023)

WHEREAS complaint has been made before me that **Sri N. Gangadhar Rao**; Proprietor of M/s. Dharani Agencies; at D. No. 40-26-42/3; Plot No. TF-2; J.K. Enclave, Jyothi Mahal Back Side, P.O. & P.S. Vijayawada; Pin- 520001, Andhra Pradesh: **Also at:** Plot No.21, 2nd Lane, 54, Nelson Mandela Park Road, LIC Colony, Ramesh Hospital Road, P.S. Machavaram, Vijayawada-520008, A. P.; **and Also at:** C-39, Dwaraka Krishna Villas, Raintree Park, Opp. Nagarjuna University Main Gate, Nagarjuna Nagar, Naza, Guntur- 522510, A.P.; has committed (or is suspected to have committed) the offence U/s. 420, 406 of the I.P.C. and it has been resumed to a warrant of arrest thereupon issued that the said **Sri N. Gangadhar Rao** cannot be found and whereas it has been shown to my satisfaction that the said **Sri N. Gangadhar Rao** has absconded (or is concealing himself to avoid the service of the said warranty);

Proclamation is hereby made that the said **Sri N. Gangadhar Rao**, residing at C-39, Dwaraka Krishna Villas, Raintree Park, Opp. Nagarjuna University Main Gate, Nagarjuna Nagar, Naza, Guntur- 522510. Andhra Pradesh; is required to appear before this Court (or before me) to answer the said complaint on the 3rd day of November 2025.

Dated: this 28th day of July 2025.
Time Extended - 15.03.2026

JUDICIAL MAGISTRATE
18th Court, Kolkata

పనులు జాప్యం.. స్థానికుల ఇక్కట్లు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే

పైపులకు మరమ్మతులు తర్వాత రహదారిని ఇలా వదిలేశారు

కాలనీల్లో విధులు నిర్వహించే సిబ్బంది అలసత్వం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 19వ డివిజన్‌లోని రెహ్మత్ కాలనీలో యాభైకి పైగా కుటుంబాలు నివాసం ఉంటాయి. తాగునీటి సరఫరా పైపు లీకైంది. ఆ నీరంతా పక్కనే ఉన్న భూగర్భ డ్రెయినేజీలోకి వెళ్తున్నాయి. కుళాయిలకు నీటిని సరఫరా చేసినప్పుడు నీరు మరింత ఎక్కువగా వెళ్లడం వల్ల మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానికులు చెబుతున్నారు. దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. తాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే కాలనీలో ప్రధాన రహదారిపై పైపులైన్ లీకేజీ కావడంతో మరమ్మతులు చేశారు. తవ్విన చోట పూడ్చకుండా వదిలేశారు. రాత్రి సమయంలో గొయ్యిని గమనించక ద్విచక్రవాహనదారులు పడిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. సమస్యలు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పట్టించుకోవడం లేదు

లీకేజీ కావడం వల్ల పైపు నుంచి వృథాగా తాగునీరు పక్కనే ఉన్న మ్యాన్‌హోల్‌లోకి పోతోంది. ఆ నీరు రహదారిపై పొంగిపొర్లుతోంది. ఉదయం, సాయంత్రం తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. తాగునీటిలోకి మురుగు వెళ్లే ప్రమాదం ఉంది. సిబ్బందికి తెలియజేసినా పట్టించుకోవడం లేదు. సమస్యను అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి. **- కమలమ్మ, స్థానికురాలు**

కమనీయం.. సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

క్రతువు నిర్వహిస్తున్న రుత్వికులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై షష్ఠిని పురస్కరించుకొని సుబ్రహ్మణ్యస్వామి కల్యాణాన్ని శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల ఉత్సవమూర్తులను రాజగోపురం ప్రాంగణంలోని కళావేదిక వద్ద వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా మంగళస్నానాలు చేయించారు. ఉత్సవమూర్తులను కల్యాణమూర్తులుగా అలంకరించారు. దేవస్థానం ఈవో శీనానాయక్‌తో గణపతి పూజ చేయించిన అనంతరం కల్యాణ క్రతువును వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉభయదాతలకు దేవస్థానం సిబ్బంది అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

జగన్మాత దర్శనం.. భక్తజన సంబరం

క్యూలైన్‌లో భక్తులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనానికి భక్తులు శుక్రవారం తరలి రావడంతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు క్యూలైన్లో వేకువ జాము నుంచే బారులు తీరారు. ఆర్జిత సేవలు చేయించుకునేందుకు ఉభయదాతలు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్ల మార్గాలు భక్తుల వాహనాలతో నిండిపోయాయి. ఇంద్రకీలాద్రిపై పార్కింగ్ స్థలం లేకపోవడంతో కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి వరకు వాహనాలను నిలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం అధికారులు ప్రొటోకాల్ దర్శనాలను మధ్యాహ్నం నియంత్రించారు. దేవస్థానం ఈవో శీనానాయక్ భక్తులు ఇబ్బంది పడకుండా తాగునీరు, ఉచిత ప్రసాదాల పంపిణీకి చర్యలు తీసుకున్నారు.

కడప డీఎస్‌ఏ పొరుగు సేవల కబడ్డీ కోచ్ తొలగింపు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కడప జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ)లో పొరుగు సేవల ప్రాతిపదికన పని చేస్తున్న కబడ్డీ కోచ్ ఆర్.వెంకట శ్రీధర్‌ను విధుల నుంచి తొలగిస్తూ శాప్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కబడ్డీ క్రీడాకారుల ఆధార్ కార్డుల్లో జనన తేదీలను తారుమారు చేయడంలో వెంకట శ్రీధర్ పాల్గొన్నారని, ఆ చర్యల వల్ల అర్హత కలిగిన ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్యాయం జరిగిందని గుర్తించిన శాప్ ఈ అక్రమ చర్య వల్ల కోచింగ్ సమాజానికి నష్టం కలగడమే కాకుండా శాప్ ప్రతిష్ఠకు కూడా భంగం వాటిల్లిందని పేర్కొన్నారు. ఆయా కారణాల వల్ల ఆయన సేవలను రద్దు చేయడంతో పాటు శాప్ గుర్తింపు పొందిన ఏ కోచింగ్ లేదా క్రీడా సంస్థలో ఏ పదవీ నిర్వహించకుండా నిషేధం విధించినట్లు ఆమె తెలిపారు. ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.

కాటాస్టాంపింగ్ సమస్య పరిష్కరించాలని వినతి

పాయకాపురం: జిల్లాలోని రేషన్ దుకాణాల్లో ఎలక్ట్రానిక్ కాటాలను తూనికలు కొలతల శాఖ అధికారులు స్టాంపింగ్ చేసే సమయంలో అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని, ఈ అంశంపై దృష్టి పెట్టాలని జిల్లా రేషన్‌డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యాల శేషగిరిరావు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియాను కోరారు. శుక్రవారం జేసీని కలెక్టర్ కార్యాలయంలో కలిసిన వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఏటా కాటా స్టాంపింగ్ చేయాల్సి ఉందని, అందుకు ప్రభుత్వానికి రూ.400 ఫీజు చెల్లించాలని తెలిపారు. స్టాంపింగ్ చేయడానికి వచ్చే తూనికలు కొలతలశాఖ అధికారితోపాటు లైసెన్సింగ్ రిపేరర్స్ పేరుతో వచ్చే వారు కూడా కాటాలకు ఎటువంటి రిపేర్లు లేకపోయినా ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను అడ్డం పెట్టుకుని రూ.600 వసూలు చేస్తున్నారని తెలిపారు.

దారి లేక.. దాట లేక

వీఎంసీ కార్యాలయం సమీపంలో ఇటీవల ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి

కృష్ణలంక, న్యూస్‌టుడే

కృష్ణలంక ప్రాంత ప్రజలు జాతీయ రహదారి దాటడానికి ఎదురవుతున్న ఇబ్బందులు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదు. రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలంటూ ఉన్న మార్గాలన్నింటినీ మూసేస్తే ఎలా? వెళ్లిరావాలని ప్రశ్నిస్తున్నారు.

● రాణిగారితోట పరిధిలోని కొన్ని డివిజన్లు జాతీయ రహదారికి అనుసంధానించి ఉంటాయి. రోడ్డు దాటేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న కారణంగా 2016లో పోలీసులు నేతాజీ వంతెన సమీపంలో బారికేడ్లను అడ్డంగా పెట్టి రాకపోకలు నిషేధించారు. దాంతో 16, 17, 18 డివిజన్ల ప్రజలు రాకపోకలకు అవరోధం తలెత్తింది. ప్రజల ఇబ్బందులను గమనించిన నాయకులు నిరసనకు దిగడంతో అప్పటి తెదేపా ప్రభుత్వం అక్కడ ఆధునిక సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేయడంతో పాదచారులకు, ద్విచక్ర వాహన చోదకులకు కొంత ప్రయోజనం చేకూరింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ప్రమాదాలంటూ సిగ్నళ్ల మార్గాన్ని పూర్తిగా మూసేసింది. ఆ నిర్ణయం ప్రజల పాలిట శాపంలా మారింది.

తాత్కాలిక ఏర్పాటు చేస్తే..

ఇటీవల భవానీ దీక్షల సందర్భంగా వీఎంసీ కార్యాలయం వద్ద భక్తులు రోడ్డు దాటేందుకు వీలుగా తాత్కాలికంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేశారు. అదే విధంగా అమెరికన్ ఆసుపత్రి, నేతాజీ వంతెన, గీతానగర్ తదితర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తే పాదచారులు ప్రమాద రహితంగా రోడ్డు దాటే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారులు, పాలకులు స్పందించాలని కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మాతృమూర్తికి అశ్రునివాళి

జననం 19-09-1936
మరణం 18-12-2025

కీ॥శే॥ శ్రీమతి వీరపనేని సరోజిని దేవి గారు
భర్త : కీ॥శే॥ డా॥ వీరపనేని శేషగిరిరావు

మనసంతా మమతల మాధుర్యం, చెరగని చిరునవ్వుతో అందరినీ అప్యాయంగా పలకరిస్తూ,
మా అందరి అభివృద్ధికి అహర్నిశలూ శ్రమించి మా హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న
మా తల్లి గారు శ్రీమతి వీరపనేని సరోజిని దేవి గారి అకాల మరణం మాకు తీరనిలోటు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము.

కుమార్తెలు		అల్లుళ్లు	మనుమరాండ్రు	మనుమలు
యెలిశెట్టి సరళ	-	నాగేశ్వరరావు	కాసరనేని ఉజ్వల - రాకేష్ Australia	కాట్రగడ్డ శ్రీరామ్ USA
గొల్లపూడి అనురాధ	-	రాంబాబు	డా॥ యెలిశెట్టి వంశీప్రియ	కాట్రగడ్డ శంతన్ దత్తా USA
కాట్రగడ్డ అనిత	-	శ్రీనివాస్ USA	డా॥ గొల్లపూడి చరిత	మునిమనుమడు
వీరపనేని సుజాత			కాట్రగడ్డ సహజ లక్ష్మి USA	కాసరనేని యువాన్ సూర్య

పెద్దకర్మ : ది. 28-12-2025, ఆదివారం ఉదయం కోలవెన్ను లోని మా మేనమామ పరుచూరి శ్రీనివాసరావు గారి స్వగృహము నందు జరుపబడునని తెలియపరచడమైనది. సెల్ : 9985850459, 9948967267

Vaankrishna

నందిగామ

•నందిగామ • జగ్గయ్యపేట

వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి మోక్షం

శుభ్రం చేయించిన అధికారులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని శుక్రవారం శుభ్రం చేయించారు. 'నిరుపయోగం.. వ్యర్థాల నిర్వహణ కేంద్రం' శీర్షికన ఈ నెల 26న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి బూరుగ ఏడుకొండలు స్పందించారు. జేసీబీతో షెడ్డు చుట్టూ ఉన్న కంపను, షెడ్ లోపల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. తొట్టెల్లో వర్మీకంపోస్టు ఎరువుపై నీరు చల్లించారు. షెడ్ పక్కనే ఉన్న నాడెప్ తొట్టెలు నిర్మించిన ప్రదేశాన్ని శుభ్రం చేయించారు. షెడ్డు లోపలకు మందుబాబులు రాకుండా షెడ్డు చుట్టూ ఇనుప తీగతో కంచె ఏర్పాటు చేయించారు.

పెన్షన్‌దారులు జీవన ధ్రువపత్రాలు సమర్పించాలి

నందిగామ, న్యూస్‌టుడే: పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులు 2026 సంవత్సరానికి జీవన ధ్రువపత్రాలు సమర్పించాలని స్థానిక ఉపఖజానాధికారి కాకాని నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నందిగామ తమ కార్యాలయంలో ధ్రువపత్రాలు స్వీకరణకు జనవరి నుంచి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దీంతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పింఛన్ పుస్తకం, చరవాణి తమ వెంట తీసుకుని రావాలని కోరారు. మీసేవ కేంద్రాలు, పోస్టాఫీసుల్లో, ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చన్నారు. ఫిబ్రవరి 28 లోగా జీవన ధ్రువపత్రాలు ఇవ్వాలని లేకపోతే మార్చి నుంచి చెల్లించే పింఛన్ నిలిపివేస్తారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

? మండలంలోని ముళ్లపాడు గ్రామంలో సిమెంట్ రోడ్ల పక్కన డ్రెయిన్లు నిర్మించక, రోజూ తాగునీరు సరఫరా కాక తీవ్ర ఇబ్బందిపడుతున్నాం. - కోటేశ్వరావు, స్థానికుడు

✔ పెనుగంచిప్రోలు వద్ద మునేరు నుంచి నేరుగా గ్రామానికి తాగునీరు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. డ్రెయిన్లు, మంచినీటి పథకం ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉంది. - సర్పంచి గూడపాటి లావణ్య తెలిపారు. **- న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు**

నేడు ప్రజాదర్బార్

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక 16వ వార్డులోని దుర్గానగర్‌లో శనివారం ప్రజా దర్బార్ జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఉదయం 10 గంటలకు దుర్గ గుడి వద్ద జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే సౌమ్య పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

కొరత సృష్టించి.. కష్టం కలిగించి..

★ నల్లబజారులో యూరియా విక్రయాలు ★ వ్యాపారుల మాయాజాలం

నందిగామ, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, వత్సవాయి(న్యూస్‌టుడే)

వ్యాపారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారు. పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నా తమ వద్ద నిల్వలు లేవని చెబుతూ బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ మేరకు 50 కేజీల బస్తాకు రూ.133 నుంచి రూ.185లకు విక్రయిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారు. ముఖ్యంగా నందిగామ రెవెన్యూ డివిజన్‌లో ఈ పరిస్థితి ఎక్కువగా కన్పిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

పెనుగంచిప్రోలు: యూరియా కోసం వచ్చిన రైతులు

బస్తాపై రూ.130 నుంచి రూ.180 అదనపు భారం

యూరియా 50 కేజీల బస్తా ధర రూ.267 మాత్రమే. ఈ మేరకు సహకార సంఘాలు, మన గ్రోమోర్ దుకాణాల్లో విక్రయిస్తున్నారు. దీనికి విరుద్ధంగా నందిగామ, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, కంచికచర్ల, చందర్లపాడు, వత్సవాయి మండలాల్లో బస్తా రూ.400 నుంచి రూ.450 వరకు అమ్ముతున్నారు. ఈ దుకాణాలపై వ్యవసాయాధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో వ్యాపారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. యూరియా కావాలంటే ఇతర కాంప్లెక్స్ ఎరువులు తీసుకోవాల్సిందేనని అంటకడుతున్నారు. గత్యంతరం లేక కొనుగోలు చేస్తున్నామని రైతులు తెలిపారు.

☛ గంట వ్యవధిలో ఖాళీ: కొద్ది రోజుల కిందట పెనుగంచిప్రోలు సొసైటీకి యూరియా వస్తే ప్రతి రైతుకు నాలుగు బస్తాలు చొప్పున ఎమ్మార్పీ ధరలకు విక్రయించారు. కేవలం గంట వ్యవధిలోనే ఖాళీ అయ్యాయి. అదనంగా కేటాయించాలని సొసైటీ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ, సీఈవో కొండలు శర్మ వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.

రబీలో పైర్లకు వినియోగం

అధిక వర్షాలకు దెబ్బతిన్న పత్తి తొలగించి రబీలో మొక్కజొన్న, పుల్ల శనగ సాగు చేశారు. దీంతో పాటు వరి సాగు చేశారు. ఈ పైర్లకు యూరియా అవసరం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుతడులు అందిస్తూ ఎరువులు వేస్తున్నారు. వ్యాపారుల వద్ద ఎక్కువ ధరకు అమ్ముతున్నా గత్యంతరం లేక తీసుకుంటున్నామని రైతులు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సందడిగా వీర్ బాల్ దివస్

బొమ్మలకు రంగులు అద్దుతున్న చిన్నారులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం వీర్ బాల్ దివస్ వేడుకలు సందడిగా నిర్వహించారు. రాఘవాపురం ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ సత్యశ్రీ చిన్నారులకు పరుగు పందెం, కుర్చీలాట నిర్వహించారు. పుస్తకాల్లోని బొమ్మలకు రంగులు వేయించారు. మాగల్లు-3 అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు లెమన్ స్పూన్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. మాగల్లు సెక్టారు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తారాబీ, టీచర్ శ్రీనివాసమ్మట ఆటల పోటీలను పర్యవేక్షించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

'న్యాయవాదులపై పోలీసుల దౌర్జన్యం దారుణం'

నందిగామ, న్యూస్‌టుడే: న్యాయవాదులపై పోలీసుల దౌర్జన్యం దారుణమని నందిగామలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నండ్ర బాబూవిద్యాసాగర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు వద్ద నిరసన తెలిపారు. పత్తికొండ, చిప్పగిరిలో ఎస్సైలు, పోలీసులు కలిసి న్యాయవాదులపై దౌర్జన్యం చేశారని న్యాయవాదులు ఆరోపించారు. న్యాయవాదుల హక్కులకు భంగం కలిగించిన ఎస్సైలు విజయకుమార్, సతీష్‌కుమార్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, ఉపాధ్యక్షుడు విజయకుమార్, కోశాధికారి స్టాలిన్‌బాబు, న్యాయవాదులు చావలి సాంబశివరావు, కాంతారావు, కిషోర్, మస్తాం నాయకులు, దాసరి వెంకట్రావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, షేక్ సైదా, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతకు గుర్తింపు

వేమా వెంకట్రావును సన్మానిస్తున్న కాపు సంఘం నాయకులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: తెదేపా ఉన్నతికి వేమా వెంకట్రావు ఎనలేని కృషి చేశారని, ఆయన నిబద్ధతకు తగిన గుర్తింపు లభించిందని కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వేమా వెంకట్రావును కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. కాపు సంఘం నాయకుడు డా.పుల్లగూర ప్రభాకరరావు, తెదేపా, జనసేనలకు చెందిన కాపు నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో శనివారం లైన్ల మరమ్మతులు చేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటకృష్ణ తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కనకమేడలతో నెట్టెం భేటీ

రవీంద్రబాబుకు విగ్రహం అందిస్తున్న రఘురాం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్రబాబు అదనపు సొలిసిటర్ జనరల్ పదవి చేపట్టిన సందర్భంగా విజయవాడ బృందావన్ కాలనీలోని ఆయన కార్యాలయంలో కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని అందించి, శాలువాతో సత్కరించారు. ఈ పదవిలో విజయం సాధించి దేశ ప్రతిష్టను ఇనుమడింపచేయాలన్నారు.

సీఐటీయూ మహాసభల విజయవంతానికి పిలుపు

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్మికులు

నందిగామ, న్యూస్‌టుడే: అఖిల భారత సీఐటీయూ 18వ మహాసభలు విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి నాలుగో తేదీ వరకు జరుగుతాయని సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కటారు గోపాల్ తెలిపారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం మహాసభల గోడ పత్రికలను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ సంఘ కార్యదర్శి దుర్గారావు, సైదా, సలీకెటి నరేష్, మాణిక్యం, ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల అవస్థలు పట్టవా?

కంచికచర్ల బస్ స్టాప్‌లో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. ఇక్కడ నుంచి విజయవాడ వైపు వెళ్లే వారి కోసం ఏర్పాటు చేసిన స్టాప్ వద్ద కనీసం నీడ లేదు. దీంతో వర్షాలకు, చలికి, ఎండకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. నిత్యం వందలాది మంది ఇక్కడి నుంచి విజయవాడ వెళుతుంటారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి తగు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కంచికచర్ల**

రహదారి పక్కనే చెత్త

తక్కెళ్ళపాడు గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న వ్యర్థాలతో స్థానిక నివాసితులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తకుప్పల్లోని వ్యర్థాలు తినడానికి వచ్చిన కుక్కలు ప్రయాణికులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. రోడ్డుపై వాహనదారులకు అవి అడ్డంగా వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వ్యర్థాలను తొలగించాలని పంచాయతీ అధికారులకు పలుమార్లు తెలియజేసినా సమస్య పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా చెత్తకుప్పలు వేసే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే

ఘనంగా సహస్ర దీపాలంకరణ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పెద్దరామాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి శ్రీరాం కుటుంబీకుల సాయంతో సహస్ర దీపాలంకరణ సేవ ఘనంగా నిర్వహించారు. దేవస్థానంలోని ప్రాచీన కొఠాయి ఉత్సవ మండపంలో 1001 దీపాలతో ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి స్వామివారికి ఉత్సవాలు నిర్వహించారు. దేవస్థాన ఈఓ హరిదుర్గా నాగేశ్వరరావు పర్యవేక్షణలో, ఆలయ ప్రైవేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నెమలి (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని నెమలి వేణుగోపాలస్వామి గుడిలో శుక్రవారం రాత్రి అష్టోత్తర శత దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించారు. అర్చకుడు గోపాలాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు. రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తులకు అద్దాల మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

బాలికలకు కరాటే శిక్షణ

సాధన చేస్తున్న బాలికలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి బాలికలు కరాటే విద్యలో శిక్షణ పొందుతున్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రైనర్ శుక్రవారం వీరికి కరాటే నేర్పించారు. ప్రధానోపాధ్యాయిని ఎ.మాధవీలత శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. 16 వారాలు బాలికలకు ఇలా శిక్షణ ఇస్తారని చెప్పారు.

ఏనుగుగడ్డ వాగుపై నిర్లక్ష్యమేల?

కంచికచర్ల, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల నిర్లక్ష్య పాలన.. వాగుల పరీవాహక ప్రాంతాల ప్రజలకు శాపంలా మారింది. కనీస మరమ్మతులు చేయకపోవడం వల్ల ఈ ప్రాంతాలు దట్టమైన అడవులను తలపిస్తున్నాయి. కంపచెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయి నీటిపారుదలకు అడ్డంకిగా మారి గత ఏడాది భారీ వరదలకు కారణమయ్యాయని రైతులు ఆరోపిస్తున్నారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల పరిధిలో ఉన్న ఏనుగు గడ్డ వాగే అందుకు ఉదాహరణగా పేర్కొంటున్నారు. తెలంగాణ ప్రాంతంలో ప్రారంభమయ్యే ఈ వాగు వీరులపాడు మండలం గూడెం మాధవరం వద్ద రాష్ట్రంలోకి ప్రవేశించి మండలంలోని పెద్దాపురం, అల్లూరు, చెన్నారావుపాలెం, నరసింహారావు పాలెం మీదుగా కంచికచర్ల మండలం గొట్టుముక్కల, పరిటాల గ్రామాల మీదుగా పరిటాల చెరువులో కలుస్తుంది. ఈ వాగు రెండు మండలాల పరిధిలో సుమారు 20 కి.మీ విస్తరించి ఉంది. వైకాపా ప్రభుత్వంలో ఒక్కసారి కూడా పూడిక తీయకపోవడంతో వరద నీరు ముందుకు వెళ్లలేక పలుచోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. వందల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. గత ఏడాది సంభవించిన ఈ విపత్తు కారణంగా రైతులు రూ.లక్షలు పెట్టుబడులు కోల్పోయారు. కోతకు గురైన దారులకు పలుచోట్ల ఆయా గ్రామాల నాయకులు తాత్కాలిక మరమ్మతులు నిర్వహించారు. మరి కొన్ని చోట్ల ఇప్పటికీ గండ్లు అలానే ఉండడంతో రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. కూటమి ప్రభుత్వమైనా ఏనుగు గడ్డ వాగు ప్రవాహ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి తమకు మేలు చేయాలని రైతులు కోరుతున్నారు.

వీరులపాడు: పెద్దాపురం వద్ద కంప చెట్లతో అడవిని తలపిస్తున్న కాలువ

పేదల అభ్యున్నతికి రంగా కృషి ఎనలేనిది

జగ్గయ్యపేట: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

కంచికచర్ల: మాట్లాడుతున్న తెదేపా నేత వెంకట్రావు

న్యూస్‌టుడే బృందం: వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో శుక్రవారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. పలుచోట్ల పేదలకు అన్నదానాలు ఏర్పాటు చేసి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి రంగా చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. నందిగామ గాంధీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు పాల్గొన్నారు. నందిగామలో పారుపల్లి హరిబాబు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. పాతకంచల, మాగల్లు, అడవిరావులపాడు, లచ్చపాలెం, మాగల్లు గ్రామాల్లో రంగా వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.

నందిగామ: విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జగన్మోహనరావు

పాతకంచలలో వీరాస్వామి, కూటమి నాయకులు

చిల్లకల్లులో..

పాల కేంద్రం మాజీ అధ్యక్షురాలి మృతి

చిట్టెమ్మ (పాత చిత్రం)

చందర్లపాడు, న్యూస్‌టుడే: వెలదికొత్తపాలెం పాలకేంద్రం మాజీ అధ్యక్షురాలు కాటేపల్లి చిట్టెమ్మ(96) అనారోగ్యంతో మృతి చెందారు. 1977-2006 మధ్య కాలంలో పాల కేంద్రం అధ్యక్షురాలిగా పనిచేసింది. కృష్ణామిల్ యూనియన్ డైరెక్టరుగా పదవిలో కొనసాగారు. మృతురాలి కుమారుడు ప్రభాకరరావు ప్రస్తుతం తెదేపా గ్రామ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. చిట్టెమ్మ మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు.

గుర్తింపు కార్డుల మంజూరుకు డిమాండ్

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం డప్పు కళాకారుల మహాసభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం డప్పు కళాకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ఈ కళకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు. జనవరి 4న విశాఖపట్నంలో జరిగే కార్మిక ప్రదర్శనలో డప్పు కళాకారులందరూ భాగస్వామ్యం కావాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

జగ్గయ్యపేట గ్రామీణం: కన్యాకుమారి పాన్ షాప్ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాగితాల బజార్‌కు చెందిన పఠాన్ ఇస్మాయిల్ ఖాన్ గాయపడ్డారు. ఆటోనగర్ నుంచి తన నివాసానికి వస్తుండగా ఒక ప్రైవేట్ కళాశాల బస్సు ఆయన కాలిపైగా వెళ్లడంతో గాయపడ్డారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

తిరువూరు : సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని తిరువూరు పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా, మండల నాయకులు కృష్ణయ్య, ఉదయ్, సుభానీల ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులు, కార్మికులు, పేదల సమస్యల పరిష్కారానికి సీపీఐ చేసిన ఉద్యమాలను వక్తలు వివరించారు.

రంగుల మహోత్సవంలో రాజకీయాలకు తావులేదు



రికార్డుల పరిశీలనలో డీసీపీ లక్ష్మీనారాయణ పక్కన ఏసీపీ తిలక్

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం విజయవంతానికి అందరూ సహకరించాలని డీసీపీ లక్ష్మీనారాయణ కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ను శుక్రవారం ఆయన పరిశీలించారు. రికార్డులు పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన ఎడ్లబండ్ల రైతులతో ప్రత్యేకంగా ఆయన మాట్లాడారు. జనవరి ఐదున అమ్మవారు సహ దేవతల విగ్రహాలను రంగులకు జగ్గయ్యపేటకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఎటువంటి గొడవలు జరగకుండా పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎడ్లబండ్లకు రాజకీయ పార్టీల జెండాలు, ఇతర ఫ్లెక్సీలు కట్టవద్దని చెప్పారు. అమ్మవారి ఉత్సవంలో రాజకీయాలకు తావులేదని తెలిపారు. అమ్మవారి విగ్రహాలు దేవాలయం నుంచి జగ్గయ్యపేటకు వెళ్లే వరకు శాంతియుతంగా, దైవత్వంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో నందిగామ ఏసీపీ బాలగంగాధర్ తిలక్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్ పాల్గొన్నారు.

భూముల రీసర్వేపై గ్రామసభ

ప్రదర్శన చేస్తున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దవరంలో శుక్రవారం భూముల రీసర్వేపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద రైతులకు సదస్సు నిర్వహించారు. రీసర్వే డిప్యూటీ తహసీల్దారు శ్రీరాములు మాట్లాడుతూ గ్రామంలో 5574 ఎకరాల భూములున్నాయని, వీటిలో 1671 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు. వచ్చే జనవరి 2వ తేదీ నుంచి రైతుల భూములకు రీసర్వే నిర్వహిస్తామని చెప్పారు. మండల సర్వేయరు బసవారావు, ఎంఆర్ఐ లావణ్య, వీఆర్వో మోహనరావు, పంచాయతీ కార్యదర్శి జనార్దనకుమార్, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: రీసర్వేకు భూయజమానులు, గ్రామస్థులు సహకరించాలని తహసీల్దారు పి.రవికుమార్ కోరారు. మండల పరిధి జుజ్జూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి రమావత్ కోటి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దారు మాట్లాడుతూ నాల్గవ ఫేజ్‌లో భాగంగా గ్రామ రెవెన్యూ పరిధిలో 6323 ఎకరాల భూమికి రీ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత రైతు భూమి కొలిచేటప్పుడు సరిహద్దు రైతులకు ముందుగా సమాచారం అందజేస్తామని వారు తమ సిబ్బందికి అందుబాటులో ఉండాలన్నారు. సభ అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. డీటీ వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ విశ్వనాథం, డీసీ ఛైర్మన్ కాపా రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేదలకు అత్యున్నత వైద్యం అందించడమే లక్ష్యం

మాట్లాడుతున్న దశరథ జనార్దన్

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: జయప్రద ఫౌండేషన్ ద్వారా పేదలకు అత్యున్నత వైద్య సేవలందించటానికి కృషి చేస్తున్నట్లు సంస్థ ఛైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు తొండపు దశరథ జనార్దన్ తెలిపారు. మండలంలోని కొల్లికుళ్ల, సుబ్బాయిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఫౌండేషన్ నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో 36 మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేశారు. గుర్తించిన 214 మందికి ఆయన కళ్లజోళ్లు పంపిణీ చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు వెంకటసీతారామయ్య, మాజీ ఎంపీపీ గోపాలకృష్ణమూర్తి, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కట్టా వెంకటనరసింహారావు, మాజీ సర్పంచి వెల్డి శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు వెల్డి ప్రభాకరరావు, నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**

జగయ్యపేట బ్రాంచ్, 6-1192, హైదరాబాద్ రోడ్డు, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా-5211175
e-mail:jaggai@bankofbaroda.co.in

చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

హైపోథికేషన్ నోటీసు క్రింద చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా **ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు)** మరియు **హామీదారు(లు)**లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన చరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు చరాస్తిని **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే"** మరియు **"ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	ఏవేని తెలిసిన ఋణభారములతో గల చరాస్తి యొక్క సంక్షిప్త వివరములు	తేది: 21.12.2025 నాటికి మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల	చరాస్తి యొక్క తనిఖీ తేది & సమయం
ఋణగ్రహీత : మెస్సర్స్ రాయల్ లాజిస్టిక్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్, 4-54, చిరునగర్, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175. **పార్ట్‌నర్-2: శ్రీ వల్లపునేని గోవిందరావు,** తండ్రి: నరసింహారావు, 4-47, చిరునగర్, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175. **పార్ట్‌నర్-2: శ్రీ చంద్రు శుభకర్,** తండ్రి: ప్రసాదరావు, 8-185, రంగుబజార్, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్, ఆంధ్రప్రదేశ్-521175. **హామీదారు: శ్రీమతి వల్లపునేని నాగ భద్రమ్మ,** భర్త: వి.నరసింహారావు, 5-51, గింజుపల్లి, మద్దిపాడు, ప్రకాశం జిల్లా-523211	TATA LPT 4825 BS VI 10*2 with Vehicle no AP39UK1346	అకౌంట్ నెం: 45170600012439: రూ.37,55,606.89 పై + తేది.22.12.2025 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి	28-01-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)	రిజర్వు ధర: రూ.20,30,000/- ధరావతు: రూ.2,03,000/- బిడ్ పెంపుదల రూ.25,000/-	తేది.21-01-2026, సమయం : ఉ॥11.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.
	TATA LPT 4825 BS VI 10*2 with Vehicle no AP39UK1256	అకౌంట్ నెం: 45170600012440: రూ.37,25,735.14 పై + తేది.22.12.2025 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి	28-01-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)	రిజర్వు ధర: రూ.20,45,000/- ధరావతు: రూ.2,04,500/- బిడ్ పెంపుదల రూ.25,000/-	
				స్వాధీనత స్వభావం: భౌతిక	

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం.08654 226671, మొబైల్ నెం.9603164579 ను సంప్రదించగలరు.

తేది : 23-12-2025, ప్రదేశం : జగ్గయ్యపేట — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

విజయవాడ పశ్చిమ

అయ్యప్ప మండల పూజ ముగింపు నేడు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతశివాలయంలోని అయ్యప్ప స్వామి వారి ఉపాలయంలో మండల పూజ ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని శుక్రవారం ఆలయ ఈవో నటరాజన్ షణ్ముగం, అయ్యప్ప ఉపాలయం అర్చకుడు కె.మురళీధరన్ నంబూద్రి తెలిపారు. శనివారం ఉదయం 05:30 గంటలకు గణపతి హోమం, ఉదయం 08 గంటల నుంచి అష్టాభిషేకం, అనంతరం ప్రత్యేక పూజలు, తులసి అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సాయంత్రం 06 గంటల నుంచి కొత్తపేట సుబ్రహ్మణ్యేశ్వరాలయం వద్ద నుంచి స్వాములతో నృత్యంతో గరుడ సేవ, మేళతాళాల మధ్య 108 జ్యోతులతో స్వామి వారిని గుర్రం వాహనంపై ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. స్వాములు, భక్తులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాత్రి 08 గంటలకు ఆలయంలో హోమ గుండం ఉంటుందని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం: ● సొరంగమార్గం వద్ద గంగానమ్మ ఆలయం వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు.
? చిట్టినగర్ కేఎల్ రావునగర్ బీఎస్ఎన్ఎల్ వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుపోయి ముందుకు మురుగు పారడం లేదు.
- కృష్ణ, స్థానికుడు. ✔ పూడిక తీయిస్తాం. - వేణుగోపాల్, స్థానిక శానిటరీ అధికారి ? కొత్తపేట గంగానమ్మ ఆలయం వెనుక కొండ ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది.
- సుహాసిని, స్థానికురాలు ✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
- సోమశేఖరరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

తెదేపా నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ నియామకం

సుభాషిణి, దాసు, యువరాజు, చరణ్

విజయవాడ వన్‌టౌన్, చిట్టినగర్, న్యూస్‌టుడే: ఎంపీ కేశినేని శివనాథ్ సూచనలతో పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీని నియమించినట్లు పాతబస్తీలోని ఎంపీ క్యాంపు కార్యాలయం అధికారులు శుక్రవారం తెలిపారు. నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షురాలిగా పైడిమాల సుభాషిణి, ప్రధాన కార్యదర్శిగా పాలవాయి దాసులను నియమించారు. మరో 16 మంది సభ్యులను కమిటీ సభ్యులుగా నియమించినట్లు పేర్కొన్నారు. ● **వాణిజ్య విభాగం..** నియోజకవర్గ తెదేపా వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షుడిగా ఇందుకూరి యువరాజు, ప్రధాన కార్యదర్శిగా కొలిపాకుల చరణ్ వీరితో పాటు మరో 16 మందితో కమిటీని నియమించారు.

కడప డీఎస్ఏ పొరుగు సేవల కబడ్డీ కోచ్ తొలగింపు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: కడప జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్ఏ)లో పొరుగు సేవల ప్రాతిపదికన పని చేస్తున్న కబడ్డీ కోచ్ ఆర్.వెంకట శ్రీధర్‌ను విధుల నుంచి తొలగిస్తూ శాప్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కబడ్డీ క్రీడాకారుల ఆధార్ కార్డుల్లో జనన తేదీలను మార్పు చేయడంలో వెంకట శ్రీధర్ పాల్పడ్డారని, ఆ చర్యల వల్ల అర్హత కలిగిన ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్యాయం జరిగిందని గుర్తించిన శాప్ ఈ అక్రమ చర్యల వల్ల కోచింగ్ సమగ్రతకు నష్టం కలగడమే కాకుండా శాప్ ప్రతిష్ఠ కూడా భంగం వాటిల్లిందని పేర్కొన్నారు. ఆయా కారణాల వల్ల ఆయన సేవలను రద్దు చేయడంతో పాటు శాప్ గుర్తింపు పొందిన ఏ కోచింగ్ లేదా క్రీడా సంస్థలో ఏ పదవి నిర్వహించకుండా నిషేధం విధించినట్లు ఆమె తెలిపారు. ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.

మహానటి సావిత్రికి నివాళి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాత్రల్లో పూర్తిగా లీనమై భావోద్వేగాలను కళ్లతోనే పలికించగల అసామాన్య ప్రతిభ మహానటి సావిత్రి సొంతమని మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కళా పీఠం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లోని కొత్త పూర్ణానంద కళావేదికపై మహానటి సావిత్రి కళాపీఠం, ఇతర సంస్థల ఆధ్వర్యంలో సావిత్రి వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కె.దేవి దొరా, కొండలరావు, టి.లక్ష్మీనాయక్, పసుపులేటి శ్రీనివాసరావు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న వివిధ సంస్థల నిర్వాహకులు

బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్)ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ కట్టడాలు, అనుమతి లేని భవనాలు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు 2026 మార్చి 11 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బీపీఎస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో లైసెన్సు కలిగిన టెక్నికల్ పర్సన్లు (ఎల్‌టీపీ) ద్వారా మాత్రమే సకాలంలో దరఖాస్తు చేసుకుని తమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. గడువులోపు దరఖాస్తు చేసుకోని వారి నిర్మాణాలతో పాటు, చట్టవిరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు వెంటనే స్పందించి తమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునేందుకు ముందుకు రావాలని కమిషనర్ సూచించారు.

కరకట్టను కాపాడాలి.. ఆక్రమణలు తొలగించాలి

భవానీపురం, న్యూస్‌టుడే

అక్రమ నిర్మాణాలు

కృష్ణానది వరద వచ్చినప్పుడు సమీప ప్రాంతాల్లోకి నీరు రాకుండా రక్షణగా నిర్మించిన కరకట్టకు కొందరు తూట్లు పొడుస్తున్నారు. కృష్ణానదీ తీరం వెంట నిర్మించిన కరకట్ట క్రమక్రమంగా రూపు కోల్పోతుంది. కొంత మంది స్థానికులు కరకట్టపై నిర్మాణాలు చేపట్టడంతో నామరూపాలు లేకుండా పోతుంది. కరకట్ట పటిష్ఠంగా లేకపోవడంతో వరదలు వచ్చినప్పుడు నది ఉప్పొంగి సమీపంలో ఉన్న ప్రాంతాల్లోకి నీరు వచ్చి చేరుతోంది. దీంతో సమీప ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఆ సమయంలో అధికారులు ఇసుక బస్తాలు వేసి నీటికి అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రజలు వాపోతున్నారు.

అడ్డగోలుగా ఆక్రమణలు... కరకట్ట బలహీనం కావడంతో ఆ ప్రభావం భవానీపురం, విద్యాధరపురం, గొల్లపూడి ప్రాంతాలపై పడుతుంది. గత ఏడాది వచ్చిన వరదలకు కృష్ణానది పొంగి సమీపంలోని నివాసాల్లోకి నీరు చేరింది. దీంతో ప్రజలు గృహాలు ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు వెళ్లారు.

ప్రస్తుతం కరకట్టపై గృహాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. భవిష్యత్తులో కృష్ణానదికి వరదలు వస్తే తీరం వెంబడి ఉన్న ప్రాంతాల ప్రజలు ముంపునకు గురవ్వడం, ప్రజలు ఇబ్బందులు పడడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రధానంగా ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపం కూడా కరకట్ట ఆక్రమణలకు గురి అవుతోంది. జలవనరుల శాఖ, నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఆక్రమణలు పెరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

పది కిలోమీటర్ల మేర నిర్మాణం...
వరదల నుంచి కాపాడే ఉద్దేశంతో కొన్ని దశాబ్దాల కిందట కరకట్ట నిర్మించారు. విద్యాధరపురం హెడ్‌వాటర్ వర్క్స్ వద్ద నుంచి ఇబ్రహీంపట్నం వరకు కృష్ణానది పొడవునా పది కిలోమీటర్ల విస్తరించి ఉంది. 30 అడుగుల ఎత్తు, 30 అడుగుల వెడల్పుతో నిర్మించినప్పటికీ ప్రస్తుతం కుదించుకుపోయింది. కొన్ని చోట్ల ఆనవాళ్లే లేకుండా నిర్మాణాలు చేపట్టారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వన్‌టౌన్ సీఐగా బాధ్యతల స్వీకరణ

గుణరామ్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వన్‌టౌన్ సీఐగా గుణరామ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సైబర్ క్రైం సీఐగా పనిచేస్తున్న ఆయన్ను రెండు రోజుల కిందట వన్‌టౌన్‌కు బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వర్తించిన సీఐ గురుప్రకాష్‌ను సిటీ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు. స్టేషన్ ఎస్సైలు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

దుర్గమ్మ దర్శనం.. భక్తజనం పరవశం

క్యూలైన్‌లో..

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనానికి భక్తులు శుక్రవారం తరలి రావడంతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు క్యూలైన్లో వేకువ జాము నుంచే బారులు తీరారు. ఆర్జిత సేవలు చేయించుకునేందుకు ఉభయదాతలు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్ల మార్గాలు భక్తుల వాహనాలతో నిండిపోయాయి. ఇంద్రకీలాద్రిపై పార్కింగ్ స్థలం లేకపోవడంతో కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి వరకు వాహనాలను నిలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం అధికారులు ప్రొటోకాల్ దర్శనాలను మధ్యాహ్నం నియంత్రించారు. దేవస్థానం ఈవో శీనానాయక్ భక్తులు ఇబ్బంది పడకుండా తాగునీరు, ఉచిత ప్రసాదాల పంపిణీకి చర్యలు తీసుకున్నారు.

కమనీయం.. సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

క్రతువు నిర్వహిస్తున్న రుత్వికులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై షష్ఠిని పురస్కరించుకొని సుబ్రహ్మణ్యస్వామి కల్యాణాన్ని శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల ఉత్సవమూర్తులను రాజగోపురం ప్రాంగణంలోని కళావేదిక వద్ద వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా మంగళ స్నానాలు చేయించారు. ఉత్సవమూర్తులను కల్యాణమూర్తులుగా అలంకరించారు. దేవస్థానం ఈవో శీనానాయక్‌తో గణపతి పూజ చేయించిన అనంతరం కల్యాణ క్రతువును వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉభయదాతలకు దేవస్థానం సిబ్బంది అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాల ఫ్యాక్టరీ సమీపంలోని శ్రీవిజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నారు. స్వామి వారి జన్మ నక్షత్రం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేయించారు. ఈనెల 30న ముక్కోటి ఏకాదశి కావడంతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, నాగ వెంకట పవన్‌కుమార్ శర్మ తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత వెంకటేశ్వరరావుకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ, బ్రహ్మం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ సూర్యారావుపేటకు చెందిన బొర్రా వెంకటేశ్వరరావు రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఛైర్మన్ రాధాకృష్ణ, ప్రత్యేక ఆహ్వానితుడు బ్రహ్మం వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

తాగునీటి సరఫరా నిలుపుదల

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని కెనాల్ రోడ్డు, వినాయకుడి గుడి వద్ద మెయిన్ లైన్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాలకు తాగునీటిని ఈ నెల 27వ తేదీ రాత్రి నుంచి 29వ తేదీ ఉదయం వరకు నిలుపుదల చేస్తున్నట్లు కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులు, సిబ్బందికి సహకరించాలని, ముందుగానే నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. 29వ తేదీ సాయంత్రం నుంచి తిరిగి ఆయా ప్రాంతాలకు తాగునీటిని అందిస్తామని ఆయన వెల్లడించారు. ● గాంధీనగర్, హనుమాన్‌పేట, సత్యనారాయణపురం, దుర్గాపురం, గులాబీతోట, మధురానగర్, శ్రీనగర్‌కాలనీ, భానునగర్, టీచర్స్ కాలనీ, ముత్యాలంపాడు, గవర్నరుపేట, అరండల్‌పేట, సూర్యారావుపేట, కస్తూరిబాయిపేట, గిరిపురం, దుర్గాఅగ్రహారం, సీతారాంపురం, బాడవపేట, ఉడ్‌పేట, లబ్బీపేట, మల్లికార్జునపేట, కేదారేశ్వరపేట, పూర్ణానందంపేట, పెజ్జోనిపేట, లోటస్ ల్యాండ్ మార్కు, రామలింగేశ్వరపేట, అయోధ్యనగర్, శాంతినగర్, ఉప్పరవాగు తదితర ప్రాంతాలకు తాగునీటిని నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

ఆటోస్టాండ్.. ప్రమాదాలకు నెలవు..

విద్యాధరపురం, న్యూస్‌టుడే

చిట్టూరి కాంప్లెక్సు సెంటరులో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఆటోలు

పాతబస్తీలో ట్రాన్స్‌ఫార్మర్ల చెంతనే ప్రమాదాలతో ఆక్రమణదారులు సహజీవనం చేస్తున్నారు. వీరి కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం, ఎండాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు.

★ ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి మంటలు వస్తున్నా ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. దాని చుట్టూ కంచె వేయడం కూడా లేదని చెబుతున్నారు. కనీసం చుట్టు పక్కల ఆక్రమించకుండా చర్యలు తీసుకోవడాన్ని అధికారులు విస్మరించారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

★ చిట్టూరి కాంప్లెక్స్‌కు వ్యాపార అవసరాల నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో వినియోగదారులు వస్తుంటారు. అజాగ్రత్తగా ఉంటే విద్యుదాఘాతానికి గురవుతారని స్థానిక వ్యాపారులు వాపోతున్నారు.

★ పాతబస్తీ ఐరన్ సెంటరులో ట్రాన్స్‌ఫార్మర్‌నే అడ్డాగా చేసుకొని ఆక్రమణదారులు వ్యాపారం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో అడుగు కూడా వేయలేమని ప్రజలు వాపోతున్నారు. గతంలో ఇక్కడే అగ్నిప్రమాదం జరిగిన సందర్భాలు ఉన్నాయని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నా పట్టించుకునే వారే లేరని చెబుతున్నారు.

★ ఈ సమస్యపై ఏఈ జయంత్ కల్యాణ్‌ను సంప్రదించగా.. ట్రాన్స్‌ఫార్మర్‌ను అడ్డాగా చేసుకునే వారిపై చర్యలు చేపడతామని తెలిపారు. ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని దాని చుట్టూ కంచె ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆక్రమణదారులను భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసుల సహకారంతో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గతుకుల రోడ్డులో ప్రయాణం

పాతరాజరాజేశ్వరీపేట ర్యాంపు మార్గం నుంచి ప్రధానరహదారి మార్గంలో మలుపు వద్ద రోడ్డు మొత్తం గుంతలమయంతో అధ్వానంగా తయారైంది. 11 నెలలుగా ఈ రోడ్డు పరిస్థితి మారడం ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. రోడ్డుకు మరమ్మతులు నిర్వహించి నూతన రోడ్డును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. వాహనాల రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని వారంతా కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

గొల్లపాలెంగట్టు రోడ్డులో హిందూ సమ్మేళనం


ప్రచార ప్రతులు ఆవిష్కరిస్తున్న సభ్యులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పంచ పరివర్తన్ అంశాలను హిందూ సమాజంలోకి బలంగా తీసుకు వెళ్లే దిశలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 28న సాయంత్రం 6 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బస్తీలోని గొల్లపాలెంగట్టు రోడ్డులోని శ్రీదాసాంజనేయస్వామి ఆలయం వద్ద ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వివరించారు. హిందూ సోదరులు అందరు కుటుంబ సమేతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రచార ప్రతులను ఆవిష్కరించారు.

సైక్ సిద్ధార్థ చిత్ర యూనిట్ సందడి

మాట్లాడుతున్న కథానాయకుడు నందు, పక్కన యామిని భాస్కర్, దర్శకుడు వరుణ్‌రెడ్డి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీపురంలో సైక్ సిద్ధార్థ చిత్ర యూనిట్ సభ్యులు శుక్రవారం సందడి చేశారు. బాక్స్ 22 క్రికెట్ ప్రాంగణంలో సభ్యులు కొద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా కథానాయకుడు నందు మాట్లాడుతూ.. ప్రేమ, బ్రేకప్ నేపథ్యంలో ఈ కథను రూపొందించినట్లు చెప్పారు. సామాన్య కుటుంబాల మధ్య ఉండే అబ్బాయి ఏవిధంగా జీవిస్తాడో ప్రదర్శించే అవకాశం లభించిందన్నారు. చిత్ర దర్శకుడు వరుణ్ రెడ్డి, కథానాయిక యామిని భాస్కర్ మాట్లాడుతూ.. విజయవాడలో చిత్రం ప్రమోషన్ వర్కులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. చిత్రాన్ని ఆదరించాలని కోరారు.

28న కేబీఎన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో ఈనెల 28న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డి.పి.రామకృష్ణ తెలిపారు. కళాశాల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1965లో కళాశాల ప్రారంభించారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు వేలాది మంది విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడ్డారని వివరించారు. వారంతా ఈ సమ్మేళనానికి హాజరు అవుతున్నారని తెలిపారు. కళాశాల మరింత అభివృద్ధికి పునరంకితం కావాలనే లక్ష్యంతో కేబీఎన్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (కోసా) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోసా కార్యదర్శి జె.ఎన్.శ్రీనివాస్, కోశాధికారి ఎన్.శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి డి.హేమచంద్రరావు, కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పాతబస్తీలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఉదయభాను, నాయకులు

సామారంగం చౌక్ సమీపంలో..

చిట్టినగర్‌లో..

పేదల గుండె చప్పుడు వంగవీటి రంగా

విద్యాధరపురం, చిట్టినగర్, విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలో పలు చోట్ల వంగవీటి రంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పేదల గుండె చప్పుడు వీఎం రంగా అని జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పాతబస్తీ శంకర్‌కేఫ్ సెంటరులో రాధా-రంగా మిత్రమండలి వడ్లాని మాధవరావు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించిన అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఏ కష్టం వచ్చినా అండగా రంగా నిలిచారని తెలిపారు. మిత్రమండలి నాయకులు చెన్నుపాటి శ్రీనివాసరావు, నాయకులు బొమ్మసాని సుబ్బారావు, ఖాదర్, అమ్మిశెట్టి వాసు, షేక్ గయాజుద్దీన్, బాడిత శంకర్ పాల్గొన్నారు. ● సితార సెంటరులో 44, 45 డివిజన్ల కార్పొరేటర్లు రత్నకుమారి, మాధురి లావణ్య ఆధ్వర్యంలో పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ● సామారంగం చౌకీలో పేర్ల హరిప్రసాదరావు నేతృత్వంలో.. ● చెరువు సెంటరులో వైకాపా నాయకులు బొండా నిరీష్, నారాయణరావు, మేయర్ భాగ్యలక్ష్మితో కలిసి మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాయల్‌హోటల్ సెంటర్‌లో..

అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ అప్పాజీ తదితరులు

సినిమాలు

● **శంబాల, ఛాంపియన్, ఈషా, అఖండ-2** : జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ● **వృషభ, దండోర:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ● **బ్యాడ్ గర్ల్స్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). ● **అఖండ-2:** అలంకార్, శైలజ. ● **శంబాల:** జయరామ్.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

క్రైమ్ కార్నర్

వేధిస్తున్న భర్తపై కేసు

చిట్టినగర్, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్న భర్తపై కొత్తపేట పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు అందింది. టైలర్‌పేట, రామాలయం వీధిలో నివాసముంటున్న నవ్య, సాయి దుర్గాప్రసాద్‌లకు 20 ఏళ్ల కిందట ప్రేమ వివాహమైంది. వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానం. భార్య ప్రైవేటు ఆసుపత్రిలో పని చేస్తారు. భర్త ఆటో డ్రైవర్. ఇటీవల కొన్ని నెలల నుంచి అదనపు కట్నం తీసుకు రావాలని మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. ఈనెల 25న ఆమెపై కత్తెరతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆంజనేయవాగు ప్రాంతానికి చెందిన 19 ఏళ్ల యువతి ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఆ పాఠశాలలో ఎలక్ట్రిక్ పని చేసేందుకు ఆంజనేయులు అనే యువకుడు వస్తుండేవాడు. తరచూ ఆ యువకుడితో మాట్లాడుతుందని పాఠశాల నిర్వాహకులు తల్లిదండ్రులకు చెప్పారు. ఈనెల 24న పాఠశాలకు వెళ్తున్నట్లు చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. అన్ని చోట్ల ఆరా తీసినా ఆచూకీ తెలియలేదు. ఈ మేరకు తల్లి కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలతో పరిష్కారం

చెరువు సెంటరులో జెండా ఎగురు వేస్తున్న సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గాంబ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై వామపక్ష ఉద్యమాలతో మాత్రమే పరిష్కారం లభిస్తుందని సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.దుర్గాంబ సూచించారు. భారత కమ్యునిస్టు పార్టీ(సీపీఐ) శత వార్షికోత్సవాలను పురస్కరించుకొని చెరువు సెంటరు సమీపంలోని సీపీఐ కార్యాలయం వద్ద శుక్రవారం జెండా ఎగురు వేశారు. అమరులకు నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోవడం లేదని చెప్పారు. ప్రజలు సమస్యలతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. నాయకులు శివప్రసాదరాజు, రంగారావు, పిచ్చయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్‌లో పతాకావిష్కరణ చేస్తున్న కోటేశ్వరరావు, రమణబాబు తదితరులు

చిట్టినగర్, విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)శత వార్షికోత్సవం సందర్భంగా చిట్టినగర్ సొరంగం ప్రాంతంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. సీపీఐ కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, 48వ డివిజన్ కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, బెవర శ్రీనివాసరావు, ఎస్.వి.రమణ పాల్గొన్నారు. ● పాతబస్తీ లెనిన్‌భవన్ వద్ద ఉన్న సీపీఐ కార్యాలయం ఆవరణలో పతాకావిష్కరణ చేశారు. నాయకులు చొప్ప శ్రీరామ్, కొట్టు రమణరావు, మారుతిరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ మధ్య

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచించారు. తెదేపా లోక్‌సభ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్‌గా నియమితులైన కలవకొలను రామకృష్ణప్రసాద్, ఉపాధ్యక్షురాలిగా నియమితులైన తమ్మ విజయలక్ష్మిని శుక్రవారం బీఆర్‌టీఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు గార్లపాటి విజయకుమార్, నాళం కోటేశ్వరరావు, పొట్లూరి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

? రాధానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న కుండీలో చెత్త తీయడం లేదు. **-భారతి, స్థానికురాలు**
✔ చెత్తను తరలించేందుకు చర్యలు తీసుకుంటాం.
-రాంబాబు, స్థానిక శానిటరీ అధికారి
? ప్రకాష్‌నగర్, రాజీవ్‌నగర్ ప్రధాన రోడ్డులోని మసీదు వద్ద కాలువలో పూడిక పేరుకుపోయింది. **-దుర్గ**
✔ పూడిక తీయిస్తాం.
-రాజ్‌కుమార్, శానిటరీ అధికారి

స్పందనకు వందనం: అజిత్‌సింగ్‌నగర్ విహారి హోండా షోరూమ్ వెనుక వీధిలో రంగుమారిన తాగునీరు సరఫరా అవుతోందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. ఈ సమస్య శుక్రవారం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు తాగునీటి పరీక్షలు నిర్వహించి మరమ్మతులు నిర్వహించారు.

✦ తోటవారి వీధిలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్తను సేకరింపజేశారు. –న్యూస్‌టుడే, పాయకాపురం

వాకింగ్ ట్రాక్ నిర్మాణం కలేనా?

మధురానగర్ వాసుల ఎదురుచూపులు

మధురానగర్, న్యూస్‌టుడే

ట్రాక్ నిర్మించాల్సిన వి.వి.నరసరాజురోడ్డులోని కాలువగట్టు

మధురానగర్ వి.వి.నరసరాజు రోడ్డులో కాలువగట్టుపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని స్థానికులు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. దశాబ్దాల తరబడి కబ్జాదారుల చేతుల్లో చిక్కిన ఈ కాలువగట్టును ఏడాదిన్నర క్రితం ఖాళీ చేయించారు. రక్షణ గోడను సైతం నిర్మించారు. 3 డివిజన్ల ప్రజలకు ఉపయోగపడేలా ఇక్కడ వాకింగ్ ట్రాక్ నిర్మించాలని స్థానికులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. అయితే స్థానిక నాయకత్వం నిర్లిప్తత కారణంగా సమస్య ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వరకు చేరడం లేదు. దీంతో వాకింగ్ ట్రాక్ ఆవశ్యకతను అధికారులు మరిచిపోయారు.

మధురానగర్ పక్కనే ఉన్న 30వ డివిజన్‌లో పైవంతెన కింద వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ఈనెల 20న ఎమ్మెల్యే బొండా ఉమా శంకుస్థాపన చేశారు. రూ.30 లక్షలు కేటాయించారు. శంకుస్థాపన జరిగిన మూడు రోజుల్లోనే పనులు ప్రారంభించేశారు. పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే మధురానగర్‌లో మాత్రం దీనికి పూర్తి విరుద్ధంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏళ్ల తరబడి వాకింగ్ ట్రాక్ కావాలని స్థానికులు కోరుతున్నా.. పట్టించుకునే స్థానిక నాయకులే కరవయ్యారు.

3 డివిజన్లకు ఉపయోగం

వి.వి.నరసరాజురోడ్డులో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తే 29, 31, 30వ డివిజన్‌లోని అత్యధికులకు ఉపయోగంగా ఉంటుంది. దాదాపు 50 వేల మంది జనాభా ఉన్న ఈ డివిజన్ల వాసులకు ఎప్పటి నుంచో వాకింగ్ ట్రాక్ కావాలని కోరుతున్నారు. రక్షణ గోడ కూడా కట్టి ఉండడంతో రూ.10 లక్షలు ఖర్చు చేస్తే ట్రాక్ నిర్మాణం పూర్తి చేయవచ్చని, ఎమ్మెల్యే బొండా ఉమా చొరవ చూపితే దశాబ్దాల నాటి మా కల నిజమవుతుందని స్థానికులు అంటున్నారు. వాకింగ్ ట్రాక్ నిర్మించాలని కోరుతున్నారు.

తాగునీటి సరఫరా నిలుపుదల

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని కెనాల్ రోడ్డు, వినాయకుడి గుడి వద్ద మెయిన్ లైన్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాలకు తాగునీటిని ఈ నెల 27వ తేదీ రాత్రి నుంచి 29వ తేదీ ఉదయం వరకు నిలుపుదల చేస్తున్నట్లు కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులు, సిబ్బందికి సహకరించాలని, ముందుగానే నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. 29వ తేదీ సాయంత్రం నుంచి తిరిగి ఆయా ప్రాంతాలకు తాగునీటిని అందిస్తామని ఆయన వెల్లడించారు.

✦ గాంధీనగర్, హనుమాన్‌పేట, సత్యనారాయణపురం, దుర్గాపురం, గులాబీతోట, మధురానగర్, శ్రీనగర్‌కాలనీ, భానునగర్, టీచర్స్ కాలనీ, ముత్యాలంపాడు, గవర్నరుపేట, అరండల్‌పేట, సూర్యారావుపేట, కస్తూరిబాయిపేట, గిరిపురం, దుర్గాఅగ్రహారం, సీతారాంపురం, బాడవపేట, ఉడ్‌పేట, లబ్బీపేట, మల్లికార్జునపేట, కేదారేశ్వరపేట, పూర్ణానందంపేట, పెజ్జోనిపేట, లోటస్ ల్యాండ్ మార్కు, రామలింగేశ్వరపేట, అయోధ్యనగర్, శాంతినగర్, ఉప్పరవాగు తదితర ప్రాంతాలకు తాగునీటిని నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్)ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ కట్టడాలు, అనుమతి లేని భవనాలు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు 2026 మార్చి 11 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బీపీఎస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో లైసెన్సు కలిగిన టెక్నికల్ పర్సన్లు (ఎల్‌టీపీ) ద్వారా మాత్రమే సకాలంలో దరఖాస్తు చేసుకుని తమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. గడువులోపు దరఖాస్తు చేసుకోని వారి నిర్మాణాలతోపాటు, చట్టవిరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు వెంటనే స్పందించి తమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునేందుకు ముందుకు రావాలని కమిషనర్ సూచించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత వెంకటేశ్వరరావుకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ తదితరులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ సూర్యారావుపేటకు చెందిన బొర్రా వెంకటేశ్వరరావు రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఛైర్మన్ రాధాకృష్ణ, ప్రత్యేక ఆహ్వానితుడు బ్రహ్మం వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

మహానటి సావిత్రికి నివాళి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాత్రల్లో పూర్తిగా లీనమై భావోద్వేగాలను కళ్లతోనే పలికించగల అసాధారణ ప్రతిభ మహానటి సావిత్రి సొంతమని మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కళా పీఠం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లోని హోటల్ పూర్ణ నంద కళావేదికపై మహానటి సావిత్రి కళాపీఠం, ఇతర సంస్థల నిర్వాహకుల ఆధ్వర్యంలో సావిత్రి వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జి.దేవీరమణ, కొండలరావు, టి.లక్ష్మీనాయక్, పసుపులేటి శ్రీనివాసరావు, వేణు గోపీనాథ్ పాల్గొన్నారు.

చార్లెస్ బాబేజ్ జయంతి

పాయకాపురం, న్యూస్‌టుడే: కంప్యూటర్ సైన్స్ పితామహుడు చార్లెస్ బాబేజ్ జయంతిని పైపులరోడ్డులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్‌కు సంబంధించిన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ శేషారెడ్డి, సెక్రటరీ సుగుణ, అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు, ప్రిన్సిపల్ ఎస్. జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కాటా స్టాంపింగ్ సమస్య పరిష్కరించాలని వినతి

జాయింట్‌కలెక్టర్ ఎస్.ఇలక్కియాకు వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

పాయకాపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని రేషన్ దుకాణాల్లో ఎలక్ట్రానిక్ కాటాలను తూనికలు కొలతల శాఖ అధికారులు స్టాంపింగ్ చేసే సమయంలో అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు, ఈ అంశంపై దృష్టి పెట్టాలని జిల్లా రేషన్‌డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ముత్తాల శేషగిరిరావు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియాను కోరారు. శుక్రవారం జేసీని కలెక్టర్ కార్యాలయంలో కలిసిన వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఏటా కాటా స్టాంపింగ్ చేయాల్సి ఉందని, అందుకు ప్రభుత్వానికి రూ.400 ఫీజు చెల్లిస్తున్నామన్నారు. స్టాంపింగ్ చేయడానికి వచ్చే తూనికలు కొలతలశాఖ అధికారితోపాటు లైసెన్సింగ్ రిపేరర్ల పేరుతో వచ్చే వారు కూడా కాటాలకు ఎటువంటి రిపేర్లు లేకపోయినా ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను అడ్డం పెట్టుకుని రూ.600 వసూలు చేస్తున్నారని తెలిపారు. వాస్తవానికి కాటాలను సరఫరా చేసిన కంపెనీ వారే రిపేర్లు చేయాల్సి ఉందని, లైసెన్స్ రిపేరర్లకు ఎటువంటి పనిలేదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రేషన్‌డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి శివప్రసాద్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, విజయవాడ కార్యనిర్వాహక అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

చిట్టినగర్: పాల ఫ్యాక్టరీ సమీపంలోని శ్రీవిజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ధనుర్మాస పూజలు నిర్వహించారు. స్వామి వారి జన్మ నక్షత్రం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేయించారు. ఈనెల 30న సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, నాగ వెంకట పవన్‌కుమార్ శర్మ తెలిపారు.

భక్తజన సంబరం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనానికి భక్తులు శుక్రవారం తరలి రావడంతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు క్యూలైన్ సేవలు వినియోగించుకునేందుకు ఉదయం వేకువ జాము నుంచే బారులు తీరారు. అర్జిత సేవల్లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్ల మార్గాలు భక్తుల వాహనాలతో నిండిపోయాయి. ఇంద్రకీలాద్రిపై పార్కింగ్ స్థలం లేకపోవడంతో కెనాల్ రోడ్డు వినాయకుని గుడి వరకు వాహనాలను నిలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం అధికారులు ప్రొటోకాల్ దర్శనాలను మధ్యాహ్నం నియంత్రించారు. దేవస్థానం ఈవో శీనానాయక్ భక్తులు ఇబ్బంది పడకుండా తాగునీరు, ఉచిత ప్రసాదాల పంపిణీకి చర్యలు తీసుకున్నారు.

పోలీస్ కమిషనర్‌ను కలుసుకున్న సీఐలు

సీపీ రాజశేఖరబాబుకు మొక్క ఇస్తున్న గుణరాం, డి.వి.రమణ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: వన్‌టౌన్, మాచవరం పోలీస్‌స్టేషన్లలో సీఐలుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.గుణరాం, డి.వి.రమణ శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈనెల 24న ఎన్టీఆర్ కమిషనరేట్‌లో నలుగురు సీఐలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా వన్‌టౌన్ సీఐగా బి.గుణరాం, మాచవరం సీఐగా డి.వి.రమణ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్‌ను కలుసుకుని మొక్కలు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

సైక్ సిద్ధార్థ చిత్ర యూనిట్ సందడి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీపురంలో సైక్ సిద్ధార్థ చిత్ర యూనిట్ సభ్యులు శుక్రవారం సందడి చేశారు. బాక్స్ 22 క్రికెట్ ప్రాంగణంలో సభ్యులు కొద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా కథానాయకుడు నందు మాట్లాడుతూ.. ప్రేమ, బ్రేకప్ నేపథ్యంలో ఈ కథను రూపొందించినట్లు చెప్పారు. సామాన్య కుటుంబాల మధ్య ఉండే అబ్బాయి ఏవిధంగా జీవిస్తాడో ప్రదర్శించే అవకాశం లభించిందన్నారు. చిత్ర దర్శకుడు వరుణ్‌రెడ్డి, కథానాయిక యామిని భాస్కర్ పాల్గొన్నారు.

రంగా చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో..

బలహీనవర్గాల ఆశాజ్యోతి రంగా

న్యూస్‌టుడే బృందం: వంగవీటి మోహనరంగాని నేటితరం నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. విజయకృష్ణా సూపర్‌బజార్ ఛైర్మన్ వెలగా సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం 33వ డివిజన్ రామలింగేశ్వరపేట పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పేద మహిళలకు చీరలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో రంగా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. రంగా విగ్రహాలు, చిత్రపట్టాలకు నివాళులు అర్పించారు. బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని వక్తలు కొనియాడారు.

గద్దె వెంకట్రామయ్యనగర్‌లో..

చుట్టుగుంట అల్లూరి సీతారామరాజు వంతెన వద్ద..

సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శోభనాద్రీశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారెడ్డి తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: దేశ సంపద, సహజ వనరులను కార్పొరేటర్ సంస్థలకు కట్టబెడుతున్న కూటమి ప్రభుత్వ పెద్దలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'శ్రామిక నేస్తం' పుస్తకావిష్కరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు ఎ.నరసింహారెడ్డి, ఎ.అన్నపూర్ణ, బొర్రా రవి, ఎస్.కె.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

క్రతువు నిర్వహిస్తున్న రుత్వికులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై షష్ఠిని పురస్కరించుకొని సుబ్రహ్మణ్యస్వామి కల్యాణాన్ని శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల ఉత్సవమూర్తులను రాజగోపురం ప్రాంగణంలోని కళావేదిక వద్ద వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా మంగళస్నానాలు చేయించారు. ఉత్సవమూర్తులను కల్యాణమూర్తులుగా అలంకరించారు. దేవస్థానం ఈవో శీనానాయక్‌తో గణపతి పూజ చేయించిన అనంతరం కల్యాణ క్రతువును వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉభయదాతలకు దేవస్థానం సిబ్బంది అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT WARANGAL
E.P.NO. 10 OF 2023
IN AA/CF Case No. 665 of 2020
Between:-
Shriram Chits Pvt. Ltd., formerly known as Shriram Chits Ltd., Warangal-I Branch. ...Decree Holder
And
Varikuppalo Ajaykumar & Others ... Judgment Debtors
JDr. No.2. **Kondapally Krishna Sunalini,** W/o. Ajaykumar, Aged About 47 Years, Occ: Asst. Professor, English KL University, Museum Road, Governorpet, Vijayawada, Andhra Pradesh, Emp.No.3006, R/o. H.No. 1-8-239/S/307, Laxmi Residency, Balasamudram, Hanamkonda.
JDr. No.3. **Boppidi Srinivas Reddy,** S/o. Laxmi Narsimha Reddy, Aged About 56 Years, Occ: Jr. Tech Officer, PR SD Mahabubabad, Emp Code: 2114714. R/o. H.No. 1-728/R1, Ramachandrapuram, Mahabubabad.
Please take notice that the above named Decree- Holder filed an execution petition against you and others for recovery of money, Notice were issued on you but you failed to receive the same, The above case is posted on **08.01.2026** for your appearance. Therefore, it is hereby required to appear before the above said court in person or through an advocate and file answer if any, on **08.01.2026 at 10.30 a.m** Otherwise the matter will be decided as per law.
// BY ORDER OF THE HON'BLE COURT \\
Sd/- **NALLELLA SURENDER,** B.A., B.L.
NALLELLA SUHAS, MBA, LLM., ADVOCATES
Flat No.301, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, Hanamkonda.

అప్పలరాజుపై పీడీ యాక్ట్ రద్దు చేయాలి

చేతులకు సంకెళ్లలా వేసుకుని నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నేతలు బాబూరావు, దోనేపూడి కాశీనాథ్, ఆంజనేయులు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ప్రజా ఉద్యమకారుడు, రైతు నాయకుడు, సీపీఎం నేత అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్‌ను రద్దు చేసి వెంటనే ఆయనను విడుదల చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం బీసెంట్‌రోడ్డులో సీపీఎం నేతలు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. చేతులకు ఇనుప గొలుసులు, తాళ్లతో సంకెళ్లు వేసుకుని కూటమి ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్‌లు మాట్లాడారు. పీడీ చట్టం అనేది రౌడీయిజం, గంజాయి వ్యాపారం చేసేవారిపై పెట్టే కేసులన్నారు. అనకాపల్లిలో స్థానిక ప్రజలతో కలిసి సమస్యలు పరిష్కరించాలని పోరాడే ప్రజానాయకుడు అప్పలరాజుపై పెట్టడం అంటే ఇంత కంటే దుర్మార్గం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఆయనపై 19 కేసులు ఉన్నాయని చెబుతున్నారని అవన్నీ ఉద్యమకారులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పీవీ ఆంజనేయులు, కోట కల్యాణ్, భూపతి రమణ, పి.కృష్ణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద పీజీ వైద్యుల శస్త్రచికిత్సలకు అనుమతిపై ఐఎంఏ అభ్యంతరం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ఆయుర్వేద పీజీ వైద్యులు శస్త్రచికిత్సలు చేసేందుకు అనుమతిస్తూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ చేసిన ప్రకటనను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండించింది. ఈమేరకు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.బాలరాజు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.సుభాష్‌చంద్రబోస్‌లు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. దేశంలోని చట్టపరమైన నిబంధనలు, శాస్త్రీయ సూత్రాలు, వైద్య విద్య నియంత్రణ చట్టాన్ని నేరుగా వ్యతిరేకించే ఇలాంటి ప్రకటనలపై ఐఎంఏ తన వ్యతిరేకత తెలియజేస్తోందన్నారు. ఇవి ప్రజలను తప్పుదోవ పట్టిస్తాయని, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం, ఆరోగ్య మంత్రి ఈ ప్రకటనలను తక్షణం ఉపసంహరించుకోవాలని, ఇలాంటి ప్రకటనలు చేసే ముందు గుర్తింపు పొందిన వైద్య సంస్థలతో సంప్రదించాలని ఐఎంఏ కోరింది. ఈ సమస్యను బాధ్యతాయుతంగా పరిష్కరించకపోతే చట్టపరంగా ముందుకు వెళతామని ఐఎంఏ స్పష్టం చేసింది.

మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ హర్షం

ఏపీలో ఆయుర్వేద వైద్యులు 58 రకాల శస్త్రచికిత్సలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రకటించడంపై ది మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఏపీ ఛైర్మన్ డాక్టర్ వేముల భానుప్రకాశ్ ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. 2020లో కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా సెంట్రల్ కౌన్సిల్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ అమెండ్‌మెంట్ రెగ్యులేషన్స్ 2020 ప్రకారం ఆయుర్వేద శల్య, శలాక్య విభాగాల్లో పీజీ పూర్తి చేసిన వారికి శస్త్రచికిత్సలు చేసేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ నిబంధనలు అమల్లోకి వచ్చి 5 సంవత్సరాలు గడిచినా.. గత ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆయుర్వేద వైద్యులు తమ నైపుణ్యాలను ప్రజలకు ఉపయోగపడేలా చేయలేకపోయారన్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతితో మూడు సంవత్సరాల పాటు శస్త్రచికిత్సల్లో శిక్షణ పొందిన ఆయుర్వేద శల్య, శలాక్య వైద్యుల నైపుణ్యానికి గుర్తింపు వస్తుందని డాక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.

స్కేటింగ్ పోటీల్లో సత్తా


పి.విజయ్ డానియేల్, పి.యోషిత్‌రెడ్డి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్‌లోని శరత్ రోలర్ స్కేటింగ్ అకాడమీకి చెందిన ఇద్దరు స్కేటర్లు జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు కైవసం చేసుకున్నారని అకాడమీ చీఫ్ కోచ్ మకాని శరత్‌కుమార్ తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో అకాడమీకి చెందిన పొనుగేటి యోషిత్‌రెడ్డి జూనియర్ (15-18)బాలుర ఇన్‌లైన్ విభాగంలో తలపడి రోడ్ పాయింట్ టు పాయింట్‌లో పసిడి, రోడ్ ఎలిమినేషన్‌లో పసిడి పతకాలు కైవసం చేసుకోగా.. పోతల విజయ్ డానియేల్ కేడెట్ (8-10)బాలుర క్వాడ్స్ విభాగంలో తలపడి రింక్-1, 2, రోడ్-2లో మూడు పసిడి పతకాలు సొంతం చేసుకున్నాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పతకాలు గెలుపొందిన స్కేటర్లను, శిక్షకులు రొసారియో అరుణ్ బాబు, టి.హర్షిత, రాష్ట్ర జట్టు మేనేజర్ జి.దుర్గాకుమార్‌లను జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం అధ్యక్షుడు డి.దుర్గాప్రసాద్, కార్యదర్శి డి.శ్రీనివాసరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు అభినందించారు.

28న కేబీఎన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో ఈనెల 28న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డి.పి.రామకృష్ణ తెలిపారు. కళాశాల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1965లో కళాశాల ప్రారంభించారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు వేలాది మంది విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడ్డారని వివరించారు. వారంతా ఈ సమ్మేళనానికి హాజరు అవుతున్నారని తెలిపారు. కళాశాల మరింత అభివృద్ధికి పునరంకితం కావాలనే లక్ష్యంతో కేబీఎన్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (కోసా) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోసా కార్యదర్శి జె.ఎన్.శ్రీనివాస్, కోశాధికారి ఎన్.శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి డి.హేమచంద్రరావు, కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అత్తపై కోడలు దాడి

మధురానగర్, న్యూస్‌టుడే: అత్తపై కోడలు దాడి చేసి గాయపరిచిన ఘటనపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ సుందరయ్య వీధికి చెందిన పుణ్యలక్ష్మీదుర్గకు ఇద్దరు కుమారులు. ఇద్దరికి వివాహం కాగా అంతా కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. గురువారం ఉదయం చిన్న కుమారుడు పవన్, చిన్న కోడలు లిఖిత గొడవపడ్డారు. ఆ తరువాత పవన్ డ్యూటీకి వెళ్లిపోయారు. రాత్రి 7.15 గంటల సమయంలో కోడలు లిఖిత అత్తతో గొడవ పడింది. కర్రతో కొట్టి, జుట్టుపట్టుకుని లాగి, గోళ్లతో రక్కిందని పుణ్యలక్ష్మీదుర్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పెద్ద కొడుకు, పెద్ద కోడలు తదితరులు లిఖితను ప్రశ్నించగా.. తాను కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆంజనేయవాగు ప్రాంతానికి చెందిన 19 ఏళ్ల యువతి ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఆ పాఠశాలలో ఎలక్ట్రిక్ పని చేసేందుకు ఆంజనేయులు అనే యువకుడు వస్తుండేవాడు. తరచూ ఆ యువకుడితో మాట్లాడుతుందని పాఠశాల నిర్వాహకులు తల్లిదండ్రులకు చెప్పారు. ఈనెల 24న పాఠశాలకు వెళ్తున్నట్లు చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520 008.

స్వాధీనత ప్రకటన
APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **ది.08-09-2025** వ తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.28,32,681.00 (అక్షరాల ఇరవైఎనిమిదిలక్షల ముప్పైరెండువేల ఆరువందల ఎనభైఒక్క రూపాయిలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు, చార్జీలతో సహా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు: 1. శ్రీ రాజులపాటి శివ బసవయ్య, తండ్రి: శ్రీ ఆర్. రాంబాబు 2. శ్రీ రాజులపాటి వీర వెంకట నాగ బాల కోటేశ్వరరావు, తండ్రి: శ్రీ ఆర్. రాంబాబు,** # 14-11-36/2, మొదటి అంతస్తు, అచ్యుతరామయ్య వీధి, హనుమాన్‌పేట, నారాయణ స్వామి గుడి దగ్గర, విజయవాడ-520 013, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు డోర్ నెం.23-16, ఫ్లాట్ నెం.110, పద్మావతి ఎన్‌క్లేవ్, న్యూ ఆర్ఆర్ పేట, అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ దగ్గర, విజయవాడ-520 015, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు # 1-47, జానకిరామాపురం, నాగేశ్వరరావుపేట, బంటుమిల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. **అకౌంట్ నెం. 37956841909-హోమ్ లోన్, 37960056322-సురక్ష లోన్** వీరిని కోరుతూ **ది:09-09-2025** న డిమాండ్ నోటీసును మరియు **ది:30-09-2025** న పత్రికా ప్రకటన ప్రచురించబడి రిజిష్టర్ పోస్టు ద్వారా మీకు పంపడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్థిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:22-12-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్థితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏదేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ **ది.08-09-2025వ** తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.28,32,681.00 (అక్షరాల ఇరవైఎనిమిదిలక్షల ముప్పైరెండువేల ఆరువందల ఎనభైఒక్క రూపాయిలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు, చార్జీలతో సహా మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత / హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్-ఏ: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, విజయవాడ విలేజ్ పోర్షన్, కంసాలిపేట, రాజరాజేశ్వరిపేట, రీ సర్వే నెం.74/2, సమీప డోర్ నెం.19-7-10, మొత్తం విస్తీర్ణం 2394 చ॥గ॥ల స్థలమునకు హద్దులు: తూర్పు: శ్రీ మెంటా జ్ఞానవెంకట కృష్ణ కిషోర్ యొక్క మిగిలిన ఆస్థి, దక్షిణం: డొంక, పడమర: 30 అడుగుల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: షేక్ బాషా మరియు ఇతరుల ఆస్థి. ఈ నాలుగు హద్దుల మధ్య గల విస్తీర్ణం 2394 చ॥గ॥లు లేక 2001.69 చ॥మీ॥ల స్థలములోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 39.9 చ॥గ॥లు లేక 33.36 చ॥మీ॥లు.

షెడ్యూల్-బి: ఎ షెడ్యూల్‌లోని పద్మావతి ఎన్‌క్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.110 నకు హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: లిఫ్ట్, ఓపెన్ టు స్కై, పడమరకు: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నెం.109 యొక్క ఆస్థి. ఈ నాలుగు హద్దుల మధ్యగల విస్తీర్ణం 610 చ॥అడుగుల ప్లింత్ ఏరియా 150 చ॥అడుగుల కామన్ ఏరియా, 2 వీలర్ మరియు కారు పార్కింగ్ ఏరియా 100 చ॥అడుగులు **శ్రీ రాజులపాటి వీర వెంకట నాగ బాల కోటేశ్వరరావు, తండ్రి: శ్రీ ఆర్. రాంబాబు** గారికి చెందిన రిజిష్టర్ సేల్ డాక్యుమెంట్ నెం.10568/2018, తేది:24-09-2018, విజయవాడ జెయస్ఆర్ఒ.

తేది : 22-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

రెండు కళ్లుకప్పినా.. మూడోకన్ను చూస్తుంది

ఏఎన్‌పీఆర్ కెమెరాలతో నిఘా

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కూడళ్లలో చుట్టుపక్కల అన్ని వైపులా చూసి, పోలీసులు లేకపోతే... ఎర్రలైటు పడినా జామ్మంటూ దూసుకుపోతుంటారు కొందరు. ఇలా నిబంధనలు అతిక్రమించిన వాహనదారులను సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు చెక్ పెడుతున్నారు. జిల్లా కేంద్రంలో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై పోలీసులు దృష్టి పెట్టారు. కూడళ్లలో సిగ్నల్‌లైట్లు ఉన్నా లెక్క చేయకపోవడం, ద్విచక్రవాహనాలపై ముగ్గురు వెళ్లడం, శిరస్త్రాణం లేకుండా ప్రయాణించడం, నోపార్కింగ్ స్థలంలో వాహనాలు నిలపడం, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటివి మితిమీరంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఆయా కూడళ్లలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది గమనిస్తే వెంటనే అడ్డుకుని జరిమానా విధిస్తున్నారు. కానీ పోలీసు సిబ్బంది పరిమితంగా ఉండటం వాహనదారులకు అవకాశంగా మారింది. ప్రస్తుతం అనకాపల్లిలో ఏర్పాటు చేసిన ఏఎన్‌పీఆర్ (ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్) కెమెరాల సాయంతో కూడళ్లలో పోలీసులు లేకపోయినా నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించడం వీలవుతుంది. అనకాపల్లి నెహ్రూచౌక్ వద్ద ఏడు, జాతీయ రహదారి కొత్తూరు కూడలి వద్ద ఏడు కెమెరాలు ఏర్పాటుచేశారు. నిబంధనలు పాటించని వాహనాల నంబర్ ప్లేట్లను ఈ కెమెరాలు పసిగడతాయి. వెంటనే నంబర్ ఆధారంగా జరిమానా విధిస్తారు. మూడు రోజుల నుంచి ఈ ప్రక్రియ చేపడుతున్నారు.

తేదీ	కేసులు
24	36
25	15
26	24

ద్విచక్రవాహనంపై ముగ్గురు వెళ్తుండగా చిత్రీకరించిన కెమెరా

నిబంధనలు పాటించండి : ట్రాఫిక్ పోలీసులు అక్కడ లేరు.. ఎలాగైనా వెళ్లవచ్చని వాహనదారులు అనుకోవడానికి వీలులేదు. అనకాపల్లిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కెమెరాలు ఉన్నాయి. నిబంధనలు అతిక్రమించే వాహనాలకు వీటి ద్వారా జరిమానా విధిస్తున్నాం. మూడు రోజుల నుంచి దీన్ని అమలుచేస్తున్నాం ఎస్పీ ఆదేశాలతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. నిబంధనలు పాటించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వాహనదారులు సహకరించాలి.

– వెంకట నారాయణ, అనకాపల్లి ట్రాఫిక్ సీఐ

'కిరండూల్'..కిక్కిరిసే..!



అరకు ప్రయాణికులకు అవస్థలు

శీతాకాలంలో అరకు ప్రకృతి అందాలు చూసేందుకు పర్యాటకులు రోజూ ఉదయం విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో కిరండూల్ వెళ్లే రైలును ఆశ్రయిస్తుంటారు. ఏటా పర్యాటకుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు నడిపే వాల్తేర్ డివిజన్ అధికారులు.. ఈ ఏడాది కొత్తగా ఎలాంటి రైళ్లు ప్రకటించలేదు. దీంతో శుక్రవారం ఉదయం సాధారణ ప్రయాణికులతో పాటు, పర్యాటకులంతా కిరండూల్ రైలు ఎక్కేందుకు పోటీ పడ్డారు. సీటు కాదు కదా, కనీసం కాలు మోపేంత చోటున్నంత రద్దీ నెలకొంది. – విశాఖపట్నం, న్యూస్‌టుడే

ఎరువులు అరకొర

రబీ సాగుకు ఆదిలోనే కష్టాలు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

రబీ ప్రారంభ దశలోనే జిల్లాలో ఎరువుల కొరత వెంటాడుతోంది. అవసరం ఎంత ఉన్నా తక్కువే అందిస్తున్నారు. దీంతో అన్నదాతలు ప్రైవేటు దుకాణాలను ఆశ్రయించాల్సి వస్తోంది. డిమాండును ఆసరాగా చేసుకుని.. దుకాణ యజమానులు రేట్లు అమాంతం పెంచేస్తున్నారు.

రాంబిల్లి మండలం కొప్పుగొండుపాలెంలో ఎరువుల కోసం బారులు తీరిన రైతులు

జిల్లాలో రబీ సాగు తక్కువ. దేవరపల్లి, రాంబిల్లి, మునగపాక, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అచ్యుతాపురం వంటి మండలాల్లో సాగవుతోంది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో ఎరువుల నిల్వలు సంపూర్ణంగా ఉన్నాయని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఇటీవల రాంబిల్లిలోని మురకాడ రైతుసేవా కేంద్రానికి కేవలం 24 టన్నుల యూరియా వచ్చింది. అది రెండు రోజుల్లో రైతులు తీసుకెళ్లిపోయారు. కానీ.. మళ్లీ నిల్వలు రాలేదు. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లోని రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. దేవరపల్లి మండలంలోని డీబీటీ పరికరాల్లో సాంకేతిక లోపం కారణంగా.. విక్రయాల్లో జాప్యం జరుగుతోంది.

జిల్లాలో రబీ విస్తీర్ణం	2500 హెక్టార్లు
ఎరువు అవసరం	1,944 మెట్రిక్ టన్నులు
సరఫరా అయింది	1,711 మెట్రిక్ టన్నులు

ఒక్కొక్కరికి ఒక్కో బస్తానే..: రైతు సేవా కేంద్రాలకు రబీ పంటకు తొలివిడతగా ఒక్కో రైతుకు ఒక్క బస్తానే ఇస్తున్నారు. కొన్నిచోట్ల నిల్వలు అయిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రాంబిల్లి, దేవరాపల్లి, కశింకోట మండలాల్లో పాస్‌పుస్తకం ఎవరి పేరుపై ఉంటే వాళ్లే రావాలంటూ నిబంధనలు పెడుతున్నారు. దీంతో కౌలుదారులు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మునగపాక, అచ్యుతాపురంలోని కొన్ని రైతుసేవా కేంద్రాలకు ఇంకా ఎరువులు సరఫరా కాలేదు. దీంతో సాగుదారులు డీలర్లను ఆశ్రయించాల్సి వస్తోంది.

ఆరు కట్టలే ఇచ్చారు..: ఖరీఫ్‌లో వరదలకు పంట నీటమునిగిపోయింది. రబీలోనైనా కలిసొస్తుందని తొమ్మిది ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాను. ప్రస్తుతం 9 ఎరువుల కట్టలు అవసరముంది. కానీ.. ఆరు కట్టలే అధికారులు ఇచ్చారు. మిగతా మూడింటి సంగతి అడిగితే.. అందరికీ సర్దవలసి ఉంటుందంటున్నారు. మూడు కట్టలు ప్రైవేటుగా కొనుగోలు చేస్తే.. కట్ట రూ. 450 వరకు తీసుకుంటున్నారు.

– మండిన తాతారావు, వైఎల, రాంబిల్లి మండలం

ఇబ్బందులుంటే ఫిర్యాదు చేయండి: జిల్లాలో కావల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి. కొన్ని చోట్ల గడ్డిని పెంచేందుకు వినియోగిస్తున్నారని తక్కువగా ఇస్తున్నాం. ఎవరికి కావాలన్నా.. సంబంధిత రైతు సేవా కేంద్రాలను సంప్రదించవచ్చు. ఎరువుల విక్రయాల్లో డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయి. – ఆశాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి

శుభ్రత నమూనాలో మేటి.. జాతీయ స్థాయిలో పోటీ

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: చోడవరం జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల బాలికలు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 19న ఈ పాఠశాలలో జిల్లాస్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందులో జీవనశైలి సరిచేసుకుంటే మన పేగు ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని 9వ తరగతి చదువుతున్న బాలికలు ఆర్.లేఖన, బి.వాత్సల్య రూపొందించిన నమూనా ప్రాజెక్టు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ నెల 23, 24 తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో హెల్త్ అండ్ హైజీన్ విభాగంలో బయాలజీ గైడ్ ఉపాధ్యాయిని బి.మల్లేశ్వరి ఆధ్వర్యంలో ప్రదర్శించిన ప్రాజెక్టు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, విద్యాకమిటీ ఛైర్మన్ గుమ్మాల సత్తిబాబు, ఉపాధ్యాయ సిబ్బంది జాతీయ స్థాయిలో కూడా బాలికలు ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు.

ఎంపికైన ప్రాజెక్టు నమూనా

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు క్షత్రియ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✤ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' క్షత్రియ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✤ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, డిసెంబరు 27న), రేపు(ఆదివారం, డిసెంబరు 28న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✤ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

జైపూర్‌లో మెరిసిన చోడవరం అందం!

రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్‌లో జరిగిన అందాల పోటీల్లో చోడవరానికి చెందిన యువతి గొర్లె అదితి మెరిసింది. ఈమె చోడవరం పట్టణానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు గొర్లె అప్పలనాయుడు మనుమరాలు. ఈమె తల్లిదండ్రులు అరుణ, రఘురామ్ ఉద్యోగ రీత్యా బెంగళూరులో ఉంటున్నారు. జైపూర్‌లో ఇటీవల జరిగిన యూఎంబీ మిస్ ఇండియా-2025 పోటీల్లో 21 నుంచి 23 ఏళ్ల వయో పరిమితి విభాగంలో అదితి అందరినీ మెప్పించి విజేతగా నిలిచింది. ఈమెకు బాలివుడ్ నటి నేహా దూఫియా అవార్డును అందించారు. అదితి విజయంపై చోడవరం పట్టణానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

– చోడవరం, న్యూస్‌టుడే

ఆరోగ్య పరిరక్షణ గాలికి!

అనకాపల్లి గవరపాలెంలో ఓపెన్ జిమ్ పరికరాలు వృథాగా పడి ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో జీవీఎంసీ పాఠశాల ప్రహరీని ఆనుకొని దీనిని ఏర్పాటు చేశారు. పలురకాల వ్యాయామ పరికరాలను పెట్టారు. వీటిని కొద్ది రోజులు ఉపయోగించారు. ప్రస్తుతం దీని సమీపంలోనే రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో లోపలకు వెళ్లేందుకు అవకాశం లేకుండా గేట్లకు తాళాలు వేశారు. ప్రస్తుతం పరికరాల చుట్టూ తుప్పలు పేరుకుపోయాయి. ఇదే విధంగా మరి కొద్ది రోజులు వదిలేస్తే పరికరాలు తుప్పు పట్టి పోతాయని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– అనకాపల్లి, న్యూస్‌టుడే

తుప్పల్లో వ్యాయామ పరికరాలు

కుట్టు శిక్షణ.. కంచికి!

మహిళలకు స్వయం ఉపాధి కల్పించడానికి దేవరాపల్లిలో ఏడాది కిందట తెరిచిన కుట్టు శిక్షణా కేంద్రం పట్టుమని మూడు నెలలు నడవ లేదు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ పూర్వ కార్యాలయ భవనంలో ఈ కేంద్రం ఏర్పాటు చేశారు. మూడునెలల తరవాత మూసేశారు. లేని భవనంలో విలువైన ప్రభుత్వ సొమ్మును నిర్లక్ష్యంగా వదిలేశారు. ఈ కేంద్రంలో రోజూ సుమారు 50 మంది శిక్షణ పొందేవారు. మూడు నెలల పాటు శిక్షణ పొందినవారికి ఇంతవరకు ధ్రువపత్రాలు, ఉచిత కుట్టుమిషన్లు ఇవ్వలేదు. అందులో పనిచేసిన ఇద్దరు మహిళలకు జీతాలు ఇవ్వలేదు.

– న్యూస్‌టుడే, దేవరాపల్లి

దేవరాపల్లి శిక్షణ కేంద్రంలో నిరుపయోగంగా మిషన్లు

నడిసంద్రంలో మునిగిన బతుకు నావ

❑ మత్స్యకారుడు గల్లంతు
❑ బోటును ఢీకొన్న కార్గో నౌక

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఉపాధినిచ్చే సముద్రమే కుటుంబాన్ని విషాదంలోకి నెట్టింది. పూడిమడక తీరంలో చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు గల్లంతయ్యాడు. అతడి ఆచూకీ కోసం తీర గస్తీదళం, మెరైన్ పోలీసులు సముద్రంలో జల్లెడ పడుతున్నారు. అచ్యుతాపురం మండలం పూడిమడకకు చెందిన వాసుపల్లి సత్తయ్య, వాసుపల్లి గున్నయ్య, వాసుపల్లి బంగారురాజు, అర్జిల పరదేశి, బచ్చుల గణేష్‌తో కలిసి రాంబిల్లి మండలం కొత్తపట్నానికి చెందిన కొమరాణి నీలాకరి (48) ఈనెల 23న సముద్రంలో చేపలవేటకు వెళ్లాడు. పూడిమడక తీరం నుంచి 60 కిలోమీటర్ల దూరంలో 24వ తేదీ మధ్యాహ్నం వీరి పడవను ఇదే మార్గంలో వెళ్తున్న పెద్ద కార్గో నౌక ఢీకొంది. నౌక ఢీకొన్న వేగానికి పడవలో ఉన్న నలుగురు ఎగిరి సముద్రంలో పడ్డారు. నీట మునిగిన వారిలో ముగ్గురు పైకిలేచి ఊపిరి తీసుకున్నారు. పడవలో ఉన్న ఇద్దరు వారిని ఎక్కించుకోగా కొత్తపట్నానికి చెందిన నీలాకరి ఆచూకీ మాత్రం వీరికి లభించలేదు. సమీపంలో వేటసాగిస్తున్న మత్స్యకారుల సాయంతో మూడు గంటల పాటు సముద్రంలో అన్వేషించినా ఉపయోగం లేకపోయింది. దెబ్బతిన్న పడవతో ఏడు గంటలు ప్రయాణం చేసి తీరానికి చేరుకుని అధికారులకు సమాచారం అందించారు.

ప్రాణాలతో బయటపడ్డ ఐదుగురు మత్స్యకారులు

100 అడుగుల లోతుకుపోయాం : చేపలవేట అనంతరం కొంత సమయం విశ్రాంతి తీసుకోవాలనుకున్నాం. కళ్లు తెరిచేలోగా కళ్లముందు కొండంత నౌక ప్రత్యక్షమైంది. దాని నుంచి పడవను తప్పించడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పడవ మధ్యభాగాన్ని నౌక బలంగా ఢీకొనడంతో పైన ఉన్న నలుగురం ఎగిరి నీటిలో పడ్డాం. బతుకుతామనే ఆశపోయింది. అదృష్టవశాత్తు పడవ విరిగిపోలేదు. నలుగురిలో ముగ్గురం 100 అడుగుల కిందకు వెళ్లిపోయి మళ్లీ బయటకు వచ్చాం. వలలు, గేలాలు, వంటసామగ్రి సముద్రంలో మునిగిపోయాయి.

– ప్రమాదం నుంచి బయటపడ్డ మత్స్యకారుల మాటలు..

31న పింఛన్ల పంపిణీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జనవరి 1కి బదులుగా ఈనెల 31న ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఈ నెల 31న పింఛన్ల పంపిణీ చేయాలని ఆదేశించిందన్నారు. జిల్లాలో 24 మండలాలతో పాటు అనకాపల్లి జీవీఎంసీ నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీల పరిధిలో 2,55,680 మంది లబ్ధిదారులకు రూ. 108.65 కోట్ల మేర పంపిణీ చేస్తామన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. లబ్ధిదారులు అందరూ ఈనెల 31న ఇంటి వద్ద అందుబాటులో ఉండాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛను నగదు అందిస్తారన్నారు.

తెలుగు మహాసభలకు ఆహ్వానం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 5 వరకు గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నాయి. ఈ సభలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ సభాపతి అయ్యన్నపాత్రుడిని పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ శుక్రవారం కలిసి ఆహ్వానించారు. తెలుగువారి అనురాగ సంగమం నినాదంతో నిర్వహించే ఈ సభ ప్రధాన వేదిక నందమూరి తారకరామారావు పేరిట, శ్రీనాథ కవి, జాషువా, ఘంటసాల పేర్లతో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మూడు రోజులపాటు అవధానాలు, సాహిత్య సదస్సులు, జానపద కళలు, నాటక ప్రదర్శనలు తెలుగు భాష వైభవాన్ని చాటేలా జరుగుతాయన్నారు. పరిషత్తు ఉపాధ్యక్షుడు మేడికొండ శ్రీనివాసచౌదరి, సలహాదారు అడ్డాల వాసు పాల్గొన్నారు.

సభాపతి అయ్యన్నకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గజల్ శ్రీనివాస్

మధుర క్షణాలు.. మరువక ముందే తుదివీడ్కోలు

రోడ్డు ప్రమాదంలో జూనియర్ ఇంజినీర్ దుర్మరణం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: స్నేహితునితో కలిసి నవ్వుతూ గడిపిన క్షణాలే జీవితంలో చివరి జ్ఞాపకాలుగా మిగిలాయి. మిత్రుడు ప్రేమతో అందించిన విందు స్వీకరించి చేసిన తిరుగు ప్రయాణమే ఆఖరి మజిలీగా మారిపోయింది. అచ్యుతాపురం మండలం నునపర్తి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని జూనియర్ ఇంజినీర్ దుర్మరణం పాలయ్యాడు. అచ్యుతాపురం ఎస్సై వెంకటరావు కథనం ప్రకారం.. కశింకోట మండలం తాళ్లపాలెం వద్ద బంగారయ్యపేటకు చెందిన గడియాకారి హర్షిత్ కిరణ్ (21) అచ్యుతాపురం నాన్ సెజ్‌లోని కంపెనీలో జూనియర్ ఇంజినీర్‌గా నాలుగేళ్లగా పనిచేస్తున్నారు. రోజూ మాదిరిగా గురువారం ఉదయం ఏ-షిఫ్ట్‌నకు వచ్చిన ఆయన మధ్యాహ్నం 2.15 గంటలకు స్నేహితుడు క్రిస్మస్ విందుకు పిలవడంతో పరవాడ వెళ్లారు. సాయంత్రం తిరిగి స్వగ్రామం వెళ్లడానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. అచ్యుతాపురం మండలంలోని నునపర్తి వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వేగంగా వచ్చిన వ్యాన్ ఢీకొని తలపై నుంచి వెళ్లిపోయింది. తలకు శిరస్త్రాణం ధరించినా అధిక బరువుతో ఉన్న వ్యాను కావడంతో యువకుడు మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఇంజినీర్ దుర్మరణం గ్రామంలోనూ, కంపెనీలో పనిచేసే సహ ఉద్యోగుల్లోనూ విషాదం నింపింది. ఎన్నో కలలు కన్నావు.. ఇలా అర్ధాంతరంగా వెళ్లిపోయావా అంటూ కుటుంబ సభ్యులు పెట్టిన రోదనలు చూపరులను కన్నీరు పెట్టించాయి. నవ్వులతో నిండిన జీవితం నిశ్శబ్దంగా ముగియడంపై సహ ఉద్యోగులు విచారం వ్యక్తం చేశారు. వచ్చేనెల 28న ఇతని పుట్టినరోజు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గడియాకారి హర్షిత్ కిరణ్ (పాతచిత్రం)

జోరుగా.. హాయిగా.!

విశాఖ నుంచి పెరుగుతున్న గగనయానం

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గగనయానం జోరుగా సాగుతోంది. ఇక్కడి నుంచి దేశంలోని 13 ప్రాంతాలకు విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అందుకు తగ్గట్టుగా ప్రయాణికుల సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతోంది. విశాఖ నుంచి దేశీయంగా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండియా వన్ ఎయిర్ సర్వీసులు నడుపుతుండగా.. స్కూట్, ఇండిగో సంస్థలు అంతర్జాతీయ సర్వీసులు నడుపుతున్నాయి.

అంతర్జాతీయ సర్వీసులు..

స్కూట్ : 380
ఇండిగో : 274

81.54 శాతం సమయానికి రాకపోకలు: విమానాల రాకపోకల్లో ఈ ఏడాది విశాఖ విమానాశ్రయం సగటున 81.54 శాతం ఆన్-టైం పెర్ఫార్మెన్స్ (సమయానికి రాకపోకలు) కనబరిచింది. అందులో ఇండియా వన్ ఎయిర్ గరిష్ఠంగా 90.86, ఇండిగో 83.98 శాతం ఓటీపీ నమోదు చేశాయి. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు మధ్య కాలానికి గణాంకాలు విడుదల చేసింది. దేశీయంగా మొత్తం 19,136 విమానాలు రాకపోకలు సాగించాయి. ఈ పదకొండు నెలల్లో 654 అంతర్జాతీయ సర్వీసులు ఆపరేట్ అయ్యాయి. జనవరి నుంచి నవంబరు వరకు విశాఖ విమానాశ్రయం నుంచి మొత్తం 19,790 విమానాలు రాకపోకలు సాగించాయి. అందులో 13,550 సర్వీసులు ఇండిగో సంస్థకు చెందినవే.

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్యలో రాకపోకలు సాగించిన సర్వీసుల సంఖ్య 2.1 శాతం, ప్రయాణికుల సంఖ్య 4.9 శాతం పెరిగింది.

సంవత్సరం	సర్వీసులు	ప్రయాణికులు
2024	13,875	18,22,506
2025	14,160	19,12,390

జనవరి-నవంబరు మధ్యలో రాకపోకలు సాగించిన దేశీయ సర్వీసులు..

ఇండిగో	13,550
ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్	2,970
ఎయిర్ ఇండియా	2,058
ఇండియా వన్ ఎయిర్	558

ఎంత మంది ప్రయాణికులంటే: విశాఖ విమానాశ్రయం నుంచి గురువారం 54 దేశీయ సర్వీసులు రాకపోకలు సాగించాయి. వాటిలో మొత్తం 4,687 మంది ప్రయాణికులు విశాఖకు చేరుకోగా.. 4,002 మంది పొరుగు ప్రాంతాలకు వెళ్లారు. బుధవారం అబుదాబి, సింగపూర్ విమాన సర్వీసుల్లో 370 మంది నగరానికి రాగా.. 337 మంది ఇక్కడి నుంచి బయలుదేరారు.

సత్వర స్పందనే కీలకం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: డిజిటల్ లావాదేవీలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. రూ. 1 మొదలుకొని రూ. లక్ష వరకూ లావాదేవీలన్నీ సెల్‌ఫోన్‌లోనే సాగిస్తున్నారు. జిల్లాలో ఏటా సుమారు రూ. 50 వేల కోట్ల విలువైన 15 కోట్లకు పైగా లావాదేవీలు సాగిస్తున్నారు. చాలా మంది నగదు వాడకం అన్నదే మానేశారు. రోజువారీగా ఇలా రూ.కోట్లలో డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. జిల్లాలో ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించే చలానాలన్నీ డిజిటల్ చెల్లింపుల్లోనే చేస్తున్నారు. బ్యాంకులకు అయినా సెలవులు ఉంటాయికానీ ఆన్‌లైన్ చెల్లింపులకు సెలవు సమయంతో పనిలేదు. ఖాతాలో డబ్బులుంటే చాలు. ఒక్కొక్కసారి మనం పంపాలనుకున్న వారి ఖాతాకు కాకుండా పొరపాటున వేరొకరి ఖాతాకు నగదు బదిలీ అవుతుంది. లేకుంటే పెండింగ్‌లో ఉండిపోతాయి. అలాంటి సమయాల్లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. తిరిగి రాబట్టుకునే అవకాశం ఉంది. ఇతర ఖాతాల్లోకి వెళ్లిపోయినా, నగదు పెండింగ్‌లో ఉండిపోయినా 24 గంటల వ్యవధిలో ఎన్‌పీసీఐ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయొచ్చు లేదా టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్‌చేసి చెప్పొచ్చు. లావాదేవీకి సంబంధించిన స్క్రీన్ షాట్ తీసుకుని సమర్పించాలి. సైబర్ క్రైంకు సంబంధించి ఫోన్‌పే లేదా ఓటీపీ ద్వారా ఖాతాల్లో నగదు ఖాళీ అయితే వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేయాలి. ఆయా బ్యాంక్ బ్రాంచి కార్యాలయాలకు వెళ్లి సమస్య చెప్పుకోవచ్చు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. గంజాయి స్మగ్లర్!

పోలీసుల అదుపులో 8 మంది సభ్యుల ముఠా

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశాలో కొనుగోలు చేసి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల మీదుగా తమిళనాడుకు తరలిస్తున్న 74 కేజీల గంజాయిని నాతవరం పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోదుగులపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గాదె రేణుకతో సహా 8 మంది ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఒక కారు, రెండు స్కూటర్లు, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 33.1 లక్షలు ఉంటుందని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు.

★ నర్సీపట్నం - తుని రహదారిలో శృంగవరం అటవీ ప్రాంతంలో నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, నాతవరం ఎస్సై తారకేశ్వరరావు సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా కారులో గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. పాడేరు మండలం దబ్బాపుట్టు గ్రామానికి చెందిన అండెంగుల రవికుమార్, చింతపల్లి మండలం చెర్లోపల్లికి చెందిన ఒకదండం లతితకుమారి, గూడెంకొత్తవీధి మండలం పెదవలసకు చెందిన పొన్నగంటి మణికుమారి ఒడిశాలోని బలమెలలో 74 కేజీల గంజాయి కొనుగోలు చేశారు. విజయనగరం జిల్లాకు చెందిన రేణుక, తమిళనాడులోని తంజావూరు జిల్లా కారిపాడు ప్రాంతానికి చెందిన సూర్యకాళిదాస్‌కు మధ్యవర్తుల ద్వారా గంజాయి విక్రయించారు.

★ రేణుక బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసేది. గతంలో ఆమెపై కేసు నమోదు కావడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. సూర్యకాళిదాస్‌తో కలిసి ఏడాదిగా నర్సీపట్నంలోని శారదానగర్‌లో నివాసం ఉంటున్నారామె. ఏజెన్సీలో కొనుగోలు చేసిన గంజాయిని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతోపాటు శ్రీలంకకు తరలిస్తుంటారు. చిన్న చిన్న పొట్లాలుగా విక్రయించడం ద్వారా కేజీకి రూ.25 వేల వరకు సంపాదిస్తున్నారు.

★ కారు డ్రైవర్లుగా తమిళనాడులోని రామనాథపురం జిల్లా అరుముతి మంగళం గ్రామానికి చెందిన మదన్‌కుమార్ అంటోనిస్వామి, తంజావూరు జిల్లా నయనకులం గ్రామానికి చెందిన నాదముత్తు, మధ్యవర్తిగా వ్యవహరించిన రావికమతం మండలం కొత్తకోటకు చెందిన అడ్డూరి ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

★ రేణుకపై సాలూరు, పాయకరావుపేట, బెంగళూరులోని జేసీ నగర్ పోలీసు స్టేషన్లలో నాలుగు కేసులు, కాళిదాసుపై చెన్నైలో ఒక కేసు, అడ్డూరి ప్రసాద్‌పై నక్కపల్లిలో రెండు కేసులు, మదనకుమార్ అంటోనిస్వామిపై అడ్డూరు, సైదాపేటలో రెండు కేసులు, నాదముత్తుపై మంగడిలో ఒక కేసు, రవికుమార్‌పై విశాఖపట్నం టూ టౌన్ స్టేషన్‌లో ఒక కేసు, లలితకుమారిపై ఎలమంచిలి పట్టణ స్టేషన్‌లో ఒకకేసు, మణికుమారిపై విశాఖపట్నం న్యూపోర్ట్ స్టేషన్‌లో ఒక కేసు ఉందని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు.

గంజాయితో పోలీసులకు పట్టుబడిన నిందితులు

(c) eenadu

కళాశాల గేటు ఎదుట బైఠాయించిన విద్యార్థులు

ఉపాధ్యాయులే బూతులు తిడుతుంటే ఎలా?

ఎంఎస్ఎంఈ విద్యార్థుల ఆందోళన

రాంబిల్లి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను అవమానించేలా మాట్లాడటంతోపాటు బాలికల వసతి గృహాల్లో అర్ధరాత్రి తనిఖీల పేరుతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ రాంబిల్లి మండలం పూడిలోని ఎంఎస్ఎంఈ కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం ఆందోళన బాటపడ్డారు. తరగతులను బహిష్కరించి ప్రధాన ద్వారం వద్ద బైఠాయించారు. ప్రిన్సిపల్ మురళీకృష్ణ, డీజీఎం ప్రసాద్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళా వార్డెన్ లేకుండా టార్చ్‌లైట్లు వేస్తూ గదుల్లోకి ప్రవేశిస్తున్నారని, దీనిని వ్యతిరేకిస్తే కళాశాల నుంచి సస్పెండ్ చేస్తామని బెదిరిస్తున్నారని బాలికలు ఆరోపించారు. రాత్రి సమయంలో పురుషులు హాస్టల్లో ఏవిధంగా తనిఖీలు చేస్తారని మండిపడ్డారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు బూతులు తిట్టడంపై తల్లిదండ్రులు సైతం అభ్యంతరం వ్యక్తంచేశారు. కళాశాలలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని, ఇక్కడ పనిచేస్తూ మరోచోట ఇక్కడ తయారైన వస్తువులతో వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే విధంగా వేధిస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ నిర్వహిస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని చెబుతున్నారు. న్యాయం జరిగే వరకు తరగతులకు హాజరుకాబోమని తెలిపారు. దీనిపై డీజీఎం ప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నిలిపివేయడంతో విద్యార్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. క్రమశిక్షణగా ఉండమంటే ఆందోళన చేస్తున్నారని, కొందరు వెనుక ఉండి విద్యార్థులను రెచ్చగొడుతున్నారనే అనుమానాన్ని వ్యక్తం చేశారు.

బ్రాండిక్స్‌కు రావాలని ఆర్ఎస్ఎస్ చీఫ్‌కు ఆహ్వానం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విశ్వ హిందూ పరిషత్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్‌సింగ్ భగవత్‌ను బ్రాండిక్స్ అపెరల్ సిటీలో పర్యటించాలని కోరినట్లు ఈ సంస్థ భారతీయ భాగస్వామి దొరస్వామి తెలిపారు. భగవత్‌తో కలిసి ఆయన తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. ఏపీలో ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ఆయన చర్చించారన్నారు.

IN THE COURT OF ANDHRA PRADESH AT AMARAVATI
Crl.P.No.6373 of 2025

Between:
Joga Bala Devi, D/o. Eswara Rao, Aged about 20 years, **Occ:** Un Employee, R/o. Behind Sub Station, Cheedikada Road, Chodavaram Village, Anakapalli District. **...Petitioner / De-facto Complainant**
AND
(1) State of Andhra Pradesh, S.H.O, A.Koduru Police Station, Circle Inspector, K. Kotapadu Circle, Anakapalli District. Rep. by its Public Prosecutor, High Court of Andhra Pradesh at Amaravati. **...Respondent**
(2) Barnikana Hari Krishna, S/o Chinabuloka, Aged about 26 years, Occ: Army Employee, R/o. Narsapuram Village, Chodavaram Mandal, Anakapalli District, presently working as operator, 162 Medium Regiment, Jammu & Kashmir. **... Respondent / Accused**

NOTICE

To,
Barnikana Hari Krishna, S/o .Chinabuloka, Aged about 26 years, Occ: Army Employee, R/o Narsapuram Village, Chodavaram Mandal, Anakapalli District.

It is to inform you that the petitioner filed the above Crl. P.No 6373/2025 before the Hon'ble high court of A.P. at Amaravati, seeking to cancel the anticipatory bail granted to you vide order Dtd. 23-04-2025 in Crl. M.P. No. 522/2025 in Cr.No. 36/2025 of A.Koduru Police Station by the Hon'ble IX Additional District Sessions Judge Court, Chodavaram. Earlier, we have sent the notice to your house address and the same was received by your family members as you were not there. Hence the Hon'ble High Court ordered notice through paper publication vide order Dtd. 17-12-2025 and posted the case for 3 weeks.

Hence take the notice and appear either in person or through an advocate on the date of hearing.

Sri MSS GOWRI SHANKARA RAO,
Advocate, Chodavaram.
on the instructions of
Sri. I. Koti Reddy, Advocate, Amaravati.

Anakapalli,
Dt: 26/12/2025

పరుగులు రాబట్టి.. పైచేయి సాధించే..!

ఉత్సాహంగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025'

పరుగు కోసం ప్రయత్నం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' టోర్నీలో శుక్రవారం వివిధ జట్ల క్రీడాకారులు బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించారు. 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా గాయత్రి విద్యాపరిషత్ జట్టు బౌలరు కె.ప్రణవ్ (5 వికెట్లు) ఎంపికయ్యాడు.

▶ **గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ పీజీ కోర్సెస్-అటనామస్ (ఎంవీపీకాలనీ) 'వర్సెస్' అలెయన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ :** తొలుత గాయత్రి విద్యాపరిషత్ జట్టు 10 ఓవర్లలో 79 పరుగులకు ఆలౌటైంది. జట్టులో ఎస్.శివచైతన్య 35 పరుగులు చేశాడు. అలెయన్స్ కాలేజ్ జట్టు బౌలర్లు పి.కార్తికేయ 4, హర్షిత్ 2 వికెట్లు తీశారు. తర్వాత అలెయన్స్ కాలేజ్ జట్టు 8.2 ఓవర్లలో 47 పరుగులకే అన్ని వికెట్లు కోల్పోయింది. జట్టులో తరుణ్ 8 పరుగులు చేశాడు. గాయత్రి విద్యా పరిషత్ జట్టు బౌలర్లు కె.ప్రణవ్ 5, టి.జతిన్ 3 వికెట్లు తీశారు.

గెలుపొందిన గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ పీజీ కోర్సెస్ జట్టు

నేడు జరిగే మ్యాచ్‌లు

★ **ఉదయం 8 గంటలకు :** సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ × గీతం యూనివర్సిటీ జట్టు. ★ **10 గంటలకు :** గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (రుషికొండ) × విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ). ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఎన్ఎస్ఆర్ఐటీ కాలేజ్(శొంఠ్యాం) × ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (పెందుర్తి).

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

కె.ప్రణవ్ (5 వికెట్లు)

▶ **డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ 'వర్సెస్' అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ :** మొదట డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 73 పరుగులు చేసింది. జట్టులో పి.సంజయ్ 20, ఎస్.సాయిగణేష్ 14 పరుగులు చేశారు. అవంతి ఇంజినీరింగ్ జట్టు బౌలర్లు జగదీష్, హరీష్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం అవంతి ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 55 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో పి.మధు 13, ఆర్.హరీష్ 10 పరుగులు చేశారు. బుల్లయ్య జట్టు బౌలర్లు రాజు, కార్తీక్ చెరో 2 వికెట్లు తీశారు.

విజయం సాధించిన డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు

సత్తా చాటిన మిసెస్ ఏవీఎన్ డిగ్రీ కళాశాల జట్టు

▶ **మిసెస్ ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ 'వర్సెస్' ఉషోదయ డిగ్రీ కాలేజ్ (చోడవరం) :** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. జట్టులో ఎండీ ఉమర్ 38, బి.సింహాద్రి 27 పరుగులు చేశారు. ఉషోదయ జట్టు బౌలర్ సునీల్ ఓ వికెటు తీశాడు. తర్వాత ఉషోదయ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 60 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో గణేష్, సునీల్ చెరో 10 పరుగులు చేశారు. ఏవీఎన్ జట్టు బౌలర్లు కల్యాణ్, వినోద్ చెరో 2 వికెట్లు తీశారు.

28న జరిగే మ్యాచ్‌లు

★ **ఉదయం 8 గంటలకు :** ఆంధ్ర మెడికల్ కాలేజ్ × డాక్టర్ వీఎస్.కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్.
★ **10 గంటలకు :** రఘు ఇంజినీరింగ్ కాలేజ్ × డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ డిగ్రీ అండ్ పీజీ.
★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఆదిత్య డిగ్రీ కాలేజ్ (గాజువాక) × అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (NECC) (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall — The joy of life — ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL University (Deemed to be University)
Regional Sponsor: GGU Godavari Global University, Rajamahendravaram, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat
Dolphin Diagnostic Services
District Sponsor: Tirumala విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

ప్రభుత్వ స్థలాల కబ్జా ఉపేక్షించం

స్పందనకు వందనం

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని తహసీల్దార్ ఆనందరావు పేర్కొన్నారు. గొలగాం పంచాయతీ కొత్త తలారివానిపాలెంలో ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలపై 'ఆపేదెవరు' శీర్షికతో ఈనెల 25న 'ఈనాడు'లో వెలువడిన కథనానికి స్పందించారు. సర్వే నం.283లో అక్రమ నిర్మాణాలు పరిశీలించి నివేదిక ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. వీఆర్వో చందరరావు, సిబ్బంది శుక్రవారం నిర్మాణ పనులను నిలిపివేయించారు. కొందరు ఇందిరమ్మ పట్టాలు ఉన్నాయని వీఆర్వోకు ఇచ్చారు. ఆ పట్టాలను తనిఖీ చేస్తామని, నకిలీవని తేలితే నిర్మాణాన్ని కూల్చివేస్తామని పేర్కొన్నారు.

స్నేహితులే హతమార్చారు..

లంకెలపాలెం కేసు ఛేదించిన పోలీసులు

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం ప్రాంతంలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. డీఎస్పీ విష్ణుస్వరూప్ తెలిపిన వివరాలిలా.. అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ పెద్దినాయుడుపాలెంకు చెందిన ఈగల వెంకునాయుడు(40) శ్రీరామ్‌నగర్ కాలనీలోని అద్దె ఇంట్లో ఓ మహిళతో సహజీవనం చేస్తూ కూర్మన్నపాలెంలో జిమ్ కోచ్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 23న అర్ధరాత్రి తేజ అనే వ్యక్తి నుంచి ఫోన్ రావడంతో వెంకునాయుడు బయటకు వెళ్లాడు. మర్నాడు ఇంటికి సమీపంలోని లేఅవుట్‌లో విగతజీవిగా కనిపించాడు.

❖ వెంకునాయుడు, శనివాడ గ్రామానికి చెందిన దాసరి తేజస్వి అలియాస్ తేజ, కనాటి దేముడునాయుడు స్నేహితులు. వెంకునాయుడు దందాలు చేస్తాడు. ఇతడికి దేముడునాయుడు సహకరిస్తాడు. తేజ వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. ఇటీవల తేజ వ్యభిచార కార్యకలాపాల నిమిత్తం వెంకునాయుడి సహకారం కోరాడు. అందుకు అతడు సహకరించకపోవడంతో తేజ కక్ష పెంచుకున్నాడు. దేముడునాయుడును వెంకునాయుడు తరచూ కొట్టి దుర్భాషలాడడం, అర్ధరాత్రి వేళ పనులు చెప్పడం, అవమానపరచడంతో అతడు కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో వారిద్దరూ కలిసి వెంకునాయుడును చంపాలని నిర్ణయించుకున్నారు. ఎస్.కోటకు చెందిన గొల్లు దినేష్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా హిరమండలం తురకపేటకు చెందిన చింతాడ సూర్యప్రకాష్, పెదగంట్యాడ మండలం దయాల్‌నగర్‌కు చెందిన గుడె జాన్ ప్రశాంత్‌కుమార్, ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన అదురి దాసు, గాజువాక బీసీరోడ్ సంజీవినగర్‌కు చెందిన గందేటి వంశీతో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈనెల 23న సాయంత్రం దువ్వాడలోని వైన్‌షాప్ వద్ద పథకం వేశారు. అదే రోజు రాత్రి పని ఉందని వెంకునాయుడుకు ఫోన్ చేసి రప్పించి హతమార్చారు. సీసీ ఫుటేజీలు, మృతుడి కాల్‌డేటా, సాంకేతిక పరిజ్ఞానంతో ఏడుగురు నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు.

హక్కుల సాధనకు పోరాటాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం సీపీఐ పోరాటాలు చేస్తోందని ఆ పార్టీ జాతీయ నాయకుడు జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. సీపీఐ వందేళ్ల సంబరాన్ని పురస్కరించుకుని శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వరంగ సంస్థల్ని ప్రైవేటీకరించి, సామాన్యుల ఉపాధి అవకాశాలను దెబ్బతీసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలు చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ నాయకులు ఏజే.స్టాలిన్, పైడిరాజు, విమల, ఆదినారాయణ, చంద్రశేఖర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పలరాజు అరెస్టు చట్ట విరుద్ధం

కుటుంబ సభ్యులకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పరామర్శ

అప్పలరాజును విడుదల చేయాలని గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు తదితరులు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అప్పలరాజును పీడీ చట్టం కింద అరెస్టు చేసి, కేంద్ర కారాగారానికి తరలించడం చట్ట విరుద్ధమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. ధర్మవరం అగ్రహారంలో అప్పలరాజు భార్య లక్ష్మి, తల్లి లచ్చమ్మను శుక్రవారం పరామర్శించారు. అరెస్టుకు దారితీసిన పరిస్థితులను అడిగి, పోలీసులు ఇచ్చిన నోటీసులను పరిశీలించారు. మూడు నెలల తర్వాత బెయిల్ వస్తుందని, భయపడొద్దని సూచించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న అప్పలరాజుపై పీడీ చట్టం పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 138 మంది ఎమ్మెల్యేలను ఆ చట్టం కిందట కారాగారంలో పెట్టాలన్నారు. బ్యాంకుల్లో రూ.వేల కోట్లు రుణాలు తీసుకుని ఎగ్గొట్టిన నాయకులను వదిలేసి, భూ సమస్యలపై పోరాటం చేస్తున్న వారిని ప్రభుత్వం జైళ్లో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. అప్పలరాజు అరెస్టును ఖండిస్తూ గ్రామసభలు నిర్వహించి తీర్మానం చేయాలని సూచించారు. పీడీ చట్టాన్ని ఉపసంహరించుకుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గోడపత్రికలు ఆవిష్కరించారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం, జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, మాజీ సర్పంచి బంగారి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, రాజేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కుంచంగి వాసి మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మెట్టపాలెం కూడలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. కుంచంగి గ్రామానికి చెందిన **గుత్తాన అప్పలనాయుడు** (55) అల్లుడు రాంబాబుతో కలిసి గురువారం ద్విచక్ర వాహనంపై జుత్తాడ వెళ్లారు. తిరిగి వస్తుండగా మెట్టపాలెం కూడలి వద్ద వాహనం అదుపు తప్పడంతో కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో అప్పలనాయుడు తలకు తీవ్రగాయమైంది. చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	126	125
లైవ్	153	145
డ్రెస్‌డ్	222	260
స్కిన్‌లెస్	252	270

EENADU e Classifieds

AGRI BUSINESS

గేదెపాలు కావలెను: ఫ్రెష్ గేదెపాలు ఉదయం రోజుకు 200 లీటర్లు కావలెను. విక్రమ్ మిల్క్ ఫుడ్స్, రామా టాకీస్ ఎదుట, ఫోన్: 9848212197.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును. అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SELL LAXMAN ✆ 9989908899 9030178636

EDUCATION

MEDICAL Courses Offered: (Full Right of Practice) Diploma in Electrohomoeopathy Diploma in Acupuncture Diploma in Bach Flower BEMS, MD-EH for Branch Internship Eligibility. SSC/ Inter/ Graduate. Bakshi Electro Homeopathic Medical College. @ 186, Karkhana, Secunderabad, T.S. ✆ 9642803476, 9642179578.

CRT, English Skills & Personality Development. Excellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇస్తాం. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్. ✆ 9396999669.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

మొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు

మా ముద్దుల గారాలపట్టి చిరంజీవి దారపురెడ్డి తియారా శాన్వి మొదటి జన్మదిన శుభాకాంక్షలు
నాన్న-అమ్మ: సాయికుమార్ - దివ్య మరియు కుటుంబ సభ్యులు

PEOPLE CARE

OLD AGE HOME

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

గోల్డెన్ హోమ్ & హాస్పిటల్ Ex.ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సీవ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086

REAL ESTATE

FLAT FOR SALE

AKKAYYAPALEM

Premium 3 BHK Flats 2385 sft for sale @ NGGOS Colony Contact - Phone: 9966691700

DWARAKANAGAR

2BHK 1228 Sft. New Premium Flats N/F Ready to Occupy. (100% Loan) Nr. B.V.K. College, Dwaraka Nagar. Ph: 9542794669 / 9492458777.

SIRIPURAM

1.20 Cr. Siri Avenue Apartment, 3BHK, N/F, 1375 Sft. UDS 46 Sqy, Near Tirumala IIT, Opp. Sampath Vinayaka Swamy Temple. ✆ 9849352323

SEETHAMMADHARA

Rs.6999/Sft 3BHK Smart Flat 2450 Sft Google Automation, Touch Swiches, Glass Lift, Generator, 2 Parking. Ph: 7893126804

SUJATHANAGAR

Ready to Occupy East, South & North Facing 1400 Sft Sujathanagar, Very Close to Main Road, Simhadri Builders Contact : 7386914448, 7386926668.

GENERAL

Chinawaltair Road Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

2BHK 1200 Sft. New Flats All Eminities Ready to Occupy. Bank Loan. Nr. S.D.Peetam. Chinnamushidiwada. 9246671972, 8639234521

2BHK 1125 Sft. East & West Facing Flats for Sale at Pineapple Colony, Arilova with Car Park. 7396663627, 9985746625.

2BHK Flat for Sale. 1460 Sq.Feet First Floor Beside Surya Hospital Near Collector Office Junction, VSP. Ph.: 9030056067.

PREMIUM FLATS FOR SALE
READY TO OCCUPY



GATED COMMUNITY
In the HEART of The City
PEDDAWALTAIR, VISAKHAPATNAM
LIMITED FLATS AVAILABLE
* Terms & Conditions Apply
CONTACT: 7382516799 9290926882 6281980348
E-Mail: customers. gayathriestates@gmail.com

HOUSE FOR SALE

PENDURTHI

పెందుర్తి - కొత్తహైవే అనుకొని - వరలక్ష్మీపురం లేఅవుట్ వద్ద 150 చ॥గ॥లో సెల్లార్ + 2BHK క్రొత్త ఇల్లు అమ్మకం. రెడీటుఆక్యూపే. ✆ 9885191240.

GENERAL

2BHK+ సెల్లార్ ఇండివిడ్యువల్‌ఇల్లు N/F S/F 20' రోడ్ 130 చ॥గ॥ 1150 చ॥అ॥ పెందుర్తి నటరాజ్‌థియేటర్ మెయిన్‌రోడ్‌కి దగ్గరలో 7995391894

LAND FOR SALE

KOMMADI

Commercial site for sale 80' Feet Main Road 2100+480 Yards Kommadi Contact: 7093703844/ 9100953844

VZM ROAD

18 ఎకరాలు దత్తి విలేజ్‌కి 1km దూరంలో (మామిడి తోట & జీడి తోట కలిపి) దత్తిరాజేరు (మం), విజయనగరం జిల్లాలో అమ్మకానికి కలదు ✆ 9959299234.

GENERAL

పూసపాటిరేగ మం గోవిందపురంరోడ్డు, హైవేకి ½km తార్రోడ్డుఫేసింగ్ 9ఎకరాలు కొబ్బరితోట & 4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం. 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

CMR Gold Fields @Savaravelli - Jn towards Sun-ray resort Road premium Plots for Re-Sale, E/F, N/F 267, 533 Sq.yds. 8309646918.

160 to 600 SqYds VUDA Approved Plots Nr. PydiBhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి & తగరపువలస దగ్గరలో VMDA అప్రూవల్ శుభగృహ వారి, గేటెడ్ కమ్యూనిటీ, 80% బ్యాంక్‌లోన్. ✆ 7730934934, 9063227773

KOTHAVALASA

కొత్తవలస జంక్ష 2కి॥మీ॥లో 20 ఎకరాల ఉడా లేఅవుట్ చ॥గ॥ రూ. 13,499/- 75% బ్యాంక్ లోన్‌తో ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 9550666109.

KURMANNAPALEM

గాజువాకకిచేరువలో దేశపాత్రునిపాలెం విలేజ్‌లో వెంటనే ఇల్లు కట్టుకోవడానికి VMRDA ఓపెన్ ప్లాట్లు గజం కేవలం 13,500/- ఫెస్టివల్ ఆఫర్. 9703900583

MADHURAWADA

మధురవాడ, హౌసింగ్ బోర్డు కాలనీలో 40ఫీట్ రోడ్డు కలిగిన 35'x60' = 233.33Sq.yds వెస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 9177119944.

MARRIPALEM

164 Sq.Yds. Commercial Plot for Sale @ Marripalem, Beside Lakshminarasimha Theatre. Suitable for Banks, Hotels, Restaurant, Hospital. ✆ 9652492941

PENDURTHI

PLOT FOR SALE 311 SQ.YDS AT SRI BALAJI DEVELOPERS VUDA Layout Near PENDURTHY, GORAPALLI, KARAKAVANIPALEM @19000/- SQ.YD. Negotiable ✆ 9030595527

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

2000 Sft. Ground Floor Commercial Space for Sale. Rental Income 90000 P/Mat Ramatalkies Road, Behind Nexashowroom. Ph.: 9440319804.

KP ICON Comml. Complex 1065 SFt, E/F, 2Flr. Shop.306, Opp. M.K.Gold Coast, Yendada Main Rd. @ 10,500/- SFt. Ct: 9393923672, 9393101741.

WANTED

GENERAL

WANTED BUILDING FOR RENT
Wanted 25,000 - 30,000 Sft Building in 1000 - 1500 Sq. Yds Area for a reputed SCHOOL in MVP, SEETHAMMADHARA and MURALINAGAR ✆ 9059831788

PROPERTY REQUIRED AUTOMOBILE 4 WHEELER WORKSHOP
Required property on lease/ rent for authorized service Workshop.
Requirement: 7,000 SFT covered area with shed, power & water and open area 7000 SFT.
PREFERRED LOCATIONS: Gavara Kancherapalem IE, Madhurawada, Yendada.
✆ 8121772525

PROPERTY FOR SALE

GENERAL

Aganampudi 7013228366, 325 Square Yards, South Face for sale. VUDA Approved . Shanti Nagar, Visakhapatnam.

TO LET

COMMERCIAL

AKKAYYAPALEM

700 Sft. Suitable for Office purpose in Lalithanagar, Akkayyapalem for Rent. Contact: 8886096170.

SIRIPURAM

Comrl rent 2 frs 1550 sft each 3bhk lift, car & ac farnihd kitchen cellar VIP Rd CBM comp. ✆ 9290876448, 9848194142

GENERAL

Tolet: 3521 Sft. Office Space 4th Floor Navaratna Trade Centre Beside Meghalaya Hotel, Vizag. Cont.: 9888859333.

Open plan space 2375 sft @ NGGOS Colony Akkayapalam, best suited for business centre, Dr chambers, banks Ph: 9966691700

SECOND SALE

Excellent Condition Revoloving Computer Chairs + Computer Tables for immediate Sale. Contact: 9848536092

JOBS

@@ Multinational Co. Needs 1.Admn. Manager (Rtd./ VRS) Experience in Office, 2.Telecaller. Good Salary. Ph.: 9848551846.

Work From Where You are (M/ F) Earn upto 2000/- Per day AJA HOME CARE SERVICES. ✆ 8309731770.

WALK-IN-INTERVIEW
A Well estd. ORG. with 3 Decades Successful Track in AP & Telangana Required following for upcoming Branches @ VSP.
❖DIVISIONAL MANAGERS : 7 Vacancies
☛Qlf: Retd. Gr-1 Officers from State/ Central.
☛Package: 1.2 Lakhs P.M (Including All)
❖ASST. GEN. MANAGERS: 12 Vacancies.
Min. 5 years Experience in Banking/ Insurance Sectors.
☛Package: 1 Lakh P.M. (Including All) Package & Other benefits as per Co. Norms, Decided after selection.
INTERVIEWS ON : 27th, 28th & 29th @Co. Board Room.
Con: GORLE RAMA RAO - GM DOCTORS COLONY, VSP
✆ 9553529529 9494635991

ఉద్యోగ అవకాశము
విశాఖపట్టణంలో గల ప్రముఖ కంపెనీలో ఈ దిగువ తెలిపిన ఉద్యోగములకు రిటైర్డ్ ఉద్యోగులు (స్త్రీ/పురుషులు) వెంటనే కావలెను.
◆ పరిపాలనాధికారి - 1
◆ టీం లీడర్స్ - 3
ఇంటర్వ్యూ తేది: 28-12-2025, 10AM
Con: పప్పుల ఈశ్వరరావు డిప్యూటీ జనరల్ మేనేజర్ సీతమ్మధార, వైజాగ్
9849293563 9000549258

Can you Speak in Oriya
We are Hiring
Aspirants who want to engage and grow with a Corporate Bank for multiple positions. Part-time/ Full time
Age : Above 40 Yrs Location: Vizag
Salary: 50K to 70k per Month
Kalyani, Nr NAD Kotha Road, Vizag.
Contact HR between 10am to 7pm
77803 59852

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైవ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీసందు ప్లాట్స్ సేల్ చేయుట కొరకు అనుభవంగల * మార్కెటింగ్ ఏజెంట్స్ * మార్కెటింగ్ సీనియర్ హెడ్స్ కావలెను. పార్ట్ టైం/ ఫుల్ టైమ్ మంచి కమీషన్స్ & ఆకర్షణీయమైన బోనస్ ఇవ్వబడును. గృహిణులు రిటైర్డు ఉద్యోగులు కూడా ఈ అవకాశం పొందవచ్చు. ఫోన్ : 7995555557.

ప్రముఖ పేరుపొందిన సంస్థలో పనిచేయుటకు 10th classపై విద్యార్హత కలిగిన యువతీ యువకులు కావలెను ఆసక్తి కలవారు వెంటనే ✆ 7702277711

వైజాగ్‌సిటీలో సెక్యూరిటీగార్డులు- M, క్లీనింగ్ వర్కర్స్- F కావలెను. జీ: 12 గం॥- 15K, 8 గం॥- 10K. బయోడేటా వాట్సాప్ చేసి కాల్ చేయండి. 7306582829

సేల్స్‌బాయ్స్, గర్ల్స్ కావలెను. జీ: 10,000+ కమీషన్+ 4రోజులు= 13,000/- పవన్ ఫ్యామిలీ ఆఫర్ మాల్, 5వ లైన్, ద్వారకానగర్, వైజాగ్. 8142863533, 9533691515, 9440802452

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9676595920.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **ఈషా** రామచంద్ర: **అఖండ-2,** వెంకటేశ్వర: **శంబాల,** పర్తిసాయి: **అవతార్3,** సత్యనారాయణ స్క్రీన్1: **ఛాంపియన్** స్క్రీన్2, **అవతార్3, దండోరా** షిర్డిసాయి: **వృషభ, అనకొండ** **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **ఛాంపియన్,** స్క్రీన్-2: **వృషభ**

ఎట్టకేలకు పంచాయతీ కార్యాలయం సిద్ధం

భట్లపూడిలో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులు ఎట్టకేలకు తుదిదశకు చేరుకున్నాయి. ఈ భవన నిర్మాణ పనులను ఎనిమిదేళ్ల కిందట ప్రారంభించారు. త్వరలో ప్రారంభించనున్నారు. - అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

సిద్ధమవుతున్న భవనం

ఎలమంచిలి విద్యార్థినుల ప్రతిభ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీల్లో ఎలమంచిలికి చెందిన విద్యార్థిని పెదిరెడ్ల హన్షిక (4)కు ప్రథమ బహుమతి లభించిందని స్థానిక గీతా ప్రచార సమితి వ్యవస్థాపకులు శిష్టా సోమయాజులు చెప్పారు. ఎలమంచిలికి చెందిన ఈ బాలిక ఎల్‌కేజీ చదువుతోందన్నారు. బీటెక్ విద్యార్థిని పల్ల హేమ అక్షయకు రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం లభించిందన్నారు. వీరిద్దరిని శుక్రవారం రాత్రి ఎలమంచిలిలో గీతాప్రచార సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. కట్టా వెంకట సత్యనారాయణ, ఎం.రాము, పడాల శ్రీరాములు, ఎం.కొండబాబు, పిల్లా త్రినాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను సన్మానిస్తున్న సమితి సభ్యులు

రైతు అంగళ్లకు ఆదరణ

అనకాపల్లి, న్యూస్‌టుడే

అనకాపల్లి-అచ్యుతాపురం రహదారిలో రైతు అంగళ్లకు ఆదరణ పెరిగింది. బెల్లం, కూరగాయలు, పండ్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మార్కెట్‌తో పోల్చితే తక్కువ ధరలకు లభించడం.. తాజా సరకులు కావడంతో వినియోగదారులు వీటి కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు. బెల్లం తేనె మార్కెట్‌లో లభించదు. మునగపాక పరిసర ప్రాంతాల రైతులే దీన్ని తయారు చేసి తేనె పాకాన్ని సీసాల్లో అమ్మకం చేస్తున్నారు.

నాగులాపల్లి రహదారిలో కూరగాయలు అమ్ముతున్న రైతు

బెల్లం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది మునగపాక పరిసర ప్రాంతాలు. దాదాపు వెయ్యి ఎకరాలలో చెరకు సాగు చేస్తున్నారు. నాగులాపల్లి, ఒంపోలు, మునగపాక, తిమ్మరాజుపేట, హరిపాలెం ప్రాంతాల్లో రహదారి పక్కనే బెల్లం, తేనె అమ్మకాలు ఎక్కువగా చేపట్టారు. ముక్కల బెల్లం రూపంలో అమ్ముతున్నారు. అనకాపల్లి మార్కెట్‌లో అమ్మకం చేస్తే కేజీ బెల్లానికి కమిషన్, రవాణా ఛార్జీలు పోను రూ. 30 వస్తోందని, రహదారి పక్కన అమ్మకం చేస్తే రూ. 50 లభిస్తోందని రైతు రామారావు తెలిపారు. రంగు బాగుంటే రూ.60 పలుకుతోందన్నారు.

జామి నుంచి మొక్కజొన్న వరకు..: ఈ ప్రాంతంలో జామి, మొక్కజొన్న, బొప్పాయి, పుచ్చకాయలు తదితర ఫలాలు 180 ఎకరాల్లో పండిస్తున్నారు. టమాటా, బీర, అనబ, బెండ, కాకర వంటి కూరగాయలు 200 ఎకరాల వరకు సాగు చేస్తున్నారు. తాటి తేగలు, అరటి పండ్లు ఇక్కడే అమ్మకాలు చేస్తూ ఆదాయం పొందుతున్నారు.

ఆదాయం బాగు..: వ్యవసాయ క్షేత్రం పక్కనే దుకాణం పెట్టి అమ్మకాలు చేస్తున్నారు. సెజ్‌లో విధులు పూర్తి చేసుకుని ఈ రోడ్డులో వస్తున్న ఉద్యోగులు ఎక్కువ మంది వీటిని కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారు. జిల్లాలో రైతు బజార్లు లేవు. దీంతో అనకాపల్లిలోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు తెల్లవారుజామున వీటిని తీసుకువెళ్లి అమ్మకం చేసేవారు. దీని వల్ల వ్యయ, ప్రయాసలకు గురవుతున్నారు. తెల్లవారుజామును మార్కెట్‌కు తీసుకువెళ్లి అక్కడ అమ్ముకునే బదులు రహదారి పక్కన విక్రయిస్తేనే మేలని రైతులు పి.రాము, డి.కోటి తెలిపారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

పాయకరావుపేట, న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని శ్రీకార్తికేయ జూనియర్ కళాశాలలో 'ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు' నిర్వహించారు. దీనిలోభాగంగా క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. ఇందులో బి.కుసుమ, కె.అశ్విత్, వై.అప్పలనాయుడు ప్రతిభ చూపి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ పి.గోవిందబాబు, జి.ఎన్.వి.ఎస్.శివ, జయ, జి.సాయి, శర్మ పాల్గొన్నారు.

బహుమతులతో విద్యార్థులు, అధ్యాపకులు

శ్రీకార్తికేయ జూనియర్ కళాశాలలో..

క్విజ్‌లో అదుర్స్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో విద్యార్థులు అదరగొట్టారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు' శుక్రవారం నిర్వహించారు. దీనిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సత్తా చాటిన బి.భరత్, కె.శివమణి, కె.దీపేంద్ర బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాన్‌ప్రసాద్, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం నానాజీ, మురళి, సతీష్, సుబ్రహ్మణ్యం, రమేష్, ఫాతిమా పాల్గొన్నారు.

విజేతలతో ఉపాధ్యాయులు

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

గోతుల పూడ్చివేత అడ్డగింత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: నునపర్తిలో రోడ్డు చుట్టూ రాజకీయం జరుగుతోంది. గ్రామం నుంచి శ్మశానం మీదుగా పరవాడ మండలంలోని దీపాంజలి నగర్ రోడ్డు గోతులతో అధ్వానంగా ఉంది. ఈ రోడ్డును బాగు చేయడానికి ఇదే గ్రామానికి చెందిన [illegible] రావు గ్రావెల్ వేయించి శుక్రవారం కూలీలను ఏర్పాటు చేశారు. పంచాయతీ అధికారులు జోక్యం చేసుకుని సీసీ రోడ్డుకు తీర్మానం చేశామని, గ్రావెల్ వేయవద్దని కూలీలను అడ్డుకున్నారు. గ్రామస్థులు మండిపడ్డారు. సొంత నిధులతో పనులు చేయడానికి ముందుకొస్తే అడ్డుకోవడం అన్యాయమని నిరసన వ్యక్తం చేశారు. దీనిపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా పనులను పరిశీలించడానికి వెళ్లాను తప్ప అడ్డుకోలేదన్నారు.

నునపర్తి గ్రామస్థుల నిరసన

ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

పతాకావిష్కరణలో దొరబాబు

కొత్తూరు (అనకాపల్లి), మునగపాక, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ రాజీలేని పోరాటం చేసిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. శతాబ్ది వేడుకల సందర్భంగా అనకాపల్లి సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద శుక్రవారం పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రతినిధులు బాసి పరమేశ్వరి, మళ్ల మాధవరావు, వియ్యపు రాజు, గోళ్ల పద్మజ, బత్తి తదితరులు పాల్గొన్నారు. గుండాల కూడలిలో నాయకులు వైఎన్ భద్రం, తాకాశి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు తదితరులు పతాకాన్ని ఆవిష్కరించారు. నాగులాపల్లిలో మండలశాఖ కార్యదర్శి మళ్ల మాధవరావు, ప్రకాశరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ప్రహరీ నిర్మించరూ!

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదపల్లి పీహెచ్‌సీకి ప్రహరీ లేకపోవడంతో పిచ్చి మొక్కలు, వ్యర్థాలు ఆవరణలో పేరుకుపోతున్నాయి. వాహనాలు అడ్డుగా నిలిపివేస్తున్నారు. వెనుక భాగంలో తుప్పలు పెరిగిపోయాయి. కుక్కలు, పందులు ఆసుపత్రిలో ప్రవేశించి రోగులపై దాడి చేస్తున్నాయి. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతిరోజూ వందల సంఖ్యలో ఇక్కడికి రోగులు వస్తున్నారు. అధికారులు ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జాతీయ రహదారిపై మురుగు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సిరసపల్లి జాతీయ రహదారిపై మురుగు ప్రవహిస్తోంది. బయటకు పోయే మార్గం లేక జాతీయ రహదారి పైకి చేరుతోంది. రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. జీవీఎంసీ అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

కళ్లు, ముక్కు మూసుకోవాల్సిందే!

పాయకరావుపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించే సిబ్బందే పాటించడం లేదు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర పేరుతో ర్యాలీ చేసే వారంతా ఆచరణలో మాత్రం పెట్టడం లేదు. గ్రామాల్లో సేకరించిన వ్యర్థాలను రోడ్లపైనే వేస్తుండటంతో స్థానికులు ఇక్కట్లు తప్పడం లేదు. పాల్తేరు శివారు అంకంపేట నుంచి ఎస్.నర్సాపురం వెళ్లే రోడ్డును డంపింగు యార్డుగా మార్చేశారు. చెరువు పక్కనే రోడ్డుపై వ్యర్థాలను పడేస్తున్నారు. నిప్పు పెడుతుండటంతో వెలువడుతున్న పొగతో రాకపోకలు సాగించే వారంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ప్రాంతం దాటాలంటే దుర్వాసన తట్టుకునేందుకు ముక్కు, పొగతో ఇబ్బంది లేకుండా కళ్లు మూసుకోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

హిందూ సమ్మేళనంలో పాల్గొనండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఈనెల 28న అచ్యుతాపురంలో జరిగే హిందూ సమ్మేళనంలో పాల్గొనాలని సమరసతా ఫౌండేషన్ సబ్ డివిజనల్ కన్వీనర్ బీవీ రమణ కోరారు. దీనికి ప్రచారపత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, వివిధ పార్టీల నాయకులతో ఆవిష్కరింపజేశారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వద్ద మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈకార్యక్రమానికి ఏపీ సాధుపరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతీ స్వామిజీ, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ హాజరవుతారన్నారు.

రక్షణ గోడ నిర్మాణానికి శ్రీకారం

కశింకోట, న్యూస్‌టుడే: ఏనుగుతుని గ్రామంలో రూ.33 లక్షలతో చేపట్టిన రక్షణ గోడ పనులకు కూటమి నాయకులు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ పథకం కింద పనులను ప్రారంభించారు. తెదేపా నాయకులు గొంతిన చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పులూరి అప్పలనాయుడు, నూకునాయుడు, యర్రా జ్యోతికుమార్, తాతబాబు, శ్యామూల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కొండకర్ల, ఎం.జగన్నాథపురం, దిబ్బపాలెం సెజ్‌కాలనీ, జంగులూరు, అచ్యుతాపురం గ్రామాలకు శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం కలుగుతుందన్నారు.

మన్మోహన్‌సింగ్ సేవలు ప్రశంసనీయం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ వర్ధంతిని శుక్రవారం అనకాపల్లిలో నిర్వహించారు. డైట్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ వైకుంఠరావు,అధ్యాపకులు పాల్గొన్నారు.

ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతు ఖాతాలో నిధులు

ఎలమంచిలి, అచ్యుతాపురం, రాంబిల్లి, న్యూస్‌టుడే: రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఇచ్చిన 24 గంటల్లో వారి ఖాతాల్లో నగదు జమవుతుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. కొక్కిరాపల్లి పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ ఏడాది ఆరు కేంద్రాలు పనిచేస్తాయన్నారు. వందకేజీల బస్తాకు రూ. 2,369, 75 కేజీలకు 1,777 ధర ఇస్తున్నారన్నారు. అనంతరం రవాణా వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కొక్కిరాపల్లి సహకార సంఘం ఛైర్మన్ గోపీనాథ్, నాయకులు కరణం రవికుమార్, రాజాన శేషు, బొద్దపు శ్రీను, రాజాన నారాయణమ్మ, గొర్లె నానాజీ పాల్గొన్నారు. దిమిలిలో కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఏడీ ఎ.మోహన్‌రావు, సర్పంచి బంగారు చిలుకు, నాయకులు పప్పల నూకన్న దొర, పీఏసీఎస్ అధ్యక్షులు పొట్లూరి శివశంకర్, కొటాపు లక్ష్మి, కొటాపు వడ్డికాసులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

▮ప్రజారోగ్యమే కీలకమని, స్వచ్ఛ రథాలతో పల్లెల్లో పారిశుద్ధ్య ఉద్యమం వస్తుందని ఎమ్మెల్యే విజయకుమార్ అన్నారు. దోసూరులో స్వచ్ఛరథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. పొడిచెత్తను తీసుకొచ్చిన వారికి ఉల్లిపాయలు, షాంపు ప్యాకెట్లు అందించారు. బుద్ధిన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ తట్టా లోవకుమారి, సర్పంచి నర్మాల సుజాత, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్, నాయకులు రాజాన సన్యాసినాయుడు, మోటూరు శ్రీవేణి, రామకృష్ణ, కొల్లి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

▮ అచ్యుతాపురంలో ఫ్లైవంతెన నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తిచేయడానికి అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగాల్సిన పని లేకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. పాత తలారివానిపాలెం శ్మశానవాటికకు ప్రహరీ నిర్మించాలని, ఊడేరులో శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని, గోపాలపురంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని, తుమ్మపాలలో విశ్వబ్రాహ్మణులకు సామాజిక భవనం నిర్మించాలని వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొలిశెట్టి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబి పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న పీలా

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తామని తెదేపా రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు అన్నారు. ఎలమంచిలి తెదేపా కార్యాలయంలో నాలుగు మండలాల నుంచి అర్జీదారులు అందించిన వినతులను ఆయన స్వీకరించారు. వీటిని ఆయాశాఖల అధికారులకు పంపించి సత్వరం పరిష్కరించాలని సూచించారు. నాయకులు దాడి రమేష్, కొలుకులూరి విజయబాబు, గొర్లె శివన్నారాయణ, కరణం రవికుమార్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు పాల్గొన్నారు.

అప్పలరాజును విడుదల చేయాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రజల పక్షాన నిలిచిన సీపీఎం నేత అప్పలరాజుపై పెట్టిన కేసులన్నీ వెంటనే ఉపసంహరించుకొని, ఆయనను విడుదల చేయాలని అనకాపల్లిలో శుక్రవారం జరిగిన అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గొంతును నొక్కడమే లక్ష్యంగా అక్రమ కేసులు చేయించారని ఆరోపించారు. నాయకులు గంటా శ్రీరామ్, రెడ్డిపల్లి అప్పలరాజు, కె మోహన్‌రావు, బి పరమేశ్వరి, మాణిక్యాలరావు, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస వేడుకలు

భోజనాలు వడ్డిస్తున్న నాయకులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ధనుర్మాస వేడుకలు పేటలోని పాండురంగస్వామి దేవస్థానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తుని, పాయకరావుపేటలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో అన్నసమారాధనకు తరలివచ్చారు. అంతకుముందు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. పాండురంగస్వామిని కృష్ణావతారంలో అలంకరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్, పట్టణశాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, తోట నగేష్, ఎం.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

విభజించాలని వారు... వద్దని వీరు!

పూడిమడకలో ఉద్రిక్తం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పూడిమడక పంచాయతీని విభజించాలని కొందరు... వద్దని మరికొందరు బలప్రదర్శనకు దిగారు. దీంతో శుక్రవారం పూడిమడకలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 20 వేల జనాభాతో రాష్ట్రంలోనే అతి పెద్ద పంచాయతీగా ఉన్న పూడిమడకను రెండుగా విభజించాలని పార్టీలకు అతీతంగా కొందరు, ఒకే పంచాయతీగా ఉంచాలని మరికొందరు వారం రోజులుగా వినతులు, నిరసనలు తెలియజేశారు. దీనిలో భాగంగా దీనిపై చర్చించి తీర్మానించడానికి పంచాయతీ పాలకవర్గం శుక్రవారం సమావేశమైంది. సర్పంచి చేపల సుహాసిని దీనికి హాజరు కాకపోవడంతో ఉపసర్పంచి గంగిరి లక్ష్మి అధ్యక్షతన పాలకవర్గం సమావేశమైంది. పదహారు మంది వార్డు మెంబర్లలో 11 మంది విడదీయవద్దని, ఒకరు విడదీయాలని, మిగిలినవారు తటస్థంగా ఉండిపోతూ తీర్మానం చేశారు. ఇదిలా ఉండగా విభజించాలని కోరుతూ కొందరు గ్రామసభను బహిష్కరించి నిరసనకు దిగారు. ఎక్కువమంది పూడిమడకను విడదీయవద్దని కోరుతూ గ్రామసభలో సంతకాలు చేశారు. గొడవలు జరిగే ప్రమాదం ఉండడంతో సీఐ చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఒకే పంచాయతీగా ఉంచాలని తీర్మానంపై సంతకాలు చేస్తున్న గ్రామస్థులు

ఉత్సాహంగా వాలీబాల్, క్రికెట్ పోటీలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం ఉత్సాహంగా క్రీడా పోటీలు జరిగాయి. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని, కేకేబీ చర్చి ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహించారు. వాలీబాల్‌లో తేజ టీం, క్రికెట్‌లో సంగీతరాజ్ టీం ప్రతిభ కనబరిచారు. విజేతలకు జనవరి 1న బహుమతులను అందిస్తామని నిర్వాహకులు చెప్పారు.

క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: కొత్త పోలవరం రామాలయం సమీపంలో విద్యుత్తు స్తంభానికి రెండు దీపాలు ఏర్పాటు చేశారు. ఇవి రెండూ రాత్రి, పగలు వెలుగుతూనే ఉన్నాయి. - **అప్పలరాజు, స్థానికుడు,** ✓: పరిశీలించి వీధి దీపాలు రాత్రి సమయంలోనే వెలిగేలా చూస్తాం. - **నాగరాజు, పంచాయతీ కార్యదర్శి, గుడివాడ**

అనకాపల్లి, లక్ష్మీదేవిపేటలో పందులు ఎక్కువగా తిరుగుతున్నాయి. - **పీలా లక్ష్మి,** ✓: పందులను జనావాసాలకు దూరంగా తరలిస్తాం. - **కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే పట్టణంలోని మళ్లవీధిలో కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం లేదు. - **ఆనంద్.** ✓: కాలువలను శుభ్రం చేసి సమస్యను పరిష్కరిస్తాం. - **రవి కుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

పాయకరావుపేట, న్యూస్‌టుడే పాయకరావుపేట దుర్గానగర్ రోడ్డు గుంతలతో నిండిపోయింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. దీనికి మరమ్మతులు చేపట్టాలి. - **డి.శ్రీనివాస్, స్థానికుడు,** ✓: గుంతలు పూడ్చించేందుకు చర్యలు తీసుకుంటాం. - **కె.డేవిడ్, ఈవో**

పాయకరావుపేట, న్యూస్‌టుడే పాయకరావుపేట రాజుగారిబీడులో చేతిపంపు మరమ్మతులకు గురైంది. - **పెద్దిరాజు, రాజుగారిబీడు,** ✓: చేతిపంపును వెంటనే పునరుద్ధరిస్తాం. - **కె.డేవిడ్, ఈవో**

ఎలమంచిలి, న్యూస్‌టుడే కొత్తపేటలో కోతుల సమస్య తీవ్రంగా ఉంది. వీటిని పట్టి అడవిలో విడిచిపెట్టాలి. - **కె.రమ్య, ఎలమంచిలి,** ✓: కోతులు పట్టే వారిని పిలిచాం. ఈ సమస్య పరిష్కరిస్తాం. - **ప్రసాదరాజు, కమిషనర్**

ఎలమంచిలి, న్యూస్‌టుడే ఎలమంచిలి రోడ్లపై మైనర్లు అమిత వేగంతో వాహనాలు నడుపుతున్నారు. - **పి.సునీత, ఎలమంచిలి,** ✓: మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని అవగాహనా సదస్సులు పెడుతున్నాం. ఈసారి పట్టుపడితే వాహనాలు సీజ్ చేస్తాం. - **సావిత్రి, పట్టణ ఎస్సై**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే మోసయ్యపేటలో కాలువలను శుభ్రం చేయక దోమలు పెరిగిపోయాయి. - **ప్రసాద్, మోసయ్యపేట,** ✓: సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. - **శ్రీను, పంచాయతీ కార్యదర్శి**

స్పందనకు వందనం

చెత్త గుట్ట తొలగింపు

పాయకరావుపేట: తాండవ నదిలో ముఠా ఆనకట్ట వద్ద వేసిన చెత్త గుట్ట తొలగింపు పనులు చేపట్టారు. 'ఈనాడు'లో శుక్రవారం 'ఆనకట్టను ముంచెత్తిన చెత్తగుట్ట' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించి డిప్యూటీ ఎంపీడీవో డేవిడ్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పొక్లెయిన్‌తో చెత్తను తరలించే ఏర్పాట్లు చేశారు.

కాలువపై గట్ల నిర్మాణం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాల్తేరులో కాలువపై రాకపోకలు సాగించేందుకు వీలుగా గట్లు నిర్మించారు. 'కాలువ దాటేదెలా' శీర్షికన గత నెల 24న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. పాల్తేరులో కొత్తగా డ్రైనేజీ నిర్మించారు. వీధి రోడ్లకు చేరుకునేందుకు గట్లు కట్టలేదు. ఈ సమస్యపై స్పందించిన అధికారులు వెంటనే పనులు చేయించారు.

పూర్వ విద్యార్థుల సమావేశం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి మండలం సంపతిపురం పడమటమ్మతల్లి ఆలయ సమీపాన శుక్రవారం పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. 1982-83లో అనకాపల్లి జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులంతా సమావేశమయ్యారు. ఆనాటి ముచ్చట్లతో ఆనందంగా గడిపారు. పాఠశాల, సమాజాభివృద్ధికి సహకరించాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. 'ఏరా బాగున్నావా' మిత్ర బృందం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అడపా బుల్లిబాబు, సీహెచ్ నర్సింగరావు, కంచర్ల వెంకటేశ్వరరావు, వైఆర్‌కే చక్రవర్తి, ఆడారి ప్రభాకర్‌లను ఎంపిక చేసుకున్నారు.

రంగాకు ఘన నివాళి

పాయకరావుపేట, నక్కపల్లి, న్యూస్‌టుడే: వంగవీటి మోహనరంగా వర్ధంతిని శుక్రవారం పేటలో నిర్వహించారు. కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జీవీఆర్ నగర్ వద్ద ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు తోట నగేష్, దగ్గుపల్లి సాయిబాబా, వైద్యుడు వై.గురుప్రసాద్, గూటూరు శ్రీనివాసరావు, నారపురెడ్డి పద్మావతి, జి.నాగు తదితరులు పాల్గొన్నారు. విశాఖ వెళుతున్న రంగా కుమార్తె ఆశాకిరణ్‌కు పేటలో పలువురు ఘన స్వాగతం పలికారు. నక్కపల్లిలో జరిగిన కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ నివాళులు అర్పించారు.

రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

విజ్ఞానం వెలికితీత .. ప్రతిభకు బహుమతి

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని విజ్ఞానం వెలికితీతకు తోడు ప్రతిభకు ప్రశంసలు లభించేలా క్విజ్ పోటీలు దోహదపడ్డాయి. స్థానిక అమరావతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటారు. విజేతలుగా నిలిచిన జి.గీతామనోహరి, డి.లక్ష్మణ్‌చరణ్, ఓలేటి జోష్నవిశ్రీ లకు స్కూల్ డైరెక్టర్లు దేవి పద్మజ, కోటేశ్వరరావు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుడు గానుగుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలు బహుమతులు అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్లు దేవి పద్మజ, కోటేశ్వరరావు

సత్తా చాటుతున్నారు

చోడవరం, న్యూస్‌టుడే: బాలికలు విషయ పరిజ్ఞానం అంశాలలోనూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. క్విజ్‌పోటీల్లో ప్రశ్నలకు సమాధానాలు చెప్పి రాణిస్తున్నారు. పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జరిగాయి. జనరల్‌నాలెడ్జితోపాటు కరెంట్ అఫైర్స్‌పై వివిధ ప్రశ్నలు సంధించగా దీటుగా సమాధానాలు చెప్పారు. ఇందులో ఎం.ఎం.శ్రీనిధి, ఐ.అరుణ, జి.జాహ్నవి విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐ.వి.రామిరెడ్డి బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులు డి.బీమరాజు, రవిప్రసాదు పాల్గొన్నారు.

బాలికలకు బహుమతులను అందజేస్తున్న బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం డా.ఐ.వి.రామిరెడ్డి

క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులు

కళల్లో శిక్షణ.. బాలల్లో సృజన

బడుల్లో క్రాఫ్ట్స్ విద్య భళా

నర్సీపట్నం, న్యూస్‌టుడే: బడుల్లోని బాలలు కళా నైపుణ్యం అందరిని ఆకట్టుకుంటోంది. క్రాఫ్ట్స్ ఎడ్యుకేషన్ వీరిలోని సృజనను వెలికితీసేందుకు దోహదపడుతోంది. అవసరమైన అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ దీనికి ఉపాధ్యాయులను కూటమి సర్కారు సమకూర్చింది. ఫలితంగా విద్యార్థులకు ఆసక్తి ఉన్న కళలో వారిని తీర్చిదిద్దే కార్యక్రమాలు ముమ్మరమవుతున్నాయి. ఇవి వారిలో మనోవికాసానికి ఉపకరిస్తున్నాయి. ప్రత్యేక వస్తువుల తయారీకి ప్రోత్సాహన్ని అందిస్తున్నాయి.

★ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 6, 7, 8 తరగతుల్లో విద్యార్థులకు వీటిలో తర్ఫీదు కొనసాగుతోంది. గతంలో తగిని టీచర్లు లేక ఈ శిక్షణ అంతంత మాత్రంగానే ఉండేది. ప్రస్తుతం వంద మంది కంటే ఎక్కువ ఉన్న బడుల్లో వీరిని సర్దుబాటు చేయడం ద్వారా ప్రభుత్వం కావల్సిన స్కూళ్లకు ఉపాధ్యాయుల నియామకాన్ని పక్కాగా చేపట్టింది. దీంతో ఈ పాఠశాలల్లోని పిల్లల్లో సృజనాత్మకతకు పెంపొందించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

★ జిల్లాలోని 265 హైస్కూళ్లలో ఇప్పుడు 235 బడుల్లో ఈ క్రాఫ్ట్స్ ఎడ్యుకేషన్‌ను నిర్వహిస్తున్నారు. వీటిల్లోని సంబంధిత తరగతుల విద్యార్థులు సుమారు 50వేల మంది ఉన్నారు. వీరిలో ఉత్సాహవంతులైన అందరికీ ఈ శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల పేరెంట్స్ మీటింగ్‌లో తల్లిదండ్రులను ఆహ్వానించడానికి ఈ పిల్లల చేతుల్లో రూపుదిద్దుకున్న ఆహ్వాన పత్రికలనే వినియోగించారు. స్కూళ్లలో వీరికి గృహాలంకరణ వస్తువుల తయారీ, చేతితో నేత నేయడం, కానుకల రూప కల్పన, ఆభరణాలు, దుస్తుల అల్లికలపై శిక్షణ ఇస్తున్నారు.

★ విద్యార్థుల్లో చేతి పనులకు ఊతమిచ్చేలా ఈ తర్ఫీదు ఉపయోగపడుతోంది. పిల్లల్లో ఓర్పు, సహనం, సమయపాలన అలవాటవుతున్నాయి. నైపుణ్యాలు మెరుగుపడుతున్నాయి. ప్రస్తుతం స్కూళ్లలోని సాంస్కృతిక తదితర కార్యక్రమాల్లో వీరి చేతుల్లో రూపుదిద్దుకున్న వస్తువులే ప్రత్యేక అలంకరణగా ఆకట్టుకుంటున్నాయి. బడుల్లోని పాఠాల బోధనకు ఎక్కడా ఆటంకం లేకుండా ప్రత్యేక సమయాల్లోనే ఈ శిక్షణను నిర్వహిస్తున్నారు.

★ నర్సీపట్నం మండలంలోని బలిఘట్టం, గబ్బాడ, వేములపూడి తదితర గ్రామాల్లోని స్కూళ్లలో పిల్లలు తయారు చేసిన వస్తువులకు అందరి నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. బలిఘట్టం జెడ్పీహై స్కూల్‌ను ప్లాస్టిక్ రహిత బడిగా పేర్కొంటున్నారు. ఇందులో క్రాఫ్ట్ టీచర్ లక్ష్మీరాజేశ్వరి పిల్లలతో పాలిథిన్‌కు బదులు ధాన్యం ఊక, మైదాపిండి కలయికతో గ్లాసులు, కంచాలు తదితర వాటిని తయారు చేయిస్తున్నారు. వీటికి ప్రదర్శనల్లో బహుమతులు సైతం లభించాయి. మరి కొన్ని బడుల్లోని వస్తువులతో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు.

గ్రీటింగ్స్, ఇతర క్రాఫ్ట్స్‌తో బాలికలు

ఘనంగా వీరబాలల దినోత్సవం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం వీరబాలల దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థుల్లో ధీరత్వం, సమయస్ఫూర్తితో వ్యవహరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వాహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసిందని ఉపాధ్యాయుడు భీమారావు చెప్పారు. సిక్కుల పదో గురువు గురుగోవింద్ సింగ్ కుమారుల అమరత్వం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు రాము, లోవరాజు పాల్గొన్నారు.

పోటీల్లో విద్యార్థులు

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: ఈషా, దండోరా, వృషభా, అఖండ-2, ఆడి 2: ఛాంపియన్, అనకొండ, ఆడి3: శంబాల, బ్యాడ్ గాళ్స్, ఆడి 4: అవతార్, అఖండ-2, రాజు: అఖండ-2, బంగార్రాజు: ఈషా, శంబాల చోడవరం: శ్రీసాయిలక్ష్మి: శంబాల, లక్ష్మి: ఛాంపియన్, పూర్ణా: అఖండ2

భాజపాలో చేరిక

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ధర్మసాగరానికి చెందిన తెదేపా మద్దతుదారుడు సుకల శ్రీనివాస్ శుక్రవారం విజయవాడలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. జిల్లా ఉపాధ్యక్షుడు శీరంరెడ్డి సూర్యనారాయణ, ఓబీసీ అధ్యక్షుడు డాక్టర్ కిల్లాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఎస్సై దామెదరనాయుడు ఆధ్వర్యంలో చంద్రయ్యపాలెం నుంచి వెంకన్నపాలెం వరకు రహదారికి ఇరువైపులా తుప్పలు తొలగించారు. మాకవరపాలెంలో డివైడర్ల వద్ద పాత టైర్లు ఏర్పాటు చేసి రేడియం స్టిక్కర్లు అతికించారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

రోలుగుంట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నూతన గృహాల మంజూరు, నిర్మాణం సమస్యల పరిష్కారానికి రాష్ట్రహౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా చొరవ చూపి న్యాయం చేయాలని బత్తుల తాతయ్యబాబును భాజపా నాయకులు కోరారు. రెండోసారి తెదేపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఆయనను మండల భారతీయ జనతాపార్టీ నాయకులు కర్రి తమ్మునాయుడు, బుచ్చెంపేట హైస్కూలు విద్యాకమిటీ ఛైర్మన్ రమణ సత్కరించిన అనంతరం పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

రావికమతం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా తెదేపా అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన బత్తుల తాతయ్యబాబుకు రావికమతం, కొత్తకోట తెదేపా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం వడ్డాదిలోని ఆయన స్వగృహంలో రావికమతం సర్పంచి గెంజి మంగ మోదినాయుడు, గెంజి వెంకటరమణ, అప్పలనాయుడు, వెంకట సత్యనారాయణ, నాయుడు, సర్వా, కొత్తకోట తెదేపా నాయకులు కోట గోవిందరావు, తెదేపా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉగిన శ్రీనివాసరావు, కోట సత్యనారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుదాం..

చోడవరం, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థలకు పార్టీ క్యాడర్ సన్నద్ధమయ్యేలా కలిసి కట్టుగా పనిచేద్దామని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు అన్నారు. చోడవరం మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు గూనూరు పెదబాబు, మాజీ సర్పంచి గిరి తాతయ్యబాబును కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. లక్కవరం గ్రామానికి చెందిన ఓబుల్‌రెడ్డి శ్రీను, ఈశ్వరరావు, శ్రీను, సత్యనారాయణ ఆయన్ను కలిశారు.

తాతయ్యబాబుని సత్కరిస్తున్న భాజపా నాయకులు

తొమ్మిదైనా తగ్గేదేలే..

డిసెంబర్ ఆఖరి వారంలో చలి తీవ్రత మరింత పెరిగింది. మన్యం ప్రాంతానికి పక్కనే ఉన్న చీడికాడ మండలంలో చలి గజగజ వణికిస్తోంది. మరో వైపు మన్యం ప్రాంతాన్ని తలపించేలా పొగమంచు అలముకుంటోంది. చాలా ప్రాంతాల్లో ఉదయం తొమ్మిదైనా మంచు వీడలేదు. చలి తగ్గలేదు. చీడికాడ మండలంలోని మన్యం గ్రామాల్లో మరింత ఎక్కువగా ఉంది. ఉదయం పొగమంచు దట్టంగా ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. - చీడికాడ, న్యూస్‌టుడే

రహదారిపై కురుస్తున్న పొగమంచు

ఆధ్యాత్మికతతో మేలుకొలుపు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా నారాయణరాజుపేటలో రోజూ తెల్లవారుజామున మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తులు నిర్వహిస్తున్నారు. నెలగంట మొదలుకొని రోజూ తెల్లవారుజామున భక్తులు గ్రామ రామాలయం నుంచి సీతారాములు చిత్రపటంతో బయలుదేరి ఊరేగింపు నిర్వహిస్తున్నారు. మాజీ సర్పంచి దుబాసి వెంకటగిరి, భజన సంఘం గురువు లోకిన త్రినాథ్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణరాజుపేటలో మేలుకొలుపు కార్యక్రమంలో చిన్నారులు

వాణిజ్య బ్యాంకులకు దీటుగా సేవలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వాణిజ్య బ్యాంకులకు దీటుగా సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వడ్డాది కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు దొండా నరేష్ తెలిపారు. పైల అప్పలనాయుడు మృతిచెందడంతో ఆయన భార్య సత్యవతమ్మకు శుక్రవారం రూ.30వేల బీమా పరిహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు ఆభరణాలపై తక్షణమే రుణాలు అందిస్తున్నామని చెప్పారు. రూ. 7.95 శాతం వడ్డీకి రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వాణిజ్య బ్యాంకుల మాదిరిగా సేవింగ్ ఖాతాలు, డిపాజిట్లు, ఆర్.డి వంటి సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 320 టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లోనే ప్రభుత్వం ధాన్యం రైతులకు చెల్లింపులు చేస్తుందన్నారు. యూరియా అమ్మకాలు ప్రారంభిస్తున్నారు. వడ్డాదిలో ఇనాం భూముల సమస్యను పరిష్కరించాలని కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిరాయితీ భూములన్నీ వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో ఇనాం భూములుగా నమోదు కావడంతో రుణాల మంజూరులో ఇబ్బందులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరు దొండా సాయి, సీఈఓ శాంతి పాల్గొన్నారు.

బీమా పరిహారాన్ని అందజేస్తున్న సొసైటీ అధ్యక్షుడు నరేష్

భూముల రీసర్వేకు సహకరించండి

అధికారుల ర్యాలీ

మాకవరపాలెం, న్యూస్‌టుడే: భూ వివాదాలను పరిష్కరించడంతోపాటు రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ప్రభుత్వం చేపట్టిన రీసర్వేకు అందరూ సహకరించాలని తహసీల్దారు వెంకటరమణ కోరారు. వజ్రగడ, భీమబోయినపాలెం గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు ఏర్పాటు చేసి ర్యాలీ చేశారు. డీటీ కృష్ణమూర్తి, ఆర్ఐ చక్రపాణి, భీమబోయినపాలెం సర్పంచి నందకిషోర్ పాల్గొన్నారు.

సూచిక ఇలా.. దూరం తెలిసేదెలా?

గొలుగొండ, న్యూస్‌టుడే: నర్సీపట్నం నుంచి కృష్ణదేవిపేట మీదుగా ఏజెన్సీలోని కొయ్యూరు, చింతపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే మార్గంలో దూరం తెలిపే రాళ్లపై అక్షరాలు కనిపించడం లేదు. ఈ మార్గంలో కొత్తగా వచ్చే వారు ఎటు వెళ్తే ఏ ఊరు వస్తుంది, ఎంత దూరం ఉందనే వివరాలు తెలియక ఇబ్బంది పడుతున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి దూరం తెలిపే రాళ్లకు రంగులు వేయించి ఎంత దూరంలో ఏ ఊరుందో రాయించాల్సిన అవసరముంది.

అసంపూర్తి భవనానికి పరిమితం

బత్తివానిపాలెంలో డెయిరీ భవనం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కె.కోటపాడు మండలానికి మంజూరైన మినీ డెయిరీ ఏళ్లు దాటుతున్నా కార్యరూపం దాల్చలేదు. అసంపూర్తి భవనానికే పరిమితమైంది. ఈ ప్రాంతంలో పాలను సేకరించి ఇతర ప్రాంతాల్లో అమ్మకాలు జరిపి తద్వారా ఎస్సీలకు ఉపాధి కల్పించేందుకు పదేళ్ల కిందట అప్పటి ప్రభుత్వం మినీడెయిరీని మంజూరు చేసింది. ఇందుకోసం చేపట్టినా భవన నిర్మాణం అసంపూర్తిగా ఉండిపోయింది.

వేములపూడిలో లేగదూడల ప్రదర్శన

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వేములపూడిలో శుక్రవారం లేగదూడల ప్రదర్శన ఏర్పాటైంది. వివిధ జాతులకు చెందిన 42 దూడలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, నర్సీపట్నం ఏడీఏ రాంబాబు పాడి పశువుల సంరక్షణపై రైతులకు పలు సూచనలు చేశారు. ఎంపీటీసీ సభ్యుడు రామప్రసాద్, తెదేపా అధికార ప్రతినిధి శ్రీరంగస్వామి పాల్గొన్నారు.

లేగదూడలతో రైతులు తదితరులు

జనన నిరీక్షణ కేంద్రం నిర్మాణానికి శ్రీకారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నంలో రూ.2.1 కోట్లతో 30 పడకల జనన నిరీక్షణ కేంద్రం భవన నిర్మాణానికి సభాపతి అయ్యన్నపాత్రుడు శనివారం శంకుస్థాపన చేయనున్నారు. డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం సామాజిక బాధ్యత కింద కేంద్రం ఏర్పాటుకు నిధులు కేటాయించింది. గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు చేసేందుకు రూ.30 లక్షలతో అధునాతన యంత్రం ప్రాంతీయ ఆసుపత్రికి మంజూరైందని అధికారులు చెప్పారు.

కేంద్రం నిర్మాణానికి కేటాయించిన భూమి

రామాలయానికి విరాళం అందజేత

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని బి.బి.పట్నంలో నిర్మాణంలోఉన్న రామాలయం త్వరగా పూర్తికావాలనే లక్ష్యంతో గ్రామానికి చెందిన విశాఖ నగర పరిధిలో ఉపాధి పొందుతున్న గుడే నాగేశ్వరరావు విశాఖ, గాజువాకలో వసూలు చేసిన నగదును నిర్వాహకులకు అందజేశారు. ఈ మేరకు వసూలు చేసిన రూ.40,116ల మొత్తాన్ని శుక్రవారం గ్రామనాయకులు అయితిరెడ్డి రాజునాయుడు, పత్తి రామకృష్ణ తదితరులకు అందజేశారు. ఈ నిధులను మండపం నిర్మాణానికి వినియోగించాలని కోరారు.

నగదును అందజేస్తున్న భక్తులు

వంగవీటి రంగాకు ఘన నివాళి

దేవరాపల్లి, న్యూస్‌టుడే : వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం రైవాడలో శుక్రవారం జరిగింది. రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పలువురు పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవల్ని వారంతా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాండ్రాసి సింహాచలంనాయుడు, హరి, రాము, కిష్టం ఈశ్వర్రావు, గొర్లె అప్పారావు, వెంకట్ పాల్గొన్నారు.


దేవరాపల్లిలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో అన్నవరం గ్రామంలో వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు రంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పందిరి శ్రీను, ఆకుల రమేష్, నాగులాపల్లి వినోద్‌కుమార్, అల్లం రామఅప్పారావు, వెంకటేష్, శ్యామ్, మహేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని ములకలాపల్లి అగ్ని బాధిత కుటుంబాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శుక్రవారం పరామర్శించారు. ఉదయాన్నే జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యంతో కలిసి షేక్ ఈశ్వరమ్మ కుటుంబ సభ్యుల్ని కలిశారు. ప్రమాదానికి దారితీసిన కారణాలతో పాటు జరిగిన ఆస్తి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

గిరిజన గ్రామాల రహదారులకు మహర్దశ

చీడికాడ, దేవరాపల్లి, న్యూస్‌టుడే: రహదారి సదుపాయం లేక.. ఎన్నోఏళ్లుగా ఇబ్బంది పడుతున్న గిరిజన గ్రామాలకు మహర్దశ పట్టనుంది. చీడికాడ, మాడుగుల, దేవరాపల్లి మండలాల్లోని గిరిజన గ్రామాల రహదారులకు కూటమి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. రహదారుల పరిస్థితిపై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఎనిమిది రహదారులకు రూ.3.6 కోట్ల నిధులను మంజూరు చేసింది.

రాళ్లు తేలి అధ్వానంగా మార్గం

మంజూరైన రహదారులు ఇవే..

చీడికాడ మండలంలోని కోనాం పంచాయతీ గుడివాడ బీటీ నుంచి గొడుగుమామిడి వరకు రెండు కిలోమీటర్లకు రూ.30 లక్షలు, గుడివాడ బీటీ రోడ్డు నుంచి మల్లిపాడు వరకు 0.6 కిలోమీటర్లకు రూ.50 లక్షలు, వీరభద్రపేట పంచాయతీ కొండెంపూడి బీటీ రోడ్డు నుంచి ముడిచర్లకు 0.35 కిలోమీటర్లకు రూ.50 లక్షలు.

★ మాడుగుల మండలంలోని శంకర గ్రామ సచివాలయం నుంచి మామిడిపాలెం వరకు 0.5 కి.మీ. రూ.50 లక్షలు, డి.గొటివాడ-రాజంపేట బీటీ రోడ్డు నుంచి రాయిపాలెంకు 0.83 కిలోమీటర్లకు రూ.50 లక్షలు, పెదకూలమాంబ తల్లి ఆలయం నుంచి పాతూరుకు 1.2 కిలోమీటర్లకు రూ.50 లక్షలు.

★ దేవరాపల్లి మండలంలోని వాలాబు-బొడ్డగుమ్మి రోడ్డు నుంచి నగరపాలెం వరకు 1.3 కిలోమీటర్లకు రూ.30 లక్షల మంజూరు చేశారు.

గిరిపల్లెల అభివృద్ధికి కృషి..

నియోజకవర్గంలోని మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి మండలాల్లో ఉన్న గిరిజన గ్రామాలకు పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణానికి కృషి చేస్తున్నాను. కూటమి పాలనలో గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం. గిరిజన గ్రామాల్లోని సమస్యను ఇప్పటికే గుర్తించాను. గిరిపల్లెలకు రహదారులకు ఎన్టీఆర్‌ఈఎస్ నుంచి ఎనిమిది రహదారులకు రూ.3.6 కోట్లు మంజూరు చేయడం జరిగింది.
– బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్యే

దుర్గంధం.. దుర్భరం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: జుత్తాడ గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామానికి సమీపాన చెత్తాచెదారాలు పేరుకుపోయి ఇక్కడి పరిసరాలు డంపింగ్‌యార్డును తలపిస్తోంది. ఒక వైపు కూటమి ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర పేరిట అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దీనిలో పాలకులతోపాటు అధికారులు, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ ర్యాలీలు చేపడుతున్నా దుర్వాసన ఇబ్బందులు ఉంటూనే ఉన్నాయి. కనీసం సందప కేంద్రాలకు తరలించి తడి, పొడిచెత్తను వేరుచేసి ఎరువుల తయారీ చేపట్టినా బాగుండేదని ఆదిశగా అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌరీపట్నం, నర్సయ్యపేట, గాంధీగ్రామం, జన్నవరం, బెన్నవోలు, లక్ష్మీపురం, కన్నంపాలెం తదితర గ్రామాల్లో చెత్తాచెదారాలు పేరుకుపోయాయి.

పేరుకుపోయిన వ్యర్థాలు

ఘనంగా శత వసంతోత్సవాలు

గొలుగొండ, న్యూస్‌టుడే: సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో గొలుగొండలో శత వసంతోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు గురుబాబు, రాధాకృష్ణ ఎర్రజెండా ఎగరవేశారు.

గొలుగొండలో జెండా ఎగరవేసి నినాదాలు చేస్తున్న సీపీఐ నేతలు

సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయండి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 31న విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా అఖిలభారత సీఐటీయూ 18వ మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు వి.వి శ్రీనివాసరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ సీఐటీయూ ఏర్పడిన తరువాత జరుగుతున్న మొట్టమొదటి చారిత్రాత్మక అఖిల భారత మహాసభలను యావన్మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్లి భవాని, ఇ.నరసింహమూర్తి, బత్తుల గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.

విభజన వద్దంటూ ఆందోళన

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని తట్టబంద పంచాయతీని రెండుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తూ ఆపంచాయతీలోని ఏడు గ్రామాల ప్రజలు శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద ఆందోళన చేపట్టారు. 'విభజన వద్దు.. ఉమ్మడిగానే ఉంచాలి' అని నినాదాలు చేశారు. అధికారులు గ్రామానికి వచ్చి ఏడు గ్రామాల ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని, ప్రజలకు వ్యతిరేకంగా విభజన చేస్తే ఆందోళనలు చేస్తామన్నారు.

ఆందోళన చేస్తున్న ఏడు గ్రామాల ప్రజలు

విద్యార్థులకు సూచనలిస్తున్న సీఐ గఫూర్

దారి తప్పితే జీవితం నాశనం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని భూషణ్ ఐటీఐ కళాశాల విద్యార్థులకు పట్టణ సీఐ గఫూర్ సూచించారు. స్నేహితుల ఒత్తిడితో గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి దారి తప్పితే జీవితం నాశనం అవుతుందన్నారు. మాదక ద్రవ్యాలను సేవించడం వల్ల జరిగే నష్టాలపై టెలీఫిల్మ్ ప్రదర్శించారు.

రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

దేవరాపల్లి: మండల కేంద్రం దేవరాపల్లితో పాటు శివారు గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పిస్తున్నామని సర్పంచి సబ్బవరపు పెంటమ్మ, మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సహకారంతో వీధి రోడ్ల నిర్మాణానికి రూ. 6 లక్షలు ంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో గొంప వారి కళ్లాలకు, మొండి వీధిలోనూ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం వారిద్దరు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దీవి శంకర్రావు, కొల్లి ఈశ్వర్రావు, నీటి సంఘం అధ్యక్షుడు గుల్లిపల్లి మురళి, తెదేపా సీనియర్ నాయకుడు అల్లు అబద్ధం, గుల్లిపల్లి అర్జున తదితరులు పాల్గొన్నారు.

పాన్‌షాప్‌లో మద్యం విక్రయాలు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం దండిసురవరంలోని పాన్‌షాప్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారంతో శుక్రవారం సాయంత్రం పోలీసులు దాడులు జరిపారు. ఇక్కడ మద్యం విక్రయిస్తున్న బొబ్బాది నానాజీ నుంచి ఏడు సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రోలుగుంట, న్యూస్‌టుడే: గ్రామంలో సరైన డ్రైనేజీ సదుపాయంలేక ఇళ్లలో వాడిన నీరంతా రోడ్లపైనే నిలిచిపోతుంది. దీనివల్ల గ్రామాల్లో వ్యాధులు సోకే ప్రమాదముంది. పాలకులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. – సత్యంనాయుడు, బి.బి.పట్నం, ✓: పంచాయతీలో నిధులలేమి కారణంగా డ్రైనేజీలను పూర్తిస్థాయిలో చేయలేకపోయాం. ఇప్పటికే పలు ప్రతిపాదనలో ఉన్నాయి. నిధులు సమకూరిన వెంటనే మిగిలిన డ్రైనేజీలను నిర్మాణం చేస్తాం. – గరగా విశ్వేశ్వరరావు, సర్పంచి, బి.బి.పట్నం

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **శంబాలా** (మార్నింగ్, ఫస్ట్ షో), **ఈషా** (మ్యాట్నీ, సెకెండ్ షో)
స్క్రీన్-2: **ఛాంపియన్**

నేటి నుంచి విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.బోనంగి ఏపీ ట్రాన్స్‌కో 220కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా పరవాడ, వాడచీపురుపల్లి, వెంకటాపురం, పెదముషిడివాడ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు మూడురోజుల పాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా రోజుల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఫార్మాలో అధునాతన భద్రతా వ్యవస్థ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో కార్మికుల భద్రతకు తోడు ప్రమాదాలు జరిగితే అన్ని విభాగాల సమన్వయంతో ప్రమాద తీవ్రతను త్వరితగతిన అదుపులోకి తేవడానికి అధునాతన వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. ఫార్మాసిటీలో 92 ఫార్మా కంపెనీలు ఉండగా వీటిలో 25 వేలకుపైగా ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. కొన్నేళ్లుగా ఫార్మాలో తరచూ అగ్నిప్రమాదాలు, విష వాయువుల లీకులు, పేలుడు తదితర ప్రమాదాలు చోటుచేసుకుని భారీ ఆస్తినష్టంతో పాటు కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఫార్మాలో ప్రమాదాలు జరిగితే కొన్నిసార్లు సంబంధిత శాఖలకు త్వరితగతిన సమాచారం అందకపోవడంతో ప్రమాద తీవ్రత పెరిగి ఇబ్బందులు తలెత్తుతోంది. దీనికి చెక్ పెట్టేందుకు జేఎన్‌పీసీఎంఏ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో ఫార్మా (ఎంఎస్ఆర్ఎం) భవనంలో అధునాతన సాఫ్ట్‌వేర్‌తో కూడిన జోనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఇటీవల అందుబాటులోకి తెచ్చారు.

కొత్తగా ఏర్పాటు చేసిన జోనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్

అన్ని విభాగాలు వెంటనే స్పందించేలా..

ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరిగితే అన్ని విభాగాల అధికారులకు, అత్యవసర సేవలు అందించే వాహనాలకు సత్వర సమాచారం అందాలి. ఈ మేరకు ఆయా విభాగాల సేవలను త్వరితగతిన పొందడంతో పాటు ప్రమాదాల తీవ్రతను వేగవంతంగా అదుపులోకి తేవడం కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రధాన ఉద్దేశం. ఫార్మాలో ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత అన్నివిభాగాల అధికారులకు, అత్యవసర సేవల వాహనాలకు వెంటనే సమాచారం చేరుతుంది. దీంతో సంబంధిత యంత్రాంగం, రెస్క్యూ వాహనాలు వెంటనే చేరుకుని ప్రమాద తీవ్రతను అదుపులోకి తెస్తాయి. ఇందుకుగాను ఫైర్‌స్టేషన్, పోలీసు, అంబులెన్స్, ఆసుపత్రి, క్రేన్ తదితర విభాగాలకు చెందిన 35 వాహనాలకు అధునాతన జీపీఎస్ పరికరాలను అనుసంధానం చేశారు. దీన్ని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు.

ప్రమాద స్థలానికి సులువుగా చేరేందుకు...

ఫార్మాలో ప్రమాదాలు జరిగిన ప్రదేశానికి రెస్క్యూ టీమ్ తదితర వాహనాలు త్వరితగతిన చేరుకోవడానికి ఎస్పీ ఆధ్వర్యంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) క్యూఆర్ కోడ్‌ను డిజైన్ చేసి దీన్ని అన్ని పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉంచారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే సంబంధిత అధికార సిబ్బందితో పాటు ప్రమాదం జరిగిన ప్రదేశానికి వాహనాలు సులభంగా చేరుకుంటాయి. దీనికితోడు ఫార్మాలో పోలీసుల గస్తీ (పెట్రోలింగ్)కి రూ.10.60 లక్షలు వెచ్చించి బొలెరో వాహనంతో పాటు ఫార్మా ప్రమాద సహాయక చర్యల్లో పాల్గొనే పోలీసులకు రూ.5లక్షల విలువ గల భద్రతా పరికరాలను జేఎన్‌పీసీఎంఏ ప్రతినిధులు పోలీసులకు అందజేశారు.

ఫార్మాలో ప్రమాదాల నివారణ, తీవ్రతను తగ్గించడమే లక్ష్యంగా ఎస్పీ, జేఎన్‌పీసీఎంఏ ఆధ్వర్యంలో జోనల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. దీని వల్ల అన్ని విభాగాల సత్వర సేవలు పొందవచ్చు. త్వరలో అచ్యుతాపురం, రాంబిల్లి పారిశ్రామిక క్లస్టర్‌లో కూడా దీన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. **-విష్ణు స్వరూప్, డీఎస్పీ, పరవాడ**

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: **?:** గంగిరెడ్లకాలనీ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే మార్గంలో పైపులైను మరమ్మతుల కోసం తవ్విన గోతులను సరిగా పూడ్చలేదు. **-అప్పారావు, స్థానికుడు.** **✓:** క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే చర్యలు చేపడతాం. **-రాజశేఖర్, మంచినీటి విభాగం ఏఈ**

సబ్బవరం, న్యూస్‌టుడే: **?:** సబ్బవరం శివారు పెదనాయుడుపాలెం సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన బెడద వెంటాడుతోంది. **-వి.సదాశివరావు, సబ్బవరం** **✓:** క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం**

?: సబ్బవరం ఈబీసీ కాలనీ మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-పి.రాంప్రసాద్, సబ్బవరం.** **✓:** వెంటనే పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలు తొలగిస్తాం. **-ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం**

చోరీ సొత్తు స్వాధీనం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండల పరిధిలో చోటుచేసుకున్న చోరీ ఘటనలకు సంబంధించి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.కోట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు, ఎస్సై నవీన్‌పడాల్ తెలిపారు. విశాఖ జిల్లా పెందుర్తి మండలం కోట్నివానిపాలేనికి చెందిన ఉప్పులూరి ఉదయభాస్కర్ (బాలు), విశాఖకు చెందిన చిరత శివ వేర్వేరు కేసులలో నిందితులు. వీరిపై ఇప్పటికే పలు జిల్లాల్లో దొంగతనం కేసులు నమోదయ్యాయి. 2023లో గోల్డ్‌స్టార్ కూడలి సమీప ఇంట్లో పగలే తలుపులు పగులగొట్టి చోరీ చేశారు. 2024లో శ్రీరాంపురంలోని ఓ ఇంట్లో దొంగతనం చేశారు. శుక్రవారం వీరిద్దరూ పెందుర్తి నుంచి ఎస్.కోట వస్తుండగా రంగాపురం కూడలిలో పోలీసులు అరెస్టు చేశారు. వీరినుంచి 12 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల పట్టీలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. చిరత శివపై రౌడీ షీట్ ఉందన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రజాదర్బార్

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి శనివారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ జరుగుతుందని ఆయన కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. స్థానిక రత్నగిరినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు. అర్జీదారులు ఆధార్, చరవాణి సంఖ్యలు నమోదు చేయాలని సూచించారు.

సాయినగర్‌కాలనీ సమస్యలపై ఆరా..

దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వవార్డు పరిధి దేశపాత్రునిపాలెం శివారు సాయినగర్‌కాలనీలో శుక్రవారం వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థతో పాటు శిథిలావస్థకు చేరుకున్న కాలువలను పరిశీలించి కొత్తకాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో పలు వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పడంతో త్వరలో మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం శ్రేణుల నిరసన

దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పలరాజుపై అక్రమంగా పెట్టిన పీడీ చట్టం కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం దేశపాత్రునిపాలెంలో స్థానిక నాయకులు ఆందోళన చేపట్టారు. నక్కపల్లి ప్రాంత ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఆయనపై తప్పుడు కేసులు బనాయించడాన్ని ఖండిస్తున్నామన్నారు. అప్పలరాజుపై పెట్టిన పీడీ చట్టం కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఆర్ఐఎన్ఎల్ వార్షిక సర్వసభ్య సమావేశం

ఉక్కునగరం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) 43వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం సంస్థ కార్యాలయంలో జరిగిందని కార్పొరేట్ కమ్యూనికేషన్స్ డిప్యూటీ మేనేజర్ స్మృతిదాస్ ఓ ప్రకటనలో తెలిపారు. సంస్థ సీఎండీ అజిత్‌కుమార్ సక్సేనా అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఉక్కు మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అంబికా ఆనంద్ ఛటర్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్షిక నివేదిక, ఇతర అంశాలపై చర్చించారు.

లగిశెట్టిపాలెంలో తాగునీటి వసతి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక శివారు లగిశెట్టిపాలెంలో రూ.4లక్షలతో మంచినీటి కొళాయిలను ఏర్పాటు చేశారు. వాటిని సర్పంచి పాలిశెట్టి పార్వతి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక నాయకులు పి.పైడిరాజు, శరగడం శ్రీనివాస్, పాలిశెట్టి సురేశ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కొళాయిని ప్రారంభిస్తున్న సర్పంచి పార్వతి

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో పలువురిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన యువకుడిని శుక్రవారం అరెస్టు చేసినట్లు సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. వేపగుంట సమీప ముత్యమాంబ కాలనీకి చెందిన **మామిడి సిద్ధార్థ** (20) ఐటీఐ చదువుకుని ప్రస్తుతం ఖాళీగా ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. గురువారం రాత్రి నాయుడుతోట సమీప రవినగర్ వద్ద యువకుడికి పరిచయం ఉన్న దాసరి రాజేశ్ అనే వ్యక్తిని మద్యానికి డబ్బులిమ్మని అడిగాడు. అతడు నిరాకరించగా రాయితో దాడి చేసేందుకు ప్రయత్నించి పారిపోయాడు. తర్వాత కృష్ణరాయపురం కూడలిలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వద్దకెళ్లి డబ్బులివ్వకుండా చికెన్ లాలీపాప్ అడిగాడు. నిర్వాహకులు డబ్బులు అడగ్గా వారిపై ఘర్షణకు దిగాడు. దాంతో ఆగ్రహం పట్టలేక అక్కడి నుంచి దుకాణం తీయించేస్తానని బెదిరిస్తూ కర్రతో దాడి చేసి పారిపోయాడు. ఆ సమయంలో దుకాణం నిర్వాహకులు చంటి, భవానీ, శ్రావణ్‌లకు గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నిందితుడిని 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం | దర్పణం

కల్వర్టు కూలిపోయిన చోట ఇలా..

సబ్బవరం మండలం అసకపల్లి-గొల్లలపాలెం మార్గంలోని అసకపల్లి రైస్ మిల్లు సమీపంలో పైపు కల్వర్టు కూలిపోయి రాకపోకలకు స్థానికులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళ ఆ మార్గంలో ప్రయాణించాలంటే ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కల్వర్టుకు తగిన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, సబ్బవరం**

వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయం

వంగవీటి విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

సింధియా, న్యూస్‌టుడే: అణగారిన వర్గాలకు అండగా ఉంటూ వంగవీటి రంగా అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. జింక్ ఆంజనేయస్వామి గుడి వద్ద వంగవీటి రంగా వర్ధంతిలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఐక్యతగా ఉంటూ రంగా వర్ధంతిని నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏడు వార్డుల కూటమి పార్టీల సమన్వయకర్త విశ్వనాథుల దినకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ములగాడ మండల పరిధిలో శ్రీకృష్ణ దేవరాయులు సంక్షేమ సంఘం అభివృద్ధికి ప్రత్యేక భవనాన్ని సమకూర్చాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాపు సామాజిక సంఘాల ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిటూ మహాసభల విజయవంతానికి పిలుపు

పరవాడ, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు జరగనున్న సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ మహాసభలకు హాజరు కావాలని కోరారు. స్థానిక నాయకులు పోతినాయుడు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ తెదేపా కమిటీలో సబ్బవరం మండలానికి చెందిన నలుగురికి ప్రాతినిధ్యం లభించింది. కార్యనిర్వాహక కార్యదర్శులుగా అంగటి లక్ష్మి, గండి దేముడు, అధికార ప్రతినిధిగా రేసుపూడి రమణ, కార్యదర్శిగా ఈపు అప్పలరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారంతా శుక్రవారం మొగలిపురంలోని పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ నివాసానికి వచ్చి కృతజ్ఞతలు తెలిపారు. బాబ్జీ మాట్లాడుతూ తెదేపా ఆదేశించిన ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. స్థానిక నాయకులు బర్నికాన సాయినాథరావు, గండి ముత్యాలునాయుడు, మొల్లి ముత్యాలు, బండా సత్యారావు, కోరాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటరీ నియోజకవర్గ కమిటీకి కొత్తగా నియమితులైన వారితో గండి బాబ్జీ, తదితరులు

కైలాసగిరికి సందర్శకుల తాకిడి..



కైలాసగిరి రోప్‌వే దగ్గర బారులు తీరిన సందర్శకులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: కైలాసగిరికి శుక్రవారం సందర్శకులు పోటెత్తారు. వరుస సెలవులు రావడంతో నగరవాసులతో పాటు ఇతర జిల్లాలు, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి పర్యాటకులు వచ్చారని సిబ్బంది తెలిపారు. రోప్‌వే, టాయ్ ట్రైన్, స్కై సైక్లింగ్, జిప్‌లైనర్, గాజు వంతెన ఎక్కేందుకు బారులు తీరారు. ముఖ్యంగా గాజువంతెన వారికి ఎంతగానో ఆకట్టుకుంది. అయితే భద్రత దృష్ట్యా ఒకసారి 25 నుంచి 30 మందిని మాత్రమే అనుమతిస్తున్నారు. కొండవాలు ప్రాంతం కావడంతో మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. బ్యాటరీ వాహనాలు తక్కువగా ఉన్నాయని, వాటి సంఖ్యను పెంచితే ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పలువురు సందర్శకులు పేర్కొన్నారు.

తికమక ప్రశ్నలు..చురుకైన సమాధానాలు

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందించిన ప్రిన్సిపల్ సాయిబిందు, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో క్విజ్ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, ఇతర అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు విద్యార్థులు చురుగ్గా సమాధానాలిచ్చారు. జీవీఎస్ ఆశ్రిత (ప్రథమ), ఎన్.సాయిశ్రీ సిద్ధార్థ్ (ద్వితీయ), డి.భావనశ్రీ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ సాయిబిందు, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

రహదారుల అభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

సబ్బవరం, న్యూస్‌టుడే: మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సబ్బవరం మండలం బాటజంగాపాలెం, అసకపల్లి గ్రామాల్లో శుక్రవారం జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సర్పంచి కర్రి నర్సింగరావు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అంతకు ముందు రూ.2.5 కోట్లతో నిర్మించతలపెట్టిన అసకపల్లి-లంకెలపాలెం రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే పంచకర్ల భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు గజమాలతో సత్కరించారు. కూటమి నేతలు బర్నికాన సాయినాథరావు, ఇందల రమణ తదితరులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.★ బాటజంగాలపాలెంలో జరిగిన కార్యక్రమానికి సర్పంచి పడాల వెంకటరమణ అధ్యక్షత వహించి ఎమ్మెల్యే పంచకర్ల దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లారు. గ్రామంలో రూ.20లక్షలతో కమ్యూనిటీ (కల్యాణ మండపం) హాలు నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇతర సమస్యలకు కూడా నిధులు రప్పించి అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

వినతులు స్వీకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ

పరవాడ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. పరవాడ మండలం గొర్లెవానిపాలెం తెదేపా కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఫార్మా కాలుష్యంతో పాటు హిందుజా, ఎన్టీపీసీ కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామని, రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఎన్టీపీసీ, ఫార్మాసిటీలో ఉపాధి కల్పించాలని కోరుతూ సుమారు 50మంది వినతులు అందజేశారు. ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాబ్జీ హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు పైలా జగన్నాథరావు, కన్నూరు వెంకటరమణ, జనపాల రాము, గొర్లె కనకారావు తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మీనగర్‌లో మళ్లీ చోరీ

20 రోజుల్లోనే మరో ఘటన

వెండి, బంగారు వస్తువులు, నగదు అపహరణ

వేపగుంట, న్యూస్‌టుడే: తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. ఇటీవల జరిగిన చోరీ మరువక ముందే వరలక్ష్మీనగర్‌లో గడచిన 20 రోజుల్లో మరో ఘటన చోటుచేసుకుంది. కాలనీ శివారు ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంటిలోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి తులంన్నర బంగారు, 30 తులాల వెండి వస్తువులతో పాటు రూ.5వేల నగదు అపహరించుకుపోయారు. ఈ ఘటనపై బాధితులు ఆన్‌లైన్‌లో పోలీసులకు చేసిన ఫిర్యాదు వివరాలిలా.. వరలక్ష్మీనగర్‌లో కాంచనవల్లి అనే మహిళ నివసిస్తున్నారు. ఈమె కుమార్తె శశిరేఖ హైదరాబాద్ నుంచి ప్రసవానికి ఇక్కడికొచ్చారు. ఈ క్రమంలో కుమార్తెను ఆసుపత్రిలో చేర్పించి కాంచనవల్లి ఇంటి నుంచి రాకపోకలు చేస్తున్నారు. ఆసుపత్రి వర్గాలు గురువారం రాత్రి కుమార్తెను డిశ్చార్జ్ చేయగా ఇంటికొచ్చారు. తలుపులు తెరిచి ఉండడంతో లోపలకు వెళ్లి పరిశీలించగా వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో ఉంచిన బంగారం, వెండి వస్తువులు కనిపించకపోవడంతో శుక్రవారం ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెందుర్తి పోలీసులు, క్లూస్‌టీం ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. వరుస చోరీలతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

వేలిముద్రలు సేకరిస్తున్న సిబ్బంది

జాతీయస్థాయి పోటీల విజేతకు సత్కారం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్‌కు చెందిన పదోతరగతి విద్యార్థి జంగం జయదీప్ ఇటీవల కర్ణాటకలోని మంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి ఫిన్‌స్విమ్మింగ్ పోటీల్లో రజత పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. విజేత జయదీప్‌తో పాటు కోచ్ హరినాథరెడ్డి, విద్యార్థి తల్లిదండ్రులు కేశవులు, జ్యోత్స్నలకు... ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్ తదితరులు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కోచ్‌లు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జయదీప్ జాతీయస్థాయిలో ప్రతిభ చాటడం సంతోషకరమని, ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. స్పోర్ట్స్ డైరెక్టర్ మధుబాబు, ఉపాధ్యాయ సిబ్బంది, కోచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

విజేత జయదీప్‌తో తల్లిదండ్రులు, ప్రిన్సిపల్ సీతాలక్ష్మి తదితరులు

28న వ్యాసరచన పోటీలు

మురళీనగర్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 28న విద్యార్థులకు వివేకానందుడి జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు సెక్టార్-3 వ్యాసం శ్రీరామ్మూర్తి ప్రశాంతి ఆధ్యాత్మిక ఉద్యానవనంలో నిర్వహించనున్నట్లు పార్కు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ పోటీలకు 9, 10 తరగతుల విద్యార్థులు హాజరు కావాలన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 98667 42226 నెంబరులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను P. అరుణకుమారి W/o రాజు డోర్‌నెం. 17-24-5/2 దొగ్గవానిపాలెం పెందుర్తి నుండి జెరాక్స్ షాప్‌నకు వెళ్లుచుండగా మార్గమధ్యలో మాయొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం. 5183/2021 గా కలిగినవి పోయినవి. కావున ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది ఫోన్ నెం.కు తెలియజేయగలరు.

P. అరుణకుమారి
✆ 7780473620

వైభవంగా స్నపన తిరుమంజనం

పూజలందుకుంటున్న స్వామివారు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు చేశారు. వేదమంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో కలియుగ దైవానికి అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూప దీప సేవలు చేపట్టారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవాకాలం నిర్వహించి పదో పాశురాన్ని విన్నపం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక పాశుర పారాయణం చేశారు. అర్చకులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థగోష్ఠి, సామూహిక ప్రసాద వితరణ నిర్వహించారు. పెందుర్తి జోనల్ కమిషనర్ శంకర్రావు శ్రీవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పవన సుతునికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జేఎన్‌ఫార్మాసిటీలోని కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్, శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు చేశారు. ఈ సందర్భంగా మన్యుసూక్త హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ప్రసాద వితరణ చేపట్టారు.

పంచముఖ ఆంజనేయస్వామి

ఘనంగా ధనుర్మాసోత్సవాలు

ప్రత్యేక అలంకరణలో గోదాదేవి అమ్మవారు

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస పూజలు ఘనంగా జరిగాయి. చింతలగ్రహారంలో ప్రతీరోజూ ఉదయం 5గంటల నుంచి భక్తులు నగర సంకీర్తన తదితర కార్యక్రమాలు చేపట్టారు. లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో, సింహపురికాలనీ, ఆర్.ఆర్.వెంకటాపురం, నరవ, కోటనరవ, సత్తివానిపాలెం, గవరజగ్గయ్యపాలెం ప్రాంతాల్లోని రామాలయాల్లోనూ ఈ పూజలు ఘనంగా చేపట్టారు.

చింతలగ్రహారంలో నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

భారీ వేలిముద్రల పెయింటింగ్‌కు 'వరల్డ్' గుర్తింపు

సత్యనారాయణ రెడ్డిని అభినందిస్తున్న వీసీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అక్టోబర్ 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా రూపొందించిన 2,025 చదరపు అడుగుల భారీ వేలిముద్రల పెయింట్‌ను 'యూనికో వరల్డ్ రికార్డ్' సంస్థ గుర్తించింది. విజయవాడలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్), ఆంధ్రవిశ్వవిద్యాలయం సంయుక్తంగా బీచ్ రోడ్డులో అక్టోబర్ 11న ఈ కార్యక్రమం నిర్వహించాయి. ఏయూ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, బీఐఎస్ విజయవాడ బ్రాంచి అధికారులు, ప్రజలు సుమారు వెయ్యిమంది ఈ భారీ పెయింట్‌పై తమ వేలి ముద్రలు వేశారు. దీన్ని గుర్తిస్తూ యూనికో వరల్డ్ రికార్డు సంస్థ నుంచి శుక్రవారం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ధ్రువపత్రం అందింది. శతాబ్ది ఉత్సవాల వేళ ఈ ఘనత సాధించడంపై ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనతకు ప్రధాన కారకులైన ఏయూ ఆచార్యులు, బీఐఎస్ నోడల్ అధికారి ఆచార్య సీఎన్‌వీ సత్యనారాయణ రెడ్డిని అభినందించారు.

PUBLIC NOTICE

The members of general public are hereby informed that our client Challa Ramteja S/o Ch Venkata ramana, R/o. D.no 1-104A, K Santhapalem Village, K K Agraharam post, K.kotapadu mandal, Visakhapatnam -535183 is intending to purchase the property being Plot No.2 admeasuring 600 sq.yard in North Facing 250 sq.yard Survey No.152/9 situated at H/o Pinagadi village in Grama Panchayat, Pendurthi mandal, Visakhapatnam Dist. From its owners and represented by agreement holder Singampalli Demudu Naidu S/o S. Demudu. Aadhar number (3690 8271 6722) and Phone number 7406288921. If any member of general public has any right, title, claim or interest in respect of the said property, they are hereby called upon to aqurnish particulars of such claim along with the copies of the documents etc. to the undersigned within a period of (7) days from the date of this publication failing which our client shall proceed with the transaction and conclude the same, objections, if any raised subsequently will not be entertained

M.Y.NAIDU, Advocate
AP1087/25
1-138, Gangubudi, Kothavalasa, Vizianagaram Dist.-535183 Mobile: 9505454526

(c) eenadu

తప్పుడు లెక్క చెబితే క్రిమినల్ కేసులు: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్, పీడీ అరుణకుమారి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'ఆన్‌లైన్ గణాంకాలకు మీరు చెప్పే లెక్కలకు పొంతనే లేదు. నాకే తప్పుడు వివరాలు చెప్పి తప్పించుకోవాలని చూస్తారా? సస్పెండ్ చేసి ఇంట్లో కూర్చోపెడతా. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తా'.. అంటూ కలెక్టర్ ఆనంద్ ఐసీడీఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఐసీడీఎస్ సీడీపీఓ, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల వారీగా పిల్లల గ్రోత్ అంశంపై కంబదూరు ప్రాజెక్టు ములకనూరు, నూతిమడుగు, కంబదూరు కేంద్రం సూపర్‌వైజర్ల పనితీరుపై మండిపడ్డారు. ములకనూరు సెక్టార్‌లో 101 మంది పిల్లల గ్రోత్ ప్రగతిలో నెల రోజుల్లోనే ఏకంగా 60కి తగ్గిందని నట్టు అక్కడి సూపర్‌వైజరు చెప్పారు. ఆన్‌లైన్ లెక్కకు మీరు చెప్పే వివరాలకు చాలా తేడా ఉంటుంది కలెక్టర్ ప్రశ్నించారు. వర్కర్లు తప్పుగా నమోదు చేశారంటూ సూపర్‌వైజర్ అన్నారు. మీరు ఏమాత్రం దృష్టి పెట్టలేదు. ఈమెను సత్వరమే సస్పెండ్ చేయండి. క్రిమినల్ కేసు పెట్టండని పీడీ అరుణకుమారిని ఆదేశించారు. ఆ తరువాతే కంబదూరు, నూతిమడుగు సెక్టార్ల పనితీరు ఉన్నట్లు ఆగ్రహించారు. తప్పుడు లెక్కలు చెప్పే వర్కర్లను మెమోలు ఇచ్చి ఉద్యోగం నుంచి తీసేయండి. పది రోజుల్లో అంతా సరిగా ఉండాలి. లేదంటే ఐసీడీఎస్‌లోనే అడుగు పెట్టకుండా చేస్తానన్నారు. ఇదే విషయంపై గుత్తి సీడీపీఓ, సూపర్‌వైజర్ సరిగా చెప్పకపోవడం గమనార్హం.

బ్లాక్‌లిస్టులో పెడతా..

కోడిగుడ్లు, బాలామృతం, కిట్లు, బియ్యం, కంది పప్పు, నూనె.. తదిర పౌష్టికాహార పంపిణీలో జాప్యం కావడంపై కలెక్టర్ సంబంధిత గుత్తేదారులపై ఆగ్రహించారు. బిల్లుల్లో కోత పెట్టడంతో పాటు క్రిమినల్ కేసులు పెట్టిస్తా.. మీ ఏజెన్సీలను బ్లాక్‌లిస్ట్‌లో పెడతానంటూ హెచ్చరించారు. పిల్లల పెరుగుదల విషయంపై డిజిటల్ డివైజ్ ద్వారా నమోదు చేసే కొత్త విధానాన్ని ఆత్మకూరు సూపర్‌వైజర్ లావణ్య వివరించారు.

తుంగభద్ర.. కృష్ణమ్మతో జలకళ

- 56.733 టీఎంసీలకు చేరిక
- పెరిగిన భూగర్భ నీటిమట్టం

ఉమ్మడి జిల్లాలో ఇలా..

హెచ్చెల్సీకి చేరిన జలాలు : 23.867 టీఎంసీలు
హంద్రీనీవాకు.. : 32.866 టీఎంసీలు
అనంత జిల్లా భూగర్భ నీటి మట్టం : 9.36 మీటర్లు
శ్రీసత్యసాయి.. : 10.68 మీటర్లు

నిండుగా అనంత సాగర్ చెరువు

అనంతపురం (శ్రీనివాసనగర్), న్యూస్‌టుడే: తుంగభద్ర గంగమ్మ.. శ్రీశైల కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండటంతో ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఎన్నడూ లేనివిధంగా 'జలకళ' సంతరించుకుంది. వంకలు..వాగులు..కుంటలు.. చెరువులు.. కాలువలు.. ఇలా ఎక్కడ చూసినా జలసవ్వడులు వినిపిస్తున్నాయి. సాధారణంగా వర్షాల వల్ల భూగర్భ జలమట్టం పెరుగుతుంది. ఈసారి నీటి ప్రవాహాల మూలంగా ఎక్కడికక్కడ భూగర్భ జలాలు పెరుగుతున్నాయి. అనంత, శ్రీసత్యసాయి జిల్లాల్లో అతి తక్కువ మీటర్లల్లో నీరు లభిస్తోంది. ఒకప్పుడు ముప్పై నలభై మీటర్ల దాకా బోర్లు వేసినా చుక్క కనిపించని దయనీయ దుస్థితి ఉండేది. ఉమ్మడి జిల్లా భౌగోళిక ముఖ చిత్రమే మారిపోతోంది. తుంగభద్ర, కృష్ణా జలాలు ఆశించిన దానికంటే రెట్టింపు స్థాయిలో ప్రవహిస్తుండటంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. హెచ్చెల్సీ జనవరి, హంద్రీనీవా మార్చి దాకా నీటి ప్రవాహాలు కొనసాగే అవకాశం ఉంది.

దండిగా.. నిండుగా ప్రవాహం

ఈ ఏడాది జులై 17 నుంచి హంద్రీనీవా కాలువలో ప్రవాహం మొదలైంది. శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలోని మల్యాల పంపుహౌస్ నుంచి ఇప్పటి దాకా 34.881 టీఎంసీలు ఎత్తిపోయగా.. అనంత జిల్లా సరిహద్దుకు 32.866 టీఎంసీలు చేరాయి. ఇప్పటికీ 1980 క్యూసెక్కుల ప్రవాహం సాగుతోంది. జీడిపల్లి జలాశయానికి 30.359 టీఎంసీలు చేరగా.. ఇందులో రెండో దశ కింద ఉన్న శ్రీసత్యసాయి జిల్లాకు 17.765 టీఎంసీలు చేరాయి. ఒక్క హంద్రీనీవా కాలువ కింద ఉన్న 168 చెరువులకు నీరు ఇవ్వడం విశేషం. ఇందులో శ్రీసత్యసాయి జిల్లాలోనే ఏకంగా 126 చెరువులు ఉన్నాయి.

- తాగు, సాగునీటిలో మేటిగా నిలిచిన హెచ్చెల్సీకి ఇప్పటికే టీబీ డ్యాం వద్ద 26.519 టీఎంసీలు విడుదల చేస్తే... జిల్లా సరిహద్దుకు 23.867 టీఎంసీలు చేరాయి. ప్రస్తుతం సరిహద్దులో 1420 క్యూసెక్కుల మేర ప్రవాహం సాగుతోంది. కణేకల్లు, ఎమ్పీఆర్, పీఏబీఆర్, చాగల్లు, పెండేకల్లు వంటి జలాశయాలు దాదాపు భర్తీ దశకు చేరాయి.

చెరువుల్లో 4.97 టీఎంసీలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 459 చెరువుల్లో నీరు నిల్వ ఉంది. రెండు జిల్లాల్లో 4.97 టీఎంసీలు (అనంత:2.37, శ్రీసత్యసాయి:2.60) నిల్వ ఉండటంతో సంబంధిత చెరువుల పరిసర ప్రాంతాల్లో భూగర్భ నీటి మట్టం పెరిగింది. మిగతా చెరువులకు కూడా నీరు ఇవ్వడానికి అధికారులు కార్యాచరణ రూపొందించారు.

ఆశాజనకంగా..

- రాష్ట్ర స్థాయి భూగర్భ నీటి మట్టం సగటున 8 మీటర్లు ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను అధికారులు అమలు చేస్తున్నారు. ఈమేరకు చెరువులను నింపుతున్నారు. అనంత జిల్లాలో ప్రస్తుత నీటి మట్టం 9.36 మీటర్లు. ఈ ఏడాది మేలో 11.44 మీటర్లు ఉండేది. 8 మీటర్లలోపు నీటి మట్టం కలిగిన మండలాలు ఏకంగా 19 ఉన్నాయి.
- శ్రీసత్యసాయి జిల్లా సగటు మట్టం 10.68 మీటర్లు ఉంది. మేలో 12.11 మీటర్లు ఉండేది. 14 మండలాల్లో మట్టం 8 మీటర్లలోపే ఉంది. ఇప్పటికీ హంద్రీనీవా నీరు చెరువులకు మళ్లించారు. దీంతో మట్టం మరింత పెరిగే అవకాశం ఉంది.

కంది పొలంలో పోలీసులతో వాగ్వాదం చేస్తున్న వైకాపా నాయకులు

పంటకోతకు వైకాపా శ్రేణుల యత్నం

ఆలయ భూమి తమదే అంటూ దౌర్జన్యం

విడపనకల్లు, న్యూస్‌టుడే: పొలంలో కంది పంట కోతకు వైకాపా శ్రేణులు యత్నించగా గ్రామస్థులు అడ్డుకోవడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. విడపనకల్లు మండలం జనార్దనపల్లిలో పాండురంగస్వామి ఆలయానికి చెందిన 21 ఎకరాల్లో ఖరీఫ్‌లో స్థానికులు కంది సాగు చేశారు. ఆలయ భూమి కాదని... తాము కొనుగోలు చేశామంటూ ఉరవకొండ మండలానికి చెందిన వైకాపా నాయకుడు లత్తవరం గోవిందు, ఆయన బంధువులు వాదిస్తున్నారు. దీనిపై రెండేళ్లుగా వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సాగు చేసిన కంది పంట కోతకు వచ్చింది. శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన వైకాపా శ్రేణులు కోత యంత్రంతో వెళ్లి పంటను కోసేందుకు యత్నించారు. గమనించిన సర్పంచి జనార్దన్‌నాయుడు, గ్రామస్థులు వారిని అడ్డుకున్నారు. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న ఉరవకొండ, కూడేరు సీఐలు మహానంది, రాజు, ఎస్‌ఐలు ఖాజాహుసేన్, జనార్దన్‌నాయుడు, నాగస్వామి ఆధ్వర్యంలో పోలీసులు పొలం వద్దకు చేరుకుని ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో కోర్టు తమకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చిందని...మీరెలా వస్తారని వైకాపా నాయకులు పోలీసులను ప్రశ్నించారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత మాపై ఉందని...ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులతో చర్చించుకోవాలని పోలీసులు సూచించారు. ఈనేపథ్యంలో ఉప తహసీల్దార్ చంద్రశేఖర్ ఘటనాస్థలానికి చేరుకుని రికార్డులను పరిశీలించారు. దీనిపై సమగ్ర విచారణ చేపడతాం. ఎవ్వరూ ఘర్షణ పడవద్దని ఉప తహసీల్దార్ ఇరువర్గాలకు నచ్చజెప్పడంతో శాంతించారు.

జాతీయ రహదారి.. ఇంత నిర్లక్ష్యమా మరి!

కూడలిలో వెలగని దీపాలు, పని చేయని సిగ్నళ్లు

పామిడి, న్యూస్‌టుడే : పామిడిలోని పెన్నానదిపై నిర్మించిన 44వ జాతీయ రహదారి వంతెన సమీపంలోని కూడలి ప్రమాదాలకు నిలయంగా మారింది. పోలీసులు ఈప్రాంతాన్ని అత్యంత ప్రమాదకర జోన్‌గా గుర్తించారు. ఇక్కడి కూడలి వద్ద జాతీయ రహదారిపై వేగనిరోధకాలు వేశారు. ఇవే ప్రమాదాలకు కారణాలుగా చెబుతున్నారు. వేగంగా వచ్చే వాహనాలకు ఇవి కనిపించడం లేదు.

రాత్రివేళల్లో ప్రమాదాలు

రాత్రి వేళల్లో సరకు వాహనాలు, కార్లు, బస్సులు, వివిధ వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. వేగనిరోధకాల వద్దకు రాగానే వాహనచోదకులకు అవి కనిపించడం లేదు. దీంతో అసకస్మాత్తుగా వేగాన్ని నియంత్రించే క్రమంలో ముందున్న వాహనాలను ఢీకొంటూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలాంటి ఘటనలు రోజూ జరుగుతున్నా కట్టడికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

సిగ్నల్ లైట్లు ఏవీ?

కూడలిలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది. ఇక్కడి సౌర విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. వాహనదారులకు కనిపించేలా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఇలాంటి నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

నేత్రపర్వం.. సుబ్రహ్మణ్యేశ్వరుడి రథోత్సవం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలో శుక్రవారం సుబ్రహ్మణ్యేశ్వరుడి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఎస్ఎల్‌వీ మార్కెట్‌లో ఉన్న ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఎస్ఎల్‌వీ మార్కెట్ వీధి నుంచి పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా భక్తులు రథాన్ని లాగారు. రథోత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు తరలివచ్చారు. మహిళల కోలాటం ఆకట్టుకుంది.

వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి

పెట్టుబడుల ప్రవాహం.. ఉపాధికి అవకాశం!

- ఈ ఏడాదిలో జిల్లాకు పలు పరిశ్రమలు
- మరింత ఆశాజనకంగా కొత్త సంవత్సరం

ఈనాడు, అనంతపురం: అనంతపురం జిల్లాకు ఈ ఏడాది పెట్టుబడుల ప్రవాహం కొనసాగింది. పవన, సౌర, బ్యాటరీ స్టోరేజీ, పంపుడ్ స్టోరేజీ ప్లాంట్లతో పాటు తయారీ రంగంలోనూ రూ.వేల కోట్ల పెట్టుబడులు రావడం గమనార్హం. కూటమి ప్రభుత్వం జిల్లాను పునరుత్పాదక విద్యుత్తు హబ్‌గా తయారుచేయాలనే లక్ష్యంతో అడుగులో వేస్తోంది. వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండటం, అధిక ఉష్ణోగ్రతలు, గాలి వేగం కారణంగా పవన, సౌర విద్యుత్తు ప్లాంట్లు నెలకొల్పేందుకు అనుకూలంగా ఉండటంతో ఆ రంగంలో వచ్చిన పెట్టుబడులను అనంతపురానికి కేటాయిస్తోంది. ఒప్పందాలతోనే సరిపెట్టకుండా భూ కేటాయింపులు చేస్తోంది.

కార్యరూపంలోకి..

రెన్యూ ఎనర్జీ సంస్థ గుత్తి మండలంలో సౌర, పవన విద్యుత్తుతో పాటు స్టోరేజీ ప్లాంటు ఏర్పాటు చేస్తోంది. ఆ సంస్థ రూ.22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టగా నిర్మాణ పనులకు మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. తాడిపత్రి, రాయదుర్గం నియోజకవర్గాల్లో తయారీ రంగంలో పెట్టుబడులు రాగా ఇప్పటికే కొన్నింటికి ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయింది.

చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహకం

ఎంఎస్ఎంఈలకు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తోంది. జిల్లాలో 43,507 చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉండగా అందులో 2.29 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక పారిశ్రామికవాడను అభివృద్ధి చేయాలనే నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఈ ఏడాదే 6 నియోజకవర్గాల పరిధిలో 720 ఎకరాలు సేకరించి అభివృద్ధి చేస్తున్నారు. దీంతో రానున్న సంవత్సరంలో పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పన దిశగా అడుగులు పడతాయని నిపుణులు చెబుతున్నారు.

30 వేల మందికి పైగా..

ప్రస్తుతం జిల్లాలో 17 భారీ పరిశ్రమలు ఉండగా రూ.7791 కోట్లు పెట్టుబడి పెట్టాయి. ఇందులో 11,479 మంది ఉపాధి పొందుతున్నారు. 2025లో పునరుత్పాదక ఇంధన రంగంలో 15, తయారీ రంగంలో 6 కంపెనీలు, ఆహార శుద్ధి రంగంలో ఒక కంపెనీ కలిపి సుమారు రూ.1.15 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇవి కార్యరూపం దాలిస్తే 30 వేల నుంచి 35 వేల మందికి ఉపాధి కలుగుతుందని అంచనా వేస్తున్నారు.

ఒకరోజు ముందే పింఛన్ పంపిణీ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు ఈనెల 31వ తేదీనే పంపిణీ చేస్తామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. శుక్రవారం సంబంధిత జిల్లా అధికారులతో చరవాణి సమీక్ష జరిపారు. జిల్లాలోని అన్ని రకాల పింఛన్లు 2,78,388 మందికి రూ.124.47కోట్లు మంజూరైందని కలెక్టర్ పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ పంపిణీ జరిగేది. ఈ దఫా నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా.. ఒక రోజు ముందుగానే ఇంటింటా పింఛన్ పంపిణీ ఉంటుంది. 30వ తేదీనే తగిన నగదు డ్రా చేసుకోవాలని ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఈనెల 31న ఉదయం 7 గంటలకే పంపిణీకి శ్రీకారం చుట్టాలన్నారు. ఒకవేళ ఎవరైనా రోజు పింఛన్ సొమ్ము పొందలేకపోతే జనవరి 2న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలు దాకా సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల్లో తీసుకోవాలన్నారు.

అందమైన ఉద్యానాలు ఎక్కడ?

దుస్థితిలో విరూపణ్ణ, వీరణ్ణ పార్కులు

పచ్చదనం కొరవడిన విరూపణ్ణ పార్కు

లేపాక్షి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం లేపాక్షిలో అందమైన ఉద్యానాల ఏర్పాటు కలగానే మిగిలింది. ఈ ఆలయానికి పడమరన విరూపణ్ణ, వీరణ్ణ పార్కులు ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయకపోవడంతో పర్యాటకులు, స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో లేపాక్షి ఆలయంలో మూడు శాఖల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగేవి. ఆలయం పురావస్తు, పార్కులు అటవీ, గర్భగుడిలో ధూపదీప నైవేద్యాలు, పూజలు దేవాదాయ శాఖల పరిధిలో ఉన్నాయి. దేవాలయానికి పడమరన 2 ఎకరాల భూమి ఉంది. గతంలో ఈ భూమిలో అటవీ శాఖ ఆహ్లాదక ఉద్యానాలతో నర్సరీ రూపొందించారు. పర్యాటకుల విడిదికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

శాపంగా మారిన సమన్వయలోపం

రానురాను మూడు శాఖల నడుమ నెలకొన్న సమన్వయ లోపంతో అటవీ అధికారులు పార్కుల అభివృద్ధిని పక్కన పెట్టారు. ఫలితంగా మొక్కలు ఎండిపోవడంతో పాటు ఆట సామగ్రి కనుమరుగైంది. ఈ నేపథ్యంలో ఆ పార్కులను చక్కగా నిర్వహిస్తామని, తమకు కేటాయించాలని పురావస్తు శాఖ కోరడంతో అధికారులు అప్పగించారు. 2017లో జరిగిన లేపాక్షి ఉత్సవాలకు వచ్చిన అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ వీరపాండియన్ కంపచెట్లతో నిండిని పార్కులను చూసి పురావస్తు శాఖపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న పర్యాటక శాఖ అధికారులతో పార్కులను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఎప్పటిలాగానే ఆ ఆదేశాలు బుట్టదాఖలయ్యాయి. పర్యాటక శాఖ అధికారులు వాటిని పట్టించుకున్న పాపానా పోలేదు. ప్రస్తుతం లేపాక్షికి పర్యాటకుల తాకిడి పెరుగుతోంది. ఈ రెండెకరాల్లోని ఉద్యానాలను అభివృద్ధి చేస్తే అటు భక్తులు ఇటు పర్యాటకులు సేద తీరేందుకు, పిల్లలు ఆడుకోవడానికి ఉపయోగపడుతుంది. దీనిపై ఇన్‌ఛార్జి జిల్లా పర్యాటకశాఖాధికారి నర్సయ్య మాట్లాడుతూ త్వరలో ఆలయానికి యునెస్కో తాత్కాలిక జాబితాలో చోటుదక్కే అవకాశం ఉందన్నారు. అదే జరిగితే ఆలయ పరిసరాలను వారు ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి చేస్తారని నర్సయ్య తెలిపారు.

నేటినుంచి పురంలో వందేభారత్ సేవలు

హిందూపురం, న్యూస్‌టుడే: కేంద్ర రైల్వే సహాయ, జలశక్తి మంత్రి వి.సోమన్న రైల్వే ప్రయాణికులకు వందేభారత్ సూపర్‌ఫాస్ట్ సేవలను అందుబాటులోకి తేనున్నారు. ఆయన శనివారం హిందూపురంలో పర్యటించనున్నట్లు ఎస్‌డబ్ల్యూఆర్ఎం అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు యశ్వంత్‌పూర్ నుంచి మంత్రి బయలుదేరి 11.05 గంటలకు చాకార్లపల్లి రైల్వేస్టేషన్ చేరుకుంటారు. అక్కడ కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులు పర్యవేక్షిస్తారు. 11.50 గంటలకు హిందూపురం రైల్వేస్టేషన్ చేరుకొని ఈ ప్రాంతవాసులకు అందుబాటులోకి వచ్చేలా వందేభారత్ సూపర్‌ఫాస్ట్ రైలు సేవలు ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.15 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరి 2.30 గంటలకు యశ్వంత్‌పూర్ చేరుకుంటారని అధికారులు వెల్లడించారు.

ప్రతిపాదనలు ఫలిస్తేనే రాజధానికి పగటి వేళ ప్రయాణం!

■ రెండు రైళ్ల విలీనానికి కసరత్తు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే

దక్కని భాగ్యం

పగటి వేళల్లో రాజధాని అమరావతికి రైళ్లలో వెళ్లడానికి అనంతపురం వాసులకు గుత్తి, డోన్, నంద్యాల తదిర ప్రాంతాల మీదుగా ఒక్క రైలు అందుబాటులో లేదు. కేవలం రాత్రి వేళల్లోనే ప్రయాణాలు పెట్టుకోవాల్సి వస్తోంది.

ఎంపీ లేఖ ఇవ్వడంతో..

నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి గతంలో రైల్వే శాఖకు ఓ వినతిపత్రాన్ని అందజేశారు. 2024 అక్టోబరు 4న విజయవాడలో నిర్వహించిన ఓ సమావేశంలో ఈ లేఖను అందజేశారు. ప్రస్తుతం రైల్వే అధికారులు దృష్టి పెట్టారు.

అందులో ఏముంది?

ప్రస్తుతం నర్సాపూర్- గుంటూరు మధ్య 17281/82 రైలు నడుస్తోంది. ఈ రైలు గుంటూరుకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటుంది. గుంటూరులో మరో రైలు మధ్యాహ్నం 1 గంటకు బయలుదేరి డోన్‌కు వచ్చి గుంటూరుకు వెళుతుంది. ఈ రెండు రైళ్లను కలిపితే నర్సాపూర్ నుంచి డోన్‌కు రోజూ పగటి వేళల్లో ఒక రైలును నేరుగా నడపడానికి వీలవుతుంది. ఈ రైలు డోన్ వరకు ఆగిపోకుండా ధర్మవరం జంక్షన్‌కు పొడిగిస్తే ఫలితం ఉంటుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. దీనిపై అధికారులు ప్రణాళిక రూపొందించి రైలు వేళలతో సహా ఉన్నతాధికారులకు ఆమోదం కోసం పంపారు.

పట్టాలెక్కితే ఇలా..

ప్రతిపాదిత రైలు 17282గా ఉదయం 6.15 గంటలకు నర్సాపూర్‌లో బయలు దేరితే విజయవాడ 10 గంటలకు, గుంటూరు 12 గంటలు, డోన్ సాయంత్రం 7.50 గంటలకు, ధర్మవరానికి రాత్రి 12.30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 17281 సర్వీసు ధర్మవరంలో తెల్లవారుజామున 4.30 గంటలకు బయలుదేరుతుంది. ఈ రైలు అనంతపురానికి 4.55 గంటలకు, డోన్ 8.10 గంటలకు, గుంటూరు సాయంత్రం 4.15 గంటలకు, విజయవాడ 5.50 గంటలకు, నర్సాపూర్ రాత్రి 8.30 గంటలకు చేరుకునేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రైల్వే బోర్డు అనుమతిస్తే ఈ రెండు రైళ్లను కలిపి నర్సాపూర్ నుంచి ధర్మవరం దాకా నడపడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ రైలు పట్టాలెక్కి ఎక్కితే రాష్ట్ర రాజధానికి పగటి వేళల్లో ప్రయాణం సాగించడానికి వీలవుతుంది.

భవనంలో ఖాళీగా గది

వైద్యవార్డుల ఏర్పాటెన్నడో?

అనంతపురం(వైద్యం): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల వెనుక ఉన్న భవనంలో డీసీహెచ్ఎస్ కార్యాలయం నిర్వహిస్తుండేవారు. నాలుగు నెలల క్రితం ఖాళీ అయింది. అందులో ఆరు గదులు ఖాళీగా ఉన్నాయి. వాటిల్లో ఏర్పాటు చేస్తే రోగులకు 20 పడకల వరకు అందుబాటులోకి వస్తాయి. భవనం కింది భాగంలో డీఈఐసీ, ఆర్‌బీఎస్‌కే కార్యాలయాలు ఉన్నాయి. భవనం పైభాగంలో డెర్మటాలజి విభాగం ఏర్పాటు చేస్తామని అప్పట్లో అధికారులు చెప్పినా కార్యరూపం దాల్చలేదు. ఈ అంశాన్ని సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా ఖాళీ గదులను సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగుల అవినీతి లీలలు!

- పొజిషన్ పత్రాల జారీకి లంచం
- నకిలీ ఇంటి పట్టాలకూ అంగీకార ముద్ర

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి పురపాలిక పరిధిలో ఇంటి స్థలాల పొజిషన్ ధ్రువ పత్రాల జారీలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి. ప్రధానంగా గుత్తి, గుత్తిఆర్.ఎస్, చెట్నేపల్లి, సూరశింగనపల్లిలో నకిలీ ఇంటి పట్టాలు ఎక్కువగా ఉన్నాయి. తాజాగా కూటమి ప్రభుత్వం గుత్తి పురపాలికకు 250 పక్కాగృహాలను మంజూరు చేసింది. నకిలీ పట్టాలతో అనేక మంది ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈక్రమంలో పొజిషన్ పత్రాల జారీ విషయంలో అవినీతికి తెరలేపారు.

- నకిలీ ఇంటి పత్రాలను గృహనిర్మాణశాఖ అధికారులు పరిగణలోకి తీసుకోవడం లేదు. స్థలాలు పలానా వారి ఆధీనం ఉన్నాయని, ఆ స్థలం అనుభవంలో ఉందని పొజిషన్ పత్రాలను రెవెన్యూ అధికారులు ధ్రువీకరిస్తున్నట్లు చెబుతున్నట్లు ఆధారాలు తీసుకురావాలని దరఖాస్తుదారులకు చెబుతున్నారు. ఇదే అదునుగా పత్రాల జారీ విషయంలో ప్రజల నుంచి సొమ్ము వసూలు చేస్తున్నారు.

క్షేత్రస్థాయిలో పరిస్థితి..

- గుత్తి పురపాలికలో ఓ ఒప్పంద ఉద్యోగి తనకున్న నివాస స్థలం పట్టాకు బదులు పొజిషన్ పత్రానికి దరఖాస్తు చేసుకోగా ఓ ఉద్యోగి రూ.13 వేలు ఇవ్వాలని పట్టుబట్టి చివరికి రూ.3 వేలు తీసుకుని పత్రం మంజూరుకు సిఫార్సు చేశాడు.
- చెట్నేపల్లికి చెందిన ఓ వ్యక్తి రెండు పొజిషన్ పత్రాలకు దరఖాస్తు చేసుకోగా ఒకటి మాత్రమే ఇచ్చి మరొకదానికి లంచం ఇవ్వాలని డిమాండు చేశారు. ఆయన వామపక్ష నాయకుడు కావడంతో ఎక్కువగా ఒత్తిడి చేయకుండా పత్రం సమర్పించుకోవాల్సి వచ్చింది.
- గుత్తిలోని దళితవాడకు చెందిన ఓ న్యాయవాది తన స్థలానికి పొజిషన్ పత్రం కోసం దరఖాస్తు చేసుకోగా 20రోజుల పాటు తన వద్ద ఉంచుకుని తరువాత పత్రాన్ని ఇచ్చినట్లు సమాచారం.
- చెట్నేపల్లికి చెందిన ఓ మహిళతో రూ.10 వేలు తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పత్రాల జారీలో పెద్ద ఎత్తున సొమ్ము చేతులు మారుతోంది. ప్రస్తుతం పేదలు నెలరోజుల నుంచి పత్రాల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. నిజమైన పట్టాలను కూడా గృహనిర్మాణ శాఖ అధికారులు పరిగణలోకి తీసుకోకపోతుండటంతో లబ్ధిదారులు నానా అగచాట్లు పడుతున్నారు.

పత్రానికి రూ.10వేల నుంచి 13 వేలు

ఒక్కో పత్రానికి రూ.10-13 వేలు వసూలు చేస్తున్నారు. ఇలా గుత్తి ప్రాంతంలో సుమారు రూ.20 లక్షలు పోగుచేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తహసీల్దారు కార్యాలయంలో కొందరు వీఆర్వోలు, తహసీల్దారుకు కింది స్థాయి ఉద్యోగి ఒకరు అవినీతికి తెరలేపారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

కఠిన చర్యలు తీసుకుంటాం

-పుణ్యవతి, తహసీల్దారు, గుత్తి

అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమ వసూళ్లు తన దృష్టికి వచ్చాయి. గృహనిర్మాణశాఖ అధికారులతో కూడా మాట్లాడి ఇదివరకు జారీ అయిన పట్టాలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పాం. దస్త్రాలను పరిశీలించి పట్టాలు నకిలీవా? అసలువా? తేలుస్తాం.



(c) eenadu

ముక్కోటి ఏకాదశికి మెరుగైన సదుపాయాలు

కదిరి, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి నాడు ఖాద్రీశుని వైకుంఠ ద్వారంలో భక్తులు దర్శించుకునేందుకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆర్డీవో వీవీఎస్ శర్మ, ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఏకాదశి వేడుకకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈనెల 30న (మంగళవారం) తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ ఉత్తర ద్వారంలో స్వామిని భక్తులకు దర్శనం మొదలవుతుందన్నారు. సాయంత్రం 5.30 గంటలకు తిరువీధుల్లో గ్రామోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. క్యూలైన్లు, తాగునీరు, వైద్యశిబిరం, ఉచిత ప్రసాదాలు అందజేస్తామని ఆలయ అధికారులు వివరించారు. పోలీసు బందోబస్తుతో భద్రత కల్పిస్తామని డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారథి చార్యులు, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, డీఎల్‌డీఓ వెంకటరత్నం పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం. ✆ 7382114647.

REAL ESTATE

FLAT FOR SALE

నూతన సంవత్సర స్పెషల్ ఆఫర్ 3 BHK, 2 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబొడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111.

HOUSE FOR SALE

రాయదుర్గంటౌన్ దాసప్ప రోడ్డు నందు 28X75 అడుగుల దక్షిణం-తూర్పు ముఖము గల G+1 ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 9100919979, 9398275201.

PLOT FOR SALE

12.6 Cents 110X50 Plot available for Sale. Opposite SBI Guntakal Road, Uravakonda. Please Contact : 9490931864

హిందూపురంలో వెంచర్‌డెవలప్ ఓపెన్ ప్లాట్స్ బెంగళూరు రోడ్‌లో, లేపాక్షి రోడ్‌లో, సేవామందిర్ రోడ్‌లో కావాలనుకునే వారు 8143917999కు కాల్ చేయ్యండి.

JOBS

Required accountants with experience in Manufacturing Industry will more than 3 years in Tally and MS Office. Work Location Anantapur. Contact: 9989700050 Email: gudipatiandco@gmail.com

Mypatta: Hiring for Business Development Executive role (BDE) in Dharmavaram, Qualification: MBA & Sales Experience is Mandatory Cell: 9177458818.

FACULTY/ TEACHERS

Wanted: JL's (Mat, Phy, Che), Floor Incharges, Montessori Elite Junior College, Jesus Nagar, Anantapur. Contact: 9848359069.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేయబోతున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు నగదు అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటన ద్వారా ప్రజల నుండి ఏదైనా డబ్బును వసూలు చేయడం, డబ్బును వసూలు చేసి ప్రకటనకర్తలు బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అటువంటి ప్రకటనను ప్రచురించే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 8 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనను పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జీ.ఎస్.టీ. 5% వర్తించబడును

విజయానందంలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు

అదరగొట్టిన ఆల్‌రౌండర్లు

పలు క్రికెట్ జట్లు క్వార్టర్ ఫైనల్లో ప్రవేశం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో జరుగుతున్న ఈఎస్ఎల్-2025 సీనియర్ విభాగం ప్రీక్వార్టర్ ఫైనల్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఆల్‌రౌండర్లు సొగసైన బ్యాటింగ్‌తో మురిపించి ఆయా జట్లను క్వార్టర్ ఫైనల్‌కు చేర్చారు. శుక్రవారం మూడు మైదానాల్లో క్రికెట్ పోటీలు జరిగాయి.

ఎదురులేని జేఎన్‌టీయూ, ఎస్వీ, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జట్లు

● హాకీ మైదానంలో ఉదయం జరిగిన ప్రీక్వార్టర్‌లో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 42 పరుగుల తేడాతో రైపర్ కళాశాలను చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లకు 129 పరుగులు చేసింది. వెంకట్ లోకేశ్ (63; 21 బంతుల్లో) విజృంభించడంతో స్కోరుబోర్డు పరుగులు తీసింది. గోపాల్ (23), వంశీ (23) చివర్లో ధాటిగా ఆడటంతో జట్టు స్కోరు మూడంకెలు దాటింది. 130 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన రైపర్ కళాశాల 4 వికెట్లకు 87 పరుగులు చేసి ఓటమిపాలైంది. కల్యాణ్ (43), చంద్రబాబు (41) వీరోచితంగా పోరాడినా జట్టును గట్టెక్కించలేకపోయారు. ● ఇదే మైదానంలో జరిగిన ఇంకో పోటీలో అనంతపురం ఎస్వీ డిగ్రీ కళాశాల జట్టు ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల జట్టును 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ఐటీ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 112 పరుగులు చేసింది. సాయిఫణి (33), మన్సూర్ (30) బ్యాటింగ్‌లో రాణించారు. ఎస్వీ డిగ్రీ కళాశాల జట్టు భువనేశ్వర్ (66 పరుగులు; 2 వికెట్లు) ఆల్‌రౌండ ప్రతిభతో 8.1 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేసింది. ప్రశాంత్ (35; 14 బంతుల్లో) చివర్లో ప్రత్యర్థి బౌలింగ్‌ను ఊచకోత కోశాడు. ● మధ్యాహ్నం జరిగిన పోటీలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల జట్టు జేఎన్‌టీయూ ఓటీపీఆర్ఐ జట్టుపై 10 వికెట్ల తేడాతో అతిసునాయసంగా నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 40 పరుగులు మాత్రమే చేసింది. చైతన్య (13) మినహాయిస్తే అందరూ పేలవంగా ఆడారు. ఆర్ట్స్ కళాశాల జట్టు 2.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా లక్ష్యాన్ని ఛేదించింది. ఆర్ట్స్ కళాశాల బౌలర్ సాయిప్రతాప్ రెడ్డి (4/11) చెలరేగడంతో ప్రత్యర్థి బ్యాటర్లు బెంబేలెత్తారు. స్పిన్ మాయాజాలంతో సాయిప్రతాప్‌రెడ్డి ఆకట్టుకున్నాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

ఇజాజ్ (75 పరుగులు.. 28 బంతుల్లో, 2 వికెట్లు) | భువనేశ్వర్ (66 పరుగులు.. 28 బంతుల్లో, 2 వికెట్లు) | వెంకటలోకేశ్ (63 పరుగులు..21 బంతుల్లో)

గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్, అనంతలక్ష్మి, శ్రీవాణి డిగ్రీ కళాశాలలు విజయఢంకా

● క్రికెట్ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు కళ్యాణదుర్గం వివేకానంద డిగ్రీ కళాశాలపై 36 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. గుంతకల్లు జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 129 పరుగులు చేసింది. ఇజాజ్ (75 పరుగులు; 2 వికెట్లు) ఆల్‌రౌండ ప్రతిభ చూపి ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డేగా ఎంపికయ్యారు. కళ్యాణదుర్గం జట్టు రఘు (64) అసాధారణ బ్యాటింగ్ చేసినా ఫలితం ప్రభావితం కాలేదు. ● ఇదే మైదానంలో జరిగిన ఇంకో పోటీలో అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల జట్టు కదిరి బ్లూమూన్ డిగ్రీ కళాశాల జట్టును 31 పరుగుల తేడాతో చిత్తుచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన అనంతలక్ష్మి జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 65 పరుగులు చేయగా.... కదిరి జట్టు 8.1 ఓవర్లలో 34 పరుగులకే కుప్పకూలింది. వంశీ (27), బౌలరు ప్రదీప్ (4 వికెట్లు) జట్టు గెలుపులో కీలక భూమిక పోషించారు. ● మధ్యాహ్నం జరిగిన మరో పోటీలో అనంతపురం శ్రీవాణి డిగ్రీ కళాశాల జట్టు పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై 4 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ పోటీ చివరి వరకు ఉత్కంఠ రేపింది. శ్రీవాణి కళాశాల మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 5 వికెట్లకు 92 పరుగులు చేసింది. బ్యాటర్లు దుర్గా (56), భాను (30) రాణించారు. పీవీకేకే జట్టు 5 వికెట్లకు 88 పరుగులే చేసి గెలుపు వాకిట బోర్లాపడింది.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు క్రీడా క్లబ్

నేడు క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్ పోటీలు ఇలా..

ఫుట్‌బాల్ మైదానంలో..

● ఉదయం 9 గంటలకు ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల × అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల, ● ఉదయం 11 గంటలకు ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల × గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల, ● ఈ రెండు పోటీల్లో గెలిచిన జట్లకు మధ్యాహ్నం 2 గంటలకు సెమీఫైనల్ పోటీ

హాకీ మైదానంలో..

● ఉదయం 9 గంటలకు జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల × అనంతపురం ఎస్వీ డిగ్రీ కళాశాల, ● ఉదయం 11 గంటలకు అనంతపురం శ్రీవాణి డిగ్రీ కళాశాల × అనంతపురం ఆర్ట్స్ కళాశాల, ● మధ్యాహ్నం 2 గంటలకు ఈ రెండు పోటీల్లో నెగ్గిన జట్లకు సెమీఫైనల్ పోటీ

ఎస్ఎస్‌బీఎన్, ఉరవకొండ జట్ల విజయపరంపర

● ఉదయం ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన పోటీలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు 10 పరుగుల తేడాతో తాడిపత్రి ఇంజినీరింగ్ జట్టును ఓడించింది. ఉరవకొండ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 3 వికెట్లకు 114 పరుగులు చేసింది. ఇర్ఫాన్ (59 పరుగులు; ఒక వికెట్) ఆల్‌రౌండ ప్రతిభను ప్రదర్శించాడు. తాడిపత్రి జట్టు 5 వికెట్లకు 104 పరుగులు చేసి ఓటమిపాలైంది. జయవర్ధన్ (34) ఒంటరిపోరు కొనసాగించినా జట్టును ఓటమి నుంచి గట్టెక్కించలేకపోయాడు. ● ఇదే మైదానంలో మధ్యాహ్నం జరిగిన పోటీలో ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టు 57 పరుగుల తేడాతో కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టును సునాయసంగా ఓడించింది. ఎస్ఎస్‌బీఎన్ జట్టు వర్షిత్ (66; 25 బంతుల్లో) అజేయంగా నిలవడంతో 10 ఓవర్లలో 4 వికెట్లకు 170 పరుగుల భారీ స్కోరు చేసింది. ప్రవీణ్ (29; 9 బంతుల్లో) చివర్లో బౌలర్లకు చుక్కలు చూపించడంతో భారీస్కోరు నమోదైంది. కళ్యాణదుర్గం జట్టు 5 వికెట్లకు 113 పరుగులు మాత్రమే చేసి పోటీల నుంచి నిష్క్రమించింది.

హర్షిత మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ 'మంచి ఆరోగ్యం కోసం అనువైన ప్రదేశం' 1వ క్రాస్, మారుతి నగర్, అనంతపురం.

ఎస్ఎస్‌బీఎన్ కళాశాల జట్టు ఆనందం

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, డిసెంబరు 27న), రేపు (ఆదివారం, డిసెంబరు 28న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఒకే చోటే న్యాయస్థానాల భవన సముదాయం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో కోర్టు భవన సముదాయం నిర్మాణానికి శుక్రవారం న్యాయమూర్తులు, రెవెన్యూ అధికారులు స్థలాలు పరిశీలించారు. అదనపు జిల్లా న్యాయమూర్తి సాదుబాబు, సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథ ఆచారి స్థలాలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న కోర్టుల వద్ద ఖాళీ స్థలంతోపాటు కర్నూలురోడ్డు, నేమితాబాదు రోడ్డు ప్రాంతాల్లో 5 ఎకరాల ప్రభుత్వ స్థలాల కోసం పరిశీలించారు. ప్రభుత్వం రూ.32 కోట్లను సముదాయాన్ని నిర్మించేందుకు మంజూరు చేసింది. ఏడీజే, జేఎఫ్‌సీఎం, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులతోపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఒకే చోట నిర్మిస్తారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ ఫక్రు బాషా, తహసీల్దారు పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

స్థలాల మ్యాపును చూస్తున్న న్యాయమూర్తులు

'తెదేపా బలోపేతానికి కృషి చేయండి'

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలో తెదేపాను బలోపేతం కోసం కొత్త కమిటీ పనిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టీజీ భరత్ సూచించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ కుమారస్వామి నాయుడు, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, తదితరులు శుక్రవారం కర్నూలు తెదేపా కార్యాలయంలో మంత్రి భరత్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మంత్రికి శాలువా కప్పి సన్మానించారు. కొత్త కమిటీ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సన్నద్ధం కావాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు నాయకత్వాన్ని సమన్వయం చేసుకోవాలని, ఎక్కడైనా ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించగా, అందరి సహకారంతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని అధ్యక్షుడు పూల నాగరాజు తెలియజేశారు.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టీజీ భరత్‌ను సన్మానిస్తున్న పూలనాగరాజు, శ్రీధర్ చౌదరి, కుమారస్వామి నాయుడు

ధైర్యసాహసాలతో ముందుకెళ్తే జాతీయస్థాయి గుర్తింపు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ధైర్య, సాహసాలతో ముందుకెళ్తే ప్రతి బాలుడికి జాతీయస్థాయి గుర్తింపు సాధ్యం అవుతుందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వీర బాల్ దివాస్ కార్యక్రమాన్ని పుట్టపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వీరులు, వీర వనితల గురించి మాత్రమే మనం వినేవాళ్లమని, 2022 నుంచి భారత ప్రభుత్వం ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డును ప్రారంభించి, అసాధారణ ధైర్యసాహసాలు, సేవా కార్యక్రమాలు చేసిన బాలలను ప్రోత్సహిస్తోందన్నారు. 2024లో శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన బాలుడు రాగి సూర్యప్రసాద్ రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు అందుకోవడం గర్వ కారణమని తెలిపారు. ప్రస్తుతం సూర్యప్రసాద్ ఏపీఆర్ఎస్ రెసిడెన్షియల్ స్కూల్, కొడిగినహళ్లిలో విద్యాభ్యాసం సాగిస్తున్నారని తెలిపారు. అవార్డు గ్రహీతను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ప్రమీల, డీఈవో క్రిష్ణప్ప, డీసీపీవో మహేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూర్యప్రసాద్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

బాధిత మహిళలకు 'సఖీ' వాహనం

అనంతపురం (శ్రీనివాసనగర్), న్యూస్‌టుడే: జిల్లాలో ఆపద, బాధిత మహిళల కోసమే 'సఖీ' వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ భవన్ వద్ద 'సఖీ' సంచార వాహనాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. సమాజంలో హింసకు గురయ్యే బాధిత మహిళలకు అండగా నిలిచేందుకు సఖీ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. 181 హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేస్తే ఈ వాహనం మీకు అందుబాటులోకి వస్తుందన్నారు. న్యాయ, పోలీసు, కౌన్సెలింగ్, వైద్యం.. వంటి సహాయాలు అందుతాయన్నారు. ఆ తర్వాత బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్, వీర్ బాల్ దివస్ అనే ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.

ఉపాధిహామీ అధికారి, సిబ్బందిపై వేటు

బుక్కరాయసముద్రం (నార్పల), న్యూస్‌టుడే : నార్పల ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏపీవో ఎర్రమ్మ, సాంకేతిక సహాయకులు, సూర్యప్రకాష్, కంప్యూటర్ ఆపరేటర్ రంగస్వామిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ జిల్లా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారని ఎంపీడీవో మమత తెలిపారు. చామలూరు, దుగమర్రి గ్రామాల్లో శ్రామికులు పనులు చేసిన వివరాలను ఎంపీడీవో లాగిన్ నుంచి తొలగించిన ఘటనపై జిల్లా ఉపాధి హామీ అధికారులు విచారణ చేసి ఈ ఘటనలో ముగ్గురిని బాధ్యులుగా చేస్తూ నోటీసులు అందించారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా తాజాగా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ ముగ్గురినీ తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

తక్కువ ఖర్చుతో మల్బరీ సాగుపై ప్రత్యేక దృష్టి : ఎంపీ

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: మైసూరులో కేంద్ర పట్టు పరిశోధన కేంద్రం, శిక్షణ కేంద్రాలను శుక్రవారం అనంతపురం పార్లమెంటు సభ్యుడు, కేంద్ర సిల్క్ బోర్డు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ సందర్శించారు. పరిశోధన కేంద్రంలో పట్టుగూళ్ల పెంపకం, మల్బరీ మొక్కల అభివృద్ధి, సాంకేతికత వినియోగం, శాస్త్రవేత్తలు పరిశోధనలతోపాటు శిక్షణ కేంద్రంలో యంత్ర పరికరాలను ప్రత్యక్షంగా పరిశీలించామని ఎంపీ తెలిపారు. ఆధునిక పరిశోధనలతో పట్టు పరిశ్రమ అభివృద్ధి చేయడం, రైతులకు ఆదాయ పెంచడానికి ఎంతో దోహదపడుతాయని ఎంపీ తెలిపారు. అత్యంత వెనకబడిన అనంతపురం జిల్లాకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందే మల్బరీ సాగుపై ప్రత్యేక దృష్టి సారించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

పట్టుగూళ్ల పెంపకంపై ఆరా తీస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకారం

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తమ వంతు పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప కోరారు. శుక్రవారం విజయవాడలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎస్టీ కమిషన్ సభ్యుడిగా వెంకటప్పను ఎన్నుకున్నందుకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయంతో జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో సీసీ రహదారులు, తాగునీరు, మురుగు కాలువలతో పాటు కమ్యూనిటీ భవనాలు, శ్మశానవాటికలు నిర్మించాలని మంత్రిని కోరగా, తప్పకుండా సహకారం ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారని వెంకటప్ప తెలిపారు.

రైలు ఇంజిన్లను సకాలంలో సిద్ధం చేయండి : డీఆర్ఎం

గుంతకల్లు, న్యూస్‌టుడే : కొత్తగా నిర్మించిన గుంతకల్లు విద్యుత్తు లోకోషెడ్డు భారత రైల్వేలో ఉత్తమ షెడ్డుగా మారడానికి అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ అన్నారు. ఈమేరకు శుక్రవారం షెడ్డును తనిఖీ చేశారు. అనంతరం వారు అధికారుల సమావేశంలో మాట్లాడారు. ప్రయాణికుల రైళ్లతో పాటు గూడ్సులకు సంబంధించి విద్యుత్తు ఇంజిన్లను సకాలంలో మరమ్మతులు చేసి అందించాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

విద్యుత్తు లోకో షెడ్డును పరిశీలిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్

జంతు బలి కేసులో పది మంది వైకాపా నాయకుల అరెస్ట్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా ముదిగుబ్బలోని దొరిగల్లు గ్రామంలో జగన్, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఫ్లెక్సీల దగ్గర పొట్టేళ్లను వేటకొడవళ్లతో నరికి రక్తాభిషేకం చేసిన కేసులో పదిమంది వైకాపా నాయకులను ముదిగుబ్బ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా గట్టిగా కేకలు వేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించడంతో అరెస్టు చేసినట్లు సీఐ శివరాముడు తెలిపారు. అరెస్టు అయిన వారిలో దొరిగల్లుకి చెందిన మునిచంద్ర, మహేష్, మల్లేష్, నరసింహులు, రామాంజనేయులు, సతీష్‌కుమార్, మల్లికార్జున, రమేష్‌రెడ్డి, ఓంప్రకాష్, శ్రీకాంత్ ఉన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కదిరి కోర్టుకు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

17 మంది కార్యకర్తల బైండోవర్

రామగిరి, న్యూస్‌టుడే: ఈనెల 21న మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రామగిరి మండలం పోలేపల్లి, కొండాపురం గ్రామాల్లో మూగజీవాలను వేటకొడవళ్లతో నరికి, గ్రామాల్లో అలజడి సృష్టించిన వైకాపా శ్రేణులపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేసులు నమోదైన వ్యక్తులను శుక్రవారం రామగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ సురేష్ ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేశారు.

మెప్మా ఉద్యోగుల నూతన సంఘం ఎంపిక

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఉమ్మడి జిల్లాలోని ఉద్యోగుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. శుక్రవారం మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు కార్యాలయంలో సమావేశం నిర్వహించి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మెప్మా హ్యూమన్ రిసోర్స్ ఎంప్లాయిస్ అసోషియేషన్ కార్యవర్గం ఎంపిక అయింది. అధ్యక్షురాలిగా భవాని, కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, కోశాధికారి అర్షద్ అహమ్మద్, ఉపాధ్యక్షులుగా ఇబ్రహీం ఖాన్, మనోప్రియ, నారాయణస్వామి, జాయింట్ సెక్రటరీలుగా ప్రసన్నబాబు, రామాంజినేయులు, శ్రీనివాసులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా వాసుదేవరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా విజయభాస్కర్‌లను ఎంపిక చేసుకున్నారు.

సీపీఐ శత వసంతాల సంబరం

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఏర్పడి శుక్రవారం నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నాయి. అనంతపురం నగరంతోపాటు తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం పట్టణాల్లో స్థానిక సీపీఐ నాయకులు జెండాలు ఆవిష్కరించారు. కేకులు కత్తిరించి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకొన్నారు. జిల్లావ్యాప్తంగా 271 గ్రామశాఖల్లో జెండాలు ఎగురవేశారు. నగరంలో 23 కాలనీల్లో జిల్లా నాయకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాఫర్ రాజమ్మనగర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి కల్పనాజోషి కాలనీ, సహాయ కార్యదర్శులు మల్లికార్జున కృష్ణదేవరాయనగర్, రాజారెడ్డి సుఖ్‌దేవ్ నగర్, నగర కార్యదర్శి శ్రీరాములు, చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర నాయకుడు లింగమయ్య ఫెర్రర్‌కాలనీ, వ్య.కా.స. రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి ఉరవకొండలో పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్

బొలెరో వాహనం కిందపడి బాలుడి దుర్మరణం

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: బొలెరో వాహనం కింద పడి బాలుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలు కుటుంబాల వారు కొత్త రైల్వే ట్రాక్ కూలి పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కిషన్ మేఘ తన భార్యతో కలిసి పనులు చేస్తూ కుమారుడు అజీజ్ మేఘ (1)ను సమీపంలో ఆడుకునేందుకు వదిలారు. బొలెరో వాహన చోదకుడు బాలుడిని గమనించకుండా నడపడంతో వాహనం కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని ప్రైవేట్ వాహనంలో ఎన్ఎస్ గేట్ ప్రాథమిక ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని ఠాణాకు తరలించారు.

తురకలాపట్నంలో దొంగల హల్‌చల్

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని తురకలాపట్నంలో గురువారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. ఐదు గృహాల్లోకి చొరబడి తలుపులు, బీరువాల తాళాలు పగలగొట్టి బీభత్సం సృష్టించారు. దాదాపు 8 తులాల బంగారు నగలు, వెండి సామగ్రి, డబ్బు ఎత్తుకెళ్లారని బాధితులు వాపోయారు. పోలీసులు తెలిపిన మేరకు.. గ్రామంలోని వేర్వేరు వీధుల్లో నివసిస్తున్న కత్తె గోపాల్, కాంతమ్మ ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లారు. అంజనరెడ్డి అనే గ్రామస్థుడు కొత్త ఇంట్లో నిద్రిస్తున్నాడు. దొంగలు ఆ మూడు ఇళ్లలోకి ప్రవేశించారు. కత్తె గోపాల్ ఇంట్లో ఆరు తులాల బంగారు నగలు, డబ్బు, కాంతమ్మ ఇంట్లో రెండు ఉంగరాలు, కమ్మలు, అంజనరెడ్డి ఇంట్లో 2 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. మరో రెండు ఇళ్లలో చోరీ చేస్తుండగా, పక్కనున్న వారు మెలకువగా ఉండటం గమనించి పారిపోయారు. శుక్రవారం సమాచారం అందుకున్న పెనుకొండ డీఎస్పీ నరసింగప్ప గ్రామానికి వెళ్లి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పెనుకొండ ఎస్సై, రొద్దం పోలీసులు చోరీకి గురైన ఇళ్లను పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

చోరీ జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న ఎస్సై, సిబ్బంది

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సీపీఐ నాయకులు

'కేంద్ర ప్రభుత్వ విధానాలు రాజ్యాంగ విరుద్ధం'

ఉరవకొండ, న్యూస్‌టుడే: కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ విధానాలతో ముందుకెళ్తూ మతతత్వాన్ని ప్రేరేపిస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి ఆరోపించారు. ఉరవకొండలో శుక్రవారం సీపీఐ శతాబ్ది వేడుకను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భాజపా నాయకత్వం అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరుస్తోందన్నారు. ఎన్నికల సంఘం లాంటి రాజ్యాంగ వ్యవస్థలను విచ్ఛిన్నం చేసిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేశవరెడ్డి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: పాత హడిగిలి నుంచి ఏళంజి గ్రామానికి పోవు రహదారిలో కంకర తేలి, గుంతలు పడి వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.
- ఏళంజి గ్రామస్థులు

సమాధానం: తారురోడ్డుకు ప్రతిపాదనలు పంపాం. మంజూరైన వెంటనే పనులు మొదలు పెడతాం. -సురేష్, పంచాయతీ రాజ్ మండల ఇంజినీరు

సమస్య: మురడి నుంచి పల్లేపల్లి గేట్ వరకు రోడ్డు గుంతలు పడి రాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - చన్నవీర, మురడి

సమాధానం: మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు మొదలు పెడతాం. - నాగేంద్రప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ, డి.హీరేహాళ్

సమస్య: సోమలాపురం గ్రామంలోని జనతా కాలనీలో పంచాయతీకి చెందిన తాగు నీటి బోరు దగ్గర తీవ్ర అపరిశుభ్రత నెలకొంది.
-రమేష్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి మురుగు లేకుండా పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటాం.
- వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సోమలాపురం
- న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

కందిపోతున్న రైతులు

● కొనుగోలు కేంద్రాలు లేక అవస్థలు

ఉరవకొండలో కందులను ఆరబోసుకున్న రైతులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: కంది పంట చేతికి వచ్చి చాలా చోట్ల వాటి నిల్వలే కనిపిస్తున్నాయి. కాని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాలేదు. దీంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఉరవకొండ వ్యవసాయ డివిజన్‌లోని నాలుగు మండలాల్లో ఖరీఫ్‌లో 1,02,188 ఎకరాల్లో కంది పంట సాగు అయ్యింది. ఎకరాకు రూ.12వేల చొప్పున పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం పంట పూర్తి స్థాయిలో చేతికొచ్చింది. ఎకరాకు సగటున 6 క్వింటాళ్ల ప్రకారం 6.13లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఏ గ్రామంలో ఎటు చూసినా రైతులు కందులను ఆరబోసుకున్నారు. స్థానికంగా మార్కెట్ సదుపాయం లేదు. దళారులు క్వింటా రూ.6600తో కొంటూ బాజు పేరుతో క్వింటాకు నాలుగు కిలోలు అదనంగా తీసుకుంటున్నారు. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. దీంతో చాలా మంది రైతులు కర్ణాటకలోని రాయచూరు మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. అక్కడికి తరలించడం భారంగా మారుతోంది.

సకాలంలో ఏర్పాటు చేస్తేనే..

కంది పంటను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఇప్పటికే 11,726 ఎకరాల్లోని 4,719 మెట్రిక్ టన్నులకు సంబంధించి 2,158 మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నారు. కాని కొనుగోలు ప్రక్రియ ఎప్పుడు ప్రారంభం అవుతుందన్న అంశంపై స్పష్టత లేదు. అప్పటి వరకు పంట నిల్వ ఉంచుకోవాలంటే కష్టంగా మారింది. కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేస్తే రైతులకు ప్రయోజనం చేకూరనుంది. మద్దతు ధర ప్రకారం క్వింటా రూ.8వేలకు కొనుగోలు చేసే అవకాశం ఉంది. దీని వల్ల దూర ప్రాంతాలకు తరలించే బాధ తీరనుంది. ఏర్పాటు చేయడం ఆలస్యం అయితే రైతులు కర్ణాటకలోను, స్థానిక దళారులకు అమ్ముకుంటారు. ఇప్పటికే చాలా మంది అమ్ముకున్నారు. దీనిపై వ్యవసాయ ఏడీ సత్యనారాయణను వివరణ కోరగా, జనవరి రెండో వారంలో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏపీ మార్క్‌ఫెడ్ అధికారులు ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. రైతుల పేర్లు నమోదు కొనసాగుతోందని చెప్పారు.

ప్రజాదర్బార్‌లో 207 సమస్యల పరిష్కారం

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 463 పిర్యాదులు రాగా 207 పరిష్కరించామన్నారు. నియోజకవర్గంలో కొందరు కర్ణాటక ఆధార్‌లు తీసుకు వస్తుండటంతో అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయటం కుదరక.. అధికారులకు నేరుగా పంపుతున్నామన్నారు.

● మూడేళ్లలో రూ.100 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. రూ.56.50 లక్షల వ్యయంతో పట్టణంలోని మారెమ్మ, దుగ్గిలమ్మ ఆలయాల వద్ద అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.4 కోట్లతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ శివార్లలో రూ.78 కోట్లతో తాగునీటి సౌకర్యం, మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ హామీ ఇచ్చిన మేరకు మరో రూ.23 కోట్ల ప్రత్యేక నిధులతో కనీస వసతులు కల్పిస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు కరెన్న, పైతోట రామాంజి, ఆటో వెంకటేశులు, మల్లికార్జున, తిప్పేస్వామి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డికి వినతి పత్రాన్నిస్తున్న కార్మికులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: తాము ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. మున్సిపల్ కార్మిక, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు హెచ్.నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాము, నాయకులు తిప్పేరుద్ర, పి.వెంకటేశులు, మల్లేష్‌లు మాట్లాడుతూ రెగ్యులర్ కార్మికులకు మూడేళ్ళ బకాయిలు ఉన్న సరెండర్ లీవులు, మూడు డీఏలు మంజూరు చేయాలని, దుస్తులు, సోపులు, చెప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ పనులు చేస్తూ మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని, కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డికి వినతి పత్రాన్నిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున పాల్గొన్నారు.

ఓబుగానిపల్లిలో విద్యుత్తు ఆదాపై అవగాహన

కంబదూరు, న్యూస్‌టుడే : ఓబుగానిపల్లిలో శుక్రవారం కళ్యాణదుర్గం రూరల్ సబ్ డివిజన్ విద్యుత్తు ఏడీ సోమశేఖర్ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో విద్యుత్తు స్తంభాలు, పండ్ల తోటల మధ్యలో ఉన్న 11 కేవీ విద్యుత్తు స్తంభాలు తొలగించి పొలం గట్టున ఏర్పాటు చేసి పంటలకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. లైన్‌మెన్లు ఈశ్వర్‌రెడ్డి, నాగరాజు, హెల్పర్ ముని, ఆపరేటర్లు మహేష్, ప్రశాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్డుపై మట్టి తొలగించరూ..

రాయదుర్గం పట్టణంలోని కూననాగప్ప పాఠశాల సమీపంలో రోడ్డుపై మట్టి కుప్పలు, వ్యర్థాలు అడ్డుగా ఉండటంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల సీసీ రోడ్డు నిర్మించేటప్పుడు అడ్డుగా రాళ్లు, మట్టి వేశారు. నిర్మాణ పనులు పూర్తయినా నేటికీ తొలగించలేదు. సంబంధిత అధికారులు వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

ప్రమాదకరంగా డ్రైనేజీ గుంత

కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపాన కంబదూరు ప్రధాన రహదారి పక్కనే మురుగు కాలువ గుంత ప్రమాదకరంగా ఉంది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అక్కడ ఎలాంటి రక్షణ లేక పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రక్షణ గోడ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

నిరుపయోగంగా నీటితొట్టె

వజ్రకరూరు మండలం పీసీ ప్యాపిలి కొత్తకోట గ్రామంలో పశువుల నీటితొట్టె నిర్మించి నిరుపయోగంగా మార్చారు. కొద్దిపాటి మరమ్మతులు చేసి నీటిని నింపితే వినియోగంలోకి తీసుకురావచ్చు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని రైతులు, గొర్రెల కాపర్లు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, వజ్రకరూరు

ఆక్రమణపై విచారణ

కళ్యాణదుర్గం గ్రామీణం, : కళ్యాణదుర్గం మండలం నారాయణపురం గ్రామంలో శ్మశానానికి కేటాయించిన స్థలం కబ్జాకు గురైన దానిపై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. 'శ్మశాన వాటిక కబ్జా' అనే శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం కథనం వెలువడింది. దీనికి స్పందించిన తహసీల్దారు భాస్కర్, మండల సర్వేయర్ ప్రభాకర్, వీఆర్‌వో చంద్రశేఖర్‌లు కబ్జా స్థలంపై సర్వే చేయించారు. ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకొని చుట్టూ కంచె ఏర్పాటు చేయించి శ్మశానికి అప్పగించేలా చూడాలని సర్పంచి సుగుణ అధికారులను కోరారు.

షెడ్ల సొమ్ము రికవరీ

డి.హీరేహాళ్: 'గోకులం షెడ్ల సొమ్ము స్వాహా' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితం అయింది. ఎంపీడీవో దాసనాయక్, ఉపాధి హామీ అధికారులు స్పందించారు. వారు విచారణ చేసి రూ.12 లక్షల పైగా నగదును వసూలు చేసి, మురడి, దొడగట్ట, గోడిశెలపల్లి లబ్ధిదారులకు ఇప్పించినట్లు ఎంపీడీవో తెలిపారు.

'సీపీఐ ప్రజాపక్షం'

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: సీపీఐ అనేది వందేళ్ల త్యాగాల ఉద్యమం అని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి గోపాల్ అన్నారు. శుక్రవారం టీ కూడలిలో పట్టణ కార్యదర్శి ఓంకార్ అధ్యక్షతన సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేశారు. సీపీఐ రూరల్ కార్యదర్శి ఆంజనేయులు, నాగార్జునాయక్, బుడెన్‌లతో కలిసి కేక్ కోసి సంబరాలు చేశారు. నాయకులు శ్రీనివాసులు నాయక్, హసీనా, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రూ.లక్ష విలువైన బండలు వితరణ

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం బూదగవిలో సూర్యదేవాలయం అభివృద్ధికి ఓ భక్తుడు శుక్రవారం రూ.లక్ష విలువైన బండలను విరాళంగా అందించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ చిరంజీవి, ప్రతినిధులు మహేంద్రగౌడ్, సుధాకర్ పేర్కొన్నారు. వాటిని ఆలయ ప్రాంగణంలో పరిపిస్తామన్నారు. దాతను వారు అభినందించారు.

తెదేపా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శికి సన్మానం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండల తెదేపా కన్వీనర్‌గా పనిచేస్తున్న బలరామిరెడ్డికి తెదేపా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పదోన్నతి కల్పించడంతో గ్రామస్థులు, తెదేపా నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తెదేపా నాయకులు మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం పట్టణం: బహుమతులు అందుకున్న విజేతలతో ఎస్‌వో వెంకటలక్ష్మి, సిబ్బంది

కళ్యాణదుర్గం: విజేతలతో చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఫిలిప్‌కుమార్

ప్రతిభా పాటవ పోటీలు

రాయదుర్గం పట్టణం: విద్యార్థుల్లో చిన్న వయసు నుంచే సమకాలీన అంశాలపై పట్టు సాధించాలని ఎస్‌వో వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం పట్టణంలోని కేజీబీవీలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10 వ తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా ప్రథమ స్థానంలో ఎం.సుకన్య (9వ తరగతి), ద్వితీయ స్థానంలో హెచ్.అను (9వ తరగతి), తృతీయ స్థానంలో కె.జనని (8వ తరగతి) నిలవగా విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు.

కళ్యాణదుర్గం: శ్రీచైతన్య పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌పై నిర్వహించిన పరీక్షకు 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పరీక్ష రాశారు. పోటీల్లో 8వ తరగతి చదువుతున్న సాయి సహస్ర ప్రథమ, చన్విత ద్వితీయ, ఏడో తరగతి చదువుతున్న నిత్యశ్రీ తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఫిలిప్‌కుమార్ బహుమతులు అందజేశారు.

ఘనంగా అయ్యప్ప నగర సంకీర్తన

కణేకల్లులో అయ్యప్ప గ్రామోత్సవం

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని శాంతినగర్ నుంచి వినాయక సర్కిల్, కణేకల్లు రోడ్డు బళ్లారి రోడ్ల మీదుగా అయ్యప్పస్వామి నగర సంకీర్తన కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వాములు తాడూరు సిద్దేశ్వర్, బంగి శివ, కృష్ణ, అబూరు రమేష్, శెట్టిగార ప్రసాద్, దాసరి తిమ్మరాజు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్పస్వామి 36వ గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఉరవకొండ రోడ్డులో గల అయ్యప్పస్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు.

కంబదూరు: అయ్యప్పస్వామి మాలధారుల ఆధ్వర్యంలో కంబదూరులోని అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి మండల పూజ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి అయ్యప్ప స్వామి మాలధారులందరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కన్నెస్వాములతో కన్నెపూజ కార్యక్రమాన్ని భక్తి ప్రపత్తులతో అట్టహాసంగా నిర్వహించారు. సాయంత్రం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని పూలరథంలో ఉంచి ఊరేగించారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీనివాసులు

కృత్రిమ మేధపై అవగాహనే కీలకం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: మారుతున్న కాలనికి అనుగుణంగా విద్యార్థులు కృత్రిమ మేధపై అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐపై సర్టిఫికేట్ కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేవలం అమ్మాయిలకు మాత్రమే శిక్షణ ఇస్తున్నామని, భవిష్యత్తులో అబ్బాయిలకు వర్తింప చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఫరీసాఫిర్దోస్, అమీర్‌హుసేన్, ఎన్ఎస్ఎస్ పీవోలు నారాయణ, దొడ్డనాగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

మాట్లాడుతున్న వైద్యురాలు జ్యోతిగాయత్రి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని వైద్యురాలు జ్యోతి గాయత్రి అన్నారు. శుక్రవారం విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బెంగళూరులోని కార్పొరేట్ వైద్యశాలలో పని చేస్తున్న ప్రకృతి వైద్య నిపుణులు జ్యోతిగాయత్రి హాజరై అవగాహన కల్పించారు. ఉదయం ఖాళీ కడుపుతో కాఫీలు, టీలు తాగకూడదన్నారు. రెండు పూటల మాత్రమే భోజనం చేయాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి తిప్పేస్వామి, కృష్ణయ్యచౌదరి, భగవాన్‌దాస్, నాగరాజు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలు చేసే వారిపై పీడీయాక్టా?

ఉరవకొండ: ప్రజా ఉద్యమాలు చేసే వారిపై రాష్ట్ర ప్రభుత్వం పీడీ యాక్టును ప్రయోగించడం దారుణమని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్ ఆరోపించారు. వారు శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో రాష్ట్ర హోం మంత్రి నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు పేరుతో రైతుల భూములను బలవంతంగా లాక్కోవడాన్ని నిరసిస్తూ పార్టీ ఉద్యమం చేపట్టిందన్నారు. దానికి నాయకత్వం వహిస్తున్న ఆ జిల్లా ఏపీ రైతు సంఘం కార్యదర్శి అప్పలరాజుపై పీడీ యాక్టును అమలు చేయడం భావ్యం కాదన్నారు. అతన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు.

గ్రామసభలకు స్పందన కరవు

బొమ్మనహాళ్: మండలంలోని కల్లుదేవనహళ్లి , గోవిందవాడ గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ, సర్వేయింగ్ అధికారులు నిర్వహించిన రీసర్వే గ్రామసభలకు స్పందన కరవయ్యింది. అధికారులు రైతులకు ముందస్తుగా ఎలాంటి సమాచారం లేక హాజరు కాలేదు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించండి

విడపనకల్లు, న్యూస్‌టుడే: తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎన్నిసార్లు అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని విడపనకల్లు మండలం పొలికి గ్రామస్థులు వాపోతున్నారు. గతంలో ఉరవకొండ చాబాల, పొలికి, పెంచలపాడు మీదుగా 5 సర్వీసులు నడిచేవని ఇప్పుడు బస్సు నడపకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు జాతీయ రహదారి వరకు నడుచుకుంటూ వెళుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పొలికి గ్రామానికి ఆర్టీసీ బస్సును నడపాలని కోరుతున్నారు.

'సర్వీసు రోడ్డు రద్దుపై హర్షం'

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని బళ్ళారిరోడ్డు వాల్మీకినగర్ సమీపంలోని సర్వే నంబర్లు 196-ఏ, 157-2లో ఎల్ఆర్ఎస్ లేఅవుట్లలో 40అడుగుల సర్వీసు రోడ్డు రద్దుతో ప్లాట్ల యజమానుల కష్టాలు తొలగిపోయాయి. గతంలో బళ్ళారిరోడ్డు పక్కన సర్వీసు రోడ్డు ఏర్పాటుతో ప్లాట్ల భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారు సమస్యను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు తెలిపారు. ఆయన అమరావతిలోని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌కు తెలపడంతో స్పందించి లేఅవుట్‌ను రివైజ్ చేసి సర్వీసురోడ్డు తొలగిస్తూ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సాయంత్రం సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యేను సత్కరించారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

కణేకల్లు: రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం పౌరసరఫరాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నట్లు ఆర్డీఓ వసంతబాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని యర్రగుంట గ్రామంలో ధాన్యం కొనుగోళ్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. సమస్యలపై రైతులను ఆరా తీశారు.

కొనుగోళ్లు పరిశీలిస్తున్న ఆర్డీఓ వసంతబాబు

వీరభద్ర స్వామి

వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు

కుందుర్పి, న్యూస్‌టుడే : కుందుర్పిలోని పురాతన వీరభద్ర స్వామి ఆలయంలోని స్వామి మూలమూర్తికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. కర్ణాటకలోని గుబ్బి పట్టణానికి చెందిన భక్తులు స్వామికి వెండి కిరీటాన్ని బహుకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం చుట్టూ మాడవీధుల్లో ఊరేగింపు చేశారు. అనంతరం భక్తులు, గ్రామస్థులకు తీర్థప్రసాదాలు అందించారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం రూపానాయక్ తండా గ్రామ పంచాయతీలో శుక్రవారం స్టేట్ రీసోర్స్ పర్సన్ రాజు ఆఫ్ సూన్ మోడల్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులూ ప్రకృతి వ్యవసాయంతో ఆర్థిక లభాలు పొందొచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ సుబ్రహ్మణ్యంనాయక్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ దుర్మరణం

ఉరవకొండ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మధు(30) అనే డ్రైవర్ దుర్మరణం చెందిన ఘటన ఉరవకొండలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణ శివారు జాతీయ రహదారిలో రాములమ్మ గుడి వద్ద శుక్రవారం రాత్రి క్యాంపర్, పంట కోత యంత్రం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో కౌకుంట్లకు చెందిన క్యాంపర్ డ్రైవర్ మధు, పవన విద్యుత్పత్తి సంస్థలో సాంకేతిక సహాయకుడిగా పని చేస్తున్న రాకెట్లకు చెందిన శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ వాహనంలో ఇరుక్కు పోగా స్థానికులు, పోలీసులు పొక్లెయిన్ సాయంతో బయటికి తీసి స్థానిక ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులిద్దరినీ మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మధు మృతి చెందాడు. అతనికి భార్య, ఒక కూతురు ఉంది. ప్రమాదంలో రెండు వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చాలా సేపు జాతీయ రహదారిలో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సీఐ మహానంది, ఎస్ఐ జనార్దన్‌నాయుడు ఆధ్వర్యంలోని పోలీసు బృందం రాకపోకలను పునరుద్ధరించింది.

ఎన్నో ఏళ్ల కల సాకారం!

శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఏడీసీసీ జిల్లా బ్యాంకు ఛైర్మన్ కేశవరెడ్డి, సీఈవో సురేఖారాణి, ఛైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఏడీసీసీ బ్యాంకు ఏర్పడినప్పటి నుంచి సొంత భవనం, సరైన సేవలు అందలేదని, ఈక్రమంలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సొంత భవనం కలను కూటమి ప్రభుత్వం సాకారం చేయనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల మార్గంలో ఏడీసీసీ బ్యాంకు నూతన భవన శంకుస్థాప కార్యక్రమం వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వై.పి.రమేష్ అధ్యక్షతన జరిగింది. ఏడీసీసీ జిల్లా బ్యాంకు ఛైర్మన్ కేశవరెడ్డి, సీఈవో సురేఖారాణి, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గౌతమి, చాపిరి సహకార సంఘం ఛైర్మన్ నారాయణ, తహసీల్దారు భాస్కర్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, ఏజీఎం ప్రసన్నలక్ష్మీ, మేనేజరు ఫణిభూషన్, సూపర్‌వైజరు పవన్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఏడీసీసీ బ్యాంకు జిల్లా ఛైర్మన్ కేశవరెడ్డి, సీఈవో సురేఖారాణి ,మండలాల సహకార సంఘం ఛైర్మన్లు ఓబులేసు, బాబయ్య, చిత్రలింగ, రంగప్ప చౌదరి, నాగభూషణరెడ్డి, కృష్ణవేణి, బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

● గత ప్రభుత్వంలో పాలకులు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎమ్మెల్యే అమిలేని సురేంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక ప్రజావేదికలో ప్రజాదర్బారు నిర్వహించారు. అర్జీలు స్వీకరించి ఆయా శాఖల అధికారులతో అక్కడికక్కడే చరవాణిలో చర్చించి సమస్యలకు పరిష్కారం చూపారు. అనంతరం సీఎం సహాయ నిధి కింద 34 మంది బాధితులకు రూ.18.20 లక్షల విలువ గల చెక్కులు అందజేశారు.

● స్థానిక పట్టాభిరామ స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఏడీసీసీ జిల్లా బ్యాంకు ఛైర్మన్ కేశవరెడ్డి, ఆలయ కమిటీ వారు విడుదల చేశారు. ఎమ్మెల్యే రూ.1.16 లక్షలు, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రూ.50వేలు తమ వంతుగా విరాళం ప్రకటించారు. జిల్లా మార్కెట యార్డు ఛైర్‌పర్సన్‌గా ఎంపికైన పల్లవి ఎమ్మెల్యేను పర్యాద పూర్వకంగా కలిశారు. తెదేపా అనంతపురం పార్లమెంట్ కార్యదర్శిగా ఎంపికైన కవిత బొజ్జన్న, నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

పూజలు, హోమాలు నిర్వహిస్తున్న వేదపండితులు

నెట్టికంటయ్యకు ప్రత్యేక పూజలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టి కంటి ఆంజనేయస్వామి పూర్వాభాద్ర తిరునక్షత్రాన్ని పుర స్కరించుకొని శుక్రవారం ఆలయంలో వేదపండితులు, అర్చకులు ఉత్సవమూర్తికి అభిషేకం, తిరుమంజన స్నపన, మన్యుసూక్త హోమం, నిర్వహించారు. ఉత్సవ మూర్తికి సింధూర సహస్రనామార్చన చేశారు. ఆయా పూజల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

ప్రతిభా పాటవ పోటీలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని ఆదర్శ కళా శాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు ప్రస్తుత అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో మొదటి, రెండు, మూడవ బహుమతులు సాధించిన చంద్రకళ, హర్షిత, వరదరాజులు పలువురు ఉపాధ్యా యులు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేసిన అధ్యాపకులు

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో రామస్వామి ఆలయం వీధిలో మెయిన్‌రోడ్డులో డ్రైనేజీ నుంచి మురుగు రోడ్డుపై ప్రవహిస్తుంది. స్థానికులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. **- రాజు**

సమాధానం: కాలువను శుభ్రం చేయిస్తాం.
- రాజా, శానిటేషన్ కార్యదర్శి, 18వ సచివాలయం

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

వసతిగృహాలు.. అసౌకర్యాలు!

☛ మరుగుదొడ్డి, తాగునీటి కరవు ☛ కిటికీలకు తలుపుల్లేక పాట్లు

ప్రహరీ లేని సమీకృత వసతి గృహం

తాడిపత్రి, తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: పేరుకే వసతి గృహాలు.. అందులో కనీస వసతులు కూడా కాన రాని పరిస్థితి. గత ఐదేళ్లలో నాడు-నేడు అంటూ వైకాపా ప్రభుత్వం కాలం గడిపింది. ప్రస్తుతం ఆయా కేంద్రాల్లో కనీస వసతులు లేని పరిస్థితి కొనసాగుతోంది. ఇది తాడి పత్రిలోని సమీకృత వసతి గృహాల్లోని దుస్థితి.

★ తాడిపత్రిలో బీసీ, ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకు సంబంధించి ఏడు వసతి గృహాలు ఉన్నాయి. వీటిల్లో 840 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరికి సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

★ పెన్నానది ఒడ్డున ఉన్న సమీకృత వసతి గృహంలో కనీస వసతులు కరవయ్యాయి. గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి కాంట్రాక్టర్లు నిధులు కాజేసి కనీస వసతులు కల్పించలేదు. మరుగుదొడ్లు, తాగునీరు, ప్రహరీ లేని పరిస్థితి కొనసాగుతోంది. పరిసరాల్లో ఏపుగా ముళ్లపొదలు పెరి గాయి. దశలవారీగా కావ డంతో గదులకు తలు పులు, కిటికీలు లేని కారణంగా పిల్లలు అవస్థ పడుతున్నారు.

★ చుక్కలూరు గ్రామంలోని ఎస్సీ వసతి గృహం దుస్థితిలో ఉంది. ఇక్కడ మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు ముళ్లపొదల్లోకి వెళ్లాల్సి వస్తోంది. తాగునీటి కోసం సమీపంలోని వీధుల్లోకి దప్పిక తీర్చుకుంటున్నారు. ప్రహరీ లేక పోవడంతో విద్యార్థులను ఆకతా యిలు వేదిస్తున్నారు.

★ తాడిపత్రిలోని టైలర్స్ కాలనీ మధ్యలో ఉన్న బీసీ బాలి కల వసతి గృహంలోనూ సమ స్యలు తాండవిస్తున్నాయి. ఇక్కడా ప్రహరీ, మరుగుదొడ్లు, స్నానపు గదులు సరిగా లేకపోవ డంతో ఇబ్బంది పడుతున్నారు.

సమస్యల్ని పరిష్కరిస్తాం

- శ్రీనివాసులు, ఏఎస్‌డబ్ల్యూవో

తాడిపత్రిలోని వసతిగృహాల్లో వస తులు కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. పెన్నానది ఒడ్డున ఉన్న సమీ కృత వసతి గృహం, చుక్కలూరు వసతి గృహాల్లో మరుగుదొడ్లు, పలు నిర్మాణాలకు నిధులు మంజూర య్యాయి. గుత్తేదారులు ముందుకు రావడం లేదు. వచ్చేనెలలో కిటికీలు, తలుపులు ఏర్పాటు చేయా లని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. బీసీ వసతి గృహాల సమస్యలను సంబంధిత అధి కారికి తెలియజేస్తాం.

'ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే చెప్పండి'

మాట్లాడుతున్న ఎన్నికల అధికారి శేషారెడ్డి

శింగనమల, న్యూస్‌టుడే: ప్రస్తుత ఓటరు జాబితాపై ఎలాంటి అభ్యంత రాలు ఉన్నా చెప్పా లని నియోజకవర్గ ఎన్నికల అధికారి శేషారెడ్డి పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని మండ లాల డిప్యూటీ తహసీల్దార్లు, అన్ని పార్టీల రాజకీయ నాయకులతో నియో జకవర్గ ఎన్నికల అధికారి శేషారెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన నియోజకవర్గ ఎన్నికల జాబితా గురించి చర్చిం చారు. అనంతరం ఆయన మాట్లడుతూఓటర్ల మార్పులు చేర్పులు, కొత్త ఓటర్లను చేర్చడం, ఇతరత్రా అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులు నియోజవర్గంలోని 293 పోలింగ్ కేంద్రా లకు ఏజెంట్లను జనవరి 5వ తేదీ లోగా నియమించుకోవాలన్నారు.

తాడిపత్రి ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

దయాకర్‌రెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణ ఎస్సైగా దయాకర్‌రెడ్డి శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. కొన్నేళ్లుగా తాడిపత్రిలో రెండో ఎస్సై పోస్ట్ ఖాళీగా ఉంది. నూత నంగా దయాకర్‌రెడ్డి శింగనమల నుంచి బదిలీ చేసినట్లు అధికారులు తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

యాడికి, న్యూస్‌టుడే: మండలంలోని రాయ లచెరువు వద్ద శుక్రవారం అక్రమంగా తరలి స్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై వెంకటరమణయ్య వివ రాల మేరకు మండలంలోని వివిధ ప్రాంతాల్లో సేకరించిన రేషన్‌బియ్యాన్ని వాహనంలో డోన్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో రాయలచెరువులో వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. 270 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకుని పోలీసుస్టే షన్‌కు తరలించారు. దాసరి నారాయణస్వామి, రాఘవేశ్వర, చిన్న సుంకన్నలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చామలూరులో కబ్జా భూముల పరిశీలన

భూముల పరిశీలిస్తున్న ఆర్డీవో కేశవనాయుడు

బుక్కరాయసముద్రం (నార్పల), న్యూస్‌టుడే : చామలూరు గ్రామ పొలంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని ఆర్డీవో కేశవనాయుడు శుక్ర వారం పరిశీలించారు. చామలూరులో సర్వేనం బరు 213, 215లో 5.5 ఎకరాల భూమిని కొందరు ఆక్రమించి షెడ్డు నిర్మించడంతో 'ఈనాడు'లో గత నవంబరులో 'గుట్టగా స్వాహా' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన కలెక్టర్ ఆనంద్ ఆర్డీవో కేశవనాయుడిని విచారణకు ఆదేశించారు. ఆయన శుక్రవారం చామలూ రులో ఆక్రమణలోని భూమిని పరిశీలిం చారు. ఆ భూమిలో నిర్మించిన షెడ్డును తొలగించాలని రెవెన్యూ సిబ్బందిని సూచిం చారు. ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తామ న్నారు. అనంతరం నార్పల తహసీల్దారు కార్యాల యంలో గత తహసీల్దారు అరుణకుమారిపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేశారు. ఈకార్యక్ర మంలో ఇన్‌ఛార్జి తహసీల్దారు ప్రకాష్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆర్థికంగా రాణించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న విశాల ఫెర్రర్

బుక్కరాయస ముద్రం(నార్పల), న్యూస్‌టుడే: దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్ తెలిపారు. శుక్ర వారం ఆమె నార్పలలో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో నవచైతన్య దివ్యాంగుల కో-ఆపరేటివ్ బ్యాంకును ప్రారం భించారు. ఆమె మాట్లాడుతూ నార్పల, యల్లనూరు, పుట్లూరు, తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు మండలాల్లో దివ్యాంగులు 450 మంది కలిసి రూ. 45 లక్షల నిధి జమ చేసి సొసైటీ ఏర్పాటు చేశారన్నారు. ఆర్డీటీ దివ్యాంగుల సంక్షేమానికి చేయూతనిస్తుందన్నారు. ఆర్డీటీ ప్రతినిధులు రఫీక్, నిరంజన్, లక్ష్మణరావు, కృష్ణయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా బలోపేతానికి కృషి

సత్కారం అందుకున్న నూతన కమిటీ నాయకులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : తెదేపాలో పదు వులు పార్టీ బలో పేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి నారాయణ స్వామి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో వివిధ పదవులు పొందిన నాయకుల సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతపురం పార్లమెంట్ విభాగానికి ఉపాధ్యక్షుడిగా వెంకటేశులు, బద్రు వలి, పార్టీ జిల్లా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆనంద్‌గోపాల్, జిల్లా అధికారప్రతినిధి ఖాజాహుసేన్, జిల్లా కార్యదర్శి జీవిత కమనిహాల్‌లను తెదేపా నాయకులు సన్మానం చేశారు. నాయకులు మస్తాన్ యాదవ్, అంజి, హిమబిందు, కృష్ణారెడ్డి, కేశప్ప, మల్లికార్జున, లాయర్ వెంకటే శులు, ఫజులు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుత్తి: గుత్తిలోని లచ్చానిపల్లి రోడ్డులో శుక్ర వారం ఓ గుర్తు తెలియని వ్యక్తి(60) మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. అనారోగ్యంతో మరణించి నట్లు చెప్పారు. మృతదేహాన్ని ఆసుపత్రికి తర లించి పంచనామా నిర్వహించినట్లు తెలిపారు.

తప్పిన ప్రమాదం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి-ఊబిచర్ల మధ్య శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. బెంగళూరు వైపు నుంచి హైదరాబా దుకు వెళుతున్న కారు ఊబిచర్ల వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై వేగనియంత్రికల వద్ద డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేకులు వేశాడు. ఈక్రమంలో వెనకే కర్నూలుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు కారును ఢీకొంది. బస్సు డ్రైవర్ ప్రమాదాన్ని ముందే గమనించడంతో ప్రమాదం తప్పింది. కారు, బస్సులోని ప్రయాణికులు క్షేమంగా బయట పడ్డారు. కారు వెనుక భాగం దెబ్బతింది. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పశువైద్యులకు ప్రశంసలు

గార్లదిన్నె: మూడుగంటల పాటు శస్త్రచికిత్స చేసి గోమాత ప్రాణాలను కాపాడిన పశువైద్యులను ప్రజలు ప్రశం సించారు. గార్లదిన్నెలో గురువారం రాత్రి ఆవుకు శస్త్రచికిత్స చేసి చనిపోయిన దూడను బయటకు తీసి గోమాతను రక్షిం చారు. తొలుత పశువైద్యుడు రమేష్‌కు సమాచారం అందిం చగా వెంటనే ఆయనతోపాటు శింగనమల ఏడీ పద్మనాభం, సలకంచెరువు పశువైద్యుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక సిబ్బంది పాల్గొని ఆవుకు శస్త్రచికిత్స చేయడంతో ఆవు ప్రాణాలు దక్కాయని స్థానికులు తెలిపారు.

నిరుపయోగంగా మరుగుదొడ్లు

గుత్తిలోని అనంతపురం రోడ్డులో ఉన్న మరుదొడ్లు నిరుపయోగంగా మారాయి. దీంతో సమీప కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళ లకు మాత్రమే ప్రత్యేకంగా నిర్మించారు. మరుగుదొడ్లపై నీటి ట్యాంకు ఏర్పాటు చేసి వదిలేశారు. రూ. లక్షల్లో నిధులు వినియోగించి నిర్వహణ పట్టించుకోలేదు. పుర పాలక అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం**

ఆ చెరువులకు నీళ్లివ్వండి

కలెక్టర్‌కు జేసీ, పుట్లూరు రైతుల విన్నపం

కలెక్టర్‌కు విన్నవిస్తున్న తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, రైతులు

జిల్లా సచివాలయం: శింగనమల నియో జకవర్గ పరిధి పుట్లూరు మండలంలోని మూడు చెరువులకు సత్వరం నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ.. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సార థ్యంలో పుట్లూరు రైతులు కలెక్టర్ ఆనంద్‌ను కలిసి విన్నవించారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌లో ఉన్న కలెక్టర్‌ను కలిసి వినతి అందించారు. జేసీ, రైతులు మాట్లాడుతూ.. సుబ్బరాయసాగర్ జలాశయం నుంచి పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులకు నీరు ఇవ్వాలి. ఇప్పటికే తాగునీ టికి చాలా కష్టమైంది. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఎమ్పీఆర్ దక్షిణ కాలువ నుంచి నేరుగా సుబ్బరాయసాగర్‌కు నీరు ఇస్తేనే సాధ్యమవుతుంది. మధ్యలో నీటి పంపిణీని బంద్ చేయాల్సి ఉందన్నారు. కనీసం 125 రోజులు నిర్విరా మంగా నీరు ఇవ్వాలని కోరారు. దీనిపై హెచ్చెల్సీ ఎస్ఈతో ఇప్పటికే మాట్లాడా. తప్పక నీరు వచ్చేలా చూస్తామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

ఆ క్రెడిట్ నాకొద్దు!

పుట్లూరు మండలం సమస్యలు మీకేం సంబంధ మని కొందరు అంటున్నారని జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నిజమే.. నాకు సంబంధం లేదు. కాని ఆ ప్రాంతంలో తనకు కూడా భూమి ఉంది. ఒక రైతుగా ఇక్కడికి వచ్చా. అందులోనూ పుట్లూరు, యల్లనూరు మండలాలు రాజకీయంగా ఎదిగేలా చేశాయి. ఆ ప్రాంతాలకు తోడుగా ఉండొద్దా? అని జేసీ అన్నారు. నాకు ఇపుడు 73 ఏళ్లు. రెండు కాళ్లు సరిగా లేవు. ఒక చేయి సరిగా పని చేయదు. ఇపుడు ఆ క్రెడిట్ నాకెందుకు? అని చెప్పారు. ఈనెల 31న కొత్త సంవత్సర వేడుకలకు సినీ నటి మాధవీలతను ఆహ్వానిస్తున్నా. గతేడాది కొన్ని వ్యాఖ్యలతో మనస్పర్థలు వచ్చాయి. మధ్యలో తాను కూడా క్షమాపణ చెప్పా... అని తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగిపై చర్యలకు డిమాండ్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : జంతులూరులో రూ. కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని భార్యపేరుతో కాజేసిన రెవెన్యూ ఉద్యోగి కుమారస్వా మిపై చర్యలు తీసుకోవాలని జంతులూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే శ్రావణి శ్రీకి ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మె ల్యేను కలిశారు. అనంతరం మాట్లాడుతూ జంతులూరు ప్రజలు 276 సర్వే నంబరులో 5 ఎకరాల భూమిని ఇల్లు లేని పేదలకు కేటాయించారన్నారు. 2023లో జంతులూరు వీఆర్వో ఉన్న కుమారస్వామి తన భార్య విజయల లిత పేరుతో ఆన్‌లైన్‌లో భూమిని ఎక్కించుకున్నారన్నారు. ఎమ్మెల్యే స్పందించి ఆర్డీవో కేశవనాయుడితో మాట్లాడి సమస్యను వివరించారు.

అంగన్‌వాడీలకు చరవాణుల అందజేత

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణులు, బాలింతకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచిం చారు. శుక్రవారం ఆమె అనంతపురంలో తన క్యాంపు కార్యాలయంలో అంగ న్‌వాడీ కార్యకర్తలకు చరవాణులు అందజేశారు. సీడీపీవోలు భారతి, లలిత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పంపిణీ

బుక్కరాయసముద్రం: అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగా నిలుస్తోందని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలి పారు. శుక్రవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల బాధితులకు రూ. 19.5 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహా యనిధి చెక్కులు అందించారు. ఎవరైనా సరే అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉంటే దరఖాస్తు చేసుకుంటే సాయం అంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వే పింఛనుదారుల సమస్యల్ని పట్టించుకోండి

గుత్తి, న్యూస్‌టుడే: గుంతకల్లు రైల్వే డివిజన్ అధికారులు నిర్వహించే పింఛన్ అదాలత్‌లో వచ్చే సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని ఏఐ ఆర్ఆర్ఎఫ్ ఛైర్మన్ సుంకప్ప పేర్కొన్నారు. పింఛను దారుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. శుక్ర వారం గుత్తిఆర్.ఎస్.లో పింఛన్ల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఏడీఎస్ సత్యరాజు, నాయకులు వెంకటరమణ, కృష్ణమూర్తి, ఖాజీవలితో పాటు గుత్తిరైల్వే ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి విజయలక్ష్మి పాల్గొన్నారు.

అయ్యప్పకు ప్రత్యేక పూజలు

యల్లనూరు: యల్లనూరులోని కొడుమూర్తి చెరువు కట్ట వద్ద అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి గ్రామోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి గురునారాయణ, బాలాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామోత్సవానికి విరాళం

శింగనమల: మండలంలోని తరిమెల గ్రామంలో త్వరలో నిర్వహించ నున్న అయ్యప్ప స్వాముల గ్రామోత్సవానికి కంచిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాప కులు కంచిరెడ్డి భాస్కర్, కరుణాకర్ రెడ్డి రూ.20 వేలు విరాళం అందజే శారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చెన్నయ్య,హరి, నాగన్న పాల్గొన్నారు.

విద్యుత్తు ఆదా చేయాలి

పెద్దవడుగూరు: గ్రామాల్లో విద్యుత్తును ఆదా చేసి రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని జిల్లా విద్యుత్తు ఎస్ఈ శేషాద్రిశేఖర్ తెలిపారు. 'కరెం టోళ్ల జనబాట' కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం మండలంలోని వెంకటాంపల్లిలో నిర్వహిం చిన కార్యక్రమానికి ఆయనతోపాటు డీఈ రామ కృష్ణ, మండల విద్యుత్తు ఎఈ షఫీఉద్దీన్ సిబ్బంది పాల్గొని విద్యుత్తు ఆదా, సౌరవిద్యుత్తు ఏర్పాటు అంశాలపై చర్చించారు. విద్యుత్తు సమస్య ఉన్న ప్రాంతాలను వారు పరిశీలించారు.

జూద కేంద్రంపై పోలీసుల దాడి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: ముంటి మడుగు గ్రామం సమీపంలో వ్యవసాయతో టల్లో జూదకేంద్రంపై శుక్రవారం పోలీసులు దాడి చేసి 10 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై గౌస్‌బాషా తెలిపారు. జూదం ఆడుతున్న విషయం తెలుసుకుని సీఐ కౌలుట్లయ్య, సిబ్బంది దాడులు చేసి 10 మందిని అరెసు ్టచేసి వారి వద్ద ఉన్న రూ. 51,100 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

పంచాయతీల శుభ్రతపై దృష్టి పెట్టండి

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని పంచాయతీల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు తెలిపారు. ఆయనతోపాటు ఇన్‌ఛార్జి ఎంపీడీవో గోపాల్ శుక్రవారం గార్లదిన్నె పంచాయతీలో పర్యటించి మురుగునీటి కాలువలపై ఆరాతీ శారు. అనంతరం స్థానిక పంచాయతీ సచివాల యాన్ని సందర్శించి పన్నుల వసూలుపై చర్చిం చారు. అభివృద్ధి పనులపై ఇన్‌ఛార్జి ఎంపీడీఓ గోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.

'ఉద్యమాల చరిత్రలో సీపీఐ పాత్ర గొప్పది'

పెద్దవడుగూరు: మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాఫర్

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పేదల కోసం ఎన్నో ఉద్య మాలు చేసి వారికోసం అహర్నిషలు కృషి చేసి చరిత్ర సృష్టించినది సీపీఐ మాత్రమేనని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాఫర్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దవడుగూరు లోని ఆపార్టీ కార్యాలయ ఆవరణలో సీపీఐ వందేళ్ల వార్షి కోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్య్రం అనంతరం జరిగిన అనేక సంస్కరణల వరకు భారత కమ్యూనిస్టు పార్టీ పోషించిన పాత్ర అనిర్వచనీయ మైందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు సూర్యనారాయణరెడ్డి, సీని యర్ నాయకుడు నారాయణ, నియోజకవర్గ నాయకుడు రంగయ్య, నాయకులు పాల్గొన్నారు.

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులోని సీపీఐ కార్యాల యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేశ్‌గౌడ్, వీరభద్ర స్వామి, పట్టణ నాయకులుతో కలిసి జెండాను ఆవిష్కరిం చారు. నాయకులు మహేశ్, కుళ్లాయప్ప, గౌస్ పాల్గొన్నారు.

గుత్తి: గుత్తిలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం సీపీఐ నాయకులు సంబరాలు చేశారు. పార్టీ ఏర్పడి వందేళ్లు పూర్తి కావడంతో కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. రామదాసు, రమేశ్, వెంకటరాముడు, రాజు పాల్గొన్నారు.

శింగనమల: శింగనమలలో సీపీఐ శతజయంతి ఉత్సవా లను ఆ పార్టీ నాయకులు జెండా ఎగురవేసి జరుపుకొన్నారు. నియోజకవర్గ కార్యదర్శి కార్యదర్శి చెన్నప్ప, మండల కార్యదర్శి మధు, చేనేత మధు, నారప్ప, నాయకులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా రెట్టించిన ఉత్సాహంతో ప్రజా పోరాటాలకు సిద్ధమవుదామని ఆపార్టీ నియోజకవర్గ బాధ్యుడు రాజారెడ్డి, కార్యదర్శి నారాయణస్వామి పిలుపుని చ్చారు. శుక్రవారం పార్టీ బుక్కరాయసముద్రంలో సీపీఐ శత జయంతి సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. సీపీఐ నాయకులు రామకృష్ణ, హరికృష్ణ, మద్రిస్వామి, కర్ణ, రామాంజనేయులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండలకేంద్రంలో సీపీఐ శతాబ్ది ఉత్స వాలను ఆపార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సీపీఐ జెండాను మండల కార్యదర్శి పురుషోత్తం ఆవిష్కరించారు. నాయ కులు రామకృష్ణ, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండు.. అధిక వసూళ్లు!

తాడిపత్రి ఆర్టీసీ బస్టాండులోని మరుగుదొడ్ల వద్ద అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు. బోర్డుపై రూ.5లు అని రాసి, ప్రయాణికుల వద్ద రూ.10లు వసూలు చేస్తు న్నారు. ఇక్కడ ఎలాంటి శుభ్రత పాటించడంలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దీనిపై పలుమార్లు అధి కారులకు తెలిపినా ఎలాంటి ఫలితం లేదంటున్నారు. దీనిపై ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీధర్‌ను వివరణ కోరంగా పరిశీలించి అధికంగా వసూలు చేసినట్లైతే చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, తాడిపత్రి**

పాస్‌పోర్టు మాయంపై ఫిర్యాదు

గుత్తి, న్యూస్‌టుడే : గుంతకల్లులోని రైల్వే డివిజన్‌లో పనిచేస్తున్న హేమంత్‌కుమార్ పాస్‌పోర్టు శుక్రవారం గుత్తి ఆర్టీసీ బస్టాండ్‌లో కనిపించకుండా పోయింది. గుత్తి నుంచి గుంతకల్లుకు విధులకు వెళుతుండగా పాస్‌పోర్టు బస్టాం డ్‌లో పోగొట్టుకున్నాడు. బ్యాగును గుర్తు తెలియని దుండ గులు ఎత్తుకెళ్లారు. పాస్‌పోర్టుతోపాటు ఏటీఎం కార్డులూ పోయాయని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పొదుపు మహిళల ఆర్థిక స్వావలంబన

పిల్లల్ని చదివించుకుంటున్నాం

- మారెమ్మ, భాగ్యనగర్

నేను పొదుపు సంఘంలో 30 ఏళ్ల కిందట సభ్యురాలిగా చేరా. ప్రతినెలా నేను రూ. 400 పొదుపు చేస్తూ వస్తున్నా. దీంతో బ్యాంకువారు రూ. 80 వేలు రుణం ఇచ్చారు. ఈ రుణానికి తోడు పొదుపు చేసిన డబ్బుతో మూడేళ్ల కిందట కిరణా దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నా. ఇద్దరు మనవళ్లు, ఇద్దరు మనవరాళ్లను చక్కగా చదివిస్తున్నా. పొదుపు సంఘంతోనే ఇదంతా సాధ్యమవు తోంది. భవిష్యత్తులో దుకాణాన్ని మరింత విస్తరించాలన్న ఆలోచనతో ఉన్నా.

చిరువ్యాపారాలతో కుటుంబపోషణ

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు మున్సిపాలిటీలో పలువురు మహిళలు డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతూ సంఘం తోడ్పాటుతో ఉపాధి పొందుతు న్నారు. పట్టణంలోని పొదుపు సంఘాల్లో వేల మంది సభ్యులు న్నారు. ఈ సభ్యులు సంఘాల్లో డబ్బును పొదుపు చేసి బ్యాంకుల ద్వారా రూ. కోట్లు రుణాలు పొందారు. కొందరు మహిళలు రుణాలతో స్వయం ఉపాధిని కల్పించుకుని ముందుకు సాగుతున్నారు.

పురపాలిక : గుంతకల్లు
పొదుపు సంఘాలు : 2 వేలు
సభ్యులు : 20 వేలు
బ్యాంకు రుణాలు : 8 కోట్లు

హోటల్‌తో సంపాదన

- ఈరమ్మ, ఆలూరురోడ్డు

నాలుగేళ్ల కిందట డ్వాక్రా సంఘంలో సభ్యురాలిగా చేరా. ప్రతినెలా రూ. వెయ్యి వరకు పొదుపు చేస్తూ వస్తున్నా. కుటుంబాన్ని పోషించుకోవడానికి ఏదోఒక వ్యాపా రాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకుని ఆలూరు రోడ్డు పక్కన హోటల్‌తో పాటు గోబీని తయారీ ప్రారంభించా. డ్వాక్రా సంఘం ద్వారా బ్యాంకులో రూ. 2 లక్షలు రుణం ఇచ్చారు. హోటల్‌తో ఉపాధి దొరి కింది. సంపాదన పెరిగింది. ఇది వరకు జీవనం కష్టంగా ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు.

పురోగతి దిశగా బస్సుప్రాంగణం

పామిడి, న్యూస్‌టుడే: పామిడిలోని కొత్తబస్టాండ్ 30 ఏళ్లుగా ఎటు వంటి అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొత్తబస్టాండ్ పురోగతి దిశగా అడుగులే స్తోంది. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బస్టాండ్‌ను సందర్శించి సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లారు. దీంతో స్పందించిన అధికారులు కొత్తబస్టాండ్‌లో పెచ్చులూడిన గదులు, బస్టాండ్ ముందరి భాగంలో శిథిలావస్థకు చేరుకున్న రాతి కట్టడం, బండలు, విద్యుత్తు, ఫ్యాన్లు, కుర్చీలు అమర్చడం తదితర పనులు చివరి దశకు చేరుకోవడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బస్టాండ్‌లో ప్రయా ణికుల రాకపోక లకు ఇబ్బందులు లేకుండా పూర్తిస్థా యిలో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తే బాగుంటుం దని ప్రయాణికులు కోరుతున్నారు.

(c) eenadu

పశువులను వధిస్తున్న వారిపై చర్యలకు డిమాండ్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: పాలిచ్చే ఆవులు, వ్యవసాయానికి ఉపయోగపడే ఎద్దులు, ఏడాది కూడా నిండని లేగదూడలను వధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హిందూ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వర్‌రెడ్డి నగరంలోని ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు.. స్థానిక సంగమేశ్వరనగర్ సమీపంలోని మరువవంకప్పు కాలనీకి చెందిన ముగ్గురు వ్యక్తులు పశువులను అక్రమంగా సమీకరించి, వాటిని రహస్య ప్రదేశంలో ఉంచి వధిస్తున్నారు. సమాచారం అందుకున్న హిందూ చైతన్య వేదిక నాయకులు సదరు కాలనీకి వెళ్లి పరిశీలించగా ఆవులు, లేగదూడలు, ఎద్దులను గుర్తించారు. అనధికారికంగా పశువులను వధిస్తూ స్థానిక హిందువుల మనోభావాలను పట్టించుకోవడం లేదని వారు తెలుసుకున్నారు.

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

'బాధితులకు అండగా సీపీఐ'

ఆత్మకూరు: కార్మికులకు, కర్షకులకు, బాధితులకు సీపీఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ సహాయక కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. సీపీఐ పార్టీ 101 సంవత్సరాల ఆవిర్భావ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో జెండా ఎగరవేసి నినాదాలు చేశారు. కార్మికులు, ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా సీపీఐ పార్టీ వారి పక్షాన ఉండి పోరాడి పరిష్కారాన్ని చూపుతోందని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి శివ, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

తెరపై ఈనాడు

కమలానగర్: గౌరి : **అఖండ-2**..గాయత్రి : **ఈషా**, గౌతమి : **పతంగ్**, నీలిమ, ఎస్వీ సినిమా : **అవతార్ ఫైర్ అండ్ యాష్**, ద్రివేణి : **శంబాల**, తరంగిణి : **బ్యాడ్ గర్ల్స్**, శాంతి : **ఛాంపియన్**, సుధ : **దండోరా**.

నగరంలో నేడు

కమలానగర్: నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నేడు టవర్ క్లాక్ వద్ద నిరుద్యోగుల నిరసన కార్యక్రమం.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో నగరంలోని అశోక్‌నగర్ హరిహర, సత్యనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం 4.30కు హిందూ సమ్మేళనం వైభవంగా జరుగుతుందని సమితి నిర్వాహకులు తెలిపారు.

- నగరంలోని వైష్ణవాలయాల్లో ధనుర్మాస వేడుకలు శనివారం వైభవంగా జరుగనున్నాయి. తెల్లవారుజాము 5 గంటలకు సుప్రభాతంకు బదులుగా ప్రతి ఆలయంలో తిరుప్పావై పాశురం వేడుకలు జరుగుతాయి.
- అశోక్‌నగర్‌లోని సత్య దేవాలయంలో నాట్య గురువు సంధ్యామూర్తి, నాగమ్మల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 గంటలకు తిరుప్పావై పారాయణం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి ఫణిరాజ్ తెలిపారు. గోదాదేవి (ఆండాళ్), రంగనాథస్వామి వారి పాశురాల పఠనం ఉంటుంది.
- నగరంలోని శ్రీనివాసనగర్, చైతన్యనగర్ విశాల్ మార్ట్ సమీపాన షాహే గౌస్ ఆజం ఆసార్ కమిటీ ఆధ్వర్యంలో ఖ్వాజా గరిబ్ నవాజ్ ఉత్సవం ఈనెల 27 శనివారం రాత్రి 7 గంటలకు ప్రత్యేక ఫాతేహా, దువా జరుగుతుంది.

కాయగూరల ధరలు

అరవిందనగర్: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 40, రెండోరకం 20, ఉల్లిగడ్డలు 40, రెండోరకం20, బంగాళాదుంపలు 40, మిరపకాయలు 40, బెండకాయలు 30, వంకాయలు 20, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 30

మహిళల ఆరోగ్యానికి సురక్ష

న్యూస్‌టుడే, అశోక్‌నగర్, శ్రీనివాసనగర్

నగరంలో ఉన్న పేద మహిళలు పని ఒత్తిడి, పేదరికం ఇతరత్రా కారణాలతో ఆరోగ్యంపై దృష్టి సారించలేక పోతున్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యానికి భయపడి కనీసం ప్రాథమికంగా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోకుండా దూరం అవుతున్నారు. జబ్బు ముదిరిన అనంతరం శస్త్రచికిత్సలు, ప్రాణాపాయ స్థితికి వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది. పేద మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు జాతీయ నగర ఆరోగ్య మిషన్ (ఎన్‌యూహెచ్‌ఎమ్) తో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అవగాహన ఏర్పరచుకొని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు 'మెప్మా-సఖి సురక్ష' పేరుతో సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతపురం నగరంలోని మెప్మా మహిళలకు నిర్వహించాలని కార్యాచరణ సిద్ధం చేశారు.

ఆర్థిక, ఆరోగ్య వెసులుబాటు

ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం. ఏపని అయినా చేసుకొని కుటుంబాన్ని పోషించవచ్చు. దీర్ఘకాలిక ఆరోగ్యం కోసం లక్షలు ఖర్చు చేసి మరింత పేదరికంలో మగ్గిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో దీర్ఘకాలిక, స్వల్పకాలిక జీవన శైలి సంబంధిత ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించి వారికి అవసరమైన ఆరోగ్య సేవలు ఉచితంగా అందిస్తారు. ఇలా చేయడం వల్ల జీవనోపాధి చేసుకొని ఆరోగ్య, ఆర్థిక వెసులుబాటు కల్పించవచ్చు.

ప్రాంతం: అనంతపురం నగరం
మెప్మా మహిళా సంఘాలు: 3,647
సభ్యులు: 36,750
సఖి ద్వారా ఉచితంగా ఆరోగ్య పరీక్షలు అందించే లక్ష్యం:
సుమారు 1800 అంతకంటే ఎక్కువ
ఎప్పటి నుంచి ప్రారంభం:
డిసెంబరు 30, 31 తేదీల్లో

మహిళా సంఘాల సభ్యులు, సీఆర్పీలు

16 రకాల ఆరోగ్య పరీక్షలు

- **దీర్ఘకాలిక వ్యాధులు:** అధిక రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ రుగ్మతలు, కొలెస్ట్రాల్, హృదయ సంబంధ ప్రమాద కారకాలు
- **పోషకాహార లోపాలు:** రక్తహీనత, విటమిన్ లోపాలు, ప్రొటీన్ పోషకాహార లోపం, బాడీ మాస్ ఇండెక్స్ (బీఎమ్ఐ), రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లు
- **మానసిక ఆరోగ్యం:** నిరాశ, ఆందోళన, ఒత్తిడి, మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్

పరీక్ష కేంద్రాలు: 30న ఉదయం 10 గంటలకు మారుతినగర్ సీఆర్సీ, రెండవ రోడ్డు సీఆర్సీ కేంద్రం ● 31న పాతూరు బ్రహ్మంగారి గుడి, ఆర్డీటీ సమపంలోని విన్సెంట్ ఫెర్రర్‌నగర్

సమస్యలకు పరిష్కారం చూపుతా : ఎమ్మెల్యే

శ్రీశ్రీనగర్‌లో ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్

రాంనగర్: అనంతపురం నగరం శ్రీశ్రీకాలనీలో 20 ఏళ్ల సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపుతానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ తెలిపారు. 'మీ ఇంటికి- మీ ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనంతపురం నగరంలోని 49, 50 డివిజన్లలో ఎమ్మెల్యే పర్యటించారు. శ్రీశ్రీనగర్, గంగానగర్‌లో పర్యటనలో ఇంటింటికి తిరిగారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము 20 ఏళ్లుగా నివాసముంటున్నామని, ఇంటి పట్టాలు ఇవ్వలేదని, ఇంటి నంబర్లు ఉన్నా.. ఇప్పటికీ గుర్తింపు రాలేదని స్థానికులు ఎమ్మెల్యేను వేడుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీసీ రహదారులు, మురుగునీటి కాలువలు నిర్మిస్తామని, ఇంటి నంబర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయించడంతో పాటు కార్పొరేషన్ ద్వారా అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

- అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. సొంత ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయా శాఖలకు పంపించి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉగాది నాటికి టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.

CHANGE OF NAME

I, **DASARI ASHOK** S/o Dasari Lakshmi Narayana, Resident of Door No. 6-4-771, Ward No.6, Ram Nagar, Anantapuramu Town & Anantapuramu Dist., A.P. - 515 001. I have change my Minor Sons Name from D.Tini (Old Name) to **DASARI TANVEESH** (New Name) and Date of Birth also Changed from **27-03-2016** to **27-03-2017**. This is for kind information for all purposes.

ఆ చెరువులకు నీళ్లివ్వండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గ పరిధి పుట్లూరు మండలంలోని మూడు చెరువులకు సత్వరం నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ.. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సారథ్యంలో పుట్లూరు రైతులు కలెక్టర్ ఆనంద్‌ను కలిసి విన్నవించారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌లో ఉన్న కలెక్టర్‌ను కలిసి వినతి అందించారు. జేసీ, రైతులు మాట్లాడుతూ.. సుబ్బరాయ సాగర్ జలాశయం నుంచి పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులకు నీరు ఇవ్వాలి. ఇప్పటికే తాగునీటికి చాలా కష్టమైంది. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఎమ్పీఆర్ దక్షిణ కాలువ నుంచి నేరుగా సుబ్బరాయ సాగర్‌కు నీరు ఇస్తేనే సాధ్యమవుతుంది. మధ్యలో నీటి పంపిణీని బంద్ చేయాల్సి ఉందన్నారు. కనీసం 125 రోజులు నిర్విరామంగా నీరు ఇవ్వాలని కోరారు. దీనిపై హెచ్చెల్సీ ఎస్ఈతో ఇప్పటికే మాట్లాడా. తప్పక నీరు వచ్చేలా చూస్తామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

ఆ క్రెడిట్ నాకొద్దు!

పుట్లూరు మండలం సమస్యలు మీకేం సంబంధమని కొందరు అంటున్నారని జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నిజమే.. నాకు సంబంధం లేదు. కాని ఆ ప్రాంతంలో తనకు కూడా భూమి ఉంది. ఒక రైతుగా ఇక్కడికి వచ్చా. అందులోనూ పుట్లూరు, యల్లనూరు మండలాలు రాజకీయంగా ఎదిగేలా చేశాయి. ఆ ప్రాంతాలకు తోడుగా ఉండొద్దా? అని జేసీ అన్నారు. నాకు ఇపుడు 73 ఏళ్లు. రెండు కాళ్లు సరిగా లేవు. ఒక చేయి సరిగా పని చేయదు. ఇపుడు ఆ క్రెడిట్ నాకెందుకు? అని చెప్పారు.

క్విజ్ పోటీలతో విజ్ఞానాభివృద్ధి

గుడ్‌చిల్డ్రన్ పాఠశాలలో బహుమతులు అందుకుంటూ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలు విద్యార్థుల్లో విజ్ఞానాభివృద్ధికి తోడ్పడుతాయని పలువురు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం డ్రైవర్స్ కాలనీలోని శ్రీసాయి విద్యానికేతన్, సంఘమేష్‌నగర్‌లోని రఘు సైనిక్ పాఠశాల, మారుతి నగర్‌లోని గుడ్‌చిల్డ్రన్ పాఠశాలల్లో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్‌పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

విజేతలు వీరే: ● శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన పోటీల్లో 8వ తరగతి విద్యార్థి శ్రీధర్‌నాయర్ ప్రథమ, 9వ తరగతి విద్యార్థి జశ్వంత్‌కుమార్‌రెడ్డి ద్వితీయ, 7వ తరగతి విద్యార్థిని తనుశ్రీ తృతీయ స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ పుల్లారెడ్డి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు కేశవరెడ్డి, లక్ష్మి, బయపరెడ్డి పాల్గొన్నారు.

శ్రీసాయి విద్యానికేతన్‌లో బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ పుల్లారెడ్డి

- రఘుసైనిక్ పాఠశాలలో జరిగిన పోటీల్లో 9వ తరగతి విద్యార్థిని దీక్షిత ప్రథమ, 8వ తరగతి విద్యార్థి గౌతమ్ ద్వితీయ, 9వ తరగతి విద్యార్థి చైతన్య తృతీయ బహుమతులు అందుకున్నారు. విజేతలకు డైరెక్టర్లు గురుప్రసాద్, లోకేష్ బహుమతులు అందజేశారు.

రఘుసైనిక్ పాఠశాలలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

- గుడ్ చిల్డ్రన్ పాఠశాలలో జరిగిన పోటీల్లో 8వ తరగతి విద్యార్థులు మధుకిరణ్ ప్రథమ, అభినయశ్రీ ద్వితీయ, 9వ తరగతి విద్యార్థిని సాద్విక తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ పవన్ బహుమతులు అందజేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి ప్రత్యేక పూజలు

అనంత సాంస్కృతికం: నగరంలోని బెంగళూరు రోడ్డులో నెలకున్న శివ బాలయోగి మహరాజ్ ఆశ్రమంలో శుక్రవారం పలు వైదిక కార్యక్రమాలు జరిగాయి. పుష్యమాసం షష్ఠి పురస్కరించుకుని పదేళ్లుగా జరుగుతున్న ఒకే వంశానికి చెందిన 75 కుటుంబాల సభ్యులు స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్యాలతో గంగాభిషేకం, పుష్పార్చన చేయించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకుని వచ్చి పల్లకిలో ఉంచి ప్రాకారోత్సవం నిర్వహించారు. 75 కుటుంబాలలోని ప్రతి వ్యక్తితో ఉత్సవమూర్తులకు అభిషేక పూజలు చేయించారు.

దట్టంగా కమ్మేసిన పొగ

నగరంలో సాయినగర్ మెడికల్ కళాశాల రహదారిలో పొగ కమ్మేసి వాహనదారులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. రహదారులు, భవనాలు శాఖ కార్యాలయంలో పెద్ద దిబ్బగా ఉన్న ఎండిన ఆకులకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో రహదారి కనిపించకుండా పొగ దట్టంగా అవరించింది. రాలిన వృక్షాల ఆకులను ఎప్పటికప్పుడు తరలించక పెద్ద గుట్టగా రహదారి పక్కనే ఉన్న ఆవరణలోని గేటుకు పక్కనే వేస్తూ చేతులు దులుపుకొన్నట్లు తెలుస్తోంది. **- న్యూస్‌టుడే, శారదానగర్**

యూరియా బ్యాగులో ఇసుక..

తను సాగు చేస్తున్న మూడెకరాల చీనీ సాగుకు ఎరువు కొనుగోలు చేస్తే యూరియా బ్యాగులో ఇసుక వచ్చిందంటూ కొడిమి ప్రాంతానికి చెందిన రైతు హనుమంతు ఆవేదన వ్యక్తం చేశాడు. కొడిమి గ్రామ పొలంలో తన 3 ఎకరాలలో చీనీ సాగు చేస్తున్నానని, ఇటీవల పంటకు ఎరువు కోసం అనంతపురం కమలానగర్‌లోని డీసీఎంఎస్ కార్యాలయంలో ఐపీఎల్ పాలీహలైట్ పోషక ఎరువు బ్యాగును కొనుగోలు చేస్తే అందులో ఇసుక వచ్చిందని ఆరోపించారు. అధికారులతో కలిసి ఎరువును పరీక్ష కేంద్రానికి తరలించారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

వారం నుంచి చీకటిలోనే

నగరంలోని హౌసింగ్ బోర్డుకాలనీ ఎల్ఐసీ బస్ స్టాప్ గిరి హోటల్ సమీపంలో వారం రోజులుగా విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగటం లేదు. రాత్రిళ్లు చీకటితో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చీకటి కావడంతో ఆకతాయిలు మద్యం సేవిస్తున్నారని, రాత్రిళ్లు విష పురుగులు సంచరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

విశ్రాంత డీజీపీని కలిసిన ఎస్పీ

అనంత నేరవార్తలు: విశ్రాంత పశ్చిమబెంగాల్ డీజీపీ, సీనియర్ ఐపీఎస్ అధికారి బొప్పూడి నాగరమేశ్ అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చారు. దేశంలో చెప్పుకోదగిన అతి కొద్దిమంది ఐపీఎస్ అధికారుల్లో ఈయన ఒకరు. ఆయనను ఎస్పీ జగదీశ్ పోలీస్ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను అందజేశారు. కాసేపు పోలీసింగ్‌పై ముచ్చటించారు. ఆయన వెంట మాజీ రాష్ట్ర ఐటీ రాయబారి (అమెరికాలో) తాళంకి శ్రీధర్ ఉన్నారు.

ప్రాణత్యాగం శ్లాఘనీయం

గాయత్రి పాఠశాలలో వీర్ బాల్ దివాస్ వేడుకల్లో భాజపా నాయకులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: సిక్కుల పదో గురువు గురుగోవింద్ సింగ్ కుమారులు ధర్మం కోసం ప్రాణాలు అర్పించారని అలాంటి బాలలను ఆదర్శంగా తీసుకోవాలని భాజపా నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం వీర్ బాల్ దివాస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకుడు జి.మహమ్మద్ రఫీ, మండల అధ్యక్షుడు పవన్, దర్శన్ మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, సీనియర్ నాయకులు నాగరాజు, టి.రాములు హాజరై ప్రసంగించారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాల మేరకు సైన్యం ఆనంద్‌పూర్‌ను ముట్టడించిందని, ఈ సమయంలో సిక్కుల గురువు గురు గోవింద్ సింగ్ 10 ఏళ్లలోపు కుమారులు బాబా జోరావర్‌సింగ్, బాబా ఫతే సింగ్‌లు మొఘల్ సైన్యానికి చిక్కారు. మతం మారాలని ఆ చిన్నారులను అనేక చిత్రహింసలకు గురిచేసినా ధర్మాన్ని వదులుకోవడానికి నిరాకరించారు. ఆ చిన్నారులను మొఘల్ సైన్యం సజీవ సమాధి చేశారు. ఆ రోజునే వీర్ బాల్ దివాస్‌గా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్నారని వివరించారు. విశేష ప్రతిభను ప్రదర్శించిన బాలలకు జాతీయ అవార్డులు అందజేస్తారు. కళలు, శౌర్యం, సంస్కృతి, పర్యావరణం, సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడల్లో అద్భుతాలు సృష్టించిన చిన్నారులకు అవార్డులు అందజేస్తారని తెలిపారు.

జూదరుల అరెస్టు

అనంత నేరవార్తలు: అనంతపురం గ్రామీణంలోని సుందరయ్యకాలనీలో జూదమాడుతున్న వారిని ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వారి నుంచి రూ.21,400ల నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

ఆత్మకూరు: ఆత్మకూరు మండల పోలీస్‌స్టేషన్ ఎస్సైగా గౌతమ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నార్పలలో శిక్షణ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఆత్మకూరుకు బదిలీపై వచ్చారు. ఆత్మకూరులో విధులు నిర్వహిస్తున్న లక్ష్మణరావుని అనంతపురం 1వ పట్టణ పోలీసు స్టేషన్‌కి బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన ఎస్సైకి సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.

యువతి అదృశ్యం

అనంత నేరవార్తలు: నగరంలోని మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువతి అదృశ్యమైంది. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన యువతి తల్లితో కలిసి అనంతపురంలోని బంధువుల ఇంటికి వచ్చారు. బయటకు వెళ్తొస్తానని ఇంట్లో చెప్పి వెళ్లింది. తిరిగి ఇంటికి వెళ్లలేదు. కంగారుపడిన తల్లి, బంధువులు పరిసరాల్లో గాలించారు. ఆచూకీ లభించలేదు. త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువతి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

సబ్‌జూనియర్ పోటీలకు జట్ల ఎంపిక

అనంతపురం క్రీడలు: అంతర్ జిల్లా సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్లను శనివారం ఎంపిక చేయనున్నట్లు రగ్బీ సంఘం జిల్లా కార్యదర్శి శివశంకర్ తెలిపారు. ఏజీఎస్ పాఠశాలలో ఎంపిక పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ పాటవాలు కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తిగల జిల్లా క్రీడాకారులు ఉదయం 10 గంటలకు ఏజీఎస్ పాఠశాలకు రావాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు 83414-11083 చరవాణి నంబరును సంప్రదించాలని సూచించారు.

అవీ.. ఇవీ..

నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా అంజయ్య

అనంత నగరపాలక: అనంతపురం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనరుగా నర్సాపూర్ కమిషనరుగా ఉన్న అంజయ్యను నియమించారు. అనంతపురం నగరపాలక సంస్థలో డిప్యూటీ కమిషనరు, ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారిగా పని చేస్తున్న డాక్టర్ పావనిని పార్వతీపురం కమిషనరుగా నియమించారు.

భక్తిశ్రద్ధలతో యాగం

అలంకరణలో దేవతామూర్తులు

అనంత సాంస్కృతికం: ధర్మ రక్షణే ధ్యేయంగా వైదిక కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తున్న శ్రీజ్ఞానపీఠం (గుహానంద మండలి) ఆధ్వర్యంలో 'సౌమనస్య యాగం' కార్యక్రమాలు శుక్రవారం నేత్రపర్వంగా ప్రారంభమయ్యాయి. పీఠం వ్యవస్థాపకుడు హెచ్‌కే మధుసూదన రావు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరుగనున్న ఈవైదిక కార్యక్రమాలకు హైదరాబాద్ గుహానంద మండలి శ్రీవిద్యా ఉపాసన పూర్ణ దీక్షాపరులు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి రోజైన శుక్రవారం శ్రీమహాగణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభించి గోపూజ, రక్షాబంధనం, దీప స్థాపన, నవగ్రహ దిక్పాలక పంచలోక పాలక పూజలు జరిపారు.

యువతలో నైపుణ్యాభివృద్ధికి కృషి

అనంతపురం విద్య: యువతలో నైపుణ్యం పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎస్ఎస్‌బీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యోగమేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రసంగిస్తూ యువత ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఇందులో 385 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకొన్నారు. అందులో 185 మంది ఉద్యోగాలకు అర్హత సాధించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రతాప్‌రెడ్డి, ఎస్ఎస్‌బీఎన్ కళాశాల అధ్యక్షులు రమణారెడ్డి, కార్యదర్శి నిర్మలమ్మ, ప్రిన్సిపల్ సరిత పాల్గొన్నారు.

కబ్జాయత్నంపై కేసు నమోదు

ఈనాడు, అనంతపురం: శారదానగర్‌లోని మహిళ ఇంటిని నకిలీ పత్రాలతో కబ్జా చేసేందుకు ప్రయత్నించిన అక్రమార్కులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంటి యజమానురాలైన విశ్రాంత అధ్యాపకురాలు కనకదుర్గ గతేడాది రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో కొందరు ఆమె పేరుతో నకిలీ వీలునామా సృష్టించారు. తన ఆస్తిపై పుట్టపర్తికి చెందిన బి.శకుంతలకు రాసిచ్చినట్లుగా నకిలీ వీలునామా తయారుచేసి తర్వాత ఈ.శేఖర్ పేరుతో జీపీఏ చేసినట్లుగా కనకదుర్గ సోదరుడి కుమారుడు సాయి మనోహార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతోపాటు ఈనెల 20 కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వద్దకు వచ్చి సామగ్రిని ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సాయిమనోహార్ ఫిర్యాదు మేరకు మొదటి పట్టణ పోలీసులు శకుంతల, శేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహితపై వేధింపులు.. కేసు నమోదు

అనంత నేరవార్తలు: అనంతపురం మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ కాలనీకి చెందిన వివాహితను ప్రేమ పేరుతో వేధిస్తున్న రవికిరణ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు వివాహితతో నిందితుడు మూడేళ్లుగా సన్నిహితంగా ఉండేవాడు. చనువుగా ఉండటంతో వివాహితపై కన్నేశాడు. ప్రేమిస్తున్నానంటూ వేధింపులకు దిగాడు. పలుమార్లు హెచ్చరించినా వినలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గిరిజనుల భూములను కాపాడండి

జిల్లా సచివాలయం: గిరిజనుల భూములను దౌర్జన్యపరులు ఆక్రమిస్తున్నారు. సత్వరమే గిరిజనులకు రక్షణ కల్పించాలని ఏపీ గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున నాయక్, రమేశ్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం డీఆర్ఓ మాలోలను కలిసి వినతి అందజేశారు. గిరిజనులు భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా కొందరు రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారు. దౌర్జన్యపరులకు పరోక్షంగా సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. పట్టా పాసుపుస్తకాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ఆధారాలతోసహా డీఆర్ఓకు వినతి అందించామన్నారు.

రసవత్తరంగా ఏఎస్‌ఏ క్రికెట్ పోటీలు

శుభకు అవార్డు అందజేస్తున్న విశాల్ విజయ్‌కుమార్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఏఎస్ఏ ఆహ్వాన మహిళా క్రికెట్ పోటీల్లో అనేక జట్లు శుభారంభం చేశాయి. ఉదయం అనంత క్రికెట్ మైదానంలో జరిగిన పోటీలో సదరన్ స్ట్రైకర్స్ జట్టు కడప జట్టుపై 89 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సదరన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 159 పరుగులు చేయగా.. కడప జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 70 పరుగులే చేసి ఓటమిపాలైంది. అంజనా, నెహాలు అద్భుత బౌలింగ్‌తో కడపను చిత్తుగా ఓడించారు. నెహాకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును శిక్షకుడు సి.వెంకటేష్ అందజేశారు. మరో పోటీలో బెంగళూరు జట్టు అనంతపురం జట్టును 10 వికెట్ల తేడాతో సునాయసంగా ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు 20 ఓవర్లలో 75 పరుగులు చేయగా. ...బెంగళూరు జట్టు వికెట్ నష్టపోకుండా లక్ష్యాన్ని ఛేదించింది. బ్యాటింగ్‌లో రాణించిన శుభకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆర్డీటీ టెన్నిస్ అకాడమీ సమన్వయకర్త విశాల్ విజయ్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఇంకో పోటీలో 125 పరుగుల తేడాతో విజయవాడ జట్టు చిత్తూరు జట్టుపై ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విజయవాడ జట్టు ఇంచారా (103) అద్భుత శతకంతో 20 ఓవర్లలో 2 వికెట్లకు 216 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లకు 91 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. శతకం చేసిన ఇంచారాకు జిల్లా క్రికెట్ సంఘం సంయుక్త కార్యదర్శి ఎన్.సర్దార్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు ప్రదానం చేశారు. ఇంకో పోటీలో ఏఎస్ఏ జట్టు మయుక్త అకాడమీ జట్టుపై 74 పరుగుల తేడాతో నెగ్గింది. బి.నేహా (74) బ్యాటింగ్‌లో రాణించడంతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును జిల్లా క్రికెట్ సంఘం కోశాధికారి జె.మురళీకృష్ణ చేతుల మీదుగా ఆమెకు ప్రదానం చేశారు. ఈ పోటీలు శనివారం కూడా నిర్వహిస్తామని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి తెలిపారు.

మహాలక్ష్మీదేవికి వెండి పుష్పాలంకరణ సేవ

అనంత సాంస్కృతికం: నగరంలోని రెండో రోడ్డు చివరలోని హెచ్ఎల్సీ కాలనీ కొల్హాపూర్ మహాలక్ష్మీ అమ్మవారికి శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ అనంతరం అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయకుమార్ ఆధ్వర్యంలో 108 వెండి కమలాలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం జగన్మాతను కీర్తిస్తూ సంకీర్తనలు, భజనలు చేశారు.

In The Court of the Prl. Senior Civil Judge, Ananthapuramu
E.P. No.137/2004 in O.S. No. 42/2002

Between:
N.Ramananda Reddy Died by L.Rs N.Vandana and others all are resident at Maruthi Nagar, Ananthapuramu. ... Petitioners/ D.Hrs
V/s
N.Harinath S/o N.Munirathnam, R/at D.No. 15-53/A, Kamala Nagar, Ananthapuramu. Presently R/at Flat No. 406, Gayatri Towers, Gooty Road, Kurnool ...Respondent/J.Dr

వేలం ప్రకటన

అర్జీదారుడు E.P. మొత్తమును రాబట్టుటకు J.Dr కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచినవారు 22-01-2026వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

N.M.R. Shed Situate at Raju Road within the SRD and RD of Ananthapuramu and within the Municipal limits of Ananthapuramu, D.No. 15/707, A.C. 0.13 cents, within the following boundaries: **East:** N.M.R. Complex, **South:** Road, **West:** Gupta (Auditor)'s house, **North:** Dr. Sai Prasad's House.
Amin value: Rs.1,00,00,000/-
Market value: Rs. 65,92,160/-
D.Hr value: Rs. 5,00,000/-
(By Order of the Court)

K.Lakshmanachar, K.Chandra Sekhar Rao
Advocates, Ananthapuramu.
Cell: 9848504780

In The Court of the Prl. Senior Civil Judge, Ananthapuramu
E.P. No.139/2004 in O.S. No. 45/2002

Between:
N.Saptagiri Reddy, S/o N.Yerrappa Reddy, residing at D.No. 6/560-A, Ramnagar, Ananthapuramu. ... Petitioner/ D.Hr
V/s
N.Harinath S/o N.Munirathnam R/at D.No.15-53/A, Kamala Nagar, Ananthapuramu. Presently R/at Flat No. 406, Gayatri Towers, Gooty Road, Kurnool ...Respondent/J.Dr

వేలం ప్రకటన

అర్జీదారుడు E.P. మొత్తమును రాబట్టుటకు J.Dr కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచినవారు 21-01-2026 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

N.M.R.Shed Situate at Raju Road within the SRD and RD of Ananthapuramu and within the Municipal limits of Ananthapuramu. D.No. 15/707, A.C. 0.13 cents, within the following boundaries: **East:** N.M.R. Complex, **South:** Road, **West:** Gupta (Auditor)'s house, **North:** Dr. Sai Prasad's House.
Amin value: Rs.1,00,00,000/-
Market value: Rs. 65,92,160/-
D.Hr value: Rs. 2,00,000/-
(By Order of the Court)

K.Lakshmanachar, K.Chandra Sekhar Rao
Advocates, Ananthapuramu.
Cell: 9848504780

In The Court of the Prl. Senior Civil Judge, Ananthapuramu
E.P. No.136/2004 in O.S. No. 41/2002

Between:
N.Saptagiri Reddy, S/o N.Yerrappa Reddy, residing at D.No. 6/569-A, Ramnagar, Ananthapuramu ... Petitioner/ D.Hr
V/s
N.Harinath S/o N.Munirathnam, R/at D.No.15-53/A, Kamala Nagar, Ananthapuramu. Presently R/at Flat No. 406, Gayatri Towers, Gooty Road, Kurnool ...Respondent/J.Dr

వేలం ప్రకటన

అర్జీదారుడు E.P. మొత్తమును రాబట్టుటకు J.Dr కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచినవారు 21-01-2026 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

N.M.R. Shed Situate at Raju Road within the SRD and RD of Ananthapuramu and within the Municipal limits of Ananthapuramu, D.No. 15/707, A.C. 0.13 cents, within the following boundaries: **East:** N.M.R. Complex, **South:** Road, **West:** Gupta (Auditor)'s house, **North:** Dr. Sai Prasad's House.
Amin value: Rs. 5,00,00,000/-
Market value: Rs. 65,92,160/-
D.Hr value: Rs. 3,00,000/-
(By Order of the Court)

K.Lakshmanachar, K.Chandra Sekhar Rao
Advocates, Ananthapuramu.
Cell: 9848504780

(c) eenadu

ఆ బడిలో మిగిలింది ఒకే ఒక్కరు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: నిమ్మనపల్లె మండలం రాచవేటివారిపల్లె పంచాయతీ ఆర్లాపల్లెలో ఒకే విద్యార్థిని ఉన్నారు. గ్రామంలో మొత్తం 30 కుటుంబాలుండగా.. గతంలో ఇక్కడ ఆరుగురు విద్యాభ్యాసం చేస్తుండేవారు. క్రమేపీ ఒక్కొక్కరు బడిని వీడారు. ప్రస్తుతం వాసు, సరస్వతి దంపతుల కుమార్తె భావన మాత్రమే ఒకటో తరగతి చదువుతోంది. ఆ చిన్నారికి భోజనం వండేందుకు నిర్వాహకులున్నారు. పాఠాలు చెప్పేందుకు రెగ్యులర్ ఉపాధ్యాయిని హేమాహెప్సిబా ఉన్నారు. ఆమె శుక్రవారం సెలవులో ఉండటంతో సమీప పాఠశాల నుంచి మరో ఉపాధ్యాయిని రెడ్డిరాణిని అధికారులు డిప్యుటేషన్‌పై పంపి పాఠాలు చెప్పించడం విశేషం.

మార్కెట్లో టమాట పెరిగింది

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం టమాట కిలో అత్యల్పంగా రూ.34 నుంచి అత్యధికంగా రూ. 60 వరకు పలికింది. గత వారం రోజులుగా దిగుబడులు తగ్గడంతో పాటు డిమాండ్ పెరుగుతుండటంతో ధరలు పుంజుకుంటున్నాయి. మార్కెట్‌కు రెండు రోజుల కిందటి వరకు 120 నుంచి 150 టన్నుల వరకు సరకు వచ్చేది. శుక్రవారం కేవలం 85 టన్నులే రైతులు తీసుకొచ్చారు. ఈ మేరకు ఏ.గ్రేడ్ కిలో రూ.50 నుంచి రూ. 60 వరకు, బి.గ్రేడ్ రూ.34 నుంచి రూ. 48 వరకు పలికాయి.

మార్కెట్‌కు తీసుకొచ్చిన దిగుబడులు

కస్తూర్బా విద్యార్థినులకు కాస్మొటిక్ ఛార్జీలు

చిన్నమండెం, న్యూస్‌టుడే: కస్తూర్బా పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వంలో అందని కాస్మొటిక్ ఛార్జీలను ఏడాదికి సరిపడా మొత్తానికి ఒకేసారి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున విడుదల చేసింది. ఈ నిధులు విద్యార్థినుల తల్లుల ఖాతాల్లో జమ కానున్నాయి.

చిన్నమండెం కేజీబీవీలో విద్యార్థినులు

● **6,674 మందికి లబ్ధి:** కస్తూర్బాలో చదువుకుంటున్న విద్యార్థినులకు నెలకు రూ. 100 చొప్పున కాస్మొటిక్ ఛార్జీలు చెల్లించాలి. గత వైకాపా ప్రభుత్వం ఇవ్వకపోవడంతో తల్లిదండ్రులే వారి పిల్లలకు వీటిని కొనుగోలు చేసి ఇచ్చేవారు. కూటమి ప్రభుత్వం ఆ వెతలను దూరం చేస్తూ జిల్లాలోని 22 పాఠశాలల్లో చదువుతున్న 6,674 మందికి గాను రూ. 66.74 లక్షలు చేసింది. ఈ నగదుతో విద్యార్థినులు తమకు అసరమయ్యే సబ్బులు, నూనె, పౌడరు తదితర వస్తువులు కొనుగోలు చేసుకోవచ్చని జిల్లా సమగ్రశిక్షా ఏపీసీ అనూరాధ, జీసీడీవో సుమతి తెలిపారు.

జిల్లాలో కేజీబీవీలు	6-ఇంటర్ బాలికలు :	ఒక్కో విద్యార్థినికి అందుతున్న నగదు:	విద్యార్థినులకు మంజూరైన మొత్తం:
22	6,674 మంది	రూ.వెయ్యి	రూ. 66.74 లక్షలు

గాజు.. తాగునీటికి రాజు

కడప (గ్రామీణ), న్యూస్‌టుడే: పదే పదే వినియోగించే ప్లాస్టిక్ సీసాల్లోని నీరు ఆరోగ్యానికి హానికరం అని నిపుణులు హెచ్చరిస్తున్నా పెడచెవిన పెడుతున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వాటినే వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. ఆ దిశగా నూతన విధానం అమలుకు చర్యలు చేపట్టింది. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల నుంచే అమలుకు నిర్ణయించింది.

కార్యాలయాల్లో విరగడ కానున్న ప్లాస్టిక్

● **కార్పొరేషన్‌లో ప్లాంట్ ఏర్పాటు:** నగరం, పట్టణం, పల్లె తేడా లేకుండా వాటర్‌ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటి నుంచి ఇళ్లకు ప్లాస్టిక్ డబ్బాల్లోనే సరఫరా అవుతోంది. ఇళ్లలోనూ చాలామంది ప్లాస్టిక్ డబ్బాల్లోని నీటినే తాగుతున్నారు. ఇకపై వీటికి బదులు గాజును వినియోగించే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వ కార్యాలయాలను లక్ష్యంగా చేసుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్లాస్టిక్ స్థానంలో గాజు సీసాలను తెస్తోంది. కార్యాలయాలకు గాజు సీసాల్లో నింపిన నీటినే సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తోంది. అందుకుగాను ప్రత్యేకంగా ఒక వాటర్ ప్లాంట్ కూడా నెలకొల్పనుంది. కడప నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలోని అన్న క్యాంటీన్ పక్కనున్న స్థలంలో ప్లాంట్ ఏర్పాటుకుగాను ఇప్పటికే గది నిర్మించారు. నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఆమోదం కూడా లభించింది. నిర్వహణ బాధ్యతలను నగర దక్షిణ ప్రాంత పట్టణ మహిళా సమాఖ్య(సీఎల్ఎఫ్)కు అప్పగించారు.

కార్పొరేషన్ పక్కన వాటర్ ప్లాంట్ కోసం నిర్మించిన గది

● **మరో వారం రోజుల్లో యంత్రాలు:** కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ప్లాంట్ నుంచి ప్రతి రోజూ ప్రభుత్వ కార్యాలయాలకు నీటిని గాజు సీసాల్లో సరఫరా చేయనున్నారు. అందుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు వసూలు చేస్తారు. మరుసటి రోజు మళ్లీ నిండు సీసాలు తీసుకొచ్చినపుడు ముందు రోజు వాడిన వాటిని తిరిగి తీసుకెళ్తారు. ఇలా నిత్యం సరఫరా చేస్తారు. వాడిన సీసాలను శుభ్రం చేసుకోవడం, అందులో నీటిని నింపడం, మూతలు బిగించడం తదితర అవసరాల కోసం పక్కాగా యంత్రాలతో చేపడతారు. మరో వారం రోజుల్లో ఈ యంత్రాలు కూడా ప్లాంట్‌కు రానున్నాయని అధికారులు తెలిపారు.

అందెల రవమిది.. అంబరమంటిన హృదయమది

ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎండీసీ పాఠశాలలో వింటర్ కార్నివాల్‌ను శుక్రవారం సందడిగా నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వక్తలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు, ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. **- న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె**

నిండిన గండికోట

గండికోట.. ఉమ్మడి కడప జిల్లాలో అతిపెద్ద జలాశయం. ప్రాజెక్ట్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు. ప్రస్తుతం 26.045 టీఎంసీల నిల్వలున్నట్లు జల వనరుల శాఖ ఈఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. ఇక్కడి నుంచి కొండాపురం, ముద్దనూరు మండలంలోని పలు గ్రామాలతో పాటు అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గానికి తాగునీరు సరఫరా అవుతుంటుంది. గండికోటతో పాటు అనుబంధ ప్రాజెక్టులైన మైలవరం(4.816), పైడిపాళెం(4.997), సీబీఆర్(9.348), వామికొండ(1.355), సర్వారాయసాగర్(0.960) టీఎంసీల నీరు నిల్వ ఉంది. **- న్యూస్‌టుడే, కొండాపురం**

మదనపల్లెలో లేడీ డాన్

వైకాపా నేతల అండతో నాడు దందాలు
జిల్లా కేంద్రం కానుండటంతో మళ్లీ అరాచకాలు

ఈనాడు, కడప: మదనపల్లె కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటవుతోంది. ఇందుకుగాను అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యాలయాలకు అనువైన భవనాలను పరిశీలిస్తున్నారు. ఇదే సమయంలో ఓ లేడీ డాన్ కూడా తన కార్యకలాపాలు విస్తృతం చేసింది. వైకాపా అధికారంలో ఉండగా ఆ నేతలతో అంటకాగింది. ఇప్పుడు వారిని వదిలి అధికారంలో ఉన్న కీలక నేత పంచన చేరింది. వాటాల్లో భాగమిస్తాననే ఒప్పందం కుదుర్చుకుని మళ్లీ దాదాగిరీ మొదలుపెట్టింది. కాజేసిన భూముల్ని బాధితులు వెనక్కి తీసుకునే ప్రయత్నాలను అడ్డుకుంటోంది. తన ప్రైవేట్ సైన్యంతో పట్టణంలో ఇష్టారీతిన వ్యవహరిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచీ నేర చరిత్ర ఉన్నవారిని తీసుకొచ్చి బెదిరింపులకు దిగుతోంది. వైకాపా నేతల అండతో గతంలో ఓ ఎస్సై పైనా దాడికి దిగింది. ఈమె అరాచకాలతో పలువురు భయభ్రాంతులకు గురవుతున్నారు. బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నారు. తమకు ఆమె చేసిన అన్యాయం, సదరు మహిళ నేర సామ్రాజ్యం, నమోదైన కేసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రౌడీషీట్ నమోదు

వైకాపా హయాంలో కాజేసిన భూముల్లో కొన్నింటిని ప్రస్తుతం సీఐడీకి కనిపించకుండా పరారీలో ఉన్న ఓ నేతతో పాటు మరో కీలక నాయకుడి భార్యకు వాటా కింద రాసిచ్చారు. మదనపల్లె పట్టణంలోని ఒకటో, రెండో, తాలుకా పోలీసు స్టేషన్ల పరిధిలో ఆమెపై మొత్తం 18 కేసులు నమోదయ్యాయి. ఇవన్నీ వివిధ దశల్లో విచారణలో ఉన్నాయి. గత ప్రభుత్వంలో దందాలు సాగించి రూ.100 కోట్లకు పైగా భూముల్ని ఈమె అక్రమంగా కాజేసినట్లు అంచనా. సదరు మహిళపై నంబర్ 262/2023 కింద ఇప్పటికే రౌడీషీట్ తెరవడం గమనార్హం.

నకిలీ పత్రాలతో భూములకు ఎసరు

సదరు మహిళ వైకాపా హయాంలో ఇష్టారీతిన వ్యవహరించింది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాస్త నెమ్మదించింది. మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయనుండటంతో భూములకు విలువ అమాంతం పెరిగింది. దీంతో ఆమె మళ్లీ తెర పైకి వచ్చింది. వైకాపా హయాంలో మదనపల్లె పట్టణంలో అత్యంత ఖరీదైన భూముల్ని ఫోర్జరీ పత్రాలు, అక్రమ రిజిస్ట్రేషన్లతో కాజేసింది. వాటిని పులివెందుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎనీవేర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంది. ఈ బండారం బయటపడ్డాక బాధితులు కోర్టును ఆశ్రయించారు. విచారణలో అక్రమ రిజిస్ట్రేషన్‌గా తేలింది. కోర్టు ఆదేశాల మేరకు సదరు లేడీ డాన్‌తో పాటు సబ్ రిజిస్ట్రార్ నాసిర్, మరికొందరి పైనా కేసు నమోదైంది.

ఆపదలో హలో అనేదెలా!

జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదాలు సంభవించినా, మరమ్మతులతో వాహనం ఆగినా, రాత్రివేళల్లో ఇంధనం అయిపోయినా ఎన్‌హెచ్ సిబ్బందిని సంప్రదించడానికి రోడ్డు పక్కన అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేలా ఎస్‌వోఎస్ ఫోన్లు ఏర్పాటు చేశారు. ఇవి పూర్తిగా సౌరశక్తితో పనిచేయడంతో పాటు జీపీఎస్ ఆధారిత సేవలను కలిగి ఉంటాయి. వీటి ద్వారా సిబ్బందిని సంప్రదించి సహాయం పొందొచ్చు. ఇటువంటి ఫోన్ల వ్యవస్థపై పర్యవేక్షణ కొరవడింది. దీంతో పిచ్చిమొక్కల మధ్య కలిసిపోయి కనిపించడం లేదు. కర్నూలు- చిత్తూరు ఎన్‌హెచ్ 40 రహదారిలో ఖాజీపేట వద్ద ఇదీ వీటి దుస్థితి. **- ఈనాడు, కడప**

పుట్టింటికి రాలేదేం తల్లీ!

● కారును ఢీకొన్న అంబులెన్స్ వాహనం
● ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల దుర్మరణం

చిన్నమండెం, న్యూస్‌టుడే: కడప-బెంగళూరు ప్రధాన రహదారిలోని కేశాపురం చెక్‌పోస్టు వద్ద కారును ఖాళీగా వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ వాహనం ఢీకొంది. శుక్రవారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో ఒగురు ప్రవీణ(33), పెరుగు శ్రీకాంత్ యాదవ్(30) మృత్యువాత పడ్డారు. ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం నలుగురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

ప్రమాదంలో ఒక పక్క నుజ్జయిన కారు

ప్రవీణ(పాత చిత్రం)   శ్రీకాంత్ యాదవ్(పాత చిత్రం)

● **ఇళ్లకు వస్తుండగా ప్రమాదం...:** వైఎస్సార్ కడప జిల్లా దేవుని కడపకు చెందిన ఒగురు ప్రవీణ, శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం వేపలపల్లెకు చెందిన గణేష్‌కు ఐదేళ్ల కిందట వివాహమైంది. వీరికి మూడేళ్లలోపు ఇద్దరు మగపిల్లలున్నారు. దంపతులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా బెంగళూరులో విధులు నిర్వహిస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రవీణ తల్లి మాధవి వారికి తోడుగా అక్కడే ఉంటోంది. మాధవి, ప్రవీణ, ఇద్దరు చిన్నారులతో కలిసి పుట్టినిల్లైన కడప వచ్చేందుకు అద్దె కారులో బయలుదేరారు. ఇదే కారులో వీరితోపాటు బ్రహ్మంగారిమఠం మండలం నరసన్నగారిపల్లెకు చెందిన పెరుగు శ్రీకాంత్ యాదవ్ ఎక్కారు. ఇతను కూడా బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తుండగా.. భార్య, పది నెలల కుమార్తె ఉన్నారు.

● **మృత్యువైన అంబులెన్స్ వాహనం:** ప్రవీణ ప్రయాణిస్తున్న కారు చిన్నమండెం మండలం కేశాపురం చెక్‌పోస్టు దగ్గరకు వచ్చే సరికి ఎదురుగా ఓ అంబులెన్స్ వేగంగా రావడాన్ని డ్రైవర్ మల్లారెడ్డి గమనించి ఆపారు. ప్రైవేట్ అంబులెన్స్ చెక్‌పోస్టు వద్ద రహదారికి అడ్డుగా ఏర్పాటు చేసిన స్టాపర్స్‌ను అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఆ తర్వాత కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రవీణ మెడకు బలమైన గాయం కావడంతో ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది. తీవ్రంగా గాయపడిన శ్రీకాంత్‌ను చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. మాధవి, ఇద్దరు పిల్లలు ధన్విత్(4), చక్రధర్(1), డ్రైవర్ మల్లారెడ్డిలకు గాయాలయ్యాయి. అంబులెన్స్ ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నుంచి బెంగళూరు వెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ రవీంద్రబాబును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

స్వామిత్వ సర్వేతో ఆస్తులకు భద్రత

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వేతో ఆస్తులు భద్రంగా ఉంటాయని డీడీవో అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోళ్లబైలు పంచాయతీలో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను ఆయన శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డీడీవో మాట్లాడుతూ.. డివిజన్‌లో 91 రెవెన్యూ గ్రామాలుండగా ఇప్పటి వరకు ఎనభై ఆరింటిలో సర్వే పూర్తిచేశామన్నారు. సర్వే అనంతరం ఆస్తి హక్కు పత్రాలు అందజేస్తామని, తద్వారా యజమానులకు భద్రత చేకూరుతుందని తెలిపారు.

వైభవం.. నరసింహుని కల్యాణం



ప్రత్యేక అలంకరణలో చెంచులక్ష్మి, లక్ష్మీదేవి సమేత నరసింహస్వామి

పుల్లంపేట, పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పుల్లంపేట మండలం దేవరకొండలో చెంచులక్ష్మి, లక్ష్మీదేవి సమేత నరసింహస్వామి కల్యాణాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామి వారి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించారు. మంగళవాయిద్యాల మధ్య తోడ్కొని వచ్చి కల్యాణ వేదికపై కొలువుదీర్చారు. వేద పండితుల మంత్రోచ్చరణాలు, మంగళ వాయిద్యాల మధ్య కల్యాణ క్రతువు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి తిలకించారు. సాయంత్రం భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం చేపట్టారు.

● **ఘనంగా పుష్పయాగం...:** పెద్దతిప్పసముద్రం విరూపాక్షేశ్వరి ఆలయంలోని లక్ష్మీపార్వతి, అన్నపూర్ణేశ్వరి అమ్మవార్లకు పుష్పయాగాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత ఆలయ సేవకుల ఆధ్వర్యంలో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజలు చేశారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ఈ క్రతువు చేపట్టినట్లు తెలిపారు.

యాగానికి సిద్ధం చేసిన పూలు

హక్కులున్న రైతులకు న్యాయం చేస్తాం

రాయచోటి, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని 22ఏ, చుక్కల భూములకు సంబంధించిన సమస్యలపై కలెక్టర్ నిశాంత్ కుమార్ దృష్టి సారించారు. ఆ మేరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతున్న రైతుల సమస్యకు శుక్రవారం తెరదించారు. మదనపల్లె మండలానికి చెందిన శ్రీలత, భాస్కర్, కానాల చెంగమ్మ, హేమలత, నందకిశోర్, కురబలకోట మండలానికి చెందిన మస్తాన్‌రెడ్డిలకు సంబంధించిన మొత్తం 22.62 ఎకరాల భూములకు ఏళ్లుగా ఎన్‌వోసీలు లభించడం లేదు. విషయం తెలుసుకున్న కలెక్టర్ సంబంధిత పత్రాలను జారీ చేశారు. వీటిని రాయచోటి కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. వీటితో పాటు మరో 15.28 ఎకరాల 22ఏ భూములకు కూడా సోమవారం ఎన్‌వోసీలు జారీ చేస్తామన్నారు. హక్కు కలిగిన భూ యజమానులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. రికార్డుల ఫోర్జరీ కేసులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, జేసీల సమక్షంలో రైతులకు పత్రాలందిస్తున్న మదనపల్లె సబ్ కలెక్టర్ కల్యాణి

వృత్తి నైపుణ్యంతో ఉజ్వల భవిత

నేడు రాయచోటిలో జిల్లా స్థాయి ప్రదర్శన

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: వంద శాతం ఉత్తీర్ణత, ఆరోగ్యంతో పాటు ఉపాధి అవకాశాల పైనా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందుకుగాను పాఠశాల స్థాయి నుంచే వృత్తి నైపుణ్యాల(కెరీర్ గైడెన్స్)పై అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో కౌన్సిలర్లను నియమించి, వృత్తి నైపుణ్యంపై అవగాహన కల్పిస్తోంది. ఈ కార్యక్రమాన్ని సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తోంది. ఆసక్తి ఉన్న వృత్తిని ఎంపిక చేసుకుని పూర్తి స్థాయిలో రాణించేలా చేయాలనే లక్ష్యంతో ప్రదర్శనలూ నిర్వహిస్తోంది. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారితో ఈ నెల 27న జిల్లా స్థాయి వృత్తి నైపుణ్య ప్రదర్శన ఏర్పాటు చేసింది.

కంభంవారిపల్లెలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వృత్తి నైపుణ్య ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈవో రెడ్డి బాషా

● **మొత్తం 250 మంది విద్యార్థులు:** రాయచోటిలో ఈ నెల 27న నిర్వహించే జిల్లా స్థాయి ప్రదర్శనకు సుమారు 250 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వీరంతా 150 రకాల అంశాలకు సంబంధించిన ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు. సుమారు రెండు వేల మంది విద్యార్థులు వీటిని తిలకించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ విషయమై సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనూరాధ మాట్లాడుతూ.. చిన్నతనంలోనే వృత్తి నైపుణ్యం అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. ప్రతి పాఠశాలలో వృత్తి నైపుణ్యాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఆడతా క్రికెట్టు.. సత్తా చాటేటట్టు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మహిళల వన్డే ప్రపంచకప్‌లో జిల్లాకు చెందిన తెలుగు తేజం శ్రీచరణి సత్తా చాటింది. దేశానికి కప్ అందించడంలో తానూ కీలక పాత్ర పోషించింది. ఆమె బాటలోనే మరో విద్యార్థిని ప్రియాంక ఇప్పుడు అడుగులేస్తోంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన జాతీయ స్థాయి అండర్ -17 ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలో సత్తా చాటింది జమ్మలమడుగు దిగువపట్నం కాలనీకి చెందిన ప్రియాంక.

విద్యార్థిని ప్రియాంక

● **ఇటు పరుగులు.. అటు వికెట్లు:** ప్రియాంక తల్లిదండ్రులు స్వర్ణలత, శింగరయ్య. ఈమె ఒకటి నుంచి పదో తరగతి వరకు జమ్మలమడుగు సెయింట్ మేరీస్ స్కూల్‌లో చదువుకుంది. ఇంటర్మీడియట్ కోసం గుంటూరులోని కళాశాలలో చేరింది. టీం ఇండియాలో చోటు కోసం ప్రతి రోజూ ఎనిమిది గంటలు సాధన చేస్తోంది. ఆల్‌రౌండర్ అయిన ప్రియాంక.. ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి అండర్ -17 ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలో గుంటూరు జట్టు తరపున ఆడి సత్తా చాటింది. క్వార్టర్ ఫైనల్‌లో ప్రకాశం జట్టుతో ఆడి ఇరవై పరుగులు చేసి ఒక వికెట్ తీసుకుంది. చిత్తూరుతో సాగిన ఫైనల్ మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టింది. ఈ టోర్నీలో మొత్తం ఆరు వికెట్లు తీసింది. అటు బ్యాటింగ్‌లోనూ ఇటు స్పిన్ బౌలింగ్‌లోనూ రాణిస్తూ ఆల్‌రౌండర్‌గా పేరు తెచ్చుకుంది. జనవరిలో తెలంగాణలో నిర్వహించే జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో సత్తా చాటి టీం ఇండియాలో చోటు దక్కించుకుంటానని ధీమా వ్యక్తం చేస్తోంది.

అన్నమయ్యా.. నువ్వైనా వినయ్యా

రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో భాగంగా రాజంపేట మండలం బోయనపల్లిలోని అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. సమీపంలోని జాతీయ రహదారిపై వంటావార్పు చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. తమ గోడును నువ్వైనా వినాలంటూ విగ్రహానికి వినతిపత్రం అందించారు. **- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ**

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్డ్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి వారి భావి జీవితం, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి :
కడప : 99899 97626
మదనపల్లి : 80080 01768

(c) eenadu

కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జట్టు ఘన విజయం

తొలుత బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (కడప) జట్టు పది ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేసింది. జట్టులో నరసింహులు అజేయంగా 31, నాగప్రదీప్ 27 పరుగులు చేశారు. జట్టులో ఎస్‌బీవీఆర్ జట్టు బౌలర్లు రాజేష్, రాహుల్ చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం ఎస్‌బీవీఆర్ జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 79 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో శాంటి అజేయంగా 18 పరుగులు చేశాడు. కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల బౌలర్లు చెన్నకేశవ, ప్రభాస్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జట్టు 57 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

అజిత్‌నంద్ వన్ మ్యాన్ షో.. ఎస్‌బీఎస్‌వైఎం జట్టుదే గెలుపు

తొలుత బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల (రాజంపేట) జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. జట్టులో కిరణ్, మహేష్ చెరో 18 పరుగులు చేశారు. ఎస్‌బీఎస్‌వైఎం (మైదుకూరు) జట్టు బౌలర్లు ఫక్రుద్దీన్, గణేష్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఆపై ఎస్‌బీఎస్‌వైఎం జట్టు బ్యాటింగ్ చేసి 9.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో అజిత్ నంద బౌలింగ్‌లో ఒక వికెట్ తీసుకోవడంతో పాటు బ్యాటింగ్‌లో అజేయంగా 63 (40-బంతులు, 11-ఫోర్లు) చేసి జట్టును ఒంటి చేత్తో గెలిపించాడు. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఎస్‌బీఎస్‌వైఎం జట్టు 7 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఆద్యంతం.. ఆసక్తికరం

ఉత్సాహంగా ఈనాడు క్రికెట్ పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం క్రికెట్ మైదానాల్లో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025లో యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడుతున్నారు. క్రికెట్ పోటీలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతున్నాయి. బ్యాట్స్‌మెన్లు పరుగుల వరద పారిస్తుండగా.. బౌలర్లు ఏ మాత్రం తగ్గేదే లేదంటూ వికెట్లను పడగొడుతున్నారు. కేఎస్ఆర్ఎంలో జూనియర్స్ మెన్, కేఓఆర్ఎంలో సీనియర్స్ మెన్ విభాగం క్రికెట్ పోటీలు జరిగాయి. స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా అజిత్‌నంద, కేశవవర్ధన్ నిలిచారు. శుక్రవారం జరిగిన ఈనాడు క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

మేధా జట్టుదే గెలుపు

టాస్ గెలిచిన శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల (మదనపల్లె) జట్టు పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 74 పరుగులు చేసింది. జట్టులో షఫీ 25, లిఖిత్ 16 పరుగులు చేశారు. మేధా జూనియర్ కళాశాల(మైదుకూరు) జట్టు బౌలర్లు సంజీవ్, సుమంత్, సురేంద్ర, నిరంజన్‌రెడ్డి తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు. ఆపై మేధా కళాశాల జట్టు 9.3 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 79 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో సంజీవ్ 36 పరుగులు (6-ఫోర్లు), ధనుష్‌కోటి అజేయంగా 18 పరుగులు చేశారు. సాయి సిద్ధార్థ బౌలర్ గురు సుశాంత్ 2 వికెట్లు తీసుకున్నాడు. మేధా కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో గెలిచింది.

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

అజిత్‌నంద (63 పరుగులు నాటౌట్, ఒక వికెట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

కేశవవర్ధన్ (5 వికెట్లు)

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

రామిరెడ్డి ఫార్మసీ కళాశాలను వరించిన విజయలక్ష్మి

మర్రా ఇంజినీరింగ్ కళాశాల (పీలేరు) జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 76 పరుగులు చేసింది. జట్టులో భరత్ 43 పరుగులు (2-ఫోర్లు, 4-సిక్సులు) చేశాడు. పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల (కడప) జట్టు బౌలర్లు వెంకటసాయి, అఖిల్‌రాజ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ చేసి రామిరెడ్డి ఫార్మసీ కళాశాల జట్టు 8.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో వినయ్‌కుమార్ అజేయంగా 40 పరుగులు (4-ఫోర్లు, 2-సిక్సులు), వెంకటసాయి 23 పరుగులు చేశారు. మర్రా బౌలర్లలో భరత్, మోహిత్‌సాయి, పృథ్వీ తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు. పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

★ నేటి మ్యాచ్‌లు (27-12-2025): జూనియర్ మెన్స్ (KSRM గ్రౌండ్): ★ ఉదయం 8.00 గంటలకు: ఎస్‌బీఎస్‌వైఎం జూనియర్ కాలేజి (మైదుకూరు) - శ్రీ విద్యా జూనియర్ కాలేజి (ప్రొద్దుటూరు) ★ ఉదయం 10 గంటలకు: ఆర్‌జీయూకేటీ, ఆర్.కె.వ్యాలీ - మేధా జూనియర్ కాలేజి (మైదుకూరు). ★ మధ్యాహ్నం 1 గంటకు: శ్రీ వశిష్ఠ డిగ్రీ కళాశాల (రైల్వేకోడూరు) - ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కాలేజి (ప్రొద్దుటూరు) (సీనియర్ మెన్).

★ సీనియర్ మెన్స్ (KORM గ్రౌండ్):

★ ఉదయం 8.00 గంటలకు: వైఎస్ఆర్ ఫైన్ ఆర్ట్స్ కాలేజి (కడప) - ఎస్ఐటీఎస్ (ఉక్కాయపల్లి)

★ ఉదయం 10 గంటలకు: ప్రభుత్వ డిగ్రీ కాలేజి (రాయచోటి) - వైవీయూ ఇంజినీరింగ్ కాలేజి (ప్రొద్దుటూరు)

★ మధ్యాహ్నం 1 గంటకు: కేఓఆర్ఎం ఇంజినీరింగ్ కాలేజి (కడప) - ఎస్.జి.ప్రభుత్వ డిగ్రీ కాలేజి (పీలేరు).

శ్రీవిద్యా జూనియర్ కళాశాల జయకేతనం

శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థరెడ్డి జూనియర్ కళాశాల (మదనపల్లె)-శ్రీ విద్యా జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన సిద్ధార్థరెడ్డి కళాశాల జట్టు పది ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసింది. శ్రీవిద్యా కళాశాల బౌలర్ అమీన్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం శ్రీవిద్యా కళాశాల 8.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 63 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో సాయి సాకేత్ 35 పరుగులు (6-ఫోర్లు) తీశాడు. సిద్ధార్థరెడ్డి కళాశాల బౌలర్లు కిరణ్, చరణ్ చెరో వికెట్ తీసుకున్నారు. శ్రీవిద్యా కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో గెలుపొందింది.

చెలరేగిన నిర్మల ఫార్మసీ కళాశాల బౌలర్లు

ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాల (మైదుకూరు)-నిర్మల ఫార్మసీ కళాశాల (కడప) జట్ల మధ్య క్రికెట్ పోటీ ఏకపక్షంగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్‌బీఎస్‌వైఎం జట్టు 6.1 ఓవర్లలో కేవలం 14 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. నిర్మల ఫార్మసీ కళాశాల జట్టు బౌలర్లు కేశవ వర్ధన్ మూడు పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీసుకోగా.. రోహిత్ సాయి ఏడు పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసుకున్నాడు. ఆపై నిర్మల ఫార్మసీ కళాశాల జట్టు కేవలం ఒక ఓవర్‌లోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో నిర్మల ఫార్మసీ కళాశాల జట్టు పది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

పది విద్యార్థుల గ్రేడ్ మెరుగవ్వాలి

సంబేపల్లె, న్యూస్‌టుడే: పదవ తరగతి విద్యార్థుల గ్రేడులను మెరుగు పరచడానికి రెమిడియల్ టీచింగ్‌ను సాధనంగా ఉపయోగించాలని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఆమె పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠశాల విద్యాశాఖ అమలు పరుస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరును తెలుసుకున్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షల మార్కులను పరిశీలించి, గ్రేడులను విశ్లేషించారు. గ్రేడులను మెరుగుపరిచే విధంగా పునరభ్యసన తరగతుల ప్రణాళికలను రూపొందించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు హేమ ప్రశాంతి, ఉపాధ్యాయులు మల్లు ఓబుల్‌రెడ్డి, రవిశంకర్, బాల గంగాధర్, దేవ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డీపీవో రాధమ్మ

రెవెన్యూ సంఘం అధ్యక్షుడిగా నాగభూషణం

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్ యూనిట్ రెవెన్యూ అసోసియేషన్ శుక్రవారం ఎన్నికలు జరిగాయి. యూనిట్ అధ్యక్షుడిగా కలెక్టరేట్ ఏవో నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ డి.శ్రావణి అసోసియేట్ ప్రెసిడెంట్‌గా, సీనియర్ అసిస్టెంట్ వంశీ సెక్రటరీగా, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దారు ఫణికృష్ణ, రాయచోటి తహసీల్దారు నరసింహకుమార్‌లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను కలెక్టర్ నిశాంత్‌కుమార్, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్వో మధుసూదన్‌రావులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అన్నమయ్యా.. అన్యాయమయ్యా!

- వాగ్గేయకారుడి విగ్రహానికి నేతల వినతి
- విద్యార్థులతో భారీ ర్యాలీలు.. వంటావార్పు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ నేతలు శుక్రవారం అన్నమయ్య విగ్రహం వద్ద భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేశారు. ఉదయం నుంచి వివిధ రకాల నిరసన కార్యక్రమాలను జేఏసీ నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, కూటమి నేతలు నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నాడు వైకాపా ప్రభుత్వం, నేడు తెదేపా ప్రభుత్వం కలిసి రాజంపేటకు తీరని నష్టం కలిగించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కోసం విద్యార్థులు, జేఏసీ నేతలు చేస్తున్న నిరసన కార్యక్రమాలను రాజంపేట ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న నేతలు బయటకు రాకుండా నాటి వైకాపా ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. అనంతరం అన్నమయ్య విగ్రహానికి వినతిపత్రం అందించారు. జాతీయ రహదారిపై వంటవార్పు చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, జనసేన పార్టీ నాయకులు యల్లటూరి శ్రీనివాసరాజు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండూరు శరత్‌కుమార్‌రాజు, స్థానిక నేతలు ఉద్దండం సుబ్రహ్మణ్యం, మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పురపాలక వైస్ ఛైర్మన్ మర్రి రవి కుమార్, డాక్టర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఐకాస నేతలు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
వాల్మీకి / బోయ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు వాల్మీకి / బోయ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ వేడుకలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' వాల్మీకి / బోయ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, డిసెంబర్ 27న), రేపు (ఆదివారం, డిసెంబర్ 28న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు
● వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

రాజంపేట ర.భ.శాఖ అతిథి గృహ ఆవరణంలో నిరసన తెలుపుతున్న మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్, నాయకులు

తితిదేలో బంగారం లెక్కలు తేల్చండి

రాజంపేట, న్యూస్‌టుడే: ఇప్పటి వరకు తితిదేలో స్వామివారికి ఎంత బంగారం ఎంత ఉందో లెక్కలు చూపాలని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. రాజంపేట ర.భ.శాఖ అతిథిగృహం ఆవరణంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేస్తూ విలేకరులతో మాట్లాడారు. భక్తులు ఇచ్చిన రూ.వేల కోట్ల విలువైన బంగారం ఎంత ఉందో ఇంతవరకు లెక్కలు చూపలేదని, ఇటీవల బంగారం మాయమైందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్న నేపథ్యంలో పారదర్శకంగా ఉండాల్సిన బాధ్యత తితిదే అధికారులపై ఉందన్నారు. వారంలోపు వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. తితిదేలో సీమ వాసులకు స్థానంలేదని, ఇతర రాష్ట్రాలకు చెందినవారికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. వీఐపీ దర్శనాల పేరుతో వేల టిక్కెట్లు కేవలం తెదేపా, భాజపా వారికే ఇస్తున్నారని ఆరోపించారు. విశాఖ, గుంటూరు వంటి ప్రాంతాల్లోనే పరిశ్రమలు తీసుకొస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పడం సరికాదని, అనాదిగా అన్యాయం జరుగుతూ వస్తున్న సీమ ప్రాంతంలో కూడా మైక్రోసాఫ్ట్ పరిశ్రమలు పెట్టాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్రే కీలకం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడం, వారి అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని వీడియం సంస్థ ఛైర్మన్ శ్రీఆచార్య అజిత్ కుమార్ తెలిపారు. మంగంపేట ఏపీఎండీసీ పాఠశాలలో శుక్రవారం వింటర్ కార్నివాల్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల నిర్వాహకులు లంకిపల్లె మహేష్‌బాబు, గాయత్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీఆచార్య అజిత్‌కుమార్ హాజరై మాట్లాడారు. బాల్యం నుంచి కౌమార దశ వరకు తల్లిదండ్రులు తమ పిల్లల భావోద్వేగ, సామాజిక ఎదుగుదలను ప్రభావితం చేయాలన్నారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, సమర్థులైన వ్యక్తులుగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. వారి ప్రవర్తన, ప్రతి చర్యలను గమనించడం ద్వారా వారి భావోద్వేగాలను ఎలా నిర్వహించాలో నేర్చుకుంటారని తెలిపారు. పిల్లలు తయారు చేసిన నమూనాలను పరిశీలించిన ప్రముఖులు సంతోషించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో లింగంనేని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ రాజశేఖర్, డైరెక్టర్ కాంచనదేవి, ప్రసాద్‌మూర్తి, ఇన్‌ఛార్జి సీపీవో సాయి, ప్రధానోపాధ్యాయులు రేవతి పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ప్రముఖులు

కార్యాలయాలు పరిశీలించిన కలెక్టర్

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: మదనపల్లె జిల్లాగా, పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిన నేపథ్యంలో అందుకు కావాల్సిన భవనాలను శుక్రవారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తదితరులు పరిశీలించారు. ముఖ్యంగా ఆర్డీవో, డీఎస్పీ, ఇతర డివిజన్ కార్యాలయాల ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందు కోసం తొలుత సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలోని మహిళ వసతి గృహం, పీఆర్ డీఈ కార్యాలయం వెనుక ఉన్న సచివాలయం, ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. కార్యాలయాల ఏర్పాటుకు కావాల్సిన భవనాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

నైతిక విలువలతోనే నిజమైన విద్య

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యార్థులు నైతిక విలువలు, దేశభక్తి కలిగి ఉండాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాసాపేట జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల్లో శుక్రవారం వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సిక్కు గురువైన గురు గోవింద్ సింగ్‌జీ చిన్న కుమారులు సాహిబ్ సాదా జోరావర్ సింగ్, సాహిబ్ జాదా బాబా ఫతేసింగ్‌లు పిన్న వయస్సులో చూపిన అసమాన ధైర్యం, త్యాగాన్ని స్మరించుకునే సందర్భమని ఆయన తెలియజేశారు. తమ మార్పిడిని అంగీకరించకుండా తమ విశ్వాసాన్ని కాపాడుకొంటూ చిన్న వయస్సులోనే అమరత్వం పొందిన వీర బాలల త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆయన తెలిపారు. నేటి తరం విద్యార్థులకు కూడా దేశభక్తి, ధైర్యం, నైతిక విలువలతో సత్యం, న్యాయం కోసం నిలబడే గొప్ప ప్రేరణగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు.

డిజిటల్ కీ.. వాడింది స్వలాభానికి

● సుండుపల్లిలో టైపిస్టు అరెస్టు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండల తహసీల్దారు కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తూ అర్హత లేని 27 మంది వ్యక్తుల పేరిట పొజిషన్ సర్టిఫికెట్లు జారీచేసిన కేసులో నిందితుడైన టైపిస్టు ప్రశాంత్ కుమార్ నాయక్‌ను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని రాయచోటి గ్రామీణ సీఐ రోషన్, ఎస్సై ఎస్.కె.ఎం.హుస్సేన్ తెలిపారు. మడితాడు గ్రామం కొలిమిమిట్ట బిడికికి చెందిన ప్రశాంత్‌కుమార్ నాయక్ సుండుపల్లి తహసీల్దారు కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తూ ఏపీ సేవా పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ రెవెన్యూ సేవల్లో భాగమైన పొజిషన్ సర్టిఫికెట్లను అర్హతలేని వ్యక్తుల నుంచి తన విలాసాలకు డబ్బులు తీసుకొని అక్రమాలకు పాల్పడ్డాడు. సుండుపల్లి తహసీల్దారు తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన డిజిటల్ కీతో. వీఆర్వో, ఆర్ఐ, తహసీల్దార్ల లాగిన్‌లలోకి వెళ్లి ఎలాంటి పరిశీలన చేయకుండానే అధికారుల ఆమోదం లేకుండా అనర్హులకు పొజిషన్ పత్రాలు జారీ చేశారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేశామని ఎస్సై ఎస్.కె.ఎం. హుస్సేన్ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

పోలీసుల ఎదుటే ఇరువర్గాల బాహాబాహీ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీనగర్‌లో ఉన్న పదవ వార్డులో శుక్రవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడ సర్వే సంఖ్యలు 5, 7, 13లో స్థలాలు వివాదాస్పదంగా మారిన విషయం విదితమే. అక్కడి స్థలాలు తమకే చెందుతాయని అరుంధతివాడ గ్రామస్థులు వాదిస్తున్నారు. ఆ జాగాలను వేరొకరి నుంచి కొనుగోలు చేశామని కొందరు చెబుతున్నారు. ఇరు వర్గాల మధ్య వాదోపవాదాలు నడుస్తున్నాయి. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు ఇటీవల సర్వేలు నిర్వహించి కొనుగోలుదారుల జాగాలను వారికి చూపెట్టారు. అయితే సర్వే నంబరు 5లో ఉన్న సుమారు ఎకరం స్థలంలో ఎవరూ పనులు చేపట్టవద్దని అధికారులు సూచించారు. స్థలాలు కొన్నవారు శుక్రవారం జేసీబీ వాహనాలతో ఆ స్థలాన్ని కూడా శుభ్రం చేసే ప్రయత్నం చేశారని అరుంధతివాడ ప్రజలు చెబుతున్నారు. తమ జాగాల్లో నీటి పైపు లైన్లు, రోడ్డు ఏర్పాటు చేసే పనులు చేపడుతుంటే పదేపదే అరుంధతివాడ వారు అడ్డుపడుతున్నారని కొనుగోలుదారులు అంటున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసుల ముందే వారు బాహాబాహీకి దిగారు. రాళ్లు, కర్రలతో కొట్టుకున్నారు. సీఐ చంద్రశేఖర్, ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి అక్కడికి చేరుకుని గొడవను సద్దుమణిగించారు. ఈ దాడుల్లో దేవ సుబ్బారెడ్డి, దేవరపల్లి నరసింహులు, భానుప్రసాద్, నాగరాజు, సురేంద్రరాజు, కోడూరు రామయ్య, కొమరాల రాజశేఖర్, ఉదయ్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, సుధమ్మ గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై ఇరు వర్గాలను విచారణ చేసి వారి ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేస్తామని పోలీస్ అధికారులు వివరించారు.

కర్రలు, రాళ్లతో పరస్పరం దాడులు చేసుకుంటున్న ఇరు వర్గాలు

నీటి సంపులో పడి బాలుడి మృతి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వలసపల్లెలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. చిత్తూరు జిల్లా సోమలకు చెందిన జ్యోతిప్రకాశ్ గత రెండేళ్లుగా మదనపల్లె మండలం కృష్ణాపురంలో నివాసముంటున్నారు. ఇతని కుమారుడు విక్రాంత్ (04) ఇంటి వద్ద ఆడుకుంటూ ఉండగా కొంత సేపు కనిపించకుండా పోయ్యాడు. దీంతో చుట్టూపక్కల గాలించారు. చివరికి ఇంటి ముందర ఉన్న నీటిసంపును పరిశీలించగా అందులో పడిపోయి ఉన్నాడు. దీంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లిపోయారు.

రుణం పేరుతో మోసం.. బాధితురాలి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: రాయితీ రుణం ఇప్పిస్తామని మోసం చేయడంతో బాధితురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మదనపల్లెలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితురాలి కథనం మేరకు... మదనపల్లె పట్టణం రామారావుకాలనీకి చెందిన రూపా(27)తో రెండేళ్ల కిందట రాయచోటికి చెందిన ఫరీదా అనే మహిళ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జిగా పరిచయమైంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన రాయితీ రుణాలు ఇప్పిస్తామని రూపాను నమ్మబలకింది. దీంతో స్థానికంగా ఉన్న 200 మంది మహిళల వద్ద రూ.3వేల వసూలు చేసి రూపా ఆమెకు ఇచ్చింది. రెండేళ్లు అయినా రుణాలు మంజూరు చేయించకపోవడంతో డబ్బులు చెల్లించిన వారు రూపాను నిలదీస్తున్నారు. దీనిపై కొన్ని రోజుల కిందట పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. న్యాయం జరగక పోవడంతో మనస్తాపం చెందిన ఆమె విష ద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

TO LET

కడప, చిన్నచౌకు, MS రోడ్డు, ఆంజనేయస్వామి గుడి వద్ద కమర్షియల్ భవనం బాడుగకు కలదు. హాస్పిటల్స్, ఏజెన్సీస్, స్కూల్స్‌కు. ✆ 9885357707.

JOBS

కడప శ్రీ సత్యాగ్రీన్ సిటీ రియల్ ఎస్టేట్ ఆఫీసులో వర్క్ చేయుటకు టెలీకాలర్స్, అకౌంటెంట్స్ యువతీ యువకులు కావలెను. Cont: 9688888179

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ:18-35. ✆ 77309 58410.

FACULTY/ TEACHERS

Wanted Teacher to Teach Biology VI-X. Interested Teachers to attend an Interview Tommorow at 10AM ✆ 9703543954.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాల్గొన్న పూర్వ విద్యార్థులు

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలం, కన్నెమడుగు ఉన్నత పాఠశాలలో 1979-80సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలలో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం వారు చదువుకున్న పాఠశాలకు రూ.22 వేలు విలువ చేసే ప్రింటర్‌ను పాఠశాలకు వితరణ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్లతో యజమానికి హక్కు

పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో గఫూర్

రామసముద్రం, న్యూస్‌టుడే: ఇంటి పన్ను వసూళ్లతో గ్రామపంచాయతీకి ఆదాయం యజమానికి హక్కు లభిస్తుందని డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ అన్నారు. మండలంలోని ఎలవానెల్లూరు, కురిజల గ్రామపంచాయతీల్లో జరుగుతున్న ఇంటి పన్ను వసూళ్ల కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. గ్రామంలో వందశాతం ఇంటి పన్నులను వసూళ్లు చేయాల్సిందేనని గ్రామకార్యదర్శులను ఆదేశించారు. పన్ను వసూళ్లు కూడా ఆన్‌లైన్ విధానంలోనే జరగాలని సూచించారు. మండలంలో ఇప్పటికి 50శాతం వసూళ్లు జరిగినట్లు తెలిపారు.

ప్రణాళికతో భవిష్యత్తుకు బాటలు

ప్రత్యేక వస్త్రధారణలో విద్యార్థిని

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుకునే దశ నుంచే ప్రణాళిక ప్రకారం చదివి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి వెంకటరత్నం అన్నారు. శుక్రవారం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి కెరీర్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వృత్తి, విద్య సంబంధించిన వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మునిలిఖిత వృత్తి (నర్సు) విభాగంలో, అలాగే ఇదే పాఠశాలకు చెందిన చరిత వృత్తి(ఐపీఎస్) విభాగంలో అలాగే వివిధ విభాగాల్లో సుదర్శన్, గౌతమిలు విశేష ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాశాలలో దస్త్రాల పరిశీలన

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆర్డీడీ కార్యాలయం నుంచి వచ్చిన సిబ్బంది దస్త్రాలను శుక్రవారం పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆర్డీడీ కార్యాలయం నుంచి సిబ్బంది కళాశాలకు వచ్చి ఇది వరకు ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. ఉద్యోగ విరమణ సమయంలో ఇలాంటి విచారణ సాధారణమేనని ప్రిన్సిపల్ తెలిపారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: చదువుతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుబ్బారెడ్డి తెలిపారు. గతేడాది తొమ్మిదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు స్థానిక నరేని మెమోరియల్ పురస్కారాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ఈ పురస్కారాలను ప్రతి ఏటా చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. గతేడాది మంచి మార్కులు సాధించిన విద్యార్థులు యశస్విని, ఐర్ఫాన్‌ఖాన్, గీతిక, షిఫా అంజుమ్‌కు ఒక్కొక్కరికి రూ.5వేలు నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందించారు.

సమస్యలు పరిష్కరిస్తాం

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే): గ్రామాల్లో విద్యుత్తుకు సంబంధించిన సమస్యలుంటే వెంటనే పరిష్కరిస్తామని ఏఈ వర ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని గ్యారంపల్లెలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయినా, నియంత్రికల దిమ్మెలు శిథిలావస్థకు చేరుకున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఎస్సైలుగా బాధ్యతల స్వీకరణ

గుర్రంకొండ, న్యూస్‌టుడే: గుర్రంకొండ ఎస్సైగా **డి.రవీంద్రబాబు** స్థానిక కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన లక్కిరెడ్డిపల్లె పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై గుర్రంకొండకు వచ్చారు. ఇది వరకు ఇక్కడ పని చేస్తున్న ఎస్సై బాలక్రిష్ణ జిల్లా కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

ములకలచెరువు : ములకలచెరువు ఎస్సైగా **ప్రతాప్** శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై నరసింహుడు బదిలీపై రాయచోటికి వెళ్లారు. ఆయన స్థానంలో బదిలీపై ఇక్కడికి వచ్చిన ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పుంగనూరు రహదారిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. వలసపల్లె పంచాయతీ కృష్ణాపురానికి చెందిన దేవేంద్ర ద్విచక్రవాహనంపై మదనపల్లె పట్టణానికి వస్తుండగా పుంగనూరు రోడ్డులో కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆయన గాయపడ్డారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ములకలచెరువు: రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ములకలచెరువు మండలం, బురకాయలకోటకు చెందిన వినోద్‌కుమార్ సొంత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై మదనపల్లెకు వెళ్తుండగా మార్గం మధ్యలో ఎదురుగా వస్తున్న కారు సైడ్ ఇవ్వకపోగా అదుపుతప్పి పడ్డారు. గాయపడిన అతన్ని స్థానికులు గుర్తించి ఆసుపత్రికి తరలించారు.

బ్యూటీ పార్లర్‌లో అగ్ని ప్రమాదం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని జెంట్స్ బ్యూటీపార్లర్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది దాదాపు రూ.లక్ష విలువచేసే సామాగ్రి దగ్ధమైంది. మార్వారి వీధిలో పట్టణానికి చెందిన రమణ కొన్నేళ్లుగా అఖిల్ జంట్స్ బ్యూటీ పార్లర్ నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి దుకాణం మూసేసి ఇంటికి వెళ్లారు. పార్లర్ నుంచి పొగలు వస్తుండటంతో స్థానికులు గుర్తించి యజమానికి సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటీన అక్కడికి చేరుకుని మంటలను ఆర్పారు. ఇన్వర్టర్ వద్ద షార్ట్ సర్క్యూట్ కావడంతో ఈ సంఘటన చోటుచేసుకుందని తెలుస్తోంది. సకాలంలో స్థానికులు చూడటంతో పెనుప్రమాదం తప్పింది. లేకపోతే సమీప దుకాణాలు, ఇళ్లకు అగ్ని ప్రమాదం సంభవించేది.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: అప్పుల బాధతో వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనలు శుక్రవారం మదనపల్లెలో చోటుచేసుకున్నాయి. పోలీసుల కథనం మేరకు... మదనపల్లె పట్టణం బుగ్గకాలువకు చెందిన యామిని స్థానికంగా కొందరి వద్ద అప్పులు చేసి మరికొందరికి అప్పులు ఇచ్చారు. అప్పులు తీసుకున్నవారు తిరిగి చెల్లించక, ఇచ్చినవారు ఒత్తిడి చేస్తుండటంతో మనస్తాపానికి గురైన ఆమె విషద్రావణం తాగారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ✶ నీరుగట్టువారిపల్లెకు చెందిన చేనేతక కార్మికుడు నాగార్జున రూ.2లక్షలు అప్పుతీసుకున్నాడు. ఆ అప్పుకు ప్రతివారం వడ్డీ చెల్లిస్తున్నా అప్పు తీర్చాలని అప్పు ఇచ్చిన వారు ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురై కత్తితో చేతిపై కోసుకున్నారు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామ్నఇ పోలీసులు వివరించారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

ములకలచెరువు, న్యూస్‌టుడే: మహిళ మెడలో నల్లపూసల గొలుసు చోరీ చేసిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని సోంపల్లెకు చెందిన నీలమ్మ(52) ఏడుమడకలపల్లికి వెళ్లే మార్గంలో నడుస్తూ వెళ్తున్నారు. అటుగా హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనంపై వచ్చిన ఓ వ్యక్తి లిఫ్ట్ ఇస్తానని చెప్పి వాహనంపై ఎక్కించుకుని కొద్దిదూరం వెళ్లాడు. అనంతరం మహిళను కిందకు దించేసి పెట్రోల్ పట్టుకుని వస్తానని చెప్పి వెళ్లాడు. కొంత సమయానికి వేగంగా తిరిగి వచ్చి మహిళ మెడలో ఉన్న 30 గ్రాములు నల్ల పూసల బంగారం గొలుసును లాక్కొని వెళ్లిపోయాడు. దీంతో బాధితురాలు ములకలచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నగర వనం.. ఆహ్లాదకరం

ఆరోగ్యవనంలో ఏర్పాటు చేసిన సెల్ఫీపాయింట్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పట్టణీకరణ వేగంగా పుంజుకుంటున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో గడపేందుకు ఆసక్తి చూపుతున్నారు. సెలవురోజుల్లో పిల్లలతో పాటు బయటకు వెళ్లి స్వచ్ఛమైన వాతావరణంలో సేద తీరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర అటవీశాఖ ప్రతి పట్టణం పరిసరప్రాంతంలో ఒక ఆరోగ్యవనం ఏర్పాటు చేయించింది. ఇందులో పిల్లలు, పెద్దలకు అవసరమైన ఏర్పాట్లు చేయించారు. ఇలాంటి అన్ని సౌకర్యాలు కలిగిన ఆరోగ్యవనాన్ని మదనపల్లె పట్టణం శివారుప్రాంతం పుంగనూరు రోడ్డు అటవీక్షేత్రంలో ఏర్పాటు చేయించారు.

రూ.1.70 కోట్లతో అభివృద్ధి

పుంగనూరు రోడ్డు మాదిరికొండ కింద మదనపల్లె అటవీశాఖ ఆధ్వర్యంలో రూ.1.70 కోట్లు వ్యయంతో ఆరోగ్యవనం ఏర్పాటు చేశారు. ఇందులో పిల్లలను, పెద్దలను ఆకట్టుకునేలా సౌకర్యాలు కల్పించారు. లోపల ఏర్పాటు చేయించిన బల్లలు, చెట్టుబుట్టలు వంటివి వెదురు, కొయ్యతో తయారు చేయించారు. సెల్ఫీ తీసుకోవడానికి సెల్ఫీపాయింట్, లోటస్ పాండ్, సేదతీరడానికి పగోడాలు, వ్యూపాయింట్, నడకదారిలో కొయ్యతో తయారు చేసిన వంతెన (ఫుట్‌వర్‌బ్రిడ్జి), పిల్లలు ఆడుకోవడానికి ఆటవస్తువులు, అలాగే వ్యాయామం చేయడానికి అవసరమైన వస్తువులు ఏర్పాటు చేయించారు. వనంలోపల ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను పడేయకుండా చెత్తబుట్టలోనే వేసేలా వెదురుతో అల్లిన బుట్టలను అక్కడక్కడ ఏర్పాటు చేయించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే వనం లోపల రకరకాల పూలచెట్లు, ఆరోగ్యాన్ని పంచే మొక్కలు నాటించారు. లోపలకు వెళ్లే ప్రత్యేకమైన ప్రదేశంలో ఉన్నట్లు అనుభూతి కలిగేటట్లు ఏర్పాట్లు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సెలవు రోజుల్లో ఇక్కడకు తీసుకొస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో కొంతసేపు హాయిగా గడిపే విధంగా ఏర్పాట్లు చేయించారు. పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆడుకునే విధంగా ఆటవస్తువులు, వ్యాయామ వస్తువులు ఏర్పాటు చేయించారు. రానున్న వేసవిలో ఇక్కడ సేదతీరేందుకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర (స్వ)కార్యక్రమాన్ని నిర్వహించి వనం లోపలున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, పేపర్లను సేకరించి కంపోస్టుయార్డుకు తరలిస్తున్నామని మదనపల్లె అటవీశాఖ రేంజర్ ప్రసాదరావు తెలిపారు. పట్టణ ప్రజలు కోసం నిర్మించిన ఆరోగ్యవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వెదురు, కొయ్యతో అందంగా తీర్చిదిద్దిన లోపలి భాగాలు

ప్రతిభకు పురస్కారం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని భాష్యం ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వై.వర్ష(8వ తరగతి), పి.హఫ్సా (9వ తరగతి), ఎం.హర్షవర్ధన్‌రెడ్డి(8వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు

లక్ష్మీజనార్దనస్వామికి ధనుర్మాస పూజలు

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రంలోని లక్ష్మీజనార్దనస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

పూజలు అందుకుంటున్న స్వామి

విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రారంభదశలోనే పరిశోధన, నైపుణ్యం, విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని తమిళనాడు పెరియార్ మణియమ్మై ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్, రీసెర్చి ట్రైనింగ్ అండ్ పబ్లికేషన్స్ ఆచార్యులు డాక్టర్ బాలాకుమారన్ పిచాయ్ అన్నారు. శుక్రవారం మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్శిటీలో ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఆర్టికల్ ప్రజంటేషన్, పేపర్ పబ్లికేషన్స్, మేథో సంపత్తి హక్కుల ప్రాముఖ్యత అన్న అంశంపై వర్క్‌షాపును ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.రామనాథన్, యూనివర్శిటీ సలహాదారు తులసీరామ్‌నాయుడు కె.నిర్మలదేవి తదితరులు పాల్గొన్నారు

సామాజిక సమస్యలపై ఐక్య పోరాటాలు

పీలేరులో సంబరాలు చేసుకుంటున్న సీపీఐ నాయకులు

బి.కొత్తకోటలో పాల్గొన్న సీపీఐ నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: సామాజిక సమస్యల సాధనకు ఐక్యంగా పోరాటాలు చేసేందుకు ముందుంటామని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి కృష్ణప్ప అన్నారు. సీపీఐ 101వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండంలోని చిన్నతిప్పసముద్రంలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఇటీవల మరణించిన సీపీఐ నాయకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, లౌకికవ్యవస్థను పరిరక్షించుకునే ఆశయంతో తమ పార్టీ పోరాటాలు సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మురళి, మండల,పట్టణ కార్యదర్శులు పాల్గొన్నారు.

పీలేరు గ్రామీణ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకు వెనకాడబోమని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీలేరు పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. భారత గడ్డపై వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ సీపీఐ అని ఆయన అన్నారు.

బి.కొత్తకోట: ప్రజాస్వామ్య, లౌకిక వాద పరిరక్షణే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు ముందుకు సాగాలని సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి మనోహర్ రెడ్డి కోరారు. పార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని శుక్రవారం బి.కొత్తకోట బస్టాండులో నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఎగురవేశారు.

రసాభాసగా మండల సమావేశం

పీలేరు, న్యూస్‌టుడే: స్థానిక కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పీలేరు మండల సమావేశం రసాభాసగా సాగింది. ఎంపీపీ సతీకుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అభివృద్ధి పనులపై శాఖల వారీగా చర్చించారు. ఏపీవో అశోక్‌కుమార్‌రెడ్డి ఉపాధి పథకంలో జరిగిన పనులను వివరించారు. అంతలో ఎంపీటీసీ సభ్యులు మదుసూధనరెడ్డి మాట్లాడుతూ వేపులబైలు పంచాయతీల్లో పనులు ఏకపక్షంగా జరిగాయని ఆరోపించారు. దానికి ఏపీవో అంగీకరించక పంచాయతీలో ప్రజాప్రతినిధులు సమావేశంలో సూచించిన వారికి మాత్రమే మంజూరు చేశామని అన్నారు. దాంతో ఎంపీపీ లేచి పంచాయతీల్లో ఒక వర్గం వారికే గడ్డిపెంపకానికి రాయితీ ఎలా మంజూరు చేస్తావని గదమాయించారు. ఏపీవో మాత్రం జాబితాలో అందరి పేర్లు ఉన్నాయని చెప్పినా ఎంపీటీసీ వినకుండా మళ్లీ ఆరోపణ చేయడంతో వారి మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీవో అశోక్‌కుమార్‌రెడ్డితో వాగ్వాదానికి దిగిన ఎంపీపీ సతీష్‌కుమార్‌రెడ్డి

ఉదమ్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉదమ్ సింగ్ త్యాగం చిరస్మరణీయం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు ఉదమ్ సింగ్ త్యాగం చిరస్మరణీయమని భారతీయ అంబేడ్కర్‌సేన (బాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు, విడుదలై చిరుత్తైగల్‌కట్చి (వీసీకే) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ కొనియాడారు. శుక్రవారం బాస్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉదమ్ సింగ్ చిన్నతనం నుంచే భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారన్నారు. కార్యక్రమంలో బాస్ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం రేపు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరుకు చెందిన మాధవి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం తలపుల పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆసుపత్రి నిర్వాహకురాలు మాధవి శుక్రవారం తెలిపారు. గ్రామీణులంతా ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాఠశాల ఆవరణం చెత్తమయం

పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆ ప్రాంతాలు మన పిల్లలు చదువుకునే పాఠశాలలు. బడి, గుడి సమానంగా చూడాలని అంటుంటారు. కానీ ఆ ప్రాంతాల్లోనే చెత్తను వేసి విద్యార్థులకు అవస్థలు పెంచుతున్నారు.

ఎక్కడెక్కడంటే...

పీలేరు పట్టణం అజంతా మిట్ట లక్ష్మీపురంలోని ఉర్దూ, తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఇక్కడ పాఠశాల ఎదురుగా చెత్తకుప్ప వేస్తున్నారు. ఇక్కడ పందులు, వీధి కుక్కలు సంచారంతో ఈ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారుతోంది. కోటపల్లె జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల 1000 మంది విద్యార్థులకు ఉమ్మడిగా ఉన్న క్రీడా మైదానం. వెంట ప్రహరీ ఆనుకుని పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఏపుగా పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. కావలిపల్లె ప్రాథమిక పాఠశాల ముందు ఇదే పరిస్థితి. కోటపల్లెలోని మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి ఇంటి వెనుక ఉన్న ప్రాథమిక పాఠశాల వెనుక భాగంలో కూడా పెద్దెత్తున చెత్తకుప్పలు వేస్తున్నారు. ఆర్టీసీ నల్లగుట్ట ప్రాంతంలో ఉన్న బైపాస్ ప్రాథమిక పాఠశాల, శ్రీనాథపురం ప్రాథమిక పాఠశాల, పాతబస్తీలోని ప్రధాన పాఠశాల ప్రహరీ ఆనుకుని దినసరి మార్కెట్ జరుగుతుంది. ఇక్కడ కుళ్లిన కూరగాయలు తెచ్చి పాఠశాల ముందరే పడేస్తున్నారు. ఇళ్లల్లో కుళ్లిన వ్యర్థాలు, తడిపొడి చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను మూటలు కట్టి తెచ్చి ఇక్కడ పడేస్తున్నారు. ఫలితంగా ఉదయాన్నే పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు గేటు వద్ద కుళ్లిన వ్యర్థాలు స్వాగతం పలుకుతున్నాయి. సంబంధిత ఉన్నత స్థాయి అధికారులైనా స్పందించి పేద పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలకు అవగాహన కల్పించి పాఠశాల పరిసరాల్లో చెత్తాచెదారం, వ్యర్థాలు పడేయకుండా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పీలేరు ఈవో బ్రహ్మారెడ్డి వివరణ ఇచ్చారు.

పాఠశాల ఎదురుగా చెత్తకుప్పలో పందుల సంచారం

తెదేపా బలోపేతానికి కృషి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్ అన్నారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ శుక్రవారం మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువ వేసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. పార్టీలోని నాయకులు, కార్యకర్తల సహకారం ఉండాలని ఖాదర్‌ఖాన్ కోరారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్‌ను సత్కరిస్తున్న తెదేపా నాయకులు

పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించండి

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ మహేంద్ర

ములకలచెరువు, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న కేసుల్లో పురోగతి సాధించాలని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సకాలంలో విచారించి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలపై ముందస్తు సమాచారం పొందాలన్నారు. రానున్న సంక్రాంతి పండగకు కోడి పందేలపై ముందస్తు నిఘా ఏర్పాటు చేయాలన్నారు.

మదనపల్లె పట్టణం: విద్యార్థులంతా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని డీఎస్పీ మహేంద్ర అన్నారు. శుక్రవారం పట్టణంలోని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ అధ్యక్షతన యూత్ ఎంపవర్‌మెంట్ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. విద్యార్థి దశనుంచే సైబర్ నేరాల పట్ల అప్రమతంగా ఉండాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు అందరూ సహకరించాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఐకమత్యంతో ఏమమైె సమస్యలు పరిష్కరించుకోవచ్చని కురబల సంఘం నాయకులు రామాంజులు, శివకుమార్ అన్నారు. శుక్రవారం పీలేరులో కురబల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ సామాజిక వర్గ ప్రజలు అభ్యున్నతికి కావాల్సిన అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలో మండలాల వారీగా కమిటీలు ఏర్పాటు చేస్తామని వారు చెప్పారు.

నేడు మాజీ సీఎం రాక

కలికిరి, న్యూస్‌టుడే: ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం కలికిరికి రానున్నారని మండల భాజపా అధ్యక్షుడు బాబురెడ్డి, వ్యక్తిగత కార్యదర్శి క్రిష్ణప్ప శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12:45 గంటలకు రేణిగుంట విమానశ్రయానికి చేరుకుంటారని చెప్పారు. అక్కడి నుంచి బయలుదేరి కలికిరి భాజపా కార్యాలయానికి చేరుకుంటారని వారు వివరించారు.

4న హిందూ సమ్మేళనం

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రంలో 4న నిర్వహించే 'హిందూ సమ్మేళనం' సభను విజయవంతం చేయాలని కార్యనిర్వహణ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు మండలంలోని తిరుమలరెడ్డిపల్లె, మట్లవారిపల్లె, రామసముద్రం, పెద్దకురప్పల్లె గ్రామాల్లో శుక్రవారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేధిస్తున్న భర్తపై చర్యలకు డిమాండ్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: భర్తతో ప్రాణహాని ఉందని, అతని వేధింపులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బాధితురాలు జోయాఖాన్, ఏఐటీయూసీ నాయకులు ముబారక్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం రెండోపట్టణ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా జోయాఖాన్ మాట్లాడుతూ తన భర్త మహబూబ్‌ఖాన్ కుటుంబాన్ని పోషించకుండా కొన్ని నెలలుగా వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. రాజకీయ అండదండలతో దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని, తనకు భర్తతో ప్రాణహాని ఉందని, దీనిపై విచారించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నిధుల స్వాహాపై గ్రామస్థుల ఫిర్యాదు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని రాపూరివాండ్లపల్లె పంచాయతీలో గుట్టుచప్పుడు కాకుండా సర్పంచి భర్త పంచాయతీ కార్యదర్శి వద్ద బిల్లులు చేసుకున్నారని ఆరోపిస్తూ గ్రామస్థులు శుక్రవారం ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో రెండేళ్లుగా ఎలాంటి పనులు చేయకపోయినా నిధులు డ్రా చేశారని ఆరోపించారు. చెరువుకు వేలం నిర్వహించి, పంచాయతీ నిధుల వివరాలు సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినా, ఇంత వరకు వివరాలు ఇవ్వలేదని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరామని గ్రామస్థులు తెలిపారు.

CHANGE OF NAME

I REDDEM SUDHAKAR REDDY (Old Name), S/o REDDIM SIVA REDDY, R/o Door No: 2-24, Kalavandlapalle H/o Devalacheruvu Village, Mulakalacheruvu Mandal Annamayya Dist, A.P. I have Changed my name REDDIM SUDHAKAR REDDY (New Name)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

రక్షణకు కదిలిన రక్షకభటులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: ఎన్‌హెచ్‌-716 జాతీయ రహదారిపై తరచుగా జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి బ్లాక్ స్పాట్లను గుర్తించామని సీఐ ఏపీ మస్తాన్, ఎస్సై చిన్నరెడ్డెప్ప అన్నారు. శుక్రవారం సాయంత్రం పుల్లంపేట మండలం ఆదర్శ పాఠశాల వద్ద రోడ్డు విద్యుత్ వెలుగులతో పాటు రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా ప్రయాణించాలన్నారు.

గొట్టాలిలా.. నీటిని తాగేదెలా!

రాయచోటి పట్టణంలోని కె.రామాపురం డైట్ వసతి గృహం ఎదురు వీధిలో తాగునీటి గొట్టాలు మురుగు కాలువలో ఉన్నాయి. పైపులు పగిలి లీకవుతుండగా అందులో మురుగు చేరి కలుషితం అవుతోంది. కలుషితమైన నీటిని తాగడంతో స్థానికులు అనారోగ్యం బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి కాలువల్లో పైపులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

కమిషనర్‌గా లక్ష్మీ నారాయణ

రాజంపేట: రాజంపేట పురపాలక కమిషనర్‌గా కడప మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ నారాయణను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన జి.శ్రీనివాసులును కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా ఒరిజినల్ పోస్టుకు బదిలీ చేశారు. కొత్త కమిషనర్ రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

4న హిందూ సమ్మేళనం

రాజంపేట, న్యూస్‌టుడే: హైందవ సమైక్యతే భారత సంక్షేమం.. భారత సంక్షేమమే మనందరి క్షేమం అన్న నినాదంతో జనవరి 4న రాజంపేటలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం హిందూ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు ఆవిష్కరించారు. ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో 4వ తేదీ సాయంత్రం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి అచలానందాశ్రమ స్వామి విరజానందస్వామి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత సహకార్య వాహన శ్రీనివాసుల రెడ్డి వంటి ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రతి హిందువు తరలి రావాలని సంప్రదాయాల సంరక్షణ వంటి ఎన్నో విషయాలపై చర్చ ఉంటుందని తెలిపారు.

ఆక్రమించు.. అనుభవించు

ప్రభుత్వ భూముల్లో పంటల సాగు
స్థానికుల ఆందోళనతో కదిలిన డొంక

గరుగుపల్లెలోని ప్రభుత్వ భూమిలో సాగు చేసిన పంటలో హద్దురాళ్లను నాటుతున్న రెవెన్యూ సిబ్బంది

ఆక్రమణను అడ్డుకుంటున్న గ్రామస్థులు

గాలివీడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములపై ఆక్రమణదారులు కన్ను వేశారు. వీడు భూములను కబ్జా చేశారు. వాటిని యంత్రాలతో చదును చేసి చెరబట్టారు. దర్జాగా పంటలు సాగు చేసి కంచెలు వేసుకున్నారు. సంబంధిత అధికారులకు తెలిసినా రెవెన్యూ రుచి మరిగిన వారు లోపాయికారి ఒప్పందాలతో మిన్నకుండి పోయారు. గాలివీడు మండలంలోని గరుగుపల్లెలో సహజ వనరులైన గుట్టలు కరిగిపోయాయి. మట్టి మాయమైంది. అటవీ ప్రాంతాల నుంచి వచ్చే వంకలను సైతం ఆక్రమించారు. కబ్జాదారుల ఉదంతంపై ఫిర్యాదు చేసినా యంత్రాంగం కదలకపోవడంతో తామే స్వయంగా రంగంలోకి అడ్డుకున్నారు.

కబ్జా వెలుగు చూసిందిలా..: రాజకీయ పలుకుబడి గల నాయకులు స్థిరాస్తి వ్యాపారం చేస్తూ ప్రభుత్వ పోరంబోకు భూములను కలుపుకొనేందుకు పోటీ పడ్డారు. వాగులు, గుట్టలు ప్రభుత్వ భూములను చదును చేసి ఏకంగా పంటలను సాగు చేయడమే కాకుండా వంక, డొంక దారులను మూసివేశారు. కబ్జా చేసిన ప్రాంతాల్లో ఏకంగా కంచెలు వేశారు. గరుగుపల్లెలో మేత కోసం అడవికి వెళ్లే పశువులు, జీవాలకు దారి సమస్య ఏర్పడింది. దీంతో గ్రామస్థులు చైతన్యంతో ఈ వ్యవహారాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫిర్యాదు చేసినా అధికారుల్లో కదలిక లేదు.

తిరగబడ్డ జనం.. అక్రమాలకు కళ్లెం

గరుగుపల్లె రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్లు 697, 712లోని ప్రభుత్వ భూములను తవ్వారు. పంటలను సాగు చేసి పశువుల దారిని ఆక్రమించారు. దీంతో గ్రామస్థులు మండలం, జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు సమర్పించారు. అప్పటికీ స్పందించిన అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ● అంతటితో ఆగని జనం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని నిరసనలు వ్యక్తం చేశారు. దారి సమస్యను పరిష్కరించాలని పట్టుబట్టారు. ఎట్టకేలకు క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించారు. హద్దులు గుర్తించి, దారి సమస్యను పరిష్కరించారు.

భూములు స్వాధీనం చేసుకుంటాం

ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని తహసీల్దారు భాగ్యలత తెలిపారు. హద్దులు గుర్తించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. గరుగుపల్లెలో ఆక్రమించిన ప్రభుత్వ భూమిని గుర్తించామని పశువుల దారి సమస్యను పరిష్కరించామన్నారు. సాగులో ఉన్న పంట కోతలయ్యాక ఇతరులు ప్రవేశించకుండా తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. అర్హులైన వారికి డీకేటీ పట్టా ఇచ్చే ముందు గ్రామ సమావేశంలో చర్చించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తహసీల్దారు వివరించారు.

ఎస్సైలపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

రాయచోటి, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా పత్తికొండ, చిప్పగిరి ఎస్సైలపై చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. [illegible] డానికి వచ్చిన శివయ్యను పత్తికొండ, చిప్పగిరి ఎస్సైలు విజయ్‌కుమార్, సతీష్‌కుమార్ అదుపులోకి తీసుకోవడం కోర్టు ధిక్కారం అవుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. న్యాయ వ్యవస్థపై ఏమాత్రం గౌరవం లేకుండా ప్రవర్తించడం నేరమన్నారు. విచారణ జరిపించి ఎస్సైలు ఇద్దరినీ సస్పెండ్ చేయాలని ఆయన డిమాండు చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రెడ్డిబాషా, ఐఏఎల్ ఉమ్మడి కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, ఉపాధ్యక్షుడు ఆర్.ఆనంద్‌కుమార్, న్యాయవాదులు పి.రెడ్డెయ్య, చిన్నయ్య, రమణ, నాగమణి, నాగేశ్వరరావు, వీరభద్ర, వలరెడ్డి, ఎం.రవిశంకర్, కిరణ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైలను విధుల నుంచి తొలగించాలని నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

మహారాజశ్రీ గౌరవనీయులైన లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

OS No. 97/2019

1. దిన్నెపాటి షేక్ మహమ్మద్ తాజ్, తండ్రి డి.ఎస్.జలీల్, డోర్ నెం : 3/282, రాయచోటి రోడ్డు, లక్కిరెడ్డిపల్లి టౌన్ మరియు మండలం, 2. దిన్నెపాటి షేక్ ఖలీలుల్లా, తండ్రి డి.ఎస్.అన్వర్‌బాష, డోర్ నెం : 1/291, నలంద స్కూల్ దగ్గర, లక్కిరెడ్డిపల్లి టౌన్ మరియు మండలం, అన్నమయ్య (జిల్లా). - వాదులు

Vs

1. షేక్ అజీజ్, తండ్రి మహమ్మద్ షరీఫ్, 45 సం॥, వ్యాపారం వలస జీవనం, 2. షేక్ రషీద్, తండ్రి మహమ్మద్ షరీఫ్, 36 సం॥, వ్యాపారం వలస జీవనం, సాకిన్ ఇద్దరిదీ జడ్పీ హైస్కూల్, దగ్గర, నీలకంఠ్రావుపేట కస్బా, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా. - ప్రతివాదులు 4, 6

దావా సమన్లు

పై నెంబర్ దావాలో వాదులు, దాఖలు చేసిన దావాలో మీ తల్లి అయిన షేక్ మగ్బూల్ జాన్ చనిపోయినందున ఆమె వారసులైన మీరు **30-12-2025వ** తేదీన ఖుద్దున గానీ, వకీలు ద్వారా అయినా పై కోర్టులో ఉ॥ 10.30 ని॥లకు హాజరై మీ యొక్క ఆక్షేపణములను తెలుపుకొనవలెను. లేనిఎడల మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order of the Court//

ఇట్లు : **S.Md.తహీర్**, B.A., B.L.,
వాదుల తరఫున న్యాయవాది, రాయచోటి.

హుండీ ఆదాయం లెక్కింపు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద నిర్మించిన శ్రీవారి ఆలయంలో స్వామి వారి హుండీ ఆదాయాన్ని శుక్రవారం తితిదే అధికారులు లెక్కించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో భక్తులు అందించిన కానుకల ఆదాయం రూ.60 వేలుగా లెక్కించారు. తాళ్లపాక చెన్నకేశవ స్వామి ఆలయంలో హుండీ లెక్కించగా ఆరు నెలలకు రూ.60 వేలు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు వెల్లడించారు.

నీటి సమస్యపై గ్రామస్థుల వినతి

సంబేపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని శెట్టిపల్లె గ్రామం చిన్నజంగంపల్లెలో నీటి సమస్యపై గ్రామస్థులు ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డికి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. కొన్ని రోజుల కిందట విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందన్నారు. దీంతో తాగునీటి బోర్లు పనిచేయడం లేదన్నారు. తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిన విషయం విద్యుత్తు శాఖ అధికారులకు తెలియజేసిన మరమ్మతులు చేయలేదన్నారు. సమస్యను పరిష్కరించి గ్రామంలో నీటి సరఫరాను పునరుద్ధరించాలని వినతిపత్రంలో వివరించినట్లు చిన్నజంగంపల్లె గ్రామస్థులు తెలిపారు.

28న రామాపురంలో మంత్రి సభ

రామాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రం రామాపురంలో ఆదివారం నిర్వహించనున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సభను తెదేపా శ్రేణులు విజయవంతం చేయాలని నియోజకవర్గ తెదేపా నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి శుక్రవారం కోరారు. సభ జరుగు ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని తెదేపా నాయకులకు సమావేశంలో దిశానిర్దేశం చేశారు. మంత్రి సభకు పెద్ద ఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. తెదేపా నాయకులు సురేంద్రరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, రామకృష్ణగౌడ్, చెన్నకృష్ణారెడ్డి, నాగబసిరెడ్డి, గంపాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మామిడి ఉత్పత్తిదారుల సదస్సు నేడు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో శనివారం మామిడి ఉత్పత్తిదారుల సంఘాల జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా ఉద్యానశాఖ అధికారిణి సుభాషిణి ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నారాయణ కల్యాణ మండపంలో నిర్వహించే ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు, మామిడి ఎగుమతిదారులు, వ్యాపారులు పాల్గొంటారన్నారు. రైతులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు. మామిడి ఉత్పత్తులు, గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ అనుసంధానం, ఎగుమతులపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఎస్టీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్టీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు డాక్టర్ నవీన్, వైద్య సిబ్బంది గ్రామస్థులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. అధిక రక్తపోటు, మధుమేహం, జ్వరాలు, ఇతర వ్యాధులకు సంబంధించి రోగులకు వైద్యసేవలు అందించారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రిన్సిపల్ ఎం.మునియా నాయక్ తెలిపారు. దత్తత తీసుకొన్న గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కె.గురప్ప, సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఏఎన్‌ఎం అనురాధ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అటవీ భూములు ఆక్రమిస్తే చర్యలు

రామాపురం, న్యూస్‌టుడే: అటవీ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాయచోటి రేంజర్ మదన్ మోహన్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. రెవెన్యూ భూములకు సమీపంలోని అటవీ భూములు సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం చెట్లను నరకకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. తమ సిబ్బంది నిత్యం అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహిస్తున్నారని, గుర్తు తెలియని వ్యక్తులు అడవిలోకి ప్రవేశిస్తే తమకు సమాచారం ఇవ్వాలని గ్రామస్థులను కోరారు. అడవిపై గట్టి నిఘా పెట్టామన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

సాంకేతిక విద్యతో విద్యార్థుల భవితకు భరోసా

రాజంపేట, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యను అభ్యసించిన వారికి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, ఉద్యోగ అవకాశాలకు భరోసా ఉంటుందని రాజంపేట ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ రామమూర్తి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐలో శుక్రవారం వీర బాల దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వస్తు తయారీ విధానమంతా సాంకేతికతపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. విద్యుత్తు బస్సులు, ఓడల తయారీ కేంద్రాల్లో ఐటీఐ చదివిన విద్యార్థులకు మంచి అవకాశాలుంటాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో విజేతలు టి.వెంకటేష్, శివ, మహేశ్వరికి ఆయన బహుమతులను అందజేశారు.

మాట్లాడుతున్న ఐటీఐ ప్రిన్సిపల్ రామమూర్తి

సంబేపల్లె: అమర వీరుల ఆత్మ త్యాగమే వీర బాల్ దివస్ అని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతి రాజు, మండల కన్వీనర్ రేపన శివప్రసాద్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో వీర బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొఘలుల మత మార్పిడి ఒత్తిడులకు తలవంచకుండా, అసమాన సాహసంతో ధర్మ పరిరక్షణకే జీవితం అర్పించిన గురుగోవింద్ సింగ్ మహారాజ్ పుత్రులు సాహిబ్జాదా అజిత్ సింగ్, జుజార సింగ్, జోరావర్ సింగ్, ఫతే సింగ్ చేసిన ఆత్మ త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ వీర బాల్ దివస్ నిర్వహించుకుంటామన్నారు. అమర వీరుల చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నివాళులర్పించారు. హనుమాన్ నాయక్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌తో సమస్యల పరిష్కారం

రాజంపేట, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడానికే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయనకు విన్నవించారు. ఆయా మండలాల అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కారం చూపాలని సూచించారు.

రైల్వేకోడూరు: ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాఘవరాజపురం వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. పింఛన్లు, భూముల ఆన్‌లైన్ సమస్యలు, రహదారుల నిర్మాణం, రేషన్ పత్రాల వంటి సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన వివరించారు.

అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, మోటకట్ల రెవెన్యూ గ్రామం, మెనిమిరెడ్డిగారిపల్లె గ్రామ పొలము మరియు ఇండ్ల స్థలాల విషయమై యావన్మంది ప్రజలందరికీ తెలియచేయు

బహిరంగ ప్రకటన

రాయచోటి గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సమక్షంలో

O.S. No.21/2025

వాది: గోపగాని రవిశంకర్ యాదవ్, తండ్రి: గోపగాని శ్రీనివాసులు. (నివాసం: మెనిమిరెడ్డిగారిపల్లె, మోటకట్ల రెవెన్యూ గ్రామం, సంబేపల్లి మండలం)

ప్రతివాదులు:

1. **దాసరి రెడ్డమ్మ,** భర్త: లేట్ దాసరి రంగప్ప, 2. **దాసరి రామలక్షుమ్మ @ ఉదయగిరి రామలక్షుమ్మ,** భర్త: ఉదయగిరి వెంకట రమణ, 3. **దాసరి రంగమ్మ @ ఉదయగిరి రంగమ్మ,** భర్త: ఉదయగిరి వెంకట రమణ, 4. **ఉదయగిరి కమల,** తండ్రి: ఉదయగిరి వెంకట రమణ, 5. **ఉదయగిరి కల్పన,** తండ్రి: ఉదయగిరి వెంకట రమణ, 6. **ఉదయగిరి కవిత,** తండ్రి: ఉదయగిరి వెంకట రమణ, 7. **ఉదయగిరి కళ్యాణి,** తండ్రి: ఉదయగిరి వెంకట రమణ, 8. **ఉదయగిరి మహేష్,** తండ్రి: ఉదయగిరి వెంకట రమణ, 9. **దాసరి రెడ్డమ్మ @ గోపగాని రెడ్డమ్మ,** భర్త: గోపగాని శ్రీనివాసులు, 10. **గోపగాని సుజన,** తండ్రి: గోపగాని శ్రీనివాసులు.

వాది గోపగాని రవిశంకర్ యాదవ్ గారి సూచనల మేరకు జారీ చేసిన బహిరంగ ప్రకటన

దిగువ షెడ్యూల్‌లో వివరించిన ఆస్తులు వాది మరియు ప్రతివాదుల ఉమ్మడి పూర్వీకుడైన స్వర్గీయ **దాసరి రంగప్ప** గారికి చెందినవి. ఆయన మరణానంతరం ఈ ఆస్తులు అవిభక్త హిందూ కుటుంబ ఆస్తులుగా కొనసాగుతున్నాయి. వాది (రవిశంకర్ యాదవ్) స్వర్గీయ దాసరి రంగప్ప గారి కుమార్తె అయిన 9వ ప్రతివాది (గోపగాని రెడ్డమ్మ) యొక్క కుమారుడు. హిందూ వారసత్వ చట్టం ప్రకారం, వాదికి ఈ ఉమ్మడి కుటుంబ ఆస్తులలో జన్మతః హక్కు కలదు. ఈ ఆస్తులలో వాదికి న్యాయబద్ధంగా రావలసిన **1/12వ వంతు** వాటాను నిరాకరిస్తూ, ప్రతివాదులు 1 నుండి 10 వరకు ఏకమై, వాదికి తెలియకుండా మరియు వాది అనుమతి లేకుండా ఈ ఆస్తులను ఇతరులకు అక్రమంగా విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారు. తన న్యాయమైన వాటాను కోరుతూ మరియు ప్రతివాదుల అక్రమ అమ్మకాలను అడ్డుకోవడానికి రాయచోటి గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు **PARTITION SUIT (భాగ పరిష్కార దావా)** మరియు **SEPARATE POSSESSION** నిమిత్తం O.S. దావా దాఖలు చేసియున్నారు. 22.12.2025 సోమవారం నాడు జిల్లా రిజిస్ట్రార్, జిల్లా కలెక్టర్, సంబేపల్లి తాహసిల్దార్ వారికి తన చట్ట పరమైన హక్కుల రక్షణ, అక్రమ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ మీద చర్యలకు ఫిర్యాదు చేయడమైనది.

దావా పరిష్కారం అయ్యే వరకు ప్రతివాదులు ఈ ఆస్తులను ఇతరులకు అమ్మకుండా నిరోధించడానికి గౌరవ కోర్టులో **Temporary Injunction Petition (I.A.)** పెండింగ్‌లో ఉంది. కావున, పైన తెలిపిన షెడ్యూల్ ఆస్తి విషయంలో ప్రతివాదులతో గాని, వారి ఏజెంట్లతో గాని ఎవరైనా కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడం, అడ్వాన్సులు ఇవ్వడం, రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం లేదా ఎలాంటి లావాదేవీలు జరిపినా అవి చెల్లవు. ముఖ్యముగా, ఈ ఆస్తిలోకి ఎవరైనా **అక్రమంగా ప్రవేశించినా,** లేదా ఈ ఆస్తిని **తాకట్టు** పెట్టుకున్నా, లీజుకు తీసుకున్నా, లేదా మరే విధమైన లావాదేవీలు జరిపినా, **అట్టి వారిపై మరియు ఈ నోటీసును ఉల్లంఘించిన వారిపై తీవ్రమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు** తీసుకొనబడును. ఈ ఆస్తికి సంబంధించిన ఎటువంటి లావాదేవీలు అయినా గౌరవ కోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటాయి.

షెడ్యూల్ ఆస్తి వివరాలు:

అన్నమయ్య జిల్లా, రాయచోటి రెవెన్యూ డివిజన్, సంబేపల్లి మండలం, మోటకట్ల రెవెన్యూ గ్రామం పరిధిలోని ఆస్తులు:

ITEM No. 1 (నివాస గృహం): మోటకట్ల గ్రామం, ఇంటి నెంబర్ 1/1, విస్తీర్ణం **97 చదరపు గజాలు (లేదా 2 సెంట్లు)** గల ఇల్లు మరియు స్థలం.

ITEM No. 2 (వ్యవసాయ భూములు): మోటకట్ల రెవెన్యూ గ్రామంలోని వ్యవసాయ భూములు: 1. సర్వే నెం.**776** - విస్తీర్ణం **ఎ.1.12 సెంట్లు,** 2. సర్వే నెం.**782** - విస్తీర్ణం **ఎ.2.20 సెంట్లు,** 3. సర్వే నెం.**791** - విస్తీర్ణం **ఎ.0.29 సెంట్లు,** 4. సర్వే నెం.**792** - విస్తీర్ణం **ఎ.1.07 సెంట్లు,** 5. సర్వే నెం.**793-1** - విస్తీర్ణం **ఎ.0.66 సెంట్లు,** 6. సర్వే నెం.**793-2** - విస్తీర్ణం **ఎ.0.02 సెంట్లు,** 7. సర్వే నెం.**781** - విస్తీర్ణం **ఎ.0.66 సెంట్లు.**

(మొత్తం విస్తీర్ణం: ఎ.6.02 సెంట్లు) గోపగాని సురేంద్ర, గోపగాని రంగయ్య, గోపగాని రవి జాయింట్ పట్టాదారులు

ఇట్లు: **Sri K.హేమచంద్రారెడ్డి,** M.A., LL.B.,
న్యాయవాది, కడప సిటీ, సెల్: **9391612595.**

ప్రమాణ స్వీకారానికి చురుగ్గా ఏర్పాట్లు

సంబేపల్లె, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీదేవర రాయి నల్ల గంగమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఈ నెల 28వ తేదీ జరగనున్న నేపథ్యంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరు కానున్నారు. దీంతో ఆయన సోదరుడు, తెదేపా నాయకుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వేదిక ప్రాంగణం ఏర్పాట్లను, భోజన ఏర్పాట్లను తదితర అంశాలపై ఆలయ కమిటీ ఛైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్‌తో చర్చించారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల శాఖ అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె తెదేపా మండల శాఖ అధ్యక్షుడు యనమల మదన మోహన్, కిషోర్ చౌదరి, మాధం బసిరెడ్డి, ఈశ్వరయ్య, హేమంత్, హరిప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెదేపా నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

హిందూ ధర్మం.. ప్రాణం కంటే విలువైంది

వీరబల్లి, న్యూస్‌టుడే: హిందూ ధర్మం.. ప్రాణం కంటే విలువైందని భాజపా మండల అధ్యక్షుడు అనంతరాజు అన్నారు. సానిపాయిలోని వైష్ణవి ఉన్నత పాఠశాలలో వీర్ బాల దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం మారేది లేదు, మరణానికైనా సిద్ధమేనని పసిప్రాయంలోనే మరణాన్ని చిరునవ్వుతో ఆహ్వానించిన బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేసింగ్ బలిదానం గురించి తెలిసిన వారు చాలా తక్కువన్నారు. వాళ్ల సమాధి స్థలం ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదన్నారు. గురుతేజ్‌బహదూర్ హిందూ ధర్మాన్ని రక్షించడానికి బలిదానం చేశాడని చెప్పారు. సిక్కుల పదవ గురువు గురుగోవింద్‌సింగ్ ఇద్దరు చిన్న కుమారులు చూపిన సాహసం మన గుండెల్లో స్ఫూర్తిని రగిలిస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్‌గా ప్రకటించారన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా అధ్యక్షుడు అనంతరాజు

రాజంపేట జిల్లా కేంద్రం కోసం నిరసన ర్యాలీ

రైల్వేకోడూరు, రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయాలంటూ శుక్రవారం రైల్వేకోడూరులో ఐకాస నాయకులు విద్యార్థులతో కలసి నిరసన ర్యాలీ చేపట్టారు. జేఏసీ అధ్యక్షుడు ముత్యాల పెంచలయ్య, హేమరాజ్, కిషోర్, సుబ్బారావు, రాము, అమరేంద్ర తదితరుల ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ఉన్నందున విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలందరికీ ఇబ్బందిగా ఉందని, ప్రభుత్వం పరిశీలించి రాజంపేటను జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు.

రైల్వేకోడూరులో ర్యాలీ చేస్తున్న ఐకాస నాయకులు, విద్యార్థులు

● రాజంపేట జిల్లా సాధన కోసం ఐకాస చేపడుతున్న ఉద్యమానికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. 17వ రోజుకు చేరుకున్న జిల్లా సాధన రిలే దీక్ష శిబిరాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన సందర్శించారు. త్వరలో ఐకాస నాయకులతో సీఎం చంద్రబాబును కలవనున్నట్లు తెలిపారు.

● తెదేపా పార్లమెంట్ పార్టీ పదవులను అందుకున్న వారు పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్ రాజు తెలిపారు. పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన దొంతం శివకుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శుక్రవారం కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. పార్టీకి అంకిత భావంతో పనిచేయాలని, పార్టీ కోసం పనిచేసే వారికి అన్ని విభాగాల్లో ప్రాధాన్యం ఉంటుందని ఆయన తెలిపారు.

శిబిరంలో మాట్లాడుతున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

ఘనంగా సీపీఐ వందేళ్ల సంబరాలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సీపీఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ కార్యాలయం, టోల్‌గేట్ వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పండుగోల మణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 1925 డిసెంబరు 26న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పార్టీ ఆవిర్భవించిందన్నారు. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం పిలుపునిచ్చిన పార్టీ సీపీఐ అని అన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, ప్రసాద్, రాజేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట: ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.మహేష్ తెలిపారు. స్థానిక పాత బస్టాండు బైపాస్ కూడలిలో శుక్రవారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ ఎర్రజెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత సమైక్యత కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం వందేళ్ల చరిత్రలో ఎన్నో పోరాటాలు చేసిన ఘనత సీపీఐకి ఉందన్నారు. బ్రిటీష్ పాలకుల గుండెల్లో భయపుట్టించిన ఘనమైన చరిత్ర ఉన్న సీపీఐ నేటికీ ప్రజ పక్షాన నిలిచి పోరాటం చేస్తోందని తెలిపారు. పార్టీ నాయకులు సికిందర్, సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, పెంచలయ్య, వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు గాలి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిలో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

రాయచోటి గ్రామీణ: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ ఎనలేని పోరాటాలు చేస్తోందని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. సీపీఐ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం సీపీఐ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుమిత్ర, కోటేశ్వర్‌రావు, వెంకటేష్, జగన్‌బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తృతీయ వర్ధంతి



మా ఉన్నతి కొరకు అహర్నిశలు శ్రమించి అందరికీ ఆదర్శంగా, మాకు మార్గదర్శకంగా నిలిచిన మీరు మా నుండి దూరమై 3 సం॥లు గడిచినను... మీ జ్ఞాపకాలను నేటికీ మరువలేకున్నాం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ...

కుమారులు : డా॥ కరణం భాస్కర్‌రావు BDS, కరణం పార్థసారధి
కోడళ్లు : శ్రీమతి నాగవేణి, శ్రీమతి మహేశ్వరి
కుమార్తె : శ్రీమతి భార్గవి
అల్లుడు : రావూరి తిరుపతి Software Engineer, USA
మనుమలు, మనుమరాండ్రు : సిద్ధార్థరామ్, యజ్ఞకార్తికేయ, ప్రణీత్ క్రిష్ణ, మనస్విని మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

కీ॥శే॥ శ్రీ కరణం కోదండ రామలింగయ్య గారు
DBN పల్లి, రాజంపేట.
మరణం : 27/12/2022

శ్రద్ధాంజలి

మంచికి మారుపేరుగా మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న శ్రీ అశ్వత్తయ్య నాయుడు గారి మరణం మాకు తీరని లోటు. దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో...

కీ॥శే॥ మాలేపాటి అశ్వత్తయ్య నాయుడు గారు
సాయన్నగారిపల్లె, టి.సుండుపల్లె (గ్రామం & మండలం)
మరణం : 26-12-2025

ఇట్లు : కుటుంబసభ్యులు
9866177174

ఆలోచనలకు రూపు.. సృజన రంగరింపు

పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లతో భావి శాస్త్రవేత్తలు

న్యూస్‌టుడే, ఆర్ట్స్, సైన్స్ కళాశాల (బాపట్ల)

ల్యాబ్‌లో ప్రాజెక్టుల రూపకల్పనపై విద్యార్థులకు సూచనలిస్తున్న ఉపాధ్యాయులు

పాఠశాలల స్థాయి నుంచి విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించి.. భావి శాస్త్రవేత్తలుగా ఎదగటానికి అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ద్వారా విద్యాశాఖ బలమైన పునాదులు వేస్తోంది. శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థుల్లో మక్కువ పెంచాలన్న ఉద్దేశంతో జిల్లాలో 11 పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు. వారి నుంచి కొత్త ఆలోచనలు ఆహ్వానించి నూతన ఆవిష్కరణలు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నారు. ల్యాబ్‌ల నిర్వహణపై ఉపాధ్యాయులకు ఇటీవలే ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

ఇవీ సౌకర్యాలు

ఎలక్ట్రానిక్స్, రోబోటిక్ పరికరాలు, సెన్సార్లు, త్రీడీ ప్రింటర్లు, ఓపెన్ స్పోర్ట్స్ మైక్రో కంట్రోలర్ బోర్డులు, అధునాతన కంప్యూటర్లు ల్యాబ్‌లలో ఏర్పాటు చేశారు. విజ్ఞాన ప్రదర్శనలు, జాతీయ, ప్రాంతీయ పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రయోగశాలల్లో ఆకృతుల తయారీ, కంప్యూటర్ యానిమేషన్, ఏఐ సాంకేతికత, ఉపగ్రహాలు, డ్రోన్లు, రాడార్ వ్యవస్థల పనితీరుపై అవగాహన కల్పిస్తున్నారు. వాటిపై విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తున్నారు.

నిధులు మంజూరు ఇలా..

అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు మంజూరు కావాలంటే ఆయా పాఠశాలల్లో కనీస సదుపాయాలు ఉండాలి. జిల్లాలో ప్రస్తుతం 9 ప్రభుత్వ, రెండు ప్రైవేటు పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు. తొలుత పరికరాల కొనుగోలుకు ఒక్కో పాఠశాలకు రూ.8 లక్షలు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.2 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. ల్యాబ్‌లు ఏడాది పాటి నిర్వహణకు మరో రూ.2 లక్షలు విడుదల చేస్తారు. ఇవి ఖర్చు చేసిన తర్వాత నాలుగేళ్లకు రూ.రెండు లక్షల చొప్పున రూ.ఎనిమిది లక్షలు ఇస్తారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం

జిల్లాలో మరిన్ని పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. నూతన ఆవిష్కరణలు సాధించేలా ప్రోత్సహిస్తున్నాం. ల్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని సరికొత్త ఆలోచనలతో ప్రయోగాలు చేయాలి. జిల్లా, రాష్ట్ర వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాఠశాలల విద్యార్థులు మంచి ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శిస్తున్నారు. - సాధిక్, జిల్లా సైన్స్ అధికారి

యోగా పోటీలకు సిద్ధం

జాతీయ యోగాసన పోటీలకు జిల్లెళ్లమూడి అమ్మ ఆలయ ప్రాంగణం సిద్ధమైంది. శనివారం ప్రారంభమయ్యే పోటీలు ఈ నెల 29న ముగుస్తాయి. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల నుంచి 650 మంది క్రీడాకారులు పాల్గొంటారని రాష్ట్ర యోగా అసోసియేషన్ అధ్యక్షుడు కళ్లం హరినాథరెడ్డి తెలిపారు. - న్యూస్‌టుడే, బాపట్ల

ఆదరణ కరవై... ముదిమి భారమై..

వృద్ధాప్యంలో పండుటాకుల అవస్థలు

న్యూస్‌టుడే, బాపట్ల, రేపల్లె, వేమూరు

నగరం మండలానికి చెందిన 62 ఏళ్ల వృద్ధుడికి ఇద్దరు కుమారులు. వారిద్దరికీ భూములు పంచి ఇచ్చాడు. ఆస్తులు తీసుకున్న తర్వాత తండ్రి సంరక్షణ బాధ్యతలు పిల్లలు పట్టించుకోవటం లేదు. కుమారులు ఆదరించకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వృద్ధుడు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశాడు.

కొల్లూరు మండలానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. ఇంటి స్థలం రాయించుకుని తనను పట్టించుకోవటం లేదని అధికారులకు మొరపెట్టుకుంది. అలాగే బాపట్లకు చెందిన ఓ వృద్ధ దంపతులకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. వారికి పెళ్లిళ్లు చేసి ఆస్తులు పంచారు. వృద్ధాప్యంలో తమ బాగోగులు చూడటం లేదని ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

వృద్ధులైన తల్లిదండ్రులను కొందరు పిల్లలు భారంగా భావిస్తున్నారు. ఆసరాగా ఉండాల్సిన వేళ ఆదరించడం లేదు. తల్లిదండ్రుల రెక్కల కష్టంతో ప్రయోజకులైనా ఆస్తులు రాయించుకుని వారిని అమానవీయంగా బయటకు గెంటేస్తున్నారు. నడివీధిలో నిలబెట్టి మనోవేదనకు గురి చేస్తున్నారు. అనారోగ్యానికి గురైతే చూసేవారు లేక, సమయానికి భోజనం పెట్టేవారు లేక లోలోన కుమిలిపోతున్నారు. ఈ క్రమంలోనే కొందరు న్యాయం చేయాలంటూ ఆర్డీవో కార్యాలయంలోని ట్రైబ్యునళ్లను ఆశ్రయిస్తున్నారు.

పిల్లలపై ఫిర్యాదు చేసిన వెంకటేశ్వర్లు దంపతులు

వృద్ధుల రక్షణకు.. నిర్లక్ష్యం, దౌర్జన్యం, దాడులకు పాల్పడటం, ఆర్థిక దోపిడీ తదితరాల నుంచి వృద్ధులను రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పిల్లలు పట్టించుకోకుంటే తల్లిదండ్రులు తమ ఆస్తిని తిరిగి పొందే అవకాశాన్ని సీనియర్ సిటిజన్ చట్టం కల్పిస్తోంది.

బాపట్ల, చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజన్ల పరిధిలో వచ్చిన ఫిర్యాదులు: 34

- ఇప్పటి వరకు పరిష్కరించినవి: 12
- పెండింగ్‌లో ఉన్నవి: 22
- బాధితులు సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబరు: 14567

ఫిర్యాదులకు స్పందన

వృద్ధుల హక్కులు, భద్రత, పోషణకు సంబంధించి సీనియర్ సిటిజన్ చట్టం-2007, నియమావళి 2011 అమలులో ఉంది. దీని ద్వారా పిల్లలు, వారసుల నుంచి పోషణ పొందే హక్కు ఉంది. 60 ఏళ్లు దాటిన తల్లిదండ్రులకు పిల్లల నుంచి ఇబ్బందులు ఎదురైతే సమస్య రాసి ఆర్డీవోకు అందజేయాలి. ఆర్డీవో ఛైర్మన్‌గా ట్రైబ్యునల్ విచారణ చేపడుతుంది. క్షేత్రస్థాయిలో విచారణ, కౌన్సెలింగ్ అనంతరం 90 రోజుల్లోపు సమస్య పరిష్కరిస్తారు. అవసరమైతే గిఫ్ట్‌డీడ్ రిజిస్ట్రేషను రద్దు చేస్తారు. జీవనభృతి అందేలా ఆదేశాలు జారీ చేసే అధికారం ఉంది. వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత గడువులోపు పరిష్కరిస్తామని బాపట్ల ఆర్డీవో గ్లోరియా తెలిపారు. ఆస్తిపాస్తులు రాయించుకున్న తర్వాత పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

అక్రమాల పుట్ట పగిలేనా..

మార్టూరు, న్యూస్‌టుడే

నకిలీ పత్రాల నిందితులకు శిక్ష పడేనా

రూ.కోట్ల విలువైన భూములు కనిపిస్తే చాలు నకిలీ పత్రాలతో అమ్మకాలు సాగిస్తున్న ముఠా వ్యవహార శైలి మార్టూరు ప్రాంతంలో భయాందోళనకు గురిచేస్తోంది. అక్రమార్కులకు రెవెన్యూ, రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగులు అండగా నిలుస్తున్నారు. రాష్ట్ర మంత్రికి అత్యంత సన్నిహితులైన వారికి చెందిన రూ.కోట్ల భూమినే అమ్మకానికి పెట్టారంటే మార్టూరు ప్రాంతంలో అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారం ఏస్థాయికి చేరిందో అవగతం అవుతోంది. ఈ ముఠాలో మార్టూరు, కోనంకి రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహించే వీఆర్వో సుబ్రహ్మణ్యం చేతివాటానికి, పక్క జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే సోదరుడిగా చెప్పుకొనే రిజిస్ట్రేషన్ కార్యాలయ ఉద్యోగి తోడవడంతో పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి.

చినగంజాంలో 2023 జూన్‌లో వీఆర్వోగా పనిచేసిన సుబ్రహ్మణ్యం తనను కొందరు కిడ్నాప్ చేశారని ఆడిన నాటకీయ పరిణామాలు కేసు నమోదుకు దారితీశాయి. అలాంటి ఉద్యోగికి మార్టూరు ప్రాంతంలో రెండు రెవెన్యూ సెక్టార్లు అప్పగించడంతో అవినీతికి అడ్డులేకుండా పోయింది. ఇటీవల మార్టూరులో రూ.1.20 కోట్ల విలువైన స్థల పత్రాలు మార్ఫిడి చేసిన వ్యవహారంలో ఆ ముఠాకు సుబ్రహ్మణ్యం హస్తం తోడైందని పోలీస్ విచారణలో తేలింది. మార్టూరులో పీఎస్ ఎదుట స్థలం, సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయ స్థలం, అక్కడే ఓ తెదేపా నేత అనుచరుడి భూమిని ఇప్పటికే అమ్మినట్లు ఈ విచారణలో తేలడంతో వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న చెరుకుపల్లి గ్రామానికి శ్రీనివాసరావు కుటుంబీకులు ఆ మూడు స్థలాలను వెనక్కి రిజిస్ట్రేషన్ చేశారు.

బోగస్ పత్రాల తయారీలో దిట్టలైన జేష్టాద్రి వెంకటరావు (రాజంపల్లి), పాదర్తి శివశంకర్ (ఒంగోలు), వీఆర్వో సుబ్రహ్మణ్యం, సందెపోగు రవీంద్ర(నార్నెవారిపాలెం), అట్లూరి జయపాల్ (మార్టూరు)పై కేసు నమోదు, 41 నోటీసులతో సరిపుచ్చారు. రెండేళ్ల క్రితం చిలకలూరిపేటకు చెందిన ఓ విశ్రాంత ఉద్యోగి కుటుంబం మార్టూరులో స్థలాన్ని కొందరు నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారు. అది గుర్తించిన ఆ కుటుంబీకులు పోలీస్ స్టేషన్ మెట్లెక్కి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పటి వైకాపా పాలనలోని ఎస్సై ప్రకాశం జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి అనుచరులకు చెందిన అంశమని, ఇచ్చినంత తీసుకుని వెళ్లమని ఆ కుటుంబాన్ని బుకాయించాడు. చివరికి రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి వద్దకు తీసుకెళ్లి తమ ఆస్తిని వారు తిరిగి దక్కించుకున్నారు. ఇందులోనూ ఈ ముఠాలోని కొందరి హస్తం ఉన్నట్లు తేలినా ఇప్పటికీ పట్టనట్లు వ్యవహారం నడుస్తోంది.

ఉన్నతాధికారులు స్పందిస్తేనే...

వీఆర్వో సుబ్రహ్మణ్యంపై అక్రమ పత్రాలు సృష్టించినట్లు కేసు నమోదైన ఇప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్వయానా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా ఇప్పటికే ఆయా శాఖల అధికారులకు చీమకుట్టినట్లు లేదు.

మిర్చియార్డు ఛైర్మన్‌గా అప్పారావు

విధేయతకు లభించిన గుర్తింపు

ఈనాడు, అమరావతి
న్యూస్‌టుడే, మిర్చియార్డు

గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్‌గా తెదేపా నేత కుర్రా అప్పారావు పేరు ఖరారైంది. త్వరలోనే పూర్తిస్థాయి పాలకవర్గం ఏర్పాటు కానుంది. కూటమి అధికారంలోకొచ్చి 18 నెలలు గడిచినా.. వివిధ కారణాలతో పాలకవర్గాన్ని నియమించలేదు. ఛైర్మన్ పదవికి పలువురు పోటీ పడడంతో తెదేపా అధిష్ఠానం అనేక సమీకరణాలను బేరీజు వేయాల్సి వచ్చింది. ఇప్పటికే మంగళగిరి, దుగ్గిరాల, ప్రత్తిపాడు, తాడికొండ, ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాలు కొలువుదీరాయి. తెనాలి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పేరును ప్రకటించినా.. పూర్తిస్థాయిలో పాలకవర్గాన్ని నియమించాల్సి ఉంది.

తొలి నుంచి పార్టీ వెన్నంటి ఉంటూ...

అప్పారావు కుటుంబం తెదేపా ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా ఉంటోంది. ఈయన స్వగ్రామం పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ. ఆయన తండ్రి రత్తయ్య ఉన్నవ గ్రామానికి మూడుసార్లు సర్పంచిగా, ఒకసారి మండల పరిషత్తు ఉపాధ్యక్షుడిగా, రెండు పర్యాయాలు మర్రిపాలెం సొసైటీ అధ్యక్షుడిగా, ఒకసారి జీడీసీసీ డైరెక్టర్‌గా సేవలందించారు. అప్పారావు సైతం పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించారు. తెలుగు యువత మండల అధ్యక్షుడిగా, తెలుగు యువత జిల్లా కార్యదర్శిగా, రెండు పర్యాయాలు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పదవులు చేపట్టారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేశారు.

సంక్రాంతిలోగా ...

మిర్చియార్డుకు వైస్‌ఛైర్మన్‌తోపాటు 15 మంది డైరెక్టర్లను నియమించాల్సి ఉంది. పాలకవర్గంలో ముగ్గురు వ్యాపారులుండాలి. మహిళలు, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్ పాటించాలి. ఈ కూర్పు కొలిక్కి వచ్చాక మార్కెటింగ్‌శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. అనంతరం పాలకవర్గం వెల్లడయ్యే అవకాశం ఉంది. మిర్చి సీజన్ సంక్రాంతి నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుంది. అప్పటికి పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. స్థానిక ఎమ్మెల్యే గౌరవ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా మార్కెటింగ్‌శాఖ ఏడీ, వ్యవసాయశాఖ ఏడీ, మేయర్ కూడా సభ్యులుగా ఉంటారు.

పైపుతో నీటి తరలింపు

మొక్కలు బతకాలంటే.. మోటారు ఆడాల్సిందే

అద్దంకి మండలం కొంగపాడు గ్రామానికి చెందిన ఓ రైతు నామ్ రహదారి సమీపంలో ఆరెకరాల్లో పొగ మొక్కలు నాటారు. వాటికి అందుబాటులో నీరు లేకపోవడంతో సుమారు 1.5 కిలోమీటర్లకు పైగా దూరం నుంచి నీటిని పైపుల ద్వారా తరలిస్తున్నారు. ఇందుకు రెండుచోట్ల మోటారు ఇంజిన్లు ఏర్పాటు చేశారు. ఎకరాకు రూ.11,500 ఖర్చు చేస్తున్నట్లు రైతు వెల్లడించారు.

- న్యూస్‌టుడే, మేదరమెట్ల, అద్దంకి

చిత్తశుద్ధితోనే మాదకద్రవ్యాల నియంత్రణ

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, చిత్రంలో ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సంయుక్తంగా చిత్తశుద్ధితో పని చేయాలని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి ఉత్పత్తులు, మహిళలపై నేరాల నియంత్రణలో రాష్ట్రంలో జిల్లా ఐదో స్థానంలో ఉందన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారినపడకుండా తప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయి వినియోగించే 71 ప్రాంతాలు గుర్తించి పోలీసు సిబ్బంది నిఘా పెట్టారన్నారు. రైళ్లు, వాహనాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీవోలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు పూర్తి స్థాయిలో అరికట్టాలి

బాపట్ల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలను అధికారులు పూర్తి స్థాయిలో అరికట్టాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. రహదారి భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలు తరుచుగా నమోదయ్యే ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు సంభవించిన 514 రోడ్డు ప్రమాదాల్లో 263 మంది మృతి చెందారన్నారు. గతేడాది కన్నా 11 శాతం ప్రమాదాలు పెరగటంపై ఆరాతీశారు. ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్‌లపై 15, ఇతర రహదారులపై 84 బ్లాక్‌స్పాట్లను గుర్తించామని తెలిపారు. ఈ ప్రాంతాల్లో హెచ్చరికబోర్డులు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారి నుంచి రూ.1.66 కోట్ల జరిమానాలు వసూలు చేసి కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, డీఈ అరుణ కుమారి, ఎన్‌హెచ్ అధికారి అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ ఇన్‌ఛార్జి పీడీగా సింగయ్య

బాపట్ల, అద్దంకి, న్యూస్‌టుడే: డీఆర్‌డీఏ ఇన్‌ఛార్జి పీడీగా బత్తుల సింగయ్య నియమితులయ్యారు. ఈ మేరకు సెర్ప్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన అద్దంకి క్లస్టర్ డ్వామా ఏపీడీగా పని చేస్తున్నారు. ఇప్పటి వరకు డీఆర్డీఏ ఇన్‌ఛార్జి పీడీగా వ్యవహరించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న రిలీవ్ అయ్యి తిరిగి మాతృశాఖ విధుల్లో చేరనున్నారు.

జిల్లా అభివృద్ధికి ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు చేస్తూ సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. కలెక్టరేట్లో కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్‌తో ఆయన శుక్రవారం సమావేశమై జిల్లాలో ప్రగతి ప్రాజెక్టులు, శాంతిభద్రతలపై సుదీర్ఘంగా సమీక్షించారు. గుంటూరు-నిజాంపట్నం గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరినట్లు పేర్కొన్నారు. రానున్న బడ్జెట్లో బాపట్ల- రేపల్లె రైల్వేలైన్ నిర్మాణానికి, బాపట్ల వయా పర్చూరు, అద్దంకి మీదుగా మార్కాపురానికి రైల్వేలైన్ కోసం సర్వే చేయటానికి నిధులు కేటాయించాలని కోరానని తెలిపారు. జవహర్ నవోదయ త్వరలో మంజూరవుతుందని చెప్పారు.

జిల్లా ఎక్సైజ్ అధికారిగా నరేష్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా సీహెచ్ నరేష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ ఏడాది మార్చిలో క్రమశిక్షణ చర్యల కింద ఈఎస్ దేవదత్తును అప్పటి కలెక్టర్ వెంకటమురళి విధుల నుంచి తప్పించారు. అప్పటి నుంచి ఏఈఎస్ వెంకటేశ్వర్లు ఇన్‌ఛార్జి ఈఎస్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం పూర్తిస్థాయి ఈఎస్‌గా నరేష్‌కుమార్‌ను ఉన్నతాధికారులు నియమించారు. ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

ఆక్వా పార్కు.. ఆకృతిలో మార్పు

తుది అనుమతులు వచ్చాక పనులు

న్యూస్‌టుడే, బాపట్ల, నిజాంపట్నం

నిజాంపట్నం మండలం దిండి వద్ద సమీకృత ఆక్వా పార్కు నిర్మాణ పనులకు ఆదిలోనే అవాంతరాలు ఎదురవుతున్నాయి. నేల పరీక్షల అనంతరం ప్రస్తుత నిర్మాణాల ఆకృతుల్లో మార్పులు చేయాలని నిపుణులు సూచించారు. కొత్త ఆకృతులు వేగంగా సిద్ధం చేసి రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ నుంచి అనుమతులు తీసుకున్న తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి.

★ దిండి వద్ద కేటాయించిన 192 ఎకరాల్లో రూ.88.08 కోట్ల వ్యయంతో ఆక్వా పార్కు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. ప్రాజెక్టు వ్యయంలో కేంద్రం రూ.52.85 కోట్లు, రాష్ట్రం రూ.35.23 కోట్ల నిధులు మంజూరు చేశాయి. వీటితో పండుగప్ప, పీతలు, రొయ్య పిల్లల హేచరీలు, సముద్రపు నాచు, సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్, అలంకరణ చేపల ఉత్పత్తి పార్కులు, నీటి శుద్ధి ప్లాంటు నిర్మించాలని నిర్ణయించారు. జిల్లాలో ఆక్వా ప్రధాన రంగం. ఏటా రూ.వెయ్యి కోట్లకు పైగా విలువైన రొయ్యలు, చేపల ఉత్పత్తులు విదేశాలు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ రంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మంది పైగా ఆధారపడి జీవిస్తున్నారు. ఉపాధి నిమిత్తం ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులు వస్తున్నారు.

దిండి సమీపంలో సమీకృత ఆక్వా పార్కుకు కేటాయించిన భూమి

నిర్మాణం పూర్తయితే ఉత్పత్తిలో వృద్ధి.. ఆక్వా పార్కు నిర్మాణం పూర్తయితే పండు చేపలు, పీతలు, రొయ్యల ఉత్పత్తి మరింత పెరిగి ఆదాయం వృద్ధి చెందుతుంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో దీని నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించినా కార్యరూపం దాల్చలేదు. డీపీఆర్, భవనాల ఆకృతి ఖరారు చేసే సమయంలో ప్రాజెక్టుకు కేటాయించిన భూముల్లో నేల పరిస్థితులను సరిగా అధ్యయనం చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత టెండర్ పిలిచి పనులు గుత్తేదారు సంస్థకు అప్పగించింది. నిర్మాణ పనులు ప్రారంభించటానికి సంస్థ భూమిని చదును చేసింది.

ఇసుక నేలలు అనుగుణంగా లేక..

తొలుత ఖరారు చేసిన నిర్మాణాల ఆకృతులు తీర ప్రాంతంలో ఇసుక నేలలకు అనుగుణంగా లేవు. తీరంలో పీహెచ్, సల్ఫేట్లు, క్లోరైడ్లు పదార్థాలను త్వరగా తుప్పుపట్టేలా చేస్తాయి. సముద్ర పోటుపాటులు, తుపానులు, వాయుగుండాల సమయంలో నీటి ప్రవాహ ఉద్ధృతి, భూభౌతిక అంశాలు పరిగణనలోకి తీసుకుని భవనాలు పటిష్ఠంగా నిర్మించేలా కొత్త ఆకృతులను ఖరారు చేయాల్సి ఉందని నేల పరీక్షల అనంతరం అధికారులు గుర్తించారు. మార్చిన ఆకృతులకు కొత్తగా అనుమతులు తీసుకోవాల్సి ఉంది. దీనికి నెల నుంచి రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అధికార వర్గాలు అంటున్నాయి. మత్స్యశాఖ డీడీ గాలిదేవుడు మాట్లాడుతూ నేల పరీక్షల తర్వాత సమీకృత ఆక్వా పార్కు కట్టడాల ఆకృతులు మార్చాల్సి ఉందని నిపుణులు నిర్ధారించారు. దీనివల్ల నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉందన్నారు. అయితే ప్రాజెక్టుకు కేటాయించిన నిధులతోనే నిర్మాణ పనులు చేపడతారని తెలిపారు.

ప్రభువు నందు మృతి నొందు మృతులు ధన్యులు

ద్వితీయ వర్ధంతి

జననం : 15-08-1947
మరణం : 27-12-2023

కీ॥శే॥ కంచర్ల దేవమణి గారు

మంచికి మారుపేరుగా నిలిచి, చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ...
కుటుంబ అభివృద్ధికై అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి దూరమవడం మాకు తీరని లోటు...
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.... శోకతప్త హృదయాలతో...

కుమార్తె - అల్లుడు
కె.సుజాత - దగ్గుమళ్ళ ప్రసాదరావు
రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్, డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్
I.R.S. (Rtd.) పార్లమెంటు సభ్యులు, చిత్తూరు, ఛైర్మన్ : రాధేయ్ గ్రూప్

మనుమలు - మనుమరాండ్రు
దగ్గుమళ్ళ రాధేయ్ - డా॥పి.ఏస్తేర్ ప్రియాంక
B.Tech, MBA, మేనేజింగ్ డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్ — M.B.B.S, MBA (HHSM)
దగ్గుమళ్ళ రాజీవి - బల్ల రాజేష్
డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్ — S.P., తెలంగాణ పోలీస్

కుమార్తె - అల్లుడు
కె.వసుంధర - టి. భాస్కరరావు
రిటైర్డ్ చీఫ్ మేనేజర్ : ఇండియన్ బ్యాంక్
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్

మనుమలు - మనుమరాండ్రు
భార్గవ్ శ్రీహర్ష S.W.E., - మాధురి S.W.E.,
చైతన్య శ్రీహర్ష S.W.E., - సరళ S.W.E.,
బిందు శ్రీహర్ష S.W.E., - సునీల్ S.W.E.,

కుమార్తె - అల్లుడు
కె.మంజువాణి - టి.రవీంద్ర
డిప్యూటీ రిజిస్ట్రార్, కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ — డిప్యూటీ డైరెక్టర్, వికలాంగుల సంక్షేమశాఖ

మనుమలు - మనుమరాండ్రు
రోణిత్ S.W.E., - శ్రీతేజ S.W.E.,

చెల్లెళ్ళు : కనపర్తి నిర్మలాదేవి స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ, మార్కెట్ యార్డ్
దగ్గుమళ్ళ శాంతలక్ష్మి, జిల్లా ఆఫీసర్, గ్రామ వార్డు సచివాలయము
మరియు మేనల్లుళ్ళు మేనకోడళ్ళు
ముని మనుమళ్ళు : ఇవాన్, రిహాన్, జేకబ్ ముని మనుమరాండ్రు : మిషిక మైరా, జెస్సిక అన్న కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

(c) eenadu

అదరగొడుతున్న ఆల్‌రౌండర్లు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.net
TV Partner: ETV
Organised by ఈనాడు

EENADU SPORTS LEAGUE 2025

హోరాహోరీగా ఈనాడు క్రికెట్ టోర్నీ పోటీలు

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడుతున్నారు. ఒఆల్‌రౌండర్లు అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లోనూ అదరగొడుతున్నారు. బౌండరీలు, సిక్సర్ల మోత మోగిస్తున్నారు. వివిధ కళాశాలలకు చెందిన క్రికెట్ జట్ల మధ్య శుక్రవారం జరిగిన పోటీల వివరాలు ఇలా...

గ్రౌండ్-1 ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల జయకేతనం

మొదటి మ్యాచ్ ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)-హిందూ డిగ్రీ కళాశాల (గుంటూరు) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హిందూ కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బాటింగ్ చేసిన ఈశ్వర్ కళాశాల 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 118 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హిందూ కళాశాల జట్టు 6 వికెట్లు కోల్పోయి 78 పరుగులకే పరిమితమైంది. ప్రసన్న ఒక ఫోర్, రెండు సిక్స్‌లతో 19 పరుగులు చేయడంతో పాటు 2 వికెట్లు పడగొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు.

సత్తా చాటిన సెయింట్ ఆన్స్

రెండో మ్యాచ్ సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)-యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల (మోతడక) జట్ల మధ్య జరిగింది. సెయింట్ ఆన్స్ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 117 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన యూనివర్సల్ జట్టు 9 వికెట్లు కోల్పోయి 68 పరుగులకే పరిమితమైంది. వెంకటేష్ 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 33 పరుగులు చేయడంతో పాటు 4 వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రతిభ కనబర్చి సెయింట్ ఆన్స్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

గెలుపొందిన కేహెచ్ఐటీ జట్టు

మూడో మ్యాచ్ ఎస్ఈసీ కళాశాల(నరసరావుపేట)-కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(దాసరిపాలెం) జట్ల మధ్య జరిగింది. కేహెచ్ఐటీ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 88 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన ఎస్ఈసీ జట్టు 4 వికెట్లు కోల్పోయి 82 పరుగులే చేసింది. సాయిరామ్ 13 పరుగులు చేసి ఓ వికెట్ తీసి జట్టుకు విజయం చేకూర్చాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

ప్రసన్న, వెంకటేష్, సాయిరామ్, బాలాజీ, పృథ్వి, మోసిన్

గ్రౌండ్-2 ఎన్నారైటీ విజయబావుటా

నాలుగో మ్యాచ్ చిప్స్ కళాశాల (చౌడవరం)-ఎన్నారైటీ ఇంజినీరింగ్ కళాశాల(విశదల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన ఎన్నారైటీ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో చిప్స్ కళాశాల జట్టు 4 వికెట్లు కోల్పోయి 68 పరుగులకే పరిమితమైంది. బాలాజీ రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లు కొట్టి 23 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

ఉత్కంఠ పోరులో ఆర్వీఆర్‌జేసీదే పైచేయి

అయిదో మ్యాచ్ ఆర్వీఆర్అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల(చౌడవరం)-జేకేసీ డిగ్రీ కళాశాల(గుంటూరు) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన జేకేసీ కళాశాల జట్టు మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 61 పరుగులు తీసింది. అనంతరం బరిలోకి దిగిన ఆర్వీఆర్అండ్‌జేసీ కళాశాల జట్టు పోరాడాల్సి వచ్చింది. ఇరు జట్ల మధ్య పోటీ నువ్వా.. నేనా అన్న రీతిలో సాగడంతో ప్రేక్షకులు ఉత్కంఠగా వీక్షించారు. చివరికి 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పృథ్వి 17 పరుగులు, ఒక వికెట్ తీసి జట్టును గెలిపించాడు.

చివరి బంతికి కేబీఆర్ విజయం

ఆరో మ్యాచ్ చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక)-కేబీఆర్ డిగ్రీ కళాశాల(నరసరావుపేట) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన కేబీఆర్ కళాశాల బౌలింగ్‌ను ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చలపతి కళాశాల జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 76 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన కేబీఆర్ జట్టు చివరి ఓవర్లో 6 బంతుల్లో 6 పరుగులు చేయాల్సి ఉండగా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆట రసవత్తరంగా మారింది. చివరి రెండు బంతుల్లో ధర్మ నాయక్ ఫోర్, సింగిల్ తీసి జట్టును గెలిపించాడు. మోసిన్ 3 కీలకమైన వికెట్లు తీసి జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు.

నేడు జరిగే మ్యాచ్‌లు.. వేదిక: చలపతి హిల్‌వ్యూ స్టేడియం

గ్రౌండ్-1: ★ ఉదయం 8 గంటలకు జేసీ లా కళాశాల(గుంటూరు)-ఏఎం రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట) ★ ఉదయం 11 గంటలకు ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)- కాసు బ్రహ్మానందరెడ్డి డిగ్రీ కళాశాల (నరసరావుపేట) ★ మధ్యాహ్నం 2 గంటలకు మొదటి మ్యాచ్ విన్నర్ - సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)

గ్రౌండ్-2: ★ ఉదయం 8 ఎన్నారైటీ ఇంజినీరింగ్ కళాశాల (విశదల)- ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల (గుంటూరు) ★ ఉదయం 11 గంటలకు ఏఎం రెడ్డి జూనియర్ కళాశాల (నరసరావుపేట)- వాగ్దేవి జూనియర్ కళాశాల (నరసరావుపేట)

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
రజక కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు రజక కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రజక కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (27 & 28 డిసెంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

నారాయణ హాస్పిటల్ | శ్రీకాంత్ స్పైన్ సెంటర్ Bringing Expertise To spinal Solutions
ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ !
ఇప్పుడు మన గుంటూరులో!
నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 83, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001
డా॥ శ్రీకాంత్ రెడ్డి దుంపా
M.S (Ortho), DNB (Ortho), FNB (Spine Surgery), FISS (USA)
వెన్నుముక శస్త్ర చికిత్స నిపుణులు
మరిన్ని వివరాలకు సంప్రదించండి : +91 95974 00472

దంతాలు లేవా?
అన్ని రకాల ఆహార పదార్థాలు తినలేకపోతున్నారా?
ఇంప్లాంట్స్‌తో దృఢమైన పళ్ళు మీ సొంతం చేసుకోండి
డా. మానసారెడ్డి గారు
ఉచిత దంత చికిత్సలు
EHS (ఎంప్లాయిస్ హెల్త్ కార్డు), CGHS & ఆరోగ్య భద్రత ద్వారా
EMI సౌకర్యం కలదు
Dr. Kiran's SMILE GROUP of Dental Hospitals Pvt. Ltd.
Andhra Pradesh | Telangana | Karnataka | Kuwait
అయ్యప్పస్వామి గుడి ఎదురుగా, బృందావన్ గార్డెన్స్, గుంటూరు
కాల్: 95502 31862
KALYANI ADS

సంక్రాంతి బరికి సన్నాహాలు

కోడి పందేలకు నిర్వాహకుల ఏర్పాట్లు

బరి ఏర్పాటు పనులు

న్యూస్‌టుడే, చెరుకుపల్లి గ్రామీణ

కొత్త ఏడాది వస్తుందంటే పందెం రాయుళ్లదే హడావిడి. సంక్రాంతి అంటే కోడి పందేలే అన్నట్లు తీరంలో బరులకు సన్నాహాలు చేస్తున్నారు. గత జనవరిలో చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం వద్ద బరిని నేతలు ఏర్పాటు చేశారు. జిల్లాలో ఈ బరే అత్యంత ఆదరణ పొందింది. ఈ ఏడాది కూడా ఇక్కడే బరిని ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. నూతన సంవత్సరం, జనవరి 10న మంత్రి అనగాని పుట్టిన రోజు, సంక్రాంతి వేడుకలకు ఆహ్వానం అంటూ శుక్రవారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. చెరుకుపల్లి నుంచి గుళ్లపల్లి 2 కి.మీల మేరకు జాతీయ రహదారి మధ్యలో డివైడర్‌పై ఫ్లెక్సీలు వెలిశాయి. తూర్పుపాలెం వెళ్లే మార్గంలో గుళ్లపల్లి తూర్పు ఎస్సీకాలనీ వద్ద ఆరేపల్లి అడ్డరోడ్డులో భారీ ఫ్లెక్సీల ఏర్పాటు చేయడం గమనార్హం.

ప్రేక్షక పాత్రేనా..? ఎప్పుడు జూదంపై ఉక్కుపాదం మోపే పోలీసులు సంక్రాంతి మూడు రోజులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం పరిపాటిగా మారుతోందని ప్రజలు అంటున్నారు. డ్రోన్లు వచ్చాక ఎక్కడెక్కడో జరిగే కోడి పందేలు, పేకాట, కోతముక్క శిబిరాలను గుర్తించి దాడులు చేస్తున్నారు. పండగ మూడురోజులు సాగే ఈ జూదంలో ఎందరో తమ జేబులను గుల్ల చేసుకుని ఏడాది పాటు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ సారైనా పోలీసులు తగిన చర్యలు తీసుకుని బరులను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ।కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బదిలీ

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సరళ బదిలీ అయ్యారు. ఇటీవల కాలంలో ఇంటర్ విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేశారంటూ వచ్చిన ఫిర్యాదులు, విచారణ నేపథ్యంలో ఈ బదిలీ వేటు పడినట్లు చెబుతున్నారు. ఈమెను ప్రకాశం జిల్లా దోర్నాల ఆదర్శ పాఠశాలకు బదిలీ చేస్తూ ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. దోర్నాలలో ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న నరసరావుపేటకు చెందిన ఆంజనేయులను చీరాలకు నియమించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

పర్యాటకాభివృద్ధికి రహదారుల అనుసంధానం

కరారిపాలెం తీరంలో మ్యాప్ పరిశీలిస్తున్న వినోద్ కుమార్

వేటపాలెం: పర్యాటక రంగ అభివృద్ధికి తీర ప్రాంతాల్లోని రహదారులను జాతీయ రోడ్లకు అనుసంధానించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. శుక్రవారం చీరాల, వేటపాలెం మండలాల్లోని పొట్టిసుబ్బయ్యపాలెం, వాడరేవు, పాండురంగాపురం ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. తీరంలో కిలోమీటరు వరకు ప్రభుత్వ, ప్రైవేట్ భూములకు సంబంధించిన వివరాలతో పాటు ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లు, ప్రభుత్వ అతిథి గృహాలతో వివరాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు చంద్రశేఖర్‌నాయుడు, గ్లోరియా, ఇంజినీర్లు, సర్వేయర్లు ఉన్నారు.

బాపట్ల: దివ్యాంగులు, ఎస్టీల సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన దివ్యాంగులు, ఎస్టీల ప్రత్యేక పీజీఆర్ఎస్‌లో అర్జీదారుల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించండి

అధికారులతో మాట్లాడుతున్న జేసీ భావన, చిత్రంలో ఆర్డీవో రామలక్ష్మి తదితరులు

నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ): లాభసాటి సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జేసీ భావన ఆదర్శ రైతు గోగినేని వెంకట సుబ్బారావుకు సూచించారు. ఆయిల్‌పామ్ సాగు పెంపు కార్యక్రమంలో భాగంగా ఆగస్టులో రైతు పది ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు మొక్కలు నాటారు. ప్రభుత్వం నుంచి రాయితీలకు అనుమతి రావాల్సి ఉండగా క్షేత్ర పరిశీలనకు వచ్చిన ఆమె సాగును పరిశీలించి రైతు, అధికారులతో మాట్లాడారు. వరి, ఆయిల్‌పామ్‌లో ఏది లాభసాటని రైతును అడగ్గా ఆయిల్‌పామ్ సాగులో తొలి మూడేళ్లు అంతర పంటగా అపరాలు, వరి సాగు చేస్తామని, ఆ తర్వాతి రెండేళ్లు ఈ అంతర సాగును పూర్తిగా ఆపేస్తామన్నారు. తద్వారా చెట్లు వేర్లు బలంగా పాతుకుపోతాయన్నారు. నాటిన ఐదేళ్ల తర్వాత దిగుబడి వస్తుందని ఎకరాకు ఏడాదికి రూ.లక్ష వరకు ఆదాయం ఉంటుందన్నారు. ఆమె వెంట రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దార్ పద్మావతి, ఉద్యానశాఖ బాపట్ల ఏడీఏ ఖలీద్, ఏవో కల్యాణ్ చక్రవర్తి, వీఆర్వో రమేష్, సిబ్బంది ఉన్నారు.

జాతీయస్థాయి బాక్స్ లంగడి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఎండీ సాయి మహేంద్ర బాబు

కర్లపాలెం, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా కావలిలో ఇటీవల నిర్వహించిన బాక్స్ లంగడి రాష్ట్ర స్థాయి పోటీల్లో హైవెండ్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సాయి మహేంద్ర బాబు తెలిపారు. పాఠశాలలో శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. సాయి హర్షవర్ధన్, చరణ్‌కుమార్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి, శర్వాణి, మంజూర్ ఖాన్, వెంకట సాయి, అఫ్రిదీ, చంద్రశేఖర్‌రెడ్డి, నితీష్ ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. వీరు జనవరి 16 నుంచి 18 వరకు మహారాష్ట్రలోని షిర్డీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

పోలీసు జాగిలం 'టైగర్' మృతి

బాపట్ల: పోలీసు భద్రతా విభాగంలో 2017 నుంచి సేవలందిస్తున్న పోలీసు స్నిఫర్ జాగిలం టైగర్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. వెదుళ్లపల్లిలోని డాగ్ కెన్నెల్ భవనం వద్ద జాగిలం మృతదేహానికి ఎస్పీ ఉమామహేశ్వర్, పోలీసు అధికారులు నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ పోలీసు జాగిలం టైగర్ ఎనలేని సేవలు అందించిందన్నారు. వీవీఐపీలు, వీఐపీల బందోబస్తు సమయంలో పేలుడు పదార్థాలు, పరికరాలు గుర్తించటంలో, స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సమయంలో గౌరవ వందనం సమర్పించడం, బొకేలు అందించటంలో విశేష గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఐదేళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో, 2022 ఏప్రిల్ నుంచి జిల్లాలో సేవలు అందిస్తోందని తెలిపారు. ఏఆర్ డీఎస్పీ విజయసారథి, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

GENERAL

ఇల్లు ఇళ్ళ స్థలాలు, రాజధానిలో ప్లాట్స్, జనచైతన్య ప్లాట్స్ కొనాలన్నా, అమ్మాలన్నా సంప్రదించగలరు. పవన్‌చంద్ కన్సల్‌టెన్సీ. గుంటూరు. 89780 56257.

FLAT FOR SALE

GENERAL

970sft Sri Raja Rajeswari Towers Flat No 106 Undivided Share 39.77 Sqyards SVN College Extension 4th Line Vaishnavi Nagar Guntur. Contact : 8008156709.

HOUSE FOR SALE

GENERAL

ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం, గుంటూరు, మల్లిఖార్జునపేట, 1వ లైన్, D.No: 32-18-1586, G+2, 62 చ॥గ॥. మంచి అద్దె వస్తుంది. సెల్: 80749 30831. 10.30 AM - 5.30 PM.

PLOT FOR SALE

VINUKONDA

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

GENERAL

గుంటూరు సిటీ యశస్వి/ ఆర్కా హాస్పిటల్ వెనుక 331 చ॥గ॥, 48X62 కొ॥, దక్షిణం ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. 94414 10716.

ఒంగోలు నుండి పొదిలి వెళ్లే కర్నూల్ హైవేకి ఆనుకొని మరిచెట్లపాలెం ఆంజనేయస్వామి బొమ్మకి ఎదురుగా పెట్రోల్ పంపు/హోటల్ ఉపయోగపడే 40 సెంట్లు స్థలం. సెంటు. 300000. Ph:9989445732.

గుంటూరు నుండి 6KM. బుడంపాడు మెయిన్‌రోడ్ దగ్గర్లో వెంచర్స్ 40అ॥, 30అ॥ రోడ్లు, కరెంట్, స్వా॥రి॥ గ॥ 9వేలు, 15వేలు. 83175 28192.

LEASE/ RENT

GENERAL

హోటల్ లీజుకు
గుంటూరు అరండల్‌పేటలో హోటల్ (లాడ్జ్, రెస్టారెంట్, కేఫ్) లీజుకి ఇవ్వబడును (నోట్: కేవలం లాడ్జి లేదా రెస్టారెంట్ అయినా ఇవ్వబడును, రెస్టారెంట్ అమ్మబడును).
Ph: 9900961963

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +9187909 45555, +9187123 45233.

JOBS

Wanted Civil Engineers & Supervisors, 3-5 yrs Exp in Buildings & CC Road Works. @ Gokavaram (A.P). Ph No:8888838677, 9422135347.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అః 10th, వ: 30-65 సం॥. 79892 46788.

గుంటూరు ప్రముఖ బ్యాంకు DSA లోన్స్ ఆఫీస్‌లో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. లోన్స్ వర్క్‌లో అనుభవం కలిగి ఉండవలెను. 94913 38504.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమునుబట్టి 16-35 వేల వరకు. 9394667788.

తెనాలి దగ్గర దుగ్గిరాలలోని ప్రముఖ కాఫీ పరిశ్రమలో పనిచేయుటకు సెక్యూరిటీగార్స్ మరియు ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్ మరియు క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 8096161777.

'మహానాడు మీడియా'లో వీడియో ఎడిటర్లుగా పనిచేయుటకు ఉత్సాహ వంతులైన యువతీ, యువకులు కావలెను. కాల్: 73372 22004.

హైదరాబాద్ మేడ్చల్‌లో ప్రముఖ అంతర్జాతీయ ఆన్‌లైన్ డెలివరీ కంపెనీ గోడౌన్‌లోకి 10th చదివిన యువతీ, యువకులు కావలెను కటింగ్ పోను 15,000 జీతం+ 2000 రూమ్ రెంట్. ✆ 9133822723/9989806121.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Acdemic In-charge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: డిగ్రీ నుండి పి.జి వరకు, వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్ర: ✆ 92487 22217.

గుంటూరు 2వీలర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ మేనేజర్ (Exp 3+), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (M/F 2+), అకౌంటెంట్ 3+ CA Inter ప్రాధాన్యత, మెకానిక్స్, సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. ✆ 83416 22655.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- | 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- | 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

ఎమ్మెల్యే వేగేశనకు సన్మానం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: బాపట్ల పట్టణానికి చెందిన అల్లం గోపాలకృష్ణ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితులయ్యారు. ఈనేపథ్యంలో పట్టణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మను తెదేపా నాయకులు సన్మానించారు. సన్మానించిన వారిలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, నాయకులు ఉన్నారు.

ముక్కోటి ఏకాదాశి ఏర్పాట్లు

అల్లూరు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: అల్లూరు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను చందోలు ఎస్సై శివకుమార్ శుక్రవారం పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈవో శ్రీనివాసవర్మ, ఆలయ కమిటీ ఛైర్మన్ రవివర్మకు సూచించారు.

మెగా ఉద్యోగ మేళాకు స్పందన

నగరం: వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళా కార్యక్రమానికి 200 మంది అభ్యర్థులు హాజరయ్యారని కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి, ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్స్, మాస్టర్ మైండ్స్, శ్రీరామ్ టెక్నాలజీస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఆల్‌సెట్ బిజినెస్ సొల్యూషన్ వంటి సంస్థలు నిర్వహించిన ఉద్యోగ మేళాలో రేపల్లె నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల నుంచి నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు. 67 మందిని ఆయా కంపెనీలు ఎంపిక చేసుకుని ఉద్యోగ నియామక పత్రాలను అందించాయని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? పెదగొల్లపాలెం పంచాయతీ గాంధీనగర్‌లో విద్యుత్తు స్తంభంతో పాటు తీగలకు పిచ్చి మొక్కలు అల్లుకున్నాయి. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. **- స్థానికులు** ✔ విద్యుత్తు స్తంభంతో పాటు తీగలకు అల్లుకున్న పిచ్చి మొక్కలు వెంటనే తొలగింపజేస్తాం. **- దుర్గా ప్రసాద్, ఇన్‌ఛార్జి ఏఈ** –న్యూస్‌టుడే, కర్లపాలెం

? రేపల్లె 7, 8 వార్డుల్లో నాలుగు చోట్ల వీధిదీపాలు వెలగడంలేదు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. **-రాఘవ, కోటేశ్వరరావు, స్థానికులు** ✔ వెంటనే వెలగని దీపాలను గుర్తించి ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం. **-శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె**

? రేపల్లె మండలం బేతపూడి పంచాయతీ తురకపాలెంలో నాలుగు స్తంభాలకు వీధిదీపాలు వెలగడం లేదు. **-కరిముల్లా స్థానికుడు** ✔ తక్షణం వెలగని వీధిదీపాలను ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తాం. **-నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బేతపూడి** –న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

? చందోలులోని మదీనా వీధిలో చెత్త ఎక్కడ పడితే అక్కడే వేస్తున్నారు. గాలికి రహదారిపైకి వస్తోంది. **- రహీంబేగ్** ✔ పరిశీలించి వెంటనే తొలగించి అక్కడ వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- సుజాత, పంచాయతీ కార్యదర్శి, చందోలు** –న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

రెండు చేతిపంపులకు మరమ్మతులు

స్పందనకు వందనం: రేపల్లె 2వ వార్డు గూనివారిపాలెం వెళ్లే రోడ్డు పక్కన రెండు చేతిపంపులు పనిచేయడంలేదు. సమస్యను మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన ఈనెల 25న ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ శుక్రవారం రెండు చేతి పంపులకు మరమ్మతులు చేయించారు. **-న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

శిక్షణ ఇచ్చారు.. కుట్టు మిషన్లు మరిచారు

ఆరునెలల నుంచి మహిళల ఎదురుచూపు

ఆర్ట్స్ కళాశాల, (బాపట్ల టౌన్), బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్ల పట్టణంలో ఆరు నెలల కిందట శృంగారపురం, రక్షణ సైన్యం పాఠశాలలో బీసీ వెల్‌ఫేర్ ఆధ్వర్యంలో 250 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చారు. నేటికీ వారికి కుట్టు మిషన్లు అందించలేదు. కుట్టు శిక్షణ ఇచ్చే సమయంలో మహిళలకు శిక్షణ కాలం పూర్తి అయిన వెంటనే ధ్రువపత్రంతో పాటు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని మహిళలు స్వయం శిక్షణతో జీవనోపాధి దొరుకుతుందని శిక్షణ తీసుకున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని 100 రోజులపాటు శిక్షణ తీసుకున్నారు. కుట్టు మిషన్లు అందజేయాలని ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినా వారి మొర ఆలకించే వారే లేరు.

శిక్షణ పొందుతున్న మహిళలు

దూర ప్రాంతం నుంచి నడుచుకుంటూ వెళ్లి..

పనులు మానుకుని దూర ప్రాంతం నుంచి నడుచుకుంటూ వచ్చి కుట్టు శిక్షణ తీసుకున్నాం. అన్న మాట ప్రకారం కుట్టు మిషన్లు ఇవ్వండి. ఎంతో మంది కష్టపడి చేర్చుకున్నారు. మిషన్ అందిస్తే చిన్నగా దుస్తులు కుట్టుకుంటూ ప్రాక్టీస్ ప్రారంభిస్తాం. ప్రస్తుతం నేర్చుకున్నది కూడా మర్చిపోతున్నాం. **- షేక్ ఆసిమూన్**

● ఈ విషయమై పురపాలక కమిషనర్ జి.రఘునాథరెడ్డి మాట్లాడుతూ 250 మంది మహిళలు శిక్షణ తీసుకున్నారు. వారికి ఉచిత మిషన్లు ఇవ్వాల్సి ఉంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెలిపి వారికి మిషన్లు ఇచ్చేలా చూస్తామని తెలిపారు.

పిల్లలు ఏడుస్తున్నా వదిలేసి వచ్చి నేర్చుకున్నాం : ఇ.నాగేంద్రం

చిన్న పిల్లలు ఏడుస్తున్నా వారిని వదిలేసి వచ్చి మిషన్ నేర్చుకున్నాం. స్వయం ఉపాధి దొరుకుతుందని వచ్చాం. ప్రభుత్వం వెంటనే స్పందించి మిషన్లు విడుదల చేయాలి. కుట్టు శిక్షణకు ముందు చాలా మాటలు చెప్పారు.

రేషన్ దుకాణాల్లో గోధుమ పిండి

జిల్లా కేంద్రంలో రాయితీ ధరలపై విక్రయం

- పట్టణంలో మొత్తం రేషన్ దుకాణాలు: 33
- తెల్లరేషన్‌కార్డుల సంఖ్య: 17,406
- కేటాయించిన గోధుమ పిండి: 17,406 కిలోలు

బాపట్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా జిల్లా కేంద్రం బాపట్ల పరిధిలోని రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు రాయితీపై గోధుమ పిండి విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెల్లరేషన్ కార్డుదారుడికి కిలో చొప్పున రూ.20కు గోధుమ పిండి ప్యాకెట్‌ను బియ్యం, పంచదారతో కలిపి అందజేయనున్నారు. పౌరసరఫరాల గోదాము నుంచి గోధుమ పిండిని రేషన్ దుకాణాలకు అధికారులు పంపిస్తున్నారు. డీలర్లు డీడీలు కట్టి సరకు తీసుకుంటున్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

బాపట్ల, న్యూస్‌టుడే: రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని విడనాడకుంటే వారిపై పీడీ చట్టాన్ని ప్రయోగించి జిల్లా బహిష్కరణ చేస్తామని ఎస్పీ ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బాపట్ల గ్రామీణ పోలీస్ స్టేషన్‌ను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. డీఎస్పీ రామాంజనేయులు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, గ్రామీణ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రేపల్లె అర్బన్: రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సమగ్రశిక్ష నిధులు రూ.29 లక్షలతో భవిత స్కూల్ భవనం, 13వ వార్డు ఏసీఎస్ హిల్స్‌లో సీసీఎస్ నిధులు రూ.25 లక్షలతో సిమెంటు నిర్మాణానికి శుక్రవారం తెదేపా నేత అనగాని సత్యప్రసాద్ శంకుస్థాపన చేశారు. నిర్దేశించిన సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధర రావు, తెదేపా నాయకులు మేకా రామకృష్ణ, గుర్రం మురహరిరావు, శ్రీధర్, కమిషనర్ కాకర్ల సాంబశివరావు, డీఈ మధుసూదనరావు, ఏఈ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

భవిత స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న అనగాని శివప్రసాద్

'రైతుకు వెన్నుదన్ను' పుస్తకావిష్కరణ

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి వలేటి గోపీచంద్ రచించిన రైతుకు వెన్నుదన్ను పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హైదరాబాద్‌లోని తన గృహంలో శుక్రవారం ఆవిష్కరించారు. వ్యవసాయ పాత్రికేయుల జీవన రేఖలతో గోపీచంద్ రచించిన పుస్తకాన్ని రైతునేస్తం, ఐబీ సుబ్బారావు స్మారక కమిటీ సంయుక్తంగా ప్రచురించాయి. తెలుగు అగ్రి జర్నలిజం మీద వచ్చిన తొలి సంకలనంగా ఇది గుర్తింపు పొందింది. పత్రికలు, దూరదర్శన్, ఆకాశవాణి ద్వారా వ్యవసాయ రంగానికి పాత్రికేయులు అందించిన సేవలు, పుస్తక ప్రత్యేకతలను వెంకయ్యనాయుడికి రైతు నేస్తం సంపాదకుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, పుస్తక రచయిత గోపీచంద్ వివరించారు. సేవలు అందించిన వారిలో 80 శాతం మంది వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అందులో సింహభాగం బాపట్ల ఏజీ కళాశాల పూర్వ విద్యార్థులు కావటం విశేషం.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సృజన కనబరిచారు.. బహుమతులు సాధించారు

బాపట్ల, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు సాయిరోహిత్ ప్రథమ, హర్ష ద్వితీయ, రియాజ్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ సెబాస్టియన్, ఉపాధ్యాయిని హేమ బహుమతులను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ సెబాస్టియన్

ధనుర్మాస పూజలు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: చెరుకుపల్లి శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ రుక్మిణీ సమేత వేణుగోపాల స్వామి, ప్రసన్నాంజనేయ స్వామి వార్ల ఆలయాల్లో నిర్వహిస్తున్న ధనుర్మాస పూజల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. ఆలయాల్లో స్వామివార్లకు చేస్తున్న అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ధనుర్మాసం ప్రారంభమై పదిరోజులు అయిన సందర్భంగా మహిళలు పదో పాశురాన్ని పారాయణం చేశారు.

అలంకరణలో చెన్నకేశవుడు

సీఐటీయూ జాతీయ మహాసభలపై ప్రచారం

కొల్లూరు, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం నాయకులు, కార్యకర్తలు మండలంలో ప్రచారం నిర్వహించారు. మహాసభల గోడ ప్రతిని సీఐటీయూ జిల్లా నాయకుడు చొప్పర శ్రీనివాసరావు ఆవిష్కరించారు. నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదం జరగముందే పట్టించుకోరూ

చదలవాడలో శ్మశాన వాటికకు వెళ్లేందుకు గుండేరు మురుగు కాలువ కట్టపై సిమెంటు రోడ్డు వేశారు. ప్రస్తుతం కట్ట కోతకు గురై కుంగిపోయింది. దీంతో ఆ రహదారిపై వాహనాలు వెళ్తే సిమెంటు రోడ్డు కుంగిపోయే ప్రమాదం ఉంది. అదే జరిగితే వాహనం కాలువలోకి బోల్తా పడుతుంది. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే కుంగినచోట మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ రాజ్ ఏఈ బదిరీనారాయణ మాట్లాడుతూ రహదారి పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, వేమూరు**

చెత్తకు నిప్పు.. పొగతో ముప్పు

భవనంవారిపాలెం నుంచి కోమలి వెళ్లే ప్రధాన రహదారి పక్కన చెత్త, వ్యర్థాలు వేసి వాటికి నిప్పు పెడుతున్నారు. చెత్తకు నిప్పు పెట్టడంతో భారీగా పొగ వ్యాపించి రహదారిపైకి అలుముకుంది. ఈ మార్గంతో రాకపోకలు చేసే వాహనదారులు ఎదురుగా వచ్చే వాహనం కనపడక ప్రమాద భరితంగా ప్రయాణిస్తున్నామని చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి వద్ద ప్రస్తావించగా సిబ్బందిని పంపి చెత్త వ్యర్థాలు తొలగించి మరల అక్కడ వేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, భవనంవారిపాలెం(పిట్టలవానిపాలెం)**

ఇలా ఉంటే రాకపోకలెలా?

రేపల్లె మండలం తురుపాలెం శివారు నుంచి వేజెళ్లవారిలంక వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. పలుచోట్ల రోడ్డు మధ్యలో గుంతలు ఏర్పడి రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ఈ మార్గంలో కారుమూరు, ఉయ్యూరువారిపాలెం, మోర్లవారిపాలెం గ్రామాలకు రాకపోకలు చేస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదానికి గురవుతామోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

వ్యర్థాలు తొలగించండి

పట్టణంలోని దేవుడిమాన్యం కాలనీలో రోడ్డు పక్కన వ్యర్థాలు పడేస్తున్నారు. అక్కడ కుక్కలు చేరి వాహనదారులకు ప్రమాదం కలిగిస్తున్నాయి. వ్యర్థాలు ఉన్న సమీపంలో దుర్వాసన వెదజల్లుతోంది. స్థానికులు, వాహనదారులు రోడ్డు పక్కనున్న చెత్తను తొలగించాలని మున్సిపాలిటీ సిబ్బందిని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ (బాపట్ల టౌన్)

గుంతల రోడ్లకు మహర్దశ

రూ.10.9 కోట్లు మంజూరు

వేమూరు, మోదుకూరు, న్యూస్‌టుడే: గుంతల రోడ్ల రూపురేఖలు మారనున్నాయి. ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిధులను మంజూరు చేసింది. నియోజకవర్గంలోని పలు అనుసంధాన రహదారులు బాగుపడనున్నాయి. గత ఐదేళ్ల వైకాపా పాలనలో అనుసంధాన రోడ్ల గురించి పట్టించుకున్న నాథులు లేరు. పల్లెల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత దశల వారీగా రహదారుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరం ఉన్న చోట్ల తారు రోడ్లు, సిమెంటు రోడ్లు వేయనున్నారు. త్వరలో పనులు ప్రారంభం కానున్నట్లు ఆ శాఖ అధికారులు వివరించారు. ఇటీవల ఎమ్మెల్యే ఆనందబాబు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలోని రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో 20 కిలోమీటర్ల మేర వివిధ రోడ్ల అభివృద్ధికి రూ.10.9 కోట్ల నిధులు మంజూరైనట్లు వివరించారు. చుండూరు మండలంలో పెదగాదెలవర్రు- మండూరు, వేమూరు మండలంలో చావలి- కనగాల, కొల్లూరు మండలంలో దోనేపూడి- పోతార్లంక, భట్టిప్రోలు మండలంలో గొరకపూడి- దాసరిపాలెం, పెదలంక-ఓలేరు తదితర రోడ్ల అభివృద్ధి పనుల ప్రారంభించడానికి పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

దోనేపూడి నుంచి పోతార్లంక వెళ్లే దారి ఇలా..

పల్లె ప్రగతికి నిధులు

పంచాయతీ కార్యాలయాలకు నూతన భవనాలు

న్యూస్‌టుడే, అప్పికట్ల(బాపట్ల) నిజాంపట్నం

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ (వీబీజీరామ్‌జీ) పథకం కింద నియోజకవర్గానికి రూ.12 కోట్ల నిధులు కేటాయించారు. వీటితో గ్రామాల్లో రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నారు. శిథిలావస్థకు చేరిన పంచాయతీ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నారు.

★ గతేడాది పథకం కింద రూ.18 కోట్లు మంజూరు చేశారు. నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలోని 59 గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించారు. సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు, ప్రహరీలు నిర్మించారు. అరవై ఐదు శాతం బిల్లులు వచ్చాయి. ఇంకా 35 శాతం రావాల్సి ఉంది. వైకాపా హయాంలో ఉపాధి నిధులను ఇతర పనులకు దారి మళ్లించారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. మురుగు, పారిశుద్ధ్య సమస్య తీవ్రమైంది. కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యతా క్రమంలో పంచాయతీల్లో సిమెంటు రోడ్లు నిర్మించి సమస్య పరిష్కరిస్తున్నారు.

శిథిలావస్థలో గోపాపురం పంచాయతీ కార్యాలయం

★ నియోజకవర్గంలో 59 పంచాయతీ కార్యాలయాల్లో సగానికి పైగా పాత భవనాల్లో కొనసాగుతున్నాయి. 30 శాతం భవనాలు శిథిలావస్థకు చేరాయి. నరసాయపాలెంలో పంచాయతీ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచింది. గోపాపురంలో పంచాయతీ కార్యాలయ భవనం కుప్పకూలేలా ప్రమాదకరంగా ఉంది. తూర్పు పిన్నిబోయినవారిపాలేనికి అసలు పంచాయతీ కార్యాలయమే లేదు. భర్తిపూడిలో కార్యాలయం పాత భవనంలో కొనసాగుతోంది. అప్పికట్లలో నూతన భవనాన్ని అందుబాటులోకి తెచ్చారు.

★ పంచాయతీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి వీబీజీరామ్‌జీ నుంచి రూ.32 లక్షలు కేటాయిస్తున్నారు. పిట్టలవానిపాలెం మండలం కోడూరు, సంగుపాలెం, కర్లపాలెం మండలం పేరలిపాడు, తూర్పుపిన్నిబోయినవారిపాలెంలో పంచాయతీ కొత్త భవనాలకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శనివారం శంకుస్థాపన చేయనున్నారు. నిజాంపట్నం మండలం లోని పలుగ్రామాలకు నిధులు కేటాయించారు. ఉగాదిలోగా నిర్మాణం పూర్తి చేసి కార్యాలయాల భవనాలు ప్రారంభించేలా ప్రణాళిక రూపొందించారు. డ్వామా పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలకు కేటాయించిన పనులను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు.

రంగా సేవలు చిరస్మరణీయం

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజా నాయకుడిగా, ఎమ్మెల్యేగా వంగవీటి మోహనరంగా అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మాజీ ఎమ్మెల్యే రంగా వర్ధంతి సందర్భంగా భీమావారిపాలెంలోని ఆయన విగ్రహానికి కూటమి నేతలతో కలిసి ఆయన శుక్రవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

రంగా విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, జనసేన నేత సురేష్

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: కాపు సమాజ ఉన్నతికి నిరంతరం శ్రమించిన వంగవీటి మోహనరంగాను కాపు సమాజం ఎన్నటికీ మరువదని కాపు యువజన సంఘ సభ్యుడు కొత్రా రమేష్ అన్నారు. రంగా వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నగరం: మండల కేంద్రం నగరంలో వంగవీటి మోహన్ రంగా వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అన్నదానం చేశారు. కార్యక్రమం నిర్వహించారు. నాయకులు చందు సాంబశివరావు, మోపిదేవి శ్రీనివాసరావు, నాగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహానటి సావిత్రికి నివాళి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం వడ్డివారిపాలెం సావిత్రి గణేష్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం సినీనటి సావిత్రి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాఠశాల స్థాపనకు సావిత్రి రూ.25 వేలు విరాళం ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు లీలాకృష్ణ కుమార్, ఉపాధ్యాయులు తేలప్రోలు శ్రీనివాసరావు, గోవిందరాజు, రామారావు, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

4న రౌండ్‌టేబుల్ సమావేశం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: చేనేతరంగ సమస్యలపై చర్చించి భవిష్య కార్యాచరణ రూపొందించేందుకు జనవరి 4న విజయవాడలో రాష్ట్రస్థాయి చేనేత నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ తెలిపారు. శుక్రవారం ఆయన చెరుకుపల్లిలో మాట్లాడుతూ సమావేశానికి చేనేత సంఘాల కమిటీ కన్వీనర్, న్యాయవాది వై. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో రాష్ట్రంలోని చేనేత సంఘాల ప్రతినిధులు, ఉద్యమకారులు సమావేశంలో పాల్గొని సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

ఒంగోలు జాతి ఎడ్ల పరిరక్షణ సమష్టి బాధ్యత



రెండు పళ్ల విభాగంలో విజేత యజమానికి బహుమతి, నగదు అందిస్తున్న ఎమ్మెల్యేలు పుల్లారావు, చదలవాడ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఒంగోలు జాతి ఎడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీల్లో రెండో రోజు ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు పందెపు ఎడ్లను పోషించే రైతులకు భరోసాగా, అన్నదాతల్లో ఉత్సాహం నింపేందుకు దోహదపడతాయన్నారు. తొలుత ఎద్దుల యజమానులకు జ్ఞాపిక, త్రికోటేశ్వరస్వామి ప్రసాదం అందజేశారు.

రెండు పళ్ల విభాగంలో..

బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీష చౌదరి, శివకృష్ణ చౌదరి ఎడ్లు 3,900 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానం, నరసరావుపేట మండలం దొండపాడు గ్రామానికి చెందిన యర్రం రాజశేఖర్, యశ్వంత్ ఎడ్లు 3,600 అడుగులు లాగి రెండో స్థానం, బెల్లంకొండ మండలం మాచయపాలెం, రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామాలకు చెందిన కామినేని విక్రమ్‌కు చెందిన ఎడ్లు 3383 అడుగులు లాగి 3వ స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, నిర్వాహకులు బహుమతులు, నగదు అందజేశారు.

నల్లూరుపాలెంలో నేత్రదానం



సుబ్బారావు

నల్లూరుపాలెం(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: రేపల్లె మండలం నల్లూరుపాలేనికి చెందిన సుఖవాసి సుబ్బారావు (87) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన నేత్రాలు మరొకరి జీవితానికి వెలుగు ఇస్తాయని ఆయన కుమార్తెలు సబ్బినేని ప్రమీలారాణి, వెంకటేశ్వరమ్మ, అల్లుడు సుబ్బారావు యోచించారు. వెంటనే కృష్ణా జిల్లా నాగాయలంక సుదర్శి మానవతా సేవా సంస్థకు సమాచారం అందించారు. సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది నల్లూరుపాలెం వచ్చి నేత్రాలు సేకరించారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

రేపల్లె అర్బన్, : ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయశాఖ రేపల్లె సహాయ సంచాలకురాలు అద్దేపల్లి లక్ష్మి హెచ్చరించారు. రేపల్లె మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో శుక్రవారం ఎరువులు, విత్తనాలు, పురుగుమందు డీలర్లతో సమావేశం నిర్వహించారు. దుకాణాల వద్ద స్టాక్ బోర్డు, టోల్ ఫ్రీ, కంట్రోల్ రూం నంబర్లు ఏర్పాటు చేయాలన్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు.

అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: బాపట్ల పట్టణం, గ్రామీణ ప్రాంతం, కర్లపాలెం మండల గృహ విద్యుత్తు వినియోగదారులు అదనపు లోడు క్రమబద్ధీకరించుకునేందుకు ఈ నెలాఖరు వరకు 50శాతం రాయితీతో అవకాశం ఉందని విద్యుత్తు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. అదనపు లోడు చెల్లించేవారు కిలో వాట్‌కు రూ.1200 చొప్పున చెల్లించి రశీదు పొందాలని ఆయన తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

మహనీయుల విగ్రహాలు ప్రతిష్ఠిస్తాం

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలో 216 జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన ఎన్టీఆర్, కోన ప్రభాకరరావు, గుర్రం జాషువా విగ్రహాలను తిరిగి డివైడర్‌పై పునఃప్రతిష్ఠిస్తామని ఎమ్మెల్యే వేగేశ నరేంద్రవర్మ తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విగ్రహాలు ఏర్పాటు చేయాల్సిన ఎన్‌హెచ్ 216ఏ డివైడర్‌ను కమిషనర్ రఘునాథరెడ్డి, డీఈ కృష్ణారెడ్డి పరిశీలించారు.

వేగంగా సమస్యలు పరిష్కారం.. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరబ కనబరచాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పీ4 కార్యాలయంలో ప్రజా దర్బార్ ఆయన శుక్రవారం నిర్వహించి సమస్యలపై అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. వేగేశన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు వస్తున్నట్లు తెలిపారు. వీటిని నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరించాలని తహసీల్దారు సలీమాను ఆదేశించారు.

ద్విచక్ర వాహనం ఢీకొని సైక్లిస్టుకు తీవ్ర గాయాలు

కొల్లూరు, న్యూస్‌టుడే: రహదారి పక్కన సైకిల్ పట్టుకుని నిలబడి ఉన్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో సైక్లిస్టు తీవ్రంగా గాయపడిన ఘటన శుక్రవారం కొల్లూరు శివారు కాళీకృష్ణ గుడి వద్ద చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. టైర్లకు పంక్చర్లు వేసుకుని జీవనం సాగించే సోమరౌతు వెంకట్రావు తన దుకాణం వద్ద నుంచి బయటకు వెళ్లే ప్రయత్నంలో సైకిల్ పట్టుకుని నిలబడ్డాడు. ఇదే సమయంలో ముగ్గురు యువకులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అతి వేగంగా వచ్చి వెంకట్రావును ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడిన సైక్లిస్టును స్థానిక ప్రైవేటు వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం 108 వాహనంలో పోలీసులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు అనంతరం కేసు నమోదు చేయనున్నట్లు ఏఎస్సై రామయ్య తెలిపారు.

BEFORE THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE & MACT AT: RAICHUR
MVC No.267/2025

Guruswamy Vs Maddineni Anilkumar & another

To: Respondent No.1

Maddineni Anilkumar S/o Ananth Subbarao Owner of Vehicle Regn No. AP-39/NQ-5946, R/o H.No. 2-46, Main Road, Nuzellapally, J.Punguluru, Bapatla District

Whereas, the above shown claimant has instituted above mentioned his claim petition against you & the Respondent No.2 for claiming compensation in respect of death of Smt. Lakshmamma W/o Nagendrappa caused in the accident occurred on 23-3-2024, wherein your above vehicle is involved.

You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to above case or who shall be accompanied by some person able to answer all such questions the day of 17/01/2026 at 11.00 AM

Take Notice that in default of your appearance on the day and time mentioned above petition of the petitioner will be heard and determined in your absence.

Given under my hand and the seal of the Court, this 24th day of December, 2025

By the Order of the Court

Sd/- Chief Ministerial Officer
Prl. Senior Civil Judge &
CJM Court, Raichur.

Through (Shantan Gowda)
Advocate for the Claimants

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

ఆరు నెలలుగా అందని వేతనాలు

ఇబ్బందుల్లో పారిశుద్ధ్య కార్మికులు

పందిళ్లపల్లి (వేటపాలెం), న్యూస్‌టుడే: వేటపాలెం మండలంలో తొమ్మిది పంచాయతీలుండగా వీటిల్లో పందిళ్లపల్లి ఒక్కటి. దాదాపు ఏడువేల పైచిలుకు జనాభా నివసిస్తున్నారు. వీధులను శుభ్రం చేయడానికి 12 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు గడిచిన ఆరునెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కుటుంబాలను అప్పులు చేసి మరీ నెట్టుకొస్తున్నామని వారు వాపోతున్నారు. వీరిలో కొందరైతే చేసేది లేక ఇతరత్రా పనులకు వెళుతూ జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల పారిశుద్ధ్య పనులకు కొంతమేరకు ఆటంకం ఏర్పడుతోంది. ప్రధాన వీధుల్లో నిత్యం చెత్త సేకరిస్తున్నా అంతర్గత రహదారుల్లో మాత్రం నాలుగు రోజులకొకసారి చేస్తున్నారు. దీనివల్ల అక్కడ చెత్త పేరుకుపోతోంది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోందనే అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బకాయిలు అందజేసేందుకు చర్యలు చేపట్టాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై 'న్యూస్‌టుడే' పంచాయతీ కార్యదర్శి టి.మాల్యాద్రిని వివరణ కోరగా జులై నుంచి జీతాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇటీవల రెండు నెలలకు సంబంధించిన వాటిని ట్రెజరీకి సమర్పించాం. త్వరలో అవి వారి బ్యాంకు ఖాతాలకు జమవుతాయన్నారు. ఒకరిద్దరు తప్ప మిగిలిన వారందరు పనికి వస్తున్నారు. పారిశుద్ధ్య సమస్య లేకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. తాను ఇక్కడికి బదిలీపై వచ్చిన సమయంలో అప్పటి వరకు బకాయిలున్న జీతాలను చెల్లించినట్లు వివరించారు.

పందిళ్లపల్లి పంచాయతీ కార్యాలయం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీరాల, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీ-2 ఏఈ బి.శంకర్ తెలిపారు. ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు హస్తినాపురం, రామకృష్ణాపురం, సాల్మన్‌సెంటర్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 5 వరకు గుమస్తాల కాలనీ, అయోధ్యనగర్, జాండ్రపేట ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

పురపాలక దుకాణం అద్దె వేలం రూ.27000

అద్దంకి, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలోని దుకాణానికి అద్దె నిర్ణయించేందుకు బహిరంగ వేలం నిర్వహించగా అత్యధిక పాటదారు పల్లపు రమాదేవి రూ.27,000 దక్కించుకున్నారు. జీఎస్టీతో కలుపుకొని నెలకు రూ.32 వేల వరకు అవుతుంది. వచ్చే జనవరి నుంచి మూడేళ్లపాటు ఇది అమల్లో ఉంటుంది. టీ, అల్పాహారశాల నిర్వహణ పేరుతో ప్రస్తుతం రూ.10,200 అద్దె చెల్లిస్తున్న నిర్వాహకుడికి గడువు ముగియడంతో తిరిగి బహిరంగ వేలం నిర్వహించారు. ఆరుగురు పాటదారులు రూ.లక్ష సాల్వెన్సీ ధ్రువపత్రం, రూ.25వేల ధరావతు చెల్లించి పాటలో పాల్గొన్నారు. మరో దుకాణానికి వేలం నిర్వహించేందుకు సిద్ధపడగా, ఎవరూ ముందుకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. మేనేజరు బి.శ్రీదేవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అర్జునరావు పాల్గొన్నారు.

కట్టకిందపాలెంలో పోటాపోటీగా ఫ్లెక్సీలు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పట్టణం కట్టకిందపాలెంలో పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని వీటిని ఏర్పాటు చేశారు. పట్టణంలో 2013 జనవరి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వుకుని, ఆసుపత్రుల పాలైన సంఘటన అందరికీ తెలిసిందే. అలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే ఫ్లెక్సీల సంస్కృతికి విరామం ప్రకటించాలని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఎవరి ఫ్లెక్సీపైన చిన్న గీత పడినా కచ్చితంగా ప్రత్యర్థి చర్య అన్నట్లు రెచ్చిపోయే ప్రమాదం లేకపోలేదు. తక్షణం పోలీసు, పురపాలక అధికారులు ఇలాంటి చర్యలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

ఒకటికి రెండుకు ఉగ్గపట్టాల్సిందే!

మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ప్రజల అవస్థలు

వైకుంఠపురం, బెస్తపాలెం, ఉడ్‌నగర్, పేరాల (చీరాల), న్యూస్‌టుడే

జిల్లాలోనే ప్రధాన వాణిజ్య పట్టణం. నిత్యం వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. వీరి ద్వారా పురపాలక సంఘానికి ఆదాయం వస్తుంది. వీరికి కనీస వసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారు. మూత్రశాలలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

చీరాల పట్టణం అత్యంత ఇరుకైనది. 13 చదరపు కిలోమీటర్ల పరిధిలోనే దాదాపుగా లక్ష జనాభా నివసిస్తోంది. వీరికితోడు ప్రతిరోజు వివిధ అవసరాల నిమిత్తం 15 వేలకు పైచిలుకు ప్రజలు పట్టణంలోకి వస్తారు. చదువుల నిమిత్తం, ఉపాధికోసం వచ్చే వారితోపాటు వస్త్రాలు కొనుగోలు చేయడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఎక్కువ. వీరంతా గంటల పాటు పట్టణంలో ఉండి తమకు కావాల్సిన సామగ్రి కొనుగోలు చేస్తుంటారు. ముఖ్యంగా బెస్తపాలెం ప్రాంతానికి దుస్తులు కొనేందుకు నిమిత్తం అనేకమంది వస్తారు. అదేవిధంగా ఉడ్‌నగర్, పేరాల వంటి ప్రాంతాలు రద్దీగా మారాయి. ప్రస్తుతం మధుమేహ బాధితులు అధికంగా ఉండటం, చలికాలం కావడంతో అత్యధికసార్లు మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. ఇటువంటి సమయంలో మూత్రశాలలు లేక నానా అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని అనేక దుకాణ సముదాయాల్లో మూత్రవిసర్జనశాలలు లేకపోవడంతో కొనుగోళ్లకు వచ్చే మహిళల పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది.

నిరుపయోగంగా ముక్కోణం పార్కు వద్ద మరుగుదొడ్డి

నిర్వహణ లేక

గతంలో పట్టణంలోని రద్దీ కూడళ్లలో మొబైల్ మూత్రశాలలు ఏర్పాటు చేశారు. దీనికోసం మొత్తం రూ.5లక్షలకు పైగా ఖర్చుచేశారు. వీటితోపాటు ముక్కోణం పార్కు, బస్టాండ్‌ల వద్ద మరుగుదొడ్లు నిర్మించారు. మొదట్లో ఇవి సత్ఫలితాలు ఇచ్చాయి. ప్రజల అవసరాలు తీరాయి. తరువాత క్రమంలో వీటిని పట్టించుకోకపోవడంతో నిర్వహణ సమస్య వచ్చి మూలనపడ్డాయి. తరువాత బాలికోన్నత పాఠశాల వెనుక రూ.2 లక్షలతో మరుగుదొడ్లు నిర్మించారు. ఇది నిర్వహణ లోపంతో మూతపడింది. ఇప్పటికైన పాలకులు స్పందించి రద్దీప్రాంతాల్లో కనీసం మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈవిషయమై ఛైర్మన్ మించాల సాంబశివరావు వివరణ కోరగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కింద రైల్వేస్టేషన్, బస్టాండ్, మసీదు కూడలి వద్ద మూత్రశాలలు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాం. ఇవికాక సులభ్ లాంటి సంస్థలతో మాట్లాడుతున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

అద్దంకి, న్యూస్‌టుడే : ? పురపాలక కార్యాలయం సమీపంలోని యాక్సిస్ బ్యాంక్ వెనుక, ర.భ. బంగ్లా వెనుక రహదారిపై చెత్త పోగుచేసి వదిలేశారు. గృహాల వారికి ఇబ్బందిగా ఉంది. తక్షణం వాటిని శుభ్రం చేయాలి. -కె.మురళీకృష్ణ, అద్దంకి. ✓ వెంటనే సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. **-జి.లోకేష్, ఏఈ, పురపాలక సంఘం.**

పర్చూరు, న్యూస్‌టుడే: ? పర్చూరు-గుంటూరు రహదారిలో అడుసుమల్లి వద్ద డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకుపోయింది. మురుగునీరు సక్రమంగా పారుదలయ్యేలా చర్యలు చేపట్టాలి. **-సాంబశివ, అడుసుమల్లి** ✓ రెండ్రోజుల్లో డ్రైనేజీని శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లిస్తాం. **-ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో, పర్చూరు.**

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ? కడవకుదురు రహదారి నుంచి గొల్లపాలెం డొంకలోకి వెళ్లే మార్గంలో వర్షపు సాగునీటికి కాలిపోయి, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. నూతనంగా వంతెన నిర్మించాలి. **-బి.రవి, ఇంకొల్లు.** ✓ కూలిన వంతెన పరిశీలించి మరమ్మతులు, అవసరమైతే కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తాం, సమస్య పరిష్కరిస్తాం. **-రామసుబ్బారెడ్డి, కార్యదర్శి, ఇంకొల్లు**

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ? భగవాన్‌రాజుపాలెంలో వరి పంట కోత పూర్తి దశలోనూ, మరికొంత కోత దశలోనూ ఉంది. కోతుల మంద పంటను దొబ్బి పాడు చేస్తున్నాయి. అధికారులు పంటను కాపాడాలి. **-కోయ వంశీకృష్ణ, రైతు.** ✓ రెండు రోజుల్లో కొండముచ్చును తీసుకొచ్చి గ్రామంలో తిప్పి, కోతులను పారదోలి పంటలను కాపాడతాం. **-డిప్యూటీ ఎంపీడీవో, కె.సుమంత్**

కాలువ శుభ్రం

స్పందనకు వందనం

పర్చూరు, న్యూస్‌టుడే: స్థానిక నెహ్రూ నగర్‌లో కాలువలను శుభ్రపరచకపోవడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు సమస్యను 'మేమున్నాం..మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో ఈనెల 23న వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు శుక్రవారం కాలువల్లో చెత్తా చెదారం తొలగించి, మురుగునీరు సక్రమంగా పారుదలయ్యేలా చర్యలు చేపట్టారు. బ్లీచింగ్ చల్లించారు.

నేడు పల్లెపండగ 2కు శంకుస్థాపన

అద్దంకి, న్యూస్‌టుడే: పల్లెపండగ 2.0 రెండోదశ పనులకు శనివారం శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపీడీవో బి.వరూధిని తెలిపారు. దీనిలో భాగంగా రూ.3 కోట్లతో 4.50 కి.మీ. సిమెంటు రహదారులు, తొమ్మిది కి.మీ. సైడు డ్రెయిన్లు నిర్మిస్తారన్నారు. రూ.3.30 కోట్లతో 6.692 కి.మీ. మేర తారు రోడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. శనివారం కొన్ని రహదారులకు శంకుస్థాపన చేయనున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ ఎల్.వెంకటేశ్వర్లు తెలిపారు. మిగిలినవి మంగళవారం శంకుస్థాపన చేస్తారన్నారు.

ప్రజాదర్బారుకు 115 అర్జీలు

అర్జీ స్వీకరిస్తున్న నాయకులు

చీరాల, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారులో 115 అర్జీలు వచ్చాయి. పురపాలక సంఘ ఛైర్మన్ ఎం.సాంబశివరావు, ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్‌లు వీటిని స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం కూటమి సర్కారని తెలిపారు. డి.సురేష్‌బాబు, పురుషోత్తం, సురేష్, శేఖర్, వెంకటేశ్వర్లు, లలిత పాల్గొన్నారు.

పొగమంచు.. దీపాల కాంతితో ప్రయాణించు

అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవ, న్యూస్‌టుడే: పొగ మంచు కారణంగా శుక్రవారం ఉదయం ఆరు నుంచి ఎనిమిది, తొమ్మిది గంటల వరకు వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు. దీపాల కాంతిలోనే ప్రయాణించారు. అమరావతి-అనంతపురం జాతీయ రహదారి, నామ్ రహదారిపై ట్రావెల్స్, ఆర్టీసీ బస్సులు, లారీలు భారీగా ప్రయాణిస్తుంటాయి. చుట్టూ దీపాలు ఏర్పాటు చేసుకుని వాహనాలు నడుపుతున్నట్లు చోదకులు చెప్పారు. కొంతమంది ఉదయం నడకదారులు పొగ మంచుతో వాయిదా వేసుకున్నారు. మరికొందరు జాగ్రత్తలు పాటిస్తూ నడక సాగించారు.

పుట్టావారిపాలెం కూడలిలో అమరావతి-అనంతపురం జాతీయ రహదారిపై ఇలా..

రాజగోపురం, ప్రాకార మండపాల నిర్మాణానికి విరాళం

దాతకు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న ఛైర్మన్, పూజారి

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాజగోపురం, ప్రాకార మండపాల నిర్మాణానికి దాతలు విరాళం అందించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణానికి చెందిన ఓగిరాల వెంకట ప్రసాదరావు స్మారకార్థం ధర్మపత్ని శ్రీదేవి, కుమారుడు-కోడలు కల్యాణచక్రవర్తి-కామాక్షి, మనుమరాళ్లు జయవర్ధని, సాత్వికలు రూ.1,11,116 విరాళం అందించారు. పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకర్, పూజారి ఎస్ఎస్ఆర్.ఆచార్యులు విరాళానికి సంబంధించి తగు రసీదు దాతలకు అందించారు. స్వామివారి దర్శనం అనంతరం దాత కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం అందించారు.

టిడ్కో గృహాల కేటాయింపులో కదలికలు

ఈనాడు కథనానికి స్పందన

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: టిడ్కో గృహాల కేటాయింపులో కదలిక ప్రారంభమైంది. ఈనెల 19న ప్రచురితమైన 'టిడ్కో గృహాల కేటాయింపు ఎప్పుడో' కథనానికి అధికారులు స్పందించారు. 2019లో నిర్మాణాలు పూర్తయిన 960 గృహాలకు ప్రస్తుతం రంగులు వేస్తున్నారు. ఈ గృహాల వెనుక నిర్మాణంలో ఉన్న విద్యుత్తు ఉపకేంద్రం పనులు 50 శాతం వరకు పూర్తయ్యాయి. 2026 జూన్ నాటికి వీటిని సిద్ధం చేసి లబ్ధిదారులకు అందించే పనుల్లో యంత్రాంగం తలమునకలైంది. ఒక్కో బ్లాకులో 48 చొప్పున 20 బ్లాకుల్లో 960 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. రెండు రోజుల నుంచి 50 మంది సిబ్బంది రంగులు వేస్తున్నారు. బ్లాకుకు ఒకటి చొప్పున 20 నియంత్రికలు ఏర్పాటు చేసేందుకు సిమెంటు దిమ్మెలు సిద్ధం చేస్తున్నారు. నాలుగు కి.మీ. మేర తీగలు బిగిస్తున్నారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలతో టిడ్కో గృహాలను అందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు పురపాలక కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు.

కమిషనర్‌గా డానియేలు జోసఫ్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చీరాల మున్సిపల్ కమిషనర్‌గా డానియేలు జోసఫ్ నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న అబ్దుల్ రషీద్‌కి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్త కమిషనరు రాబోయే రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

రూ.3 కోట్లతో ప్రగతి ప్రణాళికలు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పురపాలక సంఘం పరిధిలో రూ.మూడు కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కమిషనర్ రవీంద్ర తెలిపారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ సూచన మేరకు ఈ నిధులు కేటాయించినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. కాలువ కట్ట నిర్వాసితుల వద్ద, శివారు కాలనీల అభివృద్ధికి ఈ నిధులు కేటాయించినట్లు కమిషనర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొట్టడంతో యువకుడు దుర్మరణం చెందిన సంఘటన కొరిశపాడు మండలం రావినూతల సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. కొరిశపాడు ఏఎస్సై వి.సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం.. బల్లికురవ మండలం కొత్త మల్లాయపాలెం గ్రామానికి చెందిన తంగిరాల వంశీ(24) ద్విచక్ర వాహనంపై కొరిశపాడు మండలం రావినూతల వస్తున్నారు. ఈ క్రమంలోనే రావినూతల పెట్రోల్ బంకు సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్‌పై ఉన్న వంశీకి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని బంధువులు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, రెండు నెలల బాబు ఉన్నారు. వంశీ బల్లికురవలోని ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నారు.

పర్చూరులో మరొకరు..

పవన్ (పాతచిత్రం)

పర్చూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన పర్చూరు-గుంటూరు రహదారిలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పర్చూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని నెహ్రూ నగర్‌కు చెందిన బొనిగల పవన్(22) విశాఖపట్నంలో పెయింట్ పనులు చేస్తూ క్రిస్మస్ కావడంతో స్వగ్రామానికి వచ్చారు. శుక్రవారం సాయంత్రం వై.జంక్షన్ నుంచి బొమ్మల సెంటర్‌కు ద్విచక్రవాహనంపై వస్తుండగా లారీ యూనియన్ కార్యాలయానికి సమీపంలో ముందు వెళ్తున్న ఆటోను దాటే క్రమంలో ప్రమాదవశాత్తూ అదుపుతప్పి కింద పడటంతో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. అధిక రక్తస్రావం కావడంతో 108 ద్వారా చికిత్స నిమిత్తం గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని పోలీసులు వెల్లడించారు.

కాపులందరికీ రంగా ఆదర్శం

చీరాల అర్బన్, చినగంజాం, పర్చూరు, ఇంకొల్లు, న్యూస్‌టుడే: వంగవీటి రంగా కాపులందరికీ ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. వంగవీటి మోహన రంగా వర్ధంతిని రాధా మిత్ర మండలి జిల్లా అధ్యక్షుడు గోకుల కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న రాధా మిత్ర మండలి కార్యాలయంలో నిర్వహించారు. రంగా చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చుండూరి వాసు, గుంటముక్కల నాగేశ్వరరావు, గుడూరు శివరాంప్రసాదు, పోలకం చంద్రశేఖర్, తోట కోటేశ్వరి పాల్గొన్నారు. ✿ చినగంజాం పరిధి సోపిరాల పాత బస్టాండ్ కూడలిలోని రంగా కాంస్య విగ్రహానికి కాపు సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతలు డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, టి.సీతయ్య, జి.వెంకటస్వామి, టి.జయరావు, ఏవీ సుబ్బారావు, ఎ.సుబ్బారావు, కె.కోటయ్య పాల్గొన్నారు. రిక్షా కార్మికులకు దుస్తులు అందజేశారు. ✿ పర్చూరు బొమ్మల కూడలిలోని రంగా విగ్రహానికి కూటమి నాయకులు నివాళులర్పించారు. నూతలపాడులో కూటమి నాయకులు అన్నదానం చేశారు. ✿ ఇంకొల్లులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొన్నగంటి జానకి రామారావు అధ్యక్షతన రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభాకర్, మోదిన్‌బాషా, ఆటో శ్రీను, రామోజీ, కరీముల్లా, బాజి, స్వర్ణశ్రీను పాల్గొన్నారు.

సోపిరాలలో రంగా కాంస్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాపు సంఘ నేతలు

విజేతలకు నగదు బహుమతులు

చినగంజాం, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా బాపట్ల, ప్రకాశం జిల్లాల స్థాయిలో నిర్వహించిన బైబిల్ రాత పరీక్ష పోటీలో విజేతలకు నగదు బహుమతులను నిర్వాహకుడు ఎం.మేషక్‌బాబు అధ్యక్షతన అందజేశారు. బహుమతులను దాతలు సత్యం హైస్కూల్ డైరెక్టర్ నున్నా హరినాథ్ రూ.10 వేలు, సలగల శ్రీనివాసరావు రూ.8 వేలు, బొలిమెర విజయ్ రూ.5 వేలు, బడుగు శోభ రూ.3 వేలు, మేడికొండ రామస్వామి రూ.2వేలు సమకూర్చారు. వీటిని పొన్నూరు ఎక్సైజ్ శాఖ సీఐ మేడికొండ రమేష్‌బాబు, ఉలవపాడు గేరపాటి సుబ్బారావు, వేటపాలెం హెడ్ కానిస్టేబుల్ జ్యోతి వెంకటేశ్వర్లు, డాక్టర్ గేరపాటి హర్షిత, మేడికొండ కుమార్‌లు విజేతలకు అందజేశారు. సుమంత్ (కడవకుదురు), ఏలియా (కడవకుదురు), లలిత (కొత్తపాలెం), జ్యోతి శ్రీనివాసరావు (బాపట్ల), జ్యోతి (చీరాల) వీటిని స్వీకరించారు. ఒంగోలుకు చెందిన దాతలు వలేటి వెంకట శేషయ్య, వెంకాయమ్మ దంపతులు సమకూర్చిన చీరలను వితంతువులకు, అంబేడ్కర్‌నగర్ ఉద్యోగుల సంఘం సభ్యుడు చప్పిడి చక్రపాణి, శివకుమారి సమకూర్చిన దుస్తులను పేదలకు అందజేశారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

వేటపాలెం, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను బైపాస్ రోడ్డులో తహసీల్దార్ గీతారాణి ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. వీటిని స్థానిక రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. చినగంజాం మండలం కడవకుదురు నుంచి ఇసుక తీసుకొస్తున్నట్లు డ్రైవర్లు చెప్పినట్లు తహసీల్దార్ తెలిపారు.

గ్యార్మీ జెండా పండగ

కుంకలమర్రు (కారంచేడు), న్యూస్‌టుడే: కుంకలమర్రులో శుక్రవారం రాత్రి గ్యార్మీ జెండా పండగ నిర్వహించారు. నూర్‌బాషా యూత్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనల నడుమ జెండాను ప్రత్యేక వాహనంలో గ్రామోత్సవం చేశారు. అనంతరం జెండా చెట్టు వద్ద నెలకొల్పారు. పలు గ్రామాలకు చెందిన ముస్లిం యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అవీ ఇవీ

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో రైతు సంఘాలు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా రైతు సంఘం ప్రతినిధులు శుక్రవారం కలెక్టరుకు విన్నవించారు. గత ప్రభుత్వం నిర్వహించిన భూముల సర్వేలో తప్పులు దొర్లాయని, కొత్త సమస్యలు ఎదుర్కోవల్సి వచ్చిందని సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కె.రామకోటేశ్వరరావు చెప్పారు. దీనిపై రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరామన్నారు. జనవరి రెండో వారంలో సమావేశం ఏర్పాటుచేస్తామని కలెక్టరు హామీ ఇచ్చారని రామకోటేశ్వరరావు తెలిపారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

చీరాల, న్యూస్‌టుడే: పోరాటాలతోనే హక్కులు సాధించగలుగుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ పేర్కొన్నారు. ఆ పార్టీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని గడియార స్తంభం కూడలిలో పార్టీ జెండా ఎగురవేశారు. కేకు కోశారు. జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ప్రకాష్‌బాబు, మేడా వెంకటరావు, శామ్యూల్, సైకంరాజశేఖర్, వీరాంజనేయులు, శివయ్య, శాంతి, నాగమణి పాల్గొన్నారు.

పంగులూరులో అఖిలపక్ష సమావేశం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పంగులూరులో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. సీపీఎం సీనియర్ నేత నాగబోయిన రంగారావు మాట్లాడారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు, గుడిపూడి మల్లారెడ్డి, రాయిని వినోద్‌బాబు, బాచిన శేషాగిరి, ఎన్.సుబ్బారావు, సుధాకర్ పాల్గొన్నారు.

అప్రమత్తత అవసరం

గరటయ్యకాలనీ(అద్దంకి), న్యూస్‌టుడే: బాల్యవివాహాలు, అక్రమ తరలింపుపై బాలికలు, వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఐసీడీఎస్ కొరిశపాడు ప్రాజెక్టు సూపర్‌వైజర్ కె.రమాదేవి అన్నారు. గరటయ్య కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద శుక్రవారం వీరబాల్ దివాస్‌లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు, తల్లిదండ్రులతో ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీ తెలుగునాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డం అనంతలక్ష్మి, కార్యకర్తలు శ్రీలక్ష్మి, రాధాకుమారి పాల్గొన్నారు.

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ధైర్యసాహసాలు పెంపొందించడమే వీర్‌బాల్‌దివాస్ లక్ష్యమని సమగ్రశిక్షా కో-ఆర్డినేటర్ వి.సత్యసాగర్ చెప్పారు. శుక్రవారం పర్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఉప్పుటూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు వీర్‌బాలదివాస్‌పై టీవీల్లో సిక్కు గురువుల త్యాగాలను, న్యాయం, ధర్మం కోసం నిలబడిన తీరును ప్రదర్శించి అవగాహన కల్పించారు

గుండె వైద్య శిబిరంలో పరీక్షలు

బొడ్డువానిపాలెం (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం బొడ్డువానిపాలెం శుక్రవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. సర్పంచి నేరెళ్ల సుబ్బయ్య ఆధ్వర్యంలో విజయవాడ స్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఇది ఏర్పాటు చేయగా మొత్తం 110 మందికి పరీక్షలు చేశారు. రోగులకు వైద్యుడు సుకుమార్ పరీక్షలు జరిపారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గడే హెస్కేలు, చింతం సుబ్బారావు, గొట్టిపాటి మస్తాన్‌రావు, బ్రహ్మయ్య, కొండయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చినగంజాం, న్యూస్‌టుడే: కడవకుదురు గ్రామానికి చెందిన తెదేపా అభిమాని కొటిక జయమ్మ (82) రెండు రోజుల క్రితం మృతి చెందారు. ఆమె కుమారుడు పార్టీ సీనియర్ నేత, చీరాల కోర్టు న్యాయవాది కొటిక ఉదయ్ భాస్కరరావును తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు కొమ్మినేని వెంకట్, బెజ్జం అఖిల్, నాయకులు పొట్టి శ్రీనివాసరావు, చల్లా వెంకట్రావు పరామర్శించారు.

ఈర్ల గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

బల్లికురవ, న్యూస్‌టుడే: భక్తుల పాలిటి కొంగు బంగారమై విరాజిల్లుతున్న ఈర్ల గంగమ్మతల్లి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

సర్వే సద్వినియోగం చేసుకోండి

పర్చూరు: రీ సర్వేను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి.బ్రహ్మయ్య చెప్పారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద త్వరలో చేపట్టనున్న రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు.

ఎగిసిన మంటలు

పర్చూరు, న్యూస్‌టుడే: స్థానిక బొమ్మలకూడలిలో ఓ దుకాణంలో శుక్రవారం ప్రమాదవశాత్తూ గ్యాస్‌లీక్ కావడంతో మంటలు చెలరేగినట్లు తెలిసింది. దీంతో అప్రమత్తమైన అల్పాహార దుకాణంలోని సిబ్బంది గోతాలు, తడి దుస్తులు మంటలపై వేసి అదుపులోకి తెచ్చారని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎటువంటి నష్టం వాటిల్లలేదని సమాచారం.

మూడు కార్లు ఢీ- ప్రయాణికుల సురక్షితం

అద్దంకి: నామ్ రహదారిపై అద్దంకి పట్టణం కలవకూరు మలుపు సమీపంలోని వేగనిరోధకాల వద్ద మూడు కార్లు వరుసగా ఢీకొన్నాయి. వేగ నిరోధకం వద్ద ఒక కారు నెమ్మదించడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఎవరికి గాయాలు కాలేదు.

బహిరంగ ప్రకటన

చీరాల తాలూకాలోని జాండ్రపేట గ్రామ నివాసి, ఆయుర్వేద వైద్యులు దివంగత శ్రీ గుత్తి నాగయ్య గారు తన పేరుమీద నమోదైన ఆస్తులకు పూర్తి యజమాని అని సాధారణ ప్రజలకు ఐందుమూలముగా తెలియచేయటమైనది. శ్రీ గుత్తి నాగయ్య తన చట్టబద్ధమైన వారసులుగా క్రింద పేర్కొనబడిన తన కుమారులు మరియు కుమార్తెలను విడిచిపెట్టి Intestate గా మరణించారు.

[illegible]

SATYANARAYANA.N., Advocate ... HYD. ... 9246154346

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032

బ్రాంచి : అద్దంకి, డి.నెం.9-333, 1వ అంతస్తు, పెంట్యాల ప్లాజా, గీతామందిర్ ఎదురు, గోపాలరావు వీధి, అద్దంకి-523201. వెబ్‌సైట్ : www.shriramfinance.in

భౌతికంగా స్వాధీనత ప్రకటన రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క) ఎన్‌సీఎల్‌టీ చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తో విలీనం చేయబడినది. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు ది.30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా అమలులోకి వచ్చే మార్చబడినది. ది.30-11-2022 నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ను చూడగలరు.) మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలను కోరుతూ 16-05-2025 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. ఋణగ్రహీతలు :

1) మెసర్స్ చెరుకూరి నారాయణ & సన్స్ తరఫున పార్టనర్ చెరుకూరి వెంకటేశ్వరరావు, తండ్రి : నారాయణ, వయస్సు : 55, నరసరావుపేట రోడ్, అద్దంకి (పోస్టు & మండలం), ప్రస్తుతం బాపట్ల జిల్లా, 2) చెరుకూరి వెంకటేశ్వరరావు, తండ్రి : నారాయణ, నివాసము : ప్లాట్ నెం.402, 4వ అంతస్తు, శ్రీ ఆంజనేయ ఎన్‌క్లేవ్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మండలం), ప్రస్తుతం బాపట్ల జిల్లా, 3) చెరుకూరి వెంకట సుబ్బారావు, తండ్రి : నారాయణ, నివాసము : ప్లాట్ నెం.106, 1వ అంతస్తు, శ్రీ ఆంజనేయ ఎన్‌క్లేవ్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మండలం), ప్రస్తుతం బాపట్ల జిల్లా(చనిపోయినారు), 4) చెరుకూరి రామాంజనేయులు, తండ్రి : లేటు వెంకట సుబ్బారావు, నివాసము : ప్లాట్ నెం.106, 1వ అంతస్తు, ఆంజనేయ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మండలం), ప్రస్తుతం బాపట్ల జిల్లా (3వ వాది యొక్క చట్టబద్ధమైన వారసుడు మరియు హామీదారుడు), 5) చెరుకూరి వెంకట శివపులు, భర్త : వెంకటేశ్వరరావు, నివాసము : ప్లాట్ నెం.402, 4వ అంతస్తు, ఆంజనేయ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మండలం), ప్రస్తుతం బాపట్ల జిల్లా, 6) చెరుకూరి సుబ్బాయమ్మ, భర్త : లేటు వెంకట సుబ్బారావు, నివాసము : ప్లాట్ నెం.106, 1వ అంతస్తు, ఆంజనేయ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మండలం), ప్రస్తుతం బాపట్ల జిల్లా (3వ వాది యొక్క చట్టబద్ధమైన వారసుడు), 7) చెరుకూరి శ్రీనివాసరావు, తండ్రి : లేటు వెంకట సుబ్బారావు, నివాసము : ప్లాట్ నెం.106, 1వ అంతస్తు, ఆంజనేయ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, సుందరయ్య భవన్ వెనుక, అభ్యుదయ నగర్, అద్దంకి (పోస్టు & మండలం), ప్రస్తుతం బాపట్ల జిల్లా (3వ వాది యొక్క చట్టబద్ధమైన వారసుడు).

వారు ఈ నోటీసులో పేర్కొన్న చెల్లించవలసిన మొత్తము, అనగా లోన్ అకౌంట్ నెం. ADDAKTF1704060002 రూ.3,13,86,971/- (అక్షరాల మూడు కోట్ల పదమూడు లక్షల ఎనభైఆరు వేల తొమ్మిది వందల డెబ్బైఒక్క రూపాయలు మాత్రమే) వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ చార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఈ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీతలు తమ బకాయిలను పూర్తిగా చెల్లించడంలో విఫలమైనందున, వారికి మరియు సాధారణ ప్రజలందరికీ ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ క్రింద సంతకం చేసిన అధీకృత అధికారి, సదరు (చట్టం) లోని సెక్షన్ 13(4) ప్రకారం 18.10.2025 తేదీన సదరు ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, సదరు భూమి ఖాళీగా ఉన్నందున, మా కార్యనిర్వాహక సిబ్బంది సహాయంతో సదరు (చట్టం) లోని రూల్ 8(1) మరియు రూల్ 9 ప్రకారం, ఈ రోజు అనగా 24.12.2025న నేరుగా సదరు ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని అధీకృత అధికారి చేపట్టారు.

సదరు ఈ ఆస్తి విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి ఋణగ్రహీతలకు హెచ్చరించడమేమనగా ఈ ఆస్తి పై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఈ నోటీసులో పేర్కొన్న చెల్లించవలసిన రూ.3,13,86,971/- (అక్షరాల మూడు కోట్ల పదమూడు లక్షల ఎనభైఆరు వేల తొమ్మిది వందల డెబ్బైఒక్క రూపాయలు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని తెలియపరచడమైనది.

స్థిరాస్తి వివరములు

ఈ ఆస్తి దస్తావేజు నెం. 1499/2017 ప్రకారం చెరుకూరి వెంకట సుబ్బారావు, తండ్రి : నారాయణ మరియు చెరుకూరి వెంకటేశ్వరరావు, తండ్రి : నారాయణ వారి పేరుతో ఆస్తి కలదు.

షెడ్యూలు-1 : ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్ జిల్లా, అద్దంకి మండలం, అద్దంకి గ్రామపంచాయతీ మరియు గ్రామము అకౌంట్స్, సర్వే నెం.1017/1, రామ్ నగర్, సమీప డోరు నెం.33-135 నందు మొత్తం ఎ.3.38 సెంట్ల విస్తీర్ణము గల స్థలములో తూర్పు నుండి పడమరకు ఉత్తరం వైపున గల 88 లింకులు, తూర్పు నుండి పడమరకు దక్షిణం వైపున గల 67 లింకులు, ఉత్తరం నుండి దక్షిణంకు తూర్పు వైపున గల 671/2 లింకులు, మరియు ఉత్తరం నుండి దక్షిణంకు పడమర వైపున గల 84 లింకులు, మొత్తం విస్తీర్ణము 6510 చ॥లింకులు లేదా 315.08 చ॥గ॥లు లేదా 263.75 చ॥మీ॥ల విస్తీర్ణము అన్ని అనుభక్తపు హక్కులతో సహా యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు : సగ్రా బాపనయ్య మరియు ఇతరులు అమ్మిన భూమి, పడమర : దేసు అనంత వెంకట సుబ్బారావుకు అమ్మిన ఆస్తి, ఉత్తరం : అమ్మకముదారులు నిలుపుకున్న స్థలము, దక్షిణం : 25 అ॥ల వెడల్పుగల రోడ్డు.

షెడ్యూలు-2 : ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్ జిల్లా, అద్దంకి మండలం, అద్దంకి గ్రామపంచాయతీ, నార్త్ అద్దంకి గ్రామము అకౌంట్స్, సర్వే నెం.136-2ఎ1ఎ, కొత్త దామావారిపాలెం దగ్గర, డోరు నెం.1-18 నందు 3388 చ॥గ॥లు లేదా 2832 చ॥మీ॥ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు : రాయని విజయలక్ష్మి యొక్క భూమి, పడమర : కల్వకూరుకు వెళ్ళు డొంక, ఉత్తరం : ఏనుగంటి కోటయ్య మరియు విష్ణుమూర్తి భూమి, దక్షిణం : కొమ్మాలపాటి శ్రీనివాసరావు యొక్క భూమి.

తేది : 24-12-2025, ప్రదేశం : అద్దంకి

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

క్రికెట్ కోలాహలం.. ఆరంభం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 శుక్రవారం సందడిగా మొదలైంది. తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్, ఎస్వీయూ మైదానాలు ఇందుకు వేదికయ్యాయి.

– న్యూస్‌టుడే, తిరుపతి (క్రీడలు)

వివరాలు 8లో

పోటీల ప్రారంభోత్సవం పురస్కరించుకుని మాట్లాడుతున్న చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం. చిత్రంలో 'ఈనాడు' తిరుపతి యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్, మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (మిట్స్) డీన్ భానుశ్రీరెడ్డి, చిత్తూరు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి సతీష్ యాదవ్, ధనిక్ భారత్ రీజనల్ మేనేజర్ మనోజ్ ప్రభాకర్‌రెడ్డి.

సర్వదర్శనానికి 14 గంటలు



తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ శుక్రవారం కొంత తగ్గింది. భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లు నిండి పోయి క్యూలైన్‌లో కృష్ణతేజ వరకు వేచిఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 14 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 72,355 మంది భక్తులు దర్శించుకున్నారు.

13 వేల టోకెన్లు జారీ: తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు శుక్రవారం 13 వేల సర్వదర్శన టోకెన్లు జారీచేశారు. వీరికి శనివారం ఉదయం ఏడు నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీచేశారు.

వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, విజ్ఞాన భారతి అధ్యక్షుడు డా.శేఖర్ మాండే, డీఆర్డీవో మాజీ ఛైర్మన్ సతీష్ రెడ్డి, మంత్రి సత్యప్రసాద్, జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి

సమ్మేళనం.. మేధో సమ్మోహనం!

- సంస్కృత విశ్వవిద్యాలయంలో సాంకేతిక సంబరం
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ల స్ఫూర్తిదాయక ప్రసంగాలు

ఈనాడు డిజిటల్, తిరుపతి; తిరుపతి నగరపాలిక, విద్య, భవానీనగర్: అదో అక్షర దేవాలయం.. సంస్కృత శ్లోకాలు, వేద మంత్రాలతో పునీతమయ్యే పవిత్ర ప్రాంగణం. ఆ ప్రాంగణం అపర విజ్ఞాన భాండాగారమై విరాజిల్లింది. ఎటు చూసినా శాస్త్రవేత్తల మేధో మథనం.. మరెటు చూసినా నూతన ఆవిష్కరణల వెలుగులు. విజ్ఞానం అంటే కేవలం పుస్తకాల్లోని పాఠం మాత్రమే కాదు.. అది సమాజ సమస్యలకు పరిష్కారమని చాటిచెప్పాయి ఆ ప్రయోగాలు. సప్తగిరుల సాక్షిగా సనాతన ధర్మానికి, అత్యాధునిక సాంకేతికత జతకట్టాయి. ఒకవైపు భారతీయ సంస్కృతి.. మరోవైపు శాస్త్ర సాంకేతిక ప్రగతి.. వెరసి తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం 'విజ్ఞాన పండుగ'కు వేదికైంది. శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైన '7వ భారతీయ విజ్ఞాన సమ్మేళనం-2025' ఆద్యంతం 'సమ్మేళనం.. సమ్మోహనం' అన్న రీతిలో సాగింది. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన మేధావులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులతో వర్సిటీ ప్రాంగణం కిటకిటలాడింది.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అతిథులు, సందర్శకులు

పురాణాలు, ఇతిహాసాలపై ఏర్పాటు చేసిన స్టాల్

సనాతన జ్ఞానం.. నవీన సోపానం

'సమగ్ర వికాసానికి భారతీయ చింతన' అనే మహత్తర లక్ష్యంతో విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మేళనాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్ఎస్ఎస్ అధినేత డాక్టర్ మోహన్ భాగవత్, కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌లు ప్రారంభించారు. దేశంలోని 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన 1,250 మంది ప్రతినిధులు ఈ వేడుకలో భాగస్వాములయ్యారు. వేదాలు, ఉపనిషత్తుల్లో దాగి ఉన్న విజ్ఞానాన్ని, నేటి ఆధునిక సాంకేతికతతో అనుసంధానించే తీరును వక్తలు వివరించినప్పుడు సభాప్రాంగణం కరతాళ ధ్వనులతో మార్మోగింది.

'భారతీయ విజ్ఞానం ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తుంది. పురాతన విజ్ఞానాన్ని, ఆధునిక శాస్త్ర సాంకేతికతతో మేళవించి ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది.'
– డాక్టర్ మోహన్ భాగవత్, ఆర్ఎస్ఎస్ అధినేత

'మన పిల్లలు హాలీవుడ్ సూపర్ హీరోలను చూసి మురిసిపోవడం కాదు.. వారికంటే వేల రెట్లు శక్తిమంతులైన మన హనుమంతుడు, అర్జునుడి వంటి పురాణ పురుషుల గాథలను చదివి స్ఫూర్తి పొందాలి.'
– నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి

'అన్వేషించని రంగాలను అన్వేషించినప్పుడే భారత్ ప్రపంచ దేశాల ముందు తన సాంకేతిక శ్రేష్ఠతను నిరూపించుకోగలదు.'
– జితేంద్ర సింగ్, కేంద్ర మంత్రి

ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను వినూత్నంగా ప్రదర్శిస్తున్న యువకుడు

కుమ్మరి కొలిమిని ఆసక్తిగా తిలకిస్తున్న చిన్నారులు

ఆవిష్కరణల జాతర.. మెగా ఎక్స్‌పో

స్టాల్‌లో చంద్రబాబు, మోహన్ భాగవత్ తదితరులు

ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 85 స్టాళ్లు సందర్శకులకు సరికొత్త లోకాన్ని పరిచయం చేశాయి. ఒకవైపు పురాతన కాలం నాటి లోహశాస్త్రం, శిల్పకళా రహస్యాలు.. మరోవైపు రోదసి విజ్ఞానం, రోబోటిక్స్, ఐఐటీల నూతన ఆవిష్కరణలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారులకు పరిశోధకులు తాము రూపొందించిన నమూనాలను వివరిస్తుంటే.. 'అక్షర దేవాలయం అపర విజ్ఞాన భాండాగారమైంది' అని ఆహూతులు ప్రశంసించారు.

ప్రయోగాలు పరిశీలిస్తున్న విద్యార్థినులు

రాకెట్ నమూనాలు చూస్తున్న విద్యార్థులు

కళా వైభవం.. ఆత్మీయ సత్కారం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మోహన్ భాగవత్, జితేంద్ర సింగ్ తదితరులను సంస్కృత వర్సిటీ వీసీ జి.ఎస్.ఆర్.కె.మూర్తి కలంకారీ శాలువాలతో, శ్రీవారి ప్రతిమలతో ఘనంగా సత్కరించారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక నగరిలో విజ్ఞాన సువాసనలు వెదజల్లాయి. డీఆర్డీవో మాజీ ఛైర్మన్ జి.సతీష్‌రెడ్డి, మంత్రి అనగాని సత్యప్రసాద్, ఐఐటీ, ఐసర్ డైరెక్టర్లు కె.ఎన్.సత్యనారాయణ, ఎస్.భట్టాచార్య కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ నెల 29వ తేదీ వరకు జరిగే ఈ ప్రదర్శనను తిలకించడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

ఆలయ నమూనా

అనాథలకు అండ.. ఎస్వీ బాల మందిరం

- కార్పొరేట్‌లో ఉన్నత విద్యకు నిర్ణయం
- తితిదే కార్యక్రమాల్లో మొదటి ప్రాధాన్యం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలో తితిదే నడిపిస్తున్న శ్రీ వేంకటేశ్వర (ఎస్వీ) బాలమందిరం అనాథ చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. విద్య, వసతి, ఆహారం, ఆరోగ్య సంరక్షణ, సాంస్కృతిక, నైతిక విలువలు నేర్పుతూ నిరాదరణకు గురైన పిల్లలకు సురక్షితమైన భవిష్యత్తును చూపిస్తోంది. ఇక్కడ ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు తితిదే విద్యా సంస్థల్లో ఉచితంగా చదువుకోవచ్చు.

ప్రార్థనలు చేస్తున్న విద్యార్థులు

ప్రస్థానం ఇలా..

- 1943లో ఎస్వీ అనాథాశ్రమంగా ప్రారంభమైంది.
- 1961లో అప్పటి ప్రధాని నెహ్రూ చేతుల మీదుగా ఎస్వీ బాలమందిరంగా మారింది.
- 2014లో ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ పరిధిలోకి తితిదే తీసుకొచ్చింది.
- ప్రవేశాలు: 500 మందికి
- 2025-26లో 100 మంది బాలికలు, 143 మంది బాలురు పదో తరగతి చదివారు. వారిలో బాలురు 56, బాలికలు 49 మంది ఇంటర్మీడియట్ చదువుతున్నారు.

వసతులు ఇలా..

- బాల బాలికలకు వేర్వేరుగా వసతి కల్పిస్తారు.
- ఉచిత విద్య, భోజనం, వసతి, వైద్యం, భద్రత ఉంటుంది.
- ఇంజినీరింగ్, వైద్య విద్య లాంటి కోర్సుల్లో చేరితే ఆర్థిక సాయం అందిస్తారు.

కార్పొరేట్ కళాశాలల్లో విద్య: తాజాగా డిసెంబర్ 4న జరిగిన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధ్యక్షతన జరిగిన ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ సమావేశంలో పదిలో 75 శాతానికి పైగా మార్కులు సాధించిన బాలబాలికలకు కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్య అందించాలనే కీలక నిర్ణయం తీసుకున్నారు.

అర్హులు వీరే..: హిందువులైన 5-10 ఏళ్ల లోపు చిన్నారులు అర్హులు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు మొదటి ప్రాధాన్యం, తల్లి లేదా తండ్రి లేని వారు తర్వాత, చివరగా నిరుపేదలు, దీర్ఘకాలిక వ్యాధులు, మానసిక వైకల్యం, దివ్యాంగ తల్లిదండ్రుల పిల్లలకు అవకాశం కల్పిస్తారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో అవకాశాలు

శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి, శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాలు ఇతర వేడుకల సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎస్వీ బాలమందిరం విద్యార్థులకు తితిదే ప్రత్యేక అవకాశాలు కల్పిస్తోంది.

వివరాలకు 08772264613 నంబరులో సంప్రదించవచ్చు.

శిరస్త్రాణం.. శిరోధార్యం

రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో ఎక్కువగా యువతే ఉంటున్నారని.. శిరస్త్రాణం పెట్టుకోకపోవడమే ఇందుకు కారణమని ఆ యువకుడు గుర్తించాడు శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి వెంకటేష్. తన వంతుగా దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నాడు. శుక్రవారం పుంగనూరులోని ఎన్టీఆర్ కూడలిలో టెడ్డీబేర్ డ్రెస్ ధరించి 'యూజ్ హెల్మెట్ - సేవ్ లైఫ్', హెల్మెట్ మీ రక్షణ కవచం అనే నినాదాలతో కూడిన ప్లకార్డుతో నిలబడి ప్రదర్శించారు. ఈ సందర్భంగా వెంకటేష్ చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

– న్యూస్‌టుడే, పుంగనూరు

894 విద్యుత్తు సమస్యలు గుర్తింపు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం నిర్వహించిన 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమంలో 894 సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. 11 కేవీ, ఎల్‌టీ లైన్లు మార్చడం, సర్వీసు లైన్లు తదితర సమస్యలను గుర్తించామన్నారు. 116 సమస్యలకు అక్కడే పరిష్కారం చూపించామని, 778ని నిర్దిష్ట గడువులోపు పరిష్కరిస్తామన్నారు.

యూరియా కొరత లేదు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రబీ సీజన్‌కు అవసరమైన యూరియా అందుబాటులో ఉంది. ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ వద్ద సుమారు 1300 టన్నుల యూరియా నిల్వ ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. పంటలకు అధిక యూరియా వినియోగం నష్టమే తప్ప ప్రయోజనం లేదన్నారు. జనవరి మొదటి వారంలో నిర్దేశిత ప్రకారం యూరియా జిల్లాకు సరఫరా కానుందని తెలిపారు.

ఆ కుటుంబంలో కారుచీకట్లు

- జాతీయ రహదారిపై ప్రమాదం
- తల్లీకుమారుల దుర్మరణం

నుజ్జయిన కారు

శ్రీవారిని దర్శించుకొని సంతోషంగా ఇంటికి వెళ్తున్న కుటుంబంలో తీరని వేదన మిగిలింది. దైవ దర్శనం అనంతరం ఉత్సాహంగా కుటుంబ సభ్యులు బయలుదేరారు. గురువారం అర్ధరాత్రి తర్వాత జాతీయ రహదారిపై వెళ్తూ మరో వాహనాన్ని దాటబోయారు. ఈలోపు కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో తల్లీకుమారులు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సమీపంలోని కత్తిరికుప్పంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉమేష్, తల్లిదండ్రులు జయలక్ష్మి, బూరయ్య, భార్య కోమల, కుమారుడు వర్ధన్‌గౌడ్, కుమార్తె అన్విత కలిసి కారులో తిరుమల వెళ్లారు. గురువారం స్వామి వారిని దర్శించుకొని స్వగ్రామానికి బయలు దేరారు. తిరుగు ప్రయాణంలో రాత్రి వేళ తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిలో తవణంపల్లె మండలంలోని కె.పట్నం వంతెన వద్ద ముందు వెళుతున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయాడు ఉమేష్. ఈ క్రమంలో కారు డివైడర్‌ను, లారీని ఢీకొంది. ఉమేష్ భార్య కోమల (40) అక్కడికక్కడే మృతి చెందింది. కుమారుడు వర్ధన్‌గౌడ్ (11) తలకు బలమైన గాయాలు కావడంతో చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వేలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాడు. చికిత్స పొందుతూ వర్ధన్‌గౌడ్ మృతి చెందారు. మిగిలిన నలుగురు గాయాలతో బయటపడ్డారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాయక్ తెలిపారు.

– న్యూస్‌టుడే, తవణంపల్లె

చిరు వ్యాపారులకు ఉద్యమ్ ఆధార్

మీకోసం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: నిత్య జీవితంలో ఆధార్ కార్డు తప్పనిసరి అయిపోయింది. ప్రతీదానికి ఇది కీలకంగా మారింది. ఇదే విధానంలో చిరు వ్యాపారులు, కుటీర పరిశ్రమల స్థాపకులకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న గుర్తింపు పత్రమే ఉద్యమ్ ఆధార్. ఇది తీసుకుంటే ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూఐఎన్) లభిస్తుంది. కొత్త వ్యాపారులు, ఇప్పటికే ఈ రంగంలో ఉన్న వారికి మరింత అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఇది వరకే ఉద్యమ్ ఆధార్ నమోదు ప్రక్రియ చేపట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కేంద్ర పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తోంది. అందరికీ అవగాహన కల్పించి ఆసక్తి ఉన్న వారికి రిజిస్ట్రేషన్ చేసి ఆయా పత్రాలు అందిస్తోంది. జిల్లాలో ఇప్పటివరకు 5,800 కార్డులు జారీ చేశామని డీఆర్‌డీఏ అధికారులు తెలిపారు.

ఈ పత్రంతో బహుళ ప్రయోజనాలు

కార్డు పొందడం ఇలా..

ఈ కార్డు అవసరమైన వారు వెలుగు కార్యాలయం, గ్రామ సచివాలయంలో వివరాలు నమోదు చేసుకోవాలి. పాన్, ఆధార్‌తో అనుసంధానమైన సెల్‌ఫోన్ తీసుకెళ్లాలి. మీసేవ కేంద్రంలో నిర్ణీత రుసుం చెల్లిస్తే దరఖాస్తు చేస్తారు.

ప్రయోజనాలు: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపారాలు చేసుకునే వారికి ఈ ధ్రువపత్రాన్ని అందజేస్తారు. • ఇందులో ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే వివరాలు పూర్తిగా వస్తాయి. • బ్యాంకు రుణాలు సులువుగా లభిస్తాయి. • ప్రభుత్వ పథకాల లబ్ధి ఉంటుంది. • వ్యాపారాలకు చట్టపరమైన గుర్తింపు ఉంటుంది.

అసోసియేట్ ప్రొఫెసర్ అనుమానాస్పద మృతి

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ఎస్వీయూ అసోసియేట్ ప్రొఫెసర్ శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. తిరుపతి పడమర సీఐ మురళీమోహన్ వివరాల మేరకు.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాకు చెందిన సర్దార్ గుగ్లోత్ (49) ఎస్వీయూ ఎంబీఏ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్. 3 నెలల కిందట సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయన భార్య మీనాబాయి గుడిపల్లి మండలం శెట్టిపల్లి జడ్పీ హైస్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమె వద్దే ఇద్దరు కుమార్తెలు ఉంటున్నారు. ఆయన ఒంటరిగా ఉంటూ కారులో తిరుగుతూ.. అందులోనే నిద్రిస్తూ కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో అలిపిరి - చెర్లోపల్లి రోడ్డులో ప్రొఫెసర్ కారు పార్కింగ్ చేసి ఉండటాన్ని విద్యార్థులు గుర్తించారు. మంచు, దుమ్ముతో ఉండటంతో డోర్ తీసి చూశారు. వెనుకసీటు దిగువన విగతజీవిగా ఉండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. రెండు మూడు రోజులుగా కారు అక్కడే ఉన్నట్లు స్థానికులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

రైతన్నకు కలిసిరాని 2025

– న్యూస్‌టుడే, పుత్తూరు

రైతులకు 2025 సంవత్సరం అంతగా కలిసిరాలేదు. ఆరుగాలం పడిన శ్రమతో నష్టాలే మిగిల్చింది. రబీలో తూర్పు, ఖరీఫ్‌లో పశ్చిమ మండలాల్లో వేరుసెనగ సాగు చేస్తారు. వారితో పాటు మామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కానరాని విత్తనాలు..

ప్రభుత్వం రైతులకు ఈ సారి విత్తనాలు అందించలేదు. దీంతో అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేశారు. మొంథా, దిత్వా తుపానుతో తీవ్రంగా నష్టాలు చూశారు. తోతాపురి సాగు చేసిన రైతులకు ఇప్పటికీ గుజ్జు పరిశ్రమల యజమానులు బకాయిలు చెల్లించలేదు. ఖరీఫ్‌లో ఈ సారి వేరుసెనగ పంట ఆశించిన దిగుబడి రాలేదు. దీనికి తోడు ఎక్కడా కాయ నాణ్యత లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వం రాయితీ విత్తనాలు అందించలేకపోయింది. దీంతో ఇతర జిల్లాలకు వెళ్లి విత్తనాలు తీసుకొచ్చారు.

ఇవీ వివరాలు.. • పంట: వేరుసెనగ • రైతులు: 8 వేల మంది • విస్తీర్ణం: 23 వేల హెక్టార్లు • రబీ సాగు: 1000 హెక్టార్లు

రానున్న ఏడాదీ కష్టమే..

రబీలో అదును దాటి పోవడంతో వేరుసెనగ రైతులు ఈ సారి వరి పండించేందుకు ఉపక్రమిస్తున్నారు. దీంతో వచ్చే ఖరీఫ్‌నకు కూడా విత్తన కాయలు ఇవ్వడం కష్టమేనని ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు. రబీలో ఎక్కువ విస్తీర్ణంలో వేరుసెనగ సాగు చేస్తే ఏపీ సీడ్స్, మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసి రైతులకు అందజేస్తాయి. కానీ జిల్లాలో విత్తన కాయలే లేవని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

మామిడిది మరో కష్టం..

వేరుసెనగ పంట దిగుబడి రాక రైతులు నష్టపోగా.. మామిడిది విభిన్నం. పుష్కలంగా పంట ధర లేక అన్నదాతలు దెబ్బతిన్నారు. మొదట్లో కొనుగోళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గుజ్జు పరిశ్రమలు కొనుగోలు చేసి నగదు ఇవ్వకపోవడంతో ఇప్పటికీ అవస్థలు పడుతున్నారు. పలుమార్లు రైతులు, పరిశ్రమల యాజమాన్యాలతో చర్చలు జరిగినా ఉపయోగం లేకుండా పోయింది. ప్రభుత్వం టన్నుకు రూ.4 చొప్పున చెల్లించగా, యజమానులు మాత్రం రూ.8 ఇచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు.

బకాయిలు బోలెడు.. • పంట: మామిడి • విస్తీర్ణం: 1.05 లక్షలు హెక్టార్లు • తోతాపురి: 55 వేల హెక్టార్లు • రైతులు: 38 వేల మంది • టన్నులు: 5.5 లక్షల • చెల్లించాల్సింది: సుమారు రూ.100 కోట్లకు పైగా

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు, ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...

పూర్తి వివరాలకు: 80085 13290

(c) eenadu

ప్రతిభకు వేదిక.. పరుగుల వేడుక

అట్టహాసంగా ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ఉత్తమ క్రికెటర్లను పరిచయం చేయడానికి 'ఈనాడు' క్రికెట్ టోర్నమెంట్ ఒక చక్కటి వేదిక అని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) సెల్వం అన్నారు. తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025ను శుక్రవారం చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ (సీడీసీఏ) కార్యదర్శి సతీష్ యాదవ్, మిట్స్ డీన్ భానుశ్రీరెడ్డి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రీజనల్ మేనేజర్ మనోజ్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి సీసీఎఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ అంటే ఒక ఎమోషన్ అని, 15 ఏళ్లుగా 'ఈనాడు' సంస్థ క్రికెట్ టోర్నమెంట్‌ను కొనసాగించడం అభినందనీయమన్నారు. ఇటువంటి వేదికలను క్రికెటర్లు ఉపయోగించుకోవడం ద్వారా ఐపీఎల్‌లో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. అనంతరం ఇతర అతిథులు మాట్లాడుతూ 'ఈనాడు' వార్తలకే పరిమితం కాకుండా యువతను ప్రోత్సహించేలా క్రికెట్ టోర్నీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. 'ఈనాడు' తిరుపతి యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్ మాట్లాడుతూ గత 52 సంవత్సరాలుగా తెలుగు ప్రజలు 'ఈనాడు'ను తమ హృదయ స్పందనగా భావించి ఆదరిస్తున్నారని, సామాజిక సేవలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటిల్లో భాగంగా క్రికెట్, వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, ఈనాడు స్పోర్ట్స్ లీగ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుందన్నారు. ఈ సంవత్సరం ఏపీ, తెలంగాణలో వెయ్యికి పైగా జట్లు నమోదు చేసుకున్నాయని, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి 68 జట్లు పాల్గొననున్నట్లు వివరించారు. అనంతరం టాస్ వేసి తొలి మ్యాచ్‌ను ప్రారంభించిన సీసీఎఫ్ సెల్వం.. బ్యాటింగ్ చేయగా, సీడీసీఏ కార్యదర్శి సతీష్ యాదవ్ బౌలింగ్ వేశారు.

రష్ మల్టీ స్పెషాలిటీ లేజర్ హాస్పిటల్స్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, తిరుపతి

మొదటి మ్యాచ్‌కు టాస్ వేస్తున్న చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, చిత్రంలో మిట్స్ డీన్ భానుశ్రీరెడ్డి, చిత్తూరు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి సతీష్ యాదవ్, ధనిక్ భారత్ రీజినల్ మేనేజర్ మనోజ్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు

గ్రౌండ్-I : ఎస్వీ హైస్కూల్ మైదానం — శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల ప్రతిభ

విజయం సాధించిన శ్రీరామ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా పి.సాయి

తొలి మ్యాచ్‌లో శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల తిరుపతి, ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల తిరుపతి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన ఎమరాల్డ్స్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 61 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన శ్రీరామ జట్టు 6.2 ఓవర్లలో 65 పరుగులు చేసి 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులో పి.సాయి రెండు ఓవర్లలో మూడు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

లక్ష్యాన్ని ఛేదించిన సిద్ధార్థ

గెలుపొందిన సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా డి.వంశీ

రెండో మ్యాచ్‌లో ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల తిరుపతి, సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పుత్తూరు జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది. 58 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన సిద్ధార్థ జట్టు 9 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో డి.వంశీ 22 పరుగులతో ప్రతిభకనబరిచాడు.

శ్రీవిద్యానికేతన్ విజయం

శ్రీవిద్యానికేతన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా గోపిరెడ్డి

మూడో మ్యాచ్‌లో శ్రీవిద్యానికేతన్ ఇంజినీరింగ్ కళాశాల తిరుపతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాకాల జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పాకాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 44 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్యానికేతన్ జట్టు 8.3 ఓవర్లలో 5 వికెట్ల తేడాతో లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో గోపిరెడ్డి 2 ఓవర్లలో 4 వికెట్లు తీసి ఉత్తమ బౌలర్‌గా ఎంపికయ్యాడు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall — The joy of life
Regional Sponsor: MITS Deemed to be University — Madanapalle Institute of Technology & Science
Gift Partner: KL (Deemed to be University)
Digital Partner: ఈనాడు.నెట్ — FM Partner — TV Partner: ఈటీవీ ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

27.12.2025, నేడు

గ్రౌండ్-I: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్)

- **ఉదయం 8:00 :** ఎస్వీ వైద్య కళాశాల, తిరుపతి × అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, తిరుపతి
- **ఉదయం 10:30 :** శ్రీపద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి × ఎస్‌డీహెచ్‌ఆర్ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి
- **మధ్యాహ్నం 2:00 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కార్వేటినగరం × పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చిత్తూరు

గ్రౌండ్-2 : ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

- **ఉదయం 8:00 :** కృష్ణతేజ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి × గేట్ డిగ్రీ కాలేజ్, తిరుపతి
- **ఉదయం 10:30 :** మదర్‌థెరెసా డిగ్రీ కళాశాల, పలమనేరు × ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి
- **మధ్యాహ్నం 2:00 :** సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, సి.గొల్లపల్లి × కుప్పం ఇంజినీరింగ్ కళాశాల, కుప్పం

28.12.2025, రేపు

గ్రౌండ్-I: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్)

- **ఉదయం 8:00 :** విజయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, చిత్తూరు × సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, పుత్తూరు
- **ఉదయం 10:30 :** ది అపోలో యూనివర్సిటీ, చిత్తూరు × ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు
- **మధ్యాహ్నం 2:00 :** సెవెన్స్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి × శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి

గ్రౌండ్-2 : ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

- **ఉదయం 8:00 :** ఎస్వీ ఓరియంటల్ కళాశాల, తిరుపతి. × ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్, తిరుపతి.
- **ఉదయం 10:30 :** వేము ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ టెక్నాలజీ, పి.కొత్తకోట × ఎస్వీ కాలేజ్ ఆఫ్ కామర్స్, తిరుపతి
- **మధ్యాహ్నం 2:00 :** నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, గూడూరు × విజయం బిజినెస్ స్కూల్, చిత్తూరు

గెలుపొందిన ఎన్‌బీకేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు

మెరిసిన కుప్పం డిగ్రీ కళాశాల — గ్రౌండ్-2 : ఎస్వీయూ స్టేడియంలో

విజయం సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎస్.సతీష్

తొలి మ్యాచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం, ఎస్వీయూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీ ఇన్ ఎడ్యుకేషన్, తిరుపతి జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన కుప్పం జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 94 పరుగులు తీసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఎస్వీయూ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 50 పరుగులు చేసింది. కుప్పం జట్టు 44 పరుగుల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. జట్టులో ఎస్.సతీష్ (21 బంతుల్లో 4×7, 6×1) 50 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

సీతమ్స్ విజయం

శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (సీతమ్స్) జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా డి.లవకుమార్

రెండో మ్యాచ్‌లో వేము డిగ్రీ కళాశాల పి.కొత్తకోట, శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (సీతమ్స్) చిత్తూరు జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన సీతమ్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా వేము జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 53 పరుగులు తీసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన సీతమ్స్ 7.3 ఓవర్లలో 55 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులో డి.లవకుమార్ (20 బంతుల్లో 4×3, 6×1) 29 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ఎన్‌బీకేఆర్ సత్తా

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా అభిలాష్

శ్రీవెంకటేశ పేరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (ఎస్వీపీపీ) పుత్తూరు, ఎన్‌బీకేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విద్యానగర్ మధ్య జరిగిన మూడో మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఎన్‌బీకేఆర్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన ఎస్వీపీపీ 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 62 పరుగులు తీసింది. తర్వాత బరిలో దిగిన ఎన్‌బీకేఆర్ 8.2 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 64 పరుగులు చేసి గెలుపొందింది. రెండు ఓవర్లలో 3 వికెట్లు తీసిన అభిలాష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ప్రసన్న వెంకన్న సేవలో జస్టిస్ హరినాథ్

వడమాలపేట, న్యూస్‌టుడే: మండలంలోని అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నునెపల్లి హరినాథ్, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఏవో వేణుగోపాల్‌రాజు, అర్చకులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ విశిష్టతను వివరించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఆలయ ఆవరణలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్, కుటుంబ సభ్యులు

చిత్తూరులో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని వినతి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: చిత్తూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఆరు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ సొసైటీ డిమాండ్ చేసింది. స్టేషన్ ఎదుట సభ్యులు శుక్రవారం నిరసన తెలిపారు. చిత్తూరు- చెన్నైకి రైలు, కాట్పాడి- చిత్తూరు- తిరుపతి రైల్వే లైన్ డబ్లింగ్ పూర్తి చేసి వందేభారత్ సర్వీసు ప్రారంభించాలని కోరారు. మహవీర్ వంతెనను పునర్నిర్మించడం, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్‌కు దారి ఏర్పాటు అంశాలతో మేనేజర్ ముత్తుస్వామికి వినతిపత్రం ఇచ్చారు. అధ్యక్షుడు తాండవమూర్తి, గోపీనాయక్, సత్య, చంద్రబాబు, మురళి, కృష్ణసింగ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

అలసత్వం వహిస్తే ఉపేక్షించం: కలెక్టర్

రామకుప్పం, న్యూస్‌టుడే: పేదలకు అందించే వైద్యసేవల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రామకుప్పం ప్రాథమిక ఆస్పత్రిని డిప్యూటీ డీఎంహెచ్‌వో గంగాదేవితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని టాటానెర్వ్ సెంటర్‌ను పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంజీవని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పలువురు రైతులు ఆయనను కలిసి హంద్రీ-నీవా జలాలు చెరువులకు అనుసంధానం చేయాలన్నారు.

● **గుడుపల్లె:** కుప్పం రింగ్ రోడ్డు అభివృద్ధిలో భాగంగా భూసేకరణ కోసం గుడుపల్లె మండలం గుత్తార్లపల్లె రెవెన్యూ పరిధిలోని భూములను పరిశీలించి రెవెన్యూ అధికారులకు సూచనలు చేశారు.

29న స్పీకర్ తిరుమలకు రాక

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తిరుమల శ్రీవారి దర్శనార్థం ఈనెల 29న తిరుమలకు రానున్నారు. మధ్యాహ్నం 2.45 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయం నుంచి బయల్దేరి సాయంత్రం 4.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. రోడ్డుమార్గాన తిరుమలకు చేరుకుంటారు. 30న ఉదయం శ్రీవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుంటారు. సాయంత్రం ఐదు గంటలకు విశాఖపట్నంకు బయలుదేరి వెళ్తారు. ఉపశాసనసభాపతి రఘురామకృష్ణమరాజు 29వ తేదీన హైదరాబాదు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డుమార్గాన తిరుమలకు చేరుకుని మరుసటి రోజు వైకుంఠ ఏకాదశి దర్శనం చేసుకోనున్నారు.

అదుపు ఎలా చేయాలో..?

మొగిలిఘాట్‌లో ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ప్రమాదాలు మాత్రం ఆగటంలేదు. ప్రమాదాల నివారణకు గతేడాది నుంచి నిధులు వెచ్చిస్తూ వివిధ రకాల చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగానే ఘాట్‌లోని ప్రధాన మలుపు వద్ద ఇటీవల సోలార్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సోలార్ స్తంభాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో స్తంభం నేలవాలింది. ఇక ప్రమాదాల నివారణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలో అంతు చిక్కడం లేదు.

- న్యూస్‌టుడే, పలమనేరు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబరు 2025, శనివారం), రేపు (28 డిసెంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

EENADU Classifieds

BUSINESS SERVICES — BUSINESS OFFER

న్యూప్రాజెక్ట్: బయో మాగ్నెటిక్ మాట్రెసెస్ హైడ్రోజన్ వాటర్ బాటిల్‌ను డైరెక్ట్ మార్కెటింగ్ చేయడం కొరకు టీంలీడర్స్ కావలెను. ప్రతిరోజు ఆదాయం. # 9959974159.

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

HEALTH & CARE — PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

MARRIAGE SERVICES

Reddy Boy, B.Tech (M) 7.2 LPA, 32 Yrs, Bharani, Wheatish, Employed in Chennai, Propertied wants Graduate Girl of Non-IT, Unemployed, Middle Class, Telugu Speaking Reddy/ Naidu (Second Marriage with Genuine Background is Acceptable). Ct- BCB. Reddy. ✆ 9444391787.

TO LET

RECENTLY Renovated Fully Furnished Independent Building Behind DMart, Air Bypass Road, Tirupati. with Huge Parking for Residence. ✆ 9663418222.

JOBS

SALES ENGINEER (Male-1 No) Exp: 0-3y. Qua: Any Degree, Telugu Must Sal: 15-20K/ Month + Incentive. Location: Chittoor. 73829 36829, 89784 07249.

Wanted female Hostel Incharges Qualification any Degree. Age limit: 25 to 45 years, Salary upto: 15000/- working location: Master minds College, Tirupati. Contact: 8978180843.

TELE CALLERS Female Qua: Any Degree & Basic System Knowledge. N Sreenath Reddy Recovery Agency, Bairagi patteda, TPT. 9032801545.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

కన్యకా పరమేశ్వరికి పూజలు

పుత్తూరు, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రాత్రి ఆర్యవైశ్య మహిళలు ఇక్షు (చెరకు) దీపాలు వెలిగించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల భక్తులు పరమేశ్వరిని దర్శించుకున్నారు.

రైతులు సహకరిస్తే సక్రమంగా రీసర్వే

పెనుమూరు, న్యూస్‌టుడే: రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దారు శ్రావణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని పులికల్లు రెవెన్యూ పరిధిలో సర్వే ప్రారంభించారు. రైతులకు ఎలాంటి అపోహలు వద్దని సూచించారు. భూ సరిహద్దులు నిర్ణయించి దస్త్రాల్లో పొందుపరుస్తామన్నారు. రీసర్వే సమయానికి అన్ని పత్రాలతో రైతులు రావాలని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ ఏపీడీగా శింగయ్య

చిత్తూరు (జిల్లాపంచాయతీ), న్యూస్‌టుడే: డీఆర్‌డీఏ ఏపీడీగా బి.శింగయ్యను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా ఆదోనిలో డ్వామా ఏపీడీగా ఉన్న ఆయనను డిప్యుటేషన్‌పై ఇక్కడకు బదిలీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీజీఆర్‌ఎస్‌లో వస్తున్న అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని డీఆర్‌వో మోహన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి శుక్రవారం జరిగిన టెలీ కాన్ఫరెన్స్‌లో కోర్టు కేసులు, రీ ఓపెన్ పిటిషన్లు, కౌంటర్ల దాఖలు, ఆడిట్ అంశాలపై రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. పీజీఆర్‌ఎస్ అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

ప్రేమను పంచిన వ్యక్తి ఏసుప్రభు

గుడిపాల: ప్రజలకు ప్రేమను పంచిన మహోన్నత వ్యక్తి ఏసుక్రీస్తు అని జేజేఎం ట్రస్టు వ్యవస్థాపకుడు గురజాల చెన్నకేశవులునాయుడు పేర్కొన్నారు. మండలంలోని బసవపల్లె, చిత్తపార, సి.బండపల్లెలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రపంచానికి శాంతి, కరుణ, నిస్వార్థ ప్రేమను బోధించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలన్నారు.

పోటీలో నిలిచి.. పతకాలు సాధించి

జాతీయ స్థాయికి ఎంపిక

వడమాలపేట, న్యూస్‌టుడే: పతకాలు అందుకోవాలని ఆ క్రీడాకారులు కఠోర సాధన చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటూ పతకాలు కొల్లగొడుతున్నారు వడమాలపేట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఇటీవల ప్రకాశం జిల్లా కొత్తపట్నం బీచ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి గ్రాప్లింగ్, రెజ్లింగ్ పోటీల్లో సత్తా చాటారు. బంగారు, వెండి, కాంస్యాలతో మెరిశారు.

పతకాలతో విద్యార్థులు

వీరే పతక విజేతలు..

బీచ్ పోటీల్లో 6 7, 8, 9 తరగతులకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. తొమ్మిది, ఏడో తరగతులకు చెందిన చేతన్ సాయి, కృష్ణ తేజ బంగారు పతకాలు సాధించారు. ధనుష్ (9వ తరగతి), సంతోష్ (8వ తరగతి), కార్తిక్ (7వ తరగతి), శ్రీజన్ (6వ తరగతి) గెలుపొందారు. కాంస్య పతకాలను తొమ్మిదో తరగతి విద్యార్థులు చరణ్‌సాయి, లోకేశ్, పార్థు గెలుపొందారు. వీరంతా జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. 2026 జనవరి 3 నుంచి 6 వరకు విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు.

క్రీడా కోటాలో ఉద్యోగం..

గ్రాప్లింగ్, రెజ్లింగ్ అండర్-13 విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించా. క్రీడా కోటలో ఉద్యోగం సాధించడమే లక్ష్యం. **- కృష్ణతేజ, 7వతరగతి**

సాధన చేస్తున్నా..

రెండు సార్లు జాతీయ స్థాయి అండర్-11 గ్రాప్లింగ్, రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యాను. రాష్ట్ర స్థాయిలో వెండి పతకం గెలిచాను. త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సాధన చేస్తున్నా. **- శ్రీజన్, ఆరో తరగతి**

స్వర్ణం గెలిచా..

చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ఆనందంగా ఉంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో క్రీడల్లో పాల్గొని గ్రాప్లింగ్, రెజ్లింగ్‌లో బంగారు పతకాలు సాధించా. జాతీయ స్థాయిలో రాణించాలని ఉంది. **- చేతన్ సాయి, 9వ తరగతి**

గాంధీ విగ్రహ కూడలిలో ..

నగరం.. పచ్చదన పరవశం

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగరంలో పచ్చదనం పరుచుకుంది. చెట్లు, మొక్కలతో ప్రధాన కూడళ్లు, రహదారులు, వీధులు కళకళలాడుతున్నాయి. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఏట వనమహోత్సవం నిర్వహిస్తున్నారు. వేప, కానుగ, అశోక తదితర రకాలు మొక్కలు నాటుతున్నారు. ప్రస్తుతం అవన్నీ ఏపుగా పెరగడంతో నీడను ఇస్తున్నాయి.

ఈ ప్రాంతాల్లో అధికం..

నగరంలోని సాయినగర్, సంతపేట విజయలక్ష్మి కాలనీ, గాయత్రినగర్, రామ్‌నగర్, బీవీ రెడ్డి, దుర్గానగర్, లక్ష్మీనగర్ కాలనీలు, గురుకృప వీధులు పచ్చదనంతో కనిపిస్తున్నాయి. మొక్కల సంరక్షణపై ప్రజలు శ్రద్ధ చూపుతున్నారు. 30 ఏళ్ల క్రితం దుర్గానగర్‌కాలనీ గృహ నిర్మాణ సహకార సంఘం ఏర్పాటైన తర్వాత కాలనీ వేగంగా అభివృద్ధి చెందింది. స్థానికులే చాలా వరకు మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దుకున్నారు.

ప్రధాన కూడళ్లలోనూ..

నగరంలోని ప్రధాన కూడళ్లలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మినీ ఉద్యానాలను పునరుద్ధరించారు. గాంధీ విగ్రహం కూడలిలో వివిధ రకాల మొక్కలు వందల్లో నాటారు. ఎంఎస్ఆర్, దర్గా, లక్ష్మీనగర్‌కాలనీ, దుర్గమ్మ ఆలయం వద్ద ఐల్యాండ్‌లను ఆధునికీకరించారు. కట్టమంచి వంతెన కింది భాగం, సీబీరోడ్డు, పుత్తూరు రోడ్డులో డివైడర్లను పచ్చదనంతో మార్చారు. వెంకటేశ్వరకాలనీలో కొత్త ఉద్యానం ఏర్పాటు చేశారు.

ఇవీ వివరాలు: ● నగరం: చిత్తూరు ● డివిజన్లు 50 ● వీధులు: 400 ● జనాభా: 2.02 లక్షలు ● గతేడాది నాటిన మొక్కలు: సుమారు 10 వేలు

పొంచి ఉన్న ప్రమాదం

పుత్తూరు పట్టణంలోని తిరుపతి- అరక్కోణం రోడ్డులో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఇక్కడి విద్యుత్తు తీగలకు లతలు అల్లుకున్నాయి. ప్రమాదం జరిగితే నానా హడావుడి చేసే విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది లతలు తొలగించాలని పలువురు కోరుతున్నారు. ప్రతి నెలా రెండో శనివారం సరఫరా ఆపేస్తున్నారని, కానీ సమస్యలకు పరిష్కారం మాత్రం చూపడం లేదని పలువురు వాపోతున్నారు. **– న్యూస్‌టుడే, పుత్తూరు**

బురద దారిలో అవస్థలు

గుడిపాల మండలంలోని చిత్తపార నుంచి ధర్మరాజుల పురం వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. బురదగా ఉండటంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం కాలినడకన వెళ్లలేకపోతున్నామని వాపోతున్నారు. వర్షం పడి చెరువు నిండిన ప్రతిసారీ ఇలానే అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, రోడ్డు బాగు చేయాలని కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, గుడిపాల**

కుక్కలున్నాయ్ జాగ్రత్త

వెదురుకుప్పం మండలంలోని ప్రధాన వాణిజ్య కేంద్రం పచ్చికాపల్లం. ఈ ప్రాంతానికి నిత్యం బయట నుంచి ఎక్కువ మంది వస్తుండటంతో రద్దీగా ఉంటుంది. ఈ ప్రాంతంలో వీధి కుక్కలు గుంపులుగా తిరగడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పలు మార్లు విద్యార్థులపై దాడులకు దిగడంతో గాయాలపాలయ్యారు. రాత్రి వేళల్లో వాహనాలను వెంబడిస్తున్నాయని, అదుపు తప్పి పడిపోతున్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో కుక్కల బెడద తగ్గించాలని అధికారులను కోరుతున్నా చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. **– న్యూస్‌టుడే, వెదురుకుప్పం**

పెచ్చులు కనిపించడం లేదా..?

జీడీనెల్లూరు మండల పరిషత్తు సమావేశ భవనం పాడైంది. 1983లో భవనం నిర్మించారు. ఇప్పటికీ ఇక్కడే సమీక్షలు, మండల సమావేశాలు నిర్వహిస్తున్నారు. పైకప్పు పెచ్చులు ఊడుతూ ప్రమాదకరంగా మారుతోంది. ఎప్పుడు పెచ్చులు పడతాయేమోనని అందరూ భయంతో ఉంటున్నారు. ప్రతి సమావేశంలో పాల్గొనే ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదన్నది స్థానికుల మాట. **– న్యూస్‌టుడే, గంగాధర నెల్లూరు**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

? మకరపట్టు ప్రభుత్వ కాలనీలో కొత్తగా మంచినీటి ట్యాంకు నిర్మించి నీరు సరఫరా చేస్తున్నారు. కానీ ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వడం లేదు. **- సురేష్** ● గుత్తేదారుతో మాట్లాడి అన్ని ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చేలా చూస్తాం. **- శివయ్య, పంచాయతీ కార్యదర్శి** – జీడీనెల్లూరు

? నాగిరెడ్డిపల్లె పరిసరాల్లో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే వాటిని సరిచేయాలి. **- స్థానికులు** ● తీగలు సరిచేసి సమస్య పరిష్కరిస్తాం. **- నరసింహులు, ఏఈ, విద్యుత్తు శాఖ** – న్యూస్‌టుడే, పూతలపట్టు

? ప్రశాంత్‌నగర్ కాలనీ, వైఎస్ కాలనీల్లో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి వేళల్లో బయటకు రాలేకపోతున్నాం. **- జయకృష్ణ** ● పరిశీలించి ఆయా వీధుల్లో దీపాలు ఏర్పాటు చేస్తాం. పాడైనవి బాగు చేస్తాం. **- వెంకట్రామిరెడ్డి, ఏఈ, నగరపాలక సంస్థ** – న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

? శ్రీకావేరిరాజుపురం ఆదిఆంధ్రవాడలో కాలువ లేక మురుగు రోడ్డుపై పారుతోంది. **- గ్రామస్థులు** ● కాలువ ఏర్పాటుపై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. **- సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో** – పాలసముద్రం

? పుణ్యసముద్రం నుంచి కాణిపాకం వెళ్లే రహదారిలో ఇరువైపులా పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. **- ప్రవీణ్‌రాజు** ● పనికిరాని మొక్కలు తొలగిస్తాం. **- సుకుమార్‌రెడ్డి, కార్యదర్శి** – న్యూస్‌టుడే, తవణంపల్లె

విద్యుత్తు అక్రమంగా వినియోగిస్తే కేసులు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: గృహాలకు అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తే జరిమానా, కేసులు నమోదు చేస్తామని ఈఈ ఇస్మాయిల్, ఎస్ఈ సురేష్ హెచ్చరించారు. శుక్రవారం ముక్కళత్తూరు, కండిగ, పాపిరెడ్డిపల్లెలో కరంటోళ్ల జనబాట నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. గతంలో లోడు తక్కువగా తీసుకున్న కనెక్షన్లకు ప్రస్తుతం 50 శాతం రాయితీ డిపాజిట్‌తో లోడు పెంచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. డీఈ శేషాద్రిరెడ్డి, ఏఈలు తనిగవేలు, వరదరాజులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలకు కృషి

పెనుమూరు, న్యూస్‌టుడే: పాడి రైతులకు మెరుగైన సేవలు అందించాలని జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. మండలంలోని రామకృష్ణాపురం, ఉగ్రాణంపల్లె పశు వైద్య కేంద్రాలను పరిశీలించారు. పాడి రైతులకు సమస్యలు లేకుండా చూడాలన్నారు. వైద్య సేవలపై ఆరా తీశారు. సీఎస్ అగ్రహారంలో మురుగు కాలువ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

పదవీకాలం పొడిగింపు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) పర్సన్ ఇన్‌ఛార్జి పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు నెలలు లేదా సొసైటీ పాలక వర్గానికి ఎన్నికలు నిర్వహించే వరకు పొడిగింపు వర్తిస్తుందని తెలిపింది.

నేడు కార్వేటినగరంలో గంధోత్సవం

కార్వేటినగరం, న్యూస్‌టుడే: కార్వేటినగరంలోని పాతసంతవీధిలో హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ నిషాన్ దర్బార్ గంధోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు హమీద్‌ఖాన్ తెలిపారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: కారు ఢీకొని ఇద్దరు గాయపడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఈనెల 12న బంగారుపాళ్యం నుంచి చిత్తూరుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దివ్యాంగులు చంద్రశేఖర్, చెంచులక్ష్మిని కారు ఢీకొంది. ఇద్దరికీ గాయాలవగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బహుమతులు ఇస్తున్న ప్రిన్సిపల్ శాంతకుమారి

హిమజ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌తో విజేతలు

ప్రతిభకు పురస్కారం

పుత్తూరు ప్రభుత్వ బాలికలు, హిమజ జూనియర్ కళాశాలల్లో శుక్రవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. మొదటి, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ కళాశాలలో మార్లియా ఫర్వానా, తమిళసెల్వి, నీరజ విజేతలుగా నిలవగా ప్రిన్సిపల్ శాంతకుమారి, అధ్యాపకులు హరితాదేవి, నందిని, కవిత, పుష్పలత బహుమతులు అందజేశారు. ● హిమజ జూనియర్ కళాశాలలో నాగిని, పవిత్ర, నితీష్‌కుమార్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ శ్రీధర్, అధ్యాపకులు భాస్కర్‌రాజు, నరసింహులు, ప్రభ ప్రశంసా పత్రాలు ఇచ్చారు. **– న్యూస్‌టుడే, పుత్తూరు**

కార్మికుల సమస్యలపై పోరాటం

పుత్తూరు, న్యూస్‌టుడే: పేదలు, కార్మికుల సమస్యలపై ఏళ్లుగా సీపీఐ రాజీలేని పోరాటం చేస్తోందని మండల కార్యదర్శి మహేశ్ పేర్కొన్నారు. పుత్తూరు- కార్వేటినగరం రోడ్డులో సీపీఐ జెండాను సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక ఉద్యమాలు, రైతు సంఘాలు, ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపినట్లు తెలియజేశారు. భూ సంస్కరణలు, కార్మికుల హక్కులు, ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతర పోరాటం చేసిందన్నారు. నాయకులు చంద్రబాబు, కృష్ణారెడ్డి, రమణ, రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రజలు ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా నివారణాధికారి వేణుగోపాల్ తెలిపారు. చిత్తూరు నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఇళ్ల పరిసరాలు మురుగు, నీటి నిల్వలు ఉంటే దోమలు వృద్ధి చెంది జ్వరాలు వస్తాయన్నారు. మలేరియా, డెంగీ, గన్యా, బోదకాలు, మెదడు వాపు వ్యాధి వచ్చే ప్రమాదం ఉందన్నారు. సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, సిబ్బంది నారాయణ, రాణి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తకు ఒప్పంద పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే థామస్

నిరుద్యోగ నిర్మూలనే ధ్యేయం

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయమని ఎమ్మెల్యే థామస్ పేర్కొన్నారు. శుక్రవారం జీడీనెల్లూరులో ఏపీఐఐసీకి కేటాయించాల్సిన భూములు పరిశీలించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆరు మండలాలకు పారిశ్రామికవేత్తలు ఎవరూ రాలేదన్నారు. దీంతో నిరుద్యోగం పెరిగిందన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు నెలకొల్పేలా చేసి ఉద్యోగాలు సృష్టిస్తామన్నారు. పారిశ్రామికవేత్తలకు ఒప్పంద పత్రాలు అందజేశారు. ప్రజాదర్బార్ నిర్వహించి అర్జీలు స్వీకరించారు. ఏఎంసీ అధ్యక్షుడు కృష్ణమనాయుడు, సహకార సంఘాధ్యక్షుడు మోహన్‌నాయుడు, యాదవ సాధికార సంఘాధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, తెదేపా మండలాధ్యక్షుడు స్వామిదాస్, ఎంపీడీవో మనోహర్‌గౌడ్, తహసీల్దారు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పుర వాహనాలకు తుప్పు

పుత్తూరు, నగరి, న్యూస్‌టుడే: పుత్తూరు, నగరి పురపాలక సంఘాల పరిధిలో వాహనాలకు రక్షణ లేకుండా పోతోంది. రూ.కోట్ల నిధులతో కొనుగోలు చేస్తున్న వాహనాలు తుప్పు పట్టి పాడవుతున్నాయి. రక్షణ షెడ్డులు లేక బయట వదిలేయడంతో ఈ పరిస్థితి ఎదురవుతోంది.

మూలకు చేర్చేశారు..

పుత్తూరు, నగరి పట్టణాల పరిధిలో తెదేపా హయాంలో మురుగు కాలువల్లో మట్టి తొలగింపునకు రూ.లక్షలు ఖర్చు చేసి పొక్లెయిన్ అందజేశారు. అయిదేళ్లు వినియోగించారు. గత ప్రభుత్వ పాలనలో పాడవగా మూలకు చేర్చారు. వైకాపా హయంలో ఎన్నికల ముందు హడావుడిగా ఈ ఆటోలు అందజేశారు. వాటిలో 70 శాతం చెట్ల కిందే మూలుగుతున్నాయి. పాడైన ఆటోలు, చెత్త తరలించే లారీలు, పాడైన ట్రాక్టర్లను వంతెన కింద వదిలేశారు. ఇప్పటికే వాటిలోని విలువైన సామగ్రిని కొందరు ఎత్తుకెళ్లిపోయారు. రెండు పట్టణాల్లో సుమారు 20 వాహనాలది ఇదే పరిస్థితి. రానున్న కౌన్సిల్ సమావేశంలో వీటి గురించి ప్రస్తావించి రక్షణ చర్యలు తీసుకుంటామని కమిషనర్లు నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి తెలిపారు.

పుత్తూరు పురపాలిక పాత కార్యాలయం ఎదురుగా వంతెన కింద పాడైన వాహనాలు

ముఖ్యమంత్రికి స్వాగతం

పెనుమూరు, పుత్తూరు, పాలసముద్రం, న్యూస్‌టుడే: తిరుపతి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎమ్మెల్యేలు కలుసుకున్నారు. తిరుపతి పశు వైద్య విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు జీడీనెల్లూరు, పూతలపట్టు, నగరి ఎమ్మెల్యేలు థామస్, మురళీమోహన్, భానుప్రకాశ్ చేరుకొని స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేశారు.



సీఎంతో ఎమ్మెల్యే భానుప్రకాశ్

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం

చిత్తూరు విద్య, క్రీడలు, పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలైతే జీవితం నాశనం అవుతోందని జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి వెంకటేశ్వరి పేర్కొన్నారు. బాల వీర్ దివాస్‌ను చిత్తూరు నగరంలోని పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించారు. డీఈవో రాజేంద్రప్రసాద్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డీఎంసీ నిర్మల, డీఎండబ్ల్యూడీవో చిన్నారెడ్డి, పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, భాజపా నాయకుడు చిట్టిబాబు పాల్గొన్నారు. ● విద్యార్థులు సన్మార్గంలో నడవాలని డీవైఈవో ఇందిర అన్నారు. తపోవనం పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ● పుత్తూరు డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

డైట్ సూపరింటెండెంట్‌పై చర్యలకు డిమాండ్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: కార్వేటినగరం డైట్ కళాశాలలో అన్యమత ప్రచారానికి ప్రోత్సహించిన సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలని విశ్వహిందు పరిషత్తు జిల్లా అధ్యక్షుడు పట్నం సురేంద్రరెడ్డి డిమాండ్ చేశారు. డీఈవో రాజేంద్రప్రసాద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల కళాశాలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్‌ను ఆహ్వానించి ప్రార్థనలు చేసినట్లు చెప్పారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజల నుంచి అర్జీల స్వీకరణ

వినతిపత్రం స్వీకరిస్తున్న మేయరు అముద

చిత్తూరు (జిల్లాపంచాయతీ), న్యూస్‌టుడే: ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కారం చూపాలని చిత్తూరు నగరపాలక సంస్థ మేయరు అముద పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు, పింఛన్లు, ఉపాధిహామీ పథకం సమస్యలపై 24 మంది అర్జీలు అందజేశారు. నగరపాలక సంస్థ ఏఈ వెంకటరామిరెడ్డి, గృహ నిర్మాణ సంస్థ డీఈఈలు వెంకటరమణ, శ్రీధర్, రెవెన్యూ అధికారులు, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే చర్యలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీఐ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని తుంబకుప్పంలో శుక్రవారం రాత్రి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయకూడదని, గ్రామాల్లో చేస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇటీవల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు, చోరీలపై వివరించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్సై ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసులు

మూడు మండలాలు తిరుపతిలో కలపాలి

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నగరి, న్యూస్‌టుడే: నగరి, నిండ్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని అఖిలపక్ష నాయకులు శుక్రవారం నిరసన చేపట్టారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో అనుపమకు వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని, గతంలో సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ, కాంగ్రెస్, వైకాపా, స్వచ్ఛంద సంస్థలు, అంబేడ్కర్ యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

పంటలపై జంట ఏనుగుల దాడి

రామకుప్పం, న్యూస్‌టుడే: తమిళనాడు నుంచి వచ్చిన జంట ఏనుగులు స్థానిక పంటలపై వరుస దాడులు చేస్తున్నాయి. గురువారం అర్ధరాత్రి మండల పరిధిలోని ననియాల, ననియాల తండా, ఏనుగులు సంరక్షణ కేంద్రం వద్ద జంట ఏనుగులు హల్‌చల్ చేశాయి. ననియాలలోని పలువురు రైతులకు చెందిన వరి, రాగి పంటలను తొక్కి నాశనం చేశాయి. వాటిని దూరంగా తరలించాలని ఎప్పటి నుంచో కోరుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. తమ న్యాయం చేయాలని కోరుతున్నారు.

జింక్ లోపం నివారిస్తే ఉత్తమ దిగుబడి

గుడుపల్లె, న్యూస్‌టుడే: వరిలో జింక్ లోపం గుర్తించి తగిన చర్యలు తీసుకుంటే ఉత్తమ దిగుబడి సాధించగలమని ఏవో రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం వెలుగు మందిరంలో నిర్వహించిన సమావేశంలో సమగ్ర పోషక యాజమాన్యం-జింక్ లోపం నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు జింక్ సల్ఫేట్ కిట్లను కుప్పం ఏఎంసీ ఛైర్మన్ జీఎం రాజు పంపిణీ చేశారు.

వైభవంగా కుంభాభిషేకం

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

పాలసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని కమ్మపాళ్యం ఓంశక్తి ఆలయంలో మహా కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి పూజలు చేశారు. ఎమ్మెల్యే జి.జగన్మోహన్ మహాగణపతి హోమం ప్రారంభించారు. మేయర్ అనురాధ, తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబునాయుడు, పార్లమెంట్ కార్యదర్శి వాసునాయుడు, గుండయ్య, బొజ్జయ్య, రవినాయుడు, వెంకటేశులు నాయుడు, చెల్లయ్య పాల్గొన్నారు.

(c) eenadu

దరఖాస్తు చేశారా?

- ఐసీడీఎస్ సత్యసాయి జిల్లాలో 69 అంగన్‌వాడీ వర్కర్ ఖాళీలు
  చివరి తేదీ: 30-12-2025.
- ఐబీఎఫ్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
  చివరి తేదీ: 28-12-2025.

ప్రాక్టీస్ బిట్స్ — బయాలజీ

1. వెంట్రుకల అధ్యయనాన్ని ఏమంటారు?
   1) ట్రైకాలజీ 2) బయాలజీ 3) అగ్రస్టాలజీ 4) 1, 3
2. కింది వాటిలో అతి చిన్న పుష్పం?
   1) రఫ్లేషియా 2) ఉల్ఫియా 3) సికోయా 4) 1, 2
3. వాణిజ్యపరంగా విలువైన నారలు ఎందులో భాగం?
   1) మృదు కణజాలం 2) స్థూలకోణ కణజాలం 3) దృఢ కణజాలం 4) సంక్లిష్ట కణజాలం
4. ఆర్కిడేసి కుటుంబ మొక్కల్లో బాష్పశీల తైలాలను ఉత్పత్తి చేసేవి?
   1) ఆస్మోఫోరా 2) లాటిసిఫెరస్‌లు 3) మకరంద గ్రంథులు 4) స్రావక కుహరాలు
5. కీటకాహార మొక్కల్లో ఉండే ప్రోటియోలైటిక్‌లను ఉత్పత్తిచేసే కణజాలం?
   1) పోషక కణజాలం 2) మృదు కణజాలం 3) సరళ కణజాలం 4) ప్రత్యేక కణజాలం
6. మొక్క శాఖీయాభాగాల నుంచి ఏర్పడే వేరుకు ఉదా?
   1) మోన్‌స్టెరా 2) మర్రి 3) టర్నిప్ 4) 1, 2

సమాధానాలు
1–1; 2–2; 3–3; 4–1; 5–4 6–4.

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కొన్ని ఎలుగుబంట్లు.. ఏనుగులైతే!

పండ్లు ఆరోగ్యానికి మంచివి. ఆపిల్ ఒక పండు. అంటే ఆపిల్ ఆరోగ్యానికి మంచిది. రెండు ప్రకటనల నుంచి ఒక కచ్చితమైన ముగింపును రాబట్టారు. ఇందులో మూడు భాగాలు ఉన్నాయి. అందుకే 'త్రిపాద'గా పేర్కొంటారు. మొదటిది ప్రధాన ప్రతిపాదన. దీనిలో సాధారణంగా ఒక సత్యం లేదా నియమం ఉంటుంది. రెండోది గౌణ ప్రతిపాదన. అందులో నిర్దిష్ట సందర్భాన్ని వివరిస్తారు. మూడోది ఆ రెండింటి నుంచి వచ్చే ఫలితం. అందుకే దానిని త్రిపాద తర్కం అంటారు. ఆంగ్లంలో శిలాజిజంగా వ్యవహరిస్తారు. రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ఈ అధ్యాయం నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. తద్వారా అభ్యర్థుల నిర్ణయ సామర్థ్యాన్ని, విమర్శనాత్మక ఆలోచన తీరును అంచనా వేస్తారు. వెన్ చిత్రాలు, పలు రకాల ప్రకటనలు, వివిధ ముగింపులు తదితరాల గురించి తెలుసుకొని పట్టు పెంచుకుంటే వేగంగా సమాధానాలను కనుక్కోవచ్చు. రెండు ప్రతిపాదనల్లో ఏదో ఒకటే సత్యమయ్యే సందర్భాలపై కూడా ఇటీవల పరీక్షల్లో ఎక్కువగా ప్రశ్నలు వస్తున్నాయి. ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాక్టీస్ చేయాలి.



త్రిపాద తర్కవాదం

సాధారణంగా ఈ ప్రశ్నల్లో భాగంగా రెండు ప్రకటనలు (ప్రవచనాలు), రెండు లేదా అంత కంటే ఎక్కువ నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ అవి నిజమే అనుకుని ఏ విధమైన నిర్ధారణకు వస్తామో కనుక్కోవాల్సి ఉంటుంది.

ప్రధానంగా ప్రవచనాలు నాలుగు రకాలు అవి:

i) అన్ని A లు B లు
ii) కొన్ని A లు B లు
iii) కొన్ని A లు B లు కాదు
iv) ఏ A కూడా B కాదు



మాదిరి ప్రశ్నలు

ఈ ప్రశ్నల్లో రెండు ప్రవచనాలు, వాటి కింద రెండు నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా నిజమని భావించి, నిర్ధారణలను గమనించి సరైన నిర్ణయం/నిర్ణయాలను ప్రవచనాల ఆధారంగా తర్కబద్ధంగా గుర్తించాలి. జవాబులను కింది ఆప్షన్ల ప్రకారం ఎంపిక చేసుకోవాలి.

1) నిర్ధారణ I మాత్రమే సరైంది అయితే 2) నిర్ధారణ II మాత్రమే సరైంది అయితే
3) నిర్ధారణ I, II లు సరైనవి అయితే 4) నిర్ధారణ I, II లు సరైనవి కాకపోతే

1 ప్రవచనాలు:
ఎ) అన్ని బస్సులు కార్లు.
బి) అన్ని కార్లు ట్రక్కులు.
నిర్ధారణలు:
I. అన్ని ట్రక్కులు బస్సులు.
II. అన్ని బస్సులు ట్రక్కులు.

వివరణ: అన్ని బస్సులు కార్లు



అన్ని కార్లు ట్రక్కులు



ఇచ్చిన రెండు ప్రవచనాల నుంచి...



అన్ని బస్సులు.. ట్రక్కులు అనే నిర్ధారణ సరైంది. **జ: 2**

2 ప్రవచనాలు: ఎ) కొన్ని కుక్కలు పిల్లులు.
బి) అన్ని పిల్లులు ఎలుకలు.
నిర్ధారణలు: I. కొన్ని పిల్లులు కుక్కలు.
II. అన్ని ఎలుకలు కుక్కలు.

వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పిల్లులు కుక్కలు అవుతాయి. **జ: I**

3 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఏనుగులు ఎలుగుబంట్లు
బి) అన్ని ఎలుగుబంట్లు పక్షులు
నిర్ధారణలు:
I. కొన్ని ఎలుగుబంట్లు ఏనుగులు
II. కొన్ని ఏనుగులు పక్షులు

వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి రెండూ సరైనవే. **జ: 3**

4 ప్రవచనాలు:
ఎ) అన్ని బల్లలు కుర్చీలు.
బి) కొన్ని కుర్చీలు పీటలు.
నిర్ధారణలు:
I. కొన్ని పీటలు కుర్చీలు.
II. ఏ బల్ల పీట కాదు.

వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పీటలు, కుర్చీలు అవుతాయి. **జ: I**

5 ప్రవచనాలు:
ఎ) అన్ని కిటికీలు తలుపులు.
బి) ఏ తలుపు గోడ కాదు.
నిర్ధారణలు:
I. కొన్ని కిటికీలు గోడలు.
II. ఏ గోడ తలుపు కాదు.

వివరణ: ప్రవపచనాలు ఎ, బి ల నుంచి....



నిర్ధారణలు I, II ల నుంచి ఏ గోడ కూడా తలుపు కాదు. **జ: 2**

6 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఆవులు కాకులు.
బి) కొన్ని కాకులు ఏనుగులు.
నిర్ధారణలు:
I. కొన్ని కాకులు ఏనుగులు.
II. అన్ని కాకులు ఏనుగులు.

వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని కాకులు ఏనుగులు అవుతాయి.

జ: I

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

జూనియర్ ఇంటర్ గణిత శాస్త్రం — సంబంధాలు, ప్రమేయాలు

ఫైనల్ పరీక్షలు 2026 — ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

ఒక మార్కు

1. $\left(2x + 1, \frac{y}{2}\right) = (3, 3)$ అయితే x, y ల యొక్క విలువలు...
   1) 1, 6 2) 2, 2 3) 3, 3 4) 7, $\frac{3}{2}$

   జ: 1
2. $A = \{1, 2, 3\}, B = \{a, b\}$ అయితే $A \times B =$ ....
   1) {(1, a) (2, b) (3, a)}
   2) {(a, 1) (b, 2) (a, 3) (b, 3)}
   3) {(1, a) (1, b) (2, a) (2, b) (3, a) (3, b)}
   4) {(1, a) (1, b) (2, b) (3, b)}

   జ: 3
3. ఒక సంబంధాన్ని కింది ఏ విధంగా తెలపవచ్చు?
   1) రోస్టర్ పద్ధతి 2) సెట్ బిల్డర్ పద్ధతి 3) ఒక బాణ పటం 4) పై మూడు రూపాల్లో

   జ: 4
4. $f(x) = \frac{|x|}{x}$ అయితే $f(0) =$ ......
   1) 1 2) −1 3) నిర్వచించలేం 4) 0

   జ: 3
5. $\frac{1}{\sqrt{x^2 - 25}}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) $(-\infty, -5) \cup (5, \infty)$ 2) $(-\infty, -5] \cup [5, \infty)$ 3) $(-\infty, -5] \cup (5, \infty)$ 4) $(-\infty, -5) \cup [5, \infty)$

   జ: 1
6. $\sqrt{|x| - x}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) R 2) $[0, \infty)$ 3) $(-\infty, 0]$ 4) Z

   జ: 1

2 మార్కులు

1. $\left(\frac{x}{3} + 1, y - \frac{2}{3}\right) = \left(\frac{5}{3}, \frac{1}{3}\right)$ అయితే x, y విలువలను కనుక్కోండి?

జ: $\frac{x}{3} + 1 = \frac{5}{3}, y - \frac{2}{3} = \frac{1}{3}$

$\frac{x}{3} = \frac{5}{3} - 1, y = \frac{1}{3} + \frac{2}{3}$

$\frac{x}{3} = \frac{2}{3}, y = \frac{3}{3}$

$x = 2, y = 1$

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: యు.ప్రసన్న కుమార్

భక్తుల భద్రత.. ప్రజల రక్షణతోనే గౌరవం

❖ మాదక ద్రవ్యాల కట్టడి అభినందనీయం ❖ డీపీవో ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: కలియుగ వైకుంఠంగా పిలిచే తిరుమలకు ప్రపంచ వ్యాప్తంగా వచ్చే భక్తులకు భద్రత.. ప్రజలకు రక్షణ కల్పించినప్పుడే పోలీసుల పట్ల గౌరవం పెరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పోలీసు కవాతు మైదానంలో రూ.6.41 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, డీఐజీ షేముషీ, ఎస్పీ సుబ్బరాయుడుతో కలసి ప్రారంభించారు. అంతకు ముందు పోలీసు దళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అక్కడున్న విజిటర్స్ బుక్‌లో తన అభిప్రాయాన్ని.. సూచనలు రాశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. రౌడీయిజం చెలాయిస్తే కుదరదని హెచ్చరించారు. అరాచకాలు.. సెటిల్‌మెంట్లకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని.. ముఖ్యంగా తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసు శాఖను సీఎం అభినందించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ కట్టడి.. పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను కొనియాడారు.

ముఖ్యమంత్రితో ప్రజాప్రతినిధులు, అధికారులు

సాంకేతికతతో నేర నియంత్రణ

నేరస్థుల కంటే పోలీసులు ఎక్కువగా ఆలోచించినప్పుడే నేరాల కట్టడి సాధ్యమని తెలిపారు. సాంకేతికత సహకారంతో నేరాలు పసిగట్టడం.. నిందితులను పట్టుకోవడం సులభమని గుర్తు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల సాయంతో నేరాలకు సంబంధించిన ఆధారాలను భద్రపరుచుకోవాలని సూచించారు. నేరం జరిగిన తర్వాత పోలీసులు వ్యవహరించే తీరు గట్టిగా ఉండాలన్నారు. విజుబుల్.. ఇన్‌విజుబుల్ పోలీసింగ్ విధానం అనుసరించాలని పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారు.. అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. చట్ట విరుద్ధమైన చర్యలు ఎప్పుడూ ఆమోద యోగ్యం కావని పేర్కొన్నారు. మహిళల భద్రతకు పెద్దపీట వేయాలని ఆదేశించారు.

వైకుంఠ దర్శనాల్లో అప్రమత్తం

స్వామి కొలువైన ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసుల చర్యలు ఉండాలని సీఎం సూచించారు. వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తుల భద్రత విషయంలో పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం.. అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. మరింతమంది పోలీసులతో పటిష్ఠ చర్యలు చేపట్టాలని తెలిపారు. దేవాలయాల్లో దాడులు.. దొంగతనాలు ఇప్పుడు లేవని గుర్తుచేశారు. కలెక్టర్ వెంకటేశ్వర్, మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, రామకృష్ణ, కోనేటి ఆదిమూలం, బొజ్జల సుధీర్‌రెడ్డి, మురళీమోహన్, విజయశ్రీ, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, సుగుణమ్మ, రవి నాయుడు, నరసింహయాదవ్, గాలి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రాజు కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి పరామర్శ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకుడు, ఎన్టీఆర్ వీరాభిమాని ఎన్టీఆర్ రాజు కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరామర్శించారు. శుక్రవారం తిరుపతి పర్యటనకు వచ్చిన ఆయన బైరాగిపట్టెడలోని ఎన్టీఆర్ రాజు నివాసానికి చేరుకున్నారు. ఆయన చిత్రపటం ముందు తెదేపా జెండా ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు తెదేపా మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తదితరులు

శ్రీవారి ఆలయం ఎదుట కుటుంబ సభ్యులతో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్, జస్టిస్ వీరేందర్ అగర్వాల్ కుటుంబం, జస్టిస్ అర్చన పూరి కుటుంబం

శ్రీవారి సేవలో న్యాయమూర్తులు, ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్, పంజాబ్, హరియాణా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వీరేందర్ అగర్వాల్, జస్టిస్ అర్చనా పూరిలు శుక్రవారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున శ్రీవారి అభిషేక సేవలో, ఉదయం వీఐపీ బ్రేక్‌లో కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి మూలమూర్తి సేవలో వారు పాల్గొన్నారు. వీరితోపాటు హైకోర్టు రిజిస్ట్రార్ వీ.ఎస్.ఎస్.శ్రీనివాసశర్మ, బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్, డీఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, చిత్తూరు ఎస్పీ తుషార్ డూడీ తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు.

బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా

జిల్లా వార్తలు

'విజిలెన్స్'లో డీజీపీ ఆకస్మిక తనిఖీలు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి ప్రాంతీయ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాన్ని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా శుక్రవారం తనిఖీ చేశారు. రెండేళ్ల రికార్డులు పరిశీలించారు. తితిదేలో అవినీతి అక్రమాలు, తుడాలో నిధుల దుర్వినియోగం, ఆడుదాం - ఆంధ్రాలో అవినీతి కేసుల దర్యాప్తు గురించి ఆరాతీశారు. అధికారులు, సిబ్బంది బృంద పనితీరు, క్షేత్రస్థాయి దర్యాప్తు, సేకరించిన వాస్తవాలు పరిశీలించి అభినందించారు. విజిలెన్స్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని విజిటర్ బుక్‌లో డీజీపీ రాశారు.

విజిటర్ బుక్‌లో రాస్తున్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్ చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. తిరుమల టూటౌన్ సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాలమేరకు.. పశ్చిమబంగకు చెందిన సందీప్ మండల్ కొన్ని రోజులుగా తిరుమలలో తిరుగుతున్నాడు. మధ్యాహ్నం అకస్మాత్తుగా చిన్నపిల్లల వెంటపడుతూ చంపేస్తానంటూ బెదిరించడంతో సమీపంలోని ట్యాక్సీ డ్రైవర్లు అతడిని పట్టుకుని టూటౌన్ పోలీసులకు అప్పగించారు. అతని మానసిక పరిస్థితిని అంచనా వేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వరుస దొంగతనాలతో బెంబేలు

వెంకటగిరి: పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చాకలివీధిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు రమేష్ నివాసంలో చోరీ జరిగింది. వీరు నెల్లూరులో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లి గురువారం రాత్రి ఇంటికి రాగా తలుపులు పగులగొట్టి బీరువాలోని 15 సవర్ల బంగారు, రూ.35 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ● హనుమాన్‌నగర్‌లో నివాసం ఉంటున్న బెటాలియన్ విశ్రాంత ఏఎస్సై బాలకృష్ణ ఇంటిలో చోరీ జరిగింది. వీరు బంధువుల నివాసానికి వెళ్లి గురువారం రాత్రి వచ్చేసరికి ఎవరో తలుపులు పగులగొట్టి బీరువాలో ఉన్న ఐదు సవర్ల బంగారు చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీఐ వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే క్రమంలో పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో చోదకుడి మృతి

రేణిగుంట, న్యూస్‌టుడే: బస్సును నిలిపి రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో చోదకుడు మృతి చెందాడు. పట్టణ పోలీసుల కథనం మేరకు... తెలంగాణ రాష్ట్రం నల్గొండ బీట్ మార్కెట్‌కు చెందిన ఇల్లేందుల మధుసూదన్(70) ట్రావెల్ బస్సు చోదకుడిగా జీవనం సాగిస్తున్నాడు. గురువారం యాత్రికులతో తిరుమలకు బయలుదేరాడు. అర్ధరాత్రి మండలంలోని ఆర్.మల్లవరం గ్రామ సమీపంలోని లాడ్జీ ఎదుట బస్సును రోడ్డు పక్కన నిలిపి లాడ్జీలో గదుల విషయమై విచారించి తిరిగి బస్సు వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా రేణిగుంట నుంచి శ్రీకాళహస్తి వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం మధుసూదన్‌ను ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో మధుసూదన్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించినట్లు తెలిపారు. మృతుడి భార్య ఉషారాణి ఫిర్యాదుతో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై అత్యాచారం?

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలంలో ఒంటరిగా పొలం పనులు చేస్తున్న ఓ వివాహితను ముగ్గురు యువకులు బలవంతంగా అడవిలోకి తీసుకువెళ్లగా వారిలో ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ పార్థసారథి తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రమాదాల నియంత్రణే ధ్యేయం

తిరుపతి (ఆర్టీసీ), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలు నియంత్రించి, ఇంధన పొదుపు పెంచాలని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణాధికారి (డీపీటీవో) జగదీష్ ఆదేశించారు. ప్రమాదాలు, అజాగ్రత్తగా బస్సు నడపడం, ప్రయాణికుల ఫిర్యాదులు, తక్కువ కేఎంపీఎల్ ఉన్న డ్రైవర్లకు శుక్రవారం తిరుపతిలోని డీపీటీవో కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని 11 డిపోల్లో గుర్తించిన డ్రైవర్లతో పాటు ప్రతి డిపో నుంచి ఐదుగురు ఆన్‌కాల్ డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లకు కేఎంపీఎల్ పెంచడానికి, పనితీరు మెరుగుపరుచుకోవడానికి, ప్రయాణికుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై డీపీటీవో జగదీష్ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీరు (సీఎంఈ) బాలాజీ, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (సీటీఎం) విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీటీవో జగదీష్

గంగమ్మగుడి అభివృద్ధికి సహకరిస్తాం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: శ్రీతాతయ్యగుంట గంగమ్మను హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఘనస్వాగతం పలికారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తెదేపా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, శాప్ ఛైర్మన్ ఎ.రవినాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణలకు దర్శన ఏర్పాట్లు చేశారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో హోంమంత్రి అనిత తదితరులు

జగన్ పుట్టినరోజు వేడుకల్లో కత్తితో హల్‌చల్

యువకులపై కేసు నమోదు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విందూరు గ్రామానికి చెందిన కొందరు యువకులు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వీడియోలను, ప్రజలకు భయాందోళన కలిగించేలా ఫొటోలు షేర్ చేయడంతో శుక్రవారం గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. గ్రామీణ ఎస్సై తిరుపతయ్య వివరాల మేరకు.. గ్రామానికి చెందిన యువకులు గ్రామంలో రోడ్లపై కత్తులతో హల్‌చల్ చేశారు. ఈ సందర్భంగా కేక్ కోసి టపాకాయలు పేలుస్తూ వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టి ప్రజలను భయాందోళనకు గురిచేశారు. పట్టణానికి చెందిన టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు లల్లూ.. ఫిర్యాదు మేరకు యువకులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

వేడుకల్లో కత్తి చూపుతున్న యువకుడు

(c) eenadu

పలమనేరు
•పలమనేరు • కుప్పం •పుంగనూరు

హోంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం

బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న డీఎస్పీ ప్రభాకర్

పలమనేరు, న్యూస్‌టుడే: పెద్దపంజాణి పోలీసుస్టేషన్‌కు చెందిన హోంగార్డు రామేగౌడ కుటుంబానికి పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ నెల 21న రామేగౌడ వి.కోట బస్టాండులో నిల్చొని ఉండగా.. గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం బెంగళూరుకు తరలించారు. పోలీసుశాఖ తరఫున భార్య హిమబిందుకు శుక్రవారం ఆర్థికసాయం అందించారు.

తితిదేకు కూరగాయల వితరణ

వాహనంలో కూరగాయలు పంపుతున్న సభ్యులు

పలమనేరు, న్యూస్‌టుడే: తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి 15 టన్నుల కూరగాయలను బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు శుక్రవారం వితరణగా ఇచ్చారు. ఆలయానికి చెందిన ప్రత్యేక వాహనంలో వివిధ రకాల కూరగాయలను శ్రీవారి సేవకుడు కప్పల్లె రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో తరలించారు. కార్యక్రమంలో సభ్యులు సుధాకర్, జయశంకర్, రూపేష్, కిరణ్, కిషోర్‌స్వామి పాల్గొన్నారు.

ఆర్ఎస్‌కే సిబ్బందే బాధ్యులు

మాట్లాడుతున్న ఏడీఏ శివకుమార్

చౌడేపల్లె, న్యూస్‌టుడే: రైతులకు యూరియా కొరత సమస్యలు వస్తే రైతు సేవా కేంద్రం సిబ్బంది బాధ్యులని పుంగనూరు డివిజన్ సహాయ సంచాలకుడు శివకుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ భవనంలో ఆర్ఎస్‌కే సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్‌కే సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి సాగు చేసిన పంటల వివరాలను సేకరించాలన్నారు. గ్రామాల్లో పర్యటించి పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయాధికారులు మోహన్‌కుమార్, రాధ, జ్యోతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేరుకు నలుగురు.. పని చేస్తుంది ఇద్దరు..!

- అరకొరగా అందుతున్న వైద్యసేవలు
- ప్రజలకు తప్పని తిప్పలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పదేపదే చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అమలుకావడం లేదు. ఇందుకు చౌడేపల్లె మండలంలోని పీహెచ్‌సీలే నిదర్శనం. మండలానికి కేటాయించిన రెండు పీహెచ్‌సీల్లో నలుగురు వైద్యులను నియమించారు. అయితే అందులో ఇద్దరు డిప్యుటేషన్‌లో ఉండటంతో ప్రజలకు సరైన సేవలు అందడం లేదు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఒకరు ఏడాదిగా డిప్యుటేషన్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఒకరు మాత్రమే సేవలందిస్తున్నారు.

చౌడేపల్లె పీహెచ్‌సీ

రెండో పీహెచ్‌సీ లద్దిగంలో..

వైకాపా ప్రభుత్వంలో ఆర్భాటంగా మండలానికి రెండో పీహెచ్‌సీ మంజూరు చేసి ఇద్దరు వైద్యులను నియమించి దానిని లద్దిగంలో ఏర్పాటు చేశారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించకపోవడంతో పాటు అద్దె భవనంలో కొంతకాలం నిర్వహించారు. ప్రస్తుతం దానిని రద్దు చేసి అదే గ్రామంలోని విలేజ్ క్లినిక్‌లో నిర్వహిస్తున్నారు. అక్కడ కూడా ఒకరు ఏడాదిగా డిప్యుటేషన్‌పై వెళ్లారు.

ఇదీ పరిస్థితి..

ప్రస్తుతం ఉన్న వైద్యులు తరచూ జిల్లా ఆసుపత్రిలో సమావేశాలకు వెళ్లడంతో ప్రజలకు సేవలు కరవుతున్నాయి. ప్రాణాపాయ స్థితిలో వస్తే కనీసం ప్రాథమిక చికిత్స చేసేవారు కరవవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. చేసేదేమీ లేక నర్సులు, అటెండర్ ప్రాథమిక చికిత్స చేస్తున్నారు. స్టాఫ్ నర్సు పోస్టులు మూడు ఉండగా.. ఇద్దరు మాత్రమే ఉన్నారు. అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో వైద్యులు ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు: సమస్య: చౌడేపల్లె రోడ్డు అనుసంధాన వీధుల్లో వీధిదీపాలు వెలగడం లేదు. – నారాయణ
సమాధానం: వీధిదీపాల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – మహేష్, డీఈఈ

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని కాకతీయ ప్రాంతంలో కాలువలు మురుగుతో నిండిపోయాయి. – రహింబాష్, పలమనేరు
సమాధానం: పరిశీలించి కాలువలు శుభ్రం చేయిస్తాం. – ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణం ప్యాలెస్ రోడ్డులోని పార్కు, కూడలి వద్ద సీసీ రోడ్డు కింద తాగునీటి పైపులు పగిలి నీరు వృథాగా పోతోంది. – సతీష్ కుమార్
సమాధానం: తాగునీటి పైపులకు మరమ్మతులు చేయిస్తాం. – శ్రీనివాసరావు, కమిషనర్

విజేతలతో కేజీబీవీ పాఠశాల అధ్యాపకులు

శ్రీచైతన్య జూ.కళాశాల విద్యార్థులు

పోటీ పడ్డారు.. బహుమతులు సాధించారు..!

పలమనేరు, న్యూస్‌టుడే: గంగవరం మండలం కేజీబీవీ పాఠశాల, శ్రీచైతన్య జూనియర్ కళాశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ నిర్వహించారు. కేజీబీవీకి చెందిన 8వ తరగతి విద్యార్థులు సుమతి, సౌజన్య ప్రథమ, తృతీయ బహుమతులు పొందగా, 9వ తరగతి విద్యార్థిని అక్షయ ద్వితీయ బహుమతి అందుకున్నారు. ప్రధానోపాధ్యాయిని కోమలదేవి విద్యార్థులను అభినందించారు. * శ్రీచైతన్య జూ.కళాశాలకు చెందిన మణిషా, హని, నాగశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. ప్రిన్సిపల్ లక్ష్మీసుధ బహుమతులు పంపిణీ చేశారు.

గుట్టావారిపల్లెలో కరెంటోళ్ల జనబాట

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని గుట్టావారిపల్లెలో విద్యుత్తు అధికారులు కరెంటోళ్ల జనబాట నిర్వహించారు. ఈఈ శ్రీనివాసమూర్తి గ్రామంలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గం చూపారు. వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏఈ మహేంద్రరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

ఆలకించి పరిష్కరించారు..!

స్పందనకు వందనం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు 'ఈనాడు'కు తెలపడంతో 'మేమున్నాం.. మీకు తోడుగా'లో సమస్యపై వార్తలు రావడంతో అధికారులు చొరవ తీసుకుని పరిష్కరించారు. ▸▸ కుప్పంలోని పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ సమీపంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు. ▸▸ పట్టణం ప్రధాన రహదారిలో తాగునీటి పైపుకు లీకేజీ అరికట్టారు. ▸▸ కమతమూరు వెళ్లే మార్గంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ▸▸ పైబాట వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభం ఒరిగిపోవడంతో స్తంభాన్ని మార్చేలా చర్యలు తీసుకున్నారు. ▸▸ కృష్ణగిరి-పలమనేరు జాతీయ రహదారిలోని బైరగానిపల్లె వద్ద కుప్పం సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటారు. ▸▸ కమతమూరులో ప్రజలకు నీరు సరఫరా అయ్యే బోరుకు నూతన పైపులు ఏర్పాటు చేశారు. ▸▸ కృష్ణగిరి-పలమనేరు జాతీయ రహదారిలో పడిన గుంతలను పూడ్చారు. ▸▸ అమరావతి కాలనీలో విద్యుత్తు స్తంభాలు లేక కర్రలపై విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసుకోవడంతో... రెస్కో సిబ్బంది పరిశీలించి స్తంభాలు ఏర్పాటు చేశారు. ▸▸ **పుంగనూరు:** పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను కమిషనర్ మధుసూదనరెడ్డి, డీఈఈ మహేష్ స్పందించి పరిష్కరించారు. ▸▸ ఈ నెల 20న నక్కబండ పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ▸▸ 21న కొత్తఇండ్లు, మేలుపట్ల, ▸▸ 25న మహబూబ్‌నగర్‌లో వీధిదీపాలు వెలగడం లేదని వార్త రావడంతో కొత్తవి ఏర్పాటు చేయించారు. ▸▸ **పలమనేరు:** బొడుగులబైల్ వీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. **పుంగనూరు గ్రామీణ:** పూజగానిపల్లెలో కార్యదర్శి రమణ కార్మికుల చేత పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో ఓంశక్తి భక్తుల పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని శెట్టిపల్లెలో గురుదారం రాళ్ల అమ్మవారి భక్తులు భక్తిశ్రద్ధలతో ఓంశక్తి పూజలు చేపట్టారు. మేల్‌మరువత్తూరు ఓంశక్తి అమ్మవారికి మాలధారణ చేసిన భక్తులు అమ్మవారిని పల్లకిలో కొలువుదీర్చి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు జరిపారు. గురుశక్తి నారాయణస్వామి ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారి పాటలతో భజనలు, నృత్యాలు చేశారు.

శెట్టిపల్లెలో భజన చేస్తున్న ఓంశక్తి భక్తులు

బాటగంగమ్మకు అభిషేక పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక బాటగంగమ్మ ఆలయంలో భక్తులు అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపారు. పంచామృతాభిషేకం, సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరణ చేసి అర్చనలు చేశారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

అన్నప్రసాద పాత్రల వితరణ

గంగవరం: మండలంలోని కీలపట్లలో వెలసిన శ్రీకోనేటి రాయస్వామికి దాతలు అన్నప్రసాద పాత్రలు వితరణ చేశారు. పలమనేరుకు చెందిన రేవల్ల రాజశేఖర్ నాయుడు, రత్నమ్మ, విష్ణుష రూ.30వేలు విలువ చేసే పాత్రలను దేవాలయ అధికారి గజేంద్రకు అందజేశారు.

న్యాయం చేయకుండా దౌర్జన్యం చేస్తున్నారు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రోడ్డు నిర్మాణం కోసం తమకు న్యాయం చేయకుండా దౌర్జన్యం చేస్తున్నారని మిట్టపల్లెకు చెందిన సంపంగి కుటుంబీకులు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. నాగిరెడ్డిపల్లె గ్రామానికి రోడ్డు ఏర్పాటులో భాగంగా తమ పొలంలోని ఎనిమిది కొబ్బరి చెట్లను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పొలంలో దారి ఏర్పాటుకు ఎలాంటి పరిహారం ఇవ్వకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని చెప్పారు. న్యాయం చేయాలని ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకులు దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. బాధిత కుటుంబీకులకు వైకాపా రాష్ట్ర కార్యదర్శులు కృష్ణమూర్తి, రెడ్డెప్ప, వైకాపా నాయకులు మద్దతు తెలిపారు. స్థానిక ఎస్సై చందనప్రియ, పోలీసు సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితులతో చర్చించారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన బాధిత కుటుంబీకులు

మహిళా సంఘాలు బలోపేతం చేయాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు వెలుగు మండల సమాఖ్య సభ్యులు, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టి కృషి సాగించాలని మండల తెదేపా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వెలుగు సంఘాల్లోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించాలన్నారు. రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ విశ్వనాథనాయుడు, మండల మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల, పీఏసీఎస్ ఛైర్మన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

పారిశుద్ధ్యం కనుమురుగు..!

శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ బీఎం గొల్లపల్లెలో పారిశుద్ధ్యం కొరవడింది. డ్రైనేజీ కాలువలు లేనందున మురుగు నీరు వీధుల్లో నిల్వ ఉంటోంది. అపరిశుభ్రత వల్ల దోమలు, దుర్వాసన బాధలు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగుపరచాల్సిందిగా కోరుతున్నారు. – న్యూస్‌టుడే, శాంతిపురం

సామాజిక భవనం.. అర్ధంతర నిర్మాణం

శాంతిపురం మండలం సి.బండపల్లె పంచాయతీ కేంద్రంలో సామాజిక భవన నిర్మాణం అర్ధంతరంగా మారింది. సుమారు పదేళ్ల కిందట ప్రారంభించిన నిర్మాణం నిధుల కొరత వల్ల పునాదులకే పరిమితమైంది. ప్రభుత్వం వెంటనే స్పందించి భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తే.. స్థానికంగా సామాజిక అవసరాలకు ఉపయోగపడుతుందని గ్రామస్థులు అంటున్నారు. – న్యూస్‌టుడే, శాంతిపురం

దండపల్లెలో దుర్గంధం

అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో మండలంలోని పలు గ్రామాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. వీధుల్లో పారిశుద్ధ్య లోపం తలెత్తడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. దండపల్లెలో కాలువలు లేకపోవడంతో మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తోంది. సిమెంటు రోడ్లు వేసి కాలువలు నిర్మించకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొంటున్నారు. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, గంగవరం

ముళ్లపొదళ్లతో ఇక్కట్లు

పుంగనూరు పట్టణంలోని పలు ప్రధాన వీధుల్లోని ఖాళీ స్థలాల్లో ముళ్ల పొదలు పెరిగిపోయాయి. దోమలు, విషసర్పాలకు నివాసాలుగా మారాయి. గృహాల మధ్య పెరుగుతున్న ముళ్లపొదలను తొలగించేలా పురపాలక అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పుంగనూరు

పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

సిలిండర్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు: పీఎం ఉజ్వల్ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో పీఎంయూవై ద్వారా 117 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు ఇన్బనాథన్, కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, సూపర్‌బజార్ అధ్యక్షుడు ఆర్వీ బాలాజీ, నాయకులు సుబ్రహ్మణ్యంగౌడు, నాగరాజురెడ్డి పాల్గొన్నారు. * పూతలపట్టు మండలం కమ్మగుట్టపల్లెలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చిన కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని ఆశీర్వదించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు స్వాగతం పలికి చందన పుష్పాలు సమర్పించారు.

మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం లక్ష్యం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కడా, రోవర్ సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించారు. రైతులు పండించిన ఉత్పత్తులు విక్రయించడానికి రోవర్ యాప్ సహాయపడుతుందన్నారు. కార్యక్రమంలో పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్ బాబు, పుర ఛైర్మన్ సెల్వరాజ్, ఏఎంసీ ఛైర్మన్ జీఎం రాజు పాల్గొన్నారు.

మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభిస్తున్న కంచర్ల శ్రీకాంత్, సురేష్‌బాబు

ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కృషి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఏపీఎం లలిత అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, సాగులో పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవడానికి అవలంబించాల్సిన విధానాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఏవో గీతాకుమారి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో ఏపీఎం భువనేశ్వరి, ఎంఈవో మహబూబ్ బాషా పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి శ్రేయస్కరం

మాట్లాడుతున్న ఏపీఎం శివకుమార్

సోమల, న్యూస్‌టుడే: మారుతున్న వాతావరణ మార్పులు, ఆహార పదార్థాల తీరు, పెరుగుతున్న రసాయనాల వినియోగంలో ప్రజారోగ్యానికి ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరమని ఏపీఎం శివకుమార్ తెలిపారు. స్థానిక మహిళా సమైక్య కార్యాలయంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యంపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి నాంచారమ్మ, ఎంఈవో శివరత్న, ఏఈవో మంజుల, సీహెచ్‌వో అమర, సీసీలు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఈడిగపల్లె సమీపంలోని ఓ డాబా వెనుక మద్యం విక్రయిస్తున్న శ్రీనివాసులను శుక్రవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి 48 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమణ తెలిపారు.

హెల్మెట్ల పంపిణీ

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని గుడియాత్తం రహదారిలో శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి ఏఎస్సై పళణి ఆధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్లు అందించారు.

శిరస్త్రాణం అందజేస్తున్న పళణి

సీసీ రోడ్లు ప్రారంభం

పుంగనూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలే వైకాపా గెలుపునకు సోపానాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కమతంపల్లె, నల్లరాళ్లపల్లె గంగమ్మ గుడి సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి యాదవ్, చంద్రారెడ్డి యాదవ్, అనీషా రెడ్డి, శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు.

న్యాయం చేయాలని మొర

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఇంటిపై విద్యుత్తు తీగలు వచ్చేలా స్తంభం ఏర్పాటు చేయరాదని ప్రశ్నించినందుకు తమ కుటుంబ సభ్యులపై కొందరు దాడి చేశారని చంద్రమాకులగడ్డకు చెందిన బాలసుబ్రహ్మణ్యం పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వ్యక్తుల నుంచి ప్రాణహాని ఉందని వాపోయారు.

WANTED
Ex-Servicemen at Ramanathapuram Toll Plaza on NH-75 (Mangalore - Thiruvannamalai Section) Tal - V.Kota. Dist- Chittoor
Contractor
Hule Constructions Pvt. Ltd
Send your resume to ramnathpuram@huleconstructions.com

పంటలపై జంట ఏనుగుల దాడి

రామకుప్పం, న్యూస్‌టుడే: తమిళనాడు నుంచి వచ్చిన జంట ఏనుగులు స్థానిక పంటలపై వరుస దాడులు చేస్తున్నాయి. గురువారం అర్ధరాత్రి మండల పరిధిలోని ననియాల, ననియాల తండా, ఏనుగులు సంరక్షణ కేంద్రం వద్ద జంట ఏనుగులు హల్‌చల్ చేశాయి. ననియాలలోని పలువురు రైతులకు చెందిన వరి, రాగి పంటలను తొక్కి నాశనం చేశాయి.

పులిచెర్లను తిరుపతి జిల్లాలో చేర్చాలి

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని మండల వృక్ష సంపద పెంపకందార్ల సహకార సంఘం అధ్యక్షుడు సిద్ధనాగులు తహసీల్దారు జయసింహకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.

జింక్ లోపం నివారిస్తే ఉత్తమ దిగుబడి

గుడుపల్లె, న్యూస్‌టుడే: వరిలో జింక్ లోపం గుర్తించి తగిన చర్యలు తీసుకుంటే ఉత్తమ దిగుబడి సాధించగలమని మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం వెలుగు మందిరంలో నిర్వహించిన సమావేశంలో సమగ్ర పోషక యాజమాన్యం-జింక్ లోపం నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు జింక్ సల్ఫేట్ కిట్లను కుప్పం ఏఎంసీ ఛైర్మన్ జీఎం రాజు పంపిణీ చేశారు.

రక్తదాతలు.. ప్రాణ రక్షకులు..!

✦ అత్యవసరాల్లో ఆదుకుంటున్న యువకులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తూ.. ప్రాణ రక్షకులుగా నిలుస్తున్నారు ఆ యువకులు. పలువురికి రక్తదానం చేయాలని ఉన్నా ఎన్నో అపోహలతో రక్తదానం చేసేందుకు ముందుకు రావడం లేదు. రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడటమే కాకుండా, దానం చేసిన వారి శరీరంలో కొత్త రక్తం చేరి మరింత ఆరోగ్యవంతులవుతారని వైద్యులు చెబుతున్నారు. కుప్పంలో కొందరు యువకులు అత్యవసరాల్లో రక్తదానం చేస్తూ తోటి వారికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

అవగాహన పొంది..

నేను ఇప్పటివరకు 13 సార్లు రక్తదానం చేశా. రక్తదాన శిబిరాల్లో కాకుండా అత్యవసర సమయాల్లో సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే సందేశాలను చూసి రక్తదానం చేసేందుకు వెళ్తుంటాను. ప్రతి ఒక్కరూ అవగాహన పొంది, రక్తదానం చేయాలి. **- అనిల్‌కుమార్ నాయక్, పీఎంకే తండా, రామకుప్పం**

అవసరానికి సాయం..

ఐదు నెలలకోసారి అత్యవసరంలో ఉన్న వారికి రక్తదానం చేస్తున్నాను. ఇప్పటివరకు 16 సార్లు రక్తదానం చేశా. ఆపదలో ఉన్న వారికి నేనిచ్చే రక్తం ద్వారా వారిని కాపాడటం ఎంతో సంతృప్తినిస్తోంది. **- ప్రశాంత్, శీగలపల్లె, కుప్పం**

సంపూర్ణ ఆరోగ్యం..

ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయడం ద్వారా శరీరంలో నూతన రక్తం చేరుతుంది. దీంతోపాటు రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడే అవకాశం వస్తుంది. ఇప్పటివరకు 12 సార్లు రక్తదానం చేశా. **- మహేంద్రబాబు, ప్రైవేటు ఉద్యోగి, శాంతిపురం**

ఉపయోగాలు వివరించాలి..

రక్తదానం చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను ప్రజలకు తెలపాలి. అప్పుడే అందరూ స్వచ్ఛందంగా ముందుకు వస్తారు. ఇప్పటివరకు 12 సార్లు రక్తదానం చేశా. ఇకపై కూడా చేస్తాను. **- నవదీప్, కుప్పం**

మతిస్థిమితం లేని మహిళకు గాయాలు.. రొంపిచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని రొంపిచెర్ల క్రాస్ వద్ద మతిస్థిమితం లేని మహిళ రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని గాయపడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సదుం మండలానికి చెందిన ఆదిలక్ష్మికి మతిస్థిమితం సరిగా లేదు. శుక్రవారం రొంపిచెర్ల క్రాస్‌లో రోడ్డుపై తిరుగుతుండగా వాహనం ఢీకొంది. స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ముగ్గురికి స్వల్పగాయాలు.. రామకుప్పం, న్యూస్‌టుడే: కారు-లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. పంద్యామలమడుగుకు చెందిన మురళీకృష్ణ, శుక్రవారం స్నేహితులతో కలిసి కుప్పం నుంచి వి.కోటకు కారులో వెళ్తుండగా.. ఎదురుగా వచ్చిన లారీ ఢీకొంది. ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-1 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant P.Amreen, W/o Shabeer Basha, R/o 4/56, Pedduru, Ramakuppam Mandal, Chittoor District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE

Schedule-A (As per registered Doc. No.7058/2025)
Chittoor District Registration, Kuppam Sub Registration, Ramakuppam Mandal, Ramakuppam Grama Panchayat and Village, Sy.No.183, an extent of 2555 sq.feet or 283.88 sq.yards, East. West 73 feet or 22.25 meters, North South 35 feet or 10.67 meters of vacant site, bounded by **East:** House of Sankarappa, **West:** Road, **North:** House of Akbar, **South:** House of Suresh Family Members.

Schedule-B (As per registered Doc. No.6140/2022)
Chittoor District Registration, Kuppam Sub Registration, Ramakuppam Mandal, Ramakuppam Grama Panchayat and Village, Sy.No.56/6, Ist ward, Ramnagar, Near Door No. 1-199, an extent of 1250 sq.feet or 138.88 sq.yards, East. West 25 feet or 7.57 meters, North South 50 feet or 15.15 meters of vacant site, bounded by: **East:** House of Ramachandrappa, **West:** House of Adilakshmi, **North:** Road, **South:** Vacant site of Valli.

Sd/- **M.S.S. PRASAD**
Advocate & Legal Advisor,
Shriram Finance Ltd., ONGOLE

(c) eenadu

మంజూరు 589 పంపిణీ 228

పీఎంఎంఎస్‌వైపై కొరవడిన అవగాహన

అల్లవరం, న్యూస్‌టుడే: మత్స్యకారులకు కోసం అమలు చేస్తున్న కీలక పథకంపై జిల్లాలోని గంగపుత్రులకు అవగాహన కొరవడింది. కేంద్రం భారీగా యూనిట్లు మంజూరు చేసినా వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 12వేల మంది వరకు సముద్రంపై బోట్ల ద్వారా వేట ఆధారంగా జీవిస్తున్నారు. వీరిలో సొంతంగా బోట్లు ఉన్న మత్స్యకారులు 2వేల మంది ఉన్నారు. మిగిలిన వారు వాటిపై కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరి కోసం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన(పీఎంఎంఎస్‌వై) అమలు చేస్తోంది. ఇందులో రాయితీపై వేట సామగ్రి అందిస్తున్నారు. దీనిపై క్షేత్ర స్థాయిలో అవగాహన కొరవడుతోంది. 17 రకాల యూనిట్లు 589 మంజూరు కాగా ఇప్పటి వరకు 228 మందికి మాత్రమే అందించారు. ఇంకా 361 యూనిట్లకు ఒక్క దరఖాస్తూ రాలేదు.

అప్పట్లో అటకెక్కించారు..

రాయితీపై ఇంజిన్లు, వలలు, తెప్పలు అందించే ఈ పథకాన్ని వైకాపా ప్రభుత్వంలో అటకెక్కించారు. ఇంజిన్, తెప్పలు, వలలు అన్నీ కలిపి ఒకే యూనిట్‌గా అందించేవారు. దీంతో చాలా మంది వీటిని తీసుకునేందుకు ముందుకు రాలేదు. కూటమి వచ్చిన తర్వాత వేర్వేరు యూనిట్లుగా అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. రాయితీపై వేట పరికరాలు పొందాలంటే విధిగా సొంతంగా బోటు, లైసెన్స్ ఉండాలి. ఒక్కో ఇంజిన్ ఖరీదు రూ.83,300 ఉంటుంది. దీనిపై రాయితీ 40 శాతం.. రూ.33,200 వరకు వస్తుంది. మిగిలిన మొత్తాన్ని మత్స్యకారులు భరించాలి.

రాయితీపై అందిస్తాం..

పీఎంఎంఎస్‌వై పథకంపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తాం. అర్హులైన వారు ఉంటే వారికి సమీపంలో సచివాలయంలో ఉన్న మత్స్యశాఖ సహాయకులను సంప్రదిస్తే వారు దరఖాస్తు చేశారు. అర్హత పరిశీలించి రాయితీపై వారికి అవసరమైన యూనిట్లు అందిస్తాం.

-పీవీ శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి

సముద్ర కోతకు గురైన ఉద్యానం

పర్యాటక వసతులు కరవు

అంతర్వేది, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న అంతర్వేది తీరంలో పర్యాటక వసతులు కరవయ్యాయి. ఇక్కడ పురాతన లక్ష్మీనరసింహ స్వామి, పార్వతీ నీలకంఠేశ్వరుడు, అరుంధతివశిష్ఠుల ఆలయాలు ఉన్నాయి. విశాలమైన సముద్ర తీరం, సాగర సంగమం, చూపరులను కట్టిపడేసే దీపస్తంభం, బోటింగ్, మినీ ఫిషింగ్ హార్బర్ ఇలా పర్యాటకానికి కావలసిన అనేక వనరులు ఉన్నాయి. సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు.

ఇవిగో సమస్యలు: ◆ తీర ప్రాంతం వెంబడి పచ్చని సరుగుడు తోటలు, ఇసుక తిన్నెలు ఉన్నాయి. వాటి వెంబడి సందర్శకులు కూర్చోవడానికి బెంచీలు, నీడకు విడిది గొడుగులు, గుడారాలు లేవు. ◆ పిల్లలు ఆడుకోవడానికి ఆటపరికరాలు, పార్కులు, విశ్రాంతి గదులు లేవు. గత మూడేళ్ల కిందట దీపస్తంభం వద్ద కేంద్ర ప్రభుత్వం రూ.90లక్షలతో నిర్మించిన పార్కు వినియోగంలోకి రాకుండానే సముద్ర కోతకు గురైంది. ఇక్కడకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం లేదు. ◆ దుస్తులు మార్చుకోవడానికి వసతులు లేవు. ◆ ప్రమాదాలు జరుగుతున్నా హెచ్చరిక బోర్డులు లేవు. ◆ గతంలో బీచ్‌లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు చోరీకి గురైనా దొంగలను మాత్రం ఇప్పటికీ పట్టుకోలేదు. కొత్తగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదు. ◆ విద్యుత్తు దీపాలు లేక తీరం అంధకారంగా ఉంటుంది. దీంతో పర్యాటకులు సేద తీరడానికి వీలు ఉండటంలేదు.

టెంపుల్ టూరిజంగా ఏర్పాటు చేస్తాం..

అంతర్వేది పరిసర ప్రాంతాలను టెంపుల్ టూరిజంగా తయారు చేయడానికి ప్రణాళికను తయారు చేశాం. ముందుగా సందర్శకులు రావడానికి అన్ని రోడ్లను వెడల్పు చేసి వేయడానికి కృషి చేస్తున్నాం. సందర్శకులు రెండు నుంచి మూడు రోజులు ఇక్కడే ఉండేలా వసతులు కల్పించడానికి ప్రయత్నిస్తున్నాం. సంక్రాంతికి బీచ్‌లో పండగ వాతావరణం తీసుకొచ్చేలా కృషి చేస్తున్నాం.

-దేవ వరప్రసాద్, ఎమ్మెల్యే, రాజోలు

గోదాముల్లో ఇంటి గుట్టు..!

నిర్మాణ సామగ్రి పేరిట నిధుల వృథా

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

గ్రామాల్లో ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తామని గొప్పలు చెప్పిన వైకాపా ప్రభుత్వం లబ్ధిదారులను నిండా ముంచింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సొమ్ముకు బదులు సామగ్రి అందిస్తామని ప్రకటించింది. దీని కోసం రూ. కోట్లు విలువ చేసే నిర్మాణ సంబంధిత వస్తువులను కొనుగోలుచేసి గోదాముల్లో నిల్వ చేశారు. తర్వాత పంపిణీ మరిచారు. ఇప్పటికీ గోదాముల్లో మూలుగుతున్నాయి.

అమలాపురం: రంగాపురంలోని పీఏసీఎస్ భవనం

తుప్పు పడుతున్న వైనం

ఇళ్లకు అవసరమయ్యే కిటికీలు, గుమ్మాలు, విద్యుత్తు, నీటి సరఫరా సామగ్రి కలిపి 2022లో 10,842 యూనిట్లను అప్పటి వైకాపా ప్రభుత్వం సరఫరా చేసింది. ఇందులో 8వేల యూనిట్లను లబ్ధిదారులకు బలవంతంగా కట్టబెట్టారు. మిగిలినవి ఇప్పటికీ గోదాముల్లోనే తుప్పు పడుతున్నాయి. వదిలేసిన వీటి విలువ రూ.80 లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు.

ఇనుమును మింగిన ఘనులు

అప్పట్లో అమలాపురం, రామచంద్రపురం పట్టణాల పరిధిలో ప్రభుత్వం ప్రారంభించిన లే-అవుట్‌లకు సంబంధించిన వేల టన్నుల ఇనుము మాయమైంది. అప్పట్లో లబ్ధిదారుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు రంగంలోకి దిగి అక్రమాలు బయట పడకుండా కేసును నీరుగార్చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

వారంలో పంపిణీ

గోదాముల్లో మిగిలిన గృహ నిర్మాణ సామగ్రిని వారం రోజుల్లోగా పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్ల లబ్ధిదారులకు వీటిని అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదులు వస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

-నరసింహారావు, గృహ నిర్మాణ సంస్థ పీడీ

● జిల్లాకు సరఫరాచేసిన యూనిట్లు: 10,842 ● విలువ: రూ.3.09 కోట్లు ● లబ్ధిదారులకు అందించినవి: 8,130 ● విలువ: రూ.2.33 కోట్లు

వాట్సాప్ సేవలకు వెనుకంజ ఎందుకు..!

'మన మిత్ర'పై చైతన్యం పెరగాల్సిన ఆవశ్యకత

ఈనాడు, కాకినాడ: మూడు నెలల క్రితం పెద్దాపురం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు మన మిత్ర వాట్సాప్ సేవల గురించి మీకు తెలుసా? అని సభకు వచ్చిన ప్రజలను ప్రశ్నించారు.. అవగాహన కల్పించకుంటే ఎట్లా అంటూ అక్కడున్న ఉన్నతాధికారులనూ ఆయన ప్రశ్నించారు. ఆ తర్వాత హడావిడిగా కొన్ని చోట్ల కార్యక్రమాలు నిర్వహించినా ఆ స్పందన సరిపోదు. ఈ సేవలపై ఇటీవల ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే చేపట్టగా ఉమ్మడి జిల్లాలో మూడొంతుల మంది నుంచి తెలియదనే సమాధానం వచ్చింది.

ఇంటి నుంచే సేవలు పొందే అవకాశమున్నా చాలామంది ఇప్పటికీ చిన్నచిన్న పనులకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

వాట్సాప్ నెంబర్: 9552300009

మన మిత్రలో ప్రభుత్వశాఖలు: 36

అందుబాటులో సేవలు: 700 పైనే

జిల్లాల వారీగా (శాతాల్లో)	వాట్సాప్ సేవల గురించి తెలుసా		మన మిత్ర ఎప్పుడైనా వాడారా?	
	అవును	లేదు	అవును	లేదు
కాకినాడ	29	71	19.2	80.8
తూర్పుగోదావరి	29.2	70.8	19.7	80.3
కోనసీమ	27.5	72.5	17.5	82.5

ఏయే శాఖల్లో సేవలంటే..

విద్య, వ్యవసాయం, స్కిల్ డెవలప్‌మెంట్, కర్మాగారాలు, అగ్నిమాపకశాఖ, మత్స్య, ఉద్యానవన, జైలు, జ్ఞానభూమి, లీగల్ మెట్రాలజీ, మెప్మా, పంచాయతీరాజ్, దేవాదాయ, విద్యుత్తు శాఖ, ఆరోగ్యకార్డులు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, క్రీడాప్రాధికార, పౌరసేవలు, మహిళా శిశుసంక్షేమ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలకు సంబంధించినవి.

ఎలా వినియోగించాలి

వాట్సాప్ నంబర్‌లో 'హాయ్' అని టైప్ చేస్తే 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర సహాయక సేవ మన మిత్రకు స్వాగతం. మీకు కావల్సిన పౌరసేవను ఎంచుకోండి' అని వస్తుంది. క్లిక్ చేస్తే ఆ సేవ పొందడానికి అవసరమైన సమాచారం అడుగుతుంది. నింపి సబ్‌మిట్ చేస్తే నిర్ణీత సమయంలో అధికారి సంతకంతో ధ్రువపత్రం పీడీఎఫ్ రూపంలో వాట్సాప్‌కు వస్తుంది.

అన్నదాతకు ఆసరా ఏదీ..?

పీఏసీఎస్‌లలో తగ్గుతున్న సభ్యుల సంఖ్య

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

అమలాపురం నియోజకవర్గంలోని ఓ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్)లో 2013 ఎన్నికల సమయానికి 2,600 మంది సభ్యులుండగా.. ఈ ఏడాది మార్చి ఆ సంఖ్య 700కు పడిపోయింది. ఈ సొసైటీకి ఛైర్మన్‌తోపాటు సిబ్బంది ఉన్నప్పటికీ సభ్యులను చేర్చుకునే విషయంలో ఎలాంటి ప్రయత్నమూ లేదు. జిల్లాలోని ఏ సహకార సంఘంలో చూసినా ఇదే పరిస్థితి ఉంది. జిల్లాలో రోజురోజుకూ రైతుల సంఖ్య పెరుగుతున్నా.. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో మాత్రం సభ్యుల సంఖ్య అంతంతమాత్రంగానే ఉంది. ఎరువులు, విత్తనాలు, ధాన్యం విక్రయాలతోపాటు రుణాలు మంజూరు చేస్తున్నప్పటికీ సభ్యత్వం పెంపుపై మాత్రం దృష్టి సారించడం లేదు. దీంతో అర్హులైన రైతులకు సాయం అందడం లేదు. ఓటు హక్కుకు దూరమవుతున్నారు.

జిల్లాలో పీఏసీఎస్‌లు 166

ఇవిగో ప్రయోజనాలు..

సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి ఎంతో దోహదపడుతుంటాయి. ఒక్కో సభ్యుడు ఎకరానికి రూ.90వేల వరకు పంట రుణం, భూమి అభివృద్ధికి ఎకరానికి రూ.2 లక్షల వరకు పొందే అవకాశం ఉంది. ట్రాక్టర్లు, వరికోత యంత్రాలు, విత్తనాలు, ఎరువుల దుకాణాలు, వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు నిర్వహించేందుకు అర్హత ఉంటే రుణాలు పొందొచ్చు. వీటన్నింటినీ సభ్యత్వంలేని రైతులు పొందలేకపోతున్నారు.

సభ్యులు లక్ష మంది

త్వరలోనే చేపడతాం..

పీఏసీఎస్‌లలో సభ్యత్వాల నమోదు త్వరలోనే చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటి వరకు కంప్యూటరీకరణ పనుల్లో నిమగ్నమయ్యాం. సభ్యుల సంఖ్య కొంత తగ్గడం వాస్తవమే. రుణాలు ఇచ్చే విషయంలో కొంత జాప్యం నెలకొనడంతోపాటు షేర్ క్యాపిటల్‌లో పది శాతం ఇవ్వాలనే నిబంధనతో సభ్యులు ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయించి రుణాలు పొందుతున్నారు.

-రాధాకృష్ణ, ఇన్‌ఛార్జి డీసీవో

కార్డుదారులకు గోధుమపిండి

అమలాపురం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక

అల్లవరం, న్యూస్‌టుడే: రేషన్ కార్డుదారులకు ప్రస్తుతం బియ్యం, పంచదార మాత్రమే పంపిణీ చేస్తున్నారు. జనవరి నుంచి వీటికి అదనంగా గోధుమ పిండి అందించనున్నారు. గోధుమ పిండి పంపిణీకి జిల్లా కేంద్రాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. జనవరి నెలకు అమలాపురం పట్టణంలోని 19 రేషన్ దుకాణాల పరిధిలో ఉన్న 11,634 కార్డుదారులకు కిలో గోధుమ పిండి రూ.20కే అందించనున్నారు. తర్వాత జిల్లా వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

వాడపల్లికి 4లైన్ల రహదారి

అమలాపురం కలెక్టరేట్: వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ర.భ శాఖ, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆలయ సమీపంలోని కాలువ గట్టు నుంచి గుడి వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 1.5 కి.మీ. భూసేకరణకు రూ.6 కోట్లు అవసరమని అంచనా వేస్తున్నామన్నారు. రోడ్డు నిర్మాణానికి మరో రూ.15 కోట్లతో అంచనాలు రూపొందిస్తున్నామన్నారు. బస్ స్టేషన్, వాహనాలు నిలిపేందుకు సౌకర్యాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఈ రబీ సీజన్‌లో అన్ని పంటలకు అవసరమైన 29,241 టన్నుల యూరియా సరఫరాకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు ఓ ప్రకటనలో తెలిపారు. యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 13,951 టన్నుల యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. మరో మూడు వేల టన్నులు ముందస్తుగా సరఫరా చేయాలని కోరామన్నారు.

◆ జిల్లా వ్యాప్తంగా 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను సరఫరా చేయాలని అధికారులను కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు.

శ్రద్ధాంజలి

పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ గారు
శ్రీశాంతి ఆశ్రమం, ప్రత్తిపాడు మండలం

శ్రీశాంతి ఆశ్రమం : శ్రీశాంతి ఆశ్రమ ఆధ్యాత్మిక అధిపతి జ్ఞానేశ్వరీ మాతాజీ ది.26-12-2025 (శుక్రవారం) ఉ॥ గం॥ 6:40 ని॥లకు భగవంతుని సాన్నిధ్యం చేరుకున్నారు.

అచంచలమైన అంకిత భావం, సంపూర్ణ శరణాగతి, స్వచ్ఛమైన ప్రేమ తత్త్వం, మూర్తీభవించిన అమృతత్వ రూపం. మరువలేనిది మాతాజీ రూపం.

తాత్కాలికమైన భౌతిక దేహాన్ని విడిచినా ఆమె దివ్య చైతన్యం, అమూల్యమైన బోధనలు, అనంతమైన ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మనకు మార్గదర్శకంగా నిలిచి, మన జీవితాలను ప్రకాశింపజేస్తూనే ఉంటాయి.

శ్రీస్వామి ఓంకార్ గారి ద్వారా స్థాపించబడిన ది మిషన్ ఆఫ్ పీస్ - శ్రీశాంతి ఆశ్రమం, తోటపల్లి కొండలు, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క ఆధ్యాత్మిక అధ్యక్షులయిన పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ వారి దివ్య భౌతిక కాయానికి అంత్యేష్టి శనివారం అనగా ది.27-12-2025 ఉదయం 10.30 గం॥లకు ఆశ్రమ ప్రాంగణంలో జరుగును.

కార్యనిర్వాహక సభ్యులు మరియు శ్రీశాంతి ఆశ్రమం భక్తులు

(c) eenadu

రజక కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రజక కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రజక కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబర్ 2025, శనివారం), రేపు (28 డిసెంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నాయీబ్రాహ్మణులకు 200 యూనిట్ల విద్యుత్తు ఉచితం

రాయవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నాయీబ్రాహ్మణులు నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు వినియోగిస్తే ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని జీవో ఇచ్చింది. ఇది గత నెల నుంచే అమలులోకి వచ్చింది. రహదారి పక్కన పెట్టుకున్న బడ్డీ దగ్గర నుంచి అద్దెకు తీసుకున్న దుకాణం వరకు దేనికైనా ఉచిత విద్యుత్తు పొందొచ్చు. ● అర్హులైన అభ్యర్థులు విద్యుత్తు ఉపకేంద్రం ఏఈకి దరఖాస్తు అందజేయాలి. ● కార్మిక శాఖ విడుదల చేసిన లైసెన్స్ ఉన్న దుకాణం ఎదుట లబ్ధిదారు నిల్చొని తీయించుకున్న ఫొటోతోపాటు విద్యుత్తు బిల్లు జిరాక్స్ ప్రతి, తహసీల్దారు నుంచి పొందిన కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు జత చేయాలి. ● అద్దె దుకాణంలో ఉన్నట్లయితే భవన యజమాని ఆధార్ కార్డు, అద్దె ఒప్పంద పత్రం. ● అద్దెలేని బడ్డీలో పెట్టుకుంటే సొంతంగానే అఫిడవిట్ సమర్పించాలి. విద్యుత్తు ఏఈ నుంచి దరఖాస్తు పరిపాలనాధికారి వద్దకు వెళ్తుంది. ఆమోదం అనంతరం ఉచిత విద్యుత్తు పథకం వర్తిస్తుంది.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

వాడపల్లి ఆలయంలో నేడు

● వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువ జామున అర్చన, ఐశ్వర్యలక్ష్మీ హోమం, సేవాకాలం, బాలభోగం, నివేదన, 3.15 గంటలకు తిరుప్పావై పాశుర విన్నపం, తొలి హారతి, తీర్థప్రసాద వితరణ, 4 గంటలకు దర్శనాలు ప్రారంభం. ● మధ్యాహ్నం 12.30 గంటలకు అర్చన, మహానివేదన, దర్శనాలు. ● సాయంత్రం 6 గంటలకు అర్చన, నివేదన, దర్శనాలు. ● రాత్రి 9 గంటలకు పవళింపు సేవ. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

గోదాదేవి గ్రామోత్సవం

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గోదాదేవి అమ్మవారి గ్రామోత్సవం కనులపండువగా సాగింది. తిరుప్పావై 11వ పాశుర విన్నపం జరిగింది. తొలుత శ్రీవారికి, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థగోష్ఠి, ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వాడపల్లి(ఆత్రేయపురం)

ఆకట్టుకున్న ఆభరణాల ప్రదర్శన, విక్రయాలు

జ్యోతి వెలిగించి ప్రదర్శన ప్రారంభించిన మంత్రి దుర్గేష్, చిత్రంలో సంస్థ నిర్వాహకులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం జేఎన్‌రోడ్డులోని జేకే గార్డెన్స్‌లో మూడు రోజులపాటు జరగనున్న పాన్ ఇండియా జ్యూయల్ షో ఏ ప్రీమియం జ్యూయలరీ ప్రదర్శన, విక్రయాలను పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. సంస్థ నిర్వాహకులు సజ్జా అన్నపూర్ణ, నిరంజన్ మాట్లాడుతూ 25కంటే ఎక్కువ రకాల బ్రాండెడ్ జ్యువెలరీ స్టాళ్లు ప్రదర్శనలో ఉంచామన్నారు. బంగారం, వజ్ర ఆభరణాల కొనుగోలుకు జైపూర్, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వెళ్లనవసరం లేకుండా దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన సంస్థల నిర్వాహకులు తమ ఆభరణాలను ప్రదర్శనలో ఉంచారన్నారు. మహిళలకు ఆకర్షణీయమైన మోడళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ ప్రదర్శన ఉంటుందని, ఉచిత ప్రవేశం కల్పించినట్లు చెప్పారు.

నేటి నుంచి 'ఈనాడు' క్రికెట్ పోటీలు

■ ఈఎస్ఎల్ ట్రోఫీలో సత్తా చాటేందుకు సిద్ధమైన యువ క్రికెటర్లు

■ ముస్తాబైన జీజీయూ కళాశాల క్రీడా మైదానం

రాజానగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 (ఈఎస్ఎల్) క్రికెట్ పోటీలు నేటి (శనివారం) నుంచి రాజానగరం సమీపంలోని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయూ) (గైట్) క్రీడా మైదానంలో ప్రారంభం కానున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు 'ఈఎస్ఎల్' వేదికగా నిలుస్తుంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ ఇప్పటికే అతిపెద్ద టోర్నీగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న ఈ మెగా ఈవెంట్‌లో భాగస్వాములయ్యేందుకు యువ క్రికెటర్లు ఉత్సాహంగా ఉన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో ప్రతిభ చూపి, ప్రత్యర్థులపై పైచేయి సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు జీజీయూ క్రీడా మైదానంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

నేటి మ్యాచ్‌లు:
గ్రౌండ్-1లో మ్యాచ్ – 1: ఉదయం 11 గంటలకు కైట్-2 ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల × పీఆర్ గవర్నమెంట్ కళాశాల
మ్యాచ్ – 2: మధ్యాహ్నం ఒంటి గంటకు ఆదిత్య యూనివర్సిటీ× వివేకా డిగ్రీ కళాశాల

రేపటి మ్యాచ్‌లు (28-12-25) :
గ్రౌండ్-1లో జరిగే మ్యాచ్‌లు
మ్యాచ్ – 1: ఉదయం 8 గంటలకు వికాస్ ఫార్మాస్యూటికల్ × ఐడియల్ కళాశాల (ఇంద్రపాలెం)
మ్యాచ్ – 2: ఉదయం 11 గంటలకు జీఎస్ఎల్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫీ (రాజమహేంద్రవరం) × ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల
మ్యాచ్ – 3: మధ్యాహ్నం 2 గంటలకు బీవీసీ కోనసీమ (భట్లపాలెం) × ఆదిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాల (కాకినాడ)
గ్రౌండ్-2లో మ్యాచ్ – 4: ఉదయం 8 గంటలకు రంగరాయ మెడికల్ కళాశాల (కాకినాడ) × చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కాకినాడ) మ్యాచ్ – 5: ఉదయం 11 గంటలకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ (పీజీ) (రాజమహేంద్రవరం) × ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (కాకినాడ)

EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT
Medical Partner: GSL
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

కోనసీమ యువత.. తైక్వాండోలో సత్తా

– న్యూస్‌టుడే, అంబాజీపేట

కోనసీమ యువత తైక్వాండో క్రీడలో రాణిస్తోంది. జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబాజీపేట, రాజోలు, పి.గన్నవరం, ముంగండ, అమలాపురం, ఇరుసుమండలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 7.30 గంటల వరకు తర్ఫీదు పొందుతున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన చాలామంది జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధిస్తున్నారు. తద్వారా ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్నారు.

హరిద్వార్‌లో పోటీలకు..

పి.గన్నవరానికి చెందిన వి.ఆదిత్య ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తైక్వాండో అంటే ఇష్టం. 2015 నుంచి అంబాజీపేట కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్నాడు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాస్థాయిలో 12, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆరు దఫాలు వెళ్లి ప్రతిభ చూపాడు. 2024లో బ్లాక్‌బెల్టు సాధించాడు. హరిద్వార్‌లో ఈ ఏడాది జూన్ 23 నుంచి 25 వరకు నిర్వహించిన జాతీయ క్రీడల్లో ప్రతిభ చూపాడు. జూనియర్ విభాగంలో పతకాలు కైవసం చేసుకున్నాడు. కుమారుడికి ఈ క్రీడపై ఉన్న మక్కువతో ప్రతిరోజు పి.గన్నవరం నుంచి తండ్రి నాగరాజు ఆదిత్యను క్రమం తప్పకుండా అంబాజీపేట శిక్షణ కేంద్రానికి సైకిల్‌పై తీసుకురావడం విశేషం. స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యమని ఆదిత్య చెబుతున్నాడు.

తొలి ప్రయత్నంలోనే..

అమలాపురం గ్రామీణ మండలం బండారులంకకు చెందిన పి.లక్ష్మీప్రసన్న తొలి ప్రయత్నంలోనే హరిద్వార్‌లో జరిగిన జూనియర్స్ జాతీయ తైక్వాండో విభాగంలో సత్తాచాటింది. తండ్రి దుర్గాప్రసాద్ దుస్తుల దుకాణంలో పనిచేస్తున్నారు. తల్లి అనురాధ చేనేత కార్మికురాలు. లక్ష్మీప్రసన్న 2022 నుంచి ఈ క్రీడలో శిక్షణ పొందుతోంది. జిల్లా స్థాయిలో ఇప్పటివరకు 5 వెండి, ఒక బంగారు పతకం కైవసం చేసుకుంది. ప్రస్తుతం గ్రీన్ బెల్టు సాధించింది. ఈ ఏడాది జూన్‌లో హరిద్వార్‌లో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి పతకాలను దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో ఎక్కడ పోటీలు నిర్వహించినా పాల్గొని ప్రతిభ చూపుతోంది. ప్రస్తుతం ఇంజినీరింగ్ మొదటి ఏడాది చదువుతోంది. జాతీయ స్థాయిలో రిఫరీగా రాణించాలని ఉందని చెబుతోంది.

తెలుగు మహాసభల విజయవంతానికి పిలుపు

కరపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుంటూరులో జనవరి 3, 4, 5వ తేదీల్లో జరగనున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు తరలిరావాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోరారు. అమలాపురంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మహాసభల కరపత్రికలను ఆవిష్కరించారు. కవి, వాఖ్యత ఎన్ఆర్ఎస్ఎస్ కొల్లూరి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రధాన వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు, పూర్ణకుంభ పురస్కారాలు జరుగుతాయన్నారు. రామోజీరావు ప్రాంగణంలో పుస్తక ప్రదర్శనలు, హస్తకళలు, ప్రాచీన తెలుగు వైభవ ప్రదర్శనలు ఉంటాయన్నారు. వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు వస్తారన్నారు. కార్యక్రమంలో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'పది'లో జిల్లాను తొలి స్థానంలో నిలుపుతాం: డీఈవో

అంబాజీపేట, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నామని డీఈవో పడాల నాగేశ్వరరావు అన్నారు. గతేడాది ద్వితీయ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. అంబాజీపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి దస్త్రాలు పరిశీలించారు. జిల్లాలో వచ్చే ఏడాది 19,640 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారని, వీరిని షైనింగ్ స్టార్, రైజింగ్ స్టార్ విభాగాలుగా వర్గీకరించి ప్రతిరోజు నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక తయారు చేశామన్నారు. ఏ ఒక్క విద్యార్థి పాఠశాలకు గైర్హాజరు కాకూడదన్నారు. ఒకవేళ అటువంటి వారు ఉంటే ఉపాధ్యాయులే ఇళ్లకు వెళ్లి తీసుకురావాలని సూచించారు. ఎంఈవో కె.వెంకటేశ్వరరావు, ఫణికుమార్ ఉన్నారు.

భీమేశ్వరుడి సన్నిధిలో మాజీ చీఫ్ సెక్రటరీ

ఆలయంలో మాజీ చీఫ్ సెక్రటరీ కృష్ణారావు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారిని రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ ఐవీఆర్ కృష్ణారావు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ చేశారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో, సహాయ కమిషనరు అల్లు వెంకట దుర్గాభవాని పాల్గొన్నారు.

26 కిలోమీటర్లు.. 7 గంటలు

▲ ఎమ్మెల్సీ రాజశేఖరం పాదయాత్ర

తాళ్లరేవులో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం చిరకాలం ఉండాలని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం జి.వేమవరంలోని ఆయన స్వగృహం నుంచి పాదయాత్ర ప్రారంభించి తాళ్లరేవు మండలం పటవల పంచాయతీ కొత్తూరు మహాలక్ష్మమ్మ ఆలయానికి శుక్రవారం మధ్యాహ్నం చేరుకున్నారు. 26 కిలోమీటర్ల మేర ఏడు గంటల పాటు పాదయాత్ర చేశారు. తాళ్లరేవులో తెదేపా మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావుతో పాటు తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. పటవల వద్ద ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సంఘీభావం తెలిపి కొంతదూరం ఎమ్మెల్సీతోపాటు నడిచారు. తాళ్లరేవులో రాజశేఖరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం, కూటమి ప్రభుత్వ పాలన సుస్థిరంగా ఉండాలని కోరుతూ పాదయాత్ర చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మందాల గంగసూర్యనారాయణ, నడింపల్లి వినోద్, వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి, విత్తనాల కరిమిల స్వామి, అత్తిలి బాబూరావు, యనమండ్ర విజయకుమార్, వుంగరాల వెంకటేశ్వరరావు, వేగేశ్న భాస్కరరాజు, టిళ్లపూడి నాగేశ్వరరావు, కొత్తూరు కాశీ ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

తనయుడిపై ప్రేమతో..

● రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్న తండ్రి

పోటీలకు సిద్ధమవుతున్న క్రీడా ప్రాంగణం

రావులపాలెం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ కుర్రాడికి నెట్‌బాల్ క్రీడ అంటే ఎంతో ఇష్టం. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఎన్నో విజయాలు సాధించాడు. వాటిని చూసి ఎంతో మురిసిపోయేవాడు తండ్రి. విధి ఆడిన నాటకంలో రోడ్డు ప్రమాదంలో ఆ యువకుడు మృతిచెందాడు. దీంతో అతని జ్ఞాపకాలకు గుర్తుగా రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలు ఏర్పాటు చేశారు. రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామానికి చెందిన దండు సాయిఆకాశ్ వర్మ(23) ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఎక్కడ నెట్‌బాల్ పోటీలు జరిగినా పాల్గొనేవాడు. చనిపోవడంతో తండ్రి సుబ్రహ్మణ్యవర్మ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాష్ట్రస్థాయి నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఏర్పాటు చేశారు. శనివారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్నాయి. 13 జిల్లాల నుంచి క్రీడాకారులు రానున్నారు. మెన్, అండ్ ఉమన్ విభాగాల్లో జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం

పోటీలను ప్రారంభిస్తున్న రవీంద్రనాథ్ రెడ్డి, అధికారులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులను అన్ని విధాలుగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సమగ్రశిక్షా అదనపు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ కె.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. అమలాపురం జడ్పీ బాలుర పాఠశాల హైస్కూల్‌లో ప్రత్యేక అవసరాల పిల్లలకు(దివ్యాంగులు) ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడానికి దివ్యాంగుల ఎంపిక (జోనల్ స్థాయి ఎవరెస్ట్ బేస్ క్యాంపు) కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమగ్ర శిక్షా ఏపీసీ జి.మమ్మి మాట్లాడుతూ జిల్లాలో 22 భవిత కేంద్రాల ద్వారా 486 మంది చిన్నారులకు విద్యను అందిస్తున్నామన్నారు. సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాతో పాటు పశ్చిమ, తూర్పు గోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన 150 మంది చిన్నారులు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు పోటీపడ్డారని తెలిపారు. సహిత విద్య రాష్ట్ర సలహాదారు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల నియంత్రణకు చర్యలు

పి.గన్నవరం: సంక్రాంతి సందర్భంగా కోడిపందేల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని కొత్తపేట డి.ఎస్.పి. సుంకర మురళీమోహన్ తెలిపారు. గతేడాది సుమారు 900 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయగా తాజాగా మరికొందరిపైనా పెడతామని వెల్లడించారు. వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం ఆయన పి.గన్నవరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే గట్టి చర్యలు తప్పవని హెచ్చరించారు. బైక్ రైడింగ్ పోటీలు, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే సహించేది లేదన్నారు. వివిధ ప్రాంతాల్లో గట్టినిఘా ఉంచామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. ఎస్సై బి.శివకృష్ణ ఉన్నారు.

విద్యుత్తు అంతరాయాలు తొలగించేందుకు చర్యలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వాసులకు విద్యుత్తు సరఫరాలో అంతరాయాలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అయినవిల్లి మండలంలో నిర్మాణంలో విద్యుత్తు కేంద్రం నిర్మాణంపై సమీక్ష చేశారు. అక్కడ నిర్మిస్తున్న 400 కేవీ విద్యుత్తు కేంద్రం ఏర్పాటులో భాగంగా 22 కి.మీ. మేర తీగల ఏర్పాటుకు టవర్ల నిర్మాణ సమయంలో పంట నష్టపోయే సంబంధిత రైతులకు ఎకరాకు రూ.60,613 నష్ట పరిహారంగా చెల్లించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. దీనికి సంబంధించి అయినవిల్లి, రావులపాలెం, కొత్తపేట, అంబాజీపేట, మండలాల పరిధిలో 64 విద్యుత్తు టవర్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. వీటిని 2026 మేనెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ టవర్లు నిర్మించే పరిసరాల్లోని వ్యవసాయ భూముల్లో రబీ సాగు నిలిపి వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మండలాల పరిధిలో 563 ఎకరాల్లో పంట విరామానికి సంబంధించి రైతులకు రూ.3.61 కోట్లు పరిహారంగా అందిస్తామన్నారు.

క్రిస్మస్ వేడుకలకు వచ్చి.. మృత్యుఒడికి చేరి

అన్వేష్‌కుమార్ (పాత చిత్రం)

రాజోలు, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు స్వగ్రామం వచ్చిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన ఘటన రాజోలు మండలం కడలిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలను రాజోలు అదనపు ఎస్సై కేతా నాగేశ్వరరావు శుక్రవారం వెల్లడించారు. కడలి వాసంశెట్టివారిపాలెంనికి చెందిన ఆకుమర్తి అన్వేష్‌కుమార్(19) తండ్రి ఉపాధి రీత్యా గల్ఫ్ దేశంలో ఉంటున్నారు. అన్వేష్ తల్లితో పాటు విశాఖపట్నంలో అద్దె ఇంట్లో ఉంటూ ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. స్వగ్రామంలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చాడు. వేడుక పూర్తయిన తర్వాత ఓ మిత్రుడిని ఇంటివద్ద దింపేందుకు మరొకరితో కలిసి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. కడలి కూడలి దాటిన తర్వాత గమళ్లపాలెం వంతెన మీదుగా వెళ్లేందుకు కుడివైపు తిరిగిన వీరి వాహనాన్ని మరో ద్విచక్రవాహనం వెనక నుంచి బలంగా ఢీకొట్టింది. వెనక కూర్చున్న అన్వేష్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. మిగిలిన ముగ్గురికీ తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం రాజోలు, అమలాపురం ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రుడు పెదపూడి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అదనపు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

పాల్ ల్యాబ్‌లో జిల్లాకు ద్వితీయ స్థానం

అనాతవరంలో పాల్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న సమగ్ర శిక్షా ఏఎంఓ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పీఎంశ్రీ పాఠశాలల్లో పర్సనల్ అడాప్టివ్ లెర్నింగ్ (పాల్) ల్యాబ్‌లను విద్యార్థులు వినియోగించడంలో జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచిందని సమగ్ర శిక్షా ఏఎంఓ, పాల్ ల్యాబ్స్ జిల్లా కో-ఆర్డినేటర్ పి.రాంబాబు అన్నారు. ముమ్మిడివరం మండలం అనాతవరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాల్ ల్యాబ్‌ను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావుతో కలిసి రాంబాబు శుక్రవారం పరిశీలించారు. జిల్లాలో 9 పీఎంశ్రీ పాఠశాలల్లో పాల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశామన్నారు. 96.22 శాతం వినియోగంతో రాష్ట్రస్థాయిలో జిల్లాకు ద్వితీయ స్థానం దక్కిందన్నారు. ముమ్మిడివరం గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్‌ను 111.67 శాతం ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో తృతీయ స్థానం సాధించిందన్నారు.

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
Leyland Dost Strong-2022 Model-2 Vehicles (1)AP39 UF3415 (2) AP39 UH8617 నెంబర్లు గల వాహనములు ఏ కండిషన్లో ఉన్నాయో అదే కండిషన్లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్. D.No. 76-5-29, గానుగవీధి, గాంధీపురం-2, రాజమండ్రి. ✆ 94409 09764, 85006 67203.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EENADU for Advertisement Contact: 8008597607

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఏ ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 9849138626.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఋణాలు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, నరేంద్రపట్నంలో తారురోడ్డుకు ఆనుకుని ఎ. 1-50 సెంట్లు భూమి & జగ్గంపేట ఎంప్లాయ్ కాలనీలో సైటు అమ్మకం. ✆ 9885451111.

PLOT FOR SALE
KAKINADA CITY
262.2 yds, S/F, Plot Ready to Const., in Kakinada Opp. APSP. Jawa Showroom. 30000/- Per Sq.yd. Ph. 8074698885, Whatsapp 6309279691.
KAKINADA RURAL
319 Sq.Yds Residential plot for sale at Rayudupalem, Kakinada. Elec and Bore water available. Ph: 9642870440

JOBS
Wanted Civil Engineers & Supervisors, 3-5 yrs Exp in Buildings & CC Road Works. @ Gokavaram (A.P). Ph No:8888838677, 9422135347.

Wanted B.Com/ M.Com/ MBA Finance/CA IPCC Dropouts to be Work as Field Executive in Tuni in a Reputed Audit Firm. Interested Persons (Male Only) ✆ 70135 11502 or mail: kowthahr@gmail.com.

రాజమండ్రి తమిళనాడు కాంచీపురం పట్టు కేంద్రంలో ఉద్యోగ అవకాశం. మహిళలకు మాత్రమే, జీ: 8 to 10 వేలు, అర్హత: ఇంటర్, ఏదైనా డిగ్రీ. ✆ 9361398511.

నిడదవోలు శంకరాపురం గ్రామంలో హృదయాలయం ఆశ్రమంలో పని చేయుటకు వంటపని చేయుటకు వంటవారు కావలెను. స్త్రీలు మాత్రమే. ఫోన్: 94409 42148, 94418 76034.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000 టు 29,000. వ: 18-35. ✆ 77309 58410.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జీలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Ph. No: 96423 75791.

MARKETING/ SALES
360 clean company - FMCG field sales executive min exp 2 yrs - Call: 91009 40494.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-65 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మామిడికుదురు, రాజోలు, మలికిపురం: నగరం ఉపకేంద్రంలో నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.రాంబాబు తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని గ్రామాల్లో సరఫరా ఉండదన్నారు. ● ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాజోలు, తాటిపాక, శివకోటి, కడలి, వేగివారిపాలెం, గెద్దాడ, పొదలాడ, సోంపల్లిలో సరఫరా నిలిపివేయనున్నారు. ● మలికిపురం, పెదతిప్పతో పాటు మోరి, వీవీమెరక, మోరిపోడు, శృంగవరప్పాడు, అంతర్వేదిపాలెం, టేకిశెట్టిపాలెం, అప్పనరామునిలంక గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

డ్రెయినేజీ శుభ్రం

స్పందనకు వందనం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: లక్ష్మీపోలవరంలో రోడ్డు చెంత చెత్తాచెదారం పేరుకుపోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి సబిత దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

ఎమ్మెల్యేను కలిసిన అధ్యక్ష, కార్యదర్శులు

జిల్లా అధ్యక్షుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం తెదేపా క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును జిల్లా తెదేపా అధ్యక్షుడు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి పల్లంరాజు కలిశారు. వీరిని ఎమ్మెల్యే సత్కరించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నాయకులు పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మతులు

ఈనాడు స్పందన

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట మండలం మాచవరం గ్రామ పంచాయతీ పరిధి కొర్లపాటివారిపాలెంలో తాగునీటి వృథాపై ఈ నెల 24న ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. ఇక్కడ ధ్వంసమైన పైపులైన్‌కు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి ఆదేశాలతో కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణ పనులు చేయించారు.

కల్వర్టు నిర్మాణం.. తీరిన ఇక్కట్లు

పుల్లేటికుర్రులోని కవలవారిపాలెం సమీపంలో పంటకాలువపై నిర్మించిన కల్వర్టుతో రైతుల ఇక్కట్లు తీరాయి. గతంలో అనేకసార్లు ఇక్కడ ఇరుకు కల్వర్టును తొలగించి కొత్తది నిర్మించాలని పదేపదే కోరినా అధికారులు, పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో ఎంపీ గంటి హరీష్‌మాధుర్ రూ.5 లక్షలు మంజూరు చేయడంతో ప్రస్తుతం దీని నిర్మాణం పూర్తయింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

బాల్య వివాహాలతో అనర్థాలపై అవగాహన

అంబాజీపేట, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు శ్రేయస్సు కాదని పి.గన్నవరం ఐసీడీఎస్ సీడీపీవో వై.విజయశ్రీ అన్నారు. వీర్ బాల్ దివస్-2025 వేడుకల్లో భాగంగా అంబాజీపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏపీ మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మిషన్ వాత్సల్య నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వీర్‌బాల్ దివస్‌కు సంబంధించిన పలు వీడియోలు తెరపై చూపించి అవగాహన కల్పించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఐసీడీఎస్ పర్యవేక్షకులు మహాలక్ష్మి, వెంకమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

'ఫోన్ ఇన్'లో మలికిపురం తహసీల్దార్ శ్రీనివాసరావు

న్యూస్‌టుడే, మలికిపురం

గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మలికిపురం తహసీల్దార్ టి.శ్రీనివాసరావు తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నింటి పరిష్కారానికి సిబ్బందిని ఆదేశించారు.

ఈనాడు మీ తోడు

? ప్రశ్న: మలికిపురంలో 33 సెంట్ల శ్మశానవాటిక భూమి ఆక్రమణలకు గురైంది. ప్రస్తుతం దహన సంస్కారాలకు 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న సోంపల్లి వెళ్లాల్సి వస్తోంది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపండి. **- జక్కంపూడి శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు, అడబాల హరికృష్ణ, మలికిపురం**

✔ సమాధానం: ఈ భూమికి 1984లోనే డి-పట్టా ఇచ్చారు. రికార్డుల్లో కూడా మార్పులు జరిగిపోయాయి. శ్మశానవాటికకు అవసరమైన భూ సేకరణకు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటాం.

? మలికిపురం ఆర్‌డబ్ల్యూఎస్ ట్యాంకు వద్ద ఉన్న చెరువుగట్టున నివాసం ఉంటున్న కుటుంబాలకు పట్టాలు ఉన్నాయి. వాటికి వారసులుగా మా పేరున పట్టాలు ఇవ్వాలి. **- ములగపాటి శ్రీనివాస్, తోట మాణిక్యం, జక్కంపూడి శ్రీనివాస్, బండి రాంబాబు, మలికిపురం**

✔ చెరువుకు సంబంధించిన భూమి అయితే పట్టాలు ఇవ్వడానికి అవకాశం ఉండదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

? గత ప్రభుత్వ హయాంలో గొల్లపాలెం కాలనీలో ఇళ్లపట్టాలు ఇచ్చారు. ఇప్పటికీ స్థలం చూపించలేదు. స్థలం స్వాధీనం చేస్తే ఇళ్లు కట్టుకుంటాం. **- అడబాల రాధ, గొడపర్తి రాధ, గొల్లపాలెం**

✔ సర్వేయరు వచ్చి కొలతలు వేసి పట్టాల ప్రకారం లబ్ధిదారులకు స్థలాలు అప్పగిస్తారు.

? కత్తిమండలోని 24 సెంట్ల పల్లపు భూమిని ఆన్‌లైన్‌లో క్రమబద్ధీకరించుకోవాలి. గతంలో రెవెన్యూ సిబ్బంది దృష్టికి తెచ్చినా మ్యుటేషను కాలేదు. **- బోణం ఎన్.వి.మురళీకృష్ణ, వీవీమెరక**

✔ పూర్తి సమాచారంతో సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిష్కరిస్తాం.

? గతంలో కుటుంబ ధ్రువపత్రం(ఫ్యామిలీ మెంబర్‌సర్టిఫికెట్) కోసం దరఖాస్తు చేసున్నాం. ఇంతవరకు ధ్రువపత్రాలు రాలేదు. **- కోళ్ల శివకుమార్, మలికిపురం, బూసి మనోజ్‌కుమార్, మేడిచర్లపాలెం**

✔ రెండు రోజుల్లో పత్రాలు సరిచేసి అందిస్తాం.

? మా గ్రామంలో పుంతదారులు, ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలు తొలగించాలి. **- అడబాల రాంబాబు, కేశనపల్లి**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

పాశర్లపూడిలో ఉచిత వైద్యశిబిరం

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాశర్లపూడి పంచాయతీ కార్యాలయంలో అమలాపురానికి చెందిన రోహిత్ తల్లీపిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. వైద్యులు వీఎస్ఎస్ఎన్ మూర్తి, శారద పలువురికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. పిల్లల ఆరోగ్యపరంగా తీసుకోవాల్సి జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. సర్పంచి కొనుకు ప్రేమజ్యోతి, కార్యదర్శి జి.వాసు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నిత్య స్మరణీయుడు

పి.గన్నవరం: ఎన్టీఆర్ నిత్య స్మరణీయుడని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ తెదేపా కోకన్వీనర్ మోకా ఆనందసాగర్, మరో కోకన్వీనర్ దాసరి వీరవెంకటసత్యనారాయణ అన్నారు. పి.గన్నవరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో పలువురు వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందించారు. యూనిట్ ఇన్‌ఛార్జి నిమ్మకాయల శేషు పార్టీ కార్యాలయానికి ఎన్టీఆర్ విగ్రహాన్ని బహూకరించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు చెల్లుబోయిన గంగాదేవి, కొక్కిరి లక్ష్మి పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండలం సోంపల్లిలో ఈ నెల 28న నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఉపాధ్యక్షుడు దార్ల పెదబాబు, సత్తి రాజుస్వామి పిలుపునిచ్చారు. సభా ప్రాంగణాన్ని శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సమ్మేళనానికి సాయిదత్త నాగానంద సరస్వతి స్వామీజీ, తితిదే వేదపండితుడు గుళ్లపల్లి దత్తాత్రేయ ఘనాపాఠి హాజరవుతారన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

రోడ్డు పనులు ప్రారంభం

మామిడికుదురు, న్యూస్‌టుడే: లూటుకుర్రు ఎన్‌జీఆర్ కాలనీ నుంచి మామిడికుదురు వరకు 6.8 కిలోమీటర్ల మేర రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న తారురోడ్డు పనులను పి.గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు శుక్రవారం ప్రారంభించారు. దీనికి ఎంపీ హరీష్‌మాథుర్ నరేగా నుంచి నిధులను మంజూరు చేశారన్నారు. కోట బ్రహ్మానందం, విళ్ల సుబ్బారావు, బోనం బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం

మగటపల్లిలో పల్లంరాజును సత్కరిస్తున్న జడ్పీ మాజీ ఛైర్మన్ నామన

మామిడికుదురు, రాజోలు, న్యూస్‌టుడే: అందరి సహకారంతో పార్టీ మరింత పురోభివృద్ధి చెందేలా కృషి చేస్తానని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంధం పల్లంరాజు అన్నారు. మామిడికుదురు మండలం మగటపల్లిలో జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అందర్నీ కలుపుకొని ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులకు అందేలా చూస్తామన్నారు. అనంతరం నామన, తెదేపా, జనసేన శ్రేణులు పల్లంరాజును సత్కరించారు. సొసైటీ ఛైర్మన్లు ఈలి శ్రీనివాస్, బొలిశెట్టి జగదీశ్, నాయకులు సూదా బాబ్జి, బొలిశెట్టి ఏసుబాబు, దొడ్డా జయరామ్, వర్ధినీడి బాబ్జి, అప్పారి వెంకటేశ్వరరావు, దొంగ సత్యనారాయణ, నామన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ● తెదేపా జిల్లా కమిటీలో వివిధ పదవులు పొందిన నాయకులను రాజోలు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య పొదలాడలో సత్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు లంకే శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి పిన్నమనేని శ్రీనివాసరాజు, కార్యదర్శి రాపాక నవరత్నం, ఆర్గనైజింగ్ కార్యదర్శి చెల్లింగి సీతామహాలక్ష్మికి పూలమాలలు వేసి సత్కరించారు. గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, ముదునూరి చినబాబు, చిటికెన రామ్మోహనరావు, అడబాల సాయిబాబా, అనుచూరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పదవులు పొందిన నాయకులను సత్కరిస్తున్న అమూల్య

ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. స్వామివారి గోశాల సమీపంలోని ఖాళీ ప్రదేశంలో ఇందుకోసం వేదిక ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 29న ఉదయం పాలకమండలి కొలువుదీరనుంది. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆహ్వానించారు. ఛైర్మన్‌గా ఆత్రేయపురానికి చెందిన తెదేపా నేత ముదునూరి వెంకటరాజుతో పాటు మరో 18 మంది సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

దమ్ము చక్రాలతో వెళ్తే జరిమానా: సీఐ

ఆలమూరు: ఆర్‌అండ్‌బీ రహదారులపై దమ్ముచక్రాల ట్రాక్టర్లను నడపడం నేరమని ఎంపీడీవో రాజు, రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్సై నరేష్, ఆర్‌అండ్‌బీ డీఈ సూర్యనారాయణ తెలియజేశారు. శుక్రవారం ఈ అంశంపై రోడ్లు భవనాలు, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కలవచర్ల, నవాబుపేట, నర్సిపూడి గ్రామాల్లో రైతులు, ట్రాక్టర్ యజమానులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. దమ్ముచక్రాల ట్రాక్టర్లు నడిపినవారికి రూ.10 వేల జరిమానా, లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. తప్పనిసరి పరిస్థితుల్లో చక్రాలకు పట్టీలు వేసుకుని వెళ్లాలని సూచించారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి నిర్మిస్తున్న రహదారులు దమ్ముచక్రాల ట్రాక్టర్ల వల్ల పాడవుతున్నాయన్నారు.

పూడిపోయిన కౌశిక కాలువ

వ్యాఘ్రేశ్వరం నుంచి పుల్లేటికుర్రు వరకు కౌశిక కాలువ తుప్పలు, డొంకలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. దీంతో పంట పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణం పూడిక తొలగించాలని కోరుతున్నారు. దీనిపై జలవనరులశాఖ ఉన్నతాధికారులకు వివరించి చర్యలు తీసుకుంటామని సర్పంచి జల్లి బాలరాజు వివరణ ఇచ్చారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

పాడైన విద్యుత్తు పరివర్తకం

ఈదరాడలోని సమగ్ర రక్షిత మంచినీటి ప్రాజెక్టుకు చెందిన ఇంటేక్‌వెల్ వద్ద ఉన్న 25 కేవీ విద్యుత్తు పరివర్తకాన్ని చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు విన్నపాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి సరఫరా నియంత్రించే పరికరం పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. ఈ విషయాన్ని ఏఈ వెంకటేశ్ దృష్టికి తీసుకువెళ్లగా స్విచ్ విభాగాన్ని పునరుద్ధరించేందుకు కార్యాచరణ చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

ప్రమాదకరంగా గుంతలు

సిరిపల్లి-మాగం కాలువగట్టు ప్రధాన రహదారిని ఈ ఏడాది జనవరిలో కిలోమీటరు మేర తారురోడ్డుగా తీర్చిదిద్దారు. ఇంతలోనే పలుచోట్ల గుంతలుపడి ప్రమాద భరితంగా మారింది. రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పరిశీలించి మరమ్మతులు చేపడతామని ర.భ.శాఖ జేఈ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

మట్టి వేశారు.. తీయడం మరిచారు

వీవీమెరక మొండుకోడు కాలువలో మట్టిని తీసి రోడ్డు చెంతనే వేశారు. గత పది రోజులుగా తీయకపోవడంతో దుర్వాసన వస్తోంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు. దీనిపై కార్యదర్శి సుందరదాస్‌ను వివరణ కోరగా పరిశీలించి మట్టిని తొలగించే చర్యలు చేపడతానని వెల్లడించారు. – న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

అసంపూర్తిగా తరగతి గదుల నిర్మాణం

పేరవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదుల భవన సముదాయం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని పూర్తయ్యేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎంఈవో పీవీ ప్రసాదరావు మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

అంబాజీపేట: అంబాజీపేట మండలం గంగలకుర్రుకు చెందిన ఎస్.చినసుబ్బారావు(55) శుక్రవారం గడ్డిమందు తాగినట్లు హెచ్‌సీ వి.సత్యనారాయణ తెలిపారు. తొలుత అమలాపురం, అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. అనారోగ్యంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. మృతుడి కుమారుడు దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

నిందితుల అరెస్టుకు నిరసన

రాజోలు, న్యూస్‌టుడే: శివకోటి గ్రామంలో కుంతలేశ్వరి అమ్మవారి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా మృతిచెందిన కళాకారిణి వివరాలు తెలుసుకునేందుకు గురువారం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన మానవహక్కుల వేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడు జనుపల్లి సత్యానందం, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆకుమర్తి భూషణంపై దాడి చేసిన పినిశెట్టి వెంకటస్వామి(బుజ్జి), అతని అనుచరులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని దళిత సంఘాలు, బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సీఐ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. బత్తుల లక్ష్మణరావు, గెడ్డం సంపదరావు, బూషి జాన్‌మోషే, ఎ.రవి, ముత్యాల శ్రీనివాసరావు, చవ్వాకుల వెంకట్, కొంకి రాజామణి, నేతల నాని, బత్తుల మురళి పాల్గొన్నారు.

కాలువ గట్టును పటిష్ఠం చేయాలి

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురులోని 216 బైపాస్‌ను ఆనుకుని తూము వద్ద పంటకాలువకు ఏర్పాటు చేసిన కాంక్రీటు రక్షణ గట్టు పూర్తిగా లేకపోవడంతో రైతులు యాతన పడుతున్నారు. కొంత మేర నిర్మించి మిగతాచోట మట్టిగట్టు వేయడంతో పంటబోదె పూడిపోయి నీటిపారుదల నిలిచిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సంబంధిత సిబ్బంది పొక్లెయిన్‌తో నీటిపారుదలకు అడ్డంకులు లేకుండా శుక్రవారం చర్యలు చేపట్టారు. ఇక్కడి మట్టిగట్టు స్థానే నాలుగు అడుగుల మేర కాంక్రీటు గోడ నిర్మించి తూమును చక్కదిద్దాలని కోరుతున్నారు.

పేదల పెన్నిధి రంగా

కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెం పట్టణం, ఆలమూరు, రావులపాలెం గ్రామీణం, మామిడికుదురు, సఖినేటిపల్లి, రాజోలు, పి.గన్నవరం, మలికిపురం, అంబాజీపేట: పేదల పెన్నిధిగా నిలిచిన నేత వంగవీటి మోహనరంగా అని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లో నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపాలెం, కొత్తపేట, అవిడి గ్రామాల్లోని విగ్రహాలకు పూలమాలలు వేశారు. ● ర్యాలి, లొల్ల, వెలిచేరు, మెర్లపాలెం, కట్టుంగ, వాడపల్లి గ్రామాల్లో రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ● రావులపాలెం-అమలాపురం రోడ్డులో విగ్రహానికి కాపు సంఘ నాయకులు, ఆలమూరులో కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు, లంకలగన్నవరంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి రంగా విగ్రహానికి పూలమాల వేశారు. అంబాజీపేట, మాచవరం, ఇరుసుమండ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఫణి తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం కూడలిలో నివాళి అర్పిస్తున్న రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, రంగా అభిమానులు

పి.గన్నవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ..



వాడపాలెంలో ఎమ్మెలే బండారు, తదితరులు

రూ.లక్షలు పోశారు.. మూలనపెట్టారు

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

గత ప్రభుత్వ నిర్వాకంతో లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైంది. సాగుదారులు రాయితీపై ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసేందుకు అప్పట్లో ఏర్పాటు చేసిన కియోస్క్ యంత్రాలు అన్నీ మూలకు చేరాయి. ఫలితంగా నియోజకవర్గంలోని ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు మండలాల్లో 66 యంత్రాలు ఎందుకూ పనిరాకుండా ఉన్నాయి. ఒక్కో యంత్రానికి అప్పట్లో రూ.62 వేలు వెచ్చించారు. మొత్తం రూ.40,92,000 బూడిదలో పోసిన పన్నీరు అయ్యింది. ప్రస్తుతం ఈ యంత్రాలు, వాటికి సంబంధించిన ఇతర వస్తువులు నిరుపయోగంగా మారాయి.

ఎంతో ఆర్భాటంగా..

గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా వినియోగంలోకి తెచ్చిన కియోస్క్‌లు మూణ్నాళ్ల ముచ్చటగానే మారాయి. ఈ యంత్రం పని చేయాలంటే అంతర్జాల సౌకర్యం ఉండాలి. ఈ సదుపాయాన్ని విస్మరించింది. సిబ్బంది చరవాణుల నుంచే అంతర్జాలాన్ని ఉపయోగించుకుని నెట్టుకొచ్చారు. కొన్నిచోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పరిష్కరించలేక వదిలేశారు. క్రమేపీ కేంద్రాల ద్వారా అమ్మకాలు తగ్గించడంతో విటి వినియోగం లేకుండా పోయింది. పైగా చరవాణిలో యాప్‌ల సహాయంతో ఎరువులు, విత్తనాలు కొనుగోలుకు అవకాశం కల్పించడంతో 2023 నుంచి పూర్తిగా అటకెక్కించారు. సిబ్బంది లేని గ్రామాల్లో ఆది నుంచి యంత్రాలు అలంకార వస్తువులుగానే మిగిలిపోయాయి.

ర్యాలి సచివాలయంలో మూలకు చేరిన కియోస్క్

అధికారి ఏమన్నారంటే..

దీనిపై కొత్తపేట సబ్‌డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవీ రామారావు మాట్లాడుతూ ప్రస్తుతం వీటి అవసరం లేకుండా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

రామరాజులంకలో సీపీఐ నాయకుల నినాదాలు

మలికిపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో సీపీఐ వీరోచిత పోరాటం చేసిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. సీపీఐ 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా శుక్రవారం దిండి, రామరాజులంక గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అరుణ పతాకాలు ఎగురవేశారు. దిండి సర్పంచి ముదునూరి శ్రీనివాసరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు తాడి దుర్గ, సురేశ్, మేడిచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీర్‌బాల్ దివస్

మలికిపురం: కేశనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో అడబాల ఏసుబాబు ఆధ్వర్యంలో వీర్‌బాల్ దివస్ నిర్వహించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ బాబాజార్వర్‌సింగ్, బాబాఫతేసింగ్ అనే బాలుర బలిదానం గురించి వివరించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పూర్ణచంద్రరావు, అడబాల రాంబాబు, కాపిశెట్టి కనకేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రజాదర్బార్'లో వినతుల స్వీకరణ

రావులపాలెం గ్రామీణం: పేదల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం రావులపాడులో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 445 మంది తమ సమస్యలను అర్జీల రూపంలో అందించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రాజోలు: ప్రజలు, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య తెలిపారు. పొదలాడలో శుక్రవారం నిర్వహించిన 'కేడర్ విత్ లీడర్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముదునూరి చినబాబు, చిటికెన రామ్మోహనరావు, ఈలి శ్రీనివాస్, అడబాల సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం

అమలాపురం కలెక్టరేట్: గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ మహేష్ కుమార్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నేషనల్ కమిటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ డ్రగ్స్ అబ్యూజ్ (నార్కోట్) కమిటీ సమావేశం నిర్వహించారు. కచ్చితమైన సమాచారం ఆధారంగా రహదారులు, అనుమానిత ప్రాంతాలు, పార్శిల్స్, కొరియర్ సంస్థలపై నిఘా ఉంచాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు.

ప్రకటన

నా క్లయింటు అంబాజీపేట మండలం, మాచవరం గ్రామ కాపురస్తులు **డొమ్మేటి వరలక్ష్మి భర్త వెంకటేశ్వరరావు** నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం నా క్లయింట్ భర్త గారు అయిన డొమ్మేటి వెంకటేశ్వరరావు తండ్రి నరసింహ స్వామి చెడు వ్యసనములకు బానిస అయ్యి అందరి దగ్గర అప్పులు చేయుచూ ఆయన పేర ఎటువంటి స్థిర చరాస్తులు లేకపోయినా ఖాళీ ప్రామిసరీ నోట్లు తెల్ల కాగితాలు స్టాంపు పేపర్ల పైన సంతకాలు చేయుచున్నట్లుగా తెలిసింది. ఆయన పేర ఎటువంటి స్థిర చరాస్తులు లేవు. ఆయన ఏవిధమైన ఆస్తులను అమ్మడానికి ఎటువంటి హక్కు లేదు. ఆయన పేరున ఎటువంటి రికార్డులు నమోదు కాలేదు. కావున యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ భర్త గారైన డొమ్మేటి వెంకటేశ్వరరావుకు ఎవరిని అప్పులు ఇవ్వవద్దని ఆయన దగ్గర ఎటువంటి ఖాళీ ప్రామిసరీ నోట్లు తెల్ల కాగితాలు స్టాంపు పేపర్లపై సంతకాలు తీసుకోవద్దని అలా చేసిన ఎడల ఎటువంటి డాక్యుమెంట్లు గాని, కాగితాలు గాని ఫ్యాబ్రికేట్ చేసినా నా క్లయింట్‌కు చెందిన స్థిర చరాస్తులకు బైండ్ చేయవని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయుచున్నాము.

అమలాపురం
తేది:26-12-2025

కె.రాజీవ్,
అడ్వకేట్, అమలాపురం,
సెల్: 98496 78555

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

ఎమ్మెల్యే దాట్లకు మొక్క ఇస్తున్న డీఈవో నాగేశ్వరరావు

ఎమ్మెల్యేను కలిసిన డీఈవో

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు మురమళ్లలోని క్యాంపు కార్యాలయంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పదో తరగతి పరీక్షల్లో ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. డీఈవో వెంట పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి.హనుమంతరావు ఉన్నారు.

బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలు

ముమ్మిడివరం: బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయని ప్యానల్ అడ్వకేట్ దాసరి సత్యనారాయణ అన్నారు. వీటిని అరికట్టడానికి అంతా కృషి చేయాలన్నారు. ముమ్మిడివరం జడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్యానల్ అడ్వకేట్ సత్యనారాయణ

మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్ మీనా

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నేషనల్ కమిటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ డ్రగ్స్ అబ్యూజ్(నార్కోట్) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కచ్చితమైన సమాచారం ఆధారంగా రహదారులు, అనుమానిత ప్రాంతాలు, పార్శిల్స్, కొరియర్ సంస్థలపై నిఘా ఉంచాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని సూచించారు. వ్యసనాలకు బానిసలైన యువతకు ప్రాంతీయ ఆసుపత్రిలోని వ్యసన విముక్తి కేంద్రంలో చికిత్స అందించి సన్మార్గంలో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డీవోలు కె.మాధవి, శ్రీకర్, అఖిల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పట్టణంలో విలీనమేనా..?

మూడు గ్రామాల్లో సర్వే నంబర్లు ఎంపిక ✦ నేడు రెండు చోట్ల గ్రామసభలు

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

జిల్లా కేంద్రం అమలాపురం పట్టణం మరింత విస్తరించనుంది. దీనికి సంబంధించిన ప్రయత్నాలు గతంలో జరిగినా సఫలీకృతం కాలేదు. మరోసారి విలీనంపై తెరపైకి వచ్చింది. అమలాపురం గ్రామీణ మండలంలోని మూడు గ్రామాల్లో కొంత భాగాన్ని సర్వే నంబర్లు, రహదారుల ఆధారంగా చేసుకుని పట్టణంలో కలిపేందుకు యంత్రాంగం సన్నద్ధమైంది. గ్రామసభల ఆమోదానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం ఈదరపల్లి, పేరూరులో గ్రామసభలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. మిగిలిన కామనగరువులో గ్రామసభను ఈనెల 29న నిర్వహించనున్నారు.

గ్రామాల్లో విలీనానికి ప్రతిపాదించిన ప్రాంతాల సర్వే నంబర్లు					
గ్రామం	సర్వే నంబర్లు	గ్రామవిస్తీర్ణం	జనాభా	ఓటర్లు	వార్డులు
ఈదరపల్లి	1 నుంచి 82	3 కిలోమీటర్ల లోపు	8,000	4,500	14
పేరూరు	672–712	8 కిలోమీటర్లు	14,192	11,500	16
కామనగరువు	లేవు	7 కిలోమీటర్లు	13,000	8000	14

గతంలో మాదిరిగా కాకుండా..

ప్రస్తుతం అమలాపురం పట్టణ జనాభా 60వేల వరకు ఉంది. మరింత విస్తరించాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు విలీన ప్రక్రియపై ఓ అడుగు ముందుకేశారు. గతంలో మాదిరి కాకుండా కొత్త బైపాస్ రోడ్డు, జాతీయ రహదారిని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. 2017లో అమలాపురం గ్రామీణ ప్రాంతంలోని 10 గ్రామపంచాయతీలను పట్టణంలో విలీనం చేయాలని ప్రతిపాదించారు. అది సాకారం కాలేదు. ప్రస్తుతం మరోసారి విలీన ప్రక్రియ తెరపైకి వచ్చింది.

అమలాపురం-కాకినాడ రోడ్డులో కుడి పక్క కామనగరువు.. ఎడమ పక్క అమలాపురం పట్టణం

భిన్నాభిప్రాయాలు..

అమలాపురం పట్టణంలో మూడు గ్రామాల్లో కొంత భాగాన్ని విలీనం చేయడంపై ప్రజల నుంచి భిన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఆదాయ వనరులున్న ప్రాంతాలను ఎంపిక చేసి పట్టణంలో కలుపుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈదరపల్లి గ్రామమంతా విలీనమైపోతుంటే.. కామనగరువు, పేరూరులో కొంత భాగాన్ని విలీనం చేసే ప్రతిపాదనను తీసుకొచ్చారు.

విజేతలకు ప్రశంసాపత్రాలు పంపిణీ

యానాం, న్యూస్‌టుడే: ఎస్సార్కే ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మై భారత్ యానాం శాఖ నిర్వహించిన 'భవిష్యత్తు యువ నాయకుల శిక్షణ శిబిరం'లో వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన 42 మంది విద్యార్థులకు యువజనాధికారి తిర్రి గోపీ ప్రశంసాపత్రాల్ని సోమవారం పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై ప్రసంగించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.భాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ టి.ముత్యాలు, ఎస్.శ్రీనివాస్, ప్రసాద్, డాక్టర్ వీజే సుధాకర్, డాక్టర్ చంద్రశేఖర్, చింతపల్లి కృష్ణసుధాకర్, డాక్టర్ సీహెచ్ నరేష్ పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఆర్థిక సాయం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: భీమనపల్లికి చెందిన వికలాంగుడు మందపల్లి వెంకటరామ మూర్తికి వైకాపా నాయకుడు, గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచి పెయ్యల రాజ్‌కుమార్, మాజీ సర్పంచి నక్కా సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో అథ్లెటిక్స్ పోటీలు

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలోని తవళకుప్పంలో ఈ నెల 29, 30 తేదీల్లో రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖాధికారి పడవల లక్ష్మణ్‌పీటర్, జోనల్ గేమ్స్ కార్యదర్శి కొప్పనాతి భాస్కర్ తెలిపారు. అండర్ 14, 17, 19 విభాగాల్లో జరిగే అథ్లెటిక్స్ పోటీలకు యానాం నుంచి 80 మంది క్రీడాకారులు వెళ్లారన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం నగర పంచాయతీ, మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ కె.రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ ఫీడర్లను రెండుగా చేయడానికి కొత్త స్తంభాలు, లైన్లు వేసే పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ముమ్మిడివరం, కొత్తలంక, కర్రివాని రేవు, గాడిలంక, అన్నంపల్లి, చింతపల్లిలంక, చిన కొత్తలంక, గేదెల్లంక, కొమానపల్లి, వరగల్లంక, వడ్డిగూడెం, గోదశివారిపాలెం గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

జెండా స్తూపాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

జనసేన బలోపేతానికి కృషి చేయాలి

ఉప్పలగుప్తం: జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేలా కార్యకర్తలు కృషి చేయాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. నంగవరంలో జనసేన పార్టీ జెండా స్తూపాన్ని ఆయన ఆవిష్కరించారు. నల్లా శ్రీధర్, కల్వకొలను తాతాజీ, ఆకుల సూర్యనారాయణమూర్తి, ఆకుల బుజ్జి, చిక్కం సూర్యమోహన్, ఏడిద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథరావు సేవలు మరువలేనివి

యానాం, న్యూస్‌టుడే: ఫ్రెంచి పాలనలో యానాం పట్టణ మేయర్‌గా పని చేసిన యర్రా జగన్నాథరావు సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో జగన్నాథరావు జయంతిని పెన్షి రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద నిర్వహించారు. యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్‌కుమార్, ఎస్సైలు పునీత్‌రాజ్, శేరు నూకరాజు, జగన్నాథరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహం వద్ద అంకిత్‌కుమార్ తదితరులు

వినతుల పరిష్కారానికి సత్వర చర్యలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురం హౌసింగ్‌బోర్డులోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ఆనందరావు ప్రజల నుంచి 268 వినతులను స్వీకరించారు. తాగునీరు, పింఛన్లు, విద్యుత్తు, ఇళ్ల స్థలాలు, రహదారులు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు అందజేశారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే తెదేపాకు బలం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలే తెదేపా బలమని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం హౌసింగ్‌బోర్డు కాలనీలోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ఆనందరావు ఆధ్వర్యంలో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యకర్తలకు తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ పంపిన ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మాకిరెడ్డి పూర్ణిమ, అధికారి జయవెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళ నుంచి అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

ఎవరెస్ట్ బేస్ క్యాంప్ శిక్షణకు ఇద్దరి ఎంపిక

అల్లవరం, న్యూస్‌టుడే: అమలాపురం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ శిక్షణ గోడలంక భవిత కేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. కాస ప్రేమజ్యోతి, దాసం శిల్ప పరుగు పందెంలో విజయం సాధించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఎవరెస్ట్ శిఖరం బేస్ వరకు తీసుకు వెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

సీపీఐ శత వార్షికోత్సవాలు

అమలాపురం పట్టణం: రైతు, కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలకు భారత కమ్యూనిస్టు(సీపీఐ) అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కె.సత్తిబాబు పేర్కొన్నారు. అమలాపురంలోని సీపీఐ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు కురచ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్తిబాబు, పార్టీ నాయకులు, కార్మికులు ఈదరపల్లి వంతెన రోడ్డు, కళశం సెంటర్, ఈడబ్ల్యూఎస్ వర్కర్స్ కాలనీలో సీపీఐ జెండాలను ఎగురవేశారు.

సీపీఐ జెండా వద్ద సత్తిబాబు, కార్మికులు, నాయకులు

కార్యక్రమంలో నాయకులు, క్రైస్తవుల ప్రార్థనలు

గ్రామాల్లో సందడిగా క్రిస్మస్ వేడుక

కాట్రేనికోన, న్యూస్‌టుడే: లచ్చిరాజుచెరువులోని పెనుయేలు ప్రేయర్ హౌస్ చర్చిలో క్రిస్మస్ వేడుకను నథానియేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు గంటి సుధాకర్, మద్దాల నాని, గెద్దాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం మన్నా చర్చిలో పాస్టర్ చిక్కం దానియేలు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చిన్నారుల క్రిస్మస్ వేడుకలు ఆకట్టుకున్నాయి. పశువుల పాకలో ఏసుక్రీస్తు జన్మించిన ఘట్టాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

జిల్లాలో కేసుల దర్యాప్తు వేగవంతం

తాను గీసిన చిత్రాన్ని ఎస్పీకి అందిస్తున్న అంజి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కేసుల దర్యాప్తు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం కాట్రేనికోన పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోర్టు మానిటరింగ్ విభాగాలు చేస్తున్న కృషిని అభినందించారు. చిత్రకారుడు ఆకొండి అంజి తాను గీసిన చిత్రాన్ని ఎస్పీకి అందించాడు. డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, ఎస్సై అవినాష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాణత్యాగం చిరస్మరణీయం

అమలాపురం పట్టణం: మొఘల్ సామ్రాజ్య కాలంలో సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ కుమారుల పోరాటం, ప్రాణత్యాగం చిరస్మరణీయం అని భాజపా పట్టణ అధ్యక్షుడు అయ్యల భాస్కరరావు అన్నారు. ఏఎస్ఎన్ కళాశాలలో బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీర్ బల్ దివాస్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు, విద్యార్థినులు సింగ్‌ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

వీరేశ్వరస్వామిని దర్శించుకున్న విశ్రాంత సీఎస్

ఆలయంలో కృష్ణారావు దంపతులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు దంపతులు కుటుంబ సమేతంగా మురమళ్లలోని భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి వారిని శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

పోటీలతో ప్రతిభకు గుర్తింపు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

ఆదిత్య పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రతిభా పాటవ పోటీలు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల ప్రిన్సిపల్ బి.రామప్రసాద్ అన్నారు. కామనగరువు ఆదిత్య పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను శుక్రవారం నిర్వహించారు. జనరల్ నాలెడ్జ్ క్విజ్ కాంపిటేషన్‌లో జరిగిన పోటీల్లో 8, 9, 10 తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కాట్రు బాబుప్రశాంత్ కిరణ్, కుడుపూడి సుజన్‌తేజ, నెల్లి గీతాకుమార్ విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రిన్సిపల్ బి.రామప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ జి.ఎల్.సుధ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు ఎమ్.శ్రీనివాసరావు, అరుణకుమారి పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ రామప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ సుధ

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : కామనగరువులోని ది అమలాపురం డిగ్రీ, జూనియర్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం పతిభా పాటవ పోటీలు నిర్వహించారు. జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటీల్లో పచ్చిమాల సంతోష్, దంగేటి కరుణకుమారి, గురుమూర్తి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను కళాశాల కరస్పాండెంట్లు ఎం.రాంబాబు, ఎం.కిరణ్‌కుమార్, జి.వి.ఎస్.నాయుడు, ఎమ్.సతీష్ చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ కె.సూరిబాబు, బీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో కళాశాల కరస్పాండెంట్లు

సాయిని సన్మానిస్తున్న రెడ్డి సుబ్రహ్మణ్యం, అనంతకుమారి దంపతులు

పార్టీ నేతలను కలిసిన సాయి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా తెదేపా పూర్వ అధ్యక్షురాలు, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారిని జిల్లా తెదేపా అధ్యక్షుడిగా నియమితులైన గుత్తుల సాయి శుక్రవారం కొత్తపేటలో కలిశారు. పార్టీ పదవి రావడానికి సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, వెంట్రు సుధీర్, విత్తనాల వెంకటరమణ, తాడి జానకిరామ్, గోనెమడతల రాజా, యాళ్ల ఉదయ్, కడలి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ★ గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు కొత్తపేట, మండపేట ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, వేగుళ్ల జోగేశ్వరరావులను శుక్రవారం కలిశారు.

ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పల్లంకుర్రుకు చెందిన కాశి శ్రీనివాసరావు శుక్రవారం ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజును స్థానిక నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు పదవి రావడంలో కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐ.వెంకటేశ్వరరావు, ఎం.బాబు, సూరిబాబు, పుల్లారావు, వెంకటరమణ,రాంబాబు వర్మ, చక్రం తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేయాలని వినతి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: మహిపాల వీధిలో మంగళవారం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయాలని జనసేన కౌన్సిలర్ గండి హారిక కోరారు. అమలాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్‌కు గండి హారిక, స్వామి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

మట్టి తవ్వకాల నిలిపివేత

కాట్రేనికోన, న్యూస్‌టుడే: చిర్రయానం సముద్రతీరం సమీపంలో జిరాయితీ భూముల్లో జరుగుతున్న మట్టి తవ్వకాలకు మైనింగ్ అనుమతులు లేవని, వెంటనే నిలుపుదల చేయాలని భూయజమానులకు తెలియజేశామని తహసీల్దారు రవికిరణ్ తెలిపారు. మట్టి తవ్వకాల విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే వీఆర్వో, ఆర్ఐను పంపించి అవసరమైన చర్యలు తీసుకున్నాయని ఆయన తెలిపారు.

పాల్ ల్యాబ్స్ వినియోగం పెంచాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలలో విద్యాస్థాయి తగ్గ బోధన కార్యక్రమం (పాల్ ల్యాబ్స్) వినియోగాన్ని పెంచాలని సమగ్ర శిక్షా ఏఎంవో, పాల్ ల్యాబ్స్ జిల్లా కోఆర్డినేటర్ పి.రాంబాబు సూచించారు. అమలాపురం జడ్పీ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి ఆధ్వర్యంలో రాంబాబు శుక్రవారం పాల్ ల్యాబ్‌ను పరిశీలించారు.

విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభం నేడు

కాట్రేనికోన: పల్లంకుర్రులో రూ.4 కోట్లతో నిర్మించిన విద్యుత్తు ఉప కేంద్రాన్ని ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు శనివారం ప్రారంభించనున్నారని తెదేపా మండల అధ్యక్షుడు చెల్లి సురేష్, అధికారులు తెలిపారు.

తుపాను సాయం జమ

యానాం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ఇక్కట్లు పడిన యానాం నియోజకవర్గ ప్రజలకు పుదుచ్చేరి ప్రభుత్వం ప్రకటించిన రూ.3 వేలు సాయం శుక్రవారం నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతోంది. రేషన్ కార్డుకు రూ.3 వేలు చొప్పున నియోజకవర్గంలోని 15,489 మందికి రూ.4,64,48,000 ప్రభుత్వం విడుదల చేసింది.

'రంగా అడుగుజాడల్లో నడుస్తాం'

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వంగవీటి మోహన రంగా అడుగుజాడల్లో నడుస్తామని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు అన్నారు. కొంకాపల్లి కురసాలవారి వీధిలో శుక్రవారం రంగా వర్ధంతి నిర్వహించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ చిక్కాల గణేష్, కౌన్సిలర్ రాంబాబు, నమ్మిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

● రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్, కోనసీమ రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో పట్టణంలో వంగవీటి రంగా, జక్కంపూడి నాగేశ్వరరావుల వర్ధంతి నిర్వహించారు. మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, కల్వకొలను తాతాజీ, వంటెద్దు వెంకన్నాయుడు, మున్సిపల్ ఛైర్మపర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొంకాపల్లి కురసాలవారి వీధిలో రంగా విగ్రహం వద్ద తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, కాపు నాయకులు

● రాష్ట్ర కాపునాడు సంయుక్త కార్యదర్శి అబ్బిరెడ్డి మూర్తి ఆధ్వర్యంలో పలువురు కాపు నాయకులు మహిపాలవీధిలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నల్లవంతెన వద్ద రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఉప్పలగుప్తం: పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన వంగవీటి మోహనరంగా సేవలు చిరస్మరణీయమని సర్పంచి సలాది ఊర్మిళదేవి అన్నారు. విలసవిల్లి రంగా సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైకాపా నాయకుడు సలాది సతీష్, కోలా ఏసు, బళ్ల సతీష్, నందుల సత్య, భీమవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగా విగ్రహం వద్ద ఎమ్మెల్సీ కుడుపూడి, మాజీ ఎంపీ అనురాధ, జక్కంపూడి కిరణ్, కౌన్సిలర్లు, కాపు నాయకులు

ముమ్మిడివరం: వంగవీటి రంగా వర్ధంతిని ముమ్మిడివరంలో నాయకులు నిర్వహించారు. స్థానిక లంకతల్లమ్మ ఆలయం వద్ద రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కర్రా దుర్గాప్రసాద్, పోలిశెట్టి బాబులు, పాయసం చిన్ని, పోలిశెట్టి కృష్ణ, చిక్కాల పనసయ్య, గణేశుల శ్రీను, మాదాల పెద్ద, గొలకోటి సురేష్, దివి తేజ, బాణాల అజయ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు రూ.30వేల ఆర్థిక సహాయం అందించారు. అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.

CHANGE OF NAME

I, **SANNIDHIRAJU VEERABADRA SARMA,** S/o Jaggaraju, previously called **V.B.SARMA SANNIDHIRAJA** (OLD NAME), Resident of Door Number 8-89, Sivalayam Street, Behind ZPH School, Mummidivaram Muncipality & Mandal, Dr B.R.Ambedkar Konaseema District, Andhra Pradesh, Pincode-533216 Now Changed my Name from **V B SARMA SANNIDHIRAJA** (OLD NAME) to **SANNIDHIRAJU VEERABADRA SARMA** (NEW NAME). Henceforth. I will be called **SANNIDHIRAJU VEERABADRA SARMA** (NEW NAME) for all purposes.

(c) eenadu

మండపేట
•మండపేట •రామచంద్రపురం

ఎమ్మెల్యే వేగుళ్లను కలిసిన పార్లమెంట్ కమిటీ సభ్యులు

ఎమ్మెల్యేకు జ్ఞాపిక బహూకరిస్తున్న సాయి

మండపేట, న్యూస్‌టుడే: ఇటీవల ఎంపికైన అమలాపురం పార్లమెంట్ కమిటీ కార్యవర్గ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, ఉపాధ్యక్షుడు ముత్యాల వెంకట్రావు, కార్యనిర్వాహక కార్యదర్శి కంచె ప్రసన్నకుమార్ తదితరులను ఎమ్మెల్యే సత్కరించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నృసింహా.. దివ్య స్వరూపా..

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో దశావతార మహోత్సవాలు ఐదో రోజు శుక్రవారం ఘనంగా జరిగాయి. వేకువజామున ఆలయ అర్చకుడు అంగర శోభనాచార్యులు ఆధ్వర్యంలో 'తిరుమలరాయుడు' వేంకటేశ్వరునికి పదకొండు రకాల ద్రవ్యాలతో అభిషేకాలు, తులసీ అర్చనలు నిర్వహించారు. నృసింహావతారంలో వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ 10 - మ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ: 80085 74192 ద్వారపూడి: 91543 96553

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: మారేడుబాకలోని సాయినగర్ రెండో వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - డి.వీరబాబు

పరిష్కారం: రహదారి పక్కన వ్యర్థాల సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్‌కు తెలియజేయగా, సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగింపజేశారు.

బస్ షెల్టర్ నిర్మించాలని వినతి

మండపేట, న్యూస్‌టుడే: జడ్. మేడపాడు వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని భాజపా నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును కలిసి విజ్ఞప్తి చేశారు. వంతెన వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటోందని దీనిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. పార్టీ నాయకులు కోన సత్యనారాయణ, మద్దుల సుబ్బారావు, కంకటాల మురళీకృష్ణ, వల్లభనేని రవీంద్రబాబు తదితరులు ఉన్నారు.

సౌర ఫలకం.. పథకాలు పదిలం

విద్యుత్తు బిల్లు తగ్గడంతో మేలు

న్యూస్‌టుడే, మండపేట

ప్రభుత్వ పథకాలకు అర్హులైనప్పటికీ విద్యుత్తు బిల్లులు ఎక్కువగా వచ్చిన కారణంగా పేద అనర్హులుగా గుర్తింపు పొందుతున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసుకుంటే బిల్లులు తగ్గడం వల్ల పథకాలకు ధోకా లేకుండా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే తల్లికి వందనం, సామాజిక పింఛన్లు వంటి పథకాలు సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్ని చదివించుకుంటున్నారు. 300 యూనిట్లకు మించి విని యోగిస్తున్న

మండపేటలో ఏర్పాటుచేసిన సోలార్ యూనిట్

వారికి పథకాలు వర్తించడం లేదు. ఇటు విద్యుత్ బిల్లులతో పాటు పిల్లలకు అధిక ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం రాయితీపై ఇచ్చే సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకుంటే విద్యుత్తు బిల్లు తగ్గి సంక్షేమ పథకాలు పదిలంగా ఉంటాయని అంటున్నారు. కొన్ని సామాజికవర్గాలకు ఉచితంగా, మరికొన్ని వర్గాలకు బ్యాంకుల ద్వారా రాయితీతో రుణాలు అందించినప్పటికీ స్పందన మాత్రం అంతంతగా ఉంటోంది.

మండపేట సబ్ డివిజన్‌లో..

మండపేట విద్యుత్తు సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 1,995 దరఖాస్తులు రిజిస్టర్ కాగా, 499 సోలార్ యూనిట్లు ఇన్‌స్టాల్ చేశారు. పట్టణాలు, గ్రామాల వారీగా ఇలా..

ప్రాంతం	దరఖాస్తులు	అమర్చినవి
మండపేట	934	107
ఆలమూరు	369	159
ద్వారపూడి	308	110
రాయవరం	269	87
ఏడిద	115	36

సూర్యఘర్ పథకానికి ప్రభుత్వ రాయితీ ఇలా..

యూనిట్	మొత్తం ఖరీదు	రాయితీ
1 కేవీ	70,000	30,000
2 కేవీ	1,40,000	60,000
3 కేవీ	2,10,000	78,000

నెలవారీ బిల్లు తగ్గింది..

గతంలో నెలకు 250 నుంచి 320 యూనిట్ల వరకు వచ్చేది. ప్రభుత్వ పథకాలు పోయే అవకాశం ఉండటంతో సూర్యఘర్ పథకం ద్వారా రాయితీపై 3 కేవీ యూనిట్ ఏర్పాటు చేసుకున్నాం. సౌర విద్యుత్తు 300 యూనిట్లు ఉత్పత్తి అవుతోంది. బిల్లు కేవలం 20 యూనిట్లు మాత్రమే వస్తోంది. - వి.రాజు, మండపేట

10 వేల యూనిట్లు లక్ష్యం

మండపేట పట్టణంలో 20 వేల నివాసాలు ఉన్నాయి. కనీసం 10వేల సోలార్ యూనిట్లు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటింటికీ వెళ్లి మెప్మా ఆర్పీల ద్వారా సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పిస్తున్నాం. ఆసక్తి ఉన్నవారితో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయిస్తున్నాం. ఇప్పటికి 32 మంది నమోదు చేయించుకున్నారు. సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసుకుంటే బిల్లు తక్కువగా రావడంవల్ల ప్రభుత్వ పథకాల్లో కోత ఉండదు.
- టీవీ రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

మండపేట: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు, డీఈఈ సీహెచ్ శ్రీధర్ తెలిపారు. మండపేట విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో కలువపువ్వు సెంటర్, ద్వారకామాయి హోటల్ ప్రాంతం, ఏడిద రోడ్డు, టౌన్‌హాలు రోడ్డు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

కష్టించి పనిచేసే వారికి పార్టీ గుర్తింపు

రామచంద్రపురం: తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని మంత్రి సుభాష్ అన్నారు. అమలాపురం పార్లమెంటరీ కమిటీలో కార్యదర్శులుగా సిర్రా సురేష్, వెంకటేశ్వరరావు, గంగరాజు, అధికార ప్రతినిధిగా వనుము వీరబ్రహ్మం నియమితులు కావడంపై శుక్రవారం పార్టీ కార్యాలయంలో వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

నైపుణ్యం చూపారు.. బహుమతి సాధించారు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

మండపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌వీఎస్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు, రాజీనామాలు, క్రీడలు, ప్రముఖుల మరణాలు, పుస్తకాలు-రచయితలు, సినిమాలు, ముఖ్య దినోత్సవాలు, అబ్రివేషన్లు, రాష్ట్రాలు-రాజధానులు, ఆవిష్కరణలు-ఆవిష్కర్తలు, జనరల్ నాలెడ్జికి సంబంధించిన క్విజ్ పోటీలో ప్రతిభ చూపారు. 10వ తరగతి విద్యార్థి పి.చిట్టిమౌళి ప్రథమ, 8వ తరగతి విద్యార్థిని ఆర్.హేమ ద్వితీయ, 7వ తరగతి విద్యార్థిని బి.గీతామాధురి తృతీయ బహుమతి సాధించారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను ప్రధానోపాధ్యాయుడు ఓఎస్ఎస్ శ్రీనివాస్ అందజేశారు. ఐఎస్ఎస్ వీవీఎస్ ప్రసాద్, ఐ.శ్రీనివాస్, ఎం.రాజు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలతో పాఠశాల ఉపాధ్యాయులు

భాష్యం పాఠశాలలో..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక భాష్యం ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు, రాజీనామాలు, క్రీడలు, ప్రముఖుల మరణాలు, పుస్తకాలు-రచయితలు, సినిమాలు, ముఖ్య దినోత్సవాలు, అబ్రివేషన్లు, రాష్ట్రాలు-రాజధానులు, ఆవిష్కరణలు-ఆవిష్కర్తలు, జనరల్ నాలెడ్జికి సంబంధించిన క్విజ్ పోటీలో నైపుణ్యాన్ని ప్రదర్శించారు. 8వ తరగతి విద్యార్థులు ఎస్ఎస్‌వీ శ్రావణ్ ప్రథమ, కేజేవీ వెంకట భాస్కర్ ద్వితీయ, 9వ తరగతి విద్యార్థిని వి.మౌనిక తృతీయ బహుమతి సాధించారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను పాఠశాల ప్రిన్సిపల్ పెరుమాళ్లు అందజేశారు. ఎం.హారిక, పి.ప్రసాద్, ఎ.సత్యనారాయణ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

పోటీలో విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ పెరుమాళ్లు

పేదల పెన్నిధి మోహనరంగా

మండపేటలో రంగా విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

రామచంద్రపురంలో రంగా విగ్రహానికి అన్నిపార్టీల నాయకుల నివాళి

రామచంద్రపురం, మండపేట, ద్రాక్షారామ, రాయవరం, పామర్రు, మండపేట గ్రామీణం, అంగర, న్యూస్‌టుడే: రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో వంగవీటి మోహన రంగా వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. పేదల పక్షాన రంగా పోరాటం చేశారని పలువురు కొనియాడారు. రామచంద్రపురం చప్పిడివారి సావరంలో రంగా రాధా మిత్రమండలి, కాపు సంఘం కాపు పెద్దలు, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కాపు సంఘం అధ్యక్షుడు తొగరు బ్రహ్మాజీ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవీశ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. భాజపా ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ● మండపేట కరాచి సెంటరు, ద్రాక్షారామలో రంగా విగ్రహాలకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ● రాయవరం మండలం సోమేశ్వరం బస్టాండ్ కూడలిలో వంగవీటి వర్ధంతిని కాపునాడు నాయకులు, యువత నిర్వహించారు. మండల కాపునాడు అధ్యక్షుడు నున్న వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ● కె.గంగవరం మండలం సత్యవాడలో రంగా విగ్రహానికి రంగా మిత్రమండలి అధ్యక్షుడు సలాది ప్రకాష్ తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండపేట మండలం ఏడిదలో రంగా విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కపిలేశ్వరపురం మండలం అంగర, కోరుమిల్లి, టేకి, పడమర ఖండ్రిక గ్రామాల్లో రంగా మిత్రమండలి, కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

సమస్యలు సత్వరం పరిష్కరించండి

అధికారుల సమీక్షలో ఆర్డీవో అఖిల, డీఎస్పీ రఘువీర్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌లో ట్రాఫిక్, ఎస్సీఎస్టీ కేసులు, వసతిగృహాల్లో సమస్యలపై ఆర్డీవో డి.అఖిల, డీఎస్పీ రఘువీర్ శుక్రవారం సాయంత్రం పోలీసు శాఖ, ఎంపీడీవో, డీవీఎంసీ సభ్యులు, వసతిగృహ సంక్షేమ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యలేమైనా ఉంటే సత్వరమే తమ దృష్టికి తీసుకుని రావాలని, శాఖల మధ్య సమన్వయంతో వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అధికారి అబ్బిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 27న ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాలులో జరుగుతుందని ఛైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

వీధిలో మురుగు ఇలా.. రాకపోకలెలా..?

కె.గంగవరం మండలం శివలలో ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న వీధిలో డ్రెయిన్ మూసుకుపోయి మురుగు పొర్లి పారుతోందని స్థానికుడు చీకట్ల శ్రీరామమూర్తి, తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. రాకపోకలకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ గతంలో డ్రెయిన్ ఉండేదని, అది మూసుకుపోయిందంటున్నారు. పంచాయతీ వారిని అడుగుతుంటే పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. వర్షం వచ్చిందంటే పడే బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఎన్.శ్రీనివాసును అడగ్గా.. పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, పామర్రు

ఒరిగిన ధ్వజస్తంభం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రసిద్ధి చెందిన నవజనార్దన ఆలయాల్లో ఒకటైన మండపేటలోని భోగజనార్దనస్వామి ఆలయంలో ధ్వజస్తంభం పైభాగంలో ఒకవైపు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. అత్యంత పురాతనమైన ఈ ధ్వజస్తంభం పడిపోతుందేమోనన్న ఆందోళన భక్తుల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ధనుర్మాసం కావడంతో నవజనార్దన ఆలయాల సందర్శనకు సమీప జిల్లాల నుంచి యాత్రికులు వస్తున్నారు. ధ్వజస్తంభం వంగి ఉన్న విషయాన్ని దేవాదాయ శాఖ డీఈకి, స్థపతికి తెలియజేశామని, వారు వచ్చిన తరువాత తగిన నిర్ణయం తీసుకుంటామని ఆలయ కార్యనిర్వహణ అధికారి కామేశ్వరరావు తెలిపారు. - న్యూస్‌టుడే, మండపేట

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ఆదివారపుపేట రాక్ చర్చిలో కేక్ కోస్తున్న మంత్రి సుభాష్

పామర్రు, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, శాంతి, సహనం వంటి వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజ హితానికి పాటుపడాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండల కేంద్రం కె.గంగవరంలో చిన్నమంద చర్చి దీవెన మైదానంలో గురువారం అర్ధరాత్రి వరకు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని దైవజనులనుద్దేశించి మాట్లాడారు. చర్చి ఫాదర్ సలాది జకార్యా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ సలాది రమేష్, మండల తెదేపా అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, జనసేన అధ్యక్షుడు చిర్రా రాజకుమార్, మాజీ సర్పంచి తరపట్ల ఆనందరావు, కూళ్ల ఎంపీటీసీ సభ్యుడు పిల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి.

మాచర గాస్పెల్ చర్చి వద్ద కొవ్వొత్తుల వెలుగులో ప్రార్థనలు

ద్రాక్షారామ: ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొనే పండగ క్రిస్మస్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం రాత్రి ఆదివారపుపేట రాక్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కోసి పంచారు. అనంతరం క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. వృద్ధులకు రగ్గులు, పిల్లలకు టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. పాస్టర్ బిషప్ ఆనంద్‌కుమార్, సురేష్, ప్రతాప్, సుధీర్, నక్కిన దొరబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అంగర: కపిలేశ్వరపురం మండలం అంగర బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం, మాచర గాస్పెల్ సెంటర్ చర్చి వద్ద శుక్రవారం రాత్రి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల వెలుగులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. అనంతరం క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

ధైర్యసాహసాలు కలిగిఉండాలి

హసనబాదలో నినాదాలు చేస్తున్న భాజపా నాయకులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతోపాటు ధైర్యసాహసాలు కలిగి ఉండాలని అనకాపల్లి జిల్లా భాజపా ఇన్‌ఛార్జి కర్రి చిట్టిబాబు అన్నారు. శుక్రవారం హసనబాద జడ్పీ ఉన్నత పాఠశాలలో వీరబాల దినోత్సవాన్ని సర్పంచి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సిక్కు గురువు గురుగోవింద్ సింగ్ కుమార్తెలు ఫతే సింగ్, జోరావర్ సింగ్ ధైర్య సాహసాల గురించి వక్తలు వివరించారు. ప్రధానోపాధ్యాయుని పి.సుందరి, భాజపా మండల అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకట్రావు, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: మతోన్మాదానికి బలైపోయిన ఇద్దరు చిన్నారులను స్మరించుకుంటూ వీర బాలదివస్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని భాజపా మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రరావు, గౌరవాధ్యక్షుడు అవసరాల వెంకటరమణమూర్తి అన్నారు. కె.గంగవరం మండలం అముజూరులోని పాఠశాలల్లో శుక్రవారం వీరబాల దివస్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు చొల్లంగి శ్రీనివాసు, నాయకులు గుర్రాల సత్యనారాయణ, ఎ.నారాయణమూర్తి, నున్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు వీర బాలల గురించి వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇచ్చారు. పామర్రు, కోటిపల్లి, కూళ్ల, సత్యవాడ, దంగేరు, అద్దంపల్లి ఉన్నత పాఠశాలలు, పలు ప్రాథమిక పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

అముజూరులో వీరబాలదివస్ కార్యక్రమంలో చిన్నారులతో..

విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేత

రామచంద్రపురం, న్యూస్‌టుడే: స్థానిక కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల, జాతీయ ఉన్నత పాఠశాలలో కంటి చూపు తగ్గిన 36 మంది విద్యార్థులకు సంకురాత్రి ఫౌండేషన్ కాకినాడ శ్రీకిరణ్ ఆసుపత్రి సౌజన్యంతో శుక్రవారం ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ప్రిన్సిపల్ పి.నాగ శ్రీనివాస్, అధ్యాపకులు మల్లిపూడి శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి త్రినాథ్, సాయి మాస్టారు తదితరులు వీటిని పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ నాగశ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల 450 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు చేయగా 36 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అమలాపురం పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి సిర్రా సురేష్, అధికార ప్రతినిధి వనుం వీరబ్రహ్మం, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి బాధితుడికి ఆర్థికసాయం

కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామానికి చెందిన కమ్మ సత్తిప్రసాద్ కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ రూ.10 వేలు చెక్కును శుక్రవారం అందజేశారు.

రెండు గ్రామాల్లో హిందూ సమ్మేళనం

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం అముజూరులో 28న, కోటిపల్లిలో 29న మధ్యాహ్నం 2 గంటల నుంచి హిందూ సమ్మేళనం జరుగుతుందని నిర్వాహకులు అవసరాల రామకృష్ణ, కర్రి చిట్టిబాబులు తెలిపారు. అముజూరులో ఆధ్యాత్మికవేత్త పోలిశెట్టి వెంకట్రావు, చెక్కా మల్లిబాబు, ఎ.వి.రమణమూర్తి, పలువురు ఆర్‌ఎస్ఎస్ ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. కోటిపల్లిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, సత్యం ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, పెనుగొండ క్షేత్రాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి(బాలస్వామీజీ) పాల్గొంటారన్నారు. సనాతన ధర్మం, హిందువుల ఐక్యత చాటి చెప్పేలా జరుగుతున్న హిందూ సమ్మేళనానికి అందరూ తరలిరావాలని కోరారు.

పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పేరుపెట్టాలి

ఎమ్మెల్యేకు వినతి ఇస్తున్న భాజపా నాయకులు

మండపేట: పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని, దీనిపై తగిన నిర్ణయం తీసుకునేలా ముఖ్యమంత్రిని కోరాలంటూ శుక్రవారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు భాజపా నాయకులు కోరారు. నాయకులు కోన సత్యనారాయణ, మద్దుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా 13వ అడిషనల్ జిల్లా జడ్జి రామచంద్రపురం వారి కోర్టులో
గార్డియన్ O.P .No.126/2025
(In the Matter of Minor Reddi Vaishnavi, D/o Amarnath, Hindu, Aged 17 years)
రెడ్డి అమర్‌నాథ్ ... పిటిషనర్
మరియు
నిల్ ... రెస్పాండెంట్స్

పై నెంబరు గార్డియన్ ఓ.పి. ద్వారా పిటిషనర్ అయిన రెడ్డి అమర్‌నాథ్ తన కుమార్తె అయిన రెడ్డి వైష్ణవి మైనరు అయినందున మైనరు యొక్క పూర్వార్జితం మండపేట గ్రామం తాలూకు (1) 601/3రులో య.1-07 ట్లు, (2) ఆర్.ఎస్. నెం.600/3 రులో య.1-22 ట్లు, (3) ఆర్.ఎస్. నెం.599/3 రులో య.1-31 ట్లు, (4) ఆర్.ఎస్. నెం.599/2 రులో య.1-68 ట్లు, (5) ఆర్.ఎస్. నెం.598/2 రులో య.0-77 ట్లు, (6) ఆర్.ఎస్. నెం.597/5 రులో చ.గ. 1452లు లేక య.0-30 ట్లు, (7) (i) ఆర్.ఎస్ .నెం.597/3లో య.0-01 ట్లు మరియు(ii) ఆర్.ఎస్. నెం.597/1 రులో య.0-03 ట్లు వెరశి య.0-04ట్లు లేక చ.గ. 193-6లు మరియు ఏడిద గ్రామములో (8) ఆర్.ఎస్. నెం.504/1 రులో య.5-76 ట్లు వెరశి య.12-15 ట్లులో పిటిషనర్ 1/2వ వంతులో య.6.075 ట్లులో మైనరుకు గల 1/2వ వంతు య.3-0375 ట్లు వాటాను మైనరు విద్యాబుద్దులు మరియు పోషణ నిమిత్తము పిటిషనర్ విక్రయించుటకు పై కోర్టు వారిని కోరుచూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున మైనరు ఆస్తిని అమ్ముటలో ఎవరికైనా అభ్యంతరములు వున్న యెడల ది. 19-01-2026న ఉదయం గం. 10:30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియచేయవలెను, లేనిచో కోర్టు వారు తదుపరి ఉత్తర్వులను జారీ చేసెదరని తెలియపరచుచున్నాము.
(శ్రీ కోర్టు వారి అనుమతితో...)
మండపేట, యస్.సూర్యనారాయణ శాస్త్రి, అడ్వకేట్.
ది.26-12-2025. మండపేట, సెల్: 9989960936

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

రామచంద్రపురం: భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో శుక్రవారం నిర్వహించారు. నాయకుడు డాక్టర్ చెలికాని స్టాలిన్ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా సమితి సభ్యుడు వి.గోపాలరావు, కార్యవర్గ సభ్యుడు పి.రాము తదితరులు మాట్లాడుతూ నష్టపోతున్న కార్మికులు, రైతులు, అసంఘటిత కార్మికుల పోరాటాలకి సీపీఐ అండగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రజా నాట్య మండలి కళాకారులు పార్టీ ఉద్యమాల మీద పాడిన పాటలు ఉత్సాహపరిచాయి. నాయకులు జి.రాము, ఎం.ప్రేమానందం, ఎస్.శారదాదేవి, బి.రామకృష్ణ, యు.రాంబాబు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో డాక్టర్ స్టాలిన్ తదితరులు

కాలువల్లో వ్యర్థాల సమస్యకు పరిష్కారం

వెలగతోడు విద్యార్థుల ప్రాజెక్టుకు ప్రశంసలు

న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

యంత్రం పనిచేసే తీరును ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కాలువల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. కాలువలు కలుషితం కావడమేగాక ప్రవాహం మందగమనంలో సాగుతోంది. ఈ సమస్య పరిష్కారం దిశగా ఆలోచించి మండపేట మండలం వెలగతోడు విద్యార్థులు ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. నీటిలో పేరుకుపోయిన ప్లాస్టిక్ సీసాలు, సంచులు, వ్యర్థాలను వేరుచేసి శుభ్రం చేసే విధానాన్ని ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా ప్రదర్శించి చూపించారు. ఈ నమూనా తయారుచేసిన వెలగతోడు జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు సీహెచ్ నాగదుర్గాజయంత్, పిల్లా తేజకు ప్రసంశాపత్రం లభించింది.

పది గంటల్లోనే..

వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ ఆల్టర్‌నేటివ్ ప్లాస్టిక్ విభాగంలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి స్థానం సాధించి జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు చేతులమీదుగా బహుమతి అందుకున్నారు. అమరావతిలో జరిగిన రాష్ట్రస్థాయి ప్రదర్శనలో ఈ ప్రాజెక్టును ప్రదర్శించి ప్రశంసలు పొందారు. మండల విద్యాశాఖాధికారులు నాయుడు రామచంద్రరావు, చింతా వెంకట సోమిరెడ్డి, హెచ్‌ఎం.శొంటేని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వీరిని అభినందించారు. పాఠశాల భౌతిక ఉపాధ్యాయుడు ఉందుర్తి వీరవెంకటరావు సహాయంతో ఈ యంత్రాన్ని 10 గంటల్లో తయారుచేశామని విద్యార్థులు జయంత్, తేజ తెలిపారు. నీటిపై తేలడానికి ఫైబర్‌బోట్, అది కదలడానికి 4 మోటార్లు, వ్యర్థాలను బయటకు తీయడానికి కన్వేయర్ బెల్ట్, సౌరశక్తితో పనిచేయడానికి ప్యానళ్లు, ఛార్జింగ్ కావడానికి నాలుగు బ్యాటరీలు, ప్లాస్టిక్ తొట్టె, ఎలక్ట్రికల్ తీగలు వినియోగించారు.

(c) eenadu

సందడి చేద్దాం రండి..!

నేటి నుంచి ఆర్ఎంసీ గ్రాండ్ కార్నివాల్

ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీల్లో గ్రాండ్ కార్నివాల్ నిర్వహించనున్నారు. సుబ్రహ్మణ్యమైదానంలో రెండు రోజులపాటు జరిగే కార్నివాల్ శనివారం ప్రారంభం కానుంది. ఫన్ థీమ్ పేరుతో చిన్నారులకు రకరకాల క్రీడా సామగ్రి అందుబాటులో ఉంచారు. యువతను ఆకొట్టుకొనే విధంగా లైవ్ మ్యూజిక్ ఈవెంట్ కూడా ఉంది. జిల్లా సంప్రదాయ వంటలను పరిచయం చేసే విధంగా ఫుడ్ స్టాల్స్ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. ప్రవేశాలకు ఎటువంటి రుసుం లేదు.

-న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

ఒక రోజు ముందుగానే 'ఎన్టీఆర్ భరోసా'

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): జనవరి నెలకు సంబంధించి జిల్లాలో వచ్చే నెల 1న పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను ఒక రోజు ముందుగానే (ఈ నెల 31న) పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందుగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సజావుగా పంపిణీ జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇంతులు.. డిజిటల్ కాంతులు..!

ఆన్‌లైన్ సేవలతో ఉపాధి అవకాశాలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : డ్వాక్రా మహిళల్లో అర్హులైన వారిని ఎంపిక చేసి వారితో మినీ ఈ-సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. డిగ్రీ చదువుతున్న అతివలను ఎంపిక చేసి వారిని ఆర్థికంగా ప్రోత్సహించనున్నారు. మహిళలను లక్షాధికారులను చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా 'డిజి-లక్ష్మీ కామన్ డిజిటల్ సేవలు'ను తెరపైకి తెచ్చారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా నగర, పట్టణాల్లో సేవా కేంద్రాలు నిర్వహించుకొనే విధంగా తర్ఫీదు ఇవ్వనున్నారు.

ఎంపిక ఇలా

● డ్వాక్రా మహిళ సంఘాల్లో స్లమ్ లెవెల్ ఫెడరేషన్(ఎస్ఎల్ఎఫ్) స్థాయిలో విద్యా వంతులైన మహిళలను గుర్తిస్తారు. ● వీరికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. ● రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు రుణాన్ని పొందే విధంగా ఏర్పాట్లు చేస్తారు.

అందించే సేవలు: ● పౌర సేవలతోపాటు పోస్టల్‌కు సంబంధించి 19 రకాల సేవలు అందిస్తారు. ● కామన్ సర్వీస్ సేవలు (సీఎస్‌సీ) ద్వారా సుమారు 250 సేవలు పొందవచ్చు. ● సంక్షేమ పథకాలు, బీమా చెల్లింపులు, పురపాలిక పన్నులు, విద్యుత్తు బిల్లులు, కుల ఆదాయ ధ్రువ పత్రాలు ఇక్కడే పొందవచ్చు. ● రైల్వే, బస్సు, విమాన టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు. ఆయా సేవలకు ప్రభుత్వం నుంచి కమీషన్ రూపంలో ఆదాయం పొందవచ్చు.

ఎక్కడెక్కడ అంటే

జిల్లాలో రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు పురపాలికల్లో 319 కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. శనివారం రాజమహేంద్రవరంలో ఈ సేవలు ప్రారంభంకానున్నాయి. క్వారీ మార్కెటు సెంటర్‌లో కియోస్కో ఏర్పాటు చేశారు.

పురపాలిక సంఘం	ఎస్ఎల్ఎఫ్ గ్రూప్‌లు	డి-లక్ష్మీగా గుర్తించినవి	అనుమతి లభించింది
రాజమహేంద్రవరం	269	260	210
కొవ్వూరు	24	24	22
నిడదవోలు	26	24	21

గాడి తప్పిన భద్రత..!

కీలక పోస్టులన్నీ ఖాళీ

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

జిల్లాలోని పలు కీలక విభాగాల్లో పోలీసు అధికారులు లేరు. బదిలీలు, ఉద్యోగ విరమణల నేపథ్యంలో ఇటీవల ఖాళీ అయ్యాయి. కొత్త ఏడాది వేడుకలు, ఆపై సంక్రాంతి పండగ నేపథ్యంలో పోలీసు అధికారుల కొరత భద్రతపరంగా కలవర పెడుతోంది. కింది స్థాయి సిబ్బందికి దిశానిర్దేశం కరవైంది.

పరిశీలన

ఇదీ పరిస్థితి.. కత్తిమీద సాములా నేరాల నియంత్రణ

జిల్లాలోని ఎస్పీ నరసింహ కిశోర్ తరువాత శాంతి భద్రతలు, క్రైమ్, అడ్మిన్ విభాగాలకు ముగ్గురు ఏఎస్పీలు ఉండేవారు. అడ్మిన్ ఏఎస్పీ విజయవాడ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. శాంతిభద్రతల ఏఎస్పీ మరో ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో 20 రోజుల కిందట దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోయారు. నేర విభాగం ఏఎస్పీ రెండు నెలల కిందట ఉద్యోగ విరమణ చేశారు.

నగరంలో నేర నియంత్రణకు క్రైమ్ పోలీస్‌స్టేషన్లు ఉంటాయి. వీటి పర్యవేక్షణకు డీఎస్పీ(క్రైమ్) ఉండేవారు. ప్రస్తుతం ఆ పోస్టు కూడా ఖాళీగా ఉంది.

● రాజమహేంద్రవరం నగరం ట్రాఫిక్ చక్రబంధంలో నలిగిపోతోంది. ట్రాఫిక్ సీఐలు, ఎస్సైలు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ కీలక మార్పులు చేయాల్సిన ట్రాఫిక్ డీఎస్పీ పోస్టు ఖాళీగా ఉండటం గమనార్హం.

● శక్తి మహిళా పోలీసు స్టేషన్‌కు డీఎస్పీ అధికారి ఇన్‌ఛార్జిగా ఉండేవారు. ఇక్కడ ఆరు నెలల నుంచి సీఐ స్థాయి అధికారే ఉంటున్నారు.

● పలు స్టేషన్లకు ఎస్సైల కొరత ఉంది. ప్రకాశంనగర్ స్టేషన్‌కు ఇద్దరు ఎస్సైలు ఉండాల్సి ఉండగా ఒక్కరే విధుల్లో ఉన్నారు. ఒకటో పట్టణ స్టేషన్, రెండో పట్టణ స్టేషన్‌లలో పోస్టులు భర్తీ చేయాలి.

● నగరంలోని కీలక జోన్ అయిన మధ్య మండల డీఎస్పీ మూడు నెలల కిందట ఉద్యోగ విరమణ పొందారు. అప్పటి నుంచి మరో డీఎస్పీకి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. కీలకమైన ఒకటో పట్టణ, మూడో పట్టణ, ప్రకాశంనగర్ స్టేషన్లు ఈ జోన్‌పరిధిలోకి వస్తాయి. మూడోపట్టణ పోలీసుస్టేషన్ పరిధి చాలా ఎక్కువ. దీని పరిధిలో రౌడీషీటర్లు, పాత నేరస్థులు అధికంగా ఉంటారు. ఒకటో పట్టణ, ప్రకాశంనగర్ పోలీసుస్టేషన్ మొత్తం వ్యాపార వాణిజ్యం కేంద్రం, ఆసుపత్రులు వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయి.

ఆలోచన మెరిసే సృజన విరిసే

రంగు కాగితాలను కళారూపాలుగా మలిచి అద్భుతాలు సృష్టిస్తున్నారు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు. కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్‌లో ఇటీవల కార్యశాల నిర్వహించారు. 22 మంది విద్యార్థులు పేపరు క్విల్లింగ్ ఆర్ట్ ప్రదర్శించారు. ఈ ఆర్ట్ ద్వారా డిగ్రీ అనంతరం స్వయం ఉపాధి పొందవచ్చని అధ్యాపకులు తెలిపారు.

-న్యూస్‌టుడే, దేవీచౌక్

చక్కగా రాసేలా.. అనర్గళంగా చదివేలా..!

చిన్నారులకు ప్రత్యేక శిక్షణ తరగతులు

శ్యామలాసెంటర్: ప్రభుత్వ పాఠశాలల్లో 3 నుంచి 9 ఏళ్ల విద్యార్థులకు చదవటం, రాయడంలో, గణిత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం అమలు చేస్తోంది. దీని కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు.

విద్యార్థికి బేస్‌లైన్ పరీక్ష ఇలా..

జిల్లాలో 973 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 9 ఏళ్ల లోపు విద్యార్థులు సుమారు 45 వేల మంది ఉంటారు. రాజమహేంద్రవరంలో 3786 మంది ఉన్నారు. 2026 మార్చి 24 నుంచి ఈ కార్యక్రమంలో పిల్లల్ని, ఉపాధ్యాయులను భాగం చేయనున్నారు.

● జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ) 2020 ప్రకారం ప్రతి విద్యార్థికి పాఠశాలలు పునఃప్రారంభం కాగానే పాఠాలు చదవటం, అర్థం చేసుకోవటం, ప్రాథమిక లెక్కలు చేయటం వచ్చి ఉండాలి. ఉపాధ్యాయులకు కొత్త బోధనా పద్ధతులు, డిజిటల్ సాధనాలు నేర్పించి వారి నైపుణ్యాలు పెంచటం ఈ కార్యక్రమం ఉద్దేశం.

ఇవి కార్యక్రమాలు..: ● 3 నుంచి 9 సంవత్సరాల పిల్లలను మూడు గ్రూపులుగా విభజిస్తారు. ● కథల పుస్తకం, చిత్రాలను చూపించి వాటిలో బొమ్మల ఆధారంగా గుర్తుపట్టడం, అక్షరాలను గుర్తించటం వంటి కృత్యాలు చేయిస్తారు. ● మధ్యాహ్నం 1 గంట నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమం సాయంత్రం 3.20 గంటలకు వరకు కొనసాగుతుంది.

వాట్సాప్ సేవలకు వెనుకంజ ఎందుకు..!

'మన మిత్ర'పై అవగాహన పెరగాల్సిన ఆవశ్యకత

ఈనాడు, కాకినాడ: మూడు నెలల క్రితం పెద్దాపురం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు మన మిత్ర వాట్సాప్ సేవల గురించి మీకు తెలుసా? అని సభకు వచ్చిన ప్రజలను ప్రశ్నించారు.. అవగాహన కల్పించకుంటే ఎట్లా అంటూ అక్కడున్న ఉన్నతాధికారులనూ ఆయన ప్రశ్నించారు. ఆ తర్వాత అధికారులు హడావిడిగా కొన్ని చోట్ల కార్యక్రమాలు నిర్వహించినా ఆ స్పందన సరిపోదు. ఈ సేవలపై ఇటీవల ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే చేపట్టగా ఉమ్మడి జిల్లాలో మూడొంతుల మంది నుంచి తెలియదనే సమాధానం వచ్చింది. ఇంటి నుంచే సేవలు పొందే అవకాశమున్నా చాలామంది ఇప్పటికీ చిన్నచిన్న పనులకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

వాట్సాప్ నెంబర్: **9552300009**
మన మిత్రలో ప్రభుత్వశాఖలు: **36**
అందుబాటులో సేవలు: **700 పైనే**

జిల్లాల వారీగా (శాతాల్లో)	వాట్సాప్ సేవల గురించి తెలుసా		మన మిత్ర ఎప్పుడైనా వాడారా?	
	అవును	లేదు	అవును	లేదు
కాకినాడ	29	71	19.2	80.8
తూర్పుగోదావరి	29.2	70.8	19.7	80.3
కోనసీమ	27.5	72.5	17.5	82.5

ఏయే శాఖల్లో సేవలంటే..

విద్య, వ్యవసాయం, స్కిల్ డెవలప్‌మెంట్, కర్మాగారాలు, అగ్నిమాపకశాఖ, మత్స్య, ఉద్యానవన, జైలు, జ్ఞానభూమి, లీగల్ మెట్రాలజీ, మెప్మా, పంచాయతీరాజ్, దేవాదాయ, విద్యుత్తు శాఖ, ఆరోగ్యకార్డులు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, క్రీడాప్రాధికార, పౌరసేవలు, మహిళా శిశుసంక్షేమ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలకు సంబంధించినవి.

ఎలా వినియోగించాలి

వాట్సాప్ నంబర్‌లో 'హాయ్' అని టైప్ చేస్తే 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర సహాయక సేవ మన మిత్రకు స్వాగతం. మీకు కావల్సిన పౌరసేవను ఎంచుకోండి' అని వస్తుంది. క్లిక్ చేస్తే ఆ సేవ పొందడానికి అవసరమైన సమాచారం అడుగుతుంది. నింపి సబ్‌మిట్ చేస్తే నిర్ణీత సమయంలో అధికారి సంతకంతో ధ్రువపత్రం పీడీఎఫ్ రూపంలో వాట్సాప్‌కు వస్తుంది.

జిల్లా మీదుగా నడిచే ప్రత్యేక రైళ్ల పొడిగింపు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా జిల్లా మీదుగా వివిధ గమ్యస్థానాల మధ్య నడిపే ప్రత్యేక రైళ్లను వచ్చే నెలలో ఆయా తేదీల వరకు పొడిగిస్తున్నట్లు శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. వాటి వివరాలు..

● విశాఖపట్నం-తిరుపతి (08583) ప్రత్యేక రైలు వచ్చే నెల 5 నుంచి 23 వరకు, తిరుపతి- విశాఖపట్నం(08584) వచ్చే నెల 6 నుంచి 24 వరకు ఎనిమిది సర్వీసులుగా నడుస్తాయి. ● విశాఖపట్నం-తిరుపతి (08547) వచ్చే నెల 7 నుంచి 25, తిరుపతి-విశాఖపట్నం (08548) 8 నుంచి 26 వరకు నడుపుతారు. ● విశాఖపట్నం-చర్లపల్లి(08579) వచ్చే నెల 2 నుంచి 27, చర్లపల్లి -విశాఖపట్నం(08580) వచ్చే నెల 3 నుంచి 28 వరకు తొమ్మిది సర్వీసులుగా నడుపుతారు. ● భువనేశ్వర్-యశ్వంత్‌పూర్(02811) వచ్చే నెల 3 నుంచి 21, యశ్వంత్‌పూర్-భువనేశ్వర్(02812) 5 నుంచి 23 వరకు ఎనిమిది సర్వీసులుగా నడుస్తాయి. ● విశాఖపట్నం-ఎస్ఎంవీటీ బెంగళూరు (08581) వచ్చే నెల 4 నుంచి 25 వరకు, ఎస్ఎంవీటీ బెంగళూరు-విశాఖపట్నం (08582) 5 నుంచి 26 వరకు నాలుగు సర్వీసులుగా నడుస్తాయి.

బస్సు టికెట్.. సులభంగా బుక్ చేసుకోండి ఇలా..

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

మీ కోసం

సంక్రాంతి పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆర్టీసీ బస్సుల్లోనూ సీట్లు దొరకని పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలో సొంత గ్రామాలు, బంధువుల ఇళ్లకు వెళ్లేవారు ముందుగా టికెట్లు రిజర్వేషన్ చేయించుకోవడం తప్పనిసరి. బస్టాండ్‌లోని రిజర్వుడ్ టికెట్ బుకింగ్ కౌంటర్ వద్దకు వెళ్లనవసరం లేకుండానే వాట్సాప్ నుంచే టికెట్ బుక్ చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

● వాట్సాప్ నంబరు 95523 00009 ను ఫోన్‌లో సేవ్ చేసుకొని 'హాయ్' అని పంపాలి. ● 'సర్వీసు'ను ఎంచుకుని 'ఏపీఎస్ఆర్టీసీ సర్వీసు'పై క్లిక్ చేయాలి. ● 'టికెట్ బుకింగ్' ఎంపిక చేసుకుని ప్రయాణ వివరాలు, ప్రయాణికుల సమాచారం నమోదు చేయాలి. ● ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు జరపాలి. ● బస్టాండ్లు, తదితర ప్రాంతాల్లో అతికించిన క్యూఆర్ కోడ్‌ను చరవాణిలో స్కాన్ చేయడం ద్వారా కూడా టికెట్ బుక్ చేసుకోవచ్చు.

నిరాటంక విద్యుత్తు సరఫరాపై దృష్టి

న్యూస్‌టుడే, నిడదవోలు

ఏపీఈపీడీసీఎల్ ఈఈ నారాయణ అప్పారావు

ముఖాముఖి

నిరంతరం విద్యుత్తు సరఫరా అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీఈపీడీసీఎల్ నిడదవోలు డివిజన్ ఈఈ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. డివిజన్‌లో ప్రస్తుతం జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు తదితర విషయాలను 'న్యూస్‌టుడే'కు వివరించారు.

చురుగ్గా ఆర్డీఎస్ఎస్ పనులు...

డివిజన్ పరిధిలో ఆర్డీఎస్ఎస్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. వ్యవసాయేతర విద్యుత్తు సర్వీసులకు నిరంతరాయంగా 24 గంటలు విద్యుత్తును అందించేందుకు మిక్సిడ్ ఫీడర్లను విడదీస్తున్నాం. దీనిలో భాగంగా కనెక్షన్లు వేరు చేసి వ్యవసాయానికి 9 గంటలు సరఫరా అందించే దిశగా చర్యలు చేపట్టాం. డివిజన్‌లో మిక్సిడ్ ఫీడర్లు 126 వరకు ఉండగా.. వాటిలో ఇంత వరకు 76 వరకు వేరు చేశాం.

మూడు ఉప కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు...

కొవ్వూరు, కొవ్వూరు మండలం మద్దూరు, నిడదవోలు మండలం కలవచర్లలో విద్యుత్తు ఉప కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. పుష్కరాల నేపథ్యంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.50 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించాం.

6 మెగావాట్ల సౌర విద్యుత్తు..

సూర్యఘర్‌లో భాగంగా నిడదవోలు, కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాలకు 10 వేల చొప్పున 30 వేల యూనిట్లు ఇవ్వాలనేది లక్ష్యం.1,952 మంది గృహ వినియోగదారులు 6 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నారు. దీని ఏర్పాటుకు బీసీ వర్గాలు ముందుకొస్తే అదనంగా రూ.20 వేలు అందిస్తున్నాం. సౌర పలకలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ఇంటి పైభాగాన్ని ఇచ్చేందుకు ముందుకు వస్తే ఏడాదికి ప్రభుత్వం రూ.2,400 అద్దె చెల్లిస్తుంది.

రైతులకు ఉపయుక్తంగా పీఎం కుసుమ్...

కొత్తగా రైతులకు సంబంధించి ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. దీనిలో భాగంగా వ్యవసాయ ప్రాంతాల్లో ఖాళీ స్థలం ఉంటే అక్కడ 11 కేవీ సామర్థ్యం గల సోలార్‌ను ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా ఉత్పత్తి అయిన సౌర విద్యుత్తును చుట్టుపక్కల రైతుల అవసరాలకు వినియోగిస్తారు. డివిజన్‌లో సుమారు 3 లక్షల విద్యుత్తు కనెక్షన్లు ఉండగా, ఇంత వరకు 20 వేల వరకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశాం.

పారిశ్రామిక.. పక్కా ప్రణాళిక

ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలతో సంప్రదింపులు

ఈనాడు, కాకినాడ: విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో పలు కంపెనీలు కాకినాడ జిల్లాలో సుమారు రూ.58 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. వాటిని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

1500 ఎకరాలు అవసరం..

ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు సుమారు 1,500 ఎకరాలు అవసరమన్నది అంచనా. ● కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎరువుల పరిశ్రమ విస్తరణకు వెయ్యి ఎకరాలు అవసరం. ● ఏఎం గ్రీన్ మెటల్స్ ఇప్పటికే నేమాం సమీపంలో మూతపడిన స్పెక్ట్రం గ్యాస్ కంపెనీ భూములు కొనుగోలు చేసింది. అదనంగా 250 ఎకరాలు కావాలని కోరుతుండడంతో పిఠాపురం మండలంలో పరిశీలిస్తున్నారు. ● పాంజియా డేటా ఐటీ కంపెనీకి ఆటోనగర్ సమీపంలోని ఐటీ సెజ్‌లో ఖాళీగా ఉన్న 6.2 ఎకరాలు కేటాయించాలని భావిస్తున్నారు. ● అకెమ్ న్యాచురల్ గ్యాస్ కంపెనీకి కొమరగిరిలో గతంలో ఇళ్ల స్థలాలకు కొనుగోలు చేసి వదిలేసిన 29.79 ఎకరాలు ఇవ్వాలన్నది యోచన.

రూ.2 వేల కోట్లతో విస్తరించనున్న కోరమాండల్ ఎరువుల పరిశ్రమ

పరిశ్రమల ఏర్పాటుకు కుదుర్చుకున్న ఎంవోయూల వివరాలు

కంపెనీ	రంగం	పెట్టుబడి (రూ.కోట్లలో)	ఉపాధి
త్రిష్ట్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్	రసాయనాలు	200	50మందికి
ఏఎం గ్రీన్ మెటల్స్	మెటల్స్, అల్లాయ్ ఇండస్ట్రీస్	44,000	3,000
పాంజియా డేటా	ఐటీ	6,000	150
కె సెజ్ పార్క్	రసాయనాలు	5,000	1,000
కోరమాండల్ ఇంటర్నేషనల్	రసాయనాలు	2,000	1,500

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

శ్రద్ధాంజలి

పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ గారు
శ్రీశాంతి ఆశ్రమం, ప్రత్తిపాడు మండలం

శ్రీశాంతి ఆశ్రమం : శ్రీశాంతి ఆశ్రమ ఆధ్యాత్మిక అధిపతి జ్ఞానేశ్వరీ మాతాజీ ది.26-12-2025 (శుక్రవారం) ఉ॥ గం॥ 6:40 ని॥లకు భగవంతుని సాన్నిధ్యం చేరుకున్నారు.

అచంచలమైన అంకిత భావం, సంపూర్ణ శరణాగతి, స్వచ్ఛమైన ప్రేమ తత్త్వం, మూర్తీభవించిన అమృతత్వ రూపం. మరువలేనిది మాతాజీ రూపం.

తాత్కాలికమైన భౌతిక దేహాన్ని విడిచినా ఆమె దివ్య చైతన్యం, అమూల్యమైన బోధనలు, అనంతమైన ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మనకు మార్గదర్శకంగా నిలిచి, మన జీవితాలను ప్రకాశింపజేస్తూనే ఉంటాయి.

శ్రీస్వామి ఓంకార్ గారి ద్వారా స్థాపించబడిన ది మిషన్ ఆఫ్ పీస్ - శ్రీశాంతి ఆశ్రమం, తోటపల్లి కొండలు, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క ఆధ్యాత్మిక అధ్యక్షులయిన పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ వారి దివ్య భౌతిక కాయానికి అంత్యాష్టి శనివారం అనగా ది.27-12-2025 ఉదయం 10.30 గం॥లకు ఆశ్రమ ప్రాంగణంలో జరుగును.

కార్యనిర్వాహక సభ్యులు మరియు శ్రీశాంతి ఆశ్రమం భక్తులు

(c) eenadu

నేటి నుంచి 'ఈనాడు' క్రికెట్ పోటీలు

■ ఈఎస్ఎల్ ట్రోఫీలో సత్తా చాటేందుకు సిద్ధమైన యువ క్రికెటర్లు

■ ముస్తాబైన జీజీయూ కళాశాల క్రీడా మైదానం

రాజానగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 (ఈఎస్ఎల్) క్రికెట్ పోటీలు నేటి (శనివారం) నుంచి రాజానగరం సమీపంలోని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయూ) (గైట్) క్రీడా మైదానంలో ప్రారంభం కానున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు 'ఈఎస్ఎల్' వేదికగా నిలుస్తుంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ ఇప్పటికే అతిపెద్ద టోర్నీగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న ఈ మెగా ఈవెంట్‌లో భాగస్వాములయ్యేందుకు యువ క్రికెటర్లు ఉత్సాహంగా ఉన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో ప్రతిభ చూపి, ప్రత్యర్థులపై పైచేయి సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు జీజీయూ క్రీడా మైదానంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

నేటి మ్యాచ్‌లు: గ్రౌండ్-1లో మ్యాచ్ - 1: ఉదయం 11 గంటలకు కైట్-2 ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల × పీఆర్ గవర్నమెంట్ కళాశాల మ్యాచ్ - 2: మధ్యాహ్నం ఒంటి గంటకు ఆదిత్య యూనివర్సిటీ× వివేకా డిగ్రీ కళాశాల

రేపటి మ్యాచ్‌లు (28-12-25) : గ్రౌండ్-1లో జరిగే మ్యాచ్‌లు మ్యాచ్ - 1: ఉదయం 8 గంటలకు వికాస్ ఫార్మాస్యూటికల్ × ఐడియల్ కళాశాల (ఇంద్రపాలెం), మ్యాచ్ - 2: ఉదయం 11 గంటలకు జీఎస్ఎల్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ (రాజమహేంద్రవరం) × ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల, మ్యాచ్ - 3: మధ్యాహ్నం 2 గంటలకు బీవీసీ కోనసీమ (భట్లపాలెం) × ఆదిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాల (కాకినాడ), గ్రౌండ్-2లో మ్యాచ్ - 4: ఉదయం 8 గంటలకు రంగరాయ మెడికల్ కళాశాల (కాకినాడ) × చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కాకినాడ) మ్యాచ్ - 5: ఉదయం 11 గంటలకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ (పీజీ) (రాజమహేంద్రవరం) × ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (కాకినాడ)



దరఖాస్తుల ఆహ్వానం

ధవళేశ్వరం, మోరంపూడి: ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులకు ఐటీఐ చేసే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ సీహెచ్ సునీల్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 21 సంవత్సరాలు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈఎస్ఐ - పీఎఫ్ అమలులో ఉండి ఎంఎస్ఎంఈ- ఏటీఎస్ ఫ్యాక్టరీస్ చట్టం 1941 కింద నమోదై ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 29 నుంచి జనవరి 28లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు ప్రభుత్వ ఐటీఐ రాజమహేంద్రవరంలో సంప్రదించాలన్నారు.

రేపు విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

దేవీచౌక్: జిల్లాలోని అన్ని విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాల్లోని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు ఈ నెల 28వ తేదీ ఆదివారం కూడా పనిచేస్తాయని ఎస్ఈ కె.తిలక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.

ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.

LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా **తూర్పు గోదావరి జిల్లా,** సీతానగరం మండలం, ముగ్గళ్ళ గ్రామము సర్వే నెం. **337 (అడంగల్ ప్రకారం సర్వే నెం. 339-1, 338-10, 338-1, 338-6, 338-7, 339-2, 339-3, 339-7, 338-1, 338-5, 338-11, 338-8, 338-9, 339-5, 339-3, 339-6, 338-4, 339-4)** లోని **3.266** హెక్టర్ల ప్రాంతంలోని సాధారణ ఇసుక మైనింగ్ కొరకు ముగ్గళ్ళ బ్లాక్-1 నుండి ఇసుక డీ-కాస్టింగ్ ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. **ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా:** 3.266 హెక్టార్లు, ముగ్గళ్ళ బ్లాక్-1 సర్వే నెం.337 (అడంగల్ ప్రకారం సర్వే నెం.339-1, 338-10, 338-1, 338-6, 338-7, 339-2, 339-3, 339-7, 338-1, 338-5, 338-11, 338-8, 338-9, 339-5, 339-3, 339-6, 338-4, 339-4), ముగ్గళ్ళ గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533293.
2. **ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం:** సర్వే నెం.337 (అడంగల్ ప్రకారం సర్వే నెం.339-1, 338-10, 338-1, 338-6, 338-7, 339-2, 339-3, 339-7, 338-1, 338-5, 338-11, 338-8, 338-9, 339-5, 339-3, 339-6, 338-4, 339-4), ముగ్గళ్ళ గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533293.
   విస్తీర్ణం : 3.266 హెక్టర్లు
3. **సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.:** శ్రీ డి.ఫణిభూషణ్ రెడ్డి, మొబైల్ నెం.: 9100688824
   చిరునామా : జిల్లా మైన్స్ & జియాలజి అధికారి, జిల్లా మైన్స్ & జియాలజి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
4. **ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.15.0 లక్షలు** (అక్షరాల పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)
5. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం :** సాధారణ ఇసుక మైనింగ్: సంవత్సరానికి 97,980 క్యూబిక్ మీటర్లు.
6. **ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం :**
   తేది : **28.01.2026**
   సమయం : ఉదయం **10:00** గం॥లకు
   ప్రదేశం : ముగ్గళ్ళ పంచాయితి ఆఫీస్, ముగ్గళ్ళ గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
7. **ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము(లు):**
   a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
   c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   d) ది డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, యంఒఇఎఫ్&సిసి,జిఒఐ, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ్య కార్యాలయం, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ.
   e) ది జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
   f) జిల్లా మైన్స్ & జియాలజి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   g) తహసీల్దార్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   i) పంచాయతి సెక్రటరి వారి కార్యాలయం, ముగ్గళ్ళ గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   j) ఎన్విరాన్‌మెంటల్ జాయింట్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ సం/- పర్యావరణ ఇంజనీర్,
తేది : **26-12-2025** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.

ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.

LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా **తూర్పు గోదావరి జిల్లా,** సీతానగరం మండలం, ములకల్లంక గ్రామము సర్వే నెం.**8-1, 8-2, 8-3, 8-4, 8-5, 8-6, 9, 13-4, 13-5, 13-6ఎ, 13-6బి, 13-6సి, 16-2, 18- 1, 18-2, 19-1బి, 19-2, 19-3, 19-4, 20-8, 21-3, 21-6, 22, 23-1, 23-2ఎ, 23-2బి, 23- 2సి, 23-2డి, 24-1ఎ, 24-3ఎ, 24-4ఎ, 24-4బి, 25-1, 25-2, 25-3, 26-1ఎ, 26-2, 27-1, 27- 2, 27-3, 27-4, 28-1, 28-2బి, 28-3, 28-5, 28-6, 28-8ఎ, 28-8బి, 28-9, 29-1ఎ, 29-1బి, 29-1సి, 29-4ఎ, 29-4బి, 29-4సి, 30-1, 35-3, 195-2** లోని **34.163** హెక్టర్ల ప్రాంతంలోని సాధారణ ఇసుక మైనింగ్ కొరకు ములకల్లంక బ్లాక్-5 నుండి ఇసుక డీ-కాస్టింగ్ ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. **ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా:** 34.163 హెక్టార్లు, ములకల్లంక బ్లాక్-5, సర్వే నెం. 8-1, 8-2, 8-3, 8-4, 8-5, 8-6, 9, 13-4, 13-5, 13-6ఎ, 13-6బి, 13-6సి, 16-2, 18- 1, 18-2, 19-1బి, 19-2, 19-3, 19-4, 20-8, 21-3, 21-6, 22, 23-1, 23-2ఎ, 23-2బి, 23- 2సి, 23-2డి, 24-1ఎ, 24-3ఎ, 24-4ఎ, 24-4బి, 25-1, 25-2, 25-3, 26-1ఎ, 26-2, 27-1, 27- 2, 27-3, 27-4, 28-1, 28-2బి, 28-3, 28-5, 28-6, 28-8ఎ, 28-8బి, 28-9, 29-1ఎ, 29-1బి, 29-1సి, 29-4ఎ, 29-4బి, 29-4సి, 30-1, 35-3, 195-2, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533293.
2. **ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం:** సర్వే నెం. 8-1, 8-2, 8-3, 8-4, 8-5, 8-6, 9, 13-4, 13-5, 13-6ఎ, 13-6బి, 13-6సి, 16-2, 18- 1, 18-2, 19-1బి, 19-2, 19-3, 19-4, 20-8, 21-3, 21-6, 22, 23-1, 23-2ఎ, 23-2బి, 23- 2సి, 23-2డి, 24-1ఎ, 24-3ఎ, 24-4ఎ, 24-4బి, 25-1, 25-2, 25-3, 26-1ఎ, 26-2, 27-1, 27- 2, 27-3, 27-4, 28-1, 28-2బి, 28-3, 28-5, 28-6, 28-8ఎ, 28-8బి, 28-9, 29-1ఎ, 29-1బి, 29-1సి, 29-4ఎ, 29-4బి, 29-4సి, 30-1, 35-3, 195-2, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా,
   విస్తీర్ణం : 34.163 హెక్టర్లు
3. **సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.:** శ్రీ డి.ఫణిభూషణ్ రెడ్డి, మొబైల్ నెం.: 9100688824
   చిరునామా : జిల్లా మైన్స్ & జియాలజి అధికారి, జిల్లా మైన్స్ & జియాలజి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
4. **ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.77.0 లక్షలు** (అక్షరాల డబ్బై ఏడు లక్షల రూపాయలు మాత్రమే)
5. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం :** సాధారణ ఇసుక మైనింగ్: సంవత్సరానికి 10,24,890 క్యూబిక్ మీటర్లు.
6. **ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం :**
   తేది : **28.01.2026**
   సమయం : మధ్యాహ్నం **12:00** గం॥లకు
   ప్రదేశం : ములకల్లంక గ్రామ పంచాయితి ఆఫీస్, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
7. **ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము(లు):**
   a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
   c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   d) ది డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, యంఒఇఎఫ్&సిసి,జిఒఐ, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ్య కార్యాలయం, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ.
   e) ది జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
   f) జిల్లా మైన్స్ & జియాలజి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   g) తహసీల్దార్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   i) పంచాయతి సెక్రటరి వారి కార్యాలయం, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   j) ఎన్విరాన్‌మెంటల్ జాయింట్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ సం/- పర్యావరణ ఇంజనీర్,
తేది : **26-12-2025** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

సానుకూల దృక్పథంతోనే లక్ష్యాల సాధన

● కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

విద్యార్థులతో కేంద్ర మంత్రి పెమ్మసాని, మంత్రి దుర్గేష్, తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ తిరుమలరావు తదితరులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): విద్యార్థులు సానుకూల దృక్పథంతో సాగితే లక్ష్యాలను సాధించవచ్చని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని కాతేరు తిరుమల విద్యాసంస్థల ఆవరణలో శుక్రవారం మెడ్‌సినాప్స్-2025 కార్యక్రమం నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నీట్-2025లో ఉత్తీర్ణత సాధించిన తిరుమల విద్యార్థుల్లో 251 మంది వివిధ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. 2011లో 700 మంది విద్యార్థులతో ప్రారంభమైన తిరుమలలో నేడు 43 వేల మంది విద్యార్థులు ఉండటం వెనక కఠోర శ్రమ ఉందన్నారు. ఈ విద్యా సంస్థ సమాజానికి ఇంజినీర్లు, వైద్యులను అందిస్తూనే సేవా కార్యక్రమాలకు రూ.కోట్లు వినియోగించడం ప్రశంసనీయమన్నారు. రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఒకప్పుడు పెద్ద విద్యాసంస్థలంటే విజయవాడ, గుంటూరు మాత్రమే అనుకునేవారని.. ఇప్పుడు రాజమహేంద్రవరం తిరుమల రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలవడం ఆనందదాయకమన్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు నేర్చుకోవాలని సూచించారు. విద్యాసంస్థల అధినేత తిరుమలరావు మాట్లాడుతూ నీట్-2025లో జాతీయ స్థాయిలో 19, రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించామన్నారు. రాజమహేంద్రవరం క్యాంపస్ నుంచి 188 మంది మెడికల్ సీట్లు పొందారన్నారు. వైద్య సీట్లు సాధించిన విద్యార్థులకు స్టెతస్కోప్, జ్ఞాపికలను ముఖ్యఅతిథుల చేతుల మీదుగా అందజేశారు. హైదరాబాద్ యశోదా ఆసుపత్రి ప్రముఖ వైద్యురాలు కోన లక్ష్మీ కుమారి, అకిరా కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ ఎన్.ప్రభాకర రావు, విద్యాసంస్థల వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శ్రీరేష్మి, డైరెక్టర్ సరోజినీ దేవి, అకడమిక్ డైరెక్టర్ సతీష్‌బాబు, ప్రిన్సిపల్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.

ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.

LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా **తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, ములకల్లంక గ్రామము సర్వే నెం.11-1, 13-2ఎ, 12-4, 12-1ఎ, 12-1సి, 12-5ఎ, 12-1బి, 13-1సి, 13-2బి, 13-3ఎ, 12-2బి లోని 3.55** హెక్టర్ల ప్రాంతంలోని సాధారణ ఇసుక మైనింగ్ కొరకు ములకల్లంక **బ్లాక్-4 నుండి** ఇసుక **డీ-కాస్టింగ్** ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. **ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా:** 3.55 హెక్టార్లు, ములకల్లంక బ్లాక్-4, సర్వే నెం.11-1, 13-2ఎ, 12-4, 12-1ఎ, 12-1సి, 12-5ఎ, 12-1బి, 13-1సి, 13-2బి, 13-3ఎ, 12-2బి, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533293.
2. **ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం:** సర్వే నెం.11-1, 13-2ఎ, 12-4, 12-1ఎ, 12-1సి, 12-5ఎ, 12-1బి, 13-1సి, 13-2బి, 13-3ఎ, 12-2బి, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా,
   విస్తీర్ణం : 3.55 హెక్టర్లు
3. **సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.:** శ్రీ డి.ఫణిభూషణ్ రెడ్డి, మొబైల్ నెం.: 9100688824
   చిరునామా : జిల్లా మైన్స్ & జియాలజి అధికారి, జిల్లా మైన్స్ & జియాలజి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
4. **ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.15.0 లక్షలు** (అక్షరాల పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)
5. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం :** సాధారణ ఇసుక మైనింగ్: సంవత్సరానికి 1,06,500 క్యూబిక్ మీటర్లు.
6. **ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం :**
   తేది : **28.01.2026**
   సమయం : ఉదయం **11:00** గం॥లకు
   ప్రదేశం : ములకల్లంక పంచాయితి ఆఫీస్, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
7. **ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము(లు):**
   a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
   c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   d) ది డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, యంఒఇఎఫ్&సిసి,జిఒఐ, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ్య కార్యాలయం, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ.
   e) ది జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
   f) జిల్లా మైన్స్ & జియాలజి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   g) తహసీల్దార్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   i) పంచాయతి సెక్రటరి వారి కార్యాలయం, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   j) ఎన్విరాన్‌మెంటల్ జాయింట్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ సం/- పర్యావరణ ఇంజనీర్,
తేది : **26-12-2025** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.

ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.

LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా **తూర్పు గోదావరి జిల్లా,** సీతానగరం మండలం, ములకల్లంక గ్రామము సర్వే నెం.**160,161-1,161-2, 162-1ఎ,162-1బి, 162-2ఎ,162-2బి-1,162-2బి- 2, 163-1ఎ,163-1బి,163-2,164-1బి,164-1ఎ,164-2, 165-2ఎ** మరియు కాటవరం గ్రామం సర్వే నెం. **1, 6** లోని **24.738** హెక్టర్ల ప్రాంతంలోని సాధారణ ఇసుక మైనింగ్ కొరకు ములకల్లంక బ్లాక్-6 పట్టాభూముల నుండి ఇసుక డీ-కాస్టింగ్ ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. **ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా:** 24.738 హెక్టార్లు, ములకల్లంక బ్లాక్-6, సర్వే నెం.160,161-1,161-2, 162-1ఎ,162-1బి, 162-2ఎ,162-2బి-1,162-2బి- 2, 163-1ఎ,163-1బి,163-2,164-1బి,164-1ఎ,164-2, 165-2ఎ మరియు కాటవరం గ్రామం సర్వే నెం. 1, 6. ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533293.
2. **ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం:** సర్వే నెం.160,161-1,161-2, 162-1ఎ,162-1బి, 162-2ఎ,162-2బి-1,162-2బి- 2, 163-1ఎ,163-1బి,163-2,164-1బి,164-1ఎ,164-2, 165-2ఎ మరియు కాటవరం గ్రామం సర్వే నెం. 1, 6. ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.
   విస్తీర్ణం : 24.738 హెక్టర్లు
3. **సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.:** శ్రీ డి.ఫణిభూషణ్ రెడ్డి, మొబైల్ నెం.: 9100688824
   చిరునామా : జిల్లా మైన్స్ & జియాలజి అధికారి, జిల్లా మైన్స్ & జియాలజి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
4. **ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.65.0 లక్షలు** (అక్షరాల అరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
5. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం :** సాధారణ ఇసుక మైనింగ్: సంవత్సరానికి 7,42,140 క్యూబిక్ మీటర్లు.
6. **ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం :**
   తేది : **28.01.2026**
   సమయం : మధ్యాహ్నం **01:00** గం॥లకు
   ప్రదేశం : ములకల్లంక గ్రామ పంచాయితి ఆఫీస్, ములకల్లంక గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
7. **ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము(లు):**
   a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
   c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   d) ది డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, యంఒఇఎఫ్&సిసి,జిఒఐ, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ్య కార్యాలయం, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ.
   e) ది జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
   f) జిల్లా మైన్స్ & జియాలజి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   g) తహసీల్దార్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   i) పంచాయతి సెక్రటరి వారి కార్యాలయం, ములకల్లంక మరియు కాటవరం గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   j) ఎన్విరాన్‌మెంటల్ జాయింట్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ సం/- పర్యావరణ ఇంజనీర్,
తేది : **26-12-2025** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Leyland Dost Strong-2022 Model-2 Vehicles (1) AP39 UF3415 (2) AP39 UH8617 నెంబర్లు గల వాహనములు ఏ కండిషన్లో ఉన్నాయో అదే కండీషన్లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్. D.No. 76-5-29, గానుగవీధి, గాందీపురం- 2, రాజమండ్రి. ✆ 94409 09764, 85006 67203.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఏ ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 9849138626.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్. స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, నరేంద్రపట్నంలో తారురోడ్డుకు ఆనుకుని ఎ. 1-50 సెంట్లు భూమి & జగ్గంపేట ఎంప్లాయ్ కాలనీలో సైటు అమ్మకం. ✆ 9885451111.

PLOT FOR SALE

KAKINADA CITY

262.2 yds, S/F, Plot Ready to Const., in Kakinada Opp. APSP, Jawa Showroom. 30000/- Per Sq.yd. Ph. 8074698885, Whatsapp 6309279691.

KAKINADA RURAL

319 Sq.Yds Residential plot for sale at Rayudupalem, Kakinada. Elec and Bore water available. Ph: 9642870440

JOBS

Wanted Civil Engineers & Supervisors, 3-5 yrs Exp in Buildings & CC Road Works. @ Gokavaram (A.P). Ph No:8888838677, 9422135347.

Wanted B.Com/ M.Com/ MBA Finance/CA IPCC Dropouts to be Work as Field Executive in Tuni in a Reputed Audit Firm. Interested Persons (Male Only) ✆ 70135 11502 or mail: kowthahr@gmail.com.

రాజమండ్రి తమిళనాడు కాంచీపురం పట్టు కేంద్రంలో ఉద్యోగ అవకాశం. మహిళలకు మాత్రమే. జీ: 8 to 10 వేలు. అర్హత: ఇంటర్, ఏదైనా డిగ్రీ. ✆ 9361398511.

నిడదవోలు శంకరాపురం గ్రామంలో హృదయాలయం ఆశ్రమంలో పని చేయుటకు వంటపని చేయుటకు వంటవారు కావలెను. స్త్రీలు మాత్రమే. ఫోన్: 94409 42148, 94418 76034.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000 టు 29,000. వ: 18-35. ✆ 77309 58410.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జీలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Ph. No: 96423 75791.

MARKETING/ SALES

360 clean company - FMCG field sales executive min exp 2 yrs - Call: 91009 40494.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-65** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) టి.సీతారామమూర్తి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్), ఎలెక్టోరల్ మ్యాపింగ్ అంశాలపై చర్చించారు. ప్రతినెలా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై చర్చలు జరుపుతున్నామన్నారు.

23న ఏపీఎన్జీజీవో ఎన్నికలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్(ఏపీ ఎన్జీజీవో) జిల్లా సంఘ కార్యవర్గ ఎన్నికలు జనవరి 23న రాజమహేంద్రవరంలోని ఏపీఎన్జీజీవో హోమ్‌లో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్జీజీవో సంఘ కార్యదర్శి ఎస్.బి.వి.రాంప్రసాద్ తెలిపారు. ఈ నెల 30న నామినేషన్ల ప్రక్రియ ఉంటుందన్నారు. సహాయ ఎన్నికల అధికారిగా పల్నాడు జిల్లా సంఘ అధ్యక్షుడు రామకృష్ణ, పరిశీలకుడిగా రాష్ట్ర ఎన్జీజీవో సంఘ ఉపాధ్యక్షుడు నాగూర్ షరీఫ్ వ్యవహరిస్తారని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ 10 - మ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897, 95735 25987, 83416 88010

సమస్య: రాజమహేంద్రవరం నగరంలోని నందంగనిరాజు జంక్షన్ నుంచి వై.జంక్షన్‌కు వెళ్లే దారిలో నడక మార్గంపై చెత్త మేట వేసింది. -ఎం.రమేష్

సమాధానం: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. -మున్సిపల్ అధికారి. -న్యూస్‌టుడే, కోటగుమ్మం

పీడీ చట్టాన్ని ఉపసంహరించాలంటూ ఆందోళన

శ్యామలాసెంటర్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రైతు నాయకుడు, సీపీఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అప్పలరాజుపై ప్రయోగించిన పీడీ చట్టాన్ని ఉపసంహరించాలని సీపీఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ శుక్రవారం శ్యామలాసెంటర్ వద్ద సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు.

సంప్రదాయ కళ.. నైపుణ్యం భళా..!

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : కళలు భారతీయ సంస్కృతిలో భాగం. పూర్వకాలం నుంచి రాజమందిరాల్లో సంప్రదాయ సంగీతం, నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక వేదికలు ఉండేవి. మహనీయులు ఏర్చి కూర్చిన సంగీత స్వరాలు, నృత్య సంపద అపురూపం. ప్రతి ఒక్కరికి సంప్రదాయ కళలపై ఆసక్తి ఉంటుంది. కొందరికి చూసి ఆనందించడం ఇష్టం. మరి కొందరికి వాటిని నేర్చుకోవాలనే తపన ఉంటుంది. అలాంటి వారి కోసం రాజమహేంద్రవరం నగరంలోని విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల అవకాశం కల్పిస్తోంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు వారికి ఇష్టమైన అంశంలో సర్టిఫికెట్, డిప్లొమో కోర్సులు చేస్తున్న కొందరి వివరాలు వారి మాటల్లో...

ఏకాగ్రతకు దోహదం

మా నాన్న చక్రవర్తి నాట్య కళాకారుడు. అనారోగ్యంతో చనిపోయారు. అన్నయ్య నృత్యం నేర్చుకుంటున్నారు. నాన్నను చూసి ఆసక్తితో చిన్నతనం నుంచి నృత్యంలో తర్ఫీదు పొందుతున్నా. సంగీత, నృత్య పాఠశాలలో సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశా. సివిల్ సర్వీస్ సాధించాలన్న లక్ష్యంతో ఉన్నా. కూచిపూడి నృత్యం మనకు లభించిన వరం. నృత్య సాధనతో ఏకాగ్రత, క్రమశిక్షణ వస్తుంది. తద్వారా జీవితంలో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉపకరిస్తుంది. - చాగంటి రిషిక చక్రవర్తి

ఆసక్తితో సాధన

అమ్మా, నాన్నలకు సంప్రదాయ కళలంటే చాలా ఇష్టం. కూచిపూడి నృత్యంపై ఆసక్తితో సర్టిఫికెట్ కోర్సులో చేరి సాధన చేస్తున్నా. ప్రస్తుతం మొదటి ఏడాది కావడంతో కొంత వరకు నేర్చుకున్నా. శ్రీనివాస శర్మ శిక్షణలో పూర్తిస్థాయిలో నేర్చుకుని ప్రదర్శనలు ఇస్తాను. - కె.చిన్మయి, ఆరోతరగతి విద్యార్థిని

నేడు సంగీత, నృత్య సంబరాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి, ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల, రాకా సాంస్కృతిక సంస్థ నిర్వహణలో సంగీత, నృత్య సంబరాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంగీత పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాసశర్మ తెలిపారు. ఈ నెల 27న శనివారం సాయంత్రం 5గంటల నుంచి వేంకటేశ్వర ఆనంకళాకేంద్రంలో కూచిపూడి నృత్యం, జానపద నృత్యాలు, నాటి నుంచి నేటి వరకు 'సినీ సంగీతం' శీర్షికతో సంబరాలు జరుగుతాయన్నారు.

మృదంగం అంటే ఇష్టం

మృదంగ వాయిద్యం అంటే చాలా ఇష్టం. ఇంట్లో మా బావ మృదంగ విద్వాంసుడు కావడంతో ఆయన సాధన చేస్తుంటే చూసే వాడిని. మృదంగంలో సర్టిఫికెట్ కోర్సులో చేరి శిక్షణ పొందుతున్నా. మృదంగ వాయిద్య శబ్దం వింటుంటే చాలా సంతోషంగా అనిపిస్తుంది. నిత్యం మా గురువు జి.ఎల్.కృష్ణమూర్తి శిక్షణలో సాధన చేస్తున్నా. - ఇ.యశోనందన్, ఐదోతరగతి విద్యార్థి

డైరీ, కాలమానిని ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్

యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాష్ట్ర పర్యాటక, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నగరంలోని ధర్మంచర కమ్యూనిటీ హాలులో యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, ఉపాధ్యక్షులు జైరూపస్‌రావు, ఎం.విజయగౌరి, రాష్ట్ర కౌన్సిలర్ పి.జయకర్ తదితరులు పాల్గొన్నారు.

వీర్ బాల్ దివస్

దేవీచౌక్: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులోని చైతన్య కళాశాలలో భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం వీర్ బాల దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు దేశం కోసం, ధర్మం కోసం జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి రజని, సీతారాముడు, అధికారి లక్ష్మి, వెంకట్, సుబ్బలక్ష్మి, మీనాక్షి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి కర్రి రామారెడ్డి : మంత్రి

ఏవీఏ రోడ్డు: వైవిధ్యమైన డిగ్రీలు సాధించడం డా.కర్రి రామారెడ్డి ప్రత్యేకత అని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. 73 సంవత్సరాల వయసులో 73 డిగ్రీలు సాధించడం అభినందనీయమన్నారు. స్థానిక ధర్మంచర కమ్యూనిటీ హాలులో శుక్రవారం సాయంత్రం ఆయనను విద్యాభూషణ బిరుదుతో సత్కరించారు. వీసీ ఆచార్య మనికొత్తు నాయుడు, డీవీఆర్ రాజు, జి.ఎస్.ఎల్ వైద్యశాల గన్ని భాస్కరరావు పాల్గొన్నారు.

పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ శ్రేణులు

కార్మిక హక్కులు, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులు, ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉందని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.మధు స్పష్టం చేశారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నగరంలోని సీపీఐ కార్యాలయ ప్రాంగణంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సీపీఐ ఉద్యమ పార్టీ అని, బ్యాంకుల జాతీయకరణ, భూహక్కు, గిరిజన హక్కులు, సమాచార హక్కు, వంటి అనేక చట్టాలు సీపీఐ ఉద్యమాల వల్లే వచ్చాయని అన్నారు. పార్టీ శత జయంత్యుత్సవాల్లో భాగంగా జనవరి 18న ఖమ్మంలో అయిదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఆ సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు, నగర కార్యదర్శి కొండలరావు తదితరులు మాట్లాడారు. నగర సహాయ కార్యదర్శి రమణ, లావణ్య, జిల్లా కార్యదర్గ సభ్యులు శ్రీనివాస్, త్రిమూర్తులు, రెడ్డిరమణ, పార్టీ సీనియర్ నాయకులు నల్లా రామారావు పాల్గొన్నారు.

దినపత్రికల పఠనంతో సామాజిక అంశాలపై పట్టు

'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో జూనియర్ కళాశాల సిబ్బంది

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎస్.వీవీఎల్ నరసింహం మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభ గుర్తించేందుకు 'ఈనాడు' చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు నిరంతరం సామాజిక అంశాలపై పట్టు సాధించాలని, అలాగే దినపత్రికలు చదువుతుండాలన్నారు. జి.నాగలాలాజి, పి.సాత్విక్, డి.రాజేష్ (ద్వితీయ సంవత్సరం) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ఈనాడు సమకూర్చిన బహుమతులను ప్రిన్సిపల్ నరసింహం, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పి.త్రినాథరాజు అందించారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

శ్రీగౌతమి స్మార్ట్ స్కూల్లో..

స్థానిక శ్రీ గౌతమి స్మార్ట్ స్కూల్లో క్విజ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. కె.యువతేజ (9వ తరగతి), కె.నిఖిలేష్ (7వ తరగతి), సీహెచ్.వేదేష్ నాగ సాయి మురారి (7వ తరగతి) మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. వీరికి ఈనాడు సమకూర్చిన బహుమతులను ప్రిన్సిపల్ సీహెచ్‌వీవీఎస్ఆర్ శాస్త్రి, కె.సీతా మహాలక్ష్మి అందించారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రహదారి పనుల పరిశీలన

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో జరిగే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం 11వ డివిజన్‌లోని వీరేశలింగం పార్కు వద్ద చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న పుష్కరాల నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. రోడ్ల విస్తరణ, కాలువల అభివృద్ధి చేపట్టకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే పనులు చేపట్టామన్నారు. ముంపు సమస్య తొలగించే క్రమంలో కాలువలను ఆధునికీకరణ చేస్తున్నామని పేర్కొన్నారు.

ప్రాథమిక రంగాల్లో నైపుణ్య శిక్షణ

వి.ఎల్.పురం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ప్రాథమిక రంగానికి సంబంధించిన ఆన్‌లైన్ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి అధికారి మురళి తెలిపారు. ఈ నెల 27న మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చేపల పెంపకంలో నీటి నాణ్యత నిర్వహణపై, 29న మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు తేనెటీగల శాస్త్రీయ పెంపకం ద్వారా ఆదాయ వృద్ధిపై, 30న మధ్యాహ్నం చిరుధాన్యాల విలువ పెంపు, ఆరోగ్య ప్రయోజనాలపై తర్ఫీదు ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు 'naipunyam.ap.in ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఆకట్టుకున్న ఆభరణాల ప్రదర్శన, విక్రయాలు

జ్యోతి వెలిగించి ప్రదర్శన ప్రారంభించిన మంత్రి దుర్గేష్, సంస్థ నిర్వాహకులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం జేఎన్‌రోడ్డులోని జేకే గార్డెన్స్‌లో మూడు రోజులపాటు జరగనున్న పాన్ ఇండియా జ్యూయల్ షో ఏ ప్రీమియం జ్యూయలరీ ప్రదర్శన, విక్రయాలను పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. సంస్థ నిర్వాహకులు సజ్జా అన్నపూర్ణ, నిరంజన్ మాట్లాడుతూ 25కంటే ఎక్కువ రకాల బ్రాండెడ్ జ్యూయలరీ స్టాళ్లను ప్రదర్శనలో ఉంచామన్నారు. బంగారు, వజ్రాభరణాల కొనుగోలుకు జైపూర్, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వెళ్లనవసరం లేకుండా దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన సంస్థల నిర్వాహకులు తమ ఆభరణాలను ప్రదర్శనలో ఉంచారన్నారు. మహిళలకు ఆకర్షణీయమైన మోడళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ ప్రదర్శన ఉంటుందని, ఉచిత ప్రవేశం కల్పించినట్లు చెప్పారు.

క్రీడలతో ఉత్సాహం..

త్రోబాల్ ఆడుతున్న విద్యార్థినులు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: బొమ్మూరులోని భాష్యం పాఠశాల క్రీడామైదానంలో విద్యార్థినులకు ఖోఖో, త్రోబాల్, టెన్నికాయిట్, పరుగు, క్యారమ్స్, చదరంగం అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోరంట్ల రవిరాం కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకు పరిమితం కాకుండా క్రీడాపోటీల్లో పాల్గొనాలన్నారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భాష్యం జోనల్ ఇన్‌ఛార్జి వి.ఆంజనేయులు, ప్రిన్సిపల్స్ హరిబాబు, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, వెంకటేశ్వరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

1900 రోజులుగా అన్నదానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : స్వర్ణాంధ్రా సేవాసంస్థ ఆరేళ్లుగా ఉచిత అన్నదాన సేవలను పుష్కరఘాట్, ప్రభుత్వాసుపత్రి వద్ద అందిస్తూ నిరుపేదల ఆకలి తీర్చడం అభినందనీయమని విశ్రాంత ఎలక్ట్రికల్ ఇంజినీర్ కొల్లూరు గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం ప్రభుత్వాసుపత్రి వద్ద జరిగిన ఉచిత మొబైల్ అన్నదాన సేవలు 1900 రోజుకు చేరిన సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆకలి లేని నగరంగా రాజమహేంద్రవరం ఉండాలనే భావనతో స్వర్ణాంధ్రా రాంబాబు అందిస్తున్న సేవలకు దాతలు సహకరించాలని కోరారు. సంస్థ నిర్వాహకుడు గుబ్బల రాంబాబు మాట్లాడుతూ నిత్యం మధ్యాహ్నం 12గంటలకు పుష్కరఘాట్‌లో 250, ప్రభుత్వాసుపత్రి వద్ద 250 మందికి చొప్పున అన్నదానం చేస్తున్నామన్నారు. సంస్థ మేనేజర్ హరికృష్ణ, మీరాకుమారి, సింధు, దివ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న స్వర్ణాంధ్రా నిర్వాహకులు

కుళాయిలకు మోటార్లు.. శివారులో వెతలు

నగరంలోని పలు ప్రాంతాల్లో కొందరు మంచినీటి కుళాయిలకు నేరుగా మోటారు ఏర్పాటు చేస్తుండటంతో మంచినీటి సరఫరా పూర్తి స్థాయిలో జరగడం లేదు. కొన్ని నివాసాలకే మంచినీరు అందుతోంది. కుళాయిలకు మోటార్లు ఏర్పాటు చేస్తే సిబ్బంది తనిఖీలు చేసి జరిమానా విధించేవారు. ప్రస్తుతం ఇలాంటి తనిఖీలు లేకపోవడంతో మంచినీటి సరఫరా లోపభూయిష్టంగా మారింది.

-న్యూస్‌టుడే,ఏవీఏ రోడ్డు

పలకలు ఇలా..నడిచేదెలా..?

నగరంలో ప్రధాన రహదారుల్లో ఒకటైన నాగుల చెరువు మార్కెట్ నుంచి శ్యామలా సెంటర్ కూడలికి వెళ్లే ప్రాంతంలో నడక మార్గం పలకలు లేకుండా ప్రమాదకరంగా ఉంది. రోడ్డు శ్లాబు శకలాలు వాహనదారులను, పాదచారులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్సుకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే,ఏవీఏ రోడ్డు

హిందూ సమ్మేళనం

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: స్థానిక ఆనంద్‌నగర్ వంద అడుగుల రోడ్డులో కనకదుర్గ ఆలయం వద్ద హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాకినాడ గీతా ఆశ్రమం ఆధ్యాత్మిక ప్రవచనకర్త దివ్యానంద సరస్వతి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హిందూ ధర్మం ప్రాధాన్యం వివరించారు. మహిళలు లలితా పారాయణం చేశారు.

మహిళల కోలాట ప్రదర్శన

వంగవీటి రంగాకు నివాళి

వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

టి.నగర్, న్యూస్‌టుడే: కాపునాడు ఉభయగోదావరి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘు నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 50వ డివిజన్ మానసిక దివ్యాంగుల కేంద్రంలో కాళ్ల చక్రరావు నేతృత్వంలో పండ్లు పంపిణీ చేశారు. 5వ డివిజన్ కంబాలచెరువు జంక్షన్ వద్ద రొక్కం నాగు ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. 43వ డివిజన్‌లో కార్మిక విభాగం అధ్యక్షుడు సియాద్రి నాగభూషణం పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దానవాయిపేటలోని విరించి హాస్పిటల్స్‌కు చెందిన వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి వీరబాబు, దేశినీడి రాంబాబు, నల్లంశెట్టి వీరబాబు, పిల్లా దుర్గా ప్రసాద్, గోపిశెట్టి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మైనార్టీ సెల్ ఛైర్మన్ జాల నటరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే మత సామరస్యం, లౌకికత్వం సాధ్యమన్నారు. భాజపా ప్రభుత్వంలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని మతాలు, కులాలను గౌరవిస్తుందన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. పాస్టర్ సంధ్యారాణి సువార్త సందేశాన్ని వినిపించారు. అనంతరం కేకు కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లను సన్మానించి పేద మహిళలకు రగ్గులు పంపిణీ చేశారు. బాలేపల్లి మురళీధర్, మేడపాటి భద్రందొర, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ వడయార్, చింతాడ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలకు సామగ్రి అందజేత

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : గౌతమఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవాసంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరమైన సామగ్రి అందించారు. విద్యార్థుల సులభ విద్యాభ్యాసం నిమిత్తం రూ.62 వేల విలువైన కంప్యూటర్, ప్రింటర్, 10 కుర్చీలు ట్రస్ట్ ఉపాధ్యక్షుడు యియ్యపు మురళీధర్, మద్దుల మురళీకృష్ణ, గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్‌గుప్తా చేతుల మీదుగా ప్రిన్సిపల్ నరసింహారావుకు అందించారు.

ఆలయాల్లో ధనుర్మాస పూజలు

అష్టలక్ష్మీ ఆలయంలో కుంకుమార్చన

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం నగరంలోని పలు వైష్ణవాలయాల్లో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి వంకాయలవారి వీధిలోని అష్టలక్ష్మీ ఆలయంలో లక్ష్మీనారాయణులు, అష్టలక్ష్మీ అమ్మవార్లకు అర్చన, విశేష అలంకారం, హారతి వేడుక నిర్వహించారు. గౌతమఘాట్ శ్రీరంగధామంలో స్వామి, అమ్మవార్లకు తెల్లవారుజాము నుంచి విశేష పూజలు, అలంకరణ, హారతి కార్యక్రమం నిర్వహించారు. నల్లమందుసందు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి విశేష పూజలు, తిరుప్పావై పఠనం, విష్ణు సహస్ర నామార్చన జరిగాయి. నగరంలోని పలు ఆలయాల్లో వైభవంగా పూజలు చేశారు.

నల్లమందుసందు ఆలయంలో శ్రీవారికి హారతి

గుర్తింపు పాఠశాలల్లోనే చదివించండి

శ్యామలాసెంటర్: ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలని పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు అన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఒకటి నుంచి 7వ తరగతి వరకు గుర్తింపు పొంది 8, 9, 10 తరగతులను కూడా నిర్వహిస్తున్నాయన్నారు. ఇలాంటి పాఠశాలల్లో విద్యార్థులను చేర్పవద్దని సూచించారు.

తల్లిదండ్రుల చెంతకు అదృశ్యమైన బాలికలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): నగరంలోని ఒకే ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు ఈ నెల 24న మధ్యాహ్నం అదృశ్యమైన ఘటనకు సంబంధించి కేసును పోలీసులు ఛేదించారు. హైదరాబాద్‌లో వారు ఉన్నట్లు తెలుసుకుని. తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్పీ డి.నరసింహకిషోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు, వారి సామాజిక మాధ్యమ ఖాతాలు తదితర వాటిని శోధించి వారి ఆచూకీని జిల్లా పోలీసు యంత్రాంగం గుర్తించింది.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): నగరంలోని దోభీఘాట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రెండోపట్టణ పోలీసులు గుర్తించారు. సుమారు 35-40 ఏళ్ల వ్యక్తి వారం రోజుల నుంచి మతిస్థితిమితం లేకుండా దోభీఘాట్ సమీపంలో మద్యం తాగుతూ ఉండేవాడు. శుక్రవారం మృతి చెందడంతో జీజీహెచ్ మార్చురీకి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు రెండో పట్టణ పోలీసులను సంప్రదించాలని కోరారు.

చికిత్స పొందుతూ మహిళ ..

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): వంట చేసేటప్పుడు చీరకు నిప్పంటుకుని కాలిన గాయాలతో మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మూడోపట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని ఆనంద్‌నగర్‌కు చెందిన వసది పద్మ (51) భర్త సూర్యచంద్రరావుతో కలిసి నివాసం ఉంటున్నారు. ఈ నెల 12న వంట చేసేందుకు గ్యాస్ వెలిగించగా చీర అంచుకు నిప్పంటుకుంది. తీవ్ర గాయాలైన ఆమెను జీజీహెచ్‌లో చేర్చి చికిత్స అందించారు. ఈ నెల 25న చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇంటర్ విద్యార్థిపై దాడి చేశారని ఫిర్యాదు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): అన్నపూర్ణమ్మపేటకు చెందిన ఇంటర్ విద్యార్థిపై మంగళవారపుపేటకు చెందిన వాడపల్లి మనోహర్‌రెడ్డి తోపాటు మరో అయిదుగురు దాడి చేసి గాయపర్చారని ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది.

(c) eenadu

23న ఏపీఎన్జీజీవో ఎన్నికలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్(ఏపీ ఎన్జీజీవో) జిల్లా సంఘ కార్యవర్గ ఎన్నికలు జనవరి 23న రాజమహేంద్రవరంలోని ఏపీఎన్జీజీవో హోమ్‌లో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్జీజీవో సంఘ కార్యదర్శి ఎస్.బి.వి.రాంప్రసాద్ తెలిపారు. ఈ నెల 30న నామినేషన్ల ప్రక్రియ ఉంటుందన్నారు. సహాయ ఎన్నికల అధికారిగా పల్నాడు జిల్లా సంఘ అధ్యక్షుడు రామకృష్ణ, పరిశీలకుడిగా రాష్ట్ర ఎన్జీజీవో సంఘ ఉపాధ్యక్షుడు నాగూర్ షరీఫ్ వ్యవహరిస్తారని తెలిపారు.

పరశురామునిగా భజేనారాయణుడు

పరశురాముని అవతారంలో దర్శనమిచ్చిన భజేనారాయణుడు

రంగంపేట, న్యూస్‌టుడే: ధనుర్మాసంను పురస్కరించుకుని మండలంలోని వడిశలేరులో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీభజేనారాయణ స్వామి ఆలయంలో దసావతార మహోత్సవాలు నిర్వహించారు. శుక్రవారం పరశురాముని అవతారంలో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈవో రాంబాబురెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ మలిరెడ్డి శ్రీనివాస్ మహోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆధ్యాత్మికత అంటే జీవనవిధానం: ఎమ్మెల్యే నల్లమిల్లి

సభలో మాట్లాడుతున్న పూర్వాజానందసరస్వతి పక్కన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి గ్రామీణం: ఆధ్యాత్మికత అంటే జీవన విధానమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పొలమూరులో సత్తిదేవానందరెడ్డిబాబా ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. స్వామిని పూర్వజానందసరస్వతి, ఎమ్మెల్యే, ఓలేటి సత్యనారాయణ అతిథులుగా పాల్గొన్నారు. రామాయణం, మహాభారతం మనిషి ఎలా బతకాలో చెప్పే మార్గదర్శకాలని ఎమ్మెల్యే అన్నారు. భగవన్నామస్మరణతో రోజును ప్రారంభించి, నుదిటిన బొట్టు పెట్టుకుంటే తద్వారా ఏకాగ్రత, జ్ఞానం పెరుగుతుందని స్వామిని సరస్వతి తెలిపారు. అనంతరం అతిథులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మిద్దెతోట.. ఆరోగ్యబాట

న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం,

అభిరుచి, ఆశయం ఉండాలే గానీ స్థలం పెద్ద సమస్య కాదని నిరూపిస్తున్నారు అనపర్తి మహాలక్ష్మీ పేటకు చెందిన మహిళలు. మిద్దె తోటల పెంపకంపై ఆసక్తి కనబరుస్తూ తమ మిద్దెపై కాంక్రీటు జాగానే పచ్చని పంటలా మారుస్తున్నారు. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే తమ అభిరుచులకు అనుగుణంగా ఆకుకూరలు, కాయగూరలతో పాటు, పండ్లు, పూల మొక్కలను సేంద్రియ విధానంలో పెంచుతున్నారు. ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తమదైన కృషి చేస్తున్నామంటూ వంటింటి వ్యర్థాలను పారవేయకుండా వాటినే ఎరువుగా వాడుతున్నారు. బియ్యం, పప్పుకడిగిన నీరు వృథా చేయకుండా మొక్కలకు పోస్తున్నారు.

మొక్కల పెంపకమంటే ఇష్టం

మొక్కల పెంపకమంటే ఇష్టం. ఆ ఆసక్తితోనే మిద్దెపైనే వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పూలు తదితర రకాల మొక్కలను పెంచుతున్నాను. రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతుల్లో సాగుచేస్తున్నా. బయట కూరగాయలు, ఆకుకూరలు కొనాలంటే చాలా వెచ్చించాల్సి వస్తుంది. దానికితోడు రసాయనాల బెడద అధికంగా ఉంటుంది. సొంతంగా పండించడం ద్వారా నాణ్యమైన ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు తినవచ్చు. దీంతో ఆరోగ్యంతో పాటు కొంత డబ్బుని ఆదా చేయవచ్చు.

- కావూరి సరోజిని, అనపర్తి

నాలుగేళ్లుగా పెంచుతున్నా..

నాలుగేళ్ల క్రితం మేడ మీద మొక్కలు పెంపకం ప్రారంభించాను. కుండీల్లోనే కూరగాయలు, పండ్లు పెంచుతున్నాను. మునగ, వంకాయ, టమాట, ఆకుకూరలతో పాటు మామిడి, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల మొక్కలు పెంచుతున్నాను. రసాయన ఎరువులు వాడకుండా పూర్తిగా సేంద్రియ విధానంలోనే మొక్కలు పెంచడం వల్ల ఆరోగ్యపరంగానూ మేలు చేస్తాయి. కూరగాయలు బయట కొనడం లేదు. నేను పెంచిన కూరగాయలు ఇంట్లో వాడడంతో పాటు చుట్టుపక్కల వారికి కూడా ఇస్తున్నాను.

- బల్లంకి లక్ష్మీ ,అనపర్తి

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

రంగంపేట, న్యూస్‌టుడే: 33కేవీ విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం మండలంలోని రంగంపేట, వడిశలేరు, ఈలకొలను విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ తోట శిరీష తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

పామాయిల్ సాగుకు మంచి భవిష్యత్తు

పామాయిల్ రైతుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిజీఎం రవీంద్ర

బిక్కవోలు, న్యూస్‌టుడే: మన దేశంలో వంటనూనెల కొరత కారణంగా పామాయిల్ సాగుకు మంచి భవిష్యత్తు ఉందని పెద్దాపురం పతంజలి ఫుడ్స్ పామాయిల్ కంపెనీ డిజీఎం రవీంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లపల్లి గ్రామంలో రైతుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశంలో పామాయిల్ సాగులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ద్వితీయ స్థానంలో ఉందన్నారు. ఉద్యాన శాఖ అధికారిణి నాగదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సాగుకు మంచి ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో అనుతేజ, సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, రైతులు పుట్టా సోమన్న చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బత్తుల

రాజానగరం: రాజానగరంలోని జనసేనపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు, రోడ్లు, డ్రెయినేజీలు, సంక్షేమ పథకాలు వంటి పలు సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యరంగానికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గంలో నూతనంగా 12 ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం రూ.5.72 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గంలో ఏడు రహదారుల నిర్మాణానికి రూ.15.66 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు

బహుమతులు సాధించిన విద్యార్థులు

రాజానగరం, న్యూస్‌టుడే: హిందూ సమాజం (రోటరీక్లబ్) వారి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో శుక్రవారం నిర్వహించిన మహాభారతం క్విజ్ పోటీల్లో నందరాడ విద్యార్థులకు బహుమతులు వరించాయి. గ్రామంలోని లక్ష్మీబాలాజీ విద్యా నికేతన్ కరస్పాండెంట్ టి.శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్‌జూనియర్స్ విభాగంలో సి.హెచ్.మౌలికశ్రీ, కె.వసంతదుర్గ, వి.వికాస్ ద్వితీయస్థానం సాధించారన్నారు. జూనియర్స్ విభాగంలో జి.రుతిక, టి.మధురిమ, వి.జయ సీతాదుర్గ ద్వితీయ బహుమతులు సాధించారన్నారు. విజేతలను నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల సంఘ కార్యదర్శి యర్రంశెట్టి నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మోహనరంగా..

రంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ త్రిమూర్తులు

సుభద్రంపేట(రంగంపేట): పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన నా తండ్రి మోహనరంగా మృతి చెంది మూడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ జనం గుండెల్లో ఆయన చిరస్థాయిగా ఉండడం అభినందనీయమని వంగవీటి రాధాకృష్ణ అన్నారు. దివంగత వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాత్రి మండలంలోని సుభద్రంపేట, నల్లమిల్లిలో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాలను ఆయనతో పాటు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు తుమ్మల రామస్వామి ఆవిష్కరించారు. అభిమానులు చేసే నినాదాలు, బాణాసంచాలతో ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది. మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి, జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొన్నారు.

వేమగిరిలో రంగా విగ్రహావిష్కరణలో కాపు వికాస నాయకులు, రంగా యూత్ సభ్యులు

కడియం: అలుపెరుగని ప్రజా పోరాటాలతో జనం మెచ్చిన నేతగా వంగవీటి మోహనరంగా కీర్తిని గడించారని కాపు ఐకాస నాయకులు అన్నందేవుల చంటి, వెలుగుబంటి రఘురామ్, ముద్రగడ జెమీ, పి.రవి, ఎ.సాయిబాబా కొనియాడారు. వేమగిరిలో రంగా యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రంగా విగ్రహావిష్కరణ శుక్రవారం జరిగింది. స్థానిక నాయకుడు కోలా శ్రీను అధ్యక్షత వహించారు. పుల్లెపు ఆదినారాయణ, సూరపురెడ్డి జానకిరామ్, కొత్తూరు ముత్యాలరావు, సుంకర గోపాలకృష్ణ, అల్లంపల్లి ప్రసాద్, జంగా వినోద్ తదితరులు పాల్గొన్నారు. రంగా వర్ధంతిని కడియం, పొట్టిలంక, జేగురుపాడు, కడియపులంక గ్రామాల్లో నిర్వహించారు.

ఈస్ట్ 2 జోన్ ఒలంపస్ క్రీడలు ప్రారంభం

జ్యోతి వెలిగిస్తున్న గోరంట్ల రవిరామ్‌కిరణ్

ధవళేశ్వరం, మోరంపూడి: బొమ్మూరు భాష్యం పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం భాష్యం స్కూల్ ఈస్ట్ 2 జోన్ ఒలంపస్ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమాన్ని తెదేపా యువ నాయకులు గోరంట్ల రవిరామ్ కిరణ్, భాష్యం జోనల్ ఇన్‌ఛార్జ్ వి.ఆంజనేయులు ప్రారంభించారు. ఖోఖో, త్రోబాల్, టెన్నీ కాయిట్, రన్నింగ్, క్యారమ్స్, చెస్ వంటి వివిధ క్రీడా విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని, శారీరకంగా వారు దృఢంగా తయారయ్యేలా చేస్తాయన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పి.హరిబాబు, కెవివి సత్యనారాయణ, పి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆభరణాల ప్రదర్శన, విక్రయాలు

జ్యోతి వెలిగించి ప్రదర్శన ప్రారంభించిన మంత్రి దుర్గేష్, చిత్రంలో సంస్థ నిర్వాహకులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం జేఎన్‌రోడ్డులోని జేకే గార్డెన్స్‌లో మూడు రోజులపాటు జరగనున్న పాన్ ఇండియా జ్యూయల్ షో ఏ ప్రీమియం జ్యూయలరీ ప్రదర్శన, విక్రయాలను పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. సంస్థ నిర్వాహకులు సజ్జా అన్నపూర్ణ, నిరంజన్ మాట్లాడుతూ 25కంటే ఎక్కువ రకాల బ్రాండెడ్ జ్యూయలరీ స్టాళ్లను ప్రదర్శనలో ఉంచామన్నారు. బంగారు, వజ్రాభరణాల కొనుగోలుకు జైపూర్, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వెళ్లనవసరం లేకుండా దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన సంస్థల నిర్వాహకులు తమ ఆభరణాలను ప్రదర్శనలో ఉంచారన్నారు. మహిళలకు ఆకర్షణీయమైన మోడళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ ప్రదర్శన ఉంటుందని, ఉచిత ప్రవేశం కల్పించినట్లు చెప్పారు.

ప్రమాదమని తెలిసినా పట్టదా ?

జాతీయరహదారిపై హుకుంపేట కూడలి సమీపంలో ద్విచక్ర వాహన చోదకులు విభాగినిని ప్రమాదకరంగా దాటుతున్నారు. జాతీయ రహదారి కావడంతో వాహనాలు వేగంగా దూసుకెళ్తుంటాయి. రెప్పపాటులో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోకుండా అపసవ్య దిశలో విభాగిని దాటుతున్నారు. దీంతో జాతీయ రహదారిపై ప్రయాణించే ఇతర వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. కూతవేటు దూరంలో హుకుంపేట కూడలి వద్ద యూ టర్న్ ఉన్నా అక్కడకి వెళ్లకుండా విభాగినిని ద్విచక్రవాహనాలతో సహా దాటుతున్నారు. గతవారం ద్విచక్ర వాహనంతో కూడలి దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఇక్కడ ప్రమాదాలు నిత్యం జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి ఇనుప కంచె ఏర్పాటుచేసి ప్రమాదాలు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ధవళేశ్వరం, మోరంపూడి

కూలితే.. ప్రమాదమే!

కూలడానికి సిద్ధంగా ఉన్న గోడ

కోరుకొండ వీవీ రెడ్డి పంతుల సత్రం ప్రహరీలో ఒక భాగం కూలేందుకు సిద్ధంగా ఉంది. గతంలో ఇక్కడ గోడ ఒక భాగం కూలితే నిర్మాణం చేశారు. దానికి ఆనుకుని ఉన్న మరో భాగం కూలేందుకు ఒక వైపు ఒరిగింది. ఏ క్షణాన ఎప్పుడు కూలుతుందోనన్న ఆందోళన స్థానికుల్లో నెలకొంది. సిమెంటు రహదారికి ఆనుకుని ఈ గోడ ప్రమాదకరంగా దర్శనమిస్తుంది. ఈ మార్గంలో విద్యార్థులు, స్థానికులు రాకపోకలు సాగిస్తుంటారు. సంబంధిత అధికారులు స్పందించి భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కోరుకొండ

విద్యార్థులకు అధ్యయన సామగ్రి పంపిణీ

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రామవరంలో వైకాపా నాయకుడు సబ్బెళ్ల కృష్ణారెడ్డి కుమారుడు సురేష్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. సురేష్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్తి రామకృష్ణారెడ్డి, సత్తిసూరారెడ్డి, చింతా ప్రభాకర్‌రెడ్డి, మల్లిడి శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరిషడ్వర్గాలను వేదవిజ్ఞానంతో అధిగమించాలి..

బలభద్రపురంలో ప్రవచనాలిస్తున్న ఆధ్యాత్మిక గురువు వివేకానంద

బిక్కవోలు: మానవ వికాసానికి అడ్డుపడే అరిషడ్వర్గాలను వేదవిజ్ఞానంతో అధిమించవచ్చని ఆధ్యాత్మిక గురువు వివేకానంద అన్నారు. మండలంలోని బలభద్రపురం ఎమ్‌ఎస్‌ఆర్ కల్యాణమండపంలో ట్రూత్ వివేకామృతం విజయోత్సవ వేడుకలు ఏడో రోజుకు చేరాయి. శనివారం నుంచి భగవద్గీతపై ఆయన ప్రవచనాలు ఇవ్వనున్నారని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

దొడ్డిగుంటలో సావిత్రి వర్ధంతి

దొడ్డిగుంటలో సావిత్రి చిత్రపటం వద్ద అభిమానులు

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం దొడ్డిగుంటలో శుక్రవారం మహానటి సావిత్రి వర్ధంతి నిర్వహించారు. సావిత్రి చిత్రపటానికి సినీవిశ్లేషకుడు అడబాల మరిడయ్యతోపాటు అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఘనంగా వీర్ బాల్ దివస్

మోరంపూడి, న్యూస్‌టుడే: శాటిలైట్ సిటీలోని అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం వీర్ బాల్ దివస్‌ను నిర్వహించారు. చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించి వారిలోని ప్రతిభను ప్రోత్సహించారు. విజేతలకు బహుమతులు అందించారు. .

రాజానగరం: మండలంలోని శ్రీకృష్ణపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో వీర్ బాల దివస్ 2025 కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ఎం ఆర్.సూర్యసుందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వీర్ బాల దివస్ అనేది భారత ప్రభుత్వం ప్రకటించిన ఒక జాతీయ స్మరణాదినం అన్నారు. గురుగోవింద్ సింగ్ జీ చిన్నకుమారులు సాహిబ్జాదా జోరావర్ సింగ్ జీ, సాహిబ్జాదా ఫతేహ్ సింగ్ జీ అసాధారణ ధైర్యం, త్యాగాన్ని స్మరించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పి.వి.ఎస్.కృష్ణమూర్తి, అరుణకుమారి, టి.వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాటిలైట్ సిటీలోని అంగన్‌వాడీ కేంద్రంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థిని

కార్యాలయాల ఆవరణలో పారిశుద్ధ్య పనులు

ఈనాడు కథనానికి స్పందన

రంగంపేట, న్యూస్‌టుడే: అపరిశుభ్రతకు నిలయంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో నీటికుంటను శుభ్రం చేయించారు. మట్టితో పూడుకుపోయిన బోరు మరమ్మతుకు చర్యలు చేపట్టారు. 'అడుగడుగునా నిర్లక్ష్యం' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి మండల పరిషత్తు, విద్య, ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖల అధికారులు స్పందించారు.

యూటీఎఫ్ డైరీ, కాలమానిని ఆవిష్కరణ

శ్యామలా సెంటర్: విద్యాభివృద్ధికి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాష్ట్ర పర్యాటక, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నగరంలోని ధర్మంచర కమ్యూనిటీ హాలులో యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, ఉపాధ్యక్షులు జైరూప స్రావు, ఎం.విజయగౌరి, రాష్ట్ర కౌన్సిలర్ పి.జయకర్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) టి.సీతారామమూర్తి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్), ఎలెక్టోరల్ మ్యాపింగ్ అంశాలపై చర్చించారు. ప్రతినెలా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై చర్చలు జరుపుతున్నామన్నారు. జాబితాలో చేర్పులు, తొలగింపులు, సవరణలు, నకిలీ ఓట్లు, క్షేత్రస్థాయి ధ్రువీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత వంటి అంశాలపై సలహాలు స్వీకరిస్తున్నామన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది
పోతాబత్తుల శ్రీనివాసరావు, S/o రామారావు, గోకవరం మండలం, కొత్తపల్లి అనే నా యొక్క Passport Number: J1285286 గలది తీసుకొని ది.07-09-2025వ తేదీన కొత్తపల్లి నుండి రాజమండ్రి వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది సెల్ నెంబర్‌కు తెలుపగలరు.
Cell: 99665 48033

గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే చదివించండి

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలని పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు అన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఒకటి నుంచి 7వ తరగతి వరకు గుర్తింపు పొంది 8, 9, 10 తరగతులను కూడా నిర్వహిస్తున్నాయన్నారు. ఇలాంటి పాఠశాలల్లో విద్యార్థులను చేర్చవద్దని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి

ధవళేశ్వరం: కారు ఢీకొని తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న హరి మణికంఠ శుక్రవారం ఉదయం మృతి చెందారు. బొమ్మూరు పోలీసులు తెలిపిన వివరాలు.. హుకుంపేటకు చెందిన హరి మణికంఠ గత శనివారం వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై మోరంపూడి పరిధిలో రోడ్డు దాటుతుండగా కారు ఢీకొంది. తలకు తీవ్రగాయాలైన అతడిని మొదట ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మణికంఠ మృతదేహాన్ని మంత్రి కందుల దుర్గేష్ సందర్శించి, సంతాపం తెలిపారు.

వాహనం ఢీకొని మహిళకు గాయాలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు గాయాలైన ఘటనపై శుక్రవారం బిక్కవోలు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం, చోడవరానికి చెందిన నెదూరి సత్యకుమారి ఈ నెల 25న తన ద్విచక్రవాహనంపై అనపర్తికి వస్తుంది. బిక్కవోలు మండలం తొస్సిపూడి రైసుమిల్లుల వద్ద ఓ వ్యక్తి అతివేగంగా వచ్చి ఆమెను ఢీకొట్టాడు. దీంతో ఆమె కిందపడి గాయాలపాలైంది. వెంటనే స్థానికుల సమాచారంతో 108 వాహనంపై అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆమెను కాకినాడ జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆసుపత్రి నుంచి వచ్చిన ఫిర్యాదుతో బిక్కవోలు పోలీసులు కేసు నమోదు చేశారు.

తల్లిదండ్రుల చెంతకు అదృశ్యమైన బాలికలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): నగరంలోని ఒకే ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు ఈ నెల 24న మధ్యాహ్నం అదృశ్యమైన ఘటనకు సంబంధించి కేసును పోలీసులు ఛేదించారు. హైదరాబాద్‌లో వారు ఉన్నట్లు తెలుసుకుని.. తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్పీ డి.నరసింహకిషోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు, వారి సామాజిక మాధ్యమ ఖాతాలు తదితర వాటిని శోధించి వారి ఆచూకీని జిల్లా పోలీసు యంత్రాంగం గుర్తించింది.

మలుపులు.. ప్రమాద ఘంటికలు

● వేగనియంత్రికల ఏర్పాటుకు వినతి

కోరుకొండ, రాజానగరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లోని మలుపులు ప్రమాదకరంగా మారాయి. కోరుకొండ మండలంలోని శివారు ప్రాంతాలకు నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తారు. మండల కేంద్రం కోరుకొండ నుంచి బొల్లెద్దుపాలెం, కోటికేశవరం, రాఘవపురం, కోటి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లోని మలుపులు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. గాదరాడ, కణుపూరు, నిడిగట్ల, మునగాల రహదారుల మీదుగా ఉన్న మలుపుల్లో పలువురు ప్రయాణికులు వాహనాలు ఢీకొని ప్రమాదాలకు గురయ్యారు.

కానరాని చర్యలు

మండలంలోని సుమారు 15 గ్రామాలకు వెళ్లే రహదారుల్లో ఎక్కువ సంఖ్యలో మలుపులు ఉన్నప్పటికీ ప్రమాదాన్ని సూచించే బోర్డులు గాని, వేగ నియంత్రికలు గాని ఏర్పాటు చేయలేదు. సీతానగరం, రాజానగరం మండలాలకు అనుసంధానంగా ఉన్న రహదారుల్లోనూ మలుపుల వద్ద ప్రమాదం పొంచి ఉంది. సీతానగరం మండలంలోని నాగంపల్లి, ముగ్గళ్ల, కాటవరం, కాతేరు, రాజానగరం మండలంలోని నందరాడ, నరేంద్రపురం, కానవరం, రాజానగరం ప్రాంతాలకు వెళ్లే రహదారులు ప్రమాదకరంగా ఉన్నాయి.

రాఘవపురంలో మలుపు

తుప్పలతో అధ్వానం

రహదారులకు ఆనుకుని రెండు వైపులా తుప్పలు పెరిగిపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. మలుపుల వద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తుప్పలను తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

శ్రద్ధాంజలి

మాకు మార్గదర్శి, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు కృషిచేసిన
కీ॥శే॥ మోగంటి సత్యనారాయణరావు గారు
(M.S.N. Rao)
Ex-Service Man
ది.17-12-2025న స్వర్గస్తులైనందుకు చింతిస్తూ... శోకతప్త హృదయాలతో..
కుటుంబసభ్యులు
కీ॥శే॥ మోగంటి సత్యనారాయణ రావు గారు
Ex-Service Man
జననం: 1-11-1939
పెదకార్యం: ది.28-12-2025 ఆదివారం, G.N. ఫంక్షన్ హాల్, భోజ స్వీట్స్ ఎదురుగా, బాలాజీపేట జంక్షన్, రాజమండ్రి రూరల్‌లో జరుగును.

(c) eenadu

కొవ్వూరు

తెదేపా పటిష్ఠానికి కృషిచేయాలి

ఉండ్రాజవరం : తెదేపా పార్లమెంటరీ కమిటీలో పదవులు పొందిన వారంతా పార్టీ పటిష్ఠానికి కృషి చేయాలని ఏఎంసీ చైర్పర్సన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. కార్యదర్శిగా నియమితులైన పెరవలికి చెందిన బొడ్డు రామాంజనేయులు తదితరులు వేలివెన్నులో శుక్రవారం ఆయనను కలిశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు అలిశాల రామకృష్ణ, సింహాద్రి రామకృష్ణ, వెలగన సూర్యారావు పాల్గొన్నారు.

నూకరత్నానికి సత్కారం

నిడదవోలు : తెదేపా జిల్లా కార్యదర్శిగా నియమితులైన నిడదవోలుకు చెందిన యడ్ల నూకరత్నాన్ని పట్టణ కార్యాలయంలో కొమ్మిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ శేషారావును కలుసుకున్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

నిడదవోలు : పురుషోత్తపల్లి విద్యుత్తు ఉప కేంద్రం 11కేవీ ఫీడర్ పరిధిలో శనివారం సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. పురుషోత్తపల్లి, మునిపల్లి, జీడిగుంట, సమిశ్రగూడెం, మద్దూరు, కాకరపర్రు, కోటి శ్వరం, తిమ్మరాజుపాలెం, లింగంపల్లి, శంకరాపురం, సూరాపురం, రావిమెట్ల, కంసాలిపాలెం, ఉనకరమిల్లిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

రేపు కొవ్వూరులో హిందూ సమ్మేళనం

కొవ్వూరు పట్టణం : కొవ్వూరులో ఈనెల 28న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆరెస్సెస్ ఖండ కార్యవాహ గోవర్ధన శ్రీనివాసమూర్తి తెలిపారు. సంస్కృత పాఠశాల క్రీడా మైదానంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి విశిష్ట అతిథులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆరెస్సెస్ ప్రముఖులు రానున్నారని తెలిపారు.

సత్వర ప్రయోజనానికి పరిష్కార వేదిక

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : సత్వర ప్రయోజనం కల్పించడానికి ప్రత్యేక కార్యాచరణ అవలంబిస్తున్నామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరులోని తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. భూ సరిహద్దులు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు లబ్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై 10 మంది అర్జీలు ఇచ్చారు. వీటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, దాయన రామకృష్ణ, సుంకర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని నాయకులు, క్రియాశీలక సభ్యులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.

అర్జీ స్వీకరించి సమస్య వింటున్న ఎమ్మెల్యే ముప్పిడి

తక్కువ ప్రీమియంతో ఎక్కువ లబ్ధి

కొవ్వూరు పట్టణం, నిడదవోలు, న్యూస్‌టుడే : అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనాన్ని తపాలా శాఖ ద్వారా పొందవచ్చని పోస్టల్ సూపరింటెండెంట్ (తాడేపల్లిగూడెం) ముత్యాల శ్రీనివాస్ అన్నారు. పంగిడి శాఖ కార్యాలయానికి శుక్రవారం ఉదయం ఆయన వచ్చారు. పోస్టల్ బీమా చెల్లించి రూ దారి ప్రమాదంలో మృతి చెందిన స్థానికుడు అరిపల్లి అనిల్‌కుమార్‌కు వర్తించే రూ.5.22 లక్షల చెక్కును నామినీగా ఉన్న తల్లికి సర్పంచి గోశాల నాగార్జున, నిడదవోలు తపాలాశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీకాంత్‌లతో కలిసి అందించి మాట్లాడారు. రూ.5 లక్షలు విలువైన పాలసీ కోసం అనిల్‌కుమార్ చెల్లించినది కేవలం రూ. 29,750 మాత్రమేనన్నారు. తపాలా బీమా రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉంటుందని, ప్రజలు అవగాహనతో ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోస్టల్ అభివృద్ధి అధికారి ఎం.గోపి, ఎంవో ఎం.సుమన్, పంగిడి పోస్టుమాస్టర్ ఎం.సూర్యనారాయణబాబు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు చెక్కు అందిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498, ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

కొళాయిల నుంచి బురద నీరు..

సమస్య: ఆవపాడులోని జగనన్న కాలనీలో భూగర్భంలో ఉన్న తాగు నీటి పైపులైన్‌కు రంధ్రం పడడంతో కొళాయిల నుంచి బురద నీరు వస్తోంది. **- స్థానికులు**

సమాధానం: భూగర్భ డ్రెయిన్‌కు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం.
- అనూరాధ, పంచాయతీ కార్యదర్శి
– న్యూస్‌టుడే, నల్లజర్ల

నిధులు సరే.. పర్యవేక్షణ మాటేమిటి..?

✦ ర.భ.శాఖ కొవ్వూరు డివిజన్‌లో సిబ్బంది కొరత ✦ పనుల నాణ్యతపై సందేహాలు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

కొవ్వూరు మండలం పశివేదల నుంచి నందమూరు జంక్షను మీదుగా జాతీయ రహదారికి కలిపేలా రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 3.5 కిలోమీటర్ల పొడవున ఉన్న ఈ మార్గాన్ని రూ.2.30 కోట్లతో నిర్మిస్తున్నారు. ర.భ. శాఖకు చెందిన అధికారులు కరువయ్యారు.. కనీసం కిందిస్థాయి సిబ్బందైనా ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. పర్యవేక్షణ ఇలా ఉంటే పనుల నాణ్యత మాటేమిటని పంచాయతీ సభ్యులు యలమాటి సత్యనారాయణ, పరిమి మురళీ గణేష్, గారపాటి లవకుమార్ ప్రశ్నిస్తున్నారు.

పశివేదలలో రోడ్డు నిర్మాణ పనుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని రహదారులకు మోక్షం లభించనుంది. వైకాపా అయిదేళ్ల పాలనలో కొత్త రహదారుల నిర్మాణం మాటలా ఉన్నా గుంతలతో అధ్వానంగా మారిన వాటిని కూడా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక దశల వారీగా రోడ్ల నిర్మాణానికి రంగం సిద్ధం చేసింది. కొవ్వూరు డివిజన్ పరిధిలో రూ. 47.75 కోట్లతో పనులు ఒక్కొక్కటిగా ప్రారంభమవుతున్నా పర్యవేక్షించేందుకు సెక్షను స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది లేని పరిస్థితి.

నియోజకవర్గం	రోడ్లు	కిలోమీటర్లు	నిధులు (రూ.కోట్లలో)
కొవ్వూరు	4	27.635	10.35
నిడదవోలు	9	51.158	26.30
గోపాలపురం	5	25.20	11.10

పన్నెండు మందికి ముగ్గురే..

● డివిజన్లో కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం, నల్లజర్ల సెక్షన్లు ఉన్నాయి. ప్రతి సెక్షనుకు జూనియర్ ఇంజినీరు (జేఈ) ఉండాల్సి ఉండగా ఒక్క నిడదవోలులోనే ఉన్నారు.

● ఒక్కొక్క సెక్షనులో ఇద్దరు చొప్పున 8 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లకుగాను ఇద్దరే ఉన్నారు. అంచనాలు తయారీ, అనుమతులు, కార్యాలయ పనులు, నివేదికల పనులతో క్షేత్రస్థాయిలో అన్ని చోట్లకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది.

ఉన్నతాధికారుల దృష్టికి..

డివిజన్లో ఒక్కరే జేఈ, ఇద్దరు వర్క్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉండటంతో పనుల పర్యవేక్షణ ఇబ్బందికరంగా ఉంది. నాలుగో స్థాయి సిబ్బందిని కూడా క్షేత్రస్థాయికి పంపిస్తున్నాం. ఈ అంశాన్ని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేసేందుకు శ్రద్ధ చూపుతున్నాం.
- బీవీ రమణ, ర.భ.శాఖ డీఈ, కొవ్వూరు

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

నల్లజర్ల, న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడిగా అనంతపల్లికి చెందిన జమ్ముల సతీష్‌ను నియమించిన సందర్భంగా ఎమ్మెల్యే శుక్రవారం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేకు కోశారు. ఈ సందర్భంగా సతీష్ గతంలో ఎంపీపీగా పని చేసి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారన్నారు. పేద ప్రజలకు నిత్యం సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఆయన సేవలను గుర్తించి తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ రావూరి వెంకటరమణ, తెల్లపరెడ్డి శివనాగరాజు, విప్పిలి శ్రీనివాస్, బోయపాటి సుబ్బారావు, సుర్పిడి కిశోర్, కెంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

దమ్మెన్నులో చర్చి ప్రారంభోత్సవం

ఉండ్రాజవరం : మండలంలోని దమ్మెన్నులో నూతనంగా నిర్మించిన హెబ్రోను జీడీఎం క్రిస్టియన్ చర్చిని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రార్థనలు చేసి, కేకు కోశారు. సంఘకాపరి ఎం.కృపానందం, కె.అలెగ్జాండర్, జె.కర్నేలు, జుత్తిగ చిట్టిబాబు, పి.ఇమ్మానుయేలు, వి. జోయేబు, విశ్వాసులు పాల్గొన్నారు.

అంధులకు అన్న, వస్త్ర దానం

కొవ్వూరు పట్టణం : క్రిస్మస్ సందర్భంగా కొవ్వూరుకు చెందిన వెలగపల్లి మంజులారాణి దొమ్మేరులోని ఆదరణ అంధుల ఆశ్రమంలోని 35 మందికి శుక్రవారం వస్త్ర, అన్నదానం చేశారు. కేకుకోసి అందరికీ పంచారు. తెదేపా నాయకులు కేవీకే రంగారావు, అక్కాబత్తుల భూలోకం, ఆశ్రమం డైరెక్టర్ అక్కాబత్తుల జాన్, లూథరన్ చర్చి పాస్టరు, స్థానికులు పాల్గొన్నారు.

అప్పలరాజు అరెస్టుకు నిరసన

నిడదవోలు : సీపీఎం నాయకుడు ఎం.అప్పలరాజుపై పీడీ యాక్ట్ విధించి, అరెస్టు చేయడంపై ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిడదవోలులో నిరసన తెలిపారు. జువ్వల రాంబాబు, యర్రా శ్రీను, రసూల్‌ఖాన్, జె.శ్రీను, లక్ష్మణ్, రాఘవ, కోట, సాయి తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేను సద్వినియోగం చేసుకోవాలి

పెరవలి : భూముల రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.నిరంజన్ కోరారు.. కానూరు అగ్రహారంలో శుక్రవారం రీసర్వేపై గ్రామసభ, రైతులతో ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలో 1289 ఎకరాలు రీసర్వే చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

వృద్ధుడి అదృశ్యంపై కేసు

ఉండ్రాజవరం : మండలంలోని సూర్యారావుపాలేనికి చెందిన సుంకర కృష్ణారావు(75) తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని మనుమడు కాశీవిశ్వనాథం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ శుక్రవారం తెలిపారు.

మోహనరంగా ఆశయాలు సజీవం

కొవ్వూరు పట్టణం, దేవరపల్లి, తాళ్లపూడి, నల్లజర్ల, న్యూస్‌టుడే : పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వంగవీటి మోహనరంగా కృషి చేశారని ఆయన కుమార్తె ఆశా కిరణ్ అన్నారు. కాపు సంఘ నాయకుల ఆధ్వర్యంలో రంగా వర్ధంతి సందర్భంగా దొమ్మేరు, కొవ్వూరు పట్టణంలోని మెరకవీధి కూడళ్ల వద్ద ఆయన విగ్రహాలకు నాయకులతో కలసి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తన తండ్రి భౌతికంగా అందరికీ దూరమైనా ఆయన ఆశయాలు అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు నగళ్లపాటి శ్రీనివాసరావు, బండి పట్టాభిరామారావు, కొమ్మన మణిబాబు, ఆవుల వాసు, బీవీ ముత్యాలరావు, డేగల రాము, దొడ్డా విజయ సారథి, అడ్డూరి సుబ్బారావు, కొయ్యల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ● దేవరపల్లి మూడు బొమ్మల సెంటర్‌లో రంగా విగ్రహానికి ఆశా కిరణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకృష్ణదేవరాయులు కాపు సంఘం సహకారంతో సమకూర్చిన దుప్పట్లను వృద్ధులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, వంగవీటి శాంతన్‌కుమార్, చీకట్ల వీరవెంట్రావు, దుగ్గిన గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు. ● తాళ్లపూడి మండలం మలకపల్లిలో రంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. రాగు వీర్రాజు, పోకనాటి ముత్యాలరావు, సిద్దా రామకృష్ణ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ● అనంతపల్లిలో రంగా విగ్రహానికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపు సంఘం అధ్యక్షుడు సూర్పిడి కిశోర్, బళ్ల నాని, పత్తి మురళీ, కలం సత్యనారాయణ పాల్గొన్నారు.

దేవరపల్లిలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న రంగా కుమార్తె ఆశా కిరణ్

పేదల పక్షపాతి..

నిడదవోలు : పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మండలం పందలపర్రులో నూతనంగా ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని శుక్రవారం రాత్రి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన రంగా ఆశయాలు ఎప్పటికీ సజీవంగానే ఉంటాయని అన్నారు. పట్టణంలోని కాపులవీధిలోని రంగా విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో నాయకులు పాటే అయ్యప్ప, పువ్వల రతీదేవి, గాజుల రంగారావు, గంగుల గోపి, రాజేష్, పవన్, అడ్డాల నాని, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. వైకాపా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి వెంకటసత్యనారాయణ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేశారు.

విగ్రహాన్ని ఆవిష్కరించి, పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

తెచ్చారు.. వృథాగా వదిలేశారు

ఉండ్రాజవరంలో ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల కోసం గతంలో ప్రభుత్వం సరఫరా చేసిన ఇనుప ఊచలివి. కార్యాలయం వద్ద ఇళ్ల త్వరబడి ఇలా వదిలేయడంతో ధూళిపడి, మొక్కలు మొలిచి తుప్పపడుతున్నాయి. రూ.లక్షల విలువైన ప్రజాధనం నిరుపయోగమవుతున్నా ఎవరికీ పట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయం గృహనిర్మాణ సంస్థ ఏఈ ఏడుకొండలు దృష్టికి తీసుకెళ్లగా ఊచల వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

అధ్వానంగా ప్రధాన రహదారి

నిడదవోలు నుంచి పెరవలి వెళ్లే ర.భ.శాఖ ప్రధాన రహదారి పలు ప్రాంతాల్లో అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోతులకు తోడు దుమ్ముధూళితో మరింత నరకయాతన అనుభవిస్తున్నారు. నిడదవోలు మండలం మునిపల్లి వద్ద గుంతల్లోపడి పలువురు గాయాలపాలు కావడంతో స్థానికులు అక్కడ ఎర్రటి వస్త్రాన్ని కర్రకు కట్టి ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక చర్యలు చేపట్టారు. రోడ్డు దుస్థితిని ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

దిగబడిపోయి.. ప్రమాదకరంగా

నిడదవోలు పట్టణంలోని గణపతి కూడలిని ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. రహదారి పక్కన వాహనాలు నిలుపేందుకు అనువుగా ఇసుకలతో ఏర్పాటు చేశారు. అయితే అప్పుడే కొన్ని ప్రాంతాల్లో దిగబడిపోయి ప్రమాదకరంగా మారింది. దుకాణాల వద్దకు వచ్చే వాహనదారులు దిగే సమయంలో గమనించక పడిపోతున్నారు. పాదచారులదీ అదే పరిస్థితి. దీనికి మరమ్మతులు చేసి సరి చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ సమస్యను పురపాలక సంఘ ఏఈ హేమంత్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి మరమ్మతులకు తగు చర్యలు చేపడతామన్నారు.– న్యూస్‌టుడే, నిడదవోలు

చెత్త తొలగించారు..

ఈనాడు కథనానికి స్పందన

నిడదవోలు : మండలంలోని సమిశ్రగూడెంలో సచివాలయం, పీహెచ్‌సీల మధ్య వేసిన చెత్తను శుక్రవారం పంచాయతీ అధికారులు తొలగించారు. ఈనెల 26న 'ఈనాడు'లో 'ఆసుపత్రి చుట్టూ చెత్తే...' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ఈ పనులు చేపట్టారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
Creditor I. P.No. 25/2025

బిట్వీన్:
పిటీషనర్ :
1. శ్రీ కొత్త రెడ్డియ్య, తండ్రి లేటు గంగాధరమ్, పురుషుడు, నివాసం డోర్ నెం. 5-263, పెద్దేవం గ్రామం, తాళ్లపూడి మండలం, తూ.గో.జిల్లా,

రెస్పాండెంట్లు:
1. శ్రీ షేక్ హుస్సేన్, తండ్రి : షేక్ సయ్యద్ బాబ్జి, పురుషుడు, నివాసం డోర్ నెం. 1-66, దొండపూడి గ్రామం, గోపాలపురం మండలం, తూ.గో.జిల్లా.
2. శ్రీమతి అల్లు భవాని, భర్త : జగన్మోహనరావు, స్త్రీ. నివాసం: పోలవరం గ్రామం, పోలవరం మండలం, ఏలూరు జిల్లా.
3. ది అఫీషియల్ రిసీవర్, ప.గో.జిల్లా కోర్టు కాంప్లెక్స్, ఏలూరు (ప్రస్తుతం ఏలూరు జిల్లా).

పై నెంబరు ఇన్సాల్వెంట్ పిటీషన్‌లోని 1వ రెస్పాండెంటు పిటీషనర్కు చెల్లించవలసిన ప్రోనోటు బాకీ ఎగవేయు దురుద్దేశముతో, తన స్వార్జితం బాపతు ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి 2వ రెస్పాండెంటు పేరున లాలూచీగా పోలవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో డి. 05-08-2025న, దస్తావే నెం. 2106/2025 రుగా క్రియ దస్తావేజు రిజిస్టరు చేయించినందున, సదరు క్రియ దస్తావేజు రద్దుపరపించి, 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంట్‌గా గుర్తించవలసినదిగాను మరియు షెడ్యూలు ఆస్తిని 3వ రెస్పాండెంటు హేండోవర్ చేసుకుని, పిటీషనర్ బాకీ వసూలు ఇప్పించవలసినదిగా కోరుతూ పిటీషనర్ పై నెంబరు క్రెడిటార్ ఐ.పి. దాఖలు చేసియున్నారు.
కావున, శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ నోటీసు ఇవ్వడమైనది. సదరు విషయమై ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల సదరు ఐ.పి. వాయిదా తేది. 30-12-2025న పైకోర్టు వారి సమక్షమున హాజరై తెలియజేసుకొనవలెను, లేని యెడల పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు
ప్రస్తుతం తూ.గో.జిల్లా, (లోగడ ప.గో.జిల్లా), గోపాలపురం మండలం, పోలవరం సబ్ రిజిస్ట్రార్ చేరిన, దొండపూడి గ్రామం తాలూకు, ఆర్.యస్.నెం. 229-1, 1పవార్డులోని డోర్ నెం. 1-66 రుగల ఇంటికి సమీపమున గల చ.గ. 139.2 లు స్థలములోని 708-4 చ.అ.లు నూతనముగా నిర్మించిన ఇంకనూ డోర్ నెంబరు రాని డాబా ఇంటికి **హద్దులు:** **తూర్పు :** 58 అడుగులు కొలిశెట్టి సత్యనారాయణ గారి ఇల్లు మరియు స్థలం; **దక్షిణం :** 21-6 అడుగులు పంచాయతీ రోడ్డు; **పడమర :** 58 అడుగులు చింతల కాంతమ్మ గారి ఇల్లు మరియు స్థలం; **ఉత్తరం :** 21-6 అడుగులు కాలువ

కె.యస్.యస్.వి.జి.వి.ఆర్.మూర్తి
పిటీషనర్ తరపు అడ్వకేట్
కొవ్వూరు, తూ.గో. జిల్లా.

స్థలం: కొవ్వూరు,
తేది: 20-12-2025.

ఘనంగా శిర్డీసాయి భక్త సమ్మేళనం

తాళ్లపూడి : తాళ్లపూడిలో శిర్డీ సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో శుక్రవారం అఖిల భారత శిర్డీసాయి భక్త సమ్మేళనం నిర్వహించారు. స్థానిక సాయినాథుని ఆలయం నుంచి కేరళ వాయిద్యాలు, సాయిభక్తుల కోలాటం, మేళ్లతాళాలతో శోభయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక కాకర్ల రామయ్య కల్యాణ మండపంలో సమ్మేళన కార్యక్రమంలో పలువురు భజన, సాయిలీలలు, వేదాంత రహస్యాలు, బాబా సంకీర్తన, ఉపనిషత్తుల సారం, సాయితత్వం, హారతుల విశిష్టతలు వివరించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ ఫౌండర్ కె.రత్నాజీరావు, ఛైర్మన్ జనార్దనరావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో శోభాయాత్ర

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు.. త్యాగాలు.. విజయాలు సాధించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా నిడదవోలు మండలం శెట్టిపేటలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మాముడూరి నాగేంద్రవర ప్రసాద్, క్రొవ్విడి నాగరాజు, క్రొవ్విడి మస్తాన్, గన్నాబత్తుల సత్యనారాయణ, ఖండవల్లి మాణిక్యం, మెయిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కరరావు

రోడ్డు నిర్మించాలని ఆందోళన

దేవరపల్లి : మండలంలోని యాదవోలులో పంట పొలాలకు వెళ్లే రోడ్డు నిర్మించాలని శుక్రవారం రైతులు ఆందోళన చేపట్టారు. గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ సమయంలో యాదవోలు నుంచి జగన్నాథపురం పంటల పొలాల వైపునకు వెళ్లేందుకు రోడ్డు నిర్మిస్తామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చి ఏడాది పూర్తవుతున్నా పనులు ప్రారంభించలేదని వాపోయారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణ సమయంలో పొలాల రోడ్లపై లారీలు రాకపోకలు సాగించడంతో గుంతలు ఏర్పడి అటుగా వెళ్లే వాహనదారులు, రైతులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారులు స్పందించి రోడ్డు పునర్నిర్మించాలని, దీనిపై స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు తాము ఆందోళన విరమించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిమి గంగాధరరావు, నుదురుపాటి శ్రీనివాసరావు, బల్లి నాగేశ్వరరావు, ఎర్రగొల్ల అంజిబాబు, సింగంశెట్టి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. కాగా రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభిస్తామని గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టు మేనేజర్ రమేష్ తెలిపారు.

యాదవోలులో ఆందోళన చేస్తున్న రైతులు

పేదింటి క్రీడా కుసుమాలు

న్యూస్‌టుడే, నిడదవోలు

వారంతా పేదింటి పిల్లలు. నిడదవోలు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో చదువుకుంటున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుతో పాటు ఆటల్లో రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధిస్తూ తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వారు సాధించిన విజయాలు, లక్ష్యాల గురించి తెలుసుకుందామా..

వ్యాయామోపాధ్యాయిని కావాలని..

నా పేరు **దుర్గా భవాని.** 8వ తరగతి చదువుతున్నా. సొంతూరు సమిశ్రగూడెం. నాన్న శ్రీను తాపీ పని చేస్తారు. అమ్మ కుమారి వంట పనికి వెళ్తుంది. నన్ను, మా అక్కను కష్టపడి చదివిస్తున్నారు. మా ఇంటి పక్కనే కాలువలో మావయ్య తరచూ ఈత కొట్టేవాడు. అతనిని చూసి నేనూ ఈత నేర్చుకున్నా. 13వ ఏట స్నేహితురాలు శాంతి కలిసి కాలువలో స్నానం చేస్తూ మునిగిపోతుంటే రక్షించా. ఏలూరులో జిల్లాస్థాయి, విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపా. పలు పోటీల్లో పతకాలు సాధించా. వ్యాయామోపాధ్యాయిని కావాలనుకుంటున్నా.

తోటి విద్యార్థుల స్ఫూర్తితో..

నా పేరు **కె.గాయత్రి.** 9వ తరగతి చదువుతున్నా. నాన్న నాగశ్రీనివాస్ జట్టు కూలి. ఆయన ప్రోత్సాహంతో నేను కరాటేలో, అక్క నృత్యంలో రాణిస్తున్నాం. పాఠశాలలో తోటి విద్యార్థుల స్ఫూర్తితో కరాటే నేర్చుకున్నా. రాజమహేంద్రవరం, తణుకు, జడ్చర్లలో నిర్వహించిన జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపా. తాడేపల్లిగూడెంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపా. వివిధ స్థాయి పోటీల్లో పాల్గొని 35 వరకు పతకాలు సాధించా.

పట్టణానికి, పాఠశాలకు పేరు తెస్తా..

నా పేరు **టి.దీపిక.** 8వ తరగతి చదువుతున్నా. మా అక్క కల్పనకు, నాకు యోగాసనాలు వేయడం ఎంతో ఇష్టం. పాఠశాలలో వ్యాయామోపాధ్యాయుడు యోగా నేర్పుతుంటే అక్కతో పాటు నేనూ నేర్చుకున్నా. సిలబస్ ఆధారంగా వంద వరకు ఆసనాలు చేస్తాను. నెల్లూరు, చీరాలలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్, ద్వారకాతిరుమలలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపి పతకాలు సాధించా. యోగాలో మరింత రాణించి పాఠశాల, పట్టణానికి మంచి పేరు తీసుకువస్తా.

జాతీయస్థాయిలో రాణించాలని..

నా పేరు **ఆర్.ప్రేమ.** నాన్న విష్ణురావు జట్టు కూలి. ఆయన ప్రోత్సాహం, వ్యాయామోపాధ్యాయుల సహకారంతో బాల్ బ్యాడ్మింటన్‌లో మెలకువలు నేర్చుకుని సెంటర్ ప్లేయర్‌గా రాణిస్తున్నా. అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయిలో స్కూల్‌గేమ్స్, జిల్లాస్థాయిలో తిమ్మరాజుపాలెంలో రెండుసార్లు, గౌరీపట్నం, బ్రాహ్మణగూడెంలో జరిగిన పోటీల్లో పాల్గొన్ని పతకాలు సాధించా. రానున్న రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో రాణించమే లక్ష్యం.

ఆయిల్‌పాం తోట దగ్ధం

నల్లజర్ల : ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని పోతవరానికి చెందిన దూలపల్లి వీరవెంకట ప్రసాద్ మూడు ఎకరాల ఆయిల్‌పాం తోట శుక్రవారం దగ్ధమైంది. ఆయన తోట పక్కన ఉన్న రైతు పొలంలో శుక్రవారం మధ్యాహ్నం ఎండిపోయిన చెట్లకు నిప్పు పెట్టగా క్రమేపీ మంటలు ప్రసాద్ తోటలోకి వ్యాపించాయి. సమాచారం అందుకున్న తాడేపల్లిగూడెం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సుమారు రూ.50 వేలు వరకు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి మురళీకొండబాబు తెలిపారు.

జూదరుల అరెస్టు

గోపాలపురం, న్యూస్‌టుడే : మండలంలోని దొండపూడి మేదరపేటలో కోడి పందేలు వేస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని, 2 కోడి పుంజులు, 2 కోడి కత్తులు, రూ.5 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు శిక్షణ ఎస్సై పి.శివగణేష్ తెలిపారు. కొవ్వూరుపాడులో ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి పేక ముక్కలు, రూ.3 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

వార్షికోత్సవం సందర్భంగా...
27-12-2025 నుండి 31-12-2025 వరకు

10% ప్రత్యేక తగ్గింపు
మా వద్ద బెనారస్, డిజైనర్ శారీస్, చుడిదార్స్, డ్రస్ మెటీరియల్స్, రేమండ్స్, లెనిన్ క్లబ్, ప్యాంటింగ్ & షర్టింగ్‌పై ప్రత్యేక 10% తగ్గింపు ధరలు
ఆదిత్య బిర్లా, రేమండ్స్ పై ప్రత్యేక 30% డిస్కౌంట్ కలదు.
రత్నమ్స్ క్లాత్ షోరూమ్
మెయిన్‌రోడ్, తణుకు

(c) eenadu

స్టాఫ్‌నర్సు గొంతు కోసి..

ప్రేమికుడి దుశ్చర్య

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : తనను వివాహం చేసుకోవాలని కోరిన మమత (39) అనే మహిళను సుధాకర్ (28) అనే వ్యక్తి గొంతు కోసి హత్య చేశాడు. జయదేవ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్న మమత అవివాహిత. తన కన్నా ఆమె పెద్దదని తెలిసినా సుధాకర్ ప్రేమించాడు. కుమారస్వామి లేఅవుట్‌లో తన స్నేహితురాలితో కలిసి ఆమె బాడుగ ఇంట్లో ఉండేది. అక్కడే సుధాకర్ ఆమెను తరచూ కలుసుకునేవాడు. ఇటీవల అతనికి మరో యువతితో కుటుంబ సభ్యులు వివాహాన్ని నిశ్చయించుకున్నారని తెలుసుకుని, తననే వివాహం చేసుకోవాలని కోరింది. తనను వివాహం చేసుకోకపోతే, నీ జీవితాన్ని నరకం చేస్తానని బెదిరించింది. ఇదే విషయమై వారిద్దరి మధ్య గొడవ జరిగింది. డిసెంబరు 24 రాత్రి మమత రూమ్మేటు ఊరికి వెళుతుందని, ఆమె ఒక్కర్తే ఉంటుందని తెలుసుకుని గదికి వచ్చాడు. మళ్లీ గొడవ తలెత్తింది. చివరికి.. కత్తితో ఆమె గొంతు కోసి పరారయ్యాడు. హత్య విషయం గురువారం రాత్రి వెలుగులోకి వచ్చింది. కుమారస్వామి లేఅవుట్ ఠాణా పోలీసులు గాలింపు పూర్తి చేసి నిందితుడ్ని శుక్రవారం ఉదయం అరెస్టు చేశారు.

దేవేగౌడకే అవమానమా?

పోలీసులకు దళ్ ఫిర్యాదు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : మాజీ ప్రధాని, జనతాదళ్ జాతీయ అధ్యక్షుడు హెచ్‌డీ దేవేగౌడను అవహేళన చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్‌కు పార్టీ న్యాయవిభాగం అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ ఫిర్యాదు చేశారు. హాలుమత హితరక్షణ సమితి ప్రతినిధి మంజునాథ్, ఒక్కలిగ హితరక్షణ వేదికె అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మధ్య జరిగిన సంభాషణల ఆడియో దస్త్రాన్ని కొత్వాలుకు అందించారు. దేవేగౌడను కులం, అధికారం, వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వారిని, వాటిని ఇతరులకు షేర్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కొత్వాలుకు ఇచ్చిన ఫిర్యాదులో ప్రదీప్ కోరారు.

విమానాశ్రయం వద్ద చిరుత

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి విమానాశ్రయం వద్ద ఒక చిరుత కనిపించిందని అటవీ శాఖ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న ప్రధాన అటవీ సంరక్షణ అధికారి కేవీ వసంతరెడ్డితో ఇతర అధికారులు వివేక కవరి, వీహెచ్ పరిమళ, విమానాశ్రయం డైరెక్టర్ రూపేశ్ కుమార్ తదితరుల నేతృత్వంలోని సిబ్బంది విమానాశ్రయం, గామనగట్టి ప్రాంతంలో గాలింపు చేపట్టారు. చిరుత రాకపోకలను గుర్తించేందుకు కెమెరా ట్రాపులు, బోనులు ఏర్పాటు చేశారు. రాత్రి ఏడు నుంచి ఉదయం ఏడు వరకు గామనకట్టి ప్రాంతంలో ఎవరూ ఒంటరిగా సంచరించవద్దని అటవీశాఖ అధికారులు స్థానికులను కోరారు.

ఆ కుటుంబంలో కారుచీకట్లు

ప్రమాదంలో నుజ్జయిన కారు

తవణంపల్లె, న్యూస్‌టుడే : శ్రీవారిని దర్శించుకొని సంతోషంగా ఇంటికి వెళ్తున్న కుటుంబంలో తీరని వేదన మిగిలింది. దైవ దర్శనం అనంతరం ఉత్సాహంగా కుటుంబ సభ్యులు బయలుదేరారు. గురువారం అర్ధరాత్రి తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా తవణంపల్లె సమీపాన జాతీయ రహదారిపై జోరుగా వెళ్తూ మరో వాహనాన్ని దాటబోయారు. ఈలోపు కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో తల్లీకుమారులు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. బెంగళూరు నగర పరిధి కత్తిరికుప్పంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉమేష్, తల్లిదండ్రులు జయలక్ష్మి, బూరయ్య, భార్య కోమల, కుమారుడు వర్దన్‌గౌడ్, కుమార్తె అన్విత కలిసి కారులో తిరుమల వెళ్లారు. గురువారం స్వామి వారిని దర్శించుకొని తిరుగు ప్రయాణమయ్యారు. రాత్రి వేళ తిరుపతి- బెంగళూరు జాతీయ రహదారిపై తవణంపల్లె మండలం కె.పట్నం వంతెన వద్ద ముందు వెళుతున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయాడు ఉమేష్. ఈ క్రమంలో కారు డివైడర్‌ను, లారీని ఢీకొంది. ఉమేష్ భార్య కోమల (40), కుమారుడు వర్దన్‌గౌడ్ (11) ఈ ఘటన గాయపడి మరణించారు. మిగిలిన నలుగురు గాయాలతో బయటపడినట్లు తవణంపల్లె ఎస్సై నాయక్ తెలిపారు.

కొత్త ఏడాది.. ప్రగతికి పునాది



సిద్ధరామయ్య పథకాలు ఫలించేనా?

తలసరి ఆదాయం పెంపే కీలకం

ఈనాడు, బెంగళూరు : ఇటీవల ముగిసిన శీతాకాల సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాష్ట్రం తలసరి ఆదాయ సూచీ(పీసీఐ)పై సమగ్ర వివరణ ఇచ్చారు. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్(ఎన్‌ఎస్‌ఒ), ఆర్‌బీఐ, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (ఈఏసీ-పీఎం)లు సంయుక్తంగా ప్రకటించిన పీసీఐ సమీక్షకు రాష్ట్ర ప్రభుత్వం తనదైన కోణంలో అధ్యయనం చేసింది. ఈ సమీక్ష ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం గత ఐదేళ్లలో వందశాతం పెరగటం, దేశంలో అత్యధిక తలసరి ఆదాయం నమోదు చేస్తున్న తొలి నాలుగు రాష్ట్రాల్లో కర్ణాటక ఒకటైనా జిల్లాలన్నీ ఒకేస్థాయి ఆదాయాన్ని సాధించకపోవటం గమనార్హం. ఐదారు జిల్లాలు రాష్ట్ర తలసరి ఆదాయ సగటును పెంచ గలిగినా జిల్లాల వారీగా ప్రగతిలో సారూప్యత ఉండేలా సర్కారు కసరత్తు చేస్తోంది. ఈ దిశగా కొత్త ఏడాదిలో జిల్లాలకు చేకూరే పరిశ్రమలు, పెట్టుబడులు, ఇతర వనరులు ఊపందుకుంటే రాష్ట్రమంతటా ఒకే తలసరి ఆదాయం సాధ్యమయ్యే వీలుందని ఇన్‌స్టిట్యూట్ ఫర్ సోషియల్ అండ్ ఎకనమిక్ ఛేంజ్ (ఐఎస్‌ఈసీ)కొన్ని సూచనలూ చేసింది.



బెంగళూరు జోరు

బెంగళూరు నగరం రాష్ట్ర సగటు కంటే 117 శాతం అదనంగా పీసీఐని నమోదు చేసింది. ప్రతి ఏటా బెంగళూరు నగరం రాష్ట్ర పీసీఐలో సింహభాగాన్ని సాధిస్తోంది. గత ఐదేళ్లలో బెంగళూరును దాటకున్నా దక్షిణ కన్నడ, ఉడుపి జిల్లాలు ఉత్తమ స్థాయిలో ప్రగతి నమోదు చేస్తున్నాయి. తాజా నివేదికల ప్రకారం ఈ రెండు జిల్లాలతో పాటు బెంగళూరు గ్రామీణ, చిక్కమగళూరు జిల్లాలు రూ. 4 లక్షలకు పైగా తలసరి ఆదాయాన్ని నమోదు చేయటం విశేషం. కల్యాణ కర్ణాటక, ఉత్తర కర్ణాటక జిల్లాలు ఈ విషయంలో దశాబ్దాలుగా వెనుకబాటును కొనసాగిస్తున్నాయి. కల్యాణ కర్ణాటకలో ప్రత్యేక ఆర్థిక వలయంగా పరిగణించి నిధులు ఇచ్చేందుకు సర్కారు ప్రయత్నిస్తున్నా కలబురగి తలసరి ఆదాయం కేవలం రూ.1.44 లక్షలే. బెంగళూరు నగరంతో పోలిస్తే ఈ జిల్లా దాదాపు 80శాతం వెనుకబాటుతో కొట్టుమిట్టాడుతున్నాయి.

అసమానతల పుట్ట

జిల్లాల వారీ తలసరి ఆదాయం రూపాయల్లో

బెంగళూరు నగరం	7,38,901
దక్షిణ కన్నడ	5,56,059
ఉడుపి	5,33,469
చిక్కమగళూరు	4,44,472
బెంగళూరు గ్రామీణ	4,04,138
అత్యల్ప ఆదాయం	
కలబురగి	1,44,340
యాదగిరి	1,49,560
రాయచూరు	1,44,600
కొప్పళ	1,50,044
బీదర్, విజయపుర	1.5 లక్షలు
రాష్ట్ర సగటు :	3.40 లక్షలు

(గమనిక: 2023-24 పీసీఐ నివేదిక, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన ఆధారం)

ఇలా చేస్తే మేలు..

రాష్ట్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్‌లో పీసీఐ ఆధారిత బడ్జెట్‌ను తయారు చేయాలని చూస్తుండగా, ఐఎస్ఈసీ కీలకమైన సూచనలను చేసింది. ఈ సూచనలు పాటిస్తే 2026లో రాష్ట్రమంతటా దాదాపు ఒకే తరహా ఆదాయం సాధ్యపడే వీలుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలను విస్తరిస్తే జిల్లాల స్థూల దేశీయోత్పత్తి (ఎస్‌జీడీపీ) మెరుగవుతుందని ఐఎస్ఈసీ యాక్టింగ్ డైరెక్టర్ ప్రమోద్ కుమార్ చెబుతున్నారు.

జిల్లాలకు అనుగుణంగా..

అన్ని జిల్లాల్లో ఒకే స్థాయి భౌగోళిక వనరులు లేవు. ఈ నేపథ్యంలో నీటి వనరులు తక్కువగా ఉన్న చిక్కబళ్లాపుర, బెంగళూరు గ్రామీణ, హుబ్బళ్లి ధార్వాడల్లో ఈవీ, ఉత్పాదన ప్రాజెక్టులు, చేనేత పరిశ్రమలకు అనువైన రాయచూరు, కలబురగి, విజయపుర, చిక్కమగళూరులో జౌళి పార్కులు, ఇదే ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలి.

సేద్యమూ కీలకమే..

ఈ ఏడాది రాష్ట్రానికి చెందిన నీటిపారుదల ప్రాజెక్టులకు మోక్షం లభించే వీలుంది. ఇప్పటికే మేకెదాటుకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా ఈ ప్రాజెక్టు ద్వారా బెంగళూరు నగరంతో పాటు గ్రామీణ జిల్లాలకు నీరు అంది ఇక్కడ ప్రాజెక్టులు విస్తరించే వీలుంది. మహదాయి. ఎగువ భద్ర, కృష్ణా ఎగువ ప్రాజెక్టుల మూడో దశ, ఎత్తినహొళె వంటి ప్రాజెక్టుల డీపీఆర్‌లను సిద్ధం చేసుకోగలిగితే కల్యాణ కర్ణాటక, బెంగళూరు గ్రామీణ, ముఖ్యంగా ఉత్తర కర్ణాటక జిల్లాల నీటి సమస్య తీరిపోయి ఇక్కడి వ్యవసాయం, పాడి పరిశ్రమ ఊపందుకుని తలసరి ఆదాయం పెరుగుతుంది.

ఉపాధికి ఊతం..

ఉద్యోగ నియామకాలకు అడ్డంకిగా ఉన్న ఎస్‌సీ వర్గీకరణకు కూడా సర్కారు ఆమోదం తెలపటంతో ఈ ఏడాది కనీసం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ కాగలవు. ఈ ఉద్యోగాలతో తలసరి ఆదాయం పెరుగుతుంది. మరోవైపు ఐదు గ్యారంటీలు కూడా మహిళలకు ఏటా రూ.40వేలకు నగదు జమ కానుండటంతో కొత్త ఏడాదిలో అన్ని జిల్లాల పీసీఐ ఊపందుకోనుందని ఐఎస్ఈసీ అంచనా వేస్తోంది.

మానవ వనరులే కీలకం



రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల భౌగోళిక, మానవ వనరుల ఆధారంతో క్లస్టర్లుగా విభజించింది. బియాండ్ బెంగళూరు క్లస్టర్ల హామీలు సకాలంలో నెరవేర్చాలి. మొత్తం ఆరు క్లస్టర్లలో మైసూరు, మంగళూరు, హుబ్బళ్లి, కలబురగి, శివమొగ్గ, తుమకూరులకు 2026 తొలి ఆరు నెలల్లో నిధులు మంజూరు చేస్తే అక్కడి ప్రగతికి బీజం పడుతుంది. డిజిటల్ ఎకానమీ ద్వారా ఈ ఆరు క్లస్టర్లను మెరుగుపరిస్తే కర్ణాటకలోని అన్ని ప్రాంతాల ప్రగతి సాధ్యపడుతుంది. మైసూరు, ధార్వాడ, తుమకూరు, బెంగళూరు గ్రామీణలో ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్ డిజైన్, మ్యానుఫ్యాక్చరింగ్ (ఈఎస్‌డీఎం) నిధులు సకాలంలో అందితే ప్రగతి ఊపందుకుంటుంది.

హనీమూన్‌కి వెళ్లొచ్చి.. వివాహిత ఆత్మహత్య

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ఆత్మహత్యకు ప్రయత్నించి, చికిత్స పొందుతూ గానవి (26) అనే నవ వివాహిత శుక్రవారం మరణించింది. గత అక్టోబరు 29న సూరజ్ అనే యువకునితో ఆమెకు వివాహమైంది. పది రోజుల కిందటే హనీమూన్‌కు శ్రీలంకకు వెళ్లారు. అక్కడ గొడవ జరగడంతో గత ఆదివారమే బెంగళూరుకు తిరిగి వచ్చారు. తల్లిదండ్రులకు ఫోన్ చేయడంతో ఆమెను రామమూర్తినగరలోని పుట్టింటికి తీసుకువచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఆమె ఇంట్లోనే బలవన్మరణానికి ప్రయత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను తక్షణమే ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటికే ఆమె మెదడు నిష్క్రియగా మారిందని తెలిసి వెంటిలేటర్‌పై ఉంచారు. చికిత్స పొందుతూ ఆమె మరణించిందని వైద్యులు ప్రకటించారు. ఆమె భర్త, అత్తింటి వారి వేధింపులతోనే తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని గానవి తండ్రి శశికుమార్ ఫిర్యాదుతో రామమూర్తినగర ఠాణా పోలీసులు శుక్రవారం దర్యాప్తు చేపట్టారు.

విడాకులు తీసుకున్నాక.. భార్యకు జ్ఞానోదయం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : విడాకులు తీసుకున్నాక కుమారుడు, కుమార్తె కూడా వద్దని 2012లో తెగతెంపులు చేసుకున్న ఒక ఆచార్యురాలు ఇప్పుడు తనకు భర్త, పిల్లలు కావాలంటూ వేసుకున్న అర్జీని జస్టిస్ జయంత్ బెనర్జీ, జస్టిస్ కేవీ అరవింద్ పీఠం తోసిపుచ్చింది. విడాకులు తీసుకున్నప్పటి నుంచి ఒంటరిగా ఉంటున్న ఆమె ఇప్పుడు తన విడాకులు రద్దు చేయాలని కోరడం ప్రస్తావనార్హం. ఇప్పుడు పిల్లలను అప్పగించాలని కోరడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. పిల్లలు మూడేళ్ల లోపు ఉన్నప్పుడే ఆమె తన భర్తను వదిలి వెళ్లింది. పిల్లల నిర్వహణకు నెలకు రూ.20 వేలు చెల్లించాలని దిగువ న్యాయస్థానం ఆమెను ఆదేశించింది. ఆ ఆదేశాలను కూడా రద్దు చేసేందుకు ధర్మాసనం నిరాకరించింది.

రాచనగరి పేలుడు వెనుక కుట్ర?

రంగంలోకి ఎన్‌ఐఏ బృందం

పేలుడు సంభవించిన ప్రదేశం

మృతురాలు మంజుల

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరిలో కీలక పర్యాటక వేదిక.. అంబా విలాస్ ప్యాలెస్ వెలుపల జయమార్తాండ ప్రవేశ ద్వారం వద్ద గురువారం రాత్రి 8.30 గంటలకు సంభవించిన పేలుడులో మృతుల సంఖ్య రెండుకు చేరుకుంది. గ్యాసు బెలూన్లలో నింపే హీలియం సిలిండర్ పేలడంతో ఉత్తర ప్రదేశ్‌లోని కనౌజ్ జిల్లాకు చెందిన సలీం ఖమరుద్దీన్ (44) అక్కడికక్కడే మరణించాడు. అతని మృతదేహం ఛిద్రమైంది. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమం కాగా.. చికిత్స కోసం కేఆర్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ నంజనగూడుకు చెందిన మంజుల (32) అనే మహిళ శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. కొట్రేశ్ అనే బాధితుని పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. బెంగళూరుకు చెందిన లక్ష్మి (45), కోల్‌కతా నివాసి షహనాజ్ షబ్బీర్ (54), రాణెబెన్నూరుకు చెందిన కొట్రేశ్ (35), రంజితా వినోద్ (30) అనే వారు గాయపడ్డారు. ఈ ఘటన ఆకస్మికంగా జరిగింది కాదని జాతీయ దర్యాప్తు దళం అనుమానిస్తోంది. పేలుడు సంభవించిన ప్రాంతంలో శిథిలాలు, నమూనాలను సేకరించుకున్నారు. ఇద్దరు అనుమానితులను అదుపులోనికి తీసుకుని విచారణ చేపట్టారు. ఉత్తరప్రదేశ్ నుంచి 15 రోజుల కిందటే సలీం మైసూరుకు వచ్చాడు. లష్కర్ మొహల్లాలోని షరీఫ్ సర్వీస్ లాడ్జిలో ఉంటూ మైసూరు ప్యాలెస్, దేవరాజ అరసు రోడ్డు, కేఆర్ సర్కిల్, జగన్మోహన్ ప్యాలెస్, జంతు ప్రదర్శనశాల వద్ద బెలూన్లు విక్రయించుకుంటూ వస్తున్నాడని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. లాడ్జ్ గదిలోనూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ప్యాలెస్ ఆవరణలోకి వెళ్లి తన చరవాణితో పలు ఫొటోలు తీసుకుని, వాటిని డీపీగా ఉంచుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. పేలుడు తీవ్రత, శబ్దం ఎక్కువగా ఉండడంతోనే ఎన్‌ఐఏ రంగప్రవేశం చేసింది. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుందని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తెలిపారు. బెలూన్ల వ్యాపారికి హీలియం సిలిండరు, సైకిలు ఎవరు ఇచ్చారనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోందన్నారు. క్రిస్మస్‌కు సెలవు ఉండడంతో ప్యాలెస్‌కు ఎక్కువ మంది పర్యాటకులు వచ్చారని గుర్తించామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సందర్భంలో మరింత భద్రతను కల్పించేందుకు, పర్యాటక శాఖ, హోం శాఖ అధికారులతో త్వరలో సమావేశం అవుతానని చెప్పారు.

ముందుచూపు లేకే పెను ముప్పు

చిత్రదుర్గ మార్గం.. మహా ప్రమాదం

న్యూస్‌టుడే, చిత్రదుర్గం

రాజధాని నగరం బెంగళూరు.. రేవు విహార కేంద్రం గోకర్ణ మధ్య దూరం 500 కిలోమీటర్లు. సరిగ్గా మధ్యప్రాంతంలో ఉంటుంది చిత్రదుర్గం. దక్షిణ భారతంలో అత్యంత రద్దీగా కానవచ్చే 848 కిలోమీటర్ల ప్రధాన రహదారి బెంగళూరు- పుణె మధ్య విస్తరించింది. ఈ మార్గంలో ప్రమాదాలకు నట్టిల్లుగానూ చిత్రదుర్గం పేరుపడింది. పలు జాతీయ రహదారులకు ఇది కూడలిగా మారిన వేళ.. ప్రమాదాల తీవ్రత అంతే స్థాయిలో ఉంటోంది. ఈ మార్గం ఆరు వరుసలతో ఎలాంటి వాహనదారుడినైనా వేగంగా దూసుకెళ్లేలా రెచ్చగొట్టేలా ఉంటుంది. ఆవేగమే చివరికి పెను ముప్పు తెచ్చిపెడుతుంది. ప్రస్తుత చలి, మంచు కాలంలో ఈ ముప్పు తీవ్రత గురువారం తెల్లవారుజామున స్పష్టంగా చూసిన రాష్ట్ర ప్రజలు వణికిపోయారు. బెంగళూరు నుంచి దేశ వాణిజ్యరాజధాని ముంబయి, అక్కడికి చేరువలోని పుణెకు వెళ్లాలంటే ఇదొక్కటే మార్గం. మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల్లోని కీలక ప్రాంతాలను చేరువ చేసేది ఇదే.

సాధారణ సమయాల్లో ఇలా ప్రశాంతంగా కనిపించినా.. అర్ధరాత్రికి మోతెక్కే వాహనాల రొద

- బెంగళూరు నుంచి రాజస్థాన్ దిశగా ఉన్న రాష్ట్రాలకు సరకు తరలించడానికి ఈ 48వ జాతీయ పథం ఆధారం. దీనిపై ఒత్తిడి వర్ణించలేనంతగా పెరిగిపోయింది. సరకు రవాణా వాహనాలతో పాటు విలాసవంత ప్రయాణికుల వాహనాలూ ఎక్కువే. రానున్న 20 సంవత్సరాల అవసరాలను పరిగణనలోనికి తీసుకుని నిర్మించిన మార్గాన్ని వాహన చోదకులు ఇష్టానుసారం వినియోగించుకోవడం, నిద్రలేకుండా నడపడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- ఒకప్పుడు రాత్రిపూట ప్రయాణం ఎంతో సుఖవంతమని భావించేవారు. ఈ ఆధునిక మార్గాలు దుర్భర అనుభవాలను మూటగడుతున్నాయి. బెంగళూరు దిశగా సాగే వాహనాలు మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లో గతంలో ప్రమాదాల బారిన పడినట్లే.. చిత్రదుర్గ పరిసరాలకూ భయాన్ని చవిచూపించే ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గురువారం తెల్లవారుజామున హిరియూరు- శిర మధ్య 'సీబర్డ్' వాహనం కాలిపోయిన తీరు భయానకం.
- గంటకు వేల కొద్దీ వాహనాలు కదిలిపోయే ఈ బెంగళూరు- పుణె జాతీయ రహదారి అనేకచోట్ల అవైజ్ఞానికంగా నిర్మించారనే అపవాదు లేకపోలేదు. డివైడర్లు, వంతెనలు, కింది వంతెనలు, సర్వీసు మార్గాలు ఏమంత సురక్షితంగా లేవనే అపవాదుంది. ఈదారిని 'దశపథం' (పది వరుసలు)గా విస్తరించడానికి ప్రతిపాదనలు చేశారు. ఆ దారి సిద్ధమైతే వాహనాలు మరింత తిన్నగా వెళతాయనే అంచనాలున్నా.. ప్రస్తుత పరిస్థితులు నిత్యం భయపెడుతున్నాయి. ఇప్పటికే అనేక చోట్ల సర్వీసు మార్గాలు అరకొరగానే పూర్తి చేశారు. ఈ దారి పైకి ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు ప్రవేశించరాదనే నిబంధన ఉన్నా.. అవి దూసుకుపోతూనే ఉన్నాయి. డివైడర్లను ఏదైనా వాహనం ఢీకొంటే.. ఇక ముప్పు తీవ్రత అంచనాలకు అందడం లేదు. తాజా ప్రమాదానికి కంటైనర్ వాహనం డివైడర్‌ను ఢీకొని.. అటువైపు వెళుతున్న బస్సు మీదకు దూసుకురావడమే కారణం. ఇలాంటి ప్రమాదాలతో కోట్లాది రూపాయల ఆస్తినష్టం వాటిల్లుతోంది.
- వాహన చోదకులను ఈ మార్గంలో నియంత్రించడానికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. మద్యం తాగి నడపడం, అతివేగం కట్టడి చేయలేదు. టోల్‌గేట్ల వద్ద వసూలు తప్ప.. తనిఖీలు మృగ్యం. సురక్షిత ప్రయాణ మార్గాలుగా వీటిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వాల భుజస్కందాలపైనే ఉంది.

చిత్రదుర్గ పరిసరాల్లో ప్రమాదమంటే.. తీవ్రత ఇలానే ఉంటుంది

'సీబర్డ్' చోదకుడి విషాదాంతం

మహమ్మద్ రఫిక్

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : చిత్రదుర్గ జిల్లా హిరియూరు సమీపాన గురువారం తెల్లవారుజామున భయానక రహదారి ప్రమాదానికి ప్రత్యక్ష సాక్షి, సీబర్డ్ విలాసవంత బస్సు చోదకుడు మహమ్మద్ రఫిక్ (29) కోలుకోలేక కన్నుమూశారు. గొర్లత్తు గ్రామ శివార్లలో ఆ బస్సును ఓ కంటైనర్ ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే ఆరుగురు దుర్మరణం చెందగా.. గాయపడిన వారిలో రఫిక్ ఒక్కరు. రఫిక్ నడుపుతున్న ఆ బస్సు మంటల్లో తగలబడి పెను శోకాన్ని మిగిల్చింది. గాయపడిన ఆయనను హుబ్బళ్లి వైద్యశాలకు తరలించినా ప్రయోజనం లేకపోయింది. శుక్రవారం ఆయన తుదిశ్వాస వదిలాడని అధికారులు ధ్రువీకరించారు. బెంగళూరు- గోకర్ణ మధ్య తిరిగే ఆ వాహనానికి రఫిక్ చాన్నాళ్లుగా సేవలందించారు. సంఘటన సమయంలో కూర్చున్న చోటే ఇరుక్కుపోయిన ఆయన శక్తినంతా కూడదీసుకుని మంటల్లో చిక్కకుండా బయటపడినా చివరికిలా కన్నుమూశారు. హావేరి జిల్లా శిగ్గావి పట్టణానికి చెందిన ఆయన కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. సంఘటనపై విచారణ బృందానికి కీలక సాక్షిగా మారాల్సిన వ్యక్తి కనమరుగైపోయారు.

శామనూరు.. సేవలు వేనవేలు

నివాళులర్పించిన నాయకులు, ప్రముఖులు

శామనూరు చిత్రపటంపై పూలు చల్లుతున్న ముఖ్యమంత్రి

దావణగెరె, న్యూస్‌టుడే : మాజీ మంత్రి, దివంగత ఎమ్మెల్యే శామనూరు శివశంకరప్ప ప్రజాదరణ కలిగిన, లౌకికవాదాన్ని బలపరచిన నేత అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీర్తించారు. అన్ని రాజకీయ పార్టీల నేతలతో ఆయన చక్కని సంబంధ బాంధవ్యాలను సొంతం చేసుకుని అజాతశత్రువుగా గుర్తింపు దక్కించుకున్నారని గుర్తు చేసుకున్నారు. కష్టంలో ఉన్నవారిని ఆదుకునే తత్వం ఆయనకు మొదటి నుంచీ ఉందన్నారు. శివశంకరప్ప స్మరణార్థం దావణగెరెలో శుక్రవారం నిర్వహించిన శివగణారాధన, నుడిన మన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పలువురు మఠాధిపతులతో కలిసి సిద్ధు పాల్గొన్నారు. శివశంకరప్ప సమాధికి పూజ చేసి, విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. దావణగెరె నగరసభ అధ్యక్షునిగా, కాంగ్రెస్ పార్టీ కోశాధికారిగా, లోక్‌సభ సభ్యునిగా, ఆరుసార్లు ఎమ్మెల్యేగా, గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంత్రిగా సేవలు అందించారని తెలిపారు. ఇటీవల ఆయన తన పుట్టిన రోజును పురస్కరించుకుని పప్పుల మిల్లు ప్రారంభోత్సవంలోనూ తాను పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. వీరశైవ మహాసభ అధ్యక్షుడిగా విజయపుర అక్కమహాదేవి మహిళా కళాశాల, ప్రభుత్వ కార్యాలయాల్లో బసవణ్ణ ఫొటోను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ప్రశంసిస్తూ ఆయన తనను సత్కరించారని తెలిపారు. బాపూజీ విద్యా సంస్థలు, ప్రత్యేక ట్రస్టు ద్వారా ఇప్పటి వరకు లక్షలాది మందికి ఆపన్న హస్తాన్ని అందించారని స్మరించుకున్నారు. వివిధ మఠాల ప్రతినిధులు, మంత్రులు ఎస్ఎస్ మల్లికార్జున్, ఈశ్వర ఖండ్రే, పలువురు ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేదికపై మఠాధిపతులుతో శివకుమార్, సిద్ధరామయ్య

ప్రజారోగ్యానికి న్యాయజాగృతి ఊతం

వేదికపై జస్టిస్ అరవింద కుమార్, వైద్యులు, న్యాయకోవిదులు, కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్, మంత్రి దినేశ్ గుండూరావు తదితరులు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరికీ న్యాయ జాగృతి అత్యవసరమని సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ అరవిందకుమార్ పేర్కొన్నారు. బెంగళూరులోని నిమ్హాన్స్‌లో గురువారం రాత్రి నిర్వహించిన ఓ సదస్సులో ప్రముఖ వైద్యుడు డాక్టర్ శరణ్ శ్రీనివాస్ రచించిన 'న్యూరో జస్టిస్ ట్రైలాజీ', డాక్టర్ ప్రతిభా శరణ్ రచించిన 'న్యూరో జస్టిస్ ఫ్రేమ్‌వర్క్' అనే పుస్తకాలను విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జస్టిస్ ఆర్‌వీ రవీంద్రన్, ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఏవీ చంద్రశేఖర్, నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్, దివ్యాంగ క్రీడాకారుడు, పద్మశ్రీ కేవై వెంకటేశ్, న్యూరలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ మానస్ పాణిగ్రాహి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్థానిక బరిలో ఒంటరిపోరు: దేవేగౌడ

బెంగళూరు (యశ్వంతపుర): లోక్‌సభ, విధానసభ ఎన్నికల్లో భాజపాతో పొత్తు కొనసాగిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని యోచిస్తున్నామని మాజీ ప్రధానమంత్రి హెచ్.డి.దేవేగౌడ వెల్లడించారు. ఆయన శుక్రవారం బెంగళూరులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లా తాలూకా పంచాయతీలు, నగర స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాతో పొత్తు కష్టమవుతుందన్నారు. 'మా శక్తి ఎక్కువగా ఉండే స్థానిక సంస్థల్లో ఒంటరిగా పోరాటం చేస్తాం. ఈ పోరు వేళ పొత్తు అంశాలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో చర్చించడం సాధ్యమా?' అని ప్రశ్నించారు. జనవరి 25న మైసూరులో అహింద సమావేశాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎందుకు నిర్వహిస్తారో నాకేమీ పాలుపోవడం లేదన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

RS
(c) eenadu

భలే! సేద్య సాధనాలు

ఆకట్టుకుంటున్న ప్రదర్శనశాల

పాత వ్యవసాయ పరికరాల ప్రదర్శన

ప్రాచీన కాలం నుంచి నేటికీ వినియోగంలో ఉన్న సాధనాలు ఇవిగో

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: నాగలి, చెల్లకర్ర, కాడె, గోర్రు, విత్తనాలు వేసే రంధ్రాల పరికరం, నిచ్చెన, బుట్ట, పార, గునపం, కొడవలి, తిరగలి.. ఇలాంటి వ్యవసాయ పరికరాలతో కూడిన వస్తు ప్రదర్శనశాల వాహ్వా అనిపిస్తోంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటోంది. బెంగళూరు వ్యవసాయ విశ్వ విద్యాలయం (జీకేవీకే) ఆవరణలోని ఈ ప్రదర్శనశాలకు వివిధ పాఠశాలల విద్యార్థులు నిత్యం సందర్శిస్తుంటారు. ఆయా పరికరాల్ని తిలకించి సేద్యం గురించి తెలుసుకుంటున్నారు. తినే అన్నం (ధాన్యం) ఏవిధంగా భూమిలో పండుతుందనే అంశంపై నగర విద్యార్థులకు శాస్త్రవేత్తలు అవగాహన కలిగిస్తున్నారు. కంప్యూటర్ కాలంలో అన్నం, కూరలు ఎలా వస్తాయో, అన్నదాత పడుతున్న కష్టాలు ఎలా ఉంటాయో వారికి బోధిస్తున్నారు. ట్రాక్టర్, టిల్లర్ తదితర ఆధునిక యంత్రాలు వ్యవసాయ రంగంలోకి రావడంతో పాత వస్తువులు కనుమరుగవుతున్నాయి. వాటిని నేటి తరానికి పరిచయం చేసేందుకు పాత వ్యవసాయ పనిముట్లతో ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. వ్యవసాయ కోర్సులు చేసే విద్యార్థులు అధ్యయనం చేసేందుకు ప్రదర్శనశాలలో ఉన్న వస్తువులు ఉపయోగపడుతున్నాయని అధ్యాపకులు తెలిపారు. వాటితో పాటు రాష్ట్రంలోని 30 జిల్లాల్లో పండే పంటల వివరాలతో కూడిన చిత్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. రాగులు, వరి, జొన్న, మొక్కజొన్న, వేరుసెనగ, శనగలు, బఠాని, ఆలుగడ్డ, ఎర్రగడ్డలు, కంది, మినుము, పెసల పంటలతో పాటు టమాటా, అరటి, మామిడి, దానిమ్మ, బత్తాయి, ఆరంజి, ఆపిల్ తదితర ఉద్యానవనాల పంటలు ఏఏ జిల్లాల్లో ఎక్కువగా పండుతాయనే అంశాలను చిత్రాల ద్వారా వివరించారు. సాగు పద్ధతులపై అవగాహన కలిగించే పరికరాల్ని అక్కడ ఉంచారు. సెలవు రోజుల్లో తమ పిల్లలతో తల్లిదండ్రులు ఆ ప్రదర్శనశాలను సందర్శిస్తే వ్యవసాయం పట్ల వారికి చక్కని అవగాహన కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

వ్యవసాయ సాగు విధానం వివరించే ఓ అంకం

ఆయా జిల్లాల్లో పండే పంటల వివరాల ఆవిష్కరణ ఇలా..

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, డిసెంబరు 27న), రేపు (ఆదివారం, డిసెంబరు 28న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఇద్దరు పోలీసులపై వేటు

హుబ్బళ్లి: హుబ్బళ్లి తాలూకా ఇనాం వీరాపురలో జరిగిన పరువు హత్య కేసులో కానిస్టేబుల్ సంగమేశ సాగర, బీట్ కానిస్టేబుల్ చంద్రకాంత రాఠోడ్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ గుంజన్ ఆర్య ఆదేశాలు జారీ చేశారు. మాన్య పాటిల్ హత్యకు గురికాగా, ఆమె భర్త వివేకానంద దొడ్డమని, అతని కుటుంబ సభ్యులపై దాడి జరిగింది. వివేకానంద కుటుంబ సభ్యులను జిల్లాధికారి దివ్య ప్రభు, జిల్లా జాగృతి సమితి సభ్యులు మాలా తుర్గొడా, సామాజిక సంక్షేమ శాఖ అధికారి ప్రియదర్శిని హిరేమఠ తదితరులు పరామర్శించారు. ఈ కేసులో ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేయగా, మరో ఎనిమిది మందిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసుకున్నారని గుంజన్ ఆర్య తెలిపారు.

వెలుగులోకి 'నిగూఢ హత్య'

బెళగావి, న్యూస్‌టుడే: తన ప్రియురాలితో సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో తన స్నేహితుడు తుకారామ్ శిందేను హత్య చేసిన ప్రదీప్ నాయక్ అనే యువకుడిని ఘటప్రభ రాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అథణి తాలూకా మహేశవాడికి చెందిన తుకారామ్‌ను గత అక్టోబరు 22న నాయక్ హత్య చేశాడు. హత్యకు ముందు తుకారామ్‌ను తనతో తీసుకువెళ్తున్న వీడియో ఆధారంగా పోలీసులు దర్యాప్తు కొనసాగించారు. విచారణలో 2022లో హుబ్బళ్లిలో బుల్లి మహాదేవ అనే వ్యక్తిని కూడా తానే హత్య చేశానని నిందితుడు అంగీకరించాడు. బుల్లి మహాదేవ హత్య ఎందుకు జరిగిందో తెలుసుకోవడం సాధ్యం కాక హుబ్బళ్లి రైల్వే పోలీసులు అప్పట్లో కేసును మూసివేశారు. ఇప్పుడు ఘటప్రభ పోలీసులకు దొరికిపోవడంతో పాత హత్య కూడా వెలుగులోకి వచ్చింది.

ఆ నటితో మాట్లాడలేదు

● శృంగేరి మఠం స్పష్టీకరణ

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : బుల్లితెర నటి పల్లవితో శృంగేరి మఠాధిపతి విధుశేఖర భారతీ తీర్థ స్వామి గంటకు పైగా చర్చలు జరిపారని జరుగుతున్న ప్రచారాన్ని మఠం ప్రతినిధులు ఖండించారు. నిత్యం పూజల సందర్భంలో తన వద్దకు వచ్చిన భక్తులను విధుశేఖర భారతీ తీర్థ ఆశీస్సులు అందించి పంపిస్తారని, ఎవరితోనూ మాట్లాడడం, పత్రికా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించరని మఠం ప్రతినిధులు తెలిపారు. అందరిలాగే నటి పల్లవి స్వామివారిని దర్శనం చేసుకుని ఆశీస్సులు పొంది వెళ్లారని మఠం ప్రతినిధులు ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.

'కొప్పళలోనూ అక్రమ ఓట్లు'

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బాగలకోటె, కొప్పళ జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాల్లో అక్రమ ఓట్లను చేర్చారని భాజపా ఆరోపించింది. బాగలకోటె జిల్లా ఇళకల్ తాలూకా మురడి గ్రామంలో 18 ఏళ్ల లోపు వయసున్న ఆరుగురిని ఓటర్లుగా చేర్చారు. కొప్పళ జిల్లా కుష్టగిలోనూ మరో ఆరుగురి పేర్లను ఇదే విధంగా చేర్చారని భాజపా నాయకులు ఆరోపించారు. రెండు చోట్లా తహసీల్దారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఆళందలో పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారని వచ్చిన ఆరోపణలకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు దళం అధికారులు ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే సుభాష్ గుత్తేదారపై కేసు నమోదు చేసి, అభియోగపత్రాన్ని న్యాయస్థానంలో దాఖలు చేసి విషయం తెలిసిందే.

ఈసారి మాదే విజయం: విజయేంద్ర

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : విధానసభకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా మాకు పూర్తి మెజార్టీ వస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర ధీమా వ్యక్తం చేశారు. అటల్ బిహారి వాజ్‌పేయీ, అడ్వాణీ, మోదీ, అమిత్‌షా, నడ్డా తదితరుల నాయకత్వ లక్షణాలే మాకు బలమని ప్రకటించారు. వాజ్‌పేయీ 101 జయంతిని పురస్కరించుకుని బెంగళూరులోని పార్టీ కార్యాలయం 'జగన్నాథ భవన్‌'లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్, ఎమ్మెల్సీ చలవాది నారాయణ స్వామి తదితరులతో కలిసి పాల్గొన్నారు. వివిధ సందర్భాల్లో వాజ్‌పేయీని కలిసిన నేతల ఫొటోల ప్రదర్శనను వీక్షించి మాట్లాడారు. కర్ణాటకలో భాజపా వేళ్లూనుకునేందుకు యడియూరప్ప, అనంతకుమార్, రామచంద్రేగౌడ, జగదీశ్ శెట్టర్ తదితరుల పాత్ర కీలకమని విజయేంద్ర గుర్తు చేశారు. రాజకీయంగా చిన్న తప్పుల తోనే విపక్షంలో ఉన్నామని చెప్పారు. ఈసారి ఎన్నికల్లో రెట్టింపు వేగంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కతాటిపైనే వెళ్లాలని పిలుపునిచ్చారు.

వాజ్‌పేయీతో కర్ణాటక నేతల ఛాయాచిత్రాల ప్రదర్శన వీక్షిస్తున్న నేతలు

హంపీలో రిషబ్ శెట్టి సందడి

హొసపేటె, న్యూస్‌టుడే: కాంతారా సినిమా నాయకుడు రిషబ్ శెట్టి శుక్రవారం హంపీ సందర్శనకు వచ్చారు. కుటుంబ సభ్యులు, కొందరు అనుచరులతో ఉదయం హంపీ చేరుకున్న ఆయన విరూపాక్షుని దర్శించుకుని ప్రముఖ స్మారకాలను తిలకించారు. దారి పొడవున అభిమానులు ఆయనకు నీరాజనం పలికారు. ఆయనతో స్వీయచిత్రాలు తీసుకోవడం, కరచాలనం చేయటానికి పోటీ పడ్డారు. రామలక్ష్మణ ఆలయం వద్ద పల్లీలు కొనుగోలుకు ఆయన కొంతసేపు ఆగడంతో అభిమానులు చుట్టుముట్టారు.

హంపీ రామలక్ష్మణ ఆలయం వద్ద పల్లీలు కొనుగోలు చేస్తున్న కాంతార నాయకుడు రిషబ్ శెట్టి

యువతలో దేశభక్తి పెంపే లక్ష్యం

బళ్లారి, న్యూస్‌టుడే: యువతీ, యువకులు, విద్యార్థుల్లో దేశభక్తి, మానవీయ విలువలు పెంపొందించడానికి స్వామి నిర్భయానంద సరస్వతితో 'స్వామి వివేకానంద లీలామృత' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివేక మండపం సంచాలకుడు రాజశేఖర్, వివేకతోరణ సంయోజకులు ప్రభుదేవ కప్పగల్లు పేర్కొన్నారు. శుక్రవారం బళ్లారిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2026 జనవరి 4 నుంచి 13వ తేదీ వరకు నిత్యం సాయంత్రం 5.45 గంటల నుంచి రాత్రి 8.15 గంటల వరకు స్థానిక బళ్లారి రాఘవ కళామందిరంలో గదగ, విజయపుర రామకృష్ణ, వివేకానంద ఆశ్రమం అధ్యక్షుడు స్వామి నిర్భయానంద సరస్వతితో ప్రత్యేక ఉపన్యాసం ఉంటుందన్నారు. కోలార జిల్లాలో జన్మించిన స్వామీజీ ఉన్నత చదువు ముగించిన తర్వాత కెనరా బ్యాంకులో ఉద్యోగం చేస్తున్న సమయంలో రామకృష్ణ మిషన్ పూజ్య స్వామి పురుషోత్తమానంద బోధనలకు ఆకర్షితుడై 1993లో సన్యాసి స్వీకరించారు. అనంతరం స్వామి నిర్భయానంద సరస్వతిగా పేరు మార్చుకున్నారు శివమొగ్గ శారద అంధుల వికాస కేంద్రం, అఖిల కర్ణాటక వివేకానంద మహామండలి, విజయపురలోని వివేకానంద వసతి శాల ప్రారంభించి పేదలు, అనాథ విద్యార్థులకు వసతి కల్పించారన్నారు. కార్గిల్ యుద్ధంలో అమరవీరులైన సైనికుల పిల్లలకు పదో తరగతి వరకు ఉచిత విద్య, వసతి కల్పించినట్లు చెప్పారు. 10 రోజులపాటు జరిగే కార్యక్రమంలో సంచాలకుడు రాజశేఖర్ నేతృత్వంలో స్వాగత సమితి సభ్యులుగా పల్లేద పంపాపతి, శేషగిరిరావ్, ఎం.జి.గౌడ, యశవంత్ రాజ్, అరుణ కామినేని, విజయలక్ష్మి, పాలా సుజాత, శ్రీదర, రామకృష్ణ, నాగరాజు, మల్లికార్జునస్వామి, ఎర్రిస్వామి, కె.ఎస్.బాబు, చంద్రశేఖర్ పాటీల్, హొన్నూరస్వామి, భరత్‌కుమార్, పృథ్విరాజ్, రాజేశ్, సిద్ధరామేశ్వరగౌడ, పురుషోత్తమరెడ్డి, చంద్రశేఖర్‌గౌడ తదితరులను నియమించినట్లు వారు వివరించారు. ప్రముఖులు ఎర్రిస్వామి, సిద్ధరామేశ్వరగౌడ, అడవిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్, ప్రభుదేవ కప్పగల్లు, సిద్ధరామేశ్వరగౌడ

బాలలకు బైకు తాళాలు ఇవ్వొద్దు

సింధనూరు, న్యూస్‌టుడే: ఒక్క సింధనూరు మాత్రమే కాదు. ప్రతిచోటా ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం తల్లిదండ్రుల నిర్లక్ష్య భావం కూడా కొంత తోడవుతోందని రాయచూరు జిల్లా ఎస్పీ పుట్టమాదయ్య పేర్కొన్నారు. ఆయన శుక్రవారం సింధనూరు పీడబ్ల్యూడీ క్యాంపులోని ట్రాఫిక్ పోలీసు స్టేషనులో అపరాధ నియంత్రణా మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్ల వయసు నిండని పిల్లలకు బైకు నడపడానికి ఇవ్వవద్దని ఎస్పీ గట్టిగా హెచ్చరించారు. తెలిసీ తెలియని వయసులో బైకులు ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఈ పిల్లల కారణంగా ఎక్కువ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఒక్క సింధనూరులోనే ఈ నెలలో 150 బైకులు పట్టుకున్నాం..వీరికి రూ.25 వేల జరిమానా విధించాలి, మొదటిసారి అని కేవలం రూ.500 మాత్రం విధించామన్నారు. ఇకపై రూ.25 వేల జరిమానా తప్పనిసరి చేస్తామని హెచ్చరించారు. పిల్లలకు మీ బైకు తాళాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. డీఎస్పీ చంద్రశేఖర్, టౌన్ పీఐ వీరారెడ్డి, ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర హిరేమఠ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసు స్టేషను మైదానంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పుట్టమాదయ్య

నూరేళ్లు నిండుగా.. ఆ ఇంట పండగ

గంగావతి,న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం కొప్పళ జిల్లా హొసబండి హర్లాపురకు చెందిన పొట్లూరి వసుమతి శత వసంతాలను పూర్తి చేసుకున్నారు. శుక్రవారం ఆమె నూరేళ్ల పండగను కుటుంబ సభ్యులు, బంధువర్గం ఆనందోత్సాహాలతో ఆచరించుకున్నారు. కొడుకులు, కోడళ్లు, కుమార్తెలు పాదపూజ చేసి మాతృభక్తిని చాటారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా గుడివాడకు సమీపాన ఉన్న కొమరూరులో ఆమె 1925 ఏప్రిల్ 24న జన్మించారు. యాభై ఏళ్ల కిందట అక్కడి నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. ఆమెకు ఏడుగురు సంతానం. ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. నాలుగు తరాలను చూసిన ఆమె వందేళ్ల వేడుకలో మనవలు, మునిమనవళ్లు వారి పిల్లలు సైతం సందడి చేశారు. కొడుకులు కాంతిసాగర్, విజయకుమార్, పండిట్ సుధీర్, పద్మనాభం, వెంకటేశ్వరరావ్, కూతుళ్లు ఇందిరాదేవి, ఉమాదేవి ఈ అపురూపమైన వేడుకలో పాల్గొన్నారు.

నూరేళ్ల పండగలో పాల్గొన్న కుటుంబ సభ్యులు

బాలికపై అత్యాచారం కేసులో దోషికి కారాగార శిక్ష

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో దోషి, హొసదుర్గం పట్టణవాసి ఇస్మాయిల్ జబీఉల్లా (26)కు జిల్లా రెండో అదనపు కోర్టు కఠిన కారాగార శిక్ష విధించినట్లు ప్రభుత్వ న్యాయవాది జగదీశ్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. 2023 సంవత్సరం ఆగస్టు 6న అబాకస్ తరగతికి వచ్చిన బాలికను ఇస్మాయిల్ జబీఉల్లా మాయ మాటలతో మభ్యపెట్టి శిథిల భవనంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనపై హొసదుర్గం పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసుకొని విచారించిన పోలీసు అధికారి తిమ్మణ్ణ నిందితునిపై కోర్టులో అభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి గంగాధర చన్నబసప్ప నిందితునిపై చేసిన అభియోగాలు నిర్ధారణ కావడంతో 20 సంవత్సరాల కఠిన కారాగాశిక్ష, రూ.25 వేలు జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

ఎడ్లబండిని ఢీకొన్న బైకు - ఇద్దరి దుర్మరణం

హొసపేటె, న్యూస్‌టుడే: ఎడ్లబండిని వెనుక నుంచి బైకు ఢీకొనడంతో కిందపడి తీవ్ర గాయాలైన శివకుమార్ (37), రవికుమార్ (41) అక్కడికక్కడే ప్రాణాలొదిలారు. ఈ దుర్ఘటన గురువారం అర్ధరాత్రి సమయంలో హరపనహళ్లి తాలూకా సాసివెహళ్లి వద్ద జరిగింది. మృతులను అదే ప్రాంతం వాసులుగా పోలీసులు గుర్తించారు. సాణెహళ్లి వైపు వెళ్తున్న ఎడ్లబండిని వేగంగా వచ్చిన బైకు వెనుక నుంచి ఢీకొంది. తలకు తీవ్రమైన గాయాలు కావడంతో బైకుపై వెళ్తున్న ఇద్దరూ కిందపడి ప్రమాద స్థలంలోనే ప్రాణాలొదిలారని ఘటనా స్థలాన్ని పరిశీలించిన చిగటేరి పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రమాద స్థలంలో మృతదేహాలు

కొండనుంచి కాలుజారిపడిన విదేశీయుడు

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ పరిసర ప్రాంతంలోని అష్టభుజ స్నానగృహం వద్ద ఉన్న కొండను ఎక్కే ప్రయత్నంలో కాలుజారి కిందపడి తీవ్ర అస్వస్థతకు గురైన ఫ్రాన్స్ వాసిని పోలీసులు, స్థానికులు సంరక్షించారు. ఈ నెల 24న ఆయన కొండవైపు వెళ్లటాన్ని స్థానికులు గుర్తించారు. పక్కనే ఉన్న అరటితోటలో శుక్రవారం అతను తీవ్ర అస్వస్థతతో బాధ పడుతున్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కాలుకు బలమైన దెబ్బ తగలడంతో రెండు రోజులూ ఆయన అరటితోటలోనే గడిపినట్లు హంపీ పోలీసులు తెలిపారు. స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొప్పళ జిల్లాసుపత్రికి తరలించారు.

తీవ్ర అస్వస్థతతో ఓ అరటితోటలో పడున్న ఫ్రాన్స్‌వాసి

కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలో 2025-26 ఏడాదిలో వర్షాకాలపు ఎఫ్ఏక్యూ నాణ్యమైన కందులను కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తున్నట్లు జిల్లా పాలనాధికారి, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్ కె.నాగేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8000 చొప్పున రాష్ట్ర సహకార మార్కెటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు.

ఎక్కడెక్కడంటే..

బళ్లారిలోని ఎస్పీ కూడలి సమీపంలోని మారుతినగర 2వ క్రాస్ రైతు సేవా సహకార సంఘం, హరిశ్చంద్ర ఘాట్ రహదారి మిల్లర్‌పేటె నంబరు 124 టీఏపీఎంఎస్, రాష్ట్ర సహకార విక్రయాల మహామండలిలో విక్రయించుకోవాలన్నారు.

సమర్పించే పత్రాలు

2025-26 ఏడాదికి చెందిన పొలం పహణి, రైతు తమ పేరును ఫ్రూట్ సాంకేతికలో నమోదు చేసుకోవాలి. ఎఫ్ఐడీని తప్పకుండా పొందాలని పేర్కొన్నారు. ఫ్రూట్‌లో లేకుంటే వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులను సంప్రదించాలన్నారు. ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ పుస్తకం, కందులు పరిశుభ్రంతో పాటు నిర్దేశించిన తేమ శాతం లేకుండా చూసుకోవాలని చెప్పారు. జనవరి1 నుంచి 90 రోజుల పాటు నిత్యం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనుగోలు కేంద్రాలకు చేరుకుని విక్రయించుకోవాలని వివరించారు.

ఉజ్వలకు జీవనసాఫల్య పురస్కారం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: నగరానికి చెందిన సమాజ సేవకురాలు ఉజ్వల శ్రీధర్ సేవలను గుర్తించి గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు జీవనసాఫల్య పురస్కారం అందజేసి సత్కరించారు. ఉజ్వల గత దశాబ్దకాలంగా విద్య, వైద్య, సాంస్కృతిక, రాజకీయ, సామాజిక రంగాల్లో సేవలందిస్తున్నారు. పేదలకు, దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఈమె సేవలను గుర్తించి ఓ సంస్థ జీవనసాఫల్య పురస్కారానికి ఎంపిక చేసింది. గోవా లోక్‌భవన్‌లో గవర్నర్ అశోక్ గజపతిరాజు చేతులమీదుగా పురస్కారం అందుకున్నట్లు ప్రముఖ ధ్యానగురువు సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పలు సంస్థలకు చెందిన ప్రముఖులు, మిత్రులు, రాజకీయ నాయకులు అభినందించారు.

ఉజ్వలశ్రీధర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న గోవా గవర్నర్ అశోక్‌గజపతి రాజు

సకాలంలో క్రస్ట్ గేట్ల ఏర్పాటు పూర్తి: మంత్రి తంగడగి

కారటగి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయ క్రస్ట్ గేట్ల ఏర్పాటు సకాలంలో పూర్తవుతుంది. ఆయకట్టు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్థానిక ఎమ్మెల్యే, కొప్పళ జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి తెలిపారు. నిపుణుల సూచన మేరకు గేట్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేసి ఖరీఫ్ పంటకు నీరందించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. గృహలక్ష్మి పథకంలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా డబ్బులు జమ అవుతాయన్నారు.

శివరాజ్ తంగడగి

కన్నడ ఆస్వాదన.. అపూర్వం!

కార్వార, న్యూస్‌టుడే : గత జన్మలో నేను కన్నడిగుడినని బహుభాషా గాయకుడు సోను నిగమ్ తన్మయం చెందారు. ఇప్పటికి.. మాతృభాష హిందీ అయినప్పటికీ.. కన్నడలో పాడుతున్నప్పుడు సాహిత్య భావనలు వాటంతట అవే అర్థం అవుతూ ఉంటాయన్నారు. కార్వార శివారు రవీంద్రనాథ్ ఠాకూర్ సముద్ర తీరంలో మయూరవర్మ వేదికపై నిర్వహిస్తున్న కరావళి ఉత్సవం మూడో రోజైన గురువారం రాత్రి ఆయన పాటలు పాడుతూ, వేలాది మంది అభిమానులను మంత్రముగ్ధులను చేశారు. 'ఐ లవ్ కన్నడ' అని వేదిక ఎక్కుతూనే నినాదాలు చేశారు. గతంలో తాను బెంగళూరులో జరిగిన ఘటనకు సంబంధించి చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. కన్నడ పాటలతోనే కోట్లాది మంది అభిమానులు సొంతం అయ్యారని తెలిపారు. 'ఈ సంజె యాకాగిదే', 'మించాగి నీ బరలు', 'నీ సనిహకె బందరె', 'పరవశనాదెను', 'హొంబిసిలల్లి నంగ్ యాకె కండళు' తదితర పాటలను ఆలపించారు. పాటల్ని వీక్షించేందుకు పాతిక వేల మంది తీరానికి చేరుకున్నారు. సోమవారం వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి.

గానాలాపనలో సోను నిగమ్

మఠాధిపతి సతీమణి అంత్యక్రియలపై రగడ

కొళగల్లులో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి

కొళగల్లు(బళ్లారి) న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా కొళగల్లులో రత్నమ్మ అంత్యక్రియలు, సమాధి విషయంపై రెండు వర్గాల మధ్య వాదనలు, నిరసనలతో ఘర్షణకు దారితీసింది. చివరికి అధికారుల జోక్యంతో వివాదం పరిష్కారమైంది. శనివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామస్థులు అంగీకరించడంతో అధికారులు, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కొళగల్లు గ్రామంలోని ఎర్రితాత మఠం మొదటి పీఠాధిపతి ఎర్రితాత శిష్య, రెండో పీఠాధిపతి ఎరెప్ప తాతనవరు సతీమణి రత్నమ్మ గురువారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆమె పార్థివదేహాన్ని మఠంలోని ఎరెప్పతాతనవర సమాధి పక్కనే అంత్యక్రియలు నిర్వహించాలని ఒక వర్గం డిమాండ్ చేసింది. మరో వర్గం పూజారుల కుటుంబ సమాజం దీన్ని వ్యతిరేకించింది. దీనిపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా మఠం ఆధీనంలోని 34 ఎకరాల స్థలంలో యథాస్థితి కాపాడాలని కోర్టు ఆదేశించింది. మఠంలోనే రత్నమ్మ అంత్యక్రియలు చేయాలనే ప్రతిపాదనను అధికారులు కూడా వ్యతిరేకించారు. దీనిపై ఓ సముదాయం ప్రజలు గ్రామంలో నిరసన తెలిపారు. ఈ విషయం జిల్లా పోలీస్ అధికారి కార్యాలయానికి చేరింది. అక్కడ కొద్దిసేపు చర్చలు జరిగాయి. చివరికి రత్నమ్మను మఠానికి చెందిన 34 ఎకరాల స్థలంలో కాకుండా మఠం ప్రాంగణం వెలుపల అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించారు. శనివారం ఉదయం 4 నుంచి 9 గంటల్లోపు మధ్య అంత్యక్రియలు నిర్వహిస్తామని ఓ సముదాయం ప్రజలు అధికారులకు చెప్పారు. గ్రామంలో ఇప్పటికే 200మందికిపైగా పోలీసులు, అధికారులు, సిబ్బంది మోహరించారు. జిల్లా పోలీస్ అధికారి వి.జె.శోభారాణి కొళగల్లు గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించి అధికారుల నుంచి సమాచారం సేకరించారు. ఏఎస్పీ కె.పి.రవికుమార్, బళ్లారి ఉప విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాజేశ్, తహసీల్దార్ రేఖ పరిస్థితి గమనిస్తున్నారు. గతంలోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో శాంతిభద్రతలు లోపించాయి.

ఎర్రితాత దేవస్థానం ముందు బైఠాయించిన ఓ వర్గం మహిళలు

రత్నమ్మ పార్థివదేహం

ఇరువర్గాల ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ డా.శోభారాణి

(c) eenadu

బళ్ళారి
• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

లోక కల్యాణార్థం పూజలు

అలంకరణలో రుక్మిణి పాండురంగ స్వామి

కంప్లి, న్యూస్‌టుడే: స్థానిక జెకొగడ మార్గంలోని రుక్మిణి పాండురంగ స్వామి ఆలయంలో లోక కల్యాణార్థం గీతా భజనా మండలి శుక్రవారం వివిధ పూజలు నిర్వహించింది. ఉదయం రుక్మిణి సత్యభామ సమేత పాండురంగ కల్యాణం, భగవద్గీత పారాయణం, గీతా హోమం కొనసాగాయి. వినాయక, నవగ్రహ పూజలు, అన్న సంతర్పణ తదితర కార్యక్రమాలు జరిగాయి. మండలి అధ్యక్షురాలు టి.రమ వెంకటరమణ మాట్లాడుతూ ధనుర్మాస సందర్భంగా లోక కల్యాణార్థం పూజలు నిర్వహించామన్నారు. భక్తులు ధనలక్ష్మి, రాధాబాయి, శారేశ, పసరిత, సుప్రియ, ఉమ, ఆర్య వైశ్య సముదాయ ప్రజలు పాల్గొన్నారు.

సర్వర్ సరిచేయండి సారూ..

గంగావతి, న్యూస్‌టుడే: రేషన్ పంపిణీ సర్వర్‌ను సరిచేయాలని చౌకధరల డిపోల డీలర్లు కోరారు. వారు శుక్రవారం గంగావతి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. నవంబరులో 15 రోజులు సమస్య తలెత్తడంతో సకాలంలో రేషన్ అందించలేకపోయినట్లు చెప్పారు. ఈ నెలలో కేవలం నాలుగైదు రోజులు మిగిలి ఉండి సర్వర్ పనిచేయక పోవడంతో ఇంకా పంపిణీ సాధ్యం కావడం లేదన్నారు. కె.మంజునాథ్, పంపనగౌడ, ఎండీ వయాజ్, బి రాజశేఖర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న రేషన్ డీలర్లు

ఆర్టీసీ బస్సు.. భద్రమేనా బాసూ?

• చిత్రదుర్గంలో బస్సు ప్రమాదంతో అధికారుల అప్రమత్తం

బళ్లారి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలో ప్రైవేటు బస్సులో వ్యాపించిన మంటలతో 19 మంది మృతిచెందిన ఘటన మరవక ముందే.. చిత్రదుర్గం జిల్లా శిర - హిరియూరు మధ్య మరో ప్రైవేటు బస్సులో మంటలు వ్యాపించి ఆరుగురు మృతిచెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మరణించారు. ఈ నేపథ్యంలో కేఎస్ఆర్టీసీ అధికారులు అప్రమత్తమయ్యారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా బస్సులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

తనిఖీ చేసిన సర్వీసులివే..: బళ్లారి నుంచి బెంగళూరు, విజయవాడ, హైదరాబాద్, చెన్నై, మైసూరు, బెళగావి, ధర్మస్థల తదితర దూర ప్రాంతాలకు నిత్యం వెళ్లే ఏసీ, నాన్ ఏసీ బస్సు సర్వీసులను డిపో మేనేజర్ శివకుమార్, సహాయక మేనేజర్ విజయకుమార్, సిబ్బంది శుక్రవారం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డ్రైవర్ సరిగ్గా ఉన్నారా? డ్రైవర్ వద్ద డోర్ నియంత్రణలో ఉందా? అత్యవసర ద్వారం తెరవడానికి వస్తుందా? రాదా? బస్సులో మంటలు వ్యాపిస్తే నియంత్రణ చేసే మాపక పరికరాలు ఉన్నాయా? బ్రేక్ ఆయిల్, డీజిల్ ట్యాంకు భద్రంగా ఉందా? లేదా? బ్రేక్, క్లచ్, ఇతర పరికరాలు భద్రంగా ఉన్నాయా? లేదా? పరిశీలించారు. దూరంగా వెళ్లే బస్సుల హెడ్‌లైట్లను కూడా పరిశీలించారు. ఎంపిక సక్రమంగా ఉంటుంది. గతంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చేయలేదని సీనియారిటీ, తదితర వాటిని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేయనున్నట్లు అధికారి చామరాజు తెలిపారు. ఏసీ, నాన్ ఏసీ, తదితర బస్సుల్లో అత్యవసర ద్వారాన్ని ఎలా ఉపయోగించుకోవాలో తెలియదు. విమాన ప్రయాణికులకు మొదట అత్యవసర డోర్ పక్కన ఉన్న ప్రయాణికుడికి వివరిస్తారు. అదే తరహాలో బస్సులో కూడా అత్యవసర ద్వారం పక్కన కూర్చున్న ప్రయాణికుడికి అవగాహన కల్పించే కార్యక్రమం ఈ రోజు నుంచి ప్రారంభిస్తామని డిపో మేనేజర్ శివప్రకాశ్ 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

ఏసీ బస్సులో ప్రమాదాలు నియంత్రించే సిలిండర్

గ్యారేజీలో బస్సుల కండిషన్ పరిశీలన

నాలుగు డివిజన్ల పరిధిలో 423 వాహనాలు

బళ్లారి జిల్లా వ్యాప్తంగా బళ్లారి నాలుగు డివిజన్లు, సిరుగుప్ప, సండూరు, కురుగోడు విభాగాలు ఉన్నాయి. మొత్తం 423 బస్సు సర్వీసులు ఉన్నాయి. వాటిలో 24 నాన్ ఏసీలు, 4 ఏసీ బస్సులు ఉన్నాయి. బెంగళూరుకు రోజూ 26 బస్సు సర్వీసులు నడుపుతున్నారు. వేర్వేరు డిపోల నుంచి ప్రతి అర గంటకు ఓ బస్సు బళ్లారి నుంచి బెంగళూరుకు వెళ్తుంటాయి. నిబంధనల ప్రకారం బస్సు 15 ఏళ్లు నిండిన తర్వాత నడపకూడదు. లేకుంటే 12 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులను నడపకూడదు. బళ్లారి జిల్లాలో 15 ఏళ్లు నడిపిన బస్సులు లేకపోయినా..12 లక్షల కిలోమీటర్లు తిరగకపోయినా ఎక్కువ బస్సులు పాతపడ్డాయి. ఇంజిన్ కండిషన్‌లో ఉంటున్నా.. బాడీ పూర్తిగా బలహీనపడి శబ్దం వస్తోంది. పాతపడిన బస్సులను ప్రతి నెలకు లేకుంటే 4 వేల కిలోమీటర్ల దూరం తిరిగిన బస్సులకు పూర్తిగా సర్వీస్ చేసి, అనంతరం రూట్‌కు వదలుతున్నారు.

అత్యవసర, డ్రైవర్ ముందు ద్వారాల పరిశీలన

రోజూ వాహనాలను పరిశీలిస్తున్నాం

బస్సు డిపోలో ఉండే సాంకేతిక సిబ్బంది నిత్యం ప్రతి బస్సును పరిశీలిస్తున్నారు. బస్సు కండిషన్‌లో ఉంటేనే రోడ్డుపైకి వదులుతాం. చిత్రదుర్గం జిల్లాలో జరిగిన ఘటన తర్వాత కూడా తమ సాంకేతిక సిబ్బంది అత్యవసర ద్వారం, అగ్నిప్రమాదాలు నియంత్రణ చేసే పరికరాలను పరిశీలిస్తున్నారు. 15 ఏళ్ల పైబడిన బస్సులతో పాటు, 12 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులను నడపడం లేదు.

- ఇనాయత్ బాగబన్, కేఎస్ఆర్టీసీ, డీసీ, బళ్లారి జిల్లా

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని కలబుర్గి కల్యాణ కర్ణాటక ప్రైవేట్ శిక్షణ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి సూచించారు. కేంద్ర ప్రభుత్వం, యువజన కార్య, క్రీడా సచివాలయం మేరా యువ భారత్ బళ్లారి కార్యాలయం, లియో యూత్ అసోసియేషన్, విబీపీఎస్ పదవీ పూర్వ కళాశాల సంయుక్తంగా ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు ఆరోగ్యం, జ్ఞానశక్తి పెరుగుతుందన్నారు. విబీపీఎస్ కళాశాల అధ్యక్షుడు జయచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలన్నారు. అనంతరం వాలీబాల్, ఖోఖో, 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, హైజంప్, లాంగ్‌జంప్, టగ్-ఆఫ్-వార్, తదితర క్రీడాపోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సీఈవో వేణుగోపాల్, వెంకటకృష్ణ, తిప్పారెడ్డి, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేసిన సంతోష్‌రెడ్డి, జయచంద్రరెడ్డి, తదితరులు

పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధి సాధ్యం

కురుగోడు(బళ్లారి) న్యూస్‌టుడే: తాలూకా బాదనహట్టి గ్రామ పంచాయతీలో ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ కోరారు. శుక్రవారం బాదనహట్టిలో పన్నులు చెల్లింపుపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాదనహట్టిలో మొత్తం రూ.10.82 లక్షల పన్నులు బకాయిలు ఉన్నాయి. ఈ ఏడాది రూ.6.38 లక్షలు వసూలు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. గ్రామవాసులు అధికారులతో సహకరించాలని కోరారు. పంచాయతీ అధికారులు, సిబ్బంది ఇంటింటికి వెళ్లి పన్నుల చెల్లింపుపై అవగాహన కల్పించారు.

పన్నులు చెల్లించాలని అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న సంఘం అధ్యక్షుడు, ఇతర డైరెక్టర్లు

ప్రతి తెలుగింటికీ కాలమానిని అందిస్తాం

సింధనూరు, న్యూస్‌టుడే: సంఘాలు సమాజం అభివృద్ధితో పాటు సేవా కార్యాలకూ ముందుండాలి..ఆ దిశలో కమ్మవారి సంఘం అంకితభావంతో పనిచేస్తోందని సింధనూరు తాలూకా అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఈజే. హొసళ్లిక్యాంపులోని శ్రీయలమంచలి వాసుదేవరావు కల్యాణ మండపం వద్ద ఉన్న కార్యాలయంలో ఆయన సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ప్రతి తెలుగింటికీ క్యాలెండర్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మల్లిన శేషగిరిరావు ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె వ్యాప్తిలోని వివిధ వార్డుల్లో స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి భూమి పూజ చేశారు. బళ్లారి నగర పాలికె 20వ వార్డు గణేష్ కాలనీ, హుసేన్‌నగరలో మహాత్మా గాంధీ నగర వికాస పథకం కింద రూ.7.30 కోట్లతో మౌలిక సౌకర్యాల పనులకు మేయర్ పూజారి గాదెప్ప, స్థానిక కార్పొరేటర్ పేరం వివేక్‌తో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. 18వ వార్డు వ్యాప్తిలోకి వచ్చే రాఘవేంద్ర కాలనీ, ఎం.జి.పెట్రోల్‌బంకు సమీపంలో మహాత్మాగాంధీ వికాస పథకం కింద రూ.8.90 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. పనుల్లో నాణ్యత లోపించకుండా నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులకు స్థానిక ప్రజలు సహకరించాలన్నారు. మాజీ మేయర్ ముల్లంగి నందీశ్, కార్పొరేటర్ కుబేర పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ పూజారి గాదెప్ప

'నగరాభివృద్ధికి కృషిచేస్తా'

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన వంతు సేవలందిస్తానని నగర శాసనసభ్యుడు నారా భరత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెంకటేశ్వరనగర్‌లోని అభయ వరదాంజనేయస్వామి ఆలయంలో కమిటీ సభ్యులు భరత్‌రెడ్డిని, మేయర్ గాదెప్పను ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ నాయకుడు వన్నప్ప, ఆలయ కమిటీ సభ్యులు ధనంజయ, బీమలింగనగౌడ, నటరాజ్, వీరేష్ పాల్గొన్నారు.

శాసనసభ్యుడు భరత్‌రెడ్డిని సత్కరిస్తున్న ఆలయకమిటీ సభ్యులు

ప్రతిష్ఠాత్మకంగా ముఖ్యమంత్రి పర్యటన

సింధనూరు, న్యూస్‌టుడే: జనవరి 3న శక్తిపీఠం సింధనూరు తాలూకా అంబామఠం అంబాదేవి జాతర, అదే రోజున వేడుకను ప్రారంభించేందుకు వస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పర్యటనను అన్ని ప్రభుత్వ శాఖలు ప్రతిష్ఠగా తీసుకుని పనిచేయాలి, ఎక్కడా చిన్న పాటి లోపం జరగకుండా శ్రద్ధ వహించాలని రాయచూరు జిల్లాధికారి నితీశ్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఆయన శుక్రవారం సింధనూరు చేరుకుని అంబామఠంలో జాతర ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అంబామఠం వార్షిక జాతర ఓ ఎత్తైతే ఈసారి స్వయంగా ముఖ్యమంత్రి వస్తున్నందున భద్రత ఏర్పాట్లు మరింత పటిష్ఠంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎక్కడా శుభ్రత లోపాలు కనిపించరాదని సూచించారు. ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలి..ఏ భక్తునికీ ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలన్నారు. నూతనంగా నిర్మాణం అవుతున్న ఆలయ పనులను చూశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలతో సమావేశమై చర్చలు జరిపారు. తహసీల్దారు అరుణ్, ఈవో చంద్రశేఖర్, ఆలయ సమితి అధ్యక్షుడు రంగనగౌడ ఆయన వెంట ఉన్నారు.

సింధనూరు అంబామఠంలో అడుగడుగునా పరిశీలిస్తున్న రాయచూరు జిల్లాధికారి

నేడు అయ్యప్పస్వామి మండల పూజ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: రాఘవేంద్రకాలనీ శబరి అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం 43వ అయ్యప్ప మండల పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ జయంతి జయప్రకాశ్ గుప్త తెలిపారు. శనివారం ఉదయం ధ్వజారోహణం, అయ్యప్ప హోమం, అష్టద్రవ్యాభిషేకం, లక్షపుష్పార్చన, తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సాయంత్రం రంగస్వామి, వేణు బృందంతో భక్తిగీతాలాపన ఉంటుందన్నారు. రాత్రి 9గంటలకు 18 మెట్లకు పడిపూజలు నిర్వహిస్తామన్నారు. నగర ప్రజలు, మాలధారులు, భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

రాఘవేంద్రకాలనీ అయ్యప్పస్వామి ఆలయం

అవకాశాలను అన్వేషిస్తూ వెళ్లాలి

హొసపేటె, న్యూస్‌టుడే: అవకాశాలు మనల్ని వెతుక్కుంటూ రావు, మనమే వాటిని అన్వేషిస్తూ ముందుకు వెళ్లాలని హొసపేటె ఉప విభాగం సహాయక కమిషనర్ వివేకానంద పిలుపునిచ్చారు. స్థానిక సఖీ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన యువ సంభ్రమ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సఖీట్రస్టు ఆవిర్భావం తరువాత స్థానికంగా ఎంతో మంది యువతకు ఉపాధి అవకాశాలు వచ్చాయి, ఇళ్లకే పరిమితమైన మహిళలూ ఉపాధి బాట పట్టారని హర్షం వ్యక్తం చేశారు. కల్యాణ కర్ణాటక ప్రాంతంలో చాలా మంది యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. వారిని గుర్తించి ట్రస్టు ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ట్రస్టు సంచాలకురాలు డాక్టర్ భాగ్యలక్ష్మీ, ఉపన్యాసకుడు పల్లవ వెంకటేశ్, ఎం.నస్రీన్, లక్ష్మీ పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి యువ సంభ్రమ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏసీ వివేకానంద

అత్యాచార నిందితునికి జైలుశిక్ష

గంగావతి, న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితునికి గంగావతి అదనపు జిల్లా న్యాయస్థానం శిక్ష ప్రకటించింది. గంగావతి హెచ్ఆర్ఎస్ కాలనీకి చెందిన హుల్లేశ్ పాఠశాలకు వెళ్తున్న బాలికను అపహరించి మల్లాపుర సమీపాన వాణిభద్రేశ్వర కొండకు తీసుకెళ్లి అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. 2022లో గంగావతి గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ న్యాయస్థానానికి అభియోగపత్రం సమర్పించారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి సదానంద నాగప్పనాయక్ నిందితునికి 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.1.50 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ప్రభుత్వ న్యాయవాది గౌరమ దేశాయ్ తెలిపారు.

సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

రాయచూరు, న్యూస్‌టుడే: నిబద్ధతతో పనిచేసే పాత్రికేయుల ప్రయోజనాలను సదా కాపాడతామని కర్ణాటక కార్యనిరత విలేకర్ల సంఘం రాష్ట్రాధ్యక్షుడు శివానంద తగడూరు హామీ ఇచ్చారు. సంఘానికి కొత్తగా ఎన్నికైన ప్రతినిధులు గురువారం రాత్రి కన్నడ భవన్‌లో పదవీ స్వీకార ప్రమాణం చేశారు. శివానంద మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న విలేకరులకు చేయూత ఇచ్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. బ్లాక్ మెయిల్‌కు పాల్పడే విలేకర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ విలేకర్ల అందరికీ బస్సు పాస్‌లను ఇచ్చేందుకు నియమాలను సవరించాలని సీఎంకు విజ్ఞప్తి చేయగా.. సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

పోలియో టీకా.. వందశాతం విజయవంతం

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కల మందు పంపిణీ కార్యక్రమం విజయవంతమైనట్లు డీహెచ్ఓ డాక్టర్ సురేంద్ర బాబు తెలిపారు. 21 నుంచి 24 వరకు జరిగిన పోలియో లక్ష్యంలో 100.01 శాతం ప్రగతిని సాధించినట్లు వెల్లడించారు. ఐదేళ్లలోపు ఉన్న 2,59,984 మంది చిన్నారులకు టీకా ఇవ్వాలని నిర్దేశించగా.. తొలి రోజు 2,47,052 మందికి ఇచ్చారని వివరించారు. చివరి మూడు రోజులు 12,932 పిల్లలకు ఇచ్చి లక్ష్యాన్ని అధిగమించారని తెలిపారు. 601 సంక్లిష్ట వసతి ప్రదేశాలకు, 203 వలస ప్రాంతాలకు చేరుకుని చుక్కలు మందు వేశారన్నారు. సంతలు, మార్కెట్, బస్టాండ్‌లు, రద్దీ ఉండే చోట్లకు 53, కట్టడ పనుల వద్దకు 33 సంచార బృందాలు వెళ్లాయన్నారు. రోటరీ, లయన్స్, రెడ్ క్రాస్, స్వచ్ఛంద సంస్థల సహకారంతోనే వందశాతం దాటిందని విపులీకరించారు.

పాదయాత్రకు ఆహ్వానం

కంప్లి, న్యూస్‌టుడే: నిర్మల తుంగభద్ర అభియాన మూడోవిడత పాదయాత్ర శనివారం కంప్లి రానుంది. పాదయాత్రలో పాల్గొనాల్సిందిగా అభియాన ప్రతినిధులు శుక్రవారం పలువురిని ఆహ్వానించారు. ఎమ్మెల్యే గణేశ్, పురసభ ముఖ్యాధికారి మల్లికార్జున, జెస్కాం అధికారులు సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులను ఆహ్వానించారు. తుంగభద్ర స్వచ్ఛత అందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ పాదయాత్రలో పాల్గొనాలని అభియాన ప్రతినిధులు కోరారు.


సిరుగుప్ప: నిర్మల తుంగభద్ర ప్రచార పత్రిక ప్రదర్శిస్తున్న పదాధికారులు

● కారటగిలో విద్యార్థులకు పోటీలు: తుంగభద్ర స్వచ్ఛతపై విద్యార్థుల్లో జాగృతి కలిగించేందుకు కారటగి జాగృత యువ సంఘం, పుణ్యకోటి గ్రూప్స్ సంయుక్తంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాయి. పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన వంద మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. 'తుంగభద్ర స్వచ్ఛత- ముందున్న సవాళ్లు' అన్న అంశంపై ఈ. పోటీలు జరిగాయి. రెండు విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 28న కారటగిలో జరిగే పాదయాత్ర సందర్భంగా బహుమతులు ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.

సిరుగుప్ప: ఈనెల 29న నిర్మల తుంగభద్ర అభియాన ప్రచారం సిరుగుప్పలో నిర్వహిస్తామని పదాధికారులు పేర్కొన్నారు. నిర్మల తుంగభద్ర అభియాన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం అమృతేశ్వర ఆలయ ప్రాంగణంలో ప్రచార పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పదాధికారులు మధుసూదన కారిగనూరు, ఆర్.బసవలింగప్ప తదితరులు మాట్లాడుతూ శుభ్రమైన తుంగభద్ర నీటి కోసం ప్రజలు, యువత, విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. సోమవారం ఉదయం తాలూకా క్రీడామైదానంలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ప్రతినిధులు జాలాది మృత్యుంజయ, కిరణ్‌కుమార్ జైన్, గోపాలరెడ్డి, చెన్నబసవ, వై.డి.వెంకటేశ్, ఎం.సి.మారేశ్, బసవరాజ్, నిజామ్ పాల్గొన్నారు.

కంప్లి: ఎమ్మెల్యే గణేశ్‌ను పాదయాత్రకు ఆహ్వానిస్తున్న నిర్మల తుంగభద్ర అభియాన ప్రతినిధులు

స్వచ్ఛతతో పాటు పన్ను వసూలు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తాలూకాలోని దేవలాపుర గ్రామ పంచాయతీ అధికారులు వినూత్నంగా పన్ను వసూలు కార్యక్రమం చేపట్టారు. సిబ్బందితో కలిసి గ్రామంలోని వీధులను శుభ్రం చేస్తూ పన్ను వసూలు చేశారు. బళ్లారి గ్రామీణ సహాయక కార్య నిర్వాహక ఇంజినీర్, పంచాయతీ అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది

వచ్చేనెలలో జాతీయ రహదారి భద్రత మాసాచరణ

హొసపేటె, న్యూస్‌టుడే: జనవరి 1 నుంచి 30 వరకూ చేపట్టే జాతీయ రహదారి భద్రత మాసాచరణ కార్యక్రమం విజయవంతానికి జిల్లాస్థాయి అధికారులందరూ కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి కె.ఎం.రాజశేఖర్ సూచించారు. శుక్రవారం ఆయన జిల్లాస్థాయి అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. రహదారి భద్రతపై శిక్షణ శిబిరాలు, వీధినాటకాలు, జాగృతి కార్యక్రమాలను తరచూ ఏర్పాటు చేయాలని తెలిపారు. కళాశాలల యజమానులను భాగస్వామ్యులుగా చేసి పెద్దఎత్తున జాగృతి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పట్టణంలో పార్కింగ్ వ్యవస్థ దారుణంగా ఉంది, నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. 18 ఏళ్లు నిండని బాలురు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారు. వారిపై పోలీస్ శాఖ నిఘా పెట్టాలని స్పష్టం చేశారు. సమావేశంలో పాలనాధికారి కవితా ఎస్.మన్నికేరి, న్యాయమూర్తులు కుమారస్వామి, ఎన్.సుబ్రమణ్య, ఆర్టీవో కె.దామోదర్, తాలూకా విద్యాశాఖ అధికారి శేఖరప్ప హొరపేటె పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అధికారులకు సూచనలిస్తున్న జిల్లా న్యాయమూర్తి కె.ఎం.రాజశేఖర్

28న హాస్య సంకలనం విడుదల

రాయచూరు: రచయిత వెంకటేష్ బాగలవాడ రచించిన 'నిమగె తిళియదిల్ల బిడి' (మీకు తెలియదు వదిలి పెట్టండి) అనే హాస్య సంకలనాన్ని ఈ నెల 28న కర్ణాటక సంఘంలో విడుదల చేస్తారని శ్రుతి సాహిత్య మేళా అధ్యక్షుడు మురళీధర కులకర్ణి వెల్లడించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

26-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1611.91	1627.64
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	20	331
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	9,031	7,389
నీటి నిల్వ (టి.ఎం.సి)	41.473	85.465

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

తొలగని వ్యర్థం.. ఎంత అనర్థం

బళ్లారి నగర పాలికె 32వ వార్డు హొసపేటె రహదారి పోలా ప్యారడైజ్ హోటల్ వెనుక భాగంలో వెళ్తున్న రాజ కాలువ వ్యర్థాలు పూర్తిగా నిండిపోయి మురుగునీరు ముందుకు వెళ్లకుండా స్తంభించింది. కాలువలో పందులకు నిలయంగా మారింది. కాలువలో వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసనతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగర పాలికె అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

- బళ్లారి, న్యూస్‌టుడే

కలెకటేరులో మురుగు.. రోడ్డుపై పరుగు

బళ్లారి నగర పాలికె వ్యాప్తిలోని జిల్లా పాలనాధికారి కార్యాలయం - ప్రభుత్వ బాలికల పాఠశాల, పదవీ పూర్వ కళాశాల మురుగు నీరు బయటకు వచ్చి రహదారిపై పరుగులు తీస్తోంది. సమీపంలోని పురుషుల మూత్ర విసర్జనశాలకు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా మారింది. డీసీ కార్యాలయం సమీపంలోనే ఈ పరిస్థితి ఉంది అంటే నగర పరిస్థితి ఏ విదంగా ఉంటుందో అర్థమవుతుందని సమాజ సేవ కార్యకర్త అల్లీపురం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. అధికారులు స్పందించి తక్షణం కాలువలో సజావుగా మురుగు వెళ్లే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

డీసీ కార్యాలయం ప్రహరీ పడిపోయిన ప్రదేశంలో రహదారిపై మురుగు పరుగులు

- బళ్లారి, న్యూస్‌టుడే

పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత శిక్షణ

మాన్వి, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం ఉచిత తర్ఫీదు ప్రారంభించినట్లు నేతాజీ శిక్షణ సంస్థ అధ్యక్షుడు కె.ఇ.నరసింహా తెలిపారు. శుక్రవారం ఆయన నేతాజీ కెరియర్ అకాడెమిని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులను పీయూసీ నుంచే పోటీపరీక్షలకు సిద్ధం చేసేందుకు, అవగాహన కల్పించేందుకు శిక్షణ కేంద్రాన్ని తెరిచినట్లు చెప్పారు. ఎస్‌డీఏ, ఎఫ్‌డీఏ, బ్యాంకింగ్, పోలీస్, రెవెన్యూ తదితర పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు తమ శిక్షణ ఎంతగానో ఉపయోగపడనుందన్నారు. ప్రతి శుక్ర, శనివారాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు శిక్షణ తరగతుల్ని పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి కె.విజయలక్ష్మి, సహ కార్యదర్శి కె.రవివర్మ, శిక్షకులు హెచ్.టి.నాయక్, హుసేన్‌బాషా, ఆంజనేయ, ఆరీఫ్, చంద్ర జానేకల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న నరసింహా

(c) eenadu

వెలుగులోకి 'నిగూఢ హత్య'

బెళగావి, న్యూస్‌టుడే : తన ప్రియురాలితో సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో తన స్నేహితుడు తుకారామ్ శిందెను హత్య చేసిన ప్రదీప్ నాయక అనే యువకుడిని ఘటప్రభ రాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అథణి తాలూకా మహిశవాడిగె చెందిన తుకారామ్‌ను గత అక్టోబరు 22న నాయక హత్య చేశాడు. హత్యకు ముందు తుకారామ్‌ను తనతో తీసుకువెళుతున్న వీడియో ఆధారంగా పోలీసులు దర్యాప్తు కొనసాగించారు. విచారణలో 2022లో హుబ్బళ్లిలో బల్లి మహాదేవ అనే వ్యక్తిని కూడా తానే హత్య చేసానని నిందితుడు అంగీకరించాడు. బల్లి మహాదేవ హత్య ఎందుకు జరిగిందో తెలుసుకోవడం సాధ్యం కాక హుబ్బళ్లి రైల్వే పోలీసులు అప్పట్లో కేసును మూసివేశారు. ఇప్పుడు ఘటప్రభ పోలీసులకు దొరికిపోవడంతో పాత హత్య కూడా వెలుగులోకి వచ్చింది.

ఆ నటితో మాట్లాడలేదు

● శృంగేరి మఠం స్పష్టీకరణ

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : బుల్లితెర నటి పల్లవితో శృంగేరి మఠాధిపతి విధుశేఖర భారతీ తీర్థ స్వామి గంటకు పైగా చర్చలు జరిపారని జరుగుతున్న ప్రచారాన్ని మఠం ప్రతినిధులు ఖండించారు. నిత్యం పూజల సందర్భంలో తన వద్దకు వచ్చిన భక్తులను విధుశేఖర భారతీ తీర్థ ఆశీస్సులు అందించి పంపిస్తారు. ఎవరితోనూ మాట్లాడరు, ప్రత్యేక ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించరని మఠం ప్రతినిధులు తెలిపారు. అందరిలాగే నటి పల్లవి స్వామివారిని దర్శనం చేసుకుని ఆశీస్సులు పొంది వెళ్లారని మఠం ప్రతినిధులు ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.

'కొప్పళలోనూ అక్రమ ఓట్లు'

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బాగలకోటె, కొప్పళ జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాల్లో అక్రమ ఓట్లను చేర్చారని భాజపా ఆరోపించింది. బాగలకోటె జిల్లా ఇళకల్ తాలూకా ముదిరి గ్రామంలో 18 ఏళ్ల లోపు వయసున్న ఆరుగురిని ఓటర్లుగా చేర్చారు. కొప్పళ జిల్లా కుష్టగిలోనూ మరో ఆరుగురి పేర్లను ఇదే విధంగా చేర్చారని భాజపా నాయకులు ఆరోపించారు. రెండు చోట్లా తహసీల్దారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఆళందలో పలు ఓట్లను జాబితా నుంచి తొలగించాలని వచ్చిన ఆరోపణలకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు దళం అధికారులు ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే సుభాష్ గుత్తేదార్‌పై కేసు నమోదు చేసి, అభియోగపత్రాన్ని న్యాయస్థానంలో దాఖలు చేసి విచారణ జరిపారు.

హడలెత్తించిన 'ఉడుము'

బెంగళూరు (మహాలక్ష్మీ లేఅవుట్), న్యూస్‌టుడే : సుమనహళ్లిలోని ఒక నివాసంలోకి నాలుగు అడుగుల పొడవైన పెద్ద ఉడుము వచ్చింది. దీన్ని చూసిన ఆ కుటుంబ సభ్యులు ఇంటి నుంచి బయటకు పరుగుపెట్టి కేకలు వేశారు. స్థానికులు దాన్ని చూసి భయపడ్డారు. నగర జిల్లా పాలికెలో ప్రాణి సంరక్షకుడు ఎ.ప్రసన్నకుమార్ అక్కడకు వచ్చి ఉడుమును పట్టుకున్నారు. దానికి ఏడేళ్ల వయసు ఉంటుందని, సుమారు 2.5 కిలోల బరువు ఉందని ప్రసన్నకుమార్ తెలిపారు. దాన్ని బన్నేరుఘట్ట అటవీ విభాగంలో విడిచి పెట్టారు.

మాజీ ఎమ్మెల్సీ ఆస్తి కొట్టేసేందుకు కుట్ర

మైసూరు, న్యూస్‌టుడే : మాజీ ఎమ్మెల్సీ సిద్ధరాజుకు చెందిన రూ.90 కోట్ల విలువైన 22 ఎకరాల పట్టాలను కొట్టేసేందుకు వంచకులు సిద్ధమయ్యారు. మైసూరు జిల్లా జయపుర హోబళి కెళ్లెట్టి గ్రామం, దామిండి నగర లేఅవుట్ పరిధిలో ఆయనకు వేర్వేరు సర్వేనంబర్లలో నివేశనలు ఉన్నాయి. వంచకులు రూ.2 వేలు ఖర్చు చేసి సిద్ధరాజు పాన్ కార్డు, ఆధార్, ఇంటి చిరునామా మార్చి బోగస్ పత్రాలతో పంచాయతీలో ఈ-ఖాతాను పొందారు. అనుమానం వచ్చి సిద్ధరాజు స్థానిక సబ్ రిజిస్ట్రారును సంప్రదించిన సమయంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సిద్ధరాజు ఫిర్యాదుతో నగర పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

'ఆమె అనైతిక భరించలేకే హత్య'

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : భార్య భువనేశ్వరి మరొకరితో వివాహేతర సంబంధాన్ని పెట్టుకోవడంతోనే హత్య చేశానని టీబీ బాలమురుగన్ బసవేశ్వరనగర రాణా పోలీసులకు తెలిపాడు. వీరిద్దరూ తమిళనాడులోని సేలంకి చెందిన వారు. కొద్ది రోజుల కిందటే తన ఉద్యోగానికి బాలమురుగన్ రాజీనామా చేశాడు. తుపాకీని కొనుగోలు చేసుకున్నానని చెబుతున్నప్పటికీ, దాన్ని ఎక్కడ నుంచి తీసుకు వచ్చాడో గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నామని పోలీసులు గురువారం వెల్లడించారు. హత్యకు వాడిన తుపాకీని ఇంకా స్వాధీనం చేసుకోవాల్సి ఉంది.

బెయిలు పిటిషన్ల తిరస్కరణ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : రౌడీ షీటరు బిక్లు శివ హత్య కేసులో బెయిలు కోరుతూ 18 మంది నిందితులు వేసుకున్న అర్జీని 42వ ఏసీఎంఎం న్యాయస్థానం శుక్రవారం తోసిపుచ్చింది. ఈ కేసులో 20 మంది నిందితులు ఉండగా, 18 మందిని అరెస్టు చేసి కారాగారానికి పంపించారు. తమను అరెస్టు చేసి 90 రోజులు దాటినా ఇప్పటి వరకు అభియోగపత్రాన్ని దాఖలు చేయలేదంటూ, నిందితులు వేసుకున్న అర్జీలను న్యాయమూర్తి తోసిపుచ్చారు.

ఆలయంలో గొలుసు చోరీ

ఉడుపి, న్యూస్‌టుడే : కాపు తాలూకా హెజమాడి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ మైదరూక గడది నేమోత్సవంలో కమలు అనే వృద్ధురాలి గొలుసు చోరీకి గురైంది. ఒక పక్క మంగళవాద్యాల హోరు, భక్తుల కోలాహలం మధ్య ఆమె మెడలోని రూ.2 లక్షల విలువైన గొలుసు తెంపుకుని పరారయ్యారు. ఇద్దరు మహిళలు ఆమె గొలుసును లాక్కునిపోతున్నట్లు సీసీ కెమెరా ఫుటేజ్‌లో రికార్డయింది. బాధితురాలి ఫిర్యాదుతో కాపు రాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

భలే! సేద్య సాధనాలు

ఆకట్టుకుంటున్న ప్రదర్శనశాల

పాత వ్యవసాయ పరికరాల ప్రదర్శన

ప్రాచీన కాలం నుంచి నేటికీ వినియోగంలో ఉన్న సాధనాలు ఇవిగో

బెంగళూరు(యశ్వంతపుర), న్యూస్‌టుడే: నాగలి, చెల్ల కర్ర, కాడి, గొర్రు, చిత్రపటాలు వేసే పరికరం, నిచ్చెన, బుట్ట, పార, గునపం, కొడవలి, తిరగలి.. ఇలాంటి వ్యవసాయ పరికరాలతో కూడిన వస్తు ప్రదర్శనశాల వాహ్వా అనిపిస్తోంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటోంది. బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం (జీకేవీకే) ఆవరణలోని ఈ ప్రదర్శనశాలను వివిధ పాఠశాలల విద్యార్థులు నిత్యం సందర్శిస్తుంటారు. ఆయా పరికరాల్ని తిలకించి సేద్యం గురించి తెలుసుకుంటున్నారు. తినే అన్నం (ధాన్యం) ఏవిధంగా భూమిలో పండుతుందనే అంశాలపై నగర విద్యార్థులకు శాస్త్రవేత్తలు అవగాహన కలిగిస్తున్నారు. కంప్యూటర్ కాలంలో అన్నం, కూరలు ఎలా వస్తాయో, అన్నదాత పడుతున్న కష్టాలు ఎలా ఉంటాయో వారికి బోధిస్తున్నారు. ట్రాక్టర్, టిల్లర్ తదితర ఆధునిక యంత్రాలు వ్యవసాయ రంగంలోకి రావడంతో పాత వస్తువులు కనుమరుగవుతున్నాయి. వాటిని నేటి తరానికి పరిచయం చేసేందుకు పాత వ్యవసాయ పనిముట్లతో ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. వ్యవసాయ కోర్సులు చేసే విద్యార్థులు అధ్యయనం చేసేందుకు ప్రదర్శనశాలలో ఉన్న వస్తువులు ఉపయోగపడుతున్నాయని అధ్యాపకులు తెలిపారు. వాటితో పాటు రాష్ట్రంలోని 30 జిల్లాల్లో పండే పంటల వివరాలతో కూడిన చిత్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. రాగులు, వరి, జొన్నలు, మొక్కజొన్న, వేరుసెనగ, శనగలు, బఠాని, ఆలుగడ్డ, ఎర్రగడ్డలు, కంది, మినుము, పెసల పంటలతో పాటు టమాటా, అరటి, మామిడి, దానిమ్మ, బత్తాయి, ఆరంజి, ఆపిల్ తదితర ఉద్యానవనాల పంటలు ఏఏ జిల్లాల్లో ఎక్కువగా పండుతాయనే అంశాలు చిత్రాల ద్వారా వివరించారు. సాగు పద్ధతులపై అవగాహన కలిగించే పరికరాల్ని అక్కడ ఉంచారు. సెలవు రోజుల్లో తమ పిల్లలతో తల్లిదండ్రులు ఆ ప్రదర్శనశాలను సందర్శిస్తే వ్యవసాయం పట్ల వారికి చక్కని అవగాహన కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



వ్యవసాయ సాగు విధానం వివరించే ఓ అంశం

ఆయా జిల్లాల్లో పండే పంటల వివరాల ఆవిష్కరణ ఇలా..

మెట్రోలో అసభ్య ప్రవర్తన

బెంగళూరు(రాజాజీనగర),న్యూస్‌టుడే : నమ్మ మెట్రోలో ఒక వృద్ధుడు తన శరీర భాగాలను తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడని ఒక యువతి ఆరోపించింది. ఎన్నిసార్లు చెప్పినా అతను పట్టించుకోకపోవడంతో చరవాణిలో రికార్డు చేసుకుంది. ఆ వీడియోను మెట్రో అధికారులకు అందించారు. ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న మెట్రో సిబ్బంది, ఆ వృద్ధుడిని గుర్తించేందుకు ప్రయత్నాలు చేపట్టారు.

ఇద్దరు పోలీసులపై వేటు

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి తాలూకా ఇనాం వీరాపురలో జరిగిన పరువు హత్య కేసులో కానిస్టేబుల్ సంగమేశ సాగర, బీట్ కానిస్టేబుల్ చంద్రకాంత రాఠోడ్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ గుంజన్ ఆర్య ఆదేశాలు జారీ చేశారు. మాన్య పాటిల్ హత్యకు గురి కాగా, ఆమె భర్త వివేకానంద దొడ్డమని, అతని కుటుంబ సభ్యులపై దాడి జరిగింది. వివేకానంద కుటుంబ సభ్యులకు జిల్లాధికారి దివ్య ప్రభు, జిల్లా జాగృతి సమితి సభ్యులు మాలా తుర్వీహాళ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి ప్రియదర్శిని హిరేమఠ తదితరులు నిత్యావసరాలను అందజేశారు. ఈ కేసులో ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేయగా, మరో ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్నామని గుంజన్ ఆర్య తెలిపారు.

కార్వార వీధుల్లో కట్టిపడేసిన ఓ ఘట్టం

గానాలాపనలో సోను నిగమ్

సముద్ర తీరంలో సంగీతాన్ని ఆస్వాదిస్తున్న యువత

కన్నడ ఆస్వాదన.. అపూర్వం!

కార్వార, న్యూస్‌టుడే : గత జన్మలో నేను కన్నడిగుడినని బహుభాషా గాయకుడు సోను నిగమ్ తన్మయం చెందారు. ఇప్పటికి.. మాతృభాష హిందీ అయినప్పటికీ.. కన్నడలో పాడుతున్నప్పుడు సాహిత్య భావనలు వాటంతట అవే అర్థం అవుతూ ఉంటాయన్నారు. కార్వార శివారు రవీంద్రనాథ్ ఠాకూర్ సముద్ర తీరంలో మయూరవర్మ వేదికపై నిర్వహిస్తున్న కరావళి ఉత్సవం మూడో రోజైన గురువారం రాత్రి ఆయన పాటలు పాడుతూ, వేలాది మంది అభిమానులను మంత్రముగ్ధులను చేశారు. 'ఐ లవ్ కన్నడ' అని వేదిక ఎక్కుతూనే నినాదాలు చేశారు. గతంలో తాను బెంగళూరులో జరిగిన ఘటనకు సంబంధించి చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. కన్నడ పాటలతోనే కోట్లాది మంది అభిమానులు సొంతం అయ్యారని తెలిపారు. 'ఈ సంజె యాకాగిదె', 'మించాగి నీ బరలు', 'నీ సనిహకె బందరె', 'పరవశనాదెను', 'హొంబిసిలల్లి నంగ్ యాకె కండళు' తదితర పాటలను ఆలపించారు. పాటల్ని వీక్షించేందుకు పాతిక వేల మంది తీరానికి చేరుకున్నారు. సోమవారం వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి.

ఈసారి మాదే విజయం: విజయేంద్ర

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : విధానసభకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా మాకు పూర్తి మెజార్టీ వస్తుందని భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర ధీమా వ్యక్తం చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ, అద్వాణీ, మోదీ, అమిత్‌షా, నడ్డా తదితరుల నాయకత్వ లక్షణాలే మాకు బలమని ప్రకటించారు. వాజ్‌పేయీ 101 జయంతిని పురస్కరించుకుని బెంగళూరులోని పార్టీ కార్యాలయం 'జగన్నాథ భవన్'లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్, ఎమ్మెల్సీ చలువాది నారాయణ స్వామి తదితరులతో కలిసి పాల్గొన్నారు. వివిధ సందర్భాల్లో వాజ్‌పేయీని కలిసిన నేతల ఫొటోల ప్రదర్శనను వీక్షించి మాట్లాడారు. కర్ణాటకలో భాజపా వేళ్లూనుకునేందుకు యడియూరప్ప, శంకరమూర్తి, రామచంద్రేగౌడ, జగదీశ్ శెట్టర్ తదితరుల పాత్ర కీలకమని విజయేంద్ర గుర్తు చేశారు. రాజకీయంగా చిన్న తప్పులతోనే విపక్షంలో ఉన్నామని చెప్పారు. ఈసారి ఎన్నికల్లో రెట్టింపు వేగంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కతాటిపైనే వెళ్లాలని పిలుపునిచ్చారు.

వాజ్‌పేయీతో కర్ణాటక నేతల అనుబంధాలపై చిత్ర ప్రదర్శన వీక్షిస్తున్న నేతలు

ఆ నలుగురి కుటుంబాలకు సాయం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : చిక్కబళ్లాపుర గ్రామీణ ఠాణా పరిధి అజ్జంపుర గేటు వద్ద గురువారం రాత్రి సంభవించిన రోడ్డుప్రమాదంలో మృతి చెందిన నలుగురు కార్మికుల కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తలా రూ.5లక్షల పరిహారాన్ని శుక్రవారం ప్రకటించారు. ప్రమాదంలో నరసింహ, మనోజ్, అరుణ్, నందీశ్ అనే కార్మికులు మరణించారు. నరసింహకు కొద్ది నెలల కిందటే వివాహం కాగా, నందీశ్ అతని సోదరుడు. మిగిలిన ఇద్దరు సమీప బంధువులు. ఒకే బైకుపై వెళుతున్న వీరిని ఎదురుగా వచ్చిన టిప్పరు ఢీకొనడంతో ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే.

మృతులు నరసింహ, మనోజ్, అరుణ్, నందీశ్

రోడ్డుప్రమాదంలో ఇద్దరి మృతి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : నెలమంగల సమీపంలోని తోటెగెరె క్రాస్ సమీపాన శుక్రవారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో గౌరీబిదనూరుకు చెందిన హరీశ్ (39), వీరభద్ర (80) అనే వ్యక్తులు మరణించారు. కారులో ఉన్న గౌరమ్మ, మైత్రి, సిరి, వందన అనే వారు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. గౌరీబిదనూరుకు చెందిన హరీశ్ వృత్తి రిత్యా సాఫ్ట్‌వేర్ ఇంజినీరు. కుటుంబంతో కలిసి దాసరహళ్లిలో ఉంటున్నాడు. సెలవు ఉండడంతో గౌరీబిదనూరు సమీపంలోని తన పొలాన్ని చూసుకుని.. బెంగళూరుకు తిరిగి వస్తుండగా వీరి కారు ప్రమాదానికి గురైంది. ప్రమాదానికి కారణాలు గుర్తించవలసి ఉందని మానదాయనకహళ్లి ఠాణా పోలీసులు తెలిపారు.

రాగి అంబలి.. జొన్న కిచిడీ!

చిరు ఘుమఘుమలు వాహ్వా!

మొదటి బహుమతి దక్కించుకున్న ఆహారం



చిలకడదుంపతో చేసిన బొబ్బట్లు

హావేరి, న్యూస్‌టుడే : చిరుధాన్యాలతో చేసుకునే వంటకాలు, ఆహారం మంచిదని పౌష్టికాహార నిపుణులు చెవినిల్లు కట్టుకుని చెబుతున్నారు. చిరుధాన్యాలను ఉపయోగించి మనం అందరం మరచిపోయిన వంటకాల పోటీని హావేరి వ్యవసాయ శాఖ, జిల్లా పాలన యంత్రాంగం, జిల్లా పంచాయతీ సంయుక్తంగా నిర్వహించింది. ఈ పోటీల్లో జిల్లా నుంచి 58 మంది రైతు మహిళలు పాల్గొన్నారు. జొన్న రొట్టె, సంగటి, రాగి రొట్టె, వేరుసెనగ, నువ్వులు, చిలగడదుంప తదితరాలను ఉపయోగించి చేసిన బొబ్బట్లు, చక్రాలు, కారం చెక్కలు, మసాలా వడలు, హుగ్గి (పాయసం), జొన్న అంబలి, అరిసెలు, సిరిధాన్యాల సలాడ్, బర్ఫి, కటకల్ రొట్టె, కజ్జికాయలు, అప్పడాలు, వడియాలు, నూడిల్స్, జామున్, హల్వా, జొన్న కిచిడీతో బెల్లం పాలు తదితరాలను పోటీదారులు తయారు చేశారు. కొత్తిమీర, కరివేపాకు, ఉల్లి, వెల్లుల్లి, ముల్లంగి, క్యారెట్, టమాటా, కీర దోస, అరటి బోదె తదితరాలను తాము చేసిన వంటకాలకు అలంకరణగా ఉపయోగించుకున్నారు. మరికొందరు చేమంతి, గులాబీ తదితరాలతో అలంకరణ చేశారు. వంటకాలను చేయడం, అలంకరణ, రుచి, చూడగానే ఆకట్టుకునే ఉన్న వాటికి గురువారం బహుమతులను అందజేశారు. మొదటి విజేతకు రూ.5 వేలు, రెండో విజేతకు రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు అందించారు. వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు మల్లికార్జున తదితరులు పాల్గొంటున్న ఈ కార్యక్రమం శనివారం ముగియనుంది.

రెండో బహుమతి అందుకున్న వంటకం

బంగ్లా మంటలపై ఆందోళన

బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణకల్పించాలని, భారత్‌లోకి ప్రవేశిస్తున్న రోహింగ్యాలను తక్షణం కట్టడి చేయాలని డిమాండు చేస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ కార్యకర్తలు శుక్రవారం ఉద్యమించారు. మధ్య కర్ణాటకలోని చిక్కమగళూరు నగరంలో ఆ రెండు సంస్థల కార్యకర్తలు వీధుల్లో ఊరేగింపు నిర్వహించి.. దిష్టిబొమ్మలను దహనం చేసిన ఘట్టాలివీ -న్యూస్‌టుడే, చిక్కమగళూరు

హంపీలో రిషబ్ శెట్టి సందడి

హొసపేటె, న్యూస్‌టుడే: కాంతారా సినిమా నాయకుడు రిషబ్ శెట్టి శుక్రవారం హంపీ సందర్శనకు వచ్చారు. కుటుంబ సభ్యులు, కొందరు అనుచరులతో ఉదయం హంపీ చేరుకున్న ఆయన విరూపాక్షుని దర్శించుకుని ప్రముఖ స్మారకాలను తిలకించారు. దారి పొడవున అభిమానులు ఆయనకు నీరాజనం పలికారు. ఆయనతో స్వీయచిత్రాలు తీసుకోవడం, కరచాలనం చేయటానికి పోటీ పడ్డారు. రామ లక్ష్మణ ఆలయం వద్ద పల్లీలు కొనుగోలుకు ఆయన కొంత సేపు ఆగడంతో అభిమానులు చుట్టుముట్టారు.

హంపీ రామలక్ష్మణ ఆలయం వద్ద పల్లీలు కొనుగోలు చేస్తున్న కాంతార నాయకుడు రిషబ్ శెట్టి

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	65
బీరకాయలు-	55
క్యాబేజి-	50
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	70
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	45
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

భాజపా నేతల మౌనమేల?

దావణగెరె, న్యూస్‌టుడే : కర్ణాటకలో బస్సు ఛార్జీలు పెంచితే గగ్గోలు పెట్టిన భాజపా నాయకులు, ఇప్పుడు రైలు ఛార్జీలు పెరిగితే మౌనంగా ఎందుకున్నారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తన పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కర్ణాటక ప్రభుత్వంపై ఆధార రహిత ఆరోపణలు చేస్తున్నట్లు దుయ్యబట్టారు. దిల్లీకి పదేపదే ఎందుకు వెళుతున్నారనే అడిగిన ప్రశ్నలకు ఆయన దావణగెరెలో బదులిస్తూ ఏఐసీసీ కార్యవర్గ సమితి సభకు ఆహ్వానించడంతోనే వెళుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి పీఠానికి సంబంధించి అడుగుతున్న ప్రశ్నలకు ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దావణగెరెలో మాజీ మంత్రి శివశంకరప్పకు నివాళిగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కలిసి వచ్చామన్నారు. మా ఇద్దరి మధ్య, ప్రభుత్వంలో నేతల మధ్య ఎటువంటి అభిప్రాయభేదాలూ లేవన్నారు. హిరియూరు వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవరుదే తప్పని గుర్తించామన్నారు. బస్సుల్లో సురక్షతకు సంబంధించి రవాణాశాఖ అధికారులు, ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలతో మంత్రి రామలింగారెడ్డి చర్చలు జరుపుతున్నారని తెలిపారు.

రైతుల వినతులు అందుకుంటున్న సిద్ధరామయ్య

పూల కరగను తలపై పెట్టుకుని వస్తున్న మహిళలు

ఘనంగా యల్లమ్మ జాతర

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాజధాని నగర పరిధి తావరకెరెలోని యల్లమ్మ ఆలయ జాతర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మడివాళ సముదాయానికి చెందిన మహిళలు, యువతులు పూర్ణకుంభాలకు పూల కరగ, అమ్మవారి ముఖ కవచాన్ని పెట్టుకుని ఆలయం వరకు జాతాగా వచ్చారు. ఉత్సవాల్లో భాగంగా యల్లమ్మ దేవి ఉత్సవమూర్తిని స్థానిక వీధుల్లో ఊరేగించారు.

నడివీధిలో నిప్పుకణికల సృష్టి

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : మద్యం తాగి కారు నడిపిన వ్యక్తి.. సుమనహళ్లి ఉపరితల వంతెనపై వెళుతున్న ఒక బుల్లెట్ బైకును ఢీకొట్టాడు. వాహనదారుడు ఒకవైపు-మరో వైపు బైకు పడిపోయింది. ఆ బైకు పై నుంచి కారు వెళ్లగా దిగువ అది ఇరుక్కుపోయింది. బైకు రోడ్డుకు రాచుకుని నిప్పురవ్వలు వస్తున్నాయని ఇతర వాహనదారులు హెచ్చరిస్తున్నా అతను పట్టించుకోకుండా ముందుకు వెళ్లాడు. కొంత దూరం అనంతరం బైకును కారు విడిచిపెట్టింది. ఈ వీడియో వైరల్ కావడంతో దర్యాప్తు పూర్తి చేసి కామాక్షిపాళ్య ట్రాఫిక్ ఠాణా పోలీసులు కారు డ్రైవరును అరెస్టు చేశారు. నిందితుడ్ని కుణిగల్‌కు చెందిన శ్రీనివాస్‌గా గుర్తించారు. అతను ఒక వైన్ స్టోర్ యజమాని. ఇదే ప్రమాదంలో గాయపడిన వాహనదారుడ్ని రోహిత్‌గా గుర్తించారు. అతనికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు.

వికృత కాముకుని అరెస్టు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : ప్రైవేటు ఆసుపత్రిలో నర్సులు దుస్తులు మార్చుకునే గదిలో తన చరవాణి ఉంచి, వీడియో రికార్డు చేసుకుంటున్న సువేంది మొహంత అనే వికృత కాముకుడ్ని అన్నపూర్ణేశ్వరినగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఏడాది నుంచి నాగరబావిలోని ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌లో నిందితుడు పని చేస్తున్నాడు.

తుంగభద్రకు సకాలంలో క్రస్ట్ గేట్ల ఏర్పాటు

కారటగి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయ క్రస్ట్ గేట్ల ఏర్పాటు సకాలంలో పూర్తవుతుంది. ఆయకట్టు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్థానిక ఎమ్మెల్యే, కొప్పళ జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి తెలిపారు. నిపుణుల సూచన మేరకు గేట్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేసి ఖరీఫ్ పంటకు నీరందించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. గృహలక్ష్మి పథకంలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా డబ్బులు జమ అవుతాయన్నారు.

మంత్రి శివరాజ్ తంగడగి

తిమ్మక్క ఇంటి భద్రతకు విన్నపం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : వృక్షమాతె 'సాలుమరద' తిమ్మక్క జీవించి ఉన్నప్పుడు ఉన్న ఇంటికి భద్రత కల్పించాలని ఆమె దత్త పుత్రుడు ఉమేశ్ ప్రభుత్వాన్ని కోరారు. తిమ్మక్క ఉన్న ఇంట్లో 2016లో దొంగతనం జరిగింది. ఆ ఇంట్లోనే ఇప్పుడు ఆమెకు లభించిన పద్మశ్రీ, రాజ్యోత్సవ పురస్కారాలతో పాటు పలు సంస్థలు ఆమెకు అందించిన బంగారు, వెండి పతకాలు, స్మరణికలు ఉన్నాయి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని ఇంటికి భద్రత కల్పించాలని కోరుతూ హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్‌కు ఆయన లేఖ రాశారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఆశా కార్యకర్తలకు వాయనం

రాజాజీనగర విధానసభా క్షేత్రంలో చిలుమె రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆశా కార్యకర్తలకు వాయనం, పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసరాల కిట్లు, ఆటోడ్రైవర్లకు సమవస్త్రాలు పంపిణీ చేశారు. ప్రతిభావంత విద్యార్థులను సత్కరించారు. విశ్వఒక్కలిగర మఠం మఠాధిపతి నిర్మలానందనాథస్వామీజీ, బసవణ్ణదేవర మఠం సిద్ధలింగస్వామి, చిలుమె రవికుమార్ ఫౌండేషన్ సంస్థాపకుడు చిలుమె రవికుమార్, అఖిల భారత వీరశైవ మహాసభ ప్రతినిధులు సచ్చిదానందమూర్తి, ప్రమోదర్, కృష్ణగౌడ, మునిరాజు, రాజణ్ణ, రమేశ్, నింగేగౌడ, జైకుమార్‌గౌడ పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, బెంగళూరు (కెంగేరి)**

ఉద్యానవనంలో వాజ్‌పేయీ జయంతి

దివానరపాళ్య అటల్‌జీ ఉద్యానవనంలో వాజ్‌పేయీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన ప్రధానిగా తెచ్చిన సంస్కరణలు, పథకాలు, అభివృద్ధి పనులను మల్లేశ్వరం ఎమ్మెల్యే డాక్టర్ సీఎన్ అశ్వత్థనారాయణ వివరించారు. అక్కడ ఉన్న వాజ్‌పేయీ విగ్రహానికి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మునిస్వామిగౌడ, ఎన్.జైపాల్, జయప్రకాశ్, స్థానిక భాజపా నాయకులు డాక్టర్ రాజేశ్, కేవీ రాజు, సత్యనారాయణ, భారతి తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, బెంగళూరు (మదల్లేశ్వరం)**



హోసూరు కబుర్లు

డీఎంకేను తరిమి కొట్టడం ఖాయం

హోసూరు, న్యూస్‌టుడే : డి.ఎం.కె. ప్రభుత్వాన్ని 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు తరిమికొట్టడం ఖాయమని భారతీయ జనతా పార్టీ తమిళనాడు శాఖ అధ్యక్షుడు నైనారు నాగేంద్రన్ జోస్యం చెప్పారు. స్థానిక రామనగరు వృత్తంలో భాజపా గురువారం రాత్రి పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వేల సంఖ్యలో జనం హాజరయ్యారు. సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలుగు, కన్నడలో కార్యకర్తలకు నమస్కరించారు. డి.ఎం.కె. పాలకులు హిందూమతాన్ని విమర్శించడం, ఆలయాలను కూలగొట్టడం తగదన్నారు. ఆ పార్టీ నాయకులు అడుగడుగునా అబద్ధాలతో ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. నాయకులు మాజీ మంత్రి పి.బాలకృష్ణారెడ్డి, జయప్రకాష్ తదితర ప్రముఖులు వేదిక మీద ఉన్నారు. కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు నరేంద్రన్, బాలకృష్ణన్, తళి డాక్టర్ నాగేష్, మాజీ అధ్యక్షుడు మునిరాజ్, ఎం.నాగరాజ్, కుందారపల్లి అన్బరసన్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

సభకు హాజరైన ప్రజా సమూహం

బాగుపడిన రహదారులు

జక్కూరు విమానాశ్రయం వద్ద రహదారి

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : మొన్నటి వరకు గుంతలమయమైన రహదారులు ఇప్పుడు బాగుపడ్డాయి. వాహనాలు సాఫీగా సంచరిస్తున్నాయి. గుంతలు లేకుండా కంకర, తారు మిశ్రమాన్ని వేసి బాగు చేశారు. బళ్లారి రహదారిలోని జక్కూరు విమానాశ్రయం వద్ద ఉన్న రహదారి పూర్తిగా పాడైంది. ఆరహదారిలో ఉపరితల వంతెనతో పాటు మెట్రో ఉపరితల వంతెన నిర్మించారు. మెట్రో పనుల వల్ల రహదారులు పాడై వాహన సంచారానికి ఇబ్బందికరంగా మారింది. తరచు ప్రమాదాలు జరిగేవి. పలువురు గాయపడ్డారు. రహదారి బాగు చేయాలని స్థానికులు ధర్నాలు చేశారు. ఎట్టకేలకు ప్రాధికార అధికారులు స్పందించారు. విమానాశ్రయం నుంచి బ్యాటరాయనపుర కూడలి వరకు తారు వేశారు. రహదారి గుండా అనంతపురం, హైదరాబాద్, కర్నూలు, హిందూపురం, చిక్కబళ్లాపుర, బాగేపల్లి తదితర ప్రాంతాలకు వాహనాలు సంచరిస్తున్నాయి. రహదారి బాగుపడటంతో రద్దీ లేకుండా వాహనాలు సంచరిస్తున్నాయి.

వెంగయ్య చెరువు పరిశీలన

బెంగళూరు (బాణసవాడి): కృష్ణరాజపురంలో ఉన్న వెంగయ్య చెరువును బెంగళూరు తూర్పు నగర పాలికె కమిషనర్ డి.ఎస్.రమేష్ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు గట్టుపై నడకదారి, నీటిలో పాచి, పిచ్చిమొక్కలు, బయట నుంచి వస్తున్న మురుగునీరు, చెత్త కుప్పలు తదితర వాటిని ఆయన పరిశీలించి తొలగించాలని అధికారులకు సూచించారు. 58 ఎకరాల విస్తీర్ణం కలిగిన చెరువు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. మురుగునీరు చెరువులోకి ప్రవహించకుండా నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. వెంగయ్య చెరువును విహార కేంద్రంగా మార్చుతామని ఆయన వెల్లడించారు.

చెరువును పరిశీలిస్తున్న కమిషనర్ రమేష్, తదితరులు

క్రికెట్ ప్రజాదరణ పొందిన క్రీడ

తుమకూరు, న్యూస్‌టుడే : క్రికెట్ ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన క్రీడని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాష్ట్ర స్థాయి డేఅండ్‌నైట్ క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దివంగత డాక్టర్.సి.జయరామరావు స్మరణార్థం టోర్నీని రాజ్ సాంస్కృతిక, క్రీడా సంఘం, చక్రవర్తి స్పోర్ట్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నాల్గురోజులపాటు నిర్వహిస్తున్నారు. అనిల్‌కుంబ్లే, రాహుల్‌ద్రావిడ్, జావగల్ శ్రీనాథ్, వెంకటేష్‌ప్రసాద్, కె.ఎల్.రాహుల్ (తుమకూరు) తదితర క్రికెటర్లు రాష్ట్రానికి గర్వకారణమన్నారు. కొలంబోలో జరిగిన ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ ఫైనల్లో భారత మహిళా అంధుల జట్టు విశ్వకప్‌ను కైవశం చేసుకోవడం ముదావహం అన్నారు. సిద్ధగంగామఠం అధ్యక్షుడు సిద్ధలింగ స్వామీజీ మాట్లాడుతూ తుమకూరులో స్టేడియం నిర్మాణం పూర్తయితే నగర స్వరూపమే మారిపోతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతిగణేష్, సురేష్‌గౌడ, మాజీ జడ్పీ సభ్యుడు టి.ఎన్.కృష్ణమూర్తి, రాజ్ సాంస్కృతిక, క్రీడా సంఘం చక్రవర్తి స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు దీపక్ శంకర్, సిద్ధగంగా ఆస్పత్రి డాక్టర్ పరమేష్, విద్యావాహిని విద్యాసంస్థ ప్రదీప్‌కుమార్, స్ఫూర్తి డెవలపర్స్ చిదానంద, మాజీ ఎమ్మెల్యే మసాల జయరాం, బీజేపీ నాయకులు బాటరంగేగౌడ, నాగరాజు, దిలీప్ కుమార్, కృష్ణమూర్తి అంబికా హులినాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న విజయేంద్ర, సిద్ధలింగస్వామీజీ తదితరులు

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

హోసూరు, న్యూస్‌టుడే : బాలిగానపల్లిలో రూ.32.30 లక్షలతో చేపట్టిన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వై.ప్రకాశ్ నేతృత్వంలో భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో హోసూరు యూనియన్ మాజీ వైస్ ఛైర్మన్ కె.ఎ.నారాయణస్వామి, యూనియన్ డి.ఎం.కె.(ఈస్ట్) కార్యదర్శి అలసపల్లి డాక్టర్ లోకేష్ రెడ్డి, ఆవులపల్లి గజేంద్రప్ప, దేవీరపల్లి చంద్రప్ప, మాలూరు భైయన్న, మరేగౌడు, ఎల్లప్ప, రాము తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

డెంకణీకోట, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా స్థానిక జె.ఎఫ్.ఎం చర్చిలో గురువారం రాత్రి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పూలు, విద్యుత్తు దీపాలతో అలంకరించి ప్రార్థనలు చేశారు. అనంతరం ఫాదర్ బిషప్ డేవిడ్ చేతుల మీదుగా పేద మహిళలకు ఉచిత దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, నోటు పుస్తకాలు, సంచులు వంటివి అందజేశారు. కార్యక్రమంలో పట్టణ పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాసన్, పాస్టర్ డేవిడ్ సర్వేశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

మహిళకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఫాదర్

ద్విచక్ర వాహనం నుంచి పడి ఒకరి మృతి

డెంకణీకోట, న్యూస్‌టుడే : అంచెట్టి తాలూకా శేషరాజపురం గ్రామానికి చెందిన సురేశ్ జాన్‌పాల్ (27), దబ్బగుళి (32) అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా అదుపుతప్పి కిందపడ్డారు. దాంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వీరిని ధర్మపురి జిల్లా పెన్నాగరం ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ సురేశ్ జాన్‌పాల్ చికిత్స ఫలించక చనిపోయాడు. దబ్బగుళి చికిత్స పొందుతున్నాడు. సమాచారాన్ని మృతుడి బంధువులు అంచెట్టి పోలీసులకు చేరవేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు పాంచజన్య పురస్కారం ప్రదానం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక సేవల్లో పేరుగాంచిన దుష్యంత్ శ్రీధర్‌ను ప్రతిష్ఠాత్మకమైన ‘పాంచజన్య’ పురస్కారాన్ని అందుకోనున్నారు. పాంచజన్య ప్రతిష్ఠాన ఆధ్వర్యంలో శనివారం జయనగర యువపథ వివేక ఆడిటోరియంలో జరిగే వార్షిక వేడుకల్లో ఈ పురస్కారాన్ని అందించనున్నట్టు ప్రతిష్ఠాన ప్రతినిధులు తెలిపారు. ఆరోగ్య రంగంలో కూడా సేవలందిస్తున్న దుష్యంత్‌శ్రీధర్‌కు జ్ఞాపిక, రూ.లక్ష నగదు పురస్కారాన్ని అందించనున్నారు. ముఖ్య అతిథిగా కర్ణాటక మాజీ అడ్వకేట్ జనరల్ అశోక్‌హరనహళ్లి, ప్రతిష్ఠాన ట్రస్టీలు ఎస్.వి.సుబ్రమణ్య, అనంతవేదగర్భం, వెంకటేశ్ ఆర్.వేదాంతి, సంస్థాపక కార్యదర్శి మురళి ఎస్.కాకూళు పాల్గొంటారన్నారు.

దుష్యంత్ శ్రీధర్

నూతన కాలమానిని ఆవిష్కరణ

చామరాజపేట రాఘవేంద్రకాలనీలోని ముళబాగిలు శ్రీపాదరాజర మఠంలో పీఠాధిపతి శ్రీసుజయనిధి తీర్థరు 2026 నూతన ఏడాది క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాత్రికేయుడు ఎన్.ఎస్.సుధీంద్రరావు, మఠం వ్యవస్థాపకుడు రవీంద్రకులకర్ణి పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, బెంగళూరు (కెంగేరి)**

అఖిల భారత వాణిజ్య సంఘటన అధ్యక్షుడిగా జయప్ప

బెంగళూరు (కెంగేరి) : గార్డెన్‌సిటీ విశ్వవిద్యాలయం నగరంలో నిర్వహించిన 76వ అఖిలభారత వాణిజ్య సంఘటన వార్షిక సదస్సులో వాణిజ్య నిపుణుడు, సీనియర్ ఉన్నత శిక్షణ పాలనాధికారి ఆచార్య ఎం.జయప్పను భారత వాణిజ్య సంఘటన నూతన అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఈయన 77వ భారత వాణిజ్య సంఘటన సదస్సుకు నేతృత్వం వహించనున్నారు. శిక్షణ, పరిశోధన, వృత్తిపర కార్యక్రమాలకు ఆయన మార్గదర్శకం ఇవ్వనున్నారని విశ్వవిద్యాలయం ప్రతినిధులు తెలిపారు.

బంగ్లాదేశ్‌లో హత్యలను ఖండిస్తూ నిరసన

ముళబాగిలు, న్యూస్‌టుడే : బంగ్లాదేశ్‌లో హిందువుల హత్యలను ఖండిస్తూ పట్టణంలో శుక్రవారం నిరసనలు మిన్నంటాయి. బజరంగదళ్, సంఘ పరివార్, భాజపా కార్యకర్తలు శుక్రవారం ఆందోళన చేపట్టారు. జిల్లా బజరంగదళ్ అధ్యక్షుడు ఓంశక్తి చలపతి మాట్లాడుతూ ఆ దేశంలో హిందువులపై జరుగుతున్న దాడులను ఆపడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు తహసీల్దార్ గీతకు వినతి పత్రం సమర్పించారు. బజరంగదళ్ జిల్లాధ్యక్షుడు చలపతి, పళ్లిగరపాళ్య వెంకటేశ్, ఆర్‌ఎస్ఎస్ నారాయణప్ప, కె.జె.జయరామ్, నంగలి విశ్వనాథరెడ్డి, శక్తిప్రసాద్, పి.ఎస్.రమేశ్, వి.జయప్ప తదితరులు పాల్గొన్నారు.

అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న సంఘ్ పరివార్, భాజపా కార్యకర్తలు

వైభవంగా సుబ్రహ్మణ్య బ్రహ్మరథోత్సవం

బ్రహ్మరథోత్సవంలో భక్తజనం

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్, వెంకటరమణప్ప

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని నాగలమడక గ్రామంలో భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్న అంత్య సుబ్రహ్మణ్యస్వామి బ్రహ్మరథోత్సవం శుక్రవారం అశేష భక్తుల మధ్య అత్యంత వైభవంగా సాగింది. స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్, మాజీ మంత్రి వెంకటరమణప్ప, ఏడీసీ తిప్పేస్వామి, ఏఎస్పీ పురుషోత్తం, డీవైఎస్పీ మంజునాథ, ఏసీ గోటూరు శివప్ప, తహసీల్దార్ వై.రవి, కాంగ్రెస్ నాయకులు సుందరంగా అలంకరించిన రథోత్సవాన్ని లాగి ప్రారంభించారు. భక్తులు గోవిందనామ స్మరణతో రథాన్ని లాగుతూ రథంపైకి పూలు, పండ్లను వేసి మొక్కులు తీర్చుకొన్నారు. పండితులు వేద మంత్రోచ్ఛారణలు పఠిస్తూ అన్నం రాశి మధ్యలో విడిపోయే వరకు పూజలాచరించారు. ఆలయంలో వేకువజాము నుంచి మూల విగ్రహానికి అంకురార్పణ, ధ్వజారోహణ, కల్యాణోత్సవం, ఏకవారు, రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం, హోమాలు, కుంకుమార్చన, ప్రాకారోత్సవం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు బదరీనాథ్ తెలిపారు. భక్తులకు నాగలమడక సుబ్రహ్మణ్య వాసవీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడిపారు.

నీట మునిగి ఇద్దరి మృతి

బెళగావి : రామదుర్గ తాలూకా చుంచనూరు వద్ద కాలువలో ఈతకు దిగి ఇద్దరు బాలలు మరణించారు. బసవరాజ సోమణ్ణవర్ (10), హనుమంత (10)లను మృతులుగా గుర్తించారు. స్థానిక ఈతగాళ్లు మృతదేహాలను వెలికి తీశారు. కటకోళ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వీరిద్దరూ గొర్రెలు కాచేందుకు వెళ్లిన సమయంలో నీటిలో దిగి మునిగిపోయారని పోలీసులు తెలిపారు.

యువ పారా ఒలింపిక్స్‌లో సత్తా

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : దుబాయిలో జరిగిన ఏషియన్ యూత్ పారా ఒలింపిక్స్-2025లో కర్ణాటక క్రీడాకారులు మోహిత్ పాల్, సౌమ్యా, భారతీ భరతేశ్ మూడు బంగారు, రెండు రజత పతకాలను సాధించారు. నగరంలోని జయనగర ఇండియన్ అథ్లెటిక్ అకాడమీలో కోచ్‌లు రోషన్‌బచ్చన్, విక్రమ్ మార్గదర్శకంలో రాటుదేలారు. ఈ సందర్భంగా రోషన్‌బచ్చన్ మాట్లాడుతూ క్రీడాకారులకు సరైన మార్గదర్శకం, క్రమశిక్షణతో కూడిన తర్ఫీదు, ప్రోత్సాహం అందిస్తే పారా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారన్నారు.

కోచ్‌తో మోహిత్‌పాల్, సౌమ్యా, భారతీ భరతేశ్

రేషన్ బియ్యాన్ని పట్టిచ్చిన కరవే కార్యకర్తలు

ముళబాగిలు, న్యూస్‌టుడే : కోలారు నగర శివార్లలోని తమకా సమీపంలోని బాలాజీ రైస్ మిల్లుకు అక్రమంగా రెండు టెంపోల్లో రవాణా అవుతున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం కర్ణాటక రక్షణ వేదిక (క.ర.వే) కార్యకర్తలు కోలారు గల్పేట్ పోలీసులకు పట్టిచ్చారు. పేదలకు అందాల్సిన ఈ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కరవే కార్యకర్తలు డిమాండ్ చేశారు.

నగరంలో నాకాబందీ

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : నగరంలోని వివిధ కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఈ కార్యాచరణలో 31,075 వాహనాలను నిలిపి, వాహనదారులకు ఆల్కోమీటర్లతో పరీక్ష చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 439 మంది పోలీసులకు పట్టుబడ్డారు. ముందురోజు రాత్రి కూడా 24,786 వాహనదారులకు ఆల్కోమీటర్లతో పరీక్ష చేశారు. ప్రమాదాలను తగ్గించే దిశలో ఈ నెల 31 వరకు ఇదే తరహాలో నగర వ్యాప్తంగా నాకాబందీలు, పరీక్షలు చేస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

ఆటోతో వీలింగ్-అరెస్టు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : ఆటోను వీలింగ్ చేస్తూ ప్రమాదకరంగా నడుపుతున్న ఉదయ్ విక్రమ్ (28) అనే డ్రైవరును కేఆర్‌పురం ట్రాఫిక్ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. రహదారి ఖాళీగా ఉంటే నిందితుడు వీలింగ్ చేసేవాడు. సీసీ కెమెరాలతో పాటు, కొందరు తీసిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుని నిందితుడ్ని అరెస్టు చేసి, ఆటోను జప్తు చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

కాలిపోయిన రెండు కార్లు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : జేపీనగర 8వ స్టేజ్ వడ్డెరపాళ్యలో మంజునాథ్ అనే వ్యక్తి నివాసంలో నిలిపి ఉంచిన రెండు కార్లు మంటల్లో కాలిపోయాయి. మంజునాథ్ ఒక పాఠశాల వ్యవస్థాపకుడు. మొదట ఒక కారుకు అంటుకున్న మంటలు పక్కనే ఉన్న ఖరీదైన కారుకు కూడా అంటుకున్నాయి. ఇంటి అవసరాలకు తెచ్చిన టేకు చెక్కలు కూడా కాలిపోయాయి. సమాచారం అందుకుని వచ్చిన అగ్నిమాపక దళ సిబ్బంది మంటల్ని అదుపు చేశారు. కోణనకుంటె ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బోనులో పడిన పులి

చామరాజనగర : గుండ్లుపేట తాలూకా దేపాపుర గ్రామంలోని ఒక పొలంలో ఉంచిన బోనులో పులి పడింది. దేపాపుర, చుట్టుపక్కల ప్రాంతాల్లో పులి సంచరిస్తోందని పలు ఫిర్యాదులు అందాయి. ఈ నెల 13న గురుమల్లప్ప అనే వ్యక్తి పొలంలో ఆవును మేపుతుండగా పులి దాడి చేసింది. ఘటనలో ఆవు మరణించగా, గురుమల్లప్ప తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో బోను ఏర్పాటు చేసిన 11 రోజులకు అందులో పులి పడింది. గురువారం మధ్యాహ్నం గాండ్రింపులు విన్న స్థానికులు అక్కడకు వెళ్లి చూడగా బోనులో పులి కనిపించింది. దాన్ని అటవీశాఖ సిబ్బంది గురువారం సాయంత్రం తమతో తీసుకెళ్లారు.

ఆకట్టుకున్న జానపద ప్రదర్శనలు

తుమకూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని మధుగిరి తాలూకా సాహిత్య సమ్మేళనం శుక్రవారం ఘనంగా కొనసాగింది. కన్నడ సాహిత్య పరిషత్, జోళిగె కళా బళగ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుగిరి సాహిత్య సమ్మేళనం సమారంభంలో జోళిగె కళాబళగం ప్రతిష్ఠానం నిర్వహించిన సోమనకుణిత, డప్పుల వాయిద్యాలు చిట్టి మేళాలు వంటి ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. అనేకమంది జానపద కళాకారులు, ప్రజలు ప్రదర్శనలో పాల్గొన్నారు.

బుర్రల వాయిద్యాలతో సభ్యులు

విద్యతో చక్కని ప్రగతి

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : కళాశాలలో విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సీనియర్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఎంవీ సతీశ్ సూచించారు. శెట్టిహళ్లిలోని విశ్వేశ్వరయ్య విద్యానికేతన్‌లో ఏర్పాటు చేసిన కామన్‌బిల్లు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యాలయాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునందవర్మ, ప్రేమ, అధ్యక్షురాలు సల్లత్‌మేరీ, కార్యదర్శి నాగేగౌడ, కోశాధికారి సీఎం శివకుమార్, కుమార్, ఆరోగ్యప్ప పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సతీశ్, తదితరులు

మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారం

తుమకూరు, న్యూస్‌టుడే : జిల్లా న్యాయ సేవల ప్రాధికార, తాలూకా కోర్టు ఆవరణల్లో జనవరి 2నుంచి ఏప్రిల్ 2వరకు ఈ ప్రత్యేక అభియాన్ చేపడుతున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి .జయంత కుమార్ వెల్లడించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న 82,546 కేసుల్లో 2,402 మధ్యవర్తిత్వ పరిష్కార యోగ్యమైనవిగా గుర్తించగా 161 కేసులు కొలిక్కి వచ్చినట్లు తెలిపారు. న్యాయమూర్తి నూరున్నీసా మాట్లాడుతూ వైవాహిక, కుటుంబ కేసులు, మోటారు వాహనాల ప్రమాదాలు, భూస్వాధీనం వంటి కేసుల్ని త్వరగా, ఉచితంగా పరిష్కరించుకోవడానికి సామాన్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

వివరాలు వెల్లడిస్తున్న న్యాయమూర్తులు జయంత్ కుమార్, నూరున్నీసా

అత్యవసర ద్వారం లేకపోతే కఠిన చర్యలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బస్సుల్లో అత్యవసర ద్వారం లేక పోతే ఎఫ్‌సీ అనుమతులు ఇవ్వబోమని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. శుక్రవారం ఇక్కడ ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చిత్రదుర్గ వద్ద జరిగిన ఘోర ప్రమాదంలో ఆరుగురు సజీవ దాహనం సంఘటనపై శాఖ పరమైన విచారణ సాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కర్నూల్ వద్ద ప్రమాదం జరిగిన తరువాత ఆర్టీసీ బస్సుల్లో పేలుడు పదార్థాలు రవాణా కాకుండా కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రయాణికులు మినహా అనవసరమైన సామాగ్రి రవాణాను అడ్డుకుంటున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సంఘటనకు చిత్రదుర్గ వద్ద జరిగిన సంఘటనకు తేడా ఉందన్నారు. మృతులు, గాయపడిన వారికి ముఖ్యమంత్రి పరిహారం ప్రకటిస్తారని తెలిపారు.

ప్రజలు నీతిగా జీవించాలి

కుదురుగెరెలో కేకు కత్తిరిస్తున్న పాస్టర్లు

చిన్నారులతో బెంజిమన్, సంఘ సభ్యులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ప్రజలు నీతిగా జీవిస్తే సమాజం బాగుపడుతుందని ట్రినిటీ బైబిల్ చర్చి పాస్టర్ ఎంబీ మోసెస్ తెలిపారు. గురువారం రాత్రి దాసరహళ్లి సమీపం కుదురుగెరెలో ఉన్న ట్రినిటి బైబిల్‌చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సమాజంలో ఉన్న ప్రజలను నీతిమంతులుగా చేసేందుకు ఏసుక్రీస్తు భూమి మీదకు వచ్చారన్నారు. క్రీస్తు చూపించిన మార్గంలో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాస్టర్ కృపాస్వరూప్, తాయి హనుమక్క తదితరులు హాజరయ్యారు. బాలలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

బెంగళూరు (జాలహళ్లి) : యేసుక్రీస్తు లోక రక్షణకు జన్మించి పామరులను పండితులుగా మార్చారని తెలుగు ప్రార్థనాలయం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.బెంజిమన్ తెలిపారు. మోహన్‌కుమార్ నగర్‌లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రతి మనిషీ క్రీస్తు చూపిన మార్గంలో నడచుకోవాలన్నారు. తమ సంఘాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా తెలుగు క్రైస్తవ భక్తిగీతాలకు చిన్నారులు నృత్యం చేశారు. కార్యక్రమంలో ప్రముఖులు శాంతమ్మ, మేరీ, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

రోడ్డెక్కిన కొత్త సిటీ బస్సులు

బస్సుకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాటిల్

రాయచూరు, న్యూస్‌టుడే: నగర పరిధిలో సంచరించే కొత్త సిటీ బస్సులు రయ్ రయ్ మంటూ రోడ్డెక్కాయి. ఆర్టీసీ సంస్థ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్ బస్సులకు పూజలు చేశారు. 16 కొత్త బస్సుల్ని ప్రయాణికులకు అంకితం చేశారు. ఆయన మాట్లాడుతూ కొత్త బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్యాణ కర్ణాటక ఆర్టీసీ బలోపేతంలో భాగంగానే వీటిని మంజూరు చేశారని తెలిపారు. 187 హెచ్.పి. సామర్థ్యం కల్గిన బీఎస్ 6 ఇంజిన్, ఎల్ఈడీ ట్యూబ్‌లైట్లు, నాలుగు సీసీ కెమెరాలు, స్వయం చాలిత అగ్నిమాపక యంత్రాలు, లొకేషన్ ట్రాకింగ్, రివర్స్ పార్కింగ్ అలారం వంటి ఆధునిక వ్యవస్థలు ఈ బస్సుల ప్రత్యేకతన్నారు. ఎమ్మెల్యే పాటిల్.. నియంత్రణాధికారి చంద్రశేఖర్, సాంకేతిక ఇంజినీర్ నాగరాజ్ వరాద్, పరిపాలన అధికారి దేవరాజ్, డిపో మేనేజర్ నానేగౌడ, భద్రత, రక్షణాధికారి శ్రీనివాస్‌తో కలిసి కొత్త బస్సులో ప్రయాణించారు.

సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

నూతన ప్రతినిధులతో శివానంద, లోకేశ్

రాయచూరు, న్యూస్‌టుడే: నిబద్ధతతో పనిచేసే పాత్రికేయుల ప్రయోజనాలను సదా కాపాడతామని కర్ణాటక కార్యనిరత విలేకర్ల సంఘం రాష్ట్రాధ్యక్షుడు శివానంద తగడూరు హామీ ఇచ్చారు. సంఘానికి కొత్తగా ఎన్నికైన ప్రతినిధులు గురువారం రాత్రి కన్నడ భవన్‌లో పదవీ స్వీకార ప్రమాణం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న శివానంద మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న విలేకరులకు చేయూత ఇచ్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. బ్లాక్ మెయిల్‌కు పాల్పడే విలేకర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ విలేకర్ల అందరికీ బస్సు పాస్‌లను ఇచ్చేందుకు సమాచార పౌర సంబంధాల శాఖలోని నియమాలను సవరించాలని సీఎంకు విజ్ఞప్తి చేయగా..ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆరోగ్య సంజీవని పథకాన్ని గుర్తింపు కార్డులు ఉన్న వారికే కాక అందరికీ వర్తింప చేయాలన్న డిమాండు తీరే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూనే ఉంటామన్నారు. రాష్ట్ర సమితి సభ్యుడు బసవరాజ నాగడదిన్ని, మాజీ సభ్యుడు శివమూర్తి హిరేమఠ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధయ్య స్వామి కుకనూరు తదితరులు హాజరయ్యారు.

'పౌర హక్కులను నిర్వీర్యం చేసే కుట్ర'

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న భాజపా శ్రేణులు

రాయచూరు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్వేష ప్రసంగాలు, నేరాల బిల్లును వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టింది. జిల్లా అధ్యక్షుడు వీరనగౌడ పాటిల్, రాయచూరు శాసనసభ్యుడు శివరాజ్ పాటిల్ ప్రసంగిస్తూ పౌరుల స్వేచ్ఛ, హక్కులు, వాక్ స్వాతంత్ర్యాన్ని నిర్వీర్యం చేసేందుకు ముసాయిదా తయారు చేశారని ఆరోపించారు. రాజకీయ పార్టీలు, సామాజిక కార్యకర్తలు, సోషల్ మీడియా, పాత్రికేయుల గళాన్ని నొక్కే ఉద్దేశంతో రూపొందించారన్నారు. సర్కారు అసంబద్ధ నిర్ణయాలను విమర్శించినా, తప్పుపట్టినా ద్వేష ప్రసంగంగా నమోదు చేస్తారని తెలిపారు. అసలు ప్రశ్నించరాదన్న తలంపుతో ముసాయిదాకు రూపకల్పన చేశారా? అని నిలదీశారు. సామాజిక సామరస్యం పేరిట ప్రజాస్వామ్యాన్ని బలహీన పరిచే కుట్రలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు, మాధ్యమ రంగం, కన్నడ సంఘాలను బెదిరించాలన్న దురుద్దేశాలు బిల్లులో ఉన్నందున ఆమోదం తెలపవద్దని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. అనంతరం రాయచూరు తహసీల్దార్ సురేష్ వర్మకు వినతిపత్రం అందచేసి ప్రభుత్వానికి పంపాలని కోరారు. ఆందోళనలో నగరాధ్యక్షుడు ఉట్కూరు రాఘవేంద్ర, మీడియా బాధ్యుడు వి.పి.రెడ్డి, నాయకులు రాజకుమార్, సంతోష్ రాజగురు, రవీంద్ర జల్దార్, కడుగోలు రామచంద్ర, బండేశ్ వల్కందిన్ని, భీమణ్ణ మంచాల, డాక్టర్ నాగరాజ్ తదితరులు హాజరయ్యారు.

ప్రతి తెలుగింటికీ కాలమానిని అందిస్తాం

క్యాలెండర్‌ను విడుదల చేసిన అధ్యక్షుడు, డైరెక్టర్లు

సింధనూరు: సంఘాలు సమాజం అభివృద్ధితో పాటు సేవా కార్యాలకూ ముందుండాలి..ఆ దిశలో కమ్మవారి సంఘం అంకితభావంతో పనిచేస్తోందని సింధనూరు తాలూకా అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఈజే.హొసళ్లిక్యాంపులోని శ్రీయలమంచలి వాసుదేవరావు కల్యాణ మండపం వద్ద ఉన్న కార్యాలయంలో ఆయన సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ప్రతి తెలుగింటికీ క్యాలెండర్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మల్లిన శేషగిరిరావు ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు.

రాగి అంబలి.. జొన్న కిచిడీ!

'చిరు' ఘుమఘుమలు వాహ్వా!

హావేరి, న్యూస్‌టుడే: చిరుధాన్యాలతో చేసుకునే వంటకాలు, ఆహారం మంచిదని పౌష్టికాహార నిపుణులు చెవినిల్లు కట్టుకుని చెబుతున్నారు. చిరుధాన్యాలను ఉపయోగించి మనం అందరం మరిచిపోయిన వంటకాల పోటీని హావేరి వ్యవసాయ శాఖ, జిల్లా పాలన యంత్రాంగం, జిల్లా పంచాయతీ సంయుక్తంగా నిర్వహించింది. ఈ పోటీల్లో జిల్లా నుంచి 58 మంది రైతు మహిళలు పాల్గొన్నారు. జొన్న రొట్టె, సంగటి, రాగి రొట్టె, వేరుసెనగ, నువ్వులు, చిలకడదుంప తదితరాలను ఉపయోగించి చేసిన బొబ్బట్లు, చక్రాలు, కారం చెక్కలు, మసాలా వడలు, హుగ్గి (పాయసం), జొన్న అంబలి, అరిసెలు, సిరిధాన్యాల సలాడ్, బర్ఫీ, కటకల్ రొట్టె, కజ్జికాయలు, అప్పడాలు, వడియాలు, నూడిల్స్, జామున్, హల్వా, జొన్న కిచిడీతో బెల్లం పాలు తదితరాలను పోటీదారులు తయారు చేశారు. కొత్తిమీర, కరివేపాకు, ఉల్లి, వెల్లుల్లి, ముల్లంగి, క్యారెట్, టమాటా, కీర దోస, అరటి బోదె తదితరాలను తాము చేసిన వంటకాలకు అలంకరణగా ఉపయోగించుకున్నారు. మరికొందరు చేమంతి, గులాబీ తదితరాలతో అలంకరణ చేశారు. వంటకాలను చేయడం, అలంకరణ, రుచి, చూడగానే ఆకట్టుకునే ఉన్న వాటికి గురువారం బహుమతులను అందజేశారు. మొదటి విజేతకు రూ.5 వేలు, రెండో విజేతకు రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు అందించారు. వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు మల్లికార్జున తదితరులు పాల్గొంటున్న ఈ కార్యక్రమం శనివారం ముగియనుంది.

మార్కెట్‌ను ముంచెత్తిన ఎర్ర కంది

ప్రధాన మార్గంలో వాహన సంచారానికి ఇబ్బందులు

రహదారి మీదనే ఆరబోత

రాయచూరు: స్థానిక వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల సంస్థ (ఏపీఎంసీ)కు శుక్రవారం ఎరుపు రకం కంది ధాన్యం ముంచెత్తింది. వర్తకులు డబ్బు వెంటనే చెల్లిస్తుండటంతో తెలుగు రాష్ట్రాలు, జిల్లాలోని లింగసూగూరు, దేవదుర్గ, పొరుగున ఉన్న యాదగిరి జిల్లా నుంచి ఇబ్బడిముబ్బడిగా తీసుకొస్తున్నారు. మార్కెట్టులోని షెడ్లలో మూడొంతుల ప్రాంతాన్ని కంది రాసులు ఆక్రమించాయి. లోపల స్థలం సరిపోనందున రహదారి మీదనే ఆరబోశారు. దాంతో ముఖ్య రోడ్డులో సంచార సమస్య ఏర్పడింది. టెంపోలు, ట్రాక్టర్లు, లారీలు ఒకే రహదారిలో సంచరిస్తున్నాయి. ఏపీఎంసీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం డిసెంబరు 26న మొత్తం 8009 క్వింటాళ్ల విక్రయాలు జరిగాయి. తెల్ల రకం కేవలం కొన్ని క్వింటాళ్లు మాత్రమే ఉన్నట్లు నమోదైంది. ఈ ఏడాది సీజన్ మొదలయ్యాక ఈ రోజే అత్యధికంగా తరలి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కేంద్రం క్వింటాల్‌కు ఖరారు చేసిన ధర రూ.8 వేలు. ఏపీఎంసీలో ఈ రేటు పలకలేదు. కనిష్ఠంగా రూ.6089, గరిష్ఠంగా రూ.7426, మాదిరి రూ.7060 చెల్లించారు. ఎక్కువ మంది రైతులు మాదిరి ధరకే అమ్ముకున్నారు. సీజన్ ఆరంభం అక్టోబరు నుంచి ధర నిస్తేజంగానే ఉంది. 10 రోజుల క్రితం జిల్లా వ్యాప్తంగా సేకరణ కేంద్రాలు తెరిచారు. దాంతో మార్కెట్లో పోటీ పెరిగి గిట్టుబాటు లభించగలదని కర్షకులు ఆశించారు. ఇక పెరిగే అవకాశం లేదని భావించి నష్టానికే అమ్మేస్తున్నారు. ఎకరాకు నాలుగు క్వింటాళ్లు తేవాలన్న పరిమితి విధించిన దాన అన్నదాతలు తొలి నుంచి మొగ్గు చూపడం లేదని రైతు నాయకులు విశ్లేషిస్తున్నారు. సంక్రాంతి పండగ తర్వాత విపణికి తెచ్చే పంట తగ్గగలదని భావిస్తున్నారు.

పోలియో టీకా.. వందశాతం విజయవంతం

డీహెచ్‌ఓ సురేంద్రబాబు

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతమైనట్లు డీహెచ్‌ఓ డాక్టర్ సురేంద్రబాబు తెలిపారు. ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగిన పోలియో ఇమ్యునైజేషన్‌లో 100.01 శాతం ప్రగతిని సాధించినట్లు వెల్లడించారు. ఐదేళ్ల లోపు ఉన్న 2, 59, 984 మంది చిన్నారులకు టీకా ఇవ్వాలని నిర్దేశించగా.. తొలి రోజు 2, 47, 052 మందికి వ్యాక్సిన్ ఇచ్చారని వివరించారు. చివరి మూడు రోజులు 12, 932 పిల్లలకు ఇచ్చి లక్ష్యాన్ని అధిగమించారని తెలిపారు. 601 సంక్షిప్త వసతి ప్రదేశాలు, 203 వలస ప్రాంతాలకు చేరుకుని చుక్కల మందు వేశారన్నారు. సంతలు, మార్కెట్, బస్టాండ్, రద్దీ ఉండే చోట్లలో 53, ఇటుకబట్టీలు, కట్టడ పనుల వద్ద 33 సంచార బృందాలు వెళ్లాయని వివరించారు. 1132 టీకా కేంద్రాలు, ఇంటింటికీ తిరిగిన 1133 బృందాలు, 248 సూపర్‌వైజర్లు, రిమ్స్, నవోదయ వైద్య కళాశాల, రోటరీ, లయన్స్, రెడ్ క్రాస్ సంస్థల, స్వచ్ఛంద సంస్థల సహకారంతోనే వందశాతం దాటిందని విపులీకరించారు.

నియమాలను ఉల్లంఘించి నియామకాలు

రాయచూరు, న్యూస్‌టుడే: 'రాయచూరు వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయంలో నియమాలను ఉల్లంఘించి నేరుగా 75 మందిని సహ అధ్యాపకులుగా నియమిస్తూ అధిసూచన(నోటిఫికేషన్)ను వెలువరించారు. అక్రమ నియామక ఆదేశాలను రద్దు చేయకపోతే వీసీ వద్ద ఆందోళన చేస్తామని దళిత ఉన్నత శిక్షణ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సంచాలకుడు అంబణ్ణ ఆరోలికర్ హెచ్చరించారు. ఆయన శుక్రవారం పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీని వెనుక ఉన్నత అధికారుల హస్తముందని, డబ్బులు చేతులు మారాయన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. దళితులు, గిరిజనుల సంక్షేమానికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించడంలో అధికారులు విఫలయ్యాయరని తెలిపారు. వ్యవసాయ విజ్ఞాన కేంద్రానికి విడుదల చేసిన నిధులను ఖర్చు చేశారే కాని లెక్కలు చూపకపోవడంతో అనుమానం తలెత్తిందన్నారు. సమావేశంలో ప్రతినిధులు అనిల్‌కుమార్, మల్లేష్, రాజు, రాఘవేంద్ర బోరెడ్డి ఉన్నారు.

దళపతికే అవమానమా?

పోలీసులకు జేడీఎస్ ఫిర్యాదు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: మాజీ ప్రధాని, జనతాదళ్ (ఎస్) జాతీయ అధ్యక్షుడు హెచ్‌డీ దేవేగౌడను అవహేళన చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారని నగర పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్‌కు పార్టీ న్యాయవిభాగం అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ ఫిర్యాదు చేశారు. హాలుమత హితరక్షణ సమితి ప్రధాని మంజునాథ్, ఒక్కలిగ హితరక్షణ వేదికె అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మధ్య జరిగిన సంభాషణల ఆడియో చిత్రాలన్నీ వైరలవుతున్నాయి. దేవేగౌడ కులం, అధికారం, వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వారిని, వాటిని ఇతరులకు షేర్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇచ్చిన ఫిర్యాదులో ప్రదీప్ కోరారు.

ప్రతిష్ఠాత్మకంగా ముఖ్యమంత్రి పర్యటన

అంబామఠంలో అడుగడుగునా పరిశీలిస్తున్న రాయచూరు జిల్లాధికారి

సింధనూరు, న్యూస్‌టుడే: జనవరి 3న ప్రారంభం చేయనున్న శక్తిపీఠం సింధనూరు తాలూకా అంబామఠం అంబాదేవి జాతర, అదే రోజున వేడుకను ప్రారంభించేందుకు వస్తున్న ముఖ్యమంత్రి సిద్దరామయ్య పర్యటనను అన్ని ప్రభుత్వ శాఖలు ప్రతిష్ఠగా తీసుకుని పనిచేయాలి, ఎక్కడ చిన్నపాటి లోపం జరగకూడదని శ్రద్ధ వహించాలని రాయచూరు జిల్లాధికారి నితీశ్ వివిధ శాఖల అధికారులను సూచించారు. ఆయన శుక్రవారం సింధనూరు చేరుకుని అంబామఠంలో జాతర ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అంబామఠం వార్షిక జాతర ఓ ఎత్తైతే ఈసారి స్వయంగా ముఖ్యమంత్రి వస్తున్నందున భద్రత ఏర్పాట్లు మరింత పటిష్ఠంగా ఉండాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఎక్కడా శుభ్రత లోపాలు కనిపించరాదని సూచించారు. ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలి. ఏ భక్తునికి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలన్నారు. నూతనంగా నిర్మాణం అవుతున్న ఆలయ పనులను చూశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలతో సమావేశమై చర్చలు జరిపారు. తహసీల్దార్ అరుణ్, ఈఓ చంద్రశేఖర్, ఆలయ సమితి అధ్యక్షుడు రంగనగౌడ ఆయన వెంట ఉన్నారు.

28న హాస్య సంకలనం విడుదల

రాయచూరు, న్యూస్‌టుడే: రచయిత వెంకటేష్ బాగలవాడ రచించిన 'నిమగె తిళియదిల్ల బిడి' (మీకు తెలియదు వదిలి పెట్టండి) అనే హాస్య సంకలనాన్ని ఈ నెల 28న కర్ణాటక సంఘంలో విడుదల చేస్తారని శ్రుతి సాహిత్య మేళా అధ్యక్షుడు మురళీధర కులకర్ణి వెల్లడించారు. ఆయన శుక్రవారం పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్ణాటక సంఘం అధ్యక్షుడు కె.శాంతప్ప ఆవిష్కరిస్తారని, రాజ్యోత్సవ పురస్కార గ్రహీత జయలక్ష్మి మంగళమూర్తి అధ్యక్షత వహిస్తారని, సంకలనాన్ని లక్ష్మీకాంత్ పరిచయం చేస్తారని వివరించారు. సమావేశంలో బ్రాహ్మణ సమాజం జిల్లా అధ్యక్షుడు రమేష్ కులకర్ణి, ప్రముఖులు వెంకటేష్ కులకర్ణి, వెంకటేష్, గురురాజ పాల్గొన్నారు.

పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత శిక్షణ

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న నరసింహ

మాన్వి, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం ఉచిత తర్ఫీదు ప్రారంభించినట్లు సేవాక్ శిక్షణ సంస్థ అధ్యక్షుడు కె.ఇ.నరసింహ తెలిపారు. శుక్రవారం ఆయన సేవాక్ కెరియర్ అకాడమీని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులను పీయూసీ నుంచే పోటీపరీక్షలకు సిద్ధం చేసేందుకు, అవగాహన కల్పించేందుకు శిక్షణ కేంద్రాన్ని తెరిచినట్లు చెప్పారు. ఎస్‌డీఏ, ఎఫ్‌డీఏ, బ్యాంకింగ్, పోలీస్, రెవెన్యూ తదితర పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు తమ శిక్షణ ఎంతగానో ఉపయోగపడనుందన్నారు. ప్రతి శుక్ర, శనివారాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు శిక్షణ తరగతుల్ని పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి కె.విజయలక్ష్మి, సహ కార్యదర్శి కె.రవివర్మ, శిక్షకులు హెచ్.టి.నాయక్, హుసేన్‌బాషా, ఆంజనేయ, ఆరీఫ్, చంద్ర జానేకల్ తదితరులు పాల్గొన్నారు.

వికృత కాముకుడి అరెస్టు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే: ప్రైవేటు ఆసుపత్రిలో నర్సులు దుస్తులు మార్చుకునే గదిలో తన చరవాణి ఉంచి, వీడియో రికార్డు చేసుకుంటున్న సువేంద్ మొహంత అనే వికృత కాముకుణ్ని అన్నపూర్ణేశ్వరినగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఏడాది నుంచి నగరంలోని ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌లో నిందితుడు పని చేస్తున్నాడు. అక్కడే పని చేస్తున్న ఒక నర్సు అతని ప్రేమను నిరాకరించింది. ఆమెపై కోపంతో నర్సులు దుస్తులు మార్చుకునే గదిలో చరవాణిలో రికార్డు చేసుకున్నాడని గుర్తించారు. ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ చేతన్ ఫిర్యాదుతో పోలీసులు అతన్ని అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

హనీమూన్‌కి వెళ్లొచ్చి.. వివాహిత ఆత్మహత్య

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే: ఆత్మహత్యకు ప్రయత్నించి, చికిత్స పొందుతూ గానవి (26) అనే నవ వివాహిత శుక్రవారం మరణించింది. గత అక్టోబరు 29న సూరజ్ అనే యువకునితో ఆమెకు వివాహమైంది. పది రోజుల కిందటే హనీమూన్‌కు శ్రీలంకకు వెళ్లారు. అక్కడ గొడవ జరగడంతో గత ఆదివారమే బెంగళూరుకు తిరిగి వచ్చారు. తల్లిదండ్రులకు ఫోన్ చేయడంతో ఆమెను రామమూర్తినగరలోని పుట్టింటికి తీసుకువచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఆమె ఇంట్లో బలవన్మరణానికి ప్రయత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను తక్షణమే ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటికే ఆమె మెదడు నిష్క్రియంగా మారిందని తెలిసి వెంటిలేటర్‌పై ఉంచారు. చికిత్స పొందుతూ ఆమె మరణించిందని వైద్యులు ప్రకటించారు. ఆమె భర్త, అత్తింటివారి వేధింపులతోనే తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని గానవి తండ్రి శశికుమార్ ఫిర్యాదుతో రామమూర్తినగర ఠాణా పోలీసులు శుక్రవారం దర్యాప్తు చేపట్టారు.

బాలలకు బైకు తాళాలు ఇవ్వొద్దు

ట్రాఫిక్ పోలీసు స్టేషను మైదానంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పుట్టమాదయ్య

సింధనూరు, న్యూస్‌టుడే: ఒక్క సింధనూరు మాత్రమే కాదు.. ప్రతిచోటా ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం తల్లిదండ్రుల నిర్లక్ష్య భావం కూడా కొంత తోడవుతోందని రాయచూరు జిల్లా ఎస్పీ పుట్టమాదయ్య పేర్కొన్నారు. ఆయన శుక్రవారం సింధనూరు పీడబ్ల్యూడీ క్యాంపులోని ట్రాఫిక్ పోలీసు స్టేషనులో అపరాధ నియంత్రణా మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్ల వయసు నిండని పిల్లలకు బైకు నడపడానికి ఇవ్వవద్దని ఎస్పీ గట్టిగా హెచ్చరించారు. తెలిసీ తెలియని వయసులో బైకులు ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఈ పిల్లల కారణంగా ఎక్కువ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఒక్క సింధనూరులోనే ఈ నెలలో 150 బైకులు పట్టుకున్నాం..వీరికి రూ.25 వేల జరిమానా విధించాలి, మొదటి సారి అని కేవలం రూ.500 మాత్రం విధించామన్నారు. ఇకపై రూ.25 వేల జరిమానా తప్పనిసరి చేస్తామని అన్నారు. పిల్లలకు మీ బైకు తాళాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. డీఎస్పీ చంద్రశేఖర్, టౌన్ పీఐ వీరారెడ్డి, ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ హిరేమఠ్ పాల్గొన్నారు.

'సీబర్డ్' చోదకుడి విషాదాంతం


మహమ్మద్ రఫిక్

చిత్రదుర్గం, న్యూస్‌టుడే: చిత్రదుర్గ జిల్లా హిరియూరు సమీపాన గురువారం తెల్లవారుజామున భయానక రహదారి ప్రమాదానికి ప్రత్యక్ష సాక్షి, సీబర్డ్ విలాసవంత బస్సు చోదకుడు మహమ్మద్ రఫిక్ (29) కోలుకోలేక కన్నుమూశాడు. గొర్లత్తు గ్రామ శివార్లలో ఆ బస్సును ఓ కంటైనర్ ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే ఆరుగురు దుర్మరణం చెందగా.. గాయపడిన వారిలో రఫిక్ ఒకరు. రఫిక్ నడుపుతున్న ఆ బస్సు మంటల్లో తగలబడి పెను శోకాన్ని మిగిల్చింది. గాయపడిన ఆయనను హుబ్బళ్లి వైద్యశాలకు తరలించినా ప్రయోజనం లేకపోయింది. శుక్రవారం ఆయన తుదిశ్వాస వదిలాడని అధికారులు ధ్రువీకరించారు. బెంగళూరు- గోకర్ణ మధ్య తిరిగే ఆ వాహనానికి రఫిక్ చాన్నాళ్లుగా సేవలందించారు. సంఘటన సమయంలో కూర్చున్న చోటే ఇరుక్కుపోయిన ఆయన శక్తినంతా కూడదీసుకుని మంటల్లో చిక్కకుండా బయటపడినా చివరికిలా కన్నుమూశారు. హావేరి జిల్లా శిగ్గావి పట్టణానికి చెందిన ఆయన కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. సంఘటనపై విచారణ బృందానికి కీలక సాక్షిగా మారాల్సిన వ్యక్తి కనుమరుగైపోయారు.

ముందుచూపు లేకే పెనుముప్పు

చిత్రదుర్గ మార్గం.. మహా ప్రమాదం

చిత్రదుర్గ పరిసరాల్లో ప్రమాదమంటే.. తీవ్రత ఇలానే ఉంటుంది


పగటి వేళ ఇలా ప్రశాంతంగా కనిపించినా.. అర్ధరాత్రికి మోతెక్కే వాహనాల రొద

చిత్రదుర్గం, న్యూస్‌టుడే: రాజధాని నగరం బెంగళూరు.. రేవు విహార కేంద్రం గోకర్ణ మధ్య దూరం 500 కిలోమీటర్లు. సరిగ్గా మధ్యప్రాంతంలో ఉంటుంది చిత్రదుర్గం. దక్షిణ భారతంలో అత్యంత రద్దీగా కానవచ్చే 848 కిలోమీటర్ల ప్రధాన రహదారి బెంగళూరు- పుణె మధ్య విస్తరించింది. ఈ మార్గంలో ప్రమాదాలకు నట్టిల్లుగానూ చిత్రదుర్గం పేరుపడింది. పలు జాతీయ రహదారులకు ఇది కూడలిగా మారిన వేళ.. ప్రమాదాల తీవ్రత అంతే స్థాయిలో ఉంటోంది. ఈ మార్గం ఆరు వరుసలతో ఎలాంటి వాహన దారుడినైనా వేగంగా దూసుకెళ్లేలా రెచ్చగొట్టేలా ఉంటుంది. ఆవేగమే చివరికి పెను ముప్పు తెచ్చిపెడుతుంది. ప్రస్తుత చలి, మంచు కాలంలో ఈ ముప్పు తీవ్రత గురువారం తెల్లవారుజామున స్పష్టంగా చూసిన రాష్ట్ర ప్రజలు వణికిపోయారు. బెంగళూరు నుంచి దేశ వాణిజ్యరాజధాని ముంబయి, అక్కడికి చేరువలోని పుణెకు వెళ్లాలంటే ఇదొక్కటే మార్గం. మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల్లోని కీలక ప్రాంతాలను చేరువ చేసేది ఇదే.

★ బెంగళూరు నుంచి రాజస్థాన్ దిశగా ఉన్న రాష్ట్రాలకు సరకు తరలించడానికి ఈ 48వ జాతీయ పథం ఆధారం. దీనిపై ఒత్తిడి వర్ణించలేనంతగా పెరిగిపోయింది. సరకు రవాణా వాహనాలతోపాటు విలాసవంత ప్రయాణికుల వాహనాలూ ఎక్కువే. రానున్న 20 సంవత్సరాల అవసరాలను పరిగణనలోనికి తీసుకుని నిర్మించిన మార్గాన్ని వాహన చోదకులు ఇష్టానుసారం వినియోగించుకోవడం, నిద్రలేకుండా నడపడంతో ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నారు.

★ ఒకప్పుడు రాత్రిపూట ప్రయాణం ఎంతో సుఖవంతమని భావించేవారు. ఈ ఆధునిక మార్గాలు దుర్భర అనుభవాలను మూటగడుతున్నాయి. బెంగళూరు దిశగా సాగే వాహనాలు మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లో గతంలో ప్రమాదాల బారిన పడినట్లే.. చిత్రదుర్గ పరిసరాలకూ భయాన్ని చవిచూపించే ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గురువారం తెల్లవారుజామున హిరియూరు- శిర మధ్య 'సీబర్డ్' వాహనం కాలిపోయిన తీరు భయానకం.

★ గంటకు వేల కొద్దీ వాహనాలు కదలిపోయే ఈ బెంగళూరు- పుణె జాతీయ రహదారి అనేకచోట్ల అవైజ్ఞానికంగా నిర్మించారనే అపవాదు లేకపోలేదు. డివైడర్లు, వంతెనలు, కింది వంతెనలు, సర్వీసు మార్గాలు ఏమంత సురక్షితంగా లేవనే ఆరోపణలున్నాయి. ఈదారిని 'దశపథం' (పది వరుసలు)గా విస్తరించడానికి ప్రతిపాదనలు చేశారు. ఆ దారి సిద్ధమైతే వాహనాలు మరింత తిన్నగా వెళతాయనే అంచనాలున్నా.. ప్రస్తుత పరిస్థితులు నిత్యం భయపెడుతున్నాయి. ఇప్పటికే అనేక చోట్ల సర్వీసు మార్గాలు అరకొరగానే పూర్తి చేశారు. ఈ దారిపైకి ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు ప్రవేశించరాదనే నిబంధన ఉన్నా.. అవి దూసుకుపోతూనే ఉన్నాయి. డివైడర్లను ఏదైనా వాహనం ఢీకొంటే.. ఇక ముప్పు తీవ్రత అంచనాలకు అందడం లేదు. తాజా ప్రమాదానికి కంటైనర్ వాహనం డివైడర్‌ను ఢీకొని.. అటువైపు వెళుతున్న బస్సు మీదకు దూసుకురావడమే కారణం. ఇలాంటి ప్రమాదాలతో కోట్లాది రూపాయల ఆస్తినష్టం వాటిల్లుతోంది.

★ వాహన చోదకులను ఈ మార్గంలో నియంత్రించడానికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. మద్యం తాగి నడపడం, అతివేగం కట్టడి చేయలేదు. టోల్‌గేట్ల వద్ద వసూలు తప్ప.. తనిఖీలు మృగ్యం. సురక్షిత ప్రయాణ మార్గాలుగా వీటిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వాల భుజస్కంధాలపైనే ఉంది.

స్టాఫ్‌నర్సు గొంతు కోసేశాడు

ప్రేమికుడి దుశ్చర్య

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: తనను వివాహం చేసుకోవాలని కోరిన మమత (39) అనే మహిళను సుధాకర్ (28) అనే వ్యక్తి గొంతు కోసి హత్య చేశాడు. జయదేవ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్న మమత అవివాహిత. తన కన్నా ఆమె పెద్దదని తెలిసినా సుధాకర్ ప్రేమించాడు. కుమారస్వామి లేఅవుట్‌లో తన స్నేహితురాలితో కలిసి ఆమె బాడుగ ఇంట్లో ఉండేది. అక్కడే సుధాకర్ ఆమెను తరచూ కలుసుకునేవాడు. ఇటీవల అతనికి మరో యువతితో కుటుంబ సభ్యులు వివాహాన్ని నిశ్చయించుకున్నారని తెలుసుకుని, తననే వివాహం చేసుకోవాలని కోరింది. తనను వివాహం చేసుకోకపోతే, నీ జీవితాన్ని నరకం చేస్తానని బెదిరించింది. ఇదే విషయమై వారిద్దరి మధ్య గొడవ జరిగింది. డిసెంబరు 24 రాత్రి మమత రూమ్మేటు ఊరికి వెళుతుందని, ఆమె ఒక్కర్తే ఉంటుందని తెలుసుకుని గదికి వచ్చాడు. మళ్లీ గొడవ తలెత్తింది. చివరికి.. కత్తితో ఆమె గొంతు కోసి పరారయ్యాడు. హత్య విషయం గురువారం రాత్రి వెలుగులోకి వచ్చింది. కుమారస్వామి లేఅవుట్ ఠాణా పోలీసులు గాలింపు పూర్తి చేసి నిందితుడ్ని శుక్రవారం ఉదయం అరెస్టు చేశారు.

విమానాశ్రయం వద్ద చిరుత

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి విమానాశ్రయం వద్ద ఒక చిరుత కనిపించిందని అటవీ శాఖ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న ప్రధాన అటవీ సంరక్షణ అధికారి కేవీ వసంత రెడ్డితో ఇతర అధికారులు వివేక కవరి, వీహెచ్ పరిమళ, విమానాశ్రయం డైరెక్టర్ రూపేశ్ కుమార్ తదితరుల నేతృత్వంలోని సిబ్బంది విమానాశ్రయం, గామనగట్టి ప్రాంతంలో గాలింపు చేపట్టారు. చిరుత రాకపోకలను గుర్తించేందుకు కెమెరా ట్రాపులు, బోనులు ఏర్పాటు చేశారు. రాత్రి ఏడు నుంచి ఉదయం ఏడు వరకు గామనకట్టి ప్రాంతంలో ఎవరూ ఒంటరిగా సంచరించవద్దని అటవీశాఖ అధికారులు స్థానికులను కోరారు. మాంసాహార వ్యర్థాలు, ఆహారాన్ని రహదారుల పక్కన పారబోయవద్దని వారికి సూచించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

26-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1611.91	1627.64
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	20	331
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	9,031	7,389
నీటి నిల్వ (టి.ఎం.సి)	41.473	85.465

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

రాచనగరి పేలుడు వెనుక కుట్ర?

రంగంలోకి ఎన్ఐఏ బృందం

పేలుడు సంభవించిన ప్రదేశం


మృతురాలు మంజుల

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరిలో కీలక పర్యాటక వేదిక.. అంబా విలాస్ ప్యాలెస్ వెలుపల జయమార్తాండ ప్రవేశ ద్వారం వద్ద గురువారం రాత్రి 8.30 గంటలకు సంభవించిన పేలుడులో మృతుల సంఖ్య రెండుకు చేరుకుంది. గ్యాసు బెలూన్లలో నింపే హీలియం సిలిండర్ పేలడంతో ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ జిల్లాకు చెందిన సలీం ఖమరుద్దీన్ (44) అక్కడికక్కడే మరణించాడు. అతని మృతదేహం ఛిద్రమైంది. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమం కాగా.. చికిత్స కోసం కేఆర్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ నంజనగూడుకు చెందిన మంజుల (32) అనే మహిళ శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. కొట్రేశ్ అనే బాధితుని పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. బెంగళూరుకు చెందిన లక్ష్మి (45), కోల్‌కతా నివాసి షహనాజ్ షబ్బీర్ (54), రాణెబెన్నూరుకు చెందిన కొట్రేశ్ (35), రంజితా వినోద్ (30) అనే వారు గాయపడ్డారు. ఈ ఘటన ఆకస్మికంగా జరిగింది కాదని జాతీయ దర్యాప్తు దళం అనుమానిస్తోంది. పేలుడు సంభవించిన ప్రాంతంలో శిథిలాలను, నమూనాలను సేకరించుకున్నారు. ఇద్దరు అనుమానితులను అదుపులోనికి తీసుకుని విచారణ చేపట్టారు. ఉత్తరప్రదేశ్ నుంచి 15 రోజుల కిందటే సలీం మైసూరుకు వచ్చాడు. లష్కర్ మొహల్లాలోని షరీఫ్ సర్వీస్ లాడ్జిలో ఉంటూ మైసూరు ప్యాలెస్, దేవరాజ అరసు రోడ్డు, కేఆర్ సర్కిల్, జగన్మోహన్ ప్యాలెస్, జంతు ప్రదర్శనశాల వద్ద బెలూన్లు విక్రయించుకుంటూ వస్తున్నాడని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. లాడ్జి గదిలోనూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ప్యాలెస్ ఆవరణలోకి వెళ్లి తన చరవాణితో పలు ఫొటోలు తీసుకుని, వాటిని డీపీగా ఉంచుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. పేలుడు తీవ్రత, శబ్దం ఎక్కువగా ఉండడంతోనే ఎన్ఐఏ రంగప్రవేశం చేసింది. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుందని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తెలిపారు. బెలూన్ల వ్యాపారికి హీలియం సిలిండరు, సైకిలు ఎవరు ఇచ్చారనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోందన్నారు. క్రిస్మస్‌కు సెలవు ఉండడంతో ప్యాలెస్‌కు ఎక్కువ మంది పర్యాటకులు వచ్చారని గుర్తించామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సందర్భాల్లో మరింత భద్రతను కల్పించేందుకు, పర్యాటక శాఖ, హోం శాఖ అధికారులతో త్వరలో సమావేశం అవుతానని చెప్పారు.

(c) eenadu

ఈనాడు ఒడిశా

శనివారం డిసెంబరు 27, 2025

కొంధమాల్‌లో కొనసాగుతున్న గాలింపు

ఘటనా స్థలాల్లో స్వాధీనం చేసుకున్న మారణాయుధాల్ని సర్దుతున్న కానిస్టేబుల్

- అదనపు డీజీపీ సంజీవ్ పండా

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లాలో మావోయిస్టుల ఆచూకీ కోసం మరిన్ని భద్రతా బలగాలతో గాలింపు కొనసాగుతోందని రాష్ట్ర అదనపు పోలీసు డీజీ (నక్సల్ వ్యతిరేక ఆపరేషన్స్) సంజీవ్ పండా అన్నారు. శుక్రవారం ఆయన కొంధమాల్ జిల్లా కేంద్రం ఫుల్బాణీలో సమీక్ష జరిపిన అనంతరం మధ్యాహ్నం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొంధమాల్ జిల్లాలోని చకాపద, బెల్‌ఘర్ ఠాణాల పరిధుల్లో రెండు రోజుల్లో (బుధవారం రాత్రి, గురువారం ఉదయం) సంయుక్త భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారన్నారు. మృతుల్లో మావోయిస్టు కమాండర్, కేంద్ర కమిటీ సభ్యుడు గణేష్ ఉయికే ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలకు నాయకత్వం వహించే గణేష్ మృతి మావోయిస్టులకు గట్టి దెబ్బని చెప్పారు. మావోయిస్టులు హింసను వీడి లొంగిపోవాలని మరోసారి పిలుపునిచ్చిన అదనపు డీజీ పండా వచ్చే ఏడాది మార్చిలోగా రాష్ట్రంలో మావోయిస్టుల సమూల నిర్మూలన జరుగుతుందని పేర్కొన్నారు. రెండు రోజుల్లో సంయుక్త భద్రతా బలగాలు వివిధ చోట్ల మావోయిస్టుల డంప్‌లు గుర్తించాయని, ఎదురు కాల్పుల అనంతరం ఘటనా స్థలాల్లో మావోయిస్టులకు చెందిన మారణాయుధాలు స్వాధీనం చేసుకున్నామని పండా పేర్కొన్నారు.

స్వాధీనం చేసుకున్న సామగ్రి ఇదే

కొంధమాల్ జిల్లా చకాపద, బెల్‌ఘర్ ఠాణాల పరిధుల్లో రెండు రోజులు జరిగిన ఎదురు కాల్పుల అనంతరం సంయుక్త భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్న సామగ్రి..

- 303 రైఫిల్-2 ఇన్సాస్ రైఫిల్స్-2, 2.2 రైఫిల్-1, నాటు పిస్తోలు-1, తూటాలు, డిటోనేటర్లు-8, చేతి గ్రనేడ్-1లతోపాటు ఇన్సాస్, ఏకే 47 మ్యాగజిన్లు తదితరాలు.
- బియ్యం, పప్పు, ప్రింటర్ యంత్రం, సౌరశక్తి ప్లేట్లు, దుస్తులు, దుప్పట్లు, జీపీఎస్ డిటెక్టర్, వంట పాత్రలు తదితర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు.

భద్రతా బలగాలకు దొరికి మావోయిస్టు సామగ్రి

జగన్నాథుని సన్నిధిలో అనూగార్గ్ పూజలు

ఆలయ ఆవరణలో అనూగార్గ్, పాలనాధికారి పరిథ, ఎస్పీ సింగ్ తదితరులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా జనవరి 1న బాధ్యతలు స్వీకరించనున్న అనూగార్గ్ శుక్రవారం పూరీ వచ్చారు. శ్రీక్షేత్రంలో జగన్నాథుని సన్నిధిలో పూజలు చేశారు. పూరీ పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ, ఎస్పీ ప్రతీక్‌సింగ్, ఇతర అధికారులు స్వాగతించారు. ఆమెతో పూజలు చేయించిన సేవాయత్‌లు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అనూగార్గ్ అధికారులతో పూరీ శాంతిభద్రతలపై మాట్లాడారు.

మరో అత్యాచారం ఆరోపణ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భద్రక్ జిల్లా చాంద్‌బలి ప్రాంతంలో మరో యువతిపై అత్యాచారం జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీన్ని తట్టుకోలేని బాధితురాలు విషం తాగి కటక్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చాంద్‌బలి ఠాణాలో శుక్రవారం ఫిర్యాదు నమోదైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు చేసిన తర్వాత నిందితునిగా అనుమానిస్తున్న యువకుడ్ని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు ఠాణా అధికారి శోభన్ స్వాయిన్ విలేకర్లకు చెప్పారు. దీనిపై దర్యాప్తు జరుగుతోందన్నారు. చాంద్‌బలిలో ఒక బాలికపై అత్యాచారం చేసి హత్యచేసిన ఘటనపై గురువారం చాంద్‌బలిలో బంద్ జరిగిన సంగతి తెలిసిందే. ఇంతలో మరో యువతిపై అత్యాచారం జరిగిందన్న ఆరోపణ చర్చనీయాంశమైంది.

కార్డుల్లో తప్పులు.. వృద్ధుడికి తిప్పలు

- 85 ఏళ్ల వయసులో పింఛను అందక ఇబ్బందులు

పింఛను అందక నిరాశ చెందుతున్న లక్ష్మీధర్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: 85 ఏళ్ల వయసులో ఓ వృద్ధుడికి రూ.3000 పింఛను అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. సిమిలిగుడ సమితి పితాగుడ గ్రామ పంచాయతీకి చెందిన పోరిమాటిపుట్ గ్రామ నివాసి లక్ష్మీధర్ నాయక్ ఎనిమిది పదుల నిండినా.. వృద్ధాప్య పింఛను పొందలేకపోతున్నాడు. దీనిపై అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, తనకు ఎటువంటి ప్రయోజనం అందలేదని లక్ష్మీధర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వాస్తవానికి లక్ష్మీధర్ వయస్సు ఆధార్ కార్డులో 85 సంవత్సరాలు, ఓటరు కార్డులో 71 సంవత్సరాలుగా ఉండటమే దీనికి కారణంగా తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, లక్ష్మీధర్ రూ.3 వేలకు బదులుగా రూ.1000 పొందుతున్నాడు. బాధితుడికి ఇద్దరు కుమారులు ఉన్నా వారు వేరుగా ఉంటున్నారు. లక్ష్మీధర్ భార్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. వృద్ధాప్య పింఛను సరిపడక వారిద్దరూ అవస్థలు పడుతున్నారు. దీనిపై సమితి అభివృద్ధి అధికారి జ్యోస్నా కుమారి ప్రధాన్ మాట్లాడుతూ.. దర్యాప్తు చేసి, బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఛాలెంజింగ్‌గా నిలిస్తే ఉత్తమ భవిష్యత్తు..

- ఇంజినీరింగ్‌లో కోర్సు, కళాశాల ఎంపిక కీలకమే
- 'ఈనాడు'-'కేఎల్ విశ్వవిద్యాలయం' ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు

సదస్సుకు హాజరైన విద్యార్థులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: 'విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలే తప్ప బానిస కాకూడదు. భవిష్యత్తుకు ఉపయోగపడేలా సద్వినియోగం చేసుకోవాలి' అని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'ఈనాడు'-'కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం' సంయుక్తంగా శ్రీకాకుళం నగరంలోని శ్రీచైతన్య కళాశాలలో శుక్రవారం దశ-దిశ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్‌లో కోర్సులు, కళాశాల ఎంపిక, ఆ తర్వాత ఉపాధి అవకాశాలకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. నైపుణ్యాలు పెంపొందించుకుని ఛాలెంజింగ్‌గా ఉంటే సత్ఫలితాలు సాధించొచ్చని సూచించారు. శ్రీకాకుళం 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషావలి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు వివిధ అంశాలు వివరించారు.

★ అనంతరం లక్కీ డ్రా తీశారు. విద్యార్థులు యశస్విని, తేజేశ్వరరావు గెలుపొందారు. వారికి అతిథులు స్మార్ట్ వాచ్‌లు అందజేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో అతిథులు

పెరిగిన రిస్క్ అలవెన్సులు

- ముఖ్యమంత్రి మోహన్ చరణ్

కేంద్రం ప్రారంభిస్తున్న సీఎం మోహన్, పక్కన డీజీపీ ఖురానియా తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరాలని, రాష్ట్రంలో హింసకు తావులేదని, అభివృద్ధి ధ్యేయం కావాలని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి పిలుపునిచ్చారు. గురువారం రాత్రి భువనేశ్వర్ పరిధిలోని చందకాలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణమైన స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు (ఎస్‌ఓజీ) శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా రాష్ట్రాభివృద్ధికి ప్రతిబంధకంగా మారి హింసకు పాల్పడుతున్న మావోయిస్టులను తుదముట్టించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్‌ఓజీ కమాండోలు విధి నిర్వహణలో ప్రతిభ కనబరుస్తున్నారన్నారు.

పోలీసు శాఖలో మరో 15,326 పోస్టులు

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఓజీ కమాండోల రిస్క్ అలవెన్సులు పెంచుతున్నట్లు మోహన్ ప్రకటించారు. అధికారులకు నెలకు రూ.25 వేలు, సుబేదార్, డిప్యూటీ సుబేదార్‌లకు రూ.24 వేలు, కానిస్టేబుళ్లు, సిపాయిలకు రూ.16 వేలు, ఎస్‌ఓజీలకు శిక్షణనిచ్చే ఇతర సిబ్బందికి రూ.12 వేలు రిస్క్ అలవెన్సుగా చెల్లిస్తామన్నారు. ఇటీవల కాలంలో 3 ఒడిశా స్ట్రైకింగ్ ఫోర్స్ (ఓఐఎస్ఎఫ్), 10 ఒడిశా డిజాస్టర్ ర్యాపిడ్ ఫోర్స్ (ఓడీఆర్ఎఫ్), ఒక ట్రాఫిక్ రోడ్ సేఫ్టీ వింగ్, 21 సైబర్ ఠాణాలు ప్రారంభమయ్యాయని, రాయ్‌రంగపూర్‌ను పోలీసు జిల్లాగా ప్రకటించామని తెలిపారు. పోలీసు శాఖలో త్వరలో మరో 15,326 పోస్టులు భర్తీకి అనుమతించినట్లు సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా, శాంతిభద్రతల ఏడీజీ సంజీవ్ పండా, ఆపరేషన్స్ విభాగం ఐజీ దీపక్‌కుమార్, డీఐజీ అఖిలేశ్వర్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాది ప్రజాపక్షం... వారిది అరాచక పర్వం

- బిజు జనతాదళ్ ఆవిర్భావ వేడుకల్లో నవీన్ పట్నాయక్

ప్రసంగిస్తున్న నవీన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బిజద భవిష్యత్తు శూన్యమని, పార్టీ కనుమరుగవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని, మరో వందేళ్లు మనుగడ సాగిస్తుందని, ప్రజల పక్షాన ఉంటుందని బిజద అధినేత, విపక్షనేత నవీన్‌పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం భువనేశ్వర్‌లోని శంఖ భవన్ (బిజద కార్యాలయం)లో ఆ పార్టీ 29వ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నవీన్ తన తండ్రి బిజుబాబు చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నాయకులనుద్దేశించి మాట్లాడారు.

జనబలం పుష్కలం

బిజదను ఇద్దరు, ముగ్గురు శాసిస్తున్నారన్నది వాస్తవం కాదని, జనబలం కలిగిన పార్టీలో సమష్టి నిర్ణయాలు జరుగుతున్నాయన్నారు. 1997లో ఏర్పడిన ప్రాంతీయ పార్టీ ఎన్నో ఆటుపోట్లు అధిగమించిందని చెప్పారు. 1999 ప్రచండ తుపాను విధ్వంసం చవిచూసిన రాష్ట్రానికి 2000లో అధికారంలోకి వచ్చిన తాము అభివృద్ధి దిశగా నడిపామన్నారు. విపత్తులు ఎదుర్కోవడంలో తిరుగులేని శక్తిగా ప్రపంచ మన్ననలందుకున్న స్థాయికి చేర్చామన్నారు. ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ది మిగులు రాష్ట్రంగా చేశామని, మిషన్‌శక్తి కార్యక్రమం ద్వారా మహిళా స్వావలంబనకు పునాదులు వేశామని, యువత, అన్నదాతల ప్రయోజనాలకు పట్టం కట్టిన సంగతి గుర్తు చేశారు.

జనాన్ని దగా చేశారు

ప్రజలకు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన భాజపా పెద్దలు డబుల్ ఇంజిన్ పాలనలో ఎంతో చేస్తామని దగా చేశారని నవీన్ దుయ్యబట్టారు. 18 నెలల పాలన రాష్ట్రానికి చీకటి అధ్యాయమని, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. అన్నదాతలకు ఎరువులు సమకూర్చలేని దుస్థితి ఈ సర్కారుదని, మండీల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగనందున అన్నిచోట్లా ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. మహిళలపై అత్యాచార ఘటనలు పెచ్చుమీరాయని, బాలికలకూ రక్షణ కరవైందని, శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించినట్లు చెప్పారు.

బిజద పాలన స్వర్ణయుగం

నవీన్ తర్వాత బిజద సారథ్య బాధ్యతలు ఎవరు చేపడతారన్నది ఆయన చెబుతారని, సుజాత కార్తికేయన్‌కు ఈ బాధ్యత అప్పగిస్తారని జోరుగా ప్రచారం జరిగింది. దీనిపై బిజద అధినేత ఎలాంటి సంకేతాలివ్వలేదు. మరోవైపు నవీన్ మా నేత అంటూ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా చెప్పారు. దీనికి ముందుగా నవీన్ నివాస్ నుంచి శంఖభవన్ వరకు వారంతా ర్యాలీ నిర్వహించారు.

భువనేశ్వర్‌లో బిజద నేతల ర్యాలీ

విలక్షణ మార్గం... రూ.లక్షల ఆదాయం

- ఏడాదికి రూ.24 లక్షలు ఆర్జిస్తున్న ఝార్సుగూడ మహిళ

సుజాత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అందరిలా కాకుండా ఏదైనా సరికొత్తగా ప్రయత్నించాలనుకున్న ఓ మహిళ కుంకుమ పువ్వు సాగుకు నాంది పలికారు. ఇంటి మేడపైన ఉన్న 100 చదరపు అడుగుల చిన్నగదిలో దీని సాగును మొదలు పెట్టి ఏడాదికి రూ.24 లక్షల ఆదాయం సంపాదిస్తున్నారు. ఇండోర్ సాగుతో ఎంతో మందికి మార్గదర్శకురాలిగా ఆమె పలు అవార్డులు దక్కించుకున్నారు. ఝార్సుగుడకు చెందిన సుజాత అగర్వాల్ తన దైనందిన పూజా కార్యక్రమాల్లో కుంకుమ పువ్వు ఉండాలనుకునేది. అది చాలా ఖర్చుతో కూడుకున్న అంశం కావడంతో కుంకుమపువ్వు సాగు చేస్తే బాగుండు అనే ఆలోచనతో అంతర్జాలంలో దీని సాగు గురించి పలు వివరాలు తెలుసుకున్నారు. ఇందు కోసం మేడపైన ఉన్న 100 చదరపు అడుగుల గదిని ఎంచుకున్న సుజాత, అందులో అరలను ఏర్పాటు చేసి వాటిలో ట్రేలను అమర్చారు. దీనికి 'బ్లూమ్ ఇన్ హైడ్రో' అని నామకరణం చేసి సాగు యూనిట్‌ను 2022లో ప్రారంభించారు. ఇందులో భాగంగా కశ్మీర్ నుంచి రూ.2.50 లక్షల వ్యయంతో 250 కిలో విత్తనాల (బల్బులు)ను కొనుగోలు చేశారు. దీని సాగుకు అవసరమైన ఉష్ణోగ్రత, తేమ, కార్బన్ డై ఆక్సైడ్, కాంతిని ఏర్పాటు చేశారు. ఏడు వారాల్లో కుంకుమ పువ్వు ఉత్పత్తి మొదలైనట్లు సుజాత వెల్లడించారు.

ట్రేలో వికసిస్తున్న కుంకుమ పువ్వులు

సంపాదనతోపాటు శిక్షణ

ఏడాదికి రెండు పంటలు పండిస్తున్న సుజాత కుంకుమ పువ్వుతోపాటు వాటి ఆకులు, పట్టి కుంకుమ ద్రవం (సీరం) విక్రయాలతో ఏడాదికి సుమారు రూ.24 లక్షలు వరకు ఆర్జిస్తుండటం గమనార్హం. దీని సాగుపై విద్యార్థులకు, ఔత్సాహికులకు ఆమె శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ విషయమై సుజాత మాట్లాడుతూ రెండు బ్యాచుల్లో పండిస్తున్న దీంతో ఒక్కో సాగులో 450 గ్రాముల చొప్పున ఏడాదికి 900 గ్రాముల కుంకుమపువ్వు ఉత్పత్తి జరుగుతోందన్నారు. కిలో రూ.10 లక్షల ధర ఉండగా 900 గ్రాములను రూ.9 లక్షలకు విక్రయిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఔషధాలు, సౌందర్య ఉత్పత్తుల్లో వినియోగించే ద్రవాల విక్రయంతోనూ అదనపు ఆదాయం సమకూరుతున్నట్లు వెల్లడించారు. వీటి రేకులు, పట్టి కుంకుమతో తయారయ్యే ఈ ద్రవం ఒక్కో సీసా (30 మి.మీ)ను రూ.400 చొప్పున నెలకు దాదాపు 270 సీసాలను విక్రయిస్తున్నట్లు స్పష్టం చేశారు. కహ్వాటీ మసాలాను కిలో రూ.2,500 చొప్పున నెలకు సుమారు 5 కిలోలు వరకు విక్రయం జరుగుతుందన్నారు. 100 చదరపు అడుగుల స్థలంలో ఈ యూనిట్ ఏర్పాటుకు రూ.5 నుంచి రూ.6 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు.

మాజీ ఎమ్మెల్యే సంచిత మృతి

సంచిత మహంతి (పాత చిత్రం)

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జాజ్‌పూర్ జిల్లా కొరై మాజీ ఎమ్మెల్యే, భాజపా నేత సంచిత మహంతి (73) శుక్రవారం భువనేశ్వర్‌లోని తన నివాసంలో మృతిచెందారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కొన్నాళ్లుగా ఆమె స్వగృహంలోనే చికిత్స పొందుతున్నారు. 2004 నుంచి 2009 వరకు సంచిత అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. దీనికి ముందుగా ఆమె ప్రముఖ ఒడిస్సీ నర్తకి. దేశవిదేశాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రదర్శనలిచ్చి మన్ననలు అందుకున్నారు. ఆమె మృతిపై ప్రముఖులు సంతాపం తెలిపారు. ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, శాసనసభాపతి సురమాపాడి తదితర ప్రముఖులు ఆమె నివాసానికి వెళ్లి పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. విపక్షనేత, బిజద సారథి నవీన్‌పట్నాయక్, పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్ సంచిత సేవలను ప్రస్తుతించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని జగన్నాథునికి ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. సంచిక భౌతికకాయాన్ని భువనేశ్వర్‌లోని పార్టీ కార్యాలయానికి, అసెంబ్లీ ఆవరణకు తీసుకెళ్లారు. నాయకులంతా శ్రద్ధాంజలి ఘటించారు. తర్వాత సత్యనగర్‌లోని రుద్రభూమిలో అంత్యక్రియలు నిర్వహించారు.

భౌతికకాయం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న సీఎం మోహన్

నేడు రాష్ట్రానికి ఈసీఐ రాక



జ్ఞానేష్‌కుమార్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఈసీఐ) జ్ఞానేష్‌కుమార్ శనివారం (27న) మూడు రోజుల పర్యటనకు భువనేశ్వర్ చేరుకోనున్నారు. 27న ఆయన పూరీ శ్రీక్షేత్రంలో జగన్నాథుని సన్నిధిలో పూజలు చేసి కోణార్క్ శిల్పకళారామం తిలకిస్తారు. 28 (ఆదివారం) రఘురాజపూర్, ధౌళి బౌద్ధ స్థూపం, ఖండగిరి, ఉదయగిరి గుహలు, ప్రాచీన ముక్తేశ్వరాలయం తిలకిస్తారు. 29 (సోమవారం) ఒడిశా వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఓయూఏటి)లో ఏర్పాటయ్యే కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణలో ఉన్న బూత్‌స్థాయి అధికారులతో (బీఎల్ఓ) సమావేశమవుతారు. అదేరోజు రాత్రి దిల్లీ ప్రయాణమవుతారని భువనేశ్వర్ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం కార్యదర్శి సౌరవ్‌ప్రధాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అన్నదాతలకు న్యాయం చేస్తాం: సీఎం మోహన్

ధాన్యం మండీ ప్రారంభిస్తున్న మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తమ ప్రభుత్వం అన్నదాతలకు న్యాయం చేస్తుందని, ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరుగుతున్నాయని, పారదర్శకంగా ప్రక్రియ సాగుతోందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కేంఝర్‌కు శుక్రవారం సాయంత్రం వచ్చిన సీఎం పకాశపంగ ప్రాంతంలో ధాన్యం మండీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి టోకెన్లు అందుతున్నాయని, రైతుల నుంచి ప్రతి గింజా కొనుగోలు చేస్తామని చెప్పారు. పంట విక్రయించిన 48 గంటల్లోగా అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమవుతున్నట్లు సీఎం చెప్పారు.

ఊరంతా సంబరం.. చొయితి ఉత్సవం

రాయగడ, న్యూస్‌టుడే: జిల్లా సాంస్కృతిక ఉత్సవం చొయితి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం మజ్జిగౌరి ఆలయంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కలెక్టర్ అశుతోష్ కులకర్ణి పూజలు చేసి, అమ్మవారి కలశాన్ని తలపై ఉంచుకొని తీసుకొని వచ్చారు. అశేష భక్తులు, ఆధ్యాత్మిక బృందాలు, ఆదివాసీ కళాకారుల ప్రదర్శనల మధ్య శోభాయాత్ర ప్రారంభమైంది. వేదికపై మజ్జిగౌరి, జగన్నాథ దేవతామూర్తులను స్థాపన చేసి కలశాలను ఉంచి పూజలు చేశారు.

మజ్జిగౌరి కలశం తలపై పట్టుకొని వస్తున్న కలెక్టర్ కులకర్ణి, అఖండ జ్యోతితో అప్పలస్వామి

తెలుగు భాషా పరిరక్షణ... సంస్కృతికి ఆలంబన

- ఆంధ్ర మహిళా సమాజం వార్షికోత్సవంలో ప్రముఖులు

మేనకారాణి, వైష్ణవిల 'శ్రీకృష్ణలీలలు' నృత్య రూపకం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలో శతాబ్దానికిపైగా తెలుగు సాహితీ, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఉద్యమిస్తున్న 'ఆంధ్ర మహిళా సమాజం' నిర్వాహకులు అభినందనీయులని అతిథులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని పురాతన సంస్థల్లో ఒకటైన బ్రహ్మపురలోని ఆంధ్ర మహిళా సమాజం 119వ వార్షికోత్సవం గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక కాపు వీధిలోని సమాజం ఆవరణలో జరిగిన దీనికి అధ్యక్షురాలు మోణింగి కామేశ్వరి అధ్యక్షత వహించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి టి.చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేడుకల్లో తెలుగు ప్రముఖుడు, ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం అధ్యక్షుడు పూడిపెద్ది సత్యనారాయణ (బాబు) గౌరవ అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు 'తెలుగు తేజం' బిరుదు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథి చిరంజీవిని నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఈ.రత్నమాల, ఇతర ప్రతినిధులు ఐ.మంజు, ఈ.విమల, ఈ.శ్రీదేవి, వై.అక్షయ, టి.వాణి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కళా కదంబం

వేడుకల్లో నిర్వహించిన కళా కదంబం ప్రేక్షకుల్ని అలరించింది. శ్రీ మల్లేశ్వర నృత్య కళానికేతన్ సంస్థ కళాకారులు 'లవకుశ' నృత్య రూపకం, జానపద నృత్యాలు ప్రదర్శించారు. మహిళా సమాజం ప్రతినిధులు 'భద్ర శైల' నృత్య రూపకంతో ఓలలాడించారు. శ్రీ చౌడేశ్వరి కుంకుమ పూజా కమిటీ మహిళలు కోలాటం నృత్యాలతో రక్తి కట్టించారు. తల్లీ, కుమార్తె టి.మేనకా రాణి, వైష్ణవి 'శ్రీకృష్ణ లీలలు' నృత్య రూపకంతో ఆకట్టుకున్నారు. పలువురు బాలబాలికలు, శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించారు. మహిళలు గీతాలతో ఆకట్టుకున్నారు. సమాజం ఆధ్వర్యంలో మహిళలకు సరదాగా హౌసీ ఆటలు నిర్వహించారు. పలువురు నగర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలతో హాలు కిటకిటలాడింది.

పూడిపెద్ది బాబు, చిరంజీవిలను సత్కరిస్తున్న మహిళా సమాజం ప్రతినిధులు

ప్రేక్షకులతో కిక్కిరిసిన సమాజం హాలు

గజపతికి గర్వకారణం

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జ్యోత్స్న

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా రాయగడ సమితి పేకాట గ్రామానికి చెందిన క్రీడాకారిణి జ్యోత్స్న సబర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకుంది. శుక్రవారం దిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగిన పీఎం రాష్ట్రీయ బాల్ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి క్రీడాకారులకు పురస్కారాలు అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా తమకు నచ్చిన దారిలో వెళ్లాలని అన్నారు. పురస్కారం అందుకున్న జ్యోత్స్నకు గజపతి జిల్లా ప్రజలు అభినందనలు తెలియజేశారు.

(c) eenadu

చదువుతోపాటు క్రీడలూ కీలకం

ఖేల్ ఉత్సవంలో విజేతలకు బహుమతులందజేస్తున్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర, ఇతర అతిథులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: యువతీ యువకులు చదువుల్లోనే కాదు, క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర గౌరవం పెంచాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కోరారు. సంబల్‌పూర్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన శుక్రవారం నగరానికి వచ్చారు. సంబల్‌పూర్ గంగాధర్ మెహర్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ధర్మేంద్ర మాట్లాడుతూ రూ.వెయ్యి కోట్ల వ్యయంతో నగరంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని, పశ్చిమ ఒడిశాలోని సంబల్‌పూర్ ప్రముఖ వాణిజ్య కేంద్రంగా విస్తరిస్తోందన్నారు. ఇక్కడ పీఎంఏవై లబ్ధిదారులకు ఇళ్లు కట్టుకోవడానికి వర్క్ ఆర్డర్లు అందజేసిన ధర్మేంద్ర ఎంపీ నిధులతో ఖేల్ మహోత్సవ్ పోటీలు ప్రారంభించారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి రబినారాయణ నాయక్, సంబల్‌పూర్ ఎమ్మెల్యే జయనారాయణ మిశ్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజిన్ పాలన రాష్ట్రానికి వరం: సీఎం

సీఎం మోహన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఎంపీ అపరాజిత, ఎమ్మెల్యే జగ్‌దేవ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: డబుల్ ఇంజిన్ పాలన రాష్ట్రానికి వరమని, అభివృద్ధే అజెండాగా విధులు నిర్వహిస్తున్నామని, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ముందంజలో ఉన్నాయని ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి చెప్పారు. గురువారం రాత్రి ఖుర్దా మహోత్సవాలు ప్రారంభించిన సీఎం ఈ జిల్లాకు రూ.516 కోట్ల వ్యయంతో కూడిన 39 ప్రాజెక్టుల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖుర్దాలో సెమీకండక్టర్ల తయారీ కేంద్రం, ఐటీ, తదితర పరిశ్రమలు ఏర్పాటవుతుండగా, యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పుష్కలమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో భువనేశ్వర్ ఎంపీ అపరాజిత షడంగి, ఖుర్దా ఎమ్మెల్యే ప్రశాంత్ జగ్‌దేవ్, ఖుర్దా పాలనాధికారి అమృత్ రుతురాజ్, బీఎంసీ కమిషనర్ చంచల్ రాణ పాల్గొన్నారు.

ఘనంగా ధనుయాత్ర

సంబల్‌పూర్ నృత్యం

బరగఢ్, న్యూస్‌టుడే: ప్రపంచ ప్రసిద్ధి చెందిన బరగఢ్ ధనుయాత్ర 11 రోజులు పాటు సాగనుండగా, తొలి రెండు రోజులు విజయవంతంగా పూర్తయ్యాయి. రెండో రోజు పలు ముఖ్య ఘట్టాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కంసుడి దర్బార్ దృశ్యాలు అందరినీ ఆకర్షించాయి. స్థానిక కళాకారుల నృత్యాలు, జానపద ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. పెద్ద సంఖ్యలో భక్తులు, పర్యాటకులు ధనుయాత్రను తిలకించేందుకు వస్తున్నారు.

ఆకట్టుకుంటున్న కంసుడి అభినయం

బ్రహ్మపురలో 'వీర్ బాల్ దివస్' కార్యక్రమం

గురుద్వారలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్, ఇతర భాజపా నాయకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: నగరంలోని గురుద్వార సింగ్ సభ ఆధ్వర్యంలో శుక్రవారం 'వీర్ బాల్ దివస్' కార్యక్రమం నిర్వహించారు. సిక్కు వీరులు బాబా జోరావర్ సింగ్‌జీ, ఫతే సింగ్‌జీల ధైర్యసాహసాలు, త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. వారి అమర వీరత్వాన్ని గౌరవిస్తూ ఈ కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా గురుద్వారలో ప్రార్థనలు జరిపారు. ఇందులో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్, భాజపా గంజాం జిల్లా అధ్యక్షుడు సరోజ్ సాహు, ఆ పార్టీ నాయకులు రామచంద్ర పండా, తూతికి గోపి పాల్గొన్నారు.

ఆందోళన విరమించిన అన్నదాతలు

మాట్లాడుతున్న బిజద నేత ప్రదీప్‌మాఝి

నవరంగపూర్, జయపురం, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లాలో మూడు రోజులుగా రైతులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. బిజద, కాంగ్రెస్ నేతలు ఇందులో పాల్గొన్నారు. యంత్రాంగం హామీ ఇవ్వడంతో ఎట్టకేలకు గురువారం రాత్రి ఆందోళన విరమించారు. ఉమ్మరకోట్ సమితిలో బిజద నేత ప్రదీప్‌మాఝి ఆధ్వర్యంలో పాలనాధికారి మహేశ్వర స్వయిన్, సబ్ కలెక్టర్ ప్రకాశ్‌కుమార్ మిశ్ర, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధీర్ రంజన్ బెహర చర్చించగా శనివారం నుంచి మండీల వద్ద ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడంతో పాటు మిల్లర్లు ఆ ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో అన్నదాతలు శాంతించి నిరసన విరమించారు. కొరాపుట్ జిల్లాలో దాదాపు 15 రోజుల కిందట మండీలు ప్రారంభం కాగా, ఎట్టకేలకు జయపురం సమితి పంపుణి, టంకవా మండీ వద్ద గురువారం రాత్రి మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేశారు.

రెండు 'ఆలివ్ రిడ్లీ'లకు 'శాటిలైట్ ట్యాగింగ్'

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: విదేశీ అతిథులు 'ఆలివ్ రిడ్లీ' (సముద్ర తాబేళ్లు) సాగర జలాల్లో వేల కి.మీ. దూరం ప్రయాణిస్తూ ఏటా పునరుత్పత్తికి ఒడిశా తీరాలకు వస్తుంటాయి. వీటి కదలికలు, ఆహారపు అలవాట్లు, ఎక్కడి నుంచి ఒడిశాకు వస్తున్నాయి, ఇక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నాయి తదితరాలు పరిశీలించేందుకు బ్రహ్మపుర అటవీ డివిజన్ అధికారులు చర్యలు చేపట్టారు. రుషికుల్యా ముఖద్వారం సమీపాన సాగర జలాల్లో రెండు ఆలివ్ రిడ్లీ (మగ, ఆడ)లను పట్టుకుని 'శాటిలైట్ ట్యాగింగ్' జరిపి తిరిగి సాగర జలాల్లో విడిచిపెట్టామని బ్రహ్మపుర అటవీ అధికారి (డీఎఫ్‌వో) సన్నీ ఖోఖర్ సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డెహ్రాడూన్) శాస్త్రవేత్తలు, అటవీ సిబ్బంది రెండు రిడ్లీలపై శాటిలైట్ ట్యాగింగ్ జరిపారని అన్నారు.

సాగర జలాల్లోకి వెళుతున్న ట్యాగింగ్ జరిపిన రిడ్లీ

ఖారవేళ భవనలో 'సృజన' ప్రారంభించిన మంత్రి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ లోక్‌సేవా భవన్ (సచివాలయం) పరిధిలోని ఖారవేళ భవన్‌లో 'సృజన' పేరిట నోరూరించే వంటకాల కేంద్రం పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్ శుక్రవారం ప్రారంభించారు. ఇది లోక్‌సేవాభవన్ సిబ్బందికి, సందర్శకులకు ఆతిథ్యమిస్తుందని మంత్రి చెప్పారు.

ఫలహారశాల ప్రారంభిస్తున్న మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్

నేటి నుంచి హియరింగ్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఎస్ఐఆర్(ఓటర్ సవరణ) ప్రక్రియలో భాగంగా ఓటర్లను పిలిచి సందేహాలు నివృత్తి చేసేలా హియరింగ్ ప్రక్రియ శనివారం నుంచి మొదలవుతుంది. బీఎల్‌ఓ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. సందేహాలున్న ఓటర్లకు బీఎల్‌ఓల ద్వారా వర్తమానం పంపి అధికారులు ఓటర్ల ధ్రువపత్రాలు తనిఖీ చేస్తారు.

అ'పూర్వ' కలయిక

పూర్వ విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్

నవరంగపూర్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1978 మెట్రిక్ బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం నవరంగపూర్ జిల్లా పపడహండి సమితి సిరిసి పంచాయతీ పాలపూర్ గ్రామంలో కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, ముచ్చట్లు పెట్టారు. ముఖ్య అతిథిగా డాబుగాం ఎమ్మెల్యే మనోహర్ రంధారి పాల్గొని స్నేహితులతో గడిపారు.

అస్మిత హాకీ పోటీల్లో ఒడిశాకు మొదటిస్థానం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: గుజరాత్‌లో జరిగిన తూర్పుజోన్ సబ్‌జూనియర్ అస్మిత హాకీ పోటీల్లో ఒడిశా సబ్‌జూనియర్ జట్టు మొదటిస్థానంలో నిలిచింది. ఇందులో గురువారం జరిగిన తుదిపోరులో రాష్ట్ర జట్టు 4-3 గోల్స్ తేడాతో మిజోరం జట్టుపై గెలుపొంది టైటిల్, ట్రోఫీ, పసిడి పతకాలను గెలుచుకున్నారు.

విన్నర్ బహుమతి, పతకాలతో రాష్ట్ర క్రీడాకారిణులు. చిత్రంలో నిర్వాహకులు

డీఎస్‌వో కార్యాలయాన్ని చుట్టుముట్టిన బిజద

కార్యాలయం ముందు మాట్లాడుతున్న రబినారాయణ నందో

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో మండీలు ప్రారంభమై దాదాపు 15 రోజులు పూర్తయినా ఇప్పటికీ పలు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోళ్లు చేయడం లేదని బిజద సీనియర్ నేత, మాజీ మంత్రి రబినారాయణ నందో, బిజద నేతల నేతృత్వంలో రైతులు డీఎస్‌వో చుట్టుముట్టారు. డీఎస్‌వో మానస్ మహాపాత్రను మండీల వద్ద ధాన్యం ఎందుకు కొనుగోలు చేయటం లేదని ప్రశ్నించారు. సోమవారం నుంచి కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వచ్చారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలి: నవీన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదని, అభివృద్ధి పనులతోనే సాధ్యమని మాజీ ముఖ్యమంత్రి, బిజద అధినేత నవీన్‌పట్నాయక్ శుక్రవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. కొంధమాల్ జిల్లాలో ఆరుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌ను ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝీ, డీజీపీ వై.బి.ఖురాని యాలు గొప్పలు చెప్పుకోవడం, దీన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హర్షం వ్యక్తం చేయడం తగదన్నారు.

ఢిల్లీ కవాతుకు జయపురం యువకుడు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం బిజుపట్నాయక్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) వలంటీర్ రాజ్‌కిశోర్ దొర దిల్లీలో జరగనున్న గణతంత్ర కవాతులో పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఒడిశా నుంచి 8 మంది విద్యార్థుల్లో రాజ్ ఒకరు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

రాజ్‌కిశోర్

ఘనంగా బిజద ఆవిర్భావ వేడుకలు

రాయగడలో నివాళులర్పిస్తున్న సరక, అనసూయ తదితరులు

బ్రహ్మపుర నగరం, గోపాల్‌పూర్, పర్లాఖెముండి, కొరాపుట్, రాయగడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బిజు జనతా దళ్(బిజద) ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఉన్న బిజు పట్నాయక్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

బ్రహ్మపురలోని బిజు పట్నాయక్ పార్కులో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిజద నాయకులు

గోపాల్‌పూర్ మార్కెట్ కూడలిలో.. మాజీ ఎంపీ చంద్రశేఖర్‌సాహు, మాజీ ఎమ్మెల్యే డా. రమేష్‌చంద్ర చ్యవుపట్నాయక్, ఎ.జానకిరాం తదితరులు

కొరాపుట్‌లో..

పర్లాఖెముండిలో..

గవర్నరుతో సూర్యవంశీ భేటీ

హరిబాబుకి వర్సిటీల గురించి చెబుతున్న సూర్యవంశీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ శుక్రవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌లో గవర్నరు కంభంపాటి హరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. విశ్వవిద్యాలయాల్లో వీసీ నియామకాలపై వివరించారు. యోగ్యత, స్వచ్ఛత కలవారికి ఈ పదవులు త్వరలో కేటాయిస్తామని, వర్సిటీల్లో విద్యాప్రమాణాలు పెంచడానికి చేపడుతున్న కార్యక్రమాలు, క్రీడల పట్ల ఆసక్తి పెంచడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు.

సమైక్యతకు చిహ్నం ఉత్కళాంధ్రులు

తెలుగు మహిళలతో ఎమ్మెల్యే జెనా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉత్కళాంధ్రులు సమైక్యతకు నిలువుటద్దమని ఒడియా ప్రజలతో కలసిమెలసి మనుగడ సాగిస్తున్నారని భువనేశ్వర్-మధ్య ఎమ్మెల్యే అనంతనారాయణ జెనా చెప్పారు. భువనేశ్వర్‌లోని ఆంధ్రా సాంస్కృతిక సమితి (ఏసీఏ) ఆధ్వర్యంలో నాలుగు రోజుల మహిళల శీతాకాల వార్షిక క్రీడలు గురువారం రాత్రి జెనా ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏసీఏ అధ్యక్షుడు గన్నవరపు ఆనంద రావు, కార్యదర్శి ఆర్.సత్యసాయి, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలచే చెస్, క్యారమ్, వన్ మినిట్ మ్యూజికల్ బాల్ తదితర పోటీలు నిర్వహించారు

సీపీఐ శత వార్షిక వ్యవస్థాపక దినోత్సవాలు

పార్కు వీధిలోని సీపీఐ జిల్లా కార్యాలయం బయట పతాకావిష్కరణలో పాల్గొన్న ఆ పార్టీ నాయకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: సీపీఐ శత వార్షిక (వందేళ్ల) వ్యవస్థాపక దినోత్సవాలు శుక్రవారం ఆ పార్టీ బ్రహ్మపురలోని జిల్లా కార్యాలయంలో జరిగాయి. పార్టీ బ్రహ్మపుర ప్రాంతీయ కమిటీ కార్యదర్శి కామదేవ్ నాహక్ అధ్యక్షతన నిర్వహించిన ఇందులో పార్టీ నేతలు ప్రశాంత పట్టజోషి, ప్రకాష్ పాత్ర్, రామచంద్ర పాత్ర్, ప్రపుల్ల జెనా, ప్రదీప్ సెఠి తదితరులు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు వారంతా కార్యాలయం బయట పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.

సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాలి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: సనాతన హిందూ ధర్మం, హిందువులపై దాడులు జరుగుతున్నాయని, భద్రత కల్పించాలని స్థానిక సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ బహుముఖి సంఘం కోరింది. ప్రధానమంత్రి పేరిట వినతిపత్రాన్ని వారు కార్యాలయం అధికారులకు అందజేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని, ఆయా మందిరాల్లో దేవతామూర్తుల్ని పండితుల పరామర్శతో సురక్షిత ప్రాంతాలకు తరలింపు లేదా ఇతరత్రా చోట్ల భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆ వినతిపత్రంలో కోరారు.

దక్షిణ మండల ఆర్డీసీ కార్యాలయం బయట వినతిపత్రాలతో సంఘం ప్రతినిధులు

గ్రామీణ రోడ్డు నిర్మాణంపై బుక్‌లెట్

కార్యక్రమంలో జిల్లా అధికారి విజన్‌కృష్ణ తదితరులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లాలో గ్రామీణ రోడ్ల నిర్మాణాలు తెలిపే బుక్‌లెట్ జిల్లా అధికారి విజన్ కృష్ణ గురువారం ఆవిష్కరించారు. ఇందులో గ్రామీణ రోడ్డు పథకం కింద నిర్మాణమయ్యే రోడ్ల వివరాలు ప్రకటించారు. ఈ పథకం కింద మొత్తం రూ.473 కోట్లు అంచనాల వ్యయంతో జిల్లాలో 912 కిలోమీటర్ల పొడవు గల రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ప్రతిభా రాణి మైతీ తదితరులు

అడుగడుగునా నో పార్కింగ్ బోర్డులు

నో పార్కింగ్ బోర్డు కారణంగా ఖాళీగా దర్శనమిస్తున్న రహదారి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: చొయితీ ఉత్సవాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణకు యంత్రాంగం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా పట్టణం మీదుగా ఉన్న ఎన్‌హెచ్-326 రహదారిపై నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంది. దుకాణాల ముందు వాహనాలు నిలపరాదని, ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు కొనసాగించరాదని పురపాలక సిబ్బంది హెచ్చరించారు.

సంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్

జగన్నాథ మందిరంలో దర్శనం చేసుకున్న ఎండోమెంట్ కమిషనర్ లాలటేందు

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లాలో రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ లాలటేందు జెనా ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం పర్యటించింది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని శబరి శ్రీక్షేత్రంలో పర్యటించి మందిరం ట్రస్టు నిర్వహిస్తున్న లావాదేవీల వివరాలు, ధ్రువపత్రాలు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మందిరాల నిర్వహణ బృందాలు పనితీరు పారదర్శకంగా ఉందని అభినందించారు.

పంటలు ధ్వంసం చేస్తున్న ఏనుగు

పంట పొలంలో ఏనుగు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: పంట భూముల్లో ఒంటరిగా తిరుగుతున్న ఏనుగు పంటల్ని ధ్వంసం చేస్తూ ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తోందని ప్రజలు వాపోతున్నారు. గుణుపురం సమితి పరిధి చలకంబ, గణంత్రి, డంబుసొర, టిటి మెరి, భీంపూర్ పంచాయతీల్లో వరి, పత్తి, కూరగాయల పంటల్ని ధ్వంసం చేస్తోందని వాపోతున్నారు. శుక్రవారం అటవీ శాఖ అధికారులను కలిసి ఏనుగు బారి నుంచి కాపాడాలని కోరారు. రాత్రిళ్లు చలి మంటలు వేసుకొని, డప్పు వాయిద్యాలు చేస్తూ రోజు గడుపుతున్నామని తెలిపారు.

విజేతలకు అభినందనలు

విజేతలతో రాజ్యసభ సభ్యుడు సుజిత్‌కుమార్

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో సంసద్ క్రీడా ఉత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన క్రీడా ఉత్సవాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులు ఈ ముగింపు క్రీడా ఉత్సవాల్లో పాల్గొని తమ సత్తా చాటారు. విజేతలకు రాజ్యసభ సభ్యుడు సుజిత్ కుమార్ అభినందనలు తెలిపారు.

జాతీయ పోటీలకు గుణుపురం చిన్నారులు

భువనేశ్వర్‌కు బయలుదేరిన చిన్నారులు, కోచ్‌లు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లో శనివారం నుంచి నాలుగు రోజుల పాటు జరగనున్న 15వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు గుణుపురం చిన్నారులు బయలుదేరారు. కోచ్‌లు ఎల్.బౌరి, దేవేంద్ర ఆధ్వర్యంలో మానస్, శిల్పా, అక్షర, హరిత, హర్షిత, ఆరుష్, ఆదిత్య, రుద్రణ్ ఉన్నారు. విజయంతో తిరిగి రావాలని పలువురు కోరుతున్నారు.

వీర్ బాల్ దివస్

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా అభివృద్ధి శాఖ అధ్యక్షతన పాలనాధికారి కార్యాలయంలో శుక్రవారం 'వీర్ బాల్ దివస్' జరుపుకొన్నారు. ముఖ్య అతిథులుగా అదనపు పాలనాధికారి తపన్‌కుమార్ ఖుంటియా, జిల్లా సామాజిక సురక్ష అధికారి సుధాంశు పాత్ర్, జిల్లా ప్రజా సంక్షేమ అధికారి మనోజ్ బెహరా తదితరులు పాల్గొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహావీరులకు నివాళులర్పించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

స్కూలు పిల్లలకు ఉచిత బస్సులు

భువనేశ్వర్: స్కూలు పిల్లలకు ముఖ్యమంత్రి బస్సు సేవా పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు రవాణాశాఖ అధికారవర్గాలు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపాయి. డ్రాపౌట్లు తగ్గించడానికి బాలబాలికలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేయాలని విద్యా శాఖ ప్రభుత్వానికి సిపార్సు చేసింది. రవాణాశాఖ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంది.

సీతకుండలో ఇద్దరు పర్యాటకుల మృతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: మయూర్‌భంజ్‌లోని శామకుంట సమితి పరిధి సీతకుండ జలపాతంలో జారిపడి ఇద్దరు పర్యాటకులు మృతి చెందారు. శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసుల వివరాలిలా ఉన్నాయి. భద్రక్ జిల్లా నుంచి కొంతమంది పర్యాటకులు వనభోజనాలకు ఇక్కడికి వచ్చారు. వీరిలో ముగ్గురు జలపాతం వద్ద ప్రమాదవశాత్తు జారిపడగా, అక్కడే ఉన్న పర్యాటకులు ఒకరిని కాపాడారు. మిగతా ఇద్దరు మునిగిపోవడంతో అగ్నిమాపక సిబ్బంది చేరుకొని గాలింపు చేపట్టారు. కొంతసేపటి తరువాత మృతదేహాలను వెలికితీసి బరిపద జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఇంటి నుంచి మంటలు వస్తున్న దృశ్యం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణ ఆదర్శ ఠాణా పరిధి శేరిరెల్లి వీధిలోని ఓ ఇంట్లో శుక్రవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఇల్లు దగ్ధమైంది. పోలీసుల వివరాల ప్రకారం శేరిరెల్లి వీధిలో నివాసముంటున్న కె.ప్రశాంతి ఇంట్లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో ఇంట్లో ఉన్న సామగ్రి, ధ్రువీకరణ పత్రాలు మొత్తం అగ్నికి ఆహుతైనట్లు తెలిపారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంట్లో ఉన్న సామగ్రి బూడిదవ్వడంతో తనని జిల్లా యంత్రాంగం ఆదుకోవాలంటూ బాధితురాలు లబోదిబోమంటుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి, పురపాలక అధ్యక్షురాలు నిర్మల శెరి బాధితురాలిని కలిసి ఆర్థిక సాయం అందజేశారు.

ఫారెస్టర్ ఆస్తులపై విజిలెన్స్ దాడులు

నిరంజన్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా సిమిలిగుడ అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్టర్‌గా పనిచేస్తున్న నిరంజన్ శత్పథి ఆస్తులపై జయపురం విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు జరిపారు. విజిలెన్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారని వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ ఎస్పీ ఆదేశాల మేరకు ఒకేసారి ఐదు చోట్ల దాడులు ప్రారంభించారు. భారీ ఎత్తున నగదు, బంగారం, ఇతర ఆస్తులకు సంబంధించిన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు నిరంజన్‌ను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు. దర్యాప్తు జరుగుతోందని అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

జూనియర్ ఇంజినీర్..

నిహార్ రంజన్ సర్కార్

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి సమితి అభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ ఇంజినీర్ విజిలెన్స్ వలలో చిక్కుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జయపురం విజిలెన్స్ న్యాయమూర్తి ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు పట్టణంలోని ఎం.వి.43 (జయనగర్) గ్రామానికి చెందిన జూనియర్ ఇంజినీర్ నిహార్ రంజన్ సర్కార్ ఇంటిపై దాడి చేశారు. ఎం.వి.43 గ్రామంలో ఎం.వి.43 గ్రామంలో స్వగృహం నుంచి రూ.2.11 లక్షల నగదు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, నాలుగు పాస్‌పోర్ట్‌లు, మల్కాన్‌గిరి పట్టణంలో 8, మత్తిలి సమితిలో 2 ప్లాట్లతో పాటు బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు కొనసాగుతుందని తరువాత వివరాలు అందజేస్తామని అధికారులు తెలిపారు.

ఐఏఎస్ వినోద్‌కు మూడేళ్ల జైలుశిక్ష

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒడిశా రూరల్ హౌసింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఓఆర్‌హెచ్‌డీసీ) మాజీ ఎండీ, ఐఏఎస్ వినోద్ కుమార్ రూ.52.95 లక్షల నిధులు స్వాహా చేసిన కేసులో విజిలెన్స్ కోర్టు శుక్రవారం మూడేళ్ల జైలుశిక్ష ఖరారు చేసింది. ఓఆర్‌హెచ్‌డీసీ కార్యాలయానికి చెందిన మరో ఆరుగురిని అధికారులకూ మూడేళ్ల చొప్పున కారాగార శిక్ష విధించింది. అవినీతికి పాల్పడిన వినోద్‌ను ప్రభుత్వం ఇదివరకే డిస్మస్ చేసిన సంగతి తెలిసిందే.

చోరీ సొత్తు స్వాధీనం: ఇద్దరి అరెస్టు

బ్రహ్మపుర నగరం: గంజాం జిల్లా బుగుడా ఠాణా పరిధిలో ఇటీవల జరిగిన చోరీ కేసులో పోలీసులు ఇద్దర్ని అరెస్టు చేశారు. నిందితుల నుంచి మినీ సరకు వాహనం, 8, 12 ఎంఎం రాడ్‌లు 20 కిలోల ఇనుము వ్యర్థాలు స్వాధీనం చేసుకున్నామని గంజాం ఎస్పీ కార్యాలయం అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోలీసులని నమ్మించి.. బంగారు ఆభరణాల చోరీ

బ్రహ్మపుర నగరం: గంజాం జిల్లా హింజిలికాటు, కె.నువాగాం ఠాణా పరిధుల్లో గురువారం పోలీసులమని నమ్మించి ఇద్దరి నుంచి బంగారు ఆభరణాలు చోరీ చేశారు. హింజిలికాటు మెడికల్ కూడలి సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఈ.చంద్రశేఖర్ పాత్ర్ (76)ను ఓ వ్యక్తి ఆపి, తాను పోలీసునని ధరించిన బంగారు ఆభరణాలు తొలగించి, వాహనం డిక్కీలో భద్రపరచుకోవాలని పాత్ర్‌కు సూచించాడు. దీంతో పాత్ర్ సుమారు ఐదున్నర తులాల బంగారు గొలుసు, రెండు ఉంగరాలు, ఓ లాకెట్ ఇచ్చాడు. దాన్ని కాగితంలో చుట్టి, డిక్కీలో పెడతానని పాత్ర్ నుంచి వాటిని తీసుకున్న వ్యక్తి, చాకచక్యంగా వాటిని తస్కరించి, బదులుగా గులకరాళ్లు ఉంచాడు. కొంతదూరం వెళ్లాక చూస్తే డిక్కీలోని గులకరాళ్లు కనిపించడంతో మోసపోయినట్లు తెలుసుకుని పోలీసుల్ని ఆశ్రయించాడు. కె.నువాగాం ఠాణా పరిధిలోని చికిటిపెంఠొ బ్రహ్మనగర్ ఒకటో లైనుకు చెందిన సుభాష్ పాఢి అనే మరో వృద్ధుడు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, ఇద్దరు గుర్తు తెలియని యువకులు ఆపి, తాము పోలీసులమని, రోజులు బాలేదు బంగారు గొలుసు ధరించి ఎందుకు వెళుతున్నారంటూ హెచ్చరించారు. గొలుసు తొలగించి డిక్కీలో భద్రపరచుకోవాలని పేర్కొన్న వారు పాఢి గొలుసు తొలగించిన అనంతరం ఇద్దరు యువకులు సుమారు రూ.మూడు లక్షల విలువైన గొలుసును లాక్కుని, అక్కడి నుంచి పారిపోయారు. దీనిపైనా బాధితుడు ఠాణాలో ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నిర్లక్ష్యపు నీడలో విద్యాశాఖ కార్యాలయం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పురపాలకసంఘం, మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను పర్యవేక్షించే అధికారి కార్యాలయం ఇది. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, వంటల నిర్వాహకులకు ఏ సమావేశం నిర్వహించాలన్నా, శిక్షణ ఇవ్వాలన్నా ఇదే వేదిక. ప్రధాన మందిరంతోపాటు కార్యాలయం, ఎంఈవో గదులు, స్టోర్ రూం మాత్రమే ఉన్నాయి. అన్నింటికీ ఇవే ఆధారం.

★ స్థలం సరిపోక, రక్షణ లేకపోవడంతో చాలా కార్యక్రమాలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలు, వెలుగు కార్యాలయ సమావేశ మందిరాలను వినియోగిస్తున్నారు. నాడూ-నేడు అంటూ హడావుడి చేసిన గత ప్రభుత్వం రెండో విడతలో మండల విద్యాశాఖ కార్యాలయాలను పరిగణనలోకి తీసుకుంటామని ప్రకటించింది. అది అమలు కాలేదు. కొన్నేళ్లుగా ప్రహరీ కోసం ప్రతిపాదనలు, వినతులు పంపిస్తున్నా ఎలాంటి ఫలితం ఉండటం లేదు.

నిర్మాణ దశలోనే ఆగిపోయిన అదనపు భవనం

★ ఇప్పటి వరకు ఒక్క ఎంఈవోతోనే కార్యాలయ సేవలు సాగేవి. ఈ ఏడాది రెండో మండల విద్యాశాఖాధికారి బాధ్యతలు స్వీకరించడంతో కార్యాలయం మరింత ఇరుకుగా మారింది. ఎంఈవోలకు పని విభజన మేరకు వారు విధులు నిర్వర్తించేందుకు కార్యాలయ గదులు అవసరం. భవనం ముందు విశాలమైన ప్రాంగణం ఉన్నా ప్రహరీ లేకపోవడంతో అన్నీ అవస్థలే. వివిధ పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వస్తుంటారు. ప్రహరీ ఉంటే షెడ్ లాంటిది ఏర్పాటు చేసుకుని, చిన్నపాటి సమావేశాల నిర్వహణకు వీలవుతుందని ఉపాధ్యాయుల అభిప్రాయం.

★ 2014లో అప్పటి తెదేపా ప్రభుత్వం అదనపు గదిని మంజూరు చేసింది. రూ.2.50లక్షలతో దీనిని నిర్మించేందుకు ప్రతిపాదించారు. బాలారిష్టాలు దాటుకుని, పునాదులు, పిల్లర్ల వరకు పనులు జరిగాక అదనపు నిధులు అవసరమయ్యాయి. ఈలోగా ప్రభుత్వం మారింది.. అప్పటి నుంచి ఆ కట్టడం అలానే నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేసి, భవనాన్ని పూర్తి చేయించాలని, పాత భవనంపై మెట్లు, గదుల నిర్మించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. 'మండల విద్యాశాఖ కార్యాలయ ఇబ్బందులు పరిశీలించి కలెక్టర్‌తో చర్చిస్తాం. అవసరమైన నిధులు సమీకరించి, ప్రణాళికగా అన్ని సమస్యలూ పరిష్కరిస్తామ'ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా రాష్ట్ర యువ మహోత్సవాలు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని కళింగ మైదానంలో మూడు రోజులు జరిగిన రాష్ట్ర యువ మహోత్సవాలు అంబరాన్నంటాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన యువతీయువకులు ప్రతిభా పోటీల్లో తమ గుర్తింపును చాటుకున్నారు. గురువారం నిర్వహించిన సంప్రదాయ, జానపద నృత్యాలు, పాటలు, చిత్రలేఖనం, కథా రచనలు తదితర పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. బృంద చర్చల్లో ఆయా జిల్లాల యువతీయువకులు వివిధ అంశాలలో చర్చించుకుని తమ అనుభవాలను పంచుకున్నారు.

సంప్రదాయ నృత్యంతో అలరింపు

యువతతో మాట్లాడుతున్న మంత్రి సూర్యవంశీ

చిత్రలేఖనం పోటీలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వ్యసనాలకు బానిసకాకుండా ఉత్తమ జీవనంతో హాయిగా గడపాలని, పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడాలని, శాంతి మార్గంలో పయనించడం, ఆధ్యాత్మిక చింతన, భవిష్యత్తు ప్రణాళిక తదితరాలపై గీసిన చిత్రాలు అందరినీ ఆలోచింపజేశాయి. రాష్ట్ర క్రీడల మంత్రి సూర్యవంశీ సూరజ్ ఉత్సవాలను తిలకించి యువతతో మాట్లాడుతూ మీ ప్రదర్శనలు భేష్ అంటూ కొనియాడారు. ఓలీవుడ్ గాయనీగాయకులు ఆలపించిన పాటలు, వివిధ కళా సంస్థల కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.

విలువిద్యలో రాష్ట్ర క్రీడాకారిణుల ప్రతిభ

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాయ్‌పూర్ (ఛత్తీస్‌గఢ్)లోని స్వామి వివేకానంద అథ్లెటిక్స్ మైదానంలో ఈ నెల 22 నుంచి 30 వరకు జరుగుతున్న 45వ ఎన్‌టీపీసీ జాతీయ విలువిద్య పోటీల్లో రాష్ట్ర క్రీడాకారిణులు ప్రతిభ చాటారు. ఇందులో బుధవారం నిర్వహించిన జూనియర్ బాలికల రికర్వ్ కేటగిరీలో బృంద అంశంలో రాష్ట్ర బాలికలు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకోగా వ్యక్తిగత అంశంలో క్రీడాకారిణి మనస్వరి కాంస్య పతకం కైవశం చేసుకుంది.

కాంస్య పతకాలతో రాష్ట్ర క్రీడాకారిణిలు

గంజాయితో సాఫ్ట్‌వేర్ ఇంజినీరు అరెస్టు

ఆమెతో సహా పోలీసుల అదుపులో 8 మంది

గంజాయితో పోలీసులకు పట్టుబడిన నిందితులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశాలో కొనుగోలు చేసి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల మీదుగా తమిళనాడుకు తరలిస్తున్న 74 కేజీల గంజాయిని నర్సీపట్నం పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోదుగులకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గాదె రేణుకతో సహా 8 మంది ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఒక కారు, రెండు స్కూటర్లు, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.33.1 లక్షలు ఉంటుందని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు.

★ నర్సీపట్నం - తుని రహదారిలో శృంగవరం అటవీ ప్రాంతంలో నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ, నాతవరం ఎస్సై తారకేశ్వరరావు సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా కారులో గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. పాడేరు మండలం దబ్బాపుట్టు గ్రామానికి చెందిన అండెంగుల రవికుమార్, చింతపల్లి మండలం చెర్లోపల్లికి చెందిన ఒకదండం లలితకుమారి, గూడెంకొత్తవీధి మండలం పెదవలసకు చెందిన పొన్నగంటి మణికుమారి ఒడిశాలోని బలమెలలో 74 కేజీల గంజాయి కొనుగోలు చేశారు. విజయనగరం జిల్లాకు చెందిన రేణుక, తమిళనాడులోని తంజావూరు జిల్లా కారిపాడు ప్రాంతానికి చెందిన సూర్యకాళిదాస్‌కు మధ్యవర్తుల ద్వారా గంజాయి విక్రయించారు.

★ రేణుక బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసేది. గతంలో ఆమెపై కేసు నమోదు కావడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. సూర్యకాళిదాస్‌తో కలిసి ఏడాదిగా నర్సీపట్నంలోని శారదానగర్‌లో నివాసం ఉంటున్నారామె. ఏజెన్సీలో కొనుగోలు చేసిన గంజాయిని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతోపాటు శ్రీలంకకు తరలిస్తుంటారు. చిన్న చిన్న పొట్లాలుగా విక్రయించడం ద్వారా కేజీకి రూ.25 వేల వరకు సంపాదిస్తున్నారు.

★ కారు డ్రైవర్లుగా తమిళనాడులోని రామనాథపురం జిల్లా అరుముతి మంగళం గ్రామానికి చెందిన మదన్‌కుమార్ అంటోనిస్వామి, తంజావూరు జిల్లా నయనకులం గ్రామానికి చెందిన నాదముత్తు, మధ్యవర్తిగా వ్యవహరించిన రావికమతం మండలం కొత్తకోటకు చెందిన అడ్డూరి ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

★ రేణుకపై సాలూరు, పాయకరావుపేట, బెంగళూరులోని జేసీ నగర్ పోలీసు స్టేషన్లలో నాలుగు కేసులు, కాళిదాసుపై చెన్నైలో ఒక కేసు, అడ్డూరి ప్రసాద్‌పై నక్కపల్లిలో రెండు కేసులు, మదనకుమార్ అంటోనిస్వామిపై అడ్డూరు, సైదాపేటలో రెండు కేసులు, నాదముత్తుపై మంగడిలో ఒక కేసు, రవికుమార్‌పై విశాఖపట్నం టూ టౌన్ స్టేషన్‌లో ఒకకేసు, లలితకుమారిపై ఎలమంచిలి పట్టణ స్టేషన్‌లో ఒక కేసు, మణికుమారిపై విశాఖపట్నం న్యూపోర్ట్ స్టేషన్‌లో ఒక కేసు ఉందని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు

కొరియా గిరిజనులకు రక్షణ కల్పించాలి

సాలూరు, న్యూస్‌టుడే: కొరియా వివాదాస్పద గ్రామాల గిరిజనులు ఆంధ్రాలోనే ఉంటామని చెబుతున్న కారణంగా వారి రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అని మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఒడిశా అధికారులు కొరియా గ్రామాలపై ఎప్పటికప్పుడు దూకుడు ప్రదర్శిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. నాల్కో కంపెనీకి బాక్సైట్ తవ్వకాలకు సరిహద్దు గ్రామాల్లో అనుమతులిచ్చారని, సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా ఉంటే వాటిని అడ్డుకుని గిరిజనులను కాపాడేందుకు సీఎం, డిప్యూటీ సీఎం, గిరిజన మంత్రి వారికి భరోసా కల్పించాలన్నారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన డొంకాడ

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా నియమితుడైన డొంకాడ రామకృష్ణ గురువారం రాష్ట్ర వ్యవసాయ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కె.అచ్చెన్నాయుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకటరావులను శ్రీకాకుళంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు డొంకాడను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, జి.సుదర్శనరావు, జి.శ్రీరామ్మూర్తి నాయుడు తదితరులు ఉన్నారు.

సరిహద్దుల్లో నిఘా కట్టుదిట్టం చేయండి

కొమరాడ, న్యూస్‌టుడే: ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లో గంజాయి నియంత్రణపై నిఘా కట్టుదిట్టం చేయాలని ఏఎస్పీ మనీషా రెడ్డి అన్నారు. శుక్రవారం కొమరాడ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మాదకద్రవ్యాల రవాణాపై నిరంతరం తనిఖీలు చేపట్టాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద భద్రత పెంచాలన్నారు. ఒడిశా నుంచి ఆంధ్రాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని పరిశీలించాలన్నారు. ఆలయాల్లో రక్షణ చర్యలపై చర్చించారు. పెండింగ్ కేసులను త్వరతగతిన విచారించాలన్నారు. అనంతరం దస్త్రాలు పరిశీలించారు. ఎస్సై నీలకంఠం, సిబ్బంది ఉన్నారు.

స్టేషన్ పరిసరాలు పరిశీలిస్తున్న ఏఎస్పీ మనీషా రెడ్డి

పూడిక తీశారు.. వదిలేశారు

శ్రీకాకుళం నగరంలోని వన్‌వే ట్రాఫిక్ రహదారి నుంచి డీసీసీబీ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డుకు ఆనుకుని ఉన్న కాలువలో ఇటీవల నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది పూడిక తీసి బయట వేశారు. అక్కడి నుంచి తొలగించకపోవడంతో రహదారి అపరిశుభ్రంగా మారడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

గుంతలు లేవనుకున్నారా..!

మండలంలోని తుడ్డలి నుంచి కొల్లివలస మధ్య ప్రధాన రహదారిలో గుంతలు ప్రయాణికులను భయపెడుతున్నాయి. ఇటీవల ఉప్పినివలస నుంచి కొల్లివలస మధ్య ప్రధాన రహదారిలో గుంతలను పూడ్చి మమ అనిపించారు. టీఆర్‌రాజుపేట, నీలాదేవిపురం కూడలి, అప్పలపేట, మదనాపురం కూడలి, కొండపేట, పాలవలస, లక్కుపురం, మర్రిపాడు, కూడళ్ల వద్ద పెద్దపెద్ద గుంతలున్నా పూడ్చలేదు. ఇందుకోసం ప్రభుత్వం రూ.5లక్షల నిధులు మంజూరు చేసినా చర్యలు తీసుకోలేదు. దీనిపై ఆర్‌అండ్‌బీ జేఈ ఆంజనేయ నాయక్‌తో ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బూర్జ

శిథిలమైంది.. కూల్చేయండి సారూ..!

ఆమదాలవలస పట్టణ పారిశ్రామిక వాడలో సుమారు 60 ఏళ్ల కిందట నిర్మించిన తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. పిల్లర్లు బీటలు వారి, పెచ్చులూడి ఓ వైపు ఒరిగి ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ టి.రవి వద్ద ప్రస్తావించగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, ఆమదాలవలస

వీరు మారరు.. ట్రాఫిక్ సమస్య తీరదు..

ఆమదాలవలస పట్టణ ప్రధాన రహదారి వద్ద వ్యాపారులు ఇష్టానుసారంగా సరకు లారీలను గంటల కొద్దీ రోడ్డుపై నిలిపి వస్తువులు, బస్తాలను దించుతున్నారు. అసలే ఇరుకు రోడ్డుతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రైళ్లు ఎక్కాల్సిన వారు సమయానికి రైల్వేస్టేషన్‌కు చేరుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. దగ్గర్లోనే పోలీస్ సర్కిల్ కార్యాలయం ఉన్నా ట్రాఫిక్ నియంత్రించలేకపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయమై ఎస్‌ఐ బాలరాజు వద్ద ప్రస్తావించగా సమస్యను పరిష్కరిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

నమ్మండి.. ఇది మురుగు కాలువే

పొందూరు మండలం లైదాం పంచాయతీ కొల్లిపేటలో మురుగుకాలువ ధ్వంసమై అధ్వానంగా మారింది. దీంతో ఇళ్లలోని వాడుకనీరు రహదారిపైకి చేరి దుర్వాసన, దోమల బెడద పెరిగిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువ నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు. విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు దృష్టికి తీసుకెళ్లగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు

అభిమానం, బాధ్యతతో బోధించండి

సంక్షేమ గురుకులాలు, మోడల్ స్కూళ్ల ప్రధానాచార్యులుతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి

పార్వతీపురం, న్యూస్‌టుడే: పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే సమయంలో ఉపాధ్యాయులు భయంతో కాకుండా అభిమానం, బాధ్యతతో వారికి చేరువై బోధించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి సూచించారు. సంక్షేమశాఖల నేతృత్వంలో నడుస్తున్న గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు, ఏపీ మోడల్ పాఠశాలల ప్రధానాచార్యులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల ఉత్తీర్ణతే లక్ష్యం కాదని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దినపుడే గురువుగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించినట్లన్నారు. దగ్గరగా పరిశీలిస్తే వారిలో నైపుణ్యాలు తెలుసుకుని, ఆమేరకు తీర్చిదిద్దవచ్చన్నారు. కార్యక్రమంలో డీఈవో బ్రహ్మాజీ, గి.సం.శాఖ డీడీ విజయశాంతి, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

రూ.21 కోట్లతో ఆసుపత్రుల ఆధునికీకరణ

ఉపాధి సిబ్బందితో చర్చిస్తున్న డీఈఈ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: సామాజిక ఆసుపత్రుల్లో అదనపు సౌకర్యాల కోసం భద్రగిరి ఆసుపత్రికి రూ.9 కోట్లు, కురుపాం వైద్యాలయానికి రూ.12 కోట్లతో ప్రతిపాదనలు చేపట్టినట్లు ఏపీఎంఎస్ఐడీసీ డీఈఈ ప్రసన్నకుమార్ తెలిపారు. భద్రగిరిలో నూతన భవన నిర్మాణం పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించి ఉపాధి సిబ్బందితో చర్చించారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని, నెల రోజుల్లో ప్రారంభానికి చర్యలు చేపడతామన్నారు. ఆయుష్ భవనాల మరమ్మతులకు మక్కువ ఆసుపత్రికి రూ.20 లక్షలు, దుగ్గేరుకు రూ.30 లక్షలు, చినమేరంగికి రూ.25 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఏపీవో మహేష్, టీఏ రాజారత్నంనాయుడు ఉన్నారు

మున్నేరులో బాలిక మృతదేహం

ఏదులాపురం, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మున్నేరు ప్రకాశ్‌నగర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం ఓ బాలిక మృతదేహం లభ్యమైంది. తొలుత ఓ చిన్నారిని హత్య చేసి మున్నేరులో పడేశారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారమైంది. దీంతో వంతెన వద్దకు జనం తరలివచ్చారు. స్థానికుల సమాచారం మేరకు ఖమ్మం గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాలిక మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ సహకారంతో బయటకు తీశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం కలహండి జిల్లా జయంతపూర్ గ్రామానికి చెందిన ధైతారి కంద, తన భార్య దీపాంజలి, కొడుకు కైబల్యా కంద, కూతురు జీమామణి కంద(17)తో కలిసి రెండు నెలల క్రితం వెంకటగిరిలోని ఓ ఇటుకల బట్టిలో పని చేసేందుకు వలస వచ్చారు. గురువారం రాత్రి కుటుంబ సభ్యులంతా కలసి భోజనం చేసి పడుకున్నారు. తెల్లవారేసరికి జీమామణి కనిపించకపోవడంతో చుట్టుపక్కల గాలించారు. స్థానికుల సమాచారం మేరకు మున్నేరు ప్రకాశ్‌నగర్ బ్రిడ్జి వద్ద మృతదేహం ఉందని తెలియడంతో కుటుంబ సభ్యులు వెళ్లారు. చనిపోయిన బాలికను జీమామణిగా గుర్తించారు. బాలిక కన్ను, పెదవులపై బలమైన గాయాలున్నాయి. తమ కూతురు అనారోగ్య సమస్యలతో లేదా ఇతర కారణాలతో బలవన్మరణానికి పాల్పడి ఉండొచ్చని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తండ్రి ధైతారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు గ్రామీణ సీఐ ముష్కరాజు తెలిపారు.

బలిజిపేటలో డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే, ఫ్రైడే కార్యక్రమంలో ఎంపీడీవో వాణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పరిసరాలు పరిశుభ్రంగా ఉంచినప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించి, కార్మికులకు సూచనలు ఇచ్చారు. కుండీల్లో నీటి నిల్వ ఉంచకూడదని, చెత్తను కాలువల్లో వేయకూడదన్నారు. పరిసరాల పరిశుభ్రతలో మహిళలే ముఖ్య పాత్ర వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్య, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడుల్లో భయం.. భయం..

★ శిథిలావస్థకు చేరిన భవనాలు ★ తొలగించని అధికార యంత్రాంగం

– న్యూస్‌టుడే, పొందూరు, సరుబుజ్జిలి

చదువుల గుడిలో చిన్నారుల భవిత బిక్కుబిక్కుమంటూ సాగుతోంది. దశాబ్దాల కిందట నిర్మించిన పాఠశాల భవనాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటిని కూల్చకపోవడం, చిన్నారులు నిత్యం అక్కడే ఆడుకోవడంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే భవనాలను కూల్చివేయాలని పంచాయతీరాజ్ అధికారులు నివేదికలిచ్చినా చర్యలు తీసుకోలేదు. ఆమదాలవలస నియోజకవర్గంలో శిథిలమైన భవనాల పరిస్థితిపై కథనం.

సరుబుజ్జిలి మండలం పెద్దపాలెం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో శిథిల భవనం

మండలాల్లో పరిస్థితి..

మండలం	ప్రభుత్వ బడులు	శిథిలమైన భవనాలు
పొందూరు	70	18
ఆమదాలవలస	99	37
బూర్జ	63	16
సరుబుజ్జిలి	53	15

నాడు - నేడుతో మూలకు..

గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కింద కొన్ని భవనాలు మూలకు చేరాయి. కొద్దిపాటి మరమ్మతులు ఉన్నప్పటికీ కొత్తవి మంజూరు చేయడంతో పాతవి మూలకు చేరడంతో ప్రస్తుతం అవి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. గతంలో వదిలేసిన భవనాల నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు అంటున్నారు.

నియోజకవర్గంలో పరిస్థితి

★ పొందూరు మండలం: లక్ష్మింపేట, గోరింట, తోలాపి, పొందూరు-1,2, తండ్యాం, దల్లవలస, బాణాం గ్రామాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల భవనాలు శిథిలమై అధ్వానంగా తయారయ్యాయి.

★ సరుబుజ్జిలి: మండలంలో 15 పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరాయి. దీంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

★ ఆమదాలవలస: 43 పాఠశాలల్లో నిర్మాణాలు శిథిలావస్థకు చేరగా కేవలం ఆరుచోట్ల మాత్రమే తొలగించారు.

★ బూర్జ: నరేంద్రపురం, పీఎల్‌దేవిపేట, నారాయణపురంలో భవనాలు ప్రమాదకరంగా మారాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

శిథిలమైన భవనాల వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచనలు అందించాం.
– రాజారావు, డి.బాలరాజు, రాములు, ధనుంజయరావు, పొందూరు, సరుబుజ్జిలి, ఆమదాలవలస, బూర్జ మండల విద్యాశాఖాధికారులు

లెక్క తేలనుంది..!

చివరి దశకు చిన్నతరహా నీటి వనరుల గణన

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో చిన్నతరహా నీటి వనరుల గణన చురుగ్గా సాగుతోంది. గ్రామాల్లోని తాగు, సాగునీటి వనరుల పరిస్థితిని యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటికే 98 శాతం ప్రక్రియ పూర్తయింది. చెరువులు, పంట కాలువలు, భూగర్భజలాలు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, గొట్టపు బావుల వివరాలతో పాటు ఆయకట్టు, సాగు విస్తీర్ణం లెక్కిస్తున్నారు.

ఇది ఏడో విడత..

ఐదేళ్లకోసారి కేంద్ర ప్రభుత్వం ఈ గణన చేయిస్తోంది. గతంలో ఆరు విడతలు జరిగాయి. కొవిడ్ కారణంగా రెండేళ్లు ఆలస్యమైంది. ఏడో విడతలో ప్రస్తుతం నీటి వనరుల భౌగోళిక పరిస్థితులు, ఇతర స్థితిగతులను పొందుపరుస్తున్నారు. అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఆయకట్టు కింద పండించే పంటల వివరాలు, భూగర్భ జలాల తగ్గుదలకు కారణాలు, చెరువుల పాత, కొత్త విస్తీర్ణం, పంట కాలువల స్థితిగతులను నమోదు చేస్తున్నారు.

బూర్జ మండలం కొల్లివలస వద్ద ప్రక్రియను పరిశీలిస్తున్న సీపీవో లక్ష్మీప్రసన్న

ఆక్రమణలపై నివేదిక..

గ్రామాల్లో పెద్ద ఎత్తున నీటి వనరుల ఆక్రమణలు జరిగాయి. చాలా చోట్ల చెరువుల్లో లేఅవుట్లు వేసి నివాస స్థలాలుగా మార్చేశారు. గణనలో భాగంగా వీఆర్వో, మండల గణాంకశాఖాధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అలాంటి ఆక్రమణలు గుర్తిస్తారు. వాటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక అందించనున్నారు. 'మరో 28 గ్రామాల్లో గణన చేపట్టాల్సి ఉంది. నెలాఖరులోగా పూర్తి చేస్తాం' అని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు.

రెవెన్యూ గ్రామాలు	గణన పూర్తి చేసినవి	చేయాల్సినవి	చిన్న నీటి వనరులు	బోర్లు, బావులు	చెరువులు	ఇతర
1,466	1,438	28	58,652	44,107	7,272	7,273

కేసు ఉపసంహరించుకోవాలి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజుపై డిసెంబరు 24న అనకాపల్లిలో పీడీయాక్ట్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారని అది దుర్మార్గమైన చర్యని సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అన్నారు. దీన్ని పై శుక్రవారం మండలంలో గడసింగుపురంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పలరాజు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తున్న బల్క్‌డ్రగ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని ఆయనపై కేసు పెట్టడం సరికాదన్నారు. కేసు రద్దు చేసి విడిచిపెట్టాలని లేదంటే పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కె.సీతారాం తదితరులు ఉన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి గంగునాయుడు తదితరులు

(c) eenadu

ఈనాడు తమిళనాడు

2026 తొలి శాసనసభ సమావేశం జనవరి 20న

■ సభాపతి అప్పావు

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభ 2026 తొలి సమావేశం జనవరి 20వ తేదీ గవర్నర్ ప్రసంగంతో ప్రారంభంకానున్నట్లు సభాపతి అప్పావు తెలిపారు. సచివాలయంలో ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ... వచ్చే ఏడాది శాసనసభ తొలి సమావేశాన్ని జనవరి 20న నిర్వహించడానికి గవర్నర్ ఆమోదం తెలిపారన్నారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు గవర్నర్ ప్రసంగంతో సమావేశం ప్రారంభమవుతుందని, సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే విషయాన్ని అదే రోజు జరిగే బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో నిర్ణయిస్తామని తెలిపారు. 2025 తొలి సమావేశం ప్రారంభంలో జాతీయ గీతాలాపన విషయమై చోటుచేసుకున్న వివాదంతో ప్రసంగాన్ని గవర్నర్ బహిష్కరించడం గురించి విలేకరులు లేవనెత్తిన ప్రశ్నకు స్పందిస్తూ.. ఇప్పటికే పాటిస్తున్న సభా సంప్రదాయం మేరకు తమిళ తల్లి ప్రార్థనా గీతం తర్వాత గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. సభా సంప్రదాయాలను గవర్నర్ గౌరవించి నడుచుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన ప్రసంగాన్ని గవర్నర్ పూర్తిగా చదువుతారని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

విలేకర్లతో మాట్లాడుతున్న అప్పావు

జనవరి 3న దచ్చంగురిచ్చిలో తొలి జల్లికట్టు పోటీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుకోట్టై జిల్లా గంధర్వకోట్టై సమీపం దచ్చంగురిచ్చి గ్రామంలో ఏటా క్రిస్మస్, నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని పునీత విన్నెరు మాత ఆలయం సమీపంలో జల్లికట్టు పోటీ జరుగుతుంది. ఈ మేరకు ఈ ఏడాది జల్లికట్టు పోటీ నిర్వహణ కమిటీ జనవరి 3న నిర్వహించడానికి ప్రభుత్వ అనుమతి కోరింది. అనుమతి రావడంతో వాడివాసల్ వద్ద ముహూర్తపు గుంజ నాటే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో జరిగే మొదటి పోటీ కావడంతో పలు ప్రాంతాల నుంచి ఎద్దులు, క్రీడాకారులు పాల్గొననున్నారు.

టీవీకే ముఖ్య నేతలకు సీబీఐ సమన్లు

చెన్నై, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట దుర్ఘటన కేసులో టీవీకే ముఖ్య నేతలకు సీబీఐ సమన్లు పంపింది. దిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో 29న హాజరుకావాలంటూ టీవీకే ముఖ్య నేతలైన పార్టీ ప్రధానకార్యదర్శి బుస్సీ ఆనంద్, ఎన్నికల ప్రచార నిర్వహణ ప్రధానకార్యదర్శి ఆదవ్ అర్జున, సంయుక్త ప్రధానకార్యదర్శి సీటీఆర్ నిర్మల్‌కుమార్, కరూర్ జిల్లా కార్యదర్శి మతియళగన్‌లకు సమన్లు పంపింది.

2 నుంచి 6 వరకు ఐఐటీఎంలో 'శాస్త్ర-2026'

మాట్లాడుతున్న వి.కామకోటి

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్ వార్షిక సాంకేతిక ఉత్సవం 'శాస్త్ర-2026' జనవరి 2 నుంచి 6 వరకు సంస్థ ప్రాంగణంలో జరగనుంది. ఐదు రోజుల పాటు ప్రదర్శించే 130 స్టాళ్లు, పోటీలు, కార్యశాలలు, సమావేశాలుంటాయి. ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్ని 750 మంది విద్యార్థులు నిర్వహిస్తున్నారు. డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఈసారి ఓపెన్ హౌస్ ద్వారా ఐఐటీ మద్రాస్‌లోని వివిధ ప్రయోగశాలలు, ఆవిష్కరణ కేంద్రాలను మూడు రోజుల పాటు అందరికీ అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈసారి ప్రదర్శనలో రోబో జీపీ, హైస్పీడ్ నైట్ ఇండియా రోబోటిక్ రేసింగ్ ఛాలెంజ్, బయోమిమిక్రీ ఆధారిత హెల్త్‌కేర్ ఇన్నొవేషన్ కేంద్రీకృతమైన 'బయోబాటిల్', 'స్మార్ట్‌హాక్' వంటి పలు కార్యక్రమాలను పరిచయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. శాస్త్ర సమ్మిట్, పరిశోధన సమ్మిట్, ఐసీఎంఆర్ 26పై దృష్టి పెడుతుందని ఐఐటీఎం విద్యార్థుల డీన్, ఆచార్యులు సత్యనారాయణ ఎన్.గుమ్మడి తెలిపారు. కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్, ట్యూరింగ్ అవార్డు గ్రహీత, ఆచార్యులు జెఫ్రీ ఉల్మాన్, యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ మాజీ డైరెక్టర్, ఆచార్యులు సుబ్రా సురేష్‌తో పాటు ప్రముఖ శాస్త్రవేత్తలు, నిర్వాహకుల ఉపన్యాసాలు కూడా ఉంటాయి. సాయంత్రం పూట ఎలక్ట్రానిక్ సంగీత ద్వయం లాస్ట్ స్టోరీస్‌తో కూడిన టెక్ ఎంటర్‌టైన్‌మెంట్ నైట్, స్టాండప్ కమెడియన్ ప్రణవ్ శర్మ నేతృత్వంలో కామెడీ నైట్ ఉంటాయి.

అడవుల నుంచి బయోచార్!

● ప్రయోగాత్మకంగా 'సత్యమంగళం'లో అమలు ● ప్రమాదకర వృక్షాలతో తయారీకి ప్రతిపాదనలు ● పంటలకు ఎరువుగా వాడేలా విక్రయాలు

దట్టమైన అడవుల్లో పెరిగే కొన్ని జాతి వృక్షాలు ప్రమాదకరంగా ఉన్నాయి. అవి వేగంగా విస్తరిస్తూ ఇతర జాతి వృక్షాల్ని నియంత్రిస్తున్నాయి. గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలకు ఉపక్రమించింది. వాటిని తొలగించేలా చేయడంతో పాటు.. పంటకు, భూమికి సారాన్నిచ్చే ఎరువుగా మార్చాలని ప్రతిపాదించింది. ఈనాడు-చెన్నై

రాష్ట్ర అటవీశాఖ అధికారులు జరిపిన పరిశీలనల్లో పలు అడవుల్లో ప్రమాదకర వృక్ష జాతులున్నట్లు తేలింది. నెల్టుమా జులిఫ్లోరా, లాంటానా కమారా, సెన్నా స్పెక్టబిలిస్, ఓపుంటియా తదితర జాతి వృక్షాలు స్థానిక వృక్షజాతుల్ని నియంత్రించడంతో పాటు జంతువులకు ఆహారంగా ఉండే మొక్కల్ని, గ్రాసాన్ని సైతం పెరగకుండా చేస్తున్నాయి. వేగంగా అడవుల్లో విస్తరిస్తున్నాయి. ఫలితంగా జంతువులు, ఇతర జీవుల మనుగడ అడవుల్లో ప్రశ్నార్థకంగా మారుతోంది.

ఈరోడ్‌లో పైలెట్ ప్రాజెక్టు

నీలగిరి జిల్లాలోని మసినగుడి తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రమాదకర వృక్షాల్ని తొలగించి వాటి వ్యర్థాలతో ఇంధనంగా వాడే బ్లాక్‌లు తయారుచేస్తున్నారు. ఇక్కడ అటవీశాఖ ప్రయోగాత్మకంగా దీన్ని మొదలుపెట్టింది. ఇదే తరహాలో ప్రమాదకర వృక్షాల్ని తొలగించి.. ఆ వ్యర్థాలతో బయోచార్ ఎరువును తయారు చేయాలనే మరో ఆలోచనతో అటవీశాఖ సిద్ధమైంది. ఈ ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా ఈరోడ్‌లోని 'సత్యమంగళం టైగర్ రిజర్వ్(ఎస్‌టీఆర్) ఫారెస్ట్'లో అమలు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు చేశారు. పలుచోట్ల బయోచార్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం తొలివిడతగా రూ.8.50 కోట్లను ఖర్చుచేసేలా ముందుకొచ్చారు.

మసినగుడి ప్లాంట్‌లో పనిచేస్తున్న స్థానిక గిరిజన మహిళలు

బయోచార్ ఎరువు నమూనా

వ్యర్థాల్ని యంత్రాల్లో వేడిచేసేలా

బయోచార్ తయారీకి కోసం పైరోలిసిస్ సాంకేతికత వినియోగించనున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యంత్రాల్లో వ్యర్థాల్ని వేసి.. తక్కువ ఆక్సిజన్ లభ్యతను కల్పించి వేడిచేసే ప్రక్రియ ఇది. సుమారు 200 డిగ్రీల నుంచి 600 డిగ్రీల సెల్సియస్ మధ్య వేడి జనిస్తుంది. వ్యర్థాలు కాలకుండా నల్లటి విలువైన పదార్థంగా మారేలా చేస్తారు. ఈ పరిస్థితుల్లో అధిక కర్బనసారమున్న బయోచార్ ఎరువుతో పాటు సారవంతమైన నూనెలు, గ్యాస్ సైతం వెలికి తీయొచ్చు. ఈ మూడింటినీ యంత్రాల్లోని ప్రత్యేక వ్యవస్థల ద్వారా వేరుచేసి నిల్వ చేస్తారు.

భూసారం పెంచేందుకు..

భూసారాన్ని పెంచేందుకు, పంటలో దిగుబడుల్ని అధికం చేసేందుకు బయోచార్ ఎరువు ఎంతో ఉపయోగపడుతుందని ఇదివరకే శాస్త్రవేత్తలు తేల్చారు. ఇందులో ఉండే అధిక కర్బనపదార్థాలు వేళ్లకు, మొక్క ఎదుగుదలకు మరింత బలం చేకూర్చుతాయి. కావాల్సిన పోషకాల్ని అందిస్తాయి. బయోచార్ వేసిన పంటలకు నీటినిల్వ సామర్థ్యం పెరిగి ఎక్కువకాలం తేమ అందుతూ ఉంటుంది. చీడపురుగులు, తెగుళ్ల నుంచి రక్షణ కల్పిస్తుంది. మొక్కలకు అవసరమైన సూక్ష్మజీవుల్ని అందుబాటులో ఉంచుతుంది. బయోచార్‌ను అటవీ వృక్ష వ్యర్థాల నుంచి తయారుచేసి రైతులకు విక్రయించాలని అటవీశాఖ ప్రతిపాదించింది.

స్థానిక గిరిజనులకు ఉపాధి

సత్యమంగళం అడవుల్లో నివసించే ఉన్న గిరిజన కుటుంబాలకు ఉపాధి ఇచ్చేలా అటవీశాఖ బయోచార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తోంది. ఆయా కుటుంబాలకు శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి అవసరమైన సహాయాన్ని అందించేలా ప్రతిపాదించింది. ఇప్పటివరకు ప్రాథమిక ప్రణాళిక.. అడవుల నుంచి ఏటా 7-10వేల టన్నుల దాకా ప్రమాదకర వృక్షజాతుల్ని తొలగించాలని అధికారులు అంచనాలు వేస్తున్నారు. ఇదివరకు ఈ వృక్షాల్ని కాల్చేవారు. అలాకాకుండా.. ఈ మొత్తం వ్యర్థాల్ని బయోచార్‌గా మార్చేలా ప్రతిపాదనలు చేశారు. ఇలా కాల్చే ప్రక్రియను తగ్గించడం ద్వారా ఏటా 3-5వేల టన్నుల కర్బన ఉద్గారాల్ని పర్యావరణంలోకి వెళ్లకుండా నియంత్రించవచ్చని అంచనాలు వేస్తున్నారు.

పీఎంకే నుంచి జీకే మణి తొలగింపు

■ అన్బుమణి ప్రకటన

సైదాపేట, న్యూస్‌టుడే: పీఎంకే గౌరవాధ్యక్షుడు జీకే మణిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి ప్రకటించారు. పీఎంకేలో అంతర్గత సమస్యలు తారస్థాయికి చేరాయి. ప్రస్తుతం వ్యవస్థాపకులు రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి నేతృత్వాలలో పార్టీ రెండు వర్గాలుగా చీలింది. గౌరవాధ్యక్షుడు జీకే మణి రామదాస్ వర్గంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి ఆయన్ను తొలగిస్తున్నట్లు అన్బుమణి శుక్రవారం ప్రకటించారు. పెన్నాగరం నియోజకవర్గ పీఎంకే ఎమ్మెల్యే జీకే మణి.. పార్టీ అధిష్ఠానానికి, పార్టీ సంక్షేమానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందున పార్టీ కనీస సభ్యత్వం నుంచి ఎందుకు తొలగించకూడదో వారంలోగా వివరణ ఇవ్వాలని పార్టీ క్రమశిక్షణా కమిటీ ఈ నెల 18న నివేదిక పంపిందని తెలిపారు. గడువు గురువారం ముగిసిన నేపథ్యంలో జీకే మణి ఎలాంటి వివరణ ఇవ్వలేదని, కావున ఆయన్ను పార్టీ నిబంధనల మేరకు కనీస సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్లు అన్బుమణి తెలిపారు.

సమావేశానికి భద్రత కోరుతూ వినతి: రామదాస్ ఆధ్వర్యంలో 29న సేలంలో జరగనున్న సర్వసభ్య సమావేశానికి అనుమతివ్వకూడదని అన్బుమణి మద్దతుదారులు ఇదివరకే పోలీసులకు విన్నవించారు. ఈ నేపథ్యంలో రామదాస్ మద్దతుదారులు సేలం జిల్లా కార్యదర్శి కదిర్ రాజరత్నం నాయకత్వంలో శుక్రవారం పోలీసులను కలిశారు. తమ సమావేశానికి భద్రత కల్పించాలని వినతి పత్రం సమర్పించారు.

ఆయనతో కూటమి చర్చలు జరపకూడదు: రామదాస్

సైదాపేట, న్యూస్‌టుడే: అన్బుమణితో కూటమి చర్చలు జరపకూడదని పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ రాజకీయ పార్టీలకు సూచించారు. రానున్న ఎన్నికలకు పొత్తులు ఖరారు చేసే పనుల్లో రాజకీయ పార్టీలు ముమ్మరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పీఎంకేతో కూటమికి సంబంధించి చర్చలు అన్బుమణితో జరపకూడదని రాజకీయ పార్టీలకు రామదాస్ సూచించారు. పీఎంకే సామాజిక న్యాయ పేరవై పేరుతో విడుదల చేసిన ప్రకటనలో... పీఎంకే పేరుతో ఎన్నికల కూటమి, రాజకీయ నిర్ణయాలు రామదాసే తీసుకుంటారని, పీఎంకే అని చెప్పుకునేందుకు, పార్టీ పేరు, జెండా ఉపయోగించేందుకు అన్బుమణికి అర్హత లేదని, కూటమి చర్చలు అన్బుమణితో జరపకూడదని తెలిపారు. ఒకవేళ అన్బుమణితో జరిపితే కోర్టు ధిక్కరణ కేసు వేస్తామని హెచ్చరించారు.

అన్బుమణికి ఆ అధికారమే లేదు: జీకే మణి

టీనగర్, న్యూస్‌టుడే: పాట్టాలి మక్కల్ కట్చి(పీఎంకే) నుంచి తనను తొలగించే అధికారం అన్బుమణికి లేదని ఆ పార్టీ సీనియర్ నేత, రామదాస్ వర్గానికి చెందిన జీకే మణి పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణ కమిటీ సిఫారసు మేరకు జీకే మణిని ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్లు అన్బుమణి వర్గం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ చర్యపై జీకే మణి శుక్రవారం సేలంలో విలేకర్లతో మాట్లాడారు. పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ ఇప్పటికే అన్బుమణిని పార్టీ నుంచి బహిష్కరించారన్నారు. ప్రాథమిక సభ్యత్వం కూడా లేని అన్బుమణి తనను ఎలా పార్టీ నుంచి తొలగిస్తారని ప్రశ్నించారు. అన్బుమణి తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత లేదని స్పష్టం చేశారు. పార్టీపై పూర్తి అధికారం రామదాస్‌కే ఉంటుందని కోర్టు ఇప్పటికే ధ్రువీకరించిందని గుర్తు చేశారు.

శ్రీవారిని దర్శించుకున్న గవర్నర్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి శుక్రవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్ దంపతులకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీవారి ఆలయం ఎదుట గవర్నర్ ఆర్ఎన్ రవి దంపతులు

అన్నాడీఎంకే ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన కమిటీ ఏర్పాటు

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన కమిటీని ఏర్పాటు చేస్తూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు వివిధ రకాల ప్రయోజనాలు చేకూర్చేలా ఎన్నికల మేనిఫెస్టో తయారు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నత్తం విశ్వనాథన్, పొన్నయ్యన్, పొల్లాచ్చి జయరామన్, డి.జయకుమార్, సీవీ షణ్ముగం, సెమ్మలై, వళర్మతి, ఓఎస్ మణియన్, ఆర్బీ ఉదయకుమార్, ఎస్ఎస్ వైగైసెల్వన్‌లతో కూడిన కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటుందన్నారు.

పొంగల్‌కు ముందు వెయ్యి మంది ఒప్పంద నర్సులను పర్మినెంట్ చేస్తాం

మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పొంగల్‌కు ముందు వెయ్యిమంది ఒప్పంద నర్సులను పర్మినెంట్ చేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. చెన్నైలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. డీఎంకే ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తర్వాత 4,825 మంది ఒప్పంద నర్సులను పర్మినెంట్ చేశామని గుర్తు చేశారు. మిగిలిన 8వేలమందికిపైగా ఒప్పంద నర్సుల ఉద్యోగాన్ని శాశ్వతం చేయాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఈ శాఖలో ఒక్కరు కూడా నష్టపోకూడదనే కోణంలో నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

టీవీకేను రాజకీయ పార్టీగా చూడటం లేదు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: టీవీకేను రాజకీయ పార్టీగా చూడటం లేదని భాజపా నేత, నటుడు శరత్‌కుమార్ తెలిపారు. తెన్‌కాశి జిల్లా పులియంగుడిలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆయన శుక్రవారం చెన్నై నుంచి విమానంలో తూత్తుకుడి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చర్చించి భాజపా అభ్యర్థులను ఎన్ని స్థానాల్లో పోటీకి దింపాలో నిర్ణయిస్తారన్నారు. తాను బరిలో ఉండటం కంటే తనతో ప్రయాణించేవాళ్లు పోటీలో నిలబడితే బాగుంటుందని తెలిపారు. రాష్ట్రంలో లైంగిక నేరాలు పెరుగుతూనే ఉన్నాయని, అందుకు మాదకద్రవ్యాలే ప్రధాన కారణమన్నారు. ఎన్నికలే ఎదుర్కోని విజయ్ ప్రస్తుతం పోటీ చేయనున్నారని చెప్పారు. ఎన్నికల తర్వాతే ఆయన స్థానం తెలుస్తుందన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న శరత్‌కుమార్

నూతన ఏడాది వేడుకలకు లక్ష మంది పోలీసులతో భద్రత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నూతన ఏడాది వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది పోలీసులను భద్రతా విధులకు నియమిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని నగర పోలీసు కమిషనర్లు, ఎస్పీలకు ఇన్‌ఛార్జి డీజీపీ సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. చెన్నైలో 15 వేలమంది పోలీసులు భద్రతా విధుల్లో పాల్పంచుకోనున్నారు. మెరీనా తీరంలో 1,000 మంది పోలీసులు ఉండనున్నారు. సముద్రంలో దిగడానికి అనుమతించమని స్పష్టం చేశారు. ఇతర ప్రాంతాల్లోని తీరాల్లో గజ ఈతగాళ్లను నియమిస్తారు. బైక్ రేస్‌లు అడ్డుకోవాలని పోలీసులకు ఆదేశాలు వెలువడ్డాయి. రోడ్డు మధ్యలో కేక్ కోయడం, మహిళలను అడ్డగించి శుభాకాంక్షలు తెలియజేయకూడదని పోలీసులు హెచ్చరించారు.

అన్నాడీఎంకే హయాంలో అభివృద్ధి 5 శాతమైనా జరిగిందా?

చెన్నై, న్యూస్‌టుడే: ప్రస్తుత తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిలో 5 శాతమైనా అన్నాడీఎంకే హయాంలో జరిగినట్లు చెప్పగలరా అంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ బహిరంగ సవాల్ విసిరారు. కళ్లకురిచ్చి జిల్లా వీరచోళపురంలో శుక్రవారం జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని రూ.139.41 కోట్లతో నిర్మించిన జిల్లా కలెక్టరేట్‌ను, రూ.202.36 కోట్లతో పూర్తయిన 2,559 పనులను ప్రారంభించారు. రూ.386.48 కోట్ల విలువైన 62 పనులకు శంకుస్థాపన చేసి పలు శాఖల తరఫున 2,16,056 మంది లబ్ధిదారులకు రూ.1,045 కోట్ల విలువైన ప్రభుత్వ సంక్షేమ పథకాల సాయం అందజేత ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ద్రావిడ మోడల్ ప్రభుత్వానికి మకుటంగా 2026 ఎన్నికల్లో ప్రజలు అందించే తీర్పు ఉంటుందన్నారు. ఐక్యతతో జీవించే రాష్ట్ర ప్రజల్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టాలన్న భాజపా ప్రయత్నాలు ఫలించవని, తాను, డీఎంకే ప్రభుత్వం ఉన్నంత వరకు మతోన్మాదానికి చోటులేదని స్పష్టం చేశారు. మంత్రులు వేలు, అన్బిల్ మహేశ్ పొయ్యామొళి, గణేశన్, ఎంపీలు రవికుమార్, మలైయరసన్, ఎమ్మెల్యేలు, కలెక్టరు ప్రశాంత్, స్థానిక సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పలువురు పాల్గొన్నారు.



దివ్యాంగులకు వాహనాలు అందిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

కళ్లకురిచ్చి జిల్లాకు కొత్త ప్రకటనలివే..

● వాణాపురం కేంద్రంగా కొత్త పంచాయతీ యూనియన్ ● రిషివంద్యంలో రూ.6.50 కోట్లతో పంచాయతీ యూనియన్ భవనం ● ఉళుందూర్‌పేట్టై ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలకు రూ.18 కోట్లతో నూతన భవనం ● సేందనాడులో 50ఎకరాల్లో సిడ్కో పారిశ్రామిక వాడ ● పుదుపాలపట్టులో రూ.18.50 కోట్లతో విద్యుత్తు ఉప కేంద్రం ● చిన్నసేలం తాలూకాలో రూ.3.90 కోట్లతో అగ్నిమాపక కేంద్రం భవనం ● రైతుల సంక్షేమం దృష్ట్యా అరియూర్‌లో రూ.5.04 కోట్ల వ్యయంతో సేకరణ కేంద్రాల ఏర్పాటు ● కల్వరాయన్ కొండ ప్రాంతంలో ఆదివాసి మహిళలకు ఉపయోగపడేలా ఉచిత బస్సు ప్రయాణం పథకం విస్తరణ ● కళ్లకురిచ్చి జిల్లాకు రూ.120 కోట్లతో సమీకృత కోర్టు ప్రాంగణం, నివాసాల ఏర్పాటు

ఉపాధ్యాయుల నిరసన

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: సమాన పనికి సమాన వేతనం డిమాండ్ చేస్తూ చెన్నై నుంగంబాక్కం డీపీఐ కార్యాలయం ఎదుట శుక్రవారం సెకండరీ స్కూల్ టీచర్లు నిరసన తెలిపారు. మహిళా ఉపాధ్యాయులను పోలీసులు అరెస్టు చేశారు. ఓ ఉపాధ్యాయిని స్పృహకోల్పోవడంతో మహిళా పోలీసు ఆమెను అంబులెన్స్‌లో ఎక్కించారు.

స్పృహ తప్పిన ఉపాధ్యాయినిని తీసుకెళ్తున్న మహిళా పోలీసు

నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధి హామీ మార్పు ఎన్నికల్లో కీలకం కానుంది: పి.చిదంబరం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వందరోజుల ఉపాధి పథకం మార్పు రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రధాన సమస్యగా ఉంటుందని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం తెలిపారు. ఆయన శుక్రవారం పుదుకోట్టైలో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా 12కోట్ల మందికి ప్రయోజనం చేకూర్చిందన్నారు. సుమారు 8.60 కోట్ల మందికి ఉపాధి కార్డులు జారీ చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్డులను క్రమంగా తగ్గించి 4.5కోట్ల మందికి జారీ చేశారన్నారు. 12కోట్ల మంది అట్టడుగు ప్రజల కడుపు కొట్టే చర్యను ప్రజలు క్షమించరని చెప్పారు.

కొలీజియం ప్రతిపాదనల వ్యవహారం

ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించాలన్న హైకోర్టు

చెన్నై, న్యూస్‌టుడే: కొలీజియం ప్రతిపాదనలకు మధ్యంతర స్టే విధించాలన్న పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలన్న అభ్యర్థనను మద్రాసు హైకోర్టు నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి పరిష్కారం పొందాలని సూచించింది. మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తుల నియామకానికి కొలీజియం చేసిన ప్రతిపాదనలు రాజ్యాంగాన్ని అతిక్రమించేలా ఉండటంతో వాటికి మధ్యంతర స్టే విధించాలంటూ తిరువణ్ణామలైకు చెందిన ప్రేమ్‌కుమార్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు స్వీకరించాలంటూ శుక్రవారం న్యాయమూర్తులు జస్టిస్ ఎస్.ఎం.సుబ్రమణియం, జస్టిస్ ధనపాల్‌తో కూడిన ధర్మాసనాన్ని కోరారు. పిటిషన్‌ను జాబితాలో చేర్చొద్దని ప్రధాన న్యాయమూర్తి సూచించడంతో దానిని లిస్టింగ్ చేయలేదని రిజిస్ట్రేషన్ విభాగం తరఫున హాజరైన అధికారి తెలిపారు. దీంతో పిటిషన్‌దారుని అభ్యర్థనను న్యాయమూర్తులు నిరాకరించారు.

తిరుమావళవన్ డీఎంకే, కాంగ్రెస్ పుత్రుడా?

సైదాపేట, న్యూస్‌టుడే: విజయ్, సీమాన్ ఆర్ఎస్ఎస్ పిల్లలైతే తిరుమావళవన్ డీఎంకే, కాంగ్రెస్ పుత్రుడా అని భాజపా ఉపాధ్యక్షురాలు ఖుష్బూ ప్రశ్నించారు. సునామీ స్మారక దినాన్ని పురస్కరించుకుని భాజపా తరఫున మెరీనాలో అంజలి ఘటించారు. కరాటే త్యాగరాజన్ తదితర పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఖుష్బూ విలేకర్లతో మాట్లాడుతూ.. తిరుప్పరంకుండ్రంలో దీపం వెలిగిస్తే మదురైకి ఎయిమ్స్ వస్తుందా అని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ ప్రశ్నించారని తెలిపారు. క్రిస్మస్, రంజాన్ జరుపుకొంటే ఎయిమ్స్ వస్తుందా అని ఆయన చెప్పగలరా అన్నారు. డీఎంకే కూటమిలో ఉండేవారు ఆలయాలకు వెళ్లటం, దీపం వెలిగించటం, ఇంట్లో పూజలు చేస్తారని, ఇవన్నీ ప్రజలకు తెలియదని అనుకుంటారని తెలిపారు. ఈవీఎంలలో సమస్య ఉందని రాహుల్ చెబుతుండగా అలాంటిదేమీ లేదని అదే పార్టీకి చెందిన కార్తి చిదంబరం తదితర పలువురు అంటున్నారని పేర్కొన్నారు.

సునామీ మృతులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

సముద్రంలో పాలు పోస్తున్న ఖుష్బూ తదితరులు

భాజపాకు ఎన్ని సీట్లు వస్తాయో చెప్పలేను

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: భాజపాకు ఎన్ని సీట్లు వస్తాయో చెప్పే స్థానంలో తాను లేనని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. కోయంబత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్డీయే కూటమి ఎన్నికలను బలంగా ఎదుర్కొంటుందని, తమ ఏకైక లక్ష్యం విజయమేనని తెలిపారు. ఓటమి భయంతోనే డీఎంకే 'సర్' గురించి మాట్లాడుతోందన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ మత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. దీపావళికి శుభాకాంక్షలు కూడా తెలియజేయరని, క్రిస్మస్, రంజాన్‌కు మాత్రం ముందుగా వెళ్లి నిల్చుంటారని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. కన్నియాకుమరి ప్యాలెస్ క్రిస్మస్ వేడుకలో డీఎంకే వరుసగా పాల్గొంటోందని, ఈ ఏడాది టీవీకేను ఆహ్వానించినందున బహిష్కరించిందని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న అన్నామలై

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబరు 2025, శనివారం), రేపు (28 డిసెంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

చెన్నైలో ఆస్ట్రేలియా వర్సిటీ క్యాంపస్

'డీఎల్ఎఫ్ సైబర్ సిటీ'లో ఏర్పాటు

– న్యూస్‌టుడే, వడపళని

యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా(యూడబ్ల్యూఏ)లో చదవాలనుకునే విద్యార్థులు వచ్చే ఏడాది నుంచి అక్కడికి వెళ్లాల్సిన పనిలేదు. డీఎల్ఎఫ్ సైబర్ సిటీ ప్రాంగణంలో ఈ వర్సిటీ ఏర్పాటు కానుంది. వెస్టర్న్ ఆస్ట్రేలియా ప్రభుత్వం భారత్‌లో రెండు క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి రూ.500 కోట్ల పెట్టుబడిలో భాగంగా చెన్నైలోని డీఎల్ఎఫ్ సైబర్ సిటీలో 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వర్సిటీని ఏర్పాటు చేయనుంది.

యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా

వచ్చే ఏడాది ఆగస్టులో ప్రారంభం

వచ్చే ఏడాది ఆగస్టులో ప్రారంభం కానున్న చెన్నై క్యాంపస్.. యూడబ్ల్యూఏ విస్తరణకు కేంద్రంగా పని చేయనుంది. ఇక్కడి క్యాంపస్‌తో ఇండో-ఆస్ట్రేలియన్ టాలెంట్ కారిడార్‌ను దీర్ఘకాలంగా ప్రోత్సహించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది.

ఇక్కడే ఎందుకంటే..

వర్సిటీ ఉపకులపతి అమిత్ చక్మా మాట్లాడుతూ... బలమైన సాంకేతిక, పరిశోధన పర్యావరణ వ్యవస్థతో కూడిన ప్రదేశం కావడంతో తమ శాఖను చెన్నైలో ప్రారంభిస్తున్నట్టు పేర్కొన్నారు. చెన్నైలో రానున్న కొత్త క్యాంపస్‌లో కృత్రిమ మేధ, సైబర్ భద్రత, సముద్ర శాస్త్రాలు, మెడ్‌టెక్, స్థిరత్వం తదితర రంగాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఐఐటీ మద్రాస్, ప్రముఖ ప్రయివేట్ విద్యా సంస్థలున్న చెన్నైలో పరిశ్రమల్లో ప్రపంచ వ్యాప్తంగా పోర్టబుల్ మార్గాలను అందించాలని 'యూడబ్ల్యూఏ' లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.

300 మంది విద్యార్థులతో..

క్యాంపస్ 300 మంది విద్యార్థులతో ప్రారంభమవుతుంది. వార్షిక రుసుములు ఆస్ట్రేలియా 25 వేల డాలర్ల వరకు ఉంటుందని అంచనా. చెన్నై క్యాంపస్‌లో అంతర్జాతీయ విద్యార్థులతో పాటు 100 మంది స్థానిక సిబ్బందితో కార్యకలాపాలు ప్రారంభించాలని వర్సిటీ ఆలోచనగా ఉంది. క్యాంపస్ స్థిరపడిన తర్వాత అంతర్జాతీయ విద్యార్థులకు 30శాతం కేటాయించాలనేది వర్సిటీ లక్ష్యంగా కనిపిస్తోంది. 'ఎస్పీఏఆర్సీ' ప్రోగ్రామ్ కింద 'శ్రీరామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్(ఎస్ఆర్ఐహెచ్ఈఆర్)'తో కలిసి పనిచేయడం, ఏఐ, ఐ ట్రాకింగ్‌తో డెంటల్ రేడియోగ్రఫీ కోర్సులు అందిస్తుంది.

టెక్నాలజీ భాగస్వాములు

కొత్తగా రానున్న క్యాంపస్‌లో టెక్నాలజీ సంస్థలు భాగస్వామ్య పాత్రను పోషించనున్నాయి. హెచ్‌సీఎల్ టెక్‌తో ఒప్పందం ద్వారా భారత్, ఆస్ట్రేలియాలో ఉపాధి అవకాశాలు సృష్టించే లక్ష్యంతో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇంజినీరింగ్, టెక్నాలజీపై దృష్టి సారించనుంది. ఈ సహకారం ఇండో-ఆస్ట్రేలియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, దేశంలోని ఐటీ మంత్రిత్వశాఖతో 2026 ఇండో-పసిఫిక్ ఇన్నోవేషన్ హ్యాకథాన్‌లో ముగియనుంది. ఆస్ట్రేలియాలో అంతర్జాతీయ విద్యార్థులకు పోటీ పెరుగుతుండటంతో ఆస్ట్రేలియన్ వర్సిటీలు తమ వ్యూహాలను పునఃసమీక్షించుకుంటున్న తరుణంలో చెన్నైలో వర్సిటీ ప్రారంభించేందుకు పెట్టుబడులతో ముందుకు వచ్చింది.

రైళ్ల సమాచారం

వడపళని, న్యూస్‌టుడే: రైల్వే బోర్డు ఆమోదం మేరకు మోరప్పూర్ స్టేషనులో జనవరి 1వ తేదీ నుంచి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రయోగాత్మకంగా హాల్ట్ కల్పిస్తున్నట్టు దక్షిణ రైల్వే శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

● **12695** తిరువనంతపురం సెంట్రల్-చెన్నై సెంట్రల్ 1వ తేదీ నుంచి, 12696 చెన్నై సెంట్రల్-తిరువనంతపురం సెంట్రల్ 1వ తేదీ నుంచి మోరప్పూర్‌లో ఒక నిమిషం పాటు ఆగుతాయి.

● **సమయంలో మార్పు.. 22650** ఈరోడ్-చెన్నై సెంట్రల్ జనవరి 1వ తేదీ నుంచి ఈరోడ్‌లో 21.00కు బదులుగా 21.45 గంటలకు బయలుదేరి చెన్నై సెంట్రల్‌కు మరుసటి రోజు తెల్లవారు జామున 04.25కి వస్తుంది.

28న పలు సబర్బన్ సేవలు రద్దు

వడపళని: చెన్నై సెంట్రల్-గూడూరు సెక్షనులో జరుగుతున్న సాంకేతిక పనుల కారణంగా 28న పలు సబర్బన్ సర్వీసులు రద్దు చేసినట్టు దక్షిణ రైల్వే శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

● ఎంఎంసీ-గుమ్మిడిపూండి 09.00, చెన్నై బీచ్-గుమ్మిడిపూండి 09.40, గుమ్మిడిపూండి-ఎంఎంసీ-09.55, 11.25, గుమ్మిడిపూండి-చెన్నై బీచ్ 10.55 సర్వీసులు 28న రద్దయ్యాయి.

● సూళ్లూరుపేట-ఎంఎంసీ 10.00 రైలు పొన్నేరి వరకు వస్తుంది. * ఎంఎంసీ-గుమ్మిడిపూండి 10.30, 11.30 ఎన్నూరు నుంచి బయలుదేరుతుంది.

● **ప్రత్యేకం...** ఎన్నూరు-ఎంఎంసీ 10.36, 12.08 గంటలకు ఆ రోజు ప్రత్యేక సర్వీసులు నడుస్తాయి.

కోడిగుడ్డు రిటైల్ ధర రూ.8

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కోడిగుడ్డు రిటైల్ ధర రూ. 8కి పెరిగింది. పండుగలు రావడం, శీతాకాలంలో ఉత్పత్తి తగ్గడంతో గత కొన్ని నెలలుగా ధర పెరుగుతూ ఉంది. ప్రస్తుతం నగరాలలో రూ.7 నుంచి రూ.7.10, ఇతర ప్రాంతాలలో రీటైల్‌గా రూ. 8కి విక్రయిస్తున్నారు. నామక్కల్ జోన్‌లోని 1,100కి పైగా ఫాంలలో రోజుకు 6 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిలో రాష్ట్ర పౌష్టికాహార పథకం, రాష్ట్రం, పొరుగు రాష్ట్రాల విక్రయానికి పోగా మిగిలిన 35 నుంచి 45 లక్షల గుడ్లు సెంట్రల్ ఈస్ట్ ఆసియా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. నవంబరు నెల మొదట్లో కొనుగోలు ధర రూ.5.40 ఉండగా ప్రస్తుతం రూ.6.40కి చేరింది.

సౌర విద్యుదుత్పత్తిలో పురోగతి

వడపళని, న్యూస్‌టుడే: తమిళనాడు విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎన్‌పీడీసీఎల్) మంగళవారం 50.8 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తితో కొత్త మైలురాయిని చేరుకుంది. అదే సమయంలో గరిష్ఠ ఉత్పత్తి 7,276 మెగావాట్లుగా నమోదైందని టీఎన్‌పీడీసీఎల్ ఓ ప్రకటనలో తెలిపింది. ఈశాన్య రుతుపవనాల కారణంగా తగ్గిన ఉత్పత్తి. . ప్రస్తుతం పుంజుకుందని పేర్కొంది. బుధవారం నాటికి ఉత్పత్తి కాస్త తక్కువగా 47.4 మిల్లియన్ యూనిట్లుగా ఉందని తెలిపింది.

మూడింతలు పెరిగిన విమాన ఛార్జీలు

వడపళని, న్యూస్‌టుడే: శబరిమలైకి వెళ్లే భక్తుల సంఖ్య పెరగడంతో విమాన ఛార్జీలు మూడు రెట్లు పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే సేవలు కూడా తగ్గాయి. శబరిమలై యాత్రికులు జనవరి 26వ తేదీ వరకు విమానాల్లో కొబ్బరికాయలు తీసుకెళ్లడానికి ఏఏఐ అనుమతించింది. ఈ క్రమంలో చెన్నై-కొచ్చి-చెన్నైకి రద్దీ బాగానే పెరిగింది. సాధారణంగా చెన్నై నుంచి కొచ్చికి రూ.3,681 ఛార్జీ ఉండగా రూ.10,500 నుంచి రూ.11,500కు పెరిగింది. నేరుగా వెళ్లడానికి టికెట్లు పొందలేనివారు బెంగళూరు మీదుగా వెళ్లడానికి రూ.17,000 చెల్లిస్తున్నారు. గత ఏడాది చెన్నై-కొచ్చి మధ్య శబరిమలై సీజనులో మొత్తం 18 విమానాలు నడిచాయి. ఈ ఏడాది 14 విమానాలు సేవలందిస్తున్నాయి. విమానాల సంఖ్య తగ్గడంతో ప్రయాణికులు రద్దీ పెరిగింది. అదనపు సర్వీసులు నడపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

స్టేషన్‌కు తీసుకెళ్లి కొట్టడం శిక్షార్హమైన నేరం

పోలీసులపై కేసు నమోదు చేయాలని తీర్పు

చెన్నై, న్యూస్‌టుడే: పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి కొట్టడం శిక్షార్హమైన నేరమని, సంబంధిత పోలీసులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఆదేశించింది. విరుదునగర్ జిల్లా కారియపట్టికి చెందిన తవకణ్ణన్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. 2020వ ఏడాది పాస్‌పోర్ట్ దర్యాప్తు కోసం ఎ.ముక్కుళం పోలీస్ స్టేషన్‌కు వెళ్లానన్నారు. ఆ సమయంలో తాను వాకీటాకీ చోరీ చేసినట్లు ఎస్సై మణికంఠన్, కానిస్టేబుల్ సెల్వరాజ్ ఆరోపించారని, పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రంగా కొట్టి గాయపరిచారని తెలిపారు. అదే రోజు వాకీటాకీ దొరకడంతో తనను విడిచిపెట్టారని పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలతో తనను కొట్టిన పోలీసులపై ఫిర్యాదు చేయగా దానిపై చర్యలు చేపట్టలేదన్నారు. బదులుగా తనపై తప్పుడు కేసు నమోదు చేయగా తిరుచ్చి కోర్టు విముక్తి కల్పించిందని తెలిపారు. పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి జస్టిస్ సుందర్ మోహన్.. పిటిషన్‌దారుని పోలీస్‌స్టేషన్‌లో ఉంచి కొట్టి గాయపరచడం శిక్షార్హమైన నేరమన్నారు. సంబంధిత పోలీసులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

మాజీ మంత్రి హత్యకేసు

దోషుల అప్పీల్‌పై పోలీసుశాఖ జవాబివ్వాలి: హైకోర్టు

చెన్నై, న్యూస్‌టుడే: మాజీ మంత్రి సుదర్శనం హత్య, దోపిడీ కేసులో జీవితఖైదు శిక్షపడిన బవారియా దుండగులు దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ పోలీసుశాఖను మద్రాసు హైకోర్టు ఆదేశించింది. 2005 జనవరి 9న గుమ్మిడిపూండి అన్నాడీఎంకే ఎమ్మెల్యే సుదర్శనానికి చెందిన తానాకుళం ఇంట్లోకి దోపిడీ ముఠా చొరబడింది. తలుపులు పగలగొట్టి తుపాకీతో సుదర్శనాన్ని కాల్చి చంపడంతో పాటు ఆయన భార్య, కుమారుడిపైనా దాడి చేసి 62 సవర్ల ఆభరణాలను దోచుకుంది. సుదర్శనం మాజీ మంత్రి కూడా కావడంతో ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో హరియాణా, రాజస్థాన్‌లకు చెందిన బవారియా దుండగులు 9 మందిని అరెస్టు చేశారు. నిందితుల్లో ముగ్గురు మహిళలు బెయిల్‌పై విడుదలై పరారీకాగా ఇద్దరు జైలులోనే మరణించారు. జగదీశ్, రాకేశ్, అశోక్‌లకు జీవితఖైదు శిక్షను విధిస్తూ చెన్నై అదనపు సెషన్స్ కోర్టు గత నెల తీర్పునిచ్చింది. జయచంద్రన్ సింగ్ అనే వ్యక్తికి విముక్తి కల్పించింది. ఈ నేపథ్యంలో జీవితఖైదు శిక్షను రద్దు చేయాలంటూ మద్రాసు హైకోర్టులో దోషులు అప్పీల్ చేశారు. అది శుక్రవారం న్యాయమూర్తులు జస్టిస్ ఎస్.ఎం.సుబ్రమణియం, జస్టిస్ ధనపాల్‌లతో కూడిన ధర్మాసనం సమక్షంలో విచారణకు రాగా పిటిషన్‌పై నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలంటూ పెరియపాళెయం పోలీసులు ఆదేశిస్తూ విచారణ వాయిదా వేసింది.

తొలి ప్రతి అందుకుంటున్న రవిచంద్రబాబు

ఘనంగా తెలుగు కాలమానిని ఆవిష్కరణ

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పాదిరివేడులోని తెలుగు వికాస సమితి తరపున 2026 కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం గుమ్మిడిపూండి సమీపం బిళ్లాకుప్పంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. తెలుగు వికాస సమితి అధ్యక్షురాలు మాచర్ల శాంతాభాస్కర్ అధ్యక్షత వహించారు. గౌరవ అధ్యక్షుడు రామకృష్ణ, గుమ్మిడిపూండి ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు మేనేజరు దివ్య, పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్ ఈశ్వర్, యూనియన్ బ్యాంక్ మేనేజరు అనురాధ అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సంగరాజు శ్రీరాములు, సమితిని 15ఏళ్లుగా అభివృద్ధి పథంలో నడిపించి ఇటీవల మృతి చెందిన పోజుల ముద్దుకృష్ణుడుకి తెలుగు ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు. శాస్త్రవేత్త డాక్టర్ సంగరాజు విష్ణువర్ధన్ కాలమానిని ఆవిష్కరించగా చెన్నైలోని శ్రీ త్యాగరాయ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ రవిచంద్రబాబు తొలి ప్రతి అందుకున్నారు. సమితి ఉపాధ్యక్షులు గోసు గజేంద్రబాబు, కార్యదర్శి వెలుగుల కృష్ణమోహన్, ముళికి షణ్ముగం, కోశాధికారి మన్నె శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

జనవరి 5 వరకు వన్‌వేగా ఊటీ-మేట్టుపాలయం రోడ్డు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: క్రిస్మస్, నూతన సంవత్సరాది సెలవులను పురస్కరించుకొని నీలగిరి జిల్లాకు పర్యాటకుల రాక పెరగడంతో జనవరి 5వ తేదీ వరకు ఊటీ-మేట్టుపాలయం మార్గాన్ని వన్‌వేగా మార్చారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా గురువారం నుంచి పోలీసుశాఖ ఈ మార్పు చేసింది. మేట్టుపాలయం నుంచి ఊటీకి వెళ్లే పర్యాటకుల వాహనాలు కున్నూర్ మార్గంలో, ఊటీ నుంచి మేట్టుపాలయం వచ్చే వాహనాలు కోత్తగిరి మార్గంలో రావాల్సి ఉంటుంది. అదే సమయంలో అత్యవసర వస్తువులు తీసుకెళ్లే వాహనాలు, స్థానికుల వాహనాలు, ప్రభుత్వ బస్సులకు నిబంధనలు వర్తించవు. అంతేకాకుండా గూడలూర్ మార్గంలో ఊటీకి వెళ్లే వాహనాలను హెచ్‌పీఎఫ్ ప్రాంతంలో నిలిపి అక్కడి నుంచి ప్రభుత్వ బస్సులలో పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలి. కున్నూర్ మార్గంలో ఊటీకి వెళ్లే పర్యాటక వాహనాలను ఊటీ ఆవిన్ ప్రాంతంలో నిలిపి అక్కడి నుంచి ప్రభుత్వ బస్సులలో పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని జిల్లా పోలీసుశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

ఇడియాప్పం విక్రయానికి ఆంక్షలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం, సాయంత్రం వేళల్లో సైకిళ్లు, ద్విచక్ర వాహనాలపై వీధుల్లో తిరుగుతూ ఇడియాప్పం విక్రయిస్తుంటారు. ఇలా విక్రయిస్తున్న ఇడియాప్పం నాణ్యంగా లేదని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో ఆహార భద్రతా శాఖ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ఇకపై ఇడియాప్పం విక్రయించేవారు ఆహార భద్రతా శాఖ లైసెన్స్ పొందాలని, ఏడాదికి ఒకసారి రెన్యువల్ చేసుకోవాలని సూచించింది. నాణ్యమైన పిండిని ఉపయోగించాలని, చేతులు, తలకు గ్లౌసులు ధరించాలని, జ్వరం, అంటువ్యాధులు ఉన్నవారు, రోగ నిరోధకశక్తి లేనివారు విక్రయించకూడదని ఉత్తర్వులు జారీ చేసింది.

ఊటీలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఊటీలో ఉష్ణోగ్రతలు రోజురోజుకీ తగ్గిపోతున్నాయి. మంచు ప్రభావం తీవ్రంగా ఉంది. ముఖ్యంగా తలైకుందా వంటి ప్రాంతాలలో ఘనీభవ (ఫ్రాస్ట్) మంచు పడుతోంది. పచ్చిక బయళ్లు తెల్లని మంచు దుప్పటి కప్పుకుంటున్నాయి. మంచును పర్యాటకులు ఆస్వాదిస్తూ ఉల్లాసంగా గడుపుతున్నారు. మామూలుగా హాఫ్ సీజన్‌గా పిలువబడే ఈ సమయంలో హోటళ్లు, వసతిగృహాలు ఖాళీగా ఉంటాయి. అయితే మంచు అందాలను తిలకించడానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

మంచులో ఉల్లాసంగా గడుపుతున్న పర్యాటకులు

కెప్టెన్ గురుపూజకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

చెన్నై, న్యూస్‌టుడే: డీఎండీకే వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత విజయకాంత్ గురుపూజ కార్యక్రమంలో పాల్గొనాలంటూ ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. విజయకాంత్ రెండో గురుపూజ కార్యక్రమం ఈ నెల 28న జరుగనుంది. ఇందులో పాల్గొనాలంటూ పలు పార్టీల నేతలకు డీఎండీకే తరఫున ఆహ్వానం పలుకుతున్నారు. ఆ మేరకు డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్‌ను క్యాంపు కార్యాలయంలో డీఎండీకే కోశాధికారి ఎల్.కె.సుదీశ్ కలిసి ఆహ్వానం పలికారు. వెంట ఆ పార్టీ కార్యదర్శి పార్థసారథి ఉన్నారు.

స్టాలిన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎల్.కె.సుదీశ్ ● సైదాపేట: ఎడప్పాడి పళనిసామికి...

● **సైదాపేట:** విజయకాంత్ గురుపూజ, అలాగే డీఎండీకే తరఫున జనవరి 9న కడలూరు జిల్లాలో జరిగే మహానాడులో పాల్గొనాలని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని గురువారం ఆయన నివాసంలో ఎల్‌కే సుదీశ్ ఆహ్వానించారు.

మాడ వీధుల్లో ఊరేగుతున్న మాణిక్యవాసగర్ ● అలంకరణలో నటరాజస్వామి ● శివగామసుందరి

అరుణాచలేశ్వరాలయంలో మాణిక్యవాసగర్ ఉత్సవాలు ప్రారంభం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో మాణిక్యవాసగర్ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాణిక్యవాసగర్‌కు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించి ఆలయ మాడ వీధుల్లో ఊరేగిస్తారు. రాత్రిళ్లు శివగామసుందరి సమేత నటరాజస్వామికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు పది రోజులపాటు జరుగుతాయి.

అయ్యప్పస్వామికి క్షీరాభిషేకం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా వందవాసి కొత్త బస్టాండు వద్ద ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి శుక్రవారం క్షీరాభిషేకం వైభవంగా నిర్వహించారు. ముందుగా వందవాసి సన్నిధి వీధిలో ఉన్న శ్రీఅంకాళమ్మ ఆలయం నుంచి భక్తులు 108 పాల బిందెలతో ఊరేగింపుగా బయల్దేరి అయ్యప్పస్వామి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించారు.

పాల బిందెలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

30న రామేశ్వరంలో కాశీ తమిళ సంగమం ముగింపు వేడుకలు

వడపళని, న్యూస్‌టుడే: కాశీ తమిళ సంగమం 4.0 ముగింపు వేడుకలు ఈ నెల 30న రామేశ్వరంలో జరుగనున్నాయి. ఐఐటీ మద్రాస్ ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని ఐఐటీ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. రామేశ్వరంలోని టీటీడీసీ ఆలయ ప్రాంగణం వేదికగా సాయంత్రం 4 గంటలకు జరిగే కార్యక్రమంలో రాష్ట్ర గవర్నరు ఆర్ఎన్ రవి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర సమాచారశాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి పాల్గొంటున్నారు.

పడవ షికారుకు సిద్ధమైన మణలి చెరువు

చెన్నై, న్యూస్‌టుడే: పునరుద్ధరించిన మణలి చెరువు పడవ షికారుకు సిద్ధమైంది. మణలి జోన్ 20వ డివిజన్, కామరాజ్ రోడ్డులో సుమారు 32 ఎకరాల్లో మణలి చెరువు విస్తరించి ఉంది. ఈ చెరువును రూ.6.70 కోట్ల వ్యయంతో చెన్నై మహానగర పాలకసంస్థ పునరుద్ధరించింది. పిల్లల పార్కు, నడక దారి వంటి పలు వసతులను కల్పించింది. రానున్న సంక్రాంతి నుంచి ప్రజలకు పడవ షికారు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆ మేరకు గురువారం జీసీసీ అధికారులు మోటారు అమర్చిన పడవలో ట్రయల్ రన్ నిర్వహించారు.

'జీకే మణి వల్లే పీఎంకేలో చీలిక'

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: పీఎంకేలో అంతర్గత విభేదాలు, తండ్రీకొడుకుల మధ్య విభేదాలకు పార్టీ గౌరవాధ్యక్షుడు జీకే మణి కారణమని, ఈ చర్యల వెనుక డీఎంకే కుట్ర ఉందని పీఎంకే న్యాయవాది బాలు ఆరోపించారు. అరియలూరులో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. డీఎంకే ఇచ్చిన పనిని జీకే మణి చాలా చక్కగా నిర్వర్తించారని, ఏం చేస్తే సమస్యలు వస్తాయో తెలిసే ఆయన ఆ పని చేశారని విమర్శించారు. అందుకుగాను ఆయనకు డీఎంకే నుంచి బహుమతులు, సన్మానం దొరుకుతుందని ఆరోపించారు.

విలేకరులతో మాట్లాడుతున్న న్యాయవాది బాలు

మ్యూజియంలో 17వ శతాబ్దపు కత్తి మాయం

ట్రిప్లికేన్: మయిలాడుతురై జిల్లా తరంగంబాడి సముద్ర తీరంలో 16వ శతాబ్దం నాటి డానిష్ కోట ఉంది. ప్రస్తుతం పురావస్తుశాఖ పరిరక్షణలో ఉన్న ఈ కోటలో పురాతన కళాఖండాలతో మ్యూజియం ఏర్పాటు చేశారు. పురావస్తుశాఖ తరపున కోటలో ఆరుగురు సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ నిర్వహణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 17వ శతాబ్దంలో ఉపయోగించిన ఒకటిన్నర అడుగుల పొడవైన కత్తి గ్లాసు కేసులోంచి శుక్రవారం మాయమైంది. పురావస్తు శాఖ అధికారి దినేశ్‌కుమార్ పోరాయర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సవుక్కు శంకర్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు

చెన్నై, న్యూస్‌టుడే: బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో అరెస్టైన యూట్యూబర్ సవుక్కు శంకర్‌కు మద్రాసు హైకోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ మొట్టికాయలు వేసింది. చెన్నై నందనంలోని హరిచంద్రన్ అనే బార్ యజమానిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో 13న యూట్యూబర్ సవుక్కు శంకర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తన కుమారుడికి జైలులో హృద్రోగ, మధుమేహ నిపుణులు ద్వారా చికిత్సలు అందించాలని, ఆయన ఆరోగ్యం దృష్ట్యా మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయాలంటూ సవుక్కు శంకర్ తల్లి మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అది న్యాయమూర్తులు జస్టిస్ సుబ్రమణియం, జస్టిస్ ధనపాల్‌తో కూడిన ధర్మాసనం సమక్షంలో విచారణకు రాగా డిసెంబరు 26 నుంచి వచ్చే ఏడాది మార్చి 25వరకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ అందిస్తూ ఆదేశించింది. ఈ సందర్భంగా 'మీరెందుకు జర్నలిస్టుల వెంట పడుతున్నారు' అంటూ పోలీసులకు మొట్టికాయలు వేసింది. భేదాభిప్రాయం అనేది ప్రజాస్వామ్య హక్కు అని, దానిని చట్టం కూడా గౌరవిస్తుందని తెలిపింది. నిరాధార ఆరోపణలను చేసే వ్యక్తులకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని భావిస్తే వారిపై పరువునష్టం దావా ద్వారా సివిల్ కోర్టును సంప్రదించి స్టే ఉత్తర్వులు పొందొచ్చని పేర్కొంది. వ్యక్తిగత స్వేచ్ఛ విషయంలో స్పందిస్తే అది రాజ్యాంగ ప్రాథమిక హక్కుల్లో జోక్యం చేసుకున్నట్లవుతుందని తెలిపింది.

అన్నాడీఎంకే దరఖాస్తుల పంపిణీ గడువు పొడిగింపు

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలనుకునే ఆశావహులకు దరఖాస్తుల పంపిణీ 31వ తేదీ వరకు పొడిగించారు. ఈనెల 15వ తేదీ నుంచి దరఖాస్తులు పంపిణీ చేశారు. 23వ తేదీలోగా పూర్తి చేసి సమర్పించాలని అధిష్ఠానం తెలిపింది. ఆ ప్రకారం అనేక మంది దరఖాస్తులు పొంది పూర్తి చేసి పార్టీ ప్రధాన కార్యాలయంలో సమర్పించారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుల పంపిణీ, సమర్పణ గడువు పొడిగించాలన్న కోరిక మేరకు 28 నుంచి 31వ తేదీ వరకు పంపిణీ చేయనున్నారు. 31వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా పూర్తి చేసిన దరఖాస్తులు సమర్పించాలి.

కందూరి వేడుకలకు స్టే విధించడానికి ధర్మాసనం నిరాకరణ

చెన్నై, న్యూస్‌టుడే: వివాదాస్పదమైన తిర్పురంకుండ్రం కొండపై ఉన్న సికందర్ దర్గాలో కందూరి వేడుకలకు స్టే విధించాలన్న అభ్యర్థనను మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం తోసిపుచ్చింది. సికందర్ దర్గాలో 21న ధ్వజారోహణతో కందూరి వేడుకలు ప్రారంభమయ్యాయి. జనవరి 6న ప్రధాన వేడుక జరగనున్న నేపథ్యంలో స్టే విధించాలని కోరుతూ మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలైంది. ఈ అభ్యర్థనను తోసిపుచ్చిన ధర్మాసనం పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ దర్గా నిర్వాహకులను ఆదేశిస్తూ తదుపరి విచారణ జనవరి 2కి వాయిదా వేసింది.

తక్కువ ఎత్తులో తిరిగిన చిన్న విమానం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి నగరంలో శుక్రవారం ఓ ప్రైవేట్ విమానం చాలా తక్కువ ఎత్తులో తిరిగింది. ఆ విమానం ల్యాండ్ కాలేని స్థితిలో ఉందనుకొని నగరవాసులు ఆందోళన చెందారు. తిరుచ్చి విమానాశ్రయంలో వారంరోజులుగా మట్టి అధ్యయనాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా విమానం ల్యాండింగ్, టేకాఫ్‌పై పరిశీలన జరుగుతోంది. ఈ తనిఖీ కోసం వచ్చిన విమానం చాలా తక్కువ ఎత్తులో ప్రయాణించిందని తెలిసింది.

కళాశాల విద్యార్థులకు మాత్రమే ల్యాప్‌టాప్‌లు ఎందుకు ఇస్తున్నారు?

మాజీమంత్రి ఆర్బీ ఉదయకుమార్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థులకు మాత్రమే ల్యాప్‌టాప్‌లు అందజేయడానికి కారణమేమిటని మాజీమంత్రి ఆర్బీ ఉదయకుమార్ ప్రశ్నించారు. ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో....డీఎంకే తరపున 2021లో విడుదల చేసిన మేనిఫెస్టోలో విద్యార్థులు తీసుకున్న విద్యారుణం రద్దు చేస్తామని పేర్కొన్నారన్నారు. ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. నీట్ పరీక్ష రద్దు హామీ కూడా అలాంటిదేనన్నారు. నాలుగున్నరేళ్లుగా ల్యాప్‌టాప్‌లు అందించలేదన్నారు. ఓటు బ్యాంకు ఉన్న కళాశాల విద్యార్థులకు 10 లక్షల ల్యాప్‌టాప్‌లు ఇస్తామని చెబుతున్నారని తెలిపారు. ఎడప్పాడి హయాంలో పాఠశాల విద్యార్థులకు కూడా అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక విద్యకు పాఠశాలల్లో సరైన పునాది వేస్తేనే చక్కటి ఫలితాలు వస్తాయన్నారు. పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కలను నెరవేర్చేలా 7.5శాతం రిజర్వేషన్ కేటాయింపు తీసుకొచ్చింది ఈపీఎస్ అన్నారు.

● **సైదాపేట:** సునామీ స్మారక దినాన్ని పురస్కరించుకుని చెన్నై కాశిమేడు సముద్ర తీరంలో అన్నాడీఎంకే మాజీ మంత్రి జయకుమార్ నివాళులర్పించారు. సముద్రంలో కొంతదూరం ఆయన ఫైబర్ పడవ నడిపారు. అనంతరం మాట్లాడుతూ... ప్రేమలత శాపం డీఎంకేను ఊరికే వదలదన్నారు. అన్నాడీఎంకేకు అమిత్‌షా యజమాని అయినట్లు డీఎంకే చెబుతోందని, తమ పార్టీకి ఎప్పటికీ ఎంజీఆరే యజమాని అని తెలిపారు.

మెట్రో స్టేషన్ల మార్గాల్లో వీధి కుక్కల బెడద

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై నగరంలోని మెట్రో రైల్వే స్టేషన్లలోని ప్రవేశ, బయటికెళ్లే మార్గాలలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఎగ్మూరు స్టేషనులో కుక్కలు గుంపులుగా చేరి ప్రవేశ, బయటికొచ్చే మార్గాల వద్ద నిద్రిస్తున్నాయి. ప్రయాణికులు రద్దీ వేళల్లో భయాందోళన చెందుతున్నారు. వాటి నియంత్రణకు సీఎంఆర్ఎల్ తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై సీఎంఆర్ఎల్ అధికారులు సానుకూలంగా స్పందించారు.

ఎగ్మూరు స్టేషను ప్రవేశద్వారంలో నిద్రిస్తున్న శునకాలు

నామ్ తమిళర్ కట్చి ఆందోళన

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఏర్కాడు ఘాట్ రోడ్డులోని ఓ మలుపు పేరు మార్చడం వివాదానికి దారితీసింది. ప్రాచీన తమిళ రాజు 'వళ్లల్ తగడూర్ అదియమాన్' పేరును తొలగించి, పెరియార్ ఈవీ రామస్వామి పేరును పెట్టడంపై నామ్ తమిళర్ కట్చి తరపున గురువారం ఆందోళన చేశారు. పెరియార్ పేరుతో ఉన్న బోర్డుకు నలుపురంగు పూశారు. దానిపై పాత పేరుతో ఫ్లెక్సీ అంటించారు. ఈ నేపథ్యంలో ద్రావిడర్ విడుదల కళగం తరపున పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు ఎన్టీకే కార్యకర్తలు 13 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

చిత్రంలోని ఓ సన్నివేశంలో విజయ్ ● విలేకర్లతో మాట్లాడుతున్న అనిరుధ్

నేడు మలేసియాలో జననాయగన్ ఆడియో ఆవిష్కరణ

చెన్నై, న్యూస్‌టుడే: దర్శకుడు హెచ్.వినోద్ దర్శకత్వంలో విజయ్ కథానాయకుడిగా నటించిన 'జననాయగన్' జనవరి 9న విడుదల కానుంది. చిత్రంలోని మూడో సింగిల్ 'చెల్ల మగళే..' పాటను గురువారం సాయంత్రం చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాటను సినీ గేయరచయిత వివేక్ రాయగా విజయ్ పాడారు. అనిరుధ్ సంగీతం అందించారు. ఈ నేపథ్యంలో ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో శనివారం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు నటుడు విజయ్, సంగీత దర్శకుడు అనిరుధ్, టీవీకే ప్రధానకార్యదర్శి బుస్సి ఆనంద్, దర్శకుడు నెల్సన్ తదితరులు చెన్నై నుంచి మలేసియా వెళ్లారు. ఈ సందర్భంగా చెన్నై విమానాశ్రయంలో అనిరుధ్ విలేకర్లతో మాట్లాడుతూ... ఇదే విజయ్‌కు ఆఖరి చిత్రమన్నారు. కార్యక్రమానికి సుమారు 80 వేల మంది హాజరవుతారని భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజకీయపరమైన వ్యాఖ్యలు చేయకూడదని, రాజకీయ సంబంధిత ప్లకార్డులు, టీవీకే జెండాలు వంటివాటిని కార్యక్రమం జరిగే చోటుకు తీసుకురాకూడదనే ఆంక్షలను మలేసియా పోలీసుశాఖ విధించినట్లు సమాచారం. పసుపు, ఎరుపు రంగును ప్రతిబింబించే వస్తువులను తీసుకొచ్చేందుకు కూడా నిషేధం విధించినట్లు సమాచారం. టీవీకే జెండాలో పసుపు, ఎరుపు రంగులు ఉండటం గమనార్హం.

పరాశక్తి దర్శకులు, నిర్మాతకు నోటీసులు పంపండి

మద్రాసు హైకోర్టు

చెన్నై, న్యూస్‌టుడే: తన కథను తస్కరించి 'పరాశక్తి'గా నిర్మించారంటూ దాఖలైన పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలంటూ చిత్ర దర్శకులు సుధా కొంగర, నిర్మాతకు నోటీసులు పంపాలంటూ మద్రాసు హైకోర్టు ఆదేశించింది. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్, శ్రీలీల జంటగా నటించిన 'పరాశక్తి' జనవరి 10న విడుదల కానున్న నేపథ్యంలో దానికి స్టే విధించాలంటూ కో-డైరెక్టర్ రాజేంద్రన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేశారు. తన 'సెమ్మొళి' కథను చోరీ చేసి ఈ చిత్రాన్ని నిర్మించినట్లు, ఈ కథను 2010లో దక్షిణభారత సినీ రచయితల సంఘంలో నమోదు చేసినట్లు పిటిషన్‌లో తెలిపారు. ఈ కథను పరిశీలనార్థం పలువురు నిర్మాతలకు అందించానని, అలా సేలం ధనశేఖర్ నుంచి నటుడు సూర్య, ఆయన నుంచి దర్శకులు సుధా కొంగర వద్దకు చేరిందని పేర్కొన్నారు. తన కథను తస్కరించి 'పరాశక్తి'ని నిర్మించినట్లు దక్షిణభారత సినీ రచయితల సంఘంలో ఈ ఏడాది జనవరిలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు చర్యలు లేవన్నారు. చిత్రం విడుదలకు మధ్యంతర స్టే విధించడంతో పాటు 'సెమ్మొళి', 'పరాశక్తి' కథలను అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలంటూ దక్షిణభారత సినీ రచయితల సంఘానికి ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్ శుక్రవారం విచారణకు రాగా... పిటిషన్‌కు జనవరి 2లోపు సమాధానం ఇవ్వాలంటూ సుధా కొంగర, నిర్మాత ఆకాశ్ భాస్కరన్‌కు నోటీసు పంపాలని కోర్టు ఆదేశించింది. పిటిషన్‌దారుని ఆరోపణలపై అన్నివర్గాలు విచారించి నివేదిక సమర్పించాలంటూ దక్షిణభారత సినీ రచయితల సంఘాన్ని ఆదేశించింది. చిత్రానికి మధ్యంతర స్టే విధించడానికి నిరాకరించింది.

రాష్ట్రంలో జనవరి 1న మార్క్ విడుదల

చెన్నై: విజయ్ కార్తికేయన్ దర్శకత్వంలో కిచ్చా సుదీప్, నవీన్‌చంద్ర, విక్రాంత్, యోగిబాబు తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'మార్క్'. దీనిని సత్యజ్యోతి ఫిలిమ్స్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. కర్ణాటకలో ఈ చిత్రం శుక్రవారం విడుదలైన నేపథ్యంలో తమిళనాడులోని థియేటర్లలో జనవరి 1 నుంచి ప్రదర్శించనున్నట్లు సత్యజ్యోతి ఫిలిమ్స్ టి.జి. త్యాగరాజన్ ప్రకటించారు.

పాటకు స్టెప్పులేస్తున్న కిచ్చా సుదీప్

ఆర్కేనగర్: సముద్రంలో పాలు పోసి నివాళులర్పిస్తున్న సీఎం రంగసామి

సునామీ మృతులకు నివాళి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి, కారైక్కాల్‌లో 2004 డిసెంబరు 26న సునామీ విధ్వంసానికి 500మందికిపైగా మరణించారు. దీంతో ఏటా డిసెంబరు 26న మృతుల సంస్మరణ దినం నిర్వహిస్తున్నారు. ఆ మేరకు శుక్రవారం పుదుచ్చేరి ప్రభుత్వం తరఫున బీచ్ రోడ్డు గాంధీ విగ్రహం వెనుక ముఖ్యమంత్రి రంగసామి, స్పీకర్ సెల్వం, మంత్రి లక్ష్మీనారాయణన్, ఎమ్మెల్యేలు సముద్రంలో పాలు, పువ్వులు చల్లి మృతులకు నివాళులర్పించారు. పలు మత్స్యకార సంఘాల తరఫున సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించారు.

● **ట్రిప్లికేన్:** తరంగంబాడిలో మృతుల కుటుంబీకులు తర్పణాలు వదిలి నివాళులర్పించారు. వెయ్యి మందికిపైగా నలుపు దుస్తులు ధరించి తరంగంబాడి కడై వీధి నుంచి స్మారక స్తూపం వరకు ర్యాలీగా వెళ్లి కొవ్వొత్తులు వెలిగించారు. అదేవిధంగా మయిలాడుతరై జిల్లా చంద్రపాడి, చిన్నూర్‌పేట, చిన్నంగుడి, కుట్టియాండియూర్, వెళ్లకోయిల్, మాణిక్కపంగు, వానగిరి మొదలైన ప్రాంతాలలో అంజలి ఘటించారు.

నాటి త్యాగానికి పురస్కారం

మిత్రుడిని కాపాడబోయి బలైన బాలిక

చెన్నై, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురైన మిత్రుడిని కాపాడబోయి బలైన కోయంబత్తూర్ జిల్లాకు చెందిన వ్యోమ ప్రియ(8) ధైర్యసాహసాలకు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' వరించింది. రాష్ట్రపతి భవన్‌లో ఈ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బాలిక తల్లి అర్చనా శివరామకృష్ణన్ శుక్రవారం అందుకున్నారు. నాటి దుర్ఘటన వివరాల్లోకి వెళ్తే... చిన్నవేడంపట్టి గ్రామంలోని ఏడబ్ల్యూహెచ్ఓ రామన్ విహార్ అనే ఇండియన్ ఆర్మీ గృహనిర్మాణ బోర్డు నివాసాల ప్రాంగణంలో ఉన్న పార్కులో గత సంవత్సరం మే 23న సాయంత్రం కొంత మంది పిల్లలు ఆడుకుంటున్నారు. వారిలో ప్రశాంత్‌రెడ్డి కుమారుడు జియాన్స్‌రెడ్డి(6) అక్కడి భూగర్భ కేబుల్ ఏర్పాటు చేసిన ప్రాంతంలోని స్లైడర్‌పైకి ఎక్కాడు. అప్పటికే కేబుల్ దెబ్బతిని స్లైడర్‌కి విద్యుత్తు ప్రసరిస్తుండటంతో బాలుడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. గమనించిన మిగతా పిల్లలు భయాందోళనలకు గురయ్యారు. వ్యోమ ప్రియ(8) అనే బాలిక మాత్రం తన మిత్రుడిని కాపాడటానికి తెగించింది. ఈ ప్రయత్నంలో తానూ విద్యుదాఘాతానికి గురై కుప్పకూలింది. విషయం తెలిసిన తల్లిదండ్రులు హుటాహుటిన అక్కడికి చేరుకుని అపస్మారకంలో ఉన్న ఇద్దరు పిల్లలను సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వారు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలుడిని కాపాడేందుకు వ్యోమ ప్రియ చూపిన తెగువకు ప్రకటించిన 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్'ను ప్రస్తుతం ఆమె తల్లి అందుకున్నారు. కుమార్తెను గుర్తు చేసుకుంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. చిన్న వయసులోనే తన కుమార్తె ధైర్యసాహసాలు ప్రదర్శించిందని తెలిపారు. పురస్కారాన్ని తాను నేరుగా తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లమని పేర్కొన్నారు.

పశువులకు సోకుతున్న వింత వ్యాధి

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లా పనమరత్తుపట్టి సమీపం కురాల్‌నథం గ్రామంలో పశువులకు వింత వ్యాధి సోకుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సుమారు వెయ్యికి పైగా పశువుల కాళ్లకు బొబ్బలు, పుండ్లతో బాధపడుతున్నాయి. వ్యాధి బారినపడిన పశువుల్లో మేత తినకపోవడం, పాలు ఇవ్వకపోవడం, నొప్పితో నిలబడలేకపోవడం వంటి లక్షణాలున్నాయి. ఈ వ్యాధి వేగంగా ఇతర పశువులకు వ్యాపిస్తోంది. స్థానిక రైతు కుమార్ మాట్లాడుతూ.. తమ గ్రామంలో సుమారు వెయ్యికిపైగా పశువులు వ్యాధి బారినపడ్డాయని, దీని గురించి ప్రభుత్వ పశు వైద్యుడికి సమాచారం అందిస్తే పశువులను ఆస్పత్రికి తీసుకురావాలని చెబుతున్నారని, వాటిని తీసుకెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి పశు వైద్యులను గ్రామాల్లోకి పంపి వైద్య సాయం అందించాలని కోరారు.

సర్దార్ పటేల్ రోడ్డు విస్తరణకు టెండర్ల ఆహ్వానం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై సర్దార్ పటేల్ రోడ్డు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. నాలుగు వరుసలుగా ఉన్న మార్గం నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో సీఎండీఏ, ప్రజాపనుల శాఖ సంయుక్తంగా రోడ్డుని ఆరు వరుసలుగా విస్తరించడానికి చర్యలు చేపట్టాయి. ఇందుకుగాను సాధ్యాసాధ్యాలపై అధ్యయనం జరిపాయి. ఈ నేపథ్యంలో అడయారు-గిండిని కలుపుతున్న పటేల్ రోడ్డుని ఆరు వరుసలుగా విస్తరించడానికి రహదారుల శాఖ తరఫున టెండర్లు ఆహ్వానించారు. రూ.30 కోట్ల వ్యయ అంచనాతో 2.5 కి.మీ దూరానికి రోడ్డుని విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయొద్దు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా వందవాసిలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయనున్నట్లు వార్తలు రావడంతో మహిళలు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. పథకానికిగాను రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. త్వరలో పథకాన్ని రద్దు చేయాలని కేంద్రం యత్నించడం సరికాదన్నారు.

చెన్నైలోని శ్రీ పార్థసారథి స్వామి సభ ఆధ్వర్యంలో మైలాపూర్‌లోని విద్యాభారతి హాలులో శుక్రవారం జరిగిన గాత్ర కచేరీలో గానం చేస్తున్న మల్లాది బ్రదర్స్ - న్యూస్‌టుడే, వడపళని

నెల్లైలో రైతు సమావేశం ఉద్రిక్తం

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా కలెక్టర్ కార్యాలయం శుక్రవారం కలెక్టర్ సుకుమార్ అధ్యక్షతన రైతుల సమస్యల పరిష్కార శిబిరం జరిగింది. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో యూరియా, ఇతర ఎరువుల కొరత ఉందని, ధరలు కూడా అధికంగా ఉన్నాయని తెలిపారు. స్పందించిన వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో ఎరువుల కొరత లేదని, నిల్వలు సరిపడా ఉన్నాయని బదులిచ్చారు. అధికారుల సమాధానంతో ఏకీభవించని రైతులు మండిపడ్డారు. అధికారుల తీరును నిరసిస్తూ కలెక్టర్‌ను చుట్టుముట్టి నినాదాలు చేశారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు.

పోక్సో కేసులో ఇద్దరు యువకుల అరెస్ట్

సేలం, న్యూస్‌టుడే: సేలం జిల్లా ఓమలూరు సమీపం చిక్కనంపట్టికి చెందిన తిరుపతి అలియాస్ శరణ్‌రాజ్(19), అళగుకుమార్(19) అదే ప్రాంతానికి చెందిన 17ఏళ్ల బాలికను గత రెండు నెలలుగా లైంగికంగా వేధిస్తున్నట్లు సమాచారం. విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దర్యాప్తు చేసి నిందితులను శుక్రవారం పోక్సో చట్టం కింద అరెస్టు చేశారు.

హత్య కేసులో మరో నిందితుడు...

అరెస్టయిన వినోద్

గిండి: చెన్నై పట్టినపాక్కానికి చెందిన అశ్వంత్(20) గత నెల 30న మందుల దుకాణానికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అశ్వంత్ రాయపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డిసెంబరు 1వ తేదీ మృతి చెందారు. ఘటనపై మైలాపూరు పోలీసులు దర్యాప్తు జరిపి ఇదివరకే మణికంఠన్, అజారుద్దీన్, సాయిరామ్, ప్రవీణ్, దక్షిణామూర్తి, కార్తీక్‌లను అరెస్టు చేశారు. గురువారం మరో నిందితుడు వినోద్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు. నిందితుల నుంచి మూడు వాహనాలు, మూడు కత్తులు, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

బస్సు ప్రయాణికుల వద్ద సెల్‌ఫోన్లు చోరీ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఠా...

అరెస్టైన ముఠా

ఆర్కేనగర్: తిరుప్పూర్ జిల్లా అవినాశి, పెరుమానల్లూర్ ప్రాంతాల్లోని బస్టాండ్‌లలో సెల్‌ఫోన్లు చోరీ ఘటనలు పెరుగుతుండటంతో ఎస్పీ అశోక్ క్రిష్‌యాదవ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటైంది. గురువారం సాయంత్రం అవినాశి బస్టాండ్‌లో కోయంబత్తూర్ సౌరిపాళ్యంకు చెందిన డివైన్, తిరువణ్ణామలై జిల్లా ఎరుముడి నివాసి ధనశేఖర్ సెల్‌ఫోన్లు చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ప్రత్యేకబృందం దర్యాప్తు చేపట్టింది. ఈ నేపథ్యంలో పళంగరై వద్ద కోయంబత్తూర్-సేలం రోడ్డులోని ట్రక్కు పార్కింగ్ ప్రాంతంలో పరిశీలిస్తుండగా అనుమానాస్పదంగా పార్క్ చేసిన ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ నెంబర్లతో కూడిన రెండు లగ్జరీ కార్లను గుర్తించారు. అందులోని వారిని పట్టుకుని వివరాలు ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నక్కా హరీష్, కోరుమిల్లికి చెందిన రాజు, భాషా, కుమ్మరిగుంటకు చెందిన ప్రకాశ్, ఒడిశాకు చెందిన బాలుడిగా గుర్తించారు. కార్లలో సోదాలు జరపగా అవినాశి కొత్త బస్టాండ్‌లో ఇద్దరి వద్ద చోరీ చేసిన రూ.30వేల విలువైన సెల్‌ఫోన్లు, కోవై, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, కళ్లకురిచ్చి, పుదుచ్చేరి, తమిళనాడులోని పలు ప్రాంతాలలో బస్సు ప్రయాణికుల వద్ద దొంగిలించిన రూ.20లక్షల విలువైన 79 ఖరీదైన సెల్‌ఫోన్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బాలుడిని కోయంబత్తూర్ జువైనల్ హోంకు తరలించారు. ప్రత్యేక బృందాన్ని ఎస్పీ అశోక్ అభినందించారు.

గంజాయి తరలిస్తున్న ముఠా...

నర్సీపట్నం గ్రామీణం: ఒడిశాలో కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల మీదుగా తమిళనాడుకు తరలిస్తున్న 74 కిలోల గంజాయిని నర్సీపట్నం పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోదుగులకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గాదె రేణుక సహా 8 మంది ముఠాను అరెస్టు చేశారు. ఓ కారు, రెండు ద్విచక్ర వాహనాలు, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.33.1 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులైన రేణుక, తమిళనాడులోని తంజావూరు జిల్లాకు చెందిన సూర్యకాళిదాస్ మధ్యవర్తుల ద్వారా గంజాయి కొనుగోలు చేశారు. రేణుక బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసేది. గతంలో ఆమెపై కేసు నమోదు కావడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. సూర్యకాళిదాస్‌తో కలిసి ఏడాదిగా నర్సీపట్నంలోని శారదానగర్‌లో నివాసం ఉంటోంది. ఏజెన్సీలో కొనుగోలు చేసిన గంజాయిని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతోపాటు శ్రీలంకకు తరలిస్తుంటారు. కారు డ్రైవర్లుగా వ్యవహరించిన రామనాథపురం జిల్లా అరుముతి మంగళం గ్రామానికి చెందిన మదన్‌కుమార్ అంటోనిస్వామి, తంజావూరు జిల్లా నయనకులం గ్రామానికి చెందిన నాదముత్తు, మధ్యవర్తిగా వ్యవహరించిన రావికమతం మండలం కొత్తకోటకు చెందిన అడ్డూరి ప్రసాద్ అరెస్టయిన వారిలో ఉన్నారు.

● **పెరియపాళ్యం:** తిరువళ్లూరు సమీపం మనవాళనగర్ పోలీసులు పాప్రంబాక్కం, కొప్పూరు ప్రాంతాల్లో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనాలను ఆపి సోదా చేసి 16 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి రాజేష్, రత్నపాగా, వాసు అనే వ్యక్తులను అరెస్టు చేశారు.

నగదు మోసానికి పాల్పడిన వ్యక్తి...

ట్రిప్లికేన్: చెన్నై కీళ్పాక్కానికి చెందిన వృద్ధుడు మహ్మద్ అలీ 2024 డిసెంబర్‌లో ప్రేమ్‌కుమార్ అనే వ్యక్తి సాయంతో అద్దె ఇంటి కోసం వెతకసాగారు. సాలిగ్రామంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో మూడు ఇళ్ల లీజుకుగాను ప్రేమ్‌కుమార్ రూ.25లక్షలు తీసుకున్నాడు. అయితే ఇంటి తాళాలు ఇవ్వలేదు. తీసుకున్న నగదు కూడా తిరిగివ్వలేదు. 2025 మార్చిలో రూ.5 లక్షలు ఇచ్చాడు. మహ్మద్ అలీ ఫిర్యాదు మేరకు టి.పి.చత్రం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపి ప్రేమ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. గురువారం కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

కారు ఢీకొని ముగ్గురు మహిళల మృతి

పాదయాత్రగా వెళ్తుండగా ఘటన

మృతులు (పాతచిత్రాలు)

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఆలయానికి పాదయాత్రగా వెళ్తున్న భక్తులను కారు ఢీకొట్టడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన ఘటన తూత్తుకుడి జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వీరపాండియపట్టిణం నుంచి ఇరుక్కన్‌కుడి మారియమ్మన్ ఆలయానికి బుధవారం సాయంత్రం తిరుచ్చెందూర్‌లోని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వందమందికిపైగా భక్తులు పాదయాత్రగా వెళ్లారు. గురువారం సాయంత్రం కరుక్కుసాలై ప్రాంతంలో వెళ్తుండగా అదుపుతప్పి వేగంగా వచ్చిన కారు వెనుకనుంచి ముగ్గురు మహిళా భక్తులను ఢీకొంది. వీరపాండియపట్టిణం సెంథిల్‌వీధికి చెందిన రామమూర్తి భార్య సుందరరాణి, కరంపన్‌విళై ప్రాంతానికి చెందిన సుందరం భార్య కస్తూరి(55), వడివేల్ భార్య ఇసక్కియమ్మాళ్(55) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనకు కారణమైన తంజావూర్‌కు చెందిన కారు డ్రైవర్ రామ్‌ప్రసాద్ వద్ద పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విషవాయువు సోకి కార్మికుడు...

అరక్కోణం: రాణిపేట జిల్లా మేల్‌విశారం సమీపం ఆయిలం గ్రామానికి చెందిన రాజా(55) కత్తియవాడిలోని తోళ్ల పరిశ్రమలో కార్మికుడు. ఈయనకు భార్య జయకొడి, నలుగురు పిల్లలున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం రాజా పరిశ్రమలోని రసాయన ట్యాంక్ శుభ్రం చేస్తుండగా విషవాయువు సోకి మృతి చెందాడు. విషయాన్ని మృతుడి కుటుంబీకులకు తెలియజేయకుండా యజమాన్యం పరిశ్రమకు తాళం వేసింది. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబీకులు, బంధువులు కర్మాగారం వద్దకు చేరుకుని రాజా మృతదేహంతో ఆందోళన చేపట్టారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వారితో చర్చించడంతో శాంతించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవరు...

టీనగర్: సేలం - బెంగళూరు జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ లారీ డీజిల్ అయిపోవడంతో మామాంగళం ఫ్లైఓవర్‌పై ఆగిపోయింది. ఆ సమయంలో నెయ్యి డబ్బాల లోడుతో వస్తున్న ఓ మినీ లారీ.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. కాసేపటికి శబరిమల నుంచి వస్తున్న అయ్యప్ప భక్తుల వ్యాను కూడా వేగంగా వచ్చి మినీ లారీని ఢీకొట్టింది. ఘటనలో అయ్యప్ప భక్తుల వ్యానులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నెయ్యి డబ్బాల లారీ డ్రైవర్ తిరుప్పూర్ జిల్లా ధారాపురం సమీపం నెగమం గ్రామానికి చెందిన గోపి(25) క్యాబిన్‌లో చిక్కుకుని మృతి చెందాడు. మంటలు వ్యాపించకముందే అయ్యప్ప భక్తులు కిందికి దిగి పరుగులు తీయడంతో ప్రాణాలతో బయటపడ్డారు. ఘటనపై సూరమంగళం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇంటిపైకి టిప్పర్ దూసుకెళ్లడంతో వృద్ధురాలు...

వేలూరు: వేలూరు జిల్లా వేలూరు సమీపం తిరువళం నుంచి పొన్నైకి వెళ్తున్న ఓ టిప్పర్ మరంకుప్పం గ్రామంలో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఇంటిపైకి దూసుకెళ్లింది. ఇంట్లో ఉన్న గంగమ్మాళ్ (65) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి టిప్పర్ డ్రైవర్‌ను అరెస్టు చేశారు.

వ్యాను ఢీకొని ప్రైవేటు ఉద్యోగి...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం రామతండలం అంబేడ్కర్ వీధికి చెందిన ప్రశాంత్ (32) కాక్కళూరు సిప్కాట్ పారిశ్రామికవాడలోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. ఈయన గురువారం సాయంత్రం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. పున్నపాక్కం వద్ద వ్యాను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పుల్లరంబాక్కం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

శబరిమలై ఆలయంలో బంగారం చోరీ కేసు

దిండిగల్ వ్యాపారి వద్ద కేరళ పోలీసుల దర్యాప్తు

బాలసుబ్రమణిని తీసుకెళ్తున్న కేరళ పోలీసులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: శబరిమలైలోని అయ్యప్పస్వామి ఆలయంలో కొత్తగా బంగారు పలకల ఏర్పాటు నాలుగేళ్ల కిందట జరిగింది. కిలో ఆభరణాలు అదృశ్యమయ్యాయి. ఈ కేసులో ఉన్నికృష్ణ, తర్వాత మరికొందరిని అరెస్ట్ చేశారు. కన్నియాకుమరి జిల్లాలోని పద్మనాభపురం అరణ్మనైలో విగ్రహాలు అదృశ్యమయ్యాయి. ఇందుకు సంబంధించి కేరళ రాష్ట్ర సిట్ డీఎస్పీ సురేష్‌బాబు నేతృత్వంలో అధికారులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఈ కేసులో అప్పట్లో పదవిలో ఉన్న శబరిమలై దేవస్థాన అధికారులు తదితరులు పట్టుబడ్డారు. నగల చోరీ కేసులో ఒక ప్రవాస భారతీయుడి ప్రమేయం ఉందని తేలడంతో అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. శబరిమలై నంబూద్రి, దిండిగల్ రామ్‌నగర్‌కు చెందిన బాలసుబ్రమణి తదితర ముగ్గురికి సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించారు. అందులో భాగంగా డీఎస్పీ సురేష్‌బాబు నేతృత్వంలోని నలుగురు పోలీసు అధికారులు దిండిగల్ రామ్‌నగర్‌కు వచ్చి వివరాలు సేకరించారు. బాలసుబ్రమణి ఫైనాన్స్ కంపెనీ, బంగారు నగలు కరిగించి విక్రయించే వ్యాపారం చేస్తున్నాడని గుర్తించారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని విషయాలు తెలుస్తాయని పోలీసులు పేర్కొన్నారు.

నకిలీ పాస్‌పోర్టు కేసులో 9 మందికి జైలు శిక్ష

చెన్నై, న్యూస్‌టుడే: నకిలీ పాస్‌పోర్టు కేసులో 9 మందికి జైలుశిక్ష విధిస్తూ మదురై జిల్లా సీబీఐ కోర్టు తీర్పునిచ్చింది. మదురై జిల్లా పాస్‌పోర్టు కార్యాలయంలో నకిలీ పత్రాల ద్వారా పాస్‌పోర్టు పొందినట్లు 2009లో ఆరోపణలు రావడంతో సీబీఐ దర్యాప్తు చేపట్టి 9 మందిపై కేసు నమోదు చేసింది. ఈ కేసులో మదురై జిల్లా సీబీఐ కోర్టు తీర్పు వెల్లడించింది. పాస్‌పోర్టు ఏజెంట్లు షాజహాన్, ఫక్రుద్దీన్, చెల్లదురైలకు నాలుగేళ్ల చొప్పున జైలుశిక్ష, రూ.80వేల చొప్పున జరిమానా, సహాయ పాస్‌పోర్టు అధికారి గీతా బాయ్, దళారులుగా వ్యవహరించిన ఇబ్రహీం మీరాన్, సునిత భానులకు మూడేళ్ల చొప్పున జైలుశిక్ష, రూ.70 వేల చొప్పున జరిమానా, పాస్‌పోర్టు కార్యాలయం సహాయకుడు అన్బళగన్, దిండుగల్ ఇన్‌స్పెక్టరు తంగవేలుకు రెండేళ్ల చొప్పున జైలు శిక్ష, రూ.40వేల చొప్పున జరిమానా విధించింది.

డిజిటల్ అరెస్టు పేరిట రూ.29 లక్షలు స్వాహా

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా వేలూరు సమీపం తిరువళం ప్రాంతానికి చెందిన 63ఏళ్ల వ్యక్తి ఓ ప్రైవేటు కంపెనీలో గుమాస్తాగా పనిచేసి పదవీ విరమణ చేశారు. ఇదిలా ఉండగా ఆయనకు తెలియని నంబరు నుంచి ఫోన్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను దిల్లీలోని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కార్యాలయం నుంచి మాట్లాడుతున్నానని, దిల్లీలో జరిగిన కారు బాంబు పేలుడుకు సంబంధించి అన్ని ఆధారాలు తమకు అందాయని, అందులో మీ ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లు ఉన్నాయని చెప్పాడు. ఆ కారణంగా తాము డిజిటల్‌గా అరెస్టు చేస్తున్నట్లు తెలిపాడు. బ్యాంక్ ఆర్థిక లావాదేవీలను పరిశీలించాలని ఖాతా వివరాలు పంపాలని బెదిరించాడు. నమ్మిన వృద్ధుడు అతను అడిగిన వివరాలను తెలియజేశారు. తర్వాత ఖాతాలోని డబ్బులు తమకు బదిలీ చేయాలని, పరిశీలన అనంతరం తిరిగి పంపుతామని చెప్పడంతో వృద్ధుడు రూ.29.40లక్షలు వారు చెప్పిన ఖాతాకు బదిలీ చేశారు. అనంతరం ఎలాంటి ఫోన్ రాకపోవడంతో గురువారం వేలూరు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

103 సవర్ల బంగారు నగల చోరీ

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా కునియముత్తూరు సమీపం పి.కె.పుదూర్‌కి చెందిన రాజన్ అనే వ్యక్తి కిరాణా దుకాణం నడుపుతున్నారు. ఈయనకు భార్య జెబమార్టిన్, కుమార్తె రూప ఉన్నారు. రూప స్థానిక ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలు. ఇదిలా ఉండగా క్రిస్మస్ సందర్భంగా రాజన్ సొంతూరైన తూత్తుక్కుడికి కుటుంబంతో వెళ్లారు. శుక్రవారం ఉదయం తిరిగి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరచి ఉన్నాయి. లోనికెళ్లి చూడగా బీరువాలో ఉన్న 103 సవర్ల బంగారు నగలు కనిపించలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కాలువలో యువకుడి మృతదేహం లభ్యం

వేలూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లాకు చెందిన సతీష్‌కుమార్ (32) కూలీ. ఈయన శబరిమల వెళ్లి మంగళవారం ఇంటికి వచ్చారు. బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తల్లిదండ్రులు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. పలుచోట్ల గాలించినా ఆచూకీ దొరకలేదు. ఈ క్రమంలో పొన్నై నుంచి కీరసాత్తు వరకు ప్రవహించే పెద్ద కాలువలో సతీష్‌కుమార్ మృతదేహం తేలుతున్నట్లు గురువారం ఉదయం తల్లిదండ్రులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులతో అక్కడకు చేరుకున్నారు. సతీష్ కుమార్ ఒంటిపై గాయాలుండటాన్ని గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

వీధి శునకాల దాడిలో 8 మందికి గాయాలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నాగపట్టినం జిల్లా కీళవేలూర్ ప్రాంతంలో గురువారం వీధి శునకాల దాడిలో 8 మందికి తీవ్రగాయాలయ్యాయి. వారు నాగపట్టినం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీధి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

స్టార్ హోటల్‌లో ఇద్దరిపై కత్తితో దాడి

భాజపా కార్యదర్శి సహా తొమ్మిది మంది అరెస్టు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: ఘర్షణలో ఇద్దరు యువకులపై కత్తితో దాడిచేసిన ఘటనలో భాజపా యువజన విభాగ కార్యదర్శి సహా తొమ్మిది మంది అరెస్టయ్యారు. పోసుల కథనం మేరకు... కోయంబత్తూర్ సింగానల్లూర్‌కు చెందిన సూర్య స్థానిక స్టార్ హోటళ్లలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అవినాశి రోడ్డులో జరిగిన కార్యక్రమంలో మద్యం మత్తులో ఘర్షణకు దిగిన భాజపా ఈరోడ్ ఉత్తర యువజన విభాగం కార్యదర్శి రఘుసూర్య, అతని స్నేహితులను వేదిక నుంచి బయటకు పంపారు. ఆగ్రహించిన వారు పీళమేడులోని స్టార్ హోటల్‌లో గురువారం జరిగిన మరో కార్యక్రమానికి ఆయుధాలతో వచ్చారు. అక్కడ సూర్య, కంపెనీ ఉద్యోగి దేవరాజ్‌పై కత్తితో తీవ్రంగా దాడిచేశారు. స్థానికులు ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతున్నారు. ఫిర్యాదు మేరకు పీళమేడు పోలీసులు కేసు నమోదు చేసుకుని రఘుసూర్య సహా తొమ్మిది మందిని అరెస్టు చేశారు.

భోజనం చేసిన 18 మంది వ్యవసాయ కూలీలకు అస్వస్థత

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లా ఆత్తూరు సమీపం కాట్టుకోట్టయ్ ప్రాంతానికి వ్యవసాయ పనులకు కడలూరు నుంచి 18 మంది కూలీలు వచ్చారు. గురువారం పనిలో నిమగ్నమై మధ్యాహ్నం భోజనం చేశారు. కాసేపటికే అందరూ వాంతులు చేసుకుని స్పృహకోల్పోయారు. వారిని ఆత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు శుక్రవారం తెలిపారు. సమాచారం అందుకున్న జిల్లా ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ యోగానంద్ ఆస్పత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ.. వారు తీసుకున్న ఆహారంలోగాని లేదా నీటిలో విషపూరిత పదార్థాలు కలిశాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్రైం కార్నర్

హత్య కేసులో నిందితుడిపై గూండా చట్టం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ నగరంలోని పెరియచేమూర్ ప్రాంతానికి చెందిన కమలం(68) అనే మహిళను అదే ప్రాంతంలో ఉంటున్న రామనాథపురం జిల్లా తిరువాడనైకి చెందిన రాము(20) అనే యువకుడు గత నెల 27వ తేదీ హత్య చేసి 5 సవర్ల బంగారు గొలుసు ఎత్తుకెళ్లాడు. పోలీసులు రాముని అరెస్ట్ చేసి కోవై సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో నిందితుడిని గూండా చట్టం కింద అరెస్ట్ చేయాలన్న జిల్లా ఎస్పీ సుజాత సిఫారసు మేరకు జిల్లా కలెక్టర్ కందసామి ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసులు ఉత్తర్వుల నకలు జైల్లో ఉన్న రాముకి గురువారం అందజేశారు.

7 కిలోల గంజాయి స్వాధీనం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సర్వీసు రోడ్డులో పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అటుగా నడిచి వెళ్తున్న వ్యక్తి సంచిలో సోదా చేసి 7 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన ఆదం సింగ్‌ను అరెస్టు చేశారు.

ఎర్రచందనం దుంగలు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం కుంబుళిలో పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కమ్మవారుపాళ్యానికి చెందిన మురుగన్ అనే వ్యక్తిని ఆపి సోదా చేశారు. 70 కిలోల ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

భర్త మర్మాంగాన్ని కోసి విసిరేసిన భార్య

వివాహేతర సంబంధమే కారణం

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడాన్ని జీర్ణించుకోలేని భార్య అతని మర్మాంగాన్ని కోసేసిన ఘటన కోయంబత్తూరు జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. అసోం రాష్ట్రానికి చెందిన బిదాన్ హజారికా(33), జిండి(36) దంపతులు కోయంబత్తూరు జిల్లా గణపతి ప్రాంతంలోని చిన్నసామి నగర్‌లో నివాసం ఉంటున్నారు. బిదాన్ అత్తిపాళైయంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి పలువురు మహిళలతో వివాహేతర సంబంధం ఉన్నట్లు భార్యకు తెలిసి మందలించింది. అయినా అతని ప్రవర్తన మారలేదు. ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం జిండి పనికి వెళ్లింది. ఆ సమయంలో భర్త ఇంటికి ఓ మహిళను తీసుకొచ్చాడు. జిండి తిరిగొచ్చేసరికి ఇంట్లో తన భర్త వేరే మహిళతో ఉండటాన్ని చూసి ఆక్రోశానికి గురైంది. భర్తతో వాగ్వాదానికి దిగింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి మద్యం మత్తులో బిదాన్ నిద్రిస్తుండగా అతని మర్మాంగాన్ని కోసి బయట విసిరేసింది. నొప్పి తాళలేక అరుస్తుండటంతో ఇంటికి తాళం వేసి వెళ్లిపోయింది. స్థానికులు గమనించి తలుపులు పగులగొట్టి బిదాన్‌ను కోయంబత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. ఘటనపై శరవణంపట్టి పోలీసులు కేసు నమోదు చేసుకుని జిండిని అరెస్టు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

దివ్యాంగులకు అండగా.. అవకాశాలు మెండుగా..

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జన్మహపరమైన, ఇతర కారణాలతో వైకల్యం బారిన పడి జీవిస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వం చేయూతనిస్తోంది. వీరి ఉన్నతికి వివిధ రకాల పథకాలు అమలు చేస్తోంది. వృద్ధులు, హిజ్రాలకూ కొండంత భరోసా కల్పిస్తోంది. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, వాటిని అర్హులు ఎలా పొందాలో ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడీ బి.రామ్ కుమార్ తెలియజేశారు.

'న్యూస్‌టుడే'తో ఏడీ రామ్‌కుమార్

వినికిడి పరికరాలు
బధిరులకు వినికిడి యంత్రాలు, ఇంటర్ ఉత్తీర్ణులై ఉద్యోగం చేసేవారికి స్మార్ట్‌ఫోన్లు అందజేస్తారు. 60 ఏళ్ల పైబడిన వారికి చేతికర్రలిస్తారు. 70 శాతం కంటే ఎక్కువ వైకల్యమున్న వారికి మూడు చక్రాల సైకిళ్లు, చక్రాల కుర్చీలు పంపిణీ చేస్తారు. అర్హులు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

● హిజ్రాలకూ గుర్తింపు కార్డులు జారీ చేస్తారు. దరఖాస్తుదారుల్లో అర్హుల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్డు పొందిన హిజ్రాలు ప్రభుత్వ పింఛను పొందేందుకు అవకాశం ఉంటుంది. వీరికి ఇతర పథకాలు కూడా వర్తిస్తాయి.

మోటారు సైకిళ్ల అందజేత
80 శాతం వైకల్యం, ఉద్యోగం చేస్తున్న వారికి మోటారు సైకిళ్లు అందిస్తారు. అభ్యర్థులు పది తరగతి ఉత్తీర్ణులై 18-40 ఏళ్ల వయసు ఉండాలి. అర్హులు www.apdadascac.in వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి. జిల్లాకు మంజూరు చేసిన మోటారు సైకిళ్లలో 50 శాతం పురుషులు, మరో 50 శాతం మహిళలకు ఇస్తారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు
డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, ఆపై కోర్సులు చదివే దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇస్తారు. వీరు కళాశాలలో రెగ్యులర్ తరగతులకు హాజరవుతుంటారు. అర్హులు గ్రామ/వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

2025-26లో అందజేసిన వివరాలిలా..

విభాగం	ఉపకరణాలు	విలువ(రూ.లక్షల్లో)
స్మార్ట్ ఫోన్లు	17	6.29
ల్యాప్‌టాప్‌లు	18	6.66
మూడు చక్రాల సైకిళ్లు	2	0.15
చక్రాల కుర్చీలు	11	0.60
వినికిడి యంత్రాలు	13	0.58

ఏరనుకునేరు.. స్వార్థానికి మరో పేరు!

● మూలపేట, ఉనికిలి రోడ్డుపై చేపల చెరువుల నీరు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం ఉనికిలి గ్రామానికి, మూలపేట వైపు వెళ్లేందుకు ఉన్న పంట రోడ్డు ఏరును తలపిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చేపల చెరువుల యజమానులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇష్టారాజ్యంగా నీటిని రహదారిపైకి వదిలేస్తుండటంతో పెద్ద ఎత్తున నిల్వ ఉండి ఏరును తలపిస్తోంది. దీంతో బురద మయంగా మారిన రోడ్డుపై ప్రయాణాలు ఎలా సాగించాలంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూలపేట, సుబ్బారావుపేట ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటే ఇదే ప్రధాన దారి. దీనిపై ఈవోపీఆర్డీ నారాయణను వివరణ కోరగా.. చెరువుల యజమానులకు నోటీసులు ఇచ్చి సమస్య లేకుండా చూస్తామని చెప్పారు.

ఆగుతుంది వాహనం కాదు ఊపిరి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే

● జంగారెడ్డిగూడెనికి చెందిన ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై జీలుగుమిల్లి వెళ్తూ.. వేగవరం సమీపంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన వాహనాన్ని తప్పించబోయి అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో ఆతడికి గాయాలయ్యాయి.

● దేవరపల్లి - తల్లాడ జాతీయ రహదారిపై జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామ శివారులో ఆగి ఉన్న లారీని ఢీకొని ఓ వ్యక్తి కొన్ని నెలల కిందట చనిపోయాడు.

రోడ్డు ప్రమాదాలతో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాలు నెత్తురోడుతున్నాయి. పలువురు వాహనదారుల నిర్లక్ష్యం, మరికొందరి అవగాహనా రాహిత్యంతో నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. రహదారి వెంబడి నిలిపి ఉన్న వాహనాలను ఢీకొట్టి ప్రమాదాల బారిన పడుతున్న వారే ఎక్కువే.

వేగవరం గ్రామ సమీపంలో దేవరపల్లి - తల్లాడ జాతీయ రహదారికి ఇరువైపులా నిలిపిన వాహనాలు

● కొన్ని నెలల కిందట జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామానికి చెందిన హోటల్ యజమాని రోడ్డు దాటుతుండగా.. జంగారెడ్డిగూడెం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడం.. ఈ ప్రమాదంలో హోటల్ యజమాని మృతి చెందారు. రోడ్డుకు ఇరువైపులా లారీలు నిలిపి ఉండటంతో వస్తున్న ఆ వ్యక్తి కనిపించకపోవడంతో ప్రమాదం జరిగింది.

కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి మండలాలకు ఆనుకుని సుమారు 35 కిలోమీటర్ల మేర 'తల్లాడ - దేవరపల్లి' జాతీయ రహదారి వెళ్తోంది. దాని పక్కనే హోటళ్లు, టీ దుకాణాలు, పెట్రోల్ బంకులు, పలు దుకాణాలు ఇబ్బడిముబ్బడిగా వెలిశాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో ఎక్కడ పడితే అక్కడ లారీలు, వ్యాన్లు, ఇతర భారీ వాహనాలు ఆపేస్తున్నారు. ఇదే తరహాలో జంగారెడ్డిగూడెం - బుట్టాయగూడెం నాలుగు రోడ్ల కూడలి వద్ద జాతీయ రహదారికి ఇరువైపులా నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు నిలుపుదల చేసి ఉంటాయి. దీంతో ఇటుగా రాకపోకలు సాగించే వారు వీటిని గుర్తించేలోపే వెళ్లి ఢీకొట్టి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

జంగారెడ్డిగూడెం పోలీస్ సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల వివరాలు

సంవత్సరం	కేసులు	మృతులు	క్షతగాత్రులు
2023	69	36	41
2024	55	23	48
2025 (నవంబరు వరకు)	56	29	46

పెట్రోలింగ్ లేక..
జాతీయ రహదారిపై నిరంతరం పెట్రోలింగ్ వాహనం తిరుగుతూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి. ఇక్కడ ఆ పరిస్థితి లేదు. దీంతో స్థానిక పోలీసులే ద్విచక్ర వాహనంపై అడపాదడపా గస్తీ నిర్వహిస్తున్నారు. దీంతో పూర్తిస్థాయి పర్యవేక్షణ లేకుండా పోయింది. 'హైవేలు, ఇతర రహదారుల పక్కన వాహనాలు ఆపకుండా పోలీసు సిబ్బందితో నిరంతరం గస్తీ ఏర్పాటు చేస్తున్నాం.' అని జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్ తెలిపారు.

క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు క్షత్రియ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **క్షత్రియ కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (27 డిసెంబరు 2025, శనివారం), రేపు (28 డిసెంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం.** వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా **చేసుకోవచ్చు.** రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

తూడు.. నీ భరతం పడుతుంది చూడు

బోటు తీరును పరిశీలిస్తున్న ఎస్పీ శివకిశోర్, ఎమ్మెల్యే కామినేని

మండవల్లి, కైకలూరు, న్యూస్‌టుడే: విద్యావంతులు తమ చుట్టూ ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలు వెతకాలని ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ పేర్కొన్నారు. కాలువల్లో తూడు, గుర్రపు డెక్కను తొలగించేందుకు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అనుచరులు ప్రత్యేకంగా తయారు చేసిన బోటును మండవల్లి మండలం కాకతీయనగర్ పోల్‌రాజ్ డ్రెయిన్‌లో శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహించారు. దాని పనితీరును పరిశీలించి విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. కొల్లేరుకు వరదల సమయంలో గుర్రపుడెక్క తొలగింపు పోలీసు శాఖకు కత్తి మీద సాములా మారుతుందన్నారు. ఈ నేపథ్యంలో బోటు ఆలోచనను ఎమ్మెల్యే శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లడంతో రూ.90 లక్షలు ఖర్చు అయ్యే దానిని కేవలం రూ.10 లక్షలకే కైకలూరులో తయారు చేయించడం అభినందనీయమన్నారు. ప్రతి సమస్యకు మనసు పెట్టి ఆలోచిస్తే పరిష్కారం దొరుకుతుందన్నారు. ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ.. డెల్టా ప్రాంతంలో నీటి పారుదలకు అడ్డుగా ఉండే తూడు, గుర్రపు డెక్క సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం గొప్ప విషయమన్నారు. దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పేటెంట్ తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. బోటును తయారు చేసేందుకు కృషి చేసిన ఎస్పీ, గన్నమనేని సుధాకర్, మునగాల రాము, డ్రెయినేజీ డీఈ రామకృష్ణలను అభినందించారు. డీఎస్పీ శ్రావణకుమార్, సీఐలు ఉన్నారు.

ఆయుష్ పోయక.. ఆయువునివ్వక!

పరిశీలన

న్యూస్‌టుడే- ఉంగుటూరు, కొయ్యలగూడెం గ్రామీణ, భీమడోలు, నూజివీడు, పెదపాడు: కరోనా తర్వాత ప్రజల జీవన శైలి మారింది. ఆయుష్ వైద్యానికి ఆదరణ లభిస్తోంది. ఈ వైద్య విధానంలో దీర్ఘకాలిక వ్యాధులు, మొండి రోగాలకు చికిత్స ఉండటంతో.. ప్రజలు ఇటువైపు మొగ్గు చూపుతున్నారు. అలోపతితో నయం కాని రుగ్మతలు ఆయుర్వేదంలో అవుతాయని ఇప్పటికీ గ్రామీణుల్లో నమ్మకముంది. ఈ వైద్యాన్ని గత ప్రభుత్వం గాలికొదిలేసింది. వైద్యులు, సిబ్బంది పోస్టుల భర్తీలో తీవ్ర నిర్లక్ష్యం చూపింది. కొత్త ఆసుపత్రి నిర్మించకపోగా.. ఉన్న వాటినీ బాగు చేయలేదు. ఫలితంగా చాలా చోట్ల ఆసుపత్రులు మూతపడ్డాయి.

● పెదపాడు పీహెచ్‌సీ ఆవరణలోని హోమియో వైద్యశాలలో అయిదేళ్లుగా వైద్యుల్లేరు. వైద్యులున్న సమయంలో రోజూ 50కి పైగా ఓపీ నమోదయ్యేది. ప్రస్తుతం ఏ ఒక్కరూ కన్నెత్తి చూడటం లేదు.

● భీమడోలులోని హోమియో, చెట్టున్నపాడులోని ఆయుర్వేద వైద్యశాలల్లో వైద్యులు లేకపోవడంతో కొన్నేళ్ల కిందట మూతపడ్డాయి.

● ఆగిరిపల్లి ఆయుర్వేద ఆసుపత్రి వైద్యురాలు ఏడాది కిందట బదిలీపై వెళ్లారు. అప్పట్నుంచి పోస్టు భర్తీ చేయలేదు. ఫలితంగా 25 గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్యానికి దూరమయ్యారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయుష్ విభాగం కొద్దిగా ఊపిరి పీల్చుకుంది. కొన్నిచోట్ల వైద్యుల నియామకాలు చేపట్టినా.. సింహభాగం కొరత వేధిస్తోంది.

ఉంగుటూరు మండలం కాగుపాడు ఆయుర్వేద వైద్యశాలలో సుమారు రెండున్నరేళ్లుగా వైద్యాధికారి పోస్టుగా ఖాళీగా ఉంది. ఇక్కడ ఎఫ్ఎన్‌వో మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె సెలవు పెడితే వైద్యశాలకు తలుపు వేయాల్సిందే. నిడమర్రు వైద్యురాలిని మంగళ, శుక్రవారాల్లో డిప్యుటేషన్ వేశారు. ఆమె కొన్నాళ్లు వచ్చి.. ఆ తర్వాత మమ అనిపించారు.

వేధిస్తున్న వైద్యులు, సిబ్బంది కొరత

ఎవరెవరు ఉండాలి?
జిల్లాలో ఆయుష్ విభాగం కింత ఆయుర్వేదానికి 32 డిస్పెన్సరీలున్నాయి. అందులో 18 ఆయుర్వేదం, 10 హోమియో, 4 యునాని కేంద్రాలున్నాయి. ఆయుష్ విభాగంలోని ఆసుపత్రుల్లో వైద్యుడు, మెటర్నిటీ సహాయకుడు, ఎఫ్ఎన్‌వో, నర్సింగ్ ఆర్డర్లీ, ఏఎన్ఎం, ఎస్‌సీఎస్, కాంపౌండర్ పోస్టులుండాలి. చాలా చోట్ల ఇవి ఖాళీగా ఉండటంతో.. ప్రజలు భారతీయ సంప్రదాయ వైద్యానికి దూరమవుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులు చేసి మరీ వైద్యం చేయించుకుంటున్నారు. 'అందుబాటులోని వైద్యులను డిప్యుటేషన్‌పై సర్దుబాటు చేస్తున్నాం. రోగులకు ఇబ్బందుల్లేకుండా చూస్తున్నాం' అని ఆయుష్ విభాగం జోన్-2 ప్రాంతీయ ఉప సంచాలకుడు కేవీ కుమార్ బాబు తెలిపారు.

కలిదిండి, న్యూస్‌టుడే: ● కలిదిండికి చెందిన ఓ రైతు 12 ఎకరాల చెరువులో రొయ్యలు సాగు చేస్తున్నారు. దిగుబడి బాగా వస్తుందనుకున్నారు. ఇంతలో పక్క చెరువులోని రొయ్యలకు వ్యాధి సోకడంతో పట్టుబడి చేశారు. మూడు రోజుల తర్వాత ఆయన చెరువులోనూ వైరస్ వచ్చేయడంతో అర్ధాంతరంగా పట్టాల్సి వచ్చింది.

మనం బయటపడాలి.. పక్క రైతు నష్టపోవాలి

వైరస్‌తో చనిపోతున్న రొయ్యలు

రొయ్యల చెరువు వేయడమంటే కేవలం మన లాభ, నష్టాల వరకే ఆలోచిస్తే సరిపోదు. చుట్టు పక్కల ఉన్న సాగుదారులూ బాగుండాలనే దృక్పథం ఉండాలి. కొందరిలో ఈ భావన కొరవడింది. వైరస్ సోకిన చెరువును పట్టుబడి చేసిన తర్వాత శుభ్రం చేయకుండా వదిలేస్తుండటంతో సమీపంలోని చెరువులకూ వైరస్ సోకుతోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

కలిదిండిలో పట్టుబడి చేసిన తర్వాత శుభ్రం చేయకుండా వదిలేసిన రొయ్యల చెరువు

ఏం చేయాలి

రొయ్యలకు వైరస్ సోకినప్పుడు పట్టుబడి పూరయ్యాక చెరువులోనూ.. గట్లపై మిగిలిపోయిన రొయ్యలను తొలగించి శుభ్రం చేయించాలి. ఆ చెరువులోని నీటిని వెంటనే బయటకు తీయకుండా బ్లీచింగ్ చల్లి.. 10 రోజుల తర్వాత విడిచిపెట్టాలి. చెరువు అడుగుభాగం ఎండగట్టి కొత్త నీరు పెట్టాలి. పీసీఆర్ చేయించిన వైరస్ లేని సీడ్ వేయాలి.

జీవ భద్రత ఇలా..
'పక్క చెరువుల నుంచి వైరస్ సోకకుండా జీవ భద్రతా చర్యలు తీసుకోవాలి. చనిపోయిన రొయ్యలను పక్షులు తెచ్చి చెరువులో వేసేందుకు అవకాశం లేకుండా గట్లపై, చెరువుపై ఆపా వస్త్రాలు కట్టుకోవాలి. పక్క చెరువు నుంచి పీతలు, పాములు వంటివి కూడా చొరబడకుండా గట్లను బలోపేతం చేసుకోవాలి. వలలు, ఇతర సామగ్రిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి అని' మత్స్య శాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి బి.రాజ్‌కుమార్ వివరించారు.

తిరువీధుల్లో దేవదేవుడు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీవారి తిరువీధి సేవ శుక్రవారం ఘనంగా జరిగింది. తొలుత ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై అలంకరించి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి గ్రామంలో ఊరేగారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఈ వేడుక కనుల పండువగా జరిగింది. భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామిని దర్శించుకుని తరించారు.

రౌడీషీటర్ల కదలికలపై నిఘా: ఎస్పీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు సబ్ డివిజన్లలోని పోలీసు అధికారులతో శుక్రవారం దూరదృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. రౌడీషీటర్లతో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ హబీబ్ బాషా, ఐటీ కోర్ ఇన్‌ఛార్జి నరేంద్ర పాల్గొన్నారు.

అమరావతి ఓఆర్ఆర్‌కు స్వల్పంగానే అభ్యంతరాలు!

ఈనాడు-ఏలూరు: ఏలూరు జిల్లాలోని ఆగిరిపల్లి మండలం మీదుగా ప్రతిపాదించిన అమరావతి అంతర వలయ రహదారి (ఓఆర్ఆర్) నిర్మాణానికి ప్రతిపాదిత గ్రామాల నుంచి స్వల్పంగా అభ్యంతరాలు అందాయి. గురువారంతో గడువు ముగియగా.. అభ్యంతరాలను ప్రాథమికంగా పరిశీలించగా పెద్దగా ఇబ్బందికరమైనవి లేవని రెవెన్యూ వర్గాలు తెలిపాయి.

తమ భూములు, స్థలాలకు పరిహారం ఎంత చెల్లిస్తారు.. తమ భూమి మీద నుంచి కాకుండా, మూడు గ్రామాల పరిధిలో తమ ఇళ్లు సగం మేర పోతాయని, అందువల్ల అలైన్‌మెంట్ మార్చాలంటూ.. ఇలా పలు అభ్యంతరాలు వచ్చాయి. కొన్ని జేసీ, ఆర్డీవోలకు అందాయి. వాటిని ఇంకా పరిశీలించాల్సి ఉందని చెప్పారు. ఆగిరిపల్లి మండలం మీదుగా ఓఆర్ఆర్‌ను ప్రతిపాదిస్తూ జాతీయ రహదారుల అధికారులు (ఎన్‌హెచ్) నవంబరు 24న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మండలంలో 18.76 కి.మీ పరిధిలో ఇది నిర్మితం కానుంది.

ఆగిరిపల్లి మండలంలో 8 గ్రామాల్లో భూసేకరణ

తెలిసేలా ప్రచారం.. ఏయే గ్రామాల్లో భూసేకరణ చేయనున్నారు? దానికి ప్రాథమికంగా ఎంత భూమి అవసరం, ఏయే సర్వే నంబర్ల భూములను తీసుకునేది వాటి సర్వే నంబర్లతో సహా ఈనెల 4న ఇచ్చిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఓఆర్ఆర్ నిర్మాణం, అందుకు సంబంధించి సేకరించనున్న భూముల సర్వే నంబర్లతో సహా ప్రజలకు తెలిసేలా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నోటీసు బోర్డులో ప్రచురించారు. ప్రకటన ఇచ్చిన 21 రోజుల్లోపు మీకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయొచ్చు అని ప్రచారం చేశారు.

ప్రతిపాదిత గ్రామాలు
బొద్దనపల్లి, జి.కండ్రిక, పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, ఆగిరిపల్లి, సగ్గూరు కృష్ణవరం, సూరవరం

త్వరలో పెగ్ మార్కింగ్.. అంతరవలయ రహదారి నిర్మాణానికి సుమారు 1600 ఎకరాలు అవసరమని భావిస్తున్నారు. ఇప్పటికే అభ్యంతరాల స్వీకరణ కూడా ముగియడంతో సెక్షన్ 3డీ నోటిఫికేషన్ మరొకటి ఇవ్వటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇది ఇచ్చిన అనంతరం ఆయా సర్వే నంబర్లకు పెగ్ మార్క్ ఇచ్చి ఎన్‌హెచ్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహణకు చర్యలు తీసుకునేలా కసరత్తు జరుగుతోంది.

రూ.4 వేల కోట్ల రోడ్డు.. ప్రారంభానికి ముందే తూట్లు

జాతీయ రహదారిపై పుట్లగట్లగూడెం- పేరంపేట మధ్య పగుళ్లు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఒకటి.. రెండు.. కాదు సుమారు రూ.4 వేల కోట్లతో తెలంగాణలోని ఖమ్మం, ఏపీలోని దేవరపల్లి మధ్య 162 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని నిర్మించారు. ఇంకా వాహనాల రాకపోకలు మొదలు కాలేదు. కొన్ని రోజుల్లో ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. కీలకమైన ఈ రహదారిపై పలు చోట్ల అప్పుడే పగుళ్లు మొదలయ్యాయి. చాలా చోట్ల చీలిక వచ్చింది. కొన్ని చోట్ల అంచుల్లో పగుళ్లు ఇచ్చాయి. అక్కడ తారు పూసి అతుకులు వేశారు. మరి కొన్ని చోట్ల అదనంగా లేయర్ వేసినట్లు కనిపిస్తోంది. జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం, లక్కవరం, నాగులగూడెం, పేరంపేట గ్రామాల మధ్య ఈ పరిస్థితి ఉంది. ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో డొల్లతనంతో ఎన్‌హెచ్ఏఐ పర్యవేక్షణ లోపించిందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రోడ్డును పరిశీలిస్తామని ఎన్‌హెచ్ఏఐ పీడీ కృష్ణమూర్తి వివరణ ఇచ్చారు.

వేసిన అతుకు

గ్యాస్ సిలిండర్ సరఫరాకు నగదు ఇవ్వొద్దు: జేసీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వంట గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే ఎవరికీ నగదు ఇవ్వొద్దని.. ఎవరైనా బలవంతంగా సొమ్ము వసూలు చేస్తే చర్యలు తప్పవని జేసీ అభిషేక్ గౌడ హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్‌లో మహిళలకు ఉచిత గ్యాస్, రేషన్ సరకుల పంపిణీపై పౌరసరఫరాల అధికారులు, డీలర్లతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు. గ్యాస్ బండలు సరఫరా చేసే సిబ్బంది వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. బిల్లు కంటే అదనంగా రూపాయి వసూలు చేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా, రేషన్ సరకుల పంపిణీపై ఐవీఆర్ఎస్ ద్వారా వినియోగదారుల అభిప్రాయాలు సేకరిస్తామని ఆయన పేర్కొన్నారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు.
తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.
80080 12494

బాల.. నృత్య హేల

ఏలూరు వైఎంహెచ్ఏ హాలులో అభినయ నృత్య భారతి జాతీయ యువజన నృత్యోత్సవాలు, నృత్య పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో పిల్లలు తరలివచ్చి.. తమ నృత్య ప్రదర్శనలతో ఔరా అనిపించారు. తమ హావభావాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. మూడ్రోజులపాటు కార్యక్రమాలు కొనసాగుతాయని సంస్థ నిర్వాహకుడు దువ్వి హేమ సుందర్ తెలిపారు.

- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ

నాడు సిమెంటు.. నేడు రాయి!

బిల్లులు రాక బస్తాల్లోనే గడ్డ కట్టిన వైనం

దిప్పకాయలపాడులో గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడులో రూ.16 లక్షలతో అంగన్‌వాడీ భవనం చేపట్టారు. అర్ధాంతరంగా పనులు నిలిచి పోవడం, రెండేళ్లుగా ముందుకు సాగక నిర్మాణం కోసం సరఫరా చేసిన 130 బస్తాల సిమెంటు గడ్డ కట్టి పనికి రాని స్థితికి చేరింది. సిమెంటు, గుమ్మాలు, తలుపులు, కరెంటు సామగ్రి అప్పటి ప్రభుత్వమే సరఫరా చేయడం గమనార్హం. విడతల వారీగా జమ చేసిన రూ.6 లక్షలతో నిర్మాణం దాదాపు పూర్తయింది. ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, విద్యుద్దీకరణ, తలుపులు అమర్చడం వంటి పనులు మిగిలాయి.

కొయ్యలగూడెం గ్రామీణ, పోలవరం, జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో వివిధ శాఖల్లో చేపట్టిన నిర్మాణాలు సకాలంలో పూర్తికాకపోవడంతో పనుల కోసం తెచ్చిన వందల కొద్దీ సిమెంటు బస్తాలు వినియోగించక గట్టిపడి రాయిలా తయారయ్యాయి. పలుచోట్ల ఐరన్, ఇతర సామగ్రి సైతం వృథాగా పడి ఉంది. బిల్లుల చెల్లింపులు లేక, నిధులు విడుదల కాక గుత్తేదారులు, ఆయా కమిటీలు చేతులెత్తేశాయి. దీంతో రూ.కోట్ల నిధుల ప్రజాధనాన్ని సిమెంటు బూడిదలో పోసినట్లైంది. జిల్లావ్యాప్తంగా అర్ధాంతరంగా నిలిచిపోయిన నిర్మాణాలకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి నివేదించామని ఆయా శాఖల అధికారులు చెప్పారు.

పోలవరంలో ఉపాధి నిధులతో డ్రెయిను నిర్మాణం కోసం 600 బస్తాల సిమెంటును తెచ్చి పోలవరం-1 సచివాలయంలో నిల్వ చేశారు. పనులు ముందుకు సాగక 180 బస్తాల వరకు గట్టిగా మారి పనికిరాకుండా పోయింది.

● కొయ్యలగూడెం మండలం కన్నాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కార్యక్రమంలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం తెచ్చిన సుమారు 200 బస్తాల సిమెంటు రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. చాలా వరకు గట్టిపడి పాడైంది. బోడిగూడెంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు 80 బస్తాల సిమెంటు పరిస్థితి కూడా ఇంతే.

(c) eenadu

ఉదయం మ్యాచ్‌లో గెలుపొందిన శారదా కళాశాల జట్టు

విజేతగా నిలిచిన రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్లేయర్ ఆఫ్ ది డే జయంత్ సాయి(55 పరుగులు)

అదే జోరు.. ఆగని హోరు!

ఫైనల్స్‌కు రామచంద్ర ఇంజినీరింగ్, ట్రిపుల్ ఐటీ జట్లు

ASRAM HOSPITALS

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్రజెంట్స్' 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్- 2025 క్రికెట్ పోటీలు ఏలూరు ఆశ్రం వైద్య కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం ఆద్యంతం ఉత్కంఠగా సాగాయి. అయిదో రోజు క్రీడాకారులు అదే జోరు ప్రదర్శించారు. సీనియర్ల విభాగంలో రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల(ఏలూరు), జూనియర్ల విభాగంలో ట్రిపుల్ ఐటీ(నూజివీడు) జట్లు ఫైనల్స్‌కు దూసుకెళ్లాయి. అంపైర్లుగా సన్నిధి బ్రహ్మాజీ, శింగవరపు రవితేజ, స్కోరర్‌గా ముత్యాల మేఘనాథ్ వ్యవహరించారు.

విజయం సాధించిన నూజివీడు ట్రిపుల్ ఐటీ జట్టు

జయంత్ ధనాధన్

ఉదయం సీనియర్ల విభాగంలో రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల(ఏలూరు), ట్రిపుల్ ఐటీ(నూజివీడు) జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. తొలుత టాస్ గెలిచిన రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. నిర్ణీత 10 ఓవర్లకు ట్రిపుల్ ఐటీ జట్టు 6 వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. 88 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రామచంద్ర ఇంజినీరింగ్ జట్టు 7 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఫైనల్స్‌కు చేరింది. జయంత్ సాయి ధనాధన్ ఇన్నింగ్స్ ఆడారు. 22 బంతుల్లో 55 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నారు.

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
— The Lloyd Group Initiative —
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

9 వికెట్ల తేడాతో.. జూనియర్ విభాగంలో శారద జూనియర్ కళాశాల(నూజివీడు), హేలాపురి పాలిటెక్నిక్ కళాశాల(ఏలూరు) జట్లు రెండో మ్యాచ్‌లో తలపడ్డాయి. మొదట టాస్ గెలిచిన శారద కళాశాల జట్టు బౌలింగ్ చేసింది. హేలాపురి పాలిటెక్నిక్ కళాశాల జట్టు నిర్ణీత ఓవర్లకు 91 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన శారదా జూనియర్ కళాశాల జట్టు కేవలం 7 ఓవర్లలోనే ఒక వికెట్ కోల్పోయి విజయం సాధించింది. అయాన్(40), అవినాశ్(33) పరుగులతో మెరిశారు.

7 పరుగులతో.. జూనియర్ విభాగంలో ట్రిపుల్ ఐటీ(నూజివీడు), శారద జూనియర్ కళాశాల(నూజివీడు) జట్ల మధ్య మూడో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ట్రిపుల్ ఐటీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 96 పరుగులు చేసింది. 97 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శారదా జూనియర్ కళాశాల జట్టు కేవలం 7 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో ట్రిపుల్ ఐటీ జట్టు ఫైనల్స్‌లో అడుగుపెట్టింది.

ఎరువు.. ధరల దరువు!

అదను చూసి పెంచేస్తున్న కంపెనీలు

ఉంగుటూరు, దెందులూరు- న్యూస్‌టుడే

రబీలో ఎరువుల ధరలు గణనీయంగా పెరిగాయి. ఫలితంగా రైతులపై అదనపు భారం పడనుంది. వరి సాగుకు ఎక్కువగా వినియోగించే యూరియా మినహా మిశ్రమ ఎరువులకు అధిక మొత్తం వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

జిల్లాలో వరి 96,567, ఉద్యాన, ఇతర పంటలు 39,684 ఎకరాల్లో సాగవుతున్నాయి. ఖరీఫ్‌లో కంటే రబీలో ఎరువుల వినియోగం ఎక్కువ. వరితో పాటు మొక్కజొన్న, పొగాకు, కూరగాయల, ఇతరత్రా పంటలకు అధిక మొత్తంలో వేస్తారు. ఎకరాకు 6 నుంచి 10 బస్తాల వరకు అవసరవుతాయి. యూరియా 30 శాతం, మిశ్రమ ఎరువులతో పాటు పొటాష్, సూపర్ ఫాస్పేట్ 70 శాతం వరకు వినియోగిస్తారు. ఈ సీజన్‌లో జిల్లాకు 1,40,374 టన్నుల ఎరువులు అవసరమవుతాయని అంచనా.

అన్నదాతల గగ్గోలు ఎరువుల బస్తాకు రూ.110 నుంచి రూ.250 వరకు పెరగడంతో అన్నదాతలు గగ్గోలు పెడుతున్నారు. జిల్లాలో రైతులపై సుమారు రూ.3 కోట్ల మేర అదనపు భారం పడనుంది. మొంథా తుపాను ప్రభావంతో అన్ని విధాల నష్టపోయామని, ఇప్పుడు పెరిగిన ఎరువుల ధరలు దడ పుట్టిస్తున్నాయని అన్నదాతలు వాపోతున్నారు. కంపెనీల వారిపై ప్రభుత్వం నియంత్రణ ఏర్పాటు చేసి ధరలు పెంచకుండా స్థిరంగా ఉండేలా చూడాలని వారు కోరుతున్నారు.

వినియోగమిలా..

ఎరువు	ఖరీఫ్	రబీ
28.28.28	1800	1950
14.35.14	1800	1900
20.20.0.13	1350	1450
పొటాష్	1700	1800
10.26.26	1720	1950
16.16.16	1450	1600

ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్ల సేవలను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో నస్రత్ ఎం.మండ్రూపాకర్ తెలిపారు. జనవరి 5 నుంచి ఫిబ్రవరి 23 వరకు ప్రతి సోమవారం విశాఖపట్నం- తిరుపతి(08583), 6 నుంచి ఫిబ్రవరి 24 వరకు ప్రతి మంగళవారం తిరుపతి- విశాఖపట్నం(08584); 7 నుంచి ఫిబ్రవరి 25 వరకు ప్రతి బుధవారం విశాఖపట్నం- తిరుపతి(08547), 8 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రతి గురువారం తిరుపతి- విశాఖపట్నం(08548) రైళ్లు నడపనున్నట్లు చెప్పారు. జనవరి 2 నుంచి ఫిబ్రవరి 27 వరకు ప్రతి శుక్రవారం విశాఖపట్నం- చర్లపల్లి(08579), 3 నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రతి శనివారం చర్లపల్లి-విశాఖపట్నం(08580) రైళ్లు తిరుగుతాయని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భూ సమస్యలన్నీ పరిష్కరిస్తాం: జేసీ

కైకలూరు, న్యూస్‌టుడే: రీ సర్వేలో తలెత్తిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని జేసీ అభిషేక్ గౌడ అన్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో శుక్రవారం 22ఏ భూ సమస్యలపై మెగా పరిష్కార వేదిక నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి భారీగా రైతులు, ప్రజలు హాజరై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు విన్నవించారు. జేసీతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జేసీ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో 22ఏ భూ సమస్యలు ఎక్కువగా ఉండటంతో కలెక్టరు సూచనలతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో పరిశీలించి మండల స్థాయిలో పరిష్కరించ దగ్గ సమస్యలను వేగంగా పరిష్కరిస్తామన్నారు. జిల్లా స్థాయి సమస్యలను కలెక్టరుకు నివేదిస్తామన్నారు. ఎండోమెంటు, డీ-పారం భూ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యల పరిష్కారించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో తొలి సమావేశం కైకలూరులో నిర్వహించారన్నారు. 22ఏతో పాటు మిలటరీ పట్టాలు, రంగనాయక స్వామి ఆలయ భూముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. భూ సమస్యలు రావటానికి ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ ఒక కారణమైతే... రైతులు తమ భూమికి సక్రమంగా శిస్తు చెల్లించకపోవడం మరో కారణమన్నారు. వైకాపా పాలనతో ప్రజాధనం దుర్వినియోగం చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజల కష్టాలను పరిష్కరించడంలో చూపలేక పోయారని ఆరోపించారు. ఈ వేదికలో తీసుకున్న ప్రతి వినతిపై కచ్చితమైన పరిశీలన జరిగి ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలలోని పలు గ్రామాల నుంచి 22 ఏపై 269 వినతులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇందులో ఆర్డీవో అచ్యుత అంబరీశ్, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, నియోజవకర్గ తెదేపా కన్వీనర్ వీరమల్లు నరసింహారావు తహసీల్దార్లు రామకృష్ణారావు, లతీఫ్‌బాషా, గోపాల్, రామకృష్ణ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల నుంచి వినతులు స్వీకరిస్తున్న జేసీ అభిషేక్ గౌడ్, ఎమ్మెల్యే కామినేని

ఎంఎన్‌పాలెం సొసైటీకి నాబార్డు పురస్కారం

ఈనాడు-ఏలూరు: జిల్లాలోని నూజివీడు మండలం ఎంఎన్‌పాలెం ప్రాథమిక సహకార పరపతి సంఘం రాష్ట్రస్థాయిలో నాబార్డు ఎక్సలెన్సీ పురస్కారానికి ఎంపికైంది. రైతు నేస్తం, కర్షక మిత్ర, పంట రుణాల పంపిణీలో మిగిలిన సొసైటీల కన్నా భిన్నంగా పనిచేస్తోందని గుర్తించి 2025 సంవత్సరానికి ఎంపిక చేశారు.. ఏడాదికి రూ.35 కోట్ల వ్యాపారం చేస్తూ రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ(ఎన్‌సీడీసీ) గుర్తించింది. రాష్ట్రంలో ఉత్తమ సొసైటీగా ఏలూరు జిల్లాలోని ఎంఎన్‌పాలెం సొసైటీ ఎంపిక కాగా పశ్చిమగోదావరి జిల్లాలోని పోడూరు మండలం జిన్నూరు, ఇరగవరం మండలం రేలంగి సొసైటీలకు వ్యక్తిగత విభాగంలో మరో పురస్కారాలు దక్కాయి. మొత్తంగా ఉమ్మడి పశ్చిమగోదావరికి మూడు వచ్చినట్లు జిల్లా సహకార అధికారి ఎ.శ్రీనివాస్ తెలిపారు. సొసైటీల పరంగా పనితీరు, రుణాల మంజూరు, రికవరీ, డిపాజిట్ల సేకరణ, నాన్ క్రెడిట్ వ్యాపారం, ఆడిట్, కంప్యూటరీకరణ, రికార్డుల నిర్వహణ వంటివి పరిగణనలోకి తీసుకుని ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన వివరించారు. ఈ అవార్డును నాబార్డు కమిటీ ఎంపిక చేసింది. ఈనెల 28న విజయవాడలో జరిగే అవార్డు పంపిణీకి హాజరు కావాలని సమాచారమిచ్చినట్లు ఎంఎన్‌పాలెంసొసైటీ కార్యదర్శి రామారావు వెల్లడించారు.

పేదల ఆకలి తీర్చేలా..

డొక్కా సీతమ్మ అక్షయపాత్ర

వీరవాసరం, న్యూస్‌టుడే: అన్నదాత మళ్ళ తులసీ రాంబాబు తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. వీరవాసరం మండలంలో ఏ ఆసరా లేని నిరుపేదలకు నిత్యం భోజనం క్యారేజీలు పంపటంతోపాటు, భీమవరం కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌లో అర్జీలు ఇచ్చేందుకు వచ్చే నిరుపేదలకు భోజనం అందిస్తున్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో వృథా అవుతున్న ఆహారం నిరుపేదలకు చేరేలా ఆలోచన చేశారు. ఇందు కోసం రెండు వాహనాలను కొనుగోలు చేసి 'డొక్కా సీతమ్మ అక్షయపాత్ర' పేరుతో వృథా అవుతున్న ఆహారాన్ని సేకరించి నిరుపేదలకు అందజేయాలని నిర్ణయించారు. వాహనాలను భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్నదాతగా పేరుతెచ్చుకున్న రాంబాబు మరో అద్భుతమైన కార్యాక్రమాన్ని ప్రారంభిస్తున్నారని దీనికి ప్రజలంతా సహకరించాలన్నారు. దాత తులసీ రాంబాబు మాట్లాడుతూ శుభ కార్యాక్రమాల్లో వృథా అవుతున్న ఆహార పదార్థాలను డొక్కా సీతమ్మ అక్షయపాత్ర ద్వారా నిరుపేదలకు అందజేసేందుకు 98889 37775, 81423 13005 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, సర్పంచి చికిలే మంగతాయారు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, మాజీ మంత్రి సుజాత తదితరులు

దృఢమైన మనస్తత్వంతో ముందుకెళ్లాలి: కలెక్టర్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు బాల్యం నుంచే దృఢమైన మనస్తత్వంతో ముందుకెళ్లాలని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో శుక్రవారం వీర్ బాల దివస్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సత్యం, ధర్మం, దేశ ప్రేమ, నైతిక విలువలను చిరుప్రాయం నుంచే పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ధైర్య సాహసాలు ముందడుగు వేయాలన్నారు. అనంతరం ఐఏఎస్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులతో కలెక్టర్ చర్చా కార్యక్రమం నిర్వహించారు. బాలబాలికలు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. జడ్పీ సీఈవో శ్రీహరి, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, డీఈవో వెంకట లక్ష్మమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెట్రిసెల్వి

ఎరువుల కొరత రానీయొద్దు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులకు ఎరువుల కొరత రానీయొద్దని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో రబీ సీజన్‌లో ఎరువుల సరఫరాపై శుక్రవారం అధికారులతో దూర దృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో తొలుత రబీ సాగయ్యే ప్రాంతాలను గుర్తించి ఈ-పంట నమోదుకు అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలన్నారు. జిల్లాకొచ్చే ఎరువులను సొసైటీల్లో నిల్వ ఉంచాలని, ఈ ప్రక్రియను వ్యవసాయాధికారులు పర్యవేక్షించాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

జిహ్వాచేపల్యం

కొల్లేరు నల్లజాతి ఎండు చేప రుచి అమోఘం | ఏటా 90 టన్నుల ఎగుమతులు

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే

కొల్లేరు నల్లజాతి మీనాలకు ఎంత ప్రాచుర్యమో.. నల్లజాతి ఎండు చేపలకు అంతే ప్రత్యేకం. ఇక్కడ దొరికే ఎండు చేపలు రుచి మళ్లీ మళ్లీ తినిపించేలా ఉంటుంది. ఈ చేపలు తాడేపల్లిగూడెం, విజయవాడ మార్కెట్లకు చేర్చి అక్కడ నుంచి తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. కొల్లేరు 90 రకాల భిన్న మత్స్య జాతులకు నిలయం. అనాదిగా ఈ ప్రాంతాల్లోని మత్స్యకారులు సంప్రదాయ వేటతో చేపలు పట్టి మార్కెట్లకు తరలించి జీవనోపాధిని పొందుతున్నారు. కరోనా సమయంలో లభ్యమైన చేపలను మార్కెట్లకు తరలించే అవకాశం లేక వాటిని ఎండబెట్టడం ప్రారంభించారు. అదే ఇప్పుడు కైకలూరు, మండవల్లి మండలాల్లోని పందిరిపల్లెగూడెం, శృంగవరప్పాడు, పెనుమాకలంక వంటి అయిదారు గ్రామాల్లోని సుమారు 200 కుటుంబాలకు బతుకుదెరువైంది.

కొరమీను బతికుంటే రూ.400.. ఎండితే రూ.800.. కొల్లేరు అనగానే ముందుగా గుర్తుకొచ్చేది కొరమీను. బతికుండగా ఈ చేప ధర కేజీకి రూ.400 ఉంటే.. ఎండ బెట్టిన చేపలు రూ.800 వరకు అమ్ముతున్నారు. వీటితో పాటు నాటు గొరక, ఇంగిలాయి, బొమ్మిడాయిలు, జల్లలు, వాలుగ వంటి పలు రకాల చిన్న జాతి చేపలకు గిరాకీ ఎక్కువే. వీటిని రూ.కేజీ 150 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారు. వీటితో పాటు కొల్లేరులో దొరికే చిన్న రొయ్యలను ఎండబెట్టి అమ్మకాలు చేస్తారు. కొల్లేరులో విరివిగా లభ్యమయ్యే తిలాపి గొరక, చేదు బెత్తులను సైతం ఎండబెట్టి రొయ్యల మేత కంపెనీలకు ఎగుమతి చేస్తున్నారు. ఏటా 30 టన్నుల పెద్ద రకం చేపలు, 60 టన్నుల చిన్న చేప ఎగుమతులు చేస్తూ సుమారు రూ.5 కోట్లు ఆదాయం సంపాదిస్తున్నారు.

రసాయనాలకు దూరంగా.. ఇక్కడ లభించే చేపలు నిల్వ ఉండేందుకు మత్స్యకారులు వారి పూర్వీకుల పద్ధతులను పాటించి ఆరబెడతారు. ఎటువంటి హానికర రసాయనాలు వాడకుండా ఉప్పు, పసుపు, దంచిన కారం కలిపి ఎండలో పెడతారు. సహజసిద్ధంగా ఎండటంతో వాటి రుచి పెరుగుతుందని అంటున్నారు మాంస ప్రియులు. వీటి ఉత్పత్తి ఈ కాలంలో కొంత తక్కువే అయినా వేసవి మూడు నెలలు డిమాండ్ ఎక్కువ. ఎండా కాలంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లలేని మహిళలకు ఉపాధిగా మారింది.

పోషకాల గని.. కొల్లేరులో లభించే ఎండు చేపల్లో ప్రోటీన్లు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు ఏ, డీ, బీ12, కే జింక్, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, అయోడిన్, రాగి వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయని కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ అల్లాడి శ్రీనివాస్ తెలిపారు. ఇవి ఎముకల దృఢత్వం, గుండె పనితీరు, కండరాల నిర్మాణం, మెదడు అభివృద్ధి, చెడు కొవ్వులను తగ్గించేందుకు ఉపయుక్తమవుతాయన్నారు. మహిళల్లో మూత్రాశయ సంబంధిత వ్యాధులను తగ్గించేందుకు సహాయపడతాయని తెలిపారు.

దేశాన్ని విశ్వ గురువుగా మారుద్దాం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి.. దేశాన్ని ప్రపంచానికి విశ్వ గురువుగా మారుద్దామని అభయ్ హిందూ సేన అధ్యక్షుడు రాధా మనోహర్‌దాస్ పిలుపునిచ్చారు. స్థానిక రామకోటి ప్రాంగణంలో శుక్రవారం రాత్రి హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. దేశానికి హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలు ఆత్మలాంటిదన్నారు. సమాజంపై గౌరవం, ఏకాత్మభావన, స్వధర్మంపై అంకితభావం పెంపులో హిందువులు భాగస్వాములు కావాలన్నారు. కులాలు, ప్రాంతాలు వేరైనా హిందువులన్న భావనతో జీవించాలని, అప్పుడే ధర్మాన్ని, ఆలయాలను పరిరక్షించుకోగలమని ఆయన పేర్కొన్నారు. వివేకానంద కన్యాకుమారి ఏపీ, ఒడిశాల సంపర్క ప్రముఖ్ సదా శివ, భారత్ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న రాధా మనోహర్ దాస్

హాజరైన నగరవాసులు

ప్రత్యేక పంచాయతీలుగా విభజించాలి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో 500 మంది జనాభా ఉన్న గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా విభజించాలని ఎస్టీ బంజారా సుగాలి లంబాడీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.కృష్ణ, డి.రాజాబాబు విజ్ఞప్తి చేశారు. చింతలపూడి మండలం నామవరం, రేచర్ల, పంతంగుల గూడెం; టి.నరసాపురం మండలం కృష్ణాపురం, చాట్రాయి మండలం పోతనపల్లి తండాలను పాలనా సౌలభ్యం, గిరిజనుల అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

మస్కట్‌లో చిక్కుకున్న మహిళ

స్వదేశానికి తీసుకురావాలంటూ వేడుకోలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : విదేశాలకు వెళ్లే మహిళల విషయంలో ఏజెంట్ల తీరుతో మోసపోతున్న ఘటనలు ఇటీవల తరచూ వెలుగు చూస్తున్నాయి. అదే కోవకు చెందిన మరో ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఏజెంట్ తనను విదేశంలో రూ.లక్షకు అమ్మేసినట్లు విడుదల చేసిన వీడియో కంటతడి పెట్టిస్తోంది. తన ఇద్దరు కుమార్తెల భవిష్యత్తు కోసం వారిని వదిలి విదేశం వెళ్తే ఏజెంటు మోసంతో దేశం కాని దేశంలో అష్టకష్టాలు పడుతున్నానంటూ అత్తిలికి చెందిన ఎరసాని సంపూర్ణ అనే మహిళ సామాజిక మాధ్యమం వేదికగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తనను స్వదేశానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బాధితురాలి కథనం ప్రకారం. ఇంట్లో పని చేసేందుకు ఈ ఏడాది జనవరిలో మస్కట్‌కు వచ్చాను. ఇక్కడికి వచ్చాక తనను రూ.లక్షకు వేరే వారికి ఏజెంట్ అమ్మేశాడని సామాజిక మాధ్యమంలో తెలిపారు. ఏజెంట్ చేసిన మోసంతో భారత్‌కు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించి తనను స్వదేశానికి తీసుకురావడానికి సహాయం చేయాలని వేడుకున్నారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తోంది.

ఎరసాని సంపూర్ణ

కుటుంబాన్ని పోషించలేక యువకుడి ఆత్మహత్య

ఉంగుటూరు, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన ఓ యువకుడు కుటుంబాన్ని పోషించలేక ఆత్మహత్య చేసుకున్నారు. చేబ్రోలు పోలీసుల కథనం మేరకు.. నిడమర్రు మండలం తోకలపల్లికి చెందిన జల్లూరి జనార్దన్(30), శిరోమణి రోజా దంపతులు మూణ్నెల్ల క్రితం ఉపాధి నిమిత్తం ఉంగుటూరు మండలం సీతారామపురం వచ్చారు. ఇక్కడి చేపల చెరువు వద్ద పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. జనార్దన్ మద్యానికి బానిసై భార్యను వేధిస్తున్నారు. ఈ నెల 25న మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఇంటి కొచ్చి వాంతులు చేసుకున్నారు. ఏమైందని భార్య ప్రశ్నించగా.. కుటుంబాన్ని సరిగా పోషించలేకపోతున్నానని, చెరువులో వేసే గ్యాస్ టాబ్లెట్లు మింగానని చెప్పడంతో హుటాహుటిన ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున జనార్దన్ మృతి చెందారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సూర్యభగవాన్ తెలిపారు.

క్షణాల్లో ఎఫ్ఐఆర్ నకలు

వాట్సాప్ గవర్నెన్స్‌లో పోలీసు సేవలు

నూజివీడు, మార్టేరు, న్యూస్‌టుడే

ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించాలనే యోచనతో వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిలో పోలీసు శాఖకు సంబంధించిన పలు సేవలు సైతం ఉన్నాయి. స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించి ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నకలు కోసం గతంలో బాధితులు రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. ఇకపై వాట్సాప్ ద్వారా కొద్ది క్షణాల్లోనే ఎఫ్ఐఆర్ కాపీ పొందే వెసులుబాటు కల్పించింది. దీని ద్వారా ఇ-చలానాలు, కేసుల ప్రస్తుత స్థితిని కూడా తెలుసుకోవచ్చు.

నిబంధనలు ఇవే...

ఎఫ్ఐఆర్ కాపీ పొందేందుకు కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఫిర్యాదుదారు కేసులో పేర్కొన్న బాధితులు లేదా చట్టబద్ధ హక్కు ఉన్న వ్యక్తులు మాత్రమే దీనిని పొందేందుకు అర్హులు. దర్యాప్తులో గోప్యత దృష్ట్యా అన్ని ఎఫ్ఐఆర్‌లు అందుబాటులో ఉండవు. ● అత్యాచారం, లైంగిక వేధింపులు, పిల్లలపై నేరాలు(పోక్సో), జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, కోర్టు ఆదేశాల మేరకు గోప్యంగా ఉంచాల్సిన కేసుల వివరాల దీని పరిధిలోకి రావు.

ఇలా పొందవచ్చు..

తొలుత 95523 00009 నంబరుకు వాట్సాప్‌లో హాయ్ అని సందేశం పంపాలి. ఆపై తెరపై కనిపించే ఐచ్ఛికాల్లో పోలీస్ సర్వీసులను ఎంపిక చేసుకోవాలి. ఎఫ్ఐఆర్ నంబరు, జిల్లా, పోలీస్ స్టేషన్ వివరాల నమోదుకు సూచనలు వస్తాయి. నమోదు పూర్తయ్యాక సంబంధిత చరవాణికి ఓటీపీ వస్తుంది. అది ధ్రువీకరణ అయిన వెంటనే పీడీఎఫ్ రూపంలో ఎఫ్ఐఆర్ వాట్సాప్‌కు వస్తుంది.

ఉపాధ్యాయినుల దినోత్సవంగా ప్రకటించండి: బీటీఏ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సావిత్రిబాయి ఫులే జయంతి సందర్భంగా.. జనవరి 3వ తేదీని ఉపాధ్యాయినుల దినోత్సవంగా ప్రకటించాలని బహుజన ఉపాధ్యాయుల సంఘం(బీటీఏ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వెంకటేశ్వరరావు, జి.వెంకటరమణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాల పేరిట ఉపాధ్యాయులపై పని ఒత్తిడి పెంచడం సరికాదన్నారు. గురువులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని వారు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

పశు పోషణతో రైతులకు ఆదాయం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పశుపోషణలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో డీఎం నాయక్ సూచించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో సీతంపేటలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. పశువుల ఆరోగ్యం, సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాల దిగుబడి, పాడి పశువుల ఆరోగ్యం కోసం ఖనిజ లవణాల మిశ్రమాన్ని రైతులకు అందజేశారు. చూడి కట్టని పశువులకు హీట్ ఇండ్యూసర్ మందులు ఇచ్చారు. నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడీ శేఖర్‌దొర, కొయ్యలగూడెం పశువైద్యాధికారి శ్రీనివాసన్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

5 నుంచి ఎఫ్ఏ-3 పరీక్షలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలల్లో వచ్చే నెల 5 నుంచి ఎఫ్ఏ-3 పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి శుక్రవారం తెలిపారు. 1-5 తరగతులకు 5న తెలుగు, గణితం, 6న ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం(ఎన్విరాన్‌మెంటల్‌సైన్సెస్), 7న ఓఎస్ఎస్‌సీ పరీక్ష ఉంటాయి. 6-10 తరగతులకు 5న తెలుగు, గణితం, 6న హిందీ, జనరల్ సైన్సు/భౌతికశాస్త్రం(ఫిజికల్ సైన్సు), 7న ఆంగ్లం, సాంఘిక శాస్త్రం, 8, 9, 10 తరగతులకు 8వ తేదీన జీవ శాస్త్రం, ఓఎస్ఎస్‌సీ-1, 2 పరీక్షలు మధ్యాహ్నం 6, 7, తరగతులకు ఓఎస్ఎస్‌సీ-1 పరీక్షలు ఉంటాయి.

ఉద్యమాలకు మార్గదర్శి సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సమాజ మార్పునకు చేపట్టిన ఉద్యమాలకు కమ్యూనిస్టు పార్టీ మార్గదర్శిగా నిలిచిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు. పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా.. స్థానిక 16వ డివిజన్‌లో భారీ ర్యాలీ, పాలతూము కూడలిలో శుక్రవారం బహిరంగ సభ నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి కొల్లూరి సుధారాణి అధ్యక్షత వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం, ఆంధ్ర రాష్ట్ర సాధనలో సీపీఐ ప్రధాన పాత్ర పోషించిందని గుర్తుచేశారు. నాయకులు ఎం.కృష్ణచైతన్య, ఉప్పులూరి హేమశంకర్, కన్నబాబు తదితరులు ప్రసంగించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

Wanted B.Com/M.Com/MBA Finance/CA IPCC Dropouts to be Work as Field Executive in Bhimavaram in a Reputed Audit Firm. Interested Persons (Male Only) ✆ 70135 11502 or mail: kowthahr@gmail.com.

నిడదవోలు శంకరాపురం గ్రామంలో హృదయాలయం ఆశ్రమంలో పనిచేయుటకు వంటపని చేయుటకు వంటవారు కావలెను. స్త్రీలు మాత్రమే. ఫోన్: 94409 42148, 94418 76034.

భీమవరం ప్రముఖ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: 94823 11796.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.65 పైII
తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

శిర్డీకి పాదయాత్రగా పెదవేగి భక్తులు

పెనుమల్లి, న్యూస్‌టుడే: పెదవేగి మండలం లక్ష్మీపురం గార్డెన్స్ నుంచి ఈ నెల 22న 47 మంది సాయి భక్తులు కాలినడకన శిర్డీకి యాత్రగా బయలుదేరారు. వీరి పాదయాత్ర శుక్రవారం ఉదయానికి ఖమ్మం జిల్లా వీఎం బంజరకి చేరుకుంది. సాయి ట్రస్ట్ నిర్వాహకులు వడిశ్య వెంకటేశ్వరావు వారికి అల్పాహారం అందించారు. టేకుల పల్లిలో సాయి భక్తులకు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లను మరికొందరు దాతలు చేశారు. తమ పాదయాత్ర 45 రోజులు, 1050 కిలోమీటర్లు సాగుతుందని, వచ్చే ఏడాది ఫిబ్రవరి 4న శిర్డీకి చేరుకుంటామని తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ

విద్యార్థికి జ్ఞాపిక ఇస్తున్న ఉపాధ్యాయులు

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి వెంకట మహిధర్ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీల్లోనూ రెండో స్థానంలో నిలిచారు. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోట పోతురాజు, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

మండలపర్రులో ఆధ్యాత్మిక శోభ

అలంకారంలో నీలకంఠేశ్వరస్వామి

నిడమర్రు, న్యూస్‌టుడే: మండలపర్రులోని ఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అతిరుద్ర మహాయజ్ఞం కొనసాగుతోంది. మొత్తం 66 మంది వేద పండితులు క్రతువులో భాగస్వాములయ్యారు. శుక్రవారం రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. యాగశాల చుట్టూ ప్రదక్షిణ చేసి.. మహాయజ్ఞాన్ని తిలకించారు. మధ్యాహ్నం భక్తులకు పెద్దఎత్తున అన్న సమారాధన చేపట్టారు.

నేటి నుంచి శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు

ఏలూరు గ్రామీణ: స్థానిక ఆర్‌ఆర్ పేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం నుంచి శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. జనవరి 17 వరకు కొనసాగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో రమణీయంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలు జరిగినన్ని రోజులు స్వామివారికి నిత్య పూజలు, అలంకరణలు, అర్చనలు ఉంటాయని ఆలయ పాలకమండలి ఛైర్‌పర్సన్ పాలడుగు రమాదేవి, ఈవో ఎన్.సతీశ్‌కుమార్ తెలిపారు.

లంక దారులు.. నరకానికి నకళ్లు

✪ ఏలూరు గ్రామీణ మండలం మాదేపల్లి వలస పక్షుల కేంద్రం నుంచి గుడివాకలంక వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారిన దృశ్యమిది. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు కంకర తేలడంతో.. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడుతున్నారు.

అధ్వాన రోడ్లపై తరచూ ప్రమాదాలు

చాటపర్రు(ఏలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: కొల్లేరు లంక గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయి. ప్రతి దారి అడుగడుగునా గుంతలతో, కంకర తేలి నరకానికి నకళ్లుగా తయారయ్యాయి. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా లంక గ్రామాల్లోని చేపల చెరువులకు మేత, చేపల దిగుబడి రవాణా చేసే లారీలు పరిమితికి మించి లోడుతో వెళ్తుంటాయి. దాంతో రహదారులు దెబ్బతిని భారీ గోతులు ఏర్పడుతున్నాయి.

ఎక్కడెక్కడ అంటే.. మొండికోడు, గుడివాకలంక రహదారుల్లో పైడిచింత పాడు, ప్రత్తికోళ్లలంక, కొక్కిరాయిలంక, గుడివాకలంక, మొండికోడు తదితర గ్రామాల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు నిత్యం ఏలూరు నగరానికి వెళ్తుంటారు. ముఖ్యంగా మత్స్యకార కుటుంబాలు ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని పలు ప్రాంతాలకు వాహనాల్లో చేపల పట్టుబడికి వెళ్తుంటారు. కొల్లేరులో వేటాడిన చేపలు ఏలూరు నగరంలోని చేపల మార్కెట్‌కు తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. అధ్వాన దారుల కారణంగా వారు వెళ్లే ఆటోలు, ద్విచక్ర వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. తరచూ ప్రమాదాలూ చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల మొండికోడు వంతెన వద్ద ఆటో ప్రమాదానికి గురైంది.

అత్యవసరానికీ అవస్థలు

అధ్వాన రహదారుల కారణంగా అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లాలన్నా.. ఆటోలు, ప్రైవేట్ వాహనాలు లంకలకు రావడం లేదని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్లు మరింత ఛిద్రమవుతున్నాయని, వర్షపునీటిలో గుంతలను గుర్తించలేక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించి లంక గ్రామాల రహదారులను అభివృద్ధి చేయాలని వారు కోరుతున్నారు. 'లంక గ్రామాలకు వెళ్లే రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం' అని ర.భ.శా. ఏఈ శేషుకుమార్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొత్త బస్టాండ్ సమీప కింది వంతెన వద్ద పైపులైన్ దెబ్బతింది. తాగునీరు వృథాగా రోడ్డుపైకి చేరుతోంది. దాన్ని తమ్మిలేరు మళ్లించారు. పైపులకు మరమ్మతులు చేసి నీటి వృథాకు అడ్డుకట్ట వేయాలి. **- రంగారావు**

✔ పైపులైన్‌ను బాగు చేయిస్తాం. నీటి వృథాను అరికడతాం. **- అప్పలరాజు, డీఈఈ ఏలూరు**

దెందులూరు, న్యూస్‌టుడే: ? స్థానిక పోస్టాఫీసు రోడ్డులో కొంత మేర రహదారి నిర్మించి వదిలేశారు. మిగతా భాగం పూర్తి చేయలేదు. ఫలితంగా ఆ మార్గంలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. **- శివరామకృష్ణ**

✔ ఉపాధిహామీ నిధులతో రోడ్డు నిర్మిస్తాం. చోదకులకు ఇబ్బందుల్లేండా చర్యలు తీసుకుంటాం. **- స్టానిష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ? స్థానిక పెట్రోలు బంక్ సమీప రహదారి పక్కన చెత్తాచెదారం పడేస్తున్నారు. రోజుల తరబడి తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు ముక్కులు మూసుకుంటున్నారు. **- వెంకటేశ్వర్లు**

✔ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తాం. వెంటనే చెత్తాచెదారం తొలగిస్తాం. **- సంజీవరావు, పంచాయతీ కార్యదర్శి**

ప్రజల గుండెల్లో బుజ్జికి సుస్థిర స్థానం

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చంటి, గన్ని

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జికి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఉందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. స్థానిక పవరుపేటలోని విడిది కార్యాలయంలో శుక్రవారం బుజ్జి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన విగ్రహానికి వీరాంజనేయులు, ఎమ్మెల్యే, బుజ్జి సోదరుడు బడేటి చంటి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పలువురికి తోపుడు బండ్లు, కుట్టు యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్లు అందజేశారు. జోహార్ బుజ్జన్న గ్రూప్ ఆధ్వర్యంలో 25 మంది క్యాన్సర్ రోగులకు రూ.4 వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. ఇటీవల మృతి చెందిన తెదేపా కార్యకర్తలు బి.వెంకట్రావు, ఏ.అప్పారావు కుటుంబాలకు రూ.50 వేల చొప్పున నగదు అందించారు. ఎమ్మెల్యే చంటి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తెదేపా టి.నరసాపురం మండలాధ్యక్షుడు రామకృష్ణారావు, ఇరదల ముద్దుకృష్ణ రూ.లక్ష చొప్పున, ఆర్‌ఎన్‌ఆర్ నాగేశ్వరరావు రూ.20 వేల విరాళమిచ్చారు. నాయకులు ఉమామహేశ్వరరావు, జగదీశ్‌బాబు, వెంకటరత్నం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి: చింతమనేని

విజేతలను అభినందిస్తున్న ప్రభాకర్

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామాల సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల విడిది కార్యాలయంలో పెదపాడు, ఏలూరు గ్రామీణ మండలాల తెదేపా నాయకులతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అధ్వానంగా తయారైన రోడ్లను కూటమి సర్కారు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తోందన్నారు. పల్లెల ప్రగతికి మరిన్ని నిధులు తీసుకొస్తామన్నారు. ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారానికి తోడ్పాటునందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దెందులూరు ఏఎంసీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీత, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెదవేగి(పెదపాడు): విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాల విడిది కార్యాలయంలో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ స్థానం సాధించిన ఏలూరు గ్రామీణ మండలం చాటపర్రు ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎస్.శరణ్య, బి.గాయత్రిని శుక్రవారం ఆయన అభినందించారు.

స్వచ్ఛాంధ్రతో పల్లెలు పరిశుభ్రం

గణపవరం: ట్రాక్టర్ నడుపుతున్న ధర్మరాజు

గణపవరం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంతో గ్రామాలు పరిశుభ్రంగా మారుతున్నాయని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. స్వచ్ఛాంధ్ర నిధులు రూ.45 లక్షలతో కొనుగోలు చేసిన అయిదు ట్రాక్టర్లను శుక్రవారం ఆయన గణపవరంలో ప్రారంభించారు. వాటిని అర్ధవరం, కేశవరం, జల్లికొమ్మర, మొయ్యేరు, సరిపల్లె పంచాయతీలకు అందజేశారు. ఎంపీపీ రాము, ఎంపీడీవో శ్రీలక్ష్మి, నాయకులు శ్రీను, రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు: మండల కేంద్రం భీమడోలులో ఎమ్మెల్యే ధర్మరాజు శుక్రవారం పర్యటించారు. గొలుసుల గేటు నుంచి రాజులవీధి వరకున్న రహదారిని అభివృద్ధి చేయాలని స్థానికులు వినతిపత్రం ఇచ్చారు. భీమడోలు పంచాయతీ నుంచి శివారు గ్రామాలు లింగంపాడు, సాదుదిబ్బను విభజించవద్దని పలువురు అర్జీ సమర్పించారు.

అప్పారావుపేట(ఉంగుటూరు): గ్రామ స్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ధర్మరాజు తెలిపారు. అప్పారావుపేటలో శుక్రవారం నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచి ఆంజనేయులు, తహసీల్దారు వై.పూర్ణచంద్రప్రసాద్, మాజీ సర్పంచి రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

రంగా సేవలు ఎనలేనివి

భీమడోలు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి వంగవీటి మోహనరంగా ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. స్థానిక సంతమార్కెట్ కూడలిలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. కాపు సంఘం ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు రంగా విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

ఏలూరు అర్బన్: స్థానిక సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల సమీపంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

నిడమర్రు గ్రామీణం: నిడమర్రులో రంగా విగ్రహానికి అఖిల భారత చేనేత బోర్డు మాజీ డైరెక్టర్ నంద్యాల రామలింగరాజు, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ కోటూరి జితేంద్రనాథ్ తదితరులు పుష్పాంజలి ఘటించారు.

నిడమర్రు: విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దైనందిని.. కాలమానిని విడుదల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ నూతన సంవత్సరాది దైనందిని, కాలమానిలను డీఈవో వెంకట లక్ష్మమ్మ శుక్రవారం ఆవిష్కరించారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామారావు, బి.రెడ్డిదొర, ఉపాధ్యక్షుడు ఎస్.దొరబాబు, కార్యదర్శి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు. ✦ స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో నూతన సంవత్సర దైనందిని, కాలమానిలను శుక్రవారం విడుదల చేశారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సుభాషిణి, ఆర్.రవికుమార్, కోశాధికారి రంగ మోహన్, కార్యదర్శి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కారాగారం సందర్శన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా కారాగారాన్ని అధీకృత జైలు విజిటర్స్ కమిటీ సభ్యులు శుక్రవారం సందర్శించారు. ఖైదీలకు అందుతున్న వసతులు, వంటశాల పరిసరాలు, ఆహారం, దుస్తులు, మరుగుదొడ్లు తదితరాలను పరిశీలించారు. భోజనం, వసతి, తాగునీరు తదితర సదుపాయాలపై ఆరా తీశారు. కమిటీ సభ్యులు సీనియర్ న్యాయవాది కూన కృష్ణారావు, విశ్రాంత ఆచార్యుడు ఎల్.వెంకటేశ్వరరావు, హోమియో డాక్టర్ అబ్బూరి అరుణ తదితరులున్నారు.

దారి.. ప్రమాదకరంగా మారి!

గణపవరం మండలం అర్ధవరంలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రాలకు వెళ్లే సీసీ రహదారి ప్రమాదకరంగా మారింది. రోడ్డు మధ్య భాగంలో పగుళ్లు ఏర్పడటంతో.. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పిపడి ఆసుపత్రి పాలవుతున్నారు. **- న్యూస్‌టుడే, గణపవరం**

నియంత్రిక.. రక్షణ లేక!

దెందులూరు మండలం గోపన్నపాలెం రక్షిత మంచినీటి పథకం ప్రాంగణంలోని విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. ఫ్యూజు బోర్డుకు రక్షణ పెట్టె ఏర్పాటు చేయకపోగా.. దానికి అమర్చిన విద్యుత్తు తీగలకూ ఎలాంటి భద్రత చర్యలు చేపట్టలేదు. **- న్యూస్‌టుడే, దెందులూరు**

పేదల కాలనీ.. సమస్యలే అన్నీ

నిడమర్రు మండలం అడవికొలను పేదల కాలనీలో మౌలిక సదుపాయాలు మృగ్యమయ్యాయి. ఇక్కడ స్థలాలు పొందిన పలువురు వసతుల లేమి కారణంగా అర్థాంతరంగా ఇళ్ల నిర్మాణాలు ఆపేశారు. కాలనీలో ఎక్కడ చూసినా మొండి గోడలు, ముళ్ల చెట్లు కనిపిస్తున్నాయి. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

మురుగు కదలక.. దుర్గంధం వీడక..

పెదవేగి మండలం వంగూరు శివారు లక్ష్మీపురంలో పారిశుద్ధ్యం లోపించింది. ప్రాథమిక పాఠశాల వద్దనున్న డ్రెయిన్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు, పూడిక పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దోమల బెడద అధికంగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, వంగూరు లక్ష్మీపురం(పెదవేగి)**

అంగన్‌వాడీ.. భద్రత లేదండి!

నిడమర్రు మండలం ఎనికేపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి రక్షణ కరవైంది. ప్రహరీ లేకపోవడంతో కేంద్రం ఆవరణలో పశువులు వచ్చేస్తున్నాయి. దీనికితోడు రాత్రివేళ మందుబాబులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. దిల్లీలోని భారత మండపంలో శుక్రవారం నిర్వహించిన వీర్ బాల దివస్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనగా.. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రత్యక్ష ప్రసారంలో తిలకించారు. జిల్లాలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఎస్‌హెచ్‌జీలు, ఆరోగ్య కార్యకర్తలు, న్యాయవాదులు, విద్యా సంస్థల ప్రతినిధులు, సర్వీసు ప్రొవైడర్లు, పౌర సమాజ సంస్థలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వీక్షించారు.

ఏలూరు అర్బన్: సాహిబ్ జాదాల వీరోచిత త్యాగాన్ని స్మరిస్తూ.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వీర్ బాల దివస్‌లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యాన శుక్రవారం ఏలూరులో చిన్నారుల భద్రతపై సదస్సు నిర్వహించారు. మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆపద సమయంలో చిన్నారులను కాపాడేందుకు ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నంబరు 1098ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

భీమడోలు: మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న విద్యార్థులు

భీమడోలు: వీర్ బాల్ దివస్‌లో భాగంగా.. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన, ప్రశ్నావళి, బృంద చర్చ, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. గుండుగొలను ప్రాథమిక పాఠశాలలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని విద్యార్థులు టీవీలో వీక్షించారు.

నేత్రాల సంరక్షణపై శ్రద్ధ: ఘంటా

పరిశీలిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ తదితరులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులు నేత్ర సంరక్షణపై శ్రద్ధ వహించాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. స్థానిక మహాత్మా జ్యోతిబా పులే ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో రాజ్యసభ సభ్యుడు సాన సతీశ్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యాన చిన్నారి నేత్రాలు- సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి, పలువురికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. పిల్లల నేత్రాలపై సతీశ్‌బాబు ఫౌండేషన్ చొరవ చూపడం అభినందనీయమని ఆమె కొనియాడారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కాలనుగుణ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి శశాంక్ అన్నారు. స్థానిక కొత్తపేట పట్టణారోగ్య కేంద్రంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. శీతాకాలంలో వ్యాపించే పలురకాల వ్యాధులపై శశాంక్ అవగాహన కల్పించారు.

క్రమశిక్షణ పెంచి.. సేవాభావం పంచి!

పీఎంశ్రీ పాఠశాలల్లో స్కాట్ అండ్ గైడ్స్ ఏర్పాటు

మొక్క నాటుతున్న విద్యార్థులు

నిడమర్రు, న్యూస్‌టుడే: పీఎంశ్రీ పాఠశాలల్లో గతేడాది నుంచి స్కాట్ అండ్ గైడ్స్ బృందాలు ఏర్పాటు చేశారు. ఈ బృందాల్లో 13 మంది స్కాట్స్, 13 మంది గైడ్స్ ఉంటారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవా గుణం పెంపొందించడమే వీటి లక్ష్యం. పిల్లలకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నేర్పిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 29 పీఎంశ్రీ పాఠశాలలుండగా.. స్కాట్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు కట్టించి ఇవ్వడానికి ఒక్కో బడికి గతేడు రూ.30 వేలు ఇచ్చారు.

ఇతరులకు స్ఫూర్తి.. నిడమర్రు మండలంలోని పెదనింద్రకొలను పాఠశాల మాత్రమే పీఎంశ్రీకి ఎంపికైంది. ఇక్కడ 26 మంది స్కాట్ అండ్ గైడ్స్ ఉన్నారు. వీరు పాఠశాలలో మొక్కలు నాటడం, స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, ఇతర త్రా సేవా కార్యక్రమాల్లో ప్రధాన పాత్ర పోషిస్తూ.. ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. కుమార్, చిట్టి శిక్షకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు సత్యేంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

సంతోషంగా ఉంది

నా పేరు అవినాశ్. ఏడో తరగతి చదువుతున్నా. స్కాట్‌గా చేరి సమాజానికి సేవ చేయడం సంతోషంగా ఉంది. పాఠశాలలోని విద్యార్థుల్లో ప్రత్యేకంగా నిలుస్తున్నా. చదువుతో పాటు సేవా భావాన్ని కొనసాగిస్తా.

సమాజానికి మేలు

నా పేరు నవీన. ఏడో తరగతి చదువుతున్నా. స్కాట్ అండ్ గైడ్స్‌లో చేరడం ద్వారా సేవా గుణం పెరిగింది. ఇతరులకు మంచి చేయాలన్న తపన ఏర్పడుతోంది. ఈ లక్షణం జీవితానికి చాలా మేలు చేస్తుంది.

ప్రత్యేక గుర్తింపు

నా పేరు చంద్రిక. ఏడో తరగతి చదువుతున్నా. స్కాట్ అండ్ గైడ్స్‌తో చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవడుతోంది. ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంది. పాఠశాలల్లో మాకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

తాళం వేసిన అపార్టుమెంట్‌లో చోరీ

కలపర్రు(పెదపాడు), న్యూస్‌టుడే: కలపర్రు సమీప కార్నర్ స్టోన్ అపార్టుమెంట్‌లో వడిత్య రాజు కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆయన ఏలూరు గ్రామీణ మండలంలో విద్యుత్తు లైన్‌మెన్‌గా పని చేస్తున్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా ఈ నెల 24న ఫ్లాటుకు తాళమేసి సొంతూరు చింతలపూడి వెళ్లారు. తిరిగి శుక్రవారం ఫ్లాటుకు చేరుకున్నారు. తలుపు తాళాలు పగులగొట్టి ఉన్నాయి. బీరువాలోని దుస్తులు, వస్తువులు చిందరవందరగా పడేసి నిందితులు రూ.1.47 లక్షలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. బాధితుడు పెదపాడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంగారు ఆభరణాల అపహరణ..

గొల్లగూడెం(ఉంగుటూరు): గొల్లగూడెంలో నివాసముంటున్న చెందిన కర్రి నిర్మలాదేవి ఈ నెల 25న ఇంటికి తాళం వేసి ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి వెళ్లారు. అక్కడ పని ముగించుకుని రాత్రి 7.30 గంటలకు ఇంటికి చేరుకున్నారు. తాళం బద్దలగొట్టి తలుపులు తెరిచి ఉండటంతో.. లోపలికి వెళ్లి చూడగా బీరువా కూడా తెరిచి ఉంది. అందులో దాచిన సుమారు 6 కాసుల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దొంగతనంపై కేసు.. భీమడోలు: కురెళ్లగూడేనికి చెందిన కొండేటి వీరవెంకట నరసమ్మ స్థానికంగా డెయిరీ పార్లర్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 24న ఇంటికి తాళం వేసి బంధువుల ఊరికి వెళ్లారు. తిరిగి శుక్రవారం ఇంటికి రాగా, తలుపుల తాళం పగులగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూశారు. బీరువాలో దాచిన కాసు బంగారు ఆభరణం, వెండి పూజ సామగ్రి, నగదు చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మద్యం తాగిన చోదకుడికి రిమాండ్

భీమడోలు: పూళ్లలో మద్యం తాగి వాహనం నడిపిన గెట్టం నాగసాయిని ఇటీవల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని గురువారం ఏలూరు న్యాయస్థానంలో హాజరుపరచగా.. న్యాయమూర్తి కె.వి.ఆర్.మహేశ్వరి 14 రోజులపాటు రిమాండ్ విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, వాహనాలు నడిపినా చర్యలు తప్పవని ఎస్సై మదీనాబాషా హెచ్చరించారు.

జూద స్థావరంపై దాడి

పినకడిమి(పెదవేగి): పినకడిమిలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై పోలీసులు దాడి చేశారు. అయిదుగురు జూదరులను అరెస్టు చేసి.. రూ.11,710 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై హరిగోపాల్ తెలిపారు.

కొట్లాటపై కేసులు

కలిదిండి, న్యూస్‌టుడే : వెంకటాపురంలో ఇంటి రవీంద్రబాబు, పద్మావతి దంపతుల నివాసం ఎదురుగా రహదారి పక్కన సిరివెళ్ల రామాంజనేయులు, ఆయన భార్య బజ్జీల బండి నడుపుతున్నారు. తమ ఇంటి ముందు బజ్జీల బండి పెట్టొద్దని రెండ్రోజుల కిందట రామాంజనేయులుకు రవీంద్రబాబు చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం బండి తీయడంతో.. మళ్లీ ఎందుకు బండి పెట్టారని రవీంద్రబాబు, పద్మావతి వాళ్లను గట్టిగా నిలదీశారు. అదే సమయంలో రామాంజనేయులు, ఆయన భార్య వచ్చి కలబడి కొట్టుకున్నారు. దీనిపై వచ్చిన ఫిర్యాదులతో కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు చెప్పారు.

నేడు సీఆర్‌ఆర్ కళాశాల స్నాతకోత్సవం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యుడు కేపీ రామరాజు తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, కళాశాల విద్య సంయుక్త సంచాలకుడు డాక్టర్ సీహెచ్ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు చెప్పారు. 2023లో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మండల సమావేశం

నిడమర్రు గ్రామీణం: స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. ఎంపీపీ ధనకొండ ఆదిలక్ష్మి అధ్యక్షత వహించనున్నట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు విధిగా హాజరు కావాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

గణపవరం: పిప్పర ఉపకేంద్రం పరిధిలో పాత విద్యుత్తు తీగల తొలగించి, కొత్తవి ఏర్పాటు చేస్తున్నందున.. శని, ఆది, సోమవారాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ పరమేశ్వరరావు తెలిపారు. కోమట్లపాలెం, వెంకట్రాజపురం, ముప్పర్తిపాడు, పిప్పర, మొయ్యేరు, కేశవరం, అప్పన్నపేట, దాసుళ్లకుమదవల్లి, కోమర్రు గ్రామాలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

ఉంగుటూరు: ఆర్డీఎస్ఎస్‌లో భాగంగా రావులపర్రులో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కేఎం అంబేడ్కర్ తెలిపారు. వినియోగదారులు గమనించి, సహకరించాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ఈషా
అంబిక మినీ	వృషభ
సాయి బాలాజీ	ఛాంపియన్
బాలాజీ	శంబాల
సత్యనారాయణ 1	అవతార్3
సత్యనారాయణ 2	అఖండ2
సత్యనారాయణ 3	మారియో
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	దండోర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	బ్యాడ్ గర్ల్స్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	మోగ్లీ

(c) eenadu

పోలవరం

•పోలవరం • చింతలపూడి

విద్యార్థులు ప్రతిభ చూపాలి

చింతలపూడి, న్యూస్‌టుడే: తెలంగాణలోని టి-హబ్‌లో ఈ నెల 27న జరగనున్న జాతీయ స్థాయి రోబోటిక్స్, ఏఐ కార్యశాలకు ఎంపికైన లింగపాలెం మండలం ధర్మాజీగూడెం క్రిసాలిస్ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులను స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శుక్రవారం అభినందించారు.

పంచాయతీ పునర్విభజనపై గ్రామసభ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం పంచాయతీ పునర్విభజనకు అవకాశం కల్పిస్తూ ప్రజాభిప్రాయ సేకరణకు స్థానిక గ్రామ సచివాలయం వద్ద సర్పంచి తెల్లం వెంకాయమ్మ అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని బుట్టాయగూడెం, తూర్పురేగులకుంట, కంసాలికుంట, వీరన్నపాలెం, ఇప్పలపాడు, మర్రిగూడెం, తాడితోట గ్రామాల ప్రజలు హాజరయ్యారు. పంచాయతీని విభజించొద్దని, యథావిధిగా కలిపే ఉంచాలని కోరుతూ అధిక సంఖ్యలో తమ అభిప్రాయాన్ని తెలిపారని అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని పంచాయతీ అభివృద్ధి అధికారి దేవప్రియుడు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఉప సర్పంచి కుందుల శ్రీను, ఎంపీటీసీ సభ్యురాలు రమణ, జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, పెసా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

భవనం నిర్మించకపోతే ఎన్నికలు బహిష్కరిస్తాం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పంచాయతీ భవనాన్ని తమ గ్రామంలో నిర్మించకపోతే రానున్న పంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తామని కనకాద్రిపురం గ్రామస్థులు స్పష్టం చేశారు. తమ ఊరితో కలిపి కుంతలగూడెం పంచాయతీ కొత్తగా ఏర్పడిన సందర్భంలో కార్యాలయ భవనాన్ని కనకాద్రిపురంలోనే నిర్మిస్తామని అప్పట్లో సర్పంచి, అధికారులు హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో కుంతలగూడెంలో నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ కేంద్రం తమకు 5 కి.మీ దూరంలో మారుమూల ఉందని, రవాణా సదుపాయం లేదని, పంచాయతీ పనుల నిమిత్తం వెళ్లి రావాలంటే సాధ్యమయ్యే పని కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నినాదాలు చేస్తూ ఫ్లెక్సీలతో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. కార్యక్రమంలో నలమాటి సత్యభామ, సింగిదాసు అప్పారావు, యంత్రపాటి రవి, బల్లె నరేంద్ర, గణేష్, లక్ష్మి, వరలక్ష్మి, కామాక్షి పాల్గొన్నారు.

తెగని గొలుసు

చింతలపూడి, న్యూస్‌టుడే: గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా చింతలపూడి సర్కిల్ పరిధిలో మద్యం గొలుసు దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. గొలుసు దుకాణంలో దొరికిన మందు ఆధారంగా సంబంధిత మద్యం దుకాణాదారుడికి రూ.5 లక్షల జరిమానా విధించాలి. ఇలా రెండు, మూడు సార్లు దొరికితే దుకాణం సీజ్ చేయాలి. కానీ ఎక్సైజ్ శాఖ దాడుల్లో గొలుసు దుకాణాల్లో భారీగా మద్యం దొరికినా నాలుగైదు క్వార్టర్లు చూపించి నామమాత్రపు కేసులు పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఊరూ వాడా దుకాణాలు

చింతలపూడిలో గొలుసు దుకాణాలకు తరలుతున్న సీసాలు

సర్కిల్ పరిధిలో చింతలపూడిలో 6, లింగపాలెంలో 4, కామవరపుకోట 4, టి.నరసాపురం మండలంలో 4 మొత్తం 18 లైసెన్స్ దుకాణాలు కేటాయించారు. గొలుసు దుకాణ వ్యాపారులు మద్యం సీసాపై రూ.10 నుంచి రూ.20 అదనంగా చెల్లించి కావాల్సినంత సరకు ఆయా గ్రామాలకు తరలిస్తున్నారు. మద్యం సిండికేటు వ్యాపారుల ప్రోత్సాహంతో కొన్ని గ్రామాల్లో రెండు నుంచి మూడు దుకాణాలు ఉన్నా ఎక్సైజ్ అధికారులు అటుగా కన్నెత్తి చూడటం లేదు.

తూతూ మంత్రంగా కేసులు.. టెండర్ల ద్వారా మద్యం దుకాణాలు దక్కించుకున్నవారే గ్రామాల్లో గొలుసు దుకాణాలు ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు రాత్రి 9 గంటలకు మూసిన తర్వాత అసలు కథ మొదలవుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొత్తం 71 కేసులు నమోదు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. వాటిలో పట్టుబడిన డ్యూటీ పెయిడ్ లిక్కర్ లైసెన్స్‌డ్ దుకాణాల నుంచి వచ్చిందే అని తెలిసినా కేసులు పెట్టకపోవడం గమనార్హం. 'గొలుసు దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం' అని ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు.

ఈ ఏడాది..
సర్కిల్ పరిధిలో నమోదైన కేసులు 275
గొలుసు దుకాణాలపై.. 71

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ? అశ్వారావుపేట రోడ్డు నుంచి టీటీడీ కల్యాణ మండపం రోడ్డులో పలు వీధి దీపాలు కొద్ది రోజులుగా వెలగడం లేదు. - **లక్ష్మి**

✔ పరిశీలించి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. **-కె.వి.రమణ, పురపాలక కమిషనర్, జంగారెడ్డిగూడెం**

రహదారి అభివృద్ధి పనులు ప్రారంభం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలంలో జాతీయ రహదారి నుంచి బుట్టాయిగూడెం బీసీ కాలనీ మీదుగా తక్కెళ్లపాడు వెళ్లే రోడ్డు అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎన్నో ఏళ్లగా ఈ రోడ్డు అధ్వానంగా మారి అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చొరవతో ఈ రోడ్డును 2 కి.మీ. మేర అభివృద్ధి చేసేందుకు రూ.1.60 కోట్లు నిధులు మంజూరయ్యాయి. దీంతో అధికారులు పనులు ప్రారంభించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : 33కేవీ విద్యుత్తు లైన్ మరమ్మతుల్లో భాగంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలతో పాటు జీలుగుమిల్లి మండలంలోని రాచన్నగూడెం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తామని ఈఈ పీర్ అహ్మద్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి సరఫరా చేయాల్సిన 3ఫేజ్ విద్యుత్తును ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు సరఫరా చేస్తామని చెప్పారు.

పట్టిసీమ ఉత్సవాల సమావేశం

పోలవరం, న్యూస్‌టుడే: అఖండగోదావరి మధ్యలోని భద్రకాళి సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 14 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై 29న పట్టిసీమలో సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సాయిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఎం.వి.రమణ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తారని పేర్కొన్నారు.

మహాసభ విజయవంతానికి పిలుపు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురంలో శనివారం నిర్వహించే హిందూ సమ్మేళనం మహాసభను విజయవంతం చేయాలని ఆ సభ మండల నాయకులు కోరారు. హిందూ సమాజాన్ని చైతన్య పరిచేందుకు జరిగే ఈ సభలో రాధామనోహర్ దాస్, పలువురు వక్తలు పాల్గొంటారని తెలిపారు.

రంగా సేవలు చిరస్మరణీయం

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, చింతలపూడి, కామవరపుకోట, న్యూస్‌టుడే: వంగవీటి మోహన రంగా సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. వంగవీటి రంగా వర్ధంతిని జీలుగుమిల్లిలో శుక్రవారం నిర్వహించారు. రంగా విగ్రహానికి ఎమ్మెల్యే బాలరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగా ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెంలో ఏలూరు రోడ్డులోని రంగా విగ్రహానికి కె 9, రాధారంగా మిత్ర మండలి తదితర సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. నరేష్, కృష్ణ, బాబ్జీ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

● కొయ్యలగూడెంలో విగ్రహానికి జనసేన ఉభయగోదావరి జిల్లాల సమన్వయకర్త బోడపాటి సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, సోమరాజు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

● చింతలపాటి పాత బస్టాండులో విగ్రహానికి వంగవీటి మోహన రంగా విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి శేషగిరిరావు, అధ్యక్షుడు తోట శివనాగరాజు, కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

● కామవరపుకోట మండలంలో కూటమి నాయకులు, కాపు సామాజిక వర్గ నేతలు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేశారు. వృద్ధులకు చేతి కర్రలు అందించారు. సొసైటీ ఛైర్మన్ తూతా బాలాజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటి నుంచే పుష్కరాల ఏర్పాట్లపై కార్యాచరణ : ఆర్డీవో

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు కార్యాచరణ చేస్తున్నట్లు జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం.వి.రమణ వెల్లడించారు. పుష్కర ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావుతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికి 43 స్నానఘట్టాలను గుర్తించి ప్రతిపాదించామన్నారు. వీటిలో పోలవరంలో 35, కుక్కునూరు 3, వేలేరుపాడు 5 ఉన్నాయన్నారు. గత పుష్కరాలలో 15 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారని, ఈ లెక్కన అంచనాలు వేస్తున్నామన్నారు. ఈ సారి టూరిజం సర్క్యూట్‌లో కూడా రకాల ప్యాకేజీలు ఏర్పాటు చేశారన్నారు. పట్టిసీమ వైపు గోదారి లోతుగా ఉంటుందని.. ఇక్కడ స్నాన ఘట్టం వద్ద వీరేశ్వరస్వామి ఆలయం వైపు ఏర్పాటు చేస్తే ప్రమాద రహితంగా ఉంటుందని పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు చెప్పారు. మహా శివరాత్రి సమయంలో పంటు ఏర్పాటు చేసినట్లు గోదావరి ఆవలి ఒడ్డుకు మార్గం ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ప్రతిపాదనలు ఏమీ రూపొందించకపోవడంతో ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. కీలకమైన జలవనరులు, మత్స్య శాఖల అధికారులు హాజరు కాలేదు. జంగారెడ్డిగూడెం కమిషనర్ కె.వి.రమణ, డీఎల్‌డీవో రాజు, డీఎల్‌పీవో సుబ్బారావు, విద్యుత్తు ఈఈ పీర్ అహ్మద్, ఆర్టీవో రంగనాయకులు, ఆర్‌అండ్‌బీ డీఈ హరికృష్ణ, ఆర్టీసీ డీఎం గంగాధర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రమణ, డీఎస్పీ వెంకటేశ్వరరావు

నీటి తీరువా చెల్లించండి

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఎర్రకాలువ ఎత్తిపోతల పథకం వినియోగించుకుంటున్న రైతులు నీటి తీరువా సకాలంలో చెల్లించాలని పథకం ఛైర్మన్ కురమాని సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కామవరపుకోట కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘ సభ్యుడు కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ పథకం ప్రారంభమై 13 సంవత్సరాలు కావడంతో పలు మోటార్లు పైపులైన్లు పాడయ్యాయని, వాటికి మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు.

ధ్వంసమైన మొక్కజొన్న తోటను పరిశీలిస్తున్న రవి

గిరిజనులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఇనుమూరులో భూవివాదం నేపథ్యంలో గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి కోరారు. ఇనుమూరు గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించి ధ్వంసమైన మొక్కజొన్న తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల కిందట అధికారులు గిరిజనులపై దాడి చేసి మొక్కజొన్న పంటను ధ్వంసం చేయడమే కాకుండా అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. గిరిజనులు నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, కారం ముత్యాలరావు, జోడెం చంద్రరావు, కారం దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల స్వీకరణ

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించినట్లు ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు చెప్పారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి త్వరలో వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.24 లక్షల విలువైన చెక్కులను పట్టిసీమ, ఎల్ఎన్డీపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎం.వెంకటరమణ, పాదం ప్రసాద్, పోతుల శ్రీను, ఇల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న శ్రీనివాసులు

ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటున్నాం: ఎమ్మెల్యే

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇప్పటి వరకు రూ.6 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించి ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. పట్టణంలోని త్రినేత్ర ఆసుపత్రిలో కాలిన గాయాలతో వైద్యం పొందుతున్న ఏడేళ్ల చిన్నారి పూనెం గ్రీష్మను ఆయన శుక్రవారం పరామర్శించారు. ఈ చిన్నారి వైద్య సహాయానికి రూ.2 లక్షలను సీఎం సహాయ నిధి కింద ఇవ్వడంతోపాటు వ్యక్తిగత సహాయాన్ని ఎమ్మెల్యే అందించారు. ఇటీవల విప్పలపాడులో దీపావళి టపాసులు కాలుస్తూ గాయాల బారిన పడి ప్రస్తుతం కోలుకున్న అయిదేళ్ల బాలుడు కొమరం శివనాగును ఈ సందర్భంగా పరామర్శించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు శీలం వెంకటేశ్వరరావు, కుమార్‌బాబు, కొండేపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నీరు ఆగేదెలా.. కష్టం తీరేదెలా?

పోలవరం, న్యూస్‌టుడే: కుంకాల సమీపంలో కొండల మధ్య నిర్మించిన ఆనకట్టతో తమకు ప్రయోజనం ఉండటం లేదని గిరిజన గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లు గడిచిపోవడంతో ఆనకట్ట ఇసుక రాళ్లతో నిండిపోయింది. 329 ఎకరాల పంట పొలాలకు నీరందించే విధంగా ఏర్పాటుచేసిన రెగ్యులేటర్ షట్టర్ దెబ్బతింది. దాంతో వచ్చిన నీరు వచ్చినట్లు గోదావరిలో కలిసిపోతుండటంతో దిగువ గ్రామాల రైతులకు ఉపయోగపడటం లేదు. దీనిపై మైనర్ ఇరిగేషన్ ఏఈ సురేష్‌ను సంప్రదించగా ఉపాధిహామీ పథకంలో పూడిక తీయించాల్సి ఉందన్నారు. షట్టర్ మరమ్మతులతో పాటు యాప్రాన్ భాగంలో పడిన గొయ్యి మరమ్మతులకు ట్రిపుల్‌ఆర్‌లో రూ.33 లక్షలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించామన్నారు.

నాలుగేళ్లకే బీటలు

పోలవరం, న్యూస్‌టుడే: నాణ్యతలోపం కారణంగా రెడ్డికుంకాలలో నిర్మించిన రెండు సీసీ రోడ్లు నాలుగేళ్లకే బీటలు తీస్తున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. తిరిగి ఆయా రోడ్లను 100 మీటర్ల చొప్పున విస్తరించే పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై గిరిజన సంక్షేమ శాఖ డీఈ శ్రీనివాసును సంప్రదించగా పాత రోడ్డు తమ శాఖ ఆధ్వర్యంలో నిర్మించలేదని, ప్రస్తుతం ఐటీడీఏ నిధులు రూ.13 లక్షలతో రోడ్లను విస్తరిస్తున్నామని తెలిపారు.

రోడ్డయినా వేయండి.. నీళ్లైనా చల్లండి

వాహనాల తాకిడికి రహదారిపై దుమ్ము ఎగసిపడి అనారోగ్యం పాలవుతున్నామని కన్నాయగూడెం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మించాలని లేకుంటే కనీసం దుమ్ము లేవకుండా నీళ్లయినా చల్లించాలని కోరారు. ఈమేరకు రోడ్డుపై నీళ్లు చల్లుతూ శుక్రవారం వినూత్నరీతిలో నిరసన తెలిపారు. అధికారులకు, పాలకులకు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని మహిళలు ఆరోపించారు. కార్యక్రమంలో రామకృష్ణ, వెంకటేశ్వరరావు, వెంకన్న, శ్రీను, ప్రసాద్ పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ**

ఆశ్రమ పాఠశాలలో పల్లెనిద్ర

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జగన్నాథరావు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: జీలుగుమిల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ కేఆర్‌పురం ఉప సంచాలకుడు జగన్నాథరావు శుక్రవారం రాత్రి పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణస్థాయిని పరిశీలించారు. వారితో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులకు వండిన పోషకాహారాన్ని పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు.

జంగారెడ్డిగూడెంలో మళ్లీ నాన్ లేఅవుట్‌లు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలో మళ్లీ అనధికారిక లేఅవుట్‌లు మొదలయ్యాయి. పచ్చని పొలాలను స్థలాలుగా మారుస్తున్నారు. ఇలా వెలుస్తున్న అనధికారిక లేఅవుట్లతో 10 శాతం సామాజిక స్థలాలను పురపాలక సంఘం కోల్పోతోంది. పైగా రియల్టర్లు స్థలాలు అమ్ముకొని సొమ్ములు చేసుకొని జారుకుంటుంటే మున్సిపాలిటీ మౌలిక వసతుల కోసం రూ.కోట్లు వెచ్చించాల్సి వస్తోంది. ఇటువంటి వాటిలో ప్లాట్లు కొన్నవారు ఇళ్లు నిర్మించుకోలేక ఏళ్ల తరబడి నానా అవస్థలు పడుతున్నారు.

బైపాస్ వద్ద నాన్ లేఅవుట్‌లో నిర్మాణాలు

130 ఎకరాల్లో.. అనధికారిక లే అవుట్‌లకు పట్టణం కేంద్రంగా ఉంది. గడచిన కొన్నేళ్లలో ఇక్కడ సుమారు 130 ఎకరాల్లో నాన్ లేఅవుట్‌లు వెలిశాయి. పురపాలక సంఘానికి రావాల్సిన పది శాతం స్థలం సుమారు 13 ఎకరాలను కోల్పోవాల్సి వచ్చింది. ఇక్కడ ఎకరం కనీసం రూ.4 కోట్లు పలుకుతోంది. ఈ లెక్కన రూ.50 కోట్ల నష్టం వాటిల్లింది.

పేరంపేట రోడ్డులో.. పేరంపేట రోడ్డులో సుమారు ఎకరం చేనును మట్టితో నింపి చదును చేసి లేఅవుట్ చేశారు. రాళ్లు కూడా పాతారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు ఈ పనులను అడ్డుకున్నారు. ఇదే రోడ్డులో వందల ట్రక్కుల మట్టి నింపి పంట చేలను చదును చేసి ఎత్తు పెంచారు. ప్రస్తుతం ఈ పొలంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, ఆర్చి కడుతున్నారు. ఇక్కడ ఆరెకరాల్లో లేఅవుట్ చేసేందుకు దరఖాస్తు నమోదైందని కమిషనర్ కె.వి.రమణ తెలిపారు.

పది విల్లాలు.. బైపాస్‌లోని నాన్ లేఅవుట్‌లో పది విల్లాలు కడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టౌన్ ప్లానింగ్ అధికారులు వీటికి అనుమతులు ఇచ్చేశారు. ఇప్పుడు వీటిని బీపీఎస్‌లో క్రమబద్ధీకరించుకోవాలి. లేకుంటే రూ.కోట్లు వెచ్చించి కడుతున్న కట్టడాలు అనధికారికంగా మిగిలిపోనున్నాయి. వాటిని క్రమబద్ధీకరించుకోవాలని తాము సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేశామని కమిషనర్ పేర్కొన్నారు. నాన్ లేఅవుట్‌లు వేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

మెరుగైన రవాణా సౌకర్యాలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని జంగారెడ్డిగూడెం జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ అన్నారు. అక్కంపేట నుంచి శ్రీనివాసపురం రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హయాంలో చింతలపూడి నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక నిధులు రూ.60 లక్షలతో రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అలాగే శ్రీనివాసపురం- ములగలంపల్లి రహదారి పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అక్కంపేట సర్పంచి పారేపల్లి నాగేంద్రబాబు, కూటమి నాయకులు గొల్లమందల శ్రీనివాస్, గంధం గోపాలకృష్ణ, ఎలికే ప్రసాద్, టి.రామకృష్ణ, టి.నాగప్రసాద్, ఆకుల సుబ్రహ్మణ్యం, పారేపల్లి గంగారావు తదితరులు పాలొన్నారు.

రహదారి పనుల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న బాబ్జీ తదితరులు

మొక్కజొన్న విత్తనాలు నేరుగా నాటండి

కామవరపుకోట, న్యూస్‌టుడే: మెట్ట రైతులు మొక్కజొన్న నేరుగా విత్తనం విత్తే పద్ధతి పాటించాలని వ్యవసాయాధికారి ఏవో ముత్యాలరావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం కళ్లచెరువులో రైతులకు అవగాహన కల్పించారు. రైతుకు దుక్కి ఖర్చు ఆదా అవుతుందని, సమయం కలిసి వస్తుందని వివరించారు. మొక్కలకు వ్యాధి నిరోధక శక్తి అధికంగా లభించి తెగుళ్లు ఆశించవని చెప్పారు. వేళ్లు భూమిలో ఉన్న పోషకాలను గ్రహిస్తాయన్నారు.

విత్తే విధానం పరిశీలిస్తున్న ముత్యాలరావు

పాస్టర్లకు గౌరవ వేతనంపై హర్షం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పాస్టర్లకు కూటమి ప్రభుత్వం రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం అందివ్వడం పట్ల తెదేపా పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ హర్షం వ్యక్తం చేశారు. తెదేపా పట్టణ కార్యాలయంలో పాస్టర్లతో కలిసి శుక్రవారం కేక్ కోశారు. పాస్టర్లు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ రామలింగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ముగ్గురి బైండోవర్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: రానున్న సంక్రాంతి పండగను పురస్కరించుకుని కోడిపందేలు, ఇతర జూదాలు జరగకుండా అరికట్టేందుకు ముందస్తుగా ముగ్గురిని శుక్రవారం బైండోవర్ చేసి తహసీల్దారు ఎదుట హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.

CHANGE OF NAME

VANKAYALA HANUMANTHU RAMANAGABABU S/o **SATTIRAJU.** D.No.21-112, Opp. Old Govt Hospital, Jangareddigudem - 534447, W.G.Dt, A.P. I Have Changed My Name From **VANKAYALA HANUMANTHA RAMANAGABABU** (Old Name) to **VANKAYALA HANUMANTHU RAMANAGABABU** (New Name) hence fourth Iam being Called **VANKAYALA HANUMANTHU RAMANAGABABU** S/o **SATTIRAJU** for all Purpose.

మహారాజశ్రీ కొవ్వూరు IX అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

EP 104/2022 in OS 31/2018

Between:
DHR: సంగాని సూకరాజు, S/o వెంకటరెడ్డి, వ్యాపారం, సా॥ గుమ్మలూరు, అకివీడు మండలం

VS

JDR: సంకు బాల, W/o శ్రీనివాసు. D.No.1-14-3, సా॥ దేవులపల్లి, జంగారెడ్డిగూడెం మండలం

పై నెంబరు దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDR తాలూకు దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని ది.20-01-2026 వ తేదీన పై కోర్టు వారి ఎదుట వేలం వేయబడును. కావలసిన వారు పాడుకోవచ్చును. మిగిలిన వివరముల కొరకు పై కోర్టు నాజర్ గారి వద్ద గానీ, లేనిచో ఈ క్రింది తెలిపిన అడ్వకేట్ గార్ని అడిగి తెలుసుకొనగలరు

SCHEDULE

Old W.G.Dt. Present Eluru District, Jangareddygudem, Jangareddygudem Sub-Registry, Ponguturu Panchayat, Ponguturu Revenue Village an extent of Ac. 0-52 Cts. of Land in R.S.No.275/1 Bounded by:
East: Land of Pragada Rani and Others; **South :** Land of Chilaka Nageswara Rao and Pasupuleti Nageswara Rao; **West:** R&B Road; **North:** Puntha.
With all easementary Rights.
DHR Value : Rs. 50,00,000/-
Amin Value: Rs. 10,00,000/-

NB: ఈ నెంబరు E.P.షెడ్యూల్ దాఖలా ఆస్థిలో EC నెంబరు దాఖలా ది.31-01-2015 న JDR రు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి తనఖా బాకీ వహించి వేలం జరగవలెను.

కొవ్వూరు, **N.Ravi Babu,** Advocate
Dt: 26-12-2025 Kovvuru,
Cell: 99082 59687

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెదేపా వేలేరుపాడు మండలాధ్యక్షుడు అమరవరపు అశోక్ అన్నారు. రుద్రంకోటకు చెందిన మోదుగు రాంబాబు అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో రూ.72 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కుటుంబ సభ్యులకు స్థానిక పార్టీ కార్యాలయంలో అందజేశారు. నాయకులు కోటిపల్లి ముత్యాలరావు, నూపా శ్రీరాములు, కరుటూరి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా ఆత్మీయ సమావేశం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం తెదేపా నూతన గ్రామ కమిటీ ఆత్మీయ సమావేశాన్ని అధ్యక్షుడు గద్దె బాబీ అధ్యక్షతన స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీకి గత 30 ఏళ్లుగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలకు సన్మానం చేశారు. తెదేపా మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బూసా సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

పీడితుల కోసం సీపీఐ నిరంతర పోరాటాలు

బుట్టాయగూడెం, కొయ్యలగూడెం గ్రామీణ, వేలేరుపాడు గ్రామీణ, చింతలపూడి పట్టణం, కామవరపుకోట, న్యూస్‌టుడే: పీడిత ప్రజల కోసం సీపీఐ నిరంతర పోరాటాలు సాగిస్తోందని ఆ పార్టీ మండల సమితి కార్యదర్శి చోడెం దుర్గ అన్నారు. సీపీఐ ఆవిర్భావ శత వసంత వేడుకను బుట్టాయగూడెంలో శుక్రవారం నిర్వహించారు. గిరిజన సమాఖ్య మండల కార్యదర్శి కురసం రవీంద్ర, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి బుద్దుల ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు. ★ కొయ్యలగూడెంలోని వినాయకుడి గుడి కూడలిలో కేకును కోసి వేడుకలు నిర్వహించారు. మండల కార్యదర్శి టి.ఆంజనేయ రాజు తదితరులు పాల్గొన్నారు. ★ చింతలపూడి పార్టీ కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ నాయకుడు జంగా రామచంద్రారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి ఫైర్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు తదితరులు పాల్గొన్నారు. ★ కామవరపుకోట చౌతనా సెంటరులో నేతలు టీవీఎస్.రాజు, జి.సత్యన్నారాయణ, లక్ష్మీనారాయణ పతాకావిష్కరణ చేశారు.

కొయ్యలగూడెం కూడలిలో ఆవిర్భావ వేడుకలు

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణల తొలగింపునకు పంచాయతీ అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న డ్రెయినేజీలను కొంత మంది ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్నారు. దుకాణాలు రోడ్డుపైకి రావడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీంతో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ స్పందించి డ్రెయినేజీలపై, రోడ్డుపైకి వచ్చిన దుకాణాలను తొలగించాలని వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

సారా స్థావరంపై దాడి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: నాయకులగూడెంలో సారా స్థావరంపై చింతలపూడి ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. కుసిని వెంకమ్మ ఇంటి వద్ద రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు.

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

బాల్య వివాహాలు అడ్డుకోవడం అందరి బాధ్యత

మండవల్లి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అడ్డుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సీడీపీవో దీప్తి తెలిపారు. మండవల్లి వెలుగు కార్యాలయంలో బాల్య వివాహాలు అరికట్టేందుకు ఏర్పాటు చేసిన గ్రామ కమిటీలకు ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో నాగమణితో కలిసి అవగాహన కల్పించారు. తెలిసీ తెలియని వయసులో వివాహాలు చేయడం వల్ల గర్భందాల్చితే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తి తల్లీ బిడ్డలకు ప్రాణాపాయం ఉంటుందన్నారు. కొల్లేరు ప్రాంతాల్లో బాల్య వివాహాలపై ఎక్కువగా అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే టోల్ ఫ్రీ నంబరు 1098కు సమాచారం అందిస్తే వెంటనే సహాయం అందుతుందన్నారు. ఇందులో సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, ప్రసన్న, ఆయా పంచాయతీల కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తుల భద్రత విస్మరించొద్దు

రామాలయంలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

చాట్రాయి, న్యూస్‌టుడే: ముక్కోటి వేడుకలకు విచ్చేసే భక్తుల భద్రతను విస్మరించకుండా ఏర్పాట్లు చేయాలని నూజివీడు డీఎస్పీ ప్రసాద్ సూచించారు. చనుబండలోని కోదండ రామాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ ఏడాది ముక్కోటి వేడుకలకు తెప్పోత్సవాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో కోనేరులో చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ప్రమాదాల నివారణపై సూచనలు చేశారు. కార్యక్రమ నిర్వాహకులు వెనమా కేశవరావు తదితరులతో మాట్లాడారు. ఎస్.ఐ. డి.రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ శత వార్షికోత్సవం

ముసునూరు, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్య్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఘన చరిత్ర సీపీఐకే దక్కిందని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు చలసాని వెంకట రామారావు, నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ అన్నారు. సీపీఐ ఆవిర్భావం జరిగి వందేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ముసునూరు మండలం చెక్కపల్లి, గుడిపాడు గ్రామాల్లో పతాకం ఎగురవేశారు.

సినిమాలు
నూజివీడు పట్టణం

సత్యనారాయణ	అఖండ 2
సత్యనారాయణ మినీ	ఈషా
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	శంబాల
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	అవతార్ ఫైర్ అండ్ యాష్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	అవతార్ ఫైర్ అండ్ యాష్
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	ఛాంపియన్
మాగంటి సినిమాస్	ఈషా
శ్రీవెంకటరమణ సినిమాస్	అఖండ-2
ముదినేపల్లి: పూర్ణిమ	అఖండ-2

75 రోజుల పాఠం.. ప్రాథమిక చదువుకు ఊతం!

భాష, అంకెలపై పట్టు సాధించేలా ప్రణాళిక

నూజివీడు, న్యూస్‌టుడే: నూతన విద్యావిధానంలో భాగంగా తరగతి గదిలో విద్యార్థి అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేలా విద్యాశాఖ ప్రణాళికలు రూపొందించింది. అక్షరాలు, అంకెలు, పదాలు నూతన పద్ధతిలో బోధిస్తుండటంతో చిన్నారులు ఆకర్షితులవుతున్నారు. ఈ విధానం ద్వారా పాఠ్యాంశాలపై అవగాహన పెంపొందుతుందన్నారు. ఆటపాటలు, బొమ్మలు, ఇతర పరికరాలతో చిన్నారులను తీర్చిదిద్దుతున్న ప్రక్రియ సత్ఫలితాలు ఇస్తున్నట్లు ఎంఈవోలు, ఉపాధ్యాయులు వెల్లడిస్తున్నారు.

నియోజకవర్గంలో 1-5 తరగతుల పాఠశాలలు: 188
విద్యార్థులు: 4,367

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

బొమ్మలతో సాధన..

★ తెలుగు, ఆంగ్లం భాషలపై పట్టు సాధించేలా బొమ్మలతో ప్రణాళికాబద్ధంగా సాధన చేయిస్తున్నారు.

★ అంకెలను గుర్తించేలా ప్రత్యేక పద్ధతిలో బోధిస్తున్నారు. ★ 1, 2 తరగతులకు.. మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులను రెండు విభాగాలుగా వేరు చేశారు.

★ చిత్రాలు చూపడం, పిల్లలతో వాటిని పలికించడం, అక్షరాలు గుర్తించేలా చేస్తున్నారు. పదాలు చదవడంలో వేగం గమనిస్తున్నారు.

★ చిత్రం ఏ అక్షరంతో ఉంటే అవుతుందో చెప్పించడం, పాఠ్య పుస్తకంలో అక్షరాలను గుర్తించడం, నల్లబల్లపై అక్షరాలు రాయించడం వంటి ప్రక్రియలతో చిన్నారులు భాషలపై పట్టు సాధించేలా కసరత్తు చేస్తున్నారు.

భవిష్యత్తులో మంచి ఫలితాలు..

ప్రభుత్వం తయారు చేసిన ప్రత్యేక విధానం అమలుతో భవిష్యత్తులో మంచి ఫలితాలు వస్తాయి. ప్రాథమిక దశలో ఉపాధ్యాయులు కష్టపడితే తరువాత మంచి ఫలితాలు రానున్నాయి. విద్యార్థి దశ మారనుంది. ప్రత్యేక కార్యాచరణ ద్వారా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. **-పి.ఎస్.సుధాకర్, డీవైఈవో, నూజివీడు.**

మార్చి 24 వరకు శిక్షణ..

● అభ్యసన సామర్థ్యాలు తగ్గిన విద్యార్థులకు వచ్చే ఏడాది మార్చి 24 వరకు ప్రాథమిక పాఠశాలల్లో నూతన పాఠ్య ప్రణాళికలు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు.

● ఆర్జేడీ, డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈవో, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు నిరంతరం పర్యవేక్షిస్తూ సమీక్షలు నిర్వహిస్తున్నారు.

● ప్రతి రోజూ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3.30 వరకు విద్యార్థులతో తెలుగు, గణితం, ఆంగ్లం సాధన చేయిస్తున్నారు.

● 10 నిమిషాలకు ఒక అంశం బోధించేలా చర్యలు తీసుకున్నారు.

● విద్యార్థుల సామర్థ్య స్థాయి ఏ రీతిలో ఉందో గ్రేడింగ్ చేసి, వారికి ప్రత్యేక పద్ధతిలో బోధించేలా చూస్తున్నారు.

● ఫిబ్రవరి నాటికి విద్యార్థులందరికీ చదవడం, రాయడం, గుర్తించడం, భాగాహారం, గుణకారం, కూడిక, తీసివేత వంటి ప్రాథమిక అంశాలు వచ్చేలా కార్యాచరణ రూపొందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు : 80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు : 73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి : 90594 84862	ముదినేపల్లి: 8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు 2వ వార్డులో కొన్ని రోజులుగా చెత్త సేకరణ సక్రమంగా చేయక వ్యర్థాల నుంచి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. స్థానికులు పడుతున్న అవస్థలను గ్రామస్థుడు నిఖిల్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో వి.ఫణి రాజకుమారి దృష్టికి తీసుకువచ్చారు. ఆమె స్పందించి చెత్త, వ్యర్థాలను తొలగింప జేసి పారిశుద్ధ్య చర్యలు నిర్వహించారు.

నేటి నుంచి శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు ఆర్ఆర్‌పేటలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. జనవరి 17 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారని ఆలయ పాలక మండలి ఛైర్మన్ పాలడుగు రమాదేవి, ఈవో ఎన్. సతీశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం: మంత్రి

1836 మంది విద్యార్థులకు పౌష్టికాహారం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గమని, జీవితంలో విద్య ఎంతో కీలకమని, ఉజ్వల భవితకు సోపానమని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంత్రి తండ్రి కొలుసు పెద్ద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు ద్వారా పదో తరగతి విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం అల్పాహారం అందజేసే కార్యక్రమాన్ని శుక్రవారం 'నారా లోకేశ్ విద్యామృతం' పేరుతో అమలుకు శ్రీకారం చుట్టారు. దీనిని నియోజకవర్గంలోని 32 ఉన్నత పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. 1836 మంది విద్యార్థులకు మేలు చేకూరనుంది. 100 రోజులకు రూ.20 లక్షలతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. క్రీడల్లో పతకాలు సాధించిన దివ్యాంగ విద్యార్థులను అభినందించారు. దాతలు సమకూర్చిన క్రీడా పరికరాలను విద్యార్థులకు అందించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు

సరకులు పంపిణీ చేస్తున్న మంత్రి పార్థసారథి, పక్కన నాయకులు, అధికారులు

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, పీ4 కార్యక్రమాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాల వారు ఆసక్తిగా గమనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీవైఈవో సుధాకర్, తహసీల్దారు ప్రసాద్, ఎంపీడీవో భార్గవి, ఎంఈవో హేబేలు, ప్రధానోపాధ్యాయిని పుష్పలత, కూటమి నాయకులు పాల్గొన్నారు.

దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి కృషి..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం ఆయన నూజివీడు తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని 12 అర్జీలు స్వీకరించారు. కొన్నింటిని తక్షణమే పరిష్కరించగా.. మరికొన్ని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముసునూరు మండలం రమణక్కపేటకు చెందిన ఓ రైతు తమ భూమికి సంబంధించి కొలతలు, సర్వేలో అవకతవకలు జరిగాయని తెలియజేశారు. ఈ మేరకు మంత్రి. . రెవెన్యూ, సర్వేయరును వివరాలు అడగ్గా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు పూర్తి వివరాలతో రావాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల సమస్యలను తెలియజేసి సత్వర పరిష్కారం పొందడానికి మంచి వేదిక అన్నారు.

మిరపకు తెగుళ్లు.. కర్షకులకు కన్నీళ్లు

మిరప పువ్వును ఆశించిన నల్లి

ముసునూరు, న్యూస్‌టుడే: మిరప పంటకు తెగుళ్లు సోకి రైతులను కునుకు లేకుండా చేస్తున్నాయి. మిరప పంటకు తామర పురుగు, నల్లి సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రూ. లక్షల వ్యయంతో మందులు కొనుగోలు చేసి పిచికారీ చేసినా ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఎకరాకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టామని, ఈ ఏడాదైనా మంచి దిగుబడి వస్తుందని ఆశించిన తరుణంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తెగుళ్లు మరింత విస్తరించాయని చెబుతున్నారు. రైతులకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాల్సిన ఉద్యాన అధికారులు పొలాల వైపు కన్నెత్తి చూడటం లేదని వాపోతున్నారు.

తెగులు సోకి ముడుచుకున్న ఆకులు

కౌలు రైతుల పరిస్థితి వర్ణనాతీతం.. నూజివీడు నియోజకవర్గంలో సుమారు 800 ఎకరాల్లో మిరప పంట సాగు చేశారు. గతేడాది కూడా మిర్చి రైతులు నష్టాలు చవిచూశారు. ఈ ఏడాదైనా దిగుబడులు బాగుంటాయని ఆశించగా.. ఈ ఏడాదీ నష్టాలే చవిచూస్తామని నిరాశ చెందుతున్నారు. ఇక కౌలు రైతుల పరిస్థితి వర్ణనాతీతం. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన వారు.. ఎలా చెల్లించాలోనని మనోవేదనకు గురవుతున్నారు.

పెట్టుబడి వస్తుందన్న ఆశ లేదు

నేను రెండెకరాలను కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేశా. చీడపీడల నివారణకు వివిధ రకాల మందులు వాడినా ఫలితం లేదు. తెగుళ్ల కారణంగా ఆశించిన దిగుబడి వచ్చే అవకాశం లేదు. పెట్టుబడి సైతం కోల్పోయే పరిస్థితి నెలకొంది.
- సోదాగాని తులసి, రైతు, వలసపల్లి

పోటీలతో విద్యార్థుల మేధస్సుకు పదును

బహుమతులు అందుకున్న విజేతలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తిని వెలికితీసేందుకు 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించడం అభినందనీయమని నూజివీడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి. అనురాధ అన్నారు. శుక్రవారం ఆ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో జె. అనూష బ్లెస్సీ (తొమ్మిదో తరగతి), జి. దర్శిని (తొమ్మిదో తరగతి), బి.శరణ్య (ఎనిమిదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయినితో పాటు ఉపాధ్యాయులు సరళ, సల్మా, రజిత బహుమతులు అందించారు.

ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కార్మికులు, హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన పార్టీ సీపీఐ అని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు చలసాని వెంకట రామారావు, సీనియర్ నాయకుడు కొమ్మన నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సీపీఐ శత వార్షిక దినోత్సవాన్ని నూజివీడు అమరభవన్‌లో పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందన్నారు.

శిర్డీకి పాదయాత్రగా ఏపీ బృందం

పెనుబల్లి, న్యూస్‌టుడే: ఏపీలోని ఏలూరు జిల్లా పెద్దవేగి మండలం లక్ష్మీపురం గార్డెన్స్ నుంచి ఈనెల 22న 47 మంది సాయి భక్తులు కాలినడక శిర్డీకి యాత్రగా బయలుదేరారు. వీరి పాదయాత్ర శుక్రవారం ఉదయానికి ఖమ్మం జిల్లా వీఎం బంజరేకి చేరుకోవడంతో సాయి ట్రస్ట్ నిర్వాహకులు వడిత్యా వెంకటేశ్వరరావు వారికి అల్పాహారం అందించారు. టేకులపల్లిలో సాయి భక్తులకు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లను మరికొందరు దాతలు చేశారు. తమ పాదయాత్ర 45 రోజులు, 1050 కిలోమీటర్లు సాగుతుందని, వచ్చే ఏడాది ఫిబ్రవరి 4న శిర్డీకి చేరుకుంటామని తెలిపారు.

స్వచ్ఛ ప్రతిజ్ఞలు.. చెత్త పనులు

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలి. తడి, పొడి చెత్తను వేరుచేసి కార్మికులకు అందించాలి. ఇంటి చుట్టుపక్కల నీరు చేరకుండా చూసుకోవాలి.. ఇవీ గ్రామాల్లో ప్రజలకు అధికారులు తరచూ చెబుతున్న మాటలు. అంతేకాకుండా వారితో ప్రతిజ్ఞలు సైతం చేయిస్తున్నారు. మరోవైపు పల్లెల్లో పారిశుద్ధ్యం నిర్వహణను మాత్రం పట్టించుకోవడం లేదు. పంచాయతీల్లో ఉత్పత్తయ్యే చెత్త సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు ఆదాయం సమకూర్చాలన్న ఉద్దేశంతో అప్పట్లో తెదేపా ప్రభుత్వం చెత్త నుంచి సంపద సృష్టి తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ముసునూరు మండలంలో పలు చోట్ల సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయి.

రమణక్కపేటలో నిరుపయోగంగా సంపద కేంద్రం

ఎక్కడెక్కడంటే

మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. చింతలవల్లి నుంచి గోగులంపాడు- చెక్కపల్లి నుంచి బాసవరప్పాడు- ముసునూరు నుంచి చింతలవల్లి వైపు వెళ్లే శివారు వద్ద కాట్రేనిపాడు ఎస్సీ కాలనీ వద్ద, రమణక్కపేట శివారు వద్ద రహదారిలో, గుడిపాడు శివారు వద్ద ప్రధాన రహదారుల వెంబడి చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. రోడ్ల పక్కన రోజుల తరబడి చెత్త నిల్వలు ఉండటంతో కుక్కలు, పందులు వాటిని చిందరవందర చేస్తున్నాయి. దీంతో పాటు చెత్తను సంపద కేంద్రాలకు తరలించకుండా రహదారి వెంట పోగేసి పంచాయతీ సిబ్బంది నిప్పు అంటిస్తున్నారు. అటుగా వెళ్లే ప్రయాణికులకు పొగ వ్యాపించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణను వివరణ కోరగా చెత్తను రహదారుల వెంబడి వేయనివ్వకుండా సంపద కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అల్లుకుంటున్న నిర్లక్ష్యం.. పొంచివున్న ప్రమాదం



ముదినేపల్లి, న్యూస్‌టుడే: వడాలి ఇందిరమ్మ కాలనీలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా మారాయి. విద్యుత్తు తీగలు కిందకు గజిబిజిగా వేలాడుతున్నాయి. దీనికి తోడు పిచ్చి మొక్కలు విద్యుత్తు తీగలకు అల్లుకున్నాయి. దీంతో చిన్న గాలి వీచినా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అయి తరచూ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ పూర్ణచంద్రరావును సంప్రదించగా వెంటనే సిబ్బందిని పంపి వాటిని తొలగిస్తామని తెలిపారు.

సంపద కేంద్రం వద్దే చెత్తకు నిప్పు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రతి పల్లెను చెత్త రహిత గ్రామాలుగా తీర్చేందుకు ప్రభుత్వం చెత్త సంపద సృష్టి కేంద్రాలు నిర్మించి వాటికి రంగులు వేసి ముస్తాబు చేసింది. అయినా పలు గ్రామాల్లో మాత్రం వాటిని వినియోగించడం లేదు. కాకరవాడ కేంద్రంలో కేవలం ఖాళీ మందు సీసాలు, ప్లాస్టిక్ వస్తువులు వేస్తున్నారు. మిగిలిన చెత్తంతా కేంద్రం ముందే నిప్పంటించి కాలుస్తున్నారు. నిత్యం ఆరకుండా ఈ మంటలు వెలుగుతూ ప్రజాఆరోగ్యానికి హానికరమైన పొగ వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెత్తకు నిప్పంటించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి జక్రయ్యను సంప్రదించగా వెంటనే పరిశీలించి అలా నిప్పంటిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డైరీ, కాలమానిని విడుదల చేస్తున్న డీఈవో వెంకటలక్ష్మమ్మ, నాయకులు

సేవా పథం.. సామాజిక చైతన్యం

నూజివీడు, న్యూస్‌టుడే: విద్యార్థులు సమాజ సేవ చేస్తూనే తమ భవితకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఎం.సుధాకర్ తెలిపారు. ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ 2, 4, 8, 9 యూనిట్లు శుక్రవారం దత్తత గ్రామాల్లో ప్రత్యేక క్యాంపు నిర్వహించాయి. సేవ, శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. సుంకొల్లు గ్రామంలో యూనిట్-2 విద్యార్థులు వీర్ బాల్ దివస్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి, వీర బాలల త్యాగాలు, దేశభక్తి విలువలపై అవగాహన కల్పించారు. పొలాలకు వెళ్లి రైతులతో ముఖాముఖి చర్చలు నిర్వహించారు.

ఎన్ఎస్ఎస్ క్యాంపులో వాలంటీర్లు, అధ్యాపకులు

గొడుగువారిగూడెంలో యూనిట్-4 వాలంటీర్లు.. పాఠశాల మరుగుదొడ్లు, పాత గోడలను శుభ్రం చేశారు. యానాది కాలనీలో యూనిట్-8 విద్యార్థులు పాఠశాల వద్ద ఉన్న డంపింగ్ యార్డు శుభ్ర పరిచారు. యనమదల గ్రామంలో యూనిట్-9 వాలంటీర్లు చర్చి, అంగన్‌వాడీ కేంద్రం వద్ద స్వచ్ఛ భారత్, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ డా.అమరేంద్ర కుమార్, ఏవో లక్ష్మణరావు, డీన్ చిరంజీవి, దుర్గాభవాని పాల్గొన్నారు.

కొట్లాటపై పరస్పర కేసులు

కలిదిండి, న్యూస్‌టుడే : రెండు కుటుంబాల మధ్య జరిగిన కొట్లాటపై పరస్పర కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వెంకటాపురంలో ఇంటి రవీంద్రబాబు, పద్మావతి దంపతుల నివాసం ఎదురుగా రహదారి పక్కన సిరివెళ్ల రామాంజనేయులు, ఆయన భార్య బజ్జీల బండి నడుపుతున్నారు. తమ ఇంటి ముందు బజ్జీల బండి పెట్టొద్దని రెండ్రోజుల కిందట రామాంజనేయులుకు రవీంద్రబాబు చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం బండి తీయడంతో.. మళ్లీ ఎందుకు బండి పెట్టారని రవీంద్రబాబు, పద్మావతి వాళ్లను గట్టిగా నిలదీశారు. అదే సమయంలో రామాంజనేయులు, ఆయన భార్య వచ్చి కలబడి కొట్టుకున్నారు. దీనిపై వచ్చిన ఫిర్యాదులతో పరస్పర కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : చిన్నారుల నేత్ర ఆరోగ్యం భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమని, గ్రామీణ ప్రాంతాలు, సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి సేవలు ఎంతో అవసరమని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ పేర్కొన్నారు. ఏలూరులో మహాత్మ జ్యోతిబా పులే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో రాజ్యసభ సభ్యుడు సాన సతీశ్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి నేత్రాలు -సంరక్షణ కార్యక్రమం ద్వారా శుక్రవారం విద్యార్థులకు కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టేందుకు ఆరోగ్యం కీలకమన్నారు. ఈ దిశగా ఫౌండేషన్ చేపడుతున్న సేవలు అభినందనీయమన్నారు.

ఏపీటీఎఫ్ దైనందిని విడుదల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ నూతన సంవత్సర దైనందిని, కాలమానినిలను డీఈవో వెంకటలక్ష్మమ్మ శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. రామారావు, బి.రెడ్డిదొర, ఉపాధ్యక్షుడు ఎస్.దొరబాబు, కార్యదర్శి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యాలయంలో.. యూటీఎఫ్ నూతన సంవత్సర దైనందిని, కాలమానినిలను స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. సుభాషిణి, ఆర్.రవికుమార్, కోశాధికారి రంగమోహన్, కార్యదర్శి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించే స్థాయికి ఎదగాలి

కైకలూరు: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు

కైకలూరు, న్యూస్‌టుడే: సమాజంపై బాధ్యతగా వ్యవహరించేలా పిల్లలను పెంచి.. ధైర్య సాహసాలతో దేశం గర్వించే స్థాయికి ఎదిగేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సీడీపీవో వి.దీప్తి అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ ఆదేశాల మేరకు వీర్‌బాల్ దివస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి కైకలూరు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సాహసోపేతమైన పోరాటంతో ప్రాణాలను కోల్పోయిన జొరావర్‌సింగ్, బాబా ఫతేసింగ్‌జీల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పించారు. అంతకు ముందు అంగన్‌వాడీ చిన్నారులను స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలంకరించి వారి దేశానికి అందించిన సేవలను వివరించారు.

ముసునూరు, న్యూస్‌టుడే: నాయకుల ధైర్యసాహసాలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని యువత దేశభక్తితో మెలగాలని ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి అన్నారు. శుక్రవారం వీర్ బాల్ దివస్ కార్యక్రమంలో భాగంగా ముసునూరు బాలికల గురుకుల పాఠశాలలో ఐసీడీఎస్ సిబ్బంది విద్యార్థినులకు జాతీయ నాయకుల గురించి వివరించారు. చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందించారు. అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి పల్లిపాము రాజకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు మండలం అన్నవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర ఆధ్వర్యంలో వీర బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. బాల బాలికలకు వ్యాస రచన, చిత్రలేఖనం, కథ పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం వీరబాల దివస్‌ను సందడిగా నిర్వహించారు. కోడూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాస, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పెయ్యేరులో చిన్నారులు భారతమాత, అంబేడ్కర్, సుభాష్ చంద్రబోస్, పలువురు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. హెచ్.ఎం. పి.లక్ష్మి, ఉపాధ్యాయురాలు సాయిలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు వల్లభనేని రాధ, జె.సరళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు: బహుమతులు అందుకున్న విద్యార్థినులు

వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయం

కైకలూరు: వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

కైకలూరు, న్యూస్‌టుడే: పేదల కోసం నిరంతరం తపించిన నాయకుడు వంగవీటి మోహన రంగా ప్రజల మనసులలో సుస్థిరంగా నిలిచి ఉంటారని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. రంగా వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కైకలూరు, ఆటపాక గ్రామాల్లోని రంగా విగ్రహాలకు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, కూటమి, కాపు సంఘ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి నేత రామిశెట్టి బుజ్జి, భూపేశ్ మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోహన రంగా మెమోరియల్ వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి క్రీడాకారులతో కొంతసేపు వాలీబాల్ ఆడి ఉత్సాహపరిచారు.

మండవల్లి, న్యూస్‌టుడే: పేద, బలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మాజీ శాసనసభ్యుడు వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో మండవల్లి ప్రధాన సెంటర్ వద్ద రంగా వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. పేద మధ్య తరగతి ప్రజల వచ్చిన సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని వివరించారు. లింగాలలో విగ్రహానికి పూల నాయకులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఇందులో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గా ప్రసాద్, సూదాబత్తుల విజయ్‌కుమార్, వర్రె హనుమాన్ ప్రసాద్, గుడివాడ చిట్టిబాబు, సర్పంచి ఝాన్సీ, కోటేశ్వరరావు, బాలాజీ, బాబీ, పాండు, వేణు, పెద్దఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పేదలు, బలహీన వర్గాలకు వంగవీటి రంగా చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నూజివీడు పట్టణం పెద్ద గాంధీ బొమ్మ కూడలిలో వంగవీటి మోహన రంగా విగ్రహానికి మంత్రి కొలుసు పార్థసారథి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా నిలిచి నేటికి వారి గుండెల్లో నిలిచిన గొప్ప నాయకుడు రంగా అని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

కలిదిండి, న్యూస్‌టుడే: పేద, బడుగు, బలహీన వర్గాల పెన్నిధి వంగవీటి మోహన రంగా అని తెదేపా మండలాధ్యక్షుడు పోకల జోగిరాజు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు వల్లభనేని శ్రీనివాస చౌదరి, డీసీ ఛైర్మన్ పేటేటి సత్యనారాయణ పేర్కొన్నారు. కోట కలిదిండిలో శుక్రవారం రంగా వర్ధంతిని నిర్వహించారు. చిట్టూరి రవీంద్ర, నున్న రమాదేవి, లంకా రత్నారావు, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వంగవీటి రంగా వర్ధంతిని నిర్వహించారు. గురజ సెంటరులోని రంగా విగ్రహానికి పర్యాటక అభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొడాలి వినోద్, కూటమి నాయకులు ఏఎన్ బాబు, వీరంకి వెంకయ్య, మోటేపల్లి హనుమ, శ్రీహరిపురం సర్పంచి పరసా విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొని పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ముదినేపల్లి, సింగరాయపాలెంలో వైస్ ఎంపీపీ రాచూరి కుమారి, వైకాపా నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బొమ్మినంపాడు, సింగరాయపాలెం, వైవాక సెంటరులో రంగా వర్ధంతిని నిర్వహించారు.

ఆగిరిపల్లి: విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

(c) eenadu

విందాం.. క్షేమంగా ఉందాం..

ద్విచక్ర వాహనదారులు ఉపయోగించే శిరస్త్రాణం ప్రాణాలకు రక్షణగా ఉంటుందని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ అన్నారు. జగ్గంపేటలో శుక్రవారం సర్కిల్ కార్యాలయం మెయిన్‌రోడ్డు మీదుగా మోటారుసైకిల్ ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సైలు రఘునాథరావు, సతీష్, శివ నాగబాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం**

కల్కిగా... వేణుగోపాలుడు

అలంకరణలో స్వామివారు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని నగరంలోని వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవాలయం వీధిలోని వేణుగోపాల స్వామి కల్కి అవతారంలో పూజలందుకున్నారు. మెయిన్‌రోడ్డు రామాలయంలో రజత దశావతార అలంకార మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామిని శ్రీకృష్ణావతారంలో అలంకరించారు. టూటౌన్ కల్యాణ వేంకటేశ్వరస్వామి తదితర ఆలయాల్లో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, సామూహిక తిరుప్పావె, పారాయణలు జరిగాయి.

పిఠాపురంలో సంబరాలు.. కాకినాడలో పడవ పోటీలు

సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

మాట్లాడుతున్న కలెక్టర్ షాన్ మోహన్. చిత్రంలో జేసీ భరత్

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: జనవరిలో పిఠాపురం, కాకినాడల్లో జరిగే సంక్రాంతి సంబరాలను తెలుగు సంప్రదాయం వెల్లివిరిసేలా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ షాన్ మోహన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం టూరిజం, మత్స్యశాఖల ఆధ్వర్యంలో సంబరాల నిర్వహణ ప్రణాళికపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ తేదీలను త్వరలో నిర్ణయిస్తామని, సంప్రదాయ, జానపద కళారూపాలతోపాటు భరతనాట్యం, కూచిపూడి, శాస్త్రీయ కళా ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కాకినాడ జగన్నాథపురం వద్ద ఉప్పుటేరులో రెండురోజులపాటు బోట్ రేసింగ్ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. జేసీ అపూర్వ భరత్, డీఆర్వో జె.వెంకటరావు, టూరిజం అధికారి, జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణ్, మత్స్యశాఖ జేడీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక.. పక్కా ప్రణాళిక

- ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలు
- భూముల కేటాయింపునకు కార్యాచరణ

ఈనాడు, కాకినాడ: విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో పలు కంపెనీలు కాకినాడ జిల్లాలో సుమారు రూ.58 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంఒయూలు కుదుర్చుకున్నాయి. వాటిని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి కావాల్సిన సదుపాయాలపై సమాచారం సేకరిస్తున్నారు. భూముల కోసం అన్వేషణ మొదలుపెట్టిన ఏపీఐఐసీ అధికారులు, తొలుత ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడున్నాయో గుర్తిస్తున్నారు.

1500 ఎకరాలు అవసరం..

- ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు సుమారు 1,500 ఎకరాలు అవసరమన్నది అంచనా. ప్రస్తుతం జిల్లాలో పారిశ్రామిక భూ బ్యాంకు పదుల ఎకరాల్లోనే ఉంది.

- ఏఎం గ్రీన్ మెటల్స్ ఇప్పటికే నేమాం సమీపంలో మూతపడిన స్పెక్ట్రం గ్యాస్ కంపెనీ భూములు కొనుగోలు చేసింది. అదనంగా 250 ఎకరాలు కావాలని కోరుతుండడంతో పిఠాపురం మండలంలో పరిశీలిస్తున్నారు.

రూ.2 వేల కోట్లతో విస్తరించనున్న కోరమాండల్ ఎరువులు పరిశ్రమ

- కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎరువుల పరిశ్రమ విస్తరణకు వెయ్యి ఎకరాలు అవసరం. ఈ కంపెనీ హరిత ఎరువులు, ఫాస్పేట్ ఆధారిత ప్రత్యేక రసాయనాలు, విద్యుత్తు వాహనాలకు అవసరమైన ఇంటర్మీడియట్స్‌ను తయారు చేయనుంది. పోర్టు పరిసరాలు, రైల్వే లైన్‌కు సమీపంలో తమకు భూములు కేటాయించాలని కోరుతున్నారు.

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కుదుర్చుకున్న ఎంవోయూల వివరాలు

కంపెనీ	రంగం	పెట్టుబడి (రూ.కోట్లలో)	ఉపాధి
త్రిష్ట్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్	రసాయనాలు	200	50మందికి
ఏఎం గ్రీన్ మెటల్స్	మెటల్స్, అల్లాయ్ ఇండస్ట్రీస్	44,000	3,000
పాంజియా డేటా	ఐటి	6,000	150
కె సెజ్ పార్క్	రసాయనాలు	5,000	1,000
కోరమాండల్ ఇంటర్నేషనల్	రసాయనాలు	2,000	1,500
గ్రీన్ కోక్ ఎనర్జీ ప్రైవేట్ లి..	మెటల్స్, అల్లాయ్ ఇండస్ట్రీస్	700	200
ఆకెమ్	పెట్రో కెమికల్స్	250	200

- పాంజియా డేటా ఐటీ కంపెనీ కోసం ఆటోనగర్ సమీపంలోని ఐటీ సెజ్‌లో ఖాళీగా ఉన్న 6.2 ఎకరాలు కేటాయించాలని భావిస్తున్నారు. మరో 3.93 ఎకరాలు డీనోటిఫై చేసి ఇచ్చే యోచన ఉంది.

- ఆకెమ్ న్యాచురల్ గ్యాస్ కంపెనీకి కొమరగిరిలో గతంలో ఇళ్ల స్థలాలకు కొనుగోలు చేసి వదిలేసిన 29.79 ఎకరాలు ఇవ్వాలన్నది యోచన.

- గ్రీన్ కోక్ ఎనర్జీ, గ్రీన్ ఆసియా ఇంపెక్స్ కంపెనీలకు కాకినాడ సెజ్‌లోనే 150 ఎకరాలు కేటాయించనున్నారు. ఏపీఐఐసీ అధికారులతో కలిసి కసరత్తు చేస్తున్నట్లు పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ గణపతి తెలిపారు.

రొయ్యకు బీమా.. రైతుకు ధీమా

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

రొయ్యల సాగు కత్తిమీద సాము లాంటిది. అన్నీ అనుకూలిస్తే లాభాల పంటే. దురదృష్టం కొద్దీ తెగుళ్లు, వైపరీత్యాలతో పంట దెబ్బతింటే కోలుకోవటం కష్టమే. సాధారణ వ్యవసాయ పంటలు సాగుచేసే రైతులకు బీమా సదుపాయం, పెట్టుబడి రాయితీలు అందుతాయి. రొయ్య రైతులకు అటువంటి తోడ్పాటు లేదు. ఈ నేపథ్యంలో జాతీయ బీమా రంగ సంస్థ రొయ్యల సాగుకూ బీమాను ప్రవేశపెట్టింది. అగ్రి కల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ఏఐసీ) ఆధ్వర్యంలో ఆక్వా రైతుల బీమా పాలసీ-2025ని అమల్లోకి తెచ్చింది.

ఎకరాకు రూ.12వేలు ప్రీమియం..

జాతీయ ఆక్వా కల్చర్ అథారిటీ ద్వారా అనుమతులు పొందిన చెరువుల్లో సాగు చేసే రొయ్యల పంటకు బీమా వర్తిస్తుంది. ఇందుకు ఎకరాకు రూ.12 వేల వరకు ప్రీమియం కింద చెల్లించాల్సి ఉంది. వెనామీ, టైగర్, స్కాంపీ రొయ్యల సాగుకు బీమాను అమలు చేస్తున్నారు. తుపానులు, వరదలు, అధిక ఉష్ణోగ్రతలు, వ్యాధులు ప్రబలినప్పుడు బీమా అందుతుంది.

రూ.3 లక్షల వరకు పరిహారం..

నష్టం తీవ్రతను బట్టి రూ.3లక్షల వరకు పరిహారం అందుతుంది. సాగుకు పెట్టిన పెట్టుబడి ఖర్చులో 6.5 శాతం ప్రీమియం కింద చెల్లించాల్సి ఉంటుంది. సాగు ప్రారంభమైన 15 రోజుల నుంచి 130 రోజుల వరకు బీమా వర్తిస్తుంది. తగిన దస్త్రాలు, అనుమతులు ఉన్న చెరువులకు మాత్రమే ఈ సదుపాయాన్ని కల్పిస్తారు. అనధికార సాగు చేసేవారికి ఈ ప్రయోజనం అందదు. బీమా సంస్థ కాకినాడ జిల్లా ప్రతినిధిని 98662 17638 నంబరులో సంప్రదించి ఆక్వా బీమాను పొందొచ్చు. వివరాలకు సమీప మత్స్యశాఖ కార్యాలయాలు, రైతు సేవా కేంద్రాలను సంప్రదించొచ్చు.

సద్వినియోగం చేసుకోవాలి..

ఆక్వా రైతులు వర్షాలు, వరదలు, తెగుళ్లతో తరచూ రొయ్య పంట దెబ్బతిని, రైతులు నష్టపోతున్నారు. ఇటువంటి సమయంలో బీమా దన్నుగా నిలుస్తుంది. అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి.

- వి.కృష్ణారావు, జిల్లా మత్స్యశాఖాధికారి, కాకినాడ

మోగిస్తే.. జరిమానా మోతే!

న్యూస్‌టుడే, మసీదుసెంటర్ (కాకినాడ)

ఖరీదైన అధిక సీసీ ఇంజిన్ కలిగిన ద్విచక్ర వాహనాలు కొనే యువత.. వాటికి అదనపు హంగులతోపాటు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు అమర్చుకుంటున్నారు. వాటినుంచి వచ్చే ధ్వనికి రహదారులపైకి వచ్చేవారు హడలిపోతున్నారు. వెరసి శబ్ద, వాయు కాలుష్యాలతో ఇబ్బంది తప్పడం లేదు. ట్రాఫిక్ పోలీసులు, రవాణాశాఖ అధికారులు ఎన్ని కేసులు నమోదు చేస్తున్నా, అవగాహన కల్పిస్తున్నా మార్పు రావడం లేదు. మెకానిక్‌లను హెచ్చరిస్తున్నా.. సమస్యకు పరిష్కారం శూన్యంగా ఉంది.

ఇటీవల పోలీసులు తనిఖీల్లో తొలగించిన అధిక శబ్దాలు చేసే సైలెన్సర్లు

- మనిషి చెవి వినగలిగే శబ్దం : 35 డెసిబెల్స్
- మాడిఫైడ్ సైలెన్సర్లు విడుదల చేసే శబ్దం: 55 నుంచి 70 డెసిబెల్స్‌పైగా..

జిల్లా కేంద్రంలో మరీనూ..

కాకినాడ నగరంలో ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలల జోన్లు ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటిచోట్ల నిబంధనల ప్రకారం.. హారన్ కొట్టకూడదు. కానీ అధిక శబ్దాలతో వాహనాలు వెళుతుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు

పరీక్షల వేళ ప్రభావం..

రానున్న రెండు నెలల్లో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. మాడిఫైడ్ సైలెన్సర్ల ద్వారా విడుదలయ్యే శబ్దంతో విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతినే అవకాశాలు అధికం. ఇటీవల పోలీసులు శబ్ద కాలుష్యం చేస్తున్న ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, కౌన్సెలింగ్ చేస్తున్నా.. ఫలితం ఉండడం లేదు. నిబంధనలు పాటించనివారికి జరిమానాలు విధిస్తున్నామని ట్రాఫిక్ సీఐలు రమేష్, రామారావు తెలిపారు.

కాకినాడ ట్రాఫిక్-I, 2 స్టేషన్ల పరిధిలో మూడేళ్ల వివరాలివీ..

ఏడాది	కేసులు	జరిమానా(రూ.లలో)
2023	982	9,82,000
2024	992	9,92,000
2025(నేటికి)	747	11,06000

రుసుము కట్టించుకున్నా.. స్మార్ట్‌కార్డులేవీ?

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

రవాణా శాఖలో ఇదీ తీరు

డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ కార్డులకు సంబంధించి రిజిస్ట్రేషన్ సమయంలోనే రుసుం కట్టించుకుంటున్న రవాణాశాఖ వాటి జారీలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోంది. స్మార్ట్‌కార్డుల పేరిట వీటి జారీకి రూ.200, పోస్టల్ ఛార్జి కింద రూ.20 చొప్పున వసూలు చేస్తూ పోస్టల్ ద్వారా నేరుగా ఇంటికే పంపించేవారు. కార్డులు ప్రింట్ కాకపోవడం, పోస్టల్ ఆలస్యం వంటి కారణాలతో రెండు, మూడు నెలలైనా కార్డు చేతికి రాని పరిస్థితి నెలకొంది. 2023, 2024లో జిల్లాలో దాదాపు 90 వేలకుపైగా ఆర్సీ, డ్రైవింగ్ కార్డులకు ఫీజులు వసూలు చేసి, జారీ చేయలేదు.

ఇప్పటికీ ఇదే తంతు

2025 అక్టోబరు వరకు జిల్లాలో ద్విచక్ర వాహనాలు 4,35,438, కార్లు 43,372, ఆటోలు 13,726, గూడ్స్ ఆటోలు 13,741, ఇతర వాహనాలు కలిపి మొత్తం 5,27,275 వాహనాలున్నాయి. వాహనాల లైసెన్సు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌కు ఆన్‌లైన్‌లో చలానా నగదు చెల్లింపు జరిగే సమయంలోనే స్మార్ట్ కార్డు కోసం రూ.220 వసూలు చేస్తున్నారు. ఇవి మాత్రం చేతికి రావడం లేదు. దీంతో వాహనదారులు ఆయా పత్రాలను ఆన్‌లైన్ సెంటర్లలో రూ.100 చెల్లించి ప్రింట్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోంది. తనిఖీ చేసేటప్పుడు పోలీస్ లేదా రవాణా శాఖ అధికారులకు డౌన్‌లోడ్ చేసిన పత్రాలు చూపించాల్సి వస్తోంది. సొమ్ము కట్టించుకుని, కార్డులెందుకు ఇవ్వరని పలువురు కార్యాలయానికి వచ్చి సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. ఇది తమ పరిధిలోని లేదని, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే సమస్య ఉందని చెప్పి వారు తప్పించుకుంటున్నారు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

సముద్ర కోతకు గురైన ఉద్యానం

పర్యాటక వసతులు కరవు

అంతర్వేది, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న అంతర్వేది తీరంలో పర్యాటక వసతులు కరవయ్యాయని సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పురాతన లక్ష్మీనరసింహస్వామి, పార్వతీ నీలకంఠేశ్వరుడు, అరుంధతివశిష్ఠుల ఆలయాలు ఉన్నాయి. విశాలమైన సముద్ర తీరం, సాగర సంగమం, చూపరులను కట్టిపడేసే దీపస్తంభం, బోటింగ్, మినీ ఫిషింగ్ హార్బర్ ఇలా పర్యాటకానికి కావలసిన అనేక వనరులు ఉన్నాయి. వనరులున్నా సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు.

ఇవిగో సమస్యలు: ◆ తీర ప్రాంతం వెంబడి పచ్చని సరుగుడు తోటలు, ఇసుక తిన్నెలు ఉన్నాయి. వాటి వెంబడి సందర్శకులు కూర్చోవడానికి బెంచీలు, నీడకు విడిది గొడుగులు, గుడారాలు లేవు. వీటిని ఏర్పాటు చేయాలి. ◆ పిల్లలు ఆడుకోవడానికి ఆటపరికరాలు, పార్కులు, విశ్రాంతి గదులు లేవు. గత మూడేళ్ల కిందట దీపస్తంభం వద్ద కేంద్ర ప్రభుత్వం రూ.90లక్షలతో నిర్మించిన పార్కు వినియోగంలోకి రాకుండానే సముద్ర కోతకు గురైంది. ఇక్కడకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం లేదు. ◆ దుస్తులు మార్చుకోవడానికి వసతులు లేవు. ◆ తాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఇంటి నుంచి తెచ్చుకోవలసిన పరిస్థితి. ◆ బీచ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చోరీకి గురయ్యాయి. కొత్తవి ఏర్పాటు చేయలేదు. ◆ రాత్రి సమయంలో విద్యుత్తు దీపాలు లేక అంధకారంగా ఉంటుంది.

టెంపుల్ టూరిజంగా ఏర్పాటు చేస్తాం..

అంతర్వేది పరిసర ప్రాంతాలను టెంపుల్ టూరిజంగా తయారు చేయడానికి ప్రణాళికను తయారు చేశాం. ముందుగా సందర్శకులు రావడానికి అన్ని రోడ్లను వెడల్పు చేసి వేయడానికి కృషిచేస్తున్నాం. సందర్శకులు రెండు నుంచి మూడు రోజులు ఇక్కడే ఉండేలా వసతులు కల్పిస్తాం. లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు అయ్యేంతవరకు ఉండేలా కృషి చేస్తున్నాం.

- దేవ వరప్రసాద్, ఎమ్మెల్యే, రాజోలు

వాట్సాప్ సేవలా? తెలియవండి!

'మన మిత్ర'పై చైతన్యం పెరగాల్సిన ఆవశ్యకత

ఈనాడు, కాకినాడ: మూడు నెలల క్రితం పెద్దాపురం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు మన మిత్ర వాట్సాప్ సేవల గురించి మీకు తెలుసా? అని సభకు వచ్చిన ప్రజలను ప్రశ్నించారు.. అవగాహన కల్పించకుంటే ఎట్లా అంటూ అక్కడున్న ఉన్నతాధికారులనూ ఆయన ప్రశ్నించారు. ఆ తర్వాత హడావిడిగా కొన్ని చోట్ల కార్యక్రమాలు నిర్వహించినా ఆ స్పందన సరిపోదు. ఈ సేవలపై ఇటీవల ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే చేపట్టగా ఉమ్మడి జిల్లాలో మూడొంతుల మంది నుంచి తెలియదనే సమాధానం వచ్చింది.

ఇంటి నుంచే సేవలు పొందే అవకాశమున్నా చాలామంది ఇప్పటికీ చిన్నచిన్న పనులకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

వాట్సాప్ నెంబర్: **9552300009**

మన మిత్రలో ప్రభుత్వశాఖలు: **36**

అందుబాటులో సేవలు: **700 పైనే**

జిల్లాల వారీగా (శాతాల్లో)	వాట్సాప్ సేవల గురించి తెలుసా		మన మిత్ర ఎప్పుడైనా వాడారా?	
	అవును	లేదు	అవును	లేదు
కాకినాడ	29	71	19.2	80.8
తూర్పుగోదావరి	29.2	70.8	19.7	80.3
కోనసీమ	27.5	72.5	17.5	82.5

ఏయే శాఖల్లో సేవలంటే..

విద్య, వ్యవసాయం, స్కిల్ డెవలప్‌మెంట్, కర్మాగారాలు, అగ్నిమాపకశాఖ, మత్స్య, ఉద్యానవన, జైలు, జ్ఞానభూమి, లీగల్ మెట్రాలజీ, మెప్మా, పంచాయతీ రాజ్, దేవాదాయ, విద్యుత్తు శాఖ, ఆరోగ్యకార్డులు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, క్రీడాప్రాధికార, పౌరసేవలు, మహిళా శిశుసంక్షేమ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలకు సంబంధించినవి.

ఎలా వినియోగించాలి

వాట్సాప్ నంబర్‌లో 'హాయ్' అని టైప్ చేస్తే 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర సహాయక సేవ మన మిత్రకు స్వాగతం. మీకు కావల్సిన పౌరసేవను ఎంచుకోండి' అని వస్తుంది. క్లిక్ చేస్తే ఆ సేవ పొందడానికి అవసరమైన సమాచారం అడుగుతుంది. నింపి సబ్‌మిట్ చేస్తే నిర్ణీత సమయంలో అధికారి సంతకంతో ధ్రువపత్రం పీడీఎఫ్ రూపంలో వాట్సాప్‌కు వస్తుంది.

ముక్కోటికి అన్నవరంలో పటిష్ఠ ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఈవో

అన్నవరం: ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులకు ఆరోజు తెల్లవారుజామున 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నివేదన, పంచహారతులు అనంతరం 5 గంటల నుంచి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. రద్దీకి అనుగుణంగా సాయంత్రం 5 గంటల వరకు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 11 గంటలకు వెండి రథంపై ప్రాకార సేవ, రాత్రి 7 గంటలకు కొండ దిగువున గరుడ వాహన సేవ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వాడపల్లికి 4 వరుసల రహదారి

అమలాపురం కలెక్టరేట్: వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ర.భ శాఖ, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆలయ సమీపంలోని కాలువ గట్టు నుంచి గుడి వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 1.5 కి.మీ. భూసేకరణకు రూ.6 కోట్లు అవసరమని అంచనా వేస్తున్నామన్నారు. రోడ్డు నిర్మాణానికి మరో రూ.15 కోట్లతో అంచనాలు రూపొందిస్తున్నామన్నారు. బస్ స్టేషన్, వాహనాలు నిలిపేందుకు సౌకర్యాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

శ్రద్ధాంజలి



పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ గారు

శ్రీశాంతి ఆశ్రమం, ప్రత్తిపాడు మండలం

శ్రీశాంతి ఆశ్రమం : శ్రీశాంతి ఆశ్రమ ఆధ్యాత్మిక అధిపతి జ్ఞానేశ్వరీ మాతాజీ ది.26-12-2025 (శుక్రవారం) ఉ॥ గం॥ 6:40 ని॥లకు భగవంతుని సాన్నిధ్యం చేరుకున్నారు.

అచంచలమైన అంకిత భావం, సంపూర్ణ శరణాగతి, స్వచ్ఛమైన ప్రేమ తత్త్వం, మూర్తీభవించిన అమృతత్వ రూపం. మరువలేనిది మాతాజీ రూపం.

తాత్కాలికమైన భౌతిక దేహాన్ని విడిచినా ఆమె దివ్య చైతన్యం, అమూల్యమైన బోధనలు, అనంతమైన ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మనకు మార్గదర్శకంగా నిలిచి, మన జీవితాలను ప్రకాశింపజేస్తూనే ఉంటాయి.

శ్రీస్వామి ఓంకార్ గారి ద్వారా స్థాపించబడిన ది మిషన్ ఆఫ్ పీస్ - శ్రీశాంతి ఆశ్రమం, తోటపల్లి కొండలు, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క ఆధ్యాత్మిక అధ్యక్షులయిన పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ వారి దివ్య భౌతిక కాయానికి అంత్యాష్టి శనివారం అనగా ది.27-12-2025 ఉదయం 10.30 గం॥లకు ఆశ్రమ ప్రాంగణంలో జరుగును.

కార్యనిర్వాహక సభ్యులు మరియు శ్రీశాంతి ఆశ్రమం భక్తులు

(c) eenadu

రజక కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రజక కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రజక కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబర్ 2025, శనివారం), రేపు (28 డిసెంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

తపాలా కౌంటర్ బుకింగ్ పనివేళల పెంపు

గాంధీనగర్, న్యూస్‌టుడే: తపాలా వినియోగదారుల సౌకర్యార్థం కాకినాడ జిల్లాలోని పలు తపాలా కార్యాలయాల్లో బుకింగ్ కౌంటర్ పనివేళలను పెంచుతున్నట్లు కాకినాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె. కృష్ణ తెలిపారు. ఏపీఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, గాంధీనగర్ తపాలా కార్యాలయంలో 9 నుంచి 3.30 వరకు, ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని కార్యాలయంలో 8.30 - 3.30, జగన్నాథపురంలో 9 - 3.30 వరకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. జగ్గంపేటలో ఉదయం 8 నుంచి 2.30 వరకు, పెద్దాపురంలో 9 - 3.30 వరకు సేవలు అందిస్తారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆకట్టుకున్న ఆభరణాల ప్రదర్శన, విక్రయాలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులోని జేకే గార్డెన్స్‌లో మూడు రోజులపాటు జరుగనున్న పాన్ ఇండియా జ్యువెల్ షో ప్రదర్శన, విక్రయాలను పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. సంస్థ నిర్వాహకులు సజ్జ అన్నపూర్ణ, నిరంజన్ మాట్లాడుతూ 25కుపైగా ఎక్కువ రకాల బ్రాండెడ్ జ్యువెలరీ స్టాల్స్ ప్రదర్శనలో ఉంచామన్నారు. బంగారం, వజ్రాభరణాలు కొనుగోలుకు జైపూర్, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వెళ్లనవసరం లేకుండా ప్రఖ్యాతిగాంచిన సంస్థల నిర్వాహకులు తమ ఆభరణాలను ప్రదర్శనలో ఉంచారన్నారు. మహిళలకు ఆకర్షణీయమైన మోడళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8 వరకు ఈ ప్రదర్శన ఉంటుందని, ఉచిత ప్రవేశం కల్పించినట్లు చెప్పారు.

జ్యోతి వెలిగించి ప్రదర్శన ప్రారంభించిన మంత్రి దుర్గేష్, చిత్రంలో సంస్థ నిర్వాహకులు

నిర్మాల్యం పత్రితో ఉత్పత్తులపై అభ్యంతరం

అన్నవరం: వ్రతాల వద్ద నుంచి వచ్చే పత్రి నిర్మాల్యం ద్వారా తయారు చేసిన ఉత్పత్తులు కొన్ని అన్నవరంలో విక్రయించడం చర్చనీయాంశమవుతోంది. నిర్మాల్యం పత్రితో తయారుచేసిన పలు ఉత్పత్తులు రత్నగిరిపై అమ్మకానికి దుకాణం ఏర్పాటుకు ఈ ఏడాది జులైలో టెండర్లను ఆహ్వానించారు. ఓ వ్యాపారి హక్కు దక్కించుకున్నారు. నిర్మాల్య పత్రితో ఫినాయిల్, కాళ్ల పగుళ్ల క్రీం, ఫేస్‌ప్యాక్ తదితరాలు ఉండటం చర్చకు దారితీసింది. అనుమతులు పొందిన దుకాణదారుడు ఫినాయిల్ అమ్మకాలు చేస్తున్నారని గుర్తించిన అధికారులు వీటిని శుక్రవారం నిషేధించారు. ఈ విషయమై ఈవో త్రినాథరావు మాట్లాడుతూ.. అప్పటి టెండరు షెడ్యూల్, నిబంధనలు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు నగదు బహుమతి

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రా యువసంకల్పం 2025 మారథాన్ రీల్స్ పోటీలో ప్రతిభ చూపిన కాట్రావులపల్లికి చెందిన ఫొటోగ్రాఫర్ మంతె గణేష్‌కు రూ.50వేల నగదు బహుమతితో పాటు సర్టిఫికేట్, మెమెంటోను యువజన శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రదానం చేశారు. ఏఐ టెక్నాలజీలో నాలుగు విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో మై నేమ్ ఈజ్ ఏఐ అనే రీల్‌ను ప్రదర్శించిన గణేష్‌కు తృతీయ బహుమతి లభించింది. ఏఐ టెక్నాలజీతో అనుకూలతలు, ప్రతికూలతలపై యువతకు సందేశం ఇచ్చారు.

మంత్రి నుంచి ధ్రువపత్రం అందుకుంటున్న గణేష్

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

వందేమాతరం నాణెం @ 150

గాంధీనగర్, న్యూస్‌టుడే: భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహా మంత్రమైన వందేమాతరం గీతం రూపుదిద్దుకుని 150 సంవత్సరాలు (1875-2025) అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 150 రూపాయల ప్రత్యేక స్మారక నాణెం విడుదల చేసింది. 32గ్రాముల బరువు కలిగిన దీనిని నికెల్, రాగి, జింక్ మిశ్రమ లోహాలతో తయారు చేశారు. కాకినాడకు చెందిన జానకి రామ్ చౌదరి దీనిని రూ.1500 వెచ్చించి మింట్ నుంచి సేకరించారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితోపాటు దేశభక్తి, మన సాంస్కృతిక వారసత్వాన్ని చాటే ఇటువంటి అరుదైన నాణేన్ని సేకరించడం గర్వంగా ఉందన్నారు.

26 కిలోమీటర్లు.. 7 గంటలు

● ఎమ్మెల్సీ రాజశేఖరం పాదయాత్ర

తాళ్లరేవులో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం చిరకాలం ఉండాలని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ. పోలవరం మండలం జి.వేమవరంలోని ఆయన స్వగృహం నుంచి పాదయాత్ర ప్రారంభించి తాళ్లరేవు మండలం పటవల పంచాయతీ కొత్తూరు మహాలక్ష్మమ్మ ఆలయానికి శుక్రవారం మధ్యాహ్నం చేరుకున్నారు. 26 కిలోమీటర్ల మేర ఏడు గంటల పాటు పాదయాత్ర చేశారు. తాళ్లరేవులో తెదేపా మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావుతో పాటు తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. పటవల వద్ద ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సంఘీభావం తెలిపి కొంతదూరం ఎమ్మెల్సీతోపాటు నడిచారు. తాళ్లరేవులో రాజశేఖరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం, కూటమి ప్రభుత్వ పాలన సుస్థిరంగా ఉండాలని కోరుతూ పాదయాత్ర చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మందాల గంగసూర్యనారాయణ, నడింపల్లి వినోద్, వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి, విత్తనాల కరిమిలస్వామి, అత్తిలి బాబూరావు, యనమండ్ర విజయకుమార్, వుంగరాల వెంకటేశ్వరరావు, వేగేశ్న భాస్కరరాజు, టిళ్లపూడి నాగేశ్వరరావు, కొత్తూరు కాశీ ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'ఈనాడు' క్రికెట్ పోటీలు

■ ఈఎస్ఎల్ ట్రోఫీలో సత్తా చాటేందుకు సిద్ధమైన యువ క్రికెటర్లు

■ ముస్తాబైన జీజీయూ కళాశాల క్రీడా మైదానం

రాజానగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 (ఈఎస్ఎల్) క్రికెట్ పోటీలు నేటి (శనివారం) నుంచి రాజానగరం సమీపంలోని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయూ) (గైట్) క్రీడా మైదానంలో ప్రారంభం కానున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు 'ఈఎస్ఎల్' వేదికగా నిలుస్తుంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ ఇప్పటికే అతిపెద్ద టోర్నీగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న ఈ మెగా ఈవెంట్‌లో భాగస్వాములయ్యేందుకు యువ క్రికెటర్లు ఉత్సాహంగా ఉన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో ప్రతిభ చూపి, ప్రత్యర్థులపై పైచేయి సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు జీజీయూ క్రీడా మైదానంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

నేటి మ్యాచ్‌లు:
గ్రౌండ్-1లో మ్యాచ్ – 1: ఉదయం 11 గంటలకు కైట్-2 ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల × పీఆర్ గవర్నమెంట్ కళాశాల
మ్యాచ్ – 2: మధ్యాహ్నం ఒంటి గంటకు ఆదిత్య యూనివర్సిటీ× వివేకా డిగ్రీ కళాశాల

రేపటి మ్యాచ్‌లు (28-12-25):
గ్రౌండ్-1లో జరిగే మ్యాచ్‌లు
మ్యాచ్ – 1: ఉదయం 8 గంటలకు వికాస్ ఫార్మాస్యూటికల్ × ఐడియల్ కళాశాల (ఇంద్రపాలెం)
మ్యాచ్ – 2: ఉదయం 11 గంటలకు జీఎస్ఎల్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫీ (రాజమహేంద్రవరం) × ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల
మ్యాచ్ – 3: మధ్యాహ్నం 2 గంటలకు బీవీసీ కోనసీమ (భట్లపాలెం) × ఆదిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాల (కాకినాడ)
గ్రౌండ్-2లో మ్యాచ్ – 4: ఉదయం 8 గంటలకు రంగరాయ మెడికల్ కళాశాల (కాకినాడ) × చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కాకినాడ) మ్యాచ్ – 5: ఉదయం 11 గంటలకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ (పీజీ) (రాజమహేంద్రవరం) × ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (కాకినాడ)

EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall – The joy of life
Gift Partner: KL University (Deemed to be University)
Regional Sponsor: GGU Godavari Global University Rajamahendravaram, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat
Medical Partner: GSL
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు ఈతరం క్లబ్

ప్రేమమూర్తి.. శాంతిస్ఫూర్తి

● జ్ఞానేశ్వరి మాతాజీ ఆధ్యాత్మిక ప్రయాణం

న్యూస్‌టుడే–ప్రత్తిపాడు

తొమ్మిదేళ్ల వయసులో మావయ్య ఆశ్రమం చూడటానికి వచ్చిన చిన్నారి తర్వాతి కాలంలో ఆధ్యాత్మిక శక్తిగా మారారు. ఆశ్రమ నినాదానికి, ఆశయానికి నిలువెత్తు రూపంగా వెలిగారు. ప్రత్తిపాడు మండలం తోటపల్లిలో ప్రకృతి నడుమ శ్రీశాంతిఆశ్రమం పీఠాధిపతి మాతాజీ సుదీర్ఘ ప్రస్థానం ఇదీ. వృద్ధాప్యంతో శుక్రవారం ఉదయం ఆమె కన్నుమూశారు. ఓంకార స్వామి 1917లో ఆశ్రమాన్ని స్థాపించి పలు శాఖలుగా విస్తరించి 'వ్యక్తి శాంతితో విశ్వ శాంతి'కి బాట వేయగా..1982లో ఆశ్రమానికి పీఠాధిపతిగా మాతాజీ బాధ్యతలు తీసుకున్నారు. జ్ఞానేశ్వరి మాతాజీ 1931 అక్టోబరు 13న జన్మించారు. ఆశ్రమానికి వచ్చేవరకు పెద్దాపురం, చెందుర్తి గ్రామాల్లో తొమ్మిదో ఏటవరకూ గడిపారు. ఓంకార స్వామి.. మాతాజీకి స్వయానా మేనమామ. ఆయనే గురువుగా విద్యనేర్చుకుని ఆశ్రమ వాసులతో అమ్మాజీ అక్కగా అందరి మనసులూ చూరగొన్నారు. స్వామీజీ ప్రసంగాలను రాస్తుండేవారు. ఓంకార స్వామి బోధనలను అన్ని వయసుల వారికి హత్తుకునేలా సరళమైన భాషలో మాతాజీ వివరించేవారు. 1982లో ఓంకార స్వామి మరణానంతరం పీఠాధిపతిగా 43 ఏళ్లపాటు ఆశ్రమం ద్వారా జరిగే విద్య, వైద్య, గోసేవ, ఆధ్యాత్మిక సేవలను విజయవంతంగా నిర్వహించారు.

ఆధ్యాత్మికం..ఆహ్లాదం..

శాంతి ఆశ్రమం 90 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. తోటపల్లి కొండల్లో మాతృఆశ్రమంగా, కాకినాడ, పిఠాపురం, విశాఖపట్టణం, విశాఖ విశ్వశాంతి క్షేత్రం, తమిళనాడు రాష్ట్రం ఊటీ, కోటగిరిలోనూ ఆశ్రమ శాఖలు ఉన్నాయి.. సర్వమత సామరస్యం ఈ ఆశ్రమ చిహ్నం. తోటపల్లిలోని శాంతిఆశ్రమం మారుమూల గ్రామాల కోసం హైస్కూలు వరకూ విద్యను చేరువ చేసింది. పశువైద్యశాల, ప్రజావైద్యశాలను అందుబాటులో ఉంచింది. ఆధ్యాత్మిక పథంలో మానవ సేవకు ప్రేరణగా నిలిచింది. ఏటా జనవరి 21న ఓంకార స్వామి జయంతిని నిర్వహిస్తారు. కరోనా తర్వాత ఆశ్రమం వరకే ఆ వేడుకలను పరిమితం చేశారు.

నేడు అంత్యక్రియలు..

భౌతికకాయాన్ని భక్తులు, స్వామీజీల సందర్శనార్థం ఓంకార మందిరంలో ఉంచారు. శనివారం ఉదయం స్వామి సమాధి ఉన్న మందిరం సమీపంలోనే మాతాజీ కోరిక మేరకు దహనసంస్కారాలు జరుగుతాయని ఆశ్రమ ఉత్తరపీఠాధిపతి వినమ్రానంద సరస్వతి తెలిపారు. ఈ మేరకు ఆశ్రమ ట్రస్ట్ ఛైర్మన్ సాయిబాబా, ప్రతినిధులు నరసింహరాజు, మాతాజీలు శారదానంద ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఉత్తరపీఠాధిపతిగా ఉన్న స్వామి వినమ్రానంద సరస్వతి ఆశ్రమ సేవలకు సారథ్యం వహించనున్నారు.

జ్ఞానేశ్వరి మాతాజీతో ఉత్తరపీఠాధిపతి వినమ్రానంద సరస్వతి

'వర్గ దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారు'

సామర్లకోట, న్యూస్‌టుడే: వర్గ దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తాటిపాక మధు పేర్కొన్నారు. సీపీఐ శత వసంత దినోత్సవం సందర్భంగా శుక్రవారం సామర్లకోటలో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఎగురవేశారు. పట్టణ కార్యదర్శి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో అతిథులు మాట్లాడుతూ భారతదేశం ప్రస్తుతం సంక్షోభంలో ఉందన్నారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. నేతలు బోడకొండ, ప్రసాద్, ఆదినారాయణ, రామకృష్ణ, అన్నవరం, శ్రీను, సుబ్బారావు, సత్యనారాయణ, బాలు, స్టాలిన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మధు

భారతదేశానికి ప్రాణం.. హిందూ ధర్మం

పెద్దాపురం, న్యూస్‌టుడే: భారతదేశానికి ఆత్మ, ప్రాణం హిందూ ధర్మమని బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ అన్నారు. పెద్దాపురం రామారావుపేటలోని శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్ ఆవరణలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసి, మన దేశాన్ని విశ్వగురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పనిచేస్తోందన్నారు. ఈ సభలో విశిష్ట అతిథి విజ్ఞాన బ్రహ్మానంద ఆశ్రమం(గొల్లప్రోలు) నిర్భయానంద స్వామీజీ ప్రసంగించారు. డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, తుమ్మల పద్మజ, భాజపా నేత విశ్వేశ్వరరావు, శ్రీలలితా ఎంటర్‌ప్రైజెస్ అధినేతలు మట్టే శ్రీనివాస్, మట్టే ఆదీష్‌బాబు, శ్రీప్రకాష్ స్కూల్ డైరెక్టర్ విజయప్రకాష్, సీతాదేవి, సత్యశ్రీరామ్, కృష్ణారావు, పద్మరాఘవరావు, రాజేష్‌ఖన్నా, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేదికపై మాట్లాడుతున్న బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ

ప్రసాదం నాణ్యతపై దృష్టి

అన్నవరం: అన్నవరం సత్యదేవుని ప్రసాదం నాణ్యతపై ఈవో త్రినాథరావు దృష్టి సారించారు. ప్రసాదం తయారీ విధానం, వినియోగించే సరకులను డిప్యూటీ కమిషనర్ బాబూరావు, సహాయ కమిషనర్ మంజులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఒక కళాయి ప్రసాదం తయారీకి మరో పావుగంట సమయం పెంచి రుచి, నాణ్యత పరిశీలించారు. ఇలా కొన్నిరోజులు పరిశీలించి నాణ్యత ఎలా ఉందో నిర్ణయిస్తామన్నారు.

చిన్నారి గొంతులో ఇరుక్కున్న ప్లాస్టిక్ వస్తువు

● కాపాడిన జీజీహెచ్ వైద్యులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: చిన్న ప్లాస్టిక్ డబ్బా మింగిన ఎనిమిది నెలల చిన్నారిని కాకినాడ జీజీహెచ్ వైద్యులు సకాలంలో స్పందించి కాపాడారు. మూడు రోజుల కింద అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం దామనపల్లికి చెందిన పండా విజయదుర్గ అనారోగ్యంతో జీజీహెచ్‌లోని న్యూరోమెడిసిన్ విభాగంలో చేరారు. ఆమెకు 8 నెలల పాప ఉంది. తల్లిదండ్రులు బిడ్డను వార్డులోనే ఉంచి శుక్రవారం వైద్యుని వద్దకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఆడుకుంటూ అక్కడ ఉన్న మెంతోప్లస్ బామ్ డబ్బా మింగింది. పక్కనే ఇతర రోగులు గమనించి వెంటనే అత్యవసర విభాగానికి తీసుకెళ్లారు. పాప నోటి నుంచి రక్తం కారుతూ అపస్మారక స్థితిలోకి చేరడంతో అక్కడ విధుల్లో ఉన్న సీఎంవో డాక్టర్ సుష్మ తక్షణమే స్పందించి డా.సత్యవాణి, డా.మాణిక్యం, డా.కాంతిమా సాయంతో పాప గొంతులో అడ్డుపడిన డబ్బాను చాకచక్యంగా బయటకు తీసి, ప్రాణాపాయస్థితి నుంచి కాపాడారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం పీఐసీయూకి తరలించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యం నిలకడగా ఉందని చిన్నపిల్లల వైద్యనిపుణుడు డా.వెంకటేశ్వర్లు తెలిపారు. చిన్నారిని కాపాడిన వైద్యబృందాన్ని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి తదితరులు అభినందించారు.

పీఐసీయూలో చికిత్స పొందుతున్న పాపతో వైద్యనిపుణులు (అంతర చిత్రం) పాప గొంతు నుంచి తీసిన డబ్బా, ఉపయోగించిన పరికరాలు

పోలవరం కాలువ పనులు పరిశీలన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: కొడవలి శివారున పోలవరం కాలువ పనులు చేపట్టేందుకు తురకల కొండ ప్రాంతాన్ని కాకినాడ ఆర్డీవో మల్లిబాబు శుక్రవారం పరిశీలించారు. పోలవరం కాలువకు అండర్ టన్నెల్ నిర్మాణం చేపట్టేందుకు అదనంగా స్థలం అవసరం ఉండగా అక్కడి కొండ ప్రాంతంలో కంట్రోల్ బ్లాస్టింగ్ నిర్వహించేందుకు అధికారులు రూపొందించిన ప్రతిపాదనలు పరిశీలించి సమీక్షించారు. పోతులూరుకు వెళ్లే రోడ్డు మళ్లింపు పనులు చేపట్టే విషయమై చర్చించారు. తహసీల్దార్ రామ్‌కుమార్, పోలవరం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొడవలిలో పర్యటిస్తున్న ఆర్డీవో మల్లిబాబు, అధికారులు

నాసిరకం పెట్రోలు అమ్ముతున్నారని ఆందోళన

● బంకును సీజ్ చేసిన డీఎస్‌వో

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లి ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న భారత్ పెట్రోలు బంకులో నాణ్యతలేని పెట్రోలు విక్రయిస్తున్నారంటూ శుక్రవారం వాహనదారులు ఆందోళనకు దిగారు. రెండ్రోజులుగా ఇదే బంకులో పెట్రోలు కొట్టిస్తున్నామని నాణ్యతలేని ఇంధనం వల్ల వాహనాలు మొరాయిస్తున్నాయని బంకు వద్దకు చేరుకుని నిర్వాహకులను నిలదీశారు. ఈ విషయమై సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ.. పెట్రోలు బంకు, వాహనాల్లో ఉన్న పెట్రోలు నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించి చర్యలు తీసుకుంటామన్నారు. బంకును సందర్శించిన డీఎస్‌వో సత్యనారాయణ ఇక్కడ 100 లీటర్లు పెట్రోలు, 232 లీటర్ల డీజిల్ నిల్వలు అధికంగా ఉన్నాయని, నాణ్యత విషయంలో తేడాలు ఉండడంతో సీజ్ చేస్తున్నామన్నారు.

బంకు వద్ద వినియోగదారుల నిరసన

ఉద్యోగార్థులకు శిక్షణ అభినందనీయం

ఫిజికల్ ఫిట్‌నెస్ గ్రౌండ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీ రాజశేఖరం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చి, పలువురు ఉద్యోగాలు పొందేలా చేయడం అభినందనీయమని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. స్థానిక విద్యుత్‌నగర్‌లోని 'శ్యామ్ పోటీ పరీక్షల శిక్షణ సంస్థ' ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజికల్ ఫిట్‌నెస్ మైదానాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. అదనపు ఎస్పీ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ శిక్షణతో పాటు నైతిక విలువలు, ఆరోగ్యంపై జాగ్రత్తలు, కెరీర్ గైడెన్స్ అంశాల్లో అభ్యర్థులను తీర్చిదిద్దుతున్నారని శ్యామ్ సంస్థ ఛైర్మన్ జి.శ్యామ్, అధ్యాపక బృందాన్ని అభినందించారు.

కాకినాడలో 'బిగ్‌బాస్' విజేత కల్యాణ్ పడాల సందడి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడలోని శ్యామ్ పోటీ పరీక్షల శిక్షణ సంస్థలో శుక్రవారం బిగ్‌బాస్ సీజన్-9 విజేత కల్యాణ్ పడాల సందడి చేశారు. విజయనగరానికి చెందిన ఆయన 2022లో శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొంది ఆర్మీ ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా కల్యాణ్ మాట్లాడుతూ తాను ఇక్కడ నేర్చుకున్న క్రమ శిక్షణ, నిబద్ధత, ఆత్మస్థైర్యం ఈ స్థాయికి తెచ్చాయన్నారు. సంస్థ ఛైర్మన్ శ్యామ్ మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థి విజేతగా నిలవడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కల్యాణ్

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
Leyland Dost Strong-2022 Model-2 Vehicles (1)AP39 UF3415 (2) AP39 UH8617 నెంబర్లు గల వాహనములు ఏ కండిషన్లో ఉన్నాయో అదే కండీషన్లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్. D.No. 76-5-29, గానుగవీధి, గాంధీపురం-2, రాజమండ్రి. ✆ 94409 09764, 85006 67203.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EENADU for Advertisement Contact: 8008597607

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఏ ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 9849138626.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, నరేంద్రపట్నంలో తారురోడ్డుకు ఆనుకుని ఎ. 1-50 సెంట్లు భూమి & జగ్గంపేట ఎంప్లాయీ కాలనీలో స్థలం అమ్మకం. ✆ 9885451111.

PLOT FOR SALE
KAKINADA CITY
262.2 yds, S/F, Plot Ready to Const., in Kakinada Opp. APSP, Jawa Showroom. 30000/- Per Sq.yd. Ph. 8074698885, Whatsapp 6309279691.

KAKINADA RURAL
319 Sq.Yds Residential plot for sale at Rayudupalem, Kakinada. Elec and Bore water available. Ph: 9642870440

JOBS
Wanted Civil Engineers & Supervisors, 3-5 yrs Exp in Buildings & CC Road Works. @ Gokavaram (A.P). Ph No:8888838677, 9422135347.

Wanted B.Com/ M.Com/ MBA Finance/CA IPCC Dropouts to be Work as Field Executive in Tuni in a Reputed Audit Firm. Interested Persons (Male Only) ✆ 70135 11502 or mail: kowthahr@gmail.com.

రాజమండ్రి తమిళనాడు కాంచీపురం పట్టు కేంద్రంలో ఉద్యోగ అవకాశం. మహిళలకు మాత్రమే, జీ: 8 to 10 వేలు, అర్హత: ఇంటర్, ఏదైనా డిగ్రీ. ✆ 9361398511.

నిడదవోలు శంకరాపురం గ్రామంలో హృదయాలయం ఆశ్రమంలో పని చేయుటకు వంటపని చేయుటకు వంటవారు కావలెను. స్త్రీలు మాత్రమే. ఫోన్: 94409 42148, 94418 76034.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000 to 29,000. వ: 18-35. ✆ 77309 58410.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జీలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Ph. No: 96423 75791.

MARKETING/ SALES
360 clean company - FMCG field sales executive min exp 2 yrs - Call: 91009 40494.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-65 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

బీసీ యువతకు రాజకీయ శిక్షణ తరగతులు

కాకినాడ నగరం : వివిధ పార్టీల్లో ఉన్న బీసీ యువతకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు యనమదల రవి తెలిపారు. స్థానిక బీసీ సంఘ కార్యాలయంలో శుక్రవారం జిల్లాకు చెందిన బీసీ సంఘ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆదివారం రావులపాలెం సమీపంలోని ఈతకోటలో జరగనున్న బీసీ ఐక్య వేదిక బహిరంగ సభకు జనసమీకరణపై చర్చించారు. పెంకే రాజు, అనసూరి సతీష్, కర్రి శ్రీను, పెంకే వెంకటలక్ష్మి, వాసంశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరం

సాంబమూర్తినగర్(కాకినాడ), మసీదు సెంటర్, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని టూటౌన్ సీఐ ఎం.అప్పలనాయుడు విద్యార్థులకు సూచించారు. కాకినాడ పీఎస్ రాజు లా కళాశాలకు చెందిన చివరి సంవత్సరం విద్యార్థులు ప్రిన్సిపల్ డా.బి.సంగీత ఆధ్వర్యంలో శిక్షణలో భాగంగా శుక్రవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. కీలక సెక్షన్లు, ఎఫ్ఐఆర్ నమోదు, ఛార్జ్‌షీట్, బెయిల్, నేర నిరోధకం తదితర అంశాలపై విద్యార్థులకు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు అవగాహన కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ॥ 10 - మ॥ 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

సమస్య: కాకినాడ నగరంలోని టౌన్ వంతెనతోపాటు ఘాటీ సెంటర్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రోడ్లు గుంతలు పడి అధ్వానంగా ఉన్నాయి. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- వీరచంద్రరావు, ప్రైవేటు ఉద్యోగి, కాకినాడ**

సమాధానం: సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసకుంటాం. **– సత్యనారాయణ, ఇన్‌ఛార్జి కమిషనర్**

సమస్య: నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదు. మురుగంతా రోడ్లపైకి వస్తోంది. దుర్వాసనతో పాటు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- దొరబాబు, హోమియోపతి వైద్యుడు**

సమాధానం: కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నాం. మరలా ఒకసారి పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-సుదర్శన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

వీధి దీపాలు వెలగక ఇబ్బందులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: అశోక్‌నగర్ వెంకన్నబాబు ఫంక్షన్ హాల్ సమీపంలోని జవహర్ పార్కు వద్ద వీధిదీపాలు(నెం.246బై49బి) వెలగక ఇబ్బందులు పడుతున్నామని స్థానికుడు జి.సత్యనారాయణ తెలిపారు.

కొలువు కల సాకారమయ్యేలా..!

ఈ కోర్సు చాలా ఉపయోగకరం

జేకేసీ, ట్రెయిన్ సంస్థ ద్వారా నిర్వహించిన రిటైల్ ట్రైనింగ్ ద్వారా చాలా విషయాలు నేర్చుకున్నాను. రిటైల్ సంస్థల పనితీరు, ఇతర అంశాలను శిక్షణలో చక్కగా వివరించారు. ఈ సర్టిఫికెట్‌కు విలువ ఉంది. భవిష్యత్తులో ఉద్యోగ సాధనకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. **- నీలాపు దేవి**

ఆత్మవిశ్వాసం పెరిగింది

సర్టిఫికెట్ కోర్సు శిక్షణతో ఉపాధి పొందడానికి కావాల్సిన నైపుణ్యాలను తెలుసుకున్నాను. కేవలం రిటైల్ మాత్రమే కాకుండా.. కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఇంటర్వ్యూకి సిద్ధం కావడం, గ్రూప్ డిస్కషన్, డిబేట్ వంటి అంశాలపై పీపీటీ, చార్టుల ద్వారా చక్కగా వివరించారు. నలుగురిలో మాట్లాడే భయం పోయి ఆత్మవిశ్వాసం పెరిగింది. **-యాళ్ల నిఖితాదేవి**

జేకేసీల్లో ప్రత్యేక శిక్షణ

న్యూస్‌టుడే, సాంబమూర్తి నగర్(కాకినాడ)

విద్యార్థులు కొత్తకొత్త కోర్సులు నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. తరగతి గదుల్లో నేర్చుకున్న విజ్ఞానంతోపాటు ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంచుకునేందుకు సిద్ధమవుతున్నారు. కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ డా.పి.సంజోత సహకారంతో జవహర్ విజ్ఞాన కేంద్రం(జేకేసీ) ద్వారా గత 30 రోజులుగా సర్టిఫికెట్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. రెజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూలకు ఎలా హాజరు కావాలి, ప్రశ్నలు-వాటి సమాధానాలు ఎలా ఇవ్వాలి.. ఇలా పలు అంశాలపై ట్రైనర్ రమ్య మెలకువలు నేర్పిస్తున్నారు. లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, వర్క్ ప్లేస్ బిహేవియర్ తదితర వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. ఉద్యోగాల సాధనలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థినులు పేర్కొంటున్నారు.

నైపుణ్యాలు పెంపొందుతాయి..

కేవలం తరగతి పాఠాలకే పరిమితం కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్ వంటి విషయాలు తెలుసుకోవడం ద్వారా నైపుణ్యాలు పెంపొందుతాయి. ఇది భవిష్యత్తుకు చాలా ఉపయోగకరం. నలుగురిలో మాట్లాడే భయం పోతుంది. ట్రైనింగ్‌లో అన్ని అంశాలు బాగా వివరించారు. **-వై.దేవీమౌనిక**

అవగాహన పెరిగింది

ఈ శిక్షణలో భాగంగా కేవలం కళాశాలలోనే కాకుండా బయట ప్రాంతంలో రిటైల్ స్టోర్‌లకు తీసుకెళ్లి అక్కడి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి విషయాన్ని అధ్యయనం చేయడం ద్వారా రిటైల్ రంగంపై అవగాహన ఏర్పడింది. ఈ కోర్సు ద్వారా నన్ను నేను మెరుగుపర్చుకున్నాను. మాలాంటి వారికి ఈ శిక్షణ ఎంతో ఉపకరిస్తుంది. **-వై.ప్రమీల**

నేడు ఖ్వాజా గరీబ్ నవాజ్ గంధోత్సవం

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ జగన్నాథపురంలోని మస్జిద్-ఎ-ఆజం కమిటీ ఆధ్వర్యంలో ఖ్వాజా గరీబ్ నవాజ్ 814 గంధ మహోత్సవం(ఉర్స్ షరీఫ్) నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి వాజ్ ప్రోగ్రామ్, ఫాతెహా, ప్రత్యేక దువా కార్యక్రమం, సాయంత్రం ఆమ్ ఖాస్ దావత్(అన్న వితరణ) ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ఎన్నికల ప్రక్రియను ఆదర్శ, పారదర్శక వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపడుతున్న కార్యక్రమాలకు రాజకీయ పార్టీలు సహకరించాలని డీఆర్వో జె.వెంకటరావు కోరారు. శుక్రవారం సాయంత్రం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీటీ ఎం.జగన్నాథం, పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా(తెదేపా), ఎస్.అప్పారావు(బీఎస్పీ), పోలిశెట్టి శ్రీను(కాంగ్రెస్), కె.కృష్ణమోహన్(ఆప్), ఆర్.వెంకటేశ్వరరావు(వైకాపా), సిహెచ్.రమేష్‌బాబు(భాజపా), పలివెల వీరబాబు(సీపీఎం), ఎ.సత్యనారాయణ(జనసేన), ఇతర అధికారులు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తిచేయండి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథక సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గంలో మంజూరు చేసిన అనుసంధాన, అంతర్గత రహదార్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన డ్వామా, పాడా, పంచాయతీరాజ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులపై సమీక్షించి అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.8 కోట్లు మేర నిధుల మంజూరుకు ఆమోదించారు. డ్వామా పీడీ పి.వెంకటలక్ష్మి, పాడా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఏవీఎస్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హుండీల ఆదాయం లెక్కింపు

గాంధీనగర్, న్యూస్‌టుడే: సాలిపేటలోని విఘ్నేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం ఆలయ ఈవో మోర్త మురళీ వీరభద్రరావు, ఆలయ ఛైర్మన్ జి.చిట్టిబాబుల ఆధ్వర్యంలో లెక్కించారు. మొత్తం రూ.2,29,269 ఆదాయం లభించింది. ఆలయ కమిటీ సభ్యులు మాధవీ, సూర్యకుమారి, జగన్మోహన్, వెంకటరమణ, శ్రీనివాసు, ఆలయ పూజారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యాంజలి స్కూల్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

పోటీతత్వం.. ప్రతిభకు పట్టం

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని విద్యాంజలి పాఠశాల కార్యదర్శి వి.సంధ్య, అకడమిక్ డైరెక్టర్ ఎం.జయబాబు అన్నారు. కాకినాడ శశికాంత్‌నగర్‌లోని విద్యాంజలి స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై నిర్వహించిన క్విజ్, జనరల్ నాలెడ్జ్ పోటీలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. వి.సూర్యకీర్తి(9వ తరగతి) ప్రథమ, హెచ్.విశ్వజీత్(9వ తరగతి) ద్వితీయ, వి.లోకేష్(9వ తరగతి) తృతీయ బహుమతులు సాధించారు. ప్రిన్సిపల్ పి.ఫణీశ్వరి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో పాఠశాల కార్యదర్శి సంధ్య

శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో

సాంబమూర్తినగర్(కాకినాడ) : కాకినాడ లక్ష్మీనారాయణనగర్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల(సరస్వతి సౌధం క్యాంపస్)లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై క్విజ్, జనరల్ నాలెడ్జ్‌పై నిర్వహించిన పోటీలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఎంఎం సాయిశ్రీ ప్రథమ, పి.పూజ ద్వితీయ, ఐఎస్ తేజశ్రీ తృతీయ బహుమతి సాధించారు. ఏజీఎం ఎం.హరిప్రసాద్, ప్రిన్సిపల్స్ డి.శ్యామ్‌స్వరూప్, ముమ్మిడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విజేతలతో ఏజీఎం ఎం.హరిప్రసాద్, ప్రిన్సిపల్స్ డి.శ్యామ్‌స్వరూప్, ముమ్మిడి నాగేశ్వరరావు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ సురేష్‌నగర్‌లోని జాయ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో చదువుతున్న మూడో తరగతి విద్యార్థిని కంకటాల నిహారిక ఇటీవల విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్కేటింగ్ రింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించింది. స్కూల్ కరస్పాండెంట్ గుత్తుల సుశీల, పేరెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సాపే సుధాకర్ విద్యార్థినితో కలిసి కలెక్టర్ షాన్ మోహన్‌ను శుక్రవారం కలిశారు. విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తున్న నిహారికను కలెక్టర్ అభినందించారు. తల్లిదండ్రులు కంకటాల సతీష్, శ్రీప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

నిహారికను అభినందిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్

ఈవీఎంల భద్రతకు పటిష్ఠ చర్యలు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఈవీఎం, వీవీ ప్యాట్స్ భద్రతకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోదామును రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.

కలెక్టర్‌ను కలిసిన డిప్యూటీ ఎంపీడీవోలు

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న 14 మంది ఇటీవల పదోన్నతి పొంది డిప్యూటీ ఎంపీడీవోలు(జీఎస్‌డబ్ల్యుఎస్)గా బాధ్యతలు స్వీకరించారు. వారు శుక్రవారం కలెక్టర్ షాన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

న్యాయవాదుల వినతి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: సామర్లకోటను పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌లో కలపకుండా ప్రజల సౌకర్యార్థం కాకినాడలోనే కొనసాగించాలని కోరుతూ కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కపల్లి వీరభద్రరావు, ఉపాధ్యక్షుడు రామచంద్రరాజు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా వదిలేశారు..!

కాకినాడ పోస్టల్‌కాలనీలో నాలుగేళ్ల కిందట శిథిలమైన ప్రాథమిక పాఠశాల భవనాన్ని తొలగించారు. అనంతరం కొత్త భవన నిర్మాణాన్ని ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. దీంతో ఆ భవనం అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు అడ్డాగా మారింది. భవనం నలువైపులా పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోయాయి. దీంతో స్థానికులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. **-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)**

గుంతతో చింత..

కాకినాడ శాంతినగర్ ప్రధాన రహదారి అధ్వానంగా దర్శనమిస్తోంది. రహదారిపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇక్కట్లు పడుతున్నారు. ట్రాఫిక్‌కు సైతం అంతరాయం ఏర్పడుతోంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

పొగతో ఉక్కిరిబిక్కిరి..

కాకినాడ, పెద్దిరెడ్డివారివీధిలోని నగరపాలకసంస్థ పార్కు పక్కన చెత్తకు నిప్పంటించారు. దాంతో దట్టమైన పొగ వ్యాప్తించడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అసలే చలికాలం నేపథ్యంలో పలువురు శ్వాసకోస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో పొగ కారణంగా మరింత ప్రమాదం పొంచి ఉంటుందని వారు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విన్నవిస్తున్నారు. **– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)**

ఇలా పలక.. ప్రమాదమే ఇక

కాకినాడ రేచర్లపేట నుంచి బర్మాకాలనీ వెళ్లే రహదారి వద్ద కాలువపై స్లాబురాయి ఎగుడుదిగుడుగా ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. దాంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్లాబురాయిని సరిచేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)**

'పేదల సమస్యలపై పోరాడిన రంగా'

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పేదల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన యోధుడిగా దివంగత నేత వంగవీటి రంగా అని కాపు సద్భావన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జి.మాడుగుల నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా స్థానిక కొండయ్యపాలెం శారదమ్మ గుడి సమీపంలోని విగ్రహానికి నివాళులర్పించారు. జంక్షన్ బాబ్జి, రామదేవు సీతయ్యదొర, సిద్ధి నూకరాజు, కోన రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రంగా విగ్రహానికి నివాళులర్పించిన ఏసుదాసు, తదితరులు

మసీదుసెంటర్ : వంగవీటి మోహన్ రంగా సేవలు, పోరాటాలు ఆయనను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపాయని డా.అడ్డాల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రంగా వర్ధంతి సందర్భంగా స్థానిక శారదాంబ ఆలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బల్లంకి రాజ్‌కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డిమందు తాగి ఆత్మహత్య

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేటకి చెందిన ఎస్.చిన్న సుబ్బారావు(55) గడ్డిమందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. అతడిని గురువారం అర్ధరాత్రి జీజీహెచ్‌లో చేర్చగా, అతడిని చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. దీనిపై అంబాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

చికిత్సపొందుతూ ఒకరు మృతి

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: రాజవొమ్మంగి మండలం దూసర్లపాముకి చెందిన ఎం.సూరిబాబు(47) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో ఈ నెల 12న కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు. అతను చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందాడు. దీనిపై రాజవొమ్మంగి పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యక్తిపై మద్యంసీసాతో దాడి..

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ, మహాలక్ష్మినగర్‌కి చెందిన పి.కిరణ్‌కుమార్‌ను అదే ప్రాంతానికి చెందిన మరొక వ్యక్తి బీరు సీసాతో దాడి చేశాడు. గాయపడిన బాధితుడిని శుక్రవారం జీజీహెచ్‌లో చేర్చారు.

రోడ్డు ప్రమాదంలో వైద్యుడికి గాయాలు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో జీజీహెచ్‌లో పనిచేస్తున్న ఓ వైద్యుడు శుక్రవారం గాయపడ్డారు. స్థానిక గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న ఆయన శుక్రవారం మధ్యాహ్నం జీజీహెచ్ నుంచి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నారు. స్థానిక ఇంద్రపాలెం కూడలి వద్ద టాక్సీ స్టాండ్ సమీపంలో రోడ్డు పక్కన ఆగివున్న లారీ వద్ద తాడు పడిపోయి ఉంది. వైద్యుడు ఆ తాడు చుట్టుకుని కింద పడిపోయారు. గాయపడిన ఆయనను చికిత్సనిమిత్తం జీజీహెచ్‌లో చేర్చారు.

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. నగరపాలక సంస్థ అధికారులతో కలిసి శుక్రవారం జగన్నాథపురం ఎన్టీఆర్ నగర్‌లోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో 19, 20, 21, 22 డివిజన్లకు, మధ్యాహ్నం అన్నమ్మ ఘాటీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో 23, 24, 25, 26 డివిజన్ల ప్రజలకు ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. పలువురు నుంచి వినతులు స్వీకరించారు. చాలా సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఓ వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి జోడెద్దుల్లా సాగుతున్నాయని చెప్పారు. కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, ఉప కమిషనర్ శ్రీనివాస్, నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఆయా డివిజన్ల పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొండబాబు, ఉప కమిషనర్ శ్రీనివాస్, తదితరులు

ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు

కాకినాడ నగరం : కాకినాడ నగర పరిధిలో ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. ఇందుకోసం నగర ప్రధాన కూడళ్లలో సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు కూడళ్లు, వాహనాల రద్దీ ప్రాంతాల్లో వేగ నియంత్రణకు జీబ్రా క్రాసింగ్ లైన్లను ఏర్పాటు చేశారు. ఆయన శుక్రవారం పలు చోట్ల సిగ్నల్ వ్యవస్థ పనితీరు, జీబ్రా క్రాసింగ్‌లైన్లను పరిశీలించారు. పండగల రద్దీ నేపథ్యంలో ముందస్తుగా ఈ చర్యలు తీసుకున్నామన్నారు. దుకాణాల ముందు వాహనాలను క్రమబద్ధంగా నిలపేలా, అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సొంత సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు.

మైక్రోబయాలజీ ప్రొఫెసర్‌గా దుర్గారాణి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలోని మైక్రోబయాలజీ ప్రొఫెసర్‌గా డా.ఎ.దుర్గారాణిని నియమించారు. ఆమె మచిలీపట్నం జీఎంసీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. విశాఖపట్నం ఏఎంసీలో గైనకాలజి అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ రమాదేవిని కాకినాడ ఆర్ఎంసీకి బదిలీ చేశారు.

విజేతలతో వీహెచ్‌పీ నాయకులు

భగవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రతిభ

గాంధీనగర్, న్యూస్‌టుడే: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంస్కృత విభాగ పర్యవేక్షణలో రాష్ట్రస్థాయిలో విజయవాడలో జరిగిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో జిల్లా వాసులు ప్రతిభ చూపారు. గాంధీనగర్‌లోని వీహెచ్‌పి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఆర్.రవిశంకర్ పట్నాయక్, సంస్కృత విభాగ్ అధ్యక్షురాలు చల్లా శ్రీకృష్ణవాణీ, జిల్లా కోశాధికారి జి.ఉదయబానోజీరావులు విజేతలను అభినందించారు. పురుషుల విభాగంలో ఎస్.సత్యహనుమాన్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ, అరవింద్ బాబు ద్వితీయ, ఏ.సూర్యనారాయణ తృతీయ స్థానంలో నిలిచారని చెప్పారు. కళాశాల విభాగంలో మెడికల్ విద్యార్థిని వి.సింధూజ ద్వితీయ, ఇంటర్ విద్యార్థి సి.కిరణ్ సత్య శ్రీకాంత్ తృతీయ, జూనియర్ విభాగంలో కె.శ్రీవర్ధన్(6వతరగతి) ప్రథమ, ఎస్.వంశీ కార్తికేయ రెడ్డి(6వతరగతి) తృతీయ బహుమతులు గెలుచుకున్నారని పేర్కొన్నారు.

బాల్య వివాహ రహిత సమాజానికి కృషి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: బాల్య వివాహ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఐసీడీఎస్ కాకినాడ అర్బన్ సీడీపీవో జ్యోతి సూచించారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రేచర్లపేట నగరపాలకోన్నత పాఠశాల, శారద స్కూల్‌లో విద్యార్థులకు పోక్సో చట్టం, ఛైల్డ్ హెల్ప్‌లైన్ 1098పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం బాల వీర్ దివాస్ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా వీక్షించారు. అనంతరం ర్యాలీ, మానవహారం నిర్వహించి పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీగౌరి, జిల్లా బాలల సంరక్షణ విభాగం చినబాబు, దుర్గాభవానీ, సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

గాంధీనగర్ : విద్యార్థులు మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని ఆదర్శ పౌరులుగా తయారై దేశాన్ని అన్ని విధాలా అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దే మహాయజ్ఞంలో పాల్గొనాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వీర బాల దివస్ రాష్ట్ర కన్వీనర్ పెద్దిరెడ్డి రవికిరణ్ అన్నారు. శుక్రవారం నగరంలోని వెంకట్‌నగర్‌లో గల సహస్ర జూనియర్ కళాశాల, కేవీఎస్ కళాశాల, ప్రజా విద్యాలయంలో వీర బాల దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భాజపా కాకినాడ నగర వెస్ట్ మండలాధ్యక్షుడు దొడ్డి వీరేంద్ర ఆధ్వర్యంలో తిలక్‌వీధిలోని సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ ఉన్నతపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో భాజపా సీనియర్ నేత, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య మాట్లాడారు. భాజపా జిల్లా నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవికిరణ్

మసీదు భవనం ప్రారంభం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జగన్నాథపురం జె.రామారావుపేటలోని మక్కా మసీదు పై అంతస్తు భవనాన్ని శుక్రవారం సాయంత్రం మసీదు కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా నగీనా మసీదు అధ్యక్షుడు ఇక్బాల్ అలీ, శాన్ మెరైన్స్, నూర్ ఎంటర్ ప్రైజెస్, ఎస్ఎంఆర్ ట్రేడింగ్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ అధినేతలు అలీషా, బషీర్, సయ్యద్ షేక్, సీనియర్ అడ్వకేట్ జవహర్ అలీ పాల్గొని మాట్లాడారు. మసీదును విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. మత పెద్దలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఖాజా మొహిద్దీన్

మాతాశిశు సంరక్షణలో జాగ్రత్తలు పాటించాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: మాతాశిశు సంరక్షణలో జాగ్రత్తలు పాటించి తగిన పోషకాహారం తీసుకోవాలని జీజీహెచ్ గైనకాలజిస్టు డా.శైలజ అన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ పరిధిలోని 10 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన సుమారు 150 మంది గర్భిణులు, బాలింతలకు స్థానిక గాంధీభవన్‌లో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ పీడీ సిహెచ్.లక్ష్మి పాల్గొని మాట్లాడారు. అనంతరం పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. రిలయన్స్ సీఎస్ఆర్ ప్రతినిధి పోతాప్రగడ సుబ్రహ్మణ్యం, సి.సూరపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి చొరవ: ఎమ్మెల్యే నానాజీ

సర్పవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కాకినాడ కార్యాలయంలో శుక్రవారం కొవ్వాడ, వాకలపూడి పంచాయతీలకు స్వచ్ఛభారత్ మిషన్ నిధులు రూ.10.37లక్షలు, ఓఎన్‌జీసీ నుంచి రూ.10.37 లక్షలతో రెండు ట్రాక్టర్లిచ్చారు. ● కరప: పెనుగుదురులో శుక్రవారం జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.76 లక్షలతో నిర్మించిన మంచినీటి ట్యాంకును మాజీ మంత్రి రామచంద్రరావు తదితరులతో కలిసి ఎమ్మెల్యే నానాజీ ప్రారంభించారు.

జీవితాలు నాశనం చేసుకోవద్దు

పిఠాపురం: కొందరు ఆకతాయిలు చదువుకునే విద్యార్థులకు గంజాయి అలవాటు చేస్తున్నారని, ఆ అలవాటుతో జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం పిఠాపురం గ్రామీణ ఎస్సై జాన్‌బాషా ఆధ్వర్యంలో ఎఫ్‌కేపాలెంలో మత్తుపదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కేసుల్లో ఇరుక్కుంటే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులవుతారన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్

30న వేంకటేశ్వర స్వామి రథోత్సవం

పెదపూడి: జి.మామిడాడ శివారులో సూర్యనారాయణపురం వేంకటేశ్వర స్వామివారి రథోత్సవం ఈ నెల 30న నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభరెడ్డి శుక్రవారం తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉత్తరద్వార దర్శనానికి భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

క్రమబద్ధీకరణ.. లేదా తొలగింపునకు చర్యలు

పెద్దాపురం: భవనాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, యజమానులు ముందుకు రాకపోతే తొలగింపు చర్యలు తీసుకోవాలని పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం పురపాలిక కార్యాలయంలో వార్డు ప్లానింగ్ సెక్రటరీలు, ఎల్‌టీపీలతో సమావేశం నిర్వహించారు.

బస్టాండు అభివృద్ధి పనుల పరిశీలన

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని ఆర్టీసీ బస్టాండు అభివృద్ధి పనులను కాకినాడ డిపో మేనేజర్ మనోహర్ శుక్రవారం పరిశీలించారు. భవనం మరమ్మతులు, ప్రహరీలకు నెలకొన్న స్థల సమస్యపై రెవెన్యూ అధికారులు, స్థానికులతో మాట్లాడారు.

ప్రత్యేక తరగతులు సక్రమంగా నిర్వహించండి

పెదపూడి: పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు సక్రమంగా నిర్వహించాలని ఏపీఎంఐపీసీ జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ప్రసాదరావు అన్నారు. శుక్రవారం కుమారప్రియం జడ్పీ పాఠశాలలో ప్రత్యేక తరగతిని పరిశీలించారు. వెంట ఎంఈవో2 సత్యనారాయణ ఉన్నారు.

పొలాలు స్థలాలై.. అక్రమార్కులకు ఆదాయమై..

న్యూస్‌టుడే, సర్పవరం, పిఠాపురం

కాకినాడ గ్రామీణం, పిఠాపురం నియోజకవర్గాలు జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్నాయి. జాతీయ రహదారి చెంతనున్న ఈ భూములను యజమానులు అధిక ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే పంట పొలాలను లేఅవుట్లుగా మార్చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. వైకాపా హయాంలో అయిదేళ్లూ రాజకీయ అండదండలతో ఈ వ్యవహారం సాగిపోయింది.


కాకినాడ గ్రామీణం తూరంగిలో ఓ లేఅవుట్

కాకినాడ గ్రామీణంలో..

18 గ్రామాల్లో నిబంధనల ప్రకారం 375 లేఅవుట్లుంటే.. కొన్నేళ్లుగా ఎలాంటి అనుమతులు లేకుండా 326 లేఅవుట్లు వెలిశాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. రెండుమూడేళ్లుగా నిబంధనలకు విరుద్ధంగా..

పిఠాపురం పరిధిలో..

పిఠాపురం పట్టణం పరిధిలో 24 లేఅవుట్లు, 207 ప్లాట్లు అనుమతుల్లేకుండా వేసినట్లు గుర్తించారు. ఇందులో అధిక శాతం వైకాపా హయాంలో వేసినవే. పొలాలను రాత్రికి రాత్రే చదును చేసేశారు. ఇటు రెవెన్యూ, అటు పట్టణ ప్రణాళిక విభాగాలకు రుసుములు చెల్లించలేదు. సీతయ్యగారితోట, డ్రైవర్లకాలనీ, బొజ్జావారితోట, మోహన్‌నగర్, గొర్రెదిబ్బ, జాతీయ రహదారి ప్రాంతాల్లో ఎక్కువగా అనుమతి లేకుండా లేఅవుట్లున్నాయి. ఇటీవల ఎల్‌ఆర్‌ఎస్ పథకంలో కొందరు దరఖాస్తు చేశారు.

కొవ్వాడ గ్రామంలో సుమారు 5 ఎకరాల్లో 8 లేఅవుట్లు, చీడిగలో 9 ఎకరాల్లో 5 లేఅవుట్లు, గంగనాపల్లిలో 7.5 ఎకరాల్లో 5 లేఅవుట్లు ఏర్పాటు చేశారు. పర్యవేక్షించాల్సిన పంచాయతీ అధికారులు రాజకీయ ఒత్తిడిలతో నోటీసులు జారీ చేసి మమ అనిపిస్తున్నారు. ఎకరం, రెండు ఎకరాలుగా విభజించి అక్రమార్కులు లేఅవుట్‌లు చేసి ఇళ్ల స్థలాలుగా మార్చి అమ్మేస్తున్నారు.

నిబంధనలు ఇవే..

● లేఅవుట్‌లో 35, 40 అడుగుల వెడల్పుతో రహదారులు నిర్మించాలి. ● మురుగు కాలువలు, విద్యుత్తు, తాగునీరు ఇతర సదుపాయాలు కల్పించాలి. ● ప్రధాన రహదారికి తగ్గట్టుగా లేఅవుట్ స్థలాన్ని మెరక చేయాలిజ ● 10 శాతం స్థలం సామాజిక అవసరాలకు కేటాయించాలి.

నోటీసులు జారీ చేశాం

కాకినాడ గ్రామీణ మండలంలో నిబంధలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లను కుడా అధికారులతో కలిసి పరిశీలించాం. యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నాం. ఉన్నతాధికారులకు నివేదికలు పంపి వారి ఆదేశాలతో చర్యలు తీసుకుంటాం. పిఠాపురం పట్టణంలో నోటీసులిచ్చాం. ఎల్‌ఆర్‌ఎస్‌తో క్రమబద్ధీకరిస్తున్నాం.

- శ్రీరామాంజనేయులు(డిప్యూటీ ఎంపీడీవో), వల్లిప్రియ (టీపీవో), పిఠాపురం

విద్యార్థులకు ఇబ్బందులా చెప్పండి

నేడు ఎంఈవోతో ఫోన్‌ఇన్

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం మండల విద్యాశాఖాధికారి(ఎంఈవో)తో శనివారం ఫోన్‌ఇన్ కార్యక్రమం జరుగుతుంది. పాఠశాలల్లో సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పథకాలు ఏమైనా వర్తించకున్నా, ఇతర అంశాలేమైనా ఆయన దృష్టికి తీసుకురావచ్చు. పరిష్కార మార్గాలు పొందవచ్చు.

సమయం: ఉదయం 11 నుంచి 12 గంటలు

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 99492 28862, 80085 65544

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సామర్లకోట: సామర్లకోట పట్టణంలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ప్రభాకర్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సామర్లకోట 33/11 కేవీ ఉపకేంద్రం పరిధిలోని 11 కేవీ ఈటీసీ, రథం సెంటర్, బలుసులపేట, అన్నపూర్ణ ఫీడర్లలో మరమ్మతుల కారణంగా విద్యుత్తు నిలిపివేస్తామన్నారు. ● గొల్లప్రోలు: ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు బి.ప్రత్తిపాడు ఉపకేంద్రం పరిధిలోని గ్రామాల్లో విద్యుత్తు ఉండదని ఈఈ తెలిపారు. ● తాళ్లరేవు: పి.మల్లవరం, పత్తిగొంది, గ్రాంటు, జార్జిపేట, నీలపల్లి, ఎంఎల్‌కేనగర్‌లలో 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు ఉండదని ఈఈ ఉదయ్‌భాస్కర్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఫోన్ చేయండి: కాకినాడ గ్రామీణం: 80085 74325, పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

ఉ. 10 - మ. 1

సమస్య: కరప మండలం గొర్రిపూడి మేడిశెట్టివారిపేటలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. - భద్రరావు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి వీధిబలుపు చెప్పగా సిబ్బందితో మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, కరప

సమస్య: గొల్లప్రోలు రైల్వేస్టేషన్ రోడ్డులో రాజుచెరువు వద్ద చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - స్థానికులు

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షకులు జాబిరాజు రఘుప్రసాద్ సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: బంగారమ్మసిద్ధి వీధిలో కాలువలు శుభ్రం చేయక దుర్వాసన వస్తోంది. రాత్రుళ్లు దోమల బెడద ఉంటోంది. - వెంకటేష్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు చెప్పగా కార్మికులను పంపి శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: వాకలపూడి పంచాయతీ సంతోషినగర్‌లోని మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. - గాంధీ

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి పాండురంగారావుకు చెప్పగా సిబ్బందితో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, సర్పవరం

సమస్య: ఉప్పాడ పంచాయతీ పల్లిపేటలో వీధి కుళాయిలుపాడై పోయి తాగునీరు వృథా అవుతోంది. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: పిఠాపురంలోని పల్లపు వీధి రామాలయం వద్ద రెండు రోజులుగా రోడ్డుపై చెత్తకుప్ప తొలగించలేదు. - శ్రీను

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా సిబ్బందితో రోడ్డును శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

2026కు మద్యంతో స్వాగతం తగదు..

పిఠాపురంలో ర్యాలీ చేస్తున్న నాయకులు

పిఠాపురం, గొల్లప్రోలు: మద్యం తాగి యువత జీవితం నాశనం చేసుకోవద్దని నాయకులు కోరారు. శుక్రవారం పిఠాపురంలో జనవిజ్ఞాన వేదిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో సైకిల్ ర్యాలీ చేశారు. జేవీవీ జిల్లా కన్వీనర్ సూర్యనారాయణ, అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ బెల్ట్‌షాపుల్లో మద్యం ఏరులై పారుతోందన్నారు. నూతన సంవత్సరానికి మద్యంతో స్వాగతం పలికే సంస్కృతిని విడనాడాలన్నారు. గొల్లప్రోలు గానుగచెట్టు కూడలిలో జరిగిన సభలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ సూర్యనారాయణ, జన విజ్ఞాన వేదిక నాయకులు వేమగిరి తరుణ్ మాట్లాడారు.

వంగవీటికి నివాళి

కాజులూరు: జగన్నాథగిరిలో వంగవీటికి మంత్రి సుభాష్ నివాళి అర్పించారు. కాజులూరులో ధనరాజు, శ్రీనివాస్‌రంగా, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ● పెద్దాపురం: కాండ్రకోటలో శుక్రవారం రంగా వర్ధంతి నిర్వహించారు. సూరిబాబు, నానాజీ, రాజశేఖర్, గంగారావు పాల్గొన్నారు. ● పిఠాపురం: వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, మాజీ ఎమ్మెల్యే దొరబాబు అన్నారు. శుక్రవారం పిఠాపురం జగ్గయ్యచెరువులో వంగవీటి మోహనరంగా వర్ధంతిని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ బాలిపల్లి రాంబాబు, రంగా యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంచారు. నాయకులు రాంబాబు, కొండలరావు, కిషోర్, అనుబాబు, లక్ష్మి, అప్పారావు, శంకర్ పాల్గొన్నారు.


కాండ్రకోటలో నివాళి అర్పిస్తున్న అభిమానులు

పిఠాపురంలో దుస్తులు పంచుతున్న నాయకులు

రక్షణలేని ప్రయాణం.. ప్రమాదం

పట్టణంలోని వీర్రాఘవపురం నీలమ్మచెరువు వద్ద రోడ్డు పక్కనే మురుగు కాలువ ఉంది. ఈ మార్గంలో నిత్యం పాఠశాలలకు విద్యార్థులు, ఇతర రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు వాహనదారులు అదుపుతప్పి కాలువల్లో పడిపోయారు. కాలువల మధ్య రెయిలింగ్ ఏర్పాటు చేయాలని జనం కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సామర్లకోట

భయాందోళనతో విధులు.. ఎన్నాళ్లు..

కొత్తపల్లి సచివాలయం శిథిల స్థితికి చేరిన తుపాను రక్షిత భవనంలో కొనసాగుతోంది. ఇటీవల బయటి భాగంలో సన్ షేడ్‌లు కూలినప్పుడు అక్కడెవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. వైకాపా పాలనలో ప్రారంభించిన నూతన సచివాలయ భవన నిర్మాణం మధ్యలోనే ఆగింది. ఏఈ శ్రీనివాసరావును అడగ్గా నూతన భవనం పూర్తి చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

తాగునీటి సరఫరా.. వృథా ఆపరా..?

పిఠాపురంలోని గుట్లవీధిలో ఇటీవల కొత్తగా మంచినీటి పైపులైన్ ఏర్పాటు చేశారు. అక్కడ పైపు లీకేజీ కారణంగా పది రోజుల క్రితం వేలాది లీటర్ల నీరు వృథా అయ్యింది. మరమ్మతులు చేశారు, ఇప్పుడు మళ్లీ పైపు పగిలి నీరు బయటికొచ్చేస్తోంది. మంచినీటి పర్యవేక్షణాధికారి జనార్దన్‌కు చెప్పగా సమస్యను నివారిస్తామన్నారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

అసంపూర్తి భవనం.. అయ్యో అసౌకర్యం

గొల్లప్రోలు మండలం కొడవలిలోని రైతుసేవా కేంద్ర భవనం అసంపూర్తిగా నిలిచింది. అరకొర వసతులున్న అద్దె భవనంలోనే ప్రస్తుతం కేంద్రాన్ని నిర్వహిస్తుండడంతో సిబ్బంది, రైతులు ఇబ్బందిపడుతున్నారు. భవన నిర్మాణం పూర్తి చేసేందుకు నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్లు మండల ఇంజినీరు కృష్ణమోహన్ తెలిపారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

అధిక ధరలా.. తప్పవు చర్యలు

గొల్లప్రోలు: రైతులకు ప్రభుత్వం జారీ చేసిన కార్డుల ద్వారానే యూరియా విక్రయాలు జరపాలని ఏవో సత్యనారాయణ ఆదేశించారు. గొల్లప్రోలు నగర పంచాయతీ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎరువులు, పురుగు మందుల దుకాణాల డీలర్లతో సమావేశం శుక్రవారం నిర్వహించారు. అధిక ధరకు విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీలర్ల సంఘం అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరకులు సక్రమంగా ఇవ్వండి

గొల్లప్రోలు: రేషన్‌కార్డుదారులకు సక్రమంగా సరకుల పంపిణీ చేపట్టాలని గొల్లప్రోలు తహసీల్దార్ రామ్‌కుమార్ ఆదేశించారు. గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో, మండలంలోని చౌక ధరల దుకాణాల డీలర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కార్డుదారుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. దుకాణాల దగ్గర సరకుల నిల్వ తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ఐ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నూరుశాతం ఇంటి పన్నుల వసూలు చేయండి

గొల్లప్రోలు: గ్రామాల్లో ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో విద్యాసాగర్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. చేబ్రోలులో సిబ్బందితోపాటు ఆయన ఇంటింటా పర్యటించి చెల్లింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పన్నుల ఆదాయంతో గ్రామంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తారన్నారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో వీర్ బాల్ దివస్

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. భాజపా పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు మాట్లాడుతూ సిక్కుల పదో గురువు గురుగోవింద్ సింగ్ కుమారుల ధైర్యానికి ప్రతీకగా ఈ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొండలరావు, సూర్యనారాయణరాజు, సత్యకుమారి, వీరమోహనరావు, సత్యనారాయణ, నారాయణరావు, రాములు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ



గొల్లప్రోలు: గొల్లప్రోలులోని మాధురి విద్యాలయంలో విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత తమ్మయ్యనాయుడు మాట్లాడుతూ ఈ నెల 1న నిర్వహించిన శిబిరంలో 2,500 మంది విద్యార్థులకు శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించారన్నారు. బాలనేత్ర బంధు పథకంలో అవసరమైనవారిని గుర్తించి ఉచితంగా కళ్లజోళ్లు అందించామన్నారు. సీతాదేవి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం ప్రధానం

కరప: ప్రజా సంక్షేమమే ప్రధానంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే నానాజీ అన్నారు. పెనుగుదురులో శుక్రవారం తెదేపా నేత వెంకటప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని వినతి పత్రాలు స్వీకరించారు. వివిధ సమస్యలపై 156 వినతులు వచ్చాయి. డా.వెంకటేశ్వరరావు, ప్రకాష్‌గౌడ్, శ్రీనివాసబాబా, మురళి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం: పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. శుక్రవారం పిఠాపురం మండలంలోని పలు గ్రామాల వారికి రూ.8 లక్షల మేర ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నవారికి ఈ సాయం ఊరట ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సురేష్, కుమార్, బాబులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత రానివ్వం

'న్యూస్‌టుడే'తో ఏడీఏ స్వాతి

రబీ సాగుకు సిద్ధమవుతున్న రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమకూరుస్తున్నాం. జలాశయాల నుంచి సాగునీరు విడుదల కావడంతో ఓ పక్క వెదసాగు, మరోపక్క నారుమళ్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో యూరియా సక్రమంగా పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపట్టామని ఏడీఏ స్వాతి 'న్యూస్‌టుడే'కు వివరించారు. జనవరి మొదటి వారం నుంచి ఈ-క్రాప్ బుకింగ్ మొదలవుతుందని చెప్పారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

సాగు విస్తీర్ణం ఇలా..

పిఠాపురం నియోజకవర్గంలో 18 వేల హెక్టార్లలో రైతులు వరి రెండో పంట వేయనున్నారు. గొల్లప్రోలులో మెట్ట ప్రాంతం కావడంతో సాగునీటి ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశంతో ఉద్యాన పంటలకు వెళ్తున్నారు. దాంతో అక్కడ వరి పంట తగ్గింది. ఎంటీయూ 1426, 1293, అంకూర్ సోనం, సాధన వంటి సన్నరకాలే రైతులకు సిఫార్సు చేస్తున్నాం.

ఎరువు సరఫరా ఎలా..

రైతులకు యూరియా పంపిణీ కార్డులు జారీ చేస్తున్నాం. కొరత రాకుండా ఉండేలా కార్డుపై ఎకరాకు బస్తా చొప్పున డిసెంబరు, జనవరి, ఫిబ్రవరిలలో అందిస్తాం. పది ఎకరాలుంటే 30 బస్తాలు విడతల వారీగా తీసుకొవచ్చు. కొత్తపల్లిలో 7,484, పిఠాపురంలో 17,390, గొల్లప్రోలులో 7,019 మంది రైతులను గుర్తించాం. తొలివిడత పంపిణీ పూర్తయ్యింది.

ఈ-క్రాప్ బుకింగ్‌కు సహకరించండి

పంట వేసిన వెంటనే ఈ-క్రాప్ బుకింగ్ మొదలవుతుంది. ప్రతి ఆర్‌ఎస్‌కే పరిధిలో వీఏఏలు మొత్తం పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. రైతులు కూడా బాధ్యత వహించాలి. లేదంటే పథకాలు వర్తించవు. ధాన్యం అమ్మేందుకూ ఇబ్బందవుతుంది.

రైతులు వెద సాగుకు వెళ్తున్నారు..

మూడు మండలాల పరిధిలో రైతులు ఇప్పటి వరకు 500 ఎకరాల్లో వెద సాగు చేపట్టారు. పది రోజుల్లో నాట్లు మొదలవుతాయి. పీబీసీ ఆయకట్టుపై కొత్తపల్లిలో వచ్చే మంగళవారం నుంచి నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఏలేరు పరిధిలో నారుమళ్లు వేస్తున్నారు.

దరఖాస్తుల స్వీకరణ

పెద్దాపురం: దివిలిలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులను తెదేపా కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు రంగనాగ్ స్వీకరించారు. కృష్ణమూర్తి, శ్రీనివాస్, రామారావు, నాని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఒకరికి జైలు

సర్పవరం: తిమ్మాపురంలో శ్రీమన్నారాయణ అనే వ్యక్తిపై 2022లో గ్రామానికే చెందిన కొప్పిశెట్టి రాజేష్ దాడి చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిరూప బంజ్‌డియో నిందితుడికి 9 నెలల కఠిన కారాగారశిక్ష, రూ.3 వేలు జరిమానా విధించారని తిమ్మాపురం ఎస్సై గణేష్‌కుమార్ తెలిపారు.

బాధితుడికి ఆర్థిక సాయం

రామచంద్రపురం: ఉప్పుమిల్లికి చెందిన ప్రసాద్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు మంత్రి సుభాష్ రూ.10 వేల సాయాన్ని శుక్రవారం అందజేశారు.

మాతాశిశు సంరక్షణలో జాగ్రత్తలు

సాంబమూర్తినగర్: మాతాశిశు సంరక్షణలో జాగ్రత్తలు పాటించి తగిన పోషకాహారం తీసుకోవాలని జీజీహెచ్ గైనకాలజిస్టు డా.శైలజ అన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ పరిధిలోని 10 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన సుమారు 150 మంది గర్భిణులు, బాలింతలకు స్థానిక గాంధీభవన్‌లో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ పీడీ సిహెచ్.లక్ష్మి పాల్గొని మాట్లాడారు. అనంతరం పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సీఎస్సార్ ప్రతినిధి పోతాప్రగడ సుబ్రహ్మణ్యం, సి.సూరపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీ లక్ష్మి

రహదారులు త్వరితగతిన పూర్తిచేయండి

సాంబమూర్తినగర్(కాకినాడ): ఉపాధి హామీ పథక సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గంలో మంజూరు చేసిన అనుసంధాన, అంతర్గత రహదార్ల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన డ్వామా, పాడా, పంచాయతీరాజ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో పనులకు రూ.8 కోట్ల మంజూరుకు ఆమోదించారు. డ్వామా పీడీ వెంకటలక్ష్మి, పాడా పీడీ శ్రీనివాసరావు, ఎస్ఈ ఏవీఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

53 గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ ఇండియా
గొల్లప్రోలు బ్రాంచి, Ph: 08869 231288
ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ, ప్రగతిపథంలో పయనిస్తూ, అందరి మన్ననలు పొంది, నేడు 54వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా బ్రాంచి మేనేజర్ చల్లా విజయ్ గార్కి మరియు బ్యాంక్ సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
చల్లా విజయ్ గారు, సీనియర్ బ్రాంచి మేనేజర్, గొల్లప్రోలు
జగదాంబ క్లాత్‌స్టోర్స్ - ఉప్పాల రాజు, సెల్: 99495 45168
శ్రీ కృష్ణ ట్రేడర్స్ - G.రాజేష్, G.వరప్రసాద్, సెల్: 99597 07152
వీరరాఘవులు ట్రేడర్స్ - G.V.సత్యనారాయణ (జై శ్రీరామ్), 83091 20100
శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర రైస్ ఇండస్ట్రీ - అన్నందేవర పట్టాభిరామయ్య, సెల్: 81426 04444
శ్రీ సప్తమణి మెడికల్స్ & జనరల్ స్టోర్స్ - K.పాపారావు, 99125 52125
శ్రీ శివదుర్గ ట్రేడర్స్ - కురాకుల గోవింద్, గొల్లప్రోలు, సెల్: 91823 19141
C.S.C.డిజిటల్ సేవా - బోనాల కామేశ్వర శర్మ, (BC, BOI), 91210 24589
శ్రీ హాని ట్రేడర్స్ - గుండ్ర జగ్గారావు, సెల్: 94401 08298
శ్రీ అభినేత్ర ట్రేడర్స్ - 94936 47791
శ్రీ కుమారి ఏజెన్సీస్ - 99484 53094
నరసింహ ట్రేడింగ్ కంపెనీ - 97050 55577
సాయిభక్త ట్రావెల్స్ - 94401 12373
శ్రీ వెంకటదుర్గా ఎంటర్‌ప్రైజెస్ - 73966 27743
గొనెల శ్రీరామమూర్తి - 99515 74320
K.శ్రీనివాస్, K.సతీష్‌కుమార్, BOI, గొల్లప్రోలు
పెదాల ఏసు వెంకటరమణ - 954 291 2222
పరశివ ట్రేడర్స్ - M.నాగేశ్వరరావు, గొల్లప్రోలు, సెల్: 94908 74233
కడిమిశెట్టి శ్రీనివాసరెడ్డి - A.P.మల్లవరం, సెల్: 98494 28488
L.రాకేష్, Ch.కాశీవిశ్వనాథ్, K.శ్రీనివాస్, M.ఈశ్వరరావు, M.ప్రవీణ్‌కుమార్, K.మంజులవాణి, బ్యాంక్ సిబ్బంది

53 గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ ఇండియా
గొల్లప్రోలు బ్రాంచి, Ph: 08869 231288
ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ, ప్రగతిపథంలో పయనిస్తూ, అందరి మన్ననలు పొంది, నేడు 54వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా బ్రాంచి మేనేజర్ చల్లా విజయ్ గార్కి మరియు బ్యాంక్ సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

శ్రీ గంగాభవాని ట్రేడర్స్
సిరిపురెడ్డి వీరవెంకట సత్యనారాయణ, MPP, పిఠాపురం మండలం
శ్రీ శివసాయి ఏజెన్సీస్
కార్తికేయ హాస్పిటల్స్
S.V.L. ట్రేడర్స్, G.S.R. ట్రేడర్స్
శ్రీ శ్రీనివాసా ఏజెన్సీస్
శ్రీ విజయలక్ష్మి ట్రేడర్స్, B.కామరాజు, గొల్లప్రోలు, సెల్: 98666 64318
గంగాభవాని ట్రేడర్స్, S.S.G.నాయుడు ట్రేడర్స్
వెంకటదుర్గా మణికంఠ ట్రేడర్స్ - 99499 17934
జ్యోతుల చినబుల్లియ్య S/o సత్యనారాయణ
బండి సత్యనారాయణ - 98666 29673
గాయత్రి ఫ్యాన్సీ & జనరల్ స్టోర్స్
శ్రీ వల్లభ ట్రేడర్స్ - 94915 19065
సుజాత ట్రేడర్స్
హరి కేటరింగ్ సర్వీసెస్ - 99125 47575
M.S.వాసు - గొల్లప్రోలు, సెల్: 98482 90719
జయలక్ష్మి ట్రేడర్స్
శ్రీ సాయిదుర్గా ఏజెన్సీస్
స్నేహ ఆగ్రో ఏజెన్సీస్

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఏలేశ్వరం, తొండంగి, న్యూస్‌టుడే: ఏలేశ్వరం ఉపకేంద్ర పరిధిలోని ఫీడర్లపై స్విచ్చులు అమర్చే పనులను శనివారం నిర్వహిస్తున్నామని ఈఈ బి.వీరభద్రరావు చెప్పారు. దీంతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పట్టణంలోని నర్సీపట్నం రోడ్డు, లింగంపర్తి రోడ్డు, కళాశాల, మార్కెట్ రహదారులు, షిర్డీ నగర్, చైతన్యనగర్, క్వారీపేట, దిబ్బలపాలెం, లక్కవరం కాలనీ, రాజమండ్రి కాలనీ, మండలంలోని రమణయ్యపేట, తూర్పులక్ష్మీపురం, జె.అనవరం, లింగంపర్తి, భద్రవరం, పేరవరం, కొండ తిమ్మాపురం గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. స్టోన్ క్రషర్లకు సరఫరా నిలిపివేస్తున్నామన్నారు ● బెండపూడి విద్యుత్తు ఫీడర్‌పై మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

నేడు ఏలేశ్వరంలో మెగా ఉద్యోగమేళా

ఏలేశ్వరం: ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని ప్రిన్సిపల్ రాజశేఖర్, జిల్లా ఉపాధి సంస్థ అధికారి శ్రీనివాస్ చెప్పారు. పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లమో, బీటెక్ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉన్నవారు ఆధార్, ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. ముఖాముఖి నిర్వహించి అర్హులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు 8247788247 నంబరులో తెలుసుకోవచ్చునన్నారు.

31న పింఛన్లు పంపిణీ

తుని గ్రామీణం, తొండంగి: ఈ నెల 31నే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంపీడీవో సాయినవీన్ తెలిపారు. 12,238 మంది లబ్ధిదారులకు రూ.1.44 కోట్ల నగదును పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ● తొండంగి మండలంలో డిసెంబరు 31న పింఛన్లు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు డిప్యూటీ ఎంపీడీవో మూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పెద్దవీధిలో రోడ్డుపైనే వాహనాలు

చర్చ జరగాలి..పరిష్కారం చూపాలి

రేపు కౌన్సిల్ బడ్జెట్ సమావేశం

తుని, న్యూస్‌టుడే: తుని పట్టణాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా బడ్జెట్ రూపొందాలని ప్రజలు కోరుతున్నారు. రేపు జరగనున్న పురపాలక కౌన్సిల్ సమావేశంలో ప్రధాన సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలి. 29న ఉదయం 11 గంటలకు ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుండడంతో అనేక అంశాలు చర్చించి పరిష్కరించాలని కోరుతున్నారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో శూన్య గంటలోను పెద్దగా చర్చజరగకుండానే ముగించారు.

ఇవీ సమస్యలు..

● ప్రధాన రహదారి, ఫీడర్ రోడ్డు, సినిమారోడ్డు, బెల్లపువీధి, పెద్దవీధి తదితర ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించాలి. అప్పుడే ట్రాఫిక్ సమస్య ఉండదు. ● ఎమ్మార్‌పేట, కొత్తపేట, బ్యాంకుకాలనీ, అమ్మాజీపేట తదితర ప్రాంతాల్లోని వీధి కాలువలు పూర్తిగా శుభ్రం చేయించి, మురుగు రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవాలి.● ఖాళీస్థలాలు, రోడ్లు, కాలువల్లో చెత్త పేరుకుపోకుండా ఎక్కువ మంది కార్మికులను ఒకేసారి పెట్టి (గ్యాంగ్ వర్క్) ద్వారా ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించాలి.● ప్రతిపాదించిన విధంగా ఉప్పరిగూడెం వెళ్లే దారిలో డంపింగ్‌యార్డుకు స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి.● పర్యావరణానికి విఘాతంగా మారిన ప్లాస్టిక్ నివారణకు ప్రజల్లో అవగాహన కలిగిస్తూనే, తడి- పొడి చెత్తను వేరుచేసి ఇళ్ల నుంచి సేకరణ విధానం మెరుగుపరచాలి. ● కోతులు, పందులను పట్టి అటవీప్రాంతంలో విడిచిపెట్టేలా చర్యలు తీసుకోవాలి. ● రాత్రి వేళల్లో అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలిగేలా పర్యవేక్షణ, వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలి.

గిరి ప్రదక్షిణకు వేళాయే..!

● వైకుంఠ ఏకాదశిన మహోత్సవం

రౌతులపూడి, కోటనందూరు, న్యూస్‌టుడే: రౌతులపూడి శ్రీరామగిరిపై కొలువై ఉన్న పురాతన కోదండరాముడు గిరిప్రదక్షిణకు ఆలయ కమిటీలు ఏర్పాట్లుచేస్తున్నాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఈనెల 30న ప్రదక్షిణ మహోత్సవం జరగనుంది. ఈ ఆలయానికి తుని, కత్తిపూడి, కోటనందూరు ప్రాంతాల నుంచి చేరుకునేందుకు వాహన సౌకర్యం ఉంది.

చారిత్రక ఆలయం..1.5 కి.మీ.

రాముని ఏకశిలా విగ్రహంతో మరో భద్రాద్రిగా ఈఆలయం వెలుగొందుతోంది. నిర్మాణ శైలిని అనుసరించి 14వ శతాబ్దం నాటి ఆలయంగా భావిస్తున్నారు. గ్రామపెద్దలు, యువతే కమిటీగా ఏర్పాటై ఉత్సవాల నిర్వహణ చేపడుతున్నారు. శ్రీమహావిష్ణువు అవతారాలైన కూర్మనాథ స్వామి, వామనమూర్తి, శ్రీరామావతారం మరో ప్రత్యేకత. శ్రీరామగిరి చుట్టూ 1.5 కి.మీ. మేర ఈప్రదక్షిణ సాగనుంది. గ్రామంలోని పెదరామాలయం, వినాయక, ఆంజనేయ స్వామి ఆలయాల నుంచి ప్రారంభమైన భక్తులు శ్రీరామగిరి మెట్ల మార్గానికి చేరుకుంటారు. అక్కడ నుంచి కొండ చుట్టూ ప్రదక్షిణ చేసి మెట్ల మార్గం ద్వారా దర్శనానికి వెళతారు. సామర్లకోట నుంచి భక్తులు సమర్పించనున్న శ్రీరామ పాదుకలు, ఘాట్ రోడ్‌లో దాదాపు పూర్తయిన 27 అడుగుల గరుత్మంతుడి విగ్రహం ఈప్రదక్షిణలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. 30న శ్రీరామ నామంతో శ్రీరామగిరి మార్మోగనుంది.

ఏకశిలపై సీతారాములు

అదేవిధంగా..

● కోటనందూరు మండలం పి.కొట్టాంలోని గోవిందగిరి క్షేత్రం గిరి ప్రదక్షిణకు ముస్తాబవుతోంది. శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన ప్రదక్షిణకు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. గిరి ప్రదక్షిణ సంగవాక దారి నుంచి కొత్తూరు మీదుగా సాగనుంది.

కోటనందూరు: స్వామివారి ఆలయం

ఏడు వారాల వెంకన్నగా పూజలు

గోవిందగిరిపై కొలువై.. ఏడు వారాల వెంకన్నగా పి.కొట్టాంలోని శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి పూజలందుకుంటున్నారు. ఆలయానికి భక్తులు ఏడు వారాల పాటూ వచ్చి, ఏడేసి ప్రదక్షిణలు చేస్తారు. అనంతరం ఎనిమిదోవారం ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. రెండేళ్ల కిందట బొంగు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఆలయం నిర్మితమైంది. తితిదే నుంచి తెచ్చిన ప్రత్యేక విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్ఠించారు. ధనుర్మాస పర్వదినాల్లో గోవిందమాల దీక్షాదారులకు అల్పాహారం, భోజనం ధర్మకర్తే ఉచితంగా అందించడం విశేషం. ఈనెల 30న ఉదయం 8.37 గంటలకు గిరిప్రదక్షిణ ప్రారంభమవుతుంది.

వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం శుక్రవారం శాస్త్రోక్తంగా జరిగింది. ప్రతివారం నిర్వహించే హోమంలో భాగంగా వైదిక బృందం ఆధ్వర్యంలో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. దేవస్థానంలో భక్తుల రద్దీ ఉంది. మధ్యాహ్నం వరకు క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి.

ప్రజాదర్బార్‌తో సమస్యల పరిష్కారం

ప్రత్తిపాడు, శంఖవరం: ప్రజా దర్బార్ ద్వారా గ్రామాల్లోని సమస్యలను నేరుగా విని పరిష్కరించే వీలు కలుగుతోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. పెదశంకర్లపూడిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బారు నిర్వహించారు. తెదేపా జిల్లా కార్యవర్గంలో నియమితులైన నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. గుమ్మరేగులకు చెందిన కార్యకర్త జయబాబు కుటుంబానికి రూ.5లక్షల బీమా చెక్కు అందజేశారు.

పెదశంకర్లపూడిలో వినతులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

తెదేపాలో చేరిక

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: : ఎస్.అన్నవరం గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య సమక్షంలో తెదేపాలోకి చేరారు. తేటగుంట పార్టీ కార్యాలయంలో గ్రామానికి చెందిన వైకాపా నాయకులు శుక్రవారం తెదేపాలోకి చేరారు. వారికి యనమల పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, పోలిశెట్టి రామలింగేశ్వరావు, బోడాల జమీలు, కంకిపాటి రమణ పాల్గొన్నారు.

పార్టీలో చేరిన ఎస్.అన్నవరం నాయకులు, కార్యకర్తలు

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం: నెహ్రూ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. రావులమ్మనగర్‌లో క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదుల స్వీకరించారు. ● తెదేపా జిల్లా కమిటీలో పదవులు పొందిన నాయకులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఇటీవల నియోజకవర్గం నుంచి పలువురికి జిల్లా పార్టీలో పదవులు లభించడంతో వారు ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు నవీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కందుల చిట్టిబాబు, చదరం చంటిబాబు, రేకా బులిరాజు అనుచరులతో కలసి ఇర్రిపాక చేరుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ తోట రవి, కుర్ల చినబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రతిభతో మెరిశారు.. విజేతలయ్యారు..!

తుని, న్యూస్‌టుడే: 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో మండలంలోని జగన్నాథగిరి గురుకుల బాలికల పాఠశాలలో ప్రతిభాపాటవ పోటీలు శుక్రవారం జరిగాయి. 'వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్' అంశాల్లో ఉన్న ప్రశ్నలకు విద్యార్థినులు మంచి సమాధానాలు రాశారు. న్యాయ నిర్ణేతలుగా పాఠశాల ఉపాధ్యాయులే వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈపోటీల్లో ఎస్.అనుశ్రీ, బి.జాహ్నవి, కె.భార్గవి వరుసగా మూడు స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ సీహెచ్ హేమలత, ఉపాధ్యాయినులు సీహెచ్ నాగజ్యోతి, డి.లక్ష్మీ, ఆర్ రాజ్యలక్ష్మీ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

గురుకుల పాఠశాలలో సమాధానాలు రాస్తున్న విద్యార్థినులు

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

తుని: శ్రీచైతన్య పాఠశాలలో ఉత్సాహంగా విద్యార్థులు

● పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో జరిగిన పోటీల్లో కె.జ్ఞానేశ్వర్, బి.మేఘన, ఎస్.శ్రీవిద్య మొదటి మూడు స్థానాలు కైవశం చేసుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ పి.రామరాజు, డీన్ కె.శివ, ఇన్‌చార్జి ఎన్.మాధురీ, ఉపాధ్యాయుడు బివి రమణ బహుమతులు అందజేశారు.

బహుమతులతో విజేతలైన విద్యార్థినులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

రూ.6.50 కోట్లతో అభివృద్ధి పనులు: దివ్య

తుని, న్యూస్‌టుడే: తుని పట్టణ ప్రాంతం అభివృద్ధికి ఇప్పటికే రూ.6.50 కోట్లతో పనులు చేపట్టామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు. పాతబజారులోని పొగాకు వర్తక సంఘం భవనంలో 17-22 వార్డులకు ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, పురవీధులను అన్ని విధాలా సుందరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, నాయకులు యినుగంటి సత్యనారాయణ, చల్లకొండ రాజా, బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దివ్య

అధ్వానంగా తాగునీటి పథకాల నిర్వహణ

జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో తాగునీటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. రోజూ వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన తాగునీటి పథకం వద్ద డిపో అధికారుల నిర్వహణ నామమాత్రం. నీటి సరఫరా చేసే పైపులు, కుళాయిల వద్ద నాచు, అపరిశుభ్రత పేరుకుంది. అధికారులు దృష్టిసారించి శుభ్రత చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

తెగిపడుతున్న తీగలతో అవస్థలు

పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్తంభాల నుంచి తెగిపడుతున్న విద్యుత్తు, కేబుల్ వైర్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాల రాకపోకలతో జీఎన్‌టీరోడ్డు, పెంటకోట రోడ్డు, రెడ్‌కాన్వెంట్ వీధి, ఎస్.ఏరోడ్డు తదితర ప్రాంతాల్లో నిత్యం తీగలు తెగిపోతున్నాయి. అయినా వీటిని సరిచేయకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తుండటంతో అటుగా వెళ్లేందుకు ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. పురపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తుని పట్టణం

హైవేపై ఇసుక మేటలతో ఇబ్బంది

జాతీయ రహదారిపై ఇసుక లోడుతో వెళ్తున్న లారీలు నిబంధనలు పాటించడం లేదు. ఇసుకపై పరదాలు కప్పకుండా రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఇసుక రహదారిపై పడుతుంది. ఎన్‌హెచ్ 16 పై వాహనాలు వేగంగా వెళ్లడం ద్విచక్ర వాహనదారులు రహదారి పక్కకు వెళ్తున్న సమయంలో ఈ ఇసుక మేటల వద్ద వాహనాలు అదుపుతప్పి పలువురు గాయపడుతున్నారు. హైవే అథారిటీ స్పందించి ఇసుకమేటలు లేకుండా చూడాలని వాహనచోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తొండంగి

భారతీయ విద్యాకేంద్రం సభలో మాట్లాడుతున్న భారతీనంద గురూజీ

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: హిందువులు ఐక్యతతో ఉంటూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చిత్రాడ భారతీ ఆశ్రమానికి చెందిన భారతీనంద గురూజీ కోరారు. కిర్లంపూడి భారతీయ విద్యాకేంద్రం విజ్ఞానకేంద్రం పాఠశాలలో హిందూ సమ్మేళనం సభను శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ప్రత్తిపాడు ఖండ్ పరిధిలోని జగపతినగరం ఉప ఖండ్‌లోని కిర్లంపూడిలో ఆర్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ నాయకులు, పాఠశాల పాలకవర్గ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

ఏలేశ్వరం: మండలంలోని సిరిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో వీర బాల దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాజపా జిల్లా పూర్వ కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాలబాలికలు విద్యార్థి దశ నుంచే మహనీయుల త్యాగాలను గుర్తెరిగి దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. మత గురువు గురు గోవింద్‌సింగ్ కుమారుల ధైర్య సాహసాలను ఆయన వివరించారు. కూటమి నాయకులు వెలుగూరి హరేరామ, అచ్చే వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సిరిపురంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న భాజపా జిల్లా పూర్వ కార్యదర్శి

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

రహదారి చెంతనే వ్యర్థాలు

సమస్య : యర్రవరం, శివారు కొత్త యర్రవరంలో రహదారి చెంతనే చెత్త ఇతర వ్యర్థాలు వేస్తున్నారు. క్రమేణా అవి రోడ్డుపైకి చేరుతుండడంతో ఇబ్బందిగా ఉంది. - కోటి, యర్రవరం.

సమాధానం: రోడ్డుకి ఇరువైపులా చెత్త వేయడం నిబంధనలకు విరుద్ధం. ప్రజల్లో చైతన్యం తెస్తాం. చెత్త, వ్యర్థాలను తొలగించి గ్రామానికి దూరంగా తరలించే పనులు చేయిస్తాం.
- ఏవీ గోవిందు, పంచాయతీ కార్యదర్శి, యర్రవరం.

తాగునీటి సమస్యను పరిష్కరించరూ..!

సమస్య: తొండంగి 14వ వార్డులో ఉన్న కాలనీవాసులకు వారం రోజులుగా తాగునీరు పూర్తి స్థాయిలో అందడం లేదు. - లోవరాజు, స్థానికుడు

సమాధానం: ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి తాగునీటి సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తాం. - శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, ఏలేశ్వరం, తొండంగి

ఉత్సాహంగా క్యారమ్స్ పోటీలు

తుని పట్టణం, న్యూస్‌టుడే: రాజా క్రీడామైదానంలో రెండు రోజులు క్యారమ్స్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. గ్రౌండ్స్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఫైనల్స్‌లో అహ్మద్‌షా, నాయుడు మాస్టర్ విన్నర్స్‌గా, కె.శ్రీను, శ్రీను రన్నర్స్‌గా నిలిచారు. వీరికి ముఖ్యఅతిథులు ఎస్సై జె.విజయబాబు, విశ్రాంత హెచ్‌ఎం శేషగిరి బహుమతులు అందజేశారు.

కార్డు ఉన్న ప్రతి కూలీకి పని కల్పించాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో కార్డు ఉన్న ప్రతి కూలీకి పని కల్పించాలని ఎంపీడీవో హరికృష్ణసత్యారెడ్డి అన్నారు. సుబ్బయమ్మపేటలో శుక్రవారం ఉపాధి పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. సూచించిన కొలతల్లో పనులు సక్రమంగా చేస్తే ఎక్కువ వేతనం లభిస్తోందన్నారు. ప్రతి కూలీకి పనుల్లో ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పేదల పక్షపాతి వంగవీటి రంగా

తుని గ్రామీణం, ఏలేశ్వరం, శంఖవరం: పేదల పక్షపాతి వంగవీటి మోహనరంగా అని తెదేపా సీనియర్ నాయకులు మోతుకూరి వెంకటేష్ అన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా మర్లపాడులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు నిత్యావసర సరకులు అందజేశారు. నాయకులు సూరపురెడ్డి శ్రీనివాస్, ద్వారపురెడ్డి జమీలు తదితరులు పాల్గొన్నారు. ● వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా ఏలేశ్వరం, కత్తిపూడిలో శుక్రవారం ఆయనకు నివాళి అర్పించారు. పట్టణానికి చెందిన వంగవీటి మోహన రంగా యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలివెల వెంకటేష్, పెచ్చెట్టి కృష్ణ, జి.చరణ్‌తేజ, విజయ్ తదితరులు పాల్గొని రంగ విగ్రహానికి పూలమాలలు వేశారు. ● కత్తిపూడి బస్టాండు వద్ద ఉన్న రంగా విగ్రహానికి కాపు యువత పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

బాల్య వివాహాలను వ్యతిరేకించాలి

ప్రత్తిపాడు, గండేపల్లి: ప్రత్తిపాడు బీసీ సంక్షేమ బాలిక వసతి గృహంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. న్యాయవాది బుగత శివ బాలల హక్కులను వివరించారు. బాల్య వివాహాలను వ్యతిరేకించాలన్నారు. సంక్షేమాధికారిణి శైలజ తదితరులు పాల్గొన్నారు.ః బాల్య వివాహాలు చేసుకున్నా, సహకరించినా చట్టరీత్యా నేరమని డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో లియోక్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్ సృష్టికర్తకు నివాళి

ఏలేశ్వరం: కంప్యూటర్ పితామహుడు ఛార్లెస్ బాబేజ్ జయంతిని ఏలేశ్వరంలోని మార్స్ కంప్యూటర్ సంస్థ అధినేత అడపా దుర్గారావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా కంప్యూటర్ సృష్టికర్త చిత్రపటానికి ఆయన, విద్యార్థులతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. సాంకేతిక విద్యను ప్రపంచానికి అందించిన మహనీయుడు బాబేజ్ అని దుర్గారావు కొనియాడారు. కోరాడ రాజు, ఉడతల రమణారావు, గోళ్ల సతీష్, అరుణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన సామగ్రి అందజేత

జగ్గంపేట గ్రామీణం: కాట్రావులపల్లిలో ఏలేటి పెదవీరన్న మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. గ్రామానికి చెందిన ముసిరెడ్డి ఆంజనేయులు ఛారిటబుల్ ట్రస్టు సమకూర్చిన పుస్తకాలను నిర్వాహకులు ఆదినారాయణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్, గ్రామపెద్దలు విద్యార్థులకు అందించారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది 118 మంది విద్యార్థులు 'పది' పరీక్షలకు హాజరవుతున్నారు. మాజీ సర్పంచి సుంకర సీతారామయ్య, కంటే రామారావు, బిక్కిన బాబి, పెద్దాడ వెంకన్న, కాకరపల్లి కామేశ్వరరావు, దమరసింగు మధు, పోలినాటి ఎర్రాశాస్త్రి పాల్గొన్నారు.

గాడి రాజుబాబుకు సత్కారం

కోటనందూరు: కాకినాడ పార్లమెంటరీ అఫిషియల్ స్పోక్స్ పర్సన్‌గా నియమితులైన గాడి రాజుబాబును మండల తెదేపా నాయకులు సత్కరించారు. ఏఎంసీ ఛైర్మన్ అంకంరెడ్డి రమేష్, పోతల సూరిబాబు, పెంటకోట భాస్కర సత్యనారాయణ, షేక్ నవాబ్‌జానీ తదితరులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

సర్దార్ ఉద్దమ్ సింగ్ జయంతి

తొండంగి: దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన సర్దార్ ఉద్దమ్‌సింగ్ జయంతి కేపీపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. దేశం కోసం పోరాడిన తీరును ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

ప్రత్తిపాడు: ఉజ్వల్ యోజన పథకంలో భాగంగా ప్రత్తిపాడులోని 45 మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ శుక్రవారం జరిగింది. రాష్ట్ర ఖాదీ బోర్డు డైరక్టరు కొమ్ముల కన్నబాబు నాయకులతో కలిసి వీటిని లబ్ధిదారులకు అందజేశారు. బీసీ సెల్ అధికార ప్రతినిధి మదినే వెంకన్నదొర, తెదేపా నాయకులు మూరా ప్రసాద్, రావూరి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

దుకాణం దగ్ధం.. తప్పిన ప్రమాదం

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి ప్రధాన రహదారిలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో పెనుప్రమాదం తప్పింది. చెప్పులు, సీటు కవర్లు కుట్టుకుంటూ మోర్త రాణి నివాసం ఉంటున్నారు. ఆ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు అప్రమత్తమై మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు.

యమపాశాలు.. భయపెడుతున్నాయ్..!

(న్యూస్‌టుడే - జగ్గంపేట (గ్రామీణం): ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలు, తీగలు ప్రజలకు దడ పుట్టిస్తున్నాయి. నివాస ప్రాంతాలు, పంటపొలాలు, రహదారులను ఆనుకుని ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో వేలాడుతున్నా సరిచేస్తున్న పరిస్థితి కనిపించడం లేదు. రక్షణకోసం ప్రజలే కర్రలు, ప్లాస్టిక్ పైపులు ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుంది. ✦ కాట్రావులపల్లి ఏగులమ్మ ఆలయం సమీపంలో ఉన్న ఇనుప విద్యుత్తు స్తంభం తుప్పు పట్టి కింది భాగం రెండు భాగాలుగా చీలిపోవడంతో గాలిలో వేలాడుతూ ప్రమాదకరంగా ఉంది. ✦ జగ్గంపేట శ్రీరామ్‌నగర్‌లో విద్యుత్తు తీగలు సాగిపోయి ఇళ్లపై వేలాడుతున్నాయి. ఇంటి ముందు ఏర్పాటు చేసిన రేకుల షెడ్డుకు ఉన్న ఇనుప పోల్‌ను పొడిగించి ఇన్సులేటర్లు అమర్చి విద్యుత్తు తీగలను ఏర్పాటు చేశారు. లైన్‌మెన్‌కు పట్టింపు లేదు.

కొత్త స్తంభం ఏర్పాటు చేస్తాం

ఇనుప విద్యుత్తు స్తంభాల వల్ల ప్రజలకు ఏ ఇబ్బంది ఉండదు. కాట్రావులపల్లిలో తుప్పపట్టిన ఇనుపస్తంభం సమస్య తమ దృష్టికి వచ్చింది. ఒకటి రెండ్రోజుల్లో కొత్త స్తంభాన్ని అమర్చే చర్యలు చేపడతాము.
- మాధురి, విద్యుత్తుశాఖ ఏఈ, జగ్గంపేట.

కాట్రావులపల్లిలో వాలిన స్తంభం

మద్యంతో జీవితాలు నాశనం

పిఠాపురం, గొల్లప్రోలు: మద్యం తాగి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని నాయకులు కోరారు. శుక్రవారం పిఠాపురంలో జన విజ్ఞాన వేదిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో సైకిల్ ర్యాలీ చేశారు. జేవీవీ జిల్లా కన్వీనర్ సూర్యనారాయణ, అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ బెల్ట్‌షాపుల్లో మద్యం ఏరులై పారుతోందన్నారు. నూతన సంవత్సరానికి మద్యంతో స్వాగతం పలికే సంస్కృతిని విడనాడాలన్నారు. గొల్లప్రోలు గానుగచెట్టు కూడలిలో జరిగిన సభలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ సూర్యనారాయణ, మాట్లాడారు.

పిఠాపురంలో ర్యాలీ చేస్తున్న నాయకులు

(c) eenadu

కలెక్షనైతేనే కనెక్షన్

రైతు కంట కన్నీరు ● వ్యవసాయ విద్యుత్తుకు అవస్థలు

వ్యవసాయ బోర్లు, కనెక్షన్లు, అనుమతుల్లో అక్రమాల పర్వం సాగుతోంది. రెవెన్యూ, భూగర్భ జల, విద్యుత్తు శాఖలకు ఎంతో కొంత ఇచ్చుకుంటేగానీ పని సాగదు. చేయి తడపకుంటే నెలలు గడిచినా కనెక్షన్ మంజూరవదు.. ఫిర్యాదులు గానీ.. సిఫార్సులు వేస్తే కొర్రీలు పెట్టి తిరస్కరిస్తున్నారు. కర్నూలు జిల్లాలో 1,11,269, నంద్యాల జిల్లాలో 1,06,804 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో 3,991, నంద్యాల జిల్లాలో 3,343 కనెక్షన్లు (దరఖాస్తులు) పెండింగ్‌లో ఉన్నాయి. రెండు జిల్లాల్లో కొత్తగా బోర్ల అనుమతుల కోసం 7,334 మంది ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి వీరికి కనెక్షన్లు మంజూరు కాలేదు. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

సర్దుబాటు చేస్తే సరి..

- బోర్లకు అనుమతి ఇవ్వాలంటే ముందుగా వీఆర్వోలు అనుమతి పత్రం మంజూరు చేయాలి. అనంతరం భూగర్భ జల శాఖ అధికారులు ఎన్వోసీ ఇవ్వాలి. ఆ తర్వాత విద్యుత్తు శాఖ అధికారులు కనెక్షన్ ఇవ్వాలి. మూడు శాఖల నుంచి అనుమతి పొందాలి. ఇక్కడే అసలు కథ ప్రారంభమవుతుంది.
- గ్రామాల్లో అనుమతి పత్రం ఇచ్చేందుకు వీఆర్వోలు రూ.2 వేలు, భూగర్భజల శాఖ అధికారులు రూ.5 వేలు, విద్యుత్తు శాఖ అధికారులు రైతును బట్టి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు తీసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. అన్ని సర్దుకుంటే ఏ నిబంధనలు, షరతులు అడ్డురావు. లేకుంటే కొర్రీలు తప్పవు.

జనబాటలో ఆవేదన

- ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో 'కరెంటోళ్ల జనబాట' ప్రారంభమైంది. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్దేశిత గ్రామాల్లో విద్యుత్తు అధికారులు, సిబ్బంది పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు రైతులు పెండింగ్ కనెక్షన్ల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమంలోనూ వివరిస్తున్నారు.
- కోవెలకుంట్ల మండలానికి చెందిన రైతు తన పొలానికి విద్యుత్తు కనెక్షన్ కోసం ఏడు నెలల కిందట దరఖాస్తు చేసుకున్నారు. ఇంతవరకు అనుమతులు రాలేదు. చివరికి నేతల సిఫార్సు చేయించడంతో సిబ్బంది కదిలారు.
- ఆళ్లగడ్డ ప్రాంతంలో గతంలో కనెక్షన్ల కోసం దందా నడిచేది. ఓ అధికారి ఆధ్వర్యంలో ఒక్కో కనెక్షన్ కోసం రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు వసూళ్లు జరిగేవి. ఆయనపై వేటు పడటంతో కొంత మేర వసూళ్లు తగ్గాయి. ఇక్కడి అధికారులు.. రైతులకు మధ్యవర్తిగా ఓ గుత్తేదారు పనిచేస్తున్నారు.
- పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గడివేముల, పాణ్యం మండలాల్లో బోర్ల అనుమతులకు రూ.70 వేల వరకు ఖర్చవుతుందన్న ఆరోపణలున్నాయి. ఇక్కడ కొందరు నాయకుల అండతో దళారులు కనెక్షన్లు మంజూరు చేయిస్తున్నారు.

వాల్టా పట్టీ

- వాల్టా చట్టం ప్రకారం బోరు బోరుకు ప్రభుత్వానికి 250 మీటర్ల దూరంలో మరో బోరు వేయకూడదు. భూగర్భ జల శాఖ అనుమతి ఇవ్వాలి. ఇలాంటి వాటికి మాత్రమే తహసీల్దారు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలి. ఈ రెండు సరిగ్గా ఉంటేనే విద్యుత్తు శాఖ సర్వీసు ఇస్తుంది. డబ్బులు ఇస్తే ఈ నిబంధనలను పక్కన పెడుతున్నారు.
- చాగలమర్రి మండలం ముత్యాలపాడు, డి.వనిపెంట, మద్దూరు తదితర గ్రామాల్లో వాల్టాను పట్టించుకోకుండా కనెక్షన్లు ఇస్తున్నారు. కోవెలకుంట్ల, సంజామల, పాణ్యం, బనగానపల్లె, మహానంది, పాములపాడు తదితర మండలాల్లో ఇదే పరిస్థితి.
- కర్నూలు జిల్లాలో మంత్రాలయం, గోనెగండ్ల, హాలహర్వి, పెద్దకడుబూరు, మద్దికెర మండలాల్లో 100 మీటర్ల దూరంలోనే చాలా గ్రామాల్లోని పొలాల్లో రెండు, మూడు విద్యుత్తు సర్వీసులు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లోని లైన్‌మెన్లు అంతా తామే చూసుకుంటామంటూ మూడు శాఖల నుంచి పత్రాలు తీసుకునే బాధ్యతను మీద వేసుకుంటున్నారు.

రాపత్తు ఉత్సవం.. నయనానందకరం

అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాల్లో భాగంగా రాపత్తు ఉత్సవం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ఇల్లు కాదు.. వడ్డీలు కడుతున్నారు

● ఎన్టీఆర్ గృహ లబ్ధిదారుల పాట్లు

బిల్లుల కోసం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులు నిరీక్షిస్తున్నారు. 2014-19లో తెదేపా పాలనలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం అమలైంది. ఒక్కో లబ్ధిదారుడికి రూ.1.50 లక్షల చొప్పున.. పట్టణ ప్రాంతాల్లో సొంత స్థలాలు ఉన్నవారు ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకొస్తే అర్బన్ కింద రూ.2.50 లక్షలు ఇచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఈ ఆర్థిక సాయాన్ని నాలుగు దశల్లో చెల్లించేలా చర్యలు చేపట్టారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్టీఆర్ గృహాల బిల్లులను ఆపేసింది. పేదలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేకపోయింది.
– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం, పాణ్యం

రూ.82 కోట్ల బకాయిలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 22 వేల మంది లబ్ధిదారులకు రూ.82 కోట్ల వరకు బిల్లులు రావాల్సి ఉందని అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనలో తేల్చారు. పెండింగ్ బిల్లులకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి పంపారు. ఏడాదవుతున్నా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కాలేదు. మరోవైపు చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతుండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పెండింగ్ బిల్లులను ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని గృహ నిర్మాణశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

సర్వే పూర్తి చేసినా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ బిల్లులు మంజూరవుతాయని ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులు ఆశగా ఎదురు చూశారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు పెండింగ్ బిల్లులపై రాష్ట్ర వ్యాప్తంగా హౌసింగ్ అధికారులు, సిబ్బందితో సర్వే చేయించారు. కానీ ఇప్పటివరకు బిల్లులు మంజూరు కాలేదు. ఫలితంగా లబ్ధిదారుల పరిస్థితి దయనీయంగా మారింది.

అంశం	కర్నూలు	నంద్యాల
లబ్ధిదారులు	11,974	10,500
రావాల్సింది (రూ.కోట్లు)	41.49	40.50

రూపాయి జమ చేశారు

–గోకారి, కరిమద్దెల గ్రామం(గడివేముల)

2014-19 మధ్యకాలంలో నాకు ఇల్లు మంజూరైంది. అప్పులు చేసి ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నా. అప్పట్లో ప్రభుత్వం లాంఛనంగా చేపట్టిన గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా ఇంట్లో చేరా. నా ఖాతాలో ఒక రూపాయి జమ చేశారు. ఇప్పటివరకు నాలుగు బిల్లులు రాలేదు. వడ్డీల భారం పెరిగిపోతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి చేయూతనివ్వాలి.

ఎదురుచూపులే మిగిలాయి

– మద్దమ్మ, కల్లూరు

నగరంలోని చింతలమునినగర్‌లో 2017-18లో నాకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ (అర్బన్) పథకం కింద ఇల్లు మంజూరైంది. గతంలో రూ.2 లక్షల విలువైన బిల్లులు మంజూరు చేశారు. చివరి బిల్లు.. రూ.50 వేలు రావాల్సి ఉంది. ఐదేళ్ల కాలంలో గృహ నిర్మాణ శాఖ అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయింది.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తామని ప్రకటించింది. ఏడాదిన్నర గడిచినా ఇప్పటివరకు ఖాతాల్లో నగదు జమ కాలేదు.

అమ్మను నొప్పించకుండా

పవిత్రకు చికిత్స చేస్తున్న వైద్యులు

కర్నూలు సర్వజన వైద్యశాలలోని గైనిక్ విభాగంలో వైద్యులు మరో ఘనత సాధించారు. రోగులకు ఉత్తమ సేవలందిస్తున్న వీరు తొలిసారిగా నొప్పులు లేని ప్రసవాన్ని విజయవంతంగా చేశారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తికి చెందిన పవిత్ర (25) రెండో ప్రసవం కోసం ఈనెల 22న కర్నూలు సర్వజన ఆస్పత్రిలోని గైనిక్ విభాగంలో చేరారు. చాలామంది గర్భిణులు ప్రసవ సమయంలో పురిటి నొప్పులు భరించలేక శస్త్రచికిత్సలు చేయించుకొంటుంటారు. అప్పటివరకు బాగానే ఉంటున్నా భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తుతుంటాయి. పవిత్ర సైతం మొదటి ప్రసవం సమయంలో నొప్పులు భరించలేక అల్లాడిపోయారు. రెండో ప్రసవ సమయంలో వైద్యులు ఆమెకు మనోధైర్యం కల్పించారు. సాంకేతికత ఉపయోగించి ఎపిడ్యూరల్ సాయంతో నొప్పి లేని కాన్పు చేయాలని నిర్ణయించారు. అనస్థీషియా ప్రొఫెసర్ డా.శివరామ్‌నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సంజీవ్‌కుమార్, గైనిక్ వైద్యులు కుముద, నర్మద, రేవతి కలిసి శుక్రవారం విజయవంతంగా ప్రక్రియ పూర్తి చేశారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో మాత్రమే నొప్పులు లేని కాన్పులు చేస్తారని.. దీనికిగాను నగరాల్లో రూ.లక్ష, కర్నూలు నగరంలో రూ.50 వేల వరకు ఖర్చవుతుందని వైద్యులు వివరించారు. వైద్యులను ఆస్పత్రి పర్యవేక్షకుడు డా.వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో గైనిక్ హెచ్‌వోడీ డా.సావిత్రి, అనస్థీషియా హెచ్‌వోడీ డా.విశాల తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

కనిష్క రాకెట్ వేగం

నంద్యాల పట్టణం.. సలీంనగర్‌కు చెందిన కనిష్క రెడ్డి 9వ తరగతి చదువుతోంది. మొదటి నుంచి షటిల్ బ్యాడ్మింటన్‌పై దృష్టి పెట్టిన బాలిక నిరంతరం సాధన చేస్తోంది. నంది పైపుల ఇండోర్ స్టేడియంలో శిక్షకుడు నాగార్జున వద్ద తర్ఫీదు పొందుతోంది. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు ప్రతిరోజూ సాయంత్రం రెండు గంటలపాటు శిక్షణ తీసుకుంటోంది. అందరి ప్రోత్సాహంతో పతకాలు సాధిస్తోంది. 2023 జులైలో నంద్యాలలో.. అసోసియేషన్ ఆధ్వర్యంలో (అండర్-13) నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించింది. గతేడాది అక్టోబరులో కోనసీమ జిల్లాలో.. పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-14 షటిల్ బ్యాడ్మింటన్‌లో తృతీయ బహుమతి సాధించింది. ఈ ఏడాది నవంబరు 3న నంద్యాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడం విశేషం. నవంబరు నెలాఖరులో మచిలీపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పోటీల్లో ప్రత్యర్థులకు చుక్కలు చూపించి బంగారు పతకం అందుకుంది. ఈనెల 17 నుంచి మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకుంది. – న్యూస్‌టుడే, నంద్యాల పాత పట్టణం

పశ్చిమాన ఉత్తర ద్వారం

జిల్లా పశ్చిమ ప్రాంతంలోని మద్దికెర మండలం పెరవలి రంగనాథస్వామి ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది.. ఇక్కడ సహజ సిద్ధంగానే వైకుంఠ (ఉత్తర ద్వారం) ద్వారం ఉంది. రంగనాథస్వామి వారు భూదేవి, రాజ్యలక్ష్మి సమేతుడై పూజలందుకుంటున్నారు. నారాయణుడే కపిలమహర్షి అవతారమెత్తి ఇక్కడ సాలగ్రామ మూర్తిని ప్రతిష్ఠించారని చెబుతారు. ఈనెల 16 నుంచి మొదలైన ధనుర్మాస పూజలు వచ్చే ఏడాది జనవరి 15వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈనెల 30న వైకుంఠ ఏకాదశికి భక్తులు భారీగా తరలిరానున్నారు. జనవరి 14న గోదా కల్యాణం, 15న మకర సంక్రాంతిని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవంతో వేడుకలు ముగుస్తాయి. – న్యూస్‌టుడే, మద్దికెర

రెప్పపాటులో మృత్యుగమ్యం

● ప్రమాదాలకు అడ్డాగా ఆళ్లగడ్డ ● అర్ధరాత్రి దాటిన తర్వాతే ఘటనలు

హైదరాబాద్-తిరుపతి జాతీయ రహదారి(40)పై ఆళ్లగడ్డ పరిధి ప్రమాదాలకు అడ్డాగా మారింది.. తిరుపతి వెళ్లిన వారు తిరుగు ప్రయాణంలో ఇక్కడ బోల్తాపడుతున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదాలన్నీ వేకువజామున 2-4 గంటల మధ్యే జరుగుతున్నాయి. నల్లగట్ల గ్రామం వద్ద శుక్రవారం తెల్లవారుజామున కారు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టిన ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాతపడగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

ఇక్కడే ఎందుకంటే..

- తిరుపతి-హైదరాబాద్ మధ్య 550 కి.మీ. దూరం ఉంది. వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకొన్న వారిలో చాలా మంది రాత్రి 10 దాటిన తర్వాతే తిరుగు పయనమవుతున్నారు.
- హైదరాబాద్‌కు ఉదయం 6 గంటలకల్లా చేరుకొనేవిధంగా ప్రణాళిక వేసుకొంటున్నారు. అంటే అక్కడి నుంచి 8 గంటల్లోనే చేరుకోవాల్సి ఉంటుంది.
- కడప-తిరుపతి మధ్య 140 కి.మీ. మేర రహదారి బాగాలేదు. అక్కడ మూడున్నర నుంచి నాలుగు గంటల సమయం పడుతోంది. సగం సమయం ఈ దారి దాటేందుకే సరిపోతోంది.
- మిగిలిన 410 కి.మీ. దూరాన్ని చేరుకునేందుకు నాలుగున్నర గంటలే ఉంటుంది. కడప వద్దకు వచ్చిన తర్వాత రాయలసీమ ఎక్స్‌ప్రెస్ హైవే (40వ జాతీయ రహదారి) వస్తుంది. ఇక్కడి నుంచి రోడ్డు సాఫీగా ఉండటంతో డ్రైవర్లు వేగాన్ని పెంచుతారు.
- కడప నుంచి గంట సమయంలోనే ఆళ్లగడ్డకు వేకువజాము 2.30 తర్వాత చేరుకొంటున్నారు. అప్పటికే డ్రైవర్లు బాగా అలసిపోయి ఉండటం.. ఆళ్లగడ్డ ప్రాంతంలో రోడ్డు సాఫీగా ఉండటం.. ఎలాంటి కుదుపులేకపోవడంతో నిద్రమత్తులోకి జారుకుంటున్నారు. కనుక ప్రమాదాలకు కారణం అవుతోంది.

చాగలమర్రి టోల్‌గేట్ వద్ద హైవే గస్తీ సిబ్బంది ప్రతి వాహనాన్ని ఆపి నీళ్లతో 'ఫేస్ వాష్' చేయించే కార్యక్రమం చేపడుతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ఫేస్ వాష్ చేసుకోవాలన్న గస్తీ సిబ్బందిని సూచనను బేఖాతరు చేస్తూ ముందుకు వేగంగా వెళ్లిపోయారు. టోల్‌గేటు దాటిన 20 నిమిషాల వ్యవధిలోనే ఈ వాహనం ప్రమాదానికి గురైంది.

ఆ సమయంలోనే..

- సాధారణంగా మనిషి కారు డ్రైవింగ్ నిర్విరామంగా 2 గంటలు చేస్తే ఒత్తిడి ఆరంభమవుతుంది. దూరం ప్రకారం చూస్తే 100-150 కి.మీ ఒత్తిడి లేకుండా నడపవచ్చు. 150-200 కి.మీ. ప్రయాణిస్తే కొంచెం ఒత్తిడి ఉంటుంది. 250 కి.మీ.కు పైగా చేస్తే మెడ, వీపు, కళ్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయి. ఫలితంగా మనిషి తీవ్ర అలసటకు గురై విశ్రాంతి కోసం కునుకు తీస్తుంటారు.
- రాత్రి 12 నుంచి 2 గంటల వరకు శరీరం నుంచి మెలటోనిన్ అనే హార్మోన్ విడుదల చేస్తుంది. మెదడు నుంచి సందేశాలు సరిగా ఉండవు. ఒత్తిడి, మెదడు పని తీరు రెండూ జత కలిసి వాహనాలు అదుపు తప్పడం ప్రమాదాలు అధికంగా చోటుచేసుకోవడం జరుగుతోంది.

ఈ ఏడాది ఘటనలు

1. తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సు అల్లా కళాశాల వద్ద మరో బస్సును ఢీకొట్టింది. ఆగస్టు 15వ తేదీ వేకువజామున 2.30 గంటలకు జరిగిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు.
2. నవంబరు 23వ తేదీన తెల్లవారుజాము 2 గంటలకు పేరాయిపల్లెమెట్ట వద్ద ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు.
3. అక్టోబరు 12వ తేదీ తెల్లవారుజాము 4 గంటల సమయంలో ఆళ్లగడ్డ శివారులో కారు బోల్తా పడిన ఘటనలో ఒకరు మృత్యుఒడికి చేరారు.

విజయమే లక్ష్యం

కర్నూలు నగరంలో ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ పోటీలు శుక్రవారం నాలుగో రోజుకు చేరాయి. బ్యాటర్లు పరుగుల వరద పారిస్తున్నారు. బౌలర్లు సైతం తమ బౌలింగ్ విన్యాసంతో ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తున్నారు.
– ఈనాడు, కర్నూలు

శ్రీగిరిలో క్యూకాంప్లెక్స్ నిర్మాణం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో నూతన క్యూ కాంప్లెక్స్‌ను నిర్మించాలని తీర్మానించినట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడు తెలిపారు. కమాండ్ కంట్రోల్ గదిలో ఈవో ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది.

నగరవనంలో అవినీతి మొలకలు

ఈనాడు, కర్నూలు: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న నగరవనాల నిర్మాణంలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డోన్, ఆదోనిలో ప్రస్తుతం కేంద్ర నిధులతో నగరవనాల నిర్మాణం జరుగుతోంది. రెండు చోట్లా 50 హెక్టార్ల విస్తీర్ణంలో ఏడాది కాలంగా పనులు జరుగుతున్నాయి. ఒక్కో చోట రూ.2 కోట్ల చొప్పున వెచ్చించాలని నిర్ణయించారు.

డోన్‌లో నగరవనం నిర్మిస్తున్న ప్రాంతం

ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల తనిఖీ

- కర్నూలు అటవీశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు డోన్, ఆదోని పట్టణాల్లో నిర్మిస్తున్న పనులపై ఆరోపణలు రావడంతో కొద్దినెలల కిందట తనిఖీలు చేశారు.
- నిధుల మంజూరు, చేపట్టిన పనులు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.
- ఆదోనిలో ఇంకా రూ.40లక్షల విలువైన పనులు ఇంకా చేయలేదు. డోన్‌లో పనులపై మాత్రం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు చాలా లోపాలు చూపినట్లు సమాచారం. ఉన్నతాధికారులు డోన్ పనుల్లో గుర్తించిన లోపాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే. దుర్వినియోగమైన నిధులు రికవరీ పెట్టాల్సి ఉండగా ఇంకా పెట్టలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమాలకు బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలున్నాయి.

ఎంతకూ పూర్తికావు ఎందుకో..

- ఆదోనిలో రూ.1.60 కోట్లు వెచ్చించగా.. డోన్‌లో ఇప్పటివరకు రూ.98లక్షలు నిధులనే వినియోగించారు. అటవీప్రాంతాలున్న చోట్ల స్థానికులు విహరించడానికి, సైక్లింగ్, వాకింగ్ చేయడానికి, చిన్నచిన్న శుభ కార్యాలు నిర్వహించడానికి అందులో కొన్ని నిర్మాణాలు చేస్తారు.
- అంతర్గత రహదారులను నిర్మించాలి. సందర్శకుల అవసరమైన ఆహారం అందించడానికి క్యాంటీన్‌ను అందుబాటులోకి తేవాలి.
- అందమైన ఆకృతులు అందుబాటులో ఉంచడంతోపాటు పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాట్లు సైతం చేయాలి.
- అటవీప్రాంతం నేపథ్యంలో సందర్శకుల రక్షణకు వీలుగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు కూడా చేయాలి. ఫెన్సింగ్, గేట్లు, అందమైన ముఖద్వారం ఏర్పాటుచేయాలి. వాటి కోసం రూ.లక్షలను వెచ్చిస్తున్నా పనులు మాత్రం పూర్తికావడంలేదు. కేంద్రప్రభుత్వ నిధులు కావడంతో పర్యవేక్షించేవారు కరవయ్యారు.

రైలుకు బైపాస్

■ రూ.350 కోట్లతో నిర్మాణానికి చర్యలు

చిప్పగిరి, న్యూస్‌టుడే: చిప్పగిరి మండలంలోని మల్లప్పగేట్ నుంచి గుంతకల్లు తూర్పు రైల్వేస్టేషన్ వరకు పైవంతెన (రైల్ ఓవర్ రైల్) నిర్మాణానికి రూ.350 కోట్లు మంజూరయ్యాయి. సుమారు పది కి.మీ. పొడవు ఉండే ఈ వంతెన నిర్మాణానికి ముమ్మరంగా సర్వే చర్యలు చేపట్టారు. పైవంతెన పూర్తయితే బళ్లారి-డోన్ మధ్య రైలు ప్రయాణం సులభతరం కానుంది. పైగా గుంతకల్లు స్టేషన్‌లోకి వెళ్లే రైళ్లకు ఆటంకాలు తప్పనున్నాయి.

- ప్రస్తుతం బళ్లారి, ఆదోని, డోన్, గుత్తి మార్గాల నుంచి వచ్చే రైళ్లు, గూడ్సులు ఒకే మార్గం నుంచి స్టేషన్‌లోకి రావాల్సి ఉండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది.
- పైవంతెన నిర్మాణంతో బళ్లారి, ఆదోని, డోన్ మార్గం నుంచి వచ్చే కొన్ని రైళ్లు, గూడ్సులు స్టేషన్‌లో రాకుండా నేరుగా వెళ్లే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో ఇలాంటి వంతెనను గూడూరులో నిర్మించారు. విజయవాడ వద్ద మరొకటి నిర్మాణంలో ఉంది. గుంతకల్లులో నిర్మిస్తే మూడోది అవుతుంది.
- దేశంలోని ప్రధాన నగరాల నుంచి గుంతకల్లు రైల్వే జంక్షన్‌కు రోజూ 58 ఎక్స్‌ప్రెస్, సూపర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వస్తుంటాయి. వీటితోపాటు వందకు పైగా గూడ్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. స్టేషన్‌లో ఏడు ప్లాట్‌ఫారాలు ఉన్నాయి. గూడ్సులు స్టేషన్‌లోకి రావడం ద్వారా ప్లాట్‌ఫారాలు ఖాళీలేక రైళ్లను స్టేషన్ బయట గంటల తరబడి నిలపాల్సి వస్తోంది. ఫలితంగా ఆలస్యం కావడమేకాక రైళ్లలో తరచూ చోరీలు జరుగుతున్నాయి. ఈ సమస్యలన్నింటికీ బైపాస్ రైల్వే మార్గాలతోపాటు రైల్ ఓవర్ రైల్ వంతెన నిర్మాణాలతో పరిష్కారం చూపొచ్చని రైల్వే ఇంజినీర్లు నివేదికలు సమర్పించారు. దీంతో ప్రయాణికుల ఇబ్బందులు తీరుతాయని అధికారులు పేర్కొంటున్నారు.

చెదిరిన సిందూరం

సిందూర (పాత చిత్రం)

బోసినవ్వులు.. చెదిరిపోయాయి. బుడిబుడి అడుగులు.. ఆగిపోయాయి. ఇల్లంతా అల్లరిచేస్తూ కొట్టే కేరింతలు.. మూగబోయాయి. బొజ్జ నిండా పాలుతాగిన బుజ్జాయి రెప్పవాల్చింది. అమ్మఒడిని వీడి.. మృత్యువు చెంతకు చేరింది.
– న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

ఆదోని మండలం కె.నాగలాపురం గ్రామానికి చెందిన ఆటోడ్రైవరు రాజగోపాల్, మీనాక్షి దంపతుల కుమార్తె సిందూర (1) ఇంట్లో పడుకొని ఉండగా.. పాము కాటుకు గురై మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. ఒక్కగానొక్క కుమార్తె కావడంతో కంటికి రెప్పలా చూసుకొంటున్నారు. రెండు నెలల కిందటే చిన్నారి మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రోజులాగానే శుక్రవారం పాలు తాపి ఇంట్లో నేలపై పడుకోబెట్టారు. తల్లి ఇంట్లో పనులు చేసుకుంటున్నారు. అంతలోనే చిన్నారి సిందూరను పాము కాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది. ఏడాది వయసున్న కుమార్తెను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల రోదనలు చూసినవారి కళ్లు చెమర్చాయి.

శ్రమయేవ వందనం

■ పదిలో షైనింగ్ స్టార్లవ్వాలి ■ విద్యాశాఖ ప్రణాళిక

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థికి పదో తరగతి పరీక్షలు ఎంతో కీలకం.. అక్కడ నేర్చుకున్న నడవడిక, సాధించిన ఉత్తీర్ణతే.. జీవితంలో ఎదిగేందుకు దోహదపడుతుంది. ఈ నేపథ్యంలో 'పది'లో శత శాతం ఫలితాలు సాధించేలా కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. వంద రోజుల ప్రణాళికను రూపొందించింది. విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ అందజేస్తోంది. ఉన్నతాధికారులు సైతం విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి సారించారు. విద్యాశాఖ అధికారులతో నిరంతరం సమీక్షిస్తూ సూచనలు ఇస్తున్నారు.

ఏడాది	హాజరు	ఉత్తీర్ణులు
2022-23	28,786	17,439
2023-24	30,802	19,242
2024-25	31,185	20,584

1,524 మందిపై దృష్టి

జిల్లాలో 361 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 25,444 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. వీరిలో 23,920 మంది పరీక్ష ఫీజు చెల్లించారు. 1,524 మంది రుసుం చెల్లించాల్సి ఉంది. వీరు డ్రాపౌట్స్ జాబితాలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరందరు ఎక్కడున్నారన్న సమాచారం సేకరించడంతోపాటు సీజనల్ వసతి గృహాల్లో చేర్చే బాధ్యతను సెక్టోరియల్ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ డా.సిరి ఆదేశించారు.

సన్నద్ధత ఇలా..

- వంద రోజుల ప్రణాళికలో భాగంగా 'పది' విద్యార్థులకు ప్రతిరోజూ స్లిప్ టెస్ట్ నిర్వహించాలి. ప్రతి విద్యార్థికి హోమ్‌వర్క్ ఇచ్చి దానిని పూర్తి చేశారా? లేదా? అని ఉపాధ్యాయులు మరుసటి రోజు తప్పనిసరిగా పరిశీలించాలి. సాయంత్రం సమయంలో తర్ఫీదు పరీక్షలు పెట్టాలి. సబ్జెక్టు వారీగా విద్యార్థుల్లో చదువు సామర్థ్యాన్ని లెక్కించాలి. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సీ, డీ గ్రేడుల్లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.
- వంద రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు నిర్వహించే స్లిప్ టెస్టుకు సంబంధించి 25,920 మంది విద్యార్థులకుగాను 19,483 మంది హాజరవుతున్నారు. వీరిలో 10,842 మంది ఏ, బీ గ్రేడ్, 8,641 మంది సీ, డీ గ్రేడ్ విద్యార్థులున్నారు. ఏ, బీ గ్రేడ్ విద్యార్థులు షైనింగ్ స్టార్స్‌గా, సీ, డీ గ్రేడ్ వారు రైజింగ్ స్టార్స్‌గా గుర్తింపు ఉంటుంది.

వర్చువల్‌గా హిందీ పాఠాలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్చువల్ లెర్నింగ్ డిజిటల్ స్టూడియో ద్వారా ఉపాధ్యాయుల కొరత ఉన్న బడుల్లో వర్చువల్ పాఠాలు చెప్పాలని కలెక్టర్ డా.ఎ.సిరి జిల్లా విద్యాశాఖకు సూచించారు. జిల్లాలో హిందీ టీచర్ల కొరత, నగరంలో రూ.40 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన 'వీ లెర్నింగ్' నిరుపయోగంగా ఉన్న అంశంపై 'వర్చువల్ బోధన.. ఒట్టిమాటేనా' శీర్షికన గురువారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి స్పందించారు. జిల్లాలో హిందీ టీచర్ల కొరత ఉన్న బడులను గుర్తించి వర్చువల్ ల్యాబ్ ద్వారా ఆన్‌లైన్ పాఠాలు చెప్పాలని డీఈవోను ఆదేశించారు. రెండు రోజుల్లో పాఠాలు ప్రారంభించి తమకు నివేదిక ఇవ్వాలని సూచించారు.

డా.అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ ప్రతిభ

కర్నూలు వైద్య కళాశాల మైదానంలో జరిగిన మొదటి పోటీలో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం (కర్నూలు), ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల (కర్నూలు) జట్లు తలపడ్డాయి. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన డా. అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ జట్టు 4 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల జట్టు 2 వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసింది. రవి 10 బంతుల్లో 3 ఫోర్లతో 22 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో ఆసిఫ్, రవి చెరో ఒక వికెట్ తీశారు. డా.అబ్దుల్‌హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం జట్టు 30 పరుగులతో విజయం సాధించింది.

MEDICOVER HOSPITALS KURNOOL

విజేతగా నిలిచిన డా.అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం జట్టు

మహానంది వ్యవసాయ కళాశాల హవా

రెండో పోటీలో వ్యవసాయ కళాశాల (మహానంది), శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన వ్యవసాయ కళాశాల జట్టు 2 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. మధు 20 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 49 పరుగులు చేయడం విశేషం. అనంతరం బ్యాటింగ్ చేసిన శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 78 పరుగులు మాత్రమే చేయగలిగింది. ప్రత్యర్థి జట్టులో సుజిత్ 20 పరుగులిచ్చి 4 వికెట్లు తీశారు. 18 పరుగులతో వ్యవసాయ కళాశాల జట్టు గెలుపొందింది.

వ్యవసాయ కళాశాల క్రీడాకారుల విజయానందం

కర్నూలు వైద్య కళాశాల జట్టు క్రీడాకారుల ఆనందం

కర్నూలు వైద్య కళాశాల భళా

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన మొదటి పోటీలో ఉస్మానియా డిగ్రీ కళాశాల (కర్నూలు), వైద్య కళాశాల (కర్నూలు) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కర్నూలు వైద్య కళాశాల జట్టు ఐదు వికెట్ల నష్టానికి 109 పరుగులు చేసింది. గోకుల్ 10 బంతుల్లో ఐదు ఫోర్లతో 30 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో షేక్షావలి 11 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఉస్మానియా డిగ్రీ కళాశాల జట్టు 7 వికెట్ల నష్టానికి 43 పరుగులు మాత్రమే చేయగలిగింది. షోయబ్ 4 బంతుల్లో ఒక ఫోర్‌తో 9 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో కేతన్ 11 పరుగులిచ్చి 3 వికెట్లు తీశారు. కర్నూలు వైద్య కళాశాల జట్టు 66 పరుగుల తేడాతో విజయం సాధించింది.

EENADU SPORTS LEAGUE 2025

బ్యాటర్ల విన్యాసం.. బౌలర్ల మాయాజాలం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

★ బౌలర్ మల్లికార్జున నాలుగు పరుగులిచ్చి హ్యాట్రిక్ వికెట్లు తీశారు. 17 బంతుల్లో 46 పరుగులు సాధించారు.

ఉత్కంఠగా ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ (ప్రెజెంట్స్) 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. పలు జట్లు శుక్రవారం విరోచితంగా తలపడ్డాయి. పలువురు బ్యాటర్లు స్త్రైర విహారం చేశారు. మరోవైపు బౌలర్లు తామేమీ తక్కువ కాదని నిరూపించారు.

కేఎంసీ మైదానంలో బ్యాటింగ్ చేస్తున్న ముఖ్య అతిథి.. శ్రీలక్ష్మి విద్యాసంస్థల ఛైర్మన్ అండ్ డైరెక్టర్ పి.దీక్షిత్

నేటి పోటీలు

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో..

- **ఉదయం 8 గంటలకు :** సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల (కర్నూలు) Vs బృందావన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కర్నూలు)
- **ఉదయం 10 గంటలకు :** శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల (కర్నూలు) Vs వ్యవసాయ కళాశాల (మహానంది)
- **మధ్యాహ్నం 12 గంటలకు :** మైపర్ ఫార్మసీ కళాశాల (కర్నూలు) Vs ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల)

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో..

- **ఉదయం 8 గంటలకు :** కేవీ సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల (దుపాడు) Vs నారాయణ జూనియర్ కళాశాల (కర్నూలు)
- **ఉదయం 10 గంటలకు :** ఈఎస్‌సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (నంద్యాల) Vs కేజీఆర్ జూనియర్ కళాశాల (బనగానపల్లి)
- **మధ్యాహ్నం 12 గంటలకు :** శాంతిరాం వైద్య కళాశాల (నంద్యాల) Vs ఆర్జీఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ (నంద్యాల)

సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల తడాఖా

సిల్వర్‌జూబ్లీ కళాశాల (కర్నూలు), సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల (కర్నూలు) జట్ల మధ్య మూడో పోటీ జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల జట్టు 5 వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. అభిషేక్ 18 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులతో 40 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో హర్ష 16 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీయడం విశేషం. అనంతరం బ్యాటింగ్ చేసిన సిల్వర్‌జూబ్లీ కళాశాల జట్టు 4 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. లోకేశ్ 14 బంతుల్లో 1 ఫోరుతో 21 పరుగులు చేశారు. సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల జట్టు 3 పరుగుల తేడాతో విజయం నమోదు చేసుకుంది.

సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల జట్టు సంబరం

తిరుగులేని ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు

రెండో పోటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ (కర్నూలు), ఎంజేపీఏపీబీసీ డబ్ల్యూపీ జూనియర్ కళాశాల (బేతంచెర్ల) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 7 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. మల్లికార్జున 17 బంతుల్లో 7 ఫోర్లు, రెండు సిక్సులతో 46 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచారు. ప్రత్యర్థి జట్టులో మస్తాన్ 19 పరుగులు, చరణ్ 16 పరుగులిచ్చి చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జూనియర్ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 50 పరుగులు మాత్రమే చేయగలిగింది. కిషోర్ 7 బంతుల్లో 2 ఫోర్లతో 10 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో మల్లికార్జున 4 పరుగులిచ్చి మూడు వికెట్లు ఇచ్చి హ్యాట్రిక్ సాధించారు. సంతోష్ 14 పరుగులిచ్చి 4 వికెట్లు తీశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 112 భారీ పరుగుల తేడాతో విజయం సాధించింది.

ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాకారుల ఆనందం

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు ఉత్తరం క్లబ్

శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల సత్తా

సాయిశ్రీ డిగ్రీ కళాశాల (డోన్), శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల (కర్నూలు) జట్ల మధ్య మూడో పోటీ జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల జట్టు 2 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. మనోజ్ 31 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులతో 65 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన సాయిశ్రీ డిగ్రీ కళాశాల జట్టు ఐదు వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. ప్రత్యర్థి జట్టులో సింహాద్రి 17, తిరుమలేష్ 13 పరుగులిచ్చి చెరో రెండు వికెట్లు తీశారు. 58 పరుగుల తేడాతో కర్నూలు శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించింది


విజేతలుగా నిలిచిన శ్రీసాయికృష్ణ డిగ్రీ కళాశాల క్రీడాకారులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

కుర్ని(నేసె) కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు కుర్ని(నేసె) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి కుర్ని(నేసె) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, డిసెంబరు 27న), రేపు(ఆదివారం, డిసెంబరు 28న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

వసతిగృహాల్లో అవసరమైన మరమ్మతులు చేయించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో 15 రోజుల్లోపు మరమ్మతులు చేయించి, అవసరమైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, నిర్వహణపై వసతిగృహాల వార్డెన్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మైనర్ రిపేర్లకు కొంత నిధులు కేటాయించామని, వాటితో అన్ని సంక్షేమ వసతిగృహాల్లో పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల ప్రాంతాల్లో ముళ్ల పొదల తొలగింపు, డ్రైనేజీ పనులు, అవసరమైన చోట్ల వీధి దీపాలు వేయించాలని డీపీవోను ఆదేశించారు. శౌచాలయాలు, నీటి సౌకర్యం, సెప్టిక్ ట్యాంకులు, సోక్ పిట్స్ పనులు చేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వసతిగృహాలకు స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు నిర్మించాలని అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. నిర్వహణ సరిగా లేకపోతే బాధ్యులైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తీర్ణతా శాతం పెరగాలని స్పష్టం చేశారు. కొత్త వసతిగృహాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సంక్షేమశాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాధిక, మైనార్టీ, గిరిజన సంక్షేమాధికారులు సబిహా పర్వీన్, సురేష్, సాంఘిక సంక్షేమ గురుకులాల కో ఆర్డినేటర్ శ్రీదేవి, డీపీవో భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో సమీక్షిస్తున్న కలెక్టర్ డా.ఎ.సిరి, పక్కన సంక్షేమశాఖల అధికారులు

అందరూ ఉత్తీర్ణులవ్వాలి..

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులందరూ వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని కలెక్టర్ సిరి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళికపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెంటార్లుగా నియమితులైన జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

మొదటి స్థానంలో ఓర్వకల్లు

జిల్లాలో 26 మండలాలు ఉన్నాయి. వంద రోజుల ప్రణాళిక అమలు చేయడంలో ఓర్వకల్లు మండల మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత మద్దికెర, కృష్ణగిరి, కర్నూలు, గూడూరు మండలాలున్నాయి. చివరి స్థానంలో పెద్దకడబూరు, కౌతాళం, మంత్రాలయం, పత్తికొండ, కోసిగి మండలాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

సీఎం సహాయనిధితో పేదలకు అండ

బాధితులకు చెక్కులను అందజేసిన మంత్రి టీజీ భరత్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు అండగా ఉంటున్నామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కర్నూలు నియోజకవర్గానికి చెందిన 27 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. జక్కుల పుష్పావతికి రూ. 1.15 లక్షలు, గూడూరు ఆనంద్‌కు రూ.1.23 లక్షలు, షేక్ ఫజురుల్ రహిమాన్‌కు రూ.1.29 లక్షలు, నాగభూషణంకు రూ.1.53 లక్షలు, సల్మాన్‌కు రూ.1.52 లక్షలు, ఇంకా మరో 22 మందికి చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 133 మందికి రూ.1.26 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.

ఆదోని జిల్లా ప్రకటించే వరకు పోరాటం

○ ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఇల్లు ముట్టడి

ఆదోనిలో బి.టి.నాయుడు ఇంటి ఎదుట బైఠాయించిన నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండు చేస్తూ శుక్రవారం ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని ఎమ్మెల్సీ బి.టి. నాయుడు ఇంటిని నాయకులు ముట్టడించారు. ఐకాసా నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, టి.వీరేశ్, అశోకానందరెడ్డి, కుంకునూరు వీరేశ్, దస్తగిరినాయుడు, కోదండ, నూర్‌అహ్మద్, జి.ఎం.లలిత తదితరులు మాట్లాడుతూ.. జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన ఆదోని అన్ని విధాలా అభివృద్ధికి దూరంగా ఉందని, ప్రభుత్వం స్పందించి జిల్లాగా ప్రకటిస్తే విద్య, వైద్యం, ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి బాట పడుతుందన్నారు. ఆదోని జిల్లాగా ప్రకటించే వరకు ఇక్కడి నుంచి కదలమని ఎమ్మెల్సీ బి.టి.నాయుడు ఇంటి ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం బి.టి.నాయుడుకు నాయకులు వినతి పత్రం అందించారు. బి.టి. నాయుడు మాట్లాడుతూ.. ఆదోని జిల్లా కోసం మీరు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఐకాస నాయకులను ముఖ్యమంత్రితో కలిసి విన్నవించేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఉషారాణి, వెంకప్ప, మల్లికార్జున, మణి, తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.

◆ ఆదోని జిల్లా సాధనకు ఆదోని పట్టణంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 41వ రోజుకు చేరాయి. దీక్షలో ఆదోని పట్టణానికి చెందిన లలిత కళా సేవ సంస్థ, లక్ష్మమ్మ అవ్వ నాట్యమండలి కళాకారులు దీక్షలో కూర్చొని ఆదోని జిల్లా సాధనకు మద్దతు తెలిపారు. దీక్షల్లో కళాకారులు చిన్నస్వామి, డాక్టరు జి.నల్లారెడ్డి, రవికుమార్, లక్ష్మన్నయాదవ్, హనుమాన్‌సింగ్, తిక్కయ్య, రవికుమార్, ఉరుకుందప్ప, రాముడు, ఎర్రిస్వామి, రంగన్న, రంగనాథ్ తదితరులు కూర్చొన్నారు.

◆ ఈ నెల 27వ తేదీన వంటావార్పు, 28న 500 మందితో భారీ ర్యాలీ, 29వ తేదీన కలెక్టరేట్ ముట్టడి, 30న ఆదోని ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి, 31న మహిళలు ప్రతి ఇంటి ముందు ఆదోని జిల్లా కావాలని అని రంగులముగ్గులు వేసి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐకాసా నాయకులు పేర్కొన్నారు.

శ్రీమఠంలో భక్తుల సందడి

శ్రీమఠం వద్ద ఉదయం భక్తుల రద్దీ

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురు రాఘవేంద్ర స్వామిని దర్శించుకోవడానికి శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు తరలొచ్చారు. స్వామివారి మూలబృందావనానికి పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేశారు. రాఘవేంద్ర స్వామి బృందావనం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. దర్శనానికి భక్తులు బారులు తీరారు.

పోలీసులకు అందని ఎస్ఎల్ఎస్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా పోలీసుశాఖలో సరెండర్ లీవ్ శాలరీ(ఎస్ఎల్ఎస్) ప్రయోజనం అంశం చర్చనీయాంశంగా మారింది. వైకాపా ప్రభుత్వం వీరి నాలుగు సరెండర్ లీవ్ బిల్లులు మంజూరు చేయకపోవటంతో పెండింగ్‌లో ఉండిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రెండు బిల్లులు పెండింగ్‌లో ఉంచింది. మొత్తంగా ఆరు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం ఒక బిల్లులో సగం మొత్తాన్ని మంజూరు చేసి నిధులు విడుదల చేసింది. ఈ నెల 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల పోలీసు ఉద్యోగులకు సదరు ప్రయోజన మొత్తం ఖాతాలో జమైంది. పక్కనున్న నంద్యాల జిల్లా పోలీసు ఉద్యోగులు అదే రోజు పొందారు. కాగా కర్నూలు జిల్లా పోలీసులకు మాత్రం శుక్రవారం నాటికి కూడా అందకపోవటంతో నిరాశ చెందారు. పరిపాలన విభాగ ఉద్యోగుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

పత్తికొండ ఘటనపై న్యాయవాదుల నిరసన

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: పత్తికొండ కోర్టు ఘటనను నిరసిస్తూ రాష్ట్ర, జిల్లావ్యాప్తంగా న్యాయవాదులు విధులు బహిష్కరించారు. న్యాయస్థానంలోకి అక్రమంగా ప్రవేశించి నిందితుడిని బలవంతంగా నిర్బంధంలోకి తీసుకుని న్యాయవాది పట్ల అనుచితంగా ప్రవర్తించిన చిప్పగిరి, పత్తికొండ ఎస్సైలపై తక్షణమే చర్యలు తీసుకుని.. న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడాలని జిల్లా న్యాయవాదులు డిమాండ్ చేశారు. పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుబాబు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సీనియర్ న్యాయవాదులు శుక్రవారం స్థానిక జిల్లాకోర్టులో జిల్లా ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి, ఆరో అదనపు జిల్లా జడ్జి పి.వాసును న్యాయవాదులు కలిసి వినతిపత్రం సమర్పించారు. పోలీసు అధికారులు సతీష్‌కుమార్, విజయ్‌కుమార్‌లపైన తక్షణమే కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలన్నారు. నిందితుడిని కోర్టులో తీసుకెళ్లిన పోలీసులు తీరు వీదిరాడీలను తలపించిందన్నారు. అవసరమైతే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు ఓంకార్, రంగనాథ్, కృష్ణమూర్తి, సుబ్బయ్య, రవికాంత్‌ప్రసాద్, లక్ష్మన్న, నరసింహులు, మోహన్‌రెడ్డి పలువురు జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION: KURNOOL

"e-Procurement Short Tender Notice"

Tender is invited from the eligible contractors for **NIT No. 33 to 37/EE/EWIDC/KRNL/AE/2025-26 (2nd Call), Dt. 27.12.2025** for 3 No's SWRSC works, 1 No shopping complex repair works and 1 No supply of furniture works pertaining to Kurnool and Nandyal Districts. within Est. Cost below Rs. 38.00 Lakhs. **Start Date: 27.12.2025 at 03.00 PM and Last date of Receipt of tenders may be viewed in e-procurement Platform.**

Note: For further details can be viewed at **https://tender.apeprocurement.gov.in** or contact Cell: (99853 28413 and 97047 01688).

Sd/- Executive Engineer, APEWIDC, Kurnool.

జీజీహెచ్ అభివృద్ధికి పూర్తి సహకారం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: కర్నూలు వైద్య కళాశాలకు సంబంధించి అవసరమైన పరికరాల కోసం నివేదిక రూపంలో అందజేయాలని మంత్రి టీజీ భరత్ ప్రొఫెసర్లను కోరారు. మంత్రి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య కళాశాల, సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా.. పరిష్కారానికి హామీ ఇచ్చారు. ప్రాంతీయ కంటి ఆసుపత్రి పర్యవేక్షకుడు డా. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. కంటి ఆసుపత్రిలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని భవనం పెచ్చులూడి పడుతున్నట్లు తెలిపారు. ఆప్టికల్ సోనోగ్రఫీ పరికరం అవసరమని తెలిపారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఐపీఎం భవనం అసంపూర్తిగా ఉందని, నిధులు కేటాయిస్తే త్వరగా పూర్తవుతుందన్నారు. అలాగే రోగుల సహాయకులు బస చేసే విధంగా 150 పడకల భవన నిర్మాణం చేపట్టేందుకు వీలవుతుందని వివరించారు. వైద్యకళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సాయిసుధీర్ మాట్లాడుతూ. . మెడికల్ కళాశాల విద్యార్థులు 150 మందికి వసతిగృహం అవసరమన్నారు. మార్చురీ దగ్గర ఒక షెడ్ అవసరమని, ఫ్రీజర్ బాక్సులు అవసరం ఉన్నాయని మంత్రికి తెలిపారు. ట్రామా కేర్ ప్రొఫెసర్ మంజులాబాయి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.500 కోట్లతో అత్యాధునిక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని తలపెట్టారని, ఇందుకు కర్నూలు సర్వజన వైద్యశాల అన్ని విధాలా అనుకూలమన్నారు. మంత్రి స్పందిస్తూ వీటన్నింటిపై విడివిడిగా నివేదికలు అందజేయాలని కోరారు. సమావేశంలో విదేశీ వైద్యవిద్యార్థుల సమన్వయకర్త డాక్టర్ కేజీ గోవింద రెడ్డి, వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

REAL ESTATE

PROPERTY FOR SALE

కర్నూలు నగరంలో పార్కు రోడ్డు మెయిన్ రోడ్డుకు మలబార్ గోల్డ్ ఎదురుగా త్రీఫ్లోర్స్, కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు సంప్ర: 94402 18999.

JOBS

Wanted Male Marketing Staff and Male Administrative staff qualification any Degree, Age Limit: 30 to 45 years. Salary upto: 20000/-, Working Location: Master Minds College, Kurnool, Contact: 92487 33342.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆97039 71968.

కర్నూలు నగరంలో స్కార్పియో వాహనం నడుపుటకు అనుభవం గల కారు డ్రైవర్ కావలెను. సంప్ర: 73309 24873, 98854 85281.

కొత్తగా ప్రారంభించిన కంపెనీ ఆన్‌లైన్ అవకాశం. వీక్లీ 5K to10K. ఆదాయం సంపాదించుకొనే అవకాశం.Q: డిగ్రీ గృహిణులు, స్టూడెంట్స్. ✆ 99859 37461.

హైదరాబాద్ మేడ్చల్‌లో ప్రముఖ అంతర్జాతీయ ఆన్‌లైన్ డెలివరీ కంపెనీ గోడౌన్‌లోకి 10th చదివిన యువతీ, యువకులు కావలెను కటింగ్‌పోను 15,000 జీతం+ 2000 రూమ్ రెంట్. ✆ 91338 22723/ 99898 06121.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: **99899 97628**

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

● ఆదోని ● ఆలూరు ● పత్తికొండ

పత్తికొండ ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన

జిల్లా సాధించే వరకు ఉద్యమం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధించేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు కోదండరామ్, దస్తగిరి నాయయుడు, ఆనందాచారి, జయరాముడు అన్నారు. పత్తికొండ ఆర్డీవో కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామచంద్రారెడ్డి, నాగరాజు, శ్రీరాములు, మోహన్‌రెడ్డి, బలరాం, గాంధీరెడ్డి, నబీ, రవి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

కంబాలపాడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: మండలంలోని కంబాలపాడు గ్రామంలో గంగమ్మ విగ్రహప్రతిష్ఠ నిర్వహించి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ఆలయ ధర్మకర్తలు జడ్పీటీసీ మాజీ సభ్యుడు కేఈ జయన్న దంపతులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. కేఈ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పురపాలక ఉన్నత పాఠశాల ముఖద్వారం వద్ద మూత్ర విసర్జన చేస్తున్నారు. విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంది.
– చంద్ర, ఆదోని

✔: పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, సమస్య పరిష్కరిస్తాం.
– కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పెద్దహరివాణం బస్టాండు నుంచి ఇంగదహాళ్‌కు వెళ్లే రహదారి గుంతలు పడి, రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కుంటనహాళ్ నుంచి పెద్దహరివాణం దారిలో వంతెన సమస్య ఉంది.
– వెంకోబ, పెద్దహరివాణం

✔: పెద్దహరివాణం రహదారిని పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– నాగరాజుస్వామి, ఎంపీడీవో ఆదోని

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలో కుక్కల బెడద ఎక్కువైంది. కొన్ని వీధుల్లో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అధికారులు పట్టించుకోవడం లేదు.
– కేశవరెడ్డి, మద్దికెర

✔: సమావేశంలో చర్చించి, కుక్కలు పట్టించేందుకు చర్యలు తీసుకుంటాం. – విజయ్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

ఎస్సైలపై చర్యలు తీసుకోవాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి కేసులో నేరుగా లొంగిపోయేందుకు వచ్చిన నిందితుడిని ఏకంగా కోర్టు హాల్ నుంచి పోలీసులు లాక్కెళ్లిన ఎస్సైలు, పోలీసులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయ విలువలు పాటించని పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు

పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జికి వినతి పత్రం ఇస్తున్న న్యాయవాదులు

ప్రాంగణంలో విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయమూర్తి జ్యోత్స్నదేవికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా న్యాయాధికారిని కలిసేందుకు కర్నూలుకు తరలివెళ్లారు.

ఆలూరు(గ్రామీణ, న్యూస్‌టుడే: కోర్టులో చిప్పగిరి, పత్తికొండ ఎస్సైలు, పోలీసులు ప్రవర్తించిన తీరు సరికాదని ఆలూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రవీణ్‌కుమార్, షరీఫ్ అన్నారు. పోలీసు చర్యను ఖండిస్తూ ఆలూరులోని న్యాయవాదులు శుక్రవారం కోర్టు ఎదుట ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మీకాంత్, విజయభాస్కర్, రవిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం ఆందోళన చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేసి, బాధ్యులైన ఎస్సైలు, పోలీసులపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు యూజీ శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కారెప్ప డిమాండు చేశారు.

ఏజీపీగా బాలబాషా నియామకం

తుగ్గలి, న్యూస్‌టుడే: పగిడిరాయి గ్రామానికి చెందిన న్యాయవాది బాలబాషా పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం ఏజీపీగా (ప్రభుత్వ సహాయ ప్లీడర్‌గా) నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్ల పాటు ఈ హోదాలో ఉంటూ.. సేవలందించనున్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఆదోని డివిజన్ నూతన కమిటీ ఎన్నిక కర్నూలులో ఏకగ్రీవంగా జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలో ఆదోని డివిజన్ అధ్యక్షుడిగా ఎ.శేషిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా జె.పాండురంగారెడ్డి, తాలూకా అధ్యక్షుడిగా ఎస్.కె.ప్రతాప్‌రెడ్డి, కన్వీనరుగా సోమశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె.విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యదర్శిగా హరిసర్వోత్తంరెడ్డి, రంగనాథ్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రామ సేవకుల సంతాపం

హొళగుంద, న్యూస్‌టుడే: గ్రామ సేవకుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు జె.నాగేశ్వర రావు శుక్రవారం మృతిచెందారు. జిల్లా గ్రామ సేవకుల సంఘం గౌరవ ఉపాధ్యక్షుడు మల్లయ్య, సిద్ధలింగ, గ్రామ సేవకులు మండల కేంద్రంలో సంతాపం వ్యక్తం చేశారు.

సామాజిక తనిఖీ నేడు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పనితీరుపై శనివారం మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఏడాది మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులు, కూలీల సంఖ్య, వారికి చెల్లించిన వేతన వివరాలపై తనిఖీ బృందం విచారణ చేయనుంది.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెదేపా ఆలూరు ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. శుక్రవారం ఆలూరులోని తన నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీసీ ఆయకట్టు ఛైర్మన్ కిష్టప్ప, నాయకులు నరసప్ప, సుధార్, శ్రీనివాసులు, గోపాల్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

చిప్పగిరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో తెదేపా బలోపేతానికి కృషి చేయాలని వైకుంఠం జ్యోతి పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. కర్నూలు పార్లమెంట్ కార్యదర్శిగా ఎంపికైన చిప్పగిరి కొండా తులసి, బెల్డోణ సహకార సంఘం అధ్యక్షుడు కొండా రామాంజనేయులు ఆమెను శుక్రవారం కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మండల కన్వీనర్ పురుషోత్తం, చిప్పగిరి కొండా రాము, పెద్దన్న, నంచెర్ల తిమ్మప్ప, సాయితేజ, వెంకటేష్, రవికుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని ఎమ్మిగనూరు రహదారి జాతీయ బైపాస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఖాజా అక్బర్‌బాషా(52) చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు మూడో పట్టణ పోలీసులు తెలిపారు. ఈ నెల 24న ఆర్ఎంపీ ఖాజా అక్బర్‌బాషా ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డారన్నారు. గుర్తించిన స్థానికులు చికిత్స కోసం ఆదోని ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పాఠశాల ఉన్నతం.. అవస్థలతో సతమతం

☛ రేకుల షెడ్డు కింద చదువులు ☛ నిలిచిన అదనపు తరగతి గదుల నిర్మాణం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారు రాజీవ్ గాంధీ నగర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను తరగతి గదుల కొరత వేధిస్తోంది. విద్యార్థుల సంఖ్యకు సరిపడ తరగతి గదులు లేక రేకుల షెడ్లలో కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ పాఠశాలలో ఆరు గదులు ఉండగా.. నాలుగు తరగతి గదులకు, ఒకటి స్టాఫ్ గదికి కేటాయించారు. మరో గదిలో సగం గది ప్రధానోపాధ్యాయుడికి, మరో సగం గదిలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఉన్న గదులు కూడా ఇరుకుగా ఉండటంతో మరో రెండు రేకుల షెడ్డు గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. ఎండకు, వర్షాలకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పందులు, పశువులు లోపలికి వెళ్లి అపరిశుభ్రంగా చేస్తున్నాయి. పాఠశాలలో తాగునీటి కుళాయి లేదు. బోరు నీటితోనే సరిపుచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

మొండిగోడలకే పరిమితం

ఆర్జీ నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో గదుల సమస్య అధికంగా ఉండటంతో గత వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పథకం కింద ఈ పాఠశాల ఆవరణలో సుమారు రూ.65 లక్షలతో ఐదు అదనపు తరగతి గదుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. నిధులు పూర్తిస్థాయిలో రాకపోవడంతో గదుల నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయి మొండిగోడలకే పరిమితమయ్యాయి. జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తిచేయించి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాఠశాల: జడ్పీ ఉన్నత పాఠశాల, రాజీవ్‌గాంధీ నగర్ (మండిగిరి)
మండలం: ఆదోని
విద్యార్థుల సంఖ్య: 471 మంది
ఉపాధ్యాయులు: 21 మంది
సమస్య: తరగతి గదుల కొరత

ఆదోని మండలం మండిగిరి పంచాయతీ పరిధిలోని ఆర్జీ నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో రేకులషెడ్డు కింద తరగతి గదుల నిర్వహణ

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

– టి.కె.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు

ఆర్జీ నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల సమస్య ఉందని.. అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పాఠశాల ఎస్ఎంసీ కమిటీ సమావేశంలో అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టాలని, పాఠశాలలో అదనపు బోరు ఏర్పాటు చేయాలని తీర్మానం చేసి జిల్లా అధికారులకు నివేదికలు పంపాం. పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కోరాం.

పునాదులకే పరిమితం

చిప్పగిరి, న్యూస్‌టుడే: మండలంలోనే పెద్ద పాఠశాలగా గుర్తింపు ఉన్న చిప్పగిరి ఉన్నత పాఠశాలకు గదుల కొరత ఇబ్బందులు తప్పడం లేదు. ఈ పాఠశాలలో 543 మంది విద్యార్థులు చదువుతున్నారు. గదుల కొరత తీర్చేందుకు వైకాపా ప్రభుత్వం 2023లో అదనపు పాఠశాల గదుల నిర్మాణానికి రూ.66 లక్షలు మంజూరు చేసింది. నిధులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. నిర్మాణ సామగ్రి, మట్టి దిబ్బలతో ఆట స్థలం నిండిపోయింది. గదుల నిర్మాణానికి తవ్విన గుంతల్లో విద్యార్థులు పడితే.. పరిస్థితి ఏమిటని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరు చేసి అదనపు గదుల నిర్మాణం పూర్తిచేయాలని కోరుతున్నారు.

విద్యుత్తు సమస్యలు వేధిస్తున్నాయా..?

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారా? లో-వోల్టేజీ ఇబ్బందులా..? వ్యవసాయ కనెక్షన్ల జారీలో జాప్యం జరుగుతోందా? మీ వీధులు, కాలనీల్లో అదనపు స్తంభాలు ఏర్పాటు చేయాలా? క్షేత్రస్థాయిలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నారా? ఒక్క ఫోన్‌తో పరిష్కరించుకోండి. ఆదోని డివిజన్ విద్యుత్తు శాఖ ఈఈ రామ్మోహన్‌తో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదోని, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల ప్రజలు మీ సమస్యలను నేరుగా విన్నవించవచ్చు.

తేదీ: 27వ తేదీ (శనివారం) సమయం:
ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల
ఫోన్ నంబర్లు: 77996 66004, 80085 73740

శుద్ధజలం.. అందక నిష్ఫలం

మద్దికెరలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలతో పాటు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలకు గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు శుద్ధజల యంత్రాలను అందించారు. బాలికల ఉన్నత పాఠశాలలోని యంత్రం పనిచేయడం లేదు. పాఠశాల వారు పట్టించుకోకపోవడంతో మూలకు చేరింది. మద్దికెర బాలుర ఉన్నత పాఠశాలలోని శుద్ధజల యంత్రానికి విద్యుత్తు సౌకర్యం లేదు. రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసినా.. నిర్వహణకు నోచుకోక నిరుపయోగంగా మారాయి. అధికారులు వీటిపై దృష్టి సారించి విద్యార్థులకు శుద్ధజలం అందించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

గ్రామీణ వైద్యం.. అందనంత దూరం

ఆదోని మండలం నారాయణపురం గ్రామంలో నిర్మించిన హెల్త్ క్లినిక్ నిరుపయోగంగా మారింది. మూడేళ్ల కిందట రూ.21లక్షలతో నిర్మాణం చేపట్టారు. ఫ్లోరింగ్, చిన్న చిన్న పనులు చేయాల్సి ఉంది. క్లినిక్ లోపల గదుల్లో కర్ణాటక మద్యం ప్యాకెట్లు, సీసాలు, చెత్తాచెదారం దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రజా ధనం వృథా అయింది. అధికారులు స్పందించి చిన్న చిన్న పనులు పూర్తిచేసి, ఆస్పత్రి భవనాన్ని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం

ఆ కార్యాలయం ప్రత్యేకం

గ్రామ రెవెన్యూ అధికారికి సొంత భవనం ఉందంటే ఆశ్చర్యంగా ఉంది కదూ. హాలహర్వి మండలం చింతకుంట గ్రామంలో బ్రిటిష్ కాలం నుంచి గ్రామ రెవెన్యూ అధికారికి ఓ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఆలూరు నియోజకవర్గంలో ఎక్కడా గ్రామ రెవెన్యూ అధికారికి సొంత భవనం ఉండదు. వీఆర్వో, గ్రామ రెవెన్యూ సహాయకులు సైతం ఈ కార్యాలయానికి వచ్చి తమ విధులు నిర్వహిస్తారు. ఆవరణలోని ఖాళీ స్థలంలో ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తారు. దశాబ్దాల కిందట ఇలా ప్రత్యేక కార్యాలయాలు ఉండేవని.. వ్యవస్థలు మారుతూ వస్తుండటంతో అన్నీ మారాయని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం సచివాలయాలు రావడంతో అన్ని శాఖల అధికారులు ఒకే చోట ఉంటున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

బసినేపల్లిలో ఖాసీంస్వామి ఉరుసు

బసినేపల్లి (మద్దికెర), న్యూస్‌టుడే: మండలంలోని బసినేపల్లిలో ఖాసీం స్వామి ఉరుసు సందర్భంగా భక్తులు తరలివచ్చారు. శుక్రవారం వేకువజామునే స్వామి వారి పూలచాదరును గుర్రంపై ఊరేగించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

పూలచాదర్‌ను ఊరేగిస్తున్న భక్తులు

క్విజ్ పోటీలతో మేధస్సుకు పదును

☛ ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తదితరులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: క్విజ్ పోటీలతో విద్యార్థుల్లో చురుకుదనం అలవడుతుందని పత్తికొండ ఏపీఆర్ఎస్ బాలుర పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అన్నారు. ఈనాడు, ఈటీవీ ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బి.కృష్ణ, కె.విశ్వనాథ్, ఆర్ఎస్ వరుణ్‌కుమార్‌ను ఆయన అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ కె.నారాయణ, ఉపాధ్యాయ బృందం రామాంజనేయులునాయక్, రామచంద్ర, పురుషోత్తం, హమీద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ సురేంద్రబాబు, ఉపాధ్యాయులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఈ ప్రతిభా పాటవ పోటీలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా ఉన్నాయని ప్రిన్సిపల్ సురేంద్రబాబు అన్నారు. ఆదోని పట్టణంలోని భాష్యం ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ప్రథమ స్థానంలో జి.శృతి, ద్వితీయ స్థానంలో జె.వెన్నెల, తృతీయ స్థానంలో డి.ప్రతిక్రమ్ నిలిచారు. విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భార్గవ్ పవన్, ప్రధానోపాధ్యాయిని ఎం.శిరీష, ఉపాధ్యాయులు నవీన్‌కుమార్, కృష్ణ, శంకర్, గోరంట్ల, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తే.. 112కు ఫోన్ చేయండి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థినులను, మహిళలను వేధించడం, వారితో అసభ్యంగా ప్రవర్తిస్తే.. భయపడకుండా 112కు ఫోన్ చేసి సమాచారం అందించాలని శక్తి పోలీసు బృందం సభ్యులు బాలభాస్కర్, మల్లప్ప అన్నారు. శుక్రవారం ఆదోని మండలం అరేకల్ గ్రామంలోని బీసీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు శుక్రవారం అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, రహదారి ప్రమాదాలు, అదృశ్యం తదితర విషయాల్లో ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. ఆపదలో సమయంలో 112, 181, 1098, 1930 లకు ఫోన్ చేయాలని సూచించారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న శక్తి బృందం పోలీసులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దతుంబళం జడ్పీ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని అఫ్రిన్ బాను జిల్లా స్థాయిలో జరిగిన ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని మారుతి ప్రియ, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహ రాజు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా గుడివాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందన్నారు.

విద్యార్థిని అఫ్రిన్‌తో ఉపాధ్యాయులు

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: క్రీడల్లో గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకోవాలని తెదేపా ఆలూరు నియోజవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. ఆలూరు జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం క్రికెట్ పోటీలు ప్రారంభించారు.

పోటీలు ప్రారంభిస్తున్న తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి

వినియోగదారులు హక్కులు తెలుసుకోవాలి

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: వినియోగదారులు తమ హక్కులు తెలుసుకొని, వినియోగించుకోవాలని ఆవోపా పట్టణ అధ్యక్షుడు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. స్థానిక పురపాలక ఉన్నత పాఠశాలలో ఆవోపా ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వినియోగదారుల సంఘం పెద్దలు డాక్టర్ గోపినాథ్, ప్రధానాచార్యులు చంద్రశేఖర్, ప్రతాప్ ఈరన్నశెట్టి, వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, ఉపాధ్యాయ బృందం సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆవోపా పట్టణ అధ్యక్షులు శ్రీనాథ్‌గుప్తా

రుణం పొందలేరు.. పొలం అమ్మలేరు

● గత ప్రభుత్వ పొరపాటుతో గ్రహపాటు ● మహిళా రైతులకు 'పట్ట'లేని కష్టాలు

పత్తికొండ, న్యూస్‌టుడే: నిరుపేద రైతులకు వ్యవసాయ సాగుకోసం ప్రభుత్వం పట్టాలు అందించింది. వాటిని సాగుచేస్తున్న రైతులకు ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ అందకపోవడంతో పాటు, వ్యవసాయ రుణాలకు పొందేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకులలో వ్యవసాయ రుణాలు పొందాలంటే మీసేవ, సచివాలయాలలో భూమికి సంబంధించిన వన్-బి, అడంగల్ పత్రాలు తీసుకెళ్లాలి. వాటిలో వివరాలు కనిపించకపోవడంతో రుణాలు పొందే సమయంలో అవస్థలు తప్పడం లేదు.

అందని 'అన్నదాత సుఖీభవ'

పత్తికొండ నియోజకవర్గంలో సుమారు 5,800 మంది రైతులు అర్హత ఉన్నా.. అన్నదాత సుఖీభవ పథకం అందలేదు. వెల్దుర్తి మండలంలో 1200 మంది, కృష్ణగిరిలో 1100, పత్తికొండలో 900 మంది రైతులకు డీపట్టా భూములతో పాటు, ఇతర కారణాలతో ప్రభుత్వం అందిస్తున్న నగదు ప్రోత్సాహకాలు అందక ఇబ్బందులు పడుతున్నారు.

అడంగల్‌లో మరో పేరు

– చిన్నమారెమ్మ, రాతన (తుగ్గలి)

మా నాన్న నుంచి వారసత్వంగా వచ్చిన సర్వే నంబరు 419లో 2.67 ఎకరాలకు గాను 1.67 ఎకరాలు వేరే వ్యక్తి పేరుపై అడంగల్‌లో చేర్చారు. సమస్య పరిష్కరించాలని ఏళ్ల తరడబడి అధికారుల చుట్టూ తిరిగినా.. పట్టించుకోవడంలేదు. రేచీకటి, పక్షవాతంతో బాధపడుతున్న. తోడు లేకుండా కార్యాలయాల చుట్టూ తిరగలేని పరిస్థితి. అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

నా పొలాన్ని కాజేసి అమ్ముకున్నాడు

– సత్యమ్మ, యడవలి

మద్దికెర మండలంలోని యడవలిలో సర్వే నంబర్ 199లో రెండెకరాల పొలం ఉందని ఆ పొలాన్ని అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకుని, విక్రయించారు. ఈ విషయాన్ని తహసీల్దారుకు కూడా వివరించి, వినతి పత్రం అందజేశా. ఆ స్థలంలో ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారు. తప్పుడు ఆధారాలతో పేరు మార్చి విక్రయిస్తే.. అధికారులు ఎలా చేశారో అర్థం కావడం లేదు.

పక్కన పొలంలో కలిపారు

– తప్పెట లక్ష్మీదేవి, ఎస్సీ కాలనీ, మద్దికెర

మద్దికెరలోని సర్వే నంబర్ 415లో 4.40 ఎకరాల భూమి ఉంది. నా పొలం నుంచి 41 సెంట్లు పక్క పొలాని సంబంధించిన ఖాతాలో కలిపి నాకు తీరని అన్యాయం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలుసార్లు విన్నవించా. మా పొలాన్ని పక్క పొలంలో కలిపేసి, అధికారులు మోసం చేశారు. ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆన్‌లైన్‌లో తన పొలంలో కలిపేసుకున్నారు. ఇలాగైతే ఆస్తులకు రక్షణ ఎక్కడ ఉంటుంది.

ఘనంగా కేఈ శ్యాంబాబు జన్మదిన వేడుకలు

తుగ్గలి, న్యూస్‌టుడే: పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు స్థానిక తెదేపా నాయకులు తుగ్గలి నాగేంద్ర, వెంకటపతి, తిమ్మయ్యచౌదరి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆయన స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు ఇచ్చారు. తెదేపా మండల కమిటీ ఆధ్వర్యంలో తుగ్గలి రామాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు తిరుపాల్‌నాయుడు, చంద్రశేఖర్, భాస్కర్, వెంకటరాముడుచౌదరి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న తెదేపా నాయకులు

పత్తికొండలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రూరల్ సీఐ పులిశేఖర్

తెదేపా నాయకుల రక్తదానం

పత్తికొండ గ్రామీణం, మద్దికెర, వెల్దుర్తి, కృష్ణగిరి న్యూస్‌టుడే: పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు జన్మదిన వేడుకలను పత్తికొండలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆపార్టీ నాయకులు కేకు కోశారు. పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. చక్కరాళ్ల రోడ్డు, కల్లుపెంట వీధిలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నదానం చేశారు. మద్దికెర, వెల్దుర్తి, కృష్ణగిరి, తదితర మండలాల్లో వేడుకలు నిర్వహించారు.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో పీఈటీలు

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగి కేజీబీవీ పాఠశాల నుంచి విద్యార్థులు బి.తేజస్విని, రాజేశ్వరి, లూసమ్మ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ షబానా, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమ శుక్రవారం తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆ విద్యార్థులను అభినందించారు. వారు ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు రాజమండ్రి రావులపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారు.

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.8,590

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.8,590 మధ్యస్థ ధర రూ.7,120 కనిష్ఠ ధర రూ.5,086లకు పలికింది. ఆ ధరలకే వ్యాపారులు కొనుగోలు చేశారు. అన్నదాతలు వ్యవసాయ మార్కెట్‌కు 1193 వేరుసెనగ బస్తాలు విక్రయించేందుకు తెచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఎమ్మిగనూరు 8008573824 కోడుమూరు 9885988357 కౌతాళం 8008574913

నందవరం, న్యూస్‌టుడే: ?: నందవరం-పూలచింత వెళ్లే రహదారిలో మురుగు కాల్వ వ్యర్థాలు నిండిపోయాయి. - **వలి, నందవరం**

✔: సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కాల్వలు శుభ్రం చేయిస్తాం. - ఉప సర్పంచి శివారెడ్డిగౌడ్

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని పడమర బీసీ కాలనీలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - **మధు**

✔: సిబ్బందిని పంపించి కాల్వలు శుభ్రం చేయిస్తాం.

- రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగిలోని మూడో వార్డులో డ్రైనేజీ కాల్వల్లో మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది.

-వెంకటేష్, స్థానికుడు

✔: కార్మికులను పంపించి మురుగు శుభ్రం చేయిస్తాం.

- రంగస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రంలోని లక్ష్మీపేటలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం. రాత్రిళ్లు దోమల బెడద ఎక్కువైంది. - **రామాంజినేయులు, కాలనీవాసి**

✔: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం.

- ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు

పోటీల్లో గెలిచారు..బహుమతులు పట్టారు

విజేతలతో ఉపాధ్యాయ బృందం

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయని మాచాని సోమప్ప ఇంగ్లిష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ శారద పేర్కొన్నారు. పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన ఉదయ్‌కుమార్, వీరశివాణి, హర్షాన్‌కు కరస్పాండెంట్, ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిర, పరమేశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ కవిత

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే పోటీ పరీక్షలు కీలకమని ప్రిన్సిపల్ కవిత పేర్కొన్నారు. పట్టణంలోని బాష్యం పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. పోటీల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన భరత్, ధనుష్ ఆచారి, విక్రమ్‌కు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, అమర్, కాశీం తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు.. నిర్వహణ లోపాలు

● వాహనం లేక మరమ్మతుల్లో జాప్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘం స్థాయి పెరిగిన విద్యుత్తు సిబ్బంది కొరత వేధిస్తోంది. పట్టణంలో చేనేతపురి కాలనీ శరవేగంగా విస్తరించింది. ఆ కాలనీలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల కొరతతో పాటు, అవసరమైన వాహనాలు లేక కాలనీలో కొన్ని చోట్ల రాత్రిపూట చీకట్లు కమ్ముకుంటున్నాయి.

ఆదోని స్కైల్యాడర్ వాహనంతో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

విస్తరించిన చేనేత పురి

ఎమ్మిగనూరు పట్టణంలో శివారు ప్రాంతాలు విస్తరించడంతో పట్టణ జనాభా 1.35లక్షలకు చేరింది. వివిధ ప్రాంతాల ప్రజలు ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో శరవేగంగా నూతన కాలనీలు వెలిశాయి. ఆ కాలనీల్లో వీధి దీపాల నిర్వహణకు అవసరమైన వాహనాలు, సిబ్బందిని నియమించాలి. కానీ సిబ్బంది, మరమ్మతు చేసేందుకు వాహనాల కొరత వేధిస్తోంది. ఎక్కడైనా దీపాలు మరమ్మతులకు గురైతే ఇతర ప్రాంతాల నుంచి వాహనం తెప్పించి బాగు చేయాలంటే సమయం పడుతోంది. పేరుకే ఏవన్ గ్రేడ్ మున్సిపాలిటీ సిబ్బంది లేక చీకటిలో ఉండే పరిస్థితి నెలకొంది.

మరమ్మతులకు గురైతే ఇబ్బందులే..

కొత్త వీధి దీపాలు అమర్చాలంటే చిన్న చిన్న మరమ్మతులు చేయాలి. విద్యుత్తు స్తంభాలు ఎక్కే పరికరాలు లేవు. వీధి దీపాలపై ఫిర్యాదులు చేసిన సిబ్బంది కొరతతో కనీసం నాలుగు ఐదు రోజుల సమయం పడుతోంది. పట్టణంలో సాయినగర్, సాయిగణేష్, ఎల్లమ్మ బీడు, టీచర్స్ శ్రీరామనగర్, సంజీవ్‌నగర్ శివారు ప్రాంతం, మునెప్పనగర్, కొత్త ఎస్సీకాలనీ, క్రాంతినగర్, శివన్ననగర్ శివారు ప్రాంతం. మిలటరీ కాలనీ ప్రాంతాల్లోని స్తంభాలకు వీధి దీపాలు లేవు. ప్రధాన రహదారిలో సోమప్పకూడలి, అంబేడ్కర్ సర్కిల్, మార్కెట్, పార్కు రోడ్డు, అన్నమయ్య సర్కిల్ నుంచి కర్నూలు వెళ్లే రహదారులకు ఎల్ఈడీ దీపాలు అమర్చారు. వాటి మరమ్మతులకు స్కైల్యాడర్ లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. వీధి దీపాలు మరమ్మతులకు గురైతే మార్చడానికి చాలా కాలం పడుతోంది.

మున్సిపాలిటీ స్థాయి: ఏవన్‌గ్రేడ్
జనాభా: 1.35లక్షలు
పెరిగిన కాలనీలు : 18
ప్రస్తుత సిబ్బంది : 11 మంది
అవసరమైన వారు : 7
మొత్తం వీధి దీపాలు : 4950
అవసరమైనవి : 500

ప్రతిపాదనలు పెట్టాం

–గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

వీధి దీపాల మరమ్మతులు, కొత్త వాటి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాం. ల్యాడర్ ప్రతిపాదించాం. శివారు ప్రాంతాల్లో వీధి దీపాలు అమర్చేందుకు కొత్తగా దాదాపు రూ.5లక్షలతో పనులు చేపట్టే ప్రక్రియ చేస్తున్నాం. ఏఈ పోస్టు ఖాళీగా ఉండడంతో ఇన్‌ఛార్జిని నియమించాం.

వాజ్‌పేయీని ఆదర్శంగా తీసుకోవాలి

నందవరం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనమని నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు కాకే వెంకటేశప్ప పేర్కొన్నారు. వాజ్‌పేయీ శత జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రాన్ని గీశారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి తెదేపా కృషి చేస్తోందని రాష్ట్ర కురువ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. గాజులదిన్నె గ్రామంలో శుక్రవారం ప్రధాన రహదారికి ఇరువైపుల మురుగు కాల్వల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు హనుమంతు, హరికృష్ణ, ఉప సర్పంచి రాజు, మత్స్య సంఘం అధ్యక్షుడు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా ఉపాధ్యక్షుడికి సన్మానం

గూడూరు, న్యూస్‌టుడే: కర్నూలు తెదేపా పార్లమెంటు కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఈ.తాండ్రపాడు చెందిన కురువ తిరుమలేష్‌ను శుక్రవారం రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు సన్మానించారు. కార్యక్రమంలో బత్తిన కిరణ్, మెంచికలపాడు కర్ణం యగంధర్, గోపాల్, నాగ సుంకయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కాల్వ లేక.. మురుగు కదలక

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు మురుగు కాల్వ లేక అపరిశుభ్రత నెలకొంది. దోమలు వ్యాప్తి చెంది రోగాలు ప్రబలే అవకాశం ఉంది. ఆ మార్గం నుంచే షాదీఖానా, అంగన్‌వాడీ, గ్రామ సచివాలయం, ఉపాధి కార్యాలయాలకు నిత్యం అధికారులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. కానీ అపరిశుభ్రతను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అపరిశుభ్రతతో దుర్వాసన వస్తోందని కార్యాలయాలకు వెళ్లే ప్రజలు వాపోతున్నారు. అధికారులు మురుగు కాల్వ ఏర్పాటు చేయాల్సి ఉంది. –న్యూస్‌టుడే, పెద్దకడబూరు

నీటి వృథా.. కట్టడి పట్టదా?

మండల కేంద్రమైన నందవరం నుంచి మాచపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పారుతోంది. అధికారులు నిర్లక్ష్యంతోనే తాగునీరు వృథాగా పోతోందని స్థానికులు వాపోతున్నారు. ఆ నీరంతా రహదారిపై ప్రవహిస్తోంది. పైపులైన్ లీకేజీకు మరమ్మతులు చేయించాల్సిన పంచాయతీ కార్యదర్శి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేయాల్సి ఉంది. – న్యూస్‌టుడే, నందవరం

అత్యవసరానికి.. ఆరు బయటికే



అత్యవసరాలకు ఆరు బయటే వెళ్తున్నారు. మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. అదెక్కడో కాదు మండలంలోని పెద్దనెలటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో. అక్కడ 370 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లు శిథిలావస్థకు పడిపోయాయి. వాటిని బాగు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దాంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అధికారులు పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న వాటిని తొలగించి నూతన మరుగుదొడ్లు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

కుక్కలన్నాయి.. జర జాగ్రత్త

గూడూరు పట్టణంలో వీధి కుక్కల బెడద అధికమైంది. రహదారులపై స్వైరవిహారం చేస్తున్నాయి. వాహనచోదకుల వెంట పడుతున్నాయి. పాదచారులను పరుగెత్తిస్తున్నాయి. రాత్రి సమయాల్లో వాహనదారులపై దాడి చేస్తున్నాయని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో పలువురిపై దాడి చేసి గాయపరిచాయని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

కార్యకర్తలే తెదేపాకు మూల స్తంభాలు

గుడిసె కృష్ణమ్మను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కార్యకర్తలే తెదేపాకు మూల స్తంభాలని జిల్లా తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్లు అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే బీవీ నివాసంలో శుక్రవారం ఆమెను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సన్మానించారు. గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లయ్య, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు ఉరుకుందయ్యశెట్టి, కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్ మిన్నప్ప, తెదేపా పట్టణ అధ్యక్షులు మహేష్, మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వైద్య విద్యకు ప్రభుత్వం పెద్దపీట

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా అమలులో ఉన్న పీపీపీ విధానం ద్వారా వైద్య విద్యకు సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారని తెదేపా జిల్లా మహిళా కార్యదర్శి శశిరేఖ పేర్కొన్నారు. మండలంలోని ఆమె స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పీపీపీ విధానం ద్వారా అనుభవజ్ఞులైన ఉన్న ఆరేని మెడికల్ కళాశాలను నిర్మించడానికి కృషిచేస్తున్న కొన్ని యాజమాన్యాలకే అనుమతి ఇస్తారని తెలిపారు.

క్రికెట్ టోర్నీ విజేత గుడేకల్ జట్టు

పూలచింత(నందవరం), న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా పూలచింత గ్రామంలో తెదేపా సీనియర్ నాయకుడు బండేగురుస్వామి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో గుడేకల్-పూలచింత జట్లు తలపడగా.. గుడేకల్ జట్టు విజయం సాధించింది. విజేతకు రూ.20వేల నగదు తెదేపా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మగ్గాల ఈరన్నగౌడ్, మాదవరం దేశాయ్ అందజేశారు. రన్నర్ జట్టుకు రూ.10వేల నగదు బహుమతిని రైస్‌మిల్ నారాయణరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న తెదేపా నాయకులు

వైభవంగా పెద్ద వాహన సేవ

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వెంకటసాయి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శుక్రవారం స్వామి పెద్ద వాహన సేవ వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తిని రథంపై ఉంచి సోమప్ప కూడలి వరకు ఊరేగించారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ముక్కోటి ఏకాదశికి తరలిరండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కలియుగ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వెంకట సాయి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 27వ తేదీన హంసవాహనసేవ, 28న గురుడ సేవ, 29న గజ, చంద్ర ప్రభవాహనసేవ, 30న సూర్య ప్రభవాహన సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కావున ముక్కోటి ఏకాదశి కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొలని కోరారు.

ఎల్లమ్మ దేవతకు పూజలు

ఈర్లదిన్నె(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో తుంగభద్ర నది ఒడ్డున వెలసిన ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చన చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ సన్నిధిలో వంటలు చేసి నైవేద్యం సమర్పించారు.

నబీసాబ్ తాత ఉరుసు

కల్లుకుంట(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామంలో నబీసాబ్ తాత ఉరుసు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం జంగిలీపీర్ తాత సన్నిధానం నుంచి నబీసాబ్ తాత దర్గా వరకు గంధాన్ని మద్దిగేరి డోలతాళ ఆధ్వర్యంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు అధికంగా తరలివచ్చారు.

నేటి నుంచి అయ్యకొండ ఉరుసు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పోన్నకల్లు గ్రామంలో అయ్యకొండపై ఉన్న హజరత్ సయ్యద్‌షా ఖాజామిన్నెల్లా హుసేనివల్ చిస్తీ స్వాముల వారి ఉరుసు ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభమవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ధార్మిక పర్యటనలో భాగంగా శ్రీమఠంలో శుక్రవారం రామచంద్రస్వామి మూల బృందావనానికి పూజలు చేసి, తన శిష్య బృందంతో ఉడిపి బయలుదేరి వెళ్లారని మఠం అధికారులు తెలిపారు.

బ్రాహ్మణదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని బ్రాహ్మణదొడ్డిలో ఉపాధి పనులు, వేతనాలు చెల్లింపుపై శుక్రవారం జిల్లా అంబుడ్స్‌మెన్ అధికారి రాజారం సురేంద్ర పర్యటించి కూలీల పనులపై గుత్తేదారుల వేతనాలు చెల్లింపులపై ఆరా తీశారు. ఉపాధి కూలీ ముత్యాలు ద్వారా జాబ్ కార్డులను పరిశీలించారు. టీఏ రాంశంకర్, మేట్ మౌలాలీ హాజరయ్యారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో దోమల నియంత్రణ కోసం గ్రామపంచాయతీ సిబ్బంది ప్రధాన పుర వీధుల్లో శుక్రవారం ఫాగింగ్ చేపట్టారు. ఇటీవల కాలంలో చిన్న బోయ వీధి పరిసరాల ప్రాంతంలో డెంగీ కేసులు నమోదవుతున్నాయి. ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఫాగింగ్ కార్యక్రమం చేపట్టడం ప్రజలకు ఊరటనిచ్చింది.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలో పని చేస్తున్న మీటర్ రీడర్స్ కార్మికులకు న్యాయం చేయాలని విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం కార్మికుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వారి సమస్యలపై స్పందించడం లేదన్నారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్యాలకుర్తి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన యశ్వంత్ మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు కుటుంబ సభ్యులతో కలిసి కోడుమూరు పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం ఆందోళనలు చేపట్టారు. పోలీసులు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. సోమప్ప కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు కాశీంవలి, వీరేష్‌యాదవ్, లోకేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని హాల్వి సీపీడబ్ల్యూ(నీటి శుద్ధికరణ కేంద్రం) పథకంలో ఫిల్టర్ బెడ్డు మరమ్మతు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో వారం రోజుల వ్యవధిలో పనులు పూర్తవుతాయని నిర్వాహకులు తెలిపారు.

జాతర ఏర్పాట్లపై సమీక్ష

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరులో జనవరి 3న ప్రారంభమయ్యే నీలకంఠేశ్వరస్వామి జాతరను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశించారు. పట్టణంలోని పురపాలక కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖ అధికారులతో సమీక్షించారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ.. అన్ని శాఖలను సమన్వయం చేసుకొని జాతరను వైభవంగా నిర్వహిద్దామన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల విషయంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో విద్యుత్తు ఎస్ఈ సురేష్‌కుమార్, పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, సీఐ శ్రీనివాసులు, రోడ్లు భవనాలశాఖ డీఈ నాగరాజు, మున్సిపల్ డీఈలు నీరజా, రాజునాయక్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల సాధనకు పోరాటాలు చేద్దాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల కోసం పోరాటాలు చేసిన జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు మృతి తీరని లోటని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు పేర్కొన్నారు. సీపీఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంతాప సభను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నాగేశ్వరరావును స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాటాలు చేద్దామన్నారు. కార్యక్రమంలో సీపీఎం గోవిందు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, హనుమంతు, ఆంజనేయులు, రాముడు, హనుమంతు, రవి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ శత వార్షికోత్సవం

కేకు కోసి సంబరాలు చేసుకుంటున్న సీపీఐ నాయకులు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సీపీఐ శత వార్షికోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి గూడూరు కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. సీపీఐ సీనియర్ నాయకుడు భాస్కర్ పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాధవస్వామి, సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు రాజు, రాముడు, శేషు, శ్రీరాములుగౌడ్, రంగస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్నాయని సీపీఐ జిల్లా నాయకుడు చిన్నాన్న అన్నారు. సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీపీఐ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం జరుగుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దామన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, బజారి, దాదావలి, రాజీవ్, సమీవుల్లా, ఈరమ్మ, వాణి, వీరేష్, తిమ్మగురుడు, బాలు, యోహన, విరూపాక్షి పాల్గొన్నారు.

కంటి వెలుగు

■ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత సేవలు

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పేద ప్రజల కంటి వెలుగుగా ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి నిలుస్తోంది. పైసా వసూలు చేయకుండా అన్ని రకాల ఖర్చులు భరిస్తున్నారు. అన్ని పరీక్షలు ఉచితంగా చేస్తూ.. వారికి శస్త్రచికిత్సలు అందిస్తున్నారు. పేదల కంటికి భరోసా నిలుస్తోంది. మసకబారిన చూపులకు వెలుగునిస్తోంది. ఇప్పటి వరకు వందలాది మంది పేదలు కంటి చికిత్స చేయించుకున్నారు.

కంటి చికిత్స చేస్తున్న వైద్యుడు చిరంజీవి

411 మందికి చికిత్స

ప్రభుత్వ ఆసుపత్రి ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని పలు గ్రామాలకు పెద్ద దిక్కుగా మారింది. గతంలో 60 ఏళ్లు దాటిన తర్వాత కంటి సమస్యలు వచ్చేవి. కానీ ప్రస్తుతం మనుషుల ఆహార అలవాట్లు ఇతర కారణాలతో 40 సంవత్సరాలకే కంటి సమస్యలతో తలెత్తుతున్నాయి. చూపు మసక బారుతుంది. చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తే రూ.వేలల్లో ఖర్చు అవుతోంది. దాంతో పేదలకు భారంగా మారుతోంది. కానీ ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచితంగా కంటి చికిత్స చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు 411మందికి ఉచితంగా కంటి చికిత్సలు చేశారు. కంటి సమస్యలతో మసకబారిన పేదల జీవితాల్లో వెలుగులు నింపారు.

ఆధార్ కార్డు ఉంటే చాలు

– చిరంజీవి, కంటి వైద్యుడు

ఆసుపత్రిలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జులై వరకు అధిక చికిత్సలు చేశాం. నెలకు 40కిపైగా మొత్తం 133 కంటి చికిత్సలు చేశాం. ఆగస్టులో మాత్రమే 15చికిత్సలు చేయగా.. మిగతా నెలల్లో నెలకు 25 నుంచి 35 వరకు చికిత్సలు అందించాం. కంటి సమస్య ఉన్న పేదలు ఆధార్ కార్డుతో ఆసుపత్రికి వస్తే పరీక్షించి అవసరమైన వారికి చికిత్స ఉచితంగా చేస్తాం.

ఇద్దరిపై కేసు నమోదు

కోడమూరు పట్టణం: పట్టణంలోవిశాల్ తన మిత్రులు పవన్, శేషుల మధ్య గొడవను గ్రామ పెద్దలు రాజీ చేసే ప్రయత్నం చేయగా.. అక్కడ కూడా ఘర్షణ చోటు చేసుకుంది. దాంతో ఇరువురు పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేసినట్లు ఎస్సై డీ.వై.స్వామి శుక్రవారం తెలిపారు. గతంలో విశాల్, శేషు మధ్య మనస్పర్థలు ఉన్నాయి. వాటి కారణంగా ఇరువురు వాదపోవాదలు చేసుకున్నారు. ఈ విషయం వారి కుటుంబాల దృష్టికి వెళ్లడంతో వారు కూడా వాగ్వివాదానికి దిగారు. ఆ గొడవలో శేషు, గంగధార్, కృష్ణ పలువురు గాయపడ్డారు. వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఎస్సై డీ.వై.స్వామి వివరించారు.

తల్లి, కుమారుడి మృతదేహాలకు అంత్యక్రియలు పూర్తి

పటాన్ చెరు అర్బన్, న్యూస్‌టుడే: హైదరాబాద్ నగర శివారు తెల్లాపూర్‌లోని జేపీ కాలనీలో జరిగిన జంట హత్యల కేసులో.. తల్లి చంద్రకళ, కుమారుడు రేవంత్‌ల మృతదేహాలకు శుక్రవారం అంత్యక్రియలు ముగిశాయి. తొలుత మృతదేహాలకు పటాన్ చెరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం వాటిని బంధువులకు కొల్లూరు సీఐ గణేష్ పటేల్ అప్పగించారు. మృతదేహాలను స్వస్థలానికి తీసుకెళ్లలేక స్థానికంగా ఉన్న ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. అంత్యక్రియలను పూర్తి చేశారు. తల్లీకుమారుడిని హత్య చేశాక నిందితుడు శివరాజ్ గొంతుకోసుకోవడంతో.. చికిత్స నిమిత్తం అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా, చంద్రకళ తల్లిదండ్రులు ఏపీలోని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందినవారైనా.. తెలంగాణలోని వనపర్తి జిల్లా అమరచింతకు వచ్చి స్థిరపడ్డారు. స్థానికంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహించే ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన జయసింగ్‌ను ఆమె ప్రేమ వివాహం చేసుకుంది. ఇద్దరు పిల్లలు పుట్టి చనిపోగా.. మూడో సంతానంగా రేవంత్ జన్మించాడు. ఐదేళ్ల క్రితం చంద్రకళ భర్తతో విడిపోయాక.. కుమారుడితో కలిసి నార్సింగికి వచ్చి నివసిస్తోంది. ఆమె ఇంటి పక్కనే ఉన్న క్యాబ్ డ్రైవర్ శివరాజ్‌తో మూడేళ్ల క్రితం పరిచయం ఏర్పడి సహజీవనానికి దారితీసింది. టైలరింగ్ ద్వారా చంద్రకళ సంపాదించిన డబ్బులను.. శివరాజ్‌కు ఇస్తూ ఉండేది. దీంతో అతడు పనికి వెళ్లకుండా జులాయిగా తిరిగేవాడు. ఈ క్రమంలో కొన్నిరోజులు శివరాజ్‌కు ఆమె దూరంగా ఉంది. తల్లి, కుమారుడిని చంపేస్తానని అతడు బెదిరించడంతో నార్సింగ్ ఠాణాలో చంద్రకళ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వారిద్దరూ.. అయిదు రోజుల క్రితమే తెల్లాపూర్ జేపీ కాలనీకి మకాం మార్చారు. బుధవారం అర్ధరాత్రి చంద్రకళతోపాటు రేవంత్‌ను శివరాజ్ కత్తితో పొడిచి చంపేశాడు.

రెవెన్యూ సదస్సును పకడ్బందీగా నిర్వహించండి

తహసీల్దార్‌కు సూచనలు చేస్తున్న ఆదోని సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ప్రత్యేక రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదోని సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ ఆదేశించారు. గోనెగండ్లలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును పరిశీలించారు. తహసీల్దారుకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. రైతుల నుంచి వచ్చే వినతులను కేటగిరీ వారిగా నమోదు చేయాలన్నారు. మొదటి రోజు నిర్వహించిన సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం అల్వాల, కులుమాల, బైలుప్పల, అగ్రహారం గ్రామాల రైతుల నుంచి 51 అర్జీలు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రఘువీర, ఆర్ఐ రామయ్య పాల్గొన్నారు.

నందవరం, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం గురజాల, మిట్టాసోమాపురం, రాయచోటి, నాగలదిన్నె, పూలచింత గ్రామాలకు రెవెన్యూ సదస్సులు నిర్వహించమని తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ అక్బర్ బాషా, వీఆర్వోలు పాల్గొన్నారు.

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూసమస్యల పరిష్కార వేదికలో బాపురం, దొమ్మెలదిన్నె, వీరలదిన్నె, చూడి, తిప్పలదొడ్డి, కరణి, హాల్వి గ్రామాల నుంచి వినతులు వచ్చాయని తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి తెలిపారు.

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు తహసీల్దారు కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో గూడూరు, గుడిపాడు గ్రామాలకు చెందిన ప్రజల నుంచి 13 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దారు వెంకటేష్‌నాయక్ తెలిపారు. డీటీ, మండల సర్వేయర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్ తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో కంబదహాల్, సి.బెళగల్ రైతులు 24 దరఖాస్తులు సమర్పించినట్లు తహసీల్దారు వెంకటలక్ష్మి తెలిపారు. మండల సర్వేయర్ నాగభూషణం, వీఆర్వోలు శేఖర్, సచివాలయం సర్వేయర్ పాల్గొన్నారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

మహిళలతో డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి

ఓర్వకల్లు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వివిధ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి పేర్కొన్నారు. ఓర్వకల్లులోని పొదుపు భవనంలో పూడిచెర్ల, హుసేనాపురం, ఓర్వకల్లు గ్రామాలకు చెందిన 50 మంది మహిళలకు శుక్రవారం సీఆర్‌పీల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 28 మంది ఎంపికయ్యారు. వీరికి మండల స్థాయిలో శిక్షణ ఉంటుందన్నారు. సెర్ప్ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్‌రావు, డీపీఎం (ఫైనాన్స్) నవీన్ పాల్గొన్నారు.

శాప్ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తాం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్రం కర్నూలులోనే ఉంటుందని, ఎక్కడికీ తరలించే ప్రసక్తే లేదని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఫోన్ ద్వారా తెలిపారు. కర్నూలు కేంద్రానికి మరిన్ని నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అవసరమైతే.. మరిన్ని క్రీడలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. క్రీడాకారులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణ : 85000 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ: ?: అశోక్‌నగర్ పాతకొట్టాల వీధిలో చిన్నపాటి వర్షానికి కాలువలు నిండి రహదారులపై మురుగు పారుతోంది. - రాజు, స్థానికుడు

?: బుధవారపేటలో రహదారులు గుంతలమయంగా మారాయి. మరమ్మతులు చేపట్టాలి. - సుధాకర్, కాలనీవాసి

?: హోసన్న మందిరం ప్రధాన రహదారి మట్టి రోడ్డు కావడంతో చిన్నపాటి వర్షానికి చిత్తడిగా మారుతోంది. - విష్ణువర్ధన్ రెడ్డి

✓: కాలువలను సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్లకు నిధులను అనుసరించి పనులు చేపడతాం. - నగరపాలక అధికారులు

ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తాం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కబడ్డీ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ అన్నారు. పంచలింగాల గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను వారు శుక్రవారం ప్రారంభించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో క్రీడాకారులకు తోడ్పాటుగా ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కబడ్డీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ విజేతలైన క్రీడాకారులు జనవరిలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, జాకీర్‌హుసేన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

శిరస్త్రాణం ధరిస్తేనే పెట్రోలు పోయండి

కర్నూలు నేరవిభాగం: శిరస్త్రాణం ధరించిన ద్విచక్ర వాహనచోదకులకు మాత్రమే పెట్రోలు పోయాలని కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్ ఆదేశించారు. నగరంలోని పెట్రోలు బంకు నిర్వాహకులతో శుక్రవారం తన కార్యాలయంలో సమావేశమయ్యారు. రహదారి ప్రమాదాల్లో 45 శాతం మంది ద్విచక్ర వాహనచోదకులే మృత్యువాత పడుతున్నారన్నారు. మృతుల సంఖ్య తగ్గించాలంటే ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాల్సిన అవసరం ఉందన్నారు.

సమీక్షిస్తున్న డీఎస్పీ బాబూప్రసాద్, పక్కన సీఐ మన్సురుద్దీన్

ఈనెల 30 నుంచి నో హెల్మెట్-నో పెట్రోలు నిబంధన అమలు చేస్తున్నామని, పెట్రోల బంకు నిర్వాహకులు నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసి సహకరించాలన్నారు. కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తోడేళ్లు

హంద్రీలో యథేచ్ఛగా తవ్వకాలు ▸ పట్టించుకోని అధికారులు

లక్ష్మీపురం హంద్రీనది పరివాహక ప్రాంతంలో ఇసుక తోడేస్తూ..

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: హంద్రీనది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. నిత్యం వందల ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో డంప్ చేసి అటిల నుంచి కర్నూలు నగరానికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ తరలింపుల్లో వాహనాలను వేగంగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో లక్ష్మీపురానికి వెళ్లే దారి పూర్తిగా దెబ్బతింది. పలువురు అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని, ట్రాక్టరుకు కొంత సొమ్మును తీసుకుని మిన్నకుండిపోతున్నారన్న విమర్శలున్నాయి. ఇసుక ట్రాక్టర్ల కారణంగా లక్ష్మీపురం పరిధిలో పొలాల రస్తాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో పాటు పర్యావరణానికి ముప్పు పొంచి ఉందంటున్నారు.

అనుమతులు లేకుండానే..

కల్లూరు లక్ష్మీపురం పరిధి హంద్రీ నది పరివాహక ప్రాంతం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే ఇసుకను తవ్వకాలు చేస్తూ దర్జాగా దందా సాగిస్తున్నారు. పట్టించుకునేవారు లేకపోవడంతో అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. పట్టపగలే వందల ట్రాక్టర్ల ఇసుకను తరలించేస్తున్నారు. అయినా అధికారులు చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. రెవెన్యూ శాఖ, పోలీసులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదని సమాచారం. దీంతో అక్రమార్కులు పేట్రేగిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్నారు. ఇష్టానుసారంగా తరలించి డబ్బులు దండుకుంటున్నారు. ◆ వంతెన కింద ఇసుకను తీయకూడదని నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు. అధికారులు పూర్తి సహకారంతో ఇసుకాసురులు ప్రకృతి వనరును దోచేస్తున్నారు. అయినా అధికారులెవరూ అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ట్రాక్టర్ ఇసుకను రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తూ లక్షల్లో ఆదాయం ఆర్జిస్తున్నారు.

అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తాం - ఆంజనేయులు, కల్లూరు మండల తహసీల్దారు

లక్ష్మీపురం హంద్రీనది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఉపేక్షించేది లేదు. తనిఖీలు చేసి ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట వేస్తాం.

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే: వంద శాతం పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని, అక్రమాలకు తావు లేకుండా నిధుల వినియోగం ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి జి. భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో ఈవోఆర్డీలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డిజిటల్ విధానంలో పన్ను వసూలు చేసేలా కార్యదర్శులను అప్రమత్తం చేయాలని, ఎక్కడా నగదు తీసుకోకూడదని స్పష్టం చేశారు. ఆడిట్ అభ్యంతరాలపై సమన్వయం చేసుకుని నివారణకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

బడ్జెట్ పెంచాలని వినతి

కర్నూలు సంక్షేమం: పెరిగిన ధరలకు అనుగుణంగా బీసీ వసతిగృహాలకు బడ్జెట్ పెంచి వసతిగృహ అధికారులను ఆదుకోవాలని బీసీ హాస్టల్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరాజు, కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది లేరని, ఫలితంగా సొంత నిధులు ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు.

అంధకారం.. చూపరు పరిష్కారం

నగరంలోని న్యూ కృష్ణా నగర్‌లో రెండు వీధి దీపాలు ఆరు నెలలుగా వెలగడం లేదు. దీనిపై పలు మార్లు నగరపాలక, విద్యుత్తు అధికారులకు విన్నవించినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

మంత్రి భరత్‌ను కలిసిన నేతలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కర్నూలు, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గాల తెదేపా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, పూల నాగరాజు, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు యాదవ్‌లు శుక్రవారం కర్నూలులోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి రాఘవేంద్రరెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ముంతాజ్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ◆ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ శుక్రవారం కేడీసీసీబీ ఛైర్మన్ డి. విష్ణువర్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

మంత్రి భరత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గుడిసె కృష్ణమ్మ

క్రీడలతో మానసిక ఉల్లాసం

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ శాంతి, ప్రేమానురాగాలకు సంకేతమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని స్టాంటన్‌పురంలో శుక్రవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు గ్రామీణ: క్రిస్మస్‌ను పురస్కరించుకొని కల్లూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆటలపోటీలను నిర్వహించారు. మహిళలు, యువతకు ఆయా చర్చిల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: క్రీడలు ఆడటం వల్ల మానసికోల్లాసం కలుగుతుందని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ అన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని పంచలింగాలలో ఏర్పాటు చేసిన 72వ ఆంధ్ర సీనియర్ పురుషుల కబడ్డీ ఛాంపియన్‌షిప్-2025 పోటీల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో కొంత క్రీడలకు కేటాయించాలన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి, ఎమ్మెల్యే దస్తగిరి, విష్ణువర్ధన్ రెడ్డి

వైభవంగా ధనుర్మాస పూజలు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని వైష్ణవ ఆలయాల్లో పూజలు కొనసాగుతున్నాయి. పాతబస్తీ లలితాపీఠంలో శుక్రవారం శ్రీదేవి, గోదాదేవి సహిత వెంకటేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. సూర్యనారాయణస్వామి ఆలయంలో స్కంద షష్ఠి సందర్భంగా షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు, అభిషేకాలు చేశారు. అలాగే మహాగౌరి, అయ్యప్ప స్వామి ఆలయాలతో పాటు గోదాగోకుల క్షేత్రంలో విశేష పూజలు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

లలితా పీఠంలో విశేషాలంకరణలో శ్రీదేవి, గోదాదేవి సహిత వెంకటేశ్వరస్వామి

సూర్యనారాయణస్వామి ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

ప్రతిభ చాటారు.. బహుమతి పట్టారు

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందజేసిన పాఠశాల యాజమాన్యం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతిభా పోటీలతో మేధాశక్తి పెరుగుతుందని కరస్పాండెంట్ ఎస్. ఫయాజ్ అహ్మద్ అన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. జె. తనుజ (తొమ్మిదో తరగతి), కె. సుఫియాన్ (ఏడో తరగతి), ఎస్. ఆహీల్ (ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపల్ కె. రాఘవలక్ష్మి బహుమతులు అందజేశారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పాత నగరంలోని లిటిల్ స్కాలర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. షేక్ మెహబూబ్ (ఎనిమిదో తరగతి), షేక్ అబ్దుల్లా (ఎనిమిదో తరగతి), షేక్ ముస్కాన్ (ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ ఎండీ రఫీక్ అహ్మద్ బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో పాఠశాల కరస్పాండెంట్

చదువులో సామర్థ్యం గుర్తించండి

మాట్లాడుతున్న కలెక్టర్ సిరి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో సబ్జెక్టు వారీగా చదువు సామర్థ్యాన్ని గుర్తించాలని కలెక్టర్ సిరి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో డీఈవో సుధాకర్ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళిక అంశంపై మెంటార్లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చూడాలని చెప్పారు. జేసీ నూరుల్ ఖమర్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, సమగ్రశిక్షా ఏపీసీ లోకరాజు, జడ్పీ సీఈవో నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: బాలలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేయగలరని కలెక్టర్ డా.ఎ. సిరి పేర్కొన్నారు. దిల్లీలో వీర్ బాల్ దివస్-2025 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలల ధైర్యం, త్యాగాన్ని స్మరించుకుంటూ వీర్ బాల్ దివస్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. వీర్‌బాల్ పురస్కారాలు అందుకున్న వారిలో మద్దికెర మండలానికి చెందిన పారా అథ్లెట్ శివాని ఉండటం జిల్లాకు గర్వకారణమని చెప్పారు. జిల్లాలో బాలల కోసం పని చేసే సంస్థలు, ఎన్జీవోలు, అన్ని శాఖల అధికారులు చొరవ తీసుకొని బాలల అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులోని కల్లూరుగీతానగర్‌కు చెందిన ఆకుల వెంకటేశ్వర్లు(64) చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన డ్రైవర్‌గా జీవనం సాగించేవారు. ఈ నెల 20న పాత బస్టాండులో తన మిత్రుడిని కలిసిన తర్వాత ఆయన ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. కొండారెడ్డిబురుజు సమీపంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఆటో ఢీ కొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడగా ఆయన మనవడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు.

ఎమ్మెల్యే శ్యామ్‌బాబుకు పలువురి శుభాకాంక్షలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నగరంలోని తెదేపా కార్యాలయంలో పార్టీ నాయకుడు మహేష్ గౌడ్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. రాజకీయంగా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్రం రామకృష్ణుడు, ఎన్‌బీకే ఫ్యాన్స్‌కు చెందిన రాజా బాలు, ప్రసాద్ గౌడ్, విజయ్ గౌడ్, ఆర్. బజారన్న, సురేష్ గౌడ్, జలీల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

☛ పత్తికొండ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే శ్యామ్‌బాబు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప పేర్కొన్నారు. స్థానిక బిర్లా కూడలిలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామరాజు, వెంకటేశ్, దళిత సంఘం నాయకులు శేఖర్, టీఎస్ఎఫ్ నేతలు లోకనాయక్, అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బిర్లా కూడలిలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రప్ప తదితరులు

మిర్చి ఆర్మూర్ రకం గరిష్ఠ ధర రూ.16,309

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వివిధ పంట ఉత్పత్తుల ధరల వివరాలు ఇలా ఉన్నాయి. మిర్చి ఆర్మూర్ రకం క్వింటా గరిష్ఠ ధర రూ. 16,309, తేజా రకం రూ. 14,709లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. వేరుసెనగకాయలు రూ. 8,016, ఆముదాలు రూ. 6,089, మొక్కజొన్నలు రూ. 1,852, కందులు రూ. 7,200, కందులు వడకలు రూ. 5,284, ఉల్లి రూ. 2,026, కొర్రలు రూ. 7,169, సజ్జలు రూ. 2,811 పలికాయి.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నామన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబరు 20వ తేదీ వరకు 17,098 మందిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు.

మెడికవర్‌లో బాలుడికి అరుదైన శస్త్రచికిత్స

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: నగరంలోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి బాలుడి ప్రాణాలు కాపాడారు. దీనికి సంబంధించిన వివరాలు శుక్రవారం మెడికవర్ జనరల్ సర్జన్ డాక్టర్ భార్గవ వ్యాస్ వెల్లడించారు. నగరానికి చెందిన బద్రినాథ్ అనే 11 ఏళ్ల బాలుడు పెర్ఫొరేటెడ్ అపెండిక్స్‌తో పరిస్థితి విషమంగా ఉన్న స్థితిలో ఆసుపత్రిలో చేరాడన్నారు. ఆసుపత్రి వైద్యులు అనారోగ్యాన్ని సకాలంలో ఈ నెల 16న శస్త్రచికిత్స చేసి ప్రాణాలు నిలిపినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగా ఉన్నందున ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేసినట్లు తెలిపారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లోని కూరగాయల మార్కెట్‌ను శుక్రవారం తెల్లవారుజామున మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి, పర్యవేక్షక సిబ్బంది కేశవరెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తూకాల్లో మోసాలకు పాల్పడితే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని జయలక్ష్మి వ్యాపారులను హెచ్చరించారు. కాలం చెల్లిన కాటాలను స్వాధీనం చేసుకున్నారు. కూరగాయల వ్యాపారులు తమ కాటాలను పరిశీలన చేయించుకొని.. సీలు వేయించుకోవాలని ఆదేశించారు.

మార్కెట్‌లో కాటాలను పరిశీలిస్తున్న సెక్రటరీ జయలక్ష్మి, సిబ్బంది

అత్యవసర వైద్యంతో తల్లీబిడ్డల ప్రాణాలు నిలిపిన వైద్యులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: నగరంలోని అమీలియో హాస్పిటల్‌లో గర్భిణికి అత్యవసరం వైద్యం అందించి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. హాస్పిటల్ గైనిక్ వైద్యురాలు డా. శృతి, హాస్పిటల్ ఎండీ డా. లక్ష్మీప్రసాద్, పీడియాట్రిక్ వైద్యురాలు డా. విజయవాణి, మత్తు వైద్యులు డా. విజేత, క్రిటికల్ కేర్ స్పెషలిస్టు డా. శ్రీనాథ్‌రెడ్డితో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. డా. శృతి మాట్లాడుతూ.. ఈ నెల 13న గద్వాల జిల్లా గట్టు మండలం కేటీ దొడ్డి గ్రామానికి చెందిన శివలీల అనే 19 ఏళ్ల గర్భిణి మొదట ప్రసవంలో ఫిట్స్ రావడంతో తమ హాస్పిటల్‌లో చేరారన్నారు. ఆమెకు అత్యవసర వైద్యంతో ప్రసవం చేశామన్నారు. కవలలు జన్మించగా.. నవజాత శిశువులకూ అత్యవసరం వైద్యం చేసి ప్రాణాలు నిలిపినట్లు తెలిపారు. నిపుణులైన వైద్య బృందంతో తల్లీ బిడ్డల ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నగరశివారు పెద్దపాడు సమీపంలోని రాజీవ్‌గృహకల్పలో శుక్రవారం సీపీఐ శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేశారు.

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: రాజంపేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న జి. శ్రీనివాసులును కర్నూలు నగరపాలకకు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: కర్నూలు హరిహరక్షేత్రంలో వచ్చే నెలలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సందేల్ చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేశారు.

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: వైద్య వృత్తిలో స్థిరపడాలనే యువతకు గతంలో అంజుమన్ ఎ ఇస్లామియా ఆధ్వర్యంలో ఉచితంగా నీట్ (బీయూఎంఎస్) కోర్సుకు శిక్షణ ఇచ్చేవారని బ్రైట్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఖుద్రతుల్లా ఖాద్రీ పేర్కొన్నారు. అంజుమన్ ఎ ఇస్లామియా కార్యదర్శి జైనుల్ ఆబిదిన్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ నీట్‌లో ఉచితంగా కోచింగ్ ఇస్తే ఎందరో విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని హుసేనాపురానికి చెందిన 30 మంది భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవ చేసేందుకు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. తెదేపా నాయకులు గోవిందు ఆధ్వర్యంలో వారికి ఘనంగా స్వాగతం పలికి సాగనంపారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: సీపీఐ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు ఓర్వకల్లులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేసి కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేశారు.

సేవాదృక్పథంతో మనశ్శాంతి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: జీవితంలో మనశ్శాంతి నెలకొనాలంటే సేవాదృక్పథం అలవర్చుకోవాలని జామియా ఖమరుల్ ఖుదా వ్యవస్థాపకుడు సయ్యద్ ముబషిర్ పాషా ఖాద్రీ పేర్కొన్నారు. నగరంలోని అశోక్ నగర్‌లో ఉన్న గుల్షన్ ఏ ఖమర్‌లో శుక్రవారం హల్కా ఏ ఖదీరియా దువా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ముస్లిం సోదరుడు సంపాదనలో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చించినప్పుడే అల్లాహ్ ప్రేమను పొందగలమన్నారు. కార్యక్రమంలో సయ్యద్ షా ఉస్మాన్ పాషా ఖాద్రీ, హఫీజ్ అష్ఫాక్, సయ్యద్ ఖుద్రతుల్లా ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

దువాలో పాల్గొన్న ముస్లిం సోదరులు

ప్రోత్సాహం తోడు.. పతకాలే చూడు

■ కరాటేలో రాణిస్తున్న నగర విద్యార్థినులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ఆత్మరక్షణ కోసం కరాటే చేసిన విద్యార్థినులు పలు వేదికలపై సత్తా చాటుతున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శిక్షణ ప్రారంభించిన వారు అసోసియేషన్, ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించి వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు.

ఆర్షియా జోరుకు తిరుగులేదు

నగరంలోని బాలాజీనగర్‌కు చెందిన షేక్ ఆర్షియా ఎనిమిదో తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు షేక్ ముబీనా, షేక్ షెన్‌షావలి. తండ్రి గుంతకల్లులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడు. ఆత్మరక్షణ కోసం 2012లో తర్ఫీదు పొందిన ఆర్షియా పలు పోటీల్లో సత్తా చాటారు. గతేడాది ఫిబ్రవరిలో విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అండర్-12లో స్వర్ణం గెలిచారు. గతేడాది అక్టోబరులో అనంతపురంలో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో రజతం గెలుచుకున్నారు. 2024 మేలో డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయస్థాయి కియో ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రం తరఫున పాల్గొని కాంస్యం గెలుచుకున్నారు. గత నెలలో రాజమండ్రిలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో 46 కిలోల విభాగంలో స్వర్ణం అందుకున్నారు. ఈ నెలలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ పోటీల్లో 46 కిలోల విభాగంలో కాంస్యం సాధించారు. గత నెలలో హైదరాబాద్‌లో జరిగిన అసోసియేషన్ జాతీయస్థాయి పోటీల్లో 46 కిలోల విభాగంలో వెండి పతకం సాధించారు.

స్వర్ణాల సాయి అక్షిత

నగర శివారులోని గొందిపర్లకు చెందిన సాయి అక్షిత ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు కృష్ణవేణి, గోపాల్. తండ్రి ప్రైవేటు ఉద్యోగి. అక్షిత 2016 నుంచి కరాటేలో శిక్షణ పొందుతున్నారు. ఈమె 2023 అక్టోబరులో విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 విభాగం(40 కిలోల విభాగం)లో స్వర్ణం అందుకున్నారు. గత అక్టోబరులో అనంతపురంలో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో 42 కిలోల విభాగంలో స్వర్ణం గెలిచారు. గతేడాది మేలో విజయవాడలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో 42 కిలోల విభాగంలో స్వర్ణంతో మెరిశారు. గత నెలలో రాజమండ్రిలో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-19 రాష్ట్రస్థాయి పోటీల్లో 42 కిలోల విభాగంలో స్వర్ణం అందుకున్నారు. 2024 డిసెంబరులో దిల్లీలో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 జాతీయస్థాయి పోటీల్లో క్వార్టర్స్ వరకు చేరుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో డెహ్రాడూన్‌లో జరిగిన కియో అసోసియేషన్ ఆల్ ఇండియా కరాటే పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొని కాంస్యం సాధించారు.

(c) eenadu

ఈనాడు నంద్యాల
శనివారం డిసెంబరు 27, 2025

కలెక్షనైతేనే కనెక్షన్

రైతు కంట కన్నీరు ● వ్యవసాయ విద్యుత్తుకు అవస్థలు

వ్యవసాయ బోరు, కనెక్షన్లు, అనుమతుల్లో అక్రమాల పర్వం సాగుతోంది. రెవెన్యూ, భూగర్భ జల, విద్యుత్తు శాఖలకు ఎంతో కొంత ఇచ్చుకుంటేగానీ పని సాగదు. చేయి తడపకుంటే నెలలు గడిచినా కనెక్షన్ మంజూరవదు.. ఫిర్యాదులు గానీ.. సిఫార్సులు చేస్తే కొర్రీలు పెట్టి తిరస్కరిస్తున్నారు. కర్నూలు జిల్లాలో 1,11,269, నంద్యాల జిల్లాలో 1,06,804 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో 3,991, నంద్యాల జిల్లాలో 3,343 కనెక్షన్లు (దరఖాస్తులు) పెండింగ్‌లో ఉన్నాయి. రెండు జిల్లాల్లో కొత్తగా బోర్ల అనుమతుల కోసం 7,334 మంది ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి వీరికి కనెక్షన్లు మంజూరు కాలేదు.
– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

సర్దుబాటు చేస్తే సరి..

● బోర్లకు అనుమతి ఇవ్వాలంటే ముందుగా వీఆర్వో అనుమతి పత్రం మంజూరు చేయాలి. అనంతరం భూగర్భ జల శాఖ అధికారులు ఎన్‌వోసీ ఇవ్వాలి. ఆ తర్వాత విద్యుత్తు శాఖ అధికారులు కనెక్షన్ ఇవ్వాలి. మూడు శాఖల నుంచి అనుమతి పొందాలి. ఇక్కడే అసలు కథ ప్రారంభమవుతుంది.

● గ్రామాల్లో అనుమతి పత్రం ఇచ్చేందుకు వీఆర్వోలు రూ.2 వేలు, భూగర్భజల శాఖ అధికారులు రూ.5 వేలు, విద్యుత్తు శాఖ అధికారులు రైతును బట్టి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు తీసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. అన్ని సర్దుకుంటే ఏ నిబంధనలు, షరతులు అడ్డురావు. లేకుంటే కొర్రీలు తప్పవు.

జనబాటలో ఆవేదన

● ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో 'కరెంటోళ్ల జనబాట' ప్రారంభమైంది. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్దేశిత గ్రామాల్లో విద్యుత్తు అధికారులు, సిబ్బంది పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు రైతులు పెండింగ్ కనెక్షన్ల సమస్యను అధికారుల దృష్టి తీసుకెళ్తున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమంలోనూ వివరిస్తున్నారు.

● కోవెలకుంట్ల మండలానికి చెందిన రైతు తన పొలానికి విద్యుత్తు కనెక్షన్ కోసం ఎనిమిది నెలల కిందట దరఖాస్తు చేసుకున్నారు. ఇంతవరకు అనుమతులు రాలేదు. చివరికి నేతల సిఫార్సు చేయించడంతో సిబ్బంది కినుక వహించారు.

● ఆళ్లగడ్డ ప్రాంతంలో గతంలో కనెక్షన్ల కోసం దందా నడిచేది. ఓ అధికారి ఆధ్వర్యంలో ఒక్కో కనెక్షన్ కోసం రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు వసూళ్లు జరిగేది. ఆయనపై వేటు పడటంతో కొంత మేర వసూళ్లు తగ్గాయి. ఇక్కడ అధికారులు.. రైతులకు మధ్యవర్తిగా ఓ గుత్తేదారు పనిచేస్తున్నారు.

● పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గడివేముల, పాణ్యం మండలాల్లో బోర్ల అనుమతులకు రూ.70 వేల వరకు ఖర్చవుతుందన్న ఆరోపణలున్నాయి. ఇక్కడ కొందరు నాయకుల అండతో దళారులు కనెక్షన్లు మంజూరు చేయిస్తున్నారు.

వాల్టా పట్టీ

● వాల్టా చట్టం ప్రకారం బోరు ఉన్న ప్రాంతానికి 250 మీటర్ల దూరంలో మరో బోరు లేకుంటేనే భూగర్భ జల శాఖ అనుమతి ఇవ్వాలి. ఇలాంటి వాటికి మాత్రమే తహసీల్దారు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలి. ఈ రెండు సరిగ్గా ఉంటేనే విద్యుత్తు శాఖ సర్వీసు ఇస్తుంది. డబ్బులు ఇస్తే ఈ నిబంధనలను పక్కన పెడుతున్నారు.

● చాగలమర్రి మండలం ముత్యాలపాడు, డి.వనిపెంట, మద్దూరు తదితర గ్రామాల్లో వాల్టాను పట్టీ కొట్టించి కనెక్షన్లు ఇచ్చారు. కోవెలకుంట్ల, సంజామల, పాణ్యం, బనగానపల్లి మహానంది, జూపాడుబంగ్లా, పాములపాడు తదితర మండలాల్లో ఇదే పరిస్థితి.

● కర్నూలు జిల్లాలో మంత్రాలయం, గోనెగండ్ల, హాలహర్వి, పెద్దకడబూరు, మద్దికెర మండలాల్లో 100 మీటర్ల దూరంలోనే చాలా గ్రామాల్లోని పొలాల్లో రెండు, మూడు విద్యుత్తు సర్వీసులు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లోని లైన్‌మెన్లు అంతా తామే చూసుకుంటామంటూ మూడు శాఖల నుంచి పత్రాలు తీసుకునే బాధ్యతను మీద వేసుకుంటున్నారు.

రాపత్తు ఉత్సవం.. నయనానందకరం

అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాల్లో భాగంగా రాపత్తు ఉత్సవం ఆరంభమైంది. ఇందులో భాగంగా ప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.
– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ఇల్లు కాదు.. వడ్డీలు కడుతున్నారు

● ఎన్టీఆర్ గృహ లబ్ధిదారుల పాట్లు

బిల్లుల కోసం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులు నిరీక్షిస్తున్నారు. 2014-19లో తెదేపా పాలనలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం అమలైంది. ఒక్కో లబ్ధిదారుడికి రూ.1.50 లక్షల చొప్పున పట్టణ ప్రాంతాల్లో సొంత స్థలాలు ఉన్నవారు ఇల్లు నిర్మించుకునేందుకు కొన్ని పీఎంఏవై అర్బన్ కింద రూ.2.50 లక్షలు ఇచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఈ ఆర్థిక సాయాన్ని నాలుగు దశల్లో విడుదల చేస్తారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్టీఆర్ గృహాలకు బిల్లులను ఆపేసింది. పేదలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేకపోయింది.
– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం, పాణ్యం

రూ.82 కోట్ల బకాయిలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 22 వేల మంది లబ్ధిదారులకు రూ.82 కోట్ల వరకు బిల్లులు రావాల్సి ఉందని అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనలో తేల్చారు. పెండింగ్ బిల్లులకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి పంపారు. ఏడాదవుతున్నా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కాలేదు. మరోవైపు చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతుండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పెండింగ్ బిల్లులను ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని గృహ నిర్మాణశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

సర్వే పూర్తి చేసినా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ బిల్లులు మంజూరవుతాయని ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులు ఆశగా ఎదురు చూశారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు పెండింగ్ బిల్లులపై రాష్ట్రవ్యాప్తంగా హౌసింగ్ అధికారులు, సిబ్బంది సర్వే చేయించారు. కానీ ఇప్పటివరకు బిల్లులు మంజూరు కాలేదు. ఫలితంగా లబ్ధిదారుల పరిస్థితి దయనీయంగా మారింది.

అంశం	కర్నూలు	నంద్యాల
లబ్ధిదారులు	11,974	10,500
రావాల్సింది (రూ.కోట్లు)	41.49	40.50

రూపాయి జమ చేశారు

–గోకారి, కరిమద్దెల గ్రామం(గడివేముల)

2014-19 మధ్యకాలంలో నాకు ఇల్లు మంజూరైంది. అప్పులు చేసి ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నా. అప్పట్లో ప్రభుత్వం లాంఛనంగా చేపట్టిన గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా ఇంట్లో చేరా. నా ఖాతాలో ఒక రూపాయి జమ చేశారు. ఇప్పటివరకు నాలుగు బిల్లులు రాలేదు. వడ్డీల భారం పెరిగిపోతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలి.

ఎదురుచూపులే మిగిలాయి

– మద్దమ్మ, కల్లూరు

నగరంలోని చింతలమునినగర్‌లో 2017-18లో నాకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ (అర్బన్) పథకం కింద ఇల్లు మంజూరైంది. గతంలో రూ.2 లక్షల విలువైన బిల్లులు మంజూరు చేశారు. చివరి బిల్లు.. రూ.50 వేలు రావాల్సి ఉంది. ఐదేళ్ల కాలంలో గృహ నిర్మాణ శాఖ అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయింది.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తామని ప్రకటించింది. ఏడాదిన్నర గడిచినా ఇప్పటివరకు ఖాతాల్లో నగదు జమ కాలేదు.

అమ్మను నొప్పించకుండా

పవిత్రకు చికిత్స చేస్తున్న వైద్యులు

కర్నూలు సర్వజన వైద్యశాలలోని గైనిక్ విభాగంలో వైద్యులు మరో ఘనత సాధించారు. రోగులకు ఉత్తమ సేవలందిస్తున్న వీరు తొలిసారిగా నొప్పులు లేని ప్రసవాన్ని విజయవంతంగా చేశారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తికి చెందిన పవిత్ర (25) రెండో ప్రసవం కోసం ఈనెల 22న కర్నూలు సర్వజన ఆస్పత్రిలోని గైనిక్ విభాగంలో చేరారు. చాలామంది గర్భిణులు ప్రసవ సమయంలో పురిటి నొప్పులు భరించలేక శస్త్రచికిత్సలు చేయించుకొంటుంటారు. అప్పటివరకు బాగానే ఉంటున్నా భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తుతుంటాయి. పవిత్ర సైతం మొదటి ప్రసవం సమయంలో నొప్పులు భరించలేక అల్లాడిపోయారు. రెండో ప్రసవ సమయంలో వైద్యులు ఆమెకు మనోధైర్యం కల్పించారు. సాంకేతికత ఉపయోగించి ఎపిడ్యూరల్ సాయంతో నొప్పి లేని కాన్పు చేయాలని నిర్ణయించారు. అనస్థీషియా ప్రొఫెసర్ డా.శివరామ్‌నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సంజీవ్‌కుమార్, గైనిక్ వైద్యులు కుముద, నర్మద, రేవతి కలిసి శుక్రవారం విజయవంతంగా ప్రక్రియ పూర్తి చేశారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో మాత్రమే నొప్పులు లేని కాన్పులు చేస్తారని.. దీనికిగాను నగరాల్లో రూ.లక్ష, కర్నూలు నగరంలో రూ.50 వేల వరకు ఖర్చవుతుందని వైద్యులు వివరించారు. వైద్యులను ఆస్పత్రి పర్యవేక్షకుడు డా.వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో గైనిక్ హెచ్‌వోడీ డా.సావిత్రి, అనస్థీషియా హెచ్‌వోడీ డా.విశాల తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

రెప్పపాటులో మృత్యుగమ్యం

● ప్రమాదాలకు అడ్డాగా ఆళ్లగడ్డ
● అర్ధరాత్రి దాటిన తర్వాతే ఘటనలు

హైదరాబాద్-తిరుపతి జాతీయ రహదారి(40)పై ఆళ్లగడ్డ పరిధి ప్రమాదాలకు అడ్డాగా మారింది.. తిరుపతి వెళ్లిన వారు తిరుగు ప్రయాణంలో ఇక్కడ బోల్తాపడుతున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదాలన్నీ వేకువజామున 2-4 గంటల మధ్యే జరుగుతున్నాయి. నల్లగట్ల గ్రామం వద్ద శుక్రవారం తెల్లవారుజామున కారు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టిన ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాతపడగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

గుండెరావు (46) శ్రవణ్(21) నరసింహ(30) సిద్దప్ప(50) సిద్ధార్థ (19)
శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో మృతిచెందిన వారు

ఇక్కడే ఎందుకంటే..

● తిరుపతి-హైదరాబాద్ మధ్య 550 కి.మీ. దూరం ఉంది. వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకొన్న వారిలో చాలా మంది రాత్రి 10 దాటిన తర్వాతే తిరుగు పయనమవుతున్నారు.

● హైదరాబాద్‌కు ఉదయం 6 గంటలకల్లా చేరుకొనేవిధంగా ప్రణాళిక వేసుకొంటున్నారు. అంటే అక్కడి నుంచి 8 గంటల్లోనే చేరుకోవాల్సి ఉంటుంది.

● కడప-తిరుపతి మధ్య 140 కి.మీ. మేర రహదారి బాగాలేదు. అక్కడ మూడున్నర నుంచి నాలుగు గంటల సమయం పడుతోంది. సగం సమయం ఈ దారి దాటేందుకే సరిపోతోంది.

● మిగిలిన 410 కి.మీ. దూరాన్ని చేరుకునేందుకు నాలుగున్నర గంటలే ఉంటుంది. కడప వద్దకు వచ్చిన తర్వాత రాయలసీమ ఎక్స్‌ప్రెస్ హైవే (40వ జాతీయ రహదారి) వస్తుంది. ఇక్కడి నుంచి రోడ్డు సాఫీగా ఉండటంతో డ్రైవర్లు వేగాన్ని పెంచుతారు.

● కడప నుంచి గంట సమయంలోనే ఆళ్లగడ్డకు వేకువజాము 2.30 తర్వాత చేరుకొంటున్నారు. అప్పటికే డ్రైవర్లు బాగా అలసిపోయి ఉండటం.. ఆళ్లగడ్డ ప్రాంతంలో రోడ్డు సాఫీగా ఉండటం.. ఎలాంటి కుదుపులేకపోవడంతో నిద్రమత్తులోకి జారుకుంటున్నారు. కునుకు ప్రమాదాలకు కారణం అవుతోంది.

చాగలమర్రి టోల్‌గేట్ వద్ద హైవే గస్తీ సిబ్బంది ప్రతి వాహనాన్ని ఆపి నీళ్లతో 'ఫేస్ వాష్' చేయించే కార్యక్రమం చేపడుతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ఫేస్ వాష్ చేసుకోవాలన్న గస్తీ సిబ్బందిని సూచనను బేఖాతరు చేస్తూ ముందుకు వేగంగా వెళ్లిపోయారు. టోల్‌గేటు దాటిన 20 నిమిషాల వ్యవధిలోనే ఈ వాహనం ప్రమాదానికి గురైంది.

ఆ సమయంలోనే..

● సాధారణంగా మనిషి కారు డ్రైవింగ్ నిర్విరామంగా 2 గంటలు చేస్తే ఒత్తిడి ఆరంభమవుతుంది. దూరం ప్రకారం చూస్తే 100-150 కి.మీ ఒత్తిడి లేకుండా నడపవచ్చు. 150-200 కి.మీ. ప్రయాణిస్తే కొంచెం ఒత్తిడి ఉంటుంది. 250 కి.మీ.కు పైగా చేస్తే మెడ, వీపు, కళ్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయి. ఫలితంగా మనిషి తీవ్ర అలసటకు గురై విశ్రాంతి కోసం కునుకు తీస్తుంటారు.

● రాత్రి 12 నుంచి 2 గంటల వరకు శరీరం నుంచి మెలటోనిన్ అనే హార్మోన్ విడుదల చేస్తుంది. మెదడు నుంచి సందేశాలు సరిగా ఉండవు. ఒత్తిడి, మెదడు పని తీరు రెండూ జత కలిసి వాహనాలు అదుపు తప్పడం ప్రమాదాలు అధికంగా చోటుచేసుకోవడం జరుగుతోంది.

ఈ ఏడాది ఘటనలు

1 ● తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సు అల్లా కళాశాల వద్ద మరో బస్సును ఢీకొట్టింది. ఆగస్టు 15వ తేదీ వేకువజామున 2.30 గంటలకు జరిగిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు.

2 ● నవంబరు 23వ తేదీన తెల్లవారుజాము 2 గంటలకు పేరాయిపల్లెమెట్ట వద్ద ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు.

3 ● అక్టోబరు 12వ తేదీ తెల్లవారుజాము 4 గంటల సమయంలో ఆళ్లగడ్డ శివారులో కారు బోల్తా పడిన ఘటనలో ఒకరు మృత్యుఒడికి చేరారు.

విజయమే లక్ష్యం

కర్నూలు నగరంలో ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ పోటీలు శుక్రవారం నాలుగో రోజుకు చేరాయి. బ్యాటర్లు పరుగుల వరద పారిస్తున్నారు. బౌలర్లు సైతం తమ బౌలింగ్ విన్యాసంతో ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తున్నారు. – ఈనాడు, కర్నూలు

సమావేశమైన ధర్మకర్తల మండలి ఛైర్మన్, సభ్యులు

శ్రీగిరిలో క్యూకాంప్లెక్స్ నిర్మాణం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో నూతన క్యూ కాంప్లెక్స్‌ను నిర్మించాలని తీర్మానించినట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడు తెలిపారు. కమాండ్ కంట్రోల్ గదిలో ఈవో ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. 55 అంశాలను అజెండాగా ప్రవేశపెట్టగా.. 47 అంశాలను ఆమోదించారు. రెండు అంశాలను వాయిదా వేయగా, ఒకదాన్ని తిరస్కరించారు. నక్షత్ర వనంలో 150 అడుగులతో అర్ధనారీశ్వర విగ్రహాన్ని సిమెంట్‌తో నిర్మించడానికి ఆమోదం తెలిపారు. హఠకేశ్వరం వద్ద విశాలమైన పార్కింగ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. శ్రీశైల క్షేత్రంలో అన్యమత ప్రచారం జరగకుండా, మద్యం, మాంసం రాకుండా ఉండేందుకు ప్రత్యేక విజిలెన్స్ కమిటీ ఏర్పాటు, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి తీర్మానాలు చేశారు.

JAGAN'S SCHOOL OF NURSING
NANDYAL
GNM COURSE
ADMISSIONS OPEN 2025-26
ELIGIBILITY: INTERMEDIATE OR VOCATIONAL COURSES
RECOGNIZED BY GOVERNMENT OF AP
CONTACT: 9440013841 | 8978373410

కనిష్క రాకెట్ వేగం

నంద్యాల పట్టణం.. సలీంనగర్‌కు చెందిన కనిష్క రెడ్డి 9వ తరగతి చదువుతోంది. మొదటి నుంచి షటిల్ బ్యాడ్మింటన్‌పై దృష్టి పెట్టిన బాలిక నిరంతరం సాధన చేస్తోంది. నంది పైపుల ఇండోర్ స్టేడియంలో శిక్షకుడు నాగార్జున వద్ద తర్ఫీదు పొందుతోంది. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు ప్రతిరోజూ సాయంత్రం రెండు గంటలపాటు శిక్షణ తీసుకుంటోంది. అందరి ప్రోత్సాహంతో పతకాలు సాధిస్తోంది. 2023 జులైలో నంద్యాలలో.. అసోసియేషన్ ఆధ్వర్యంలో (అండర్-13) నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించింది. గతేడాది అక్టోబరులో కోనసీమ జిల్లాలో.. పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-14 షటిల్ బ్యాడ్మింటన్‌లో తృతీయ బహుమతి సాధించింది. ఈ ఏడాది నవంబరు 3న నంద్యాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడం విశేషం. నవంబరు నెలాఖరులో మచిలీపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పోటీల్లో ప్రత్యర్థులకు చుక్కలు చూపించి బంగారు పతకం అందుకుంది. ఈనెల 17 నుంచి మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకుంది. – న్యూస్‌టుడే, నంద్యాల పాత పట్టణం

పశ్చిమాన ఉత్తర ద్వారం

జిల్లా పశ్చిమ ప్రాంతంలోని మద్దికెర మండలం పెరవలి రంగనాథస్వామి ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది.. ఇక్కడ సహజ సిద్ధంగానే వైకుంఠ (ఉత్తర ద్వారం) ద్వారం ఉంది. రంగనాథస్వామి వారు భూదేవి, రాజ్యలక్ష్మి సమేతుడై పూజలందుకుంటున్నారు. నారాయణుడే కపిలమహర్షి అవతారమెత్తి ఇక్కడ సాలగ్రామ మూర్తిని ప్రతిష్ఠించారని చెబుతారు. ఈనెల 16 నుంచి మొదలైన ధనుర్మాస పూజలు వచ్చే ఏడాది జనవరి 15వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈనెల 30న వైకుంఠ ఏకాదశికి భక్తులు భారీగా తరలిరానున్నారు. జనవరి 14న గోదా కల్యాణం, 15న మకర సంక్రాంతిని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవంతో వేడుకలు ముగుస్తాయి. – న్యూస్‌టుడే, మద్దికెర

నగరవనంలో అవినీతి మొలకలు

డోన్‌లో నగరవనం నిర్మిస్తున్న ప్రాంతం

ఈనాడు, కర్నూలు: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న నగరవనాల నిర్మాణంలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డోన్, ఆదోనిలో ప్రస్తుతం కేంద్ర నిధులతో నగరవనాల నిర్మాణం జరుగుతోంది. రెండు చోట్లా 50 హెక్టార్ల విస్తీర్ణంలో ఏడాది కాలంగా పనులు జరుగుతున్నాయి. ఒక్కో చోట రూ.2 కోట్ల చొప్పున వెచ్చించాలని నిర్ణయించారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల తనిఖీ

- కర్నూలు అటవీశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు డోన్, ఆదోని పట్టణాల్లో నిర్మిస్తున్న పనులపై ఆరోపణలు రావడంతో కొద్దినెలల కిందట తనిఖీలు చేశారు.
- నిధుల మంజూరు, చేపట్టిన పనులు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.
- ఆదోనిలో ఇంకా రూ.40లక్షల విలువైన పనులు ఇంకా చేయలేదు. డోన్‌లో పనులపై మాత్రం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు చాలా లోపాలు చూపినట్లు సమాచారం. ఉన్నతాధికారులు డోన్ పనుల్లో గుర్తించిన లోపాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే. దుర్వినియోగమైన నిధులు రికవరీ పెట్టాల్సి ఉండగా ఇంకా పెట్టలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమాలకు బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలున్నాయి.

ఎంతకూ పూర్తికావు ఎందుకో..

- ఆదోనిలో రూ.1.60 కోట్లు వెచ్చించగా.. డోన్‌లో ఇప్పటివరకు రూ.98లక్షలు నిధులనే వినియోగించారు. అటవీప్రాంతాలున్న చోట్ల స్థానికులు విహరించడానికి, సైక్లింగ్, వాకింగ్ చేయడానికి, చిన్నచిన్న శుభ కార్యాలు నిర్వహించడానికి అందులో కొన్ని నిర్మాణాలు చేస్తారు.
- అంతర్గత రహదారులను నిర్మించాలి. సందర్శకుల అవసరమైన ఆహారం అందించడానికి క్యాంటీన్‌ను అందుబాటులోకి తేవాలి.
- అందమైన ఆకృతులు అందుబాటులో ఉంచడంతోపాటు పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాట్లు సైతం చేయాలి.
- అటవీప్రాంతం నేపథ్యంలో సందర్శకుల రక్షణకు వీలుగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు కూడా చేయాలి. ఫెన్సింగ్, గేట్లు, అందమైన ముఖద్వారం ఏర్పాటుచేయాలి. వాటి కోసం రూ.లక్షలను వెచ్చిస్తున్నా పనులు మాత్రం పూర్తికావడంలేదు. కేంద్రప్రభుత్వ నిధులు కావడంతో పర్యవేక్షించేవారు కరవయ్యారు.

చెదిరిన సిందూరం

సిందూర (పాత చిత్రం)

బోసినవ్వులు.. చెదిరిపోయాయి. బుడిబుడి అడుగులు.. ఆగిపోయాయి. ఇల్లంతా అల్లరిచేస్తూ కొట్టే కేరింతలు.. మూగబోయాయి. బొజ్జ నిండా పాలుతాగిన బుజ్జాయి రెప్పవాల్చింది. అమ్మఒడిని వీడి.. మృత్యువు చెంతకు చేరింది.
– న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

ఆదోని మండలం కె.నాగలాపురం గ్రామానికి చెందిన ఆటోడ్రైవరు రాజగోపాల్, మీనాక్షి దంపతుల కుమార్తె సిందూర (1) ఇంట్లో పడుకొని ఉండగా.. పాము కాటుకు గురై మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. ఒక్కగానొక్క కుమార్తె కావడంతో కంటికి రెప్పలా చూసుకొంటున్నారు. రెండు నెలల కిందటే చిన్నారి మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రోజులాగానే శుక్రవారం పాలు తాపి ఇంట్లో నేలపై పడుకోబెట్టారు. తల్లి ఇంట్లో పనులు చేసుకుంటున్నారు. అంతలోనే చిన్నారి సిందూరను పాము కాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది. ఏడాది వయసున్న కుమార్తెను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల రోదనలు చూసినవారి కళ్లు చెమర్చాయి.

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం

వినతులు పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావు ఇవ్వకూడదని అధికారులను ఆదేశించారు. వినతులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యం

బనగానపల్లి, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆర్ అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బనగానపల్లి పౌరసరఫరాల గోదామును ఆకస్మికంగా పరిశీలించారు. గోదాములోని సరకుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనవరిలో ఇచ్చే సరకుల నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్‌కార్డు లబ్ధిదారులకు నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే రేషన్ డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేషన్ సరకును పరిశీలిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బాలల ఆరోగ్యానికి 4డీ

■ ఉచితంగా ఆరోగ్య పరీక్షలు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 4డీ (డిఫెక్ట్ బర్త్, డెఫీషియన్సీ, డిసీజెస్, డెవలప్‌మెంటు డిలేస్) పేరిట నూతన కార్యక్రమానికి నాలుగు నెలల క్రితం శ్రీకారం చుట్టింది. రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమ్ (ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా పిల్లల్లో పుట్టుకతో వచ్చే సమస్యలు, పోషకాహారలోపం, వ్యాధులు, పెరుగుదల మందగించడం తదితర సమస్యలను ఆరోగ్య సిబ్బంది గుర్తిస్తున్నారు.

యాప్‌లో వివరాల నమోదు

18 ఏళ్లలోపు వయసున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షించేందుకు ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఇతర ఆరోగ్య సిబ్బంది నేరుగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతిగృహాలను పరిశీలిస్తున్నారు. విద్యార్థుల ఎత్తు, బరువు పరిశీలిస్తున్నారు. రక్తహీనత, వినికిడి, చెవి, ముక్కు, గొంతు, పరీక్షలు నిర్వహిస్తున్నారు. 'హోల్ బాడీ ఎక్స్‌టర్నల్' పరీక్షలు చేస్తున్నారు. ఆ వివరాలను సదరు విద్యార్థి పేరుమీద యాప్‌లో నమోదు చేస్తున్నారు.

ఆళ్లగడ్డలోని పాఠశాలలో విద్యార్థి ఎత్తు, బరువు కొలుస్తున్న ఆరోగ్య సిబ్బంది

18 ఏళ్లలోపు వయస్సున్న పిల్లలు: 3,27,736
ఆరోగ్య సిబ్బంది పరీక్షించింది : 2,60,198
అనారోగ్యంతో బాధపడేవారు : 16,299

సమస్యలు ఉన్నవారిపై ప్రత్యేక దృష్టి

- ఆరోగ్య సిబ్బంది నిర్వహించే ప్రాథమిక పరీక్షల్లో లోపాలున్న పిల్లలను గుర్తించి వైద్యాధికారి వద్దకు తీసుకెళ్తారు. చిన్నపాటి అనారోగ్య సమస్యలుంటే వైద్యాధికారే పరిశీలించి అవసరమైన చికిత్స అందించడం లేదా.. సలహాలు ఇస్తారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంటే సీహెచ్‌సీలు, ప్రాంతీయ ఆసుపత్రులకు రెఫర్ చేస్తారు.
- నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏఎన్ఎంలు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 16,299 మంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారిని వివిధ పరీక్షల నిమిత్తం ఆయా పీహెచ్‌సీ వైద్యాధికారుల వద్దకు పంపారు.
- "4డీ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ఆరోగ్య సమస్యలతో బాధపడేవారిని గుర్తిస్తున్నామని, ఉత్తమ వైద్యం అందించి సాధారణ స్థాయికి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటాం" అని నంద్యాల ఎన్‌సీడీసీడీ నోడల్ అధికారి డా.కాంతారావునాయక్ తెలిపారు.

(c) eenadu

డా.అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ ప్రతిభ

కర్నూలు వైద్య కళాశాల మైదానంలో జరిగిన మొదటి పోటీలో డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం (కర్నూలు), ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల (కర్నూలు) జట్లు తలపడ్డాయి. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన డా.అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ జట్టు 4 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల జట్టు 2 వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసింది. రవి 10 బంతుల్లో 3 ఫోర్లతో 22 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో వంశీ, రవి చెరో ఒక వికెట్ తీశారు. డా. అబ్దుల్‌హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం జట్టు 30 పరుగులతో విజయం సాధించింది.

MEDICOVER HOSPITALS KURNOOL

విజేతగా నిలిచిన డా.అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం జట్టు

మహానంది వ్యవసాయ కళాశాల హవా

రెండో పోటీలో వ్యవసాయ కళాశాల (మహానంది), శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన వ్యవసాయ కళాశాల జట్టు 2 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. మధు 20 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 49 పరుగులు చేయడం విశేషం. అనంతరం బ్యాటింగ్ చేసిన శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 78 పరుగులు మాత్రమే చేయగలిగింది. ప్రత్యర్థి జట్టులో సుజిత్ 20 పరుగులిచ్చి 4 వికెట్లు తీశారు. 18 పరుగులతో వ్యవసాయ కళాశాల జట్టు గెలుపొందింది.

వ్యవసాయ కళాశాల క్రీడాకారుల విజయానందం

కర్నూలు వైద్య కళాశాల జట్టు క్రీడాకారుల ఆనందం

కర్నూలు వైద్య కళాశాల భళా

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన మొదటి పోటీలో ఉస్మానియా డిగ్రీ కళాశాల (కర్నూలు), కర్నూలు వైద్య కళాశాల (కర్నూలు) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కర్నూలు వైద్య కళాశాల జట్టు ఐదు వికెట్ల నష్టానికి 109 పరుగులు చేసింది. గోపాల్ 10 బంతుల్లో ఐదు ఫోర్లతో 30 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో షేక్షావలి 11 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఉస్మానియా డిగ్రీ కళాశాల జట్టు 7 వికెట్ల నష్టానికి 43 పరుగులు మాత్రమే చేయగలిగింది. షాకీర్ 4 బంతుల్లో ఒక ఫోర్‌తో 9 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో కేతన్ 11 పరుగులిచ్చి 3 వికెట్లు తీశారు. కర్నూలు వైద్య కళాశాల జట్టు 66 పరుగుల తేడాతో విజయం సాధించింది.

EENADU SPORTS LEAGUE 2025

బ్యాటర్ల విన్యాసం.. బౌలర్ల మాయాజాలం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

★ బౌలర్ మల్లికార్జున నాలుగు పరుగులిచ్చి హ్యాట్రిక్ వికెట్లు తీశారు. 17 బంతుల్లో 46 పరుగులు సాధించారు.

☛ ఉత్కంఠగా ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రెజెంట్స్) ‘ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025’ క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. పలు జట్లు శుక్రవారం విరోచితంగా తలపడ్డాయి. పలువురు బ్యాటర్లు స్వైర విహారం చేశారు. మరోవైపు బౌలర్లు తామేమీ తక్కువ కాదని నిరూపించారు.

కేఎంసీ మైదానంలో బ్యాటింగ్ చేస్తున్న ముఖ్య అతిథి.. శ్రీలక్ష్మి విద్యాసంస్థల ఛైర్మన్ అండ్ డైరెక్టర్ వి.విక్రమ్

సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల తడాఖా

సిల్వర్‌జూబ్లీ కళాశాల (కర్నూలు), సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల (కర్నూలు) జట్ల మధ్య మూడో పోటీ జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల జట్టు 5 వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. అభిషేక్ 18 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులతో 40 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో హర్ష 16 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీయడం విశేషం. అనంతరం బ్యాటింగ్ చేసిన సిల్వర్‌జూబ్లీ కళాశాల జట్టు 4 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. లోకేశ్ 14 బంతుల్లో 1 ఫోరుతో 21 పరుగులు చేశారు. సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల జట్టు 3 పరుగుల తేడాతో విజయం నమోదు చేసుకుంది.

సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల జట్టు సంబరం

తిరుగులేని ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు

రెండో పోటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ (కర్నూలు), ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల (బేతంచెర్ల) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 7 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. మల్లికార్జున 17 బంతుల్లో 7 ఫోర్లు, రెండు సిక్సులతో 46 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచారు. ప్రత్యర్థి జట్టులో మస్తాన్ 19 పరుగులు, చరణ్ 16 పరుగులిచ్చి చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 50 పరుగులు మాత్రమే చేయగలిగింది. కిషోర్ 7 బంతుల్లో 2 ఫోర్లతో 10 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టులో మల్లికార్జున 4 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించారు. సంతోష్ 14 పరుగులిచ్చి 4 వికెట్లు తీశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 112 భారీ పరుగుల తేడాతో విజయం సాధించింది.

ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాకారుల ఆనందం

నేటి పోటీలు

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో..

- **ఉదయం 8 గంటలకు :** సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల (కర్నూలు) Vs బృందావన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కర్నూలు)
- **ఉదయం 10 గంటలకు :** శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల (కర్నూలు) Vs వ్యవసాయ కళాశాల (మహానంది)
- **మధ్యాహ్నం 12 గంటలకు :** మైపర్ ఫార్మసీ కళాశాల (కర్నూలు) Vs ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల)

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో..

- **ఉదయం 8 గంటలకు :** కేవీ సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల (దుపాడు) Vs నారాయణ జూనియర్ కళాశాల (కర్నూలు)
- **ఉదయం 10 గంటలకు :** ఈఎస్‌సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (నంద్యాల) Vs కేజీఆర్ జూనియర్ కళాశాల (బనగానపల్లి)
- **మధ్యాహ్నం 12 గంటలకు :** శాంతిరాం వైద్య కళాశాల (నంద్యాల) Vs ఆర్‌జీఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ (నంద్యాల)

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
— The Lloyd Group Initiative —
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY
www.mits.ac.in
MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT
ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల సత్తా

సాయిశ్రీ డిగ్రీ కళాశాల (డోన్), శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల (కర్నూలు) జట్ల మధ్య మూడో పోటీ జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల జట్టు 2 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. మహేశ్ 31 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులతో 65 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన సాయిశ్రీ డిగ్రీ కళాశాల జట్టు ఐదు వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. ప్రత్యర్థి జట్టులో సింహాద్రి 17, తిరుమలేశ్ 13 పరుగులిచ్చి చెరో రెండు వికెట్లు తీశారు. 58 పరుగుల తేడాతో కర్నూలు శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించింది

విజేతలుగా నిలిచిన శ్రీసాయికృష్ణ డిగ్రీ కళాశాల క్రీడాకారులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...
కుర్ని(నేసె) కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు రేపు కుర్ని(నేసె) కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ‘ఈనాడు పెళ్లిపందిరి కుర్ని(నేసె) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, డిసెంబరు 27న), రేపు(ఆదివారం, డిసెంబరు 28న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 91543 66099 & 91547 72006

పారువేట ఉత్సవానికి గుర్తింపు తీసుకొస్తాం

విల్లంబు ఎక్కుపెడుతున్న ఎంపీ శబరి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: అహోబిలం పారువేట ఉత్సవాలకు యూనెస్కో గుర్తింపునకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కృషి చేస్తున్నట్లు ఎంపీ డా. బైరెడ్డి శబరి పేర్కొన్నారు. పట్టణంలో శుక్రవారం అహోబిల శ్రీలక్ష్మీనరసింహ స్వామి పారువేట ఉత్సవ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో సాగింది. మున్సిపల్ టౌన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కాకతీయుల కాలం ఈ సంప్రదాయం కొనసాగడం అభినందనీయమన్నారు. ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, ముఖ్య సలహాదారులు శేతు రామస్వామి, అర్చకులు మధుసూదనాచార్యులు, మన ఊరు మన గుడి జిల్లా పర్యవేక్షకుడు శివకుమార్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర సంచాలకులు తులసీరెడ్డి ఉన్నారు.

జాతీయ వ్యవసాయ వర్సిటీ ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్‌చౌహాన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరడాన్ని స్వాగతిస్తున్నట్లు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో బొజ్జా మాట్లాడుతూ.. జూపాడుబంగ్లా ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన 1800 ఎకరాల భూమి ఉందని, ఇక్కడే విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సీమ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. సమితి ఉపాధ్యక్షుడు ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, అసదుల్లా, భాస్కర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, కొమ్మా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అవుకు జలాశయం మరమ్మతుల పరిశీలన

అవుకు, న్యూస్‌టుడే: అవుకు జలాశయంలో చేపట్టిన మరమ్మతు పనులను జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ కబీర్‌బాషా, పర్యవేక్షక ఇంజినీర్ శేఖర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి లీకేజీకి సంబంధించిన సమస్యను గుర్తించామని, వీలైనంత త్వరలో కాంక్రీటు పనులను పూర్తి కానున్నాయని వారు వెల్లడించారు. తిమ్మరాజు చెరువు కట్ట మరమ్మతులు పూర్తయిన వెంటనే క్రస్ట్ గేట్లు ఇతర పనులను ప్రాధాన్య క్రమంలో చేపడతారన్నారు.

పోలీసుల తక్షణ స్పందన

క్షతగాత్రుడిని బయటకు తీస్తున్న ఎస్సై వరప్రసాదు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై శుక్రవారం వేకువజామున జరిగిన రహదారి ప్రమాద ఘటనలో హైవే పెట్రోలింగ్ బృందం సత్వరం స్పందించారు. ఈ బృందానికి ఇన్‌ఛార్జిగా ఉన్న గ్రామీణ ఎస్సై వరప్రసాదుకు 2.05 నిమిషాలకు ప్రమాద ఘటనపై సమాచారం అందగా ఆయన తన బృందంతో కేవలం 15 నిమిషాల్లో ఘటనాస్థలికి చేరుకున్నారు. ఎస్సై వరప్రసాదు, హోంగార్డులు కలామ్, రుద్రుడు ఇనుపరాడ్‌లు తీసుకుని వాహనంలో వాహనం తలుపులు తెరిచి ఇరుక్కున్న క్షతగాత్రులను అతికష్టంపై బయటకు తీసి 108 వాహనంలో ఆళ్లగడ్డ సీహెచ్‌సీకి తరలించారు. మృతదేహాలను సైతం వెలికితీసే చర్యల్లో పాల్గొన్నారు.

యాళ్లూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం

ప్రారంభోత్సవంలో మంత్రులు ఫరూక్, జనార్దన్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారి తదితరులు

యాళ్లూరు(గోస్పాడు), న్యూస్‌టుడే: మండలంలోని యాళ్లూరులో నాబార్డు కింద రూ.5.33 కోట్లతో నిర్మించిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రులు ఫరూక్, జనార్దన్‌రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, కలెక్టర్ రాజకుమారి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందారెడ్డి ప్రారంభించారు. తొలుత బస్టాండు వద్ద నిర్మించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని, ఆసుపత్రి శిలాఫలకం ఆవిష్కరించి గదులను ప్రారంభించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి, నాణ్యమైన వైద్యం అందించడానికి ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు. మంత్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ యాళ్లూరుకు నూతన రోడ్డు వేయిస్తామన్నారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ..జిల్లాలో రూ.160 కోట్లతో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి టెండర్లు వేశారన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గంగుల వెంకటరెడ్డి, మండల బాధ్యుడు తులసీశ్వరరెడ్డి, అరవిందప్రసాద్, మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

ఈనెల 29న వృషభాల బండలాగుడు పోటీలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఆర్‌ఎస్ రంగాపురం మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగే ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 29వ తేదీన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో, ఉప కమిషనర్ రామాంజనేయులు తెలిపారు. అలాగే జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 29వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 28వ తేదీలోగా పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

కుష్ఠు వ్యాధి రహిత సమాజానికి కృషి చేయాలి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిరహిత సమాజం కోసం కృషి చేయాలని రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ దేవసహాయం అన్నారు. పాములపాడు ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. కుష్ఠు వ్యాధి కేసులపై ఆరా తీశారు. వారికి అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కుష్ఠు వ్యాధి జిల్లా అధికారి శారద, పాములపాడు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగలక్ష్మీదేవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మహానందీశుని హుండీ ఆదాయం రూ.82.49 లక్షలు

హుండీ లెక్కింపులో సేవకులు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది దేవస్థానం ఆధ్వర్యంలోని పలు దేవాలయాల్లో గల హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల ఆదాయం రూ.82,49,083 వచ్చినట్లుగా ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖాధికారి ఎస్. మోహన్ పర్యవేక్షణలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. . నగదుతోపాటు 3.750 గ్రాముల బంగారు, 0.340 గ్రాముల వెండిని కూడా సమర్పించారన్నారు.

మహానందిలో భక్తుల సందడి

దేవుని పల్లకోత్సవంలో భక్తులు, పండితులు

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానంది భక్తులతో కళకళలాడింది. సెలవులు రావడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని భక్తులు, అయ్యప్పస్వామి దీక్షా భక్తులు, యాత్రికులు శుక్రవారం వచ్చి పవిత్ర పుష్కరిణిల్లో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గంగాకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను దర్శించి పూజించుకున్నారు.

నేత్రపర్వంగా పల్లకి సేవ

పల్లకి సేవలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో నేత్రపర్వంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిని అందంగా అలంకరించి ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకితో ప్రాకార ఉత్సవం గావించారు.

ప్రమాద ఘటనపై మంత్రి దిగ్భ్రాంతి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై ఆర్అండ్‌బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఐదుగురు మృత్యువాతపడటం బాధాకరమన్నారు.

ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION: KURNOOL
"e-Procurement Short Tender Notice"
Tender is invited from the eligible contractors for **NIT No. 33 to 37/EE/EWIDC/KRNL/AE/2025-26 (2nd Call), Dt. 27.12.2025** for 3 No's SWRSC works, 1 No shopping complex repair works and 1 No supply of furniture works pertaining to Kurnool and Nandyal Districts. within Est. Cost below Rs. 38.00 Lakhs. **Start Date: 27.12.2025 at 03.00 PM and Last date of Receipt of tenders may be viewed in e-procurement Platform.**
Note: For further details can be viewed at https://tender.apeprocurement.gov.in or contact Cell: (99853 28413 and 97047 01688).
Sd/- Executive Engineer, APEWIDC, Kurnool.

కల్తీ నెయ్యి స్వాధీనం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బ్రాహ్మణకొట్కూరులో గురువారం ఇద్దరు నెయ్యి విక్రేతల నుంచి ఎనిమిది కిలోల కల్తీనెయ్యి స్వాధీనం చేసుకున్నట్లు బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంఠ తెలిపారు. రంగారెడ్డి జిల్లా, కందకూరు మండలం, మురళీనగర్‌తాండకు చెందిన కోమటి కమలమ్మ, నందికొట్కూరు మండలంలోని కోళ్లబావాపురం గ్రామానికి చెందిన కావేటి సుంకమ్మ అనే మహిళలు కల్తీ నెయ్యి విక్రయిస్తున్నారన్న సమాచారంతో శుక్రవారం నందికొట్కూరు గ్రామీణ సీఐ సుబ్రహ్మణ్యం, నంద్యాల ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటరాముడుతో కలిసి దాడి చేసి పట్టుకున్నామన్నారు. నెయ్యిని పరీక్షలకు పంపామని వివరించారు.

మోటార్ల తీగలు చోరీ

గడివేముల, న్యూస్‌టుడే : తీగల దొంగతనాలతో అన్నదాతలు కుదేలవుతున్నారు. పది రోజుల వ్యవధిలో రెండుసార్లు మోటార్ల తీగలు చోరీకి గురికావడంతో తీవ్రంగా నష్టపోతున్నట్లు రైతులు వాపోతున్నారు. గడివేములలోని ఎస్సార్బీసీ కాలువ వెంట ఉన్న వ్యవసాయ మోటార్ల తీగలను దొంగలు ఎత్తుకెళ్లారు. సుమారు 30 మోటార్లకు సంబంధించిన తీగలు చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు వాపోయారు. పది రోజుల క్రితం ఇదే కాలువ వెంట మోటార్ల తీగలు చోరీకి గురయ్యాయి. మరోమారు తీగలు ఎత్తుకుపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అప్పుల బాధతో రైలు కిందపడి ఉద్యోగి ఆత్మహత్య

శ్రీరాములు (పాతచిత్రం)

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణానికి చెందిన శ్రీరాములు(55) అప్పుల బాధతో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. స్థానిక విశ్వనగర్‌కు చెందిన శ్రీరాములు కేసీ కెనాల్‌లో లష్కర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో అప్పులు ఎక్కువయ్యాయి. దీంతో మనస్తాపం చెందిన ఆయన శుక్రవారం ఉదయం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఖలీల్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనారోగ్యంతో యువకుడి బలవన్మరణం

మిడుతూరు, న్యూస్‌టుడే: మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన ఈశ్వర్(20) అనారోగ్యంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్సై సుబ్బయ్య తెలిపారు. ఈనెల 24న ఈశ్వర్ తన ఆరోగ్యం బాగాలేదని ఇంట్లోంచి వెళ్లిపోయాడని, 25న ఊరి బయట చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఏఎస్సై వెల్లడించారు. మృతుడి తండ్రి నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES
కర్నూలు నగరంలో స్కార్పియో వాహనం నడుపుటకు అనుభవం గల కారు డ్రైవర్ కావలెను. సంప్ర: 73309 24873, 98854 85281.

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం © 73821 14647.
కొత్తగా ప్రారంభించిన కంపెనీ ఆన్‌లైన్ అవకాశం. వీక్లీ 5K to10K. ఆదాయం సంపాదించుకొనే అవకాశం.Q: డిగ్రీ గృహిణులు, స్టూడెంట్స్. © 99859 37461.
హైదరాబాద్ మేడ్చల్‌లో ప్రముఖ అంతర్జాతీయ ఆన్‌లైన్ డెలివరీ కంపెనీ గోడౌన్‌లోకి 10th చదివిన యువతీ, యువకులు కావలెను కటింగ్‌పోను 15,000 జీతం+ 2000 రూమ్ రెంట్. © 91338 22723/ 99898 06121.

REAL ESTATE
PROPERTY FOR SALE
కర్నూలు నగరంలో పార్కు రోడ్డు మెయిన్ రోడ్డుకు మలబార్ గోల్డ్ ఎదురుగా శ్రీఫ్లోర్స్, కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు సంప్రః 94402 18999.

JOBS
Wanted Male Marketing Staff and Male Administrative staff qualification any Degree, Age Limit: 30 to 45 years. Salary upto: 20000/-, Working Location: Master Minds College, Kurnool, Contact: 92487 33342.
ఫీల్డ్ ఆఫీసర్, టెలీకాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ©97039 71968.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తా

కాలమానిని, దైనందిని ఆవిష్కరణలో మంత్రి ఫరూక్

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తుందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. మంత్రి కార్యాలయంలో శుక్రవారం ఏపీటీఎఫ్ కాలమానిని, దైనందిని, జీవో పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి, మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వాటికి పరిష్కార మార్గం చూపనున్నట్లు చెప్పారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రారెడ్డి, కేవీ శివయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు జాకీర్‌హుసేన్, వీరేశ్వర్‌రెడ్డి, సుకుమాంబకుమారి, సభ్యులు శ్రీనివాసులు, మధు, ఖాజాహుసేన్, రమేష్, బాబు, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.20 వేల విరాళం

మహానంది: మహానంది దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కర్నూలుకు చెందిన నాగం లక్ష్మీదేవమ్మ రూ.20 వేల విరాళం అందజేశారని ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. దైవదర్శనార్థమై శుక్రవారం వచ్చిన భక్తులు గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరున్ని దర్శించుకొని పూజించుకున్నారని తెలిపారు. దాతలకు గుర్తింపు పత్రాలు, ప్రసాదాలను అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: సాయిబాబా నగర్‌లో కుళాయిలకు నీళ్లు తక్కువగా వస్తున్నాయి. నీటి సమస్య అధికంగా ఉంది. - **త్రినేత్రుడు**

✔: నీటి సరఫరాను పరిశీలించి పరిష్కరిస్తాం. - **రమేష్‌బాబు, కమిషనరు.** ?: ఇస్లాంపేటలో వీధి దీపాలు వెలుతురు తక్కువగా వస్తున్నాయి. రహదారిలో చీకటిగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **ప్రకాష్**
✔: వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.
- **షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.**

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని అనుపూరు గ్రామంలో దోమల బెడద ఎక్కువై అవస్థలు పడుతున్నాం. - **రంగడు** ✔: దోమల నివారణకు మందు పిచికారీ చేయిస్తాం.- **వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో, పాణ్యం**

మిడుతూరు, న్యూస్‌టుడే : ?: మిడుతూరులోని కురువపేటలో ఉన్న మురుగు కాలువ నిండి దుర్గంధం వ్యాపిస్తోంది. కాలువను శుభ్రం చేసి దుర్గంధం లేకుండా చర్యలు తీసుకోవాలి. - **వెంకటేశ్వర్లు, మిడుతూరు.**
✔: కురువపేటలోని మురుగు కాలువను శుభ్రం చేయించి, దుర్గంధం రాకుండా బ్లీచింగ్ చల్లుతాం.
- **కల్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు.**
?: మిడుతూరు-కడుమూరు ప్రధాన రహదారి గోతులమయంగా మారి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు పూడ్చాలి. - **మధుకుమార్, కడుమూరు.** ✔: మిడుతూరు-గార్గేయపురం రహదారి వేసేందుకు ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవలే ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే సమస్య పరిష్కారమవుతోంది.
- **కల్యాణ్‌సింగ్, కార్యదర్శి, కడుమూరు.**

క్విజ్ పోటీలతో మెదడుకు పదును

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న పాఠశాల సిబ్బంది

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కోటాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. సాయిచైతన్య, షంషూర్‌ఖాన్, నాగచరణ్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, వెంకటేశ్వర్లు, కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, పీఈటీ శ్రీనాథ్‌లు బహుమతులు అందజేశారు.

పరీక్ష రాస్తున్న బాలబాలికలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు విద్యార్థుల మెదడుకు పదును పెడతాయని ప్రధానోపాధ్యాయుడు రామచంద్రమూర్తి పేర్కొన్నారు. కొణిదేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో రేష్మా, మల్లీశ్వరి, వైష్ణవిలు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రమూర్తి, ఉపాధ్యాయులు శిల్వియారేచల్, సువర్ణమ్మ, ఎల్లన్న బహుమతులు అందజేశారు.

గ్యాస్ బండల అక్రమ వినియోగం

☛ పట్టించుకోని అధికారులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రజలకు గృహ, వాణిజ్య అవసరాలకు వేర్వేరుగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గృహ అవసరాలకు ఏడాదికి మూడు సిలిండర్లను అర్హులైన మహిళలకు ఉచితంగా అందిస్తోంది. నిబంధనల మేరకు సిలిండర్లు పంపిణీ చేసేందుకు ఏజెన్సీలకు బాధ్యతలు అప్పజెప్పింది. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడింది. నిబంధనల మేరకు వాణిజ్య అవసరాలకు గృహాలకు వినియోగించే సిలిండర్‌ను వాడకూడదు. కానీ, హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లలో యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నా.. అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

నంద్యాలలోని ఓ హోటల్‌లో వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్

నంద్యాల పట్టణంలో..
గ్యాస్ ఏజెన్సీలు : 5
గృహ వినియోగదారుల గ్యాస్ కనెక్షన్లు : 80వేలు
వాణిజ్య కనెక్షన్లు : 450

హోటళ్లలో గృహ సిలిండర్లు

నంద్యాల పట్టణంలో వందల సంఖ్యలో టిఫిన్ సెంటర్లు, హోటళ్లు ఉన్నాయి. కొన్నిచోట్ల చూడడానికి ఒక వాణిజ్య సిలిండర్‌ను అడ్డంగా పెట్టి గృహ వినియోగ సిలిండర్లు వినియోగిస్తున్నారు. జిల్లా కేంద్రమైనా.. కలెక్టర్‌తోపాటు రెవెన్యూ ఉన్నతాధికారులు ఉన్నా ఏమాత్రం జంకు లేకుండా ఉపయోగిస్తున్నారు. హోటళ్లు, టీస్టాళ్లు, టిఫిన్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో రోడ్లపైనే యథేచ్ఛగా వాడుతున్నా పట్టించుకోవడం లేదు. రోజూ వందల సంఖ్యలో సిలిండర్లను బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ లాభార్జనే ధ్యేయంగా వ్యాపారం చేస్తున్నారు.

అదనపు వసూళ్లు

గ్యాస్ సిలిండర్లను 5 కి.మీ లోపు డోర్ డెలివరీ ఉచితంగా చేయాలి. 5 నుంచి 25 కి.మీ దూరానికి రూ.10 లేదా రూ.15 చెల్లించాల్సి ఉంటుంది. రసీదులోని బిల్లు మాత్రమే చెల్లించాల్సి ఉన్నా డెలివరీ చేసే సిబ్బంది ఒక్కో సిలిండర్‌కు అదనంగా రూ.30 నుంచి రూ.50 వసూలు చేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా ఇన్‌స్టంట్ డెలివరీ పేరుతో రూ.100 వసూలు చేస్తున్నారు. పై అంతస్తుల్లో నివాసం ఉంటే రెట్టింపు వసూలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టానుసారం వసూలు చేస్తున్నారు. అధికారులు చర్యలు చేపట్టి గ్యాస్ సిలిండర్లను అమ్మి సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బాల కార్మికుల నిషేధ చట్టాన్ని అమలు చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: హానికరం కాని కర్మాగారాల్లో 14ఏళ్ల లోపు, ప్రమాదకరమైన కర్మాగారాల్లో 18ఏళ్ల లోపు బాల కార్మికులు పనిచేయకుండా పరిశీలించాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. ఎక్కడైనా బాల కార్మికులు ఉన్నట్లు గుర్తిస్తే టోల్‌ఫ్రీ నంబరు 1098కు సమాచారం ఇస్తే తక్షణమే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. బిల్డింగ్స్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యాక్ట్ ప్రకారం పది మందికి మించి కార్మికులు పనిచేస్తున్న ప్రతి నిర్మాణ స్థలంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి నెల 10వ తేదీ లోగా భవన నిర్మాణ సెస్ జమ అయ్యేలా పర్యవేక్షించాలన్నారు. 20మందికి మించి కార్మికులు పనిచేస్తున్న ప్రతి సంస్థలో కార్మికులందరూ ఈపీఎఫ్‌వోలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ఇది అత్యంత అవసరమన్నారు. జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీఈవో లక్ష్మీదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో కలెక్టర్ రాజకుమారి

బండరాళ్లు.. తగిలితే ప్రమాదాలు

నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్ నుంచి సంజీవనగర్ గేట్‌కు వెళ్లే దారిలో మురుగు కాల్వలపై అక్రమంగా నిర్మించుకున్న మెట్లను పురపాలక అధికారులు నెల రోజుల క్రితం పగులగొట్టి, రోడ్డుపై అలాగే వదిలేశారు. నిత్యం వాహనదారులతో రద్దీగా ఉండే పట్టణంలో ప్రధాన రహదారి కావడంతో రాత్రి సమయంలో దూరం నుంచి కనపడక తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. పురపాలక అధికారులు స్పందించి బండరాళ్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

నీరు నిలిచి.. అపరిశుభ్రంగా మారి

నంద్యాల నూనెపల్లె సమీపంలోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట రహదారిపై పైపులైన్ లీకేజీ కారణంగా నీరు నిలిచి అపరిశుభ్రంగా మారింది. కొన్ని నెలలుగా నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతున్నా అధికారులు చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా స్పందించి లీకేజీకి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక

పట్టణంలోని అప్పలరావువీధిలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. దీని చుట్టూ రక్షణ కంచె లేదు. అప్పలరావువీధి, వీరభద్ర థియేటరు, అర్బన్‌కాలనీ, వెంగళరెడ్డినగర్, పద్మావతీనగర్‌లకు ఇదే మార్గం కావటంతో రోజూ వేల సంఖ్యలో జనం రాకపోకలు సాగిస్తున్నారు. నియంత్రిక చుట్టూ రక్షణ కంచె లేదు. జనం నియంత్రికను ఆనుకుని రాకపోకలు సాగిస్తున్నారు. పాతకాలం నాటి నియంత్రిక కావటంతో ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి నియంత్రిక చుట్టూ కంచె నిర్మించాల్సిందిగా జనం కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

భవనం నిరుపయోగం.. వైద్యం దూరం

పగిడ్యాల మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలో రూ.84 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం నిరుపయోగంగా మారింది. తూర్పు, పడమర నెహ్రూనగర్ గ్రామాలతోపాటు మూర్వకొండ, ఆర్లపాడు గ్రామాల్లో సుమారు 10 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. వీరికి అనారోగ్య సమస్యలు తలెత్తితే పగిడ్యాల, నందికొట్కూరు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుంది. ఈ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తే వ్యయ ప్రయాసలు తప్పుతాయని ప్రజలకు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పగిడ్యాల

సంక్షిప్త సమాచారం

పగిడ్యాల: మండల పరిధిలోని లక్ష్మాపురం అంచె సమీపంలోని రహదారి మార్గంలో ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.

పాణ్యం గ్రామీణం: ఎస్.కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో నారాయణపురానికి చెందిన తెలంగాణలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న హుసేనినాయుడు కుటుంబసభ్యులతో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

పాణ్యం గ్రామీణం: ఆలమూరు గ్రామానికి చెందిన సీనియర్ తెదేపా కార్యకర్త డిష్ రమణ (50)గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని సర్పంచి మనోహర్, తెదేపా నాయకులు, పాణ్యం సొసైటీ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందరెడ్డి పరామర్శించారు.

నందికొట్కూరు: పట్టణంలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించనున్నట్లు ఎంపీ వర్గం కౌన్సిలర్ చాంద్ బాషా తెలిపారు.

నందికొట్కూరు: పట్టణం తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే జయసూర్య దిశానిర్దేశం చేశారు.

నందికొట్కూరు: నందికొట్కూరు పురపాలక కమిషనర్‌గా జి.వెంకటరామిరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ బేబిని పురపాలక రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేసింది. వెంకటగిరి మున్సిపాలిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న వెంకటరామిరెడ్డిని నియమించింది.

నంద్యాల పాతపట్టణం: ఆయుర్వేద వైద్యులు 58 శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అనుమతి ఇస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటనపై మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ సభ్యులు డా.సుబ్రహ్మణ్యం, డా.అలిబాషా, ఈశ్వర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

నందికొట్కూరు గ్రామీణం: గ్రామాల్లో క్రీడల పోటీలు ఐక్యతను పెంచుతాయని తెలంగాణ ఐఆర్ఎస్ అధికారి వేల్పుల ఆనంద్ అన్నారు. పాములపాడు మండలంలోని చెలిమిల్ల గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు.

కొత్తపల్లి: రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ ఉమారాణి, రీ సర్వే ప్రత్యేక ఉపతహసీల్దార్ పెద్దన్న రైతులను కోరారు. ఎర్రమఠం గ్రామంలో రైతులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.

నంద్యాల రైతునగరం: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఈనెల 30వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం డబ్ల్యూఈఏ/డబ్ల్యూడబ్ల్యూఎస్/పీఎస్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.

పగిడ్యాల: క్రిస్మస్ పండగను పురస్కరించుకుని లక్ష్మాపురం గ్రామంలోని సీఎస్ఐ చర్చి మైదానంలో మహిళల కబడ్డీ పోటీలను సంఘం పెద్దలు ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలోని రెండవ పోలీసుస్టేషన్‌లో సీఐ జి.సుబ్బారావును శ్రీశైలం మండల మైనార్టీ నాయకులు శుక్రవారం కలిశారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన జి.సుబ్బారావును శాలువాతో సన్మానించారు.

మినరల్ వాటర్ ప్లాంటు ప్రారంభం

ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజకుమారి, ఎంపీ బైరెడ్డి శబరి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల ఆర్టీసీ బస్టాండు ఆవరణలో శుక్రవారం నూతన మినరల్ వాటర్ ప్లాంటును కలెక్టర్ రాజకుమారి, ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బంది తాగునీటి కోసం రూ.9 లక్షల ఎంపీ నిధులతో ఆర్వో వాటర్ ప్లాంటు నిర్మించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎంపీ శబరి మాట్లాడుతూ ప్రయాణికులు బస్టాండులో నీటిని కొనుగోలు చేసి తాగకుండా ఉచిత మినరల్ వాటర్ ప్లాంటును అందుబాటులోకి తెచ్చామన్నారు. మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తులసీరెడ్డి, డీపీటీవో రజియా సుల్తానా, పురపాలక కమిషనర్ శేషన్న, డిపో మేనేజరు మాధవీలత, ఆర్‌డబ్ల్యూఎస్ డీఆర్ఈఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినతులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా వినతులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఎంపీ డా.బైరెడ్డి శబరి పేర్కొన్నారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పార్లమెంట్ పరిధిలోని వివిధ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి, రైల్వే వినియోగదారుల కమిటీ సభ్యులు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాల జీవోపై హర్షం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఆర్టీసీలో కారుణ్య ఉద్యోగాల నియామకానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.58పై ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్రాన్‌పాషా, గౌరవాధ్యక్షుడు అబులైస్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని స్థానిక ఆల్‌మేవా కార్యాలయంలో శుక్రవారం ఆ సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ జీవోతో మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందన్నారు. సయ్యద్ హుస్సేన్, ఫరూక్, మహమ్మద్ గౌస్, సలీం, సైపుల్లా, నబిరసూల్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల చర్యలపై నిరసన

కోర్టు ఆవరణలో నిరసన తెలుపుతున్న బార్ అసోసియేషన్ నాయకులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : పత్తికొండ కోర్టు ఆవరణలో జరిగిన ఘటనపై పోలీసుల చర్యలకు నిరసనగా నందికొట్కూరు బార్ అసోసియేసన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి ఆందోళన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శరభయ్య మాట్లాడుతూ.. పోలీసుల చర్యను ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పత్తికొండ బార్ అసోసియేషన్‌కు మద్దతుగా నిరసన తెలిపినట్లు చెప్పారు. సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తెదేపా బలోపేతానికి కృషి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో తెదేపా బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షుడు బోయ రామకృష్ణ అన్నారు. నంద్యాల పట్టణంలో వాల్మీకుల తరపున నూతన ఉపాధ్యక్షుడికి శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. లాయర్ వెంకటేశ్వర్లు, మహేష్ నాయుడు, గోవింద్ నాయుడు, రఘునాథ నాయుడు, శివ, సంజీవ, శ్రీను, బాలు, సురేష్‌గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే ప్రజల అభ్యున్నతి

మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు కేవీఆర్ మహేశ్వరరెడ్డి

తిమ్మాపురం(మహానంది): సంక్షేమ పథకాలతోనే ప్రజల అభ్యున్నతి సాధ్యపడుతుందని జడ్పీటీసీ సభ్యుడు కేవీఆర్ మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఎం.తిమ్మాపురంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్‌దౌల ఆధ్వర్యాన మండల ఉపాధ్యక్షురాలు కుంచెపు లక్ష్మీనరసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలను వివరించారు. సర్పంచులు కళ్లె శ్రీలక్ష్మి, కందుల వరలక్ష్మి, తహసీల్దార్ పి.రమాదేవి, డిప్యూటీ ఎంపీడీవోలు సంజీవ, భార్గవీలత తదితరులు పాల్గొన్నారు.

అరటిలో లేతమొగ్గ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలి

బుక్కాపురం(మహానంది): రైతులు అరటి లేతమొగ్గ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన పరిశోధనా స్థానం కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ హేమాద్రి పేర్కొన్నారు. బుక్కాపురం సమీపంలోని అరటితోటల్లో అరటి గెలలకు తామర పురుగుల ద్వారా వచ్చిన గార తెగులు నివారణకు బడ్ ఇన్‌జెక్షన్ ఇవ్వడంపై ప్రత్యక్ష ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ఉద్యాన అనుభవ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా మార్కాపురం ఉద్యాన కళాశాల రావెప్ విద్యార్థులు అరటి బడ్ ఇన్‌జెక్షన్‌పై రైతులకు అవగాహన కల్పించారు.

దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

అర్జీని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. పీ4 కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

వేల్పనూరులో ఎమ్మెల్యే బుడ్డాకు సమస్యను తెలుపుతున్న బాధితులు

వేల్పనూరు(వెలుగోడు), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెలుగోడు మండలంలోని వేల్పనూరు గ్రామంలో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. బండిఆత్మకూరు, వెలుగోడు, మహానంది తదితర మండలాలకు చెందిన ప్రజలు వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వాటిని పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థితో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని డీఈవో జనార్దన్‌రెడ్డి అన్నారు. పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను శుక్రవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సబ్జెక్టు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మద్దూరు, భూపనపాడు ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు.

కూతపెడితే ప్రత్యర్థికి హడలే

☛ కబడ్డీలో జాతీయస్థాయిలో రాణిస్తున్న రేవతి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : కబడ్డీ ఆడడమంటే కత్తిమీద సామే. అందులో మహిళలు రాణించడం చాలా కష్టం. ఉమ్మడి జిల్లాకు చెందిన రేవతి మాత్రం కబడ్డీలో కఠోరంగా శ్రమించి జాతీయస్థాయిలో రాణిస్తోంది. ఆంధ్రా జట్టు తరఫున ఇప్పటికి 14సార్లు జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడం విశేషం. సివిల్ ఎస్సైగా ఉద్యోగం సాధించి ఇండియన్ రైల్వే స్పోర్ట్స్‌లో ఆడాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు ఆమె చెబుతోంది.

◆ నంద్యాల చెక్‌పోస్టుకు చెందిన భాగ్యలక్ష్మి, వెంకటేష్ దంపతుల కుమార్తె పూసపురి రేవతి. ప్రస్తుతం ఎంపీడీ, ఎన్ఐఎస్ చేస్తున్నారు. చిన్నప్పటి నుంచి కబడ్డీ అంటే ఇష్టం. తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబమైనా.. వారిని ఒప్పించి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల వద్ద కబడ్డీలో బరిలోకి దిగింది. డిఫెండర్ లెఫ్ట్ కర్నర్‌లో ఆమె ఉంటే ప్రత్యర్థికి దడ పుట్టాల్సిందే. ఈ క్రమంలో 14 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడంతోపాటు ఉమ్మడి జిల్లా జట్టు కెప్టెన్‌గా ఐదుసార్లు ఎంపికైంది. వచ్చే ఏడాది జనవరి 5 నుంచి పదో తేదీ వరకు రాజస్థాన్‌లో నిర్వహించే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననుంది.

సాధించిన ఘనతలు

◆ 2017లో దిల్లీలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 జాతీయస్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో ఆంధ్రా జట్టు తరఫున పాల్గొని ప్రశంసాపత్రం అందుకుంది.

◆ 2020, 21 సంవత్సరాల్లో హరియాణాలో జరిగిన జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రశంసాపత్రం.

◆ 2021-25 సంవత్సరాల్లో హరియాణాలో వరుసగా జరిగిన సీనియర్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం.

◆ 2020 నుంచి 25 వరుసగా చెన్నై అలగప్ప విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సౌత్ జోన్ పోటీల్లో ప్రతిభ.

◆ ఈనెల 19వ తేదీన విజయవాడలో జరిగిన బీచ్ కబడ్డీ ఖోలో ఇండియా జాతీయస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంది.

◆ 2026 జనవరి 5వ తేదీ నుంచి పదో తేదీ వరకు రాజస్థాన్‌లో జరిగే పోటీల్లో పాల్గొననుంది.

పూసపురి రేవతి

మహాసభలు జయప్రదం చేయండి

వెలుగోడు, న్యూస్‌టుడే: 18వ సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం అన్నారు. వెలుగోడు పట్టణంలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు ప్రచార జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలకు వ్యతిరేకంగా చేపడుతున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం చేసుకునేందుకు ఈనెల 31నుంచి జనవరి నాలుగో తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యచరణకు కార్మికులు, ఉద్యోగులను ఐక్యం చేయడం జరుగుతుందన్నారు. సంఘం నాయకులు రాంనాయక్, సద్దాం, నాగమోహన్, బాషా, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడులో ప్రచార జాత నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

పేదల సంక్షేమానికి నిరంతర పోరాటం

నంద్యాల రైతునగరం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమం కోసం సీపీఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం సీపీఐ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యాలయం ఎదుట నాయకులు జెండా ఆవిష్కరించారు. బాబాఫకృద్దీన్, ప్రసాద్ పాల్గొన్నారు.

నందికొట్కూరు: పటేల్ కూడలిలో సీపీఐ జెండాను ఎగురవేశారు. రఘురాంమూర్తి, శ్రీనివాసులు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పట్టణం: శివారులో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల్లో జెండా ఆవిష్కరించారు. సీపీఐ తాలుకా కార్యదర్శి ప్రతాప్ పాల్గొన్నారు.

బుక్కాపురం(మహానంది): బుక్కాపురం గ్రామంలోని వైజంక్షన్‌లో మండల పార్టీ కార్యదర్శి ఆర్.సామేల్ అధ్యక్షతన జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ పతాకావిష్కరణ చేశారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలను సత్కరించారు.

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలోని స్వామిరెడ్డి భవనంలో సీపీఐ సీనియర్ నాయకుడు డి.ఓబులయ్య జెండాను ఆవిష్కరించారు.

చేపలవేటకు వెళ్లిన యువకుడి మృతి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలం నల్లమల అటవీ ప్రాంతంలోని చీమలతిప్పా సమీపంలో కృష్ణా నదిలో చేపల వేటకు వెళ్లిన యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలోని తెలిపేరు గ్రామానికి చెందిన అందాల ఆనందరెడ్డి(24), తమ్ముడు రామకృష్ణారెడ్డితో కలిసి రెండు నెలల క్రితం చీమలతిప్పా ప్రాంతంలో ఓ మత్స్యకారుడి వద్దకు చేపలు పట్టే పనులకు వచ్చారు. ఈనెల 21న బోటులో చేపల వేటకు వెళ్లారు. బోటులోని చేపల వల నదిలో పడటంతో వాటిని అందుకునేందుకు ఆనందరెడ్డి వెళ్లి ప్రమాదవశాత్తు నదిలో కొట్టుకుపోయాడు. నది ఒడ్డున శుక్రవారం యువకుడి మృతదేహం లభ్యమైంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు. రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శేషరాంసింగ్ తెలిపారు.


ఆనందరెడ్డి (పాత చిత్రం)

(c) eenadu

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి అన్నారు. కోవెలకుంట్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థినులు మెహరాబీ, వాసంతి, నాగప్రణీతలు వరుస స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయురాలు బహుమతులను అందించారు.

పోటీలకు హాజరైన విద్యార్థినులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న హెచ్‌ఎం

బనగానపల్లిని ఆదర్శ పట్టణంగా మారుస్తాం

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆస్థానం రోడ్డు, లాల్ మసీదువీధి, ఖాజీవాడ, గోపాల్‌నగర్‌లో రూ.2 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ కాల్వ పనులను, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మంత్రి సొంత నిధులతో నిర్మించిన శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణంలో వివిధ కాలనీల్లో రూ.30 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నట్లు చెప్పారు. ఈ పనులను త్వరలోనే పూర్తి కానున్నాయన్నారు. వచ్చే మూడేళ్లలో బనగానపల్లిని అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మేజర్ పంచాయతీగా మారుస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో డీఈలు మధుసూదన్, నాగశ్రీనివాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి బీసీ, అధికారులు

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

నేడు సర్వసభ్య సమావేశం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండలస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సమావేశానికి వివిధ శాఖల అధికారులు మూడు నెలల ప్రగతి నివేదికలతో హాజరుకావాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు హాజరుకావాలన్నారు.

శుద్ధజలం.. పచ్చి అబద్ధం

◆ వీధికో ప్లాంటు.. పాటించని నిబంధనలు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మినరల్ వాటర్ ప్లాంటు పేరుతో అక్రమ నీటి కేంద్రాల నిర్వహణ యథేచ్ఛగా సాగుతోంది. నీటి వ్యాపారం మాటున ప్రజల ఆరోగ్యానికి హాని కలగడంతోపాటు ఇటు జేబులకు చిల్లులు పడుతున్నాయి. శుద్ధజలాన్ని 'మినరల్ వాటర్' పేరుతో వీరు చేస్తున్న వ్యాపారం గ్రామాలకు సైతం పాకింది. నిబంధనలు పాటించకుండానే ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. ఇక ఆళ్లగడ్డ పట్టణంతోపాటు ఇతర గ్రామాల్లో ప్రైవేటు శుద్ధజల కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటిలో ఏ ఒక్కదానికి అనుమతులు లేకపోవడం గమనార్హం.

పర్యవేక్షణలో యంత్రాంగం విఫలం

☛ ఆళ్లగడ్డ పురపాలక పరిధిలో రూ.10వేల గృహాలకు అనుమతి లేని శుద్ధజల కేంద్రాల ద్వారా నీటిని విక్రయిస్తున్నారు. ఇంత భారీస్థాయిలో వ్యాపారం జరుగుతున్నా.. వీటిపై పురపాలక సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. గతేడాది సెప్టెంబరులో పట్టణంలో అతిసారం వ్యాపించి ఇద్దరు మృతి చెందారు. నీటి కలుషితం కారణంగా ఈ ఘటన జరిగిందని భావించిన పురపాలక సిబ్బంది పలు శుద్ధజల కేంద్రాలను తనిఖీ చేశారు. నీటి నమూనాలను సేకరించారు.

ప్రమాణాలు పాటించకుండా శుద్ధి చేసిన నీటి క్యాన్లు

☛ కేంద్రాల నిర్వహణలో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప తర్వాత వీటిని ఎలాంటి నిఘా ఉంచలేదు. వీరు తనిఖీలు చేసి దాదాపు పది నెలలవుతున్నా ఈ కేంద్రాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఆళ్లగడ్డలో మొత్తం నివాసాలు: 14 వేలకు పైగా
శుద్ధజలం అవసరమయ్యే గృహాలు: 11 వేలు
ప్రైవేటు శుద్ధజల కేంద్రాలు: 19
గృహ అవసరాల విక్రయాలు(రోజుకు): రూ.1.10 లక్షలు
వాణిజ్య విక్రయాలు (రోజుకు): రూ.25 వేలు

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

☛ శుద్ధజల కేంద్రాలు కేవలం బోరు నీటిని శుద్ధి చేసి విక్రయిస్తారు. ఈ శుద్ధి ప్రక్రియలో నీటిలో మనిషికి ఉపయోగపడే ఖనిజ లవణాలు కూడా బయటకు వెళ్తాయి. వారు తాగే నీటిలో ఎలాంటి ఖనిజ లవణాలు లేకపోవడం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఎముకలు బలహీన పడడంతోపాటు, శక్తిని కోల్పోతారు. నీటి నాణ్యత పరీక్షలను చేయించాల్సి ఉన్నా పాటించడం లేదు.

☛ శుద్ధజల కేంద్రాలు చిన్న పరిశ్రమల కింద గుర్తింపు పొందాలి. ఐఎస్ఐ గుర్తింపు ఉండాలి. క్రిమి కీటకాల నిర్మూలన పత్రం ఉండాలి. అధీకృత నీటి నాణ్యత పరీక్షల కేంద్రం నుంచి నిరభ్యంతర పత్రం పొందడంతో పాటు ఇతర నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

సంజామల, న్యూస్‌టుడే: ?: గిద్దలూరు- మిక్కినేనిపల్లె మధ్య మార్గాన్ని కొంత నిర్మించి మిగిలిన దారిని వదిలేయటంతో గోతులమయంగా మారింది. - **గోవింద్,**

✔: నిధులు మంజూరు కాగానే నిర్మాణ పనులు ప్రారంభిస్తాం. - **రెడ్డి గోవింద్, ఆర్‌అండ్‌బీ ఏఈ.**

సంజామల, న్యూస్‌టుడే: ?: సంజామల నుంచి పేరుసోముల వరకు వెళ్లే రహదారిలో ఇరువైపులా కంపచెట్లు అల్లుకుపోవటంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. - **వెంకటేశ్వర్లు, పేరుసోముల.**

✔: కంపచెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - **రెడ్డి గోవింద్, ఆర్‌అండ్‌బీ ఏఈ.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని శిరివెళ్ల ప్రధాన రహదారిపై ఉన్న అనధికారికంగా ఏర్పాటైన వేగ నియంత్రికలు తొలగించాలి. - **అహమ్మద్‌బాషా.**

✔: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - **శివమల్లేశ్వరప్ప, ఎంపీడీవో.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్ల పట్టణంలో సంత మార్కెట్ వద్ద శుద్ధజల కేంద్రం మరమ్మతులకు గురైంది. - **లక్ష్మి, స్థానికురాలు.**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ వెళ్లే దారిలో వీధి దీపాలు వెలగడం లేదు. - **ఆదామ్, శ్రీనగర్‌కాలనీ.**

?: పట్టణంలో పెట్రోల్‌బంకు సమీపంలో రహదారి పక్కన తాగునీటి గొట్టం లీకేజీకి గురైంది. - **స్థానికులు.**

✔: పరిశీలించి సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. **(పైరెండింటికి మున్సిపల్ ఏఈ మధుతేజరెడ్డి సమాధానాలు ఇచ్చారు.)**

ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లు

సంజామల, న్యూస్‌టుడే: మండలంలోని పేరుసోములలో లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ఈ నెల 29న వైకుంఠ ఏకాదశి వేడుకలు ప్రారంభం కానున్నట్లు ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వేదపారాయణం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈనెల 30న ఉత్తర ద్వార దర్శనం ఉంటుందన్నారు. ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై సేవ కార్యక్రమం చేపట్టారు. ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి వేడుకలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ప్రవేశ మార్గం.. ప్రమాదాలకు కేంద్రం

డోన్ ప్రాంతీయ వైద్యశాలకు వెళ్లాలంటే ప్రమాదం దాటుకుని వెళ్లాల్సిందే. ఇక్కడికి రోజుకు వందల మంది రోగులు వస్తుంటారు. ఆసుపత్రి బయట 340బీ జాతీయ రహదారి వెళ్తుంది. పట్టణంలో నుంచి వచ్చే ఆటోలు, ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలు ఆసుపత్రిలోకి ప్రవేశించాలంటే నరకం కనపడుతోంది. అనంతపురం వైపు నుంచి పట్టణంలోకి వెళ్లే వాహనాలు వేగంగా వస్తుంటాయి. ఇక్కడ కూడలి ఏర్పాటు చేసి, రహదారికి ఇరువైపులా వేగ నిరోధరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ నేరవిభాగం

కుక్కలు బాబోయ్.. తిప్పలు

చాగలమర్రి పట్టణంలో కుక్కల బెడద అధికమైంది. పట్టణంలోని పలు కాలనీల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి వేళల్లో బయటికి రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో రోజూ ఏదో ఒక చోట శునకాలు ప్రజలపై దాడి చేస్తున్నాయి. అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి తమకు విముక్తి కలిగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చాగలమర్రి

పక్కనే గుంత.. ప్రయాణ చింత

కోవెలకుంట్ల నుంచి నంద్యాలకు వెళ్లే ప్రధాన మార్గంలో జొలదరాశి గ్రామం దగ్గర రోడ్డు పక్కనే ఉన్న గని గుంత ప్రయాణికులకు ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గంలో నిత్యం వందల వాహనాలపై ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు పక్కనే ఉన్న ఈ గని గుంత నీటితో నిండి ఉంది. వాహన చోదకులు ఏమాత్రం ఆదమరచినా గుంతలో పడే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

నిండా నిర్లక్ష్యం.. కానరాని పచ్చదనం

ఆళ్లగడ్డ నియోజకవర్గం గుండా సాగే జాతీయ రహదారి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. విభాగినులపై మొక్కలు నాటి, పర్యవేక్షించాల్సిన హైవే యంత్రాంగం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. నల్లగట్ల, బత్తలూరు తదితర గ్రామాల గుండా సాగే జాతీయ రహదారి డివైడర్లపై మొక్కలు కన్పించక.. కేవలం గడ్డి మాత్రమే కన్పిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పచ్చదనం పెంచాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దొర్నిపాడు, ఆళ్లగడ్డ గ్రామీణం

పర్యావరణాన్ని కాపాడుకుందాం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కృష్ణయ్య

వెంగళాంపల్లె (ప్యాపిలి), న్యూస్‌టుడే: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని ప్రిన్సిపల్ కృష్ణయ్య పేర్కొన్నారు. జాతీయ సేవా పథకంలో భాగంగా మండలంలోని వెంగళాంపల్లె గ్రామంలో ఎన్ఎస్ఎస్ పీవో నవీనపాటి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, అశోక్‌బాబు, శ్రీనివాసరెడ్డి, రాజా లింగమయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సిమెంట్‌నగర్(బేతంచెర్ల), న్యూస్‌టుడే: పేద మహిళలకు సేవ చేయడమే లక్ష్యమని పాస్టర్ ఇమ్మానియేల్ సామ్యేల్ పీటర్ పేర్కొన్నారు. సిమెంట్‌నగర్ సీఎస్ఐ చర్చిలో నిరుపేద మహిళలకు క్రిస్మస్ పండగను పురస్కరించుకుని కొత్త దుస్తులను అందజేశారు. డేవిడ్ రాజు, జయకర్, విజయకుమార్, సుమంత్ పాల్గొన్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: ప్యాపిలితో పాటు నల్లమేకలపల్లె గ్రామంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి శనివారం పర్యటించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. నల్లమేకలపల్లె గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

పెద్దపోదిళ్ల(చాగలమర్రి), న్యూస్‌టుడే: పెద్దపోదిళ్ల సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దావీద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్దనున్న 34 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సురేష్ శుక్రవారం తెలిపారు.

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత అధ్యాపకుడు బాలరాజు సొంత ఖర్చులతో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసినట్లు కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాసులు పేర్కొన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా ఆయనకు రంగా-దారా మిత్రమండలి సభ్యులు నివాళి అర్పించారు. బావికాడి గుర్నాథ్, జనసేన ఇన్‌ఛార్జి మైలేరి మల్లయ్య, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, వీరయ్య, పెద్దయ్య పాల్గొన్నారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామానికి చెందిన పూల ఇస్మాయిల్ తన రెండు వృషభాలను కుంట వద్ద నీటిని తాపించడానికి దింపాడు. ప్రమాదవశాత్తు వృషభాల కాళ్లకు తాళ్లు తగలడంతో కుంట నీటి నుంచి బయటకి రాలేక వృషభాలు మృత్యువాత పడ్డాయి.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ఉయ్యాలవాడలో శనివారం దివ్యాంగుల ఆత్మీయ సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు దేవరాజు తెలిపారు.

డోన్, న్యూస్‌టుడే: పత్తికొండలో జరిగిన ఘటనను నిరసిస్తూ డోన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలియజేశారు. న్యాయవాదులు చంద్రశేఖర్, మద్దయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా తెదేపా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఉన్నం సుధాకర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: గ్రామంలో నిర్వహించిన స్వామిత్వ సర్వేపై సర్పంచి రామాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు పులి ప్రసాద్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: జమ్ములమడుగు కూడలిలో శుక్రవారం సీఐ రమేష్‌బాబు, పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు.

డోన్, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకులు డా.మల్లు వేంకటరెడ్డి అన్నారు. తితిదే ధార్మిక కార్యక్రమాలు కార్యక్రమం గోసానిపల్లెలో శుక్రవారం గోపూజతో ముగిశాయి. సూర్యనారాయణ, బాలమ్మ, మాధవస్వామి, శ్రీరాములు, రామాంజనేయులు పాల్గొన్నారు.

ముక్కోటి ఉత్సవాలకు ఆహ్వానం

కలెక్టర్‌కు ఆహ్వానపత్రికను అందిస్తున్న రామాంజనేయులు తదితరులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో మద్దిలేటి నరసింహ స్వామి ఆలయంలో ఈనెల 28 నుంచి 31 వరకు ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారిని ఆలయ ఈవో, ఉప కమిషనర్ రామాంజనేయులు, తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య తదితరులు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ఆలయ ఛైర్మన్‌కు నగదు అందజేస్తున్న దాతలు

ఆధ్యాత్మికం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి అనంతపురానికి చెందిన కె.సూర్యనారాయణ రూ.50 వేల విరాళాన్ని శుక్రవారం ఆలయ ఛైర్మన్ పీవీ నాగార్జునరెడ్డికి అందజేశారు. అంతకు ముందు దాతలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పల్లకి సేవకు రూ.7,500 విలువ చేసే గొడుగును రామచంద్రుడు విరాళంగా అందజేశారు. అమ్మవారి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం పూజలు చేశారు.

అన్ని వర్గాలకు సేవలు అందించాలి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ లింగం నాగశైలజ, నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బి.శ్యాంసుందర్ పేర్కొన్నారు. పట్టణంలోని అమ్మవారిశాలలో 2026-27 సంవత్సరం వాసవి-

కొత్తగా ఎన్నికైన క్లబ్ సభ్యులు

వనతా క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంవీ రమణ, మధుసురేంద్ర, కోశాధికారిగా జగన్‌కుమార్, క్లబ్ అధ్యక్షులుగా గీతామాధురి, కార్యదర్శిగా శారద, కోశాధికారిగా సులోచనలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో సుధీర్, ఇందుమతి, గోపాల్, మోహన్, సూర్యబల్లాని, జనార్దన్, సతీష్, ధనుంజయ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కష్టపడే వారికే పార్టీలో గుర్తింపు



ఎమ్మెల్యే కోట్లను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. క్రమశిక్షణతోపాటు అంకితభావంతో ఉండే వారికే పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. డోన్ నియోజకవర్గంలో తెదేపా బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. తెదేపా నంద్యాల జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఉమాదేవి శుక్రవారం ఎమ్మెల్యేను కలిశారు. తెదేపా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఉమాదేవి పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు అబ్బిరెడ్డిపల్లె గోవిందు పాల్గొన్నారు.

కౌలుకార్డుకు దరఖాస్తు చేసుకోండి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: మండల పరిధి గ్రామాల్లోని కౌలు రైతులు సీసీఆర్‌డీ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో సుధాకర్ పేర్కొన్నారు. గోవిందపల్లె గ్రామంలోని రైతుసేవా కేంద్రాన్ని ఏవో తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రైతు సేవా కేంద్రాల్లోని వీఏఏలు కౌలురైతులను గుర్తించి కార్డులు పొందేందుకు దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహనను కల్పించాలని సూచించారు. కౌలు కార్డు పొందడం ద్వారా ప్రభుత్వం అందించే రాయితీలను పొందడంతో పాటు విత్తనాలు, ఎరువులు, బీమా పొందే వీలుంటుందని తెలిపారు.

పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

బాలికను సన్మానిస్తున్న కమిటీ ఛైర్మన్ సంజీవరెడ్డి

చిన్నవంగలి(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని చిన్నవంగలి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీలక్ష్మి ఇటీవల జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈనెల 24న జిల్లా జాయింట్ కలెక్టరు కార్తీక్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం, ప్రశంసాపత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాలలో కమిటీ ఛైర్మన్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బాలికను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, తెదేపా నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదంపై ఎంవీఐ విచారణ

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామం వద్ద 40వ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంపై మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) రవిశంకర్ విచారణ చేపట్టారు. ఘటనాస్థలికి చేరుకుని ఆయన ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కారు, బస్సుల వివరాలు సేకరించారు. రాత్రి సమయాల్లో వాహనాలు నడిపే వారు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఫేస్‌వాష్ చేసుకొని టీ తాగి నిద్రమత్తు లేకుండా వాహనాలు నడపాలన్నారు. తెల్లవారుజామున ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వెళ్తున్న వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు పాటించని మూడు వాహనాలకు రూ.1.30లక్షల వరకు జరిమానా విధించారు.

బస్సును పరిశీలిస్తున్న ఎంవీఐ రవిశంకర్

సౌర విద్యుత్తుపై అవగాహన

సౌర ఫలకాలు పరిశీలిస్తున్న అధికారులు

హుసేనాపురం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం హుసేనాపురం గ్రామంలో విద్యుత్తు శాఖ సీజీఎం ఆదిశేషయ్య ఆధ్వర్యంలో శుక్రవారం 'కరంటోళ్ల జనం బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ ఈఈ కమలాకర్‌రావు, డీఈఈ మద్దిలేటితో కలిసి గ్రామంలోని గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను పరిశీలించారు. గ్రామస్థులకు తగిన సూచనలు ఇచ్చారు. సూర్యఘర్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ సిబ్బంది, గ్రామస్తులున్నారు.

మలుపులో ముప్పు.. ఏదీ కనువిప్పు

అవుకు, బనగానపల్లి, న్యూస్‌టుడే: పెరిగిన అవసరాలకు అనుగుణంగా రహదార్ల విస్తరణ జరగకపోవడంతో ప్రయాణమంటేనే భయపడే పరిస్థితి తలెత్తుతోంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందాల్సి వస్తోంది. జాతీయ రహదారిని మొదలుకొని గ్రామీణ రోడ్ల వరకు అన్నింటిదీ ఒకటే పరిస్థితి. ప్రాధాన్యం గల రహదార్లకు కనీస మరమ్మతులు జరగకపోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయి.

అవుకు శివారులో కొత్తకాల్వ వద్ద ప్రమాదకరంగా మలుపు

వెంటాడుతున్న సమస్య

రోడ్లు భవనాల శాఖ పరిధిలో తాడిపత్రి-బనగానపల్లి రహదారిని 544డి జాతీయ రహదారిగా ఏళ్ల కిందట ప్రకటించారు. ప్రాధాన్యం గల రహదారికి పేరు మారిందే తప్ప తీరు మారలేదు. అవుకు మండలంలోని వేములపాడు మెట్ట నుంచి చెర్లోపల్లె వరకు 12 కి.మీ. జాతీయ రహదారిలో దాదాపు 50 వరకు మలుపులు ఉన్నాయి. గుండ్లశింగవరం, అవుకు జలాశయం పరిధిలోని కొండ మలుపులు అత్యంత ప్రమాదకరంగా మారాయి. నిత్యం ద్విచక్రవాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారు.

నిత్యం ప్రమాదాలే..

రహదారి మలుపులు, వంతెనల వద్ద సరైన సమాచారాన్ని తెలిపే సూచికలు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల పాలవుతున్నారు. గతంలో అవుకు జలాశయం, అవుకు పరిసరాల్లో ఏర్పాటు చేసిన సూచికలు ఇప్పుడు కన్పించడం లేదు. కొత్త వ్యక్తులు ఎవరైనా ముందుకు వెళ్లాలంటే బాటసారుల ద్వారా రోడ్డు వివరాలు తెలుసుకొని ముందుకు వెళ్లాల్సి వస్తోంది. గుండ్లశిగవరం సమీపంలో సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి.

ఉప్పలపాడు రహదారి తీరే వేరు

★ ఉప్పలపాడు రహదారి పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. అవుకు నుంచి గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ తాడిపత్రికి వరకు నిర్మించిన మార్గంలో రోజూ వందల మంది ప్రయాణిస్తుంటారు. ఇక్కడ కూడా సరైన సూచికలు లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

★ అవుకు సమీపంలోని పెద్దమ్మ కొండవద్ద కిలోమీటర్లు విస్తరించిన మలుపుల రహదారి కోతకు గురైంది. ఎదురెదురుగా వాహనాలు వస్తే వెళ్లలేని పరిస్థితి ఉంటోంది. అవుకు సమీపంలో సీసీ రహదారి శిథిలం కావడంతో ఏర్పడిన గోతుల సమస్య ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది.

★ మంగంపేట రహదారి నిర్మాణం కూడా కలగా మారింది. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చొరవతో కొంతమేర పూర్తి చేశారు. అటవీ శాఖ అనుమతుల్లో జాప్యం కారణంగా రహదారి నిర్మాణం నత్తనడకన సాగుతోంది. మంగంపేట, మంగంపేటతండా, కాశిరెడ్డినాయన ఆశ్రమం వరకు విస్తరించిన రహదారి మట్టి రోడ్డు గానే కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పేదల కోసం నిరంతర పోరాటం

డోన్: మాట్లాడుతున్న రామాంజనేయులు

బనగానపల్లి, బేతంచెర్ల, ప్యాపిలి, న్యూస్‌టుడే: బేతంచెర్ల, ప్యాపిలి, బనగానపల్లి పట్టణాల్లో సీపీఐ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బేతంచెర్లలో మండల కార్యదర్శి యన్నా భార్గవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీల అమలులో విఫలమయ్యాయన్నారు. ప్యాపిలిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, మండల కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు. బనగానపల్లిలో సీపీఐ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివబాలకృష్ణ, మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే చర్యలు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీఐ దస్తగిరిబాబు పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహలను ప్రోత్సహిస్తే తల్లిదండ్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాల్యవివాహాలతో అనారోగ్య సమస్యలతోపాటు మాతాశిశుమరణాలు సంభవించే అవకాశాలు ఉన్నాయన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు చేపట్టినట్లు జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి తెలియజేశారు. పట్టణంలోని చక్రపాణి థియేటర్ సమీపంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని సూచించారు. పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలు సహకరించాలన్నారు.

ఇరువర్గాల ఘర్షణ.. ముగ్గురికి గాయాలు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని టిడ్కో గృహ సముదాయంలో ఆకతాయిలు చెలరేగిపోయారు. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ద్విచక్ర వాహనం వేగంగా వెళ్లిందన్న కారణంగా 18 ఏళ్లలోపున్న యువకులు రెండు బృందాలుగా విడిపోయి ఒకరినొకరు దాడులు చేసుకున్నారు. ఇందులో ముగ్గురు గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

CHANGE OF NAME

I, **MANGALI NAVEEN,** S/o MANGALI MADHU, Resident of H.No. 4-111-4, Teachers Colony, Dhone Village & Mandal, Nandyal District, Andhra Pradesh., have changed my name from the existing **MANGALI NAVEEN, S/o MANGALI MADHU to M. NAVEEN, S/o M. MADHU** as per affidavit dated: 26/12/2025 executed in presence of Notary Public, Kurnool.

(c) eenadu

మిర్చియార్డు ఛైర్మన్‌గా అప్పారావు

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే, యడ్లపాడు

గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్‌గా తెదేపా నేత కుర్రా అప్పారావు పేరు ఖరారైంది. త్వరలోనే పూర్తిస్థాయి పాలకవర్గం ఏర్పాటు కానుంది. కూటమి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా.. వివిధ కారణాలతో పాలకవర్గాన్ని నియమించలేదు. ఛైర్మన్ పదవికి పలువురు పోటీ పడడంతో తెదేపా అధిష్ఠానం అనేక సమీకరణాలను బేరీజు వేయాల్సి వచ్చింది. ఇప్పటికే మంగళగిరి, దుగ్గిరాల, ప్రత్తిపాడు, తాడికొండ, ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాలు కొలువుదీరాయి. తెనాలి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పేరును ప్రకటించినా.. పూర్తిస్థాయి పాలకవర్గాన్ని నియమించాల్సి ఉంది.

తొలి నుంచి పార్టీ వెన్నంటి ఉంటూ... అప్పారావు కుటుంబం తెదేపా ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా ఉంటోంది. ఈయన స్వగ్రామం పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ. ఆయన తండ్రి రత్తయ్య ఉన్నవ గ్రామానికి మూడుసార్లు సర్పంచిగా, ఒకసారి మండల పరిషత్తు ఉపాధ్యక్షుడిగా, రెండు పర్యాయాలు మద్రిపాలెం సొసైటీ అధ్యక్షుడిగా, ఒకసారి జీడీసీసీ డైరెక్టర్‌గా సేవలందించారు. అప్పారావు సైతం పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించారు. తెలుగు యువత మండల అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా, రెండు పర్యాయాలు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరించారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేశారు.

సంక్రాంతిలోగా... మిర్చియార్డుకు వైస్‌ఛైర్మన్‌తోపాటు 15 మంది డైరెక్టర్లను నియమించాల్సి ఉంది. పాలకవర్గంలో ముగ్గురు వ్యాపారులుండాలి. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్ పాటించాలి. ఈ కూర్పు కొలిక్కి వచ్చాక మార్కెటింగ్‌శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. అనంతరం పాలకవర్గం వెల్లడయ్యే అవకాశం ఉంది. మిర్చి సీజన్ సంక్రాంతి నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుంది. అప్పటికి పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. స్థానిక ఎమ్మెల్యే గౌరవ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా మార్కెటింగ్‌శాఖ ఏడీ, వ్యవసాయశాఖ ఏడీ, మేయర్ సభ్యులుగా ఉంటారు.

అయ్యప్ప ఆలయాల్లో సహస్ర కలశాభిషేకం

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయాల్లో శుక్రవారం మండల పూజ ముగింపు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామికి విశేష అలంకరణ చేసి.. సన్నిధిలో ప్రత్యేకంగా హోమాలు చేపట్టారు. అనంతరం శాస్త్రోక్తంగా సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. రాత్రికి పడి పూజోత్సవం చేశారు. పాలపాడు రోడ్డు, సత్తెనపల్లి రోడ్డు, ఎన్నెస్పీ కాలనీల్లో కార్యక్రమాలు నిర్వహించారు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

ప్రాణాలు పోతున్నా తలకెక్కించుకోరా?

☛ ఫిరంగిపురం మండలం మేరికపూడి గ్రామానికి చెందిన మణికంఠరెడ్డి ఈ నెల 19న వీసా పని మీద చిలకలూరిపేట బయలుదేరారు. నాదెండ్ల వద్ద కంకర లోడు ట్రాక్టర్ ఢీకొని తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయారు. బీటెక్ చదివిన యువకుడు హెల్మెట్ ధరించి ఉంటే బతికి ఉండేవాడని స్థానికులు తెలిపారు.

☛ నరసరావుపేట - వినుకొండ జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే మృత్యువాత పడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. సమీప గ్రామాల వారు శిరస్త్రాణం ధరించకుండా రోడ్డుపైకి రావడమే ఇందుకు కారణం. గతేడాది నరసరావుపేట సబ్‌డివిజన్లో అత్యధికంగా 73 ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు నమోదయ్యాయి.

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణం

జిల్లాలో పది రోజుల వ్యవధిలో 20 ప్రమాదాలు చోటు చేసుకుంటే.. అందులో 15 మంది ద్విచక్ర వాహన దారులు మృత్యువాతపడ్డారు. వీరిలో ఒక్కరూ శిరస్త్రాణం ధరించకపోవడం గమనార్హం. జాతీయ, రాష్ట్రీయ రహదారులను ఆనుకుని ఉండే గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనాలపై వెళ్తుంటారు. పక్క ఊరికే కదా.. పొలం వద్దకే కదా అని హెల్మెట్ ధరించడం లేదు. దూరా భారం వెళ్లినప్పుడు మాత్రమే శిరస్త్రాణం ధరించాలనే అపోహ చాలా మందిలో ఉంటోంది. ఇది ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయానికి కారణమవుతోంది. ఉదయం చలికి కొందరు వాహనచోదకులు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడమో.. కాలువలోకి దూసుకెళ్లడమో జరుగుతోంది.

శిరస్త్రాణం లేకుండానే ప్రయాణం

దాచేపల్లి వద్ద జాతీయ రహదారిపై ఇలా..

'గతంతో పోలిస్తే రహదారి ప్రమాదాలు తగ్గాయి. సిబ్బందితో ఎక్కడికక్కడ తనిఖీలు చేయిస్తూ.. ద్విచక్ర వాహనచోదకులు శిరస్త్రాణాలు ధరించేలా చూస్తున్నామని ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు.

జిల్లాలో ద్విచక్ర వాహన ప్రమాదాలు ఇలా..

ఏడాది	ఘటనలు	మృతులు
2023	576	198
2024	612	182
2025	582	175

చలాన్లతో సరిపెడుతూ.. ద్విచక్ర వాహన దారులకు శిరస్త్రాణ ధారణ తప్పనిసరి అనే నిబంధన అమలు కావడం లేదు. పోలీసులు తనిఖీలు చేస్తున్నామని చెబుతున్నా పెద్దగా ఫలితాలివ్వడం లేదు. చలాన్లతో సరిపెడుతున్నారు. నో హెల్మెట్.. నో పెట్రోల్.. అంటూ కొన్ని జిల్లాల్లో అమలు చేస్తుంటే మన వద్ద అలాంటివి జరగడం లేదు. హెల్మెట్ లేకుండా రోడ్డుపైకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందోనని ద్విచక్ర వాహనదారుడు భయపడేలా చర్యలు ఉండాలని జిల్లావాసులు కోరుతున్నారు.

నేటి నుంచి పీఆర్ ఉద్యోగులకు శిక్షణ

గుంటూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పంచాయతీరాజ్ ఉద్యోగులకు మండలాల వారీగా ఒకరోజు శిక్షణ కార్యక్రమాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. రోజూ పది మండలాల చొప్పున డిప్యూటీ ఎంపీడీఓలు, ఏఓలు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్-1 నుంచి 5 వరకు ఉద్యోగులందరికీ శిక్షణ ఇవ్వనున్నారు. పంచాయతీల విధులు, ఆర్థిక సంఘ నిధుల వినియోగం, మారిన నిబంధనలు, సాంకేతిక అంశాలు తదితరాలపై అవగాహన కల్పిస్తారు.

పది విద్యార్థులకు అభయం

బడి భోజనానికి సెలవు లేదు

శావల్యాపురం, ముప్పాళ్ల (ఈపూరు), న్యూస్‌టుడే

పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. ఇందుకు వంద రోజుల ప్రణాళిక అమలుచేస్తోంది. పరీక్షల వరకు సెలవు దినాల్లోనూ తరగతులు నిర్వహిస్తారు. ఆ సమయంలో విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. బడిలోనే వండి వడ్డించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

శావల్యాపురం జడ్పీ పాఠశాలలో భోజనం వడ్డన

14,028 మందికి ప్రయోజనం.. పది విద్యార్థులకు వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఈ క్రమంలో వీరికి ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో షెడ్యూల్ మారనుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహిస్తారు. అటువంటి రోజుల్లో పిల్లలు ఆకలి బాధకు గురికాకుండా, ఇంటి నుంచి భోజనం తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా తగిన చర్యలు తీసుకున్నారు. రెండో శనివారం, ఆదివారం, ఇతర సెలవుదినాల్లో మెనూ ప్రకారం భోజనం అందించేలా పాఠశాలల మధ్యాహ్న భోజన పథక సంచాలకుడు బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలోని 298 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 14,028 మంది పదో తరగతి విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

'సాధారణ రోజుల కంటే సెలవు దినాల్లో ఉపాధ్యాయులు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వెనుకబడిన సబ్జెక్టుల్లో విద్యార్థులపై మరింత శ్రద్ధపెట్టి వారిని పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు అవకాశం ఉంటుంది' అని శావల్యాపురం ఎంఈవో ఎం.సాంబశివరావు తెలిపారు.

లెప్టోస్పిరోసిస్ కేసులతో కలవరం

జీజీహెచ్‌లో 8 మందికి చికిత్స

ఈనాడు - అమరావతి

మెలియాయిడోసిస్... స్క్రబ్ టైఫస్.. ఈ పేర్లు మరువకముందే గుంటూరు జీజీహెచ్‌లో లెప్టోస్పిరోసిస్ కేసులు నమోదవుతున్నాయి. గత నెల రోజులుగా ఈ వ్యాధి పీడితుల సంఖ్య పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. యుద్ధప్రాతిపదికన రక్తపరీక్షలు నిర్వహిస్తూ.. రోగులకు సత్వర వైద్యం అందిస్తున్నారు. ఈ నెల 13న 26 మందికి పరీక్షలు నిర్వహించగా.. ఏడు పాజిటివ్‌గా తేలాయి. రెండు రోజుల క్రితం 16 ఏళ్ల యువతిలో వ్యాధిని గుర్తించారు. బాధితులంతా పల్నాడు జిల్లా సత్తెనపల్లి, బాపట్ల జిల్లా అమృతలూరు, తుమ్మలపాలెం; ప్రకాశం జిల్లాలోని దర్శి, కురిచేడు; గుంటూరు నగరంలోని నెహ్రూనగర్, రామిరెడ్డితోటకు చెందినవారు. వీరందరూ ప్రస్తుతం కోలుకుంటున్నారు.

ఏమిటీ లెప్టోస్పిరోసిస్..? లెప్టోస్పిరా బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఎలుకలు, పశువులు, పెంపుడు జంతువులు, కలుషిత నీరు, మూత్రం, బురద ద్వారా వ్యాపిస్తుంది. మొక్కలు నాటినప్పుడు, విత్తనాలు వేసినప్పుడు, నీటిలో చేపలు పట్టినా, స్నానం చేసినా బ్యాక్టీరియా ద్వారా సోకే అవకాశం ఎక్కువని వైద్యులు చెబుతున్నారు. రైతులు, మురుగునీటిలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులు, మాంసం కోసేవారు, జల క్రీడల్లో పాల్గొనేవారిపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. భారీ వర్షాలు, వరదలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు ఈ బ్యాక్టీరియాకు ఆవాసంగా ఉంటాయని చెబుతున్నారు.

లక్షణాలు ఇలా.. తరచూ ఫ్లూ వంటి అనారోగ్యంతో మొదలవుతుంది. అధిక జ్వరం, ఎరుపెక్కిన కళ్లు, పొట్టనొప్పి, తల/కండరాల నొప్పులు, తీవ్ర చలి, ఒంటిపై దద్దుర్లు, వాంతులు/విరేచనాలు, ఊపిరాడకపోవడం, చర్మం/కళ్లు మసకబారడం వంటి సమస్యలుంటాయి. వెంటనే చికిత్స అందకపోతే తీవ్రమవుతుంది. కామెర్లు, మూత్రపిండాలు/కాలేయ వైఫల్యం, మెనింజైటిస్, రక్తస్రావానికి కారణమవుతుంది.

చికిత్సతో నివారణ.. అనుమానిత లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రక్తపరీక్షల్లో వ్యాధి ఉన్నట్టు తేలితే ప్రాథమిక దశలో యాంటీబయాటిక్స్‌ను నిర్ణీత మోతాదులో ఇస్తారు. ఆలస్యం చేస్తే శరీరంపై తీవ్ర ప్రభావం చూపించి అవయవాల వైఫల్యం ఏర్పడవచ్చని వైద్యులు చెబుతున్నారు. సామాజిక మాధ్యమాల సమాచారంపై ఆధారపడి సొంత వైద్యం చేసుకోవద్దని హెచ్చరిస్తున్నారు.

కొత్తగా వచ్చింది కాదు.. లెప్టోస్పిరోసిస్ కొత్తగా వచ్చిందేమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షలకుపైగానే కేసులు నమోదవుతున్నట్టు వైద్యవర్గాల సమాచారం. ఇందులో సమారు 60 వేల వరకు మరణాలున్నాయని చెబుతున్నారు. మనదేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్రలో వర్షాకాలంలో ఈ కేసులు ఎక్కువగా వస్తున్నాయి.

బ్యాంకర్లు, అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

రుణ వితరణ పథకాల అమలుకు అభ్యుదయం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో అర్హులందరికీ ఆర్థిక సహకారం అందించేందుకు రుణ వితరణ పథకాల అమలుకు 'అభ్యుదయం' పేరిట సమ్మిళిత కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు. బ్యాంకర్లు, ప్రభుత్వశాఖల జిల్లా అధికారులతో శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రజలకు ఆర్థిక చేయూత, రుణసాయం, బీమా అంశాలపై సమీక్ష చేశారు. డీఎఫ్‌వో కృష్ణప్రియ, ఎల్డీఎం రామప్రసాద్, వ్యవసాయాధికారి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఏమన్నారంటే.. జిల్లాలో ప్రమాద, జీవిత బీమా లేని వారిని గుర్తించి అందించాలి. ■ పీఎం స్వనిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు రుణ సాయం వందశాతం అందించాలి. సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయి. వాటిని వినియోగించుకునేందుకు మెప్మా పీడీ, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలి. ■ ప్రతి మండలాన్ని క్లస్టర్‌గా గుర్తించి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలపై డీఆర్‌డీఏ, వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతి వ్యవసాయ శాఖల అధికారులు నివేదికలు ఇవ్వాలి. ■ నియోజకవర్గంలో ఒక గ్రామంలో నూరు శాతం ఇళ్లకు సోలార్ కనెక్షన్లు ఇచ్చి ఆదర్శ గ్రామంగా తయారు చేయాలి. ■ ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాదారులకు పంట రుణాలు అందించాలి. ■ వాహన రుణాలు, పారిశ్రామిక రుణాలు సంతృప్త స్థాయిలో అందించాలి.

రేషన్ కార్డు కావాలా..

ఎప్పుడైనా అవకాశం

జనవరిలో కొత్తవి పంపిణీ

వినుకొండ రూరల్, నాదెండ్ల, న్యూస్‌టుడే

ఎన్టీఆర్ వైద్యసేవ.. పింఛన్ల మంజూరు.. తల్లికి వందనం.. ఫీజు రీయంబర్స్‌మెంట్.. నివేశన స్థలాల కేటాయింపు.. గృహాల మంజూరు.. సంక్షేమ పథకాలు.. ఇలా అన్నింటికి రేషన్ కార్డు కీలకం. వైకాపా ప్రభుత్వ హయాంలో సకాలంలో కొత్త కార్డులు అందక పేదలు ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం పేదల కష్టాలు తొలగించేందుకు చర్యలు చేపట్టింది. కార్డులకు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా సచివాలయాల్లో కొత్త వ్యవస్థను తీసుకొచ్చింది. డిజిటల్ సహాయకులకు బాధ్యతలు అప్పగించింది. జనవరి నుంచి జూన్ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జులైలో.. జులై నుంచి డిసెంబరు వరకు దరఖాస్తు చేసుకున్నవారికి జనవరి నెలలో కొత్తవి అందించనుంది. కొత్త కార్డులు, ఆధార్ తప్పుల సవరణ, విభజన, చిరునామా మార్పు తదితరాలకు సంబంధించి గత ఆరు నెలల్లో మొత్తం 1,05,031 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

ఆరు నెలల్లో వచ్చిన దరఖాస్తులిలా..

కొత్త రేషన్ కార్డుల కోసం	9,815
ఆధార్ తప్పుల సవరణకు	5,547
సభ్యుల చేర్పులకు	67,194
పేర్ల తొలగింపునకు	2,076
విభజనకు సంబంధించి	17,890
చిరునామా మార్పునకు	1,659
పెండింగులో ఉన్నవి	850

నవ దంపతులకు సులభంగా.. కొత్తగా పెళ్లైన దంపతులు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే గతంలో పెద్ద ప్రక్రియ ఉండేది. ముందుగా సదరు మహిళను తల్లిదండ్రుల కార్డు నుంచి తొలగించి తదుపరి ప్రక్రియ చేపట్టేవారు. ఈ వ్యవధిలో అందే లబ్ధిని కోల్పోయేవారు. ఇకపై భార్యాభర్తల ఇద్దరి ఆధార్ కార్డులు, భర్త పాత రేషన్ కార్డు, పెళ్లి ధ్రువీకరణ పత్రంతో సచివాలయానికి వెళ్తే వెబ్‌సైట్‌లో మ్యారేజ్ స్ప్లిట్ ఆప్షన్లో నమోదు చేస్తారు. వారికో నంబరు కేటాయించి దాని ఆధారంగా ఈకేవైసీ చేస్తారు. వీఆర్వో, తహసీల్దార్ పరిశీలనకు పంపుతారు. అక్కడ అనుమతి పొందగానే కార్డు మంజూరు చేస్తారు. పిల్లల పేర్ల చేర్చడాన్ని సరళతరం చేశారు. వివరాలకు సచివాలయాల్లో సంప్రదించాలని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి ఎంవీ ప్రసాద్ తెలిపారు.

ఉత్సాహంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో నిర్వహిస్తున్న అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు శుక్రవారం రెండోరోజు ఉత్సాహంగా సాగాయి. రెండు పళ్ల, నాలుగు పళ్ల విభాగాల పోటీలను ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నల్లపాటి రామచంద్ర ప్రసాద్ వేర్వేరుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే అరవిందబాబు స్వయంగా పరిసరాలను శుభ్రం చేశారు. పోటీలను తిలకించేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట క్రీడలు**

పోలీసు కస్టడీకి పిన్నెల్లి సోదరులు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, గురజాల: వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని సోదరుడు వెంకట్రామిరెడ్డిని రెండ్రోజుల పోలీసు కస్టడీకి మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస కల్యాణ్ శుక్రవారం అనుమతించారు. ఈ నెల 29, 30 తేదీల్లో నెల్లూరు కేంద్ర కారాగారంలో మాచర్ల గ్రామీణ పోలీసులు విచారించనున్నారు. అనంతరం అక్కడి నుంచే వీడియోకాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నారు. జంట హత్యల కేసులో ఏ6, ఏ7గా ఉన్న వీరిద్దరు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు.

బెయిల్ పిటిషన్ విచారణ 31కి వాయిదా.. వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామి రెడ్డిల బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం గురజాల 10వ అదనపు జిల్లా కోర్టులో వాదనల తర్వాత విచారణ ఈ నెల 31కి వాయిదా వేశారు. మాచర్ల కోర్టులో పోలీసు కస్టడీ పిటిషన్ ఉందని ఏపీపీ సూర్యరాజు న్యాయమూర్తి దృష్టికి తీసుకొచ్చారు. పోలీసు విచారణకు ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా వేశారు.

రైతుకు పరిహారం.. దిగుబడే ఆధారం

పంట కోత ప్రయోగాలతో వ్యవసాయాభివృద్ధి అంచనా

రొంపిచర్ల, యడ్లపాడు, గణపవరం - న్యూస్‌టుడే

వరి దిగుబడిని అంచనా వేయడంతో పాటు వ్యవసాయాభివృద్ధి ఏ స్థాయిలో ఉందనేది తెలుసుకోవడంలో పంట కోత ప్రయోగం కీలక పాత్ర పోషిస్తుంది. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులు విపత్తులతో నష్టాలు పాలైతే బీమా సంస్థలు, ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించడానికి ఉపయోగపడనుంది. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 66,316 హెక్టార్లలో వరి సాగైంది.

జీడీపీ అంచనాకు.. ఆర్థిక గణాంక శాఖ సహజంగానే స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) అంచనా వేసేందుకు పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తుంది. ప్రతి 200 హెక్టార్లకు నాలుగుచోట్ల ఇలా చేస్తుంది. దీన్ని ఒక యూనిటగా పరిగణిస్తుంది. ఒక్కో యూనిట్ పరిధిలో అయిదు కంటే ఎక్కువ గ్రామాలుంటే పది ప్రయోగాలు నిర్వహిస్తుంది. అయిదు మీటర్ల పొడవు, వెడల్పున పంటను కోసి ధాన్యం తూకం వేసి దిగుబడులను గణిస్తుంది.

దిగుబడి అంచనా వేస్తున్న సిబ్బంది

పరిహారం.. బీమా సంస్థలు పంట దిగుబడుల ఆధారంగా సరాసరి లెక్కకట్టి విపత్తుల సమయంలో పరిహారం అందిస్తాయి. పంట కోత ప్రయోగాలే దీనికి కొలమానం.

పెరిగిన దిగుబడి.. వాతావరణ మార్పులు.. వరుణుడు, తుపాన్లు ఇబ్బంది పెట్టడంతో ఈ ఏడాది ధాన్యం దిగుబడులపై అన్నదాతలు దిగాలు పడ్డారు. అయితే ఇప్పటివరకు నిర్వహించిన పంట కోత ప్రయోగాల్లో ఎకరాకు 34 బస్తాల (ఒక్కో బస్తా 75 కిలోలు) దిగుబడి వచ్చినట్లు ప్రాథమికంగా తేలింది. పంట కోత ప్రయోగాల్లో ప్రాథమిక అంచనాల ప్రకారం దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని వ్యవసాయాధికారులు తెలిపారు.

- ఖరీఫ్‌లో వరి సాగు: 66,316 హెక్టార్లు
- పంట కోత ప్రయోగాలు: 724
- ఇప్పటివరకు పూర్తయినవి: 150
- ఎకరాకు దిగుబడి: 34 బస్తాలు
- గతేడాది దిగుబడి: 32 బస్తాలు

ప్రభువు నందు మృతి నొందు మృతులు ధన్యులు

ద్వితీయ వర్ధంతి

జననం : 15-08-1947

మరణం : 27-12-2023

శ్రీ॥శే॥ కంచర్ల దేవమణి గారు

మంచికి మారుపేరుగా నిలిచి, చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ...
కుటుంబ అభివృద్ధికై అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి దూరమవడం మాకు తీరని లోటు...
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.... శోకతప్త హృదయాలతో...

కుమార్తె - అల్లుడు
కె.సుజాత - దగ్గుమళ్ళ ప్రసాదరావు
రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్, డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్
I.R.S. (Rtd.), పార్లమెంటు సభ్యులు, చిత్తూరు, ఛైర్మన్ : రాధేయ్ గ్రూప్

మనుమలు - మనుమరాండ్రు
దగ్గుమళ్ళ రాధేయ్ - డా॥పి.ఏస్తేర్ ప్రియాంక
B.Tech, MBA, మేనేజింగ్ డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్ — M.B.B.S, MBA (HHSM)
దగ్గుమళ్ళ రాజీవి - బల్ల రాజేష్
డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్ — S.P., తెలంగాణ పోలీస్

కుమార్తె - అల్లుడు
కె.వసుంధర - టి. భాస్కరరావు
రిటైర్డ్ చీఫ్ మేనేజర్ : ఇండియన్ బ్యాంక్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ : రాధేయ్ గ్రూప్

మనుమలు - మనుమరాండ్రు
భార్గవ్ శ్రీహర్ష S.W.E., - మాధురి S.W.E.,
చైతన్య శ్రీహర్ష S.W.E., - సరళ S.W.E.,
బిందు శ్రీహర్ష S.W.E., - సునీల్ S.W.E.,

కుమార్తె - అల్లుడు
కె.మంజువాణి - టి.రవీంద్ర
డిప్యూటీ రిజిస్ట్రార్, కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ — డిప్యూటీ డైరెక్టర్, వికలాంగుల సంక్షేమశాఖ

మనుమలు - మనుమరాండ్రు
రోణిత్ S.W.E., - శ్రీతేజ S.W.E.,

చెల్లెళ్ళు : కనపర్తి నిర్మలాదేవి స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ, మార్కెట్ యార్డ్
దగ్గుమళ్ళ శాంతలక్ష్మి, జిల్లా ఆఫీసర్, గ్రామ వార్డు సచివాలయము
మరియు మేనల్లుళ్ళు మేనకోడళ్ళు
ముని మనుమళ్ళు : ఇవాన్, రిహాన్, జేకబ్ ముని మనుమరాండ్రు : మిషిక మైరా, జెస్సిక ఆన్య కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

(c) eenadu

అదరగొడుతున్న ఆల్‌రౌండర్లు

హోరాహోరీగా ఈనాడు క్రికెట్ టోర్నీ పోటీలు

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడుతున్నారు. ఒఆల్‌రౌండర్లు అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లోనూ అదరగొడుతున్నారు. బౌండరీలు, సిక్సర్ల మోత మోగిస్తున్నారు. వివిధ కళాశాలలకు చెందిన క్రికెట్ జట్ల మధ్య శుక్రవారం జరిగిన పోటీల వివరాలు ఇలా...

గ్రౌండ్-1 ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల జయకేతనం

మొదటి మ్యాచ్ ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)- హిందూ డిగ్రీ కళాశాల (గుంటూరు) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హిందూ కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బాటింగ్ చేసిన ఈశ్వర్ కళాశాల 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 118 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హిందూ కళాశాల జట్టు 6 వికెట్లు కోల్పోయి 78 పరుగులకే పరిమితమైంది. ప్రసన్న ఒక ఫోర్, రెండు సిక్స్‌లతో 19 పరుగులు చేయడంతో పాటు 2 వికెట్లు పడగొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు.

సత్తా చాటిన సెయింట్ ఆన్స్

రెండో మ్యాచ్ సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)- యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల (మోతడక) జట్ల మధ్య జరిగింది. సెయింట్ ఆన్స్ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 117 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన యూనివర్సల్ జట్టు 9 వికెట్లు కోల్పోయి 68 పరుగులకే పరిమితమైంది. వెంకటేష్ 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 33 పరుగులు చేయడంతో పాటు 4 వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రతిభ కనబర్చి సెయింట్ ఆన్స్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

గెలుపొందిన కేహెచ్ఐటీ జట్టు

మూడో మ్యాచ్ ఎస్ఈసీ కళాశాల(నరసరావుపేట)- కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(దాసరిపాలెం) జట్ల మధ్య జరిగింది. కేహెచ్ఐటీ కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 88 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన ఎస్ఈసీ జట్టు 4 వికెట్లు కోల్పోయి 82 పరుగులే చేసింది. సాయిరామ్ 13 పరుగులు చేసి ఓ వికెట్ తీసి జట్టుకు విజయం చేకూర్చాడు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Regional Sponsor: Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV భారత్, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

ప్రసన్న | వెంకటేష్ | సాయిరామ్ | బాలాజీ | పృథ్వి | మోసిన్

గ్రౌండ్-2 ఎన్నారైటీ విజయబావుటా

నాలుగో మ్యాచ్ చిప్స్ కళాశాల (పొదవరం)-ఎన్నారైటీ ఇంజనీరింగ్ కళాశాల(విశదల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన ఎన్నారైటీ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేసింది. లక్ష్య చేదనలో చిప్స్ కళాశాల జట్టు 4 వికెట్లు కోల్పోయి 68 పరుగులకే పరిమితమైంది. బాలాజీ రెండు ఫోర్లు, రెండు సిక్సర్లు కొట్టి 23 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.

ఉత్కంఠ పోరులో ఆర్వీఆర్‌జేసీదే పైచేయి

ఐదో మ్యాచ్ ఆర్వీఆర్అండ్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాల(చౌడవరం)-జేకేసీ డిగ్రీ కళాశాల(గుంటూరు) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన జేకేసీ కళాశాల జట్టు మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 61 పరుగులు తీసింది. అనంతరం బరిలోకి దిగిన ఆర్వీఆర్అండ్‌జేసీ కళాశాల జట్టు పోరాడాల్సి వచ్చింది. ఇరు జట్ల మధ్య పోటీ నువ్వా- నేనా అన్న రీతిలో సాగడంతో ప్రేక్షకులు ఉత్కంఠగా వీక్షించారు. చివరికి 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేదించింది. పృథ్వి 17 పరుగులు, ఒక వికెట్ తీసి జట్టును గెలిపించాడు.

చివరి బంతికి కేబీఆర్ విజయం

ఆరో మ్యాచ్ చలపతి ఇంజనీరింగ్ కళాశాల(మోతడక)-కేబీఆర్ డిగ్రీ కళాశాల(నరసరావుపేట) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన కేబీఆర్ కళాశాల బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చలపతి కళాశాల జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 76 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన కేబీఆర్ జట్టు చివరి ఓవర్ 6 బంతుల్లో 6 పరుగులు చేయాల్సి ఉండగా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆట రసవత్తరంగా మారింది. చివరి రెండు బంతుల్లో దర్శ నాయక్ ఫోర్, సింగిల్ తీసి జట్టును గెలిపించారు. మోసిన్ 3 కీలకమైన వికెట్లు తీసి జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.

నేడు జరిగే మ్యాచ్‌లు.. వేదిక: చలపతి హిల్‌వ్యూ స్టేడియం

గ్రౌండ్-1: ★ ఉదయం 8 గంటలకు జేసీ లా కళాశాల(గుంటూరు)-ఏఎం రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల (నరసరావుపేట) ★ ఉదయం 11 గంటలకు ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల (నరసరావుపేట)- కాసు బ్రహ్మానందరెడ్డి డిగ్రీ కళాశాల (నరసరావుపేట) ★ మధ్యాహ్నం 2 గంటలకు మొదటి మ్యాచ్ విన్నర్ - సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల (చీరాల)

గ్రౌండ్-2: ★ ఉదయం 8 ఎన్నారైటీ ఇంజనీరింగ్ కళాశాల (విశదల)- ఆర్వీఆర్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాల (గుంటూరు) ★ ఉదయం 11 గంటలకు ఏఎం రెడ్డి జూనియర్ కళాశాల (నరసరావుపేట)- వాగ్దేవి జూనియర్ కళాశాల (నరసరావుపేట)

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
రజక కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు రజక కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రజక కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (27 & 28 డిసెంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

నారాయణ హాస్పిటల్ | శ్రీకాంత్ స్పైన్ సెంటర్ Bringing Expertise To spinal Solutions
ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ !
ఇప్పుడు మన గుంటూరులో!
నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 83, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001
డా॥ శ్రీకాంత్ రెడ్డి దుంపా
M.S (Ortho), DNB (Ortho), FNB (Spine Surgery), FISS (USA)
వెన్నుముక శస్త్ర చికిత్స నిపుణులు
మరిన్ని వివరాలకు సంప్రదించండి : +91 95974 00472

దంతాలు లేవా?
అన్ని రకాల ఆహార పదార్థాలు తినలేకపోతున్నారా?
ఇంప్లాంట్స్‌తో దృఢమైన పళ్ళు మీ సొంతం చేసుకోండి
డా. మానసారెడ్డి గారు
ఉచిత దంత చికిత్సలు
EHS (ఎంప్లాయిస్ హెల్త్) కార్డు, CGHS & ఆరోగ్య భద్రత ద్వారా
EMI సౌకర్యం కలదు
Dr. Kiran's SMILE GROUP of Dental Hospitals Pvt. Ltd.
Andhra Pradesh | Telangana | Karnataka | Kuwait
అయ్యప్పస్వామి గుడి ఎదురుగా, బృందావన్ గార్డెన్స్, గుంటూరు
కాల్: 95502 31862

ఒంగోలు జాతి ఎడ్ల పరిరక్షణ సమష్టి బాధ్యత

రెండు పళ్ల విభాగంలో విజేతకు బహుమతి, నగదు అందిస్తున్న ఎమ్మెల్యేలు పుల్లారావు, చదలవాడ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఒంగోలు జాతి ఎడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీల్లో రెండో రోజు ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు పందెపు ఎడ్లను పోషించే రైతులకు భరోసాగా, అన్నదాతల్లో ఉత్సాహం నింపేందుకు దోహదపడతాయన్నారు. తొలుత ఎద్దుల యజమానులకు జ్ఞాపిక, త్రికోటేశ్వరస్వామి ప్రసాదం అందజేశారు.

పాల పళ్ల విభాగంలో విజేతల వివరాలు.. అచ్చంపేట మండలం వేల్పూరుకు చెందిన చావల గోపికృష్ణ ఎడ్లు 3,471 అడుగులు దూరాన్ని లాగి మొదటి స్థానం, స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఎడ్లు 3319 అడుగుల దూరం లాగి 2వ స్థానం, ఎన్టీఆర్ జిల్లా నందలూరు, వీరులపాడుకు చెందిన సంద్ర వెంకటేశ్వర్లు ఎడ్లు 3,300 అడుగుల దూరాన్ని నిర్ణీత సమయంలో లాగి మూడో స్థానం దక్కించుకున్నాయి. ప్రకాశం జిల్లా దర్శి, రాజంపల్లికి చెందిన గోర్ల శివన్నారాయణ ఎడ్లు 3258 అడుగులు లాగి 4వ స్థానంలో నిలిచాయి.

2 పళ్ల విభాగంలో.. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీష చౌదరి, శివకృష్ణ చౌదరి ఎడ్లు 3,900 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానం, నరసరావుపేట మండలం దొండపాడు గ్రామానికి చెందిన యర్రం రాజశేఖర్, యశ్వంత్ ఎడ్లు 3,600 అడుగులు లాగి రెండో స్థానం, బెల్లంకొండ మండలం మాచయపాలెం, రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామాలకు చెందిన కామినేని విక్రమ్‌కు చెందిన ఎడ్లు 3383 అడుగులు లాగి 3వ స్థానం, ముప్పాళ్ల మండలం మాదలకు చెందిన పొన్నెబోయిన విష్ణు భరత్ యాదవ్‌కు చెందిన ఎడ్లు 3309 అడుగుల దూరం లాగి 4వ స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, నిర్వాహకులు బహుమతులు, నగదు అందజేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో / కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

పచ్చజెండా ఊపుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ రవి

హెచ్ఐవీ నియంత్రణకు సంచార సేవా వాహనం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో సుదూర ప్రాంత ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన పెంపు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు సంచార సేవా వాహనం ఉపయోగపడుతుందని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఎయిడ్స్ నియంత్రణ మండలి అందజేసిన వాహనాన్ని డీఎంహెచ్‌వో ప్రారంభించారు. కొత్త సంచార వాహనం ద్వారా ఇంటింటికీ వెళ్లి కౌన్సెలింగ్ నిర్వహించి, పరీక్షలు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. జిల్లాలో వైద్యసేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు కూడా సహకరిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, టీబీ, హెచ్ఐవీ నియంత్రణ విభాగ అధికారిణి మాధవీలత, ఉద్యోగులు ఉన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

మెప్మా అక్రమాలపై విచారణకు కమిటీ

బ్యాంకర్లకు నోటీసులు జారీ చేసిన అధికారులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో డ్వాక్రా సంఘాలకు రుణాల మంజూరులో అవకతవకలపై విచారణను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. నకిలీ సంఘాలు సృష్టించి రుణాలు మంజూరు చేసి రూ.కోట్లు కాజేశారన్న ఆరోపణలపై నిగ్గు తేల్చేందుకు కలెక్టర్ విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. నరసరావుపేటకు సంబంధించి రుణాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి విచారణ చేయించాలని కోరారు. ఆధారాలు అందజేశారు. ఈ నేపథ్యంలోనే విచారణ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆర్డీవో నరసరావుపేట, మెప్మా పీడీ, డీఎస్పీ, ఎల్‌డీఎంలు కమిటీలో ఉన్నారు.

బ్యాంకర్లు సహకరిస్తేనే.. డ్వాక్రా సంఘాలకు మెప్మా పీడీ ఆమోదం తర్వాతే రుణాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. ప్రతి సంఘం వివరాలు పరిశీలించి అర్హత ఉంటేనే రుణం ఇవ్వాలి. ఈ విధానం సక్రమంగా అమలు చేశారా? లేదా అన్నది పరిశీలించాల్సి ఉంది. అంతేకాకుండా మంజూరైన రుణ మొత్తాన్ని నేరుగా సంఘాల ఖాతాలకు జమ చేయాలి. అలాకాకుండా కొన్ని బ్యాంకుల అధికారులు సంఘాల సభ్యులైన మహిళలకు నగదు ఇచ్చినట్లు సమాచారం ఉంది. రుణాలు తీసుకుని చెల్లింపులు చేయకుండా ఉన్న సంఘాల వివరాలివ్వాలని కమిటీ బ్యాంకర్లకు నోటీసులు జారీ చేసింది. ఇండియన్ బ్యాంకు నరసరావుపేట శాఖ, పిడుగురాళ్లకు చెందిన గ్రామీణ బ్యాంకులు డీఫాల్ట్ అయిన సంఘాల వివరాల్ని అధికారులకు సమర్పించారు. రూ.7 కోట్ల మేర పలు సంఘాల నుంచి రావాల్సి ఉందని నివేదికలు ఇచ్చారు. మిగిలిన బ్యాంకుల వారు ఇటువంటి సంఘాల అంశంలో వివరాలు అందజేస్తేనే ఏ మేరకు నిధులు పక్కదారి పట్టాయన్న అంశం తేలే అవకాశం ఉంది.

అర్హులకు రుణాలు దక్కాలనే.. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన రుణాలు అర్హులకే దక్కాలన్నది లక్ష్యమని నరసరావుపేట ఆర్డీవో కె.మధులత తెలిపారు. కొద్ది మంది అవినీతి కారణంగా అర్హులకు రుణాలు దక్కడం కష్టసాధ్యమవుతుందన్న అభిప్రాయం ఉందన్నారు. బ్యాంకర్లకు వారం గడువు ఇచ్చామని, నివేదికల ఆధారంగా విచారణ చేస్తామన్నారు.

11 మంది వైకాపా నేతల అరెస్టు

రెంటచింతల: మల్లవరం వైకాపా నేతలు 11 మందిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై నాగార్జున తెలిపారు. బుధవారం రాత్రి తెదేపా నేతలపై గొడ్డళ్లతో దాడికి పాల్పడి నల్గుర్ని గాయపరిచిన నేపథ్యంలో హత్యాయత్నం కేసు నమోదు చేసి మాచర్ల కోర్టులో హాజరుపరిచామని, కోర్టు రిమాండు విధించినట్లు వెల్లడించారు.

ఫైనాన్స్ కార్ల కేసులో ఎ4 లొంగుబాటు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నరసరావుపేట రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఫైనాన్స్ కార్ల కేసుకు సంబంధించి నాలుగో నిందితుడు పానుగంటి రామకృష్ణ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు మేలం శ్రీకృష్ణ, మహేష్, సంఘమేశ్వరరావుతో కలిసి వచ్చి శుక్రవారం లొంగిపోయాడు. న్యాయమూర్తి అతనికి 14 రోజులు రిమాండ్ విధించారు. ఈ కేసులో ఇప్పటికే మిగిలిన వారిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

91.9 FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE
GENERAL
ఇల్లు ఇళ్ళ స్థలాలు, రాజధానిలో ప్లాట్స్, జనచైతన్య ప్లాట్స్ కొనాలన్నా అమ్మాలన్నా సంప్రదించగలరు. పవన్‌చంద్ కన్సల్టెన్సీ. గుంటూరు. 89780 56257.

FLAT FOR SALE
GENERAL
970sft Sri Raja Rajeswari Towers Flat No 106 Undivided Share 39.77 Sqyards SVN College Extension 4th Line Vaishnavi Nagar Guntur. Contact : 8008156709.

HOUSE FOR SALE
GENERAL
ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం, గుంటూరు, మల్లికార్జునపేట, 1వ లైన్, D.No: 32-18-1586, G+2, 62 చ॥గ॥. మంచి అద్దె వస్తుంది. సెల్: 80749 30831. 10.30 AM - 5.30 PM.

PLOT FOR SALE
VINUKONDA
వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

GENERAL
గుంటూరు సిటీ యశస్వి/ ఆర్కా హాస్పిటల్ వెనుక 331 చ॥గ॥, 48X62 కొ॥, దక్షిణం ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. 94414 10716.
ఒంగోలు నుండి పొదిలి వెళ్లే కర్నూల్ హైవేకి అనుకొని మరిచెట్లపాలెం ఆంజనేయస్వామి బొమ్మకి ఎదురుగా పెట్రోల్ పంపు/హోటల్ ఉపయోగపడే 40 సెంట్లు స్థలం. సెంటు. 300000. Ph:9989445732.
గుంటూరు నుండి 6KM. బుడంపాడు మెయిన్‌రోడ్ దగ్గర్లో వెంచర్స్ 40అ॥, 30అ॥ రోడ్లు, కరెంట్, స్వా॥రి॥ గ॥ 9వేలు, 15వేలు. 83175 28192.

LEASE/ RENT
GENERAL
హోటల్ లీజుకు
గుంటూరు అరండల్‌పేటలో హోటల్ (లాడ్జ్, రెస్టారెంట్, కేఫ్) లీజుకి ఇవ్వబడును (నోట్: కేవలం లాడ్జి లేదా రెస్టారెంట్ అయినా ఇవ్వబడును, రెస్టారెంట్ అమ్మబడును). Ph: 9900961963
G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ పేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +9187909 45555, +9187123 45233.

JOBS
Wanted Civil Engineers & Supervisors, 3-5 yrs Exp in Buildings & CC Road Works. @ Gokavaram (A.P). Ph No:8888838677, 9422135347.
భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైం బిజినెస్ పార్ట్నర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అ: 10th, వ: 30-65 సం॥. 79892 46788.
గుంటూరు ప్రముఖ బ్యాంకు DSA లోన్స్ ఆఫీస్‌లో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. లోన్స్ వర్క్‌లో అనుభవం కలిగి ఉండవలెను. 94913 38504.
ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమునుబట్టి 16-35 వేల వరకు. 9394667788.
తెనాలి దగ్గర దుగ్గిరాలలోని ప్రముఖ కాఫీ పరిశ్రమలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ మరియు ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్ మరియు క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 8096161777.
'మహానాడు మీడియా'లో వీడియో ఎడిటర్లుగా పనిచేయుటకు ఉత్సాహ వంతులైన యువతీ, యువకులు కావలెను. కాల్: 73372 22004.
హైదరాబాద్ మేడ్చల్‌లో ప్రముఖ అంతర్జాతీయ ఆన్‌లైన్ డెలివరీ కంపెనీ గోడౌన్‌లోకి 10th చదివిన యువతీ, యువకులు కావలెను కటింగ్ పోను 15,000 జీతం+ 2000 రూమ్ రెంట్. ✆ 9133822723/9989806121.
గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Acdemic In-charge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: డిగ్రీ నుండి పి.జి వరకు, వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్ర: ✆ 92487 22217.
గుంటూరు 2వీలర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ మేనేజర్ (Exp 3+), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (M/F 2+), అకౌంటెంట్ 3+ CA Inter ప్రాధాన్యత, మెకానిక్స్, సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. ✆ 83416 22655.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

హెల్త్ క్లినిక్ నిర్మాణానికి 5 సెంట్ల స్థలం దానం

పిచికలపాలెం(శావల్యాపురం), న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ హయాంలో సరైన స్థలం లేకపోవడంతో మండలంలోని పిచికలపాలెంలో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం చేపట్టలేదని గ్రామ సర్పంచి గణపర్తి చిన ఆంజనేయులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామస్థులకు సరైన వైద్య సదుపాయం కల్పించాలనే ధ్యేయంతో ఆగిపోయిన క్లినిక్ నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన పొందూరి శేఖర్‌బాబు నిర్మాణానికి అవసరమైన 5 సెంట్లు స్థలాన్ని దానం ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం రూ.24లక్షలు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని సర్పంచి పేర్కొన్నారు.

4న కార్మిక మహాసభ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో జనవరి 4న జరగనున్న 18వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకృష్ణ కోరారు. మహాసభలపై ప్రచారంలో భాగంగా చిలకలూరిపేట కళా మందిర్ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు సమర్థంగా తిప్పికొట్టాలన్నారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ పల్నాడు జిల్లా కార్యదర్శి ఆంజనేయనాయక్, నాయకులు కరీం, గఫూర్, సాయిబాబా, నరసింహారావు, రాజశేఖర్, సాతులూరి బాబు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో ఆర్‌వీఎస్‌సీవీఎస్ పాఠశాల క్రీడా మైదానం వెనుక కల్వర్టుకు రంధ్రం పడింది. దీంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. తరచూ వాహనాలు అదుపుతప్పి కిందపడుతున్నారు. - **కల్యాణ్** ✔ కల్వర్టుకు మరమ్మతులు చేయించి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - **అన్సర్, పురపాలక సంఘ ఏఈ**

– న్యూస్‌టుడే, (గాంధీపేట) చిలకలూరిపేట పట్టణం

పేరుకే ఘనం.. నిర్వహణ అధ్వానం

పసుమర్రు, సాతులూరు, వేలూరు (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే: పల్లెలు పరిశుభ్రంగా మారి స్వచ్ఛత పరిఢవిల్లాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు వెచ్చిస్తున్నాయి. ఇందుకోసం గ్రామాల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలు నిర్మించారు. ఉపాధి హామీ పథకం నిధులు వాటికి కేటాయించారు. రేకుల షెడ్లు, నాడెప్‌లు సేంద్రియ ఎరువుల తయారీకి అనువుగా తొట్టెలు నిర్మించారు. తడి, పొడి చెత్త, ప్లాస్టిక్, గాజు, ఇనుము తదితర వ్యర్థాలను విభజించి నిల్వ చేసేందుకు అనువుగా ఏర్పాటు చేశారు. క్లాప్‌మిత్రలను నియమించి చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఇళ్లు, వ్యాపార దుకాణాల నుంచి నిత్యం సేకరించిన చెత్త సంపద కేంద్రాలకు తరలించి సంపద సృష్టి చేయాలి. 2014 -19 మధ్య తెదేపా ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసినా నిర్వహణ సమయానికి వైకాపా అధికారంలోకి వచ్చింది. నిర్వహణ లోపం, పర్యవేక్షణ కొరవడటంతో పాటు ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేయడంతో సంపద సృష్టి కాస్తా అటకెక్కింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పన్ను తొలగించింది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కేంద్రాలను ఉపయోగించుకుని సంపద సృష్టిస్తే పంచాయతీలకు ఆదాయ వనరుగా మారుతుంది.

అలంకారప్రాయంగా సంపద సృష్టి కేంద్రాలు

పసుమర్రు వద్ద చెత్త నుంచి సంపద కేంద్రంలో రిక్షాలు

పర్యావరణానికి నష్టం

జిల్లాలో 28 మండలాల్లోని 527 పంచాయతీల్లో 420 చోట్ల సంపద సృష్టి కేంద్రాలు ఏర్పాటైనా వాటిలో 10 శాతంలోపు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగిలిన చోట్ల అలంకార ప్రాయంగా మారాయి. క్లాప్‌మిత్రలు ఇళ్ల నుంచి తడి, పొడి చెత్త వేరు చేయకుండా సేకరించి రోడ్ల పక్కన పారబోసి తగలబెడుతున్నారు. దీని వల్ల వాయు కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి నష్టం కలుగుతుంది. రోజుల తరబడి చెత్త నిల్వతో వ్యాధులు ప్రబలి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం పొంచి ఉంది.

ఇంటి నుంచే విభజన జరగాలి

గ్రామాల్లో చెత్త సేకరణకు వచ్చే క్లాప్‌మిత్రలకు ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలి. ఆ దిశగా ప్రజలను చైతన్యం చేయాలి. క్లాప్ మిత్రలు తడి చెత్తను నాడెప్ తొట్లలో కుళ్లబెట్టి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేసుకోవాలి. ఇలా ఎరువును తయారుచేసి విక్రయించుకోవడం ద్వారా పంచాయతీలకు ఆదాయం లభిస్తోంది. ఇలా ప్రతి మండలంలో అన్ని పంచాయతీల్లో సంపద సృష్టించగలిగితే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ విషయమై చిలకలూరిపేట ఎంపీడీవో శ్రీనివాసరావును వివరణ కోరగా ప్రస్తుతం మండలంలో 21 పంచాయతీల్లో ఎక్కడా సంపద సృష్టి జరగడం లేదు. మండలంలో ఒక గ్రామాన్ని నమూనాగా తీసుకుని సంపద సృష్టి చేసి మిగిలిన గ్రామాలకు ఆదర్శంగా ఉండేలా చర్యలు చేపడతామన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : ప్రజలను పట్టిపీడిస్తున్న రెవెన్యూ, ఇతర భూ సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిసారించారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట తెదేపా క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. ప్రజల ఆస్తుల జోలికి పోయినందుకే జగన్ ఇంటికి వెళ్లారని ఎద్దేవా చేశారు. ప్రజల ఆస్తుల్ని కాజేసే ప్రయత్నంలో జగన్ రాష్ట్రంలోని భూముల హద్దులు, సర్వే రాళ్లు, పాస్ పుస్తకాల మార్పులతో తప్పుల మీద తప్పులు చేశారని విమర్శించారు. అవినీతి మంత్రి రియల్ దందా ప్రజల్ని రోడ్ల పాల్జేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అవినీతి మంత్రి, ఆమె బంధువులు, అనుచరులు భూములపై గీతలు గీసి, లేఔట్ల పేరుతో ప్రజల్ని నిలువునా వంచించారన్నారు. టిడ్కో గృహ సముదాయంలో ఒక సచివాలయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి రేషన్ దుకాణం, పింఛన్ల అందజేయాలని కలెక్టర్‌ను కోరామన్నారు. వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్మన్ ఎస్కే రఫాని, మార్కెట్‌యార్డు ఛైర్మన్ కరీముల్లా, వైస్ ఛైర్మన్ పిల్లి కోటి, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, కూటమి నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్తిపాటికి సమస్యలు వివరిస్తున్న మహిళలు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత.. పట్టణంలోని తెదేపా క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో 32 మంది లబ్ధిదారులకు రూ.13.45 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలెవరూ అనారోగ్య సమస్యలతో బాధపడకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం అందజేస్తున్నారన్నారు.

సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆలయాల్లో సుబ్రహ్మణ్య స్వామికి షష్ఠి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరణ చేశారు. పాలపాడు రోడ్డు, సత్తెనపల్లిరోడ్డు, లింగంగుంట్లలోని ఆలయాల్లో పూజలు చేపట్టారు.

సత్తెనపల్లిరోడ్డులోని ఆలయంలో స్వామి

ఘనంగా వీరబాల దివస్

మల్లమ్మసెంటర్ (నరసరావుపేట): జిల్లా కేంద్రం నరసరావుపేటలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో వీరబాల దివస్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి శౌరిరాజు పాల్గొని మాట్లాడారు. విద్యార్థి స్థాయి నుంచే క్రమశిక్షణతో మెలిగి దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. త్యాగం, ధైర్యం, ధర్మనిష్టను స్మరించేందుకు ఈ వీరబాల దివస్‌ను ఏటా డిసెంబరు 26న నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ అరుణ, కోఆర్డినేటర్ సుధాకర్, శ్యామ్‌రావు, జీసీడీవో రేవతి, ఏసీడీఎస్ సూపర్‌వైజర్ గోసియా పాల్గొన్నారు.

కార్యక్రమంలో డీసీపీవో శౌరిరాజు

గుండ్లకమ్మ వద్ద గుంత పూడ్చివేత

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలో ఉప్పలపాడు సమీపంలో గుండ్లకమ్మ నది వంతెన వద్ద ఏర్పడిన గుంతను అధికారులు పూడ్చించారు. దీంతో వంతెనకు ప్రమాదం తప్పింది. ఈ నెల 13న 'ఈనాడు'లో 'వంతెన కట్ట.. ఇలా వదిలేస్తే ఎట్టా' శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందించిన అధికారులు గుంతను పూడ్చించి దానిపై కంకర తోలించారు. దీంతో ప్రయాణికుల రాకపోకలకు మార్గం సుగమమైంది.

ఈనాడు కథనానికి స్పందన

ప్రతిభ చూపి.. ప్రశంస పొంది..

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన లభిస్తోంది. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని రాణిస్తున్నారు. ప్రతిభ చాటి బహుమతులు సాధిస్తున్నారు. నరసరావుపేట మండలం ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, పట్టణంలోని టైనీటాట్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రదాయిని (9వ తరగతి), భావన (7వ తరగతి), వై.సుప్రజ (8వ తరగతి) రాణించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు నాగప్రసాద్, ఉపాధ్యాయులు మధుకుమార్, నాగేశ్వరరావు విజేతలకు బహుమతులు అందించి అభినందించారు.

నరసరావుపేట: విజేత బాలికలతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

✦ టైనీటాట్స్ ఉన్నత పాఠశాలలో నవీన్, శేషుకుమార్ (9వతరగతి), సాయి అశ్విత్ (8వ తరగతి) ప్రతిభ చాటి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ హేమ, ఉపాధ్యాయుడు కొండలు బహుమతులు అందించారు.

✦ చిలకలూరిపేట జీవీఐటీ స్కూలులో విద్యార్థులు కె.పవన్‌కుమార్‌రెడ్డి (9వ తరగతి), యర్రం వర్షిత (10వ తరగతి), ఎస్.నితిన్ (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, ఇన్‌ఛార్జి కె.సి.హెచ్.పద్మజ వీరికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి వెన్నుతట్టారు.

నరసరావుపేట: బహుమతులు అందుకున్న బాలురతో ప్రిన్సిపల్ హేమ, ఉపాధ్యాయులు

చిలకలూరిపేట: సత్తా చాటిన విద్యార్థులతో ప్రిన్సిపల్ ఫణికుమార్, ఇన్‌ఛార్జి పద్మజ

ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల వేదిక

నేడు

నరసరావుపేట అర్బన్: జిల్లాలో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి నాలుగో శనివారం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల వేదిక నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్‌కు వచ్చే విభిన్న ప్రతిభావంతులు అర్జీలు ఇచ్చేందుకు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించామన్నారు. వారి నుంచి అర్జీలు తీసుకునేందుకు ఒక వేదిక ఉండాలని నిర్ణయించినట్లు తెలిపారు.

వినుకొండలో ప్రజాదర్బార్

వినుకొండ: ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తన కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తారని ఆయన కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు.

వేల్పూరులో క్యాన్సర్ వైద్య శిబిరం

రేపు

వేల్పూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే : మండలంలోని వేల్పూరు గ్రామంలో ఈనెల 28న వివేకానంద పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో వేల్పూరు-1 సచివాలయం అద్దంకమ్మ దేవాలయం వద్ద శేషాద్రి క్యాన్సర్ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్థులకు శిబిరం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు సంద్రపాటి చలపతిరావు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలు దాటిన వారు మాత్రమే శిబిరానికి రావాలని కోరారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

బొల్లాపల్లి: యూటీఎఫ్ పల్నాడు జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 28న వినుకొండలో జరుగుతుందని మండల శాఖ అధ్యక్షుడు బి.భాస్కరరావు తెలిపారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో సమస్యలు, కర్తవ్యాలు పోరాటలపై సమావేశంలో చర్చిస్తామని వివరించారు. సమావేశానికి ఉపాధ్యాయులంతా తప్పక హాజరుకావాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు బదిలీ

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: సాధారణ బదిలీల్లో భాగంగా నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంతరావును ప్రభుత్వం శుక్రవారం బదిలీ చేసింది. ఈ మేరకు ఆయన్ను సీడీఎంఏ కార్యాలయంలో రిపోర్టు చేయాలని సూచించింది. ఈయన గతేడాది సెప్టెంబరు 23న బాధ్యతలు చేపట్టి ఏడాది పైగా ఇక్కడ పనిచేశారు. ప్రస్తుతం ఎంఈగా ఉన్న జి.రవికుమార్‌ను ఇన్‌ఛార్జి కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

బోధన పరికరాల వినియోగం తప్పనిసరి

నూజండ్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల స్థాయికి వెళ్లి బోధన చేస్తే వారికి త్వరగా అర్థం అవుతుందని ఎంఈవో రవిచంద్ర అన్నారు. ఉప్పలపాడు పాఠశాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కనీస సామర్థ్యాలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. బోధన పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. ఆడుతూ, పాడుతూ బోధనలు చేయడం ద్వారా విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఆసక్తి చూపిస్తారన్నారు. గ్రామాల్లో నూరు శాతం పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

పేదల ఆరాధ్యుడు రంగా

వినుకొండ: నివాళులు అర్పిస్తున్న కూటమి నేతలు

నరసరావుపేట అర్బన్, నరసరావుపేట వ్యవసాయం, చిలకలూరిపేట పట్టణం, వినుకొండ, గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షాన నిరంతరం పోరాడిన మహా నాయకుడు రంగా అని ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, అరవిందబాబు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ నియోజకవర్గాల్లో పలు పట్టణాల్లో రంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నరసరావుపేటలో గుంటూరురోడ్డు, సత్తెనపల్లిరోడ్డు, బరంపేట, శ్రీనివాస డీలక్స్ కూడలి తదితర చోట్ల రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాపు సంఘం, యువజన సంఘం, రంగా రాధామిత్రమండలి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ దుర్గాకుమారి, అద్రుఫ్, ఆర్కే యాదవ్, వీర మహిళలు పాల్గొన్నారు. చిలకలూరిపేటలో మూడు సినిమాహాళ్ల సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి రంగా విగ్రహానికి పూలదండ వేసి అన్నదానం ప్రారంభించారు. రాధా రంగా మిత్రమండలి సభ్యులు అచ్చుకోల మురళీకృష్ణ, తోట బ్రహ్మస్వాములు, శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రంగా సేవలను కొనియాడారు. వినుకొండలో జనసేన నేత నాగశ్రీను మాట్లాడుతూ రంగా ఒక ప్రాంతానికే కాకుండా రాష్ట్ర నాయకుడని కొనియాడారు. శ్రీశైలం రోడ్డులో త్వరలో రంగా కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మాదినేని ఆంజనేయులు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కాలంగి శ్రీను, గంధం కోటి, బొంకూరి రోశయ్య, డీసీ ఛైర్మన్ ఏడుకొండలు పాల్గొన్నారు. నాదెండ్ల మండలం గణపవరం కాపు సంఘం ఆధ్వర్యంలో పోలేరమ్మ గుడి సెంటర్‌లో ఏర్పాటైన కార్యక్రమంలో మాజీ మంత్రి విడదల రజిని వై.ఎస్., వంగవీటి రంగా విగ్రహాలకు ఏర్పాటు చేసిన పైకప్పు మెట్ల నిర్మాణాలను ప్రారంభించారు. నరసరావుపేటలో పలు కార్యక్రమాల్లో వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి, పురపాలక వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నరసరావుపేట: జనసేన పార్టీ కార్యాలయంలో..

నరసరావుపేట: రంగా విగ్రహం వద్ద ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు

కార్మిక పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా రమేష్

వినుకొండ, న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీ కార్మిక పరిషత్ పల్నాడు జిల్లా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. వినుకొండ డిపో వద్ద ఆ సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా కొమ్మాలపాటి రమేష్ (వినుకొండ), కార్యదర్శిగా బొజ్జా నాగార్జున (నరసరావుపేట)తో పాటు కమిటీలో తొమ్మిది మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత వివిధ డిపోలకు కార్యదర్శులుగా ఎన్నికైన వారి పేర్లను ప్రకటించారు. కేసీహెచ్ శేఖరబాబు (నరసరావుపేట), పొట్ల చినపేరయ్య (వినుకొండ), అద్దంకి వరప్రసాద్ (చిలకలూరిపేట), ముసునూరి శేఖరబాబు (సత్తెనపల్లి) వారిలో ఉన్నారు.

రమేష్‌బాబు, నాగార్జున

తాగునీటి వృథా అరికట్టేదెవరు?

జిల్లా కేంద్రం నరసరావుపేటకు తాగునీరు సరఫరా అయ్యే ప్రధాన పైపులైనులో ఎయిర్ పైపులైన్ నుంచి తాగునీరు వృథాగా పోతుంది. రోజుల తరబడి ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోకపోవటంతో వందల లీటర్ల తాగు నీరు నేలపాలవుతోంది. దీంతో శివారు ప్రాంతాలకు నీరందడం లేదు. ప్రజాధనం సద్వినియోగంపై అధికారులు దృష్టిపెట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ డీఈ రఫీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరమ్మతులు చేయించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్**

ప్రకృతి వ్యవసాయంతోనే భూమికి ఆరోగ్యం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించడంతో ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గి భూమి ఆరోగ్యంగా ఉంటుందని, డీపీఎం అమలకుమారి, వినుకొండ మార్కెటింగ్ యార్డ్ ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ అన్నారు. మండలంలోని కోటప్పనగర్‌లో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన వరిపైరులో నిర్వహించిన పంటకోత ప్రయోగంలో వారు పాల్గొన్నారు. భూమి సారవంతం కావాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు రావాలన్నారు. నేలలో చౌడు అధికంగా ఉన్నందున గతంలో 20 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చేదని ఈ ఏడాది వరి సాగుకు ముందు 30 రకాల విత్తనాల పద్ధతి (పీఎండీఎస్) ఆచరించడంతో భూమికి పంట దిగుబడి శక్తి పెరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తి, ఆరోగ్యకరమైన ఆహారం అభిస్తుందన్నారు. ప్రతి రైతు వారి కుటుంబ ఆరోగ్యం, అవసరాల కొరకు ఈ విధానాన్ని అవలంబించాలని సూచించారు. 5 మీటర్ల పొడవు, వెడల్పులో పంటను కోసి పరిశీలించగా 12.68 కిలోల దిగుబడి వచ్చిందని దీని ప్రకారం ఎకరాకు 27 బస్తాల దిగుబడి వస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ రవికుమార్, ఏవో వరలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకుడు సైదయ్య, ఏఈవో ఆరిఫ్, వీఏఏ యశ్వంత్, ప్రకృతి వ్యవసాయ యూనిట్ సభ్యులు శివలక్ష్మి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పంట నూర్పిడి చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

ఉపాధికొస్తే ఊపిరిపోయింది

లారీ ఢీకొని వ్యక్తి మృతి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: ఉపాధి కోసం వచ్చిన వ్యక్తి రోడ్డు ప్రమాదానికి బలయ్యాడు. అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై రొంపిచర్ల ఠాణా పరిధిలో జరిగిన ఈ ఘటన పలువురిని కలిచివేసింది. పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం కురిచేడు మండలం అలవాలపాడుకు చెందిన హుస్సేన్ (40) నాలుగు రోజుల కిందట రొంపిచర్ల మండలం విప్పర్లకు వచ్చాడు. స్థానికంగా ఓ పెట్రోల్ బంకులో టైల్స్ అమర్చే పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి పని ముగిశాక హోటల్‌లో భోజనం చేసి తన గదికి వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రొంపిచర్ల పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కనిపించకుండా పోయి.. కాలువలో శవమై తేలి...

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామీణ పోలీసుల కథనం మేరకు పట్టణంలో నిమ్మతోట ప్రాంతానికి చెందిన యడవల్లి రాఘవేంద్రరావు (25) ఆటోడ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. ఆరేళ్ల క్రితం ఇతనికి వివాహం కాగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెండేళ్లుగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఈనెల 16న ఇంటి నుంచి బయటకు వెళ్లి పది రోజులు గడిచినా ఇంటికి రాకపోవటంతో శుక్రవారం కుటుంబ సభ్యులు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని పెట్లూరివారిపాలెం సమీపంలోని చిలకలూరిపేట మేజరు కాలువలో గుర్తు తెలియని మృతదేహం ఉందన్న సమాచారం మేరకు గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టు మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడు ఎవరన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేసి రాఘవేంద్రరావుగా గుర్తించారు. ఇతడు చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడేవాడని, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో గతంలో ఇతనిపై రౌడీ షీట్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

రాఘవేంద్రరావు (పాతచిత్రం)

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలు

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన గణపవరం రాజీవ్‌గాంధీ కాలనీ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. కాలనీలో ఉంటున్న వేల్పుల ఆనందబాబు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడిని 108 అంబులెన్స్‌లో చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జీజీహెచ్‌కి పంపారు.

◆ గణపవరం నుంచి చిలకలూరిపేటకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న మస్తాన్‌వలిని ఎదురుగా ద్విచక్రవాహనంపై వస్తున్న మరో వ్యక్తి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మస్తాన్‌వలికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వర్ణకారుడిపై మోసం కేసు

యడ్లపాడు, న్యూస్‌టుడే: యడ్లపాడుకు చెందిన స్వర్ణకారుడు ఏలూరి కామేశ్వరరావుపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. యడ్లపాడుకు చెందిన ఇళ్ల ఊర్మిళ బంగారు ఆభరణాల తయారీకి ఈ ఏడాది జనవరి 22న అతనికి రూ.3 లక్షలు ఇచ్చింది. గడువు ముగిసినా ఆభరణాలు ఆమెకు ఇవ్వకుండా అతడు మాయ మాటలు చెప్పాడు. మోసపోయినట్లు గ్రహించిన బాధితురాలు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మండల పరిధిలో ఇదే తరహాలో స్వర్ణకారుడు నగదు తీసుకుని మోసం చేసినట్లు మరికొందరు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

11 మంది జూదరుల అరెస్టు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలో బొప్పూడి గ్రామ పరిధిలో ఓ కల్యాణ మండపం పక్కన ఓ డాబా ఇంట్లో కోతముక్క ఆడుతున్న 11 మంది జూదరుల ముఠాను గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం దాడి చేసి పట్టుకున్నారు. వారి నుంచి రూ.1,25,700 నగదు, ఆరు సెల్‌ఫోన్లు, 2 కార్లు స్వాధీనం చేసుకున్నారు.

ఆదమరిస్తే అపాయమే

చిలకలూరిపేట పట్టణంలో మదర్‌థెరిస్సా కాలనీ వద్ద ఓ పాఠశాల ఎదుట సీసీ రోడ్డు కుంగి పగుళ్లిచ్చింది. దీంతో వాహనదారులు, కాలనీప్రజలు, విద్యార్థులు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందిగా మారింది. మూలమలుపు కావడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో అదుపు తప్పి చోదకులు కిందపడి గాయాలపాలవుతున్నారు. సమస్యను పురపాలక సంఘ ఏఈ అల్తాఫ్ దృష్టికి తీసుకెళ్లగా రహదారి పరిశీలించి మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.

- న్యూస్‌టుడే, పండరీపురం (చిలకలూరిపేట పట్టణం)

సమసమాజ స్థాపనకు పునరంకితమవుదాం

వినుకొండ, న్యూస్‌టుడే: సమ సమాజ స్థాపనకు భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమబాటకు పునరంకితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జాతీయ సమితి కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా ఇన్‌ఛార్జి అక్కినేని వనజ పిలుపునిచ్చారు. సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా శుక్రవారం శివయ్య స్తూపం సెంటర్‌లో జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్, సీనియర్ నేత న్యాయవాది పీజే లూకాతో కలిసి జెండా ఆవిష్కరించారు. శివయ్య, పఠాన్ ఖాసింఖాన్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. బూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన శివయ్య భవన్‌లో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ వందేళ్ల ప్రజా ఉద్యమంలో ఎందరో అమరులయ్యారని, పార్టీ సిద్ధాంతాలు మళ్లీ గడప గడపకు తీసుకెళ్లాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును తప్పుపడుతూ ప్రసంగాలు కొనసాగించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఉలవలపూడి రాము, సంద్రపాటి సైదా, సుభాని, సుబ్బారావు, ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రజిత్ యాదవ్, పఠాన్ లాల్‌ఖాన్, శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న వనజ

ఇళ్లలోకి నీరు రాకుండా చూడరూ!

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: కాలువ కట్టలు ఆక్రమణకు గురవడంతో పాటు చివరి భూముల వరకు సక్రమంగా మరమ్మతులు చేపట్టక సాగు నీరు వృథా అవుతోందని, సమీప ఇళ్లలోకి నీరు చేరుతుందని ఎన్నెస్పీ అధికారులు పర్యవేక్షణ చేసి ఇళ్లలోకి నీరు రాకుండా చేయాలని పీడీఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు కోరారు. వితంరాజుపల్లిలోని రామిరెడ్డిపేట 1వ లైనులో శుక్రవారం స్థానికులతో కలిసి పరిశీలించారు. కాలువ కట్టలపై పిచ్చికంప చెట్లు పెరిగి, కాలువలో పూడిక తొలగించక నీరంతా వృథాగా పోతుందన్నారు. ఇంటి గోడలు దెబ్బ తింటున్నాయని స్థానికులు ఆయనకు వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, జగ్గమ్మ, రంగా, వెంకటేశ్వర్లు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

అభినేత్రి.. మహానటి సావిత్రి

సావిత్రి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కళాసంస్థల బాధ్యులు

సత్తెనపల్లి: తెలుగు జాతి మరువలేని మహానటి సావిత్రి అని వక్తలు అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో కంఠంనేని వెంకట సాంబశివరావు స్మారక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సావిత్రి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వివిధ కళాసంస్థల బాధ్యులు, కళాకారులు రాంబాబు, వెంకట లక్ష్మయ్య, శ్రీనివాస్, ప్రభుదాసు, భద్రయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డీఎంకు పదోన్నతి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ఆర్టీసీ డీఎం జీఎస్వీ విజయకుమార్‌కు పదోన్నతి లభించింది. ఆయనను కడప జోన్ డిప్యూటీ సీటీఎం(ఆపరేషన్ అండ్ కమర్షియల్‌గా) నియమించారు. సత్తెనపల్లికి నూతన డీఎంను ఇంకా నియమించలేదు. ఒకటి, రెండ్రోజుల్లో ప్రస్తుత డీఎం రిలీవ్ కానున్నారు.

అపురూపం.. త్రివిక్రమ అవతారం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారు శుక్రవారం త్రివిక్రమ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలో ఏ వీధిలో చూసినా వీధి కుక్కలు గుంపులుగా ప్రజలపై దాడులు చేస్తున్నాయి. కుక్కల స్వైరవిహారంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ర్యాబిస్ బారినపడిన కుక్కలు కరిస్తే ప్రాణాంతకంగామారే అవకాశం ఉంది. **- స్థానికులు, 25వ వార్డు.** ✔ పట్టణంలోని వీధి కుక్కలకు యాంటీ ర్యాబిస్ టీకాలు వేస్తున్నాం. కుక్కల సంరక్షణ కేంద్రానికి వాటిని తరలించి సంతానోత్పత్తి నిరోధక శస్త్రచికిత్సలు చేయిస్తున్నాం. ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చేస్తాం. **- విజయసారథి, శానిటరి ఇన్‌స్పెక్టర్**

? మాచర్ల-నడికుడి ఎన్‌హెచ్ 167 ఏడీ జాతీయ రహదారిపై రెంటచింతలలో ప్రవేశించే మార్గం వద్ద రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఇప్పటికే పలుసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. తక్షణమే పనులు చేపట్టాలి. **-రంగనాయకులు రెంటచింతల** ✔ రైతు నరమాల రామకృష్ణకు నర్సరీ నష్టపరిహారం రూ.9.20లక్షలు చెల్లింపులో జాప్యం జరిగింది. త్వరలో పరిహారం చెల్లించి రహదారి పనులు పూర్తి చేయిస్తాం. **-మేరి కనకం తహసీల్దార్ రెంటచింతల.** - సత్తెనపల్లి, న్యూస్‌టుడే

? పాత అంబాపురంలోని మంచినీటి చెరువు పక్కన చెత్తాచెదారం నిల్వతో ఇబ్బందులకు గురవుతున్నాం. అధికారులు స్పందించి వ్యర్థాలు తొలగించాలి. **- స్థానికులు** ✔ చెత్తను తొలగిస్తాం - **రామ్ సైదులు, పంచాయతీ కార్యదర్శి.** - గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే

అమరావతికి ఆటోలే దిక్కు..!

ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నిలిపేసిన ఆర్టీసీ

రద్దీ పెరిగి ప్రయాణికుల అవస్థలు

ధరణికోట (అమరావతి) మండెపూడి, లేమల్లె, న్యూస్‌టుడే

ఆటోలు ఎక్కుతున్న ప్రయాణికులు

పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యతను సంతరించుకున్న అమరావతికి వచ్చే ప్రయాణికుల పట్ల ఆర్టీసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రాజధాని అమరావతికి అతి సమీపంలో ఉన్న పంచారామ క్షేత్రమైన అమరావతికి బస్సు సర్వీసుల పట్ల చిన్న చూపు చూస్తోంది. అమరావతిని పర్యాటక ప్రాంతంగా గుర్తించిన ప్రభుత్వం గతంలో గుంటూరు-అమరావతికి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడిపింది. కరోనా సమయంలో ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. తర్వాత పరిస్థితులు మారినా సర్వీసులు పునరుద్ధరించలేదు. గుంటూరు నుంచి అమరావతి ఆలయం వరకు నడిపిన ఎక్స్‌ప్రెస్ సర్వీసులు రద్దుచేసి, గుంటూరు నుంచి అమరావతి మీదుగా క్రోసూరు వెళ్లే సాధారణ సర్వీసులు నడుపుతున్నారు. కొన్ని బస్సులు మాత్రమే గుడి వరకు వస్తున్నాయి. అమరావతి నుం చి గుంటూరు వెళ్లే ప్రయాణికులు వేచి ఉండలేక ప్రైవేటు ఆటోలను ఆశ్రయిస్తున్నారు.

తగ్గిన బస్సు సర్వీసులు

నిత్యం పర్యాటకులు, ఉద్యోగులు, ఇతర పనులకు సుమారుగా 10వేల మంది నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. వీరికోసం గతంతో 7 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, 12 సాధారణ సర్వీసులు నడిపారు. ఎక్స్‌ప్రెస్‌లు తీసేసి సాధారణ సర్వీసులు మాత్రమే నడుపుతున్నారు. ఫలితంగా అమరావతి నుంచి గుంటూరుకు నిత్యం 150 ఆటోలు తిరుగుతున్నాయి. ఎక్స్‌ప్రెస్ సర్వీసులు అందుబాటులో లేకపోవడంతో ఆటోల్లో ప్రమాదమని తెలిసినా తప్పక వెళుతున్నారు. గుంటూరు నుంచి అమరావతి వరకు మధ్యలో తాడికొండ అడ్డరోడ్డు, నిడుముక్కల, లేమల్లెలో స్టాపులు ఉండేవి. పరిమితికి మించి ఎక్కుతుండటంతో ఆటోలు ప్రమాదకరంగా తిరుగుతున్నాయి. సమయానికి వెళ్లాల్సి రావడంతో ప్రమాదమని తెలిసినా ఆటోలో వెళ్లాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. రాజధానికి దగ్గరలో ఉన్న ప్రాంతం కావడంతో పెరిగిన సందర్శకులకు అనుగుణంగా బస్సు సర్వీసులు పెంచాలని కోరుతున్నారు.

ఈనాం భూముల సమస్యలు పరిష్కరించండి

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పుట్లగూడెం(అచ్చంపేట) న్యూస్‌టుడే: మండలంలో ఈనాం భూముల సమస్యను రెవెన్యూ, దేవాదాయశాఖ అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఆయన అచ్చంపేట మండలం పుట్లగూడెంలో ప్రజలవద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, స్థానికంగా అధికారులతో మాట్లాడి పలుసమస్యలకు పరిష్కారం చూపారు. నియోజకవర్గంలో 18నెలల్లో రూ.2.64 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. తొలుత గ్రామ తెదేపా అధ్యక్షుడు మన్నెం శివరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. గుంటూరు యార్డు మాజీ ఛైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు ఆశీర్వాదం, ఎంపీపీ స్వర్ణమ్మబాయి, గ్రామతెదేపా అధ్యక్షుడు మన్నెం శివరావు, నాయకులు తోట శ్రీను, ఆవుల రాంబాబు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, రెవెన్యూ డీటీ జానీబాషా, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో మినీగోకులం షెడ్‌ను ప్రారంభించారు.

భూసమీకరణ గ్రామాల్లో సీఆర్డీఏ కార్యాలయాలు సిద్ధం

రాజధాని అమరావతి రెండో దశ భూసమీకరణకు కార్యచరణను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. ఏడు గ్రామాలలో భూసమీకరణ చేయనున్న నేపథ్యంలో అమరావతి మండలంలో ప్రకటించిన వైకుంఠపురం, యండ్రాయి, పెదమద్దూరు, కర్లపూడి గ్రామాలలో కార్యాలయాలను సిద్ధం చేస్తున్నారు. వైకుంఠపురం, యండ్రాయిలో గ్రామ సచివాలయాలలో, కర్లపూడి, పెదమద్దూరు లో ప్రైవేటు నివాసాల భవనాలలో అద్దెకు తీసుకొని కార్యాలయాలను సిద్ధం చేశారు. సీఆర్డీఏ సిబ్బంది వచ్చి కార్యాలయాలను చూసుకొని వాటిని తమకు అనుకూలంగా తయారు చేసుకుంటున్నారు. భూసమీకరణ ప్రక్రియ ప్రారంభం కాగానే డిప్యూటీ కలెక్టర్‌తో పాటు ఇతర సిబ్బంది అందుబాటులో ఉండి రైతుల నుంచి భూమి సమీకరించనున్నారు.

- అమరావతి, న్యూస్‌టుడే

ప్రజల జీవితాలతో ముడిపడిన పార్టీ సీపీఐ

పిడుగురాళ్ల: జెండాలు ప్రదర్శిస్తున్న నాయకులు

సత్తెనపల్లి, మాచర్ల, మాచవరం, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : సీపీఐ వందేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం పట్టణంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కోశారు. వివిధ ప్రాంతాల్లో జెండాలు ఆవిష్కరించారు. పార్టీ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, పట్టణ కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీనివాస్, తాండవకృష్ణ, రాంబాబు, శేషయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ★ సీపీఐ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ప్రజా జీవితాలతో ముడిపడిన ఉద్యమాల ధారగా కలిసిన పార్టీ అని మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్లలో వీరన్నా భవనం, కారంపూడిలో బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పతాకాలు ఆవిష్కరించారు. కేక్ కోసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాచర్ల, కారంపూడికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ★ క్రోసూరు నాలుగురోడ్ల కూడలిలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాస రావు, నరసింహారావు, శ్రీనివాసరావు, యాదగిరి మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. ★ సీపీఐ వందేళ్ల కార్యక్రమాన్ని శుక్రవారం మాచవరంలో ఆ పార్టీ నేతలు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల సమీపంలోని పార్టీ జెండాను మండల కన్వీనర్ ఎన్.యలమంద ఆవిష్కరించారు. ★ కరాలపాడులో అమరవీరులను స్మరించుకుందాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీఐ నాయకులు జెండాలు పట్టుకొని ప్రధానరోడ్డులో ప్రదర్శన నిర్వహించారు.

సత్తెనపల్లి: కేకు కోస్తున్న నాయకులు

బడుగుల ఆశాజ్యోతి వంగవీటి రంగా

సత్తెనపల్లి: రంగా విగ్రహం వద్ద కన్నా, నాయకులు

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, రెంటచింతల, మాచర్ల, రాజుపాలెం, అచ్చంపేట, న్యూస్‌టుడే: బడుగులు, బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని వడ్డవల్లి పోలేరమ్మ ఆలయం వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన రంగా వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ★ పిడుగురాళ్ల పట్టణంలో శ్రీకృష్ణదేవరాయ కాపుసేవాసంఘం, కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఐలాండ్ సెంటర్లో ఉన్న మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ రెంటచింతల జనసేన కార్యాలయంలో అభిమానులు షేక్ సైద, నాగిరెడ్డి, రాధా, మున్నా శ్రీను, బుజ్జి, వెంకయ్య, మహేష్, కిరణ్, జగదీష్ నివాళులర్పించారు. ★ మాచర్లలో వంగవీటి మోహనరంగా ఆశయాలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని భాజపా నాయకుడు సైదారావు అన్నారు. కారంపూడిలోని బస్టాండ్ సెంటర్లో ఆయన విగ్రహానికి రామాంజనేయులు, హనుమంతరావు, అల్లయ్య, రంగారావు, లక్ష్మయ్య, బాలకృష్ణ నివాళి అర్పించారు. ★ రాజుపాలెంలో విగ్రహానికి మండల కాపు సంఘం నాయకులు పులిబండ్ల సాంబశివరావు, నన్నపనేని కోటేశ్వరరావు, బొక్కా పుల్లారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ అచ్చంపేటలో మండల కాపు సంఘం ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంధం కోటేశ్వరరావు, వీరభద్రరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: నివాళులర్పిస్తున్న నేతలు

పోలేరమ్మా.. చల్లగా చూడమ్మా

పెదకూరపాడు, న్యూస్‌టుడే: బుచ్చయపాలెం గ్రామ ఇలవేల్పు పోలేరమ్మ తల్లి రెండో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం తెదేపా జిల్లా మాజీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పోలేరమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కమ్మారి వెంకటేశ్వర్లు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. నేతలు పూర్ణచంద్రరావు, పద్మజ, రమేష్, అప్పారావు, సత్యం, తులసిబాబు, రాంగోపాలరావు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

సీఐటీయూ మహాసభలు జయప్రదానికి వినతి

ఆహ్వాన పత్రిక విడుదల చేస్తున్న జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు

మాచర్ల, దుర్గి, (కారంపూడి), న్యూస్‌టుడే: ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి అంజనేయనాయక్ అన్నారు. శుక్రవారం రాత్రి మహాసభల ప్రచార జాతలో నాయకులు పాల్గొని మహాసభల గురించి వివరించారు. శ్రామిక, ప్రజా హక్కుల రక్షణ కోసం ఈ మహాసభల్లో జరిగే తీర్మానాల్లో కార్మికులు, కర్షకులు, ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహేష్, వెంకటరత్నం, సురేష్, వెంకట్రావ్, శోభన్ కుమార్, రమణ, కుమారి తదితరులు పాల్గొన్నారు. ★ వినుకొండలో నిర్వహించనున్న మహాసభను జయప్రదం చేయాలని ఆశాఖ జిల్లా కార్యదర్శి ఆంగోతు శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు.

పల్నాటి చరిత్రపై సినిమాలు తీయాలి

సినిమా చిత్రీకరణను ప్రారంభిస్తున్న గౌతమ్‌రెడ్డి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాటి చరిత్రను ప్రపంచానికి తెలిపేలా సినిమాలు తీయాలని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి తనయుడు గౌతమ్‌రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం మాచర్లలోని చెన్నకేశవస్వామి దేవాలయ సమీపంలో పద్మినీ సినిమాస్ నూతన నటులతో నిర్మిస్తున్న చిత్రాన్ని ప్రారంభించారు. ముందుగా సినిమా నిర్మాత శివప్రసాద్, దర్శకుడు పఠాన్ నాగూర్ ఖాన్‌తో కలిసి చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శకుడు మాట్లాడుతూ సినిమా పూర్తిగా పల్లెటూరు వాతావరణంలో ఉంటుందన్నారు. నూతన నటులు అజయ్, రేఖానిరోషాపై పాట సన్నివేశాన్ని చిత్రీకరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు దుర్గారావు, వజ్రం నాయక్, అక్బర్, అనంరాములు, చంటి, జాని తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించి న్యాయవాదుల ఆందోళన

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : న్యాయవాదులపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దాడులను నిరసిస్తూ పట్టణంలోని నాలుగు కోర్టుల విధులను బహిష్కరించినట్లు స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌కుమార్ చెప్పారు. కోర్టు ప్రాంగణంలోని న్యాయదేవత విగ్రహంవద్ద శుక్రవారం న్యాయవాదులు ఆందోళన చేశారు. కర్నూలు జిల్లా పత్తికొండలోని న్యాయస్థానంలో రాజ్యాంగ వ్యతిరేకంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు నినాదాలు చేశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బ్రహ్మానందరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

కార్మిక పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా రమేష్

వినుకొండ, న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీ కార్మిక పరిషత్ పల్నాడు జిల్లా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. వినుకొండ డిపో వద్ద ఆ సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా కొమ్మాలపాటి రమేష్ (వినుకొండ), కార్యదర్శిగా బొజ్జా నాగార్జున (నరసరావుపేట)తో పాటు కమిటీలో తొమ్మిది మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత వివిధ డిపోలకు కార్యదర్శులుగా ఎన్నికైన వారి పేర్లను ప్రకటించారు. కేసీహెచ్ శేఖరబాబు (నరసరావుపేట), పోట్ల చినపేరయ్య (వినుకొండ), అద్దంకి వరప్రసాద్ (చిలకలూరిపేట), ముసునూరి శేఖరబాబు (సత్తెనపల్లి) వారిలో ఉన్నారు.

నేత్రపరీక్షల పరికరం అందజేత

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: క్రోసూరు మండలం ఊటుకూరులోని ఎల్‌వీప్రసాద్ నేత్రవైద్యకేంద్రానికి కర్నల్ సత్యనారాయణరెడ్డి అత్యాధునిక నేత్రపరీక్షల యంత్రం శుక్రవారం అందజేశారు. ఈ కేంద్రంలో అన్నిరకాల కంటి పరీక్షలు చేస్తారని నెట్‌వర్క్ డైరెక్టర్ నిరంజన్‌కుమార్ తెలిపారు. యంత్రం అందజేసిన కర్నల్ సత్యనారాయణరెడ్డిని రాష్ట్ర తెదేపా మహిళా నాయకురాలు వేగుంటరాణి, గ్రామస్థులు అభినందించారు. ఈ యంత్రం ద్వారా కంటిలోపల నరాలను పరీక్షించవచ్చని దుర్గాభారతి, మల్లేష్‌లు పేర్కొన్నారు.

హెచ్చరిక బ్యానర్ ఏర్పాటు

అనుపాలెం (రాజుపాలెం), న్యూస్‌టుడే: అనుపాలెం సమీపంలోని బెల్లంకొండ బ్రాంచి కాలువలో మొసలి ఉందని, అటువైపు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు బ్యానర్ ఏర్పాటు చేశారు. కాలువకట్టపై మొసలి సంచరిస్తుందని గురువారం 'ఈనాడు'లో వచ్చిన వార్తకు జిల్లా అటవీశాఖాధికారి జి. కృష్ణప్రియ స్పందించారు. పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా బీటు అధికారి జానీబాషాను ఆదేశించారు.

నిత్యావసరాల పంపిణీ

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : క్రిస్మస్ సందర్భంగా మాచర్లలోని లెప్రసీ కాలనీలో 27 కుటుంబాలకు శుక్రవారం గ్రేస్ సర్వీస్ సొసైటీ సభ్యులు, వీఆర్వో వెంకట్రావ్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

పిడుగురాళ్ల: ది హెల్ప్‌టు హోప్లెస్ రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని లెనిన్‌నగర్, కొండమోడు, దేవరంపాడు గ్రామాల్లో పేద పిల్లలకు శుక్రవారం ఐదు కిలోల బియ్యాన్ని, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కలు.. పిక్కలు పట్టేస్తున్నాయ్

ఆకులగణపవరంలో ప్రధాన రహదారిపై శునకాలు

కొండమోడు, ఆకులగణపవరం(రాజుపాలెం), న్యూస్‌టుడే: గ్రామాల్లో వీధి కుక్కలు బెంబేలెత్తిస్తున్నాయ్.. గుంపులుగా రోడ్లపైకి చేరి పాదచారుల పిక్కలు పట్టేస్తున్నాయ్. ఇటీవల ఆకులగణపవరంలో పిచ్చికుక్క తొమ్మిది మందిని గాయపరచగా వారు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. బలిజేపల్లి, రెడ్డిగూడెం, మొక్కపాడు, ఉప్పలపాడు, కొండమోడు, పెదనెమలిపురి, చౌటపాపాయపాలెం తదితర గ్రామాల్లోనూ స్వైర విహారం చేస్తున్నాయి. వీధుల వెంట తిరుగుతూ కూరగాయలు, పండ్లు, ఇతర ఇంటి సామగ్రి అమ్మే చిరువ్యాపారులపై దాడి చేస్తున్నాయి. ప్రతిరోజూ ఏదో ఒక గ్రామంలో కుక్క కాటుకు గురవుతూనే ఉన్నారు. చీకటి పడిందంటే చిన్నారులను బయటకు పంపాలంటేనే తల్లిదండ్రులు జంకుతున్నారు. హోటళ్లు, మాంసం దుకాణదారులు వ్యర్థాలను రహదారి పక్క పడేయడంతో వాటిని తినేందుకు వచ్చి రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులను వెంబడిస్తుండటంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. వీధి కుక్కలకు కు.ని శస్త్రచికిత్స చేసి, వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించినా అటువంటి చర్యలేమీ పంచాయతీ అధికారులు చేపట్టడం లేదు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విజేతలకు జ్ఞాపిక అందజేస్తున్న పవన్‌కుమార్, తదితరులు

తాళ్లచెరువు(అచ్చంపేట) న్యూస్‌టుడే: మండలంలోని తాళ్లచెరువులో క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. వాలీబాల్‌లో సత్తాచాటిన విజేతలకు విచారణ గురువులు తుమ్మా మర్రెడ్డి, సహాయ గురువు పవన్ జ్ఞాపికలు, పతకాలు అందజేశారు. మహిళలకు పలు పోటీలు నిర్వహించారు.

నానో యూరియాపై అవగాహన

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: క్రోసూరు మండలం పీసపాడులో నానోయూరియా వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి వి.వేణుగోపాల్ డ్రోన్ ద్వారా నానో యూరియా మొక్కజొన్న పొలంలో పిచికారి విధానం గురించి వివరించారు.

పార్టీ పదవుల్లో తెలుగు మహిళలకు ప్రాధాన్యం

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా దుర్మార్గపు పాలనలో అడుగడుగునా దౌర్జన్యాలు, వ్యవస్థల నిర్వీర్యం, మహిళలపై జరిగిన ఆకృత్యాలపై గళమెత్తి పోరాటాలు చేసిన తెలుగు మహిళలకు పార్టీ పదవుల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన ముంతాజ్ శుక్రవారం క్యాంపు కార్యాలయంలో స్థానిక కూటమి నేతలతో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముంతాజ్‌ను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, 75త్యాళ్లూరు పీఏసీఎస్ ఛైర్మన్ ఏటుకూరి రత్నకుమార్‌లు దుశ్శాలువాతో సత్కరించారు.

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాచర్ల మండలం రేగులవరం తండాకు చెందిన సభావత్ జబ్బార్‌నాయక్ నియమితులయ్యారు. ఆయనను టీడీపీ నేతలు వజ్రంనాయక్, గునదలానాయక్, రాజ్‌కుమార్ నాయక్ తదితరులు అభినందించారు.

వాతావరణం వణికిస్తోంది..!

దగ్గు, జలుబు, జ్వరంతో ఆసుపత్రులకు బాధితులు

పెదకూరపాడు, క్రోసూరు, అచ్చెంపేట, న్యూస్‌టుడే

తీవ్ర జలుబుతో బాధపడుతున్న చిన్నారికి ఆవిరి పడుతున్న వైద్య సిబ్బంది

వాతావరణంలో వచ్చిన మార్పులు, ఉదయం, సాయంత్రం కమ్మేస్తున్న మంచు ప్రజలను వణికిస్తున్నాయి. సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు మించకపోవడం, చలిగాలులకు చిన్నారులు, వృద్ధులు జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి, చెవినొప్పి ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నారు. ఈపరిణామాలతో ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణం కంటే 40శాతం ఓపీ పెరిగిందని వైద్యాధికారులు చెబుతున్నారు. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నారు. రోజూ 150కిపైగా ఓపీలు ఉంటున్నాయి. అందులో దగ్గు, జలుబు, తీవ్ర ఆయాసం లక్షణాలతో సగం మందికి పైగా ఉంటున్నారు. కొందరు ఆసుపత్రుల్లోనే ఇన్ పేషెంట్లుగా వైద్య సేవలు పొందుతున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి: తెల్లవారు జామున ఇంటి నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు పొగమంచు, చలిగాలులకు దూరంగా మాస్క్, మంకీ టోపీ ధరించాలి. మూత్రపిండాల వ్యాధి, మధుమేహ, ఆస్తమా రోగులు, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారు చలి వాతావరణం, పొగమంచులో బయట తిరగరాదు. ప్రయాణాలు, ఇతర పనుల నిమిత్తం తప్పనిసరిగా బయటకు రావాల్సి వస్తే స్వెట్టర్లు, మాస్కులు, టోపీలు ధరించాలి. శీతలపానియాలు, చల్లని నీరు, ఐస్‌క్రీమ్‌లకు దూరంగా ఉండాలి. విపరీతమైన జలుబు, గొంతు నొప్పి, దగ్గు, జ్వరం ఊపిరి ఆడకపోవడం, ఆయాసం తదితర ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని వైద్యాధికారులు సూచించారు.

దమ్ము చక్రాలతో రోడ్లు ధ్వంసం

రూ.కోట్లు వెచ్చించి నిర్మిస్తున్న రోడ్లను దమ్ము చక్రాలు దుమ్ము చేస్తున్నాయి. మండలంలోని గురజాల, మాడుగుల, చర్లగుడిపాడు, జంగమహేశ్వరపురం తదితర గ్రామాల్లో రబీ సాగు చేపట్టారు. పొలాలను దమ్ము చేసేందుకు ట్రాక్టర్‌కు ప్రత్యేకంగా ఇనుప చక్రాలను అమర్చుతున్నారు. వాటితోనే రోడ్డుపై నడపడంతో తారు లేచి గుంతలు పడుతున్నాయి. ఇనుప చక్రాలతోపాటే బురద, మట్టి పెళ్లలు రహదారులపైకి వస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రైతులకు, ట్రాక్టరు యజమానులకు అవగాహన కల్పించి, తగిన చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

ఘనంగా వీర్‌బాల్ దివస్

చిన్నారులతో సీపీడీవో అపరంజ్ జ్యోత్స్న

దాచేపల్లి, మాచవరం, గురజాల, న్యూస్‌టుడే: దాచేపల్లి పట్టణ పరిధిలోని బ్రాహ్మణబజార్, నడికుడి ప్రాంతాలలో ఉన్న పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో వీర్ బాల్ దివస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీడీపీవోలు అపరంజ్ జ్యోత్స్న, వరలక్ష్మి పాల్గొన్నారు. చిన్నారులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సూపర్‌వైజర్ శ్రీలత, మెయిన్ స్కూల్ హెచ్ఎం శ్రీదేవి, వివిధ కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు. ★ మండలంలోని పిల్లుట్లలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో వేడుకలు శుక్రవారం నిర్వహించారు. దేశ సంపదైన పిల్లలను గౌరవించేందుకు జాతీయస్థాయి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి పి.రాజేశ్వరి, సూపర్‌వైజర్లు కె.కోటేశ్వరి, పి.అంజలి, శ్రీనివాసరావు, ప్రశాంత్‌కుమార్, విద్యాలయం ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

★ గురజాల మండలం జంగమహేశ్వరపురంలోని అంగన్‌వాడీ సెంటరులో శుక్రవారం సందడిగా నిర్వహించారు. పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. సూపర్‌వైజర్ రత్నకుమారి, టీచర్లు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఆలయంలో నిద్రించడానికి వెళుతూ దుర్మరణం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. కర్మకాండలు పూర్తిచేసి ఆలయంలో నిద్ర చేయడానికి వెళుతూ రోడ్డుప్రమాదంలో కుమారుడు మృతిచెందిన ఘటన శుక్రవారం రాత్రి పిడుగురాళ్ల మండలం అంజనీపురం సమీపంలో చోటుచేసుకుంది. దాచేపల్లి మండలం సారంగపల్లి అగ్రహారానికి చెందిన సంపతి వెంకట్రావమ్మ 16 రోజులు క్రితం మృతిచెందింది. ఆమె చిన్న కుమారుడు కోటేశ్వరరావు(43) శుక్రవారం రాత్రి బ్రాహ్మణపల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిద్ర చేయటానికి టీవీఎస్ మోపెడ్ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

వృద్ధుడి బలవన్మరణం

నాగార్జునసాగర్: ఉరేసుకొని ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన నాగార్జునసాగర్‌లో చోటు చేసుకుంది. దుర్గికి చెందిన నల్లమల్ల వెంకటేశ్వర్లు (65) తన కుమారుడితో మాచర్లలో నివాసముంటున్నాడు. ఇటీవల వెంకటేశ్వర్లు భార్య మృతి చెందడంతో ఆయన మనస్తాపానికి గురై గత వారం మాచర్ల సమీపంలోని పెద్ద కాలువలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా అక్కడున్న వారు రక్షించారు. శుక్రవారం నాగార్జునసాగర్‌లోని హిల్ కాలనీ కంకర మిల్లు మలుపు సమీపం నుంచి జలాశయానికి వెళ్లే దారిలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువు ఫిర్యాదు తో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భార్య ఉసురు తీసిన మనస్పర్థలు

నకరికల్లు న్యూస్‌టుడే: నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన బుదాల పల్లవికి బెల్లంకొండ గ్రామానికి చెందిన జయపాల్‌తో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఇటీవల ఇద్దరి మధ్య చిన్న వివాదం జరిగింది. పల్లవిని భర్త పుట్టింట్లో విడిచివెళ్లాడు. అప్పటి నుంచి పల్లవి ఆహారం తీసుకోకుండా ఉండటంతో బీపీ తగ్గి కింద పడిపోయింది. నరసరావుపేట ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: క్రోసూరు అమరావతి బస్టాండ్ కూడలిలో ఈనెల 23న ఆటో ప్రమాదంలో గాయపడి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గారపాడు గ్రామానికి చెందిన కుంభా సుబ్బారావు మృతిచెందాడు. అతని మృతదేహానికి శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు క్రోసూరు ఎస్సై రవిబాబు తెలిపారు. గాయపడ్డ మరో వ్యక్తి క్రోసూరుకు చెందిన చింతకాయల రామకృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

(c) eenadu

ఈనాడు
పార్వతీపురం మన్యం
శనివారం డిసెంబరు 27, 2025

భవితకు బాట

ఇంటర్మీడియట్ తర్వాత ఏ కోర్సు చదివితే భవిష్యత్తు బాగుంటుందో తెలియజేసేందుకు 'దశ-దిశ' పేరుతో శుక్రవారం విజయనగరంలోని శ్రీచైతన్య కళాశాలలో 'ఈనాడు- కేఎల్ విశ్వవిద్యాలయం' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు.

వివరాలు.. 10 లో..

బీఈడీ దూరవిద్య కోర్సులో ప్రవేశాలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసు మహిళా ఉపాధ్యాయినులకు దూరవిద్య ద్వారా బీఎడ్‌లో ప్రవేశాలకు తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రకటన విడుదల చేసినట్లు డా. పీవీజీ ఆర్ఎస్ బీఎడ్ కళాశాల ప్రధానాచార్యుడు ఎన్.శ్రీనివాస మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 19లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

యాదవ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు' పెళ్లిపందిరి, యాదవ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబరు 2025 శనివారం), రేపు (28 డిసెంబరు 2025 ఆదివారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

ఇంతింతై.. ఆయుధమంతై

ఈనాడు, విజయనగరం

ఆంగ్లేయుల కాలంలో 1908లో సెంట్రల్ పోలీసు రిక్రూట్ స్కూల్‌ను స్థానికంగా ప్రారంభించారు. 1959లో పోలీసు రిక్రూట్ స్కూల్‌గా మారింది. 1991లో శిక్షణ కళాశాల స్థాయికి ఎదిగింది. 40 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇప్పటి వరకు 30 వేల మందికి పైగా కానిస్టేబుళ్లు, నాలుగు లక్షల మందికి పైగా సర్వీసు ఉద్యోగులు తర్ఫీదు పొందారు. ప్రశాంత వాతావరణంలో అన్ని వసతులతో కూడిన నాలుగు బ్యారెక్స్ ఉన్నాయి. నిరంతర విద్యుత్తు సరఫరా, సీసీ కెమెరాలతో సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.

ఇష్టపడి చదివారు.. కష్టపడి ప్రతిభతో కొలువు సాధించారు.. వేల మందితో పోటీపడి గెలిచారు.. లక్షలాది మందికి రక్షణగా నిలవనున్నారు.. ఆయుధాలుగా మారి నిందితుల ఆటకట్టించనున్నారు. పోలీసు శాఖలో కొత్తగా ఎంపికైన మహిళా కానిస్టేబుళ్ల శిక్షణకు విజయనగరంలోని పీటీసీ(పోలీసు ట్రైనింగ్ సెంటర్) వేదికైంది. 478 మందికి ఈనెల 22 నుంచి ప్రారంభమైన తర్ఫీదు తొమ్మిది నెలల పాటు సాగనుంది.

షూటింగ్‌లో తర్ఫీదుపొందుతున్న అభ్యర్థినులు

అధునాతన సౌకర్యాలు..

వాలీబాల్, క్రికెట్, టెన్నిస్, బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, స్కేటింగ్ వంటి క్రీడా వసతులు కల్పించారు. 24 గంటలు పనిచేసే ఆసుపత్రిలో ఇద్దరేసి వైద్యులు, నర్సులు అందుబాటులో ఉంటారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు నమోదు చేస్తారు. వ్యక్తిగత సమస్యలను పరిష్కరించేందుకు మహిళా అధికారిణులతో అంతర్గత కమిటీ ఉంటుంది. శారీరక దృఢత్వం కోసం అధునాతన వ్యాయామశాల, నెల్లిమర్ల మండలం సారిపాక వద్ద షూటింగ్ రేంజ్ ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ఓపెన్ ఆడిటోరియం, 200 మంది ఒకేసారి పాఠాలు వినేందుకు విశాలమైన గది, 300 మంది అభ్యర్థినులు భోజనం చేసే ఆహారశాల నిర్మించారు.

మోడల్ స్టేషన్..

సంకోచం, భయం లేకుండా విధులు నిర్వహించేలా మోడల్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేశారు. స్టేషన్, రికార్డులు, లాకప్ నిర్వహణ, నేర దర్యాప్తుపై అవగాహన కల్పిస్తున్నారు. డ్రైవింగ్ నేర్చుకోవడానికి, ఫైరింగ్ సాధనకు ప్రత్యేకంగా సిమ్యులేటర్లు పెట్టారు. దిన, వార పత్రికలు, న్యాయశాస్త్ర, వ్యక్తిత్వ వికాస పుస్తకాలతో గ్రంథాలయం అందుబాటులో ఉంది. సైబర్ క్రైం, ఆంగ్లం, ఎన్‌డీపీఎస్ చట్టం, ఆర్థిక నేరాలకు సంబంధించి కోర్సుల్లో వేంకటేశ్వర యూనివర్సిటీ, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ ద్వారా సర్టిఫికెట్ కోర్సులు అందుతాయి.

సిమ్యులేటర్ సాయంతో శిక్షణ

ఈ అంశాలపై తర్ఫీదు

- మానసిక-శారీరక ఆరోగ్యం
- చట్టాలపై అవగాహన, పరిజ్ఞానం పెంపు
- క్రమశిక్షణ
- ఆయుధాల వినియోగం
- సైబర్ మోసాలు, మాదక ద్రవ్యాలపై నిఘా
- అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- చోదకం
- సాంకేతికత

169 మంది..

నాతో పాటు 169 మంది అధికారులు, సిబ్బంది ఉంటారు. అభ్యర్థులను 20 స్క్వాడ్స్‌గా విభజించి శిక్షణ ఇస్తున్నాం. అవుట్ డోర్‌లో స్క్వాడ్ డ్రిల్, వెపన్ డ్రిల్.. ఇండోర్‌లో ఎనిమిది తరగతి గదులు, బోధనా పరికరాలు, డిజిటల్ తెరలు, ప్రొజెక్టర్లతో తరగతులు సాగుతాయి.

– రామచంద్రరాజు, ప్రిన్సిపల్, శిక్షణ కళాశాల

భయంతో కాదు.. బాధ్యతతో బోధించండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే సమయంలో ఉపాధ్యాయులు భయంతో కాకుండా అభిమానం, బాధ్యతతో వారికి చేరువై బోధించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి సూచించారు. సంక్షేమ శాఖల నేతృత్వంలో నడుస్తున్న గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు, ఏపీ మోడల్ పాఠశాలల ప్రధానాచార్యులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల ఉత్తీర్ణత లక్ష్యం కాదని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దినప్పుడే గురువుల బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించినట్లన్నారు. దగ్గరగా పరిశీలిస్తే వారిలో నైపుణ్యాలు తెలుసుకుని, ఆమేరకు తీర్చిదిద్దవచ్చన్నారు. కార్యక్రమంలో డీఈవో బ్రహ్మాజీ, గి.సం.శా డీడీ విజయశాంతి, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

రూ.21 కోట్లతో ఆసుపత్రుల ఆధునికీకరణ

గుమ్మలక్ష్మీపురం, మక్కువ, న్యూస్‌టుడే: సామాజిక ఆసుపత్రుల్లో అదనపు సౌకర్యాల కోసం భద్రగిరి ఆసుపత్రికి రూ.9 కోట్లు, కురుపాం వైద్యాలయానికి రూ.12 కోట్లతో ప్రతిపాదనలు చేపట్టినట్లు ఏపీఎంఎస్ఐడీసీ డీఈఈ ప్రసన్నకుమార్ తెలిపారు. భద్రగిరిలో నూతన భవన నిర్మాణం పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించి ఉపాధి సిబ్బందితో చర్చించారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని, నెల రోజుల్లో ప్రారంభానికి చర్యలు చేపడతామన్నారు. ఆయుష్ భవనాల మరమ్మతులకు మక్కువ ఆసుపత్రికి రూ.20 లక్షలు, దుగ్గేరుకు రూ.30 లక్షలు, చిన మేరంగికి రూ.25 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

పెద్దాసుపత్రిలో టిఫా స్కాన్

● జనవరి నుంచి సేవలు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

జిల్లా ఆసుపత్రిలో త్వరలో టిఫా స్కానింగ్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మాతా శిశు సంరక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం రూ.2.13 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ఏడు సెకండరీ వైద్యశాలల్లో టిఫా(టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫీటల్ ఎనామలీస్) స్కానింగ్ యంత్రాలను అందుబాటులోకి తెచ్చే చర్యలు చేపట్టింది. అందులో భాగంగా జిల్లా ఆసుపత్రికి పోటుతుండటంతో పేదలకు ఉచిత స్కానింగ్ సేవలు దరిచేరనున్నాయి. ప్రస్తుతం యంత్రం ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. నిపుణులు ఓసారి పరిశీలించాక జనవరి 1 నుంచి సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు.

టిఫా స్కాన్ యంత్రం

నిపుణుడిని నియమిస్తే..

జిల్లా ఆసుపత్రికి టిఫా స్కాన్ యంత్రం చేరింది. పేద ప్రజలకు ఉపయుక్తమైన సేవలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేసినా.. జిల్లా ఆసుపత్రిలో కొన్నాళ్లుగా రేడియాలజిస్ట్ నిపుణుడు లేరు. అల్ట్రా స్కాన్ వరకు వైద్యులు చేస్తున్నారు. టిఫా స్కాన్ చేయాలంటే విధిగా రేడియాలజిస్ట్ ఉండాలి. ఆ పోస్టు భర్తీ చేస్తేనే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది.

ఇదీ ఉపయోగం

జిల్లాలో ఏటా 10 వేలకు పైగా ప్రసవాలు జరుగుతున్నాయి. ప్రసవం వరకు గర్భిణులకు రక్త పరీక్షలు, స్కానింగ్ చేస్తుంటారు. అయిదో నెలలో టిఫా స్కాన్ చేస్తారు. ఈ స్కాన్‌తో లోపల బిడ్డ అవయవాల కదలికలు, ఎదుగుదల తెలుసుకోవచ్చు. జిల్లా ఆసుపత్రిలో ప్రతి నెల 300 వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. సాధారణ స్కాన్ చేసి గర్భంలోని బిడ్డకు ఏదైనా సమస్య ఉన్నట్లు వైద్యులు గుర్తిస్తే.. టిఫా స్కాన్‌కు సిఫార్సు చేస్తుంటారు. ప్రైవేటు స్కాన్ సెంటర్లలో ఈ పరీక్షకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు వసూలు చేస్తుంటారు. ప్రధానంగా గిరిజన ప్రాంత గర్భిణులు జిల్లా, ప్రాంతీయాసుపత్రులకు వస్తుంటారు. వీరికి ఆర్థిక భారం తప్పనుంది.

ఉన్నతాధికారులకు నివేదించాం..

రేడియాలజిస్ట్ పోస్టు కోసం ఉన్నతాధికారులకు నివేదించాం. వారి సూచన మేరకు ముందుకు వెళ్తాం.– జి.నాగభూషణరావు, నాగశివజ్యోతి, డీసీహెచ్ఎస్, ఆసుపత్రి పర్యవేక్షకులు

బాలల త్యాగాలు గుర్తించి ప్రోత్సహించాలి

● 'వీర్‌బాల్ దివస్'లో మంత్రి సంధ్యారాణి

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దిల్లీలో శుక్రవారం నిర్వహించిన 'వీర్‌బాల్ దివస్-2025' కార్యక్రమంలో జూమ్ కాన్ఫరెన్సులో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పార్వతీపురం కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. అంతకుముందు స్థానికంగా సైకిల్ ర్యాలీని మంత్రి ప్రారంభించారు. మహిళలు, బాలికలకు అత్యవసర సేవలు అందించేందుకు 'వన్‌స్టాప్ సెంటర్'కు మంజూరు చేసిన కొత్త వాహనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలవీరుల త్యాగాలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. పిల్లలకు చదువులతో పాటు నైతిక విలువలను నేర్పాలని సూచించారు. వయసు చిన్నదైనా, సంకల్పం పెద్దదైతే చరిత్రను మార్చవచ్చని వీర్‌బాల్ దివస్ గుర్తు చేస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించి, విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు. [illegible] కలెక్టర్ ప్రభాకరరెడ్డి, సబ్‌కలెక్టర్ వైశాలి, స్త్రీశిశు సంక్షేమశాఖ జేసీ శిరీష, జిల్లా మహిళా సంక్షేమ అధికారి కనకదుర్గ పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి, చిత్రంలో సబ్‌కలెక్టర్ వైశాలి తదితరులు

లక్ష్యానికి మించి ఆదాయం

● గనులశాఖ అధికారి శ్రీనివాసరావు

న్యూస్‌టుడే, పార్వతీపురం

జిల్లాలో లక్ష్యానికి మించి గనులశాఖ ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చిందని జిల్లా గనులశాఖ అధికారి ఎ.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ జిల్లా విభజన తర్వాత తమ శాఖ ఈ ప్రాంతంలో ఆదాయ కల్పనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. ఈ ఏడాది రూ.11 కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్దేశించగా, మరో మూడు నెలలు గడువుండగానే రూ.12.47 కోట్లు వచ్చిందన్నారు. మిగిలిన కాలంలో మరింత సాధిస్తామన్నారు.

ముఖాముఖి

39 క్వారీలకు అనుమతులు అవసరం

జిల్లాలో 39 నాన్ ఆపరేషనల్ లీజులకు అనుమతులు కావాలి. 38 గనులకు పర్యావరణ అనుమతులు, ఒక దానికి అటవీ అనుమతి రావాల్సి ఉంది. ఇందులో 17 కలర్ గ్రానైట్, 3 మాంగనీసు, 6 క్వార్ట్జ్, 13 రోడ్డు మెటల్ లీజులకు అనుమతులు రావాల్సి ఉందని ఆయన తెలిపారు.

ఇసుక రవాణాపై ఉక్కుపాదం

జిల్లాలో ప్రభుత్వం ఉచితంగా అందించే ఇసుకను మాత్రమే సేకరించాలని ఆయన చెప్పారు. ఎక్కడా ఇసుక లీజులు మంజూరు చేయలేదన్నారు. తవ్వకాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వంశధారలో ఇసుక మేటల తొలగింపునకు స్థలాలను పరిశీలించి, జిల్లాస్థాయి కమిటీకి అందజేశామన్నారు. అనుమతులు రాగానే ఇసుక రేవులు ఏర్పాటు చేస్తామన్నారు. నాగావళిలో ఇసుక తవ్వకాలకు ఎక్కడా అనుమతులు లేవన్నారు. ఎప్పటికప్పుడు నిఘా యంత్రాంగం ఇసుక తవ్వకాలపై నివేదికలు ఇస్తోందని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

రాబడి పెంపునకు చర్యలు

జిల్లాలో 80 క్వారీలకు అనుమతులు మంజూరవగా, వీటిలో 25 వరకు మూతపడ్డాయని తెలిపారు. రహదారుల పనులు లేకపోవడం, నిర్మాణాలు మందగించడం వంటి కారణాలతో మెటల్‌కు డిమాండు తగ్గిందన్నారు. రైల్వేశాఖ చేపట్టిన మూడో లైను పనులు కూడా పూర్తయ్యాయని, వీటన్నింటి నేపథ్యంలో క్వారీలు మూతపడ్డాయన్నారు. మిగిలిన క్వారీల్లో తవ్వకాల ఆధారంగా ఆదాయాన్ని పెంచుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

అభివృద్ధి వైపు.. జీసీసీ చూపు

న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం, మక్కువ

గిరిజన సహకార సంస్థ.. అభివృద్ధివైపు అడుగులు వేస్తోంది. మారుమూల గిరిశిఖర గ్రామాల ప్రజలతో మమేకమై, వారు పండించే ఉత్పత్తులను సేకరించి, మార్కెటింగ్ కల్పించి వారికి ఆదాయ మార్గాలు చూపేది. వైకాపా ప్రభుత్వ హయాంలో జీసీసీని పూర్తిగా గాలికొదిలేయడంతో ఆదాయం పెంచుకునే మార్గాలను విస్మరించి, లక్ష్యాలను చేరుకోలేక చతికిలబడింది. జీసీసీపైనే ఆధారపడిన గిరిజనులనూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటికి జవసత్వాలు తీసుకొస్తోంది.

గ్రామానికి వెళ్లి అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్న సిబ్బంది

'చిరు'సాయం

గిరిజనులు రాగులు, కొర్రలు, ఊదలు, గంటెలు, జొన్నలు వంటివి విరివిగా సాగుచేస్తున్నారు. జిల్లాలో సుమారు 5,500 ఎకరాల్లో పండిస్తున్నారు. గతంతో పోల్చితే వీటి వినియోగం పెరగడంతో ఏటా విస్తీర్ణం పెరుగుతోంది. వీటికి మార్కెట్ సౌకర్యం లేక అమ్మకాలకు అవస్థలు పడుతున్నారు. ఈ తరుణంలో జీసీసీ చిరుధాన్యాల కొనుగోలుపై దృష్టిసారించింది. ఇప్పటికే రాగులు, సామలు, కొర్రలు, గంటెలు సుమారు 5 టన్నులు కొని, సూపర్ బజార్లు, పట్టణ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు.

978 గ్రామాల్లో సర్వే

ఛైర్మన్, ఉన్నతాధికారుల సూచనలతో పార్వతీపురం డివిజన్ పరిధిలోని 95 డీఆర్ డిపోల పరిధిలో డీఎం రామారావు ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఉత్పత్తులు సేకరించే 9,147 మంది గిరిజన రైతులను గుర్తించారు. వీరికి 128 అవగాహన సదస్సులు నిర్వహించి, అటవీ ఉత్పత్తుల సేకరణ, నాణ్యత, దళారులు తూనికల్లో ఎలా మోసాలకు పాల్పడతారు వంటి అంశాలను వివరించారు. గ్రామాలకు వెళ్లి అటవీ ఉత్పత్తుల కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. దీంతో గిరిజనులకు వ్యయ, ప్రయాసలు తగ్గుతున్నాయి.

మంజూరైతే మేలు..

అటవీ ఉత్పత్తులు భద్రపర్చే డిపోలు, గోదాములు చాలావరకు శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షాకాలమొస్తే సరకులు తడిసి పాడవుతున్నాయి. డివిజన్ పరిధిలో 35 డిపోలు, 8 గోదాముల మరమ్మతులు, మొండెంఖల్లు, నంద, కూనేరులో మోడల్ డిపోలు నిర్మాణానికి, సూపర్ బజార్, వ్యాపార సముదాయం, డివిజనల్ కార్యాలయం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు.

అడ్వాన్స్ టెండర్లు..

'జీసీసీ.. అటవీ ఉత్పత్తులను కొంటున్నా.. అమ్మకాలకు అవస్థలు పడుతోంది. దీంతో అడ్వాన్స్ టెండరింగ్ విధానానికి శ్రీకారం చుట్టారు. సీజన్ వారీగా కొనే సరకులకు నెలకోసారి ముందస్తు టెండర్లు వేయనున్నారు. దీంతో లావాదేవీలు వేగంగా సాగే అవకాశం ఉంది. 'లక్ష్యాలను అధిగమించేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. డిపోలు, గోదాముల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం.' అని జీసీసీ డివిజనల్ మేనేజర్ రామారావు చెప్పారు.

నిఖిత.. వ్యాసరచన విజేత

పార్వతీపురం, న్యూస్‌టుడే: వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచింది. పట్టణంలోని వాసవీ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఎస్ఎం నిఖిత జిల్లాలో ప్రథమ స్థానం సాధించి.. రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. అక్కడా ప్రతిభ చూపించి ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రభాకరరెడ్డిని కలిశారు. నిఖితను కలెక్టర్ అభినందించారు.

విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

రెవెన్యూ క్లినిక్‌ల ఏర్పాటుకు ఉత్తర్వులు

పార్వతీపురం: జిల్లాలో రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్‌లను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిర్వహించేలా రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టరు ప్రభాకరరెడ్డి రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపేందుకు ప్రయోగాత్మకంగా 'రెవెన్యూ క్లినిక్'ను నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇదే విధానాన్ని ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌లో భాగంగా ప్రత్యేకంగా అమలుచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఫిర్యాదు పరిష్కారం ఏస్థాయిలో ఉందో తెలియజేసే వ్యవస్థ ఏర్పాటుచేయడంతో పాటుగా అంతిమంగా ఐవీఆర్ఎస్ విధానంలో పరిష్కారంపై అర్జీదారుని సంతృప్తస్థాయిని తెలుసుకోవాలని ఆదేశించారు.

అన్నపూర్ణమ్మకు ఎస్‌డీజీ పురస్కారం

బొబ్బిలి, రామభద్రపురం, న్యూస్‌టుడే: ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేసినందుకు రామభద్రపురం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సెంటర్ (సీడీసీ) ప్రాజెక్ట్ డైరెక్టర్ శతపతి అన్నపూర్ణమ్మ ఎస్‌డీజీ ఛాంపియన్ ప్రైజ్- 2025 పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆమె శుక్రవారం విషయం వెల్లడించారు. ఈనెల 28న నేపాల్ దేశం కాఠ్‌మండూలో పురస్కారం అందజేయనున్నారన్నారు.

అన్నపూర్ణమ్మ

చూడచెక్కని ద్వారం

సీతంపేట మండలం దోనుబాయి దరి సున్నపుగెడ్డకు వెళ్లే దారిలో చెక్క(ఉడ్)తో ఏర్పాటు చేసిన ముఖ ద్వారం ఆకట్టుకుంటోంది. సున్నపుగెడ్డ జలపాతానికి వెళ్లే దారిలో పర్యాటకులను ఆహ్వానించేలా దీన్ని ఏర్పాటు చేశారు. సందర్శకులు ఇక్కడ స్వీయ, బృంద చిత్రాలు తీసుకుని మధురానుభూతి పొందుతున్నారు. జలపాతం వద్ద కూడా సౌకర్యాలు కల్పించేలా నిర్మాణాలు చేపట్టాలని పర్యాటకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సీతంపేట

కరుణించమ్మా.. కప్పరమ్మ

కొండకు పూజలు చేస్తున్న గిరిజనులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గిరిజనుల సంప్రదాయ ఉత్సవాలైన కందికొత్తలు గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని ఇరిడి గ్రామ సమీపంలోని కొండపై వెలసిన ఆదివాసుల ఆరాధ్య దైవం కప్పరమ్మ తల్లికి ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ఊరేగింపులో భాగంగా డప్పు వాయించి సందడి చేశారు. సమీప గ్రామాల నుంచి అధిక సంఖ్యలో గిరిజనులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

డప్పు వాయిస్తున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

(c) eenadu

బౌండరీల హోరు.. బ్యాటర్ల హుషారు

ఈ క్లీన్ బౌల్డ్ చూశారా..

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ప్రజెంట్స్- ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)2025' క్రికెట్ పోటీలు విజయనగరంలోని విజ్జీ మైదానంలో మూడో రోజు శుక్రవారం ఉత్సాహంగా సాగాయి. హోటల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తొలి మ్యాచ్‌లో రాజా ఆర్ఎస్ఆర్‌కే. రంగారావు(బొబ్బిలి) కళాశాల జట్టుపై మిరాకిల్ ఇంజినీరింగ్ కళాశాల బృందం(భోగాపురం), గాయత్రీ డిగ్రీ కళాశాల(మన్యం)పై వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మన్యం), మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల(నెల్లిమర్ల)పై జీసీఎస్ఆర్(రాజాం), రాజా ఆర్ఎస్ఆర్‌కే. రంగారావు పీజీ కళాశాల(బొబ్బిలి)పై లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(జొన్నాడ), సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టుపై శ్రీవేదా జూనియర్ కళాశాల(గరివిడి) బృందం విజయాలు సాధించాయి.

SUKHIBHAVA Hospitals CARING FOR LIVES 17-15-90, Jonnaguddi Road, Beside Reliance Mall, BALAJI JUNCTION, VIZIANAGARAM AP 535002 Contact : 7901224433

EENADU SPORTS LEAGUE 2025

టాస్ వేస్తున్న హోటల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు

ఓంకార్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వీరే

అనంతాచారి

జీసీఎస్ఆర్‌కు భారీ గెలుపు..

మూడో మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న జీసీఎస్ఆర్ కళాశాల(రాజాం) నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 124 పరుగులు చేసింది. వి.మహేష్ 18 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టి 35 పరుగులు సాధించాడు. అనంత్ 12 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్‌తో 21 కొట్టాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ సైన్స్ అండ్ టెక్నాలజీ బృందం ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. 46 పరుగులకే కుప్పకూలింది.

అవంతి జట్టుకు వాక్ ఓవర్ విజయం

సీనియర్స్ విభాగంలో అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీ(భోగాపురం), సత్యరామా డిగ్రీ కళాశాల(చీపురుపల్లి) జట్ల మధ్య ఉదయం మ్యాచ్ జరగాల్సి ఉండగా.. సత్యరామా బృందం హాజరు కాకపోవడంతో అవంతి జట్టుకు వాక్ ఓవర్ లభించింది. దీంతో ఆ బృందాన్ని విజేతగా ప్రకటించారు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.net
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జూనియర్ విభాగంలో.. (గ్రౌండ్-II) — 27.12.2025 నేడు

★ ఉదయం 8.30 గంటలకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల (గజపతినగరం) V/s శ్రీ జి.సి.ఎస్.ఆర్. కళాశాల(జీఎంఆర్- రాజాం)

★ మధ్యాహ్నం 1 గంటకు: శ్రీచైతన్య జూనియర్ కళాశాల రామన్‌భవన్ (విజయనగరం) V/s శ్రీ వేదా జూనియర్ కళాశాల(గరివిడి)

★ ఉదయం 11 గంటలకు: మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(మిమ్స్- నెల్లిమర్ల) V/s అవంతీస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీ(భోగాపురం)

సీనియర్ విభాగంలో.. (గ్రౌండ్-I)

★ ఉదయం 8.30 గంటలకు: సీతం ఇంజినీరింగ్ కళాశాల (గాజులరేగ) V/s జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం(విజయనగరం)

★ ఉదయం 11 గంటలకు: శ్రీ జి.సి.ఎస్.ఆర్. జి.ఎం.ఆర్. కాలేజ్ (రాజాం) V/s లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (జొన్నాడ)

★ మధ్యాహ్నం 1 గంటకు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల(గుమ్మలక్ష్మీపురం) V/s శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల (మన్యం)

భలే మిరాకిల్..

సీనియర్స్ విభాగంలో జరిగిన మొదటి పోరులో టాస్ గెలిచి మిరాకిల్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు(భోగాపురం) రాజా ఆర్ఎస్ఆర్‌కే. రంగారావు(బొబ్బిలి) బృందాన్ని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 69 పరుగులు మాత్రమే చేసింది. తరుణ్(19), సురేష్ రైనా(20) పరుగులతో రాణించారు. అనంతరం బరిలోకి దిగిన మిరాకిల్ జట్టు ఒక వికెట్ కోల్పోయి 9 ఓవర్లలోనే 73 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. తిరుపతిరావు(31), జగదీష్(22) ఆకట్టుకున్నారు.

వెంకటేశ్వర సత్తా..

రెండో పోటీలో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన వెంకటేశ్వర ప్రభుత్వ కళాశాల(మన్యం) క్రీడాకారులు 3 వికెట్ల నష్టానికి 102 పరుగుల భారీ స్కోర్ చేశారు. మహేష్ 8 బంతుల్లోనే నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 28 పరుగులు చేశాడు. అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన గాయత్రీ డిగ్రీ కళాశాల జట్టు 6 వికెట్లు నష్టపోయి 63 పరుగులు మాత్రమే చేసి, ఓటమిని చవిచూసింది.

లెండి భారీ స్కోరు..

నాలుగో మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(జొన్నాడ) నిర్ణీత ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి 120 పరుగులు చేసింది. ఓంకార్ 6 ఫోర్లు, రెండు భారీ సిక్సర్లతో 57 పరుగులు సాధించాడు. అనంతరం బరిలోకి దిగిన రాజా ఆర్ఎస్ఆర్‌కె రంగారావు పీజీ కళాశాల(బొబ్బిలి) బృందం 46 పరుగులకే కుప్పకూలింది. ఓంకార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

శ్రీవేదా విజయభేరి

జూనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీవేదా జూనియర్ కళాశాల(గరివిడి) క్రీడాకారులు నిర్ణీత ఓవర్లలో 115 పరుగులు చేశారు. ఇందులో ఎక్స్‌ట్రాలే 40 ఉన్నాయి. లోకేష్ అత్యధికంగా 24 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల(సాలూరు) జట్టు పోరాడినప్పటికీ 74 పరుగుల వద్ద ఆగిపోయింది. కేవలం 3 పరుగులిచ్చి 4 వికెట్లు తీసిన అనంతాచారి(గరివిడి) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

జల విహారానికి మరో ఎనిమిది బోట్లు

పెదమజ్జిపాలెం(గంట్యాడ), న్యూస్‌టుడే: తాటిపూడి జలాశయంలో జల విహారానికి మరికొన్ని బోట్లు అందుబాటులోకి రానున్నాయి. వాటర్ స్పోర్ట్సు సింపుల్ సంస్థ ద్వారా ఇప్పటికే పది బోట్లు సమకూరాయి. తాజాగా మరో 8 బోట్లకు అనుమతులు వచ్చాయి. వాటిని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించనున్నారు. అనంతరం రూ.11.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న శౌచాలయం పనులను పరిశీలిస్తారని ఎంపీడీవో రమణమూర్తి తెలిపారు.

అనాథ బాలలకు కలెక్టర్ అండ

విజయనగరం అర్బన్, జామి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన జామి మండలం జన్నివలస గ్రామానికి చెందిన మైలపల్లి విజయ్(12), గౌతమ్(10)కు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి అండగా నిలిచారు. ఇల్లు మంజూరు, చదువుకునేందుకు ఆర్థిక సహకారంతో పాటు వసతిగృహంలో సీట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వారిద్దరూ తమ పెద్దమ్మ కొండమ్మతో కలిసి శుక్రవారం ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి ద్వారా కలెక్టర్‌ను జిల్లా కేంద్రంలో కలిశారు. బాలల దయనీయ పరిస్థితిని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. అన్నివిధాలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. వీరి చిన్నతనంలోనే తండ్రి క్యాన్సర్‌తో మరణించగా, తల్లి ఆరు నెలల క్రితం గుండెపోటుతో మృత్యువాత పడ్డారు. అప్పటి నుంచి ఇద్దరూ కొండమ్మ వద్ద ఆశ్రయం పొందుతూ జన్నివలసలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు.

దశ.. దిశ.. మార్చేది చదువే!

'ఈనాడు- కేఎల్ యూనివర్సిటీ' ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు అవగాహన

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ప్రపంచమంతా చదువుతోనే నడుస్తోంది. అది గేమ్ ఛేంజర్ లాంటిది. ఎక్కడ చదవాలి? ఎలా ముందుకెళ్లాలి.. నిర్ణయించుకుంటేనే ఉన్నతస్థాయికి ఎదగగలరని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. నగరంలోని శ్రీచైతన్య కళాశాలలో శుక్రవారం 'దశ-దిశ' పేరిట 'ఈనాడు- కేఎల్ డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పోటీతత్వంతో యువత ముందుకెళ్లాలని, అప్పుడే భవిష్యత్తు బాగుంటుందన్నారు. తెలివితేటలకు విజ్ఞానం తోడైతే నైపుణ్యాలు పెరుగుతాయని చెప్పారు. సృజనాత్మకతపై దృష్టి పెట్టాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యాభ్యాసం సాగాలన్నారు. హాజరైన విద్యార్థులకు యూనివర్సిటీ తరఫున కిట్లు, కూపన్లు అందజేశారు. లక్కీడిప్‌లో ఎంపికైన డి.లక్ష్మీహర్ష, బి.అశ్మితకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. శ్రీచైతన్య కళాశాలల కార్యనిర్వాహక సంచాలకుడు రఘు, కేఎల్ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ జె.వి.షణ్ముఖ కుమార్, చైతన్య కళాశాల జోనల్ ప్రిన్సిపల్ శ్రీధర్, 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న శ్రీచైతన్య కళాశాల విద్యార్థినులు

నైపుణ్యాలుంటేనే ఉజ్వల భవిత..

ప్రస్తుతం ఏఐ సాంకేతికత అన్ని రంగాల్లో ముందుకెళుతోంది. దానివల్ల ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమే. దేశంలో ఏళ్ల నుంచి సాఫ్ట్‌వేర్ రంగం ఉంది. ఓ ఐఏఎస్ కంటే ఎక్కువ జీతాలు తీసుకుంటున్నారు. వ్యవస్థకు అనుగుణంగా మారి, నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటే ఉజ్వల భవిత ఉంటుంది. ప్రపంచ దేశాలకు భారతదేశం గ్లోబల్ పవర్ కాబోతోంది. యువత ఎక్కువగా ఉన్న దేశం మనది. అందుకే పోటీ ఉంటుంది. అందులో ఎలా ముందుకెళ్లామన్నది కావాలి. సవాళ్లను అధిగమిస్తూ, లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే.. ఉన్నతస్థానంలో నిలవగలం. డిజిటల్ ప్రపంచంలో 15 ఏళ్ల క్రితమున్న టెక్నాలజీ ఈ రోజు లేదు. ఎంతో మార్పు వచ్చింది. దీనిని అందిపుచ్చుకోవాలంటే ఈ సాంకేతిక ప్రపంచంలో విద్యార్థికి కావాల్సింది ఫోకస్. చరవాణి ఉచ్చులో పడిపోతే భవిత అంధకారమవుతుంది.

– జె.వి.షణ్ముఖ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, కేఎల్ విశ్వవిద్యాలయం

కోర్సులపై అవగాహన

ఇంటర్ తర్వాత ఎలాంటి విద్యాభ్యాసం సాగిస్తే బాగుంటుందో తెలిపేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సంపూర్ణ అవగాహన పెంచుకోవడంతో బీటెక్ అనుబంధ కోర్సులపై పట్టు దొరుకుతుంది. అందొచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. పత్రికలు చదవడం, మారుతున్న కాలాన్ని అంచనా వేయడం, ఏఐ టూల్స్ తదితర అంశాల్లో లీనమవ్వాలి. ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నందుకు 'ఈనాడు- ఈటీవీ' బృందానికి ధన్యవాదాలు.

– శ్రీధర్, జోనల్ ప్రిన్సిపల్, చైతన్య కళాశాల, విజయనగరం

లక్కీడిప్‌లో గెలుపొందిన విద్యార్థులతో శ్రీచైతన్య, కేఎల్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి ఎస్.కె.వలి

ఆ ధోరణి మారాలి..

జీవితంలో నీకు ఆహ్వానం అందితే గెలిచినట్లే. నువ్వు దరఖాస్తు పట్టుకుని వెళితే వారు నిబంధనలు పెడతారు. జీతానికి పని చేయాల్సి వస్తుంది. ఎలాగోలా బతికేద్దాం.. ఎంతో కొంత సంపాదించాలన్న ధోరణి మారాలి. విజ్ఞానం, వ్యక్తిగత క్రమశిక్షణ, నైపుణ్యాలు అభివృద్ధి చేసుకున్న వారే విజయాలు సాధిస్తారు. ఏడాదికి 15 లక్షల మంది బీటెక్, ఎంటెక్ చదువుకుని బయటకువస్తే అందులో ఏడు లక్షల మందికే అవకాశాలు దక్కుతున్నాయి. విద్యార్థులకు అకడమిక్, జీవితం గురించి అవగాహన ఉండాలి. ప్రస్తుతం ఏఐ ట్రెండ్ సాగుతోంది. ఇందుకోసం గణితంపై పట్టు సాధించాలి. ప్రపంచంలో చాలా కంపెనీలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వాటి నుంచి బయటకు తీసుకెళ్లగలిగే వారిపైపే దృష్టి సారిస్తాయి.

– రఘు, కార్యనిర్వాహక సంచాలకుడు, శ్రీచైతన్య విద్యాసంస్థలు

ఖోఖో పోటీల్లో ప్రతిభ అద్వితీయం

పురుషుల విభాగంలో రెండో స్థానం సాధించిన జిల్లా జట్టుతో నిర్వాహకులు, అతిథులు

బాబామెట్ట, గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగిన ఎన్టీఆర్ మెమోరియల్ 58వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల ఖోఖో టోర్నమెంటు శుక్రవారంతో ముగిసింది. ఈ పోటీల్లో విజయనగరం జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. మొత్తం 27 జట్లు పాల్గొన్నాయి. 700 మంది క్రీడాకారులు తమ పోరాట పటిమను చాటారు.

'వైకాపాది అరాచక వాదం'

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళా

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, వారి అనుచరులు రాష్ట్రంలో రాజకీయ అరాచక వాదాన్ని పెంచేలా వ్యవహరిస్తున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకే సీఎం చంద్రబాబు పీపీపీ విధానాన్ని ప్రవేశపెట్టే యోచనలో ఉన్నారన్నారు. ఈ విధానంతోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యమని కేంద్ర మంత్రి జేపీ నడ్డా తన లేఖలో రాసిన విషయాన్ని గుర్తు చేశారు. ఓర్వలేని వైకాపా వాళ్లు కోటి సంతకాల పేరుతో గవర్నర్‌ను కలిసి తాము అధికారంలోకి వచ్చాక ప్రైవేటు భాగస్వాములను అరెస్టు చేస్తామనడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులెవరూ జగన్‌లా ప్రవర్తించలేదన్నారు. తీరు మార్చుకోకపోతే రాజద్రోహం కేసు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు కామునాయుడు, సన్యాసినాయుడు, గోవింద, సురేష్ బాబు, చీపురుపల్లి ఏఎంసీ అధ్యక్షుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

Individual Houses, అపార్ట్‌మెంట్ 2 BHK, 3 BHK flats, VUDA Plots బ్యాంకులోన్స్ చేయబడును. C:7207307421.

REAL ESTATE

HOUSE FOR SALE

పాతనాడు డాబాఇల్లు 133వ|| 2పోర్షన్ల ఇల్లు విజయనగరం కానుకుర్తివారి వీధి బోడెమ్మ బంగ్లా దగ్గర అమ్మకంకు కలదు ✆7989944612, 7702993989

LAND FOR SALE

18 ఎకరాలు దత్తి విలేజ్‌కి 1km దూరంలో (మామిడి తోట & జీడి తోట కలిపి) దత్తిరాజేరు (మం), విజయనగరం జిల్లాలో అమ్మకానికి కలదు ✆9959299234.

PLOT FOR SALE

160 to 600 SqYds VUDA Approved Plots Nr. PydiBhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

JOBS

Wanted Sales Executives with minimum 3 yrs experience. Qlf: Degree, 2 Whlr must. Hanuman Trading, Nr. Satyam Jn., VSP. ✆ 9951612567, 9182880239.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీనందు ప్లాట్స్ సేల్ చేయుట కొరకు అనుభవంగల * మార్కెటింగ్ ఏజెంట్స్ * మార్కెటింగ్ సీనియర్ హెడ్స్ కావలెను. పార్ట్ టైం/ ఫుల్ టైమ్ మంచి కమీషన్స్ & ఆకర్షణీయమైన బోనస్ ఇవ్వబడును. గృహిణులు రిటైర్డ్ ఉద్యోగులు కూడా ఈ అవకాశం పొందవచ్చు. ఫోన్ : 7995555557.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బస్సు కిందపడి వృద్ధుడి మృతి

కొత్తవలస, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలోనూ తన శక్తి మేరకు చిన్నపాటి పనులు చేసుకుంటూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్న ఓ వృద్ధుడిని రోడ్డు ప్రమాదం బలితీసుకుంది. ఈ ఘటన కొత్తవలస మండలంలో చోటుచేసుకుంది. సీఐ షణ్ముఖరావు వివరాల మేరకు.. నిమ్మలపాలేనికి చెందిన సంపర్తి పెదరామయ్య(69) కొత్తవలసలోని ఓ దుకాణంలో పనిచేసేవాడు. శుక్రవారం మధ్యాహ్నం పని ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో పట్టణ పరిధిలోని ఎస్.కోట రహదారిలో రైల్వేవారు తీసిన కాలువ గట్టుపై నిల్చున్నాడు. ప్రమాదవశాత్తూ జారి విశాఖ నుంచి ఎస్.కోట వెళ్తున్న ఆర్టీసీ బస్సు కింద పడడంతో వెనుక చక్రాలు ఆయన పైనుంచి వెళ్లిపోయాయి. దీంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఆయనకు భార్య అప్పలకొండ, ఇద్దరు కుమారులున్నారు. ఇంటి పెద్ద మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. భర్త మృతదేహాన్ని చూసిన అప్పలకొండ సొమ్మసిల్లి పడిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మృతదేహం వద్ద రోదిస్తున్న బాధితులు

వ్యాన్ ఢీకొని.. అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వ్యాన్ ఢీకొని ఓ వృద్ధుడు దుర్మరణం చెందిన ఘటన నగరంలో జరిగింది. రెండో పట్టణ ఎస్సై కనకరాజు వివరాల ప్రకారం.. బూడివీధికి చెందిన జంగం పైడితల్లి(75) శుక్రవారం సమీపంలోని ఆలయానికి వెళ్లి వస్తుండగా.. మూడు లాంతర్లు నుంచి కొత్తపేట వైపు వెళ్తున్న వ్యాన్ పల్లెవీధి కూడలిలో ఢీకొట్టింది. తీవ్రగాయాలు కావడంతో వాహన చోదకుడు వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మహారాజా ఆసుపత్రికి తరలించగా.. మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రాణం తీసిన మద్యం మత్తు

వంగర, న్యూస్‌టుడే: మద్యం మత్తు ఓ వృద్ధుడి ప్రాణం తీసింది. ఈ విషాదకర ఘటన వంగర మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. శివ్వాం గ్రామానికి చెందిన బలగ సత్యం నాయుడు(67) వ్యవసాయం చేసేవాడు. మద్యం తాగే అలవాటుంది. శుక్రవారం పూటుగా తాగి ఆ మత్తులో గడ్డి మందు తాగడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు గమనించి, శ్రీకాకుళం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. దీనిపై ఫిర్యాదు అందలేదని ఎస్సై షేక్ శంకర్ చెప్పారు.

సత్యంనాయుడు (పాతచిత్రం)

అప్పుల బాధతో ఆత్మహత్య

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన విజయనగరంలో జరిగింది. రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. బుంగవీధిలోని ఏనుగురాయి కాలనీకి చెందిన ఎ.వెంకటేష్(34) నాలుగేళ్ల క్రితమే భార్యను విడిచిపెట్టాడు. మళ్లీ రెండో పెళ్లి చేసుకున్నాడు. అనంతరం మద్యానికి బానిసై, అప్పుల పాలయ్యాడు. గురువారం వైఎస్ఆర్.నగర్‌లోని ఊటగెడ్డ సమీపంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. పోలీసులు చేరుకుని మృతదేహాన్ని మహారాజా ఆసుపత్రికి తరలించారు. అతడి సోదరుడు గౌరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కరకవలసలో పేలుడు పదార్థాల ధ్వంసం

వేపాడ, న్యూస్‌టుడే: వల్లంపూడి పోలీసు స్టేషనులో నిల్వ ఉంచిన సుమారు 15 టన్నుల పేలుడు పదార్థాలను శుక్రవారం ధ్వంసం చేశారు. 2018లో సోంపురం గ్రామం వద్ద తెలంగాణకు చెందిన లారీ చోదకుడు హెచ్.కొమరయ్య నుంచి స్వాధీనం చేసుకున్నవాటిని కరకవలస వద్ద దహనం చేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు సీఐ ఎల్.అప్పలనాయుడు తెలిపారు. బాంబు స్క్వాడ్ బృందం ఇన్‌ఛార్జి టి.శ్రీనివాసరావు, ఎస్సై సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి కేసులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరు అరెస్టు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశాలో కొనుగోలు చేసి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల మీదుగా తమిళనాడుకు తరలిస్తున్న 74 కిలోల గంజాయిని నర్సీపట్నం పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోదుగులపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జి.రేణుకతో సహా 8 మంది ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఒక కారు, రెండు స్కూటర్లు, 8 చరవాణులను సీజ్ చేశారు. పట్టుబడిన సరకు విలువ రూ.33.10 లక్షలు ఉంటుందని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు. పాడేరు మండలం దబ్బాపుట్టు గ్రామానికి చెందిన ఎ.రవికుమార్, చింతపల్లి మండలం చెర్లోపల్లికి చెందిన లలితకుమారి, గూడెంకొత్తవీధి మండలం పెదవలసకు చెందిన పి.మణికుమారి ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి, విజయనగరం జిల్లాకు చెందిన రేణుక, తమిళనాడులోని తంజావూరు వాసి సూర్యకాళిదాస్‌కు మధ్యవర్తుల ద్వారా విక్రయించారన్నారు. అక్కడికి తరలిస్తుండగా నర్సీపట్నం-తుని రహదారిలో శృంగవరం అటవీ ప్రాంతంలో పట్టుబడ్డారని చెప్పారు.

పలు స్టేషన్లలో కేసులు.. రేణుక బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసేది. గతంలో ఆమెపై కేసు నమోదు కావడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. సూర్యకాళిదాస్‌తో కలిసి ఏడాదిగా నర్సీపట్నంలోని శారదానగర్‌లో నివాసం ఉంటోంది. ఏజెన్సీలో కొనుగోలు చేసిన గంజాయిని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు శ్రీలంకకు తరలించేదని డీఎస్పీ తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	260	270

వరుస కట్టిన ధాన్యం వాహనాలు

సాలూరు మండలంలోని జనవరివలస గ్రామ సమీపంలోని ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ గోదాము ముందు ధాన్యం బస్తాలతో ట్రాక్టర్లు వరుస కట్టాయి. ఏటా ధాన్యం ఒప్పందంపై ఏపీ విత్తనాభివృద్ధి సంస్థకు మండలంలోని పలు గ్రామాల వారు అందిస్తుంటారు. ఇటీవల కోతలు పూర్తవడంతో వాహనాలు ఒక్కసారిగా రావడంతో సేకరణలో జాప్యంతో ఇలా వరుసలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది 37 వేల క్వింటాళ్ల సేకరణ లక్ష్యం కాగా, శుక్రవారం నాటికి 11,654 క్వింటాళ్లు సేకరించామని ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ మేనేజర్ పద్మ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేస్తున్న అప్పలనాయుడు తదితరులు

సీతంపేట, న్యూస్‌టుడే: ధాన్యం పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అప్పలనాయుడు, ఇతర ప్రతినిధులు కోరారు. శుక్రవారం సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వారు పీవో, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. దళారులు, మిల్లర్లతో రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. భామిని మండలంలోని వంశధార తీర ప్రాంతాల్లో నాటుబళ్ల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసేలా ట్రక్ షీట్లు ఇవ్వాలన్నారు. ఈ ప్రాంతం నుంచి ఏనుగులను తరలించాలని వినతి పత్రం అందజేశామన్నారు. బి.వెంకటరమణ, జి.వెంకటజగన్నాథరావు పాల్గొన్నారు. ఏడు వినతులు అందాయని, పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పీవో సంబంధిత అధికారులకు ఆదేశించారు.

స్వీయ రక్షణతో తీవ్రత తగ్గుముఖం

కిట్లు అందజేస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు, అధికారులు

పార్వతీపురం పట్టణం: స్వీయ రక్షణ పద్ధతులతో బోద వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని డీఎంహెచ్‌వో భాస్కరరావు తెలిపారు. శుక్రవారం హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్, లెప్రా సొసైటీ సౌజన్యంతో జిల్లాలోని 360 మంది ఫైలేరియా బాధితులకు చెప్పులు,రక్షణ కిట్లను ఆయన పంపిణీ చేశారు. స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. శుభ్రతపై కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ సంస్థను అభినందించారు. ప్రోగ్రాం అధికారులు జగన్మోహనరావు, వినోద్‌కుమార్, రఘుకుమార్, కౌశిక్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వైద్యాధికారి నగేష్ రెడ్డి పాల్గొన్నారు.

గోదాదేవికి పల్లకీ సేవ

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సీతానగరంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యుల ఆధ్వర్యంలో పాశురం, నక్షత్ర హారతి నిర్వహించారు. గోదాదేవికి మహిళలు పల్లకీ సేవ చేపట్టారు. – న్యూస్‌టుడే, సీతానగరం

ప్రశ్నలకు బదులిచ్చారు.. బహుమతి పొందారు

సాలూరులోని సత్యసాయి జూనియర్ కళాశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ క్విజ్ పోటీలు జరిగాయి. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సీహెచ్.కాత్యాయిని, ఎం.లక్ష్మీ విజయ, పీవీఎస్.దాక్షాయని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు ప్రసాద్, భాస్కరరావు, అధ్యాపకులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, సాలూరు

నీటి నిల్వలతో దోమల ప్రభావం

సూచనలిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

కొమరాడ, న్యూస్‌టుడే: నీటి నిల్వలుంటే దోమలు బెడద పెరిగి వ్యాధులు ప్రబలుతాయని డీఎంహెచ్‌వో భాస్కరరావు అన్నారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా శివినిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శుభ్రతపై ప్రజలకు పలు సూచనలు ఇచ్చారు. ఇంటింటా జ్వరాల సర్వే నిర్వహించాలన్నారు. చిన్నారుల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. యాప్‌ల ద్వారా ఆరోగ్య పరిస్థితులను ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. జిల్లా ఎన్‌సీడీ అధికారి జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ దూరం పచ్చదనం శూన్యం..!

న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నా.. క్షేత్రస్థాయిలో యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ఫలితం ఉండడం లేదు. ఏటా రూ.కోట్లలో పర్యావరణ పరిరక్షణకు వ్యయం చేస్తున్నా వాటి ఫలాలు అందడం లేదు. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏటా వేలాది మొక్కలు నాటుతున్నా ప్రయోజనం చేకూరడం లేదు. రక్షణ, పర్యవేక్షణ లేకపోవడమే కారణం.

తోటపల్లి కాలువ గట్టుపై నాటిన కొబ్బరి మొక్కలకు లేని కంచె

జిల్లాలో మొత్తం..

జిల్లాలో 15 మండలాల పరిధిలో 788 పనుల్లో భాగంగా ఈ ఏడాది 49,936 మొక్కలు నాటారు. ఒక్కో మొక్కకు సుమారు రూ.154, మొత్తం నాటిన వాటికి రూ.76.90 లక్షలు వ్యయం చేశారు.

ఇదీ ప్రస్తుత పరిస్థితి..

జిల్లాలో బ్లాక్ ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కల్లో చాలా వరకు కనుమరుగయ్యాయి. వీటి సంరక్షణ బాధ్యత గతంలో ఉపాధి వేతనదారులే చూసేవారు. కానీ ప్రస్తుతం వీటి సంరక్షణ మహిళా సంఘాలకు అప్పగించారు. అధిక శాతం మొక్కలు రక్షణ కరవై, నీరందక చనిపోయాయి. ఉపాధి క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ సైతం అంతంత మాత్రంగానే ఉంది.

నిలిచిన రక్షణ చర్యలు

గతంలో ప్రభుత్వం మొక్కల రక్షణ కోసం రూ.70 నుంచి రూ.100 వరకు వెచ్చించి కంచెలను ఏర్పాటు చేసేది. కానీ కొన్నేళ్లుగా ఉపాధి హామీ కూలీలే రక్షణ కంచెలు ఏర్పాటు చేసేందుకు మస్టర్ల రూపంలో నిధులు వ్యయం చేసేవారు. ఈ ఏడాది రక్షణ చర్యలు నిలిపివేశారు. దీంతో ప్రస్తుతం పూర్తిగా రక్షణ లేకపోవడంతో వాటి సంరక్షణ ప్రశ్నార్థకంగా మారింది.

వ్యయం ఇలా..

ఈ ఏడాది కాలువ, చెరువు గట్లు, సామాజిక స్థలాల్లో కొబ్బరి మొక్కలు నాటారు. ప్రభుత్వం వీటిని నర్సరీల నుంచి తీసుకొచ్చింది. పాలకొండ ప్రాంతానికి సంబంధించి శ్రీకాకుళం జిల్లా బారువ ప్రభుత్వ నర్సరీ నుంచి కొబ్బరి మొక్కలు కొనుగోలు చేశారు. ఒక్కో మొక్కకు రూ.60 చొప్పున వ్యయం చేశారు. రవాణాకు ప్రభుత్వం రూ.5 కేటాయించినా రూ.9.38 ఖర్చు చేశారు. గుంత తీసేందుకు రూ.60, మొక్క నాటేందుకు రూ.14 చెల్లించారు. ప్రతి నెలా ఒక్కో మొక్క పర్యవేక్షణకు రూ.15 చొప్పున చెల్లిస్తున్నారు. వేసవిలో మొక్కలకు ఒకసారి నీరు అందించేందుకు రూ.4.25 కేటాయించారు. ఇలా 24 తడులు ఉంటాయి.

వారిదే బాధ్యత

బ్లాక్‌ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కలకు సంబంధించి మహిళా సంఘాలదే బాధ్యత. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలి. రక్షణకు సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించలేదు.
–శ్రీహరి, ఏపీడీ, ఉపాధి పథకం

మండలం	పార్వతీపురం	కురుపాం	సాలూరు	పాలకొండ
నాటిన మొక్కలు	16,695	14,826	6,261	12,164

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	-8008566244
పాలకొండ	-8008574299
సాలూరు	-8008786820
కురుపాం	-9849044696

? పాలకొండ తహసీల్దారు కార్యాలయం ముందు వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలి. - **చక్రవర్తి, ఉద్యోగి** ★ పాలకొండ ప్రధాన రహదారిలో మూడు చోట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. **-రత్నరాజ్, నగర పంచాయతీ కమిషనర్** - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

ఎట్టకేలకు వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

పాలకొండ గ్రామీణం: టీచర్స్ కాలనీ, ఆంజనేయనగర్ కూడళ్లలో పేరుకుపోయిన వ్యర్థాలను నగర పంచాయతీ సిబ్బంది ఎట్టకేలకు తొలగించారు. 'ఈనాడు'లో ఇటీవల దీనిపై కథనం ప్రచురితమైంది. స్పందించిన కమిషనర్ రత్నరాజ్ సిబ్బందితో పూర్తిస్థాయిలో శుభ్రం చేయించారు.

పార్వతీపురం పుర కమిషనరుగా పావని

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం పురపాలక సంఘానికి కమిషనరుగా అనంతపురం మున్సిపాలిటీలో డిప్యూటీ కమిషనరుగా విధులు నిర్వహిస్తున్న డి.పావని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇక్కడి కమిషనర్ సెలవులో ఉన్నారు. డీఈ శ్రీనివాసరాజు పూర్తి అదనపు బాధ్యతలపై కమిషనరుగా వ్యవహరించనున్నారు.

భవనం నిర్మించారు.. సేవలు మరిచారు

బలిజిపేట మండలం వెంగళరాయపురంలోని పంచాయతీ కార్యాలయానికి భవనం నిర్మించి నిరుపయోగంగా వదిలేశారు. ఈ గ్రామాన్ని అంపావల్లి సచివాలయంలో విలీనం చేశారు. అది 2.5 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో వెంగళరాయపురం, జనార్దనవలస గ్రామస్థులు కార్యాలయ పనులకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఎంపీడీవో వాణిశ్రీని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు జనాభా ఎక్కువ ఉన్న గ్రామాల్లో గతంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. – న్యూస్‌టుడే, బలిజిపేట

పొంచి ఉన్న ప్రమాదం

గరుగుబిల్లి: తోటపల్లి పాత కుడి ప్రధాన కాలువ వద్ద తలుపులు ఎత్తిదించే యంత్రాల వద్ద ప్రమాదాలు జరగకుండా బ్రిటిష్ కాలంలో రక్షితగోడ నిర్మించారు. ప్రస్తుతం పూర్తిగా కూలిపోయింది. గుమ్మలక్ష్మీపురం, నీలకంఠాపురం, కురుపాం, మేరంగి వెళ్లేందుకు ఇదే మార్గం కావడంతో ప్రయాణికుల రద్దీతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏటా జట్టు సంస్థ ఛైర్మన్ డి.పారినాయుడు తాత్కాలిక మరమ్మతులు చేయిస్తున్నారు. ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వెలుగులు..ప్రసరించేనా!

పాలకొండలో పలుచోట్ల వీధి దీపాలు వెలగక ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు మరికొన్ని చోట్ల విద్యుత్తు దీపాలకు లతలు అల్లుకుని వెలుగులు ప్రసరించని పరిస్థితి నెలకొంది. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రహదారిలో విద్యుత్తు స్తంభంపై ఇవి అల్లుకుని దీపం కనిపించని పరిస్థితి. పలు చోట్ల ఈ రకమైన సమస్యలు ఉన్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ ఏఈ దేవీవరప్రసాద్ తెలిపారు.– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

'బోరు'మన్నా.. పట్టించుకోరా!

పాలకొండలో పలు చోట్ల చేతి పంపులు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తవీధిలో ఉన్న బోరు ఏడాదిగా మరమ్మతులు చేయకపోవడంతో పూర్తిగా తుప్పు పట్టిపోయింది. పోలీసు స్టేషన్ ఎదురుగా, గారమ్మకాలనీ, వెంకమ్మపేట గారమ్మతల్లి ఆలయం వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి రహదారి, కాపు వీధి, పెదకాపువీధి ఉన్నత పాఠశాల రహదారి తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరమ్మతులు చేయిస్తామని నగర పంచాయతీ ఏఈ దేవీ వరప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

వృథా స్థలం.. ఆదాయం కనం

పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద ఉన్న దక్షిణాముఖ ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన 22 సెంట్ల స్థలంతో దేవాదాయశాఖకుఆదాయం సమకూరడంలేదు. ప్రస్తుతం ఆ ప్రదేశాన్ని వాహనాలు నిలిపే ప్రాంతంగా వినియోగిస్తున్నారు. ఇక్కడ సెంటు భూమి విలువ రూ.50 లక్షల వరకు ఉంది. స్థలాన్ని లీజుకు ఇచ్చినా ఆదాయం సమకూరుతుందని పలువురు అంటున్నారు. స్థలం ఆక్రమణలకు గురవుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల అనుమతితో ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఈవో సూర్యనారాయణ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

కేసు ఉపసంహరించుకోవాలి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజుపై డిసెంబరు 24న అనకాపల్లిలో పీడీయాక్ట్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారని అది దుర్మార్గమైన చర్యని సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అన్నారు. దీనిపై శుక్రవారం మండలంలో గడసింగుపురంలో నిరసన తెలిపారు. మండల కార్యదర్శి కె.సీతారాం తదితరులు ఉన్నారు.

గ్రామానికి రోడ్డు నిర్మించండి

కురుపాం గ్రామీణం: కురుపాం మండలం ఉదయపురం పంచాయతీ రెల్లిగూడ, మల్లుగూడ, డ్యామ్‌గూడ గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంపై ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యుడు బి.స్టీవెన్ శుక్రవారం రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మాట్లాడుతూ...స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా నేటికీ గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాల కరవు బాధాకరమన్నారు. అధికారులకు గిరిజనం ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కలెక్టరేట్ ప్రాంగణం: మండలంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహాన్ని శుక్రవారం రైల్వే పోలీసులు గుర్తించారు. వారి వివరాల ప్రకారం.. మరిపివలస-గుచ్చిమి గ్రామాల మధ్య రైలు పట్టాలపై సుమారు 30 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి మృతదేహం పడి ఉండడాన్ని స్థానికుల సమాచారంతో ఆర్‌పీఎఫ్ పోలీసులు పరిశీలించారు. గులాబీరంగు టీ షర్ట్, నల్లని జీన్ ప్యాంటు ధరించి ఉన్నట్లు వెల్లడించారు. విశాఖ నుంచి రాయగడ వెళ్లే రైలు నుంచి జారి పడి ఉండొచ్చని భావిస్తున్నారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. హెచ్‌సీ రత్నకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నీటి వృథా.. మక్కువలో ఎక్కువ

మక్కువ, న్యూస్‌టుడే

మరమ్మతుకు గురైన చోట తవ్వి వదిలేసిన పైపులు

దశాబ్దాల కాలం కింద వేసిన పైపులు తుప్పు పట్టాయి. నిత్యం ఏదో ఒక చోట రంధ్రాలు పడి తాగునీరు వృథా అవుతోంది. సకాలంలో తాగునీరు అందక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇదీ మక్కువ మండలం పరిస్థితి.

మండలంలో 21 పంచాయతీల్లో 54 గ్రామాలు ఉన్నాయి. ఎక్కడా పూర్తిస్థాయిలో తాగునీరు అందడంలేదంటే అతిశయోక్తి కాదు. కొన్నేళ్లుగా తాగునీటి కుళాయిలు, రక్షిత మంచినీటి పథకాలకు మరమ్మతులు జరగక ఈ దుస్థితి ఏర్పడింది. 2005లో డబ్బూరువలస సమీపంలో రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేశారు. సువర్ణముఖి నదిలో బావి తవ్వి మోటార్ల సాయంతో ఆయా గ్రామాలకు తాగునీరు అందించాలనేది ముఖ్య ఉద్దేశం. అన్ని ప్రాంతాలకూ పైపులైన్లు వేసినా 12 గ్రామాలకు మాత్రమే నీరు సరఫరా అవుతోంది. అది కూడా పూర్తి స్థాయిలో జరగడం లేదని స్థానికులు చెబుతున్నారు. కాశీపట్నం, చప్పబుచ్చింపేట, కొయ్యానపేట గ్రామాలకు వెళ్లే ప్రధాన పైపులైన్లు మరమ్మతులకు గురై అవస్థలు తప్పడం లేదు.

ప్రతిపాదనలు పంపాం..

మక్కువ మండల కేంద్రంలోనే సమస్య తీవ్రంగా ఉంది. ఏ వీధిలో కూడా పూర్తిగా కుళాయిలు లేవు. భూమిలో పాతిన పైపులకు రబ్బర్ పైపులు అమర్చి నీటిని పట్టుకుంటున్నారు. నెలలో రెండు, మూడు చోట్ల ప్రధాన పైపులైన్లు రంధ్రాలు పడుతున్నాయి. నీరంతా వృథాగా పోతోంది. వీటిని బాగుచేసేందుకు వారానికి పైగా సమయం తీసుకోవడంతో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఎదురవుతోంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జోగారావు నాయుడు వివరణ కోరగా.. మరమ్మతులు చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, నిధులొస్తే పనులు చేసి, సక్రమంగా నీరందించేందుకు చర్యలు చేపడతామన్నారు.

సమాచార చట్టంపై అవగాహన

సాలూరు, న్యూస్‌టుడే: సబ్‌డివిజన్ పరిధిలోని వ్యవసాయాధికారులు, సిబ్బందికి శుక్రవారం అగ్రిల్యాబ్‌లో సమాచార చట్టంపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయశాఖ పౌర సమాచార అధికారి కె. శ్రీనివాస్ అధికారుల విధులు, సెక్షన్లు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. సహాయ సంచాలకులు సత్యవతి, సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల ఏవోలు, ఏఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీ శ్రీనివాస్

అభివృద్ధికి సహకరించండి

కలెక్టరును కలిసిన ఎన్జీవో సంఘం నాయకులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా ఎన్జీవో సంఘం నాయకుడు కిశోర్ నేతృత్వంలో కలెక్టరును కలిశారు. బుధవారం ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా శాఖ ఎన్నికలు జరిగిన విషయం విదితమే. నూతన కార్యవర్గం, పట్టణ నాయకులు కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్షుడు కిశోర్, కార్యదర్శి వీరాచారి, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పాలకొండ గ్రామీణం: మండలంలోని అరదలికి చెందిన బి.శంకరరావు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండడంతో సీఎం సహాయనిధిలో భాగంగా మంజూరైన రూ.1.60లక్షల చెక్కును ఎమ్మెల్యే జయకృష్ణ అందజేశారు. నాయకులు అప్పలనాయుడు, శ్రీధర్ పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి

కురుపాం గ్రామీణం: ఏజెన్సీలో ఆదివాసీ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి అన్నారు. ఈ నెల 16న ఆల్ ఇండియా ఆదివాసీ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర కమిటీ ఛైర్మన్‌గా లక్ష్మణమూర్తి, వైస్ ఛైర్మన్‌గా కె.సుబ్బారావు, కార్యదర్శిగా ఉమామహేశ్వరరావులను నియమించారు.

గ్రామ ముస్తాబుతో ఆరోగ్యం

గరుగుబిల్లి: 'గ్రామ ముస్తాబు' కార్యక్రమంతో అంతా ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ రామారావు అన్నారు. గొల్లవానివలసలో సర్పంచి నిర్మల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ★ **గుమ్మలక్ష్మీపురం:** వత్తాడలో తహసీల్దారు శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ ముస్తాబులో భాగంగా ర్యాలీ నిర్వహించారు.

కొత్త పంచాయతీలకు గ్రామసభలు

సీతానగరం: పరిపాలనా సౌలభ్యం కోసం గ్రామ పంచాయతీల పునర్విభజనకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో మండలంలో ముందుగా దరఖాస్తు చేసుకున్న దయానిధిపురం, వెన్నెల బుచ్చింపేట గ్రామాల్లో శుక్రవారం సభలు నిర్వహించారు. ప్రస్తుతం 35 గ్రామ పంచాయతీలు ఉండగా మరో 4 ఏర్పాటుకు ఎంపీడీవో ప్రసాద్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో దయానిధిపురం పంచాయతీ అనుబంధ గ్రామాలైన పూనుబుచ్చింపేట, జయంతిరాయపురాలను, అంటిపేటకు అనుబంధ గ్రామాలైన వెంకటాపురం, వెన్నెల బుచ్చింపేటలను, సూరంపేట పంచాయతీ అనుబంధ గ్రామాలైన మరిపివలస, చిన్నారాయుడుపేటలను ఒక పంచాయతీగా చేయాలని దరఖాస్తులో కోరారు. పెదభోగిల మేజరు పంచాయతీ నుంచి అప్పయ్యపేటను వేరుగా చేసి పంచాయతీగా గుర్తించాలని గ్రామస్థులు కోరారు.

కంది కొత్తల పండగ

భామిని: మండలంలో కంది కొత్తల పండగను గిరిజనులు ప్రారంభించారు. మణిగ ప్రాంతానికి చెందిన గిరిజనులు కొండదేవతలకు ప్రత్యేక పూజలు జరిపి, వేడుకలు ప్రారంభించారు. భామిని, బురుజోల, వడ్డంగి గ్రామాల్లో డప్పు వాయిద్యాలతో ఘనంగా పండగ నిర్వహించారు.

విద్యార్థులు సేవల్లో పాల్గొనాలి

పార్వతీపురం గ్రామీణం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య, విద్యారంగాలపై ఆసక్తి కలిగేలా విద్యార్థులు సేవలు అందించాలని జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి వై.నాగేశ్వరరావు సూచించారు. శుక్రవారం చినబొండపల్లి, వెంకంపేట, ఎమ్మార్‌నగరాల్లో పార్వతీపురం జూనియర్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సాగునీరు సరఫరా చేయాలి

వీరఘట్టం: తోటపల్లి ఎడమ, పాత కుడి కాలువల ద్వారా రబీలో అపరాల పంట సాగు చేసేందుకు నీటిని సరఫరా చేయాలని సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు కోరారు. వీరఘట్టం నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఏఈ రమణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చర్చించారు. ఏఈ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

కొఠియా గిరిజనులకు రక్షణ కల్పించాలి

సాలూరు, న్యూస్‌టుడే: కొఠియా వివాదాస్పద గ్రామాల గిరిజనులు ఆంధ్రాలోనే ఉంటామని చెబుతున్న కారణంగా వారి రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అని మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఒడిశా అధికారులు కొఠియా గ్రామాలపై ఎప్పటికప్పుడు దూకుడు ప్రదర్శిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. నాల్కో కంపెనీకి బాక్సైట్ తవ్వకాలకు సరిహద్దు గ్రామాల్లో అనుమతులిచ్చారని, సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా ఉంటే వాటిని అడ్డుకుని గిరిజనులను కాపాడేందుకు సీఎం, డిప్యూటీ సీఎం, గిరిజన మంత్రి వారికి భరోసా కల్పించాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాజన్నదొర

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన డొంకాడ

మంత్రి అచ్చెన్నాయుడుకు పుష్ప గుచ్ఛాలు అందిస్తున్న డొంకాడ

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా నియమితుడైన డొంకాడ రామకృష్ణ గురువారం రాష్ట్ర వ్యవసాయ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కె.అచ్చెన్నాయుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకటరావులను శ్రీకాకుళంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు డొంకాడను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, జి.సుదర్శనరావు, జి.శ్రీరామ్మూర్తి నాయుడు తదితరులు ఉన్నారు.

పంట కొనాలని నిరసన

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని వంతరాం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఉన్నప్పటికీ తీసుకోవడంలేదని దీంతో కల్లాలు, పొలాల్లోనూ పంట నిల్వ చేయాల్సి వస్తోందని శుక్రవారం రహదారిపై అడ్డంగా బస్తాలతో రైతులు బైఠాయించారు. బలిజిపేట-రాజాం మార్గంలో గంటసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న తహసీల్దారు బాలమురళీకృష్ణ, ఏవో శివగణేష్, ఎస్సై సింహాచలం రెండు రోజుల్లోగా కొనుగోలు జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించుకున్నారు.

రహదారికి అడ్డంగా ధాన్యం బస్తాలతో నిరసన తెలుపుతున్న రైతన్నలు

జాతీయ స్థాయిలో సత్తాచాటాలి

డీఈవోతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తాచాటాలని డీఈవో బ్రహ్మాజీరావు కోరారు. శుక్రవారం కార్యాలయంలో ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గ్రామ ముస్తాబు, విజన్ ఫర్ వేస్ట్ మేనేజిమెంట్ ప్రాజెక్టుతో ప్రతిభ చాటిన నర్సిపురం జడ్పీ పాఠశాల విద్యార్థులు రిషీంద్రనాయుడు, గుణవర్ధన్‌లను ఆయన అభినందించారు.

బలిజిపేటలో డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే, ఫ్రైడే కార్యక్రమంలో ఎంపీడీవో వాణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పరిసరాలు పరిశుభ్రంగా ఉంచినప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించి, కార్మికులకు సూచనలు ఇచ్చారు. కుండీల్లో నీటి నిల్వ ఉంచకూడదని, చెత్తను కాలువల్లో వేయకూడదన్నారు. పరిసరాల పరిశుభ్రతలో మహిళలే ముఖ్య పాత్ర వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్య, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేయిస్తున్న ఎంపీడీవో

(c) eenadu

ఇసుక యార్డు వద్ద ట్రాక్టరు యజమానుల ఆందోళన

ఇసుక రగడ!

- కేసులు నమోదు చేస్తున్నారని ట్రాక్టరు యజమానుల ఆందోళన
- ప్రైవేటు సైన్యం వెంటపడి వాహనాలు ఆపుతున్నారంటూ నిరసన

ఒంగోలు నగరంలో ఇసుక సరఫరా విషయంలో తమపై అకారణంగా కేసులు నమోదు చేస్తున్నారని ట్రాక్టరు యజమానులు రోడ్డెక్కారు. తాము ఇసుక రవాణా చేస్తుంటే ప్రైవేటు వ్యక్తులు వాహనాలు ఆపడంతో పాటు దాడులకు దిగుతున్నారని నిరసన తెలిపారు. జాతీయ రహదారి పక్కనున్న ఇసుక యార్డుకు శుక్రవారం ట్రాక్టరు యజమానులు భారీగా చేరుకుని ఆందోళనకు దిగారు. - ఈనాడు, ఒంగోలు

తాము నిర్ణయించిన ధరకే ట్రాక్టరు ఇసుక రూ.4 వేలుపైనే అమ్మాలని యార్డు నిర్వాహకులు పట్టుబట్టడంతో ట్రాక్టరు యజమానులతో వివాదం మొదలైంది. తాము పాలేరు నుంచి ఇసుక తీసుకొస్తుంటే యార్డుకు చెందినవారు దాడులకు దిగుతున్నారని ఒంగోలుకు చెందిన ట్రాక్టరు యజమానులు ఆరోపిస్తున్నారు. ఒంగోలు నగరానికి నాలుగు వైపులా ప్రైవేటు వ్యక్తులు కొందరు వాహనాలు ఆపడం ఎక్కువైంది. పలుసార్లు వివాదాలు చోటుచేసుకోవడంతో శాంతి భద్రతల సమస్యగా మారింది. భూగర్భగనులశాఖ అధికారులు, పోలీసులు ట్రాక్టరుకు రూ.10 వేలు నుంచి రూ.30 వేలు వరకు వసూలు చేయడంపై శుక్రవారం యజమానులు రోడ్డెక్కారు.

వారికి సెపరేటు

జిల్లాలో 400 ట్రాక్టర్ల వరకు ఇసుక రవాణా చేస్తున్నాయి. వీటిపై ఆధారపడి వందలాది మంది పనిచేస్తున్నారు. జరుగుమల్లి మండలానికి చెందిన ట్రాక్టరు వస్తే మాత్రం జిల్లాకు పెద్దన్నగా ఉన్న ప్రజాప్రతినిధి అండగా ఉండడంతో ఆ ట్రాక్టర్లను అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. నెల చివర ఒకటి, రెండు కేసులు పెడుతున్నారు. అదే ఒంగోలు, మద్దిపాడు, ఇతర ప్రాంతాలకు చెందినవి అయితే వెంటాడుతున్నారు.

పరిష్కారం చూపేది ఎవరు?

ఇసుక అధిక ధరకు కొనుగోలు చేయాల్సి రావడం, ప్రైవేటు సైన్యం దాడులతో శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడినా ఎవరికి పట్టడం లేదు. నెల్లూరు నుంచి ఇసుక రూ.650 ధరకు లారీ యజమానులు తెస్తున్నారు. అదే ఇసుకను ఒంగోలు యార్డు నిర్వాహకులు రూ.950కు అమ్ముతున్నారు. ఎవరైనా లారీ యజమానులు తీసుకొస్తే రూ.3 వేలు యార్డు నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. ఇసుక ధర విషయంలో సామాన్య ప్రజలు గగ్గోలు పెడుతున్నా ఎవరికి పట్టడం లేదు. ఒక్క ఒంగోలే కాదు జిల్లావ్యాప్తంగా అన్ని యార్డుల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

మా మంచి మర్రి చెట్టు

చిత్రంలో కనిపిస్తోంది కనిగిరి జిల్లాపరిషత్తు బాలికోన్నత పాఠశాల ఆవరణలోని వందేళ్ల నాటి మర్రి చెట్టు. దీనిని ఒకప్పుడు బాటసారులకు సత్రంగా ఉన్న సమయంలో నాటారు. కాలక్రమంలో సత్రం కాస్త బడిగా మారింది. దీని పక్కనే ఉన్న బావి కాల గర్భంలో కలిసిపోయినా చెట్టు మాత్రం చెక్కుచెదరకుండా ఉంది. చెట్టు నీడన వేలాది మంది విద్యాభ్యాసం చేశారు. ఉన్నత పదవులు అలంకరించారు. మరికొందరైతే విద్యాభ్యాసం, విద్యాబోధన, ఉద్యోగ విరమణ చేశారు. పాఠశాలలో ఏ కార్యక్రమం జరిగినా చెట్టు నీడే ఆధారం. మా మంచి మర్రి చెట్టు మరెందరికో అండ.. ఆశ్రయం.. ఆప్యాయత అందించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి

విద్యుత్తు తీగల సమీపంలోకి వెళ్లాలంటేనే ఎంతో భయపడిపోతాం. అలాంటిది వందల కిలోవాట్లు సరఫరా చేసే భారీ టవర్ల చుట్టూ మట్టిని అక్రమార్కులు తవ్వేసి కుప్పకూలేలా చేస్తున్నారు. పల్లెలకు విద్యుత్తు సరఫరా చేసే స్తంభాల చుట్టూ అడ్డగోలుగా తవ్వకాలు చేసేస్తున్నారు. టవర్లు, స్తంభాలు ఎప్పుడు మీదపడి తమ ప్రాణాలు పోతాయోనని రైతులు, ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రమాదం పొంచి ఉన్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదు. -ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

- విద్యుత్తు టవర్లు, స్తంభాల చుట్టూ తవ్వకాలు
- ప్రమాదంలో పడిన రైతులు, ప్రజల జీవితాలు
- మార్కాపురంలో మట్టి మాఫియా బరితెగింపు

మన్నే ముఖ్యం.. మనుషులు కాదు!

ఈనాడు పరిశీలన

దక్షిణాది పవర్ గ్రిడ్ పరిధిలో మన రాష్ట్రంతో పాటు తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు విద్యుత్తు సరఫరా చేసే టవర్లు మార్కాపురం ప్రాంతం మీదుగా వెళుతున్నాయి. చింతకుంట-ఎల్‌బీనగర్ మార్గంలోని టవర్ల సమీపంలో మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. టవర్లకు 50 మీటర్ల పరిధిలో ఎలాంటి తవ్వకాలు జరపకూడదు. వీటి సమీపంలోనే అడ్డగోలుగా మట్టి తవ్వేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని తెలియని పరిస్థితి నెలకొంది. ఒకవేళ టవర్ కూలిపోతే అయిదు రాష్ట్రాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయి అంధకారంలో చిక్కుకుంటాయి. ఒక టవర్‌ను పునరుద్ధరించాలంటే కనీసం నెల రోజుల సమయం పడుతుంది. ఎంతో కీలకమైన టవర్ల వద్ద మట్టి మాఫియా ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తోంది. దీనిపై పవర్ గ్రిడ్ అధికారులకు ఫిర్యాదులందడంతో వారు పరిశీలించారు.

టవర్ వద్ద తవ్వకాలను పరిశీలిస్తున్న అధికారి

పశ్చిమ ప్రకాశానికి చీకట్లే

జిల్లాలో పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి విద్యుత్తు సరఫరా అందించే దరిమడుగు చెరువు సమీపంలోని 220 కేవీ విద్యుత్తు టవర్ లైన్ వద్ద ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు టవర్ చుట్టూ నీరు చేరి భయపెడుతోంది. ఎప్పుడు విరిగిపడి మీద పడుతుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. టవర్ కూలిపోతే పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో చీకట్లు అలుముకుంటాయి. పల్లెలకు విద్యుత్తు సరఫరా చేసే 11 కేవీ లైన్లు వదలలేదు. దరిమడుగులో స్తంభాల వద్ద అడుగు మేర మట్టి ఉంచి మిగిలిందంతా తవ్వేశారు. అర కిలోమీటరు మేర ఇదే మాదిరి తవ్వేశారు. బోడపాడు సమీపంలో విద్యుత్తు స్తంభాల చుట్టూ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి.

టవర్ వద్ద తవ్వేయడంతో భారీగా చేరిన నీరు

స్తంభాల చుట్టూ మట్టిని తవ్వేశారిలా...

ఫిర్యాదు చేశాం

విద్యుత్తు టవర్ల చుట్టూ మట్టి తవ్వకాలు సాగిస్తుండడంపై పవర్ గ్రిడ్, ట్రాన్స్‌కో అధికారులు పరిశీలిస్తున్నారు. స్తంభాల చుట్టూ తవ్వేయడంపై రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాం. జిల్లా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి మట్టి అక్రమ తవ్వకాల కట్టడికి చర్యలు తీసుకుంటాం.

- కె.వెంకటేశ్వరరావు, ఎస్‌ఈ, విద్యుత్తుశాఖ

జిల్లాకు గోధుమ పిండి సరఫరా

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జనవరి కోటా కింద ఒంగోలు నగరంలోని పౌర దరల దుకాణాల ద్వారా కార్డుదారులకు పంపిణీ చేసేందుకు 48 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి కేటాయించినట్లు డీఎస్‌వో పద్మశ్రీ తెలిపారు. స్థానిక ఉత్తర బైపాస్‌లోని పౌర సరఫరాలశాఖ గోదాంలోని గోధుమ పిండి ప్యాకెట్లను శుక్రవారం ఆమె పరిశీలించారు. రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా జనవరి 2న కార్డుదారులకు పంపిణీ ప్రారంభించనున్నట్లు వివరించారు.

కేజీబీవీలకు అవుట్‌సోర్సింగ్ పోస్టులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీ పోస్టులను అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. జనవరి 2న నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఆ రోజు నుంచి జనవరి 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో నేరుగా సమగ్ర శిక్ష కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలి. జిల్లాలో టైప్-3 కేజీబీవీలు 28 ఉండగా, టైప్-4 పది ఉన్నాయి. టైప్-3లో 44, టైప్-4లో 61 పోస్టులు భర్తీ చేస్తారు. ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఏఎన్‌ఎం, అకౌంటెంట్, అటెండర్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, డే వాచ్‌మెన్, నైట్‌వాచ్‌మెన్, స్వీపర్, వార్డెన్, పార్ట్ టైమ్ లెక్చరర్లు, చౌకీదార్ పోస్టులు రిజర్వేషన్ నిబంధనల ప్రకారం నియామకాలు జరుపుతారు. జనవరి 12న ఎంపిక ప్రొవిజన్ సెలక్షన్ జాబితా ప్రకటిస్తారు. 23, 24 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

శాఖలు మూడు.. చోద్యం చూడు

మిల్లంపల్లె చప్టా వద్ద రాళ్లవాగు ఆక్రమణలను పరిశీలిస్తున్న తహసీల్దారు మంజునాథరెడ్డి, సిబ్బంది

- ఆక్రమణలపై రెవెన్యూ, జలవనరులు, పంచాయతీరాజ్ అధికారుల దాటవేత

సహజ వనరులను చెరబట్టి యథేచ్ఛగా అమ్మేస్తున్న కబ్జాదారుల నుంచి భూములు స్వాధీనం చేసుకోవడంలో రెవెన్యూ, జలవనరులు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు మూడుముక్కలాట ఆడుతున్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని విలువైన వాగు పోరంబోకు భూముల ఆక్రమణలతోపాటు ఏకంగా శ్మశానాలను సైతం వదలని అక్రమార్కులపై అధికారులు దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారు.

- సర్వే నంబరు 587-2లోని రాళ్లవాగు భూమి ఆక్రమణలపై 'ఈనాడు'లో శుక్రవారం రాళ్లవాగు...కనుమరుగు శీర్షికన ప్రచురితమైన కథనంపై స్పందించిన తహసీల్దారు మంజునాథరెడ్డి ఆక్రమణలు పరిశీలించారు. నాలుగెకరాలు ఆక్రమణకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీంట్లో ఇప్పటికే ఎకరా స్థలంలో ప్రైవేటు వ్యక్తులు ప్లాట్లు వేసి అమ్మేశారు. దీని ఎదురుగా 70 సెంట్ల భూమికి కంచె వేసి ఆక్రమించేశారు. దీనిపై నోటీసులివ్వాలని ఆదేశించారు.
- కొలుకుల రోడ్డులో సర్వే నంబరు 600లోని శ్మశాన భూమిని ఆక్రమించిన ప్రైవేటు వ్యక్తులు 37 సెంట్లు వెంచర్‌లో కలిపేసుకుని ప్లాట్లుగా అమ్మేశారు. ఏడాది కిందట సర్వే చేసి బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు ఇంతవరకు స్వాధీనం చేసుకోలేదు. హద్దులు చూపించామని, శ్మశానాన్ని స్వాధీనం చేసుకుని కంచె వేసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ అధికారులదేనని అప్పటి తహసీల్దారు జవాబిచ్చారు. భూమి స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్‌కు నివేదిక ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు.
- వాగులు కాలువలు ఆక్రమణలకు గురైతే సంబంధిత జలవనరులశాఖ అధికారులే చర్యలు తీసుకోవాలని, తాము హద్దులు మాత్రమే చూపిస్తామని తహసీల్దారు సమాధానమిచ్చారు. జీవో 188 ప్రకారం ఆక్రమణలపై రెవెన్యూశాఖాధికారులే చర్యలు తీసుకోవాలని జలవనరులశాఖ డీఈ రాంబాబు చెబుతున్నారు. ఎవరి పరిధిలో వారు చట్టానికి పని చెప్పాల్సింది పోయి ఒకరిపై ఒకరు నెట్టుకోవడం అక్రమార్కులకు మరింత ఊతమిస్తోంది.

-న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

జిల్లాలో ప్రతినెలా రూ.కోట్ల విలువైన టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిపోతోంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నల్లబజారుకు తరలిస్తూ పట్టుబడుతున్న బియ్యం ప్రజాపంపిణీకి చెందిందో... కాదో కనిపెట్టేందుకు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జిల్లాకు కిట్లు అందజేసింది. గతంలో బియ్యం పట్టుకున్నా గోతాల మార్పిడి, పాలిష్ చేయడం తదితర కారణాలతో రేషన్ బియ్యంగా నిర్ధారించుకోవడానికి సమయం పట్టేది. ఈలోగా నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా రేషన్ బియ్యం కాదని అధికారులతోనే చెప్పించి తప్పించుకున్న సందర్భాలున్నాయి.

- న్యూస్‌టుడే, కలెక్టరేట్

పీడీఎస్ బియ్యమా... ఇట్టే పట్టేస్తారు

ఎఫ్‌ఆర్‌కే ఐరన్ స్పాట్ పరీక్ష కిట్

70 శాతం మంది అమ్మేస్తున్నారు

జిల్లాలో మొత్తం 6.51 లక్షల రేషన్ కార్డులుండగా, ప్రతి నెలా సుమారు 9,500 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. కుటుంబంలో ఎంతమంది కుటుంబసభ్యులున్నా అయిదు కిలోల చొప్పున ఉచితంగా అందజేస్తున్నారు. పోషక విలువలతో కూడిన ఫోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన లేక ఎక్కువ మంది తినడం లేదు. సుమారు 70 శాతం మంది కార్డుదారులు రేషన్ డీలర్లు లేదా వ్యాపారులకు విక్రయిస్తున్నారు. కొందరు దళారులు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ తిరిగి కిలో రూ.12 నుంచి రూ.14లకు కొనుగోలు చేస్తున్నారు. వీరి నుంచి మిల్లర్లు బియ్యం కొనుగోలు చేసి పాలిష్ చేస్తున్నారు. వీటిని ఇతర ప్రాంతాలకు తరలించి కిలోకు రూ.35 నుంచి రూ.38 వరకు సొమ్ము చేసుకుంటున్నారు.

ఇలా గుర్తిస్తారు

రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా జిల్లాకు 11 ఎఫ్‌ఆర్‌కే ఐరన్ స్పాట్ పరీక్ష కిట్లు అంద జేసింది. వీటిని ఉపయోగించి బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయనున్నారు. తనిఖీల్లో పట్టుబడిన బియ్యాన్ని ర్యాపిడో కిట్లలోని రెండు రకాల రసాయనాలతో పరీక్షిస్తారు. ఎరుపు రంగులోకి మారితే రేషన్ బియ్యంగా నిర్ధారిస్తారు. ఇకపై ఎక్కడైనా బియ్యం పట్టుబడితే అప్పటికప్పుడు పరీక్షలు చేసి పీడీఎస్ బియ్యమో...కాదో తేల్చి కేసులు నమోదు చేయనున్నారు.

ఏం చెప్పాలన్నా మైకులోనే..

ఒక సమాచారం ప్రజలకు చేరవేయాలంటే సమావేశమో, కార్యక్రమమో ఏర్పాటు చేసి తెలియజేయాల్సి ఉంటుంది. కురిచేడు మండలం కాటంవారిపల్లె, పొట్లపాడు గ్రామాల్లో మాత్రం మైకులే సమాచారం చేరవేస్తాయి. రెండు గ్రామాల్లో కొంతమంది యువకుల కలిసి రూ.3 లక్షలతో ఊరంతా మైకులు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు ఏ విషయం తెలియజేయాలన్నా మైకుల ద్వారానే తెలియజేస్తారు. ప్రభుత్వ పథకాలు, పండగలు, పూజలు ఇలా ప్రతి చిన్న విషయం మైకుల ద్వారానే చేరవేస్తారు. సమాచారం తెలియజేయాలంటే ఇంటింటికీ వెళ్లి చెప్పాల్సిన పరిస్థితి నెలకొనడంతో సమస్యను అధిగమించడానికి మైకులు ఏర్పాటు చేసినట్లు యువకులు తెలిపారు. - న్యూస్‌టుడే, కురిచేడు

అరుదుగా... అందంగా

జీవ వైవిధ్యంలో సీతాకోకచిలుకలది ప్రత్యేకమైన పాత్ర. ప్రస్తుత వాతావరణ మార్పులతో ఇవన్నీ తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. చాలావరకు అంతరించిపోతున్న జాబితాలో కూడా ఉన్నాయి. అరుదైన జాతులుగా పేరొందిన పీకాక్ పాన్సీ (జునోనియా అల్మానా), కామన్ మోర్మన్ (పాపిలియో పాలిట్స్) జాతులకు చెందిన సీతాకోకచిలుకలు సాధారణంగా దక్షిణ ఆసియా, ఆఫ్రికన్ దేశాల్లో ఉంటాయని నాగులవరం సెక్షన్ పరిధి అటవీశాఖ డీఆర్వో ప్రసాద్‌రెడ్డి సూచించారు. శీతాకాలంలో నల్లమలలోని పంట పొలాలు, పిచ్చికబయళ్లలో ఎక్కువగా సంచరిస్తాయన్నారు. తాజాగా అర్ధవీడులోని చెన్నారాయుడి చెరువు సమీపంలో శుక్రవారం ఈ సీతాకోకచిలుకలు కనిపించాయి. -న్యూస్‌టుడే, అర్ధవీడు

4 వరకు గ్రామాల్లో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జనవరి 4వ తేదీ వరకు పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. 5న గ్రామ సభలు నిర్వహించి, స్వచ్ఛ గ్రామాలుగా ప్రకటించాలన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు 15వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి పథకాలు, పారిశుద్ధ్య నిర్వహణతోపాటు, క్లాప్ మిత్రలకు జీతాలు, విద్యుత్తు ఛార్జీల చెల్లింపునకు మాత్రమే ఖర్చు చేయాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

మందు ఇస్తేనే ముందుకు

యర్రగొండపాలెంలో ఆర్టీసీ బస్సు ఎదుట మహిళ వీరంగం

మద్యం తెచ్చిస్తేనే బస్సుకు దారిస్తానంటూ ఓ మహిళ వీరంగం సృష్టించింది. ఈ ఘటన యర్రగొండపాలెం పట్టణంలో శుక్ర వారం చోటుచేసుకుంది. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేశాయి. యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు బస్టాండు నుంచి ఓ ఆర్టీసీ బస్సు బయలుదేరింది. అదే సమయంలో మద్యం మత్తులో ఉన్న ఓ మహిళ బస్సుకు అడ్డంగా కూర్చుని నిలిపేసింది. మద్యం కావాలని, లేకుంటే బస్సును కదలనివ్వనని భీష్మించింది. దీంతో బస్సును అరగంటపాటు నిలిపేశారు. పరిస్థితిని గమనించిన స్థానికులు ఆమెను బలవంతంగా అక్కడి నుంచి రోడ్డు పక్కకు తరలించడంతో బస్సు ముందుకు కదిలింది. ఈమె నల్లమల అటవీ ప్రాంతంలోని ఓ గూడేనికి చెందిన మహిళగా భావిస్తున్నారు. ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదు. -న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం

జర్మనీ పిలుస్తోంది!

- నర్సింగ్ విద్యార్థినులకు కొలువుల ఆహ్వానం
- జిల్లావ్యాప్తంగా 298 మందికి ప్రయోజనం

నర్సింగ్ విద్యకు ప్రాధాన్యం పెరిగింది. నర్సింగ్ కోర్సు పూర్తిచేసినవారికి ఉద్యోగావకాశాలున్నట్లు పలు దేశాలు ప్రకటించడంతో వాటిని అందిపుచ్చుకునేవిదంగా కళాశాలలోనే ఉచిత శిక్షణ ఇస్తున్నారు. నర్సింగ్ కోర్సు చేసినవారికి ప్రభుత్వ ఉద్యోగం పొందడం అంత సులభం కాదు. దీర్ఘకాలం వేచిచూడకుండా ఉపాధి కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరేవారు. అక్కడ నైపుణ్యం బట్టి కనిష్ఠంగా రూ.10 వేలు, గరిష్ఠంగా రూ.20 వేలు వేతనం ఇచ్చేవారు. ప్రతిభతో సీటు సాధించి నాలుగేళ్లు చదివినా సరైన కొలువులు రాలేదని నిరాశ చెందేవారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతర్జాతీయస్థాయి ఉద్యోగాలకు మార్గం కల్పించింది.

-న్యూస్‌టుడే, ఒంగోలు వైద్యం

కళాశాలలోనే జర్మన్ భాష

జర్మనీలో దాదాపు లక్షకు పైగా నర్సింగ్ ఉద్యోగాలకు అవకాశాలున్నట్లు ప్రభుత్వానికి సమాచారం అందింది. దీంతో రాష్ట్రంలోని విద్యార్థినుల్లో ఆసక్తి ఉన్నవారిని జర్మనీ పంపి అక్కడ ఉద్యోగాలు ఇప్పించేందుకు ఒప్పందం చేసుకుంది. ఇందుకోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు ఉన్న కళాశాలలకు శిక్షకులను నియమించింది. ఒంగోలు నగరంలోని కళాశాలలో నాలుగు బ్యాచ్‌ల్లో కలిపి 298 మంది విద్యార్థినులున్నారు. నాలుగో సంవత్సరంలో 101 మంది చదువుతున్నారు. వీరు కోర్సు పూర్తి చేయగానే జర్మనీలో కొలువులు సాధించేందుకు అవకాశం ఉంది. బ్యాచ్‌కు 55 మంది చొప్పున ప్రతిరోజు మూడు బ్యాచ్‌లకు రెండు గంటలపాటు జర్మన్ భాష నేర్పిస్తున్నారు. ఏ 1, ఏ 2 లో నెలరోజులపాటు ప్రాథమిక స్థాయి బోధన కింద అక్షరాలు చదవడం, రాయడం, పదాలు పలకడంపై అవగాహన కల్పిస్తారు. మరో మూడు నెలలు బీ 2 ప్రొఫెషనల్ స్థాయిలో అనర్గళంగా మాట్లాడేవిధంగా తర్ఫీదు ఇస్తారు. దశలవారిగా ప్రక్రియ కొనసాగుతుంది. ఒక దశ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే రెండో దశలోకి ప్రవేశం కల్పిస్తారు. అన్ని దశలు పూర్తయ్యాక ప్రభుత్వమే జర్మనీలో ఉద్యోగం కల్పిస్తుంది.

రూ.3.10 లక్షల వేతనం

విద్యార్థినులకు జర్మనీలో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ ఇప్పిస్తున్నాం. ఉద్యోగం పొందిన వారికి నెలకు రూ.3.10 లక్షల వేతనం లభిస్తుంది. అకడమిక్ సబ్జెక్టుతో పాటు అదనంగా శిక్షణ ఉంటుంది. పాస్‌పోర్టు, వీసా ఇతరత్రా పనులన్నీ ప్రభుత్వం ద్వారానే జరుగుతాయి.

- పసుపులేటి సుమిత్రాదేవి, ప్రిన్సిపల్, నర్సింగ్ కళాశాల, ఒంగోలు

బాలికలపై లైంగిక దాడి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే : మాయమాటలు చెప్పి ఇద్దరు బాలికలపై ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. సభ్య సమాజం తలదించుకునే ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. యర్రగొండపాలెం మండలంలోని ఓ గ్రామంలో పిక్కిలి ఆంజనేయులు (50) కిరాణా దుకాణం నడుపుతున్నాడు. హైస్కూల్‌లో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు గురువారం మధ్యాహ్నం తినుబండారాల కోసం అతడి దుకాణం వద్దకు వెళ్లారు. ఇదే అదనుగా అతడు వారికి బిస్కట్లు, నగదు ఇస్తానంటూ మాయ మాటలు చెప్పి దుకాణం వెనుకనున్న తన ఇంట్లోకి తీసుకెళ్లాడు. నోట్లో వస్త్రాల్ని కుక్కి ఒకరి తరువాత మరొకరిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. కొద్దిసేపటి తర్వాత వారు తప్పించుకుని తల్లిదండ్రులకు సమాచారమివ్వడంతో శుక్రవారం యర్రగొండపాలెం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ అజయ్‌కుమార్ తెలిపారు. నిందితుడు ఆంజనేయులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

నెల్లూరు బస్టాండు వద్ద దుకాణాలకు విద్యుత్తు సరఫరా తొలగిస్తున్న సిబ్బంది

అద్దె చెల్లించకుంటే కరెంట్ కట్!

- బకాయిల వసూళ్లపై ఒంగోలు నగరపాలక సంస్థ దృష్టి

ఒంగోలు నగరపాలక సంస్థ ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి బకాయిలపై దృష్టిసారించింది. ఇంటి పన్నులు, కుళాయి పన్ను బకాయిలతోపాటు దుకాణ సముదాయాల అద్దె బకాయిల వసూళ్లపై చర్యలు ప్రారంభించింది. కరోనా సమయంలో వ్యాపారాలు లేనందున అద్దె మినహాయింపునివ్వాలని గతంలో వ్యాపారులు అర్జీ సమర్పించారు. వారి వినతిని ప్రభుత్వానికి పంపినా ఆమోదం లభించలేదు. అప్పటి నుంచి అద్దెలకుంటున్నవారు చెల్లింపులు నిలిపివేశారు. పాత బకాయిలు వడ్డీకి వడ్డీ పడుతూ పెరిగిపోయాయి. ఒక్క నెల్లూరు బస్టాండు అమరజీవి కాంప్లెక్స్ నుంచే రూ.3.50 కోట్లు వసూలు కావాల్సి ఉంది. కూరగాయల మార్కెట్‌లో సుమారు రూ.5 కోట్లు బకాయిలున్నాయి. వ్యాపారులకు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది వెళ్లి దుకాణాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. దుకాణాల ముందు పెట్టిన బోర్డులు స్వాధీనం చేసుకున్నారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

నాటి నిర్లక్ష్యం నేడు శాపం

2017లో అమృత్ పథకం కింద తెల్ల రేషన్ కార్డుదారులకు రూ.10 ప్రాథమిక రుసుం తీసుకుని కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. ఇలా నగరంలో 6 వేల కుళాయిలు వేశారు. నిబంధనల ప్రకారం 8 సులభ వాయిదాల్లో డిపాజిట్‌ను జమచేయాలి. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించకపోవడం, వసూళ్లకు పూనుకోకపోవడంతో బకాయిలు రూ.5 కోట్లు పేరుకుపోయాయి. ఆరు వేల కుళాయిల్లో 1,200 నుంచి మాత్రమే డిపాజిట్ వసూలైంది. అప్పుడే యజమానులకు అవగాహన కల్పించి కిస్తీల వారీగా వసూలు చేసి ఉంటే ఇప్పుడు ఒక్కసారి కట్టడం భారమయ్యేది కాదు.

సర్‌ఛార్జి నిధులు రాకపాయె

నగరపాలక సంస్థకు సర్‌ఛార్జి స్టాంప్ డ్యూటీ కింద నెలకు రూ.కోటిన్నర రావాల్సి ఉంది. రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఖజానాకు వెళ్లి అక్కడ నుంచి రావాల్సి ఉంటుంది. గత కొంతకాలంగా చెల్లింపులు నిలిచిపోయాయి. ప్రస్తుతం రూ.36 కోట్లు మేర నిలిచిపోయింది. గతంలో భవనాల క్రమబద్ధీకరణ కింద వచ్చిన రూ.10.5 కోట్లు విడుదల కాలేదు. ఆదాయ వనరులు మూసుకుపోయి దాదాపు రూ.60 కోట్ల మేర చెల్లింపులు నిలిచిపోయాయి.



(c) eenadu

అనవసర పరుగులు.. మలుపు తిరిగిన మ్యాచ్‌లు!

క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

న్యూస్‌టుడే, సంతనూతలపాడు

ఎస్‌ఎన్.పాడులోని ట్రిపుల్ ఐటీ కళాశాల మైదానంలో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్(ఈఎస్‌ఎల్)-2025 పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో శ్రీనాగార్జున ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల(ఒంగోలు), పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(ఒంగోలు), ఎస్ఎస్ఎన్. డిగ్రీ కళాశాల (ఒంగోలు) జట్లు విజయకేతనం ఎగురవేశాయి.

Medical Partner
వెంకటరమణ నర్సింగ్ హోమ్ (ప్రై) లిమిటెడ్
CARING YOUR LIFE

ఆఖరి బాల్‌కు సిక్స్ కొట్టి..: అనవసరంగా ఇచ్చిన ఎక్స్‌ట్రా పరుగులతో శ్రీహర్షిణి(ఒంగోలు) కళాశాల జట్టు ఓటమి పాలైంది. తొలుత శ్రీనాగార్జున ఆర్ట్స్ అండ్ సైన్సెస్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. ఎం.వినయ్ 25 బంతుల్లో 18 పరుగులు, ప్రవీణ్ 10 బంతుల్లో 13 పరుగులు, రవి 16 బంతుల్లో 11 పరుగులు చేశారు. వెంటనే బరిలోకి దిగిన శ్రీనాగార్జున కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 87 పరుగులు కొట్టి గెలుపొందింది. తొలుత నాగార్జున కళాశాల జట్టు 29 పరుగులకు 5 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. హర్షిణీ కళాశాల క్రీడాకారులు ఇచ్చిన అనవసర పరుగులతో మ్యాచ్ నాగార్జున కళాశాల చేతిలోకి వెళ్లింది. చివరి ఓవర్‌లో ఒక బాల్‌కు 4 పరుగులు చేయాలి. చేతిలో ఒక వికెట్ మాత్రమే ఉంది. ఆ సమయంలో జి.డేవిడ్ చివరి బంతికి సిక్సర్ కొట్టి నాగార్జున జట్టును గెలిపించాడు. నాగార్జున జట్టులో శ్రీకాంత్ 10 బంతుల్లో 13 పరుగులు, చేయగా ఒక వికెట్ తీయడంతో మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

గెలుపొందిన నాగార్జున ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల జట్టు (ఒంగోలు)

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

శ్రీకాంత్

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
— The Lloyd Group Initiative —
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
City Chalapathi Institute of Technology
AUTONOMOUS
MOTHADAKA CAMPUS
District Sponsor
QIS EDUCATIONAL INSTITUTIONS
ONGOLE
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT
ETV ఆంధ్రప్రదేశ్
Organised by
ఈనాడు

82 పరుగుల లక్ష్యాన్ని సులభంగా ఛేదించి..: రెండో మ్యాచ్‌లో కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల(కిట్స్ మార్కాపురం) జట్టు నిర్దేశించిన 82 పరుగులను పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(ఒంగోలు) కళాశాల జట్టు 7.2 ఓవర్లలోనే ఛేదించింది. ముందుగా పేస్ కళాశాల జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన కిట్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. కోటో 21 బంతుల్లో 25 పరుగులు, ఆర్.సుమన్ 23 బంతుల్లో 23 పరుగులు చేశారు. అనంతరం బరిలోకి దిగిన పేస్ కళాశాల జట్టు 7.2 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 86 పరుగులు చేసింది. ఎస్.వంశీకృష్ణ 23 బంతుల్లో 37 పరుగులు చేయగా, బ్రహ్మతేజ 17 బంతుల్లో 25 పరుగులు చేసి జట్టును గెలిపించారు. వంశీకృష్ణ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు.

విజయం సాధించిన పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల జట్టు (ఒంగోలు)

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

వంశీకృష్ణ

విజయకేతనం చూపుతున్న ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల జట్టు(ఒంగోలు)

భారీ తేడాతో ఎస్ఎస్ఎన్ విజయం..: మూడో మ్యాచ్‌లో ప్రభుత్వ మోడరన్ డిగ్రీ కళాశాల(యర్రగొండపాలెం) జట్టుపై ఎస్ఎస్ఎన్. డిగ్రీ కళాశాల జట్టు 57 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత టాస్ గెలిచిన యర్రగొండపాలెం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఎస్ఎన్ కళాశాల జట్టు 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 88 పరుగులు సాధించింది. రాజేష్ 26 బంతుల్లో 43 పరుగులు, సుధాకర్ 11 బంతుల్లో 14, భాను 19 బంతుల్లో 13 పరుగులు చేశారు. వెంటనే బరిలోకి దిగిన యర్రగొండపాలెం జట్టు 8.1 ఓవర్లకు 10 వికెట్లు కోల్పోయి కేవలం 31 పరుగులు మాత్రమే చేసింది. బౌలింగ్‌లో ఎస్ఎస్ఎన్ కళాశాల జట్టు క్రీడాకారుడు రాజేష్ 16 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. 43 పరుగులు, 4 వికెట్లు తీసినందుకు అతడు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

రాజేష్

నేటి మ్యాచ్‌లు (27.12.2025)

తొలి మ్యాచ్ (ఉదయం 9 గం॥లకు): రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్(వల్లూరు) V/s ఆదిత్య డిగ్రీ కళాశాల(ఒంగోలు).

రెండో మ్యాచ్ (ఉదయం 11 గం॥లకు): నాగార్జున డిగ్రీ కళాశాల(ఒంగోలు) V/s ఆంధ్రకేసరి విద్యాకేంద్రం డిగ్రీ కళాశాల(ఒంగోలు).

మూడో మ్యాచ్(మధ్యాహ్నం 1 గం॥కు): సామ్యూల్ జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(మార్కాపురం) V/s క్విస్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(ఒంగోలు).

రేపటి మ్యాచ్‌లు (28.12.2025)

తొలి మ్యాచ్ (ఉదయం 9 గం॥లకు): జి.ఆర్.కె.డిగ్రీ కళాశాల(ఒంగోలు) V/s రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్(వల్లూరు).

రెండో మ్యాచ్ (ఉదయం 11 గం॥లకు): పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ V/s నాగార్జున ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఒంగోలు).

మూడో మ్యాచ్(మధ్యాహ్నం 1 గం॥కు): విన్నర్ ఆఫ్ రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్(వల్లూరు) V/s ఆదిత్య డిగ్రీ కళాశాల(ఒంగోలు) V/s ఎస్.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల(ఒంగోలు).

పట్టణ వాసులకు మెరుగైన సేవలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని గుంటూరు పురపాలక ఆర్డీ హరికృష్ణ సిబ్బందికి సూచించారు. ఆయన శుక్రవారం గిద్దలూరు పురపాలక కార్యాలయాన్ని తనిఖీ చేసి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు చేపట్టాలని, నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎ.వి.రమణబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబర్ 2025, శనివారం), రేపు (28 డిసెంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

చిన్నమండెం, న్యూస్‌టుడే: కడప-బెంగళూరు ప్రధాన రహదారిలోని కేశాపురం చెక్‌పోస్టు వద్ద కారును ఖాళీగా వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ వాహనం ఢీకొంది. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ఒగురు ప్రవీణ్(33), మైసూరుకు చెందిన శ్రీకాంత్ యాదవ్(30) మృత్యువాత పడ్డారు. వీరిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. అంబులెన్స్ యర్రగొండపాలెం నుంచి బెంగళూరు వెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ రవీంద్రబాబును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

మత్స్యకారులకు అండ

టంగుటూరు, న్యూస్‌టుడే: మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనలో భాగంగా టంగుటూరు మండలంలోని తీర గ్రామాల మత్స్యకారులకు సంప్రదాయ వలలను శుక్రవారం పంపిణీ చేశారు. రూ.2,43,700 విలువైన ఏడు యూనిట్లను తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. యాభై ఏళ్లకే పింఛను అందేలా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఇంజిన్ బోట్లు, రాయితీపై రవాణా ఆటోలు సమకూర్చనున్నట్లు వెల్లడించారు. మత్స్యశాఖ జిల్లా జేడీ సీహెచ్ శ్రీనివాసరావు, ఎఫ్‌డీవో రవికుమార్, నాయకులు కసుకుర్తి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 140, రిటైల్ లైవ్ - 167, చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్- 276

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, ప్రకాశం జిల్లా

బహిరంగ వేలము పత్రికా ప్రకటన

ఒంగోలు పట్టణం నందలి రైతు బజార్లు స్వీయ స్థిరత్వ నిర్వహణ ఆదాయము సమకూర్చుకొనుట కొరకు ఈ క్రింది తెలియపరచిన షాపులు అద్దె ప్రాతిపదికన బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకు నిర్ణయించటమైనది. **తేదీ. 02.01.2026న ఉ. 11.00** గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డు, ఒంగోలు నందలి మీటింగ్ హాల్ నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

ఐటమ్ నెం.	రైతుబజార్ పేరు	వివరము	అప్‌సెట్ ధర్ (రూ.)	ఎస్టేట్ అధికారి మొబైల్ నెం.
1.	కొత్తపట్నం బస్టాండ్, ఒంగోలు	30 x 9 చ.అ. రూముషాపు కొరకు	6,000–00	91776 69180
2.	దిబ్బలరోడ్డు, ఒంగోలు	రైతుబజారులోని ఎస్టేట్ ఆఫీసర్ గది (12 x 9చ.అ)	5,000–00	91823 61311
3.	దిబ్బలరోడ్డు, ఒంగోలు	RO ప్లాంట్ గదిని (12 x 9 చ.అ)	5,000–00	
4.	దిబ్బలరోడ్డు, ఒంగోలు	ప్రస్తుత స్టోర్ రూము షాపు కొరకు (16.5 x 15 చ.అ)	3,000–00	

ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు కొరకు పైన పేర్కొన్న రైతు బజార్లలో ఎస్టేట్ అధికారి వారిని సంప్రదించగలరు.

తేది:27.12.2025
ఒంగోలు.

సం/- డిస్ట్రిక్ట్ అగ్రి ట్రేడ్ మరియు మార్కెటింగ్ అధికారి, ప్రకాశం

రైలు నుంచి పడి దుర్మరణం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: క్రిస్మస్‌కు సొంతూరుకు వెళ్లి.. నగరానికి తిరిగి వస్తుండగా రైలు నుంచి జారి పడి సెక్యూరిటీ గార్డు దుర్మరణం చెందాడు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం... ప్రకాశం జిల్లా అబ్బువరం గ్రామానికి చెందిన బి.నిమ్మలయ్య(56)కు భార్య, ఇద్దరు కుమార్తె ఉన్నారు. హైదరాబాద్ చర్లపల్లిలోని పెట్రోల్ బంక్ వద్ద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 24న స్వగ్రామానికి వెళ్లాడు. శుక్రవారం పిడుగురాళ్ల నుంచి పలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలులో చర్లపల్లికి బయలుదేరాడు. డోర్ వద్ద ఉన్న అతడు మౌలాలి సి క్యాబిన్ ప్రాంతంలో జారి కింద పడి మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సెల్‌ఫోన్, ఆధార్‌కార్డు ఆధారంగా మృతుడిని నిమ్మలయ్యగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో సత్తా

పురుషుల విభాగంలో మొదటి స్థానం పొందిన ప్రకాశం జిల్లా జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న గుడివాడ ఎమ్మెల్యే రాము తదితరులు

మహిళల విభాగంలో మొదటి స్థానం పొందిన జిల్లా జట్టుతో నిర్వాహకులు

గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎన్టీఆర్ మెమోరియల్ 58వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల ఖోఖో టోర్నమెంటు శుక్రవారం ముగిసింది. ఈ పోటీలలో పురుషుల విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు మొదటి స్థానం, విజయనగరం జిల్లా రెండవ స్థానం, విశాఖపట్నం జిల్లా 3వ స్థానం, శ్రీకాకుళం జిల్లా జట్టు 4వ స్థానంలో నిలిచాయి. మహిళల విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు మొదటి స్థానం, కృష్ణా జిల్లా రెండవ స్థానం, చిత్తూరు జిల్లా 3వ స్థానం, తూర్పుగోదావరి జిల్లా 4వ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. 13 ఉమ్మడి జిల్లాల నుంచి పురుషులు, మహిళల జట్లతో పాటు, ఏపీ పోలీస్ జట్టుతో కలిపి మొత్తం 27 జట్లు పోటీలో పాల్గొన్నాయి.

ఒంగోలులో ముమ్మర తనిఖీలు

ఒంగోలు నేరవిభాగం: నగరంలో పోలీసులు శుక్రవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్, రైలు నిలయం పరిసరాల్లో ఈ సోదాలు జరిగాయి. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు పేలుడు పదార్థాలు గుర్తించేందుకు వీలుగా బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ చీతాను ఈ తనిఖీలకు వినియోగించారు. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలతో పాటు పార్శిల్ కార్యాలయాలు, పార్శిళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడైనా, ఏవైనా అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఆర్ఎస్సై ప్రసాద్, డాగ్ హ్యాండ్లర్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

FLAT FOR SALE

B.K. ఎన్‌చాంటింగ్ ఎన్‌క్లేవ్ (గేటెడ్ కమ్యూనిటీ), రాంనగర్ ఒంగోలులో 3-BHK ఫ్లాట్, 1705Sft, NE కార్నర్ అమ్మకమునకు కలదు. సంప్ర:99499 11577

PLOT FOR SALE

ఒంగోలు నుండి పొదిలి వెళ్లే కర్నూల్ హైవేకి ఆనుకొని మరిచెట్లపాలెం ఆంజనేయస్వామి బొమ్మకి ఎదురుగా పెట్రోల్ పంపు/హోటల్ ఉపయోగపడే 40 సెంట్లు స్థలం. సెంటు.300000. Ph:9989445732

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767

LEASE/ RENT

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233

TO LET

COMMERCIAL

ఒంగోలు, EKB ప్రక్కన ZUDIO షోరూమ్ ఎదురు 2000 SFT బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 97409 03676.

JOBS

Wanted Civil Engineers & Supervisors, 3-5 yrs Exp in Buildings & CC Road Works. @ Gokavaram (A.P). Ph No:8888838677, 9422135347.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 76599 88728

రజా హిందూస్తాన్ నిధి బ్యాంకు ఒంగోలు బ్రాంచ్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అసిస్టెంట్ లోన్ ఆఫీసర్ కావలెను. ✆ 83282 81861

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు(M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం:అర్హత, అనుభవమునుబట్టి 16-35 వేల వరకు. 9394667788.

ప్రముఖ కంపెనీలో కాంట్రాక్టు పద్ధతిలో (గ్రౌండులెవల్ స్టాఫ్) ఎనీ క్వాలిఫికేషన్ సిస్టం ఆపరేటర్, సూపర్‌వైజర్స్, స్టోర్ హెల్పర్స్. 8341177761, 8019647888.

హైదరాబాద్ మేడ్చల్‌లో ప్రముఖ అంతర్జాతీయ ఆన్‌లైన్ డెలివరీ కంపెనీ గోడౌన్‌లోకి 10thచదివిన యువతీ,యువకులు కావలెను కటింగ్‌పోను 15,000 జీతం+ 2000 రూమ్ రెంట్. ✆ 9133822723/9989806121

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CO- SAM(Stressed Asset Management) డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 6362844637, E Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ -వేలం తేది మరియు సమయం : 12-01-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 11-01-2026, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ మలవర్తి మాధవరావు, తండ్రి : మలవర్తి వెంకటేశ్వర్లు, (A/c No. 282200AP00000960 & 282200ND00000022) బ్రాంచ్ ఆఫీస్ : ఈదర (28220), డిమాండ్ నోటీసు తేది.24-03-2025, ఈ అమ్మకం ప్రకటన జారీ చేసిన ప్రకారం తేది: 30-09-2025 నాటికి బకాయి రూ.11,15,549.20 పై. (అక్షరాల పదకొండు లక్షల పదిహేను వేల అయిదు వందల నలభై తొమ్మిది రూపాయల ఇరవై పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు, (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది: 18-08-2025

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.9503/2021, తేది.23.10.2021, రిజిష్టర్డు ఎమ్.ఓ.డి. నెం.8691/2023, తేది.25.08.2023 ప్రకారం శ్రీ మలవర్తి మాధవరావు, తండ్రి : మలవర్తి వెంకటేశ్వర్లు గారి పేరున గల ఆస్తి : ప్రకాశం జిల్లా, ముండ్లమూరు మండలం, ఈదర, డి.నెం.3-38 (అసెస్మెంట్ నెం.379), సర్వే నెం.276 లోని 72.888 చ॥గ॥లు లేదా 60.78 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణం గల భూమి మరియు అందు గల ఆర్‌సిసి రూఫ్‌డ్ నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : జవ్వాజి సుబ్బారావు గారి ఇల్లు - 41.00 చ॥అ॥లు, పడమర : వడ్డెంగుంట వెంకట చెంచు రామాచారి గారి ఇల్లు - 41.00 అ॥లు, దక్షిణం : రోడ్డు - 16.00 అ॥లు, ఉత్తరం : మాఘం గిరిజ గారి ఆస్తి - 16.00 చ॥అ॥లు.,	రూ. 13.10 లక్షలు	రూ. 1.31 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు:

1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధికృత అధికారి వారు నిర్ధారణచేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించెదరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా విస్తరించబడిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఫరుద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.
5. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.12.01.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
6. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 20-12-2025, ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

మామ చేతిలో అల్లుడి హత్య

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామంలో గురువారం అర్ధరాత్రి మామ చేతిలో అల్లుడు దారుణ హత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిమూలపు సురేష్(31) స్వగ్రామం ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామం. లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఆయనకు పెనమకూరు గ్రామానికి చెందిన చీకుర్తి శ్రీనివాసరావు కుమార్తె ఝాన్సీరాణితో 2017లో వివాహమైంది. సురేష్ దంపతులిద్దరూ విజయవాడలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. సురేష్ మద్యానికి బానిసై పిల్లలను సరిగ్గా చూడకపోవడంతో ఝాన్సీరాణి తమ పిల్లలను తండ్రి చీకుర్తి శ్రీనివాసరావు వద్ద ఉంచారు. ఆగస్టులో వీరి పాప అనారోగ్య కారణంతో మృతిచెందింది. డిసెంబరు 24న రెండో కుమారుడు దేవాన్ష్ సార్థక్ పుట్టినరోజు కావడంతో కేక్ తీసుకుని సురేష్ దంపతులు పెనమకూరు వచ్చి వేడుకలు చేసుకున్నారు. డిసెంబరు 25 క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు. గురువారం రాత్రి సురేష్(31) మద్యం తాగి పాప చనిపోవడానికి మీరే కారణమని అత్తమామలపై గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో శ్రీనివాసరావు పక్కనే ఉన్న చెక్కతో అల్లుడు సురేష్ తలపై బలంగా కొట్టాడు. సురేష్ తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, వైద్యులు పరిక్షించి సురేష్ మృతి చెందాడని తెలిపారు. పెనమకూరు వీఆర్వో శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పమిడిముక్కల సర్కిల్ సీఐ వై.చిట్టిబాబు గురువారం అర్ధరాత్రి కేసు నమోదు చేశారు.

విద్యుదాఘాతానికి యువ రైతు మృతి

పొట్టిపల్లె (కొమరోలు (గ్రామీణం), న్యూస్‌టుడే: కౌలుకు తీసుకున్న వ్యవసాయ పొలంలో నీటి తడులు పెట్టేందుకు వెళ్లిన ఓ యువ రైతు విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన పొట్టిపల్లెలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గిద్దలూరు మండలం గుమ్మళ్లపల్లెకు చెందిన గుమ్మళ్ల రామయ్య పొట్టిపల్లె గ్రామానికి చెందిన రైతు వద్ద పొలం కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఆయన కుమారుడు నాగరాజు గురువారం అర్ధరాత్రి సమయంలో పంటకు నీటి తడులు పెట్టేందుకు విద్యుత్తు వ్యవసాయ పంపు వద్దకు వెళ్లారు. అక్కడ నేలపై పడివున్న విద్యుత్తు తీగ తగిలి మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎస్సై నాగరాజు శుక్రవారం ఉదయం సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి భార్య రామేశ్వరి, తండ్రి రామయ్యను విచారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గిద్దలూరుకు తరలించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఏసీబీ దాడులపై పునర్విచారణకు ఉత్తర్వులు

దర్శి, న్యూస్‌టుడే: దర్శి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2013 మార్చి 28న జరిగిన ఏసీబీ దాడులకు సంబంధించి తిరిగి విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లా జేసీ రోణంకి గోపాలకృష్ణను విచారణాధికారిగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. అప్పట్లో భూముల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఆస్తుల రిజిస్ట్రేసన్ కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి వచ్చేవారు. దీనిని ఆసరాగా చేసుకుని ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన అప్పటి సీనియర్ సహాయకుడు ఎన్.కృష్ణమోహన్‌రావు, జూనియర్ సహాయకులు కె.భారతి, సిబ్బంది ఎల్.బాలేశ్వరి అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే 2013 మార్చి 28న ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. అనంతరం బాధితులు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడంతో కేసు హైకోర్టుకు చేరింది. న్యాయస్థానం ఆదేశాలతో పూర్తిస్థాయిలో తిరిగి విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

సీఎం, మంత్రి లోకేశ్‌పై పోస్టు

ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

కనిగిరి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లపై సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగతంగా అభ్యంతరకరమైన పోస్టు పెట్టడంతో కనిగిరి పట్టణానికి చెందిన డి.శ్రీనివాసులు అనే ఉపాధ్యాయుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తెదేపా నాయకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని... ప్రస్తుతం విచారిస్తున్నామని ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు.

'పేదల పక్షాన సీపీఐ నిరంతర పోరాటం'

పెద్దదోర్నాల: నినాదాలు చేస్తున్న సీపీఐ, నటరాజ్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పేదల పక్షాన సీపీఐ నిరంతరం పోరాటం చేస్తోందని ఆ పార్టీ నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు పూర్ణకంటి తిరుమలయ్య అన్నారు. పెద్దదోర్నాలలో ఆ పార్టీ కార్యాలయంలో అవరణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు విశ్వరూపాచారి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ అనేక ఆటుపోట్లను ఎదుర్కొందన్నారు. పేదలు, కార్మికులు, రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై పోరాటాలు సాగించిందన్నారు. అనేకమంది కమ్యూనిస్టు యోధుల రక్తతర్పణం చేయడంతో ప్రభుత్వాలు దిగివచ్చి లక్షలాది ఎకరాలు పేదలకు పంచిపెట్టాయన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రామయ్య, మస్తాన్, వెంకటేశ్వర్లు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

▶ మార్కాపురం, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తున్నామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ కాశిం అన్నారు. మార్కాపురంలో శుక్రవారం పార్టీ వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను నిర్వహించారు. స్థానిక పూలసుబ్బయ్యకాలనీ, పదో వార్డుల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. నాయకులు దుప్పట్ల కాశయ్య, రామయ్య, శ్రీను, రాము, కృష్ణారావు, పెద్దన్న, అల్లు రయ్య తదితరులు పాల్గొన్నారు.

▶ త్రిపురాంతకం: పేదల వెంట నడిచిన పార్టీ సీపీఐ అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మండల కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి తిరుమలయ్య, కో-ఆప్షన్ సభ్యుడు ఎం.ఎ.బేగ్, పట్టణ కార్యదర్శి కాశీం పాల్గొన్నారు.

▶ బేస్తవారపేట: సీపీఐ శత వసంతాల వేడుకలు శుక్రవారం మోక్షగుండంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు దాకాల పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి జోసెఫ్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం: జెండా ఆవిష్కరణ చేస్తున్న నియోజకవర్గ కార్యదర్శి కాశీం, నాయకులు

క్విజ్‌లో మెరిసిన విద్యార్థులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలో సన్‌షైన్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సి.సృంజయ్(9వ తరగతి) టి.హర్షవర్ధన్(10వ తరగతి) కె.ఆదిత్య(9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు రాజు కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ ఎస్.పద్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రాజు తదితరులు

మార్కాపురం

•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెంలోని 132 కె.వి. విద్యుత్తు కేంద్రంలో మరమ్మతుల కారణంగా ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు త్రిపురాంతకం మండల కేంద్రంతో పాటు సోమేపల్లి, గణపవరం, మేడపి విద్యుత్తు కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఆర్యవైశ్యులకు తెదేపాలో గుర్తింపు

బేస్తవారపేట: ఒంగోలు పార్లమెంట్ తెదేపా ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులైన బిజ్జల కిశోర్‌ను బేస్తవారపేటకు చెందిన తెదేపా క్లస్టర్ కో-ఇన్చార్జ్ బీసు అరుణకుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం కంభం పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. పశ్చిమ ప్రకాశం ప్రాంత ఆర్యవైశ్యులను గుర్తించి వారికి ఉన్నతస్థాయి పదవులు కేటాయించినందుకు గానూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

కిషోర్‌ను సత్కరిస్తున్న తెదేపా నాయకులు

అబ్బురపరిచే.. గానకోకిలలు

☛ రాష్ట్రస్థాయిలో రాణింపు

న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

చదువులతో క్షణం తీరిక లేకున్నా.. బృందగానంలోనూ వారు రాణిస్తున్నారు. శ్రావ్యంగా ఆలపిస్తూ రాష్ట్రస్థాయిలో సత్తా చాటుతున్నారు. మార్కాపురం పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు దేశభక్తి, జానపద గీతాలాపనలో బహుమతులు సాధించి మార్కాపురానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.

మార్కాపురం పట్టణంలోని జడ్పీ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎస్‌కె.ఫర్హానా, కె.నందిని, జి.ఝాన్సీ శంకరిశ్రీ, నాగసాయి అర్చన చదువుతో పాటు బృంద గీతాలాపనలో సత్తా చాటుతున్నారు. అదే సమయంలో జానపద నృత్యాల్లో శ్రద్ధ చూపుతూ మిగిలిన విద్యార్థినుల్లో స్ఫూర్తి నింపుతున్నారు. వారికి పాఠశాల సంగీత ఉపాధ్యాయులు డి.మస్తాన్‌వలీ ప్రత్యేక శిక్షణనిస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మైనంపాడు డైట్ కళాశాలలో నిర్వహించిన కళా ఉత్సవ్ గ్రూప్ పోటీల్లో మొదటి బహుమతి సాధించారు. అక్టోబర్ 24న విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లోనూ బృందగాన విభాగంలో మూడో స్థానంలో నిలిచి అబ్బురపరిచారు. వారికి పాఠశాల విద్యా కమిషనర్ విజయరామరాజు ప్రత్యేకంగా అభినందించారు. డివిజన్ స్థాయి జానపద, బృందగాన విభాగంలో పలు బహుమతులు గెలిచారు.

ఫర్హానా, నందిని, ఝాన్సీ శంకరిశ్రీ, సాగసాయి అర్చనను అభినందిస్తున్న పాఠశాల విద్యాశాఖ కమిషనర్

విభిన్న కళల్లో రాణించడమే లక్ష్యం

ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణిస్తే మంచి గుర్తింపు వస్తుంది. ముఖ్యంగా చిన్ననాటి నుంచే విభిన్న కళల్లో రాణించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా. ఈ మేరకు సాధన చేస్తున్నా. –నాగసాయి అర్చన, పదో తరగతి విద్యార్థిని

నిత్య సాధనే విజయ రహస్యం

నిత్యం స్నేహితురాళ్లతో కలిసి దేశభక్తి పాటలు సాధన చేస్తున్నాం. చదువుతో పాటు సమయం కేటాయిస్తున్నాం. మాకు సంగీత ఉపాధ్యాయులు సైతం ప్రత్యేక సహకారం అందిస్తున్నారు. – ఝాన్సీ శంకరశ్రీ, పదో తరగతి విద్యార్థిని

ప్రణాళికతో వెళితే మంచి ఫలితాలు

చదువులు, కళలకు సమయం కేటాయించి ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధ్యం. విద్యార్థి దశలోనే లలిత కళలు, జానపద నృత్యం, బృంద గానం వంటి వాటిపై దృష్టి సారించాలి. ఇవి జీవితాంతం ఉత్సాహంతో జీవించేందుకు ఉపకరిస్తాయి. – డి.మస్తాన్‌వలీ, పాఠశాల సంగీత ఉపాధ్యాయులు

ప్రయాణాల్లో భద్రతా నియమాలు తప్పనిసరి

త్రిపురాంతకం: రోడ్డు ప్రయాణాల్లో భద్రతా నియమాలు పాటించకుంటే భారీ జరిమానాలు తప్పవని త్రిపురాంతకం సీఐ అస్సాన్ హెచ్చరించారు. శుక్రవారం రాత్రి త్రిపురాంతకం మండల కేంద్రంలో స్థానిక ఎస్సై శివ బసవరాజుతో కలిసి పలు ఆటోలు, ద్విచక్ర వాహనాలను ఆపి భద్రతా నియమాలు పాటించని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలు వేశారు. ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్పెషల్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారుడితో మాట్లాడుతున్న సీఐ అస్సాన్, ఎస్సై శివ బసవరాజు

మెరుగైన సేవలతోనే గుర్తింపు

పొదిలి, న్యూస్‌టుడే: వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తేనే సిబ్బందికి గుర్తింపు లభిస్తుందని విద్యుత్తు శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పొదిలిలోని విద్యుత్తు ఉపకేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలోని విద్యుత్తు పరికరాల నిల్వలు, దస్త్రాలను తనిఖీ చేశారు. అనంతరం సబ్ డివిజన్‌లోని సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ఐవీఆర్ఎస్ విధానం ద్వారా ప్రజల నుంచే మన పనితీరు ఎలా ఉందో ప్రభుత్వం తెలుసుకుంటుందన్నారు. బాగా పనిచేస్తున్నారు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్న విషయాలపై సానుకూలత శాతం పెరగాలన్నారు. మీ మీ పరిధిలోని పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రధానంగా డీలిస్ట్‌పై దృష్టి సారించాలన్నారు. బిల్లులు పూర్తిస్థాయిలో వసూలైనప్పుడే సౌకర్యాలను మెరుగుపరచడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వివిధ కేటగిరీల్లో ఉన్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో దర్శి ఈఈ పి.శ్రీనివాసరావు, పొదిలి ఏడీఈ డి.హరిబాబు, ఏఈ మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఈ వెంకటేశ్వర్లు

వంగవీటి రంగా ఆశయ సాధనకు కృషి

రాచర్ల, న్యూస్‌టుడే : మాజీ ఎమ్మెల్యే, కాపు సామాజికవర్గ నాయకుడు వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు కృషి చేయాలని జనసేన మండల అధ్యక్షుడు పుట్టా బాలకృష్ణ అన్నారు. రంగా వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని అనుములపల్లి జంక్షన్ వద్ద ఉన్న విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రంగా పేద, బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం కోసం కృషి చేశారన్నారు. ఆ పార్టీ నాయకులు పగడాల కిశోర్, పుల్లారావు, ప్రభాకర్, రంగనాయకులు, పసుపులేటి బాలయ్య, రంగనాయకులు, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు

రైతన్నలకు ఉచిత అల్పాహారం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శుక్రవారం ఉదయం అల్పాహారాన్ని తహసీల్దారు ఎం.ఆంజనేయరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, బేస్తవారిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు బైలడుగు బాలయ్య, భూపాల్‌రెడ్డి, తెదేపా నాయకులు నంది శ్రీనివాసులు, దుత్తా బాల ఈశ్వరయ్య, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దారు ఎం.ఆంజనేయరెడ్డి, ఛైర్మన్ బాలయ్య

భక్తులతో ఆలయాలు కిటకిట

త్రిపురాంతకేశ్వర స్వామి, బాలాత్రిపురసుందరీదేవి ఆలయాలు శుక్రవారం భక్తులతో రద్దీగా మారాయి. వరుస సెలవులు రావడంతో భక్తులు పోటెత్తారు. దీంతో బాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో క్యూలైన్లు కిటకిటలాడాయి. స్వామి, అమ్మవార్ల దర్శనం, కుంకుమార్చనలకు భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది. ఉమ్మడి రాష్ట్రాలకు చెందిన పలువురు భక్తులు పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే

నాలుగేళ్లకే తేలిన నాణ్యత

జనవ్యాఖ్యలు

తుమ్మలచెరువు, చెన్నారెడ్డిపల్లె గ్రామాల మధ్య రహదారి శిథిలమైంది. నాలుగేళ్ల కిందట రెండు గ్రామాలను అనుసంధానిస్తూ ప్రభుత్వం రూ.3 కోట్లతో తారురోడ్డు నిర్మించారు. ఏళ్లనాటి సమస్య పరిష్కారమైందని స్థానికులు ఆనందించేలోపే రహదారి మొత్తం ఛిద్రమైంది. గుత్తేదారుడు నాసిరకంగా నిర్మించడంతో ఈ గ్రామాల మధ్య ఉన్న చప్టా వద్ద రోడ్డు మొత్తం దెబ్బతింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తర్లుపాడు

ప్రమాదాలకు చిరునామా.. ఆ మార్గం

కంభం పట్టణం నుంచి రావిపాడు వెళ్లే ప్రధాన రహదారి అంచులు దెబ్బతిన్నాయి. దీంతో ఎదురుగా వాహనాలొస్తే పక్కకు తప్పుకోవడం కష్టంగా మారుతోంది. గుండ్లకమ్మ వాగు సమీపంలో రోడ్డు మరింత ప్రమాదకరంగా మారింది. ఈ దారిలో నిత్యం వందలాది వాహనాలు పరుగులు తీస్తుంటాయి. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. పరిశీలించి అంచులను బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని రహదారులు భవనాల శాఖ జేఈ పాపారావు తెలిపారు. - న్యూస్‌టుడే, కంభం

మున్సిపల్ ఛైర్మన్‌గా చిర్లంచర్ల బాధ్యతల స్వీకరణ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం మున్సిపల్ ఛైర్మన్‌గా చిర్లంచర్ల బాలమురళీకృష్ణారావుపై బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాది జూన్ 11న అవిశ్వాస తీర్మానం పెట్టగా, అప్పట్లో అవిశ్వాసం నెగ్గిందని అధికారులు ప్రకటించారు. అయితే తీర్మానం వీగిపోయిందని మున్సిపల్ ఉన్నతాధికారులు నిర్ణయించడంతో ప్రధాన కార్యాలయం నుంచి గత నెల 24న ఛైర్మన్‌గా బాలమురళీకృష్ణారావునే కొనసాగించాలని ఉత్తర్వులు వచ్చాయి. దీంతో ఆయన శుక్రవారం మరోసారి బాధ్యతలు చేపట్టారు. ఈయనకు వైకాపా కౌన్సిలర్లు ఎస్‌కె.సలీం, ఎస్‌కె.భాను, ఎం.శ్రీనివాసులు, ఎం.సిరాజ్‌తుల్లాబేగ్, ఆర్.చంద్రశేఖర్, సి.అంజమ్మలు అభినందనలు తెలిపారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఎరువుల దుకాణాదారులు అధిక ధరలకు యూరియాను రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటానని మండల వ్యవసాయాధికారి నీరజ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఎరువుల కొరత సృష్టించిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా కొరత లేదని, అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చునని ఆమె తెలిపారు. ఆమె వెంట సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే

?: మండలంలోని సిద్దవరం- చేరెడ్డిపల్లె వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. సమస్యను పరిష్కరించాలి. - శ్రీనువాసులు, స్థానికుడు

✓: సిద్దవరం - చేరెడ్డిపల్లె రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు అయితే పనులు చేపడతాం. - పాపరావు, ర.భ.శాఖ. జేఈ

అర్థవీడు, న్యూస్‌టుడే

?: బసిరెడ్డిపల్లి గ్రామం బస్టాండ్ సమీపంలోని ప్రధాన వీధిలో సీసీ రోడ్డు నిర్మాణం చేయాలి. రోడ్డు లేకపోవడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. - వెంకటరెడ్డి, బసిరెడ్డిపల్లి.

✓: సీసీ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం.. నిధులు మంజూరైతే నిర్మాణం చేపడతాం. - శ్రీనివాసనాయక్, పంచాయతీరాజ్ జేఈ, అర్థవీడు.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే

?: యర్రగొండపాలెం పట్టణంలో పందుల బెడద, కుక్కల బెడద, కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యకు పరిష్కారం చూపాలి. - టి.అచ్చయ్య. స్థానికుడు

✓: పందులు, కోతులు, కుక్కల బెడద నుంచి నివారణకు ఫారెస్టు, వెటర్నటీ అధికారులకు అనుమతికి లెటర్లు పెట్టాం. త్వరగా చర్యలు తీసుకుంటాం - రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి.

పొదిలిలో దొంగల హల్‌చల్

తాళాలు పగుల గొట్టి చోరీలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పాతూరులో గురువారం రాత్రి దొంగలు హల్‌చల్ సృష్టించారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గురువారం అర్ధరాత్రి పాతూరులోని ఏటీఎం తాళం పగులగొట్టి నగదు దొంగిలించేందుకు విఫల యత్నం చేశారు. అనంతరం అమ్మవారిశాలవీధిలోని కొప్పరపు నాగరాజు ఇంటి తాళం పగులగొట్టి రెండు ల్యాబ్‌ట్యాప్‌లు, ఓ ద్విచక్రవాహనం చోరీ చేశారు. పక్కనే ఉన్న రాజశేఖర్ కిరాణా దుకాణం తాళం పగులగొట్టి అందులో ఉన్న అయిదువేల నగదు ఎత్తుకెళ్లారు. మాయబజార్‌వీధిలోని సురేష్ పెయింటింగ్ దుకాణం తాళం పగులగొట్టగా నగదు లభించలేదు. శుక్రవారం ఉదయం చోరీ విషయం తెలుసుకున్న పొదిలి సీఐ రాజేష్‌కుమార్, ఎస్సై వి.వేమన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఒంగోలు నుంచి క్లూస్ బృందాన్ని రప్పించి వేలిముద్రలు సేకరించారు. ఆయా ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని పరిశీలించారు. ఎస్‌బీఐ మేనేజరు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేమన తెలిపారు. ఒకేసారి నాలుగు చోట్ల దొంగలు చోరీలకు పాల్పడటంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

చోరీ జరిగిన అమ్మవారిశాల ప్రాంతమిదే

మధుసూదన్ పనితీరు ఆదర్శనీయం

కంభం, న్యూస్‌టుడే : మండలంలోని రావిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయుడు ఎ. మధుసూదన్‌రావును శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌లో ఉపాధ్యాయుడు తయారుచేసిన స్మార్ట్ మైక్రోస్కోప్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం తెలిసిందే. ఆయన్ను పాఠశాల విద్యా కమిటీ మాజీ ఛైర్మన్ బూదాటి వెంకటేశ్వర్లు తదితరులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆయన పని తీరు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల శివకుమార్, మధుసుదనాచార్యులు, శ్రీనివాసులురెడ్డి, పుష్ప పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు మధుసూదనరావును సత్కరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం

మానవతా సంస్థ ఆపన్న హస్తం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 13మంది హోంగార్డులకు శుక్రవారం నూతన యూనిఫాంలను సంస్థ అధ్యక్షులు జి.సుబ్బారెడ్డి అందజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని సంస్థ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ జి.వనజాక్షి, కార్యదర్శి రాము, సభ్యులు పి.చెంచయ్య, ఆంజనేయులు, మహబూబ్‌బాషా చిన్నవెంకటరెడ్డి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాంలు అందజేస్తున్న మానవతా సేవాసంస్థ ప్రతినిధి సుబ్బారెడ్డి, తదితరులు

నష్టపరిహారం చెక్కుల పంపిణీ

పెద్దదోర్నాల, యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: చిరుత పులి దాడిలో మృతి చెందిన గేదె, దూడల యజమానులకు అటవీశాఖ అధికారులు శుక్రవారం నష్టపరిహారపు చెక్కులు పంపిణీ చేశారు. రేంజర్ హరి, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న అటవీ అధికారులు

మద్యం తాగి వాహనాలు నడిపితే సహించం

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాంబశివయ్య తెలిపారు. శుక్రవారం హనుమాన్ జంక్షన్‌కుంటలో సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి జరిమానా విధించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారితో పాటు వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై సాంబశివయ్య

చేతి చమురు వదులుతోంది !

☛ రైతన్నపై నీటి భారం

పశ్చిమ ప్రాంతంలోని పొగాకు రైతులు పంట సాగు ప్రారంభంలోనే అవస్థలు పడుతున్నారు. నెలరోజుల క్రితం నాట్లు వేసిన తోటలకు నీటి తడులు ఇచ్చేందుకు ఇబ్బందులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నీరు పెట్టకపోతే మొక్కలు చనిపోతున్నాయి. దీంతో సుదూర ప్రాంతాల్లోన్ని బోర్ల నుంచి పైపుల ద్వారా పంటకు నీటి తడిని అందిస్తున్నారు. దీని కోసం ఎకరాకు కనీసం అయిదారు వేల రూపాయలు అదనంగా ఖర్చవుతున్నాయి. ఎండిపోయి చనిపోయిన మొక్కల స్థానంలో మళ్లీ నాట్లు వేస్తున్నారు. ముప్పై రోజుల తోటల్లో అంతరసేద్యం చేస్తున్నారు. వేలం కేంద్రంలో 2025-26 పంట కాలానికి 3,953 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 2303 బ్యారన్లు ఉన్నాయి. ఈ ఏడాది 8.42 మి.కిలోల పంట ఉత్పత్తికి బోర్డు అనుమతించింది. అందుకోసం 6,489 హెక్టార్లలో పంట సాగు చేయాలని కోరారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో 6500 హెక్టార్లలో పంట వేశారు. మరో వెయ్యి ఎకరాల వరకు పంట వేసే అవకాశం ఉంది. పది రోజులుగా పొగాకు నారు అందుబాటులోకి వచ్చింది. దీంతో మరో మారు వర్షం పడితే నాట్లు వేసేందుకు కొంత మంది రైతులు సిద్ధంగా ఉన్నారు. అధికారులు మాత్రం పరిమితికి మించి సాగు చేయవద్దని సూచిస్తున్నారు. – పొదిలి, న్యూస్‌టుడే

పొగాకు తోటకు బోరు నీటిని పెడుతున్న రైతులు

మొక్కలు గ్రేడింగ్ చేస్తున్న కూలీ

మోసం కేసులో కలెక్షన్ ఏజెంట్ అరెస్టు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో కలెక్షన్ ఏజెంట్‌గా పనిచేస్తూ, ఖాతాదారులను మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు మార్కాపురం పట్టణ ఎస్సై ఎం.సైదుబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తర్లుపాడు మండలంలోని బుడ్డపల్లె గ్రామానికి చెందిన దేవండ్ల శ్రీను ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో గత కొంతకాలంగా కలెక్షన్ ఏజెంట్‌గా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ఖాతాదారుల నుంచి రూ.6 లక్షలు వసూలు చేసి కంపెనీకి చెల్లించకుండా పరారయ్యాడు. ఈ మేరకు మేనేజరు లక్ష్మీనారాయణ నవంబర్ 17న పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. శుక్రవారం నిందితుడిని మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద అరెస్టు చేసినట్లు చెప్పారు. అతన్ని కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd. Rep. by it's Branch Manager, **Markapur** Branch, Prakasam District, I issue the following **PUBLIC NOTICE** to general public.

One **Shaik Saajida, W/o Mohammad Rafi** of Door No. 11-141-2, Indira Nagar, **YERRAGONDAPALEM**-Town, Post and Mandal, Prakasam District intends to create Equitable Mortgage over the following schedule property of **her.** As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within four days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District, Ongole Registration District, Yerragonda palem Sub-District, Yerragondapalem Mandal, Yerragonda palem Grama Panchayaty and Revenue Village, Sy.No.75, Vacant site Measuring East to West: 60 feet, North to South: 12 feet, to the extant of 80 Sq. Yrds or 67.2 Sq. Meters and RCC ground floor building constructed therein 50x12= 600 Sq.feet and 1st floor constructed thereon 50x12 = 600 Sq. feet and RCC 2nd floor constructed thereon 45x12=540 sq.feet bearing Door No.11-141-2 with Grama Panchayaty Assessment No. 1654 and doors, door frames, windows, current equipment with full rights in all side walls, Bounded by **East:** 18 feet width road, **west:** Building of Patan Vali, **North:** Building of Shaik Sheksha Vali, **South:** Building of Shaik Khasimbi.

Sd/- **SHAIK YUSUF ALI**, B.Com, LL.B., Advocate & Legal Advisor for Shriram Finance Ltd., 10th ward, Markapur -533316, Prakasam District (Cell No. 9440565787)

Markapur
Date: 24-12-2025

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

పంచాయతీ అభివృద్ధి అధికారులకు తాఖీదులు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ఇంటి పన్నుల వసూళ్లలో అశ్రద్ధ వహించిన 12 మంది పంచాయతీ అభివృద్ధి అధికారులకు మెమోలు జారీ చేసినట్లు కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. డి.సి.బి. నివేదిక ప్రకారం పది శాతం కంటే తక్కువ వసూలు చేసిన బోయమడుగుల, కోవిలంపాడు, ఆనికాలపల్లి, పెదరాజుపాలెం, రేగులచెలక, డీజీపేట, చెర్లోపల్లి, పెదగోగులపల్లి, ఉప్పలపాడు, పుల్లగూరపల్లి, సి.ఎస్.పురం, చింతపూడి పీడీవోలకు శుక్రవారం తాఖీదులు ఇచ్చినట్లు చెప్పారు. ఈ నెల 28లోగా సంజాయిషీ ఇవ్వాలని లేని పక్షంలో క్రమశిక్షణ చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా శ్రీధర్

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పి.శ్రీధర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్వో హోదాలో ఖాళీగా ఉన్న ఆయనను ఇక్కడ నియమించింది. ప్రస్తుతం కమిషనర్ పి.కృష్ణ మోహన్‌రెడ్డి... అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా సెక్రటేరియట్‌కు బదిలీ చేసింది.

మంత్రి స్వామిని కలిసిన నాయకులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ మండలం జడ్పీటీసీ మాజీ సభ్యురాలు పొనుగోటి ఎస్తేరమ్మ తెదేపా ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శిగా నియమితులైన నేపథ్యంలో... తూర్పునాయుడుపాలెంలో మంత్రి స్వామిని శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు సుబ్బారావు, చంటి, రాంబాబు, కొండయ్య పాల్గొన్నారు.

నాయకులతో కలిసి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

నగర వనం అభివృద్ధికి చర్యలు

హనుమంతునిపాడు, కనిగిరి న్యూస్‌టుడే: కనిగిరి - కంభం రహదారిలోని హాజీపురం రిజర్వు ఫారెస్ట్‌లో నిరుపయోగంగా ఉన్న నగరవనం పార్కును నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.కోటితో ఇక్కడ పార్కు ఏర్పాటు చేశారు. తరువాత నిర్వహణ కొరవడడం, అవసరమైన పరికరాలూ లేకపోవడంతో వినియోగానికి దూరమైంది. ఇటీవల ఈ ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టూరిజం పార్కుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఆ మేరకు శుక్రవారం... కూలీలతో పాటు తెదేపా మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కార్యకర్తలు శ్రమదానం చేసి పిచ్చిమొక్కలు, వ్యర్థాలు తొలగించారు. పనులను అటవీశాఖ అధికారి టి.మహేశ్వర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. వసతుల కల్పనపై స్థానిక నాయకులతో చర్చించారు.

కలప రవాణాకు అడ్డుకట్టేది?

❖ ప్రధాన మార్గాల్లోనే యథేచ్ఛగా తరలింపు

న్యూస్‌టుడే - కనిగిరి

కనిగిరి పరిసరాల్లోని అటవీ ప్రాంతం నుంచి యథేచ్ఛగా కలప తరలిపోతోంది. ఏళ్ల నాటి చెట్లు కావడం, మంచి చేవ కలిగినవి కావడంతో వీటికి డిమాండ్ ఎక్కువ. ఈ క్రమంలోనే కొందరు అక్రమార్కులు ఇష్టానుసారం వాటిని నరికేసి ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రధాన మార్గాల్లోనే రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులెవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు.

రాత్రి వేళ కందుకూరు వైపు ట్రాక్టర్‌లో తరలిస్తున్న దుంగలు

కనిగిరి, పి.సి.పల్లి, పామూరు, వెలిగండ్ల, హనుమంతునిపాడు, సి.ఎస్.పురం మండలాల పరిధిలో అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఇక్కడ వేప, మద్ది, టేకు, ఎర్రచందనం తదితర చెట్లు ఎక్కువగా ఉన్నాయి. కొందరు అక్రమార్కులు బ్యారల్ల కలప మాటున భారీ చెట్లను సైతం నేల కూల్చి దుంగలుగా మార్చి తరలించేస్తున్నారు.

బ్యారల్ల కర్ర మాటున...

రెవెన్యూ, అటవీ శాఖ అధికారులకు అంతా తెలిసినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి అటవీ ప్రాంతంలో పాడైన కలప సేకరించాలన్నా అటవీ అధికారుల నుంచి ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాలి. కొన్ని సందర్భాల్లో వేలం ప్రక్రియ సైతం నిర్వహిస్తుంటారు. అటువంటివేమీ లేకుండా విలువైన కలప తరలించుకుపోతున్నారు. ఈ విషయమై కనిగిరి అటవీశాఖ అధికారి టి.మహేశ్వరరెడ్డిని వివరణ కోరగా.. కలపకు సంబంధించి మా నుంచి ఎవరికీ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. అక్రమంగా కలప తరలిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆనికాలపల్లిలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న డీడీవో శ్రీనివాసరెడ్డి

పక్కాగా ఘన వ్యర్థాల నిర్వహణ

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు పంచాయతీ అభివృద్ధి అధికారులు చర్యలు తీసుకోవాలని కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి కల్లి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆనికాలపల్లిలో శుక్రవారం పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. చెత్త సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, సర్పంచి రాధాకృష్ణారెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారి కె.వినోద్ పాల్గొన్నారు. * కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. పది, ఇంటర్ విద్యార్థినులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. మెనూ అమలుపై ఆరా తీశారు. ప్రిన్సిపల్ షేక్ రేష్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. అసంపూర్తిగా ఉన్న జల్ జీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. బోయమడుగుల పంచాయతీ రైతులు సి.ఎస్.పురం ఆర్‌ఎస్‌కే నుంచి ఎరువులు తీసుకెళ్లడం ఇబ్బందిగా ఉన్నందున డిజీపేట ఆర్‌ఎస్‌కేలో అందుబాటులో ఉంచాలని ఎంపీటీసీ సభ్యుడు బి.తిరుపతిరెడ్డి కోరారు. ఎ.కొత్తపల్లిలో ఎరువుల పంపిణీ చేపట్టకుండా రేగులచెలకలో ఏర్పాటు చేస్తే సమీప గ్రామాల రైతులకు ప్రయోజనం కలుగుతుందని ఏవోకు ఎంపీపీ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వసతులు లేని విషయాన్ని సింగిల్ విండో ఛైర్మన్ సీహెచ్.వెంకటరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. విద్యుత్తు సమస్యతో పందిళ్లపల్లిలో డీపీలు పనిచేయక తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్న విషయాన్ని సర్పంచి భానుచంద్ర తెలియజేశారు. ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు, ఉప ఎంపీపీ డి.ప్రతాప్‌రెడ్డి, సీడీపీవో షేక్ ఆశాబేగం, ఎంఈవో జె.ప్రసాదరావు, పశువైద్యాధికారి షేక్ మునీర్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తాళ్లూరు, న్యూస్‌టుడే: నాగంబొట్లపాలెం ఉపకేంద్రంలో నూతన పరివర్తకం ఏర్పాటు పనుల కారణంగా ఆ పరిధిలోని ప్రాంతాలకు శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ కృష్ణస్వామిరెడ్డి తెలిపారు.

త్వరితగతిన పశువుల షెడ్ల నిర్మాణం

పొన్నలూరు, న్యూస్‌టుడే: పశువుల షెడ్లు, ఇంకుడు గుంతల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో సుజాత తెలియజేశారు. ఉపాధి హామీ సిబ్బందితో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలానికి పల్లె పండుగ 2.0 కింద 38 పశువుల షెడ్ల నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. జనవరి 15లోగా వీటిని పూర్తి చేయాలన్నారు. 553 ఇంకుడు గుంతలు మంజూరైనట్లు తెలిపారు. ఏపీవో సుధాకర్, టీఏలు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ వితరణ

పామూరు, న్యూస్‌టుడే: వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా పామూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.30 వేల విలువైన మైక్‌సెట్‌ను బహూకరించారు. ఎంపీటీసీ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఈ వితరణ చేపట్టారు. ఎంఈవో కోటిరెడ్డి, ఎస్‌ఎంసీ ఛైర్మన్ గుత్తి కొండయ్య, మహేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనాధకు అంత్యక్రియలు

పామూరు: పామూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో మరణించిన అనాథ వృద్ధ మృతదేహానికి మానవత సంస్థ సభ్యులు శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఎవరూ లేని పరిస్థితిలో మానవత్వంతో ముందుకొచ్చి అంతిమ సంస్కారాలు నిర్వహించిన సభ్యులను స్థానికులు అభినందించారు.

సిమెంట్ రహదారుల నిర్మాణానికి కృషి

దర్శి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య తెలిపారు. శుక్రవారం 15వ వార్డులో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో నిర్మిస్తున్న కాలువలను పరిశీలించారు. సీసీ రోడ్లు అవసరమైన ప్రాంతాలను గుర్తించారు. వీధి దీపాలు లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఏఈ శ్రీరామ్మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుభానీ, నాయకుడు శ్రీనాథ్ పాల్గొన్నారు.

రహదారి నిబంధనలతో ప్రమాదాల నివారణ

దర్శి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని సీఐ రామారావు తెలిపారు. దర్శి పట్టణం కురిచేడు రోడ్డులో ట్రాఫిక్ ఎస్సై గౌస్‌బాషాతో కలిసి శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. ❖ ఎస్సై మురళి ఆధ్వర్యంలో పట్టణంలోని ద్విచక్ర వాహన షోరూంల సహకారంతో ఇరవై మంది వాహనదారులకు తక్కువ ధరకు శిరస్త్రాణాలు అందజేశారు. ఏఎస్సైలు పవన్‌కుమార్, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఐటీయూ సభల జయప్రదానికి వినతి

టంగుటూరు, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు టంగుటూరు బొమ్మల కూడలిలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్పొరేట్ శక్తులకు కేంద్రం దాసోహమైందని విమర్శించారు. జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, బంకా సుబ్బారావు, శ్రీను, తిరుమలరావు పాల్గొన్నారు.

సింగరాయకొండ గ్రామీణం: సిటు జిల్లా కార్యదర్శి గంటలపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సింగరాయకొండలో ప్రచార జాతా నిర్వహించారు. పోరాటాలతో సాధించుకున్న హక్కులను సైతం కేంద్రం కాలరాస్తోందని విమర్శించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114, దర్శి: 9848671678, కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **దొనకొండ:** బ్రహ్మారావుపేటలో కుళాయి నీరు సక్రమంగా రావడం లేదు. ప్రత్యేక ట్యాంకు లేక సమస్య నెలకొంది. - **కిషోర్**

✓: గతంలో ఉన్న ట్యాంకు శిథిలావస్థకు చేరడంతో సమస్య నెలకొంది. నిధుల లభ్యతను బట్టి కొత్త నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.
- కిరణ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

?: **మద్రిపూడి:** అంకేపల్లి ఎస్సీ కాలనీ కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు సాగడం లేదు.- **యోహాన్**

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం.
- నాగూర్‌వలి, ఎంపీడీవో

?: **జరుగుమల్లి:** జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద కాలువ వ్యర్థాలతో పూడిపోయి దుర్వాసన వెలువడుతోంది. - **రాకేష్**

✓: త్వరలోనే పూడిక తీయించి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లిస్తాం.
- విద్యుల్లత, పంచాయతీ కార్యదర్శి

?: **హనుమంతునిపాడు:** గొల్లపల్లి - వాలిచెర్ల రహదారి చిల్లచెట్లతో మూసుకుపోయి రాకపోకలు సాగించలేని దుస్థితి నెలకొంది.
- పగడాల శ్రీరాములురెడ్డి

✓: గ్రామ సర్పంచితో మాట్లాడి ఆర్థిక సంఘం నిధులతో ఆ మార్గం బాగుకు నిర్ణయించాం. వర్క్ ఆర్డర్ ఇచ్చాం.
- బ్రహ్మయ్య, పంచాయతీరాజ్ ఏఈ

ఇరుకు దారిలో నిత్యం చిక్కులు

కంకిపాడు మీదుగా వెళ్లే తాళ్లూరు - అద్దంకి రహదారిలో పార్వతీపురం అడ్డరోడ్డు, ఇటుకల బట్టీల ప్రాంతంలో రోడ్డు ఇరుగ్గా ఉండడం, ఆ పక్కనే కుప్పలుగా మట్టి పోయడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎదురెదురు వాహనాలు తప్పుకొనే అవకాశం లేక తరచూ ట్రాఫిక్ నిలిచిపోతోంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తాళ్లూరు

ఊడిన చక్రం... తప్పిన ప్రమాదం

ఒంగోలు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న మినీ ట్రక్కు.. టంగుటూరు టోల్‌ప్లాజా దాటి వంతెన పైకి వెళ్తున్న సమయంలో వెనుక భాగంలోని టైరు ఒక్కసారిగా ఊడిపోయింది. దీంతో వాహనం ఓ పక్కగా ఒరిగిపోయింది. అప్రమత్తమైన చోదకుడు వాహనాన్ని వెంటనే ఆపేశారు. ఆ సమయంలో వెనుకగా ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. హైవే సిబ్బంది అక్కడకు చేరుకుని వాహనదారులను అప్రమత్తం చేస్తూ కోన్‌లు ఏర్పాటు చేశారు.- న్యూస్‌టుడే, టంగుటూరు

బండ చూస్తే గుండె బేజారే!

కనిగిరి - పొదిలి రోడ్డులో శుక్రవారం కనిపించిన దృశ్యమిది. భారీ గ్రానైట్ బండలను అడ్డదిడ్డంగా పేర్చి ఇరుకు దారిలో ఇలా తరలిస్తున్నారు. ఏ మాత్రం అటూఇటూ అయినా వెనుక వచ్చే వాహనదారులకు ముప్పు తప్పదు. రాయి కొనలు రహదారిపైకి రావడంతో పక్కగా వెళ్లడమూ ప్రమాదకరమే. నిత్యం ఇదే పరిస్థితి ఉంటున్నా పోలీసు, రవాణా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ తరహా రవాణాను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, కనిగిరి

వ్యర్థాలు పేరుకుపోయాయ్!

పామూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పాత చెరువు వద్ద పరిస్థితి ఇది. ఎక్కడెక్కడి వ్యర్థాలు తెచ్చి ఇక్కడ పారబోస్తుండడంతో కుప్పగా పేరుకుపోయింది. పందులు, కుక్కలు చేరి చెల్లాచెదురు చేస్తుండడంతో... అటుగా వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి చెత్త తొలగింపునకు చర్యలకు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పామూరు

వంగవీటి రంగాకు నివాళి

దర్శిలో రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పాపారావు, నాయకులు

దర్శి, న్యూస్‌టుడే: వంగవీటి మోహన్‌రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే పాపారావు పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా శుక్రవారం దర్శిలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, నాయకులు చిన్నా, వాసు, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు. **సి.ఎస్.పురం:** తెదేపా మండల అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, భాజపా, జనసేన పార్టీ అధ్యక్షులు ఐవీ సత్యం, జె.రాజశేఖర్; **పొన్నలూరు:** ఐకాస నేత తాటి యలమంద ఆధ్వర్యంలో రంగా చిత్రపటం వద్ద అంజలి ఘటించారు.

పేదల పక్షాన సీపీఐ పోరు

కనిగిరి, న్యూస్‌టుడే: కార్మిక, కర్షక, పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సీపీఐ అని జిల్లా కార్యవర్గ సభ్యుడు వై.రవీంద్రబాబు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ శత వసంతాల ముగింపు వేడుక సందర్భంగా కనిగిరిలోని దర్శి చెంచయ్య భవన్ ఆవరణలో జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ పాత్ర ఎనలేనిదన్నారు. నాయకులు సయ్యద్ యాసిన్, గులాం హుస్సేన్, రామారావు, సుబ్బారావు, పవన్ కల్యాణ్, మీరావలి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు. **దర్శి**లో కరుణానిధి హనుమంతరావు, కోటేశ్వరరావు, ఆంజనేయులు; **ముండ్లమూరు**లో అంజిరెడ్డి, సైదాహసన్, కోటయ్య, సుజాత; **సి.ఎస్.పురం**లో పెదమస్తాన్, **పామూరు**లో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

కనిగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

రక్షిత పథకాల శుభ్రతకు ప్రాధాన్యం

ముండ్లమూరు: రక్షిత జలాల వినియోగంతో వ్యాధులకు అడ్డుకట్ట వేయొచ్చని ఎంపీడీవో శ్రీదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్‌బాబు పేర్కొన్నారు. బృందావనం, పులిపాడు తండా, బంగారమ్మ గుట్ట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన జల రక్ష మాసంలో వారు మాట్లాడారు. తాగు నీటి పథకం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి సమీరాబేగం, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో శ్రీదేవి, అధికారులు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఎంపీడీవో శ్రీదేవి పేర్కొన్నారు. ముండ్లమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వీర బాల దివస్ -2025లో ఆమె మాట్లాడారు. పిల్లల్లో దేశభక్తి, సమైక్యతా భావం పెంపొందేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. విద్యార్థులలో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పది విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎంఈవో కాలేషావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాము కాటుతో మహిళ మృతి

తాళ్లూరు, న్యూస్‌టుడే: లక్కవరం గ్రామానికి చెందిన ఇడమకంటి సుబ్బులు (65) శుక్రవారం కూలీలతో కలిసి పొలంలో పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. వెంటనే ఆమెను దర్శి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఒంగోలు తరలిస్తుండగా మృతి చెందారు. భర్త కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఆమె మృతితో స్థానికంగా విషాదం నెలకొంది.

వాహనాల అడ్డగింతపై కేసు నమోదు

జరుగుమల్లి, న్యూస్‌టుడే: మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ వావిలేటిపాడు అడ్డరోడ్డులో గురువారం సాయంత్రం నిరసన చేపట్టి... జాతీయ రహదారిలో వాహనాలను అడ్డగించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. టోల్‌ప్లాజా సిబ్బంది ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.

కారు అదుపు తప్పి గాయాలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: శంకరాపురం-నూజెళ్లపల్లి మధ్య ఓ కారు అదుపుతప్పి రహదారి పక్కనున్న విద్యుత్తు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. గురువారం రాత్రి చోటుచేసుకున్న ప్రమాదంలో నూజెళ్లపల్లికి చెందిన చోదకుడు నూనె నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆయనను ఆసుపత్రికి తరలించారు.

9 రోడ్లు... రూ.20.79 కోట్లు

❖ మంత్రి ఇలాకాలో రూపు మారనున్న దారులు

న్యూస్‌టుడే - టంగుటూరు

కొండపి నియోజకవర్గంలో ప్రధాన రహదారులు సైతం కనీస అభివృద్ధికి నోచక గత ఆరేళ్లుగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మరమ్మతులు చేపట్టినా వరుస తుపాన్లు, భారీ వర్షాలతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో రోడ్ల బాగుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం, మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ప్రత్యేక చొరవ చూపడంతో తొమ్మిది కీలక మార్గాల అభివృద్ధికి రూ.20.79 కోట్లు మంజూరయ్యాయి.

టంగుటూరు - పాకల మధ్య రోడ్డు తీరిది

వైకాపా తీరుతో ఇక్కట్లు...

వైకాపా అయిదేళ్ల పాలనలో టంగుటూరు, కొండపి, మద్రిపూడి, జరుగుమల్లి, పొన్నలూరు మండలాల్లో ఒక్క రోడ్డునూ అభివృద్ధి చేసింది లేదు. రవాణా పరంగా కీలకమైన రోడ్లు గుంతలమయంగా మారినా తట్ట మట్టి పోసింది లేదు. తీరప్రాంత గ్రామాలైన ఆలకూరపాడు, అనంతవరం, వెలగపూడి, తాళ్లపాలెం, పాకల రోడ్డు, కొండపి రోడ్డు, కొణిజేడు, మర్లపాడు, కారుమంచి, పొందూరు, వాసేపల్లిపాడు మార్గాల పరిస్థితి మరీ దారుణం. రెండు నుంచి పదడుగుల మేర గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు వాహనదారులు పడే అవస్థలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని తొమ్మిది కీలక రహదారుల అభివృద్ధికి మంత్రి స్వామి చొరవతో అధికారులు పంపారు. ఆ మేరకు మొత్తం 48.12 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సాస్కీ పథకం కింద రూ.20.79 కోట్లు మంజూరయ్యాయి. వీటితో పాటు ప్రత్యామ్నాయ నిధుల కోసం మరో మారు ప్రతిపాదించనున్నట్లు పంచాయతీ రాజ్ పీఐయూ డీఈ రమణయ్య తెలిపారు.

అభివృద్ధి చేయనున్న రోడ్లు...

కామేపల్లి - ఎన్.ఎన్.కండ్రిక, సింగరాయకొండ-నందనవనం, పెళ్లూరు-వాసేపల్లిపాడు, కొణిజేడు-పొందూరు, నాగిరెడ్డిపాలెం-చెరుకూరు, జువ్విగుంట-శివరాయునిపేట, టంగుటూరు-ఆలకూరపాడు, అనకర్లపాడు-రేగలగడ్డపాలెం, టంగుటూరు-వెలగపూడి

వృద్ధులకు దుస్తుల పంపిణీ

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా పెరిదేపిలోని వృద్ధులు, మహిళలకు దాత జడ ఎలీషా ఆధ్వర్యంలో గురువారం రాత్రి దుస్తులు పంపిణీ చేశారు. పండగను అందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని ఏటా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కాలనీ పెద్దలు అంగలకుర్తి చిన్నబ్రహ్మయ్య, న్యాయవాది కోటేశ్వరరావు, చిన్నపేతురు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

కొండపి గ్రామీణం: ముప్పవరంలో శుక్రవారం నిర్వహించిన కొల్లూరి రమణమ్మ సంతాపసభలో మంత్రి స్వామి, తెదేపా నేత దామచర్ల పూర్ణచంద్రరావు, పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్యచౌదరి పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

WANTED

INTERNATIONAL DELHI PUBLIC SCHOOL

SINGARAYAKONDA

- Front Office incharge
- Reception, Tele-Callers
- A.O's & PRO's & Business Manager
- P.E.T's & Activity Teachers
- Tutors / Warden
- Computer Operator / Accountant
- Vice Principal / Coordinator
- Counselor

INTERVIEW DATE : 28th December 2025 (10 AM TO 4 PM)

VENUE: GC&YPN degree college(MNM)
Indira colony, Kanigiri, Prakasam Dt - 523230

+91 96760 24894, +91 77999 55494
internationaldpssingarayakonda@gmail.com

(c) eenadu

EENADU SPORTS LEAGUE 2025

అనవసర పరుగులు.. మలుపు తిరిగిన మ్యాచ్‌లు!

క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: QIS EDUCATIONAL INSTITUTIONS ONGOLE
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు
Medical Partner: వెంకటరమణ నర్సింగ్ హోమ్ (ప్రై) లిమిటెడ్ SINCE 1969 CARING YOUR LIFE

విజయకేతనం చూపుతున్న ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల జట్టు(ఒంగోలు)

న్యూస్‌టుడే, సంతనూతలపాడు

ఎస్.ఎన్.పాడులోని ట్రిపుల్ ఐటీ కళాశాల మైదానంలో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో శ్రీనాగార్జున ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల(ఒంగోలు), పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(ఒంగోలు), ఎస్ఎస్ఎన్.డిగ్రీ కళాశాల (ఒంగోలు) జట్లు విజయకేతనం ఎగురవేశాయి.

ఆఖరి బాల్‌కు సిక్స్ కొట్టి..: అనవసరంగా ఇచ్చిన ఎక్స్‌ట్రా పరుగులతో శ్రీహర్షిణీ(ఒంగోలు) కళాశాల జట్టు ఓటమి పాలైంది. తొలుత శ్రీనాగార్జున ఆర్ట్స్ అండ్ సైన్సెస్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. ఎం.వినయ్ 25 బంతుల్లో 18 పరుగులు, ప్రవీణ్ 10 బంతుల్లో 13 పరుగులు, రవి 16 బంతుల్లో 11 పరుగులు చేశారు. వెంటనే బరిలోకి దిగిన శ్రీనాగార్జున కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 87 పరుగులు కొట్టి గెలుపొందింది. తొలుత నాగార్జున కళాశాల జట్టు 29 పరుగులకు 5 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. హర్షిణీ కళాశాల క్రీడాకారులు ఇచ్చిన అనవసర పరుగులతో మ్యాచ్ నాగార్జున కళాశాల చేతిలోకి వెళ్లింది. చివరి ఓవర్‌లో ఒక బాల్‌కు 4 పరుగులు చేయాలి. చేతిలో ఒక వికెట్ మాత్రమే ఉంది. ఆ సమయంలో జి.డేవిడ్ చివరి బంతికి సిక్సర్ కొట్టి నాగార్జున జట్టును గెలిపించాడు. నాగార్జున జట్టులో శ్రీకాంత్ 10 బంతుల్లో 13 పరుగులు, చేయగా ఒక వికెట్ తీయడంతో మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

గెలుపొందిన నాగార్జున ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల జట్టు (ఒంగోలు)

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

శ్రీకాంత్

82 పరుగుల లక్ష్యాన్ని సులభంగా ఛేదించి..: రెండో మ్యాచ్‌లో కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల(కిట్స్ మార్కాపురం) జట్టు నిర్దేశించిన 82 పరుగులను పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(ఒంగోలు) కళాశాల జట్టు 7.2 ఓవర్లలోనే ఛేదించింది. ముందుగా పేస్ కళాశాల జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన కిట్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. కోటో 21 బంతుల్లో 25 పరుగులు, ఆర్.సుమన్ 23 బంతుల్లో 23 పరుగులు చేశారు. అనంతరం బరిలోకి దిగిన పేస్ కళాశాల జట్టు 7.2 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 86 పరుగులు చేసింది. ఎస్.వంశీకృష్ణ 23 బంతుల్లో 37 పరుగులు చేయగా, బ్రహ్మతేజ 17 బంతుల్లో 25 పరుగులు చేసి జట్టును గెలిపించారు. వంశీకృష్ణ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు.

విజయం సాధించిన పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల జట్టు (ఒంగోలు)

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

వంశీకృష్ణ

భారీ తేడాతో ఎస్ఎస్ఎన్ విజయం..: మూడో మ్యాచ్‌లో ప్రభుత్వ మోడరన్ డిగ్రీ కళాశాల(యర్రగొండపాలెం) జట్టుపై ఎస్ఎస్ఎన్. డిగ్రీ కళాశాల జట్టు 57 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత టాస్ గెలిచిన యర్రగొండపాలెం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఎస్ఎన్ కళాశాల జట్టు 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 88 పరుగులు సాధించింది. రాజేష్ 26 బంతుల్లో 43 పరుగులు, సుధాకర్ 11 బంతుల్లో 14, భాను 19 బంతుల్లో 13 పరుగులు చేశారు. వెంటనే బరిలోకి దిగిన యర్రగొండపాలెం జట్టు 8.1 ఓవర్లకు 10 వికెట్లు కోల్పోయి కేవలం 31 పరుగులు మాత్రమే చేసింది. బౌలింగ్‌లో ఎస్ఎస్ఎన్ కళాశాల జట్టు క్రీడాకారుడు రాజేష్ 16 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. 43 పరుగులు, 4 వికెట్లు తీసినందుకు అతడు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

రాజేష్

రేపటి మ్యాచ్‌లు (28.12.2025)

తొలి మ్యాచ్ (ఉదయం 9 గం॥లకు): జి.ఆర్.కె.డిగ్రీ కళాశాల(ఒంగోలు) V/s రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్(వల్లూరు).

రెండో మ్యాచ్ (ఉదయం 11 గం॥లకు): పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ V/s నాగార్జున ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఒంగోలు).

మూడో మ్యాచ్(మధ్యాహ్నం 1 గం॥కు): విన్నర్ ఆఫ్ రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్(వల్లూరు) V/s ఆదిత్య డిగ్రీ కళాశాల(ఒంగోలు) V/s ఎస్.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల(ఒంగోలు).

నేటి మ్యాచ్‌లు (27.12.2025)

తొలి మ్యాచ్ (ఉదయం 9 గం॥లకు): రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్(వల్లూరు) V/s ఆదిత్య డిగ్రీ కళాశాల(ఒంగోలు).

రెండో మ్యాచ్ (ఉదయం 11 గం॥లకు): నాగార్జున డిగ్రీ కళాశాల(ఒంగోలు) V/s ఆంధ్రకేసరి విద్యాకేంద్రం డిగ్రీ కళాశాల(ఒంగోలు).

మూడో మ్యాచ్(మధ్యాహ్నం 1 గం॥కు): సామ్యూల్ జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(మార్కాపురం) V/s క్విస్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(ఒంగోలు).

పట్టణ వాసులకు మెరుగైన సేవలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని గుంటూరు పురపాలక ఆర్డీ హరికృష్ణ సిబ్బందికి సూచించారు. ఆయన శుక్రవారం ఉదయం గిద్దలూరు పురపాలక కార్యాలయాన్ని తనిఖీ చేసి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు చేపట్టాలని, వివిధ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎ.వి.రమణబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, ప్రకాశం జిల్లా
బహిరంగ వేలము పత్రికా ప్రకటన

ఒంగోలు పట్టణం నందలి రైతు బజార్ల స్వీయ స్థిరత్వ నిర్వహణ ఆదాయము సమకూర్చుకొనుట కొరకు ఈ క్రింది తెలియపరచిన షాపులు అద్దె ప్రాతిపదికన బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకు నిర్ణయించటమైనది. తేది. 02.01.2026న ఉ. 11.00 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డు, ఒంగోలు నందలి మీటింగ్ హాల్ నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

ఐటమ్ నెం.	రైతుబజార్ పేరు	వివరము	అప్‌సెట్ ధర (రూ.)	ఎస్టేట్ అధికారి మొబైల్ నెం.
1.	కొత్తపట్నం బస్టాండ్, ఒంగోలు	30 x 9 చ.అ. రూముషాపు కొరకు	6,000-00	91776 69180
2.	దిబ్బలరోడ్డు, ఒంగోలు	రైతుబజారులోని ఎస్టేట్ ఆఫీసర్ గది (12 x 9చ.అ)	5,000-00	91823 61311
3.	దిబ్బలరోడ్డు, ఒంగోలు	RO ప్లాంట్ గదిని (12 x 9 చ.అ)	5,000-00	
4.	దిబ్బలరోడ్డు, ఒంగోలు	ప్రస్తుత స్టోర్ రూము షాపు కొరకు (16.5 x 15 చ.అ)	3,000-00	

ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు కొరకు పైన పేర్కొన్న రైతు బజార్లలో ఎస్టేట్ అధికారి వారిని సంప్రదించగలరు.
తేది:27.12.2025 ఒంగోలు.
సం/- డిస్ట్రిక్ట్ అగ్రి ట్రేడ్ మరియు మార్కెటింగ్ అధికారి, ప్రకాశం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబర్ 2025, శనివారం), రేపు (28 డిసెంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154772006, 9154366099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

టంగుటూరు, న్యూస్‌టుడే: మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనలో భాగంగా టంగుటూరు మండలంలోని తీర గ్రామాల మత్స్యకారులకు సంప్రదాయ వలలను శుక్రవారం పంపిణీ చేశారు. రూ.2,43,700 విలువైన ఏడు యూనిట్లను తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. వేటకు వెళ్లే కుటుంబాలకు మత్స్యకార సేవ కింద త్వరలో రూ.20 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. యాభై ఏళ్లకే పింఛను అందేలా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఇంజిన్ బోట్లు, రాయితీపై రవాణా ఆటోలు సమకూర్చనున్నట్లు వెల్లడించారు. మత్స్యశాఖ జిల్లా జేడీ సీహెచ్ శ్రీనివాసరావు, ఎఫ్‌డీవో రవికుమార్, నాయకులు కసుకుర్తి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు వల అందిస్తున్న మంత్రి స్వామి, పక్కన జేడీ శ్రీనివాసరావు తదితరులు

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 140, రిటైల్ లైవ్ - 167, చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్- 276

సేంద్రియ వరి... లాభాల సిరి

పులిపాడు రైతు వినూత్న పథం

సేంద్రియ విధానంలో సాగవుతున్న వరి

న్యూస్‌టుడే - దర్శి

సాధారణంగా వరి సేద్యమంటే ఆయా దశల్లో ఎరువులు, రసాయనాల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఇందుకు భిన్నంగా గత ఆరేళ్లుగా పూర్తిగా సేంద్రియ విధానంలో మొత్తం అయిదెకరాల్లో సాగు చేస్తూ ప్రత్యేకత చాటుతున్నారు... ముండ్లమూరు మండలం పులిపాడుకు చెందిన రైతు **యారాసి కోటినాగిరెడ్డి**. ఈ కృషికి గానూ గతేడాది జిల్లా నుంచి ఐకార్ ఉత్తమ రైతు పురస్కారానికి ఎంపికయ్యారు.

రూటు మార్చారిలా...

2013-14లో ఉల్లికోడు తెగులును నియంత్రించే క్రమంలో తొమ్మిది సార్లు రసాయనాలు పిచికారీ చేశారు. ఆ పంట బియ్యం కొనుగోలు చేసిన కొందరు ఉద్యోగులు అన్నం వేడిగా ఉన్న సమయంలో పురుగుమందు వాసన వస్తుందని ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఆ ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ... 2018-19 నుంచి పూర్తిగా సేంద్రియ విధానంలోనే పండిస్తున్నారు. తొలకరి జల్లుల తరువాత ఎకరాకు 15 కిలోల చొప్పున జీలుగలు చల్లి... పూత సమయంలో నీరు పెట్టి కలియ దున్నిస్తారు. 200 కిలోల ఘనజీవామృతం వేసి దమ్ము చేస్తారు. నల్లబెల్లం, ఆవు మూత్రం, పేడ, ఇంగువ, పుల్లని మజ్జిగ, వేపనూనె తదితరాలతో అగ్ని, బ్రహ్మాస్త్రాలు, జీవామృతం తదితరాలను సొంతంగా తయారు చేసి... తెగుళ్ల నివారణతో పాటు బలం మందులుగా వినియోగిస్తున్నారు. సాధారణంతో పోలిస్తే ఈ పద్ధతిలో ఎకరానికి రూ.7 వేల నుంచి రూ.10 వేల మేర ఖర్చు తగ్గుతుందని... 20-25 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతు తెలిపారు.

> తాను పండించిన పంటలో రసాయన అవశేషాలు లేవని వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ధ్రువీకరణ పత్రం ఇచ్చాకే... ఏటా బియ్యం అమ్మకాలు సాగిస్తుండడం విశేషం. స్థానికులతో జిల్లాలోని వివిధ ప్రాంతాల వారు ఖాతాదారులుగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ...విశ్వాసానికి మరో పేరు (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
CO- SAM(Stressed Asset Management) డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 6362844637, E Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన)

[illegible]

ఇ-వేలం తేదీ మరియు సమయం: 12-01-2026 ఉ. 11.00 గంల నుండి సా. 4.00 గంల వరకు

బయానా చెల్లింపుకు ఆఖరు తేదీ : 11-01-2026, సాయంత్రం 4 గంల లోపల | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

రుణగ్రహీత పేరు/బ్యాంకుకు బకాయి మొత్తం: శ్రీ మలవర్ది మాధవరావు, తండ్రి : మలవర్ది వెంకటేశ్వర్లు, (A/c No. 282200AP00000960 & 282200ND00000022) ... రూ.11,15,549.20 ...

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎండి)

... రూ. 13.10 లక్షలు | రూ. 1.31 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు:

[illegible]

11.00 గంల నుండి సా. 4.00 గంల వరకు ... https://baanknet.com ... https://baanknet.com & www.pnbindia.in

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది: 20-12-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

చదువుతో పాటు ఆటల్లో రాణిస్తున్నారు దర్శి నియోజకవర్గానికి చెందిన పలువురు విద్యార్థులు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల తోడ్పాటుతో ఆయా విభాగాల్లో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. అక్కడా సత్తా చాటేందుకు ముమ్మరంగా సాధన చేస్తున్నారు. వారి అభిప్రాయాలివి. - న్యూస్‌టుడే, తాళ్లూరు

జాతీయ స్థాయిలో సత్తా చాటాలని!

కీలక సమయంలో రాణిస్తూ.

తాళ్లూరు మండలం తూర్పుగంగవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన **జి.చందు** హ్యాండ్‌బాల్‌లో సత్తా చాటుతోంది. ఈ నెల ఎనిమిది, తొమ్మిది, పదో తేదీల్లో విజయవాడ పడమట బాయ్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. మైదానంలో చురుగ్గా కదులుతూ కీలకమైన సమయంలో గోల్స్ సాధించి... జట్టు నాలుగో స్థానం సాధించడంలో తన వంతు పాత్ర పోషించింది. ఆ ప్రతిభే ఆమెకు రాష్ట్ర జట్టులో స్థానం లభించేలా చేసింది. 'త్వరలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు సిద్ధమవుతున్నానని... అక్కడా రాణించాలన్నదే తన లక్ష్యమ'ని ఆమె తెలిపింది.

ఖోఖోలో ప్రతిభ

స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాకినాడలో నిర్వహించిన అండర్-17 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఈ విజయంలో మిగతా ఆటగాళ్లతో పాటు ముండ్లమూరు మండలం ఈదర జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన **తోట శ్రీకాంత్** ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించాడు. ప్రస్తుతం జాతీయ స్థాయి పోటీల్లో రాణించేందుకు సాధన చేస్తున్నాడు. అత్యుత్తమంగా రాణించి మంచి ఆటగాడిగా పేరు తెచ్చుకోవడమే తన ధ్యేయమని చెప్పాడు శ్రీకాంత్.

ఏసీబీ దాడులపై పునర్విచారణకు ఉత్తర్వులు

దర్శి, న్యూస్‌టుడే: దర్శి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2013 మార్చి 28న జరిగిన ఏసీబీ దాడులకు సంబంధించి తిరిగి విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లా జేసీ రోణంకి గోపాలకృష్ణను విచారణాధికారిగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. అప్పట్లో భూముల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఆస్తుల రిజిస్ట్రేసన్ కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి వచ్చేవారు. దీనిని ఆసరాగా చేసుకుని ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన అప్పటి సీనియర్ సహాయకుడు ఎన్.కృష్ణమోహన్‌రావు, జూనియర్ సహాయకులు కె.భారతి, సిబ్బంది ఎల్.బాలేశ్వరి అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే 2013 మార్చి 28న ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. అనంతరం బాధితులు ట్రైబ్యునల్‌ను ఆశ్రయించడంతో కేసు హైకోర్టుకు చేరింది. న్యాయస్థానం ఆదేశాలతో పూర్తిస్థాయిలో తిరిగి విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

విద్యుదాఘాతానికి యువ రైతు మృతి

పొట్టిపల్లె (కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే: కౌలుకు తీసుకున్న వ్యవసాయ పొలంలో నీటి తడులు పెట్టేందుకు వెళ్లిన ఓ యువ రైతు విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన పొట్టిపల్లెలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గిద్దలూరు మండలం గుమ్మళ్లపల్లెకు చెందిన గుమ్మళ్ల రామయ్య పొట్టిపల్లె గ్రామానికి చెందిన రైతు వద్ద పొలం కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఆయన కుమారుడు నాగరాజు గురువారం అర్ధరాత్రి సమయంలో పంటకు నీటి తడులు పెట్టేందుకు విద్యుత్తు వ్యవసాయ పంపు వద్దకు వెళ్లారు. అక్కడ నేలపై పడివున్న విద్యుత్తు తీగ తగిలి మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎస్సై నాగరాజు శుక్రవారం ఉదయం సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి భార్య రామేశ్వరి, తండ్రి రామయ్యను విచారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గిద్దలూరుకు తరలించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఎం, మంత్రి లోకేశ్‌పై పోస్టు

ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

కనిగిరి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లపై సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగతంగా అభ్యంతరకరమైన పోస్టు పెట్టడంతో కనిగిరి పట్టణానికి చెందిన డి.శ్రీనివాసులు అనే ఉపాధ్యాయుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తెదేపా నాయకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని... ప్రస్తుతం విచారిస్తున్నామని ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

FLAT FOR SALE

B.K. ఎన్‌చాంటింగ్ ఎన్‌క్లేవ్ (గేటెడ్ కమ్యూనిటీ), రాంనగర్ ఒంగోలులో 3-BHK ఫ్లాట్, 1705Sft, NE కార్నర్ అమ్మకమునకు కలదు. సంప్ర:99499 11577

PLOT FOR SALE

ఒంగోలు నుండి పొదిలి వెళ్లే కర్నూల్ హైవేకి ఆనుకొని మరిచెట్లపాలెం ఆంజనేయస్వామి బొమ్మకి ఎదురుగా పెట్రోల్ పంపు/హోటల్ ఉపయోగపడే 40 సెంట్లు స్థలం. సెంటు.300000. Ph:9989445732

వినుకొండ దొనకొండ 133 గజాలు (2.75 సెంట్లు) ఇంటి స్థలం కేవలం 99999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767

LEASE/ RENT

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233

TO LET

COMMERCIAL

ఒంగోలు, EKB ప్రక్కన ZUDIO షోరూమ్ ఎదురు 2000 SFT బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 97409 03676.

JOBS

Wanted Civil Engineers & Supervisors, 3-5 yrs Exp in Buildings & CC Road Works. @ Gokavaram (A.P). Ph No:8888838677, 9422135347.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్స్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 76599 88728

రజా హిందూస్తాన్ నిధి బ్యాంకు ఒంగోలు బ్రాంచ్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అసిస్టెంట్ లోన్ ఆఫీసర్ కావలెను. ✆ 83282 81861

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు(M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం:అర్హత, అనుభవమునుబట్టి 16-35 వేల వరకు. 9394667788.

ప్రముఖ కంపెనీలో కాంట్రాక్టు పద్ధతిలో (గ్రౌండులెవల్ స్టాఫ్) ఎనీ క్వాలిఫికేషన్ సిస్టం ఆపరేటర్, సూపర్‌వైజర్స్, స్టోర్ హెల్పర్స్. 8341177761, 8019647888.

హైదరాబాద్ మేడ్చల్‌లో ప్రముఖ అంతర్జాతీయ ఆన్‌లైన్ డెలివరీ కంపెనీ గోడౌన్‌లోకి 10thచదివిన యువతీ,యువకులు కావలెను కటింగ్‌పోను 15,000 జీతం+ 2000 రూమ్ రెంట్. ✆ 9133822723/9989806121

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు. కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు.. B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు.. 97011 12824 ఒంగోలు 80087 09902 మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఆలీబాబా

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలు, జనరల్ నాలెడ్జిపై జరిగిన పోటీలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్ ఇంటర్ బైపీసీ విద్యార్థి ఎస్.కుసుమ ప్రథమ, ఎం.దీవెన ద్వితీయ, సీనియర్ ఇంటర్ సీఈసీ విద్యార్థి జి.భార్గవి తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ ఆలీబాబా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

లింగాకర్షక బుట్టలతో పురుగుల నియంత్రణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పొగాకు తోటల్లో లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు వినియోగించడం ద్వారా పురుగు ఉద్ధృతిని నియంత్రించవచ్చని పొగాకు బోర్డు ఆర్.ఎం.రామారావు సూచించారు. ఒంగోలు మండలం వలేటివారిపాలెంలో సాగు చేసిన పొగాకు పంటను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేనుబంక, తెల్లదోమ ఉన్న పొలంలో కాన్ఫిడార్ 3 మి.లీను 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. పొగ మల్లె ఎక్కువగా ఉన్న పొలాల్లో మల్లెను పీకి కాల్చేయాలని వివరించారు. మొక్కల ఎదుగుదలకు కలుపు నియంత్రణతోపాటు, అంతర సేద్యం చేయాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన పంట దిగుబడి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేలం కేంద్రం నిర్వహణాధికారిణి తులసి, రైతు నాయకులు ఎర్రంనేని శేషయ్య, వలేటి రాంబాబు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు తెగుళ్ల నివారణపై సూచనలిస్తున్న ఆర్ఎం రామారావు

వంగవీటి మోహన రంగాకు నివాళి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా స్థానిక రామనగర్‌లోని ఆయన విగ్రహానికి శుక్రవారం నివాళులర్పించారు. రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షుడు చందు జనార్దన్, కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సంజీవ్‌కుమార్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, సంఘం నాయకులు బండారు మదన్, తోటకూర వెంకట రావు, సుంకర సాయిబాబా, కొల్లా రమ, ఆయాసాల త్రిస గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత స్థానిక రామనగర్‌లోని రంగా విగ్రహం సెంటర్ నుంచి జయరామ్ థియేటర్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్, గద్దలగుంట, సుజాతనగర్, సమతానగర్, కర్నూలురోడ్డు, బండ్లమిట్ట, కొత్తపట్నం బస్టాండ్, మిరియాలపాలెం మీదుగా రామనగర్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. 45 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ● చీమకుర్తి: వంగవీటి మోహన్ రంగా వర్ధంతిని చీమకుర్తిలో శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆయన విగ్రహాలకు కాపు నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండు కూడలిలో అన్న సంతర్పణ చేశారు. కాపు నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, జె.శ్రీనివాసరావు, పాలడుగు సుబ్బారావు, బీమన వెంకట్రావు, పత్తి కోటేశ్వరరావు, ఏ.రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. ● ఒంగోలు గ్రామీణం: కాపు నాడు ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక గంటపాలెం పార్వతమ్మ గుడి వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, జిల్లేపల్లి నాగేశ్వరరావు, పోతంశెట్టి దుర్గా, చీమకుర్తి ఎంపీపీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ● పేర్నమిట్ట(సంతనూతలపాడు): పేర్నమిట్టలో వంగవీటి మోహన రంగా విగ్రహానికి జనసేన పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి బాబు, ప్రధాన కార్యదర్శి వాసు, తెదేపా నాయకుడు గోవింద, ఏఎంసీ డైరెక్టర్ కామేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాపు వికాస అధ్యక్షుడు జనార్దన్, నాయకులు

చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న కాపు నాయకులు

నిత్య సాధన.. విజయతీరాన!

క్రీడా పోటీల్లో రాణిస్తున్న బాలికలు

వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న బాలికలు

చీమకుర్తి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పలు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. కబడ్డీ, త్రోబాల్ లాంటి ఆటల పోటీల్లో ప్రతిభ చాటుతూ జట్టు విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. చదువులతోపాటు, ఆటల్లోనూ తాము తీసిపోమని నిరూపిస్తున్నారు. చీమకుర్తి, బండ్లమూడి, దేవరపాలెం పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో తమ ఆటతో మెప్పించారు. జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న కృషి, ఇతర వివరాలను తెలుసుకుందామిప్పుడు. - న్యూస్‌టుడే, చీమకుర్తి

క్రీడావని

దేశం తరఫున ఆడాలని..

బండ్లమూడి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పి.పూజిత ఏడో తరగతి చదువుతోంది. హ్యాండ్‌బాల్‌పై ఆసక్తితో ప్రత్యేకంగా శిక్షణ తీసుకుని ప్రతిభ చాటుతూ జిల్లా జట్టుకి ఎంపికైంది. గత నెలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటింది. దీంతో ఆమె రాష్ట్ర జట్టుకి ఎంపికైంది. వచ్చే నెలలో రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకి ప్రాతినిధ్యం వహించనుంది. దేశం తరఫున ఆడాలనేదే తన లక్ష్యమని చెబుతోంది పూజిత.

వాలీబాల్‌పై మక్కువతో..

చీమకుర్తి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.నవ్యశ్రీ వాలీబాల్‌పై మక్కువతో సాధన చేయడం ప్రారంభించింది. గతంలో ఒకసారి జిల్లా జట్టు తరఫున ఆడింది. ఇటీవల ముగిసిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో మరోసారి జిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహించిన నవ్యశ్రీ ద్వితీయ స్థానంలో నిలపడంలో కీలక పాత్ర పోషించింది. మరింతగా శిక్షణ పొంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడమే తన లక్ష్యంగా చెబుతోంది.

నాన్న స్ఫూర్తితో..

చీమకుర్తి విద్యానికేతన్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అరకాటి సాయిలత జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తలపడనుంది. కబడ్డీ క్రీడాకారుడైన తన తండ్రి ప్రోత్సాహంతో తాను కూడా ప్రత్యేక శిక్షణ పొందుతుంది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభచాటి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. రాష్ట్ర జట్టులో క్రీడాకారిణిగా త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభను చాటేందుకు సిద్ధమవుతుంది.



జట్టు విజయంలో కీలకపాత్ర..

దేవరపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సీహెచ్. సృజన హ్యాండ్ బాల్ పోటీల్లో రెండు సార్లు జిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటింది. ఇటీవల జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం కైవసం చేసుకోవడంలో సృజన కీలకంగా ఆడింది. జాతీయ జట్టుకి ఎంపిక కావడమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు ఈ బాలిక చెబుతోంది.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

చీమకుర్తి, న్యూస్‌టుడే: పట్టణంలో సామాజిక భవననిర్మాణం కోసం స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని మండల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు శుక్రవారం కమిషనర్ వై.రామకృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. చీమకుర్తి, మండల వ్యాప్తంగా 300కి పైగా విశ్వ బ్రాహ్మణ కుటుంబాలు ఉన్నాయని సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకొనేందుకు ఇబ్బందిగా ఉందని వారు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

ప్రజా దర్బార్‌కు 27 అర్జీలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఒంగోలులోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు ప్రజలు వచ్చి తమ సమస్యలు వివరించారు. మొత్తం 27 వినతులు అందజేశారు. వాటిని సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెదేపా బలోపేతానికి కృషి చేయండి..

మద్దిపాడు: బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తెదేపాను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఒంగోలులోని కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ తెదేపా కార్యదర్శిగా నియమితులైన మద్దిపాడు మాజీ ఎంపీపీ అప్పల కుమారస్వామి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా అన్ని గ్రామాల్లో రెపరెపలాడేలా పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డొప్పా శేషయ్య, నందిగం కోటయ్య, బెల్లం సత్యం, ఎం.వరుణ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు

వినతులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

నేడు

కెరియర్ ఫెస్ట్, ఎగ్జిబిషన్

ఒంగోలు నగరం: సమగ్రశిక్షా ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక సెయింట్ జేవియర్స్ స్కూలులో జిల్లా స్థాయి కెరియర్ ఫెస్ట్, ఎగ్జిబిషన్ జరుగుతుందని అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి.అనిల్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి 18 వరకు పాఠశాల స్థాయి కెరియర్ ఎక్స్‌పో వారోత్సవాలు జరిగాయన్నారు. జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమంలో నిపుణులు కెరియర్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తారన్నారు. నైపుణ్యాలు పెంచుకునేందుకు దోహదపడతాయన్నారు. కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్ కౌన్సిలర్లు, ఒకేషనల్ ట్యూటర్లు పాల్గొంటారని తెలిపారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని కర్నూలు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, ప్రకాశం వైద్యశాల రోడ్డు తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తుశాఖ డీఈ పాండురంగారావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

?:రెండు వారాల నుంచి సోనియా గాంధీనగర్ రెండోలైన్‌లో వీధి దీపాలు వెలగడం లేదు.
– వెంకటేశ్వరరాజు, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి వీధి లైట్లకు మరమ్మతులు చేయిస్తాం.
–ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: మద్దిపాడు బస్టాండ్ కూడలిలో కళాశాల వదిలి విద్యార్థులు ఇళ్లకు వెళ్లే సమయంలో ఆకతాయిలు ద్విచక్ర వాహనాలపై పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ తిరుగుతున్నారు. దీని వల్ల బాలికలు ఇబ్బందులు పడుతున్నారు.
–ఎం.శ్రీను, గ్రామస్థుడు

✓: విద్యార్థులు వచ్చే సమయంలో బస్టాండ్ కూడలిలో సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేయిస్తాం. బాలికలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం. –వెంకటసూర్య, ఎస్సై, మద్దిపాడు

?: మద్దిపాడు మండలం దొడ్డవరం పంచాయతీ తెల్లబాడు రాముల వారి ఆలయ సెంటర్‌లో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచిపోయి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దుర్వాసనతో ఇళ్లల్లో ఉండడానికి ఇబ్బందులు పడుతున్నాము.
–పరుచూరి గోపాల కృష్ణయ్య, తెల్లబాడు

✓: పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి వెంటనే కాలువలు శుభ్రం చేయిస్తాం.
– రాజారమేష్, పంచాయతీ కార్యదర్శి

?: కొప్పోలు గాంధీనగర్ కాలనీలో సాయంత్రం అయితే చాలు దోమల ధాటికి బయట కొంత సమయం కూడా నిల్చోలేకపోతున్నాం. దోమలు కుట్టడం వల్ల జ్వరాలు వస్తున్నాయి. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి. –కుమార్, స్థానికుడు

✓: దోమల నివారణ మందును ఫాగింగ్ చేయిస్తాం. –పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?:ఒంగోలు నగరంలోని గోపాల నగర్ నాలుగో లైన్‌లో చెత్త, వ్యర్థాలు సక్రమంగా తరలించడం లేదు. దీంతో రోడ్డు పక్కనే స్థానికులు పారబోస్తున్నారు. అక్కడే వ్యర్థాలు నిలిచిపోవడంతో దుర్వాసన వస్తుంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి. –మల్లి, స్థానికుడు

✓: ఎక్కడ సమస్య ఉందో పరిశీలించి వెంటనే పరిష్కారిస్తాం. –వెంకటేశ్వరరావు, నగర పాలక కమిషనర్

- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, మద్దిపాడు, ఒంగోలు అంజయ్యరోడ్డు, ఒంగోలు కర్నూలు రోడ్డు

మద్దిపాడులో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

సీఐటీయూ మహాసభలు జయప్రదానికి వినతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విశాఖపట్టణంలో ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరగనున్న సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఒంగోలు నగర కన్వీనర్ టి.మహేష్ పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మహాసభల గోడపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కోరారు. సంఘం నాయకులు బి.వెంకటేశ్వర్లు, జి.రమేష్, తంబి శ్రీనివాసులు, ఎస్డీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ● చీమకుర్తి: సీఐటీయూ మహాసభల విజయవంతం చేయాలంటూ చీమకుర్తిలో జీపుజాతా చేపట్టారు. జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నాయకులు పి.ఆంజనేయులు, ఎస్.ఆదినారాయణ, బి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ● సంతనూతలపాడు: సంతనూతలపాడులోని బస్టాండ్ సెంటరులో సీఐటీయూ నాయకులు ప్రచార జాతా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యమాలను అణచివేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేటర్లకు కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. ● మద్దిపాడు: స్థానిక బస్టాండ్ కూడలిలో ప్రచారజాతా కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు.

ఉపాధి హామీ పథకం పేరుమార్పుపై నిరసన

మద్దిపాడు: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడంపై శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మద్దిపాడు బస్టాండ్ కూడలిలో నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో జ్యోతికి వినతిపత్రం ఇచ్చారు. వ్యకాస మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. గ్రామీణులకు ఉపాధి కల్పించే పథకంను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు చేస్తున్న కుట్రను ప్రజలంతా తిప్పికొట్టాలన్నారు.

గొలుసు దుకాణాలపై దాడులు

కొత్తపట్నం: మండలంలోని ఆలూరు, గాదేపాలెం గ్రామాల్లోని మద్యం గొలుసు దుకాణాలపై శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై అశోక్ కుమార్ దుకాణాల వద్దకు చేరుకొని మద్యం సీసాలు ఉన్నాయా లేదో తనిఖీలు చేశారు. అక్రమంగా తీసుకొచ్చి విక్రయాలు చేపట్టి నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పొగాకు సాగు.. ఆదిలోనే హంసపాదు!

న్యూస్‌టుడే, సంతనూతలపాడు

సంతనూతలపాడు నియోజకవర్గంలో పొగాకు రైతులకు ఆదిలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి. ఆరుగాలం కష్టపడి నాట్లు వేస్తే వాటిని కాపాడుకొనేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. వర్షం లేకపోవడం, నీటిశాతం తగ్గడంతో మొక్క ఎదుగుదల లోపించింది. దీంతో రైతులు కాలువలు, కుంటలు, వాగుల్లో నీటిని ట్యాంకర్ల ద్వారా తెప్పించి పంటను కాపాడుకోవాల్సి వస్తోంది. గత ఏడాది నష్టాలను చవిచూసిన పొగాకు రైతులు ఈ ఏడాది ఆరంభంలోనే పెట్టుబడి భారాన్ని మోయాల్సి వస్తోంది.

రూ.7 వేలకు నారు మూట కొనుగోలు..

ఏటా పొగాకు నారు మూట రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఉండేది. ఈ సంవత్సరం మాత్రం మొంథా తుపాను కారణంగా నారు మడులు పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో నారుమూట రూ.7 వేలు పలికింది. రైతులు తొలి విడతగా రూ.7 వేలు వెచ్చించి ఎకరాకు రెండు మూటలు చొప్పున కొనుగోలు చేసి నాట్లు వేశారు. ఆ సమయంలో నీరు లేకపోవడంతో ట్యాంకర్లు, పీపాలతో, కూలీలను అదనంగా పెట్టుకొని నాట్లు వేశారు.

నీటి కోసం పడరానిపాట్లు

ప్రతి ఏడాది ఎండాకాలం ప్రారంభంలో మాత్రమే నీటిని కట్టుకొనేవారు. ప్రస్తుతం ఇప్పటి నుంచే మొక్కలను కాపాడుకొనేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కిలోమీటర్ల మేరకు పైపులు వేసుకొని మరీ పంటకు నీటి తడులు అందిస్తున్నారు. ఎకరాకు రూ.5 వేలు వెచ్చించి నీటిని పెట్టుకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. గత ఏడాది 104.63 మిలియన్ల కేజీల పొగాకు ఉత్పత్తికి అనుమతి ఇవ్వగా రైతులు 156.68 మిలియన్ల కేజీల పొగాకును ఉత్పత్తి చేశారు. దీంతో గిట్టుబాటు ధర లేక నష్టాలను చవిచూశారు. ఈసారి ఆదిలోనే ఖర్చులు పెరగడంతో పాటు తోటలు ఎదుగుదల లేకపోవడంతో ఏ మేరకు గిట్టుబాటు ధరలు దక్కుతాయోనని రైతులు వాపోతున్నారు.

సంతనూతలపాడు మండలంలో పొగాకు మొక్కలకు నీరు పెడుతున్న కూలీలు

పేదలకు అండగా సీపీఐ ఉద్యమాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాతంత్రోద్యమంలో కీలకపాత్ర పోషించడంతోపాటు, పేదలు, కార్మికులకు నిత్యం సీపీఐ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ పేర్కొన్నారు. సీపీఐ శత వార్షికోత్సవం ముగింపును పురస్కరించుకుని స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఐ వందేళ్ల పాటు అనేక పోరాటాలు, త్యాగాలతో విజయాలు సాధించిందని వివరించారు. ప్రతి ఒక్కరూ సీపీఐ ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం ఒంగోలు నగరంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కారుమూడి నాగేశ్వరరావు, ఆర్.వెంకటరావు, శ్రీరామ్ శ్రీనివాసరావు, సుభాన్ నాయుడు, కె.వెంకటేశ్వర్లు, నల్లూరి మురళి, ఎం.అంజయ్య, ఉప్పుటూరి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు. ● మద్దిపాడు: మద్దిపాడు, పెదకొత్తపల్లి గ్రామాల్లో సీపీఐ శత వార్షికోత్సవ ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా నాయకుడు ఉప్పుటూరి ప్రకాశరావు, ఎంసీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పావులూరి అంజయ్య, అరుణ, అంగలకుర్తి వెంకట్రావు, అంజయ్య, గోపీ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న పార్టీ నాయకులు, శ్రేణులు

రైతు సంఘం నాయకుల ఆందోళన

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతున్న అప్పలరాజును చట్ట విరుద్ధంగా నిర్బంధించడం దారుణమైన చర్య అని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జయంతిబాబు మండిపడ్డారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అమ్మనబ్రోలులో నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్టును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రావెళ్ల వెంకట్రావు, చెరుకూరి వాసు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెంకట శివాజీ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు రాయపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం రెండో డివిజన్ ముక్తినూతలపాడులో సంస్థ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. పేదలకు ఆర్థిక చేయూతను అందించాలనే లక్ష్యంతో గతేడాది డిసెంబర్‌లో తేదీన ఫౌండేషన్‌ను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులకు చెక్కు రూపంలో ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కమలా నర్సింగ్ హోమ్ వైద్యులు కమల, సుభాష్, కట్టా సింగయ్య, రాయపాటి అంకయ్య పాల్గొన్నారు.

ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యమై రాజ్యాధికారం దిశగా పయనించాలని ఐఎల్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం పిలుపునిచ్చారు. స్థానిక మంగమూరు రోడ్డులోని మూడు బొమ్మల కూడలి వద్ద శుక్రవారం ఇండిపెండెంట్ లేబర్ పార్టీ వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేటర్లకు కట్టబెట్టేందుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో 85 శాతం కుటుంబాలు ఆధారపడే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు పేరు మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.వరప్రసాద్, షేక్ సత్తార్, పి.కోటేశ్వరరావు, దాసరి సంగీతరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్, మహాత్మా జ్యోతిబా పులే, గౌతమ బుద్ధుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహనీయుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న ఐఎల్‌పీ నాయకులు

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

చీమకుర్తి: మండల యూటీఎఫ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్లూరి రోజారావు, చలువాది శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. స్థానిక దాచూరి రామిరెడ్డి భవనంలో షేక్ అక్బర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కోశాధికారి చిన్నస్వామి, కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావులు పర్యవేక్షించారు. మండల శాఖ గౌరవాధ్యక్షుడిగా షేక్ ఖయ్యూం బాష, కోశాధికారిగా పర్వతం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులుగా మన్నం శ్రీనివాసరావు, వై.ఉమాదేవి, మహిళా కార్యదర్శిగా తుమ్మా శ్రీదేవిలను ఎన్నుకున్నారు. మండల, జిల్లా కౌన్సిల్ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

సంపద కేంద్రం.. నిరుపయోగం

మద్దిపాడు మండలంలో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు సేకరిస్తున్న చెత్తను ఇక్కడికి తరలించకుండా ఖాళీ స్థలాల్లో పారబోస్తున్నారు. దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీల్లో 12 సంపద కేంద్రాలు నిర్మించారు. వీటిలో ఒక్కటి కూడా వినియోగంలో లేదు. గుండ్లాపల్లిలో నిరుపయోగంగా సంపద కేంద్రం చిత్రమిది. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో రఘుబాబును వివరణ కోరగా.. త్వరలోనే అందుబాటులోకి తెస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, మద్దిపాడు

వంతెనపై గుంత.. చూడకుంటే చింత

వెంగముక్కపాలెం వెళ్లే మార్గంలోని నల్ల వాగు వంతెనపై గుంతలు ఏర్పడిన చిత్రమిది. వంతెన మధ్యలో ఇలా ఉండడం వల్ల రాకపోకల సమయంలో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇనుపచువ్వలు సైతం బయటపడి ప్రమాదకరంగా మారాయి. రాత్రి సమయంలో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. అధికారులు స్పందించి వంతెన పై ఏర్పడిన గుంతలను పూడ్పించాలని వాహనదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

అర్ధరాత్రి నాకాబందీ!

ఒంగోలు నగరంలో శుక్రవారం రాత్రి పోలీసులు నాకాబందీ నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు రాత్రివేళల్లో అనుమానిత వ్యక్తులను గుర్తించడం, నేర నియంత్రణ చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. తాలూకా సీఐ విజయ్‌కృష్ణ, సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

నీటి ట్యాంకుల శుభ్రత తప్పనిసరి

ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేలా బాధ్యతాయుతంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రవికుమార్ ఆదేశించారు. శుక్రవారం పోతవరంలో పారిశుద్ధ్య నిర్వహణ, జల సురక్ష మాసంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ఇంటి పన్ను క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. చెత్త సేకరణ పనులపై క్లాప్ మిత్రలకు తగు సూచనలు చేశారు. గ్రామంలోని నీటి ట్యాంకును పరిశీలిస్తున్న చిత్రమిది. -న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

రాజగోపురం నిర్మాణానికి విరాళం

శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాజగోపురం, ప్రాకార మండపాల నిర్మాణానికి దాతలు విరాళం అందించారు. ఒంగోలుకు చెందిన ఓగిరాల శ్రీదేవి, కుమారుడు-కోడలు కల్యాణచక్రవర్తి-కామాక్షి, మనుమరాళ్లు జయవర్ధని, సాత్వికలు రూ.1,11,116 విరాళం అందించారు. పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకర్, పూజారి ఎస్ఎస్ఆర్.ఆచార్యులు తగు రసీదును దాతలకు అందించారు. స్వామివారి దర్శనం అనంతరం దాత కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం అందజేశారు. - న్యూస్‌టుడే, శింగరకొండ(అద్దంకి)

(c) eenadu

పెద్దపులి పాదముద్రలు సేకరిస్తున్న అటవీశాఖ సిబ్బంది

అదిగో పులి.. ఇదిగో గుర్తులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి- బండగానిపల్లి ఘాట్ రోడ్డులోని అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు నిఘా పెట్టారు. అందులో భాగంగానే శుక్రవారం కనుమలుని దిగువ ప్రాంతంలో ఆనవాళ్లను గుర్తించారు. స్పాట్ అప్ ప్యాడ్స్ ద్వారా పులి పాద ముద్రలు సేకరించారు. ఘాట్ రోడ్డులో ట్రాప్ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నాలుగు రోజులుగా ఘాట్ రోడ్డులోని కనుమ బావి పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తుండటంతో కొండకింద గ్రామాల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల వాహనదారులు భయం భయంగా గడుపుతున్నారు.

పది రోజుల ముందే..

పది రోజుల కిందట మర్రిపాడు సెక్షన్ అటవీ ప్రాంతం నుంచి.. ఉదయగిరి అడవుల్లోకి పెద్దపులి వచ్చినట్లు అక్కడి అధికారులు ఇక్కడికి సమాచారం అందించారు. దాంతో సిబ్బంది కొత్తపల్లి, శకునాలపల్లి బీట్లలో గాలింపు చేపట్టారు. పులి సంచరించిన పాద ముద్రలు గుర్తించారు. మొదటి రోజు దిగువ నుంచి ఎగువ ప్రాంతానికి వచ్చి.. శుక్రవారం తిరిగి దిగువ ప్రాంతం గుండా వెళ్లినట్లు ఆనవాళ్లు ఉండటంతో.. ఘాట్ రోడ్డు అటవీ ప్రాంతం నుంచి వెనుదిరిగి వెళ్లే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు.

వేణుగోపాలుడిగా రంగనాథుడు.. పగల్‌పత్తు ఉత్సవాల్లో భాగంగా తల్పగిరి రంగనాథస్వామి శుక్రవారం వేణుగోపాలుడిగా దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(సాంస్కృతికం)

ఖాళీ కుర్చీ.. కావాలి అధికారి

దస్త్రాలు, ప్రజా వినతుల పరిష్కారంపై ప్రభావం

ఈనాడు, నెల్లూరు

ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల ఖాళీలు జిల్లా అభివృద్ధిపై తీవ్ర ప్రభావాన్నే చూపుతున్నాయి. పూర్తిస్థాయిలో సిబ్బంది లేక సమర్థ పర్యవేక్షణ.. సేవలు సాధ్యపడటం లేదు. ఉన్నతాధికారి ఉండాల్సిన చోట ఇన్‌ఛార్జులే దిక్కు.. జిల్లా పునర్విభజన అనంతరం.. ఉమ్మడి జిల్లాలోని సిబ్బందినే సర్దుబాటు చేసి.. ఇతర శాఖల అధికారులను ఇన్‌ఛార్జులుగా నియమించారు. దాంతో ఎప్పుడేం జరుగుతుందో ఎవ్వరు ఏ వేళలో తెలియని పరిస్థితులు. పలు దస్త్రాలు పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. రెగ్యులర్ అధికారులు లేకపోవడంతో.. విధానపరమైన అంశాల్లో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నామని సంబంధిత అధికారులే చెబుతుండటం పరిస్థితికి అద్దం పడుతోంది.

కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు

జేసీకి.. అదనంగా రెండు

రెవెన్యూ సమస్యలను నియంత్రణ మారిన జిల్లాలో జేసీ పోస్టు కీలకం. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల్లో 300 వరకు రెవెన్యూకు సంబంధించినవే. వీటిని పర్యవేక్షించాల్సిన జేసీకి.. నుడా వీసీ బాధ్యతలు అప్పగించారు. అది చాలదా అన్నట్లు ఇటీవల తెలుగుగంగ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పోస్టుకు ఇన్‌ఛార్జిగా నియమించారు. దీంతో ఎప్పటికప్పుడు ఫైళ్లు క్లియర్ కావడం లేదనే విమర్శలు నెలకొన్నాయి.

- ఇరిగేషన్ సెంట్రల్ డివిజన్ ఈఈ, సోమశిల ఎస్‌ఈ, తెలుగుగంగ ఎస్‌ఈ, మైనింగ్ డీడీ, స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ, విజిలెన్స్ ఎస్పీ, నెల్లూరు టౌన్ డీఎస్పీ, డీఎస్పీ పోస్టుల్లోనూ ఇన్‌ఛార్జులే ఉన్నారు.
- దీనిపై కలెక్టర్ హిమాన్షు శుక్లాతో మాట్లాడగా.. అధికారుల ఖాళీలు, కీలక స్థానాల్లో ఇన్‌ఛార్జుల పాలన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు.

కీలకశాఖల్లోనూ..

నుడా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీసీగా ఉన్న బాపిరెడ్డి బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు రెగ్యులర్ అధికారిని నియమించలేదు. కొన్నిరోజులు కమిషనర్ సూర్యతేజను ఇన్‌ఛార్జిగా నియమించగా.. ఆయన బదిలీ తర్వాత జేసీకి అప్పగించారు. ఇప్పటికీ జేసీనే ఇన్‌ఛార్జిగా ఉండగా.. నుడా సిటీ ప్లానర్ పోస్టు ఖాళీగా ఉంది.

ఎన్‌ఎంసీ.. కమిషనర్ పోస్టులో అదనపు కమిషనర్‌గా పని చేస్తున్న ఓబులేసు నందన్‌కు . ఎఫ్‌ఏసీ ఇచ్చారు. గతంలో ఈ పోస్టులో ఐఏఎస్‌లు ఉంటుండగా.. ప్రస్తుతం నాన్ ఐఏఎస్‌లకు కేటాయించారు. సిటీ ప్లానర్ పోస్టునూ ఇన్‌ఛార్జికి అప్పగించారు.

పంచాయతీ, ఆర్‌అండ్‌బీ ఆరు నెలలుగా ఖాళీగా ఉన్న జడ్పీ సీఈవో పోస్టులో . డీపీవోగా పనిచేస్తున్న శ్రీధర్‌రెడ్డిని ఇటీవలే నియమించారు. ఈ స్థానంలో డీడీవోగా ఉన్న వసుమతికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్‌అండ్‌బీలో కీలకమైన నెల్లూరు, కావలి ఈఈ పోస్టులు ఖాళీగా ఉండగా- వాటిని డీఈలకు అప్పగించారు.

ఔరా.. అనఘ

స్కేటింగ్ చేస్తున్న బాలిక

బాలిక క్రీడాసక్తికి.. తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడైంది. అంతే.. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లు పిన్న వయసులోనే స్కేటింగ్‌లో జాతీయ స్థాయిలో పతకాల పంట పండిస్తోంది నెల్లూరు నగరానికి చెందిన సౌష్య అనఘ. ఈ బాలిక ప్రస్తుతం మూడో తరగతి చదువుతుండగా- తల్లిదండ్రులు జీవన్‌కుమార్ ఉదయకీర్తి వృత్తిరీత్యా వైద్యులు. కుమార్తె ఆసక్తిని గమనించి స్కేటింగ్‌లో శిక్షణ ఇప్పించారు. అలా 2024లో కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రజితం, అదే ఏడాది నెల్లూరు నగరంలో, కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్య పతకాలు సాధించింది. ఈ నెల విశాఖపట్టణంలో జరిగిన జాతీయ స్థాయి 63వ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 8-10 ఏళ్ల విభాగంలో రజిత, కాంస్య పతకాలు సొంతం చేసుకుంది. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి ఆసియా క్రీడల్లో పాల్గొంటానంటున్న అనఘ.. అందుకోసం రోజూ ప్రత్యేక శిక్షణ తీసుకుంటోంది. - న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

వాట్సాప్‌తో ఆర్టీసీ టికెట్ల బుకింగ్

ఆర్టీసీ టికెట్ బుకింగ్ కోసం బస్టాండ్‌కో.. నెట్ సెంటర్‌కో వెళ్లి సమయం వృథా చేసుకుంటున్నారా! అంత ప్రయాస అవసరం లేదండోయ్!! రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మనమిత్ర- వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సులువుగానే చేసుకునే అవకాశం ఉంది. ఈ సేవలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణికులు బస్ ఎక్కిన తర్వాత కండక్టర్‌తో పని లేకుండా టికెట్‌ను వాట్సాప్‌లోనే పొందొచ్చు.

ఇలా చేయాలి..

వాట్సాప్ సేవల కోసం ప్రభుత్వం ఇచ్చిన 95523 00009 నంబరును సేవ్ చేసుకోవాలి. అనంతరం దీనికి వాట్సాప్‌లో హాయ్ అని సంక్షిప్త సందేశం పంపి.. ఆర్టీసీ సేవలను క్లిక్ చేస్తే టికెట్ బుకింగ్ ఆప్షన్ వస్తుంది. ప్రయాణ వివరాలు.. బయలుదేరే ప్రదేశం, చేరాల్సిన గమ్యం, తేదీ, వివరాలు నమోదు చేస్తే.. ఏయే సమయంలో ఏ బస్సులు ఉన్నాయో వివరాలు చూపిస్తుంది. బస్సు ఎంపిక చేసుకుని.. ఖాళీగా ఉన్న సీటును బుకింగ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో నగదు చెల్లిస్తే.. నిర్ధారణ సందేశం మన వాట్సాప్‌కే వస్తుంది. - న్యూస్‌టుడే, నెల్లూరు(ఆర్టీసీ)

పేదలకు గృహయోగం

జిల్లాలో 60,873 మంది దరఖాస్తు

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు చర్యలు చేపట్టింది. పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 అమలును ప్రారంభించింది. ఇంటి స్థలం లేకపోయినా.. సొంత స్థలం ఉండి, ఇల్లు కట్టుకునేందుకు ముందుకు వచ్చేవారి వివరాల సేకరణకు ఆవాస్ ప్లస్-2024 సర్వే నిర్వహించింది. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి.. అర్హులను గుర్తిస్తోంది. వీరికి గృహాలు మంజూరు చేయనుంది. తొలుత డిసెంబరు 1వ తేదీ వరకు గడువు విధించగా.. తర్వాత 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు ఇచ్చారు. ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పునః పరిశీలిస్తున్నారు. క్రాస్ చెక్కర్ పేరుతో క్షేత్ర స్థాయిలో అర్జీదారుల పరిస్థితిని పరిశీలిస్తున్నారు. అనంతరం వాటిలో కొన్నింటిని ఎంపీడీవో పరిశీలించనుండగా.. ఆ తర్వాత జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుల తుది జాబితా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో తెలుస్తుందని అధికారులు చెబుతున్నారు.

పొదలకూరు మండలం మరుపూరులో ఎస్టీ కాలనీలో ఆవాస్ ప్లస్ వెరిఫికేషన్ చేస్తున్న సిబ్బంది

జిల్లాలో ఇలా..

సర్వే చేసిన ఇళ్లు: 60,873 | పునఃపరిశీలనకు ఎంపికైనవి: 48,538 | పూర్తయినవి: 48,202 | ఇంకా చేయాల్సినవి: 384

విన్నపాలు వినవలె..

ఆ మూడు మండలాలకు 30, గూడూరును కలపాలని 3 అర్జీలు

ఈనాడు, నెల్లూరు: జిల్లా స్వరూపంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతూ.. ప్రజల నుంచి పెద్ద సంఖ్యలోనే అధికారులకు వినతులు అందాయి. జిల్లాల పునర్విభజనలో భాగంగా వైకాపా ప్రభుత్వ నిర్ణయంతో గూడూరు నియోజకవర్గ ప్రజలు సుమారు మూడేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో కలిసిన కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చుతూ నిర్ణయం తీసుకున్నా.. గూడూరును మాత్రం తిరుపతి జిల్లాలోనే ఉంచుతున్నట్లు ప్రకటించింది. జిల్లాలో కొనసాగుతున్న వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలనూ అటే కలుపుతున్నట్లు ప్రస్తావించారు. దీనిపై భౌగోళికంగా, పరిపాలనాపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటామని పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. అభ్యంతరాల స్వీకరణకు శుక్రవారంతో గడువు ముగిసింది. ఈ నెల 30న తుది నిర్ణయం ప్రకటించనున్నారు.

ఆ మూడింటి కోసం...

వెంకటగిరి నియోజకవర్గంలో.. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలు ఉండగా- జిల్లా పునర్విభజనలో భాగంగా వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి తిరుపతి జిల్లాలో కలిపారు. మిగిలిన మూడు నెల్లూరు జిల్లాలోనే ఉంచారు. కూటమి ప్రభుత్వం వాటిని అటు కలపాలని నిర్ణయించగా.. 30 మంది అభ్యంతరాలు అందజేశారు.

గూడూరు ఇటో.. అటో!

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లోని మండలాల విభజన అస్తవ్యస్తంగా ఉంది. గుడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలపాలని స్థానికులుఆందోళనలు చేస్తున్నారు. గూడూరు నియోజకవర్గం కేంద్రం నుంచి నెల్లూరుకు వెళ్లాలంటే 45.5కి.మీ, అదే తిరుపతికి వెళ్లాలంటే 97.4 కి.మీ ఉంటుంది. కోట, చిల్లకూరు, వాకాడు మండలాల నుంచి దూరం మరింత పెరగనుందన్న ఆవేదన వ్యక్తమవుతోంది. గూడూరును తిరుపతిలో ఉంచితే.. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని ఎమ్మెల్యే పాశం సునీల్ ఇప్పటికే ప్రకటించగా.. కలపాల్సిన ఆవశ్యకతను కోరుతూ మంత్రి రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలు లేఖ రాశారు. ఈ నెల 25వ తేదీ వరకు మూడు అభ్యంతరాలు అందాయి. చివరిరోజు పలువురు అర్జీలు అందజేశారు.

యూత్ పార్లమెంట్‌లో.. మన యువ నేతలు

జబల్‌పూర్‌లో యూత్ పార్లమెంటులో నెల్లూరు కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు

చేజర్ల, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్‌లో జరిగిన నేషనల్ యూత్ పార్లమెంట్ కాంపిటీషన్‌లో నెల్లూరు కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు భళా అనిపించుకున్నారు. మంత్రులుగా, ఎంపీలుగా తమ వాణి వినిపించి ఆకట్టుకున్నారు. తమ ప్రతిభతో వరుసగా నాలుగో ఏడాది పార్లమెంట్‌ను సందర్శించే అవకాశం పొందారు. ఆగస్టు 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన రీజినల్ పోటీల్లో తెలుగు రాష్ట్రాల్లో మొదటి స్థానంలో నిలిచి.. సౌత్‌జోనల్ పోటీలకు ఎంపికయ్యారు. నవంబరు 19, 20న జబల్‌పూర్‌లో జరిగిన జోనల్ స్థాయి పోటీలో చెన్నై మొదటి స్థానంలో జాతీయ స్థాయికి ఎంపికవగా.. సాత్నా(జబల్‌పూర్), ఎర్నాకుళం(కేరళ) బృందాలు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. నెల్లూరు బృందంలో 50 నుంచి 55 మంది పాల్గొనగా.. ప్రతిభ చూపిన 8 మంది విద్యార్థులు పార్లమెంటు సందర్శనకు ఎంపికయ్యారు. రీజియన్ స్థాయిలో 33, 35, 36వ యంగ్ పార్లమెంటులో నెల్లూరు బృందం మొదటి స్థానంలో నిలిచింది. 34వ యంగ్ పార్లమెంటులో రెండో స్థానం దక్కింది.

ఆర్థిక సంఘం నిధుల వ్యయంపై ఆరా!

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ): జిల్లాలో 15వ ఆర్థిక సంఘం నిధుల వ్యయంపై తాత్కాలికంగా ఆంక్షలు విధించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులు.. పీఆర్ యంత్రాంగానికి సూచనా ప్రాయంగా సమాచారం ఇచ్చారు. ఈ విషయం ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

ఫిర్యాదుల నేపథ్యంలో...

సర్పంచుల పదవీ కాలం త్వరలో ముగియనున్న నేపథ్యంలో.. 15వ ఆర్థిక సంఘం నిధుల పేరుతో జరుగుతున్న, జరిగిన పనులను చూపుతూ కొన్ని పంచాయతీల్లో ఇష్టానుసారం బిల్లులు ఇచ్చేస్తున్నారన్న ఫిర్యాదులు అందాయి. బిల్లులు చెల్లించాలని సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో నిధులు, పనులు, బిల్లులపై జిల్లా పంచాయతీ, జడ్పీ సీఈవోల నుంచి రాష్ట్ర అధికారులు లెక్కలు అడిగినట్లు తెలిసింది. నిఘా ఉంచడంతో పాటు తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించినట్లు సమాచారం. సంబంధిత ఆదేశాలు త్వరలోనే జిల్లాకు చేరుతాయని పీఆర్ వర్గాలు చెబుతున్నాయి.

పనుల లెక్కలపై..

జిల్లాలోని 722 పంచాయతీలకు గత ఏడాది కాలంలో సుమారు రూ.40.95 కోట్లు విడుదలయ్యాయి. ఇందుకు సంబంధించిన పద్దుల వివరాలను కూడా మండలాల నుంచి తెప్పిస్తున్నారు. జడ్పీ పరిధిలోనూ లెక్కలు సిద్ధం చేశారు. గడచిన అయిదేళ్లలో రూ.102.03 కోట్లు విడుదలైనట్లు జడ్పీ అధికారుల సమాచారం.

ఆదేశాలకు నిరీక్షణ

పంచాయతీల్లో నిధుల విషయమై ఆరా తీయడం వాస్తవమే. పూర్తిస్థాయిలో ఆదేశాలు రాలేదు. ఆదేశాలు అందిన వెంటనే మండల, గ్రామస్థాయి అధికారులకు సూచనలు చేస్తాం. బిల్లులు ఇష్టానుసారం ఇవ్వకుండా సిబ్బందిని అప్రమత్తం చేస్తాం. - శ్రీధర్‌రెడ్డి, సీఈవో, జడ్పీ

ఆక్రమణల బాట.. స్తంభాలాట..



నెల్లూరు నగరంలో ఆక్రమణలు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ స్తంభాన్ని చూస్తే ఇట్టే తెలుసుకోవచ్చు. హరనాథపురం నుంచి ముత్తుకూరు వెళ్లే మార్గంలో హైవే వంతెనకు మధ్యలో ఏకంగా హైటెన్షన్ విద్యుత్తు తీగలు వెళ్లే స్తంభాలతో కలిపి హోటల్‌కు పునాదులు నిర్మిస్తున్నారు. ఇలా చేయడం ప్రమాదకరమైనా పట్టించుకోకుండా పనులు చేస్తున్నారు. ప్రధాన మార్గం వెంబడి ఇంత జరుగుతున్నా.. అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. - న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

గుంతలు.. తొలగవే గంతలు

ముత్తుకూరు నుంచి మామిడిపూడి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. ఇటీవలి వర్షాలకు ఛిద్రమైంది. ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ముత్తుకూరు

త్రోబాల్ పోటీల్లో.. సింహపురి సత్తా

రెండు రోజులపాటు కావలి డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. బాలికల విభాగంలో చిత్తూరు జట్టుపై నెల్లూరు జట్టు విజేతగా నిలిచింది. బాలుర విభాగంలో విజయవాడ జట్టు కృష్ణ జట్టుపై విజయం సాధించింది. - న్యూస్‌టుడే, కావలి

నిజనిర్ధారణ కమిటీ విచారణ

మర్రిపాడు, న్యూస్‌టుడే: మర్రిపాడు నవోదయ విద్యాలయంలో శుక్రవారం నిజనిర్ధారణ కమిటీ పరిశీలించింది. గతనెల 19న విద్యాలయంలో కత్తి ప్రణీత బలవన్మరణం చెందిన విషయం తెలిసిందే. ఘటనపై పరిశీలనకు ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు, ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్‌తో కలిసి పరిశీలన చేశారు.

బియ్యం స్వాహా కేసులో ముగ్గురి అరెస్టు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి సివిల్ సప్లయ్ గోదాము నుంచి రూ.1.05 కోట్ల విలువ చేసే బియ్యం, ఇతర సరకులు స్వాహా చేసిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఉదయగిరి సీఐ ఎన్. వెంకట్రావు తెలిపారు. గోదాములో విధులు నిర్వహించిన ఒప్పంద ఉద్యోగి మునాఫ్, పొరుగు సేవల ఉద్యోగులు షాహిద్, రఫీలను ప్రాథమికంగా అరెస్టు చేసినట్లు వివరించారు. స్వాహా విషయమై గత నెల 26న పౌరసరఫరాల శాఖ రాష్ట్ర కార్యాలయం అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. సరకులు పక్కదారి పట్టింది వాస్తవమేనని నిర్ధారించింది. ఈ నెల 11న జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజరు అర్జునరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణల అనంతరం ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. స్వాహా వ్యవహారంలో కీలక వ్యక్తుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: సామాజిక పింఛను లబ్ధిదారులకు ఈనెల 31న జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువు తదితర 16 రకాల పింఛనుదారులకు జనవరి ఒకటో తేదీకి ముందుగానే నగదును పంపిణీ చేయనున్నారు. జిల్లాలో మొత్తం 3,04,117 మంది పింఛనుదారులకు రూ.132,44,83,500 అందించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 13,265 క్లస్టర్లలో 6,593 మంది సిబ్బంది సచివాలయాల వారీగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఉదయం ఏడు గంటల నుంచే పింఛను నగదును అందజేస్తారు.

WALK-IN-INTERVIEW
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES ASSISTANTS IN BUSINESS DEVELOPMENT RECOVERIES FOR OUR VEDAYAPALEM BRANCH

Business Development Assistants:
Male Intermediate passed candidates with pleasing personality below 30 years with 2/3 years of experience in marketing. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/financial institutions will be given preference.
Freshers also can attend for Trainee position.

Recoveries Assistants:
Male graduates with pleasing personality below 30 years with 2/3 years of experience. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/financial institutions will be given preference.
Fresh graduates also can attend for Trainee position.

Please attend **WALK-IN-INTERVIEW ON 28TH DECEMBER, 2025 (SUNDAY) AT OUR VEDAYAPALEM BRANCH from 10.30 A.M. to 2.00 P.M.** alongwith latest Resume, xerox copies of educational certificates, recent colour passport size photographs and copy of Pan Card, Aadhaar card & Bank passbook first page at the following address:

The Branch Manager,
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED
Plot No.11, D.No.26-2-4-1,
2nd Floor, Rithwiq Enclave,
Rishi Towers, Vedayapalem,
NELLORE - 524 004, A.P.
Ph. No.0861 - 2346784 / 83

ఆక్రమణలు నిజం.. చర్యలు భూటకం

కందుకూరు పట్టణం, లింగసముద్రం, న్యూస్‌టుడే: లింగసముద్రం మండలంలో భూ ఆక్రమణలు నానాటికి పెరిగిపోతున్నాయి. ఆర్‌ఎస్‌ఆర్ కాకుండా.. ఎఫ్‌ఎల్‌ఆర్ గ్రామాలు కావడం.. రికార్డులు సక్రమంగా లేకపోవడం వంటి కారణాలతో వందలాది ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. సదరు భూములు ప్రభుత్వానికి సంబంధించినవి.. ఆక్రమిస్తే శిక్షార్హులవుతారని రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా.. ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు సైతం పట్టించుకోవడం లేదన్న విమర్శలు నెలకొన్నాయి.

అధికారంలో ఏ పార్టీ ఉన్నా..

రాళ్లపాడులో సర్వే నంబరు 106-3లో 35 ఎకరాలు, లింగసముద్రంలో సర్వే నంబరు 3లో నకిలీ పట్టాలు సృష్టించడంతో పాటు చెట్టు పట్టాల పేరుతో 150 ఎకరాల వరకు స్వాహా చేశారు. వెంగలాపురంలో 120 ఎకరాల గ్రేజింగ్ భూములు, తిమ్మారెడ్డిపాలెం సర్వే నంబరు 1లో ఇప్పటి వరకు మొత్తం 200 ఎకరాలు ఆక్రమణకు గురైంది. వైకాపా నుంచి తెదేపాలో చేరిన ఓ నాయకుడు ఏకంగా 60 ఎకరాలు ఆక్రమించి.. జామాయిల్ సాగు చేశారు. దీనిపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో.. రెవెన్యూ అధికారులు ఆ భూముల్లో హెచ్చరిక బోర్డులు పెట్టారు.

తిమ్మారెడ్డిపాలెంలో గ్రేజింగ్ భూములు ఆక్రమించి సాగు చేసిన జామాయిల్

వందలాది ఎకరాలు

ఆర్.ఆర్.పాలెం పరిధిలోని సర్వే నంబరు 1, 2, 271, 272లోని కండేవారి బీడులో వందల ఎకరాల గ్రేజింగ్ భూములు ఉండగా... సుమారు 400 ఎకరాలను ఆర్.ఆర్.పాలెం, మొగిలిచర్ల గ్రామాలకు చెందిన భూస్వాములు ఆక్రమించుకుని పొగాకు, జామాయిల్ సాగు చేసుకుంటున్నారు.

ఫిర్యాదులకే పరిమితం

లింగసముద్రం తహసీల్దారు కోటేశ్వరరావు భూములు ఆక్రమించిన 26 మందిని ప్రాథమికంగా గుర్తించి.. వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికీ కేసు నమోదు కాలేదు. హెచ్చరిక బోర్డులు తొలగించినా.. అధికారులు పట్టించుకోవడం లేదు. వీటిపై సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ.. పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు.

కానరాని పూత.. రైతన్న కలత

ఉలవపాడు, న్యూస్‌టుడే: వరుస వానలు.. మామిడి రైతుల్లో గుబులు రేపుతున్నాయి. ఇప్పటికే తోటల్లో రావాల్సిన పూత కనిపించడంలేదు. అక్టోబరు, నవంబరు మాసాల్లో వానలు కురవడంతో ఈ పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా మామిడి తోటలు సాగులో ఉన్నాయి. ఇప్పటికి 80 శాతానికి పైగా కౌలుకు తీసుకోవాల్సి ఉండగా.. నలభై శాతం లోపే తీసుకున్నారు. సాధారణంగా సెప్టెంబరు, అక్టోబరు నెలలో కురిసే వానలతో తోటలకు మేలు జరుగుతుంది. అక్టోబరు చివర్లో, నవంబరులో కురిస్తే.. చిగుళ్లు కాడలుగా రూపాంతరం చెంది, ముదిరి పూతదిమ్మెలు కట్టడానికి సుమారు మూడు నెలల సమయం పడుతుంది. కానీ డిసెంబరు నెలలో చలిగాలులు ఎక్కువగా వీస్తుండడం, ఉష్ణోగ్రతల సమతుల్యత దెబ్బతినడంతో పూత రావడానికి ఆలస్యమవుతుందని రైతులు చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల లోపల ఉంటేనే పూత బయటకొస్తాయని.. అంటే జనవరి, ఫిబ్రవరి, మార్చి వరకు సమయం పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

మామిడి తోటలో చిగుళ్లతో చెట్లు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

మూడు మండలాలు జిల్లాలో కొనసాగించాలని సీఎంకి వినతి: ఆనం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కలెక్టర్ తరఫున విజ్ఞప్తి నివేదికలను అందించినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాను రాపూరు, వెంకటగిరి నియోజకవర్గాలకు ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవంతో పాటు ఆ ప్రాంతాల ప్రతినిధిగా, నెల్లూరు భవిష్యత్తు దృష్ట్యా మూడు మండలాలను జిల్లాలోనే కొనసాగించాలని, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లో కలపాలని సీఎంకు విన్నవించినట్లు తెలిపారు. తెదేపా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌ను సత్కరించారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం ముద్రించిన వంద రూపాయల నాణేలను జిల్లా పార్లమెంటు తెదేపా కమిటీ సభ్యులకు అందించారు. సమావేశంలో ఎన్‌డీసీసీ బ్యాంకు ఛైర్మన్ ధనుంజయరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, నాయకులు గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వంద రూపాయల నాణేలను ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం, నాయకులు

అందుబాటులో యూరియా

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే : రబీ సీజన్‌లో ఇప్పటి వరకు 47,485 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెలాఖరుకు 9వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రస్తుతం 17,695 మెట్రిక్ టన్నులు కో ఆపరేటివ్ సొసైటీల్లో, ఆర్‌ఎస్‌కేలు, మార్క్‌ఫెడ్ గోదాములు, రిటైల్, హోల్‌సేల్, కంపెనీల గోదాముల్లో నిల్వలు ఉన్నాయన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

నెల్లూరు(కలెక్టరేట్): వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేయాలని జేసీ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా వినియోగదారుల పరిరక్షణ మండలి సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ లక్ష్యాలు, చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను పౌరసరఫరాల అధికారి బి.లీలారాణి సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ తూకాల్లో మోసాలు, పెట్రోలు బంకులు, గ్యాస్ ఏజెన్సీలు, షాపింగ్‌మాల్స్, సినిమాహాళ్లు, మెడికల్ షాపులు, చౌకధరల దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో వినియోగదారులకు అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సేవల్లో లోపం ఉన్నా, నిబంధనలు ఉల్లంఘించినా వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్లు నిబంధనలు పాటించడం లేదని తెలిపారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, నగరపాలకసంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి, ఏఎస్‌వోలు లక్ష్మీనారాయణరెడ్డి, పుల్లయ్య, ఆర్టీసీ మేనేజర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ వెంకటేశ్వర్లు

కలయిక.. పనుల్లో ఏదీ కదలిక!

నగర, మున్సిపాలిటీల్లోని విలీన, శివారు గ్రామాల్లో సమస్యలు వేధిస్తున్నాయి. చాలా చోట్ల మౌలిక వసతులు లేవు. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. రోడ్లు, మంచినీటి సమస్యలు నెలకొన్నాయి. అధికారులు పట్టణాలపై దృష్టిసారించి.. శివారు ప్రాంతాలను పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.
– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్), ఆత్మకూరు కందుకూరు పట్టణం, బుచ్చి, కావలి,

ట్యాంకర్ నీటికి ఇంటి ఎదుట ఏర్పాటు చేసిన డ్రమ్ములు

రెండు దశాబ్దాలైనా వసతులేవీ ?

కావలి పురపాలకంలో 1.50 లక్షల మంది నివాసం ఉండగా.. వార్డులు 40 ఉన్నాయి. పరిధిలోకి మద్దూరుపాడు, బుడంగుంట, ముసునూరు గ్రామ పంచాయతీలను రెండు దశాబ్దాల క్రితం విలీనం చేశారు. ఆ ప్రాంతాల్లో నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ ఉండటం లేదు. నీటికి సైతం ఇక్కట్లు తప్పడం లేదు. మద్దూరుపాడు చెంతనే ఉన్న అడవిరాజుపాలెంలో నీటిని అందిస్తున్న బావుల్లో పూడిక తీయడం లేదు. ముసునూరులో అమృత్ పథకం నీటి కోసం నిరీక్షిస్తున్నారు. బుడంగుంట ప్రాంతానికి చెంతనే కావలి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ ఉన్నా.. నీటి సమస్య వెంటాడుతోంది.

రాకపోకలకు కష్టాలు

బుచ్చి పురపాలకసంఘంలో 20 వార్డులు ఉండగా.. 49,500 మంది జనాభా ఉన్నారు. వవ్వేరు, కట్టుబడిపాళెం, రామచంద్రాపురం తదితర ప్రాంతాలను కలిపారు. గ్రామాల్లో ఏర్పాటుచేసిన లేఅవుట్లు ఎత్తు తక్కువగా ఉండడం, కాలువలు ఏర్పాటు కాకపోవడం తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నాయీబ్రాహ్మణ కట్ట ప్రాంతంలో సిమెంటురోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు రాకపోకలు సాగించలేకపోతున్నారు.

పదేళ్లయినా సమస్యలే..

నెల్లూరు నగరపాలకసంస్థలో దాదాపు పది లక్షల మంది ఉండగా.. 54 డివిజన్లున్నాయి. పలు ప్రాంతాలు విలీనమై పదేళ్లు గడిచినా నేటికీ కనీస సౌకర్యాలకు నోచుకోలేదు. శివారు ప్రాంతాలైన బుజబుజనెల్లూరు, కొత్తూరు, అంబాపురం, వావిలేటిపాడు, కోడూరుపాడు, నారాయణరెడ్డి పేట, ఇరుగాళమ్మ సంఘం, చంద్రబాబునగర్, సప్తగిరికాలనీ, డ్రైవర్స్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వైఎస్సార్‌నగర్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. వ్యర్థాలు, మురుగు పేరుకుపోతున్నాయి. గుంతలు మిట్టలుగా తయారైన మట్టి రోడ్లతో రాకపోకల ఇక్కట్లకు గురవుతున్నారు. దోమల వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.

శివారు ప్రాంతంలో కాలువ దుస్థితి

టెండర్ల దశలో ఆలస్యం

ఆత్మకూరు పట్టణం 23వార్డుల్లో 32వేల మంది జనాభా నివాసం ఉంటున్నారు. శివారు ప్రాంతంలో సమస్యలు తిష్ఠ వేశాయి. రహదారులు మట్టితో అధ్వానంగా ఉన్నాయి. రోడ్లకు ఇరువైపులా మురుగుకాలువలు లేకపోవడంతో వృథానీరు వీధుల్లోకి వచ్చి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. గతంలోనే రోడ్లు, మురుగుకాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. దాదాపు రూ. 7.5కోట్లు మంజూరైనా.. టెండర్ల దశలో ఆలస్యం జరుగుతోంది.

రోడ్లు, కాలువలు లేక..

కందుకూరు ప్రాంతంలోని దివివారిపాలెం, ఆనందాపురం పంచాయతీలుగా ఉండగా వాటి పరిధిలోని 8 గ్రామాలను 2018లో మున్సిపాలిటీలో విలీనం చేశారు. గత వైకాపా ప్రభుత్వం అయిదేళ్లలో కనీస వసతులు కల్పించలేదు. వీధి దీపాలు లేక గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. రోడ్లు, కాలువలు లేక వర్షాకాలంలో బురదగా ఉండి రాకపోకలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా శ్యామీర్‌పాలెంలో సమస్య తీవ్రంగా ఉంది. పట్టణంలో 60 వేల మంది ఉండగా.. 32 వార్డులు ఉన్నాయి.

శ్యామీర్‌పాలెంలో అంతర్గత రోడ్డు దుస్థితి

ఆటాపాట బడిబాట

కోలాటం ఆడుతున్న చిన్నారులు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: చిన్నారులు కొద్ది సమయం చదువులు పక్కనబెట్టి కోలాటం ఆడుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు. ఐసీడీఎస్, వైద్యారోగ్యశాఖ అధికారుల పిలుపుమేరకు నగరంలోని బీవీనగర్‌లో ఉన్న వాత్సల్య చిల్డ్రన్స్‌హోంలో నిర్వహించిన కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారిణి సుజాత ప్రారంభించారు. కార్యక్రమంలో క్రీడా సాంస్కృతిక, విద్యారంగాల్లో జిల్లా, రాష్ట్రస్థాయిల్లో అవార్డులు సాధించిన విద్యార్థులకు అధికారులు బహుమతులు అందజేశారు. అనంతరం జాతీయ స్థాయిలో దిల్లీలో జరిగిన వీర్‌బాల్ దివస్ కార్యక్రమాన్ని ప్రత్యక్షప్రసారం ద్వారా పిల్లలతో కలసి అధికారులు చూశారు.

ఉదయగిరి ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా విజయలక్ష్మి

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా భాజపా మండల అధ్యక్షురాలు పాలుగుల్ల విజయలక్ష్మి నియమితులయ్యారు. ఆ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తొమ్మిది నెలల నుంచి భాజపా మండల అధ్యక్షురాలిగా పని చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఆమె ఎంపిక కావడంపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు, కూటమి నాయకులు ఆమెకు అభినందనలు తెలిపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 13,256
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,06,048
వెండి గ్రాము :	రూ. 241.90

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	160
లేయర్	110
బ్రాయిలర్స్	278
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	306
లేయర్ మాంసం	187

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (డిసెంబరు 27, శనివారం) రేపు (డిసెంబరు 28, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

సింహపురిలో కొనుగోలుదారుల సందడి

నెల్లూరు(టౌన్): నెల్లూరు నగరంలో ఎక్కడ చూసినా.. పండగ వాతావరణమే. నూతన సంవత్సరం, సంక్రాంతి పండగల నేపథ్యంలో దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువుల దుకాణాల్లో రద్దీ నెలకొంది. టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు, వాషింగ్ మెషిన్లు తదితర వాటి కొనుగోలుకు వినియోగదారులు పెద్ద ఎత్తున వస్తుండటంతో ఆయా కంపెనీలు, దుకాణదారులు డిస్కౌంట్లు ప్రకటించారు. కొందరు ఈఎంఐ విధానంలో వస్తువులు ఇస్తుండటంతో ఆదరణ పెరుగుతోంది. పండగల సందర్భంగా వస్త్ర దుకాణ యజమానులు ఆఫర్లు ప్రకటించారు. డైలీ, వీక్లీ డ్రాలతో పాటు బంపర్ డ్రాలు నిర్వహిస్తున్నారు. విజేతలకు స్కూటీలు, గృహోపకరణాలు, విలువైన కార్లు అందిస్తున్నారు. తక్కువ ధరకే చీరలు, చొక్కాలు, ప్యాంట్స్ విక్రయిస్తున్నారు. కొన్నిచోట్ల వందకే చీరలు ఇస్తుండటంతో అక్కడ సందడిగా మారింది. సంక్రాంతి పండగ పిండి వంటలకు అవసరమైన నిత్యావసరాలు కొనుగోలుదారులతో హోల్‌సేల్ దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.

ఉత్సవంలో భక్తులు

పెంచలకోనలో క్షేత్రోత్సవం

రాపూరు: మండలంలోని పెంచలకోనలో శుక్రవారం ధనుర్మాసం సందర్భంగా గోదా దేవికి ప్రత్యేక క్షేత్రోత్సవం నిర్వహించారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.

30న వైకుంఠ ఏకాదశి.. పెంచలకోనలో ఈనెల 30న వైకుంఠ ఏకాదశి వేడుకలు జరుగుతాయని ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాసులురెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జనవరి 1న కూడా ప్రత్యేక వేడుకలు జరుగుతాయని పేర్కొన్నారు.

వీసీకి తాళం అందజేస్తున్న బ్యాంకు అధికారులు

వీఎస్‌యూకు బ్యాటరీ వాహనం అందజేత

వెంకటాచలం, న్యూస్‌టుడే: వీఎస్‌యూ విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం 'ఎంపవర్ హర్' కార్యక్రమం కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్సార్ నిధులతో వీఎస్‌యూకు శుక్రవారం బ్యాటరీ వాహనం అందజేశారు. వీసీ అల్లం శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడుతూ ప్రధాన రహదారి నుంచి వీఎస్‌యూ ప్రాంగణం వరకు సుమారు కిలోమీటరు దూరం ఉండడంతో విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, యూనియన్ బ్యాంకు అందించిన వాహనం విద్యార్థినులు, సిబ్బందికి వరంగా మారిందన్నారు. యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ శ్యాం ప్రసాద్, రిజిస్ట్రార్ సునీత, పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

- వీఎస్‌యూ సోషల్‌వర్క్ ఆధ్వర్యంలో 29, 30వ తేదీల్లో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన గోడపత్రికలను వీసీ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. సదస్సు నిర్వహణ వివరాలను వివరించారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

మనుబోలు, న్యూస్‌టుడే: వీరంపల్లి పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదులు రావడంతో శుక్రవారం డీఎల్‌పీవో రమణయ్య విచారణ చేపట్టారు. ఇక్కడ గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి అవకతవకలకు పాల్పడి నిధులు గోల్‌మాల్ చేసినట్లు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేయడంతో విచారించినట్లు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు ఉన్నారు.

ఎక్సైజ్ అధికారి మొబైల్ నంబర్ హ్యాక్

నెల్లూరు (వేదాయపాలెం): జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డీపీఈవో శ్రీనివాసులు నాయుడు ఫోను నంబరును కొందరు సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆయనకు తెలియకుండా వాట్సప్ ద్వారా రూ. 55వేలు ఉంటే ఇవ్వాలని, రెండు గంటల్లో తిరిగి ఇస్తామని అన్ని నంబర్లకు సందేశాలు వెళాయి. ఇది గుర్తించిన కొందరు అధికారులు విషయాన్ని డీపీఈవోకు తెలిపారు. వెంటనే అప్రమత్తమై సైబర్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
MSME బ్రాంచ్ - 21228
శెట్టిగుంట రోడ్, నెల్లూరు, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.-524002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1)క్రింద)

లోన్ ఖాతా నెం.లు: 62028038715 (CC), 40784116516 (SLC), 40607932175 (GECL) and 62489726240 (HTL)

ఇందుమూలముగా, **భారతీయ స్టేట్ బ్యాంక్** వారి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువుకొనవలసిన సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొంటూ నోటీసులో తెలిపిన ఋణం మొత్తం **తేది.18.10.2025 నాటికి రూ.1,53,33,772/- (అక్షరాల ఒక కోటి యాభై మూడు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.19-10-2025** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా తిరిగి చెల్లించవలసినదిగా

ఋణగ్రహీత : **1)** మెస్సర్స్ శ్రీ సాయి రైస్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : రాజా రవీంద్ర ప్రసాద్, కేరాఫ్ శ్రీ మురళీ కృష్ణ రైస్ మిల్, ఉస్మాన్ సాహెబ్ పేట, విజయ గోపాలపురం, నెల్లూరు, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.-524001. **2. శ్రీ రాజా రవీంద్ర ప్రసాద్, తండ్రి : లేటు రాజా మస్తానయ్య**, ప్లాట్ నెం.8, పాత డోర్ నెం.169, డోర్ నెం.4-1-624, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నగర్, సి-బ్లాక్, వార్డ్ నం.4, ఉస్మాన్‌సాహెబ్‌పేట, నెల్లూరు, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర, **3. శ్రీమతి రాజ లీలావతి భర్త : రాజా రవీంద్ర ప్రసాద్**, ప్లాట్ నెం. 8, ఓల్డ్ డోర్ నెం.169, డోర్ నెం.4-1-624, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నగర్, సి-బ్లాక్, వార్డ్ నెం.4, ఉస్మాన్‌సాహెబ్‌పేట, నెల్లూరు, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.

వారిని కోరుతూ **తేది.18.10.2025 న డిమాండ్ నోటీసును** జారీచేయడమైనది. సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపులో సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా సదరు నోటీసు ద్వారా కోరియున్నారు.

ఋణగ్రహీత బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "8" మరియు "9"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద తనకు లభించిన అధికారాలను వినియోగించుకొంటూ **తేది.18-10-2025**న జారీ చేసిన డిమాండ్ నోటీసు లో తెలిపిన బకాయి **రూ.1,53,33,772/- (అక్షరాల ఒక కోటి యాభై మూడు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ, ఋణగ్రహీత **1. శ్రీ రాజా రవీంద్ర ప్రసాద్, తండ్రి : లేటు రాజా మస్తానయ్య, 2. శ్రీమతి రాజ లీలావతి, భర్త : రాజా రవీంద్ర ప్రసాద్** గార్లకు చెందిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.24.12.2025** న దిగువ సంతకందారు స్వాధీనత తీసుకొన్నారని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైననూ ఋణం మొత్తం **తేది.24.12.2025 నాటికి రూ.1,62,59,707/- (అక్షరాల ఒక కోటి అరవై రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల ఏడు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ, మరియు వడ్డీ + ఖర్చులు మొ॥నవి కలిపి **భారతీయ స్టేట్ బ్యాంక్** వారి ఛార్జ్‌కి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

(రిజిష్టర్ సేల్ డీడ్ నెం.2627/1998, తేదీ.30-04-1998 ప్రకారం శ్రీమతి రాజా లీలావతి, భర్త : రాజా రవీంద్ర ప్రసాద్ గారి పేరున గల ఆస్థి) : యస్‌పియస్‌ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ ఏరియా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నెల్లూరు టౌన్, ఉస్మాన్‌సాహెబ్‌పేట ఏరియా, మున్సిపల్ వార్డు నెం.4, పాత డోర్ నెం.169 మరియు క్రొత్త డోర్ నెం.493 లోని ఎ.3.87 సెంట్లు విస్తీర్ణం గల భూమి "శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నగర్" ప్లాను ప్రకారం ఇంటి ప్లాట్లుగా మార్చబడి అందలి సి-బ్లాకు ప్లాటు నెం.8 గా గల 25 అంకణములు లేదా 167.225 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము మరియు ఆర్‌సిసి రూఫ్ క్రింద మరియు మొదటి అంతస్థులతో గల ఇల్లు అసెస్‌మెంట్ నెం. (లేదా) కన్స్యూమర్ ఐడి నెం. 1031004602తో కలదు. **హద్దులు: తూర్పు:** 21 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం:9 లోని స్థలము (సిబ్లాకు), **పడమర :** ప్లాటు నెం.3 లోని స్థలము (సి-బ్లాకు), **ఉత్తరం :** ప్లాటు నెం.7 లోని స్థలము (సి-బ్లాకు).
25 అంకణములు విస్తీర్ణం గల స్థలము మరియు ఆర్‌సిసి రూఫ్ క్రింద మరియు మొదటి అంతస్థులతో గల ఇల్లు పైన సూచించిన హద్దుల మధ్య అన్ని యాజిమెంటరీ హక్కులతో సహా కలదు.

ప్రదేశం : నెల్లూరు, తేది : 24.12.2025 సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

EENADU eClassifieds

REAL ESTATE

PLOT FOR SALE

Nellore, Ramnagar, Dargamitta, M.G.B. Mall ఎదురుగా 3వ వీధిలో 35 అంకణముల స్థలము అమ్మబడును. Contact Number ✆ 98498 02947

ఆత్మకూరు బస్టాండ్ Opp: అల్లీపురం కొత్త కాలువ సెంటర్ 3వ మైలు, పొదలకూరు దగ్గర నుడా అప్రూవ్డ్ ప్లాట్స్ అం॥ లక్ష. స్పాట్ రి॥, బ్యాంకు లోన్. ✆9121459131

JOBS

Wanted Mec. Incharge, Heavy Machine Machanics, Mechanical Supervisor & Manager, Accountants, Cook Working in Mining Company # 9000266685.

Wanted Marketing Executive (Male) active person Nellore Town. Age : 30+ Attractive Salary. Cont : 88854 23099

Wanted B.com/ M.com/ MBA Finance/ CA IPCC Droupouts to be Work as Field Executive in Nellore in a Reputed Audit Firm. Interested Persons (Male only) ✆ 70135 11502, or mail: kowthahr@gmail.com

WANTED STAFF for fast growing Logistics Company (IOS and Android Plot Forms), Logistics Co-Ordinators, Accounts Executive, Operations Executive. Experience in Logistics is preferred Freshers with B.Tech or B.Sc., with Computers and Mobile Apps Knowledge can Apply Salary 3,00,000 per Annum. Location TADA, Tirupati (Dist.).Contact Number : 94409 81322, 80508 18325.

Wanted MBA, B.Com, B.Sc Graduates for marketing and Office work. Ph: 95027 38983

నెల్లూరు, వీర వృద్ధుల ఆశ్రమంలో పనిచేయుటకు నర్స్ (CUM) సూపర్‌వైజర్ (Female) కావలెను. Age: 40 సం॥ల పైవారు, భోజనము + వసతి ✆9542445666

ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డిపేట (డేవిస్‌పేట), నెల్లూరు. 91005 74129, 76759 74297

ఉష కంపెనీలో 30 సం॥లోపు M/F హెల్పర్స్, సేల్స్‌మేనేజర్స్ కావలెను. జీ॥10000-12000. ఆంధ్రా సీవింగ్ మిషన్, Opp.R.S.బ్రదర్స్, ట్రంకురోడ్. 9949403526

నెల్లూరు వేదాయపాళెం నందు ఇంటి పని & వాచ్ మెన్‌గా పని చేయుటకు భార్యాభర్తలు కావలెను. సంప్రదించండి. Contact ✆ 95734 68912

FACULTY/ TEACHERS

Wanted Teachers Part / full time for HS English, Biology, Sciences for 1 to X Salary negotiable. Sadhana School Nellore. ✆ 8143000001

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి.
వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

కావలి

•కావలి • ఉదయగిరి • కందుకూరు

పకడ్బందీగా వంద రోజుల ప్రణాళిక

దుత్తలూరు, వరికుంటపాడు, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీ రావు అన్నారు. శుక్రవారం దుత్తలూరులోని ఏపీ ఆదర్శ పాఠశాలలో మండలస్థాయి అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టిసారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. నిత్యం పరీక్షలు నిర్వహించి విద్యార్థుల పురోగతిని తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌక ర్యాల్లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో చెంచమ్మ పాల్గొన్నారు. వరికుంటపాడులోని పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో డీఈవో బాలాజీరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

పెన్షన్‌దారులు ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: స్థానిక ఉప ఖజానా కార్యాలయం పరిధిలోని సర్వీసు, కుటుంబ పెన్షన్‌దారులు ఫిబ్రవరిలోపు జీవన ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని ఉప ఖజానాధికారి షేక్ ఉస్మాన్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితమైన పెన్షన్‌దారుల విషయమై సమాచారమందిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా పత్రాలు సమర్పించవచ్చన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకుడు శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్ష, కార్యదర్శులు ఖాదర్‌బాషా, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపి.. విజేతలుగా నిలిచి

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ రాజావీధి ఒవెల్ మినర్వ పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.శౌరీష్, పి. చరిత, ఎస్.వెంకటనాగసందీప్‌లు విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్ వి.సురేష్ వారికి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్

అందని యంత్ర పరికరాలు.. తప్పని ఎదురుచూపులు

న్యూస్‌టుడే, వలేటివారిపాలెం, కందుకూరు గ్రామీణం

కూలీల కొరత, అదనపు ఖర్చుల కారణంగా రైతులు వ్యవసాయ పరికరాలపై ఆధారపడ్డారు. ప్రస్తుతం అవి లేకుండా పనులు చేయడం కష్టంగా మారింది. గత ప్రభుత్వంలో పరికరాలు అందక నానా ఇబ్బందులు పడ్డారు. గత ఆర్థిక సంవత్సరంలోనూ అరకొరగా అందించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అందజేయాలని కోరుతున్నారు.

గత ఏడాది పరికరాల పంపిణీ ఇలా

మండలం	సంఖ్య	రాయితీ (రూ.లక్షల్లో)
కందుకూరు	15	3,88,000
గుడ్లూరు	12	3,24,000
లింగసముద్రం	11	2,97,000
ఉలవపాడు	9	2,43,000
వలేటివారిపాలెం	15	4,05,000

అవకాశం కల్పించలేదు

సన్న, చిన్నకారు రైతులకు అవసరమైన స్ప్రేయర్లు, కల్టివేటర్లు, దమ్ముచక్రాలు, గొర్రు, నాగలి రోటోవేటర్లు, విత్తన, ఎరువు వేసే యంత్రాలు తదితర పరికరాలు అందించాల్సి ఉంది. బహిరంగ మార్కెట్‌లో రోటోవేటరు రూ.1.20 లక్షలు ఉండగా.. రాయితీపై రూ.80,000లకు వస్తుంది. అయితే ఈ ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం రైతులకు అవకాశం కల్పించలేదు. దీంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. రైతుల బృందానికి 80శాతం రాయితీతో డ్రోన్ ఇచ్చే కార్యక్రమం ఉన్నా అమలుకు నోచుకోవడం లేదు. గతేడాది ఫాం మెకనైజేషన్ కింద కూటమి ప్రభుత్వం డివిజన్‌లో 62 యంత్ర పరికరాలను మాత్రమే పంపిణీ చేసింది.

కందుకూరు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో 31,853 మంది రైతులు ఉన్నారు. రబీ సాధారణ విస్తీర్ణం 20,626 హెక్టారులు కాగా ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 7,573.6హెక్టార్లలో పలు రకాల పంటలు సాగు చేశారు. దుక్కి దున్నడం మొదలు పంటకోత వరకు వాటినే యంత్రాలను వినియోగించాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని గుర్తించి 2014-19లో తెదేపా ప్రభుత్వం అవసరమైన వారికి పంపిణీ చేసింది. గత వైకాపా హయాంలో వ్యక్తిగతంగా ఇవ్వకుండా కేవలం సీహెచ్‌సీ గ్రూపులకు మాత్రమే అందజేశారు. రైతుభరోసా కేంద్రాల పరిధిలో కస్టమ్‌హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి రూ.6 లక్షల రాయితీలు ఇచ్చినా అవి క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడకపోగా నాయకులకు ఆదాయవనరుగా మారిందనే విమర్శలు వినిపించాయి.

ఆదేశాలు రావాల్సి ఉంది

కె.వి.శేషారెడ్డి, ఇన్‌ఛార్జి ఏడీఏ, కందుకూరు

రైతులకు రాయితీపై ఇచ్చే వ్యవసాయ పరికరాలకు సంబంధించి ఎలాంటి కేటాయింపులు జరగలేదు. కస్టమ్‌హైరింగ్ కేంద్రాల కాలపరిమితి పూర్తయింది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: కావలి పట్టణంలోని ముసునూరులో వీధి దీపాలు వెలగడం లేదు. అధికారులు స్పందించాలి.– **ఆకుల రమణయ్య, స్థానికుడు**

సమాధానం: వెంటనే దీపాలను ఏర్పాటు చేయిస్తాం. – **శ్రావణ్‌కుమార్, పురపాలిక కమిషనర్ – న్యూస్‌టుడే, కావలి**

? మండలంలోని తెల్లపాడులో మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో నీరు నిలిచి దోమల బెడద అధికంగా ఉంది. నివారణ చర్యలు చేపట్టాలి. – **రమణయ్య, స్థానికుడు**

✓ తగిన నివారణ చర్యలు చేపడతాం. – **రవిచంద్ర, డిప్యూటీ ఎంపీడీవో– న్యూస్‌టుడే, కలిగిరి**

? మండలంలోని తెట్టు ప్రధాన వీధిలోని మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో నీరు నిలిచి దోమలు ప్రబలుతున్నాయి. చర్యలు తీసుకోవాలి. – **అనస్, స్థానికుడు**

✓ వెంటనే పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బందికి తెలిపి సమస్య పరిష్కరిస్తాం – **మార్టిన్, పంచాయతీ కార్యదర్శి, – న్యూస్‌టుడే, గుడ్లూరు**

? కాకుటూరు పంచాయతీలోని బొంతవారిపాలేనికి సీడబ్ల్యూఎస్ పథకం కింద తాగునీటి సరఫరా సరిగా లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. – **కోటయ్య, స్థానికుడు**

✓ సరఫరా చేసేలా చూస్తాం. – **రాజశేఖర్, జేఈ. – న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

పనుల విషయమై వాగ్వాదం

వింజమూరు, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, తెదేపా మండల కన్వీనర్ గూడా నరసారెడ్డిల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇన్‌ఛార్జి ఎంపీపీ ఆనంగి రమణయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. పంచాయతీ నిధులతో కొత్తూరు నుంచి చిట్టేటిమిట్టకు వేసిన గ్రావెల్ రోడ్డుకు రూ.3 లక్షలు మంజూరు చేసిన విషయమై ఇరువురు వాదనలకు దిగారు.

వాదులాడుకుంటున్న జడ్పీటీసీ సభ్యుడు, మండల తెదేపా కన్వీనర్

పంచాయతీ నిధులను తెదేపా మండల కన్వీనర్‌కు ఎందుకు ఇచ్చారంటూ ఇటీవల జడ్పీటీసీ సభ్యుడు వింజమూరు సర్పంచును అడిగారు. ఈ విషయం తెలుసుకున్న నరసారెడ్డి.. జడ్పీ నిధులు కాదుకదా నీకేం సంబంధం అంటూ బాలకృష్ణారెడ్డిని అన్నారు. కాగా సభ్యులు కాని వారు మండల సమావేశానికి రాకూడదని బయటకు వెళ్లాలని జడ్పీటీసీ సభ్యుడు అనడంతో వారిమధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. అధికారులు స్పందించి నరసారెడ్డిని బయటకు తీసుకెళ్లారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో కె. శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కె. రామారావు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి రూ.రెండు కోట్లు మంజూరు

కందుకూరు గ్రామీణం: నియోజకవర్గంలో వర్షాలు వస్తే కేజీటీ రహదారిలో రాకపోకలు నిలిచిపోవాల్సిన పరిస్థితులపై గతనెల నవంబరు 2న ఈనాడులో 'ఏళ్లుగా ఎదురు చూస్తున్నా... ఏదీ వంతెన!' శీర్షికతో కథనం వచ్చింది.. దీనిపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో గుడ్లూరు, తెట్టు మధ్యలోఉన్న రాళ్లవాగుపై బ్రిడ్జి నిర్మించేందుకు రూ.2కోట్లు నిధులు మంజూరు చేస్తూ తాజాగా పరిపాలనా ఉత్తర్వులు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

సంజీవరెడ్డినగర్‌లో వీర్‌బాల్ దివస్ కార్యక్రమం

సీతారామపురం, న్యూస్‌టుడే: సీతారామపురం మండలం సంజీవరెడ్డినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం వీర్‌బాల్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయగిరి ఐసీడీఎస్ సీడీపీవో పుణ్యవతి మాట్లాడుతూ పిల్లలను గౌరవించడంతోపాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని, దేశం పట్ల స్ఫూర్తిని పెంపొందించేందుకు వీర్‌బాల్‌దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు చిత్రలేఖనం, ఆటలపోటీలు, అభినయ గీతాలు పాడించడంతోపాటు,కథలు చెప్పించారు. పర్యవేక్షకులు షాను తదితరులు పాల్గొన్నారు.

వివిధ వేషధారణలో చిన్నారులు

కప్పరాళ్లతిప్పలో కార్డెన్ సెర్చ్

బిట్రగుంట, న్యూస్‌టుడే: కప్పరాళ్లతిప్పలో శుక్రవారం తెల్లవారుజామున కావలి సబ్‌డివిజన్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. కావలి డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 110 మంది పోలీసులు వేర్వేరు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంట్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. సరైన పత్రాలు లేని 33 బైకులు, ఒక కారు స్వాధీన పరుచుకున్నామన్నారు. 37 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నామన్నారు.

సూచనలు చేస్తున్న డీఎస్పీ శ్రీధర్

పెండింగ్ కేసులు పరిష్కరించాలి

గుడ్లూరు, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించాలని కందుకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ చేశారు. స్టేషనులోని దస్త్రాలను పరిశీలించారు. నమోదైన కేసులు, పూర్తి చేసిన వాటి వివరాలు తెలుసుకున్నారు. డీఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా డివిజన్ పరిధిలో జూదం ఆడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐ మంగారావు, ఎస్సై వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల మనిషి.. వంగవీటి రంగా

కావలి, న్యూస్‌టుడే: దివంగత వంగవీటి మోహన్ రంగా వర్ధంతిని శుక్రవారం నాయకులు కావలిలో ఘనంగా చేశారు. కావలి ఎంపీ ట్రంకురోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మరణించి నాలుగు దశాబ్దాలవుతున్నా, ప్రజల్లో అభిమానం ఏమాత్రం తగ్గలేదని పలువురు వక్తలు అన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు దేవరకొండ శ్రీనివాసులు, గుత్తికొండ కిశోర్, జ్యోతి బాబురావు, పద్మావతి శ్రీదేవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌రంగా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు

ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేయడం తగదు

కందుకూరులో ప్రదర్శన చేస్తున్న నాయకులు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కమ్యూనిజం ద్వారానే దేశంలో ఆర్థిక వ్యవస్థ మారుతుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రావులవెంకయ్య అన్నారు. శుక్రవారం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు అధ్యక్షతన ఆ పార్టీ శత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. వెంకయ్య మాట్లాడుతూ మోదీ ప్రధాని అయినప్పటి నుంచి ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయిందన్నారు. ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటుపరం చేస్తున్నారని ఇది ఏమాత్రం తగదన్నారు. **కావలి, కొండాపురం:** పట్టణంలో సీపీఐ శత దినోత్సవ వేడుకలు జరిగాయి. సీనియర్ నాయకులు దామా అంకయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కొండాపురంలోని ఎస్సీ కాలనీ సమీపంలో సీపీఐ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి మంచాల కొండలరావు పాల్గొన్నారు.

కావలిలో నినాదాలు చేస్తున్న నాయకులు

రీ సర్వేకు అందుబాటులో ఉండాలి

కొండాపురం, న్యూస్‌టుడే: రీ సర్వే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండాలని తహసీల్దారు సురేష్‌బాబు తెలిపారు. మండలంలోని శెట్టిపాలెం, ఆదిమూర్తిపురం గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2026 జనవరి 2వ తేదీ నుంచి భూమి రీసర్వే జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల రైతులు తమ ధ్రువ పత్రాలు వీఆర్వోకు సమర్పించాలన్నారు. భూ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. వీఆర్వో మాలకొండయ్య, సర్వేయరు కౌశల్ పాల్గొన్నారు.

(c) eenadu

దరఖాస్తు చేశారా?

- ఐసీడీఎస్ సత్యసాయి జిల్లాలో 69 అంగన్‌వాడీ వర్కర్ ఖాళీలు
  చివరి తేదీ: 30-12-2025.
- ఐఐఎఫ్‌టీలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
  చివరి తేదీ: 28-12-2025.

ప్రాక్టీస్ బిట్స్ — బయాలజీ

1. వెంట్రుకల అధ్యయనాన్ని ఏమంటారు?
   1) ట్రైకాలజీ 2) బయాలజీ 3) అగ్రోస్టాలజీ 4) 1, 3
2. కింది వాటిలో అతి చిన్న పుష్పం?
   1) రఫ్లీషియా 2) ఉల్ఫియా 3) సికోయా 4) 1, 2
3. వాణిజ్యపరంగా విలువైన నారలు ఎందులో భాగం?
   1) మృదు కణజాలం 2) స్థూలకోణ కణజాలం 3) దృఢ కణజాలం 4) సంక్లిష్ట కణజాలం
4. ఆర్కిడేసి కుటుంబ మొక్కల్లో బాష్పశీల తైలాలను ఉత్పత్తి చేసేవి?
   1) ఆస్మోఫోరా 2) లాటిసిఫెరస్‌లు 3) మకరంద గ్రంథులు 4) స్రావక కుహరాలు
5. కీటకాహార మొక్కల్లో ఉండే ప్రోటియోలైటిక్‌లను ఉత్పత్తిచేసే కణజాలం?
   1) పోషక కణజాలం 2) మృదు కణజాలం 3) సరళ కణజాలం 4) ప్రత్యేక కణజాలం
6. మొక్క శాఖీయాభాగాల నుంచి ఏర్పడే వేరుకు ఉదా?
   1) మోన్‌స్టెరా 2) మర్రి 3) టర్నిప్ 4) 1, 2

సమాధానాలు
1–1; 2–2; 3–3; 4–1; 5–4 6–4.

ఈనాడు ప్రతిభ
https://pratibha.eenadu.net https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కొన్ని ఎలుగుబంట్లు.. ఏనుగులైతే!

పండ్లు ఆరోగ్యానికి మంచివి. ఆపిల్ ఒక పండు. అంటే ఆపిల్ ఆరోగ్యానికి మంచిది. రెండు ప్రకటనల నుంచి ఒక కచ్చితమైన ముగింపును రాబట్టారు. ఇందులో మూడు భాగాలు ఉన్నాయి. అందుకే త్రిపాద అని పేర్కొంటారు. మొదటిది ప్రధాన ప్రతిపాదన. దీనిలో సాధారణంగా ఒక సత్యం లేదా నియమం ఉంటుంది. రెండోది గౌణ ప్రతిపాదన. అందులో నిర్దిష్ట సందర్భాన్ని వివరిస్తారు. మూడోది ఆ రెండింటి నుంచి వచ్చే ఫలితం. అందుకే దానిని త్రిపాద తర్కం అంటారు. ఆంగ్లంలో శిలాజిజంగా వ్యవహరిస్తారు. రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ఈ అధ్యాయం నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. తద్వారా అభ్యర్థుల నిర్ణయ సామర్థ్యాన్ని, విమర్శనాత్మక ఆలోచన తీరును అంచనా వేస్తారు. వెన్ చిత్రాలు, పలు రకాల ప్రకటనలు, వివిధ ముగింపులు తదితరాల గురించి తెలుసుకొని పట్టు పెంచుకుంటే వేగంగా సమాధానాలను కనుక్కోవచ్చు. రెండు ప్రతిపాదనల్లో ఏదో ఒకటే సత్యమయ్యే సందర్భాలపైనా కూడా ఇటీవల పరీక్షల్లో ఎక్కువగా ప్రశ్నలు వస్తున్నాయి. ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాక్టీస్ చేయాలి.



త్రిపాద తర్కవాదం

సాధారణంగా ఈ ప్రశ్నల్లో భాగంగా రెండు ప్రకటనలు (ప్రవచనాలు), రెండు లేదా అంత కంటే ఎక్కువ నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ అవి నిజమే అనుకుని ఏ విధమైన నిర్ధారణకు వస్తామో కనుక్కోవాల్సి ఉంటుంది.

ప్రధానంగా ప్రవచనాలు నాలుగు రకాలు అవి:

i) అన్ని A లు B లు



iii) కొన్ని A లు B లు కాదు



ii) కొన్ని A లు B లు



iv) ఏ A కూడా B కాదు



మాదిరి ప్రశ్నలు

ఈ ప్రశ్నల్లో రెండు ప్రవచనాలు, వాటి కింద రెండు నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా నిజమని భావించి, నిర్ధారణలను గమనించి సరైన నిర్ణయం/నిర్ణయాలను ప్రవచనాల ఆధారంగా తర్కబద్ధంగా గుర్తించాలి. జవాబులను కింది ఇచ్చిన ప్రకారం ఎంపిక చేసుకోవాలి.
1) నిర్ధారణ I మాత్రమే సరైంది అయితే 2) నిర్ధారణ II మాత్రమే సరైంది అయితే 3) నిర్ధారణ I, II లు సరైనవి అయితే 4) నిర్ధారణ I, II లు సరైనవి కాకపోతే

1 ప్రవచనాలు:
ఎ) అన్ని బస్సులు కార్లు.
బి) అన్ని కార్లు ట్రక్కులు.
నిర్ధారణలు:
I. అన్ని ట్రక్కులు బస్సులు.
II. అన్ని బస్సులు ట్రక్కులు.
వివరణ: అన్ని బస్సులు కార్లు



అన్ని కార్లు ట్రక్కులు



ఇచ్చిన రెండు ప్రవచనాల నుంచి...



అన్ని బస్సులు.. ట్రక్కులు అనే నిర్ధారణ సరైంది. జ: 2

2 ప్రవచనాలు: ఎ) కొన్ని కుక్కలు పిల్లులు. బి) అన్ని పిల్లులు ఎలుకలు.
నిర్ధారణలు: I. కొన్ని పిల్లులు కుక్కలు. II. అన్ని ఎలుకలు కుక్కలు.
వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పిల్లులు కుక్కలు అవుతాయి. జ: I

3 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఏనుగులు ఎలుగుబంట్లు
బి) అన్ని ఎలుగుబంట్లు పక్షులు
నిర్ధారణలు:
I. కొన్ని ఎలుగుబంట్లు ఏనుగులు
II. కొన్ని ఏనుగులు పక్షులు
వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి రెండూ సరైనవే. జ: 3

4 ప్రవచనాలు:
ఎ) అన్ని బల్లలు కుర్చీలు.
బి) కొన్ని కుర్చీలు పీటలు.
నిర్ధారణలు:
I. కొన్ని పీటలు కుర్చీలు.
II. ఏ బల్ల పీట కాదు.
వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పీటలు, కుర్చీలు అవుతాయి. జ: I

5 ప్రవచనాలు:
ఎ) అన్ని కిటికీలు తలుపులు.
బి) ఏ తలుపు గోడ కాదు.
నిర్ధారణలు:
I. కొన్ని కిటికీలు గోడలు.
II. ఏ గోడ తలుపు కాదు.
వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి....



నిర్ధారణలు I, II ల నుంచి ఏ గోడ కూడా తలుపు కాదు. జ: 2

6 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఆవులు కాకులు.
బి) కొన్ని కాకులు ఏనుగులు.
నిర్ధారణలు:
I. కొన్ని కాకులు ఏనుగులు.
II. అన్ని కాకులు ఏనుగులు.
వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని కాకులు ఏనుగులు అవుతాయి.
జ: I

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

జూనియర్ ఇంటర్ గణిత శాస్త్రం — సంబంధాలు, ప్రమేయాలు



ఫైనల్ పరీక్షలు 2026 — ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

ఒక మార్కు

1. $\left(2x+1, \frac{y}{2}\right) = (3, 3)$ అయితే x, y ల యొక్క విలువలు...
   1) 1, 6 2) 2, 2 3) 3, 3 4) 7, $\frac{3}{2}$
   జ: 1
2. A = {1, 2, 3}, B = {a, b} అయితే A × B = ...
   1) {(1, a) (2, b) (3, a)}
   2) {(a, 1) (b, 2) (a, 3) (b, 3)}
   3) {(1, a) (1, b) (2, a) (2, b) (3, a) (3, b)}
   4) {(1, a) (1, b) (2, b) (3, b)}
   జ: 3
3. ఒక సంబంధాన్ని కింది ఏ విధంగా తెలపవచ్చు?
   1) రోస్టర్ పద్ధతి 2) సెట్ బిల్డర్ పద్ధతి
   3) ఒక బాణ పటం 4) పై మూడు రూపాల్లో
   జ: 4
4. $f(x) = \frac{|x|}{x}$ అయితే f(0) = ...
   1) 1 2) −1 3) నిర్వచించలేం 4) 0
   జ: 3
5. $\frac{1}{\sqrt{x^2-25}}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) (−∞, −5) ∪ (5, ∞) 2) (−∞, −5] ∪ [5, ∞)
   3) (−∞, −5] ∪ (5, ∞) 4) (−∞, −5) ∪ [5, ∞)
   జ: 1
6. $\sqrt{|x| - x}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) R 2) [0, ∞) 3) (−∞, 0] 4) Z
   జ: 1

2 మార్కులు

1. $\left(\frac{x}{3}+1, y-\frac{2}{3}\right) = \left(\frac{5}{3}, \frac{1}{3}\right)$ అయితే x, y విలువలను కనుక్కోండి?

జ: $\frac{x}{3} + 1 = \frac{5}{3},\ y - \frac{2}{3} = \frac{1}{3}$

$\frac{x}{3} = \frac{5}{3} - 1,\ y = \frac{1}{3} + \frac{2}{3}$

$\frac{x}{3} = \frac{2}{3},\ y = \frac{3}{3}$

x = 2, y = 1

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: యు.ప్రసన్నకుమార్

పగలే వెలుగులు.. అధికారులకు కనపడదు



కలిగిరి పంచాయతీలోని పాపనము సిలిపాలెం గ్రామంలో వీధి దీపాలు పట్టపగలు వెలుగుతున్నాయి. దీనివల్ల వాటి మన్నిక కాలం తగ్గుతుంది. విద్యుత్తు వృథా అవుతోంది. బిల్లుల భారం పంచాయతీపై అదనంగా పడుతోంది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి రవిచంద్రను వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కలిగిరి

ఆరేళ్లుగా చెట్ల కిందే!

బోగోలు మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గృహ నిర్మాణశాఖ కార్యాలయం ఎదుట గత ఆరేళ్లుగా ఇనుప చువ్వలు అలాగే వదిలేశారు. సుమారు 16 టన్నుల ఇనుము తుప్పుపట్టిపోతోంది. ఈ విషయమై గృహనిర్మాణశాఖ ఇన్‌ఛార్జి ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవలే బాధ్యతలు తీసుకున్నానని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

ఈ దారిలో రాకపోకలు ఎలా..

కేజీటి రహదారి నుంచి గుండ్లపాలేనికి వెళ్లే మార్గంలో రహదారిపై ఏర్పడిన గుంట వాహనదారులను ప్రమాదాలకు గురిచేస్తోంది. ప్రయాణికులు దగ్గరకు వచ్చేంత వరకూ గుంట కనిపించకపోవడంతో ఇటీవల ఓ ట్రాక్టర్, ద్విచక్రవాహనం ప్రమాదానికి గురయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

కూలేదాకా.. కూల్చరా?

దగదర్తిలోని తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. దశాబ్దాల క్రితం గ్రామంలోని కొత్తూరు, దళిత కాలనీకి తాగు నీరందించేందుకు ఈ ట్యాంకును నిర్మించారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరి వాడుకలో లేకపోవడంతో అధికారులు స్పందించి దాన్ని కూల్చివేసి తదుపరి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వెంకటేశ్వర్లును వివరణ కోరగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, దగదర్తి

వాల్వులపై మూతలేవీ ?

ఈ చిత్రంలో కనిపించేది కావలి పట్టణంలోని రూపాయిమిద్దె కూడలిలో ఉన్న పురపాలక పైపులైన్ వాల్వు గుంత. పైకప్పు లేకపోవడంతో చెత్తా చెదారం అంతా పడుతుంది. దారిన పోయే వారికి కూడా ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి పైకప్పు మూతల ఏర్పాట్లు చేయాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కావలి

పైపులైన్ పనుల అడ్డగింత.. నెలకొన్న వివాదం

కావలి, న్యూస్‌టుడే: పైపులైన్ నిర్మాణ పనుల వ్యవహారం తెదేపా నాయకుల మధ్య వివాదానికి తావిచ్చింది. శుక్రవారం పట్టణంలోని పాతూరు వద్ద జేసీబీతో గుంత తవ్వి పైపులైన్ నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ సందర్భంగా తెదేపాకు చెందిన మొద్దు శ్రీనాథ్, శ్రావణ్ సోదరులు అడ్డుకున్నారు. వెంగాయగారిపాలెం నాయకుడు జంపాని ప్రసాద్, జేసీబీ ఆపరేటర్ శ్రీనును గాయపరిచారు. బాధితులు కావలి ప్రాంతీయాసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం కావలి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోడ ధ్వంసంపై ఫిర్యాదు

కావలి, న్యూస్‌టుడే: తమ ఇంటి గోడను భోగ్యం కిశోర్‌రెడ్డి అనే వ్యక్తి దౌర్జన్యంగా కూల్చివేశాడంటూ పట్టణంలోని ముసునూరుకు చెందిన మన్నెమాల శ్రీనివాసులురెడ్డి, చైతన్య, తదితరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారపార్టీ అండతోనే ఇలా చేశాడంటూ పేర్కొన్నారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

సెల్‌టవర్ ఏర్పాటుపై అభ్యంతరం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని మందాటి చెరువు వద్ద అలుగు ప్రవాహ మార్గంలో అక్రమంగా సెల్‌టవర్ నిర్మిస్తుండటంతో జలవనరులశాఖ ఏఈ జంపాని కిరణ్‌కుమార్ శుక్రవారం అడ్డుకున్నారు. అక్కడ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి టవర్ నిర్మాణానికి సెల్‌టవర్ కంపెనీకి లీజుకు ఇస్తున్నారని ఆయన తెలిపారు. హద్దులు నిర్ధారించేందుకు సర్వే చేయాలని రెవెన్యూ శాఖను కోరామని ఆయన తెలిపారు.

రోడ్డుప్రమాదంలో ఒకరికి గాయాలు

సీతారామపురం: ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఒకరు గాయపడిన సంఘటన పోరుమామిళ్ల మార్గంలోని 167బి జాతీయరహదారి ఘాట్‌రోడ్డులో శుక్రవారం చోటుచేసుకుంది. వైఎస్సార్ కడపజిల్లా పోరుమామిళ్ల గ్రామానికి చెందిన చిరంజీవి మర్రిపాడు వచ్చారు. తిరిగి ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. ఈక్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. 108 వాహన సిబ్బంది పోరుమామిళ్ల ఆసుపత్రికి తరలించారు.

పునరావాస కాలనీలు.. తీరని సమస్యలు

న్యూస్‌టుడే, కందుకూరు

రామాయపట్నం ఓడరేవు నిర్మాణంతో గ్రామాలు కోల్పోయిన వారికి నిర్మించిన పునరావాస కాలనీల్లో చిన్నపాటి సమస్యలు స్థానికులకు చికాకు తెప్పిస్తున్నాయి. ఆవులవారిపాలెం, మొండివారిపాలెం గ్రామాలకు చెందిన సుమారు 300 కుటుంబాలకు ఇక్కడ పునరావాసం కింద ఇళ్లు నిర్మించుకున్నారు. మౌలిక వసతులు వేధిస్తున్నాయి. ముఖ్యంగా నీటి సమస్య అధికంగా ఉంది.

నెల రోజుల నుంచి..

కాలనీలో జలజీవన్‌మిషన్ కింద ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేశారు. నెల రోజుల నుంచి నీరు సరఫరా కావడం లేదు. గ్రామం మధ్యలో సిమెంటు రహదారి కింద నీటి సరఫరా చేసే పైపు లైను ఒత్తికి గురై పగలిపోయింది. దీంతో నీరు వదిలినప్పుడు ఎక్కువ మొత్తంలో వృథాగా పోతోంది. సరిపడ నీరందక బోర్లు ఉన్న ఇళ్ల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.

పైపులు పగలడంతో వృథాగా పోతున్న నీరు

కదలని మురుగు

కాలనీల్లో నిర్మించిన మురుగు కాలువల్లో నీరు ముందుకు కదలడం లేదు. దీనికితోడు నాలుగు, అయిదు వీధుల్లో పూడికతో నిండాయి. అనుసంధాన మార్గాలు సరిచేసి నీటి సరఫరాను సక్రమంగా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

– మంగమ్మ, గృహిణి,

వాడుక నీటి కోసం ఇబ్బందిగా ఉంది. ట్యాంకు నుంచి నీరు సరఫరా కావడం లేదు. బోర్లు ఉన్న వాళ్ల ఇళ్లకు వెళ్లి తెచ్చుకుంటున్నాం. తాగునీటి కోసం ఆర్వో ప్లాంటు వద్దకు వెళుతున్నాం. మరమ్మతులకు గురయిన పైపులను సరి చేయాలి. మురుగు కాలువల్లో పూడిక తీసి నీరు నిలవకుండా చూడాలి.

పునరుద్ధరించేందుకు చర్యలు

– వెంకటేశ్వరరావు, ఎంపీడీవో

కాలనీలో నీటి సరఫరా నిలిచిన సంగతిని తెలుసుకున్నా. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈకి తెలియజేసి మరమ్మతులు చేయిస్తాను. ఈ వారంలో నీటి సరఫరాను పునరిద్ధరిస్తాం. ఇబ్బందులు లేకుండా చూస్తాం.

ఇటు గుడ్లూరు- అటు ఉలవపాడు

గుడ్లూరు, న్యూస్‌టుడే: ఈ చిత్రంలో కనిపిస్తున్న సిమెంటు రహదారికి ఓ ప్రత్యేకత ఉంది. రెండు మండలాలను విడదీస్తుంది. రహదారికి కుడి పక్కన ఉలవపాడు మండలానికి చెందిన రామాయపట్నం ఉండగా, ఎడమ పక్కన గుడ్లూరు మండలానికి చెందిన సాలిపేట పంచాయతీ మూర్తింపేట ఉంది. తెట్టు నుంచి వెళ్లేవారు రామాయపట్నం తీరప్రాంతానికి ఇటుగా చేరుకోవాల్సి ఉంది. రెండు మండాలాల సరిహద్దు కావడంతో ఈ కూడలి దగ్గరకు వచ్చేసరికి తీరానికి ఏటుగా వెళ్లాలనే విషయమై కొత్త వ్యక్తులు కాస్త గందరగోళానికి గురవుతుంటారు.

రెండు మండలాలను విడదీస్తున్న రహదారి

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే : ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈవో వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం స్థానిక బీసీ కాలనీ ఆదర్శ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం వారితో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి పాఠశాలకు సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేశారు.

క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి అడుగులు

న్యూస్‌టుడే, కావలి

కావలిలో క్రీడావికాస కేంద్రం అభివృద్ధికి అడుగులు పడ్డాయి. మైదానం అభివృద్ధితోపాటు క్రీడాకారులకు వసతులు కల్పించేందుకు రూ.2.68కోట్ల వంతున నిధుల మంజూరయ్యాయి. త్వరలో పనులు జరగనున్నాయి. గతంలో 2018లో తెదేపా ప్రభుత్వం హయాంలో కావలిలో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆ తరువాత వైకాపా అధికారంలోకి రావడంతో స్థానికంగా స్టేడియం అభివృద్ధిని గాలికొదిలేసింది. అప్పటి వరకు చేపట్టిన నిర్మాణ పనులు వృథా అయ్యాయి.

సవరించిన అంచనాలతో

అప్పుడు తెదేపా ప్రభుత్వం స్టేడియం అభివృద్ధికి రూ.రెండు కోట్లు మంజూరు చేసింది. టెన్నీస్, షటిల్‌వంటి ఇండోర్ స్టేడియంలు కూడా ప్రతిపాదించారు. రూ.రెండు కోట్లు మంజూరు చేశారు. వైకాపా పాలనలో పూర్తిగా ఆటకెక్కింది.

కావలిలో అసంపూర్తిగా ఇండోర్ స్టేడియం

ప్రస్తుతం సవరించిన అంచనాలతో ప్రతిపాదనలు పంపించగా.. ఆ మేరకు నిధులు మంజూరయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ఉత్తర్వులు వచ్చాయి

గతంలోనే క్రీడావికాస కేంద్రాల అభివృద్ధిపై ప్రతిపాదించారు. ఆగిపోయిన వాటి వివరాలన్నీ సవరించి మరలా పంపించాం. తాజాగా కావలి, ఆత్మకూరులకు రూ.2.68 కోట్ల నిధుల వంతున నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభిస్తాం. – పాండురంగారావు, జిల్లా క్రీడాభివృద్ధిసంస్థ అధికారి, నెల్లూరు

సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలు ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం పట్టణంలో జీబు జాతా నిర్వహించారు. జనవరి 4న జరిగే ముగింపు సభకు కార్మికులు, ఉద్యోగులు, పింఛనర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముప్పరాజుకోటయ్య, గౌస్, కుమార్, జి.వెంకటేశ్వర్లు, రమేష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో నాయకులు

రోడ్డుపై గుంతలు.. ప్రయాణికులకు అవస్థలు

రోడ్లు అధ్వానంగా మారాయి. రాకపోకలు చేయాలంటే ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు.

అల్లూరు సమీపంలోని రామన్నచెరువు కట్ట వద్ద రహదారి గోతులతో దర్శనమిస్తోంది. చెరువు నుంచి వచ్చిన నీరు రోడ్డుపైన గుంతల్లో చేరుతోంది. నిల్వ ఉండడంతో వాటిని గుర్తించకలేక వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం ఈ దారిలో ప్రయాణించాలంటే అవస్థలు పడాల్సి వస్తోందని గాయాలపాలవుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అల్లూరు

టెంకంవారిపాలెం నుంచి జలదంకి, తెల్లపాడు ర.భ శాఖ రోడ్డుకు వెళ్లే అంతర్గత రహదారి నిత్యం బురదతో కనిపిస్తోంది. పక్కనే ఉన్న బోరుపంపు నుంచి నీరు లీకై రోడ్డుపై చేరడంతో ఈ పరిస్థితి వచ్చింది. మరో గత్యంతరం లేకపోవడంతో పాదచారులు అందులోనే రాకపోకలు సాగిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వెంకటకృష్ణ మాట్లాడుతూ రోడ్డుపై నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జలదంకి

(c) eenadu

జలాశయానికి 5,115 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో శుక్రవారం ఎగువ ప్రాంతాల నుంచి 5,115 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 74.347 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 328.356 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్‌గేట్ల లీకేజీల ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు నీటిని విడుదల చేస్తున్నారు. నాన్ డెల్టాలైన కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 100 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజూకు సగటున 277 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు

ఇందుకూరుపేట : సామాజిక మాధ్యమాల ద్వారా అసత్యాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్‌కు వివిధ నిమిత్తం వచ్చే వారి వాదనలను ఒక వైపు మాత్రమే తీసుకొని తప్పుగా ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇకపై సంబంధిత అధికారి వివరణ తీసుకొని ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో ఎస్సై నాగార్జున రెడ్డి ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

? **సమస్య :** విడవలూరు మండల పరిధిలోని రామతీర్థం నగర్‌లో మురుగు కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. దోమల బెడద అధికంగా ఉంది. - స్థానికులు

✓ **సమాధానం :** పరిశీలించి మురుగు కాలువల్లో పూడిక తీయిస్తాం. - జగదీశ్, డీపీవో

? కోవూరు పట్టణంలోని రైల్వేగేటు వద్ద భగత్ సింగ్ నగర్ అపార్ట్‌మెంట్ వద్ద విద్యుత్తు స్తంభానికి మొక్కలు ప్రమాదకరంగా అల్లుకుపోయాయి. - మస్తానయ్య

✓ సమస్య పరిశీలించి పరిష్కరిస్తాం. - మధుసూదన్‌రెడ్డి, డిస్కం డీఈ

? పొదలకూరు-సంగం మార్గంలో రహదారి వెంట ఉన్న ముళ్ల చెట్లు రోడ్డుపైకి వాలి ప్రమాదకరంగా ఉన్నాయి. - పవన్

✓ సిబ్బందితో పరిశీలించి సిబ్బందితో తొలగిస్తాం. -శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బి ఏఈ

? సంగంలో మహిళా మండలి ఎదురు వీధిలో మురుగు కాలువ నిర్వహణ లేక పిచ్చి మొక్కలతో నిండింది. మురుగునీరు వెళ్లక ఇబ్బందులున్నాయి.- రామచంద్రయ్య, సంగం

✓ వెంటనే కాలువను శుభ్రంగా మారుస్తాం.- నరసయ్య, పంచాయతీ కార్యదర్శి

? ఏఎస్‌పేట మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల ప్రహరీ వద్ద కొందరు చెత్త వేస్తుండడంతో విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. - శ్రీనివాసులురెడ్డి, విద్యార్థి తండ్రి

✓ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - షరీఫ్, పంచాయతీ కార్యదర్శి

? అనంతసాగరం మండలం పాతాళపల్లిలోని కమ్యూనిటీ హాల్ భవనం వద్ద స్థానికులు వ్యర్థాలు వేస్తున్నారు. అటుగా వెళ్లే వాహనదారులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. - వెంకటేశ్, గ్రామస్థుడు

✓ పరిసరాల్లో వ్యర్థాలు వేయకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తాం. - ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు మండలం కనుపర్తి గ్రామ రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి దారుణంగా దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. గత పాలనలో రోడ్డును తవ్వి మట్టిపోశారు. - చంద్రశేఖర్, స్థానికుడు

✓ నిధుల కోసం అధికారులకు పంపాం. మంజూరైన వెంటనే నిర్మిస్తాం. - సుధాకర్, పీఆర్‌యూ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం నరుకూరు పంచాయతీ పరిధిలో రోడ్డు పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు.. - శ్రీనివాసులు

✓ వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.-ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం ఆంజనేయపురం వద్ద కోడూరు ప్రధాన రోడ్డు మార్గం పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో విక్రయించే వస్తువులు ఇక్కడ వేస్తున్నారు. - శ్రీనివాసులు, స్థానికుడు

✓ పరిశీలించి రోడ్డు పక్కన వేయకుండా చర్యలు తీసుకుంటాం. - మంజుల, ఈవో

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలతో ఇన్‌ఛార్జి హెచ్ఎం, ఉపాధ్యాయులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు. పోటీల్లో కార్తిక్(ప్రథమ), సోహైల్(ద్వితీయ), వరుణ్ హేమంత్‌రెడ్డి(తృతీయ)లు విజేతలుగా నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి హెచ్ఎం మాధవ రావు, ఉపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌లు బహుమతులు అందజేశారు.

గ్రామాల్లో ఇళ్లకు హక్కులు కల్పించడమే లక్ష్యం

సైదాపురం, న్యూస్‌టుడే: గ్రామ కంఠం స్థలాల్లో గృహాలు నిర్మించుకుని ఎలాంటి హక్కులు లేని వారికి స్వామిత్వ పథకం ద్వారా సర్వే నిర్వహించి వారికి హక్కులు కల్పిస్తామని కలెక్టరేట్ గంగయ్య సూచించారు. సైదాపురం మండలంలోని పత్తి కార్యాలయంలో శుక్రవారం రాపూరు, సైదాపురం మండలాల సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గృహస్థలాల సర్వే, మ్యాపింగ్, హక్కుపత్రాల పంపిణీ కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

ఘనంగా బాలవీర్ దివస్

చేజర్ల, న్యూస్‌టుడే: భాజపా ఆధ్వర్యంలో చేజర్ల ప్రాథమిక పాఠశాలలో బాలవీర్ దివస్ ఘనంగా నిర్వహించారు. గురుగోవింద్ సింగ్ తనయులైన జోరావర్ సింగ్, ఫతేసింగ్‌ల సాహసాన్ని విద్యార్థులకు వివరించారు. నాయకులు కృష్ణయ్య, విజయభాస్కర్‌రెడ్డి, మండల పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో వంతెన నిర్మాణానికి టెండర్లు

ఇందుకూరుపేట న్యూస్‌టుడే: మండల పరిధిలోని యాగర్ల కూడలి మలుపు వద్ద వాహనాలు అదుపు తప్పి వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయి. 'ఈనాడు'లో శుక్రవారం 'యాగర్ల కూడలి ప్రమాదాల లోగిలి' శీర్షికతో కథనం ప్రచురితమైంది. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ డీఈతో విజయకుమార్ రెడ్డి, ర.భ ఏఈ నరేశ్, తెదేపా నాయకులు కల్యాణ్ రెడ్డి కాలువను శుభ్రం చేయించి తూములు ఏర్పాటు చేసి పొక్లెయిన్ సాయంతో మట్టిని చదును చేశారు. కూడలి వద్ద త్వరలో రూ.2 కోట్లతో వంతెన నిర్మించడానికి టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొనడంతో.. త్వరగా నిర్మించాలని వాహనదారులు విన్నవిస్తున్నారు.

దశాబ్దాల వేదన.. వంతెనలు లేక యాతన

శిథిలావస్థకు చేరిన అల్లూరి చెరువుపై వంతెన

న్యూస్‌టుడే, పొదలకూరు, పొదలకూరు రూరల్

సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో పలు గ్రామాల్లో వంతెనలు లేక దశాబ్దాలుగా ప్రజలు నరకయాతన పడుతున్నారు... ప్రతిసారి ప్రతిపాదనలు పంపామని అధికారులు కాగితాలకే పరిమితమయ్యాయి... వృద్ధులు, పిల్లలు, మహిళలు వాగు దాటి గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. పొదలకూరు, సైదాపురం మండలాల్లో వంతెనలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ● పొదలకూరు మండలం అల్లూరు- నావూరుపల్లి తిప్ప వరద కాలువలపై వంతెన నిర్మించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పొదలకూరులో ఎలాంటి అవసరమున్నా ఈ మార్గం మీదుగా కొన్ని నిమిషాల్లో చేరొచ్చు. చుట్టూ తిరిగి రావాలంటే రెండు గంటలకు పైగా పడుతోంది. బోగసముద్రం, నావూరు, నావూరుపల్లి, నేదురుపల్లి, బత్తులపల్లి, అమ్మవారిపాళెం తోపాటు చేజర్ల మండలంలోని కొండలరాయుడు కండ్రిక, మరి కొన్ని గ్రామాల వారు వాగుమీదుగా ప్రయాణాలు సాగిస్తుంటారు. నిత్యం నిమ్మ దిగుబడులను పొదలకూరు మార్కెట్‌కు తరలిస్తుంటారు. ఆత్మకూరు వెళ్లాలన్నా ఇటువైపు వెళ్తారు. నావూరు పెద్ద వాగు వర్షాకాలంలో ప్రవహిస్తే బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. ఇంతటి ప్రాధాన్యమున్న వాగుపై వంతెన ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. గతంలో ఈ మార్గం పంచాయతీరాజ్ పరిధిలో ఉండేది. ప్రస్తుతం ఆర్‌అండ్‌బీ శాఖకు బదిలీ చేశారు. ● ర.భ డీఈతో సురేశ్ మాట్లాడుతూ.... అల్లూరు-నావూరుపల్లి తిప్పవరద కాలువ(వాగు)పై రూ.3.50 కోట్లతో హైలెవల్ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. మరమ్మతులకు రూ.10 లక్షలతో ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు ఇచ్చామని, అల్లూరు గ్రామ సమీపంలోని చెరువుపై ఉన్న చిన్న వంతెన కూడా శిథిలావస్థకు చేరింది. దీని పునర్నిర్మాణానికి రూ.92 కోట్లతో అంచనాలు రూపొందించి పంపామన్నారు.

● పొదలకూరు నుంచి సైదాపురం వెళ్లే మార్గంలో ఉన్న పిన్నేరు, మాలేరు వాగులపై వంతెన లేక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికే నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. సమీపంలోని కండలేరు జలాశయం నుంచి అధికారులు నీటిని విడుదల చేయడంతో రోజుల తరబడి వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రతి ఏడాది అక్టోబర్, నవంబరు నెలల్లో కురుస్తున్న వర్షాలు వాగులపై విస్తృతంగా ప్రవహించే నీటి ప్రవాహంతో రవాణా స్తంభిస్తోంది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు సైదాపురం నుంచి పొదలకూరు చేరి నెల్లూరుకు వెళ్లే వీలులేక ఇంటి వద్దే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాలతో వచ్చే వరదతో వందలాది ఎకరాల్లోని పంట పొలాలు మునిగి రైతులు నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి వాగులపై బ్రిడ్జిని నిర్మించి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చూడాలని విన్నవిస్తున్నారు.

పిన్నేరు వాగు వద్ద లోలెవల్ వంతెన

రాపూరులో పోటాపోటీగా ఆందోళనలు

జిల్లాలోనే కొనసాగించాలని ధర్నా చేస్తున్న ఐకాస నాయకులు

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు మండలాన్ని జిల్లాలోనే కొనసాగించాలని ఐకాస ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్ష కొనసాగింది. వీరిలో కొందరు సభ్యులు తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రను నెల్లూరులోని మంత్రి ఆనం నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మూడు మండలాలు జిల్లాలోనే ఉంటాయని హామీ ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. రాపూరు మండలాన్ని తిరుపతిలో కలపాలంటూ తెదేపాలోని ఒక వర్గం వారు రాపూరు ఆర్టీసీ కూడలిలో బైఠాయించారు. పలు నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

తిరుపతిలో కలపాలంటూ బైఠాయించిన తెదేపాలోని ఒక వర్గం

సమస్యలు అర్జీల రూపంలో తెలియజేయండి

కొడవలూరు, న్యూస్‌టుడే: శాంతియుత వాతావరణంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు తెలిపారు. కొడవలూరు మండలంలోని రేగడిచెలికలో ఇఫ్కో కిసాన్‌సెజ్‌లో ఏర్పాటుకానున్న బయో ఇథనాల్ ప్లాంట్లపై ఈనెల 30న ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్న నేపథ్యంలో శుక్రవారం గ్రామస్థులతో సమావేశం జరిగింది. డీఎస్పీ మాట్లాడుతూ బయట వ్యక్తులు చెప్పే వాస్తవ విరుద్ధ మాటలకు ప్రభావితం కాకూడదన్నారు. సమస్యలుంటే అర్జీల రూపంలో తెలియజేయాలని, సామరస్యపూర్వకంగా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సీఐ సురేంద్రబాబు, ఎస్సై కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ఆరోపణలు దుర్మార్గం

తోటపల్లిగూడూరు, పొదలకూరు, న్యూస్‌టుడే: ఇంతవరకు మొదలుపెట్టని పనుల్లో అవినీతి చేశారని ఆరోపణలు చేయడం దుర్మార్గమని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. రూ.70 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. రూ.36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 39 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి రూ.13.71 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ఒక్కో పంచాయతీ కార్యాలయాన్ని రూ.32 లక్షలతో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల అధ్యక్షులు రఘుబాబు, జితేంద్ర, శ్రీకుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ● సర్వేపల్లి నియోజకవర్గానికి మంజూరైన 316 ఎఫ్‌డీఆర్ పనులు ఇంకా ప్రారంభించలేదని, ఎక్కడ అవినీతి జరిగిందని తెదేపా మండల అధ్యక్షులు మస్తాన్‌బాబు అన్నారు. పొదలకూరులో ఆయన మాట్లాడుతూ రెండేళ్లు తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన పనుల నాణ్యతపై బహిరంగ విచారణకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నాయకులు మల్లికార్జున్, ప్రభాకర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

ఇసుక కుప్పలు ఎవరివి..?

కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద ప్రైవేట్ లేఅవుట్‌లో ఇసుక కుప్పలుగా పోశారు. కొందరు సమీపంలో ఉన్న పెన్నానదిలో ఇసుక అక్రమంగా తీసుకొచ్చి విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడి నుంచి ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, కోవూరు

నిర్మాణం పూర్తయినా ప్రారంభించేదెన్నడో?

ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలో సుమారు ఆరు నెలల క్రితం మంచి నీటిని సరఫరా చేసేందుకు నూతన ట్యాంకును నిర్మించినప్పటికీ ప్రారంభించలేదు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు. రెండు వందల కుటుంబాలకుపైగా నివాసమున్న గ్రామంలోని ప్రధాన బోర్ల నుంచి ట్యాంకు నింపి ఇళ్లకు సరఫరా చేస్తున్నారు. అధికారులు స్పందించి ట్యాంకును వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే,పొదలకూరు రూరల్, ముత్తుకూరు,

ప్రయాణికులు వేచి ఉండేదెలా..!

నెల్లూరు-ముత్తుకూరు ప్రధాన రహదారిలోని తాళ్లపూడి రోడ్డు పాయింట్ వద్ద ఉన్న బస్సుషెల్టర్ ముఖ ద్వారానికి అడ్డుగా కొందరు భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. షెల్టర్ లోపలికి వెళ్లేందుకు వీలులేకపోవడంతో బస్సు కోసం రోడ్డుపై వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి షెల్టర్‌ను ప్రయాణికులకు ఉపయోగపడేలా తీసుకురావాలని సూచిస్తున్నారు.- న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

మైదానం కాదు.. చెరువు దుస్థితి

ముత్తుకూరు మండల పరిధిలోని పిడతాపోలూరు చెరువును ఇరువైపులా గుర్రపు డెక్క పూర్తిగా ఆక్రమించింది. కనుచూపు మేరలో సైతం నీరు కనిపించడం లేదు. దీంతో పశువులు నీరు తాగేందుకు చెరువులో దిగి చిక్కుకుపోతున్నాయని, బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నాయని పశుపోషకులు చెబుతున్నారు. అధికారులు స్పందించి గుర్రపు డెక్క తొలగించి సాగుకు నీరందేలా చూడాలని పలువురు విన్నవిస్తున్నారు.- న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

కొనసా...గుతున్న పనులు

కోవూరు మండలం పడుగుపాడు ప్రధాన రహదారిపై జమ్మిపాలెం వెళ్లే వద్ద పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కొన్ని నెలలుగా పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, కీలక మార్గంలో సంబంధిత అధికారులు పరిశీలించి త్వరగా పనులు పూర్తిచేయాలని వాహనదారులు విన్నవిస్తున్నారు.- న్యూస్‌టుడే, కోవూరు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మర్రిపాడు, న్యూస్‌టుడే: ముంబయి జాతీయ రహదారిపై గంగుంట వద్ద గురువారం బైకు అదుపుతప్పి పడిన ఘటనలో గాయపడిన వెంకటబాబు చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. గంగపాళెం గ్రామానికి చెందిన ఆయనను మొదట ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యసేవల కోసం నెల్లూరు తరలించారు. వెంకటబాబు మృతితో గంగపాళెంలో విషాదం నెలకొంది.

గేదెలను ఢీకొన్న బైకు... ఇద్దరికి తీవ్రగాయాలు

చేజర్ల, న్యూస్‌టుడే: చేజర్ల మండలం నూతకివారికండ్రిక సమీపంలో శుక్రవారం రాత్రి ద్విచక్రవాహనం గేదెను ఢీకొని ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. కడప జిల్లాకు చెందిన ఏసురత్నం, నవీన్‌లు గ్రామాల్లో కాలనీవాసులకు నగదు ఇచ్చి వాయిదాల్లో వసూలు చేస్తుంటారు. ఆదూరుపల్లి నుంచి పొదలకూరు వైపు వెళుతూ అడ్డొచ్చిన గేదెను ఢీకొట్టారు. సంఘటనలో గేదె అక్కడే చనిపోయింది. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం నెల్లూరులోని వైద్యశాలలకు తరలించారు.

ఆదూరుపల్లి సమీపంలో..

ఆదూరుపల్లి సమీపంలో శుక్రవారం రాత్రి ముందు వెళుతున్న ఆటోను కారు ఢీకొంది. వాహనాలు చెరో వైపు రహదారి పక్కకు దూసుకెళ్లాయి. రెండు వాహనాల్లోని ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

కోళ్ల వ్యర్థాల వాహనాలు స్వాధీనం

సంగం : గాంధీజనసంఘం వద్ద కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న రెండు వాహనాలను ఎస్సై రాజేశ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరు నుంచి వచ్చిన వ్యర్థాలను సంగంలో కొండ ప్రాంతంలో పాతి పెట్టి నిర్వాహకులపై కేసునమోదు చేశారు. మత్స్య శాఖ అభివృద్ధి అధికారి పొట్టెయ్య, సహాయకురాలు దివ్య హాజరయ్యారు.

గోదాదేవికి ధనుర్మాస పూజలు

పొదలకూరు : పొదలకూరు శ్రీనివాసనగర్‌లో వెంకటేశ్వరస్వామి ఆలయంలో పదకొండు రోజులుగా ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం గోదాదేవికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. ధనుర్మాసంలో వచ్చే ప్రతి శుక్రవారం అమ్మవారికి ఉదయం ఆరు గంటలకు పల్లకీ సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. పట్టణంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే వైకుంఠ ఏకాదశికి ఆలయానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పొదలకూరు, న్యూస్‌టుడే : పొదలకూరు సబ్‌స్టేషన్‌లో శనివారం పవర్ నియంత్రిక మారుస్తున్న నేపథ్యంలో సరఫరాకు అంతరాయం ఏర్పాడుతుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం పది నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు.

కసుమూరులో వైద్య శిబిరం

వెంకటాచలం, న్యూస్‌టుడే: నరాల వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యురాలు కుంకాల లావణ్య సూచించారు. వెంకటాచలం మండలం కసుమూరులో శుక్రవారం ఎన్ఎల్ ఆసుపత్రి సౌజన్యంతో 'లావణ్య మొబైల్ న్యూరో కేర్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వంద మందికి పైగా రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు. ఆసుపత్రి ఆధ్వర్యంలో తరచూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఆటోలో వచ్చిన రోగిని పరీక్షిస్తున్న వైద్యురాలు లావణ్య

సీపీఐ శతజయంతి వేడుక

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పట్టణంలో సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాలు నిర్వహించారు. పురపాలక బస్టాండ్‌లో సీపీఐ జెండాను జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు ఆవిష్కరించారు. సీపీఐ ఆధ్వర్యంలో చేసిన ప్రజాపోరాటాలు వివరించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాగరాజు, ఇండ్ల అంకమ్మ, బెల్లంకొండ హజరత్తయ్య, నాగేంద్ర, చెంచయ్య, మాలకొండయ్య, వాసు ఇతర నాయకులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి మందిర వార్షికోత్సవం

సంగం, న్యూస్‌టుడే: సంగంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చదువుల తల్లి సరస్వతీదేవి మందిర వార్షికోత్సవ వేడుక భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. అమ్మవారి మూలమూర్తికి సకల ద్రవ్యాలు, పంచామృతాభిషేకం చేసి పుష్పాలంకరణ చేశారు. పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలంటూ పూజలు చేశారు.

కండలేరు విద్యార్థినులు.. క్రీడల్లో ప్రతిభావంతులు

న్యూస్‌టుడే, రాపూరు, మనుబోలు

గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో సత్తాచాటుతున్నారు. కండలేరు గురుకులం బాలికలు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారు. అండర్-17 విభాగంలో నవంబరు మొదటి వారంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పతకాలు సాధించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వీరు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడాపోటీల్లో మెరుగ్గా రాణిస్తున్నారు.

మరిన్ని పతకాలు సాధిస్తా...

● గూడూరు రూరల్ మండలం తిప్పవరప్పాడుకు చెందిన శ్రీలత పేదింటి బిడ్డ. ఇంటర్మీయట్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. వివిధ ప్రాంతాల్లో జరిగిన క్రీడల్లో పాల్గొని రాణిస్తోంది. జాతీయ స్థాయిలో రాణించి మరిన్ని పతకాలు సాధిస్తానని ఆత్మ విశ్వాసంతో చెబుతోంది. వ్యాయామ ఉపాధ్యాయులు నిత్యం రెండు గంటల పాటు శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు.

క్రీడా కోటాలో ఉద్యోగం సాధిస్తా...

● సైదాపురం మండలం తురిమెర్లకు చెందిన మేఘన పదోతరగతి చదువుతోంది. డాక్టర్ కావాలన్న లక్ష్యంతో చదువుతో పాటు క్రీడల్లో సాధన చేస్తూ పలు బహుమతులు సాధించింది. తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ చదివిస్తున్నారు. గురుకులంలో నిత్యం ఉదయం, సాయంత్రం కలిపి నాలుగు గంటల పాటు సాధన చేస్తోంది. క్రీడా కోటాలో ఉద్యోగసాధనే లక్ష్యమని తెలిపింది.

చెత్త తొలగించరూ

కోవూరు పట్టణం పరిధిలోని రైల్వే గేట్ సమీపంలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్ని రోజులుగా పేరుకుపోయాయి. దుర్గంధం భరించలేకున్నామని సమీప దుకాణాల వారు చెబుతున్నా పట్టించుకునేవారు లేరు. రైల్వేగేట్ మూసిన సమయంలో దుర్వాసనతో సతమతమవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు పరిశీలించి చెత్త తొలగించాలని పలువురు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, కోవూరు**

ట్యాంకులు క్లోరినేషన్ చేసేనా..!

సైదాపురం, కోవూరు, న్యూస్‌టుడే: ప్రజలకు సురక్షిత నీరందించేందుకు గాను గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా నీరందించే క్రమంలో ప్రతి 15 రోజులకొకసారి క్లోరినేషన్ చేయల్సి ఉన్నా ఎక్కడా చేయడం లేదు. కోవూరు, బుచ్చి, కొడవలూరు, ఇందుకూరుపేట, వెంకటాచలం, మనుబోలు, తోటపల్లిగూడూరు, ముత్తుకూరులో ఎక్కువ మంది సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్నారు. ● కొన్ని గ్రామాల్లో ట్యాంకుల శుభ్రత చేయాలంటే మెట్లు లేవు. ఇక ఎక్కడ శుభ్రం చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సైదాపురం మండలంలో ప్రజలు తాగునీరందించేందుకు దాదాపు 42 తాగు నీటి పథకాలు ఉన్నాయి. వీటితోపాటు మినీ ట్యాంకులు, నేరుగా నీటిని విడుదల చేసే పథకాలున్నాయి. ఆయా ట్యాంకుల వద్ద నీటిని శుభ్రపరచి ప్రజలకు అందించాల్సి ఉంది. ఈవో పీఆర్డీ, ఎంపీడీవో, డీడీవో, డీఎల్‌పీవో, డీపీవో గ్రామాల్లో నిత్యం తనిఖీ చేయాల్సి ఉన్నా నెలరోజులకు ఒక సారి కూడా పరిశీలించడం లేదు. కొన్ని గ్రామాల్లో తాగు నీటి పథకాల శుభ్రత నామమాత్రమవుతోంది. దీనిపై సంబంధిత అధికారులు దృష్టిసారించి నీటిపథకాల్ని శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కొమ్మిపాడులో దెబ్బతిన్న నీటి పథకం నిచ్చెన

సైదాపురం మండల సర్వసభ్య సమావేశం నేడు

సైదాపురం, న్యూస్‌టుడే: సైదాపురం మండల సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనుల్లో పురోగతిపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

ఆక్రమణల జోరు.. అధికారులు పట్టించుకోరు

ముత్తుకూరు మండలంలో పలు చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కబ్జాదారులు దర్జాగా గ్రామాల్లో ఆక్రమించి వినియోగించుకుంటున్నారు. తాళ్లపూడి సమీపంలో హైటెన్షన్ విద్యుత్తు టవర్ కింద కొందరు చేపలు, రొయ్యల గుంతలను ఏర్పాటు చేసుకొని సాగు చేసుకుంటున్నారు. ప్రమాదకరంగా ఉండడంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.- న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

సిద్ధీపురంలో 47 విద్యుత్తు సమస్యల నమోదు

సంగం, న్యూస్‌టుడే: సిద్ధీపురంలో శుక్రవారం జరిగిన కరెంటోళ్ల జనం బాట కార్యక్రమంలో 47 సమస్యలను డిస్కం సిబ్బంది గుర్తించారు. ఏఈ మన్మధరావు ఆధ్వర్యంలో వారు గ్రామంలోని అన్ని వీధుల్లో తిరుగుతూ ప్రజలతో మాట్లాడగా వారు తెలిపిన సమస్యలు నమోదు చేశారు. వాటి పరిష్కారానికి ఆమోదం కోసం ఉన్నతాధికారులకు వివరాలు అందించినట్లు డిస్కం ఏఈ తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము, గుంపర్లపాడు

బహిరంగ వేలము తేది:26-12-2025

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఏ.ఎస్.పేట మండలం, గుంపర్లపాడు గ్రామ పంచాయతీలోని గుంపర్లపాడు చెరువు (PWD)లో సహజ సిద్ధంగా వచ్చిన మత్స్య సంపదను పట్టుకొనే హక్కును 1435వ ఫసలీ కాలమునకు లీజుకు ఇచ్చుటకు బహిరంగ వేలము తే: 03-01-2026దిన ఉదయం గం॥ 11-00లకు గ్రామ సచివాలయ కార్యాలయము నందు నిర్వహించబడును. ప్రభుత్వ మద్దతు ధర రూ. 22,000/-. వేలము డిపాజిట్ రూ. 11,000/-. షరతులకు లోబడి వేలంపాట నిర్వహించబడును. ఇతర వివరములకు కార్యాలయము పనిదినములలో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగలరు.

సం/- పంచాయతీ కార్యదర్శి, వి.అనీల్- గుంపర్లపాడు గ్రామ పంచాయతీ, ఏ.ఎస్.పేట మండలము, S.P.S.R. నెల్లూరు జిల్లా. Ph: No: 93980 69881

(c) eenadu

నెల్లూరు
• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

వేడుకగా రాహుకాల పూజలు

అమ్మవారికి పూజలు

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: ధర్మిమిట్టలో కొలువుదీరిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాహుకాల పూజలు వేడుకగా నిర్వహించారు. 108 వంతున నిమ్మకాయలతో అమ్మవారికి మాలలు వేశారు. దీపాలు వెలిగించి పూజలు చేశారు. దాదాపు రెండు వేల మందికి అన్నదానం జరిగింది. సాయంత్రం కుంకుమార్చనలు, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని ఈవో జనార్దన్‌రెడ్డి కోరారు.

జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక

నియామక పత్రం అందుకుంటున్న డాక్టర్ దేవీ సాత్విక

నెల్లూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: కర్ణాటకలోని హసన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యతా శిబిరానికి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంపిక ప్రక్రియ పూర్తయిందని నారాయణ వైద్య విద్యా సంస్థల డీన్ డాక్టర్ పి. శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శిబిరానికి హాజరయ్యే బృందానికి కంటింజెంట్ లీడర్‌గా నారాయణ మెడికల్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కార్తీక్ ఎంపికైనట్లు చెప్పారు. నారాయణ మెడికల్ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్‌గా డాక్టర్ దేవీ సాత్విక ఎంపికైనట్లు తెలిపారు. గురువారం మెడికల్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, డాక్టర్ దేవీ సాత్వికను కళాశాల అధికారులు అభినందించారు.

కాలువలపై కన్ను!
ముత్తుకూరు రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు

కాలువ గట్టు, రోడ్ల వెంబడి స్థలాలు ఆక్రమణకు గురికావడం చూస్తుంటాం. ఏకంగా హైటెన్షన్ విద్యుత్తు తీగలు వెళ్లే స్తంభాలను సైతం కలుపుకొని నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇవి అధికారుల పనితీరును ప్రశ్నిస్తున్నాయి. ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. -న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

నగరంలో ప్రధాన మార్గాల్లో నెల్లూరు - ముత్తుకూరు రోడ్డు ఒకటి. దీని వెంబడి ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. కృష్ణపట్నం పోర్టు, వివిధ మెగా పరిశ్రమలు ఉండడంతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు వెలుస్తున్నాయి. ఇప్పటికే ఉన్న వాటితో ప్రముఖ విద్యాసంస్థలు ఏర్పాటు అవుతున్నాయి. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో ఆవాస ప్రాంతాలు వెలుస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కారులు, భారీ వాహనాలు రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటోంది.

ఇష్టారాజ్యంగా.. నగరంలోని ముత్తుకూరు రోడ్డు ఆక్రమణలకు గురవుతోంది. ముఖ్యంగా కృష్ణపట్నం కాలువ, ప్రధాన మార్గం మధ్య ఉన్న స్థలంలో ఇష్టానుసారంగా నిర్మాణాలు వెలుస్తున్నాయి. హరనాథపురం కూడలి నుంచి ఫ్లైఓవర్ వంతెన వరకు అడుగు స్థలం కూడా కానరాకుండా ఆక్రమిస్తున్నారు. కొందరు నిర్మాణాలు చేసి అద్దెకు ఇవ్వడం, అమ్ముకోవడం చేస్తున్నారు. ఆక్రమణల కారణంగా కృష్ణపట్నం కాలువ కబళించుకుపోతోంది. ఇదే సమయంలో ముత్తుకూరు రోడ్డుపైకి నిర్మాణాలు ముందుకు వస్తుండటంతో ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తుతున్నాయి.

కృష్ణపట్నం కాలువలోకి నిర్మాణాలు

13ఏళ్ల కిందట తొలగింపు

13ఏళ్ల క్రితం ఇలానే ముత్తుకూరు రోడ్డు ఆక్రమణలు తొలగించడానికి ఎన్నో అవస్థలు పడ్డారు. అప్పట్లో అందరికీ వేరే చోట స్థలాలు ఇచ్చారు. సాగు కాలువ, ప్రధాన మార్గాలపై ఆక్రమణల ప్రభావం పడుతోంది. పరిశ్రమల అవసరాల నిమిత్తం, పంట పొలాలకు నీరు వెళ్లాల్సిన కాలువ కుచించుకుపోయి, పూడికలు తీయలేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరో వైపు ప్రధాన మార్గంపై ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తుతున్నాయి. పరిస్థితి జటిలం కాకమునుపే అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

కార్పొరేటర్లకు అందుబాటులో ఉంటా

నెల్లూరు(నగరపాలకసంస్థ): మంత్రి నారాయణ సూచనల మేరకు నగర నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కార్పొరేటర్లతో చర్చించి సమస్యలను పరిష్కరించనున్నట్లు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర నియోజకవర్గ కార్పొరేటర్లతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్లకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్యనైనా ఉన్నతాధికారులతో పాటు కమిషనర్, మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం డివిజన్ వారీగా సమస్యలను చర్చించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ తహసీన్, కోఆప్షన్ సభ్యులు చాట్ల నరసింహారావు, జహీర్, కార్పొరేటర్లు కర్తం ప్రతాప్‌రెడ్డి, కరిముల్లా పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!
(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నగరంలోని మూలాపేట రొట్టెల వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. పాఠశాలలు, ట్యూషన్లకు వెళ్లే విద్యార్థులు భయపడుతున్నారు. - సునీల్‌కుమార్, స్థానికుడు

సమాధానం: కార్మికులను పంపి కుక్కలను వెంటనే పట్టించేందుకు చర్యలు చేపడతాం. - డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? అంబేడ్కర్‌నగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. ఇబ్బందులు పడుతున్నాం. - వంశీ

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. - డాక్టర్ వెన్నెల, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

? నగరంలోని స్టోన్‌హౌస్‌పేట [illegible] సంఘంలో పాత ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్ వద్ద వీధిదీపం వెలగడం లేదు. -కిరణ్

? నెల్లూరు నగరంలోని పప్పులవీధి పార్కు నుంచి లక్ష్మీపురం వెళ్లే మార్గంలో వీధిదీపం వెలగక అంధకారం నెలకొంది. - నరసింహులు

✓ వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - ముజాహిద్దీన్, డీఈ

-న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, స్టోన్‌హౌస్‌పేట)

పదివేల కుళాయిల క్రమబద్ధీకరణ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో పది వేల కుళాయిలను గుర్తించి క్రమబద్ధీకరించాలని, బీపీఎస్ పథకం అర్హులైన యజమానులకు సచివాలయాల వారీగా వార్డు ప్లానింగ్ కార్యదర్శులు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నగర పరిధిలో ఏడు డివిజన్లకు కలిపి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, వారి ద్వారా ఆస్తి పన్నులు వసూళ్లు, భవనాల అనుమతుల పరిశీలన, బీపీఎస్ పథకం అమలు, తాగునీటి కుళాయి కనెక్షన్లు తదితర అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ రఘునాథరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు, సతీశ్, సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఆత్మకూరు బస్టాండు సమీపంలోని సర్వేపల్లి కాలువ వెంబడి జాతీయ రహదారి, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించారు. ఆత్మకూరు బస్టాండు అండర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు.

ఆత్మకూరు బస్టాండు అండర్ బ్రిడ్జి వద్ద పనులు పరిశీలిస్తున్న కమిషనర్ నందన్

ప్రజా దర్బార్ వినతులకు పరిష్కారం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిత్యం ఉదయం ఏడు నుంచి ఎనిమిది గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటామని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, కార్యాలయం ఇన్‌ఛార్జి దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జులు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పొట్టేపాలెం కలుజు ప్రాంతాన్ని ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, సర్వేయర్, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. రూ. 4. 85 కోట్లతో వంతెన నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులురెడ్డి, అచ్యుత్‌రెడ్డి, వేమిరెడ్డి సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

రేపు అయ్యప్ప నగరోత్సవం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: వేదాయపాలెం అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న మండల పూజా కార్యక్రమాలు చివరి ఘట్టానికి చేరుకున్నాయి. శుక్రవారం స్వామివారికి మహాదీప పూజలు నిర్వహించారు. ఈనెల 28వ తేదీ ఉదయం 8గంటలకు నిర్వహించనున్న అయ్యప్ప నగరోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు, ఉభయ కర్తలు, భక్తులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో కదలిరావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

బాబోయ్ శునకాలు

నగరంలోని మూలాపేట రొట్టెలవీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. కొన్ని అడుగుల దూరం పరిధిలోనే ఏడు వరకు ఉండడం అక్కడి పరిస్థితిని తెలియజేస్తోంది. పాఠశాల, ట్యూషన్‌లకు వెళ్లే చిన్నారులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

చెయ్యెత్తితే ప్రమాదమే

నెల్లూరు నగరంలో విద్యుత్తు సమస్యలు తిష్ఠ వేశాయి. ఫత్తేఖాన్‌పేటలో రోడ్డు వెంబడి ఫ్యూజ్ బాక్స్ ప్రమాదకరంగా ఉంది. చెయ్యెత్తితే తగిలేలా తీగలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ప్రజలు పెద్దసంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

ఖాళీ స్థలం.. కాసారం

తల్పగిరి కాలనీలోని జిల్లా భూగర్భ గనులశాఖ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలమిది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరి చెరువును తలపిస్తోంది. అవి ఎటు వెళ్లే దారి లేక.. ఆ ప్రాంతమంతా వ్యాధులకు ఆస్కారంగా.. దోమలకు ఆవాసంగా మారింది. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

ఆదమరిస్తే.. ప్రమాదమే!

స్టోన్‌హౌస్‌పేట రేబాల వీధి గ్రంథాలయం నుంచి ఉస్మాన్‌సాహెబ్‌పేటకు వెళ్లే మార్గంలో మ్యాన్‌హోల్స్ ప్రమాదకరంగా మారాయి. సిమెంట్ రోడ్డు కంటే. వాటి మూతలు అడుగు కిందకు ఉండటంతో.. పెద్ద గుంతలను తలపిస్తున్నాయి. రాకపోకల సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పరిస్థితిని చక్కదిద్దాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

టైలర్స్ కాలనీలో సమస్యలపై ఆందోళన

సచివాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

నెల్లూరు(ఏసీ నగర్), న్యూస్‌టుడే: నగరంలోని 31వ డివిజన్ టైలర్స్ కాలనీలో సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయని పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలనీ ఏర్పాటై 35 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికీ కనీస వసతులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వంగవీటికి జన సైనికుల నివాళి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: అన్యాయానికి ఎదురు నిలిచి, పేదల పక్షాన నిలిచిన వంగవీటి మోహన్‌రంగా ప్రజానాయకుడిగా కీర్తి గడించారని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సందర్భంగా నెల్లూరు రాంజీనగర్‌లో శుక్రవారం ఆయన చిత్రపటానికి జనసైనికులు నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, రాఘవ, శ్రీరామ్, విజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(ఆర్టీసీ): పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కేకే శ్రీనివాస్‌ను నెల్లూరులో జనసేన నాయకులు కలిశారు. తిరుపతి నుంచి విజయవాడ వెళుతున్న ఆయన్ని శుక్రవారం నెల్లూరు జాతీయ రహదారిపై జనసేన నాయకుడు సుజయ్‌బాబు కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జనసైనికులు సురేష్‌నాయుడు, శ్రీనివాసులురెడ్డి, షేక్ ఆలియా, అజయ్‌బాబు, భవానీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రంగా చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు

మూఢనమ్మకాలు విడనాడండి

నెల్లూరు(ఏసీ నగర్), న్యూస్‌టుడే : స్వాభిమాన ఉద్యమానికి వందేళ్లు నిండిన సందర్భంగా నగరంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం(ఎంఎన్‌ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సంస్కర్త డాక్టర్ బైరి సురేష్ మాట్లాడుతూ అర్థంలేని ఆచారాలను, మూఢనమ్మకాలను విడిచిపెట్టాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత, జిల్లా అధ్యక్షురాలు అచ్యుత్ రాజ్, కేంద్ర కమిటీ సభ్యులు దమ్ము పద్మక్క, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, యూత్ ప్రెసిడెంట్ జగన్నాథం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్కో స్థలాన్ని చేనేతలకు కేటాయించాలని వినతి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు గాంధీనగర్ దగ్గరున్న ఆప్కో స్థలంలో చేనేత బజార్, సిల్క్ సెంటర్, కల్యాణ మండపం ఏర్పాటు చేసేలా కృషి చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను నెల్లూరు జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ కోరింది. శుక్రవారం విజయవాడలోని భాజపా కార్యాలయంలో ఆయన్ని కలిసిన కమిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కమిటీ జిల్లా అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ తమ విన్నపాన్ని ప్రభుత్వానికి తెలియజేసి చేనేతలకు ఆసరాగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు సోమగోపాల్, సుబ్రహ్మణ్యం, రామసుబ్బయ్య, శ్రీనివాసరావు, బెనర్జీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు వినతిపత్రం అందిస్తున్న చేనేత నాయకులు

ఎవరి దారి వారిదే!

నిబంధనలకు.. వాటి సమర్థ అమలుకు మధ్య అంతరానికి ఈ చిత్రాలే నిదర్శనం.. వ్యవసాయ పనులు ముమ్మరమైన నేపథ్యంలో కేజీ వీల్స్ ట్రాక్టర్ల రాకపోకలతో రహదారులు దెబ్బతినగా... మరోవైపు అధికారులు ఆ పర్యావసానాల బోర్డు పెట్టి చేతులు దులుపుకొన్నారు. నియంత్రణ మాత్రం లేకుండా ఉంది. పోనీ.. ఫిర్యాదు చేయడానికి అందులో ఫోన్ నంబరు ఇచ్చారా అంటే అదీ లేదు. దీంతో ఈ పరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. – ఈనాడు, నెల్లూరు

కేంద్రం తీరుతో కార్మిక చట్టాలు నిర్వీర్యం

సాంస్కృతిక కార్యక్రమాల్లో సీఐటీయూ కార్యకర్తలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఎన్నో పోరాటాల నడుమ సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ఆరోపించారు. నగరంలోని ముత్తుకూరు గేట్ సెంటర్‌లో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో శ్రామిక ఉత్సవాలు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరగనున్నాయని వీటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కళా ఉత్సవాలు నెల్లూరులో వైభవంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. కళాకారుల పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీఐటీయూ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

హామీలు విస్మరించిన ప్రభుత్వం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలోనే కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను ఉంచాలని వైకాపా జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వెంకటగిరి నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో ప్రజలకు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారని ఆరోపించారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైకాపా నాయకులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు(విద్యుత్తు), న్యూస్‌టుడే : నగరంలోని కోటమిట్ట సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కోటమిట్ట, వాకర్స్ రోడ్డు, వీబీఎస్ కల్యాణమండపం, ఖుద్దూస్ నగర్, జెండావీధి, గిడ్డంగా వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఉంటుందని ఈఈ ఎం. శ్రీధర్ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

వసతిగృహ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: కలెక్టర్ ఆదేశాలతో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఎస్సీ కళాశాల వసతిగృహ విద్యార్థులకు వెయ్యి దుప్పట్లు అందజేశారు. వీటిని శుక్రవారం 12 వసతిగృహాల్లోని విద్యార్థులకు అధికారులు పంపిణీ చేశారు. దీంతో విద్యార్థులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థులు

పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ : స్క్రీన్ 1..అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు) స్క్రీన్ 2..ఛాంపియన్ (తెలుగు) స్క్రీన్ 3 ..అఖండ 2 (తెలుగు) **పార్వీ సినిమాస్ (స్పైస్) :** స్క్రీన్..1 .వృషభ (తెలుగు), అఖండ 2 (తెలుగు) స్క్రీన్ 2. ధురంధర్ (హిందీ), దండోరా (తెలుగు), ఈషా (తెలుగు) స్క్రీన్ 3 అనకొండ (తెలుగు, ఇంగ్లిష్), శంబాలా (తెలుగు) స్క్రీన్.4.. ఈషా (తెలుగు), అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు) స్క్రీన్.5..ఛాంపియన్ (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్..1..అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి, శంబాలా (తెలుగు) స్క్రీన్..2. . ఛాంపియన్ , అఖండ 2 (తెలుగు) స్క్రీన్..3. .వృషభ, అనకొండ, ఈషా (తెలుగు) స్క్రీన్ 4..దండోరా, ఈషా, వృషభ (తెలుగు)

ముస్లింలకు అమూల్యమైన బహుమతి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరులోని వక్ఫ్‌బోర్డు స్థలంలో రూ.15కోట్లు సీఎస్‌ఆర్ నిధులతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించి మంత్రి నారాయణ, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ముస్లింలకు అమూల్యమైన బహుమతి ఇవ్వబోతున్నారని నెల్లూరు పార్లమెంటు తెదేపా మైనార్టీ అధ్యక్షులు మొయినుద్దీన్ తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల తరపున ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, నాయకులు సాబీర్‌ఖాన్, ఇంతియాజ్, ఇక్బాల్, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు ధ్వంసం.. వీధులు అస్తవ్యస్తం

న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

నెల్లూరునగరం నడిబొడ్డున ఉన్న ఫత్తేఖాన్‌పేటలో సమస్యలు తిష్ఠ వేశాయి. సీసీరోడ్లు, చెత్తాచెదారం తదితర సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తాగునీరు కలుషితం

భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకం పనుల్లో భాగంగా వీధులను ధ్వంసం చేశారు. ఏడాది క్రితం లక్షల రూపాయలు ఖర్చు చేసి సిమెంటు రోడ్లు వేశారు. మళ్లీ వారం రోజులుగా తాగునీటి పథకం పనుల్లో భాగంగా యంత్రాలతో తవ్వేస్తున్నారు. ప్రతి వీధిలో రోడ్లకు గోతులు తీసి పనులు ముగిసిన తర్వాత శిథిలాలతోనే పూడ్చుతున్నారు. యంత్రాలతో తవ్వుతుండటంతో పలు చోట్ల తాగునీటి పైపులైన్లు దెబ్బతింటున్నాయి. దీంతో కలుషిత నీరు సరఫరా అవుతోంది. దెబ్బతిని అధ్వానంగా మారిన రోడ్లపై వాహనచోదకులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గుంతలు తప్పించే క్రమంలో వాహనాలు అదుపు తప్పి కింద పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సిమెంటు రోడ్డును ధ్వంసం చేయడంతో లీకవుతున్న తాగునీరు

దోమలవ్యాప్తి: ఫత్తేఖాన్‌పేటలో ప్రధాన రోడ్డుతో పాటు సఖిలంవారి వీధి, అరిగెలవారి వీధి, తాంబరంవారి వీధి, పెండెంవారివీధి తదితర ప్రాంతాలు ఉన్నాయి. కనీసం చిన్న సమస్యలను సైతం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మురుగు కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. కాలువల్లో మురుగు ప్రవహించేందుకు వీలులేకుండా చెత్తాచెదారం, పూడికమట్టి దర్శనమిస్తోంది. ఫలితంగా వాటి నుంచి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిలిచిన మురుగులో దోమలు వ్యాప్తి చెంది సాయంత్రమైతే విజృంభిస్తున్నాయని వాపోతున్నారు. కనీసం ఫాగింగ్ కూడా చేయడం లేదని ఫలితంగా దోమల బెడదతో ఉండలేకపోతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ● దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తామని నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఏకె నగర్-2 బ్రాంచ్, నెల్లూరు. ఫోన్ నెం.: 96536 11141

బంగారు నగల వేలం ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీత బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి మా బ్యాంకు శాఖ నుండి రుణం పొందారు. రుణ బకాయిలు తిరిగి చెల్లించాలంటూ పలుమార్లు నోటీసులు పంపినను రుణాలు తిరిగి చెల్లించలేదు. మా బ్యాంక్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** మార్గదర్శకాల ప్రకారం **తేది: 05-01-2026, సోమవారం సాయంత్రం 04.00 గంటలకు** బ్రాంచ్ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించాలని నిర్ణయించబడింది. రుణగ్రహీతల బంగారు ఆభరణాలు అమ్మకు తరువాత వేలం ద్వారా స్వీకరించబడిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత కూడా బ్యాంకు యొక్క బకాయిలు బాకీ ఉన్నట్లయితే, మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు రుణగ్రహీతలపై అవసరమైన చట్టపరమైన చర్యలు ప్రారంభించబడతాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలలో ఎవరైనా మరణించినట్లయితే, ఈ వేలం నోటీసు రుణగ్రహీతల చట్టపరమైన వారసులకు వర్తిస్తుంది. రుణగ్రహీతలకు నోటీసు అందకపోయినా లేదా నోటీసు తిరస్కరించిన వారికి ఈ పత్రికాప్రకటన చివరి నోటీసుగా పరిగణించబడుతుంది.

లోన్ అకౌంట్ నెం.	ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా	స్థూల బరువు (గ్రాములలో)
111416540002906	పల్లంరెడ్డి మనోజ్‌కుమార్, తండ్రి : పల్లంరెడ్డి బాలకృష్ణారెడ్డి, 26/9/195 న్యూ, జడ్‌పి కాలనీ, చర్చి వీధి, పొదలకూరు రోడ్డు, ఏ.కె.నగర్, నెల్లూరు-524004	14.00

షరతులు : 1) వేలంలో పాల్గొనే ఆసక్తిగల వ్యక్తులు **తేది:05-01-2026,సోమవారం మధ్యాహ్నం 02.00 గంటలలోపు రూ.5,000/-** మొత్తాన్ని E.M.D గా డిపాజిట్ చేయాలి. **2)** వేలంలో విజయవంతమైన బిడ్డర్ E.M.D మినహా మిగిలిన బిడ్ మొత్తాన్ని వెంటనే చెల్లించాలి మరియు విజయవంతం కాని బిడ్డర్లు డిపాజిట్ చేసిన E.M.D వారికి తిరిగి చెల్లించబడుతుంది. **3)** బిడ్ అంగీకారానికి సంబంధించి బ్యాంక్ నిర్ణయం అంతిమమైనది, దానికి కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించడానికి వీలుబడదు. **4)** వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలను మార్చే హక్కు బ్యాంకుకు ఉంది. ఏ దశలోనైనా వేలాన్ని రద్దు చేసే హక్కు బ్యాంకుకు ఉంది.

తేది. 26. 12. 2025 సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నెల్లూరు మెయిన్-3 బ్రాంచ్
15 196, గుంటూరు వారి వీధి, పోస్టు బాక్సు నెం.22, బృందావనం, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు-524001

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **ఋణగ్రహీత/తనఖాదారు : శ్రీ అరవ సూర్య తేజ, తండ్రి : నాగమణి,**
డి.నెం. 10/105, అశోక్‌నగర్, గూడూరు, తిరుపతి జిల్లా-524101
సహ-ఋణగ్రహీత : శ్రీమతి అమవరపు హైంధవి, భర్త : అరవ సూర్యతేజ,
డి.నెం. 10/105, అశోక్‌నగర్, గూడూరు, తిరుపతి జిల్లా-524101
& శ్రీమతి అరవ ప్రమీలమ్మ, భర్త : ఎ.నాగమణి,
డి.నెం. 10/105, అశోక్‌నగర్, గూడూరు, తిరుపతి జిల్లా-524101
వార్లను బకాయి సొమ్ము **రూ.59,38,476.07 పై. (అక్షరాలా యాభై తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై ఆరు రూపాయల ఏడు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ **తేది.03-07-2025** న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు 2002 రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని **తేది.22.12.2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలువడమైనది.

ఋణగ్రహీత'లు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం వడ్డీ & ఖర్చులతో సహా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాలెం ఏరియా, వనంతోపు, వార్డు నెం: 26/1, డి.నెం. 26-15-347, సర్వే నెం.405 మరియు 406 లలోని 25 అంకణములు లేదా 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస భూమి మరియు భవనం (గ్రౌండ్ ఫ్లోర్ + మొదటి అంతస్తు) శ్రీ అరవ సూర్య తేజ, తండ్రి : నాగమణి గారి పేరున గల యావదాస్తి. **హద్దులు: తూర్పు:** పి. గోవిందమ్మవల్ గారి స్థలం, **దక్షిణం:** పి. గోవిందమ్మవల్ గారి స్థలం, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** రోడ్డు.

తేది : 22.12.2025, ప్రదేశం : నెల్లూరు సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

దరఖాస్తు చేశారా?

ఐసీడీఎస్ సత్యసాయి జిల్లాలో 69 అంగన్‌వాడీ వర్కర్ ఖాళీలు
చివరి తేదీ: 30-12-2025.

ఐబీపీఎఫ్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
చివరి తేదీ: 28-12-2025.

ప్రాక్టీస్ బిట్స్ — బయాలజీ

1. వెంట్రుకల అధ్యయనాన్ని ఏమంటారు?
1) ట్రైకాలజీ 2) బయాలజీ 3) అగ్రస్టాలజీ 4) 1, 3

2. కింది వాటిలో అతి చిన్న పుష్పం?
1) రఫ్లీషియా 2) ఉల్ఫియా 3) సికోయా 4) 1, 2

3. వాణిజ్యపరంగా విలువైన నారలు ఎందులో భాగం?
1) మృదు కణజాలం 2) స్థూలకోణ కణజాలం 3) దృఢ కణజాలం 4) సంక్లిష్ట కణజాలం

4. ఆర్కిడేసి కుటుంబ మొక్కల్లో బాష్పశీల తైలాలను ఉత్పత్తి చేసేవి?
1) ఆస్మోఫోరా 2) లాటిసిఫెరస్‌లు 3) మకరంద గ్రంథులు 4) స్రావక కుహరాలు

5. కీటకాహార మొక్కల్లో ఉండే ప్రోటియోలైటిక్‌లను ఉత్పత్తిచేసే కణజాలం?
1) పోషక కణజాలం 2) మృదు కణజాలం 3) సరళ కణజాలం 4) ప్రత్యేక కణజాలం

6. మొక్క శాఖీయభాగాల నుంచి ఏర్పడే వేరుకు ఉదా?
1) మోన్‌స్టెరా 2) మర్రి 3) టర్నిప్ 4) 1, 2

సమాధానాలు
1-1; 2-2; 3-3; 4-1; 5-4 6-4.

కొన్ని ఎలుగుబంట్లు.. ఏనుగులైతే!

పండ్లు ఆరోగ్యానికి మంచివి. ఆపిల్ ఒక పండు. అంటే ఆపిల్ ఆరోగ్యానికి మంచిది. రెండు ప్రకటనల నుంచి ఒక కచ్చితమైన ముగింపును రాబట్టారు. ఇందులో మూడు భాగాలు ఉన్నాయి. అందుకే 'త్రిపాద'గా పేర్కొంటారు. మొదటిది ప్రధాన ప్రతిపాదన. దీనిలో సాధారణంగా ఒక సత్యం లేదా నియమం ఉంటుంది. రెండోది గౌణ ప్రతిపాదన. అందులో నిర్దిష్ట సందర్భాన్ని వివరిస్తారు. మూడోది ఆ రెండింటి నుంచి వచ్చే ఫలితం. అందుకే దానిని త్రిపాద తర్కం అంటారు. ఆంగ్లంలో శిలాజిజంగా వ్యవహరిస్తారు. రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ఈ అధ్యాయం నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. తద్వారా అభ్యర్థుల నిర్ణయ సామర్థ్యాన్ని, విమర్శనాత్మక ఆలోచన తీరును అంచనా వేస్తారు. వెన్ చిత్రాలు, పలు రకాల ప్రకటనలు, వివిధ ముగింపులు తదితరాల గురించి తెలుసుకొని పట్టు పెంచుకుంటే వేగంగా సమాధానాలను కనుక్కోవచ్చు. రెండు ప్రతిపాదనల్లో ఏదో ఒకటే సత్యమయ్యే సందర్భాలపై కూడా ఇటీవల పరీక్షల్లో ఎక్కువగా ప్రశ్నలు వస్తున్నాయి. ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాక్టీస్ చేయాలి.



త్రిపాద తర్కవాదం

సాధారణంగా ఈ ప్రశ్నల్లో భాగంగా రెండు ప్రకటనలు (ప్రవచనాలు), రెండు లేదా అంత కంటే ఎక్కువ నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ అవి నిజమే అనుకుని ఏ విధమైన నిర్ధారణకు వస్తామో కనుక్కోవాల్సి ఉంటుంది.

ప్రధానంగా ప్రవచనాలు నాలుగు రకాలు అవి:

i) అన్ని A లు B లు



iii) కొన్ని A లు B లు కాదు



ii) కొన్ని A లు B లు



iv) ఏ A కూడా B కాదు



మాదిరి ప్రశ్నలు

ఈ ప్రశ్నల్లో రెండు ప్రవచనాలు, వాటి కింద రెండు నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా నిజమని భావించి, నిర్ధారణలను గమనించి సరైన నిర్ణయం/నిర్ణయాలను ప్రవచనాల ఆధారంగా తర్కబద్ధంగా గుర్తించాలి. జవాబులను కింది ఆప్షన్ల ప్రకారం ఎంపిక చేసుకోవాలి.

1) నిర్ధారణ I మాత్రమే సరైంది అయితే 2) నిర్ధారణ II మాత్రమే సరైంది అయితే
3) నిర్ధారణ I, II లు సరైనవి అయితే 4) నిర్ధారణ I, II లు సరైనవి కాకపోతే

1 ప్రవచనాలు:
ఎ) అన్ని బస్సులు కార్లు.
బి) అన్ని కార్లు ట్రక్కులు.
నిర్ధారణలు:
I. అన్ని ట్రక్కులు బస్సులు.
II. అన్ని బస్సులు ట్రక్కులు.

వివరణ: అన్ని బస్సులు కార్లు



అన్ని కార్లు ట్రక్కులు



ఇచ్చిన రెండు ప్రవచనాల నుంచి...



అన్ని బస్సులు.. ట్రక్కులు అనే నిర్ధారణ సరైంది. **జ: 2**

2 ప్రవచనాలు: ఎ) కొన్ని కుక్కలు పిల్లులు.
బి) అన్ని పిల్లులు ఎలుకలు.
నిర్ధారణలు: I. కొన్ని పిల్లులు కుక్కలు.
II. అన్ని ఎలుకలు కుక్కలు.

వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పిల్లులు కుక్కలు అవుతాయి. **జ: 1**

3 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఏనుగులు ఎలుగుబంట్లు
బి) అన్ని ఎలుగుబంట్లు పక్షులు
నిర్ధారణలు:
I. కొన్ని ఎలుగుబంట్లు ఏనుగులు
II. కొన్ని ఏనుగులు పక్షులు

వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి రెండూ సరైనవే. **జ: 3**

4 ప్రవచనాలు:
ఎ) అన్ని బల్లలు కుర్చీలు.
బి) కొన్ని కుర్చీలు పీటలు.
నిర్ధారణలు:
I. కొన్ని పీటలు కుర్చీలు.
II. ఏ బల్ల పీట కాదు.

వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పీటలు, కుర్చీలు అవుతాయి. **జ: 1**

5 ప్రవచనాలు:
ఎ) అన్ని కిటికీలు తలుపులు.
బి) ఏ తలుపు గోడ కాదు.
నిర్ధారణలు:
I. కొన్ని కిటికీలు గోడలు.
II. ఏ గోడ తలుపు కాదు.

వివరణ: ప్రవపచనాలు ఎ, బి ల నుంచి....



నిర్ధారణలు I, II ల నుంచి ఏ గోడ కూడా తలుపు కాదు. **జ: 2**

6 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఆవులు కాకులు.
బి) కొన్ని కాకులు ఏనుగులు.
నిర్ధారణలు:
I. కొన్ని కాకులు ఏనుగులు.
II. అన్ని కాకులు ఏనుగులు.

వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని కాకులు ఏనుగులు అవుతాయి.
జ: 1

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

జూనియర్ ఇంటర్ గణిత శాస్త్రం — సంబంధాలు, ప్రమేయాలు

ఫైనల్ పరీక్షలు 2026 — ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

ఒక మార్కు

1. $\left(2x + 1, \frac{y}{2}\right) = (3, 3)$ అయితే x, y ల యొక్క విలువలు...
1) 1, 6 2) 2, 2 3) 3, 3 4) 7, $\frac{3}{2}$
జ: 1

2. $A = \{1, 2, 3\}, B = \{a, b\}$ అయితే $A \times B =$ ....
1) {(1, a) (2, b) (3, a)}
2) {(a, 1) (b, 2) (a, 3) (b, 3)}
3) {(1, a) (1, b) (2, a) (2, b) (3, a) (3, b)}
4) {(1, a) (1, b) (2, b) (3, b)}
జ: 3

3. ఒక సంబంధాన్ని కింది ఏ విధంగా తెలపవచ్చు?
1) రోస్టర్ పద్ధతి 2) సెట్ బిల్డర్ పద్ధతి
3) ఒక బాణ పటం 4) పై మూడు రూపాల్లో
జ: 4

4. $f(x) = \frac{|x|}{x}$ అయితే $f(0) =$ ......
1) 1 2) −1 3) నిర్వచించలేం 4) 0
జ: 3

5. $\frac{1}{\sqrt{x^2 - 25}}$ ప్రమేయానికి ప్రదేశం.
1) $(-\infty, -5) \cup (5, \infty)$ 2) $(-\infty, -5] \cup [5, \infty)$
3) $(-\infty, -5] \cup (5, \infty)$ 4) $(-\infty, -5) \cup [5, \infty)$
జ: 1

6. $\sqrt{|x| - x}$ ప్రమేయానికి ప్రదేశం.
1) R 2) $[0, \infty)$ 3) $(-\infty, 0]$ 4) Z
జ: 1

2 మార్కులు

1. $\left(\frac{x}{3} + 1, y - \frac{2}{3}\right) = \left(\frac{5}{3}, \frac{1}{3}\right)$ అయితే x, y విలువలను కనుక్కోండి?

జ: $\frac{x}{3} + 1 = \frac{5}{3}, y - \frac{2}{3} = \frac{1}{3}$

$\frac{x}{3} = \frac{5}{3} - 1, y = \frac{1}{3} + \frac{2}{3}$

$\frac{x}{3} = \frac{2}{3}, y = \frac{3}{3}$

x = 2, y = 1

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: యు.ప్రసన్నకుమార్

ముఖ్యాంశాలు

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోర్చుగల్ పర్యటనలో భాగంగా రాజధాని లిస్బన్ నగర మేయర్ నుంచి ప్రతిష్ఠాత్మక 'సిటీ కీ ఆఫ్ ఆనర్'ను అందుకున్నారు.

అంతరిక్ష యానం.. క్వాంటమ్ గ్రామం!

దేశంలో వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, జవాబుదారీతనాన్ని పెంచేందుకు రూపొందించిన తాజా వక్ఫ్ చట్టం గత ఏప్రిల్‌లో అమల్లోకి వచ్చింది. ఆత్మనిర్భర్ పథకాల ఫలితాన్ని చాటే రీతిలో తొలిసారి మొబైల్ ఎగుమతుల విలువ రెండు లక్షల కోట్ల రూపాయలు దాటింది. వరంగల్ ప్రాంతంలో పండించే చపాటా మిరపకు జీఐ ట్యాగ్ వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల కోటాను రెండు నుంచి మూడు శాతానికి పెంచారు. ఆస్కార్ పురస్కారాల్లో 'స్టంట్ డిజైన్' అనే కొత్త విభాగాన్ని చేర్చారు. డీఆర్‌డీఓ తయారు చేసిన దీర్ఘశ్రేణి గ్లైడ్ బాంబు పరీక్ష విజయవంతమైంది. భిన్న రంగాలకు చెందిన ఆరుగురు మహిళల అంతరిక్షయానం వార్తల్లో నిలిచింది. భూమికి సుదూరంగా ఉన్న ఒక గ్రహంలో జీవం ఉనికిని బ్రిటన్ శాస్త్రవేత్తలు కనిపెట్టారు. దేశంలోనే తొలి క్వాంటమ్ గ్రామాన్ని ఏపీ రాజధానిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పోప్ ఫ్రాన్సిస్, ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్, రాజయోగిని దాదీ రతన్ మోహిని, ప్రముఖ నటుడు మనోజ్ కుమార్, వనజీవి రామయ్య తదితర ప్రముఖులు మరణించారు. ఈ ఏడాదిలో ఏప్రిల్‌లో చోటుచేసుకున్న ఇలాంటి ప్రధాన ఘటనలు, పరిణామాలు, వార్తల్లో నిలిచిన వ్యక్తుల వివరాలను అభ్యర్థులు పోటీ పరీక్షార్థుల కోణంలో మరోసారి చదువుకోవాలి.

➡ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 90వ వార్షికోత్సవాన్ని ఏప్రిల్ 1న ఘనంగా నిర్వహించారు. (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1934 ప్రకారం 1935, ఏప్రిల్ 1న ఆర్‌బీఐ ఏర్పాటైంది)

➡ భారత్ - అమెరికా సంయుక్తంగా నిర్వహిస్తున్న 'టైగర్ ట్రయంఫ్ - 2025' సముద్ర విన్యాసాలు ఏప్రిల్ 1న విశాఖపట్నంలో 'ఐఎన్ఎస్ జలాశ్వ' నౌకపై ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 1 నుంచి 7 వరకు హార్బర్ ఫేజ్, ఏప్రిల్ 8 నుంచి 13 వరకు 'సీ ఫేజ్' విన్యాసాలు నిర్వహించారు. ముగింపు వేడుకలు ఏప్రిల్ 13న కాకినాడ తీరాన అమెరికా నౌక యూఎస్ఎస్ - కాంస్టాక్‌పై జరిగాయి.

➡ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను విమర్శిస్తూ డెమోక్రాట్ సెనేటర్ కోరీ బుకర్ 25 గంటల పాటు ప్రసంగించి వార్తల్లో నిలిచారు. సెనేట్ చరిత్రలోనే సుదీర్ఘ ప్రసంగం చేసిన సభ్యుడిగా రికార్డు సాధించారు.

➡ గోల్డ్ మెర్క్యురీ ఇంటర్నేషనల్ సంస్థ టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు శాంతి, సుస్థిరతకు గోల్డ్ మెర్క్యురీ అవార్డు ప్రదానం చేసింది.

➡ తంజావూరులోని కుంభకోణం తమలపాకు, కన్యాకుమారిలోని తోవలై పూలదండకు భారత ప్రభుత్వం భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్‌లు మంజూరు చేసింది.

➡ తెలంగాణలోని వరంగల్ ప్రాంతంలో పండే చపాటా మిరపకాయ(టమాటో మిరపకాయ)కు జీఐ ట్యాగ్ వచ్చింది.

➡ ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ సయ్యద్ మొహ్‌సిన్ నఖ్వీ బాధ్యతలు స్వీకరించారు.

➡ దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను పదవి నుంచి తొలగిస్తున్నట్లు ఆ దేశ రాజ్యాంగ న్యాయస్థానం ఏప్రిల్ 4న తీర్పు ఇచ్చింది.

➡ ఏప్రిల్ 4న టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ 50 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ సంస్థను 1975, ఏప్రిల్ 4న బిల్‌గేట్స్, పాల్ అలెన్‌లు స్థాపించారు.

➡ ప్రధాని నరేంద్ర మోదీ బ్యాంకాక్‌లో జరిగిన బిమ్‌స్టెక్ సదస్సులో ఏప్రిల్ 5న పాల్గొన్నారు. అనంతరం శ్రీలంక పర్యటనకు వెళ్లారు. శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్రవిభూషణ'ను మోదీకి శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ఏడు ఒప్పందాలు కుదిరాయి.

➡ ఏప్రిల్ 8 నుంచి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అంతకుముందు వక్ఫ్ (సవరణ) బిల్లు 2025కు, ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న ఆమోదం తెలిపారు.

➡ ప్రముఖ హిందీ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ (87) ఏప్రిల్ 4న ముంబయిలో మరణించారు. దేశభక్తి చిత్రాలకు చిరునామాగా నిలిచి 'భరత్ కుమార్'గా ప్రసిద్ధి గాంచారు. పద్మశ్రీ, దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాలు అందుకున్నారు.

➡ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ అధిపతి 'రాజయోగిని' దాదీ రతన్ మోహిని (101) ఏప్రిల్ 8న అహ్మదాబాద్‌లో మరణించారు.

➡ 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు రూ.2 లక్షల కోట్లను అధిగమించినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

➡ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, జలవనరుల శాఖ మంత్రి ఉపాధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్‌లో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటైంది. వరద జలాల సద్వినియోగానికి దీన్ని ప్రభుత్వ ఎంటర్‌ప్రైజెస్‌గా పేర్కొన్నారు.

ప్రఖ్యాత ఒడిశా సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ 'ది ఫ్రెడ్ డారింగ్టన్ బ్రిటిష్ శాండ్ ఆర్ట్ మాస్టర్ అవార్డు - 2025' గెలుచుకుని ఈ పురస్కారం పొందిన తొలి భారతీయుడిగా ఘనత సాధించారు.

➡ ఆంధ్రప్రదేశ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,17,880 హెక్టార్ల విస్తీర్ణంలో బిందు, తుంపర్ల సేద్యం అమలు చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.

➡ ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై) పథకం కింద మోడరైజేషన్ ఆఫ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అండ్ వాటర్ మేనేజ్‌మెంట్(ఎం-సీఏడీడబ్ల్యూఎం) అనే కొత్త ఉప పథకాన్ని కేంద్రం ఆమోదించింది.

➡ 2025-2027 కాలానికి ఐక్యరాజ్య సమితి ఇంటర్ గవర్నమెంటల్ వర్కింగ్ గ్రూప్ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ ఆన్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఆఫ్ అకౌంటింగ్ అండ్ రిపోర్ట్ (ఐఎస్ఏఆర్)కు భారత్ ఎన్నికైంది.

➡ ఆస్కార్ పురస్కారాల్లో కొత్తగా 'అచీవ్‌మెంట్ ఇన్ స్టంట్ డిజైన్' అనే కేటగిరీని ప్రవేశపెడుతున్నట్టు అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ సైన్సెస్ సంస్థ ప్రకటించింది. 2027లో విడుదలయ్యే చిత్రాలకు ఈ పురస్కారం లభిస్తుంది.

➡ దీర్ఘశ్రేణి గ్లైడ్ బాంబు 'గౌరవ్'ను విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. వెయ్యి కిలోల తరగతికి చెందిన ఈ అస్త్రాన్ని డీఆర్‌డీఓ దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసింది. సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధవిమానం నుంచి దీన్ని జారవిడవగా, నిర్దేశిత 100 కిలోమీటర్ల పరిధిని అత్యంత కచ్చితత్వంతో సాధించింది.

➡ స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌పోర్ట్స్ అవార్డు - 2025లో సింగపూర్‌లోని చాంగి విమానాశ్రయం ఉత్తమ విమానాశ్రయంగా (13వ సారి) నిలిచింది.

➡ అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ)తో కంట్రీ పార్టనర్‌షిప్ ఫ్రేమ్‌వర్క్ (సీపీఎఫ్) పై సంతకం చేసిన మొదటి ఆఫ్రికన్ దేశంగా, ప్రపంచవ్యాప్తంగా నాలుగో దేశంగా మారిషస్ అవతరించింది. బంగ్లాదేశ్, భూటాన్, క్యూబా ఇప్పటికే ఐఎస్ఏతో సీపీఎఫ్‌పై సంతకాలు చేశాయి.

➡ ఐపీఎల్ చరిత్రలో మొత్తం 1000 బౌండరీలు (ఫోర్లు + సిక్సర్లు) సాధించిన తొలి ఆటగాడిగా విరాట్ కోహ్లీ ఘనత సాధించాడు.

➡ పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవిగా పేరుగాంచిన దరిపల్లి రామయ్య (87) ఖమ్మం జిల్లా, రెడ్డిపల్లి గ్రామంలో ఏప్రిల్ 12న మరణించారు.

➡ ఒలింపిక్ రజత పతక విజేత సాయిఖోమ్ మీరాబాయి చాను ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్(ఐడబ్ల్యూఎఫ్) అథ్లెట్స్ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు.

ప్రపంచ బాక్సింగ్‌కప్‌లో స్వర్ణం సాధించిన తొలి భారతీయుడిగా హితేష్ గులియా చరిత్ర సృష్టించాడు. గాయం కారణంగా ప్రత్యర్థి ఒదెల్ కమరా (ఇంగ్లాండ్) 70 కేజీల ఫైనల్‌లో వాకోవర్ ఇవ్వడంతో హితేష్ విజేతగా నిలిచాడు.

➡ తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బిల్లుకు ఏప్రిల్ 8న గవర్నర్ ఆమోదం తెలిపారు.

➡ ఏప్రిల్ 14న బ్లూ ఆరిజిన్ న్యూషెపర్డ్ రాకెట్ పూర్తిగా మహిళా సిబ్బందితో సబ్ ఆర్బిటల్ అంతరిక్ష ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేసింది. ఈ ప్రయోగం టెక్సాస్‌లోని వాన్‌హార్న్ నుంచి జరిగింది. విభిన్న రంగాలకు చెందిన ఆరుగురు ప్రముఖ మహిళలు ఈ ప్రయాణంలో పాల్గొన్నారు.

➡ ఇంటర్‌పోల్ కొత్తగా ఏర్పాటు చేసిన గవర్నెన్స్ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా యూఏఈ ఎన్నికైంది. ఫ్రాన్స్‌లోని లియోన్‌లో ఉన్న ఇంటర్‌పోల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో యూఏఈకి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ డానా హుమైద్ అల్ మార్జీ 67% ఓట్లతో విజయం సాధించారు.

➡ 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా అమెరికా నిలిచింది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2024-25లో 131.84 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అమెరికా ఇలా భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలవడం ఇది వరుసగా నాలుగో ఏడాది.

➡ తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్ఆర్సీ) ఛైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ ఏప్రిల్ 17న బాధ్యతలు స్వీకరించారు.

➡ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను ఏప్రిల్ 17న అమల్లోకి తెచ్చింది. 2024, ఆగస్టులో ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. రాష్ట్రాలకు దీనిపై రాజ్యాంగబద్ధ అధికారం ఉందని పేర్కొంటూ ఆయా వర్గాల వెనుకబాటుతనం ఆధారంగా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొంది.

➡ భారత స్టార్ క్యూయిస్ట్ సౌరవ్ కొఠారి ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ (టైమ్డ్ ఫార్మాట్)-2025 విజేతగా నిలిచాడు. సౌరవ్ తండ్రి మనోజ్ కొఠారి కూడా టైమ్డ్ ఫార్మాట్‌లో 1990లో ప్రపంచ విజేతగా నిలిచాడు.

➡ మానవ వారసత్వాన్ని భద్రంగా ఉంచే యునెస్కో మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో భారతీయ సంస్కృతి, వారసత్వ ప్రతీక అయిన భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్ర లిఖిత ప్రతులకు చోటు దక్కింది.

➡ ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) యంగ్ గ్లోబల్ లీడర్ అవార్డును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ప్రకటించారు.

గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో రెండు చేతులు కోల్పోయిన పాలస్తీనా బాలుడు మహమ్మద్ అజ్జౌర్ (9) చిత్రం వరల్డ్ ప్రెస్ ఫొటో ఆఫ్ ది ఇయర్ 2025గా ఎంపికైంది. ఖతర్ కేంద్రంగా పనిచేస్తున్న పాలస్తీనియన్ మహిళా ఫొటోగ్రాఫర్ సమర్ అబు ఎలౌఫ్ 'ది న్యూయార్క్ టైమ్స్' కోసం ఈ ఫొటో తీశారు.

➡ ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల రిజర్వేషన్‌ను రెండు నుంచి మూడు శాతానికి పెంచుతూ ఏపీ ప్రభుత్వం ఏప్రిల్ 19న ఉత్తర్వులు వెలువరించింది.

➡ ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబీసీఏ) ప్రధాన కార్యాలయం, సచివాలయాలను భారత్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

➡ ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) ఉపాధ్యక్షుడిగా భారత మాజీ ఆర్థిక కార్యదర్శి అజయ్ భూషణ్ ప్రసాద్ పాండే నియమితులయ్యారు.

➡ క్యాథలిక్కుల అత్యున్నత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఏప్రిల్ 21న మరణించారు. అర్జెంటీనాకు చెందిన ఈయన వాటికన్ చరిత్రలోనే తొలి లాటిన్ అమెరికన్ పోప్‌గా చరిత్ర సృష్టించారు. పోప్ అసలు పేరు జోర్జ్ మారియో బెర్గోగ్లియా.

➡ డెజర్ట్ ఫ్లాగ్-10 పేరిట వైమానిక విన్యాసాలను ఏప్రిల్ 21 నుంచి మే 8 వరకు యూఏఈలో నిర్వహించారు. భారత్ నుంచి మిగ్-29, జాగ్వార్ యుద్ధ విమానాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

భూమి నుంచి 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'కె2-18బి' అనే గ్రహంపై జీవం ఉందని బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం పరిశోధకులు గుర్తించారు. సముద్ర జలాల్లోని కొన్ని సూక్ష్మజీవులు ఉత్పత్తి చేసే అణువుల జాడను దీనిపై కనుక్కున్నట్లు తెలిపారు.



➡ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దినేష్ మహేశ్వరి 23వ లా కమిషన్ ఆఫ్ ఇండియా ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. 23వ లా కమిషన్ అధికారికంగా 2024, సెప్టెంబరు 1న ఏర్పడింది. 2027, ఆగస్టు 31 వరకు ఇది కొనసాగుతుంది.

➡ ఇస్రో మాజీ అధిపతి, పద్మవిభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) ఏప్రిల్ 25న బెంగళూరులో మరణించారు.

➡ లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్ - 2025ను స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో ప్రదానం చేశారు. 25 ఏళ్ల స్వీడిష్ - అమెరికన్ పోల్‌వాల్టర్ మోండో డుప్లాంటిస్ లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. వరల్డ్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని అమెరికా జిమ్నాస్ట్ సిమోన్ బైల్స్ గెలుచుకుంది.

➡ భారత గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఫిడే మహిళల గ్రాండ్ ప్రి టైటిల్‌ను గెలుచుకుంది.

➡ దేశంలోనే తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ గ్రామాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

రచయిత: సీహెచ్.కృష్ణప్రసాద్

(c) eenadu

దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

ప్రతి నెల నాల్గో శుక్రవారం సమస్యల పరిష్కార వేదిక

పుట్టపర్తి, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, జిల్లాలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ స్వయంగా వారి వద్దకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలను సావధానంగా ఆలకించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందులో కొన్నింటిని అప్పటికప్పుడే పరిష్కరించారు. మరికొన్నింటిని ఆయా శాఖల అధికారులకు పంపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి నెల నాల్గో శుక్రవారం దివ్యాంగుల కోసం ప్రత్యేక పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మొత్తం 156 ఫిర్యాదులు అందగా ఇందులో 137 పింఛన్లు, వీల్ ఛైర్లు 2, ఇళ్ల స్థలాలు 5, ఉద్యోగావకాశాలకు 7, రూ.15 వేలు పింఛన్‌కు 5 దరఖాస్తులు అందాయి. కార్యక్రమంలో డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణస్వామి, నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ, ఎల్డీఎం రమణకుమార్, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

రథాన్ని లాగుతున్న భక్తులు

వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి

నేత్రపర్వం.. సుబ్రహ్మణ్యేశ్వరుడి రథోత్సవం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలో శుక్రవారం సుబ్రహ్మణ్యేశ్వరుడి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఎస్‌ఎల్‌వీ మార్కెట్‌లో ఉన్న ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఎస్‌ఎల్‌వీ మార్కెట్ వీధి నుంచి పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా భక్తులు రథాన్ని లాగారు. రథోత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు తరలివచ్చారు. మహిళల కోలాటం ఆకట్టుకుంది. చిన్నారులు భక్తి పాటలకు నృత్యాలు చేశారు.

తుంగభద్ర.. కృష్ణమ్మతో జలకళ

- 56.733 టీఎంసీలకు చేరిక
- పెరిగిన భూగర్భ నీటిమట్టం

నిండుగా అనంత సాగర్ చెరువు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: తుంగభద్ర గంగమ్మ.. శ్రీశైల కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండటంతో ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఎన్నడూ లేనివిధంగా 'జలకళ' సంతరించుకుంది. వంకలు..వాగులు..కుంటలు.. చెరువులు.. కాలువలు.. ఇలా ఎక్కడ చూసినా జలసవ్వడులు వినిపిస్తున్నాయి. సాధారణంగా వర్షాల వల్ల భూగర్భ జలమట్టం పెరుగుతుంది. ఈసారి నీటి ప్రవాహాల మూలంగా ఎక్కడికక్కడ భూగర్భ జలాలు పెరుగుతున్నాయి. అనంత, శ్రీసత్యసాయి జిల్లాల్లో అతి తక్కువ మీటర్లలో నీరు లభిస్తోంది. ఒకప్పుడు ముప్పై నలభై మీటర్ల దాకా బోర్లు వేసినా చుక్క కనిపించని దయనీయ దుస్థితి ఉండేది. ఉమ్మడి జిల్లా భౌగోళిక ముఖ చిత్రమే మారిపోతోంది. తుంగభద్ర, కృష్ణా జలాలు ఆశించిన దానికంటే రెట్టింపు స్థాయిలో ప్రవహిస్తుండటంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. హెచ్చెల్సీ జనవరి, హంద్రీనీవా మార్చి దాకా నీటి ప్రవాహాలు కొనసాగే అవకాశం ఉంది.

దండిగా.. నిండుగా ప్రవాహం

ఈ ఏడాది జులై 17 నుంచి హంద్రీనీవా కాలువలో ప్రవాహం మొదలైంది. శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలోని మల్యాల పంపుహౌస్ నుంచి ఇప్పటి దాకా 34.881 టీఎంసీలు ఎత్తిపోశారు. అనంత జిల్లా సరిహద్దుకు 32.866 టీఎంసీలు చేరాయి. ఇప్పటికీ 1980 క్యూసెక్కుల ప్రవాహం సాగుతోంది. జీడిపల్లి జలాశయానికి 30.359 టీఎంసీలు చేరగా.. ఇందులో రెండో దశ కింద ఉన్న శ్రీసత్యసాయి జిల్లాకు 17.765 టీఎంసీలు చేరాయి. ఒక్క హంద్రీనీవా కాలువ కింద ఉన్న 168 చెరువులకు నీరు ఇవ్వడం విశేషం. ఇందులో శ్రీసత్యసాయి జిల్లాలోనే ఏకంగా 126 చెరువులు ఉన్నాయి.

- తాగు, సాగునీటిలో మేటిగా నిలిచిన హెచ్చెల్సీకి ఇప్పటికే టీబీ డ్యాం వద్ద 26.519 టీఎంసీలు విడుదల చేస్తే... జిల్లా సరిహద్దుకు 23.867 టీఎంసీలు చేరాయి. ప్రస్తుతం సరిహద్దులో 1420 క్యూసెక్కుల మేర ప్రవాహం సాగుతోంది. కణేకల్లు, ఎమ్పీఆర్, పీఏబీఆర్, చాగల్లు, పెండేకల్లు వంటి జలాశయాలు దాదాపు భర్తీ దశకు చేరాయి.

చెరువుల్లో 4.97 టీఎంసీలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 459 చెరువుల్లో నీరు నిల్వ ఉంది. రెండు జిల్లాల్లో 4.97 టీఎంసీలు (అనంత:2.37, శ్రీసత్యసాయి:2.60) నిల్వ ఉండటంతో సంబంధిత చెరువుల పరిసర ప్రాంతాల్లో భూగర్భ నీటి మట్టం పెరిగింది. మిగతా చెరువులకు కూడా నీరు ఇవ్వడానికి అధికారులు కార్యాచరణ రూపొందించారు.

ఆశాజనకంగా..

- రాష్ట్ర స్థాయి భూగర్భ నీటి మట్టం సగటున 8 మీటర్లు ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను అధికారులు అమలు చేస్తున్నారు. ఈమేరకు చెరువులను నింపుతున్నారు. అనంత జిల్లాలో ప్రస్తుత నీటి మట్టం 9.36 మీటర్లు. ఈ ఏడాది మేలో 11.44 మీటర్లు ఉండేది. 8 మీటర్లలోపు నీటి మట్టం కలిగిన మండలాలు ఏకంగా 19 ఉన్నాయి.
- శ్రీసత్యసాయి జిల్లా సగటు మట్టం 10.68 మీటర్లు ఉంది. మేలో 12.11 మీటర్లు ఉండేది. 14 మండలాల్లో మట్టం 8 మీటర్లలోపే ఉంది. ఇప్పటికీ హంద్రీనీవా నీరు చెరువులకు మళ్లించారు. దీంతో మట్టం మరింత పెరిగే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

హెచ్చెల్సీకి చేరిన జలాలు : 23.867 టీఎంసీలు

హంద్రీనీవాకు.. : 32.866 టీఎంసీలు

అనంత జిల్లా భూగర్భ నీటి మట్టం : 9.36 మీటర్లు

శ్రీసత్యసాయి.. : 10.68 మీటర్లు

గిరిజన గురుకులంలో ఆకలి కేకలు

- పిల్లలకు పురుగులున్న, ఉడకని అన్నం వడ్డింపు

కదిరి, న్యూస్‌టుడే: కదిరిలోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. భోజనం నాణ్యతగా ఉండటం లేదని, ఉడకని, పురుగులు ఉన్న అన్నం వడ్డిస్తున్నారని విద్యార్థులు కంటతడి పెట్టుకుంటున్నారు. గురువారం ఆందోళనకు దిగారు. అయినా సిబ్బంది తీరు మారలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. పురుగులు కూడా అన్నంలో వచ్చినట్టు వాపోయారు. ప్రశ్నిస్తే భయపెడతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకలి తీరాలంటే ఎలా గోలా తినక తప్పదని వేదన చెందుతున్నారు. రుచించని భోజనం రోజూ బయట పడేస్తున్నట్లు చెబుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పరిస్థితిలో మార్పు లేదన్నారు. గత్యంతరం లేక ఆందోళన చేయాల్సి వచ్చిందని విద్యార్థులు తెలిపారు.

భోజనం పడేసేవాళ్లే ఎక్కువ..

గురుకుల పాఠశాలలో 170 మంది విద్యార్థులు ఉన్నారు. ముగ్గురు వంట మనుషులకు, ఒకరే ఉండటం సమస్యగా మారిందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ ఒక్కరూ అనారోగ్యంతో ఉండటంతో కాలేజీ హాస్టల్ వంట మనిషితో భోజనం చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నాణ్యమైన భోజనానికి సన్నబియ్యం పంపుతున్నా పురుగుల అన్నం వడ్డిస్తున్నారని, గుడ్లు కూడా సరిగా ఉండటం లేదని పిల్లలు వాపోతున్నారు. ఆకలికి కొంత తిని మిగతా బయట పడేస్తున్నట్లు చెబుతున్నారు. భోజనం పడేయడంతో పాఠశాల పరిసరాలు అధ్వానంగా మారాయి.

ప్రిన్సిపల్‌తో మాట్లాడుతున్న ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీ మధుసూదనవర్మ

ప్రిన్సిపల్ సస్పెన్షన్

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం డిప్యూటీ సెక్రటరీ మధుసూదనవర్మ పరిశీలించారు. పిల్లలకు నాణ్యతలేని భోజనం వడ్డించడం, ప్రిన్సిపల్ విద్యార్థులతో డబ్బులు వసూలు చేసి వెనక్కు ఇవ్వకపోవడం, పుస్తకాల పంపిణీ వ్యవహారాలు అధ్వానంగా ఉన్నట్లు గుర్తించారు. ఈమేరకు ప్రిన్సిపల్ ఎం.వెంకటరమణను సస్పెండ్ చేస్తూ సంయుక్త కార్యదర్శి వైవీఎస్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అతని స్థానంలో ఉపేంద్రను ఎఫ్ఏసీ ప్రిన్సిపల్‌గా నియమించారు.

నేటినుంచి పురంలో వందేభారత్ సేవలు

హిందూపురం, న్యూస్‌టుడే: కేంద్ర రైల్వే సహాయ, జలశక్తి మంత్రి వి.సోమన్న రైల్వే ప్రయాణికులకు వందేభారత్ సూపర్‌ఫాస్ట్ సేవలను అందుబాటులోకి తేనున్నారు. ఆయన శనివారం హిందూపురంలో పర్యటించనున్నట్లు ఎస్‌డబ్ల్యూఆర్‌ఎం అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు యశ్వంత్‌పూర్ నుంచి మంత్రి బయలుదేరి 11.05 గంటలకు ధర్మవరం రైల్వేస్టేషన్ చేరుకుంటారు. అక్కడ కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులు పర్యవేక్షిస్తారు. 11.50 గంటలకు హిందూపురం రైల్వేస్టేషన్ చేరుకొని ఈ ప్రాంతవాసులకు అందుబాటులోకి వచ్చిన వందేభారత్ సూపర్‌ఫాస్ట్ రైలు సేవలు ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.15 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరి 2.30 గంటలకు యశ్వంత్‌పూర్ చేరుకుంటారని అధికారులు వెల్లడించారు.

అక్రమ కట్టడాలు నేలమట్టం

తనకల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన తాత్కాలిక ఇళ్లను స్థానికులు పొక్లెయిన్‌తో నేలమట్టం చేశారు. ఈ ఘటన తనకల్లు మండలంలోని బొంతలపల్లి పంచాయతీలో శుక్రవారం జరిగింది. అన్నమయ్య జిల్లా ములకలచెరువు సమీపంలో 183-ఎలో 4.28 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి, ములకలచెరువు మండలాలకు చెందిన కొందరు అక్రమార్కులు సిమెంటు ఇటుకలతో 20 వరకు తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ ప్రస్తుతం సెంటు విలువ రూ.4 లక్షలకుపైగా పలుకుతోంది. ఈ ఉదంతంపై ఈ నెల 12 'ఈనాడు'లో "అడగరులే.. ఆక్రమించేయ్" శీర్షికతో కథనం ప్రచురితమైంది. జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ స్పందించి ఆ స్థలంలో మొక్కలు నాటి వనంగా తయారు చేయాలని తహసీల్దార్ షాబుద్దీన్‌ను ఆదేశించారు. శుక్రవారం మొక్కలు నాటేందుకు తహసీల్దారు సహా రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లగా సీపీఐ నాయకులు, ఆక్రమణదారులు అడ్డుకున్నారు. ఆగ్రహించిన బొంతలపల్లి నివాసితులు ఆక్రమణదారులను, సీపీఐ నాయకులను అడ్డుకొని దగ్గరుండి నివాసాలను నేలమట్టం చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులు మొక్కలు నాటారు.

ఇళ్లను కూల్చేస్తున్న పొక్లెయిన్

పెట్టుబడుల ప్రవాహం.. ఉపాధికి అవకాశం!

మరింత ఆశాజనకంగా 2026

ఈనాడు, పుట్టపర్తి: ఈ ఏడాది శ్రీసత్యసాయి జిల్లాకు పెట్టుబడుల ప్రవాహం కొనసాగింది. జిల్లాను ఆటోమొబైల్ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ రంగాల్లో పలు సంస్థలు పెద్దఎత్తున పెట్టుబడి పెడుతున్నాయి. తెదేపా హయాంలో 2017లో రూ.13 వేల కోట్లతో కియా కార్ల పరిశ్రమ ప్రారంభమైంది. మళ్లీ కూటమి ప్రభుత్వంలోనే పారిశ్రామికం ఊపందుకుంటోంది. జిల్లాలో పలు పరిశ్రమలు వరుస కడుతున్నాయి. రూ.21,168 కోట్లతో 30 పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా 35,126 మందికి ఉపాధి కల్పించేలా జిల్లా ఉన్నతాధికారులు ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలతోనే సరిపెట్టకుండా అనుమతుల మంజూరు, భూ కేటాయింపులు చేసి పెట్టుబడులను కార్యరూపంలోకి తెచ్చేలా పర్యవేక్షిస్తోంది.

త్వరలోనే ఉత్పత్తులు

పాలసముద్రం సమీపంలో భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఏర్పాటవుతోంది. ఇప్పటికే 30 శాతం పనులు పూర్తయ్యాయి. చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల వద్ద, పెనుకొండ మండలం అమ్మవారిపల్లి వద్ద సెజాగ్, గుడిపల్లి వద్ద స్మైల్ కంపెనీల ఏర్పాటు దాదాపు పూర్తి కావచ్చాయి. ఆయా పరిశ్రమలు త్వరలోనే ఉత్పత్తి ప్రారంభించనున్నాయి. రేమాండ్స్, మీడియా మ్యాట్రిక్స్, ఆగ్నేయ, ఆస్ట్రేయ కంపెనీలకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ వేగంగా జరుగుతోంది. జిల్లాలో పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల పరిధిలో భూములు అందుబాటులో ఉండటంతో భారీ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయి. దీంతో మరిన్ని పెట్టుబడులతోపాటు రానున్న సంవత్సరంలో పరిశ్రమల పరంగా ఉపాధి కల్పనకు అడుగులు పడతాయని నిపుణులు చెబుతున్నారు.

అర్జీదారుల సమస్య వింటున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు : ఎమ్మెల్యే

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఒక సమస్యపై పదేపదే ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, వివిధశాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

★ పుట్టపర్తి నియోజకవర్గంలోని 33 మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.28.24 లక్షల చెక్కులను ఎమ్మెల్యే సింధూరరెడ్డి అందజేశారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భద్రత కట్టుదిట్టం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ ఛాంబర్‌లో రూ.24 లక్షల విలువ చేసే రెండు నైట్ విజన్, మూడు డే విజన్ డ్రోన్లను పుట్టపర్తి రూరల్, అర్బన్, హిందూపురం, మడకశిర, నల్లమాడ, సర్కిల్ సీఐలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలు అరికట్టడంలోనూ, శాంతి భద్రతల పరిరక్షణలోనూ డ్రోన్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. వీటిని ఉపయోగించి ఈ మధ్య కాలంలో పేకాటరాయుళ్లు, కోడిపందెం ఆడేవారిని, బహిరంగంగా మద్యం, గంజాయి తాగే వారిని అరెస్ట్ చేశామన్నారు. ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. నూతన సంవత్సరం, ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

సీఐకి డ్రోన్‌ను అందిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

ప్రతిపాదనలు ఫలిస్తేనే రాజధానికి పగటి వేళ ప్రయాణం!

- రెండు రైళ్ల విలీనానికి కసరత్తు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే

దక్కని భాగ్యం

పగటి వేళల్లో రాజధాని అమరావతికి రైళ్లలో వెళ్లడానికి అనంతపురం వాసులకు గుత్తి, డోన్, నంద్యాల తదితర ప్రాంతాల మీదుగా ఒక్క రైలు అందుబాటులో లేదు. కేవలం రాత్రి వేళల్లోనే ప్రయాణాలు పెట్టుకోవాల్సి వస్తోంది.

ఎంపీ లేఖ ఇవ్వడంతో..

నంద్యాల ఎంపీ భైరెడ్డి శబరి గతంలో రైల్వే శాఖకు ఓ వినతిపత్రాన్ని అందజేశారు. 2024 అక్టోబరు 4న విజయవాడలో నిర్వహించిన ఓ సమావేశంలో ఈ లేఖను అందజేశారు. ప్రస్తుతం రైల్వే అధికారులు దృష్టి పెట్టారు.

అందులో ఏముంది?

ప్రస్తుతం నర్సాపూర్- గుంటూరు మధ్య 17281/82 రైలు నడుస్తోంది. ఈ రైలు గుంటూరుకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటుంది. గుంటూరులో మరో రైలు మధ్యాహ్నం 1 గంటలకు బయలుదేరి డోన్‌కు వచ్చి గుంటూరుకు వెళుతుంది. ఈ రెండు రైళ్లను కలిపితే నర్సాపూర్ నుంచి డోన్‌కు రోజూ పగటి వేళల్లో ఒక రైలును నేరుగా నడపడానికి వీలవుతుంది. ఈ రైలు డోన్ వరకు ఆగిపోకుండా ధర్మవరం జంక్షన్‌కు పొడిగిస్తే ఫలితం ఉంటుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. దీనిపై అధికారులు ప్రణాళిక రూపొందించి రైలు వేళలతో సహా ఉన్నతాధికారులకు ఆమోదం కోసం పంపారు.

పట్టాలెక్కితే ఇలా..

ప్రతిపాదిత రైలు 17282గా ఉదయం 6.15 గంటలకు నర్సాపూర్‌లో బయలు దేరితే విజయవాడ 10 గంటలకు, గుంటూరు 12 గంటలు, డోన్ సాయంత్రం 7.50 గంటలకు, ధర్మవరానికి రాత్రి 12.30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 17281 సర్వీసు ధర్మవరంలో తెల్లవారుజామున 4.30 గంటలకు బయలుదేరుతుంది. ఈ రైలు అనంతపురానికి 4.55 గంటలకు, డోన్ 8.10 గంటలకు, గుంటూరు సాయంత్రం 4.15 గంటలకు, విజయవాడ 5.50 గంటలకు, నర్సాపూర్ రాత్రి 8.30 గంటలకు చేరుకునేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రైల్వే బోర్డు అనుమతిస్తే ఈ రెండు రైళ్లను కలిపి నర్సాపూర్ నుంచి ధర్మవరం దాకా నడపడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ రైలు పట్టాలెక్కి ఎక్కితే రాష్ట్ర రాజధానికి పగటి వేళల్లో ప్రయాణం సాగించడానికి వీలవుతుంది.

కంది కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో కంది కొనుగోళ్లలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మద్దతు ధర క్వింటాకు రూ.8 వేలు ప్రకటించిందని జేసీ మౌర్యభరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జేసీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కంది కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. కంది పంట సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈక్రాప్‌లో నమోదై ఉండాలని, వివరాలను సీఎం యాప్‌లో ఆర్ఎస్కేల ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కంది కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ అర్చన, ఇన్‌ఛార్జి జేడీఏ కృష్ణయ్య, జిల్లా సహకార బ్యాంకు అధికారి కృష్ణానాయక్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, డీఎస్‌వో వంశీకృష్ణారెడ్డి, మార్కెటింగ్ అధికారి మూర్తి పాల్గొన్నారు.

అందమైన ఉద్యానాలు ఎక్కడ?

దుస్థితిలో విరూపణ్ణ, వీరణ్ణ పార్కులు

లేపాక్షి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం లేపాక్షిలో అందమైన ఉద్యానాల ఏర్పాటు కలగానే మిగిలింది. ఈ ఆలయానికి పడమరన విరూపణ్ణ, వీరణ్ణ పార్కులు ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయకపోవడంతో పర్యాటకులు, స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో లేపాక్షి ఆలయంలో మూడు శాఖల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగేవి. ఆలయం పురావస్తు, పార్కులు అటవీ, గర్భగుడిలో ధూప దీప నైవేద్యాలు, పూజలు దేవాదాయ శాఖల పరిధిలో ఉన్నాయి. దేవాలయానికి పడమరన 2 ఎకరాల భూమి ఉంది. గతంలో ఈ భూమిలో అటవీ శాఖ ఆహ్లాదక ఉద్యానాలతో నర్సరీ రూపొందించారు. పర్యాటకుల విడిదికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

శాపంగా మారిన సమన్వయలోపం

రానురాను మూడు శాఖల నడుమ నెలకొన్న సమన్వయ లోపంతో అటవీ అధికారులు పార్కుల అభివృద్ధిని పక్కన పెట్టారు. ఫలితంగా మొక్కలు ఎండిపోవడంతో పాటు ఆట సామగ్రి కనుమరుగైంది. ఈ నేపథ్యంలో ఆ పార్కులను చక్కగా నిర్వహిస్తామని, తమకు కేటాయించాలని పురావస్తు శాఖ కోరడంతో అధికారులు అప్పగించారు. 2017లో జరిగిన లేపాక్షి ఉత్సవాలకు వచ్చిన అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ వీరపాండియన్ కంపచెట్లతో నిండిన పార్కులను చూసి పురావస్తు శాఖపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న పర్యాటక శాఖ అధికారులతో పార్కులను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఎప్పటిలాగానే ఆ ఆదేశాలు బుట్టదాఖలయ్యాయి. పర్యాటక శాఖ అధికారులు వాటిని పట్టించుకున్న పాపానా పోలేదు. ప్రస్తుతం లేపాక్షికి పర్యాటకుల తాకిడి పెరుగుతోంది. ఈ రెండెకరాల్లోని ఉద్యానాలను అభివృద్ధి చేస్తే అటు భక్తులు ఇటు పర్యాటకులు సేద తీరేందుకు, పిల్లలు ఆడుకోవడానికి ఉపయోగపడుతుంది. దీనిపై ఇన్‌ఛార్జి జిల్లా పర్యాటకశాఖాధికారి నర్సయ్య మాట్లాడుతూ త్వరలో ఆలయానికి యునెస్కో తాత్కాలిక జాబితాలో చోటుదక్కే అవకాశం ఉందన్నారు. అదే జరిగితే ఆలయ పరిసరాలను వారు ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి చేస్తారని నర్సయ్య తెలిపారు.

పచ్చదనం కనిపించని విరూపణ్ణ పార్కు

అలరించిన నృత్య నాటిక

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి, ఏసు ప్రపంచ మానవాళిని కరుణ, ప్రేమతో సన్మార్గం వైపు నడిపించారనే సందేశాన్ని నృత్యనాటిక ద్వారా చిన్నారులు తెలియజేశారు. శుక్రవారం పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా న్యూజిలాండ్ బాలవికాస్ చిన్నారులు "నేను.. నా తండ్రి ఒక్కటే" అనే నృత్య నాటికను అద్భుతంగా ప్రదర్శించారు. ఏసుప్రభు జీవిత ఘట్టాలను కళ్లకు కట్టినట్లు చూపారు. న్యూజిలాండ్ సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. సాయి, ఏసు గీతాలను శ్రావ్యంగా ఆలపించారు. చిన్నారులకు ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ సతీమణి హిమవాహిని వస్త్రాలు అందజేశారు. వారం రోజుల పాటు సాయిసన్నిధిలో జరిగిన క్రిస్మస్ పర్వదిన వేడుకలు శుక్రవారం ముగిశాయి.



ముక్కోటి ఏకాదశికి మెరుగైన సదుపాయాలు

కదిరి, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి నాడు ఖాద్రీశుని వైకుంఠ ద్వారంలో భక్తులు దర్శించుకునేందుకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆర్డీవో వీవీఎస్‌ శర్మ, ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఏకాదశి వేడుకకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈనెల 30న (మంగళవారం) తెల్లవారుజాము 3.30 గంటలకు ఆలయ ఉత్తర ద్వారంలో స్వామిని భక్తులకు దర్శనం మొదలవుతుందన్నారు. సాయంత్రం 5.30 గంటలకు తిరువీధుల్లో (గ్రామోత్సవం) ఉంటుందని పేర్కొన్నారు. క్యూలైన్లు, తాగునీరు, వైద్యశిబిరం, ఉచిత ప్రసాదాలు అందజేస్తామని ఆలయ అధికారులు వివరించారు. పోలీసు బందోబస్తుపై భద్రత కల్పిస్తామని డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారథి చార్యులు, మున్సిపల్‌ కమిషనర్‌ కిరణ్‌కుమార్‌, డీఎల్‌డీఓ వెంకటరత్నం పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్‌ బ్యాంక్‌/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నచో మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్‌ క్యాష్‌/ ఏషియన్‌ గోల్డెన్‌ ట్రేడింగ్‌ కం. ✆ 7382114647.

REAL ESTATE

FLAT FOR SALE

నూతన సంవత్సర స్పెషల్‌ ఆఫర్‌ 3 BHK, 2 BHK ఫ్లాట్స్‌ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబొడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్‌ నందు కొన్ని ఫ్లాట్స్‌ మాత్రమే కలవు. సెల్‌: 7416560179, 9515651111.

HOUSE FOR SALE

రాయదుర్గంటౌన్‌ దాసప్ప రోడ్డు నందు 28X75 అడుగుల దక్షిణం-తూర్పు ముఖము గల G+1 ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 9100919979, 9398275201.

PLOT FOR SALE

12.6 Cents 110X50 Plot available for Sale. Opposite SBI Guntakal Road, Uravakonda. Please Contact : 9490931864

హిందూపురంలో వెల్‌డెవలప్‌ ఓపెన్‌ ప్లాట్స్‌ బెంగళూరు రోడ్‌లో, లేపాక్షి రోడ్‌లో, సేవమందిర్‌ రోడ్‌లో కావాలనుకునే వారు 8143917999కి కాల్‌ చేయ్యండి.

JOBS

Required accountants with experience in Manufacturing Industry will more than 3 years in Tally and MS Office. Work Location Anantapur. Contact: 9989700050 Email: gudipatiandco@gmail.com

Mypatta: Hiring for Business Development Executive role (BDE) in Dharmavaram, Qualification: MBA & Sales Experience is Mandatory Cell: 9177458818.

FACULTY/ TEACHERS

Wanted: JL's (Mat, Phy, Che), Floor Incharges, Montessori Elite Junior College, Jesus Nagar, Anantapur. Contact: 9848359069.

గమనిక

క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్‌ వ్యవహారాలు...

వివరాలకు

8008709784

ప్రకటనలపై జి.ఎస్‌.టి. 5% వర్తించబడును

విజయానందంలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు

అదరగొట్టిన ఆల్‌రౌండర్లు

పలు క్రికెట్‌ జట్లు క్వార్టర్‌ ఫైనల్లో ప్రవేశం

అనంతపురం (క్రీడలు), న్యూస్‌టుడే: ధనిక్‌ భారత్‌ ఎడ్యుకేషనల్‌ ఇన్‌స్టిట్యూషన్స్‌ సమర్పణలో జరుగుతున్న ఈఎస్‌ఎల్‌-2025 సీనియర్‌ విభాగం ప్రీక్వార్టర్‌ ఫైనల్‌ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఆల్‌రౌండర్లు సొగసైన బ్యాటింగ్‌తో మురిపించి ఆయా జట్లను క్వార్టర్‌ ఫైనల్‌కు చేర్చారు. శుక్రవారం మూడు మైదానాల్లో క్రికెట్‌ పోటీలు జరిగాయి.

ఎదురులేని జేఎన్‌టీయూ, ఎస్కే, ప్రభుత్వ ఆర్ట్స్‌ కళాశాల జట్లు

● హాకీ మైదానంలో ఉదయం జరిగిన ప్రీక్వార్టర్‌లో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్‌ కళాశాల జట్టు 42 పరుగుల తేడాతో రైజర్‌ కళాశాలను చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్‌ చేసిన జేఎన్‌టీయూ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లకు 129 పరుగులు చేసింది. వెంకట్‌ లోకేష్‌ (63; 21 బంతుల్లో) విజృంభించడంతో స్కోరుబోర్డు పరుగులు తీసింది. గోపాల్‌ (23), వంశీ (23) చివర్లో దాటిగా ఆడటంతో జట్టు స్కోరు మూడంకెలు దాటింది. 130 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్‌ చేపట్టిన రైజర్‌ కళాశాల 4 వికెట్లకు 87 పరుగులు చేసి ఓటమి పాలైంది. కల్యాణ్‌ (43), చంద్రబాబు (41) వీరోచితంగా పోరాడినా జట్టును గట్టెక్కించలేకపోయారు. ● ఇదే మైదానంలో జరిగిన ఇంకో పోటీలో అనంతపురం ఎస్కే డిగ్రీ కళాశాల జట్టు ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్‌ కళాశాల జట్టును 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్‌ చేసిన ఎస్‌ఆర్‌ఐటీ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 112 పరుగులు చేసింది. సాయివజ్ర (33), మన్సూర్‌ (30) బ్యాటింగ్‌లో రాణించారు. ఎస్కే డిగ్రీ కళాశాల జట్టు భువనేశ్వర్‌ (66 పరుగులు; 2 వికెట్లు) ఆల్‌రౌండ్‌ ప్రతిభతో 8.1 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేసింది. ప్రశాంత్‌ (35; 14 బంతుల్లో) చివర్లో ప్రత్యర్థి బౌలింగ్‌ను ఊచకోత కోశాడు. ● మధ్యాహ్నం జరిగిన పోటీలో అనంతపురం ఆర్ట్స్‌ కళాశాల జట్టు జేఎన్‌టీయూ ఓటీపీఆర్‌ఐ జట్టుపై 10 వికెట్ల తేడాతో అతిసునాయాసంగా నెగ్గింది. తొలుత బ్యాటింగ్‌ చేసిన జేఎన్‌టీయూ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 40 పరుగులు మాత్రమే చేసింది. చైతన్య (13) మినహాయిస్తే అందరూ పేలవంగా ఆడారు. ఆర్ట్స్‌ కళాశాల జట్టు 2.4 ఓవర్లలో వికెట్‌ నష్టపోకుండా లక్ష్యాన్ని చేధించింది. ఆర్ట్స్‌ కళాశాల బౌలర్‌ సాయిప్రతాప్‌ రెడ్డి (4/11) చెలరేగడంతో ప్రత్యర్థి బ్యాటర్లు విలవిలలాడారు. స్పిన్‌ మాయాజాలంతో సాయిప్రతాప్‌రెడ్డి ఆకట్టుకున్నాడు.

ధనిక్‌ భారత్‌ ఎడ్యుకేషనల్‌ ఇన్‌స్టిట్యూషన్స్‌ స్టార్‌ క్రికెటర్‌ ఆఫ్‌ ద మ్యాచ్‌ వీరే..

ఇజాజ్‌ (75 పరుగులు, 28 బంతుల్లో, 2 వికెట్లు) | భువనేశ్వర్‌ (66 పరుగులు, 28 బంతుల్లో, 2 వికెట్లు) | వెంకటలోకేష్‌ (63 పరుగులు, 21 బంతుల్లో)

గుంతకల్లు ఎస్‌ఎస్‌జీఎస్‌, అనంతలక్ష్మి, శ్రీవాణి డిగ్రీ కళాశాలలు విజయఢంకా

● క్రిస్టియన్‌ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో గుంతకల్లు ఎస్‌ఎస్‌జీఎస్‌ డిగ్రీ కళాశాల జట్టు కళ్యాణదుర్గం వివేకానంద డిగ్రీ కళాశాలపై 36 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. గుంతకల్లు జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 129 పరుగులు చేసింది. ఇజాజ్‌ (75 పరుగులు; 2 వికెట్లు) ఆల్‌రౌండ్‌ ప్రతిభ చూపి ధనిక్‌ భారత్‌ స్టార్‌ క్రికెటర్‌ ఆఫ్‌ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. కళ్యాణదుర్గం జట్టు రమ్య (64) అసాధారణ బ్యాటింగ్‌ చేసినా ఫలితం ప్రభావితం కాలేదు. ● ఇదే మైదానంలో జరిగిన ఇంకో పోటీలో అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల జట్టు కదిరి బ్యూమౌంట్‌ డిగ్రీ కళాశాల జట్టును 31 పరుగుల తేడాతో చిత్తుచేసింది. మొదట బ్యాటింగ్‌ చేసిన అనంతలక్ష్మి జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 65 పరుగులు చేయగా.... కదిరి జట్టు 8.1 ఓవర్లలో 34 పరుగులకే కుప్పకూలింది. వంశీ (27), ధరణి ప్రదీప్‌ (4 వికెట్లు) జట్టు గెలుపులో కీలక భూమిక పోషించారు. ● మధ్యాహ్నం జరిగిన మరో పోటీలో అనంతపురం శ్రీవాణి డిగ్రీ కళాశాల జట్టు పీవీకేకే ఇంజినీరింగ్‌ కళాశాల జట్టుపై 4 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించి క్వార్టర్‌ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ పోటీ చివరి వరకు ఉత్కంఠ రేపింది. శ్రీవాణి కళాశాల మొదట బ్యాటింగ్‌ చేసి 10 ఓవర్లలో 5 వికెట్లకు 92 పరుగులు చేసింది. బ్యాటర్లు దుర్గా (56), భాను (30) రాణించారు. పీవీకేకే జట్టు 5 వికెట్లకు 88 పరుగులతో సరిపెట్టుకుంది.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్‌ ఎగ్‌ కో-ఆర్డినేషన్‌ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్ | TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

ఎస్‌ఎస్‌బీఎన్‌, ఉరవకొండ జట్ల విజయపరంపర

● ఉదయం ఫుట్‌బాల్‌ మైదానంలో జరిగిన పోటీలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు 10 పరుగుల తేడాతో తాడిపత్రి ఇంజినీరింగ్‌ జట్టును ఓడించింది. ఉరవకొండ జట్టు మొదట బ్యాటింగ్‌ చేసి 10 ఓవర్లలో 3 వికెట్లకు 114 పరుగులు చేసింది. ఇర్ఫాన్‌ (59 పరుగులు; ఒక వికెట్‌) ఆల్‌రౌండు ప్రతిభను ప్రదర్శించాడు. తాడిపత్రి జట్టు 5 వికెట్లకు 104 పరుగులు చేసి ఓటమిపాలైంది. జయవర్దన్‌ (34) ఒంటరిపోరు కొనసాగించినా జట్టును ఓటమి నుంచి గట్టెక్కించలేకపోయాడు. ● ఇదే మైదానంలో మధ్యాహ్నం జరిగిన పోటీలో ఎస్‌ఎస్‌బీఎన్‌ డిగ్రీ కళాశాల జట్టు 57 పరుగుల తేడాతో కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టును సునాయసంగా ఓడించింది. ఎస్‌ఎస్‌బీఎన్‌ జట్టు వర్ధన్‌ (66; 25 బంతుల్లో) ఆకర్షణీయంగా నిలవడంతో 10 ఓవర్లలో 4 వికెట్లకు 170 పరుగుల భారీ స్కోరు చేసింది. ప్రవీణ్‌ (29; 9 బంతుల్లో) చివర్లో బౌలర్లకు చుక్కలు చూపించడంతో భారీస్కోరు నమోదైంది. కళ్యాణదుర్గం జట్టు 5 వికెట్లకు 113 పరుగులు మాత్రమే చేసి పోటీ నుంచి నిష్క్రమించింది.

హర్షిత మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ 1వ క్రాస్‌, మారుతి నగర్‌, అనంతపురం.

ఎస్‌ఎస్‌బీఎన్‌ కళాశాల జట్టు ఆనందం

నేడు క్వార్టర్‌ ఫైనల్‌, సెమీఫైనల్‌ పోటీలు ఇలా..

ఫుట్‌బాల్‌ మైదానంలో..

● ఉదయం 9 గంటలకు ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల × అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల, ● ఉదయం 11 గంటలకు ఎస్‌ఎస్‌బీఎన్‌ డిగ్రీ కళాశాల × గుంతకల్లు ఎస్‌ఎస్‌జీఎస్‌ డిగ్రీ కళాశాల, ● ఈ రెండు పోటీల్లో గెలిచిన జట్లకు మధ్యాహ్నం 2 గంటలకు సెమీఫైనల్‌ పోటీ

హాకీ మైదానంలో..

● ఉదయం 9 గంటలకు జేఎన్‌టీయూ ఇంజినీరింగ్‌ కళాశాల × అనంతపురం ఎస్కే డిగ్రీ కళాశాల, ● ఉదయం 11 గంటలకు అనంతపురం శ్రీవాణి డిగ్రీ కళాశాల × అనంతపురం ఆర్ట్స్‌ కళాశాల, ● మధ్యాహ్నం 2 గంటలకు ఈ రెండు పోటీల్లో నెగ్గిన జట్లకు సెమీఫైనల్‌ పోటీ

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రెడ్డి కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్‌ రిజిస్ట్రేషన్‌

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్‌ రిజిస్ట్రేషన్‌ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, డిసెంబరు 27న), రేపు (ఆదివారం, డిసెంబరు 28న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్‌ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్‌ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్‌ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్‌ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌ యాప్‌ ద్వారా చేసుకోవచ్చు.

ఒకే చోటే న్యాయస్థానాల భవన సముదాయం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో కోర్టు భవన సముదాయం నిర్మాణానికి శుక్రవారం న్యాయమూర్తులు, రెవెన్యూ అధికారులు స్థలాలు పరిశీలించారు. అదనపు జిల్లా న్యాయమూర్తి సాదబాబు, సీనియర్‌ సివిల్‌ జడ్జి కాశీవిశ్వనాథ ఆచారి స్థలాలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న కోర్టుల వద్ద ఖాళీ స్థలంతోపాటు కర్నూలురోడ్డు, నేమితాబాద రోడ్డు ప్రాంతాల్లో 5 ఎకరాల ప్రభుత్వ స్థలాల కోసం పరిశీలించారు. ప్రభుత్వం రూ.32 కోట్లను సముదాయాన్ని నిర్మించేందుకు మంజూరు చేసింది. ఏడీజే, జేఎఫ్‌సీఎం, సెకండ్‌ క్లాస్‌ మెజిస్ట్రేట్‌ కోర్టులతోపాటు సీనియర్‌ సివిల్‌ జడ్జి కోర్టును ఒకే చోట నిర్మిస్తారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ పత్ర బాషా, తహసీల్దారు పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

స్థలాల మ్యాపును చూస్తున్న న్యాయమూర్తులు

'తెదేపా బలోపేతానికి కృషి చేయండి'

రాంనగర్‌ (అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలో తెదేపాను బలోపేతం కోసం కొత్త కమిటీ పనిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టీజీ భరత్‌ సూచించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, జిల్లా మీడియా కోఆర్డినేటర్‌ కుమారస్వామి నాయుడు, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్‌ ముంటిమడుగు కేశవరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, తదితరులు శుక్రవారం కర్నూలు తెదేపా కార్యాలయంలో మంత్రి భరత్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మంత్రికి శాలువా కప్పి సన్మానించారు. కొత్త కమిటీ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో రాబోయే పంచాయతీ, మున్సిపల్‌ ఎన్నికల్లో సన్నద్ధం కావాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు నాయకత్వాన్ని సమన్వయం చేసుకోవాలని, ఎక్కడైనా ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించగా, అందరి సహకారంతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని అధ్యక్షుడు పూల నాగరాజు తెలియజేశారు.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టీజీ భరత్‌ను సన్మానిస్తున్న పూలనాగరాజు, శ్రీధర్‌ చౌదరి, కుమారస్వామి నాయుడు

ధైర్యసాహసాలతో ముందుకెళ్తే జాతీయస్థాయి గుర్తింపు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ధైర్య, సాహసాలతో ముందుకెళ్తే ప్రతి బాలుడికి జాతీయస్థాయి గుర్తింపు సాధ్యం అవుతుందని కలెక్టర్‌ శ్యామ్‌ప్రసాద్‌ పేర్కొన్నారు. శుక్రవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వీర బాల్‌ దివాస్‌ కార్యక్రమాన్ని పుట్టపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వీరులు, వీర వనితల గురించి మాత్రమే మనం వినేవాళ్లమని, 2022 నుంచి భారత ప్రభుత్వం ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌ అవార్డును ప్రారంభించి, అసాధారణ ధైర్యసాహసాలు, సేవా కార్యక్రమాలు చేసిన బాలలను ప్రోత్సహిస్తోందన్నారు. 2024లో శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన బాలుడు రాగి సూర్య ప్రసాద్‌ రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌ అవార్డు అందుకోవడం గర్వ కారణమని తెలిపారు. ప్రస్తుతం సూర్యప్రసాద్‌ ఏపీఆర్‌ఎస్‌ రెసిడెన్షియల్‌ స్కూల్‌, కొడిగినహళ్లిలో విద్యాభ్యాసం సాగిస్తున్నారని తెలిపారు. అవార్డు గ్రహీతను కలెక్టర్‌ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్‌ పీడీ ప్రమీల, డీఈవో క్రిష్ణప్ప, డీసీపీవో మహేష్‌, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూర్యప్రసాద్‌ను సత్కరిస్తున్న కలెక్టర్‌ శ్యామ్‌ప్రసాద్‌

బాధిత మహిళకు 'సఖీ' వాహనం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్‌), న్యూస్‌టుడే: జిల్లాలో ఆపద, బాధిత మహిళల కోసమే 'సఖీ' వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్‌ ఆనంద్‌ పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌ వద్ద 'సఖీ' సంచార వాహనాన్ని కలెక్టర్‌ లాంఛనంగా ప్రారంభించారు. సమాజంలో హింసకు గురయ్యే బాధిత మహిళలకు అండగా నిలిచేందుకు సఖీ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. 181 హెల్ప్‌ లైన్‌ నంబరుకు ఫోన్‌ చేస్తే ఈ వాహనం మీకు అందుబాటులోకి వస్తుందన్నారు. న్యాయ, పోలీసు, కౌన్సెలింగ్‌, వైద్యం.. వంటి సహాయాలు అందుతాయన్నారు. ఆ తర్వాత బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్‌, వీర్‌ బాల్‌ దివస్‌ అనే ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.

ఉపాధిహామీ అధికారి, సిబ్బందిపై వేటు

బుక్కరాయసముద్రం (నార్పల), న్యూస్‌టుడే : నార్పల ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏపీవో ఎర్రమ్మ, సాంకేతిక సహాయకులు, సూర్యప్రకాష్‌, కంప్యూటర్‌ ఆపరేటర్‌ రంగస్వామిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ జిల్లా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారని ఎంపీడీవో మమత తెలిపారు. చామలూరు, దుగమర్రి గ్రామాల్లో శ్రామికులు పనులు చేసిన వివరాలను ఎంపీడీవో లాగిన్‌ నుంచి తొలగించిన ఘటనపై జిల్లా ఉపాధి హామీ అధికారులు విచారణ చేసి ఈ ఘటనలో ముగ్గురుని బాధ్యులుగా చేస్తూ నోటీసులు అందించారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా తాజాగా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ ముగ్గురినీ తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

తక్కువ ఖర్చుతో మల్బరీ సాగుపై ప్రత్యేక దృష్టి : ఎంపీ

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: మైసూరులో కేంద్ర పట్టు పరిశోధన కేంద్రం, శిక్షణ కేంద్రాలను శుక్రవారం అనంతపురం పార్లమెంటు సభ్యుడు, కేంద్ర సిల్క్‌ బోర్డు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ సందర్శించారు. పరిశోధన కేంద్రంలో పట్టుగూళ్ల పెంపకం, మల్బరీ మొక్కల అభివృద్ధి, సాంకేతికత వినియోగం, శాస్త్రవేత్తలు పరిశోధనలతోపాటు శిక్షణ కేంద్రంలో యంత్ర పరికరాలను ప్రత్యక్షంగా పరిశీలించామని ఎంపీ తెలిపారు. ఆధునిక పరిశోధనలతో పట్టు పరిశ్రమ అభివృద్ధి చేయడం, రైతులకు ఆదాయ పెంచడానికి ఎంతో దోహదపడుతాయని ఎంపీ తెలిపారు. అత్యంత వెనకబడిన అనంతపురం జిల్లాకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందే మల్బరీ సాగుపై ప్రత్యేక దృష్టి సారించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

పట్టుగూళ్ల పెంపకంపై ఆరా తీస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకారం

రాంనగర్‌(అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తమ వంతు పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్‌ సభ్యుడు వెంకటప్ప కోరారు. శుక్రవారం విజయవాడలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎస్టీ కమిషన్‌ సభ్యుడిగా వెంకటప్పను ఎన్నుకున్నందుకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయంతో జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో సీసీ రహదారులు, తాగునీరు, మురుగు కాలువలతో పాటు కమ్యూనిటీ భవనాలు, శ్మశానవాటికలు నిర్మించాలని మంత్రిని కోరగా, తప్పకుండా సహకారం ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారని వెంకటప్ప తెలిపారు.

రైలు ఇంజిన్లను సకాలంలో సిద్ధం చేయండి : డీఆర్‌ఎం

గుంతకల్లు, న్యూస్‌టుడే : కొత్తగా నిర్మించిన గుంతకల్లు విద్యుత్తు లోకో షెడ్డు భారత రైల్వేలో ఉత్తమ షెడ్డుగా మారడానికి అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని డీఆర్‌ఎం చంద్రశేఖర్‌ గుప్తా, ఏడీఆర్‌ఎం సుధాకర్‌ అన్నారు. ఈమేరకు శుక్రవారం షెడ్డును తనిఖీ చేశారు. అనంతరం వారు అధికారుల సమావేశంలో మాట్లాడారు. ప్రయాణికుల రైళ్లతో పాటు గూడ్సులకు సంబంధించి విద్యుత్తు ఇంజిన్లను సకాలంలో మరమ్మతులు చేసి అందించాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

విద్యుత్తు లోకో షెడ్డును పరిశీలిస్తున్న డీఆర్‌ఎం చంద్రశేఖర్‌ గుప్తా, ఏడీఆర్‌ఎం సుధాకర్‌

జంతు బలి కేసులో పది మంది వైకాపా నాయకుల అరెస్ట్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్‌ పుట్టినరోజు సందర్భంగా ముదిగుబ్బలోని దొరిగల్లు గ్రామంలో జగన్‌, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఫ్లెక్సీల దగ్గర పొట్టేళ్లను వేటకొడవళ్లతో నరికి రక్తాభిషేకం చేసిన కేసులో పదిమంది వైకాపా నాయకులను ముదిగుబ్బ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా గట్టిగా కేకలు వేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించడంతో అరెస్టు చేసినట్లు సీఐ శివరాముడు తెలిపారు. అరెస్టు అయిన వారిలో దొరిగల్లుకి చెందిన మునిచంద్ర, మహేష్‌, మల్లేష్‌, నరసింహులు, రామాంజనేయులు, సతీష్‌కుమార్‌, మల్లికార్జున, రమేష్‌రెడ్డి, ఓంప్రకాష్‌, శ్రీకాంత్‌ ఉన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌ నిమిత్తం కదిరి కోర్టుకు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

17 మంది కార్యకర్తల బైండోవర్‌

రామగిరి, న్యూస్‌టుడే: ఈనెల 21న మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రామగిరి మండలం పోలేపల్లి, కొండాపురం గ్రామాల్లో మూగజీవాలను వేటకొడవళ్లతో నరికి, గ్రామాల్లో అలజడి సృష్టించిన వైకాపా శ్రేణులపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేసులు నమోదైన వ్యక్తులను శుక్రవారం రామగిరి తహసీల్దార్‌ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్‌ సురేష్‌ ఎదుట హాజరు పరిచి బైండోవర్‌ చేశారు.

మెప్మా ఉద్యోగుల నూతన సంఘం ఎంపిక

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఉమ్మడి జిల్లాలోని ఉద్యోగుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. శుక్రవారం మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు కార్యాలయంలో సమావేశం నిర్వహించి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మెప్మా హ్యూమన్‌ రిసోర్స్‌ ఎంప్లాయిస్‌ అసోషియేషన్‌ కార్యవర్గం ఎంపిక అయింది. అధ్యక్షురాలిగా భవాని, కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, కోశాధికారి అర్షద్‌ అహమ్మద్‌, ఉపాధ్యక్షులుగా ఇబ్రహీం ఖాన్‌, మనోప్రియ, నారాయణస్వామి, జాయింట్‌ సెక్రటరీలుగా ప్రసన్నబాబు, రామాంజినేయులు, శ్రీనివాసులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా నరేష్‌, ప్రధాన కార్యదర్శిగా వాసుదేవ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా విజయభాస్కర్‌లను ఎంపిక చేసుకున్నారు.

సీపీఐ శత వసంతాల సంబరం

ఆజాద్‌నగర్‌ (అనంతపురం), న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఏర్పడి శుక్రవారం నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నాయి. అనంతపురం నగరంతోపాటు తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం పట్టణాల్లో స్థానిక సీపీఐ నాయకులు జెండాలు ఆవిష్కరించారు. కేకులు కత్తిరించి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకొన్నారు. జిల్లావ్యాప్తంగా 271 గ్రామశాఖల్లో జెండాలు ఎగురవేశారు. నగరంలో 23 కాలనీల్లో జిల్లా నాయకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్‌, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాఫర్‌ రాజమ్మనగర్‌, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి కల్పనాజోషి కాలనీ, సహాయ కార్యదర్శులు మల్లికార్జున కృష్ణ దేవరాయనగర్‌, రాజారెడ్డి సుఖ్‌దేవ్‌ నగర్‌, నగర కార్యదర్శి శ్రీరాములు, చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర నాయకుడు లింగమయ్య పెద్రకాలనీ, వ్య.కా.స. రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి ఉరవకొండలో పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్‌

బొలెరో వాహనం కిందపడి బాలుడి దుర్మరణం

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: బొలెరో వాహనం కింద పడి బాలుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం రైల్వే స్టేషన్‌ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మధ్యప్రదేశ్‌ రాష్ట్రానికి చెందిన పలు కుటుంబాల వారు కొత్త రైల్వే ట్రాక్‌ కూలి పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కిషన్‌ మేఘ తన భార్యతో కలిసి పనులు చేస్తూ కుమారుడు అజీజ్‌ మేఘ (1)ను సమీపంలో ఆడుకునేందుకు వదిలారు. బొలెరో వాహన చోదకుడు బాలుడిని గమనించకుండా నడపడంతో వాహనం కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని ప్రైవేట్‌ వాహనంలో ఎన్‌ఎస్‌గేట్‌ ప్రాథమిక ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని ఠాణాకు తరలించారు.

తురకలాపట్నంలో దొంగల హల్‌చల్‌

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని తురకలాపట్నంలో గురువారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్‌ చేశారు. ఐదు గృహాల్లోకి చొరబడి తలుపులు, బీరువాల తాళాలు పగలగొట్టి బీభత్సం సృష్టించారు. దాదాపు 8 తులాల బంగారు నగలు, వెండి సామగ్రి, డబ్బు ఎత్తుకెళ్లారని బాధితులు వాపోయారు. పోలీసులు తెలిపిన మేరకు.. గ్రామంలోని వేర్వేరు వీధుల్లో నివసిస్తున్న కత్తె గోపాల్‌, కాంతమ్మ ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లారు. అంజనరెడ్డి అనే గ్రామస్థుడు కొత్త ఇంట్లో నిద్రిస్తున్నాడు. దొంగలు ఆ మూడు ఇళ్లలోకి ప్రవేశించారు. కత్తె గోపాల్‌ ఇంట్లో ఆరు తులాల బంగారు నగలు, డబ్బు, కాంతమ్మ ఇంట్లో రెండు ఉంగరాలు, కమ్మలు, అంజనరెడ్డి ఇంట్లో 2 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. మరో రెండు ఇళ్లలో చోరీ చేస్తుండగా, పక్కనున్న వారు మెలకువగా ఉండటం గమనించి పారిపోయారు. శుక్రవారం సమాచారం అందుకున్న పెనుకొండ డీఎస్పీ నరసింగప్ప గ్రామానికి వెళ్లి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పెనుకొండ ఎస్సై, రొద్దం పోలీసులు చోరీకి గురైన ఇళ్లను పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

చోరీ జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న ఎస్సై, సిబ్బంది

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

చెకుముకి రాష్ట్రస్థాయి పోటీల్లో రాణింపు

తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

హిందూపురం: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెకుముకి పోటీల్లో ముద్దిరెడ్డిపల్లి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు తృతీయ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయిని వహిదాఖానమ్ తెలిపారు. కాకినాడలోని జేఎన్‌టీయూలో 21 నుంచి 23 వరకు ఈ పోటీలు జరిగాయి. విద్యార్థినులు డి.సౌమ్య, కె.విష్ణుప్రియ, పి.జన్యను శుక్రవారం ఇక్కడి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

వర్తమాన అంశాలపై అవగాహన అవసరం

హిందూపురం, న్యూస్‌టుడే: ముద్దిరెడ్డిపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జి' అనే అంశంపై క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఓమ్‌ప్రకాశ్, అభిలాష్, అజయ్ ఉత్తమ ప్రతిభచూపి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయిని సుధామణి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి తదితరులు బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: పట్టణంలోని బీఎస్టీ పెట్రోల్ బంకు పక్క వీధిలో కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోయి భరించలేని దుర్వాసన వస్తోంది.
-సునీల్‌కుమార్, స్థానికుడు

సమాధానం: వెంటనే పారిశుద్ధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయిస్తాం.
-శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

-న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

సమస్య: గౌడనకుంట-బంగారుపాళ్యం రోడ్డుకిరువైపులా కంప చెట్లు పెరిగాయి. **-నాగరాజు, స్థానికుడు**
సమాధానం: ఉపాధి అధికారులతో మాట్లాడి కంపచెట్లు తొలగిస్తాం.
-రామారావు, ఎంపీడీవో అమరాపురం

సమస్య: ఉప్పారపల్లి గ్రామం మధ్యలో మురుగు నిల్వతో దుర్వాసన వస్తోంది.
-శివకుమార్, గ్రామస్థుడు
సమాధానం: మురుగు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటాం. **-భాగ్యమ్మ, సర్పంచి, బసవనపల్లి**
-న్యూస్‌టుడే, అమరాపురం

సమస్య: కేఎన్‌పల్లి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు లేవు. **-రామచంద్రప్ప, స్థానికుడు**
సమాధానం: వెంటనే వీధిదీపాలు వేయిస్తాం.
-నాగరాజునాయక్, డిప్యూటీ ఎంపీడీఓ

సమస్య: మద్దనకుంట రక్షితనీటి పథకం స్టార్టరు పాడైంది. **-డీకే హనుమంతరాయప్ప, గ్రామస్థుడు**
సమాధానం: త్వరలోనే మరమ్మతులు చేయిస్తాం. **-అమరీశ్, పంచాయతీ కార్యదర్శి, మద్దనకుంటప్ప** -న్యూస్‌టుడే, గుడిబండ

ఆహ్లాదం పంచని ఉద్యానాలు

మోడల్ కాలనీలో కనిపించని పచ్చదనం

విరిగిన ఆటవస్తువులకు మరమ్మతులేవీ?

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణమంటేనే ఒత్తిళ్లతో కూడిన జీవితం. ఉదయమంతా పనిచేసి అలసిన దేహాలకు కాస్తంత ఆహ్లాదం, ఆరోగ్యం పంచేందుకు ఉద్యానాలు అవసరం. పట్టణ పురపాలిక ఉద్యానాలు ఏర్పాటు చేసినా నిర్వహణ పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఆహ్లాదం కరవైంది. ఆరు ఉద్యానాలుండగా నాలుగు అధ్వానంగా ఉన్నాయి. పరిశుభ్రత కార్మికులు చెత్త ఊడ్చి అక్కడే కుప్పగా వేసి వదిలేస్తున్నారు. ఫలితంగా మినీ డంపింగ్ యార్డులుగా మారాయి. ఇందిరా పార్కులో పిల్లల ఆట వస్తువులు విరిగిపోయాయి. ఇంజినీరింగ్ అధికారులు తూతూమంత్రంగా మరమ్మతులు చేయించడం, బిల్లులు పెట్టడం, తిరిగి అదే స్థితికి చేరడం సాధారణంగా మారింది. ప్రస్తుతం హౌసింగ్ బోర్డులో ఉన్న ఉద్యానం ఒక్కటే కాస్త నయం. ఇందిరా పార్కులో రెండేళ్ల క్రితం మరమ్మతులు చేయించారు. ఇప్పటికీ గుత్తేదారుకు బిల్లు చెల్లించలేదు. మరోవైపు ఆట వస్తువులన్నీ పాడయ్యాయి.

పట్టణం: హిందూపురం
జనాభా: 1.8లక్షలు
వార్డులు: 38
ఉద్యానవనాలు: 6

● డీబీ కాలనీ, ఎన్జీవో లేఅవుట్‌లో గతంలో పార్కుల్లో అభివృద్ధి పనులు చేపట్టి అర్ధాంతరంగా వదిలేశారు.
● రైల్వే రోడ్డులోని కల్లూరు సుబ్బారావు, మోడల్ కాలనీలోని ఉద్యానాల్లో పచ్చదనం మచ్చుకైనా కానరాదు. నడక సాగించేందుకు సరైన వసతులు లేవు. ఒకటవ ప్రహరీ కూలిపోతోంది. దీనిపై పురపాలిక అధికారుల దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే అన్నింటిలో సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు.

వీరభద్రుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షిలోని దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయాన్ని శుక్రవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి మండవ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ పురాతన, చారిత్రక కట్టడాలు, వేలాడే స్తంభం, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, సీతమ్మపాదం, ఏకశిల నంది విగ్రహం తదితరాలను చూశారు. వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు జస్టిస్ కిరణ్మయిను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

జస్టిస్ కిరణ్మయి దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న నరసింహరాజు తదితరులు

కార్మికుల ఆరోగ్య రక్షణకే యూనిఫాం

మడకశిర, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో సెప్టిక్ ట్యాంకులు శుద్ధిచేసే కార్మికుల ఆరోగ్య రక్షణకు యూనిఫాం, పరికరాలు పంపిణీ చేసినట్లు మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజు తెలిపారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఆయన కార్మికులకు వాటిని అందజేసి మాట్లాడారు. సెప్టిక్ ట్యాంకులను ఇతర ప్రైవేటు వాహనాలతో పోలిస్తే తక్కువ ఖర్చుతో పురపాలిక గల్పర్ వాహనంతో కార్మికులు శుభ్రం చేస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, కౌన్సిలర్ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

హిందూపురం (గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో తలపడే శ్రీసత్యసాయి జిల్లా బాలుర, బాలికల (అండర్-15) జట్టు ఎంపికయ్యాయి. జిల్లా రగ్బీ సంఘం కార్యదర్శి యాసిన్ మాలిక్ ఆధ్వర్యంలో కె.బసవనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 25న జరిగిన ఎంపిక ప్రక్రియకు దాదాపు 60మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ నెల 29 నుంచి కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైన జట్లు తలపడనున్నాయి. శుక్రవారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను పీడీలు సురేశ్‌కుమార్, రూప, చందన, నాయుడు తదితరులు అభినందించారు.

బాలుర జట్టు: బి.బన్నీ, డి.అభినందకుమార్, బి.రామచంద్ర, ఎస్.హేమంత్, ఇ.వంశీకృష్ణ, సి.సాయికిశోర్, వై.కమల్ నాథ్, హెచ్.యువరాజ్, బి.వెంకటేశులు, పి.విజయ్ కుమార్, పి.రిహాన్.

బాలికల జట్టు: పి.చైతన్య, ఆర్.ఇందు, కె.యశ్వంతి, పి.సాయికృపాదేవి, ఎస్.కీర్తన, హెచ్.దీపిక, బి.లఖితప్రియ, కె.బి.పుష్పాంజలి, ఎస్.మహేశ్వరి, వై.అనుప్రియ, బి.అమలజ, ఎం.ప్రవసంతి, కె.కీర్తన.

ఎంపికైన బాలుర, బాలికల జట్లు ఇవే..

న్యాయమిత్ర పథకాన్ని అమలు చేయండి

… హామీ మేరకు న్యాయమిత్ర పథకాన్ని వెంటనే అమలు చేయాలంటూ శుక్రవారం బార్ సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు పట్టణంలో ర్యాలీ, అంబేడ్కర్ కూడలిలో నిరసన తెలిపారు. బార్ సంఘం అధ్యక్షుడు వన్నేరప్ప మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు అర్హులైన జూనియర్ లాయర్లకు నెలకు రూ.10 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇంకా నెరవేర్చలేదని గుర్తుచేశారు. ధర్నాలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, ఇందాద్, కృష్ణమూర్తి, మురళి, ఉదయ్‌సింహారెడ్డి, అబ్దుల్లా, అజయ్, బాబావలి, రసూల్, పవిత్ర, భరత్ తదితరులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, హిందూపురం**

తెదేపా బలోపేతమే లక్ష్యం

పెనుకొండ, న్యూస్‌టుడే: జిల్లాలో తెదేపా బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని మంత్రి సవిత సూచించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హనుమయ్య ఆమెను కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వారి సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని కోరారు.

ఎరువు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

అగళి, న్యూస్‌టుడే: మండలంలోని ఎరువు దుకాణాలను తహసీల్దార్ సుబ్బారావు, వ్యవసాయాధికారి నాగరాజు శుక్రవారం తనిఖీలు చేశారు. ఎరువులను గరిష్ఠ ధరకన్నా ఎక్కువకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. బిల్ బుక్కులు, ఎరువుల స్టాక్ రికార్డులను పరిశీలించారు.

లేపాక్షి, న్యూస్‌టుడే: రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంచి పంపిణీ చేయాలని తహసీల్దార్ సౌజన్యలక్ష్మి సూచించారు. ఆమె స్థానిక భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజస్ ఫర్టిలైజర్ దుకాణాన్ని ఏవో శ్రీలతతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు.

ఉపరితల ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

కొడికొండ చెక్‌పోస్టు (పరిగి), న్యూస్‌టుడే: మండలంలోని కొడిగెనహళ్లి పంచాయతీ పెద్దరెడ్డిపల్లిలో జలజీవన్‌మిషన్ పథకం కింద రూ.19.25 లక్షలతో చేపట్టనున్న ఉపరితల ట్యాంకు నిర్మాణానికి శుక్రవారం తెదేపా నాయకులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఎస్ఎన్ గోవిందరెడ్డి, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, నాయకులు సోమప్ప, బాలాజీ, వెంకటేశ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ అందుబాటులో యూరియా

మడకశిర (గ్రామీణం), న్యూస్‌టుడే: అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లాకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. ఆయన శుక్రవారం మండలంలోని బుళ్లసముద్రం రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు సేవా కేంద్రంలో స్టాక్ రిజిస్టర్, యూరియా లభ్యతను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. పంట అవసరాలకు అనుగుణంగానే యూరియా వాడాలని, ఎక్కువ తీసుకొని నిరుపయోగంగా ఉంచవద్దన్నారు. ఎరువుల దుకాణాలలో యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, వ్యవసాయాధికారి తిమ్మప్ప, ఆర్ఐ సోమశేఖర్‌రెడ్డి, ఆర్ఎస్‌కే సిబ్బంది ఉన్నారు.

చాలకూరు (సోమందేపల్లి), న్యూస్‌టుడే: రసాయనిక ఎరువులను పరిమితంగా వాడితేనే భూమి సారవంతంగా ఉంటుందని జేసీ మౌర్య భరద్వాజ్ అన్నారు. ఆయన చాలకూరు రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు పలు సూచనలు చేశారు. సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడులు వస్తాయన్నారు. అవసరమైన మేరకు యూరియా సరఫరా చేస్తామన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జేసీ మౌర్య భరద్వాజ్

ఘనంగా సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

పెనుకొండ, న్యూస్‌టుడే: సీపీఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా స్థానిక శ్రీకృష్ణదేవరాయ కాలనీలో శుక్రవారం ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం అమరులైన వీరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, జాఫర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని ఐదుకళ్లు సదాశివనగర్, ఎన్ఆర్ నగర్‌లలో సీపీఐ మండల కార్యదర్శి గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నారాయణరెడ్డి, శివప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని సీపీఐ కాలనీలో శుక్రవారం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరిపారు. నాయకులు వినోద్‌కుమార్, దాదాపీర్ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. పేదల కోసం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను వివరించారు.

లేపాక్షిలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారమే బాలకృష్ణ ధ్యేయం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే బాలకృష్ణ ధ్యేయమని తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ రమేశ్, కమిషనర్ మలికార్జున అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో శుక్రవారం పురపాలిక కార్యాలయంలో ప్రజావేదిక జరిగింది. వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను అధికారులు, ప్రజాప్రతినిధులు స్వీకరించారు. మొత్తం 53 ఫిర్యాదులను ఆన్‌లైన్ చేసి రసీదులు ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్నా కుట్టు మిషన్లు ఇవ్వలేదని మహిళలు, పింఛన్లు మంజూరు కాలేదని, ఇంటి స్థలాలు లేవని బాధితులు మొరపెట్టుకున్నారు. మెప్మా కార్యాలయంలో ఓ అధికారి రిసోర్స్‌పర్సన్లను వేధిస్తున్నారని, అతడిపై చర్యలు తీసుకోవాలని పలువురు ఆర్పీలు ఫిర్యాదు చేశారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయా వార్డు వాసులు కోరారు. అనంతరం శ్రీనివాసరావు, రమేశ్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే బాలకృష్ణ రూ.కోట్లలో నిధులు తెస్తున్నారన్నారు. రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి రూ.92.5 కోట్లు, ఇళ్లపై విద్యుత్తు తీగల మార్పునకు రూ.15 కోట్లు, తాగునీటి పనులకు రూ.160 కోట్లు, మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు రూ.76 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, భాజపా నాయకురాలు, కౌన్సిలర్ అంజలి, తెదేపా పట్టణాధ్యక్షులు వెంకటేశ్, చంద్రమోహన్, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న నాయకులు, అధికారులు

అభివృద్ధిని అడ్డుకుంటే సహించం: మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే: పేదలకు గత ప్రభుత్వంలో బాత్‌రూమ్‌కు ఎక్కువ బెడ్‌రూమ్‌కు తక్కువగా సెంటు స్థలంలో కేటాయించిన ఇళ్లు నిలిచిపోతే, అదనపు నిధులిచ్చి ఇటీవల 3లక్షల ఇళ్లను పూర్తిచేయించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని బీసీ సంక్షేమ మంత్రి సవిత తెలిపారు. ఆమె శుక్రవారం ఇక్కడి మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు ఇంటి నివేశ స్థలాల ధ్రువపత్రాలను అందజేసి మాట్లాడారు. పీపీపీ పద్ధతిలో వైద్యకళాశాలల నిర్మాణానికి ముందుకొచ్చే గుత్తేదారులను జైలుకు పంపుతామని వైకాపా బెదిరించడం తగదన్నారు. ఈ విధానాన్ని సమర్థించిన పీఎం మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను అరెస్టు చేస్తామని ప్రకటించగలరా అంటూ జగన్‌ను నిలదీశారు. దౌర్జన్యాలు, బెదిరింపులతో అభివృద్ధిని అడ్డగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అర్హులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి 2029 నాటికి సొంతింటి కల నిజం చేస్తామన్నారు. అనంతరం ఆమె యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 2026 ఏడాది కాలమానిని, డైనందినిలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సగర, యాదవ కార్పొరేషన్ల ఛైర్మన్లు వెంకటరమణ, కేశవయ్య, ఆర్డీవో ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నివేశ స్థల ధ్రువీకరణ పత్రాలందజేస్తున్న మంత్రి సవిత

మరమ్మతు చేస్తే పుష్కలంగా తాగునీరు

ఆలదపల్లి గ్రామంలో అమరాపురం రోడ్డు పక్కన ఎనిమిదేళ్ల క్రితం నిర్మించిన పశువుల తాగునీటి తొట్టె మరమ్మతు లేక వృథాగా ఉంది. రూ.3వేలు వెచ్చిస్తే రాబోయే వేసవిలో పశువులకు పుష్కలంగా తాగునీరు అందుతుంది. ఈవిషయమై ఎంపీడీవో రామారావును వివరణ కోరగా ఉపాధి అధికారులతో మాట్లాడి మరమ్మతు చేయిస్తామన్నారు.
-న్యూస్‌టుడే, అమరాపురం

విద్యుత్తు స్తంభం.. ప్రమాదకరం

సోమందేపల్లి ప్రధాన వీధిలో రహదారి పక్కన ఒక విద్యుత్తు స్తంభం దెబ్బతింది. సిమెంటు స్తంభం నుంచి ఇనుప కడ్డీలు బయటపడి ప్రమాదకరంగా మారింది. ఈ విషయంపై విద్యుత్తు ఏఈ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వెంటనే పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామన్నారు.
-న్యూస్‌టుడే, సోమందేపల్లి

కంపచెట్లు.. రాకపోకలకు ఇక్కట్లు

చందకచర్ల నుంచి తండా గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయి. రోడ్డు వైపు విస్తరిస్తుండడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కంపచెట్లు తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ కంపచెట్లు తొలగించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. **-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం**

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: హైందవ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గన్నవరం కమలానంద భారతి స్వామి తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన కోన దత్తానందగిరి స్వామితో కలిసి పాల్గొని మాట్లాడారు. హిందూ మతాన్ని నాశనం చేయాలని ఎంతమంది కుట్రలు చేసినా మన సంప్రదాయాలు విదేశాల్లో విస్తరిస్తున్నాయంటే సనాతన ధర్మానికి ఎంత శక్తి ఉందో అర్థమవుతోందన్నారు. దేశంలో అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ప్రశాంతంగా జీవించాలన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో మాలపాటి శ్రీనివాసరెడ్డి, తిమ్మారెడ్డి, భారతి, ఓంకార్, తెదేపా నాయకులు, హిందూ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న కమలానంద భారతి స్వామి, చిత్రంలో దత్తానందగిరి స్వామి తదితరులు

BEFORE THE HONOURABLE FAMILY JUDGE AT VELLORE
FC O.S.No. 04 of 2025
Aneesur Rahman Katib Mohamed, Aged 49 Years, S/o. Habibur Rehman K.M. ...Plaintiff
-Versus-
Mrs. Mubeen Taj Reshma Khaze Syeda, Age 47 years, D/o. Zahiruddin Khaze Syed ...Defendant
To
Mrs. Mubeen Taj Reshma Khaze Syeda, Age 47 years, D/o. Zahiruddin Khaze Syed, 1-10-33, Abadpet, Hindupur, Andhra Pradesh – 515 201.
You are hereby informed that the above case is pending adjudication before the Hon'ble Family Court at Vellore. You are hereby summoned to appear on 21.01.2026 at 10.00.A.M. either in person or through an authorized advocate. Take further notice that failure to appear on the scheduled date shall result in the proceedings being taken Ex-parte against you. The Court will then determine the matter solely on the basis of the material available on record, without any further opportunity of hearing.This notice is issued under the instruction of the Hon'ble Family Court, Vellore.
U. MOHAMMED IMRAN FAIZ, B.A. LL.B., Advocate,
No.532, 1st Floor, 41st Street, Advocate, Phase -2, South Avenue Road, Sathuvachari, Vellore. Cell : 9944331713

కర్ణాటక మద్యం రవాణాపై నిఘా

కొడికొండ చెక్‌పోస్టు (చిలమత్తూరు), న్యూస్‌టుడే: ఆంధ్రాకు కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో అక్కడి నుంచి మద్యం రవాణా అవుతోందని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఎస్సై విజయ్‌కుమార్‌ను ఆదేశించారు. ఆయన శుక్రవారం కొడికొండ చెక్‌పోస్టులోని ఎక్సైజ్ కార్యాలయాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కర్ణాటక రాష్ట్రం మద్యంతో పాటు గంజాయి తదితర మత్తుపదార్థాల రవాణాపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు.

పెనుకొండ, న్యూస్‌టుడే: కర్ణాటక మద్యం రాష్ట్రంలోకి ప్రవేశించకుండా సరిహద్దు ప్రాంతాల చుట్టూ నిఘా పెంచాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి.నాగమద్దయ్య అధికారులను ఆదేశించారు. ఆయన స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌ను సహాయ సూపరింటెండెంట్ ఎం.శ్రీరామ్‌తో కలిసి తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

సీహెచ్‌సీ కల నెరవేరేనా?

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ పీహెచ్‌సీని సీహెచ్‌సీగా ఎప్పుడు ఉన్నతీకరిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం రోజూ ఓపీ 150 నుంచి 300 వరకు అంటోంది. ప్రసవాలు అధికంగా ఉంటున్నాయి. గతంలో ఉత్తమ పీహెచ్‌సీ అవార్డు దక్కింది. ఇటీవల ఇక్కడ నిర్వహించిన ఉచిత నేత్ర శిబిరంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాసమూర్తి దీన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా మార్చుతామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కేంద్ర బిందువుగా ఉన్న గుడిబండలో సీహెచ్‌సీగా మారిస్తే పేద రోగులకు మెరుగైన ఆరోగ్య, వైద్య సేవలు అందుతాయి. ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ చౌరవచూపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా చేయాలని స్థానికులు, చుట్టుపక్కల గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రస్తుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం ఇదే...

ఉన్నతీకరిస్తే మెరుగైన సేవలు

గుడిబండ పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చితే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతాయి. సీహెచ్‌సీ 24 గంటలు ఉంటుంది. ఈ నేపథ్యంలో గుడిబండ మండలం నుంచే కాకుండా అమరాపురం, అగళి, రొళ్ల మండలాల నుంచి రోగులు వైద్య చికిత్సలు పొందవచ్చు. **-జీబీ శివకుమార్, ఆసుపత్రి కమిటీ మాజీ ఛైర్మన్, గుడిబండ**

తీర్మానాలయ్యాకే మండల సమావేశం

గోరంట్ల, న్యూస్‌టుడే: ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి తీర్మానాల ప్రక్రియ పూర్తయ్యాకే మండల సర్వసభ్య సమావేశం ప్రారంభించాలని, లేదంటే బహిష్కరిస్తామని ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో తీర్మానాలు చేసి సమావేశాన్ని చేపట్టారు. శుక్రవారం ఎంపీపీ ప్రమీళ అధ్యక్షతన, ఎంపీడీవో కమలాబాయి ఆధ్వర్యంలో సమావేశం సాగింది. ఉపాధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, చేతివృత్తుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్ హాజరయ్యారు. పశువులకు సరైన వైద్య సేవలందడం లేదని, తన రెండు ఆవులు చనిపోయాయని గడ్డంతండా పంచాయతీ సర్పంచి వాసుదేవనాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేయలేదని కొండాపురం ఎంపీటీసీ సునంద ఫిర్యాదు చేశారు. బూదిలి సమీపంలో బస్సులు ఆగకుండా వెళ్లిపోతున్నాయని పీఏసీఎస్ అధ్యక్షుడు శివశంకరరెడ్డి ఫిర్యాదు చేశారు. విద్యుత్తు, రెవెన్యూ, పీఆర్, సాంఘిక సంక్షేమ, నీటిపారుదల తదితర శాఖల అధికారులు హాజరుకాలేదు.

(c) eenadu

పుట్టపర్తి

• పుట్టపర్తి • ధర్మవరం • కదిరి • రాప్తాడు

న్యాయవాదులు విధుల బహిష్కరణ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా పత్తికొండ, చిత్తూరు జిల్లా పలమనేరులో న్యాయవాదుల పట్ల పోలీసుల తీరుకు నిరసనగా మూడురోజుల పాటు విధులు బహిష్కరిస్తున్నట్లు కదిరి బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. పత్తికొండ న్యాయస్థానంలో లొంగిపోవడానికి వచ్చిన నిందితుని కోర్టు ఆవరణ నుంచి లాక్కెళ్లిన పోలీసులు న్యాయవాదుల పట్ల అనుచితంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నట్లు బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు చౌదప్ప తెలిపారు. పలమనేరు బార్ అసోసియేషన్ సభ్యుడు ఉదయ్‌కుమార్‌పై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేయడానికి వ్యతిరేకంగా శనివారం ఆర్డీఓ కోర్టుతోపాటు ఈనెల 29, 30 తేదీల్లో విధులు బహిష్కరిస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు.

ఘనంగా వీరబాల దివస్

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే: చిన్న వయసులోనే దేశం కోసం ధర్మంవైపు నిలబడే వీరులను చరిత్ర ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని, వారి త్యాగాలు మరువలేనివని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాలలో వీర బాల దివస్‌ను ఘనంగా నిర్వహించారు. రైల్వే బాలుర ఉన్నత పాఠశాల, తాడిమర్రి ఉన్నత పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరిష్‌బాబు పాల్గొని కార్యక్రమంపై విద్యార్థులకు వివరించారు. **కదిరి:** పట్టణంలోని మాధవ గురుకులంలో శుక్రవారం వీరబాల దివస్ కార్యక్రమం నిర్వహించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరబాలలు జోరావర్ సింగ్, ఫతే సింగ్‌లకు నివాళి అర్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: తాడిమర్రి స్టేట్‌బ్యాంకు, ప్రభుత్వ ఆసుపత్రి వద్దనున్న డ్రైనేజీ కాలువలో మురుగు తొలగించలేదు. దుర్వాసన భరించలేకున్నాం. కాలువను శుభ్రం చేయాలి.
- శివారెడ్డి, నారాయణ, నాగార్జున

సమస్య: తాడిమర్రి చెరువు కట్ట వద్ద మార్గం వృక్షాలు ఇష్టారీతిన పెరిగున్నాయి. ఆ మార్గంలో పొలం పనులకు, నడకకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది.
- రాజశేఖర్, పీక్లా వలి, రైతులు

సమాధానం: కాలువను శుభ్రం చేయిస్తాం. చెరువు కట్ట వద్ద వృక్షాలను తొలగించి కట్టడి చేస్తాం. **(ఈ ప్రశ్నలకు తాడిమర్రి పంచాయతీ కార్యదర్శి రిజ్వాన్ సమాధానమిచ్చారు)**
- న్యూస్‌టుడే, తాడిమర్రి

సమస్య: తలుపుల పంచాయతీ ఎగువపేటకు తాగునీరు అందించే పైపులైన్ ఆర్యవైశ్య కళ్యాణ వాటిక సమీపంలో పగిలిపోవడంతో నీరు వృథాగా పోతుంది. మరమ్మతులు చేయించాలి.
- కాలనీవాసులు

సమాధానం: రెండ్రోజుల్లో మరమ్మతు చేపట్టి నీటి వృథాను అరికడతాం.
- రమణప్పనాయుడు, పంచాయతీ కార్యదర్శి
- న్యూస్‌టుడే, తలుపుల

ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్

భక్తులు, పర్యాటకులకు తీవ్ర ఇబ్బందులు

ఎస్‌బీఐ రహదారిలో నిలిపిన వాహనాలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వాహనాల పార్కింగ్‌కు సరైన స్థలం లేదు. ఎక్కడపడితే అక్కడ ఇష్టారాజ్యంగా వాహనాలను నిలుపుతున్నారు. దీంతో రాకపోకలకు భక్తులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో 40 వేల జనాభాతోపాటు సత్యసాయి మహాసమాధి దర్శనం, పనుల నిమిత్తం జిల్లా కార్యాలయాలకు వచ్చే ప్రజలతో ప్రధాన ప్రాంతాలు కిక్కిరిసిపోతున్నాయి. దీంతోపాటు వాహనాల రద్దీ పెరిగింది. పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధుల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ఇరుకు దారుల్లో ద్విచక్ర వాహనాలు, వివిధ వాహనాలు, ఆటోలు పాదచారులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు.

ఈ ప్రాంతాల్లో సమస్య

- పట్టణంలో ఆటోస్టాండ్ లేకపోవడంతో బస్టాండ్ వద్ద దాదాపు 400 ఆటోలను పార్క్ చేస్తున్నారు. ప్రయాణికులు, భక్తులను ఎక్కించుకునేందుకు గణేష్ ద్వారం, గోపుర ద్వారం వద్ద అడ్డంగా పెట్టేస్తున్నారు.
- స్థానిక సూపర్‌బజార్ నుంచి విద్యాగిరి వరకు ఒక భవనానికి కూడా పార్కింగ్ ప్రాంతాలు లేవు. దీంతో వాహనాలన్నీ రోడ్లపైనే ఉంచుతున్నారు.
- ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న బ్యాంకుల వద్ద ఖాతాదారులు రోడ్డుపైనే వాహనాలు, ద్విచక్ర వాహనాలను నిలిపి వెళ్తున్నారు.
- మార్టులు, హోటళ్లు, ఆసుపత్రులు, కిరాణ దుకాణాల వద్ద ఎక్కువగా ఈ సమస్య ఉంటోంది.

ప్రతిపాదనలు పంపాం

పుట్టపర్తి పట్టణంలో వాహనాల పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపాము. రెవెన్యూ, పోలీసుల సహకారంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపడుతున్నాం.
- క్రాంతికుమార్, కమిషనర్

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కొత్తపేట పురపాలక బాలిక ఉన్నత పాఠశాల హెచ్ఎం రామ్‌ప్రసాద్

విజేతలతో బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం నిర్మల్‌కుమార్

ప్రతిభ చూపారు... బహుమతులు పొందారు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్తపేట పురపాలక బాలిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జిపై నిర్వహించిన పరీక్షలో విద్యార్థులు ప్రతిభ చూపారు. యు.మాధురి ఏడో తరగతి, ఎం.రోజా తొమ్మిదో తరగతి, ఎస్.అల్ఫియా ఏడో తరగతి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల హెచ్ఎం రామ్ ప్రసాద్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుడు చంద్రమోహన్, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

- కొత్తపేట పురపాలక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో పదో తరగతి విద్యార్థులు పి.రామ్‌చరణ్, ఎస్.లీలాకృష్ణ, వివేక్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ఇన్‌ఛార్జి హెచ్ఎం నిర్మల్‌కుమార్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

బహిరంగ నోటీసు

నా క్లయింట్ బ్యాంకు అయిన కెనరా బ్యాంకు, సానేవారిపల్లి బ్రాంచ్ మేనేజర్ వారి సూచనల మేరకు వారి తరపున యావన్మందికి ప్రజలకు తెలియజేయడమేమనగా ముదిగుబ్బ మండలం, వడ్డుకింద తాండాలో, డోర్ నెం.3-5 లో జీవనం సాగించే వంకడోత్ మునిస్వామి నాయక్, S/o లేట్ V.గంగా నాయక్ క్రింద కనపరిచిన షెడ్యూల్ దాఖలా భూమిని ఆయకముగా ఉంచి గొర్రెల పెంపకం మరియు షెడ్డుకుగాను నా క్లయింట్ మేనేజరును సంప్రదించినాడు. సదరు భూముల విక్రయ పత్రముల అసలు పత్రాలు (Original sale deeds) 3863/1979, తేదీ 03-10-1979 మరియు 4493/1979, తేదీ 31-12-1979 అతనిచె 15-11-2025న పోగొట్టుకొనబడినవనియు మరియు SHO, పట్నం PS వారికి కంప్లైంట్ సహా ఇచ్చినాడనియూ అయినప్పటికీ లభించలేదని సదరు SHO, పట్నం PS వారు సర్టిఫికెట్ సహా ఇచ్చినారు అని తెలియజేసినారు. కావున సదరు పత్రములు ఎవరికైనా లభించిఉండిన యెడల సదరు దస్తావేజులు నాకు గాని, నా క్లయింట్ బ్యాంకుకు గాని, అందజేయవలసినదిగా కోరడమైనది మరియు ఎవరికైనను క్రింది కనపరిచిన ఆస్తిపై ఎలాంటి ఆక్షేపణలు, అభ్యంతరములు, క్లైములు, ఆయకములు, కోర్టు వ్యవహారములు ఉన్న యెడల వ్రాతపూర్వకముగా ఈ ప్రకటన తేదీ నుండి ఒక వారము దినముల లోపల అనగా 02-01-2026 లోగా వ్రాతపూర్వకంగా ఆధారములతో సహా తెలియజేయవలెను. లేనంతట ఎలాంటి ఆక్షేపణలు లేవని నా క్లయింట్ బ్యాంక్ సదరు వంకడోత్ మునిస్వామి నాయక్, S/o గాంగే నాయక్ గారికి కదిరి SRO నుండి పొందిన సర్టిఫైడ్ కాపీల ఆధారముగా మరియు ఇతర పత్రముల ఆధారంగా ఋణ సౌకర్యం కలుగజేయు ఉద్దేశంతో ఉన్నారని ఇందుమూలకంగా తెలియజేయడమైనది.

షెడ్యూల్

శ్రీ సత్యసాయి జిల్లా, ముదిగుబ్బ గ్రామము, **కొండగట్టుపల్లి గ్రామపొలమునకు** చెందిన భూముల వివరములు

1) Govt. Dry Sy. No. 412 Ac. 1-98 cents
2) Govt. Dry Sy. No. 413 Ac. 2-60 cents
3) Govt. Dry Sy. No. 416 Ac. 0-54 cents

పూర్తి విస్తీర్ణం Ac. 5-12 సెంట్లు

ఇందులకు చెక్కుబంది: తూర్పు : ఉలవల చెరువు, **పడమర :** పీరే నాయక్ జమీను, **ఉత్తరము:** జేమ్లా నాయక్ జమీను మరియు **దక్షిణము:** డి. చంద్ర నాయక్ భూమి.

నాగేళ్ల సత్యనారాయణ గుప్త, B.Sc., B.L.,
అడ్వకేట్. కదిరి. శ్రీ సత్యసాయి జిల్లా.
Cell: 9440017336, 7013412836

పెద్ద దిక్కును కోల్పోయి.. కుటుంబ పోషణ భారం

ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

కుమార్తెలతో లక్ష్మీదేవి

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామానికి చెందిన సూర్యనారాయణ బీఈడీ పూర్తి చేసి టీచర్ ఉద్యోగానికి సిద్ధమవుతున్నారు. బత్తలపల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. గత ఏడాది సెప్టెంబర్‌లో టెట్ పరీక్ష రాసి ఇంటికి చేరుకున్నారు. పరీక్ష బాగా రాశాను.. ఈసారి ఉపాధ్యాయ ఉద్యోగం తప్పకుండా సాధిస్తానని భార్య లక్ష్మీదేవికి చెప్పారు. తన ముగ్గురు ఆడపిల్లలతో సంతోషంగా రాత్రి భోంచేసి నిద్రించారు. అర్ధరాత్రి మూత్రవిసర్జనకు బయటకు వెళ్లగా ఉరుములు, మెరుపుల శబ్దానికి కుప్పకూలిపోయారు. భార్య ఇరుగుపొరుగు వారి సాయంతో ఆర్డీటీ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ మాట విన్న వెంటనే ఆరు నెలల గర్భిణీ అయిన లక్ష్మీదేవి ఆసుపత్రిలో కూలబడిపోయింది. భర్త టీచర్ ఉద్యోగం సాధిస్తే ఆడపిల్లలను ఉన్నతంగా చదివించి గొప్పగా బతుకుదామన్నా... ఆలోచనలతో సాగిన కలల కాపురాన్ని ఉరుములు, మెరుపులు ఛిద్రం చేశాయి.

పింఛనే ఆధారం

లక్ష్మీదేవికి నలుగురు ఆడపిల్లలు సంతానం. సొంత ఇల్లు లేదు. పిల్లలను పోషించే స్థోమత లేక ఇద్దరిని వసతిగృహంలో చేర్పించింది. ప్రభుత్వం నుంచి వచ్చే వితంతు పింఛనే కుటుంబానికి ఆధారం. ప్రభుత్వం నుంచి ఇల్లు, రుణం మంజూరు చేయించి ఆదుకోవాలని పలుమార్లు నాయకులను, అధికారులను కోరినా స్పందన లేదని లక్ష్మీదేవి వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఆమె కోరుతున్నారు.

శాంతిభద్రతల విషయంలో రాజీపడొద్దు

ఎమ్మెల్యేకు మొక్కను బహూకరిస్తున్న సీఐ శ్రీనివాసులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శాంతిభద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని, కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం పల్లె క్యాంపు కార్యాలయంలో సబ్ డివిజన్ పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు నమ్మకం కలిగేలా క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు పని చేయాలన్నారు. గ్రామాల్లో ఫ్యాక్షనిజం, రౌడీయిజం, మహిళలు, బాలికలపై అఘాయిత్యాలకు తావు లేకుండా చూడాలన్నారు. నియోజకవర్గంలో జూదం, మట్కా, వ్యభిచారం, బెట్టింగ్, సైబర్‌నేరాలను పూర్తిగా కట్టడి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, డీఎస్పీ విజయ్‌కుమార్, సీఐలు శ్రీనివాసులు, సురేష్, ఎస్సైలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

రామగిరి: మండలంలోని కుంటిమద్ది, పేరూరులో ఎరువుల దుకాణాలను రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ధర్మవరం ఆర్డీఓ మహేష్, వ్యవసాయశాఖ ఏడీఏ లక్ష్మనాయక్ శుక్రవారం మందుల దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం దుకాణాల యజమానులకు యూరియాను రైతులకు సక్రమంగా అందించాలని, కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాల్లో ఎరువులు ఈ పాస్ మిషన్, క్షేత్రస్థాయిలో నిల్వలు సమానంగా ఉండాలని తెలిపారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

నల్లమాడ, న్యూస్‌టుడే: నల్లమాడ సీఐగా శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పుట్టపర్తి డీసీఆర్‌బీ నుంచి ఇక్కడకు వచ్చారు. నల్లమాడలో పని చేస్తున్న నరేంద్రరెడ్డి పుట్టపర్తి డీసీఆర్‌బీకి బదిలీపై వెళ్లారు.

వివాహిత ఆత్మహత్య

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని దిగువపల్లి కుటాగుళ్లపల్లిలో కీర్తన(19) అనే వివాహిత శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండలంలోని కొర్తికోటకు చెందిన కీర్తనను దిగువపల్లికి చెందిన గణేష్‌కు ఇచ్చి ఏడాదిన్నర క్రితం వివాహం చేశారు. భర్త ఉపాధి కోసం బెంగళూరు వెళ్లగా ఆమె అత్తమామలతో కలిసి ఇంట్లో ఉంటోంది. ఉరి వేసుకున్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించేలోపే అప్పటికే మృతిచెందింది. అత్తింటివారి వేధింపుల కారణంగానే తమ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి తండ్రి తిమ్మన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

ద్విచక్ర వాహనానికి నిప్పు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని సున్నపుగుట్ట తండాలో రామచంద్రకు చెందిన ద్విచక్ర వాహనానికి గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఓ వ్యక్తి గమనించి వాహన యజమానికి తెలుపడంతో మంటలు ఆర్పివేశారు. బాధితుడు కదిరి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మహిళ మెడలో గొలుసు చోరీ

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని తమ్మిశెట్టివారిపల్లికి చెందిన గీతావాణి శుక్రవారం బీటీ క్రాస్ నుంచి స్వగ్రామానికి నడుచుకుంటూ వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు స్కూటీలో వచ్చి మెడలోని బంగారు పుస్తెల గొలుసును లాక్కెళ్లారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు నుంచి బస్సులో వచ్చిన ఆమె నడుచుకుంటూ వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. గొలుసు సుమారు 35 గ్రాములకుపైగా ఉంటుందని, బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చోదకుడికి రూ.10 వేలు జరిమానా

కదిరి పట్టణం: మద్యం తాగి కారు నడిపిన ఓ వ్యక్తికి కదిరి న్యాయస్థానం రూ.10 వేలు జరిమానా విధించినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు. కదిరి- మదనపల్లె రోడ్డులో పోలీసుల వాహన తనిఖీల్లో భాగంగా సదరు వ్యక్తి మద్యం తాగి కారు నడుపుతున్నట్లు బ్రీత్ అనలైజర్ ద్వారా ధ్రువీకరించినట్లు సీఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో పరికరాలు దగ్ధం

కొత్తచెరువు: కొత్తచెరువులోని రామాలయం వీధిలోని నివాసంలో విద్యుదాఘాతంతో మంటలు వ్యాపించి పరికరాలన్నీ కాలి బూడిదయ్యాయి. చిరు వ్యాపారంతో జీవనం సాగించే జగదీష్ భార్యా పిల్లలతో అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. వేడి నీళ్ల హీటర్ ఆన్‌చేసి మరిచిపోవడంతో కింద ఉన్న ప్లాస్టిక్ వస్తువులకు నిప్పంటుకుని ఇళ్లంతా మంటలు విస్తరించాయి. రిఫ్రిజరేటర్, టీవీతో పాటు ఇతర పరికరాలన్నీ కాలిపోయాయి. స్థానికులు ప్రమాదాన్ని గుర్తించి ఇంట్లో చిక్కుకున్న జగదీష్ భార్య, పిల్లలను తలుపులు తెరచి కాపాడారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

ఉచిత న్యాయసేవలపై అవగాహన

మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజశేఖర్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జైలుశిక్ష అనుభవిస్తూ, న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేని ఖైదీలు ఉచిత సేవలు పొందవచ్చని న్యాయమూర్తి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం కదిరి సబ్‌జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తి ఖైదీలకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. వంటగది, ఖైదీల బ్యారక్‌లను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడారు. శిక్ష ముగించుకుని బయటకు వెళ్లిన వారందరూ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. న్యాయమూర్తి వెంట జైలు సూపరింటెండెంట్ ఉమామహేశ్వరనాయుడు, న్యాయవాదులు లోకేశ్వర్‌రెడ్డి, నరసింహులు, సిరాజుద్దీన్, దశరథనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

'కార్మికుల హక్కులను విస్మరిస్తే సహించం'

మాట్లాడుతున్న జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి వారి హక్కులను కాలరాస్తే ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్ హెచ్చరిక చేశారు. సీఐటీయూ ఆల్‌ఇండియా మహాసభలు డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి 4 వరకు జరుగనున్నాయి. శుక్రవారం సీఐటీయూ నాయకులు పట్టణంలో జీపుజాతా ద్వారా మహాసభలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాంబశివ, ఉపాధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, మున్సిపాలిటీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ధర్మవరం బ్రాంచ్, ఫోన్ : 9154285303
ఆర్ ఎస్ రోడ్డు, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా - 515 671

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం)

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 యొక్క 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి **రూ.19,94,935/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే)** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా

ఋణగ్రహీతలు : 1. శ్రీ కె.సురేష్ బాబు, తండ్రి : కె.బాయన్న నివాస డోర్ నెం.5-157, బీసీ కాలనీ, బాసంపల్లి, సికె పల్లి,ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా 2. శ్రీ కక్కలపల్లి బాయన్న, నివాస డోర్ నెం.5-157, బీసీ కాలనీ, బాసంపల్లి, సికె పల్లి, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా - 515651, 3. శ్రీ నాంచారి సాయి చరణ్, తండ్రి : నాంచారి నారాయణ, నివాసం 12/683/1, అశోక్ నగర్, అనంతపూర్ - 515001

వార్లను కోరుతూ **తేది.16-07-2025** న డిమాండ్ నోటీసు జారీచేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ముఖ్యంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని చట్టము సందలి రూల్ 9 తో చదివే సదరు సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.22-12-2025** న స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **తేది.21-12-2025** నాటికి **రూ.20,96,263/- (అక్షరాల ఇరవై లక్షల తొంభై ఆరు వేల రెండు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)** మరియు తిరిగి చెల్లించే వరకు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

అనంతపురం జిల్లా - అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రెసిడెన్షియల్ ఏరియా లోని స్థలము సందలి వార్డ్ నెం : 4, కొత్తది : 8, ప్రస్తుతం : 12, టి.ఎస్ నెం.1993, ఎ.పైకి 0.021/2, హెచ్ ఎస్.01.10, ప్లాట్ నెం.3, డోర్ నెం.12-68, ఏఎస్‌సీటి నెం.1001017081.

హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.36, **పడమర :** ప్లాట్ నెం.36, **ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** ఖాజా మరియు ఇతరులు అమ్మిన భూమి.

కొలతలు : తూర్పు - పడమర : 30 అ॥లు లేదా 9.14 మీటర్లు, **ఉత్తరం - దక్షిణం :** రోడ్డు, **దక్షిణం :** 33 అ॥లు లేదా 10.06 మీటర్లు, దానిపై ఉన్న లేదా భవిష్యత్ లో నిర్మించబోయే భవనాలు మరియు నిర్మాణాలతో పాటు, భూమిలో నిర్మించబడిన ప్లాంట్ మరియు యంత్రాలు ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో నిర్మించబోయే రెండూ కలుపుకొని
పై ఆస్తి శ్రీ నాంచారి సాయిచరణ్ పేరున కలదు

తేది : 20.12.2025, ప్రదేశం : ధర్మవరం **సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా**

తెదేపా బలోపేతానికి కృషి

ఓబుళదేవరచెరువు: జిల్లా తెదేపా అధికార ప్రతినిధిగా తనను రెండోసారి ఎంపిక చేసినందుకు సోమశేఖర్ శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి నివాసంలో పల్లె రఘునాథరెడ్డిని కలిసి సన్మానించారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని సోమశేఖర్ అన్నారు.

ఎట్టకేలకు డ్రైనేజీ మూత ఏర్పాటు

పుట్టపర్తి పట్టణం: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి గ్రామ్ మసీదు వద్ద డ్రైనేజీపై మూత లేదని గురువారం 'ఈనాడు'లో 'ఆదమరిస్తే అంతే సంగతులు' శీర్షికన చిత్రకథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ సిబ్బంది శుక్రవారం డ్రైనేజీపై మూత ఏర్పాటు చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు

ఆర్డీవో కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ధర్మవరం, న్యూస్‌టుడే: రెవెన్యూ సేవల్లో వేగం పెంచి ప్రజల్లో శాఖ ప్రతిష్ఠను పెంచాలని జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మవరం తహసీల్దారు కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, పోతుకుంట గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దారు కార్యాలయంలో దస్త్రాలను పరిశీలించారు. గ్రామ సచివాలయాల్లో డిజిటల్ సహాయకుల ద్వారా దాఖలు చేయాల్సిన పౌరసేవల దరఖాస్తులను కొందరు వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు స్వయంగా పరిశీలిస్తున్నారని ఈ విధానం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోద యోగ్యం కాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వీఆర్వో, గ్రామ సర్వేయర్లపై చర్యలు తప్పవన్నారు. ఆర్డీవో మహేష్, తహసీల్దారు సురేష్‌బాబు పాల్గొన్నారు.

28న రామానుజన్ గణిత ప్రతిభా పరీక్ష

కదిరి, న్యూస్‌టుడే: ఈనెల 28న పట్టణంలోని ఎస్ఎంజేఎల్ డిగ్రీ కళాశాలలో శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్లు విశ్వం అడమిక్ డైరెక్టరు విశ్వచందన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ప్రతిభ చాటిన వారికి ప్రథమ బహుమతి రూ.15 వేలు, ద్వితీయ రూ.10 వేలు, తృతీయ బహుమతి రూ.5వేలతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తామని తెలిపారు. వివరాలకు 90004 89808 నంబరులో సంప్రదించాలని కోరారు.

ధర్మవరం పట్టణం: కేకు కోస్తున్న నాయకులు

కదిరి పట్టణం: నినాదాలు చేస్తున్న నాయకులు

సీపీఐ శతవసంతాల వేడుక

ధర్మవరం పట్టణం, కదిరి పట్టణం, తలుపుల, గాండ్లపెంట, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు ఆరోపించారు. సీపీఐ శతవసంతాల వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో జెండాను ఆవిష్కరించారు. కేకు కోసి మిఠాయిలు పంచుకున్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, నాయకులు రమణ, శ్రీనివాసులు, వెంకటనారాయణ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. కదిరిలోని సీపీఐ కార్యాలయం, బర్దన్ కాలనీలో, తలుపుల ప్రధాన కూడలిలో, గాండ్లపెంట మండలం రెక్కమానులో, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లిలో పార్టీ జెండాలను ఎగురవేశారు.

అయ్యప్ప ఆలయానికి రూ.లక్ష విరాళం

ధర్మవరం న్యూస్‌టుడే: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో అయ్యప్పస్వామి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి విజయ్‌కుమార్‌కు నగదు అందజేశారు.

పుల్లంపల్లిలో డీఎస్పీ విచారణ

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పుల్లంపల్లి గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా జరిగిన గొడవపై శుక్రవారం డీఎస్పీ హేమంత్‌కుమార్ విచారణ చేపట్టారు. గ్రామంలో పర్యటించి బాధితులతో మాట్లాడారు. వారు తెలిపిన వివరాలు నమోదు చేసుకున్నారు. ఎటువంటి గొడవలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్సై క్రిష్ణవేణికి సూచించారు.

మహాసభలు జయప్రదం చేయాలి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: డిసెంబరు 31 నుంచి జనవరి 4వతేదీ వరకు జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ కోరారు. శుక్రవారం కదిరి అంబేడ్కర్ కూడలిలో ఆయన జీపుజాతాను ప్రారంభించారు.

నెం. 47, ది. ధర్మవరం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, ధర్మవరం

డో.నెం. 20-61, బ్రాహ్మణవీధి, ధర్మవరం - 515671, శ్రీసత్యసాయి జిల్లా. Ph: 223038

అనుబంధం - 4 (రూల్ 8 (I))

స్థిరాస్తుల కొరకు స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చదువబడు సెక్షన్ 8(1) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ధర్మవరం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన స్వీకరణ తేది నుండి 30 రోజుల్లోగా దిగువ ఇచ్చిన రుణ మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ ప్రకటనను జారీ చేశారు.

వ. నెం.	అప్పు నెంబర్	అప్పుదారుని పేరు తండ్రి / భర్త పేరు, చిరునామా	ఆస్తి షెడ్యూలు	డిమాండ్ ప్రకటన 8 (I) తేది	బకాయి మొత్తం ఛార్జీలు అదనం
1	LT 10461	సురం శివకుమార్ S/o వెంకటరాముడు డో.నెం. 10-486, నాగులబావి వీధి, ధర్మవరం	**సరిహద్దులు:** తూ॥ బంధనాథం కుళ్లాయప్ప ఇల్లు, ప॥ వేల్పుల చంద్రాయుడు ఇల్లు, ఉ॥ రోడ్, ద॥ ఇల్లూరి నాగభూషణం ఇల్లు. **విస్తీర్ణం:** తూ॥ - ప॥ : 21 అడుగులు, ఉ॥ - ద॥ : 20 అడుగులు. S.Nos.: 469-2	20-12-2025	26-12-2025 తేది నాటికి రూ. 7,53,047/- ఛార్జీలు అదనం
2	LT 10570	కోళ్లమొరం రాజగోపాల్‌రెడ్డి S/o ఆదినారాయణరెడ్డి డో.నెం. 2/713, చంద్రబాబు నగర్, ధర్మవరం	**సరిహద్దులు:** తూ॥ రోడ్, ప॥ ఖాళీస్థలం, ఉ॥ రవీంద్రరెడ్డి ఇల్లు, ద॥ డి.రామచంద్ర స్థలం. **విస్తీర్ణం:** తూ॥-ప॥ 36 అడుగులు, ఉ॥-ద॥ 13.5 అడుగులు. 486 sq. feets, S.Nos.: 28	20-12-2025	26-12-2025 తేది నాటికి రూ. 5,67,964/- ఛార్జీలు అదనం
3	LT 10590	లేట్ గుంజర నరసింహులు S/o బీరప్ప గుంజర అనిల్‌కుమార్ S/o మాదవయ్య గుంజర గోవర్ధన్ S/o మాదవయ్య డో.నెం. 1/489-2 గూడ్స్‌షెడ్ కొట్టాలు, ధర్మవరం.	**సరిహద్దులు:** తూ॥ రోడ్, ప॥ సేమ్ సర్వే నెం. స్థలం ఉ॥ ప్లాట్ నెం. 15, ద॥ సేమ్ సర్వే నెం. స్థలం **విస్తీర్ణం:** తూ॥-ప॥ 43.5 అడుగులు, ఉ॥-ద॥ 27 అడుగులు 351 sq. feets, S.Nos.: 18	20-12-2025	26-12-2025 తేది నాటికి రూ. 5,14,824/- ఛార్జీలు అదనం

రుణగ్రహీత సదరు మొతాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని పైన ఇందులో వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 20-12-2025 తేదీన స్వాధీనము చేసుకున్నారని రుణ గ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలను జరపరాదని ముఖ్యముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించబడుచున్నారు. మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైన తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో పైన తెలిపిన మొత్తము ధర్మవరం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్, ధర్మవరం వారికి చెల్లించుటకు లోబడి ఉంటాయి. ధర్మవరం సబ్ రిజిస్ట్రేషన్ మరియు హిందూపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మరియు ధర్మవరం మునిసిపాలిటి పరిధిలలో పైన పూర్తిగా వివరించిన భవనం ఆస్తి మొత్తము.

తేది: 26-12-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: ధర్మవరం **ది. ధర్మవరం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, ధర్మవరం**

కారును ఢీకొన్న అంబులెన్స్ వాహనం

ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల దుర్మరణం

ప్రవీణ

చిన్నమండెం: కడప-బెంగళూరు ప్రధాన రహదారిలోని కేశాపురం చెక్‌పోస్టు వద్ద కారును ఖాళీగా వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ ఢీకొనడంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పూర్తి వివరాలు ఇలా.. వైఎస్సార్ కడప జిల్లా దేవుని కడపకు చెందిన ఒగురు ప్రవీణ(33), తనకల్లు మండలం వేపలపల్లెకు చెందిన గణేష్‌కు ఐదేళ్ల కిందట వివాహమైంది. వీరికి ధన్విత్(4), చక్రధర్(1) కుమారులు ఉన్నారు. దంపతులిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. ప్రవీణ తల్లి మాధవి వారికి తోడుగా ఉంటున్నారు. మాధవి, ప్రవీణ, ఇద్దరు చిన్నారులతో కలిసి అద్దె కారులో కడపకు బయలుదేరారు. వీరితోపాటు బ్రహ్మంగారి మఠం మండలం నరసన్నగారిపల్లెకు చెందిన శ్రీకాంత్‌యాదవ్ (30) ఎక్కారు. ఇతను బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తుండగా.. భార్య, పది నెలల కుమార్తె ఉన్నారు. వీరి కారును చిన్నమండెం మండలం కేశాపురం చెక్‌పోస్టు దగ్గర అంబులెన్స్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రవీణ మెడకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందింది. తీవ్రంగా గాయపడిన శ్రీకాంత్‌ను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. మాధవి, ఇద్దరు పిల్లలు, డ్రైవర్ మల్లారెడ్డిలకు గాయాలయ్యాయి. అంబులెన్స్ డ్రైవర్ రవీంద్రబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. హిందూపురం, కదిరి డివిజనల్ సహకార అధికారులు ఆదినారాయణ, జనార్ధన్, ధర్మవరం మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ కోన రవీంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రైతులు కంది పంటను దళారులకు విక్రయించి మోసపోకుండా సొసైటీ ద్వారా గిట్టుబాటు ధరకు విక్రయించుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. కార్యక్రమంలో ముదిగుబ్బ, రాళ్లఅనంతపురం, నల్లమాడ సొసైటీ సంఘం సీఈవోలు శ్రీనివాసులు, మహేష్‌బాబు, కేశవులు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి మనోహర్, భాజపా నాయకులు రామకృష్ణ, వైకుంఠవాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

యాదవ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, యాదవ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబరు 2025 శనివారం), రేపు (28 డిసెంబరు 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్ ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

దిశానిర్దేశం

ఇంటర్మీడియట్ తర్వాత ఏ కోర్సులు తీసుకుంటే విద్యార్థుల భవిష్యత్తు ఎలా ఉంటుంది.. ఏయే ప్రయోజనాలు కలుగుతాయనే అంశాలపై వక్తలు దిశానిర్దేశం చేశారు. శ్రీకాకుళం నగరంలోని చైతన్య కళాశాలలో 'దశ-దిశ' పేరుతో శుక్రవారం 'ఈనాడు-కేఎల్ విశ్వవిద్యాలయం' సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వివరాలు 10లో..

నాగావళి చెంతన.. చెత్త చింతన..!

జిల్లా కేంద్రంలో నాగావళి తీరం శైవక్షేత్రాల సమాహారంగా విరాజిల్లుతోంది. పురాతన శైవక్షేత్రాలు, పంచలింగక్షేత్రాలతో అలరారుతున్న ప్రాంతం వ్యర్థాలమయంగా మారుతోంది. తీరం పొడవునా చెత్తాచెదారమే దర్శనమిస్తోంది. గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వరాలయం వద్ద రేవు పరిస్థితిని చిత్రంలో చూడొచ్చు. అధికారులు స్పందించి పరిసరాలను శుభ్రం చేయించాలని భక్తులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

అరకొర నీరు.. ఆదిలోనే కన్నీరు..!

వరుస తుపాన్ల తాకిడికి ఇచ్ఛాపురం మండలంలోని భీమసముద్రం గెడ్డ పొంగిపొర్లింది. ఖరీఫ్‌లో దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపింది. రబీలోనైనా సాగు ఆశాజనకంగా సాగాలని రత్తకన్న సమీపంలో రైతులు పంట భూములను సిద్ధం చేసుకుంటున్నారు. భీమసముద్రం గెడ్డలో నీరు లేక.. బోరు ద్వారానే అష్టకష్టాలు పడుతూ చేనుకు ఇలా తడులు అందజేస్తున్నారు. రోజుకు 6 గంటలు మాత్రమే కరెంటు ఇస్తుండటంతో ఆ సమయంలోనే అందరూ అరకొరగా వచ్చే నీటినే వినియోగించుకుంటున్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

భూమికి స్వేచ్ఛ.. బాధితులకు సాంత్వన..!

'మీ చేతికి మీ భూమి' కార్యక్రమానికి విశేష స్పందన

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, కలెక్టరేట్, అర్బన్

శ్రీకాకుళం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన 'మీ చేతికి మీ భూమి- 22ఏ భూ స్వేచ్ఛ' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ వినతులు స్వీకరించారు. సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, డీఆర్వో లక్ష్మణమూర్తి, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

293 అర్జీలు.. 758 మందికి ఊరట..

బాధితురాలు భారతమ్మకు ధ్రువపత్రం అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే శంకర్

వైకాపా హయాంలో చేసిన రీ సర్వేలో నిషేధిత జాబితాలోకి చేరిన జిరాయితీ భూముల సమస్యల పరిష్కారానికి మండలాల వారీగా డెస్కులు కేటాయించారు. ఒక్కరోజులోనే మొత్తం 293 అర్జీలు రాగా.. రెవెన్యూ అధికారులు వాటిని నిశితంగా పరిశీలించారు. 758 మందికి చెందిన 61 అర్జీలను నిషేధిత జాబితా నుంచి తొలగించి బాధితులకు ధ్రువపత్రాలు అందజేశారు. తహసీల్దార్లపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. వచ్చిన అర్జీల్లో చాలా వరకు మండల స్థాయిలో పరిష్కరించదగినవేనని, నిర్లక్ష్యం వీడి పని చేయాలని స్పష్టం చేశారు.

మూడేళ్ల నుంచి తిరుగుతున్నా..

నాకు 29 సెంట్ల భూమి ఉంది. గత ప్రభుత్వం చేసిన రీ సర్వేలో అది 22ఏలోకి వెళ్లింది. మూడేళ్ల నుంచి తిరుగుతున్నా అధికారులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం సమస్యను పరిష్కరించడం ఆనందంగా ఉంది. – కొణతాల అప్పారావు, తోటపాలెం, ఎచ్చెర్ల మండలం

మేలు జరిగింది..

మేము జగన్నాథపురంలో స్థిరపడ్డాం. 20 సెంట్లు స్థిరాస్తిని కొనుక్కున్నాను. ఆ భూమిని గత ప్రభుత్వం 22ఏ జాబితాలో చేర్చడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. మంత్రి అచ్చెన్నాయుడు జోక్యం చేసుకుని నిషేధిత జాబితా నుంచి తొలగించడంతో మేలు జరిగింది. – రామ్ నివాస్, జగన్నాథపురం, కోటబొమ్మాళి

పేదింటి బిడ్డలు మెరిశారు..!

జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో సత్తా

కేరళలో జరిగిన జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో సిక్కోలు క్రీడాకారులు సత్తా చాటారు. ఈ నెల 22 నుంచి 26 వరకు జరిగిన పోటీల్లో రాష్ట్ర జట్టు సభ్యులుగా పాల్గొని అదరగొట్టారు పలాసకు చెందిన నెయ్యిల దివ్య, కొరికాన జయంత్. మిక్స్‌డ్ డబుల్స్, బాలబాలికల విభాగాల్లో కాంస్య, రజత పతకాలు సాధించారు. వీరిద్దరూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నారు. టెన్నికాయిట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా టెక్నికల్ కమిటీ ఛైర్మన్ కె.ఎన్.వి.సత్యనారాయణ, జట్టు మేనేజరు పి.తవిటయ్య విజేతలను అభినందించారు. – న్యూస్‌టుడే, పలాస క్రీడలు

● **జయంత్** తండ్రి ధనుంజయ్ తాపీ మేస్త్రి. తల్లి సావిత్రి జీడి పరిశ్రమలో కార్మికురాలు. మిక్స్‌డ్ డబుల్స్‌లో కర్ణాటక, మహారాష్ట్ర క్రీడాకారులపై పై చేయి సాధించి.. కాంస్య పతకం దక్కించుకున్నాడు. బాలుర జట్టులోనూ రాణించి మరో కాంస్యాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు.

● **దివ్య** తల్లిదండ్రులు నాగేష్, సావిత్రి తోపుడు బండిపై వ్యాపారం చేస్తుంటారు. గతేడాది వజ్రపుకొత్తూరులో జరిగిన స్టేట్ మీట్‌లో తొలిసారి ఆడింది. సొండిపూడిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కేరళ నేషనల్స్‌కు ఎంపికైంది. అక్కడ మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకం, బాలికల జట్టులో కీలకంగా వ్యవహరించి కాంస్య పతకాలను ఖాతాలో వేసుకుంది.

పండగ చేద్దాం.. లోటుపాట్లు లేకుండా..!

రథసప్తమి ఉత్సవాలపై నేడు ప్రజాభిప్రాయ సేకరణ

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

అరసవల్లి సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఏటా రథసప్తమి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తుల భారీగా తరలివస్తారు. కూటమి ప్రభుత్వం గతేడాది నుంచి వేడుకలను రాష్ట్ర పండగగా నిర్వహిస్తోంది. ఎంత కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేసినా కొన్ని లోపాల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వాటిని సరి చేసుకుంటే అందరూ సంతృప్తి చెందేలా కార్యక్రమం జరిపించవచ్చని యంత్రాంగం భావిస్తోంది. అందులో భాగంగా శనివారం శ్రీకాకుళం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో సాయంత్రం 4 గంటలకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గత అనుభవాలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేక కథనం..

జరిగిందేంటి..

● రథసప్తమి రోజున ప్రముఖులు వచ్చే సమయంలో రూ.500, వీఐపీ క్యూలైన్లు నిలిపివేస్తుండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

● దాతలు, బ్యాంకు ద్వారా విక్రయించే టికెట్లను కలర్ జిరాక్స్‌లు తీస్తున్నారు. క్యూలైను ప్రారంభంలో ఉండే సిబ్బంది వాటన్నింటినీ చించకుండా వేరేవారికి ఇస్తున్నారు.

● కళింగ రహదారి పెద్దతోట ప్రాంతంలో ప్రసాదాల కౌంటర్ ఏర్పాటు చేశారు. తయారీ కేంద్రం నుంచి అక్కడి ప్రసాదాలు తీసుకురావడంలో ఇబ్బందులు తలెత్తాయి. దీంతో పాటు ఒక్క కౌంటరే ఉండటంతో ఖాజీపేట, వప్పంగి వైపు వెళ్లే భక్తులు ప్రసాదాలు తీసుకోలేకపోయారు.

ఏం చేయొచ్చు..

★ భక్తులు ఎక్కువ సేపు నిరీక్షించకుండా ఏర్పాట్లు చేస్తే ఆ రెండు క్యూలైన్లలో ఉండేవారికి ఇబ్బందులు తీరుతాయి.

★ రూ.100, 500, వీఐపీ టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించి.. ప్రవేశ సమయంలో స్కాన్ చేస్తే అవకతవకలకు ఆస్కారం ఉండదు. టికెట్ చించారో.. లేదో.. వీలైతే క్యూలైన్ మధ్యలో మరోసారి పరిశీలించొచ్చు. క్యూలైన్ల ప్రారంభం దగ్గర నిఘా కెమెరాలు, పర్యవేక్షణ ఉంచాలి.

★ భక్తులు వెళ్లే మార్గాల్లో ఆలయానికి కొంత దూరంగా ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేయాలి. కేశఖండనశాల, తాత్కాలిక స్నానపు గదులు, మరుగుదొడ్లు, చెప్పులు భద్రపరుచుకునే కౌంటర్లు సైతం మూడు మార్గాల్లో ఉండేలా చూడాలి.

క్యూలైన్ల వద్ద ఇబ్బందులను తెలుసుకుంటున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ (పాతచిత్రం)

ఇంకా ఏంటంటే..

★ భక్తులు చరవాణులను ఆలయంలోకి తీసుకువెళ్లినా సిగ్నల్స్ రాకుండా జామర్లు ఏర్పాటు చేయాలి.

★ తాగునీరు, పారిశుద్ధ్యం, బందోబస్తు, వైద్య సేవల విషయంలో ముందస్తు ప్రణాళిక ఉండాలి.

★ ఈ ఏడాది తొలిసారి ఉత్సవాలను ఏడు రోజులు నిర్వహించనున్నారు. మొక్కుబడిగా కాకుండా ప్రతి విషయంలోనూ పకడ్బందీగా ఉంటేనే సులువుగా విజయవంతం చేయొచ్చనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

★ ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖలతో పాటు నగరపాలక సంస్థ సమన్వయంతో పని చేయాలి.

★ ప్రతి క్యూలైన్‌లో మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేయడంతో పాటు పర్యవేక్షణకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలి.

★ అనుమానాస్పద వ్యక్తులు వచ్చినట్లు గుర్తించినా, ప్రమాదకర వస్తువులు తీసుకువెళ్తున్నట్లు మెటల్ డిటెక్టర్ ద్వారా సంకేతాలొస్తే వెంటనే క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.

నేడు దిశ సమావేశం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఉదయం 10.30 గంటలకు జిల్లా అభివృద్ధి సమన్వయం, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో డి.సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. సంబంధిత సభ్యులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఈ-చలానా తెలుసుకుందామా..!

కొత్తగా వాట్సప్ గవర్నెన్స్‌లో సేవలు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం, ఇచ్ఛాపురం

ప్రభుత్వ సేవలు పొందడం రోజురోజుకీ సులభతరమవుతోంది. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా వాట్సాప్ గవర్నెన్సు(మన మిత్ర)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దాని ద్వారా ఒక్క క్లిక్‌తోనే బోలెడు సేవలందుకోవచ్చు. తాజాగా పోలీసు సేవలను కూడా అందులో చేర్చింది. వాహనాల ఈ-చలానా వివరాలు చూసుకునే వెసులుబాటుతో పాటు ఆన్‌లైన్‌లోనే చెల్లింపులు జరుపుకొనే అవకాశం కల్పించింది.

● రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్ సేవలకు 95523 00009 నంబరును అందుబాటులోకి తెచ్చింది. దానికి హాయ్ అని మెసేజ్ చేస్తే మన మిత్ర వాట్సప్ గవర్నెన్సు వస్తుంది.

● టీఈ అని నమోదు చేస్తే తెలుగు భాషలోకి మారుతుంది. దాని కింద భాగంలో ఉన్నవాటిల్లో పోలీసు సేవలను ఎంచుకోవాలి.

● ఎఫ్ఐఆర్, ఎఫ్ఐఆర్ స్థితి, ఈ-చలానా అనే మూడు ఐచ్ఛికాలు వస్తాయి.

● అందులో ఈ-చలానాలోకి వెళ్లి వాహనం నంబరును నమోదు చేస్తే బకాయిలు కనిపిస్తాయి. వాటిని ఆన్‌లైన్‌లోనే చెల్లించవచ్చు.

● చెల్లింపులు పూర్తయిన తర్వాత రసీదు కూడా పొందొచ్చు. ఒక వేళ బకాయిలు లేకపోతే లేనట్లు చూపిస్తుంది.

పరివాహన్‌లోనూ..

నిబంధనలను ఉల్లంఘించిన వాహన చోదకులపై రవాణా శాఖ కూడా అపరాధరుసుం విధిస్తుంది. వీటిని ప్రత్యేకంగా పరివాహన్ సేవ అనే వెబ్‌సైట్లో చూడొచ్చు. https://parivahan.gov.in వెబ్‌సైట్ లోకి వెళ్లి ఈ-చలానా పేమెంట్‌పై క్లిక్ చేసి.. వాహనం నంబరు నమోదు చేయాలి. ఆ తర్వాత రవాణా, పోలీసు శాఖలు విధించిన అపరాధ రుసుంలు కనిపిస్తాయి. అక్కడే 'పేమెంట్' ఆప్షన్ లోకి వెళ్లి సొమ్ము కట్టేయొచ్చు.

సదరం ధ్రువపత్రాల అక్రమాలపై విచారణ

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది క్రమశిక్షణ పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి కల్యాణబాబు హెచ్చరించారు. నరసన్నపేట ప్రాంతీయ ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో పలువురు వైద్యులు, సిబ్బంది గైర్హాజరయ్యారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరం ధ్రువపత్రాలకు సంబంధించి వెలుగు చూసిన అక్రమాలపై సమగ్రంగా దర్యాప్తు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనుబాబు ఉన్నారు.

గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అంతా సమన్వయంతో ముందుకు సాగాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 115 గంజాయి హాట్ స్పాట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పురపాలక, పంచాయతీ అధికారులను ఆదేశించారు. నాగావళి తీర ప్రాంతాల్లో నిఘా కోసం నిరంతరాయంగా తనిఖీలు నిర్వహిస్తూ డ్రోన్లు, స్నిఫర్ డాగ్స్ సాయంతో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. 31 మంది మాస్టర్ ట్రైనర్లు యువతను చైతన్యపరుస్తారన్నారు. ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం సదస్సులు నిర్వహించాలన్నారు. ఔషధ దుకాణాల్లో నిద్ర మాత్రలు, మత్తు కలిగించే మందులు వైద్యుల చీటీ లేకుండా ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఆసుపత్రిలోని వ్యసన విముక్తి కేంద్రంలో సేవలు పకడ్బందీగా అందేలా చూస్తామన్నారు. కేంద్ర రెవెన్యూ ఇంటెలిజెన్స్ డీడీ పూజా రాణి పుండ్కర్ మాట్లాడుతూ నిషేధిత పదార్థాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి కట్టడికి తీసుకుంటున్న చర్యలపై నివేదికలు పరిశీలించారు. డీఆర్వో లక్ష్మణమూర్తి, జిల్లా రవాణాధికారి విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీల ఏర్పాటుకు 52 ప్రతిపాదనలు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రస్తుతం 912 పంచాయతీలుండగా కొత్తగా మరో 52 ఏర్పాటుకు డీపీవో కార్యాలయ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జనాభా ప్రాతిపదికన తమ గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించాలంటూ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ దస్త్రాన్ని కలెక్టర్‌కు నివేదించనున్నారు. ఆయన పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల నాటికి కొత్తవి ఏర్పాటయ్యే అవకాశం ఉందని సమాచారం. నిబంధనలకు అనుగుణంగా నూతన పంచాయతీల ప్రతిపాదనలను కలెక్టర్‌కు నివేదించనున్నట్లు డీపీవో కె.భారతీసౌజన్య తెలిపారు.

బాలల సృజన భళా ఆవిష్కరణ..!

ఇద్దరు బాలలు మేధస్సుకు పదును పెట్టారు. దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి.. అద్భుతమైన ఆవిష్కరణలకు ప్రాణం పోశారు. పాఠశాల, మండల, జిల్లాస్థాయిలో మాదిరిగానే రాష్ట్రస్థాయిలోనూ మంచి ప్రతిభ కనబరిచారు. జనవరిలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. – న్యూస్‌టుడే, సోంపేట, టెక్కలి పట్టణం

చుట్టుకొలత.. సులభంగా తెలిసేలా..

● ఇళ్లు, గోదాంలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి లోపల స్థల చుట్టుకొలత, ఘన పరిమాణం వంటివి చరవాణి ద్వారానే తెలుసుకునే పరికరాన్ని తయారు చేశాడు. అత్యాధునిక సెన్సార్లు, ఇతర పరికరాలు అమర్చి సులభంగా కొలతలు తీసేలా తీర్చిదిద్దాడు. విద్యార్థి తండ్రి దుంపల చిన్నాజీవర్మ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా, తల్లి మాధురి సచివాలయం కార్యదర్శిగా పని చేస్తున్నారు. నిర్మాణ రంగంలో కార్మికులకు ఈ పరికరం బాగా ఉపయోగపడుతుందని, వచ్చే నెల జరగనున్న పోటీల్లో ప్రాజెక్టులు కృత్రిమ మేధ(ఏఐ)ను జోడించి మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతానని కృష్ణవర్ధన్ చెబుతున్నాడు.

● విద్యార్థి: దుంపల కృష్ణవర్ధన్
● తరగతి: 8
● పాఠశాల: ఆదర్శ పాఠశాల, సోంపేట
● ప్రాజెక్టు: స్మార్ట్ స్కానర్

రద్దీ పెరిగితే అప్రమత్తం చేసేలా..

● విద్యార్థి: ఎన్.కౌశిక్ ఆచారి
● తరగతి: 9
● పాఠశాల: జడ్పీహెచ్ఎస్, పోలవరం, టెక్కలి మండలం
● ప్రాజెక్టు: రియల్ టైం విజిటర్ కౌంటర్ అండ్ డెన్సిటీ అలర్ట్ సిస్టమ్

● కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో గత నెల జరిగిన తొక్కిసలాట ఘటన నుంచి ఈ ప్రాజెక్టు పురుడు పోసుకుంది. దీని తయారీలో రెండు సెన్సార్లు, కమాండ్ బోర్డు, బజర్, ఇండికేటర్‌ను వినియోగించారు. కేవలం రూ.700తో తయారుచేశారు. ఎక్కడైనా జనాల రద్దీ ఉన్న ప్రాంతాల్లో ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాల్లో సెన్సార్లను అమర్చి.. వాటిని కమాండ్ బోర్డుకు అనుసంధానిస్తే సందర్శకుల సంఖ్య డిస్ ప్లే బోర్డుపై వస్తుంది. పరిమితికి మించి జనం వస్తే రెడ్ లైట్ వెలిగి బజర్ మోగుతుంది. వెంటనే పోలీసులు, నిర్వాహకులు అప్రమత్తమయ్యేందుకు వీలు కలుగుతుంది.

విద్యార్థి తండ్రి శేఖర్ కార్పెంటర్, తల్లి శాంతి గృహిణి. ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి తోడ్పాటుతో ప్రాజెక్టు రూపొందించానని, భవిష్యత్తులో శాస్త్రవేత్త కావడమే తన లక్ష్యమని విద్యార్థి చెబుతున్నాడు.

భరోసా ఇదేనా.. భరించాల్సిందేనా..?

ట్రిపుల్ ఐటీలో వేధింపులపై విచారణతో సరి

చర్యలు తీసుకోకపోవడంపై విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తి

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) పరిధిలోని ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో విద్యార్థినులపై వేధింపుల ఘటన ఇటీవల కలకలం రేపింది. అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిపై బాధితులు నేరుగా ఆర్జీయూకేటీ కులపతి, ఉప కులపతి, రిజిస్ట్రార్, డైరెక్టర్లకు మెయిల్స్ ద్వారా ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే.

ఆ తర్వాత రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ఉన్నతాధికారులు ఈ నెల 17న క్యాంపస్‌ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. వేధింపులపై విచారణ చేపట్టేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించారు. ఆ సభ్యులు రెండు రోజుల పాటు క్యాంపస్‌లోనే ఉండి అన్ని వివరాలు సేకరించారు. వారు అడిగిన ప్రకారం విద్యార్థినులు వాట్సప్ మెసేజ్‌లు, వాయిస్ రికార్డులు, ఇతర ఆధారాలు అందజేశారు. అయినప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంతో విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

★ బోధనా సిబ్బందిలోనే మరొకరు మిడ్ మార్కులు తక్కువగా వస్తాయనే సందేహం ఉంటే చెప్పాలని ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని కమిటీ సభ్యులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

★ ఓ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నలుగురు విద్యార్థినులను తరచూ వేధిస్తున్నాడు. ఇటీవల వారితో కలిసి ఓ గదిలో హ్యాపీ వాలంటైన్స్ డే పేరిట కేక్ కోసి.. హడావుడి చేశాడు. ఈ విషయాన్ని ఆ విద్యార్థినులు కమిటీ సభ్యులకు తెలిపినట్లు సమాచారం.

★ కొందరు భద్రతా సిబ్బంది సైతం అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదులు వెళ్లాయి. విద్యార్థినుల ఫోన్లు బాగు చేయిస్తామని చెప్పి వేధించినట్లు ప్రచారం జరుగుతోంది.

అక్కడి సంస్కృతి ఇక్కడికి..

శ్రీకాకుళం క్యాంపస్‌కు చెందిన ఇంజినీరింగ్-3, 4 సంవత్సరాల విద్యార్థినులు, బోధనా సిబ్బంది ఈ ఏడాది నూజివీడు నుంచి ఇక్కడికి వచ్చారు. అప్పటి నుంచి వేధింపులు పెరిగాయని, అక్కడి సంస్కృతిని ఇక్కడ కొనసాగిస్తున్నట్లు చెబుతున్నారు. దీనికి తోడు శ్రీకాకుళం క్యాంపస్‌లో అధికారులు, అధ్యాపకులు గ్రూపులుగా ఏర్పడి పరస్పర ఆరోపణలు చేసుకోవడంతో పరిస్థితి రోజురోజుకూ గందరగోళంగా మారుతోంది. విద్యార్థినుల ఫిర్యాదులపై విచారణ కమిటీ నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులు బాధ్యులపై చర్యలు తీసుకొంటారని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూస్తామని అకడమిక్ డీన్ డాక్టర్ ఎం.శివరామకృష్ణ తెలిపారు

★ మరో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇటీవల విచారణ జరగక ముందు రోజు విద్యార్థినులతో మాట్లాడి తమపై వ్యతిరేకంగా చెప్పొద్దని సూచించడంతో పాటు వారి సంతకాలు సైతం తీసుకున్నారని, విచారణ కమిటీకి ఇచ్చిన ఫిర్యాదుల్ని బయట పెడితే చర్యలు తప్పవని క్యాంపస్‌లోని ఓ ఉన్నతాధికారి విద్యార్థినులకు హెచ్చరించినట్లు చర్చ నడుస్తోంది.

కుప్పకూలిన అక్విడెక్టు

పోలాకి ఓపెన్‌హెడ్ కాలువపై వంశధార పరిధిలోని 11ఆర్.కిల్లాం కాలువకు చెందిన అక్విడెక్టు కూలిపోయింది. నీరు వృథాగా పోతుండటంతో నరసన్నపేట, పోలాకి మండలాల్లోని మాకివలస, గోపాలపెంట, కిల్లాం, పోతయ్యవలస, మబగాం, వనితమండలం తదితర గ్రామాల్లో 6 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరా నిలిచిపోయింది. వారం రోజులకు ముందే దీనిపై హెచ్చరించినా అధికారులు పట్టించుకోక పోవడంతో అక్విడెక్టు కూలిపోయిందని రైతులు వాపోతున్నారు. దీన్ని 2008లో నిర్మించారు. ఈ విషయాన్ని వంశధార ఈఈ మురళీ మోహనరావు వద్ద ప్రస్తావించగా, పునర్నిర్మాణానికి రూ.20 లక్షల ఉపాధి నిధులతో అంచనాలు రూపొందిస్తున్నామన్నారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట

(c) eenadu

బౌలర్ల జోరు..బ్యాటర్ల హుషారు

మూడో రోజు ఉత్కంఠగా ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నమెంట్

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రాగోలు జెమ్స్ జనరల్ మేనేజర్ డా. దన్నాన ప్రవీణ్‌కుమార్

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ -2025' క్రికెట్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. ఆల్ రౌండర్లు బ్యాటింగ్, బౌలింగ్‌లోనూ రాణిస్తూ జట్టు విజయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో మూడో రోజు (శుక్రవారం) పోటీలను రాగోలు జెమ్స్ జనరల్ మేనేజర్ డా. దన్నాన ప్రవీణ్‌కుమార్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈనాడు' సంస్థలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిభ కనబరచాలని సూచించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

హోరాహోరీగా సాగుతున్న ఆట

నువ్వా..నేనా

విజయం సాధించిన శ్రీ సాయి దంత వైద్య కళాశాల జట్టు

శ్రీకాకుళం శ్రీ సాయి దంత వైద్య కళాశాల, హిరమండలం శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ నువ్వా.. నేనా అన్నట్లు సాగింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీ సాయి దంత వైద్య కళాశాల జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 100 పరుగులు సాధించింది. రామేశ్వరి కళాశాల జట్టు చివరి బంతి వరకు పోరాడి గట్టి పోటీనిచ్చినా 4 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఓపెనర్ బ్యాట్స్‌మెన్ వంశీ 46 పరుగులు చేసినా ఫలితం లేకపోయింది.

ఆర్జీయూకేటీ అదరహో

విజయం సాధించిన ఎచ్చెర్ల ఆర్జీయూకేటీ జట్టు

ఎచ్చెర్ల ఆర్జీయూకేటీ, ఎచ్చెర్ల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్జీయూకేటీ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసింది. శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల జట్టు 49 పరుగులకే ఆలౌటైంది.

నేడు సెమీస్ పోటీలు : 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ -2025' క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మూడు రోజుల నుంచి జరుగుతున్న పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి. శనివారం ఈ పోటీలు జరగనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV
Organised by ఈనాడు

27.12.2025 నేడు

శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) మైదానంలో (సీనియర్స్)

★ **ఉదయం 8:30 గంటలకు:** ఐతమ్ కాలేజ్ (టెక్కలి) V/s శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎచ్చెర్ల)

★ **ఉదయం 10:30 గంటలకు:** మహేంద్ర డిగ్రీ కాలేజ్, (పాతపట్నం) V/s శ్రీ శివానీ ఇంజినీరింగ్ కాలేజ్ (చిలకపాలెం)

★ **మధ్యాహ్నం 12:30 గంటలకు:** ఆర్.జి.యు.కె.టి (ఎచ్చెర్ల) V/s ఐతమ్ కాలేజ్ (టెక్కలి) లేదా శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎచ్చెర్ల)

శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల(చిలకపాలెం) మైదానంలో(జూనియర్స్)

★ **ఉదయం 8:30 గంటలకు:** ఐతమ్ కాలేజ్ (టెక్కలి) V/s గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ (రణస్థలం)

★ **ఉదయం 10:30 గంటలకు:** శ్రీ రామ జూనియర్ కాలేజ్ (హిరమండలం) V/s పద్మావతి జూనియర్ కాలేజ్ (నరసన్నపేట)

★ **మధ్యాహ్నం 12:30 గంటలకు:** ఆర్.జి.యు.కె.టి (ఎచ్చెర్ల) V/s ఐతమ్ కాలేజ్ (టెక్కలి) లేదా గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ (రణస్థలం)

శ్రీ శివానీ భారీ గెలుపు

చిలకపాలెం శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల, శ్రీకాకుళం హెచ్‌పీఎన్ డిగ్రీ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 153 పరుగులు సాధించింది. హెచ్‌పీఎన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేయగలిగింది. శ్రీ శివానీ జట్టు 94 పరుగుల భారీ ఆధిక్యంతో విజయం సాధించింది. 2 ఓవర్లలో 7 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిన సీహెచ్ శరత్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల జట్టు విజయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

సీహెచ్ శరత్

హోరాహోరీ..

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ -2025' క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో భాగంగా ఎచ్చెర్ల మండలం చిలకపాలెం సమీపంలోని శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లు హోరాహోరీగా సాగాయి.

విజేతగా నిలిచిన రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు

రణస్థలం జట్టు విజయం..

రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీకాకుళం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్ణీత 10 ఓవర్లలో 64 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 8.5 ఓవర్లకే 65 పరుగులు చేసి విజయం సాధించింది.

ఐతమ్ సత్తా

విజేతగా నిలిచిన ఐతమ్ కళాశాల జట్టు

రణస్థలం పీవీఆర్ కౌముది జూనియర్ కళాశాల, టెక్కలి ఐతమ్ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన కౌముది జూనియర్ కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఐతమ్ కళాశాల జట్టు నిర్ణీత ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కౌముది జూనియర్ కళాశాల జట్టు 54 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయి ఓటమి పాలైంది. ఐతమ్ కళాశాల జట్టు సభ్యుడు ఎ.పవన్ (29 పరుగులు), నాలుగు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

ఎ.పవన్

పద్మావతి జూనియర్ కళాశాల విజయకేతనం

గెలుపొందిన పద్మావతి జూనియర్ కళాశాల జట్టు

చిలకపాలెం శ్రీ శివానీ పాలిటెక్నిక్ కళాశాల, నరసన్నపేట పద్మావతి జూనియర్ కళాశాల జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన పద్మావతి జూనియర్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పద్మావతి జూనియర్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 57 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీ శివానీ పాలిటెక్నిక్ కళాశాల జట్టు 8.5 ఓవర్లకు అన్ని వికెట్లు కోల్పోయి 47 పరుగులు చేసి ఓటమి పాలైంది.

పేదల అభ్యున్నతికి ఆవిర్భవించిన జెండా

సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: త్యాగాలు, పోరాటాలు, సిద్ధాంతాల పునాదిపై సీపీఐ 100 ఏళ్లు పూర్తి చేసుకుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ తెలిపారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని క్రాంతి భవన్‌లో శుక్రవారం సీపీఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఆవిర్భవించిన జెండా ఎర్రజెండా అని వ్యాఖ్యానించారు. వందేళ్లలో ఎన్నో పోరాటాలు చేసి ఎందరికో భూములు పంచిపెట్టిన ఘనత సీపీఐదేనని కొనియాడారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.సంతోష్, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకుడు సీహెచ్ గోవిందరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్యాలరావు, తిరుపతిరావు, సహాయ కార్యదర్శి డి.కిరణ్, పురపాలక కార్మికుల సంఘ కార్యదర్శి అప్పలరాజు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు శాస్త్రీయ చర్యలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు శాస్త్రీయ చర్యలు చేపట్టాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్ స్పాట్ల వద్ద రక్షణ చర్యలు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. గత రెండేళ్లతో పోల్చితే జిల్లాలో ప్రమాదాల సంఖ్య, ప్రాణనష్టం కొంతమేర తగ్గుముఖం పట్టడం సానుకూల పరిణామమన్నారు. 2023లో 810 ప్రమాదాలు చోటుచేసుకోగా 2024లో 889 జరిగాయని తెలిపారు. 2025 డిసెంబరు 25 నాటికి 669 చోటు చేసుకున్నాయని చెప్పారు. గత రెండేళ్ల గణాంకాలు పరిశీలిస్తే ఘోర ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు. గతంలో 281 కాగా ప్రస్తుతం 245 నమోదయాయన్నారు. క్షతగాత్రుల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. జనవరి నెలను రహదారి భద్రత మాసంగా కేంద్రం నిర్ణయించిందని.. దీనికి అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. డీఆర్వో లక్ష్మణమూర్తి, జిల్లా రవాణా అధికారి విజయసారథి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	160	275	295

ఛాలెంజింగ్‌గా నిలిస్తే ఉత్తమ భవిష్యత్తు..

- ఇంజినీరింగ్‌లో కోర్సు, కళాశాల ఎంపిక కీలకమే
- 'ఈనాడు'-'కేఎల్ విశ్వవిద్యాలయం' ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు

సదస్సుకు హాజరైన విద్యార్థులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలే తప్ప బానిస కాకూడదు. భవిష్యత్తుకు ఉపయోగపడేలా సద్వినియోగం చేసుకోవాలి' అని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'ఈనాడు'-'కేఎల్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం' సంయుక్తంగా శ్రీకాకుళం నగరంలోని శ్రీచైతన్య కళాశాలలో శుక్రవారం దశ-దిశ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్‌లో కోర్సులు, కళాశాల ఎంపిక, ఆ తర్వాత ఉపాధి అవకాశాలకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. నైపుణ్యాలు పెంపొందించుకుని ఛాలెంజింగ్‌గా ఉంటే సత్ఫలితాలు సాధించొచ్చని సూచించారు. శ్రీకాకుళం 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషావలి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు వివిధ అంశాలు వివరించారు.

★ అనంతరం లక్కీడ్రా తీశారు. విద్యార్థులు యశస్విని, తేజేశ్వరరావు గెలుపొందారు. వారికి అతిథులు స్మార్ట్ వాచ్‌లు అందజేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో అతిథులు

సమయపాలన చాలా ముఖ్యం

జీవితంలో ఇంటర్ విద్య చాలా కీలకమైంది. ఈ సమయాన్ని వృథా చేస్తే జీవిత దశ మారిపోతుంది. ఎవరైతే బాగా చదువుకుంటారో వారి దశ-దిశ మారిపోతాయి. సరైన నిర్ణయం తీసుకుని ముందడుగు వేయాలి. విద్యార్థుల ఆలోచనా విధానం మారాలి. వ్యక్తిగత క్రమశిక్షణ, స్వతహాగా నేర్చుకునే మనస్తత్వం ఉండాలి. మీపై మీరు నమ్మకం ఉంచి లక్ష్యంపై గురిపెడితే భవిష్యత్తుకు తిరుగుండదు. ఇంజినీరింగ్‌లో చాలా కోర్సులు ఉన్నాయి. ఎంపిక చాలా కీలకం. నైపుణ్యం ఉన్న వారికే మంచి కంపెనీల్లో ఉత్తమ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయి.

– రఘు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీచైతన్య విద్యాసంస్థలు

నైపుణ్యం అవసరం

ఇంజినీరింగ్ తర్వాత నైపుణ్యం ఉన్న వారికే ఉద్యోగావకాశాలు లభిస్తాయి. భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడతారు. ఇంటర్మీడియట్ అనంతరం కళాశాల, కోర్సు ఎంపిక కీలకమే. యువత సెల్‌ఫోన్ వినియోగంతో సమయాన్ని వృథా చేస్తున్నారు. ఛాలెంజ్‌గా తీసుకుని చదివితేనే భవిష్యత్తు ఉంటుంది. రానున్న నాలుగేళ్లు అత్యంత కీలకం. జాతీయ స్థాయిలో 100 ర్యాంకులో ఉన్న కళాశాలను ఎంపిక చేసుకోవాలి. కేఎల్ విశ్వవిద్యాలయంలో చదవాలంటే డబ్బు సమస్య ఉండదు. విద్యాలక్ష్మి పథకంలో బ్యాంకులు రుణాలిస్తున్నాయి. కేఎల్ విశ్వవిద్యాలయం పేరు చెబితే రూ.30 లక్షల వరకు రుణం లభిస్తుంది. ఏడాదిలో రెండు సార్లు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తాం. మంచి ర్యాంకు వస్తే రాయితీ, ఉపకారవేతనం లభిస్తాయి.

– జేవీ షణ్ముఖకుమార్, రసాయనశాస్త్రం అధ్యాపకుడు, అసిస్టెంట్ డైరెక్టర్ కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం

ఉన్నతంగా నిలవడానికి ఇదే మంచి తరుణం

విద్యార్థులు ఉన్నతంగా నిలవడానికి ఇదే మంచి తరుణం. ఇంటర్ చదువుతున్నప్పుడే భవిష్యత్తుకు సంబంధించి నిర్ణయం తీసుకోవాలి. ఇంజినీరింగ్‌లో ఏ బ్రాంచిలో చేరాలి.. అభ్యసిస్తే ఎటువంటి అవకాశాలు ఉంటాయో తెలుసుకోవడానికి ఈ అవగాహన సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యార్థులు ఇటువంటి అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలి.

– కె.మురళీధర్, డీన్, శ్రీచైతన్య కళాశాల

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL LIC HOUSING FINANCE LTD

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ నెం.0891-2746480

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆస్తిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులు/హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు/హామీదారులకు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అపదించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీత పేర్లు: ఘుసకాల రమేష్ మరియు ఘుసకాల మహాలక్ష్మి — లోన్ ఖాతా నెం: 712100002606
హామీదారు-1 M.V.B.M.K కుమార్ — హామీదారు-2 విద్యానాథంరమణబాబు — ఏరియా ఆఫీస్ :విజయనగరం

స్థిరాస్తి వివరములు: తీసుకున్న ఋణం తిరిగి చెల్లించడానికి కంపెనీ వారికి సెక్యూరిటీగా, మీరు టైటిల్ డీడ్ నెం. 1222/1991 ను రిజిస్టర్లు తనఖా చేయించినారు. శ్రీకాకుళం జిల్లా, టెక్కలి రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు టెక్కలి పంచాయతీ, టెక్కలి మండలం రఘునాథపురం గ్రామం, శ్రీనివాస నగర్ నందు పట్టా నెం.286 సర్వే నెం.529/3 లోని డోర్ నెంబర్ 5-421, 5-422, 5-423, నందు 276 చదరపు గజాల RCC స్లాబ్ రూఫ్ నివాస భవనం యొక్క హద్దులు : తూర్పు : శ్రీనివాస సినిమా హాల్ స్థలం పడమర: పూడి వాసుదేవరావు గారి స్థలం దక్షిణం: అరి కృష్ణారావు గారి స్థలం ఉత్తరం: 10 అడుగుల వెడల్పు రోడ్డు

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK712100002606, IFSC Code : HDFC000401
Bank:Hdfc Bank, Seethammadhara - VSP, Andhra Pradesh , Beneficiary Name : LIC Housing Finance Ltd.

రిజర్వు ధర : రూ.42,40,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.4,24,000/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	22.01.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 04.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	29.01.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	30.01.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 1.00 గం॥ల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు సీల్డ్ కవరు/లు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ లి., వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://www.bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం 122003, హెల్ప్‌లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణీ కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.
3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగించబడును.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న ఆస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం : 9392222077 & 9490738398

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 26-12-2025, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

గ్రామస్థులతో మాట్లాడుతున్న వైద్యులు

పాలసింగిలో వైద్యుల పరిశీలన

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధితో సతమతమవుతున్న పాలసింగి గిరిజన గ్రామాన్ని లింగాలవలస పీహెచ్‌సీ వైద్యులు పవన్‌సాయి, భాగ్యశ్రీ శుక్రవారం పరిశీలించారు. దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు బి.నారాయణరావు ఇటీవల ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించారు. రోగులతో మాట్లాడిన వైద్యులు, వారి జీవన విధానం, ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీశారు.

ఎకువూరు-ఎర్రముక్కాం తీరం పర్యాటకానికి అనుకూలం

అధికారులతో చర్చిస్తున్న ఈస్ట్‌వెస్ట్ మెరైన్ ఈడీ విమల్

సోంపేట, న్యూస్‌టుడే: ఎకువూరు-ఎర్రముక్కాం తీరప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధికి చేసేలా అనుకూలమైన పరిస్థితులున్నాయని ఈస్ట్‌వెస్ట్ మెరైన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విమల్ అన్నారు. శుక్రవారం సోంపేట తీరప్రాంత బీచ్‌లను ఆయన పరిశీలించారు. ఎర్రముక్కాం తీరంలో నల్లరాళ్లు, ఇతర అంశాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటాయన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, ఉపతహసీల్దారు మహేశ్, మండల సర్వేయర్ నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సముద్ర ఇసుక తవ్వకాలకు అంగీకరించం

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: సముద్ర ఇసుక తవ్వకాలకు అంగీకరించబోమని పలు గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో స్పష్టం చేశారు. గార మండలం శ్రీకూర్మం పంచాయతీ కె.మత్స్యలేశం, నీలాపుపేట, పరపతివానిపేట గ్రామాలకు సంబంధించి శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణకు అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ నెల 24న పడపానపేట, చుక్కపేట, నగిరెడ్లపేట గ్రామాల్లో నిర్వహించిన సమావేశానికి స్థానికులు సహకరించలేదు. ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేపడితే తమ మనుగడ, జీవన వ్యవస్థలు ఛిన్నాభిన్నమవుతాయని వివరించారు. ఈ నేపథ్యంలో సహకరించలేమని తెగేసి చెప్పారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తిరుగుముఖం పట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
AP39RL8077 Honda Shine Drum/2022, AP39NQ6897 Piaggio Vespa SXL 125/2022, AP39QZ2442, Bajaj Pulsar NS125/2022 వెహికల్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీకాకుళం. ఫోన్ :8886989666.

REAL ESTATE
PLOT FOR SALE
160 to 600 SqYds VUDA Approved Plots Nr. PydiBhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

SAN గ్రూప్ వారి శ్రీకాకుళం ధర్మవరం నరసన్నపేట సుభద్రాపురం భోగాపురం బీచ్ హైవేఫేస్ లేఅవుట్స్‌లో స్థలములు అందుబాటు ధరలో కలవు. ✆ 9032422525

JOBS
Wanted Sales Executives with minimum 3 yrs experience. Qlf: Degree, 2 Whlr must. Hanuman Trading, Nr. Satyam Jn., VSP. ✆ 9951612567, 9182880239.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

అమృత పికిల్స్ సేల్స్ చేయుటకు సేల్స్ మెన్స్/ సేల్స్ గర్ల్స్ కావలెను. టూవీలర్ తప్పనిసరి జీతం: 20,000/- & పెట్రోల్ ఇవ్వబడును. 9491474821 (వాట్సాప్ ఓన్లీ).

HYD పుప్పాలగూడలో సెక్యూరిటీ గార్డ్స్, సె.సూపర్‌వైజర్స్, SO, ఫీల్డ్ ఆఫీసర్స్ & లేడీ గార్డ్స్ కావలెను. రూం ఫ్రీ. మెట్రో మేనేజ్‌మెంట్. ✆ 9885657755, 9963077722

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఏడాదిగా వృథానే!

సోంపేట మొగలికొత్తూరు పాఠశాల వద్ద ఏడాది నుంచి పైపులైన్ లీకేజీతో మంచి నీరు వృథా అవుతోంది. ఉద్దానం మంచినీటి సరఫరా పథకం నుంచి రెండు మూడు రోజులకోసారి నీటిని విడుదల చేసే సమయంలో ఇక్కడ పెద్దఎత్తున వరద ప్రవహిస్తోంది. పాఠశాల ప్రహరీ కింద పైపులైన్ ఉండటంతో మరమ్మతులు చేయలేకపోతున్నామని సిబ్బంది పేర్కొంటున్నారు. నీరు విడుదల చేసే సమయంలో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సమస్యను పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారి దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

సైకిల్ యాత్రలో పాల్గొనండి

పలాస: అభ్యుదయం సైకిల్‌యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే గౌతు శిరీష ఒక ప్రకటనలో కోరారు. పలాస ఇందిరాచౌక్ వద్ద శనివారం ఉదయం సైకిల్‌యాత్రకు స్వాగతం పలికి, ర్యాలీ జరుగుతుందన్నారు. అనంతరం రైల్వే మైదానంలో బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

? పలాస మండలం పాత్రియాలో ఆరు వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. – గ్రామస్థులు ★ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం. – మెట్ట వైకుంఠరావు, డిప్యూటీ ఎంపీడీవో, పలాస – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

? ఇచ్ఛాపురం మండలం జగన్నాథపురంలో పైపులైనుకు మరమ్మతులు చేయాలి. – తేతవాడి, సానికుడు ★ ఇప్పటికే ఫిర్యాదు వచ్చింది. త్వరలోనే పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. – విష్ణుమూర్తి, జేఈ, గ్రామీణ సరఫరా విభాగం, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

? ఇచ్ఛాపురం దినవారీ బజారు వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా ఉంది. – జి.జానకిరావు, ఇచ్ఛాపురం ★ సమస్యను పరిష్కరిస్తాం. – రమేష్, కమిషనర్ – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రూ.72 లక్షలతో ఆసుపత్రి అభివృద్ధి

శవాగార భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న విప్ అశోక్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగుల సౌకర్యం కోసం ఆధునిక యంత్రపరికరాలు అందుబాటులోకి తెచ్చామని, మరింత అభివృద్ధికి ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని విప్ బెందాళం అశోక్ అన్నారు. ఆసుపత్రిలో రూ.72 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జనరేటర్‌ను ప్రారంభించి దీని ద్వారా ఆసుపత్రితో పాటు, డయాలసిస్ కేంద్రానికి సేవలు అందుతాయన్నారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్షుడు కొండా శంకర్‌రెడ్డి, జనసేన నాయకుడు దాసరి రాజు, కూటమి నాయకులు ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, ఎన్.కోటి, ఎల్.పద్మనాభం, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు నియామక పత్రాల అందజేత

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం వాటిని మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చుతూ చర్యలు తీసుకుందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. కవిటి మండలం రామయ్యపుట్టుగ క్యాంపు కార్యాలయంలో 8 మంది కార్యకర్తలకు మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి నియామక పత్రాలు అందజేశారు. ఇచ్ఛాపురం, కవిటి మండలాలకు చెందిన కార్యకర్తలు, సీడీపీవో ఎం.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గిరిపుత్రుల గోడు వినపడదా!

★ ఐదేళ్లుగా రహదారి పనులు జరగక తప్పని అవస్థలు

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

ప్రభుత్వాలు మారుతున్నా పలాస మండలంలో గిరిపుత్రుల దీన పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం గిరిజన గ్రామాలను పూర్తిగా గాలికొదిలేసింది. కనీసం రోడ్లు కూడా నిర్మించని పరిస్థితి నెలకొంది. పాత్రియా సమీపంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి చేతులు దులుపేసుకొంది. కూటమి సర్కారైనా తమ సమస్యలు పరిష్కరించాలని ఆదివాసీలు కోరుతున్నారు.

★ పలాస మండలం అల్లుఖోల పంచాయతీ సవర గోవిందపురం రోడ్డు నుంచి లొద్దభద్ర, తర్లాకోట పంచాయతీలకు చెందిన మహాదేవిపురం, పాత్రియా, రఘునాథపురం, బాలాజూరు, గట్టూరు గ్రామాల మీదుగా కొరారింగ్ తాళభద్ర వరకూ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించారు.

పాత్రియా సమీపంలో రహదారి దుస్థితి

★ 2020లో అప్పటి మంత్రి అప్పలరాజు ఈ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐదు కి.మీ. పరిధి ఉండే ఈ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి చిప్స్ వేసి అక్కడితో మరిచిపోయారు. దీంతో ప్రస్తుతం అడుగుకో గుంత ఏర్పడి రాకపోకలకు సాగించడానికి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

★ ఈ రహదారిపై గర్భిణులను ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ సమస్యపై దృష్టి సారించి రోడ్డు వేయించాలని స్థానికుల కోరుతున్నారు.

త్వరలో ప్రారంభిస్తాం..

ఎమ్మెల్యే గౌతు శిరీష కృషితో సవర గోవిందపురం రోడ్డు నుంచి పాత్రియా వరకు పీఎం జన్‌మన్ పథకం కింద రూ.2.30 కోట్లతో, పాత్రియా నుంచి కొరారింగ్ తాళభద్ర వరకు ఉపాధి పథకం కింద రూ.1.70 కోట్లతో తారు రోడ్డు మంజూరైంది. త్వరలోనే పనులకు టెండర్లు పిలిచి ఖరారయ్యాక రహదారి నిర్మాణ పనులు మొదలుపెడతాం.

– రవిబాబు, డీఈఈ, పంచాయతీ రాజ్ శాఖ, పలాస

బస్సు సౌకర్యం కల్పించాలి

పలాస డిపో మేనేజర్ శ్యామ్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ మణి చంద్ర, గ్రామస్థులు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దూగాన పుట్టుగ తదితర గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఇచ్ఛాపురం ఏఎంసీ ఛైర్మన్ మణి చంద్ర ప్రకాశ్, జడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాసరావు తదితరులు కోరారు. ఈమేరకు పలాస డిపో మేనేజర్ శ్యామ్‌ప్రసాద్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు. 30 ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

ముళ్ల పొద తగులుతోంది..

ఇచ్ఛాపురం పట్టణ ముఖద్వారంలో ఉన్న బెల్లుపడ కాలువ వంతెన ఇరుకుగా, ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యకు తోడు ముళ్ల చెట్లు ఏపుగా వంతెనపైకి విస్తరించడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళ కొమ్మల తగిలి ప్రమాదాల బారిన పడుతున్నామని పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ర.భ.శాఖ ఏఈ విక్రమ్ స్పందిస్తూ, రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు తొలగిస్తూ, ఈ సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మెట్లు సరే.. మరమ్మతులేవీ?

కవిటి పంచాయతీకి తాగునీరు అందించే ఉద్దానం ఓవర్‌హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. జల్‌జీవన్ మిషన్ పథకంలో పాడైన మెట్లను కొత్తగా నిర్మించి, ట్యాంకుకు మరమ్మతులు చేయడం మరిచారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీని వివరణ కోరగా మరమ్మతులకు ప్రతిపాదించామని నిధులు రాగానే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

సగంలో చేతులెత్తేశారు..

డీజీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకంలో బాగంగా ప్రారంభించిన భవన నిర్మాణం సగంలోనే నిలిచిపోయింది. పాఠశాలలో తెలుగు, ఒడియా మాధ్యమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో వేర్వేరు సెక్షన్లు ఉండటంతో కొన్ని సందర్భాల్లో తరగతి గదుల కొరత ఏర్పడుతోందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీకాంతం వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఇసుక తొట్టెగా మారింది..

మందస మండలం పిడిమందస పంచాయతీ సవర గ్రామంలో పశువుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన ఈ తొట్టెలో గ్రామానికి చెందిన కొందరు ఇసుక నిల్వ చేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇసుక తొలగించి తొట్టెను వినియోగంలోకి తెస్తామని ఎంపీడీవో వై.వెంకటరమణ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

రుద్రభూమిలోనూ అవస్థే

ఇచ్ఛాపురం పుర పరిధి రత్తకన్న శ్మశాన వాటిక ప్రాంగణంలో ప్రజలు వేచి ఉండే మండపం చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగిపోవడంతో ఇబ్బంది పడుతున్నామని రత్తకన్న వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కాలాల్లోనూ ఈ మండపం అవసరం ఉంటుందని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయమై పుర శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.ఉపేంద్రకుమార్ వద్ద ప్రస్తావించగా, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పుస్తకాలు సద్వినియోగం చేసుకోండి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్ష నమూనా పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు నాగభూషణరావు అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం బెండి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూటీఎఫ్ ప్రతినిధి కవిటి నారాయణరావు పరీక్ష పుస్తకాలను అందజేశారు. నాయకులు మోహనరావు, తిరుపతిరావు, జయరాం పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కాలుష్య నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ కుమార్ పట్నాయిక్ పేర్కొన్నారు. మండలం పరిధి బెలగాం పంచాయతీలో ఉజ్వల గ్యాస్ 3.0 కనెక్షన్లు శుక్రవారం పంపిణీ చేశారు. 25 మంది లబ్ధిదారులకు వీటిని అందించారు.

ఘనంగా సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

కంచిలి న్యూస్‌టుడే : సీపీఐ శతాబ్ది ఉత్సవాలను శుక్రవారం కంచిలిలో ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు చాపర సుందర్‌లాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయక కార్యదర్శి లండ వెంకటరావు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో పరిశీలన

పలాస, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని శివాజీనగర్‌లో కమిషనర్ ఇ.శ్రీనివాసులు శుక్రవారం పర్యటించారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఇక్కడి జీనగర్ సమస్యలపై ఆదేశాలు ఇవ్వడంతో ఆయన రహదారులు, కాలువల ఏర్పాటు పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ కిరణ్, సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆధ్యాత్మిక పర్యటన

మందస, న్యూస్‌టుడే : భక్తిప్రపత్తి-సేవాలయ సందర్భంగా 'పేరుతో' పలాస మండలం రామకృష్ణాపురం శ్రీసత్యసాయి విద్యా విహార్ చిన్నారులు మందసలోని శ్రీవాసుదేవాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఆలయ నిర్వాహకులతో ఆధ్యాత్మిక ప్రవచనాలు పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. సత్యసాయి ట్రస్టు ఛైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపల్ ప్రీతిచౌదరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ అశోక్‌కు సత్కారం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : తమ సంఘ సలహాదారు కొండ శంకర్‌రెడ్డికి రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్ష పదవి లభించినందుకు శ్రీదనాలమ్మ తల్లి టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యులు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, కొండ శంకర్‌రెడ్డికి ఘనంగా సత్కరించారు. విప్ కార్యాలయంలో సంఘ సభ్యులందరూ పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

సందడిగా వీర్‌బాల్ దివస్

శాంతినికేతన్‌లో డ్రాయింగ్ పత్రాలు చూపుతున్న విద్యార్థులు

ఇచ్ఛాపురం, పలాస గ్రామీణం, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురంలోని వివిధ విద్యాసంస్థల్లో వీర్‌బాల్ దివస్ సందర్భంగా వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు జ్ఞానభారతి, స్వర్ణభారతి, శాంతినికేతన్ పాఠశాలల్లో శుక్రవారం ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మోదీ సందేశాన్ని తెరపై ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ★ పలాస మండలం అల్లుఖోల అంగన్‌వాడీ కేంద్రంలో వీర్‌బాల్ దివస్ వేడుకలు నిర్వహించారు.

అర్హులందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యం

పలాసలో ఎంఐజీ లేఅవుట్-2 డ్రాలో పేర్లు చదువుతున్న విఠల్

పలాస, న్యూస్‌టుడే: ప్రతీ ఒక్కరికి ఇళ్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పి.విఠల్ అన్నారు. పలాస మండలం బొడ్డపాడు లేఅవుట్-2లో 200 చదరపు అడుగుల స్థలాలకు ఈ లాటరీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లాటరీలో ఎంపికైన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, తెదేపా పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడు గాలి కృష్ణారావు, సుడా పీవో డి.అమర్నాథ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

జక్కర రైల్వే గేటును పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రైల్వే పైవంతెన నిర్మాణం కారణంగా గృహాలను కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని కూటమి నేతలు పేర్కొన్నారు. శుక్రవారం జక్కర ఐసీ గేటు వద్ద ఆర్‌వోబీ నిర్మాణ పనులను జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాసరావు స్థానిక కూటమి నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు సమస్యను ఆయనకు వివరించగా రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.

పాఠశాల తనిఖీ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు అవసరమైన సలహా, సూచనలు తెలియజేయాలని మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం పది విద్యార్థులకు నిర్వహించే పరీక్షలను ఆయన పరిశీలించారు. అనంతరం ముత్యాలమ్మ పేట పుర ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహణను పరిశీలిస్తున్న ఎంఈవో అప్పారావు

శుద్ధజలం.. అందని ద్రాక్ష

★ మూలకు చేరిన ట్యాంకులు

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, సోంపేట

కిడ్నీ వ్యాధిగ్రస్థులకు శుద్ధజలం అందించాలనే లక్ష్యంతో గత తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ సుజల పథకాన్ని ప్రారంభించింది. కవిటి మండలంలో ఆ పథకాన్ని రూ.3 కోట్లతో మదర్ ప్లాంటు ఏర్పాటు చేసి 38 గ్రామాల్లో ట్యాంకులకు సరఫరా చేసేవారు. రూ.2 లకే 20 లీటర్ల శుద్ధజలం అందించారు. వైకాపా సర్కారు అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారిపోయాయి. 20 లీటర్ల నీటికి రూ.8 వసూలు చేశారు. యంత్రాలు మరమ్మతులకు గురైనా పట్టించుకోకపోవడంతో క్రమంగా పంపిణీ కేంద్రాలన్నీ మూతపడ్డాయి.

★ ఎన్టీఆర్ సుజల పథకం మూత పడటంతో శుద్ధజలం కోసం గ్రామాల్లో ప్రైవేటు ఆర్వో ప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. అక్కడ 20 లీటర్ల నీటిని రూ.10, రూ.15లకు కొనుగోలు చేసి తాగుతున్నారు. కవిటి మండలంలో అధిక ధరలకు శుద్ధజలం కొనుగోలు చేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

కవిటిలో మూతపడిన ఎన్టీఆర్ సుజల పథకం మదర్ ప్లాంటు

నిధులు రావాల్సి ఉంది..

మదర్ ప్లాంటు, గ్రామాల్లోని యూనిట్లు మరమ్మతులకు నిధులు రావాల్సి ఉంది. వచ్చిన వెంటనే పనుల చేసి శుద్ధజలం అందిస్తాం. కవిటి మండలమే కాకుండా జిల్లాలో అన్ని గ్రామాలకు శుద్ధజలం సరఫరా చేస్తాం. – ఎ.రవిశంకర్, ఏఈ ఎన్టీఆర్ సుజల పథకం

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు పలాస ఈఈ యజ్ఞేశ్వరరావు తెలిపారు. సోంపేట జింకిభద్ర, బెంకిలి తదితర గ్రామాల వినియోగదారులు సహకరించాలన్నారు.

మురుగు చేరుతోంది..

పలాస పట్టణ శివారులో మురుగు నీరు రహదారిపై విడిచిపెడుతుండటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రాజమ్మకాలనీ సమీపంలో మంకినమ్మ కోవెల ఎదురుగా ఉండే వీధిలో సమీప పరిశ్రమ నుంచి వస్తున్న మురుగు నిలిచి స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. సమస్యను పరిశీలించి సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటామని పారిశుద్ధ్య విభాగ ఇన్‌ఛార్జి వెంకటేశ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

ఎయిడ్స్ నియంత్రణపై బుర్రకథ ప్రదర్శన

ఎయిడ్స్ ఇతర వ్యాధుల నియంత్రణపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చింతాడ శరత్‌బాబు అన్నారు. బెజ్జిపురం యూత్ క్లబ్ కళాకారులు తమ బుర్రకథ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. బృంద మాస్టర్ సూర్యకుమారి, మేనేజర్ మాధవరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాజెక్టు సభ్యులు రవికుమార్, లోకేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

దీపాలు వెలిగాయ్

నీలకంఠేశ్వరవీధి, కృష్ణసాగర్‌బావికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలిగాయి. కొద్దిరోజులుగా ఇవి వెలగకపోవడంతో స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పురాధికారులకు నివేదించగా కమిషనర్ నల్లి రమేష్ స్పందించి చర్యలు తీసుకున్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పైపు లీకులకు పరిష్కారం

తేలుకుంచి ఎస్సీ వీధిలో తాగునీటి పైపులైన్లు మరమ్మతులకు గురై నెల రోజులుగా నీరు వృథాగా పోతుంది. దీనిపై ఈ నెల 25న 'లీకులకు..తప్పని తిప్పలు' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన వార్తకు జేఈ విష్ణుమూర్తి స్పందించి మరమ్మతులు చేయించారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

స్పందనకు వందనం

రోడ్డుకు మోక్షం

ఇచ్ఛాపురం తహసీల్దారు కార్యాలయ అంతర్గత రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ రోడ్డు అధ్వానంగా ఉండటంపై గత నెల 3న 'కీలక కార్యాలయం.. అడుగుపెట్టలేం' శీర్షికన ఈనాడులో వచ్చిన కథనానికి తహసీల్దార్ ఎన్.వెంకటరావు స్పందించి చర్యలు తీసుకున్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కాలువలు నిర్మిస్తున్నారు..

మందసలో పలు వీధుల్లో కాలువల నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనిపై ఇటీవల 'పేరుకే మేజరు.. అభివృద్ధిలో మైనరు' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనానికి మాజీ సర్పంచి డి.తిరుపతిరావు స్పందించి ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లగా ఆమె ఆదేశాలతో పనులు చకచకా జరుగుతున్నాయి. – న్యూస్‌టుడే, మందస

ఇచ్ఛాపురం కళాకారులకు అవార్డుల పంట

తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో శ్రీకృష్ణ నటరాజాలయ అకాడమీ సంస్థ నిర్వహించిన భారతీయ సాంస్కృతిక నృత్యోత్సవంలో ఇచ్ఛాపురం కళాకారులకు పురస్కారాలు లభించాయి. ఇచ్ఛాపురం శ్రీస్వేచ్ఛా నృత్యతరంగిణి సంస్థ కళాకారుల బృందం గురువారం రాత్రి మహతి కళావేదికపై నృత్యప్రదర్శన ఇచ్చి దేశవ్యాప్తంగా ప్రముఖ కళాకారుల నడుమ తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కరణం గోవిందరావు, డి.శిరీష పట్నాయక్ తదితరులకు అవార్డులు వరించాయి. ముఖ్యఅతిథి తితిదే మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, నటరాజాలయ వ్యవస్థాపకుడు కొండా రవి కళాకారులకు అందించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

చదువుల జాగృతి.. సేవానిరతి

★ 16 ఏళ్లుగా గ్రామీణ సేవలతో మమేకం

– న్యూస్‌టుడే, సోంపేట

స్వామి వివేకానంద, గురజాడ అప్పారావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొన్న కొర్లాంకు చెందిన మనోవికాస నిపుణుడు రాంబుడ్డి గణపతి జాగృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక సేవలందిస్తున్నారు. సమాజంలో మూఢాచారాల నిర్మూలనకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థుల చదువులు, తుపాను బాధితులకు తనవంతు సాయం అందజేస్తున్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఏటా రూ.3 లక్షలకు పైగా నిధులు వెచ్చిస్తూ సమాజ సేవలో ముందుకు సాగుతున్నారు.

★ ఇప్పటి వరకు వెయ్యి మందికి పైగా విద్యార్థులకు ఫీజులు, పుస్తకాలు, ఇతర రూపంలో సాయం అందించారు. ఉద్దానం ఏడు మండలాల పరిధిలో 65 పాఠశాలలకు శుద్ధజలం పరికరాలు, ప్లేట్లు, గ్లాసులు, ఫర్నీచర్, రాతపుస్తకాలు, విద్యాపరికరాలు, బ్యాగులు, ఇతర సామగ్రి, 40 గ్రంథాలయాలకు విలువైన పోటీ పరీక్షల మెటీరియల్ అందజేశారు. కొవిడ్, తిత్లీ తుపాన్ సమయంలో బాధితులకు నిత్యావసరాలు, వస్త్రాలు, పంపిణీ చేశారు.

★ బాల్యవివాహాలు, ప్లాస్టిక్, సారా, మత్తుపదార్థాలు, డీజే నిషేధంపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రక్తదానం, అవయవదానంపై చైతన్య పరుస్తున్నారు. ఇప్పటి వరకు 150 మంది అవయవదానం చేసేలా రాతపూర్వక అనుమతులు తీసుకున్నారు. రెండు, మూడు నెలలకోసారి రక్తదానం, ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ సాయం అందిస్తున్నారు.

★ మనోవికాస నిపుణుడిగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత సేవలు అందిస్తున్నారు. బీవీ పట్టాభిరాం, యండమూరి వీరేంద్రనాద్, సి.నరసింహారావుల వద్ద శిక్షణ పొంది మనోవికాస తరగతులపై పట్టుసాధించి ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబర్ దీవుల్లో తెలుగు విద్యార్థులకు మనోవికాస తరగతులు నిర్వహిస్తున్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న గణపతి

సామాజిక బాధ్యతతోనే సంతృప్తి..

పది మందికి సాయపడటంతో ఆత్మసంతృప్తి పొందుతున్నాను. సామాజిక బాధ్యతతోనే వ్యవసాయం, ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత, కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నాం. – రాంబుడ్డి గణపతి, వ్యవస్థాపక అధ్యక్షుడు, జాగృతి స్వచ్ఛంద సంస్థ

గ్రామస్థుల చేయూత

కొత్తపాలెంలో బాధితులకు నగదు అందజేస్తున్న గ్రామస్థులు

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కవిటి మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన కర్రి విశ్వనాథం సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఇటీవల మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు పాండవ తారకేశ్వరరావు, బైపిల్లి మోహనరావు, ముత్తి కాశీరావు ఉప్పాడ తులసయ్య విరాళాలు సేకరించి రూ.50 వేలు బాధిత కుటుంబానికి శుక్రవారం అందించారు. ఇచ్ఛాపురం పట్టణంలోని దానంపేటలో ఉంటున్న గంత ప్రసాద్ ఇటీవల మృతి చెందారు. తల్లి రాజమ్మకు ఉత్కళాంధ్ర ఇన్‌స్టిట్యూట్ తరఫున రూ.23 వేలు అందించారు. సంస్థ ప్రతినిధులు జి.కృష్ణ, యు.కాళి, ఆర్.పుణ్యసాహు పాల్గొన్నారు.

పిల్లర్లకే పరిమితం..

ఇచ్ఛాపురం మండలం తేలుకుంచి గ్రామ సమీపంలో రైతు భరోసా కేంద్రం పిల్లర్లకే పరిమితమైంది. దీంతో రైతులు ప్రభుత్వ సేవలకు దూరమవుతున్నారు. పిల్లర్ల చుట్టూ పనికిరాని మొక్కల పేరుకోపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై ఏవో కె.రామారావు వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

దేవాది సింహాద్రమ్మను సత్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అధికారంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. దేవాది సింహాద్రమ్మను తెదేపా జిల్లా కార్యదర్శిగా నియమించిన సందర్భంగా నిమ్మాడలో మంత్రి ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ ఛైర్మన్ గోవిందరాజులు, పార్టీ మండలాధ్యక్షుడు బోయిన రమేష్, సహకార సంఘ సభ్యులు రామ్‌కుమార్, రంగ, చిన్నారావు, కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఈ- క్రాప్ నమోదుకు అవకాశం

హిరమండలం: రబీ పంటలకు సంబంధించి ఈ- క్రాప్ నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య తెలిపారు. శుక్రవారం హిరమండలంలో ఆమె మాట్లాడుతూ.. రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్, ఫోన్ నంబర్‌తో రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులను కలిసి వివరాలు తెలియజేయాలని సూచించారు. ఈ- క్రాప్ అయిందా, లేదో వివరాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం వెబ్‌సైట్ అందుబాటులోకి తెచ్చిందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: కోటబొమ్మాళి- బంజీరుపేట రహదారి గతుకులమయంగా మారింది. ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కనీసం మరమ్మతులైనా చేపట్టాలి. - నరసింహమూర్తి, కోటబొమ్మాళి

● కోటబొమ్మాళి నుంచి బంజీరుపేట మీదుగా నర్సాపురం వరకు రహదారి అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభిస్తాం. - హరనాథ్, ఏఈ, ఆర్.అండ్.బి. శాఖ, కోటబొమ్మాళి -న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

?: నందిగాం మండలం కల్లాడ పంచాయతీ కందులగూడెం గ్రామంలోని మంచినీటి బావి ప్లాట్‌ఫాం లోతట్టుగా మారడంతో వర్షం నీరు అందులోకి చేరుతోంది. అధికారులు స్పందించాలి. - భీమారావు, స్థానికుడు

● సమస్యను సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. - దిలీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, కల్లాడ - న్యూస్‌టుడే, నందిగాం

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

పోలాకి, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడారు. చర్యలు తీసుకోవాలని సూచించారు. మొత్తం 25 వినతులు అందాయని కార్యాలయ ప్రతినిధి రాజు తెలిపారు. నాలుగు మండలాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రతిభ చూపారు.. బహుమతులు గెలిచారు

పాతపట్నం మహేంద్ర జూనియర్ కళాశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ.. ఓటమి విజయానికి తొలిమెట్టు అని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీకి చెందిన చౌదరి కుమారి, మోహిత్ కుమార్, ఎం.కరిష్మా మొదటి మూడు స్థానాలు దక్కించుకున్నారు. ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు రవికుమార్, శాంతారావు, ఈశ్వరరావు బహుమతులు అందించారు.

– న్యూస్‌టుడే, పాతపట్నం

లక్ష్యం వైపు అడుగులేయాలి

టెక్కలిలోని మదర్ థెరిసా జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లక్ష్యం వైపు అడుగులేసినప్పుడే విజయం సొంతమవుతుందని కళాశాల కరస్పాండెంట్ కేవీ రమణమూర్తి అన్నారు. పోటీల్లో ద్వితీయ ఎంపీసీకి చెందిన ఎల్.షర్మిల, డి.తరుణ్, పి.జ్యోతిష్మతి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట, హిరమండలం, పాతపట్నం

క్రీడా వికాసం.. కలలు సాకారం

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ జిల్లా, రాష్ట్రస్థాయిలో విజయాలు సాధిస్తూ ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపిస్తున్నారు. పలువురు జాతీయ పోటీలకు ఎంపికై పతకమే లక్ష్యంగా సాధన చేస్తున్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని క్రీడాకారుల అభిప్రాయాలతో కథనం.

ఫెన్సింగ్ క్రీడలో తలపడుతున్న ఆటగాళ్లు

ఇబ్బందులు ఎదురైనా..

● ఎల్‌ఎన్‌పేట మండలం కరకవలస జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఫెన్సింగ్ క్రీడలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఇద్దరు జాతీయస్థాయికి ఎంపికయ్యారు. కనీస వసతులు లేకపోయినా, ఇబ్బందులు ఎదురైనా కష్టపడుతూ ముందుకు సాగుతున్నారు.

● హిరమండలం పరిధి గులుమూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వి.వసంతకుమార్, పద్మజ, ఆర్.గౌతమ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. అవలింగి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గూనాపు ఉమాశంకర్, దుర్గాప్రసాద్ ఖోఖో క్రీడలో రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు.

● పాతపట్నం మండలం కొరసవాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన డిల్లీశ్వరరావు జోషి, బ్యాడ్మింటన్ క్రీడలో ప్రతిభ చూపుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ... విద్యాలయంలో చదువుతున్న జ్ఞానేశ్వరి సాఫ్ట్‌టెన్నిస్‌లో రాణిస్తోంది. ఈ ఏడాది కర్నూలు, విజయవాడ, శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంది.

● మెళియాపుట్టి మండలం కరజాడ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మాగాపాటి తెందూల్కర్ పోల్‌వాల్ట్‌లో రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచి జాతీయస్థాయి పోటీలకు పయనమవుతున్నారు. కొత్తూరు మండలం కడుమ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బీర పల్లవి జాతీయస్థాయికి ఎంపికైంది.

● పెద్దసీది జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.గౌతమ్ బ్యాడ్మింటన్, కబడ్డీ క్రీడల్లో సత్తా చాటుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు.

రగ్బీలో ప్రతిభ

కొరసవాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ప్రత్యూష ఖేలో ఇండియా పోటీల్లో ప్రతిభ కనబరిచింది. కర్నూలు, విజయవాడ, శ్రీకాకుళంలో నిర్వహించిన రగ్బీ రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు పతకాలు సాధించింది. ఈనెల 27 నుంచి (నేడు) చెన్నైలో జరిగే జాతీయస్థాయి పోటీలకు హాజరవుతోంది. తల్లిదండ్రులు కృష్ణవేణి, తాతయ్య వల వృత్తినే నమ్ముకుని కుటుంబాన్ని పోషిస్తున్నారు.

పతకమే లక్ష్యం

కరకవలస జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సునీల్ 10వ తరగతి నుంచి ఫెన్సింగ్ క్రీడలో సాధన చేస్తూ జిల్లా, రాష్ట్రస్థాయిలో పలుమార్లు విజేతగా నిలిచాడు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. పతకమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు పేర్కొన్నాడు. తల్లిదండ్రులు మాణిక్యం, నాగేశ్వరరావు వ్యవసాయ కూలీలు.

ఏటీడబ్ల్యూవోగా బాధ్యతల స్వీకరణ

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ ఏటీడబ్ల్యూవోగా రాంబాబును నియమిస్తూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. శ్రీకాకుళం హెచ్‌డబ్ల్యూవోగా పనిచేస్తున్న ఈయన సూర్యనారాయణ స్థానంలో బాధ్యతలు చేపట్టారు.

హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

పాతపట్నం, న్యూస్‌టుడే: గిరిజనులు అటవీ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కొత్తూరు వెలుగు అసోసియేషన్ సమన్వయకర్త నాగరాజు అన్నారు. శుక్రవారం శోభ పంచాయతీ బూర్జగూడ గ్రామంలో స్థానికులకు పలు విషయాలపై ఆయన అవగాహన కల్పించారు.

ఎందుకు నిర్మించారో తెలియదు

పోలాకి మండలం గాతలవలసలో ఇంటింటికీ సురక్షిత నీరందించేందుకు ఐదేళ్ల కిందట ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి, గొట్టాలు అమర్చారు. అనంతరం వీటి గురించి పట్టించుకునే వారే లేకుండా పోవడంతో నిధులు బూడిదలో పోసిన పన్నీరులా మారాయి. తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నరసింగరావు అన్నారు.

– న్యూస్‌టుడే, పోలాకి

కొబ్బరికాయ కొట్టేదెప్పుడు..?

సారవకోటలోని 4వ అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో పనులు ప్రారంభించారు. గుత్తేదారు అసంపూర్తిగా వదిలేయడంతో పలుమార్లు 'ఈనాడు'లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీంతో అధికారులు స్పందించి పూర్తి చేయించారు. ఇప్పటికైనా వినియోగంలోకి తీసుకురావాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ప్రారంభోత్సవ తేదీ ఖరారు చేస్తామని ఐసీడీఎస్ పీవో వంశీప్రియ తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

ఒంటరిగా రావాలంటే వణుకు

నరసన్నపేట పట్టణంలో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో పట్టణవాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒంటరిగా వెళ్తే వెంటపడి దాడులు చేస్తున్నాయని విద్యార్థులు, మహిళలు వాపోతున్నారు. వాహనాల వెంబడి పరుగులు తీస్తున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. జయలక్ష్మీనగర్, మారుతీనగర్, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉంది. దీనిపై పంచాయతీ ఈవో దాక్షాయణి మాట్లాడుతూ.. ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట

నిర్లక్ష్యానికి నిదర్శనం..!

నందిగాం మండలం కొత్త అగ్రహారం పంచాయతీ జడ్యాడ బీసీ కాలనీలోని సుమారు పది వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయి. బల్బులు వేగంగా కాలిపోవడంతో పాటు పంచాయతీకి అధికంగా బిల్లులు వచ్చే అవకాశముందని స్థానికులు వాపోతున్నారు. రాత్రి మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తామని పంచాయతీ కార్యదర్శి కుమారి పేర్కొన్నారు

– న్యూస్‌టుడే, నందిగాం

వృథా అరికట్టండి మహాప్రభో

నరసన్నపేట మండలం లుకులాంలో రక్షిత నీటి పథకం పైపులు పగిలిపోవడంతో కొన్ని వారాలుగా తాగునీరు వృథాగా రహదారిపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్లు బురదమయంగా మారి ఇబ్బందులు పడుతున్నామని, శివారు ప్రాంతాలకు అరకొరగా సరఫరా అవుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ విషయాన్ని గ్రామీణ తాగునీటి విభాగం ఏఈ కనకేశ్వరరావు వద్ద ప్రస్తావించగా.. తక్షణమే పైపులకు మరమ్మతులు చేపడతామని స్పష్టం చేశారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

ఘనంగా వీర్‌బాల్ దివస్

కొత్తూరు, ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: అడవికొత్తూరు పాఠశాల ఆవరణలో విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. వీర్ బాల్ దివస్- 2025లో భాగంగా అంగన్‌వాడీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. హెచ్ఎం జీవీ రమణ, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు సరస్వతి పాల్గొన్నారు. ● లక్ష్మీనర్సుపేట ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో చంద్రమౌళి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బాల్యం నుంచే ధైర్య సాహసాలు పెంపొందించుకుని, దేశం కోసం పాటు పడాలని ఆయన తెలిపారు. ఎం.కె.మిశ్రో, సింహాచలం, రమాదేవి, ఎన్.రామారావు పాల్గొన్నారు.

అడవికొత్తూరులో ర్యాలీలో పాల్గొన్న చిన్నారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు

దశాబ్దాల సమస్యకు పరిష్కారం

హిరమండలం మేజర్ పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించాలని జడ్పీటీసీ సభ్యుడు పొగిరి బుచ్చిబాబు కోరారు. శుక్రవారం శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు ఆయన వినతి పత్రం అందజేశారు. వంశధార రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ చేసే సమయంలో హిరమండలం నుంచి జగన్నాథపురం వరకు అలికాం- బత్తిలి రహదారికి ఇరువైపులా ఉన్న జిరాయతీ, గ్రామ కంఠం భూములను 22ఏలో చేర్చారని, చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో మంత్రి, కలెక్టర్ స్పందించి దశాబ్దాల సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. – న్యూస్‌టుడే, హిరమండలం



నేటి నుంచి ఐతమ్‌లో ఆవిష్కార్

టెక్కలి: శనివారం నుంచి మూడురోజుల పాటు టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆవిష్కార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థుల ఆవిష్కరణలు, సృజనాత్మక ప్రతిభను ప్రతిబింబించే కార్యక్రమాలు మూడురోజులపాటు జరుగుతాయని, హ్యాకథాన్ ప్రతిష్ఠాత్మకంగా చేపడతామని పేర్కొన్నారు.

రేపు దివ్యాంగుల సమావేశం

టెక్కలి, న్యూస్‌టుడే: ఆదివారం దివ్యాంగుల జిల్లాస్థాయి సమావేశం కాశీబుగ్గలో నిర్వహిస్తున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు ఆవుల వేణుగోపాలరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి సమావేశం జరుగుతుందన్నారు. జిల్లాలోని దివ్యాంగులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

ఆశ చూపించి మోసగిస్తారు

సారవకోట, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లు ఆశ చూపించి మోసగిస్తారని శక్తి యాప్ బృంద నాయకుడు గిరిధర్ (టెక్కలి) సూచించారు. మండలంలోని పెద్దలంబ సచివాలయంలో శక్తి యాప్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను స్థానిక మహిళలకు శుక్రవారం వివరించారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా 112కు ఫోన్ చేయాలని సూచించారు. హెచ్‌సీ శ్రీనివాసరావు, సిబ్బంది యశోద, రమణమ్మ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మెళియాపుట్టి, టెక్కలి, న్యూస్‌టుడే: బందపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్తు రాష్ట్ర నాయకులు వాబయోగి, గణేష్, శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం మెళియాపుట్టి రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఆందోళన చేపట్టారు. ● టెక్కలి అంబేడ్కర్ కూడలిలో దళిత, ప్రజాసంఘాల నాయకులు నిరసన తెలిపారు. బాలికపై దాడికి సంబంధించి ఘటనలో బాధ్యురాలి భర్తను కాపాడేందుకు, వారి అక్రమాలను కప్పిపుచ్చేందుకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకరరావు, డీటీఎఫ్ గౌరవాధ్యక్షుడు కోత ధర్మారావు, రాము, శివ, రాజు పాల్గొన్నారు.

మెళియాపుట్టి రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్తు నాయకులు

పశువుల వ్యాధులపై నిర్లక్ష్యం వద్దు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: పశువులకు వచ్చే వ్యాధులపై నిర్లక్ష్యం వహించరాదని పశు వైద్యాధికారులు కిరణ్‌కుమార్, ప్రజ్ఞా చైతన్య, పద్మావతి సూచించారు. శుక్రవారం అక్కయ్యవలసలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పశువులు, లేగదూడలకు అనారోగ్యం సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా మందులు అందచేశారు. కార్యక్రమంలో నేతలు అసిరితాత, గంగులు, కర్రెన్న పాల్గొన్నారు.

ఆరుతడి పంటలతో ఆదాయం

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: ఆరుతడి పంటలతో అధిక ఆదాయం లభిస్తుందని మండల వ్యవసాయాధికారి ఆర్.అప్పారావు అన్నారు. సంతబొమ్మాళి మండలం నరసాపురం, తోటాడలో శుక్రవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగులు, పెసర, వేరుశనగ తదితర పంటలపై రైతులకు అవగాహన కల్పించారు.

పన్ను వసూలు వేగవంతం చేయండి

నందిగాం, న్యూస్‌టుడే: ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ఐవీ రమణ అన్నారు. దిమ్మిడిజోల గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

కొత్తూరు, న్యూస్‌టుడే: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గూనభద్ర సర్పంచి కళ్లపల్లి వాణి అన్నారు. గూనభద్ర గ్రామంలో విజయ ఆసుపత్రి (పాలకొండ) ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.

సైకిళ్ల అందజేత

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: రావిచెంద్రి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జయశ్రీ, జ్ఞానేశ్వరి, షర్మిళ పాత్రలకు వీకే ఫ్యామిలీ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దీంతో పాఠశాల సిబ్బంది, పిల్లలు ధన్యవాదాలు తెలిపారు. హెచ్ఎం అన్నెపు తులసీరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ సత్యం పాల్గొన్నారు.

హమాలీల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: తిర్లంగి సమీపంలోని ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ ఐఎంఎఫ్ఎల్ మద్యం డిపో వద్ద హమాలీలుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఎక్సైజ్ డిపో మేనేజరు డి.శైలజారాణి ఓ ప్రకటనలో కోరారు. ఆధార్, ఓటరు కార్డులతో పాటు శారీరక దారుఢ్య పత్రం, ఎటువంటి పోలీసు, ఎక్సైజ్ కేసులు లేవని ధ్రువీకరణతో పాటు విద్యార్హతలు తెలిపే పత్రాలను ఈ నెలాఖరులోగా సమర్పించాలన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

కొత్తూరు, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ డీఎం వేణుగోపాలరావు స్పష్టం చేశారు. మండలంలోని బమ్మిడి, నివగాం, వెంకటాపురం రైస్‌మిల్లులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. వసప రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి, వారి కష్టాలను తెలుసుకున్నారు. దస్త్రాల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని చెప్పారు. పౌరసరఫరాల శాఖ డీటీ భీమారావు పాల్గొన్నారు.

వసప రైతుసేవా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎం వేణుగోపాలరావు

ఒకటైనా.. రెండైనా ఊపిరి బిగపట్టాల్సిందే..!

న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

రద్దీ కూడళ్లు.. చుట్టూ దుకాణాలు.. ఇళ్లు.. కిలోమీటర్ల పొడవునా జనసంచారం.. అత్యవసర సమయాల్లో మూత్రవిసర్జన చేయాలన్నా వీలులేని వైనం. ఇదీ టెక్కలి పట్టణంలో అడుగుపెట్టేవారికి నిత్యం ఎదురయ్యే పరిస్థితి. ఆకలేస్తే రూ.5కే అన్న క్యాంటీన్‌లో కడుపునిండా భోజనం దొరుకుతోంది. అదే అత్యవసర పరిస్థితి ఎదురైతే మాత్రం మాటల్లో చెప్పలేని వేదనను అనుభవించాల్సిన దయనీయ స్థితి.

టెక్కలిలో సామూహిక మరుగుదొడ్లు లేక ఇక్కట్లు

హామీలకే పరిమితం

టెక్కలి జిల్లాలోనే అతిపెద్ద మేజర్ పంచాయతీ. ఆమదాలవలస, ఇచ్ఛాపురం పురపాలికల కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణం. పరిధి రోజురోజుకూ పెరుగుతుండటంతో ఖాళీ స్థలాలు కనిపించకుండా పోతున్నాయి. పట్టణ రద్దీకి తోడు చుట్టుపక్కల మండలాల ప్రజల రాకపోకలతో కిటకిటలాడుతుంటుంది. ప్రజల అవసరాల కోసం తలపెట్టిన సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం ఏళ్లుగా హామీలకే పరిమితమైంది. వైకాపా హయాంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ఓ నేత ఏడాదిలోగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ల పాలన ముగిసినా కనీసం స్థలాలు గుర్తించలేదు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా అదే అవస్థలు కొనసాగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కార్యరూపం దాలిస్తే ప్రయోజనం

పట్టణంలో రద్దీ ప్రాంతాలైన ఆర్టీసీ కాంప్లెక్స్, ఇందిరా, చిన్నబజారు కూడళ్లు, పాతబస్టాండు ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఎప్పటినుంచో ప్రజలు కోరుతున్నారు. ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడు టెక్కలిలో పర్యటించిన సమయంలో సమస్యను గుర్తించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పంచాయతీ భవనం మధ్యలో ఉన్న ఖాళీస్థలంతో పాటు తహసీల్దార్ కార్యాలయ ఆవరణ, చిన్నబజారు ఎన్టీఆర్ పార్కు, ఇందిరా కూడలిలో శ్మశాన వాటిక వద్ద, ఆర్టీసీ కాంప్లెక్స్ వెలుపల ప్రాంతాల్లో నిర్మాణాలు చేపడితే మంచిదని పట్టణ వాసులు చెబుతున్నారు.

అవసరమైన స్థలాలు గుర్తిస్తాం

టెక్కలిలో మరుగుదొడ్ల నిర్మాణానికి పంచాయతీ నుంచి వినతి వస్తే అవసరమైన స్థలాలను గుర్తించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రధాన కూడళ్లలో పరిశీలన జరుపుతాం. అవసరమైన చర్యలు చేపడతాం.

– సత్యం, తహసీల్దార్, టెక్కలి

పేరు: టెక్కలి పట్టణం	జనాభా: 45 వేలకు పైగా	విస్తీర్ణం: 13.58 చ.కి.మీ.	వీధులు: 134	రోజూ బయట నుంచి వచ్చే వారు: 5 వేల పైగా

గాయపడిన కార్మికుడికి చేయూత

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: రావివలస పంచాయతీ చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన కార్మికుడు ఇప్పిలి నానికి గ్రామస్థులు అండగా నిలిచారు. విజయవాడలో ఓ భవనంపై పనిచేస్తూ మూడో అంతస్తు నుంచి కింద పడటంతో పక్కటెముకలు విరిగి శ్రీకాకుళంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న స్నేహితులు దాతల సహకారంతో రూ.78 వేల సాయాన్ని శుక్రవారం అందజేశారు.

ఆర్థిక సాయం అందిస్తున్న యువత

మనల్ని మనమే రక్షించుకోవాలి

జలుమూరు, న్యూస్‌టుడే: మనల్ని మనమే రక్షించుకోవాలని తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన అన్నారు. జలుమూరు కేజీబీవీలో వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆడ పిల్లలను చదివిద్దాం.. ఆడ పిల్లలను రక్షిద్దాం' అనే కార్యక్రమంలో శుక్రవారం ఆమె పాల్గొని బాలికలకు పలు సూచనలు చేశారు. సమాజంలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేయాలని చెప్పారు. 1098, 112 హెల్ప్‌లైన్ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు మునికోటి దామోదరరావు, వన్‌స్టాప్ సెంటర్ సోషల్ కౌన్సిలర్ ప్రియదర్శిని, ఎంపీడీవో బి.చిన్నమ్మడు, ఎంఈవో బమ్మిడి మాధవరావు, ప్రత్యేకాధికారి శారద పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఆలయ సంప్రదాయాలు గౌరవిస్తూ అభివృద్ధికి కృషి

ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులతో ఎమ్మెల్యే శంకర్

గార (శాలిహుండం), న్యూస్‌టుడే: ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పాలకవర్గం ఆలయ సంప్రదాయాలను గౌరవిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం శాలిహుండం కొండపై వేణుగోపాలస్వామి ఆలయ పాలకవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధర్మకర్త మధురెడ్డి సేవలు ఎనలేనివన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఎంపీపీ గొండు రఘురాం తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస మండలం తొగరాం విద్యుత్తు ఉపకేంద్రంలో ఆర్డీఎస్‌ఎస్ పనులు జరుగుతాయి. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఈఈ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. తొగరాం, దూసి, దూసిపేట, కొర్లకోట, చీమలవలస, కొత్తవలస, జె.కె.వలస, ఎన్నివర, పాతూరు, కొరపాం, పీరోసాహెబ్‌పేట, కలివరం, తమ్మయ్యపేట గ్రామాల్లో వినియోగదారులు సహకరించాలని కోరారు.

తెరపై ఈనాడు

• కిన్నెర: వృషభ • కీర్తన: అనకొండ • కీర్తి: దండోరా • మారుతి: శంబాల • సూర్య: అవతార్ • సన్‌మ్యాక్స్: ఈషా • ఎస్‌వీసీ(రామలక్ష్మణ): అఖండ 2 • సరస్వతి: ఛాంపియన్ – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ప్రతిభ చూపారు.. బహుమతులు పొందారు



శ్రీకాకుళం నగరంలోని టీపీఎం ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం.జ్యోతి (10వ తరగతి), ఎం.యామిని, జె.శ్యామ్యూల్ (9వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయుడు శ్రీకాంత్ తదితరులు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

పోటీలో మెరిశారు.. ప్రశంసలందుకున్నారు..

ఆమదాలవలస మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఈనాడు ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం.హిమబిందు (ప్రథమ సంవత్సరం, బైపీసీ), బి.దివ్య (ప్రథమ సంవత్సరం, ఎంపీసీ), ఎన్.రమ్య (ద్వితీయ సంవత్సరం, బైపీసీ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ యు.వి.ఎన్ వర్మ, అధ్యాపకులు బి.జగదీష్ బాబు, కె.నర్సింగరావు, జె.సురేష్‌కుమార్, తమ్మినేని సూర్యనారాయణ, అన్నెపు విష్ణుమూర్తి, బొడ్డేపల్లి జనార్దనరావు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందనలు తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

కీలక కూడళ్లు.. ఆక్రమణలకు అడ్డాలు..!

• ఆర్అండ్‌బీ రహదారులపై నిర్మాణాలు

నియోజకవర్గంలో పరిస్థితి

న్యూస్‌టుడే, పొందూరు, సరుబుజ్జిలి

మండల కేంద్రాల్లో ప్రధాన ఆర్అండ్‌బీ రహదారులు ఆక్రమణలకు గురవుతున్నాయి. విలువైన స్థలాలు కావడంతో కొందరు ఆక్రమించుకుని వ్యాపార దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. మరికొందరు ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్య వెంటాడుతోంది. దీనిపై అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు విమర్శిస్తున్నారు. ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలోని ఆక్రమణల తీరుపై కథనం.

● సరుబుజ్జిలి: సవలాపురం కూడలి, కొత్తకోట కూడలి, ఎ.ఎల్.నగరం, గోనుపాడు కూడళ్ల వద్ద యథేచ్ఛగా కబ్జా చేశారు.

● ఆమదాలవలస: పట్టణంతో పాటు మునగవలస, జొన్నవలస, రాధాకృష్ణపురం, పార్వతీశంపేట కూడలి, లక్ష్ముడుపేట, కొర్లకోట కూడలి తదితర కూడళ్ల వద్ద రహదారులను ఆక్రమించేశారు.

● బూర్జ: ఆమదాలవలస-పాలకొండ ప్రధాన రహదారిపై వైకుంఠపురం, ఉప్పినివలస, కొల్లివలస, రాజుపేట, మదనాపురం, రామన్నపేట, అప్పలపేట, కె.కె.రాజపురం కూడళ్ల వద్ద దుకాణాలు ఏర్పాటు చేశారు.

● మండలాల్లో ప్రధాన కూడళ్ల వద్ద స్థలాలకు గిరాకీ పెరగడంతో కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో సెంటు భూమి విలువ రూ.లక్షల్లో ఉండటం, కూడళ్ల వద్ద వ్యాపారం పెరగడంతో కబ్జాలకు తెరలేపుతున్నారు. దీనిపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో ఆక్రమణలకు అడ్డుకట్ట లేకుండా పోతోంది.

● పొందూరు మండల కేంద్రంలో శ్రీకాకుళం ప్రధాన రహదారిపై వ్యాపార దుకాణాలు నిర్మించేశారు. రాపాక కూడలి, కింతలి అడ్డరోడ్డు, లోలుగు కూడలి, కృష్ణాపురం కూడలి, కనిమెట్ట కూడళ్ల వద్ద ఇదే తీరు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

ఆర్అండ్‌బీ రహదారుల ఆక్రమణలను పరిశీలించి తొలగించేలా చర్యలు తీసుకుంటాం. గతంలో ఆక్రమణల వివరాలు సేకరించాం.

– పీటీరాజు, ఆంజనేయనాయక్, ఆర్అండ్‌బీ ఏఈలు, పొందూరు, సరుబుజ్జిలి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

సమస్య: శ్రీకాకుళం నగర పరిధి గూనపాలెంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారి ఇబ్బంది పడుతున్నాం. – జి.అరుణ్‌యుడు, గూనపాలెం, సమాధానం: పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – పీవీవీడీ ప్రసాదరావు, కమిషనర్, శ్రీకాకుళం నగర పాలక సంస్థ – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

? పట్టణ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఫుట్‌పాత్‌లను కొందరు ఆక్రమించేయడంతో నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నాం. – నారాయణరావు, స్థానికుడు ● పరిశీలించి చర్యలు చేపడతాం. – టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస. – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

? పార్వతీశంపేటలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదు. – రామకృష్ణ, స్థానికుడు ● ప్రతి రోజూ నిర్వహించేలా సమస్యను పరిష్కరిస్తాం. – జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస. – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

బాధితుడికి సాయం

రణస్థలం, న్యూస్‌టుడే : మండలంలోని వరిశాం గ్రామంలో అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన దువ్వాన అప్పన్నకు జనసేన జిల్లా కార్యదర్శి వడ్డాది శ్రీనివాసరావు, బియ్యం, దుస్తులు, అందజేశారు. ప్రభుత్వం నుంచి సాయం అందేటట్లు కృషి చేస్తానన్నారు.

దుకాణాల తొలగింపు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో జీటీ రోడ్డు, పాలకొండ రోడ్డు, కళింగ రోడ్డులో నడకదారులను ఆక్రమించి దుకాణాలు నిర్వహిస్తున్న వారిని పోలీసులు పక్కకు తప్పించారు. వాణిజ్య సంస్థల ప్రచార హోర్డింగ్‌లను తొలగించారు. రోడ్లకు ఇరువైపులా బోర్డులను తొలగించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. శుక్రవారం ట్రాఫిక్ సీఐ రామారావు, ఎస్సైలు లక్ష్మణరావు, శ్రీనివాసరావు, ఎం.సుధాకరరావు, రెండో పట్టణ ఎస్సై రామారావు ఆధ్వర్యంలో సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఆక్రమణలు తొలగించారు. రద్దీ సమయాల్లో ఆటోలను అనుమతించబోమని సీఐ స్పష్టం చేశారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. పీఎన్ కాలనీలో నారాయణ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో క్యూలైన్లు, షామియానాలు ఏర్పాటు చేశామని ఈవో పి.శ్యామలరావు తెలిపారు. కోదండ రామాలయం, ఇతర దేవాలయాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహక ప్రతినిధులు తెలిపారు.

పీఎన్‌కాలనీ నారాయణ తిరుమలలో సిద్ధం చేసిన బారికేడ్లు

గుంత పూడ్చండి

ఆమదాలవలస మండలం చిట్టివలసలో పాత ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రధాన రహదారిలోని గుంతని పూడ్చాలని గ్రామస్థులు, ప్రయాణికులు కోరుతున్నారు. దీని వల్ల రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అంటున్నారు. సమస్య పరిష్కరిస్తామని ఎంపీడీవో రామ్మోహన్ తెలిపారు.

–న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

అంత్యక్రియలకు అవస్థలే..

మనిషి మృతి చెందితే శుభ్రమైన పరిసరాల్లో దహన సంస్కారాలు చేస్తాం. మున్సిపాలిటీ పరిధి లక్ష్మీనగర్ వాసులు కష్టాలు పడి, పాములు, ముళ్ల పొదలు దాటుకొని భయంతో అంత్యక్రియలు చేస్తున్నామని ఆవేదన చెందుతున్నారు. వార్డు శివారు చెరువు గట్టుకు ఆనుకొని ఉన్న శ్మశానవాటికలో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు బాధపడుతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ టి.రవి వద్ద ప్రస్తావించగా తగు చర్యలు చేపడతామని తెలిపారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

వ్యర్థాలు తొలగించరూ..

పొందూరు మండలం గోకర్ణపల్లి ఎస్సీ కాలనీలో రహదారి పక్కన చెత్త నిల్వలు పేరుకుపోవడంతో అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. దుర్వాసన, దోమల బెడద పెరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

వృథా.. ఎవరికీ పట్టని వ్యధ..

శ్రీకాకుళం నగర పరిధి బలగ, ఆదివారంపేటలో ప్రధాన నీటి సరఫరా కేంద్రాల నుంచి విశాఖ ఏ కాలనీ, అరసవల్లి తదితర ప్రాంతాల్లోని రిజర్వాయర్లకు తాగునీరు సరఫరా చేసే పైపులైన్ల వాల్వులకు రైతు బజారు, గొంటి వీధి వద్ద పగుళ్లు ఏర్పడ్డాయి. కొన్ని రోజులుగా ఉదయం, సాయంత్రం నీరు పంపు చేసే సమయంలో పెద్దఎత్తున తాగునీరు వృథాగా పోతోంది. వన్ వే ట్రాఫిక్ రహదారి మధ్యలో వాల్వుల లీకుతో కలుషితమవుతోంది. రోడ్డుపై నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావును సంప్రదించగా మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

మొక్కుబడి పనులెందుకు..?

ఆమదాలవలస నుంచి చీమలవలస వెళ్లే రహదారిలో గోతులు తూతూమంత్రంగా పూడ్చుతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గోతులపై తారు వేసి దానిపై రాళ్లు వేయడంతో వెంటనే అక్కడ రాళ్లు తేలిపోయి గొయ్యి మళ్లీ ఏర్పడుతోందని వాపోతున్నారు. అధికారులు పర్యవేక్షణలో రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. రహదారి నిర్మాణం నాణ్యతతో నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపడుతున్నాం. ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించకపోతే బిల్లులు నిలుపుదల చేస్తామని ఆర్అండ్‌బీ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

కళింగ ఆత్మీయ సదస్సు విజయవంతం చేయాలి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం చౌదరి సత్యనారాయణ ప్రాంగణంలోని ఈ నెల 28న కళింగ ఆత్మీయ సదస్సు జరగనుంది. దీనిని విజయవంతం చేయాలని విశ్రాంత తహసీల్దార్, కళింగ ఉత్తరాంధ్ర సంఘ సభ్యుడు పేడాడ జనార్దనరావు అన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం శ్రీహరిపురంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత తహసీల్దార్ రమణరావు పాల్గొన్నారు.

నిత్యావసర సామగ్రి వితరణ

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అక్కులపేట-వేణమ్మపేట సత్యసాయి సేవా సమితిలో ఆ సంస్థ కన్వీనర్ సూర్యారావు ఆధ్వర్యంలో పేదలకు శుక్రవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల అక్కులపేట, శ్రీనివాసాచార్యులపేట పంచాయతీలో నిరుపేదలకు సాయం చేస్తామని తెలిపారు.

నిల్వ, ధరల వివరాలు తప్పనిసరి

రణస్థలం, న్యూస్‌టుడే: ఎరువుల దుకాణాల్లో సరకు నిల్వలు, వాటి ధరల వివరాలు తప్పనిసరిగా బోర్డుపై నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథరావు ఆదేశించారు. శుక్రవారం కమ్మసిగడాంలోని ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించి ధరలు నియంత్రణ లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయాధికారి విజయ్‌భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

రొట్టవలసలో గొలుసు దుకాణాలు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: రొట్టవలస గ్రామంలో గొలుసు దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నారని ఎంపీటీసీ మాజీ సభ్యుడు తాడేల వెంకటరమణమూర్తి, గుజ్జల సింహాచలం, తాడేల మల్లేషు, బెవర రమణమూర్తి అన్నారు. దీంతో గ్రామంలో మద్యం అమ్ముతూ కొందరు వీధుల్లో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

కూరగాయల ధరలు

కూరగాయల ధరలు: శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు (కిలో రూపాయల్లో) ● టమాటాలు 50 ● వంకాయలు 30/40 ● బెండ 56 ● పచ్చిమిర్చి 60 ● కాకర 50 ● బీర 54 ● కాలీఫ్లవర్ 25/30 ● క్యాబేజీ బుట్ట 30 ● క్యారెట్ 36 ● దొండ 30 ● బంగాళదుంపలు 20 ● ఉల్లిపాయలు 23/27 ● గోరుచిక్కుడు 50 ● ఆనప 20 ● అరటికాయ(జత) 18 ● గోల్కొండ చిక్కుడు 36 ● అల్లం 86. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయండి

కమిషనర్ ప్రసాదరావుకు వినతిపత్రం అందజేస్తున్న డీసీసీబీ కాలనీ సమీప ప్రాంత వాసులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని చాపురం వార్డు సచివాలయం-2 పరిధి డీసీసీబీ కాలనీ వద్ద వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో నివాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆ ప్రాంతానికి చెందిన బి.రామ్మోహనరావు, డా.సురేష్ తదితరులు నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావును కోరారు. కమిషనర్‌ను శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా పనులు నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో డీసీసీబీ బ్యాంకు సమీప కాలనీ వాసులు ఉన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎంపీ

మాట్లాడుతున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అన్ని వర్గాల వారి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కుప్పిలి గ్రామంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తోందన్నారు. అనంతరం గుంటు లక్ష్మికి రూ.1,04,069, గాడు జోగారావుకు రూ.30,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. డీసీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు చౌదరి అవినాశ్, తెదేపా పూర్వ జిల్లా అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు బెండు మల్లేసు, నాయకులు అన్నెపు భువనేశ్వరరావు, బల్లాడ అరుణ, పంచిరెడ్డి సత్యన్నారాయణ పాల్గొన్నారు.

ప్రజలకు అండగా కూటమి సర్కారు: కూన

అంగన్‌వాడీలకు చరవాణులు అందిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బారులో ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం తరపున చరవాణులు అందించారు. నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని గీతాసాగర్, సంపతిరావు మురళి, బొడ్డేపల్లి గౌరీపతి పాల్గొన్నారు.

దారి ఇలా.. రాకపోకలెలా?

శ్రీకాకుళం గ్రామీణ మండల పరిధి వాకలవలస నుంచి లింగాలవలసకు వెళ్లే దారి అధ్వానంగా మారింది. వర్షం పడితే గోతుల్లో నీరు నిలిచి పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పీఐయూ ఏఈ మహంతిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని.. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

పారిశుద్ధ్య పనులు

జి.సిగడాం, న్యూస్‌టుడే: మండలంలోని నాగులవలస, జగన్నాథవలస, ఇతర గ్రామాల్లో శుక్రవారం రహదారులపై చెత్తను తొలగించడం, కాలువల్లో పూడికతీత కార్యక్రమాలు పుర సిబ్బంది చేపట్టారు. ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో తాగునీటి వనరుల క్లోరినేషన్ పనులు కూడా నిర్వహించారు. కార్యదర్శి సాహు, సిబ్బంది ఉన్నారు.

కూర్మనాథుని సేవలో స్వామి ప్రభుపాద శిష్యబృందం

శ్రీకూర్మంలో కూర్మనాథ క్షేత్రాన్ని శుక్రవారం బెంగళూరులో ఇస్కాన్‌కు చెందిన స్వామి ప్రభుపాద శిష్య బృందం సందర్శించింది. హెచ్‌జీ వైశశిక ప్రభు సారథ్యంలో క్షేత్రానికి చేరుకున్న బృందానికి ఆలయ వైదిక సిబ్బంది స్వాగతం పలికారు. క్షేత్ర మహత్యాన్ని, విశిష్టతను వివరించారు. ప్రత్యేక పూజల అనంతరం బేడా మండపంలో వేదాశీర్వచనం పలికి చిత్రపటం, శేషవస్త్రం అందజేశారు. ● పొన్నాడ వంతెన వద్ద ఇస్కాన్ మందిరాన్ని స్వామి ప్రభుపాద శిష్య బృందం సందర్శించింది.

– న్యూస్‌టుడే, గార (శ్రీకూర్మం)

భళా వీరబాల..

జి.సిగడాం మండలంలోని బూటుపేట ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం వీరబాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశనాయకుల వేషధారణలతో విద్యార్థులు ధైర్యసాహసాల ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, జి.సిగడాం

భరోసా అందుకో.. భారం దించుకో..

● అతివలకు అండగా జీఆర్‌సీ

– న్యూస్‌టుడే, గార

గృహహింస, వరకట్నం, లైంగిక వేధింపులు వంటి సమస్యలు ఎదుర్కొనే గ్రామీణ మహిళలకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అతివలకు ఎదురయ్యే వివిధ సవాళ్లను పరిష్కరించేందుకు జెండర్ రిసోర్సు సెంటర్ (జీఆర్‌సీ) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) ఆధ్వర్యంలో ప్రతి మండలానికి ఒక జీఆర్‌సీ ఏర్పాటు చేయనున్నారు. తొలి విడతలో కొన్ని మండలాలను ఎంపిక చేసి అమలు చేస్తున్నారు.

జీఆర్‌సీ ఏం చేస్తుంది..?

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తుంది. ప్రభుత్వ పథకాలు, చట్టపరమైన హక్కులు గురించి అవగాహన కల్పిస్తుంది. మహిళా ప్రతినిధులతో నిర్వహించే ఈ కేంద్రాలు మగువలకు అండగా నిలిచి వారిని మరింత శక్తిమంతంగా తీర్చిదిద్దడానికి ఒక సమగ్ర వేదికగా నిలుస్తుంది. ప్రస్తుతం వసతి సౌకర్యం ఉన్నచోట్ల ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం ఒక్కో కేంద్రానికి రూ.5లక్షలు చొప్పున కేటాయించనుంది.

గారలో సంఘ సభ్యులతో మాట్లాడుతున్న ఏపీఎం సుజాత

ప్రతినిధుల కూర్పు...

● సంఘాల్లోని సభ్యుల్లో విద్యావంతులు, మహిళా సమస్యలపై అవగాహన కలిగి చురుగ్గా ఉన్నవారిని ప్రతినిధులుగా గుర్తించి శిక్షణ ఇస్తారు.

● గ్రామ సమాఖ్య నుంచి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి గ్రామ స్థాయిలో సామాజిక కార్యాచరణ కమిటీలు ఎంపిక చేస్తారు.

● కార్యాచరణ కమిటీల నుంచి అయిదుగురు సభ్యులతో మండల స్థాయి కమిటీని నియమిస్తారు.

● గార మండలంలో 25పంచాయతీల పరిధిలో 2,247 మహిళా సంఘాలకు 24,166 మంది సభ్యులు ఉన్నారు.

మహిళా సాధికారత సాధనే లక్ష్యం..

మహిళల సమస్యలకు అండగా నిలిచేలా జీఆర్‌సీ సభ్యులు మార్గదర్శకాలు రూపొందిస్తారు. గృహహింస, వేధింపులు వంటి సమస్యలు పరిష్కరిస్తారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసి, ఆర్థిక స్వావలంబనపై అవగాహన కల్పిస్తారు. బాధితుల్లో ధైర్యం నింపి అవసరం మేరకు తాత్కాలిక వసతి కల్పిస్తారు. న్యాయసహాయం అందిస్తారు. 'ప్రస్తుత ప్రాధాన్యతననుసరించి వసతి సౌకర్యాలు ఉన్న చోట్ల జీఆర్‌సీలు ఏర్పాటు చేస్తున్నారు. త్వరలో గారలో కూడా ఏర్పాటు చేయనున్నారు' అని గార ఏపీఎం వంజరాపు సుజాత తెలిపారు.

ఎట్టకేలకు తొలగించారు

పొందూరు, న్యూస్‌టుడే: మండలం చిన్నబొడ్డేపల్లి రైల్వే అండర్ పాసేజ్ పక్కన ఉన్న హైవోల్టేజీ విద్యుత్తు స్తంభానికి పనికిరాని మొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉందని 'ఈనాడు'లో ఈనెల 26న 'పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికతో వచ్చిన కథనానికి విద్యుత్తుశాఖ అధికారులు స్పందించారు. సంబంధిత శాఖ ఏఈ సుధీర్ ఆధ్వర్యంలో వాటిని తొలగించారు.

10న కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ చక్రవర్తి, ప్రిన్సిపల్ శివశంకర్ తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో వచ్చే నెల 10న కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్ నిర్వహించనున్నట్లు డైరెక్టర్ చక్రవర్తి, ప్రిన్సిపల్ కె.శివశంకర్ తెలిపారు. కళాశాలలో శుక్రవారం ప్రముఖ గణిత శాస్త్రవేత్త చార్లెస్ బాబేజ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీఏ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నల్ ఫెస్ట్ నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించిన గోడ ప్రతులు ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపల్ కె.వేణు, కంప్యూటర్ విభాగాధిపతి ప్రసాదరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేశారా?

☛ ఐసీడీఎస్ సత్యసాయి జిల్లాలో 69 అంగన్‌వాడీ వర్కర్ ఖాళీలు
చివరి తేదీ: 30-12-2025.

☛ ఐబీఎఫ్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
చివరి తేదీ: 28-12-2025.

ప్రాక్టీస్ బిట్స్ — బయాలజీ

1. వెంట్రుకల అధ్యయనాన్ని ఏమంటారు?
   1) ట్రైకాలజీ 2) బయాలజీ 3) అగ్రస్టాలజీ 4) 1, 3
2. కింది వాటిలో అతి చిన్న పుష్పం?
   1) రఫ్లీషియా 2) ఉల్ఫియా 3) సికోయా 4) 1, 2
3. వాణిజ్యపరంగా విలువైన నారలు ఎందులో భాగం?
   1) మృదు కణజాలం 2) స్థూలకోణ కణజాలం 3) దృఢ కణజాలం 4) సంశ్లిష్ట కణజాలం
4. ఆర్కిడేసి కుటుంబ మొక్కల్లో బాష్పశీల తైలాలను ఉత్పత్తి చేసేవి?
   1) ఆస్మోఫోరా 2) లాటిసిఫెరస్‌లు 3) మకరంద గ్రంథులు 4) స్రావక కుహరాలు
5. కీటకాహార మొక్కల్లో ఉండే ప్రోటియోలైటిక్‌లను ఉత్పత్తిచేసే కణజాలం?
   1) పోషక కణజాలం 2) మృదు కణజాలం 3) సరళ కణజాలం 4) ప్రత్యేక కణజాలం
6. మొక్క శాఖీయాభాగాల నుంచి ఏర్పడే వేరుకు ఉదా?
   1) మోన్‌స్టెరా 2) మర్రి 3) టర్నిప్ 4) 1, 2

సమాధానాలు
1–1; 2–2; 3–3; 4–1; 5–4 6–4.

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కొన్ని ఎలుగుబంట్లు.. ఏనుగులైతే!

పండ్లు ఆరోగ్యానికి మంచివి. ఆపిల్ ఒక పండు. అంటే ఆపిల్ ఆరోగ్యానికి మంచిది. రెండు ప్రకటనల నుంచి ఒక కచ్చితమైన ముగింపును రాబట్టారు. ఇందులో మూడు భాగాలు ఉన్నాయి. అందుకే 'త్రిపాద'గా పేర్కొంటారు. మొదటిది ప్రధాన ప్రతిపాదన. దీనిలో సాధారణంగా ఒక సత్యం లేదా నియమం ఉంటుంది. రెండోది గౌణ ప్రతిపాదన. అందులో నిర్దిష్ట సందర్భాన్ని వివరిస్తారు. మూడోది ఆ రెండింటి నుంచి వచ్చే ఫలితం. అందుకే దానిని త్రిపాద తర్కం అంటారు. ఆంగ్లంలో శిలాజిజంగా వ్యవహరిస్తారు. రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ఈ అధ్యాయం నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. తద్వారా అభ్యర్థుల నిర్ణయ సామర్థ్యాన్ని, విమర్శనాత్మక ఆలోచన తీరును అంచనా వేస్తారు. వెన్ చిత్రాలు, పలు రకాల ప్రకటనలు, వివిధ ముగింపులు తదితరాల గురించి తెలుసుకొని పట్టు పెంచుకుంటే వేగంగా సమాధానాలను కనుక్కోవచ్చు. రెండు ప్రతిపాదనల్లో ఏదో ఒకటే సత్యమయ్యే సందర్భాలపై కూడా ఇటీవల పరీక్షల్లో ఎక్కువగా ప్రశ్నలు వస్తున్నాయి. ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాక్టీస్ చేయాలి.



త్రిపాద తర్కవాదం



సాధారణంగా ఈ ప్రశ్నల్లో భాగంగా రెండు ప్రకటనలు (ప్రవచనాలు), రెండు లేదా అంత కంటే ఎక్కువ నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ అవి నిజమే అనుకుని ఏ విధమైన నిర్ధారణకు వస్తామో కనుక్కోవాల్సి ఉంటుంది.

ప్రధానంగా ప్రవచనాలు నాలుగు రకాలు అవి:

i) అన్ని A లు B లు



iii) కొన్ని A లు B లు కాదు



ii) కొన్ని A లు B లు



iv) ఏ A కూడా B కాదు



మాదిరి ప్రశ్నలు

ఈ ప్రశ్నల్లో రెండు ప్రవచనాలు, వాటి కింద రెండు నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా నిజమని భావించి, నిర్ధారణలను గమనించి సరైన నిర్ణయం/నిర్ణయాలను ప్రవచనాల ఆధారంగా తర్కబద్ధంగా గుర్తించాలి. జవాబులను కింది ఆప్షన్ల ప్రకారం ఎంపిక చేసుకోవాలి.

1) నిర్ధారణ I మాత్రమే సరైంది అయితే 2) నిర్ధారణ II మాత్రమే సరైంది అయితే
3) నిర్ధారణ I, II లు సరైనవి అయితే 4) నిర్ధారణ I, II లు సరైనవి కాకపోతే

1 ప్రవచనాలు:
ఎ) అన్ని బస్సులు కార్లు.
బి) అన్ని కార్లు ట్రక్కులు.
నిర్ధారణలు:
I. అన్ని ట్రక్కులు బస్సులు.
II. అన్ని బస్సులు ట్రక్కులు.

వివరణ: అన్ని బస్సులు కార్లు



అన్ని కార్లు ట్రక్కులు



ఇచ్చిన రెండు ప్రవచనాల నుంచి...



అన్ని బస్సులు.. ట్రక్కులు అనే నిర్ధారణ సరైంది. **జ: 2**

2 ప్రవచనాలు: ఎ) కొన్ని కుక్కలు పిల్లులు.
బి) అన్ని పిల్లులు ఎలుకలు.
నిర్ధారణలు: I. కొన్ని పిల్లులు కుక్కలు.
II. అన్ని ఎలుకలు కుక్కలు.

వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పిల్లులు కుక్కలు అవుతాయి. **జ: 1**

3 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఏనుగులు ఎలుగుబంట్లు
బి) అన్ని ఎలుగుబంట్లు పక్షులు
నిర్ధారణలు:
I. కొన్ని ఎలుగుబంట్లు ఏనుగులు
II. కొన్ని ఏనుగులు పక్షులు

వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి రెండూ సరైనవే. **జ: 3**

4 ప్రవచనాలు:
ఎ) అన్ని బల్లలు కుర్చీలు.
బి) కొన్ని కుర్చీలు పీటలు.
నిర్ధారణలు:
I. కొన్ని పీటలు కుర్చీలు.
II. ఏ బల్ల పీట కాదు.

వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పీటలు, కుర్చీలు అవుతాయి. **జ: 1**

5 ప్రవచనాలు:
ఎ) అన్ని కిటికీలు తలుపులు.
బి) ఏ తలుపు గోడ కాదు.
నిర్ధారణలు:
I. కొన్ని కిటికీలు గోడలు.
II. ఏ గోడ తలుపు కాదు.

వివరణ: ప్రవపచనాలు ఎ, బి ల నుంచి....



నిర్ధారణలు I, II ల నుంచి ఏ గోడ కూడా తలుపు కాదు. **జ: 2**

6 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఆవులు కాకులు.
బి) కొన్ని కాకులు ఏనుగులు.
నిర్ధారణలు:
I. కొన్ని కాకులు ఏనుగులు.
II. అన్ని కాకులు ఏనుగులు.

వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని కాకులు ఏనుగులు అవుతాయి.
జ: 1

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

జూనియర్ ఇంటర్ గణిత శాస్త్రం — సంబంధాలు, ప్రమేయాలు



ఫైనల్ పరీక్షలు 2026 — ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

ఒక మార్కు

1. $\left(2x+1, \frac{y}{2}\right) = (3, 3)$ అయితే x, y ల యొక్క విలువలు...
   1) 1, 6 2) 2, 2 3) 3, 3 4) $7, \frac{3}{2}$

   జ: 1
2. $A = \{1, 2, 3\}, B = \{a, b\}$ అయితే $A \times B =$ ....
   1) {(1, a) (2, b) (3, a)}
   2) {(a, 1) (b, 2) (a, 3) (b, 3)}
   3) {(1, a) (1, b) (2, a) (2, b) (3, a) (3, b)}
   4) {(1, a) (1, b) (2, b) (3, b)}

   జ: 3
3. ఒక సంబంధాన్ని కింది ఏ విధంగా తెలపవచ్చు?
   1) రోస్టర్ పద్ధతి 2) సెట్ బిల్డర్ పద్ధతి 3) ఒక బాణ పటం 4) పై మూడు రూపాల్లో

   జ: 4
4. $f(x) = \frac{|x|}{x}$ అయితే $f(0) =$ ......
   1) 1 2) –1 3) నిర్వచించలేం 4) 0

   జ: 3
5. $\frac{1}{\sqrt{x^2-25}}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) $(-\infty, -5) \cup (5, \infty)$ 2) $(-\infty, -5] \cup [5, \infty)$
   3) $(-\infty, -5] \cup (5, \infty)$ 4) $(-\infty, -5) \cup [5, \infty)$

   జ: 1
6. $\sqrt{|x| - x}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) R 2) $[0, \infty)$ 3) $(-\infty, 0]$ 4) Z

   జ: 1

2 మార్కులు

1. $\left(\frac{x}{3}+1, y-\frac{2}{3}\right) = \left(\frac{5}{3}, \frac{1}{3}\right)$ అయితే x, y విలువలను కనుక్కోండి?

   జ: $\frac{x}{3} + 1 = \frac{5}{3}, y - \frac{2}{3} = \frac{1}{3}$

   $\frac{x}{3} = \frac{5}{3} - 1, y = \frac{1}{3} + \frac{2}{3}$

   $\frac{x}{3} = \frac{2}{3}, y = \frac{3}{3}$

   $x = 2, y = 1$

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: యు.ప్రసన్నకుమార్

మత్తుతో భవిష్యత్తు చిత్తు

అభ్యుదయం సైకిల్ యాత్రలో పోలీసులు, నాయకులు

వజ్రపుకొత్తూరు, వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారమవుతుందని.. యువత విద్య, క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. వజ్రపుకొత్తూరు మండలం పూండి-గోవిందపురంలో శుక్రవారం ఎస్సై నిహార్, సీఐ తిరుపతి పర్యవేక్షణలో అభ్యుదయం సైకిల్ యాత్ర సాగింది. ఇందులో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో.. పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కూటమి నాయకులు వజ్జ బాబూరావు, విఠల్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

12న రాజాంలో సిక్కోలు కళాజాతర

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న జానపద సాహిత్య కళావేదిక ప్రతినిధులు

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట మండలం రాజాంలో వచ్చే ఏడాది జనవరి 12న సిక్కోలు కళాజాతర నిర్వహిస్తున్నట్లు సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం రాజాంలో కళావేదిక అధ్యక్షుడు మామిడి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కుమార్ నాయక్, కోశాధికారి గొరకల లోకేశ్వరరావు, వ్యాపారవేత్త జి.కె.నాయుడు ప్రజాసంఘాలు, రైతు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్ని కార్యాచరణపై చర్చించారు. కళాజాతర గోడ ప్రతులను ఆవిష్కరించారు. తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల నుంచి జానపద కళాకారులు వస్తున్నట్లు పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

హిరమండలం మండలం గులుమూరు గ్రామానికి చెందిన ఎస్.ఆనందరావు కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2,26,028 చెక్కును శుక్రవారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు శ్రీకాకుళం నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆనందరావు ఇటీవల మృతి చెందారు. ఆయన వైద్యం కోసం కుటుంబ సభ్యులు భారీగా ఖర్చు చేయడంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సీఎం సహాయ నిధి విభాగానికి నివేదించడంతో చెక్కు మంజూరైంది. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

వ్యాయామోపాధ్యాయురాలి సస్పెండ్

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: బందపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులపై ఏడాది కిందట వ్యాయామోపాధ్యాయురాలు దాడి చేసినట్లు ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేయడంపై సీతంపేట ఐటీడీఏ డీడీ అన్నదొర, ఏటీడబ్ల్యూవో సూర్యనారాయణ గురువారం దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి సదరు వ్యాయామోపాధ్యాయురాలు కల్యాణిని సస్పెండ్ చేస్తున్నట్లు డీడీ శుక్రవారం పేర్కొన్నారు. ఆమె భర్త రామచంద్రరావుపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రధానోపాధ్యాయురాలకు సూచించినట్లు తెలిపారు.

పాస్‌పుస్తకాలకు తప్పుడు పత్రాలతో దరఖాస్తు

హిరమండలం, న్యూస్‌టుడే: తప్పుడు పత్రాలు తయారు చేసి, పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని దరఖాస్తు చేసిన ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. హిరమండలం ఇన్‌ఛార్జి ఎస్సై కె.వెంకటేశ్ శుక్రవారం దీనిపై మాట్లాడారు. విశాఖపట్నం జిల్లా గాజువాకకు చెందిన జవ్వాది శ్రీరామ్మూర్తి తనతో పాటు కుటుంబ సభ్యులు తుంగతంపర గ్రామంలో 75 ఎకరాల రాజుగారి చెరువు కొనుగోలు చేసినట్లు, పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని హిరమండలం తహసీల్దారు కార్యాలయంలో గతంలో దరఖాస్తు చేశారు. దస్త్రాలు పరిశీలించిన అధికారులు తప్పుడు పత్రాలు సమర్పించినట్లు గుర్తించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీరామ్మూర్తిని అరెస్టు చేసి పాతపట్నం కోర్టుకు తరలించారు. తుంగతంపరలో చెరువు ఆక్రమణలపై ఈనెల 3న ఈనాడులో 'కాసారంపై కబ్జాదారుల కన్ను..!' శీర్షికతో కథనం ప్రచురితమైంది.

కాశీబుగ్గ డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి తీసుకొస్తున్న గంజాయి జిల్లా మీదుగా అక్రమ రవాణా జరగకుండా ఉక్కుపాదం మోపుతామని కాశీబుగ్గ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన **షేక్ షహబాజ్ అహ్మద్** అన్నారు. పాడేరు డీఎస్పీగా పనిచేస్తూ బదిలీపై వచ్చిన ఆయన శుక్రవారం ఇక్కడ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు, చోరీల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

స్నేహితులే హతమార్చారు.. హత్య కేసు ఛేదించిన పోలీసులు

సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

పరవాడ (విశాఖపట్నం), న్యూస్‌టుడే: లంకెలపాలెం ప్రాంతంలో ఇటీవల జరిగిన హత్య కేసును పరవాడ పోలీసులు ఛేదించారు. వేర్వేరు కారణాలతో తోటి స్నేహితులే ఇందుకు పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పరవాడ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం డీఎస్పీ విష్ణుస్వరూప్ విలేకరులకు వెల్లడించిన వివరాలిలా.. అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ పెద్దినాయుడుపాలెం గ్రామానికి చెందిన ఈగల వెంకునాయుడు కొంతకాలంగా శ్రీరామ్‌నగర్ కాలనీలోని అద్దె ఇంట్లో ఓ మహిళతో సహజీవనం చేస్తూ కూర్మన్నపాలెంలో జిమ్‌కోచ్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 23న అర్ధరాత్రి వేళ తేజ అనే వ్యక్తి నుంచి ఫోన్ రావడంతో వెంకునాయుడు బయటకు వెళ్లాడు. మర్నాడు ఇంటికి సమీపంలో ఉన్న లేఅవుట్‌లో విగతజీవిగా కనిపించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్య కేసు నమోదు చేసి 8 బృందాలతో దర్యాప్తు చేపట్టారు.

❖ వెంకునాయుడు, శనివాడ గ్రామానికి చెందిన దాసరి తేజస్వి అలియాస్ తేజ, కనాటి దేముడునాయుడు స్నేహితులు. వీరిలో వెంకునాయుడు దందాలు చేస్తాడు. ఇతడి దందాలకు దేముడునాయుడు సహకరిస్తాడు. తేజ వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. ఇటీవల తేజ తన వ్యభిచార కార్యకలాపాల నిమిత్తం వెంకునాయుడి సహకారం కోరాడు. అందుకు అతడు సహకరించకపోవడంతో కక్ష పెంచుకున్నాడు. దేముడునాయుడిని వెంకునాయుడు తరచూ కొట్టి దుర్భాషలాడటం, అర్ధరాత్రి వేళ పనులు చెప్పడం, అవమానపరచడంతో అతను కూడా కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో వారిద్దరూ కలిసి వెంకునాయుడిని చంపాలని నిర్ణయించుకుని తోటి అనుచరులైన మరో అయిదుగురితో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. వారిలో ఎస్.కోటకు చెందిన గొల్లు దినేష్‌కుమార్, హిరమండలంలోని తురకపేటకు చెందిన చింతాడ సూర్యప్రకాశ్, పెదగంట్యాడ మండలం దయాల్‌నగర్‌కు చెందిన గుడె జాన్‌ప్రశాంత్‌కుమార్, ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన అదురి దాసు, గాజువాక బీసీరోడ్ సంజీవినగర్‌కు చెందిన గందేటి వంశీ ఉన్నారు. వీరు ఈ నెల 23న సాయంత్రం దువ్వాడలోని మద్యం తాగి వెంకునాయుడిని ఎలా చంపాలో పథకం వేశారు. ఆ మేరకు అదే రోజు అర్ధరాత్రి వేళ ఓ పని ఉందని వెంకునాయుడికి ఫోన్ చేశారు. ఆ తర్వాత ఆయన్ను ఇంటి నుంచి లేఅవుట్‌కు తీసుకెళ్లి ముఖంపై బండరాయితో పలుమార్లు గట్టిగా కొట్టి చంపేశారు. అనంతరం ఒడిశాకు పారిపోయి తర్వాత ఇక్కడికి తిరిగొచ్చారు. ఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలు, మృతుడి కాల్‌డేటా, ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో లంకెలపాలెం సమీపంలో ఏడుగురు నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ చైతన్య, సీఐ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం రైలునిలయం, ఉత్తర క్యాబిన్ మధ్యలో రైలు ఢీకొని పొందూరు పార్వతి (55) మృతి చెందింది. సమీప దేవాలయానికి వెళ్లేందుకు శుక్రవారం ఉదయం పట్టాలు దాటుతుండగా, బ్రహ్మపుర నుంచి ఇచ్ఛాపురం వైపు వస్తున్న రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె పట్టణం బంగ్లా రోడ్డులో ఒంటరిగా ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు.

మద్యానికి డబ్బు ఇవ్వలేదని భర్త ఆత్మహత్య

శామీర్‌పేట, న్యూస్‌టుడే: మద్యం తాగేందుకు భార్య రూ.200 ఇవ్వలేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన శామీర్‌పేట ఠాణా పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఎస్సై సోమిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కోనారి సింహాచలం(28) భార్య సుహాసినితో కలిసి రెండు నెలల కిందట మేడ్చల్ జిల్లా తూంకుంట ప్రాంతానికి వచ్చి నివాసం ఉంటున్నాడు. భార్యాభర్తలు ఇద్దరూ భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. సింహాచలానికి మద్యం తాగే అలవాటు ఉండటంతో భార్యను డబ్బు అడిగాడు. తన వద్ద లేవని ఆమె చెప్పడంతో గదిలోకి వెళ్లి చీరతో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. భార్య గమనించి స్థానికులకు చెప్పగా వారు 108కు సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంజినీరింగ్ చదివి.. జల్సాలకు బానిసై..! విశాఖలో నకిలీ వైద్యుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ మణికంఠ, చిత్రంలో నిందితుడు, పోలీసులు

విశాఖపట్నం(జగదాంబకూడలి), న్యూస్‌టుడే : ఇంజినీరింగ్ చదివి, జల్సాలకు బానిసై.. మోసాలకు పాల్పడుతున్న నకిలీ వైద్యుడిని విశాఖ ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం నగర పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ(లా అండ్ ఆర్డర్) మణికంఠ వెల్లడించిన వివరాలివి. 'శ్రీకాకుళం జిల్లాకు చెందిన డి.రామ్‌జీ చిన్న కుమారుడు మోక్షిత్ రామ్(5)కు మూత్రపిండాల సమస్య ఉంది. వైద్యం కోసం గతేడాది విశాఖలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు... మూత్రపిండాలు మార్పిడి చేయాలన్నారు. పేదరికం కారణంగా కుమారుడి శస్త్రచికిత్సకు ఆర్థికసాయం కావాలని రామ్‌జీ కోరడంతో, ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓ దినపత్రికలో (ఈనాడు కాదు) వార్త ప్రచురితమైంది. విజయవాడకు చెందిన ఇమ్మంది జ్యోతి శివశ్రీ (33) (అలియాస్ డాక్టర్ నరసింహ, ప్రవీణ్) ఆ వార్త చూశాడు. రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాఖ నుంచి మాట్లాడుతున్నానని రామ్‌జీకి ఫోన్ చేశాడు. తక్షణమే కేజీహెచ్‌కు వచ్చి తనను కలవాలని సూచించాడు. రామ్‌జీ కేజీహెచ్‌కు రాగానే, అతను డాక్టర్ వేషధారణలో వెళ్లి ప్రవీణ్‌గా పరిచయం చేసుకున్నాడు. డాక్టర్ నరసింహ పంపారని చెప్పి, రామ్‌జీని కేజీహెచ్‌లోని పలు విభాగాల్లో తిప్పాడు. ఆ రోజు సాయంత్రానికి రూ.లక్ష అందజేస్తే, బాలుడి శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేయిస్తామని నమ్మించాడు. ఆ మాటలు నమ్మిన రామ్‌జీ, వెంటనే రూ.లక్ష ఇచ్చారు. డబ్బులు తీసుకున్న నిందితుడు అక్కడి నుంచి పరారై, ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. మోసాన్ని గ్రహించిన బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నిందితుడు మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, జల్సాలకు అలవాటు పడి, మోసాలకు పాల్పడుతున్నాడు. అతడిపై ఇప్పటి వరకు 33 కేసులున్నాయి.'అని డీసీపీ తెలిపారు.

సినీ ఫక్కీలో గోవుల అక్రమ రవాణా
స్వాధీనం చేసుకుని గోశాలకు తరలించిన పోలీసులు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: సినీ ఫక్కీలో లారీలో గోవులు, ఎద్దులను అక్రమంగా వధశాలకు తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారంతో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని మూగజీవాలను గోశాలకు తరలించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం నుంచి హైదరాబాద్‌లోని బహదూర్‌గూడ వధశాలకు లారీలో 31 ఆవులు, 19 ఎద్దులు మొత్తం 50 మూగజీవాలను అక్రమంగా దయనీయ స్థితిలో రవాణా చేస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద వాహనాన్ని ఆపారు. లారీ డ్రైవర్ మహమ్మద్ జహుల్‌ను అదుపులోకి తీసుకొని లారీని పరిశీలించారు. లారీలో ఏదో సరకు ఉన్నట్లుగా కనిపించేలా టార్పాలిన్‌తో కట్టి ఉండగా, పైకి ఎక్కి చూడగా లోపలికి గాలి వెళ్లేలా చిన్న రంధ్రం ఉంది. మూగజీవాలను తరలించేందుకు లారీలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు గుర్తించారు. పోలీసులు జీవాలను స్వాధీనం చేసుకొని జియాగూడలోని సమర్థ కామధేను గోశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా, లారీ ముందు భాగంలో ఉన్న నంబరు ప్లేట్‌కు రెండు వైపులా రెండు రిజిస్ట్రేషన్ నంబర్లు ఉన్నాయి. డ్రైవర్‌ను ప్రశ్నిస్తే హరియాణాకు చెందిన లారీ రిజిస్ట్రేషన్ తెలంగాణకు ట్రాన్స్‌ఫర్ అవడంతో ఇలా ఉన్నట్లు వివరించాడు.

సరకు తరలిస్తున్నట్లు టార్పాలిన్ కట్టిన లారీ, అందులో తరలిస్తున్న మూగజీవాలు

(c) eenadu

క్రికెట్ కోలాహలం.. ఆరంభం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 శుక్రవారం సందడిగా మొదలైంది. తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్, ఎస్వీయూ మైదానాలు ఇందుకు వేదికయ్యాయి.

– న్యూస్‌టుడే, తిరుపతి (క్రీడలు)

వివరాలు 8లో

పోటీల ప్రారంభోత్సవం పురస్కరించుకుని మాట్లాడుతున్న చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం. చిత్రంలో 'ఈనాడు' తిరుపతి యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్, మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (మిట్స్) డీన్ భానుశ్రీరెడ్డి, చిత్తూరు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి సతీష్ యాదవ్, ధనిక్ భారత్ రీజనల్ మేనేజర్ మనోజ్ ప్రభాకర్‌రెడ్డి.

31వ తేదీనే పింఛన్ల పంపిణీ

2,61,543 మందికి నగదు మంజూరు

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీని ఒకరోజు ముందుగా ఈనెల 31వ తేదీన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. 2,61,543 మంది లబ్ధిదారులకు రూ.113.74 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం సంబంధిత అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. పంపిణీ అధికారులు 30వ తేదీన బ్యాంకులకు వెళ్లి పింఛన్ల నగదు డ్రా చేసుకోవాలని, 31న ఉదయం 7 గంటలలోపు పంపిణీ ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. అర్హులెవరైనా మిగిలిఉంటే జనవరి 2వ తేదీన పంపిణీ చేయాలని డీఆర్డీఏ పీడీ శోభన్ బాబు సూచించారు.

వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, విజ్ఞాన భారతి అధ్యక్షుడు డా.శేఖర్ మాండే, డీఆర్డీవో మాజీ ఛైర్మన్ సతీష్ రెడ్డి, మంత్రి సత్యప్రసాద్, జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి

సమ్మేళనం.. మేధో సమ్మోహనం!

- సంస్కృత విశ్వవిద్యాలయంలో సాంకేతిక సంబరం
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ల స్ఫూర్తిదాయక ప్రసంగాలు

ఈనాడు డిజిటల్, తిరుపతి; తిరుపతి నగరపాలిక, విద్య, భవానీనగర్: అదో అక్షర దేవాలయం.. సంస్కృత శ్లోకాలు, వేద మంత్రాలతో పునీతమయ్యే పవిత్ర ప్రాంగణం. ఆ ప్రాంగణం అపర విజ్ఞాన భాండాగారమై విరాజిల్లింది. ఎటు చూసినా శాస్త్రవేత్తల మేధో మథనం.. మరెటు చూసినా నూతన ఆవిష్కరణల వెలుగులు. విజ్ఞానం అంటే కేవలం పుస్తకాల్లోని పాఠం మాత్రమే కాదు.. అది సమాజ సమస్యలకు పరిష్కారమని చాటిచెప్పాయి ఆ ప్రయోగాలు. సప్తగిరుల సాక్షిగా సనాతన ధర్మానికి, అత్యాధునిక సాంకేతికత జతకట్టాయి. ఒకవైపు భారతీయ సంస్కృతి.. మరోవైపు శాస్త్ర సాంకేతిక ప్రగతి.. వెరసి తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం 'విజ్ఞాన పండుగ'కు వేదికైంది. శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైన '7వ భారతీయ విజ్ఞాన సమ్మేళనం-2025' ఆద్యంతం 'సమ్మేళనం.. సమ్మోహనం' అన్న రీతిలో సాగింది. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన మేధావులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులతో వర్సిటీ ప్రాంగణం కిటకిటలాడింది.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అతిథులు, సందర్శకులు

పురాణాలు, ఇతిహాసాలపై ఏర్పాటు చేసిన స్టాల్

సనాతన జ్ఞానం.. నవీన సోపానం

'సమగ్ర వికాసానికి భారతీయ చింతన' అనే మహత్తర లక్ష్యంతో విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మేళనాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్ఎస్ఎస్ అధినేత డాక్టర్ మోహన్ భాగవత్, కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌లు ప్రారంభించారు. దేశంలోని 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన 1,250 మంది ప్రతినిధులు ఈ వేడుకలో భాగస్వాములయ్యారు. వేదాలు, ఉపనిషత్తుల్లో దాగి ఉన్న విజ్ఞానాన్ని, నేటి ఆధునిక సాంకేతికతతో అనుసంధానించే తీరును వక్తలు వివరించినప్పుడు సభాప్రాంగణం కరతాళ ధ్వనులతో మార్మోగింది.

'భారతీయ విజ్ఞానం ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తుంది. పురాతన విజ్ఞానాన్ని, ఆధునిక శాస్త్ర సాంకేతికతతో మేళవించి ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది.'
– డాక్టర్ మోహన్ భాగవత్, ఆర్ఎస్ఎస్ అధినేత

'మన పిల్లలు హాలీవుడ్ సూపర్ హీరోలను చూసి మురిసిపోవడం కాదు.. వారికంటే వేల రెట్లు శక్తిమంతులైన మన హనుమంతుడు, అర్జునుడి వంటి పురాణ పురుషుల గాథలను చదివి స్ఫూర్తి పొందాలి.'
– నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి

'అన్వేషించని రంగాలను అన్వేషించినప్పుడే భారత్ ప్రపంచ దేశాల ముందు తన సాంకేతిక శ్రేష్ఠతను నిరూపించుకోగలదు.'
– జితేంద్ర సింగ్, కేంద్ర మంత్రి

ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను వినూత్నంగా ప్రదర్శిస్తున్న యువకుడు

కుమ్మరి కొలిమిని ఆసక్తిగా తిలకిస్తున్న చిన్నారులు

ఆవిష్కరణల జాతర.. మెగా ఎక్స్‌పో

స్టాల్‌లో చంద్రబాబు, మోహన్ భాగవత్ తదితరులు

ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 85 స్టాళ్లు సందర్శకులకు సరికొత్త లోకాన్ని పరిచయం చేశాయి. ఒకవైపు పురాతన కాలం నాటి లోహశాస్త్రం, శిల్పకళా రహస్యాలు.. మరోవైపు రోదసి విజ్ఞానం, రోబోటిక్స్, ఐటీల నూతన ఆవిష్కరణలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారులకు పరిశోధకులు తాము రూపొందించిన నమూనాలను వివరిస్తుంటే. . 'అక్షర దేవాలయం అపర విజ్ఞాన భాండాగారమైంది' అని ఆహూతులు ప్రశంసించారు.

ప్రయోగాలు పరిశీలిస్తున్న విద్యార్థినులు

రాకెట్ నమూనాలు చూస్తున్న విద్యార్థులు

కళా వైభవం.. ఆత్మీయ సత్కారం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మోహన్ భాగవత్, జితేంద్ర సింగ్ తదితరులను సంస్కృత వర్సిటీ వీసీ జి.ఎస్.ఆర్.కె.మూర్తి కలంకారీ శాలువాలతో, శ్రీవారి ప్రతిమలతో ఘనంగా సత్కరించారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక నగరిలో విజ్ఞాన సువాసనలు వెదజల్లాయి. డీఆర్డీవో మాజీ ఛైర్మన్ జి.సతీష్‌రెడ్డి, మంత్రి అనగాని సత్యప్రసాద్, ఐఐటీ, ఐసర్ డైరెక్టర్లు కె.ఎన్.సత్యనారాయణ, ఎస్.భట్టాచార్య కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ నెల 29వ తేదీ వరకు జరిగే ఈ ప్రదర్శనను తిలకించడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

ఆలయ నమూనా

అనాథలకు అండ.. ఎస్వీ బాల మందిరం

- కార్పొరేట్‌లో ఉన్నత విద్యకు నిర్ణయం
- తితిదే కార్యక్రమాల్లో మొదటి ప్రాధాన్యం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలో తితిదే నడిపిస్తున్న శ్రీ వేంకటేశ్వర (ఎస్వీ) బాలమందిరం అనాథ చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. విద్య, వసతి, ఆహారం, ఆరోగ్య సంరక్షణ, సాంస్కృతిక, నైతిక విలువలు నేర్పుతూ నిరాదరణకు గురైన పిల్లలకు సురక్షితమైన భవిష్యత్తును చూపిస్తోంది. ఇక్కడ ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు తితిదే విద్యా సంస్థలో ఉచితంగా చదువుకోవచ్చు.

ప్రార్థనలు చేస్తున్న విద్యార్థులు

ప్రస్థానం ఇలా..

- 1943లో ఎస్వీ అనాథాశ్రమంగా ప్రారంభమైంది.
- 1961లో అప్పటి ప్రధాని నెహ్రూ చేతుల మీదుగా ఎస్వీ బాలమందిరంగా మారింది.
- 2014లో ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ పరిధిలోకి తితిదే తీసుకొచ్చింది.
- ప్రవేశాలు: 500 మందికి
- 2025-26లో 100 మంది బాలికలు, 143 మంది బాలురు పదో తరగతి చదివారు. వారిలో బాలురు 56, బాలికలు 49 మంది ఇంటర్మీయట్ చదువుతున్నారు.

వసతులు ఇలా..

- బాల బాలికలకు వేర్వేరుగా వసతి కల్పిస్తారు.
- ఉచిత విద్య, భోజనం, వసతి, వైద్యం, భద్రత ఉంటుంది.
- ఇంజినీరింగ్, వైద్య విద్య లాంటి కోర్సుల్లో చేరితే ఆర్థిక సాయం అందిస్తారు.

కార్పొరేట్ కళాశాలల్లో విద్య: తాజాగా డిసెంబర్ 4న జరిగిన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధ్యక్షతన జరిగిన ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ సమావేశంలో పదిలో 75 శాతానికి పైగా మార్కులు సాధించిన బాలబాలికలకు కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్య అందించాలనే కీలక నిర్ణయం తీసుకున్నారు.

అర్హులు వీరే..: హిందువులైన 5-10 ఏళ్ల లోపు చిన్నారులు అర్హులు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు మొదటి ప్రాధాన్యం, తల్లి లేదా తండ్రి లేని వారు తర్వాత, చివరగా నిరుపేదలు, దీర్ఘకాలిక వ్యాధులు, మానసిక వైకల్యం, దివ్యాంగ తల్లిదండ్రుల పిల్లలకు అవకాశం కల్పిస్తారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో అవకాశాలు

శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి, శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు, ఇతర వేడుకల సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎస్వీ బాలమందిరం విద్యార్థులకు తితిదే ప్రత్యేక అవకాశాలు కల్పిస్తోంది.

వివరాలకు 08772264613 నంబరులో సంప్రదించవచ్చు.

సర్వదర్శనానికి 14 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ శుక్రవారం కొంత తగ్గింది. భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లు నిండిపోయి క్యూలైన్‌లో కృష్ణతేజ వరకు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 14 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 72,355 మంది భక్తులు దర్శించుకున్నారు.

13 వేల టోకెన్లు జారీ: తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు శుక్రవారం 13 వేల సర్వదర్శన టోకెన్లు జారీచేశారు. వీరికి శనివారం ఉదయం ఏడు నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీచేశారు.

104FM Tirupati (ఈ FM 104 Mee FM)

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

చిరు వ్యాపారులకు ఉద్యమ్ ఆధార్

ముకోసం

ఈ పత్రంతో బహుళ ప్రయోజనాలు

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: నిత్య జీవితంలో ఆధార్ కార్డు తప్పనిసరి అయిపోయింది. ప్రతీదానికి ఇది కీలకంగా మారింది. ఇదే విధానంలో చిరు వ్యాపారులు, కుటీర పరిశ్రమల స్థాపకులకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న గుర్తింపు పత్రమే ఉద్యమ్ ఆధార్. ఇది తీసుకుంటే ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూఐఎన్) లభిస్తుంది. కొత్త వ్యాపారులు, ఇప్పటికే ఈ రంగంలో ఉన్న వారికి మరింత అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ఉద్యమ్ ఆధార్ నమోదు ప్రక్రియ చేపట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కేంద్ర పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తోంది. అందరికీ అవగాహన కల్పించి ఆసక్తి ఉన్న వారికి రిజిస్ట్రేషన్ చేసి ఆయా పత్రాలు అందిసోంది. జిల్లాలో ఇప్పటివరకు 5,800 కార్డులు జారీ చేశామని డీఆర్‌డీఏ అధికారులు తెలిపారు.

కార్డు పొందడం ఇలా..

ఈ కార్డు అవసరమైన వారు వెలుగు కార్యాలయం, గ్రామ సచివాలయంలో వివరాలు నమోదు చేసుకోవాలి. పాన్, ఆధార్‌తో అనుసంధానమైన సెల్‌ఫోన్ తీసుకెళ్లాలి. మీసేవ కేంద్రంలో నిర్ణీత రుసుం చెల్లిస్తే దరఖాస్తు చేస్తారు.

ప్రయోజనాలు

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపారాలు చేసుకునే వారికి ఈ ధ్రువపత్రాన్ని అందజేస్తారు. ● ఇందులో ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే వివరాలు పూర్తిగా వస్తాయి. ● బ్యాంకు రుణాలు సులువుగా లభిస్తాయి. ● ప్రభుత్వ పథకాల లబ్ధి ఉంటుంది. ● వ్యాపారాలకు చట్టపరమైన గుర్తింపు ఉంటుంది.

అసోసియేట్ ప్రొఫెసర్ అనుమానాస్పద మృతి

సర్దార్ గుగ్లోత్ (పాత చిత్రం)

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ఎస్వీయూ అసోసియేట్ ప్రొఫెసర్ శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. తిరుపతి పడమర సీఐ మురళీమోహన్ వివరాల మేరకు.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ధర్మారం తండాకు చెందిన సర్దార్ గుగ్లోత్ (49) ఎస్వీయూ ఎంబీఏ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మూడునెలల కిందట సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయన భార్య మీనాబాయి చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం శెట్టిపల్లి జడ్పీ హైస్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమె వద్దే వారి ఇద్దరు కుమార్తెలు ఉంటున్నారు. ఆయన ఒంటరిగా ఉంటూ కారులో తిరుగుతూ.. అందులోనే నిద్రిస్తూ కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో అలిపిరి - చెర్లోపల్లి రోడ్డులో ప్రొఫెసర్ కారు పార్కింగ్ చేసి ఉండటాన్ని విద్యార్థులు గుర్తించారు. మంచు, దుమ్ము కమ్ముకుని ఉండటంతో డోర్ తీసి చూశారు. వెనుకసీటు దిగువన విగతజీవిగా ఉండటం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం రుయాకు తరలించారు. రెండుమూడు రోజులుగా కారు అక్కడే ఉన్నట్లు స్థానికులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

శుభస్వీకరణ

జననం 1942

మరణం 2025

కీ॥శే॥ శ్రీ NTR రాజు గారు

సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానముల మాజీ పాలకమండలి సభ్యులు

పూజ్యులు, గౌరవనీయులు, తిరుమల వాస్తవ్యులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి వీరాభిమాని, అఖిల భారత ఎన్.టి.ఆర్. ఫ్యాన్స్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి. తిరుమల, తిరుపతి దేవస్థానముల మాజీ పాలకమండలి సభ్యులు, మా తండ్రి గారైనటువంటి

శ్రీ బి. రామచంద్ర రాజు @ ఎన్.టి.ఆర్. రాజు గారు

17-12-2025వ తేది ఉదయం స్వర్గస్తులైనారు.

తదుపరి 27-12-2025వ తేది శనివారం ఉ॥ 11గం॥లకు తిరుమల ఆర్.బి. సెంటర్‌లో గల మా స్వగృహం నందు పెద్దకర్మ మరియు శుభస్వీకరణ జరుగునని తెలియజేయడమైనది.

బాధాతప్త హృదయాలతో ... కుమారులు

బి. భాస్కర్ వర్మ | బి. శ్రీధర్ వర్మ | బి. విక్రమ్ వర్మ | బి. రవీంద్రవర్మ

మరియు **కుటుంబ సభ్యులు**

కోట్లకు కుచ్చుటోపీ

- తిరుచానూరు టూరిస్ట్ బస్టాండ్ గుత్తేదారుల నిర్వాకం
- అండగా పంచాయతీరాజ్ అధికారులు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు పంచాయతీకి టూరిస్ట్ బస్టాండ్ వేలం పాటలు దక్కించుకున్న గుత్తేదారులు రూ.కోట్లాది బకాయిలు చెల్లించకుండా కుచ్చుటోపీ పెట్టారు. మొండి బకాయిలు వసూలు చేయాల్సిన కార్యదర్శులు సైతం వారికి అన్ని విధాలుగా సహకరించి పంచాయతీకి నష్టాన్ని మిగిల్చారు. పంచాయతీకి అత్యధిక ఆదాయం టూరిస్ట్ బస్టాండ్ వేలం ద్వారానే వస్తోంది. గత ప్రభుత్వ పాలనలో స్థానిక నాయకులు ఎవరూ అడ్డు లేకుండా చూసుకున్నారు. తదనంతరం పంచాయతీ ఉన్నతాధికారులు, స్థానిక నేతలతో కుమ్మక్కై తక్కువకే వేలం దక్కించుకున్నారు. చివరకు రూ.3 కోట్లకు పైగా బస్టాండ్ పార్కింగ్ బకాయిలు, జీఎస్టీలు, స్టాంప్ డ్యూటీలు, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు దాదాపు రూ.నాలుగు కోట్లు కలిపి మొత్తం రూ.7 కోట్లు చెల్లించకుండా పంచాయతీని మోసం చేశారు.

బకాయిలు ఇలా..

సంవత్సరం	రూ.లలో
2018-19	51,26,750
2019-20	35,00,000
2021-22	2,15,00,000

పార్కింగ్ చేసిన ప్రైవేటు వాహనాలు

● ఇంకుడు గుంతల సొమ్ము రూ.15 లక్షలకుపైగా స్వాహా చేసిన విషయం ఇటీవల వెలుగు చూసింది. ఇదంతా ఒకే కార్యదర్శి హయాంలో చోటుచేసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. ● గుత్తేదారులకు నోటీసులు జారీచేసి బకాయిలు వసూలు చేస్తామని ఇన్‌ఛార్జి ఈవో మణి తెలిపారు.

మాఫీ కోసం దస్త్రం కదిపి..

ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో టూరిస్ట్ బస్టాండ్‌కు సంబంధించిన గుత్తేదారుడు తనకు 2021-22లో కరోనా సమయంలో తీవ్ర నష్టం వాటిల్లిందని.. బకాయిలు మాఫీ చేయాలంటూ ఉన్నతాధికారులు విన్నవించారు. ఇందుకు సంబంధించిన దస్త్రం కిందిస్థాయి నుంచి జిల్లా వరకు గుట్టుచప్పుడు కాకుండా చేరింది. ఆ వెంటనే అధికారులు దస్త్రాన్ని కలెక్టరేట్‌కు పంపిన విషయాన్ని అప్పట్లో 'ఈనాడు'లో ప్రచురించడంతో ఆగిపోయింది. అప్పట్లో ఏకంగా రూ.2.15 కోట్లు మాఫీ చేయాలని ఎత్తుగడ వేశారు.

104 కొలువులకు ముఖాముఖి

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రుయా, డీఎల్ఓ కార్యాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న 104 మొబైల్ మెడికల్ యూనిట్లు (ఎంఎంయూ) పోస్టుల భర్తీకి ఈ నెల 27, 28వ తేదీల్లో రుయాలో ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు 104 సర్వీసెస్ జిల్లా మేనేజర్ రాజేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 - 4 వరకు ఉంటుందన్నారు. డ్రైవర్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. డేటాఎంట్రీ ఆపరేటర్లకు డిగ్రీ విద్యార్హత, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలన్నారు.

వివరాలకు 75697 97517 నంబరులో సంప్రదించాలి.

(c) eenadu

ప్రతిభకు వేదిక.. పరుగుల వేడుక

అట్టహాసంగా ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ఉత్తమ క్రికెటర్లను పరిచయం చేయడానికి 'ఈనాడు' క్రికెట్ టోర్నమెంట్ ఒక చక్కటి వేదిక అని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) సెల్వం అన్నారు. తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025ను శుక్రవారం చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ (సీడీసీఏ) కార్యదర్శి సతీష్ యాదవ్, మిట్స్ డీన్ భానుశ్రీరెడ్డి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రీజనల్ మేనేజర్ మనోజ్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి సీసీఎఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ అంటే ఒక ఎమోషన్ అని, 15 ఏళ్లుగా 'ఈనాడు' సంస్థ క్రికెట్ టోర్నమెంట్‌ను కొనసాగించడం అభినందనీయమన్నారు. ఇటువంటి వేదికలను క్రికెటర్లు ఉపయోగించుకోవడం ద్వారా ఐపీఎల్‌లో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. అనంతరం ఇతర అతిథులు మాట్లాడుతూ 'ఈనాడు' వార్తలకే పరిమితం కాకుండా యువతను ప్రోత్సహించేలా క్రికెట్ టోర్నీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. 'ఈనాడు' తిరుపతి యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్‌లాల్ మాట్లాడుతూ గత 52 సంవత్సరాలుగా తెలుగు ప్రజలు 'ఈనాడు'ను తమ హృదయ స్పందనగా భావించి ఆదరిస్తున్నారని, సామాజిక సేవలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటిల్లో భాగంగా క్రికెట్, వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, ఈనాడు స్పోర్ట్స్ లీగ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుందన్నారు. ఈ సంవత్సరం ఏపీ, తెలంగాణలో వెయ్యికి పైగా జట్లు నమోదు చేసుకున్నాయని, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి 68 జట్లు పాల్గొననున్నట్లు వివరించారు. అనంతరం టాస్ వేసి తొలి మ్యాచ్‌ను ప్రారంభించిన సీసీఎఫ్ సెల్వం.. బ్యాటింగ్ చేయగా, సీడీసీఏ కార్యదర్శి సతీష్ యాదవ్ బౌలింగ్ వేశారు.

టఫ్ మల్టీ స్పెషాలిటీ లేజర్ హాస్పిటల్స్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, తిరుపతి

EENADU SPORTS LEAGUE 2025

మొదటి మ్యాచ్‌కు టాస్ వేస్తున్న చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, చిత్రంలో మిట్స్ డీన్ భానుశ్రీరెడ్డి, చిత్తూరు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి సతీష్ యాదవ్, ధనిక్ భారత్ రీజనల్ మేనేజర్ మనోజ్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు

గ్రౌండ్-I : ఎస్వీ హైస్కూల్ మైదానం

శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల ప్రతిభ

విజయం సాధించిన శ్రీరామ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా పి.సాయి

తొలి మ్యాచ్‌లో శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల తిరుపతి, ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల తిరుపతి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన ఎమరాల్డ్స్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 61 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన శ్రీరామ జట్టు 6.2 ఓవర్లలో 65 పరుగులు చేసి 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులో పి.సాయి రెండు ఓవర్లలో మూడు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

లక్ష్యాన్ని ఛేదించిన సిద్ధార్థ

గెలుపొందిన సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా డి.వంశీ

రెండో మ్యాచ్‌లో ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల తిరుపతి, సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పుత్తూరు జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది. 58 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన సిద్ధార్థ జట్టు 9 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో డి.వంశీ 22 పరుగులతో ప్రతిభకనబరిచాడు.

శ్రీవిద్యానికేతన్ విజయం

శ్రీవిద్యానికేతన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా గోపిరెడ్డి

మూడో మ్యాచ్‌లో శ్రీవిద్యానికేతన్ ఇంజినీరింగ్ కళాశాల తిరుపతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాకాల జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పాకాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 44 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్యానికేతన్ జట్టు 8.3 ఓవర్లలో 5 వికెట్ల తేడాతో లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులో గోపిరెడ్డి 2 ఓవర్లలో 4 వికెట్లు తీసి ఉత్తమ బౌలర్‌గా ఎంపికయ్యాడు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC "Sunday ho yah Monday roz khao ande"

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్ | FM Partner: ఈ FM | TV Partner: ఈటీవీ భారత్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

27.12.2025, నేడు

గ్రౌండ్-I: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్)

- **ఉదయం 8:00 :** ఎస్వీ వైద్య కళాశాల, తిరుపతి × అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, తిరుపతి
- **ఉదయం 10:30 :** శ్రీపద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి × ఎస్‌డీహెచ్‌ఆర్ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి
- **మధ్యాహ్నం 2:00 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కార్వేటినగరం × పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చిత్తూరు

గ్రౌండ్-2 : ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

- **ఉదయం 8:00 :** కృష్ణతేజ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి × గేట్ డిగ్రీ కాలేజ్, తిరుపతి
- **ఉదయం 10:30 :** మదర్‌థెరెసా డిగ్రీ కళాశాల, పలమనేరు × ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి
- **మధ్యాహ్నం 2:00 :** సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, సి.గొల్లపల్లి × కుప్పం ఇంజినీరింగ్ కళాశాల, కుప్పం

28.12.2025, రేపు

గ్రౌండ్-I: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్)

- **ఉదయం 8:00 :** విజయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, చిత్తూరు × సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, పుత్తూరు
- **ఉదయం 10:30 :** ది అపోలో యూనివర్సిటీ, చిత్తూరు × ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు
- **మధ్యాహ్నం 2:00 :** సెవెన్స్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి × శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి

గ్రౌండ్-2 : ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

- **ఉదయం 8:00 :** ఎస్వీ ఓరియంటల్ కళాశాల, తిరుపతి. × ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్, తిరుపతి.
- **ఉదయం 10:30 :** వేము ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ టెక్నాలజీ, పి.కొత్తకోట × ఎస్వీ కాలేజ్ ఆఫ్ కామర్స్, తిరుపతి
- **మధ్యాహ్నం 2:00 :** నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, గూడూరు × విజయం బిజినెస్ స్కూల్, చిత్తూరు

గెలుపొందిన ఎన్‌బీకేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు

మెరిసిన కుప్పం డిగ్రీ కళాశాల

గ్రౌండ్-2 : ఎస్వీయూ స్టేడియంలో

విజయం సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎస్.సతీష్

తొలి మ్యాచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం, ఎస్వీయూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీ ఇన్ ఎడ్యుకేషన్, తిరుపతి జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన కుప్పం జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 94 పరుగులు తీసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఎస్వీయూ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 50 పరుగులు చేసిది. కుప్పం జట్టు 44 పరుగుల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. జట్టులో ఎస్.సతీష్ (21 బంతుల్లో 4×7, 6×1) 50 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

సీతమ్స్ విజయం

శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (సీతమ్స్) జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా డి.లవకుమార్

రెండో మ్యాచ్‌లో వేము డిగ్రీ కళాశాల పి.కొత్తకోట, శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (సీతమ్స్) చిత్తూరు జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన సీతమ్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా వేము జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 53 పరుగులు తీసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన సీతమ్స్ 7.3 ఓవర్లలో 55 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులో డి.లవకుమార్ (20 బంతుల్లో 4×3, 6×1) 29 పరుగులతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

ఎన్‌బీకేఆర్ సత్తా

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా అభిలాష్

శ్రీవెంకటేశ పేరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (ఎస్వీపీపీ) పుత్తూరు, ఎన్‌బీకేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విద్యానగర్ మధ్య జరిగిన మూడో మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఎన్‌బీకేఆర్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన ఎస్వీపీపీ 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 62 పరుగులు తీసింది. తర్వాత బరిలో దిగిన ఎన్‌బీకేఆర్ 8.2 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 64 పరుగులు చేసి గెలుపొందింది. రెండు ఓవర్లలో 3 వికెట్లు తీసిన అభిలాష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (APEWIDC)

SETVEN కార్యాలయం ప్రక్కన, చెన్నా రెడ్డి కాలనీ, తిరుపతి

AP. ఇ. ప్రొక్యూర్ మెంట్ టెండర్ ప్రకటన

NIT No: 70 to 79/AE/2025-26, Dated: 26-12-2025

తిరుపతి జిల్లా నందు పై తెలిపిన నిట్ నెంబర్ల ద్వారా మొత్తం 10 పనులకు, రిజిస్టర్డ్ సివిల్ కాంట్రాక్టర్ల నుండి AP ఇ. ప్రొక్యూర్ మెంట్ వెబ్ సైట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

టెండర్లు ఆరంభపు తేది: 27-12-2025 మ॥ 3.00 గం॥, టెండర్లు ముగింపు తేదీ: 03-01-2026 మ॥ 3.30 గం॥.

తదుపరి వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in నందు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుపతి వారి కార్యాలయము నందు పనివేళలో (9494737868) తెలుసుకొనవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, APEWIDC, తిరుపతి

అలిపిరి నడకదారిలో భారీ కొండచిలువ

తిరుమల, న్యూస్‌టుడే: అలిపిరి నుంచి తిరుమలకు వచ్చే నడకదారిలో భారీ కొండ చిలువ కనిపించింది. నడకదారిలోని శ్రీనరసింహస్వామి ఆలయ సమీపంలో ఉండగా భక్తులు గుర్తించి అటవీశాఖకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న అటవీశాఖ ఉద్యోగి భాస్కర్‌నాయుడు ఎనిమిది అడుగుల కొండచిలువను పట్టుకుని అవ్వాచారి కోనలో విడిచిపెట్టారు.

కొండచిలువతో తితిదే అటవీ ఉద్యోగి భాస్కర్ నాయుడు

శతాబ్ది ఉత్సవాల్లో మాట్లాడుతున్న నారాయణ

స్వాతంత్ర్య పోరాట ఘనత సీపీఐదే

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం కోసం సీపీఐ వీరోచిత పోరాటం చేయగా... ఆర్ఎస్ఎస్ అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి ఊడిగం చేసిందని ఆ పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ ఆర్.నారాయణ విమర్శించారు. శుక్రవారం తిరుపతిలోని గంధమనేని శివయ్య భవనంలో జరిగిన శతాబ్ది ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు వేలాదిమంది పేదల పక్షాన ఇళ్ల స్థలాల కోసం ఉద్యమించిన ఘనత తమ పార్టీకే దక్కిందన్నారు. ఫలితంగా పేదలకు భూములు దక్కాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం పేరును మార్చడం దారుణమన్నారు. నరేంద్రమోదీ పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.28 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని దుయ్యబట్టారు. దేశంలో మావోయిస్టులను అడవుల నుంచి తరిమివేసి ఆ భూములను కార్పొరేట్ సంస్థలకు ఇచ్చేందుకు కుట్ర జరుగుతోందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు హరినాథరెడ్డి, మురళి, విశ్వనాథ్, చిన్నం పెంచలయ్య, జయలక్ష్మి, బండి చలపతి, ఉదయ్‌కుమార్, మహేంద్రరాజు, రాజా, శివ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధ్యక్షుడు సురేష్‌బాబు తదితరులు

ఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షుడిగా సురేష్ బాబు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఏపీ నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ అసోసియేషన్ (ఎన్‌జీజీవో) జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానిక నరసింహతీర్థం రోడ్డులోని కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికలను ఎం.వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసన్, రాష్ట్ర పరిశీలకులు జగదీష్ పర్యవేక్షించారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎస్.సురేష్‌బాబు, సహాధ్యక్షులుగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీనివాసులు, చలపతినాయక్, గిరిబాబు, నాగరాజు కుమార్, హేమగిరి, మహిళా ఉపాధ్యక్షులుగా ప్రేమలత ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి రఘు, కార్యనిర్వాహక కార్యదర్శి రమణయ్య, సంయుక్త కార్యదర్శులు శ్రీరాములు, శ్రీధర్, లోకనాథబాబు, చెన్నకేశవులు, మైథిలి, సంయుక్త కార్యదర్శి పద్మజ, కోశాధికారి వి.సురేష్‌బాబు ఎన్నికయ్యారు. నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.

29న స్పీకర్ తిరుమలకు రాక

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తిరుమల శ్రీవారి దర్శనార్థం ఈనెల 29న తిరుమలకు రానున్నారు. మధ్యాహ్నం 2.45 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయం నుంచి బయల్దేరి సాయంత్రం 4.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. రోడ్డు మార్గాన తిరుమలకు చేరుకుంటారు. 30న ఉదయం శ్రీవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుంటారు. సాయంత్రం ఐదు గంటలకు విశాఖపట్నంకు బయలుదేరి వెళ్తారు. ఉపశాసనసభాపతి రఘురామకృష్ణమరాజు 29వ తేదీన హైదరాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డుమార్గాన తిరుమలకు చేరుకుని మరుసటిరోజు వైకుంఠ ఏకాదశి దర్శనం చేసుకోనున్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబరు 2025, శనివారం), రేపు (28 డిసెంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

న్యూప్రాజెక్ట్: బయో మాగ్నెటిక్ మాట్రిసెస్ హైడ్రోజన్ వాటర్ బాటిల్స్ డైరెక్ట్ మార్కెటింగ్ చేయడం కొరకు టీంలీడర్స్ కావలెను. ప్రతిరోజు ఆదాయం. # 9959974159.

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

THE EENADU WAY CLASSIFIEDS — B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

MARRIAGE SERVICES

Reddy Boy, B.Tech (M) 7.2 LPA, 32 Yrs, Bharani, Wheatish, Employed in Chennai, Propertied wants Graduate Girl of Non-IT, Unemployed, Middle Class, Telugu Speaking Reddy/ Naidu (Second Marriage with Genuine Background is Acceptable). Ct- BCB. Reddy. ✆ 9444391787.

TO LET

RECENTLY Renovated Fully Furnished Independent Building Behind DMart, Air Bypass Road, Tirupati. with Huge Parking for Residence. ✆ 9663418222.

JOBS

SALES ENGINEER (Male-1 No) Exp: 0-3y. Qua: Any Degree, Telugu Must Sal: 15-20K/ Month + Incentive. Location: Chittoor. 73829 36829, 89784 07249.

Wanted female Hostel Incharges Qualification any Degree. Age limit: 25 to 45 years, Salary upto: 15000/- working location: Master minds College, Tirupati. Contact: 8978180843.

TELE CALLERS Female Qua: Any Degree & Basic System Knowledge. N Sreenath Reddy Recovery Agency, Bairagi patteda, TPT. 9032801545.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీః 23000 టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

సంక్రాంతికి పనులు పూర్తి చేయాలి

తిరుపతి (కలెక్టరేట్): స్వర్ణ నారావారిపల్లెలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఈ పనులపై అధికారులతో సమీక్షించారు. గ్రామంలో జరుగుతున్న పనులను సంక్రాంతి నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం, యానిమల్ హాస్టల్, సబ్‌స్టేషన్, రంగంపేట పాఠశాల నిర్మాణం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో శిక్షణ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, డీపీవో సుశీలాదేవి, డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్, అధికారులు దశరథరామిరెడ్డి, వసంతబాయి, కేవీఎన్ కుమార్, లోకనాథం పాల్గొన్నారు.

అదనపు కమిషనర్‌గా శారదాదేవి

తిరుపతి నగరపాలిక, న్యూస్‌టుడే: తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా యు.శారదాదేవి నియమితులయ్యారు. ప్రస్తుతం ఏపీ టిడ్కో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆమెను ఖాళీగా ఉన్న అదనపు కమిషనర్ పోస్టులో నియమించారు.

పార్లమెంట్ అధికార ప్రతినిధిగా మహేష్

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: తెదేపా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధిగా మండలంలోని నాగులకుంటకు చెందిన పులిచెర్ల మహేష్‌ని పార్టీ ఇటీవల ప్రకటించింది. ఎమ్మెల్యే నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తానని శుక్రవారం ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల కుట్రలను అడ్డుకుంటామన్నారు. మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థినులతో అధ్యాపకులు

సాంకేతికత పరిజ్ఞానంతో అభ్యున్నతి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానాన్ని, శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ పీఎం ఉష పథకం కో-ఆర్డినేటర్ ఆచార్య వాణి పేర్కొన్నారు. 31వ యాక్టివిటీలో భాగంగా ఉమెన్ బయోటెక్ ఇంక్యుబేషన్ ఫెసిలిటీ (డబ్ల్యూబీఐఎఫ్) ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు ఈ నెల 22 నుంచి వర్సిటీలో నిర్వహిస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. విద్యార్థినులకు ఆమె ధ్రువపత్రాలు అందించి మాట్లాడారు. కోఆర్డినేటర్ విద్యావతి, అధ్యాపకులు శోభారాణి అవగాహన కల్పించారు.

అదును చూసుకుని చదును

• రెండు ఎకరాల పోరంబోకు కబ్జాకు యత్నం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: మంగళం సమీపంలో కాలువ పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడానికి కొందరు పావులు కదుపుతున్నారు. కొన్నేళ్లుగా భూమిపై కన్నేసిన ఆక్రమణదారులు తాజాగా వారి పనిని ప్రారంభించారు. రెండు ఎకరాలకుపైగా ఉన్న కాలువ భూమిని హస్తగతం చేసుకోవడానికి పథకం ప్రకారం పనులు చేపట్టారు. పెద్దఎత్తున మట్టితోలి చదును చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రైవేటు స్థలంలో కలిపేలా..

పక్కనున్న ప్రైవేటు స్థలాన్ని అడ్డుగా పెట్టుకుని స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇదేమిటని రెవెన్యూ అధికారులు ప్రశ్నిస్తే తాము తమ భూమిని చదును చేసుకుంటున్నామని బుకాయిస్తున్నారు. రెవెన్యూ అధికారులు కాలువ పోరంబోకు స్థలాన్ని గుర్తించి సరిహద్దులు గుర్తిస్తే తప్ప ఆక్రమణలు ఆగే అవకాశం కనిపించడం లేదు.

కాలువ పోరంబోకు స్థలంలో మట్టితోలిన దృశ్యం

ఇదీ సంగతి..

తిరుపతి అర్బన్ మండలం మంగళం పరిధిలో కపిలతీర్థం కాలువ ప్రవహిస్తోంది. చెన్నాయగుంట లెక్కదాఖలా సర్వే నంబరు 222/5లో సుమారు రెండు ఎకరాలకు పైగా కాలువ పోరంబోకు స్థలం ఉంది. ఈ భూమిని వైకాపా పాలనలో కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేసినా రెవెన్యూ అధికారులు అడ్డుకోవడంతో వెనకడుగువేశారు. తిరిగి ఇప్పుడు చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి నగరానికి చెందిన కొందరు కూటమి పార్టీల నాయకులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. మట్టితోలి చదును చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు అడ్డుపడినా పనులు చేసుకుంటూ ముందుకు పోతున్నారు. రెండురోజుల కిందట ఫిర్యాదు అందడంతో అర్బన్ తహసీల్దార్ సురేష్‌బాబు ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నా లెక్క చేయకుండా చదును పనులు పూర్తి చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: సమస్య: న్యూమారుతీ నగర్‌లోని అన్నా క్యాంటీన్ ఎదుట అనధికారికంగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. భోజనం కోసం లోపలికి వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంటోంది. – స్థానిక కార్మికులు
సమాధానం: క్యాంటీన్ ముందు వాహనాలు నిలపకుండా జాగ్రత్తలు చేపడతాం.–ఖాన్, డీసీపీ, నగరపాలిక
సమస్య: బాలాజీకాలనీ కూడలి నుంచి సంస్కృత విద్యాపీఠం వెళ్లే మార్గంలో హోటల్ వ్యర్థాలను రోడ్డు పక్కన వేస్తూ ఎంగిలి నీళ్లను రోడ్డుపై చల్లుతున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.– సురేంద్రబాబు, వెంకటరమణ కాలనీ
సమాధానం: హోటల్ నిర్వాహకులను హెచ్చరించి సమస్య పరిష్కరిస్తాం.– డా.యువఅన్వేష్, నగరపాలిక వైద్యాధికారి

భక్తులకు తితిదే సూచన

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి వైకుంఠ ఏకాదశికి సంబంధించి ఈనెల 30 నుంచి జనవరి రెండో తేదీ వరకు ఆన్‌లైన్ టికెట్లు పొందిన వారిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తారని, జనవరి రెండో తేదీ నుంచి మాత్రమే టిక్కెట్లు లేని వారిని అనుమతిస్తామంటూ శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సూచిక బోర్డులను దేవస్థానం అధికార యంత్రాంగం శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ ఇచ్చే సర్వదర్శన టోకెన్లు రానున్న రెండురోజుల్లో నిలుపుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భక్తుల రద్దీ పెరగడంతో స్పష్టత ఇచ్చే దిశగా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.

సీఎంకు ఘన స్వాగతం.. సాదర వీడ్కోలు

తిరువతి (నేరవిభాగం, భవానీనగర్), న్యూస్‌టుడే: భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో పాల్గొనేందుకు శుక్రవారం తిరుపతికి విచ్చేసిన సీఎం చంద్రబాబుకి ఘన స్వాగతం లభించింది. సీఎం హెలికాప్టర్‌లో ఎస్వీ వ్యవసాయ కళాశాల మైదానానికి ఉదయం 10.20 గంటలకు చేరుకున్నారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సీఎం పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చేరుకున్నారు. సభలో పాల్గొని మధ్యాహ్నం 2 గంటలకు పోలీసు కవాతు మైదానానికి చేరుకుని నూతన జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభించారు. అక్కడి నుంచి బైరాగిపట్టెడలోని రాయలసీమ మీడియా ఇన్‌ఛార్జి శ్రీధర్ వర్మ ఇంటికి వెళ్లి.. ఆయన తండ్రి ఎన్టీఆర్ రాజు చిత్రపటానికి నివాళులర్పించారు. సాయంత్రం 4 గంటలకు తిరిగి హెలిపాడ్‌కు చేరుకోగా.. నాయకులు, అధికారులు సాదర వీడ్కోలు పలికారు. ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, కలికిరి మురళీ మోహన్, బొజ్జల సుధీర్‌రెడ్డి, గాలి భానుప్రకాష్, కురుగొండ్ల రామకృష్ణ, కోనేటి ఆదిమూలం, నెలవల విజయశ్రీ, థామస్, ఎమ్మెల్సీ కల్యాణ్ చక్రవర్తి, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, పలు సంస్థల ఛైర్మన్లు సుగుణమ్మ, రవినాయుడు, నరసింహ యాదవ్, సదాశివం, తెదేపా జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి పాల్గొన్నారు.

సీఎంకు అభివాదం చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

108 అంబులెన్స్‌లో కాన్పు

తిరుపతి (వైద్య విభాగం), న్యూస్‌టుడే: 108 అంబులెన్స్‌లో ఓ గర్భిణి ప్రసవించింది. తిరుపతి గ్రామీణ మండలం ఓటేరుకు చెందిన అంకమ్మ (20) శుక్రవారం రాత్రి ప్రసవ వేదన పడింది. భర్త చక్రి 108కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్‌లో తిరుపతి తరలిస్తుండగా.. మార్గమధ్యలోని రాయలసీమ కళాశాల వద్ద పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. అంబులెన్స్‌లోని ఈఎంటీ ఉష కాన్పు చేసింది. మగబిడ్డ జన్మించాడు. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో తదుపరి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి తరలించారు.

పుట్టిన బిడ్డను అందిస్తున్న ఈఎంటీ ఉష

పీఆర్సీ అమలు చేయాలి

తిరుపతి(గాంధీరోడ్డు): టౌన్ బ్యాంకు ఉద్యోగులకు 2015 పీఆర్సీను వెంటనే అమలు చేయాలని బ్యాంకు యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బ్యాంకు ఛైర్మన్ కె.జయచంద్రారెడ్డి, డైరెక్టర్లకు వినతిపత్రం సమర్పించారు.

ఆత్మీయ సమ్మేళనం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: మంగళం సమీపంలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఐక్యం-2025 పేరుతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థులు.. గత స్మృతులను నెమరువేసుకున్నారు. కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవిందకుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ కె.జయచంద్ర పాల్గొన్నారు.

పరికరాల మంజూరుకు వినతి

తిరుపతి (నేరవిభాగం) : ఆదరణ - 3 పథకం కింద నాయీ బ్రాహ్మణులకు అత్యాధునిక పరికరాలు మంజూరు చేయాలని ఆ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ రుద్రకోటి సదాశివం కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు హెలిపాడ్‌లో వినతిపత్రం అందజేశారు. నాదస్వరం, డోలు, బ్యాండు యూనిట్లు, సెలూన్ షాపులకు అత్యాధునిక పరికరాలు అందించాలని, తిరుపతిలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని విన్నవించారు. స్థానిక ఆలయాల్లో ఖాళీలు భర్తీ చేయాలని కోరారు.

శ్రీ వేంకటేశ్వర నాట్య కళాపరిషత్తు నూతన కార్యవర్గం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వర నాట్య కళాపరిషత్తు నూతన కార్యవర్గాన్ని తితిదే డీపీపీ కార్యదర్శి నేతృత్వంలో ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ కార్యదర్శిగా కొత్తపల్లి మునిరత్నం, సంయుక్త కార్యదర్శులుగా కొలతూరు భాస్కర్‌రెడ్డి, మర్దం గజేంద్ర, కోశాధికారిగా గోపాలరావు, ఐదుగురు కార్యనిర్వాహక సభ్యులు ఎన్నికయ్యారు. కమిటీకి అధ్యక్షుడిగా తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఉపాధ్యక్షులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తితిదే చీఫ్ పీఆర్వో టి.రవి, డీపీపీ కార్యదర్శి వ్యవహరిస్తారు. రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ, తితిదే విశ్రాంత డిప్యూటీ ఈవో చిన్నంగారి రమణ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నాట్యకళా పరిషత్తు 72 ఏళ్లుగా పలు సాంస్కృతిక, నాటక, సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నూతన కార్యవర్గం రెండేళ్లు కొనసాగనుంది.

శ్రీవేంకటేశ్వర నాట్య కళాపరిషత్తు నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, చిన్నంగారి రమణ

శస్త్రచికిత్సలకు అనుమతి హర్షణీయం

తిరువతి (భవానీనగర్), న్యూస్‌టుడే: ఆయుర్వేద వైద్యులు 58 శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం హర్షణీయమని మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.రవికుమార్ తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించి అనుమతులు కల్పించడం ఆయుర్వేద వైద్యరంగానికి చారిత్రాత్మకమైన ముందడుగని కొనియాడారు. డా.జ్యోత్స్న, డా.రిషికాశర్మ, డా.కార్తీక్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణ

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో ప్రతి మహిళ తమకంటూ స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని రాస్ కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త దివ్యసుధ తెలిపారు. శుక్రవారం రాస్ కేవీకే ఆధ్వర్యంలో కరకంబాడిలో ఆత్మ వారి సహకారంతో స్వయం ఉపాధి ద్వారా మహిళల సాధికారతపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

దారిలో మురుగు ధార

పీవీపురం సమీపంలోని ఎస్టీకాలనీ వద్ద మురుగు నీరు రహదారిపై ప్రవహిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నిత్యం వేలాది వాహనాలు సంచరించే తిరుపతి-పచ్చికాపల్లం ప్రధాన రహదారిలో సమస్యలు ఎదురవుతున్నాయి. వాహనాలు వెళ్లే సమయంలో పాదచారులపై మురుగునీరు పడి అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రామచంద్రాపురం

ఇంధన పాదుపు ఇలాగేనా..!

చంద్రగిరి మండలంలోని పలు గ్రామాల్లో ఎల్‌ఈడీ దీపాలు నిరంతరాయంగా వెలుగుతున్నాయి. ఆదాయ వనరులు అంతంతమాత్రం.. నిధుల కొరతతో సర్పంచులు తమ పదవీకాలం పూర్తవడానికి నెలరోజుల గడువు ఉండటంతో మరమ్మతుల విషయంలో చేతులెత్తేశారు. మరోవైపు సిబ్బంది అలసత్వంతో అనేక గ్రామాల్లో నిరంతరం వెలుగుతూ పంచాయతీలపై విద్యుత్తు ఛార్జీల భారం పడటంతో రూ.లక్షల్లో బకాయిలు పేరుకుపోయాయి. ఉన్నతాధికారులు స్పందించి ఇంధన పొదుపు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చంద్రగిరి



భక్తులకు.. 'స్తంభ'యం

తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే హెచ్‌టీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న విద్యుత్తు స్తంభం సిమెంటు దిమ్మె విరిగిపోయింది. సదరు దిమ్మెకు పడిపోకుండా విద్యుత్తు సిబ్బంది ఇనుపతీగ చుట్టి తాత్కాలికంగా సర్దుబాటు చేశారు. అయితే స్తంభాన్ని పూర్తిస్థాయిలో మరమ్మతు చేయకపోతే ప్రమాదం తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత విద్యుత్తు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, తిరుమల

అప్రమత్తత అవసరం

తిరుపతి (గ్రామీణం) : చలికాలంలో సీజనల్ వ్యాధులపట్ల గ్రామీణులు అప్రమత్తంగా ఉండాలని మహిళా వర్సిటీ ఎన్‌ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ విశాలి పేర్కొన్నారు. మండలంలోని పాతకాల్వలో శుక్రవారం మహిళా వర్సిటీ జాతీయ సేవాపథకం 1, మెడిగో ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ గీతిక పాల్గొన్నారు.

అనుమతులకు వినతి

తిరుపతి(నేరవిభాగం, భవానీనగర్), న్యూస్‌టుడే: వారసత్వ స్థలాలు, భాగ పరిష్కారాలు, అద్దెలకు ఇచ్చే ఇళ్లల్లో మార్పులు చేసుకునే పేదలను అనుమతులు పేరుతో నగరపాలక సంస్థ ఇబ్బందులు పెడుతుందని, దీనికి పరిష్కారం చూపాలని పార్టీ నగర అధ్యక్షులు వట్టికుంట శంకరనారాయణ సీఎం చంద్రబాబును కోరారు. శుక్రవారం ఆయన ఈ మేరకు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ, డీకేటీ పట్టాల్లో ఇళ్లు కట్టుకునే వారిని అభ్యంతర పెడుతున్నారని తెలిపారు.

హీరో సుమన్ పూజలు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తి పీఠాన్ని సినీ హీరో సుమన్ శుక్రవారం సందర్శించారు. పీఠానికి విచ్చేసిన ఆయనకు నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీమరకతశక్తి కాళీదేవి, శ్రీశ్వేత వారాహిదేవిలకు ప్రత్యేక పూజలు చేశారు. పీఠాధిపతులు సిద్ధేశ్వరానంద భారతి, రమ్యానంద భారతిల నుంచి ఆశీర్వాదం పొందారు. పీఠం కార్యదర్శి శ్రీకాంత్, ప్రతినిధులు ప్రసాద్ పాల్గొన్నారు.

ఇద్దరికి జరిమానా

పాకాల, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాన్ని నడుపుతూ పోలీసులకు పట్టుబడిన కేసులో విచారణ అనంతరం ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధిస్తూ పాకాల జూనియర్ సివిల్ జడ్జి పి.పూర్ణిమాదేవి శుక్రవారం తీర్పు చెప్పారు. గడువులోగా జరిమానా చెల్లించని పక్షంలో 15 రోజుల జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

తుడా ఉద్యోగులకు చుక్కెదురు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) ఉద్యోగుల పదవీవిరమణ వయసు 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంపుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఉద్యోగులకు నిరాశే మిగిలింది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాభివృద్ధి సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు 60 ఏళ్లకే పదవీ విరమణ చేస్తున్నారు. అయితే తుడా అధికారులు, ఉద్యోగులు మాత్రం న్యాయస్థానాల నుంచి మధ్యంతర ఉత్తర్వులతో విధుల్లో కొనసాగారు. మొత్తం 22 మంది ఉద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా అందులో 12 మంది ఇప్పటికే 62 ఏళ్లు నిండి ఉద్యోగ విరమణ చేసేశారు. హైకోర్టు వారి పదవీ విరమణ వయసు కొనసాగింపు అభ్యర్థనను తిరస్కరిస్తూ ఈ నెల 8న తీర్పు వెలువరించింది. అయితే వారంతా సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ వారి అభ్యర్థనను తోసి తోసిపుచ్చినట్లు తెలిసింది. వైకాపా హయాంలో కొందరు అధికారులు పాలకమండలి తీర్మానం ఆధారంగా ఈ మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

పర్యావరణంతోనే మనుగడ

పాకాల, న్యూస్‌టుడే: మొగరాల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నేషనల్ గ్రీన్ కోర్, మిషన్ లైఫ్ ఎకో క్లబ్స్, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో 'నా చెట్టు-నా ఆరోగ్యం' కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం సుమలత అధ్యక్షతన జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప, గ్రీన్‌మాస్టర్ వి.వెంకటసిద్ధులు, ఉపాధ్యాయులు సుల్తాన్, నీరజ, రామమూర్తి, ప్రబోధిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి వర్ధంతి

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: దివంగత వంగవీటి మోహనరంగా తన జీవితాంతం పేదలసేవలో తరించారని, బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కొనియాడారు. రంగా వర్ధంతి సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ నేతృత్వంలో స్థానిక గాంధీరోడ్డు కూడలిలో వర్ధంతి, అన్నదానం నిర్వహించారు. ఏపీ చేనేత హస్తకళల నైపుణ్య అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా.పసుపులేటి హరిప్రసాద్, రాధారంగా మిత్రమండలి జిల్లా అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్, పులిగోరు మురళి తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆర్కాట్ కృష్ణప్రసాద్ తదితరులు

జాతీయ సదస్సు ప్రారంభం

తిరుపతి (తితిదే) : శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో 'అన్నమయ్య సంకీర్తనలు- ఆధ్యాత్మికత' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. సదస్సును కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎం. భీమన్న నేతృత్వంలో నిర్వహించారు. బెంగళూరు విశ్వవిద్యాలయం తెలుగు విభాగం విశ్రాంత ఆచార్యులు కె. ఆశాజ్యోతి కీలక ఉపన్యాసం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి, విశ్రాంత ఆచార్యులు గార్లపాటి దామోదర్ నాయుడు మాట్లాడారు.

విలువలతోనే ఎదుగుదల

తిరుపతి(గాంధీ రోడ్డు), న్యూస్‌టుడే: జోరవర్ సింగ్, ఫతేసింగ్ త్యాగస్ఫూర్తితో విద్యార్థులు మంచి విలువలతో దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదగాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలో 'వీరబాల దివాస్' సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. నాయకులు ప్రభాకర్ నాయుడు, జనార్దన్ రెడ్డి, హనుమంతరావు, ఆశ్రమ నిర్వాహకులు జేపి దన్ సింగ్ పాల్గొన్నారు.



అసంపూర్తిగా.. అంగన్‌వాడీ భవనాలు

• నియోజకవర్గంలో వివిధ దశల్లో 33 నిర్మాణాలు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మాతాశిశు సంరక్షణలో కీలకమైన అంగన్‌వాడీ భవనాలు ఏళ్లుగా పూర్తికావడం లేదు. గత తెదేపా పాలనలో నిర్మాణాలు ప్రారంభించగా అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం పనులకు తిలోదకాలు ఇచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రూ.కోట్లలో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా తగిన వసతి కల్పించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కూటమి ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

నిధుల కొరతతో..

చంద్రగిరి నియోజవకర్గంలోని తిరుపతి గ్రామీణం, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాళెం, చిన్నగొట్టిగల్లు మండలాల్లో 33 కేంద్రాలు వివిధ దశల్లో ఆగిపోయాయి. ఫలితంగా పలుచోట్ల అద్దె, పంచాయతీ, పాఠశాలల ఆవరణల్లో కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఎండకు, వానకు చిన్నారులు ఇబ్బందిపడుతున్నారు. ఉపాధిహామీ, నాడు-నేడు, ఎస్‌డీపీ, గృహనిర్మాణ పథకం ద్వారా నిధులు కేటాయించినా నిధులు సరిపోకపోవడం, బిల్లులు చెల్లించకపోవడం వంటి కారణాలతో ఆగిపోయాయి. ఇటీవల పనుల పూర్తికి ఇంజినీరింగ్ అధికారులు అంచనాలు రూపొందించారు. త్వరితగతిన నిధులు మంజూరుచేస్తే పూర్తయ్యే అవకాశం ఉంది. తద్వారా చిన్నారుల ఇబ్బందులు తొలగనున్నాయి. చంద్రగిరి మండలంలోని నాగలచెరువులో కేంద్రం నిర్మాణం పూర్తయినా వినియోగంలోకి రాలేదు.

మండలం	మొత్తం
తిరుపతి గ్రామీణం	5
చంద్రగిరి	8
పాకాల	13
రామచంద్రాపురం	1
చిన్నగొట్టిగల్లు	1
యర్రావారిపాళెం	5

వివిధ దశల్లో ఉన్నవి



(c) eenadu



దరఖాస్తు చేశారా?

☛ ఐసీడీఎస్ సత్యసాయి జిల్లాలో 69 అంగన్‌వాడీ వర్కర్ ఖాళీలు
చివరి తేదీ: 30-12-2025.

☛ ఐఐబీఎఫ్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
చివరి తేదీ: 28-12-2025.

ప్రాక్టీస్ బిట్స్

బయాలజీ

1. వెంట్రుకల అధ్యయనాన్ని ఏమంటారు?
   1) ట్రైకాలజీ 2) బయాలజీ
   3) అగ్రస్టాలజీ 4) 1, 3
2. కింది వాటిలో అతి చిన్న పుష్పం?
   1) రఫ్లీషియా 2) ఉల్ఫియా
   3) సికోయా 4) 1, 2
3. వాణిజ్యపరంగా విలువైన నారలు ఎందులో భాగం?
   1) మృదు కణజాలం 2) స్థూలకోణ కణజాలం
   3) దృఢ కణజాలం 4) సంక్లిష్ట కణజాలం
4. ఆర్కిడేసి కుటుంబ మొక్కల్లో బాష్పశీల తైలాలను ఉత్పత్తి చేసేవి?
   1) ఆస్మోఫోరా 2) లాటిసిఫెరస్‌లు
   3) మకరంద గ్రంథులు 4) స్రావక కుహరాలు
5. కీటకాహార మొక్కల్లో ఉండే ప్రోటియోలైటిక్‌లను ఉత్పత్తిచేసే కణజాలం?
   1) పోషక కణజాలం 2) మృదు కణజాలం
   3) సరళ కణజాలం 4) ప్రత్యేక కణజాలం
6. మొక్క శాఖీయాభాగాల నుంచి ఏర్పడే వేరుకు ఉదా?
   1) మోన్‌స్టెరా 2) మర్రి 3) టర్నిప్ 4) 1, 2

సమాధానాలు
1–1; 2–2; 3–3; 4–1; 5–4 6–4.

ఈనాడు ప్రతిభ

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కొన్ని ఎలుగుబంట్లు.. ఏనుగులైతే!

పండ్లు ఆరోగ్యానికి మంచివి. ఆపిల్ ఒక పండు. అంటే ఆపిల్ ఆరోగ్యానికి మంచిది. రెండు ప్రకటనల నుంచి ఒక కచ్చితమైన ముగింపును రాబట్టారు. ఇందులో మూడు భాగాలు ఉన్నాయి. అందుకే 'త్రిపాద'గా పేర్కొంటారు. మొదటిది ప్రధాన ప్రతిపాదన. దీనిలో సాధారణంగా ఒక సత్యం లేదా నియమం ఉంటుంది. రెండోది గౌణ ప్రతిపాదన. అందులో నిర్దిష్ట సందర్భాన్ని వివరిస్తారు. మూడోది ఆ రెండింటి నుంచి వచ్చే ఫలితం. అందుకే దానిని త్రిపాద తర్కం అంటారు. ఆంగ్లంలో శిలాజిజంగా వ్యవహరిస్తారు. రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ఈ అధ్యాయం నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. తద్వారా అభ్యర్థుల నిర్ణయ సామర్థ్యాన్ని, విమర్శనాత్మక ఆలోచన తీరును అంచనా వేస్తారు. వెన్ చిత్రాలు, పలు రకాల ప్రకటనలు, వివిధ ముగింపులు తదితరాల గురించి తెలుసుకొని పట్టు పెంచుకుంటే వేగంగా సమాధానాలను కనుక్కోవచ్చు. రెండు ప్రతిపాదనల్లో ఏదో ఒకటే సత్యమయ్యే సందర్భాలపై కూడా ఇటీవల పరీక్షల్లో ఎక్కువగా ప్రశ్నలు వస్తున్నాయి. ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాక్టీస్ చేయాలి.



త్రిపాద తర్కవాదం

సాధారణంగా ఈ ప్రశ్నల్లో భాగంగా రెండు ప్రకటనలు (ప్రవచనాలు), రెండు లేదా అంత కంటే ఎక్కువ నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ అవి నిజమే అనుకుని ఏ విధమైన నిర్ధారణకు వస్తామో కనుక్కోవాల్సి ఉంటుంది.

ప్రధానంగా ప్రవచనాలు నాలుగు రకాలు అవి:

i) అన్ని A లు B లు
iii) కొన్ని A లు B లు కాదు
ii) కొన్ని A లు B లు
iv) ఏ A కూడా B కాదు



మాదిరి ప్రశ్నలు

ఈ ప్రశ్నల్లో రెండు ప్రవచనాలు, వాటి కింద రెండు నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా నిజమని భావించి, నిర్ధారణలను గమనించి సరైన నిర్ణయం/నిర్ణయాలను ప్రవచనాల ఆధారంగా తర్కబద్ధంగా గుర్తించాలి. జవాబులను కింది ఆప్షన్ల ప్రకారం ఎంపిక చేసుకోవాలి.

1) నిర్ధారణ I మాత్రమే సరైంది అయితే 2) నిర్ధారణ II మాత్రమే సరైంది అయితే
3) నిర్ధారణ I, II లు సరైనవి అయితే 4) నిర్ధారణ I, II లు సరైనవి కాకపోతే

1 ప్రవచనాలు:
ఎ) అన్ని బస్సులు కార్లు.
బి) అన్ని కార్లు ట్రక్కులు.
నిర్ధారణలు:
I. అన్ని ట్రక్కులు బస్సులు.
II. అన్ని బస్సులు ట్రక్కులు.

వివరణ: అన్ని బస్సులు కార్లు



అన్ని కార్లు ట్రక్కులు



ఇచ్చిన రెండు ప్రవచనాల నుంచి...



అన్ని బస్సులు.. ట్రక్కులు అనే నిర్ధారణ సరైంది. **జ: 2**

2 ప్రవచనాలు: ఎ) కొన్ని కుక్కలు పిల్లులు.
బి) అన్ని పిల్లులు ఎలుకలు.
నిర్ధారణలు: I. కొన్ని పిల్లులు కుక్కలు.
II. అన్ని ఎలుకలు కుక్కలు.

వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పిల్లులు కుక్కలు అవుతాయి. **జ: I**

3 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఏనుగులు ఎలుగుబంట్లు
బి) అన్ని ఎలుగుబంట్లు పక్షులు
నిర్ధారణలు:
I. కొన్ని ఎలుగుబంట్లు ఏనుగులు
II. కొన్ని ఏనుగులు పక్షులు

వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి రెండూ సరైనవే. **జ: 3**

4 ప్రవచనాలు:
ఎ) అన్ని బల్లలు కుర్చీలు.
బి) కొన్ని కుర్చీలు పీటలు.
నిర్ధారణలు:
I. కొన్ని పీటలు కుర్చీలు.
II. ఏ బల్ల పీట కాదు.

వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పీటలు, కుర్చీలు అవుతాయి. **జ: I**

5 ప్రవచనాలు:
ఎ) అన్ని కిటికీలు తలుపులు.
బి) ఏ తలుపు గోడ కాదు.
నిర్ధారణలు:
I. కొన్ని కిటికీలు గోడలు.
II. ఏ గోడ తలుపు కాదు.

వివరణ: ప్రవపచనాలు ఎ, బి ల నుంచి....



నిర్ధారణలు I, II ల నుంచి ఏ గోడ కూడా తలుపు కాదు. **జ: 2**

6 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఆవులు కాకులు.
బి) కొన్ని కాకులు ఏనుగులు.
నిర్ధారణలు:
I. కొన్ని కాకులు ఏనుగులు.
II. అన్ని కాకులు ఏనుగులు.

వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని కాకులు ఏనుగులు అవుతాయి.

జ: I

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

జూనియర్ ఇంటర్ గణిత శాస్త్రం

సంబంధాలు, ప్రమేయాలు

ఒక మార్కు

1. $\left(2x+1, \frac{y}{2}\right) = (3, 3)$ అయితే x, y ల యొక్క విలువలు...
   1) 1, 6 2) 2, 2 3) 3, 3 4) $7, \frac{3}{2}$

   జ: 1
2. A = {1, 2, 3}, B = {a, b} అయితే $A \times B$ = ...
   1) {(1, a) (2, b) (3, a)}
   2) {(a, 1) (b, 2) (a, 3) (b, 3)}
   3) {(1, a) (1, b) (2, a) (2, b) (3, a) (3, b)}
   4) {(1, a) (1, b) (2, b) (3, b)}

   జ: 3
3. ఒక సంబంధాన్ని కింది ఏ విధంగా తెలపవచ్చు?
   1) రోస్టర్ పద్ధతి 2) సెట్ బిల్డర్ పద్ధతి
   3) ఒక బాణ పటం 4) పై మూడు రూపాల్లో

   జ: 4

ఫైనల్ పరీక్షలు 2026
ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

4. $f(x) = \frac{|x|}{x}$ అయితే f(0) = ...
   1) 1 2) −1 3) నిర్వచించలేం 4) 0

   జ: 3
5. $\frac{1}{\sqrt{x^2-25}}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) $(-\infty, -5) \cup (5, \infty)$ 2) $(-\infty, -5] \cup [5, \infty)$
   3) $(-\infty, -5] \cup (5, \infty)$ 4) $(-\infty, -5) \cup [5, \infty)$

   జ: 1
6. $\sqrt{|x|-x}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) R 2) $[0, \infty)$ 3) $(-\infty, 0]$ 4) Z

   జ: 1

2 మార్కులు

1. $\left(\frac{x}{3}+1, y-\frac{2}{3}\right) = \left(\frac{5}{3}, \frac{1}{3}\right)$ అయితే x, y విలువలను కనుక్కోండి?

జ: $\frac{x}{3}+1 = \frac{5}{3}, y-\frac{2}{3} = \frac{1}{3}$

$\frac{x}{3} = \frac{5}{3} - 1, y = \frac{1}{3} + \frac{2}{3}$

$\frac{x}{3} = \frac{2}{3}, y = \frac{3}{3}$

x = 2, y = 1

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: యు.ప్రసన్న కుమార్

భక్తుల భద్రత.. ప్రజల రక్షణతోనే గౌరవం

❖ మాదక ద్రవ్యాల కట్టడి అభినందనీయం ❖ డీపీవో ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: కలియుగ వైకుంఠంగా పిలిచే తిరుమలకు ప్రపంచ వ్యాప్తంగా వచ్చే భక్తులకు భద్రత.. ప్రజలకు రక్షణ కల్పించినప్పుడే పోలీసుల పట్ల గౌరవం పెరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పోలీసు కవాతు మైదానంలో రూ.6.41 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, డీఐజీ షేముషీ, ఎస్పీ సుబ్బరాయుడుతో కలసి ప్రారంభించారు. అంతకు ముందు పోలీసు దళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అక్కడున్న విజిటర్స్ బుక్‌లో తన అభిప్రాయాన్ని. . సూచనలు రాశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. రౌడీయిజం చెలాయిస్తే కుదరదని హెచ్చరించారు. అరాచకాలు.. సెటిల్‌మెంట్లకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని.. ముఖ్యంగా తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసు శాఖను సీఎం అభినందించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ కట్టడి.. పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను కొనియాడారు.

ముఖ్యమంత్రితో ప్రజాప్రతినిధులు, అధికారులు

సాంకేతికతతో నేర నియంత్రణ

నేరస్థుల కంటే పోలీసులు ఎక్కువగా ఆలోచించినప్పుడే నేరాల కట్టడి సాధ్యమని తెలిపారు. సాంకేతికత సహకారంతో నేరాలు పసిగట్టడం.. నిందితులను పట్టుకోవడం సులభమని గుర్తు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల సాయంతో నేరాలకు సంబంధించిన ఆధారాలను భద్రపరుచుకోవాలని సూచించారు. నేరం జరిగిన తర్వాత పోలీసులు వ్యవహరించే తీరు గట్టిగా ఉండాలన్నారు. విజుబుల్.. ఇన్‌విజుబుల్ పోలీసింగ్ విధానం అనుసరించాలని పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారు.. అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. చట్ట విరుద్ధమైన చర్యలు ఎప్పుడూ ఆమోద యోగ్యం కావని పేర్కొన్నారు. మహిళల భద్రతకు పెద్దపీట వేయాలని ఆదేశించారు.

వైకుంఠ దర్శనాల్లో అప్రమత్తం

స్వామి కొలువైన ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసుల చర్యలు ఉండాలని సీఎం సూచించారు. వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తుల భద్రత విషయంలో పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం.. అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. మరింతమంది పోలీసులతో పటిష్ఠ చర్యలు చేపట్టాలని తెలిపారు. దేవాలయాల్లో దాడులు.. దొంగతనాలు ఇప్పుడు లేవని గుర్తుచేశారు. కలెక్టర్ వెంకటేశ్వర్, మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, రామకృష్ణ, కోనేటి ఆదిమూలం, బొజ్జల సుధీర్‌రెడ్డి, మురళీమోహన్, విజయశ్రీ, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, సుగుణమ్మ, రవి నాయుడు, నరసింహయాదవ్, గాలి చిన బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రాజు కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి పరామర్శ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకుడు, ఎన్టీఆర్ వీరాభిమాని ఎన్టీఆర్ రాజు కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరామర్శించారు. శుక్రవారం తిరుపతి పర్యటనకు వచ్చిన ఆయన బైరాగిపట్టెడలోని ఎన్టీఆర్ రాజు నివాసానికి చేరుకున్నారు. ఆయన చిత్రపటం ముందు తెదేపా జెండా ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు తెదేపా మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తదితరులు

శ్రీవారి ఆలయం ఎదుట కుటుంబ సభ్యులతో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్, జస్టిస్ వీరేందర్ అగర్వాల్ కుటుంబం, జస్టిస్ అర్చన పూరి కుటుంబం

శ్రీవారి సేవలో న్యాయమూర్తులు, ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్, పంజాబ్, హరియాణా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వీరేందర్ అగర్వాల్, జస్టిస్ అర్చనా పూరిలు శుక్రవారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున శ్రీవారి అభిషేక సేవలో, ఉదయం వీఐపీ బ్రేక్‌లో కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి మూలమూర్తి సేవలో వారు పాల్గొన్నారు. వీరితోపాటు హైకోర్టు రిజిస్ట్రార్ వీ.ఎస్.ఎస్.శ్రీనివాసశర్మ, బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్, డీఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, చిత్తూరు ఎస్పీ తుషార్ డూడీ తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు.

బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా

'విజిలెన్స్'లో డీపీజీ ఆకస్మిక తనిఖీలు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి ప్రాంతీయ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాన్ని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా శుక్రవారం తనిఖీ చేశారు. రెండేళ్ల రికార్డులు పరిశీలించారు. తితిదేలో అవినీతి అక్రమాలు, తుడాలో నిధుల దుర్వినియోగం, ఆడుదాం - ఆంధ్రాలో అవినీతి కేసుల దర్యాప్తు గురించి ఆరాతీశారు. అధికారులు, సిబ్బంది బృంద పనితీరు, క్షేత్రస్థాయి దర్యాప్తు, సేకరించిన వాస్తవాలు పరిశీలించి అభినందించారు. విజిలెన్స్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని విజిటర్ బుక్‌లో డీజీపీ రాశారు.

విజిటర్ బుక్‌లో రాస్తున్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్ చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. తిరుమల టూటౌన్ సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాలమేరకు. . పశ్చిమబంగకు చెందిన సందీప్ మండల్ కొన్ని రోజులుగా తిరుమలలో తిరుగుతున్నాడు. మధ్యాహ్నం అకస్మాత్తుగా చిన్నపిల్లల వెంటపడుతూ చంపేస్తానంటూ బెదిరించడంతో సమీపంలోని ట్యాక్సీ డ్రైవర్లు అతడిని పట్టుకుని టూటౌన్ పోలీసులకు అప్పగించారు. అతని మానసిక పరిస్థితిని అంచనా వేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వరుస దొంగతనాలతో బెంబేలు

వెంకటగిరి: పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చాకలివీధిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు రమేష్ నివాసంలో చోరీ జరిగింది. వీరు నెల్లూరులో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లి గురువారం రాత్రి ఇంటికి రాగా తలుపులు పగులగొట్టి బీరువాలోని 15 సవర్ల బంగారు, రూ.35 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ● హనుమాన్‌నగర్‌లో నివాసం ఉంటున్న బెటాలియన్ విశ్రాంత ఏఎస్సై బాలకృష్ణ ఇంటిలో చోరీ జరిగింది. వీరు బంధువుల నివాసానికి వెళ్లి గురువారం రాత్రి వచ్చేసరికి ఎవరో తలుపులు పగులగొట్టి బీరువాలో ఉన్న ఐదు సవర్ల బంగారు చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీఐ వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే క్రమంలో పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో చోదకుడి మృతి

రేణిగుంట, న్యూస్‌టుడే: బస్సును నిలిపి రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో చోదకుడు మృతి చెందాడు. పట్టణ పోలీసుల కథనం మేరకు... తెలంగాణ రాష్ట్రం నల్గొండ బీట్ మార్కెట్‌కు చెందిన ఇల్లేందుల మధుసూదన్(70) ట్రావెల్ బస్సు చోదకుడిగా జీవనం సాగిస్తున్నాడు. గురువారం యాత్రికులతో తిరుమలకు బయలుదేరాడు. అర్ధరాత్రి మండలంలోని ఆర్.మల్లవరం గ్రామ సమీపంలోని లాడ్జీ ఎదుట బస్సును రోడ్డు పక్కన నిలిపి లాడ్జీలో గదుల విషయమై విచారించి తిరిగి బస్సు వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా రేణిగుంట నుంచి శ్రీకాళహస్తి వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం మధుసూదన్‌ను ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో మధుసూదన్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించినట్లు తెలిపారు. మృతుడి భార్య ఉషారాణి ఫిర్యాదుతో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై అత్యాచారం?

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలంలో ఒంటరిగా పొలం పనులు చేస్తున్న ఓ వివాహితను ముగ్గురు యువకులు బలవంతంగా అడవిలోకి తీసుకువెళ్లగా వారిలో ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ పార్థసారథి తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రమాదాల నియంత్రణే ధ్యేయం

తిరుపతి (ఆర్టీసీ), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలు నియంత్రించి, ఇంధన పొదుపు పెంచాలని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణాధికారి (డీపీటీవో) జగదీష్ ఆదేశించారు. ప్రమాదాలు, అజాగ్రత్తగా బస్సు నడపడం, ప్రయాణికుల ఫిర్యాదులు, తక్కువ కేఎంపీఎల్ ఉన్న డ్రైవర్లకు శుక్రవారం తిరుపతిలోని డీపీటీవో కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని 11 డిపోల్లో గుర్తించిన డ్రైవర్లతో పాటు ప్రతి డిపో నుంచి ఐదుగురు ఆన్‌కాల్ డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లకు కేఎంపీఎల్ పెంచడానికి, పనితీరు మెరుగుపరుచుకోవడానికి, ప్రయాణికుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై డీపీటీవో జగదీష్ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీరు (సీఎంఈ) బాలాజీ, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (సీటీఎం) విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీటీవో జగదీష్

గంగమ్మగుడి అభివృద్ధికి సహకరిస్తాం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: శ్రీతాతయ్యగుంట గంగమ్మను హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఘనస్వాగతం పలికారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తెదేపా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, శాప్ ఛైర్మన్ ఎ.రవినాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణలకు దర్శన ఏర్పాట్లు చేశారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో హోంమంత్రి అనిత తదితరులు

జగన్ పుట్టినరోజు వేడుకల్లో కత్తితో హల్‌చల్

యువకులపై కేసు నమోదు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విందూరు గ్రామానికి చెందిన కొందరు యువకులు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వీడియోలను, ప్రజలకు భయాందోళన కలిగించేలా ఫొటోలు షేర్ చేయడంతో శుక్రవారం గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. గ్రామీణ ఎస్సై తిరుపతయ్య వివరాల మేరకు.. గ్రామానికి చెందిన యువకులు గ్రామంలో రోడ్లపై కత్తులతో హల్‌చల్ చేశారు. ఈ సందర్భంగా కేక్ కోసి టపాకాయలు పేలుస్తూ వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టి ప్రజలను భయాందోళనకు గురిచేశారు. పట్టణానికి చెందిన టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు లల్లూ.. ఫిర్యాదు మేరకు యువకులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

వేడుకల్లో కత్తి చూపుతున్న యువకుడు

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

పురవీధుల్లో గంధోత్సవ వైభవం

గంధోత్సవంలో పాల్గొన్న సినీనటుడు సుమన్, ఉరుసు కమిటీ సభ్యులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని బి.పి.అగ్రహారం హజరత్ జంషేడా వాలి పీర్ దర్గా గంధోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ఊరేగింపు ఉత్సవ వైభవంగా సాగింది. దర్గా పీఠాధిపతి సయ్యద్ అఫ్జల్ స్వగృహం నుంచి గంధాన్ని తీసుకువచ్చి పురవీధుల్లో ఊరేగించారు. సినీనటుడు సుమన్ హాజరయ్యారు. తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షుడు విజయకుమార్, డీఎస్పీ నరసింహమూర్తి, సీఐలు దర్గాను దర్శించుకున్నారు.

రోడ్డు పనులు సత్వరం పూర్తిచేయాలి

పనులు పరిశీలిస్తున్న ఆలయ ఈవో బాపిరెడ్డి

శ్రీకాళహస్తి: కైలాసగిరి ప్రదక్షిణ మార్గంలో నిర్మాణంలోని రోడ్డును వచ్చే నెల 5వ తేదీలోపు పూర్తి చేయాలని ఆలయ ఈవో బాపిరెడ్డి ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు పనులను శుక్రవారం ఈవో పరిశీలించారు. కైలాసగిరి ప్రదక్షిణోత్సవం నిర్వహించే పది రోజులు ముందుగానే రోడ్డును పూర్తి చేయాలని, అలాగే రోడ్డు పొడవునా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అడ్డుగా ఉన్న మట్టి నిల్వలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆలయ డీఈ శ్రీనివాసులరెడ్డి, ఏఈ వేణు పాల్గొన్నారు.

రేణిగుంట: ముఖ్యమంత్రికి వీడ్కోలు పలుకుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే ఆదిమూలం, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు

ముఖ్యమంత్రికి వీడ్కోలు

రేణిగుంట: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి తిరుపతిలోని హెలిప్యాడ్ వద్ద శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ వీడ్కోలు పలికారు. శుక్రవారం ఒక రోజు పర్యటనలో భాగంగా ఆయన గన్నవరం నుంచి హెలికాప్టర్‌లో తిరుపతి చేరుకున్నారు. అనంతరం మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి వెళ్లారు.

నాగలాపురం: సత్యవేడును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి ఆర్డీవో కార్యాలయంతో పాటు డీఎస్పీ కార్యాలయాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. తిరుపతిలో ముఖ్యమంత్రిని శుక్రవారం ఎమ్మెల్యే కలసి వినతి పత్రాన్ని అందించారు.

శ్రీకాళహస్తి: నియోజకవర్గ అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతి పత్రాన్ని అందజేశారు.

సమస్య పరిష్కారమైతే ఒట్టు

❂ రెవెన్యూశాఖ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి ❂ పక్కదారిపడుతున్న ప్రభుత్వ లక్ష్యాలు

ఏర్పేడులో జరుగుతున్న రీసర్వే గ్రామసభ

శ్రీకాళహస్తి(గ్రామీణం)(ఏర్పేడు), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలను పూర్తి స్థాయిలో సరిదిద్దుతూ పేదలకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడమే కాకుండా ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహణ చేపడుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం రీసర్వే ప్రాజెక్టు సదస్సులు నిర్వహిస్తోంది. ప్రభుత్వ లక్ష్యం ఉన్నతంగా ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు కాకపోవడంతో భూ సమస్యలు దశాబ్దాల తరబడి పరిష్కారానికి నోచుకోవడంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు సమస్యలతో సతమతమవుతున్నారు.

క్షేత్ర స్థాయి పరిశీలన కరవే

మా సమస్యకు పరిష్కారం చూపాలని పీజీఆర్‌ఎస్‌లో విన్నవించుకున్న వినతులకు క్షేత్ర స్థాయిలో పరిష్కారం కావడంలేదు. సమస్యను సకాలంలో పరిష్కరించాల్సిన ఉన్నతాధికారుల నుంచి మండల స్థాయి అధికారులకు ఆదేశాలు అందుతున్నప్పటికీ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి సమస్యకు పరిష్కారం చూపాల్సిన అధికారులు అదిగో ఇదిగో చర్యలు చేపట్టడం లేదు. పిర్యాదు దారులను కార్యాలయాలకు పిలిపించుకుని సంతకాలు తీసుకుని సమస్యను పరిష్కరించినట్లు 90శాతానికి పైగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం దృష్టిలో సమస్యను పరిష్కరించినట్లు కనిపిస్తున్నా క్షేత్ర స్థాయిలో ఏళ్లతరబడి తీరని సమస్యగానే మిగులుతున్నాయి.

రీసర్వే ప్రాజెక్టులోనైనా పరిష్కారం లభించేనా

భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రాజెక్టులోనైనా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో జరిగిన అవినీతి అక్రమాలను పారదర్శకంగా సరిదిద్ది సమస్యల్లేని ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా పాలనలో అస్తవ్యస్తంగా తయారైన భూముల వివరాలను సక్రమమైన విధానంలో రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధికారుల్లో మారని తీరు

ప్రభుత్వం మారినా కొందరి అధికారుల తీరు మాత్రం వైకాపా పాలనలో వలే వ్యవహరిస్తున్నారు. చిన్నపాటి భూ సమస్యను పరిష్కరించాలన్నా పెద్దమొత్తంలో నగదు డిమాండ్ చేస్తున్నారు. భూముల కొత్త లోపాలు సృష్టిస్తూ సమస్యను మరింత జటిలంగా మార్చుతూ రైతులకు ప్రతిబంధకాలుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే సమస్యలను భరించలేక అధిక సంఖ్యలో రైతులు మధ్యవర్తుల సహాయంతో రెవెన్యూ అధికారులను ఆశ్రయిస్తూ అధికారులు అడిగినంత అప్పగిస్తూ సమస్యను పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

ఏర్పేడు, న్యూస్‌టుడే: సమస్య: పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాల వద్ద నిత్యం ఆకతాయిల ఆగడాలు అధికంగా ఉన్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు గస్తీని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి. - రాజ్‌కుమార్

సమాధానం: పోలీసులను ఏర్పాటు చేసి ఆగడాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

- శ్రీకాంత్‌రెడ్డి, సీఐ, ఏర్పేడు

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: నారాయణవనం నుంచి కీలగరం వెళ్లే రహదారి చెత్త నిల్వలు పేరుకుపోయాయి. పారిశుద్ధ్యం అధ్వానంగా మారడంతో పాటు దుర్గంధంతో పాటు దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. - సుబ్రహ్మణ్యం

సమాధానం: రహదారి పక్కన చెత్త నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటాం. -షణ్ముగం, పంచాయతీ కార్యదర్శి

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: కృష్ణాపురంలో వీధి దీపాలు దెబ్బతిని అంధకారం నెలకొంది. రాత్రి వేళల్లో జనావాసాల నడుమ విషపురుగులతో ఇబ్బందులు పడుతున్నాం. వీధి దీపాలను పునరుద్ధరించాలి. - ప్రకాష్

సమాధానం: కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నాం. రెండు రోజుల్లో పనులను పూర్తిచేసి ఇబ్బందులు లేకుండా చూస్తాం. - మహేంద్రన్, సర్పంచి

పారిశుద్ధ్య పరిరక్షణకు చర్యలు

స్పందనకు వందనం

నాగలాపురం : నాగలాపురంలోని టీఆర్‌ఆర్ కల్యాణ మండపం సమీపంలో రహదారి వెంబడి వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది తొలగించారు. పారిశుద్ధ్యంపై ఈ నెల 25వ తేదీన 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఈవో రాధిక స్పందించి చర్యలు చేపట్టారు.

విద్యుత్తు స్తంభాల మరమ్మతులు

వరదయ్యపాళెం: చిలమత్తూరులో ఎట్టకేలకు విద్యుత్తు స్తంభాల మరమ్మతులు చేపట్టారు. ఇటీవల వర్షాలకు స్తంభాలు విరగడం, విద్యుత్తు తీగలు తెగిపోవడంతో సరఫరా లేక ప్రజలు పడుతున్న అవస్థలపై ఈ నెల 'ఈనాడు'లో 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు చర్యలు చేపట్టారు.

ముళ్లచెట్ల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

కేవీబీపురం:శ్రీకాళహస్తి-పిచ్చాటూరు ప్రధాన మార్గాన్ని ఆనుకుని ఉన్న ముళ్లచెట్లను శుక్రవారం ఆర్‌అండ్‌బీ అధికారులు తొలిగించారు. ఈనెల 25వ తేదీన ముళ్లచెట్లను తొలిగించండి శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు ముళ్లచెట్లను తొలిగించారు.

విజేతలతో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు

పోటీల్లో నెగ్గి.. పతకాలు చేపట్టి

శ్రీకాళహస్తి: రాజీవ్‌నగర్ సమీపంలోని ఏపీ గిరిజన సంక్షేమ బాలికల ప్రతిభా పాఠశాల విద్యార్థినులు తమదైన ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' సంయుక్త ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన అనూష, గంగ, లాస్యలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయురాలు మల్లీశ్వరి పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

సొరకాయలస్వామికి విశేష పూజలు

నారాయణవనం : స్థానిక శ్రీసొరకాయలస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయంలో మూలవర్లకు అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు.

స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో ప్రతి మహిళ తమకంటూ స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని రాస్ కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త దివ్యసుధ తెలిపారు. శుక్రవారం రాస్ కేవీకే ఆధ్వర్యంలో కరకంబాడిలో ఆత్మ వారి సహకారంతో స్వయం ఉపాధి ద్వారా మహిళల సాధికారతపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అందుబాటులో ఉన్న సహజ వనరులతో, వ్యవసాయ ఉత్పత్తులతో ఉప ఉత్పత్తుల తయారు చేసి మార్కెటింగ్ చేసుకుంటే ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయన్నారు. సాధారణంగా దొరికే కాయగూరలతో పచ్చళ్లు, మిల్లెట్లుతో విలువ ఆధారిత ఉత్పత్తులు, పండ్లతో శీతల పానీయాలు తయారుచేసి మార్కెటింగ్ చేసినా మంచి లాభాలు వస్తాయన్నారు. బీబీవీ సమన్వయకర్త రమేష్‌రెడ్డి, సిబ్బంది భారతి తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేలది అవినీతి పాలన'

ఏర్పేడు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కొందరు ఎమ్మెల్యేలు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ రాజ్యమేలుతున్నారని సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నారు. ఏర్పేడు మండలం వికృతమాల సమీపంలోని పేదల గృహసముదాయాన్ని శుక్రవారం పరిశీలించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో వీధిలైట్లు లేకపోవడం, మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడం, బస్సు సౌకర్యం అందుబాటులోకి రాకపోవడం, తాగునీరు వంటి సమస్యలను స్థానికులు నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. ఓట్లు తిరుపతిలో నివాసం ఏర్పేడులో ఉండటంతో ఇక్కడి ప్రజలపై స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చిన్నచూపుచూస్తున్నారని దుయ్యబట్టారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ నేత నారాయణ

ప్రజల అభివృద్ధిని మరిచిన ఎమ్మెల్యేలు అక్రమ సంపాదనపై దృష్టి పెట్టారని విమర్శించారు. పేదల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మురళి, గురవయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వమే అజెండా

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వమే అజెండాగా ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ ధ్యేయమని సీనియర్ నాయకులు కృష్ణమూర్తి అన్నారు. స్థానిక బస్టాండు వద్ద శుక్రవారం సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. గత శతాబ్దకాలంలో ఉద్యమాలు, భూపోరాటాలతో సాధించిన ఘనతను తెలుపుతూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు బాలగురునాథం, మండల కార్యదర్శి చంద్ర పాల్గొన్నారు.

పల్లె వాకిట.. కాలువల్లేక అవస్థ

కేవీబీపురంలో మురుగు కాలువల ఆనవాళ్లు కనిపించని రోడ్డు

గ్రామాల్లో ఇళ్ల మధ్య మురుగు

కేవీబీపురం, నారాయణవనం, న్యూస్‌టుడే: సత్యవేడు నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో మురుగు కాలువలు, కల్వర్టుల నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలువలు లేక పోవడంతో వర్షాకాలంలో వర్షపునీరు సీసీ రోడ్లపైనే ప్రవహించడంతో రోడ్లు దుస్థితికి చేరుకుని, మురుగునీరు పారుతుండటంతో పరిసరాలు దుర్భరంగా మారుతున్నాయి. మురుగు కాలువలు, కల్వర్టులు నిర్మించక పోవడంతో మురుగులో రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంటోంది.

అక్రమ నిర్మాణాలకు అడ్డా

గ్రామాల్లో మురుగు కాలువల నిర్మాణాలు జరగక పోవడానికి స్థానికులు కాలువలను సైతం ఆక్రమించి నిర్మాణాలను చేపట్టడమే. నియోజకవర్గంలో సత్యవేడు, కేవీబీపురం, నారాయణవనం, నాగలాపురం, పిచ్చాటూరు, వరదయ్యపాళ్లెం, బీఎన్‌కండ్రిగ మండలాల్లో 154 పంచాయతీలు ఉండగా సుమారు 500 కుగ్రామాలు ఉన్నాయి. చాలా గ్రామాల్లో ప్రధాన మార్గాల్లో పూర్తి స్థాయిలో మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టలేదు. ఇందిరమ్మకాలనీలు, వైఎస్‌ఆర్ కాలనీలతో పాటు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లలోనూ కనిపించడంలేదు. ఫలితంగా పారిశుద్ధ్యం అధ్వానంగా మారి దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు.

కొన్ని మండలాల్లో సమస్యను పరిశీలిస్తే..

● కేవీబీపురంలో 39 పంచాయతీల్లో 76 కుగ్రామాలు ఉన్నాయి. వీటిలో కొన్ని గ్రామాలు తప్ప మిగిలిన గ్రామాల్లో మురుగు కాలువల ఊసేలేదు. కేవీబీపురం, కళత్తూరు, రాయపేడు, కోటమంగాపురం, దిగువపుత్తూరు, ఆరె, సదాశివపురం, పీవీకండ్రిగ, అంజూరు, కాళంగి గ్రామాల్లో సీసీరోడ్లు తప్ప మురుగు కాలువలను నిర్మించలేదు. ● నారాయణవనంలో 19 పంచాయతీల్లో 76 కుగ్రామాలున్నాయి. ఇందులో ఎక్కడా మురుగు కాలువలు పూర్తి స్థాయిలో నిర్మించలేదు. ● వరదయ్యపాళ్లెంలో 29 పంచాయతీల్లో 110 కుగ్రామాలు ఉండగా వడ్డిపాళ్లెం, చిన్నపాండూరు, ముస్తింపాళ్లెం, తొండంబట్లు, ఇందిరానగర్, కళత్తూరు, తొండూరు గ్రామాల్లో మురుగు కాలువలు ఆక్రమణలకు గురికావడంతో నిర్మాణాలను చేపట్టలేక పోతున్నారు. ● బీఎన్‌కండ్రిగలో 28 పంచాయతీలు, 50 కుగ్రామాలు ఉండగా గాజులపెళ్లూరు, కాంపాళ్లెం, పార్లపల్లి, కుక్కంబాకం, కనమనంబేడు తదితర గ్రామాల్లో కాలువలు లేక మురుగునీరు వీధుల్లోనే ప్రవహిస్తోంది.

సమస్య ఉన్నమాట వాస్తవమే

స్థానికులు వీధి స్థలాలను ఆక్రమించి ప్రహరీ నిర్మాణాలు, ఇంట్లోకి వెళ్లేందుకు మెట్లు నిర్మించడంతో మురుగు కాలువలు నిర్మాణం చేపట్టడం ఇబ్బందిగా మారింది. పంచాయతీ కార్యదర్శులతో ఆక్రమణలను తొలగించి మురుగు కాలువల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటాం.

- మాలతి, ఎంపీడీవో, కేవీబీపురం

హిందువులపై దాడులు దారుణం

రేణిగుంట, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై దాడులు జరగడం దారుణమని, దీనిని అందరూ ఖండించాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా శుక్రవారం స్థానిక బస్టాండ్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. హిందువులనే టార్గెట్ చేసుకుని దాడులు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. దీనిపై అక్కడి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ జీపాళెం తేజోవతి, బజరంగ్‌దళ్ జిల్లా నాయకుడు సతీష్‌కుమార్, శ్యామ్, వెంకటాద్రియాదవ్, భాను తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు, సభ్యులు

కల్కిట్రస్టు అధీన భూములపై విచారణకు ఆదేశం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: కల్కి ట్రస్టు అధీనంలో ఉబ్బలమడుగు వద్ద అంజూరు రిజర్వుఫారెస్టు పరిధిలోని భూములు, బత్తులవల్లంలోని అటవీ, ప్రభుత్వ భూములపై విచారణ చేపట్టాల్సిందిగా కలెక్టరు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి, సూళ్లూరుపేట ఆర్డీవోకు ఉత్తర్వులు అందాయి. ఉబ్బలమడుగు సమీపంలో అంజూరు రిజర్వుఫారెస్టు పరిధి బీఎన్‌కండ్రిగ మండలం కల్లివెట్టులో సర్వేనెం. 295లో 21 ఎకరాల అటవీ భూములను నకిలీ రికార్డులతో ఆక్రమించారని జాతీయ హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య జిల్లా కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మండలంలోని బత్తులవల్లం పంచాయతీ వితయ్యపాళెం రెవెన్యూలో సర్వేనెం.1 నుంచి 7 వరకు అటవీ భూములు, ప్రభుత్వ డీకేటీ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టి, తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీవోను ఆదేశిస్తూ కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు.

బహుజనులు అన్ని రంగాల్లో రాణించాలి

రేణిగుంట : బహుజనులు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్వీయూ బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు సంగీతం సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం స్థానిక కేఆర్‌సీ కళాశాల మైదానం సమీపంలోని మహాత్మ జ్యోతిరావు పులే ప్రాంగణంలో నిర్వహించే బహుజనుల ఆత్మీ సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు.

నిత్యావసర సరకుల పంపిణీ

శ్రీకాళహస్తి(గ్రామీణం)(ఏర్పేడు), న్యూస్‌టుడే: ప్రజా సాధికారిక ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలంలోని వేడాం బైరవ ఎస్టీకాలనీలో శుక్రవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. భూమిహిత కార్యక్రమాన్ని చేపట్టి పర్యావరణ పరిరక్షణపై స్థానికులకు అవగాహన కల్పించారు. అమాక్స్, దశరథరెడ్డి, చిరంజీవి, బాలాజీనాయక్, సురేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరా

సత్యవేడు, న్యూస్‌టుడే: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యమని ఏఈ వాసుదేవయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక కోటమిట్ట, ఆర్టీసీ బస్టాండ్, రామ్‌నగర్ ప్రాంతాల్లో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు. సబ్ ఇంజినీర్ రవి, లైన్‌ఇన్‌స్పెక్టర్ చంద్రబాబు, లైన్‌మెన్ శేఖర్, మురగయ్య తదితరులు పాల్గొన్నారు. కేవీబీపురం, న్యూస్‌టుడే: స్థానికంగా ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలు పరిష్కరించే దిశగా కరంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్తుశాఖ ఏఈ మునికుమార్ పేర్కొన్నారు. గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు.

ప్రత్యేక భద్రతా ఏర్పాటు

శ్రీకాళహస్తి(గ్రామీణం)(ఏర్పేడు), న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు రానున్నడంతో ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేసినట్లు గ్రామీణం ఎస్సై వెంకటేష్ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన క్యూలైన్లు ఏర్పాటు, వాహనాల నిలుపు స్థలం, స్వామి, అమ్మవార్ల ఉత్సవం వంటివాటి గురించి ఆలయ అధికారులతో కలిసి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

శ్రీకాళహస్తి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అమ్మ ఆశ్రమ నిర్వాహకులు భూలక్ష్మి, టుటౌన్ ఎస్సై జ్యోతి సంయుక్తంగా కోరారు. పట్టణంలోని పౌరసంక్షేమ సంస్థ కార్యాలయ ఆవరణలో శుక్రవారం టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు పౌరసంక్షేమ సంస్థ తరపున ధృవీకరణ పత్రాలను అందజేశారు. సంస్థ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు బాలాజీ, సభ్యులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పంజాబ్, హరియాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీరేందర్ అగర్వాల్ వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో వచ్చిన ఈయనకు శుక్రవారం ఆలయ ప్రొటోకాల్ ఏఈవో మోహన్ దగ్గరుండి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శనానంతరం ఆలయం తరపున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జస్టిస్ వీరేందర్ అగర్వాల్‌తో ఆలయ అధికారులు

ప్రెస్ అకాడమీ ఛైర్మన్.. రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌బాబు వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వీరికి ఆలయ అధికారులు శుక్రవారం దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శనానంతరం ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఆలయ చరిత్రపై అవగాహన

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతిలోని భారతీయ విజ్ఞాన సమ్మేళంలో ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలిసిన శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని తెలియజేసే పుస్తకాలను ఛైర్మన్ గిరినాయుడు శుక్రవారం పంపిణీ చేశారు. సమావేశానికి హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులకు అర్థమయ్యేరీతిలో వివిధ భాషల్లో రూపొందించిన ఆలయ చరిత్ర పుస్తకాలను పంచి పెట్టారు. ఏకశిల్పంపై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కొలువుదీరి ఉండటం, దేశంలోనే మొట్టమొదటి శివాలయంగా గుర్తింపు పొందడం, ఆలయ చరిత్ర వంటివాటి గురించి గిరినాయుడు ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులకు వివరించారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఛైర్మన్ గిరినాయుడు

చదువుకోవాలంటే ఎదురెళ్లాల్సిందే

మండలంలోని కడివేడు ఎస్టీకాలనీలోని ఎనిమిది మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలకు వెళ్లేందుకు రాజులకండ్రిగకు వెళ్లాల్సి ఉంది. ఎస్టీకాలనీ శివారులో గతంలో నిర్మించిన కాజ్‌వే ఇటీవల వరదలకు పూర్తిగా కొట్టుకు పోయింది. దీంతో విద్యార్థులు కాలువ నీటి ప్రవాహం తక్కువగా ఉంటేనే ప్రమాదాలకు ఎదురెళ్లి పాఠశాలలకు వెళుతున్నారు. ప్రవాహం అధికంగా ఉంటే బడికి డుమ్మాకొట్టాల్సిందే.

- న్యూస్‌టుడే, నాగలాపురం

కార్యాలయాల్లో కరవైన పరిశుభ్రత

ప్రభుత్వ కార్యాలయాలు చెత్తమయంగా మారుతున్నాయి. తొట్టంబేడు ఎంపీడీవో కార్యాలయం వెనుక భాగంలో తిన్న భోజనం ప్లేట్ల వ్యర్థాలను పడేశారు. దుర్గంధంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది. అక్కడే వెలుగుశాఖ, తహసీల్దార్, వ్యవసాయశాఖ, విద్యాశాఖ కార్యాలయాలతో పాటు మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలు సైతం ఉన్నాయి. ఇక్కడకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- న్యూస్‌టుడే, తొట్టంబేడు

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

తిరుపతి-చెన్నైకు ప్రధానమార్గమైన శ్రీకాళహస్తి-తడ రహదారి, వరదయ్యపాళెం-సత్యవేడు రహదారి, శ్రీసిటీకి వెళ్లేందుకు ఈ మార్గాలే ప్రధానమార్గం కావడంతో ఆక్రమణలు సాగుతున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టు, మైనింగ్ చెక్‌పోస్టు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చెక్‌పోస్టులు న్నాయి. దీనికితోడు నాలుగు రహదారుల కూడలి కావడంతో వ్యాపారాలు చేపట్టారు. దీంతో రహదారికి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, వరదయ్యపాళెం

ఆక్రమణలో అంగన్‌వాడీ కేంద్రం

కొత్తమారికుప్పం పంచాయతీలోని నీలితోట్టికండ్రిగ అంగన్‌వాడీ కేంద్రం స్థలం ఆక్రమణకు గురైంది. భవనానికి ముందు భాగంలో రెండు సెంట్ల స్థలాన్ని సమీప ప్రాంత వాసులు ఆక్రమించి ప్రహరీ నిర్మించారు. ఆక్రమణపై పలుమార్లు సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, సత్యవేడు

కల్వర్టు ఛిద్రం.. ప్రయాణ సంకటం

రిపబ్లిక్ క్లబ్ వెనుక వైపు నుంచి మార్కెట్‌కు వెళ్లే మార్గంలో కల్వర్టు ఛిద్రమైంది. ఇప్పటికే భారీ గుంతలతో ఉండటంతో అటు వైపుగా వెళ్లే వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

(c) eenadu

పురవీధుల్లో గంధోత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని బి.పి.అగ్రహారం హజరత్ జులెఫ్‌సా వాలీ పీర్ దర్గా గంధోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ఊరేగింపు ఉత్సవం వైభవంగా సాగింది. దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ స్వగృహం నుంచి గంధాన్ని తీసుకువచ్చి పుర వీధుల్లో ఊరేగించారు. సినీనటుడు సుమన్ హాజరయ్యారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

డక్కిలి, న్యూస్‌టుడే: మండలంలోని దేవులపల్లిలో శనివారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పర్యటిస్తారని తెదేపా మండల అధ్యక్షుడు పోలంరెడ్డి కోటిరెడ్డి తెలిపారు. పంచాయతీ భవనానికి భూమి పూజ చేసి పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు.

గూడూరు

• గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్	160
లేయర్	110
బ్రాయిలర్	278
బ్రాయిలర్(స్కిన్‌లెస్)	306
లేయర్ మాంసం	187

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 16 నుంచి రూ. 20 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 15 వరకు

ఉపాధి పనుల పరిశీలన

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఉపాధి పథకం కింద జరుగుతున్న పనులను డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. తూనుకుమాలలో పశువుల షెడ్ల నిర్మాణాలపై ఆరా తీశారు. ఏపీడీ చంద్రశేఖర్‌రాజు, ఏపీవో గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యేలు



సీఎం చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యేలు రామకృష్ణ, నెలవల విజయశ్రీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రేణిగుంట విమానాశ్రయంలో సీఎంను మర్యాద పూర్వకంగా కలిశారు. పలు రహదారులు వేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. **సూళ్లూరుపేట, న్యూస్‌టుడే:** తిరుపతి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు శుక్రవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యం వ్యవసాయ విశ్వవిద్యాలయం వద్ద స్వాగతం పలికారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి వివరించారు. సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

బీసీస్సీ బలోపేతమే లక్ష్యం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువతకు బీసీస్సీ అవకాశం కల్పిస్తుందని ఆ పార్టీ నాయకుడు సుబ్బయ్య తెలిపారు. గూడూరు పట్టణంలోని గాంధీనగర్, తిలక్‌నగర్, చవటపాలెం ప్రాంతాల్లో శుక్రవారం కరపత్రాలు అందించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు జోగి శివకుమార్ తెలిపారు. శుక్రవారం కమిషనర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. రమణయ్య, కోటేశ్వరరావు, మణి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రీసర్వే గ్రామసభలు

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలో నాల్గవ విడత రీసర్వే గ్రామసభలు శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఉప తహసీల్దార్ రఫీ శుక్రవారం తెలిపారు. కొడివాక, మన్నూరుపోలూరు, జమీన్‌కొత్తపాలెం గ్రామాల్లో శని, సోమవారాల్లో సభలు పెడతామని చెప్పారు.

పంట్రంగం ఆలయానికి నూతన కమిటీ

బాధ్యతలు చేపట్టిన సభ్యులు

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని పురాతన పుణ్యక్షేత్రమైన పంట్రంగంలో కామాక్షిదేవి సమేత పాండురంగేశ్వరస్వామి ఆలయ నూతన పాలకవర్గం శుక్రవారం బాధ్యతలు చేపట్టింది. ఆలయ కమిటీ ఛైర్మన్‌గా మండల తెదేపా అధ్యక్షుడు దువ్వూరు మధురెడ్డిని నియమించగా.. పలువురు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఆలయ ఈవో పెంచల వరప్రసాద్, మాజీ ఛైర్మన్ వాసుదేవరెడ్డి, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వింటారు.. పరిష్కరించరు

◆ ప్రజాదర్బార్ పేరుకు మాత్రమేనా!

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ప్రజాదర్బార్లలో పలు సమస్యలపై వినతులు వస్తున్నాయి. వాటిని అధికారులు వింటున్నారు కానీ, పరిష్కారం చూపడం లేదు. ఇవి కాగితాలకే పరిమితమవుతున్నాయి కానీ, చర్యలు లేవు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలు అధికంగా వస్తున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల వచ్చిన వినతులు

మండలం	మొత్తం సమస్యలు	రెవెన్యూ సమస్యలు
నాయుడుపేట	96	39
దొరవారిసత్రం	59	20
పెళ్లకూరు	28	9
తడ	124	30

ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, అధికారులు, నాయకులు (పాతచిత్రం)

రహదారులు సరిగా లేవని

దొరవారిసత్రం తహసీల్దారు కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్లో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులు సరిగా లేవని ప్రజలు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దృష్టికి తెచ్చారు. అత్యవసర సమయాల్లో 108 వాహనం రాకపోకలు సాగించడం ఇబ్బందిగా ఉందని తెలిపారు. తాగునీరు, వీధి దీపాలు, విద్యుత్తు స్తంభాలు సరిగ్గా లేవని తెలిపారు. కానీ వాటిని పరిష్కారానికి చర్యలు మాత్రం కనిపించడంలేదు.

సర్వే లోపాలు

పెళ్లకూరు సచివాలయంలో డిజిటల్ ఆపరేటర్ లేక రైతులు భూముల పత్రాల కోసం ఇతర గ్రామాలకు పోతున్నారు. భూముల రీసర్వేలో పొరపాట్లు జరిగాయని ఎన్నోసార్లు విన్నవించినా ఫలితం శూన్యం. అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని, భూముల సర్వేలో జాప్యం లేకుండా చూడాలని ఈ గ్రామస్థులు కోరుతున్నారు.

కులాన్నే మార్చేశారు

మేనకూరు గ్రామానికి చెందిన యాదవ కులానికి చెందిన వ్యక్తికి రెడ్డి కులానికి చెందినట్లుగా కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. దాన్ని మార్పు చేసేందుకు స్థానిక రెవెన్యూ అధికారుల వద్దకు పోతే పట్టించుకోవడం లేదు. కలెక్టరును కలిసినా ఫలితం లేకపోవడంతో ప్రజాదర్బార్లో ఎమ్మెల్యేకు విన్నవించారు.

ఎమ్మెల్యే చొరవ అవసరం

సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వైకాపా ఐదేళ్ల పాలనా కాలంలో పేరుకుపోయిన సమస్యలు, రాజకీయ నాయకుల ఒత్తిడితో రికార్డులు మార్పులు చేసిన భూ అవకతవకలపై దృష్టి సారించాలి. ఈ సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించి పరిష్కారం చేయాల్సి ఉంది. అధికారులు కాలయాపన చేయకుండా చూడాలి.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046, నాయుడుపేట: 80085 73970, సూళ్లూరుపేట: 88979 08890, వెంకటగిరి: 80085 73966 — సమయం 10 AM TO 1 PM

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: **సమస్య:** గూడూరు పట్టణంలోని సంయుక్త నగర్‌లో కాలువ సరిగా లేకపోవడంతో మురుగునీరు ఇళ్ల మధ్య పారుతోంది. దుర్వాసన వస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – చంద్ర, గూడూరు.
సమాధానం: వెంటనే కాలువలను శుభ్రం చేస్తాం. పరిసరాల శుభ్రతకు పుర ప్రజలు సహకరించాలి. – వెంకటేశ్వర్లు, కమిషనర్, గూడూరు పురపాలక సంఘం.

స్పందనకు వందనం

వాకాడు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండు సమీపంలో రోడ్డు అధ్వానంగా ఉండటంతో పలుమార్లు ఈనాడులో వార్తలు ప్రచురితమయ్యాయి. స్పందించిన ర.భ ఈఈ రామాంజనేయులు రోడ్లకు మరమ్మతులు చేపట్టారు.

దుర్గామల్లేశ్వరికి ప్రత్యేక అలంకరణ

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో తిమ్మాజీకండ్రిగ సమీపంలో స్వర్ణముఖి తీరంలో కొలువైన దుర్గామల్లేశ్వరి అమ్మవారిని ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి ఆలయ నిర్వాహకులు అభిషేకాలు కుంకుమార్చన పూజలు చేశారు.

ఆధ్యాత్మికం

హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో వచ్చే నెల 4న గాంధీపార్కు సమీపంలో శ్రీ స్వరూపానందగిరి స్వామి ఆధ్వర్యంలో జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం సీవీ రామన్ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. గోపీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కరిమాణిక్యస్వామి వైకుంఠ ద్వార దర్శనం

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో తుమ్మూరు కరిమాణిక్యస్వామి దేవస్థానంలో 30తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాజగోపుర ద్వార దర్శనం జరుగుతుందని తితిదే అధికారులు తెలిపారు. ఉదయం పది గంటలకు గరుడ వాహన సేవ, గ్రామోత్సవ సేవలు జరుగుతాయని వివరించారు

స్టాండింగ్ కౌన్సిల్‌గా రాజేష్‌కుమార్

కోట, న్యూస్‌టుడే: కోటకు చెందిన సీనియర్ న్యాయవాది పేల్లేటి రాజేష్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమిస్తూ కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఆయన ఈ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరో పర్యాయం ఆయనకు అవకాశం వచ్చింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు న్యాయవాదులు అభినందించారు.

ఉపాధి పథకం.. లోపాలు అధికం

❖ రూ.1.66 లక్షల మేర రికవరీలు

సామాజిక తనిఖీల ప్రజావేదికలో మాట్లాడుతున్న డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్

కోట, న్యూస్‌టుడే: కోట ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీల ప్రజా వేదికను డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ నిర్వహించారు. ఉపాధిహామీ పనుల వద్ద పలు చోట్ల నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయడం లేదని, జాబ్‌కార్డులు అప్‌డేట్ చేయడంలేదని, కొలతల్లో తేడాలున్నాయని అన్నారు. వీటికి బాధ్యులైన అధికారులకు రూ. 1.66 లక్షలు రికవరీ విధించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వరప్రసాద్, హెచ్ఈవో గణేష్‌కుమార్, ఎస్టీఎమ్ లోకేష్, ఎంపీడీవో దిలీప్‌కుమార్, ఏపీవో పూర్ణిమ పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ వేడుకలు

జెండాలతో నాయకులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సీపీఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలైన సందర్భంగా శుక్రవారం గూడూరులో ఆ పార్టీ నాయకుడు ప్రభాకర్ జెండా ఎగరవేశారు. కార్మికులకు అండగా సీపీఐ ఉంటుందని చెప్పారు. శశికుమార్, కుమార్, సునీల్, రఘురామయ్య, గోపాలయ్య, రాఘవులు, వెంకటకృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విజేతలు

ముగిసిన టెన్నిస్ పోటీలు

చిల్లకూరు, న్యూస్‌టుడే : మండలంలోని బూదనంలో మూడురోజులుగా నిర్వహించిన ఆలిండియా మహిళా టెన్నిస్ పోటీలు శుక్రవారం ముగిశాయి. మొదటి, రెండు స్థానాల్లో శ్రీతన్వి (కర్ణాటక), హోంనా యాదవ్ (తెలంగాణ) నిలిచారు. వివిధ రాష్ట్రాల నుంచి 32 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. విజేతలకు ప్రముఖ వైద్యురాలు రోహిణి ధ్రువీకరణ జ్ఞాపికలు అందజేశారు.

ప్రజాదర్బార్‌నకు ఎమ్మెల్యేల రాక

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల వినతుల స్వీకరణ (ప్రజాదర్బార్) నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి భోజన వసతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. **వెంకటగిరి:** పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దీన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా అందజేయాలని కోరారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డిని నందికొట్కూరుకు బదిలీ చేశారు. ఆయన బాధ్యతలు చేపట్టి ఏడాది కాకముందే బదిలీ చేశారు. ప్రస్తుతం వెంకటగిరి మున్సిపాలిటీకి ఎవరినీ నియమించలేదు.

సంక్రాంతి వస్తున్నా రోడ్డు బాగుపడలే

నాయుడుపేట పట్టణం నుంచి మేనకూరు వెళ్లే ర.భ. రహదారిపై భారీ వాహనాలు తిరుగుతుండటంతో.. రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడుతున్నాయి. వర్షం కురిస్తే బురదమయంగా, ఎండ కాస్తే దుమ్ముతో నిండిపోతున్నాయి. రోడ్డు బాగు చేసేందుకు ర.భ. అధికారులు తాజాగా రూ.60 లక్షలతో ప్రతిపాదనలు పంపినా నిధులు మంజూరు కాలేదు. దీనిపై గతంలో ర.భ.డీఈ పరమేశ్వరిని వివరణ కోరగా సంక్రాంతికి మరమ్మతులు చేయిస్తామన్నారు. పండుగ సమీపిస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

-న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

రోడ్డెక్కి వాహనం నడపలేం

కారూరు గ్రామానికి వెళ్లే రహదారి గుంతలు పడి, కంకర తేలింది. ఈ రోడ్డుకు గత ప్రభుత్వం మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. గోతులమయంగా మారిన ఈ మార్గంలో వెళ్లేందుకు ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. రోడ్డెక్కి ప్రయాణం చేయలేక మార్జిన్‌లో రాకపోకలు సాగిస్తూ అవస్థలు పడుతున్నారు. **–తడ, న్యూస్‌టుడే**

ఫ్యూజు క్యారియర్లు లేవు.. కరెంటు సక్రమంగా రాదు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్ద ఉలసా పడవ గ్రామంలో విద్యుత్తు నియంత్రిక దగ్గర ఉన్న ఫ్యూజు క్యారియర్లు పగిలిపోయాయి. వాటిని మార్చకుండా కనెక్షన్ ఇవ్వడంతో కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతోంది. ఈ సమస్య ఇలాగే కొనసాగిస్తే నియంత్రిక పాడైపోయే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోడ్డుకి అడ్డంగా.. వాహనాలకు ఇబ్బందిగా

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని వట్రపాళెం సర్కిల్ వద్ద ప్రైవేటు కర్మాగారాలకు వరిపొట్టు తోలుతున్న ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది.

దీంతో అటుగా వెళ్లే ద్విచక్రవాహనాలు, స్కూలు పిల్లల ఆటోలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని వాహన చోదకులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

గిరిబాబును సత్కరిస్తున్న వెంకటగిరి తాలూకా సభ్యులు

ఎన్‌జీజీవో జిల్లా ఉపాధ్యక్షుడుగా గిరిబాబు

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఏపీ ఎన్‌జీజీవో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడిగా గిరిబాబును శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకటగిరి అధ్యక్షుడు దుప్పటి ఫణీంద్ర, కార్యదర్శి సాయికిరణ్ తదితరులు ఆయనను సత్కరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

విద్యుత్తు సమస్యలపై ఇంటింటికీ

తడ, న్యూస్‌టుడే: అక్కంపేటలో శుక్రవారం విద్యుత్తు సంస్థ అధికారులు ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. బిల్లు అధికంగా వస్తున్న ఐదుగురు వినియోగదారుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. విద్యుత్తు లైన్లు ఇళ్లపైకి జారాయని కొందరు, తీగలు సరిగా లేవని పలువురు ఫిర్యాదు చేశారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని డిస్కం ఏఈ మురళి వారికి హామీ ఇచ్చారు.

ప్రతిభ చూపి.. బహుమతులు పొంది

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ సమీపం గోగినేనిపురం వద్ద ఉన్న ఆదిశంకర ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. 'కరెంట్ అఫైర్స్-జనరల్ నాలెడ్జ్' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. కె.పూజిత, వెంకటమోక్షిత, ఎన్.మోక్షిత (ప్రథమ, ద్వితీయ, తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ రూపవతి బహుమతులు అందించారు.

జీవీఎస్ పాఠశాలలో

పట్టణంలోని జీవీఎస్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన ప్రతిభా పాటవ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు బి.హర్ష, టి.అక్షిత, పవన్‌కుమార్ సాధించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పవన్, ప్రిన్సిపల్ రాము, ఉపాధ్యాయులు వాసు, మల్లికార్జున, సింధూర, మాధవి, ప్రత్యూష, వాణి, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కేర్ ప్రభుత్వ కళాశాలలో

స్థానిక పట్టణంలోని ఎస్‌కేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన క్విజ్ పోటీలు జరిగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కె.గిద్యాన్‌బాబు, చైతన్య, బి.రవి సాధించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పెంచలసింగ్, అధ్యాపకులు వెంకటయ్య, సుధీర్, సుధాకర్, శైలజకుమారి, కేశవప్రసాద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నుంచి బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

కళాశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న అధ్యాపకులు

పారిశుద్ధ్య కార్మికుల పేర్లు చేర్చాలి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పురపాలక పారిశుద్ధ్య కార్మికుల పేర్లు ఆప్కాస్‌లో చేర్చాలని ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగయ్య పేర్కొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో పుర కార్యాలయం ఎదుట కార్మికులు శుక్రవారం నినాదాలు చేశారు. 12వ పీఆర్సీ కమిటీ నియామకం, జీతాలు పెంచి, సమ్మె కాలానికి చెల్లించాలని నినదించారు. సీఐటీయూ నాయకులు కాలేషా, సురేష్, వేణుగోపాల్, కార్మికులు పాల్గొన్నారు.

మిస్ ఆంధ్రప్రదేశ్‌గా ఎంపికైన గమన సాత్వికను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

మిస్ ఆంధ్రప్రదేశ్‌కు సత్కారం

వెంకటగిరి, న్యూస్‌టుడే: మిస్ ఆంధ్రప్రదేశ్‌గా ఎంపికైన సాత్వికను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సత్కరించారు. శుక్రవారం ఎస్ఆర్ కల్యాణ మండపంలో అభినందన సభ నిర్వహించారు. 2027లో జరిగే మిస్ ఇండియా పోటీలో కిరీటం కైవసం చేసుకోవడమే లక్ష్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్లు సీసీనాయుడు, రాజేశ్వరరావు, ఎంపీపీ తనూజారెడ్డి, పుర మాజీ అధ్యక్షురాలు శారద, మాజీ పట్టణాధ్యక్షుడు ఆనంద్ పాల్గొన్నారు.

బీదను కలిసిన తెదేపా నేత

నాయుడుపేట: కొత్తగా ఎంపికైన నెల్లూరు జిల్లా తెదేపా అధ్యక్షుడు బీద రవిచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి చెజర్ల వెంకటేశ్వర్లురెడ్డిని శుక్రవారం నాయుడుపేట పట్టణ తెదేపా నాయకుడు రాజేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని సన్మానించి అభినందనలు తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య

చిట్టమూరు, న్యూస్‌టుడే: మల్లాం గ్రామానికి చెందిన సుందరమ్మ(80) అనే వృద్ధురాలు శుక్రవారం సమీపంలోని చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఎస్సై చినబలరామయ్య తెలిపారు. కుటుంబ పరిస్థితుల కారణంగా ఆమె ఆత్మహత్య చేసుకున్నారని, కేసు నమోదు చేసి విచారిస్తామని ఎస్సై తెలిపారు. మరణానంతర పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని బాలిరెడ్డిపాళెం ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

క్రైం కార్నర్

అనారోగ్యంతో వ్యక్తి మృతి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని చూసిన స్థానికులు ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై మనోజ్‌కుమార్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఎస్సై కథనం ప్రకారం.. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన సుబ్రమణి(34) టైల్స్ పనులు చేసేవారు. కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఇంటి నుంచి పట్టణంలోకి నడుచుకుంటూ వెళ్తూ కిందపడి మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంకన్ డ్రైవ్ కేసులో జరిమానా

కోట, న్యూస్‌టుడే: కోట కోర్టులో ఇన్‌ఛార్జి న్యాయమూర్తి మీనాక్షిసుందరి శుక్రవారం ఐదుగురికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 50వేలు (ఒక్కొక్కరికి రూ.10 వేలు) జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని ఎస్సై పేర్కొన్నారు.

మడపలంలో భూవివాదం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మడపలం గ్రామంలో ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిన భూముల హద్దుల్ని శుక్రవారం తహసీల్దారు రాజేంద్ర, సిబ్బంది సర్వే చేసి లబ్ధిదారులకు చూపించారు. ఇవి ఆక్రమణలకు గురై ఉండటంతో రెవెన్యూ అధికారులు పోలీసులు వచ్చి భూముల హద్దులు చూపారు.

రోడ్డు పనులు సత్వరం పూర్తిచేయాలి

శ్రీకాళహస్తి: కైలాసగిరి ప్రదక్షిణ మార్గంలో నిర్మాణంలోని రోడ్డును వచ్చే నెల 5వ తేదీలోపు పూర్తి చేయాలని ఆలయ ఈవో బాపిరెడ్డి ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు పనులను శుక్రవారం ఈవో పరిశీలించారు. కైలాసగిరి ప్రదక్షిణోత్సవం నిర్వహించే పది రోజులు ముందుగానే రోడ్డును పూర్తి చేయాలని, అలాగే రోడ్డు పొడవునా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అడ్డుగా ఉన్న మట్టి నిల్వలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆలయ డీఈ శ్రీనివాసులరెడ్డి, ఏఈ వేణు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఆలయ ఈవో బాపిరెడ్డి

ఆలయ చరిత్రపై అవగాహన

ఏర్పేడు: తిరుపతిలోని భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో గుడిమల్లంలో వెలిసిన శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని తెలియజేసే పుస్తకాలను ఛైర్మన్ గిరినాయుడు శుక్రవారం పంపిణీ చేశారు. సమావేశానికి హాజరైన ఆర్ఎస్ఎస్ సభ్యులకు అర్థమయ్యేరీతిలో వివిధ భాషల్లో రూపొందించిన ఆలయ చరిత్ర పుస్తకాలను పంచి పెట్టారు.

గూడూరులో ఆగని నిరసనలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రానికి కావాల్సిన అన్ని వనరులు గూడూరుకు ఉన్నాయని, ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పూల చంద్రశేఖర్, నాయకులు రామకృష్ణరావు, సుబ్బరామరాజు, బ్రహ్మయ్య, ఫయాజ్, గౌస్‌బాషా, అనీల్‌కుమార్, శ్రీనివాసులు, రాజేష్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

20వ రోజుకు చేరుకున్న రిలేదీక్షలు

గూడూరు జిల్లా సాధన ఐకాస నాయకులు చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం నాటికి 20వ రోజుకు చేరుకున్నాయి. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఐకాస నాయకులు కలిసి గూడూరును నెల్లూరులో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు.

విద్యార్థుల ర్యాలీ

చిట్టమూరు, న్యూస్‌టుడే: కొత్తగుంటలో శుక్రవారం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని, లేకపోతే జిల్లాగా ప్రకటించాలని కోరుతూ టీఎంఆర్ ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ మానవ హారం నిర్వహించారు.

(c) eenadu

కురుసురా జలాంతర్గామి మ్యూజియం వద్ద

విశాఖ వచ్చి... కనులారా తిలకించి

విశాఖపట్నం నగరంలో పర్యాటక సందడి నెలకొంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న సందర్శకులతో బీచ్ రోడ్డు కిటకిటలాడుతోంది. కురుసురా జలాంతర్గామి మ్యూజియం, యుద్ధ విమాన మ్యూజియం, కైలాసగిరిపై రద్దీ కనిపించింది. సింహాచలం అప్పన్న దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నగరంలో పర్యాటకులను ఆకట్టుకునేలా పలు నిర్మాణాలు ఉండటంతో తిలకించేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

'భవన, లేఅవుట్ క్రమబద్ధీకరణ'పై సందేహాలా?!

నేడు 'ఈనాడు' డయల్ యువర్ సీసీపీ

ఈనాడు తోడు

రాష్ట్ర ప్రభుత్వం బీపీఎస్ (భవన క్రమబద్ధీకరణ పథకం), ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) ప్రకటించింది. ఈ నేపథ్యంలో జీవీఎంసీ పరిధిలో అనధికార లే-అవుట్లు, ప్లాన్ లేకుండా నిర్మించిన భవనాలు, ప్లాన్ విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉంటుంది. అయితే ఈ పథకాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి..? ఎవరిని సంప్రదించాలి..? ఇలా పలు అంశాలపై నగర ప్రజల్లో ఉన్న అనుమానాలను నేడు జీవీఎంసీ ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి(సీసీపీ) ఎ.ప్రభాకరరావు దృష్టికి తీసుకెళ్లి, నివృత్తి చేసుకునేందుకు 'ఈనాడు' తోడుగా నిలుస్తోంది. అవసరమైన వారు ఫోన్ చేసి ఆయా సమస్యలకు పరిష్కారం పొందొచ్చు. – న్యూస్‌టుడే, కార్పొరేషన్

తేదీ:	సమయం:	ఫోన్ నంబరు:
27-12-25, శనివారం	ఉదయం 10 నుంచి 11 గంటల వరకు	80085 66543

పరుగులు రాబట్టి.. పైచేయి సాధించే...! 14లో

అక్షరాల ముట్టడి.. అక్రమాల కట్టడి

సింహావలోకనం 2025

ఈనాడు కథనాలకు స్పందన

ఏ మాత్రం అవకాశం దక్కినా ప్రభుత్వ సొమ్ములు స్వాహా చేద్దాం అనుకున్నవారు కొందరు. ఏ కొంచెం వీలు దక్కినా ప్రభుత్వ స్థలాలు మింగేద్దామనుకున్నవారు ఇంకొందరు. అసలు నిబంధనలతో మాకేం పని అన్నట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించి చెలరేగిపోయిన వారు మరికొందరు. అక్షరాలనే ఆయుధంగా మలిచి వీరి వ్యూహాలను, ఆగడాలను 'ఈనాడు' అడ్డుకుంది. 2025లో 'ఈనాడు'లో ప్రచురితమైన పలు కథనాలు ప్రజల ఆస్తులకు రక్షణగా నిలిచాయి. వాటిలో కొన్ని ఇక్కడ. –ఈనాడు, విశాఖపట్నం

తీరానికి రక్ష: ఆర్కే బీచ్ రోడ్డులో కొందరు రిసార్టుల నిర్వాహకులు బీచ్‌ను ఆక్రమించేశారు. దీనిపై మార్చి 17న కథనం ప్రచురితమవగా అధికారులు స్పందించి ఆక్రమ నిర్మాణాలన్నింటిని 20వ తేదీన తొలగించారు.

విలువైన స్థలం స్వాధీనం: వీఎంఆర్‌డీఏకు చెందిన కొందరు ఉద్యోగులు భూములు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వైనం ఏప్రిల్ 7న 'ఉద్యోగుల భూ మాయ' శీర్షికన కథనం ప్రచురితమైంది. అధికారులు ఆక్రమణలు తొలగించి రూ.కోట్లు విలువైన స్థలాలను కాపాడారు.

రూ.వంద కోట్లు ఆదా: వీఎంఆర్‌డీఏ ప్రతిపాదిత రోడ్ల నిర్మాణ అంచనాలు రూ.105 కోట్ల నుంచి 207 కోట్లకు పెంచేశారు. దీనిపై 'కనికట్టు...ఎవరి కనికట్టు' శీర్షికన సెప్టెంబరు 9న కథనం ప్రచురితమవగా సీఎం కార్యాలయం స్పందించింది. సవరించిన అంచనాల టెండర్లను రద్దు చేసి పాత టెండర్లనే ఖరారు చేసింది. దీని వల్ల దాదాపు రూ. 100 కోట్ల వ్యయం తగ్గింది.

టీడీఆర్‌లపై కన్నేసి..: దశాబ్దాలుగా ఉన్న 40 అడుగుల రోడ్డును మాస్టర్‌ప్లాన్‌లో పెట్టి మళ్లీ 40 అడుగుల రోడ్డుగా విస్తరిస్తున్నట్లు చూపించి రూ.700కోట్లు విలువైన టీడీఆర్‌లు కొట్టేయాలని కొందరు పావులు కదిపారు. దీనిపై అక్టోబర్ 14న 'నిజాలకు పాతర... పాత రోడ్డుతో అక్రమాల జాతర' శీర్షికన కథనం ప్రచురితమైంది. అధికారులు దస్త్రాలు నిలిపేశారు. అలా టీడీఆర్‌ల కుంభకోణానికి అడ్డుకట్టపడింది.

మస్కా బయటపడిందిలా: భీమిలి తీరంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి సంస్థ సీఆర్‌జడ్ నిబంధనలు ఉల్లంఘించి శాశ్వత నిర్మాణాలు చేపట్టింది. ఈ అంశంపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా పూర్తిగా కూల్చివేయాలని ఆదేశాలిచ్చారు. పూర్తిగా తొలగించని జీవీఎంసీ అధికారులు మమ అనిపించారు. శాశ్వత కట్టడాలపై ఇసుక వేసి నిర్మాణాలు తొలగించినట్టుగా కోర్టుకు నివేదికలిచ్చారు. కానీ, క్షేత్రస్థాయిలో వాస్తవం వేరని ఫిబ్రవరి 16న 'పునాదిపై ఇసుక పోసి మస్కా' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. ఆ తరువాత అధికారులకు కోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. నిర్మాణాల తొలగింపునకు అయ్యే ఖర్చు విజయసాయిరెడ్డి కుమార్తె నుంచి వసూలు చేయాలని స్పష్టం చేసింది. దీంతో రూ. 70 లక్షల వరకూ చెల్లించారు.

వ్యూహానికి అడ్డుకట్ట: మధురవాడలోని బకర్ ఫైపార్కు స్థలాన్ని తీసుకుంటామని, బదులుగా తమ 484 గజాల స్థలం ఇవ్వాలని వైకాపా హయాంలో కొందరు వ్యక్తులు పావులు కదిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక పార్కు స్థలాన్ని కట్టబెట్టేందుకు అనుకూలంగా మున్సిపల్‌శాఖ మెమో జారీ చేసింది. ఈ విషయాన్ని జులై 4న 'భూదోస్త్ చేతిలో సీతాకోక చిలుక!' శీర్షికన 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. దీంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది.

★ పెద్ద రుషికొండలో రూ.20కోట్ల విలువైన పార్కు స్థలాన్ని కొట్టేసేందుకు కొందరు పావులు కదిపారు. వారు క్షేత్రస్థాయిలో చేసిన మాయను సచిత్రంగా వివరిస్తూ...'రంగులు పూసి..దర్జాగా మార్చేసి' శీర్షికన సెప్టెంబర్ 10న కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు రక్షణ స్తంభాలకు రంగులు వేసి జీవీఎంసీ అని రాశారు. ఆక్రమించినవారు శిక్షార్హులు అంటూ హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేశారు. ఆ స్థలానికి రక్షణ ఏర్పడింది.

జోరుగా.. హాయిగా..!

విశాఖ నుంచి పెరుగుతున్న గగనయానం

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గగనయానం జోరుగా సాగుతోంది. ఇక్కడి నుంచి దేశంలోని 13 ప్రాంతాలకు విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అందుకు తగ్గట్టుగా ప్రయాణికుల సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతోంది. విశాఖ నుంచి దేశీయంగా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండియా వన్ ఎయిర్ సర్వీసులు నడపుతుండగా.. స్కూట్, ఇండిగో సంస్థలు అంతర్జాతీయ సర్వీసులు నడుపుతున్నాయి.

అంతర్జాతీయ సర్వీసులు..

స్కూట్ : 380

ఇండిగో : 274

81.54 శాతం సమయానికి రాకపోకలు: విమానాల రాకపోకల్లో ఈ ఏడాది విశాఖ విమానాశ్రయం సగటున 81.54 శాతం ఆన్-టైం పెర్ఫార్మెన్స్ (సమయానికి రాకపోకలు) కనబరిచింది. అందులో ఇండియా వన్ ఎయిర్ గరిష్ఠంగా 90.86, ఇండిగో 83.98 శాతం ఓటీపీ నమోదు చేశాయి. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు మధ్య కాలానికి గణాంకాలు విడుదల చేసింది. దేశీయంగా మొత్తం 19,136 విమానాలు రాకపోకలు సాగించాయి. ఈ పదకొండు నెలల్లో 654 అంతర్జాతీయ సర్వీసులు ఆపరేట్ అయ్యాయి. జనవరి నుంచి నవంబరు వరకు విశాఖ విమానాశ్రయం నుంచి మొత్తం 19,790 విమానాలు రాకపోకలు సాగించాయి. అందులో 13,550 సర్వీసులు ఇండిగో సంస్థకు చెందినవే.

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్యలో రాకపోకలు సాగించిన సర్వీసుల సంఖ్య 2.1 శాతం, ప్రయాణికుల సంఖ్య 4.9 శాతం పెరిగింది.

సంవత్సరం	సర్వీసులు	ప్రయాణికులు
2024	13,875	18,22,506
2025	14,160	19,12,390

జనవరి-నవంబరు మధ్యలో రాకపోకలు సాగించిన దేశీయ సర్వీసులు..

ఇండిగో	13,550
ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్	2,970
ఎయిర్ ఇండియా	2,058
ఇండియా వన్ ఎయిర్	558

ఎంత మంది ప్రయాణికులంటే: విశాఖ విమానాశ్రయం నుంచి గురువారం 54 దేశీయ సర్వీసులు రాకపోకలు సాగించాయి. వాటిలో మొత్తం 4,687 మంది ప్రయాణికులు విశాఖకు చేరుకోగా.. 4,002 మంది పొరుగు ప్రాంతాలకు వెళ్లారు. బుధవారం అబుదాబి, సింగపూర్ విమాన సర్వీసుల్లో 370 మంది నగరానికి రాగా.. 337 మంది ఇక్కడి నుంచి బయలుదేరారు.

'కిరండూల్'..కిక్కిరిసే..!

అరకు పర్యాటకులకు అవస్థలు

రైలు ఎక్కేందుకు పోటీ పడుతున్న ప్రయాణికులు

శీతాకాలంలో అరకు ప్రకృతి అందాలు చూసేందుకు పర్యాటకులు రోజూ ఉదయం విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో కిరండూల్ వెళ్లే రైలును ఆశ్రయిస్తుంటారు. ఏటా పర్యాటకుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు నడిపే వాల్తేర్ డివిజన్ అధికారులు.. ఈ ఏడాది కొత్తగా ఎలాంటి రైళ్లు ప్రకటించలేదు. దీంతో శుక్రవారం ఉదయం సాధారణ ప్రయాణికులతో పాటు, పర్యాటకులంతా కిరండూల్ రైలు ఎక్కేందుకు పోటీ పడ్డారు.సీటు కాదు కదా, కనీసం కాలు మోపితే చాలన్నంత రద్దీ నెలకొంది. – న్యూస్‌టుడే, రైల్వేస్టేషన్

రుషికొండ భవనాలపై సమగ్ర నివేదిక

★ రూపకల్పనపై పర్యాటక శాఖ కసరత్తు

ఈనాడు, విశాఖపట్నం: విశాఖలో రుషికొండ భవనాల పరిస్థితిపై పర్యాటకశాఖ నివేదిక రూపొందిస్తోంది. భవనాల నిర్వహణ, ప్రస్తుత పరిస్థితి, అసంపూర్తిగా నిలిచిన పనుల వివరాలతో పాటు సీఆర్‌జడ్ నిబంధనలు, కోర్టు కేసుల తాజా స్థితిని అందులో పొందుపరుస్తున్నారు. ఆ నిర్మాణాలను ఆతిథ్య రంగానికి కేటాయించాలని మంత్రుల కమిటీ ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ నెల 28న వాటిపై చర్చించి తుది నివేదికను కేబినెట్ సమావేశం ముందుంచనున్నారు. ఈ నేపథ్యంలో ఆ భవనాలకు సంబంధించి పూర్తిస్థాయి నివేదిక తయారు చేస్తున్నారు. ఇప్పటికే విశాఖ జిల్లా పర్యాటకశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో భవనాలను పరిశీలించారు. ఏ భవనంలో ఏరకమైన పనులు అసంపూర్తిగా ఉన్నాయి, ఏ పనులు చేయాల్సి ఉంది, ఫర్నిచర్ ఎంతుంది, ఏసీల నిర్వహణ, విద్యుత్తు, పార్కింగ్ సౌకర్యం వంటివి పేర్కొన్నారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో పర్యాటకశాఖ అధికారులు శుక్రవారం సమావేశం అయ్యారు. కోర్టు కేసులు, సీఆర్‌జడ్ నిబంధనలపై చర్చించారు. రుషికొండ వద్ద పర్యాటకశాఖకు మొత్తం ఎంత స్థలం ఉంది, ఎంత విస్తీర్ణంలో భవనాలున్నాయి, అందుబాటులో ఎంత స్థలం ఖాళీగా ఉంది అనే వివరాలు నివేదికలో పేర్కొనాలని సూచించారు.

వింతైన మత్స్యం..!

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ తీరంలో శుక్రవారం మత్స్యకారుల వలకు అరుదైన నెవిల్ పోతు చిక్కింది. 'వింతైన ఆకృతిలో ఉండే ఈ చేపలు సముద్రం లోపల ఇసుకలో జీవిస్తాయి. సాధారణ చేపల్లా కాకుండా వీటి కళ్లు, నోరు ముందుభాగంలో ఉంటాయి. ఆహార అన్వేషణలో భాగంగా బయటకు వచ్చే సందర్భాల్లో వలకు చిక్కుతాయి. ఈ జీవి అరకిలో (500 గ్రాములు) కంటే ఎక్కువ బరువు పెరగదు. వీటిని తినడానికి ఎవరూ ఆసక్తి చూపర'ని విశాఖ మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

కొండంత రద్దీ.. కలెక్టర్‌కూ లేదు దారి..!

సింహాచలం, న్యూస్‌టుడే: సంవత్సరాంతం నేపథ్యంలో అప్పన్నస్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరుగుతోంది. ప్రజారవాణా వాహనాలున్నా వ్యక్తిగత వాహనాల్లో వచ్చే వారి సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ఆయా వాహనాల పార్కింగ్‌కు వసతులు పరిమితంగా ఉండడంతోపాటు ఘాట్‌రోడ్డు చిన్నదిగా ఉండటంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తుల వాహనాలు సింహగిరికి వచ్చాయి. దీంతో పార్కింగ్ ప్రాంగణాలు నిండిపోయి ఘాట్‌రోడ్డులో పలుమార్లు ట్రాఫిక్ నిలిచిపోయింది.

● ప్రసాద్ పథకం పనులతోపాటు వైకుంఠ ఏకాదశి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించేందుకు కలెక్టర్ హరేంధిరప్రసాద్ శుక్రవారం సింహగిరిపై పర్యటించనున్నట్లు అధికారులకు సమాచారం అందించారు. ఆ మేరకు మధ్యాహ్నం సమయంలో ఆయన సింహాచలం రాగా అప్పటికీ ఘాట్‌రోడ్డులో ట్రాఫిక్ తగ్గలేదు. ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన కలెక్టర్ విసిగిపోయి వెనుదిరిగారు. ఈ మేరకు ఆయన దేవస్థానం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

ఘాట్‌రోడ్డు ప్రవేశద్వారం వద్ద వాహనాల రద్దీ

● ప్రణాళిక లేకపోతే ఇబ్బందులే: శనివారం నుంచి ఈనెల 30వ తేదీ వైకుంఠ ఏకాదశి వరకు సింహాచలానికి భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ఈ నాలుగు రోజులు అధికార యంత్రాంగం ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది. ముందస్తు ప్రణాళిక లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవని పలువురు భక్తులు పేర్కొంటున్నారు.

గంగమ్మకు ప్రణామం

సునామీ వచ్చి 21 ఏళ్లయిన సందర్భంగా పెదజాలరిపేట తీరంలో శుక్రవారం మత్స్యకార మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. తమను చల్లగా చూడాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. –న్యూస్‌టుడే, పెదవాల్తేరు



రంగాకు నివాళి

వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం పోర్టు ఆసుపత్రి సమీపంలో బహిరంగ సభ నిర్వహించారు. ఇందులో రంగా విగ్రహం వద్ద ఆయన కుమార్తె ఆశాకిరణ్, రాధా రంగా రాయల్ సంఘం అధ్యక్షుడు గాదె బాలాజీ, వంగవీటి శంతన్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు. –న్యూస్‌టుడే, తాటిచెట్లపాలెం

రూ.20కే కిలో గోధుమపిండి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నగరంలో రేషన్ కార్డుదారులకు జనవరి నెల కోటాలో రూ.20కే కిలో గోధుమపిండి పంపిణీ చేస్తామని డీసీఎస్‌ఓ వి.భాస్కర్‌రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం 320 టన్నుల గోధుమపిండి మాత్రమే కేటాయించిందని, తొలుత వచ్చిన వారికే ప్రాధాన్యం ఉంటుందన్నారు. గ్రామీణప్రాంత కార్డుదారులకు గోధుమపిండి పంపిణీ ఉండదన్నారు.

'తల'కెక్కించు.. పెట్రోలు కొట్టించు..!

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలంటే శిరస్త్రాణం ధరించాలని ట్రాఫిక్ ఏడీసీపీ కె.ప్రవీణ్‌కుమార్ సూచించారు. సిరిపురం మిలీనియం పెట్రోలు బంకు వద్ద శుక్రవారం ఉదయం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిరస్త్రాణం ధరించనిదే పెట్రోలు కొట్టరని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో శిరస్త్రాణం ధరించనివారే అధికశాతం మృత్యువాత పడ్డారన్నారు. ఇంటి పెద్ద చనిపోతే కుటుంబాలు రోడ్డున పడుతాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. అనంతరం సీఐ అమ్మినాయుడు, సిబ్బంది ప్లకార్డులు పట్టుకొని అవగాహన కల్పించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు క్షత్రియ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✤ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' క్షత్రియ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✤ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, డిసెంబరు 27న), రేపు(ఆదివారం, డిసెంబరు 28న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✤ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

మహానగరంలో మాయగాళ్లు!

మొక్కల పెంపకం పేరుతో నిధులు స్వాహా

ఈనాడు–విశాఖపట్నం

నగరంలో మొక్కల పెంచే పేరుతో ప్రజాధనం మింగేస్తున్నారు. సంరక్షణ అంటూ నిధులు స్వాహా చేస్తున్న తీరు నివ్వెరపరుస్తోంది. మహానగరంలో డివైడర్ల మధ్యలో మొక్కలు నాటడం, ఉన్న మొక్కలను సంరక్షించడం వంటి బాధ్యతలకు రూ. కోట్లు కేటాయిస్తూ ఏటా గుత్తేదారులకు అప్పగిస్తారు. గత కొన్నాళ్లుగా స్టీలుప్లాంటులో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు రెండు సంస్థల పేరుతో కాంట్రాక్టులు దక్కించుకుంటున్నారు. ఈ ఏడాది సైతం ఒక్కొక్కరికి 10-15 పనులు చొప్పున దక్కించుకున్నట్లు తెలుస్తోంది. 2023 మార్చిలో జీ20 సన్నాహక సమావేశం నేపథ్యంలో ఏపీ బ్యూటిఫికేషన్ గ్రీనరీ కార్పొరేషన్ లిమిటెడ్ సుమారు రూ.20కోట్లతో పచ్చదనం పనులు చేపట్టింది. ఆ మొక్కలకి సంరక్షణ చేయకపోగా, చనిపోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటకుండా, నిర్వహణ పూర్తిగా గాలికొదిలేశారు. కలుపు తీయడం, మొక్కల ట్రిమ్మింగ్, ప్రతిరోజూ నీరు పోయడం, ఎరువులు, చెదల మందులు పిచికారీ వంటివి చేయాలి. ఇవన్నీ చేయకుండా మమ అనిపిస్తూ బిల్లులు మింగేస్తున్నారు. మొక్కలకు నీళ్లు గుత్తేదారు కాకుండా, ఎంపీ నిధులతో సమకూర్చిన ట్యాంకర్లతో జీవీఎంసీ సిబ్బంది పెట్టడం గమనార్హం. నగరంలో కొందరు ఎమ్మెల్యేల నివాసాల సమీప డివైడర్ల మధ్య కూడా పచ్చదనం అధ్వానంగా దర్శనమిస్తోంది.

అలా చక్రం తిప్పుతూ: ఉద్యాన విభాగంలో ఓ కీలక అధికారి తన కింద రెగ్యులర్ ఉద్యోగులు కాకుండా నలుగురు ఒప్పంద సిబ్బందిని పెట్టుకున్నారు. ఈ నలుగురే పనుల ప్రతిపాదనలు, బిల్లులు చూస్తుంటారు. రూ.20 లక్షలయితే కౌన్సిల్‌లో పెట్టి ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో పనులు విడగొట్టి గుత్తేదారులకు ఇచ్చేస్తున్నారు. మొక్కల్లేకుండానే నిర్వహణ చేసినట్లు బిల్లులు దోచి పెడుతున్నారు. ఉద్యాన విభాగంలోని ఓ అధికారితోపాటు, అవుట్‌సోర్స్ కింద పెట్టుకున్న నలుగురిలో ఒకరిపై గతంలో విజిలెన్స్ కేసులున్నాయి.

కొనసాగేందుకు పాకులాట: జీవీఎంసీ ఉద్యాన విభాగంలోని ఓ కీలక అధికారి కొన్నేళ్లుగా ఒకేస్థానంలో తిష్ఠ వేశారు. ఈ ఏడాది పదవీ విరమణ చేయాల్సి ఉండగా, మరో ఏడాది కొనసాగేందుకు ప్రభుత్వ అనుమతి కోసం దరఖాస్తు చేసినట్లు సమాచారం.

ఇంజినీరింగ్ చదివి.. జల్సాలకు బానిసై..!

విశాఖలో నకిలీ వైద్యుడి అరెస్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఇంజినీరింగ్ చదివి, జల్సాలకు బానిసై.. మోసాలకు పాల్పడుతున్న నకిలీ వైద్యుడిని విశాఖ ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం నగర పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ(లా అండ్ ఆర్డర్) మణికంఠ వెల్లడించిన వివరాలివి. 'శ్రీకాకుళం జిల్లాకు చెందిన డి.రామ్‌జీ చిన్న కుమారుడు మోక్షిత్ రామ్(5)కు మూత్రపిండాల సమస్య ఉంది. వైద్య కోసం గతేడాది విశాఖలో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు... మూత్రపిండాలు మార్పిడి చేయాలన్నారు. పేదరికం కారణంగా కుమారుడి శస్త్రచికిత్సకు ఆర్థిక సాయం కావాలని రామ్‌జీ కోరడంతో, ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓ దినపత్రికలో (ఈనాడు కాదు) వార్త ప్రచురితమైంది. విజయవాడకు చెందిన ఇమ్మంది జ్యోతి శివశ్రీ (33) (అలియాస్ డాక్టర్ నరసింహ, ప్రవీణ్) ఆ వార్త చూశాడు. రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాఖ నుంచి మాట్లాడుతున్నానని రామ్‌జీకి ఫోన్ చేశాడు. తక్షణమే కేజీహెచ్‌కు వచ్చి తనను కలవాలని సూచించాడు. రామ్‌జీ కేజీహెచ్‌కు రాగానే, అతడే డాక్టర్ వేషధారణలో వెళ్లి ప్రవీణ్‌గా పరిచయం చేసుకున్నాడు. డాక్టర్ నరసింహ పంపారని చెప్పి, రామ్‌జీని కేజీహెచ్‌లోని పలు విభాగాల్లో తిప్పాడు. ఆ రోజు సాయంత్రానికి రూ.లక్ష అందజేస్తే, బాలుడి శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేయిస్తామని నమ్మించాడు. ఆ మాటలు నమ్మిన రామ్‌జీ, వెంటనే రూ.లక్ష ఇచ్చారు. డబ్బులు తీసుకున్న నిందితుడు అక్కడ నుంచి పరారై, ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. మోసాన్ని గ్రహించిన బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నిందితుడు మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, జల్సాలకు అలవాటు పడి, మోసాలకు పాల్పడుతున్నాడు. అతడిపై ఇప్పటి వరకు 33 కేసులు ఉన్నాయి..'' అని డీసీపీ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ మణికంఠ, చిత్రంలో నిందితుడు, పోలీసులు

● ముడసర్లోవ ఉద్యానవనం..

గత వైభవానికి సాక్ష్యం..!

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ ఉద్యానవనానికి ఘన చరిత్ర ఉంది. నగరంలో ఏర్పాటు చేసిన తొలి ఉద్యానవనం ఇదేనని చెబుతారు. 1902లో అప్పటి బ్రిటిష్ పాలకులు దీన్ని అభివృద్ధి చేశారు. ఇప్పటికీ నాడు నిర్మించిన అతిథిగృహాలు, ఈతకొలను ఆనవాళ్లు అక్కడ కనిపిస్తాయి. ముడసర్లోవ రిజర్వాయరు శిఖరాన్ని గోపురం ఆకారంలో నిర్మించారు. 120ఏళ్లయినా అది చెక్కుచెదరలేదు. 1980 దశకంలో ఇక్కడ విరివిగా సినిమా చిత్రీకరణలు జరిగేవి. దర్శకులు జంధ్యాలకు ఈ ఉద్యానవనం అంటే ఎంతో ఇష్టం. ఆయన సినిమాల్లో ఒక షాటైనా ఇక్కడ చిత్రీకరించేవారని చెబుతారు. రెండు జళ్ల సీత సినిమాలోని 'కొబ్బరినీళ్ల జలకాలాడి..' పాటలో అధికశాతం ఇక్కడే తీశారు. మెగాస్టార్ చిరంజీవి సూపర్‌హిట్ సినిమా ఛాలెంజ్‌లోని ఒక పాటను ఇక్కడ తీశారు. అంతటి ఘన చరిత్ర కలిగిన ఉద్యానవనం పాలకుల నిర్లక్ష్యంతో నిర్వహణ పడకేసి అధ్వాన స్థితికి చేరుకుంది. సౌకర్యాలు లేక పర్యాటకులు రావడం తగ్గించేశారు. పూర్వవైభవం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

ఉదయం 5.30గంటల నుంచి ఉత్తరద్వార దర్శనం

సింహగిరిపై విస్తృత ఏర్పాట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 30న సింహగిరిపై అప్పన్న స్వామి ఉత్తరద్వార దర్శనం వైభవోపేతంగా జరుగుతుందని ఈవో ఎన్.సుజాత తెలిపారు. ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను ఒక ప్రకటనలో ఆమె వెల్లడించారు.

★ 30వ తేదీ వేకువజామున 1గంటకు అర్చకులు స్వామికి సుప్రభాత సేవ నిర్వహిస్తారు. అనంతరం 3.30గంటల వరకు ఆరాధన సేవ జరుగుతుంది. 4 నుంచి 4.45గంటల వరకు అయ్యవారి సేవలో భాగంగా బేడామండపంలో తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఉదయం 5గంటల నుంచి 5.15గంటల వరకు ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రధానాలయం ఉత్తర ద్వారంలో స్వామిని అధిష్ఠింపచేసి ఆలయ అనువంశిక ధర్మకర్తకు తొలి దర్శనం కల్పిస్తారు. ఉదయం 5.30గంటల నుంచి భక్తులను దర్శనాలకు అనుమతిస్తారు. 11గంటల వరకు ఈ దర్శనాలు కొనసాగుతాయి. అనంతరం సింహగిరి మాడవీధుల్లో స్వామివారి గ్రామ తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12.30గంటల నుంచి 3గంటల వరకు విశేష వైదిక కార్యక్రమాలు, పవళింపు సేవ నేపథ్యంలో దర్శనాలు నిలుపుదల చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7గంటల వరకు దర్శనాలు కల్పిస్తారు. 30న నిత్య కల్యాణోత్సవంతో పాటు ఆలయంలో జరిగే అన్ని ఆర్జిత సేవలు రద్దు చేశారు. రద్దీ నేపథ్యంలో భక్తులందరికీ నీలాద్రి ద్వారం వద్ద నుంచి లఘు దర్శనం మాత్రమే కల్పిస్తారు. అలాగే వేద ఆశీర్వచనాలు రద్దు చేశారు.

★ 29న సాయంత్రం 6గంటల తర్వాత కొండపైకి బస్సులు, ఇతర వాహనాలను అనుమతించరు. 30వ తేదీ వేకువజామున 4గంటల నుంచి దేవస్థానం, ఆర్టీసీ బస్సులను అనుమతిస్తారు.

★ **40వేల మంది భక్తులు వస్తారని అంచనా:** ఉత్తర ద్వార దర్శనానికి సుమారు 40వేల మంది భక్తులు వస్తారన్న అంచనాతో వివిధ ప్రభుత్వశాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో సుజాత తెలిపారు. ప్రతి ఒక్కరు క్యూలైనులో నడుస్తూ 15 నిమిషాల పాటు ఉత్తర ద్వారంలో స్వామిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రొటోకాల్ అతిథులను మాత్రమే అంతరాలయంలోకి అనుమతిస్తామని పేర్కొన్నారు.

యారాడ ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా

యారాడ(మల్కాపురం), న్యూస్‌టుడే: పన్నెండు మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తాపడిన ఘటన యారాడ ఘాట్ రోడ్డులో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యారాడ బీచ్‌ను సందర్శించడానికి పశ్చిమబెంగాల్‌కు చెందిన 12 మంది ఆటోలో విశాఖ నగరం నుంచి యారాడకు బయలుదేరారు. గ్రామానికి సమీపంలో ఉన్న దిగువ ఘాట్ రోడ్డులో ప్రమాదవశాత్తు అదుపు తప్పి కొంత మేర లోయలోకి వెళ్లి అక్కడ పిచ్చి మొక్కలు, పొదలు అడ్డుకుని బోల్తా పడింది. ఆటోలో ఉన్న పర్యాటకులంతా చిన్నచిన్న గాయాలతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న యారాడ యువత హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను రహదారిపైకి తీసుకొచ్చారు. ప్రమాద సమయంలో ఆటోలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. గాయపడిన వారిని వైద్యసేవల నిమిత్తం 108 వాహనంలో నగరంలోని ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్‌కు ఘాట్ రోడ్డులో నడపటం అలవాటు లేక ప్రమాదం జరిగి ఉంటుందని గ్రామస్థులు చెబుతున్నారు.

రోడ్డుపై క్షతగాత్రులు

బోల్తా పడిన ఆటో

హక్కుల సాధనకు పోరాటాలు

కార్పొరేషన్ న్యూస్‌టుడే: పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం సీపీఐ ఎన్నో పోరాటాలు చేస్తుందని పార్టీ జాతీయ నాయకుడు జేవీ.సత్యనారాయణమూర్తి అన్నారు. సీపీఐ వందేళ్ల సంబరాన్ని పురస్కరించుకుని శుక్రవారం సరస్వతి పార్కు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వరంగ సంస్థల్ని ప్రైవేటీకరించి, సామాన్యుల ఉపాధి అవకాశాలను దెబ్బతీసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలు చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ నాయకులు ఏజే.స్టాలిన్, పైడిరాజు, విమల, ఆదినారాయణ, చంద్రశేఖర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు సత్యనారాయణమూర్తి

తెలుగు మహాసభలకు ఆహ్వానం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 5 వరకు గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నాయి. ఈ సభలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ సభాపతి అయ్యన్నపాత్రుడిని పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ శుక్రవారం కలిసి ఆహ్వానించారు. తెలుగువారి అనురాగ సంగమం నినాదంతో నిర్వహించే ఈ సభ ప్రధాన వేదిక నందమూరి తారకరామారావు పేరిట, శ్రీనాథ కవి, జాషువా, ఘంటసాల పేర్లతో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మూడు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

ఏయూ విద్యార్థికి అరుదైన అవకాశం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం జాగ్రఫీ విభాగ పరిశోధక విద్యార్థి పోలిరెడ్డి శ్యామ్‌కుమార్‌కు అరుదైన అవకాశం దక్కింది. జాతీయ యువజనోత్సవాలలో భాగంగా 2026 జనవరి 12న దేశ రాజధాని దిల్లీలోని భారత మండపంలో నిర్వహించే 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో పాల్గొననున్నారు. 'ప్రజాస్వామ్యం - ప్రభుత్వంలో యువత పాత్ర' అనే అంశంపై ప్రధాని నరేంద్రమోదీతో ఆలోచనలను పంచుకుంటారు. ఈ సందర్భంగా పోలిరెడ్డి శ్యామ్‌కుమార్‌ను వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ శుక్రవారం తన కార్యాలయంలో అభినందించారు. ఆచార్య పి.సునీత తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌కుమార్‌ను అభినందిస్తున్న ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): మెస్సర్స్ శ్రీ సంపత్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ తన్నీరు హరి ప్రసాద్‌రావు, డోర్ నెం.1-8-23, ప్లాట్ నెం.34, సెక్టార్ 5, యంవిపి కాలనీ, విశాఖపట్నం-530017. శ్రీ తన్నీరు హరిప్రసాద్ రావు, డోర్ నెం.1-8-23, ప్లాట్ నెం.34, సెక్టార్-5, యంవిపి కాలని, విశాఖపట్నం-530017. వేరొక చిరునామా: శ్రీ తన్నీరు హరి ప్రసాద్‌రావు, డోర్ నెం.4-9-518, వినాయక నగర్ కాలనీ, కమ్యూనిటి హాల్ దగ్గర, హయత్ నగర్, కె.వి.రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-501505, శ్రీ గుంజి హనుమంత రావు, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, డోర్ నెం.1-8-23, ప్లాట్ నెం.34, సెక్టార్-5, యంవిపి కాలని, విశాఖపట్నం-530017. శ్రీమతి గుంజి శివమ్మ, భర్త: హనుమంతరావు, డోర్ నెం.1-8-23, ప్లాట్ నెం.34, సెక్టార్-5, యంవిపి కాలని, విశాఖపట్నం-530017. డిమాండ్ నోటీసు తేది:13-02-2020

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.31-01-2020 నాటికి రూ.4,96,86,740.80 పై+ తేది.01.02.2020 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.22-12-2025 నాటికి రూ.8,22,66,157/- + తేది.23.12.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తుల వివరములు:

ఆస్తి-1: శ్రీమతి గుంజి శివమ్మ గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : విశాఖపట్నం జిల్లా, మధురవాడ యస్ఆర్ఓ, జివియమ్‌సి పరిధి, మధురవాడ గ్రామం మరియు రూరల్ మండలం, పట్టా నెం.37, సర్వే నెం.171/3పి లోని ప్లాట్ నెం.09తో 317.19 చ॥గ॥లు లేదా 265.171 చ॥మీ॥ల నివాస స్థలం శ్రీమతి గుంజి శివమ్మ, భర్త: హనుమంతరావు గారి పేరున కలదు. (రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.7229/2014, తేది.03.12.2014 ప్రకారం). స్థలమునకు హద్దులు: సేల్ డీడ్ ప్రకారం: తూర్పు: ఎమ్. నాగరత్నం గారి ప్లాట్ నెం.10లోని ఖాళీ స్థలం, దక్షిణం: 6 అ॥ల రోడ్డు, పడమర: ఐ. రాధా దేవి గారి ప్లాట్ నెం.8లోని ఖాళీ స్థలం, ఉత్తరం: జి. అప్పారావు గారికి చెందిన భూమి. వాస్తవంగా హద్దులు : తూర్పు: ఇతరుల ఇల్లు, దక్షిణం: 6 అ॥ల దారి, పడమర: ప్లాట్ నెం.8లోని ఖాళీ స్థలం, ఉత్తరం: ఇతరుల భవనం.

రిజర్వు ధర : రూ.1,49,00,000/-	ధరావత్తు : రూ.14,90,000/-	బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఆస్తి-2: శ్రీ గుంజి హనుమంతరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: విశాఖపట్నం జిల్లా, మధురవాడ యస్ఆర్ఓ, జివియమ్‌సి పరిధి, మధురవాడ గ్రామం మరియు రూరల్ మండలం, పట్టా నెం.37, సర్వే నెం.171/3పి లోని ప్లాట్ నెం.08తో 257.33 చ॥గ॥లు లేదా 215.127 చ॥మీ॥ల నివాస స్థలం శ్రీ గుంజి హనుమంతరావు, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య గారి పేరున కలదు. (రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.7230/2014, తేది. 03.12.2014 ప్రకారం) స్థలమునకు హద్దులు: సేల్ డీడ్ ప్రకారం: తూర్పు: ఆర్. గీతా దేవి గారి ప్లాట్ నెం.9లోని ఖాళీ స్థలం, దక్షిణం: 6 అ॥ల రోడ్డు, పడమర: 13 అ॥ల రోడ్డు, ఉత్తరం: జి. అప్పారావు గారికి చెందిన భూమి. వాస్తవంగా హద్దులు : తూర్పు: జి. శివమ్మ గారి ఖాళీ ప్లాట్ నెం.9, దక్షిణం: 6 అ॥ల దారి, పడమర: 13 అ॥ల రోడ్డు, ఉత్తరం: ఇతరుల ఖాళీ భూమి.

రిజర్వు ధర : రూ.1,21,00,000/-	ధరావత్తు : రూ.12,10,000/-	బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:29-12-2025 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:23-12-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కారు బీభత్సం..బాలికకు తీవ్ర గాయాలు

కె.నగరపాలెం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని మంగమారిపేట కూడలికి సమీపంలో ఓ కారు శుక్రవారం సాయంత్రం బీభత్సం సృష్టించింది. ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న వాసుపల్లి కార్తీక (14) అనే బాలికను అతివేగంగా ఢీకొని కొంత దూరం ఈడ్చుకుంటూ వెళ్లిపోయింది. ఈక్రమంలో బాలిక కారు కిందికి వెళ్లిపోవడంతో తలకు, ఎడమ కంటికి తీవ్ర గాయాలయ్యాయి. ఇలా కారు కొద్దిదూరం దూసుకుపోయి భారీ జనరేటర్‌ను ఢీకొని ఆగింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలికను రుషికొండలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. బెంగళూరు నుంచి నగరానికి వచ్చిన ఎర్రగుంట్ల ప్రీతం, తన స్నేహితురాలితో కలిసి కారులో ఉన్నారు. నగరం నుంచి భీమిలికి వెళ్లే క్రమంలో చరవాణిలో రూట్‌మ్యాప్ చూస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. భీమిలి పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసినట్లు సీఐ తిరుమలరావు పేర్కొన్నారు.

ప్రమాదానికి కారణమైన కారు

అయ్యవారి సేవతో ఆనంద పరవశం

ఆలయ బేడామండపంలో స్వామివారి తిరువీధి వేడుక

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్నస్వామి దేవాలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా శుక్రవారం అయ్యవారి సేవ ఆనందోత్సవాల నడుమ జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవ మూర్తి గోవిందరాజ స్వామి, దేవేరులను పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో చూడముచ్చటగా అలంకరించి బంగారు తొళక్కియాన్ పల్లకీలో కొలువుదీర్చారు. అర్చకుల పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో తిరువీధి వేడుకను జరిపించారు. వయ్యారి నడకలతో ఊరేగుతున్న స్వామిని దర్శించుకున్న భక్తజనం పరవశులయ్యారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తొలుత అమ్మవారి సేవ, తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం, తీర్థగోష్ఠి జరిగాయి.

స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

రాష్ట్ర పర్యటనకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విశాఖలీగల్, న్యూస్‌టుడే : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్రీనరసింహ జనవరి ఒకటి నుంచి నాలుగో తేదీ వరకు విజయవాడ, గుంటూరు, విశాఖపట్నంలో పర్యటిస్తారని రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ (ప్రొటోకాల్) ఏవీ.రాఘవస్వామి శుక్రవారం తెలిపారు. జస్టిస్ శ్రీనరసింహ జనవరి 3వ తేదీ రాత్రి 9.05 గంటలకు విశాఖ చేరుకుని ఓ హోటల్లో బస చేస్తారు. 4న విశాఖలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని, అదే రోజు సాయంత్రం 4.40 గంటలకు దిల్లీకి తిరుగుపయనమవుతారు.

ప్రత్యేక రైళ్ల గడువు పొడిగింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ప్రత్యేక రైళ్ల గడువు పొడిగించినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ జనవరి 3 నుంచి ఫిబ్రవరి 21 వరకు ప్రతి శనివారం భువనేశ్వర్-యశ్వంత్‌పూర్ (02811), జనవరి 5 నుంచి ఫిబ్రవరి 23 వరకు ప్రతి సోమవారం యశ్వంత్‌పూర్-భువనేశ్వర్ (02812), జనవరి 4 నుంచి 25 వరకు ప్రతి ఆదివారం విశాఖ-ఎస్ఎంవీ బెంగళూర్ (08581), జనవరి 5 నుంచి 26 వరకు ప్రతి సోమవారం ఎస్ఎంవీ బెంగళూర్- విశాఖ (08582) రైళ్లు అందుబాటులో ఉంటాయన్నారు.

రూ.1.01 కోట్ల చోరీ సొత్తు స్వాధీనం

'రికవరీ మేళా'లో బాధితులకు అప్పగింత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన పలు చోరీ కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సొత్తును, వస్తువులను సీపీ శంఖబ్రతబాగ్చీ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. శుక్రవారం కమిషనరేట్‌లో నిర్వహించిన 'రికవరీ మేళా'లో సీపీ మాట్లాడారు. నవంబరు నెలలో మొత్తం 70 చోరీ కేసులు నమోదవగా, 65 మంది నిందితులను అరెస్టు చేసి, రూ.26,67,550లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే 502 మంది పోగొట్టుకున్న రూ.75,30,000 విలువైన సెల్‌ఫోన్లను పోలీసులు సేకరించారన్నారు. వాటిని బాధితులకు అప్పగించామన్నారు. నగరంలో నేరాల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు.

బాధితుడికి నగదు అందజేస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

సమగ్ర ఆర్థికాభివృద్ధి సాధనే లక్ష్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో సమగ్ర ఆర్థికాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. ఈనెల 17, 18న విజయవాడలో జరిగిన కలెక్టర్ల సదస్సులో చర్చించిన అంశాలపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపర్చేందుకు 300పైచిలుకు సూచికల ఆధారంగా కార్యాచరణ అమలు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని రంగాల్లో 15 శాతం వృద్ధి నమోదు కావాలన్నారు. ఎంఓయూల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, కాలుష్య నివారణకు పటిష్ఠమైన చర్యలు అమలు చేయాలన్నారు. గాలి నాణ్యత నివేదికలు రోజూ అందజేయాలన్నారు. ★ జిల్లా స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 'ఈ-ఆఫీసు' విధానం అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. జనవరి 15 తర్వాత అన్ని సేవలను ఆన్‌లైన్ చేయాలన్నారు. మనమిత్ర (95523 00009) యాప్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జేసీ మయూర్‌అశోక్, ఇన్‌ఛార్జి డీఆర్వో సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో జేసీ మయూర్‌అశోక్, తదితరులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	126	125
లైవ్	153	145
డ్రెస్డ్	222	260
స్కిన్‌లెస్	252	270

EENADU Classifieds

AGRI BUSINESS

గేదెపాలు కావలెను: ఫ్రెష్ గేదెపాలు ఉదయం రోజుకు 200 లీటర్లు కావలెను. విక్రమ్ మిల్క్ ఫుడ్స్, రామా టాకీస్ ఎదుట, ఫోన్: 9848212197.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును. అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SELL LAXMAN ✆ 9989908899 9030178636

EDUCATION

MEDICAL Courses Offered: (Full Right of Practice) Diploma in Electrohomoeopathy Diploma in Acupuncture Diploma in Bach Flower BEMS, MD-EH for Branch Internship Eligibility. SSC/ Inter/ Graduate. Bakshi Electro Homeopathic Medical College. @ 186, Karkhana, Secunderabad, T.S. ✆ 9642803476, 9642179578.

CRT, English Skills & Personality Development. Excellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇస్తాం. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

PEOPLE CARE

OLD AGE HOME

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex.ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సీవ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086

REAL ESTATE

FLAT FOR SALE

AKKAYYAPALEM

Premium 3 BHK Flats 2385 sft for sale @ NGGOS Colony Contact - Phone: 9966691700

DWARAKANAGAR

2BHK 1228 Sft. New Premium Flats N/F Ready to Occupy. (100% Loan) Nr. B.V.K. College, Dwaraka Nagar. Ph: 9542794669 / 9492458777.

SIRIPURAM

1.20 Cr. Siri Avenue Apartment, 3BHK, N/F, 1375 Sft. UDS 46 Sqy, Near Tirumala IIT, Opp. Sampath Vinayaka Swamy Temple. ✆ 9849352323

SEETHAMMADHARA

Rs.6999/Sft 3BHK Smart Flat 2450 Sft Google Automation, Touch Swiches, Glass Lift, Generator, 2 Parking. Ph: 7893126804

SUJATHANAGAR

Ready to Occupy East, South & North Facing 1400 Sft Sujathanagar, Very Close to Main Road, Simhadri Builders Contact : 7386914448, 7386926668.

GENERAL

Chinawaltair Road Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

2BHK 1200 Sft. New Flats All Eminities Ready to Occupy. Bank Loan. Nr. S.D.Peetam. Chinnamushidiwada. 9246671972, 8639234521

2BHK 1125 Sft. East & West Facing Flats for Sale at Pineapple Colony, Arilova with Car Park. 7396663627, 9985746625.

2BHK Flat for Sale. 1460 Sq.Feet First Floor Beside Surya Hospital Near Collector Office Junction, VSP. Ph.: 9030056067.



HOUSE FOR SALE

PENDURTHI

పెందుర్తి - కొత్తహైవే ఆనుకొని - పరలక్ష్మీపురం లేఅవుట్ వద్ద 150 చ॥గ॥లో సెల్లార్ + 2BHK క్రొత్త ఇల్లు అమ్మకం. రెడీటుఆక్యూపే. ✆ 9885191240.

GENERAL

2BHK+ సెల్లార్ ఇండివిడ్యువల్‌ఇల్లు N/F S/F 20' రోడ్ 130 చ॥గ॥ 1150 చ॥అ॥ పెందుర్తి నటరాజ్‌థియేటర్ మెయిన్‌రోడ్‌కి దగ్గరలో 7995391894

LAND FOR SALE

KOMMADI

Commercial site for sale 80' Feet Main Road 2100+480 Yards Kommadi Contact: 7093703844/ 9100953844

VZM ROAD

18 ఎకరాలు దత్తి విలేజ్‌కి 1km దూరంలో (మామిడి తోట & జీడి తోట కలిపి) దత్తిరాజేరు (మం), విజయనగరం జిల్లాలో అమ్మకానికి కలదు ✆ 9959299234.

GENERAL

పూసపాటిరేగ మం గోవిందపురంరోడ్డు, హైవేకి ½km తార్రోడ్డుఫేసింగ్ 9ఎకరాలు కొబ్బరితోట & 4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం. 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

CMR Gold Fields @Savaravelli - Jn towards Sun-ray resort Road premium Plots for Re-Sale, E/F, N/F 267, 533 Sq.yds. 8309646918.

160 to 600 SqYds VUDA Approved Plots Nr. PydiBhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

భోగాపురం ఎయిర్‌పోర్టుకి & తగరపువలస దగ్గరలో VMDA అప్రూవల్ శుభగృహ వారి, గేటెడ్ కమ్యూనిటీ, 80% బ్యాంక్‌లోన్. ✆ 7730934934, 9063227773

KOTHAVALASA

కొత్తవలస జంక్షన్‌కి 2కి॥మీ॥లో 20 ఎకరాల ఉడా లేఅవుట్ చ॥గ॥ రూ. 13,499/- 75% బ్యాంక్ లోన్‌తో ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 9550666109.

KURMANNAPALEM

గాజువాక‌కిచేరువలో దేశపాత్రునిపాలెం విలేజ్‌లో వెంటనే ఇల్లు కట్టుకోవడానికి VMRDA ఓపెన్ ప్లాట్లు గజం కేవలం 13,500/- ఫెస్టివల్ ఆఫర్. 9703900583

MADHURAWADA

మధురవాడ, హౌసింగ్ బోర్డు కాలనీలో 40ఫీట్ రోడ్డు కలిగిన 35'x60' = 233.33Sq.yds వెస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 9177119944.

MARRIPALEM

164 Sq.Yds. Commercial Plot for Sale @ Marripalem, Beside Lakshminarasimha Theatre. Suitable for Banks, Hotels, Restaurant, Hospital. ✆ 9652492941

PENDURTHI

PLOT FOR SALE 311 SQ.YDS AT SRI BALAJI DEVELOPERS VUDA Layout Near PENDURTHY, GORAPALLI, KARAKAVANIPALEM @19000/- SQ.YD. Negotiable ✆ 9030595527

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

2000 Sft. Ground Floor Commercial Space for Sale. Rental Income 90000 P/Mat Ramatalkies Road, Behind Nexashowroom. Ph.: 9440319804.

KP ICON Comml. Complex 1065 SFt, E/F, 2Flr. Shop.306, Opp. M.K.Gold Coast, Yendada Main Rd. @ 10,500/- SFt. Ct: 9393923672, 9393101741.

WANTED

GENERAL

WANTED BUILDING FOR RENT Wanted 25,000 - 30,000 Sft Building in 1000 - 1500 Sq. Yds Area for a reputed SCHOOL in MVP, SEETHAMMADHARA and MURALINAGAR ✆ 9059831788

PROPERTY REQUIRED AUTOMOBILE 4 WHEELER WORKSHOP Required property on lease/ rent for authorized service Workshop. Requirement: 7,000 SFT covered area with shed, power & water and open area 7000 SFT. PREFERRED LOCATIONS: Gavara Kancherapalem IE, Madhurawada, Yendada. ✆ 8121772525

PROPERTY FOR SALE

GENERAL

Aganampudi 7013228366, 325 Square Yards, South Face for sale. VUDA Approved . Shanti Nagar, Visakhapatnam.

TO LET

COMMERCIAL

AKKAYYAPALEM

700 Sft. Suitable for Office purpose in Lalithanagar, Akkayyapalem for Rent. Contact: 8886096170.

SIRIPURAM

Comml rent 2 frs 1550 sft each 3bhk lift, car & ac farnihd kitchen cellar VIP Rd CBM comp. ✆ 9290876448, 9848194142

GENERAL

Tolet: 3521 Sft. Office Space 4th Floor Navaratna Trade Centre Beside Meghalaya Hotel, Vizag. Cont.: 9888859333.

Open plan space 2375 sft @ NGGOS Colony Akkayapalam, best suited for business centre, Dr chambers, banks Ph: 9966691700

SECOND SALE

Excellent Condition Revoloving Computer Chairs + Computer Tables for immediate Sale. Contact: 9848536092

JOBS

@@ Multinational Co. Needs 1.Admn. Manager (Rtd./ VRS) Experience in Office, 2.Telecaller. Good Salary. Ph.: 9848551846.

Work From Where You are (M/ F) Earn upto 2000/- Per day AJA HOME CARE SERVICES. ✆ 8309731770.

WALK-IN-INTERVIEW A Well estd. ORG. with 3 Decades Successful Track in AP & Telangana Required following for upcoming Branches @ VSP. ❖DIVISIONAL MANAGERS : 7 Vacancies ☛Qlf: Retd. Gr-1 Officers from State/ Central. ☛Package: 1.2 Lakhs P.M (Including All) ❖ASST. GEN. MANAGERS: 12 Vacancies. Min. 5 years Experience in Banking/ Insurance Sectors. ☛Package: 1 Lakh P.M. (Including All) Package & Other benefits as per Co. Norms, Decided after selection. INTERVIEWS ON : 27th, 28th & 29th @Co. Board Room. Con: GORLE RAMA RAO - GM DOCTORS COLONY, VSP ✆ 9553529529 9494635991

ఉద్యోగ అవకాశము విశాఖపట్టణంలో గల ప్రముఖ కంపెనీలో ఈ దిగువ తెలిపిన ఉద్యోగములకు రిటైర్డ్ ఉద్యోగులు (స్త్రీ/పురుషులు) వెంటనే కావలెను. ◆ పరిపాలనాధికారి -1 ◆ టీం లీడర్స్ - 3 ఇంటర్వ్యూ తేది: 28-12-2025, 10AM Con: పప్పుల ఈశ్వరరావు డిప్యూటీ జనరల్ మేనేజర్ సీతమ్మధార, వైజాగ్ 9849293563 9000549258

Can you Speak in Oriya We are Hiring Aspirants who want to engage and grow with a Corporate Bank for multiple positions. Part-time/ Full time Age : Above 40 Yrs Location: Vizag Salary: 50K to 70k per Month Kalyani, Nr NAD Kotha Road, Vizag. Contact HR between 10am to 7pm 77803 59852

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైవ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీనందు ప్లాట్స్ సేల్ చేయుట కొరకు అనుభవంగల * మార్కెటింగ్ ఏజెంట్స్ * మార్కెటింగ్ సీనియర్ హెడ్స్ కావలెను. పార్ట్ టైం/ ఫుల్ టైమ్ మంచి కమీషన్స్ & ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. గృహిణులు రిటైర్డు ఉద్యోగులు కూడా ఈ అవకాశం పొందవచ్చు. ఫోన్ : 7995555557.

ప్రముఖ పేరుపొందిన సంస్థలో పనిచేయుటకు 10th classఆపై విద్యార్హత కలిగిన యువతీ యువకులు కావలెను ఆసక్తి కలవారు వెంటనే ✆ 7702277711

వైజాగ్‌సిటీలో సెక్యూరిటీగార్డులు- M, క్లీనింగ్ వర్కర్స్- F కావలెను. జీ: 12 గం॥- 15K, 8 గం॥- 10K. బయోడేటా వాట్సాప్ చేసి కాల్ చేయండి. 7306582829

సేల్స్‌బాయ్స్, గర్ల్స్ కావలెను. జీ: 10,000+ కమీషన్+ 4రోజులు= 13,000/- పవన్ ఫ్యామిలీ ఆఫర్ మాల్, 5వ లైన్, ద్వారకానగర్, వైజాగ్. 8142863533, 9533691515, 9440802452

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9676595920.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్ లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్ర్కీన్-1: **శంబాలా** (మార్నింగ్, ఫస్ట్ షో), **ఈషా** (మ్యాట్నీ, సెకెండ్ షో)
స్ర్కీన్-2: **ఛాంపియన్**

నేటి నుంచి విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి ఏపీ ట్రాన్స్‌కో 220కేవీ సబ్ స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా పరవాడ, వాడచీపురుపల్లి, వెంకటాపురం, పెదముషిడివాడ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు మూడురోజుల పాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా రోజుల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: గంగిరెడ్లకాలనీ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే మార్గంలో పైపులైను మరమ్మతుల కోసం తవ్విన గోతులను సరిగా పూడ్చలేదు. **-అప్పారావు, స్థానికుడు.** ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే చర్యలు చేపడతాం. **-రాజశేఖర్, మంచినీటి విభాగం ఏఈ**

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం శివారు పెదనాయుడుపాలెం సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన బెడద వెంటాడుతోంది. **-వి.సదాశివరావు, సబ్బవరం** ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం**

?: సబ్బవరం ఈబీసీ కాలనీ మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-పి.రాంప్రసాద్, సబ్బవరం.** ✓: వెంటనే పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలు తొలగిస్తాం. **-ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం**

ఫార్మాలో అధునాతన భద్రతా వ్యవస్థ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో కార్మికుల భద్రతకు తోడు ప్రమాదాలు జరిగితే అన్ని విభాగాల సమన్వయంతో ప్రమాద తీవ్రతను త్వరితగతిన అదుపులోకి తేవడానికి అధునాతన వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. ఫార్మాసిటీలో 92 ఫార్మా కంపెనీలు ఉండగా వీటిలో 25 వేలకుపైగా ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. కొన్నేళ్లుగా ఫార్మాలో తరచూ అగ్నిప్రమాదాలు, విష వాయువుల లీకులు, పేలుడు తదితర ప్రమాదాలు చోటుచేసుకుని భారీ ఆస్తినష్టంతో పాటు కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఫార్మాలో ప్రమాదాలు జరిగితే కొన్నిసార్లు సంబంధిత శాఖలకు త్వరితగతిన సమాచారం అందకపోవడంతో ప్రమాద తీవ్రత పెరిగి ఇబ్బందులు తలెత్తుతోంది. దీనికి చెక్ పెట్టేందుకు జేఎన్‌పీసీఎంఏ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో ఫార్మా (ఎంఎస్ఆర్ఎం) భవనంలో అధునాతన స్టాఫ్ట్‌వేర్‌తో కూడిన జోనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఇటీవల అందుబాటులోకి తెచ్చారు.

కొత్తగా ఏర్పాటు చేసిన జోనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్

అన్ని విభాగాలు వెంటనే స్పందించేలా..

ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరిగితే అన్ని విభాగాల అధికారులకు, అత్యవసర సేవలు అందించే వాహనాలకు సత్వర సమాచారం అందాలి. ఈ మేరకు ఆయా విభాగాల సేవలను త్వరితగతిన పొందడంతో పాటు ప్రమాదాల తీవ్రతను వేగవంతంగా అదుపులోకి తేవడం కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రధాన ఉద్దేశం. ఫార్మాలో ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత అన్నివిభాగాల అధికారులకు, అత్యవసర సేవల వాహనాలకు వెంటనే సమాచారం చేరుతుంది. దీంతో సంబంధిత యంత్రాంగం, రెస్క్యూ వాహనాలు వెంటనే చేరుకుని ప్రమాద తీవ్రతను అదుపులోకి తెస్తాయి. ఇందుకుగాను ఫైర్‌స్టేషన్, పోలీసు, అంబులెన్స్, ఆసుపత్రి, క్రేన్ తదితర విభాగాలకు చెందిన 35 వాహనాలకు అధునాతన జీపీఎస్ పరికరాలను అనుసంధానం చేశారు. దీన్ని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు.

ప్రమాద స్థలానికి సులువుగా చేరేందుకు...

ఫార్మాలో ప్రమాదాలు జరిగిన ప్రదేశానికి రెస్క్యూ టీమ్ తదితర వాహనాలు త్వరితగతిన చేరుకోవడానికి ఎస్పీ ఆధ్వర్యంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) క్యూఆర్ కోడ్‌ను డిజైన్ చేసి దీన్ని అన్ని పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉంచారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే సంబంధిత అధికార సిబ్బందితో పాటు ప్రమాదం జరిగిన ప్రదేశానికి వాహనాలు సులభంగా చేరుకుంటాయి. దీనికితోడు ఫార్మాలో పోలీసుల గస్తీ (పెట్రోలింగ్)కి రూ.10.60 లక్షలు వెచ్చించి బొలెరో వాహనంతో పాటు ఫార్మా ప్రమాద సహాయక చర్యల్లో పాల్గొనే పోలీసులకు రూ.5లక్షల విలువ గల భద్రతా పరికరాలను జేఎన్‌పీసీఎంఏ ప్రతినిధులు పోలీసులకు అందజేశారు.

ఫార్మాలో ప్రమాదాల నివారణ, తీవ్రతను తగ్గించడమే లక్ష్యంగా ఎస్పీ, జేఎన్‌పీసీఎంఏ ఆధ్వర్యంలో జోనల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. దీని వల్ల అన్ని విభాగాల సత్వర సేవలు పొందవచ్చు. త్వరలో అచ్యుతాపురం, రాంబిల్లి పారిశ్రామిక క్లస్టర్‌లో కూడా దీన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. **-విష్ణు స్వరూప్, డీఎస్పీ, పరవాడ**

చోరీ సొత్తు స్వాధీనం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండల పరిధిలో చోటుచేసుకున్న చోరీ ఘటనలకు సంబంధించి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.కోట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు, ఎస్సై నవీన్‌పడాల్ తెలిపారు. విశాఖ జిల్లా పెందుర్తి మండలం కోట్నివానిపాలేనికి చెందిన ఉప్పులూరి ఉదయభాస్కర్ (బాలు), విశాఖకు చెందిన చిరత శివ వేర్వేరు కేసులలో నిందితులు. వీరిపై ఇప్పటికే పలు జిల్లాల్లో దొంగతనం కేసులు నమోదయ్యాయి. 2023లో గోల్డ్‌స్టార్ కూడలి సమీప ఇంట్లో పగలే తలుపులు పగులగొట్టి చోరీ చేశారు. 2024లో శ్రీరాంపురంలోని ఓ ఇంట్లో దొంగతనం చేశారు. శుక్రవారం వీరిద్దరూ పెందుర్తి నుంచి ఎస్.కోట వస్తుండగా రంగాపురం కూడలిలో పోలీసులు అరెస్ట్ చేశారు. వీరినుంచి 12 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల పట్టీలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. చిరత శివపై రౌడీ షీట్ ఉందన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రజాదర్బార్

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి శనివారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ జరుగుతుందని ఆయన కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. స్థానిక రత్నగిరినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు. అర్జీదారులు ఆధార్, చరవాణి సంఖ్యలు నమోదు చేయాలని సూచించారు.

సాయినగర్‌కాలనీ సమస్యలపై ఆరా..

దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వవార్డు పరిధి దేశపాత్రునిపాలెం శివారు సాయినగర్‌కాలనీలో శుక్రవారం వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థతో పాటు శిథిలావస్థకు చేరుకున్న కాలువలను పరిశీలించి కొత్తకాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో పలు వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పడంతో త్వరలో మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం శ్రేణుల నిరసన

దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: రైతు సంఘం జిల్లా ఆధ్యక్షుడు అప్పలరాజుపై అక్రమంగా పెట్టిన పీడీ చట్టం కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం దేశపాత్రునిపాలెంలో స్థానిక నాయకులు ఆందోళన చేపట్టారు. నక్కపల్లి ప్రాంత ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఆయనపై తప్పుడు కేసులు బనాయించడాన్ని ఖండిస్తున్నామన్నారు. అప్పలరాజుపై పెట్టిన పీడీ చట్టం కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఆర్ఐఎన్ఎల్ వార్షిక సర్వసభ్య సమావేశం

ఉక్కునగరం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) 43వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం సంస్థ కార్యాలయంలో జరిగిందని కార్పొరేట్ కమ్యునికేషన్స్ డిప్యూటీ మేనేజర్ స్మృతిదాస్ ఓ ప్రకటనలో తెలిపారు. సంస్థ సీఎండీ అజిత్‌కుమార్ సక్సేనా అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఉక్కు మంత్రిత్వ శాఖ డైరక్టర్ అంబికా ఆనంద్ ఛటర్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్షిక నివేదిక, ఇతర అంశాలపై చర్చించారు.

లగిశెట్టిపాలెంలో తాగునీటి వసతి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక శివారు లగిశెట్టిపాలెంలో రూ. 4లక్షలతో మంచినీటి కొళాయిలను ఏర్పాటు చేశారు. వాటిని సర్పంచి పాలిశెట్టి పార్వతి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక నాయకులు పి. పైడిరాజు, శరగడం శ్రీనివాస్, పాలిశెట్టి సురేష్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కొళాయిని ప్రారంభిస్తున్న సర్పంచి పార్వతి

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో పలువురిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన యువకుడిని శుక్రవారం అరెస్టు చేసినట్లు సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. వేపగుంట సమీప ముత్యమాంబ కాలనీకి చెందిన **మామిడి సిద్ధార్థ** (20) ఐటీఐ చదువుకుని ప్రస్తుతం ఖాళీగా ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. గురువారం రాత్రి నాయుడుతోట సమీప రవినగర్ వద్ద యువకుడికి పరిచయం ఉన్న దాసరి రాజేశ్ అనే వ్యక్తిని మద్యానికి డబ్బులిమ్మని అడిగాడు. అతడు నిరాకరించగా రాయితో దాడి చేసేందుకు ప్రయత్నించి పారిపోయాడు. తర్వాత కృష్ణరాయపురం కూడలిలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వద్దకెళ్లి డబ్బులివ్వకుండా చికెన్ లాలీపాప్ అడిగాడు. నిర్వాహకులు డబ్బులు అడగ్గా వారిపై ఘర్షణకు దిగాడు. దాంతో ఆగ్రహం పట్టలేక అక్కడి నుంచి దుకాణం తీయించేస్తానని బెదిరిస్తూ కర్రతో దాడి చేసి పారిపోయాడు. ఆ సమయంలో దుకాణం నిర్వాహకులు చంటి, భవానీ, శ్రావణ్‌లకు గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నిందితుడిని 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం — దర్పణం

కల్వర్టు కూలిపోయిన చోట ఇలా..

సబ్బవరం మండలం అసకపల్లి-గొల్లలపాలెం మార్గంలోని అసకపల్లి రైస్ మిల్లు సమీపంలో పైపు కల్వర్టు కూలిపోయి రాకపోకలకు స్థానికులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళ ఆ మార్గంలో ప్రయాణించాలంటే ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కల్వర్టుకు తగిన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, సబ్బవరం**

వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయం

వంగవీటి విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

సింధియా, న్యూస్‌టుడే: అణగారిన వర్గాలకు అండగా ఉంటూ వంగవీటి రంగా అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. జింక్ ఆంజనేయస్వామి గుడి వద్ద వంగవీటి రంగా వర్ధంతిలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఐక్యతగా ఉంటూ రంగా వర్ధంతిని నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏడు వార్డుల కూటమి పార్టీల సమన్వయకర్త విశ్వనాధుల దినకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ములగాడ మండల పరిధిలో శ్రీకృష్ణ దేవరాయులు సంక్షేమ సంఘం అభివృద్ధికి ప్రత్యేక భవనాన్ని సమకూర్చాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాపు సామాజిక సంఘాల ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిటూ మహాసభల విజయవంతానికి పిలుపు

పరవాడ, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు జరగనున్న సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ మహాసభలకు హాజరు కావాలని కోరారు. స్థానిక నాయకులు పోతినాయుడు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ తెదేపా కమిటీలో సబ్బవరం మండలానికి చెందిన నలుగురికి ప్రాతినిధ్యం లభించింది. కార్యనిర్వాహక కార్యదర్శులుగా అంగటి లక్ష్మి, గండి దేముడు, అధికార ప్రతినిధిగా రేసుపూడి రమణ, కార్యదర్శిగా ఈపు అప్పలరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారంతా శుక్రవారం మొగలిపురంలోని పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ నివాసానికి వచ్చి కృతజ్ఞతలు తెలిపారు. బాబ్జీ మాట్లాడుతూ తెదేపా ఆదేశించిన ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. స్థానిక నాయకులు బర్నికాన సాయినాథరావు, గండి ముత్యాలునాయుడు, మొల్లి ముత్యాలు, బండా సత్యారావు, కోరాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటరీ నియోజకవర్గ కమిటీకి కొత్తగా నియమితులైన వారితో గండి బాబ్జీ, తదితరులు

కైలాసగిరికి సందర్శకుల తాకిడి..

కైలాసగిరి రోప్‌వే దగ్గర బారులు తీరిన సందర్శకులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: కైలాసగిరికి శుక్రవారం సందర్శకులు పోటెత్తారు. వరుస సెలవులు రావడంతో నగరవాసులతో పాటు ఇతర జిల్లాలు, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి పర్యాటకులు వచ్చారని సిబ్బంది తెలిపారు. రోప్‌వే, టాయ్ ట్రైన్, స్కై సైక్లింగ్, జిప్‌లైనర్, గాజు వంతెన ఎక్కేందుకు బారులు తీరారు. ముఖ్యంగా గాజువంతెన వారికి ఎంతగానో ఆకట్టుకుంది. అయితే భద్రత దృష్ట్యా ఒకసారి 25 నుంచి 30 మందిని మాత్రమే అనుమతిస్తున్నారు. కొండవాలు ప్రాంతం కావడంతో మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. బ్యాటరీ వాహనాలు తక్కువగా ఉన్నాయని, వాటి సంఖ్యను పెంచితే ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పలువురు సందర్శకులు పేర్కొన్నారు.

తికమక ప్రశ్నలు..చురుకైన సమాధానాలు

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందించిన ప్రిన్సిపల్ సాయిబిందు, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో క్విజ్ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, ఇతర అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు విద్యార్థులు చురుగ్గా సమాధానాలిచ్చారు. జీవీఎస్ ఆశ్రిత (ప్రథమ), ఎన్.సాయిశ్రీ సిద్ధార్థ (ద్వితీయ), డి.భవానిశ్రీ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ సాయిబిందు, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

రహదారుల అభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

సబ్బవరం, న్యూస్‌టుడే: మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సబ్బవరం మండలం బాటజంగాలపాలెం, అసకపల్లి గ్రామాల్లో శుక్రవారం జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సర్పంచి కర్రి నర్సింగరావు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అంతకు ముందు రూ.2.5 కోట్లతో నిర్మించతలపెట్టిన అసకపల్లి-లంకెలపాలెం రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే పంచకర్ల భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు గజమాలతో సత్కరించారు. కూటమి నేతలు బర్నికాన సాయినాథరావు, ఇందల రమణ తదితరులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ★ బాటజంగాలపాలెంలో జరిగిన కార్యక్రమానికి సర్పంచి పలాల వెంకటరమణ అధ్యక్షత వహించి ఎమ్మెల్యే పంచకర్ల దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. గ్రామంలో రూ.20లక్షలతో కమ్యూనిటీ (కల్యాణ మండపం) హాలు నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇతర సమస్యలకు కూడా నిధులు రప్పించి అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. పరవాడ మండలం గొర్లెవానిపాలెం తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఫార్మా కాలుష్యంతో పాటు హిందుజా, ఎన్టీపీసీ కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామని, రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఎన్టీపీసీ, ఫార్మాసిటీలో ఉపాధి కల్పించాలని కోరుతూ సుమారు 50మంది వినతులు అందజేశారు. ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాబ్జీ హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు పైలా జగన్నాథరావు, కన్నూరు వెంకటరమణ, జనపాల రామ, గొర్లె కరకారావు తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ

వరలక్ష్మీనగర్‌లో మళ్లీ చోరీ

20 రోజుల్లోనే మరో ఘటన

వెండి, బంగారు వస్తువులు, నగదు అపహరణ

వేపగుంట, న్యూస్‌టుడే: తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. జీవీఎంసీ జోన్-8 పరిధి వరలక్ష్మీనగర్‌లో గడచిన 20 రోజుల్లో మరో ఘటన చోటుచేసుకుంది. కాలనీ శివారు ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంటిలోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి తులంన్నర బంగారం, 30 తులాల వెండి వస్తువులతో పాటు రూ.5వేల నగదు అపహరించుకుపోయారు. ఈ ఘటనపై బాధితులు ఆన్‌లైన్‌లో పోలీసులకు చేసిన ఫిర్యాదు వివరాలిలా.. వరలక్ష్మీనగర్‌లో కాంచనవల్లి అనే మహిళ నివసిస్తున్నారు. ఈమె కుమార్తె శశిరేఖ హైదరాబాద్ నుంచి ప్రసవానికి ఇక్కడికొచ్చారు. ఈ క్రమంలో కుమార్తెను ఆసుపత్రిలో చేర్పించి కాంచనవల్లి ఇంటి నుంచి రాకపోకలు చేస్తున్నారు. ఆసుపత్రి వద్దనే ఉన్న కాంచనవల్లి గురువారం రాత్రి కుమార్తెను డిశ్చార్జ్ చేయగా ఇంటికి చేరుకున్నారు. తలుపులు తెరచి ఉండడంతో లోపలికి వెళ్లి పరిశీలించగా వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో ఉంచిన బంగారం, వెండి వస్తువులు కనిపించకపోవడంతో శుక్రవారం ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెందుర్తి పోలీసులు, క్లూస్‌టీమ్ ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. వరుస చోరీలతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

వేలిముద్రలు సేకరిస్తున్న సిబ్బంది

జాతీయస్థాయి పోటీల విజేతకు సత్కారం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్‌కు చెందిన పదోతరగతి విద్యార్థి జంగం జయదీప్ ఇటీవల కర్ణాటకలోని మంగళూరులో జరిగిన జాతీయ స్థాయి ఫిన్‌స్విమ్మింగ్ పోటీల్లో రజత పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. విజేత జయదీప్‌తో పాటు కోచ్ హరినాథరెడ్డి, విద్యార్థి తల్లిదండ్రులు కేశవులు, జ్యోత్స్నలకు... ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్ తదితరులు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కోచ్‌లు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జయదీప్ జాతీయస్థాయిలో ప్రతిభ చాటడం సంతోషకరమని, ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. స్పోర్ట్స్ డైరెక్టర్ మధుబాబు, ఉపాధ్యాయ సిబ్బంది, కోచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

విజేత జయదీప్‌తో తల్లిదండ్రులు, ప్రిన్సిపల్ సీతాలక్ష్మి తదితరులు

28న వ్యాసరచన పోటీలు

మురళీనగర్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 28న విద్యార్థులకు వివేకానందుడి జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు సెక్టార్-3 వ్యాసం శ్రీరామ్మూర్తి ప్రశాంతి ఆధ్యాత్మిక ఉద్యానవనంలో నిర్వహించనున్నట్లు పార్కు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ పోటీలకు 9, 10 తరగతుల విద్యార్థులు హాజరు కావాలన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 98667 42226 నెంబరులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను P. అరుణకుమారి W/o రాజు డోర్‌నెం. 17-24-5/2 దొగ్గవానిపాలెం పెందుర్తి నుండి జెరాక్స్ షాప్‌నకు వెళ్లుచుండగా మార్గమధ్యలో మాయొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం. 5183/2021 గా కలిగినవి పోయినవి. కావున ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది ఫోన్ నెం.కు తెలియజేయగలరు.

P. అరుణకుమారి
✆ 7780473620

PUBLIC NOTICE

The members of general public are hereby informed that our client Challa Ramteja S/o Ch Venkata ramana, R/o. D.no 1-104A, K Santhapalem Village, K K Agraharam post, K.kotapadu mandal, Visakhapatnam -535183 is intending to purchase the property being Plot No.2 admeasuring 600 sq.yard in North Facing 250 sq.yard Survey No.152/9 situated at H/o Pinagadi village in Grama Panchayat, Pendurthi mandal, Visakhapatnam Dist. From its owners and represented by agreement holder Singampalli Demudu Naidu S/o S. Demudu. Aadhar number (3690 8271 6722) and Phone number 7406288921. If any member of general public has any right, title, claim or interest in respect of the said property, they are hereby called upon to aqurnish particulars of such claim along with the copies of the documents etc. to the undersigned within a period of (7) days from the date of this publication failing which our client shall proceed with the transaction and conclude the same, objections, if any raised subsequently will not be entertained

M.Y.NAIDU, Advocate
AP1087/25
1-138, Gangubudi, Kothavalasa, Vizianagaram Dist.-535183 Mobile: 9505454526

వైభవంగా స్నపన తిరుమంజనం

పూజలందుకుంటున్న స్వామివారు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు చేశారు. వేదమంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో కలియుగ దైవానికి అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూప దీప సేవలు చేపట్టారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవాకాలం నిర్వహించి పదో పాశురాన్ని విన్నపం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక పాశుర పారాయణం చేశారు. అర్చకులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థగోష్ఠి, సామూహిక ప్రసాద వితరణ నిర్వహించారు. పెందుర్తి జోనల్ కమిషనర్ శంకర్రావు శ్రీవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పవన సుతునికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జేఎన్‌ఫార్మాసిటీలోని కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్, శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు చేశారు. ఈ సందర్భంగా మన్యుసూక్త హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ప్రసాద వితరణ చేపట్టారు.

పంచముఖ ఆంజనేయస్వామి

ఘనంగా ధనుర్మాసోత్సవాలు

ప్రత్యేక అలంకరణలో గోదాదేవి అమ్మవారు

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస పూజలు ఘనంగా జరిగాయి. చింతలగ్రహారంలో ప్రతీరోజూ ఉదయం 5గంటల నుంచి భక్తులు నగర సంకీర్తన తదితర కార్యక్రమాలు చేపట్టారు. లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో, సింహపురికాలనీ, ఆర్.ఆర్.వెంకటాపురం, నరవ, కోటనరవ, సత్తివానిపాలెం, గవరజగ్గయ్యపాలెం ప్రాంతాల్లోని రామాలయాల్లోనూ ఈ పూజలు ఘనంగా చేపట్టారు.

చింతలగ్రహారంలో నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

భారీ వేలిముద్రల పెయింటింగ్‌కు 'వరల్డ్' గుర్తింపు

సత్యనారాయణ రెడ్డిని అభినందిస్తున్న వీసీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అక్టోబర్ 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా రూపొందించిన 2,025 చదరపు అడుగుల భారీ వేలిముద్రల పెయింట్‌ను 'యూనికో వరల్డ్ రికార్డ్' సంస్థ గుర్తించింది. విజయవాడలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్), ఆంధ్రవిశ్వవిద్యాలయం సంయుక్తంగా బీచ్ రోడ్డులో అక్టోబర్ 11న ఈ కార్యక్రమం నిర్వహించాయి. ఏయూ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, బీఐఎస్ విజయవాడ బ్రాంచి అధికారులు, ప్రజలు సుమారు వెయ్యిమంది ఈ భారీ పెయింట్‌పై తమ వేలి ముద్రలు వేశారు. దీన్ని గుర్తిస్తూ యూనికో వరల్డ్ రికార్డు సంస్థ నుంచి శుక్రవారం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ధ్రువపత్రం అందింది. శతాబ్ది ఉత్సవాల వేళ ఈ ఘనత సాధించడంపై ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనతకు ప్రధాన కారకులైన ఏయూ ఆచార్యులు, బీఐఎస్ నోడల్ అధికారి ఆచార్య సీఎన్‌వీ సత్యనారాయణ రెడ్డిని అభినందించారు.

(c) eenadu

దరఖాస్తు చేశారా?

☛ ఐసీడీఎస్ సత్యసాయి జిల్లాలో 69 అంగన్‌వాడీ వర్కర్ ఖాళీలు
చివరి తేదీ: 30-12-2025.

☛ ఐఐబీఎఫ్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
చివరి తేదీ: 28-12-2025.

ప్రాక్టీస్ బిట్స్ — బయాలజీ

1. వెంట్రుకల అధ్యయనాన్ని ఏమంటారు?
   1) ట్రైకాలజీ 2) బయాలజీ
   3) అగ్రస్టాలజీ 4) 1, 3
2. కింది వాటిలో అతి చిన్న పుష్పం?
   1) రఫ్లీషియా 2) ఉల్ఫియా
   3) సికోయా 4) 1, 2
3. వాణిజ్యపరంగా విలువైన నారలు ఎందులో భాగం?
   1) మృదు కణజాలం 2) స్థూలకోణ కణజాలం
   3) దృఢ కణజాలం 4) సంక్లిష్ట కణజాలం
4. ఆర్కిడేసి కుటుంబ మొక్కల్లో బాష్పశీల తైలాలను ఉత్పత్తి చేసేవి?
   1) ఆస్మోఫోరా 2) లాటిసిఫెరస్‌లు
   3) మకరంద గ్రంథులు 4) స్రావక కుహరాలు
5. కీటకాహార మొక్కల్లో ఉండే ప్రోటియోలైటిక్‌లను ఉత్పత్తిచేసే కణజాలం?
   1) పోషక కణజాలం 2) మృదు కణజాలం
   3) సరళ కణజాలం 4) ప్రత్యేక కణజాలం
6. మొక్క శాఖీయాభాగాల నుంచి ఏర్పడే వేరుకు ఉదా?
   1) మోన్‌స్టెరా 2) మర్రి 3) టర్నిప్ 4) 1, 2

సమాధానాలు
1–1; 2–2; 3–3; 4–1; 5–4 6–4.

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కొన్ని ఎలుగుబంట్లు.. ఏనుగులైతే!

పండ్లు ఆరోగ్యానికి మంచివి. ఆపిల్ ఒక పండు. అంటే ఆపిల్ ఆరోగ్యానికి మంచిది. రెండు ప్రకటనల నుంచి ఒక కచ్చితమైన ముగింపును రాబట్టారు. ఇందులో మూడు భాగాలు ఉన్నాయి. అందుకే 'త్రిపాద'గా పేర్కొంటారు. మొదటిది ప్రధాన ప్రతిపాదన. దీనిలో సాధారణంగా ఒక సత్యం లేదా నియమం ఉంటుంది. రెండోది గౌణ ప్రతిపాదన. అందులో నిర్దిష్ట సందర్భాన్ని వివరిస్తారు. మూడోది ఆ రెండింటి నుంచి వచ్చే ఫలితం. అందుకే దానిని త్రిపాద తర్కం అంటారు. ఆంగ్లంలో శిలాజిజంగా వ్యవహరిస్తారు. రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ఈ అధ్యాయం నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. తద్వారా అభ్యర్థుల నిర్ణయ సామర్థ్యాన్ని, విమర్శనాత్మక ఆలోచన తీరును అంచనా వేస్తారు. వెన్ చిత్రాలు, పలు రకాల ప్రకటనలు, వివిధ ముగింపులు తదితరాల గురించి తెలుసుకొని పట్టు పెంచుకుంటే వేగంగా సమాధానాలను కనుక్కోవచ్చు. రెండు ప్రతిపాదనల్లో ఏదో ఒకటే సత్యమయ్యే సందర్భాలపై కూడా ఇటీవల పరీక్షల్లో ఎక్కువగా ప్రశ్నలు వస్తున్నాయి. ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాక్టీస్ చేయాలి.



త్రిపాద తర్కవాదం



సాధారణంగా ఈ ప్రశ్నల్లో భాగంగా రెండు ప్రకటనలు (ప్రవచనాలు), రెండు లేదా అంత కంటే ఎక్కువ నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ అవి నిజమే అనుకుని ఏ విధమైన నిర్ధారణకు వస్తామో కనుక్కోవాల్సి ఉంటుంది.

ప్రధానంగా ప్రవచనాలు నాలుగు రకాలు అవి:

i) అన్ని A లు B లు



iii) కొన్ని A లు B లు కాదు



ii) కొన్ని A లు B లు



iv) ఏ A కూడా B కాదు



మాదిరి ప్రశ్నలు

ఈ ప్రశ్నల్లో రెండు ప్రవచనాలు, వాటి కింద రెండు నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా నిజమని భావించి, నిర్ధారణలను గమనించి సరైన నిర్ణయం/నిర్ణయాలను ప్రవచనాల ఆధారంగా తర్కబద్ధంగా గుర్తించాలి. జవాబులను కింది ఆప్షన్ల ప్రకారం ఎంపిక చేసుకోవాలి.

1) నిర్ధారణ I మాత్రమే సరైంది అయితే 2) నిర్ధారణ II మాత్రమే సరైంది అయితే
3) నిర్ధారణ I, II లు సరైనవి అయితే 4) నిర్ధారణ I, II లు సరైనవి కాకపోతే

1 ప్రవచనాలు:
ఎ) అన్ని బస్సులు కార్లు.
బి) అన్ని కార్లు ట్రక్కులు.
నిర్ధారణలు:
I. అన్ని ట్రక్కులు బస్సులు.
II. అన్ని బస్సులు ట్రక్కులు.
వివరణ: అన్ని బస్సులు కార్లు



అన్ని కార్లు ట్రక్కులు



ఇచ్చిన రెండు ప్రవచనాల నుంచి...



అన్ని బస్సులు.. ట్రక్కులు అనే నిర్ధారణ సరైంది. **జ: 2**

2 ప్రవచనాలు: ఎ) కొన్ని కుక్కలు పిల్లులు.
బి) అన్ని పిల్లులు ఎలుకలు.
నిర్ధారణలు: I. కొన్ని పిల్లులు కుక్కలు.
II. అన్ని ఎలుకలు కుక్కలు.
వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పిల్లులు కుక్కలు అవుతాయి. **జ: 1**

3 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఏనుగులు ఎలుగుబంట్లు
బి) అన్ని ఎలుగుబంట్లు పక్షులు
నిర్ధారణలు:
I. కొన్ని ఎలుగుబంట్లు ఏనుగులు
II. కొన్ని ఏనుగులు పక్షులు
వివరణ: ఎ, బి ప్రవచనాల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి రెండూ సరైనవే. **జ: 3**

4 ప్రవచనాలు:
ఎ) అన్ని బల్లలు కుర్చీలు.
బి) కొన్ని కుర్చీలు పీటలు.
నిర్ధారణలు:
I. కొన్ని పీటలు కుర్చీలు.
II. ఏ బల్ల పీట కాదు.
వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పీటలు, కుర్చీలు అవుతాయి. **జ: 1**

5 ప్రవచనాలు:
ఎ) అన్ని కిటీకీలు తలుపులు.
బి) ఏ తలుపు గోడ కాదు.
నిర్ధారణలు:
I. కొన్ని కిటీకీలు గోడలు.
II. ఏ గోడ తలుపు కాదు.
వివరణ: ప్రవపచనాలు ఎ, బి ల నుంచి....



నిర్ధారణలు I, II ల నుంచి ఏ గోడ కూడా తలుపు కాదు. **జ: 2**

6 ప్రవచనాలు:
ఎ) కొన్ని ఆవులు కాకులు.
బి) కొన్ని కాకులు ఏనుగులు.
నిర్ధారణలు:
I. కొన్ని కాకులు ఏనుగులు.
II. అన్ని కాకులు ఏనుగులు.
వివరణ: ప్రవచనాలు ఎ, బి ల నుంచి...



నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని కాకులు ఏనుగులు అవుతాయి.
జ: I

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

జూనియర్ ఇంటర్ గణిత శాస్త్రం — సంబంధాలు, ప్రమేయాలు

ఫైనల్ పరీక్షలు 2026 — ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

ఒక మార్కు

1. $\left(2x+1, \frac{y}{2}\right) = (3, 3)$ అయితే x, y ల యొక్క విలువలు...
   1) 1, 6 2) 2, 2 3) 3, 3 4) 7, $\frac{3}{2}$

జ: 1

2. A = {1, 2, 3}, B = {a, b} అయితే A × B = ...
   1) {(1, a) (2, b) (3, a)}
   2) {(a, 1) (b, 2) (a, 3) (b, 3)}
   3) {(1, a) (1, b) (2, a) (2, b) (3, a) (3, b)}
   4) {(1, a) (1, b) (2, b) (3, b)}

జ: 3

3. ఒక సంబంధాన్ని కింది ఏ విధంగా తెలపవచ్చు?
   1) రోస్టర్ పద్ధతి 2) సెట్ బిల్డర్ పద్ధతి
   3) ఒక బాణ పటం 4) పై మూడు రూపాల్లో

జ: 4

4. $f(x) = \frac{|x|}{x}$ అయితే f(0) = ...
   1) 1 2) −1 3) నిర్వచించలేం 4) 0

జ: 3

5. $\frac{1}{\sqrt{x^2-25}}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) $(-\infty, -5) \cup (5, \infty)$ 2) $(-\infty, -5] \cup [5, \infty)$
   3) $(-\infty, -5] \cup (5, \infty)$ 4) $(-\infty, -5) \cup [5, \infty)$

జ: 1

6. $\sqrt{|x| - x}$ ప్రమేయానికి ప్రదేశం.
   1) R 2) $[0, \infty)$ 3) $(-\infty, 0]$ 4) Z

జ: 1

2 మార్కులు

1. $\left(\frac{x}{3}+1, y-\frac{2}{3}\right) = \left(\frac{5}{3}, \frac{1}{3}\right)$ అయితే x, y విలువలను కనుక్కోండి?

జ: $\frac{x}{3} + 1 = \frac{5}{3}, \; y - \frac{2}{3} = \frac{1}{3}$

$\frac{x}{3} = \frac{5}{3} - 1, \; y = \frac{1}{3} + \frac{2}{3}$

$\frac{x}{3} = \frac{2}{3}, \; y = \frac{3}{3}$

x = 2, y = 1

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: యు.ప్రసన్నకుమార్

పరుగులు రాబట్టి.. పైచేయి సాధించే...!

ఉత్సాహంగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025'

పరుగు కోసం ప్రయత్నం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' టోర్నీలో శుక్రవారం వివిధ జట్ల క్రీడాకారులు బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించారు. 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా గాయత్రి విద్యాపరిషత్ జట్టు బౌలరు కె.ప్రణవ్ (5 వికెట్లు) ఎంపికయ్యాడు.

◗ **గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ పీజీ కోర్సెస్-అటనామస్ (ఎంవీపీకాలనీ) 'వర్సెస్' అలెయన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ :** తొలుత గాయత్రి విద్యాపరిషత్ జట్టు 10 ఓవర్లలో 79 పరుగులకు ఆలౌటైంది. జట్టులో ఎస్.శివచైతన్య 35 పరుగులు చేశాడు. అలెయన్స్ కాలేజ్ జట్టు బౌలర్లు పి.కార్తికేయ 4, హర్షిత్ 2 వికెట్లు తీశారు. తర్వాత అలెయన్స్ కాలేజ్ జట్టు 8.2 ఓవర్లలో 47 పరుగులకే అన్ని వికెట్లు కోల్పోయింది. జట్టులో తరుణ్ 8 పరుగులు చేశాడు. గాయత్రి విద్యా పరిషత్ జట్టు బౌలర్లు కె.ప్రణవ్ 5, టి.జతిన్ 3 వికెట్లు తీశారు.

గెలుపొందిన గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ పీజీ కోర్సెస్ జట్టు

నేడు జరిగే మ్యాచ్‌లు
★ **ఉదయం 8 గంటలకు :** సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ × గీతం యూనివర్సిటీ జట్టు. ★ **10 గంటలకు :** గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (రుషికొండ) × విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ). ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఎన్ఎస్ఆర్ఐటీ కాలేజ్(శొంఠ్యాం) × ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (పెందుర్తి).

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

కె.ప్రణవ్ (5 వికెట్లు)

◗ **డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ 'వర్సెస్' అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ :** మొదట డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 73 పరుగులు చేసింది. జట్టులో పి.సంజయ్ 20, ఎస్.సాయిగణేష్ 14 పరుగులు చేశారు. అవంతి ఇంజినీరింగ్ జట్టు బౌలర్లు జగదీష్, హరీష్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం అవంతి ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 55 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో పి.మధు 13, ఆర్.హరీష్ 10 పరుగులు చేశారు. బుల్లయ్య జట్టు బౌలర్లు రాజు, కార్తీక్ చెరో 2 వికెట్లు తీశారు.

విజయం సాధించిన డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు

సత్తా చాటిన మిసెస్ ఏవీఎన్ డిగ్రీ కళాశాల జట్టు

◗ **మిసెస్ ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ 'వర్సెస్' ఉషోదయ డిగ్రీ కాలేజ్ (చోడవరం) :** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. జట్టులో ఎండీ ఉమర్ 38, బి.సింహాద్రి 27 పరుగులు చేశారు. ఉషోదయ జట్టు బౌలర్ సునీల్ ఓ వికెట్ తీశాడు. తర్వాత ఉషోదయ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 60 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో గణేష్, సునీల్ చెరో 10 పరుగులు చేశారు. ఏవీఎన్ జట్టు బౌలర్లు కల్యాణ్, వినోద్ చెరో 2 వికెట్లు తీశారు.

28న జరిగే మ్యాచ్‌లు
★ **ఉదయం 8 గంటలకు :** ఆంధ్ర మెడికల్ కాలేజ్ × డాక్టర్ వీఎస్.కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్. ★ **10 గంటలకు :** రఘు ఇంజినీరింగ్ కాలేజ్ × డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ డిగ్రీ అండ్ పీజీ. ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఆదిత్య డిగ్రీ కాలేజ్ (గాజువాక) × అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్.

Title Sponsor
Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

మత్స్య సంస్థల కార్యకలాపాలపై ఆరా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నగర పర్యటనకు వచ్చిన కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను విశాఖ కేంద్రంగా పని చేస్తున్న కేంద్ర మత్స్యసంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా సంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యకలాపాలపై కేంద్రమంత్రి ఆరా తీశారు. మంత్రిని కలిసిన వారిలో సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐసీఏఆర్-సీఎంఎఫ్ఆర్ఐ) డైరెక్టర్ డాక్టర్ గ్రిన్‌సన్‌జార్జ్, సీఐఎఫ్‌టీ డైరెక్టర్ డాక్టర్ జార్జ్‌నినాన్, సీఎంఎఫ్ఆర్ఐ విశాఖ సెంటర్ హెడ్ డాక్టర్ కిజాకుద్దీన్, సీఐఎఫ్‌టీ విశాఖ సెంటర్ శాస్త్రవేత్తలు డాక్టర్ బి.మధుసూదనరావు, డాక్టర్ రితేష్ రంజన్, డాక్టర్ యు.శ్రీధర్ ఉన్నారు. అలాగే విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కేంద్రమంత్రిని కలిశారు.

కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన శాస్త్రవేత్తలు

ఉపాధి కల్పన, సామాజిక భద్రతకు ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఉపాధి కల్పన, కార్మికుల సామాజిక భద్రత పెంపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'తో పాటు ఇతర పథకాలను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన కార్మికశాఖతో పాటు, ఇతర శాఖల అధికారులు, పరిశ్రమల యజమానులు, వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమై.. పథకాల అమలుపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. సమావేశంలో ఈఎస్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ సోమసుందర్ సాహు, సహాయ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు

స్నేహితులే హతమార్చారు!

▼ లంకెలపాలెం కేసు ఛేదించిన పోలీసులు

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం ప్రాంతంలో ఇటీవల జరిగిన హత్య కేసును పరవాడ పోలీసులు ఛేదించారు. వేర్వేరు కారణాలతో తోటి స్నేహితులే ఇందుకు పాల్పడ్డారు. పరవాడ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం డీఎస్పీ విష్ణుస్వరూప్ విలేకరులకు వెల్లడించిన వివరాలివి. అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ పెద్దినాయుడుపాలెం గ్రామానికి చెందిన ఈగల వెంకునాయుడు(40) కొంతకాలంగా శ్రీరామ్‌నగర్ కాలనీలోని అద్దె ఇంట్లో ఓ మహిళతో సహజీవనం చేస్తూ కూర్మన్నపాలెంలో జిమ్‌కోచ్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 23న అర్ధరాత్రి తేజ అనే వ్యక్తి నుంచి ఫోన్ రావడంతో వెంకునాయుడు బయటకు వెళ్లాడు. మర్నాడు ఇంటికి సమీపంలో ఉన్న లేఅవుట్‌లో విగతజీవిగా కనిపించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్య కేసు నమోదు చేసి 8 బృందాలతో దర్యాప్తు చేపట్టారు.

✦ వెంకునాయుడు, శనివాడ గ్రామానికి చెందిన దాసరి తేజస్వి అలియాస్ తేజ(28), కనాటి దేముడునాయుడు (27) స్నేహితులు. వీరిలో వెంకునాయుడు దందాలు చేస్తాడు. ఇతడి దందాలకు దేముడునాయుడు సహకరిస్తాడు. తేజ వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. ఇటీవల తేజ తన వ్యభిచార కార్యకలాపాల నిమిత్తం వెంకునాయుడి సహకారం కోరాడు. అందుకు అతడు సహకరించకపోవడంతో తేజ కక్ష పెంచుకున్నాడు. దేముడునాయుడును వెంకునాయుడు తరచూ కొట్టి దుర్భాషలాడడం, అర్ధరాత్రి వేళ పనులు చెప్పడం, అవమాన పరచడంతో అతడు కూడా కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో వారిద్దరూ కలిసి వెంకునాయుడును చంపాలని నిర్ణయించుకుని తోటి అనుచరులైన మరో అయిదుగురితో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. వారిలో ఎస్.కోటకు చెందిన గొల్లు దినేష్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా హిరమండలంలోని తురకపేటకు చెందిన చింతాడ సూర్యప్రకాష్, పెదగంట్యాడ మండలం దయాల్‌నగర్‌కు చెందిన గుడె జాన్‌ప్రశాంత్‌కుమార్, ఏపీ హెచ్‌బీ కాలనీకి చెందిన అదురి దాసు, గాజువాక బీసీరోడ్ సంజీవినగర్‌కు చెందిన గందేటి వంశీ ఉన్నారు. వీరు ఈనెల 23న సాయంత్రం దువ్వాడలోని వైన్‌షాప్ వద్ద మద్యం తాగి వెంకునాయుడును ఎలా చంపాలో పథకం వేశారు. ఆ మేరకు అదే రోజు అర్ధరాత్రి వేళ ఓ పని ఉందని వెంకునాయుడుకు ఫోన్ చేశారు. తర్వాత ఆయనను ఇంటి నుంచి లేఅవుట్‌కు తీసుకెళ్లి ముఖంపై బండరాయితో పలుమార్లు గట్టిగా కొట్టి చంపేశారు. తర్వాత ఒడిశా రాష్ట్రానికి పారిపోయి తర్వాత ఇక్కడికి తిరిగొచ్చారు. ఘటనా స్థలంలో సేకరించిన క్లూస్, సీసీ ఫుటేజీలు, మృతుడి కాల్‌డేటా, ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో లంకెలపాలెం సమీపంలో ఏడుగురు నిందితులను శుక్రవారం అరెస్టు చేశారు. వీరిని రిమాండ్‌కు తరలించనున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ చైతన్య, సీఐ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

జడ్పీ బడ్జెట్ అంచనాలకు ఆమోదం

వాడీవేడిగా 'స్థాయీ' సమావేశాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా పరిషత్ నూతన ఆర్థిక సంవత్సర (2026-27) బడ్జెట్ అంచనా ప్రతిపాదనలకు జడ్పీ స్థాయీ కమిటీ సమావేశం ఆమోదం తెలిపింది. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన 1 నుంచి 7 వరకు స్థాయీ కమిటీ సమావేశాలు జరిగాయి. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు, జడ్పీటీసీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రాబడి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులను దృష్టిలో ఉంచుకొని రూ.1631.96 కోట్లతో బడ్జెట్ అంచనాలు రూపొందించారు. అలాగే రూ.1612.96 కోట్లు ఖర్చు అవుతుందని లెక్క కట్టారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1626 కోట్లు వస్తుందని అంచనా వేసి, రూ.1601.54 కోట్లు ఖర్చు చూపారు.

✦ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల తీరు, వైద్య సేవలపై జడ్పీటీసీ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో మందులు, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇటీవల ఎంపీ నిధుల నుంచి కొనుగోలు చేసిన అంబులెన్సుల ప్రారంభోత్సవానికి ఆహ్వానం పంపకపోవడంపై జడ్పీ ఛైర్‌పర్సన్ మండిపడ్డారు. ప్రొటోకాల్ ఎందుకు పాటించలేదని అధికారులను నిలదీశారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, చిత్రంలో డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్

31న సామాజిక పింఛన్ల పంపిణీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, జనవరి నెలకు సంబంధించిన సామాజిక పింఛన్లను డిసెంబరు 31న అందజేస్తామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి పింఛను నగదు అందజేస్తారన్నారు.

(c) eenadu

భీమిలి

సినిమాలు
చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గణేశ్- **అవతార్**,
రాములమ్మ- **శంబాలా**,
తాతా- **ఈషా**,
సప్తగిరి- **ఛాంపియన్**

భీమిలిలో పర్యాటకుల సందడి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: విహార కేంద్రమైన భీమిలి బీచ్‌కు శుక్రవారం పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి రావడంతో తీర ప్రాంతం కళకళలాడింది. సముద్రంలో స్నానాలు చేసి కేరింతలు కొడుతూ బీచ్ ఒడ్డున సాగర కన్య బొమ్మ వద్ద పర్యాటకులు స్వీయ చిత్రాలు తీసుకున్నారు. అక్కడున్న చిల్లర దుకాణాలకు ఎక్కువగా వ్యాపారాలు జరిగాయి. పర్యాటకులు ఎక్కువగా రావడంతో బీచ్ వద్ద వాహనాల రద్దీ పెరిగింది. ఎలాంటి ప్రమాదకర ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సందర్శకులను అప్రమత్తం చేశారు.

నేడు జిల్లా స్థాయి రగ్బీ జట్ల ఎంపిక

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం ఉన్నత పాఠశాల క్రీడామైదానం వేదికగా శనివారం సాయంత్రం 4గంటలకు జిల్లా స్థాయి రగ్బీ జట్ల ఎంపిక చేపడుతున్నామని విశాఖ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు లలిత్‌కుమార్, కార్యదర్శి చింతకాయల కిషోర్ తెలిపారు. 2010, 2011, 2012 సంవత్సరాల్లో జన్మించి ఉండాలని, పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకురావాలని సూచించారు. ఇక్కడ ప్రతిభ చాటిన క్రీడాకారులు ఈ నెల 29, 30 తేదీల్లో కర్నూలు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ అంతర్‌జిల్లాల ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: పీఎంపాలెం పరిధి ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పందుల సంచారం ఎక్కువగా ఉంది. – కాలనీ వాసులు. ✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. – గాయత్రి, విద్యుత్ ఏఈ.

?: ఎండాడలో రైతుబజారు లేక కూరగాయలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. –శేషగిరి, ఎండాడ ✓: సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో రైతు బజారు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: రేవళ్లపాలెం(మధురవాడ)లో గాయత్రి కళాశాలకు వెళ్లే రోడ్డు గుంతలతో నిండి ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – రేవళ్లపాలెం వాసులు ✓: నిధులు మంజూరయ్యాయి. త్వరలో మరమ్మతులు చేపడుతాం.– కోమలి, ఇంజినీరింగ్ అధికారి

?: సాయిప్రియ గార్డెన్స్(మధురవాడ)లో రోడ్డంతా గుంతలు పడి ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -రవి, స్థానికుడు. ✓: త్వరలో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: జాతీయ రహదారి కొమ్మాది కూడలిలో ట్రాఫిక్ అడ్డదిడ్డంగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – శాంతికుమార్, ప్రయాణికుడు ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు.

స్పందనకు వందనం

కాలువల్లో పూడిక తొలగింపు

ఎండాడ, న్యూస్‌టుడే: గొల్లల ఎండాడ బస్‌స్టాప్ పరిసరాల్లోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయని ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి స్పందించారు. శుక్రవారం సిబ్బందితో కాలువల్లో పూడిక తొలగించారు.

క్రీడా మైదానంలో పచ్చిక తొలగింపు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జీవీఎంసీ స్టేడియంలో బాగా పెరిగిన గడ్డిని తొలగించి క్రీడలకు అనువుగా తీర్చిదిద్దారు. ఈ క్రీడామైదానంలో ఇటీవల గడ్డి విపరీతంగా పెరిగిపోవడంతో ఆటాడేందుకు ఇబ్బందులు పడుతున్నారు. క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు జీవీఎంసీ అధికారులు గ్రాస్ కట్టర్‌తో గడ్డిని కోయించి సమస్య పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'ఇషాన'.. అథ్లెటిక్స్‌లో మెరుపుతీగ

జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం కైవసం

మధురవాడ, న్యూస్‌టుడే

అథ్లెటిక్స్ పోటీల్లో నగరానికి చెందిన బాలిక **బొమ్మారెడ్డి ఇషాన** (14) విశేషంగా రాణిస్తోంది. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) 69వ జాతీయస్థాయి అథ్లెటిక్స్(హైజంప్) పోటీల్లో ఆమె స్వర్ణ పతకం దక్కించుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ వేదికగా ఇటీవల ఈ పోటీలు జరిగాయి. అండర్-14 విభాగంలో దేశంలోని 35 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులతో పోటీపడి ఆమె ఈ విజయం దక్కించుకుంది. ప్రస్తుతం మధురవాడ న్యాయ కళాశాల రోడ్డులోని ఓ ప్రైవేటు కళాశాలలో 9వ తరగతి చదువుతోంది.

■ ఈ ఏడాది శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన రాష్ట్ర అథ్లెటిక్ మీట్ 80 మీటర్ల హర్డిల్స్, లాంగ్, హైజంప్ పోటీల్లో పాల్గొని మూడు బంగారు పతకాలు కైవసం చేసుకుంది. జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో శిక్షకులు కె.వైకుంఠరావు పర్యవేక్షణలో శిక్షణ పొందుతోంది. ఈ సందర్భంగా జిల్లా క్రీడాశాఖాధికారి జూన్ గాలియట్ తదితరులు ఇషానాకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. బాలిక సాధిస్తున్న విజయాల స్ఫూర్తితో మరింత మంది విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు.

మౌలిక సదుపాయాలపై ఆరా

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గుడ్లవానిపాలెం, మునసబ్బపేట, భవానీశ్వరికాలనీ ప్రాంతాల్లోని మౌలిక సదుపాయాలను శుక్రవారం జోన్-2 జెడ్సీ అయ్యప్పనాయుడు, వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ స్థలంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మించాలని, తాగునీరు తదితర సమస్యల్ని పరిష్కరించాలని ఇటీవల ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నిర్వహించిన గ్రీవెన్స్‌లో స్థానికులు అర్జీలు సమర్పించారు. ఎమ్మెల్యే సూచన మేరకు జెడ్సీ పర్యటించి వివరాలు సేకరించారు. 8వవార్డు జనసేన అధ్యక్షుడు శాఖిరి శ్రీనివాస్, నాయకులు కె.ఎల్లయ్యరెడ్డి, వెంపాడ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న జెడ్సీ అయ్యప్పనాయుడు

డిప్యుటేషన్ గడువు పొడిగింపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జీవీఎంసీలో ఏఎంఓహెచ్‌గా సేవలు అందిస్తున్న పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్ డిప్యుటేషన్ గడువు మరో ఏడాది పాటు పొడిగించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వంగవీటికి ఘన నివాళి

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి శుక్రవారం 98వ వార్డు పాత గోశాల కూడలిలో నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, అడివివరం మాజీ సర్పంచి పాశర్ల ప్రసాద్ తదితరులు పాల్గొని వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డు జనసేన అధ్యక్షుడు మజ్జి సూరిబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వంగవీటి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సీపీఐ నాయకులు

సీపీఐ పోరాటాలు నిరుపమానం

మధురవాడ, న్యూస్‌టుడే: ఏదో ఒకరోజు సీపీఐ దేశ నాయకత్వ పగ్గాలు చేపడుతుందని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు అన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మధురవాడ పైవంతెన సమీపంలోని పార్టీ కార్యాలయం వద్ద వేడుకలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు పెంటపల్లి కాంతమ్మ పతాకావిష్కరణ చేశారు. పైడిరాజు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సీపీఐ పేద ప్రజల అభ్యున్నతి, కార్మిక, కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. పార్టీ మధురవాడ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, ఎం.ఎస్.పాత్రుడు, ఎం.బంగారయ్య, వి.అప్పలరాజు, పి.రమణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే దేశభక్తి పెంపొందించాలి

కొమ్మాది, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించాలని పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ పిలుపునిచ్చారు. 6వవార్డు కే-1 (గురజాడనగర్)లో, రేవళ్లపాలెంలోని శ్రీనివాస్ పాఠశాలలో శుక్రవారం వీర్ బాల్ దివస్ కార్యక్రమాలు నిర్వహించారు. సీఐ బాలకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి బాబా జోరావర్‌సింగ్, ఫతేసింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాజపా ఉత్తరాంధ్ర కన్వీనర్ సుహాసిని ఆనంద్, జిల్లా కన్వీనర్ రూపాకుల రవికుమార్, కే-కన్వీనర్ ఎస్.దానేష్, బోడుదల రాజు, కె.ఎన్.కె.చక్రవర్తి, ఎన్.సుబ్బరాజు, జి.ప్రదీప్‌కుమార్, ఎండ అప్పారావు, అవతారంసింగ్, తైలాసరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాబా జోరావర్‌సింగ్, బాబా ఫతేసింగ్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నేతలు

అసంపూర్తిగా మాస్టర్‌ప్లాన్ రహదారి

నిలిచిపోయిన మాస్టర్‌ప్లాన్ రహదారి

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 6వ వార్డు సాయిప్రియగార్డెన్స్ మాస్టర్ ప్లాన్ రహదారి కొన్నేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయింది. చంద్రం పాలెం బాపూజీ కళామందిరం వెనుక వైపు ఓ ప్రయివేటు స్థలం ఉండడం, విస్తరణలో ఆ స్థలాన్ని ఇవ్వకపోవడంతో రహదారి అభివృద్ధి ఆటంకం నిలిచింది. సెయింట్ ఆన్స్ పాఠశాల ఎదురుగా ఉన్న స్థలాను సేకరించిన అందులో రహదారి అభివృద్ధి చేయకపోవడంతో ఆ దారంతా అధ్వానంగా మారింది. మాస్టర్‌ప్లాన్ రహదారిలో అభివృద్ధి చేసిన కొంత భాగం పక్కనున్న స్థలంలో వైకాపా మాజీ ఎంపీ బహుళ అంతస్తు సముదాయాన్ని నిర్మిస్తుండడంతో ఆ దారంతా దారుణంగా తయారైంది. భారీ లారీలు రావడంతో దారంతా ఛిద్రమైంది. ఈ మార్గంలో ప్రయాణం చేయాలంటే నరకప్రాయంగా ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంచాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంచడమే 'వీర్‌బాల్ దివస్' లక్ష్యమని అధికారులు తెలిపారు. భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిల్లీ నుంచి ప్రసారమైన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కేవీ రామలక్ష్మి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె.కవిత తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి రామలక్ష్మి, తదితరులు

అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

పద్మనాభం, న్యూస్‌టుడే: మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. పంచాయతీరాజ్‌కు 20, రెవెన్యూకు సంబంధించి 11 అర్జీలు వచ్చాయి. ఇళ్లు, పింఛన్లు మంజూరు చేయాలని, విద్యుత్ స్తంభాలు వేయాలని తదితర సమస్యలపై పలువురు వినతులు అందించారు. శేరీఖండం గ్రామంలో వైకాపా ప్రభుత్వ హయాంలో 21 మందికి పట్టాలిచ్చినా అప్పట్లో స్థలాలు చూపలేదు. తమకు స్థలం చూపితే ఇళ్లు నిర్మించుకుంటామని బాధిత మహిళలు కోరారు. కృష్ణాపురం, వెంకటాపురం, గెద్దపేట గ్రామాలకు చెందిన వివిధ సమస్యలపై స్థానికులు వినతులిచ్చారు. ఆయా సమస్యలు పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ నేతృత్వంలో మండలంలోని 57 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు సమకూర్చిన చరవాణులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో వి.నగేష్, తహసీల్దార్ కె.ఆనందరావు, నాయకులు కె.దామోదరరావు, కె.రమణ, కె.నగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణులు అందిస్తున్న ఎమ్మెల్యే గంటా

ఘనంగా జెండా ఆవిష్కరణ

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా తగరపువలస ప్రధాన రోడ్డులోని ఆపార్టీ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. సీపీఐ ఏరియా కార్యదర్శి కానూరి రాంబాబు, సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు తదితరులు మాట్లాడారు. అనంతరం తగరపువలస, చిట్టివలస, సంగివలస ప్రాంతాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ ప్రదర్శన నిర్వహించారు.

సందడిగా రుషికొండ బీచ్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్‌కు శుక్రవారం అధిక సంఖ్యలో సందర్శకులు తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. మత్స్యరాశుల పార్కు, పోలీసు టవర్, బోటింగ్ కేంద్రం తదితర ఆహ్లాదకర ప్రదేశాల్లో ఉత్సాహంగా గడిపారు. సముద్ర స్నానాలు చేసేవారిని లోపలికి వెళ్లరాదంటూ మెరైన్ పోలీసులు, టూరిజం బ్లూఫ్లాగ్ బీచ్, జీవీఎంసీ లైఫ్‌గార్డులు ప్రచారమాధ్యమాల ద్వారా అప్రమత్తం చేశారు.

తీరంలో సందర్శకుల రద్దీ

■ **ఘనంగా గ్యాన్-2కే25**

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో గ్యాన్-2కే25 పేరిట నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం శుక్రవారం ప్రారంభమైంది. అవంతి విద్యా సంస్థల ఛైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఐఐపీఈ ఆచార్యులు శావివాహన్, ఇన్ఫోసిస్ విశాఖ మేనేజర్ కొంచాడ కిశోర్‌కుమార్ తదితరులు హాజరై ఇంజినీరింగ్ విద్యార్థులు ఎలాంటి నైపుణ్యాలు పెంపొందించుకోవాలో వివరించారు. అవంతి విద్యా సంస్థల ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

■ **పాఠశాల విద్యార్థిని ప్రతిభ**

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: కౌశల్ రాష్ట్రస్థాయి పోటీలకు చిట్టివలస సంతపేట అంబేడ్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని కొప్పల తేజశ్వరి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎచ్చెర్ల జగన్నాథస్వామి చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్విజ్ పోటీలో పాల్గొనేందుకు ఆమె తిరుపతి వెళ్లారు. తగరపువలస ప్రాంతానికి చెందిన ఈమె ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటివరకూ జరిగిన వ్యాసరచన, క్విజ్, తదితర పోటీల్లో పాల్గొని అయిదు ఈవెంట్లలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలోనూ, ఒక దాంట్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

■ **నేడు భీమిలిలో ఉద్యోగ మేళా**

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలోని స్కిల్‌హబ్‌లో శనివారం ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు డీఎల్‌డీఏ నిర్మలాదేవి తెలిపారు. దాదాపు 11 కంపెనీలు పలు ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నాయన్నారు. పీజీ, డిగ్రీ, ఇంటర్, డిప్లొమా, పది, ఐటీఐ చదివిన వారు ఉదయం పది గంటలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలను 90147 58949 నంబరుకు ఫోనులో సంప్రదించాలన్నారు.

■ **ఎన్ఎస్ఆర్ఐటీలో రక్తదాన శిబిరం**

ఆనందపురం, న్యూస్‌టుడే: శొంఠ్యాం ఎన్ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో విశాఖపట్నం ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 95 మంది విద్యార్థులు రక్తాన్ని దానం చేసినట్లు కళాశాల సీఎంవో సుబ్బరాజు వెల్లడించారు. ఎన్ఎస్ఎస్ పీవో హరగోపాల్, అధ్యాపకులు ఢిల్లీశ్వరరావు, ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అప్పన్నస్వామి సేవలో ఉత్తరాఖండ్ న్యాయమూర్తి

సింహాచలం, న్యూస్‌టుడే: ఉత్తరాఖండ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్‌కుమార్ తివారీ సతీసమేతంగా శుక్రవారం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పర్యవేక్షకుడు బి.సత్యశ్రీనివాస్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

కప్పస్తంభం వద్ద మొక్కుతున్న జస్టిస్ మనోజ్‌కుమార్ తివారీ దంపతులు

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షలకు విద్యార్థినులను అన్ని విధాలా సన్నద్ధం చేసి ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయినులు కృషి చేయాలని ప్రత్యేకాధికారిణి డా.మీనాక్షి పేర్కొన్నారు. భీమిలి కేజీబీవీని శుక్రవారం ఆమె సందర్శించి విద్యార్థినుల నోటు పుస్తకాలను పరిశీలించారు. అభ్యసన స్థాయిపై ఆరా తీశారు. పాఠశాల ప్రధానాచార్యులు గంగా కుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల నోటు పుస్తకాలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారిణి డా.మీనాక్షి, ప్రధానాచార్యులు గంగా కుమారి

8 ద్విచక్రవాహనాలు స్టేషన్‌కు తరలింపు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం పోలీసు స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం మధురవాడ వైఎస్సార్ కాలనీలో ఎస్సైలు బి.నరేష్, ఎన్.శ్రావణి తదితరులు సిబ్బందితో కలిసి 'కార్డన్ సెర్చ్' నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి కాలనీలో కవాతు నిర్వహించి ముమ్మరంగా తనిఖీలు చేశారు. ధ్రువపత్రాలు లేని ఎనిమిది ద్విచక్రవాహనాలను గుర్తించి స్టేషన్‌కు తరలించారు. కాలనీలో ఏదైనా సమస్య ఉంటే తమను సంప్రదించాలని, ప్రజలంతా పోలీసులకు సహకరించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆధార్ కార్డులు పరిశీలించకుండా కొత్త వారికి నివాసాలు అద్దెకు ఇవ్వరాదని ఆదేశించారు.

వైఎస్సార్ కాలనీలో ద్విచక్రవాహనాల పత్రాలను తనిఖీ చేస్తున్న ఎస్సై శ్రావణి

PUBLIC NOTICE

REPLY TO PUBLIC NOTICE DATED: 26-12-2025 by C. Kameswara Rao & Anand Kumar Poothi, Advocates IN EENADU DAILY NEWS PAPER, BHEEMUNIPATNAM EDITION.

To the public, I hereby inform that my client, Sri. **Anthony Swamy Vincent** S/o Anthony Swamy, residing at Door No. 23-33-10, Soldier Peta, One Town, Visakhapatnam, has mortgaged the Property with Possession from Chilla Thogulu Reddy, represented by his Irrevocable General Power of Attorney Holder Sri Bhamidapati Suresh Kumar, vide Document No. 12711/2025, dated 23-12-2025, SRO Pedagantyada.

So, the revoked and cancellation deed, vide no. 7707/2025, dated. 24-12-2025 is not binding on my client as per the law. The general public is hereby cautioned not to deal with my client's mortgaged with possession property, which is described in the schedule below, in any manner, i.e., Sale Agreement, Sale Deed, Gift Deed, Mortgage or any other Deeds etc,.

SCHEDULE OF THE PROPERTY

All the piece and parcel of land which is an extent of **4138.2 Square Yards or 3460.07 Square Meters** out of Acre 1.71 cents in North Side, in Survey No.31/4A of Bodamettapalem Village, Bheemunipatnam, Visakhapatnam District. **bounded as follows:**
East: Rasta and Chelluri Pydappadu Land. **South:** My remaining land.
West: Sailesh Kandhelal land.
North: Survey No. 31/1 belongs to Chelluri Pydappadu land.

Any person dealing with my clients mortgaged with possession property vide Document No. 12711/2025, dated. 23-12-2025, SRO Pedagantyada is at their own risk, and the Original Irrevocable General Power of Attorney vide document No.12425/2025, dated. 11-12-2025 is available with my client.

Ganta Surya Kiran, ADVOCATE
D.No. 30-6-12, First Floor, Opp. Prema Samajam, Dabagardens, Vizag-530020.
Ph: 99495 92127, 99123 00019

'చిక్కు'లు వీడి సాగరంలోకి..!

సాగర్‌నగర్ తీరంలో శుక్రవారం మత్స్యకారుల వలకు చేపలతోపాటు ఓ తాబేలు చిక్కింది. అది బతికే ఉండటంతో జాలర్లు దాన్ని జాగ్రత్తగా బయటకు తీసి తిరిగి సాగరజలాల్లోకి విడిచిపెట్టారు.

– సాగర్‌నగర్, న్యూస్‌టుడే

చేపలాంటి కప్ప..అరుదైన సముద్రజీవి

సాగర్‌నగర్ తీరంలో శుక్రవారం మత్స్యకారుల వలకు చేపను పోలిన కప్ప చిక్కింది. ఈ కప్పలు(పఫ్ఫర్ ఫిష్) సాగరం లోపల జీవిస్తాయి. ఇవి మట్టి రంగును కలిగి ఉంటాయి. వీటి వల్ల ఎలాంటి హాని జరగదు. ఆహారం కోసం చిన్న చేపల్ని వేటాడే క్రమంలో ముందుకొచ్చేటప్పుడు వలకు అరుదుగా దొరుకుతాయని విశాఖ మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

– సాగర్‌నగర్, న్యూస్‌టుడే

'స్కౌట్స్ అండ్ గైడ్స్' శిబిరం ప్రారంభం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఉపకరిస్తుందని వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా అన్నారు. వాల్తేర్ క్రికెట్ మైదానం సమీప క్యాంపింగ్ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 4వ రాష్ట్ర శిబిరం, ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈనెల 30 వరకు కొనసాగే శిబిరంలో తూ.కో. రైల్వే పరిధి జిల్లాల నుంచి 300 మంది క్యాడెట్లు పాల్గొని, పలు అంశాల్లో శిక్షణ పొందుతారన్నారు. తూ.కో. రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా, ఏడీఆర్ఎం కె.రామారావు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

100 కిలోల గంజాయి స్వాధీనం..

ఆనందపురం, న్యూస్‌టుడే: దిల్లీ రిజిస్ట్రేషన్ నెంబరు గల బోర్డుతో ఆనందపురం నుంచి పెందుర్తి వైపు వెళ్తున్న ఓ కారు శుక్రవారం సాయంత్రం 100 కిలోల గంజాయితో పట్టుబడినట్లు ఆనందపురం సీఐ వాసునాయుడు తెలిపారు. ఆ వివరాలిలా.. ముందుగా అందిన సమాచారం మేరకు 16వ జాతీయ రహదారిపై శుక్రవారం పోలీసులు గస్తీ నిర్వహించారు. వారిని గమనించిన గంజాయి రవాణా ముఠా సభ్యులు కారును మామిడిలోవ సమీప డివైడర్‌కు ఢీ కొట్టించి అక్కడే వాహనాన్ని వదిలి పారిపోయారు. దీంతో కారు నుజ్జయింది. పోలీసులు ఆ వాహనాన్ని పరిశీలించగా అందులో నాలుగు గోనె సంచులతో 100 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వాహనాన్ని, సరకును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు.

భారీ వేలిముద్రల పెయింటింగ్‌కు 'వరల్డ్' గుర్తింపు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అక్టోబర్ 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా రూపొందించిన 2,025 చదరపు అడుగుల భారీ వేలిముద్రల పెయింట్‌ను 'యూనికో వరల్డ్ రికార్డ్' సంస్థ గుర్తించింది. విజయవాడలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్), ఆంధ్రవిశ్వవిద్యాలయం సంయుక్తంగా బీచ్ రోడ్డులో అక్టోబర్ 11న ఈ కార్యక్రమం నిర్వహించాయి. ఏయూ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, బీఐఎస్ విజయవాడ బ్రాంచి అధికారులు, ప్రజలు సుమారు వెయ్యిమంది ఈ భారీ పెయింట్‌పై తమ వేలి ముద్రలువేశారు. దీన్ని గుర్తిస్తూ యూనికో వరల్డ్ రికార్డ్సు సంస్థ నుంచి శుక్రవారం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ధ్రువపత్రం అందింది. శతాబ్ది ఉత్సవాల వేళ ఈ ఘనత సాధించడంపై ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనతకు ప్రధాన కారకులైన ఏయూ ఆచార్యులు, ఏయూ బీఐఎస్ నోడల్ అధికారి ఆచార్య సీఎన్‌వీ సత్యనారాయణ రెడ్డిని అభినందించారు.

ఆచార్య సీఎన్‌వీ సత్యనారాయణ రెడ్డిని అభినందిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

మార్కెట్ యార్డ్ పరిసరాల్లో శుభ్రత

ఆనందపురం, న్యూస్‌టుడే: పిచ్చిమొక్కలు, పొదలతో అధ్వానంగా ఉన్న ఆనందపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు శుక్రవారం పరిశ్రమం చేసే ప్రక్రియ చేపట్టారు. దీన్ని త్వరలో వినియోగంలోకి తీసుకువస్తామని ఏఎంసీ అధ్యక్షుడు కె.రామస్వామినాయుడు పేర్కొన్నారు. కుప్ప రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

28న అప్పలనాయుడి శత జయంతి ఉత్సవాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర గౌరీ(గవర) సేవా సంఘం ఆధ్వర్యంలో దివంగత మంత్రి ఎస్.ఆర్.ఏ.అప్పలనాయుడు శత జయంతి ఉత్సవాలను ఈ నెల 28న ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ తెలిపారు. రైల్వేన్యూకాలనీలోని గౌరీ సేవా సంఘం కార్యాలయంలో శుక్రవారం సంఘం ప్రతినిధులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సింహాచలం - శొంఠ్యాం రోడ్డులోని ప్రత్యూషగార్డెన్స్‌లో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలతో పాటు గవర కులస్తుల ఆత్మీయ కలయిక, పిల్లలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు.

ఘనంగా హిందూ సమ్మేళనం

ఆనందపురం, న్యూస్‌టుడే: మెట్టమీదపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి హిందూ సమ్మేళనం వైభవంగా జరిగింది. పెందుర్తి కాలభైరవ శక్తిపీఠం స్వామీజీ విశ్వసాయి గురూజీ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర సహ సంఘచాలక్ దూసి రామకృష్ణ మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణంతోనే సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ కుల వృత్తిదారులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. వెంకటరమణ, తమ్మిన నరసింగరావు, కోరుకొండ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శన



విశాఖ తూర్పు

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు ఎంవీపీ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదజాలరిపేటలో నివాసముంటున్న ఒలిశెట్టి అప్పారావు వాల్తేరు క్లబ్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. ఈనెల 13న విధులకు వెళ్లిన అతను తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లల్లో వెతికినా జాడలేకపోవడంతో భార్య రమాదేవి శుక్రవారం ఉదయం ఎంవీపీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంచాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంచడమే 'వీర్‌బాల్ దివస్' లక్ష్యమని అధికారులు తెలిపారు. భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిల్లీ నుంచి ప్రసారమైన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కేవీ రామలక్ష్మి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె.కవిత తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 16వ వార్డు మద్దిలపాలెం శివాలయం ప్రాంతాల్లోని కాలువల్లో పూడికలు తొలగించడంలేదు.
– జి.సాయికుమార్, మద్దిలపాలెం
✓: తక్షణమే సిబ్బందితో పూడికలు తొలగిస్తాం. – సూరిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు ముస్తఫాకాలనీలో వీధి దీపాలు వారం రోజులుగా వెలగడం లేదు. –సత్యనారాయణ, ముస్తఫా కాలనీ
✓: త్వరలో వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం.
– ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు.

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 22వ వార్డు మంగాపురంకాలనీలో రహదారిపై వ్యర్థాలు తొలగించడంలేదని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్పందించారు. సిబ్బందితో వ్యర్థాలు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: 11వ వార్డు గాంధీనగర్ వీధుల్లో తవ్విన కాలువలను ఎట్టకేలకు కాంక్రీట్‌తో పూడ్చారు. నీటి సమస్య తీర్చేందుకు సుమారు నాలుగు నెలల క్రితం గాంధీనగర్ 2, 3 15, 16 నెంబరు వీధుల్లో పైపులైను ఏర్పాటు పనులు చేపట్టారు. రహదారి తవ్వి పనులు చేయకుండా వదిలేశారు. దీంతో స్థానికులు గోతుల మధ్య రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించి గుంతలను పూడ్చారు.

కలమే గళమై.. సమస్యలు పరిష్కారమై..!

సింహావలోకనం 2025

ఈనాడు తోడు

విశాలాక్షినగర్, మద్దిలపాలెం, పెదవాల్తేరు, ఆరిలోవ- న్యూస్‌టుడే

ఆరిలోవ రైతు బజారు

ప్రజా సమస్యలపై 'ఈనాడు' కలం గళమెత్తింది. నియోజకవర్గంలోని సమస్యలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లగా వేగంగా స్పందించిన యంత్రాంగం వాటిని పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కలిగించింది. ఈ ఏడాది తూర్పు నియోజకవర్గంలో 'ఈనాడు' కృషితో పరిష్కారమైన పలు సమస్యలు ఇలా ఉన్నాయి

★ పదోవార్డు పాతడెయిరీఫారం పోస్టాఫీసు వీధిలో ప్రధాన కల్వర్టుకు రక్షణ గోడ లేకపోవడంతో చిన్నారులు, ద్విచక్రవాహనదారులు కాలువలో పడి ప్రమాదాలకు గురవుతున్నారని 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. వాటికి జీవీఎంసీ డీఈ వెంకటరావు స్పందించారు. రూ.10లక్షలతో కల్వర్టుకు రక్షణ గోడ ఏర్పాటు చేయడంతోపాటు శిథిలమైన కాలువలను బాగుచేయించారు.

పెదజాలరిపేట, డాక్టర్స్ కాలనీల్లో రహదారులు ఛిద్రమై వాహనదారులు అవస్థలు పడేవారు. దీనిపై 'ఈనాడు' పలు మార్లు కథనాలు ప్రచురించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. దీనికి ఎమ్మెల్యే వెలగపూడి, జీవీఎంసీ అధికారులు స్పందించారు. ప్రతిపాదనలు తయారు చేసి సుమారు రూ.25లక్షలతో కొత్తగా రహదార్లు నిర్మించారు.

22వ వార్డు నేతాజీనగర్‌లో యూజీడీ అధ్వానంగా మారి.. మురుగు రహదార్లపై పారుతోందని మే 19న వచ్చిన కథనానికి జీవీఎంసీ యూజీడీ అధికారులు స్పందించారు. వెంటనే మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

డాక్టర్స్ కాలనీలో నిర్మించిన రహదారి

★ పదోవార్డు ఆదర్శనగర్ కొండపై రహదారులు గుంతలు పడి స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారని కథనాలు ప్రచురితం కాగా 2025 ఫిబ్రవరి నెలలో రూ. 25 లక్షల జీవీఎంసీ నిధులతో కొండవాలులో దెబ్బతిన్న రహదారులను బాగు చేశారు.

★ వీఎస్‌కృష్ణ ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ మూలకు చేరి విద్యార్థులు శుద్ధినీటికి ఇబ్బందులు పడుతున్నారని ఈ ఏడాది జులై 15న 'ఇటు అడుగు వేయకు…నీళ్లవని అడగకు.' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తక్షణమే కృష్ణ జూనియర్ కళాశాల, ఒకేషనల్, ప్రభుత్వ మహిళ కళాశాలల్లోని ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొచ్చారు.

★ నిధులు లేక ఆరిలోవ రైతుబజారు పనులు నిలిచిపోయాయని 'ఈనాడు'లో ప్రచురితమైన వరుస కథనాలకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్పందించారు. మంత్రి అచ్చెన్నాయుడు, మార్కెటింగ్‌శాఖ అధికారులతో చర్చించి రూ.40లక్షల నిధులు విడుదలయ్యేలా చొరవ తీసుకోవడంతో గుత్తేదారు పనులు ప్రారంభించారు. ఈ ఏడాది అక్టోబరు 1న రైతుబజారును ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ కారణంగా చుట్టుపక్కల కాలనీల్లోని 2లక్షల మందికి ప్రయోజనం కలిగింది.

★ పైనాపిల్‌కాలనీ సమీప ధారపాలెంలో 3 ఎకరాల కొండ పోరంబోకు భూమి ఆక్రమణలకు గురవుతోందని 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ స్పందించారు. రెవెన్యూ సిబ్బందితో ఆక్రమణలు తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు.

కైలాసగిరికి సందర్శకుల తాకిడి..

కైలాసగిరి రోప్‌వే వద్ద బారులు తీరిన సందర్శకులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: కైలాసగిరికి శుక్రవారం సందర్శకులు పోటెత్తారు. వరుస సెలవులు రావడంతో నగరవాసులతో పాటు ఇతర జిల్లాలు, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి పర్యాటకులు వచ్చారని సిబ్బంది తెలిపారు. రోప్‌వే, టాయ్ ట్రైన్, స్కై సైక్లింగ్, జిప్‌లైనర్, గాజు వంతెన ఎక్కేందుకు బారులు తీరారు. ముఖ్యంగా గాజువంతెన వారిని ఎంతగానే ఆకట్టుకుంటోంది. అయితే భద్రత దృష్ట్యా ఒకసారి 25 నుంచి 30 మందిని మాత్రమే అనుమతిస్తున్నారు. కొండవాలు ప్రాంతం కావడంతో మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. బ్యాటరీ వాహనాలు తక్కువగా ఉన్నాయని, వాటి సంఖ్యను పెంచితే ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పలువురు సందర్శకులు పేర్కొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ఫ్లాష్‌మాబ్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఏవీఎన్ కళాశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బీచ్‌రోడ్డు వై.ఎం.సి.ఎ. ఆవరణలో ఆహ్వాన ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్‌మాబ్ ఆకట్టుకుంది. పలు సినిమా పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సందర్శకుల రాకతో బీచ్‌రోడ్డు రద్దీగా మారింది.

ఫ్లాష్‌మాబ్ నిర్వహిస్తున్న విద్యార్థినులు

డిప్యుటేషన్ గడువు పొడిగింపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జీవీఎంసీలో ఏఎంఓహెచ్‌గా సేవలు అందిస్తున్న పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్ డిప్యుటేషన్ గడువు మరో ఏడాది పాటు పొడిగించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పూడిక రోడ్డుపైనే..!

దర్పణం

శివాజీపాలెం (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెం ప్రాంతంలో గెడ్డ నుంచి పూడికలు తీసి రహదారిపై విడిచిపెట్టారు. రోజులు గడుస్తున్నా వాటిని తొలగించడంలేదు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత సిబ్బంది స్పందించి పూడిక తరలించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

శివాజీపాలెం ప్రాంతంలో..

పట్టదా తాగునీటి వృథా?

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 22వ వార్డు ఎన్టీఆర్ విగ్రహం నుంచి శివాజీపాలెంకి వెళ్లేమార్గంలో పైపులైను లీకు కావడంతో తాగు నీరంతా వృథాగా పోతోంది. పైపులైను గెడ్డలో ఉండటంతో ఈ వృథా ఎవరికీ కనిపించడంలేదు. ఇలాగే వదిలేస్తే తాగునీరు కలుషితయ్యే అవకాశం ఉందని, వెంటనే అధికారులు స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

క్లిక్ క్లిక్

ఎంవీపీ స్టేషన్‌లో సీపీ తనిఖీలు

స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

పెదవాల్తేరు: ఎంవీపీకాలనీ పోలీసు స్టేషన్లో శుక్రవారం సాయంత్రం నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తనిఖీలు చేపట్టారు. లా అండ్ ఆర్డర్, నేర విభాగాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులపై ఆరా తీశారు. ఆయా కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఘనంగా సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం): సీపీఐ పేద, బడుగు, బలహీన వర్గాల పార్టీ అని నగర శాఖ కార్యదర్శి పడాల గోవింద్ అన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హెచ్‌బీకాలనీ కూడలిలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమం, అభివృద్ధి మర్చిపోయి ప్రజా సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆశోక్, రమణ, శ్రీను, నాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న పడాల గోవింద్ తదితరులు

అప్పన్నస్వామి సేవలో ఉత్తరాఖండ్ న్యాయమూర్తి

సింహాచలం, న్యూస్‌టుడే: ఉత్తరాఖండ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్‌కుమార్ తివారీ సతీసమేతంగా శుక్రవారం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పర్యవేక్షకుడు బి. సత్యశ్రీనివాస్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

కప్పస్తంభం వద్ద మొక్కుతున్న జస్టిస్ మనోజ్‌కుమార్ తివారీ దంపతులు

కరుణించు గంగమ్మతల్లీ..!

ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: గంగమ్మ తల్లి మమ్మల్ని కరుణించి కాపాడు అంటూ మత్స్యకారులు వేడుకున్నారు.. సునామీ వచ్చి 21ఏళ్లయిన సందర్భంగా శుక్రవారం పెదజాలరిపేట తీరంలో పూజలు నిర్వహించారు. ఏటా గ్రామస్థులు ఈ రోజున గంగమ్మతల్లికి పండగలా పూజలు చేస్తుంటారు. ఉదయం పిల్లలు, మహిళలు బిందెల్లో పసుపు నీటిని తీసుకుని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీరానికి చేరుకున్నారు. తీరంలో సామూహికంగా పూజలు నిర్వహించి, బిందెల్లో తీసుకొచ్చిన పసుపునీరు, పాలు కలిపారు. ముఖ్యఅతిథిగా తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని గంగమ్మ ఆలయం వద్ద మత్స్యకార సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించారు. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా చల్లగా చూడాలని వేడుకున్నారు. మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు, గ్రామపెద్ద తెడ్డు పరసన్న, వార్డు తెదేపా అధ్యక్షుడు సి. హెచ్. పోలారావు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్యోత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రాచీన కళలు చాలా గొప్పవని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కళాభారతి కార్యదర్శి డాక్టర్ జీఆర్కే ప్రసాద్ (రాంబాబు) అన్నారు. పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ (కళాభారతి) ఆధ్వర్యంలో మూడురోజులపాటు కొనసాగే నృత్యోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర నాట్య, కూచిపూడి, భరతనాట్య కళాకారుడు కళాకృష్ణను నృత్య కళాభారతి బిరుదుతో ఘనంగా సత్కరించారు. అనంతరం కళాకృష్ణ బృందం ఆంధ్రనాట్యం నృత్య ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు. కళాకృష్ణ స్త్రీ పాత్రను పోషించి ఆహూతులను అబ్బురపరిచారు. కార్యక్రమంలో మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ, కళాభారతి కోశాధికారి పైడా కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

కళాకృష్ణను నృత్య కళాభారతి బిరుదుతో సత్కరిస్తున్న జీఆర్కే ప్రసాద్, డాక్టర్ మురళీకృష్ణ తదితరులు

కళాకృష్ణ బృందం నృత్య ప్రదర్శన

సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి జనవరి 4వరకు జరగనున్న సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు కోరారు. శుక్రవారం పిఠాపురంకాలనీలోని సీతారాం ఏచూరి భవనం నుంచి ద్విచక్రవాహన ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఏయూలో జరిగే మహాసభలకు వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1500మంది ప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. ర్యాలీ మద్దిలపాలెం, సత్యంకూడలి, సీతమ్మధార, హెచ్‌బీకాలనీ, వెంకోజీపాలెం, ఎంవీపీకాలనీ, పెదవాల్తేరు నుంచి సిరిపురం మీదుగా మద్దిలపాలెం వరకు కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు వి.సురేంద్రకుమార్, కె.కుమారి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంకాలనీలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

మర్యాదపూర్వక కలయిక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షునిగా నియమితులైన చోడె వెంకటపట్టాభిరామ్ శుక్రవారం ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావును మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీకి సంబంధించిన అంశాలు, శ్రేణులకు శిక్షణ… తదితరాలపై చర్చించారు.

ఎమ్మెల్సీ చిరంజీవిరావుతో చోడె వెంకట పట్టాభిరామ్

ప్రణాళిక విభాగానికి 15 వినతులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థలో శుక్రవారం నిర్వహించిన టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరానికి 15 వినతులు వచ్చాయని ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకర్‌రావు తెలిపారు. మధురవాడ జోన్‌కు-3, తూర్పు-2, దక్షిణం-1, ఉత్తరం-4, పశ్చిమం-1, గాజువాక-4 వినతులు వచ్చాయన్నారు. వాటిని సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు

'స్కౌట్స్ అండ్ గైడ్స్' శిబిరం ప్రారంభం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఉపకరిస్తుందని వాల్తేర్ డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా అన్నారు. వాల్తేర్ క్రికెట్ మైదానం సమీప క్యాంపింగ్ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 4వ రాష్ట్ర శిబిరం, ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈనెల 30 వరకు కొనసాగే శిబిరంలో తూ.కో. రైల్వే పరిధి జిల్లాల నుంచి 300 మంది క్యాడెట్లు పాల్గొని, పలు అంశాల్లో శిక్షణ పొందుతారన్నారు. అనంతరం క్యాడెట్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తూ.కో.రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా, ఏడీఆర్‌ఎం కె.రామారావు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

'చిక్కు'లు వీడి సాగరంలోకి..!

సాగర్‌నగర్ తీరంలో శుక్రవారం మత్స్యకారుల వలకు చేపలతోపాటు ఓ తాబేలు చిక్కింది. అది బతికే ఉండటంతో జాలర్లు దాన్ని జాగ్రత్తగా బయటకు తీసి తిరిగి సాగరజలాల్లోకి విడిచిపెట్టారు.
– సాగర్‌నగర్, న్యూస్‌టుడే

చేపలాంటి కప్ప..అరుదైన సముద్రజీవి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ తీరంలో శుక్రవారం మత్స్యకారుల వలకు చేపను పోలిన కప్ప చిక్కింది. ఈ కప్పలు(పఫ్ఫర్ ఫిష్) సాగరం లోపల జీవిస్తాయి. ఇవి మట్టి రంగును కలిగి ఉంటాయి. వీటి వల్ల ఎలాంటి హాని జరగదు. ఆహారం కోసం చిన్న చేపల్ని వేటాడే క్రమంలో ముందుకొచ్చేటప్పుడు వలకు అరుదుగా దొరుకుతాయని విశాఖ మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

భారీ వేలిముద్రల పెయింటింగ్‌కు 'వరల్డ్' గుర్తింపు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అక్టోబర్ 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా రూపొందించిన 2,025 చదరపు అడుగుల భారీ వేలి ముద్రల పెయింట్‌ను 'యూనికో వరల్డ్ రికార్డ్' సంస్థ గుర్తించింది. విజయవాడలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్), ఆంధ్రవిశ్వవిద్యాలయం సంయుక్తంగా బీచ్ రోడ్డులో అక్టోబర్ 11న ఈ కార్యక్రమం నిర్వహించాయి. ఏయూ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, బీఐఎస్ విజయవాడ బ్రాంచి అధికారులు, ప్రజలు సుమారు వెయ్యిమంది ఈ భారీ పెయింట్‌పై తమ వేలి ముద్రలు వేశారు. దీన్ని గుర్తిస్తూ యూనికో వరల్డ్ రికార్డు సంస్థ నుంచి శుక్రవారం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ధ్రువపత్రం అందింది. శతాబ్ది ఉత్సవాల వేళ ఈ ఘనత సాధించడంపై ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనతకు ప్రధాన కారకులైన ఏయూ ఆచార్యులు, ఏయూ బీఐఎస్ నోడల్ అధికారి ఆచార్య సీఎన్‌వీ సత్యనారాయణ రెడ్డిని అభినందించారు.

ఆచార్య సీఎన్‌వీ సత్యనారాయణ రెడ్డిని అభినందిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఏయూ సమాచారం

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక, మానసిన ఆరోగ్యం కలుగుతుందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు. దివంగత వంగవీటి మోహనరంగ జ్ఞాపకార్థం ఈ నెల 22 నుంచి 26వ తేదీవరకు ఆంధ్రవిశ్వవిద్యాలయం జిమ్నాజియం మైదానంలో జరిగిన కాపు ప్రీమియర్ లీగ్ (కేపీఎల్ - సీజనల్ 3) క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి శుక్రవారం సాయంత్రం ఆయన హాజరయ్యారు. వంగవీటి రంగాపేరుతో టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా కాపు సంఘం నాయకులు సేనాపతి వెంకటేశ్, పీతల అవినీష్, నక్కన వినయ్, మధుపాడి రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

నూతన ప్రిన్సిపల్‌కు అభినందనలు

ఏయూ పారంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆచార్య జాలాది రవికి శుక్రవారం జీవీఎంసీ అదనపు కమిషనర్లు డీవీ రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న వేళ బాధ్యతగల పదవిని చేపట్టడం ప్రతిభకు తార్కాణమన్నారు.

ఆచార్య జాలాది రవికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జీవీఎంసీ అదనపు కమిషనర్లు

దేశభక్తుల త్యాగాలు మరువలేనివి

ఆరిలోవ, న్యూస్‌టుడే: విశాఖ రూరల్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ చిల్డ్రన్ కమ్ స్పెషల్ అబ్జర్వేషన్ హోమ్‌లో శుక్రవారం వీర్ బాల్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హోమ్ విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా బాలల సంరక్షణాధికారి హరికృష్ణ, రక్షణ అధికారి దాసరి చంద్రశేఖర్, లీగల్ ఆఫీసర్ అనిజ కుమారి వీర్‌బాల్ దినోత్సవం ప్రాముఖ్యతను, వీరులు, దేశభక్తులు చేసిన త్యాగాలను వివరించారు. 13వ వార్డు పరిధి దీన దయాళపురంలోని బాలుర పరిశీలన గృహంలో కూడా వీర్ బాల్ దివస్ కార్యక్రమం నిర్వహించామని పర్యవేక్షణాధికారి షణ్ముఖరావు తెలిపారు..

కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

28న అప్పలనాయుడి శత జయంతి ఉత్సవాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర గౌరీ(గవర) సేవా సంఘం ఆధ్వర్యంలో దివంగత మంత్రి ఎస్.ఆర్.ఏ.అప్పలనాయుడు శత జయంతి ఉత్సవాలను ఈ నెల 28న ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ తెలిపారు. రైల్వేన్యూకాలనీలోని గౌరీ సేవా సంఘం కార్యాలయంలో శుక్రవారం సంఘం ప్రతినిధులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సామాన్య కుటుంబంలో పుట్టిన అప్పలనాయుడు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని, నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సింహాచలం - శొంఠ్యాం రోడ్డులోని ప్రత్యూషగార్డెన్స్‌లో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలతో పాటు గవర కులస్తుల ఆత్మీయ కలయిక, పిల్లలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి లచ్చ అప్పారావు, ఉపాధ్యక్షులు మొల్లేటి వీర కుమారస్వామి, కొణతాల వరాహకోటి శ్రీనివాసరావు, వేగి సత్యనారాయణ, బొడ్డేటి అప్పారావు, పెంటకోట సంజీవరావు, ఆడారి పారుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బుద్ధ శివాజీ

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సామాజిక బాధ్యతగా దాతలు అందిస్తున్న సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ సూచించారు. ఇంగ్లాండ్‌లో స్థిరపడిన విశాఖ వాసి రామ్‌గోపాల్ ఆర్థికసాయంతో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉంటూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులంతా వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కె.రామారావు, ఆర్.శ్యామల, సత్యవతి, మహేంద్ర మణి తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్ అందిస్తున్న రామ్‌గోపాల్, చిత్రంలో కలెక్టర్

PUBLIC NOTICE

Notice is hereby given to the public that my client by name Dantuluri Anusha Rani W/o Venkata Satyanarayana Raju, R/o Kurmannapalem, Visakhapatnam intended to purchase house site measuring 222 Sq. Yards, Plot No. 45, Mallikesh layout, Darapalem, Visakhapatnam from D. Nirmala W/o Subba Raju, MVP Colony, Visakhapatnam. If there are any objections/ claims please inform to me in my address 55-8-33/6, Sri Venkateswara Enclave, near ICICI Bank, KRM Colony, Seethammadara Visakhapatnam - 530013, Mobile: 9866397989.

MADENU CHINNAYYA
Advocate

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

వాకింగ్ ట్రాక్ ప్రారంభం

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వాకర్స్ పార్కులో పునర్నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ను ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ ట్రాక్ నడకదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. జోన్-5 జెడ్సీ బి.రాము, కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు ఎస్.భానుప్రకాష్, కార్యదర్శి సీహెచ్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: రామాటాకీస్ ప్రభుత్వ కంటి ఆసుపత్రి రహదారిలో బస్సులు నిలిపేస్తున్నారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.– రాజు ✓: బస్సులు నిలపకుండా చర్యలు తీసుకుంటాం.– రామారావు

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు కళింగనగర్ గెడ్డ వ్యర్థాలతో నిండి మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. – కె.లక్ష్మి ✓: సిబ్బందిని పంపించి గెడ్డను శుభ్రం చేయిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

క్యాంటీన్లను పర్యవేక్షించి.. లోపాలు సరి చేసి..

మాధవధార, న్యూస్‌టుడే

అన్న క్యాంటీన్లలో రుచి, శుభ్రతపై నిరంతరం పర్యవేక్షణ, వాటి నిర్వహణను మరింత పటిష్ఠం చేసేందుకు నూతన పర్యవేక్షణ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సామాన్యులు, కార్మికులు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకొచ్చారు. రూ.5కే రుచికరంగా ఆహారం అందించేందుకు చర్యలు చేపట్టింది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నారు. ప్రస్తుతం నగరంలో వీటి పర్యవేక్షణ జోనల్ కమిషనర్ పర్యవేక్షిస్తున్నారు. వీరు పాలనా పరమైన విధులు కారణంగా అప్పుడప్పుడు క్యాంటీన్లను సందర్శిస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలియడం లేదు. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో క్యాంటీన్లలో శుభ్రత, ఇతర అంశాలపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్‌లో కొన్ని చోట్ల నిర్వహణ సరిగా లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో నిరంతరం పర్యవేక్షణకు కమిటీలను ఏర్పాటు చేయనున్నారు.

ఆర్అండ్‌బీ వద్ద ఉన్న అన్న క్యాంటీన్

ఉత్తరంలో నియోజకవర్గంలో: ఆర్అండ్‌బీ, తాటిచెట్లపాలెం, సీతంపేటలో అన్న క్యాంటీన్లు ఉన్నాయి. మూడు క్యాంటీన్‌లో నిత్యం మూడు పూటలా తినేవారు సుమారు 3 వేల మంది వరకు ఉంటారు. స్థానికంగా ఉండే సామాన్యులు, కార్మికులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇవి ఎంతగానో ఉపయుక్తంగా ఉంటున్నాయి.

వీళ్లు సభ్యులుగా: అన్న క్యాంటీన్ల నిర్వహణ సలహాల కమిటీ ఛైర్మన్‌గా వార్డు కార్పొరేటర్ వ్యవహరిస్తారు. సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, ఎన్జీవో ప్రతినిధి, డ్వాక్రా మహిళలు, నోడల్ అధికారి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీలు నిత్యం ఆహార నాణ్యత, శుభ్రత, మెనూ అమలును పర్యవేక్షించడంతో పాటు ఆహార పరీక్ష, సీసీటీవీ ఫుటేజీ, వస్త్రాలు, ఎఫ్ఆర్ఎస్ పరిశీలన, లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తారు. లోపాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సరి చేసేందుకు చర్యలు చేపడతారు.

పోటీల్లో పాల్గొన్న విశ్వతేజ పాఠశాల విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ ఐ.భాస్కరరావు, ప్రిన్సిపల్ ఐ.సునీత

సమాధానాలు చెప్పి.. బహుమతులు పొంది..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ మేధస్సు పెంచుకోవడానికి క్విజ్ పోటీలు దోహద పడతాయని రైల్వేన్యూకాలనీలోని విశ్వతేజ పాఠశాల డైరెక్టర్ ఐ.భాస్కరరావు, అక్కయ్యపాలెంలోని పెన్ స్కూల్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జి.సంధ్య పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమలోని ప్రతిభను, సృజనాత్మకతను నిరూపించుకున్నారు. విశ్వతేజ పాఠశాలలో బి.కావ్యశ్రీ(9వ తరగతి) ప్రథమ, పి.రోషిణి(7వ తరగతి) ద్వితీయ, ఎం.జ్ఞానేశ్వరి(8వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ ఐ.భాస్కరరావు, ప్రిన్సిపల్ ఐ.సునీత, నిర్వాహకులు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. పెన్ స్కూల్‌లో పి.దైవిక్(9వ తరగతి) ప్రథమ, జి.మనోహర్(9వ తరగతి) ద్వితీయ, ఎస్.వివేక్ (9వ తరగతి) తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జి.సంధ్య, ఉపాధ్యాయులు స్వాతి, సౌజన్య, నిర్వాహకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న పెన్ స్కూల్ విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న జి.సంధ్య, ఉపాధ్యాయులు స్వాతి, సౌజన్య తదితరులు

ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ సందర్శన

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ శుక్రవారం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ క్రైం విభాగాన్ని సందర్శించారు. స్టేషన్‌కు వస్తున్న ఫిర్యాదుదారులతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ఆరా తీశారు. పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, కేసుల నమోదు రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండకూడదని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని సూచించారు.

ప్రణాళిక విభాగానికి 15 వినతులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థలో శుక్రవారం నిర్వహించిన టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరంలో 15 వినతులు వచ్చాయని ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకర్‌రావు తెలిపారు. మధురవాడ జోన్‌కు-3, తూర్పు-2, దక్షిణం-1, ఉత్తరం-4, పశ్చిమం-1, గాజువాక-4 వినతులు వచ్చాయన్నారు. వాటిని సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

మర్యాదపూర్వక కలయిక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడిగా నియమితులైన చోడె వెంకటపట్టాభిరామ్ శుక్రవారం ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావును మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీకి సంబంధించిన అంశాలు, శ్రేణులకు శిక్షణ... తదితరాలపై చర్చించారు.

ఆర్మీ ఉద్యోగి అదృశ్యం

బి.కిశోర్‌కుమార్

మాధవధార, న్యూస్‌టుడే: విధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా ఆర్మీ ఉద్యోగి అదృశ్యమైన ఘటనపై కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత ఐటీఐ కూడలి సిద్ధార్థనగర్‌కు చెందిన బొడ్డేటి కిశోర్‌కుమార్(33) ఆర్మీ ఉద్యోగి. జమ్మూ-కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇంటికి వచ్చేందుకు డ్యూటీకి సెలవు పెట్టి ఈనెల 8న దిల్లీలో రైలు ఎక్కాడు. మరునాడు విజయవాడలో దిగి తనకు ఛార్జీలకు డబ్బులు లేవని తన ఫోన్ పోయిందని అక్కడ ఉన్న ఒక ఆటో డ్రైవర్ ఫోన్ నుంచి డబ్బులు ఫోన్‌పే చేయాలని చెప్పాడు. దీంతో వెంటనే తల్లి డబ్బులు పంపించగా ఆ మరుసటి రోజు వైజాగ్‌లో దిగినప్పటికీ ఇప్పటివరకు ఇంటికి రాలేదు. దీంతో తల్లి బి.వెంకాయమ్మ కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లికి నిరాకరించారని ఇంటి నుంచి వెళ్లిపోయి..



జె.శ్యామ్‌కుమార్

మాధవధార, న్యూస్‌టుడే: ప్రేమించిన అమ్మాయితో పెళ్లికి నిరాకరించారని ఇంటి నుంచి ఒక యువకుడు వెళ్లిపోయాడు. కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బర్మాక్యాంపు, చాకలిగెడ్డ రజకుల కాలనీకి చెందిన జేగురుపాటి శ్యామ్‌కుమార్(24) అదే ప్రాంతానికి చెందిన ఒక యువతిని ప్రేమించాడు. ఇద్దరూ వివాహం చేసుకోవాలనుకున్నారు. ఇరువురు కుటుంబ సభ్యులు పెళ్లి చేయాలని నిర్ణయించుకున్నారు. పలు కారణాల వల్ల పెళ్లి జరగదని యువతి తల్లి చెప్పింది. దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో తల్లి లక్ష్మి కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కదంబ ప్రసాదం తయారు చేస్తున్న మహిళలు

మురళీనగర్, న్యూస్‌టుడే: ధనుర్మాస వ్రతంలో భాగంగా జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోటలోని దాసాంజనేయస్వామి ఆలయంలో కొలువైన మహాలక్ష్మి అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి సీతారామాచార్యులు తెలిపారు. ఉదయం 12వ పాశురం విన్నపం అనంతరం భక్తులకు కదంబ ప్రసాదాన్ని అందజేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒమ్మి నారాయణరావు, ఎం.అప్పలనారాయణ పేర్కొన్నారు. 20 రకాల కూరగాయలు, దుంపలు, ఆకుకూరలు, సుగంధ ద్రవ్యాలు వినియోగించి సుమారు 100 కేజీలతో ఈ ప్రసాదం తయారు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

మత్స్యకారులకు ప్రభుత్వం అండ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్ జైల్లో ఉన్న 9 మంది మత్స్యకారులను సురక్షితంగా విశాఖకు తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. ఇదే అంశంపై శుక్రవారం ఉదయం బోటు ఆపరేటర్ల సంఘం నాయకులు లక్ష్మణరావు, అప్పారావు, తదితరులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్‌తో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి...తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకారులు ఎవరూ అధైర్య పడొద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు వినతి అందిస్తున్న బోటు ఆపరేటర్ల సంఘం నాయకులు

దాతల సాయం.. సద్వినియోగం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సామాజిక బాధ్యతగా దాతలు అందిస్తున్న సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ సూచించారు. ఇంగ్లాండ్‌లో స్థిరపడిన విశాఖ వాసి రామ్‌గోపాల్ ఆర్థికసాయంతో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉంటూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులంతా వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కె.రామారావు, ఆర్.శ్యామల, సత్యవతి, మహేంద్ర మణి పాల్గొన్నారు.

మెటీరియల్ అందిస్తున్న రామ్‌గోపాల్, చిత్రంలో కలెక్టర్

సమాజ సేవలో భాగస్వాములవ్వండి

డైరీని ఆవిష్కరిస్తున్న సీపీ శంకబ్రత బాగ్చీ, నిర్వాహకులు

సీతంపేట, న్యూస్‌టుడే: జర్నలిస్టులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ పేర్కొన్నారు. విశాఖ పౌర గ్రంథాలయంలో శుక్రవారం స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్-2026 డైరీని ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బంగారు అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కలం చాలా బలమైనదని అది ఉపయోగించే తీరే ముఖ్యమన్నారు. ఉత్తమ జర్నలిస్టులను సీపీ సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం.వి.ఎస్.అప్పారావు, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, కోశాధికారి కె.సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో 'వీర్ బాల్ దివస్'

ఆటలాడుతున్న చిన్నారులు

మాధవధార, న్యూస్‌టుడే: దేశం కోసం చిన్న వయసులోనే అసాధారణ ధైర్యం చూపిన వీర బాలల త్యాగం మరువలేనిదని అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. జీవీఎంసీ 51వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం 'వీర్ బాల్ దివస్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల్లో ధైర్య సాహసాలను నింపేందుకు వీలుగా చిత్రలేఖనం, పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిప్యుటేషన్ గడువు పొడిగింపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జీవీఎంసీలో ఏఎంఓహెచ్‌గా సేవలు అందిస్తున్న పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్ డిప్యుటేషన్ గడువు మరో ఏడాది పాటు పొడిగించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'స్కౌట్స్ అండ్ గైడ్స్' శిబిరం ప్రారంభం

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఉపకరిస్తుందని వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా అన్నారు. వాల్తేర్ క్రికెట్ మైదానం సమీప క్యాంపింగ్ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 4వ రాష్ట్ర క్యాంప్, ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈనెల 30 వరకు కొనసాగే శిబిరంలో తూ.కో.రైల్వే పరిధి జిల్లాల నుంచి 300 మంది క్యాడెట్లు పాల్గొని, పలు అంశాల్లో శిక్షణ పొందుతారన్నారు. అనంతరం క్యాడెట్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తూ.కో.రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా, ఏడీఆర్ఎం కె.రామారావు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వాకర్స్ క్లబ్ సభా ప్రాంగణంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎస్.భానుప్రకాష్ తెలిపారు. ఉదయం 6.30 నుంచి 10.30 గంటల వరకు కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో జరిగే ఈ శిబిరంలో సాధారణ పరీక్షలతో పాటు కార్డియాలజీ నిపుణులు కె.సత్యకుమార్ హాజరై గుండెకు సంబంధించిన పలు ఆరోగ్య సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పిస్తారన్నారు. కాలనీవాసులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రింక్‌లో దూసుకెళ్తూ.. పతకాలు కొల్లగొడుతూ..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: పట్టుదల, సాధన ఉంటే ఏదైనా సాధించొచ్చు అనడానికి ఉదాహరణ ఈ బాలుడు. రింక్‌లోకి అడుగిడితే పతకం సాధించాల్సిందే. చిన్నతనం నుంచి రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్‌లో దూసుకుపోతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు అక్కయ్యపాలెం దరి శారిపురానికి చెందిన కె.ఉమేష్ సత్యబాలాజీ(12). ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. 2018లో ఐదేళ్ల వయసు నుంచే స్కేటింగ్‌లో శిక్షణ తీసుకుని రాణిస్తున్నాడు. ఈ ఏడేళ్లలో వివిధ పోటీల్లో పాల్గొని 75 పతకాలు కైవసం చేసుకున్నాడు. పాఠశాల స్థాయిలో 19, జిల్లా పోటీల్లో 20, రాష్ట్ర క్రీడల్లో 15, జాతీయ స్థాయిలో 21 పతకాలు సాధించాడు.

స్కేటింగ్ చేస్తున్న బాలాజీ

ముఖ్యమైన అవార్డులు: 2018లో తన 5వ ఏట నగరంలోని పూడా పార్కులో నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీలో బంగారు పతకం సాధించాడు. అప్పటి నుంచి ఏటా పోటీలు జరిగినా పాల్గొని పతకాలు సొంతం చేసుకున్నాడు. 2019, 2021లో చండీగఢ్‌లో నిర్వహించిన జాతీయ పోటీల్లో స్వర్ణం కొల్లగొట్టాడు. జాతీయ రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పుణెలో ఈనెల 5 నుంచి 15 వరకు జరిగిన 63వ జాతీయ రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన చేసి షో గ్రూప్ విభాగంలో స్వర్ణం, క్వార్టెట్ కేటగిరీలో కాంస్యం కైవసం చేసుకుని నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నాడు.

ఎమ్మెల్యే అభినందన మర్చిపోలేనిది

ఈ సందర్భంగా ఉత్తరం ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు బాలాజీని తన కార్యాలయానికి పిలిచి ఘనంగా సత్కరించి అభినందించారు. ఎమ్మెల్యే అభినందన మర్చిపోలేనని, భవిష్యత్తులో ఆసియన్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించడమే తన లక్ష్యమని బాలాజీ చెబుతున్నాడు.

బాలాజీని అభినందిస్తున్న ఎమ్మెల్యే విష్ణు కుమార్‌రాజు

పిల్లలను సాహిత్యం వైపు ప్రోత్సహించాలి

ప్రసంగిస్తున్న ఆచార్య వి.బాలమోహన్ దాస్

సీతంపేట, న్యూస్‌టుడే: పిల్లలు సాహిత్యం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ అన్నారు. విశాఖ పౌర గ్రంథాలయంలో శుక్రవారం సాయంత్రం బహుముఖ ప్రతిభాశాలి డాక్టర్ గణపతిరాజు ఈశ్వరవర్మ స్మారక సభలో ఆయన ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. గౌరవ అతిథిగా బీవీకే కళాశాల కరస్పాండెంట్ కందర్ప విశ్వనాథ్ పాల్గొని మాట్లాడారు. గణపతిరాజు వారసులంతా సాహిత్యంతో పరిచయం ఉన్నవారేనన్నారు. రచయిత, విమర్శకులు బొడ్డపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈశ్వరవర్మ సాహితీ కుటుంబంలో తానొక సభ్యుడినన్నారు. విశ్వసాహిత్య లలిత కళావేదిక సారథ్యంలో జరిగిన కార్యక్రమానికి రచయిత డీవీ సూర్యారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు కె.సత్యనారాయణమూర్తి, విశాఖ సంస్కృతి మాసపత్రిక సంపాదకులు శిరేల సన్యాసిరావు, రంగస్థల నటి ఎమ్.సుప్రియ, మేడా మస్తాన్‌రెడ్డి, అడపా రామకృష్ణ, ఎం.సుగుణరావు, ఆచార్య వెలమల సిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పిల్లల కుటుంబాలకు నిత్యావసరాలు, ఇతర సామగ్రి అందిస్తున్న క్లౌడ్ బ్రిడ్జ్ సంస్థ ప్రతినిధులు

దివ్యాంగులకు కిరాణా సామగ్రి అందజేత

సీతంపేట, న్యూస్‌టుడే: జీవీఎంసీ 25వ వార్డు మధురానగర్‌లోని క్లౌడ్ బ్రిడ్జ్ సొల్యూషన్ సంస్థ లెబినషిల్ఫీ పాఠశాల దివ్యాంగుల పిల్లలకు కార్పొరేటర్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద నిత్యావసరాలు, స్టేషనరీ సామగ్రి అందజేసింది. సుమారు 200 మంది పిల్లలకు సుమారు రూ.70 వేల విలువ గల సామగ్రిని సంస్థ సీఈవో వెల్లంకి అరుణకుమార్ చేతుల మీదుగా పిల్లల తల్లిదండ్రులకు అందజేశారు.

ముఖ్య అధికారులతో మర్యాదపూర్వక కలయిక

పాస్ పోర్టు ముఖ్య అధికారికి దేవుడి పటాన్ని అందజేస్తున్న బ్రహ్మకుమారి హైమ

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-7 ప్రజాపిత ఈశ్వరీయ బ్రహ్మకుమారి శాంతిధామం ఆశ్రమం ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల ముఖ్య అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆధ్యాత్మిక సాహిత్య విలువలు గల పుస్తకాలు, దేవుడి పటాలను అందజేశారు. బిర్లా కూడలిలోని ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయం ముఖ్య అధికారి సుయాష్ యశ్వంతరావు చవాన్‌ను బ్రహ్మకుమారి హైమ, బి.ధర్మరాజు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వంగవీటి రంగా సేవలు మరువలేనివి

రంగా విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆశాకిరణ్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వంగవీటి రంగా వ్యక్తిగా కాకుండా మహాశక్తిగా ఎదిగారని ఆయన కుమార్తె ఆశాకిరణ్ పేర్కొన్నారు. అక్కయ్యపాలెం జాతీయ రహదారి పక్కనున్న గ్రీన్‌బెల్ట్ స్థలంలోని పార్కులో శుక్రవారం సాయంత్రం రంగా విగ్రహానికి ఎంపీ ఆర్.కృష్ణయ్యతో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం శాలిగ్రామపురంలో నిర్వహించిన సభలో పాల్గొనేందుకు వెళ్లారు.

28న వ్యాసరచన పోటీలు

మురళీనగర్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 28న విద్యార్థులకు వివేకానందుడి జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు సెక్టార్-3 వ్యాసం శ్రీరామ్మూర్తి ప్రశాంతి ఆధ్యాత్మిక ఉద్యానవనంలో నిర్వహించనున్నట్లు పార్కు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ పోటీలకు 9, 10 తరగతుల విద్యార్థులు హాజరుకావాలన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 9866742226 నెంబరులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

28న అప్పలనాయుడు శత జయంతి

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర గౌరీ(గవర) సేవా సంఘం ఆధ్వర్యంలో దివంగత మంత్రి ఎస్.ఆర్.ఏ. అప్పలనాయుడు శత జయంతి ఉత్సవాలను ఈ నెల 28న ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ తెలిపారు. రైల్వేన్యూకాలనీలోని గౌరీ సేవా సంఘం కార్యాలయంలో శుక్రవారం సంఘం ప్రతినిధులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సామాన్య కుటుంబంలో పుట్టిన అప్పలనాయుడు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని, నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సింహాచలం - శొంఠ్యాం రోడ్డులోని ప్రత్యూషగార్డెన్స్‌లో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలతో పాటు గవర కులస్తుల ఆత్మీయ కలయిక, పిల్లలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి లచ్చ అప్పారావు, ఉపాధ్యక్షులు మొల్లేటి వీర కుమారస్వామి, కొణతాల వరాహకోటి శ్రీనివాసరావు, వేగి సత్యనారాయణ, బొడ్డేటి అప్పారావు, పెంటకోట సంజీవరావు, ఆడారి పారుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బుద్ధ శివాజీ

'బాలల్లో దేశభక్తి పెంపొందించాలి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలకు సంబంధించిన సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో శుక్రవారం భాజపా ఆధ్వర్యంలో 'వీర్ బాల్ దివస్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. భాజపా నాయకురాలు సుహాసిని ఆనంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే ధైర్యసాహసాలు, దేశభక్తి అలవాటు చేయాలన్నారు. భాజపా వైద్య విభాగం కన్వీనర్ రవికుమార్, ఇతర నాయకులు దానేష్, వార్డెన్ అన్నపూర్ణ, రాంబాబు, పద్మ తదితరులు పాల్గొన్నారు

వసతిగృహంలో నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు

సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి రామలక్ష్మి, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంచడమే 'వీర్‌బాల దివస్' లక్ష్యమని అధికారులు తెలిపారు. భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిల్లీ నుంచి ప్రసారమైన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కేవీ రామలక్ష్మి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె.కవిత తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

29, 30న స్టీల్‌క్లబ్ కార్యక్రమాలు

గోడపత్రిక ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

ఉక్కునగరం, న్యూస్‌టుడే : ఉక్కు అధికారులు, వారి కుటుంబీకుల మానసిక ఉల్లాసానికి ఈనెల 29, 30న ప్రత్యేక సంగీత విభావరి, ఇతర హాస్య ప్రదర్శనల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మధుసూదన్ మాట్లాడారు. పలువురు గాయనీ, గాయకులతో పాటు బుల్లితెర నటులు హాజరై ప్రదర్శనలు ఇస్తారన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పి.రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి వై. రవికుమార్, కోశాధికారి డి.వేణుగోపాల్, ఇతర సభ్యులు పాల్గొని.. కార్యక్రమ గోడపత్రిక ఆవిష్కరించారు.

నేడు 'జిప్సా' వనసమారాధన

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేటు పాఠశాలల సంఘం (జిప్సా) నూతన సంవత్సర (2026) టేబుల్ టాప్ క్యాలెండర్‌ను శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ఆవిష్కరించారు. నగరంలో జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. ఆదివారం అప్పికొండ బీచ్‌లో నిర్వహించే జిప్సా పిక్నిక్‌లో సభ్యులందరికీ క్యాలెండర్లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు పి. భాస్కరరావు, బి.శ్రీనివాసరావు, ఎం.బాబూరావు, చంద్రమౌళి, మురళీ, రమేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు, తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు నరసింహనగర్‌లో బోరు మరమ్మతులకు గురైంది. నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. – నాయుడు. ✔: బోరు మరమ్మతులు చేపడతాం. – కె.గోవిందరావు, మంచినీటి విభాగం సూపర్‌వైజర్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలో ఇంటింటా చెత్త సేకరణలో సిబ్బంది అలసత్వం వహిస్తున్నారు. – అర్జునరావు ✔: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. – బుచ్చిరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

న్యూస్‌టుడే, గాజువాక: ?: గాజువాక వుడా వంద అడుగుల రోడ్డు పక్కన అనధికార దుకాణాల ఏర్పాటుతో నిత్యం ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ స్తంభించి.. రాకపోకలకు వీలు ఉండడం లేదు. –కామేశ్వరరావు, కైలాసనగర్✔: సిబ్బందితో పరిశీలన చేయించి, సమస్య పరిష్కరిస్తాం. –హుస్సేన్, ట్రాఫిక్ సీఐ

?: చినగంట్యాడ అఫీషియల్‌కాలనీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. –ముకుందరావు, చినగంట్యాడ ✔: ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, కుక్కల్ని పట్టిస్తాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్.

కల్యాణ మండపం.. నిర్మాణమెప్పుడో..?

స్థానికుల కార్యక్రమాల నిర్వహణకు ఇబ్బందులు

అగనంపూడి, న్యూస్‌టుడే

అగనంపూడి ప్రాంతానికి జీవీఎంసీ ఆధ్వర్యంలో కల్యాణ మండపం లేక స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్నాళ్లు అందుబాటులో ఉన్న మండపాన్ని జీవీఎంసీ జోనల్ కార్యాలయంగా మార్పు చేశారు. మరోచోట నిర్మాణం ప్రక్రియ ప్రతిపాదనలకే పరిమితమైంది. దీంతో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు.

దొంకాడలో మండపం కోసం కేటాయించిన స్థలం

ఇదీ పరిస్థితి...!...

■ జీవీఎంసీ 79, 85 వార్డుల్లో విస్తరించిన కాలనీల్లో సుమారు 50 వేల మంది జనాభా నివాసం ఉంటున్నారు. ఇన్నాళ్లు వారంతా పెదమడక కాలనీలో ఉన్న జీవీఎంసీ కల్యాణ మండపంలో సామాజిక, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేవారు. తక్కువ వ్యయంతో సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఆ భవనాన్ని జోనల్ కార్యాలయానికి కేటాయించారు. దీంతో స్థానికులు నిర్వహించుకునే శుభకార్యాలకు ప్రైవేటు మండపాలను ఆశ్రయించాల్సి వస్తోంది.

నూతన ప్రతిపాదనలు... ✦ దొంకాడ కాలనీలో బహుళ వినియోగ సామాజిక భవనం (మల్టీపర్పస్ హాల్) నిర్మాణానికి పదేళ్ల కిందట ప్రతిపాదనలు చేశారు. సామాజిక బాధ్యతగా భవనం నిర్మాణానికి అప్పట్లో ఉక్కు యాజమాన్యం ముందుకు వచ్చింది. స్థల వివాదం ఉండడంతో నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు.

✦ ఆ తర్వాత జీవీఎంసీ అధికారులు ప్రతిపాదిత స్థలంలో ఆక్రమణలు తొలగించి, చుట్టూ ప్రహరీ నిర్మించారు. గత వైకాపా హయాంలో తితిదే ఆధ్వర్యంలో ఆధునిక సౌకర్యాలతో మండపం నిర్మాణానికి ప్రయత్నాలు జరిగినా... ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. దీంతో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న స్థలం దిక్కులు చూస్తోంది.

✦ ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు స్పందించి.. నూతన కల్యాణ మండపం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రాకపోకలకు తప్పని ఇక్కట్లు..!

దర్పణం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం కూడలి సమీప సేవా మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, నడకదారులు ఇబ్బందులు పడుతున్నారు. చిరు వ్యాపారులు ఎక్కడికక్కడ ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడం, ఆయా దుకాణాలకు వచ్చే వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపైనే అడ్డంగా నిలిపేయడంతో తరచూ ట్రాఫిక్ స్తంభిస్తుంది. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

4న అమరావతిలో రాష్ట్ర మహాసభ

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 52వ వార్డు శాంతినగర్‌లో ఆల్ ఏపీ ఉద్యోగుల బీసీ, ఓబీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. జనవరి 4న అమరావతిలో నిర్వహించనున్న సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆ రోజున పెద్దఎత్తున ఉద్యోగుల సమీకరణ చేపట్టాలన్నారు. అనంతరం మహాసభకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఉమ్మడి విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షుడు పాండ్రంగి రుక్మాకర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరబ్రహ్మం, భూషణ్ రావు, రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

కూటమితోనే ప్రజా సంక్షేమం

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గాజువాక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సెంటు భూమి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో సుమారు 1,247 మందికి నడుపూరు, దువ్వాడ, అగనంపూడి, తలారివానిపాలెం, జగ్గరాజుపేట, దేశపాత్రునిపాలెం, పెదముషిడివాడ, పైడివాడ తదితర గ్రామాల్లో సెంటు భూమి చొప్పున కేటాయించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ సుబ్రహ్మణ్యం, ఏఈ గోపి, నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, వెంకటరమణారెడ్డి, ఈటి శ్రీను, లబ్ధిదారులు పాల్గొన్నారు.

స్థల పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఆరోగ్యకర జీవనంతో వ్యాధులు దూరం

అగనంపూడి, న్యూస్‌టుడే : మహిళలు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకుంటే, వ్యాధులు దరి చేరవని ప్రసూతి వైద్య నిపుణురాలు వై. జ్యోత్స్న అన్నారు. శుక్రవారం దువ్వాడ విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కళాశాలలో క్యాన్సర్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్ నివారణ చర్యలను వివరించారు. అనంతరం ఆమెను కళాశాల అధ్యాపకులు సత్కరించారు. ప్రిన్సిపల్ జె.సుధాకర్, రిజిస్ట్రార్ వి. మధుసూదనరావు, సీఎస్‌ఈ విభాగాధిపతి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

వైద్య నిపుణురాలు జ్యోత్స్నను సత్కరిస్తున్న అధ్యాపకులు

ఆర్ఐఎన్ఎల్ వార్షిక సర్వసభ్య సమావేశం

అక్కిరెడ్డిపాలెం, ఉక్కునగరం, న్యూస్‌టుడే : రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) 43వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం సంస్థ కార్యాలయంలో జరిగిందని కార్పొరేట్ కమ్యునికేషన్స్ డిప్యూటీ మేనేజర్ స్మృతిదాస్ ఓ ప్రకటనలో తెలిపారు. సంస్థ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఉక్కు మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అంబికా ఆనంద్ చటర్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్షిక నివేదిక, ఇతర అంశాలపై చర్చించారు. సమావేశంలో ఉక్కు అధికారులు ఏకే.బాగ్చీ, జీవీఎన్. ప్రసాద్, సలీం, పురుషోత్తమన్, వినయ్‌కుమార్, డీఎన్.పాండే, ప్రతీక్ తన్వర్, జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పుస్తకాలకు తప్పుడు పత్రాలతో దరఖాస్తు

హిరమండలం, న్యూస్‌టుడే: తప్పుడు పత్రాలు తయారు చేసి, పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని దరఖాస్తు చేసిన ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా హిరమండలం ఇన్‌ఛార్జి ఎస్ఐ కె.వెంకటేష్ శుక్రవారం దీనిపై మాట్లాడారు. గాజువాకకు చెందిన జవ్వాది శ్రీరామ్మూర్తి, కుటుంబసభ్యులు తుంగతంపర గ్రామంలో 75 ఎకరాల రాజుగారి చెరువు కొనుగోలు చేసినట్లు, పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని హిరమండలం తహసీల్దారు కార్యాలయంలో గతంలో దరఖాస్తు చేశారు. దస్త్రాల పరిశీలనలో అవి తప్పుడు పత్రాలు సమర్పించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నూతన నియామకం

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: కాకానినగర్‌కు చెందిన గొల్లపాటి సురేష్‌కుమార్‌ను విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం తెదేపా కార్యదర్శిగా అధిష్ఠానం నియమించినట్లు శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



రెండోసారి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

'రంగా ఆశయ సాధనకు కృషి'

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : సమాజంలో కాపు సామాజిక వర్గంతో పాటు, పేదల అభ్యున్నతికి కృషి చేసిన వంగవీటి రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గాజువాక భాజపా కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు అన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాయల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు గాజువాకలో ర్యాలీ నిర్వహించి, జగ్గుకూడలిలోని శ్రీకృష్ణదేవ రాయుల విగ్రహానికి, పాతకర్ణవానిపాలెం కల్యాణ మండపంలో రంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. కమిటీ ప్రతినిధులు రౌతు గోవింద్, గుడివాడ అమ్మన్న, రాజాన రామారావు, గంధం వెంకట్రావు, ఎస్.నూకరాజు, అప్పలరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో రంగా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సంఘ నాయకులు

అగనంపూడి ధర్మసత్రం కూడలిలో.

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ధర్మసత్రం కూడలిలో మహాత్మా గాంధీ స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వంగవీటి రంగా చిత్రపటానికి నివాళి అర్పించారు. జీవీఎంసీ 79వ వార్డు జనసేన అధ్యక్షుడు మేడిశెట్టి విజయ్, సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు, స్థానిక నాయకులు కె.తాతారావు, వి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే: అణగారిన వర్గాలకు అండగా ఉంటూ వంగవీటి రంగా అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. జింక్ ఆంజనేయస్వామి గుడి వద్ద శుక్రవారం రంగా వర్ధంతి నిర్వహించారు. ఏడు వార్డుల కూటమి పార్టీల సమన్వయకర్త విశ్వనాథుల దినకర్ మాట్లాడుతూ... ములగాడ మండల పరిధిలో శ్రీకృష్ణ దేవరాయులు సంక్షేమ సంఘం అభివృద్ధికి ప్రత్యేక భవనాన్ని సమకూర్చాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.

వంగవీటి రంగా విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

పీఠం సేవలు ప్రశంసనీయం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : శ్రీ మణికంఠ సేవా పీఠం సేవలు ప్రశంసనీయమని గురుస్వామి పయిలా రాజు అన్నారు. నాతయ్యపాలెంలో 40 రోజులుగా సేవా పీఠం ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు నిర్వహించిన ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా దాతలను పీఠం నిర్వాహకులు చదరపు నాగార్జునరాజు సత్కరించారు. పీఠం ఆధ్వర్యంలో ఏటా ఓ కన్నె స్వామిని ఉచితంగా శబరిమల యాత్రకు తీసుకెళ్తామన్నారు. పీఠం ప్రతినిధులు రామచంద్రుడు, శ్రీహరి, కొండలరావు, పుష్పలత, రామలక్ష్మి, మంగవేణి పాల్గొన్నారు.

దాతలను సత్కరిస్తున్న ప్రతినిధులు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ఉక్కునగరం(అగనంపూడి), న్యూస్‌టుడే : ఉక్కునగరం సృష్టి వరల్డ్ స్కూల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. 9, 10 తరగతుల విద్యార్థులు వివిధ అంశాలపై నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. విశాఖ సైన్స్ అకాడమీ ఎండీ జి.గౌరీశంకర్‌రావు, పాఠశాల డైరెక్టరు సుశీలారాణి, మేనేజర్ చంద్రిక, ప్రిన్సిపల్ కిరణ్ తదితరులు మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఉపకరిస్తాయన్నారు.

నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, నాయకులు

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని 66వ వార్డు తెదేపా అధ్యక్షుడు గోమాడ వాసు అన్నారు. శుక్రవారం గాజువాక కణితిరోడ్డు నుంచి వంటిల్లు కూడలి వరకు విశాఖ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వాసు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ అనర్థాలపై వివరించేందుకు, పచ్చదనంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. అకాడమీ ప్రతినిధులు శ్రీనివాస్, కృష్ణ, మహాలక్ష్మి, నాయకులు ముర్తజా, సత్యనారాయణ, లక్ష్మణరావు, పవన్, రత్నకాంత్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో 'వీర్ బాల్ దివస్'

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 89వ వార్డు ఎల్లపువానిపాలెంలోని ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సింహాచలం సెక్టార్ సీడీపీవో కె.నీలిమ, సూపర్‌వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం వీర్ బాల్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులకు చిత్రలేఖనం, వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఇ. దేవి, శాంతి, చంద్రలేఖ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న కార్యకర్త

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : గాజువాకలోని భారతీయ విద్యా కేంద్రంలో శుక్రవారం వీర్ బాల్ దివస్ నిర్వహించారు. భాజపా సమన్వయ కర్త కరణంరెడ్డి నర్సింగరావు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు పుస్తక సామగ్రి పంపిణీ చేశారు. హెచ్ఎం మహాలక్ష్మి, భాజపా నాయకులు నూకరాజు, శంకర్రావు, రంగనాయకులు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్తుతో డబ్బు ఆదా

అగనంపూడి, న్యూస్‌టుడే : గృహాలకు సౌర విద్యుత్తు వినియోగిస్తే, కరెంటు బిల్లు తగ్గి డబ్బు ఆదా అవుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ అన్నారు. శుక్రవారం అగనంపూడిలో స్థానికులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పథక ప్రయోజనాలపై ముద్రించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. విద్యుత్తు అధికారులు ప్రసన్నలక్ష్మి, లక్ష్మణరావు, కూటమి నాయకులు బి.సత్యనారాయణ, బి. చందురమేష్, కె.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఈఈ రామకృష్ణ, తదితరులు

నేవల్ క్యాంటీన్‌లో పాము

మల్కాపురం, న్యూస్‌టుడే: సింధియా కూడలిలోని నేవల్ క్యాంటీన్‌లోకి శుక్రవారం పాము చొరబడటంతో నిర్వాహకులు, కొనుగోలుదారులు పరుగులు తీశారు. సమాచారం తెలుసుకున్న పాములు పట్టే నేర్పరి నాగరాజు ఘటనాస్థలికి చేరుకుని చాకచక్యంగా పామును బంధించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 89వ వార్డు సంతోశ్‌నగర్‌లోని ది గాడ్ మిరాకిల్ చర్చ్ ఆధ్వర్యంలో శుక్రవారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వార్డు తెదేపా అధ్యక్షుడు బొడ్డేటి విజయ్‌కుమార్ చేతులమీదుగా వీటిని అందజేశారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి దాడి సురేశ్, కాశి, రామారావు, లక్ష్మి, మోజేశ్, రాణి, హనోక్ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

సింధియా, న్యూస్‌టుడే: జ్ఞానేంద్రియాల్లో ప్రాముఖ్యత కలిగిన కళ్లను కాపాడుకోవాలని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పీఎల్ఎస్ రాజు అన్నారు. 61వ వార్డు పల్లెవీధిలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. కంటి బాధను తోసిపడేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు కళ్లను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని చెప్పారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కంటి పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, తెదేపా నాయకులు మజ్జి సోమేశ్, వైద్యులు భాగ్యరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

శిబిరానికి వచ్చిన వారికి పరీక్షలు చేస్తున్న సిబ్బంది

యోగా సాధనతో ఆరోగ్యం

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: మహిళలు నిత్యం యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి వై.అనసూయదేవి అన్నారు. ఇందిరాకాలనీలోని ఎన్ఎస్ఎస్ శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జీవ వైవిధ్యంపై అవగాహన కల్పించి ప్రకృతి వనరుల పరిరక్షణకు బాధ్యతగా చేపట్టాల్సిన అంశాలను వెల్లడించారు. అనంతరం మహిళలకు యోగా చేయడంలో మెలకువలను వాలంటీర్లు శిక్షణ ఇచ్చారు. శిబిరాల్లో సేవా పథకం కార్యక్రమాలను కాలేజీ పీవోలు అంజిలి దేవి, సంధ్యారాణి పర్యవేక్షించారు.

మహిళలతో యోగా సాధన చేయిస్తున్న వాలంటీర్లు

తనూజారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న స్థానికులు

వినియోగదారుల హక్కులపై అవగాహన

అగనంపూడి, న్యూస్‌టుడే : సమాజంలో ప్రతి వినియోగదారుడు హక్కులపై అవగాహన పెంచుకోవాలని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ న్యాయమూర్తి జి.తనూజారెడ్డి సూచించారు. శుక్రవారం అగనంపూడి సీడబ్ల్యూసీలో 'వినియోగదారుల హక్కులు- సమాజ హితం' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ సంస్థలు, వ్యాపారుల చేతుల్లో మోసపోకుండా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. స.హ.కార్యకర్త పట్టా రామఅప్పారావు, విశ్రాంత ఉక్కు అధికారి దువ్వాడ రామ్‌ప్రసాద్, కార్మిక సంఘం నాయకుడు బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక్ ఉత్సవ్‌తో కార్మిక చైతన్యం

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: శ్రామిక్ ఉత్సవ్ నిర్వహణ ద్వారా పారిశ్రామిక ప్రాంత కార్మికుల్లో చైతన్యం పెరుగుతుందని మల్కాపురం జోన్ సిటూ కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి అన్నారు. 60వ వార్డులోని జీవీఎంసీ మైదానం గేటు వద్ద శుక్రవారం శ్రామిక్ ఉత్సవ్ ప్రచారాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈనెల 27 నుంచి జనవరి 2 వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని చెప్పారు. ఉత్సవ్‌లో పుస్తక ప్రదర్శనలు, జానపద నృత్య రూపకాలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో సిటూ ప్రతినిధులు కె. పెంటారావు, ఎ.సత్యారావు, రమణ గంగాధర్, ఎస్‌కే సుభాని, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిటూ జోన్ కార్యదర్శి లక్ష్మణమూర్తి

మాజీ కౌన్సిలర్ కన్నుమూత

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : గాజువాక మున్సిపాలిటీ కాలంలో (2000-2005) 3వ వార్డు కౌన్సిలర్‌గా పని చేసిన **ఎస్.గోపాలరావు** (69) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం ఆయన 68వ వార్డు కాళికా నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. గోపాలరావు మృతికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కూర్మన్నపాలెం(అగనంపూడి), న్యూస్‌టుడే : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. వార్డు పరిధి సిద్ధార్థనగర్ కాలనీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. స్థానిక చిన్నారులు, యువత, మహిళలకు ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు, వ్యాయామ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజన్‌రాజు, కె.ఈశ్వరరావు, కనకసత్యం తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొండా జగన్

'డ్రైడే'ను కచ్చితంగా అమలు చేయాలి

సింధియా(శ్రీహరిపురం), న్యూస్‌టుడే: కాలనీలు, ఇళ్లల్లో తప్పనిసరిగా డ్రైడే పాటించాలని, ఇళ్లల్లో వాటర్ ట్యాంకులను పూర్తిగా ఆరబెట్టాలని ఏడు వార్డుల మలేరియా విభాగం ఇన్‌స్పెక్టర్ డి.రవికుమార్ పేర్కొన్నారు. జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురం పరిసరాల్లో పలుచోట్ల డ్రైడే ప్రాధాన్యతపై శుక్రవారం అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తను వేరుచేసి శానిటరీ సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా పాత సామగ్రిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలన్నారు. కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మలేరియా విభాగం అధికారి రవికుమార్

(c) eenadu

ఈనాడు
విజయనగరం
శనివారం డిసెంబరు 27, 2025

భవితకు బాట

ఇంటర్మీడియట్ తర్వాత ఏ కోర్సు చదివితే భవిష్యత్తు బాగుంటుందో తెలియజేసేందుకు 'దశ-దిశ' పేరుతో శుక్రవారం విజయనగరంలోని శ్రీచైతన్య కళాశాలలో 'ఈనాడు- కేఎల్ విశ్వవిద్యాలయం' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు.

వివరాలు.. 10 లో..

స్త్రీ శక్తి సేవల్లో ఇబ్బందా.. 149కు కాల్ చేయండి..

విజయనగరం అయ్యన్నపేట: కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి సేవల్లో ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ నంబరు 149కు ఫిర్యాదు చేయాలని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణాధికారిణి జి.వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడారు. ఆర్టీసీ సేవలను మరింత విస్తృతం చేసేందుకు క్యూఆర్ కోడ్‌లను విజయనగరం, రాజాం, బొబ్బిలి, ఎస్.కోట బస్టాండుల్లో ఏర్పాటు చేశామన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌ను కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

యాదవ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు' పెళ్లిపందిరి, యాదవ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబరు 2025 శనివారం), రేపు (28 డిసెంబరు 2025 ఆదివారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

ఇంతింతై.. ఆయుధమంతై

ఈనాడు, విజయనగరం

ఆంగ్లేయుల కాలంలో 1908లో సెంట్రల్ పోలీసు రిక్రూట్ స్కూల్‌ను స్థానికంగా ప్రారంభించారు. 1959లో పోలీసు రిక్రూట్ స్కూల్‌గా మారింది. 1991లో శిక్షణ కళాశాల స్థాయికి ఎదిగింది. 40 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇప్పటి వరకు 30 వేల మందికి పైగా కానిస్టేబుళ్లు, నాలుగు లక్షల మందికి పైగా సర్వీసు ఉద్యోగులు తర్ఫీదు పొందారు. ప్రశాంత వాతావరణంలో అన్ని వసతులతో కూడిన నాలుగు బ్యారెక్స్ ఉన్నాయి. నిరంతర విద్యుత్తు సరఫరా, సీసీ కెమెరాలతో సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.

ఇష్టపడి చదివారు.. కష్టపడి ప్రతిభతో కొలువు సాధించారు.. వేల మందితో పోటీపడి గెలిచారు.. లక్షలాది మందికి రక్షణగా నిలవనున్నారు.. ఆయుధాలుగా మారి నిందితుల ఆట కట్టించనున్నారు. పోలీసు శాఖలో కొత్తగా ఎంపికైన మహిళా కానిస్టేబుళ్ల శిక్షణకు విజయనగరంలోని పీటీసీ(పోలీసు ట్రైనింగ్ సెంటర్) వేదికైంది. 478 మందికి ఈనెల 22 నుంచి ప్రారంభమైన తర్ఫీదు తొమ్మిది నెలల పాటు సాగనుంది.

షూటింగ్‌లో తర్ఫీదుపొందుతున్న అభ్యర్థినులు

ఎంపికయ్యారిలా..
- ఇంటర్ ఉత్తీర్ణులు: 41
- పట్టభద్రులు: 319
- పీజీ: 53
- ఇంజినీరింగ్: 65

అధునాతన సౌకర్యాలు..

వాలీబాల్, క్రికెట్, టెన్నిస్, బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, స్కేటింగ్ వంటి క్రీడా వసతులు కల్పించారు. 24 గంటలు పనిచేసే ఆసుపత్రిలో ఇద్దరేసి వైద్యులు, నర్సులు అందుబాటులో ఉంటారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు నమోదు చేస్తారు. వ్యక్తిగత సమస్యలను పరిష్కరించేందుకు మహిళా అధికారిణులతో అంతర్గత కమిటీ ఉంటుంది. శారీరక దృఢత్వం కోసం అధునాతన వ్యాయామశాల, నెల్లిమర్ల మండలం సారిపల్లి వద్ద షూటింగ్ రేంజ్ ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ఓపెన్ ఆడిటోరియం, 200 మంది ఒకేసారి పాఠాలు వినేందుకు విశాలమైన గది, 300 మంది అభ్యర్థినులు భోజనం చేసే ఆహారశాల నిర్మించారు.

మోడల్ స్టేషన్..

సంకోచం, భయం లేకుండా విధులు నిర్వహించేలా మోడల్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేశారు. స్టేషన్, రికార్డులు, లాకప్ నిర్వహణ, నేర దర్యాప్తుపై అవగాహన కల్పిస్తున్నారు. డ్రైవింగ్ నేర్చుకోవడానికి, ఫైరింగ్ సాధనకు ప్రత్యేకంగా సిమ్యులేటర్లు పెట్టారు. దిన, వార పత్రికలు, న్యాయశాస్త్ర, వ్యక్తిత్వ వికాస పుస్తకాలతో గ్రంథాలయం అందుబాటులో ఉంది. సైబర్ క్రైం, ఆంగ్లం, ఎన్‌డీపీఎస్ చట్టం, ఆర్థిక నేరాలకు సంబంధించిన కోర్సుల్లో వెంకటేశ్వర యూనివర్సిటీ, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ ద్వారా సర్టిఫికెట్ కోర్సులు అందుతాయి.

సిమ్యులేటర్ సాయంతో శిక్షణ

ఈ అంశాల్లో తర్ఫీదు

- మానసిక-శారీరక ఆరోగ్యం
- చట్టాలపై అవగాహన, పరిజ్ఞానం పెంపు
- క్రమశిక్షణ
- ఆయుధాల వినియోగం
- సైబర్ మోసాలు, మాదక ద్రవ్యాలపై నిఘా
- అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- చోదకం
- సాంకేతికత

169 మంది..

నాతో పాటు 169 మంది అధికారులు, సిబ్బంది ఉంటారు. అభ్యర్థులను 20 స్క్వాడ్లుగా విభజించి శిక్షణ ఇస్తున్నాం. అవుట్ డోర్‌లో స్క్వాడ్ డ్రిల్, వెపన్ డ్రిల్.. ఇండోర్‌లో ఎనిమిది తరగతి గదులు, బోధనా పరికరాలు, డిజిటల్ తెరలు, ప్రొజెక్టర్లతో తరగతులు సాగుతాయి.

– రామచంద్రరాజు, ప్రిన్సిపల్, శిక్షణ కళాశాల

ఆ అధికారి మాకొద్దు!

- డీఐసీ జీఎంను ప్రభుత్వానికి సరెండర్ చేసిన కలెక్టర్

ఈనాడు, విజయనగరం

పరిశ్రమల శాఖలో పురోగతిని ఆ శాఖ జిల్లా అధికారిగా ఆయన పట్టించుకోరు. ప్రభుత్వ విధానాల అమలుపై దృష్టిసారించరు. ఆ విభాగానికి సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధికారి కోరినా అందజేయరు. అతనితో పని చేయించుకోవాలని మూడు నెలలుగా కలెక్టర్ ప్రయత్నించారు. పెద్దగా మార్పు కనిపించకపోవడంతో తమకు వద్దని తేల్చి చెప్పేశారు. ఈమేరకు ప్రభుత్వానికి సరెండర్ చేశారు. జిల్లా పరిశ్రమల కేంద్రం(డీఐసీ) జనరల్ మేనేజర్‌కు ఈ పరిస్థితి ఎదురైంది. ఆయన స్థానంలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కరుణాకర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

వరుసగా మార్పులు..

డీఐసీ జీఎంగా పనిచేసిన పాపారావు ఏడాదిన్నర క్రితం ఉద్యోగ విరమణ చేశారు. ఆ తరువాత మధుసూదనరెడ్డిని నియమించారు. కొంతకాలం విశాఖ జిల్లా జీఎం గణపతికి అదనపు బాధ్యతలు అప్పగించారు. తర్వాత శ్రీకాకుళం జీఎం శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో మన్యం జీఎంగా వ్యవహరిస్తున్న డీడీ కరుణాకర్‌ను తీసుకొచ్చారు. అనంతరం సత్యసాయి జిల్లాలో డీడీగా పనిచేస్తున్న ఎండీ షరీఫ్‌ను పదోన్నతిపై నియమించారు. ఆయన పనితీరు మెరుగుపర్చుకోకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి.

అసంతృప్తికి కారణమిదే..

విశాఖలో గత నెలలో జరిగిన భాగస్వామ్య సదస్సు అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలు స్థానికంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వంతో ఎంవోయూల అనంతరం పలు సంస్థలకు భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సింగిల్ విండో విధానంలో వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. తన విభాగానికి సంబంధించిన సమాచారాన్ని జీఎం షరీఫ్ అందజేయలేకపోయారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిర్వహించిన డీఆర్సీ సమావేశానికి సైతం సమగ్ర వివరాలను సమర్పించలేకపోయారు. ముందస్తు అనుమతి లేకుండా తరచుగా సెలవు పెడుతున్నారు. ఈ నెల 4న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో శాఖకు సంబంధించిన ప్రగతిని వివరించలేకపోయారు. ఈ పరిస్థితుల్లో జిల్లాకు అనుభవం ఉన్న చురుకైన అధికారి సేవలు అత్యవసరమని కోరుతూ రాష్ట్ర పరిశ్రమల శాఖ సంచాలకుడికి లేఖపంపినట్లు కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తెలిపారు.

పదింతల ఫలితానికి పాఠశాలల దత్తత

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమల్లో భాగంగా అధికారులు పలు పాఠశాలలను దత్తత తీసుకున్నారు. కలెక్టర్, జేసీతో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు వీరిలో ఉన్నారు. ఆయా పాఠశాలలను పర్యవేక్షించి, ఉత్తీర్ణత శాతం పెంపు, మెరుగైన మార్కులు సాధించే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చేయడం కార్యక్రమం ఉద్దేశం. జిల్లాలో ఈ ప్రణాళిక అమలవుతున్న 297 పాఠశాలల దత్తత బాధ్యతను 245 మందికి అప్పగించారు.

కుమరాం పాఠశాలలో వంద రోజుల ప్రణాళికను పర్యవేక్షిస్తున్న మండల ప్రత్యేకాధికారిణి శారదాదేవి

జిల్లాకే ప్రత్యేకం

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 6 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ప్రణాళిక అమలవుతోంది. మార్చి 15 వరకు నిర్వహిస్తారు. కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి చొరవతో దత్తత అంశం ఇక్కడ మాత్రమే అమలుచేస్తున్నారు. ఈ ప్రణాళికలో 16,240 మంది విద్యార్థులు నమోదయ్యారు. వీరికి రోజూ ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు నాలుగు పీరియడ్లు ఉంటాయి. వీటితో పాటు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్లు అదనం.

విద్యాలయాల్లో ప్రత్యేక కార్యాచరణ

సాయంత్రం 4-5 గంటల మధ్య 20 మార్కులకు స్లిప్ టెస్ట్ నిర్వహించి, ఈ ఫలితాలు మరుసటిరోజు మధ్యాహ్నంలోగా ఆన్‌లైన్ చేసి, తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. వీటి ఆధారంగా విద్యార్థులు ఎందులో తప్పులు చేస్తున్నారో గుర్తించి, తర్వాత రోజు వాటిపై రెమిడియల్ తరగతులు నిర్వహిస్తున్నారు. సాయంత్రం పరీక్షకు 2.45 నుంచి 4 గంటల వరకు స్టడీ అవర్ నిర్వహిస్తారు. తొమ్మిది (ప్రీఫైనల్ పరీక్షలతో కలిపి) విడతలుగా ప్రణాళికను విభజించారు. బుధవారంతో రెండు విడతలు ముగిశాయి.

అధికారి	దత్తత తీసుకున్న పాఠశాల
కలెక్టర్	నగరపాలక ఉన్నతపాఠశాల, కంటోన్మెంట్, విజయనగరం
సంయుక్త కలెక్టర్	కస్పా ఉన్నత పాఠశాల, విజయనగరం
డీఆర్వో	వి.టి.అగ్రహారం, జడ్పీహెచ్ఎస్, విజయనగరం
డీఈవో	బీపీఎం ఉన్నతపాఠశాల, విజయనగరం
ఆర్డీవో, విజయనగరం	ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, బాబామెట్ట
ఆర్డీవో, బొబ్బిలి	పురపాలక పాఠశాల, బొబ్బిలి
ఆర్డీవో, చీపురుపల్లి	బాలుర ఉన్నత పాఠశాల చీపురుపల్లి

వారానికి రెండుసార్లు.. దత్తత తీసుకున్న పాఠశాలలను అధికారులు వారానికి రెండు సార్లు పర్యవేక్షిస్తారు. ప్రణాళిక అమలు, స్టడీ అవర్లు, తరగతులు, పరీక్షల నిర్వహణ, ప్రగతి, మార్కులు అప్‌లోడ్, వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తదితర అంశాలను పరిశీలిస్తారు. అవసరమైతే సలహాలు, సూచనలు అందిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు తెలిపారు.

బాలలే దేశానికి ఆస్తి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: బాలలే దేశానికి ఆస్తి అని, మంచి భవిష్యత్తు, ప్రగతికి వారే పునాదులని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం వీర్ బాల్ దివస్‌ను నిర్వహించారు. ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి, పలువురు జిల్లా అధికారులతో కలిసి జాతీయ స్థాయి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా గోడప్రతులను ఆవిష్కరించారు. చిన్నారులు దేశాభివృద్ధిలో పాల్గొనేలా ధైర్యం, త్యాగం, దేశభక్తి వంటి విలువలను పెంపొందించాలని సూచించారు. డీసీపీవో బి.హెచ్.లక్ష్మి, డీఎంసీ సుజాత, వన్‌స్టాప్ అడ్మిన్ సాయి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

బీఈడీ దూరవిద్య కోర్సులో ప్రవేశాలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇన్‌సర్వీసు మహిళా ఉపాధ్యాయినులకు దూరవిద్య ద్వారా బీఎడ్‌లో ప్రవేశాలకు తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రకటన విడుదల చేసినట్లు డా.పీవీజీ ఆర్ఎస్ బీఎడ్ కళాశాల ప్రధానాచార్యుడు ఎన్.శ్రీనివాసమోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 19 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అయిదు బృందాలతో ఆకతాయిలకు ముకుతాడు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: మహిళలు, యువత, విద్యార్థినులను వేధించే ఆకతాయిల భరతం పట్టి, వారికి ముకుతాడు వేసేందుకు జిల్లాలోని విజయనగరం, రాజాం, బొబ్బిలి పట్టణాల్లో అయిదు శక్తి బృందాలు ఏర్పాటు చేశామని ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. ఒక్కో బృందంలో ఆరుగురు సభ్యులు ఉంటారన్నారు. వీరికి ఎస్సైలు నాయకత్వం వహిస్తారన్నారు. బృందాల పర్యవేక్షణాధికారిగా అదనపు ఎస్పీని నియమించామని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులను నియంత్రించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు, శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.

ఖాతాలో రూ.2 లక్షలు దోచేశారు..

భోగాపురం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి నగదు స్వాహా చేసిన ఘటన భోగాపురం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కౌలువాడకు చెందిన కొండపు రమణ బ్యాంకు ఖాతాను అపరిచితులు హ్యాక్ చేశారు. సెప్టెంబర్ 21 నుంచి 24 తేదీల మధ్య పలు దఫాలుగా రూ.2,09,087లు దోచేశారు. కొన్ని రోజుల క్రితం బాధితుడు నగదు కోసం బ్యాంకుకు వెళ్లగా ఖాతాలో డబ్బులు లేవని అధికారులు చెప్పారు. మోసపోయానని గుర్తించి గత నెలలో సైబర్ క్రైమ్ యాప్‌లో ఫిర్యాదు చేశారు. స్పందన రాకపోవడంతో మళ్లీ భోగాపురం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మెడికల్ కిట్లు లేవ్... కార్మికులూ మళ్లీ రండి

- ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో ఇదీ పరిస్థితి

న్యూస్‌టుడే- గరివిడి

జిల్లాలోని ఈఎస్ఐ డిస్పెన్సరీలకు సుస్తీ చేసింది. కిట్లు సరఫరా నిలిచిపోవడంతో రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం లేదు. అవసరమైన మందులు అందుబాటులో లేవు. పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది లేరు. దీంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందని ఈఎస్ఐ చందాదారులు వాపోతున్నారు.

నెల జీతం రూ.21 వేల కంటే తక్కువ పొందుతున్న సంఘటిత రంగ కార్మికులు, చిరుద్యోగులు ఈఎస్ఐ పథకం కింద అర్హత పొందుతారు. వారికి ఆరోగ్యపరంగా, ఇతరత్రా ప్రయోజనాలు కల్పిస్తారు. 2020 ఏడాదికి ముందుకు డిస్పెన్సరీల్లో అన్ని రకాల రోగ నిర్ధారణ పరీక్షలు జరిగేవి. గత అయిదేళ్లుగా పరీక్షల నిర్వహణకు కిట్లు, రసాయనాలు సరఫరా చేయడంలేదు.

నెల్లిమర్ల: వ్యాధి నిర్ధారణ పరీక్షలకు కిట్లు లేక మూతపడిన ల్యాబ్

- జిల్లాలోని డిస్పెన్సరీలు: గరివిడి, నెల్లిమర్ల, బొబ్బిలి, కొత్తవలస
- డయాగ్నొస్టిక్ సెంటర్: విజయనగరం
- చందాదారులు: సుమారు 68 వేల మంది
- కుటుంబాలతో కలిపి..: 2 లక్షలకు పైగా

ఇదీ పరిస్థితి..

కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం గరివిడి డిస్పెన్సరీ పరిధిలోకి రాజాం ప్రాంతాన్ని చేర్చారు. దీంతో చందాదారుల కుటుంబాలతో సహా 56 వేల మందికి ఇక్కడ సేవలందించాల్సి ఉంది. డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టు భర్తీకి నోచుకోలేదు. ఇద్దరు వైద్యులకుగాను ఒక్కరే ఉన్నారు. ఆ వైద్యుడిని కూడా పైడిభీమవరం ఆసుపత్రికి డిప్యుటేషన్‌పై పంపారు. వారంలో మూడు రోజులే హాజరవుతున్నారు. ఫార్మాసిస్టు వారంలో సగం రోజులు కొత్తవలసలో విధులు నిర్వర్తిస్తున్నారు. నెల్లిమర్లలో ల్యాబ్ ఎప్పుడు చూసినా మూతబడి ఉంటోంది. బొబ్బిలి, కొత్తవలసలో కంప్యూటర్లు, సామగ్రి ఉంచడానికి స్థలం లేక వాటిని వినియోగించడం లేదు.

నెలరోజుల్లో వస్తాయ్..

ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీలకు గత కొన్నాళ్లుగా కిట్లు సరఫరా నిలిచిపోయింది. వీటిని ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎంఎస్ఐడీసీ) ద్వారా సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నెల రోజుల్లో వస్తాయి. ఖాళీ స్థానాల్లో వైద్యుల భర్తీకి సంబంధించి ఎలాంటి ఆమోదం లభించలేదు.

– చంద్రశేఖర్, జాయింట్ డైరెక్టర్, ఈఎస్ఐ, విజయవాడ

ఎనిమిది పశు వసతిగృహాలు

పెదమజ్జిపాలెం(గంట్యాడ, గ్రామీణం), న్యూస్‌టుడే: నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎనిమిది పశువుల వసతిగృహాలు మంజూరు చేసినట్లు పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ కె.మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం గంట్యాడ ప్రాంతీయ పశువైద్యశాలను సందర్శించి విలేకర్లతో మాట్లాడారు. లక్కిడాం(గజపతినగరం), వాడాడ(బొబ్బిలి), లచ్చింపేట(ఎస్.కోట), పూసపాటిరేగ(నెల్లిమర్ల), బాలికవలస(రాజాం), కోరుకొండపాలెం(విజయనగరం), గేదెలమర్రివలస(చీపురుపల్లి), మెంటాడ మండలం గుర్లతమ్మిరాజుపేట(సాలూరు)లలో పశువుల వసతి గృహాలు మంజూరయ్యాయన్నారు. వీటి నిర్మాణానికి గ్రామాల్లో 50 సెంట్ల స్థలం కేటాయింపునకు రెవెన్యూ శాఖకు ప్రతిపాదించామన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ మురళీకృష్ణ

- ఒక్కో వసతి గృహంలో 24 పశువులు ఉంటాయని, దీంతో 24 మందికి ఉపాధి లభిస్తుందన్నారు.
- పశుగ్రాసం కోసం రైతులకు పశు కిసాన్ కార్డులు చేస్తామన్నారు.
- నాలుగు శాతం వడ్డీకి రూ.1.20 లక్షల వరకు రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అయిదు వేల మంది దరఖాస్తు చేయగా, 727 మందికి రుణం మంజూరైందన్నారు.
- జనవరి నుంచి లేగ దూడల ప్రదర్శన, ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆడదూడలు పుట్టేందుకు రూ.500 ఇంజెక్షన్ రూ.150కే ఇస్తున్నామన్నారు.
- 2024-25లో జిల్లాలో 7.52 లక్షల మెట్రిక్ టన్నుల పాల దిగుబడి సాధించామని 2025-26లో 8.36 లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు.

అన్నపూర్ణమ్మకు ఎస్‌డీజీ పురస్కారం

బొబ్బిలి, రామభద్రపురం, న్యూస్‌టుడే: ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేసినందుకు రామభద్రపురం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సెంటర్ (సీడీసీ) పీడీ శతపతి అన్నపూర్ణమ్మ ఎస్‌డీజీ ఛాంపియన్ ప్రైజ్- 2025 పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రాజెక్ట్-100, వరల్డ్ కాన్ఫరెన్స్ కౌన్సెల్ సంయుక్తంగా ఈ పురస్కారం ఇవ్వనున్నాయి. ఈ మేరకు సమాచారం వచ్చిందని ఆమె శుక్రవారం తెలిపారు. ఈనెల 28న కాఠ్‌మండూలో పురస్కారం అందజేయనున్నారన్నారు. నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, అసమానతలు తగ్గించడం, సుస్థిర నగరాలు, సమాజాల నిర్మాణం, శాంతి, న్యాయం, బలమైన సంస్థల లక్ష్యాలు కోసం పని చేయడం వంటి అంశాల్లో గుర్తింపు దక్కిందన్నారు.

సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం

కొమరాడ, న్యూస్‌టుడే: ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లో గంజాయి నియంత్రణపై నిఘా కట్టుదిట్టం చేయాలని ఏఎస్పీ మనీషా రెడ్డి అన్నారు. శుక్రవారం కొమరాడ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మాదకద్రవ్యాల రవాణాపై నిరంతరం తనిఖీలు చేపట్టాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద భద్రత పెంచాలన్నారు. ఒడిశా నుంచి ఆంధ్రాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని పరిశీలించాలన్నారు. ఆలయాల్లో రక్షణ చర్యలపై చర్చించారు. పెండింగ్ కేసులను త్వరతగతిన విచారించాలన్నారు. అనంతరం దస్త్రాలు పరిశీలించారు. ఎస్సై నీలకంఠం, సిబ్బంది ఉన్నారు.

నకిలీ విత్తు.. అన్నదాత చిత్తు

- మొక్కజొన్న మొలకెత్తలేదని ఫిర్యాదు

రాజాం, న్యూస్‌టుడే: మొక్కజొన్న విత్తనాలు నకిలీవి అంటగట్టారని రాజాం మండలం లక్ష్మీపురానికి చెందిన రైతు టి.రాము ఆవేదన వ్యక్తం చేశారు. నెల క్రితం రాజాం పట్టణంలోని ఓ దుకాణంలో ఒక్కో ప్యాకెట్ రూ.2,200 చొప్పున మొత్తంగా 20 మొక్కజొన్న విత్తనాల ప్యాకెట్లు కొనుగోలు చేశానని, వీటిని 5 ఎకరాల్లో విత్తగా ఇప్పటికీ చాలావరకు మొలకలు రాలేదని వాపోయారు. వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయడంతో సహాయ సంచాలకుడు కె.చంద్రరావు శుక్రవారం పరిశీలించారు. బాధిత రైతుతో మాట్లాడారు. 36 శాతం మొలకలు రాలేదని గుర్తించినట్లు ఏడీ పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విచారించి, తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏవో రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

మొలకరాలేదని చూపుతున్న రాము

అందాల తీరం.. అందేంత దూరం

నిర్మాణంలో రహదారి

న్యూస్‌టుడే, పెదమజ్జిపాలెం(గంట్యాడ)

ఏడు కిలో మీటర్లు దాటితే అదో అందమైన ప్రపంచం. పది కాటేజీలు, క్యాంటీన్, పిల్లల బొమ్మలు, బొటానికల్ గార్డెన్, ట్రెక్కింగ్ చేయడానికి అనువైన స్థలాలు.. ఇలా ప్రకృతి రమణీయత ఆహ్వానిస్తుంది. వెళ్లేందుకు సరైన మార్గం లేక పర్యాటకుల ఆదరణ కోల్పోయింది. ఆ పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం మొదలైంది. ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి అటవీశాఖ అడుగులు వేస్తోంది.

ఉమ్మడి రాష్ట్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో మంజూరైన మూడు ఎకో టూరిజం కేంద్రాలలో తాటిపూడి గిరివినాయక కేంద్రం ఒకటి. బోటు ప్రయాణం నిషేధించడం తదితర కారణాలతో ఈ అందాల తీరం అందనంత దూరంగా మారిపోయింది. ఎస్.కోట మండలం అయితన్నపాలెం నుంచి సుమారు ఏడు కి.మీ. కచ్చా రోడ్డుపై ప్రయాణించి ఇక్కడికి చేరుకోవచ్చు. కానీ ఈ మార్గం అధ్వానంగా ఉండడంతో పర్యాటకులు ఆసక్తి చూపడం లేదు. దీంతో 20 మంది గిరిజనులు ఉపాధిని కోల్పోయారు.

రేంజ్ అధికారి చొరవ..

కొత్తగా వచ్చిన రేంజ్ అధికారి రామ్‌నరేష్ గిరిజనుల సహకారంతో రహదారిని బాగు చేయాలని నిర్ణయించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించారు. త్వరలో అన్ని వాహనాలు సాఫీగా రాకపోకలు సాగించేలా రోడ్డును చదును చేస్తున్నామని ఆయన తెలిపారు. వనవిహారం నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపామన్నారు. బోటు సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నాలు ప్రారంభించామన్నారు. మరి కొద్ది నెలల్లో పనులు పూర్తిచేస్తామన్నారు.

(c) eenadu

బౌండరీల హోరు.. బ్యాటర్ల హుషారు

ఈ క్లీన్ బౌల్డ్ చూశారా..

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ప్రజెంట్స్- ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)2025' క్రికెట్ పోటీలు విజయనగరంలోని విజ్జీ మైదానంలో మూడో రోజు శుక్రవారం ఉత్సాహంగా సాగాయి. హోటల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తొలి మ్యాచ్‌లో రాజా ఆర్ఎస్ఆర్‌కే. రంగారావు(బొబ్బిలి) కళాశాల జట్టుపై మిరాకిల్ ఇంజినీరింగ్ కళాశాల బృందం(భోగాపురం), గాయత్రీ డిగ్రీ కళాశాల(మన్యం)పై వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మన్యం), మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల(నెల్లిమర్ల)పై జీసీఎస్ఆర్(రాజాం), రాజా ఆర్ఎస్ఆర్‌కే. రంగారావు పీజీ కళాశాల(బొబ్బిలి)పై లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(జొన్నాడ), సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టుపై శ్రీవేదా జూనియర్ కళాశాల(గరివిడి) బృందం విజయాలు సాధించాయి.

SUKHIBHAVA Hospitals CARING FOR LIVES 17-15-90, Jonnaguddi Road, Beside Reliance Mall, BALAJI JUNCTION, VIZIANAGARAM AP 535002 Contact : 7901224433

EENADU SPORTS LEAGUE 2025

టాస్ వేస్తున్న హోటల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు

ఓంకార్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వీరే

అనంతాచారి

జీసీఎస్ఆర్‌కు భారీ గెలుపు..

మూడో మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న జీసీఎస్ఆర్ కళాశాల(రాజాం) నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 124 పరుగులు చేసింది. వి.మహేష్ 18 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టి 35 పరుగులు సాధించాడు. అనంత్ 12 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్‌తో 21 కొట్టాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ సైన్స్ అండ్ టెక్నాలజీ బృందం ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. 46 పరుగులకే కుప్పకూలింది.

అవంతి జట్టుకు వాక్ ఓవర్ విజయం

సీనియర్స్ విభాగంలో అవంతీ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీ(భోగాపురం), సత్యరామా డిగ్రీ కళాశాల(చీపురుపల్లి) జట్ల మధ్య ఉదయం మ్యాచ్ జరగాల్సి ఉండగా.. సత్యరామా బృందం హాజరు కాకపోవడంతో అవంతీ జట్టుకు వాక్ ఓవర్ లభించింది. దీంతో ఆ బృందాన్ని విజేతగా ప్రకటించారు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV
Organised by ఈనాడు

జూనియర్ విభాగంలో.. (గ్రౌండ్-II) — 27.12.2025 నేడు — సీనియర్ విభాగంలో.. (గ్రౌండ్-I)

జూనియర్ విభాగంలో.. (గ్రౌండ్-II)	సీనియర్ విభాగంలో.. (గ్రౌండ్-I)
★ ఉదయం 8.30 గంటలకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల (గజపతినగరం) V/s శ్రీ జి.సి.ఎస్.ఆర్. కళాశాల(జీఎంఆర్- రాజాం)	★ ఉదయం 8.30 గంటలకు: సీతం ఇంజినీరింగ్ కళాశాల (గాజులరేగ) V/s జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం(విజయనగరం)
★ మధ్యాహ్నం 1 గంటకు: శ్రీచైతన్య జూనియర్ కళాశాల రామన్‌భవన్ (విజయనగరం) V/s శ్రీ వేద జూనియర్ కళాశాల(గరివిడి)	★ ఉదయం 11 గంటలకు: శ్రీ జి.సి.ఎస్.ఆర్. జి.ఎం.ఆర్. కాలేజ్ (రాజాం) V/s లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (జొన్నాడ)
★ ఉదయం 11 గంటలకు: మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(మిమ్స్- నెల్లిమర్ల) V/s అవంతీస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీ(భోగాపురం)	★ మధ్యాహ్నం 1 గంటకు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల(గుమ్మలక్ష్మీపురం) V/s శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల (మన్యం)

భలే మిరాకిల్..

సీనియర్స్ విభాగంలో జరిగిన మొదటి పోటీలో టాస్ గెలిచి మిరాకిల్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు(భోగాపురం) రాజా ఆర్ఎస్ఆర్‌కే.రంగారావు(బొబ్బిలి) బృందాన్ని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 69 పరుగులు మాత్రమే చేసింది. తరుణ్(19), సురేష్ రైనా(20) పరుగులతో రాణించారు. అనంతరం బరిలోకి దిగిన మిరాకిల్ జట్టు ఒక వికెట్ కోల్పోయి 9 ఓవర్లలోనే 73 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. తిరుపతిరావు(31), జగదీష్(22) ఆకట్టుకున్నారు.

వెంకటేశ్వర సత్తా..

రెండో పోటీలో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన వెంకటేశ్వర ప్రభుత్వ కళాశాల(మన్యం) క్రీడాకారులు 3 వికెట్ల నష్టానికి 102 పరుగుల భారీ స్కోర్ చేశారు. మహేష్ 8 బంతుల్లోనే నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 28 పరుగులు చేశాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన గాయత్రీ డిగ్రీ కళాశాల జట్టు 6 వికెట్లు నష్టపోయి 63 పరుగులు మాత్రమే చేసి, ఓటమిని చవిచూసింది.

లెండి భారీ స్కోరు..

నాలుగో మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(జొన్నాడ) నిర్ణీత ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి 120 పరుగులు చేసింది. ఓంకార్ 6 ఫోర్లు, రెండు భారీ సిక్సర్లతో 57 పరుగులు సాధించాడు. అనంతరం బరిలోకి దిగిన రాజా ఆర్ఎస్ఆర్‌కే రంగారావు పీజీ కళాశాల(బొబ్బిలి) బృందం 46 పరుగులకే కుప్పకూలింది. ఓంకార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

శ్రీవేదా విజయభేరి

జూనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీవేదా జూనియర్ కళాశాల(గరివిడి) క్రీడాకారులు నిర్ణీత ఓవర్లలో 115 పరుగులు చేశారు. ఇందులో ఎక్స్‌ట్రాలే 40 ఉన్నాయి. లోకేష్ అత్యధికంగా 24 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల(సాలూరు) జట్టు పోరాడినప్పటికీ 74 పరుగుల వద్ద ఆగిపోయింది. కేవలం 3 పరుగులిచ్చి 4 వికెట్లు తీసిన అనంతాచారి(గరివిడి) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

జల విహారానికి మరో ఎనిమిది బోట్లు

పెదమజ్జిపాలెం(గంట్యాడ), న్యూస్‌టుడే: తాటిపూడి జలాశయంలో జల విహారానికి మరికొన్ని బోట్లు అందుబాటులోకి రానున్నాయి. వాటర్ స్పోర్ట్స్ సింపుల్ సంస్థ ద్వారా ఇప్పటికే పది బోట్లు సమకూరాయి. తాజాగా మరో 8 బోట్లకు అనుమతులు వచ్చాయి. వాటిని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించనున్నారు. అనంతరం రూ.11.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న శౌచాలయం పనులను పరిశీలిస్తారని ఎంపీడీవో రమణమూర్తి తెలిపారు.

అనాథ బాలలకు కలెక్టర్ అండ

విజయనగరం అర్బన్, జామి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన జామి మండలం జన్నివలస గ్రామానికి చెందిన మైలపల్లి విజయ్(12), గౌతమ్(10)కు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి అండగా నిలిచారు. ఇల్లు మంజూరు, చదువు కునేందుకు ఆర్థిక సహకారంతో పాటు వసతిగృహంలో సీటు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వారిద్దరూ తమ పెద్దమ్మ కొండమ్మతో కలిసి శుక్రవారం ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి ద్వారా కలెక్టర్‌ను జిల్లా కేంద్రంలో కలిశారు. బాలల దయనీయ పరిస్థితిని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. అన్నివిధాలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. వీరి చిన్నతనంలోనే తండ్రి క్యాన్సర్‌తో మరణించగా, తల్లి ఆరు నెలల క్రితం గుండెపోటుతో మృత్యువాత పడ్డారు. అప్పటి నుంచి ఇద్దరూ కొండమ్మ వద్ద ఆశ్రయం పొందుతూ జన్నివలసలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు.

దశ.. దిశ.. మార్చేది చదువే!

'ఈనాడు- కేఎల్ యూనివర్సిటీ' ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు అవగాహన

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ప్రపంచమంతా చదువుతోనే నడుస్తోంది. అది గేమ్ ఛేంజర్ లాంటిది. ఎక్కడ చదవాలి? ఎలా ముందుకెళ్లాలి.. నిర్ణయించుకుంటేనే ఉన్నతస్థాయికి ఎదగగలరని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. నగరంలోని శ్రీచైతన్య కళాశాలలో శుక్రవారం 'దశ-దిశ' పేరిట 'ఈనాడు- కేఎల్ డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పోటీతత్వంతో యువత ముందుకెళ్లాలని, అప్పుడే భవిష్యత్తు బాగుంటుందన్నారు. తెలివితేటలకు విజ్ఞానం తోడైతే నైపుణ్యాలు పెరుగుతాయని చెప్పారు. సృజనాత్మకతపై దృష్టి పెట్టాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యాభ్యాసం సాగాలన్నారు. హాజరైన విద్యార్థులకు యూనివర్సిటీ తరఫున కిట్లు, కూపన్లు అందజేశారు. లక్కీడిప్‌లో ఎంపికైన డి.లక్ష్మీహర్ష, బి.అశ్మితకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. శ్రీచైతన్య కళాశాలల కార్యనిర్వాహక సంచాలకుడు రఘు, కేఎల్ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ జె.వి.షణ్ముఖ కుమార్, చైతన్య కళాశాల జోనల్ ప్రిన్సిపల్ శ్రీధర్, 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి తదితరులు పాల్గొన్నారు.

లక్కీడిప్‌లో గెలుపొందిన విద్యార్థులతో శ్రీచైతన్య, కేఎల్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు, ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి ఎస్.కె.వలి

నైపుణ్యాలుంటేనే ఉజ్వల భవిత..

ప్రస్తుతం ఏఐ సాంకేతికత అన్ని రంగాల్లో ముందుకెళుతోంది. దానివల్ల ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమే. దేశంలో ఏళ్ల నుంచి సాఫ్ట్‌వేర్ రంగం ఉంది. ఓ ఐఏఎస్ కంటే ఎక్కువ జీతాలు తీసుకుంటున్నారు. వ్యవస్థకు అనుగుణంగా మారి, నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటే ఉజ్వల భవిత ఉంటుంది. ప్రపంచ దేశాలకు భారతదేశం గ్లోబల్ పవర్ కాబోతోంది. యువత ఎక్కువగా ఉన్న దేశం మనది. అందుకే పోటీ ఉంటుంది. అందులో ఎలా ముందుకెళ్లామన్నది కావాలి. సవాళ్లను అధిగమిస్తూ, లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే.. ఉన్నతస్థానంలో నిలవగలం. డిజిటల్ ప్రపంచంలో 15 ఏళ్ల క్రితమున్న టెక్నాలజీ ఈ రోజు లేదు. ఎంతో మార్పు వచ్చింది. దీనిని అందిపుచ్చుకోవాలంటే ఈ సాంకేతిక ప్రపంచంలో విద్యార్థికి కావాల్సింది ఫోకస్. చరవాణి ఉచ్చులో పడిపోతే భవిత అంధకారమవుతుంది.

– జె.వి.షణ్ముఖ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, కేఎల్ విశ్వవిద్యాలయం

సదస్సులో పాల్గొన్న శ్రీచైతన్య కళాశాల విద్యార్థినులు

కోర్సులపై అవగాహన

ఇంటర్ తర్వాత ఎలాంటి విద్యాభ్యాసం సాగిస్తే బాగుంటుందో తెలిపేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సంపూర్ణ అవగాహన పెంచుకోవడంతో బీటెక్ అనుబంధ కోర్సులపై పట్టు దొరుకుతుంది. అందొచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. పత్రికలు చదవడం, మారుతున్న కాలాన్ని అంచనా వేయడం, ఏఐ టూల్స్ తదితర అంశాల్లో లీనమవ్వాలి. ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నందుకు 'ఈనాడు- ఈటీవీ' బృందానికి ధన్యవాదాలు.

– శ్రీధర్, జోనల్ ప్రిన్సిపల్, చైతన్య కళాశాల, విజయనగరం

ఆ ధోరణి మారాలి..

జీవితంలో నీకు ఆహ్వానం అందితే గెలిచినట్లే. నువ్వు దరఖాస్తు పట్టుకుని వెళితే వారు నిబంధనలు పెడతారు. జీతానికి పని చేయాల్సి వస్తుంది. ఎలాగోలా బతికేద్దాం.. ఎంతో కొంత సంపాదించాలన్న ధోరణి మారాలి. విజ్ఞానం, వ్యక్తిగత క్రమశిక్షణ, నైపుణ్యాలు అభివృద్ధి చేసుకున్న వారే విజయాలు సాధిస్తారు. ఏడాదికి 15 లక్షల మంది బీటెక్, ఎంటెక్ చదువుకుని బయటకువస్తే అందులో ఏడు లక్షల మందికే అవకాశాలు దక్కుతున్నాయి. విద్యార్థులకు అకడమిక్, జీవితం గురించి అవగాహన ఉండాలి. ప్రస్తుతం ఏఐ ట్రెండ్ సాగుతోంది. ఇందుకోసం గణితంపై పట్టు సాధించాలి. ప్రపంచంలో చాలా కంపెనీలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వాటి నుంచి బయటకు తీసుకెళ్లగలిగే వారివైపే దృష్టి సారిస్తాయి.

– రఘు, కార్యనిర్వాహక సంచాలకుడు, శ్రీచైతన్య విద్యాసంస్థలు

ఖోఖో పోటీల్లో ప్రతిభ అద్వితీయం

పురుషుల విభాగంలో రెండో స్థానం సాధించిన జిల్లా జట్టుతో నిర్వాహకులు, అతిథులు

బాబామెట్ట, గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగిన ఎన్టీఆర్ మెమోరియల్ 58వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల ఖోఖో టోర్నమెంటు శుక్రవారంతో ముగిసింది. ఈ పోటీల్లో విజయనగరం జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. మొత్తం 27 జట్లు పాల్గొన్నాయి. 700 మంది క్రీడాకారులు తమ పోరాట పటిమను చాటారు.

'వైకాపాది అరాచక వాదం'

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళా

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, వారి అనుచరులు రాష్ట్రంలో రాజకీయ అరాచక వాదాన్ని పెంచేలా వ్యవహరిస్తున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకే సీఎం చంద్రబాబు పీపీపీ విధానాన్ని ప్రవేశపెట్టే యోచనలో ఉన్నారన్నారు. ఈ విధానంతోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యమని కేంద్ర మంత్రి జేపీ నడ్డా తన లేఖలో రాసిన విషయాన్ని గుర్తు చేశారు. ఓర్వలేని వైకాపా వాళ్లు కోటి సంతకాల పేరుతో గవర్నర్‌ను కలిసి తాము అధికారంలోకి వచ్చాక ప్రైవేటు భాగస్వాములను అరెస్టు చేస్తామనడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులెవరూ జగన్‌లా ప్రవర్తించలేదన్నారు. తీరు మార్చుకోకపోతే రాజద్రోహం కేసు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు కామునాయుడు, సన్యాసినాయుడు, గోవింద, సురేష్ బాబు, చీపురుపల్లి ఏఎంసీ అధ్యక్షుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

Individual Houses, అపార్ట్‌మెంట్ 2 BHK, 3 BHK flats, VUDA Plots బ్యాంకులోన్స్ చేయబడును. C:7207307421.

REAL ESTATE

HOUSE FOR SALE

పాతనాదు డాబాఇల్లు 133చ|| 2పోర్షన్ల ఇల్లు విజయనగరం కానుకుర్తివారి వీధి బోడెమ్మ బంగ్లా దగ్గర అమ్మకంకు కలదు ✆7989944612, 7702993989

LAND FOR SALE

18 ఎకరాలు దత్తి విలేజ్‌కి 1km దూరంలో (మామిడి తోట & జీడి తోట కలిపి) దత్తిరాజేరు (మం), విజయనగరం జిల్లాలో అమ్మకానికి కలదు ✆9959299234.

PLOT FOR SALE

160 to 600 SqYds VUDA Approved Plots Nr. PydiBhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

JOBS

Wanted Sales Executives with minimum 3 yrs experience. Qlf: Degree, 2 Whlr must. Hanuman Trading, Nr. Satyam Jn., VSP. ✆ 9951612567, 9182880239.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీనందు ప్లాట్స్ సేల్ చేయుట కొరకు అనుభవంగల * మార్కెటింగ్ ఏజెంట్స్ * మార్కెటింగ్ సీనియర్ హెడ్స్ కావలెను. పార్ట్ టైం/ ఫుల్ టైమ్ మంచి కమీషన్స్ & ఆకర్షణీయమైన బోనస్ ఇవ్వబడును. గృహిణులు రిటైర్డ్ ఉద్యోగులు కూడా ఈ అవకాశం పొందవచ్చు. ఫోన్ : 7995555557.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బస్సు కిందపడి వృద్ధుడి మృతి

కొత్తవలస, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలోనూ తన శక్తి మేరకు చిన్నపాటి పనులు చేసుకుంటూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్న ఓ వృద్ధుడిని రోడ్డు ప్రమాదం బలితీసుకుంది. ఈ ఘటన కొత్తవలస మండలంలో చోటుచేసుకుంది. సీఐ షణ్ముఖరావు వివరాల మేరకు.. నిమ్మలపాలేనికి చెందిన సంపర్తి పెదరామయ్య(69) కొత్తవలసలోని ఓ దుకాణంలో పనిచేసేవాడు. శుక్రవారం మధ్యాహ్నం పని ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో పట్టణ పరిధిలోని ఎస్.కోట రహదారిలో రైల్వేవారు తీసిన కాలువ గట్టుపై నిల్చున్నాడు. ప్రమాదవశాత్తూ జారి విశాఖ నుంచి ఎస్.కోట వెళ్తున్న ఆర్టీసీ బస్సు కింద పడడంతో వెనుక చక్రాలు ఆయన పైనుంచి వెళ్లిపోయాయి. దీంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఆయనకు భార్య అప్పలకొండ, ఇద్దరు కుమారులున్నారు. ఇంటి పెద్ద మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. భర్త మృతదేహాన్ని చూసిన అప్పలకొండ సొమ్మసిల్లి పడిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మృతదేహం వద్ద రోదిస్తున్న బాధితులు

వ్యాన్ ఢీకొని.. అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వ్యాన్ ఢీకొని ఓ వృద్ధుడు దుర్మరణం చెందిన ఘటన నగరంలో జరిగింది. రెండో పట్టణ ఎస్సై కనకరాజు వివరాల ప్రకారం.. బూడివీధికి చెందిన జంగం పైడితల్లి(75) శుక్రవారం సమీపంలోని ఆలయానికి వెళ్లి వస్తుండగా.. మూడు లాంతర్లు నుంచి కొత్తపేట వైపు వెళ్తున్న వ్యాన్ పల్లెవీధి కూడలిలో ఢీకొట్టింది. తీవ్రగాయాలు కావడంతో వాహన చోదకుడు వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మహారాజా ఆసుపత్రికి తరలించగా.. మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రాణం తీసిన మద్యం మత్తు

వంగర, న్యూస్‌టుడే: మద్యం మత్తు ఓ వృద్ధుడి ప్రాణం తీసింది. ఈ విషాదకర ఘటన వంగర మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. శివ్వాం గ్రామానికి చెందిన బలగ సత్యం నాయుడు(67) వ్యవసాయం చేసేవాడు. మద్యం తాగే అలవాటుంది. శుక్రవారం పూటుగా తాగి ఆ మత్తులో గడ్డి మందు తాగడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు గమనించి, శ్రీకాకుళం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. దీనిపై ఫిర్యాదు అందలేదని ఎస్సై షేక్ శంకర్ చెప్పారు.

సత్యంనాయుడు (పాతచిత్రం)

అప్పుల బాధతో ఆత్మహత్య

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన విజయనగరంలో జరిగింది. రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. బుంగవీధిలోని ఏనుగురాయి కాలనీకి చెందిన ఎ.వెంకటేష్(34) నాలుగేళ్ల క్రితమే భార్యను విడిచిపెట్టాడు. మళ్లీ రెండో పెళ్లి చేసుకున్నాడు. అనంతరం మద్యానికి బానిసై, అప్పుల పాలయ్యాడు. గురువారం వైఎస్ఆర్.నగర్‌లోని ఊటగెడ్డ సమీపంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. పోలీసులు చేరుకుని మృతదేహాన్ని మహారాజా ఆసుపత్రికి తరలించారు. అతడి సోదరుడు గౌరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కరకవలసలో పేలుడు పదార్థాల ధ్వంసం

వేపాడ, న్యూస్‌టుడే: వల్లంపూడి పోలీసు స్టేషనులో నిల్వ ఉంచిన సుమారు 15 టన్నుల పేలుడు పదార్థాలను శుక్రవారం ధ్వంసం చేశారు. 2018లో సోంపురం గ్రామం వద్ద తెలంగాణకు చెందిన లారీ చోదకుడు హెచ్.కొమరయ్య నుంచి స్వాధీనం చేసుకున్నవాటిని కరకవలస వద్ద దహనం చేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు సీఐ ఎల్.అప్పలనాయుడు తెలిపారు. బాంబు స్క్వాడ్ బృందం ఇన్‌ఛార్జి టి.శ్రీనివాసరావు, ఎస్సై సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి కేసులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరు అరెస్టు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశాలో కొనుగోలు చేసి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల మీదుగా తమిళనాడుకు తరలిస్తున్న 74 కిలోల గంజాయిని నర్సీపట్నం పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోదుగులపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జి.రేణుకతో సహా 8 మంది ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఒక కారు, రెండు స్కూటర్లు, 8 చరవాణులను సీజ్ చేశారు. పట్టుబడిన సరకు విలువ రూ.33.10 లక్షలు ఉంటుందని డీఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు. పాడేరు మండలం దబ్బాపుట్టు గ్రామానికి చెందిన ఎ.రవికుమార్, చింతపల్లి మండలం చెర్లోపల్లికి చెందిన లలితకుమారి, గూడెంకొత్తవీధి మండలం పెదవలసకు చెందిన పి.మణికుమారి ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి, విజయనగరం జిల్లాకు చెందిన రేణుక, తమిళనాడులోని తంజావూరు వాసి సూర్యకాళిదాస్‌కు మధ్యవర్తుల ద్వారా విక్రయించారన్నారు. అక్కడికి తరలిస్తుండగా నర్సీపట్నం-తుని రహదారిలో శృంగవరం అటవీ ప్రాంతంలో పట్టుబడ్డారని చెప్పారు.

పలు స్టేషన్లలో కేసులు.. రేణుక బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేసేది. గతంలో ఆమెపై కేసు నమోదు కావడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. సూర్యకాళిదాస్‌తో కలిసి ఏడాదిగా నర్సీపట్నంలోని శారదానగర్‌లో నివాసం ఉంటోంది. ఏజెన్సీలో కొనుగోలు చేసిన గంజాయిని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు శ్రీలంకకు తరలించేదని డీఎస్పీ తెలిపారు.

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్(లైవ్)	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	260	270

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? పల్లపేట నుంచి కంటుభుక్తవలసకు వెళ్లే పీఆర్ రహదారిపై రాళ్లు తేలి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. - అప్పలనాయుడు, కంటుభుక్తవలస ★ ప్రతిపాదనలకు ప్రభుత్వానికి పంపాం. - గౌతమ్, మండల ఇంజినీరింగ్ అధికారి - న్యూస్‌టుడే, మెంటాడ

? చిన్న మదుపాడలో మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. అవస్థలు పడుతున్నాం. - స్థానికులు ★ పారిశుద్ధ్య కార్మికులు నిర్మిస్తాం. - విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో - గంట్యాడ గ్రామీణం

? రాజాం పట్టణం పరిధి రాజాం- రామభద్రపురం ప్రధాన రహదారిలోని వస్త్రపురికాలనీ ఏరో లైనులో కాలువలు చెత్తతో నిండిపోయాయి. - స్థానికులు ★ తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? బొండపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద కాలువల్లో చెత్త పేరుకుపోయింది. దుర్వాసన వస్తోంది. - గ్రామస్థులు ★ పరిశీలించి, కాలువలు శుభ్రం చేయిస్తాం. - ఏ.రఘుపతిరావు, డిప్యూటీ ఎంపీడీవో - బొండపల్లి

మురుగు తొలగింపు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: కొండతామరాపల్లిలో రహదారిపై మురుగు పారుతోంది. ఇళ్లలోని వాడుకనీరు బయటకు వెళ్లే మార్గంలేక రోడ్డుపై నిలిచిపోతోంది. స్థానికుల అవస్థలపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. సిబ్బందితో శుక్రవారం రహదారిపై మురుగు శుభ్రం చేయించారు.

గుంతల పూడ్చివేత

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గచ్చలవలస- పీకే పాలవలస ప్రధాన రహదారిలో పీకే పాలవలస వద్ద శ్రీకాకుళం తోటపల్లి పిల్ల కాలువ సమీపంలో దారి గుంతలు పడి దారుణంగా తయారైంది. దీనిపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. ఎట్టకేలకు శుక్రవారం గుంతలు పూడ్చివేయించారు.

మంత్రి ప్రజా దర్బార్ నేడు

దత్తిరాజేరు: దత్తిరాజేరు మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కిశోర్‌కుమార్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు. ప్రజలు తమ సమస్యలు నేరుగా తెలియజేయవచ్చన్నారు. దుక్కి పేటలో కార్యక్రమంలో సమావేశమవుతారని తెదేపా జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ తెలిపారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శుక్రవారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో).. ✦ టమాటా: 55 ✦ వంకాయలు: 40 ✦ దొండ: 40 ✦ బీర: 60 ✦ బెండ: 60 ✦ కాకర: 50 ✦ చిక్కుడు: 40 ✦ ఆనపకాయ (ఒకటి): 30 ✦ అరటి (జత): 20 ✦ మునగ: 100 ✦ ఉల్లి: 35 ✦ బంగాళదుంప: 25 ✦ అల్లం: 80 ✦ వెల్లుల్లి: 120 ✦ పచ్చిమిర్చి: 70 ✦ క్యాబేజీ: 30/35 - న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ సీతారామా: వృషభ, అఖండ ★ ఎస్‌వీసీ సీతారామా మినీ: ఛాంపియన్ ★ ఎస్‌వీసీ అప్సర: అఖండ-2 - న్యూస్‌టుడే, రాజాం ★ లక్ష్మీ థియేటర్: ఛాంపియన్ ★ వాసవి: ఈషా ★ టీటీఆర్ ప్రీమ్స్-1: అఖండ-2 ★ టీటీఆర్ ప్రీమ్స్-2: వృషభ - న్యూస్‌టుడే, బొబ్బిలి

రహదారులు సరే.. కల్వర్టుల సంగతేంటి?

న్యూస్‌టుడే- బొబ్బిలి

బొబ్బిలి పురపాలిక పరిధిలో ఇటీవల పలు గ్రామాల్లో కింద సుమారు రూ.5 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచారు. 15వ ఆర్థిక సంఘం, పురపాలక సాధారణ, ప్రత్యేక నిధులతో సీసీ రహదారులు, కాలువలు, సుందరీకరణ పెద్దపీట వేశారు. అంతా బాగానే ఉన్నా.. పట్టణ రహదారుల పరిధిలో పాడైన కల్వర్టుల జోలికి మాత్రం వెళ్లడం లేదు. దీనివల్ల పోరడులు, ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారులు, భవనాలు, పురపాలక శాఖల అధికారులు నైతం పట్టించుకునే పరిస్థితులు లేవు. రోడ్ల సుందరంగా తీర్చిదిద్దినా.. కల్వర్టుల బాగు చేయకపోతే అవస్థలు తప్పవు. ప్రస్తుతం పట్టణం నలువైపులా కల్వర్టులు దెబ్బతిన్నాయి. నెలలు గడుస్తున్నా.. పట్టించుకునే పరిస్థితి లేదు. రద్దీ ప్రాంతాల్లో రిక్షాలు కూడా వెళ్లలేని పరిస్థితి.

అగ్నిమాపకశాఖ కార్యాలయం ఎదుట కల్వర్టు పాడైన చోట బోర్డు పెట్టి వదిలేశారిలా..

ఇదీ పరిస్థితి..

పనుల ప్రతిపాదనలు చూస్తే ముమ్మాటికీ అధికారుల అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రహదారి శిథిలావస్థకు చేరడంతో రూ.5 లక్షలు వెచ్చించి గతంలో రోడ్డు వేశారు. కల్వర్టు మాత్రం పునరుద్ధరించలేదు. ఇప్పుడు శిథిలావస్థకు చేరి ఇనుప ఊచలు బయటకు వచ్చేశాయి.

● మేదరబంద కూడలిలో కల్వర్టు మధ్యలో గుంత పడింది. స్థాయి జిల్లాధికారి చేరడంతో కూలిపోయింది. అక్కడ స్టాపర్ పెట్టి వదిలేశారు.

● బొబ్బిలి- రామభద్రపురం రహదారిలో అగ్నిమాపక కార్యాలయం ఎదుట స్లాబ్ కల్వర్టుకు గోతులు పడ్డాయి. స్టాపర్లు పెట్టి వదిలేశారు.

పురపాలికపై అదనపు భారం..

రహదారులు వేసేటప్పుడు ఆ పరిధిలో ఎన్ని కల్వర్టులు ఉన్నాయి వాటి పరిస్థితి ఎలా ఉంది? అన్నది పరిశీలించి, పూర్తిస్థాయిలో మరమ్మతులు చేస్తే నిధులు కొంత ఆదా అయ్యే అవకాశం ఉంది. ఇటీవల సెవెన్త్ డే పాఠశాల వద్ద ఓ గుత్తేదారుతో కల్వర్టు నిర్మాణం చేయించారు. రహదారి కంటే ఎత్తుగా ఉండడంతో వాహనాల చోదకులు తగలడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఇరువైపులా అప్రోచ్‌లు మరో గుత్తేదారుతో చేయించారు. ఒకే పని ఇద్దరితో చేయించడంతో పురపాలికపై అదనపు భారం పడింది. పురపాలికలో చాలా రహదారుల్లో పరిస్థితి ఇలానే ఉంది. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఇప్పుడు లోపాలు బయటపడుతున్నాయి.

చర్యలు తీసుకుంటాం.. పురపాలిక పరిధిలో కల్వర్టుల నిర్మాణాలకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజినీర్లకు ఆదేశించాం. ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. ర.భ.శాఖ పరిధిలోని కల్వర్టులకు కూడా అంచనాలు తయారు చేశాం. - రామలక్ష్మి, పుర కమిషనర్, అప్పలరాజు, ర.భ.శాఖ సహాయక ఇంజినీరు

ఎమ్మెల్యే పీజీఆర్‌ఎస్‌కు 93 వినతులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పురపాలిక కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బేబీనాయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. పాలకవర్గ సభ్యులతో ఎక్కువ సమస్యలు తెలియజేశారు. కొన్నింటిని వెంటనే పరిష్కరించాలని, మరికొన్నింటిని వీలైనంత తొందరగా పూర్తిచేయాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మొత్తం 93 వినతులు వచ్చాయి. టిడ్కో లబ్ధిదారులకు గతంలో ఇళ్లు కేటాయించారని, అందులో కొంతమందిని తప్పించి నివాస స్థలాలు పట్టాలిస్తామని చెప్పారని, ఏపీ టిడ్కో కౌన్సిలర్ హైమావతి తెలియజేశారు. కోర్టు వివాదం రావడంతో ఇబ్బంది ఎదురైందని కౌన్సిలర్ ల్యాండ్ శ్రీను బదులిచ్చారు. మార్కెట్ రోడ్డు ఆక్రమణలకు గురవుతోందని కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు తెలియజేశారు.. తొలగించాలని అధికారులకు సూచించారు. రహదారులు లేవని, విద్యుత్తు సమస్యలు ఉన్నాయని పలువురు వార్డు కౌన్సిలర్లు విన్నవించారు. గొల్లపల్లిలో పలువురు విభిన్నంగాలకు పింఛన్లు రావడంలేదని, ట్రైసైకిళ్లు కూడా లేవని తెలియజేయడంతో పురపాలిక అధికారుల సౌజన్యంతో అప్పటికప్పుడే ముగ్గు ట్రైసైకిళ్లను సమకూర్చారు. పలు శాఖల అధికారులు, పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, కమిషనర్ రామలక్ష్మి హాజరయ్యారు.

ట్రైసైకిళ్లు అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

పెదమజ్జిపాలెం (గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జేసీ సేదుమాధవన్ హెచ్చరించారు. శుక్రవారం గంట్యాడ మండలం రావివలసలోని శ్రీకనకదుర్గ, సిరిపురంలోని సూర్యరాజ్ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. రైతు సేవా కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అదనపు ధాన్యం తీసుకుంటే మిల్లులను సీజ్ చేస్తామన్నారు. తహసీల్దారు నీలకంఠేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ

సాగునీటి వనరుల అభివృద్ధికి చర్యలు

గజపతినగరం, న్యూస్‌టుడే: సాగునీటి వనరులను బాగుచేసి, పొలాలకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. టీవీ ఛానల్, 13 పంతులు కాలువల్లోని 2,500 ఎకరాలకు నీరు అందించేందుకు చంపావతి నదిలో గంగ పోర్టు, చెరువుకు, ప్రభుత్వ గ్రామ మధ్య కట్ట ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. నివేదిక ఇవ్వాలని డీఈ రెడ్డి రామనాయుడును ఆదేశించారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్, మండలాధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నది వద్ద స్థలం పరిశీలిస్తున్న మంత్రి

ప్రతిభలో మేటి.. బహుమతి పట్టి

బొబ్బిలి పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రభా పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎ.హాసిని (8వ తరగతి), ఎస్‌కే పర్వీన్ (10వ తరగతి), ఎస్.ప్రవళ్లిక (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.లక్ష్మణరావ్, ఉపాధ్యాయులు రమేష్, గోపాలకృష్ణ చేతులమీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి

వసూళ్లు వేగవంతం చేయాలి

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలంలో సుమారు రూ.71 లక్షల విద్యుత్తు బిల్లుల బకాయిలు ఉన్నట్లు ఈఈ సురేష్‌బాబు తెలిపారు. వసూళ్లు వేగవంతం చేయాలని విద్యుత్తుశాఖ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం వంగర మండల కేంద్రంలోని విద్యుత్తు ఉపకేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వినియోగదారులతో మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఏఈ సాంబశివరావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

చివర్లో వదిలారు.. చిక్కులు తెచ్చారు

సంతకవిటి మండలంలోని బిల్లాలి- పొనుగుటివలస రహదారి దుస్థితి ఇది. బిల్లాలి- తలతంపర గ్రామాల మధ్య 6 కి.మీల పొడవున రహదారిని నిర్మించేందుకు ఈ ఏడాది మార్చిలో రూ.1.05 కోట్లు మంజూరుచేశారు. పనులు చేశారు. ఇక దారిలో బిల్లాలి- పొనుగుటివలస మధ్య ఉన్న 300 మీటర్ల దారిని మాత్రం బాగు చేయకుండా వదిలేశారు. దీంతో ప్రమాదకరంగా మారింది. సమస్యను పీఐయూ ఏఈ ఆనంద్ వద్ద ప్రస్తావించగా.. నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించామని, విడుదలైన వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, సంతకవిటి

స్థలం లేక.. ఆటలు ఆడలేక

రాజాం పట్టణం పరిధి బుచ్చింపేట లోని పాఠశాలలో క్రీడా ప్రాంగణం లేదు. తరగతులు నిర్వహించేందుకు మాత్రమే అనుకూలంగా ఉండేటట్లు దీన్ని నిర్మించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులకు అవసరమని, స్థలం లేకపోవడంతో పిల్లలు ఆటలకు దూరమవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైదానం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమస్యను ఎంఈవో ప్రవీణ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. ఎవరైనా దాతలు ముందుకొస్తే చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

క్రీడలు, చదువుపై దృష్టిసారించాలి

బొండపల్లి, న్యూస్‌టుడే: యువత క్రీడలు, చదువుపై దృష్టి సారించాలని ఎస్సై యు.మహేష్ అన్నారు. శుక్రవారం గొల్లుపాలెం గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. సాలూరు, రామభద్రపురం, దత్తిరాజేరు, మెరకముడిదాం, మెంటాడ, బొండపల్లి, గంట్యాడ, విజయనగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి మండలాల నుంచి 72 బృందాలు పాల్గొనట్లు తెలిపారు. పి.కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై మహేష్

ఘనంగా వీరబాలల దినోత్సవం

తెర్లాం, న్యూస్‌టుడే: వీరబాలలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో జె.త్రినాథరావు అన్నారు. వీరబాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పెరుమాళి ఆదర్శ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో చిత్రపటాలకు నివాళులర్పించారు. ఔరంగజేబు పాలనను వ్యతిరేకిస్తూ సైన్యంతో పోరాడారని, వారిని సజీవ దహనం చేశారని తెలిపారు. భాజపా జిల్లా ప్రధానకార్యదర్శి వేమికోటి గిరిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● గుర్ల: గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

వాహనం ఢీకొని వృద్ధుడి మృత్యువాత

వంగర, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన వంగర మండలంలో చోటుచేసుకుంది. కొంజరి గ్రామానికి చెందిన చిప్పాడ సింహాచలం (64) వీధి వర్తకుడు. శుక్రవారం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. శ్రీహరిపురం- బాగెమ్మపేట గ్రామాల మధ్య గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది రాజాంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆసుపత్రికి వెళ్లి వాహనం ఢీకొనగా మృతి చెందారు. వాహనం బాగెమ్మపేటకు చెందినదిగా స్థానికులు గుర్తించారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై షేక్ శంకర్ తెలిపారు.



కేసులు తొలగించాలని నిరసన.. బొబ్బిలి: అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో పరిశ్రమల నుంచి వస్తున్న కాలుష్యాన్ని ప్రశ్నించిన ఆందోళనకారులపై సీపీఎం నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం దారుణమని సీపీఎం నాయకులు ఆరోపించారు. శుక్రవారం బొబ్బిలిలో ధర్నా చేపట్టారు. పీడీ యాక్ట్ పెట్టడం విచారకరమని ఎస్.గోపాలం, వాసు తదితరులు అన్నారు.

విద్యార్థులు ధైర్యంగా ఉండాలి

గుర్ల: విద్యార్థుల సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని గుర్ల ఎస్సై పి.నారాయణరావు అన్నారు. కెంబూర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు.

'మద్యం అధిక ధరకు విక్రయిస్తున్నారు'

బొబ్బిలి గ్రామీణం: మద్యం సీసాలు ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారని బొబ్బిలి మండలం పిరిడిలోని మద్యం దుకాణంపై గ్రామానికి చెందిన ఆర్.రవి శుక్రవారం ఎక్సైజ్ సీఐ చిన్నంనాయుడికి ఫిర్యాదు చేశారు. రూ.130 ఉన్న సీసాను రూ.150కి విక్రయిస్తున్నారన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

బాడంగి: పూడివలస గ్రామంలో బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా శుక్రవారం ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆధ్యాత్మికంగా ఉండాలని సూచించారు. సర్పంచి తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

నైపుణ్యాల పరిశీలన

బాడంగి: బాడంగి జడ్పీ ఉన్నత పాఠశాల, టైప్- 4 కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని జిల్లా సమగ్ర శిక్షా అధికారి ఎ.రామారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి, వారి నైపుణ్యాలను పరిశీలించారు. సమస్యలు తెలుసుకున్నారు.

సంఘాలను బలోపేతం చేయాలి

గజపతినగరం: సంఘాలను బలోపేతం చేసేందుకు ఈనారీ సామాజిక కార్యక్రమంతో కలిసికట్టుగా పనిచేయాలని ఏపీఎం నారాయణరావు అన్నారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నారీ సామాజిక కార్యక్రమాలు, గ్రామ సంఘాల సహాయకులు, సీఆర్పీలతో శుక్రవారం గజపతినగరంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

మర్యాదపూర్వక కలయిక

చీపురుపల్లి గ్రామీణం: ఇటీవల ఎన్నికైన చీపురుపల్లి తాలూకా ఏపీఎన్‌జీజీవో కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావును శుక్రవారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యవర్గ అధ్యక్షుడు ఎల్. అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడు టీవీకే లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

రైస్ మిల్లర్లపై ఫిర్యాదు

మెరకముడిదాం: రైతుల వద్ద మిల్లర్లు క్వింటాకు 5 కిలోల ధాన్యం అదనంగా తీసుకుంటున్నారని భైరిపురం రైతులు శుక్రవారం డీటీ టీవీటీర్‌కి నాయుడుకు వినతిపత్రం అందజేశారు. చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

పేదలకు కానుకలు పంపిణీ

బొబ్బిలి: బొబ్బిలిలోని మహారాణిపేట సైంట్ ఆంథోనీ లూథరన్ చర్చిలో క్రిస్మస్ అనంతరం శుక్రవారం కానుకల పంపిణీ నిర్వహించారు. చర్చి డెలిగేట్, కార్యక్రమ ఫౌండేషన్ అధినేత జేసీ రాజు ఆధ్వర్యంలో పలువురు పేదలకు రూ.32 వేల విలువ చేసే దుస్తులు కానుకల రూపంలో అందజేశారు.

వస్త్ర సంచుల వినియోగంతో మేలు

రాజాం: వస్త్ర సంచుల వినియోగించాలని పురపాలిక కమిషనర్ ఎ.రామచంద్రరావు కోరారు. వికాసతరంగిణి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో 300 వస్త్ర సంచులు పంపిణీ చేశారు.

పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

గరివిడి, గుర్ల, న్యూస్‌టుడే: పది విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యంనాయుడు అన్నారు. శుక్రవారం గరివిడి జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. సైన్స్ ప్రయోగశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీశారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం సత్యశ్రీనివాస్ ఉన్నారు. ★ గుర్ల మండలం తెట్టంగి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఎంఈవో భానుప్రకాష్, హెచ్‌ఎం సంగంనాయుడు పాల్గొన్నారు.

గరివిడి: సైన్స్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న డీఈవో

28న వన భోజన మహోత్సవం.. బొబ్బిలి: పట్టణంలోని రాజీగారితోటలో ఈనెల 28న తెలగ కులస్థుల కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించనున్నట్లు రాష్ట్ర తెలగ, కాపు ఐక్యవేదిక పోరాట సమితి రాష్ట్ర ఛైర్మన్ సీహెచ్ ప్రసాదరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బేబీనాయన, ఎంపీ అప్పలనాయుడు, లోకం నాగమాధవి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని తెలగ కులస్థులంతా పాల్గొనాలన్నారు.

భాజపా నాయకుల ర్యాలీ

రాజాం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను నిరసిస్తూ రాజాం పట్టణంలో శుక్రవారం భాజపా నాయకులు ర్యాలీ చేపట్టారు. బొబ్బిలి కూడలి నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించారు. భాజపా నాయకులు కె.నారాయణరావు, మధుసూదనరావు, పి.సత్యనారాయణ గుప్తా, పి.చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల సత్తా

గరివిడి, న్యూస్‌టుడే: విజయనగరం మహారాజ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 22 నుంచి 24 వరకు జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలల ప్రాంతీయ క్రీడా పోటీల్లో గరివిడి అవంతీస్ సెయింట్ థెరెసా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. 24 మంది విద్యార్థులు 12 విభాగాల్లో పతకాలు సాధించారు. షాట్ పుట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, షటిల్ బ్యాడ్మింటన్, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ పోటీల్లో రాణించారు. వారిని ప్రిన్సిపల్ బాలకృష్ణరావు, అధ్యాపకులు శుక్రవారం అభినందించారు.

రహదారి పనుల నాణ్యత పరిశీలన

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన పనుల నాణ్యతను ఇంజినీరింగ్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. కూనాయవలస, సోమిదవలస గ్రామాల్లో ఇటీవల చేపట్టిన సిమెంటు రహదారులు, కాలువల పనులను నాణ్యతా విభాగం డీఈఈ ఏఈ లక్ష్మణరావు, శ్రీనివాసరావు తనిఖీ చేశారు. నాణ్యత కొరవడితే బిల్లుల చెల్లింపులకు ఆటంకాలు ఏర్పడతాయని స్పష్టం చేశారు. మండల ఇంజినీరింగ్ అధికారి వి.సత్యనారాయణ ఉన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో మండల ప్రధాన కేంద్రాల్లో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కళా వెంకటరావు తెలిపారు. చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.

తాగునీటి సదుపాయం కల్పించాలి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: పెదమానాపురం సంతలో తాగునీటి సదుపాయం కల్పించాలని వాహన తనిఖీ సహాయ అధికారిణి ఉష అన్నారు. ప్రతివారం సంత నిర్వహణకు అనుమతుల పునరుద్ధరణకు శుక్రవారం సంతశాలలో సమావేశమయ్యారు. ప్రతి వారం వ్యాపార లావాదేవీలు ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులకు తెలియజేయాలని ఈఓపీఆర్డీ మన్మథరావు తెలిపారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని బాధ్యత నిర్వాహకులదేనన్నారు. పంచాయతీ కార్యదర్శి సత్యవతి ఉన్నారు.

ఆగుతూ.. సాగుతూ..!

న్యూస్‌టుడే- రాజాం

రాజాం పురపాలికలో కొలిక్కిరాని అభివృద్ధి పనులు

రాజాం పట్టణంలో అభివృద్ధి పనులు కొలిక్కి రావడం లేదు. బకాయిల్లో రూ.కోట్లు నిలుపున్నట్లు చెబుతున్నారు. వినియోగించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు ఉత్సాహం చూపడం లేదు. టెండర్లు పిలిస్తే.. పనులు దక్కించుకున్నా వారు పనులు మొదలు పెట్టేందుకు ముందుకు రావడంలేదు. దీంతో పురపాలక పరిధిలో ఏకంగా 70 వరకు పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ రహదారులు, కాలువలకు సంబంధించినవే. సాధారణ, ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.4.50 కోట్ల వరకు ఖర్చు చేయాల్సి ఉంది.

పట్టణంలోని వనం వద్ద రహదారి దుస్థితి

రూ.3.10 కోట్లు బకాయిలు..

పట్టణంలో గుత్తేదారులకు రూ.3.10 కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉందని గుర్తించారు. మూడేళ్లుగా కొందరు గుత్తేదారులకు బకాయిలు ఉన్నాయి. గాంధీనగర్‌లో 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.13 లక్షలతో సీసీ రోడ్డు పూర్తిచేశారు.. ఇంతవరకు చెల్లింపులు జరగలేదు. రెండింటికి గానూ జనరల్ ఫండ్‌ నుంచి సీఎఫ్‌ఎంఎస్ నుంచి నిధి పోర్టల్‌కు మార్చాక చెల్లింపు మరింత ఆలస్యం అవుతుంది.

అన్నీ పూర్తి చేస్తాం..

పట్టణంలో 100 పనులకు 30 వరకు పూర్తి చేశాం. ఇకపైన్ని పురోగతిలో ఉన్నాయి. మిగిలినవి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. బిల్లులు మంజూరు చేయాలని గుత్తేదారులు ఒత్తిడి తెస్తున్నారు. వారిని సముదాయించి పనులు చేయిస్తున్నాం. సంక్రాంతికి మంజూరయ్యే అవకాశం ఉంది. - అకురాతి రామచంద్రరావు, కమిషనర్

ముందుకురాని గుత్తేదారులు..

● ఈశ్వరనారాయణ కాలనీ అయిదో లైనులో రూ.2.50 లక్షలతో కాలువ, పోలిపేట ప్రధాన రహదారిలో కోవెలదీటి నుంచి ఎస్సీ కాలనీ కూడలి వరకు రూ.4 లక్షలతో చేపట్టాల్సిన రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ● బుచ్చింపేటలో మూడు కాలువల నిర్మాణాలకు టెండర్లు దక్కించుకున్నా.. పనులు చేసేందుకు ముందుకు రాలేదు. ● కొండంపేటలో కాలువలు, రహదారులు రెండింటికీ నిధులిచ్చినా పనులు చేయలేదు. ● బుచ్చెంపేటలో రూ.8.20 లక్షలతో రహదారి పనులు చేయాల్సి ఉండగా.. ప్రారంభించలేదు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.E.P. 10/2022, O.S. 11/2020

Between:

అల్లు శ్రీనివాసరావు ....D.Hr

And

పెంకి ఎరుకులు ....J.Dr

పై నెంబరు అమలులో అమలు మొత్తము యిందలి జడ్జిమెంట్ డెటార్ వద్ద రాబట్టు నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు దాఖలు ఆస్తిని వేలం వేయుటకు యిందు మూలముగా యిందలి డిక్రీ హోల్డర్ దాఖలు చేసినందున సదరు అమలులో షెడ్యూల్ ఆస్తిని తే. 22-01-2026దీ ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి సందు బహిరంగ వేలం వెయబడును. కావున ఆసక్తి కలవారు హాజరై వేలం ఇష్తహార్ షరతులకు లోబడి పాడుకోగలరు.

వేలం షెడ్యూలు ఆస్తి: District: Vizianagaram, Sb-Division Bobbili, Village and Municipality: Bobbili, Ward No: 5, Block No. 17. TS. No: 331/1PB Street: Davala Street, Situated in Eastern row leading to Patha Bobbili. Assessment No. 3540(Old). Assessment No: 1090001490 (New), Ground floor door no: 17-69, 17-70, First floor door No: 17-125, SC Nos: 3420,10659.

Nature of property: RCC Slabbed house with 1st floor. Tin sheeted house situated in back side including well with current motor connected to it with drainage channel.

Measurements: East to West Southern pole: 48 feet 8 inches (14.824 Meters), **East to West northern Pole:** 51 feet 8 inches (15.738 Meters), **North to South:** 26 feet (7.922 Meters). **Total Extent:** 144.90 Square Yards (121.15 Square Meters),

Plinth Area Measurements:

1) Ground Floor R.C.C Slabbed house : East to West: 35 feet 6 inches, **North to South:** 26 feet, **Total Extent:** 923 Square feet.

1) RCC Lavatory and Bath room : East to West: 4 feet, **North to South:** 5 feet 9 inches, **Total Extent:** 23 Square feet.

2) Tin sheeted house : Measurements: East to West: 11 feet 9 inches, **North to South:** 13 feet, **Total Extent:** 152.75 Square feet.

3) RCC 1st Floor : measurements: East to West: 37 feet 3 inches, **North to South:** 27 feet 9 inches, **Total Extent:** 1,033.68 Square feet.

Total Boundaries: East: 1 feet vacant site left by Mugada Ratnam before their house, **South:** Vacant site of Thota Venkata Ramanamma and Madhusudhana Rao, **West:** Davala Street Road and Drainage channel, **North:** 4 feet width of road with drainage channel.

Value of Decree Holder: Rs. 30,00,000

Amin Value: Rs. 30,00,000

As per the orders of the Honourable Senior Civil Judge.

From: **GANTI GOPALA KRISHNA SHARMA**
Advocate for the Decree holder,
BOBBILI. Cell No: **94401 92234**

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

గోదాదేవికి పూలంగి సేవ

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా నగరంలోని వివేకానందకాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి శుక్రవారం పూలంగి సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పీసపాటి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళులు

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గురుప్రసాద్ తదితరులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు నిత్య స్ఫూర్తిదాయకులని, నేటితరం యువత ఆయన బాటలో నడవాలని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ డీన్ ఆచార్య శరత్ చంద్రబాబు పిలుపునిచ్చారు. నగరంలోని గీతాంజలి పాఠశాలలో తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గురుప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమైక్య తెలుగు దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాములు ఆదర్శప్రాయుడని, త్యాగమూర్తని కొనియాడారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. గిరిజన విశ్వవిద్యాలయ పరిపాలన అధికారి సూర్యనారాయణ, నాలుగెస్సుల రాజు, గీతాంజలి శ్రీనివాస్, కన్నయ్య, గోపాలరావు, జక్కు రామకృష్ణ, డిమ్స్ రాజు, సుభద్ర పాల్గొన్నారు.

ఎట్టకేలకు కదిలిన యంత్రాంగం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరంలోని గురజాడ వెంకటఅప్పారావు స్వగృహ భవనం ఆధునీకరణ పనుల్లో ఎట్టకేలకు కదలిక వచ్చింది. గురజాడ వారసులు ఇందిర, ప్రసాద్ రెండు రోజుల కిందట మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఆయన కలెక్టర్ రాంసుందర్‌రెడ్డితో పాటు నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడారు. బాగు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో శుక్రవారం ఇంజినీరింగ్ సిబ్బంది వచ్చి గదుల కొలతలు తీసుకున్నారు.

కొలతలు తీసుకున్న ఇంజినీరింగ్ అధికారులు

స్వచ్ఛత సాధిద్దాం.. ర్యాంకులు కొట్టేద్దాం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

ఇటీవల ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్, సీడీఎంఏ అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో 'స్వచ్ఛ సర్వేక్షణ్-2025-26'లో రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కంటే ఎక్కువ ర్యాంకులు సాధించాలని దిశానిర్దేశం చేశారు. దీంతో నగరపాలక అధికారులు ఉత్తమ ర్యాంకులు సాధించేలా చర్యలు చేపడుతున్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు ఏటా రూ.30 కోట్లు వ్యయం చేస్తున్నారు.

12,500 మార్కులకు..

ఈ సారి స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 12,500 మార్కులకు ఉంటుందని అధికారులు చెప్పారు. ఓడీఎఫ్, గార్బేజ్ ఫ్రీ సిటీకి వెయ్యి చొప్పున, క్షేత్రస్థాయి పరిశీలన, సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌కు 10,500 మార్కులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఇబ్బందులూ ఉన్నాయి..

మురుగుశుద్ధి కర్మాగారం నిర్మాణం జరగకపోవడం, సెప్టిక్ మేనేజ్‌మెంట్ విధానం అమలు కాకపోవడంవల్ల మార్కులు కోల్పోవచ్చు. యూరినల్స్, సామాజిక మరుగుదొడ్లను అందుబాటులోనికి తీసుకురావాల్సి ఉంది.

ఇంటింటా చెత్త సేకరిస్తున్న కార్మికుడు

2020 నుంచి ర్యాంకుల వివరాలు..

సంవత్సరం	రాష్ట్ర	జాతీయ
2020	15	256
2021	05	113
2022	18	256
2023	07	226
2024	11	256

ఇలా మెరుగు..

ఇటీవల కొత్త వాహనాలు, పరికరాలు సమకూర్చారు. ★ 98 డంపర్ బిన్‌లు కొనుగోలు, రెండు స్వీపింగ్ మిషన్లు వచ్చాయి. ★ ప్లాస్టిక్ నిషేధం అమలు, వ్యర్థాల తొలగింపు, వాహనాలతో తరలింపు ★ పుష్‌కార్టులు, వీల్‌బారోస్ వినియోగం ★ 8 ట్రాక్టర్లు, 2 కాంపాక్టర్ వాహనాల నిర్వహణకు కౌన్సిల్ ఆమోదం ★ 42 సామాజిక మరుగుదొడ్ల వినియోగం ★ ఐవీఆర్ఎస్ సర్వేలో అడిగిన ప్రశ్నలకు ముప్పావంతు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ★ రోజూ 124 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా, 119 మె.ట. విద్యుత్తు ఉత్పత్తికి వినియోగిస్తున్నారు.

చర్యలు చేపడుతున్నాం..

ఈసర్వే 2026 మార్చిలో జరగనుంది. ఈ సారి మెరుగైన ర్యాంకు సాధనకు కృషి చేస్తున్నాం. ప్రజలను భాగస్వాములు చేస్తాం. తడి, పొడి చెత్త వేరు చేయడం, ఎరువుల తయారీ, మిద్దె పంటలను ప్రోత్సహిస్తాం. మరుగుదొడ్ల వినియోగంపై దృష్టిసారించాం.

– పి.నల్లనయ్య, కమిషనర్

తెరపై ఈనాడు

★ ఎస్విఎస్: **ఛాంపియన్** ★ శ్రీకృష్ణ: **ఈషా** ★ ఆదిత్య: **దండోరా** ★ లీలామహల్: **వృషభం** ★ రంజనీ స్క్రీన్- 1: **ఛాంపియన్, అవతార్** ★ శివరంజనీ స్క్రీన్-2: **వృషభం, అఖండ 2, అనకొండ** ★ హిమగిరి: **శంబాల** ★ సప్తగిరి: **అఖండ 2** – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

రూ.1.80 కోట్లతో తారురోడ్డు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: తలారి నుంచి దాసుళ్ల పాలెం మీదుగా గొల్జాం కూడలి వరకు, గేదెలవానిపాలెం, వేచలపువానిపాలెం, అలమండ, భీమాళి చేరుకునే రహదారి గుంతలతో అధ్వానంగా మారింది. వీటిపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు వెలువడ్డాయి. స్పందించిన అధికారులు 3.7 కి.మీ. రోడ్డు నిర్మాణానికి నాబార్డు ద్వారా రూ.1.80 కోట్లు మంజూరవడంతో పనులు ప్రారంభించారు. చివరి దశలో ఉన్నాయి.

వెలుగులొచ్చాయ్..: శృంగవరపుకోట: పట్టణంలోని పుణ్యగిరి రోడ్డు నుంచి జగనన్న కాలనీకి వెళ్లే రోడ్డులో కొన్నాళ్లు వీధి దీపాలు వెలగక స్థానికులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై స్థానికులు 'ఈనాడు, మేమున్నాం మీకు తోడుగా'కు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ ఈవో చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన శుక్రవారం వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.

కాలమానిని ఆవిష్కరణ

విజయనగరం పట్టణం: నగరానికి చెందిన గ్రీన్ క్లైమేట్ టీం ముద్రించిన కాలమానిని నగర పాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అదనపు కమిషనర్ ఖజానారావు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు ప్రారంభం.. జామి: లక్ష్మీపురంలో రక్షిత మంచి నీటి పథకం నీటి ట్యాంకును మండల పరిషత్తు నిధులతో బాగు చేశారు. శుక్రవారం దీనిని మండల జడ్పీటీసీ గొర్లె సరయు, ఎంపీపీ సబ్బవరపు అరుణ ప్రారంభించారు.

400 మందికి వైద్య సేవలు

జగదీష్‌కు చెక్కు అందిస్తున్న విజయశ్రీ కుటుంబ సభ్యులు

కొత్తవలస, న్యూస్‌టుడే: మంగళపాలెం శ్రీగురుదేవ ఆసుపత్రి ప్రాంగణంలోని డా.విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 400 మందికి పరీక్షలు చేసి మందులు అందించినట్లు శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ తెలిపారు. ఆసుపత్రి సభ్యులు యు.వి.రాజు, విజయశ్రీ కుటుంబ సభ్యులు రూ.లక్ష చెక్కును జగదీష్ కుమార్‌కి అందజేశారు. ట్రస్ట్ వైస్ ఛైర్మన్, ఆసుపత్రి ఎండీ డా.వి.ఫణీంద్ర, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణాన్ని తొలగించాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఎత్తు వంతెన సమీపంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫాల్‌ను తొలగించాలని అయ్యన్నపేటకు చెందిన నడిపేన సూర్యారావు కోరారు. శుక్రవారం నగరంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే అదితి గజపతిరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. సిగ్నల్ సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ★ గుంకలాంలో వేసిన లేఅవుట్‌తో తమ పొలాలకు నీరు రావడం లేదని పలువురు ఫిర్యాదు చేశారు ★ ఓటర్లు పెరిగినందున వైఎస్సార్ నగర్ కాలనీని 50వ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సూర్యారావు

ఒకే పంచాయతీగా విలీనానికి తీర్మానం

గ్రామసభలో పాల్గొన్న గ్రామస్థులు

కొత్తవలస, లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కొత్తవలస, లక్కవరపుకోట మండలాల్లో ఉన్న కోనమసివానిపాలెం గ్రామాన్ని ఒకే పంచాయతీగా విలీనం చేసి కొత్తవలసలో చేర్చేందుకు గ్రామస్థులు శుక్రవారం తీర్మానం చేశారు. ఈ మేరకు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఎల్.కోట మండలంలో కోనమసివానిపాలెం పంచాయతీగా సగభాగం, కొత్తవలస మండలంలో దేవాడ పంచాయతీగా మరికొంత భాగం ఉంది. దీంతో అభివృద్ధికి, పథకాల అమలుకు ఇబ్బందులు ఏర్పడుతుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. సర్పంచి బండా కృష్ణవేణి, మాజీ సర్పంచులు రాపర్తి కృష్ణ, సత్యనారాయణ, దేవాడ ఉప సర్పంచి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

ఘనంగా వీర్ బాల దివస్

నెల్లిమర్ల, కంటోన్మెంట్: నెల్లిమర్ల ఆదిత్య పాఠశాల వద్ద శుక్రవారం వీర బాల దివస్ నిర్వహించారు. సిక్కుల గురువు గురు గోవింద్‌సింగ్ కుమారుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు పాకలపాటి రాజేష్ వర్మ తెలిపారు. మండలాధ్యక్షుడు మైపాడ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. భాజపా విజయనగరం తూర్పు మండల అధ్యక్షుడు జమ్ము రాంబాబు ఆధ్వర్యంలో నగరంలోని చలపతి పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు.

వేడుకల్లో పాల్గొన్న భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ తదితరులు

సమస్యల పరిష్కారానికి కృషి

అర్జీలను స్వీకరిస్తున్న బంగారురాజు

భోగాపురం, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారురాజు అన్నారు. శుక్రవారం పోలిపల్లిలో ఆయన స్వగృహంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రత్యేక పంచాయతీలు, సీఎంఆర్ఎఫ్, కాలువలు, రహదారులు, తాగునీటి సమస్యలపై వినతులు వచ్చాయి. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, అప్పలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితులే చంపేశారు

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం ప్రాంతంలో ఇటీవల జరిగిన హత్య కేసును పరవాడ పోలీసులు ఛేదించారు. డీఎస్పీ విష్ణుస్వరూప్ వివరాల ప్రకారం.. పెద్దినాయుడుపాలెంకు చెందిన ఈగల వెంకునాయుడు(40) కూర్మన్నపాలెంలో జిమ్ కోచ్‌గా పనిచేసేవాడు. ఈనెల 23న అర్ధరాత్రి బయటకు వెళ్లి, మర్నాడు ఇంటికి సమీపంలో ఉన్న లేఅవుట్‌లో విగతజీవిగా కనిపించాడు. వ్యభిచారం వ్యవహారంలో గొడవలు రావడంతో శనివాడ గ్రామానికి చెందిన దాసరి తేజస్వి అలియాస్ తేజ(28), కె.దేముడునాయుడు(27) కక్ష పెంచుకున్నారు. తోటి అనుచరులైన మరో అయిదుగురితో కలిసి బండరాయితో చంపేశారు. నిందితుల్లో విజయనగరం జిల్లా ఎస్.కోటకు చెందిన గొల్లు దినేష్‌కుమార్(37) ఉన్నాడు. సీసీ పుటేజీల ఆధారంగా గుర్తించి, ఏడుగురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

అయ్యన్నపేట: నగరంలోని రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని జీఆర్‌పీ హెచ్‌సీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. గులాబీ రంగు పూల చొక్కా, నీలం రంగు ఫ్యాంట్ ధరించిన వ్యక్తి స్పృహ తప్పిపడిపోయాడు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడన్నారు. ఆచూకీ తెలిసిన వారు 94906 17089ను సంప్రదించాలన్నారు.

చోరీ సొత్తు స్వాధీనం

లక్కవరపుకోట: మండల పరిధిలో చోటుచేసుకున్న చోరీ ఘటనలకు సంబంధించి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.కోట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఎల్.అప్పలనాయుడు, ఎస్సై నవీన్‌పడాల్ తెలిపారు. 12 తులాలు బంగారు ఆభరణాలు, 10 తులాల పట్టీలు స్వాధీనం చేసుకుని, విశాఖ జిల్లా పెందుర్తి మండలం కోట్నీవానిపాలేనికి చెందిన ఉప్పులూరి ఉదయభాస్కర్ (బాలు), విశాఖకు చెందిన చిరత శివలను అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరిపై ఇప్పటికే పలు జిల్లాల్లో దొంగతనం కేసులు నమోదయ్యాయన్నారు.

ఆటో నుంచి జారిపడి తీవ్ర గాయాలు

శృంగవరపుకోట: బొడ్డవర గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ్ గురువారం కుమార్తెను ఆసుపత్రికి తీసుకెళ్తున్నాడు. పందిరప్పన్న కూడలి సమీపంలో ప్రమాదవశాత్తు అందులో నుంచి జారి కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయమవ్వడంతో స్థానిక ప్రాంతీయాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి వినతులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగులు శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుకు వినతిపత్రాలు అందజేశారు. తొలగించిన ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమకు జీతాలు పెంచాలన్నారు. భవ్య యాజమాన్య వేధింపులను అరికట్టాలన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపిక

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ఈనెల 27 నుంచి బాపట్లలో మూడు రోజుల పాటు జరగనున్న జాతీయ స్థాయి యోగా పోటీలకు రాష్ట్రం తరఫున మండలానికి వై.దినేష్ కార్తికేయ, శివకుమార్ ఎంపికైనట్లు జిల్లా యోగా ఫెడరేషన్ అధ్యక్షుడు బూర్లె శ్రీధర్ అన్నారు. వీరిని విజయనగరంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. యోగా ఉపాధ్యాయులు సంతోషి భారతి, పైడిరాజు అభినందనలు తెలిపారు.

ఎంపికైనవారిని అభినందిస్తున్న యోగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్

క్రీడాకారుడికి అభినందన

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఇటీవల దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ యూత్ ఏషియన్ పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన పొట్నూరు ప్రేమ్‌చంద్‌ను ఎస్.కోటలో శుక్రవారం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అభినందించారు. వేపాడ మండలం రామస్వామిపేటకు చెందిన ప్రేమ్‌చంద్ సింగిల్స్ విభాగంలో పతకం దక్కించుకున్నాడు. శిక్షకులు ఉదయ్‌భాస్కర్, నవీన్‌కుమార్‌లను దుశ్శాలువలతో సత్కరించారు.

ప్రేమ్‌చంద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

అంతర కళాశాలల అథ్లెటిక్స్‌లో పతకాలు

విద్యావిభాగం, న్యూస్‌టుడే: అంతర పాలిటెక్నికల్ కళాశాలల క్రీడా పోటీల్లో సీతం పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు కె.దీక్ష, జి.పవన్ కుమార్ అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించారు. బాల్‌బ్యాడ్మింటన్‌లో క్రీడాకారుల బృందం మూడో స్థానంలో నిలిచింది. శుక్రవారం విద్యార్థులను కళాశాలలో యాజమాన్య ప్రతినిధులు అభినందించారు.

కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: యూటీఎఫ్ నెల్లిమర్ల మండల కార్యవర్గ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవమైంది. గౌరవ అధ్యక్షుడిగా గాడు పరమేశ్వరరావు, అధ్యక్షుడిగా మద్దిల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జీపీ నాయుడు, సహాధ్యక్షులుగా ఎస్.రాజేంద్రప్రసాద్, ఆర్.చంద్రకళ, కోశాధికారిగా ఎస్.చలపతిరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బి.రామారావు, సీపీఎస్ కన్వీనర్‌గా కె.సత్తిబాబు ఎన్నికయ్యారు. వీరిని జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు పి.త్రినాథ్, పి.వాసుదేవరావు అభినందించారు.

యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రమణ

కంటోన్మెంట్: భాజపా జిల్లా యువ మోర్చా అధ్యక్షుడిగా రాజాన రమణ నియమితులయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ శుక్రవారం నగరంలోని నియామకపత్రాన్ని అందజేశారు.

28న ఆత్మీయ సదస్సు

అయ్యన్నపేట: నగరంలోని ధర్మపురి రోడ్డులో ఉన్న వసంత విహార్‌లో ఈనెల 28న తెలగ కుల స్థుల ఆత్మీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఉత్తరాంధ్ర తెలగ సంఘం అధ్యక్షుడు మురళి తెలిపారు. శుక్రవారం నగరంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు.

జనసేనలోకి జమ్ము శ్రీను

అయ్యన్నపేట: వైకాపా విజయనగరం మండల మాజీ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు(జమ్ము శ్రీను), ఆయన కుమార్తె, వ్యవసాయ కమిటీ ఛైర్‌పర్సన్ శశి భార్గవి జనసేన పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నగరంలో శ్రీను విలేకర్లతో మాట్లాడారు.

నేడు ప్రజాదర్బార్

ఎల్.కోట: మండలంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇద్దరు మంత్రుల రాక

కొత్తవలస: మంగళపాలెం శ్రీగురుదేవ ఆసుపత్రి ప్రాంగణంలోని డా.విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవానికి శనివారం రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, జి.సంధ్యారాణి, ప్రముఖులు హాజరవుతున్నారని ట్రస్టు ఛైర్మన్ జగదీష్ కుమార్, సంస్థ ఛైర్మన్ యు.వి.రాజు తెలిపారు.

బారికేడ్లు అందజేత

ఎస్.కోట: స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నివారణకు క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ ఆరు బారికేడ్లను శుక్రవారం సీఐ వి.నారాయణమూర్తికి అందించారు. సీఎస్ఆర్ కింద వీటిని అందజేసినట్లు కంపెనీ విశాఖ డివిజనల్ మేనేజరు వెంకటరమణ తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

జరజాపుపేట(నెల్లిమర్ల): జరజాపుపేటలో క్రిస్మస్ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఫాదర్ కిరణ్‌కుమార్ దుప్పట్లు అందజేశారు. ఎస్.కోట: బొడ్డవరకు చెందిన సన్నిబాబు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు 100 మంది గిరిజనులకు రగ్గులు పంపిణీ చేశారు.

సమస్యల నడుమ.. చదువులెలా?

పట్టణంలోని 33వ డివిజన్ పరిధిలో నాగోజీపేట లార్డ్ కిచనర్ నగరపాలికలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పాఠశాలలో పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. మరుగుదొడ్లు దారుణంగా ఉన్నాయి. వాడుకనీరు ఆవరణలో నిలిచిపోతుంది. సరైన వంట గది లేక నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ★ బాలాజీనగర్‌లో కాలువలపైన పలకలు పాడయ్యాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పాదచారులు, వాహనచోదకులు భయాందోళనకు గురవుతున్నారు. వేంకటేశ్వరస్వామి ఆలయం పక్కన కూడా ఇదే పరిస్థితి నెలకొనడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చర్యలు తీసుకుంటామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. పాఠశాల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎంఈవో లలితకుమారి అన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

గోడు పట్టదు.. కష్టం తీరదు

పట్టణంలోని 29వ డివిజన్ పరిధిలో సమస్యలు తిష్ఠ వేశాయి. టీసీఎల్, శ్రీనివాసనగర్, ఎస్వీఎన్ నగర్‌లలో తాగునీటి సమస్య వేధిస్తోంది. ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు. శ్రీనివాసనగర్‌లో డ్రైనేజీ సక్రమంగా లేకపోవడంతో కుక్కలు, పందులు విపరీతంగా ఉంటున్నాయి. అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు సక్రమంగా పనిచేయడం లేదని వాపోతున్నారు. ఆర్చి నుంచి చివరి వరకు రహదారి పనులు చేయాలని, టౌన్‌సెంటర్ లేఅవుట్ నారాయణ కళాశాల వెనుకనున్న చెరువును శుభ్రం చేయాలని కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

అంగన్‌వాడీల సేవలు అభినందనీయం

భోగాపురం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు అభినందనీయమని, వారిని సాంకేతికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. శుక్రవారం భోగాపురం మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో కార్యకర్తలకు 5జీ స్మార్ట్‌ఫోన్‌లు పంపిణీ చేశారు. ప్రధాన అంగన్‌వాడీలుగా ఉద్యోగోన్నతి పొందిన మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు. ఐసీడీఎస్ సీడీపీవో లావణ్య, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణులు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవి

నైపుణ్యాలే విజయానికి మార్గం

భోగాపురం, న్యూస్‌టుడే: అవంతి కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం గ్యాన్-2కె25 శుక్రవారం ముగిసింది. మాజీ మంత్రి, అవంతి విద్యాసంస్థల ఛైర్మన్ అవంతి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను తిలకించారు. ఆయన మాట్లాడుతూ కష్టపడి నేర్చుకుంటేనే లక్ష్యాలు సాధ్యమవుతాయన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.2లక్షలు వరకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు తగవు

అయ్యన్నపేట, నెల్లిమర్ల, భోగాపురం, ఎస్.కోట: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు తగవని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. నగరంలోని కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఉపాధి హామీ పథకం పేరును రద్దు చేసి, కొత్త చట్టాన్ని తీసుకురావడం తగదన్నారు. నాయకులు ఎస్.రంగరాజు, బి.రమణమ్మ, బి.పావని, ఎన్.నాగభూషణం, పి.అప్పలరాజు, బి.వాసు, సుమన్ తదితరులు పాల్గొన్నారు. ★ భోగాపురం, నెల్లిమర్ల, ఎస్.కోటలోనూ నాయకులు కొత్త చట్టాన్ని వ్యతిరేకిస్తూ కార్యక్రమాలు నిర్వహించారు.

జెండాను ఆవిష్కరిస్తున్న ఒమ్మి రమణ తదితరులు

సూరిబాబు సేవలు చిరస్మరణీయం

సూరిబాబు విగ్రహానికి పూలమాల వేస్తున్న రామారావు తదితరులు

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: నల్లి సూరిబాబు సేవలు చిరస్మరణీయమని నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా శుక్రవారం జరజాపుపేటలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాకారులను ప్రోత్సహించేందుకు నేషనల్ ఆర్ట్స్ సమాజాన్ని స్థాపించారని చెప్పారు. మద్దిల సన్యాసిరావు, అవనాపు సత్యనారాయణ, నల్లి చంద్రశేఖర్, ఎం.ఎం.నాయుడు, సత్యవతి, వాసు, రాజశేఖర్, శ్రీను, నారాయణమూర్తి, వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu

రూ.100 కోట్లు రావాలి అప్పుడు భవనాలవ్వాలి!

అసంపూర్తిగా మహిళా సమాఖ్య కేంద్రాలు

భీమవరం మండలం చినఅమిరంలో రూ.25 లక్షలతో చేపట్టిన మండల మహిళా సమాఖ్య భవనం ఇది. సుమారు ఐదేళ్ల కిందట పనులు మొదలు పెట్టారు. నిధులు విడుదల కాకపోవడంతో ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి.

గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి.. పల్లెల్లోనూ రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వ్యయంతో భవనాల నిర్మాణం చేపట్టారు. 2019 సాధారణ ఎన్నికల అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిపివేశారు. దీంతో మెజార్టీ భవనాలు పునాది, పిల్లర్ల దశలో ఆగిపోయాయి. దీంతో మహిళలు సమావేశాలు నిర్వహించుకునేందుకు చోటు లేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

పాలకోడేరు, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే

డ్వాక్రా మహిళలు సమావేశాలు, శిక్షణ తరగతులు నిర్వహించుకునేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రతి మండలంలో మండల, గ్రామ మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి నాంది పలికారు.

ఉమ్మడి జిల్లాలో 2017-19 సంవత్సరంలో సుమారు 35 భవన నిర్మాణాలు చేపట్టారు. ఒక్కో మండల భవనానికి ఉపాధి హామీ పథకం నిధులు రూ.20 లక్షలు, డీఆర్‌డీఏ నిధులు రూ.20 లక్షలు కేటాయించారు. అప్పట్లో ఉపాధి హామీ పథకం నిధులు విడుదల చేయడంతో ప్రతిచోటా శ్లాబు దశ వరకు పనులు చేశారు. డీఆర్‌డీఏ నిధులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి.

ఆచంటలో 2018లో సుమారు రూ.40 లక్షల వ్యయంతో భవన నిర్మాణం చేపట్టారు. సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో మధ్యలోనే గుత్తేదారుడు చేతులెత్తేశారు. దీంతో శ్లాబు దశలోనే పనులు నిలిచిపోగా భవనం లోపల పశువులను కట్టివేయడంతో గోడలు, నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

ధాన్యం బకాయిలు

గతంలో ధాన్యం కొనుగోలు బాధ్యతలను గ్రామ మహిళా సమాఖ్య సంఘాలకు అప్పగించారు. పౌర సరఫరాల శాఖ నుంచి వీటికి వచ్చిన కమీషన్ సొమ్ము నుంచి డీఆర్‌డీఏ ద్వారా భవన నిర్మాణాలకు చెల్లించాల్సి ఉంది. అప్పట్లో సుమారు రెండు సంవత్సరాలకు రూ.100 కోట్ల వరకూ నిలిచిపోయింది. దీంతో నిర్మాణ పనులు ఆపేశారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా

ధాన్యం కొనుగోలు కమీషన్ సొమ్ములతో భవన నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉంది. ఇటీవలే బకాయిల గురించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. నిధులు రాగానే అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలను పూర్తి చేస్తాం. - **వేణుగోపాల్, పీడీ, డీఆర్‌డీఏ, భీమవరం**

పద్మావతికి లక్ష గాజుల అలంకరణ

ధనుర్మాసం వేడుకల్లో భాగంగా భీమవరంలోని డీఎన్ఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పద్మావతీ అమ్మవారిని సుమారు లక్ష గాజులతో నేత్రపర్వంగా అలంకరించి శుక్రవారం రాత్రి భక్తులకు దర్శనం కల్పించారు. - **న్యూస్‌టుడే, భీమవరం ఆధ్యాత్మికం**

క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు క్షత్రియ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (27 డిసెంబరు 2025, శనివారం), రేపు (28 డిసెంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

దివ్యాంగులకు అండగా.. చేయూత మెండుగా..

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే

జన్యుపరమైన, ఇతర కారణాలతో వైకల్యం బారిన పడి జీవిస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వం చేయూతనిస్తోంది. వీరి ఉన్నతికి వివిధ రకాల పథకాలు అమలు చేస్తోంది. వృద్ధులు, హిజ్రాలకూ కొండంత భరోసా కల్పిస్తోంది. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, వాటిని అర్హులు ఎలా పొందాలో ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడీ బి.రామ్ కుమార్ తెలియజేశారు.

'న్యూస్‌టుడే'తో ఏడీ రామ్‌కుమార్

వినికిడి పరికరాలు

బధిరులకు వినికిడి యంత్రాలు, ఇంటర్ ఉత్తీర్ణులై ఉద్యోగం చేసే వారికి స్మార్ట్‌ఫోన్లు అందజేస్తారు. 60 ఏళ్లు పైబడిన వారికి చేతికర్రలిస్తారు. 70 శాతం కంటే ఎక్కువ వైకల్యమున్న వారికి మూడు చక్రాల సైకిళ్లు, చక్రాల కుర్చీలు పంపిణీ చేస్తారు. అర్హులు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

● హిజ్రాలకూ గుర్తింపు కార్డులు జారీ చేస్తారు. దరఖాస్తుదారుల్లో అర్హుల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్డు పొందిన హిజ్రాలు ప్రభుత్వ పింఛను పొందేందుకు అవకాశం ఉంటుంది. వీరికి ఇతర పథకాలు కూడా వర్తిస్తాయి.

మోటారు సైకిళ్ల అందజేత

80 శాతం వైకల్యం, ఉద్యోగం చేస్తున్న వారికి మోటారు సైకిళ్లు అందిస్తారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై 18-40 ఏళ్ల వయసు ఉండాలి. అర్హులు www.apdadascac.in వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చు. జిల్లాకు మంజూరు చేసిన మోటారు సైకిళ్లలో 50 శాతం పురుషులు, మరో 50 శాతం మహిళలకు ఇస్తారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, ఆపై కోర్సులు చదివే దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇస్తారు. వీరు కళాశాలలో రెగ్యులర్ తరగతులకు హాజరవుతుంటారు. అర్హులు గ్రామ/వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

2025-26లో అందజేసిన వివరాలిలా..

విభాగం	ఉపకరణాలు	విలువ(రూ.లక్షల్లో)
స్మార్ట్ ఫోన్లు	23	3.45
ల్యాప్‌టాప్‌లు	16	7.20
డైజీ ప్లేయర్లు	5	0.25
అంధుల చేతికర్రలు	20	0.10
వృద్ధుల చేతికర్రలు	47	0.23

దారి ఎత్తున.. ప్రమాదం అంచున

ఈ చిత్రం చూడండి. ఎంత ప్రమాదకరంగా ఉందో.. అదీ కీలకమైన వాణిజ్య కేంద్రం తాడేపల్లిగూడెం, జిల్లా కేంద్రం భీమవరం రోడ్డులో పెంటపాడు దగ్గర ఉంది. రహదారులు అభివృద్ధి చేస్తున్న అధికారులు వాటికి అంచులు నిర్మించడం లేదు. పైగా అక్కడే పెద్ద మురుగు కాలువ కూడా ఉంది. దీంతో ఇలా ప్రమాదకరంగా కనిపిస్తోంది. వాహన చోదకులు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా డ్రెయినేజీలో పడి ప్రాణాలు కోల్పోవాల్సిందే. రాత్రి పూట ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. - **న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం టూటౌన్**

పల్లెవించని పుష్కరిణి..!

గ్రామాల్లో కానరాని ఉద్యానాలు

పాలకొల్లు, యలమంచిలి, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 'పల్లె పుష్కరిణి' పేరిట గ్రామాల్లో చెరువులను అభివృద్ధి చేయాలని గతేడాది సంకల్పించారు. మండలానికి ఒకటి లేదా రెండు చొప్పున చెరువులను సుందరీకరించి చుట్టూ నడకదారులు, పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికి జిల్లా వ్యాప్తంగా 20కు పైగా చెరువులను ఎంపిక చేశారు. కాసేపు సేద తీరడానికి, ఉదయం, సాయంత్రం వేళలో నడకకు తగిన వసతులు లేని పల్లెసీమలకు ఈ పథకంలో ఆలోటు తీరుతుందని అంతా ఆశించారు. ఏడాది గడిచినా జిల్లాలో ఒక్కచోట కూడా ఈ పనులు పూర్తి కాలేదు.

మండల కేంద్రమైన యలమంచిలిలో చిన చెరువు ఇది. దీని చుట్టూ ఆక్రమణలు తొలగించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ఉద్యానాన్ని అభివృద్ధి చేస్తే యలమంచిలి, ఆర్యపేట గ్రామాల వాసులకు ఆహ్లాదం చేరవవుతుంది. 'పల్లె పుష్కరిణి'లో ఈ చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలని భావించినా కార్యరూపం దాల్చలేదు.

నమూనాగానే మిగిలింది..

తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లి ప్రాంతంలోని ఆరెకరాల చెరువును ఈ పథకంలో నమూనా ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. తొలుత రూ.6 లక్షలు మంజూరు చేయగా శ్రామికులు చేయాల్సిన తవ్వకం పనులు పూర్తయ్యాయి. తరువాత గుత్తేదారులు ముందుకురాకపోవడంతో ఇతర పనులు ముందుకు సాగలేదు. ఇతర మండలాల్లో ఈ స్థాయిలో కూడా పనులు జరగలేదు. అంచనా వ్యయం మొత్తం తక్కువగా ఉండటంతో పాటు బిల్లుల విడుదలలో జాప్యం 'పల్లె పుష్కరిణి' పనులకు శాపంగా పరిణమించాయి. ఈ అంశంపై డ్వామా పీడీ కేసీహెచ్ అప్పారావు స్పందిస్తూ ఈ పనులను పునరుద్ధరించేలా గుత్తేదారులతో మాట్లాడుతున్నామని పేర్కొన్నారు.

కరగనున్నాయ్.. చెత్త కొండలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఏ పట్టణం చూసినా కొండల్లా పేరుకుపోయిన చెత్తే దర్శనమిస్తోంది. ఇవి కొన్నేళ్లుగా పెరగడమే తప్ప తరగని పరిస్థితి. పెను సవాల్‌గా మారిన వీటిని తడి, పొడిగా వేరుచేసి పర్యావరణాన్ని కాపాడటానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో రానున్న రోజుల్లో స్వచ్ఛతలో పట్నాలు మెరవనున్నాయి.

రూ.37 కోట్లు విడుదల

భీమవరంలో రోజూ సేకరించే 70 టన్నుల చెత్త వేసేందుకు డంపింగ్ యార్డు లేక యనమదుర్రు కాలువ గట్టున వేసి కాల్చేస్తున్నారు. దీంతో ఏడు కాలనీల ప్రజలు పొగతో ఇబ్బంది పడుతున్నారు.

ఏం చేస్తారంటే.. జిల్లాలోని ఆరు పట్టణాలకు రూ.37 కోట్లు కేటాయించారు. వీటితో పట్టణాల్లో కేటాయించిన స్థలాల్లో షెడ్లు ఏర్పాటు చేస్తారు. అక్కడ చెత్త వేయడానికి ప్లాట్‌ఫాం నిర్మిస్తారు. తడి, పొడి చెత్త, ప్లాస్టిక్‌ను వేరు చేస్తారు. రీసైక్లింగ్‌కు ఉపయోగపడేవి తీసుకోగా దాదాపు 8 నుంచి 10 శాతం పనికి రాని చెత్త ఉంటుంది. దాన్ని వేరొక చోటుకు తరలిస్తారు. తడి చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారీ చేస్తారు. అన్ని పట్టణాల్లో రోజూ 220 టన్నులకు పైగా వ్యర్థాలను సేకరిస్తుండగా. అందులో 57 శాతం తడిదే ఉంటోంది.

స్థలాల ఎంపికకు కసరత్తు.. జిల్లాలో గతంలో ప్రయోగాత్మక ప్రాజెక్టులు స్థానిక అడ్డంకులతో ముందుకు సాగలేదు. ఇప్పుడా పరిస్థితి తలెత్తకుండా అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. భీమవరంలో గతంలో కొనుగోలు చేసిన స్థలం, పాలకొల్లులో పాత డంపింగ్ ప్రాంగణం, తణుకు, ఆకివీడులో గుర్తించిన స్థలాలను ఇప్పటికే ఎంపిక చేశారు.

టెండరు ఖరారు.. చెత్త సేకరణ, సంపద కార్యక్రమం కోసం టెండరు పిలిచాం. ఖరారు కాగానే రెండేళ్ల కాలానికి పనులు అప్పగిస్తాం. ఎప్పటి చెత్తను అప్పుడే వేరు చేయడంతో పాటు తరలించేలా గుత్తేదారుతో ఒప్పందం ఉంటుంది. - **ఆర్.విజయ్, ప్రజారోగ్య విభాగం ఈఈ**

పట్టణాల వారీగా నిధులు (రూ.కోట్లలో)	భీమవరం	తాడేపల్లిగూడెం	పాలకొల్లు	నరసాపురం	తణుకు	ఆకివీడు
	10	10	5	4	5	3

ఏఐ పవర్ డ్రోన్ ల్యాబ్ సిద్ధం

నరసాపురం మండలం పెదమైనవానిలంక డిజిటల్ భవనంలో ఏఐ పవర్ డ్రోన్ ల్యాబ్ సిద్ధమైంది. దీనిలో అధునాతన డ్రోన్లను కలెక్టర్ నాగరాణి శుక్రవారం పరిశీలించారు. ఈ ల్యాబ్‌ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రారంభించనున్నారు. - **న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ**

అమరావతి ఓఆర్ఆర్‌కు స్వల్పంగానే అభ్యంతరాలు!

ఆగిరిపల్లి మండలంలో 8 గ్రామాల్లో భూసేకరణ

ఈనాడు-ఏలూరు: ఏలూరు జిల్లాలోని ఆగిరిపల్లి మండలం మీదుగా ప్రతిపాదించిన అమరావతి అంతర వలయ రహదారి (ఓఆర్ఆర్) నిర్మాణానికి ప్రతిపాదిత గ్రామాల నుంచి స్వల్పంగా అభ్యంతరాలు అందాయి. గురువారంతో గడువు ముగియగా.. అభ్యంతరాలను ప్రాథమికంగా పరిశీలించగా పెద్దగా ఇబ్బందికరమైనవి లేవని రెవెన్యూ వర్గాలు తెలిపాయి.

తమ భూములు, స్థలాలకు పరిహారం ఎంత చెల్లిస్తారు.. తమ భూమి మీద నుంచి కాకుండా, మూడు గ్రామాల పరిధిలో తమ ఇళ్లు సగం మేర పోతాయని, అందువల్ల అలైన్‌మెంట్ మార్చాలంటూ.. ఇలా పలు అభ్యంతరాలు వచ్చాయి. కొన్ని జేసీ, ఆర్డీవోలకు అందాయి. వాటిని ఇంకా పరిశీలించాల్సి ఉందని చెప్పారు. ఆగిరిపల్లి మండలం మీదుగా ఓఆర్ఆర్‌ను ప్రతిపాదిస్తూ జాతీయ రహదారుల అధికారులు (ఎన్‌హెచ్) నవంబరు 24న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మండలంలో 18.76 కి.మీ పరిధిలో ఇది నిర్మితం కానుంది.

తెలిసేలా ప్రచారం.. ఏయే గ్రామాల్లో భూసేకరణ చేయనున్నారు? దానికి ప్రాథమికంగా ఎంత భూమి అవసరం, ఏయే సర్వే నంబర్ల భూములను తీసుకునేది వాటి సర్వే నంబర్లతో సహా ఈనెల 4న ఇచ్చిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఓఆర్ఆర్ నిర్మాణం, అందుకు సంబంధించి సేకరించనున్న భూముల సర్వే నంబర్లతో సహా ప్రజలకు తెలిసేలా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నోటీసు బోర్డులో ప్రచురించారు. ప్రకటన ఇచ్చిన 21 రోజుల్లోపు మీకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయొచ్చు అని ప్రచారం చేశారు.

ప్రతిపాదిత గ్రామాలు

బొద్దనపల్లి, జి.కండ్రిక, పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, ఆగిరిపల్లి, సగ్గూరు కృష్ణవరం, సూరవరం

త్వరలో పెగ్ మార్కింగ్.. అంతరవలయ రహదారి నిర్మాణానికి సుమారు 1600 ఎకరాలు అవసరమని భావిస్తున్నారు. ఇప్పటికే అభ్యంతరాల స్వీకరణ కూడా ముగియడంతో సెక్షన్ 3డీ నోటిఫికేషన్ మరొకటి ఇవ్వటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇది ఇచ్చిన అనంతరం ఆయా సర్వే నంబర్లకు పెగ్ మార్క్ ఇచ్చి ఎన్‌హెచ్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహణకు చర్యలు తీసుకునేలా కసరత్తు జరుగుతోంది.

మనం బయటపడాలి.. పక్క రైతు నష్టపోవాలి

కలిదిండి, న్యూస్‌టుడే: ● కలిదిండికి చెందిన ఓ రైతు 12 ఎకరాల చెరువులో రొయ్యలు సాగు చేస్తున్నారు. దిగుబడి బాగా వస్తుందనుకున్నారు. ఇంతలో పక్క చెరువులోని రొయ్యలకు వ్యాధి సోకడంతో పట్టుబడి చేశారు. మూడు రోజుల తర్వాత ఆయన చెరువులోనూ వైరస్ వచ్చేయడంతో అర్ధాంతరంగా పట్టాల్సి వచ్చింది.

వైరస్‌తో చనిపోతున్న రొయ్యలు

రొయ్యల చెరువు వేయడమంటే కేవలం మన లాభ, నష్టాల వరకే ఆలోచిస్తే సరిపోదు. చుట్టు పక్కల ఉన్న సాగుదారులూ బాగుండాలనే దృక్పథం ఉండాలి. కొందరిలో ఈ భావన కొరవడింది. వైరస్ సోకిన చెరువును పట్టుబడి చేసిన తర్వాత శుభ్రం చేయకుండా వదిలేస్తుండటంతో సమీపంలోని చెరువులకూ వైరస్ సోకుతోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

కలిదిండిలో పట్టుబడి చేసిన తర్వాత శుభ్రం చేయకుండా వదిలేసిన రొయ్యల చెరువు

ఏం చేయాలి

రొయ్యలకు వైరస్ సోకినప్పుడు పట్టుబడి పూరయ్యాక చెరువులోనూ.. గట్లపై మిగిలిపోయిన రొయ్యలను తొలగించి శుభ్రం చేయించాలి. ఆ చెరువులోని నీటిని వెంటనే బయటకు తీయకుండా బ్లీచింగ్ చల్లి.. 10 రోజుల తర్వాత విడిచిపెట్టాలి. చెరువు అడుగుభాగం ఎండగట్టి కొత్త నీరు పెట్టాలి. పీసీఆర్ చేయించిన వైరస్ లేని సీడ్ వేయాలి.

జీవ భద్రత ఇలా..

'పక్క చెరువుల నుంచి వైరస్ సోకకుండా జీవ భద్రతా చర్యలు తీసుకోవాలి. చనిపోయిన రొయ్యలను పక్షులు తెచ్చి చెరువులో వేసేందుకు అవకాశం లేకుండా గట్లపై, చెరువుపై ఆపా వస్త్రాలు కట్టుకోవాలి. పక్క చెరువు నుంచి పీతలు, పాములు వంటివి కూడా చొరబడకుండా గట్లను బలోపేతం చేసుకోవాలి. వలలు, ఇతర సామగ్రిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి అని' మత్స్య శాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి బి.రాజ్‌కుమార్ వివరించారు.

రైతు ఇంట ధాన్యలక్ష్మి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోలు జిల్లాలో చాలా వరకు పూర్తయింది. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ వచ్చింది. దీనికి తగినట్లుగా జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ వచ్చారు. గతానికి భిన్నంగా టోల్‌ఫ్రీ, కంట్రోల్ కేంద్రాల నంబర్లు ఏర్పాటు చేసి సమస్యలుంటే తక్షణం సమాచారం ఇవ్వాలని పదేపదే చెబుతూ వచ్చారు.

విక్రయానికి ధాన్యాన్ని సంచుల్లో నింపుతున్న రైతులు

లక్ష్యం: 5 లక్షల టన్నులు
ఇప్పటి వరకు కొనుగోలు 4.19 లక్షల టన్నులు
రైతుల సంఖ్య 63,892
చెల్లించిన మొత్తం రూ.974 కోట్లు

జిల్లాలో కొనుగోలు చకచకా

ఈ సారి ఒక్క గోనె సంచుల విషయంలో కాస్త ఇబ్బంది ఏర్పడినా తర్వాత దాన్ని అధిగమించారు. చిరిగిన సంచుల బదులు వెంటనే కొత్తవి ఇవ్వకపోతే చర్యలు తప్పవని చేసిన హెచ్చరికలతో మిల్లర్లలో మార్పు వచ్చింది. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే సొమ్ములు రైతుల ఖాతాల్లో జమ కావడంతో సంతోషంగా ఉన్నారు. వైకాపా పాలన ఐదేళ్లలో ఒక్కోసారి ఆరు నెలలైనా డబ్బులు రాకపోవడంతో ఇక వ్యవసాయం దండగ అనే వరకు రైతులు వెళ్లారు.

'ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరింది. ఆలస్యంగా నాట్లు వేసిన ప్రాంతాల్లో మాసూళ్లు అయి కొనుగోలు పూర్తవడానికి ఇంకా 15 రోజుల సమయం పట్టొచ్చు. ఎంత ధాన్యమైనా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని' పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఇబ్రహీం తెలిపారు.

క్షణాల్లో ఎఫ్ఐఆర్ నకలు

వాట్సాప్ గవర్నెన్స్‌లో పోలీసు సేవలు

మార్టేరు, న్యూస్‌టుడే: ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించాలనే యోచనతో వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిలో పోలీసు శాఖకు సంబంధించిన పలు సేవలు సైతం ఉన్నాయి. స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించి ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నకలు కోసం గతంలో బాధితులు రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. ఇకపై వాట్సాప్ ద్వారా కొద్ది క్షణాల్లోనే ఎఫ్ఐఆర్ కాపీ పొందే వెసులుబాటు కల్పించింది. దీని ద్వారా ఇ-చలానాలు, కేసుల ప్రస్తుత స్థితిని కూడా తెలుసుకోవచ్చు.

నిబంధనలు ఇవే...

ఎఫ్ఐఆర్ కాపీ పొందేందుకు కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఫిర్యాదుదారు కేసులో పేర్కొన్న బాధితులు లేదా చట్టబద్ధ హక్కు ఉన్న వ్యక్తులు మాత్రమే దీనిని పొందేందుకు అర్హులు. దర్యాప్తులో గోప్యత దృష్ట్యా అన్ని ఎఫ్ఐఆర్‌లు అందుబాటులో ఉండవు. ● అత్యాచారం, లైంగిక వేధింపులు, పిల్లలపై నేరాలు (పోక్సో), జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, కోర్టు ఆదేశాల మేరకు గోప్యంగా ఉంచాల్సిన కేసుల వివరాల దీని పరిధిలోకి రావు.

ఇలా పొందొచ్చు..

తొలుత 95523 00009 నంబరుకు వాట్సాప్‌లో హాయ్ అని సందేశం పంపాలి. ఆపై తెరపై కనిపించే ఐచ్ఛికాల్లో పోలీస్ సర్వీసులను ఎంపిక చేసుకోవాలి. ఎఫ్ఐఆర్ నంబరు, జిల్లా, పోలీస్ స్టేషన్ వివరాల నమోదుకు సూచనలు వస్తాయి. నమోదు పూర్తయ్యాక సంబంధిత చరవాణికి ఓటీపీ వస్తుంది. అది ధ్రువీకరణ అయిన వెంటనే పీడీఎఫ్ రూపంలో ఎఫ్ఐఆర్ వాట్సాప్‌కు వస్తుంది.

దక్కు.. ఆస్తిపై హక్కు

జిల్లాలో వేగంగా స్వామిత్వ సర్వే

భీమవరం అర్బన్, ఉండి, న్యూస్‌టుడే: పల్లెల్లో గ్రామకంఠాల భూముల్లో నివసిస్తున్న ప్రజల ఆస్తిపై వారికి పూర్తిహక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం స్వామిత్వ సర్వేను చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే జిల్లాలో మొదటి విడత పూర్తి కాగా రెండో విడత శరవేగంగా జరుగుతోంది. ఇప్పుడు మూడో విడత ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

యనమదుర్రులో ఇంటి కొలతలు వేస్తున్న ఉద్యోగులు

రెవెన్యూ గ్రామాలు	282
విడతల వారీగా సర్వే చేసిన గ్రామాలు: మొదటి	57
రెండులో జరుగుతున్నవి	197
మూడులో చేపట్టబోయేవి	28

తాత, ముత్తాతల కాలం నుంచి గ్రామకంఠాల్లో ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్న వారి వివరాల నమోదుతో పాటు ఆస్తి (స్థలాలు, భవనాలు) కొలతలు పక్కాగా కొలిచి దాని ప్రకారం ఆస్తి కార్డులు ఇవ్వనున్నారు. సర్వేలో భాగంగా మొదట డ్రోన్‌తో చేశారు. అవి తీసిన మ్యాపుల సహాయంతో కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. సర్వేకు ముందు ఓసారి, అది పూర్తయ్యాక మరోసారి నోటీసులు ఇస్తారు. ఆస్తుల కొలతల్లో అభ్యంతరాలు లేకపోతే డ్రాఫ్ట్ ఆర్‌వోఆర్ ఇస్తారు. చివరిగా ఆస్తి కార్డులు అందజేస్తారు. వాటి ద్వారా బ్యాంకు రుణం పొందొచ్చు.

జిల్లాలో స్వామిత్వ సర్వే వేగంగా జరుగుతోంది. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, సర్వేయర్లు దీనిలో భాగస్వాములవుతున్నారు. త్వరలో మూడో విడత ప్రారంభించనున్నామని డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

చేసిందే మళ్లీ చేశారా.. పట్టేస్తుంది యుక్తధార!

ఉపాధి పనుల్లో అక్రమాలకు అడ్డుకట్ట

పాలకొల్లు గ్రామీణ పరిధి బల్లిపాడులో ఉపాధి హామీ శ్రామికులు ఒకే పంట బోదె పనులు ఏటా చేస్తుంటారు. బోదె పూడిక తీయడం లేదంటే.. పిచ్చి మొక్కలు తొలగించడం పనులు ఏటా కొనసాగుతుంటాయి. అవే పనులు.. వారే శ్రామికులు కనిపిస్తుంటారు. ఇకమీదట ఇలా చేసిన పనే మళ్లీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చెక్ పెడుతూ.. కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది.

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు ఆస్కారం లేకుండా యుక్తధార పోర్టల్‌ను రూపొందించింది. దీనిలో నమోదు చేసిన పనులు మాత్రమే చేయడానికి ఇకమీదట అనుమతి లభించనుంది. క్షేత్రస్థాయిలో వాస్తవంగా జరిగిన పనులు, వాటిలో పాల్గొన్న శ్రామికులకే వేతనాలు అందించనున్నారు.

జిల్లాలో జాబ్ కార్డులున్న కుటుంబాలు- 1.79 లక్షలు
మొత్తం శ్రామికులు- 2.94 "
పనులకు వచ్చేవారు- 2.11 "

పనుల నమోదు.. 2026-27 సంవత్సరంలో చేయనున్న పనులను జిల్లాలోని 409 పంచాయతీల్లో ఇప్పటికే గుర్తించారు. కేంద్రం ఆదేశాల మేరకు యుక్తధార పోర్టల్‌లో ఆయా పనుల వివరాలను సాంకేతిక సహాయకులు నమోదు చేయడం ప్రారంభించారు. కొత్త విధానంతో సామాజిక తనిఖీల్లో బయటపడే అక్రమాల సంఖ్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం: మంత్రి నిమ్మల 10లో

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి... వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు... తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

80080 12494

(c) eenadu

పేదల ఆకలి తీర్చేలా.. డొక్కా సీతమ్మ అక్షయపాత్ర

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అన్నదాత మల్ల తులసీ రాంబాబు తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. వీరవాసరం మండలంలో ఏ ఆసరా లేని నిరుపేదలకు నిత్యం భోజనం క్యారేజీలు పంపటంతోపాటు, భీమవరం కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌లో అర్జీలు ఇచ్చేందుకు వచ్చే నిరుపేదలకు భోజనం అందిస్తున్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో వృథా అవుతున్న ఆహారం నిరుపేదలకు చేరేలా ఆలోచన చేశారు. ఇందు కోసం రెండు వాహనాలను కొనుగోలు చేసి 'డొక్కా సీతమ్మ అక్షయపాత్ర' పేరుతో వృథా అవుతున్న ఆహారాన్ని సేకరించి నిరుపేదలకు అందజేయాలని నిర్ణయించారు. వాహనాలను భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్నదాతగా పేరుతెచ్చుకున్న రాంబాబు మరో అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని దీనికి ప్రజలంతా సహకరించాలన్నారు. దాత తులసీ రాంబాబు మాట్లాడుతూ శుభ కార్యక్రమాల్లో వృథా అవుతున్న ఆహార పదార్థాలను డొక్కా సీతమ్మ అక్షయపాత్ర ద్వారా నిరుపేదలకు అందజేసేందుకు 98889 37775, 81423 13005 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, సర్పంచి చికిలే మంగతాయారు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, మాజీ మంత్రి సుజాత తదితరులు

డీసీఎంఎస్ దుకాణాన్ని వినియోగించుకోండి

ఉండి, న్యూస్‌టుడే: బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకే ఎరువులు విక్రయించాలనే డీఎస్ఎంఎస్ సంకల్పాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు పిలుపునిచ్చారు. ఉండి ఏఎంసీలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయ కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీకృష్ణతో ఆయన ప్రారంభించి మాట్లాడారు. డీసీఎంఎస్ ఎరువుల దుకాణాన్ని ఉండిలో ఏర్పాటుచేయించాలని రామకృష్ణంరాజు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఆ విషయాన్ని డీసీఎంఎస్ ఛైర్మన్‌కు తెలియజేయడం, వారం వ్యవధిలోనే 8 రకాల ఎరువులను అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఉండి, ఆకివీడు ఏఎంసీ ఛైర్మన్లు కలిదిండి రామకృష్ణంరాజు, బొల్లా వెంకట్రావు, వైస్ ఛైర్మన్లు యడవల్లి వెంకటేశ్వరరావు, గవర లక్ష్మి, తెదేపా మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, పాలకోడేరు, కాళ్ల సహకార సంఘాల అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రఘురామకృష్ణరాజు

ఎంఎన్‌పాలెం సొసైటీకి నాబార్డు పురస్కారం

ఈనాడు-ఏలూరు: నూజివీడు మండలం ఎంఎన్ పాలెం ప్రాథమిక సహకార పరపతి సంఘం రాష్ట్రస్థాయిలో నాబార్డు ఎక్సలెన్సీ పురస్కారానికి ఎంపికైంది. రైతు నేస్తం, కర్షక మిత్ర, పంట రుణాల పంపిణీలో మిగిలిన సొసైటీల కన్నా భిన్నంగా పనిచేస్తోందని గుర్తించి 2025 సంవత్సరానికి ఎంపిక చేశారు.. ఏడాదికి రూ.35 కోట్ల వ్యాపారం చేస్తూ రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ(ఎన్‌సీడీసీ) గుర్తించింది. పశ్చిమగోదావరి జిల్లాలోని పోడూరు మండలం జిన్నూరు, ఇరగవరం మండలం రేలంగి సొసైటీలకు వ్యక్తిగత విభాగంలో మరో పురస్కారాలు దక్కాయి. మొత్తంగా ఉమ్మడి పశ్చిమగోదావరికి మూడు వచ్చినట్లు జిల్లా సహకార అధికారి ఎ.శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 28న విజయవాడలో జరిగే అవార్డు పంపిణీకి హాజరు కావాలని సమాచారమిచ్చినట్లు ఎంఎన్‌పాలెంసొసైటీ కార్యదర్శి రామారావు వెల్లడించారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం: నిమ్మల

పాలకొల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లులో నిర్మాణం పూర్తి చేసుకుంటున్న వంద పడకల ఆసుపత్రిలో పాలకొల్లుతో పాటు ఆచంట, నరసాపురం, రాజోలు నియోజకవర్గాల పరిధిలో ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.1.50 కోట్లతో చేపట్టిన సుందరీకరణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో రూ. వందల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతుంటే వైకాపా ముఠా సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. 2019కు ముందే 50 పడకల ఆసుపత్రిని 100 పడకలకు మార్చి రూ.12 కోట్లు నిధులు తెస్తే. తర్వాత వచ్చిన వైకాపా సర్కారు ఎక్కడి పనులు అక్కడే నిలిపేసిందన్నారు. అసంపూర్తి భవనం శిథిలావస్థకు చేరుతున్న సమయంలో కూటమి సర్కారు రావడంతో కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ప్రతి నాయకుడిలా మారిన జగన్.. ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయిన వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రగతికి ప్రతి నాయకుడిలా మారారని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుంటే జగన్ నేతృత్వంలో వైకాపా ఓర్వలేక విషం చిమ్ముతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతోనే పారిశ్రామికవేత్తలు పెట్టుబడులతో రాష్ట్రానికి వరుస కడుతున్నారన్నారు. సినిమాల్లో విలన్ పాత్రల తరహాలోనే రాష్ట్ర ప్రజల చేతిలో జగన్ కథ కూడా త్వరలోనే ముగుస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, కూటమి నాయకులు జీవీ, పెచ్చేటి బాబు, గౌరు నాయుడు కబర్ధి, ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరించిన రామానాయుడు, నాయకులు

యాంత్రీకరణతో వ్యవసాయంలో ఉత్పాదకత పెరుగుదల

తణుకు, న్యూస్‌టుడే: జిల్లాలో అవసరమైన యూరియా నిల్వలున్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని జేసీ టి. రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దువ్వలో ఆయన పర్యటించి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు అధికంగా వాడొద్దన్నారు. సహజ సిద్ధంగా తయారు చేసిన సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట వంటివి వాడాలని రైతులకు సూచించారు. ఎరువుల వాడకాన్ని ఆత్మ ప్రాజెక్టు ద్వారా చూపించి రైతులకు వివరించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. అలాగే వ్యవసాయ యాంత్రీకరణ వల్ల రైతులకు ఉత్పాదకత పెరుగుదల, సమయం, శ్రమ, ఆదాయం కలిసొస్తాయన్నారు. ఈ సందర్భంగా యంత్రాల ద్వారా వరినాట్లు వేసే ప్రక్రియను జేసీ పరిశీలించారు. కూలీల కొరతతో దువ్వలో అధికంగా యాంత్రీకరణ వినియోగం ఉందని.. రాయితీపై యంత్రాలిచ్చేందుకు పలువురు రైతులు కోరారు. జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, స్థానిక వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

నాట్లువేసే యంత్రాన్ని పరిశీలిస్తున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

సమన్వయంతో కేంద్ర మంత్రి పర్యటన విజయవంతం: కలెక్టర్

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం పెదమైనవానిలంకలో ఈ నెల 28న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పెదమైనవానిలంకలో ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఆదివారం వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రధాన మంత్రి మన్‌కీబాత్‌లో పాల్గొంటారన్నారు. అనంతరం గ్రామంలోని డిజిటల్ భవనంలో ఏర్పాటు చేసిన ఏఐ పవర్ డ్రోన్ ల్యాబ్, ఏఐ నైపుణ్య శిక్షణ తరగతులను ప్రారంభిస్తారన్నారు. వికసిత్ భారత్, డిజిటల్ ఇండియా కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన పెయింటింగ్, వందేమాతరం పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం డిజిటల్ భవనం ప్రాంగణంలో విద్యార్థులు, ప్రజలతో ముఖాముఖీలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కేంద్ర మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. తొలుత రామకృష్ణ మిషన్ (రాజమహేంద్రవరం) సౌజన్యంతో మత్స్యకారులకు అందజేసేందుకు తయారు చేస్తున్న బోట్లను, డిజిటల్ భవనం ప్రాంగణంలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి, ఆర్డీవో దాసి రాజు, డీఎస్పీ శ్రీవేద అరవింద, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వ్యక్తిగత పీఆర్వో పేరాల మోహన్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎస్ పాయింట్‌లో విజిలెన్స్ తనిఖీలు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మార్కెట్ యార్డు వద్ద ఉన్న మండల స్థాయి స్టాక్(ఎంఎల్ఎస్) పాయింట్‌లో శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. స్టాక్ నిల్వల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించామని అధికారులు వెల్లడించారు. పోర్టిఫైడ్ రైస్ బియ్యం 57 టన్నులు, పంచదార 3,700 ప్యాకెట్లు, 270 కిలోల కందిపప్పు, 230 వంటనూనె ప్యాకెట్లు అదనంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బెల్లం 19 కిలోలు, రాగిపిండి ప్యాకెట్లు 14 తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. తనిఖీల్లో విజిలెన్స్ తహసీల్దారు బి.కళ్యాణకుమారి, ఎస్సై కె. సీతారాము, సీఎస్‌డీటీ మహేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్.డబ్ల్యు.ఎస్) డివిజన్ భీమవరం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
పా.ఓ.నెం.19/ఈ.ఇ/2025-26/ భీమవరం తేది.26.12.2025
[illegible] 27.12.2025 [illegible] 03.01.2026 [illegible] 03.01.2026 [illegible] www.tender.apeprocurement.gov.in [illegible]
కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్.డబ్ల్యు.ఎస్) డివిజన్ భీమవరం

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
[illegible] చెన్నై-600032. వెబ్‌సైట్: https://www.shriramfinance.in/auction
[illegible] విజయవాడ-520002.

శ్రీ ఇస్మాయిల్ షేక్ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 [illegible] సర్ఫేసీ యాక్ట్ 2002 [illegible] 27-01-2026 [illegible] ఉ. 11-00 గం. నుండి మ. 1.00 గం. [illegible]

రుణగ్రహీతలు / సహ రుణగ్రహీతలు / హామీదారుల పేర్లు	13(2) డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	స్వాధీనం తేదీ & రకం	ఇస్మాయిల్ షేక్ గారికి చెందిన ఆస్తి వివరాలు	ఇ.ఎమ్.డి. చెల్లింపు వివరాలు	వేలం తేదీ & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేదీ
1. ఇస్మాయిల్ షేక్ [illegible] 2. మహబూబ్ షేక్ [illegible] 3. షిరాజ్ షేక్ [illegible]	రూ.31,75,215/- [illegible] GUDVDTF2104010001 [illegible] తేదీ.25.01.2023	04-06-2025 భౌతిక స్వాధీనం	[illegible]	DD [illegible] 230010200003265 IFSC కోడ్: UTIB0000230	27.01.2026 సమయం: ఉ. 11.00 నుండి మ. 1.00 గం.ల వరకు	శ్రీ గౌరవ్ సంబారిని, మొబైల్ నెం. 9833922941 ల్యాండ్ లైన్ నెం. 022-40081572 ఆస్తి తనిఖీ తేదీ: 22.01.2026 సమయం: ఉ.11.00 గం.ల నుండి సా. 5.00 గం. వరకు

రిజర్వ్ ధర: రూ. 42,22,000/- ధరావత్తు మొత్తం: రూ. 4,22,200/-
బిడ్ పెంపుదల: రూ. 25,000/- [illegible] 24.01.2026 [illegible]
[illegible] 9833922941 [illegible] gaurav.n@samil.in [illegible] 9959516668 [illegible]
https://eauctions.Samil.in/home [illegible] (https://eauctions.Samil.in/home) [illegible]
https://www.shriramfinance.in/auction [illegible]
[illegible]
ప్రదేశం: పశ్చిమగోదావరి, తేదీ: 26-12-2025 (అధీకృత అధికారి)

అబ్బుర పరచిన క్యాచ్‌లు.. ఉత్కంఠగా మ్యాచ్‌లు

మూడో మ్యాచ్ విజేత తణుకు ఇంపల్స్ జూనియర్ కాలేజీ

మొదటి మ్యాచ్‌లో విజేతగా నిలిచిన నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ జట్టు

రెండో మ్యాచ్‌లో విజయం సాధించిన భీమవరం విష్ణు ఇంజినీరింగ్ జట్టు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్రజెంట్స్' 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్‌-2025' క్రికెట్ పోటీలు భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడామైదానంలో శుక్రవారం కొనసాగాయి. అయిదో రోజు మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగాయి. అలవోకగా గెలుస్తాయని భావించిన జట్లు వరుసగా వికెట్లు కోల్పోతూ ఆపసోపాలు పడ్డాయి. మ్యాచ్‌లను ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ సాగి రామకృష్ణ నిశాంతవర్మ వీక్షించారు.

బౌల్డయ్యే పైచేయి.. తొలిమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 9 వికెట్ల నష్టానికి 65 పరుగులు తీశారు. ప్రత్యర్థి జట్టు అయిన స్వర్ణాంధ్ర బౌలర్ల ధాటికి వరుసగా వికెట్లు పోవడంతో పాటు కీలక వికెట్లు పడగొట్టడంతో స్వల్ప స్కోరుకు పరిమితమైంది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన స్వర్ణాంధ్ర 5.4 ఓవర్లకు ఒక్క వికెట్టు మాత్రమే కోల్పోయి విజయం అందుకుంది. ఇందులో వై.శ్రీధర్ 23 పరుగులు, రెండు వికెట్లతో సత్తాచాటాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెట్ ఆఫ్ ది డే హర్ష

మ్యాచ్‌ల వివరాలు 27-12-2025 (శనివారం) ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం (గ్రౌండ్‌లో)

ఉదయం 8 గంటలకు: శ్రీ మారుతి జూనియర్ కాలేజ్, తణుకు X శ్రీమతి బి.సీత పాలిటెక్నిక్ కాలేజ్, భీమవరం
ఉదయం 11.00 గంటలకు: స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కాలేజ్, నరసాపురం X విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం
మధ్యాహ్నం 2 గంటలకు: ఇంపల్స్ జూనియర్ కాలేజ్, తణుకు X 27వ తేదీ ఉదయం 8 గంటలకు గెలిచిన జట్టు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall — The joy of life
Gift Partner: KL University (Deemed to be University)
Regional Sponsor: City Chalapathi Institute of Technology, Autonomous, Mothadaka Campus
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

బలమైన జట్ల మధ్య! రెండో మ్యాచ్ భీమవరానికి చెందిన విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, డీఎన్నార్ ఇంజినీరింగ్ జట్ల మధ్య నువ్వా..నేనా అన్నట్టుగా సాగింది. ఇరు జట్లలో మ్యాచ్‌ను మలుపు తిప్పే కీలక ఆటగాళ్లు ఉండటంతో విజయం ఎవరిని వరిస్తుందోననే ఉత్కంఠగా తొలుత సాగింది. మొదట బ్యాటింగ్ చేసిన విష్ణు ఇంజినీరింగ్ జట్టు 8 వికెట్లు కోల్పోయి 102 పరుగుల లక్ష్యాన్ని డీఎన్నార్ జట్టు ముందు ఉంచింది. బ్యాటింగ్‌కు దిగిన తొలిబంతి నుంచీ డీఎన్నార్ ఆటగాళ్లు తడబడ్డారు. బంతిని గాల్లోకి పంపినా విష్ణు విద్యార్థులు ఏమాత్రం చేజారకుండా పట్టుకోవడంతో కీలక వికెట్లు పవర్ ప్లేలోనే కోల్పోయి పీకల లోతు కష్టాల్లోకి వెళ్లింది. అడపాదడపా ఫోర్లు, సిక్సర్లు బాదినా భారీ లక్ష్యం ముందు చతికిలపడింది. 8 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేయగలిగింది. విజేత జట్టులో పి. డి.పి హర్ష 27 పరుగులు చేయడంతో పాటు 2 వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రతిభ చాటాడు.

యువ ఆటగాళ్ల జోరు మూడో మ్యాచ్ భీమవరం కేజీఆర్ఎల్ జూనియర్ కళాశాల, తణుకులోని ఇంపల్స్ జూనియర్ కాలేజ్ జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంపల్స్ జట్టు 10 ఓవర్లు ఆడి 7 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన భీమవరం కేజీఆర్ఎల్ జూనియర్ కళాశాల జట్టు 51 పరుగులకు ఆలౌట్ అయింది. ఇంపల్స్ జట్టు ఆటగాడు సీహెచ్ ఎల్ఎన్ఎన్ వెంకటసాయి బ్యాటింగ్‌లో 33 పరుగులు, బౌలింగ్‌లో 3 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టు ఓటమిలో కీలకమయ్యాడు.

సెల్‌ఫోన్ల చోరీ ముఠా అరెస్టు

చెన్నై(ఆర్కేనగర్), న్యూస్‌టుడే: తమిళనాడులో బస్సు ప్రయాణికుల సెల్‌ఫోన్లు చోరీ చేసిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి కథనం మేరకు. . తిరుప్పూర్ జిల్లా అవినాశి, పెరుమానల్లూర్ ప్రాంతాల్లోని బస్టాండ్‌లలో సెల్‌ఫోన్లు చోరీ ఘటనలు పెరుగుతుండటంతో ఎస్పీ అశోక్ క్రిష్‌యాదవ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటైంది. గురువారం సాయంత్రం అవినాశి బస్టాండ్‌లో కోయంబత్తూర్ సౌరిపాళ్యంకు చెందిన డివైన్, తిరువణ్ణామలై జిల్లా ఎరుముడి నివాసి ధనశేఖర్ సెల్‌ఫోన్లు చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ప్రత్యేకబృందం దర్యాప్తు చేపట్టింది. ఈ నేపథ్యంలో పళంగరై వద్ద కోయంబత్తూర్-సేలం రోడ్డులోని ట్రక్కు పార్కింగ్ ప్రాంతంలో పరిశీలిస్తుండగా అనుమానాస్పదంగా పార్క్ చేసిన ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ నెంబర్లతో కూడిన రెండు లగ్జరీ కార్లను గుర్తించారు. అందులోని వారిని పట్టుకుని వివరాలు ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నక్కా హరీష్, కోరుమిల్లికి చెందిన రాజు, భాషా, కుమ్మరిగుంటకు చెందిన ప్రకాశ్, ఒడిశాకు చెందిన బాలుడిగా గుర్తించారు. కార్లలో సోదాలు జరపగా అవినాశి కొత్త బస్టాండ్‌లో ఇద్దరి వద్ద చోరీ చేసిన రూ.30వేల విలువైన సెల్‌ఫోన్లు, కోవై, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, కళ్లకురిచ్చి, పుదుచ్చేరి, తమిళనాడులోని పలు ప్రాంతాలో బస్సు ప్రయాణికుల వద్ద దొంగిలించిన రూ.20లక్షల విలువైన 79 ఖరీదైన సెల్‌ఫోన్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బాలుడిని కోయంబత్తూర్ జువైనల్ హోంకు తరలించారు. ప్రత్యేక బృందాన్ని ఎస్పీ అశోక్ అభినందించారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

నవాబుపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: జిల్లాలో 9124 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి జడ్.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం నవాబుపాలెం రైతు సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీ ఏఐఎంఎస్ 2.0 యూరియా సరఫరాను పరిశీలించారు. నానో యూరియాను రైతులు వినియోగించాలని సూచించారు. బస్తాపై ముద్రించిన ఎంఆర్‌పీలను పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకుడు గంగాధర్, వ్యవసాయ అధికారి నారాయణరావు, వీపీఏ రమేష్, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి మద్దుకూరి ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్ల సేవలను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో నస్రత్ ఎం. మండ్రూపాకర్ తెలిపారు. జనవరి 5 నుంచి ఫిబ్రవరి 23 వరకు ప్రతి సోమవారం విశాఖపట్నం- తిరుపతి(08583), 6 నుంచి ఫిబ్రవరి 24 వరకు ప్రతి మంగళవారం తిరుపతి- విశాఖపట్నం(08584); 7 నుంచి ఫిబ్రవరి 25 వరకు ప్రతి బుధవారం విశాఖపట్నం- తిరుపతి(08547), 8 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రతి గురువారం తిరుపతి- విశాఖపట్నం(08548) రైళ్లు నడపనున్నట్లు చెప్పారు. జనవరి 2 నుంచి ఫిబ్రవరి 27 వరకు ప్రతి శుక్రవారం విశాఖపట్నం- చర్లపల్లి(08579), 3 నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రతి శనివారం చర్లపల్లి- విశాఖపట్నం(08580) రైళ్లు తిరుగుతాయని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మస్కట్‌లో చిక్కుకున్న మహిళ

స్వదేశానికి తీసుకురావాలంటూ వేడుకోలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : విదేశాలకు వెళ్లే మహిళల విషయంలో ఏజెంట్ల తీరుతో మోసపోతున్న ఘటనలు ఇటీవల తరచూ వెలుగు చూస్తున్నాయి. అదే కోవకు చెందిన మరో ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఏజెంట్ తనను విదేశంలో రూ.లక్షకు అమ్మేసినట్లు విడుదల చేసిన వీడియో కంటతడి పెట్టిస్తోంది. తన ఇద్దరు కుమార్తెల భవిష్యత్తు కోసం వారిని వదిలి విదేశం వెళ్తే ఏజెంటు మోసంతో దేశం కాని దేశంలో అష్టకష్టాలు పడుతున్నానంటూ అత్తిలికి చెందిన ఎరసాని సంపూర్ణ అనే మహిళ సామాజిక మాధ్యమం వేదికగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తనను స్వదేశానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బాధితురాలి కథనం ప్రకారం. ఇంట్లో పనిచేసేందుకు ఈ ఏడాది జనవరిలో మస్కట్‌కు వచ్చాను. ఇక్కడికి వచ్చాక తనను రూ.లక్షకు వేరే వారికి ఏజెంట్ అమ్మేశాడని సామాజిక మాధ్యమంలో తెలిపారు. ఏజెంట్ చేసిన మోసంతో భారత్‌కు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించి తనను స్వదేశానికి తీసుకురావడానికి సహాయం చేయాలని వేడుకున్నారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తోంది.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

పిల్లల్ని గౌరవించేందుకే వీర్‌బాల్ కార్యక్రమం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: దేశ భవిష్యత్తుకు పునాదిగా ఉన్న పిల్లలను గౌరవించేందుకే కేంద్రం వీర్‌బాల్ దివస్ కార్యక్రమం నిర్వహిస్తోందని డీఆర్వో శివన్నారాయణరెడ్డి తెలిపారు. దానికి సంబంధించి ప్రధాని మోదీ శుక్రవారం చేసిన ప్రసంగాన్ని, అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ లక్ష్మి, బాలల సంరక్షణ జిల్లా అధికారి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS
Wanted B.Com/M.Com/MBA Finance/CA IPCC Dropouts to be Work as Field Executive in Bhimavaram in a Reputed Audit Firm. Interested Persons (Male Only) ✆ 70135 11502 or mail: kowthahr@gmail.com.

నిడదవోలు శంకరాపురం గ్రామంలో హృదయాలయం ఆశ్రమంలో పనిచేయుటకు వంటపని చేయుటకు వంటవారు కావలెను. స్త్రీలు మాత్రమే. ఫోన్: 94409 42148, 94418 76034.

భీమవరం ప్రముఖ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: 94823 11796.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.65 పైౖ॥
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

భీమవరం
•భీమవరం •ఉండి

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఉండి, న్యూస్‌టుడే : ? మా ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు.- **సత్యనారాయణ, కొండ్రోతుపేట**

✔ ఈ మధ్యలోనే అన్ని వీధి దీపాలను సరిచేయించాం. మరోసారి పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. - **అనిల్‌కుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి, ఉండి.**

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? చెత్తను నర్సయ్య అగ్రహారంలోని రహదారుల పక్కన వేయడం వల్ల స్థానికులకు ఇబ్బందిగా ఉంది. దుర్వాసన, దోమలతో పాటు పందుల సంచారంతో ఇబ్బంది పడుతున్నాం.
- **నారాయణరాజు, ఉపాధ్యాయుడు**

? భీమవరం యనమదుర్రు కాలువపై ఉన్న ప్రధాన వంతెనపై ఇనుము బయటపడి ప్రమాదకరంగా ఉంది.
- **ఉమా మహేశ్వరరావు, ఉపాధ్యాయుడు**

✔ నర్సయ్య అగ్రహారంలో చెత్త సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాను, వంతెనపై మరమ్మతులు పనులు చేయిస్తాం.
- **కె.రామచంద్రారెడ్డి, పురపాలక కమిషనర్**

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? పట్టణ పరిధి 18వ వార్డులో గత మూడు రోజులుగా పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. - **శ్రీనివాస్, స్థానికులు**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
- **సాంబశివ, విద్యుత్తు పురపాలక ఏఈ**

బొండాడ(కాళ్ల), న్యూస్‌టుడే: ? కాళ్ల మండలం బొండాడలో రామాలయం, శివాలయాలకు వెళ్లే రహదారి ఆక్రమణలకు గురయ్యింది.
- **మల్లేశ్వరరావు స్థానికుడు.**

✔ సర్వే చేయించి చర్యలు తీసుకుంటాం.
- **నాగరాజు, సర్పంచి.**

బాగున్న సంచులనే తీసుకెళ్లండి

ఉండి, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు లక్ష్యానికి దగ్గరకు చేరుతున్న తరుణంలోనూ రైతులకు పాత గోనె సంచుల బెడద వెంటాడుతునే ఉంది. ఈ దశలో "రాలేవి గింజలు కావు.. రైతు కన్నీళ్లు" శీర్షికన ఈనెల 12న ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రైస్‌మిల్లుల నుంచి రైతు సేవా కేంద్రాలకు చేరుతున్న గోనె సంచుల లోటుపాట్లను పూర్తిగా పరిశీలించిన తరువాతే బాగున్నవాటినే తీసుకెళ్లాలని సాగుదారులకు అధికారులు సూచిస్తున్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చినకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: చినకాపవరం విద్యుత్తు ఉపకేంద్రంలో అత్యవసర పనుల నిమిత్తం శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పెదకాపవరం, చినకాపవరం, గుమ్ములూరు, తరటావ, ఆరేడు, క్రొవ్విడి, పాములపర్రు గ్రామాలకు, ఆక్వా చెరువుల లైన్లలో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయిని, డైరెక్టర్

క్విజ్‌లో మెరిసి.. బహుమతులు గెలిచి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని వండర్‌కిడ్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. క్విజ్ పోటీలో సీహెచ్.చార్విశ్రీ (9వ తరగతి), వై.ఈశ్వర్ (8వ తరగతి), వి.లోకేశ్ (8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా పాఠశాల ఛైర్మన్ ఎ.రామకృష్ణ ఆధ్వర్యంలో డైరెక్టర్ వనజాక్షి, ప్రధానోపాధ్యాయిని పి.వాణి బహుమతులు అందజేశారు.

నియామక పత్రాల అందజేత

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్ శుక్రవారం అన్నారు. పట్టణంలో బ్రాహ్మణ సమాఖ్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య కార్యవర్గం కార్యదర్శులుగా ఎన్నికైన దర్భా అచ్యుతరామశర్మ(గొల్లలకోడేరు), వేలూరి బుజ్జి(భీమవరం), జిల్లా అధ్యక్షుడిగా మెట్లా దుర్గాగోపాల్‌లకు ఆయన నియామక పత్రాలు అందించారు.

'మన మిత్ర' సేవలు ఉపయోగకరం

పాలకోడేరు, న్యూస్‌టుడే: మనమిత్ర వాట్సాప్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పాలకోడేరు ఎంపీడీవో వి.రెడ్డియ్య సూచించారు. శుక్రవారం మోగల్లులో వాట్సాప్ సేవల ప్రచారం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పేదల కోసం పోరాడిన నాగయ్య వర్మ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సీపీఎం పార్టీ నాయకుడు మైలా నాగయ్యవర్మ వర్ధంతిని స్థానిక సుందరయ్య భవనం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ. గోపాలన్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన నాగయ్యవర్మ పేద ప్రజల తరపున భూపోరాటాలు చేశారని గుర్తు చేశారు.

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: పేదల కోసం భూపోరాటాలు చేసిన యోధుడు మైలా నాగయ్య వర్మ అని ఆ ప్రాంత వాసులు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని వక్తలు పేర్కొన్నారు. కొత్తపూసలమర్రులో ఆయన వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు.

నినాదాలిస్తున్న నాయకులు

ఉపాధి చట్టంలో మార్పులు తగదు

యండగండి (ఉండి), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం జీబీవీజీ తీసుకొచ్చిన చట్ట సవరణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీగోపాలన్ డిమాండ్ చేశారు. యండగండిలో ఉపాధి శ్రామికులతో శుక్రవారం సమావేశమై ఆయన మాట్లాడారు.

పంటకాలువ తవ్వకం పరిశీలన

కాళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని సత్యనారాయణపురం నుంచి గాంధీనగర్, ఇస్కుల్లంక వరకు పంటకాలువ తవ్వకం పనులు ప్రారంభించారు. శుక్రవారం ఉండి డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు నీటి సంఘం అధ్యక్షులతో కలిసి పరిశీలించారు. నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా 2.5 కిలోమీటర్ల మేర పనులు చేపట్టామని అన్నారు.

పావలా కోడికి రూపాయి దిష్టి

❖ చెత్త సేకరణ ఆటోలకు రూ.లక్షల్లో అద్దె ❖ ఆ ఖర్చుతో సొంత వాహనాలు కొనొచ్చు

కార్యాలయం వెనుక నిలిపి ఉంచిన ట్రాక్టర్లు

ఆకివీడు, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలో చెత్త తరలించేందుకు వినియోగించే వాహనాల నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా ఉంది. ఉన్న సొంత వాహనాలను సకాలంలో మరమ్మతులు చేయించక ఒక దాని తర్వాత మరోటి మూలకు చేర్చారు. అద్దె వాహనాలకు రూ.లక్షల్లో నగదు చెల్లిస్తున్నారు.

రూ.లక్షల్లో కిరాయి.. 20 వార్డుల పరిధిలో చెత్త తరలించేందుకు మొత్తం 6 ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. వీటిలో రెండు ఇంజిన్లే సొంతవి. 4 ఇంజన్లు 6 ట్రక్కులు అద్దెవే. రోజుకి ఒక ట్రక్కుకి రూ.750 చొప్పున రెండు ట్రక్కులకు రోజుకి రూ.1500 చెల్లిస్తున్నారు. నెలకి రూ.45 వేలు, ఏడాదికి రూ.5.40 లక్షలు చెల్లిస్తున్నారు. మిగిలిన నాలుగు ఇంజన్లు, ట్రక్కులకు కలిపి రోజుకు రూ.9,800 చెల్లిస్తున్నారు. నెలకి రూ.2.94 లక్షల చొప్పున ఏడాదికి రూ.35.28 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఇలా దాదాపు నాలుగేళ్లగా చెల్లిస్తున్నారు. అంటే ఇప్పటి వరకు చెల్లించిన అద్దె రూ.కోటి పైమాటే. ఈ ఖర్చుతో కొత్త వాహనాలు కొనుగోలు చేయొచ్చు. కానీ ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రశ్నార్థకంగా ఉంది.

మరమ్మతులు లేక మూలకు

ప్రస్తుతం వినియోగంలో ఉన్న ట్రాక్టర్లు కాకుండా మరో రెండు పెద్ద ట్రాక్టర్లు, ట్రక్కులకు, ఒక చిన్న ట్రాక్టర్, 5 ఈ-ఆటోలు సకాలంలో మరమ్మతులు చేయించకపోవడంతో మూలకు చేరాయి. అవి కార్యాలయం వెనుక నిరుపయోగంగా ఉన్నాయి. ఇవిగాక ఉంటే వాహనాల సమస్యను పరిష్కరించాలని రెండు కొత్త ట్రాక్టర్లు, నాలుగు కొత్త ట్రక్కులను కొనుగోలు చేయడానికి నిధులు మంజూరై మూడేళ్లు అయింది. ఇప్పటికి అవి అందుబాటులోకి తీసుకురాలేదు.

మూలకు చేరిన ఈ-ఆటోలు

చర్యలు చేపడతాం.. చెత్త తరలించే వాహనాల సమస్యను పరిష్కరించేందుకు, సొంత ట్రాక్టర్లు, ట్రక్కులను సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకుంటాం. పనికొచ్చే పాత వాహనాలకు మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తాం.
- **కృష్ణమోహన్, కమిషనర్, ఆకివీడు నగర పంచాయతీ**

డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: భీమవరం డీఎస్పీగా రఘువీర్ విష్ణు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన కలెక్టర్ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతలకు కృషి చేయాలని ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలని ఆమె డీఎస్పీకి సూచించారు.

శ్రీవారి క్యాలెండర్ ఆవిష్కరణ

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు ఆవిష్కరించారు. శుక్రవారం పెదఅమిరం క్యాంపు కార్యాలయంలో బోర్డు సభ్యులు, అధికారుల సమక్షంలో క్యాలెండర్‌తోపాటు ఆలయ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎం అరుణ్‌కుమార్, పాలకమండలి సభ్యులు, దేవస్థానం అర్చకులు పాల్గొన్నారు.

ప్రజానాయకుడు రంగాకు నివాళి

ఆకివీడు, న్యూస్‌టుడే: దివంగత వంగవీటి మోహనరంగా ప్రజానాయకుడని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కొనియాడారు. రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఆకివీడు మాదివాడ కూడలిలోని రంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: పేదల పెన్నిధి వంగవీటి మోహన్‌రంగా అని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు శుక్రవారం అన్నారు. తాలూకా ఆఫీసు కూడలిలో ఉన్న మోహన్‌రంగా విగ్రహం వద్ద రాధారంగ మిత్ర మండలి ఆధ్వర్యంలో మోహన్‌రంగా వర్ధంతి సందర్భంగా పేదలకు పండ్లు, భోజనం ప్యాకెట్లు పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయంగా, సామాజిక పరంగా అందరి మనసులో ఆయన శాశ్వతంగా నిలిచారన్నారు. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఏలూరుపాడు(కాళ్ల), న్యూస్‌టుడే: వంగవీటి మోహనరంగా వర్ధంతి కాళ్ల మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరుపాడులోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

ఆకివీడులో..

సమాజ సేవలకు గుర్తింపుగా లయన్స్ క్లబ్

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సమాజ సేవలకు గుర్తింపుగా లయన్స్ క్లబ్ నిలిచిందని క్లబ్ రీజియన్ ఛైర్మన్ వి.వి.కృష్ణంరాజు శుక్రవారం అన్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో జరిగిన క్లబ్ జిల్లా 316జి రీజనల్-2 సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణ శాఖ అధ్యక్షుడు బొండా రాంబాబు, కార్యదర్శి అల్లు తులసీప్రసాద్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

సత్కారం పొందిన వారితో కృష్ణంరాజు

కొత్త పింఛన్ల మంజూరుకు కృషి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం-అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. కొత్త పింఛన్ల మంజూరుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి మెంటే పార్థసారథి, వేండ్ర శ్రీనివాస్, పార్టీ పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వృద్ధుడి నుంచి అర్జీ స్వీకరిస్తున్న తోట సీతారామలక్ష్మి

అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు.. భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: అంకితభావంతో పని చేసేవారికి తెదేపాలో ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. ఆ పార్టీ జిల్లా కమిటీలో చోటు దక్కించుకున్న నియోజకవర్గానికి చెందిన నాయకులు ఆమెను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబద్ధతతో పార్టీకి సేవలందించిన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెంటే పార్థసారథి, కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు వారిని అభినందించారు. కార్యక్రమంలో నూతన ప్రతినిధులు మామిడిశెట్టి ప్రసాద్, పంజా వెంకటేశ్వరరావు, కడలి నెహ్రూ, రేవు వెంకన్న, సాయివిజయలక్ష్మి, ఉప్పులూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IIIrd ADDITIONAL DISTRICT JUDGE, WEST GODAVARI AT BHIMAVARAM
O.S. No. 308/2012 IN FDP 1156/2018
BETWEEN:
1. Kesapatnapu Suneetha Devi
2. Kesapatnapu Sai Priya
(being minor, Represented by her Natural Guardian Mother K.Suneetha Devi)
PETITIONERS / PLAINTIFFS
AND
1. Kesapatnapu Kesavarao (Died)
2. Kesapatnapu Ramesh Babu
3. Kesapatnapu Kanaka Durga
4. Mangal Tirumaladevi.
..RESPONDENTS / DEFENDANTS
పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు ది.25-06-2018వ తేదీన పాస్ చేసిన ప్రిలిమనరీ డిక్రీ ప్రకారం దావా షెడ్యూలాస్తులను పార్టిషన్ చేయగలందులకు ఫైనల్ డిక్రీ పిటీషన్ దాఖలు చేయగా శ్రీ యమ్.వి.వి.యస్. సత్యనారాయణ, అడ్వకేట్ గారిని కమిషనర్‌గా అపాయింట్ చేయగా ఈ దిగువ షెయింట్ బి-షెడ్యూలాస్తిని నాలుగు భాగములుగా విభజించుటకు వీలుకాదని సదరు అడ్వకేట్ కమిషనర్ గారు రిపోర్టు ఫైల్ చేసియున్నారు. ఆ దరిమిలా ఐ.ఎ. 298/2024రుగా పిటీషన్ దాఖలు చేయగా ది. 03-04-2024వ తేదీన శ్రీ కోర్టు వారు ఈ దిగువ షెయింట్ బి-షెడ్యూలు ఆస్తిని బహిరంగ వేలము వేయుట ద్వారా వచ్చిన మొత్తమును విభజించుకొనుటకు ఉత్తర్వులు పాస్ చేసియున్నారు. యూ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 19-01-2026వ తేదీన ఉదయం గం. 10-30ని.ల నుండి శ్రీ కోర్టువారి యెదుట బహిరంగ వేలము వేయబడును. కావలసినవారు వేలంపాట పాడుకొనవచ్చును.
Schedule: West Godavari District, Bhimavaram Joint Sub Registrar Limits, Balusumudi, Rayilam Village, R.S.No. 57/24, Door. No.26-6-41, an extent of Ac. 0-05 cents, or 242-0 Sq / yds on westren side portion out of Ac. 0-10 cents and out of Ac. 0-43 cents being bounded by: East: Land share of K.Ravi (C-Schedule of Will) South: Rajaveedhi West: Kamatam Kesavarao's Land North: Kadali Nageswararao's Land Within the boundaries, over this site, an RCC two storied building therein in Old Assessment No 2595, an with all easementary rights.
Note: As per valuation certificate, the total value of building is Rs. 50,38,300/- and Sq. Yds 242-0 x 13,000/- = Rs. 31,46,000/- Building value: Sq.ft 1270-0 x Rs.1490/- = Rs.18,98,300/-
Auction Date: 19-01-2026.
Beeram Subbarao
Advocate for petitioners, Seetannapeta, Vijayawada-520 003, Cell No.90005 36666
Bhimavaram, Dt : 26-12-2025

డ్రెయినేజీ నిర్మాణంతో దీర్ఘకాలిక సమస్యకు విముక్తి

ఉండి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని కొండ్రోతుపేటలో డ్రెయిన్లు లేక అక్కడి ప్రజలు ఏడాది పొడవునా మురుగునీటి సమస్యలతో సతమతమవుతున్నారు. వర్షకాలం వస్తే చాలు మురుగునీటి పారుదల వ్యవస్థకు తీవ్ర అవరోధాలు ఎదురవుతున్నాయి. దీర్ఘకాలిక సమస్యకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఇటీవల పరిష్కార మార్గాన్ని చూపింది. సుమారు రూ.4 లక్షల వ్యయంతో సీసీ డ్రెయిన్ నిర్మాణపు పనులు జరుగుతున్నాయని గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్ తెలిపారు.

కొండ్రోతుపేటలో నిర్మిస్తున్న సీసీ డ్రెయిన్

తస్మాత్ జాగ్రత్త..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రెండోపట్టణం జువ్వలపాలెంరోడ్డు నుంచి సుబ్రహ్మణ్య స్వామి గుడికి వెళ్లేదారిలో పైపులైను ప్రమాదకరంగా ఉంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ పైపులైను లీకేజీలకు గురవుతోంది. తాత్కాలిక మరమ్మతులతో నీటి కట్టడి చేయకపోగా అటు వెళ్లొద్దంటూ సూచిక ఏర్పాటు చేశారు. సిమెంటు స్తంభం, ఎరుపు రంగు వస్త్రం ఉంచారు. నిత్యం రద్దీగా ఉండే దారిలో సూచికలు తొలగించి.. శాశ్వత మరమ్మతులతో నీటి వృథా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లపై మట్టి కొడుతున్నారు..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రహదారులపై మట్టి తరలింపు వాహనాల జోరుకు అడ్డుపడటం లేదు. వాహన రద్దీ సమయాల్లో వేగంగా ట్రాక్టర్లు, టిప్పరు లారీలు దూసుకెళ్తున్నాయి. ఆ సమయంలో మట్టి గడ్డలు రహదారిపై పడటంతో ద్విచక్ర వాహన చోదకులు వాటిని తప్పించే క్రమంలో పడిపోతున్నారు. మట్టి లోడుతో వెళ్తున్న సమయాల్లో ట్రాక్టర్ల చక్రాలు ఊడిపోవడం, మరమ్మతులకు గురవడంతో రహదారి మధ్యలోనే ఆపేయడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతోంది.

ప్రొటోకాల్ వివాదం.. అభివృద్ధి పనులకు ఆటంకం

ఆకివీడు, న్యూస్‌టుడే: అనేక ఏళ్లగా సమస్యగా ఉన్న రహదారి నిర్మాణ పనులు ప్రారంభించే విషయంలో ప్రొటోకాల్ అంశం తెరపైకి రావడంతో పనులు అర్ధంతరంగా నిలిపివేశారు. ఆకివీడు అయిభీమవరం కూడలి సమీపంలో ఉన్న శ్మశాన వాటికకు వెళ్లే 150 మీటర్ల పొడవునా ఉన్న రహదారిని సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి రూ.20 లక్షలు నిధులు మంజూరయ్యాయి. శుక్రవారం ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు, తెదేపా నాయకులు కొబ్బరికాయ కొట్టి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఇదిలా ఉండగా తాను రాకుండానే పనులు ప్రారంభించడంపై నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ జామి హైమావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కొంతమేర జరిగిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేశారు. ఈ విషయమై కమిషనర్ కృష్ణమోహన్‌ను విచారించగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రావాలని ఛైర్‌పర్సన్ హైమావతిని ఆహ్వానించామని, ఆమె వచ్చేలోపే ఏఎంసీ ఛైర్మన్ వెంకట్రావు తదితర కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోయారన్నారు. దీనిపై ఛైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. కూటమి నాయకులను తాము పిలవలేదన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: కొవ్వాడ పంచాయతీ వెల్బారు చర్చివద్ద ఇరువర్గాలు ఘర్షణ పడినట్లు రైటర్ మహేశ్ తెలిపారు. తనపై దాడి చేసి గాయపరిచారంటూ రేవులగడ్డ యోహాను, ఉండి కిరణ్‌కుమార్‌లు పరస్పరం ఇచ్చిన ఫిర్యాదులపై మొత్తం 12 మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

జూదరుల అరెస్టు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: గునుపూడిలో జూదమాడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశామని సీఐ ఎం.నాగరాజు తెలిపారు. వారివద్ద నుంచి రూ.9370 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఆకివీడు: పాల్గొన్న నాయకులు

అప్పలరాజు అరెస్టు అక్రమం: సీపీఎం

ఆకివీడు, న్యూస్‌టుడే: రైతుల సమస్యలపై పోరాడుతున్న అనకాపల్లి జిల్లా రైతు సంఘం నాయకుడు అప్పలరాజుని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో బంధించడం దారుణమని సీపీఎం ఏరియా కార్యదర్శి కె.తవిటినాయుడు అన్నారు. ఈ అంశంపై శుక్రవారం ఆకివీడులోని గాంధీ విగ్రహం కూడలి వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

పీడీ కేసు ఎత్తివేయాలి.. నవుడూరు (వీరవాసరం), న్యూస్‌టుడే: అనకాపల్లి ఘటనలో పీడీ యాక్టును రద్దు చేసి అప్పలరాజును వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు.

నిరసన.. భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: పీడీ యాక్టు చట్టం ఉపయోగించి అక్రమంగా అరెస్టు చేసిన అప్పలరాజును విడుదల చేయాలని సీపీఎం నాయకుడు ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భీమవరం మండలం వెంపలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవాదాయ ధర్మదాయ
శ్రీ సోమేశ్వర జనార్దన స్వామి వార్ల దేవస్థానం, గునుపూడి గ్రామం, భీమవరం మండలం, ప.గో.జిల్లా
ఫోన్ నెం. 08816-235410, సెల్: 94910 09678
ఆర్.సి.సంఖ్య 63/2025-1 తేది: 26-12-2025
ప.గో జిల్లా, భీమవరం మండలం, గునుపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సోమేశ్వర జనార్దన స్వామి వార్ల దేవస్థానంనకు ఈ క్రింది తెల్పిన ఐటమ్స్‌నకు సీల్డ్ టెండర్లు ద్వారా కోరబడుచున్నవి. 1. దేవాలయంనకు, బ్రాహ్మణ వీధికి, రాజుల వీధికి, దక్షిణం వీధికి, బియస్ రోడ్ మరియు దేవాలయం నుండి నాచు వారి సెంటర్ వరకు విద్యుత్ అలంకరణలు ఏర్పాటు, 2. దేవాలయం రాజగోపురం నుండి రాజ వీధి వరకు ఐరన్ పైపులతో పందిరి వేయుట, 3. దేవాలయం లోపల భాగంలో పందిర్లపై పాత ఆకులు మార్చి కొత్తవి ఆకులు వేయుట మరియు బయట రాజగోపురం ఇరువైపుల తాటి ఆకుల పందిరి వేయుట, 4. మహాశివరాత్రి కళ్యాణోత్సవం సందర్భములో సోమగుండం చెరువు చుట్టు అరపలతో లైటింగ్ ఏర్పాటు చేయుట, 5. చాందిని అలంకరణ చేయుట, 6. క్యూ లైన్లు నిర్మాణం చేయుట, 7. తెప్ప నిర్మాణం, విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేయుట, 8. సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయుట, 9. మైక్ సెట్టు వగైరా ఏర్పాటు చేయుట, 10. మంగళవాయిద్యములు ఏర్పాటు చేయుట, 11. కళ్యాణోత్సము రోజున విద్యుత్ మెరుపులు ప్రదర్శన ప్రదర్శించుట, 12. రథోత్సవం రోజున విద్యుత్ మెరుపులు ప్రదర్శన ప్రదర్శించుట, 13. తెప్పోత్సవం రోజున విద్యుత్ మెరుపులు ప్రదర్శన ప్రదర్శించుట.
టెండరు స్వాభావము: సీల్డు టెండరు
కాలపరిమితి: ది. 12-02-26 నుండి ది. 18-02-26 వరకు (7 రోజులు)
టెండరు షెడ్యూల్ సొమ్ము రూ. 100/- ధరావతు సొమ్ము రూ. 2,000/-
టెండరు షెడ్యూల్ జారీ చేయు తేదీ 27-12-25 ఉ.గం. 10-00 నుండి 08-01-2026 సా. 05-00 ల వరకు,
టెండరు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ సమయం ది. 09-01-2026 ఉ.గం. 09-00ల వరకు
టెండరు తెరుచు తేదీ సమయం ది. 09-01-2026 ఉ.గం. 10.00లకు
ఇతర వివరములకు దేవాలయ కార్యాలయం పనివేళలయందు సంప్రదించగలరు.
శ్రీ స్వామి వారి సేవలో కార్యనిర్వహణాధికారి

మైక్రోఫిల్టర్ల ఏర్పాటు

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు రెండో మంచినీటి పథకం నుంచి శుద్ధిచేసిన తాగునీటిని సరఫరా చేసేందుకు కసరత్తు మొదలైంది. రెండో పథకం వద్ద పంచాయతీ నిధులు సుమారు రూ.20 లక్షల వ్యయంతో 0.5ఎంఎల్‌డీ మైక్రోఫిల్టర్ల ఏర్పాటు పనులు చేపట్టారు.

అందుబాటులో యూరియా

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలో ప్రస్తుతం 6,143 బస్తాల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి ప్రసాద్ తెలిపారు. ఆయన శుక్రవారం పలు గోదాములను పరిశీలించారు. సహకార సంఘాలతో పాటు డీలర్ల వద్ద తగినంత యూరియా నిల్వలున్నాయని వెల్లడించారు.

నిల్వలపై తనిఖీలు.. వీరవాసరం, న్యూస్‌టుడే: మండలంలోని ఎరువుల దుకాణాల్లో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేశారు. యూరియా నిల్వలపై ఆరా తీశారు. ఏడీఏ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు నానో యూరియాను ఉపయోగాలను వివరించాలని సూచించారు.

గ్రామాల ప్రగతికి కృషి చేయాలి

కాళ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ పెన్మెత్స శిరీషవిశ్వనాథరాజు అన్నారు. శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్తు సమావేశం జరిగింది.

అవి ఇవి అన్నీ

వినతిపత్రాన్ని అందిస్తున్న హిందూ పరిరక్షణ సమితి ప్రతినిధులు

మత స్వేచ్ఛను కాపాడండి

ఉండి, న్యూస్‌టుడే: మత స్వేచ్ఛను కాపాడేందుకు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉండిలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. బాలాజీరావు పేట నుంచి పెద్ద వంతెన కూడలి వరకూ ప్రదర్శనగా వెళ్లి ఉండి ఎస్ఎహెచ్‌వోకి వినతిపత్రాన్ని అందించారు. ఆ సమితి పట్టణ అధ్యక్షుడు సన్నిధిరాజు చలపతిరావు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో మత విశ్వాసాలు దెబ్బతీసే రీతిలో ఇద్దరు ఆకతాయిలు పంపిన వాట్సాప్ సందేశాలు ఇబ్బందులకు గురి చేశాయన్నారు.

మారియ్య అందరికీ స్ఫూర్తి

వీరవాసరం, న్యూస్‌టుడే: కల్లుగీత కార్మిక ఉద్యమ నేత, సీపీఎం నాయకుడు జుత్తుగ మారియ్య వర్ధంతిని బుధరాయుడుచెరువు స్తూపం వద్ద శుక్రవారం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె. గోపాలన్ జెండా ఆవిష్కరణ చేసి నివాళులర్పించారు.

ముస్లిం కమిటీ అధ్యక్షుడి నియామకం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ముస్లిం కమిటీకి జరిగిన ఎన్నికల్లో మరోసారి అధ్యక్షుడిగా షేక్ రబ్బానీ ఎన్నికైనట్లు కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఆయనను పెద్ద మసీదు ఆవరణలో శుక్రవారం పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

రంగసాయిని పరామర్శించిన శాసన మండలి ఛైర్మన్

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలో నిత్యం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న చెరుకువాడ రంగసాయి త్వరగా కోలుకోవాలని శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు శుక్రవారం అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో గుండె ఆపరేషన్ చేయించుకున్న ఆయన్ను స్వగృహంలో కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

హిందూ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

ఆకివీడు, న్యూస్‌టుడే: పట్టణంలో జనవరి 4న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ ప్రతినిధులు తెలిపారు. 'ఆర్ఎస్ఎస్' స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక మాదివాడలోని మల్లేశ్వర స్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయాల ప్రాంగణంలో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు శుక్రవారం వివరాలు వెల్లడించారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల అమ్మకం నోటీసు
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి. వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.28-01-2026 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.
ఇండస్ట్రియల్ ఎస్టేట్ బ్రాంచ్ (10161), ఫోన్ : 96420 84089
ఋణగ్రహీత/లు : 1) శ్రీ కొడవటి నాగ వెంకట సత్యనారాయణ, తండ్రి. పెద్ది రాజు, 2-88, దొడ్డిపట్ల, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534266. హామీదారు : 2) శ్రీమతి కొడవటి నాగ లక్ష్మి, భర్త : కొడవటి నాగ వెంకట సత్యనారాయణ, 2-88, దొడ్డిపట్ల, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534266.
బకాయి మొత్తం : రూ.32,34,811.14 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం నందలి మున్సిపల్ ఏరియా, గునుపూడి ఎస్ఆర్ఓ, గునుపూడి, ఆర్.ఎస్.నెం.214/2ఎ6 వద్ద పాత డోర్ నెం.9-2-20 దగ్గరలోని మరియు కొత్త డోర్ నెం.9-1-11/3తో ఉన్న మొత్తము 3545.78 చ॥గ॥లు లేదా 2964.82 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలములో గల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 40 చ॥గ॥లు సరిసమానముగు 33.44 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలము భీమవరం జిల్లా రిజిస్ట్రీ మరియు గునుపూడి ఎస్.ఆర్.ఓ వారి ప్రకారం యావత్తు ఆస్తి హద్దులు : తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: సయ్యపరాజు సావిత్రి మరియు ఇతరుల యొక్క స్థలము, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: వేగేశ్న రామచంద్రరాజు మరియు ఇతరుల యొక్క స్థలము. పైన వివరముగా చెప్పిన స్థలము 3545.78 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలము నందు నిర్మించబడిన "రాయల్ కాస్టెల్" అను పేరుతో బి-బ్లాకు నందు బహుళ అంతస్తులు (స్టిల్ట్ క్రింది + నాలుగు పై అంతస్తులు) అపార్ట్‌మెంట్ నందు నాల్గవ అంతస్తులోని రెండు బెడ్ రూంలు నివాస ఫ్లాట్ నెం.403, ప్లింత్ ఏరియా 1040 చ॥అ॥లు ఉమ్మడి దారి, మెట్లు, ఉమ్మడి ద్విచక్ర మరియు కార్ పార్కింగ్ ఏరియా మొదలగునవితో సహా శ్రీ కొడవటి నాగ వెంకట సత్యనారాయణ గారి పేరున గల ఆస్తి. నాల్గవ అంతస్తు నందలి నివాస ఫ్లాట్ యొక్క ఆస్తి హద్దులు : తూర్పు : ఉమ్మడి దారి, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై & మెట్లు, దక్షిణం : ఓపెన్ టు స్కై & మెట్లు
రిజర్వు ధర : రూ.26,87,000/- ధరావత్తు : రూ.2,68,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.27,000/-
ఇ-వేలం తేది మరియు సమయం: 28.01.2026 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)
ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ప్లాట్ ఫారం) మరియు https://https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ల నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com
ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.
తేది : 26.12.2025, ప్రదేశం : భీమవరం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

నరసాపురం

•నరసాపురం •పాలకొల్లు •ఆచంట

తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు

ఉపన్యసిస్తున్న స్వామీజీ

యలమంచిలి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని.. వారి బాగోగులు చూసుకుంటే సకల సంపదలు తులతూగుతాయని శృంగవృక్షంలోని దత్తపీఠాధిపతి నాగానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు. గుంపర్రు సీతారామాలయంలో శుక్రవారం నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన పాల్గొని ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పారు. ఉద్యోగం రాలేదని, వివాహం కాలేదని దిగులు చెందే యువత దేవాలయాల కంటే ముందు ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు పాదపూజ చేస్తే మేలు జరుగుతుందన్నారు. ఎం.మురళీకృష్ణ, నరసింహరాజు, మన్నె కుమారస్వామి, గుత్తిన నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

నిల్వలు పరిశీలిస్తున్న నాగరాజు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలంలో రబీకి అవసరమయ్యే యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు ఎంఏవో నాగరాజు తెలిపారు. ఆచంట, పెనుమంచిలిలలో ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. మండలంలో దాదాపు అన్ని రైతు సేవా కేంద్రాల్లో నిల్వలు పూర్తిస్థాయిలో ఉన్నాయన్నారు. సహకార సంఘాల్లో 85 టన్నులు, డీలర్ల వద్ద 174 టన్నుల యూరియా ఉందన్నారు. మోతాదు మించి ఎరువులు వాడితే రబీలో వరి పంట దిగుబడులకు నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు.

కాళీయ మర్దన కృష్ణుడిగా లక్ష్మీనారాయణుడు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. స్వామిని శుక్రవారం కాళీయమర్దన కృష్ణుడి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అర్చకులు తిరుప్పావై ప్రవచనం చేశారు.

క్షీరారామలింగేశ్వర స్వామి సేవలో అటవీశాఖాధికారి

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లులో కొలువైన క్షీరారామలింగేశ్వర స్వామిని జిల్లా అటవీశాఖ అధికారి ఎస్.సురేష్‌కుమార్ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు శేషవస్త్రం, స్వామివారి చిత్రపటం అందించారు.

28న హిందూ సమ్మేళనం

ఆలయంలో ఆహ్వాన పత్రిక అందిస్తున్న సభ్యులు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శత వసంత వేడుకల్లో భాగంగా నిర్వహించే హిందూ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సమ్మేళన కార్యదర్శి టి.సునీతాదేవి కోరారు. పాలకొల్లులోని పలు ఆలయాల్లో భక్త సమాజం సభ్యులు ఆమె శుక్రవారం ఆహ్వాన పత్రికలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 28న పాలకొల్లు క్షత్రియ కల్యాణ వేదికలో హిందూ సమ్మేళనం, సుదర్శన హోమాలు నిర్వహిస్తామని తెలిపారు. అంతర్వేదిలోని వశిష్ఠ సేవా ఆశ్రమం స్వామీజీ కవిరిండి ప్రసాదరాజు పాల్గొంటారని పేర్కొన్నారు.

పుంతలో ముసలమ్మకు పుష్పార్చన

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి రాయపేటలో కొలువైన పుంతలో ముసలమ్మ (శీతలమాత) ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజ, పంచామృతాభిషేకాలు, లక్ష దామంతుతో అర్చన నిర్వహించారు. మహిళా భక్తులు సామూహిక పూజల్లో పాల్గొన్నారు.

నేత్రపర్వంగా కల్యాణోత్సవం

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల గ్రామంలోని పార్వతీ సమేత శివదేవస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పలువురు దంపతులు పూజలు చేయించుకుని స్వామి కృపకు పాత్రులయ్యారు.

‘మనమిత్ర’తో 600 సేవలు

ఆచంట, న్యూస్‌టుడే: ‘మనమిత్ర’ వాట్సాప్ ద్వారా 600 రకాల ప్రభుత్వ సేవలను చరవాణి ద్వారా పొందవచ్చని.. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని వినియోగించుకోవాలని ఎంపీడీవో బి.కృష్ణమోహన్ సూచించారు. శుక్రవారం ఆచంట పరిధి రావిగొప్పులో నిర్వహించిన ‘మన మిత్ర’ అవగాహన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో సమీక్ష జరిపారు.

ప్రక్షాళన లేక.. నీరు సాగక!

అధ్వానంగా పంట కాలువలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: సాగునీటి కాలువల ప్రక్షాళన పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో సాగునీరు సజావుగా ముందుకు సాగక అన్నదాతలు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రబీ సాగు ప్రారంభానికి ముందే కాలువల ప్రక్షాళన పనులు చేయాల్సి ఉండగా జలవనరుల శాఖ అధికారులు, సాగు నీటి సంఘాల మధ్య సమన్వయ లేమితో జాప్యం జరిగింది. నీటి ఎద్దడి పరిస్థితులు ఏర్పడే తరుణంలో ఈ పనులు ప్రారంభించారు. నికి అవరోధంగా మారాయి. ఎగువ ప్రాంతాల్లో కాలువల్లో నాచు అడుగుల లోతున నీరు ఉండే శివారు ప్రాంతాల్లో అడుగు లోతు కూడా లేని పరిస్థితి నెలకొంది. మరోపక్క రసాయనాల ప్రభావంతో జలాలు కలుషితమై ఆనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని, నారుమడులు దెబ్బతింటాయని ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసవిలో కాలువల్లో నీటి సరఫరా లేని సమయంలో వినియోగించాల్సిన రసాయనాలను ఇప్పుడు చల్లడమేంటని ప్రశ్నిస్తున్నారు.

మొగల్తూరు కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, వ్యర్థాలు

రసాయనాలతో ముప్పు..

కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, నాచు నిర్మూలనకు కలుపు నివారణకు వినియోగించే రసాయన మందులు చల్లారు. దీంతో ఆ కాలువల్లోనే కుళ్లిపోయి ప్రవాహా

నరసాపురం నియోజకవర్గంలో ఇలా	
గ్రామాలు:	50, పట్టణం -1
జనాభా:	2 లక్షలు
ప్రధాన తాగునీటి పథకాలు:	6
వరి సాగు భూములు:	12 వేల ఎకరాలు

ఎగువ నుంచి..

కాలువల ఆరంభం నుంచి శివారు వరకు పలు పట్టణాలు, గ్రామాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో దుకాణాలు, ఇళ్లు, రైతు క్షేత్రాల్లో చెత్త, వ్యర్థాల ఏ గ్రామం, పట్టణంలో వేసినా దిగువకు కొట్టుకువచ్చి నరసాపురం వరకు మొగల్తూరు ప్రాంతాల్లో మేట వేస్తున్నారు. వీటి తొలగింపు అధికారులకు భారంగా మారుతోందని స్థానిక నీటిసంఘాల పాలకవర్గ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎగువన ఎక్కడికక్కడే కాలువల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి చెత్త తొలగింపు చేసే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వేగంగా తొలగిస్తాం..

కాలువల్లో వ్యర్థాలను వేగంగా తొలగించేలా చర్యలు చేపడతామని, ఎగువ నుంచి చెత్త దిగువకు చెత్త కొట్టుకు రాకుండా బారికేడ్ల ఏర్పాటు అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని జలవనరుల శాఖ డీఈ వెంకట నారాయణ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	:80085 74504	ఆచంట	:90631 44737
పాలకొల్లు	:80085 74510	పెనుగొండ	:80085 74469
పోడూరు	:90631 44741	పెనుమంట్ర	:91212 29087

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? పురపాలక షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. - రవి, స్థానికుడు
✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -రాజకుమార్, పురపాలక డీఈ
మొగల్తూరు, న్యూస్‌టుడే: ? కేపీపాలెంనార్త్‌లో కాలువగట్టుపై ఉన్న విద్యుత్తు స్తంభానికి పాదులు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. - వెంకటేశ్వరరావు, కేపీపాలెం
✓ తొలగించే చర్యలు చేపడతాం. - ప్రభాకరరావు, ఇన్‌ఛార్జి ఏఈ
నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? యరమిల్లివారి వీధిలో డ్రెయిన్లలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - జగన్నాథం, నరసాపురం
✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - పాణ్యం, శానిటరీ ఇన్‌స్పెక్టర్
పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ - దేవ రహదారిలో విద్యుత్తు సబ్ స్టేషన్ సమీపాన చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - సత్యనారాయణ, పెనుగొండ
✓ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - టీఎస్‌నారాయణమూర్తి, ఎంపీడీవో
పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? నాగరాజుపేట ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. - రాము, స్థానికుడు
✓ మరమ్మతులు చేయిస్తాం. - శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కార్యదర్శి

వీధిదీపాలకు మరమ్మతులు

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ శివారు చిన్నంవారిపాలెం ప్రాంతంలో వీధి దీపాల సమస్యపై ఈ నెల 23న ‘ఈనాడు’ మేమున్నాం..మీకు తోడుగా’లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి మరమ్మతులు చేయించారు.
వ్యర్థాల తొలగింపు.. పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లులో గోరింటాడ బాక్స్ ఛానల్‌పై, రహదారుల్లో చెత్త సమస్యపై ఈ నెల 24న ప్రచురితమైన వార్తకు దీనిపై అధికారులు వ్యర్థాల తొలగింపు పనులు చేయించారు.

వర్తమాన అంశాలపై అవగాహన అవసరం

‘ఈనాడు’ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి రుస్తుంబాద పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ‘ఈనాడు’ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ‘వర్తమాన అంశాలు- జనరల్ నాలెడ్జ్’ అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులు షేక్ మస్తాన్ వలి, టి.జ్యోత్స్న సాయిలక్ష్మి, టి. చైతన్య లక్ష్మి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు పి.వి.ఎస్.ఎస్. రాజు, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

● పట్టణంలోని శ్రీ చైతన్య ఆంగ్ల మధ్యమ పాఠశాలలో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు మాదాల పరిమళ షణ్ముఖప్రియ, జి.మనస్విని, పి. జాషికలు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

తూర్పుతాళ్లు పాఠశాలలో..

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలంలోని తూర్పుతాళ్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో జి. ధనశ్రీ(పదో తరగతి), సీహెచ్. జ్యోత్స్న (పదో తరగతి), ఎ. శ్యామ్‌కుమార్ (తొమ్మిదో తరగతి) విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

జన నాయకుడు వంగవీటి

పాలకొల్లు: విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి నిమ్మల, నాయకులు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: జనం గుండెల్లో కొలువైన నాయకుడు వంగవీటి మోహనరంగా అని పలువురు నాయకులు అన్నారు. రంగా వర్ధంతిని నరసాపురం పట్టణం, పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని చిన కనకదుర్గమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజరామమోహన్ నాయుడు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, రాయల్ వశిష్ఠ క్లబ్ అధ్యక్షుడు జక్కం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లులోని మారుతీ థియేటర్ సమీపాన ఉన్న రంగా విగ్రహానికి మంత్రి నిమ్మల రామానాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, చేగొండి సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రులో గ్రామ సచివాలయం కూడలి వద్ద రంగా విగ్రహానికి ఆయన అభిమానులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు పోలిశెట్టి గణేశ్వరరావు, చినమిల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కొత్తరూపు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 28న పెదమైనవానిలంకలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల భవనానికి రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు పట్టణ సీఐ కె.రజనీకుమార్ హెచ్చరించారు. పట్టణంలోని క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో శుక్రవారం రాత్రి ఎస్సై జి.జె.ప్రసాద్, పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన, లైసెన్సు, వాహన పత్రాలు లేని వారికి అపరాధ రుసుములు విధించారు. పలువురు యువకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

పాలకొల్లులో సినీ సందడి

పాట చిత్రీకరణలో హీరో, హీరోయిన్

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొల్లు యడ్లబజారు ప్రాంతంలో శుక్రవారం సినిమా చిత్రీకరణతో సందడి వాతావరణం నెలకొంది. సురభి నిర్మాణ సంస్థ అధినేత హరినాథ్ రావు నిర్మాతగా వ్యవహరిస్తున్న ‘హరిగాడు హరికథ’ సినిమాలో ఓ పాటను ఇక్కడి చిత్రీకరించారు. హరి యడ్లపల్లి కథనాయకుడిగా, ప్రియ హెగ్డే కథానాయికగా నటిస్తున్నారు. పాలకొల్లుతో పాటు చించినాడ, శిరగాలలపల్లి, అడవిపాలెం, పేరుపాలెం పాంరతాల్లో మూడు రోజులపాటు చిత్రీకరణ జరుగుతుందని యూనిట్ సభ్యులు తెలిపారు.

కొనసాగిన సీరియల్ చిత్రీకరణ

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ‘ఈటీవీ’లో ప్రసారమవుతున్న ‘యూన్సీ సీరియల్ చిత్రీకరణ శుక్రవారం సిద్ధాంతం శివారు నక్కవారిపాలెం ప్రాంతంలో కొనసాగింది. ఏటిగట్టు, వంతెనపై, ఇళ్ల మధ్య సంక్రాంతి సంబరాలకు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించారు.

మనస్తాపంతో ఆత్మహత్య

మొగల్తూరు, న్యూస్టుడే: కుటుంబ సభ్యులు మందలించారని మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం. . భీమవరం గ్రామీణ వెంప గ్రామానికి చెందిన పల్లా రాంబాబు(26) కొద్దికాలం నుంచి ఖాళీగా తిరుగుతున్నాడు. దీనిపై ఆయన్ను తల్లిదండ్రులు మందలించారు. ఈ నేపథ్యంలో రాంబాబు గ్రామంలోని వాటర్ ట్యాంకుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీనిపై ఆయన సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గాలికి వదిలేసి.. చెత్తలో కలిపేసి!

పోడూరు, న్యూస్‌టుడే: పంచాయతీల్లో చెత్త సేకరణకు వినియోగించిన రిక్షాలు నిర్వహణ లేక శిథిలమై పోయాయి. వీటిని పంచాయతీ కార్యాలయ ఆవరణలో, చెరువు గట్లపై వృథాగా వదిలేశారు. వీటిని కొద్ది రోజుల పాటు బాగానే వినియోగించారు. క్రమంగా ఒక్కొక్కటి మరమ్మతులు గురికావడంతో మూలకు చేర్చారు. దీంతో అవి తుప్పుపట్టి ఎందుకూ పనికి రాకుండా పోయాయి. ఈ అంశంపై డిప్యూటీ ఎంపీడీవో పడాల నాగిరెడ్డి స్పందిస్తూ శిథిలమైన రిక్షాలకు పంచాయతీల్లో తీర్మానం చేసి వేలం నిర్వహించాలని జిల్లా అధికారుల ఆదేశాలున్నాయన్నారు. దీనిపై అన్ని పంచాయతీల కార్యదర్శులకు తగు సూచనలు చేస్తామన్నారు.

నిర్వహణ మరచి .. అధ్వానంగా మార్చి!

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మాముడూరు గ్రామ పరిధిలో గోస్తనీ- వేల్పూరు (జీ అండ్ వీ) కాలువపై వంతెన నిర్వహణ లేక అధ్వానంగా మారింది. 1990లో పూర్తయిన ఈ వంతెన శిథిలమై కొన్ని చోట్ల ఇనుప చువ్వలు బయటకొచ్చాయి. రహదారిపై గుంతలు పడ్డాయి. వంతెనకు ఇరువైపులా మట్టి, చెత్త చెదారం పేరుకుపోయింది. మొక్కలు సైతం మొలిచి పెరుగుతున్నాయి. గతంలో వంతెన నిర్వహణ పేరిట ఆర్‌అండ్‌బీ శాఖ టోల్ గేటు ఏర్పాటు చేసింది. దానిని రద్దు చేశాక వంతెనను పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో క్రమంగా శిథిలమవుతోంది. ఈ అంశంపై ఆర్‌అండ్‌బీ ఏఈ యశ్వంత్ స్పందిస్తూ వంతెనను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.

కూడలి విస్తరణకు ప్రణాళిక

గ్రంథాలయం వద్ద దుకాణాలు తొలగించిన ప్రాంతం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట కచేరీ కూడలిలో ఆక్రమణల కారణంగా కనీసం ద్విచక్ర వాహనాలు నిలిపేందుకు కూడా చోటు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో అధికారులు కూడలి విస్తరణకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉంది. పదేళ్ల క్రితం రోడ్డు విస్తరణకు కేటాయించిన రూ. కోటి నిధులు వెనక్కిపోయాయి. అప్పట్లో ఒకసారి రోడ్డు విస్తరణ కోసం ఆక్రమణలు తొలగించారు. కానీ పనులు చేపట్టకపోవడంతో గ్రంథాలయం వద్ద స్థలాన్ని కొందరు మళ్లీ ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేశారు. తాజాగా కూడలి విస్తరణకు తాజాగా ప్రణాళిక సిద్ధం చేసి ఆ దుకాణాలను తొలగించారు. ఈ కూడలిలో త్వరలోనే అన్న క్యాంటీన్ ప్రారంభం కానుంది. బస్సు షెల్టరు కూడా నిర్మించనున్నారు. కూడలి ప్రాంతంలో తొలుత గ్రావెల్‌తో మెరక చేయిస్తామని, తరువాత విస్తరణ పనులు చేపడతామని ఆర్‌అండ్‌బీ ఏఈ టీఆర్వీ ప్రసాద్ తెలిపారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలు, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ నిరంతరం పోరాడుతోందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు నెక్కంటి సుబ్బారావు అన్నారు. నరసాపురం పట్టణంలో శుక్రవారం నిర్వహించిన సీపీఐ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలో స్టీమర్ రోడ్డు, అంబేడ్కర్ కూడలితో పాటు పలు చోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

మంత్రి నారాయణకు వినతి

నరసాపురం, న్యూస్టుడే: నరసాపురం పట్టణంలో డంపింగ్ యార్డు సమస్యపై పురపాలక శాఖ మంత్రి నారాయణకు శుక్రవారం ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు ఎంఏ షరీఫ్, విప్ బొమ్మిడి నాయకర్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు వినతి పత్రం అందించారు. అమరావతిలో మంత్రిని కలిసిన నాయకులు ఈ సమస్యను ఆయనకు వివరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.

ఓడూరు రహదారికి మరమ్మతులు

మార్టేరు, న్యూస్‌టుడే: ఆలమూరు- ఓడూరు- నెలమూరు ఆర్‌అండ్‌బీ రహదారికి మరమ్మతులు చేపట్టారు. గతంలో ఈ మార్గమంతా గుంతమయంగా మారడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో వాహనదారులు రాత్రివేళ బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించేవారు. ఈ సమస్యపై గతంలో ‘ఈనాడు’లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ క్రమంలో రెండు రోజులుగా ఆలమూరు నుంచి మరమ్మతులు పనులు ప్రారంభించారు. నెలమూరు శివారు ప్రాంతం వరకు గోతులను పూడుస్తామని అధికారులు వెల్లడించారు.

మార్గం.. ఇక సుగమం

గుమ్మలూరు వద్ద నిర్మించిన కల్వర్టు

పోడూరు, న్యూస్‌టుడే: పాలకొల్లు - ఆచంట రహదారిలో గుమ్మలూరు వద్ద రూ.20 లక్షలతో చేపట్టిన కల్వర్టు పనులు పూర్తయ్యాయి. దీంతో పాలకొల్లు నుంచి ఆచంట రహదారిలో ఆటోలు, మోటారు సైకిళ్లు, కార్లు, వ్యాన్‌ల రాకపోకలకు మార్గం సుగమమైంది. ఇక్కడ కల్వర్టు గతంలో దిగబడిపోవడంతో అధిక లోడు వాహనాల రాకపోలకు అడ్డంకులు ఏర్పడేవి. పాలకొల్లు నుంచి అప్పన్నచెరువు వరకు సీసీ రహదారి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు, లారీలు, భారీ వాహనాల రాకపోకలను నిలుపుదల చేశారు. మరో 10 రోజుల్లో భారీ వాహనాల రాకపోకలకు అనుమతిస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ మూర్తి తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నరసాపురం: మహిళతో మాట్లాడుతున్న నాయకర్

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ‘ప్రజా దర్బార్’లో ఆయన పాల్గొన్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు రహదారులు, డ్రెయిన్లు, విద్యుత్తు సమస్యలపై, ఇళ్లు, ఇళ్లస్థలాల, సంక్షేమ పింఛన్లు మంజూరు కోరుతూ వినతిపత్రాలు అందించారు. వారతిప్ప గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు వినతిపత్రం అందించారు. పలు సమస్యలను సత్వరం పరిష్కరించాలని నాయకర్ అధికారులకు సూచించారు.

నరసాపురంలో.. నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి

వినతి స్వీకరిస్తున్న రామరాజు, నాయకులు

పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ‘ప్రజావినతుల పరిష్కార వేదిక’లో ఆయనతో పాటు తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజారామోహన్ నాయుడు పాల్గొని వినతులు స్వీకరించారు. ఇళ్లు, స్థలాలు, సంక్షేమ పింఛన్ల మంజూరు కోరుతూ 510 మంది వినతులు అందించారని ఏఎంసీ ఛైర్మన్ జక్కం శివన్నారాయణ తెలిపారు. మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, శిరిగినీడి రాజ్యలక్ష్మి, నాగిడి రాంబాబు, పాలూరి బాబ్జి, సంకు భాస్కరనాయుడు, జట్ల నాగేశ్వరరావు, వాతాడి ఉమ, బాలం ప్రతాప్, భూపతి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

వెనుక చక్రం ఊడిపోయిన వ్యాన్

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు- నరసాపురం జాతీయ రహదారిపై శుక్రవారం ప్రయాణిస్తున్న వ్యాన్ వెనుక చక్రం అకస్మాత్తుగా ఊడిపోయింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ఆ సమయంలో వ్యాన్ వెనుక ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని వాహనచోదకులు చెబుతున్నారు. వాహనంలో లోడు ఉండటంతో ఒక్క పక్కకు ఒరిగి ఆగిపోయిందని స్థానికులు చెబుతున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

అభిరామ్ (పాతచిత్రం)

మొగల్తూరు, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన నరసాపురం మండలం సీతారాంపురం సౌత్‌లో శుక్రవారం చేసుకుంది. స్థానికులు, మొగల్తూరు ఎస్సై వై.నాగలక్ష్మి కథనం ప్రకారం.. మొగల్తూరు మండలం జెట్టిపాలేనికి చెందిన శీలం కనకమహాలక్ష్మి, సుబ్బారావు దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. సుబ్బారావు దంపతులు ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లారు. వీరి పెద్ద కుమారుడు అభిరామ్(19) ఇంటర్మీడియట్ చదివి ఎలక్ట్రికల్ పనులు చేసుకుంటూ తమ్ముడు సాయిచరణ్‌ను చదివిస్తున్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా అభిరామ్ చెట్టుకు మైక్ కడుతుండగా కొమ్మల మధ్య నుంచి వెళ్లిన విద్యుత్తు తీగలు తలకు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. 11 కేవీ లైను తీగలను చెట్ల కొమ్మల మధ్య నుంచి ఏర్పాటు చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, దీనికి అధికారులు బాధ్యత వహించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్థులు, మృతుడి బంధువులు సీతారామపురంలో ఉపకేంద్రం వద్ద ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న ఎస్సై జి.వాసు ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. విద్యుత్తు శాఖ ఏఈ కె.సుధాకర్, ఎస్సైలు ఆందోళనకారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. యువకుడి మృతదేహాన్ని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న అభిరామ్ తల్లిదండ్రులు కువైట్‌ను నుంచి బయలు దేరి వస్తున్నారని బంధువులు తెలిపారు.

వాహన చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు బ్రాడీపేట బైపాస్ రోడ్డులో ఈ నెల 21న రాత్రి ఇంటి ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. దీనిపై బాధితులు కె.అవినాశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉల్లంపర్రు పరిధి పార్వతీ నగర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం పోలీసులు పట్టుకుని విచారించగా వారు వాహనం చోరీ చేసినట్లు తేలింది. ఈ కేసులో మార్టేరుకు చెందిన ప్రసాద్‌రెడ్డి అరెస్టు చేయగా, మరొకరు మైనర్ కావడంతో జువైనల్ కోర్టుకు పంపినట్లు ఎస్సై సురేంద్రకుమార్ తెలిపారు.

జూద శిబిరంపై దాడి

పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: ములపర్రు పరిధి మద్దిగుంట చెరువు వద్ద నిర్వహిస్తున్న జూద స్థావరంపై శుక్రవారం దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు పెనుగొండ ఎస్సై కె.గంగాధర్ తెలిపారు.

కూటమి ప్రభుత్వంతో సుపరిపాలన

కార్యక్రమంలో పాల్గొన్న పితాని వెంకట్

పెనుగొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్ పేర్కొన్నారు. పెనుగొండలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ‘ప్రజా సమస్యల పరిష్కార వేదిక’లో ఆయన పాల్గొని గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని వివరించారు. సర్పంచి నక్కా శ్యామలాసోని, తెదేపా మండల అధ్యక్షుడు గుత్తుల లోకేశ్, జనసేన మండల అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాసరావు, నాయకులు కటికరెడ్డి నానాజీ, రొక్కాల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్యపై సమావేశం

ప్రజాప్రతినిధులు, నాయకులతో మాట్లాడుతున్న తహసీల్దారు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఇలపర్రు గ్రామంలో రోడ్డు సమస్యపై స్థానిక రైతుల ఫిర్యాదు మేరకు పెనుగొండ తహసీల్దారు జి.అనితకుమారి శుక్రవారం క్షేత్ర పరిశీలన చేశారు. ఇక్కడ పోరంబోకు స్థలంలో సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారి నిర్మించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సర్పంచి దండు పద్మావతి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో తహసీల్దారు సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

సీసీ రహదారికి భూమిపూజ

జట్లపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి భూమి పూజ నిర్వహించారు. సర్పంచి ఖండవల్లి మణిరాజు, ఎంపీడీవో రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి

తణుకు, న్యూస్‌టుడే: పట్టణంలోని 5, 6 వార్డుల్లో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తణుకు సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇంటి ఆవరణలోని నీటి నిల్వలు తొలగించి శుభ్రంగా ఉంచడం ద్వారా దోమల పుట్టుకకు అడ్డుకట్ట వేయొచ్చన్నారు. వార్డ్ హెల్త్ కార్యదర్శులు పి.మౌనిక, ఎస్.సుసన్న రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదమరిస్తే ఆస్పత్రికే..

ఓగిడి ఎస్సీ కాలనీ నుంచి అయితంపూడి లాకుల వద్దకు చేరే మార్గంలో కాలువ గట్టు వెంబడి రెయిలింగ్ లేకపోవడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారికి ఎదురుగా నరసాపురం కాలువ ఉండటంతో వాహనాలు అప్రమత్తంగా నడపకపోతే నేరుగా కాలువలోకి చేరే ప్రమాదముంది. రహదారి మలుపు ఉండటం కారణంగా అక్కడ రక్షణ చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇరగవరం**

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? యాగర్లపల్లి శివారులో రహదారులు నిర్మించక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **- రాజా**

✔ రోడ్లు వేసేందుకు కృషి చేస్తాం. **- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? శేషమహల్ రోడ్డు నుంచి కొండయ్య చెరువుకు వెళ్లే రహదారిలో మురుగు కాలువ పేరుకుపోయి భరించలేని దుర్వాసన వస్తోంది **- నారాయణ**

✔ చర్యలు చేపడతాం **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

దారుల్లో బీటలు.. ప్రమాద ఘంటికలు

న్యూస్‌టుడే, తణుకు: రహదారులు, భవనాల(ర.భ.) శాఖ రహదారులు పలు చోట్ల వాహన చోదకుల్ని బెంబేలెత్తిస్తున్నాయి. నియోజకవర్గంలో పలు ప్రధాన మార్గాల్లో నిర్మించిన సీసీ రహదారులు బీటలు వారి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ దారుల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. పలు చోట్ల ఇనుప ఊచలు పైకి తేలి ఉండటంతో టైర్లు దెబ్బతింటున్నాయని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. తక్షణం ఈ దారులకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు ఇలాంటి రహదారులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించామని ర.భ. శాఖ ఏఈ యశ్వంత్ తెలిపారు.

ఇరగవరం - ఆలమూరు దారిలో కొత్తపాడు, కంతేరు శివారున ఉన్న సీసీ రహదారి పగుళ్లిచ్చింది. ఈ దారిలో ఉన్న కల్వర్టు దిగబడిపోవడంతోపాటు దాని ఊచలు, రహదారిలోని ఇనుప ఊచలు బయటపడి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ మార్గంలో పెనుగొండ, పాలకొల్లు, నరసాపురం వెళ్లే ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో తరచూ ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉండ్రాజవరం కూడలి నుంచి పాలంగి వెళ్లే ర.భ. శాఖ సీసీ రహదారి ఇది. ఉభయ గోదావరి జిల్లాల సరిహద్దు కావడంతో ఇటు తణుకు, అటు రాజమహేంద్రవరం వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారి మధ్యలో విడిపోవడంతోపాటు చాలా చోట్ల బీటలు వారి శిథిలమైంది. ద్విచక్రవాహనాలు గాడుల్లో పడి తరచూ ప్రమాదాల బారిన పడుతున్నామని చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొన్ని ఉదాహరణలు.. ఇటీవల ఓ యువకుడు పాలంగి వెళ్లే దారిలో వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో దారి మధ్యలోని బీటల్లో టైరు జారి గాయాలపాలయ్యాడు. ★ ఇదే మార్గంలో కొన్ని నెలల క్రితం కుటుంబంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తి వర్షం సమయంలో బీటల్లో పడి స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఆ సమయంలో వెనుక నుంచి ఎటువంటి వాహనం రాకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ★ కొత్తపాడు వద్ద కొన్ని నెలల కిందట వర్షం కురుస్తుండగా మలుపు వద్ద బీటల్లో పడి వాహనం జారిపోయి చోదకుడు గాయాలపాలయ్యాడు. ఇలా తరచూ ఈ దారుల్లో ప్రమాదాలకు గురికావాల్సి వస్తోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

31నే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

ఇరగవరం, న్యూస్‌టుడే: జనవరి ఒకటి కొత్త సంవత్సరం సందర్భంగా ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తామని ఇరగవరం ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పింఛన్ల పంపిణీకి అనుగుణంగా ప్రతీ గ్రామంలో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కార్యదర్శులను ఆదేశించారు.

అంగన్‌వాడీ చిన్నారులకు ఆటల పోటీలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రధాన మంత్రి వీర బాల దివస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అత్తిలి మండలం ఉరదాళ్లపాలెంలోని 59వ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త నీతిపూడి వెంకటలక్ష్మి చిన్నారులతో వివిధ ఆటలు ఆడించారు.

రైతులకు అందుబాటులో ఎరువుల పంపిణీ కేంద్రాలు



గోదాము వద్ద అధికారులు, సొసైటీ సిబ్బంది

తణుకు, న్యూస్‌టుడే: రైతులకు అవసరమైే ఎరువులు అందించేందుకు పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశామని లక్ష్మయ్య నాయుడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి ఆరేటి జగదీష్, అధ్యక్షుడు తోట బుల్లిరాజు శుక్రవారం తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రత్యేక చొరవ చూపి కొమరవరం సొసైటీ ద్వారా పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయించారన్నారు. పట్టణంలోని టీసీసీ స్టోర్స్, డీమార్ట్ సమీపంలోని విత్తనాల గోదాము వద్ద ఈ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎరువుల గోదామును ఏడీఏ జె.నరేంద్ర కుమార్, ఏవో రాజేంద్ర ప్రసాద్, శ్రీకృష్ణ, నాగేశ్వరరావు పరిశీలించారు.

నిట్‌కు వెళ్లే రహదారికి మార్కింగ్ పూర్తి

పరిశీలిస్తున్న మున్సిపల్ ఇంజినీర్లు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం నుంచి ఎస్‌వీ కాలనీ, గణేష్‌నగర్ మీదుగా నిట్‌కు వెళ్లే రోడ్డు విస్తరణ పనులకు మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. రెండు రోజులుగా మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది జీవీ మాల్ నుంచి గణేష్‌నగర్ వరకు 1.1 కిలోమీటర్ల పొడవున సిమెంట్ రహదారికి రెండు వైపులా ఆక్రమణల తొలగించడానికి కసరత్తు చేసి శుక్రవారం మార్కింగ్ పూర్తి చేశారు. నిట్‌తోపాటు ఇతర కళాశాలల విద్యార్థులు ఇబ్బందులు లేకుండా వెళ్లేందుకు వీలుగా ప్రస్తుతం 30 అడుగుల వెడల్పు గల రోడ్డును 60 అడుగులతో విస్తరిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి సిమెంట్ రోడ్డును వెడల్పు చేస్తామన్నారు. బృహత్తర ప్రణాళిక ప్రకారం 80 అడుగుల రోడ్డు వేయాల్సి ఉన్నా ప్రస్తుతానికి 60 అడుగులకు మాత్రమే విస్తరిస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే ఆక్రమణల తొలగింపు ప్రారంభిస్తామన్నారు. మార్కింగ్ ప్రక్రియలో టీపీవో జగదీష్, పట్టణ సర్వేయర్ ఆర్.రామకృష్ణ, ఏసీపీ జి.సీతారాం, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ సురక్షిత నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఇరగవరం, న్యూస్‌టుడే: అందరికీ సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇరగవరంలో అమరజీవి జలధార-జల్‌జీవన్ మిషన్ కింద 60 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించనున్న జలాశయం పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జలమే జీవం అంటూ ప్రతి గ్రామానికి తాగునీటి సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో జలధార పథకం ప్రారంభించామన్నారు. సర్పంచి మామిడి ఫణీంద్ర వరప్రసాద్ లక్ష్మి, ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎం.సుందరరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ పి.కృష్ణ, ఏఈ బీఎస్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం

తణుకు, న్యూస్‌టుడే: దేశ పురోగతికి విద్యతోపాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం ఉందని, విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ పెంపొందించడంలో క్రీడల పాత్ర అపారమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం భాష్యం జోనల్ బాలికల స్పోర్ట్స్ మీట్-2025ను స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. నరసాపురం డీవైఈవో డి.మురళి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో క్రీడలు అంతర్భాగమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ క్రీడా జ్యోతి వెలిగించి పావురాలు వదిలి క్రీడలు ప్రారంభించారు. వివిధ ప్రాంతాల భాష్యం పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొన్నారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి, భాష్యం వెస్ట్ జోన్ ఇన్‌ఛార్జి ఎ.శ్రీమన్నారాయణ రెడ్డి, తణుకు భాష్యం ప్రిన్సిపల్ జి.వి.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

వినతులు తీసుకుంటున్న బాబ్జీ తదితరులు

ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కొండ్రప్రోలులో 'మన కోసం మన శాసన సభ్యుడు' ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామన్నారు. తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, నాయకులు ఆదాపా ప్రసాద్, వెంకట్రామయ్య, కర్రి సురేష్, తదితరులు పాల్గొన్నారు. ★ భాగ్యలక్ష్మీపేటలోని విడిది కార్యాలయంలో భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి వినతులు స్వీకరించారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, జిల్లా తెలుగు రైతు సంఘ అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి, ఏపీ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణమోహన్, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కొండయ్య చెరువు విద్యుత్తు ఉప కేంద్రంలోని కడకట్ల, కొండయ్య చెరువు, ఎల్‌ఐసీ ఫీడర్ పరిధిలో వార్షిక మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ తాడేపల్లిగూడెం కార్యనిర్వాహక ఇంజినీర్ కె.నరసింహమూర్తి శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా కడకట్ల, కొండయ్య, హౌసింగ్ బోర్డ్ ప్రాంతాలతోపాటు దొమ్మల్ల కాలనీ, హెచ్‌పీ గ్యాస్ రోడ్డు, పెద్దపోస్టాఫీసు, గొల్లగూడెం సెంటర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు.

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పట్టణ, ఇరగవరం, అత్తిలి మండల కొమ్మర పరిధిలోని విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో లైన్ల మరమ్మతుల కోసం శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజినీర్ కె.నాగేంద్రమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తణుకు పట్టణంలోని బ్యాంక్ కాలనీ, రైల్వేస్టేషన్ రోడ్డు, కొమరవరం రోడ్డు, ఇరగవరం కాలనీ, శివబాలాజీ నగర్, అత్తిలి మండలంలో పాలూరు, మంచిలి, ఉరదాళ్లపాలెం, సీహెచ్ చెరువు, కంచుమర్రు, స్కిన్నెరపురం, ఈడూరు, కొమ్మర, ఉప్పరగూడెం, ఇరగవరం మండలంలోని అన్ని గ్రామాలకు సరఫరా ఉండదని తెలిపారు.

విరిసిన సృజన

బహుమతులు అందుకున్న ఏకేబీపీ పాఠశాల విద్యార్థులు

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఏకేబీపీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు, సాధారణ పరిజ్ఞానం, క్విజ్ పోటీలు నిర్వహించగా 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరచిన జె.చందు, వి.పవన్ విఘ్నేష్, కె.రత్నసాగర్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.రామకృష్ణ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు జి.హేమలత, డి.ప్రత్యూష పాల్గొన్నారు.

మండల సమావేశం

నిడమర్రు గ్రామీణం: స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. ఎంపీపీ ధనకొండ ఆదిలక్ష్మి అధ్యక్షత వహించనున్నట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు విధిగా హాజరు కావాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అమ్మవార్లకు విశేష పూజలు

అలంకరణలో బలుసులమ్మ

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని బలుసులమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదాలు స్వీకరించారు. ★ ఏపీనిట్ సమీపంలోని కొండాలమ్మవారిని శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి అభిషేకాలు

ఇరగవరం, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యేశ్వరస్వామి నెల షష్ఠి సందర్భంగా ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. రేలంగిలో తాటకేశ్వరస్వామి, కొత్త సుబ్బారాయుడుగుడి, రాపాక, కె.ఇల్లిందలపర్రు, పేకేరు, అయితంపూడి గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామిని పూలతో అలంకరించారు. భక్తులు ఉపవాస దీక్ష ఆచరించారు. కమిటీ సభ్యులు సేవలందించారు.

రథంపై స్వామిని ఊరేగిస్తున్న మాల ధారులు

ముక్కోటి ఉత్సవాలు ప్రారంభం

భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మారుతీ ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఉత్సవాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆంజనేయ స్వామిని ఊరేగించారు. ఈ క్రతువులో పురపాలక సంఘ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల శ్రీధర్, మారుతీ మాల వేషధారులు పాల్గొన్నారు.

మందలపర్రులో ఆధ్యాత్మిక శోభ

నిడమర్రు, న్యూస్‌టుడే: మందలపర్రులోని ఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అతిరుద్ర మహాయజ్ఞం కొనసాగుతోంది. మొత్తం 66 మంది వేద పండితులు క్రతువులో భాగస్వాములయ్యారు. శుక్రవారం రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. యాగశాల చుట్టూ ప్రదక్షిణ చేసి.. మహాయజ్ఞాన్ని తిలకించారు. మధ్యాహ్నం భక్తులకు పెద్దఎత్తున అన్న సమారాధన చేపట్టారు.

పేదల నాయకుడు రంగా

గొల్లగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పేదల అభివృద్ధికి కృషి చేసిన ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగా అని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గొల్లగూడెం సెంటరులో రంగా విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని నాయకులతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం నిర్వహించారు. ముందుగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తణుకు, న్యూస్‌టుడే: పైడిపర్రులో కొత్తగా ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మోహనరంగా ఆశయాలకనుగుణంగా నేటి యువత పని చేయాలని కోరారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, కాపు సంఘం రాష్ట్ర నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తూర్పువిప్పర్రులో..

పోలీస్‌ఐలాండ్..కూడలి (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ ఆధ్వర్యంలో పోలీస్ ఐలాండ్ కూడలిలోని రంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

తాడేపల్లిగూడెం: రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

తణుకు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తణుకులో కాపు సంఘం అధ్యక్షుడు వంటెద్దు ప్రసాద్ ఇతర నాయకులతో కలిసి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఇరగవరం, న్యూస్‌టుడే: కత్తవపాడులో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొని రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తూర్పువిప్పర్రు, రేలంగి, అర్జునుడుపాలెం, కె.కుముదవల్లి, ఓగిడి, పేకేరు తదితర గ్రామాల్లో రంగా అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఘనంగా వీరబాల్ దినోత్సవం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం వాసవీ జీఎంఆర్ కళాశాలలో శుక్రవారం వీరబాల్ దినోత్సవాన్ని భాజపా పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తుప్రసాద్ మాట్లాడుతూ చరిత్ర పుటల్లో ఎంతో మంది భరతమాత స్వేచ్ఛ కోసం ప్రాణ త్యాగాలు చేశారన్నారు. అనంతరం భాజపా నియోజకవర్గ బాధ్యుడు తాతాజీ మాట్లాడారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోట రాంబాబు, కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి గట్టిం మాణిక్యాలరావు, పైడికొండల సింధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచుమర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వివాదాస్పద ఆలయ భూముల పరిశీలన

ప్రత్తిపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం ప్రత్తిపాడులో వివాదాస్పదంగా మారిన శివాలయ భూములను రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా 144 సెక్షన్ విధించారు. ఈ వివాదంలో కలెక్టర్ నాగరాణి పెంటపాడు మండల తహసీల్దార్ రాజరాజేశ్వరి, ఉప ఎంపీడీవో వైవీఆర్ ప్రసాద్, ప్రత్తిపాడు కార్యదర్శి జవ్వాది నాగేశ్వరరావు, రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాడేపల్లిగూడెం డీఎల్‌డీవోకు మెమో జారీచేశారు. తాడేపల్లిగూడెం రూరల్ సీఐ రవికుమార్, పెంటపాడు ఎస్సై స్వామిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి లేఖ రాశారు. పెంటపాడు ఇన్‌ఛార్జి బాధ్యతలు గణపవరం తహసీల్దార్‌కు బాధ్యతలు అప్పగించారు.

దొమ్మేటి సుధాకర్ పుట్టిన రోజు

కేకు కోయిస్తున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మున్సిపల్ మాజీ ఛైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, తణుకు మాజీ ఎమ్మెల్యే ముళ్లపూడి వెంకట కృష్ణారావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు, రెరా డైరెక్టర్ మంత్రిరావు బాబు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కలగర వెంకటకృష్ణ, తణుకు ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ, తెదేపా పట్టణ అధ్యక్షుడు వంటెద్దురాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పితాని మోహన్, తదితర ప్రముఖులతోపాటు శెట్టిబలిజ సంఘం నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

నినదిస్తున్న నాయకులు

తణుకు, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో సీపీఐ పాత్ర అనిర్వచనీయమని సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి అన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. తొలుత సీపీఐ పతాకాన్ని సీనియర్ నాయకుడు పులవర్తి సత్యనారాయణ ఆవిష్కరించారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే : సీపీఐ శతాబ్ది వేడుకలు తాడేపల్లిగూడెం పట్టణంలో శుక్రవారం కపర్ధిభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండలి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, భూమి, భుక్తి కోసం పోరాటం చేసి ఎందరో కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించారన్నారు. ప్రజాసమస్యలపై సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు.

దళితులంటే ఎందుకంత చులకన?: తెదేపా

మాట్లాడుతున్న సాయిబాబు తదితరులు

తణుకు, న్యూస్‌టుడే: దళిత అధికారులపై వివక్ష చూపుతూ, దుర్భాషలాడుతూ మాట్లాడుతున్న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దళితులకు క్షమాపణ చెప్పాలని తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబు కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కారుమూరి మాటలను తీవ్రంగా ఖండించారు. గతంలో దళిత మున్సిపల్ కమిషనర్‌ను టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో ఇరికించడంతో ఆయన్ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. తణుకులో ఫ్లెక్సీల సంస్కృతి తీసుకొచ్చిన ఘనత కారుమూరిది కాదా అని ప్రశ్నించారు. ఒక పక్క రైతులను తిడుతూ, మరో పక్క మహిళలను అవమానకరంగా మాట్లాడుతూ, అధికారులను సైతం దుర్భాషలాడటం మాజీ మంత్రి నాగేశ్వరరావు అహంకారానికి నిదర్శనమన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టిలా వివాదాలు సృష్టించాలని కారుమూరి చూస్తున్నారని పైడిపర్రు మాజీ కౌన్సిలర్ తాడిపర్తి శ్యాంబాబు ధ్వజమెత్తారు. కూటమి, దళిత నాయకులు పాల్గొన్నారు.

పారదర్శక పాలన ప్రజలకు చేరువచేయాలి

తణుకు, న్యూస్‌టుడే: పారదర్శకమైన పాలన ప్రజలకు చేరువ చేసేందుకు పంచాయతీ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో కృషి చేయాలని తణుకు ఇన్‌ఛార్జి ఎంపీడీవో వి.కృష్ణచంద్రరావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం కొమరవరం, యర్రాయిచెరువు గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న వాట్సాప్ మన మిత్ర క్యాంపెయినింగ్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కారు.. బస్సు ఢీ

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడులోని పోస్ట్‌బేసిక్ పాఠశాల వద్ద తాడేపల్లిగూడెం వైపు వస్తున్న బస్సు, భీమవరం వైపు వెళ్తున్న కారు ఢీకొన్నాయి. దీంతో కారులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. తరచూ ఇక్కడ ప్రమాదాలు చోటుచేసుకోవడం పరిపాటిగా మారిందన్నారు. అధికారులు, నాయకులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

ఆటో దగ్ధం

తణుకు, న్యూస్‌టుడే: తణుకులో ఒక ఆటో అగ్ని ప్రమాదానికి గురైంది. దోమల నివారణకు వినియోగించే ఫాగింగ్ యంత్రం నుంచి మంటలు వ్యాపించి ఆటో దగ్ధమైన ఘటన శుక్రవారం రాత్రి తణుకులో చోటుచేసుకుంది. తణుకు పురపాలక సంఘానికి చెందిన ఆటో ఫాగింగ్ యంత్రంతో పట్టణంలో ఫాగింగ్ చేస్తూ కోర్టు ఆవరణలోకి వచ్చేసరికి యంత్రం నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవర్ అయ్యప్ప ఆటో నుంచి దిగిపోయాడు. సమీపంలో అగ్నిమాపక కార్యాలయం ఉండడంతో అధికారి అజయ్ సిబ్బందితో వచ్చి మంటలను అదుపుచేశారు. అప్పటికే చాలా వరకు ఆటో దగ్ధమైంది.

(c) eenadu

నా భుజాలే నీకు చక్రాల కుర్చీలు పాపా

ఈ చిత్రం కడప సర్వజన ఆసుపత్రిలోనిది. ఓ వ్యక్తి అనారోగ్యంతో బాధ పడుతున్న చిన్నారిని తీసుకుని వైద్య చికిత్సల నిమిత్తం శుక్రవారం రిమ్స్‌కు వచ్చారు. వైద్యుడి వద్దకు వెళ్లగా.. స్కానింగ్ రాశారు. అక్కడికి తీసుకెళ్లేందుకు చక్రాల కుర్చీ కావాలని సిబ్బందిని అడిగితే.. ఒక్కో రోగికి ఒక్కోటి ఉండదని, అంత తొందరగా ఉంటే మోసుకెళ్లాలంటూ ఉచిత సలహా ఇచ్చారు. దీంతో అతను చేసేదేమీ లేక చిన్నారిని భుజంపై మోస్తూ తీసుకెళ్లారు. ఇది ఈ ఒక్కరి సమస్యే కాదు.. వైద్యం కోసం వస్తున్న పలువురు వార్డులకు, ఐసీయూ, క్యాజువాలిటీలకు ఇలా భుజాలపై రోగులను మోస్తూ పరుగులు తీయాల్సిన దుస్థితి. ఆసుపత్రి నిర్వహణపై పాలకులు, ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలని రోగులు, సహాయకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సర్వజన ఆసుపత్రి(కడప)

ఆపదలో హలో అనేదెలా!



జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదాలు సంభవించినా, మరమ్మతులతో వాహనం ఆగినా, రాత్రివేళల్లో ఇంధనం అయిపోయినా ఎన్‌హెచ్ సిబ్బందిని సంప్రదించడానికి రోడ్డు పక్కన అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేలా ఎస్‌వోఎస్ ఫోన్లు ఏర్పాటు చేశారు. ఇవి పూర్తిగా సౌరశక్తితో పనిచేయడంతో పాటు జీపీఎస్ ఆధారిత సేవలను కలిగి ఉంటాయి. వీటి ద్వారా సిబ్బందిని సంప్రదించి సహాయం పొందొచ్చు. ఇటువంటి ఫోన్ల వ్యవస్థపై పర్యవేక్షణ కొరవడింది. దీంతో పిచ్చిమొక్కల మధ్య కలిసిపోయి కనిపించడం లేదు. కర్నూలు-చిత్తూరు ఎన్‌హెచ్ 40 రహదారిలో ఖాజీపేట వద్ద ఇదీ వీటి దుస్థితి. - ఈనాడు, కడప

31నే సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ సామాజిక పింఛన్లకు సంబంధించి జనవరి నెలకు 2,55,083 మంది లబ్ధిదారులకు అందజేసేందుకు రూ. 111.10 కోట్లు మంజూరైనట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకురాలు రాజ్యలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులకు ఈ నెల 31నే నగదు పంపిణీ చేయాలని, అందుకుగాను ఈ నెల 30న సచివాలయ సహాయకులు బ్యాంకుల నుంచి డబ్బు డ్రా చేసుకోవాలని పేర్కొన్నారు. 31న పూర్తిగా పంపిణీ చేయాలని, మిగిలినవి జనవరి 2న అందించాలని సూచించారు.

నిండిన గండికోట



గండికోట.. ఉమ్మడి కడప జిల్లాలో అతిపెద్ద జలాశయం. ప్రాజెక్ట్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు. ప్రస్తుతం 26.045 టీఎంసీల నిల్వలున్నట్లు జలవనరుల శాఖ ఈఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. ఇక్కడి నుంచి కొండాపురం, ముద్దనూరు మండలంలోని పలు గ్రామాలతో పాటు అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గానికి తాగునీరు సరఫరా అవుతుంటుంది. గండికోటతో పాటు అనుబంధ ప్రాజెక్టులైన మైలవరం(4.816), పైడిపాళెం(4.997), సీబీఆర్(9.348), వామికొండ(1.355), సర్వరాయసాగర్(0.960) టీఎంసీల నీరు నిల్వ ఉంది.

జన హంతక ప్రమాదాలు

- రహదారులపై మరణ మృదంగం
- ఆ రెండు మార్గాల్లోనే సింహభాగం

గువ్వలచెరువు కనుమ రహదారిలో ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదం

ఈనాడు, కడప: రోడ్డు ప్రమాదాలు.. ఆడపడుచుల పసుపు కుంకుమలను తుడిచేస్తున్నాయి. బతుకుల్లో వెలుగును ఆర్పేస్తున్నాయి. ఎన్నో కుటుంబాలను అనాథలుగా మారుస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా వీటి సంఖ్య పెరుగుతోంది. 2024 నవంబరుతో పోలిస్తే ఈ ఏడాది నవంబరు వరకు అధికంగా నమోదయ్యాయి. 2024లో నవంబరు వరకు 654 చోటుచేసుకోగా.. ఈ ఏడాది నవంబరు వరకు ఆ సంఖ్య 741కు పెరిగింది. గతేడాదితో పోలిస్తే 2025(నవంబరు వరకు)లో ప్రాణాంతక ప్రమాదాలు 7.69 శాతం పెరగడం ఆందోళన కలిగించే విషయం. మరణాలు 11.07% ఉండగా.. గాయపడిన వారి సంఖ్య కూడా 13.30 శాతం పెరగడం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ముగిసిన నవంబరు మాసంలో మాత్రం ప్రాణాంతక ప్రమాదాలు, మరణాలు కొంత తగ్గినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. గాయపడిన వారి సంఖ్య 2024లో 49 మంది ఉండగా 2025(నవంబరు)లో 61(24.49%)కి పెరిగాయి. మరణాలు మాత్రం 28 నుంచి 16(42.86%)కు తగ్గాయి. ఈ పరిస్థితిలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. భద్రతా చర్యల్లో భాగంగా ఎన్ఫోర్స్‌మెంట్, బ్లాక్ స్పాట్‌లపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాత్రి పెట్రోలింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాల్సి ఉంది.

● పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలు: 2021 నుంచి ఇప్పటి వరకు గత ఐదేళ్ల కాలంలో జిల్లాతో పాటు పక్క ప్రాంతాల వారితో కలిపి 1,795 మంది మృత్యువాత పడ్డారు. 3,994 మంది గాయాలపాలయ్యారు. మరణాలతో చాలా కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోయి ఆదరణ లేక ఇబ్బందులు పడుతున్నారు. మరికొందరు గాయాలతో అంగవైకల్యం చెంది దుర్భర జీవనం సాగిస్తున్నారు.

● సింహభాగం అక్కడే: రోడ్డు ప్రమాదాలు కడప-రేణిగుంట, కడప- రాయచోటి మార్గంలో ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. కడప- రేణిగుంట మార్గం గత ఐదేళ్లుగా గుంతలమయం కావడం, నిత్యం రద్దీ అధికంగా ఉండటం ఇందుకు కారణం. రాయచోటి మార్గంలో గువ్వల చెరువు కనుమ రహదారి ప్రమాదకరంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.



పుట్టింటికి రాలేదేం తల్లీ!

- కారును ఢీకొన్న అంబులెన్స్ వాహనం
- ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల దుర్మరణం

ప్రమాదంలో ఒక పక్క నుజ్జయిన కారు .. ప్రవీణ, శ్రీకాంత్ యాదవ్ (పాత చిత్రాలు)

చిన్నమండెం, న్యూస్‌టుడే: కడప- బెంగళూరు ప్రధాన రహదారిలోని కేశాపురం చెక్ పోస్టు వద్ద కారును ఖాళీగా వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ వాహనం ఢీకొంది. శుక్రవారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో ఒగురు ప్రవీణ(33), పెరుగు శ్రీకాంత్ యాదవ్(30) మృత్యువాత పడ్డారు. ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

● ఇళ్లకు వస్తుండగా ప్రమాదం...: దేవుని కడపకు చెందిన ప్రవీణ, శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం వేపలపల్లెకు చెందిన గణేష్‌కు ఐదేళ్ల కిందట వివాహమైంది. వీరికి మూడేళ్లలోపు ఇద్దరు మగపిల్లలున్నారు. దంపతులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా బెంగళూరులో విధులు నిర్వహిస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రవీణ తల్లి మాధవి వారికి తోడుగా అక్కడే ఉంటోంది. మాధవి, ప్రవీణ, ఇద్దరు చిన్నారులతో కలిసి పుట్టినిల్లైన కడప వచ్చేందుకు అద్దె కారులో బయలుదేరారు. ఇదే కారులో వీరితోపాటు బి.మఠం మండలం నరసన్నగారిపల్లెకు చెందిన శ్రీకాంత్ ఎక్కారు. ఇతను కూడా బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.

● మృత్యువైన అంబులెన్స్ వాహనం: కారు చిన్నమండెం మండలం కేశాపురం చెక్‌పోస్టు దగ్గరకు వచ్చే సరికి ఎదురుగా ఓ అంబులెన్స్ వేగంగా రావడాన్ని డ్రైవర్ మల్లారెడ్డి గమనించి ఆపారు. ప్రైవేట్ అంబులెన్స్ చెక్‌పోస్టు వద్ద రహదారికి అడ్డుగా ఏర్పాటు చేసిన స్టాపర్స్‌ను, ఆ తర్వాత కారును అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రవీణ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది. శ్రీకాంత్ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాణాలు విడిచారు. మాధవి, ఇద్దరు పిల్లలు, డ్రైవర్‌లకు గాయాలయ్యాయి.

వ్యాపారాన్ని ఆహా అనిపిద్దాం

- కడప నగర పాలక సంస్థతో పాటు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, కమలాపురం, ఎర్రగుంట్ల, పులివెందుల, బద్వేలు, మైదుకూరు పురపాలక సంస్థలున్నాయి.
- వీటి పరిధిల్లో 14,556 స్వయం సహాయక సంఘాలున్నాయి.
- అందులో సుమారు 1.43 లక్షల మంది సభ్యులున్నారు.
- వీరిలో పలు సంఘాలు బ్యాంకుల్లో రుణం తీసుకుని వ్యాపారాలు చేస్తున్నాయి.

◆ చాయ్ రస్తా.. అరకు కాఫీ.. తృప్తి క్యాంటీన్ల ఏర్పాటు
◆ స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉపాధి అవకాశాలు

చాయ్‌రస్తా ప్రారంభంలో తేనేటి రుచి చూస్తున్న సీఎం సతీమణి భువనేశ్వరి

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: రుచి, శుచికి ప్రాధాన్యం పెరిగింది. తేనీటితో పాటు మంచి పదార్థాలు బాగుంటే వెతుక్కుంటూ వెళ్తున్నారు తేనేటి, ఆహార ప్రియులు. వీటినే వ్యాపారాస్త్రాలుగా మలిచి మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. పురపాలకల పరిధిల్లోని స్వయం సహాయక సభ్యులకు ఈ దిశగా అవకాశం కల్పిస్తోంది.

● అనువైన స్థలముంటే చాలు: తేనీటితో పాటు అల్పాహారం, బిస్కెట్లు, స్నాక్స్.. ఇలా అనేక రకాలు కలగలిపి ఒకే చోట విక్రయించేందుకు వీలు కల్పిస్తూ సహకారం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'చాయ్‌రస్తా', 'అరకు కాఫీ', 'తృప్తి క్యాంటీన్' పేర్లతో వ్యాపారాల నిర్వహణకు పురపాలకల్లోని స్వయం సహాయక సంఘ సభ్యులకు అవకాశం కల్పిస్తోంది. పురపాలకలకు చెందిన స్థలం ఉండి వ్యాపారానికి అనువుగా ఉందని లబ్ధిదారులు విన్నవిస్తే కంటెయినర్ ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకునేందుకు అవకాశం కల్పించనుంది.

ఇలా అందిస్తారు రుణాలు

● చాయ్ రస్తా, అరకు కాఫీల ఏర్పాటుకు సుమారు రూ. 6 లక్షల వ్యయమవుతుంది. అందులో లబ్ధిదారు అంతా అయినా భరించొచ్చు. లేదా బ్యాంకు నుంచి రూ.5 లక్షలు రుణం ఇప్పిస్తారు. మిగిలిన రూ. లక్ష మాత్రం లబ్ధిదారులే భరించాల్సి ఉంటుంది. ఎలాంటి రాయితీ ఉండదు. ● తృప్తి క్యాంటీన్‌కు అయితే రూ. 14 లక్షలు వ్యయమవుతుంది. అందులో బ్యాంకు నుంచి రూ. 10 లక్షలు రుణం ఇప్పిస్తారు, మిగిలిన రూ. 4 లక్షలు లబ్ధిదారులు భరించాలి. ఇందులోనూ రాయితీ ఉండదు.

● ముందుకొచ్చిన లబ్ధిదారులు: కడప నగరం కొత్త రిమ్స్‌లో తృప్తి క్యాంటీన్, కళాక్షేత్రం, నగరపాలక సంస్థ కార్యాలయం దగ్గర చాయ్ రస్తా ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కొందరు స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారు. సభ్యులకు అవగాహన కల్పించి వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు మెప్మా అధికారులు కృషి చేస్తున్నారు.

ఆడతా క్రికెట్టు.. సత్తా చాటేటట్టు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మహిళల వన్డే ప్రపంచకప్‌లో జిల్లాకు చెందిన తెలుగు తేజం శ్రీచరణి సత్తా చాటింది. దేశానికి కప్ అందించడంలో తానూ కీలక పాత్ర పోషించింది. ఆమె బాటలోనే మరో విద్యార్థిని ప్రియాంక ఇప్పుడు అడుగులేస్తోంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన జాతీయ స్థాయి అండర్ -17 ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలో సత్తా చాటింది జమ్మలమడుగు దిగువపట్నం కాలనీకి చెందిన ప్రియాంక.

● ఇటు పరుగులు.. అటు వికెట్లు: ప్రియాంక తల్లిదండ్రులు స్వర్ణలత, శింగరయ్య. ఈమె ఒకటి నుంచి పదో తరగతి వరకు జమ్మలమడుగు సెయింట్ మేరీస్ స్కూల్‌లో చదువుకుంది. ఇంటర్మీడియట్ కోసం గుంటూరులోని కళాశాలలో చేరింది. టీం ఇండియాలో చోటు కోసం ప్రతి రోజూ ఎనిమిది గంటలు సాధన చేస్తోంది. ఆల్‌రౌండర్ అయిన ప్రియాంక.. ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి అండర్ -17 ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలో గుంటూరు జట్టు తరపున ఆడి సత్తా చాటింది. క్వార్టర్ ఫైనల్‌లో ప్రకాశం జట్టుతో ఆడి ఇరవై పరుగులు చేసి ఒక వికెట్ తీసుకుంది. చిత్తూరుతో సాగిన ఫైనల్ మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టింది. ఈ టోర్నీలో మొత్తం ఆరు వికెట్లు తీసింది. అటు బ్యాటింగ్‌లోనూ ఇటు స్పిన్ బౌలింగ్‌లోనూ రాణిస్తూ ఆల్‌రౌండర్‌గా పేరు తెచ్చుకుంది. జనవరిలో తెలంగాణలో నిర్వహించే జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో సత్తా చాటి టీం ఇండియాలో చోటు దక్కించుకుంటానని ధీమా వ్యక్తం చేస్తోంది.

బంగారు బాల్యానికి వ్యాధులను దూరం చేద్దాం

- చిన్నారుల చెంతకే వైద్య పరీక్షలు
- జిల్లాలో ఆర్‌బీఎస్‌కే కార్యక్రమం అమలు

వైద్య పరీక్షలను తనిఖీ చేస్తున్న డీపీఎం ప్రవీణ్ కుమార్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: జన్యుపర లోపాలతో కొందరు.. పోషకాహార లోపంతో శారీరక ఎదుగుదల లోపించి మరికొందరు... ఇలా పలు పసి ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఆటపాటలతో ఆనందంగా గడపాల్సిన బాల్యం వ్యాధులతో భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో బాల, బాలికల ఆరోగ్యంపై కేంద్రం దృష్టి సారించింది. కూటమి ప్రభుత్వ సహకారంతో క్షేత్రస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించేందుకు ఆదేశించింది. ఆ దిశగా బంగారు బాల్యం ఆరోగ్య రక్షకు కార్యాచరణ రూపొందించింది.

● పథకం: రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే).

● లక్ష్యం: ప్రభుత్వ పాఠశాలలు, భవిత కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నాలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం. ఈ ఏడాది జులై నుంచి బాలల సంపూర్ణ ఆరోగ్యం కోసం చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలను వైద్యాధికారులు నిర్వహిస్తున్నారు.

● చేస్తున్న పరీక్షలు: ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు(సీహెచ్‌వోలు), వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో విద్యార్థుల వద్దకే వెళ్లి పరీక్షలు చేస్తున్నారు. రక్తహీనత, ఎత్తు, బరువు, నేత్ర, వినికిడి, మానసిక రుగ్మతలు, దంత సమస్యలు, చర్మ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలను గుర్తిస్తున్నారు.

ఆర్‌బీఎస్‌కే పరీక్షల విద్యార్థుల వివరాలు...

విభాగం	సంఖ్య	మొత్తం విద్యార్థులు	పరీక్షించింది
అంగన్‌వాడీలు	2,383	1,64,155	1,54,613
పాఠశాలలు/కళాశాలలు	2,023	1,62,796	1,14,782

● అమలు: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, భవిత కేంద్రాలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు 4,406 ఉన్నాయి. ఇందులో 18 ఏళ్లలోపు బాల, బాలికలు 3,26,951 మంది ఉన్నారు. ఇప్పటికే 2,69,395 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 962 మంది లోపాలతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు.

బాల, బాలికల్లో గుర్తించిన ఆరోగ్య సమస్యలు...

విభాగం	అంగన్‌వాడీలు	పాఠశాలలు/కళాశాలలు
పుట్టుక లోపం	05	06
పోషక లోపాలు	128	53
ఎదుగుదల లోపాలు	18	40
వ్యాధుల బాధలు	301	67
ఇతర జబ్బులు	187	121
కౌమార దశలో	----	36

మదనపల్లెలో లేడీ డాన్

ఈనాడు, కడప: మదనపల్లె కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటవుతోంది. ఇదే సమయంలో ఓ లేడీ డాన్ కూడా తన కార్యకలాపాలు విస్తృతం చేసింది. వైకాపా అధికారంలో ఉండగా ఆ నేతలతో అంటకాగింది. ఇప్పుడు వారిని వదిలి అధికారంలో ఉన్న కీలక నేత పంచన చేరింది. తన ప్రైవేట్ సైన్యంతో పట్టణంలో ఇష్టారీతిన వ్యవహరిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచీ నేర చరిత్ర ఉన్నవారిని తీసుకొచ్చి బెదిరింపులకు దిగుతోంది. వైకాపా నేతల అండతో గతంలో ఓ ఎస్సై పైనా దాడికి దిగింది. ఈమె అరాచకాలతో పలువురు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నారు. తమకు ఆమె చేసిన అన్యాయం, సదరు మహిళ నేర సామ్రాజ్యం, నమోదైన కేసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

● నకిలీ పత్రాలతో భూములకు ఎసరు: సదరు మహిళ వైకాపా హయాంలో ఇష్టారీతిన వ్యవహరించింది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాస్త నెమ్మదించింది. మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయనుండటంతో భూములకు విలువ అమాంతం పెరిగింది. దీంతో ఆమె మళ్లీ తెర పైకి వచ్చింది. వైకాపా హయాంలో మదనపల్లె పట్టణంలో అత్యంత ఖరీదైన భూముల్ని ఫోర్జరీ పత్రాలు, అక్రమ రిజిస్ట్రేషన్లతో కాజేసింది. వాటిని పులివెందుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎనీవేర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంది. ఈ బండారం బయటపడ్డాక బాధితులు కోర్టును ఆశ్రయించారు. విచారణలో అక్రమ రిజిస్ట్రేషన్‌గా తేలింది. కోర్టు ఆదేశాల మేరకు సదరు లేడీ డాన్‌తో పాటు సబ్ రిజిస్ట్రార్ నాసిర్, మరికొందరిపైనా కేసు నమోదైంది.

● రౌడీషీట్ నమోదు: వైకాపా హయాంలో కాజేసిన భూముల్లో కొన్నింటిని ప్రస్తుతం సీఐడీకి కనిపించకుండా పరారీలో ఉన్న ఓ నేతతో పాటు మరో కీలక నాయకుడి భార్యకు వాటా కింద రాసిచ్చారు. మదనపల్లె పట్టణంలోని ఒకటో, రెండో, తాలుకా పోలీసు స్టేషన్ల పరిధిలో ఆమెపై మొత్తం 18 కేసులు నమోదయ్యాయి. ఇవన్నీ వివిధ దశల్లో విచారణలో ఉన్నాయి. దందాల ద్వారా రూ.100 కోట్లకు పైగా భూముల్ని అక్రమంగా కాజేసినట్లు అంచనా. ఈమెపై నంబర్ 262/2023 కింద రౌడీషీట్ కూడా తెరిచారు.

స్వయం హాజరు ఆ పాఠశాల ప్రత్యేకం

లింగాల, న్యూస్‌టుడే: సాధారణంగా తరగతి గదుల్లో పేరు పేరునా పిలిచి విద్యార్థులకు పట్టికలో ఉపాధ్యాయులు హాజరు వేస్తుంటారు. ఎగువ లింగాల ప్రాథమిక పాఠశాలలో మాత్రం అందుకు భిన్నం. ఇక్కడ ఉపాధ్యాయురాలు మోకిరెడ్డి రాఘవేంద్రమ్మ ఓ వినూత్న విధానానికి తెర లేపి ప్రత్యేకతను చాటుకుంటున్నారు. విద్యార్థులు తమకు తామే హాజరు వేసుకునే విధానానికి శ్రీకారం చుట్టారు. ఇందుకోసం పాఠశాల నమూనా, ఇంటి నమూనాలున్న అట్టపెట్టెలను బ్లాక్‌బోర్డు వద్ద ఏర్పాటు చేశారు. విద్యార్థులు పాఠశాల నమూనా ఉన్న అట్టపెట్టెలో పాఠశాలకు హాజరైనట్లు వారి పేరుతో ఉన్న బొమ్మను ఉంచుతారు. సాయంత్రం తిరిగి వెళ్లే సమయంలో ఇంటి నమూనా అట్టపెట్టెలో అదే బొమ్మను ఉంచుతారు. ఈ విధానం బాగుండటంతో పాఠశాలకు 8.30 గంటలకే విద్యార్థులు హాజరవుతున్నారని ఉపాధ్యాయురాలు రాఘవేంద్రమ్మ తెలిపారు. పాఠ్యాంశాలు, చెట్ల ఆకులు, చేతివేళ్లతో కృత్యాలతో బోధిస్తూ యూట్యూబ్‌లోనూ రాఘవేంద్రమ్మ వీడియోలను ఉంచుతూ ఆకట్టుకుంటున్నారు.

ఇటు కేసీ.. అంతటా సందడి

దిగుబడిపై అధిక వర్షాల ప్రభావం

మైదుకూరు, న్యూస్‌టుడే: కేసీ కాలువ ఆయకట్టు పరిధిలోని పొలాల్లో ఇప్పుడు అంతటా సందడి నెలకొంది. ఒకవైపు పంట నూర్పిళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పొలాల్లో ఒకవైపు పెద్ద యంత్రాలు ధాన్యాన్ని నూర్పిడి చేస్తుండగా.. మరోవైపు వరిగడ్డిని ట్రాక్టర్లు ఉండలు చుట్టే పనిలో కనిపిస్తున్నాయి. పొలాల నుంచి తెచ్చిన ధాన్యాన్ని ఆరబెట్టుకునే పనుల్లో రైతులు ఇంకో వైపు బిజీగా ఉన్నారు.

మైదుకూరు సమీపంలో యంత్రంతో వరి పంట నూర్పిడి

కేసీ కాలువ ఆయకట్టు పరిధిలో 56,355 ఎకరాల్లో వరి, మరో 6,677 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగయ్యాయి. అక్టోబరు, నవంబరు నెలల్లో కురిసిన అధిక వర్షాలు పంట దిగుబడులపై ప్రభావం చూపాయి. కేఎన్ఎం రకం 4.5 పుట్లు(పుట్టి 6 క్వింటాళ్లు), జగిత్యాల, జిలకరమసూర రకాలు 3.5 నుంచి 4 పుట్ల దిగుబడి వస్తోంది. పుట్టి ధాన్యం ధర రూ. 12 వేలు పలుకుతుండగా.. ఎకరాకు రూ. 42 వేలు నుంచి రూ. 48 వేలు మాత్రమే ఆదాయం వస్తోంది.

నియోజకవర్గం	ప్రొద్దుటూరు	మైదుకూరు	కమలాపురం	కడప
సాగైన ఆయకట్టు(ఎకరాల్లో)	6,050	43,185	5,620	1,500

బియ్యం కార్డులకు సంక్రాంతి కానుక

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: పెద్ద పండగ సంక్రాంతి కోసం జనవరి నెల రేషన్‌లో కొత్తగా గోధుమ పిండిని లబ్ధిదారులకు అందించేలా కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కడప నగరాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుని ఒక్కో రేషన్ కార్డుకు ఒక్కో గోధుమ పిండి ప్యాకెట్‌ను రూ. 20కు విక్రయించేలా చర్యలు తీసుకుంది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో గోధుమ పిండి రూ. 50 పైగా పలుకుతున్నందున పిండి వంటలకు పేదలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం కడప నగరానికి 62.140 మెట్రిక్ టన్నులు వచ్చాయి. ఇవి కడప మండలంలో 81,892 రేషన్ కార్డులకు అధికారులు జనవరి రెండో తేదీ నుంచి చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయించనున్నారు. ఈ విషయమై పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వి.నాగసుధ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుకు రూ. 20కే కిలో గోధుమ పిండి అందించేలా ప్రస్తుతం కడప మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు మిగిలిన ప్రాంతాల్లోనూ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

గాజు.. తాగునీటికి రాజు

కార్యాలయాల్లో విరగడ కానున్న ప్లాస్టిక్

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: పదే పదే వినియోగించే ప్లాస్టిక్ సీసాల్లోని నీరు ఆరోగ్యానికి హానికరం అని నిపుణులు హెచ్చరిస్తున్నా పెడచెవిన పెడుతున్నాం. గత కొన్ని దశాబ్దాలుగా వాటినే వినియోగిస్తున్నాం. ఈ నేపథ్యంలో ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఆ దిశగా నూతన విధానం అమలుకు చర్యలు చేపట్టింది. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల నుంచే అమలుకు నిర్ణయించింది.

● కార్పొరేషన్‌లో ప్లాంట్ ఏర్పాటు: నగరం, పట్టణం, పల్లె తేడా లేకుండా వాటర్‌ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటి నుంచి ఇళ్లకు ప్లాస్టిక్ డబ్బాల్లోనే సరఫరా అవుతోంది. ఇళ్లలోనూ చాలామంది ప్లాస్టిక్ డబ్బాల్లోని నీటినే తాగుతున్నారు. ఇకపై వీటికి బదులు గాజును వినియోగించే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వ కార్యాలయాలను లక్ష్యంగా చేసుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్లాస్టిక్ స్థానంలో గాజు సీసాలను తెస్తోంది. కార్యాలయాలకు గాజు సీసాల్లో నింపిన నీటినే సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తోంది. అందుకుగాను ప్రత్యేకించి ఒక వాటర్ ప్లాంట్ కూడా నెలకొల్పనుంది. కడప నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణంలోని అన్న క్యాంటీన్ పక్కనున్న స్థలంలో ప్లాంట్ ఏర్పాటుకుగాను ఇప్పటికే గది నిర్మించారు. నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఆమోదం కూడా లభించింది. నిర్వహణ బాధ్యతలను నగర దక్షిణ ప్రాంత పట్టణ మహిళా సమాఖ్య(సీఎల్ఎఫ్)కు అప్పగించారు.

కార్పొరేషన్ పక్కన వాటర్ ప్లాంట్ కోసం నిర్మించిన గది

మరో వారం రోజుల్లో యంత్రాలు

కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ప్లాంట్ నుంచి ప్రతి రోజూ ప్రభుత్వ కార్యాలయాలకు నీటిని గాజు సీసాల్లో సరఫరా చేయనున్నారు. అందుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు వసూలు చేస్తారు. మరుసటి రోజు మళ్లీ నిండు సీసాలు తీసుకొచ్చినప్పుడు ముందు రోజు వాడిన వాటిని తిరిగి తీసుకెళ్తారు. ఇలా నిత్యం సరఫరా చేస్తారు. వాడిన సీసాలను శుభ్రం చేసుకోవడం, అందులో నీటిని నింపడం, మూతలు బిగించడం అంతా పక్కాగా యంత్రాలతో చేపడతారు. మరో వారం రోజుల్లో ఈ యంత్రాలు కూడా ప్లాంట్‌కు రానున్నాయని అధికారులు తెలిపారు.

(c) eenadu

కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జట్టు ఘన విజయం

తొలుత బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (కడప) జట్టు పది ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేసింది. జట్టులో నరసింహులు అజేయంగా 31, నాగప్రదీప్ 27 పరుగులు చేశారు. జట్టులో ఎస్‌బీవీఆర్ జట్టు బౌలర్లు రాజేష్, రాహుల్ చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం ఎస్‌బీవీఆర్ జట్టు బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 79 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో శాంతి అజేయంగా 18 పరుగులు చేశాడు. కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల బౌలర్లు చెన్నకేశవ, ప్రభాస్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జట్టు 57 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

అజిత్‌నంద్ వన్ మ్యాన్ షో.. ఎస్‌బీఎస్‌వైఎం జట్టుదే గెలుపు

తొలుత బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల (రాజంపేట) జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. జట్టులో కిరణ్, మహేష్ చెరో 18 పరుగులు చేశారు. ఎస్‌బీఎస్‌వైఎం (మైదుకూరు) జట్టు బౌలర్లు పక్రుద్దీన్, గణేష్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఆపై ఎస్‌బీఎస్‌వైఎం జట్టు బ్యాటింగ్ చేసి 9.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో అజిత్ నంద బౌలింగ్‌లో ఒక వికెట్ తీసుకోవడంతో పాటు బ్యాటింగ్‌లో అజేయంగా 63 (40-బంతులు, 11-ఫోర్లు) చేసి జట్టును ఒంటి చేత్తో గెలిపించాడు. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఎస్‌బీఎస్‌వైఎం జట్టు 7 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఆద్యంతం.. ఆసక్తికరం

ఉత్సాహంగా ఈనాడు క్రికెట్ పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : కేఎస్‌ఆర్ఎం, కేఓఆర్ఎం క్రికెట్ మైదానాల్లో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025లో యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడుతున్నారు. క్రికెట్ పోటీలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతున్నాయి. బ్యాట్స్‌మెన్లు పరుగుల వరద పారిస్తుండగా.. బౌలర్లు ఏ మాత్రం తగ్గేదే లేదంటూ వికెట్లను పడగొడుతున్నారు. కేఎస్‌ఆర్ఎంలో జూనియర్స్ మెన్, కేఓఆర్ఎంలో సీనియర్స్ మెన్ విభాగం క్రికెట్ పోటీలు జరిగాయి. స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా అజిత్‌నంద, కేశవవర్ధన్ నిలిచారు. శుక్రవారం జరిగిన ఈనాడు క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

మేధా జట్టుదే గెలుపు

టాస్ గెలిచిన శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల (మదనపల్లె) జట్టు పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 74 పరుగులు చేసింది. జట్టులో షఫీ 25, లిఖిత్ 16 పరుగులు చేశారు. మేధా జూనియర్ కళాశాల(మైదుకూరు) జట్టు బౌలర్లు సంజీవ్, సుమంత్, సురేంద్ర, నిరంజన్‌రెడ్డి తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు. ఆపై మేధా కళాశాల జట్టు 9.3 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 79 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో సంజీవ్ 36 పరుగులు (6-ఫోర్లు), ధనుష్‌కోటి అజేయంగా 18 పరుగులు చేశారు. సాయి సిద్ధార్థ బౌలర్ గురు సుశాంత్ 2 వికెట్లు తీసుకున్నాడు. మేధా కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో గెలిచింది.

EENADU SPORTS LEAGUE 2025

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

అజిత్‌నంద (63 పరుగులు నాటౌట్, ఒక వికెట్)

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

కేశవవర్ధన్ (5 వికెట్లు)

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
The Lloyd Group Initiative
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY
MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

రామిరెడ్డి ఫార్మసీ కళాశాలను వరించిన విజయలక్ష్మి

మ(జ్రా ఇంజినీరింగ్ కళాశాల (పీలేరు) జట్టు తొలుత బ్యాటింగ్ చేసి పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 76 పరుగులు చేసింది. జట్టులో భరత్ 43 పరుగులు (2-ఫోర్లు, 4-సిక్సులు) చేశాడు. పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల (కడప) జట్టు బౌలర్లు వెంకటసాయి, అఖిల్‌రాజ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ చేసిన రామిరెడ్డి ఫార్మసీ కళాశాల జట్టు 8.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో విజయ్‌కుమార్ అజేయంగా 40 పరుగులు (4-ఫోర్లు, 2-సిక్సర్లు), వెంకటసాయి 23 పరుగులు చేశారు. మ(జ్రా బౌలర్లలో భరత్, మోహిత్‌సాయి, పృథ్వీ తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు. పి.రామిరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

★ **నేటి మ్యాచ్‌లు (27-12-2025): జూనియర్ మెన్స్ (KSRM గ్రౌండ్):** ★ **ఉదయం 8.00 గంటలకు:** ఎస్‌బీఎస్‌వైఎం జూనియర్ కాలేజ్ (మైదుకూరు) - శ్రీ విద్యా జూనియర్ కాలేజ్ (ప్రొద్దుటూరు) ★ **ఉదయం 10 గంటలకు:** ఆక్సీజయోకాలేజ్, ఆర్.కె.వ్యాలీ - మేధా జూనియర్ కాలేజ్ (మైదుకూరు). ★ **మధ్యాహ్నం 1 గంటకు:** శ్రీ వశిష్ఠ డిగ్రీ కళాశాల (ప్రొద్దుటూరు) - ఎస్ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కాలేజ్ (ప్రొద్దుటూరు) (సీనియర్ మెన్).
★ **సీనియర్ మెన్స్ (KORM గ్రౌండ్):** ★ **ఉదయం 8.00 గంటలకు:** వైఎస్ఆర్ ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ (కడప) - ఎస్‌బీవీఆర్ (బద్వాయపల్లి) ★ **ఉదయం 10 గంటలకు:** ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ (రాయచోటి) - వైవీయూ ఇంజినీరింగ్ కాలేజ్ (ప్రొద్దుటూరు) ★ **మధ్యాహ్నం 1 గంటకు:** కేఓఆర్‌ఎం ఇంజినీరింగ్ కాలేజ్ (కడప) - ఎస్.జి.ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ (పీలేరు).

శ్రీవిద్యా జూనియర్ కళాశాల జయకేతనం

శ్రీవ్యాసరెడ్డి సిద్ధార్థరెడ్డి జూనియర్ కళాశాల (మదనపల్లె)-శ్రీ విద్యా జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన సిద్ధార్థరెడ్డి కళాశాల జట్టు పది ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసింది. శ్రీవిద్యా కళాశాల బౌలర్ అమీన్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం శ్రీవిద్యా కళాశాల 8.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 63 పరుగులు చేసి గెలుపొందింది. జట్టులో సాయి సాకేత్ 35 పరుగులు (6-ఫోర్లు) తీశాడు. సిద్ధార్థరెడ్డి కళాశాల బౌలర్లు కిరణ్, చరణ్ చెరో వికెట్ తీసుకున్నారు. శ్రీవిద్యా కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో గెలుపొందింది.

చెలరేగిన నిర్మల ఫార్మసీ కళాశాల బౌలర్లు

ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాల (మైదుకూరు)-నిర్మల ఫార్మసీ కళాశాల (కడప) జట్ల మధ్య క్రికెట్ పోటీ ఏకపక్షంగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్‌బీఎస్‌వైఎం జట్టు 6.1 ఓవర్లలో కేవలం 14 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. నిర్మల ఫార్మసీ కళాశాల జట్టు బౌలర్లు కేశవ వర్ధన్ మూడు పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీసుకోగా.. రోహిత్ సాయి ఏడు పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసుకున్నారు. ఆపై నిర్మల ఫార్మసీ కళాశాల జట్టు కేవలం ఒక ఓవర్‌లోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో నిర్మల ఫార్మసీ కళాశాల జట్టు పది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

ఎస్పీని కలసిన తెదేపా జిల్లా అధ్యక్షుడు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే : ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి కలిశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్పీ బంగ్లాలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాలోని పరిస్థితులు, వచ్చే ఏడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై ఎస్పీతో చర్చించారు.

ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌కి మొక్క అందిస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి

ఎమ్మార్పీ ధరలకే ఎరువుల విక్రయం

ఎరువుల దుకాణంలో రైతుతో మాట్లాడుతున్న జేడీఏ చంద్రనాయక్

వల్లూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని అలా కాదని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని జేడీఏ చంద్రానాయక్ చెప్పారు. వల్లూరులోని ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలపై రైతులతో మాట్లాడారు. రికార్డులు తనిఖీ చేశారు. రికార్డుల్లో మాదిరిగానే గోదాములో నిల్వలు సరిగా ఉన్నాయా లేదో అని లెక్కించారు. జిల్లా వ్యాప్తంగా అన్నదాతలకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచి ఎరువుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ రైతు సేవాకేంద్రాలు, ప్రైవేటు దుకాణాల ద్వారా నిర్ణీత ధరలకు అందిస్తున్నామని జేడీఏ చెప్పారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్య నాదెండ్ల రాయలసీమలో పెట్టుబడులు పెట్టాలి

మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్, చిత్రంలో మాజీ కాంగ్రెస్ నాయకులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: రాయలసీమ వాసి అయిన మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెండ్ల సీమలోనే రూ.పది లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టాలని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ నేత చింతామోహన్ కోరారు. రాష్ట్రానికి ఏడుగురు సీమ ముఖ్యమంత్రులైనా రాయలసీమ ఏమాత్రం అభివృద్ధి చెందలేదన్నారు. కడప ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఇటీవల మైకోసాఫ్ట్ సీఈవో సత్య నాదెండ్ల ప్రధాని మోదీతో కలిసి భారత్‌లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాలనుకున్నట్లు చెప్పారని గుర్తు చేశారు. దీంతో ఆ పెట్టుబడులను గుజరాత్‌కు తరలించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు చొరవ చూపి సత్య నాదెండ్లతో మాట్లాడి పెట్టుబడులు రాయలసీమలో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ వైద్య కళాశాలలను పీపీపీ చేయాలనే ఆలోచన మంచిదే అయినా.. ఆచరణలో కష్టమన్నారు. ప్రస్తుతానికి వైద్య కళాశాలల్లో సరైన ప్రొఫెసర్లు లేరని ఆరోపించారు. ప్రొఫెసర్లకు 70 ఏళ్ల వయో పరిమితి నిబంధన ఉండడం వల్ల చాలా మంది రావడం లేదన్నారు. వయో పరిమితిని 80 ఏళ్లకు పెంచాలన్నారు. వైకాపా కోటి సంతకాలు చేయడంతో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.

వీర బాల దివస్

దృశ్య మాధ్యమంలో పాల్గొన్న ఐసీడీఎస్ పీడీ రమాదేవి, అధికారులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: విద్యార్థులు ధైర్య సాహసాల కోసమే కేంద్ర ప్రభుత్వం వీర బాల దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఐసీడీఎస్ పీడీ రమాదేవి తెలిపారు. దిల్లీలోని విజ్ఞాన్ భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆధ్వర్యంలో జరిగిన దృశ్య మాధ్యమంలో శుక్రవారం కడప కలెక్టరేట్ నుంచి జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఐసీడీఎస్ పీడీ రమాదేవి మాట్లాడుతూ.. జిల్లాలోని బాలల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ధైర్య సాహసాల గురించి వివరించేలా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీవో సుభాష్‌యాదవ్, బాలల గృహ పర్యవేక్షణాధికారి వీరయ్య, వన్‌స్టాప్, శిశుగృహం, అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
వాల్మీకి / బోయ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు వాల్మీకి / బోయ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' వాల్మీకి / బోయ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, డిసెంబర్ 27న), రేపు (ఆదివారం, డిసెంబర్ 28న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు
● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

వివాహేతర సంబంధమే హత్యకు కారణం

వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: తొండూరుకు చెందిన పైడిపాలెం వెంకట కిషోర్ (33) హత్యకు వివాహేతర సంబంధమే కారణమని కడప రైల్వే సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎర్రగుంట్ల రైల్వే పోలీసుస్టేషన్‌లో ఎస్సైలు భాస్కర్‌రెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డిలతో కలిసి సీఐ వివరాలు వెల్లడించారు. జులై 25న ముద్దనూరు, మంగపట్నం రైల్వేస్టేషన్‌ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గుర్తు తెలియని వ్యక్తిగా భావించి ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ వద్ద ఫ్లెక్సీలో అతని మృతదేహం చిత్రం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న మృతుని బంధువులు కిషోర్‌ను ఫ్లెక్సీలో గుర్తించారు. అతని మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు విచారించడంతో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. తొండూరుకు చెందిన పెద్ద వెంటేశ్‌గార్ల నరసింహులు భార్యకు అదే గ్రామానికి చెందిన కిషోర్‌తో వివాహేతర సంబంధం ఉంది. నరసింహులు భార్య కిషోర్‌కు ఇంటిలోని డబ్బులు, బంగారం ఇచ్చేది. ఈ క్రమంలో నరసింహులు, కిరణ్, కార్తీక్, క్రాంతిలు కిషోర్‌ను హతమార్చేందుకు ప్రణాళిక వేశారు. వెంకట కిషోర్‌ను పులివెందుల నుంచి ద్విచక్రవాహనంలో ఎక్కించుకుని ఎర్రగుంట్ల మీదుగా ముద్దనూరుకు వచ్చారు. మద్యం తాగించి మత్తులోకి వెళ్లాక అతని గొంతు నులిమి చంపేశారు. రైల్వేట్రాక్‌పై వేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారనే విషయం తెలుసుకున్న నిందితులు నరసింహులు, పులివెందులకు చెందిన వల్లెపు క్రాంతికుమార్, పెండ్లూరి కార్తీక్, లింగాల మండలం బోనాలకు చెందిన తూర్పింటి కిరణ్‌కుమార్‌లు తొండూరు వీఆర్వో వద్ద లొంగిపోయారు. అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో యువకుల బలవన్మరణం

ముద్దనూరు, న్యూస్‌టుడే: ముద్దనూరు పాత తపాలా కార్యాలయ కాలనీకి చెందిన కోళ్ల మణికంఠ (30) శుక్రవారం విష గుళికలు తిని ఆత్మహత్య చేసుకునట్లు ఎస్సై మైనూద్దీన్ తెలిపారు. దీనిపై బంధువులు అనుమానం వ్యక్తం చేయడంతో ఈ మేరకు కేసు విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పులివెందుల: పులివెందులలోని నగరిగుట్టకు చెందిన వల్లెపు సాగర్ (20) అనే యువకుడు శుక్రవారం విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. సాగర్ నివాసం సమీపంలో ఉన్న ఓ వ్యక్తి కుమార్తెకు మరో యువకుడి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోంది. వారికి సాగర్ సహకరిస్తున్నాడనే అనుమానంతో కుమార్తె తండ్రి అతన్ని బెదిరించడంతో విషద్రావణం తాగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెలరేగిన సౌరాష్ట్ర బ్యాట్స్‌మెన్లు

హర్వాన్ష్ సింగ్ (158 పరుగులు)

సెంచరీ చేసిన రుద్ర లఖాన

తోషిత్ యాదవ్ (మూడు వికెట్లు)

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్రా జట్టు ఆశలను గల్లంతు చేస్తూ సౌరాష్ట్ర బ్యాట్స్‌మెన్లు అడ్డుగా నిలిచారు. వైఎస్ఆర్ ఆర్-ఏసీఏ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 107 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో మూడో రోజు అయిన శుక్రవారం ఆటను ఆరంభించిన సౌరాష్ట్ర జట్టు అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. జట్టు ఓపెనర్ రుద్ర లఖాన 106 పరుగులు (15-ఫోర్లు), హర్వాన్ష్ సింగ్ 158 పరుగులు (22-ఫోర్లు, 3-సిక్సులు) చేయడంతో సౌరాష్ట్ర ఆట ముగిసే సమయానికి 113.2 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 452 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆంధ్రా బౌలర్లు తోషిత్ యాదవ్, సాయి చెరో మూడు వికెట్లు తీయగా.. లోహిత్‌కు రెండు వికెట్లు దక్కాయి. సౌరాష్ట్ర జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 38 పరుగులతో కలిపి ఇప్పటి వరకు 490 పరుగుల ఆధిక్యం వచ్చింది. కూచ్ బెహర్ అండర్-19 ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌కు శనివారం చివరి రోజు. ఇంకో వికెట్ సౌరాష్ట్ర చేతిలో ఉంది. ఈ నేపథ్యంలో సౌరాష్ట్ర జట్టు చివరి వికెట్ తీయడంతో పాటు.. ఒక రోజులో అంతా భారీ లక్ష్యాన్ని ఛేదించడం జరగని పని. దీంతో కూచ్ బెహర్ అండర్-19లో ఆంధ్రా పోరాటానికి ఇక తెరపడినట్లే అని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

క్యాట్‌లో ట్రిపుల్ ఐటీ విద్యార్థి సత్తా



విద్యార్థిని అభినందిస్తున్న డైరెక్టర్ కుమారస్వామిగుప్తా

వేంపల్లె, న్యూస్‌టుడే: కామన్ అడ్మిషన్ టెస్టు(క్యాట్)-2025 ఫలితాల్లో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థి సయ్యద్ మహమ్మద్ సైఫ్ 98.18 పర్సంటైల్ సాధించి సత్తా చాటారు. పుల్లంపేట మండలం అప్పయ్యరాజుపేటకు చెందిన సదరు విద్యార్థి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నారు. ఈ మేరకు ఆయన ప్రతిష్టాత్మక సంస్థల్లో ఎంబీఏ సీటు కోసం కామన్ అడ్మిషన్ టెస్టు పరీక్ష రాశారు. ఈ మేరకు సదరు పరీక్షా ఫలితాలు వెల్లడి కాగా ఈ విద్యార్థి ఉత్తమ పర్సంటైల్ సాధించడంతో డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, ఏవో రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్‌కైలాస్‌లు అభినందించారు.

అనుమతులు లేకుండా పనులు చేపట్టడంపై ఫిర్యాదు

ఆర్డీవో చిన్నయ్యకు వినతిపత్రం సమర్పిస్తున్న బాధితులు

పులివెందుల, న్యూస్‌టుడే: యురేనియం ప్రాజెక్టు టెయిలింగ్ పాండ్‌కు కేవలం మరమ్మతులు మాత్రమే చేయించాలని.. మిగతా పనులను చేయవద్దని వేముల మండలం కె.కె.కొట్టాల గ్రామస్థులు పులివెందుల ఆర్డీవో చిన్నయ్యకు వినతిపత్రం సమర్పించారు. పులివెందులలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం వారు ఆర్డీవో చిన్నయ్యను కలిసి వారి సమస్యలను వివరించారు. టెయిలింగ్ పాండ్ నిర్మాణం వల్ల తాము చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. కాంటూర్ లెవెల్ స్థాయి వరకు ఇదివరకే నిర్మించారని, ప్రస్తుతం ఏఈఆర్‌బీ అనుమతులు లేకుండా పనులను చేపడుతున్నారన్నారు.

నలుగురు బీఎల్‌వోలపై సస్పెన్షన్ వేటు

జిల్లా సచివాలయం: కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)పై జరుగుతున్న సర్వేపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నలుగురు బీఎల్‌వోలపై సస్పెన్షన్ వేటు పడింది. కడప కలెక్టరు శ్రీధర్ ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక తనిఖీలు, నవీకరణ కార్యక్రమంలో అలసత్వం వహించిన సీకే దిన్నె మండలం తాడిగొట్ల సచివాలయ పంచాయతీ కార్యదర్శి శాంతమ్మ, వల్లూరు మండలం టీజీపల్లె సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ మారుతి, వీఎన్‌పల్లి మండలం అలిదెన సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి శివమహేశ్వరరెడ్డి, ఎన్.పాలగిరి సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి మురళీకృష్ణలను సస్పెండ్ చేశారు.

అటవీ ప్రాంతంలోకి పునుగు పిల్లి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల అటవీ శాఖ అధికారులు పునుగు పిల్లిని ముదిగుబ్బ అటవీ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం వదిలేశారు. పులివెందుల పురపాలక పరిధిలోని చిన్నరంగాపురంలో గురువారం ఎలుకల కోసం ఏర్పాటు చేసిన బోనులో పునుగు పిల్లి లభ్యమైన విషయం తెలిసిందే.

డీఎస్‌ఏ పొరుగు సేవల కబడ్డీ కోచ్ తొలగింపు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కడప జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ)లో పొరుగు సేవల ప్రాతిపదికన పని చేస్తున్న కబడ్డీ కోచ్ ఆర్.వెంకట శ్రీధర్‌ను విధుల నుంచి తొలగిస్తూ శాప్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కబడ్డీ క్రీడాకారుల ఆధార్ కార్డుల్లో జనన తేదీలను తారుమారు చేయడంలో వెంకట శ్రీధర్ పాల్గొన్నారని. ఆ చర్యల వల్ల అర్హత కలిగిన ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్యాయం జరిగిందని గుర్తించిన శాప్ ఈ అక్రమ చర్య వల్ల కోచింగ్ సమాజానికి నష్టం కలగడమే కాకుండా శాప్ ప్రతిష్ఠకు కూడా భంగం వాటిల్లిందని పేర్కొన్నారు. ఆయా కారణాల వల్ల ఆయన సేవలను రద్దు చేయడంతో పాటు శాప్ గుర్తింపు పొందిన ఏ కోచింగ్ లేదా క్రీడా సంస్థలో ఏ పదవీ నిర్వహించకుండా నిషేధం విధించినట్లు ఆమె తెలిపారు. ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.

పొలతల హుండీ ఆదాయం లెక్కింపు

హుండీ నగదును లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

పెండ్లిమర్రి: పొలతల క్షేత్రంలోని శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థాన శాశ్వత హుండీల్లోని కానుకలను శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కడప సూపరింటెండెంట్ రమణమ్మ పర్యవేక్షణలో లెక్కింపు నిర్వహించినట్లు ఆలయ ఈవో ఎం.కృష్ణానాయక్ తెలిపారు. రూ.19.24 లక్షల నగదు, 22 గ్రాముల బంగారం, 2 కిలోల 400 గ్రాముల వెండి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఎస్.రాజారెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే కరెంటోళ్ల జనం బాట

నియంత్రికకు మరమ్మతులు చేయిస్తున్న ఎస్ఈ రమణ

ఖాజీపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో సమస్యలను ప్రజల నుంచి ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన కరెంటోళ్ల జనం బాట కార్యక్రమం ఖాజీపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఇందుకు ఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 65 ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో 399 లోపాలు గుర్తించగా 212 లోపాలను వెంటనే పరిష్కరించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఈ నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

EENADU Classifieds
BUSINESS SERVICES
JOBS
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.
కడప శ్రీ సత్యాగ్రీన్ సిటీ రియల్ ఎస్టేట్ ఆఫీసులో వర్క్ చేయుటకు టెలీకాలర్స్, అకౌంటెంట్స్ యువతీ యువకులు కావలెను. Cont: 9688888179
డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000. వ:18-35. ✆ 77309 58410.
TO LET
కడప, చిన్నచౌకు, MS రోడ్డు, ఆంజనేయస్వామి గుడి వద్ద కమర్షియల్ భవనం బాడుగకు కలదు. హాస్పిటల్స్, ఏజెన్సీస్, స్కూల్స్‌కు. ✆ 9885357707.
FACULTY/ TEACHERS
Wanted Teacher to Teach Biology VI-X. Interested Teachers to attend an Interview Tommorow at 10AM ✆ 9703543954.
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే
Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu


ఎమ్మెల్యే వరదరాజులురెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూపేష్‌రెడ్డి, జబివుల్లా

ఎమ్మెల్యే వరదతో భూపేష్‌రెడ్డి భేటీ

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డితో తెదేపా జిల్లా అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వైఎస్ జబివుల్లా భేటీ అయ్యారు. నూతన పదవులకు ఎంపికైన నేపథ్యంలో కామనూరులోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఆయన్ను కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు.

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

కోస్ట్‌గార్డ్ ఉద్యోగికి సత్కారం

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని కొండపేటకు చెందిన ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఉద్యోగి పాలకొలను రమణారెడ్డి శుక్రవారం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రమణారెడ్డిని ఎస్పీ సన్మానించారు. 2024 నవంబరు 17న పాకిస్థాన్ సైనికులు ఏడుగురు జాలర్లను బంధించి తీసుకెళ్లగా ఇండియన్ కోస్ట్‌గార్డ్స్ బృందం చాకచక్యంగా వ్యవహరించి విడిపించారు. ఈ బృందంలోని సభ్యులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సీజీసీ పతకాలు అందించారు. వారిలో కొండపేటకు చెందిన పాలకొలను రమణారెడ్డి ఉన్నారు. ఆ నేపథ్యంలో ఎస్పీ ఆయన్ను సన్మానించి అభినందించారు.

కోస్ట్‌గార్డ్ ఉద్యోగి రమణారెడ్డిని సన్మానిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

బద్వేలులో సమస్యలు తెలుసుకుంటున్న తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే : సమస్యలను పరిష్కరించేందుకే ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు హాజరై గ్రామ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడి పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

బద్వేలు : ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతీ అర్జీకి పరిష్కారం చూపనున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి పేర్కొన్నారు. బద్వేలు తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు, నాయకులు, కార్యకర్తల నుంచి వినతులను స్వీకరించారు.

అతివల ఆలోచన.. స్వయం ఉపాధికి ఆలంబన

ముద్దనూరు, రాజుపాళెం, న్యూస్‌టుడే : మహిళలు వినూత్నంగా ఆలోచిస్తున్నారు. వంట గదికే పరిమితం కాకుండా స్వయం ఉపాధి బాట పడుతున్నారు. బ్యాంకులు, పొదుపు సంఘాల ద్వారా రుణాలు తీసుకుని పాడి పరిశ్రమ, వ్యాపారాలు చేస్తున్నారు. పెట్టుబడి, బ్యాంకుకు చెల్లించే కంతులు పోనూ వచ్చే ఆదాయం కుటుంబ పోషణ, పిల్లల చదువు, ఇతర అవసరాలకు వినియోగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

కుటుంబానికి అండ

టైలరింగ్ చేస్తున్న దస్తగిరిమ్మ

రాజుపాళెం మండలం గోపాయపల్లెకు చెందిన దస్తగిరిమ్మది పేద కుటుంబం. 20 ఏళ్ల కిందట డ్వాక్రా సంఘంలో చేరి రుణం తీసుకుంది. దీనితో చీరల వ్యాపారం ప్రారంభించారు. పెట్టుబడి, బ్యాంకు కంతులు పోనూ వచ్చే ఆదాయంతో కుమారుడు, ఇద్దరు కుమార్తెలను చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. చీరల వ్యాపారంతో పాటు టైలరింగ్ చేస్తున్నారు. వచ్చే ఆదాయంతో కుటుంబానికి, భర్తకు అండగా ఉంటున్నారు.

పాడిపరిశ్రమతో నెలకు రూ.లక్ష ఆదాయం

మిషన్ ద్వారా పచ్చిగడ్డిని కత్తిరిస్తున్న మహిళ సాయిస్వప్న

ముద్దనూరు మండల పరిధి రాజులగురివాయిపల్లె గ్రామానికి చెందిన చంద్రావతి, స్వప్నలు అత్తాకోడళ్లు. ఇందులో స్వప్న ఎంబీఏ చేశారు. వీరు బ్యాంకులో రూ.20 లక్షల రుణం తీసుకుని 18 గేదెలను కొనగోలు చేశారు. అలాగే వీటికి ఒక షెడ్డు నిర్మించి పాడి పరిశ్రమ నిర్వహిస్తున్నారు. ప్రతి గేదె రోజుకు 12-16 లీటర్లు పాలు ఇస్తుండటంతో 250 నుంచి 280 లీటర్లు పాల దిగుబడి వస్తోంది. లీటర్ పాలు రూ.70 నుంచి రూ.80 వరకు ధరకు విక్రయిస్తున్నారు. పెట్టుబడి, బ్యాంకు కంతులు, ఖర్చులు పోనూ నెలకు రూ.లక్ష ఆదాయం వస్తోంది. పశువుల ఎరువు వీరికి అదనపు ఆదాయం. అలాగే మరో రెండు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

?: ప్రొద్దుటూరు ఆర్అండ్‌బీ అతిథి గృహం సమీపంలో కుక్కల సంచారం ఎక్కువగా ఉంది. **- టి.ఓబులరెడ్డి, ప్రొద్దుటూరు**

✓: కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్, టీకాలు వేసేలా చర్యలు తీసుకుంటాం. **- నూర్‌బాషా, పారిశుద్ధ్య అధికారి**

?: కొత్త కొట్టాల పురపాలక ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న కాలువల్లో పూడిక తొలగించలేదు. **- ఇబ్రహీం, స్థానికుడు**

✓: కాలువల్లో పూడిక తీసేలా చర్యలు తీసుకుంటాం.
- చిన్నక్క, పర్యవేక్షకురాలు - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

?: అమృతానగర్‌లోని కొత్తపల్లె- 4, 5 గ్రామ సచివాలయాలకు ఎదురుగా ఉన్న కాలువ గట్టు పక్కన గొట్టానికి లీకేజీతో నీరు వృథా అవుతోంది. **- దస్తగిరి, అమృతానగర్**

✓: లీకేజీని అరికట్టి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. **- నరసింహులు, కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శి**

?: ఆంధ్రకేసరిరోడ్డు మలుపు నుంచి ఆటోనగర్‌కు వెళ్లే మడూరు కాలువ పక్కన విద్యుత్తు స్తంభాలు ఒరిగాయి. అధికారులు స్పందించాలి. **- సురేంద్ర, ప్రకాశ్‌నగర్**

✓: స్తంభాలకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటాం.
- కృష్ణకుమార్, ఎస్పీడీసీఎల్ ఏఈ, ప్రొద్దుటూరు

?: స్థానిక పెన్నానగర్‌లోని ఉర్దూ జడ్పీ ఉన్నత పాఠశాలకు ఎదురుగా ఉన్న నియంత్రికకు రక్షణ కంచె లేదు. ప్రమాదం పొంచి ఉంది. **- మహబూబ్ బాషా, పెన్నానగర్**

?: కంచె ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసులు, విద్యుత్తు శాఖ డీఈ - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ**

?: మైదుకూరు వెంకటాపురం రోడ్డు సమీపంలో పెద్ద ఎత్తున చెత్త పోగైంది. శుభ్రత చర్యలు చేపట్టాలి. **- చంద్ర, మైదుకూరు**

✓: పారిశుద్ధ్య కార్మికులతో చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- రేణుక, పారిశుద్ధ్య విభాగ అధికారి**

?: వాసవీనగర్‌లో కాలువలో పూడిక తీయకపోవడంతో మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. **- మోహన్, స్థానికుడు**

✓: రోడ్డుపైకి మురుగు రాకుండా పూడికతీత పనులు చేయించేలా చర్యలు తీసుకుంటాం **- మధుబాబు, పారిశుద్ధ్య విభాగ అధికారి - న్యూస్‌టుడే, మైదుకూరు**

పురపాలక సహాయ కమిషనర్ నియామకం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం సహాయ కమిషనర్‌గా ఎం.మంజునాథగౌడ్‌ను నియమించారు. ఇక్కడ పని చేస్తున్న డి.కొండయ్యను పెడన పురపాలక కమిషనర్‌గా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇస్కాన్ కాలమానిని ఆవిష్కరణ

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: నిత్యం హరినామస్మరణ చేయాలని ఇస్కాన్ ఆధ్యాత్మిక గురువు రాధేశ్యామానంద స్వామి మహరాజ్ పేర్కొన్నారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఇస్కాన్ కేంద్రంలో శుక్రవారం భగవద్గీత, శ్రీమద్భాగవతంపై ప్రవచనాలు చేశారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: విద్యార్థులు, మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ రాజగోపాల్ హెచ్చరించారు. శుక్రవారం కొండు మైనర్ బాలల తల్లిదండ్రులను స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులు, తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయన్నారు.

హిందూ సమ్మేళనాలు విజయవంతం చేయండి

కొండాపురం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ రాఘవేంద్రస్వామి కల్యాణ మండపంలో శనివారం ఉదయం 10 గంటలకు హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం భోజన వసతి కల్పించినట్లు వివరించారు. హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

దువ్వూరు : మండల పరిధిలోని గుడిపాడు కొత్త రామాలయంలో ఆదివారం హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నారు.

కనక దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పురోహితుడు అమ్మవారిని పూలతో అలంకరించి పూజలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

కలసపాడు, అట్లూరు, న్యూస్‌టుడే : సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. బద్వేలు తెదేపా కార్యాలయంలో శుక్రవారం బాధితులకు సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలు అందజేశారు. కలసపాడు, అట్లూరుకు చెందిన నాయకులు, బాధితులున్నారు.

జమ్మలమడుగు : స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భూపేశ్‌రెడ్డి బాధితులకు పంపిణీ చేశారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

బద్వేలులో కేకు కోస్తున్న సీపీఐ నాయకులు

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం, జమ్మలమడుగు గ్రామీణ, మైదుకూరు, బద్వేలు గ్రామీణ, కలసపాడు

మైదుకూరులో నినాదాలు చేస్తున్న పార్టీ శ్రేణులు

జమ్మలమడుగులో కేకు కోస్తున్న నాయకులు

ప్రొద్దుటూరులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

పెండింగ్ కేసులపై ఆరా

పోరుమామిళ్ల, కాశినాయన: స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును కేసుగా నమోదు చేయాలని మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు పోరుమామిళ్ల, కాశినాయన (నరసాపురం) ఠాణాలను డీఎస్పీ శుక్రవారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ఆరా తీశారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. సీఐ హేమసుందరావు, ఎస్సైలు కొండారెడ్డి, యోగేంద్ర పాల్గొన్నారు.

కాశినాయనలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ రాజేంద్రప్రసాద్

రోడ్డు పక్కనే వ్యర్థాలు.. స్వచ్ఛతకు తూట్లు

ప్రొద్దుటూరు మడూరు రోడ్డు మలుపు నుంచి అమృతానగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. కొత్తపల్లె పంచాయతీ పరిధిలో సేకరించిన తడి, పొడి చెత్తను ట్రాక్టర్ల ద్వారా ఇక్కడే నిల్వ చేయడంతో స్వచ్ఛత ప్రశ్నార్థకమవుతోంది. వ్యర్థాల నిల్వను తగ్గించుకోవడానికి నిప్పు పెట్టడంతో ఈ మార్గంలో వెళ్తున్న చోదకులు, పాదచారులు ఇక్కట్లు పడుతున్నారు. ఈ విషయమై కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ చెత్త కుప్పలను తొలగించి, వ్యర్థాలు ఇక్కడ వేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

గుంత.. ప్రయాణికులకు చింత

రాజుపాళెం మండలంలోని వెల్లాల మీదుగా కొట్టాలపల్లె వెళ్లే రహదారిపై గుంతలుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు పెద్దముడియం మండలంలోని కొట్టాలపల్లె మీదుగా గుండ్లకుంటకు వెళ్తోంది. వెల్లాల నుంచి కొట్టాలపల్లె వరకు దాదాపు 8 కిలోమీటర్ల పొడవునా గుంతలున్నాయి. రహదారికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, రాజుపాళెం

వంతెనకు పొంచి ఉన్న ముప్పు

ముద్దనూరు నుంచి జమ్మలమడుగుకు వెళ్లే జాతీయ రహదారిలో నిర్మించిన వంతెనకు ఇరువైపులా రావి మొక్కలు మొలిచి చెట్లుగా మారాయి. వంతెనకు కింద రైల్వే పట్టాలున్నాయి. ఇరువైపులా చెట్లు బాగా పెరిగిపోవడంతో వంతెన దెబ్బతినే ప్రమాదం ఉంది. వంతెనపై ఉన్న చెట్లను తొలగించి ప్రమాదాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ముద్దనూరు**

పురపాలక స్థలం.. నిరుపయోగం

26పిడిఆర్201: ప్రొద్దుటూరులోని శివాలయం వద్ద 15 సెంట్ల విలువైన పురపాలక స్థలం 12 ఏళ్ల నుంచి ఖాళీగా ఉంది. మూత్ర విసర్జన, వాహనాల పార్కింగ్, చెత్త దిబ్బలకు ఈ స్థలాన్ని వినియోగిస్తున్నారు. ఆదాయ వనరులను పెంచుకోవాల్సిన పురపాలక అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. గతంలో నాలుగు దుకాణాల నుంచి ఆదాయం వచ్చేది.
- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

ఐడీఏ కార్యవర్గం ఎంపిక

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడీఏ) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా మాహీర్, ఉపాధ్యక్షులుగా భరత్‌రెడ్డి, అనిల్‌కుమార్, కార్యదర్శిగా బ్రహ్మేశ్వర్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా రాజశేఖర్‌యాదవ్, కోశాధికారిగా అమీన్‌ను సభ్యులు ఎన్నుకున్నారు.

నూతనంగా ఎన్నికైన సభ్యులు

పంచాయతీల విభజనపై గ్రామసభలు

చాపాడు, న్యూస్‌టుడే: మండలంలో నూతనంగా చేపట్టే పంచాయతీల విభజనపై శుక్రవారం నిర్వహించిన గ్రామసభల్లో భిన్నస్వరాలు వినిపించాయి. గుంతచీపాడు, వి.రాజుపాళెం, తిప్పిరెడ్డిపల్లెలను నూతనంగా పంచాయతీ కేంద్రాలుగా చేస్తూ అధికారులు ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే. వెదురూరు సచివాలయంలో జరిగిన గ్రామసభలో వి.రాజుపాళెం వాసులు సభను బహిష్కరించారు. తమ గ్రామపంచాయతీలో నరహరిపురం కలపొద్దని తేల్చి చెప్పారు. రేపల్లె, చెరుంకోన్‌పల్లెను చియ్యపాడులో కలిపితే బాగుంటుందన్నారు. గుంతచీపాడులో ఏ పల్లెను కలపొద్దని రాతపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

కలసపాడు : మండలంలోని తెల్లపాడు పంచాయతీలోని దూలంవారిపల్లె ఎస్సీ, బీసీ కాలనీలను కలిపి ఒక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు శుక్రవారం ఎంపీడీవో మహబూబ్‌బీకి వినతిపత్రం అందజేశారు. తమ గ్రామాన్ని కొండపేటలో కలిపి పంచాయతీగా ఏర్పాటు చేసే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అమృతానగర్‌లో పక్కా గృహాలకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను కబ్జా చేసి లబ్ధిదారులను భయపెడుతున్న ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు డిమాండు చేశారు. ఈ మేరకు బాధితులకు న్యాయం చేయాలని శుక్రవారం తహసీల్దారు గంగయ్యకు ఫిర్యాదు చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి

జమ్మలమడుగు: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక వైకాపా కార్యాలయంలో పలు వార్డులకు చెందిన కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. వార్డు కమిటీల నియామకం, పంచాయతీ అనుబంధ కమిటీల గురించి వివరించారు.

ప్రకృతి సాగు లాభదాయకం

చాపాడు, న్యూస్‌టుడే: నిత్యం మనం తినే కూరగాయలు ప్రకృతి పద్ధతిలో సాగు చేస్తే ఆరోగ్యంతో పాటు సాగు లాభదాయకంగా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం పల్లవోలులో రామాంజనేయులు సాగుచేసిన కూరగాయల తోటను ఆమె పరిశీలించారు. కోసిన కూరగాయల నుంచి నెలవారీగా వస్తున్న ఆదాయ వివరాలను స్థానికులకు వివరించారు.

వంగవీటి మోహనరంగాకు నివాళి

మోహన రంగాకు నివాళులర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: బలిజసేవా సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా వర్ధంతిని పోరుమామిళ్లలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కల్యాణ్ చక్రవర్తి, సీతా వెంకటసుబ్బయ్య, రాజశేఖర్, నరేష్, వెంకటేశ్వర్లు, బాలు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలించే లారీ సీజ్

బద్వేలు: ఇసుక అక్రమ రవాణాపై శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. బద్వేలు బైపాస్ రోడ్డులో ఎటువంటి రికార్డులు లేకుండా అక్రమంగా అధిక లోడుతో వెళ్తున్న లారీని సీజ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

కలసపాడు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని గిద్దలూరు ప్రధాన రహదారిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎగువ రామాపురానికి చెందిన కిన్నెర సుదర్శన్ తీవ్రంగా గాయపడ్డాడు. కలసపాడుకు పనిమీద వచ్చి రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు టైరు ఎడమకాలి మీద వెళ్లడంతో తీవ్ర గాయమైంది. పోరుమామిళ్ల ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఆర్టీసీ బస్సును పోలీసుస్టేషన్‌కు తరలించి ఈ ఘటనపై విచారిస్తున్నామని ఎస్సై సుభాన్ తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో సభాభవనంలో శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఎంపీపీ శేఖర్ యాదవ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీల సమస్యలు, అభివృద్ధి పనులపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు చర్చిస్తారని వివరించారు.

టిడ్కో గృహాలు.. సమకూరుతున్న వసతులు

• రూ.7.50 కోట్లతో జరుగుతున్న పనులు • త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సన్నాహాలు

–న్యూస్‌టుడే, జమ్మలమడుగు

గత వైకాపా హయాంలో టిడ్కో గృహాలు ఆదరణకు నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటి అభివృద్ధి పనులపై దృష్టి సారించింది. జమ్మలమడుగు శివారులోని గృహ సముదాయానికి రూ.7.50 కోట్లు నిధులు కేటాయించడంతో పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ ఇళ్ల పథకం కింద టిడ్కో (పట్టణ మౌలిక సదుపాయాల కల్పన సంస్థ) ద్వారా షేర్ వాల్ సాంకేతికతతో జమ్మలమడుగు శివారు రాజీవ్‌నగర్ కాలనీ సమీపంలో గృహ సముదాయం పనులు ప్రారంభించారు. గత తెదేపా ప్రభుత్వంలో సుమారు 70 శాతం పనులు పూర్తికాగా అనంతరం వచ్చిన జగన్ సర్కారు మిగిలిన 40 శాతం పనులు సైతం పూర్తి చేయలేక పోయింది.

జమ్మలమడుగు శివారులో టిడ్కో గృహ సముదాయంలో రూపుదిద్దుకున్న సిమెంటు రహదారి

పూర్తయిన 1440 గృహాలు

16 ఎకరాల్లో రూ.60 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టగా 1,440 ఇళ్లు పూర్తయ్యాయి. 2017 ఆగస్టు 26న అప్పటి మంత్రి ఆదినారాయణరెడ్డి ఈ గృహ సముదాయానికి భూమి పూజ చేశారు. 15 నెలల్లో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నది అప్పటి ప్రభుత్వ సంకల్పం. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం పనులను పూర్తి చేయలేకపోయింది. ప్రస్తుతం అన్ని పనులు పూర్తి చేసి త్వరలో పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

● భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, ప్రధాన, అంతర్గత రహదారులు, 3.60 లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకు నిర్మాణ పనులకు రూ.7.50 కోట్లు కేటాయించారు. ప్రధాన రోడ్డు పనులు, అంతర్గత రహదారుల పనులు పూర్తవుతున్నాయి. సుమారు ఆరేళ్ల నుంచి నిరుపయోగంగా ఉన్నందున కొన్ని ఇళ్లకు ఏర్పాటు చేసిన తలుపులు, కిటికీలు చెదలు పట్టాయి, కొన్నింటికీ కిటికీ అద్దాలు పగిలిపోయాయి. వాటికి మరమ్మతులు చేయాల్సి ఉంది. విద్యుత్తు సౌకర్యం కోసం స్తంభాలు, నియంత్రికలు ఏర్పాటు చేశారు. తాగునీటి కోసం సమీపంలోని పెన్నానది నుంచి పైపులైను పనులు పూర్తి చేయాల్సి ఉందని టిడ్కో ఏఈ నరేష్ తెలిపారు. ఆ పనులు పూర్తి చేసి ఫిబ్రవరి 15వ తేదీ పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

ప్రమాదంపై ప్రయాణం తగదు సుమీ!

లోపల, పైన కూర్చుని మహిళలతో ప్రమాదకరంగా మినీలారీ దూసుకెళ్తున్న ఈ దృశ్యం ప్రొద్దుటూరు రింగురోడ్డులో కనిపించగా 'న్యూస్‌టుడే' కెమెరా క్లిక్‌మనిపించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినా ఇలాంటి లగేజీ వాహనాల్లో ప్రయాణం చేసి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అధిక లోడుతో వెళ్లే వాహనాలను అధికారులు తనిఖీ చేసి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

మన్మోహన్‌సింగ్‌కు నివాళి

మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ తులసిరెడ్డి

వేంపల్లె, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చరితార్థుడు, కారణజన్ముడు అని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి తులసిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్‌గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, అలివేలమ్మ పాల్గొన్నారు.

అన్నమయ్యలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ నిరసన

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటాన్ని అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం సిద్దవటంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట జేఏసీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జేఏసీ నాయకులు రాజగోపాలయ్య, నారాయణ, బాలుగారి వెంకటసుబ్బయ్య, పోలు వెంకటసుబ్బయ్య, అయ్యవారయ్య నాయుడులతో పాటు విశ్రాంత ఉద్యోగులు, ప్రజలు నల్ల వస్త్రం ధరించి మౌనంగా నిరసన వ్యక్తం చేశారు.

రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న జేఏసీ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు

సిద్దవటం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్‌పర్సన్‌గా శ్రీలేఖ

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పరిధిలోని రామకృష్ణాపురానికి చెందిన తమ్మిశెట్టి శ్రీలేఖ నియమితులయ్యారు. ఈమె భర్త శ్రీకాంత్ జనసేన పార్టీలో ఉన్నారు. ఈ క్రమంలో చైర్‌పర్సన్ పదవి బీసీ మహిళకు రిజర్వేషన్ కాగా జనసేన పార్టీకి కేటాయించడంతో శ్రీలేఖకు పదవి దక్కింది. ఈమె డిగ్రీ చేశారు. గృహిణిగా ఉన్నారు. తనకు పదవి రావడానికి జనసేన పార్టీ నేత అతికారి కృష్ణ కృషి చేశారన్నారు.

సెలవుల మంజూరుకు వినతి

కడప విద్య, న్యూస్‌టుడే: కాంట్రాక్ట్ అధ్యాపకులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సాధారణ సెలవులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం కడప నగరంలోని డిగ్రీ కళాశాలల ఆర్జేడీ కార్యాలయంలో ఆర్జేడీ డాక్టర్ రవీంద్రనాథ్‌ను కలిసి జిల్లా కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం సంవత్సరానికి 15 సాధారణ సెలవులు, మహిళా కాంట్రాక్ట్ అధ్యాపకులకు అదనంగా 5 ప్రత్యేక సాధారణ సెలవులు మంజూరు చేయాలని కోరారు.

వేతనాలు చెల్లించాలని ఆందోళన

బిల్టప్, కడప న్యూస్‌టుడే: కార్మికులకు అందాల్సిన వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నగరపాలక కార్యాలయ పరిధిలో శుక్రవారం కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం సమ్మె నిర్వహించారు. కార్మికుల శ్రేయస్సు కోరుకునే ప్రభుత్వం 2021లో చనిపోయిన ఆప్కాస్ కార్మికుల కుటుంబంలో వారికి ఉద్యోగం ఇవ్వాలని సీఐటీయూ నగర అధ్యక్షుడు సుంకర రవి కోరారు.

అమర వీరుల త్యాగాలు మరువలేనివి

మారుతీనగర్: పేదలకు అండగా ఎర్రజెండా ఎప్పటికీ ఉంటుందని సీపీఐ జిల్లా గాలిచంద్ర అన్నారు. సీపీఐ వందేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా నగరంలోని పలు సీపీఐ నగర కార్యాలయాల్లో శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి స్థానిక ప్రజలతో కలిసి సీపీఐ జెండా ఆవిష్కరించారు. కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే జాతీయ స్థాయి సీపీఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

● నగరంలో మరో అయిదు చోట్ల సిగ్నల్‌లైట్లు
● న్యూస్‌టుడేతో ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప నగరంలో ప్రస్తుతం ఎస్పీ బంగళా, ఐటీఐ, బిల్టప్ సర్కిళ్ల వద్ద మాత్రమే సిగ్నల్ లైట్లు ఉన్నాయి. ఇవి కాకుండా సంధ్య, అంబేడ్కర్ కూడలి, కృష్ణా కూడలి, వినాయకనగర్, అప్సర కూడలి వద్ద కూడా సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తున్నాం. జనవరి చివరి కల్లా పూర్తవుతాయని.. ఈ ప్రక్రియ నగర పాలక సిబ్బంది చేపట్టారని కడప ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ప్రతి ఒక్క సిగ్నల్ లైట్ల వద్ద తొమ్మిది లేదా 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ● కొన్ని కెమెరాలు కేవలం వాహనాల నంబర్లను మాత్రమే గుర్తించేలా అత్యాధునికమైనవి ఉన్నాయి. జనవరి నెలాఖరుకల్లా నగరం మొత్తం సీసీ కెమెరాలు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తాం. కోటిరెడ్డి కూడలి విశాలంగా ఉండడంతో అక్కడ సీసీ కెమెరాలు అవసరం లేదు. నగరంలో చాలా మంది దుకాణదారులు వారికి కేటాయించిన గదుల్లో కాకుండా బయట దుకాణాల సామగ్రిని పెట్టారన్నారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు.

ఆటోల్లో పూర్తి సమాచారం... : తిరుపతి తరహాలో కడపలో కూడా త్వరలో ఆటోల్లో ఆటో డ్రైవర్, యజమాని వివరాలతో సహా పూర్తి వివరాలు ప్రయాణికులకు కనిపించే విధంగా ఏర్పాటు చేస్తున్నాం. ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్‌ను చరవాణిలో స్కాన్ చేస్తే వాహనం ఎలా వెళ్తుంది. ఎక్కడికి వెళ్తుందనే వివరాలను చరవాణిలో చూసుకునే వీలుంటుంది. మహిళలు ఆటో ఎక్కి కోడ్ స్కాన్ చేస్తే వారి కుటుంబ సభ్యులకు సమాచారం పంపే వీలుండేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఆటోవాలా భద్రంగా తీసుకెళ్తున్నారా లేదా అని తద్వారా తెలుసుకోవచ్చు. డయల్ 100, 112, 181 వీటితో పాటు పలు రకాల పోలీసుల నంబర్లను ముద్రించి ఆటో లోపల అతికించనున్నాం. ఈ ప్రక్రియను ఎస్పీ అనుమతి తీసుకుని ప్రారంభిస్తాం.

ఎస్పీ చర్చి వద్ద పార్కింగ్ చేసిన ఆటోలు

ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి

ఏడాది కాలంలో 57 చోరీ కేసులు ఛేదించాం

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల సబ్ డివిజనల్ పరిధిలో ఏడాది కాలంలో 90 చోరీలు జరగగా 57 కేసులను ఛేదించామని పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ తెలిపారు. పులివెందులలోని తన కార్యాలయంలో ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో శుక్రవారం సబ్ డివిజనల్ పరిధిలోని సీఐలు, ఎస్సైలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏడాది కాలంలో ఛేదించిన కేసుల ద్వారా రూ.36,64,350 సొమ్మును రికవరీ చేశామన్నారు. మిగిలిన 33 కేసులను త్వరలోనే ఛేదించేందుకు అయిదుగురితో కూడిన బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది ఎక్కడెక్కడ ప్రమాదాలు జరిగాయో ఆయా ప్రాంతాలను గుర్తించి ఆ ప్రదేశాల్లో నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు. పులివెందుల మండలం కనంపల్లె, లింగాల మండలం పార్నపల్లె, చక్రాయపేట మండలం అద్దాలమర్రి వద్ద తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సీఐలు సీతారామిరెడ్డి, ఎన్వీ రమణ, నరసింహులు, ఉలసయ్య, ఎస్సైలు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ మురళీనాయక్

సమస్యలకు సత్వర పరిష్కారం

చెన్నూరు: రాణాలకు వచ్చే ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. స్థానిక రాణాను శుక్రవారం ఆయన సందర్శించారు. పెండింగ్ కేసుల దస్త్రాలను పరిశీలించారు. అనంతరం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీఐ కృష్ణారెడ్డి, ఏఎస్సై ఆంజనేయులు, శంకర్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

ఎరువుల దుకాణాదారులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖాధికారి చంద్రనాయక్

కమలాపురం, న్యూస్‌టుడే: చట్ట వ్యతిరేకంగా యూరియాను అధిక ధరలకు అమ్మినా.. కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయశాఖాధికారి చంద్రనాయక్ హెచ్చరించారు. మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఏడీఏ నరసింహారెడ్డితో కలిసి శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల్లో రైతులకు తెలిసేలా నిల్వ పట్టిక తప్పనిసరిగా ఉంచాలన్నారు. ఏవో నాగభూషణ్ రెడ్డి, టీఏ గోవర్దన్, రైతులు పాల్గొన్నారు.

రెండేళ్ల వివాదానికి తెర!

తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సమక్షంలో రాజీకొచ్చిన ఇరు వర్గాలు

బిల్టప్, కడప న్యూస్‌టుడే: కడప పెద్ద దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీకి రాష్ట్ర ముతవల్లీల సంఘం అధ్యక్షుడు షకీల్ షఫీల మధ్య రెండేళ్లుగా నెలకొన్న వివాదానికి ఎట్టకేలకు తెర పడింది. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో శుక్రవారం ఇరు వర్గాలతో ఆయన చర్చించి మధ్యవర్తిత్వం వహించి రాజీ చేశారు. కడప నగర తెదేపా అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్, పెనుగొండ హజరత్ బాబాఫక్రుద్దీన్, తాజ్‌బాబా, కదిరి కటాగుల దర్గా పీఠాధిపతి ఉబేదుల్లాలు హర్షం వ్యక్తం చేశారు.

బహిరంగ వేలం ప్రకటన

కడప జిల్లా, కడప పట్టణములో వుండే శ్రీ ముత్యాల శేషయ్య సత్రంనకు చెందిన బిల్డింగ్ నందు కారు వాటరు సర్వీసు వగైరాలకు గాను బాడుగకు యిచ్చుటకు గాను **10.1.2026**వ తేదీన ఉదయం 11.00 గంllలకు కడప పట్టణము, ఆకుల వీధి, శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానము నందు బహిరంగ వేలము జరుపుబడును. ఆసక్తి కలవారు దేవస్థానం కార్యాలయం నందు అడిగి తెలుసుకొనవలెయునని కోరడమైనది.

ఇట్లు: కె.శ్రీనివాసులు, గ్రేడ్-I కార్యనిర్వహణాధికారి, సమూహ దేవస్థానములు, కడప, సెల్: 9989793906.

తెదేపా జిల్లా ఉపాధ్యక్షుల నియామకం

డాక్టర్ నజీముద్దీన్, జయసుబ్బారెడ్డి

అరవిందనగర్ (కడప), వల్లూరు, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా కడప నగరానికి చెందిన డాక్టర్ నజీముద్దీన్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. వల్లూరు మండలం గొల్లలటూయపల్లెకు చెందిన జయసుబ్బారెడ్డి జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈయన గతంలో కడప మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా.. పార్టీ మండల సమన్వయకర్తగా పని చేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనకు జిల్లా ఉపాధ్యక్ష పదవి వరించడంపై తెదేపా మండల సమన్వయర్త, సహకార బ్యాంకు అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి పలువురు నాయకులు శుక్రవారం అభినందనలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నేతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

నాగమునిరెడ్డి

సిద్దవటం : తెదేపా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా సిద్దవటం మండలం టక్కోలు గ్రామానికి చెందిన అండ్లూరి నాగమునిరెడ్డి నియమితులయ్యారు. పార్టీకి అందించిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం తనను ఉపాధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

నేడు ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడి రాక

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 40 రోజుల ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని ఆర్టీసీ ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివారెడ్డి తెలిపారు. దీక్షలకు సంఘీభావం తెలియజేసేందుకు ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు శనివారం కడపకు వస్తున్నారని శుక్రవారం కడపలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

వంగవీటి సేవలు చిరస్మరణీయం

మారుతీనగర్, న్యూస్‌టుడే: వంగవీటి మోహన రంగా వర్ధంతిని నగరంలో విశ్వప్రగతి చిట్‌ఫండ్ ఎండీ తుంగ రమణయ్య, జన సైనికుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పులివెందుల: పులివెందులలోని శ్రీవీరనారాయణమ్మ అంధుల అనాథ ఆశ్రమంలో రంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించినట్లు కడప జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. శ్రీకృష్ణ దేవరాయ బలిజ సంఘం కార్యాలయంలో ఈ కార్యక్రమం చేపట్టారు. బలిజ సంఘం నేతలు పాల్గొన్నారు.

వంగవీటి మోహనరంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తుంగ రమణయ్య, జనసైనికులు

జాతీయ రహదారి నిర్మాణానికి పేదల భూముల కేటాయింపు తగదు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తమాధవరం సమీపంలో ప్రభుత్వ భూమిని కొన్నేళ్లుగా సోమశిల ముంపు బాధితులు, నిరుపేదలు సాగు చేసుకుంటున్నారని.. రెవెన్యూ అధికారులు కడప-రేణిగుంట నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేటాయించడం అన్యాయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కోనేటి నరసయ్యలు అన్నారు. భూములను కోల్పోయిన ఒంటిమిట్ట, మృకుండాశ్రమం, మల్లేశ్వరపురం గ్రామాలకు చెందిన పలువురు మండల రెవెన్యూ అధికారి కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయకపోతే పనులను అడ్డుకుంటామన్నారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారుడు అయిన బచ్చు వెంకటనాగరాజు, తండ్రి బచ్చు రాఘవేంద్రప్రసాద్, డి.నెం.7/795, మోచంపేట వీధి, కడప టౌన్, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కడప జిల్లా వారు ఇచ్చిన సూచనల మేరకు యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలంగా నేను జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా!

నా కక్షిదారుడు అయిన బచ్చు వెంకటనాగరాజు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని షేక్ ఖాజావల్లి, తండ్రి యస్.అల్లాబకాష్ గారి నుండి రిజిస్టరు విక్రయ దస్తావేజు తేదీ 2.9.2023, దస్తావేజు నెం.6956/2023 రీత్యా పొందారని మరియు సదరు షేక్ ఖాజావల్లిగారు సదరు ఆస్తిని సగిలి రమాదేవి, భర్త సగిలి నాగరాజు గారి ద్వారా విక్రయ దస్తావేజు తేదీ 26.3.2022, దస్తావేజు నెం.2984/2022 రీత్యా పొందియున్నారు. సదరు సగిలి రమాదేవి సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, తండ్రి డి.ఈశ్వర్‌రెడ్డి గారి నుండి విక్రయ దస్తావేజు తేదీ 4/2/2014 దస్తావేజు నెం.704/2014 ద్వారా పొంది ఉన్నారు. అయితే సదరు దేవిరెడ్డి రవీంద్రారెడ్డి సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని దారా నాగేశ్వరి, భర్త దేవిరెడ్డి రవీంద్రారెడ్డి గారి నుండి రిజిస్టరు దాన సెటిల్‌మెంటు దస్తావేజు తేదీ 8.5.2006, దస్తావేజు నెం.4361/2006 ద్వారా పొంది ఉన్నారు.

అయితే సదరు దారా నాగేశ్వరి, భర్త దేవిరెడ్డి రవీంద్రారెడ్డి గారు సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని యస్.మహబూబ్‌బీ, తండ్రి టి.సాల్‌మాన్ గారి నుండి విక్రయ దస్తావేజు తేదీ 21.11.2001 దస్తావేజు నెం.7423/2001 రీత్యా విక్రయించుకున్నారు అని తెలుపుచున్నారు.

క్రింది షెడ్యూలు లింక్ డాక్యుమెంటు ఒరిజినల్ రిజిష్టరు విక్రయ దస్తావేజు 7423/2001, తేది 21/11/2001. నా కక్షిదారుడు తన నివాసం నుండి రిజిస్ట్రారు ఆఫీసుకు వెళ్లు మార్గంలో పోయినది అని ఎంత వెతికినను దొరకలేదు అని తెలుపుచున్నారు.

కనుక క్రింద తెలుపబడిన దాఖలా ఆస్తికి సంబంధించి ఎవ్వరికైనా ఎటువంటి హక్కు గానీ అధికారము గానీ, ఆక్షేపణ గానీ ఉన్న యెడల ఈ దినము నుండి 10 రోజుల లోగా తత్‌సంబంధిత దస్తావేజులతో నా వద్ద హాజరై తమ ఆక్షేపణను తెలియజేయవలెను. లేని యెడల షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి ఎవ్వరికీ ఎటువంటి హక్కు, అధికారము మరియు ఆక్షేపణలు లేవని భావించి సదరు డాక్యుమెంటు నెంబరు 7423/2001 యొక్క నకలును స్వీకరించబడును.

షెడ్యూలు

నా క్లయింట్ కడప జిల్లా, కడప అర్బన్ సబ్ డిస్ట్రిక్ట్, కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్కాయపల్లె ఇలాఖా, తిలక్ నగర్, 3వ వార్డు, కార్పొరేషన్ వార్డ్ నెం.58, ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లను, కార్పొరేషన్ డి.నెం.58/384-1-1-4తో, అసెస్మెంట్ నెం.1013098868తో Ac.0.02 సెంట్లు 158 చదరపు లింకులు 104.44 చదరపు గజాల విస్తీర్ణంలో, తూర్పు వైపున రోడ్డు కోసం స్థలాన్ని వదిలిపెట్టిన తర్వాత, Ac.0.02 సెంట్లు 522 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆస్తిని కొనుగోలు చేసినట్లు నా క్లయింట్ పేర్కొన్నాడు. అక్కాయపల్లె గ్రామ పొలాల S.D. No.32/1లో, కింది సరిహద్దులలో, Ac.0.05 సెంట్లలో దక్షిణం వైపున ఉన్న 44 చదరపు లింకులు, Ac.0.36 సెంట్లలో, Ac.2.11 సెంట్లలో **తూర్పు:** 10 అడుగులు వెడల్పు గల రోడ్డు, ఆటు తరువాత కిషోర్ పేపర్ ఫ్యాక్టరీ, **పడమర:** మల్లేసు సుబ్బారెడ్డి వగైరాల జాగా, **ఉత్తరం:** రాశి సంధు, ఆటు తరువాత ఇదే నెంబరులోని అర్ధ భాగం జాగాలో మహబూబ్ ఖాన్ నిర్మించి ఇతరులకు విక్రయించిన ఇల్లు, **దక్షిణం:** అఖ్తర్, చాన్ బాషా వగైరాల భూమి. **ఈ హద్దుల మధ్య వుండు: తూర్పు - పడమర: ఉత్తరం దిశన:** 89 లింకులు లేక 17.90 మీటర్లు, **తూర్పు - పడమర: దక్షిణం దిశన:** 89 లింకులు లేక 17.90 మీటర్లు, **ఉత్తరం - దక్షిణం: తూర్పు దిశన:** 24 1/2 లింకులు లేక 4.92 మీటర్లు, **ఉత్తరం - దక్షిణం: పడమర దిశన:** 24 లింకులు లేక 4.82 మీటర్లు కొలతలు గల అక్షరాలా రెండు సెంట్ల నూటయాభై ఎనిమిది చ.లింకులు లేక 104.44 చదరపు గజములు గల జాగా. ఈ జాగాలో వుండు.

పి.గౌతమ్‌కుమార్, బి.కాం., బి.యల్., అడ్వకేట్, కడప.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల సత్తా

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో పి.ఫజల్ ఖాన్ (9వ తరగతి), సి.తేజశ్వంత్ (9వ తరగతి), టి.సాయిబాలాజీ (8వ తరగతి) నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని నాగమణి, ఉపాధ్యాయిని కల్పన ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

కడప విద్య: కడప నగరం భాగ్యనగర్‌కాలనీలోని శ్రీసాయికృష్ణ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎస్.మోక్షజ్ఞ (9వ తరగతి), పి.నిరుపం (9వ తరగతి), ఆర్.సాగర్ (7వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ సుశీల, వైస్‌ప్రిన్సిపల్ శిరీష ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

కడప విద్య : కడప నగరం వివేకానందనగర్‌లోని శ్రీసాయివిజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎం.వెంకట్ కౌశిక్ (9వ తరగతి), పి.నందకిశోర్‌రాజు (9వ తరగతి), ఎం.వినయ్ సందేశ్ (9వ తరగతి) నిలిచారు. విజేతలకు డైరెక్టర్ భూపతిరాయల్, కరస్పాండెంట్ మైథిలి, అకడమిక్ డైరెక్టర్ జితేంద్ర, ప్రైమరీ ఇన్‌ఛార్జి శరత్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేసిన నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగమణి, ఉపాధ్యాయిని కల్పన

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో శ్రీసాయికృష్ణ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సుశీల, వైస్‌ప్రిన్సిపల్ శిరీష

విజేతలతో శ్రీసాయి విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మైథిలి, అకడమిక్ డైరెక్టర్ జితేంద్ర, ప్రైమరీ ఇన్‌ఛార్జి శరత్

ఒకరిపై మూకుమ్మడి దాడి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప రెండో పట్టణ ఠాణా పరిధిలో ఓ యువకుడిపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. కడప మాసాపేటకు చెందిన నల్లిపోగుల పవన్‌కుమార్ తన ముగ్గురు స్నేహితులు కలిసి క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య మాటామాటా పెరగడంతో పవన్‌కుమార్‌పై ముగ్గురు కత్తి, ఇటుక రాయితో తీసుకుని దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలంలోని కనుమలోపల్లిలో గేదెలు అపహరణ, అక్రమ మద్యం సీసాల రవాణా కేసుల్లో శుక్రవారం ముగ్గురు వ్యక్తులను సిద్దవటం పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు అందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. చింతకొమ్మదిన్నె మండలం బలిజపల్లెకు చెందిన నాగార్జున, సుబ్బరాయుడు తమ గేదెలను సిద్దవటం మండలం కనుమలోపల్లిలో రెండు రోజులుగా మేపుకొన్నారు. ఈ నెల 22వ తేదీ రాత్రివేళలో గుర్తుతెలియని వ్యక్తులు గేదెలను అపహరించడంతో వారు సిద్దవటం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 25వ తేదీన చింతకొమ్మదిన్నె మండలం ఇందిరానగర్‌కు చెందిన చినాయపల్లి జనార్దన్, అట్లూరు మండలం సూరయ్యపల్లెకు చెందిన చప్పిడి వెంకటేష్, చప్పిడి నరసింహులు మద్యం సీసాలు తీసుకొని చాముండేశ్వరీపేట రహదారి మీదుగా వెళుతుండగా సిద్దవటం పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిపై అక్రమ మద్యం రవాణా, గేదెల అపహరణ కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వివరించారు. చినాయపల్లె జనార్దన్‌పై గతంలో పదికి పైగా కేసులు నమోదై ఉండడంతో అతనిపై పీడీ యాక్టు కేసు నమోదు చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు డీఎస్పీ తెలిపారు.

వృద్ధుడి కాలుపైకి ఎక్కిన ఆర్టీసీ బస్సు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప పాతబస్టాండులో శుక్రవారం జమ్మలమడుగు పట్టణం కొత్తగుంటపల్లెకు చెందిన పాలకొండయ్య అనే వృద్ధుడు బస్సు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో టైరు అతని కాలిపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.

శ్రీనిధి డెయిరీ, వైవీయూల మధ్య ఒప్పందం శుభ పరిణామం

అవగాహన ఒప్పంద పత్రాలు అందుకున్న శ్రీనిధి డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్, వైవీయూ అధికారులు

వైవీయూ, న్యూస్‌టుడే: పరిశోధన, నైపుణ్య అభివృద్ధి, ఆహార పరిశ్రమ విద్యా సహకారాన్ని ప్రోత్సహించడానికి ప్రొద్దుటూరు శ్రీనిధి డెయిరీ, వైవీయూ అవగాహన ఒప్పందం శుభ పరిణామమని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. స్థానిక వైవీయూలో శుక్రవారం (ఎంఓయూ) ఒప్పంద పత్రాలను అందుకున్నారు. వీసీ మాట్లాడుతూ.. వైవీయూ విద్యార్థులు డెయిరీ ప్లాంట్ సందర్శన, ఇంటర్న్‌షిప్, ప్రాజెక్టుల నిర్వహణ, ప్లేస్‌మెంట్ ఇవ్వడానికి శ్రీనిధి డెయిరీ వారు ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. వైవీయూ వీసీ సమక్షంలో రిజిస్ట్రార్ పద్మ, శ్రీనిధి డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రేగంటి సురేష్‌బాబు, ప్లాంట్ మేనేజరు బాలయ్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

పీఎఫ్ సొమ్ములు జమ చేయాలని విన్నపం

కడప విద్య, న్యూస్‌టుడే : కడప మండలానికి చెందిన ఉపాధ్యాయుల పీఎఫ్ సొమ్ములు జిల్లాపరిషత్ ప్రావిడెంట్ ఫండ్ కి జమచేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా ఖజానా కార్యాలయంలో డీడీ వెంకటేశ్వర్లును ఆయన ఛాంబర్‌లో కలిసి యూటీఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు, జిల్లా కోశాధికారి నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి చెన్నయ్యలు పాల్గొన్నారు.

ఘనంగా వీరబాల దివస్

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిని ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని వికాస్ పాఠశాల కరస్పాండెంట్ బసిరెడ్డి అన్నారు. మండలంలోని భగత్‌సింగ్ నగర్‌లోని వికాస్ పాఠశాలలో శుక్రవారం వీరబాల దివస్‌ను ఘనంగా నిర్వహించారు.

సైనికుల వేషధారణ విద్యార్థులు

డిసెంబర్ 31న కఠినతర ఆంక్షలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని కడప ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపి ప్రత్యేక డ్రైవ్‌లో దొరికితే వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామని శుక్రవారం మాట్లాడారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక శబ్దాలు చేస్తూ వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి మొదటి నేరానికి రూ.10 వేలు లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష, రెండోసారి అదే నేరానికి పాల్పడితే రూ.15 వేలు జరిమానా లేదా రెండేళ్ల జైలుశిక్ష విధిస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగి ప్రాణంపోతే భారతీయ న్యాయ సంహిత సెక్షన్‌లో 105 కింద క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు పదేళ్ల జైలుశిక్ష జరిమానా విధిస్తారన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే జప్తు చేస్తామన్నారు.

పాసుపోర్టు పోయినది

షేక్ మహమ్మద్ సిరాజుద్దీన్, తండ్రి షేక్ ఖాదర్ మొహిద్దీన్, డి.నెం. 14/416, సంఘం స్ట్రీట్, కడప సిటీ, Y.S.R. జిల్లా, A.P - 516001 అను నాకు సంబంధించిన పాసుపోర్టు నెంబర్ K6413115 (issued at Hyderabad on 26/06/2012, valid till 25/06/2022), ఇల్లు మారుతుండగా బళ్లారి రోడ్డు (అమీన్ పీర్ దర్గా సమీపంలో) నందు పోయినది. కావున దయచేసి ఎవ్వరికైనా దొరికిన యెడల క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

షేక్ మహమ్మద్ సిరాజుద్దీన్
Cell : 9866446531

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT JUDGE: KADAPA.
I.P.A No.02/2023

Koppolu Fayaz Khan, S/o Late Koppolu Rasool Khan, Aged 51 years, R/at D.No.14/706-6-1, Rizwan Nagar, Nakash Street, Kadapa City, YSR District 516 001. ... APPELLANT

V/s

1. Somireddy Bhaskar Reddy, 2. Smt. Sharada, 3. Smt. Seethamma, W/o Sesha Reddy, aged about 49 years, r/at D.No.20/452, Nakash Street, Kadapa City, Y.S.R. District. 4. A. Mahaboob Khan 5. S. Baba, 6. Mr. Subba Narasaiah, S/o Father's name not known, Aged about 47 years, R/at D.No.28/145, Mandi Bazaar, Kadapa City, Y.S.R. District. ... RESPONDENTS

3 మరియు 6వ రెస్పాండెంట్స్‌కు నోటీసు

పై అప్పిలెంట్, పైన కనపరిచిన రెస్పాండెంట్స్ పైన I.P. అప్పీలు దాఖలు చేసియున్నారు. పై 3 మరియు 6వ రెస్పాండెంట్స్ పై I.P. అప్పీలు యందు కోర్టుకు హాజరు అగుటకు గాను 04-02-2026వ తేదీన వాయిదా వున్నది. కావున పై 3 మరియు 6వ రెస్పాండెంట్స్‌కు పై I.P. అప్పీలు యందు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 04-02-2026వ తేదిన ఉదయం 10.30 గంllలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకోరుచున్నాము. లేని యెడల పై I.P. అప్పీలు మీ పరోక్షమున తీర్మానించెదరు అని తెలియజేయడమైనది.

//కోర్టువారి ఉత్తర్వుల మేరకు//
జి.త్రివిక్రమ్ సింగ్, అడ్వకేట్, కడప.
CELL : 9866790979.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.42/107-1 ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్ కాలనీ, కడప

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేదీ: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేదీ: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : కడప-2 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడుతుంది) నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (**SCUF**) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **దీ.26.12.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **సయ్యద్ అజ్మతుల్లా** తండ్రి ఎస్.ఇస్మాయిల్, 10-369, బెల్లంమండి వీధి, కడప, కడప జిల్లా- 516001, **వ్యాపార చిరునామా:** అజ్మత్ ఫర్నిచర్స్, డి.నెం.10-269, బెల్లం మండి వీధి, అమీన్‌పీర్ రోడ్డు, కడప, కడప జిల్లా - 516001
2) **షేక్ మహమ్మద్ హుస్సేన్** తండ్రి పీరాన్ సాహెబ్ డి.నెం. 10-372, బెల్లంమండి వీధి, కడప, కడప జిల్లా - 516001
3) **సయ్యద్ రహంతుల్లా** తండ్రి ఎస్.ఇస్మాయిల్, డి.నెం.9-497, అగడి వీధి, కడప, కడప జిల్లా - 516001

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.22,33,464/- (ఇరవై రెండు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల అరవై నాలుగురూపాయలు మాత్రమే)
రుణ ఖాతా నెంబరు : CUDP4TF2101300006
డిమాండ్ నోటీసు తేది: 09.10.2025

స్థిరాస్తుల వివరములు

కడప జిల్లా, కడప సబ్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, బెల్లం మండి వీధి, ప్రతాప్ వాండ్ల వీధి, దక్షిణం వరుస, పాత డి.నెం.10/20, తూర్పు భాగం, డి.నెం.10/70బి, ప్రస్తుత డి.నెం.10/372, అసెస్మెంట్ నెం. 1013012955, సర్వేనెం.30/2బి/1ఎ1 లోని స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: ఉత్తరం వైపు:7.10అ. లేదా 2.38 మీ. దక్షిణం: వైపు:7అ. లేదా 2.13 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: ఇరువైపులా 76అ. లేదా 23.17మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 62.66 చ.గ. ఇందున ఆర్.సి.సి. బిల్డింగ్‌కుకొలతలు: తూర్పు నుండి పడమర:7.10అ. లేదా 2.38మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం:20అ. లేదా 6.10మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 157చ.అ. మరియు ఇందుకు అమర్చియుండు ద్వారములు, ద్వార బంధనములు, కిటికీలు, ఎలక్ట్రికల్‌సామాగ్రి, హెచ్‌ఎస్‌సి. నెం. 008298 అన్ని యాక్ససరీలతో పాటు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా. హద్దులు: తూర్పు: రహీమున్నీసా బేగం మరియు షేక్ మహబూబ్ సాబు ఇళ్ళు, పడమర: పి.మహలక్ష్మమ్మ ఇల్లు, ఉత్తరం ప్రతాప్ వాండ్ల వీధి, దక్షిణం: సందు రాస్తా

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (**SFL**) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్లించుటకు గానీ **SFL** వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం — సం/- అధీకృత అధికారి,
తేదీ: 26.12.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu